పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు గౌడ, శెట్టిబలిజ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ, శెట్టిబలిజ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, జనవరి 11న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

సలక్షణంగా సౌభాగ్యదాయిని

ధనుర్మాసం అష్టమిని పురస్కరించుకుని కశింకోట మండలం తాళ్లపాలెంలో నూకాంబిక అమ్మవారిని శనివారం లక్ష పసుపు కొమ్ములతో అలంకరించారు.

– కశింకోట, న్యూస్‌టుడే

ఈనాడు అల్లూరి సీతారామరాజు

ఆదివారం 11 జనవరి 2026

బండరాళ్లు.. మొండిగోడలు!

జాతీయ రహదారి 516-ఈ విస్తరణ పనులతో ఆంధ్రాకశ్మీర్ లంబసింగి పూర్తిగా రూపురేఖలు కోల్పోయింది. గతంలో ఇరుకైన రహదారికి ఆనుకుని గిరిజనులు ఇళ్లు నిర్మించుకున్నారు. జాతీయ రహదారి పనుల కారణంగా వీటిని పూర్తిగా తొలగిస్తున్నారు. దీంతో గ్రామం పూర్వ స్వరూపాన్ని కోల్పోయింది. కొండ ఎగువ భాగాన నిర్మించుకున్న ఇళ్లను పూర్తిగా తొలగించగా.. మొండిగోడలతో దర్శనం ఇస్తున్నాయి. కొండ దిగువన ఉన్న ఇళ్లు మరింత లోయలో ఉన్నట్లు కనిపిస్తున్నాయి. – **చింతపల్లి, న్యూస్‌టుడే**

ప్రమాదం 'అంచున' ప్రయాణం

విశాఖపట్నం- అరకులోయ ఘాట్‌రోడ్డు అనంతగిరి మండల పరిధిలో ప్రమాదకరంగా ఉంది. జాతీయ రహదారి అధికారులు రోడ్డు అంచులను పట్టించుకోకుండా వదిలేశారు. గతంలో కురిసిన వర్షాలకు ఇవి కొట్టుకుపోయాయి. రెండు, మూడు అడుగుల మేర కోతకు గురికావడంతో రహదారి కిందకు దిగితే అంతే సంగతి అన్నట్లుగా పరిస్థితి మారింది. ఇటీవల ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది.

– అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

సంక్రాంతి వచ్చింది తుమ్మెద!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు సందడిగా సాగుతున్నాయి. స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం ఉదయం భోగి, సంక్రాంతి వేడుకలు జరుపుకొన్నారు. భారతీయ ప్రముఖ్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

సంప్రదాయలను ప్రతిబింబిస్తూ విద్యార్థుల ప్రదర్శన

అక్రమార్కులకే 'కలప' తరువు

బకులూరు పంచాయతీ నుంచి కలప అక్రమంగా మైదాన ప్రాంతానికి తరలిపోతోంది. జీడిమామిడి కలపతోపాటు మామిడి దుంగలను తరలించుకుపోతున్నారు. వ్యాపారులు రైతుల భూముల్లోని ముదురు జీడిమామిడి చెట్లతోపాటు కొన్ని మామిడి చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటి దుంగలతోపాటు అటవీ ప్రాంతంలోని మామిడి చెట్లను నరికించి అక్రమార్కులు తరలిస్తున్నారు. అటవీశాఖ సిబ్బంది పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఆడాకుల, బాలారం తదితర పంచాయతీల్లోనూ జీడిమామిడి తరలించుకుపోతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ కలప రవాణాను అడ్డుకోవాలని ఈప్రాంతంలోని ప్రజలు కోరుతున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

గురువుల నుంచి గుంజుడే!

విద్యాశాఖలో వసూళ్లపర్వం

ఈనాడు డిజిటల్, పాడేరు: దొరకనంత వరకూ అందరూ దొరలే... దొరికితేనే దొంగలన్న చందంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం మారింది. పాడేరు మండల విద్యాశాఖాధికారి-1 మొరి జాన్ ఈనెల 8న తన కార్యాలయంలో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడి నుంచి పింఛన్ ప్రతిపాదనలు విజయవాడ ఏజీ కార్యాలయానికి పంపేందుకు రూ. 40 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ప్రతి పనికి ఆఫ్గానీలుగా డబ్బులు డిమాండు చేస్తూ వసూలు రాజులుగా మారిన అవుతున్న కొంతమంది సిబ్బందికి ఈ సంఘటన ఓ హెచ్చరిక లాంటిదనే చెప్పాలి. జిల్లాలో ఇంతకుముందెన్నడూ ఓ మండల విద్యాశాఖ అధికారి అవినీతి పట్టుబడ్డ దాఖలా లేదు.

★ విద్యాశాఖ కార్యాలయాల్లో గడిచిన ఏడాదిన్నర నుంచి ప్రతి పనికి ఓ ధరను పెట్టేశారు. ప్రధానంగా స్టడీలీవ్ కోసం వచ్చే ఉపాధ్యాయుడు రూ. 10 వేలు అదనంగా చెల్లిస్తే గాని దస్త్రం ముందుకు సాగదని ప్రచారం ఉంది. పదవీ విరమణ ప్రయోజనాలు సంబంధిత విశ్రాంత ఉద్యోగికి వచ్చే సొమ్ములను బట్టి డిమాండు చేస్తున్నట్టు సమాచారం. జీపీఎఫ్ పార్ట్-సెటిల్మెంటుకు రూ. 5 వేలు, ఏటా వేసే ఇంక్రిమెంట్ ఎంట్రీల కోసం వచ్చే వారి నుంచి రూ. రెండువేల వరకూ వసూలు చేస్తున్నారు. అంతర డిప్యుటేషన్లకు రూ. రెండు వేలు, ఉమ్మడి జిల్లాల పరిధిలో డిప్యుటేషన్‌పై వెళ్లాలంటే రూ. 15 వేల వరకూ ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉంది. ఇవి కాకుండా ప్రైవేటు పాఠశాలల నుంచి ఏటా పర్యవేక్షణ, తనిఖీల పేరిట రూ. 20 వేల వరకూ వసూలు చేస్తున్నారు.

ఎంఈవో పోస్టులకు పెద్ద ఎత్తున్న పైరవీలు..

జిల్లాలో దాదాపు సగం మండలాలకు పూర్తిస్థాయి మండల విద్యాశాఖాధికారులు లేరు. ఇలాంటిచోట్ల సమీప ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తుంటారు. దీంతో ఈ పోస్టులకు ఉపాధ్యాయులు పోటీ పడుతుంటారు. ప్రతి మండలంలో ఇద్దరు విద్యాశాఖాధికారులున్నా ఎంఈఓ-1కు మాత్రమే డ్రాయింగ్ పవర్ ఉంది. దీంతో సహజంగా ఈ పోస్టుకే పోటీ ఎక్కువగా ఉంటోంది. ఒక ఏజెన్సీ ఈ పోస్టు దక్కించుకోవాలంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకూ నజరానాగా సమర్పించాల్సి వస్తోందని సమాచారం. ఈ మొత్తాన్ని తిరిగి వసూలు చేసుకునేందుకు మండలస్థాయిలో ప్రతి అవసరానికి ఉపాధ్యాయుల నుంచి కమీషన్ రూపంలో వసూలు చేయడం అనివార్యం అవుతోంది.

★ ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో గతనెల ఇద్దరు ఎంటీఎస్ ఉపాధ్యాయులను తరచూ విధులకు గైర్హాజరు అవ్వడంతో వారిని ఎందుకు తొలగించకూడదో తెలియజేయాలంటూ జిల్లా డీఈఓ కార్యాలయం నుంచి వివరణ కోరారు. గూడెంకొత్తవీధి, కొయ్యూరు, చింతపల్లి, ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో పలువురు ఇలా ముఖహాజరును మేనేజ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

★ ఏడాదిన్నర కిందట జి.మాడుగుల మండలంలో ఓ ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోయినా ముఖహాజరును ఓ ఏడీ స్థాయి అధికారి మేనేజ్ చేసి ఆ ఉపాధ్యాయుడి నుంచి కమీషన్ భారీగా దండుకున్నట్టు తేలింది. దీంతో అప్పట్లో ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో ఆ అధికారిని మైదాన ప్రాంతానికి బదిలీ చేశారు. గూడెంకొత్తవీధిలో మూడు నెలల కిందట ఎంఈఓ-1 పోస్టు దక్కించుకునేందుకు పెద్ద ఎత్తున పైరవీలు జరిగాయి. మరో ఏడీ స్థాయి అధికారి విధులు నిర్వహించకుండానే ఏడాదిన్నర పాటు స్థానికంగా ఓ పాఠశాలలో నివాసముంటూ జీతం డ్రా చేసిన సంఘటనలు ఉన్నాయి.

ప్రకృతి అందాలు.. కొత్త హంగులు

జి.మాడుగుల మండలం మారుమూల గుర్రాయి జలపాతం వద్ద స్థానికులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యంలో సహజసిద్ధమైన పర్యాటక ప్రదేశాలను మరింత శోభ తీసుకొచ్చేందుకు, సందర్శకులను ఆకర్షించేందుకు రాష్ట్ర పర్యాటకశాఖ చర్యలు చేపడుతోంది. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాలతో అల్లూరి జిల్లా ఏర్పాటైన తర్వాత ప్రధాన ఆదాయ వనరుగా పర్యాటక రంగం మారింది. ఈ క్రమంలో పర్యాటకాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నెల 8వ తేదీన అమరావతిలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు, డైరెక్టర్లు సమావేశమయ్యారు. ఏజెన్సీలో పర్యాటకుల రద్దీ అధికంగా ఉన్న ఐదు ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి సవివర ప్రణాళిక నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నారు.

అల్లూరి జిల్లాలో సహజసిద్ధ అందాలకు కొదవ లేదు. ఇప్పటికే బొర్రాగుహలు, అరకులోయ, చాపరాయి, లంబసింగి, తాజంగి వంటి ప్రదేశాలు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఇప్పటికే రూ. కోట్లు రూపాయలు ఖర్చు చేశారు. ఈ క్రమంలో సౌకర్యాలకు దూరంగా ఉన్న ప్రదేశాల అభివృద్ధిపై తాజాగా దృష్టి పెట్టారు. ప్రధానంగా దారకొండ, కొత్తపల్లి జలపాతాలు, వంజంగి మేఘాలకొండ, తారాబు, జి.మాడుగుల మండలం మారుమూల గుర్రాయి జలపాతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లు, రవాణా సదుపాయాలతోపాటు అతిథిగృహాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డీపీఆర్ తయారు చేయాలని తీర్మానించారు.

సీఎం ప్రత్యేక దృష్టి

సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పర్యాటక హబ్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. అల్లూరి జిల్లాలో కొత్తకొత్త జలపాతాలు, ప్రదేశాలను పర్యాటకులకు పరిచయం చేసేందుకు పర్యాటక శాఖ ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతానికి జిల్లాలో ఐదు ప్రదేశాలకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. పర్యాటక నిధులు లేదా కలెక్టర్ ప్రత్యేక నిధులతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.

– రమేష్‌నాయుడు, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్

వలస కూలీ అనుమానాస్పద మృతి

పౌలు (పాత చిత్రం)

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ కొప్పుకొండ గ్రామానికి చెందిన బంటు పౌలు (32) కూలి పనికి వెళ్లి తిరిగి వస్తూ మృతి చెందాడు. నెల్లూరు జిల్లా గూడూరు రైల్వేస్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడి భార్య సావిత్రి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పౌలుతోపాటు అదే గ్రామానికి చెందిన కూడా కృష్ణారావు తిరుపతి సమీపంలో చెరకు నరికివేత పనికి గత నెలలో వెళ్లాడు. అప్పటి నుంచి రోజూ ఫోన్‌లో కుటుంబసభ్యులతో మాట్లాడేవాడు. సంక్రాంతి నేపథ్యంలో గురువారం స్వగ్రామానికి బయలుదేరాడు. ఆరోజు సాయంత్రం ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది. మరుసటి రోజు గ్రామానికి వచ్చిన కృష్ణారావును తన భర్త పౌలు గురించి అడిగితే.. పొంతన లేని సమాధానాలు చెప్పారంటూ స్థానిక పోలీసులను సావిత్రి ఆశ్రయించింది. గూడూరు పోలీసుల ద్వారా వచ్చిన మృతదేహం ఫొటో చూసి తన భర్త దేనని గుర్తించినట్లు చెప్పారు. గూడూరు రైల్వే స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా మృతి చెందాడని, దీనిపై పూర్తి విచారణ చేయాలని ఆమె కోరుతోంది.

మన్యంలో నాడియా

సాధారణంగా అల్లం చిన్న చిన్న కొమ్ములుగా ఉంటుంది. ఈ చిత్రంలో కనిపిస్తున్న అల్లం అరచేతిని పోలి అచ్చం హస్తంలా ఉంది. ఇది హైబ్రిడ్‌కు చెందిన నాడియా రకం అల్లం. ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో నాడియా రకం అల్లాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. చింతపల్లి ఉద్యాన పరిశోధనాస్థానంలో పరిశోధనలు చేయగా ఇది మంచి ఫలితాలు రావడంతో గిరిరైతులు దీన్ని సాగు చేస్తున్నారు. కిలో రూ. 100 వరకూ ధర పలుకుతోంది. మన్యం వాతావరణం అనుకూలంగా ఉండటంతో దిగుబడులు బాగుంటున్నాయి. ఒకే కొమ్ము కిలో వరకూ బరువు తూగుతుంది. – **చింతపల్లి, న్యూస్‌టుడే**

విజయం వైపు వడివడిగా..

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌లో నూరుశాతం ఫలితాల సాధన వైపు విద్యార్థులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. సంకల్ప - 2026లో భాగంగా కళాశాలల్లో విద్యార్థుల ప్రగతి పెంచేందుకు చేపట్టిన సంకల్ప-2026 సత్ఫలితాలు ఇస్తోంది. గతేడాది నవంబరు 24న దీనికి అంకురార్పణ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ స్టడీ అవర్లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 45 రోజుల పూర్తి కావొచ్చింది. ఫిబ్రవరి 20వ తేదీ వరకు వీటిని కొనసాగించనున్నారు.

ప్రీ ఫైనల్‌లో పెరిగిన ఉత్తీర్ణత ... వార్షిక పరీక్షలు ఫిబ్రవరిలో నిర్వహించనున్న నేపథ్యంలో ఇంటర్మీడియేట్ బోర్డు ఉత్తీర్ణతశాతం పెంచే దిశగా కసరత్తు చేపట్టింది. దీనికోసం విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా ఏ, బీ, సీ గ్రేడులుగా విభజించారు. ఇప్పటికే ప్రీ ఫైనల్ పరీక్షల తర్వాత ఫలితాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. సంకల్పం ప్రారంభం కాకముందు ప్రథమ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత, 40 శాతం ఫెయిలైన విద్యార్థులుండేవారు. ప్రస్తుతం ఉత్తీర్ణత శాతం 80కి పెరిగింది.

✦ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత 70 శాతం ఉండేది. ప్రస్తుతం ఇది 85కి చేరింది. దీంతో వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపనున్నారు. ప్రథమ ఏడాదిలో 20 శాతం, ద్వితీయంలో 15 శాతం విద్యార్థుల్లో కూడా కేవలం ఒకటి, రెండు సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్మీడియేట్ బోర్డు తాజాగా అభ్యసన సామగ్రి అందిస్తోంది. ఇది చదివితే ఉత్తీర్ణత సాధించే విధంగా దీనికి రూపకల్పన చేశారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం... ఫెయిలవుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా మెటీరియల్ సరఫరా చేశాం. దీనిలో ఉత్తీర్ణతకు అవసరమైన మార్కులు వచ్చేలా మెటీరియల్ సిద్ధం చేశారు. దీనిపైనే తర్ఫీదు ఇస్తాం. శతశాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా అధ్యాపకులు పని చేస్తున్నారు.

– వినోద్‌బాబు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి

పింఛనుదారులకు చింత లేకుండా..

అనంతగిరి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన వారు ప్రతి ఏడాది కచ్చితంగా జీవన ధ్రువపత్రాన్ని పొందాల్సి ఉంటుంది. పింఛన్‌ను పునరుద్ధరించుకునేందుకు ఏటా ఇది తప్పనిసరి. ఈ పత్రాన్ని సంబంధిత ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాలి. ఈ ప్రక్రియ పూర్తిచేయకుంటే పింఛన్ నిలిచిపోతుంది. ప్రస్తుతం ట్రెజరీ కార్యాలయాలకు ఈ పత్రాన్ని సమర్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ తరుణంలో కొందరు పింఛన్‌దారులకు సరైన ప్రక్రియ తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరు మీ సేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. చాలామంది మీసేవా కేంద్రాలకు సైతం వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ట్రెజరీ నూతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. జీవన్‌ప్రమాణ్ యాప్ ద్వారా పత్రాలను సమర్పించేందుకు వెలుసుబాటు కల్పించింది. ఫిబ్రవరి 28వ తేదీలోపు ఈ పత్రాలను సమర్పించాలని అధికారులు చెబుతున్నారు.

ప్రక్రియ ఇలా.. ప్లేస్టోర్‌లోకి వెళ్లి జీవన్ ప్రమాణ్ అని టైప్ చేసి వచ్చిన యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆధార్, చరవాణి, ఈ మెయిల్ ఐడీలను సబ్మిట్ చేయాలి. ఫోన్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసిన వెంటనే రౌండ్ సర్కిల్ వస్తుంది. దీంతో ఆధార్ ఫేస్ ఆర్‌డీ అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ఉంచి.. ముఖ ఆధారిత నిర్ధారణతో యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం మళ్లీ ఆధార్, చరవాణి, ఈ మెయిల్ అడుగుతుంది. వాటిని నమోదు చేయగానే పింఛన్‌దారుల వివరాలు ప్రత్యక్షమవుతాయి. గతంలో జీవన ధ్రువపత్రం పొందనివారైతే కొత్తగా పేరు, పీపీఓ నంబరు, బ్యాంకు, ప్రభుత్వ శాఖ, పింఛను తదితర వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం వృత్తంలో ముఖం స్పష్టంగా కనిపించేలా ఫొటో తీసుకోగానే పత్రం సమర్పించే ప్రక్రియ పూర్తి అవుతుంది. వెంటనే చరవాణికి సందేశం సైతం వస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా వృద్ధులు తమ ఇంటి వద్ద నుంచే జీవన ధ్రువ పత్రాన్ని సమర్పించవచ్చు.

'జూ'లో జంతువులకు కూనలు పుట్టాయి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జంతు ప్రదర్శనశాలలో ఐదు జంతువులకు కూనలు జన్మించాయి. ఆరు ఈము పిల్లలు, ఒక బ్లాక్ స్వాన్, రెండు సాంబార్ జింకలు, రెండు నీలిగాయి, మూడు బ్లాక్ బక్స్ పిల్లలు పుట్టాయి. వారం వ్యవధిలో ఈ కూనలు పుట్టినట్లు క్యూరేటర్ మంగమ్మ శనివారం తెలిపారు. ఈ పిల్లలు వాటి తల్లుల సంరక్షణలో వృద్ధి చెందుతున్నాయన్నారు. అంతరించి పోతున్న ఈ జాతులు సంతానోత్పత్తితో పాటు వాటి పరిరక్షణ విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

WALK IN INTERVIEW

REQUIRED STAFF FOR NEWLY PROPOSED POLYTECHNIC COLLEGE

❖ **PRINCIPAL: POLYTECHNIC COLLEGE**
Qualifications & Experience: As per AICTE norms. Candidates with Ph.D. preferred with proven academic and administrative experience in Polytechnic / Engineering institutions will be given priority.

❖ **TEACHING FACULTY (LECTURERS / SENIOR LECTURERS)**
Departments: Mechanical Engineering, Electrical & Electronics Engineering, Civil Engineering, Computer Engineering, Electronics & Communication Engineering, Mathematics, Physics, Chemistry, English, Librarian, Physical Director.
Qualifications: As per AICTE norms. Candidates with strong subject knowledge, good academic record, and relevant teaching experience. may apply.

❖ **NON-TEACHING:** Lab Technicians in all Departments

❖ **OFFICE STAFF:**
Superintendent, Sr. Assistant, Jr. Assistant, Attender.

Only shortlisted candidates will be called for interview.
Walk in on 12th & 13th Jan. 2026 between 10 AM to 5 PM
D.No. 18-80/1, Santhi Kalyana Mandapam Backside, Velamathota, Pendurthy, Vizag
Cont: 8977 623 444 SECRETARY & CORRESPONDENT

పండగ ప్రయాణం.. ముందుజాగ్రత్తతో భద్రం

సంక్రాంతి పండగ నేపథ్యంలో కళాశాలలు, పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో కుటుంబసమేతంగా సొంత గ్రామాలకు, బంధువుల ఇళ్లకు, విహార, విజ్ఞాన యాత్రకు బయల్దేరుతున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ఇదే అదునుగా ప్రయాణికుల ముసుగులో దొంగలు చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంది. దీంతో ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉంటే మన విలువైన సామాన్లు కాపాడుకోవచ్చని చెబుతున్నారు పోలీసులు. అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో మరింతగా ప్రయాణికులు రద్దీ పెరగడంతో రైల్వే రక్షకదళం, ప్రభుత్వ రైల్వే పోలీసులు స్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపడుతూ పండగ ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్నారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేస్తున్నారు.

- రైలు ఎక్కి, దిగే సమయంలో పక్కన ఉన్నవారిని గమనిస్తూ ఉండాలి. అనుమానాస్పదంగా వ్యక్తులు, అపరిచితులను గుర్తిస్తే తక్షణమే రైల్వే రక్షణ దళం పోలీసులకు సమాచారం అందించాలి.
- చిన్నారులు, వృద్ధులతో వెన్నంటే ఉండాలి.

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే

- అపరిచితులు తినుబండారాలు ఇస్తే తీసుకోకూడదు. తలుపుల వద్ద నిల్చోరాదు. చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లో ఫుట్‌పాత్ వద్ద నిల్చోనీయకూడదు.
- పక్కనే దొంగలు ఉంటారు. వారి కదలికలను గమనిస్తూ ఉండాలి. చరవాణులు, బ్యాగులు, పర్సులు భద్రంగా చూసుకోవాలి. రైలు కిటికీల వద్ద విలువైన వస్తువులు ఉంచితే దొంగలు ఇట్టే తస్కరించుకుపోతారు.
- అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ఈ పది రోజుల వ్యవధిలో ప్రయాణికుల నుంచి బ్యాగులు, చైన్‌లు, పర్సులు చోరీపై 10కిపైగా కేసులు నమోదయ్యాయి. జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సమన్వయంతో నాలుగు కేసుల్లో దొంగలను పట్టుకొని పోగొట్టుకున్న వస్తువులను తిరిగి ప్రయాణికులు అందించారు.

విశాఖ రైల్వేస్టేషన్ కిటకిట

పూర్తి భద్రత కల్పిస్తున్నాం... పండగ నేపథ్యంలో ప్రయాణికులకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. రైలు ప్లాట్‌ఫాంలపై నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాం. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం. సమస్య ఎదురైతే 139 నంబరుకు ఫోన్ చేస్తే సత్వరం సహాయం లభిస్తుంది. రైల్వే యాప్‌లోనూ ఫిర్యాదు చేయొచ్చు. – శ్రీనివాసరెడ్డి, ఆర్పీఎఫ్ సీఐ

మధుర జ్ఞాపకాలు.. మళ్లీ మన ముందుకు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

కనుమరుగు అవుతున్న నాటి గ్రామీణ సంప్రదాయ క్రీడలకు మళ్లీ జీవం పోసేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. నేటి తరానికి ఈ క్రీడలను తెలియజేసేలా గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టింది. సంక్రాంతి పండగంటే గుర్తుకు వచ్చేది గ్రామీణ ప్రాంతాలే. తెలుగు వారి జీవితంలో భాగమైన తొక్కుడు, బిళ్ల, ఏడు పెంకులాట, కర్రసాము, తాడాట (స్కిప్పింగ్), తాడులాగుడు (టగ్ ఆఫ్ వార్) కర్రా బిళ్ల.. తదితర క్రీడలు తెలుగువారి జీవితకాలంలో మధుర జ్ఞాపకాలు నింపాయి. నేటి ఆధునిక యుగంలో ఆ ఆటలు ఆదరణ కోల్పోతున్నాయి. యువత వీటి ఊసెత్తడమే లేదు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు సెల్‌ఫోన్లతో కాలం గడిపేస్తున్నారు. వీరు ఈ క్రీడలను మరిచిపోయిన పరిస్థితి ఏర్పడుతున్న నేపథ్యంలో తెలుగు వారి వారసత్వాన్ని, సంస్కృతిని భావితరాలకు తెలియజేసేలా గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలు పేరుతో తొలిసారి పోటీలను నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ సిద్ధమవుతోదంఇ. నాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ మళ్లీ బాల్యంలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ క్రీడలను ఆడటానికి ఇదే చక్కని అవకాశం. విజేతలకు బహుమతులు అందిస్తారు.

క్రీడలు జరిగే ప్రదేశం: ఎన్టీఆర్ స్టేడియం, అనకాపల్లి
ఎప్పుడు : ఈనెల 12న ఉదయం 8 గంటలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో
మహిళలకు : తాడాట, తొక్కుడు బిళ్ల
పురుషులకు : ఏడు పెంకులాట, గాలి పటాలు ఎగరవేయడం
పురుషులు, మహిళలకు : కర్రసాము, తాడులాగుడు
అర్హులు: అన్ని వయసుల వారు
పాల్గొనాల్సింది: వ్యక్తిగతంగా లేదా బృందంగా
ఎవరిని సంప్రదించాలి: పూజారి శైలజ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి



క్రీడాపోటీలకు సిద్ధం చేసిన ఎన్టీఆర్ స్టేడియం

(c) eenadu

వర్తక సంఘం నుంచే రాజకీయ ప్రస్థానం

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న కొణతాల

అనకాపల్లి, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచి రాజకీయాలంటే ఆసక్తి ఉండేది కాదు. కళాశాలలో చదివే రోజుల్లోనూ విద్యార్థి సంఘ ఎన్నికలకు దూరంగా ఉండేవాడిని. వర్తక సంఘం వివాదంతో అప్పటి సంఘ కార్యదర్శిగా ఉన్న నేను అనుకోని విధంగా రాజకీయాల్లోకి వచ్చాను. నాకు రాజకీయ జన్మనిచ్చింది వర్తక సంఘమే' అని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం వర్తక సంఘం ఆధ్వర్యంలో పేదలకు రూ. 5 లక్షల విలువైన 4 వేల దుప్పట్లు, 400 చీరలు, కేజీ చొప్పున బియ్యం ఉచితంగా అందజేశారు. ప్రసూతి ఆసుపత్రి ఏర్పాటు చేసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఒకేచోట నిర్మిస్తామని తెలిపారు. వర్తకులు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన వర్తక సంఘం నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రసూతి ఆసుపత్రి, కళాశాల, ఉన్నత పాఠశాలను నెలకొల్పిందన్నారు. జిల్లాలో ఒకప్పుడు 1.4 లక్షల ఎకరాల్లో సాగయ్యే చెరకు నేడు నాలుగు వేల ఎకరాలకు పడిపోయిందన్నారు. జిల్లాలోని నాలుగు సహకార చక్కెర కర్మాగారాలు మూతపడ్డాయని.. మార్కెట్‌కు బెల్లం రాక తగ్గిపోయిందన్నారు. వర్తక సంఘాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ప్రసూతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కార్మికునికి సొంత ఇల్లు, పింఛను అందిస్తామన్నారు. వర్తక సంఘ కార్యదర్శి కొణతాల పెదబాబు మాట్లాడుతూ అనకాపల్లి ప్రసూతి ఆసుపత్రిని స్వాతంత్ర్యానికి ముందే ఏర్పాటు చేశారని.. ఇంతవరకు ఇక్కడ లక్ష మంది శిశువులు జన్మించారని పేర్కొన్నారు. వర్తక సంఘం అధ్యక్షులు తమ్మన రఘుబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసిరావు, బొడ్డేడ రాము తదితరులు పాల్గొన్నారు.

అసలు చెల్లిస్తే.. వడ్డీ మాఫీ

స్వయం ఉపాధి పొందిన లబ్ధిదారులకు చేయూత

అనకాపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ లబ్ధిదారులకు తీపి కబురు చెప్పింది. స్వయం ఉపాధి పథకంలో భాగంగా రుణాలు పొందిన ఎస్సీ లబ్ధిదారులకు వడ్డీ మాఫీ చేస్తూ కేంద్రం ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్‌ఎఫ్‌డీసీ), నేషనల్ షెడ్యూల్డ్ కులాల సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ) పథకాల్లో ఉమ్మడి జిల్లాల పరిధిలో గతంలో పలువురు ఎస్సీ లబ్ధిదారులు పలు యూనిట్ల ఏర్పాటుకు రుణాలు తీసుకున్నారు. ప్రస్తుతం వీరంతా తీసుకున్న రుణాలకు కొంత మేర వడ్డీలు చెల్లిస్తున్నారు. ఇకపై అసలు చెల్లిస్తే చాలు.. వడ్డీని పూర్తిగా మాఫీ చేసి తీసుకున్న యూనిట్లకు సంబంధించి ఇకపై ఎలాంటి రుణ ఇబ్బందులు లేకుండా పూర్తి క్లియరెన్స్ ధ్రువపత్రంతో సొంతం చేసుకోవచ్చు.

▼ ఉమ్మడి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధికి సంబంధించి కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, కిరాణా, టెంట్ హౌస్, బ్యూటీ పార్లర్, టిఫిన్, మెడికల్, చికెన్, జెరాక్స్ తదితర యూనిట్ల ద్వారా 539 మంది ఎస్సీ లబ్ధిదారులు దుకాణాల ఏర్పాటుకు రుణాలు తీసుకున్నారు. వీరిలో కొందరు రుణాలు చెల్లించగా మరో 281 మంది రుణాలు చెల్లించాలి. ఆర్థిక ఇబ్బందులతో వీరిలో కొందరు అరకొరగా రుణ వాయిదాలు కడుతుంటే మరి కొంత మంది అసలు కట్టడం లేదు. అసలు చెల్లిస్తే రుణ మాఫీ చేసి తీసుకున్న యూనిట్లకు సంబంధించి పూర్తి హక్కు లను కల్పించేలా ప్రభుత్వం ఇటీవల ఆదేశాలుజారీ చేసింది. రుణాలు పొందిన లబ్ధిదారుల జాబితాలను విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలోని ఎంపీడీవోలకు అందించనున్నారు. ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో లబ్ధిదారులతో ఎంపీడీవోలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పించిన రుణ వడ్డీమాఫీపై అవగాహన కల్పించి ఈ రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటారు.

మాంస దుకాణం ఏర్పాటు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారుడు

ఎన్ఎఫ్‌డీసీ పథకంలో లబ్ధి ఇలా రూ.లలో - ఎన్ఎఫ్‌కేఎఫ్‌డీసీలో..

సంవత్సరం	అసలు	వడ్డీ	లబ్ధిదారులు		అసలు	వడ్డీ
2015–16	35,81,457	7,12,039	41	12	5,33,429	1,80,116
2016–17	1,48,39,343	26,44,719	59	33	29,16,815	7,71,984
2017–18	2,04,87,993	29,97,945	51	14	5,95,510	1,55,977
2018–19	3,34,37,272	36,84,650	70	1	6,11,245	93,215

▼ వడ్డీ మాఫీ పొందాలంటే అసలు మొత్తం ఏప్రిల్ 30 లోగా విశాఖ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థకు చెల్లించాలి. అలా చెల్లించిన లబ్ధిదారులకు మాత్రమే వడ్డీ మాఫీ వర్తిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఎన్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల్లో స్వయం ఉపాధి యూనిట్లకు సంబంధించి 2015 నుంచి 2019 వరకు 281 మంది రుణాలు చెల్లించాల్సి ఉంది. వీరంతా రూ. 7.70 కోట్ల మేర రుణాలు పొందారు. వీరు రూ. కోటిపైనా వడ్డీ చెల్లించాల్సి ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి..

ఉమ్మడి జిల్లాలో రుణాలు పొందిన ఎస్సీ లబ్ధిదారులు ఏప్రిల్ 30లోగా అసలు చెల్లించాలి. గతంలో వీరందరికీ 45 శాతం రాయితీతో యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించాం. 281 మంది ఇంకా వడ్డీలు చెల్లించాలి. ఇకపై వీరు అసలు చెల్లిస్తే చాలు. వడ్డీని ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేస్తుంది. విశాఖ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థకు అసలు కట్టాలి. ఈమేరకు లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి వడ్డీ మాఫీపై అవగాహన కల్పిస్తాం.

– సత్యపద్మ, ఈడీ, ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ

పెద్దల కనుసన్నల్లో చెట్ల నరికివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెదమదిన రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అకేషియా కలపను అక్రమంగా నరికివేస్తున్నారు. సర్వే నంబరు 81లో సుమారు 40 ఎకరాల్లో సామాజిక అటవీ శాఖ అధికారులు గతంలో అకేషియా మొక్కలు నాటించారు. దీనిపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమచేసి గ్రామాభివృద్ధి కోసం వినియోగించాలి. గ్రామానికి చెందిన కొందరు పెద్దలు కూలీలతో చెట్లను నరికించి కాటాలకు తరలించి విక్రయిస్తున్నారు. బహిరంగ వేలం నిర్వహించకుండా కలపను నరికించి తరలించడంపై మాజీ సర్పంచి వియ్యపు అప్పారావు శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు లక్ష్మి ఆదేశాలతో పోలీసులు అక్కడకు చేరుకుని చెట్ల నరికివేతను అడ్డుకున్నారు. వేలం నిర్వహించి ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని ఫిర్యాదుదారు కోరారు.

పెదమదినలో చెట్లు నరుకుతున్న కూలీలు

ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తే చర్యలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే అదనంగా వసూలు చేస్తే ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అనకాపల్లి సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. పట్టణంలోని గ్రోమోర్, విజయలక్ష్మి, సత్యనారాయణ జనరల్ స్టోర్లను శనివారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతుల ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్లు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి వెంట ఉన్నారు.

నెల రోజుల్లో తప్పులు సరిచేయిస్తాం!

మునగపాక, న్యూస్‌టుడే: భూముల వివరాలు సక్రమంగా నమోదు అయినవారే పట్టాదారు పాసు పుస్తకాలను తీసుకోవాలని ఆర్డీఓ ఆయిషా సూచించారు. మూలపేటలో రైతులకు శనివారం పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. వీటిల్లో సర్వే నంబర్లు తప్పుగా ముద్రించినా, పూర్తిస్థాయిలో భూమి వివరాలు నమోదు కాకపోయినా, పేర్లు మార్పు పడినా పుస్తకాలు తీసుకోవద్దన్నారు. నెలరోజుల్లో సరిచేసి అందజేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అందజేసిన పాసుపుస్తకాలను రెవెన్యూ సిబ్బందికి అందజేసి కొత్త పుస్తకాలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మూలపేటలో పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న ఆర్డీఓ

EENADU e Classifieds

REAL ESTATE

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకి బిల్డింగ్స్ ఫ్లాట్లు ... [illegible] ☎ 99490 21122, 96764 91122.

GENERAL

రాజధానిలో రాయపూడి 9KM ... [illegible] 9052345356, 7993766619.

TOURS AND TRAVELS

శ్రీలంక్ 4/5 ... [illegible] ☎ 94901 19788

గుంటూరు సిటీలో ... [illegible] 93999 55545.

JOBS

Hyd సిటీలో ... [illegible] ☎ 9866262220

... [illegible] 9959617457, 7331144859.

ప్రముఖ Intl. ... [illegible] ☎ 7799797801.

ప్రముఖ మోటార్ ... [illegible] 9494837387.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల నాణ్యత లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనలు బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సిఫార్సులకు తావులేదు.. పనిచేసే వారికే పదవులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపాలో సిఫార్సులకు తావులేదని, పనిచేసే వారికే పదవులు దక్కుతాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలో 31 మంది ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పటికే ఆరుగురు మండల స్థాయిలో నామినేటెడ్ పదవులు దక్కాయన్నారు. మరో 50 మందికి త్వరలో పదవులు వస్తాయని తెలిపారు. కార్యకర్తకు తొలి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో రూ. 5.9 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించామన్నారు. ఇంత వరకు నియోజకవర్గంలో 19 మంది పార్టీ కార్యకర్తలు ప్రమాదాల్లో చనిపోయారన్నారు. వారిలో 15 కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున బీమా పరిహారం అందించామని చెప్పారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, మాజీ చైర్మన్ కాయల మురళి, పార్టీ మండల అధ్యక్షుడు కర్రి బాబి పాల్గొన్నారు.

అవార్డు అందిస్తున్న బత్తుల, పీలా

ఉపాధ్యాయుల సంక్షేమమే అజెండా

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ అజెండా అని ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు అన్నారు. పెదగుమ్మలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా పదో తరగతి విద్యార్థుల ప్రతిభా పరీక్ష, సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 336 మంది విద్యార్థులు పాల్గొని, టాలెంట్ టెస్టు రాశారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన తారకేష్‌కు రూ. ఐదు వేలు, రెండో స్థానంలో సాధించిన షణ్ముఖ ప్రియకు రూ. మూడు వేలు, మూడో స్థానంలో నిలిచిన పూర్ణేష్ కుమార్‌కు రూ.2 వేలు ఎమ్మెల్సీ అందజేశారు. పదో తరగతి విద్యార్థులంతా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, మండల అధ్యక్షుడు బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సంకల్పం'తో పరీక్షలకు సన్నద్ధం

రోలుగుంట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు 'సంకల్పం-2026' దోహదపడుతుందని ఇంటర్ బోర్డు అధికారి వినోద్‌బాబు చెప్పారు. రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో ఈ ఏడాది పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 13 వేలు, రెండో సంవత్సరం విద్యార్థులు 12,600 మంది సన్నద్ధమవుతున్నారు. గతేడాది 55 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది శత శాతం ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కసరత్తు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 21, 23 తేదీల్లో జరుగనున్న 'మానవ విలువలు, పర్యావరణ విద్య' పరీక్షలకు విద్యార్థులంతా విధిగా హాజరుకావాలని సూచించారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ అప్పలరాజు, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, ఎస్సై రామకృష్ణారావు, నాయకులు వెంకటరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వినోద్‌బాబు

భాజపా బీజేజీ రాంజీ కమిటీ కన్వీనర్‌గా వర్మ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి జీవనోపాధి పథకం (బీజీ రాంజీ) జిల్లా కమిటీని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, ఎంపీ సీఎం రమేశ్, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో నియమించారు. జిల్లా కన్వీనర్‌గా బి.వి.ఎస్.వర్మ, కో కన్వీనర్‌గా మేడిశెట్టి భాస్కరరావు, శరగడం శంకరరావు, ఎర్ర వెంకటరామారావు నియమించారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు నియామక పత్రాలు అందజేశారు.

జిల్లా కమిటీ సభ్యులు

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సుల కోసం వేచిఉన్న విద్యార్థులు

విద్యార్థుల ఇంటిబాట

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ప్రభుత్వం ఈ నెల 18 వరకు పండగ సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వసతిగృహాల్లో ఉంటూ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు సొంతూళ్లకు పయనమయ్యారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ శనివారం ప్రయాణికులతోపాటు విద్యార్థులతో రద్దీగా కనిపించింది. ఇళ్లకు పయనమైన వారంతా బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. పాడేరు వైపు వెళ్లే జీపులు రద్దీగా మారాయి. విద్యార్థులు జీపుల్లో కిక్కిరిసి వెళ్లారు. కొంతమంది విద్యార్థులు వెనుక వేలాడుతూ వెళ్లడం కనిపించింది.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

నర్సీపట్నం అర్బన్, చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండో రోజు శనివారం రాత్రి కబడ్డీ పోటీలు కోలాహలంగా సాగాయి. ఎనిమిది జట్లు తలపడ్డాయి. ఆదివారం ఫైనల్స్ జరుగుతున్నాయి. పాయకరావుపేట జనసేన నాయకుడు గెడ్డం బుజ్జి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులనుద్దేశించి ప్రసంగించారు. అప్పన దొరబాబు, అడ్డపల్లి గణేష్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు. చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజంలో అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. సాకేత్ ఫౌండేషన్, క్రీడా భారతి సంస్థ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 30 జట్లు హాజరయ్యాయి. విజేతలకు ఆదివారం బహుమతి ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

పెదబొడ్డేపల్లి-ఏఎస్ఆర్ జట్ల మధ్య పోటీ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆఫీసు ఫోన్ నెం.: 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర : రూ.23,32,000/-	ధరావత్తు : రూ.2,33,200/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 12-02-2026	సమయం : ఉ॥ 11.00 గం||ల నుండి సా॥ 04.00 గం||ల వరకు	

[illegible]

ఇ-వేలం అమ్మకం నిబంధనలు: [illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... https://baanknet.com ... support.baanknet@psballiance.com ... [illegible]

తేదీ:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆటో ఎక్కి దిగేలోగా నగదు మాయం

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణికురాలి నుంచి కొట్టేసిన నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం సీఐ రేవతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం వల్సంపేటకు చెందిన లక్ష్మి గొలుగొండ మండలం ఎ.ఎల్.పురం ఇండియన్ బ్యాంకులో ఈనెల 5న రూ. 50 వేలు విత్‌డ్రా చేశారు. నగదును బ్యాగులో పెట్టుకుని మంచినీరు తాగి ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచిచూస్తే అందులో నగదు కనిపించకపోవడంతో కృష్ణదేవిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు శరభన్నపాలెంలో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా సంచరించడం గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుల నుంచి రూ. 50 వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. వీరిద్దరూ పాత నేరస్థులని, తాడేపల్లిగూడెంకు చెందిన కుంబం నాగమణి, యెరసాని దేవిగా పేర్కొన్నారు. వీరిపై గాజువాక, తాడేపల్లిగూడెం, భద్రాచలం పోలీసు స్టేషన్లలో కేసులున్నాయన్నారు. నిందితులను నర్సీపట్నం కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. ఎస్సై రుషికేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రేవతమ్మ

డిజిటల్ అరెస్టు పేరిట రూ.1.6 కోట్ల స్వాహా

విశాఖపట్నం, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరిట రూ.1.60 కోట్లు కొట్టేసిన కేసులో మరో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు శనివారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలిలా ఉన్నాయి. హవాలా లావాదేవీలకు సంబంధించి మీపై కేసు నమోదు చేసి అరెస్టు చేసేందుకు వస్తున్నామని రుషికొండ ప్రాంతానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి సీతారామాంజనేయులు (77)కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. తమకు సహకరిస్తే కేసులో పేరు తొలగిస్తామని భరోసా కల్పించారు. దీంతో రూ.1.60 కోట్లు నిందితుడు చెప్పినట్లు అతని బ్యాంకు ఖాతాలోకి జమ చేశాడు. మరింత నగదు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు మోసపోయినట్లు తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కరీంనగర్ జిల్లాకు చెందిన నిందితుడు రాపెల్లి అభినవ్‌గా గుర్తించారు. ఈ మేరకు నిందితుడు అదే జిల్లాలోని రామగుండంలో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. అతడి వద్దనున్న దస్త్రాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా తాజాగా మరొకర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సైబర్ క్రైం పోలీసులు పేర్కొన్నారు.

పెట్రోల్ పోసుకుని వివాహిత ఆత్మహత్య

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలోని ఎర్రవరంలో శనివారం మేడిశెట్టి రాధిక (40) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానిక పట్టణ ఎస్సై సావిత్రి కథనం ప్రకారం.. భర్త, ఇద్దరు ఆడపిల్లలతో ఎర్రవరంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న ఈమె తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఉదయం ఇంటి తలుపులకు బయట గడియ పెట్టి మేడపైకి వెళ్లి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి మేడిశెట్టి బాబూరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడకలో అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందడంపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి సీఐ సీహెచ్. నర్సింగరావు, ఎస్సై సుధాకరరావు శనివారం తెలిపారు. ఇంటి నిర్మాణం విషయమై తలెత్తిన వివాదంతో ఈ గ్రామానికి చెందిన ఎరిపల్లి నూకరాజును సోదరి కొర్లమ్మ రాయితో గుండెపై దాడిచేసింది. దీంతో ఆయన అస్వస్థతకు గురై మృతి చెందాడని భార్య దుర్గమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

లారీ ఢీకొని ఒకరి దుర్మరణం

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై నక్కపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అప్పలపాయకరావుపేటకు చెందిన షేక్ గౌస్(40) ఉపమాక రోడ్డు కూడలిలో శుక్రవారం రాత్రి రోడ్డు దాటుతుండగా, తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇతడిని పోలీసులు నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ప్రాథమికి చికిత్స తర్వాత తునికి పంపించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్త అర్ధరాత్రి దాటిన తర్వాత కాకినాడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృత్యువాత పడ్డాడు. ప్రమాదంపై సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లారీ, వ్యాను ఢీ: డ్రైవర్ ..

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం ఉద్దండపురం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ డ్రైవరు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. హైవే నిర్వహణకు చెందిన ట్యాంకరు లారీతో ఉద్దండపురం వద్ద జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలకు నీరు పెడుతుండగా.. తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న వ్యాను నేరుగా వచ్చి దీన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీర్జాపూర్‌కు చెందిన వ్యాను డ్రైవర్ సురేంద్ర (37) వాహనం క్యాబిన్‌లో నలిగిపోయి దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదంపై సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహాన్ని బయటకు తీసేందుకు యత్నిస్తున్న హైవే సిబ్బంది

నౌకాదళం ఆపరేషన్లపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన హైకమాండు కోర్సు-54 అభ్యర్థులు నాలుగు రోజుల టూర్ నేపథ్యంలో ఈస్టర్న్ నేవల్‌కమాండుని సందర్శించినట్టు నేవీ వర్గాలు తెలిపాయి. ఈ కోర్సులో 50 మంది (అధికారులు) అభ్యర్థులకు లెఫ్టినెంట్ జనరల్ హర్‌జీత్‌సింగ్ సాహి నేతృత్వం వహించినట్టు పేర్కొన్నాయి. జాతి భద్రతలో నౌకాదళం చేపడుతున్న ఆపరేషన్లు, బాధ్యతల నిర్వహణ సామర్థ్యంపై క్షుణ్ణంగా అవగాహన కల్పించేందుకు ఈ 'ఇండస్ట్రియల్ టూర్' కొనసాగినట్టు వెల్లడించాయి.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 అరకులోయ: 63034 86346 చింతపల్లి: 94404 07658

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలోని సీపీహెచ్ పాఠశాల నివాసగృహాల వద్ద తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. ఇబ్బందులు పడుతున్నాం. – సంజీవరావు, అరకులోయ

✓: బోరుకు మరమ్మతులు చేయిస్తాం. – లవరాజు, ఎంపీడీవో, అరకులోయ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ కూడలి నుంచి గస్పెడ గ్రామానికి వెళ్లే రహదారి ఛిద్రమైంది. రోడ్డు రాళ్లతేలి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. – సూర్యనారాయణ, స్థానికుడు

✓: రహదారిని పరిశీలిస్తాం. మరమ్మతులకు చర్యలు చేపడతాం. – రాముడు, ఏఈ, గి.సం.శా, ముంచంగిపుట్టు

లక్ష్మీపేట పంచాయతీ అల్లంపుట్టులో ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయి. – కర్రన్న, అల్లంపుట్టు ✓: పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే పనులు చేస్తాం. – కృష్ణమూర్తి, ఎంఈవో, పెదబయలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: కంఠారం పీహెచ్‌సీ సమీప విద్యుత్తు స్తంభం ఒకవైపు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. దీన్ని తొలగించాలి. – స్థానికులు, కంఠారం ✓: ఒరిగిన విద్యుత్తు స్తంభాన్ని సరిచేయిస్తాం. – నాగేశ్వరరావు, విద్యుత్తు ఏఈ

నూతన విధానం.. ఉపయోగకరం!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకం నూతన విధానం.. ఉపాధి భద్రతకు ఎంతో ఉపయోగకరంగా మారింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని.. వీబీజీ రామ్ జీగా పేరుమార్చి అమలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అధికారులు గ్రామసభలు నిర్వహించి ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. శ్రామికులకు స్థిరమైన జీవనోపాధితో పాటు వేతనాలకు భద్రత లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.

★ ప్రస్తుతం శ్రామికుల కుటుంబాలకు గరిష్ఠంగా వంద నుంచి 150 పని దినాలు కల్పిస్తున్నారు. వారికి పనిదినానికి ప్రస్తుతం రూ. 307 అందుతోంది. కొత్తచట్టం ప్రకారం పనిదినాలు అదనంగా కల్పించడం వల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ.7,657 లబ్ధి చేకూరే అవకాశం కలిగింది. నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు ఇందులో చేపడతారు.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

నేరుగా ఖాతాలోకి..

గతంలో నరేగాలో నిరుద్యోగ భృతి పొందడానికి అవకాశం ఉన్నా.. షరతులు, సాంకేతిక కారణాలతో ఎవరికీ దక్కలేదు. కొత్త చట్టంలో నిబంధనలు సడలించారు. ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భృతి వారి ఖాతాలోకి నేరుగా చేరుతుంది. కొత్త చట్టంలో వేతన చెల్లింపు ఆలస్యమైతే అందుకు పరిహారం కూడా చెల్లించాల్సి ఉంటుంది.

ప్రజలకు వివరిస్తున్నాం..

ఉపాధి పనుల కారణంగా కూలీలు వ్యవసాయ పనులకు రావడం మానేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఫలితంగా రైతులు కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నూతన విధానం ప్రకారం వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు పనులు నిలుపుతారు. గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి నూతన విధానాలు ప్రజలకు వివరిస్తున్నాం.

– లాలం సీతయ్య, ఏపీడీ, చింతపల్లి

జిల్లాలో వివరాలిలా...
వేతనదారులు: 3,30,000 మంది
జాబ్‌కార్డులు: 1,80,000

చింతపల్లిలో రగ్గులు విక్రయిస్తున్న వ్యాపారులు

ఉన్ని దుస్తులకు డిమాండ్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది మన్యంలో చలి విపరీతంగా పెరిగింది. జనవరి నెలలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఉదయం పదిన్నర గంటలైనా సూర్యుడు కనిపించడంలేదు. అంతా స్వెటర్లు, రగ్గులు, మంకీ క్యాప్‌లతో రోజువారీ పనులు చేస్తున్నారు. పాడేరు, అరకులోయ, చింతపల్లి మేజర్ పంచాయతీల్లో రాజస్థాన్‌కు చెందిన వ్యాపారులు రగ్గులు, స్వెటర్లు రహదారి పక్కన విక్రయిస్తున్నారు. ఈ ఏడాది వీటికి డిమాండ్ పెరిగింది. ఈ నెల 7న తేదీన 6 డిగ్రీలు, 8న 5 డిగ్రీలు, 9న 4.5 డిగ్రీలు, 10న 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

దారంతా మంచు.. మలుపుల్లో ముప్పు!

మన్యంలో ఘాట్‌రోడ్డు ప్రయాణం భయాందోళనకు గురిచేస్తోంది. మలుపుల్లో తుప్పలు, దట్టంగా కమ్ముకున్న మంచుతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

కిలగాడ ఘాట్‌రోడ్డు మలుపులో కమ్ముకున్న మంచు, పెరిగిన తుప్పలు

ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. పెదబయలు నుంచి ముంచంగిపుట్టు మీదుగా జోలాపుట్టు, డుడుమ వరకు ఉన్న 40 కి.మీ.ల రహదారిలో కిలగాడ, అడుగులపుట్టు, గుమ్మసాలి, బొండ్రుగుడ మలుపులు ఉన్నాయి. కిలగాడ సమీప మలుపుల వద్ద తుప్పలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. పగలు పది గంటలైనా మంచు వీడక వాహనదారులు అవస్థలకు గురవుతున్నారు. మలుపుల్లో తుప్పలు తొలగించాలని, రేడియం స్టిక్కర్లు ఉన్న బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

స్వా'గతి' ద్వారం ఇంతేనా?



అందాలొలికే అరకులోయను సందర్శించే పర్యాటకులకు ఆహ్వానం పలికేందుకు ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం కళావిహీనంగా మారింది. పదేళ్ల క్రితం అరకు ఉత్సవాల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేశారు. తర్వాత పట్టించుకోకుండా వదిలేశారు. ఈ నెలాఖరులో అరకు ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమయానికైనా దీన్ని సుందరంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

హెల్త్ క్లినిక్ ప్రారంభమెప్పుడో?

బకులూరు గ్రామంలో వైకాపా ప్రభుత్వ హయాంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం చేపట్టారు. తలుపులు, కిటికీలకు డోర్‌లు అమర్చలేదు. భవన ప్రధాన తలుపు నాణ్యమైనది ఏర్పాటు చేయలేదు. ఫలితంగా రెండేళ్లుగా భవనం ప్రారంభానికి నోచుకోలేదు. కొద్దిపాటి పనులు పూర్తిచేసి భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

ఆశ్రమంలో అదనపు భవనం

పునాది వేసేందుకు మట్టి తవ్వుతున్న పొక్లెయిన్

విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. కొమ్మిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు భవన నిర్మాణానికి రూ.2.75 కోట్లు నిధులు మంజూరు చేసింది. జీవీటీ టెండర్ పూర్తికావడంతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. జీప్లస్ ఒన్ భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

అవీ ఇవీ

రహదారి నిర్మించరూ..

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బొంజంగి గ్రామంలో తాగునీరు, రహదారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని భాజపా మాజీ మండలాధ్యక్షుడు ఎస్.సతీష్ పడాల్, స్థానికులు కోరారు. సాడేకు నుంచి బొంజంగి వరకు రహదారి నిర్మించాలని విన్నవించారు. భాజపా నాయకులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో శనివారం ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు గస్తీ నిర్వహించారు. ఎస్సై నాని ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఆటోలు, ఇతర వాహనాలు అస్తవ్యస్తంగా నిలపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. సుజనకోట, రూఢకోట, జోలాపుట్టు, పాడేరు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

డిపో మార్పుతో ఇబ్బందులు

అనంతగిరి, న్యూస్‌టుడే: తమ డిపోను మార్చడంతో రేషన్ సరకులు తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని పెదకోట పంచాయతీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో సుమారు 100కు పైగా రేషన్‌కార్డులు ఉండగా.. వీటిని ఇటీవల రేగులపాలెం డిపోకు మార్చారని, దీంతో సరకులు తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో డిపోను మార్చడం తగదన్నారు. కొత్త డిపోకు వెళ్లేందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తోందన్నారు.

విద్యుత్తు లైన్లలో మంటలు

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ పంచాయతీ పెద్ద గంగవరంలో శనివారం విద్యుత్తు లైన్లలో మంటలు ఎగిసిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్పందించిన ట్రాన్స్‌కో సిబ్బంది మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. పెద్ద గంగవరంలో ఎల్టీ లైన్ల మధ్యనున్న ఫేస్, న్యూట్రల్ విద్యుత్తు తీగలు కలిసిపోవడంతో మంటలు ఎగిసిపడ్డాయి.

ప్లాస్టిక్ రహిత గ్రామాలే ధ్యేయం

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత పంచాయతీగా టోకూరును తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచి మోస్య అన్నారు. ములియగుడ, బగ్మార్‌వలస గ్రామాల్లో రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను శనివారం పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు విసిరేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దీనివల్ల అనర్థాలపై పంచాయతీ సిబ్బందితో గ్రామాల్లో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పాలిథిన్ నిషేధానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

పాస్టిక్ వ్యర్థాల తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచి మోస్య

సంతల్లో సంక్రాంతి శోభ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో శనివారం జరిగిన సంతలో సంక్రాంతి సందడి కనిపించింది. పండగ ముందు సంత కావడంతో జనాలతో కిక్కిరిసింది. వస్త్ర దుకాణాలు కిక్కిరిశాయి. గాజుల దుకాణాల వద్ద మహిళలతో సందడి నెలకొంది. ఇత్తడి, అల్యూమినియం పాత్రలకు డిమాండ్ ఏర్పడింది. నాటుకోళ్లకు గిరాకీ పెరిగింది. కోడిపుంజు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ధర పలికింది.

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట వారపు సంత కిక్కిరిసింది. దుస్తులు, పిండి వంటల సరకులు కొనుగోలు చేసేందుకు అధికంగా వచ్చారు. కోళ్ల అమ్మకాలు భారీగా సాగాయి. సంతకు అధికంగా ప్రజలు రావటంతో జేబు దొంగలు చోరీలకు పాల్పడ్డారు.

కిటకిటలాడిన హుకుంపేట వారపు సంత

ముంచంగిపుట్టు సంతలో గాజుల విక్రయాలు

ఆగుతూ.. సాగుతూ!

పెదబయలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానానికి ప్రహరీ నిర్మాణ పనులు గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీపథకం నిధులతో ప్రారంభించారు. అప్పటినుంచి పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొన్నిచోట్ల ప్లాస్టరింగ్ పనులు పూర్తికాలేదు. ఇంకా 30 శాతం పనులు మిగిలి ఉన్నాయి. మైదానంలోకి పశువులు, ఇతర మూగజీవాలు చేరి అధ్వానంగా మారుస్తున్నాయి. వైకాపా హయాంలో ఐదేళ్లు దీన్ని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరుచేసి. . పనులు పూర్తిచేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

అన్నదాతల్లో ఆందోళన

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి, రాగి, సామ పంటల నూర్పుళ్లు 90 శాతం పూర్తయినప్పటికీ.. రాజ్‌మా చిక్కుళ్లు, వలిసెలు తదితర పంటల కోతలు పూర్తి చేసి.. కల్లాల్లో కుప్పలుగా వేశారు. ముంచంగిపుట్టు మండలంలోని మాకవరం, దోడిపుట్టు, జోలాపుట్టు, బరడ, కిలగాడ, దారెల, బంగారుమెట్ట, కుమడ ప్రాంతాల్లో రైతులు కల్లాల్లో ఉంచిన వలిసెలు, రాగి పంటల నూర్పులను వేగవంతం చేశారు. సంక్రాంతి పండగ అనంతరం నూర్చేందుకు ఉంచిన పంటలను ముందుగా ఇళ్లకు తరలించేందుకు అవస్థలు పడుతున్నారు. అకాల వర్షం కురిస్తే పసుపు, పిప్పళ్ల పంటలకు నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

మొంజాపుట్టులో ఎగరబోత పనులు

జూదాలు నిర్వహిస్తే చర్యలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో సంక్రాంతి సందర్భంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్‌మిశ్రా హెచ్చరించారు. స్థానిక సీఐ వినోద్‌బాబుతో కలిసి శనివారం ఏఎస్పీ మాట్లాడారు. గ్రామాల్లో జూదం, కోడి పందేలు, చిత్తులాట నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెడతామని పేర్కొన్నారు. చింతపల్లి, అన్నవరం ఎస్సైలు వీరబాబు, సాయిరామ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ నవజ్యోత్‌మిశ్రా, చిత్రంలో సీఐ, ఎస్సై

కొయ్యూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక నిఘాతోపాటు గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. బంధువులతో పండగను సంతోషంగా జరుపుకోవాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

పొరుగుసేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీలో పనిచేస్తున్న పొరుగుసేవల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఒప్పంద కార్మికుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసీరాం కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఆర్టీసీ ఒప్పంద కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌తో కలిసి ఆర్టీసీ విజయనగరం రీజియన్ ఛైర్మన్ దొన్నుదొరకు అరకులోయలో వినతిపత్రం అందజేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, డేటాఎంట్రీ ఆపరేటర్లకు రూ.25 వేల వేతనం, మహిళా ఉద్యోగులకు 180 మెటర్నటీ సెలవులు, శ్రామికులకు సెమీస్కిల్డ్ అమలు తదితర అంశాలను పరిశీలించాలని విన్నవించారు.

దొన్నుదొరకు వినతిపత్రం అందజేస్తున్న ఆర్టీసీ ఒప్పంద ఉద్యోగుల సంఘ నాయకులు

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అల్లూరి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం పాడేరులో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా కొండపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కరుణకుమార్, కోశాధికారిగా బి.గంగరాజు, సహాయ కార్యదర్శిగా సీదేరి నారాయణరావు, జిల్లా సంఘటన మంత్రిగా అప్పారావు, జిల్లా సహాయ అధ్యక్షులుగా సాగెని సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిల్లో అప్పలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

పార్టీ బలోపేతానికి కృషి

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు, అరకులోయ నియోజకవర్గాల్లో వైకాపా బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. పాడేరులో శనివారం వైకాపా శ్రేణులతో నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ముందుగా మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు సుబ్రహ్మణ్యం శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, ప్రధాన కార్యదర్శి కోటిబాబు.. ఎమ్మెల్సీకి అమ్మవారి చిత్రపటం బహూకరించి సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. త్వరలో పంచాయతీలవారీగా కొత్త ఇన్‌ఛార్జులను నియమిస్తామన్నారు. ఎంపీ తనూజారాణి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సుభద్ర, ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరాజు, మత్స్యలింగం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, వేదికపై ఎంపీ, ఎమ్మెల్సీ తదితరులు

విద్యుత్తు రంగంలో అనేక సంస్కరణలు

పాడేరు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్తు వ్యవస్థను గాడిన పెట్టి.. ప్రజలకు ఊరటనిచ్చేలా అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో తొమ్మిదిసార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి.. ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. అనంతగిరి మండల తెదేపా అధ్యక్షులు బుజ్జిబాబు, సర్పంచులు వెంకటరామణరాజు, పాండు రంగస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు త్రినాథ్, రవీంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, చిత్రంలో తెదేపా నాయకులు

గిరి గ్రామాల్లో రగ్గుల పంపిణీ

అనంతగిరి గ్రామీణం న్యూస్‌టుడే: అనంతగిరి పంచాయతీ నందిగుమ్మి, తేనేపుట్టు, తలారిపాడు, మద్దిగరువు, రేగం గ్రామాల్లో అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో రగ్గులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు చేతులమీదుగా వీటిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులు ప్రభాకరరావు, కాంతారావు సహకారంతో రగ్గులు అందజేసినట్లు తెలిపారు. టోకూరు సర్పంచి కిల్లో మోస్యా, పాంగి అర్జున్, ఆనంద్, రాంబాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ చేస్తున్న గంగరాజు

విద్యార్థులకు వితరణ

సీలేరు, న్యూస్‌టుడే: కుంకుమపూడిలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. గూడెం కొత్తవీధికి చెందిన పసుపులేటి నూకాలమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుంకుంపూడి గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

పోటీలతో ప్రతిభ వెలుగులోకి..

సీలేరు, న్యూస్‌టుడే: క్రీడాకారులు.. క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలని గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ పేర్కొన్నారు. అసరాడలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో పోటీలు జరిగేలా నిర్వాహకులకు సహకరించాలని పేర్కొన్నారు. శనివారం దేవరాపల్లి, సంకాడ కొత్తూరు మధ్య మ్యాచ్ జరగ్గా.. సంకాడ కొత్తూరు జట్టు విజయం సాధించింది.

క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎస్సై సురేష్

వేతనాలు చెల్లించక ఇబ్బందులు

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. చింతపల్లి మండలం చెరకుంపాకలు గ్రామంలో శనివారం భోజన పథకం కార్మికులతో సమావేశమయ్యారు. రోజుకు కేవలం రూ.66తో నెలలో 26 రోజుల పాటు కార్మికులతో పనిచేయించుకోవడం దారుణమన్నారు. అరకొర వేతనం కూడా సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలపై త్వరలో చలో కలెక్టరేట్ చేపడతామన్నారు. భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, సంఘం నాయకులు పార్వతి, జ్యోతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

కలిసి పనిచేద్దాం.. విజయం సాధిద్దాం

కొయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కూటమి నేతలు, కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఇటీవల పదవులు పొందిన చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఊర్మిళ, కొయ్యూరు, చింతపల్లి పీఏసీఎస్‌ల ఛైర్మన్లు సాంబశివరావు, అబ్బాయినాయుడు, డైరెక్టర్లు రాజేశ్వరి, సాంబమూర్తి, వరలక్ష్మి, కె.జోగారావు, ఆర్.చంద్రరావులను శనివారం కొయ్యూరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి టి.దొరబాబు ఆధ్వర్యంలో సన్మానించారు. నేతలు మాట్లాడుతూ.. కష్టపడినవారందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. చింతపల్లి మండల తెదేపా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, రాజేంద్రపాలెం సర్పంచి సింహాచలం, భాజపా నేత చక్రరావు, కూటమి నేతలు రమాదేవి, కీర్తికుమార్, జోగేంద్ర, రాజుబాబు, చంద్రరావు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు పొందినవారిని సత్కరిస్తున్న నేతలు

పనుల్లో నాణ్యత లోపిస్తే సహించం

సీలేరు, న్యూస్‌టుడే: డొంకరాయి పవర్ కెనాల్‌లో జరుగుతున్న అత్యవసర పనులను ఏపీజెన్‌కో సంచాలకుడు (జలవిద్యుత్కేంద్రాలు) సుజయ్‌కుమార్ శనివారం పరిశీలించారు. డొంకరాయి నుంచి పొల్లూరు వరకూ 16 కిలోమీటర్ల పొడవైన పవర్ కెనాల్‌లో రీచ్-1లో రూ. 70 లక్షల అంచనా వ్యయంతో అత్యవసర మరమ్మతులు పనులు ఇటీవల ప్రారంభించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు తీసుకుంటామని సంచాలకుడు హెచ్చరించారు. అనంతరం డొంకరాయి జలాశయం, జలవిద్యుత్కేంద్రాన్ని పరిశీలించారు. ముఖ్య ఇంజినీర్లు రాజారావు, రవీంద్రరెడ్డి, ఎస్ఈలు జకీర్ హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, ఈఈలు నాగశ్రీనివాసరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

అధికారులతో కలిసి పవర్ కెనాల్ పనులు పరిశీలిస్తున్న సంచాలకుడు సుజయ్‌కుమార్

(c) eenadu

సాధారణ రోగిలా వచ్చి..
ఆసుపత్రి అంతటా కలియతిరిగి..

ఫీవర్ ఆసుపత్రిలో సౌరభ్‌గౌర్ తనిఖీలు

ఈనాడు, అమరావతి: గుంటూరు నగరంలోని అమరావతిరోడ్డులో గల ఛాతీ, సాంక్రమిక వ్యాధుల నివారణ ఆసుపత్రి (ఫీవర్ ఆసుపత్రి)లో శనివారం వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ సాధారణ రోగిలా ఆయన ఓపీలో టోకెన్ తీసుకుని.. వైద్య పరీక్షలు, ఔషధశాల, ప్రయోగశాలల వద్ద పరిస్థితులు పరిశీలించారు. అక్కడి నుంచి గుంటూరు జీజీహెచ్‌కు రావాల్సి ఉన్నా.. సమయం సరిపోలేదు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తనిఖీలు చేశారు. నెల రోజుల క్రితం జీజీహెచ్‌లో ఇదే తరహాలో ఆకస్మిక తనిఖీలు చేసిన విషయం విదితమే. అధికారులకు సమాచారం లేకుండా.. అనేక విభాగాలను పరిశీలించి అనంతరం తీసుకురావాల్సిన మార్పులపై సూచనలు చేశారు. కాగితరహిత పాలన దిశగా ఆసుపత్రుల్లో మార్పులు తెచ్చేందుకు సెంట్రల్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటుకు సంకల్పించిన నేపథ్యంలో ఆయన తనిఖీలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తోన్న సౌరభ్‌గౌర్

48 గంటల నిర్విరామ కాంక్రీట్ పనులకు శ్రీకారం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మిస్తోన్న హైకోర్టు ఐకానిక్ భవన సముదాయాల పనుల్లో భాగంగా బ్లాక్-3లో కాంక్రీట్ పనులు జరుగుతున్నాయి. 48 గంటల పాటు నిర్విరామంగా జరిగే పోరింగ్ పనులను సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్. గోపాలకృష్ణారెడ్డితో కలిసి శనివారం పూజలు చేసి ప్రారంభించారు. సూపర్ బ్లాక్-ఎఫ్‌లో 42.36 ఎకరాల్లో 20,32,000 చదరపు అడుగులబిల్టప్ ఏరియాలో బేస్‌మెంట్+గ్రౌండ్+7 ఫ్లోర్లతో హైకోర్టు నిర్మాణం జరగనుందని కమిషనర్ తెలిపారు. సీఆర్డీఏ హౌసింగ్, బిల్డింగ్స్ విభాగం చీఫ్ ఇంజినీర్ భాస్కర్, కమ్యూనికేషన్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్, దక్షిణాసియా ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఛార్జి ఎం.సిద్ధార్థ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

ఇది మీ బ్రాండ్

- ప్యాకింగ్.. మార్కెటింగ్‌లో రాటుదేలేలా...
- సరస్ వేదికగా మహిళలకు ప్రత్యేక శిక్షణ

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్న నిపుణుడు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉత్పత్తిలో నాణ్యత పాటించడం.. బ్రాండింగ్.. ప్యాకింగ్.. మార్కెటింగ్.. బ్యాంకు రుణాలు.. విక్రయాలకు అనుసరించాల్సిన వ్యూహాలపై సరస్ జాతీయ మేళాలో మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 7 నుంచి మొదలైన శిక్షణ 18 వరకు కొనసాగుతుంది. రోజుకో అంశం ఎంపిక చేసి.. ప్రత్యేక రిసోర్సుపర్సన్లు అవగాహన కలిగిస్తున్నారు. కొన్ని ఉత్పత్తుల తయారీపై పట్టు సాధించేలా ప్రత్యక్షంగా చేసి చూపించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా సరస్-2026 ఉత్పత్తుల విక్రయాలకే పరిమితం కాకుండా.. మహిళాభ్యున్నతికి బాటలు వేస్తోంది.

ఒక్కో అంశంపై....

- నిత్యం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెండు బృందాలకు ఒక్కో అంశంపై శిక్షణ ఇస్తున్నారు.
- ఆయా దుకాణాల నిర్వాహకులతో పాటు ప్రతిరోజూ ఒక మండలం నుంచి పొదుపు సంఘాల మహిళలను తీసుకొస్తున్నారు.
- బ్యాంకు అధికారులు, ఉద్యాన, ఆహార భద్రత, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, డీఐసీ, కేవీఐసీ, కవీఐబీ, రతన్‌టాటా ఇన్నోవేటివ్ హబ్ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీ తెలుసుకుంటున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

అదనపు ఆదాయానికి బాట

ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకింగ్, ధ్రువీకరణ, ఆన్‌లైన్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. ఇందుకోసం కొన్ని కార్యక్రమాలు రూపొందించాం. మహిళలు ఆర్థికంగా మరింత లబ్ధి పొందేందుకు ఇవి ఉపయోగపడతాయి. **- సరళ, ఏడీ, వ్యవసాయేతర విభాగం, సెర్ప్**

నైపుణ్య అంశాలపై... పొదుపు సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా మారడానికి యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. సృజనాత్మకంగా మార్కెటింగ్ చేయడం, వ్యాపారానికి అనువైన ప్రాంతాల ఎంపిక గురించి ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ సందీప్‌బాబు, శిక్షకులు రాజశేఖర్, శ్రీహరి వివరించారు. ● ఉద్యానశాఖ నుంచి పీఎంఎఫ్ఎంఈ ద్వారా రుణాలు పొంది. మునగాకు పొడి, సిరి ధాన్యాల ఉత్పత్తులు, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహిస్తున్న వారితో స్టాళ్లు ఏర్పాటు చేశారు.
● పోస్టల్‌శాఖ స్టాల్‌లో మై స్టాంప్‌ను అక్కడే తయారు చేసి ఇస్తున్నారు. రూ.300 చెల్లించి పేరు చెబితే... రూ.5 విలువైన 12 పోస్టల్ స్టాంపులు సిద్ధం చేసి ఇస్తున్నారు.

కాఫీ రుచి చూస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పెరుగుతున్న తాకిడి.. సరస్ జాతీయ మేళాకు సందర్శకుల తాకిడి బాగా పెరుగుతోంది. శనివారం సెలవు రోజు కావడంతో వేలాది కుటుంబాలు తరలి వచ్చాయి. తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు స్టాళ్లను పరిశీలించారు. కాఫీ రుచి చూసిన రామాంజనేయులు నిర్వాహకులను అభినందించారు. బొటిక్ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన ధ్రువపత్రాలు అందజేశారు.

మిర్చి విక్రయాల్లో రికార్డు

1.57 కోట్ల బస్తాలకు పైగా అమ్మకాలు
రూ.74 కోట్లకు పైగా ఆదాయం

మిర్చియార్డు, న్యూస్‌టుడే

గడిచిన ఏడాదిలో రికార్డు స్థాయిలో మిర్చి క్రయవిక్రయాలు జరిగాయి. మొత్తం 12 నెలల్లో 1.57 కోట్లకు పైగా బస్తాలు అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే.. సుమారు ఐదారు లక్షల బస్తాలు ఎక్కువ. దేశ, విదేశాలకు సైతం ఈసారి ఎక్కువగా ఎగుమతి చేశారు. రూ.74 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. మిర్చి సీజన్‌గా పరిగణించే జనవరి నుంచి మే వరకే అధికంగా మిర్చి క్రయవిక్రయాలు జరిగాయి. సీజన్‌లో 99.77 లక్షలకు పైగా మిర్చి బస్తాలు అమ్ముడవగా... రూ.42.16 కోట్ల వరకు మార్కెట్ కమిటీకి సెస్సు రూపంలో ఆదాయం వచ్చింది. జూన్ నుంచి డిసెంబరు వరకు 58.21 లక్షల పైగా మిర్చి బస్తాలు విక్రయాలు జరగ్గా రూ.32.42 కోట్ల వరకు ఆదాయం సమకూరింది.

గత ఏడాదిలో యార్డుకొచ్చిన బస్తాలు, ఆదాయం వివరాలిలా..

నెల	వచ్చిన బస్తాలు	మార్కెట్ ఫీజు (రూ.కోట్లలో)
జనవరి	15,68,517	4.43
ఫిబ్రవరి	24,45,157	7.35
మార్చి	25,79,355	12.2
ఏప్రిల్	26,60,618	7.15
మే	7,24,258	11.19
జూన్	7,26,890	5.83
జులై	10,26,028	5.64
ఆగస్టు	8,78,593	4.18
సెప్టెంబరు	7,53,293	4.12
అక్టోబరు	5,85,669	4.76
నవంబరు	8,73,519	3.92
డిసెంబరు	9,77,970	3.94

రైళ్లు ఫుల్.. బస్సుల్లో సీట్లు నిల్

- సెలవుల తాకిడికి దొరకని టికెట్లు
- అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినా తగ్గని రద్దీ

ఈనాడు – అమరావతి

రైళ్లలో ఖాళీ లేదు.. బస్సుల్లో టికెట్లు దొరకడం లేదు.. సంక్రాంతి నేపథ్యంలో ప్రతీ చోటా ఇదే పరిస్థితి. అధికారులు అదనపు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నా.. రద్దీకి ఏమాత్రం సరిపోవడం లేదు. రైల్వేలో తత్కాల్ టికెట్లు విడుదల చేసిన క్షణాల వ్యవధిలోనే అయిపోతున్నాయి. సొంతూళ్లకు వెళ్లేవారితో రహదారులు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. గుంటూరు నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తిరుపతి వంటి నగరాలకు వెళ్లేవారితోపాటు.. దూర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే వారితో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురాగా.. వాటిల్లోనూ టికెట్లు పూర్తిగా బుక్ అయ్యాయి.

ఇదీ పరిస్థితి..

గుంటూరు ఆర్టీసీ రీజియన్ అధికారులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు 30 అదనపు సర్వీసులు నడపాలని తొలుత భావించినా.. చివరకు 75కు పెంచారు. బెంగళూరుకు 10, చెన్నైకు 12 సర్వీసులు కేటాయించారు. సాధారణ ఛార్జీలకే రిజర్వేషన్ అవకాశం కల్పించారు. మెయింటెనెన్స్ కోసం స్పేర్‌లో ఉంచిన 34 బస్సులను కూడా వినియోగంలోకి తెచ్చారు.

ప్రైవేటులో దోపిడీ.. రద్దీ దృష్ట్యా ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు ఛార్జీలను పెంచేశారు. రూ.400గా ఉన్న ధరను రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకు వసూలు చేస్తున్నారు. రూ.వెయ్యి - రూ.1,500 మధ్య ఉన్న టికెట్లకు రూ.3 వేలు గుంజేస్తున్నారు. కుటుంబమంతావెళ్తే కనీసం రూ.10 వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. కొన్ని సర్వీసులకు ఆన్‌లైన్ సేవలు నిలిపేయడంతో ఆఫ్‌లైన్‌లో టికెట్ల కోసం క్యూ కట్టాల్సి వస్తోంది.

వరికి.. ధరల సిరి

- అన్నదాతకు దన్నుగా ప్రభుత్వం
- బహిరంగ మార్కెట్లోనూ పెరుగుదల

ఈనాడు - అమరావతి

ధాన్యం రైతు పంట పండింది. గిరాకీ పెరిగి ధరలు లాభసాటిగా గిట్టుబాటు అవుతుండడంతో మార్కెట్లో సందడి నెలకొంది. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో గతంలో ఎన్నడూలేని స్థాయిలో ప్రభుత్వం సైతం కొనుగోళ్లు పెంచింది. 75 కిలోల గ్రేడ్-1 రకానికి మద్దతు ధర రూ.1,792 చెల్లిస్తోంది. వరి కోతలు మొదలైనప్పుడు వ్యాపారులు చెల్లించిన ధర కేవలం రూ.1,250. ప్రభుత్వం రైతుకు దన్నుగా నిలబడేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు రోజువారీ పరిస్థితిని సమీక్షించడం.. ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండడంతో అన్నదాతలు ప్రభుత్వానికే విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు.

గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 73,192 టన్నులు, బాపట్ల జిల్లాలో 1.15 లక్షల టన్నులను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇటీవల కాలంలో ఈ స్థాయిలో సేకరణ జరగలేదు. మరోవైపు స్థానిక మిల్లర్లతో పాటు గోదావరి జిల్లాల మిల్లర్లు కూడా గుంటూరు, బాపట్ల వచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని సేకరిస్తున్నారు. తమిళనాడు వ్యాపారులు సైతం తప్పనిసరి పరిస్థితుల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

20 రోజుల్లో రూ.400 వరకు...

బహిరంగమార్కెట్లో ధాన్యం ధర క్రమంగా పెరుగుతోంది. 20 రోజుల వ్యవధిలో బస్తాకు రూ.400 వరకు పెరిగింది. ప్రస్తుతం 75 కిలోల బస్తాకు రూ.1,650 నుంచి రూ.1,700 చెల్లిస్తున్నారు. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో బీపీటీ ధాన్యం నాణ్యంగా ఉండడంతోపాటు డిమాండ్ పెరుగుతున్నందున ధరలు ఇంకా పెరుగుతాయన్న అంచనాలున్నాయి.

నిల్వకు మొగ్గు చూపుతున్న రైతులు

ధర ఇంకా పెరిగే అవకాశం ఉందన్న అంచనాతో కొంతమంది రైతులు ధాన్యం నిల్వ చేయడానికి మొగ్గు చూపుతున్నారు. ధాన్యంలో తేమ 17 శాతం లోపు ఉండడంతో నిల్వ చేసినా ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం గోదావరి జిల్లాల మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసి రైల్వే వ్యాగన్ల ద్వారా తరలిస్తున్నారు. బాపట్ల జిల్లా నుంచి రోడ్డు మార్గం ద్వారా తీసుకెళ్లడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.

భూసేకరణపై అభ్యంతరాలకు 17 వరకు గడువు

ఈనాడు, అమరావతి: అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు కోసం భూసేకరణకు సంబంధించి అభ్యంతరాలున్నవారు ఆయా వివరాలు జనవరి 17వ తేదీలోగా భూసేకరణ అధికారి, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవకు సమర్పించాల్సి ఉంది. మంగళగిరి, తాడికొండ, మేడికొండూరు, పెదకాకాని, దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల్లో అభ్యంతరాలున్నవారు రాతపూర్వకంగా తగిన ఆధారాలతో వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా తెలియజేయవచ్చని సంబంధితవర్గాలు తెలిపాయి.

NCL GROUP WALK-IN INTERVIEW NAGARJUNA CEMENT
NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for Sales Officer.
Any Intermediate / Graduate with minimum 2-4 years of Experience in Sales & Marketing.
Job Locations: Vijayawada (AP),
Interested candidates may walk-in for interview at the below mentioned venue, with resume and a photograph:
Date: 12th January, 2026 (Monday)
Time: 10.00 am to 5.00 pm
Venue: Hotel Vdara, MG Road, Hotel Fortune Murali Park Street, Revenue Colony, Moghalrajpuram, Vijayawada -520010.
Contact No.: 9154203651 / 9133330238
Mail your bio-data to careers@nclind.com
NCL INDUSTRIES LIMITED

ఆనందాల నవోదయం.. అపూర్వ ఉషోదయం..!

- కేఎల్‌యూలో ఘనంగా 'సదరన్ నవోదయన్స్ ఆలుమ్ని మీట్-2026
- హాజరైన పది రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది పూర్వ విద్యార్థులు

జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, విజయజ్యోత్స్న, డాక్టర్ నాగమల్లేశ్వరరావు, హాజరైన పూర్వ విద్యార్థులు

ఈనాడు – అమరావతి , న్యూస్‌టుడే – మంగళగిరి గ్రామీణం

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. నవోదయమనే చదువులమ్మ చెట్టు నీడలో కలిశారు... వీడలేమంటూ విడిపోయి విభిన్న రంగాల్లో.. ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. రాష్ట్రాలు వేరైనా.. జేఎన్‌వీ విద్యార్థులమనే భావన వారిలో నాటుకుపోగా.. ఏటా అందరూ ఒకచోట కలవాలని సంకల్పించారు. మొదటిసారి కర్ణాటకలో, రెండోసారి హైదరాబాద్‌లో సమావేశంకాగా.. ఈసారి అమరావతిలోని కేఎల్ యూనివర్సిటీని వేదికగా చేసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, దిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వెయ్యిమంది జవహర్ నవోదయ విద్యాలయాల పూర్వ విద్యార్థులు కేఎల్‌యూలో సదరన్ నవోదయన్స్ అలుమ్ని మీట్-2026 పేరుతో కలిశారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యక్రమాన్ని ప్రారంభించి.. జేఎన్‌వీ విద్యార్థుల్లోని తామంతా ఒక్కటే అన్న భావనను కొనియాడారు. జేఎన్‌వీ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి కూడా ప్రసంగించారు.

ఆనందం మాటల్లో చెప్పలేం

మా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించడం చాలా ఆనందంగా ఉంది. అది మాటల్లో చెప్పలేం. వారు పలకరించినప్పుడు అంతులేని సంతోషం కలుగుతోంది. **- ఎన్‌వీఎస్ విశ్రాంత సంయుక్త కమిషనర్, సహాయ కమిషనర్లు టీసీఎస్ నాయుడు, ప్రభాకర్‌రెడ్డి**

- నవోదయ పూర్వ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేద్దామని జమైకా ఆర్డర్ ఆఫ్ డిస్టింక్షన్ గ్రహీత, చందోలు గ్లోబల్ గ్రూప్ వ్యవస్థాపకుడు డాక్టర్ చందోలు నాగమల్లేశ్వరరావు ప్రతిపాదించారు. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.
- వైద్య, వ్యాపార, ప్రజాసేవ, బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్.. ఇలా ఆయా రంగాల్లో పనిచేస్తోన్న వారంతా బృందాలుగా ఏర్పడి తమ రంగాల్లో పరిస్థితులు.. ఉద్యోగావకాశాలపై చర్చలు జరిపారు. కలసి భోజనం చేశారు.

చాలా ఆనందంగా ఉంది

ఏలూరు జేఎన్‌వీలో 2001-2006 మధ్య చదివా. చాలాకాలం తరువాత మిత్రులను కలవడం చెప్పలేని ఆనందాన్నిస్తోంది. చిన్నప్పుడు జ్వరం వస్తే చాలా బాధపడ్డా. అప్పట్నుంచే డాక్టర్ కావాలనుకున్నా. ప్రస్తుతం విజయవాడ, విశాఖ, హైదరాబాద్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నా. **- డాక్టర్ సౌజన్య, ఫిజియోథెరపిస్ట్, ఏలూరు**

నవోదయ నేర్పిన క్రమశిక్షణ

2012-2019 మధ్య నవోదయలో చదువుకున్నా. జీవితంలో గెలుపు ఎలా సాధించాలో నేర్చుకున్నా. చదువుతోపాటు మంచి అలవాట్లు, చక్కని మిత్రులను సొంతం చేసుకున్నా. ప్రశాంత జీవనానికి నవోదయ నేర్పిన క్రమశిక్షణే కారణమని నమ్ముతున్నా. **- హేమంత్ కుమార్, బ్యాంకు ఉద్యోగి, తెనాలి**

మా ఇద్దరి చదువు అక్కడే

నేను, నా భార్య జేఎన్‌వీ పూర్వ విద్యార్థులమే. మాది ప్రేమ వివాహం. నేను హైదరాబాద్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నా. భార్య జ్యోతి జీజీహెచ్‌లో గైనకాలజిస్టు. పదో తరగతి పాసవుతానో లేదో అన్న భయంతో ఉన్న నాకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఈ స్థాయిలో నిలబెట్టింది. **- అనిల్ కుమార్, ఫైనాన్స్‌శాఖలో ఉద్యోగి, హైదరాబాద్**

నాలాంటి వారికి అండగా..

మద్దిరాల నవోదయలో 1995-2002 మధ్య చదువుకున్నా. క్రమశిక్షణ, స్నేహబంధం, సమాజంలో మార్పులపై అవగాహన, ప్రజాసేవ.. ఇలా అనేక విషయాలు నేర్చుకున్నా. నాలాంటివారికి అండగా ఉంటా. **- షేక్ ఖలీద్, డాక్టర్, గుంటూరు**

ఐసెట్‌లో ర్యాంకు సాధించా

పెదవేగి నవోదయ విద్యాలయం 12వ బ్యాచ్ విద్యార్థిని. అక్కడ క్రమశిక్షణ, ప్రేమ, దయాగుణం అలవడతాయి. ఐసెట్‌లో మంచి ర్యాంకు సాధించా. అక్కడ నేర్చిన ఎన్నో విషయాలు నా జీవితంలో మంచివైపు నడిపించాయి.
- షేక్ అప్సాత్యానా, బ్యాంకు ఉద్యోగి

ఆర్థో ట్రామా బ్లాక్ పనులు ప్రారంభం

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లో ఆర్థో ట్రామా బ్లాక్ పనులు ప్రారంభమయ్యాయి. మాతాశిశు సంరక్షణ కేంద్రం ఎదురుగా ఉన్న ప్రాంతంలో పాత భవనాల కూల్చివేత పనులు మొదలుపెట్టారు. ఇక్కడ రూ.10 కోట్ల అంచనా వ్యయంతో దక్కన్ టుబాకో సంస్థ నిర్మాణం చేపట్టేందుకు ముందుకొచ్చింది. అజీజ్ ఖాన్ ఆర్థో ట్రామా బ్లాక్ పేరుతో ఈ భవనం నిర్మించనున్నారు.

శ్రీ MEDHA CA•CMA•INTER•DEGREE
CMA FOUNDATION JAN 2026 TOPPERS
Tremendous Victory
CA/CMA కోర్సులకు వ్యక్తిగత శ్రద్ధతో, పరిమిత సంఖ్యలో విద్యార్థులకు కోచింగ్ అందించి అత్యున్నత ర్యాంకులు, అత్యుత్తమ పాస్ పర్సంటేజ్ సాధిస్తున్న నం.1 విద్యాసంస్థ

CMA FOUNDATION & CMA INTER NEW BATCH STARTS FROM 19TH JANUARY, 2026
GUNTUR 9248746001/02 VIJAYAWADA 6303085727

రీల్స్‌కు కాదు.. తల్లిదండ్రులకు సమయం కేటాయించండి

ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు ● హోం మంత్రి అనిత

తాడేపల్లి, న్యూస్‌టుడే: 'విద్యార్థినులు సోషల్ మీడియాలో రీల్స్‌కు కాదు.. తల్లిదండ్రులతో అన్ని విషయాలు పంచుకునేందుకు సమయం కేటాయించాలి. వారి కష్టాన్ని మరిచిపోనంత కాలం మీ భవిష్యత్తుకు తిరుగులేదు. ఏ విషయాన్నైనా 'అమ్మ'కు చెప్పుకోలేకపోతున్నామంటే మనం ఏదో తప్పు చేస్తున్నట్లే' అని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శనివారం వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆమె వర్సిటీ కార్యదర్శి కోనేరు శివ కాంచనలతతో కలిసి విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సమావేశానికి కేఎల్‌యూ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. మాయమాటలతో వెంటపడుతున్న వ్యక్తులను అమ్మాయిలు గుడ్డిగా నమ్ముతున్నారని, వారు భవిష్యత్తులో బ్లాక్ మెయిల్‌కు పాల్పడితే కుమిలిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కాలేజీ నుంచి డిగ్రీ తీసుకుని బయటకు వెళ్లిన తర్వాతే అసలైన జీవితం మొదలవుతుందని, మీ భవిష్యత్తును మీరే రాసుకోవాలన్నారు. ఆడపిల్ల ఒంటిపై చేయి వేసినా, ఏడ్చే పరిస్థితి తెచ్చినా పోక్సో చట్టం కింద కేసులు పెడుతున్నామని, బెయిల్ కూడా రాదని స్పష్టం చేశారు. సదరు వ్యక్తిపై రౌడీషీటు కూడా తెరుస్తున్నామన్నారు.

ప్రసంగిస్తున్న హోం మంత్రి అనిత

తల్లిని అవమానించి.. తండ్రిని జైలులో పెట్టి మంత్రి లోకేశ్‌ను చాలా అవమానాలు, ఇబ్బందులకు గురి చేశారని, కానీ ఆయన వాటన్నింటినీ తట్టుకుని ఇప్పుడు ఏపీ యువతకు దిక్సూచిగా నిలిచారన్నారు. వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ, ఆచార్యులు పాల్గొన్నారు.

'భోగాపురం ఎయిర్ పోర్టు తెచ్చిందెవరో ప్రజలకు తెలుసు'.. భోగాపురం ఎయిర్ పోర్టును తీసుకొచ్చిందెవరో ప్రజలకు తెలుసు. ఒకప్పుడు ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని జగన్ మాట్లాడారు. ఇప్పుడు అదే ప్రాంతానికి ఎయిర్ బస్సును తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని హోం మంత్రి అనిత అన్నారు. విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడిన అనంతరం మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. వైకాపా వాళ్లు క్రెడిట్ చోరీ చేసి.. తిరిగి మేమేదో క్రెడిట్ చోరీ చేసినట్లు నంగనాచి కబుర్లు చెబితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని, వారికి అన్నీ తెలుసన్నారు.

పతంగులతో మజా..
ప్రాణాంతకం మాంజా

కలెక్టరేట్, న్యూస్‌టుడే

సంక్రాంతి పండగ వస్తే చాలు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరు ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేస్తారు. పతంగులు ఎగురవేసే క్రమంలో ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశముంది. గాలి పటాలు ఎగురవేయడానికి వాడే నైలాన్, గ్లాస్ పూతతో తయారుచేసే చైనీస్ మాంజా దారం గొంతు కోసేంత పదునుగా ఉంటుంది. దీని వల్ల అనేక ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. గుంటూరు లాంచెస్టర్ రోడ్డులో గతంలో ఓ బాలుడు తండ్రితో పాటు ద్విచక్రవాహనంపై వెళ్తూ గాలిపటం మాంజా దారం మెడకు తగిలి కోసుకుని ప్రాణాలు విడిచాడు. ద్విచక్ర వాహనదారుల మెడకు చుట్టుకొని తీవ్రంగా గాయపడిన ఘటనలున్నాయి.

ఇవి పాటించాలి...

- రహదారుల పక్కన గాలిపటాలు ఎగురవేయకూడదు. బహిరంగ ప్రదేశాలు, మైదానాలు మేలు.
- నిషేధిత మాంజా దారం వాడకూడదని పిల్లలకు తల్లిదండ్రులు తెలియజేయాలి.
- చెట్లు, విద్యుత్తు తీగలకు ఇరుక్కున్న వాటిని తీసుకునే ప్రయత్నాలు చేయకూడదు.
- కాటన్, నైలాన్, లెనిన్‌తో తయారుచేసిన దారాలను వినియోగించాలి.
- నిషేధిత మాంజాను విక్రయించినా.. నిల్వ చేసినా.. ఉపయోగించినా చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు వినియోగిస్తున్న దారాలను గమనించాలని సూచిస్తున్నారు.

నిషేధం ఉన్నా పట్టదు..

మాంజా పక్షుల జీవితాలపై కూడా ప్రభావం చూపుతోందని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు, విద్యుత్తు తీగల మధ్య చిక్కుకున్న మాంజా.. రెక్కలు, మెడలకు అల్లుకుపోయి పక్షులు మరణిస్తున్నాయి. ఇప్పటికే నైలాన్, మాంజాపై నిషేధం కొనసాగుతున్నా గుంటూరులో కొన్ని చోట్ల వాటిని అక్రమంగా విక్రయించి వ్యాపారం చేస్తున్నారు.

Thank you, India!

Driven by 700,000 happy families and counting.
This is what we call a Happy New Year!
Exclusive offers on limited stocks.*
Exchange through Certified Pre-Owned
Additional Scrappage Benefits***
Available across GeM, CSD & KPKB
Call 1800 102 0909
volkswagen.co.in
LM AUTO CARS
VIJAYAWADA 8886691748 | GUNTUR 7799711129 | NELLORE 7799711102 | ONGOLE 7799711125 | BHIMAVARAM 8886691749

(c) eenadu

అంబరమే హద్దు.. సంతోషాల పొద్దు..

ఉత్సాహంగా 'కైట్ ఫెస్టివల్'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని ఏసీఎంఈ పాఠశాలలో వికాస్ హాస్పిటల్స్, సంతోష్ హోండాల సహకారంతో శనివారం కైట్ ఫెస్టివల్ (గాలి పటాల పోటీ) ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 'ఈనాడు-ఈఎఫ్ఎం 91.9' అఫీషియల్ రేడియో పార్టనర్‌గా వ్యవహరించింది. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) ముఖ్యఅతిథిగా హాజరై గాలి పటం ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గాలి పటాల పోటీతోపాటు రంగోలి, బోన్సాయ్, బెస్ట్ టెర్రస్ గార్డెన్, వెజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్, పూలతో అలంకరణ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, వారి తల్లిదండ్రుల రాకతో ప్రాంగణం కొత్త శోభ సంతరించుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు తెదేపా మహిళా నేత, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, వికాస్ హాస్పిటల్ ఏవో సత్యప్రసాద్, సంతోష్ హోండా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ఏవీఎస్ రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. రాజకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడాలని, తెలుగు సంప్రదాయాలను మరిచిపోకూడదని సూచించారు.

మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర, పక్కన దీప్తి, సత్యప్రసాద్, 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ప్రసాద్, సౌగంధ కృష్ణ

కూరగాయలతో ఆకట్టుకునే కళాకృతి

విద్యార్థినుల ఉత్సాహం

గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు..

గాలిపటాల పోటీ: వాసు, సంతోష్, ధర్మ, **రంగోలి:** సుప్రియ, ధనలక్ష్మి, కావ్య, **వెజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్:** మోక్షిత్, శ్రీహాస్, మాధురి, మాధవిలు బహుమతులు సాధించారు. **బోన్సాయి, బెస్ట్ టెర్రస్ గార్డెన్:** ప్రశాంతి (ప్రథమ), **ఫ్లవర్ డెకరేషన్:** స్పందన (ప్రథమ) విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, అభ్యుదయ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసాద్, ఏసీఎంఈ పాఠశాల డైరెక్టర్లు దీప్తి నందమూరి, సౌగంధ కృష్ణ నందమూరి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

విధుల నిర్వహణలో అప్రమత్తత తప్పనిసరి

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో నిర్వహిస్తున్న సరస్ మేళాలో విధులు కేటాయించిన ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సరస్ మేళాలో స్టాళ్లు, ఫుడ్ కోర్టు, భోజనశాల, ఎమ్యూజ్‌మెంట్ పార్కును శనివారం పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శని, ఆదివారాలు ఎక్కువ సంఖ్యలో ప్రజలు సరస్ జాతీయ ప్రదర్శనను సందర్శించే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ కోర్టు పరిసరాలను నిరంతరం శుభ్రపర్చాలని.. స్టాళ్ల వద్ద వ్యర్థాలను ఎప్పటికప్పుడు చెత్త డబ్బాల్లో వేసి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుని డీఆర్‌డీఏ అధికారులు మేళా సజావుగా సాగేలా చూడాలని సూచించారు.

ఉద్యోగులకు సూచనలు చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి

నైపుణ్యాభివృద్ధి శిక్షణ

గోరంట్ల, న్యూస్‌టుడే: సమర్థనం ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మూడు నెలల పాటు నైపుణ్యాభివృద్ధిపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రారంభించారు. శిక్షణకు హాజరైన విద్యార్థులకు వెల్‌కం కిట్లు అందించారు. ఫినిష్ సొసైటీ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య జిల్లా సమన్వయకర్త తిరుపతిరెడ్డి, సమర్థనం ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ సెట్ తొలి విడత ఫలితాలు విడుదల

తాడేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ, హైదరాబాద్ కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశం కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన కేఎల్‌యూ సెట్-2026 మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం విశ్వవిద్యాలయ ఆవరణలో హోం మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. గుంటూరు భాష్యం జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని పి.లావణ్యదీప్తి ప్రథమ ర్యాంకు సాధించింది. ఆమెకు నాలుగేళ్లపాటు కేఎల్‌ఈఎఫ్ ఉచిత విద్య అందించనున్నట్లు కేఎల్‌ఈఎఫ్ కార్యదర్శి కోనేరు శివ కాంచనలత ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో కేఎల్‌యూ అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువే అసలైన ఆస్తి అని అన్నారు. సాంకేతికతలో వర్సిటీ విద్యార్థినులు శాటిలైట్ ప్రయోగాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. వర్సిటీ కార్యదర్శి శివ కాంచనలత మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయస్థాయిలో నిర్వహించిన మొదటి విడత పరీక్షలో లక్ష మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరిలో 80 శాతం మంది అర్హత పొందారని చెప్పారు. రెండో విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు వీసీ డాక్టర్ పార్థసారథివర్మ తెలిపారు. అదే విధంగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, సైన్స్ కోర్సుల అడ్మిషన్స్ కోసం కూడా జాతీయస్థాయిలో మెరిట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కేఎల్ ఈఈఈ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సహాయక డాక్టర్ హబీబుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి అనిత, వేదికపై వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC మంగళగిరి (బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC మంగళగిరి ... [illegible]

స్థిరాస్తి వివరాలు: [illegible]

తేది: 06.01.2026 ప్రదేశం: మంగళగిరి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డ్రగ్స్ వాడితే దేశ ద్రోహానికి పాల్పడినట్లే

తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: అక్రమ మార్గంలో దేశంలోకి సరఫరా అవుతున్న డ్రగ్స్‌ను వాడితే దేశ ద్రోహానికి పాల్పడినట్లేనని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ తెలిపారు. డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ అధ్యక్షతన సిబార్ దంత వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ... డ్రగ్స్ వస్తున్నాయని తెలిపారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సంఘ విద్రోహ శక్తులు ఆయుధాలను కొనుగోలు చేసి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు డ్రగ్స్ అలవాటు వల్ల జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. సమర్థవంతమైన అధికారిని ప్రభుత్వం ఈగల్‌కు కేటాయించడం యువత జీవితాలకు భరోసా ఇచ్చినట్లేనని చెప్పారు. సిబార్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమోహన్, డాక్టర్ ఎల్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ రమణ, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈగల్ ఐజీ రవికృష్ణ, పక్కన కృష్ణప్రసాద్, కృష్ణమోహన్, రమణ కుమార్

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ నేడు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్-గుంటూరు, కాపు సేవా సమితి పొన్నూరు సంయుక్త ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పొన్నూరు మున్సిపల్ కార్యాలయం సమీపంలోని సాయి దివ్య కల్యాణ మండపంలో ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 110 మంది పేద విద్యార్థులకు రూ. 4,90,000, ఇందులో 52 మంది విద్యార్థులకు రూ. 2,50,000 తులసి సీడ్స్ కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

సంక్రాంతిలోగా పీఆర్సీ కమిషన్ నియమించాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: సంక్రాంతిలోగా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిషన్ వేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 20 నుంచి ఉద్యమ కార్యాచరణలో దిగుతామని స్పష్టం చేశారు. శనివారం గుంటూరు ఏసీ కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత జాతీయ జెండా, యూటీఎఫ్ పతాకాలను సీనియర్ నాయకుడు దుర్గారావు, రాష్ట్ర కార్యదర్శి అరుణ ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సభకు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రొఫెసర్ దేవరాజు మహారాజ్ మాట్లాడుతూ.. 12 ఏళ్లలోపు విద్యార్థుల్లో మత విద్వేష బీజాలు నాటితే అది దేశ భవిష్యత్తుకు వినాశనం అవుతుందని హెచ్చరించారు. నేటితరం విద్యార్థుల్లో నైతిక విలువలు, హేతుబద్ధమైన విద్య అలవడేలా విద్యావిధానం ఉండాలని, మన విద్యావిధానంలోని లోపాలను సవరించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. వైజ్ఞానిక స్పృహ ఉండకూడదనే పాఠ్యాంశాల్లో 1,800 అంశాల్లో మార్పులు చేశారని ఆరోపించారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదలు, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. అనంతరం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు సురేష్‌కుమార్, కుసుమకుమారి, కోశాధికారి రెడ్డి మోహనరావు, మాజీ ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, మురళీ మనోహర్, కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, ఎన్‌డీ రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్, కళాధర్, వివిధ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. * సాయంత్రం రెవెన్యూ కల్యాణమండపంలో రెండో సెషన్ సమావేశం నిర్వహించి తీర్మానాలు చేశారు. ఆదివారం జిల్లాల వారీగా చర్చ, భవిష్యత్తు ప్రతిపాదనలు, నూతన కమిటీ ఎన్నికలు జరగనున్నాయి.

ర్యాలీలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, ప్రొఫెసర్ మహారాజ్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ తదితరులు

UCO యూకో బ్యాంక్ గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (0223)
E-mail: guntur@ucobank.co.in

స్థిరాస్తి కోసం ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (SARFAESI) చట్టం 2002 ... [illegible]

రిజర్వు ధర: రూ.6,69,64,000/- ... బయానా: రూ.66,96,400/- ... బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 28-01-2026 (బుధవారం) ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు
... [illegible]
రిజర్వు ధర: రూ.7,82,55,000/- ... బయానా: రూ.78,25,500/- ... బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 04-02-2026 (బుధవారం) ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు
విక్రయ నిబంధనలు మరియు షరతుల కొరకు ... https://baanknet.com ... ఫోన్ నెంబరు: 9230500223, ఇ-మెయిల్: guntur@ucobank.co.in
తేది: 08-01-2026, స్థలం: గుంటూరు సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, గుంటూరు.

వస్త్ర పరిశ్రమ వినూత్న పద్ధతులు అవలంబించాలి

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా వస్త్ర పరిశ్రమలో వినూత్న పద్ధతులు అవలంబించాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. ఏపీ టెక్స్‌టైల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గుంటూరులో శనివారం నిర్వహించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కర్నూలులోని విద్యుత్తు నిల్వ యూనిట్‌ను సందర్శించాలని సూచించారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడకుండా ఆర్థికంగా, ఆచరణీయంగా ఉండే ఈ తరహా వ్యవస్థలపై యువతరం అవగాహన కల్పించుకుని అవలంబించాలన్నారు. ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ ఛైర్మన్ సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న 40 శాతం సబ్సిడీని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీని విడుదల చేయాలన్నారు. ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణానికి స్నేహపూర్వకమైన, సుస్థిరమైన గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టాలన్నారు. ఈ పాలసీ పరిశ్రమ విద్యుత్తు అవసరాలను పరిష్కరించేందుకు దోహదం చేస్తుందన్నారు. కాలుష్యకారక సమస్యలు తగ్గుతాయన్నారు. విద్యుత్తు అధికంగా వినియోగించే పరిశ్రమగా గుర్తించి పవర్ ఇంటెన్సివ్ ఇండస్ట్రీగా నోటిఫై చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘానికి అందిస్తున్న సహాయ, సహకారాలకు గుర్తింపుగా ఎంపీని సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, చలపతిరావు, గౌరవ అధ్యక్షుడు కోటిరావు, సలహాదారు రఘురామిరెడ్డి, కార్యదర్శి కుమార్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

కేంద్రం తీరుపై నిరసన నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ పాలనపై దేశ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఏఐసీసీ ఏపీ ఇన్‌ఛార్జి పాలక్‌వర్మ అన్నారు. రాజీవ్ గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం దుర్మార్గమైన చర్య అని ఆమె పేర్కొన్నారు. ఈ చట్టంలో ఉన్న స్వేచ్ఛను హరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఒకరోజు ఉపవాస దీక్ష చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యన్నం సుధీర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాలక్‌వర్మ

భాష్యం ఒలంపస్ ప్రారంభం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని చోడవరం సబ్‌రిజిస్ట్రార్ బలగ గీతాలక్ష్మి అన్నారు. శనివారం భాష్యం విద్యాసంస్థ ఆధ్వర్యంలో వికాస్‌నగర్ భాష్యం స్పోర్ట్స్ ఎరీనా గ్రౌండ్‌లో 'భాష్యం ఒలంపస్' పేరిట భాష్యం సెంట్రల్ లెవెల్ ఒలంపస్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గీతాలక్ష్మి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఒలంపస్ పోటీలు జరుగుతాయన్నారు. త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చెస్, రిలే రన్నింగ్ రేస్ పోటీలు ఉంటాయని తెలిపారు. భాష్యం క్రికెట్ లీగ్ పోటీల్లో 8 జోనల్ జట్లు పాల్గొంటాయన్నారు. అంతకుముందు సభలో గీతాలక్ష్మి జ్యోతి వెలిగించి భాష్యం జెండా ఎగరేశారు. క్రీడాజ్యోతి వెలిగించి పోటీ ప్రారంభించారు. జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విజేతలకు భాష్యం రామకృష్ణ ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభించిన సబ్‌రిజిస్ట్రార్ గీతాలక్ష్మి, భాష్యం రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ హనుమంతరావు

మద్యం కుంభకోణంలో నిందితుడికి
ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న వైకాపా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైద్య పరీక్షల నిమిత్తం పోలీసులు శనివారం మంగళగిరి ఎయిమ్స్‌కు తీసుకొచ్చారు. వెరికోస్ వీన్స్‌తో బాధపడుతున్న ఆయన గత కొద్ది రోజులుగా ఇక్కడ చికిత్స తీసుకుంటున్నారు. వైద్య పరీక్షల అనంతరం సాయంత్రం 4 గంటల సమయంలో తిరిగి పోలీసులు ఆయన్ను విజయవాడ తరలించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాణి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

దిల్లీ పోలీసులమని నమ్మించి మోసం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దిల్లీ పోలీసులమని విశ్రాంత పంచాయతీ కార్యదర్శిని నమ్మించి డిజిటల్ అరెస్టు పేరుతో మోసం చేసి రూ.12.50 లక్షలు దోచేసిన గుర్తుతెలియని వ్యక్తులపై గుంటూరులోని అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ముత్యాలరెడ్డినగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి కె.రవిశంకర్‌కు ఈనెల 4న గుర్తుతెలియని వ్యక్తి వాట్సప్ కాల్ చేసి దిల్లీ పోలీసులమని నమ్మించాడు. కెనరా బ్యాంకులో రూ.కోట్ల హవాలా స్కామ్ జరిగిందని, మీపై మనీలాండరింగ్ కేసు నమోదైందని, ఆయన భార్య ఫోన్ నంబర్ తీసుకున్నారు. ఇద్దరితో మాట్లాడుతూ అరెస్టు వారెంట్ జారీ అయిందని, డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టారు. తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండాలంటే డబ్బు చెల్లించాలని బెదిరించారు. దీంతో రవిశంకర్ ఈనెల 4వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు సైతం రద్దు చేసి రూ.12.50 లక్షలు ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించారు. బంగారం కూడా తాకట్టు పెట్టి డబ్బు చెల్లించేందుకు సిద్ధమవుతుండగా హైదరాబాద్ నుంచి వచ్చిన కుమారుడు విషయాన్ని తెలుసుకుని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని చెప్పి రవిశంకర్‌తో అరండల్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలిలో వ్యక్తి దారుణహత్య

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ శివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన వ్యక్తి హత్య మిస్టరీగా మారింది. త్రీ టౌన్ పోలీసుల వివరాల మేరకు.. నందులపేటకు చెందిన షేక్ ఫయాజ్ అహ్మద్ (52) ఏసీ మెకానిక్‌గా దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న మహిళతో ఆయనకు పరిచయం ఉంది. రోజూ రాత్రి ఆమె ఇంటికి వచ్చి వెళ్తుంటారు. శుక్రవారం కూడా అదే తీరులో సాయంత్రం 6:30 గంటల సమయంలో మహిళ ఇంటికి వచ్చి రాత్రి 10:30కు బయటకు వెళ్లారు. కొంత సమయం తర్వాత సదరు మహిళ ఫోన్ చేసినా స్పందించలేదు. ఎవరో వ్యక్తి గాయాలతో పడి ఉన్నాడని అటుగా వచ్చిన ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో ఆమె వెళ్లి చూడగా ముఖం, తలపై తీవ్ర గాయాలతో ఫయాజ్ అహ్మద్ పడి ఉన్నాడు. స్థానికుల సాయంతో ఆమె అతన్ని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. డీఎస్పీ జనార్దనరావు, సీఐ సాంబశివరావు, క్లూస్ బృందం, ఇతర సాంకేతిక సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లి ఆధారాలు సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేసినట్లు గుర్తించారు. సమీపంలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. శనివారం సాయంత్రానికి పోలీసులకు కొన్ని ఆధారాలు లభించినట్లు తెలిసింది.


ఫయాజ్ అహ్మద్ (పాత చిత్రం)

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

తెనాలి

• తెనాలి • పొన్నూరు

కేసీ ఉన్నత పాఠశాల పోస్టల్ కవర్ విడుదల

విడుదల చేస్తున్న తపాలా అధికారులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు కొత్తరెడ్డిపాలెంలోని కేసీ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం తపాలాశాఖ అధికారులు పాఠశాల లోగో ఉన్న పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెనాలి పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ కవర్‌పై పాఠశాల భవనంతో పాటు చరిత్రను ఉండడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి, బాపట్ల, చేబ్రోలు తపాలాశాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

గానం ఆలపిస్తున్న గాయకులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సంగీతానికి ఎల్లలు లేవని విశ్రాంత ఆర్టీసీ డీఎం, గాయకులు వెల్లూరి శివనాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. వెల్లూరి పెద్దన్న, అన్నపూర్ణమ్మ గార్ల స్మారకార్థం శనివారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన భక్తి, సంగీత విభావరి ప్రేక్షకులను అద్భుతంగా అలరించింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం, గాయని గాయకులు డేవిడ్ రాజు, గాయత్రీదేవి, అత్తోట సౌజన్యతో కలిసి పాత, కొత్త గీతాలను మధురంగా ఆలపించారు. తాలూక కార్యక్రమాన్ని సంగీత దర్శకుడు బొల్లి ముంత కృష్ణ, అనూరాధ, ఆదినారాయణ శాస్త్రి తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి బస్టాండ్ నుంచి ఐతానగర్, సోమసుందరపాలెం ప్రాంతాలకు వెళ్లే వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల రోడ్డు వాహనాలతో ఇరుగ్గా మారింది. ఒక వైపు కాలువ, మరో వైపు వాహనాలతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. **- రాఘవేంద్రరావు, తెనాలి** ✔ వాహనాలను తొలగింపజేస్తాం. **- బి.జనార్దనరావు, డీఎస్పీ** ? తెనాలి పట్టణ రామలింగేశ్వరపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- రామకృష్ణ, రామలింగేశ్వరపేట** ✔ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్** ✦ తెనాలి బోస్‌రోడ్డులోని పాత రైతు బజార్ తొలగించిన ప్రాంతంలో పైప్‌లైన్ పగిలి తాగునీరు వృథా అవుతుందని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. మరమ్మతులు చేయించారు. ✦ తెనాలి మున్సిపల్ కార్యాలయం వెనుక నిర్మాణ భవనంలోని సెల్లార్‌లో నీరు చేరుతున్న ఫిర్యాదుపై మున్సిపల్ అధికారులు స్పందించి.. నీటిని తోడించారు. ✦ తెనాలి ఫ్లైఓవర్‌బ్రిడ్జ్ రోడ్డుపై వాహనాలు అడ్డుగా పెడుతున్నారని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు పోలీసు స్పందించి.. వాటిని తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు 15వ వార్డు ప్రధాన రహదారిలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. **- కె.శ్రీనివాస్, ఐదవ వార్డు** ✔ మరమ్మతులు చేసే విధంగా చూస్తాం. **- షేక్ హనీఫ్, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు విద్యానగర్‌లో రెండు రోజులుగా చెత్తను తొలగించలేదు. **- పి.సునీత, విద్యానగర్** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి** ✦ పట్టణ పరిధిలోని నిడుబ్రోలు ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు. ✦ 19వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

కార్మికుల కొరత.. పారిశుద్ధ్య చర్యలకు వెత

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది. పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలను క్రమం తప్పకుండా భర్తీ చేయకపోవడంతో దీనికి కారణంగా చెప్తున్నారు. దీంతో కాలువల్లో సరిగ్గా పూడిక తీయకపోవడంతో దోమలు, దుర్వాసనతో ప్రజలు అల్లాడుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చినపుడు అధికారులు సున్నం, బ్లీచింగ్ చల్లించి జాగ్రత్త పడుతున్నారు. ఆ తరువాత షరా మామూలే. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రభుత్వం ఆప్కాస్ కింద పారిశుద్ధ్య కార్మికులను తీసుకోవాలని జనం కోరుతున్నారు.

ఐతానగర్‌లో నెలకోసారి పూడిక తీస్తున్న మురుగు కాలువ

140 మైక్రోపాకెట్లుగా విభజించి..

పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ నిర్వహణ చేయడం కోసం పట్టణాన్ని 140 మైక్రోపాకెట్లుగా విభజించారు. ఒక్కో దానిలో కాలువల పూడికతీయడానికి, చెత్త ఊడ్చటానికి, ఇంటింటి నుంచి చెత్త సేకరణకు ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు అవసరం. ఈ లెక్కన 420 మందికిగాను పొరుగుసేవ కార్మికులు 270 మంది, రెగ్యులర్ కార్మికులు 67 మంది కలిసి 337 మంది ఉన్నారు. వీరిలో 20 మందిని పాలకుల, అధికారుల సేవకు పురమాయించారు. 317 మందిలో రోజూ కనీసం 60 మంది సెలవులో ఉంటారు. చివరికి 257 మందితో పారిశుద్ధ్య పనులు మమ అనిపిస్తున్నారు. మరో 40 మంది అదనపు కార్మికులను నియమించారు. ఈ నియామకం వెనుక పూర్తిగా రాజకీయ ప్రయోజనం ఉందని జనం నుంచి ఆరోపణలు వచ్చాయి. ఈ కార్మికులు పనులు చేయకపోవడంతో అధికారులు, ప్రతిపక్ష సభ్యులు వాపోతున్నారు.

ఉన్నవారితో సర్దుబాటు చేస్తూ..

17 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన పట్టణ పరిధిలో ఉంటున్న జనాభా 1.97 లక్షలు. మూడు నెలల నుంచి మూడు యూనిట్ల వాహనాలు చెడిపోయి విధులకు దూరమయ్యాయి. వీటికి కొందరు అధికారులు లోపాయికారిగా సహకరించడమే దీనికి కారణమని సమాచారం. దీనిపై కమిషనర్ జె.రామఅప్పలనాయుడును సంప్రదించగా.. ఉన్న కార్మికులను సర్దుబాటు చేసుకుని పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్రహ్మ లింగేశ్వర స్వామి సేవలో ఆర్టీసీ ఎండీ

చేబ్రోలు: మాజీ డీజీపీ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు శనివారం సాయంత్రం చేబ్రోలులోని శ్రీరుద్ర బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మారుతీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పలు దేవాలయాలను సందర్శించారు.

సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూషన్‌తో వీవీఐటీయూ ఒప్పందం

ఒప్పంద పత్రాలు చూపుతున్న వీవీఐటీయూ, సింక్రోని సంస్థ ప్రతినిధులు

నంబూరు (పెదకాకాని), న్యూస్‌టుడే: విద్యార్థులకు జనరేటివ్ ఏఐపై శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందించేందుకు సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూషన్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వీవీఐటీయూ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ ఒప్పందంతో విద్యార్థులు, అధ్యాపకులకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఇంజినీరింగ్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ డేటా ఇంజినీరింగ్ సాంకేతికతపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం అందించేందుకు ఇంటర్న్‌షిప్ దోహదపడుతుందని తెలిపారు. సింక్రోని సీఈవో భాను కొంగల, వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలి

వివిధ రంగాల్లో రాణించిన వారిని సన్మానించిన రాంప్రసాద్, జీఎంఎస్ గుప్తా

పొన్నూరు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందని క్లబ్ 3150 జిల్లా గవర్నర్ రాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పొన్నూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ సభ్యులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వచ్ఛభారత్ అవార్డు అందుకున్న కమిషనర్ రమేషబాబు, అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు ధూళిపాళ్ల బాల చంద్ర ప్రసాద్, కవి, గాయకుడు షేక్ రహీం సాహెబ్, దంత వైద్యులు రవి రాకేష్, సాంకేతిక రంగ నిపుణులు విద్యా ధరణి, క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన ముగ్గురు క్రీడాకారులను ఆయన ఘనంగా సత్కరించారు. అసిస్టెంట్ గవర్నర్ పూర్ణచంద్, రోటరీ క్లబ్ పొన్నూరు శాఖ అధ్యక్షుడు జీఎంఎస్ గుప్తా, కార్యదర్శి వై.వీరయ్య, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దోమల నిర్మూలనా చర్యలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల సందర్భంగా పట్టణంలోని పలు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో దోమల నిర్మూలనా చర్యలు చేపట్టినట్లు తెనాలి, పట్టణ సహాయ మలేరియా అధికారులు పున్నారెడ్డి, ఉమాకాంత్ పేర్కొన్నారు. వీరు శనివారం పట్టణంలోని ఎస్సీ హాస్టళ్లలో నిర్వహించిన మలాథియాన్ పిచికారీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విస్తరణ అధికారి బాలచంద్రమౌళి, కంచర్ల రజని, శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

పొన్నూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పట్టణ పరిధిలోని సహస్ర లింగేశ్వరస్వామి, వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో పాలకవర్గ సభ్యులు, దేవాదాయ అధికారులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి దేవాలయ ఛైర్మన్ జీఎంఎస్ గుప్తా, ఆలయ ఈవో గద్దె అమరనాథ్ బహుమతులు అందజేశారు.

భాజపా ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శిగా సాంబశివరావు

పొన్నూరు, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శిగా సాంబశివరావు శనివారం జిల్లా అధ్యక్షుడు టి.రామారావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భాజపా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.

బాలికలకు ఉచితంగా క్యాన్సర్ నివారణ టీకా

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: 9 నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ నివారణకు రెండు డోసుల టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకటపూర్ణచంద్ తెలిపారు. పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. అపోహలు వీడి.. అందరూ టీకా వేయించుకోవాలని సూచించారు. తెనాలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ రోడ్డులోని క్లబ్ కార్యాలయంలో, బస్టాండ్ అవుట్ గేటు ఎదురుగా ఉన్న ఈ కన్వెన్షన్ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకుని వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో సరోజ్‌బాబు, అర్జున్, కిరణ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాల వితరణ

తెనాలి టౌన్: తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ వృద్ధాశ్రమానికి వెస్ట్‌బెర్రీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.30 వేల విలువైన నిత్యావసర వస్తువులను అందించినట్లు ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి శుక్రవారం తెలిపారు.

దాసరి శ్రీధర్ విజయానికి కృషి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేస్తున్న తెనాలి న్యాయవాది దాసరి శ్రీధర్ విజయానికి కృషి చేస్తామని న్యాయవాదులు తెలిపారు. నామినేషన్ వేయడానికి శనివారం ఆయన తెనాలి బయల్దేరగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ ప్రసాద్ సేవలు ఎనలేనివి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు, ఐఎంఏ కార్యవర్గం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే తొలి ప్లాస్టిక్ సర్జన్‌గా ఖ్యాతి గడించిన దొడ్డపనేని లక్ష్మీనారాయణ ప్రసాద్ అందించిన సేవలు ఎనలేనివని పలువురు వైద్యులు కొనియాడారు. శనివారం ఐఎంఏ హాలులో నిర్వహించిన ఆయన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వైద్యులు గంటా నరసింహరావు, కామినేని రమేష్‌బాబు, వేమూరు శేషగిరిరావు, జె.హనుమంతరావు, ఐఎంఏ ఉపాధ్యక్షుడు రవి శంకరరావు, ప్రధాన కార్యదర్శి గుత్తి కోటేశ్వరప్రసాద్, జె.వి.సుబ్బారావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశోధనలతోనే ప్రగతి

శిక్షణకు హాజరైన విద్యార్థులతో కొత్త సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పరిశోధనలతోనే ప్రగతి సాధ్యమని, ఈ తీరుతోనే డాక్టర్ యలవర్తి నాయుడమ్మ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా మన్ననలు పొందారని డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు, వైస్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 9వ తరగతి విద్యార్థులకు పదో తరగతి పాఠ్యాంశాల్లోని ప్రయోగాలపై శిక్షణ కార్యశాల నిర్వహించారు. పట్టణ రైల్వే స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాల వేదికగా ఈ నెల 12 వరకు శిక్షణ కొనసాగుతుందని పర్యవేక్షక అధ్యాపకులు రాయపాటి శివనాగేశ్వరరావు, నన్నపనేని సునీల్‌కుమార్ తెలిపారు. పవన్‌కుమార్, కడియాల నందకిశోర్, కోగంటి రోహిత్, మాలిక్, శివశంకర్, మల్లేశ్వరరావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదీప్ నారాయణ్ జ్ఞాపకశక్తి అద్భుతం

తన జ్ఞాపకశక్తితో చిన్న వయస్సులోనే జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న బుడతడు ప్రదీప్ నారాయణ్ తెనాలికి గర్వకారణమని వక్తలు పేర్కొన్నారు. అంబేడ్కర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టణంలో నిర్వహించిన ప్రదీప్ నారాయణ్ అభినందన కార్యక్రమంలో సందీప్, భూషణం, అబ్రహం లింకన్, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, సూరజ్ మోహన్, విద్యాసాగర్, ప్రభాకర్, దాస్, బెన్‌హర్‌బాబు, డానియేల్, ముత్తయ్య, సతీష్ తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు. బాలుడి తల్లిదండ్రులు రాజేష్, గుణప్రియలను అభినందించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

వైభవంగా సహస్ర కలశాభిషేకం

శరణాగతి గోష్ఠి ఆశ్రమ పీఠాధిపతి నరేంద్ర రామానుజ దాసస్వామి ఆధ్వర్యంలో శనివారం జయప్రకాష్ నగర్‌లో సహస్ర కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా ద్రవ్యాలు, కొబ్బరికాయలు నింపిన కుండలతో రూపొందించిన 1,001 కలశాలతో గోదా రంగనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు కలశాలను అందించారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

వ్యర్థాల తరలింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కాలనీల్లో ప్రధాన రోడ్ల వెంబడి వ్యర్థాల గుట్టలు పేరుకుపోతున్న సమస్యను 'ఈనాడు' ఈ నెల 7వ తేదీన 'డంపింగ్ పాయింట్ల నిర్వహణ నాస్తి' పేరిట అధికారులకు తెలియజేసింది. స్పందించిన మున్సిపల్ అధికారులు నాజరుపేట, రామలింగేశ్వరపేట పరిసరాల్లోని పాయింట్ల వద్ద వ్యర్థాల గుట్టలు తరలింపజేశారు. రోజూ నిర్ణీత వ్యవధిలోగా పాయింట్ల నుంచి వ్యర్థాలను తరలించాలని అధికారులు క్షేత్ర సిబ్బందిని ఆదేశించారు.

వడ్డిముక్కల వంతెనకు మోక్షం ఎప్పుడో?

పట్టణ పరిధి నిడుబ్రోలులోని వడ్డిముక్కల రోడ్డులో వంతెన ఇరుకుగా మారింది. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెదేపా అధికారంలో ఉన్న సమయంలో నూతన వంతెన నిర్మాణ పనులకు రూ.7 లక్షల నిధులు మంజూరు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత వంతెన నిర్మాణ పనులను ప్రారంభించలేదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన వంతెన నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

23న భావనారుషి కల్యాణం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పాతమంగళగిరిలో ఈ నెల 23వ తేదీ భద్రావతి సమేత భావనా రుషి స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ బహూత్తమ సంఘం ప్రకటించింది. ఈమేరకు ఆహ్వాన పత్రికలను పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో ఛైర్మన్లు గంజి చిరంజీవి, చిల్లపల్లి మోహన్‌రావు శనివారం ఆవిష్కరించారు.

ముందస్తు వేడుక.. ఆనంద డోలిక

వడ్లమూడి విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో..

రెయిన్‌బో ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో...

చేబ్రోలు ప్రెసిడెన్సీ పాఠశాలలో..

నెహ్రూనికేతన్ విద్యాలయంలో..

తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో రంగవల్లుల పోటీలు నిర్వహించగా.. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ఆర్వీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో..

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బజార్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, గాంధీ చౌక్, తెనాలి, గుంటూరు జిల్లా-522201

(రూల్ 8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజార్ బ్రాంచ్, తెనాలి,** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.11.09.2025 నాటికి రూ.28,57,279/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల యాభై ఏడు వేల రెండు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం **తేది.12.09.2025** భవిష్యవడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను **ఋణగ్రహీత : శ్రీ గెల్లి ప్రసాద్, తండ్రి : జి. సత్యనారాయణ,** 4-119, మెయిన్ రోడ్డు, అమర్తలూరు గ్రామం, తెనాలి, గుంటూరు జిల్లా-522325 వారిని కోరుతూ **తేది.18.09.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది మరియు సదరు డిమాండ్ నోటీసును తేది.05.11.2025 న దినపత్రికలలో ప్రచురించబడింది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన రూల్ 8 & 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **06.01.2026** న **లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.11.09.2025 నాటికి రూ. 28,57,279/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల యాభై ఏడు వేల రెండు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు తేది.12.09.2025 తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజార్ బ్రాంచ్, తెనాలి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు గ్రామ పంచాయితీ ఏరియా, అమర్తలూరు గ్రామం, డి నెం. 293/1, ఎకరా 0-25 ½ సెంట్లు, డి నెం.293/2 ఎకరా 0-22 సెంట్లు లోని విస్తీర్ణం ఎకరా 0-47 ½ సెంట్లు, 2299 చ॥గ॥లు లేదా 1922.95 చ॥మీ॥లులోని తడి భూమి. **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.752/2012 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** గడ్డిపాటి వారి భూమి, **దక్షిణం :** జుల్ఫుల్లాబెగ్ మరియు ఇతరులు, **పడమర :** ఇరిగేషన్ కెనాల్ సర్కార్ డొంక, **ఉత్తరం :** కొత్తపల్లి వెంకట సుబ్బయ్య.

పై హద్దుల యందు విస్తీర్ణం ఎకరా 047 ½ సెంట్లు, 2299 చ॥గ॥లు లేదా 1922.95 చ॥మీ॥లులోని తడి భూమితో అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.752/2012

తేది : 06.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME బ్రాంచ్-63655, గ్రౌండ్ ఫ్లోర్, మధువాని అపార్ట్‌మెంట్, చిన్నరావూరు రోడ్డు, తెనాలి, గుంటూరు జిల్లా-522201

(రూల్ 8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, తెనాలి,** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.09.09.2025 నాటికి రూ. 2,70,83,986/- (అక్షరాల రెండు కోట్ల డెబ్బై లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)** + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం **తేది.10.09.2025** భవిష్యవడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను **ఋణగ్రహీత : M/s. సుధా రైస్ మిల్,** 4-119, మెయిన్ రోడ్, అమర్తలూరు, తెనాలి, గుంటూరు జిల్లా-522325. **హామీదారులు : 1) శ్రీ గెల్లి ప్రసాద్, తండ్రి : జి. సత్యనారాయణ, 2) శ్రీ జి. సతీష్ కుమార్, తండ్రి : జి. ప్రసాద్, 3) శ్రీ జి. సత్యనారాయణ, తండ్రి : జి. ప్రసాద్, 4) శ్రీమతి జి. హేమలత, భర్త : జి. ప్రసాద్,** 6-332, అమర్తలూరు, తెనాలి, గుంటూరు జిల్లా-522325 వారిని కోరుతూ **తేది.18.09.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది మరియు సదరు డిమాండ్ నోటీసును తేది.05.11.2025 న దినపత్రికలలో ప్రచురించబడింది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన రూల్ 8 & 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **06.01.2026** న **లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.09.09.2025 నాటికి రూ. 2,70,83,986/- (అక్షరాల రెండు కోట్ల డెబ్బై లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు తేది.10.09.2025 తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, తెనాలి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

ఆస్తి-1(ఎ) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డోర్ నెం.491/2 (మొత్తం విస్తీర్ణం ఎకరా 0-63 సెంట్లులోని ఎకరా 0-31 సెంట్లు) డి నెం. 491/1 (మొత్తం విస్తీర్ణం ఎకరా 0-98 సెంట్లులోని ఎకరా 52 ½ సెంట్లు) డి నెం.495/2 మొత్తం విస్తీర్ణం ఎకరా 0-50 సెంట్లులోని ఎకరా 0-27 ½ సెంట్లు, డి నెం.495/3B (మొత్తం విస్తీర్ణం ఎకరా 1-19 సెంట్లులోని ఎకరా 0-33 ½ సెంట్లు) నందు విస్తీర్ణం ఎకరా 1-50 సెంట్లు లేదా 0-600 హెక్టార్లులోని తడి భూమి. **డాక్యుమెంట్ నెం.208/2004 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** శరబు శ్రీదేవి గారి భూమి, **దక్షిణం :** కొత్తపల్లి శివ కుమారి గారి భూమి, **పడమర :** గవర్నమెంట్ కెనాల్, **ఉత్తరం :** గెల్లి ప్రసాద్ గారి భూమి.

ఆస్తి-1(బి) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డోర్ నెం.491/2 (మొత్తం విస్తీర్ణం ఎకరా 0-63 సెంట్లులోని ఎకరా 0-32 సెంట్లు) డి నెం. 491/1 (మొత్తం విస్తీర్ణం ఎకరా 0-98 సెంట్లులోని ఎకరా 45 ½ సెంట్లు) డి నెం.495/5 మొత్తం విస్తీర్ణం ఎకరా 0-50 సెంట్లులోని ఎకరా 0-22 ½ సెంట్లు, డి నెం.495/3 (మొత్తం విస్తీర్ణం ఎకరా 1-19 సెంట్లులోని ఎకరా 0-50 సెంట్లు) నందు విస్తీర్ణం ఎకరా 1-50 సెంట్లు లేదా 0-600 హెక్టార్లులోని తడి భూమి. **డాక్యుమెంట్ నెం.107/1983 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** శరబు శ్రీదేవి గారి భూమి, **దక్షిణం :** గెల్లి ప్రసాద్ గారి భూమి, **పడమర :** గవర్నమెంట్ కెనాల్, **ఉత్తరం :** పచ్చా వెంకట రత్నం గారి భూమి.

పై హద్దుల యందు విస్తీర్ణం ఎకరా 1-50 సెంట్లు తడి భూమి. మొత్తం ఎకరా 3-00 తడి భూమి (1ఎ+1బి)

ఆస్తి-2 : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.616/A నందు విస్తీర్ణం 206 చ॥గ॥లు లేదా 172.23 చ॥మీ॥లులోని ఇంటి స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్ డాబా ఇల్లు కలదు. **హద్దులు : తూర్పు :** హైవే రోడ్డు, **దక్షిణం :** పంచాయితీ రోడ్డు, **పడమర :** రామమందిరం, **ఉత్తరం :** గెల్లి ప్రసాద్ గారి కుమారునికి చెందిన ఆస్తి.

పై హద్దుల యందు విస్తీర్ణం 206 చ॥గ॥లు లేదా 172.23 చ॥మీ॥లులోని ఇంటి స్థలంతో పాటు ఆర్‌సిసి డాబా ఇల్లు అన్ని ఈజిమెంట్ హక్కులతో సహా **డాక్యుమెంట్ నెం.529/2009 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి ప్రసాద్ గారి పేరున కలదు.**

ఆస్తి-3 : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.492/2 (మొత్తం 2-86 సెంట్లులోని ఎకరా 0-70 సెంట్లు) డి నెం.494/2B (మొత్తం విస్తీర్ణం ఎకరా 1-77 సెంట్లులోని ఎకరా 0-70 సెంట్లు)లోని విస్తీర్ణం ఎకరా 1-40 సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం.52/2003 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సతీష్ కుమార్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** పిచ్చ వెంకట కృష్ణయ్య గారి భూమి, **దక్షిణం :** గెల్లి ప్రసాద్ గారి భూమి, **పడమర :** మల్లెపెద్ది బుల్లబ్బాయి గారి భూమి, **ఉత్తరం :** ఉమ్మడి ఇరిగేషన్ కెనాల్.

ఆస్తి-4(ఎ) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.492/4 నందు విస్తీర్ణం ఎకరా 0-76 ½ సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం. 148/2000 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** చదలవాడ బాపయ్య గారి భూమి, **దక్షిణం :** చదలవాడ బాపయ్య & ఇతరుల భూమి, **పడమర :** చదలవాడ బాపయ్య & ఇతరుల భూమి, నర్రా కృష్ణ మూర్తి గారి భూమి, **ఉత్తరం :** గెల్లి సత్యనారాయణ గారి భూమి, **మరలా తూర్పు :** చదలవాడ బాపయ్య & ఇతరుల భూమి, **మరలా దక్షిణం :** చదలవాడ బాపయ్య & ఇతరుల భూమి.

ఆస్తి-4(బి) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం. 492/2 నందు విస్తీర్ణం ఎకరా 0-36 సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం. 148/2000 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** గెల్లి సత్యనారాయణ గారి భూమి, **దక్షిణం :** నర్రా కృష్ణ మూర్తి గారి భూమి, **పడమర :** ఇరిగేషన్ కెనాల్ వెస్ట్రర్న్ బండ్, **ఉత్తరం :** ఆకుల సీతా మహాలక్ష్మి గారి భూమి.

ఆస్తి-4(సి) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం. 492/1 నందు విస్తీర్ణం ఎకరా 0-50 సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం.217/2000 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** మలినేని భావనారాయణ & ఇతరుల భూమి, **దక్షిణం :** గెల్లి సత్యనారాయణ గారి భూమి, **పడమర :** కొల్లిపర వెంకటేశ్వర్లు గారి భూమి, **ఉత్తరం :** ముక్కమాల మాణిక్య రావు కుటుంబ సభ్యుల భూమి.

ఆస్తి-4(డి) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.492/1 నందు విస్తీర్ణం ఎకరా 0-25 సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం.243/2001 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** లామ్ కోటేశ్వర రావు & ఇతరుల భూమి, **దక్షిణం :** గెల్లి సత్యనారాయణ గారి భూమి, **పడమర :** ఆకుల నరసింహారావు & ఇతరుల భూమి, **ఉత్తరం :** ఈ డాక్యుమెంట్‌లోని 2వ ఐటమ్.

ఆస్తి-4(ఇ) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.493/6 నందు విస్తీర్ణం ఎకరా 0-25 సెంట్లు తడి భూమి. **డాక్యుమెంట్ నెం. 243/2001 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** చోడపరపు సుధీవర రావు, **దక్షిణం :** ఈ డాక్యుమెంట్‌లోని 1వ ఐటమ్, **పడమర :** ముక్కమాల రమాదేవి & ఇతరుల భూమి, **ఉత్తరం :** గెల్లి హేమలత గారి భూమి.

ఆస్తి-4(ఎఫ్) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం. 493/7, 493/9, 493/10 నందు విస్తీర్ణం ఎకరా 0-64 సెంట్లు తడి భూమి (కొలతలు ప్రకారం ఎకరా 0-62 ½ సెంట్లు) **డాక్యుమెంట్ నెం.308/2001 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్యనారాయణ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** కారుమంచి స్వర్ణలత గారి భూమి - 180 లింకులు, **దక్షిణం :** గెల్లి సత్యనారాయణ గారి భూమి - 356 లింకులు, **పడమర :** గెల్లి సత్యనారాయణ గారి భూమి - 197 లింకులు, **ఉత్తరం :** గెల్లి ప్రసాద్ గారి భూమి - 121 లింకులు, **మరలా తూర్పు :** పరుచూరి నానా రావు - 26 లింకులు, **మరలా ఉత్తరం :** పరుచూరి నానా రావు - 229 లింకులు. **మొత్తం విస్తీర్ణం 2.76 ½ సెంట్లు.**

ఆస్తి-5 : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం. 293/1 (ఎకరా 0-25 ½ సెంట్లు) డి నెం.293/2 (ఎకరా 0-22 సెంట్లు) లోని విస్తీర్ణం ఎకరా 0-47 ½ సెంట్లు (2589.4 చ॥గ॥లు) **డాక్యుమెంట్ నెం.752/2012 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు :** గడ్డిపాటి వారి భూమి, **దక్షిణం :** జుల్ఫుల్లాబెగ్ మరియు ఇతరులు, **పడమర :** ఇరిగేషన్ కెనాల్ సర్కార్ డొంక, **ఉత్తరం :** కొత్తపల్లి వెంకట సుబ్బయ్య. పై హద్దుల యందు విస్తీర్ణం ఎకరా 047 ½ సెంట్లు (2589.4 చ॥గ॥లు) లోని భూమితో పాటు నిర్మాణంతో ఉన్న గోడౌన్ అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు.

ఆస్తి-6(ఎ) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.616/A నందు విస్తీర్ణం 187 ½ చ॥గ॥లు లేదా 156-77 చ॥మీ॥లులోని ఇంటి స్థలం. **హద్దులు : తూర్పు :** వాసవి కన్యక పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం, **దక్షిణం :** పంచాయితీ బజార్, **పడమర :** సర్కార్ గల్లీ బజార్, **ఉత్తరం :** గెల్లి సత్యనారాయణ గారి స్థలం.

పై హద్దుల యందు విస్తీర్ణం 187 ½ చ॥గ॥లు లేదా 156-77 చ॥మీ॥లులోని ఇంటి స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో సహా **డాక్యుమెంట్ నెం.838/2007 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్య నారాయణ గారి పేరున కలదు.**

ఆస్తి-6(బి) : గుంటూరు జిల్లా, అమర్తలూరు సబ్-జిల్లా, అమర్తలూరు పంచాయితీ, అమర్తలూరు గ్రామం, డి నెం.616/A నందు విస్తీర్ణం 187 ½ చ॥గ॥లు లేదా 156-77 చ॥మీ॥లులోని ఇంటి స్థలం. **హద్దులు : తూర్పు :** వాసవి కన్యక పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం, **దక్షిణం :** పంచాయితీ బజార్, **పడమర :** సర్కార్ గల్లీ బజార్, **ఉత్తరం :** సర్కార్ బజార్.

పై హద్దుల యందు విస్తీర్ణం 187 ½ చ॥గ॥లు లేదా 156-77 చ॥మీ॥లులోని ఇంటి స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో సహా **డాక్యుమెంట్ నెం.840/2007 ఎస్ఆర్ఓ అమర్తలూరు ప్రకారం శ్రీ గెల్లి సత్య నారాయణ గారి పేరున కలదు.**

డాక్యుమెంట్ నెం.838/2007 మరియు 840/2007 ప్రకారం మొత్తం విస్తీర్ణం 375 చ॥గ॥లు (187 ½ + 187 ½) ఇంటి స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం డోర్ నెం.334, అసెస్‌మెంట్ నెం.1458 తో కలదు.

తేది : 06.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

బహుమతి అందజేస్తున్న దేవతి భగవన్నారాయణ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి వావ్ రాజ్యలక్ష్మి ఆవోపా, వాసవి క్లబ్ వనిత సహకారంతో శనివారం స్థానిక పెదకోనేరు వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ మహిళా కో ఆర్డినేటర్ గాదంశెట్టి సుజాత పర్యవేక్షించారు. ఆ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. నిర్మలా జూనియర్, నలంద కళాశాలలు, విష్ణు విద్యాసంస్థల నుంచి 90 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో మంజూరైన రూ.1,79,585 విలువైన సీఎం సహాయ నిధి చెక్కును పట్టణానికి చెందిన తిరుపతమ్మకు శనివారం తెదేపా నాయకులు అందజేశారు. ఆటపేశాల, యాదవ కార్పొరేషన్ డైరెక్టరు జి.నాగేశ్వరరావు, బాస్కర్లు పాల్గొన్నారు. వడ్డేశ్వరానికి చెందిన రంగమ్మ, సుబ్రహ్మణ్యం, కవితలకు వైద్యఖర్చుల నిమిత్తం తెదేపా నాయకుడు కట్టగడ్డ మధుసూదనరావు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. ★ దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన షేక్ నజ్మాకు రూ.7 లక్షలు, షేక్ బాషాకు రూ.3 లక్షలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలను శనివారం తెదేపా మండలాధ్యక్షురాలు శ్రీఅనిత, నాయకులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: **తుళ్లూరు, న్యూస్‌టుడే:** ఐనవోలు గ్రామంలో రహదారుల వెంట చెత్తను తొలగించి శుభ్రం చేయించాలని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' కార్యక్రమం ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులతో రహదారులను శుభ్రం చేయించారు. ★ రాయపూడిలోని సైడు కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉంటుందని స్థానికులు పంచాయతీ అధికారులకు తెలిపారు. స్పందించిన ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కుమార్ పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలను శుభ్రం చేయించారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ముందున్న మురుగు కాలువలో నీరు నిలిచి దుర్వాసన వచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్యదర్శి శ్వేత పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు.

పాఠశాల అభివృద్ధే లక్ష్యం

పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధే తమ లక్ష్యమని అప్న జడ్పీ హెచ్‌ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్‌ఆర్‌ఐ విభాగ ఛైర్మన్ ఆళ్ల వెంకట్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి తగిన వసతులు కల్పిస్తామని, పూర్వ భవనానికి అధునిక హంగులు కల్పిస్తామని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీకే రామయ్య, జి. అప్పారావు, జవహర్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా సాగాలని.. ఆదాయం రావాలని..

• ప్రత్యామ్నాయ పంటలపై రైతుల మొగ్గు

మేడికొండూరులో మొక్కజొన్న చేను

మేడికొండూరు, న్యూస్‌టుడే

వాతావరణ మార్పులు తట్టుకుని నిలబడేలా, పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని మెరుగైన ఆదాయం పొందేలా రైతులు విభిన్నాలు సాగు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో వ్యవసాయాధికారులు గ్రామాల్లో తిరుగుతూ ఆయా పంటల ప్రాధాన్యాన్ని వివరిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. గతేడాది తుపాను, తెగుళ్లు మిర్చి, పత్తి, పసుపు రైతుల పాలిట శాపాలుగా మారాయి. అరుగాలం కష్టించి చేతికొచ్చిన పంటకు లాభాల మాట అటుంచి కనీసం పెట్టుబడులు రాక పలువురు రైతులు నష్టాల బాటపట్టారు. ఈ క్రమంలో నియోజకవర్గ పరిధిలోని రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపుతున్నారు. అపరాలు, పండ్లు, పూలు తదితర పంటలు సాగు చేస్తున్నారు.

ప్రయోజనాలివీ.. సాధారణంగా ఏటా వేసే పంటలు కాకుండా కొత్త పంటలు సాగు చేస్తే భూమి సారవంతంగా మారుతుంది. ◆ తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం పొందవచ్చు. ◆ తక్కువ నీటి వనరులతోనే విభిన్నాలను సాగు చేయవచ్చు. ◆ ప్రజల్లోనూ వీటి వినియోగం పెరిగితే ఆరోగ్య సమాజ సాధనకు దోహదం అవుతుంది. ◆ ఆయా పంటలకు ఎరువులు, పురుగు మందుల వాడకం అంతగా అవసరం ఉండదు. తద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుంది. దీంతో చిరు ధాన్యాలు, అపరాలు, పండ్లు, పూలు, మొక్కజొన్న వంటి పంటల సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది.

చిరు ధాన్యాలకు ప్రత్యేక ప్రోత్సాహం.. రైతులు క్లస్టర్‌గా ఏర్పడి ఒకే చోట ఏదైనా 25 ఎకరాలు చిరుధాన్యాలు సాగు చేసుకుంటే 50 శాతం రాయితీతో జింక్, బోరాన్ తదితర సూక్ష్మపోషకాలు, పలు రకాల ఎరువులు, పురుగుమందులు పొందవచ్చు. రైతులు విభిన్నాలను పండించడంతోపాటు వాటితో ఉప ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకుంటే మంచి ఆదాయం పొందవచ్చు. పంట మార్పిడితో బహుళ ప్రయోజనాలు ఉన్నాయి.' అని మేడికొండూరు మండల ఏవో లక్ష్మి తెలిపారు.

సాగువిలా.. తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల వ్యాప్తంగా మొక్కజొన్న 90.50 ఎకరాలు, శనగ 1750 ఎకరాలు, పండ్లు 970, పూలు 400, కంది 2650, జ్యూట్ 1135, ఇతర పంటలు 745 ఎకరాలు చొప్పున సాగవుతున్నాయి.

వైద్య శిబిరం నేడు

దుగ్గిరాల: దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్(డోక్స్) ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస కల్యాణ మండపంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ, ప్రవాస భారతీయుడు జంపాల సుబ్బారావు శనివారం తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, గైనకాలజీ, కార్డియాలజీ, యూరాలజీ సంబంధించిన పరీక్షలు చేస్తారన్నారు. బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్థులకు సేవలు అందిస్తారని చెప్పారు.

23న భావనారుషి కల్యాణం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పాత మంగళగిరిలో ఈ నెల 23వ తేదీ భద్రావతి సమేత భావన రుషి స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ బహుత్తమ సంఘం ప్రకటించింది. కల్యాణ ఆహ్వాన పత్రికలను పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, చిల్లపల్లి మోహనరావు శనివారం ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని రైతుల సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించవద్దని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు ఆదేశించారు. శనివారం రాయపూడి సమీపంలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రైతులు, రైతుకూలీలు, స్థానికులు కమిషనర్ కె.కన్నబాబుకు అర్జీలు అందించారు. గ్రామకంఠాలు, ఎల్‌పీఎస్ లేఅవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల ప్రత్యామ్నాయ కేటాయింపులు వీధి శూల వచ్చిన ప్లాట్లు తదితర సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. అమరావతిలో భూమి వ్యవహారాలు 22, సమాచార విభాగం 2, అభివృద్ధి, ప్రమోషన్ 1, సామాజిక సంక్షేమం (ఇంజినీరింగ్ 1) మొత్తం గ్రీవెన్స్ డెస్క్ 26 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తహసీల్దార్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విశదలలో పాసు పుస్తకాలు అందిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డీవో శ్రీనివాసరావు తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ భూ సమస్యలకు పరిష్కార దిశగా కృషి చేస్తుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. డోకిపర్రు, విశదల, యలవర్తిపాడులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పొలం పట్టాదారు పుస్తకాల పంపిణీని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం డ్రోన్ల వంటి సాంకేతిక పరికరాల సాయంతో రాష్ట్ర వ్యాప్తంగా భూ రీసర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలో గ్రామ సభల ద్వారా 35,690 పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అవసరమైతే నేరుగా రైతుల ఇంటికి వెళ్లి పుస్తకాలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో స్వయంగా మాట్లాడగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి(జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్) వి.శంకర్, డీఆర్‌డీఏ (వెలుగు) పీడీ విజయలక్ష్మి, తహసీల్దారు రామవరావు, ఆర్‌వో కరీమ్ చౌదరి, ఆయా గ్రామాల రెవెన్యూ ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నవులూరు ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో ఏపీ పోలీస్ స్టేట్ టీ20 లీగ్ 5వ రోజు శనివారం సెమీ ఫైనల్స్ ఉత్కంఠంగా జరిగాయి. తొలి మ్యాచ్‌లో ఏలూరు రేంజ్ జట్టు 20 ఓవర్లకు 162 పరుగులు చేయగా.. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు రేంజ్ 125 పరుగులు చేసి ఓటమి పాలైంది. మరో మ్యాచ్‌లో ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లకు 166 పరుగులు చేయగా.. లక్ష్య ఛేదనలో అనంతపురం 121 పరుగులకే పరిమితమైంది.

సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

ముగ్గుల పోటీలో విద్యార్థినులు

హరిదాసుకు బియ్యం సమర్పిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలని ఎమ్మెల్సీ, ఎన్‌ఆర్‌ఐఐటీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని ఆ కళాశాలలో శనివారం జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలు, బొమ్మల కొలువు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు, ప్రిన్సిపల్ సంజయ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిరావు, అకడమిక్ డైరెక్టర్ కోటా శ్రీనివాస్, ఏవో సీతారామయ్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

బహుమతి సాధించిన విద్యార్థులతో కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ జట్టును సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు. బాలుర విభాగంలో వెంకటకిషోర్, రఘురాం, నరేంద్రలు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.

'ప్రజా వారధి'ని వినియోగించుకోండి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు భాజపా చేపట్టిన 'ప్రజా వారధి' కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావ్ కోరారు. శనివారం సాయంత్రం స్థానిక కన్యకా పరమేశ్వరి సత్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

108లో గర్భిణి ప్రసవం

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: 108 వాహన సిబ్బంది సమయస్ఫూర్తితో ఓ గర్భిణికి సుఖప్రసవమైంది. ఫిరంగిపురానికి చెందిన అఫీఫా నెలలు నిండడంతో 108 వాహనంలో శనివారం తెల్లవారుజామున గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికమయ్యాయి. దీంతో ఈఎంటీ బ్రహ్మానాయక్, పైలట్ మరియకుమార్ ప్రసవం చేశారు. తల్లీబిడ్డను క్షేమంగా ఆసుపత్రికి చేర్చారు.

నేటి నుంచి నాటిక పోటీలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: పొనుగుపాడులో ఆదివారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు 20వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలను అభినయ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు శ్రీనివాస్ శనివారం తెలిపారు. గద్దె వెంకటేశ్వర్లు స్మారక కళావేదిక, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఓపెన్ ఆడిటోరియం వేదికగా ప్రదర్శనలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి

సమావేశంలో ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, అధ్యాపకులు, విద్యార్థులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: చదువుతోపాటు నైపుణ్యాలు సాధించి విద్యార్థులు జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపల్ వీరరాఘవయ్య అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం జరిగిన వీడ్కోలు వేడుకలో ఆయన మాట్లాడారు. ప్రణాళిక, కష్టపడేతత్వమే విజయానికి మార్గమన్నారు. ఉప ప్రిన్సిపల్ ప్రతాప్‌కుమార్, భౌతిక శాస్త్ర విభాగ అధిపతి గీతాలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అభినందనీయం

పాల్గొన్న ఉపాధ్యాయులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరంలోని రామకృష్ణమిషన్ పాఠశాల వజ్రోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం మరువలేనిదని నిర్వాహకులు అన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగి..ఇప్పుడు ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరు దశాబ్దాలుగా విలువలతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాలను పుట్టా భాస్కర్ అభినందించారు. రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి వినిశ్చిలానంద, ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సుధాకర్, ఉపాధ్యాయులు గౌరి, దుర్గా భవాని, శివనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు నైపుణ్యాలు అవసరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలిచి దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. అమరావతి రోడ్డులోని ఏ-1 కన్వెన్షన్‌లో విదీష జూనియర్ కళాశాల, అస్ అకాడమీ సెంటర్‌ల ఆధ్వర్యంలో శనివారం కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఇతర అంశాల్లో నైపుణ్యం ఎంతో అవసరం అన్నారు. కూటమి నాయకులు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

అనంతవరప్పాడు(వట్టిచెరుకూరు): అనంతవరప్పాడు జడ్పీ స్కూల్‌లో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులకు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. రెండు విడతల్లో ఈ పనులను పూర్తిచేయనున్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రికెట్ పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న సీఐ రామనాయక్, మర్రి సాంబశివరావు తదితరులు

కాట్రపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కాట్రపాడు జడ్పీ స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను శనివారం వట్టిచెరుకూరు సీఐ రామనాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గెలుపోటములను ఒకేలా తీసుకోవాలని, క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. సర్పంచి మేదరమెట్ల శంకర్, ఉప సర్పంచి ఐనంపూడి శేషమ్మ, తెదేపా మండల నాయకులు మర్రి సాంబశివరావు, మధు, ఎనుమల పోతురాజు, బత్తినేని సాంబశివరావులు పాల్గొన్నారు.

వైద్య ఉప కేంద్ర భవనం మంజూరు

చిలువూరు (దుగ్గిరాల), న్యూస్‌టుడే: నియోజక అభివృద్ధిలో మంత్రి లోకేశ్ ముందంజలో ఉంటున్నారని తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. శనివారం చిలువూరులో రూ. 36 లక్షలతో నిర్మించనున్న వైద్య ఉపకేంద్ర భవనానికి నాయకులు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా లోకేశ్ తోడ్పాటుతో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వారన్నారు. సర్పంచి చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ సభ్యురాలు చిలువూరు మరియరోజమ్మ, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి, తాళ్ల అశోక్, పినపాటి కరుణాకరరావు తదితరులున్నారు.

రాగి తీగల చోరీ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాయపూడి సమీపంలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయం వద్ద గుత్తేదారు సంస్థకు చెందిన రాగి తీగ చోరీకి గురైంది. నలుగురు సెక్యూరిటీ సిబ్బంది, సీసీ కెమెరాలు ఉన్నప్పటికి దొంగలు మాస్కులు ధరించి రాగి తీగ అపహరించుకుపోయారని ఉద్యోగులు తెలిపారు. ఈ ఘటనపై సంస్థ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు శనివారం తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కంతేరులో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, జయరామయ్య

తాడికొండ, న్యూస్‌టుడే: పల్లెలను అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం నిర్వహించిన 'పల్లె పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని కంతేరులో రూ.30 లక్షలు, లాం గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం లాం గ్రామంలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను స్థానికులు దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊళ్లో బడిలోనే పిల్లలను చేర్పించాలి

కొండపాటూరు(కాకుమాను), న్యూస్‌టుడే: కొండపాటూరులో ఏర్పాటు చేసిన జడ్పీ ఉన్నత పాఠశాలలోనే పిల్లల్ని చేర్పించాలని ఎంఈఓ-2 విజయభాస్కర్ కోరారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారన్నారు. శనివారం ఆయన గ్రామంలో పర్యటించి ఈ మేరకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి కాటూరి ఆసుపత్రి అధినేత కాటూరి సుబ్బారావు ముందుకొచ్చారన్నారు. హెచ్‌ఎం ప్రకాశరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు టీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అన్నవరం, రాజుపాలెం, ఉప్పలపాడు, రావిపాడులలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి, నోడల్ అధికారి నాగసాయికుమార్, తహసీల్దార్ హేనాప్రియ రైతులకు 565 పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. సంబంధిత రైతులు అందుబాటులో లేకపోయినా వారి కుటుంబ సభ్యుల వేలిముద్రలు తీసుకుని పుస్తకాలు ఇచ్చామని అధికారులు పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో చోరీ కేసుల నిందితుడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన పలు చోరీ కేసులకు సంబంధించి ఓ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అతడిని విచారించగా గతంలో తాను చేసిన దొంగతనాల వివరాలు వెల్లడించినట్లు సమాచారం. నులకపేటకు చెందిన ఇతడు వరుస చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి భారీగా బంగారు నగలు, నగదును కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. త్వరలో పూర్తి వివరాలు వెల్లడించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

వ్యక్తిపై దాడి చేసి చరవాణి అపహరణ

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడి చేసిన చరవాణి ఎత్తుకెళ్లిన సంఘటన ఇది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పీపీ బ్యాగ్స్ కంపెనీలో పనిచేసే నాగగణేష్ శనివారం మిర్చియార్డు సమీపంలో రోడ్డు దాటుతుండగా.. బైక్‌పై మద్యం మత్తులో ఉన్న ముగ్గురు వ్యక్తులు వచ్చి దాడి చేసి చరవాణి లాక్కొని పరారయ్యారు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాటికొండ మండలం ఫణిదరం గ్రామానికి చెందిన నక్కా వెంకటేశ్వరరావు(45) ఈ నెల 7న గొర్లవారిపాలెం సమీపంలో వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. తీవ్ర గాయాలతో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య శ్రీవాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

వీరయ్య సేవలు చిరస్మరణీయం

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్, తెదేపా నాయకుడు కొమ్మినేని వీరయ్య సేవలు అభినందనీయమని పలువురు నాయకులు కొనియాడారు. శనివారం గ్రామంలో నిర్వహించిన ఆయన వర్ధంతి వేడుకల్లో తెదేపా మాజీ మండలాధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్, కాటా అప్పారావు తదితరులు పాల్గొని.. వీరయ్య విగ్రహం వద్ద నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

లారీ ఢీకొని గాయాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: లారీ ఢీకొని టీ విక్రేత కాలుకు తీవ్ర గాయమైంది. పోలీసుల వివరాల మేరకు..నెక్కల్లుకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు శనివారం ఓ సంస్థ చేపట్టిన నిర్మాణ పనుల ప్రాంతానికి టీ విక్రయించేందుకు స్కూటీపై వెళ్లారు. అదే సమయంలో నిర్మాణ పనులు చేస్తున్న టిప్పరు లారీ రివర్స్‌లో వస్తూ అతడి కాలుపైకి ఎక్కింది. దీంతో తీవ్ర గాయమైంది. బాధితుడిని గుంటూరులోని ఆసుపత్రికి తరలించారు.

వైద్య, రక్తదాన శిబిరం

తుళ్లూరు, న్యూస్‌టుడే: మందడం సమీపంలోని ఎల్ అండ్ టీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కార్మికులు, అధికారులు, సిబ్బందికి మధుమేహం, బీపీ తదితర పరీక్షలు చేశారు. పలువురు రక్తదానం చేశారు.

గుంటూరు తూర్పు

తాళం భజన చేస్తున్న శ్రీభువనేశ్వరమ్మ సమాజం

అలరించిన భక్తి గీతాలు

గుంటూరు సాంస్కృతికం: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై శనివారం శ్రీభువనేశ్వరమ్మ భజన సమాజం, అప్పాపురం వారు నిర్వహించిన తాళం భజన ప్రేక్షకులను అలరించింది. వేదికపై సాహితీవేత్త డాక్టర్ వెంకట శ్రీరంగనాయకి ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. అనంతరం కీర్తనలు, గీతాలను ఆలపించారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... ధర వరలు

(కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 30, వంగ 24, బెండ 34, పచ్చిమిర్చి 26, కాకర 37, క్యారెట్ 35, క్యాబేజీ 24, బీర 42, దొండ 40, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 35, దోస 34, పొట్ల 32, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 35, క్యాప్సికం 50, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 55, సొర 15, అరటి 8. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ అల్లీనగర్ ప్రధాన రోడ్డు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు ప్రకాష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో పూడికలు తీయించారు. ☛ పద్మావతి నగర్ మూడో లైన్‌లో వీధుల్లో చెత్తకుప్పలు అలాగే వదిలేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు వేణు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించి తరలిరంచారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

సినిమా కష్టాలకు తెర పడదా?

న్యూస్‌టుడే - పట్నంబజారు

నగరంలోని సినిమా థియేటర్లలో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. పలుచోట్ల నిర్వాహకులు ప్రేక్షకులకు కనీసం తాగునీటి సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేయటం లేదు. సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో థియేటర్లలో రద్దీ పెరుగుతోంది. దాహం తీర్చుకోవడానికి నీరు అందుబాటులో లేక స్టాల్స్‌లో అధిక ధరలు చెల్లించి శీతలపానీయాలు కొనుగోలు చేస్తున్నారు. స్టాల్స్ నిర్వాహకులు గరిష్ఠ చిల్లర ధరకు మించి శీతల పానీయాలు విక్రయిస్తున్నారు. వీటిని కట్టడి చేయాల్సిన తూనికలు, కొలతలశాఖ అధికారులుగాని, రెవెన్యూశాఖ అధికారులుగాని ఇటుగా కన్నెత్తి చూడటం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సినిమా థియేటర్లలో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరి. ఇదెక్కడా అమలు కావడం లేదు. పలు థియేటర్లలో మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. నిర్వహణ లోపం కారణంగా అపరిశుభ్ర వాతావరణంలో దర్శనమిస్తున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కొత్త సినిమాల రాకతో థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. కొన్ని హాళ్ల వద్ద ద్విచక్రవాహనాలకు నీడ కల్పించటం లేదు. ఒక్కో ద్విచక్ర వాహనానికి రూ.20 వసూలు చేస్తున్న నిర్వాహకులు వాటిని ఎండలోనే పార్కింగ్ చేయిస్తున్నారు. షెడ్లను ఏర్పాటు చేయరా అని ఎవరైనా ప్రశ్నిస్తే చాలు... పార్కింగ్ సిబ్బంది వాదనకు దిగుతున్నారు. రెవెన్యూశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి సినిమా థియేటర్లలో కనీస సౌకర్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఓ సినిమా థియేటర్‌లో ఏర్పాటు చేసిన వాటర్ క్యాన్

అద్భుతం క్షేత్రదర్శిని నృత్యరూపకం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభల్లో క్షేత్రదర్శిని నృత్య రూపకాన్ని ప్రదర్శించిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. బాలానంద కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నసీర్ పాల్గొని బాలలను అభినందించారు. ఆర్ట్ ఆఫ్ నటరాజ్ సంస్థ వ్యవస్థాపకురాలు విజయగౌరి నృత్య దర్శకత్వం చేశారు. శ్లోకా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంటా స్వామి, బాలానంద కేంద్రం కార్యదర్శి గురుదత్, ఎంఎస్‌డీసీ రామ్ భరత్, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నృత్య రూపకంలో పాల్గొన్న చిన్నారులతో నసీర్ అహమ్మద్, విజయగౌరి తదితరులు

పండ్ల వ్యాపారం ముసుగులో గంజాయి విక్రయం

రెండు కేసుల్లో 11 మంది అరెస్టు

నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ అరవింద్, సీఐ సత్యనారాయణ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పండ్ల వ్యాపారం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని నగరంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పోలీసు కార్యాలయంలో నిందితుల వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శ్రీనివాసరావుపేటకు చెందిన పాలేటి సాల్మన్‌రాజు పండ్ల వ్యాపారం చేస్తుండేవాడు. విలాసాలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలని తన స్నేహితుడు గుంజ హేమంత్‌రాజుతో కలిసి గంజాయి అమ్మడం ప్రారంభించాడు. వీరితోపాటు మరో ముగ్గురు లాలాపేట వెళ్లే డొంక రోడ్డులో ఉన్నారన్న సమాచారంతో డీఎస్పీ అరవింద్ ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు రాంబాబు, రామదండ్రారెడ్డి సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి 3.200 కిలోల గంజాయి జప్తు చేశారు.

అంకమ్మనగర్‌లో ఆరుగురి అరెస్టు

అంకమ్మనగర్‌లోని నీటిపారుదలశాఖ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో డీఎస్పీ అరవింద్ ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేశారు. కొరిటెపాడుకు చెందిన మేడూరి హేమసాయి చంద్, ముత్తుకూరి సాయి రామ్, తన్నీరు నాగసాయి, షేక్ జానీ బాషా, మేళం యేసు మూర్తి, జొన్నలగడ్డ యువరాజులను అరెస్టు చేసి 1.200 కిలోల గంజాయి జప్తు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అరండల్‌పేటకు చెందిన గుమ్మ సాయి గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడని అతనికి బెయిల్ డబ్బుల కోసం ఈ నిందితులతో గంజాయి అమ్మిస్తున్నట్లు తేలిందని చెప్పారు.

ఆర్టీసీ బస్టాండు కిటకిట

పట్నంబజారు, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శనివారం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిటకిటలాడింది. శనివారం ఉదయం నుంచి విపరీతమైన రద్దీ నెలకొంది. పరిస్థితిని గమనించిన ఆర్టీసీ అధికారులు గుంటూరు-1, 2 డిపోలతోపాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి డిపోల్లోని 367 బస్సులతోపాటు అదనపు బస్సులను అందుబాటులో ఉంచారు. నెల్లో రెండో శనివారం కావడంతో జిల్లా నలుమూలల నుంచి కాలానికులు వచ్చే వారితో బస్టాండు ప్రాంగణం నిండిపోయింది. వివిధ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు సొంత ఊళ్లకు ప్రయాణమయ్యేందుకు బస్టాండుకు చేరుకున్నారు. కొన్ని రూట్లలో బస్సులు చాలినన్ని లేక.. చాలాసేపు వేచి ఉండాల్సి వచ్చింది. ఎంక్వైరీ కౌంటర్లో సరైన సమాధానం చెప్పలేకపోవడంతో ప్రయాణికులు అక్కడివారితో వాదనకు దిగారు. శనివారం సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల, పర్చూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల రూట్లలో రద్దీ బాగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. కొంతమంది ప్రయాణికులు రైల్వేస్టేషన్‌కు వెళ్లిపోయారు. శనివారం దాదాపు లక్షమందికి పైగానే ప్రయాణికులు గుంటూరు బస్టాండు నుంచి రాకపోకలు సాగించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆది, సోమవారాల్లో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సంస్కృతి.. సంప్రదాయాలు చాటేలా సంక్రాంతి సంబరాలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆహ్లాద, ఆనందకర వాతావరణంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు చాటేలా జీఎంసీ సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్టు మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. శనివారం కౌన్సిల్ హాలులో సంక్రాంతి సంబరాల - 2026 ఏర్పాట్లపై తూర్పు ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 11 నుంచి బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో, 13 నుంచి కాకుమానువారితోట వెల్ఫేర్ సెంటర్ స్థలంలో సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయన్నారు. ఇకపై ఏటా సంబరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. క్రీడా పోటీలు, సాంస్కృతిక సంబరాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 'మన గుంటూరు - మన సంక్రాంతి' పేరుతో సంబరాలకు ఏర్పాటు చేశామన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యే నసీర్ కృషితో ఈ ఏడాది మూడు రోజుల పాటు సంబరాలు జరుగుతాయని తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు 666 మంది శాస్త్రీయ నృత్య కళాకారులతో నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. క్రికెట్, లెమన్‌అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్, రంగోలి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఎన్టీఆర్ స్టేడియంలో, 94928 71972, 96429 89416 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ✪ కాకుమానువారితోట స్థలంలో ఏర్పాట్లను మేయర్ కోవెలమూడి రవీంద్ర పరిశీలించారు. నిర్వాహకులతో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. మేయర్ వెంటలో కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, పక్కన కమిషనర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే నసీర్

పండగలపై అవగాహన పెంచుకోవాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని చలమయ్య కాలేజీ కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ సూచించారు. సంగడిగుంటలోని చలమయ్య కాలేజీలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలేజీ నిర్వాహకులు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించారు. కాలేజీ అధ్యక్షుడు పచ్చిపులుసు రాఘవరావు, జాయింట్ సెక్రటరీ మాజేటి ప్రసాద్, కాలేజీ ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు ఏ.శ్రీధర్, వై.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకల్లో కర్పూరపు సూర్యనారాయణ, పచ్చిపులుసు రాఘవరావు, మాజేటి ప్రసాద్

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర కళాశాల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ జట్టును సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొత్త కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ అభినందించారు. బాలుర విభాగంలో వెంకట కిషోర్, రఘురాం, నరేంద్రలు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.

బహుమతి సాధించిన విద్యార్థులతో కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ

అనధికార నిర్మాణాలు అడ్డుకోండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం ఇచ్చిన ప్లాను నిబంధనల మేరకు జరగాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆయన విద్యానగర్, అశోక్‌నగర్, శ్యామలానగర్, అరండల్‌పేట ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ ధ్రువపత్రానికి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించారు. అరండల్‌పేటలో అనుమతి లేకుండా కడుతున్న నిర్మాణాన్ని గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ల వారీగా వార్డు సచివాలయం ప్రణాళిక కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షిస్తూ అనధికార, అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ వేణు, డీఈఈ సతీష్, ఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణం తొలగించాలని ఆదేశాలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రమాదకరంగా గుంత

పోలీసు కార్యాలయం నుంచి నగరంపాలెం మూడు బొమ్మలకూడలికి వెళ్లే మార్గంలో తాగునీటి సరఫరా పైపులు, వాల్ ఏర్పాటుకు రహదారిని తవ్వారు. పనులు ముగిసి నెలలు గడుస్తున్నా గుంతను పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారిందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

వైభవంగా కుడారై ఉత్సవం

ఆయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో సంక్రాంతి సంబరాలు, ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. శనివారం శ్రీకోమలవల్లి తాయారు సమేత శ్రీ సారంగపాణి స్వామివార్లకు కుడారై మహోత్సవం నిర్వహించారు. పాయసం ప్రసాదంగా అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, కూటమి నాయకులు డేగల ప్రభాకర్, గాదె వెంకటేశ్వరరావు, చందు సాంబశివరావు, ఉగ్గిరాల సీతారామయ్య, యర్రగోపు నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. **- నెహ్రూనగర్, న్యూస్‌టుడే**

సంక్రాంతి వచ్చిందే... సందడి తెచ్చిందే..

పట్నంబజారు, న్యూస్‌టుడే: పండుగలు మన సంస్కృతిని భావితరాలకు చేర వేసే ఉత్తమ సాధనమని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.డి. మున్ను అన్నారు. సంగడిగుంటలోని జైన్ హైస్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. డాక్టర్ ఎం.డి.మున్ను మాట్లాడుతూ సంక్రాంతి వంటి పర్వదినాలు విద్యార్థుల్లో సామాజిక ఐక్యత, సంప్రదాయాల గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రిన్సిపల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వేడుకల్లో పాల్గొన్న జూపూడి రంగరాజు, ప్రిన్సిపల్ నాగభూషణం తదితరులు

సంబరాల్లో విద్యార్థులు

హిందూ ఫార్మసీలో.....

గుంటూరు విద్య: అమరావతిరోడ్డు హిందూ ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగుల ముగ్గులు, బొమ్మల కొలువు, భోగి మంటలు, గాలిపటాల పోటీలు, సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల పాలకమండలి ఛైర్మన్ జూపూడి రంగరాజు, గౌరవ ఛైర్మన్ డాక్టర్ ఎం.రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, కళాశాల కమిటీ సభ్యులు ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో...

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: శ్రీవికాస్ స్కూల్ డైరెక్టర్ దాసరి రాజామాస్టర్ చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందినవారికి శ్రీదేవి బహుమతులు అందించారు. వీఎస్ఆర్ స్కూల్ డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ రాజేశ్వరి సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

శ్రీవికాస్ స్కూల్ ఆవరణలో ..

వీఎస్ఆర్ స్కూల్‌లో ముందస్తు వేడుకలు

సందేశాత్మకంగా నాటిక ప్రదర్శనలు

దీపం కింద చీకటి నాటికలో ఓ సన్నివేశం

గుంటూరు సాంస్కృతికం: గుంటూరు కళాపరిషత్ 28వ వార్షికోత్సవాలను కళాపరిషత్ ఉపాధ్యక్షుడు నాయుడు గోపి అధ్యక్షత వహించారు. శనివారం కార్యక్రమాలు నిర్వహించగా అతిథులుగా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రాము, ప్రోగ్రెసివ్ ఫోరం సహాయ కార్యదర్శి సంగిరెడ్డి వాణి పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యుడు శివరామకృష్ణ, అమ్మిరాజు, సుబ్బారావు, అధ్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి నాగేశ్వరరావు, సలహాదారుడు అలోకం పెద్దబ్బయ్య పాల్గొన్నారు.

కావలెను

గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 50 సంవత్సరాల వయస్సు పైబడినవారు, 10th పాస్ కావలెను.

ఆకర్షణీయమైన జీతం, P.F. మరియు ఫారిన్ ట్రిప్స్ కలవు

T.లక్ష్మణమూర్తి

Rtd. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

✆ 6304796450

సీపీఐ శతవార్షికోత్సవం ముగింపు 18న

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: సీపీఐ శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఈ నెల 18న ఖమ్మంలో లక్షలాదిమందితో నిర్వహిస్తున్నట్టు సీపీఐ జాతీయ సమితి సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు చెప్పారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా సమితి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి హనుమంతరావు, నగర కార్యదర్శి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు. పక్కన అజయ్ కుమార్, మాల్యాద్రి, హనుమంతరావు

సమాజ అభ్యున్నతే ధ్యేయం కావాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద చెప్పిన విధంగా ఇనుప కండరాలు కలిగిన యువత చేతిలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, బ్లడ్ సెంటర్ గుంటూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేడూరి భాస్కరరావు పేర్కొన్నారు. శనివారం మేరా యువ భారత్, ప్రజల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ యూత్ డే వేడుకలు నిర్వహించారు. భాస్కరరావు మాట్లాడుతూ యువత దేశ, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి కేవీఎస్.రత్తమ్మ, అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, త్యాగరాజు, ప్రజల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ గుంటూరు అధ్యక్షురాలు గౌరీశిరీష తదితరులు పాల్గొన్నారు.

యూత్‌డే వేడుకల్లో విద్యార్థినులు

దంత సమస్యలు.. చికిత్సపై అవగాహన నేడు

నగరంపాలెం: 'దంత సమస్యలు-అందుబాటులోకి వచ్చిన చికిత్సలు' అనే అంశంపై అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఆరోగ్యసభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట కుబేరా టవర్స్‌లోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా డాక్టర్లు శ్రావ్య కొమ్మినేని, సాత్విక్ నల్లూరి పాల్గొంటారని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు.

యువత సృజనాత్మకతే దేశ భవితకు పునాది

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేటి యువత ఆలోచనాశక్తి, సృజనాత్మకతే దేశ భవిష్యత్తుకు పునాది అని కన్యకా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణతేజ అన్నారు. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల, హిందూ పీజీ కళాశాలలు, కన్యకా గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యాపార ప్రణాళిక తయారుచేసే పోటీలు 'సృజన స్ఫూర్తి-2026 మీలో ఎవరు ఎంటర్‌ప్రెన్యూర్' పేరున నిర్వహించిన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ సింగరాజు వెంకటరమణ అధ్యక్షత వహించారు. జిందాల్ స్టీల్ ప్రాంతీయ మేనేజర్ కిశోర్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలంటే క్రమశిక్షణ, సమయపాలన, బృందంతో కలిసి పని చేసే నైపుణ్యాలు కూడా అవసరమని తెలిపారు. ఏఎన్‌యూ ఇంటర్నేషనల్ బిజినెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్, సెర్ఫ్ ఎన్జీఓ అధ్యక్షుడు హనుమప్రసాద్ మూడు బృందాలను బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమాలను సృజన కన్వీనర్ కల్యాణి, హెచ్‌వోడీలు చక్రవర్తి, రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ డైరెక్టర్ లలిత, కోకన్వీనర్లు వైష్ణవి, ప్రియాంక, సహాయ ఆచార్యులు బాజీబాబు, వేదవతి, అభిలాష్, అనిత, రాజేశ్వరి, వెంకట్ కల్యాణ్, ఉమాదేవి, శశికళ, గణేష్ పర్యవేక్షించారు.

విజేతలతో నిర్వాహకులు, అతిథులు

వ్యాయామంతో ఆరోగ్యం సొంతం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: సైక్లింగ్‌లో భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పాలని విశ్రాంత డీఎస్పీలు బండి అశోక్‌రెడ్డి, బోయపాటి వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. అయిదేళ్లలో 1,75,000 కిలోమీటర్లు సైక్లింగ్ పూర్తి చేసిన సందర్భంగా ఆయనతో పాటు అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చిన అంకబాబు, గద్దె నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలను గుజ్జనగుండ్ల వాకర్స్ అసోసియేషన్, ఎక్సర్‌సైజ్ వారియర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా బండి సాహితీరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడంతో ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చన్నారు. నడకతో పాటు సైక్లింగ్, యోగా, స్విమ్మింగ్ ఏదో ఒకటి అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ సంఘ నాయకులు డాక్టర్ ఎల్.కె.వి.ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, శంకర్, మల్లికార్జున్, సత్తార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయ్యను సత్కరిస్తున్న విశ్రాంత డీఎస్పీలు అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలు విక్రయించేవారిపై ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ చెప్పారు. సుద్దపల్లిడొంకరోడ్డులో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. శివారు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నవారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. పాతగుంటూరు సీఐ వెంకటప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి కేసుల్లో అరెస్టయితే.. వారి జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ.రెహమాన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, 4/1 నెహ్రూనగర్, డోర్.నెం.8-7-34, కాపురస్తులు ఘంటా నాగేశ్వర రావు, S/o. అమ్మయ్య, @ అమ్మన్న చౌదరి గారి సూచనలమేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి మా క్లయింటు స్పెసిఫిక్ పర్ఫామెన్స్ ఫర్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ నిమిత్తము 1) గుంటూరు రూరల్ (మం), అంకిరెడ్డిపాలెం శివారు, లాలు పురం గ్రామ డోర్.నెం.8-97/ఎ కాపురస్తులు ఆకుల సీతారామాంజనేయులు, S/o. శివ కోటేశ్వర రావు మరియు ఆకుల వెంకట నాగలక్ష్మీ, W/o. సీతా రామాంజనేయులు గార్లపై మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో దావా ఓ.యస్.నెం.243/2025గా దాఖలు చేసుకొని సదరు దావాలో ఐ.ఏ.నెం.1291/2025గా ఇంజంక్షను కోరుచూ పిటీషన్ దాఖలుచేయగా శ్రీ కోర్టువారు దావాలోని ప్రతివాదులు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎటువంటి అన్యాక్రాంతములు చేయకుండా ఇంజంక్షను ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇట్టిస్థితిలో సదరు ఆకుల సీతారామాంజనేయులు వగైరా షెడ్యూలు దాఖలా ఆస్తిని అన్యాక్రాంతముచేసి అక్రమ లబ్ధి పొందాలనే తలంపుతో వున్నట్లుగా మా క్లయింటుకు తెలియవచ్చినది. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరైనా దావాలోని ప్రతివాదులతో గాని, వారి అనుయాయులతో గాని ఏవిధమైన అగ్రిమెంట్లు, లావాదేవీలు వగైరాలు జరిపినయెడల అవి చెల్లనేరవని, అట్టి చర్యలకు పాల్పడిన వారిపై మా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

షెడ్యూలు : గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియా, గుంటూరు సిటీ, రామచంద్రావు అగ్రహారం, చాపరాలవారి వీధి, పాత వార్డు నెం.16, కొత్త వార్డు నెం.24, టి.యస్. నెం.13, అసెస్మెంట్ నెం.1021097964, డోర్.నెం.24-2-81లో చ.గ.110లు స్థలము, అందలి చ.గ.106లు స్థలములోని శ్వేతాగీతా కాంప్లెక్స్ అను పేరుగల ఆర్.సి.సి. కమర్షియల్ కాంప్లెక్స్‌కు **హద్దులు. తూర్పు:** మున్సిపల్ రోడ్డుహద్దు, అ.21-10లు, **దక్షిణం:** ఘంటా నాగేశ్వరరావు గారి నిల్వ ఆస్తి హద్దు, అ.2-6లు, **తిరిగి తూర్పు:**ఘంటా నాగేశ్వరరావు గారి నిల్వ ఆస్తి హద్దు, అ.2-6లు, **తిరిగి దక్షిణం:**ఘంటా నాగేశ్వరరావు గారి నిల్వ ఆస్తి హద్దు, అ.4లు, **తిరిగి తూర్పు:**ఘంటా నాగేశ్వరరావు గారి నిల్వ ఆస్తి హద్దు, అ.4లు, **తిరిగి దక్షిణం:**ఘంటా నాగేశ్వరరావు గారి నిల్వ ఆస్తి హద్దు, అ.28-6లు, **పడమర:** కొప్పురావూరి సీతారావమ్మగారి ఆస్తి ఈ అయిటం సొంత గోడ హద్దు, అ.25లు, **ఉత్తరం:** కొప్పురావూరి మల్లిఖార్జునరావు గారి ఆస్తి ఈ అయిటం సొంత గోడ హద్దు, అ.45లు.

లక్కరాజు బాలకోటేశ్వర రావు, జి. శివరామ కృష్ణ, సయ్యద్ నూరుద్దీన్, అడ్వకేట్స్

5/4 అరండల్‌పేట, గుంటూరు-522002. సెల్ : 9603911107

(c) eenadu

గుంటూరు పశ్చిమ

నృత్య రూపకంలో పాల్గొన్న చిన్నారులతో ఎమ్మెల్యే నసీర్, విజయగౌరి తదితరులు

అద్భుతం క్షేత్రదర్శిని నృత్యరూపకం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభల్లో క్షేత్రదర్శిని నృత్య రూపకాన్ని ప్రదర్శించిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. బాలానంద కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొని బాలలను అభినందించారు. ఆర్ట్ ఆఫ్ నటరాజ్ సంస్థ వ్యవస్థాపకురాలు విజయగౌరి నృత్య దర్శకత్వం చేశారు. శ్లోకా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంటా స్వామి, బాలానంద కేంద్రం గురుదత్, ఎంఎస్‌డీసీ రామ్‌భరత్, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందన: చెత్త, వ్యర్థాల తొలగింపు: సాంబశివపేట ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు తొలగించారు. **కాలువల్లో పూడికతీత:** నగరంపాలెం జెండా చెట్టు ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

ఆరోగ్య సభ నేడు

నగరంపాలెం: 'దంత సమస్యలు-అందుబాటులోకి వచ్చిన చికిత్సలు' అంశంపై అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్యసభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ జట్టును సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు. బాలుర విభాగంలో వెంకటకిషోర్, రఘురాం, నరేంద్రలు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.

బహుమతి సాధించిన విద్యార్థులతో కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ

అసంపూర్తి పనులతో అవస్థలు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. గుత్తేదారుడి నిర్లక్ష్యంతో ప్రజలు నెల రోజులుగా ఇబ్బంది పడుతున్నా పట్టించుకున్న అధికారి లేరు. నెల రోజుల క్రితం గతంలో అక్కడున్న రోడ్డు పగలగొట్టి కొత్తగా రోడ్డు వేయకుండా వదిలేయడంతో అక్కడి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడాల్సి వస్తోంది.

పైపులైను మార్చి నెలైనా..

- పశ్చిమ నియోజకవర్గంలోని 25వ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, సాయినగర్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులతో ఆప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ గతంలో ఉన్న మంచినీటి సరఫరా పైపులైన్‌కు తరచూ లీకులు ఏర్పడడంతో కొత్త పైపులైన్ ఏర్పాటు చేశారు.
- అదే సమయంలో పలు అంతర్గత వీధుల్లో సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. గతంలో అక్కడున్న రోడ్లను పగలగొట్టి మురుగు కాలువలు నిర్మించారు. గతేడాది డిసెంబరులో తాగునీటి సరఫరా పైపులైన్ పనులు పూర్తి చేశారు. పైపులైన్ పూర్తయిన అనంతరం నివాస గృహాలకు కుళాయి కనెక్షన్ల పైపులు మార్చారు. ఈ పనులు జరిగి నెల రోజులైంది. ఇప్పటికీ గుత్తేదారుడు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు.
- గుంతలమయమైన రోడ్డులో మురుగు నిలిచి ఉండడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న రోడ్డును ధ్వంసం చేసి కొత్తది వేయకుండా కాలయాపన చేయడంతో ఆయా ప్రాంతాల ప్రజలు గుంతల దారిలో వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.

తవ్వి వదిలేయడంతో మురుగునీరు నిలిచి అధ్వానంగా రోడ్డు

చిట్టడవిని తలపిస్తున్న ఖాళీ స్థలం

మిర్చియార్డు సమీపంలోని లక్ష్మీ నగర్ ప్రాంతంలో నివాసాల మధ్యలో ఖాళీ స్థలం పిచ్చి చెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. అర ఎకరం పైగా ఉన్న ఖాళీ స్థలంలోకి మురుగునీరు అంతా చేరుతుంది. మురుగు రోజుల తరబడి నిలిచి ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందడంతో స్థానికులు అల్లాడిపోతున్నారు. ఖాళీ స్థలం నుంచి దుర్వాసన, దోమల బెడదతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అసంపూర్తి పనులు పూర్తి చేయించి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పిచ్చి చెట్లు, మురుగునీరు నిలిచిన ఖాళీ స్థలం

సందేశాత్మకం.. వినోదం..

గుంటూరు సాంస్కృతికం: గుంటూరు కళాపరిషత్ 28వ వార్షికోత్సవాలను కళాపరిషత్ ఉపాధ్యక్షుడు నాయుడు గోపి అధ్యక్షత వహించారు. శనివారం కార్యక్రమాలు నిర్వహించగా అతిథులుగా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రాము, ప్రోగ్రెసివ్ ఫోరం సహాయ కార్యదర్శి సంగిరెడ్డి వాణి పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యుడు శివరామకృష్ణ, అమ్మిరాజు, సుబ్బారావు, అధ్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి నాగేశ్వరరావు, సలహాదారుడు అలోకం పెద్దబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరన్నపాలెం వారు దీపంకింద చీకటి, కాకినాడ వారు కన్నీటికి వెల ఎంత, హైదరాబాద్ వారు అన్నదాత నాటికలను ప్రదర్శించారు.



దీపం కింద చీకటి నాటికలో ఓ సన్నివేశం

రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లకు ఆదేశం

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: సరస్ మేళాకు ఆదివారం ఎక్కువ మంది సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం రాత్రి ఆమె నగరంలో జరుగుతున్న సరస్ మేళాను సందర్శించి స్టాళ్లు, భోజనశాల, ఫుడ్ కోర్టు, తాగునీటి వసతులను పరిశీలించి నిర్వాహకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు బాగున్నాయని నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు: సరస్ మేళా ప్రాంగణంలోని కళావేదికపై డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీత కళాశాల విద్యార్థులు, పంజాబ్, పశ్చిమబెంగాల్ కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం సాయంత్రం 6 గంటలకు రాజస్థాన్, ఏపీకి చెందిన కళాకారులు, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు జరగనున్నాయి.

ఆర్టీసీ బస్టాండు కిటకిట

పట్నంబజారు, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శనివారం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిటకిటలాడింది. శనివారం ఉదయం నుంచి విపరీతమైన రద్దీ నెలకొంది. పరిస్థితిని గమనించిన ఆర్టీసీ అధికారులు గుంటూరు-1, 2 డిపోలతోపాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి డిపోల్లోని 367 బస్సులతోపాటు అదనపు బస్సులను అందుబాటులో ఉంచారు. నెలలో రెండో శనివారం కావడంతో జిల్లా నలుమూలల నుంచి కాకానితోటకు వచ్చే వారితో బస్టాండు ప్రాంగణం నిండిపోయింది. వివిధ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు సొంత ఊళ్లకు ప్రయాణమయ్యేందుకు బస్టాండుకు చేరుకున్నారు. కొన్ని రూట్లలో బస్సులు చాలినన్ని లేక.. చాలాసేపు వేచి ఉండాల్సి వచ్చింది. ఎంక్వైరీ కౌంటర్‌లో సరైన సమాధానం చెప్పలేకపోవడంతో ప్రయాణికులు అక్కడివారితో వాదనకు దిగారు. శనివారం సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల, పర్చూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల రూట్లలో రద్దీ బాగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. కొంత మంది ప్రయాణికులు రైల్వేస్టేషన్‌కు వెళ్లిపోయారు. శనివారం దాదాపు లక్షమందికి పైగానే ప్రయాణికులు గుంటూరు బస్టాండు నుంచి రాకపోకలు సాగించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆది, సోమవారాల్లో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఆకట్టుకున్న కృష్ణ లీలా తరంగిణి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: త్యాగరాజ కళావేదికపై న్యూజెర్సీ తెలుగు కళాసమితి, త్యాగరాజ సాంస్కృతిక సంఘం సంయుక్త నిర్వహణలో కృష్ణ లీలా తరంగిణి కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. తెలుగు కళా సమితి అధ్యక్షుడు అన్నా మధుసూదనరావు ఆధ్వర్యంలో కళాకారులు. . నారాయణ తీర్థుల తరంగాలను గానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి బీవీ రమణకుమార్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, గజల్ శ్రీనివాస్, సీఏ వీవీఎస్ రవి, సంగీత దర్శకుడు స్వర వీణాపాణి తదితరులు పాల్గొన్నారు.

యువత సృజనాత్మకతే దేశ భవితకు పునాది

విజేతలతో నిర్వాహకులు, అతిథులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేటి యువత ఆలోచనాశక్తి, సృజనాత్మకతే దేశ భవిష్యత్తుకు పునాది అని కన్యక గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణతేజ అన్నారు. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల, హిందూ పీజీ కళాశాలలు, కన్యక గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యాపార ప్రణాళిక తయారుచేసే పోటీలు 'సృజన స్ఫూర్తి-2026 మీలో ఎవరు ఎంటర్‌ప్రెన్యూర్' పేరున నిర్వహించిన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ సింగరాజు వెంకటరమణ అధ్యక్షత వహించారు. జిందాల్ స్టీల్ ప్రాంతీయ మేనేజర్ కిశోర్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలంటే క్రమశిక్షణ, సమయపాలన, బృందంతో కలిసి పనిచేసే నైపుణ్యాలు కూడా అవసరమని తెలిపారు. ఏఎన్‌యూ ఇంటర్నేషనల్ బిజినెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ప్రసన్నకుమార్, సెల్స్ ఎక్సైజ్ అధ్యక్షుడు హనుమత్ప్రసాద్ మూడు బృందాలను బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని సృజన కన్వీనర్ కల్యాణి, హెచ్‌వోడీలు చక్రవర్తి, రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ డైరెక్టర్ లలిత, కోకన్వీనర్లు వైష్ణవి, ప్రియాంక, సహాయ ఆచార్యులు బాజీబాబు, వేదవతి, అభిలాష్, అనిత, రాజేశ్వరి, వెంకట్ కల్యాణ్, ఉమాదేవి, శశికళ, గణేష్ పర్యవేక్షించారు.

భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పాలి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: సైక్లింగ్‌లో భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పాలని విశ్రాంత డీఎస్పీలు బండి అశోక్‌రెడ్డి, బోయపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల 1,75,000 కిలోమీటర్లు సైక్లింగ్ పూర్తి చేసిన సందర్భంగా ఆయనతో పాటు అథ్లెట్‌లో ప్రతిభ కనబర్చిన అంకబాబు, గద్దె నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలను గుంటూరు సైక్లింగ్ వార్స్ అసోసియేషన్, ఎక్సర్‌సైజ్ వారియర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా బండి సాహితీరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడంతో ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చన్నారు. నడకతో పాటు సైక్లింగ్, యోగా, స్విమ్మింగ్ ఏదో ఒకటి అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ సంఘ నాయకులు డాక్టర్ ఎల్.కె.వి. ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, శంకర్, మల్లికార్జున్, సత్తార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయ్యను సత్కరిస్తున్న విశ్రాంత డీఎస్పీలు అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు

చిన్నారుల ప్రతిభ ప్రశంసనీయం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధన కోసం చిన్నారుల సామూహిక నృత్య ప్రదర్శన చేయడం, వారిలో గుంటూరు నుంచి ఐదుగురు ఉండటం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. శ్రీనివాసరావుపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నృత్యం చేసిన రెజేటి యోషిక, యజ్ఞశ్రీ, శాన్విక, నీహారిక, హాసినిలను సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటడం సంతోషదాయకమన్నారు. నాయకులు రమణ, సుభాని, రత్నకుమారి, రామకృష్ణ, ఉపాధ్యాయులు దివ్యభారతి, సాయి, రామకృష్ణ, ప్రసాద్, గౌస్, బాషా, నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

బాలలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి తదితరులు

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రంగవల్లులు, పతంగులు, గొబ్బి పాటలు, బొమ్మల కొలువు, భోగి మంటలు, గాలిపటాల పోటీలు, సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల పాలకమండలి ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, గౌరవ ఛైర్మన్ ఎం.రాధాకృష్ణమూర్తి బహుమతులు అందించారు. కార్యక్రమాలను కళాశాల కమిటీ సభ్యుడు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ ఎ.ప్రత్యూష, ఫార్మ్-డి డైరెక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు పర్యవేక్షించారు.

చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న కొండారెడ్డి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్, టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు పేర్కొన్నారు. లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, గౌరవ అధ్యక్షుడు యలమంచిలి శివాజీ, ఉపాధ్యక్షుడు సూర్యదేవర హనుమంతరావు పాల్గొన్నారు.

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మన పండగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని జీకేఆర్ పాఠశాల డైరెక్టర్ కొండారెడ్డి పేర్కొన్నారు. జీకేఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శైలజ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: బుడంపాడులోని ప్రాడిజి విద్యాలయ్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో శనివారం నిర్వహించారు. భోగి మంటలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు.

గోరంట్ల: రెడ్డిపాలెంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందించారు. సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సంధ్య పర్యవేక్షించారు.

ఏటి అగ్రహారం: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. డాక్టర్ శనక్కాయల రాజకుమారి, అనంతరం కార్పొరేటర్ పోతురాజు సమత మాట్లాడారు. ప్రిన్సిపల్ ఉమాదేవి పాల్గొన్నారు.

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో ..

రంగవల్లులను పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ, రంగరాజు తదితరులు

ప్రాడిజి విద్యాలయ్‌లో బొమ్మల కొలువు

భోగి మంటలు వెలిగిస్తున్న లక్ష్మణరావు, విష్ణువర్ధన్

కష్టపడి పనిచేస్తే.. పార్టీలో సముచిత స్థానం

బ్రాడీపేట, న్యూస్‌టుడే: నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని భాజపా సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు అన్నారు. బ్రాడీపేట 3/9లోని పార్టీ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు డైరెక్టర్‌గా ఎంపికైన కేవీ సుబ్బారావు అభినందన సభ మూడో మండల అధ్యక్షురాలు గాయత్రి బెహరా ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథులుగా జూపూడి రంగరాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాజపా కార్యకర్తల పార్టీ అని తెలిపారు. కేవీ సుబ్బారావు చిన్నతనం నుంచి ఆర్ఎస్ఎస్‌లో పనిచేసి.. భాజపాలో నేతగా ఎదిగారన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఐదుగురు కార్పొరేటర్లను, ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులను గెలిపించిన ఘనత ఆయనదన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులకు కేవీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నేరేళ్ల మాధవరావు, పి.రవిశంకర్, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, సాధు రామకృష్ణ, భజరంగ్ రామకృష్ణ, సత్యనారాయణ, రాజేష్‌నాయుడు, రాధామాధవి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావును సత్కరిస్తున్న తిరుపతిరావు, జూపూడి రంగరాజు, డాక్టర్ ఉమాశంకర్ తదితరులు

కావలెను
గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 50 సంవత్సరాల వయస్సు పైబడినవారు, 10th పాస్ కావలెను.
ఆకర్షణీయమైన జీతం, P.F. మరియు ఫారిన్ ట్రిప్స్ కలవు
T.లక్ష్మణమూర్తి
Rtd. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
6304796450

అంజుమన్ భూముల దోపిడీకి కుట్ర

గోరంట్ల, న్యూస్‌టుడే: మంగళగిరిలోని అంజుమన్ భూములను ప్రభుత్వం కుట్రతో దోచుకోవాలని చూస్తుందని, ఇది దుర్మార్గమని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైకాపా గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అంజుమన్ భూమిని ప్రభుత్వం తీసుకునేందుకు విడుదల చేసిన ప్రకటనను వైకాపా వ్యతిరేకిస్తుందన్నారు. వైకాపా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ అంజుమన్ భూమిని ప్రభుత్వం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటానికి సిద్ధమవుతున్నామన్నారు. వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలను పట్టించుకోవడంలేదన్నారు. ఈ నెల 23న ముస్లింలందరినీ సమీకరించుకుని ప్రదర్శనగా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు.

శ్రద్ధాంజలి

శ్రీ దొడ్డపనేని సీతారామయ్య గారు
Director (Retd.)/APSPDCL

శ్రీ దొడ్డపనేని సీతారామయ్య గారు ది.05-01-2026 సోమవారం నాడు స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

బహిరంగ ప్రకటన
మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, 4/1 నెహ్రూనగర్, డోర్. నెం. 8-7-34, కాపురస్థులు ఘంటా నాగేశ్వర రావు, S/o. అమ్మయ్య, @ అమ్మన్న చౌదరి గారి సూచనలమేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి మాక్లయింటు స్పెసిఫిక్ ఫర్‌ఫామెన్స్ ఫర్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ నిమిత్తము 1) గుంటూరు రూరల్ (మం), అంకిరెడ్డిపాలెం శివారు, లాలు పురం గ్రామ డోర్.నెం. 8-97/ఎ కాపురస్థులు ఆకుల సీతారామాంజనేయులు, S/o. శివ కోటేశ్వర రావు మరియు ఆకుల వెంకట నాగలక్ష్మీ, W/o. సీతా రామాంజనేయులు గార్లపై మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో దావా ఓ.యస్.నెం.243/2025గా దాఖలు చేసుకొని సదరు దావాలో ఐ.ఏ.నెం.1291/2025గా ఇంజంక్షను కోరుచూ పిటీషన్ దాఖలుచేయగా [illegible]
లక్కరాజు బాలకోటేశ్వర రావు, జి. శివరామ కృష్ణ, సయ్యద్ నూరుద్దీన్, అడ్వకేట్స్
5/4 అరండల్‌పేట, గుంటూరు-522002. సెల్: 9603911107

25న కృత్రిమ పరికరాలు అమర్చేందుకు వైద్య శిబిరం

గోరంట్ల: ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి, అనారోగ్య రీత్యా కాళ్లు తొలగించిన వారికి ఉచితంగా కృత్రిమ పాదాలను అందించేందుకు ఈ నెల 25న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ గుంటూరు సెంటోనియల్ అధ్యక్షుడు డాక్టర్ వీర తెలిపారు. అరండల్‌పేటలో ఉచిత వైద్య శిబిరం పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 25న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బృందావన్ గార్డెన్స్‌లోని కమ్మ హాస్టల్‌లో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. అమెరికాకు చెందిన ఏకం స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటోనియల్, ఖమ్మం రోటరీ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ కోసం 96181 47082 నంబరును సంప్రదించవచ్చన్నారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు నూతన అధ్యక్షుడు (2026-27) నవీన్ చక్రవర్తి, కార్యదర్శి సంతోష్ కుమార్ చేవేరా, కోశాధికారి మురళీకృష్ణ, సభ్యులు వేణుగోపాలరావు వడ్డూరి, శంకర్ మంచి నాగ సాయి కమార్, సూర్యధరణి పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.

శిబిరం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అలరించిన భక్తి గీతాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై శనివారం శ్రీభువనేశ్వరమ్మ భజన సమాజం, అప్పాపురం వారు నిర్వహించిన తాళం భజన ప్రేక్షకులను అలరించింది. వేదికపై సాహితీవేత్త డాక్టర్ వెంకట శ్రీరంగనాయకి ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. అనంతరం కీర్తనలు, గీతాలను ఆలపించారు.

తాళం భజన చేస్తున్న శ్రీభువనేశ్వరమ్మ సమాజం సభ్యులు

వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యాయత్నం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనగర్ అయిదో లైనుకు చెందిన లక్ష్మీదేవి.. లక్ష్మీపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం ఆమెకు శ్రీనగర్‌కు చెందిన సురేంద్రతో వివాహమైంది. బైండింగ్ షాప్‌లో పని చేస్తున్న ఆయన కొంత కాలంగా భార్యను వేధిస్తున్నాడు. దీనికి అత్తామామలు సహకరిస్తున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక ఆమె డోలో 650 మాత్రలు అధికంగా మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స పొందుతూ ఆమె అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలోనే పార్టీ సంస్థాగత నిర్మాణం

గోరంట్ల, న్యూస్‌టుడే: వైకాపా సంస్థాగత నిర్మాణాన్ని ఫిబ్రవరిలో పూర్తి చేసేందుకు పని చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయంలో శనివారం ఏడు నియోజకవర్గాల నాయకులతో సమావేశమయ్యారు. గ్రామ స్థాయిలోకి వెళ్లి వైకాపా పనిచేస్తోందని తెలిపారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణం చేయాలని అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఆ బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు అప్పగించారని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, నియోజకవర్గ సమన్వయకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సందడిగా పాఠశాల వార్షికోత్సవం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: భారతీయ విద్యాభవన్, విద్యాశ్రమం పాఠశాలలో కార్యదర్శి పి. రామచంద్రరాజు అధ్యక్షతన వార్షికోత్సవాలు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ.. మనలోని చెడు భావనలు వదిలి చైతన్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. కోశాధికారి రామసుభాష్, ఇన్‌టెక్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ హేమాబ, హెడ్‌మిస్ట్రెస్ కృష్ణఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల కార్యదర్శి

నూతన వస్త్ర సమర్పణ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక జీటీ రోడ్డులోని మస్తానయ్య దర్గాలో 134వ ఉరుసు కొనసాగుతోంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి.. మస్తానయ్యకు నూతన వస్త్రాలను సమర్పించారు. దర్గా ధర్మకర్త రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మస్తానయ్యకు నూతన వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి

(c) eenadu

పల్లె వైద్యంలో ఆర్ఎంపీల పాత్ర కీలకం

మాట్లాడుతున్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

నగరంపాలెం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీల పాత్ర చాలా కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. స్థానిక బుడంపాడు రోడ్డులోని ఆదిత్య మెడికోవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏపీ ఆర్ఎంపీ, పీఎంపీల ఐకాస ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్-గ్రామీణ వైద్యుల పాత్ర' అనే అంశంపై శనివారం సమావేశం జరిగింది. ఐకాస ఛైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సరిపడినంత మంది ఎంబీబీఎస్ వైద్యులు లేరని, ఈ కొరతని మీరే తీరుస్తున్నారని గుర్తు చేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అతిథులకు ఆదిత్య మెడికోవర్ ఆసుపత్రి డైరెక్టర్ పాకనాటి కృష్ణస్రవంత్, డాక్టర్ చదలవాడ అమూల్య ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపునకు వినతి

నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును కలిసిన రైతులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం సిగరెట్లపై పెంచిన జీఎస్టీని తగ్గించి పొగాకు రైతులను ఆదుకునేలా చూడాలని నరసరావుపేట ఎంపీ, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలును రైతులు కోరారు. గుంటూరు నగరంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును శనివారం ఆయన నివాసంలో వినుకొండ ప్రాంతం రైతులు కలిసి మాట్లాడారు. పార్లమెంటులో పొగాకు రైతుల వాణిని వినిపించి జీఎస్టీ తగ్గించేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిట్టుబాటు ధరకు నష్టం లేకుండా చర్యలు తీసుకుంటానని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో రైతు సంఘం నాయకుడు ముసికర శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల పొగాకు రైతులు ఉన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

COURIERS

USA,UK, కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, యూరప్ మొ. దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, తక్కువ ధరకే పంపించబడును ★ ICL ఇంటర్నేషనల్ కొరియర్ చంద్రమౌళీనగర్ 7వ లైన్ GNT. ✆ 7799256644.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

బాపట్ల పట్టణానికి 14KM రేటూరు గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయ రైస్ మిల్ 35h.p రన్నింగ్ కండిషన్లో అమ్మకం. 98495 10021.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్, ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీ కాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడపనందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712.

SAREES

పాతపట్టు చీరలు; కంచి, వెంకటగిరి; గద్వాల్; బెనారస్, ప్యూర్ జరీచీరలు మీ ఇంటి వద్దనే 1000/- నుండి లక్ష రూ॥వరకు దాకా కొనబడును. ✆ 81251 68645.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు రేకులషెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

MARBLES & GRANITES

సంక్రాంతి శుభాకాంక్షలు, కోటి గ్రానైట్స్ బల్క్ స్టాక్ క్లియరెన్స్ సేల్ గ్రానైట్ స్లాబుల పై ప్రత్యేక రాయితీలు! సాయిబాబా రోడ్డు, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏ లీకేజైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5 KV కెపాసిటీగల Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ *జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫైడ్ కోర్సులు ఆన్‌లైన్లో నేర్పబడును. అడ్మిషన్లు ప్రారంభము & ICAS Appలో క్లాసులు J శ్రీనివాస్. 9966666659.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 8978056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరులో గాని, గుంటూరు పరిసర ప్రాంతములో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి, హైరైజ్ Apts గాని, విల్లాస్ ప్రాజెక్ట్‌కి గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గాని డెవలప్‌మెంట్‌కి అనువైనది. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ప్రై)లి॥, గచ్‌బౌలి, హైదరాబాద్. parkville.in కాంటాక్ట్: 91212 86882.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు - సత్తెనపల్లి 4లైన్ల రహదారికి ఆనుకొని, అమరావతి ORR కి దగ్గర్లో, 25ఎకరాలలో నిర్మాణానికి ప్లాట్లు కలవు. 9644777888, 7036722521.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

East/West - 1210 Sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur - No Brokers, Contact: ✆ 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో, నెలకి ఫిక్స్‌గా 15,000/- అద్దె, 5 నెలలు అడ్వాన్స్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ గల 1265 Sft, 2BHK అపార్ట్‌మెంట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 95531 55743.

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణనగర్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, న్యూకన్‌స్ట్రక్షన్స్ గోవిందశ్రీ నిలయంలో 2వఫ్లోర్ ఫ్లాట్- 303, ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆:9966552099.

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 sft, W/F, కొత్త అపార్ట్‌మెంట్, 5 వ ఫ్లోర్ 49.5 లక్షలు, అమ్మబడును. 90308 07472, 1% కమిషన్ తీసుకోబడును.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100%వాస్తు ప్రతి ఫ్లోర్ 2000sft ఫుల్లీఫర్నిచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 9396272999, 9248713999.

GORANTLA

2BHK 1225S.Ft. Full Finished Aprt. 1st Floor E/F అమ్మబడును. వెంకటాద్రి నిలయం, గోరంట్ల, Guntur. 9494062831.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats - రెడి టు ఆక్యుపై అమ్మకం. ✆: 9347040858, 7993901228.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్‌రోడ్, చైతన్య స్కూల్ వెనుక, AB టవర్స్, 408, 3BHK, 1560 Sft, E/F, కార్‌పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 9246487830.

18 వేలు-38వేలు రెంట్స్ వస్తున్న 2 & 3 BHK ఫ్లాట్స్ 1సం॥ రెంట్ అడ్వాన్స్ 12సం॥ అగ్రిమెంట్ 3rdఫేజ్ ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో S.Ft. 3999/-. 8686562888.

PATTABHIPURAM

గుంటూరు, శ్యామల నగర్, 4/1 వ లైన్, సెరెన్ పార్క్స్, 3BHK డీలక్స్, 1952 S.Ft. నార్త్&ఈస్ట్ ఫేస్, న్యూకన్‌స్ట్రక్షన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 9849828996.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీశ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. శ్రీహరివాసమ్ E -1250 W -1225 Sft. రెడీ టు ఆక్యుపై. 9704139333, 9885700115.

GENERAL

3B/R 2270sft Dulux New Flat Individual Floor Wise Near Gujjanagundla for Sale M: 9100029529.

2BHK, 1190 Sft Flat for sale at 104, Sri Saradha Parameswari Enclave, 3rd line (North), Rajendra Nagar, Guntur. 77023 04559.



KLయూనివర్సిటీ (కెనాల్‌రోడ్) SP's గ్రీన్ నెస్ట్, 201, 1000 S.Ft., 2 BHK, W/F కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ కేవలం 32 ల॥కే. అమ్మకం. 7729972411.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మదగ్గరలో రెడీ టూ ఆక్యుపై 3BHK 2300 Sft డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. ✆ 94909 60449.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ॥ CCరోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్‌లోన్ కలదు. 98668 33383, 81422 23456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ॥గ॥ సిద్ధముగా ఉన్నది వాటర్, బ్యాంకులోన్ 2 కార్ల పార్కింగ్ 98495 10021.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్, GF FF & షాప్ 166.66 చ॥గ॥ (25x60) నార్త్‌ఫేస్ ఇండిపెండెంట్ఇల్లు అమ్మకం. 9948430214, 9704848587.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం, 17వ లైన్ ఎదురు, శాంతినగర్ 1వ లైన్ లారీ ఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీపోలేరమ్మ గుడిప్రక్కలైన్, చుట్టుగుంట 153 గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టోర్లు గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. 94407 15707, 85238 22212.

KOTHAPETA

కొత్తపేట, కుర్గర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 9281182204.

PATTABHIPURAM

పట్టాభిపురం 1వలైను, పాత ఆర్టీవో ఆఫీస్ వెనుక ఉత్తరం ఫేసింగ్ 374చ॥గ॥ ఇల్లు(కొ॥55x61) అమ్మబడును. (నోబ్రోకర్స్) 90002 55526, 8978430729.

GENERAL

గుంటూరు గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గర్లో A.T.అగ్రహారం నందు దక్షిణం ముఖంతో రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. (200చ.గ.) అనిల్:7013188668.

LAND FOR SALE

NARASARAOPETA

నరసరావుపేటకి 7KM దూరములో పాలపాడు నల్లగార్లపాడు మధ్యలో ఎకరాల 3.25 సెంట్లు మాగాణి పొలం అమ్మకానికి కలదు. 97059 31729.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రా, డాక్టర్ పొలం నెం: 243/A, 249/A, 250 లోని 4 ఎ. 96 సెంట్లు మెట్ట, మాగాణి పొలం అమ్మకం. 8500570760.

పేరేచెర్ల ఆమీనాబాద్ గ్రా॥ మంచి సీటీ, బోర్‌వెల్, ఫెన్సింగ్, వసతి ఎ.4.20 సెంట్లు మెట్ట పొలం అమ్మకం. (వైద్యశాల ఎదురు) 73309 16499.

కంకటపాలెం మెయిన్ రోడ్ బాపట్లలో 55 సెంట్లు, 35 సెంట్ల భూమి అమ్మకానికి BPCL పెట్రోల్ పంప్ ఎదురుగా ఫోన్ నంబర్: 9553322091, 9553322081.

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 97423 34939, 81476 64939.

450 ఎకరాల్లో మెగా అవకడో పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు 6 లక్షలకే 11 సెంట్లు తీసుకున్న వారికి 133 గజాలు ప్లాట్‌ఫ్రీ. 5వ సం॥ నుండి సం॥కి 2లక్షలు ఆదాయం 9133574455.

గుంటూరు చిలకలూరిపేట NH మెయిన్‌రోడ్డు, చౌడవరం, SBI బ్యాంక్‌సైడ్, Nr. RVR ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా 2 ఎకరాలు అమ్మకం. 8309494629.

పొన్నూరు పచ్చలతాడిపర్రు మెయిన్‌రోడ్డు ఫేస్ నార్త్/ ఈస్ట్ కార్నర్ కమర్షియల్ సైట్ 13 సెంట్లు అమ్మకంనకు కలదు. ✆ 85018 17789.

PLOT FOR SALE

TADEPALLI

800/1000 sq.yds EF/WF road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతి రోడ్, మెడికల్ హాస్టల్ వెనుక, కొండయ్య కాలనీ ప్రక్కన, ఎంప్లాయిస్ కాలనీ 706 చ॥గ॥ ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. 85005 70760.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1 కి అతి దగ్గరలో సాయినాద్ కాలనీ 2లైన్‌లో నార్త్ ఫేస్ 30" రోడ్డుగల 277 చ॥గ॥ ఖాళీ స్థలము కలదు. 98493 51256.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, 3rd ఫేజ్‌లో బాష్యం, నారాయణ, మాదాల జయశ్రీ స్కూల్స్, కాలేజీలకు దగ్గరలో సన్‌సిరి ప్రాజెక్ట్‌వారి CRDA అప్రూవ్డ్ వెంచర్లో ఓపెన్‌ప్లాట్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో 9177265959.

రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

ఇన్నర్ రింగ్ రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 26X54=156 అమ్మకం గజం 36 వేలు 90308 07472.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ 0వ లైనులో యాపిల్ టవర్స్ ఉత్తరంవైపు, తూర్పు ఫేసింగ్ 35.6x88.1 కొలతలతో 347.3 గజముల స్థలము అమ్మకం. ✆ 72870 01111.

TENALI

తెనాలి మండలం కొలకలూరు గ్రామం లోని శివాలయం గుడి దగ్గరలో ఇళ్ల మధ్యలో 150 గజాల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. ✆ 92922 08053.

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

Guntur Pandaripuram, 6/3, D.No.5-78-32/2, 477 Sq.Yds Open Plot for Sale. Cont: 98488 65098, 99482 26336.

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5 లక్షలు. సంప్ర॥ 95155 20741.

Plot for Sale. గుంటూరు సిటీ, గోరంట్ల, తూర్పు బజారు, బృందావనం వెంచర్, వెస్ట్ ఫేసింగ్ చ.గ. 204 లు ప్లాటు అమ్మబడును. సం॥ 9000204179.

తారురోడ్డుని ఆనుకుని 30అ॥ రోడ్లతో వెంచర్100 చ॥గ॥ రూ.1లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83175 28192.

ఫోర్ట్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

గుంటూరు, పాత పట్టాభిపురం 2 లైన్, 500 చ॥గ॥ పాత డాబా, సౌత్‌ఫేస్ ఇల్లు, మరియు శ్యామలానగర్ X టెన్షన్ 1000 చ॥గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకం. 91772 46158.

లాం, చలపతి కాలేజి ఎదురు, APCRDA అప్రూవ్డ్ లేఔట్. 202 చ॥గ॥ తూర్పు & దక్షిణ ఫేస్ కార్నర్ ప్లాట్. గ.18,000/- 99450 35548.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుబాన్ చంద్రబోస్ కళ్యాణ మండపంరోడ్డు 460చ॥ గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర. Ph: 62815 56902.

900 చ॥గ॥ కమర్షియల్ స్థలం @ పలకలూరు ★303 గ॥ 95 గ॥ ఇళ్ళు అమ్మకం ★ 1190 చ॥అ॥ 2BHK @36L, గుంటూరు. Ph: 63006 03787.

పెదకాకాని, శంకర్ Eye హాస్పిటల్, వెనుక వెంచర్‌లో 230 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. 93921 19418.

తెనాలి నాజరుపేట Opp: వార్డు సచివాలయం, N/F 435 Sq.Yds (31X126). Spot Registration. ✆: 99511 29325, 94418 82620.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK 67L నుండి సేల్. ✆ 95427 56666.

అభినందన వెంచర్ యనమదల/ గుంటూరు నందు 266 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు సంప్ర Ph: 83411 18365/ 83411 18364.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు LGషోరూమ్ ప్రక్కన ఇన్నర్ రింగురోడ్డు ఫేసింగ్‌తో 815 చ॥గ॥ల కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 93966 16555.

LEASE/ RENT

GENERAL

గుంటూరు సాంబశివపేట, 2వ లైనులో 1st & 2nd ఫ్లోర్ బిల్డింగ్ ప్రతి ఫ్లోర్ 1400 S.Ft. క్లినిక్/ ఆఫీస్‌లకు లీజ్ లేదా అద్దెకు ఇవ్వబడును. 9963865994.

WANTED

GENERAL

Wanted Plots in Hyd Narne Esate's, Suchir india, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameer pet, Medchal, Maheshwa ram, Shamshabad and near by. Cont:7893992268.

బీడు భూమి కావలెను గుంటూరు +ప్రకాశం జిల్లాలో రోడ్డు వసతి కలిగిన భూములు 2-3 లక్షలలో Cont: 80086 12299, 70757 13135.

PROPERTY FOR SALE

GENERAL

TO LET

గుంటూరు, శ్యామలనగర్, 3 వ లైన్, బాల కుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుజ్జనగుండ్ల, కరెంట్ ఆఫీస్‌ఎదురు, N రెసిడెన్సీ, ఫ్లాట్ నెం:401, 3BHK, 2ACలు, 2గీజర్లు ఫుల్లీఫర్నిష్డ్ కార్‌పార్కింగ్ ఫ్లాట్ అద్దెకు కలదు.79815 23460.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

గుంటూరు గౌరీశంకర్ థియేటర్ లైనులో గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు, ఫైనాన్స్ కంపెనీలకు, హాస్పిటల్స్‌కు 6470 చ॥అ॥లు అద్దెకు కలదు. PH: 92464 77991.

తాడేపల్లి మండలం పడ్డేశ్వరం గ్రామములో 1-50ఎకరములలో "రైస్ మిల్" 4గూడౌన్స్ అద్దెకివ్వటానికి రెడీగా వున్నవి. కావలసినవారు. సంప్ర. 9866736677.

JOBS

Required pediatricians MD/ DCH/ DNB/ FNICU & pharm D for level 4 NICU with HFO, INO, cooling at well baby by kanumuri hospitals, Guntur. ✆ 86888 17333.

Wanted 1.Maths teachers (6th to 10th) 2.English teachers (6th to 10th) 3.Hostel wardens (only gents) 4. HRS (preferably ladies) with minimum 2years experience with good spoken English, good computer skills are preferred. ✆ 8712618895.

Mirchi Godown Supervisor - Must have experience in Mirchi field and own a bike | Contact: 9032431999.

WANTED Marketing Manager-2 for Insurance and Real Estate companies. Salary 25K/pm, Guntur & Palnadu. 9686994801, 9553010369.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.E.D Sal: 10k to 15k N.T.R. U.R Vidya Mission, Guntur. Ph: 99859 96591, 96423 94248.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Un skilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Marketing Executive & Services for Alpha Blue Technologies (Manufacturer of LED Lights) Qua: B-Tech (EEE/ Any Degree), Fresher. Job Loc: Guntur. 97030 75554.

Myla Dental Care NOW Hiring Dental Surgeon (BDS) Receptionist, Guntur (min 8000 Salary) 79818 11494, 79897 35909.

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

TV Reporters required for Guntur town for Local AI Media Network Pvt Ltd - Call: 9160146588.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1. Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2 = 5Members. 3. Instru mentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/9866013723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wante Female Nursing Staff for ICU, GNM/ B.Sc Nursing 1-2 Years Experi ence/ For Krishna Children's Hospital (Estd 1990), Kotha pet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

110-60 సం॥ మధ్యవయస్సు, పాస్‌పోర్ట్‌కలిగి, వంటలనైపుణ్యం కలిగిన లండన్‌లో ఇంట్లో పనిచేయడానికి ఆడమనిషి కావలెను. సంప్ర॥ 9am-7pm 8523099305.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్2 వీలర్ తప్పనిసరి జీతం: 12000, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 9912025295.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10th పాస్. జీతం: 15000 వరకు + బోనస్ 94408 70099.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, రిసెప్షనిస్ట్స్ (F) మరియు కేఫ్ నందు పనిచేయుటకు గర్ల్స్ కావలెను. సం॥ 85200 01199.

వాచ్‌మెన్, ఆయా కావలెను. గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో లేదా హాస్పిటల్ నందు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 80195 59657, 99491 25425, 91334 30333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

సొసైటి క్లరికల్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్‌కు సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణ మండపంనకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అ: ఇంటర్/ డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జి. 88850 36992.

7 Hills ఆఫీస్‌నందు కంప్యూటర్ ఆపరేటర్ -1, Tally అకౌంటెంట్- 1, స్టాఫ్ (Female) కావలెను. 35సం॥ లోపు. భారత్‌పేట, గుంటూరు. 7288877785.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

గుంటూరు కొరిటిపాడులో మందుల షాప్‌లోకి లేడీ /జంట్స్ హెల్పర్ కావలెను. అర్హత: 10th/ఇంటర్. 9am to 2PM & 4:30 to10:30PM 9985707135.

గుంటూరు, కొత్తపేటలో పీడియాట్రిక్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్ (M/F), ఫార్మసిస్ట్ (ఫ్రెషర్స్), Q: B.ఫార్మసీ కావలెను. 63011 15271.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

సిటీకేబుల్ ఆఫీస్ నందు పనిచేయుటకు 1) కంప్యూటర్ ఆపరేటర్స్ 2) టెక్నీషియన్స్ 3) కలెక్షన్ బాయ్స్ కావలెను. జెకెసి రోడ్ గుంటూరు. 70930 76288.

లాం, జొన్నలగడ్డ గ్రామము శ్రీ కృష్ణా లైటింగ్ & DJ దగ్గర పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. రూమ్ వసతి కలదు. 99512 52932.

గుంటూరు సిటీ, న్యాయవాది గారి ఆఫీసు నందు ఇంగ్లీష్ మరియు తెలుగు కంప్యూటర్ వర్క్ చేయుటకు స్టాఫ్ కావలెను. సం.90320 61847.

మెడికల్ హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ షాపు నందు పనిచేయుటకు వర్కర్స్ (లేడీస్/జంట్స్) కావలెను. అనుభవం ఉన్నవారు లేని వారు కూడా సంప్ర. గుంటూరు. 74164 44444.

ఇద్దరు పాపలను చూసుకొనుటకు ఫ్యామిలీ బాధ్యతలు తక్కువగాఉన్న కేర్‌టేకర్/ టీచర్స్/ నర్స్ కావలెను. షిఫ్ట్‌టైం:7AM-1PM &2PM-8PM. జీ॥9-10వేలు. ✆ 8332015555.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీసు నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్, యడవల్లి ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. సెల్: 93906 33593.

రాజా హిందుస్తాన్ నిధి బ్యాంక్ బాపట్ల, కర్లపాలెం, చందోలు, పొన్నూరు బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 99120 30414, 84668 33137.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి ఓపెన్‌ప్లాట్లు, ఫామ్ ల్యాండ్స్ అమ్ముటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచికమీషన్ ఇవ్వబడును. 93915 26523.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

ఇంట్లో వంట చేయుటకు అనుభవం గల మహిళా వంటమనిషి కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మం). Contact ✆ 98662 67599.

ఏరిన్ అగ్రో లిమిటెడ్, చెన్నకేశవ MKTG ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ Exe's కావలెను. (Exp/Fresher), అర్హత ఎనీ డిగ్రీ/BSC Agri/అగ్రి డిప్లొమా. తెనాలి, మంగళగిరి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె గ్రామాల వారికి ప్రాధాన్యత. Ph: 99631 11817, 99082 66391.

గుంటూరు టౌన్‌లో కోడిగుడ్ల షాపు నందు పనిచేయుటకు క్యాషియర్, కోళ్ళఫారం నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ కావలెను. షాపు నం: 38 NTR స్టేడియం, బృందావన గార్డెన్స్, గుంటూరు - 7. ఫోన్: 9346227777.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్ సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు, వసతి సౌకర్యం కలదు. ✆ 80080 61818.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జిన్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్ర॥. ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జిన్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జిన్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి.వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర॥ ✆ 89784 80435.

గుంటూరు, మిర్చియార్డ్ దగ్గరలో లక్ష్మీనగర్ 1వ లైన్ లోని ఆఫీస్ మరియు ఫీల్డ్ నందు "మిర్చి & పౌడర్ ఎక్స్‌పోర్ట్ ఆఫీస్" నందు పనిచేయుటకు హిందీ వచ్చిన స్టాఫ్ కావలెను. Resume వాట్స్ అప్ చేయ్యగలరు. 99899 27956.

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవమున్న డ్రైవర్, ఆఫీస్‌బాయ్ కావలెను. 99899 99057, 81433 45677.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) రిసెప్షనిస్ట్ 2) ఫార్మసిస్ట్ 3) నర్సులు 4) ఆయాలు కావలెను. 85199 93945.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, వెయిటర్స్, మోరి పనివారు మరియు ఆల్‌రౌండ్ టిఫిన్ మాస్టర్స్ కావలెను. ✆ 63050 54647.

గుంటూరు టౌన్‌లో పెట్రోలు బంకులో పనిచేయడానికి అనుభవం కల పెట్రోల్ కొట్టగలిగిన క్యాషియర్ కావలెను. PF, ESI సౌకర్యం కలదు. 96520 63879.

గుంటూరులోని బార్ లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, లిక్కర్ బాయ్స్ కావలెను. ✆ 81431 98968, 95732 71161.

నరసరావుపేట, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, లేడీటెలికాలర్స్ కావలెను Ph: 7989476799.

DRIVERS

కారు నడిపేందుకు అనుభవం గల డ్రైవర్ కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మండలం) నందు వసతి సౌకర్యం కలదు. ✆ 98662 67599.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామాఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి ఛార్‌ధామ్, నేపాల్+ముక్తినాథ్, కర్నాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్. ✆ 93983 36779.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఈనాడు
అమరావతి
కృష్ణా
ఆదివారం జనవరి 11, 2026

విద్యలవాడకు జేజేలు

ఈనాడు - అమరావతి: 'క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యం ఇచ్చి లక్షల మంది విద్యార్థులను సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థలు తీర్చిదిద్దాయి. విజయవాడ అంటేనే.. చదువుల తల్లి సరస్వతి కొలువైన ప్రాంతం. ఐఐటీ, జేఈఈ, నీట్, లాసెట్ సహా ఏ జాతీయ స్థాయి పరీక్షల్లో ర్యాంకులు రావాలన్నా విజయవాడలో చదవాల్సిందే.. అందుకే విజయవాడ విద్యలవాడగా వర్ధిల్లుతోందని' సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విజయవాడ సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలు చూసిన ఆయన తన కళాశాల రోజులు గుర్తుకొస్తున్నాయని వివరించారు. యూనివర్సిటీలో అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా ఎమ్మెల్యే అవ్వాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చాననీ.. యువత సైతం తాము ఎంచుకున్న ఆశయం కోసం పోరాడాలన్నారు. ఐదు దశాబ్దాలు ఐకమత్యంతో సంస్థను నడపడం నిర్వాహకుల అంకిత భావానికి ప్రతీకగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు.

అందాల తీరాన... ఆనంద విహారం

- ఆవకాయ్.. అమరావతి ఉత్సవాల ముగింపు
- దేశవిదేశాల నుంచి తరలివచ్చిన కళాకారులు

చౌరాస్తా బృందం సంగీత ప్రదర్శన

సమైక్యతను ప్రతిబింబించిన కళారూపం

వేడుకలు వీక్షిస్తున్న జేసీ, కలెక్టర్, సీపీ తదితరులు

ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - భవానీపురం

ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గురు, శుక్ర, శనివారాల్లో కృష్ణా తీరం, భవానీద్వీపంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కృష్ణా నది తీరంలో పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ సెట్ వద్ద.. నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ గీతాలాపన, మ్యూజికల్ బ్యాండ్స్, తోలుబొమ్మలు, నగాడా, డప్పు కళాకారుల ప్రదర్శనలతో.. ఈ ప్రాంతమంతా.. సందడి నెలకొంది. దేశవిదేశాల నుంచి కళాకారులు తరలివచ్చి ప్రదర్శనలు ఇచ్చారు. చివరి రోజు శనివారం కూడా ఉదయం 11 గంటల నుంచి భవానీద్వీపంలో పలు అంశాలపై సంభాషణలు, సంక్రాంతి స్కిట్‌లు, చిన్నారుల కర్ర సాము, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరాలు నిర్వహించారు.

లక్షల్లో రైల్వే ఉద్యోగాలు
RAILWAY RECRUITMENT BOARD
ALP / NTPC / GROUP-D / JE / RPF
తెలుగు మీడియం ప్రత్యేక బ్యాచ్‌లు ప్రారంభం
19-1-2026
(1.30pm - 4.30pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

లైటింగ్ ధరించి నృత్యం

జావెద్అలీ గీతాలాపన

ఎన్టీఆర్ వేషధారణలో గుమ్మడి గోపాలకృష్ణ

జనసంద్రమైన భవానీ ద్వీపం..

భవానీద్వీపానికి పర్యాటకులు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోటెత్తారు. శనివారం నుంచి విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు నేపథ్యంలో.. విద్యార్థులు భారీగా తరలివచ్చారు. శనివారం ఒక్కరోజే 4,500 మందికి పైగా తరలివచ్చినట్లు పర్యాటకశాఖ ప్రకటించింది. భవానీద్వీపాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు పలురకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా ఆవకాయ్ అమరావతి ఫెస్టివల్‌లో చాలా కార్యక్రమాలు భవానీ ద్వీపంలోనే నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం సాధారణ సందర్శకులతోపాటు ఆవకాయ్ ఉత్సవాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పెద్ద బోట్లలో 4,100 మంది, స్పీడ్ బోట్లలో 212 మంది భవానీద్వీపానికి వచ్చి వెళ్లారు.

వావ్.. కర్రసాము

కిక్.. అదుర్స్

విన్యాసాలు తిలకిస్తున్న ప్రజలు

బోటుపై విహారం..

అడుగులన్నీ... అక్షరం వైపే!

36వ పుస్తక మహోత్సవం రేపే ఆఖరు

ఈనాడు - అమరావతి: విజయవాడ పుస్తక మహోత్సవం ముగింపు దశకు చేరింది. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం సోమవారంతో ముగుస్తోంది. నేడు, రేపు.. ఈ రెండు రోజులు మాత్రమే ప్రదర్శన ఉంటుంది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి తెరుస్తున్నారు. రాత్రి 9గంటల వరకూ కొనసాగుతుంది. శనివారం తొమ్మిదో రోజు సాయంత్రం నుంచి రద్దీ భారీగా పెరిగింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో.. విద్యార్థులను తీసుకుని వారి తల్లిదండ్రులు పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పోటెత్తారు. మహోత్సవ ప్రాంగణంలోని డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, జయంత్ నార్లీకర్ వేదికలపై నిత్యం సాహిత్య కార్యక్రమాలు, పిల్లలకు క్విజ్ పోటీలు, మ్యాజిక్‌షోలు జరుగుతున్నాయి.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and all other Competitive Exams
Batches on 28-1-2026 (1.30pm - 4.30pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

నచ్చిన పుస్తకాలు ఆసక్తిగా తిలకిస్తూ..

మహోత్సవంలో 'ఈనాడు'..

- ★ **సాయంత్రం 5 గంటలకు:** మంచికంటి రచన "అంబేడ్కర్ మనవాడు" పుస్తకావిష్కరణ సభ
- ★ **పట్టాభిరామ్ వేదిక:** సాయంత్రం 6గంటలు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తకాల ఆవిష్కరణ సభ. (లౌకికత్వం-ప్రజాస్వామ్యంపై మతోన్మాదులదాడి, హిందుత్వ సింహాసనంపై అబద్ధాల చక్రవర్తి, మన చరిత్ర, చంద్రం వ్యాసావళి, పుస్తకాల ఆవిష్కరణ) సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు రాక.
- ★ **ప్రతిభా వేదిక:** సాయంత్రం నుంచి చిన్నారుల కోసం జన విజ్ఞాన వేదిక కార్యక్రమం.

విజయవాడ-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్: సంక్రాంతి రద్దీ దృష్ట్యా విజయవాడ-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. 07475 ప్రత్యేక రైలు ఈ నెల 11, 12, 13, 18, 19న హైదరాబాద్‌లో ఉదయం 6.10కి బయలుదేరి మధ్యాహ్నం 1.30కి విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07476 ఈ నెల 11, 12, 17, 19న విజయవాడలో మధ్యాహ్నం 2.40కి బయలుదేరి రాత్రి 10.35కి హైదరాబాద్ చేరుతుంది.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 19-1-2026 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

కోళ్లు కాదు... రూ.కోట్లు ఎగురుతాయ్!

బరులు.. జూద క్రీడలకు పోటాపోటీ

"జిల్లాలో కోడిపందేల బరులు పోటాపోటీగా సిద్ధం అవుతున్నాయి. పండగ దగ్గర పడటంతో పందెం నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు వాహన బహుమతులు, హైటెక్ జూదాలు, ఛీర్‌గర్ల్స్, మందు, విందు, చిందు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఫ్లడ్‌లైటింగ్, పబ్బులను మించిన వసతులు, జూద క్రీడల్లో కార్డ్ పంచేందుకు ప్రత్యేక యంత్రాలు తదితరాలతో ఆకట్టుకునే ఏర్పాట్లు చేస్తున్నారు."

"బరులు, ఇతర జూద క్రీడల నిర్వహణకు స్థలాల విషయంలో వివాదాలు జరుగుతున్నాయి. గతంలో గ్రామాలకు దూరంగా పెట్టుకొని నష్టపోయామని.. ఎక్కువ మంది వచ్చేచోట ఈసారి అవకాశం కల్పించాలని.. అధికార, ప్రతిపక్ష చోటామోటా నేతల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయి. మరోవైపు కోడిపందేలు నేరమని పోలీసులు బ్యానర్లు పెడుతున్నా వాటిని తీసేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, పోలీసుల అంగీకారంతో ఎవరు ఎక్కడ బరులు పెట్టాలో లోపాయకారీ ఒప్పందాలు పూర్తయ్యాయి."

నేతలు, పోలీసులకు నోట్ల పండగే..

గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడలో 12 బరులు సిద్ధం అవుతున్నాయి. గతంలో వైకాపా నేత ఆధ్వర్యంలో గుడివాడలో భారీగా జూదక్రీడలు నిర్వహించి రూ.కోట్లు దండుకున్నారు. నేటి నేతలు సైతం బైపాస్ సమీపంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేజ్, చుట్టూ వీఐపీలు, విడివిడిగా గ్యాలరీలు వంటివి సిద్ధం చేస్తున్నారు. ఓ యువ నేత ఆధ్వర్యంలో రూ.కోట్లు ఎగిరేలా పనులు జరుగుతున్నాయి.

అంతటా అంతే...

☛ పెడన, పామర్రు, అవనిగడ్డ, మచిలీపట్నం నియోజకవర్గాల్లోనూ బుల్లెట్ బైకులు, పలు చోట్ల కార్లు, స్కూటీలు, తదితర బహుమతులతో జూదరులను ఆకట్టుకునేందుకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు చేసుకుంటున్నారు. ఒక్కో నియోజకవర్గంలో మూడ్రోజుల్లో రూ.10-100 కోట్ల లావాదేవీలు ఉండనున్నాయి. ☛ పెనమలూరు పరిధిలో ఈడుపుగల్లు, ఉప్పులూరు పరిధిలో హైటెక్ బరులు.. కాటూరు, ఆకునూరులో భారీగా పందేల నిర్వహణకు సిద్ధం అవుతున్నారు.

గుడివాడ బైపాస్ సమీపంలో సిద్ధమవుతున్న హైటెక్ బరి

☛ గన్నవరం పరిధిలో కేసరపల్లిలో భారీ స్థాయిలో పుంజులు, జూద పందేలు జరగనున్నాయి. ఒక్కో పందెం రూ.3 లక్షలు.. వీఐపీ గ్యాలరీలు, క్యాసినో తరహా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ☛ జూదాల విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి నిర్వహించుకోవడం గమనార్హం. ☛ ఆయా ప్రాంతాల్లో బరుల నిర్వహణకు నేతల అనుమతికి రూ.కోట్లు ముట్టజెబుతున్నారని సమాచారం. పోలీసులు, ఇతర అధికారుల లెక్కలు వేరు... లాభాల్లోనూ వాటాలు ఇచ్చుకోవాల్సిందే.

- ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం

డా.కె.ఎస్.ఎన్. ప్రసాద్ ఫౌండేషన్
మరియు
మాంటిస్సోరి ఓల్డ్‌స్టూడెంట్ ఛారిటబుల్ ట్రస్ట్
మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్
29-13-28, ప్రకాశ హౌస్, సూర్యారావుపేట, విజయవాడ -520002
2025 సం॥లో 10వ తరగతి మరియు ఇంటర్‌మీడియట్ ప్రభుత్వ పాఠశాల / కళాశాలలో చదివి మంచి మార్కులతో పాసయిన పేద విద్యార్థులు, ఇంటర్ మొదటి సంవత్సరం, ఇంజనీరింగ్ & మెడికల్ తదితర కోర్సులు చదువుచున్నవారు 15 జనవరి 2026 తేది లోపు అప్లయ్ చేసుకొనవలెను. 10వ తరగతి / ఇంటర్‌మీడియట్ మార్కుల లిస్టు, EAMCET మార్కులు, ర్యాంక్, టీసీ, ఇన్‌కమ్ సర్టిఫికెట్, ఇతర స్కాలర్‌షిప్ పొందుచున్నచో ఆ వివరములు, ప్రస్తుత స్టడీ సర్టిఫికెట్, మీ ఫోన్ నెంబరు మరియు ఈమెయిల్ వివరములు అప్లికేషన్‌తో జతపరచవలెను. - చైర్మన్

పోలీసు శాఖకు వాహన సాయం

మచిలీపట్నం కార్పొరేషన్: పోలీసు శాఖకు వాహనాలు అందించిన లిఖిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సేవలు ప్రశంసనీయమని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్సార్) కార్యక్రమంలో భాగంగా 9 బొలేరో వాహనాలను వితరణగా అందించింది. శనివారం వాటిని ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఐజీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతికతతో కూడిన వాహనాలను అందించడం ద్వారా సంస్థ అధినేతలు తమ సేవాభావాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ వాహనాలు పోలీసుల విధుల నిర్వహణకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇప్పటివరకు సంస్థ ద్వారా మొత్తం 13 వాహనాలు అందించారని వీటిని అవనిగడ్డ సబ్‌డివిజన్‌తోపాటు పెడన పరిధిలోని పోలీస్ స్టేషన్‌లకు కేటాయిస్తామన్నారు. ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, కృష్ణప్రసాద్ సంస్థ సేవలను కొనియాడుతూ పోలీసు శాఖ శాంతిభద్రతల పర్యవేక్షణకు వాహనాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. సంస్థకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఎండీ గొట్టిపాటి శ్రీనివాసరావును సత్కరించారు. దాత అందించిన వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు మండలి, కాగిత, ఐజీ, ఎస్పీ తదితరులు

కావలెను
జనరల్ నర్సింగ్ చదివిన అభ్యర్థినికి ఉద్యోగ అవకాశము కలదు
రేణుక చెవి, ముక్కు గొంతు, గైనిక్ ఆసుపత్రి
బొమ్మరిల్లు థియేటర్ ఎదురుగా, గుడివాడ.
✆ 99490 22433
98491 24475

రీ సర్వేకు ఆక్వా రైతుల సహకారం అవసరం

నందివాడ (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలంలో ఆక్వా రైతులు రీ సర్వేకు సహకరించాలని కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. అనమనపూడి రెవెన్యూ కార్యాలయం వద్ద ఆయన ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ఆక్వా భూముల రీ సర్వే సమస్యలపై అనమనపూడి, దండిగానపూడి, గండేపూడి రైతులతో ఆయన చర్చించారు. మండలంలో ఆక్వా సాగు అధికమని, వ్యక్తిగతంగా కాకుండా.. ఒకే చెరువు కింద అనేక మంది రైతులకు చెందిన భూములు ఉన్నాయని, వాటికి సరిహద్దులు, సబ్ డివిజన్ చేసే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఉమ్మడి భూముల విషయంలో సరిహద్దులు, భూవిస్తీర్ణం సరిపోలితే.. వాటికి సబ్ డివిజన్ చేసి ఎల్‌పీఎం సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. అలా కాకుండా ఉమ్మడి భూములకు ఎల్‌పీఎం కేటాయిస్తే భవిష్యత్‌లో ఆయా రైతులకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి భూముల పరంగా భూవిస్తీర్ణం హెచ్చుతగ్గుల విషయంలో రైతులు ఏకాభిప్రాయంతో ముందుకు రావాలని సూచించారు. ఆయా గ్రామస్థులు తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ని కోరారు. తహసీల్దార్ గురునాథమూర్తి, సర్పంచి అడ్డుమిల్లి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలతో చర్చిస్తున్న కలెక్టర్ బాలాజీ

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
HCL, మేధ IT పార్క్, ఎయిర్‌పోర్ట్, వెస్ట్ బైపాస్, NH కి అతి దగ్గరలో.. మరియు హాస్పిటల్స్, కాలేజెస్, స్కూల్స్‌కి అతి చేరువలో
HEMADURGA Jewel County @ Kesarapalli, Vijayawada
2 & 3 BHK లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్
సంక్రాంతి స్పెషల్ ఆఫర్ కబోర్డ్ వుడ్‌వర్క్ మరియు AC's FREE
Ready to Occupy
Bank Loan upto 90%
CLUB HOUSE · SWIMMING POOL · GYM
CONTACT : 888 568 2299, 888 568 5599
HEMADURGA REALTORS
www.himajaconstructions.com
58-5-26/4, Pantakaluva Road, Opp. RTC Colony 3rd Road, Patamata, Vijayawada.

NCL GROUP
WALK-IN INTERVIEW
NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for Sales Officer.
Any Intermediate / Graduate with minimum 2-4 years of Experience in Sales & Marketing.
Job Locations: Vijayawada (AP),
Interested candidates may walk-in for interview at the below mentioned venue, with resume and a photograph:
Date: 12th January, 2026 (Monday)
Time: 10.00 am to 5.00 pm
Venue: Hotel Vdara, MG Road, Hotel Fortune Murali Park Street, Revenue Colony, Mogharajpuram, Vijayawada -520010.
Contact No.: 9154203651 / 9133330238
Mail your bio-data to careers@nclind.com
NCL INDUSTRIES LIMITED


పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద పరిస్థితి..

భారీగా పెరిగిన వాహనాల రద్దీ

పొట్టిపాడు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారి వాహనాలతో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో పాటు విజయవాడ పశ్చిమ బైపాస్‌లో భారీగా వాహనాల రద్దీ పెరిగింది. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి సాధారణ వాహనాల కన్నా దాదాపు 20 వేల వాహనాలు అదనంగా విశాఖపట్నం వైపునకు తరలివెళ్లినట్లు అధికారులు తెలిపారు. పెరిగిన వాహనాల కారణంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన్నఅవుటపల్లి జీరో పాయింట్‌తో పాటు ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లే వాహనాలతో సుమారు కిలోమీటరు మేర జాతీయ రహదారిపై వాహనాలు నిలిచాయి. టోల్‌ప్లాజా వద్ద పెరుగుతున్న రద్దీతో అధికారులు వాహనాల నియంత్రణ చర్యలు ముమ్మరం చేశారు.

CREDAI VIJAYAWADA
BIGGEST PROPERTY SHOW
11TH CREDAI PROPERTY SHOW
నేడే ఆఖరి రోజు..
మీ కలల ఇంటికి నమ్మకమైన వేదిక
ప్రాపర్టీ షో సందర్శించి
ఫ్లాట్ | విల్లా | ఓపెన్ ప్లాట్ కొనుగోలుపై
రిజిస్ట్రేషన్ చార్జీలు ఉచితం*
CREDAI PRIVILEGE COUPON పొందండి
ప్రవేశం ఉచితం
FREE HEALTH CAMP
ప్రతిరోజూ లక్కీడ్రాలో AUREVA వారిచే లక్ష రూపాయల విలువైన డైమండ్ జ్యువెలరీ గెలుచుకోండి.
Title Sponsor: POSAM INFRA
Associate Sponsor: BBG
Platinum Sponsors: PVR GROUP, LACHAN, SBI
Diamond Sponsors: VRR INFRA
Gold Sponsors: HIMAJA CONSTRUCTIONS, Harivillu
@ 'A' CONVENTION CENTRE
VIJAYAWADA Call 99636 52289

(c) eenadu

సిద్ధార్థ అకాడమీ సేవలు.. నిస్వార్థం

అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవాల ముగింపు

జ్యోతి వెలిగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థలన్నింటిలో 50 ఏళ్లుగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. అందుకే.. సిద్ధార్థ విద్యాసంస్థ డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదా కల్పిస్తే నగర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. సిద్ధార్థ స్వర్ణోత్సవ ముగింపు సభలో ఎంపీ మాట్లాడారు. 'ఇక్కడ చదువుకున్న సుమారు 70 శాతం మంది విదేశాల్లో స్థిరపడ్డారు. సిఫార్సులకు లొంగకుండా ప్రతిభ గల విద్యార్థులను అకాడమీ ప్రోత్సహిస్తోంది. రజత, స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే రావడం గర్వకారణం. విద్యారంగానికి ఎంతో సేవలందిస్తున్న సిద్ధార్థ అకాడమీకి జగ్గయ్యపేట- నందిగామ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని' ఎంపీ విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

విద్యార్థినుల కేరింతలు

అకాడమీ సమస్య తీర్చాలి..

సిద్ధార్థ కళాశాలకు సంబంధించిన దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూమి విషయంలో ఇబ్బందులున్నాయి. ఈ విషయంపై సిద్ధార్థ అకాడమీని గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. ఈ సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించాలి. గతంలో సిద్ధార్థ వైద్య కళాశాలను ఎలాంటి నిబంధనలు పెట్టకుండా.. స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విద్యాలయంగా మార్చిన ఘనత సిద్ధార్థదే..

మాజీ ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, కాసు బ్రహ్మానందరెడ్డి మచిలీపట్నంలో చదివారు. దీన్ని బట్టి మచిలీపట్నం విద్యా కేంద్రంగా ఉండేది. సిద్ధార్థ అకాడమీ ఏర్పాటుతో విజయవాడ విద్యాకేంద్రంగా మారింది. సిద్ధార్థ కళాశాల ద్వారా తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో కృషి చేస్తోంది. - మండలి బుద్ధ ప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

పంజాబీ నృత్యం భల్లే.. భల్లే

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలు, అవినీతి, మహిళలపై జరుగుతున్న దాడులను నృత్య రూపకంలో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ ఘటన, సైనికుల విజయాలను కీర్తిస్తూ.. ప్రదర్శన ఇచ్చారు. ఇంద్రధనస్సు, గరగ నృత్యం, చెక్కభజన, భిన్నత్వంలో ఏకత్వం.. అంశాలను నృత్య రూపకాల్లో ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.

దేశం మనదే.. తేజం మనదే..

పలువురు దాతలకు సత్కారం..

సిద్ధార్థ అకాడమీకి భూరి విరాళాలు అందజేసిన ముఖ్య దాతలైన కేసీపీ సంస్థ జేఎండీ కవితాదత్, సిద్ధార్థ అకాడమీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త ప్రసాద్.వి.పొట్లూరి, కొమ్మారెడ్డి రాంబాబు, వీర మాచనేని పద్మనాభరావు, అకాడమీ ఉపాధ్యక్షుడు వెల్లంకి నాగభూషణరావు, అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వ్యవస్థాపక సంయుక్త కార్యదర్శి బీఎస్ అప్పారావు, వై.మధుసూదనరావును ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైళ్లను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్టర్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

38 మంది ఎస్సైల బదిలీ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: జిల్లాలో 38 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ శనివారం ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సై పేరు	ప్రస్తుతం విధులు	మారిన స్థానం
ఎం. మాణిక్యమ్మ	ఆర్‌పేట	బందరు పోలీస్ కంట్రోల్‌రూమ్
కె. సూర్యప్రకాశ్	ఉంగుటూరు	ఆర్‌పేట
వి. సుబ్రహ్మణ్యం	చల్లపల్లి	నందివాడ
కె. శ్రీనివాసు	నందివాడ	చిలకలపూడి
యు. చంటి	ఉయ్యూరు	చిలకలపూడి
పి. జగదీశ్‌కుమార్	కృత్తివెన్ను	మచిలీపట్నం
ఎస్. బషీర్	గూడూరు	పెడన
కె. ప్రతాప్‌రెడ్డి	ఘంటసాల	సీసీఎస్ గుడివాడ
ఎస్కే ఫిరోజ్	గుడివాడ	సీసీఎస్ మచిలీపట్నం
వి. చందన	చిలకలపూడి	ఘంటసాల
పి. కుమార్‌రాజా	బంటుమిల్లి	గుడివాడ
జి. విజయభాస్కరరావు	పెదపారుపూడి	స్పెషల్ బ్రాంచి
పీవీ ప్రవీణ్ కుమార్	పెదపారుపూడి	స్పెషల్ బ్రాంచి
ఆర్. శ్రీధర్‌బాబు	ఆత్కూరు	పెదపారుపూడి
టి. లోకేశ్వరి	గుడివాడ	ఉయ్యూరు టౌన్
ఎన్. ప్రశాంతి	హనుమాన్‌జంక్షన్	గన్నవరం
ఎల్. సత్యకళ	పామర్రు	హనుమాన్‌జంక్షన్
డి. సుభాషిణి	గన్నవరం	ఉయ్యూరు రూరల్
కె. మల్లికాసులు	బందరు తాలూకా	ఉయ్యూరు టౌన్
ఎం. శ్రీనివాసు	వీరవల్లి	గన్నవరం ట్రాఫిక్
ఎల్. రాజేశ్	గన్నవరం ట్రాఫిక్	సీసీఎస్ మచిలీపట్నం
సత్యం సురేశ్	కంకిపాడు	వీరవల్లి
డీసీ. తాతాచార్యులు	కంకిపాడు	పెనమలూరు
ఆర్. కవిత	అవనిగడ్డ	డీసీఆర్‌బీ
సీడీ ప్రకాశ్	కోడూరు	గూడూరు
పి. శిరీష	కోడూరు	గుడివాడ 2 టౌన్
వి. జాస్మిన్	గుడివాడ 2 టౌన్	వన్‌స్టాప్ సెంటర్ మచిలీపట్నం
ఎం. నాగరాజు	పెడన	స్పెషల్ బ్రాంచి
కె.వై. దాస్	చల్లపల్లి	కంకిపాడు
డి. దుర్గాంజనేయులు	గుడ్లవల్లేరు	చల్లపల్లి
ఎన్‌వీవీ. సత్యనారాయణ	డీసీఆర్‌బీ	ఇనకుదురు
కేఎన్వీ. సత్యనారాయణ	గూడూరు	గుడ్లవల్లేరు
కె. శ్రీలత	చల్లపల్లి	స్పెషల్ బ్రాంచి
కె. క్రాంతికుమార్	పమిడిముక్కల	స్పెషల్ బ్రాంచి
సి. సురేశ్	ఆత్కూరు	కూచిపూడి
సీహెచ్ అవినాశ్	పామర్రు	సీసీఎస్ మచిలీపట్నం
పి. కిశోర్	వీఆర్, అటాచ్డ్ గన్నవరం	తోట్లవల్లూరు
బి. ప్రభాకరరావు	పోలీస్ కంట్రోల్ రూమ్	గన్నవరం ట్రాఫిక్

రీసర్వే ప్రక్రియలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు, పక్కనే రామిశెట్టి తదితరులు

విజయవాడ(ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియ సజావుగా.. సమర్థవంతంగా సాగాలంటే తగిన సమయం, సరిపడా సిబ్బంది, కనీస శిక్షణ, సాంకేతిక మౌలిక సదుపాయాల కల్పన అవసరమని, స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని కోరింది. ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం విజయవాడలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. సరిహద్దులు, విస్తీర్ణం, ఖాతాదారులు తదితర అంశాల్లో నెలకొన్న ఇబ్బందులు, సాంకేతిక కారణాలతో చోటుచేసుకుంటున్న తప్పిదాలు, వీటివల్ల భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. తప్పిదాలను సరిదిద్దడంలో రెవెన్యూ సిబ్బందిపై పడుతున్న అధికభారం వంటి వాటిపై లోతుగా విశ్లేషించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రజా హితాన్ని దృష్టిలో ఉంచుకుని రీ సర్వే పూర్తి పారదర్శకతతో తప్పిదాలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అసోసియేషన్ తరఫున సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధమని రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. ఇందుకు తమ విజ్ఞప్తులపై తక్షణమే దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాంకేతిక వనంలో రంగవల్లులు

ఉషారామాలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపల్ ప్రసాద్, డైమండ్ నెస్ట్ ప్రతినిధి సయ్యద్‌నజీర్ అహ్మద్, గన్నవరం పద్మజా సుజుకీ మేనేజర్ అనిల్ తదితరులు

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈఎఫ్ఎం 91.9' నేతృత్వంలో శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పండగ విశిష్టత, పర్యావరణ పరిరక్షణపై చుక్కల ముగ్గులకు వివిధ రంగులద్ది కళాత్మకంగా తీర్చిదిద్దారు. ప్రాంగణమంతా సంక్రాంతి ముందే వచ్చిందా.. అనేలా వాతావరణం నెలకొంది. కేరింతలు, తోటి విద్యార్థినులను ప్రోత్సహిస్తూ విద్యార్థులు సందడిగా గడిపారు. డిప్లొమా మూడో ఏడాది(ఈసీఈ) విద్యార్థులు జె.జ్యోత్స్న, ఎన్.ధనశ్రీలు ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. బీటెక్ తృతీయ సంవత్సరం (ఈసీఈ) విద్యార్థులు రామదుర్గ, లక్ష్మీభవానీలు ద్వితీయ, సీఎస్ఈ మొదటి ఏడాదికి చెందిన ఎస్.రేఖమారుతి, ద్రితిలు తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రియా ఫుడ్స్ ప్రోత్సాహక బహుమతులను మహిళా అధ్యాపక విజేతలకు అందజేశారు. కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపల్ ప్రసాద్, మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్ ప్రతినిధి సయ్యద్ నజీర్ అహ్మద్, సపోర్ట్ స్పాన్సర్ పద్మజా సుజుకీ మేనేజర్ డి.అనిల్‌కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించింది. ఎఫ్ఎం రేడియో జాకీగా వెంకట్ వ్యవహరించారు.

కేఎల్‌యూ సెట్ తొలి విడత ఫలితాల విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి అనిత, చిత్రంలో వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు

తాడేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ, హైదరాబాద్ కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన కేఎల్‌యూ సెట్-2026 మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం విశ్వవిద్యాలయ ఆవరణలో హోం మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. గుంటూరు భాష్యం జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని పి.లహరిప్రియ ప్రథమ ర్యాంకు సాధించింది. ఆమెకు నాలుగేళ్ల పాటు కేఎల్‌యూలో ఉచిత విద్య అందించనున్నట్లు కేఎల్ఈఎఫ్ కార్యదర్శి కోనేరు శివ కాంచనలత ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు కేఎల్‌యూ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువే అసలైన ఆస్తి అన్నారు. సాంకేతికతలో వర్సిటీ విద్యార్థినులు శాటిలైట్ ప్రయోగాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. వర్సిటీ కార్యదర్శి శివ కాంచనలత మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత పరీక్షకు లక్ష మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరిలో 80 శాతం మంది అర్హత పొందారని చెప్పారు. రెండో విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు వీసీ డాక్టర్ పార్థసారథివర్మ తెలిపారు. అదే విధంగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, సైన్స్ కోర్సుల అడ్మిషన్స్ కోసం కూడా జాతీయ స్థాయిలో మెరిట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కేఎల్ ఈఈఈ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ పాల్గొన్నారు.

గోవా నుంచి స్పిరిట్ సరఫరా!

ఈనాడు - అమరావతి: గోవాలో స్పిరిట్‌ను తీసుకుని అద్దేపల్లి జనార్దనరావుకు సరఫరా చేసినట్లు, తొలుత ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ ప్రారంభించినట్లు నిందితుడు బాలాజీ వెల్లడించాడు. నకిలీ మద్యం కేసులో నాలుగు రోజుల కస్టడీలో భాగంగా శనివారం రెండో రోజు విచారణ సాగింది. నిందితులను వేర్వేరుగా నగరంలోని తూర్పు ఎక్సైజ్ కార్యాలయంలో ప్రశ్నించారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితుల్లో బాలాజీ కీలకం కావడంతో ఎక్సైజ్ పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. గోవాలో జినేష్, శిబు నుంచి ద్వారా కొనుగోలు చేసి ఇబ్రహీంపట్నం, ములకలచెరువులోని నకిలీ మద్యం తయారీ కేంద్రానికి రవాణా చేసినట్లు వివరించినట్లు తెలిసింది. బెంగళూరు నుంచి కార్లలో తనతో పాటు, కుమారుడు సుదర్శన్ తరలించేవారమన్నాడు.

● **లీటరుకు రూ.350...:** ఎప్పటి నుంచి నకిలీ మద్యం తయారీ ప్రారంభించారు? స్పిరిట్ సరఫరాకు మొత్తం ఎంత ముట్టింది? అని బాలాజీపై ప్రశ్నల వర్షం కురిపించారు. మొదటిసారి 2023, మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు వివరించాడు. ప్రతి లీటరుకు రూ.350-450 వంతున తీసుకున్నట్లు చెప్పాడు. తనకు, కుమారుడు సుదర్శన్‌కు మొత్తం రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు విచారణలో తెలిపాడు. తనకు జనార్దనరావు గోవాలో పరిచయం అయ్యాడనీ, అక్కడే నకిలీ మద్యం తయారీకి ప్రణాళిక రచించినట్లు తెలిపాడు.

● **ప్రతి లేబుల్ షీట్‌కు రూ.15 అదనం:** తనకు హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్‌లో డీటీపీ సెంటర్ ఉందని తలారి రంగయ్య చెప్పాడు. 2022లో తిరుమలశెట్టి శ్రీనివాసరావు.. తన సెంటర్‌కు వచ్చి నకిలీ లేబుళ్ల డిజైన్, ముద్రణకు ఒప్పించినట్లు తెలిపాడు. ప్రతి లేబుల్ షీట్ రూ.30 ఉంటుందనీ.. కానీ రూ.45కు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందని చెప్పాడు. లేబుళ్ల డిజైన్ తయారైన తర్వాత వాటిపై బ్యాచ్ నెంబరు, తయారీ తేదీ వివరాలను తనకు వాట్సాప్ ద్వారా జనార్దనరావు పంపించే వాడనీ, వాటి ఆధారంగా ముద్రించి అందజేసినట్లు చెప్పాడు. మంజీరా బ్రాండ్ తర్వాత ఆంధ్రా గోల్డ్ విస్కీ, ట్రోపికానా, రాయల్ ల్యాన్సర్ బ్రాండ్ల తాలూకా నకిలీ లేబుళ్లను డిజైన్ చేసినట్లు అంగీకరించాడు. మొత్తం విడతలవారీగా 2 లక్షల వరకు లేబుళ్లను ముద్రించి సరఫరా చేశానని వెల్లడించాడు.

జినేష్ నుంచి కొనుగోలు చేశా
కస్టడీలో వెల్లడించిన నిందితుడు బాలాజీ
మరో నలుగురి విచారణ...

దుర్గగుడిలో అర్చకుడికి విద్యుత్తు షాక్

భయంతో పరుగులు తీసిన భక్తులు

కేంద్రాన్ని పరిశీలిస్తున్న వన్‌టౌన్ సీఐ గుణరామ్, డీఈ కోటేశ్వరరావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ఉచిత ప్రసాద వితరణ కేంద్రం వద్ద ప్రసాద వితరణ చేస్తున్న అర్చకుడికి శనివారం షాక్ కొట్టడంతో క్యూలైన్లో నిలుచున్న భక్తులు భయంతో పరుగులు తీశారు. కొందరు భక్తులు అర్చకుడిని బయటకు తీసుకొచ్చారు. ఆయనకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. క్యూలైను పైపులకు విద్యుత్తు సరఫరా కావడంతో అర్చకుడికి షాక్ కొట్టిందని స్థానిక భక్తులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న దేవస్థానం డీఈ కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్తు సరఫరా నిలిపి వేసి విద్యుత్తు తీగలు పరిశీలించారు. ఎర్త్ సరిగా లేకపోవడంతో ఈ విధంగా జరిగిందని అధికారులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీనిపై వన్‌టౌన్ సీఐ గుణరామ్‌ను సంప్రదించగా... భక్తులకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సంఘటన జరిగిన వెంటనే దేవస్థానం సిబ్బంది విద్యుత్తు సరఫరాను నిలిపివేశారని తెలిపారు.

పీటీ వారెంట్‌పై బీజాపూర్‌కు మంగి తరలింపు

ఈనాడు - అమరావతి: నెల్లూరులోని కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మావోయిస్టు మంగిని చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ పోలీసులు పీటీ వారెంట్‌పై అక్కడి కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకెళ్లారు. విజయవాడ నగరంలో గత ఏడాది నవంబరులో పటమట పోలీసులు వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్న నలుగురు మావోలను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన మంగి.. పామేడ్ బెటాలియన్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పనిచేసింది. ఆ సమయంలో చత్తీస్‌గఢ్‌లో పలు ఘటనల్లో ప్రమేయంపై కేసులు నమోదయ్యాయి. వీటల్లో అక్కడి కోర్టులో హాజరుపరిచేందుకు వీలుగా పీటీ వారెంట్ తీసుకొచ్చారు. ఆమె ఉన్న నెల్లూరు జైలు నుంచి అదుపులోకి తీసుకుని బీజాపూర్ తీసుకెళ్లారు.

ఇతర ప్రాంతాలకు బస్సుల కేటాయింపు

విజయవాడ బస్‌స్టేషన్: పీఎన్‌బీఎస్ ప్రయాణికులతో శనివారం కిటకిటలాడింది. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అధికారులు పీఎన్‌బీఎస్ నుంచి ఇతర ప్రాంతాలకు బస్సులు కేటాయించారు. రాజమహేంద్రవరం 114, కాకినాడ 6, రామచంద్రాపురం 6, రావులపాలెం 6, తాడేపల్లిగూడెం 6, తణుకు 6, అనకాపల్లి 8, భీమవరం 12, రాజోలు 6, నర్సీపట్నం 4 అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. ★ హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణికులను తీసుకొచ్చేందుకు గత రాత్రి 40 అదనపు బస్సులు పంపించామని చెప్పారు. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులు నడుపుతామని తెలిపారు.

విజయవాడ 'అస్త్రం'కు స్కోచ్ గోల్డెన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం, చిత్రంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతికతలో పోలీస్ శాఖ నూతన ఆవిష్కరణలకు జాతీయ స్థాయిలో ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ పోలీసులకు కీలకమైన అవార్డు దక్కింది. వీరు రూపొందించిన ఏఐ ఆధారిత 'అస్త్రం' టూల్ సాంకేతిక విభాగంలో స్కోచ్ గోల్డెన్ అవార్డును గెలుచుకుంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలు తమ నూతన ఆవిష్కరణలను స్కోచ్ గ్రూప్ అవార్డుల కోసం పంపిస్తాయి. దీనిలో భాగంగా విజయవాడ ట్రాఫిక్ పోలీసులు నగర వాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రూపొందించిన 'అస్త్రం' టూల్‌ను పోటీకి పంపించగా.. అది స్కోచ్ గోల్డెన్ అవార్డు కైవసం చేసుకుంది. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి న్యూదిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందుకున్నారు.

ఏమిటీ 'అస్త్రం'..: బెంబేలెత్తించే బెజవాడ ట్రాఫిక్‌ను గాడిన పెట్టేందుకు విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆలోచనలతో పోలీస్ యంత్రాంగం 2024 అక్టోబరులో రూపొందించిన వినూత్న ఆయుధమే.. 'అస్త్రం'. ఏఐతో పనిచేసేలా ఈ టూల్‌ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ ఏర్పడితే దీనిలో అలర్ట్ మెసేజ్ వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు ఆగిపోతే 'మితం (మోడరేట్)' అని వస్తుంది. 300 నుంచి 500 మీటర్ల వరకు అయితే 'అధికం(హై)' అని, 500 మీటర్ల పైన అయితే 'తీవ్రం (సివియర్)' అని సందేశం వస్తుంది. దీనిపై వెంటనే ఆయా ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు స్పందిస్తారు. హుటాహుటిన అక్కడకు చేరుకుంటారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తారు. అస్త్రం అందించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో విశ్లేషిస్తారు. దీని కోసం ప్రత్యేకమైన 'వెర్టికల్ మేనేజ్‌మెంట్ సిస్టం' అందుబాటులోకి తెచ్చారు. ప్రతి 15 నిమిషాలకు ట్రాఫిక్ వివరాలు నమోదవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుంటే కారణాలను విశ్లేషించి వాటిని గణనీయంగా తగ్గించారు. ఫలితంగా 30 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గిపోయాయి. 2024 అక్టోబరు నెలలో 3,468 కి.మీ ట్రాఫిక్ నిలిచిపోతే అంచెలంచెలుగా 70 శాతం తగ్గించారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతున్న ఈ అస్త్రం టూల్ స్కోచ్ అవార్డు కైవసం చేసుకుని విజయవాడ పోలీసుల కీర్తిని జాతీయ స్థాయికి చేర్చింది.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

చీరకు నిప్పంటుకొని వృద్ధురాలి మృతి



విమలకుమారి (పాత చిత్రం)

చల్లపల్లి, న్యూస్‌టుడే: చీరకు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన పురిటిగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వృద్ధురాలు నాదెళ్ల విమలకుమారి (80) పెంకుటింట్లో ఒంటరిగా జీవిస్తున్నారు. శనివారం ఇంటి పనులకు పని అమ్మాయి వచ్చేలోపు విమలకుమారి టీ పెట్టుకోవడానికి గ్యాస్ పొయ్యి వెలిగించారు. టీ దించే సమయంలో చీరకు నిప్పు అంటుకుంది. వృద్ధురాలి అరుపులకు స్థానికులు వెంటనే స్పందించారు. మంటలు ఆర్పి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన ఆమెని 108 అంబులెన్స్‌లో చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ విమలకుమారి మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

స్వల్ప వివాదం.. యువకుడికి కత్తిపోట్లు

చికిత్స పొందుతున్న బాలవర్ధన్

మోపిదేవి, న్యూస్‌టుడే: కల్లు తాగుతున్న ఇద్దరి యువకుల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకోవడంతో.. అందులో ఒకరు కత్తి పోట్లకు గురైన సంఘటన కె.కొత్తపాలెంలో చోటుచేసుకుంది. ఎస్సై గౌతమ్ కుమార్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మత్తి యోగి బాలవర్ధన్, చందన ప్రసాద్ శుక్రవారం రాత్రి 8 గంటలకు స్థానిక దుకాణం వద్ద కల్లు తాగుతున్నారు. గతంలో జరిగిన ఓ సంఘటన వారి మధ్య స్వల్ప వివాదానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో బాలవర్ధన్‌ను కత్తితో ప్రసాద్ పొడవగా... చేతికి, మెడ వద్ద గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం తొలుత అవనిగడ్డ వైద్యశాలకు, తరువాత మచిలీపట్నం వైద్య శాలకు, అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు. బాలవర్ధన్ భార్య నాగభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ విప్ సౌమ్యపై కేసు కొట్టివేత

నందిగామ, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నిరసన తెలిపిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, నాయకులపై నమోదు చేసిన కేసులను కోర్టుల్లో కొట్టివేశారు. అప్పట్లో పోలీసులు ఆమెపై 23 కేసులు నమోదు చేశారు. దీనిపై కోర్టుల్లో విచారించిన జడ్జీలు ఆ కేసులన్నీ కొట్టివేశారు. స్థానిక అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ జడ్జి కోర్టులో శుక్రవారం ఆఖరి కేసు విచారణ జరిగింది. తెదేపా కార్యాలయం వద్ద భోగిమంటల్లో జగన్ చిత్రపటం దహనం కేసులో నేరం రుజువు కాకపోవటంతో కేసు కొట్టివేస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం వైకాపా ప్రభుత్వం, నాయకుల అరాచకాలు, ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడినందుకే అక్రమ కేసులు పెట్టారన్నారు. ఎప్పటికైనా న్యాయమే విజయం సాధిస్తుందన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

బాలలకు యోగాలో శిక్షణ

పెడన: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో పెడన ప్రాంతానికి చెందిన బాల బాలికలకు మానవతా స్వచ్ఛంద సంస్థ యోగాలో శిక్షణ ఇస్తోంది. యోగా ట్రైనర్ కాగిత ఉష ఆధ్వర్యంలో స్థానిక విశ్వభారతి హైస్కూల్లో శనివారం ప్రారంభమైన ఈ శిక్షణ ఈ నెల 18 వరకు ప్రతిరోజు ఉదయం 7.30 గంటల నుంచి గంట పాటు జరుగుతుందని సంస్థ ఛైర్మన్ గౌరీ ప్రసాద్ చెప్పారు. బాలబాలికలు ఈఅవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ 73861 42819లో సంప్రదించాలని సూచించారు.

టమాట 25, వంగ 18, బెండ 40, పచ్చిమిర్చి 34, కాకర 46, క్యాబేజీ 22, క్యారట్ 29, దొండ 40, బంగాళాదుంప 23, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 32, దోస 38, సొర 20,15, అరటికాయ 7,8, చిక్కుళ్లు 38, బీర 30, చామదుంప 26, మునగ 11/10, కంద 42, బీట్ రూట్ 28, కీరదోస 30, బీన్స్ 56, క్యాప్సికం 56, అలసందలు 34, చిలక దదుంప 34, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఏవైనా సమస్యలుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని ఫోన్ నంబరు 91823 61295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: ఈషా
మినీ రేవతి: శంబాల
సిరికృష్ణ: రాజాసాబ్
సిరిదేవి: రాజాసాబ్
మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ✦ నగరంలోని ఇంగ్లీషుపాలెం నుంచి సుకర్లాబాదకు వచ్చే దారిలో ఉన్న చెత్తను తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా కమిషనర్ బాపిరాజుకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్తను తీయించారు.
✦ నగరంలోని వలందపాలెంలో బీసీ కళాశాల వసతిగృహం సమీపంలో రహదారి పక్కన చెట్లకొమ్మల వ్యర్థాలను గుట్టలుగా వేసి వదిలేయడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకొచ్చారు. అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి కొమ్మలను తొలగించారు.
– న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

రూ.20 లక్షలతో బోదెల తవ్వకం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: చెన్నూరులో రూ.20 లక్షల వ్యయంతో బోదెల తవ్వకం చేపడతామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ వేణు తెలిపారు. ఇప్పటికే రూ.20 లక్షల వ్యయంతో కూడూరులో బోదెల తవ్వకం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. బల్లిపర్రు రూ.15 లక్షల వ్యయంతో, మడక రూ.15 లక్షల వ్యయంతో, లంకలకలువగుంటలో రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన మైక్రోవాటర్ పిల్లర్ల నిర్మాణం తుది దశకు వచ్చాయని తెలిపారు.

జనసేనలో పలువురి చేరిక

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: పవన్‌కల్యాణ్ ఆశయాలు నచ్చిన వారిని జనసేనలోకి ఆహ్వానిస్తున్నట్లు మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ తెలిపారు. స్థానిక కాలేఖాన్‌పేటలో జనసేన నాయకులు కరింశెట్టి త్రినాథ్ నివాసంలో శనివారం పలువురు జనసేన సభ్యత్వాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, కూనపరెడ్డి సురేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కొండ మేస్త్రి, డివిజన్ ఇన్‌ఛార్జులు హేమశ్రీ, బుజ్జి, వాసు, శ్రీనివాస్, రాఘవేంద్ర, సుదర్శన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కండువాలు కప్పుకున్న వారితో రామకృష్ణ

వస్తు రవాణా.. మస్తు ఆదాయం

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

సంవత్సరం	ఆదాయం (రూపాయల్లో)
2017–18	52,06,591
2018–19	1,18,76,373
2019–20	1,03,84,256
2020–21	81,70,366
2021–22	1,04,78,303
2022–23	1,27,04,210
2023–24	1,93,85,021
2024–25	2,40,95,416

ఆర్టీసీకి ప్రజా రవాణా ఆదాయం తగ్గినా కార్గో లాభాలు తెచ్చిపెడుతోంది. మచిలీపట్నం ఆర్టీసీ డిపో పరిధిలో 2016లో కార్గో సేవలు అందుబాటులోకి రాగా, క్రమేపీ సేవలు విస్తరిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఏజెంట్లను కూడా నియమించి డోర్ డెలివరీ సేవలను అందుబాటులోకి తెచ్చారు. మిగిలిన కార్గో సర్వీసుల మీద తక్కువ ధరలు ఉండటంతో ఎక్కువ మంది ఆర్టీసీ కార్గోని ఆశ్రయిస్తుండటంతో మంచి ఆదాయం సాధిస్తూ ఆర్టీసీకి ఆసరాగా నిలుస్తోంది.

మత్స్య ఉత్పత్తులు.. రోల్డ్ గోల్డ్ నగలు: మచిలీపట్నం నుంచి రాష్ట్రంతోపాటు పక్క రాష్ట్రాలకు కూడా కొరియర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. నగరంలో ప్రసిద్ధి చెందిన రోల్డ్‌గోల్డ్ నగలతోపాటు, మత్స్య ఉత్పత్తులు, ఆటోమొబైల్ పరికరాలు, చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తి చేసిన వివిధ రకాల పరికరాలు, పెడన నుంచి కలంకారీ వస్త్రాలు వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. మచిలీపట్నంతోపాటు అవనిగడ్డ, చల్లపల్లి, బంటుమిల్లి తదితర ప్రాంతాలకు చెందిన మత్స్య ఉత్పత్తులు ఇక్కడేనుంచే వివిధ ప్రాంతాలకు రవాణా అవుతున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్, విశాఖపట్నం ఇలా ఎక్కడికైనా 24 గంటల్లో పార్శిళ్లను గమ్యస్థానానికి చేర్చడం వల్ల ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు.

రవాణాకు సిద్ధంగా ఉన్న పార్శిళ్లు

గతంలో ఏడాదికి రూ.50 లక్షలున్న ఆదాయం ప్రస్తుతం రూ.2.40 కోట్లకు చేరింది.

ఏజెన్సీలు.. డోర్ డెలివరీ : ప్రజలకు మరింత చేరువయ్యే క్రమంలో మండలాల వారీగా ఏజెన్సీలు నియమించడంతోపాటు ఇంటికే సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. పెడన, బంటుమిల్లితోపాటు వివిధ ప్రాంతాల్లో ఏజెన్సీలు ఏర్పాటు చేయగా, మచిలీపట్నం, పెడన వరకు డోర్ డెలివరీ సదుపాయాన్ని అందిస్తోంది. ఎక్కువ మొత్తంలో సామగ్రి సరఫరా చేసేవారికి డిక్కీ బుకింగ్ సౌకర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం వివిధ పాఠశాలలు, కళాశాలలకు పాఠ్యపుస్తకాలు, ప్రశ్నాపత్రాలను ఆర్టీసీ కార్గో ద్వారానే సరఫరా చేస్తోంది. ఇలా సేవలు విస్తృతంతో ప్రారం

సేవలు మరింత విస్తృతం: ఆర్టీసీ వస్తు రవాణా సేవలను మరింత విస్తృతం చేయనున్నాం. ప్రస్తుతం మచిలీపట్నం డిపో పరిధిలో ఉన్న డోర్ డెలివరీ సౌకర్యాన్ని అన్ని ప్రాంతాలకూ విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో ఏజెన్సీలను నియమించాల్సి ఉంది. సేవలను సద్వినియోగం చేసుకోవాలి. సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం.

- టి.పెద్దిరాజు, మచిలీపట్నం డిపో మేనేజర్

కమిషనర్ × శానిటరీ కార్యదర్శి

పెడన, న్యూస్‌టుడే: పెడన మున్సిపల్ కమిషనర్ కొండయ్య, ఒకటో సచివాలయ శానిటరీ కార్యదర్శి గంట రామకృష్ణ మధ్య రెండ్రోజుల క్రితం జరిగిన వివాదం ఆలస్యంగా వెలుగుచూసింది. గుడివాడ రోడ్డులో పారిశుద్ధ్య చర్యలు సరిగా లేవని కమిషనర్ తమ పర్యవేక్షణలో గుర్తించి శానిటరీ కార్యదర్శిని ప్రశ్నించారు. శానిటరీ మేస్త్రీ ఈప్రాంతంలో పర్యవేక్షిస్తున్నారని తనకు సంబంధం లేదని కార్యదర్శి బదులిచ్చారు. ఇది కమిషనర్‌ను ఆగ్రహానికి గురిచేసింది. అదే రోజు ఉద్యోగుల సమూహం క్యాలెండర్ ఆవిష్కరణకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కార్యదర్శిని లోనికి రావద్దంటూ కమిషనర్ మౌఖిక ఆదేశాలు జారీచేశారు. దీనికి ప్రతిగా తనను కార్యాలయంలోనికి రావద్దనే అధికారం లేదని కమిషనర్‌కు కార్యదర్శి బదులిచ్చారు. దీంతో కమిషనర్ అప్పటికప్పుడు మేనేజర్‌ను పిలిచి శానిటరీ కార్యదర్శిని రామమోహన్‌ద్రపురం ఆర్ డీఎంకు సరెండర్ చేయాలని ఆదేశించారు. ఆప్రక్రియ ఇంకా మొదలుకాలేదు. ఇదిలా ఉండగా ఈవివాదాన్ని పరిష్కరించేందుకు సచివాలయ ఉద్యోగుల సంఘాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం పేరు మార్చి వీబీ జీ రాం జీ పేరుతో తెచ్చిన కొత్త పథకం నిరుపేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం నిధులు రాష్ట్రం భరించాలనే నిబంధన ఆర్థిక లోటుతో ఉన్న రాష్ట్రాల పాలిట శాపంగా మారిందన్నారు. పని అడిగిన 15 రోజుల లోపు పని కల్పించాలని లేకపోతే నిరుద్యోగ భృతి కల్పించాలనే నిబంధనను తీసివేయటం అన్యాయమన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకుని పాత పథకాన్ని అమలుచేయాలన్నారు. సమావేశంలో పీసీసీ డెలిగేట్ కోకా ఫణిభూషణ్, ప్రసాద్, శామ్యూల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అబ్దుల్ మతీన్

'అధికార దుర్వినియోగానికి చిరునామా పేర్ని నాని'

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: అధికార దుర్వినియోగానికి చిరునామా పేర్ని నాని అని తెదేపా నాయకులు ధ్వజమెత్తారు. అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ ఇమడాబత్తుల దిలీప్‌కుమార్ శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీరంగనీతులు చెప్పడంలో నానికి మించిన వారు లేరని ఎద్దేవా చేశారు. మచిలీపట్నంలో వైకాపా కార్యాలయ నిర్మాణం నూటికి నూరుపాళ్లు అక్రమంగా జరిగిందని ఆరోపించారు. అనుమతులు 1050 చదరపు మీటర్లకు తీసుకుని నిర్మాణం 1611 చదరపు మీటర్లలో ఏ ధైర్యంతో చేశారని ప్రశ్నించారు. తప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో న్యాయస్థానాలను ఆశ్రయించి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. వైకాపా కార్యాలయ నిర్మాణం సరికాదని కోర్టు డివిజన్ బెంచ్ స్పష్టంగా పేర్కొందన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, ఫీజులు ఎగ్గొట్టేందుకు [illegible] యని తక్కువ చదరపు మీటర్ల ప్లాన్‌తో దరఖాస్తు సమర్పించి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ వైకాపా కార్యాలయాన్ని సక్రమమైన ప్లాన్‌తో కట్టి ఉంటే మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. సమావేశంలో తెదేపా సీనియర్ నాయకులు పిప్పళ్ల కాంతారావు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న దిలీప్‌కుమార్ తదితరులు

ప్రమాదాలకు కాదు.. ప్రచారానికే అడ్డుకట్ట

ఒంగోలు- కత్తిపూడి 216 జాతీయ రహదారిపై పెడన మండలం మడక గ్రామంలో రహదారికి అంచున నిర్మించిన అడ్డుకట్ట(కెర్బ్) ప్రమాదకరంగా మారింది. వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రహదారిపై మడక వద్ద నూతనంగా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టేషన్ పబ్లిసిటీ బోర్డుల ఏర్పాటుకు రహదారి సరిహద్దున కెర్బ్ నిర్మించారు. నిబంధనల ప్రకారం జాతీయ రహదారికి సరిహద్దున పది మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలను చేపట్టకూడదు. దీనికితోడు మడకలో జాతీయ రహదారికి 40 మీటర్ల వెడల్పున భూసేకరణ గతంలో చేశారు. రహదారిని మాత్రం 12 మీటర్ల వెడల్పున నిర్మించారు. జాతీయ రహదారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ఈకట్టడంతో ప్రమాదాలు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈప్రాంతం బ్లాక్ స్పాట్‌గా మారింది. దీనిపై ముడా ప్లానింగ్ అధికారి శాంతిలత స్పందించారు. విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

-న్యూస్‌టుడే, పెడన

నాగార్జున పబ్లిక్ స్కూల్లో గొబ్బెమ్మలకు నమస్కరిస్తూ..

వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

సన్‌స్టార్ స్కూల్లో గంగిరెద్దుతో ఉపాధ్యాయులు

కోలాట ప్రదర్శనతో..

విద్యార్థుల్లో జోష్

పెడన: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సంక్రాంతి సంబరాల్లో జోష్ చూపించారు. శుక్రవారం జబర్దస్త్ కళాకారులు గడ్డం నవీన్, వినోద్‌లు తమ హాస్య నటనతో విద్యార్థుల్ని ఉత్సాహపర్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిల్చాయి. బొమ్మల కొలువులు తీర్చిదిద్దారు. భోగి మంటలు, చిన్నారులకు భోగి పళ్లు గాలి పటాలు, రంగవల్లుల పోటీలతో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థులు ఏర్పాటుచేసిన ఫుడ్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ఛైర్మన్ మెహర్‌ప్రసాద్, కరస్పాండెంట్ కె.కుమారబాబు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జబర్దస్త్ కళాకారులతో విద్యార్థుల నృత్యాలు

సంక్రాంతి సంబరాలు.. వెల్లివెరిసిన సంతోషాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని వివిధ పాఠశాలల్లో శనివారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారులకు భోగిపండ్లు పోయడం, భోగిమంటలు, బొమ్మల కొలువులు, ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సన్‌స్టార్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, తెదేపా రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య) ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: రంగవల్లులు మన సంస్కృతికి ప్రతీకలని కొల్లు ఫౌండేషన్ నిర్వాహకురాలు, మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి నీలిమ అన్నారు. నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో సంక్రాంతిని పురస్కరించుకుని కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ అనిత, తెలుగు మహిళలు పాల్గొన్నారు. ★ టిడ్కో గృహ సముదాయంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ, ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముగ్గులు, తాడులాగే పోటీలు, కబడ్డీ, పతంగుల పోటీలు వంటివి నిర్వహించారు. తెదేపా రాష్ట్ర నాయకులు గోపీచంద్, నీలిమ, నగరపాలకసంస్థ

పోటీల్లో పాల్గొన్న మహిళలతో కొల్లు నీలిమ

సంస్కృతికి ప్రతీకలు... రంగవల్లులు

టిడ్కో గృహ సముదాయం వద్ద ..

బంటుమిల్లి: సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాలలో

రోగులకు రొట్టెల పంపిణీ

పెడన: లయన్స్ క్లబ్ పెడన శాఖ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ రోగులకు శనివారం రొట్టెలు, పళ్లు పంపిణీచేశారు. పట్టణంలో మూడు రోజులు ఆహార పంపిణీ చేపట్టామని అధ్యక్షుడు బెజవాడ నాగరాజు చెప్పారు. లయన్స్ ప్రతినిధులు మామిడి ప్రసాద్, వక్కలగడ్డ వెంకట్రావు, రాయన రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూద క్రీడలకు దూరంగా ఉండాలి

బంటుమిల్లి: పేకాట, కోడిపందేలు వంటి జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఎస్ఐ గణేష్ కుమార్ సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే శిక్షలు తప్పవన్నారు. శనివారం పెందుర్రులో స్థానికులతో మాట్లాడారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం నేడు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలంలో రూ.1.33 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభిస్తారని మండల పరిషత్తు ఏఈ ధర్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొంకేపూడి, చెన్నూరు, ఉరివి గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కొక్కటి రూ.36 లక్షల వ్యయం కాగల హెల్త్ క్లినిక్‌లు, చెన్నూరు, నందమూరు జడ్పీ హైస్కూళ్లలో రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి ఈకార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన మచిలీపట్నం, చిలకలపూడి కాపురస్తులు, ప్రస్తుతం అమెరికా నివాసి అయిన చలమలశెట్టి నాగ వెంకట గణేష్ S/o. వెంకట సత్యనారాయణమూర్తి గారు తనకు దఖలు ద్వారా సంక్రమించి, తన సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నటువంటి బందరు మండలం, మేకావానిపాలెం గ్రామం, R.S. No. 84/5, డోర్ నెం. 2/20రులో గల చ.గ. 726ల స్థలమును మేనేజ్‌మెంటు మరియు ఇతర ఆర్థిక లావాదేవీలు జరుపుట కొరకు తన తమ్ముడు అయిన చలమలశెట్టి లీలా వెంకట రమణ గారికి GPA ఇచ్చి యున్నారు. సదరు ఆస్తిని GPA హోల్డర్ అయిన లీలా వెంకటరమణ గారు తన అన్నగారైన నాగ వెంకట గణేష్ గారి ఆస్తిని పర్యవేక్షించుచున్నారు. సదరు చిలకలపూడి వాస్తవ్యుడు అయినటువంటి పంచపర్వాల పళనీకుమార్ మరియు వీరి సోదరుడు భరత్‌కుమార్ అను వారలు కొంతమంది బయటి వ్యక్తులతో వచ్చి సదరాస్తిని ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేయగా, సదరు GPA అయిన లీలా వెంకటరమణ గారు తన అన్నగారు అయిన చలమలశెట్టి నాగవెంకట గణేష్ గారి తరపున మచిలీపట్నం 2వ అదనపు జ్యుడిషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో O.S. No. 8/26 అను దావాను దాఖలు చేయగా సదరు దావాలో I.A. No. 5/26లో అర్జెంటు నోటీసు ఉత్తర్వులు శ్రీ కోర్టు వారు ఇచ్చియున్నారు. కావున తెలియజేయుటమైనది.

కుర్మా సాయి సుదర్శన్, అడ్వకేట్
మచిలీపట్నం ✆ 98520 66999

దేశవ్యాప్తంగా లక్ష సమ్మేళనాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మచిలీపట్నంలో ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు కాట్రం కేశవరామారావు పిలుపునిచ్చారు. సమ్మేళనం నిర్వహించనున్న నగరంలోని సర్కిల్‌పేటలో శనివారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆహ్వాన కమిటీ ప్రతినిధులు, భాజపా నాయకులు నాగలింగం అయోధ్య రామయ్య, పుప్పాల రామాంజనేయులు, కొత్తగుండు రమేష్ తదితరులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా లక్ష సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నంలో నిర్వహించే కార్యక్రమానికి శివస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హిందూ సంస్థల ప్రతినిధులు, భాజపా నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

హిందూ సమ్మేళనం నేడు

బంటుమిల్లి: మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదో పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

సంస్కృతి పరిరక్షణ సామాజిక బాధ్యత

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సామాజిక బాధ్యత అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. నగరంలోని నోబుల్ కళాశాల ప్రాంగణంలో మూడు వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంప్రదాయ క్రీడలు, వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం చెస్, కబడ్డీ పోటీలు నిర్వహించగా,. వివిధ ప్రాంతాల క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు సాయంత్రం బహుమతులు పంపిణీ నిర్వహించారు. నారాయణరావుతోపాటు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాదు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అతిథులుగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ అధినేత బాలాజీ , తెదేపా రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చెస్‌పోటీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాదు, ఫౌండేషన్ అధినేత బాలాజీ తదితరులు

ఇరువర్గాలపై దాడి కేసు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే: పెదపట్నం శివారు గొల్లగూడెం గ్రామంలో భూవివాదం నేపథ్యంలో శుక్రవారం రాత్రి రెండు వర్గాలు చేసుకున్న దాడులపై కేసులు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. బంటుమిల్లికి చెందిన న్యాయవాది అంగర రంగనాథ్ 9 మందిపై ఫిర్యాదు చేయగా చేబోయిన వెంకటేశ్వరరావు ఆరుగురిపై ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 118 క్లాజ్-1 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ చెప్పారు.

మాజీ వైస్ ఛైర్మన్ మృతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మల్లేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ పాలడుగుల బాబూరావు (60) శనివారం గుండెపోటుతో మరణించారు. మల్లపరాజుగూడేనికి చెందిన ఆయన గతంలో గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవలు అందించారు. పలువురు ప్రముఖులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. బాబూరావుకు భార్య, కుమారులు ఉన్నారు.



బాబూరావు (పాత చిత్రం)

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our MACHILIPATNAM Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT B	40	5,000	2,00,000
TT VV	30	2,00,000	60,00,000

Please Contact Branch Manager Mr. M.SRINIVAS, for further details.
Mobile No. 99894-88685, Landline: 08672- 225725

వాకర్స్ జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శనివారం మచిలీపట్నంలోని వాకర్స్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.పాతపాటి రవిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా గవర్నర్‌గా లోయ ఈశ్వర వెంకటేశ్వరరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. రవిరాజు మాట్లాడుతూ జిల్లాలో నడక ప్రాధాన్యం తెలిపేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈశ్వరవెంకటేశ్వరరావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తానన్నారు. క్లబ్‌లవారీగా గ్రామాలను దత్తత తీసుకుని వైద్యశిబిరాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో కొత్తగా 5 మహిళా క్లబ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు హనుమంతరావు, మురళీమోహనరావుతోపాటు వివిధ విభాగాల ప్రతినిధులు రావి కృష్ణారావు, పొన్నూరు రామకృష్ణ, చిన్న నారాయణరెడ్డి తదితరులతోపాటు జిల్లాలో వివిధ క్లబ్బుల సభ్యులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వెంకటేశ్వరరావు దంపతులను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈశ్వరవెంకటేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న సభ్యులు

వైభవంగా పుష్పయాగోత్సవం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో పుష్పయాగోత్సవం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ ప్రతినిధులు మోటమర్రి బాబాప్రసాదు తదితరులు పర్యవేక్షించారు. రంగనాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, శ్రీనివాసగానామృతం తదితర కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

రంగనాయక స్వామి

శ్రద్ధాంజలి

నీ మంచితనంతో అందరికీ
ఆత్మీయతను పంచావు..
ముత్యంలాంటి మనస్సుతో
అందరి మనస్సులు గెలిచావు..
మానుండి దూరమైన
నీ మధురజ్ఞాపకాలు ఎప్పటికీ
మాలో పదిలం. నీ ఆత్మకు శాంతి
కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కూరపాటి లక్ష్మీ వెంకట నిరంజన్
జననం: 03-12-1978 మరణం: 30-12-2025

తండ్రి: కూరపాటి వెంకటేశ్వరరావు
Rtd. S.I. CRPF
తల్లి: కూరపాటి నాంచారమ్మ
పిన్ని: నీలం వెంకటేశ్వరమ్మ
భార్య: కూరపాటి సుజన
అక్క - బావ: పెనుమాల ఉమాకుమారి - పెనుమాల వేణుగోపాల రావు
Sanitory Inspector
డా॥ విజయకుమారి - డా॥ హరీష్ పెయ్యల
మేనకోడళ్ళు: గోపికా నాగశ్రావ్య - మీసాల యశ్వంత్
Junior Civil Judge — District Handloom & Textiles Officer
పెయ్యల తేజస్వి ఇందు మరియు బంధుమిత్రులు
కుటుంబ సభ్యులు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

కుట్టుశిక్షణ తరగతులు మహిళలకు ఉపయోగం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : మహిళల ఆర్థిక అభివృద్ధి, విద్యార్థులకు కుట్టుమిషన్ తరగతులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు కె.శివనాగేంద్రం అన్నారు. కంకిపాడులోని డాక్టర్ జ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్, కేఎల్‌రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం మండల, తదితర గ్రామాల మహిళలకు, విద్యార్థులకు నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను వారు ప్రారంభించారు. సీహెచ్.శ్రీహరి, జి.కుమారి, స్వర్ణలత పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

❖ గంగూరులోని ప్రధాన రోడ్డు వెంట ముళ్లకంపలు, చెట్లు పెరిగాయని గ్రామస్థులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా శుక్రవారం గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన శనివారం వాటిని యంత్ర సాయంతో తొలగింపజేశారు.

❖ గంగూరు ఏఆర్‌నగర్, ధనేకుల కళాశాల పరిసర ప్రాంతాల్లోని కొన్ని వీధి దీపాలు వెలగడం లేదంటూ స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కార్యదర్శి ఆయా ప్రాంతాల్లో కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, పెనమలూరు**

❖ ప్రసాదంపాడు సాయిబాబా ఆలయం వెనుక వీధిలో డ్రెయినేజీ పూడిపోయిందని స్థానికుడు సత్యనారాయణ అధికారులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ స్పందించి సిబ్బందితో పూడిక తీయించారు. **– న్యూస్‌టుడే, రామవరప్పాడు**

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

పెనమలూరు, న్యూస్‌టుడే : వణుకూరు-మద్దూరు రహదారిని రూ.5 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనుండగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. రెండు విడతలుగా రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వివరించారు. సర్పంచ్ చెక్కా విజయ, ఎంపీడీవో బండి ప్రణవి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమాజ వికాసానికి విద్య అవసరం

కానూరు, న్యూస్‌టుడే : సమాజ వికాసానికి విద్య తోర్పడుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాల 35వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్య, పరిశోధనకు మంచి ఆరంభం లేకుంటే అభివృద్ధి కూడా అక్కడే ఆగిపోతుందని చెప్పారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య మాట్లాడుతూ చదువు, సంస్కారం కవల పిల్లల వలే ఉండాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ, అకాడమీ సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలిత్ ప్రసాద్, తరుణ్ కాకాని, ప్రిన్సిపల్ సాయికృష్ణ, చుక్కపల్లి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

త్వరలో ఇబ్బందులకు చెక్!

రూ.కోటితో శౌచాలయాల నిర్మాణానికి కార్యాచరణ

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పదేళ్ల కిందటే 100 శాతం ప్రతి ఇంటికి శౌచాలయాల నిర్మాణం చేపట్టి ప్రభుత్వం దశల వారీగా బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దింది. కానీ ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు, కొన్ని పాఠశాలల్లో ఏళ్ల తరపడి మరుగు లేక సిబ్బంది, ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. దీనికి పరిష్కారంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా వాటిని నిర్మిస్తున్నారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రూ.కోటి వ్యయంతో కార్యాచరణ చేపట్టారు.

దశాబ్దాల నాటి సమస్య.. జిల్లాలో ఎంతో కీలకమైన గన్నవరం నియోజకవర్గంలో మూడు మండలాల్లోని ప్రాముఖ్యం కల్గిన డివిజన్, మండల స్థాయి కార్యాలయాలు, ప్రాముఖ్యం కల్గిన ఆలయాలల్లో ఏ ఒక్కదానికి మరుగుదొడ్లు నిర్మించలేదు. గత ప్రభుత్వ హయాంలో వీటి ఆవశ్యకత తను వివరించినా కొత్తగా నిర్మించే గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలకు మాత్రమే మంజూరు చేశారు.

చకచకా పనులు.. సామాజిక మరుగుదొడ్ల ఆవశ్యకత గుర్తించిన కూటమి ప్రభుత్వం యూనిట్‌కు రూ.3 లక్షల అంచనా వ్యయంతో నిధులు కేటాయించింది. అవసరమైన చోట రెండు యూనిట్లు మంజూరు చేశారు. గతేడాది డిసెంబరులో వీటి నిర్మాణాలకు వీలుగా గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణలో కార్యాచరణ చేపట్టారు. కొన్నిచోట్ల నామినేషన్‌పై, మరికొన్ని చోట్ల టెండరు విధానంలో గుత్తేదార్లకు పనులు అప్పగించారు. పలుచోట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వీలైనంత త్వరలో వీటిని అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుధాకర్ తెలిపారు.

ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయంలో పనులు

ఉత్సాహంగా ఎడ్ల పూటీలాగుడు పోటీలు

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని పెద ఓగిరాల సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎడ్ల పూటీలాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఉయ్యూరు నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ పాల్గొన్నారు. (ఆకునూరులో పూటీలాగుడు పోటీలు రెండ్రోజుల నుంచి జరుగుతున్నాయి. జూనియర్స్ విభాగంలో నెల్లూరు జిల్లా అల్లూరు మండలం తూర్పుగోవుపల్లికి చెందిన పల్లెబోయిన సంతోష్‌రెడ్డి ఎడ్ల జత ప్రథమ స్థానం సాధించి రూ.35 వేలు, ప్రకాశం జిల్లా కొత్తపట్నానికి చెందిన బత్తుల వంశీకృష్ణారెడ్డి ఎడ్ల జత ద్వితీయ స్థానం పొంది రూ.30 వేలు, కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం కళ్లంవారిపాలేనికి చెందిన కళ్లం విజయలక్ష్మి ఎడ్ల జత తృతీయ స్థానంలో నిలిచి రూ.25 వేలు గెలుచుకున్నాయి.

ఎన్టీఆర్ విగ్రహ పనుల పరిశీలన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం గాంధీబొమ్మ కూడలి పరిసరాల్లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు పనులను స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం పరిశీలించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి లోపం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలు చేశారు. తెదేపా నాయకులు తులసీ మోహన్, శ్రీధర్, చిన్నా, నాని, సుధీర్, వెంకటేశ్వరరావు, నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

SVR Events వారి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
క్రాఫ్ట్ బజార్ ప్రవేశం ఉచితం
క్రాఫ్ట్ బజార్ ఉ॥ 11 గం. నుండి సా॥ 4 గం. వరకు
కొద్ది రోజులు మాత్రమే...
ఫెస్టివల్ ఎగ్జిబిషన్ సా॥ 4 గం. నుండి రా॥10-30 గం. వరకు
ఈనాడు ఓపెన్ గ్రౌండ్, బెంజి సర్కిల్, విజయవాడ.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ కానూరుకు చెందిన కొల్లూరి రామ్‌ప్రకాష్ రూ.లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థాన సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వారికి దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత రామ్‌ప్రకాష్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

కానూరు స్కాట్‌స్పైన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కానూరు నారాయణ ఈ- టెక్నోలో..

ఉయ్యూరులో గంగిరెద్దు సందడి

సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోని పలుచోట్ల ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. పండగ వాతావరణం ప్రతిబింబించేలా అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, బొమ్మల కొలువు, పాల పొంగళ్ల వంటకాలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, బృందం**

హనుమాన్‌జంక్షన్‌లో..

సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయంలో...

క్రీడలతో మానసిక ఉల్లాసం

కానూరు, న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమవుతోందని జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. కానూరు షామ్‌రాక్ అంతర్జాతీయ పాఠశాలలో ఖేల్ మహోత్సవ్ క్లాష్ ఆఫ్ టైటాన్స్-2026 పేరిట శనివారం జరిగిన క్రీడా వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. బీసీ వెల్ఫేర్ డైరెక్టర్, ఏపీ ఎలక్షన్ కమిటీ సెక్రటరీ ఎ.మల్లికార్జున, పాఠశాల అధ్యక్షురాలు గ్రిసిల్డామోనికా విలియమ్స్, ఇంటెలిజెన్సు ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ, రోనాల్డ్ విలియమ్స్, ఛైర్మన్ సుమన్ త్యాగరాజ్, ప్రిన్సిపల్ భారతిధర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న గద్దె అనురాధ తదితరులు

నియామకం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : వీబీజీరామ్ జాతీయ పనికి ఆహార పథకం రాష్ట్ర కమిటీలో సభ్యుడిగా కంకిపాడుకు చెందిన భాజపా నాయకుడు చక్కా కరణకుమార్ నియమితుడైన సందర్భంగా ఆయన్ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుళ్లపూడి శ్రీనివాసరావు, నియోజకవర్గ కోకన్వీనర్ దీవి రోహిణి కుమార్, కంకిపాటి సురేష్, గుడిపాటి హరికృష్ణ, జుజ్జవరపు సంతోష్, దాకమూరి శివకుమారి, అంకిశెట్టి మాధవ, వక్కలగడ్డ శివనాగేంద్ర, జి.సత్యనారాయణ తదితరులు అభినందించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : క్రీస్తు బోధనలు అనుసరించిన దైవసేవకుడు బ్రదర్ జోసఫ్‌తంబి జీవితం ఆదర్శనీయమని కేసరపల్లి విచారణకర్త ఫాదర్ కిశోర్ అన్నారు. ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం 'దివ్యపూజాబలి-ప్రాముఖ్యత, బ్రదర్ తంబి ఆదర్శం' అనే అంశంపై బోధించారు. రెక్టర్ జోసఫ్ తదితరులు పర్యవేక్షించారు.

ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

నున్న, న్యూస్‌టుడే: నున్న వికాస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. బెంగళూరుకు చెందిన ఎకా ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు, కంపెనీ హెచ్‌ఆర్‌లు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 19 పెద్ద కంపెనీలు పాల్గొన్నాయని కళాశాల ఛైర్మన్ ఎన్.నర్సిరెడ్డి తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎన్.కీర్తి, ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, ప్లేస్‌మెంట్ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నియామక పత్రాలు ఇస్తున్న కీర్తి, పరమేశ్వరరావు తదితరులు


కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కొనసాగుతున్న అన్న వితరణ

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన 365 రోజుల అన్న వితరణలో భాగంగా శనివారం స్థానిక బస్టాండు కూడలిలో పేదలకు భోజన ఏర్పాట్లు చేశారు. సంఘ ప్రతినిధులు మద్దుల యుగంధర్, బండి జ్యోతి, నాంచారయ్య, నెక్కలపూడి వెంకట సుబ్బారావు, కుక్కల ఉమా శంకర్, గుజ్జుల కోటేశ్వరరావు తదితరులు సహకరించారు.

పట్టణ పోలీసులకు ఫిర్యాదు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : సామాజిక మాధ్యమాల వేదికగా తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఉయ్యూరు పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఐ టీవీవీ.రామారావు తెలిపారు.

తెదేపా సీనియర్ నేత 'వెంకయ్యారావు' మృతి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం మల్లవల్లికి చెందిన తెదేపా సీనియర్ నేత యనమదల వెంకయ్యారావు(75) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, పలువురు తెదేపా నాయకులు వెంకయ్యారావు మృతిపై విచారం వ్యక్తం చేశారు. ఆదివారం మల్లవల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంత్రి నారా లోకేశ్.. వెంకయ్యారావు మృతికి సంతాపం తెలుపుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

వెంకయ్యారావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
యస్‌యంఇ సెంటర్ (05017), యస్‌బిఐ ఎ.ఒ. సూర్యారావుపేట, ప్రకాశం రోడ్, విజయవాడ-520002, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]
స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.12-02-2026
[illegible]
రిజర్వు ధర: రూ.20,84,000/- ధరావత్తు: రూ.2,08,400/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 12-02-2026 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 05.00 ల వరకు
[illegible]
sbi.05017@sbi.co.in ... M/s Murala Agencies: 8885556787 & 9550178666
ప్రదేశం: విజయవాడ
తేది : 09-01-2026
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంకు

కమ్మవారి సంక్రాంతి సంబరాలకు విచ్చేయుచున్న అతిథులకు, కమ్మ సోదర - సోదరీమణులకు
స్వాగతం - సుస్వాగతం
ముఖ్య అతిథులు:
గౌ॥ శ్రీమతి గారపాటి రేణుకా చౌదరి గారు
రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రివర్యులు
గౌ॥ శ్రీ మండవ వెంకటేశ్వరరావు గారు
మాజీ మంత్రివర్యులు
తేది: జనవరి 11, 2026 ఆదివారం ఉదయం 9.00 గం॥ల నుండి
వేదిక: మురళీ రిసార్ట్స్ శ్రీ ముత్తవరపు వెంకటేశ్వరరావు గారి ప్రాంగణం, పోరంకి. నిడమానూరు రోడ్డు, విజయవాడ.
గుత్తా సుమన్ కుమార్
ఛైర్మన్, సుమన్ ఫౌండేషన్



అశ్రుతాంజలి
గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామం,
గరిమెళ్ళ వారి ఇంటిలో జన్మించి...
సావరగూడెం గ్రామంలో
ఈలప్రోలు వారింటికి కోడలిగా అడుగుపెట్టి...
గృహిణిగా తన బాధ్యతలను నిర్వహిస్తూ మహిళా సాధికారత కొరకు, పాల సహకార సంఘం, డ్వాక్రా సంఘాలు, అక్షర కృష్ణ, గంధ్రాలయ నిర్వహణ, నైపుణ్యాల శిక్షణ వంటి అనేక కార్యక్రమాలలో కులాలు - పార్టీలకతీతంగా మహిళాభ్యుదయము కొరకు తన జీవితమంతా కృషి చేసి "రాముడక్కాయి"గా సావరగూడెం మహిళలందరి మన్ననలు పొంది ది. 02-01-2026న స్వర్గస్తురాలైన
ఈలప్రోలు రామతులసమ్మ గారికి
ఘన నివాళులర్పిస్తూ..
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.
శ్రీమతి ఈలప్రోలు రామతులసమ్మ గారు (రాముడక్కాయ్)
జననం: 25-01-1932, మరణం: 02-01-2026
ఇట్లు
డా॥ మద్దుకూరి విజయకుమార్ విశ్రాంత అధ్యాపకులు M.Sc., Ph.D. (మాస్కో)
డా॥ ఉప్పులూరి స్వర్ణకుమారి విశ్రాంత ప్రిన్సిపాల్ M.Sc., Ph.D. (మాస్కో)
వేములపల్లి కోదండ రామయ్య కళాశాల, బుద్ధవరం

శ్రద్ధాంజలి
మానవసేవే మాధవ సేవగా భావించి పవిత్రమైన వైద్య వృత్తిలో, రోటరీలో నిస్వార్థమైన సేవలందించిన మహోన్నత వ్యక్తి, ఆదర్శమూర్తి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులను మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ డా॥ Rtn. యెనిగళ్ళ నరసింహారావు గారు
నీలిమ హాస్పిటల్, గన్నవరం
యార్లగడ్డ వెంకట్రావు శాసనసభ్యులు, గన్నవరం
గద్దె రామ్మోహన్‌రావు శాసనసభ్యులు, విజయవాడ తూర్పు
Rtn. గొట్టం వెంకట రవిబాబు ప్రెసిడెంట్: రోటరీక్లబ్, గన్నవరం
Rtn. గూడపాటి తులసిమోహన్ గన్నవరం మండల టి.డి.పి అధ్యక్షులు
Rtn. చిగురుపాటి కుమారస్వామి రాష్ట్ర బి.జె.పి. కిసాన్ మోర్చా అధ్యక్షులు
Rtn. పొట్లూరి బసవరావు Ex. MPP, గన్నవరం
Rtn. చింతపల్లి సీతారామయ్య
Rtn. గన్నే వెంకట్రావు రిటైర్డ్ ప్రిన్సిపాల్
Rtn. నర్రా సీతారామారావు గన్నవరం గ్రంధాలయం అధ్యక్షులు
Rtn. నెక్కలపూడి ఈశ్వరరావు
Rtn. కంభంపాటి సూర్యచంద్రరావు
Rtn. T.S.R.K. ప్రసాద్
Rtn. తుమ్మల మురళీకృష్ణ
Rtn. అన్నే హరికృష్ణ
Rtn. జాస్తి కిషోర్
Rtn. A.S.R. చౌదరి
Rtn. గూడవల్లి సురేష్‌బాబు
Rtn. కొల్లి సత్య జగదీశ్వరరావు
Punya Charities Seva Ashram
Rtn. జాస్తి విజయభూషణ్ కుమార్ (బుజ్జి)
పుణ్య ఛారిటీస్, D.C. వైస్ ఛైర్మన్, బుద్ధవరం
రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

సంప్రదాయ పండగ.. సంక్రాంతి

ఎమ్మెల్యే రాముతో క్రీడాకారులు

గుడివాడ, న్యూస్‌టుడే: తెలుగు సంస్కృతిని తెలియజేసే పండగ సంక్రాంతి అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గుడివాడ పురపాలక సంఘం ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి మన సంస్కృతిని విడిచి పెట్టడం తగదని అన్నారు. తెలుగు వారికి దేశ, విదేశాల్లో పేరుప్రఖ్యాతులు ఉన్నాయని, దానికి కారణం మన వేషధారణ, సంప్రదాయాలనే విషయం మరిచి పోరాదని అన్నారు. గుడివాడ అభివృద్ధికి అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ జట్టు, ఎమ్మెల్యే రాము జట్టు మధ్య క్రికెట్ పోటీ నిర్వహించారు. పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చాట్రగడ్డ రవికుమార్, తెదేపా నేతలు కడియాల గణేష్, పంచ్రాల సాంబయ్య, చేకూరు జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

రిబ్బన్ కత్తిరించి పోటీలు ప్రారంభిస్తున్న విశ్రమ, వైవీబీ, వీరంకి, లింగమనేని తదితరులు

హనుమంతపురం(పమిడిముక్కల), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా లింగమనేని యూత్ ఆధ్వర్యంలో మండలంలోని హనుమంతపురంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీని శనివారం ఎమ్మెల్యే వర్ల కుమారరాజా సతీమణి విశ్రమ ప్రారంభించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. హనుమంతపురం ఎంపీటీసీ మాజీ సభ్యుడు లింగమనేని బాబూరావు ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నాయకులు మోటూరు వెంకటసుబ్బయ్య, బొబ్బా ప్రకాష్, సుంకర ప్రవీణ్, పిన్నమనేని రామలింగేశ్వరరావు, కొల్లి ప్రసాద్, మైనేని ఇందిర, కందిమళ్ల పూర్ణకుమారి, వర్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు వద్దంటూ బోర్డులు

రామనపూడిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రూరల్ ఎస్ఐ చంటిబాబు

గుడివాడ: గుడివాడ రూరల్ మండలంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, జూద క్రీడల నిర్వహణకు యథేచ్ఛగా ఏర్పాట్లు చేస్తుంటే.. మరో పక్క పోలీసులు అనుమానం ఉన్న ప్రతి చోటా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామ పరిధిలోని బైపాస్‌లో, టిడ్కో కాలనీ వద్ద జూదాలకు భారీ ఏర్పాట్లు జరుగుతుండగా.. రూరల్ ఎస్ఐ ఎన్.చంటి బాబు రామనపూడిలో జూదాలు నిర్వహించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

మరమ్మతులు లేక.. మురుగు పారక

పెదపూడి(కూచిపూడి), న్యూస్‌టుడే

వేములమడ వద్ద భీమనది డ్రెయిన్‌లో అల్లుకున్న గుర్రపుడెక్క, తూడు

మొవ్వ మండలంలోని భీమ నది డ్రెయిన్‌లో తూడు, గుర్రపు డెక్క దట్టంగా అల్లుకుంది. ఇది మొవ్వ, పమిడిముక్కల, మంటాడ మండలాల్లోని 25 వేల ఎకరాల ఆయకట్టుకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా... విపత్తుల సమయంలో మురుగు నీటిని బయటకు పంపేందుకు దోహద పడుతుంది. పలు ప్రాంతాల్లో సాగు నీటికి కూడా ఈ డ్రెయిన్ ఉపయోగపడుతుంది. దశాబ్దాలుగా కాలువ పూర్తి స్థాయిలో మరమ్మతులకు నోచుకోవడం లేదు. గుర్రపు డెక్క, తూడుతో నిండి మురుగు నీరు పారడం లేదు. ఏటా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు సమస్య గురించి అన్నదాతలు చెప్పినా పట్టించుకోవడం లేదు. మరమ్మతులు చేయకుండా జాప్యం చేస్తున్నారు. వర్షాకాలంలో పొలాల్లో నీరు నిల్వ ఉండి బయటకు వెళ్లక పంట ముంపునకు గురై రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఈ ఏడాదైనా భీమ నది మురుగు కాలువకు మరమ్మతులు చేయాలని కర్షకులు అధికారులు, పాలకులను కోరుతున్నారు.

నేడు ఉచిత మధుమేహ వైద్య శిబిరం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవా భవన్‌లో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ ప్రతినిధి మూల్పూరి సుధాకర్ వెల్లడించారు. వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు చేసి దాతల వితరణతో ఉచితంగా మందులు అందజేస్తారని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం

జాతీయ రహదారిపై డ్రమ్ములు ఏర్పాటు చేసిన ఎస్ఐ చంటిబాబు

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు రహదారిపై డ్రమ్ములు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రణ చేస్తున్నట్లు గుడివాడ రూరల్ ఎస్ఐ ఎన్.చంటి బాబు పేర్కొన్నారు. మండలంలోని రామనపూడి వద్ద పామర్రు - కత్తిపూడి జాతీయ రహదారిపై మలుపులో ప్రమాదాల నివారణకు శనివారం డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం ప్రమాదాలకు కారణమని, వాహనాలు జాగ్రత్తగా నడపాలని సూచించారు.

ఘంటసాల, న్యూస్‌టుడే: లంకపల్లి - మచిలీపట్నం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములను ఘంటసాల ఎస్.ఐ. ప్రతాప్‌రెడ్డి శనివారం ఏర్పాటు చేశారు.

ఘనంగా మంత్రి అనగాని జన్మదిన వేడుకలు

అవనిగడ్డలో కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

చల్లపల్లిలో..

అవనిగడ్డ, చల్లపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోశారు. అవనిగడ్డలో తెదేపా మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు యాసం లంకమ్మ, రేపల్లె బాలమ్మ, మాచవరపు ఆదినారాయణ, అవనిగడ్డ ప్రకాశం, గుడివాక శివరావు, యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లిలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పైడిపాముల కృష్ణకుమారి, ముమ్మనేని నాని, బోలెం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రొయ్యూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: రొయ్యూరుకు చెందిన పీఏసీఎస్ ఛైర్మన్ లుక్కా రేణుకారావు శనివారం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

టిడ్కో కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలో టిడ్కో కాలనీ నిర్మాణం చేసి సుమారు 9 ఏళ్లు కావస్తున్నా.. కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సీపీఎం జిల్లా సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి ఆరోపించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. రెండు ప్రభుత్వాలు మారినా.. ఇంకా 1500 మందికి గృహాలు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికే చాలా ఫ్లాట్లు లీకు అవుతున్నాయని పేర్కొన్నారు. తాగునీరు సరిగా లేదని, ట్యాంకర్ల ద్వారా వచ్చిన నీటిని 4 అంతస్తుల పైకి మోయలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీసు స్టేషన్, అంగన్‌వాడీ కేంద్రం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రవాణా సౌకర్యం లేక ప్రజలు పట్టణానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణం ఆయా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాముని కోరారు. బి.ప్రసాద్, ఎస్.సమరం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు ఆర్‌సీపీ రెడ్డి

వెంకటకృష్ణారావుకు నివాళి

కోడూరు, న్యూస్‌టుడే: దివిసీమ గాంధీగా పిలిచే మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన విగ్రహానికి మందపాకల గీత కార్మికుల సంఘం సభ్యులు శనివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనసేన నాయకులు ముద్దినేని చంద్రరావు, కోట రాంబాబు, కాగిత రామారావు, బడే కృష్ణ, డి.మల్లి, పరిశె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సంక్రాంతి సాహిత్య సంగమం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ ఉమారాణి అధ్యక్షతన సంక్రాంతి సాహిత్య సంగమం సదస్సు నిర్వహించారు. ఏలూరు జిల్లా చింతలపూడి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కవితలు రాసి రాష్ట్ర స్థాయికి ఎదగాలన్నారు. సాహిత్య విశిష్టతను వివరించారు. అనంతరం పొంగళ్లు తయారు చేసి, కోడి పందేలు నిర్వహించారు.

ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ ఉమారాణి

సుందరకాండ పారాయణం

డోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని డోకిపర్రు శ్రీభూవెంకటేశ్వరాలయంలో శనివారం సుందరకాండ పారాయణాన్ని ప్రారంభించారు. సుందరకాండను తెలుగులోకి అనువదించిన దిగ్గజ పారాయణకర్త ఎంఎస్ రామారావు మనవడు డాక్టర్ శ్రీనివాస సుందరదాసు సుందరాకాండ సప్తాహాన్ని చేపట్టారు. వారం పాటు ప్రతి రోజు సాయంత్రం పారాయణం, 17న ముగింపు సందర్భంగా సీతారామస్వామి కల్యాణం, భోగి రోజున గోదా కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

ప్రసంగిస్తున్న శ్రీనివాస్ సుందరదాసు

కోడూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, ఇస్మాయిల్ బేగ్ పేటలోని రామాలయం, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దక్షిణచిరువోలులంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక దక్షిణ చిరువోలులంక శివారు మేడిలంక కోదండ రామాలయాన్ని శనివారం తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

పామర్రు, న్యూస్‌టుడే: వెయ్యేళ్ల పోరాటానికి ప్రతీక.. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్- 2026 అని భాజపా మండల అధ్యక్షుడు ముదునూరు శివకృష్ణ అన్నారు. శనివారం స్థానిక నడి వీధిలోని శివాలయంలో పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 11న ప్రధాని మోదీ నాయకత్వంలో సోమనాథ్ ఆలయంలో సహస్ర సంకల్ప యాత్ర నిర్వహించి, సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌ను అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. నిడుమోలు కైలాసం, బొగ్గవరపు సాయిబాబు, బొమ్మారెడ్డి భాస్కరరెడ్డి, కూసం ప్రభాకరరెడ్డి, పావులూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శనివారం మచిలీపట్నంలోని వాకర్స్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.పాతపాటి రవిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా గవర్నర్‌గా లోయ ఈశ్వర వెంకటేశ్వరరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. రవిరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్లబ్బుల ద్వారా విస్తృత కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు అన్ని మండలాల్లోనూ వాకర్స్ క్లబ్ ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. ఈశ్వరవెంకటేశ్వరరావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తానన్నారు. క్లబ్‌ల వారీగా గ్రామాలను దత్తత తీసుకుని వైద్యశిబిరాలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో కొత్తగా 5 మహిళా క్లబ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు హనుమంతరావు, మురళీమోహనరావుతోపాటు వివిధ విభాగాల ప్రతినిధులు రావి కృష్ణారావు, పొన్నూరు రామకృష్ణ, చిన్న నారాయణరెడ్డి తదితరులతోపాటు జిల్లాలో వివిధ క్లబ్బుల సభ్యులు పాల్గొన్నారు.

పిండి వంటల పోటీలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక బందలాయిచెరువు రామాలయం వద్ద జనసేన పార్టీ నాయకులు కమ్మిలి మారిబాబు, సాంబశివరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని శనివారం పిండి వంటల పోటీలు నిర్వహించారు. మహిళలు వండిన వంటలు ప్రదర్శించారు.

రహదారికి మరమ్మతులు

అవనిగడ్డ గ్రామీణం: పులిగడ్డ హైలెవెల్ వారధి అనుసంధాన రహదారికి ఇరువైపులా మరమ్మతులు చేపట్టారు. 'బీటలు వారిన అనుసంధాన రహదారి' శీర్షికన 'ఈనాడు'లో ఇటీవల ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కంకర, సిమెంటుతో పూడ్చారు. వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆటో ఢీకొని మహిళకు గాయాలు

గుడివాడ, న్యూస్‌టుడే: మోటార్ సైకిల్‌ని ఆటో ఢీకొని మహిళ గాయాలపాలైన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. గుడివాడ టూటౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణంలోని రైలుపేటకు చెందిన ఎం.ఏసులక్ష్మి పట్టణంలోని ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తున్నారు. ఈ నెల 6వ తేదీన భోజనానికి తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన ఆటో ఆమెను బలంగా ఢీకొంది. గాయాలపాలైన ఆమె ఆసుపత్రిలో చేరారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వికాస్ రెయిన్‌బో పాఠశాలలో..

ఎదురుమొండి: భోగి మంట వేస్తున్న సర్పంచి సుధాకీర్తన, తదితరులు

చల్లపల్లి: ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

అవనిగడ్డ : విజ్ఞాన్ విహార్ పాఠశాలలో..

సందడే.. సందడి..

ఆదిత్య కళాశాలలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న హోమియో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి

న్యూస్‌టుడే బృందం: గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు విచిత్ర వేషధారణతో అలరించారు. పిల్లలకు భోగి పండ్లు పోశారు. భోగి మంటలు వేశారు. రంగవల్లులు తీర్చిదిద్దారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గాలి పటాలు ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

ఎదురుమొండిలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు

పామర్రు గ్రామీణం: రాపర్ల మదర్ థెరిసా పాఠశాలలో..

చిలకలపూడి ఎంపీపీ పాఠశాలలో..

గ్రామీణులకు మరింత చేరువగా వైద్య సేవలు

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలో రూ.1.80 కోట్లతో 5 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల (వీహెచ్‌సీ) నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం జనార్దనపురంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వీహెచ్‌సీ నిర్మాణ పనులకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో 3 వీహెచ్‌సీలు నిర్మాణంలో ఉన్నాయని, మరోదానికి శంకుస్థాపన చేయాల్సి ఉందన్నారు. వాటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సర్పంచి సింగాల రాధాకృష్ణ, గూడపాటి వెంకటేశ్వరరావు, ఈడ్పుగంటి విజయ్‌కుమార్, సింగవరపు ప్రభాకర్, చీదరబోయిన సీతయ్య, సాల్మన్‌రాజు, దారం శ్రీను, రవిబాబు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల తనిఖీలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు మండలంలో వాణిజ్య సముదాయాలు, గృహాల కనెక్షన్లను శనివారం తనిఖీ చేశారు. అదనపు లోడు వాడుతున్న 225 సర్వీసులకు రూ.6.44 లక్షల జరిమానా విధించారు. కృష్ణా జిల్లా విద్యుత్తు శాఖ విజిలెన్స్ ఈఈ సి.హెచ్.వాసు, ఉయ్యూరు ఈఈ బి.వి.సుధాకర్ ఆధ్వర్యంలో 27 బృందాలుగా వెళ్లి 1971 నివాస గృహాలు, 186 వాణిజ్య సముదాయాల్లో విద్యుత్తు సర్వీసులను తనిఖీ చేశారు. చల్లపల్లి ఇన్‌ఛార్జి ఏడీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉయ్యూరు ఏడీఈ జి.హేమకుమార్, చల్లపల్లి ఏఈ జి.బసవశాస్త్రులు తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యం స్వాధీనం

కోడూరు: అక్రమంగా నిల్వ చేసిన టన్ను పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జరుగువానిపాలెం గ్రామానికి చెందిన పచ్చా నాగరాజు ఇంటి వద్ద నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై కె.చాణక్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

'వీబీ జీ రామ్ జీ'తో గ్రామాల అభివృద్ధి

అవనిగడ్డ, అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : వికసిత్ భారత్ వీబీ జీ రామ్ జీ యోజనతో ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుందని భాజపా జిల్లా కన్వీనర్ జీవీ నగరాయలు అన్నారు. అవనిగడ్డ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద శ్రామికులకు 100 రోజులు పని కల్పించే వారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టంతో 125 రోజుల పాటు వారి గ్రామంలోనే పనులు కల్పిస్తున్నారని వివరించారు. భాజపా నాయకులు కె.రామకృష్ణ, కె.సత్యనారాయణ, చిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూద శిబిరంపై పోలీసుల దాడి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: జూద శిబిరంపై దాడి చేసి రూ.21 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అవినాష్ శనివారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. దేవరపల్లి శివారు పొట్టిదిబ్బలంకలో కృష్ణానది ఒడ్డున జూదం ఆడుతున్నారని సమాచారం అందింది. ఆరుగురు జూదం ఆడుతుండగా దాడి చేశారు. ముగ్గురు పారిపోగా, మరో ముగ్గురు దొరికారు. వారి వద్ద ఉన్న రూ.21 వేల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

12 నుంచి పోలవరంలో సంక్రాంతి వేడుకలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పోలవరంలో ఈ నెల 12 నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పోలవరం గ్రామ సంక్షేమ సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు మల్లా వీరబాబు, వెన్నా ఉదయ్‌భాస్కర్ శనివారం తెలిపారు. సంబరాల వివరాలు వెల్లడించారు. ఈ నెల 12న వాలీబాల్ పోటీలు, 14న శ్రీకోదండ రామాలయం వద్ద భోగి మంటలు, విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 15న ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్, టగ్ ఆఫ్ వార్ తదితర ఆటల పోటీలు, భార్గవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, 16న మహిళలకు వంటల పోటీలు, హౌసీ, సాంస్కృతిక కార్యక్రమాలు, సంబరాల ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని వెల్లడించారు.

నేడు పామర్రులో హైందవ శంఖారావం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక మచిలీపట్నం రోడ్డులోని బైసాని నాగేశ్వరరావు స్థలంలో ఆదివారం నిర్వహించే పామర్రు మండల హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యుడు చిన్నం ఆదినారాయణమూర్తి శనివారం తెలిపారు.

గంజాయి మత్తు... యువత చిత్తు!

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

గంజాయి విక్రయిస్తున్న కృష్ణానది ప్రాంతం

గంజాయి మత్తులో యువత చిత్తవుతోంది. రోజురోజుకూ వినియోగం పెరుగుతోంది. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నందున గంజాయి బ్యాచ్ ఆగడాలు మితిమీరుతున్నాయి.

★ తోట్లవల్లూరు మండలంలోని కొన్ని గ్రామాల పాఠశాలలు, కృష్ణానది పాయలు, కరకట్ట ప్రాంతం, యాకమూరు పుల్లేటి కాలువ కట్ట తదితర నిర్మానుష్య ప్రాంతాలు వారికి అడ్డాగా మారుతున్నాయి. గంజాయి నివారించాలని అనేక సార్లు పోలీసులకు, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

★ రోజురోజుకు గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు బానిసలుగా మారుతున్నారు. గంజాయి ప్యాకెట్లు రూ.500 నుంచి రూ.2 వేల వరకు అమ్ముతున్నారని యువకులు చెబుతున్నారు. సిగరెట్ పొడి తీసి అందులో గంజాయి పొడి నింపి దానిని పీల్చుతూ మత్తులో తూలుతుంటారు. శని, ఆదివారాల్లో విజయవాడ నుంచి అవనిగడ్డ కరకట్ట గ్రామాల పరిధిలో విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.

బాధిత కుటుంబాల్లో ఆవేదన

వ్యసనపరుల గురించి వారి కుటుంబాల్లో తెలిసినా ఏం చేయలేకపోతున్నారు. దారి తప్పిన తమ బిడ్డలను ఏ విధంగా మంచి మార్గంలోకి తీసుకెళ్లాలో అర్థం కాక సతమతమవుతున్నారు. ప్రశ్నిస్తే.. అఘాయిత్యానికి పాల్పడతారేమోనని ఆందోళన చెందుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా పెట్టి గంజాయి రవాణా అరికట్టి యువతను రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ శేషగిరిరావు వివరణ కోరగా. . గంజాయి రవాణా అరికట్టి.. విక్రయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

రహదారిపై చెత్త తొలగింపు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగను పురస్కరించుకుని అవనిగడ్డ- పులిగడ్డ ప్రధాన రహదారిలో శనివారం స్వచ్ఛత పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను జేసీబీ సాయంతో తొలగించి శుభ్రం చేశారు.

జేసీబీ సాయంతో శుభ్రం చేస్తూ..

SALE

IN THE COURT OF THE HONURABLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
E.P. No. 21/2025 In O.S. No.105/2023

Between:-
Parasa Raghu Ramaiah, S/o. Lakshmi Narasaiah, Aged 63 Years, Occupation Retried Employee, Resident of Garikaparru Village, Thotlavalluru Mandal, Krishna District. Cell No: 99487 89912 With in the Jurisdiction of Vuyyuru C.J (JD) .. **DHR**
And
1) Karimikonda Srinivasa Rao, S/o. Purnachandra Rao, Aged 59 Years, Occupation Senior Assistant Accounts Office, Resident of Dr NTTPS Ibrahimpatnam -521 456 N.T.R. District. Cell No 97019343666 With in the Jurisdiction of Vijayawada Prl C.J (JD)
2) KarimiKonda Sri Lakshmi, W/o. KarimiKonda Srinivasa Rao, Aged 55 Years, Occupation Business, R/o Door No. 7-216, Panchayat Office Road, Kondapalli Village, Ibrahimpatnam Mandal, N.T.R. District. With in the Jurisdiction of Vijayawada Cprl C.J (JD) ..**JDR's**

ఈ నెంబరులో డిక్రీ బాకీ వగైరాలు ఖర్చులకు గాను 1వ JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తి File జప్తు కాబడి వేలము నిమిత్తం ది.2-2-2026వ తేదీకు వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10.30 గం॥ లగాయితు పై కోర్టు వారి యెదుట వేలము జరుగును కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.

SHEDULE: ITEM NO:-1 APARTMENT OF "SRI RAGHAVENDRA RESIDENCY FLAT: 401 in fourth floor Flat, House No: 21-61 in R.S.No.130/2, in an extant of 36.3 Sq. Yards out of 726.Sq. Yards, R.S.No. 130/2G, in an extant of 19.64 Sq. Yards out of 392.88 Sq. Yards, Consist in an extant Totally 55.94 Sq. Yards ie. 1/20th Share out of 1118.88 Sq. Yards situated at Pamarru Village, Pamarru Mandal, within the Sub-Registry of Pamarru, Krishna District, being bounded by:- **Boundaries: East:** House of Nandipati Lakshmi Reddy, **South:** 30mtrs Machilipatnam - Vijayawada High Way, **West :** Indian Oil Corporation Filling Station, **North :** House of G.Mallikharjuna Rao.
ITEM NO:-2 : Triple Bedroom on fourth floor Flat no:-401 in Sri Raghavendra Residency built on above item no:-1, being bounded by:- **Boundaries: East:** Common Corridar, South : Open to Sky, West: Open to Sky, North : Open to Sky.
In the above boundaries between 884.80 Sq.Ft. Plinth Area and 197.2 Sq.Ft. Common Area and 98 Sq.Ft. Car Parking Area, totally Plinth Area in an extant of 1180 Sq.Ft. in Triple Bedroom on fourth floor Flat no:-401 in Sri Raghavendra Residency situated at Pamarru Village.

Both 1 & 2 Items DHR Value is about Rs. 15,00,000/- Amin's Value Rs 30,00,000/- House Tax Per Year Rs. 3000/-

N.B పామర్రు సబ్॥రి॥ వారి ఆఫీసులో ది. 1-1-2011 To 3-1-2025వ తేదీ వరకు EC తీసుకోవడమైనది EC దాఖలా 80వ ఎంట్రీ 81వ ఎంట్రీల ప్రకారము ది. 31-3-2021వ తేదీన M/s. Vedhasri Infrastructures LLP వారి వద్ద 1వ JDR కొనుగోలు చేసి క్రయ దస్తావేజు పొందుట ద్వారా షెడ్యూలు ఆస్తి 1వ JDR కు హక్కు సంక్రమించినందున Free Of Encumbarnce గా వేలము కావలెను.

వేలము తేది: 2-2-2026 కోర్టువారి ఆర్డరు ప్రకారం

ఇట్లు: **Puli Kesava Babu,** BA., BL
Puli Nagavardhan Babu BA., LLB, LLM.
Advocates, D.No. 31-39, Gaffur Centre, Pamarru-521157,Krishna Dt.(A.P).
Cell: 98855 88730, 77993 09467.
గుడివాడ
10-1-2026

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

TATA LPO1618/ 62 12 mtr. BS III/ 2016 Good Condition A.P. Bus for Sale. Contact: 95660 30606

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 93919 89999

BUSINESS SERVICES

COURIERS

USA,UK, కెనడా, ఆస్ట్రేలియా & ఇతర దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, మొ|| కొరియర్ చేయబడును. SV Express - ICL కొరియర్. గురునానక్‌నగర్, VJA. 94410 27788

BUSINESS OFFER

శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ విజయవాడలో రన్నింగ్ కండిషన్‌లో ఉన్న ప్లే స్కూల్ అమ్మకమునకు కలదు Contact: 86869 84435

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్, ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్‌హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడపనందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001: 2015 Certified Co. Household Goods Shifting any Time any Where ✆ 97043 64389,

BUILDING CONSTRUCTION

BPS & LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్ ✆ 94917 55456.

ARCHITECT & ENGINEERS

వాస్తు ప్రకారం నివాస గృహములకు ప్లాన్లు వేయబడును. వాస్తు సలహాలు చెప్పబడును. క్రొత్తగా నిర్మించు గృహములకు మార్కింగ్ చేయబడును ✆ 98491 52902.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, పొలములు, షాపులు మీద సేల్ డీడ్ పద్ధతిలో ఫైనాన్స్ ఇప్పించబడును. అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించండి. ✆ 91778 57001.

FINANCE PROPERTY COLLATERALS REQUIRED 9000013150

Pvt/Govt పర్సనల్ లోన్, బిజినెస్ లోన్, హౌసింగ్ లోన్ (2 లక్షలు- 50 Lakhs పైన) టేకోవర్ Topup ✆ 70957 91736. మహిళా ఏజెంట్లు కావలెను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. కంకిపాడు పరిసర ప్రాంతాల వారికి ప్రథమ ప్రాధాన్యత ✆ 99898 15888

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp., 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

PEOPLE CARE

OLD AGE HOME

వానప్రస్థ వృద్ధాశ్రమం, ఉయ్యూరు. ప్రశాంత వాతావరణంలో రోటరీ కమ్యూనిటీ సర్వీసు ట్రస్టు వారిచే నిర్వహించబడే వృద్ధాశ్రమం. ✆ 70950 97308.

REAL ESTATE

విజయవాడ అమరావతిలో కాజారోడ్డు, బందరురోడ్డు, గన్నవరంరోడ్డు, గూడవల్లి, మూలపాడు, పరిటాల హైదరాబాదురోడ్డు, నున్న, పాతపాడు, తాడికొండ క్రాస్‌రోడ్డు దగ్గర గజం 13 వేలు నుండి 29 వేల వరకు ✆98856 35399

హరివిల్లు వారి CRDA అప్రూవ్డ్ ప్లాట్స్, ఇండిపెండెంట్ ఇళ్ళు పెనమలూరు, గండిగుంటలలో ప్రారంభ ధర: గజం 9999/-. ✆ 85008 30038.

అమరావతి రాజధానిలో గల ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు, పొలాలు విజయవాడ-గుంటూరు మధ్య అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన. Ph: 77949 12324.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

సెకండ్‌హాండ్ అపార్ట్‌మెంట్స్, ఇళ్ళ మధ్య ఓపెన్ ప్లాట్స్ మరియు షాపులు అమ్మబడును. అద్దెకు ఇవ్వబడును. ✆ 80089 75044.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర|| 73823 96677.

NTR & కృష్ణా జిల్లాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు. కమర్షియల్, రెసిడెన్సియల్ బిల్డింగ్స్ ల్యాండ్ & ప్లాట్స్ అమ్మాలన్న కొనాలన్న Property guru. ✆ 98484 88999

FLAT FOR SALE

KANURU

3BHK - 1470SFT North, 2BHK-1240SFT East, ready to move at Srinivasa Residency, Near sitapuram colony, aravapalli purnaiah veedhi, opp: priya foods, poranki, Vijayawada. Ph :77028 76445

కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధముగా 1700 S.ft న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ E/W కబోర్డ్స్ 100% లోన్‌తో ✆ 76719 22845.

3BHK తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో & బ్యాంక్ లోన్‌తో కలవు. గౌరి శంకర్ నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256

కానూరు, మురళీనగర్, బల్లెం వారి వీధిలో అక్షయ మెడోస్ నందు న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ అన్ని సౌ||తో 53 లక్షలు. ✆ 89195 70872, 96428 47736

TADIGADAPA

Poranki, Prabhu Nagar: Premium Individual, E/F, New 3 BHK (Total 2500 S.Ft. & Plinth 1850 S.Ft.) Flats UD 77 Yards. ✆ 89789 14242

బందరు రోడ్డు సిద్దార్థEnggకాలేజి ఎదురు, తాడిగడప, పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK ఫ్లాట్ 1800S.Ft. అమ్మకం (ఫ్లోర్‌కి 1ఫ్లాట్) ✆ 94400 31268

GANNAVARAM

Spacious 2 BHK Flat (1030 SFT). Sale at Nidamanuru center. Vijayawada. Contact Ph: 94410 42787.

SATYANARAYANAPURAM

3BHK, 900 Sft, 2nd Floor, 58 S.Yds UDS, @ Satyanarayanapuram, 2nd Lane Srinagar Colony, Vijayawada. 25Yrs Old Flat for Immediate Sale. ✆ 94920 49001, 94401 38224.

Premium 2BHK Flats for Sale. Plinth 900 S.Ft; Total: 1,190 S.Ft. Lift, C.C.T.V., Generator, Carparking, Near to BRTS; Satyanarayanapuram; Vijayawada. ✆ 95818 15555

GENERAL

మన శ్రీసిటీ కన్‌స్ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

ఏలూరు, శాంతినగర్ 1st రోడ్డులో, MK రెసిడెన్సీ 3rd ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్, 3 BHK (1400 Sq. Feet) ఫ్లాట్ అమ్మకం. ✆ 95539 13899.

3 BHK కమర్షియల్ ఫ్లాట్స్ అమ్మకం/అద్దెకు కలవు
విజయవాడ మహానాడు రోడ్డులో న్యూ G+5 బిల్డింగ్‌లో 1st, 2nd, 4th ఫ్లోర్లు 2,200 S.Ft. X మొత్తం బిల్డింగ్ కమర్షియల్ స్పేస్, ఆఫీసులకు, బ్యాంకులకు అమ్మకం/అద్దెకు ఇవ్వబడును.
✆ 88975 63506

Ready to Occupy రామవరప్పాడు హైస్కూల్ రోడ్, చిన్మయి ధ్యాన మందిరము దగ్గర 3BHK Flats అమ్మకానికి కలవు. ✆ 94401 19211.

పుల్లీఫర్నిష్డ్ ఫ్లోర్‌కి ఒకే ఒక ఇండివిడ్యువల్ ఫ్లాట్ 1.45 Cr కరెన్సీనగర్ కనకదుర్గా నగర్, మెయిన్‌రోడ్ ఫేస్. RP రియల్ ఎస్టేట్. ✆ 79937 96999.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq FEET
UDS 137 YARDS (INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 &10X8 BATH ROOMS 4
20X15 KITCHEN
20X15 DINNING HALL
20X15 DRAWINING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality Beside SIT Office Prathuru Road,Tadeplli
CONTACT gn-fab DOORS&WINDOWS 92464 95788 / 99

విజయవాడ, గురునానక్ కాలనీ, CTO కాలనీలో, రావూరీ విస్టా నందు న్యూ 3BHK (1800 S.Ft)-2 ఫ్లాట్స్ అమ్మకం. ✆ 88850 99038

Moghalrajapuram, Madhu Gardens, Flat. A2 (2 BHK), Old Bhanu Apartments, A-Block, Vijayawada. Ph: 78939 77344.

3 BHK 1425 sft 3rd Flr East Face Flat Bhavana Apts. car pkg Sri ngr colony Bharati Ngr. Mob: 98481 72494

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor), Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital,VJA.
PH.9848120049

Flat for Sale 2BH Apartment, East Facing, Plint- 975Sq.Ft, Beside Ayush Hospital, Currency Nagar M: 95533 22522

Poranki, 4BHK Luxury, East Face, North East Site Floor Wise Individual 2700SFt, 2Car Parking, CRDA. ✆ 83416 78727, 76740 82458

మచిలీపట్నం గుండుపాలెం (రుద్రవరం పంటకాలువ డొంకరోడ్డు కృష్ణ యూనివర్శిటీ దగ్గర) 12.5 ఎకరాల పొలం అమ్మకం ✆ +9199499 88829 (Whatsap)

మధురానగర్ దగ్గర GVRనగర్‌లో 180 చ||గ||ల్లో ఫ్లోర్‌కి ఒక 3 BHK న్యూ డీలక్స్ ఫ్లాట్ చొప్పున నిర్మించిన ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకం. ✆ 96662 11349.

FLATS for SALE
4 BHK Premium FLATS - 2850 Sft.
(2 Cars Parking)
beside Bhashyam School, KANURU
✆ 9989855219 8977162616

పటమట NSM స్కూల్‌కి దగ్గరలో 2BHKలగ్జరీ ఫ్లాట్స్ ఈస్ట్ నార్త్ ఫేసింగ్‌లతో అమ్మకానికి కలవు ✆ 93810 79649, 76808 56103.

3BHK సూపర్‌డీలక్స్ ఫ్లాట్ E/F 3బెడ్‌రూమ్స్ 3బాత్‌రూమ్స్ 3బాల్కనీస్ 60.5గజాలు UDA షేర్, 2030SFT, 75SFT పార్కింగ్ 4A/Cs 9 ఫ్యాన్స్ 20 సీలింగ్ లైట్స్, 25 Lt గీజర్, చిమ్నీ అన్నిరూమ్స్‌లో కాబినెట్స్ బాల్కనీలో స్లైడ్ గ్లాస్ డోర్స్ ఆటోనగర్ బస్టాప్‌కు 100 మీ||లో వశిష్ట ఎన్‌క్లేవ్ నందు అమ్మకం ✆ 98663 09134

సీతారాంపురంలో ఫ్లోర్‌కి ఒకటిచొప్పున నూతనంగా నిర్మించిన ఉత్తరం ఫేస్ ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మకం. బ్యాంక్ లోన్ @ 7% ✆ 98483 48759

3 & 4 BHK Deluxe Floorwise FLATS for SALE
Near Kennedy School, Kanuru.
G+2 Independent House for Sale in 154 Sq.yds
(Lift & 2 Car Parking) @ Tadigadapa.
✆7075017255

పోరంకి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 79939 45588.

పుల్లీఫర్నిష్డ్ 3 BHK
VJA కనకదుర్గానగర్, మెయిన్ రోడ్డు F.No:109, 509 నందు 2110 Sft, UDS 72 చ.గ||లు 2 కార్ల పార్కింగ్‌తో తూర్పు ఫేస్ 3 BHK ఫ్లాట్స్-2 అమ్మకం
✆ 63051 43789 81253 97979

అశోక్ నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్డుకి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 73829 81107.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 93939 59907

VJA, లయోలాకాలేజి దగ్గరలో 1680 S.Ft. గల 3BHK, E/F పుల్లీ ఫర్నిష్డ్‌తో, 1st ఫ్లోరు, ఫ్రెండ్ ప్లాజా అపార్ట్‌మెంట్ నందు అమ్మకం. 81422 42239

4 BHK Luxury Flat
4200 Sq.Ft.
PREMIUM FLAT in 5th Floor at ANURAJ ARCADE
Ready to Occupy
Near Vijayawada Club, Tadepalli
✆ 73374 29299 81212 74448

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ మారుతీకార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో 3 BHK ఫ్లాట్, పుల్లీ ఫర్నిష్డ్ 1431 Sft, 4thఫ్లోర్, W/F Readyto Occupy. ✆ 98492 42413

VJA, ఆటోనగర్ బస్టాండ్ ఎదురు రోడ్డులో, రెడీటు ఆక్యుపై, స్థలం రేటుకే న్యూ 3BHK (1521SFt) ల్యాండ్‌ఓనర్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 95501 11566

VJA, S.N.పురం, కేదారేశ్వరపేట, 2BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98666 01999, 96528 84144.

మొఘల్‌రాజపురం 2&3 BH 60L, లలిత జ్యుయలరీవద్ద 3BH సూపర్‌డీలక్స్, మహానాడువద్ద 5BH, పడమట NTR సర్కిల్‌వద్ద 2BH. నోబ్రోకర్స్, ✆ 92999 99714

కృష్ణా జిల్లా, కూచిపూడి, కళాక్షేత్రం ఎదురుగా ఉన్న 14 సెంట్లు స్థలంలో బిల్డింగ్స్ మొత్తంగా అమ్మకమునకు కలవు ✆ 94917 54713, 80740 20710.

అందమైన G+1 ఇల్లు విజయవాడ, సింగ్ నగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్‌లో 200చ||గ||లో అమ్మకము. ✆ 78423 50735/ 99123 95369

విజయవాడ 1-టౌన్, వించిపేట TSP వీధిలో, ముత్యాలు భవన్ బిల్డింగ్ G+2 70 చ||గ||లో కలది (నెలకు 30,000 అద్దె వచ్చును) అమ్మకం. Cell: 93914 89207, 94413 46129.

GROUP HOUSE SALE
అజిత్ సింగ్‌నగర్, నందమూరి నగర్ HDFC బ్యాంక్ దగ్గర్లో 162 గజల్లో న్యూ గ్రూప్‌హౌస్ 3 BHK ఫ్లాట్స్ ఫ్లోర్‌వైజ్‌గా లేదా ఎకమొత్తంగా కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. మరిన్ని వివరాలకు సంప్రదించండి
✆ 9032113339

బందర్ రోడ్‌కి దగ్గరలో ఈడుపుగల్లు UDA layout Gated Communityలో 190 గ|| New G+2 with pent house అమ్మకానికి కలదు Ph: 91823 76322

ఇండివిడ్యువల్ బిల్డింగ్
పోరంకి, బందరు రోడ్డుకి దగ్గరగా రామాపురం కాలనీలో E/F 160 గ||ల్లో 2 BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్ మరియు గ్రూప్ హౌస్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మకం
✆98665 11121

గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు నేషనల్ హైవేకి దగ్గరలో గౌడపేటలో 3 అంతస్తుల డూప్లెక్స్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94930 93333.

విజయవాడ 1 Town రైల్వే స్టేషనుకు అతి దగ్గరలో తూర్పు & పడమర రోడ్డు గల 123 గ||ల 4 పోర్షన్ల బిల్డింగు అమ్మకం ✆ 90309 42994

బిల్డింగ్ అమ్మకము
విజయవాడ, మొగల్‌రాజ్‌పురంలో (శివాలయం-మెట్రోకి వెళ్ళేదారిలో) 491 చ||గ||లు విస్తీర్ణం గల స్థలంలోని 3 ఫ్లోర్స్ బిల్డింగ్ లో ఒక్కొక్క ఫ్లాట్ సుమారు 1,650 చ||అ||ల విస్తీర్ణం గల 2 BHK ఫ్లాట్స్ మొత్తం 6 ఫ్లాట్స్ ఉన్న (North Facing) బిల్డింగ్ మొత్తముగా గాని లేదా విడిగా ఫ్లాట్స్‌గా గాని అమ్మకమునకు కలదు.సంప్రదించండి:
98491 86075

VJA కుమ్మరిపాలెం గుప్తాసెంటరులో 73వేలు అద్దెలు వచ్చు 3అంతస్తుల బిల్డింగ్ 103 గ|| రిజి. మొత్తంగా/ విడిగా అమ్మకం. పై 2 ఫ్లోర్లు 65ల. స్థలం రేటుకే సంప్ర ✆ 98498 31931

HOUSE FOR SALE

TADIGADAPA

150 చ||గ||ల G+1 ఇండిపెండెంట్ హౌస్ (E/F) తాడిగడప మనోజ్ నగర్‌లో అమ్మకానికి కలదు. కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

CURRENCY NAGAR

Vja, Ramavarappadu Ring: E/F G+1+1 House in 214 Sq. Yards & 190 Sq. Yards Open Plot Sale. ✆ 98800 79199, 97406 05740.

RAMAVARAPPADU

రామవరప్పాడు మలేముడి వారి వీధిలో 250 గజాల్లో 2స్టోర్లు డాబా మరియు 250గ|| ఖాళీ నివేసి స్థలము అమ్మబడును. లేదా హౌసింగ్ డెవలప్మెంట్ ఇవ్వబడును. మొత్తం 450 గ||. 90521 45456, 82477 31314.

NUNNA ROAD

నున్న సాయిబాబా గుడి దగ్గరలో Independent House, 2BHK పడమర Face, CRDA Approval అమ్మకం ✆ 80999 33999

GENERAL

విజయవాడ స్టేట్‌బ్యాంక్ 1 కాలనీలో తూర్పు ముఖంగా ఉన్న 335 చ||గ||| Indp ఇల్లు అమ్మకానికి కలదు నో బ్రోకర్స్ సంప్ర|| ✆ 9948211948.

విజయవాడ, లోటస్ ల్యాండ్ మార్క్‌లో రోడ్ No-5, సెక్టర్-1 నందు వెస్ట్ ఫేసింగ్ 166.66 స్క్వేర్ యార్డ్స్‌లో గల ఇల్లు అమ్మకమునకు కలదు. 97043 97779.

LAND FOR SALE

Agricultural Lands for Sale Nr. Machilipatnam Up coming Port Area & 424 Sq.Yds House Sale in Pammaru Town ✆ 9885217967.

గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామం శ్రీకొండలమ్మతల్లి గుడి దగ్గర 2ఎకరముల 11సెంట్లు మాగాణి పొలం అమ్మకంనకు కలదు. సంప్ర: 90304 11536

గుడివాడ- పామర్రురోడ్ చిన్నఎరుకపాడులో మెయిన్‌రోడ్ చెరువు గట్టును ఆనుకుని కొత్తబైపాసు రోడ్‌కు దగ్గరలో ఉన్న2.13 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. ✆ 90009 22139, 79899 79243

Bunder Highway, 2250 Sq.yds Commercial Plot for Sale, N/F, 97'x205' Near Madhiravamma Temple, Nidumolu. Ph: 9848228927

Land for sale at Amaravati near south of neerukonda village (Tadikonda Revenue) 1.5 acre. contact: 9290490845

NH 16 సర్వీసు రోడ్డు పక్కన, హనుమాన్‌జంక్షన్ పెరికీడు వంతెన దగ్గర 2 ఎకరాలు పొలము అమ్మబడును. ✆ 90000 18859.

కృష్ణాజిల్లా ఉయ్యూరు ప్రక్కన, తాడంకి గ్రామం కపిలేశ్వరపురం రోడ్డుకి 2వ బిట్టు 95 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 9392107970, 8328653001

కృష్ణాజిల్లా, యాకమూరులో గరికపర్రు డొంకపైపు పడమర ఫేస్‌తో ఎకరం పొలము అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి. ✆ 94401 73535.

మైలవరం, సబ్జపాడు రోడ్డులోని అయ్యప్పనగర్‌లో 40 అ||ల తారు రోడ్డు ఫేస్‌తో 12 షాపులకు సరిపడే 28 సెంట్ల స్థలం అమ్మకము. ✆ 94401 73535.

450 ఎకరాల్లో మెగా అవకడో ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు 6 లక్షలకే 11 సెంట్లు తీసుకున్న వారికి 133 గజాలు ప్లాట్‌ఫ్రీ. 5వ సం|| నుండి సం||కి 2లక్షలు ఆదాయం 9133574455

గన్నవరం, తెంపల్లి గ్రామం, చిన్న అవుటుపల్లి to తెంపల్లి రోడ్ ఫేసింగ్ 1.42 ac. Industrial Land. RCC షెడ్‌తో. ✆ 89782 66665.

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామమునందు 10 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర ✆ 93462 81147, 83676 38755

కృష్ణా జిల్లా, చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో 8ఎకరాల పొలం అమ్మకానికి కలదు. Mob No: 80080 50435

PLOT FOR SALE

TADIGADAPA

పోరంకి నిడమానూరు రోడ్డులో 1254, 400 & 300 గజాలు, 53సెంట్లు పొలం నిడమానూరులో మరియు నారాయణపురంకాలనీలో 250గజాలు. ✆ 9849505854

తాడిగడప చైతన్యకాలేజి 100అ|| రోడ్డుకి దగ్గరగా 200, 250 చ||గ|| లేఅవుట్ ప్లాట్లు & పోరంకి సీతాపురం కాలనీ వెనుక 200గ||ల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మకం. ✆ 92907 63488.

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో నార్త్ & ఈస్ట్, 451 చ||గ||ల స్థలం అమ్మకం లేదా 150 గ||ల్లో 3 విల్లాలు కట్టించి అమ్మబడును. ✆ 93946 26067 /94903 53541.

TADEPALLI

Urgent sale 461 sq.yds plot with water well prime land in Mangala giri near Navaluru rly crossing gate, 500 mts to Rly station, bus stop and main bazar. Suitable for residence, flats, guest house and offices. Cell No: 98660 07408, 98667 57487.

800/1000 sq.yds EF/WF road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 90144 58976

హ్యాపీక్లబ్ వెనుక శాంతిహౌసింగ్ అమరావతి టౌన్ షిప్, రాజధాని చినకాని కాజ రామకృష్ణ హౌసింగ్ - మంగళగిరి చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు ✆ 98485 87376.

GOLLAPUDI

గొల్లపూడి వెస్ట్ బైపాస్ దాటి CA కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ పక్క రోడ్డులో 209 & 270గజాల లేఔట్ ప్లాట్లు అమ్మకం. గజం 25,000/- ✆ 92907 63488.

GENERAL

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

200 అ||బందరురోడ్డుకి దగ్గర కంకిపాడు వద్ద తూర్పుఫేస్ 178 చ||గ||లు, పడమర ఫేస్ 194 చ||గ||ల ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆98668 14557

ఈడుపుగల్లు జనచైతన్య వెస్ట్‌ఫేస్ 196 చ||గ|| 25L పునాదిపాడు to కోలవెన్ను తారురోడ్డుఫేస్ 165 చ||గ|| 25L అమ్మకం. ✆ 73824 22777, 94942 87778

ఉయ్యూరు దగ్గర అప్రూవ్డ్ లేఅవుట్‌లో 224 గ||లు మరియు కురుమద్దాలి మెయిన్ రోడ్ ఫేసింగ్‌తో 7 1/2 సెంట్లు అమ్మకమునకు కలవు. ✆ 99481 74488.

అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని అగిరిపల్లి ఇళ్ళు పక్కనే గజం కేవలం 5500/- మాత్రమే. Cont: 73967 79997.

రామవరప్పాడు 1st ఫ్లైఓవర్ తూర్పు సర్వీస్ రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 68x80 అ|| (2) తూర్పు, పడమర, దక్షిణం రోడ్డు ఫేసింగ్‌తో 612చ||గ|| చుట్టూ ప్రహరీగోడలు మరియు మలబార్ వేపచెట్లు కలవి స్థలాలు అమ్మబడును. ✆ 99481 42499

మన శ్రీసిటీ వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

పాతపాడు పంచాయితీ మంగలాపురంలో 968 చ||గ|| స్థలం &1350 Sq ఫీట్ ఇల్లు ఈస్ట్ ఫేసింగ్‌తో శ్రీగంధం, ఎర్రచందనం, కివిచెట్లు కలిగిన ఇల్లు అమ్మకం. సెల్ నెం: 92937 91784

తాడిగడప 100 అ|| రోడ్డు ఫేసింగ్ 1650 చ.గ.ల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర|| 93966 16555.

కేతనకొండ హైవేని ఆనుకుని RK టౌన్‌షిప్ వారి వెంచర్‌లో తూర్పు ఫేస్ 183 చ.గ.లు అమ్మకం. ✆ 94906 59297, 70329 09899.

తాడిగడప టీచర్స్ కాలనీలో తూర్పు ఫేస్ 34x57 కొ||తో 215 చ.గ.లు, కానూరు తులసీనగర్‌లో పడమర ఫేస్ 240 చ.గ.లు అమ్మకం. ✆ 98482 39369.

ఓపెన్ ప్లాట్ 169 గ|| మంచి ప్రైమ్ లొకేషన్ రామలింగేశ్వరనగర్, బెంజిసర్కిల్ దగ్గర. తక్కువ ధరకే, బ్యాంక్‌లోన్ సదుపాయంతో కలదు. ✆ 91778 57001

హనుమాన్ జంక్షన్‌లో నేషనల్ హైవేకు 100 మీ|| దూరంలో CRDA పాత లేఅవుట్ ప్లాట్లు గజం కేవలం 999/- మల్లవల్లికి 6 కి||మీ|| మాత్రమే. # 99636 43786

For Sale : 253 SqYds West Facing Site in Srinivasa nagar bank Colony Near Novotel, VJA ✆ 98490 02025, 93460 02025

CRDA approved East gated plot sale Vertex Capital Namburu, Amaravati 28000/-yard 89782 82072 Watsup owner.

పోరంకి CRDA గేటెడ్ కమ్యూనిటీలో వెంటనే ఇల్లు కట్టుకునే 220, 275,330, 550 చ||గల ప్లాట్లుకై సంప్ర. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు ✆ 98498 65959

మంగళగిరి నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుని ఆనుకొని, నార్త్ ఫేస్ 445 చ.గ. కమర్షియల్‌కు ఉపయోగ పడు ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 98484 16864.

సంక్రాంతి బంపర్ ఆఫర్
బందరు రోడ్డు, గూడూరులో 100 చ||గ|| కొనుగోలుపై 50 చ||గ|| ఉచితం. బందరు పోర్టు 2026 లో ప్రారంభం
✆ 90000 88199

కానూరులో 80 అ|| రోడ్డు దగ్గర N/E కార్నర్ మరియు ఉత్తర ఈశాన్యం వీధిపోటు ఉన్న 1225 గజముల స్థలం అమ్మకం. గజం: 35K. ✆ 94915 86009/ 88856 12999.

కాలేజి, హాస్పిటల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు అనువైన 10సెంట్ల స్థలం కోడూరు మెయిన్ రోడ్ ప్రక్కన అమ్మకానికి కలదు. ✆ 98662 99687, 94904 43879

హరివిల్లు వారి అన్ని CRDA లేఅవుట్‌లో పెనమలూరు, కంకిపాడు, గండిగుంటలో, 240, 300, 400, చ||గల మంచి ప్లాట్లు కంపెనీ డైరెక్ట్ సేల్‌కై ✆92464 73929

PLOTS FOR SALE
వణుకూరులో యం.ఎ. డెవలపర్స్ వారి వెంచర్లో గజం రూ||13000/- రేటు మాట్లాడుకోవచ్చు
9492581977

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్ సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ||గ|| ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 98483 43355

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ||తో 247చ||గ||ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

మచిలీపట్నం బస్టాండ్ దగ్గర, ఈడేపల్లి గానుగ కొట్టు సమీపంలోని బుక్కా వారి వీధిలో W/F గల 160 గజాల స్థలం అమ్మకం. ✆ 94944 72627.

బందరురోడ్డులో పోరంకి, ఆకునూరులలో శ్రీ భ్రమరవారి ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, హౌస్‌లు & వినుకొండ బొల్లాపల్లిలో ఫామ్‌ల్యాండ్స్ అమ్మకం. ✆ 97012 84449

కామినేని హాస్పిటల్ రోడ్డు కానూరు పోరంకి రాఘవ ఎస్టేట్స్ జనచైతన్య ఈడుపుగల్లు కంకిపాడు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు డైరెక్ట్‌పార్టీ సంప్ర✆ 98485 87376

VJA. కంచికచర్ల, ఔటర్‌రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ఫ్లాట్స్ చ||గ|| 3,900/- నుండి 7,900/-. ✆ 70750 46088

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

NH-65, బెల్ కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పొరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. 77993 34555.

1000 చ.గ.ల కమర్షియల్ స్థలము
గన్నవరం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజిని ఆనుకుని, డాక్టర్స్ క్వార్టర్స్ ప్రక్కన, సూపర్ మార్కెట్స్‌కు, హాస్టల్స్‌కు అనువైన నెలకు 2 లక్షలు అద్దె వచ్చే కమర్షియల్ స్థలం అమ్మకం.
✆73864 26699 80749 65019

మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ప్రక్కన E14 రోడ్ ఆనుకొని CRDA అప్రూవల్ లేవుట్ ప్లాట్ 200 Sq.Y అమ్మబడును. ✆ 99087 39516

విజయవాడ, బందరు రోడ్డు, పెనమలూరు CRDA LP No:104/25, ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్‌లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 97054 33765

విజయవాడ నేతాజీరోడ్ సీతారాంపురం మొగల్రాజపురం 318 Sq.Yds ఖాళీ స్థలం పడమర దిక్కు 33' రోడ్ అమ్మకమునకు కలదు ✆ 94409 18842

హనుమాన్ జంక్షన్ బాపులపాడు గ్రామం, YSR కాలనీ దగ్గరలో రైల్వేస్టేషన్ 2వ ప్లాట్ ఫారం సమీపంలో 5 సెంట్ల స్థలం అమ్మబడును. Ph: 94919 59778.

గుంటూరు - విజయవాడ నేషనల్ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవ్డ్ ప్లాట్లు చ.గ.20వేలు మాత్రమే. బ్యాంక్ లోన్ సౌకర్యం. కలదు. సంప్ర: 93944 44477.

పెనమలూరు సన్‌సిరి ఫేజ్-2లో 285 చ.గ. (41x63) W/F, నెప్పల్లి హరివిల్లు వెంచర్‌లో 250 గ|| W/F అమ్మకం. ✆ 89853 59999, 94901 33555

విజయవాడ పోరంకి చైతన్య కాలేజ్ 100 అ||రోడ్‌లో 200, 246, 288, 340, 362, 275గ||ల N/E కార్నర్ లేఅవుట్ ప్లాట్లకై సంప్ర. 98498 65959.

160 చ||గలు పరిటాల హైవేకు 350 చ||గలు పెరికలపాడు 266 చ||గలు పొట్టిపాడు ఔటర్ రింగ్‌రోడ్‌కు ఉన్న పై మూడు ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 76719 95087

కొలనుకొండ జయభేరి ఎదురు, సర్వీస్‌రోడ్డులో స్థలం గ||25వేలు ★ VJA, ముత్యాలంపాడులో 55గ|| లలో G+1 ఇల్లు 43 లక్షలు నోబ్రోకర్స్. ✆ 96668 52977

ఈడుపుగల్లు డాక్టర్స్ కాలనీ, వెస్ట్ 200 చ||గ|| నాన్ లేఅవుట్ ప్లాట్ అమ్మకం. ఈడుపుగల్లు, కంకిపాడు, పోరంకి, పునాదిపాడులో ప్లాట్లు అ||, కొ||. సంప్ర. ✆ 88857 66889

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ|| 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

పోరంకిలో 500గ||ల స్థలం ఉండవల్లి నుండి మంగళగిరి మెయిన్‌రోడ్డులో 1210 గ|| తూర్పు &దక్షిణం ఫేస్ కమర్షియల్ స్థలం అమ్మకం ✆ 92479 97318.

ప్లాట్స్ అమ్మబడును. డి.టి.సి.పి. లేఔట్‌లో మచిలీపట్నంలో మంచి నీటి కాలువ దగ్గర వాసవి నగర్‌లో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆79817 81688, 78158 50952

మచిలీపట్నం, ఈడేపల్లి బాలభాను విద్యాలయం రోడ్‌లో 265 గజాలు కమర్షియల్ ప్లాట్ అమ్మకం కలదు. PH.No: 98482 10397, 95559 93366.

COMMERCIAL SPACE FOR SALE

Hyd, నేషనల్ హైవే, భవానీపురంలో 1050 చ||గ||ల్లో అప్రూవల్ ప్లాన్ గల బ్యాంక్ లోన్ నందు ఉన్న గోడౌన్ అమ్మకం ధర: 6.5 కోట్లు. 92464 76079.

35 లక్షలకే విజయవాడ గొల్లపూడి MGకాంప్లెక్స్ దగ్గర కమర్షియల్ షాప్స్ అమ్మకమునకు కలవు. Ready to Occupy. సంప్ర ✆ 99851 51976.

విజయవాడ, 1 టౌన్ కెనాల్ రోడ్డులో, నెమళ్ల బిల్డింగ్ ప్రక్కన, తూర్పు, 1st ఫ్లోర్‌లో-5 షాపులు మరియు 2nd ఫ్లోర్ (టెర్రస్+ హాలు) అమ్మకం. ✆ 98490 83118

LEASE

వెస్ట్ ఇబ్రహీంపట్నం డిజిమ్ & కోనేరు కృష్ణ హౌస్ వెనుక హైవేకి 2వ ప్లాటు 8.5 సెంట్లు ఈస్ట్, సౌత్ రోడ్ గల భూమి లీజుకు ఇవ్వబడును. ✆ 90598 59358

ఇబ్రహీంపట్నం ఐశ్వర్యగ్రాండ్ కమ్యూనిటీ & ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ మిడిల్‌రోడ్‌లో హైవేకి 3వలైన్ 12.5 సెంట్స్ వెస్ట్, నార్త్ రోడ్‌గల భూమి లీజుకు ఇవ్వబడును ✆ 90598 59358

LEASE/ RENT

MLR Sindoor Comercial Building G+3Near Ayush Hospitals at VJA. For Lease or Rent, Opp:No1 Cars. ✆ 94928 48282, 81065 75979

VJA లబ్బీపేటలో కాలేజీలకు బ్యాంకులు, గోడౌన్లు, గోల్డ్‌షాపులు, డిజిటల్ మార్కెటింగ్ ఆఫీసులకు హాస్పిటల్‌లకు అద్దెకు/లీజుకు 94410 04393, 77027 99355

WANTED

Wanted Plots in Hyd Narne Esate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

PROPERTY FOR SALE

విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్ రామవరప్పాడులో లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం వ్యవసాయ భూమి కలదు ఫోన్ : 92461 90045.

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం.. VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్. 4 ఎకరముల కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

LEASE/ SALE

PREMIUM LUXURY
3 BHK Apartments for SALE/ LEASE at Prime Location Patamata VJA-10
✆ 94939 48909

AGRICULTURE LANDS

తోట్లవల్లూరు మండలం, సౌత్ వల్లూరు గ్రామం 54 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. No brokers ఫోన్: 86392 38081

TO LET

VJA Satyanarayanapuram New 3BHK Flat for Rent Video Security Parking Etc Only for Vegetarians. ✆ 99498 46721, 97030 65461

Posh Flat Near Sentini Hospital 1900 S.Ft. 3BHK, Anne Towers, 1st Floor with Car Parking. Rent: 26,000/- ✆ 88978 25678.

3BHK Flat For Rent in B2-1, B Block, Myhome Enclave, Beside Metro Whole Sale, Mogalraja puram, Vijayawada. ✆ 98489 22522

VJA- బందరురోడ్‌కు అతి సమీపంలో E/F, 3 BHK, 3 బాత్స్ 3rd ఫ్లోరు, కార్ పార్కింగ్‌తో అద్దెకు. సాయికృష్ణ రెసిడెన్సీ, బృందావన కాలనీ. ✆ 98494 54534

VJA, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ నిర్మల అపార్ట్‌మెంట్ నందు 2nd ఫ్లోరు 2BHK అద్దెకు కలదు. ✆ 94401 57261, 94414 08383.

Flat అద్దెకు. లబ్బీపేట ఆదర్శరోడ్, మధువన్ రెస్టారెంట్ దగ్గరలో అభ్యుదయ అపార్ట్‌మెంట్స్‌లో Flat No A5 అద్దెకు. కారు పార్కింగ్. ✆ 78937 38999

3BHK, 1st Floor, 2Balconies, Cupboards, Wardrobes, Lift, Car Parking, Vinaya Aprts, Gayatri Nagar, Near Pinnamaneni Polyclinic Rd, Job Holders Contact. Whats app No: 18134207852

VJA-Bharathi Nagar Modern Duplex Individual House with Servent Accommodation for Residence/ Guest House. ✆ 83418 35845.

సింగ్‌నగర్, నందమూరి నగర్ తోటవారివీధి, 11వ లైన్ 2BHK E/F,GF,FF, 1250S.Ft. కారు పార్కింగ్‌తో అద్దెకు 984509 4698, 89514 40755

VJA, బందరు రోడ్డు మురళీ ఫార్చ్యూన్ హోటల్ రోడ్డులో, సత్య అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో 3B/R ఫ్లాట్, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో ఆఫీసు రెసిడెన్సీలకు అద్దెకు.✆ 98481 22773

3BHK ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. పామర్రు మండలం కొమరవోలు గ్రామము ఇండియన్ బ్యాంక్ ఎదురుగా సంప్ర|| ✆ 90300 35298.

2BHK ఫ్లాట్ 2nd ఫ్లోర్ రామవరప్పాడు రాజుల బజార్ సాయి టాలెంట్ స్కూల్ దగ్గర అద్దెకు కలదు. ✆ 98481 44702.

COMMERCIAL

2500SFt Gr. & 1st Floors (Each) Posh Commercial Building, Behind Funtimes, Vja, Suitable for Boutique, Play Schools, Real Estate Office, 4 Car Parkings. Rent: 50,000/- Each. ✆ 88978 25678.

VJA బందర్ రోడ్ NTR సర్కిల్ 360 sft గ్రౌండ్ ఫ్లోర్ షాప్ రెంట్‌కు ఉన్నది. Ph.99088 19301, 96404 16219

కంకిపాడు కరూర్ వైశ్యా బ్యాంక్ పైన 1st ఫ్లోర్ షాపు 24 పొడవు, 12 వెడల్పు మరియు 2 BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 90009 28927.

VJA మహానాడురోడ్ AXIS బ్యాంకుపైన 4వ ఫ్లోర్ 2300 S.Ft ఆఫీసు, బ్యాంకు, కమర్షియల్‌కు అద్దెకు కలదు. ✆ 94401 57261, 94414 08383

VJA కబేళ ఇండస్ట్రీయల్ ఏరియా, మెయిన్ రోడ్ ఫేస్ 35HP కరెంటుతో ఆఫీస్/ గోడౌన్/ ఇండస్ట్రీకి అనుకూల మైన గ్రౌండ్: 2,000Sft, 1st 2500S.Ftతో G+1 అద్దెకు ✆ 99088 41114

2,600 SFt Ground and 1st Floor Hospital / Office Space for Rent. Near Suryarao pet, Vijayawada. ✆ 91606 83161, 63052 76554

నిడమానూరులో గోడౌన్ అద్దెకు
నిడమానూరులో, హైవే ఫేస్, నారాయణ కాలేజ్, వైష్ణవి భవన్ ప్రక్కన, మిత్రా డాబా ఆనుకొని 8680 చ||అ|| గోడౌన్ అద్దెకు
✆ 96764 00122 98481 50838

AC Sheet Shed With Varanda 2700 S.Ft With 60HP Power @Nidamanuru Opp: Ele. Substation, Vijayawada. ✆ 97034 24999.

7,000 S.Ft గోడౌన్ RCC Building VJA, ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్ లోడింగుకు వీలుగా అద్దెకు ✆ 84312 51822.

TO-LET COMMERCIAL
VJA, Eluru Road Facing, Chuttugunta Center, Ground Floor 3100 Sq.Feet Commercial Space for Lease. Suitable for Showrooms, Office Etc.
✆63033 44320

నేషనల్ హైవే 16 ప్రక్కన హనుమాన్‌జంక్షన్‌లో 21,000 చ|| అడుగుల గోడౌన్ అద్దెకు కలదు. ✆ 96524 23822, 93999 99914.

TO-LET FOR OFFICE
Accomodation 2000 sft. in 1st floor Suitable For Banks / Offices Facing @ Eluru Road and 12 x 12 Shop For Rent facing at Kodandaramireddy Street in Ground Floor at Eluru Road, Vijayawada
9885111144

ఆఫీసుల కొరకు అద్దెకు. 2nd ఫ్లోర్ 1025S.Ft యార్లగడ్డ భవన్ ఆంధ్రా హాస్పిటల్ ఎదురుగా, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, VJA-2, ✆ 94403 73802

SECOND SALE

Furniture for Sale. (Good Condition) Related to Readymade Garment Store @ MG Road, Vijayawada. 97043 87132, 99895 51919.

MORE CLASSIFIEDS ON PAGES 9

విజయవాడ - మచిలీపట్నం హైవేలో విద్య, వైద్య, వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగాలలో దినదినాభివృద్ధి చెందుతూ తన ప్రత్యేకతను చాటుకొంటున్న కంకిపాడు జోన్ పరిధిలో,
ఇన్వెస్టర్ల పెట్టుబడికి లాభదాయకమైన ఆదాయాన్ని అందించే విధంగా యం.ఆర్.ఎస్టేట్స్ & ప్రాజెక్ట్స్ ప్రై. లిమిటెడ్ ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్ట్...
M.R'S Arcadia @ GANDIGUNTA Kankipadu Zone
BANK LOAN FACILITY AVAILABLE
ఓపెన్ ప్లాట్స్ - ఇండిపెండెంట్ హౌసెస్ - విల్లాస్
రియల్ ఎస్టేట్ రంగంలో గత 30 సం||లుగా కస్టమర్ల స్వంత ఇంటి కలను నిజం చేస్తూ విజయవాడ పరిసర ప్రాంతాలలో అనేక ప్రాజెక్ట్‌ను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సంస్థ
M.R. ESTATES & PROJECTS PVT.LTD. ఫస్ట్ ఫ్లోర్, నవమల్లిక బిల్డింగ్, టీచర్స్ కాలనీ, 5వ లైను, ఫన్‌టైమ్ క్లబ్ ప్రక్కన, విజయవాడ.
✆ 98499 58449 / 70950 59166

JOBS

Wanted Supervisor, Telecaller, Manager for Real Estate Office in Vijayawada. ✆ 97364 54545, 94324 54545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 16K + Incentives. Vijayawada. ✆ 96031 36899.

Civil Auto CAD Operators Wanted. Qualification: B.Tech (or) Dip (Civil) for Railway ROB/RUB Projects (Male). ✆ 91775 99451.

విజయవాడలో నూతనంగా ప్రారంభిస్తున్న ఆయోధ్యసొసైటీకు రికవరీ ఆఫీసర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం+T.A. ✆ 80740 26839, 7013142818.

విజయవాడ పటమట టూవీలర్స్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. అర్హత:2+Years. Salary 15,000 to 20,000. సంప్ర. ✆ 96969 99499

Hyd సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచి జీతం, భోజనం, వసతి ✆ 98662 52220

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు జోనల్ ఎగ్జిక్యూటివ్స్ జీతం 25,000/-, కంప్యూటర్- డేటా-ఎంట్రీ ఆపరేటర్స్ జీతం 17,000/- ఇవ్వబడును. Resume to Whatsapp మరియు Call ✆ 85200 01558.

హోల్‌సేల్ బట్టలషాపులో Tally బిల్లింగ్‌కు (పు/ స్త్రీ) జీతం: 15K & హెల్పర్స్ కావలెను. జీతం: స్త్రీలు-12K, పు- 15K సంప్ర: బీసెంట్‌రోడ్డు, LIC ఆఫీస్ దగ్గర VJA. ✆90307 81287

We are Hiring Junior Architect. Qly: B.Arch/ Civil Engineer. Qly: B.Tech: 3Ds Max Designer. Contact. ✆ 85001 61138.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

Wanted Female Telecallers & Counsellors for a reputed college in Labbipet. Pay upto 15k+incentives. Qual: Any Degree. Age: 25-40 yrs. Min 2yrs exp. Ph: 63030 85727.

WANTED
Wanted Below 25 Years of Age are Required for
FMCG Warehouse Operations
in VIJAYAWADA
Contact: 98490 55553

Wante Female Nursing Staff for ICU, GNM/B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kothapet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

Wanted System Operators in the Haier Service Centre, Vijayawada. Contact: 95508 49966.

WANTED
Fiber Technician/ Sales Executives
Qualification : ITI/ Polytechnic / Graduation.
Interested Candidates can Apply
Address : 40-1-70, 3rd floor, Opp Eenadu, Bandar Road, Vijayawada. PH: 9705822223
ITI BROADBAND
hr@e-net.in

డోర్స్ & విండోస్ సేల్స్‌లో అనుభవమున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ మస్ట్. Sal+ TA+ DA. Biodata Send to. ✆ 70329 95715

ప్రముఖ ఆర్కిటెక్ట్స్ & సర్వేయర్ కంపెనీ నందు పనిచేయుటకు 2 సం|| అనుభవం గల డ్రాఫ్ట్‌మెన్ సివిల్ (Auto Cad), సర్వేయర్ (D.G.P.S./ E.T.S.) మరియు ఆఫీస్ బాయ్/ ప్రిసమ్ బాయ్ కావలెను. ✆: 97057 77688.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

గుంటూరు, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకోండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

EENADU Classifieds

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ 81216 63834, 80191 51577.

కేర్ టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరాబందీ లేకుండా ఉన్న మగ వారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు: 12,000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40,000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. వివరములకు: 9010299252.

WANTED
•Marketing Executives
Experience in the Electricals
•Tele Marketing
•Office Boys (10th)
only Male Candidates
Send Resume to WhatsApp
9848124857 (Don't Call)
COLUMBO ELECTRICALS
Jhanda Chettu Rd, VJA-1

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ల వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

WANTED
Sr. Accountants - 2 nos. (Male only) &
Office Boy - 1
ప్రముఖ ట్రావెల్ కంపెనీలో పనిచేయుటకు కావలెను.
Salary based on experience.
Call or Whats App. your resume to:
PREM TRAVELS
Gurunanak Colony, Vijayawada
91820 20604

ప్రభుత్వ బ్యాంక్ అనుబంధ సంస్థలో పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు కావలెను, Q: ఇంటర్, 20k To 40k. ✆ 98662 85503

ప్రముఖ ఫ్లైవుడ్ హోల్‌సేల్ షాపులో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహ వంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contact ✆ 92474 76434

ఫిమేల్ టెలీకాలర్స్ - 10Nos లొకేషన్: విజయవాడ. ప్రముఖ కంపెనీలో పని చేయుటకు కావలెను. Q : 10th/Inter. Sal :11k- 20k+ Incentives upto -50k (P.M). ✆ 99515 88333.

WANTED
A Reputed Food Exports Company Require
Exports Manager
Finance Manager
Procurement Manager
Also Invited applications for other staff categories.
Salary best in the industry
Candidates with relevant experience can send their resumes to
MMK FARMS PVT. LTD.
#54-15-3, Ring Road, Vijayawada-8
e-mail: mmkfrms@rediffmail.com
✆ 9010394000

విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర గ్రానైట్ షాపులో పనిచేయుటకు సేల్స్ పర్సన్ మరియు ఇంట్లో వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ✆ 94405 41233

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) కావలెను. ✆ 90005 36793.

కావలెను
విజయవాడ మరియు గుంటూరు పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
అర్హత : డిగ్రీ & డెయిరి మార్కెటింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు అప్లైచేయగలరు.
MODEL DAIRY
Airport Road, Vijayawada.
Cell: 98485 47773
modeldairy111@yahoo.com

ఏలూరు జిల్లా చింతలపూడిలో హోల్‌సేల్ ఉల్లిపాయల వ్యాపారంలో గుమస్తాలుగా చేయుటకు ఉత్సాహ వంతులైన యువకులు కావలెను. మంచి జీతం, భోజనం + రూము ఇవ్వబడును. ✆ 9701731479.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 94948 37387.

ఆఫీస్ హెల్పర్ పోస్టుకు పురుషులు కావలెను. 10వ తరగతి పాసైనవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్ర ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 5 గం.లకు.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్స్, మార్కెటింగ్ అసోసియేట్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. (ఇంటర్/డిగ్రీ) ✆ 90143 18756.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్ కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

డేటాఎంట్రీ పోస్టుకు, ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఇంటర్/ డిగ్రీ అర్హత కలిగినవారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, #27-11-37, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్ర ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 6 గం.లకు.

బ్యాంక్ కాలనీ విజయవాడలో పిల్లలను చూసుకొనుటకు కేర్ టేకర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Contact: 98661 49217.

సేల్స్‌మెన్/సేల్స్‌గర్ల్స్ కావలెను
పాపులర్ షూ మార్టు
విజయవాడ పట్టణంలోని మా పాపులర్‌షూమార్టు షోరూమ్స్ నందు సేల్స్‌మెన్, సేల్స్‌గర్ల్స్‌గా పనిచేయుటకు 18 సం||లు పైబడిన వయసు గల అభ్యర్థులు కావలెను.
జీతం : 18,000/- తగ్గకుండా, PF, ESI ఇవ్వబడును.
సంప్రదించవలసిన నెంబర్లు
98 660 73 410
70 956 62 616
careers@popularshoemart.com

విజయవాడ, కృష్ణా జిల్లాలలో ప్రముఖ టీ పొడి కంపెనీ ప్రొడక్టును మార్కెటింగ్ చేయుటకు సేల్స్‌మెన్స్-3, 4వీలర్ డ్రైవింగ్ వచ్చిన మార్కెటింగ్ డ్రైవర్-1 కావలెను. జీ: 20,000+ DA+ పెట్రోల్ అలవెన్స్. ✆ 93938 88885.

విజయవాడలోని ప్రముఖ వెజ్ రెస్టారెంట్ నందు పని చేయుటకు క్యాషియర్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర. ✆ 79890 37277

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం||లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర|| ✆ 93921 33234.

DTDC కొరియర్ భవానీపురం ఏరియాలో కొరియర్స్ డెలివరీస్ చేయటానికి అనుభవం ఉన్న Boys కావలెను. స్పాట్‌జాయిన్ జీతం 20వేలు. ✆ 92995 52535

పటమటలోని ప్రముఖ జిరాక్స్ షాప్ నందు పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP ఆపరేటర్లు, జిరాక్స్ ఆపరేటర్లు స్త్రీ/పు కావలెను. ✆ 98480 75173.

హరివిల్లు అపూర్వ్ ప్లాట్స్ సేల్స్‌కై లోకల్ పరిచయాలతో కమిషన్ పద్ధతిపై ఆసక్తి గల M/F టీచర్స్, రిటైర్డ్ పర్సన్స్, బిజినెస్ ఏజెంట్స్‌గా. ✆ 95427 56666.

ఫర్నిచరు షోరూంలో Helpers-Male కావలెను Q:10th /Inter- Alankar Steel Products Museum Road-VJA. 70325 78687

విదేశంలో పనిచేయడానికి వీసా కలిగిన మధ్య వయస్సు భార్యాభర్తలు కావలెను. ఒకటిన్నర సం|| వయస్సుగల ఇద్దరు చిన్నపిల్లల పనులు చూసుకుంటూ ఇద్దరు కుటుంబ సభ్యులకు వంట చేయాలి. సంప్ర: 9550208477.

FACULTY/ TEACHERS

కొండపల్లిలో ఉన్న స్కూల్‌కు LKG - X వరకు, టీచర్లు, ట్యూటర్స్, PROలు, టెలీకాలర్స్, ఆయాలు కావలెను. ఫోన్: 91825 20812, 63007 41751.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ★విజయవాడలో వ్యాన్లు, కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి కల్పించబడును. ✆ 80084 66998.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి చార్‌ధామ్, నేపాల్+ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయి చరణ్ ✆ 93983 36779

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

రామేశ్వరం, కన్యాకుమారి, మదురై 12,500/-. 8రో|| 22-1, కాశీ, ప్రయాగ, నైమిషారణ్యం, అయోధ్య 13వేలు, 10రో|| 7-2. రైలు, బస్, భో+రూం. Hyd నుండి 96189 33189

మేం ఆడితే లోకమే ఆడదా..

వీక్షిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

తరలివచ్చిన ప్రజలు

ఆనందమానందమాయే

ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు చివరి రోజైన శనివారం అంగరంగవైభవంగా జరిగాయి. నగర ప్రజలు విశేషంగా తరలివచ్చి ఆద్యంతం ఆస్వాదించారు. - న్యూస్‌టుడే, భవానీపురం

అలరించిన జింక

సృజనలో.. మనిషి మేధస్సుతో ఏఐ పోటీ పడలేదు

'నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ' సదస్సులో వక్తలు

మాట్లాడుతున్న మౌనశ్రీ మల్లిక్, పక్కన శ్రీకరుణ, వేదాంతం శ్రీపతిశర్మ, బ్నిం

ఈనాడు, అమరావతి: 'సాంకేతికంగా ఎంత ముందుకు వెళ్లినా.. సృజనాత్మకత విషయంలో మనిషి మేధస్సును దాటి ఆలోచించే పరిజ్ఞానం ఎప్పటికీ రాదు. కృత్రిమ మేధ... రాసిన కథ, పాటలను ఎక్కడో అంతర్జాలం మొత్తం వెతికి వాటిలో నుంచి కూర్చుకుని ఇవ్వగలదు. కానీ.. మనిషి మేధస్సులో నుంచి ఉద్భవించే.. శూన్యంలో నుంచి పుట్టే పాట, కథలకు.. అవి ఏ రకంగానూ పోటీగా నిలబడలేవని' కవి, ప్రముఖ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, రచయిత వేదాంతం శ్రీపతి శర్మ, కార్టూనిస్ట్, రచయిత భమిడిపల్లి నరసింహామూర్తి(బ్నిం) తదితరులు పేర్కొన్నారు. ఆవకాయ్ అమరావతి ఉత్సవాల్లో భాగంగా 'నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ' అంశంపై సదస్సును శుక్రవారం నిర్వహించారు. చందమామ కథకురాలిగా ప్రాచుర్యం పొందిన శ్రీకరుణ ఈ చర్చాగోష్ఠికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఏఐ యుగంలో.. సాంకేతికతతో పోటీపడి కథలు రాయడంలో ఎలాంటి సవాళ్లను మనిషి ఎదుర్కొనబోతున్నాడనే సందేహానికి వక్తలు తమదైన రీతిలో సమాధానాలిచ్చారు. 'మనిషికి ఉన్న సృజన.. యంత్రానికి ఉండదు. ఎందుకంటే వాటికి హృదయం ఉండదని' పేర్కొన్నారు. అనంతరం సినిమా కథల్లో పాటల పాత్ర, నాటి పాతతరం సినిమాలు, నటులు, కార్టూన్లు, రచనలు.. ఇలా అనేక అంశాలపై వక్తలు సంభాషించారు.

అంతరిక్షం నుంచి ఆవకాయ వరకూ తెలియాలి

అంతరిక్షం నుంచి ఆవకాయ పచ్చడి చేయడం వరకూ అన్నీ గీత రచయితలకు తెలిసి ఉండాలి. అప్పుడే సందర్భాన్ని బట్టి అర్థవంతమైన పాటలను రాయగలరు. ఆత్రేయ లాంటి వాళ్లు రాసిన అనేక పాటల్లో.. కథలోని మొత్తం భావం అద్భుతంగా వర్ణించేవాళ్లు. సినిమా, సీరియళ్లలో ప్రతి పాట కథలో భాగమే. పాత్ర ఔన్నత్యాన్ని, వారిలోని భావాలను మరింత బలంగా చెప్పేందుకు ఉపయోగపడే సాధనమే పాట. సినిమాలలో మాట ఎక్కడైతే ఆగుతుందో.. అక్కడి నుంచి పాట కొనసాగిస్తుంది. - మౌనశ్రీ మల్లిక్, కవి, గీత రచయిత

కథ చెప్పే తీరులోనే ప్రతిభ ఉంటుంది..

మనం ఏ కథ రాసినా.. అది ఉన్నతస్థాయిని పెంచడానికి దోహదపడాలి. నేటి సామాజిక అంశాలకు అన్వయిస్తూ రాసే కథలకు ఆదరణ ఎక్కువ ఉంటుంది. ఒక కథను చూసి.. దానిని సినిమాగా ఊహించుకుని చిత్రీకరించడం గొప్ప విషయం. కథను ఎంత బాగా చెప్పగాలిగారన్న దాన్ని బట్టి.. దర్శకుల ప్రతిభ ఆధారపడి ఉంటుంది. కథలకు, కార్టూన్‌లకు మధ్య తేడా ఉంది. ఎంత పెద్ద విషయాన్నయినా.. ఒకే ఒక్క చిత్రంతో వ్యంగ్యంగా చెప్పేవి కార్టూన్‌లు. - భమిడిపల్లి నరసింహామూర్తి (బ్నిం), కార్టూనిస్ట్, రచయిత

రచయిత ఓ స్టైల్‌ను సృష్టించుకోవాలి..

నర్తనశాల, మాయాబజార్, మల్లీశ్వరి లాంటి.. అలనాటి అద్భుతమైన సినిమాలను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా చూడాలనిపించేలానే ఉంటాయి. వాటి స్క్రీన్‌ప్లే అంత గొప్పగా ఉంటుంది. నేను ఒకప్పుడు మాయాబజార్ సినిమా రివ్యూ రాయడానికి కనీసం 25 సార్లు చూడాల్సి వచ్చింది. అప్పట్లో ఆ సినిమాల్లోని ఎస్.వి.రంగారావు, ఎన్టీఆర్ లాంటి వాళ్లు తమ నటనాకౌశలం, డైలాగ్‌లను చెప్పే విధానంతో ప్రతి సన్నివేశం మరింత రక్తి కట్టేవి. నేను కథలు, నాటకాలు అనేకం రాసినా.. నాకు షార్ట్ స్టోరీస్ అంటేనే ఇష్టం. ప్రతి రచయితా తనకు తాను ఒక స్టైల్‌ను సృష్టించుకోవాలి. ఆ స్టైల్‌ను చూసి రచనలను గుర్తించగలిగితే.. అదే చాలా గొప్ప విషయం. - వేదాంతం శ్రీపతిశర్మ, ప్రముఖ రచయిత

సంక్రాంతి గొప్పతనం చాటిన.. ప్రదర్శన

ఆకట్టుకున్న ఇంగ్లండ్ నుంచి వచ్చిన బృందం

స్కిట్‌ను ప్రదర్శిస్తున్న నీలిమ, సంగీత, జాహ్నవి, సురభి కళాకారులు

ఈనాడు, అమరావతి: 'డూడూ బసవన్నల కోలాహలం.. ముత్యాల ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలు.. గాలిపటాల రెపరెపలు.. పిండి వంటల ఘుమఘుమలు.. ఇదీ మనదైన సంక్రాంతి పండగ వేళ ఇంటింటా కనిపించే అపురూప దృశ్యం. ఈ సంస్కృతి, సంప్రదాయాలను.. మన భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపైనే ఉంది. అందుకే.. ఈ ప్రయత్నమని' ఇంగ్లండ్ నుంచి వచ్చిన నీలిమ పెనుమర్తి, సంగీత కీర్తి, జాహ్నవి వెల్లడించారు. ఆవకాయ్ అమరావతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలోని భవానీద్వీపంలో వీళ్లు శనివారం నిర్వహించిన సంక్రాంతి స్కిట్ ఆకట్టుకుంది. సంగీతం, మాటలతో సార్వత్రిక కథలు పేరుతో.. సంక్రాంతి శోభను ఈ బృందం కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. సురభి నాటక సంస్థ సహకారంతో ఈ ప్రదర్శనను అత్యంత హృద్యంగా రూపొందించారు. విదేశాల నుంచి స్వదేశానికి వచ్చిన కుమార్తెలుగా నీలిమ, సంగీత నటిస్తూ.. వారి తల్లి జాహ్నవితో చేసిన సంభాషణలో భాగంగా.. సంక్రాంతి అంటే ఏంటనేది వివరించిన తీరు ఆకట్టుకుంది. సంక్రాంతికి రైతుల చేతికి పంట వచ్చిన ఆనందం.. మనవైన తెలుగు సామెతల గొప్పతనం.. అంతా కలిసి రంగోలీలు వేస్తూ.. గాలిపటాలను ఎగరేస్తూ.. అమ్మ చేసిన పిండి వంటలను ఆరగిస్తూ.. చేసుకునే సంక్రాంతి వేడుకను కళ్లకు కట్టినట్టు వేదికపై ప్రదర్శించి చూపించారు. సురభి సంస్థ కళాకారులు.. డూడూ బసవన్నలా చేసిన ప్రదర్శన సైతం అలరించింది. వీరి ప్రదర్శనకు తగ్గట్టుగా. . వీనుల విందైన సంగీతాన్ని వినిపించారు. మన తర్వాత తరాలు.. దేశంలోనే ఉన్నా.. విదేశాల్లో ఉన్నా.. సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకూడదని.. వీరి ప్రదర్శన ద్వారా సందేశమిచ్చారు.

అలరించిన జావెద్ అలీ సంగీత విభావరి

భవానీపురం: 'నీ కన్ను నీలి సముద్రం నా మనసేమో అందుట్లో పడవ ప్రయాణం'.. 'గాలిలో ఊగిసలాడే దీపంలా.... ఓ బుజ్జి తల్లి నా కోసం..' అంటూ గాయకుడు జావెద్ అలీ పాటలు అలరించాయి. 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జావెద్ అలీ సంగీత కచేరీ కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో తెలుగు, హిందీ సినిమాల్లోని వివిధ రకాల పాటలు ఆలపించారు.

ఎన్టీఆర్ పేరు వింటేనే.. ఉత్సాహం

మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్

బొర్రా సాయి మాధవ్

యాంకర్ మాధవి

త్రివిక్రమ్‌రావు

ఈనాడు డిజిటల్, అమరావతి: ఎన్టీఆర్ పేరు వింటేనే ఉత్సాహం వస్తుందని మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ పేర్కొన్నారు. ఆవకాయ్ అమరావతి వేడుకల్లో భాగంగా.. ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. టీడీ జనార్దన్ మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ పోషించిన వైవిధ్య పాత్రలు ఎవరూ చేయలేరు. ఒకే సినిమాలో అయిదు పాత్రల్లో ఆయన నటించారు. అది ఎవరికీ సాధ్యం కాదు. మహిళలకు ఆస్తిలో సగం వాటా ఇచ్చారు. ఆహార భద్రత పథకం తీసుకొచ్చి పేదల కడుపు నింపారు' అని కొనియాడారు. అధికార భాషా సంఘం ఛైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు విక్రమ్‌రావు మాట్లాడుతూ.. 'సర్వేపల్లి రాధాకృష్ణన్ నిత్యం భగవద్గీత పారాయణం చేసేవారని, అది చేస్తున్నప్పుడు ఎన్టీఆరే కన్పించేవారని స్వయంగా ఆయనే చెప్పారు. ఎవరూ నటించని పాత్రల్లో ఆయన నటించారు. ఆయన ఎనిమిదో అద్భుతం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చౌరస్తా బ్యాండ్..

కృష్ణా నదీ తీరంలో ఆవకాయ్ అమరావతిలో భాగంగా జరిగిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. చౌరస్తా బ్యాండ్ వారి పాటల ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ★ 'ప్రేమ కథ- పాటల ప్రదర్శన' ప్రేక్షకులను కట్టి పడేసింది. హిందీ, తెలుగు పాటలకు కళాకారులు చేసిన నృత్యాలకు సందర్శకులను ఆకట్టుకున్నాయి.★ గుమ్మడి గోపాలకృష్ణ శ్రీకృష్ణుడి వేషధారణలో.. కురుక్షేత్ర పద్యాల పాడి ఔరా అనిపించారు.

అపురూప గ్రంథాలు.. విలువైన జ్ఞాపకాలు

పుస్తక మహోత్సవంలో పురాతన పుస్తకాలు

ఈనాడు, అమరావతి

రాష్ట్రంలోని పలు గ్రంథాలయాల్లో ఉన్న అరుదైన.. పురాతన పుస్తకాలు, లేఖలు, తాళ, తామ్రపత్రాలు విజయవాడలోని 36వ పుస్తక మహోత్సవంలో ప్రస్తుతం కొలువుదీరాయి. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌లో.. వీటన్నింటినీ తీసుకొచ్చి ప్రదర్శనకు ఉంచారు. వీటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో సాహిత్య అభిమానులు, పుస్తక ప్రియులు ఆసక్తి చూపిస్తున్నారు.

- 'కబీరు స్వహస్తాలతో రాసిన.. అభంగములు గ్రంథం ఆకట్టుకుంటోంది. కబీర్‌దాస్ చేతిరాత చూసేందుకు.. అచ్చువేసిన పుస్తకం మాదిరిగా అందంగా ఈ గ్రంథంలో కనిపిస్తోంది.
- శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం రాత ప్రతికి సంబంధించిన ప్రత్యేక ముద్రణ పుస్తకం కూడా ఈ స్టాల్‌లో ఉంది.
- 1771లో ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా.. ఫస్ట్ ఎడిషన్ కూడా ఇక్కడుంది. కళలు, విజ్ఞాన శాస్త్రాల నిఘంటువుగా అప్పట్లో ప్రాచుర్యం పొందింది.

పౌర గ్రంథాలయశాఖ స్టాల్

శ్రీశ్రీ మహాప్రస్థానం రాత ప్రతి

కబీరు స్వహస్తాలతో రాసిన అభంగములు గ్రంథం

ప్రముఖులను జ్ఞప్తికి తెచ్చేలా..

అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, సురవరం ప్రతాపరెడ్డి, పాతూరి నాగభూషణం, కాశీనాథుని నాగేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, వెంకట నరసింహశాస్త్రి, వావిలాల గోపాలకృష్ణయ్య.. సహా గ్రంథాలయోద్యమంలోని ప్రముఖుల చిత్రపటాలను సైతం ఈ స్టాల్‌లో ఏర్పాటు చేశారు.

అనేక అపురూప గ్రంథాలు సైతం..

1858లో ముద్రించిన హోలీ బైబిల్, మెకంజీ రాసిన రాతప్రతి, శ్రీరాజరాజనరేంద్ర.. పట్టాభిషేక సంచిక, సంస్కృతం.. తెలుగు.. సర్వశబ్ద నిఘంటువు సహా అనేక పుస్తకాలు ఈ స్టాల్‌లో కొలువుదీరాయి.

స్వరూపం ఇదీ..

రాష్ట్రంలోని పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న 921 గ్రంథాలయాలు, వీటిలో 67 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాటితో సహా మొత్తం వివరాలను ఈ స్టాల్‌లో ఉంచారు.

- రాష్ట్రంలోని మొత్తం పుస్తకాల డిపాజిట్ సెంటర్ల సంఖ్య: 1,322
- 2025లో గ్రంథాలయాల్లో చదువుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల్లో.. 380 మంది ఉపాధ్యాయులు, 345 మంది పోలీసు కానిస్టేబుళ్లు ఉన్నారు.

నాటకరంగ పోకడలు అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న సాంబశివరావు, శివప్రసాద్, సత్యనారాయణ, శాంతారావు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు నాటకరంగం పూర్వ వైభవాన్ని తిరిగి సాధించాలంటే ప్రపంచ సాహిత్యాన్ని, అంతర్జాతీయ నాటకరంగ పోకడలను లోతుగా అధ్యయనం చేయాలని నాటకరంగ నిపుణులు కందిమళ్ల సాంబశివరావు అన్నారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం రెండో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై 'పాతికేళ్ల నాటకరంగం' అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. నాటక రచయితలు సినిమాలు, టీవీ సీరియళ్ల ప్రభావానికి లోనుకాకుండా అధ్యయనాన్ని పెంచుకోవాలన్నారు. యువతకు తెలుగు నాటకరంగ మౌలిక స్వరూపం, విశిష్టత తెలియజేసేలా శిక్షణా శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన అప్పాజోస్యుల సత్యనారాయణ శ్రవ్య- దృశ్య కావ్యాల మధ్య తేడా గ్రహించిన రచయితలే మంచి నాటకాలను రచించగలరన్నారు. వీధినాటక కళాకారుడు కె.శాంతారావు మాట్లాడుతూ నాటకం కాలక్షేపం కాదని, సామాజిక చైతన్యానికి శక్తిమంతమైన సాధనమని పేర్కొన్నారు. వల్లూరి శివప్రసాద్ కార్యక్రమానికి స్వాగతం చెప్పారు.

ప్రజా చైతన్యమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం


పుస్తక ఆవిష్కరణ చేస్తున్న లక్ష్మణరావు తదితరులు

విజయవాడ సాంస్కృతికం: మారుతున్న సామాజిక పరిణామాల నేపథ్యంలో ప్రజా చైతన్యాన్ని సజీవంగా ఉంచడమే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురణలు సాగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం మూడో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక పుస్తకాల ఆవిష్కరణ సభకు ఆయన అధ్యక్షత వహించారు. 'దాచేస్తే దాగని సత్యం-జీవ పరిణామం' పుస్తకాన్ని దేవరాజు మహారాజు, 'మానవతామూర్తి మేడమ్ క్యూరీ' పుస్తకాన్ని సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి శ్రీనివాసరావు, 'బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని రాచర్ల శివ ఆవిష్కరించారు. దేవరాజు మహారాజు మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాచర్ల శివ పుస్తక పఠనం బాల్యం నుంచే వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందన్నారు. కె.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

సామాజిక పరిణామాలతో చలపాక కవిత్వాలు


కార్యక్రమంలో సాంబశివరావు, లక్ష్మయ్య, వల్లభరావు, వశిష్ట తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: చలపాక ప్రకాష్ తన కవితల్లో సమకాలీన సామాజిక పరిణామాలు, వాటిలో నలిగిపోతున్న సామాన్యుల జీవనాన్ని హృద్యంగా ఆవిష్కరించారని వక్తలు పేర్కొన్నారు. పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం ఆఖరి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఆయన కవితా సంపుటి 'కవిత్వం రాసే చేతులు' ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు డా.గుమ్మా సాంబశివరావు అధ్యక్షత వహించగా కవితా సంపుటిని ప్రజాశక్తి లక్ష్మయ్య ఆవిష్కరించారు. 'నానా' పుస్తకంపై సమీక్ష నిర్వహించారు. వెన్నా వల్లభరావు, మౌనశ్రీ మల్లిక్, వశిష్ట సోమేపల్లి, డా.చుండూరు మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

కళా ప్రపూర్ణ, పద్మశ్రీలను అందుకున్న ఏకైక వ్యక్తి తుర్లపాటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు పత్రికా రంగంలో కళాప్రపూర్ణ, పద్మశ్రీలను అందుకున్న ఏకైక వ్యక్తి తుర్లపాటి కుటుంబరావు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై తెలుగు కళావాహిని, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి, కృష్ణ కళాభారతి అధ్వర్యంలో ప్రద్మశ్రీ డా.తుర్లపాటి కుటుంబరావు సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ 4 వేలకు పైగా జీవిత చరిత్రలు, 16 వేలకు పైగా ప్రసంగాలు చేసి తుర్లపాటి ప్రపంచ రికార్డు సృష్టించారని కొనియాడారు. చింతకాయల చిట్టిబాబు, గోళ్ల నారాయణరావు, డాక్టర్ జి.సమరం, సీపీఎం సీనియర్ నాయకుడు సీహెచ్ బాబూరావు, ప్రసూనారామన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విద్యలవాడకు జేజేలు

ఈనాడు - అమరావతి: క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యం ఇచ్చి లక్షల మంది విద్యార్థులను సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థలు తీర్చిదిద్దాయి. విజయవాడ అంటేనే.. చదువుల తల్లి సరస్వతి కొలువైన ప్రాంతం. ఐఐటీ, జేఈఈ, నీట్, లాసెట్ సహా ఏ జాతీయ స్థాయి పరీక్షల్లో ర్యాంకులు రావాలన్నా విజయవాడలో చదవాల్సిందే. అందుకే విజయవాడ విద్యలవాడగా వర్ధిల్లుతోందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విజయవాడ సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలు చూసిన ఆయన తన కళాశాల రోజులు గుర్తుకొస్తున్నాయని వివరించారు. యూనివర్సిటీలో అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా ఎమ్మెల్యే అవ్వాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చానని.. యువత సైతం తాము ఎంచుకున్న ఆశయం కోసం పోరాడాలన్నారు. ఐదు దశాబ్దాలు ఐకమత్యంతో సంస్థను నడపడం నిర్వాహకుల అంకిత భావానికి ప్రతీకగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు.

అందాల తీరాన.. ఆనంద విహారం

● ఆవకాయ్.. అమరావతి ఉత్సవాల ముగింపు ● దేశవిదేశాల నుంచి తరలివచ్చిన కళాకారులు

చౌరాస్తా బృందం సంగీత ప్రదర్శన

సమైక్యతను ప్రతిబింబించిన కళారూపం

వేడుకలు వీక్షిస్తున్న జేసీ, కలెక్టర్, సీపీ తదితరులు

ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - భవానీపురం

ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గురు, శుక్ర, శనివారాల్లో కృష్ణా తీరం, భవానీద్వీపంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కృష్ణా నది తీరంలో పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ సెట్ వద్ద.. నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ గీతాలాపన, మ్యూజికల్ బ్యాండ్, తోలుబొమ్మలు, నగారా, డప్పు కళాకారుల ప్రదర్శనలతో.. ఈ ప్రాంతమంతా.. సందడి నెలకొంది. దేశవిదేశాల నుంచి కళాకారులు తరలివచ్చి ప్రదర్శనలు ఇచ్చారు. చివరి రోజు శనివారం కూడా ఉదయం 11 గంటల నుంచి భవానీద్వీపంలో పలు అంశాలపై సంభాషణలు, సంక్రాంతి స్కిట్లు, చిన్నారుల కర్ర సాము, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరాలు నిర్వహించారు.

లక్షల్లో రైల్వే ఉద్యోగాలు
RAILWAY RECRUITMENT BOARD
ALP / NTPC / GROUP-D / JE / RPF
మా ప్రత్యేకతలు :
☞ 2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
☞ తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
☞ అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
☞ ప్రతిరోజు 3 గంటల చొప్పున కోచింగ్
☞ లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం
19-1-2026
(1.30pm - 4.30pm)
Sreedhar's®
COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

లైటింగ్ ధరించి నృత్యం

జావెద్‌అలీ గీతాలాపన

ఎన్టీఆర్ వేషధారణలో గుమ్మడి గోపాలకృష్ణ

జనసంద్రమైన భవానీ ద్వీపం..

భవానీద్వీపానికి పర్యాటకులు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటెత్తారు. శనివారం నుంచి విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు రావడంతో.. విద్యార్థులు భారీగా తరలివచ్చారు. శనివారం ఒక్కరోజు 4,500 మందికి పైగా తరలివచ్చినట్లు పర్యాటకశాఖ ప్రకటించింది. భవానీద్వీపాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు పలురకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా ఆవకాయ్ అమరావతి పేరిట చాలా కార్యక్రమాలు భవానీ ద్వీపంలోనే నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే శనివారం సాధారణ సందర్శకులతోపాటు ఆవకాయ్ ఉత్సవాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పెద్ద బోట్లలో 4,100 మంది, స్పీడ్ బోట్లలో 212 మంది భవానీద్వీపానికి వచ్చి వెళ్లారు.

వావ్.. కర్రసాము

కిక్.. అదుర్స్

విన్యాసాలు తిలకిస్తున్న ప్రజలు

బోటుపై విహారం..

అడుగులన్నీ... అక్షరం వైపే!

36వ పుస్తక మహోత్సవం రేపే ఆఖరు

ఈనాడు - అమరావతి: విజయవాడ పుస్తక మహోత్సవం ముగింపు దశకు చేరింది. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం సోమవారంతో ముగుస్తోంది. నేడు, రేపు.. ఈ రెండు రోజులు మాత్రమే ప్రదర్శన ఉంటుంది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి తెరచుకుని.. రాత్రి 9గంటల వరకు కొనసాగుతుంది. శనివారం తొమ్మిదో రోజు సాయంత్రం నుంచి రద్దీ భారీగా పెరిగింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో.. విద్యార్థులను తీసుకుని వారి తల్లిదండ్రులు పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పోటెత్తారు. మహోత్సవం ప్రాంగణంలోని డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, జయంత్ నార్లీకర్ వేదికలపై నిత్యం సాహిత్య కార్యక్రమాలు, పిల్లలకు క్విజ్ పోటీలు, మ్యాజిక్‌షోలు జరుగుతున్నాయి.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on } 28-1-2026 (1.30pm - 4.30pm)
Sreedhar's®
COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com


నచ్చిన పుస్తకాలు ఆసక్తిగా తిలకిస్తూ..

మహోత్సవంలో 'ఈనాడు'..

★ **సాయంత్రం 5 గంటలకు:** మంచికంటి రచన "అంబేడ్కర్ మనవాడు" పుస్తకావిష్కరణ సభ
★ **పట్టాభిరామ్ వేదిక:** సాయంత్రం 6గంటలు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తకాల ఆవిష్కరణ సభ. (లౌకికత్వం-ప్రజాస్వామ్యంపై మతోన్మాదుల దాడి, హిందుత్వ సింహాసనంపై అబద్ధాల చక్రవర్తి, మన చరిత్ర, చంద్రం వ్యాసావళి, పుస్తకాల ఆవిష్కరణ) సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు రాక.
★ **ప్రతిభా వేదిక:** సాయంత్రం నుంచి చిన్నారుల కోసం జన విజ్ఞాన వేదిక కార్యక్రమం.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on } 19-1-2026 (10 am - 1 pm)
Sreedhar's®
COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
HCL, మేధ IT పార్క్, ఎయిర్‌పోర్ట్, వెస్ట్ బైపాస్, NH కి అతి దగ్గర్లో..
మరియు హాస్పిటల్స్, కాలేజెస్, స్కూల్స్‌కి అతిచేరువలో
శ్రీ HEMADURGA
Jewel County @ Kesarapalli, Vijayawada.
Ready to Occupy
Bank Loan upto 90%
2 & 3 BHK లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్
సంక్రాంతి స్పెషల్ ఆఫర్ కబోర్డ్ వుడ్‌వర్క్ మరియు AC's FREE
CLUB HOUSE · SWIMMING POOL · GYM
CONTACT : 888 568 2299, 888 568 5599
HEMADURGA REALTORS
www.himajaconstructions.com
58-5-26/4, Pantakaluva Road, Opp. RTC Colony 3rd Road, Patamata, Vijayawada.

ఈనాడు - అమరావతి

జల్‌జీవన్‌లో జలగలు!

↗ పైపులు వేయకుండానే వేసినట్లు రూ.1.5 కోట్లు స్వాహా
↗ ఓ గుత్తేదారు.. ముగ్గురు అధికారులు కుమ్మక్కై దోపిడీ

"వైకాపా పాలనలో జల్‌జీవన్ మిషన్ పనుల్లో గుత్తేదారులు, అధికారులు కుమ్మక్కై భారీగా సొమ్ము స్వాహా చేశారు. తాగునీటి పైపులు వేయకుండానే వేసినట్లు మాయ చేసి అడ్డగోలుగా బిల్లులు చేసుకున్నారు. ప్రభుత్వం మారి రెండేళ్లు కావస్తున్నా కనీస చర్యలు లేవు."

అక్రమాల కనికట్టు...

★ నందిగామ ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్‌లో 2022-23లో జల్‌జీవన్ మిషన్ పనుల్లో కంచికచర్ల మండలంలో 16, వీరులపాడు మండలంలో 12, నందిగామ మండలంలో 3 గ్రామాల్లో పైపులైన్ల ఏర్పాటుకు నిధులు వచ్చాయి. దోచుకోవాలనే ఉద్దేశంతో అధికారులు మొత్తం 31 పనులు నామినేషన్ విధానంలో ఒకే గుత్తేదారుకు అప్పగించారు.

★ పైపులు కొన్న తర్వాత వాటి విలువలో 60 శాతం బిల్లు చెల్లించాల్సి ఉండగా.. పైపులు అమర్చి, ఎర్త్ వర్క్ చేసినట్లు చూపించి మొత్తం పని విలువలో 60 శాతం బిల్లు చేసుకున్నారు.

★ ఆ 31 గ్రామాల్లో మచ్చుకు ఒక్క పైపులైన్ కూడా వేయలేదు. కనీసం గుంతలు కూడా తవ్వలేదు. అప్పుడు పని చేసిన మండల, డివిజన్, జిల్లా అధికారులు భారీగా కమీషన్ తీసుకుని బిల్లులు చేసేశారు.

★ ఆ పనుల కోసం కొన్న పైపులను జగనన్న కాలనీల్లో చేసిన వేరే పనులకు వాడుకున్నారు. అక్కడ కొత్తగా కొనుగోలు చేసినట్లు తప్పుడు ఇన్వాయిస్ సృష్టించారు. ప్రభుత్వానికి వెళ్లాల్సిన 18 శాతం జీఎస్టీ ఎగవేసి అక్రమాలకు పాల్పడ్డారు. మొత్తమ్మీద రూ.1.5 కోట్ల మేర దోచుకున్నట్లు తెలుస్తోంది.

★ ఈ మూడు మండలాల్లో వేల మంది తాగునీరు లేక ఇప్పటికీ అవస్థలు పడుతుంటే గుత్తేదారు మాత్రం చేయని పనులు చేసినట్లు జేబులు నింపుకొని జారుకున్నారు.

ఎట్టకేలకు విజిలెన్స్ విచారణ...

● అసలు పనులే చేయకున్నా అడ్డంగా బిల్లులు చేసేశారు. ● ఇంత చేసినా సదరు అధికారులపై చర్యల్లేవు. ● అక్రమాల్లో కీలకపాత్ర పోషించిన ఓ అధికారి ఇప్పటికీ అదే స్థానంలో కొనసాగుతున్నారు. ● మరొకరు ఉద్యోగ విరమణ పొందగా.. ఇంకొకరు పక్క డివిజన్‌కు బదిలీ అయ్యారు. ● ఈ ముగ్గురు ఇతర పనుల్లోనూ అక్రమాలు చేశారనీ.. వీరిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ● ఈ అక్రమాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

పాలు విరిగిపోవడంపై విచారణకు ఈవో ఆదేశం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీచక్రనవావరణార్చన సేవకు వినియోగించిన ఆవు పాలు విరిగిపోవడంపై దుర్గగుడి ఈవో శీనానాయక్ శనివారం విచారణకు ఆదేశించారు. స్థానాచార్య శివప్రసాదశర్మ నేతృత్వంలో వైదిక కమిటీ సభ్యులు మహర్షి, కోట ప్రసాద్, షణ్ముఖశాస్త్రి, శ్రీధర్ శర్మ విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈవో ఆదేశాల మేరకు శ్రీచక్ర నవావరణార్చన సేవ నిర్వహించే అర్చకుడిని కమిటీ సభ్యులు విచారించారు. టెట్రా పాల ప్యాకెట్లపై ముద్రించిన గడువు కూడా పరిశీలించారు. అధికారులు, వైదిక కమిటీ సభ్యులు సమర్పించిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు.

విజయవాడ-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా విజయవాడ-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07475 ప్రత్యేక రైలు ఈ నెల 11, 12, 13, 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లో ఉదయం 6.10కి బయలుదేరి మధ్యాహ్నం 1.30కి విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07476 ఈ నెల 11, 12, 17, 19 తేదీల్లో విజయవాడలో మధ్యాహ్నం 2.40కి బయలుదేరి రాత్రి 10.35కి హైదరాబాద్ చేరుతుంది.

శ్రీ MEDHA CA•CMA•INTER•DEGREE
CMA FOUNDATION JAN 2026 TOPPERS
Tremendous Victory
CA/CMA కోర్సులకు ప్రత్యేక శ్రద్ధతో, పరిమిత సంఖ్యలో విద్యార్థులకు కోచింగ్ అందించి అత్యున్నత ర్యాంకులు, అత్యుత్తమ పాస్ పర్సంటేజ్ సాధిస్తున్న నం.1 విద్యాసంస్థ
A.NAGA SAI Roll No: 711230 338/400
K.CHANDRA SEKHAR Roll No: 717562 332/400
CMA FOUNDATION & CMA INTER NEW BATCH STARTS FROM 19TH JANUARY, 2026
GUNTUR 9248746001/02 VIJAYAWADA 6303085727

డా.కె.ఎస్.ఎన్. ప్రసాద్ ఫౌండేషన్
మరియు
మాంటిస్సోరి ఓల్డ్‌స్టూడెంట్ ఛారిటబుల్ ట్రస్ట్
మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్
29-13-28, ప్రకాశ హౌస్, సూర్యారావుపేట, విజయవాడ -520002
2025 సం॥లో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాల / కళాశాలలో చదివి మంచి మార్కులతో పాసయిన పేద విద్యార్థులు, ఇంటర్ మొదటి సంవత్సరం, ఇంజనీరింగ్ & మెడికల్ తదితర కోర్సులు చదువుచున్నవారు 15 జనవరి 2026 తేది లోపు అప్లయ్ చేసుకొనవచ్చును. 10వ తరగతి / ఇంటర్మీడియట్ మార్కు లిస్టు, EAMCET మార్కులు, ర్యాంక్, టి.సి, ఇన్‌కమ్ సర్టిఫికెట్, ఇతర స్కాలర్‌షిప్స్ పొందియున్నచో ఆ వివరములు, ప్రస్తుత స్టడీ సర్టిఫికెట్, మీ ఫోన్ నెంబరు మరియు ఈమెయిల్ వివరములు అప్లికేషన్‌తో జతపరచవలెను. - ఛైర్మన్

కిడ్నీ బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యం

బాధితులకు పోషకాహారం పంపిణీ చేస్తున్న ఎంపీ చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో మాధురి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ పని చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, తిరువూరు ఆర్డీవో మాధురితో కలిసి ఆయన పాల్గొని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 637 మందికి పౌష్టికాహారం అందించి మాట్లాడారు. మండలంలో కిడ్నీ బాధితులకు ఆరు నెలల పాటు కేశినేని ఫౌండేషన్ ద్వారా పోషకాహారం అందిస్తామన్నారు. కిడ్నీ వ్యాధి రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మూత్రపిండాల బాధితుల కోసం వాట్సప్ గ్రూపులు పెట్టి అత్యవసర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు స్పందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తిరువూరు నియోజకవర్గంలో రూ.32 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.140 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకు ఇబ్రహీంపట్నం నుంచి నీటి సరఫరా చేసేందుకు సమగ్ర అధ్యయనం జరుగుతోందన్నారు. తిరువూరులో త్వరలో నవోదయ పాఠశాల భవన నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి బాధితులకు స్థానిక పీహెచ్‌సీలో నెఫ్రాలజిస్టు సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. జనవరి నెలాఖరుకు ప్రతి ఊరికి, ఇంటికి కృష్ణా శుద్ధ జలం చేరుతుందన్నారు. మండలంలో ప్రస్తుతం 23 మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నామని, సీరం క్రియాటిన్ 2 శాతంతో 175 మంది, 1.5 శాతంలో 81 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ఛైర్మన్ శావల దేవదత్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వి.మునియ్య, డీఎంహెచ్‌వో సుహాసిని పాల్గొన్నారు.

NCL GROUP
WALK-IN INTERVIEW
NAGARJUNA CEMENT
NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for Sales Officer.
Any Intermediate / Graduate with minimum 2-4 years of Experience in Sales & Marketing.
Job Locations: Vijayawada (AP),
Interested candidates may walk-in for interview at the below mentioned venue, with resume and a photograph:
Date: 12th January, 2026 (Monday)
Time: 10.00 am to 5.00 pm
Venue: Hotel Vdara, MG Road, Hotel Fortune Murali Park Street, Revenue Colony, Moghalrajpuram, Vijayawada -520010.
Contact No.: 9154203651 / 9133330238
Mail your bio-data to careers@nclind.com
NCL INDUSTRIES LIMITED

CREDAI VIJAYAWADA
BIGGEST PROPERTY SHOW
11TH CREDAI PROPERTY SHOW
నేడే ఆఖరి రోజు..
మీ కలల ఇంటికి నమ్మకమైన వేదిక
ప్రాపర్టీ షో సందర్భంగా
ఫ్లాట్ | విల్లా | ఓపెన్ ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ చార్జీలు ఉచితం*
CREDAI PRIVILEGE COUPON పొందండి
ప్రవేశం ఉచితం
FREE HEALTH CAMP
ప్రతిరోజు లక్కీ డ్రాలో AUREVA వారిచే లక్ష రూపాయల విలువైన డైమండ్ జ్యువెలరీ గెలుచుకోండి.
Title Sponsor POSAM INFRA
Associate Sponsor BBG
Platinum Sponsors PVR LACHAN SBI
Diamond Sponsors RR INFRA
Gold Sponsors HIMAJA Harivillu
@ 'A' CONVENTION CENTRE
VIJAYAWADA Call 99636 52289

సిద్ధార్థ అకాడమీ సేవలు.. నిస్వార్థం

అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవాల ముగింపు

జ్యోతి వెలిగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థలన్నింటిలో 50 ఏళ్లుగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. అందుకే.. సిద్ధార్థ విద్యాసంస్థకు డీమ్డ్ విశ్వవిద్యాలయం హోదా కల్పిస్తే నగర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. సిద్ధార్థ స్వర్ణోత్సవ వేడుకల ముగింపు సభలో ఎంపీ మాట్లాడారు. 'ఇక్కడ చదువుకున్న సుమారు 70 శాతం మంది విదేశాల్లో స్థిరపడ్డారు.. సిఫార్సులకు లొంగకుండా ప్రతిభ గల విద్యార్థులను అకాడమీ ప్రోత్సహిస్తోంది. . రజత, స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే రావడం గర్వకారణం.. విద్యారంగానికి ఎంతో సేవలందిస్తున్న సిద్ధార్థ అకాడమీకి జగ్గయ్యపేట- నందిగామ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని' ఎంపీ విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

విద్యార్థినుల కేరింతలు

అకాడమీ సమస్య తీర్చాలి..

సిద్ధార్థ కళాశాలలకు సంబంధించి దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూమి విషయంలో ఇబ్బందులున్నాయి. ఈ విషయంపై సిద్ధార్థ అకాడమీని గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కరించాలి. గతంలో సిద్ధార్థ వైద్య కళాశాలను ఎలాంటి నిబంధనలు పెట్టకుండా.. స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విద్యలవాడగా మార్చిన ఘనత సిద్ధార్థదే..



మాజీ ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, కాసు బ్రహ్మానందరెడ్డి మచిలీపట్నంలో చదివారు. దీన్నిబట్టి మచిలీపట్నం విద్యా కేంద్రంగా ఉండేది. సిద్ధార్థ అకాడమీ ఏర్పాటుతో విజయవాడ విద్యాకేంద్రంగా మారింది. సిద్ధార్థ కళాపీఠం ద్వారా తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో కృషి చేస్తోంది. - మండలి బుద్ధ ప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

పంజాబీ నృత్యం భల్లే.. భల్లే

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలు, అవినీతి, మహిళలపై జరుగుతున్న దాడులను నృత్య రూపకంలో ప్రదర్శించారు. ఆపరేషన్ సింధూర్ ఘటన, సైనికుల విజయాలను కీర్తిస్తూ.. ప్రదర్శన ఇచ్చారు. ఇంద్రధనస్సు, గరగ నృత్యం, చెక్కభజన, భిన్నత్వంలో ఏకత్వం.. అంశాలను నృత్య రూపకాల్లో ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ జి.లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.

దేశం మనదే.. తేజం మనదే..

పలువురు దాతలకు సత్కారం..

సిద్ధార్థ అకాడమీకి భూరి విరాళాలు అందజేసిన ముఖ్య దాతలైన కేసీపీ సంస్థ జేఎండీ కవితాదత్, సిద్ధార్థ అకాడమీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త ప్రసాద్.వి.పొట్లూరి, కొమ్మారెడ్డి రాంబాబు, వీరమాచనేని పద్మనాభరావు, అకాడమీ ఉపాధ్యక్షుడు వెల్లంకి నాగభూషణరావు, అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వ్యవస్థాపక సంయుక్త కార్యదర్శి బీఎస్ అప్పారావు, వై.మధుసూదనరావును ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 5వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ పే యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఇంటింటా శుద్ధజలాలు అందించేందుకు ఏర్పాట్లు

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీ

కోడూరు, పెదతండా (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలో కిడ్నీ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఇంటింటా శుద్ధజలాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మండలంలోని కోడూరు, పెదతండా తదితర గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించి జల్‌జీవన్ మిషన్ ద్వారా నిర్మాణాలు పూర్తి చేసిన ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మండల పరిధిలోని 38 గ్రామాల్లో 55 ట్యాంకుల ద్వారా 12,143 గృహాలకు శుద్ధజలాల సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మరో పక్షం రోజుల్లో నిర్మాణాలు పూర్తి అయిన ట్యాంకుల ద్వారా ప్రజలకు సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, వీటి ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆహ్వానించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. తదుపరి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎంపీ సమీక్షించి నీటి సరఫరా నిర్వహణ, భవిష్యత్తు అవసరాలపై పలు సూచనలు చేశారు.

రీసర్వే ప్రక్రియలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు, పక్కన రామిశెట్టి తదితరులు

విజయవాడ (ఎ.కలెక్టరేట్), న్యూస్‌టుడే: భూముల రీసర్వే ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా సాగాలంటే తగిన సమయం, సరిపడా సిబ్బంది, కనీస శిక్షణ, సాంకేతిక మౌలిక సదుపాయాల కల్పన అవసరమని, స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని కోరింది. ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం విజయవాడలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రీ సర్వే ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. సరిహద్దులు, విస్తీర్ణం, ఖాతాదారులు తదితర అంశాల్లో నెలకొన్న ఇబ్బందులు, సాంకేతిక కారణాలతో చోటుచేసుకుంటున్న తప్పిదాలు, వీటివల్ల భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. తప్పిదాలను సరిదిద్దడంలో రెవెన్యూ సిబ్బందిపై పడుతున్న అధికభారం వంటి వాటిపై లోతుగా విశ్లేషించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రజా హితాన్ని దృష్టిలో ఉంచుకుని రీ సర్వే పూర్తి పారదర్శకతతో తప్పిదాలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అసోసియేషన్ తరఫున సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధమని రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. ఇందుకు తమ విజ్ఞప్తులపై తక్షణమే దృష్టి సారించాలని కోరారు. రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ సెట్ తొలి విడత ఫలితాల విడుదల

ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి అనిత, వీసీ పార్థసారథివర్మ తదితరులు

తాడేపల్లి: విజయవాడ, హైదరాబాద్ కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశం కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన కేఎల్‌యూ సెట్-2026 మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం విశ్వవిద్యాలయ ఆవరణలో హోం మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. గుంటూరు భాష్యం జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని పి.లహరిప్రియ ప్రథమ ర్యాంకు సాధించింది. ఆమెకు నాలుగేళ్లపాటు కేఎల్‌యూలో ఉచిత విద్య అందించనున్నట్లు కేఎల్‌ఈఎఫ్ కార్యదర్శి కోనేరు శివ కాంచనలత ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు కేఎల్‌యూ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువే అసలైన ఆస్తి అని అన్నారు. సాంకేతికతలో వర్సిటీ విద్యార్థినులు శాటిలైట్ ప్రయోగాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. వర్సిటీ కార్యదర్శి శివ కాంచనలత మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయస్థాయిలో నిర్వహించిన మొదటి విడత పరీక్షలో లక్ష మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరిలో 80 శాతం మంది అర్హత పొందారని చెప్పారు. రెండో విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు వీసీ డాక్టర్ పార్థసారథివర్మ తెలిపారు. అదే విధంగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, సైన్స్ కోర్సుల అడ్మిషన్స్ కోసం కూడా జాతీయస్థాయిలో మెరిట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కేఎల్ ఈఈఈ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

సాంకేతిక వనంలో రంగవల్లులు

ఉషారామాలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపల్ ప్రసాద్, డైమండ్ నెస్ట్ ప్రతినిధి సయ్యద్‌నజీర్ అహ్మద్, గన్నవరం పద్మజా సుజుకీ మేనేజర్ అనిల్ తదితరులు

91.9 Mee FM VIJAYAWADA

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈఎఫ్ఎం 91.9' నేతృత్వంలో శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పండగ విశిష్టత, పర్యావరణ పరిరక్షణపై చుక్కల ముగ్గులకు వివిధ రంగులద్ది కళాత్మకంగా తీర్చిదిద్దారు. ప్రాంగణమంతా సంక్రాంతి ముందే వచ్చిందా.. అనేలా వాతావరణం నెలకొంది. కేరింతలు, తోటి విద్యార్థినులను ప్రోత్సహిస్తూ విద్యార్థులు సందడిగా గడిపారు. డిప్లొమా మూడో ఏడాది(ఈసీఈ) విద్యార్థులు జె.జ్యోత్స్న, ఎన్.ధనశ్రీలు ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. బీటెక్ తృతీయ సంవత్సరం (ఈసీఈ) విద్యార్థులు రామదుర్గ, లక్ష్మీభవానీలు ద్వితీయ, సీఎస్ఈ మొదటి ఏడాదికి చెందిన ఎస్.రేఖమారుతి, ద్రితిలు తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రియా ఫుడ్స్ ప్రోత్సాహక బహుమతులను మహిళా అధ్యాపక విజేతలకు అందజేశారు. కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపల్ ప్రసాద్, మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్ ప్రతినిధి సయ్యద్ నజీర్ అహ్మద్, సపోర్ట్ స్పాన్సర్ పద్మజా సుజుకీ మేనేజర్ డి.అనిల్‌కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించింది. ఎఫ్ఎం రేడియో జాకీగా వెంకట్ వ్యవహరించారు.

యూకో బ్యాంక్
గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి (0223)
9/1 అరండల్‌పేట, గుంటూరు-522002, ఫోన్: 9230500223, E-mail: guntur@ucobank.co.in

స్థిరాస్తి కోసం ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం 2002కి అనుగుణంగా) బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేశారు మరియు ఆ తర్వాత SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బ్యాంకుకు తనఖాపెట్టిన ఆస్తులను SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనం చేసుకున్నారు.

[illegible]

ఇ-వేలం మరియు సమయం: 28-01-2026 (బుధవారం) ఉ॥11.00 గం.ల నుండి సా॥5.00 గం.ల వరకు (ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).

ఇ-వేలం మరియు సమయం: 04-02-2026 (బుధవారం) ఉ॥11.00 గం.ల నుండి సా॥5.00 గం.ల వరకు (ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).

https://baanknet.com ... ఫోన్ నెంబరు: 9230500223, ఇ-మెయిల్: guntur@ucobank.co.in

తేది: 08-01-2026, స్థలం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.

గోవా నుంచి స్పిరిట్ సరఫరా!

జినేష్ నుంచి కొనుగోలు చేశా ★ కస్టడీలో వెల్లడించిన నిందితుడు బాలాజీ

ఈనాడు - అమరావతి: గోవాలో స్పిరిట్‌ను తీసుకుని అద్దేపల్లి జనార్దనరావుకు సరఫరా చేసినట్లు, తొలుత ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ ప్రారంభించినట్లు నిందితుడు బాలాజీ వెల్లడించాడు. నకిలీ మద్యం కేసులో నాలుగు రోజుల కస్టడీలో భాగంగా శనివారం రెండో రోజు విచారణ సాగింది. నిందితులను వేర్వేరుగా నగరంలోని తూర్పు ఎక్సైజ్ కార్యాలయంలో ప్రశ్నించారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితుల్లో బాలాజీ కీలకం కావడంతో ఎక్సైజ్ పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. గోవాలో జినేష్, శిబు నుంచి కొనుగోలు చేసి ఇబ్రహీంపట్నం, ములకలచెరువులోని నకిలీ మద్యం తయారీ కేంద్రానికి రవాణా చేసినట్లు వివరించినట్లు తెలిసింది. బెంగళూరు నుంచి కార్లలో తనతో పాటు, కుమారుడు సుదర్శన్ తరలించే వారమన్నాడు.

లీటరుకు రూ.350...: ఎప్పటి నుంచి నకిలీ మద్యం తయారీ ప్రారంభించారు? స్పిరిట్ సరఫరాకు మొత్తం ఎంత ముట్టింది? అని బాలాజీపై ప్రశ్నల వర్షం కురిపించారు. మొదటిసారి 2023, మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు వివరించాడు. ప్రతి లీటరుకు రూ.350-450 వంతున తీసుకున్నట్లు చెప్పాడు. తనకు, కుమారుడు సుదర్శన్‌కు మొత్తం రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు విచారణలో తెలిపాడు. తనకు జనార్దనరావు గోవాలో పరిచయం అయ్యాడనీ, అక్కడే నకిలీ మద్యం తయారీకి ప్రణాళిక రచించినట్లు తెలిపాడు.

ప్రతి లేబుల్ షీట్‌కు రూ.15 అదనం: తనకు హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్‌లో డీటీపీ సెంటర్ ఉందని తలారి రంగయ్య చెప్పాడు. 2022లో తిరుమలశెట్టి శ్రీనివాసరావు.. తన సెంటర్‌కు వచ్చి నకిలీ లేబుళ్ల డిజైన్, ముద్రణకు ఒప్పించినట్లు తెలిపాడు. ప్రతి లేబుల్ షీట్ రూ.30 ఉంటుందనీ.. కానీ రూ.45కు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందని చెప్పాడు. లేబుళ్ల డిజైన్ తయారైన తర్వాత వాటిపై బ్యాచ్ నెంబరు, తయారీ తేదీ వివరాలను తనకు వాట్సాప్ ద్వారా జనార్దనరావు పంపించే వాడనీ, వాటి ఆధారంగా ముద్రించి అందజేసినట్లు చెప్పాడు. మంజీరా బ్రాండ్ తర్వాత ఆంధ్రా గోల్డ్ విస్కీ, ట్రోపికానా, రాయల్ ల్యాన్సర్ బ్రాండ్ల తాలూకా నకిలీ లేబుళ్లను డిజైన్ చేసినట్లు అంగీకరించాడు. మొత్తం విడతలవారీగా 2 లక్షల వరకు లేబుళ్లను ముద్రించి సరఫరా చేశానని వెల్లడించాడు.

పీటీ వారెంట్‌పై బీజాపూర్‌కు మంగి తరలింపు

ఈనాడు - అమరావతి: నెల్లూరులోని కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మావోయిస్టు మంగిని ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ పోలీసులు పీటీ వారెంట్‌పై అక్కడి కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకెళ్లారు. విజయవాడ నగరంలో గత ఏడాది నవంబరులో పటమట పోలీసులు వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్న నలుగురు మావోలను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన మంగి.. పామెడ్ బెటాలియన్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పనిచేసింది. ఆ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లో పలు ఘటనల్లో ప్రమేయంపై కేసులు నమోదయ్యాయి. వీటల్లో అక్కడి కోర్టులో హాజరుపరిచేందుకు వీలుగా పీటీ వారెంట్ తీసుకొచ్చారు. ఆమె ఉన్న నెల్లూరు జైలు నుంచి అదుపులోకి తీసుకుని బీజాపూర్ తీసుకెళ్లారు.

ఇతర ప్రాంతాలకు బస్సుల కేటాయింపు

విజయవాడ బస్టేషన్: పీఎన్‌బీఎస్ ప్రయాణికులతో శనివారం కిటకిటలాడింది. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అధికారులు పీఎన్‌బీఎస్ నుంచి ఇతర ప్రాంతాలకు బస్సులు కేటాయించారు. రాజమహేంద్రవరం 114, కాకినాడ 6, రామచంద్రాపురం 6, రావులపాలెం 6, తాడేపల్లిగూడెం 6, తణుకు 6, అనకాపల్లి 8, భీమవరం 12, రాజోలు 6, నర్సీపట్నం 4 అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. ★ హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణికులను తీసుకొచ్చేందుకు గత రాత్రి 40 అదనపు బస్సులు పంపించామని చెప్పారు. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులు నడుపుతామని తెలిపారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

ప్రభుత్వ విప్ సౌమ్యపై కేసు కొట్టివేత

నందిగామ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నిరసన తెలిపిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, నాయకులపై నమోదు చేసిన కేసులను కోర్టుల్లో కొట్టివేశారు. అప్పట్లో పోలీసులు ఆమెపై 23 కేసులు నమోదు చేశారు. దీనిపై కోర్టుల్లో విచారించిన జడ్జీలు ఆ కేసులన్నీ కొట్టివేశారు. స్థానిక అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ జడ్జి కోర్టులో శుక్రవారం ఆఖరి కేసు విచారణ జరిగింది. తెదేపా కార్యాలయం వద్ద భోగిమంటల్లో జగన్ చిత్రపటం దహనం కేసులో నేరం రుజువు కాకపోవటంతో కేసు కొట్టివేస్తూ జడ్జి తీర్పు చెప్పారు. దీంతో ఆమెపై ఉన్న కేసులన్నీ తొలగిపోగా న్యాయవాదులు, నాయకులతో కలిసి కోర్టు బయట సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం వైకాపా ప్రభుత్వం, నాయకుల అరాచకాలు, ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడినందుకే అక్రమ కేసులు పెట్టారన్నారు. ఎప్పటికైనా న్యాయమే విజయం సాధిస్తుందనటానికి తనపై ఉన్న కేసులు కొట్టివేయటం ఉదాహరణ అన్నారు. న్యాయవాదులు షేక్ కరీముల్లా, బొందలపాటి రామకృష్ణ, నంద్రు బాబు విద్యాసాగర్, నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, మనబోతుల శ్రీరామ్, యేచూరి రామకృష్ణ పాల్గొన్నారు.

దుర్గగుడిలో అర్చకుడికి విద్యుత్తు షాక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ఉచిత ప్రసాద వితరణ కేంద్రం వద్ద ప్రసాద వితరణ చేస్తున్న అర్చకుడికి శనివారం షాక్ కొట్టడంతో క్యూలైన్లో నిలుచున్న భక్తులు భయంతో పరుగులు తీశారు. కొందరు భక్తులు అర్చకుడిని బయటకు తీసుకొచ్చారు. ఆయనకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. క్యూలైను పైపులకు విద్యుత్తు సరఫరా కావడంతో అర్చకుడికి షాక్ కొట్టిందని స్థానిక భక్తులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న దేవస్థానం డీఈ కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్తు సరఫరా నిలిపి వేసి విద్యుత్తు తీగలు పరిశీలించారు. ఎర్త్ సరిగా లేకపోవడంతో ఈ విధంగా జరిగిందని అధికారులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీనిపై వన్‌టౌన్ సీఐ గుణరామ్‌ను సంప్రదించగా భక్తులకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సంఘటన జరిగిన వెంటనే దేవస్థానం సిబ్బంది విద్యుత్తు సరఫరాను నిలిపి వేశారని తెలిపారు.

విజయవాడ 'అస్త్రం'కు స్కోచ్ గోల్డెన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం, చిత్రంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతికతలో పోలీస్ శాఖ నూతన ఆవిష్కరణలకు జాతీయ స్థాయిలో ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ పోలీసులకు కీలకమైన అవార్డు దక్కింది. వీరు రూపొందించిన ఏఐ ఆధారిత 'అస్త్రం' టూల్ సాంకేతిక విభాగంలో స్కోచ్ గోల్డెన్ అవార్డును గెలుచుకుంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలు తమ నూతన ఆవిష్కరణలను స్కోచ్ గ్రూప్ అవార్డుల కోసం పంపిస్తాయి. దీనిలో భాగంగా విజయవాడ ట్రాఫిక్ పోలీసులు నగర వాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రూపొందించిన 'అస్త్రం' టూల్‌ను పోటీకి పంపించగా.. అది స్కోచ్ గోల్డెన్ అవార్డు కైవసం చేసుకుంది. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి న్యూదిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందుకున్నారు.

ఏమిటీ 'అస్త్రం'..: బెంబేలెత్తించే బెజవాడ ట్రాఫిక్‌ను గాడిన పెట్టేందుకు విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆలోచనలతో పోలీస్ యంత్రాంగం 2024 అక్టోబరులో రూపొందించిన వినూత్న ఆయుధమే.. 'అస్త్రం'. ఏఐతో పనిచేసేలా ఈ టూల్‌ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ ఏర్పడితే దీనిలో అలర్ట్ మేసేజ్ వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు ఆగిపోతే 'మితం (మోడరేట్)' అని వస్తుంది. 300 నుంచి 500 మీటర్ల వరకు అయితే 'అధికం(హై)' అని, 500 మీటర్ల పైన అయితే 'తీవ్రం (సివియర్)' అని సందేశం వస్తుంది. దీనిపై వెంటనే ఆయా ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు స్పందిస్తారు. హుటాహుటిన అక్కడకు చేరుకుంటారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తారు. అస్త్రం అందించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో విశ్లేషిస్తారు. దీని కోసం ప్రత్యేకమైన 'వెర్టికల్ మేనేజ్‌మెంట్ సిస్టం' అందుబాటులోకి తెచ్చారు. ప్రతి 15 నిమిషాలకు ట్రాఫిక్ వివరాలు నమోదవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుంటే కారణాలను విశ్లేషించి వాటిని గణనీయంగా తగ్గించారు. ఫలితంగా 30 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గిపోయాయి. 2024 అక్టోబరు నెలలో 3,468 కి.మీ ట్రాఫిక్ నిలిచిపోతే అంచెలంచెలుగా 70 శాతం తగ్గించారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతున్న ఈ అస్త్రం టూల్ స్కోచ్ అవార్డు కైవసం చేసుకుని విజయవాడ పోలీసుల కీర్తిని జాతీయ స్థాయికి చేర్చింది.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

దురుద్దేశంతోనే ఉపాధి హామీ పథకం పేరు మార్పు

మాట్లాడుతున్న కిరణ్, పక్కన నాయకులు

కొండపల్లి, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ పేరును తప్పించాలన్న దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని రూపకల్పన చేసి ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ ఆరోపించారు. ఉపాధి హామీ పేరు తొలగింపుపై కొండపల్లి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. పథకం పేరు మార్పునకు నిరసనగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరాహార దీక్ష ప్రారంభిస్తామని చెప్పారు. కొత్త పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద మొత్తంలో ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని చిలుకూరివారిగూడెం ఎస్ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించుకున్నారు. తమకు చదువు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కబుర్లతో ఉల్లాసంగా గడిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? చెవుటూరు గ్రామంలో రజక బజార్‌లో పంచాయతీ బోరు మరమ్మతులకు గురైంది. - **డి.సుబ్బారావు గ్రామస్థుడు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో బోరు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేస్తాం. - **బసవలింగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు**

వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు

గంపలగూడెం, ఎ. కొండూరు, న్యూస్‌టుడే : గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని వైష్ణవాలయాల్లో శనివారం అర్చకుల ఆధ్వర్యంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే గుడులకు వెళ్లి తిరుప్పావై పాశురాలు పఠించారు. గోదారంగనాథుల పూలదండల మార్పిడి ఉత్సవం వేడుకగా చేపట్టారు.

నెమలి కృష్ణాలయంలో గోదాదేవి అమ్మవారు

శోభాయమానంగా శ్రీనివాసుని అలంకరణ

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్టలోని గజలక్ష్మీ సమేత శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో మూలవిరాట్‌ను ప్రధానార్చకుడు శ్యామ్ సుందర శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శోభాయమానంగా అలంకరించారు. వివిధ గ్రామాల భక్తులు స్వామిని దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. గుడి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

14న తిరువూరులో వాలీబాల్ పోటీలు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న మండల స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీఐ గిరిబాబు శనివారం తెలిపారు. యువత జూదం, కోడి పందేలకు దూరంగా ఉండాలని వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో పాల్గొనే వారు స్థానికులై ఉండాలని, ఈ ఆటల పోటీలు తిరువూరు బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

చిరుజల్లులు.. అన్నదాతల్లో ఆందోళన

నందిగామ, న్యూస్‌టుడే : నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావం వల్ల శనివారం రాత్రి నందిగామ ప్రాంతంలో జల్లులు పడ్డాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై చల్లని వాతావరణం నెలకొంది. సాయంత్రానికి మబ్బులు చేరి చిరు వర్షం పడుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం, మొక్కజొన్నలు తడిసిపోతాయని రైతులు ఉరుకులు పెట్టారు. పంట మొలకెత్తే ముప్పు ఉందని తడవకుండా వాటిపై పట్టాలు కప్పారు. పంట చేతికి వచ్చిన సమయంలో వర్షాలు వల్ల దెబ్బతింటుందని వాపోతున్నారు.

ఇన్‌స్టా రీల్స్‌కు ఎక్కిన కోడి పందేలు

మైలవరం, రెడ్డిగూడెం, న్యూస్‌టుడే

కోడిపందేలు.. సంక్రాంతి పండగ పేరు చెప్పగానే ఠక్కున గుర్తుకు వచ్చే ప్రధాన ఆట. ప్రస్తుతం దీనిపై యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ఈసారి పందేల వివరాలను కొందరు నిర్వాహకులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. పందేల బరుల నుంచి బరిలోకి దింపే కోళ్ల వరకు, ఏర్పాట్ల నుంచి పందేలు జరిగే గ్రామాల వివరాల వరకు, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ పేరిట కొత్త రూపును సంతరించుకుంది.

వినూత్నంగా ప్రచారం..

ఒక వైపు పందేం రాయుళ్లు 'ఈ సారి దద్దరిల్లిపోతుందంటూ..' మరో పక్క పోలీసులు పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. పందేలకు అనుమతులివ్వకపోతే ఇబ్బంది పడతామంటూ నాయకులు, అధినేతల దృష్టికి తీసుకెళ్తుంటే, భోగి పండగ ముందు రోజు వరకు.. పోలీసుల దాడులు, బైండోవర్‌లు, హెచ్చరికలు, బరులు దున్నే కార్యక్రమాలు జరిగేవి. అయితే అందుకు భిన్నంగా ఈ ఏడాది.. గడిచిన వారం రోజులుగా, పందేలు నిర్వహించే ప్రతీ గ్రామంలోని బరులను, రోజువారీ వివరాలను ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వాహకులు వీడియోలతో పోస్టులు చేస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. వందల సంఖ్యలో పోస్టుల వివరాలు ప్రచారం చేస్తుండడంతో మూడ్రోజుల కోడిపందేలకు ముందుగానే తెర లేస్తోంది.

రెడ్డిగూడెం మండలంలో కోడి పందేల నిర్వహణకు మామిడి తోటల్లో బరులు సిద్ధం చేస్తున్నారు. మండలంలో ముందుగా ఎంపిక చేసుకొన్న స్థలాల్లో ఆధునిక హంగులతో ఫ్లడ్ లైట్‌లు, జనరేటర్‌లు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు మాత్రం కోడిపందేలు, జూద శిబిరాలకు ఎలాంటి అనుమతులు లేవని గ్రామాల్లో మైక్‌ల ద్వారా ప్రచారం చేయిస్తున్నారు.

మైలవరంలో బరులు సిద్ధమంటూ పెట్టిన పోస్టు

ఉచిత వైద్య శిబిరం నేడు

జి.కొండూరు, న్యూస్‌టుడే: ధన్వంతరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కవులూరులో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తునట్లు ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ జువ్వా వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. మధుమేహ వ్యాధిగ్రస్థులకు ఉచిత రక్త పరీక్షలు, రక్తపోటు, సాధారణ జబ్బులకు పరీక్షలు చేసి మందులు అందజేస్తామని చెప్పారు.

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

మైలవరం, న్యూస్‌టుడే : మైలవరం పంచాయతీలో నిర్మించనున్న పలు సీసీ రహదారులకు, రెండు వెల్నెస్ కేంద్రాలకు స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు శనివారం తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వివరించారు.

'రాష్ట్రం నుంచి వైకాపాను తరిమికొట్టాలి'

గొల్లపూడి, న్యూస్‌టుడే: వైకాపాను రాష్ట్రం నుంచి శాశ్వతంగా తరిమికొట్టాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపూడిలోని ఎన్టీఆర్‌సర్కిల్, రాము రాజునగర్ ప్రాంతంలో రూ.1.35 కోట్లతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ దుర్మార్గుడు అని, అమరావతిపై విషాన్ని వెళ్లగక్కారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంపై ఆయనకు పూర్తిగా ద్వేషం ఉందని తెలిపారు. వైకాపా నాయకులు జగన్ మాటలతో ఏకీభవించి ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తారా..? అని ప్రశ్నించారు. జగన్ అమరావతికి పూర్తి వ్యతిరేకమని చెప్పారు. నిలకడ లేని ఆలోచనలు చేస్తున్న జగన్ మనస్తత్వం గ్రహించి తాను వైకాపా నుంచి బయటకు వచ్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ నర్రా వాసు, ఎంపీటీసీ వర్గీస్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడి : శంకుస్థాపనలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, తెదేపా నాయకులు

పద్మవ్యూహంలా.. ఇబ్రహీంపట్నం రింగు కూడలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో వాహనాల రాకపోకల హడావుడి మూడు రోజుల ముందుగానే మొదలైంది. తెలంగాణ ప్రాంతాల నుంచి ఆంధ్రాకు వచ్చే వాహనాల రద్దీ శనివారం విపరీతమవ్వడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి(65)పై ఇబ్రహీంపట్నం వద్ద వాహనాలు బారులు తీరాయి. కిలోమీటర్ల మేర కార్లు, లారీలు, కంటైనర్లు నిలిచిపోయాయి. దీంతో విజయవాడ నుంచి ఇబ్రహీంపట్నం, తిరువూరుకు వెళ్లే వాహనాలు సైతం రహదారిపైనే నిలిచాయి. ఈ క్రమంలో చర్చిసెంటర్ రహదారి సైతం వాహనాలతో నిండిపోయింది. నాలుగు వైపులా వాహనాల రాకతో ఇబ్రహీంపట్నం రింగు కూడలి పద్మవ్యూహంను తలపించింది. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిబ్బంది, వెస్ట్ ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేక ఇబ్బందులు పడ్డారు. విజయవాడ నుంచి కొండపల్లి వైపు వెళ్లే వాహనాలు మళ్లింపు ఉండటంతో ద్విచక్ర వాహనదారులు సైతం నానా ఇబ్బందులకు గురయ్యారు. భారీ వాహనాలు, కంటైనర్ లారీలను తాత్కాలికంగా ఇబ్రహీంపట్నం వద్దే నిలుపుదల చేశారు. కొన్నింటిని మైలవరం మీదుగా వెళ్లేందుకు దారి మళ్లించారు. రాత్రికి కూడా ట్రాఫిక్ రద్దీ కొనసాగుతుందని పోలీసులు అధికారులు చెబుతున్నారు.

ఇబ్రహీంపట్నం : రోడ్డుకు అడ్డంగా ఉంచిన బారికేడ్లు

గొల్లపూడి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు వస్తుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలతో ఎన్‌హెచ్-65, విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారులు రద్దీగా మారాయి. ఆ వాహనాలను గొల్లపూడి వద్ద నుంచి పశ్చిమ బైపాస్‌లోకి పంపారు. ఏలూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలన్నీ బైపాస్ మీదుగా సజావుగా వెళ్లాయి. ఒకేసారి వాహనాలు భారీ సంఖ్యలో గొల్లపూడి వద్ద నుంచి ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలను సజావుగా పంపేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.

గొల్లపూడి వద్ద జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

దేశం గర్వపడేలా రాజధాని అమరావతి నిర్మాణం

గొల్లపూడి, న్యూస్‌టుడే : అమరావతికి చట్టబద్ధత వస్తుందనే భయంతో జగన్ ఇష్టం వచ్చినట్లు విషం చిమ్ముతున్నారని, అలాంటి కుట్రలు ఫలించవని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి మాట్లాడే దమ్ము, ధైర్యం వైకాపా నాయకులకు లేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షతో, రాజ్యాంగ బద్ధంగా నిర్మితమవుతున్న ప్రజా రాజధానిపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సజ్జల ఇచ్చిన సలహాలే వైకాపాను 151 నుంచి 11 సీట్లకు పడేశాయన్నారు. దేశం గర్వపడే విధంగా ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా అమరావతి ఎదుగుతుందని, ఎవరూ ఆపలేరని తెలిపారు. అమరావతిని కించపరిచే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ సహించరన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉమా

సరెండరు లీవు బిల్లులు ఇవ్వండి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : గుంటూరులో శనివారం జరిగిన యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌కు విస్సన్నపేట మండలం నుంచి భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి టీవీ హెచ్‌వీ సూర్యనారాయణ మాట్లాడుతూ సరెండర్ లీవు బిల్లులు ఇవ్వాలని, పీఆర్సీ కమిటీ వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి. వీరకోటి, పి. రామకృష్ణారెడ్డి, కె.కవి, సీహెచ్. చంటిబాబు, ఎ.మురళీకృష్ణ, వి. రవి, సీహెచ్. లక్ష్మయ్య, కె. శ్రీనివాసరావు, వి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సభ ప్రాంగణంలో యూటీఎఫ్ శ్రేణులు

సగం ధరకు కొనుగోలు.. ప్రమాదానికి గురైతే ముప్పు

న్యూస్‌టుడే, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం

ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం పెట్టుకున్నా ప్రమాదం జరిగినప్పుడు తలకు బలమైన గాయాలవుతున్న సంఘటనలు చూస్తున్నాం. మరికొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోతున్నాయి. దీనికి శిరస్త్రాణం నాణ్యమైనది కాకపోవడమే ఇందుకు కారణం. తక్కువ ధరకు వస్తున్నాయని, పోలీసుల భయమనో ఏదో ఒకటని నాసిరకమైంది కొనుగోలు చేస్తే ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తోంది ఇవి పోలీసు, రవాణా శాఖ అధికారులు చెబుతున్న మాటలు. కొద్ది రోజులుగా వీరు మైలవరం నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామ కూడళ్ల వద్ద ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం పెట్టుకోవాల్సిన ఆవశ్యకతతో పాటు నాణ్యతపై అవగాహన కల్పిస్తున్నారు.

శిరస్త్రాణం నాణ్యతపై అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు

జరిమానాల నుంచి తప్పించుకోవడానికి..

శిరస్త్రాణం కొందామని మార్కెట్‌కు వెళ్తే రూ. వెయ్యికి పైగా ధర ఉంటోంది. రోడ్డు పక్కన రూ.500 చెల్లిస్తే సగం ధరకే ఇస్తుండటంతో చాలా మంది వాటినే కొనుగోలు చేస్తున్నారు. ఐఎస్ఐ మార్కు ఉన్న వాటి ధర రూ.700కు తక్కువ ఉండదు. కంపెనీ మేరకు ధర మారుతోంది. నాణ్యత లేని శిరస్త్రాణం కొనుగోలు చేసి పెట్టుకున్నా.. పెట్టుకోకపోయినా ఒకటే. వీటిని ధరించి జరిమానాల నుంచి తప్పించుకోవచ్చేమో కానీ ప్రమాదానికి గురైతే ప్రాణాలకు రక్షణ ఉండదు. రూ.500 కోసం చూసుకుంటే జీవితం ఉండదని గుర్తుంచుకోవాలి. కొనుగోలుకు ముందు ఐఎస్ఐ మార్కు ఉందో! లేదో చూసుకొని తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. హెల్మెట్ 1.5 కిలోల మించి బరువు ఉండరాదు. బరువు ఉన్నవి పెట్టుకుంటే మెడపైన ఒత్తిడి పెరుగుతుంది. రోజువారీ వినియోగానికి ఫుల్ 'ఫేస్, లేయర్ ఫేస్ కవర్ ఉన్నవి వాడాలి. బిగువైన చిన్ స్ట్రాప్ ఉండేలా చూసుకోవాలి. ఫైబర్ గ్లాస్ పాలికేట్ కంపోజిట్ పదార్థాలతో చేసిన హెల్మెట్ బయట పొర మొదటి దెబ్బను స్వీకరించి పదునైన వస్తువులను తలలోనికి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటోంది. బయట పొర తర్వాత ఉంటే ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై పడే దెబ్బ తీవ్రతను తగ్గిస్తోంది. వైజరు గ్లాస్ గాలి, దుమ్ము, వర్షం, పురుగులు నుంచి కళ్లను రక్షిస్తుంది. చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకపోతే ఖరీదైన శిరస్త్రాణం కూడా పనికి రాదు.

ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను, నేషనల్ యూత్ ఫెస్టివల్ డేను ఉత్సాహంగా నిర్వహించారు. భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులాట, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల గౌరవ ఛైర్మన్ జయప్రకాశరెడ్డి దంపతులు, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు బహుమతులు అందజేశారు.

గొల్లపూడి: గొల్లపూడిలోని నలంద డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు.

గంపలగూడెం : సంక్రాంతి సందర్భంగా పెనుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు భోగి పండ్లు వేడుక నిర్వహించారు. బాలబాలికల తలపై రేగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో..

మైలవరం: ఎల్బీఆర్‌సీఈలో రంగవల్లులు తిలకిస్తున్న జయప్రకాశరెడ్డి, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు

గొల్లపూడిలోని నలంద డిగ్రీ కళాశాలలో..

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

గొల్లమందల (ఎ. కొండూరు), న్యూస్‌టుడే : విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లమందలలో చోటు చేసుకుంది. మృతుని బంధువు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు తోట శ్రీనివాసరావు(36) శనివారం మధ్యాహ్నం మిరప తోటకు నీరు పెట్టేందుకు వ్యవసాయ విద్యుత్తు మోటార్ వద్దగా వెళ్లగా అక్కడ విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందారు. ఈ సంఘటనపై భార్య శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావు మృతితో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

శ్రీనివాసరావు (పాత చిత్రం)

రైలు ఢీకొని యువకుడి మృతి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తు తెలియని 20-25 సంవత్సరాల యువకుడు బాపట్ల-స్టువార్టుపురం రైల్వేస్టేషన్ల మధ్య శనివారం దుర్మరణం చెందాడని జీఆర్పీ ఎస్సై సీహెచ్. కొండయ్య తెలిపారు. ఒంటిపై నలుపు రంగు చారలుతో ఉన్న తెలుపు చొక్కాపై శ్రీసాయి, గొల్లపూడి చరవాణి నంబరు 92467 77709 ఉందని చెప్పారు. చిరునామా తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.

అంబేడ్కర్.. జగ్జీవన్‌రామ్ జీవితాలు ఆదర్శం

పెదకొమిర (గంపలగూడెం), న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గీయులు పేదరికం నుంచి బయట పడేందుకు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సూచించారు. మండలంలోని పెదకొమిరలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆయన శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఇకపై అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల మధ్య సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పులె విగ్రహాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీలకు తొలిగా విద్యా బోధన చేసిన వ్యక్తి జ్యోతీరావేనని, అందుకు ఆయన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. గతంలో రిజర్వేషన్లు ఉన్నా ఎస్సీలకు ఆ ఫలాలు దక్కించుకునే అవకాశం రాలేదన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఫలితంగానే రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలకు దక్కాయన్నారు. ఎస్సీలు రాజకీయాల్లో చురుగ్గా ఉండండి కానీ ఎవరికి బానిసలుగా ఉండొద్దని హితవు పలికారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు 1994 నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రశంసనీయమైన సేవలు అందించారని ఉదహరించారు. మహనీయులు అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తులు ధ్రువీకరణ సంస్థ ఛైర్మన్ శావల దేవదత్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, జడ్పీటీసీ సభ్యుడు కె.శామ్యూల్, సర్పంచి వి.కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

పెదకొమిర: సభలో ప్రసంగిస్తున్న మంద కృష్ణమాదిగ

సోమనాథ్ స్వాభిమన్‌పర్వ్ గొప్ప సంకల్పం

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీ చేపడుతున్న 'స్వాభిమన్‌పర్వ్'ను ఆదివారం ప్రారంభిస్తున్నారని ఇది ఒక గొప్ప సంకల్ప కార్యక్రమంగా మారబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమనాథ్ స్వాభిమన్ పర్వ్‌లో భాగంగా శనివారం విజయవాడ సత్యనారాయణపురంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార మంత్రం జపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ ఈ దేశంలో సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగిందని.. ఇది సనాతన ధర్మంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో ఓంకార నాథం పలకడం జరిగిందన్నారు. యావత్ ప్రపంచాన్ని మొత్తం శివయ్య కాపాడుతున్నారని దుష్ట ఆలోచనతో సోమనాథ్ ఆలయంపై మహ్మద్ ఘోరీ, గజనీ యాత్ర జరిగిందని గుర్తుచేశారు. ఈ ఘటన జరిగిన వెయ్యేళ్లు పూర్తయ్యిందన్నారు. శివలింగాన్ని ముక్కలు చేసిన వారికి పరాజయం ఎదురైందన్నారు. గజనీ 10 సార్లు దేవాలయాన్ని విరగ్గొట్టి పూజారిని చంపారని గుర్తుచేశారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని తలపెట్టగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ నిర్మాణంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఉపాధ్యక్షుడు గార్లపాటి సీతారామాంజనేయ చౌదరి, దయాకరరెడ్డి, షేక్ బాజి, పనతాల సురేష్, బొడ్డు నాగలక్ష్మి, కర్రి నాగలక్ష్మి, తోట కృష్ణ భగవాన్, టి.కృష్ణచైతన్య, ఎం.సుబ్బయ్య, దిలీప్, శివ లలిత తదితరులు పాల్గొన్నారు.

రహదారి పక్కనే వ్యర్థాలు

మిట్టగూడెం నుంచి నూజివీడు వెళ్లే రహదారి పక్కన చెరువుల దగ్గర చెత్త, వ్యర్థాలు పడవేయడంతో డంపింగ్ యార్డుగా మారుతోంది. గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలున్నా వ్యర్థాలను ఇలా వేస్తుండడంతో ఆయా ప్రదేశాల్లో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యర్థాలను శునకాలు తారు రోడ్డుపైకి తీసుకొస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వాటిని అక్కడ వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. - **న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

ఎత్తిపోతల పథకానికి మోక్షం ఎప్పుడో..?

గడ్డమణుగు గ్రామ శివారు మోటారు గడ్డ సమీపంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం గతేడాది వచ్చిన వరద ఉద్ధృతికి దుస్థితికి చేరింది. తారకరామ ఎత్తిపోతల పథకం నుంచి పులివాగుకు చేరిన నీటిని చెరువు మాదవరం గ్రంధివాని చెరువుకు ఎత్తిపోసేందుకు దీన్ని నిర్మించారు. ఈ నేపథ్యంలో పులివాగు వరద ఉద్ధృతికి షెడ్డు మొత్తం కొట్టుకు పోయి మోటారు, పైపులు మాత్రమే మిగిలిపోయి ఇలా దర్శనమిస్తోంది. దీనికి మరమ్మతులు చేస్తే వేసవిలో పశువులకు, రబీ సాగు చేపట్టే రైతులకు ఉపయోగంగా ఉంటుందని పలువురు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, జి.కొండూరు**

విరిగిన దిమ్మెలు.. ప్రమాదాలు ఆగవు

కొత్తరెడ్డిగూడెం గ్రామం నుంచి గోపాలపురం వెళ్లే రహదారిలో ఎన్నెస్పీ కాల్వపై ఉన్న వంతెన రక్షణ దిమ్మెలు విరిగిపోవడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెనపై నుంచి వచ్చేటప్పుడు అదుపు తప్పి కాల్వలో పడిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దిమ్మెలకు మరమ్మతులు చేయించి రాకపోకలు సజావుగా సాగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

కార్యకర్తలకు అండగా తెదేపా

పటమట, న్యూస్‌టుడే : తెదేపా అధికారంలోకి వస్తోందంటే దానికి కారణం కార్యకర్తల శ్రమేనని, అటువంటి కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ తెలిపారు. శనివారం అయ్యప్ప నగర్ కిషోర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 8వ డివిజన్‌కి చెందిన కార్యకర్త జై హిందరావును క్రాంతికుమార్ పరామర్శించి వైద్య ఖర్చు నిమిత్తం సొంత డబ్బు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, కొత్తపల్లి రమేష్, మల్లెల రామకృష్ణ, మెరకనపల్లి నాగేశ్వరరావు, బద్దురి వీరారెడ్డి, హయత్ ఖాన్ తదితరులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందన: 4వ డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ గోళ్ల నారాయణ పార్కు ఎదురుగా తాగునీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి సదాశివరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

★ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురు రోడ్డులోని సైడు కాలువల్లో పూడిక తీయడం లేదని, దోమలు విజృంభిస్తున్నాయని స్థానిక నివాసి మురళీకృష్ణ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించి దోమల మందులు చల్లించారు.

★ 5వ డివిజన్ క్రీస్తురాజపురం 5-5-18/80 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రాబర్ట్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

మొక్కల పంపిణీ

భవానీపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా భవానీపురంలో మొక్కలు తెదేపా డివిజన్ అధ్యక్షుడు పి.వెంకటసుబ్బయ్య శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు మొక్కలు అందించడం సంతోషంగా ఉందన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, సుజనామిత్ర సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

పటమట: సాంకేతికత పెరిగే కొద్దీ మోసాలు పెరుగుతున్నాయని.. ప్రతి ఒక్కరూ కనీస జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. శనివారం పటమటలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని, వీటిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. అనంతరం ఆయనను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు సూర్యదేవర పాపారావు, కోశాధికారి వసంతం శివకుమార్, కార్యదర్శి కొల్లిపర రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు ముందే అడ్డుకట్ట

ఒక్కో రౌడీకి ఒక్కో కానిస్టేబుల్
సత్ఫలితాలు ఇస్తున్న పటమట పోలీసుల వ్యూహం

పటమట, రామవరప్పాడు న్యూస్‌టుడే

ఎనికేపాడుకు చెందిన సస్పెక్ట్ షీటర్ బాజీ సామాజిక మాధ్యమాల్లో 'నా గురించి తక్కువ అంచనా వేస్తున్నారు.. గతాన్ని గుర్తు చేసుకోవాలి.. త్వరలో పాత మనిషిని చూస్తారు.. అప్పటి వరకు జాగ్రత్తగా ఉండండి' అంటూ బెదిరింపు ధోరణిలో స్టేటస్ పెట్టాడు. ఆ షీటర్‌పై నిఘాకు కేటాయించిన కానిస్టేబుల్ యార్లగడ్డ నాగారాజు వెంటనే గమనించి అతన్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆ స్టేటస్ ఎవరిని ఉద్దేశించి పెట్టాడో వారిని కూడా స్టేషన్‌కు పిలిపించి సీఐ పవన్ కిషోర్ వారికి కౌన్సెలింగ్ నిర్వహించి బైండోవర్ చేశారు.

☛ పటమటకు చెందిన ఓ రౌడీషీటర్ సామాజిక మాధ్యమాల ద్వారా గంజాయి ఆర్డర్‌ను తీసుకుని సరఫరా చేస్తున్నాడు. విషయాన్ని అతనిపై నిఘాకు కేటాయించిన కానిస్టేబుల్ గుర్తించి సీఐకి తెలపగా ఆయన ఆధారాలతో సహా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

☛ శాంతిభద్రతల పరిరక్షణకు పటమట పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నేరాలకు అలవాటు పడిన రౌడీ, సస్పెక్ట్ షీటర్లపై కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ఒక్కో షీటర్‌కు ఒక్కో కానిస్టేబుల్‌ను కేటాయిస్తూ ప్రత్యేక నిఘా వ్యవస్థను అమల్లోకి తెచ్చారు.

పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో షీటర్ల వివరాలు	
రౌడీ షీటర్లు	39
సస్పెక్ట్ షీటర్లు	85

సామాజిక మాధ్యమాలపై సైతం నిఘా

నిఘా అంటే షీటర్ల కదలికలపై మాత్రమే కాకుండా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై కూడా నిఘా ఉంచారు. దీంతో పాటు షీటర్ల రోజువారీ కార్యకలాపాలు, వారి నివాసాల పరిసర ప్రాంత ప్రజలతో టచ్ ఉంటూ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. షీటర్లకు కేటాయించిన కానిస్టేబుళ్లు ప్రతిరోజు వారి కార్యకలాపాలపై నివేదికలు తయారు చేసి ఎస్‌హెచ్‌వోకు అందజేస్తున్నారు.

☛ నేరాలు జరిగాక తీసుకునే చర్యలకు భిన్నంగా.. నేరం జరగకుండా ముందుగా అదుపు చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విధానం ద్వారా గతంతో పోలిస్తే షీటర్ల నేరాలు గణనీయంగా తగ్గాయి. గంజాయి సరఫరా, ఘర్షణలు తగ్గాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో కూడా భద్రతా భావం పెరుగుతోంది.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

సీపీ రాజశేఖర్ బాబు సూచనల మేరకు శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టాం. ఇలాంటి నిఘా విధానంతో పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ఉపయోగ పడుతుంది. ప్రతి రౌడీ, సస్పెక్ట్ షీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటాం. -వి.పవన్ కిషోర్, పటమట సీఐ

మద్యం కుంభకోణం కేసు నిందితుడు రాజ్ కసిరెడ్డికి వైద్య పరీక్షలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని శనివారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆయన కొద్దిరోజులుగా కాళ్లు, చేతుల జాయింట్ల నొప్పిగా ఉన్నాయని జిల్లా జైలు అధికారులకు తెలిపారు. గతంలోనూ ఇదే సమస్యతో ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. శనివారం రివ్యూ ఉన్నందున ఆయన్ను మళ్లీ తీసుకొచ్చారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, అనంతరం సీటీ స్కాన్ తీశారు. ప్రత్యేక వ్యాధులేమీ లేవని, నొప్పులకు మందులు వాడాలని వైద్యులు సూచించారు. ఆయన్ను తీసుకొచ్చిన సమయంలో ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగి గందరగోళం ఏర్పడింది. 15 నిమిషాల్లో విద్యుత్తు వచ్చింది.

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం 3వ డివిజన్ సీతారామ నగర్‌లో గద్దె రామ్మోహన్ పర్యటించి.. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో చతికిలపడిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు. విద్యుత్తు ఛార్జీల తగ్గింపు, జీఎస్టీలో సంస్కరణల వల్ల నిత్యావసర సరకుల ధరలు తగ్గించి.. పేదలపై ఆర్థిక భారాలను తగ్గించారని పేర్కొన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న చెప్పారు. పార్టీ నాయకులు తాడి బాబూరావు, గద్దె రమేష్, పేరేపి ఈశ్వర్, బండి సాయి కోమలి, గుంజు ఏసు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో పసిడి పతకం

నితీష్ నాగసాయితో కళాశాల జీఎం జీవీ రావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : మొగల్రాజపురంలోని శారద విద్యాసంస్థ విద్యార్థి నితీష్ నాగసాయి జాతీయ కరాటే పోటీల్లో పసిడి పతకం సాధించినట్లు కళాశాల జీఎం జీవీ రావు తెలిపారు. ఈ నెల 2 నుంచి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగిన జాతీయ జూనియర్ (అండర్- 21) కరాటే పోటీల్లో విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడని పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు, ఎండీ వై.శారదాదేవి పసిడి పతకం సాధించిన నాగసాయిని అభినందించారు. కళాశాల సలహాదారు ఈఎస్ఆర్‌కే ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లైట్ పుకెట్ పేరిట వినూత్న ప్రచారం

కృష్ణలంక, న్యూస్‌టుడే : ప్రముఖ వజ్రాల వ్యాపార సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ 'ఫ్లైట్ పుకెట్' పేరిట వినూత్న ప్రచారం చేస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు వెల్లడించారు. ప్రచారంలో భాగంగా గ్లో బై కీర్తిలాల్స్ నుంచి ఆభరణాలను కొనే వినియోగదారులకు కాంటెస్ట్‌లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. కాంటెస్ట్‌లో విజేతలకు అంతర్జాతీయ విహారయాత్రకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి ఆఖరులో కాంటెస్ట్ విజేతల వివరాలను ప్రకటించి.. వారికి అంతర్జాతీయ విహారయాత్రకు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు.

శ్రద్ధాంజలి

శ్రీ దొడ్డపనేని సీతారామయ్య గారు
Director (Retd.)/APSPDCL

శ్రీ దొడ్డపనేని సీతారామయ్య గారు ది.05-01-2026 సోమవారం నాడు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

లిటిల్ బ్రెయిన్స్ విద్యార్థినుల ప్రదర్శన

సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో భోగి మంట వెలిగిస్తున్న ప్రిన్సిపల్ సునీత తదితరులు

నలంద డిగ్రీ కళాశాలలో సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు

అంబరాన్నంటిన... సంక్రాంతి సంబరాలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించారు. చిన్నారులకు పాఠశాల డైరెక్టర్ ఫణిప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపల్ సుధా ప్రవీణ భోగిపండ్లు పోశారు.

★ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కోలాటం, భోగిమంటలు, గంగిరెద్దుల ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణ రావు, కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్, ప్రిన్సిపల్ ఆచంటి సునీత, అకాడమీ సభ్యుడు పర్వతనేని ప్రభాస్ పాల్గొన్నారు.

లబ్బీపేట (విజయవాడ సిటీ) : నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా వస్త్రాలను ధరించి ప్రదర్శించారు. ప్రిన్సిపల్ ఎం.అనూరాధ పాల్గొన్నారు. ఎంజీరోడ్డులోని ఫార్చ్యూన్ మురళీపార్క్ హోటల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

ఫార్చ్యూన్ మురళీపార్క్ హోటల్ ప్రాంగణంలో భోగిమంటలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గాంధీ, క్రాంతిశ్రీ తదితరులు

సృజనాత్మకత వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు

పటమట, న్యూస్‌టుడే : మహిళల్లో మానసిక ఆనందాన్ని పెంపొందించడానికి, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహద పడతాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ అన్నారు. శనివారం పటమటలంకలోని రామాలయం వద్ద సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మకుట శ్రీ గోల్డెన్ డైమండ్స్ సహకారంతో 9వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు యలమంచిలి దేవేంద్ర ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ బహుమతులు అందజేశారు. పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు

వేలం ప్రకటన

IN THE COURT OF THE VI ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.A. No. 605/2016 IN O.S.No.676/2015
Between:
Boddu Venkateswara Rao & another ... Petitioners / Petitioners
AND
Boddu Sambasiva Rao & Others .... Respondents / Defendants

పై నెంబరు ఐ.ఏ.లో పార్టీషన్ నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.04-02-2026న ఉదయం గం.10.30 ని.ల నుండి పై కోర్టులో వేలం వేయబడును. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు. యిస్తిహారు షరతులకు లోబడి సదరు వేలంలో పాల్గొనగలరు.

వేలం వేయు షెడ్యూలు ఆస్తి వివరం

కృష్ణా జిల్లా (ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా) పటమట స.రి. వారి యిలాకా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని విజయవాడ, పటమట, అశోక్‌నగర్, వెంకటప్పయ్య వీధిలో డోర్ నెం.74-2-6, అర్.ఎస్. నెం. 222 లోని చ.గ. 111.3ల విస్తీర్ణంలో ఏసిసి రేకులతో నిర్మించిన 4 రూముల ఇల్లు మరియు ఒక షాపు. విస్తీర్ణం 670 చ.అ.లతో కూడిన నివాస ఇంటికి హద్దులు: తూర్పు: కొల్లి రామచంద్ర రావు గారి బిల్డింగ్, దక్షిణం: లక్ష్మి గారి బిల్డింగ్, పడమర: పంటా కొండారెడ్డి బిల్డింగ్, ఉత్తరం: మునిసిపల్ రోడ్డు.
మార్కెట్ విలువ: రూ.52,81,700/-
ఇ.సి. ప్రకారం ఆస్తిపై ఎటువంటి తనఖాలు లేవు.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వేలం వాయిదా తేది: 04-02-2026
Further Hearing: 18-02-2026
కమ్మిలి వేణుగోపాలస్వామి, పిటీషనర్స్ తరపు న్యాయవాది విజయవాడ. సెల్: 98481 38389

ప్రకటన

నా క్లయింట్ అయిన కానూరు (లేటు) నాగభూషణం గారి కుమారుడు అయిన కానూరు వెంకటేశ్వరరావు పటమటలంక, విజయవాడ వారి సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటు తాతలు అయిన కానూరు కోటయ్య, కానూరు సుబ్బయ్య, కానూరు పున్నయ్య, కానూరు బాపయ్యలకు కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పాత D.No. 252లో పడమర వైపున Ac. 1-00 Cents భూమి ఉన్నది. సదరు భూమిని పంపిణీ చేసుకొనుటకు వీలులేక ఉమ్మడిగా ఉంచుకొనుచూ ది. 15-12-1922న ఒక రిజిస్టర్డ్ పార్టీషన్ దస్తావేజు రిజిస్టర్ చేసుకొని ఉన్నారు. Vide Document No. 88/1923 తరువాత గవర్నమెంట్ వారు రీ సర్వే చేసి పాత D.No. 252ను NTS 125గా మార్పు చేసియున్నారు. దరిమిలా కానూరు సుబ్బయ్య గారికి పిల్లలు లేనందున కానూరు కోటేశ్వరరావు గారిని దత్తత తీసుకుని ఉన్నారు. సదరు సుబ్బయ్య గారు ది. 30-12-1962న ఒక ఫ్యామిలీ సెటిల్‌మెంట్ వ్రాసియున్నారు. సదరు ఫ్యామిలీ సెటిల్‌మెంట్ ద్వారా సుబ్బయ్య గారి ఆస్తిలో సగం కోటేశ్వరరావుకు, మిగిలిన సగం కానూరు నాగభూషణం గారికి కుమారుడైన వెంకటేశ్వరరావుకు చెందులాగా సెటిల్‌మెంట్ వ్రాసియున్నారు. తరువాత ఎవరి ఆస్తులు వారి పిల్లలతో మరియు దత్తత పిల్లలతో పార్టీషన్, గిఫ్ట్ డీడ్‌లు వ్రాసుకునియున్నారు.

నా క్లయింటు కుటుంబ సభ్యులు వారికి సంక్రమించిన ఆస్తిని ది. 24-1-1971న రిజిస్టర్ పార్టీషన్ దస్తావేజు వ్రాసుకోవడం అయినది. Vide Document No. 1108/1971 సదరు పార్టీషన్ ద్వారా నా క్లయింటుకు వారి తండ్రి గారికి NTS 125లో Ac: 0.06 1/4 Cents, Ac. 0.06 1/4 సెంట్లు భూమి వచ్చినది. [illegible] Marg Krishnaaya Hotel [illegible] Hotel owned by Sruthi Builders & Co. (50%) and Bridge Cap Hospitality Pvt. Ltd (50%) (under renovation) [illegible]

ఇట్లు
తాతా మల్లికార్జునరావు
అడ్వకేట్, విజయవాడ. సెల్: 91030 89585
విజయవాడ, తేది: 10-1-2026.

వస్త్ర ప్రదర్శనకు స్పందన

వస్త్రాలను పరిశీలిస్తున్న వినియోగదారులు

పటమట, న్యూస్‌టుడే : ఫ్యాక్టరీల నుంచి నేరుగా తీసుకువచ్చిన బ్రాండెడ్ వస్త్రాలు, షూలు భారీ తగ్గింపుతో విక్రయించడంతో భారతీనగర్‌లోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహిస్తున్న వస్త్ర ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. దాదాపు 80 శాతం డిస్కౌంట్ ఇవ్వడంతో కొనుగోలుదారులు పెద్దఎత్తున ప్రదర్శనకు వచ్చారు. బ్రాండెడ్ షర్టులు రూ.1200 నుంచి.. మహిళల కుర్తాలు రూ.600 నుంచి.. పిల్లలు దుస్తులు రూ.400 నుంచి.. పురుషుల షూలు రూ. 800 నుంచి లభ్యమవుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 13 వరకు ప్రదర్శన కొనసాగుతుందని.. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. 45కు పైగా కౌంటర్లలో 30 వేలకు పైగా వస్త్రాలు ప్రదర్శనకు ఉంచామని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, నగరంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ప్రదర్శన సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

భవానీపురం, న్యూస్‌టుడే: ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి కాపాడుకోవాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవానీపురంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉంటేనే ఎలాంటి పనైనా సక్రమంగా చేయవచ్చని తెలిపారు. కానిస్టేబుళ్లు, అధికారులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ డీపీఈవో ఎస్.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ల సంఘం అధ్యక్షుడు ఎస్.రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడా విధానాన్ని కఠినంగా అమలు పరచాలి'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ కోడ్) ప్రభుత్వం, శాప్ కఠినంగా అమలు పరచాలని ఆంధ్రా కబడ్డీ సంఘ మాజీ కార్యదర్శి కేపీ రావు ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా కబడ్డీ సంఘం ఇప్పటికే పలు గ్రూపులుగా ఉందని, దీనిపై హైకోర్టులో పలు కేసులు నమోదైనట్లు చెప్పారు. వయసు మోసం, మ్యాచ్ ఫిక్సింగ్, జూదం, బెట్టింగ్, మాదక ద్రవ్యాలు వంటి తీవ్ర ఆరోపణలు సంఘంపై ఉన్నాయని వివరించారు. ప్రస్తుత కార్యదర్శి శ్రీకాంత్ నేతృత్వంలోని సంఘం శాప్ నుంచి గుర్తింపు పొందలేదని, అయినా ప్రజల నుంచి పోటీల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2013 నుంచి 2025 వరకు ఆడిట్ వివరాలు శాప్‌కు సమర్పించలేదని, ఇది చట్ట విరుద్ధమన్నారు. గుర్తింపు లేని సంఘాల వివాదాలు పరిష్కారమయ్యే వరకు అటువంటి సంఘాలు నిర్వహించే ఎంపికలు, పోటీల్లో ఎవరూ పాల్గొనకూడదని, గుర్తింపు లేకుండా ఇచ్చే ధ్రువపత్రాలకు విలువ లేదని ఆయన స్పష్టం చేశారు. సంఘాల్లో ఎన్నికలు నిర్వహించి, రాజ్యాంగ సవరణలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రమాదకరం.. పూడ్చకపోతే నష్టం

శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ విష్ణు అపార్టుమెంటు రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మరమ్మతులకు తవ్విన గొయ్యి పూడ్చలేదు. రాత్రి వాహనదారులు పడిపోతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నామని సర్కిల్-3 అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ఇటీవలే సీసీ రోడ్డు నిర్మించారు. కొన్నాళ్లకే తవ్వడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

రహదారిపై మురుగు.. పరుగు

గురునానక్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ తరచూ పొంగుతోంది. మురుగంతా రోడ్డు పైకి చేరుతోంది. దుర్వాసన వెదజల్లుతోంది. పాదచారులు నడవలేకపోతున్నారు. పూడిక తీయిస్తున్నామని అధికారులు చెబుతున్నా.. వ్యర్థాలతో తరచూ పూడుకుపోతోంది. అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

బకాయిలు చెల్లిస్తే కానుకగా భావిస్తాం



సమావేశంలో సీఎంకు పంపే వినతి పత్రాన్ని చూపిస్తున్న అధ్యక్షుడు మండవ సాయి, చిత్రంలో సంఘ నేతలు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సంక్రాంతి పండగకు సీఎం చంద్రబాబు అన్ని వర్గాలకు వరాలు కురిపిస్తున్నారని, తమకు బకాయిలు చెల్లిస్తే అదే కానుకగా భావిస్తామని స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (సబ్కా) ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు మండవ సాయి అన్నారు. లబ్బీపేటలోని కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లేకుండా టెండర్లు ఆహ్వానించడం వల్ల బిల్లు బకాయిలు పెరుగుతున్నాయని తెలిపారు. సబ్కా రాష్ట్ర కోశాధికారి అప్పారావు మాట్లాడుతూ తమకు చెల్లించాల్సిన బకాయిలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.పదివేల కోట్లకు చేరాయని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో రూ. వెయ్యి కోట్లకు పైగా ఉన్నాయని చెప్పారు. అప్పులు చేసి.. పనులు చేశామని, వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సీఎం బకాయిలు త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ఉమ్మడి కృష్ణా గౌరవాధ్యక్షుడు కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి లింగం రవికిరణ్, కోశాధికారి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు. బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సీఎంకి పంపే వినతి పత్రాన్ని వారు మీడియాకు చూపించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
యస్‌యంఇ సెంటర్ (05017), యస్‌బిఐ ఎ.పి. సూర్యారావుపేట, ప్రకాశం రోడ్, విజయవాడ-520002, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

Appendix – IV –A
[See Provision to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.12-02-2026

[illegible]

రిజర్వు ధర: రూ.20.84,000/- ధరావత్తు: రూ.2.08,400/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేది & సమయం: 12-02-2026 ఉ॥ గం 11.00 ల నుండి సా॥ గం 05.00 ల వరకు

[illegible]

ప్రదేశం: విజయవాడ
తేది : 09-01-2026
సం/- అధీకృత అధికారి భారతీయ స్టేట్ బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

అమ్మవారి సేవలో ఉత్సవ కమిటీ ఛైర్మన్

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగుల మండపంలో ఉన్న శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ తల్లి పరివార దేవతలను శనివారం రంగుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ చుంచు రమేష్, సభ్యులు గజ్జి పెద్ద ఆంజనేయులు, కృష్ణమోహన్ దర్శించుకున్నారు. చుంచు రమేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచనలతో రంగుల ఉత్సవాన్ని రోజూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

దాసాంజనేయస్వామికి పంచామృతాభిషేకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : కె.కంద్రిక దాసాంజనేయస్వామికి శనివారం ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పంచామృతాభిషేకం నిర్వహించారు. నందిగామ రామాలయం, పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ధనుర్మాస వేడుకలు పురస్కరించుకుని మహిళలు తిరుప్పావై పాశురాలను పారాయణం చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

పుష్పాలంకరణలో కె.కంద్రిక స్వామి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

మునగచర్ల (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే : నందిగామ మండలం మునగచర్లలో 12న ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్లను శనివారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, వీబీ-జీ రామ్‌జీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము పరిశీలించారు. వీబీ- జీ రామ్‌జీ నిధులు రూ.10 లక్షలతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న సామూహిక పశువుల వసతి గృహాన్ని ఆయన ప్రారంభిస్తారు. షెడ్ ప్రారంభోత్సవం, బహిరంగ సభకు అవసరమైన స్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, ఏసీపీ ఏబీజీ తిలక్‌తో కలిసి పరిశీలించారు. విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన అయిదెకరాల స్థలంలో సభావేదిక, వాహనాల పార్కింగ్‌కు స్థల పరిశీలన చేశారు. తహసీల్దార్ ఎన్.సురేష్‌బాబు, ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు, ఉపాధి హామీ ఏపీడీ బీఎల్ లక్ష్మీకుమారి, సర్పంచి పంగులూరి నరసింహయ్య, పాల కేంద్రం అధ్యక్షుడు కొల్లూరు నాగేశ్వరరావు పారిశుద్ధ్యం, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏఎంసీల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు, ఎన్నెస్పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి యనగాల నూకానమ్మ, కూటమి నాయకులు మనబోతుల శ్రీరామ, వీరంకి వీరాస్వామి, ఏచూరి రాము, రాటకొండ చంద్రశేఖర్, శ్రీనివాసాచారి, మన్నెం శ్రీనివాసరావు, భాజపా నాయకులు తొర్లికొండ సీతారామయ్య, కామేశ్వరరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పోరుగంటి నరసింహారావు, జనసేన నాయకులు తానూరి సుధాకర్, సురేష్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య, రమాదేవి

నందిగామ గ్రామీణం : ఆర్డీవో కె.బాలకృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాదరావు సభ ఏర్పాటుకు స్థలాన్ని శుభ్రం చేయించారు. సభా వేదిక ప్రాంగణంలో రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు. పలు పాఠశాలల విద్యార్థులతో సంక్రాంతి సందడి ఉట్టిపడేలా స్టాళ్ల ఏర్పాటు, సంబరాలు నిర్వహించడానికి అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఏసీపీ తిలక్, సీఐ వైవీఎల్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు భద్రత పరమైన చర్యలు చేపట్టారు.

చెంతనే నీరు.. తడవదే పైరు

పంట కాపాడుకోవటానికి అన్నదాతల ఇక్కట్లు

చందర్లపాడు, న్యూస్‌టుడే

చెంతనే నీరున్నా సకాలంలో తడులకు అందక పైర్లను కాపాడుకోవటానికి అన్నదాతలు ఇక్కట్లు పడుతున్నారు. కృష్ణానదిలో నీటి ప్రవాహం తగ్గి నీరు అడుగంటాయి. కొడవటికల్లు సమీపంలోని కృష్ణానది ఒడ్డున ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకానికి నీరందని పరిస్థితి. దీంతో చేతికొచ్చిన పంటను దక్కించుకోవటానికి రైతులు నదిలో సప్లయి ఛానల్ తీయించుకుంటున్నారు. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం వైపు ప్రవహిస్తున్న నీటి పాయ నుంచి ఎత్తిపోతల పథకం బావి వరకు దాదాపు మూడు కిలోమీటర్ల పొడవున నదిలో సప్లయి ఛానల్ తీయించే పనులు చేపట్టారు.

కృష్ణానదిలో తీస్తున్న సప్లయి ఛానల్

★ ఆయకట్టు పరిధిలోని మిర్చి కోత కొచ్చింది. రెండో కాపు పూత, పిందె దశలో ఉంది. పత్తిని తొలగించిన రైతుల మొక్కజొన్న సాగు చేశారు. వర్షాలు లేకపోవటంతో పంటలు బెట్టకొచ్చాయి. నీటి తడుల కోసం ఆయకట్టు రైతులు ఎదురు చూస్తున్నారు. సకాలంలో పంటకు నీటి తడులు అందించకపోతే పెట్టిన పెట్టుబడి వృథాగా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో నీరు తగ్గిన సమయంలో డెల్టాకు నీరందించటానికి పులిచింతల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తారు.

★ ప్రస్తుతం డెల్టాకు విడుదల చేయటానికి ప్రకాశం బ్యారేజీలో నీరు నిల్వ ఉండటంతో పులిచింతల నుంచి విడుదల చేయటం లేదు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా డిసెంబరులో ఐడీసీ ఏండీ, నీటి పారుదల శాఖాధికారులు మండలంలో పర్యటించి ఎత్తిపోతల పథకాలను పరిశీలించి తాత్కాలికంగా పులిచింతల నుంచి నీటిని విడుదల చేశారు. మళ్లీ నీరు నిలిపివేయటంతో నదిలో పూర్తిగా నీరు తగ్గి పథకాలకు నీరందని పరిస్థితి నెలకొంది. సప్లయి ఛానల్ తీయించుకోవటం రైతులకు ఆర్థిక భారంగా మారింది. వరద వస్తే ఛానల్ పూడుతుందని అంటున్నారు. పులిచింతల నుంచి నీటిని దిగువకు విడుదల చేయించాలని కోరుతున్నారు.

విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా తయారవ్వాలి

మాట్లాడుతున్న డీసీపీ సరిత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చేగు విద్యాలయంలో వార్షికోత్సవ కార్యక్రమం 2వ రోజు శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. డీసీపీ సరిత, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య డీవైఈవో శ్యామ్‌సుందర్, సీఐ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డీసీపీ సరిత మాట్లాడుతూ.. విలువలు లేని, గౌరవం నేర్పని, పెద్దల పట్ల మర్యాద పెంపొందించని విద్య సమాజానికి ఉపయోగపడదని తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి అది తమకే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించాలన్నారు. ప్రతి విషయాన్ని తల్లిదండ్రులు సున్నితంగా, ప్రేమతో పిల్లలకు చెప్పినప్పుడే వారి ప్రవర్తనలో సానుకూల మార్పు వస్తుందన్నారు. చేగు విద్యాలయ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీటి వృథా.. పట్టించుకోరా

తాగునీటి వృథా అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. స్థానిక సెంట్రల్ బ్యాంకు పక్క వీధిలో ఉన్న కుళాయిలకు ట్యాపులు లేక నీరు వృథాగా పోతోంది. పైపు లైను కింది ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ నీరు మురుగు కలసి రోజుల తరబడి నిల్వ ఉంటోంది. ఇప్పటికైనా అధికారులు కుళాయిలకు ట్యాపులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. -కంచికచర్ల, న్యూస్‌టుడే

పల్లె పండగ 2.0తో మారనున్న డొంకరోడ్ల రూపురేఖలు

మాగల్లులో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : పల్లె పండగ- 2.0తో డొంకరోడ్ల రూపురేఖలు మారతాయని జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరాంతాతయ్య పేర్కొన్నారు. శనివారం మాగల్లు- రుద్రవరం డొంక రోడ్డు వద్ద ఏటిపట్టు గ్రామాల్లో రూ.68 లక్షలతో ఆరు డొంక రోడ్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీబీ-జీ రామ్‌జీ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు పడుతున్నాయని అన్నారు. ఈ పథకంతో కూలీలకు పనులు కల్పిస్తారని, రహదారుల అభివృద్ధి జరిగి.. రైతుల ఇబ్బందులు తీరతాయని చెప్పారు. గొల్లమూడి, రుద్రవరం, మాగల్లు, కొండూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డలో డొంకరోడ్లను అభివృద్ధి చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మాగల్లు సొసైటీ అధ్యక్షుడు సూరంపల్లి అప్పారావు, పంచాయతీరాజ్ డీఈఈ రమేష్, తెదేపా నాయకులు చెరుకూరు హైమారావు, ఉప్పుకొండూరు గురుప్రసాద్, కొండ్రగుంట వెంకటేశ్వరరావు, కొంకపాక వెంకటనర్సయ్య, చెరుకుమల్లి శేషగిరిరావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, కొర్రపాటి ముక్కంటయ్య, కోవెలమూడి వెంకటేశ్వరరావు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకురాలు మణిచందన పాల్గొన్నారు.

హోరెత్తిన సంక్రాంతి సంబరాలు

కంచికచర్ల, న్యూస్‌టుడే : సరదాల సంక్రాంతి సంబరాల వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. కంచికచర్ల శివారు మిక్, పరిటాల శివారు అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు శనివారం కనుల పండువగా నిర్వహించారు. డూడూ బసవన్నల ఆటలు, రంగు రంగుల రంగవల్లుల పోటీలు, కోలాట ప్రదర్శనలు, పాల పొంగళ్లు, పతంగుల ఆటలతో విద్యార్థులు సందడి చేశారు. వివిధ స్కిట్లతో విద్యార్థులు అలరించారు. సంబరాల్లో ఆయా కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం : పట్టణంలోని వెంకటరమణ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి, భోగి మంటలు వేశారు. విద్యార్థులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా రంగవల్లులు వేశారు. పాఠశాల ప్రెసిడెంట్ రంగనాయకి, ప్రిన్సిపల్ లక్ష్మి విద్యార్థులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు.

◆ **నేడు వేడుక :** పట్టణంలోని పెద్ద రామాలయంలో ఆదివారం సంక్రాంతి సందర్భంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ వారు తెలిపారు. 10 ఏళ్లలోపు బాలికలకు సామూహిక శ్రీలక్ష్మీనారాయణ పూజ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి దేవస్థానానికి రావాలని కోరారు.

పెనుగంచిప్రోలు : మండలంలోని శనగపాడు అంగన్‌వాడీ కేంద్రం వద్ద సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సత్యవతి, ఏసీడీపీవో సరళ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది వేడుకలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, కార్యకర్త సీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో..

పెనుగంచిప్రోలులో చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది..

వెంకటరమణ పాఠశాలలో నృత్యాలు

మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

చిరుజల్లులు.. అన్నదాతల్లో ఆందోళన

నందిగామ, న్యూస్‌టుడే : నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావం వల్ల శనివారం రాత్రి నందిగామ ప్రాంతంలో జల్లులు పడ్డాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై చల్లని వాతావరణం నెలకొంది. సాయంత్రానికి మబ్బులు చేసి చిరు వర్షం పడుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం, మొక్కజొన్నలు తడిసిపోతాయని రైతులు ఉరుకులు పెట్టారు. పంట మొత్తాన్ని కుప్ప చేసి వర్షానికి తడవకుండా వాటిపై పట్టాలు కప్పారు. పంట చేతికి వచ్చిన సమయంలో వర్షాలు వల్ల దెబ్బతింటుందని వాపోతున్నారు.

ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు అవసరం

పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య, జనసేన ఇన్‌ఛార్జి రమాదేవి

నందిగామ, న్యూస్‌టుడే : ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవాటు చేసుకునేందుకు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. నందిగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివంగత తంగిరాల ప్రభాకరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంబళ్లపల్లి రమాదేవితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించటం వల్ల క్రీడాకారులు మరింత నైపుణ్యంతో పైకి వస్తారని చెప్పారు. క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతిగా రూ.50,116 అందజేస్తానని సౌమ్య ప్రకటించారు. ద్వితీయ బహుమతి మార్కెట్ యార్డు ఛైర్మన్ల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి సత్య నారాయణ బాబు రూ.30,116, మూడో బహుమతిగా మండవ పిచ్చయ్య రూ.20,116 ఇవ్వనున్నట్లు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దారుల వెంట వాహనాల బారులు

కీసర స్వర్ణ టోల్ ప్లాజా వద్ద ఇలా..

కీసర (కంచికచర్ల), న్యూస్‌టుడే : తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతికి వచ్చే వాహనాలతో దారులు చీమల బారులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ వంటి ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో కీసర స్వర్ణ టోల్ ప్లాజా వద్ద సందడి నెలకొంది. శనివారం ఉదయం నుంచి సాయంత్రానికి 15 వేలకు పైగా వాహనాలు విజయవాడ వైపు టోల్ గేటు దాటినట్లు టోల్ ప్లాజా అధికారులు తెలిపారు. ఈ సంఖ్య రాత్రికి మరింత పెరిగే అవకాశముంది. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు అధికారులు ఏర్పాట్లు చేశారు. టోల్ ప్లాజా వద్ద వాహనాలను వేగంగా పంపేందుకు అదనపు ఏర్పాట్లు చేశారు. నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్ ఆధ్వర్యంలో ఎస్సై పి.విశ్వనాథ్ టోల్ ప్లాజా వద్ద పరిస్థితి సమీక్షిస్తూ వాహనదారులకు అసౌకర్యం కలగకుండా పర్యవేక్షిస్తున్నారు.

ఎన్నాళ్లకు కలుసుకున్నాం మిత్రమా..!

పూర్వ విద్యార్థుల బృంద చిత్రం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వభారతి విద్యాసంస్థల్లో 1995-97లో ఇంటర్ చదివిన విద్యార్థులు శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరై ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం మళ్లీ కలుసుకున్న మిత్రులు రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యుత్తు తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

గండేపల్లి (కంచికచర్ల), న్యూస్‌టుడే : గండేపల్లిలో శనివారం ట్రాక్టర్‌లో తరలిస్తున్న వరిగడ్డికి విద్యుత్తు తీగలు తగలడంతో గడ్డి కాలిపోయింది. చందర్లపాడు మండలం బెల్లంకొండ వారి పాలెం నుంచి వీరులపాడు మండలం జమ్మవరానికి వరి గడ్డిని ట్రాక్టర్‌లో తరలిస్తున్న క్రమంలో గండేపల్లి వద్ద విద్యుత్తు తీగలు తగిలి మంటలు రేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ ట్రాలీని వదిలిపెట్టి ట్రాక్టర్‌ను పక్కకు తీసుకెళ్లాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక శాఖ సిబ్బంది మంటలు అదుపు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

14న తిరువూరులో వాలీబాల్ పోటీలు

తిరువూరు, : తిరువూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో 14న మండల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీఐ గిరిబాబు శనివారం తెలిపారు. పాల్గొనే వారు స్థానికులై ఉండాలని చెప్పారు.

ఆడుతూ.. పాడుతూ.. నేర్చుకుంటూ

• నూతన కిట్లతో బోధన • 1, 2 తరగతుల పిల్లలకు అభ్యాసం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

సమగ్ర శిక్షా ద్వారా ప్రాథమిక పాఠశాలలకు జాదూపితారా కిట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక తరగతులకు బోధనకు ఉపాధ్యాయులు వీటిని ఉపయోగిస్తారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు ఆహ్లాదకరంగా ఈకిట్ల ద్వారా బోధన సాగుతోంది.

◆ జిల్లాలో 284 ఎంపీపీ పాఠశాలలకు ఈ కిట్లు పంపిణీ చేశారు. ఒక్కో కిట్‌లో పూసల చట్రం, బాల్, ఢమరుకం, అక్షరాల గోడ, కోన్‌లు, రింగులు, మెడిసిన్ బాల్, టెన్నికాయిట్, త్రోబాల్, వివిధ రకాల ఆట పరికరాలు, బోధనోపకరణాలు ఉంటాయి. ఒక్కో కిట్ రూ.16 వేలు వెచ్చించి సమగ్ర శిక్షా ద్వారా ఇచ్చారు. ఒకటి, రెండు తరగతుల్లో అభ్యసన పునాది దృఢంగా ఉండేలా సమగ్ర శిక్ష అధికారులు ఈ కిట్ల ద్వారా బోధనకు శ్రీకారం చుట్టారు. ఒకటి, రెండు తరగతులు బోధించే ఎస్జీటీలకు జూన్, జులై మాసాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. నందిగామ మండలంలో 23 మోడల్ ప్రైమరీ పాఠశాలలకు ఈ కిట్లు ఇచ్చారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరికల్ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచడానికి ఇది దోహదపడుతుంది.

◆ మాగల్లు ఎంపీపీ (మెయిన్) తదితర పాఠశాలల్లో ఎస్జీటీలు జాదూ పితార కిట్లతో ఆకట్టుకునేలా పిల్లలకు బోధిస్తున్నారు. విద్యార్థులు కేరింతలతో బోధన వైవిధ్యంగా నేర్చుకుంటున్నారు. విద్యార్థుల్లో చదువంటే భయం పోయేలా ఈ కిట్లను ఉపయోగిస్తున్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విజయవంతానికి ఇవి దోహదపడుతున్నాయి.

మాగల్లులో జాదూ పితార కిట్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయిని

ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుకు..

అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుకు కిట్లు ఇచ్చారు. అభ్యసనా పునాది బలంగా ఉండేలా ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చారు. దీనివల్ల విద్యార్థులు చదవడం, రాయడం, అంకెలు రాయడం సులువుగా నేర్చుకుంటారు. ఈ కిట్లతో ఒకటి, రెండు తరగతులకు ఎస్జీటీలు బోధించాలి. వీటి ద్వారా విద్యార్థుల్లో అభ్యసనా నైపుణ్యాలు మెరుగు పడతాయి.

- అశోక్, ఏఎంవో, సమగ్ర శిక్షా

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ బుస్సా సురేష్, కరస్పాండెంట్ సరిత ఆధ్వర్యంలో శనివారం కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. వాగ్దేవి కళాశాల వార్షికోత్సవానికి హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. పేదరికాన్ని ఎప్పుడూ అడ్డంకిగా భావించొద్దని విద్యార్థులకు సూచించారు. 2024-25 ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థిని శ్రీరమ్యకు రూ.10 వేల నగదు బహుమతి అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కౌన్సిలర్ రామలక్ష్మి, చుంచు రమేష్, కృష్ణమోహన్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కళాశాల యాజమాన్యం

గర్వపడేలా రాజధాని నిర్మాణం

గొల్లపూడి, న్యూస్‌టుడే : అమరావతికి చట్టబద్ధత వస్తుందనే భయంతో జగన్ ఇష్టం వచ్చినట్లు విషం చిమ్ముతున్నారని, ఈ కుట్రలు ఫలించవని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి మాట్లాడే దమ్ము, ధైర్యం వైకాపా నాయకులకు లేదని చెప్పారు. ప్రజల ఆకాంక్షలతో, రాజ్యాంగ బద్ధంగా నిర్మితమవుతున్న ప్రజా రాజధానిపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

బాలురకు వాహనాలు ఇస్తే పెద్దలే శిక్షార్హులు

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎం.వి.ఎన్.రాజు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మైనర్లకు వాహనాలు నడిపేందుకు ఇస్తే పెద్దలే శిక్షార్హులని జగ్గయ్యపేట రవాణాశాఖ అధికారి ఎం.వి.ఎన్. రాజు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చిల్లకల్లులో శనివారం ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకుండా డ్రైవింగ్ చేయడంతోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఆటో నడిపేవారు తప్పనిసరిగా ఖాకీ చొక్కా వేసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష తులసీపూజ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసీపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో లక్ష తులసీ ఆకులతో, పూలతో పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని.. పూజలు నిర్వహించారు.

నందిగామ వాసవి క్లబ్
ప్రమాణస్వీకారోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పబ్బతి రాజేష్
అధ్యక్షులు, వాసవి క్లబ్, నందిగామ
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, మిత్రుడు
శ్రీ పబ్బతి రాజేష్ గారు
నందిగామ వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
పులవర్తి కోటేశ్వరరావు (పెదకోటి) నందిగామ
మారం విశ్వేశ్వరరావు శ్రీ బాలాజీ జనరల్ స్టోర్స్, రైతుపేట, నందిగామ
పబ్బతి రమేష్ వెంకటసాయి ట్రేడర్స్, నందిగామ
జమ్ముల సురేష్ నందిగామ
ఆత్మకూరు శ్రీనివాస్ సాయిశ్రీ ఫ్యాన్సీ & కంగన్ హాల్
అవర వెంకటకృష్ణయ్య నాగ ధన్యశ్రీ కిరాణా & జనరల్ స్టోర్స్, పెద్దాపురం
సముద్రాల కిషోర్, S/o. అప్పారావు సముద్రాల అప్పారావు గారి కిరాణా స్టోర్స్
కడియాల చంద్రశేఖరరావు చెరువుకొమ్ముపాలెం
అన్నె నాగేంద్రకుమార్ నందిగామ

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

✦ చిట్టినగర్ రైల్వేయార్డు మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? సామారంగం చౌకీ రామాలయం ఎదురు వీధిలో మురుగు కాలువలో పూడిక తీయక దుర్వాసన వస్తోంది. - **రమేష్, స్థానికుడు** ✔ పూడిక తీయిస్తాం. - **యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి** ? భవానీపురం మసీదు సెంటర్ వద్ద పూడిక తీయడం లేదు. - **రజనీ, స్థానికురాలు** ✔ చర్యలు తీసుకుంటాం. - **బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి**

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

కాపులకు రక్షణ చట్టం అమలు చేయండి

విజయవాడ (గాంధీనగర్): బీసీల మాదిరిగా కాపులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కాపు ఐకాస రాష్ట్ర ఛైర్మన్ రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యానికి ముందు కాపులు బీసీలుగానే ఉన్నారని అనంతరం రాజకీయ కుట్రలో భాగంగా బీసీ జాబితా నుంచి తొలగించారని విమర్శించారు.

వర్షం ముంపులో రహదారులు

చిట్టినగర్, న్యూస్‌టుడే

వర్షం పడిందంటే చాలు పశ్చిమ నియోజకవర్గంలోని పలు రహదార్లు, వీధులు తటాకాలను తలపిస్తాయి. రోడ్లపై మోకాళ్ల లోతు నీరు ప్రవహిస్తూ పిల్ల కాలువలను తలపిస్తున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేదని ప్రజలు వాపోతున్నారు.

◆ కొండ ప్రాంతాల్లో పడిన వర్షపు నీరు దిగువ భాగంలోని కాలువల్లోకి చేరి పొంగి మురుగు నీరంతా వర్షం నీటితో కలిసి రోడ్ల మీదకు వస్తాయి. ఆ నీటిలోనే పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. లోతట్టుగా ఉన్న రోడ్ల ఎత్తు పెంచకపోవడం, కాలువలు విస్తరించకపోవడంతో ఈ పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు.

తటాకంలా మారిందిలా...

ఎక్కడెక్కడంటే..

గొల్లపాలెంగట్టు, జడా పాపయ్యవీధి, రాఘవరెడ్డివీధి, చిట్టినగర్ పెట్రోలు బంకు ఎదురువీధి, పెనమాక దేవదాసువీధి, శ్రీనివాసరావువీధి, మహంతిపురం, కలరా ఆసుపత్రి సెంటర్ సమీపంలో లలితా బార్ ప్రాంతం, లేబరుకాలనీ, హెచ్‌బీకాలనీ, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు

మాగోడు ఆలకించండి

వర్షం కురిస్తే ఏ వీధికి వెళ్లినా వాన నీరే కనిపిస్తుంది. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు సైతం ఆ నీటిలోనే రాకపోకలు సాగించాలి. ఎవరు గెలిచినా మా సమస్యలు మాత్రం తీరడం లేదు. ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నాం. - **వి.వెంకటరమణ, గొల్లపాలెంగట్టు**

అధికారులు దృష్టి పెట్టాలి

గొల్లపాలెంగట్టు ప్రధాన రహదారిలో చిన్న పాటి వర్షం వస్తే మోకాళ్ల లోతు నీరు నిలుస్తుంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇళ్లల్లోకి సైతం నీరు చేరుతుంది. బకెట్లతో తోడుకోవాల్సిన దుస్థితి. వర్షాకాలంలో చాలా అవస్థలు పడుతున్నాం. పాలకులు, అధికారులు దృష్టి సారించాలి. - **జి.లక్ష్మి, గృహిణి**

◆ ఈ విషయమై సర్కిల్-1 ఈఈ శ్రీనివాసరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని చోట్ల రోడ్లు, కాలువలు నిర్మాణం చేసి ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే డీపీఆర్ సిద్ధం చేశామని పేర్కొన్నారు. వర్షాకాలం లోపు పనులు చేపడతామన్నారు.

సోమనాథ్ స్వాభిమన్‌పర్వ్ గొప్ప సంకల్పం

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీ చేపడుతున్న 'స్వాభిమన్‌పర్వ్'ను ఆదివారం ప్రారంభిస్తున్నారని ఇది ఒక గొప్ప సంకల్ప కార్యక్రమంగా మారబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమనాథ్ స్వాభిమన్ పర్వ్‌లో భాగంగా శనివారం విజయవాడ సత్యనారాయణపురంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార మంత్రం జపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ ఈ దేశంలో సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగిందని.. ఇది సనాతన ధర్మంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో ఓంకార నాథం పలకడం జరిగిందన్నారు. యావత్ ప్రపంచాన్ని మొత్తం శివయ్య కాపాడుతున్నారని దుష్ట ఆలోచనతో సోమనాథ్ ఆలయంపై మహ్మద్ ఘోరీ, గజనీ యాత్ర జరిగిందని గుర్తు చేశారు. ఈ ఘటన జరిగిన వెయ్యేళ్లు పూర్తయిందన్నారు. శివలింగాన్ని ముక్కలు చేసిన వారికి పరాజయం ఎదురైందన్నారు. గజనీ 10 సార్లు దేవాలయాన్ని విరగ్గొట్టి పూజారిని చంపారని గుర్తు చేశారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని తలపెట్టగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ నిర్మాణంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఉపాధ్యక్షుడు గార్లపాటి సీతారామాంజనేయ చౌదరి, దయాకరరెడ్డి, షేక్ బాజి, పనతాల సురేష్, బొడ్డు నాగలక్ష్మి, కర్రి నాగలక్ష్మి, తోట కృష్ణభగవాన్, టి.కృష్ణచైతన్య, ఎం.సుబ్బయ్య, దిలీప్, శివలలిత తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఈగల్ బృందం ఎస్సై నాగార్జున

చిట్టినగర్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని ఈగల్ బృందం ఎస్సై దాసరి నాగార్జున సూచించారు. చిట్టినగర్ సమీపంలోని బంగారయ్యకొట్టు సెంటర్‌లోని సెయింట్ థామస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఎన్టీఆర్ జిల్లా ఈగల్ బృందం, ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వాటి అనర్థాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ, జై జవాన్ క్లబ్ విద్యార్థులకు రిలీవ్ హంగర్ పేరుతో తినుబండారాలు పంపిణీ చేశారు. పాఠశాల కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జై జవాన్ క్లబ్ అధ్యక్షుడు నరసింహారావు, కార్యదర్శి యోహాన్, కోశాధికారి గుప్తా, పాఠశాల ప్రిన్సిపల్ రాజు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

శిబిరం ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

భవానీపురం: ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి కాపాడుకోవాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవానీపురంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉంటేనే ఎలాంటి పనైనా సక్రమంగా చేయవచ్చని తెలిపారు. కానిస్టేబుళ్లు, అధికారులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ డీపీఈవో ఎస్.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ల సంఘం అధ్యక్షుడు ఎస్.రవికిశోర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

భవానీపురం: స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా భవానీపురంలో తెదేపా డివిజన్ అధ్యక్షుడు పి.వెంకటసుబ్బయ్య శనివారం మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు మొక్కలు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, సుజనామిత్ర సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న వెంకటసుబ్బయ్య

ఆకట్టుకున్న 'నవ్వుల విందు'

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: 36వ విజయవాడ పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం మొదటి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై 'నవ్వుల విందు' అలరించింది. పోలవరం సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆకాశవాణి విజయవాడ కేంద్రం పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి సమర్పణ చేశారు. డా.కావూరి సత్యవతి 'అబ్బాయి చదువు అంతా భారం' కథానికతో మధ్యతరగతి కష్టాలను హాస్యంగా ఆవిష్కరించారు. మాజేటి సుమలత 'వీలైతే ఊరుకుంటా జాగ్రత్త' ద్వారా సమాజంలోని అనుభవాలను నవ్వుతో పంచుకున్నారు. రవి కృష్ణకుమారి 'కంప్యూటర్ కోడలు-ఆన్‌లైన్ అత్తగారు', గల్ఫ్‌కెలి ఆధునిక కుటుంబ అనుభవాలను హాస్యంగా వివరించారు. కురెళ్ల హనుమశాస్త్రి 'సోమర్లకు వందనం' కథానికలో సోమరితనంపై వ్యంగ్యాన్ని చొప్పించగా.. గోవిందురాజు మాధవి కథ 'వంట లొచ్చిన వారిదే రాజ్యం'ను వాడవల్లి కృష్ణకుమారి వాచించి శ్రోతలను నవ్వించారు.

జగన్మాత సేవలో శ్రీశైల జగద్గురు పీఠాధిపతి

అనుగ్రహభాషణం చేస్తున్న పీఠాధిపతి శివాచార్య మహాస్వామి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్న సిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు, వేదపండితులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు అనుగ్రహభాషణం చేశారు. దేవస్థానం తరఫున ఈవో శీనా నాయక్ మహాస్వామికి అమ్మవారి చిత్రపటం, అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు షణ్ముఖశాస్త్రి, వేదపండితులు శంకరశాండిల్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి పలువురు విరాళం

దాతలు నాగవెంకట దుర్గానవీన్, రామ్‌ప్రకాష్, భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్, వేదపండితులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ.4,11,551 విరాళాన్ని శనివారం అందజేశారు. కృష్ణాజిల్లా ముడినేపల్లికి చెందిన కిల్ల నాగ వెంకట దుర్గానవీన్ రూ.2,11,450, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన భావన భాగ్యలక్ష్మి రూ.1,00,101, విజయవాడ కానూరుకు చెందిన కొల్లూరి రామ్‌ప్రకాష్ రూ.లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్, వేదపండితులు విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సహకారం అవసరమని 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి అన్నారు. పార్వతీనగర్ వీధిలో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తున్నారని చెప్పారు. సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టినప్పుడు స్థానికులకు కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. శాశ్వత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సిమెంట్ రోడ్డు నిర్మాణం కాపాడుకుంటే మరో 20 ఏళ్ల రోడ్డు కోసం ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో ఏఈ బ్రహ్మానందరెడ్డి, డీఈ రమేష్, స్థానిక తెదేపా నాయకులు మైలవరపు దుర్గారావు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి, ఏఈ జనార్ధన్ తదితరులు

బకాయిలు చెల్లిస్తే కానుకగా భావిస్తాం

విజయవాడ సిటీ: సంక్రాంతి పండగకు సీఎం చంద్రబాబు అన్ని వర్గాలకు వరాలు కురిపిస్తున్నారని, తమకు బకాయిలు చెల్లిస్తే అదే కానుకగా భావిస్తామని స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (సబ్కా) ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు మండవ సాయి అన్నారు. లబ్బీపేటలోని కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లేకుండా టెండర్లు ఆహ్వానించడం వల్ల బిల్లు బకాయిలు పెరుగుతున్నాయని తెలిపారు. సబ్కా రాష్ట్ర కోశాధికారి అప్పారావు మాట్లాడుతూ తమకు చెల్లించాల్సిన బకాయిలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.పదివేల కోట్లకు చేరాయని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో రూ.వెయ్యి కోట్లకు పైగా ఉన్నాయని చెప్పారు. అప్పులు చేసి.. పనులు చేశామని, వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సీఎం బకాయిలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్రాంతి రైళ్లన్నీ ఫుల్.. భారీగా వెయిటింగ్ లిస్ట్

విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు నిరాశ తప్పడం లేదు. దాదాపు అన్ని రైళ్లలో బెర్తులు ఫుల్ అయ్యాయి. ప్రయాణికులు నిరాశగా బుకింగ్ కౌంటర్ల నుంచి వెనుదిరుగుతున్నారు. ఇప్పటికే విజయవాడ మీదగా 150కిపైగా ప్రత్యేక రైళ్లు నడిపిన రైల్వే శాఖ రద్దీకి అనుగుణంగా మరిన్ని రైళ్లను నడిపేందుకు యోచిస్తోంది.

రాష్ట్రంలో సంక్రాంతి పండగ సంబరాలు అంబరాన్ని అంటడంతో ఈ వేడుకల్లో పాల్గొనేందుకు అన్ని ప్రాంతాల నుంచి ప్రయాణికులు క్యూ కడుతున్నారు. ❖ సొంతూరులో పండగను జరుపుకొనేందుకు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో విజయవాడకు వస్తున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ ఏడాది భారీగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు.

❖ ఆయా రైళ్లకు బుకింగ్ ప్రారంభించిన నిముషాల వ్యవధిలోనే బెర్తులు ఫుల్ అయి భారీగా వెయిటింగ్ లిస్టుకు చేరుకున్నాయి. చాలా రైళ్లలో బెర్తులు నిండి నోరూమ్‌లు దర్శనమిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సంక్రాంతి పండగకు రద్దీ రెట్టింపు అయ్యింది. దాదాపు అన్ని ప్రధాన మార్గాల్లో రైళ్లలో బెర్తులు నిండుకోవడంతో ప్రయాణికులు...

❖ ముఖ్యంగా విజయవాడ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం మార్గాల్లో విపరీతమైన డిమాండ్ ఏర్పడగా తరువాత బెంగళూరు మార్గంలో రద్దీ ఉంది.

❖ ఉత్తరాంధ్ర నుంచి రాజధాని పనుల నిమిత్తం వచ్చిన కార్మికులు వెళ్తుండడంతో ఆ మార్గంలో రెండు నెలలకు ముందుగానే రిజర్వేషన్ బెర్తు ఫుల్ అయ్యాయి.

❖ అన్ని రైళ్లలో బెర్తులు నిండిపోవడంతో ప్రయాణికులు తత్కాల్ టికెట్లపైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని రైళ్లలో రిజర్వేషన్ టికెట్లు పూర్తయ్యాయి. వెయిటింగ్ లిస్టు 300 దాటింది. డిమాండ్ ఎక్కువగా ఉన్న హైదరాబాద్‌కు మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కిరణ్, వెంకటేశ్వరరావు తదితరులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సూచన మేరకు పాతబస్తీ గణపతిరావు రోడ్డులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ నగరాల సామాజికవర్గం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 59 అర్జీలు స్వీకరించగా, అందులో డ్రెయినేజీ సమస్యలు, నూతన్ ఫించన్ల మంజూరు అంశాలే అధికంగా ఉన్నాయని నాయకులు తెలిపారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ధనేకుల వెంకటసుబ్బారావు, షేక్.ఆషా, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

అల.. ఆహ్లాద తీరంలో..

కార్యక్రమాలు తిలకించేందుకు వస్తున్న విద్యార్థులు

భవానీపురం, న్యూస్‌టుడే

ఆవకాయ్ అమరావతి కార్యక్రమం పురస్కరించుకుని కృష్ణానదీతీరం సందడిగా మారింది. ఆవకాయ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు ఆసక్తి చూపించారు. దీంతో పున్నమిఘాట్, బరంపార్కు, భవానీ ద్వీపం ప్రాంతాల్లో కోలాహలంగా మారింది. సందర్శకులు భారీగా ఆయా ప్రాంతాలకు వచ్చి సందడి చేశారు. చిన్నారులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, పెద్దలను ఉత్సాహపరిచేలా కార్యక్రమాలను నిర్వహించారు.

ఉచితంగా బోటు ప్రయాణం

సందర్శకులు పర్యాటక శాఖకు చెందిన బోట్లలో భవానీద్వీపానికి చేరుకున్నారు. ఆవకాయ్ కార్యక్రమాలను పురస్కరించుకుని ఉచితంగా బోటులో ప్రయాణం చేసే అవకాశాన్ని పర్యాటక శాఖ అధికారులు కల్పించారు. దీంతో ద్వీపానికి వెళ్లేందుకు అధిక సంఖ్యలో సందర్శకులు ఆసక్తి చూపించారు. పున్నమి బోటింగ్ పాయింట్ వద్ద బోట్లు ఎక్కేందుకు బారులు తీరి నిలబడ్డారు. పోలీసులు సందర్శకులను క్రమ పద్ధతిలో బోటు ఎక్కించారు. లైఫ్‌జాకెట్లు ధరించేలా చర్యలు చేపట్టారు. సందర్శకులు పున్నమిఘాట్, భవానీద్వీపం, బోటులో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థులను బస్సుల్లో ఆయా సంస్థల నిర్వాహకులు తీసుకొచ్చారు.

బోటులో సందర్శకులు

సందడిగా స్టాల్స్...

స్టాల్స్ వద్ద సందడి

పున్నమిఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ సందడిగా మారాయి. నగర వాసులను ఆకట్టుకునేలా వివిధ రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆత్రేయపురం పూతరేకులు, మాడుగుల హల్వా, బందరు లడ్డూ, మట్కా, షోడా, బిర్యానీ, రోటీ, తదితర స్టాల్స్ వద్ద నగర వాసులు ఎక్కువ మంది కనిపించారు. నదీ తీరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మనోవికాసానికి ఎగ్జిబిషన్లు దోహదం

మాట్లాడుతున్న జనార్దన్, చిత్రంలో నిర్వాహకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: నగర వాసుల మనోవికాసానికి ఎగ్జిబిషన్లు దోహదం చేస్తాయని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు తొండెపు జనార్దన్ అన్నారు. లేబరుకాలనీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను శనివారం ప్రారంభించిన అనంతరం జనార్దన్ మాట్లాడుతూ.. సంక్రాంతి వినోదం కోసం నిర్వాహకులు జియో సర్కస్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు గోపీనాథ్ మాట్లాడుతూ.. మహిళల కోసం జైపూర్, దిల్లీ, మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సమేతంగా ఆనందంగా గడిపేందుకు ఎగ్జిబిషన్ సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గారావు, నిర్వాహకులు ప్రభాకర్, వెంకటేష్, నారాయణరావు, కిరణ్ పాల్గొన్నారు.

'దుర్ఘటనలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో దుర్గగుడిలో ఇటీవల వరుస ఘటనలు చోటు చేసుకున్నాయని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైకాపా గుంటూరు పార్లమెంట్ పరిశీలకుడు పోతిన వెంకటమహేష్, ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కామరాజు హరీష్ వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడారు.

సినిమాలు

ది రాజాసాబ్: జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

భవానీపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలతో జాతీయ రహదారి-65 రద్దీగా మారింది. విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే వాహనాలు భవానీపురం మీదుగానే వెళ్లాయి. వాహనాలు భారీ సంఖ్యలో రావడంతో దర్గా వద్ద నుంచి కనకదుర్గ పైవంతెన వరకు వాహనాలు బారులు తీరాయి. పలు కూడళ్ల వద్ద వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను క్రమపద్ధతిలో పంపించేందుకు చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిగుంట వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో పి.దుర్గారావు(53) మృతి చెందాడు. విజయవాడకు చెందిన దుర్గారావు రోడ్డు పక్కన నిలబడి ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడి కక్కడే మృతి చెందారు. బేల్దారి పనుల నిమిత్తం ఆయన ఇక్కడికి వచ్చినట్లు సమాచారం. శెట్టిగుంటలో తన స్నేహితుడి ఇంటికి వెళ్లి తిరిగి కోడూరుకు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృత దేహాన్ని కోడూరు ప్రభుత్వాసుపత్రికి పరీక్షల నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసినట్లు పోలీసులు తెలిపారు.

చీరాలలో గొల్లపూడి యువకుడు..

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తు తెలియని 20-25 సంవత్సరాల యువకుడు బాపట్ల-స్టువార్టుపురం రైల్వేస్టేషన్ల మధ్య శనివారం దుర్మరణం చెందాడని జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు. ఒంటిపై నలుపు రంగు చారలుతో ఉన్న తెలుపు చొక్కాపై శ్రీసాయి, గొల్లపూడి, చరవాణి నంబరు 92467 77709 ఉందన్నారు. చిరునామా తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలని ఎస్సై చెప్పారు.

కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

సైనికుల త్యాగం తెలిసేలా..

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాపురోడ్డులోని ఒక కల్యాణ మండపంలో శనివారం శ్రీ విజ్ఞాన విహార పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో అలరించారు. కృష్ణుడు, గోపికల వేషధారణతో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. సైనికుల గొప్పతనాన్ని తెలిపేలా చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో విజ్ఞాన విహార ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ముళ్లపూడి గోవిందరావు, అధ్యాపకుడు కప్పగంతు రామకృష్ణ, విద్యాభారతి సంఘటన కార్యదర్శి కన్నా భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడా విధానాన్ని కఠినంగా అమలు పరచాలి'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ కోడ్) ప్రభుత్వం, శాప్ కఠినంగా అమలు పరచాలని ఆంధ్రా కబడ్డీ సంఘ మాజీ కార్యదర్శి కేపీ రావు ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా కబడ్డీ సంఘం ఇప్పటికే పలు గ్రూపులుగా ఉందని, దీనిపై హైకోర్టులో పలు కేసులు నమోదైనట్లు చెప్పారు. వయసు మోసం, మ్యాచ్ ఫిక్సింగ్, జూదం, బెట్టింగ్, మాదక ద్రవ్యాలు వంటి తీవ్ర ఆరోపణలు సంఘంపై ఉన్నాయని వివరించారు. ప్రస్తుత కార్యదర్శి శ్రీకాంత్ నేతృత్వంలోని సంఘం శాప్ నుంచి గుర్తింపు పొందలేదని, అయినా ప్రజల నుంచి పోటీల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2013 నుంచి 2025 వరకు ఆడిట్ వివరాలు శాప్‌కు సమర్పించలేదని, ఇది చట్ట విరుద్ధమన్నారు. గుర్తింపు లేని సంఘాల వివాదాలు పరిష్కారమయ్యే వరకు అటువంటి సంఘాలు నిర్వహించే ఎంపికలు, పోటీల్లో ఎవరూ పాల్గొనకూడదని, గుర్తింపు లేకుండా ఇచ్చే ధ్రువపత్రాలకు విలువ లేదని ఆయన స్పష్టం చేశారు. సంఘాల్లో ఎన్నికలు నిర్వహించి, రాజ్యాంగ సవరణలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'ఉపాధి హామీ పేరు మార్చడం సిగ్గుచేటు'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఏఐసీసీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ధర్నాచౌక్‌లో కాంగ్రెస్ శ్రేణులు సామూహిక నిరాహారదీక్ష చేపడుతున్నట్లు ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా రవికిరణ్, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావులు శనివారం పేర్కొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో పసిడి పతకం

నితీష్ నాగసాయితో కళాశాల జీఎం జీవీ రావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : మొగల్రాజపురంలోని శారద విద్యాసంస్థ విద్యార్థి నితీష్ నాగసాయి జాతీయ కరాటే పోటీల్లో పసిడి పతకం సాధించినట్లు కళాశాల జీఎం జీవీ రావు తెలిపారు. ఈ నెల 2 నుంచి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగిన జాతీయ జూనియర్ (అండర్- 21) కరాటే పోటీల్లో విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడని పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు, ఎండీ వై.శారదాదేవి పసిడి పతకం సాధించిన నాగసాయిని అభినందించారు. కళాశాల సలహాదారు ఈఎస్ ఆర్‌కే ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ మధ్య

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ గొప్ప సంకల్పం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు స్వాగతం పలుకుతున్న కమిటీ సభ్యులు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీ చేపడుతున్న 'స్వాభిమాన్‌పర్వ్'ను ఆదివారం ప్రారంభిస్తున్నారని ఇది ఒక గొప్ప సంకల్ప కార్యక్రమంగా మారబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా శనివారం విజయవాడ సత్యనారాయణపురంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార మంత్రం జపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ ఈ దేశంలో సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగిందని.. ఇది సనాతన ధర్మంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రధాని పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో ఓంకార నాదం పలకడం జరిగిందన్నారు. యావత్ ప్రపంచాన్ని మొత్తం శివమయం కావాలని తున్నారని దుష్ట ఆలోచనతో సోమనాథ్ ఆలయంపై మహ్మద్ ఘోరీ, గజనీ యాత్ర జరిగినదని గుర్తుచేశారు. ఈ మధ్య జరిగిన వెయ్యేళ్ళ పూర్వ్యుద్ధంలో శివలింగాన్ని ముక్కలు చేసిన వారికి పరాజయం ఎదురైందన్నారు. గజనీ 10 సార్లు దేవాలయాన్ని విధ్వంసం చేసి పూజారిని చంపారని గుర్తు చేశారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని తలపెట్టగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ నిర్మాణాన్ని ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఉపాధ్యక్షుడు గర్లపాటి సీతారామాంజనేయ చౌదరి, దయాకరరెడ్డి, షేక్ బాజి, పతాల సురేష్, బొప్పన నాగలక్ష్మి, శర్రి నాగలక్ష్మి, తోట కృష్ణభగవాన్, టి.కృష్ణచైతన్య, ఎం.సుబ్బయ్య, దిలీప్, శివలలిత తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

మాట్లాడుతున్న చంద్రశేఖర్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో చంద్రశేఖర్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగరలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చంద్రశేఖర్ మాట్లాడుతూ కేజే ఏసుదాసు 86వ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరుచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు అయ్యప్ప స్వామి మాలధారులు ఉంటారని, మాలధారులు ఉన్నంతకాలం ఏసుదాస్ పాటలు జీవించి ఉంటాయన్నారు. అనంతరం గాయకులు సుమీత్ కుమార్, భారతి, రూపారాణి, త్రిశ్రీ, ఉమాశంకర్, సుకన్యలు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ప్రసూనారాణి, రత్నారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నవ్వుల విందు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: 36వ విజయవాడ పుస్తక మహోత్సవం 8వ రోజు శనివారం మెయిన్ వేదిక బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై 'నవ్వుల విందు' అలరించింది. పోలవరం సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆకాశవాణి విజయవాడ కేంద్రం పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి సమర్పణ చేశారు. డా.కాపూరి సత్యవతి 'అబ్బాయి చదువు అంత భారం' కథానిక మధ్య తరగతి కుటుంబాల హాస్యాన్ని ఆవిష్కరించింది. మాజీ సురేంద్రనాథ్ 'వేదిక'ను ఉగాదికి జాగ్రత్త' ద్వారా సమాజంలోని అనుభవాలను నవ్వుతో పంచుకున్నారు. రవి కృష్ణకుమారి 'కంప్యూటర్ కోడలు-ఆన్‌లైన్ అత్తగారు', గల్ఫ్‌లో ఆధునిక కుటుంబ అనుబంధాలను హాస్యంగా వివరించారు. కలిక హనుమత్ప్న 'సోమసుక వండను' కథని కల్ సోమచరితంలో వ్యంగ్యాన్ని చూపించగా.. గోవిందరాజు మాధవ్ రావు కథ 'పంట లోగిలి' వారీద రాజ్యాను వాడలల్లో కృష్ణకుమారి వారించి శ్రోతలను నవ్వించారు. పూర్వ ఐఏఎస్ అధికారి మహ్మద్ ఇంతియాజ్ మాట్లాడుతూ హాస్యం జీవితంలో కీలకమని పేర్కొన్నారు. గొల్ల నారాయణ రావు వందన సమర్పణ చేశారు.

మాట్లాడుతున్న నారాయణరావు, సభలో కృష్ణకుమారి, సత్యవతి, సురేంద్రనాథ్, రవి కృష్ణకుమారి తదితరులు

సృజనకు వేదిక.. చిన్నారుల దీపిక

● ఠాగూర్ గ్రంథాలయంలో వినూత్న కార్యక్రమాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసే వారిలో ఉన్న వినూత్న ఆలోచనలకు పెద్దపీట వేస్తోంది మహాత్మాగాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం. ప్రతి ఆదివారం విద్యార్థులకు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి నేతృత్వంలో మట్టి వినాయక బొమ్మలు, కాగితాలతో గ్రీటింగ్ కార్డులు, దీపాలంకరణ, క్రిస్మస్ చెట్ల తయారీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలే కాకుండా పుస్తక పఠనం, ఇండోర్ ఆటల పోటీలను కూడా నిర్వహిస్తుండడంతో విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ పోటీల్లో వినూత్న రూపాలు విద్యార్థుల చేతుల్లో రూపుదిద్దుకుంటున్నాయి. సృజన చూపుతున్న చిన్నారులు పెద్దల నుంచి ప్రశంసలు అందుకున్నారు. పర్యావరణ హిత మట్టి వినాయకుడి ప్రతిమల తయారీలో విద్యార్థులు చూపిన ప్రతిభ విశేషంగా ఆకట్టుకుంది.

దీపాలంకరణ పోటీల్లో బాలిక

సంక్రాంతికి పోటీలు: సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలకు గ్రంథాలయాధికారిణి శ్రీకారం చుట్టారు. 11వ తేదీ ఉదయం విద్యార్థులకు గాలిపటాల తయారీ పోటీలు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు మట్టితో బొమ్మలను తయారు చేయించి వాటితో బొమ్మల కొలువు ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.

క్రిస్మస్ చెట్టు తయారీలో నిమగ్నమైన విద్యార్థినులు

నెల్లిబండ్ల అమృతరాజునాయుడు రోడ్డు ప్రారంభం

కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా, బాలస్వామి, రాజు, బాబి తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: లెనిన్ సెంటరులో 40 ఏళ్లుగా స్థానికులకు సేవలు అందించిన నెల్లిబండ్ల అమృతరాజునాయుడు సేవలను గుర్తించి స్థానికుల కోరిక మేరకు లెనిన్ సెంటరు రహదారికి ఆయన పేరు పెట్టామని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం లెనిన్ సెంటరులో జరిగిన కార్యక్రమంలో రహదారి బోర్డును ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖుల పేర్లను రహదారులకు పెట్టడం ఆనవాయితీ అని దీనిలో భాగంగా స్థానిక కార్పొరేటర్ బాలస్వామి తండ్రి అమృతరాజునాయుడు పేరును ఈ రహదారికి పెట్టినట్టు తెలిపారు. నెల్లిబండ్ల రాజు, బాబి, శంకర్రావు, పి.రవీంద్ర, సాయి, చింతా దుర్గారావు పాల్గొన్నారు.

వస్త్ర ప్రదర్శనకు స్పందన

పటమట, న్యూస్‌టుడే : ఫ్యాక్టరీల నుంచి నేరుగా తీసుకువచ్చిన బ్రాండెడ్ వస్త్రాలు, షూలు భారీ తగ్గింపుతో విక్రయించడంతో భారతీనగర్‌లోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహిస్తున్న వస్త్ర ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. దాదాపు 80 శాతం డిస్కౌంట్ ఇవ్వడంతో కొనుగోలుదారులు పెద్దఎత్తున ప్రదర్శనకు వచ్చారు. బ్రాండెడ్ షర్టులు రూ.1200 నుంచి.. మహిళల కుర్తాలు రూ.600 నుంచి.. పిల్లలు దుస్తులు రూ.400 నుంచి.. పురుషుల షూలు రూ.800 నుంచి లభ్యమవుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 13 వరకు ప్రదర్శన కొనసాగుతుందని.. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. 45కు పైగా కౌంటర్లలో 30 వేలకు పైగా వస్త్రాలు ప్రదర్శనకు ఉంచామని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, నగరంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ప్రదర్శన సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వస్త్రాలను పరిశీలిస్తున్న వినియోగదారులు

కాపులకు రక్షణ చట్టం అమలు చేయండి

మాట్లాడుతున్న కాపు వికాస ఛైర్మన్ శ్రీనివాస్, చిత్రంలో కాపు వికాస, బీసీ సంఘం నాయకులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: బీసీల మాదిరిగా కాపులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కాపు వికాస రాష్ట్ర ఛైర్మన్ రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యానికి ముందు కాపులు బీసీలుగానే ఉన్నారని అనంతరం రాజకీయ కుట్రలో భాగంగా బీసీ జాబితా నుంచి తొలగించారని విమర్శించారు. ఇటీవల ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలో బలిజ కుటుంబంపై దుండగులు మారణకాండకు పాల్పడడం జరిగిందని ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించిందని గుర్తు చేశారు. బీసీ, ఓసీలకు ఇబ్బంది లేకుండా కాపులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతిలో కాపు విద్యా భవనాలు, స్టడీ సర్కిల్స్, హాస్టళ్లు, కల్యాణ మండపాలు, సాంస్కృతిక, రాజకీయ అవసరాల నిమిత్తం భూమిని కేటాయించాలని కోరారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జంగాల సింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెదేపా, జనసేన పార్టీలు గత ఎన్నికల్లో కాపులకు, బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. వికాస నాయకులు మాసాపల్లి శ్రీనివాస్, జి.నాగబాబు, బోడపాటి పెదబాబు, గాళ్ల సుబ్రహ్మణ్యం, గిద్దా శ్రీనివాస నాయుడు, వేల్పూరి శ్రీనివాసరావు, యర్రంశెట్టి అంజిబాబు, ఆకుల తిరుమలరావు, కె.వెంకటరామారావు, కె.అపయ్యప్ప, వీరాస్వామినాయుడు, కూనపరెడ్డి రమేష్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైటు పుకెట్ పేరిట వినూత్న ప్రచారం

కృష్ణలంక, న్యూస్‌టుడే : ప్రముఖ వజ్రాల వ్యాపార సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ 'ఫ్లైటు పుకెట్' పేరుతో వినూత్న ప్రచారం చేస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు వెల్లడించారు. ప్రచారంలో భాగంగా గ్లో బై కీర్తిలాల్స్ నుంచి ఆభరణాలను కొనే వినియోగదారులకు కాంటెస్ట్‌లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. కాంటెస్ట్‌లో విజేతలకు అంతర్జాతీయ విహారయాత్రకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి ఆఖరులో కాంటెస్ట్ విజేతల వివరాలను ప్రకటించి.. వారికి అంతర్జాతీయ విహారయాత్రకు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు.

స్తంభాలు పెట్టారు.. దీపాలు మరిచారు

పాయకాపురం రాధానగర్ వీధి దీపాలు వెలగడం లేదని గతంలో స్థానికులు ఫిర్యాదులు చేశారు. 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్తంభాలు ఏర్పాటు చేశారు. కానీ దీపాలు అమర్చకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాయకాపురం

మురుగు.. కదిలితేగా..!

స్థానిక 24వ డివిజన్ పరిధిలోని నైస్ బార్ కూడలి నుంచి నలువైపులా రహదారుల వెంబడి సైడు కాల్వల్లో మురుగు ముందు కదలడం లేదు. ఎక్కడికక్కడే నిలిచిపోయి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. శిఖామణి కూడలి, రిలయన్స్ మార్ట్ వైపు, గాంధీ బొమ్మల సెంటర్.. అయిదో నంబరు రోడ్డులోని కాల్వల్లో ప్రవాహం నిలిచిపోయింది. పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా పూడిక తీయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కస్తూరిబాయిపేట (సీతారాంపురం)

బందరు లాకుల వంతెన మూత

నగరంలోని బందరు లాకులు వంతెనపై వాహనాల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. గతంలో దీనిపై ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతించారు. వాటి రాకపోకల వల్ల వంతెనపై ఇప్పుడు వైబ్రేషన్స్ వస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. నీటిపారుదలశాఖ అధికారులు పరిశీలించి.. వారి సూచనల మేరకు ద్విచక్రవాహనాలు కూడా వెళ్లకుండా బారికేడ్లు అడ్డుపెట్టారు. ఇప్పుడు పాదచారులను మాత్రమే అనుమతిస్తున్నారు. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

అలిగి ఇంట్లో నుంచి వచ్చేసిన యువకుడు

3 గంటల్లో గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులపై అలిగి ధర్మవరం నుంచి వచ్చేసిన యువకుడిని ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కేవలం 3 గంటల వ్యవధిలో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన యువకుడు ఇంట్లో అలిగి విజయవాడ వచ్చేశాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబును ఆశ్రయించారు. ఆయన వెంటనే టాస్క్‌ఫోర్స్ పోలీసులను అప్రమత్తం చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి పర్యవేక్షణలో సీఐ గురుప్రకాశ్ వారి సిబ్బందితో రెండు బృందాలను ఏర్పాటు చేశారు.

✤ సీసీ కెమెరాల ద్వారా నిఘా: రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు నగరంలోని 250 సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ క్రమంలో బస్ స్టాండ్ వద్ద యువకుడిని గుర్తించారు. వెంటనే అతనిని తమ సంరక్షణలోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. అతి తక్కువ సమయంలో ఎంతో చాకచక్యంగా కాపాడిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు అభినందించారు.

పోలీసులమంటూ బెదిరింపులు

ద్విచక్ర వాహనంతో పరారైన నకిలీ పోలీసులు

మధురానగర్, న్యూస్‌టుడే: అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనచోదకుడిని ఆపి పోలీసులమంటూ బెదిరించి అతని వాహనం తీసుకుని పరారైన ముగ్గురు యువకులపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఆగిరిపల్లికి చెందిన బుర్రా రామకృష్ణ (42) మామిడికాయల వ్యాపారం చేస్తుంటారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లి శుక్రవారం అర్ధరాత్రి విజయవాడకు వచ్చారు. అర్ధరాత్రి 1.15 సమయంలో ద్విచక్ర వాహనంపై ఆగిరిపల్లి బయలుదేరారు. మార్గమధ్యంలో అయోధ్యనగర్ అన్నక్యాంటీన్ వద్ద వాహనం ఆపి మూత్ర విసర్జన చేస్తుండగా ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై అక్కడకు వచ్చారు. సివిల్ పోలీసులం రికార్డులు చూపమంటూ బెదిరించి ఆ తరువాత డబ్బులు కోసం డిమాండ్ చేశారు. దీంతో భయపడిపోయిన రామకృష్ణ అక్కడ నుంచి పారిపోయి కనిపించిన ఆటో ఎక్కి అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అప్పటికే పోలీసులమంటూ బెదిరించిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనం తీసుకుని పారిపోయారు. దీనిపై రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభిమాని ఇంటికి హీరో అఖిల్

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: నగరంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సినీ హీరో అక్కినేని అఖిల్ శనివారం ముత్యాలంపాడులోని ఆలిండియా అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షుడు ఎన్.సర్వేశ్వరరావు నివాసానికి విచ్చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కుటుంబ సభ్యుతో మాట్లాడారు. అఖిల్‌ను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు తొలి నుంచి తనకు అండగా ఉంటున్న నాగార్జున కుటుంబానికి సర్వేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

సర్వేశ్వరరావును పరామర్శిస్తున్న హీరో అఖిల్

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన

మాట్లాడుతున్న శివాచార్య స్వామి, వేదికపై గోపిశెట్టి సత్యప్రసాద్, శ్రీనివాస్, శివాజీ తదితరులు

మధురానగర్, న్యూస్‌టుడే: పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను బాల్యం నుంచి అలవాటు చేయాలని శివజ్ఞాన పీఠాధిపతి శివాచార్య స్వామి పిలుపు ఇచ్చారు. నగరంలో జరుగుతున్న హిందూ సమ్మేళనంలో భాగంగా శనివారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని కోదండరామాలయం, కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివాచార్య స్వామి మాట్లాడుతూ సంఘటితంగా ఉంటే విజయాలన్నీ మన చెంతకు వస్తాయన్నారు. హిందువులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. గోపిశెట్టి సత్యప్రసాద్, డి.శ్రీనివాస్, శివాజీ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'మూడు స్వరాలు' పుస్తకావిష్కరణ

విజేతలతో సభా నిర్వాహకులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పుస్తక మహోత్సవంలో భాగంగా శనివారం జయంత్ విష్ణు నార్లిక్ ప్రతిభా వేదికపై ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో చిత్రకళా పోటీలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 2, 3, 4 తరగతుల విద్యార్థులు నచ్చిన చిత్రాన్ని గీయగా.. 5, 6, 7 తరగతుల వారితో సంక్రాంతి చిత్రాలను, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు లైబ్రరీలో ఒక రోజు అనే చిత్రాన్ని నిర్వాహకులు గీయించారు. విజేతలకు జనవిజ్ఞాన వేదిక నగర అధ్యక్షుడు రత్నకుమార్‌బాబు, మురళీ మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు హనుమకొండ సునీల్ కుమార్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి రూ.50 వేలు ఇస్తేనే.. రిజిస్ట్రేషన్

✤ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది వేధింపులు ✤ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నందమూరినగర్ వాసులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: విజయవాడలోని నందమూరినగర్‌లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాల సమస్యను.. కొందరు అవినీతి అధికారులు అక్రమాలకు మార్గంగా మలచుకుంటున్నారు. ఒక్కో ఇంటి రిజిస్ట్రేషన్‌కు రూ.50వేల చొప్పున తమ నుంచి వసూళ్లు చేస్తున్నారంటూ.. బాధితులు గగ్గోలు పెడుతున్నారు. డబ్బులు ఇస్తేనే పని జరుగుతుంది.. లేదంటే రిజిస్ట్రేషన్లు జరగవంట.. బెదిరిస్తున్నారని వాపోతున్నారు. సింగ్‌నగర్ ప్రాంతంలో ఉన్న విజయవాడ ఉత్తర జోన్ ఎమ్మార్వో కార్యాలయ అధికారులు.. తమ ఏజెంట్లుగా రఘు, పండు అనే ఇద్దరిని పెట్టుకుని.. ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలంటూ.. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశను కలిసి శనివారం ఫిర్యాదు చేశారు.

20 మందికి చేసి.. 50 మందిని తిప్పుతూ..

నందమూరినగర్ వాసుల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల కోసం సుమారు 70 మంది అర్జీలు పెట్టుకున్నారు. 20 మందికి ఇటీవల రిజిస్ట్రేషన్లను తహసీల్దారు కార్యాలయం పూర్తి చేసింది. మిగతా 50 మందికి చేయకుండా తిప్పుతున్నారు. తాము రూ.50 వేలు చొప్పున ఇవ్వకపోవడం వల్లే.. రిజిస్ట్రేషన్లు చేయడం లేదని వీళ్లు వాపోతున్నారు. డబ్బులు తీసుకొచ్చి ఇస్తే.. వెంటనే రిజిస్ట్రేషన్లు చేస్తామని అంటున్నారంటూ.. కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామంటూ కలెక్టర్ హామీ ఇచ్చారు.

వాడవాడలా సంక్రాంతి సంబరాలు

చిన్నారులపై భోగి పండ్లు పోస్తున్న శేషుబాబు, ఝాన్సీలక్ష్మి

ముత్యాలంపాడు: కుట్టుమిషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

దుర్గాఅగ్రహారం (సీతారాంపురం), న్యూస్‌టుడే: దుర్గా అగ్రహారంలోని వాణీ హైస్కూల్‌లో శనివారం గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా మామిడి తోరణాలు, చెరకు గడలు, రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో కనులవిందుగా ఉంది. తెలుగు వారు ముఖ్యమైన పండగ సంక్రాంతి అని, పెద్దలను గౌరవించడం, ప్రకృతి- పశుపక్ష్యాదులు ప్రేమించడం, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి జరుపుకునే పండుగ అని స్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయిని ఎ.ఝాన్సీలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక చిట్టూరి హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కమిటీ కార్యదర్శి డి.సుజాత, ప్రిన్సిపల్ హారిక, యు.వి.పుల్లారావు, మాడుగుల ప్రసాద్, బి.వి.బాలకోటేశ్వరరావు, యామిని, నజియా తదితరులు పాల్గొన్నారు. ✤ ముత్యాలంపాడులోని అల్లూరి సీతారామరాజు వీధిలో సిటీవైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.మురళీకృష్ణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

చుట్టుగుంటలో..

చుట్టుగుంట, న్యూస్‌టుడే: చుట్టుగుంట మారుతీనగర్‌లోని యూరో కిడ్జ్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు తొలుత సంక్రాంతి ముగ్గులు వేశారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రాలు ధరించి సందడి చేశారు. ఆటపాటలతో నృత్యాలు చేశారు. స్కూల్ డైరెక్టర్ ఎ.ప్రసన్న విద్యార్థులకు భోగిపండ్లు పోశారు.

ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలి

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ అన్నారు. శనివారం శారదా కళాశాలలో నిర్వహించిన డిగ్రీ, జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కమిటీ సభ్యులను సత్కరించారు. సొసైటీ అధ్యక్షుడు ఆర్.డి.షా, ఉపాధ్యక్షుడు బి.వి.ఎస్.లింగమూర్తి, ఎన్.వరప్రసాద్, ఉత్తమ్‌చంద్ గుప్తా, ప్రిన్సిపల్ లూక్కా శ్రీధర్, నాగేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్ట్ సమస్యలపై చర్యలు తీసుకోండి

గాంధీనగర్: బీఆర్‌టీఎస్ రోడ్డులో ఫుడ్ కోర్టు వద్ద నెలకొన్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని రోళ్లపాలెంకు చెందిన న్యాయవాది పగిడిపల్లి రాము పురమిత్ర యాప్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు. 'ఆగడాలకు అడ్డేది' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురించిన వార్త క్లిప్పింగ్‌ను ట్యాగ్ చేసి సమస్యలను వివరించారు. దీనిపై గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.

నేడు ధర్నాచౌక్‌లో కాంగ్రెస్ నిరాహార దీక్ష

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ఏఐసీసీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ధర్నాచౌక్‌లో కాంగ్రెస్ శ్రేణులు సామూహిక నిరాహారదీక్ష చేపడుతున్నట్లు ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా రవికిరణ్, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావులు పేర్కొన్నారు. శనివారం ఆంధ్రరత్న భవన్‌లో ఏపీసీసీ నాయకులు వి.గురునాథం, కొలనుకొండ శివాజీ, మీసాల రాజేశ్వరరావు తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉపాధి కల్పించే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఈ పథకం తెస్తే భాజపా దీనిని దురుద్దేశపూర్వకంగా మార్చివేసిందని విమర్శించారు. మహాత్మాగాంధీ పేరును తలిచేందుకు కూడా భాజపా ఇష్టపడడం లేదని అందుకే ఈ పథకం పేరును ఎవరికీ అర్థం కానీ రీతిలో వీబీ జీ రామ్ జీ పేరు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకం స్థితిని కూడా మార్చి వేసి రాష్ట్రాలపై పెనుభారం మోపిందని పథకంలో 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలంటే ఈ పథకానికి తిలోదకాలు ఇవ్వడమేనని విమర్శించారు. భాజపా చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ 45 రోజులు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. షేక్ బాజీ, వేముల శ్రీనివాస్, రాచర్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంగీత గాత్ర కచేరీలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనా సంగీతోత్సవాలు సంగీత ప్రియులను అలరించాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో ఐదో రోజు శుక్రవారం అత్యంత వైభవోపేతంగా సంగీత కచేరీలు జరిగాయి. గండూరి సాయికృష్ణ కౌశిక్ ఆలపించిన గీతాలు అలరించాయి. మంగళగిరి శ్రీవ్యాస్(వయోలిన్), టీవీ వంశీకృష్ణలు(మృదంగం) వాయిద్య సహకారం అందించారు.

మాతృ భాషా మాధ్యమం అమలు చేయాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: పాఠశాల విద్యలో మాతృ భాషా మాధ్యమాన్ని అమలు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నరహరి కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు ప్రత్యామ్నాయం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం ధర్నాచౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2023 నుంచి వేతన సవరణ అమలు కావాల్సి ఉన్నా ఇప్పటి వరకు జరగలేదని వెంటనే కమిటీ నియామకం చేపట్టి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నూరు శాతం నియామకాల కోసం రద్దయిన జీవో 3కి ప్రత్యామ్నాయంగా మరో జీవో ఇవ్వాలని కోరారు. కె.రత్నం, పి.మాధవి, ధర్మేంద్రరెడ్డి, కె.కృష్ణ, ఆర్.వరుణ్‌కుమార్, జార్జి, జి.తిమ్మప్ప, కె.నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరహరి

SVR events వారి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
క్రాఫ్ట్ బజార్ ప్రవేశం ఉచితం
కొద్ది రోజులు మాత్రమే...
క్రాఫ్ట్ బజార్
ఉ॥ 11 గం. నుండి సా॥ 4 గం. వరకు
ఫెస్టివల్ ఎగ్జిబిషన్
సా॥ 4 గం. నుండి రా॥ 10-30 గం. వరకు
ఈనాడు ఓపెన్ గ్రౌండ్, బెంజి సర్కిల్, విజయవాడ.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

TATA LPO1618/ 62 12 mtr. BS III/ 2016 Good Condition A.P. Bus for Sale. Contact: 95660 30606

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 93919 89999

BUSINESS SERVICES

COURIERS

USA,UK, కెనడా, ఆస్ట్రేలియా & ఇతర దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, మొ|| కొరియర్ చేయబడును. SV Express - ICL కొరియర్. గురునానక్‌నగర్, VJA. 94410 27788

BUSINESS OFFER

శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ విజయవాడలో రన్నింగ్ కండిషన్‌లో ఉన్న ప్లే స్కూల్ అమ్మకమునకు కలదు Contact: 86869 84435

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్యుప్‌మెంట్స్, ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్‌హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడపనందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001: 2015 Certified Co. Household Goods Shifting any Time any Where ✆ 97043 64389,

BUILDING CONSTRUCTION

BPS & LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్ ✆ 94917 55456.

ARCHITECT & ENGINEERS

వాస్తు ప్రకారం నివాస గృహములకు ప్లాన్లు వేయబడును. వాస్తు సలహాలు చెప్పబడును. క్రొత్తగా నిర్మించు గృహములకు మార్కింగ్ చేయబడును ✆ 98491 52902.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, పొలములు, షాపులు మీద సేల్ డీడ్ పద్ధతిలో ఫైనాన్స్ ఇప్పించబడును. అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించండి. ✆ 91778 57001.

FINANCE PROPERTY COLLATERALS REQUIRED 9000013150

Pvt/Govt పర్సనల్ లోన్, బిజినెస్ లోన్, హౌసింగ్ లోన్ (2 లక్షలు- 50 Lakhs పైన) టేకోవర్ Topup ✆ 70957 91736. మహిళా ఏజెంట్లు కావలెను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. కంకిపాడు పరిసర ప్రాంతాల వారికి ప్రథమ ప్రాధాన్యత ✆ 99898 15888

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp., 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

PEOPLE CARE

OLD AGE HOME

వానప్రస్థ వృద్ధాశ్రమం, ఉయ్యూరు. ప్రశాంత వాతావరణంలో రోటరీ కమ్యూనిటీ సర్వీసు ట్రస్టు వారిచే నిర్వహించబడే వృద్ధాశ్రమం. ✆ 70950 97308.

REAL ESTATE

విజయవాడ అమరావతిలో కాజారోడ్డు, బందరురోడ్డు, గన్నవరంరోడ్డు, గూడవల్లి, మూలపాడు, పరిటాల హైదరాబాదురోడ్డు, నున్న, పాతపాడు, తాడికొండ క్రాస్‌రోడ్డు దగ్గర గజం 13 వేలు నుండి 29 వేల వరకు ✆98856 35399

హరివిల్లు వారి CRDA అప్రూవ్డ్ ప్లాట్స్, ఇండిపెండెంట్ ఇళ్ళు పెనమలూరు, గండిగుంటలలో ప్రారంభ ధర: గజం 9999/-. ✆ 85008 30038.

అమరావతి రాజధానిలో గల ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు, పొలాలు విజయవాడ-గుంటూరు మధ్య అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా. Ph: 77949 12324.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

సెకండ్‌హాండ్ అపార్ట్‌మెంట్స్, ఇళ్ళ మధ్య ఓపెన్ ప్లాట్స్ మరియు షాపులు అమ్మబడును. అద్దెకు ఇవ్వబడును. ✆ 80089 75044.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

NTR & కృష్ణా జిల్లాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు. కమర్షియల్, రెసిడెన్సియల్ బిల్డింగ్స్ ల్యాండ్ & ఫ్లాట్స్ అమ్మాలన్న కొనాలన్న Property guru. ✆ 98484 88999

FLAT FOR SALE

KANURU

3BHK - 1470SFT North, 2BHK-1240SFT East, ready to move at Srinivasa Residency, Near sitapuram colony, aravapalli purnaiah veedhi, opp: priya foods, poranki, Vijayawada. Ph :77028 76445

కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధముగా 1700 S.ft న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ E/W కబోర్డ్స్ 100% లోన్‌తో ✆ 76719 22845.

3BHK తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో & బ్యాంక్ లోన్‌తో కలవు. గౌరి శంకర్ నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256

కానూరు, మురళీనగర్, బల్లెం వారి వీధిలో అక్షయ మెడోస్ నందు న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ అన్ని సౌ||తో 53 లక్షలు. ✆ 89195 70872, 96428 47736

TADIGADAPA

Poranki, Prabhu Nagar: Premium Individual, E/F, New 3 BHK (Total 2500 S.Ft. & Plinth 1850 S.Ft.) Flats UD 77 Yards. ✆ 89789 14242

బందరు రోడ్డు సిద్ధార్థEnggకాలేజి ఎదురు, తాడిగడప, పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK ఫ్లాట్ 1800S.Ft. అమ్మకం (ఫ్లోర్‌కి 1ఫ్లాట్) ✆ 94400 31268

GANNAVARAM

Spacious 2 BHK Flat (1030 SFT). Sale at Nidamanuru center. Vijayawada. Contact Ph: 94410 42787.

SATYANARAYANAPURAM

3BHK, 900 Sft, 2nd Floor, 58 S.Yds UDS, @ Satyanarayanapuram, 2nd Lane Srinagar Colony, Vijayawada. 25Yrs Old Flat for Immediate Sale. ✆ 94920 49001, 94401 38224.

Premium 2BHK Flats for Sale. Plinth 900 S.Ft; Total: 1,190 S.Ft. Lift, C.C.T.V., Generator, Carparking, Near to BRTS; Satyanarayanapuram; Vijayawada. ✆ 95818 15555

GENERAL

మన శ్రీసిటీ కన్‌స్ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

ఏలూరు, శాంతినగర్ 1st రోడ్డులో, MK రెసిడెన్సీ 3rd ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్, 3 BHK (1400 Sq. Feet) ఫ్లాట్ అమ్మకం. ✆ 95539 13899.

3 BHK కమర్షియల్ ఫ్లాట్స్ అమ్మకం/అద్దెకు కలవు
విజయవాడ మహానాడు రోడ్డులో న్యూ G+5 బిల్డింగ్‌లో 1st, 2nd, 4th ఫ్లోర్లు 2,200 S.Ft. X మొత్తం బిల్డింగ్ కమర్షియల్ స్పేస్, ఆఫీసులకు, బ్యాంకులకు అమ్మకం/అద్దెకు ఇవ్వబడును.
✆ 88975 63506

Ready to Occupy రామవరప్పాడు హైస్కూల్ రోడ్, చిన్మయి ధ్యాన మందిరము దగ్గర 3BHK Flats అమ్మకానికి కలవు. ✆ 94401 19211.

ఫుల్లీఫర్నిష్‌డ్ ఫ్లోర్‌కి ఒకే ఒక ఇండివిడ్యువల్ ఫ్లాట్ 1.45 Cr కరెన్సీనగర్ కనకదుర్గా నగర్, మెయిన్‌రోడ్ ఫేస్. RP రియల్ ఎస్టేట్. ✆ 79937 96999.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq FEET
UDS 137 YARDS (INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 &10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWINING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road,Tadeplli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

విజయవాడ, గురునానక్ కాలనీ, CTO కాలనీలో, రావూరి విస్టా నందు న్యూ 3BHK (1800 S.Ft)-2 ఫ్లాట్స్ అమ్మకం. ✆ 88850 99038

Moghalrajapuram, Madhu Gardens, Flat. A2 (2 BHK), Old Bhanu Apartments, A-Block, Vijayawada. Ph: 78939 77344.

3 BHK 1425 sft 3rd Flr East Face Flat Bhavana Apts. car pkg Sri ngr colony Bharati Ngr. Mob: 98481 72494

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor),
Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital,VJA.
PH.9848120049

Flat for Sale 2BH Apartment, East Facing, Plint- 975Sq.Ft, Beside Ayush Hospital, Currency Nagar M: 95533 22522

Poranki, 4BHK Luxury, East Face, North East Site Floor Wise Individual 2700SFt, 2Car Parking, CRDA. ✆ 83416 78727, 76740 82458

మచిలీపట్నం గుండుపాలెం (రుద్రవరం పంటకాలువ డొంకరోడ్డు కృష్ణ యూనివర్శిటీ దగ్గర) 12.5 ఎకరాల పొలం అమ్మకం ✆ +9199499 88829 (Whatsap)

మధురానగర్ దగ్గర GVRనగర్‌లో 180 చ||గ||ల్లో ఫ్లోర్‌కి ఒక 3 BHK న్యూ డీలక్స్ ఫ్లాట్ చొప్పున నిర్మించిన ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకం. ✆ 96662 11349.

FLATS for SALE
4 BHK Premium
FLATS - 2850 Sft.
(2 Cars Parking)
beside Bhashyam School, KANURU
✆ 9989855219 8977162616

పటమట NSM స్కూల్‌కి దగ్గరలో 2BHKలగ్జరీ ఫ్లాట్స్ ఈస్ట్ నార్త్ ఫేసింగ్‌లతో అమ్మకానికి కలవు ✆ 93810 79649, 76808 56103.

3BHK సూపర్‌డీలక్స్ ఫ్లాట్ E/F 3బెడ్‌రూమ్స్ 3బాత్‌రూమ్స్ 3బాల్కనీస్ 60.5గజాలు UDA షేర్, 2030SFT, 75SFT పార్కింగ్ 4A/Cs 9 ఫ్యాన్స్ 20 సీలింగ్ లైట్స్, 25 Lt గీజర్, చిమ్నీ అన్నిరూమ్స్‌లో కాబినెట్స్ బాల్కనీలో స్లయిడ్ గ్లాస్ డోర్స్ ఆటోనగర్ బస్టాప్‌కు 100 మీ||లో వశిష్ట ఎనక్లేవ్ నందు అమ్మకం ✆ 98663 09134

సీతారాంపురంలో ఫ్లోర్‌కి ఒకటిచొప్పున నూతనంగా నిర్మించిన ఉత్తరం ఫేస్ ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మకం. బ్యాంక్ లోన్ @ 7% ✆ 98483 48759

3&4 BHK Deluxe Floorwise FLATS for SALE
Near Kennedy School, Kanuru.
G+2 Independent House for Sale in 154 Sq.yds
(Lift & 2 Car Parking) @ Tadigadapa.
✆7075017255

పోరంకి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 79939 45588.

పుల్లీఫర్నిష్డ్ 3 BHK
VJA కనకదుర్గానగర్, మెయిన్ రోడ్డు F.No:109, 509 నందు 2110 Sft, UDS 72 చ॥గ॥లు 2 కార్ల పార్కింగ్‌తో తూర్పు ఫేస్ 3 BHK ఫ్లాట్స్-2 అమ్మకం
✆ 63051 43789 81253 97979

అశోక్ నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్డుకి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 73829 81107.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 93939 59907

VJA, లయోలాకాలేజి దగ్గరలో 1680 S.Ft. గల 3BHK, E/F ఫుల్లీ ఫర్నిష్డ్‌తో, 1st ఫ్లోరు, ఫ్రెండ్ ప్లాజా అపార్ట్‌మెంట్ నందు అమ్మకం. 81422 42239

4 BHK Luxury Flat
4200 Sq.Ft.
PREMIUM FLAT in 5th Floor at ANURAJ ARCADE
Ready to Occupy
Near Vijayawada Club, Tadepalli
✆ 73374 29299 81212 74448

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ మారుతీకార్ల షోరూం వెనుక, షిర్డిసాయి ఫ్లాట్స్‌లో 3 BHK ఫ్లాట్, ఫుల్లీ ఫర్నిష్ 1431 Sft, 4thఫ్లోర్, W/F Readyto Occupy. ✆ 98492 42413

VJA, ఆటోనగర్ బస్టాండ్ ఎదురు రోడ్డులో, రెడీటు ఆక్యుపై, స్థలం రేటుకే న్యూ 3BHK (1521SFt) ల్యాండ్‌ఓనర్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 95501 11566

VJA, S.N.పురం, కేదారేశ్వరపేట, 2BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98666 01999, 96528 84144.

మొఘల్‌రాజపురం 2&3 BH 60L, లలిత జ్యుయలరీవద్ద 3BH సూపర్‌డీలక్స్, మహానాడువద్ద 5BH, పడమట NTR సర్కిల్‌వద్ద 2BH. నోబ్రోకర్స్ ✆ 92999 99714

HOUSE FOR SALE

TADIGADAPA

150 చ||గ||ల G+1 ఇండిపెండెంట్ హౌస్ (E/F) తాడిగడప మనోజ్ నగర్‌లో అమ్మకానికి కలదు. కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

CURRENCY NAGAR

Vja, Ramavarappadu Ring: E/F G+1+1 House in 214 Sq. Yards & 190 Sq. Yards Open Plot Sale. ✆ 98800 79199, 97406 05740.

RAMAVARAPPADU

రామవరప్పాడు మలేముడి వారి వీధిలో 250 గజాల్లో 2స్లోర్లు డాబా మరియు 250గ|| ఖాళీ నివేశ స్థలము అమ్మబడును. లేదా హౌసింగ్ డెవలప్మెంట్ ఇవ్వబడును. మొత్తం 450 గ||. 90521 45456, 82477 31314.

NUNNA ROAD

నున్న సాయిబాబా గుడి దగ్గరలో Independent House, 2BHK పడమర Face, CRDA Approval అమ్మకం ✆ 80999 33999

GENERAL

విజయవాడ స్టేట్‌బ్యాంక్ 1 కాలనీలో తూర్పు ముఖంగా ఉన్న 335 చ||గ|| Indp ఇల్లు అమ్మకానికి కలదు నో బ్రోకర్స్ సంప్ర|| ✆ 9948211948.

విజయవాడ, లోటస్ ల్యాండ్ మార్కులో రోడ్ No-5, సెక్టర్-1 నందు వెస్ట్ ఫేసింగ్ 166.66 స్క్వేర్ యార్డ్స్‌లో గల ఇల్లు అమ్మకమునకు కలదు. 97043 97779.

కృష్ణా జిల్లా, కూచిపూడి, కళాక్షేత్రం ఎదురుగా ఉన్న 14 సెంట్లు స్థలంలో బిల్డింగ్స్ మొత్తంగా అమ్మకమునకు కలవు ✆ 94917 54713, 80740 20710.

అందమైన G+1 ఇల్లు విజయవాడ, సింగ్ నగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్‌లో 200చ||గ||లో అమ్మకము. ✆ 78423 50735/ 99123 95369

విజయవాడ 1-టౌన్, వించిపేట TSP వీధిలో, ముత్యాలు భవన్ బిల్డింగ్ G+2 70 చ||గ||లో కలది (నెలకు 30,000 అద్దె వచ్చును) అమ్మకం. Cell: 93914 89207, 94413 46129.

GROUP HOUSE SALE
అజిత్ సింగ్‌నగర్, నందమూరి నగర్ HDFC బ్యాంక్ దగ్గర్లో 162 గజాల్లో న్యూ గ్రూప్‌హౌస్ 3 BHK ఫ్లాట్స్ ఫ్లోర్‌వైజ్‌గా లేదా ఎకమొత్తంగా కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. మరిన్ని వివరాలకు సంప్రదించండి
✆ 9032113339

బందర్ రోడ్‌కి దగ్గరలో ఈడుపుగల్లు UDA layout Gated Communityలో 190 గ|| New G+2 with pent house అమ్మకానికి కలదు Ph: 91823 76322

ఇండివిద్యువల్ బిల్డింగ్
పోరంకి, బందరు రోడ్డుకి దగ్గరగా రామాపురం కాలనీలో E/F 160గ||ల్లో 2 BHK ఇండివిద్యువల్ బిల్డింగ్ మరియు గ్రూప్ హౌస్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మకం
✆98665 11121

గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు నేషనల్ హైవేకి దగ్గరలో గౌడపేటలో 3 అంతస్తుల డూప్లెక్స్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94930 93333.

విజయవాడ 1 Town రైల్వే స్టేషనుకు అతి దగ్గరలో తూర్పు & పడమర రోడ్డు గల 123 గ||ల 4 పోర్షన్‌ల బిల్డింగు అమ్మకం ✆ 90309 42994

బిల్డింగ్ అమ్మకము
విజయవాడ, మొగల్‌రాజ్‌పురంలో (శివాలయం-మెట్రోకి వెళ్ళేదారిలో) 491 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని 3 ఫ్లోర్స్ బిల్డింగ్ లో ఒక్కొక్క ఫ్లాట్ సుమారు 1,650 చ॥అ॥లు విస్తీర్ణం గల 2 BHK ఫ్లాట్స్ మొత్తం 6 ఫ్లాట్స్ ఉన్న (North Facing) బిల్డింగ్ మొత్తముగా గాని లేదా విడిగా ఫ్లాట్స్‌గా గాని అమ్మకమునకు కలదు.సంప్రదించండి:
98491 86075

VJA కుమ్మరిపాలెం గుప్తాసెంటరులో 73వేలు అద్దెలు వచ్చు 3అంతస్థుల బిల్డింగ్ 103 గ|| రిజి. మొత్తంగా/ విడిగా అమ్మకం. పై 2 ఫ్లోర్లు 65ల. స్థలం రేటుకే సంప్ర ✆ 98498 31931

LAND FOR SALE

Agricultural Lands for Sale Nr. Machilipatnam Up coming Port Area & 424 Sq.Yds House Sale in Pammaru Town ✆ 9885217967.

గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామం శ్రీకొండలమ్మతల్లి గుడి దగ్గర 2ఎకరముల 11సెంట్ల మాగాణి పొలం అమ్మకంనకు కలదు. సంప్ర: 90304 11536

గుడివాడ- పామర్రురోడ్ చిన్నఎరుకపాడులో మెయిన్‌రోడ్ చెరువు గట్టును ఆనుకుని కొత్తబైపాసు రోడ్‌కు దగ్గరలో ఉన్న2.13 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. ✆ 90009 22139, 79899 79243

Bunder Highway, 2250 Sq.yds Commercial Plot for Sale, N/F, 97'x205' Near Madhiravamma Temple, Nidumolu. Ph: 9848228927

Land for sale at Amaravati near south of neerukonda village (Tadikonda Revenue) 1.5 acre. contact: 9290490845

NH 16 సర్వీసు రోడ్డు పక్కన, హనుమాన్‌జంక్షన్ పెరికీడు వంతెన దగ్గర 2 ఎకరాలు పొలము అమ్మబడును. ✆ 90000 18859.

కృష్ణాజిల్లా ఉయ్యూరు ప్రక్కన, తాడంకి గ్రామం కపిలేశ్వరపురం రోడ్డుకి 2వ బిట్టు 95 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 9392107970, 8328653001

కృష్ణాజిల్లా, యాకమూరులో గరికపర్రు డొంకపైపు పడమర ఫేస్‌తో ఎకరం పొలము అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి. ✆ 94401 73535.

మైలవరం, సజ్జపాడు రోడ్డులోని అయ్యప్పనగర్‌లో 40 అ||ల తారు రోడ్డు ఫేస్‌తో 12 షాపులకు సరిపడే 28 సెంట్ల స్థలం అమ్మకము. ✆ 94401 73535.

450 ఎకరాల్లో మెగా అవకడో ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు 6 లక్షలకే 11 సెంట్లు తీసుకున్న వారికి 133 గజాలు ప్లాట్‌ఫ్రీ. 5వ సం|| నుండి సం||కి 2లక్షలు ఆదాయం 9133574455

గన్నవరం, తెంపల్లి గ్రామం, చిన్న అవుటుపల్లి to తెంపల్లి రోడ్ ఫేసింగ్ 1.42 ac. Industrial Land. RCC షెడ్‌తో. ✆ 89782 66665.

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామమునందు 10 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర ✆ 93462 81147, 83676 38755

కృష్ణా జిల్లా, చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో 8ఎకరాల పొలం అమ్మకానికి కలదు. Mob No: 80080 50435

PLOT FOR SALE

TADIGADAPA

పోరంకి నిడమానూరు రోడ్డులో 1254, 400 & 300 గజాలు, 53సెంట్లు పొలం నిడమానూరులో మరియు నారాయణపురంకాలనీలో 250గజాలు. ✆ 9849505854

తాడిగడప చైతన్యకాలేజి 100అ|| రోడ్డుకి దగ్గరగా 200, 250 చ||గ|| లేఅవుట్ ప్లాట్లు & పోరంకి సీతాపురం కాలనీ వెనుక 200గ||ల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మకం. ✆ 92907 63488.

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో నార్త్ & ఈస్ట్, 451 చ||గ||ల స్థలం అమ్మకం లేదా 150 గ||లలో 3 విల్లాలు కట్టించి అమ్మబడును. ✆ 93946 26067 /94903 53541.

TADEPALLI

Urgent sale 461 sq.yds plot with water well prime land in Mangala giri near Navaluru rly crossing gate, 500 mts to Rly station, bus stop and main bazar. Suitable for residence, flats, guest house and offices. Cell No: 98660 07408, 98667 57487.

800/1000 sq.yds EF/WF road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 90144 58976

హ్యాపీనెస్ట్ వెనుక శాంతిహౌసింగ్ అమరావతి టౌన్ షిప్, రాజధాని చినకాకాని కాజ రామకృష్ణ హౌసింగ్ - మంగళగిరి చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు ✆ 98485 87376.

GOLLAPUDI

గొల్లపూడి వెస్ట్ బైపాస్ దాటి CA కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ పక్క రోడ్డులో 209 & 270గజాల లేఔట్ ప్లాట్లు అమ్మకం. గజం 25,000/- ✆ 92907 63488.

GENERAL

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

200 అ||బందరురోడ్డుకి దగ్గర కంకిపాడు వద్ద తూర్పుఫేస్ 178 చ||గ||లు, పడమర ఫేస్ 194 చ||గ||ల ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆98668 14557

ఈడుపుగల్లు జనచైతన్య వెస్ట్‌ఫేస్ 196 చ||గ|| 25L పునాదిపాడు to కోలవెన్ను తారురోడ్డుఫేస్ 165 చ||గ|| 25L అమ్మకం. ✆ 73824 22777, 94942 87778

ఉయ్యూరు దగ్గర అప్రూవ్డ్ లేఅవుట్‌లో 224 గ||లు మరియు కురుమద్దాలి మెయిన్ రోడ్ ఫేసింగ్‌తో 7 1/2 సెంట్లు అమ్మకమునకు కలవు. ✆ 99481 74488.

అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని అగిరిపల్లి ఇళ్ళు పక్కనే గజం కేవలం 5500/- మాత్రమే. Cont: 73967 79997.

రామవరప్పాడు 1st ఫ్లైఓవర్ తూర్పు సర్వీస్ రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 68x80 అ|| (2) తూర్పు, పడమర, దక్షిణం రోడ్డు ఫేసింగ్‌తో 612చ||గ|| చుట్టూ ప్రహరీగోడలు మరియు మలబార్ వేపచెట్లు కలవి స్థలాలు అమ్మబడును. ✆ 99481 42499

మన శ్రీసిటీ వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

పాతపాడు పంచాయతి మంగలాపురంలో 968 చ||గ|| స్థలం &1350 Sq ఫీట్ ఇల్లు ఈస్ట్ ఫేసింగ్‌తో శ్రీగంధం, ఎర్రచందనం, కివిచెట్లు కలిగిన ఇల్లు అమ్మకం. సెల్ నెం: 92937 91784

తాడిగడప 100 అ|| రోడ్డు ఫేసింగ్ 1650 చ.గ.ల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర|| 93966 16555.

కేతనకొండ హైవేని ఆనుకుని RK టౌన్‌షిప్ వారి వెంచర్‌లో తూర్పు ఫేస్ 183 చ.గ.లు అమ్మకం. ✆ 94906 59297, 70329 09899.

తాడిగడప టీచర్స్ కాలనీలో తూర్పు ఫేస్ 34x57 కొ||తో 215 చ.గ.లు, కానూరు తులసీనగర్‌లో పడమర ఫేస్ 240 చ.గ.లు అమ్మకం. ✆ 98482 39369.

ఓపెన్ ప్లాట్ 169 గ|| మంచి ప్రైమ్ లొకేషన్ రామలింగేశ్వరనగర్, బెంజిసర్కిల్ దగ్గర. తక్కువ ధరకే, బ్యాంక్‌లోన్ సదుపాయంతో కలదు. ✆ 91778 57001

హనుమాన్ జంక్షన్‌లో నేషనల్ హైవేకు 100 మీ|| దూరంలో CRDA పాత లేఅవుట్ ప్లాట్లు గజం కేవలం 999/- మల్లవల్లికి 6 కి||మీ|| మాత్రమే. # 99636 43786

For Sale : 253 SqYds West Facing Site in Srinivasa nagar bank Colony Near Novotel, VJA ✆ 98490 02025, 93460 02025

CRDA approved East gated plot sale Vertex Capital Namburu, Amaravati 28000/-yard 89782 82072 Watsup owner.

పోరంకి CRDA గేటెడ్ కమ్యూనిటీలో వెంటనే ఇల్లు కట్టుకునే 220, 275,330, 550 చ||గల ప్లాట్లుకై సంప్ర. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు ✆ 98498 65959

మంగళగిరి నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుని ఆనుకొని, నార్త్ ఫేస్ 445 చ.గ. కమర్షియల్‌కు ఉపయోగపడు ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 98484 16864.

సంక్రాంతి బంపర్ ఆఫర్
బందరు రోడ్డు, గూడూరులో 100 చ॥గ॥ కొనుగోలుపై 50 చ॥గ॥ ఉచితం. బందరు పోర్టు 2026 లో ప్రారంభం
✆ 90000 88199

కానూరులో 80 అ|| రోడ్డు దగ్గర N/E కార్నర్ మరియు ఉత్తర ఈశాన్యం వీధిపోటు ఉన్న 1225 గజముల స్థలం అమ్మకం. గజం: 35K. ✆ 94915 86009/ 88856 12999.

కాలేజి, హాస్పిటల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు అనువైన 10సెంట్ల స్థలం కోడూరు మెయిన్ రోడ్ ప్రక్కన అమ్మకానికి కలదు. ✆ 98662 99687, 94904 43879

హరివిల్లు వారి అన్ని CRDA లేఅవుట్‌లో పెనమలూరు, కంకిపాడు, గండిగుంటలో, 240, 300, 400, చ||గల మంచి ప్లాట్లు కంపెనీ డైరెక్ట్ సేల్కై ✆92464 73929

PLOTS FOR SALE
వణుకూరులో యం.ఎ. డెవలపర్స్ వారి వెంచర్లో గజం రూ॥13000/- రేటు మాట్లాడుకోవచ్చు
9492581977

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్ సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ||గ|| ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 98483 43355

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ||తో 247చ||గ||ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

మచిలీపట్నం బస్టాండ్ దగ్గర, ఈడేపల్లి గానుగ కొట్టు సమీపంలోని బుక్కా వారి వీధిలో W/F గల 160 గజాల స్థలం అమ్మకం. ✆ 94944 72627.

బందరురోడ్డులో పోరంకి, ఆకునూరులలో శ్రీ భ్రమరవారి ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, హౌస్‌లు & వినుకొండ బొల్లాపల్లిలో ఫామ్‌లాండ్స్ అమ్మకం. ✆ 97012 84449

కామినేని హాస్పిటల్ రోడ్డు కానూరు పోరంకి రాఘవ ఎస్టేట్స్ జనచైతన్య ఈడుపుగల్లు కంకిపాడు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు డైరెక్ట్‌పార్టీ సంప్ర✆ 98485 87376

VJA. కంచికచర్ల, ఔటర్‌రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ఫ్లాట్స్ చ||గ|| 3,900/- నుండి 7,900/-. ✆ 70750 46088

అమరావతి కొనేయండి. ఒక ఫ్లాట్ ఫ్రీగా కట్టేయండి, మరొక ఫ్లాట్ కిక్కిచ్చే లక్కును చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

NH-65, బెల్ కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పొరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. 77993 34555.

1000 చ.గ.ల కమర్షియల్ స్థలము
గన్నవరం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌ని ఆనుకుని, డాక్టర్స్ క్వార్టర్స్ ప్రక్కన, సూపర్ మార్కెట్స్‌కు, హాస్టల్స్‌కు అనువైన నెలకు 2 లక్షలు అద్దె వచ్చే కమర్షియల్ స్థలం అమ్మకం.
✆ 73864 26699 80749 65019

మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ప్రక్కన E14 రోడ్ ఆనుకొని CRDA ఆప్రూవల్ లేవుట్ ప్లాట్ 200 Sq.Y అమ్మబడును. ✆ 99087 39516

విజయవాడ, బందరు రోడ్డు, పెనమలూరు CRDA LP No:104/25, ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్‌లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 97054 33765

విజయవాడ నేతాజీరోడ్ సీతారాంపురం మొగల్రాజపురం 318 Sq.Yds ఖాళీ స్థలం పడమర దిక్కు 33' రోడ్ అమ్మకమునకు కలదు ✆ 94409 18842

హనుమాన్ జంక్షన్ బాపులపాడు గ్రామం, YSR కాలనీ దగ్గరలో రైల్వేస్టేషన్ 2వ ప్లాట్ ఫారం సమీపంలో 5 సెంట్ల స్థలం అమ్మబడును. Ph: 94919 59778.

గుంటూరు - విజయవాడ నేషనల్ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవ్డ్ ప్లాట్లు చ.గ.20వేలు మాత్రమే. బ్యాంక్ లోన్ సౌకర్యం. కలదు. సంప్ర: 93944 44477.

పెనమలూరు సన్‌సిరి ఫేజ్-2లో 285 చ.గ. (41x63) W/F, నెప్పల్లి హరివిల్లు వెంచర్‌లో 250 గ|| W/F అమ్మకం. ✆ 89853 59999, 94901 33555

విజయవాడ పోరంకి చైతన్య కాలేజ్ 100 అ||రోడ్‌లో 200, 246, 288, 340, 362, 275గ||ల N/E కార్నర్ లేఅవుట్ ప్లాట్లుకై సంప్ర. 98498 65959.

160 చ||గలు పరిటాల హైవేకు 350 చ||గలు పెరికలపాడు 266 చ||గలు పొట్టిపాడు ఔటర్ రింగ్‌రోడ్‌కు ఉన్న పై మూడు ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 76719 95087

కొలనుకొండ జయభేరి ఎదురు, సర్వీస్‌రోడ్డులో స్థలం గ||25వేలు ★ VJA, ముత్యాలంపాడులో 55గ|| లలో G+1 ఇల్లు 43 లక్షలు నోబ్రోకర్స్. ✆ 96668 52977

ఈడుపుగల్లు డాక్టర్స్ కాలనీ, వెస్ట్ 200 చ||గ|| నాన్ లేఅవుట్ ప్లాట్ అమ్మకం. ఈడుపుగల్లు, కంకిపాడు, పోరంకి, పునాదిపాడులో ప్లాట్లు అ||, కొ||. సంప్ర. ✆ 88857 66889

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ|| 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

పోరంకిలో 500గ||ల స్థలం ఉండవల్లి నుండి మంగళగిరి మెయిన్‌రోడ్డులో 1210 గ|| తూర్పు &దక్షిణం ఫేస్ కమర్షియల్ స్థలం అమ్మకం ✆ 92479 97318.

ప్లాట్స్ అమ్మబడును. డి.టి.సి.పి. లేఔట్‌లో మచిలీపట్నంలో మంచి నీటి కాలువ దగ్గర వాసవి నగర్‌లో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆79817 81688, 78158 50952

మచిలీపట్నం, ఈడేపల్లి బాలభాను విద్యాలయం రోడ్‌లో 265 గజాలు కమర్షియల్ ప్లాట్ అమ్మకం కలదు. PH.No: 98482 10397, 95559 93366.

COMMERCIAL SPACE FOR SALE

Hyd, నేషనల్ హైవే, భవానీపురంలో 1050 చ॥గ॥ల్లో అప్రూవల్ ప్లాన్ గల బ్యాంక్ లోన్ నందు ఉన్న గోడౌన్ అమ్మకం ధర: 6.5 కోట్లు. 92464 76079.

35 లక్షలకే విజయవాడ గొల్లపూడి MGకాంప్లెక్స్ దగ్గర కమర్షియల్ షాప్స్ అమ్మకమునకు కలవు. Ready to Occupy. సంప్ర ✆ 99851 51976.

విజయవాడ, 1 టౌన్ కెనాల్ రోడ్డులో, నెమళ్ల బిల్డింగ్ ప్రక్కన, తూర్పు, 1st ఫ్లోర్‌లో-5 షాపులు మరియు 2nd ఫ్లోర్ (టెర్రస్+ హాలు) అమ్మకం. ✆ 98490 83118

LEASE

వెస్ట్ ఇబ్రహీంపట్నం దిజిమ్ & కోనేరు కృష్ణ హౌస్ వెనుక హైవేకి 2వ ప్లాటు 8.5 సెంట్లు ఈస్ట్, సౌత్ రోడ్ గల భూమి లీజుకు ఇవ్వబడును. ✆ 90598 59358

ఇబ్రహీంపట్నం ఐశ్వర్యగ్రాండ్ కమ్యూనిటీ & ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ మిడిల్‌రోడ్‌లో హైవేకి 3వలైన్ 12.5 సెంట్స్ వెస్ట్, నార్త్ రోడ్‌గల భూమి లీజుకు ఇవ్వబడును ✆ 90598 59358

LEASE/ RENT

MLR Sindoor Comercial Building G+3Near Ayush Hospitals at VJA. For Lease or Rent, Opp:No1 Cars. ✆ 94928 48282, 81065 75979

VJA లబ్బీపేటలో కాలేజీలకు బ్యాంక్‌లు, గోడౌన్‌లు, గోల్డ్‌షాపులు, డిజిటల్ మార్కెటింగ్ ఆఫీసులకు హాస్పిటల్‌లకు అద్దెకు/ లీజుకు 94410 04393, 77027 99355

WANTED

Wanted Plots in Hyd Narne Esate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

PROPERTY FOR SALE

విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్ రామవరప్పాడులో లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం వ్యవసాయ భూమి కలదు ఫోన్ : 92461 90045.

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం..
VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్. 4 ఎకరములు కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

LEASE/ SALE

PREMIUM LUXURY
3 BHK Apartments for SALE/ LEASE at Prime Location Patamata VJA-10
✆ 94939 48909

AGRICULTURE LANDS

తోట్లవల్లూరు మండలం, సౌత్ వల్లూరు గ్రామం 54 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. No brokers ఫోన్: 86392 38081

TO LET

VJA Satyanarayanapuram New 3BHK Flat for Rent Video Security Parking Etc Only for Vegetarians. ✆ 99498 46721, 97030 65461

Posh Flat Near Sentini Hospital 1900 S.Ft. 3BHK, Anne Towers, 1st Floor with Car Parking. Rent: 26,000/- ✆ 88978 25678.

3BHK Flat For Rent in B2-1, B Block, Myhome Enclave, Beside Metro Whole Sale, Mogalraja puram, Vijaya wada. ✆ 98489 22522

VJA- బందరురోడ్‌కు అతి సమీపంలో E/F, 3 BHK, 3 బాత్స్ 3rd ఫ్లోరు, కార్ పార్కింగ్‌తో అద్దెకు. సాయికృష్ణ రెసిడెన్సీ, బృందావన కాలనీ. ✆ 98494 54534

VJA, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ నిర్మల అపార్ట్‌మెంట్ నందు 2nd ఫ్లోర్ 2BHK అద్దెకు కలదు. ✆ 94401 57261, 94414 08383.

Flat అద్దెకు. లబ్బీపేట ఆదర్శరోడ్, మధువన్ రెస్టారెంట్ దగ్గరలో అభ్యుదయ అపార్ట్‌మెంట్స్‌లో Flat No A5 అద్దెకు. కారు పార్కింగ్. ✆ 78937 38999

3BHK, 1st Floor, 2Balconies, Cupboards, Wardrobes, Lift, Car Parking, Vinaya Aprts, Gayatri Nagar, Near Pinnamaneni Polyclinic Rd, Job Holders Contact. Whats app No: 18134207852

VJA-Bharathi Nagar Modern Duplex Individual House with Servent Accommo dation for Residence/ Guest House. ✆ 83418 35845.

సింగ్‌నగర్, నందమూరి నగర్ తోటవారివీధి, 11వ లైన్ 2BHK E/F,GF,FF, 1250S.Ft. కారు పార్కింగ్‌తో అద్దెకు 984509 4698, 89514 40755

VJA, బందరు రోడ్డు, మురళీ ఫార్చ్యూన్ హోటల్ రోడ్డులో, సత్య అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో 3B/R ఫ్లాట్, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో ఆఫీసు రెసిడెన్సీలకు అద్దెకు.✆ 98481 22773

3BHK ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. పామర్రు మండలం కొమరవోలు గ్రామము ఇండియన్ బ్యాంక్ ఎదురుగా సంప్ర|| ✆ 90300 35298.

2BHK ఫ్లాట్ 2nd ఫ్లోర్ రామవరప్పాడు రాజుల బజార్ సాయి టాలెంట్ స్కూల్ దగ్గర అద్దెకు కలదు. ✆ 98481 44702.

COMMERCIAL

2500SFt Gr. & 1st Floors (Each) Posh Commercial Building, Behind Funtimes, Vja, Suitable for Boutique, Play Schools, Real Estate Office, 4 Car Parkings. Rent: 50,000/- Each. ✆ 88978 25678.

VJA బందర్ రోడ్ NTR సర్కిల్ 360 sft గ్రౌండ్ ఫ్లోర్ షాప్ రెంట్‌కు ఉన్నది. Ph.99088 19301, 96404 16219

కంకిపాడు కరూర్ వైశ్యా బ్యాంక్ పైన 1st ఫ్లోర్ షాపు 24 పొడవు, 12 వెడల్పు మరియు 2 BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 90009 28927.

VJA మహానాడురోడ్ AXIS బ్యాంకుపైన 4వ ఫ్లోరు 2300 S.Ft ఆఫీసు, బ్యాంకు, కమర్షియల్‌కు అద్దెకు కలదు. ✆ 94401 57261, 94414 08383

VJA కటేజ ఇండస్ట్రీయల్ ఏరియా, మెయిన్ రోడ్ ఫేస్ 35HP కరెంటుతో ఆఫీస్/ గోడౌన్/ ఇండస్ట్రీకి అనుకూల మైన గ్రౌండ్: 2,000Sft, 1st 2500S.Ftతో G+1 అద్దెకు ✆ 99088 41114

2,600 SFt Ground and 1st Floor Hospital / Office Space for Rent. Near Suryarao pet, Vijayawada. ✆ 91606 83161, 63052 76554

నిడమానూరులో గోడౌన్ అద్దెకు
నిడమానూరులో, హైవే ఫేస్, నారాయణ కాలేజ్, వైష్ణవి భవన్ ప్రక్కన, మిత్రా దాబా ఆనుకొని 8680 చ॥అ॥ గోడౌన్ అద్దెకు
✆ 96764 00122 98481 50838

AC Sheet Shed With Varanda 2700 S.Ft With 60HP Power @Nidamanuru Opp: Ele. Substation, Vijaya wada. ✆ 97034 24999.

7,000 S.Ft గోడౌన్ RCC Building VJA, ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్ లోడింగుకు వీలుగా అద్దెకు ✆ 84312 51822.

TO-LET COMMERCIAL
VJA, Eluru Road Facing, Chuttugunta Center, Ground Floor 3100 Sq.Feet Commercial Space for Lease. Suitable for Showrooms, Office Etc.
✆63033 44320

నేషనల్ హైవే 16 ప్రక్కన హనుమాన్‌జంక్షన్‌లో 21,000 చ|| అడుగుల గోడౌన్ అద్దెకు కలదు. ✆ 96524 23822, 93999 99914.

TO-LET FOR OFFICE
Accomodation 2000 sft. in 1st floor Suitable For Banks / Offices Facing @ Eluru Road and 12 x 12 Shop For Rent facing at Kodandaramireddy Street in Ground Floor at Eluru Road, Vijayawada
9885111144

ఆఫీసుల కొరకు అద్దెకు. 2nd ఫ్లోర్ 1025S.Ft యార్లగడ్డ భవన్ ఆంధ్రా హాస్పిటల్ ఏదురుగా, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, VJA-2, ✆ 94403 73802

SECOND SALE

Furniture for Sale. (Good Condition) Related to Readymade Garment Store @ MG Road, Vijayawada. 97043 87132, 99895 51919.

MORE CLASSIFIEDS ON PAGES 9

విజయవాడ - మచిలీపట్నం హైవేలో విద్య, వైద్య, వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగాలలో దినదినాభివృద్ధి చెందుతూ తన ప్రత్యేకతను చాటుకొంటున్న కంకిపాడు జోన్ పరిధిలో,
ఇన్వెస్టర్ల పెట్టుబడికి లాభదాయకమైన ఆదాయాన్ని అందించే విధంగా యం.ఆర్.ఎస్టేట్స్ & ప్రాజెక్ట్స్ ప్రై. లిమిటెడ్ ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్ట్...
ఓపెన్ ప్లాట్స్ - ఇండిపెండెంట్ హౌసెస్ - విల్లాస్
M.R'S Arcadia @ GANDIGUNTA Kankipadu Zone
BANK LOAN FACILITY AVAILABLE
రియల్ ఎస్టేట్ రంగంలో గత 30 సం||లుగా కస్టమర్ల స్వంత ఇంటి కలను నిజం చేస్తూ విజయవాడ పరిసర ప్రాంతాలలో అనేక ప్రాజెక్ట్స్‌ను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సంస్థ
M.R. ESTATES & PROJECTS PVT.LTD. ఫస్ట్ ఫ్లోర్, నవమల్లిక బిల్డింగ్, టీచర్స్ కాలనీ, 5వ లైను, ఫన్‌టైమ్ క్లబ్ ప్రక్కన, విజయవాడ.
✆ 98499 58449 / 70950 59166

JOBS

Wanted Supervisor, Telecaller, Manager for Real Estate Office in Vijayawada. ✆ 97364 54545, 94324 54545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 16K + Incentives. Vijayawada. ✆ 96031 36899.

Civil Auto CAD Operators Wanted. Qualification: B.Tech (or) Dip (Civil) for Railway ROB/RUB Projects (Male). ✆ 91775 99451.

విజయవాడలో నూతనంగా ప్రారంభిస్తున్న ఆయోధ్యసొసైటీకు రికవరీ ఆఫీసర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం+T.A. ✆ 80740 26839, 7013142818.

విజయవాడ పటమట టూవీలర్స్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. అర్హత:2+Years. Salary 15,000 to 20,000. సంప్ర. ✆ 96969 99499

Hyd సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచి జీతం, భోజనం, వసతి ✆ 98662 52220

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు జోనల్ ఎగ్జిక్యూటివ్స్ జీతం 25,000/-, కంప్యూటర్- డేటా- ఎంట్రీ ఆపరేటర్స్ జీతం 17,000/- ఇవ్వబడును. Resume to Whatsapp మరియు Call ✆ 85200 01558.

హోల్‌సేల్ బట్టలషాపులో Tally బిల్లింగ్‌కు (పు/ స్త్రీ) జీతం: 15K & హెల్పర్స్ కావలెను. జీతం: స్త్రీలు- 12K, పు- 15K సంప్ర: బీసెంట్‌రోడ్డు, LIC ఆఫీస్ దగ్గర VJA. ✆90307 81287

We are Hiring Junior Architect. Qly: B.Arch/ Civil Engineer. Qly: B.Tech: 3Ds Max Designer. Contact. ✆ 85001 61138.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

Wanted Female Telecallers & Counsellors for a reputed college in Labbipet. Pay upto 15k+incentives. Qual: Any Degree. Age: 25-40 yrs. Min 2yrs exp. Ph: 63030 85727.

WANTED
Wanted Below 25 Years of Age are Required for
FMCG Warehouse Operations
in VIJAYAWADA
Contact: 98490 55553

Wante Female Nursing Staff for ICU, GNM/B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kothapet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

Wanted System Operators in the Haier Service Centre, Vijayawada. Contact: 95508 49966.

WANTED
Fiber Technician/ Sales Executives
Qualification : ITI/ Polytechnic / Graduation.
Interested Candidates can Apply
Address : 40-1-70, 3rd floor, Opp Eenadu, Bandar Road, Vijayawada. PH: 9705822223
IT BROADBAND
hr@e-net.in

డోర్స్ & విండోస్ సేల్స్‌లో అనుభవమున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ మస్ట్. Sal+ TA+ DA. Biodata Send to. ✆ 70329 95715

ప్రముఖ ఆర్కిటెక్ట్స్ & సర్వేయర్ కంపెనీ నందు పనిచేయుటకు 2 సం|| అనుభవం గల డ్రాఫ్ట్‌మెన్ సివిల్ (Auto Cad), సర్వేయర్ (D.G.P.S./ E.T.S.) మరియు ఆఫీస్ బాయ్/ ప్రిసమ్ బాయ్ కావలెను. ✆: 97057 77688.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

గుంటూరు, మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

EENADU Classifieds

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ 81216 63834, 80191 51577.

కేర్ టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరాబందీ లేకుండా ఉన్న మగ వారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు: 12,000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40,000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. వివరములకు: 9010299252.

WANTED
•Marketing Executives
Experience in the Electricals
•Tele Marketing
•Office Boys (10th)
only Male Candidates
Send Resume to WhatsApp
9848124857 (Don't Call)
COLUMBO ELECTRICALS
Jhanda Chettu Rd, VJA-1

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

WANTED
Sr. Accountants - 2 nos. (Male only) &
Office Boy - 1
ప్రముఖ ట్రావెల్ కంపెనీలో పనిచేయుటకు కావలెను.
Salary based on experience.
Call or Whats App. your resume to:
PREM TRAVELS
Gurunanak Colony, Vijayawada
91820 20604

ప్రభుత్వ బ్యాంక్ అనుబంధ సంస్థలో పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు కావలెను, Q: ఇంటర్, 20k To 40k. ✆ 98662 85503

ప్రముఖ ప్లైవుడ్ హోల్‌సేల్ షాపులో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contact ✆ 92474 76434

ఫిమేల్ టెలీకాలర్స్ - 10Nos లొకేషన్: విజయవాడ. ప్రముఖ కంపెనీలో పని చేయుటకు కావలెను. Q : 10th/Inter. Sal :11k- 20k+ Incentives upto -50k (P.M). ✆ 99515 88333.

WANTED
A Reputed Food Exports Company Require
☞ Exports Manager
☞ Finance Manager
☞ Procurement Manager
Also Invited applications for other staff categories.
Salary best in the industry
Candidates with relevant experience can send their resumes to
MMK FARMS PVT. LTD.
#54-15-3, Ring Road, Vijayawada-8
e-mail: mmkfrms@rediffmail.com
✆ 9010394000

విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర గ్రానైట్ షాపులో పనిచేయుటకు సేల్స్ పర్సన్ మరియు ఇంట్లో వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ✆ 94405 41233

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) కావలెను. ✆ 90005 36793.

కావలెను
విజయవాడ మరియు గుంటూరు పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
అర్హత : డిగ్రీ & డెయిరి మార్కెటింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు అప్లై చేయగలరు.
MODEL DAIRY
Airport Road, Vijayawada.
Cell: 98485 47773
modeldairy111@yahoo.com

ఏలూరు జిల్లా చింతలపూడిలో హోల్‌సేల్ ఉల్లిపాయల వ్యాపారంలో గుమస్తాలుగా చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. మంచి జీతం, భోజనం + రూము ఇవ్వబడును. ✆ 9701731479.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 94948 37387.

ఆఫీస్ హెల్పర్ పోస్టుకు పురుషులు కావలెను. 10వ తరగతి పాసైనవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్ర ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 5 గం.లకు.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్స్, మార్కెటింగ్ అసోసియేట్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. (ఇంటర్/డిగ్రీ) ✆ 90143 18756.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

డేటాఎంట్రీ పోస్టుకు, ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఇంటర్/ డిగ్రీ అర్హత కలిగినవారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, #27-11-37, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్ర ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా|| 6 గం.లకు.

బ్యాంక్ కాలనీ విజయవాడలో పిల్లలను చూసుకొనుటకు కేర్ టేకర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Contact: 98661 49217.

సేల్స్‌మెన్/సేల్స్‌గర్ల్స్ కావలెను
పాపులర్ షూ మార్టు
విజయవాడ పట్టణంలోని మా పాపులర్‌షూమార్టు షోరూమ్స్ నందు సేల్స్‌మెన్, సేల్స్‌గర్ల్స్‌గా పనిచేయుటకు 18 సం॥లు పైబడిన వయసు గల అభ్యర్థులు కావలెను.
జీతం : 18,000/- తగ్గకుండా, PF, ESI ఇవ్వబడును.
సంప్రదించవలసిన నెంబర్లు
98 660 73 410
70 956 62 616
careers@popularshoemart.com

విజయవాడ, కృష్ణా జిల్లాలలో ప్రముఖ టీ పొడి కంపెనీ ప్రొడక్ట్‌ను మార్కెటింగ్ చేయుటకు సేల్స్‌మెన్స్- 3, 4వీలర్ డ్రైవింగ్ వచ్చిన మార్కెటింగ్ డ్రైవర్-1 కావలెను. జీ: 20,000+ DA+ పెట్రోల్ అలవెన్స్. ✆ 93938 88885.

విజయవాడలోని ప్రముఖ వెజ్ రెస్టారెంట్ నందు పని చేయుటకు క్యాషియర్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర. ✆ 79890 37277

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం||లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర|| ✆ 93921 33234.

DTDC **కొరియర్** భవానీపురం ఏరియాలో కొరియర్స్ డెలివరీస్ చేయటానికి అనుభవం ఉన్న Boys కావలెను. స్పాట్‌జాయిన్ జీతం 20వేలు. ✆ 92995 52535

పటమటలోని ప్రముఖ జిరాక్స్ షాప్ నందు పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP ఆపరేటర్లు, జిరాక్స్ ఆపరేటర్లు స్త్రీ/పు కావలెను. ✆ 98480 75173.

హరివిల్లు అప్రూవ్డ్ ప్లాట్స్ సేల్స్‌కై లోకల్ పరిచయాలతో కమిషన్ పద్ధతిపై ఆసక్తి గల M/F టీచర్స్, రిటైర్డ్ పర్సన్స్, బిజినెస్ ఏజెంట్స్‌గా. ✆ 95427 56666.

ఫర్నిచరు షోరూంలో Helpers-Male కావలెను Q:10th /Inter- Alankar Steel Products Museum Road-VJA. 70325 78687

విదేశంలో పనిచేయడానికి వీసా కలిగిన మధ్య వయస్సు భార్యాభర్తలు కావలెను. ఒకటిన్నర సం॥ వయస్సుగల ఇద్దరు చిన్నపిల్లల పనులు చూసుకుంటూ ఇద్దరు కుటుంబ సభ్యులకు వంట చేయాలి. సంప్ర: 9550208477.

FACULTY/ TEACHERS

కొండపల్లిలో ఉన్న స్కూల్‌కు LKG - X వరకు, టీచర్లు, ట్యూటర్స్, PROలు, టెలీకాలర్స్, ఆయాలు కావలెను. ఫోన్: 91825 20812, 63007 41751.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ★విజయవాడలో వ్యాన్లు, కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి కల్పించబడును. ✆ 80084 66998.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి ఛార్‌ధామ్, నేపాల్+ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయి చరణ్ ✆ 93983 36779

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాద్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌దామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

రామేశ్వరం, కన్యాకుమారి, మదురై 12,500/-. 8రో|| 22-1, కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య 13వేలు, 10రో|| 7-2. రైలు, బస్, భో+రూం. Hyd నుండి 96189 33189

మేం ఆడితే లోకమే ఆడదా..

వీక్షిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

తరలివచ్చిన ప్రజలు

ఆనందమానందమాయే

ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు చివరి రోజైన శనివారం అంగరంగవైభవంగా జరిగాయి. నగర ప్రజలు విశేషంగా తరలివచ్చి ఆద్యంతం ఆస్వాదించారు. - న్యూస్‌టుడే, భవానీపురం

అలరించిన జింక

సృజనలో.. మనిషి మేధస్సుతో ఏఐ పోటీ పడలేదు

'నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ' సదస్సులో వక్తలు



మాట్లాడుతున్న మౌనశ్రీ మల్లిక్, పక్కన శ్రీకరుణ, వేదాంతం శ్రీపతిశర్మ, బ్నిం

ఈనాడు, అమరావతి: 'సాంకేతికంగా ఎంత ముందుకు వెళ్లినా.. సృజనాత్మకత విషయంలో మనిషి మేధస్సును దాటి ఆలోచించే పరిజ్ఞానం ఎప్పటికీ రాదు. కృత్రిమ మేధ... రాసిన కథ, పాటలను ఎక్కడో అంతర్జాలం మొత్తం వెతికి వాటిలో నుంచి కూర్చుకుని ఇవ్వగలదు. కానీ.. మనిషి మేధస్సులో నుంచి ఉద్భవించే.. శూన్యంలో నుంచి పుట్టే పాట, కథలకు.. అవి ఏ రకంగానూ పోటీగా నిలబడలేవని' కవి, ప్రముఖ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, రచయిత వేదాంతం శ్రీపతి శర్మ, కార్టూనిస్ట్, రచయిత భమిడిపల్లి నరసింహమూర్తి(బ్నిం) తదితరులు పేర్కొన్నారు. ఆవకాయ్ అమరావతి ఉత్సవాల్లో భాగంగా 'నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ' అంశంపై సదస్సును శుక్రవారం నిర్వహించారు. చందమామ కథకురాలిగా ప్రాచుర్యం పొందిన శ్రీకరుణ ఈ చర్చాగోష్ఠికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఏఐ యుగంలో.. సాంకేతికతతో పోటీపడి కథలు రాయడంలో ఎలాంటి సవాళ్లను మనిషి ఎదుర్కొనబోతున్నాడనే సందేహానికి వక్తలు తమదైన రీతిలో సమాధానాలిచ్చారు. 'మనిషికి ఉన్న సృజన.. యంత్రానికి ఉండదు. ఎందుకంటే వాటికి హృదయం ఉండదని' పేర్కొన్నారు. అనంతరం సినిమా కథల్లో పాటల పాత్ర, నాటి పాతతరం సినిమాలు, నటులు, కార్టూన్లు, రచనలు.. ఇలా అనేక అంశాలపై వక్తలు సంభాషించారు.

అంతరిక్షం నుంచి ఆవకాయ వరకూ తెలియాలి

అంతరిక్షం నుంచి ఆవకాయ పచ్చడి చేయడం వరకూ అన్నీ గీత రచయితలకు తెలిసి ఉండాలి. అప్పుడే సందర్భాన్ని బట్టి అర్థవంతమైన పాటలను రాయగలరు. ఆత్రేయ లాంటి వాళ్లు రాసిన అనేక పాటల్లో.. కథలోని మొత్తం భావం అద్భుతంగా వర్ణించేవాళ్లు. సినిమా, సీరియళ్లలో ప్రతి పాట కథలో భాగమే. పాత్ర ఔన్నత్యాన్ని, వారిలోని భావాలను మరింత బలంగా చెప్పేందుకు ఉపయోగపడే సాధనమే పాట. సినిమాలలో మాట ఎక్కడైతే ఆగుతుందో.. అక్కడి నుంచి పాట కొనసాగిస్తుంది. **- మౌనశ్రీ మల్లిక్, కవి, గీత రచయిత**

కథ చెప్పే తీరులోనే ప్రతిభ ఉంటుంది..

మనం ఏ కథ రాసినా.. అది ఉన్నతస్థాయిని పెంచడానికి దోహదపడాలి. నేటి సామాజిక అంశాలకు అన్వయిస్తూ రాసే కథలకు ఆదరణ ఎక్కువ ఉంటుంది. ఒక కథను చూసి.. దానిని సినిమాగా ఊహించుకుని చిత్రీకరించడం గొప్ప విషయం. కథను ఎంత బాగా చెప్పగాలిగారన్న దాన్ని బట్టి.. దర్శకుల ప్రతిభ ఆధారపడి ఉంటుంది. కథలకు, కార్టూన్‌లకు మధ్య తేడా ఉంది. ఎంత పెద్ద విషయాన్నయినా.. ఒకే ఒక్క చిత్రంతో వ్యంగ్యంగా చెప్పేవి కార్టూన్‌లు.
- భమిడిపల్లి నరసింహమూర్తి (బ్నిం), కార్టూనిస్ట్, రచయిత

రచయిత ఓ స్టైల్‌ను సృష్టించుకోవాలి..

నర్తనశాల, మాయాబజార్, మల్లీశ్వరి లాంటి.. అలనాటి అద్భుతమైన సినిమాలను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా చూడాలనిపించేలానే ఉంటాయి. వాటి స్క్రీన్‌ప్లే అంత గొప్పగా ఉంటుంది. నేను ఒకప్పుడు మాయాబజార్ సినిమా రివ్యూ రాయడానికి కనీసం 25 సార్లు చూడాల్సి వచ్చింది. అప్పట్లో ఆ సినిమాల్లోని ఎస్.వి.రంగారావు, ఎన్టీఆర్ లాంటి వాళ్లు తమ నటనాకౌశలం, డైలాగ్‌లను చెప్పే విధానంతో ప్రతి సన్నివేశం మరింత రక్తి కట్టేవి. నేను కథలు, నాటకాలు అనేకం రాసినా.. నాకు షార్ట్ స్టోరీస్ అంటేనే ఇష్టం. ప్రతి రచయితా తనకు తాను ఒక స్టైల్‌ను సృష్టించుకోవాలి. ఆ స్టైల్‌ను చూసి రచనలను గుర్తించగలిగితే.. అదే చాలా గొప్ప విషయం. **- వేదాంతం శ్రీపతిశర్మ, ప్రముఖ రచయిత**

సంక్రాంతి గొప్పతనం చాటిన.. ప్రదర్శన

ఆకట్టుకున్న ఇంగ్లండ్ నుంచి వచ్చిన బృందం

ఈనాడు, అమరావతి: 'దూడా బసవన్నల కోలాహలం.. ముత్యాల ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలు.. గాలిపటాల రెపరెపలు.. పిండి వంటల ఘుమఘుమలు.. ఇవీ మనదైన సంక్రాంతి పండగ వేళ ఇంటింటా కనిపించే అపురూప దృశ్యం. ఈ సంస్కృతి, సంప్రదాయాలను.. మన భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపైనే ఉంది. అందుకే.. ఈ ప్రయత్నమని' ఇంగ్లండ్ నుంచి వచ్చిన నీలిమ పెనుమర్తి, సంగీత శ్రీ, జాహ్నవి పేర్కొన్నారు. ఆవకాయ్ అమరావతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలోని భవానీద్వీపంలో వీళ్ల ప్రదర్శన నిర్వహించారు. సంక్రాంతి స్కిట్ ఆకట్టుకుంది. సంగీతం, మాటలతో సాగే సార్థక కథలు 'పేరంట'.. సంక్రాంతి శోభను ఈ బృందం కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించింది. సుదీర్ఘ నాటక సంప్రదాయంతో ఈ ప్రదర్శనను అత్యంత హృద్యంగా రూపొందించారు. విదేశం నుంచి స్వదేశానికి వచ్చిన కుమార్తెలుగా నీలిమ, సంగీత నటించారు. వారి తల్లి జాహ్నవిగా చేసిన సంభాషణలో భాగంగా.. సంక్రాంతి అంటే ఏంటనేది వివరించిన తీరు ఆకట్టుకుంది. సంక్రాంతి కళలను చేతికి పంట వచ్చిన ఆనందం.. మనదైన తెలుగు సామెతల గొప్పతనం.. అంతా కలిసి రంగోలీలు వేస్తూ.. గాలిపటాలు ఎగరేస్తూ.. ఇలా.. చేసిన పిండి వంటలను ఆరగిస్తూ.. చేసుకునే సంక్రాంతి వేడుకను కళ్లకు కట్టినట్లు వేదికపై ప్రదర్శించి చూపించారు. సురభి సంస్థ కళాకారులు.. దూడా బసవన్నలా చేసిన ప్రదర్శన సైతం అలరించింది. వీరి ప్రదర్శన తగ్గట్టుగా.. మీనుల విందైన సంగీతాన్ని వినిపించారు. మన తర్వాత తరాలు.. దేశంలోనే ఉన్నా.. విదేశాల్లో ఉన్నా.. సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకూడదని.. వీరి ప్రదర్శన ద్వారా సందేశమిచ్చారు.

స్కిట్‌ను ప్రదర్శిస్తున్న నీలిమ, సంగీత, జాహ్నవి, సురభి కళాకారులు

అలరించిన జావేద్ అలీ సంగీత విభావరి

భవానీపురం: 'నీ కన్ను నీలి సముద్రం నా మనసేమో అందులో పడవ ప్రయాణం'.. 'గాలిలో ఊగిసలాడే దీపంలా.... ఓ బుజ్జి తల్లి నా కోసం..' అంటూ గాయకుడు జావేద్ అలీ పాటలు అలరించాయి. 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జావేద్ అలీ సంగీత కచేరీ కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో తెలుగు, హిందీ సినిమాల్లోని వివిధ రకాల పాటలు ఆలపించారు.

ఎన్టీఆర్ పేరు వింటేనే.. ఉత్సాహం

మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్

ఈనాడు డిజిటల్, అమరావతి: ఎన్టీఆర్ పేరు వింటేనే ఉత్సాహం వస్తుందని మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ పేర్కొన్నారు. ఆవకాయ్ అమరావతి వేడుకల్లో భాగంగా.. ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. టీడీ జనార్దన్ మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ పోషించిన వైవిధ్య పాత్రలు ఎవరూ చేయలేరు. ఒక సినిమాలో ఆయన పాత్రల్లో ఆయన నటించారు. అది ఎవరికీ సాధ్యం కాదు. మహా కళలు ఆస్వాదించే ఆయన ఆహార భద్రత పథకం తీసుకొచ్చి 'పేదల కడుపు నింపారు' అని కొనియాడారు. అధికార భాషా సంఘం చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు విక్రమ్‌రావు మాట్లాడుతూ.. 'సర్వేపల్లి రాధాకృష్ణన్ నిత్యం భగవద్గీత పారాయణం చేసేవారని, అది చేస్తున్నప్పుడు ఎన్టీఆర్ కన్పించేవారని స్వయంగా ఆయనే చెప్పారు. ఎవరూ నటించని పాత్రల్లో ఆయన నటించారు. ఆయన ఎనిమిదో అద్భుతం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బుర్రా సాయి మాధవ్

యాంకర్ మాధవి

(విక్రమ్‌రావు)

అలరించిన చౌరస్తా బ్యాండ్..

కృష్ణా నదీ తీరంలో ఆవకాయ్ అమరావతిలో భాగంగా జరిగిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. చౌరస్తా బ్యాండ్ వారి పాటల ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. ★ ప్రేమ కథ-పాటల ప్రదర్శన ప్రేక్షకులను కట్టి పడేసింది. హిందీ, తెలుగు పాటలకు కళాకారులు చేసిన నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.★ గుమ్మడి గోపాలకృష్ణ శ్రీకృష్ణుడి వేషధారణలో కురుక్షేత్ర పద్యాలు పాడి ఔరా అనిపించారు.

అపురూప గ్రంథాలు.. విలువైన జ్ఞాపకాలు

పుస్తక మహోత్సవంలో పురాతన పుస్తకాలు

ఈనాడు, అమరావతి

రాష్ట్రంలోని పలు గ్రంథాలయాల్లో ఉన్న అరుదైన.. పురాతన పుస్తకాలు, లేఖలు, తాళ, తామ్ర పత్రాలు విజయవాడలోని 36వ పుస్తక మహోత్సవంలో ప్రస్తుతం కొలువుదీరాయి. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌లో.. వీటన్నింటినీ తీసుకొచ్చి ప్రదర్శనకు ఉంచారు. వీటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో సాహిత్య అభిమానులు, పుస్తక ప్రియులు ఆసక్తి చూపిస్తున్నారు.

- 'కబీరు స్వహస్తాలతో రాసిన.. అభంగములు గ్రంథం ఆకట్టుకుంటోంది. కబీర్‌దాస్ చేతిరాత చూసేందుకు.. అచ్చువేసిన పుస్తకం మాదిరిగా అందంగా ఈ గ్రంథంలో కనిపిస్తోంది.
- శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం రాత ప్రతికి సంబంధించిన ప్రత్యేక ముద్రణ పుస్తకం కూడా ఈ స్టాల్‌లో ఉంది.
- 1771లో ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా.. ఫస్ట్ ఎడిషన్ కూడా ఇక్కడుంది. కళలు, విజ్ఞాన శాస్త్రాల నిఘంటువుగా అప్పట్లో ప్రాచుర్యం పొందింది.

పౌర గ్రంథాలయశాఖ స్టాల్

శ్రీశ్రీ మహాప్రస్థానం రాత ప్రతి

కబీరు స్వహస్తాలతో రాసిన అభంగములు గ్రంథం

ప్రముఖులను జ్ఞప్తికి తెచ్చేలా..

అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, సురవరం ప్రతాపరెడ్డి, పాతూరి నాగభూషణం, కాశీనాథుని నాగేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, వెంకట నరసింహశాస్త్రి, వావిలాల గోపాలకృష్ణయ్య.. సహా గ్రంథాలయోద్యమంలోని ప్రముఖుల చిత్రపటాలను సైతం ఈ స్టాల్‌లో ఏర్పాటు చేశారు.

అనేక అపురూప గ్రంథాలు సైతం..

1858లో ముద్రించిన హోలీ బైబిల్, మెకంజీ రాసిన రాతప్రతి, శ్రీరాజరాజనరేంద్ర.. పట్టాభిషేక సంచిక, సంస్కృతం.. తెలుగు.. సర్వశబ్ద నిఘంటువు సహా అనేక పుస్తకాలు ఈ స్టాల్‌లో కొలువుదీరాయి.

స్వరూపం ఇదీ..

రాష్ట్రంలోని పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న 921 గ్రంథాలయాలు, వీటిలో 67 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాటితో సహా మొత్తం వివరాలను ఈ స్టాల్‌లో ఉంచారు.
- రాష్ట్రంలోని మొత్తం పుస్తకాల డిపాజిట్ సెంటర్ల సంఖ్య: 1,322
- 2025లో గ్రంథాలయాల్లో చదువుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల్లో.. 380 మంది ఉపాధ్యాయులు, 345 మంది పోలీసు కానిస్టేబుళ్లు ఉన్నారు.

నాటకరంగ పోకడలు అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న సాంబశివరావు, శివప్రసాద్, సత్యనారాయణ, శాంతారావు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు నాటకరంగం పూర్వ వైభవాన్ని తిరిగి సాధించాలంటే ప్రపంచ సాహిత్యాన్ని, అంతర్జాతీయ నాటకరంగ పోకడలను లోతుగా అధ్యయనం చేయాలని నాటకరంగ నిపుణులు కందిమళ్ల సాంబశివరావు అన్నారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం రెండో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై 'పాతికేళ్ల నాటకరంగం' అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. నాటక రచయితలు సినిమాలు, టీవీ సీరియళ్ల ప్రభావానికి లోనుకాకుండా అధ్యయనాన్ని పెంచుకోవాలన్నారు. యువతకు తెలుగు నాటకరంగ మౌలిక స్వరూపం, విశిష్టత తెలియజేసేలా శిక్షణా శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన అప్పాజోస్యుల సత్యనారాయణ శ్రవ్య- దృశ్య కావ్యాల మధ్య తేడా గ్రహించిన రచయితలే మంచి నాటకాలను రచించగలరన్నారు. వీధినాటక కళాకారుడు కె.శాంతారావు మాట్లాడుతూ నాటకం కాలక్షేపం కాదని, సామాజిక చైతన్యానికి శక్తిమంతమైన సాధనమని పేర్కొన్నారు. వల్లూరి శివప్రసాద్ కార్యక్రమానికి స్వాగతం చెప్పారు.

ప్రజా చైతన్యమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం



పుస్తక ఆవిష్కరణ చేస్తున్న లక్ష్మణరావు తదితరులు

విజయవాడ సాంస్కృతికం: మారుతున్న సామాజిక పరిణామాల నేపథ్యంలో ప్రజా చైతన్యాన్ని సజీవంగా ఉంచడమే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురణలు సాగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం మూడో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక పుస్తకాల ఆవిష్కరణ సభకు ఆయన అధ్యక్షత వహించారు. 'దాచేస్తే దాగని సత్యం-జీవ పరిణామం' పుస్తకాన్ని దేవరాజు మహారాజు, 'మానవతామూర్తి మేడమ్ క్యూరీ' పుస్తకాన్ని సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి శ్రీనివాసరావు, 'బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక' పుస్తకాన్ని రాచర్ల శివ ఆవిష్కరించారు. దేవరాజు మహారాజు మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాచర్ల శివ పుస్తక పఠనం బాల్యం నుంచే వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందన్నారు. కె.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

సామాజిక పరిణామాలతో చలపాక కవిత్వాలు

కార్యక్రమంలో సాంబశివరావు, లక్ష్మయ్య, వల్లభరావు, వశిష్ట తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: చలపాక ప్రకాష్ తన కవితల్లో సమకాలీన సామాజిక పరిణామాలు, వాటిలో నలిగిపోతున్న సామాన్యుల జీవనాన్ని హృద్యంగా ఆవిష్కరించారని వక్తలు పేర్కొన్నారు. పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శనివారం ఆఖరి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఆయన కవితా సంపుటి 'కవిత్వం రాసే చేతులు' ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు డా.గుమ్మా సాంబశివరావు అధ్యక్షత వహించగా కవితా సంపుటిని ప్రజాశక్తి లక్ష్మయ్య ఆవిష్కరించారు. 'నానా' పుస్తకంపై సమీక్ష నిర్వహించారు. వెన్నా వల్లభరావు, మౌనశ్రీ మల్లిక్, వశిష్ట సోమేపల్లి, డా.చుండూరు మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

కళా ప్రపూర్ణ, పద్మశ్రీలను అందుకున్న ఏకైక వ్యక్తి తుర్లపాటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు పత్రికా రంగంలో కళాప్రపూర్ణ, పద్మశ్రీలను అందుకున్న ఏకైక వ్యక్తి తుర్లపాటి కుటుంబరావు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై తెలుగు కళావాహిని, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి, కృష్ణ కళాభారతి అధ్వర్యంలో ప్రద్మశ్రీ డా.తుర్లపాటి కుటుంబరావు సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ 4 వేలకు పైగా జీవిత చరిత్రలు, 16 వేలకు పైగా ప్రసంగాలు చేసి తుర్లపాటి ప్రపంచ రికార్డు సృష్టించారని కొనియాడారు. చింతకాయల చిట్టిబాబు, గోళ్ల నారాయణరావు, డాక్టర్ జి.సమరం, సీపీఎం సీనియర్ నాయకుడు సీహెచ్ బాబూరావు, ప్రసూనారామన్ తదితరులు పాల్గొన్నారు.

సలక్షణంగా సౌభాగ్యదాయిని

ధనుర్మాసం అష్టమిని పురస్కరించుకొని కశింకోట మండలం తాళ్లపాలెంలో శ్రీనూకాంబిక అమ్మవారిని శనివారం లక్ష పసుపు కొమ్ములతో అలంకరించారు. – కశింకోట, న్యూస్‌టుడే

ఏసీపీపై విచారణకు ఆదేశాలు

విశాఖపట్నం: జీవీఎంసీ గాజువాక జోన్ సహాయ ప్రణాళికాధికారి కె.వెంకట్రావుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మున్సిపల్‌శాఖ విజిలెన్స్ విభాగం మెమో జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్‌తోపాటు డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కూ మెమో కాపీలుఅందాయి. ఎండాడ జనసేన నాయకులు ఇటీవల ఏసీపీపై ఫిర్యాదు చేశారు.

నిగ్గుతేల్చినా.. నిస్తేజమే!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – సబ్బవరం, న్యూస్‌టుడే

ఆక్రమించిన భూమిలో వేసిన రహదారి

'గత ప్రభుత్వంలో అధికారం అండతో వైకాపా నాయకులు రెచ్చిపోయారు. ప్రభుత్వ భూమి ఎక్కడ కనిపించినా.. వదలకుండా పాగా వేశారు. సబ్బవరం మండలం ఇరువాడలో రూ. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని వైకాపా నేతల అండదండలతో కబ్జాచేశారు. అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సమగ్రంగా సర్వే చేసి.. ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా అధికారులను కోరారు. అయినా.. నేతల ఒత్తిడితో అధికారులు సైతం మిన్నకుండిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటినా.. ఇప్పటికీ దానిపై సమగ్ర విచారణ చేయకుండా జాప్యం చేస్తున్నారు.

ప్రజా ప్రతినిధుల దృష్టికి...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జి ఈ ఆక్రమణ వ్యవహారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, అనకాపల్లి సి.ఎం.రమేశ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉప తహసీల్దారు సర్వే చేసి.. 1.26 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని తేల్చారు. వారం రోజుల్లో కబ్జా స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినా స్పందించకపోవడంతో భూకబ్జా కేసు నమోదు చేశారు. ఆ తరవాత అధికారులంతా తమపని అంతటితో అయిపోయిందని మిన్నకుండిపోయారు. ఈ విషయంపై తాజాగా మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఇరువాడ గ్రామానికి చెందిన బొలిశెట్టి అప్పారావు ఫిర్యాదు చేసినా.. అధికార యంత్రాంగం కనీసం పట్టించుకోవడం లేదు.

విశాఖ జిల్లాకు సమీపంలో ఉన్న సబ్బవరం మండలంలో భూములకు మంచి డిమాండ్ ఉంది. ఉద్యోగులు, ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఇక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మండలంలోని ఇరువాడ గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో ఇక్కడి స్థలాలకు మరింత గిరాకీ ఉంటోంది.

జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వే నం. 103, 106లలో సుమారు 12 ఎకరాల గెడ్డవాగు ఉంది. స్థానికంగా ఎకరా రూ. 6 కోట్ల వరకు పలుకుతోంది. దీంతో గత ప్రభుత్వంలో వైకాపాకు చెందిన ఓ బడాబాబు గెడ్డ భూములపై కన్నేశాడు. దీనిని ఆనుకుని ఉన్న సర్వే నం. 105లో కొంత జిరాయితీ భూమి కొనుగోలు చేశాడు. గెడ్డవాగు భూమిని జిరాయితీలో కలిపేసి ఓ లేఅవుట్ వేసేందుకు యత్నించారు. స్థానికులంతా ఏకమై దీనిని నిలదీయడంతోపాటు లేఅవుట్ పనులు అడ్డుకున్నారు. అప్పట్లో కలెక్టరేట్, స్థానిక తహసీల్దారు కార్యాలయాల వద్ద స్థానిక ఎమ్మెల్యే, గ్రామస్థులు ధర్నాలు చేసి ఫిర్యాదులు చేశారు. అప్పట్లో ఈ వివాదం సంచలనం రేపింది.

మా దృష్టికొస్తే పరిశీలిస్తాం

ఈ వ్యవహారంపై అనకాపల్లి ఆర్డీఓ ఆయిషా వివరణ కోరగా.. సబ్బవరం మండలం ఇరువాడ ప్రభుత్వ భూములకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాలేదన్నారు. గతంలో జరిగిన సర్వే జరిగిన విషయం తెలియదని చెప్పారు. ఫిర్యాదు అందితే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంక్రాంతి.. సంబరాల కాంతి!

ముందస్తు సంక్రాంతి సంబరాలతో పాఠశాలలు కొత్తశోభ సంతరించుకున్నాయి. గొబ్బెమ్మలు, హరిదాసులు, రంగవల్లులు, ధాన్యపు రాశులు.. ఇలా పల్లె జీవనాన్ని, పండగ శోభను విద్యార్థులు కళ్ల ముందుంచేలా వేడుకలు నిర్వహించారు. వేడుకలకు బాలలు, ఉపాధ్యాయులంతా సంప్రదాయ వస్త్రాలు ధరించి రావడం అందరినీ ఆకట్టుకుంది. సంక్రాంతి సంప్రదాయానికి అద్దం పట్టేలా పాఠశాలలను ముస్తాబు చేశారు.

– పాయకరావుపేట, అచ్యుతాపురం, న్యూస్‌టుడే

చూస్తే నోరూరు.. తింటే కంగారు!

ఎలమంచిలి, న్యూస్‌టుడే

కేకులు నోరూరిస్తాయి. మిఠాయిలు రంగులతో మైమరిపిస్తాయి. హోటళ్లలో రుచి కోసం మోతాదు మించి వాడుతున్న పదార్థాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ప్రమాదకర సింథటిక్ రంగులు వాడుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. అన్నింటా రంగుల వినియోగం బాగా పెరిగింది. బిర్యానీ తినాలన్నా భయపడే పరిస్థితి ఎదురైంది.

జిల్లాలో 1800కు పైగా స్వీట్ స్టాల్స్, 1650కి పైగా హోటళ్లు ఉన్నాయి. బేకరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిలో చాలాచోట్ల ఆహార పదార్థాల తయారీలో రంగులు వాడుతున్నారు. వంటకాల్లో రసాయనాలతో చేసిన రంగులు వాడకూడదన్న నిబంధన ఉన్నా ఎవరూ ఖాతరు చేయడం లేదు. కేవలం కేకుల తయారీకి మాత్రమే రంగులు వాడాలని.. అదీ సహజసిద్ధమైనదే అయి ఉండాలని నిబంధన ఉంది. కానీ వాటిని ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. ఫలితంగా ఇలాంటి ఆహార పదార్థాలు తిన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పలువురు గ్యాస్ట్రిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

1. కేకులు ఆకర్షణీయంగా ఉండేందుకు మోతాదు మించి రంగులు వాడుతున్నారు. 80 శాతం మంది సింథటిక్ కలర్లే వాడుతున్నారని అంచనా.

2. చికెన్ తందూరీలో దట్టంగా రంగు వేస్తున్నారు. మాంసాహారం తయారీలో అసలు ఎలాంటి రంగు వాడకూడదని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు అవగాహన సదస్సులు నిర్వహించి చెబుతున్నా హోటల్ యజమానులు పట్టించుకోవడం లేదు. కంటికి ఇంపుగా కనిపించాలని దట్టంగా రంగులు వేస్తున్నారు. బిర్యానీలోనూ పసుపు ఆకుపచ్చ రంగులు వాడుతున్నారు.

రంగులతో తయారు చేసిన కేక్

3. వాడిన నూనెనే మళ్లీ మళ్లీ వాడుతున్నారు. ఇది నల్లగా మారిపోయినా దానిని తొలగించడంలేదు. పలుసార్లు వాడిన నూనెలో కొత్త ఆయిల్ కలిపి వాడటం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

4. బెల్లం తయారీలోనూ రంగులు వాడటం విచ్చలవిడిగా మారింది. మార్కెట్‌లో బెల్లానికి మంచి ధర రావడం కోసం ఇలా చేస్తున్నారు. పంచదార కంటే బెల్లం ఆరోగ్యం అని వైద్యులు చెబుతుండగా రంగులు వేసిన బెల్లం పంచదార కంటే ప్రమాదకరంగా మారింది.

40 కేసుల నమోదు ... ఆహార పదార్థాల్లో రంగులు వినియోగించవద్దని చెబుతున్నాం. జిల్లాలో గత ఏడాది 40 కేసులు నమోదు చేశాం. హోటళ్లలో రంగులు వాడకూడదు. తప్పనిసరి అయితే ప్రకృతిసిద్ధమైనవే వాడాలి. బెల్లంలో కూడా రంగులు వాడుతున్నారని గుర్తించాం. కాగిన నూనె వాడకుండా అవగాహన సదస్సులు పెడుతున్నారు. ప్రజల్లో కూడా మార్పు రావాలి. రంగులు వేసినవి కొనడం మానేయాలి. వీటిపై దాడులు చేసి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపుతున్నాం. – బి.రవికుమార్, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారి

వడివడిగా విజయం వైపు..

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌లో నూరుశాతం ఫలితాల సాధన వైపు విద్యార్థులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. సంకల్ప - 2026లో భాగంగా కళాశాలల్లో విద్యార్థుల ప్రగతి పెంచేందుకు చేపట్టిన సంకల్ప-2026 సత్ఫలితాలు ఇస్తోంది. గతేడాది నవంబరు 24న దీనికి అంకురార్పణ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ స్టడీ అవర్లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 45 రోజుల పూర్తి కావొచ్చింది. ఫిబ్రవరి 20వ తేదీ వరకు వీటిని కొనసాగించనున్నారు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు:	20
ప్రథమ సంవత్సరం విద్యార్థులు:	3,600
ద్వితీయ సంవత్సరం:	2,865

ప్రీ ఫైనల్‌లో పెరిగిన ఉత్తీర్ణత ... వార్షిక పరీక్షలు ఫిబ్రవరిలో నిర్వహించనున్న నేపథ్యంలో ఇంటర్మీడియేట్ బోర్డు ఉత్తీర్ణతశాతం పెంచే దిశగా కసరత్తు చేపట్టింది. దీనికోసం విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా ఏ, బీ, సీ గ్రేడులుగా విభజించారు. ఇప్పటికే ప్రీ ఫైనల్ పరీక్షల తర్వాత ఫలితాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. సంకల్పం ప్రారంభం కాకముందు ప్రథమ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత, 40 శాతం ఫెయిలైన విద్యార్థులుండేవారు. ప్రస్తుతం ఉత్తీర్ణత శాతం 80కి పెరిగింది.

✦ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత 70 శాతం ఉండేది. ప్రస్తుతం ఇది 85కి చేరింది. దీంతో వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపనున్నారు. ప్రథమ ఏడాదిలో 20 శాతం, ద్వితీయంలో 15 శాతం విద్యార్థుల్లో కూడా కేవలం ఒకటి, రెండు సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్మీడియేట్ బోర్డు తాజాగా అభ్యసన సామగ్రి అందిస్తోంది. ఇది చదివితే ఉత్తీర్ణత సాధించే విధంగా దీనికి రూపకల్పన చేశారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం... ఫెయిలవుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా మెటీరియల్ సరఫరా చేశాం. దీనిలో ఉత్తీర్ణతకు అవసరమైన మార్కులు వచ్చేలా మెటీరియల్ సిద్ధం చేశారు. దీనిపైనే తర్ఫీదు ఇస్తాం. శతశాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా అధ్యాపకులు పని చేస్తున్నారు.

– వినోద్‌బాబు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి

మధుర జ్ఞాపకాలు.. మళ్లీ మన ముందుకు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

కనుమరుగు అవుతున్న నాటి గ్రామీణ సంప్రదాయ క్రీడలకు మళ్లీ జీవం పోసేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. నేటి తరానికి ఈ క్రీడలను తెలియజేసేలా గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టింది. సంక్రాంతి పండగంటే గుర్తుకు వచ్చేది గ్రామీణ ప్రాంతాలే. తెలుగు వారి జీవితంలో భాగమైన తొక్కుడు, బిళ్ల, ఏడు పెంకులాట, కర్రసాము, తాడాట (స్కిప్పింగ్), తాడులాగుడు (టగ్ ఆఫ్ వార్) కర్రా బిళ్ల.. తదితర క్రీడలు తెలుగువారి జీవితకాలంలో మధుర జ్ఞాపకాలు నింపాయి. నేటి ఆధునిక యుగంలో ఈ ఆటలు ఆదరణ కోల్పోతున్నాయి. యువత వీటి ఊసెత్తడం లేదు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు సెల్‌ఫోన్లతో కాలం గడిపేస్తున్నారు. వీరు ఈ క్రీడలను మరిచిపోయిన పరిస్థితి ఏర్పడుతున్న నేపథ్యంలో తెలుగు వారి వారసత్వాన్ని, సంస్కృతిని భావితరాలకు తెలియజేసేలా గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలు పేరుతో తొలిసారి పోటీలను నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ సిద్ధమవుతోంది. నాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ మళ్లీ బాల్యంలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ క్రీడలను ఆడడానికి ఇదే చక్కని అవకాశం. విజేతలకు బహుమతులు అందిస్తారు.

క్రీడలు జరిగే ప్రదేశం: ఎన్టీఆర్ స్టేడియం, అనకాపల్లి
ఎప్పుడు : ఈనెల 12న ఉదయం 8 గంటలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో
మహిళలకు : తాడాట, తొక్కుడు బిళ్ల
పురుషులకు : ఏడు పెంకులాట, గాలి పటాలు ఎగరవేయడం
పురుషులు, మహిళలకు : కర్రసాము, తాడులాగుడు
అర్హులు: అన్ని వయసుల వారు
పాల్గొనాల్సింది: వ్యక్తిగతంగా లేదా బృందంగా
ఎవరిని సంప్రదించాలి: పూజారి శైలజ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

క్రీడాపోటీలకు సిద్ధం చేసిన ఎన్టీఆర్ స్టేడియం

పండగ ప్రయాణం.. ముందుజాగ్రత్తతో భద్రం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే

సంక్రాంతి పండగ నేపథ్యంలో కళాశాలలు, పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో కుటుంబసమేతంగా సొంత గ్రామాలకు, బంధువుల ఇళ్లకు, విహార, విజ్ఞానయాత్రకు బయల్దేరుతున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ఇదే అదునుగా ప్రయాణికులు ముసుగులో దొంగలు చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంది. దీంతో ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉంటే మన విలువైన సామాన్లు కాపాడుకోవచ్చని చెబుతున్నారు పోలీసులు. అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో మరింతగా ప్రయాణికులు రద్దీ పెరగడంతో రైల్వే రక్షకదళం, ప్రభుత్వ రైల్వే పోలీసులు స్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపడుతూ పండగ ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్నారు.

● రైలు ఎక్కి, దిగే సమయంలో పక్కన ఉన్నవారిని గమనిస్తూ ఉండాలి. అనుమానాస్పదంగా వ్యక్తులు, అపరిచితులను గుర్తిస్తే తక్షణమే రైల్వే రక్షణ దళం పోలీసులకు సమాచారం అందించాలి.

● చిన్నారులు, వృద్ధులతో వెన్నంటే ఉండాలి. సీటు, ఆహారం విషయంలో సమస్యలుంటే రైల్వే అధికారులు తెలియజేయాలి. అపరిచితులు ఇబ్బందులకు గురిచేస్తే ఆర్‌పీఎఫ్ లేదా రైల్వే టీసీకి ఫిర్యాదు చేయాలి.

● అపరిచితులు తినుబండారాలు ఇస్తే తీసుకోకూడదు. తలుపుల వద్ద నిల్చోరాదు. చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లో ఫుట్‌పాత్ వద్ద నిల్చోనీయకూడదు.

● పక్కనే దొంగలు ఉంటారు. వారి కదలికలను గమనిస్తూ ఉండాలి. చరవాణులు, బ్యాగులు, పర్సులు భద్రంగా చూసుకోవాలి. రైలు కిటికీల వద్ద విలువైన వస్తువులు ఉంచితే దొంగలు ఇట్టే తస్కరించుకుపోతారు.

● అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ఈ పది రోజుల వ్యవధిలో ప్రయాణికుల నుంచి బ్యాగులు, చైన్‌లు, పర్సులు చోరీపై 10కిపైగా కేసులు నమోదయ్యాయి. జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సమన్వయంతో నాలుగు కేసుల్లో దొంగలను పట్టుకొని పోగొట్టుకున్న వస్తువులను తిరిగి ప్రయాణికులు అందించారు.

విశాఖ స్టేషన్‌లో ప్రయాణికుల కిటకిట

పూర్తి భద్రత కల్పిస్తున్నాం... పండగ నేపథ్యంలో ప్రయాణికులకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. రైలు ప్లాట్‌ఫాంలపై నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాం. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం. సమస్య ఎదురైతే 139 నంబరుకు ఫోన్ చేస్తే సత్వరం సహాయం లభిస్తుంది. రైల్వే యాప్‌లోనూ ఫిర్యాదు చేయొచ్చు. – శ్రీనివాసరెడ్డి, ఆర్పీఎఫ్ సీఐ

ఊరెళ్తున్నారా?

నర్సీపట్నం, న్యూస్‌టుడే

సంక్రాంతి వస్తోందంటే దొంగలకూ పండగే. పాఠశాలలకు వారం, పది రోజులు సెలవులు కావడంతో కుటుంబ సమేతంగా అందరూ పండగకు స్వస్థలాలకు పయనమవుతారు. ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లే వారంతా జాగ్రత్తలు తీసుకోకుంటే.. తిరిగొచ్చేసరికి దొంగలు దోచుకెళ్లే ప్రమాదముంది. ఇలా జరగకుండా ఉండాలంటే ముందుగా సమీపంలోని పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. అందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తే చోరీలకు అడ్డుకట్ట వేయవచ్చని చెబుతున్నారు.

▌ఇటీవల శివారు కాలనీల్లో చోరీ ఘటనలు అధికమవుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన చడ్డీ, ధార్, ఇరానీ తదితర గ్యాంగ్‌లు, స్థానిక దొంగలు ఇళ్లను లూటీ చేస్తున్నారు. సంక్రాంతికి తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఉన్నదంతా ఊడ్చేసే ఆస్కారముంది. ఉదయం పూట రెక్కీ నిర్వహించి రాత్రుళ్లు ఇళ్లకు కన్నాలు వేసే ముఠాలు తిరుగుతున్నాయి. పోలీసులు గస్తీ ముమ్మరం చేస్తున్నా.. జనం తమవంతుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది.

▌దొంగతనాల నుంచి రక్షణకు ఎల్‌హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ఎప్పటి నుంచో అమల్లో ఉంది. ఇంట్లో ఎవరూ లేకుండా కొద్ది రోజులపాటు బయటకు వెళ్లే వారంతా దీనిని ఉపయోగించుకోవాలి. ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని యజమాని పేరు, ఫోను నంబరు తదితర వివరాలు పేర్కొని రిజిస్టర్ చేసుకోవాలి. ఇంటికి తాళం వేసి ఊరెళ్లే వారు యాప్‌లోని రిక్వెస్టులో సూచించిన విధంగా సమాచారం అందిస్తే ఆ ఇంటిపై పోలీసు నిఘా ఉంటుంది. ఏ చిన్న కదలిక ఉన్నా వెంటనే కంట్రోల్ రూమ్‌లో అలారం మోగుతుంది. యాప్ ద్వారా ఇంటి యజమానికి హెచ్చరిక ఫోను కాల్ వెళ్తుంది.

ధీమా వద్దు అప్రమత్తంగా ఉండండి... చుట్టూ ఇళ్లున్నాయి. ఏమవుతుందిలే అని ఎవరూ ధీమాగా ఉండొద్దు. ఇళ్లు విడిచి ఊరికి వెళ్లే వారంతా అప్రమత్తంగా ఉండాలి. పక్కింటి వారికి ఒకమాట చెప్పాలి. విలువైన ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలి. తాళాలు ఏవీ ఇంట్లో ఉంచకుండా వెంట తీసుకువెళ్లాలి. ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఆండ్రాయిడ్ ఫోను లేని వారు స్టేషన్‌కు వచ్చి తెలియజేయవచ్చు. సంక్రాంతి నేపథ్యంలో ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బందితో రాత్రి గస్తీ ఏర్పాటు చేస్తున్నాం. – గఫూర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నర్సీపట్నం

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

అనకాపల్లి పట్టణం, నక్కపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. విశాఖ-విజయవాడ మార్గంలో వాహనాలు అధిక సంఖ్యలో పరుగులు తీశాయి. టోల్‌గేట్ కౌంటర్ల వద్ద రద్దీ నెలకొంది. జిల్లాలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశించారు. వాహనదారులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు. టోల్‌గేట్ల వద్ద వాహనాలు నిలిచిపోకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులపై జరిమానాలు విధించడమే కాకుండా వీరిని అవగాహన కల్పించేలా సిబ్బంది చూడాలన్నారు. ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించేలా పోలీసులు చొరవ చూపాలని సూచించారు.

జాతీయ రహదారిపై నక్కపల్లి వద్ద రద్దీ

కార్డుదారులకు రాగులు

చీడికాడ, న్యూస్‌టుడే: పౌష్టికాహారంపై ప్రస్తుతం ప్రజల్లో శ్రద్ధ పెరిగింది. అత్యధిక పోషక విలువలున్న ఆహారంలో రాగులకు (చోళ్లు) ప్రాధాన్యం ఉంది. మారుతున్న జీవనశైలితో రాగులతో చేసిన ఆహారం తీసుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు తగ్గట్టు రేషన్ కార్డుదారులకు బియ్యానికి బదులుగా రాగులు అందిస్తోంది. రాగులు ఆహారంగా తీసుకుంటే ఎముకలను బలపరచడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహాన్ని నియంత్రించడం.. ఆరోగ్యపరంగా ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వైద్యుల సలహాతో రాగుల (చోళ్లు) వినియోగం పెరిగింది. జిల్లాలో రేషన్ డిపోల్లో బియ్యానికి బదులుగా రాగులను పౌర సరఫరాల శాఖ అందిస్తోంది. జిల్లాలో దాదాపుగా 5.12 రేషన్ కార్డులు ఉండగా.. వారందరికీ ఈనెల 200 టన్నులు రాగులు సరఫరా చేస్తున్నారు.

రాగులు ఉచితంగా... నాణ్యమైన రాగులను సేకరించి రేషన్ డిపోలకు సరఫరా చేస్తున్నాం. బయట మార్కెట్‌లో ఒక్కో కేజీ రూ.50 వరకు ఉంటుంది.. వీటిని రేషన్ కార్డుదారులకు బియ్యానికి బదులుగా అందిస్తున్నాం. కేజీ బియ్యానికి.. కేజీ రాగులు తీసుకోవచ్చు. ఇలా మూడు కేజీల వరకు తీసుకోవచ్చు. – కె.వి.ఎల్.ఎ.నరసింహమూర్తి, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి

లైఫ్ ఛేంజింగ్ కాన్ఫరెన్స్ వైజాగ్
జనవరి JAN 13,14,15,16 మంగళ బుధ గురు శుక్ర సా॥ 5 PM
మర్రిపాలెం హైవే
శారదా గార్డెన్స్ SHARADA GARDENS మర్రిపాలెం హైవే
వివరములకు: 77 999 02 101 77 999 02 102
P.J.S. Paul Sister Shaila Paul

WALK IN INTERVIEW
REQUIRED STAFF FOR NEWLY PROPOSED POLYTECHNIC COLLEGE
❖PRINCIPAL: POLYTECHNIC COLLEGE
Qualifications & Experience: As per AICTE norms. Candidates with Ph.D. preferred with proven academic and administrative experience in Polytechnic / Engineering institutions will be given priority.
❖TEACHING FACULTY (LECTURERS / SENIOR LECTURERS)
Departments: Mechanical Engineering, Electrical & Electronics Engineering, Civil Engineering, Computer Engineering, Electronics & Communication Engineering, Mathematics, Physics, Chemistry, English, Librarian, Physical Director.
Qualifications: As per AICTE norms. Candidates with strong subject knowledge, good academic record, and relevant teaching experience. may apply.
❖NON-TEACHING: Lab Technicians in all Departments
❖OFFICE STAFF:
Superintendent, Sr. Assistant, Jr. Assistant, Attender.
Only shortlisted candidates will be called for interview.
Walk in on 12th & 13th Jan. 2026 between 10 AM to 5 PM
D.No. 18-80/1, Santhi Kalyana Mandapam Backside, Velamathota, Pendurthy, Vizag
Cont: 8977 623 444 SECRETARY & CORRESPONDENT

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

2026 WELCOME సంక్రాంతి శుభాకాంక్షలు
ఈ నూతన సంవత్సరంలో మీరు నూతనంగా తీసుకునే నిర్ణయంతో మీ సొంత ఇంటి కల PVR SAMYUKTHA ద్వారా నిజం చేసుకోండి
ఇది మేము అనకాపల్లి ప్రజలకు అందిస్తున్న అద్భుతమైన ప్రాజెక్ట్
PVR AMBICA HOMES
PROUDLY PRESENTS:
PVR SAMYUKTHA Avenue
RESIDENTIAL LIFESTYLE REACHES NEW HEIGHTS HERE
LAUNCHING
PREMIUM APARTMENTS
WITH ROOF, GARDEN, SHUTTLE COURTS & MORE
2 & 3 BHK LUXURY RESIDENTIAL FLATS
PHOOLBAGH ROAD, ANAKAPALLI
9492055125, 9246666568, 9912025251, 9985565050
PVR AMBICA HOMES

(c) eenadu

వర్తక సంఘం నుంచే రాజకీయ ప్రస్థానం

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న కొణతాల

అనకాపల్లి, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచి రాజకీయాలంటే ఆసక్తి ఉండేది కాదు. కళాశాలలో చదివే రోజుల్లోనూ విద్యార్థి సంఘ ఎన్నికలకు దూరంగా ఉండేవాడిని. వర్తక సంఘం వివాదంతో అప్పటి సంఘ కార్యదర్శిగా ఉన్న నేను అనుకోని విధంగా రాజకీయాల్లోకి వచ్చాను. నాకు రాజకీయ జన్మనిచ్చింది వర్తక సంఘమే' అని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం వర్తక సంఘం ఆధ్వర్యంలో పేదలకు రూ. 5 లక్షల విలువైన 4 వేల దుప్పట్లు, 400 చీరలు, కేజీ చొప్పున బియ్యం ఉచితంగా అందజేశారు. ప్రసూతి ఆసుపత్రి ఏర్పాటు చేసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఒకేచోట నిర్మిస్తామని తెలిపారు. వర్తకులు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన వర్తక సంఘం నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రసూతి ఆసుపత్రి, కళాశాల, ఉన్నత పాఠశాలను నెలకొల్పిందన్నారు. జిల్లాలో ఒకప్పుడు 1.4 లక్షల ఎకరాల్లో సాగయ్యే చెరకు నేడు నాలుగు వేల ఎకరాలకు పడిపోయిందన్నారు. జిల్లాలోని నాలుగు సహకార చక్కెర కర్మాగారాలు మూతపడ్డాయని.. మార్కెట్‌కు బెల్లం రాక తగ్గిపోయిందన్నారు. వర్తక సంఘాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ప్రసూతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కార్మికునికి సొంత ఇల్లు, పింఛను అందిస్తామన్నారు. వర్తక సంఘ కార్యదర్శి కొణతాల పెదబాబు మాట్లాడుతూ అనకాపల్లి ప్రసూతి ఆసుపత్రిని స్వాతంత్ర్యానికి ముందే ఏర్పాటు చేశారని.. ఇంతవరకు ఇక్కడ లక్ష మంది శిశువులు జన్మించారని పేర్కొన్నారు. వర్తక సంఘం అధ్యక్షులు తమ్మన రఘుబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసి రావు, బొడ్డేడ రాము తదితరులు పాల్గొన్నారు.

అసలు చెల్లిస్తే.. వడ్డీ మాఫీ

స్వయం ఉపాధి పొందిన లబ్ధిదారులకు చేయూత

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ లబ్ధిదారులకు తీపి కబురు చెప్పింది. స్వయం ఉపాధి పథకంలో భాగంగా రుణాలు పొందిన ఎస్సీ లబ్ధిదారులకు వడ్డీ మాఫీ చేస్తూ కేంద్రం ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డీసీ), నేషనల్ షెడ్యూల్డ్ కులాల సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ) పథకాల్లో ఉమ్మడి జిల్లాల పరిధిలో గతంలో పలువురు ఎస్సీ లబ్ధిదారులు పలు యూనిట్ల ఏర్పాటుకు రుణాలు తీసుకున్నారు. ప్రస్తుతం వీరంతా తీసుకున్న రుణాలకు కొంత మేర వడ్డీలు చెల్లిస్తున్నారు. ఇకపై అసలు చెల్లిస్తే చాలు.. వడ్డీని పూర్తిగా మాఫీ చేసి తీసుకున్న యూనిట్లకు సంబంధించి ఇకపై ఎలాంటి రుణ ఇబ్బందులు లేకుండా పూర్తి క్లియరెన్స్ ధ్రువపత్రంతో సొంతం చేసుకోవచ్చు.

మాంస దుకాణం ఏర్పాటు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారుడు

ఎన్ఎఫ్‌డీసీ పథకంలో లబ్ధి ఇలా రూ.లలో				- ఎన్ఎఫ్‌కేఎఫ్‌డీసీలో..		
సంవత్సరం	అసలు	వడ్డీ	లబ్ధిదారులు		అసలు	వడ్డీ
2015–16	35,81,457	7,12,039	41	12	5,33,429	1,80,116
2016–17	1,48,39,343	26,44,719	59	33	29,16,815	7,71,984
2017–18	2,04,87,993	29,97,945	51	14	5,95,510	1,55,977
2018–19	3,34,37,272	36,84,650	70	1	6,11,245	93,215

▼ఉమ్మడి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధికి సంబంధించి కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, కిరాణా, టెంట్ హౌస్, బ్యూటీ పార్లర్, టిఫిన్, మెడికల్, చికెన్, జెరాక్స్ తదితర యూనిట్ల ద్వారా 539 మంది ఎస్సీ లబ్ధిదారులు దుకాణాల ఏర్పాటుకు రుణాలు తీసుకున్నారు. వీరిలో కొందరు రుణాలు చెల్లించగా మరో 281 మంది రుణాలు చెల్లించాలి. ఆర్థిక ఇబ్బందులతో వీరిలో కొందరు అరకొరగా రుణ వాయిదాలు కడుతుంటే మరి కొంత మంది అసలు కట్టడం లేదు. అసలు చెల్లిస్తే రుణ మాఫీ చేసి తీసుకున్న యూనిట్లకు సంబంధించి పూర్తి హక్కులను కల్పించేలా ప్రభుత్వం ఇటీవల ఆదేశాలుజారీ చేసింది. రుణాలు పొందిన లబ్ధిదారుల జాబితాలను విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలోని ఎంపీడీవోలకు అందించనున్నారు. ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో లబ్ధిదారులతో ఎంపీడీవోలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పించిన రుణ వడ్డీమాఫీపై అవగాహన కల్పించి ఈ రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటారు.

▼వడ్డీ మాఫీ పొందాలంటే అసలు మొత్తం ఏప్రిల్ 30 లోగా విశాఖ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థకు చెల్లించాలి. అలా చెల్లించిన లబ్ధిదారులకు మాత్రమే వడ్డీ మాఫీ వర్తిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఎన్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల్లో స్వయం ఉపాధి యూనిట్లకు సంబంధించి 2015 నుంచి 2019 వరకు 281 మంది రుణాలు చెల్లించాల్సి ఉంది. వీరంతా రూ.7.70 కోట్ల మేర రుణాలు పొందారు. వీరు రూ.కోటిపైనా వడ్డీ చెల్లించాల్సి ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి..

ఉమ్మడి జిల్లాలో రుణాలు పొందిన ఎస్సీ లబ్ధిదారులు ఏప్రిల్ 30లోగా అసలు చెల్లించాలి. గతంలో వీరందరికీ 45 శాతం రాయితీతో యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించాం. 281 మంది ఇంకా వడ్డీలు చెల్లించాలి. ఇకపై వీరు అసలు చెల్లిస్తే చాలు. వడ్డీని ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేస్తుంది. విశాఖ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థకు అసలు కట్టాలి. ఈమేరకు లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి వడ్డీ మాఫీపై అవగాహన కల్పిస్తాం.

– సత్యపద్మ, ఈడీ, ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ

పెద్దల కనుసన్నల్లో చెట్ల నరికివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెదమదిన రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అకేషియా కలపను అక్రమంగా నరికివేస్తున్నారు. సర్వే నంబరు 81లో సుమారు 40 ఎకరాల్లో సామాజిక అటవీ శాఖ అధికారులు గతంలో అకేషియా మొక్కలు నాటించారు. దీనిపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమచేసి గ్రామాభివృద్ధి కోసం వినియోగించాలి. గ్రామానికి చెందిన కొందరు పెద్దలు కూలీలతో చెట్లను నరికించి కాటాలకు తరలించి విక్రయిస్తున్నారు. బహిరంగ వేలం నిర్వహించకుండా కలపను నరికించి తరలించడంపై మాజీ సర్పంచి వియ్యపు అప్పారావు శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు లక్ష్మి ఆదేశాలతో పోలీసులు అక్కడకు చేరుకుని చెట్ల నరికివేతను అడ్డుకున్నారు. వేలం నిర్వహించి ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని ఫిర్యాదుదారు కోరారు.

పెదమదినలో చెట్లు నరుకుతున్న కూలీలు

ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తే చర్యలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే అదనంగా వసూలు చేస్తే ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అనకాపల్లి సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. పట్టణంలోని గ్రోమోర్, విజయలక్ష్మి, సత్యనారాయణ జనరల్ స్టోర్లను శనివారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతుల ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్లు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి వెంట ఉన్నారు.

నెల రోజుల్లో తప్పులు సరిచేయిస్తాం!

మునగపాక, న్యూస్‌టుడే: భూముల వివరాలు సక్రమంగా నమోదు అయినవారే పట్టాదారు పాసు పుస్తకాలను తీసుకోవాలని ఆర్డీఓ ఆయిషా సూచించారు. మూలపేటలో రైతులకు శనివారం పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. వీటిల్లో సర్వే నంబర్లు తప్పుగా ముద్రించినా, పూర్తిస్థాయిలో భూమి వివరాలు నమోదు కాకపోయినా, పేర్లు మార్పు పడినా పుస్తకాలు తీసుకోవద్దన్నారు. నెలరోజుల్లో సరిచేసి అందజేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అందజేసిన పాసుపుస్తకాలను రెవెన్యూ సిబ్బందికి అందజేసి కొత్త పుస్తకాలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మూలపేటలో పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న ఆర్డీఓ

వాకపల్లి ఉపాధ్యాయినికి షోకాజ్

పిల్లలతో మాట్లాడుతున్న డీఈఓ అప్పారావు నాయుడు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: వాకపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని కె.నాగమణికి షోకాజ్ నోటీసు ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.అప్పారావు నాయుడు తెలిపారు. పిల్లలపై దురుసుగా ప్రవర్తించడం, వారిని అసభ్య పదజాలంతో దూషిస్తున్నట్లు ఈమెపై కొంతకాలంగా ఆరోపణలున్నాయి. డీఈఓ శుక్రవారం ఈ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడారు. వారంతా తమ ఇబ్బందులను ఏకరవు పెట్టారు. వెంటనే షోకాజ్ జారీచేయాలని అక్కడే ఉన్న ఎంఈఓను ఆదేశించారు. ఉపాధ్యాయినిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఈఓలు ఉమ, ఉషారాణి తదితరులున్నారు.

జాతీయ స్థాయి వుషూ పోటీలకు ఎంపిక

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వుషూ పోటీలకు అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులు ఎన్.తులసీరామ్, ఎ.వరప్రసాద్, ఇ.లక్షిత్ ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు తెలిపారు. కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో వీరిని అధ్యక్షుడు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, వైస్ ప్రిన్సిపల్ నిరంజన్‌కుమార్, పర్యవేక్షకురాలు పెంటకోట అనూరాధ తదితరులు అభినందించారు. త్వరలో మణిపూర్‌లో జరిగే పోటీల్లో వీరు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

'పోక్సో' చట్టంపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సమాజంలో 'పోక్సో' చట్టంపై అవగాహన పెంచి, బాలలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. శనివారం నగర పోలీస్ కమిషనరేట్‌లో పోక్సో చట్టంపై పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఏదైనా కేసుకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తర్వాతే, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాజశేఖర్ హాజరై కోర్టు ప్రక్రియలో ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై వివరించారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సిఫార్సులకు తావులేదు.. పనిచేసే వారికే పదవులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపాలో సిఫార్సులకు తావులేదని, పనిచేసే వారికే పదవులు దక్కుతాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలో 31 మంది ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పటికే అనేక మందికి నామినేటెడ్ పదవులు దక్కాయన్నారు. మరో 50 మందికి త్వరలోనే పదవులు వస్తాయని తెలిపారు. కార్యకర్తకు తొలి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో రూ. 5.9 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించామన్నారు. ఇంతవరకు నియోజకవర్గంలో 19 మంది పార్టీ కార్యకర్తలు ప్రమాదాల్లో చనిపోయారన్నారు. వారిలో 15 కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున బీమా పరిహారం అందించామని చెప్పారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, మాజీ ఛైర్మన్ కాయల మురళి, పార్టీ మండల అధ్యక్షులు కర్రి బాబి పాల్గొన్నారు.

అవార్డు అందిస్తున్న బత్తుల, పీలా

ఉపాధ్యాయుల సంక్షేమమే అజెండా

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ అజెండా అని ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు అన్నారు. పెదగుమ్ములూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా పదో తరగతి విద్యార్థుల ప్రతిభా పరీక్ష, సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 336 మంది విద్యార్థులు పాల్గొని, టాలెంట్ టెస్టు రాశారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన తారకేష్‌కు రూ. అయిదు వేలు, రెండో స్థానంలో సాధించిన షణ్ముకప్రియకు రూ.మూడు వేలు, మూడో స్థానంలో నిలిచిన పూర్ణేష్ కుమార్‌కు రూ.2 వేలు ఎమ్మెల్సీ అందజేశారు. పదో తరగతి విద్యార్థులంతా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, మండల అధ్యక్షుడు బాలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సంకల్పం'తో పరీక్షలకు సన్నద్ధం

రోలుగుంట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు 'సంకల్పం-2026' దోహదపడుతుందని ఇంటర్ బోర్డు అధికారి వినోద్‌బాబు చెప్పారు. రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో ఈ ఏడాది పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 13 వేలు, రెండో సంవత్సరం విద్యార్థులు 12,600 మంది సన్నద్ధమవుతున్నారన్నారు. గతేడాది 55 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది శత శాతం ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కసరత్తు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 21, 23 తేదీల్లో జరగనున్న 'మానవ విలువలు, పర్యావరణ విద్య' పరీక్షలకు విద్యార్థులంతా విధిగా హాజరుకావాలని సూచించారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ అప్పలరాజు, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, ఎస్సై రామకృష్ణారావు, నాయకులు వెంకటరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వినోద్‌బాబు

భాజపా వీబీజీ రాంజీ కమిటీ కన్వీనర్‌గా వర్మ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి జీవనోపాధి పథకం (వీబీజీ రాంజీ) జిల్లా కమిటీని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.మాధవ్, ఎంపీ సీఎం రమేశ్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో నియమించారు. జిల్లా కన్వీనర్‌గా బి.వి.ఎస్.వర్మ, కో కన్వీనర్‌గా మారిశెట్టి భాస్కరరావు, శరగడం శంకరరావు, ఎర్ర వెంకటరావును నియమించారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు నియామక పత్రాలు అందజేశారు.

జిల్లా కమిటీ సభ్యులు

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సుల కోసం వేచిఉన్న విద్యార్థులు

విద్యార్థుల ఇంటిబాట

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ప్రభుత్వం ఈ నెల 18 వరకు పండగ సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వసతిగృహాల్లో ఉంటూ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు సొంతూళ్లకు పయనమయ్యారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ శనివారం ప్రయాణికులతోపాటు విద్యార్థులతో రద్దీగా కనిపించింది. ఇళ్లకు పయనమైన వారంతా బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. పాడేరు వైపు వెళ్లే జీపులు రద్దీగా మారాయి. విద్యార్థులు జీపుల్లో కిక్కిరిసి వెళ్లారు. కొంతమంది విద్యార్థులు వెనుక వేలాడుతూ వెళ్లడం కనిపించింది.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

నర్సీపట్నం అర్బన్, చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండో రోజు శనివారం రాత్రి కబడ్డీ పోటీలు కోలాహలంగా సాగాయి. ఎనిమిది జట్లు తలపడ్డాయి. ఆదివారం ఫైనల్స్ జరగనున్నాయి. పాయకరావుపేట జనసేన నాయకుడు గెడ్డం బుజ్జి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులనుద్దేశించి ప్రసంగించారు. అప్పన దొరబాబు, అద్దేపల్లి గణేష్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు. చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజంలో అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. సాకేత్ ఫౌండేషన్, క్రీడా భారతి సంస్థ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 30 జట్లు హాజరయ్యాయి. విజేతలకు ఆదివారం బహుమతి ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

పెదబొడ్డేపల్లి-ఏఎస్ఆర్ జట్ల మధ్య పోటీ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర : రూ.23,32,000/- ధరావత్తు : రూ.2,33,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 12-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

[illegible]

తేదీ:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆటో ఎక్కి దిగేలోగా నగదు మాయం

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణికురాలి నుంచి కొట్టేసిన నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం సీఐ రేవతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం వల్లంపేటకు చెందిన లక్ష్మి గొలుగొండ మండలం ఎ.ఎల్.పురం ఇండియన్ బ్యాంకులో ఈనెల 5న రూ. 50 వేలు విత్‌డ్రా చేశారు. నగదును బ్యాగులో పెట్టుకుని మంచినీరు తాగి ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచిచూస్తే అందులో నగదు కనిపించకపోవడంతో కృష్ణదేవిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు శరభన్నపాలెంలో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా సంచరించడం గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుల నుంచి రూ. 50 వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. వీరిద్దరూ పాత నేరస్థులని, తాడేపల్లిగూడెంకు చెందిన కుంబం నాగమణి, యెరసాని దేవిగా పేర్కొన్నారు. వీరిపై గాజువాక, తాడేపల్లిగూడెం, భద్రాచలం పోలీసు స్టేషన్లలో కేసులున్నాయన్నారు. నిందితులను నర్సీపట్నం కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. ఎస్సై రుషికేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రేవతమ్మ

డిజిటల్ అరెస్టు పేరిట రూ.1.6 కోట్ల స్వాహా

విశాఖపట్నం, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరిట రూ.1.60 కోట్లు కొట్టేసిన కేసులో మరో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు శనివారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలిలా ఉన్నాయి. హవాలా లావాదేవీలకు సంబంధించి మీపై కేసు నమోదు చేసి అరెస్టు చేసేందుకు వస్తున్నామని రుషికొండ ప్రాంతానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి సీతారామాంజనేయులు (77)కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. తమకు సహకరిస్తే కేసులో పేరు తొలగిస్తామని భరోసా కల్పించారు. దీంతో రూ.1.60 కోట్లు నిందితుడు చెప్పినట్లు అతని బ్యాంకు ఖాతాలోకి జమ చేశాడు. మరింత నగదు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు మోసపోయినట్లు తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కరీంనగర్ జిల్లాకు చెందిన నిందితుడు రాపెల్లి అభినవ్‌గా గుర్తించారు. ఈ మేరకు నిందితుడు అదే జిల్లాలోని రామగుండంలో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. అతడి వద్దనున్న దస్త్రాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా తాజాగా మరొకర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సైబర్ క్రైం పోలీసులు పేర్కొన్నారు.

పెట్రోల్ పోసుకుని వివాహిత ఆత్మహత్య

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలోని ఎర్రవరంలో శనివారం మేడిశెట్టి రాధిక (40) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానిక పట్టణ ఎస్సై సావిత్రి కథనం ప్రకారం.. భర్త, ఇద్దరు ఆడపిల్లలతో ఎర్రవరంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న ఈమె తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఉదయం ఇంటి తలుపులకు బయట గడియ పెట్టి మేడపైకి వెళ్లి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి మేడిశెట్టి బాబూరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడకలో అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందడంపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి సీఐ సీహెచ్.నర్సింగరావు, ఎస్సై సుధాకరరావు శనివారం తెలిపారు. ఇంటి నిర్మాణం విషయమై తలెత్తిన వివాదంతో ఈ గ్రామానికి చెందిన ఎరిపల్లి నూకరాజును సోదరి కొర్లమ్మ రాయితో గుండెపై దాడిచేసింది. దీంతో ఆయన అస్వస్థతకు గురై మృతి చెందాడని భార్య దుర్గమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

లారీ ఢీకొని ఒకరి దుర్మరణం

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై నక్కపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అప్పలపాయకరావుపేటకు చెందిన షేక్ గౌస్(40) ఉపమాక రోడ్డు కూడలిలో శుక్రవారం రాత్రి రోడ్డు దాటుతుండగా, తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇతడిని పోలీసులు నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ప్రాథమికి చికిత్స తర్వాత తునికి పంపించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం అర్ధరాత్రి దాటిన తర్వాత కాకినాడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృత్యువాత పడ్డాడు. ప్రమాదంపై సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లారీ, వ్యాను ఢీ: డ్రైవర్ ..

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం ఉద్దండపురం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ డ్రైవరు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. హైవే నిర్వహణకు చెందిన ట్యాంకరు లారీతో ఉద్దండపురం వద్ద జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలకు నీరు పెడుతుండగా.. తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న వ్యాను నేరుగా వచ్చి దీన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీర్జాపూర్‌కు చెందిన వ్యాను డ్రైవర్ సురేంద్ర (37) వాహనం క్యాబిన్‌లో నలిగిపోయి దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదంపై సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహాన్ని బయటకు తీసేందుకు యత్నిస్తున్న హైవే సిబ్బంది

నౌకాదళం ఆపరేషన్లపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన హైకమాండు కోర్సు-54 అభ్యర్థులు నాలుగు రోజుల టూర్ నేపథ్యంలో ఈస్టర్న్ నేవల్‌కమాండుని సందర్శించినట్లు నేవీ వర్గాలు తెలిపాయి. ఈ కోర్సులో 50 మంది (అధికారులు) అభ్యర్థులకు లెఫ్టినెంట్ జనరల్ హర్‌జీత్‌సింగ్ సాహి నేతృత్వం వహించినట్లు పేర్కొన్నాయి. జాతి భద్రతలో నౌకాదళం చేపడుతున్న ఆపరేషన్లు, బాధ్యతల నిర్వహణ సామర్థ్యంపై క్షుణ్ణంగా అవగాహన కల్పించేందుకు ఈ 'ఇండస్ట్రియల్ టూర్' కొనసాగినట్లు వెల్లడించాయి.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

తెరపై ఈనాడు

రామచంద్ర: మారియో, వెంకటేశ్వర, రాజా, పద్మనాభ, సత్యనారాయణ స్క్రీన్-1, 2: రాజాసాబ్, షిర్డీసాయి: అఖండ2 **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1, స్క్రీన్-2: రాజాసాబ్

14న అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనం

అనకాపల్లి, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనం ఈనెల 14న ఉంటుందని గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామసత్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను శనివారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. బొడ్డేడ మాట్లాడుతూ గవరపాలెం గౌరీ సంఘం ఆవరణలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయం ఐదు గంటలకు మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 6.45 గంటలకు మకర జ్యోతి దర్శనం ఉంటుందని చెప్పారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

విద్యాభివృద్ధికి కృషి

విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న నాయకులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పీసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి వేచలపు జనార్దన్ అన్నారు. పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు అందించారు. పాఠశాలకు రావడానికి విద్యార్థులు పడుతున్న శ్రమనుచూసి, హోంమంత్రి సైకిళ్లు సమకూర్చారని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు వేచలపు భాస్కరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

మునగపాక, న్యూస్‌టుడే: సంక్రాంతి ఉత్సవాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రసాదరావు హెచ్చరించారు. తిమ్మరాజుపేటలో శనివారం రాత్రి గ్రామస్థులు, యువకులతో మాట్లాడారు. సైబర్ నేరాల్లో పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నేడు హిందూ సమ్మేళనం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. హిందూ సమాజం పట్ల గౌరవం, ఏకత్వత భావన, స్వధర్మం పట్ల అంకిత భావం తదితర వాటిపై ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నారు.

తోటాడలో ఉచిత నేత్రవైద్య శిబిరం

మునగపాక, న్యూస్‌టుడే: తోటాడలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విశాఖ ఎల్వీ ప్రసాదు, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని విశాఖ తరలిస్తామన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎం.జగన్నాథపురం, ఉప్పవరం, మళ్లవరం, యర్రవరం, నరేంద్రపురం, నునపర్తి, ఇరువాడ గ్రామాల్లో సోమవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

రాంబిల్లి, న్యూస్‌టుడే: కృష్ణంపాలెంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు శనివారం సంక్రాంతి బోనస్ రూ.1.55 లక్షలు డైయిరీ మేనేజరు కూండ్రపు శేషు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మీనరసింహ రాజు, సత్తిబాబు, రామకృష్ణరాజు పాల్గొన్నారు.

సర్పంచి మృతికి సంతాపం

రాంబిల్లి, న్యూస్‌టుడే: సర్పంచిగా నెట్టెం సత్యనారాయణ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఇటీవల మరణించిన సత్యనారాయణ (80) పెద్దకర్మను శనివారం నిర్వహించారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, చింతలపూడి వెంకటరామయ్య, కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 48 గంటల్లో చెల్లింపులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వరి రైతులకు 48 గంటల్లో నగదు చెల్లించి కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని కొండకర్ల పీఏసీఎస్ అధ్యక్షులు గొంతిన భక్తసాయిరాం తెలిపారు. కొండకర్లలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. నాయకులు సన్యాసినాయుడు, కోరుపోలు చిన్నారావు, గంగిరెడ్డి మహేష్ పాల్గొన్నారు.

వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి

నక్కపల్లి, న్యూస్‌టుడే: వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్కపల్లి మండలం సారిపల్లిపాలేనికి చెందిన శీరం నరసింహమూర్తిని పార్టీ నియమించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఇంత వరకు ఈయన మండలశాఖ అధ్యక్షుడిగా పనిచేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కశింకోటకు చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ షరీఫ్ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులకు ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా తరపున శనివారం రూ. 30 వేల ఆర్థిక సాయం అందజేశారు. యూనియన్ అనకాపల్లి బ్రాంచి అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు, శ్రీనివాసరావు, అప్పారావు పాల్గొన్నారు.

కోనెం చేపలకు గిరాకీ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంకు చెందిన మత్స్యకారులకు శనివారం భారీ కోనెం చేపలు చిక్కాయి. గ్రామానికి చెందిన ముగ్గురు మత్స్యకారులకు మూడు నుంచి ఏడు కేజీల బరువు కలిగిన ఆరు చేపలు పడటంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. కేజీ రూ. 920 చొప్పున చేపలకు వేలంపాట నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు పెర్ల మాధవ వీటిపి దక్కించుకున్నారు.

జీడితోటల్లో అక్రమ ఇసుక తవ్వకాలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

రాజానగరంలో జీడితోటలో ఇసుక తవ్వకాలు

తీరప్రాంతంలో జీడితోటలు ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారుతున్నాయి. ఇక్కడి నుంచి ఇసుకను తరలించి కాసులు వెనకేసుకుంటున్నారు. రాజానగరం, రత్నాయంపేట తీరప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. రాత్రివేళ ఇసుకాసురులు నిద్రలేస్తున్నారు. ట్రాక్టర్లు, నాటుబళ్లపై దర్జాగా తీసుకువెళ్తున్నారు. సముద్రం ఒడ్డున ఉన్న ఇసుకను తీసుకుపోతున్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో ఉన్న జీడితోటల్లో ఉన్న ఇసుక దిబ్బల్లో తవ్వకాలను తెరలేపి విక్రయిస్తున్నారు. ఈ ఇసుకను ఇంటి నిర్మాణాలకు వినియోగిస్తున్నారు. మరికొంత మంది నదుల్లో ఇసుకతో దీన్ని కలిపి అమ్మకాలు చేస్తున్నారు. రాత్రి తొమ్మిది దాటితే చాలు తీరప్రాంతాల్లో ట్రాక్టర్ల సందడి నెలకుంటోంది. ఇక్కడి నుంచి కాకినాడ జిల్లా అద్దరిపేట తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుండటంతో అడ్డగోలుగా ఎక్కడబడితే అక్కడ తవ్వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా తోటల మధ్య ఏర్పడిన గుంతలు దర్శనమిస్తున్నాయి.

తీరానికి ముప్పు..: ఇసుక తిన్నెలు తీరానికి రక్షణగా నిలుస్తాయి. తీరం చెంతనే తవ్వకాలు చేపట్టడం వల్ల సముద్ర జలాలు ముందుకు చొచ్చుకు వచ్చే ప్రమాదముంది. దీనివల్ల భూములు చౌడు బారే అవకాశముంది. అంతేగాక నిర్మాణాలకు ఇసుక వినియోగించడం వల్ల భవనాల నాణ్యత దెబ్బతింటుంది. ఎక్కువ కాలం మనుగడ ఉండదు. అధికారులు స్పందించి ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

సరుగుడుకూ రక్షణ కరవు..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తీరప్రాంతంలో పెంచిన సరుగుడు వనాలకు రక్షణ కరవైంది. 15 ఏళ్ల క్రితం మండలంలోని రాజవరం, గజపతినగరం, వెంకటనగరం, రాజానగరం, రత్నాయంపేట సముద్ర తీరం వెంబడి సరుగుడు మొక్కల పెంపకం చేపట్టారు. వీటి సంరక్షణ బాధ్యత అప్పట్లో వన సంరక్షణ సమితులకు అప్పగించారు. ఏపుగా ఎదగడంతో కొన్నాళ్లక్రితం వీటికి వేలం వేయాలనే డిమాండ్లు వచ్చాయి. అధికారులు ఏమాత్రం వీటిపై దృష్టి సారించడం లేదు. దీంతో క్రమేణా సరుగుడు చెట్లపై అక్రమార్కుల కన్ను పడింది. రాత్రి సమయాల్లో నరికి తరలించుకుపోయారు. దీంతో చెట్లు తగ్గిపోయాయి. తోటలు ఖాళీ అయ్యాయి. రాజానగరం, రత్నాయంపేట మధ్య ఉన్న తోటల్లో చెట్లను పగటి పూట సైతం నరుక్కుపోతున్నారు. అధికారులు స్పందించి సరుగుడు తోటల సంరక్షణపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

రాజానగరం వద్ద చెట్ల నరికివేత

ఎలమంచిలి-గాజువాక రహదారిలో కొత్తూరు వద్ద గొయ్యి

మూడేళ్లకే రహదారిపై గోతులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఎలమంచిలి-గాజువాక రహదారిలో మూడేళ్ల క్రితం నిర్మించిన తారు రోడ్డుపై గోతులు పడ్డాయి. కొత్తూరు పైవంతెన నుంచి పంచదార్ల వరకు సుమారు 5.5 కిలోమీటర్లు దూరం 2022లో రూ.3.50 కోట్లతో రోడ్డు నిర్మించారు. అధికబరువుతో తిరిగే లారీల కారణంగా పలుచోట్ల గోతులు పడింది. లారీలు వెళ్లేటప్పుడు పిక్కలు ఎగిరి ఇళ్లపై పడుతున్నాయని మహిళలు వాపోయారు. ఈ విషయాన్ని జేఈ సత్యవాణి వద్ద ప్రస్తావించగా రోడ్డు అభివృద్ధికి అంచనా వేసి ప్రతిపాదనలు పంపించగా రూ.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

వంతెనలపై రక్షణ ఏర్పాట్లేవీ..

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నదులు, కాలువలపై అనుసంధానంగా నిర్మించిన వంతెనలపై రక్షణగా నిలిచే రెయిలింగ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలకు వాహన చోదకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వారధులకు ఇరువైపులా ఉండే సిమెంట్ గోడలు, ఇనుప రెయిలింగ్‌లు వరదలకు కొట్టుకుపోయాయి. కొన్ని చోట్ల నిర్వహణ లేకపోవడంతో తుప్పుపట్టి కూలాయి. దీంతో వంతెనపై తిరిగే వాహనాలు అదుపు తప్పితే కాలువలు, నదుల్లోకి దూసుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. వీటిలో పేటలోని తాండవ నది, వెంకటనగరంలో పంపానది, మంగవరం ఆవ కాలువ, అరట్లకోట ముతాకాలువ, పీఎల్‌పురం వద్ద పోలవరం కాలువ తదితర చోట్ల వంతెనలపై ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. అధికారులు సమస్యపై దృష్టిసారించి వారధులకు మరమ్మతులు చేపట్టి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

తాండవ వంతెనపై దెబ్బ తిన్న రెయిలింగ్

సెజ్‌లో రహదారిపైనే వ్యర్థాలు

నాన్ సెజ్‌లో రహదారిపై పడేస్తున్న వ్యర్థాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజెడ్) డీనోటిఫై చేసిన నాన్ సెజ్ స్థలాల్లో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఏర్పాటై ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నా వాటి నుంచి వెలువడే వ్యర్థాలను రహదారులపై పడేస్తున్నారు. సెజ్, నాన్ సెజ్ ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు తరలించేందుకు రెండు చోట్ల ఏపీఐఐసీ అధికారులు డంపింగ్ యార్డులకు కేటాయించారు. సంబంధిత కంపెనీల నుంచి వ్యర్థాలు తరలించే గుత్తేదారులు రహదార్లపై వేస్తున్నారు. ఆపై వాటిని నిప్పుపెట్టి దహనం చేస్తున్నారు. దీంతో రహదార్లకు ఇరువైపులా ఏపుగా ఎదిగిన వృక్షాలు మంటలకు కాలిపోతున్నాయి. డంపింగ్ యార్డు స్థలానికి ఎదురుగా రహదారిపై వీటిని వేస్తున్నారు. ఇక్కడ విశాలమైన ఖాళీ స్థలం ఉన్నా లోపలకు పట్టుకెళ్లకుండా రోడ్డుపై పడేస్తున్నారు. ఈ విషయమై ఏపీఐఐసీ జోనల్ మేనేజరు ఎస్.నరసింహరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కాజ్‌వేకు కొత్తరూపు ఎప్పుడో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వెంకటనగరం - పాల్మన్‌పేట రోడ్డులో కాజ్‌వే శిథిలావస్థకు చేరింది. తుపాన్లు, వరదల సమయంలో నీరు సముద్రంలోకి చేరే విధంగా కాజ్‌వే నిర్మించారు. రహదారికి కొత్తరూపు తీసుకువస్తున్నారే కానీ.. వంతెనకు మరమ్మతు చేపట్టడం లేదు. దీంతో నీరు పోయే కిందిభాగంలో పూడిక చేరింది. పిచ్చిమొక్కలు మొలిచాయి. బీటలు వచ్చాయి. నిత్యం పెద్దసంఖ్యలో వాహనాలు తుని, కాకినాడ, ఉప్పాడ, అద్దరిపేట తదితర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కాజ్‌వేకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు

మురుగు కాలువలో తాగునీటి కుళాయి

మేజర్ పంచాయతీ దార్లపూడిలో ప్రధాన రహదారి పక్కనున్న మురుగు కాలువలో తాగునీటి కుళాయి పైపు ఏర్పాటు చేశారు. దీంతో కాలువలోనే బిందెలు పెట్టి నీళ్లు పట్టుకోవాల్సి వస్తోంది. మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో పైపుల్లో చేరి తాగునీటిలో కలుషితమయ్యే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు కుళాయిని మరో ప్రదేశంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

దర్పణం

– న్యూస్‌టుడే, ఎస్.రాయవరం

టెస్టు క్రికెట్ విజేత రాజు రాయల్స్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో నిర్వహించిన టెస్టు క్రికెట్ పోటీల్లో రాజు రాయల్స్ జట్టు విజేతగా నిలిచింది. టోటల్ గార్డెన్ టెస్టు మ్యాచుల్లో భాగంగా శనివారం రాజు రాయల్స్, అజయ్ ఎమిగోస్ ట్రోఫీ కోసం పోటీ పడ్డాయి. దీనిలో రాయల్స్ జట్టు బౌలింగు, బ్యాటింగులో ప్రతిభ చూపి ట్రోఫీ సొంతం చేసుకుంది. బెస్టు బ్యాట్స్‌మెన్‌గా యోహాన, ఉత్తమ బౌలరుగా రిషి ఎంపికయ్యారు. సీనియర్ క్రీడాకారులు గొల్లపల్లి నాగు, గెడ్డం చలపతి, యజ్జల చందు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రోఫీతో రాజు రాయల్స్ జట్టు సభ్యులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా సీతంపాలెంలో శనివారం మండలస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక నాయకులు టాస్ వేశారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో వారం రోజులపాటు వీటిని నిర్వహిస్తున్నారు. విజేతలకు ముగింపు రోజున నగదు బహుమతుల పంపిణీ ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రికి దీటుగా వైద్యసేవలు

వైద్యులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించేలా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. వీటిని వినియోగించుకుని ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో వ్యసన విముక్తి కేంద్రం ఆధునికీకరణ, మార్చురీ నిర్మాణం, రోగుల సహాయకులు ఉండేందుకు వీలుగా నిరీక్ష భవనం పనులపై చర్చించారు. వీటిని ఎక్కడ నిర్మించాలన్నది పరిశీలించారు. ఆసుపత్రిని 400 పడకలుగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ హైమావతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, డాక్టర్ డీడీ నాయుడు, తాడి శాంతికుమారి, గొర్లిశేఖర్, ఉల్లింగల రమేశ్ పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు


భట్లపూడిలో చెక్కు పంపిణీ చేస్తున్న పీలా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. భట్లపూడి, గొలగాం, కోడూరు, చింతనిప్పుల అగ్రహారం గ్రామాల్లో శనివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేపట్టారు. రూ.7.54 లక్షల చెక్కులను 12 మందికి బాధితులకు అందించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు బాబీ, కాశీనాయుడు పాల్గొన్నారు.

కశింకోట: పేదలకు సేవలందించడమే నిజమైన సేవాకార్యక్రమమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. తాళ్లపాలెంలో సత్యసాయి సేవా సంఘం ప్రతినిధి ముక్కామల వెంకటరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పొన్నగంటి అప్పారావు, కాయల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి శోభ

కశింకోటలో విద్యార్థినుల నృత్యం..

అచ్యుతాపురం, పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో శనివారం జరిగిన సంక్రాంతి ముందస్తు సంబరాలు అంబరాన్ని తాకాయి. ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు రంగురంగుల దుస్తులు ధరించి సంక్రాంతి శోభను ముందుగానే కళ్లముందు ఉంచారు. అచ్యుతాపురం శ్రీభవానీ విద్యానికేతన్, డీపాల్, క్రైట్స్, అచ్యుతా, రవీంద్ర, గాయత్రి పాఠశాలల చిన్నారులు సంప్రదాయ వస్త్రాలను ధరించి నృత్యాలు చేశారు. పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు చేశారు. అన్నదాతల కష్టం, భోగి మంటలు, సంప్రదాయ పరికరాలు, బొమ్మల కొలువులతో సందడి చేశారు. కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి, హరిదాసు తదితర వేషధారణల్లో చిన్నారులు అలరించారు. విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ (పెద్దాపురం) ఛైర్మన్ కె.కేశవరావు, డైరెక్టర్ రామసీత తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థినులు వంటకాలు చేశారు. సంప్రదాయ నృత్యాలు అలరించాయి. తెలుగుదనం ఉట్టిపడేలా వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేశ్, వైస్ ప్రిన్సిపల్ దయామాధురి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనకాపల్లి దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో..

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో భోగి మంటలు, గాలిపటాలు రంగవల్లులతో అలరించారు. ముఖ్యఅతిథిగా సీఐ అల్లు స్వామినాయుడు హాజరయ్యారు. డైరెక్టరు బత్తుల నోబుల్‌కుమార్, ఛైర్‌పర్సన్ బత్తుల అనూరాధ, ప్రిన్సిపల్ రూపానంది పాల్గొన్నారు.

భోగి మంట చుట్టూ శ్రీప్రకాశ్ స్కూల్ విద్యార్థినుల నృత్యం

కోటవురట్ల మండలం కొడవటిపూడిలో..

అచ్యుతాపురం భవానీ పాఠశాలలో..

పుష్పవనంలో వెంకన్నకు పూజలు

తిరువీధి సేవకు ఉత్సవమూర్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ధనుర్మాస అధ్యయనోత్సవాల్లో భాగంగా ఉపమాక వెంకన్నకు శనివారం పుష్పవనంలో వేడుకలు మొదలయ్యాయి. భోగికి అయిదు రోజుల ముందు నుంచి నీరాటోత్సవాల పేరిట వేడుకలు చేస్తారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లను పుష్పతోటకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులను అశ్వ వాహనం, గోదాదేవిని పల్లకీలో ఉంచి తిరువీధుల్లో ఊరేగించారు.

కొత్తూరు (అనకాపల్లి), నెహ్రూచౌక్, న్యూస్‌టుడే: అనకాపల్లి గాంధీనగరం వేంకటేశ్వర స్వామి ఆలయంలో వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కె.విష్ణుమూర్తి అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. గాయకులు చింతా సాయి, సోమేశ్వరరావు, గౌరి భక్తి గీతాలతో అలరించారు.

అచ్యుతాపురం: హరిపాలెం - అందలాపల్లి వెంకటేశ్వర ఆలయంలో సమరసత ఫౌండేషన్ సబ్ డివిజనల్ కన్వీనర్ బీవీ.రమణ ఆధ్వర్యంలో శంఖుచక్ర ఆకారంలో దీపాలంకరణ నిర్వహించి పూజలు చేశారు.

హరిపాలెం - అందలాపల్లి వేంకటేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి చాకలిపేటలో మురుగు కాలువలో నీరు నిలిచిపోతోంది – సీహెచ్.నూకరాజు, అనకాపల్లి ✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని స్టేషన్ రోడ్డులో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. దుకాణాల ముందు ఇంకుగుంతలు తవ్వుకోవాల్సి వస్తోంది. – వీరాల శ్రీను ఎలమంచిలి. ✓: కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. నిధులు రాగానే నిర్మాణం పనులు చేపడతాం. – ప్రసాదరాజు కమిషనర్ ఎలమంచిలి.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: మల్లిమనుగడ వీధిలో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు వారం రోజులు అవుతున్నా రాకపోకలకు దారివ్వకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. – భాస్కరరావు, అనకాపల్లి ✓: రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. – గోపాలకృష్ణ, ఈఈ. అనకాపల్లి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని గుంటపల్లి కాలనీ దగ్గరలోని భూమి కాలువలోకి చెత్త వేస్తున్నారు. పందులు చేరుతున్నాయి. – ఎన్.రాజు, స్థానికుడు ✓: కాలువలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.– కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని బృందావనంలోని దుర్గాలమ్మ చెట్టు పక్క వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిలో రాకపోకలకు కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. – అడపా ప్రకాష్, స్థానికుడు ✓: కొత్తగా వీధి దీపాలు వేయిస్తాం. సమస్య పరిష్కరిస్తాం. – కె.డేవిడ్, ఈవో

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: వారపు సంతలో సరైన వెలుతురు లేక ప్రతి శుక్రవారం ఇబ్బందిగా ఉంటోంది. దుకాణదారులు ఏర్పాటుచేస్తున్న దీపాలు తప్ప పంచాయతీ నుంచి ఎటువంటివి లేవు. – పద్మావతి, దుప్పితూరు ✓: దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం.– శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరి కూలిపోయేలా ఉంది. – నరసింగరావు, ఎలమంచిలి ✓: రూ.వంద కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టు మంజూరైంది. నాలుగు నెలల్లో ట్యాంకు నిర్మాణం చేపడతాం. – గణపతిరావు, ఏఈ, తాగునీటి సరఫరా విభాగం

కూటమి పాలనలోనే రైతులకు న్యాయం

నక్కపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలోనే రైతులకు న్యాయం జరిగిందని జనసేన మండలశాఖ అధ్యక్షుడు వెలగా సుధాకర్ అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలుతోపాటు సకాలంలో రైతులకు నగదు చెల్లించడంపై చినదొడ్డిగల్లు వద్ద రైతులతో కలిసి శనివారం నాలుగు మండలాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. వీరందరికీ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో అమలకంటి హరికృష్ణ, తుమ్మల శ్యామ్‌కిషోర్, ఎగదాసు నానాజీ, సింగంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూహక్కు పత్రం తప్పనిసరి

కశింకోట, న్యూస్‌టుడే: అర్హులందరికీ భూహక్కు పత్రం తప్పనిసరని తహసీల్దార్ సీహెచ్ తిరుమలరావు అన్నారు. కశింకోటలో శనివారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

మునగపాక, న్యూస్‌టుడే: మూలపేట పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు శనివారం సర్పంచి బీశెట్టి గంగ అందజేశారు. వార్డు సభ్యులు సత్యనారాయణ, వరలక్ష్మి గ్రామస్థులు ఈశ్వరఅప్పారావు, జగన్నాథరావు, నాగేంద్ర పాల్గొన్నారు.

WANTED TEACHERS
SRISHTI WORLD SCHOOL
(CBSE AFFILIATION No - 130520)
(A Leader for Excellence in Education)
SECTOR-XI, UKKUNAGARAM, VISAKHAPATNAM
30 years
MOTHER TEACHERS, PRE-PRIMARY, PRIMARY & HIGH SCHOOL
(TRAINED TEACEHRS with B.Ed)
❖ FOR ALL SUBJECTS (Eng, Tel, Hin, Math, Sci, Soc, Sanskrit)
❖ For GK & CURRENT AFFAIRS, COMPUTERS (Artificial Intelligence, Coding)
❖ For IIT, Spoken English, Story Tellers and Vocal Music (Classical & Western)
❖ Trained P.E.Ts with B.P.Ed/M.P.Ed/NCC ('C' Cert holders)& Admin Co-ordinators
NOTE: Family Accommodation is available for deserving candidates.
Walk-in-Interview from 19th to 27th Jan 2026 (9.00 AM - 5.00 PM)
❖ Share your resume to mail id: hr.srishtiworldschool@gmail.com or
9391188874 or 8341122949 or 9652947708
(WHATSAPP NUMBERS)

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

Massey 6028-4WD Tractor Weeder 5Teeth Plough Trolley Stihl Petrol Weeder (2021 Model) @ Gummakota. ✆ 9246625560

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

సూర్య సోలార్ ప్రాజెక్ట్ (PM SURYA GHAR SOLAR): డీలర్లు కావలెను
ఆదాయం నెలకు 20,000/- ఆపైన
ఏరంగం వారైనా జిల్లా/ మండలాల వారిగా చేరవచ్చు.
వివరాలకు కాల్ చేయండి: 8919774276

BUSINESS OFFER

మేముచేయుచున్న బిజినెస్‌లో పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు సంపాదించండి. Contact: 9391717772.

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్యుప్‌మెంట్స్, ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్& ఇండిపెండెంట్‌హౌసెస్, 2BHKఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న తాడిగడపనందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

BUILDING CONSTRUCTION

HURRY UP!
LRS 26 January 2026
BPS 11 March 2026
Licensed Civil Engineer
N. SAMPATH REDDY Regd.
9989966440, 9908613579

Premium Quality Constructions for Duplex, Villas, Individual Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

CONTACT FOR..
BPS
LRS
✆ 8885594477

Sahithya Groups an ISO Certified Company ఇండివిద్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1400/- Per Sft. ✆ 9346843006

WATER PROOFING

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

శ్రీ సాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్, గ్యారెంటీతో మీ బాత్రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్‌క్రాక్స్, స్లాబ్ లీక్స్ వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్ ✆ 9701107676.

EDUCATION

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

TUITIONS

Tuition Centre Class 1 to 12, All subjects, Main road KV NAD school, Sakethpuram. ✆ 7794821550, 7396781550.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING
LONG TERM 2026-27
New Batch from: 22-01-2026
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY
DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (Maths) (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R. గ్రూప్, వైజాగ్ ✆9121314141

హోమ్ లోన్, మార్టగేజ్‌లోన్, బిజినెస్ లోన్, పర్సనల్ లోన్స్ పైసా ఖర్చు లేకుండా బ్యాంకు, NBFC Pvt. నుండి ఇప్పించబడును. హోమ్ లోన్స్‌పై PMAY సబ్సిడీ కలదు. సిబిల్ ITRS లేకున్నా ✆ 9494835691.

FINANCE
PROPERTY COLLATERALS REQUIRED
9000013150

INDUSTRY

Complete range of MIG, FCAW, SAW & SMAW welding consumables (MS&SS) of reputed brands serving all major industries. Reach us 7984217719, email: contactusarka@gmail.com

Industrial Plot 2400 Yds., 30 HP Power, 3500 Sft. Shed E/F Bore well & Compound Wall for Sale in IDA Nellimarla, Vizianagaram @ 9110520262.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ అడ్మిషన్లు. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ శ్రీ నవోదయ Jr.కాలేజ్, గురుద్వార్ ICAS App.లో క్లాసులు J.శ్రీనివాస్ 9966666659, 9441389808

CEREMONIES

పుల్లెభాస్కర్‌రావు క్యాటరింగ్ ఆబ్దిక మాసిక సంవత్సరీకములు నిర్వహించబడును S.R.పురం కాలనీ డోర్ నెం. 5-183 పెందుర్తి మండలం వైజాగ్. 9573399191

PAYING GUEST ACCOMMODATION

Santosh Sadan Homestay Rooms for Daily, Weekly, Monthly basis Rental available Chepaluppada Bheemili. 8591595355.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

శ్రీవైష్ణవి రిటైర్‌మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C @ MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

REAL ESTATE

GENERAL

Anandapuram, Bheemili, Tallavalasa, Surrounding, VUDA Approved plots OR Sites for selling call me ✆ 9440849114.

200 sy Maddilapalem, 267/2000 YEDADA, Subbalakshmi Nagar 500/NAD Shanti Nagar 267, 3/4 BHK. 95530 32796.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 3కో॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

3BHK 1420Sft flat with Carparking. Lift, CCTV, Generator Etc. @7599/- per Sft 100% Bank Loan Avbl. ✆ 9948888688/ 7989851977.

2 BHK 1000 Sft @Bakkannapalem 2 BHK 1200 Sft. E/F @Akkayyapalem & 2 BHK 739 Sft. @ Nandagiri Nagar for Sale. ✆ 9966147244.

2B/R 950 Sft. N, 3B/R, 1600 2B/R 1100, Seethammadhra 1300, 3BHK, Sankaramatham Road Flats Sale. ✆ 7674909589 / 9618418049.

1 BHK Flat 500 Sft 2nd Floor in Individual House N/F For Sale at Dondaparthy Near Yerukumamba Temple. ✆ 7842270111.

Beach Road 3 BHK East point Colony MVP 3B VIP Road, 3B Akkayyapalem 2b3 Ramnagar 1BHK 630 Sft. 3BHK ✆ 9542162799

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

ATCHYUTAPURAM

వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరానికి సమీపంలో అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్‌లో 2BHK ఫ్లాటు రూ॥ 28.5 లక్షలు మాత్రమే. 7661942666

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift & Parking. 9051573038.

Pandurangapuram, RK Beach 3BHK South Facing 1720 Sft. Car Parking Fully Furnished 3 Years Old. Ph.: 7207808080.

3 BHK - 1750 Sft, 1st Floor, East Facing, Pedda Rushikonda, Walkable from Beach Road. Ph: 8328185355

Super Location 3BHK Premium Flat 1900 Sft. 70 Sq.Yd. UDS, NRI Guest House Nowroji Rd., S.E. Facing 100% Vastu. 6302481714.

2 BHK, 985 Sft- 53 Sq.yds UDS flat for sale @ Kirlampudi Layout. Call: 9966451234, 9515285952. www.hanureddyrealty.com

DWARAKANAGAR

2BHK New Premium One Flat N/F Ready to Occupy (100% Loan) Nr. B.V.K.College, Dwarakanagar. & 3BHK Flats at Darapalem, Pineapple Colony. 9542794669

1250 Sft 3 BHK, 950 Sft 2 BHK New Flats For Sale At Maduranagar. With Lift & Carpark. Ph: 8309227118.

GAJUWAKA

2BHK Flat at Kurmannapalem. Ready to Move 2 Balconies, Big Car Parking, Prime Location. Cont: 9538332345.

2BHK S&N/F 900 Sft. G/F Ganesh Resi. Opp: Adarsh Ground Gonthinavanipalem Ch.Gantyada Gajuwaka. ✆ 9849727179 / 8074885461.

900 Sft 2 BHK Flats for sale Vuda Colony, Near by Adarsha Ground Gajuwaka, Visakhapatnam. Cont: 9133337676.

★ 3 BHK 1500 + 100 Sft. 1st floor, Lift. 5 Yrs. Old N/F with car parking Nr. Karnivanipalem, Gajuwaka Ph:9866774890, 9182637832

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆8977999861

JAGADAMBA

1150 Sft. 3BHK, 5th Floor, East Facing Flat with Lift, Carparking @ Kurupam Market, Main Road, for Sale. ✆ 9000399532.

KURMANNAPALEM

2BHK Flats, for Sale 960+80+18 Sft, Ready for Gruhapravesam, Phase-2, VUDA Layout @ Kurmannapalem, Owner. ✆ 8885516379.

Aganampudi 9494151565 2&3 BHK Flats 100% Vastu VUDA Layout 60/ 40 Road Plenty Water No Dust. Sft 2800/- Few Days.

Kurmannapalem Ready to Occupy Bharatnagar ITI Road, 3BHK, 1570Sft, NorthFace Flats in 2nd & 5th Flrs For Sale 9849129992

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

2BHK 900 SFt. N/F SemiFurnished 2 Baths, 24/7 Water Nr. Gloria VUDA Phase-I Kurmannapalem @28 Laks. Negotiable. ✆ 9959623316.

MADHURAWADA

3BHK- studio+2bhk flat for Resale - 2355sft - south facing PM-Palem main road. Call: 8800771193 or 8800771197

3BHK for Sale 1775 SFt, S/F, 2BHK 1125 SFt, S/F &1065 SFt. N/F Flat at MVV Highway Homes Madhurawada Cont 9502782988.

3 BHK E/F 1810 Sft. Group House UDS-70 Sqyds, 5 Years Old, Nr. Vijetha Super Market, P.M. Palem, 1st Bus Stop. Cont: 8886947776.

1980 Sft. E/F 3BHK One Flat Per Floor Superior Quality @ Madhurawada, Possession June 2026 Sri Constructions. 9177448893.

2BHK 1390 Sft. E/F 1st Flr. Gated Community (Haritha Project) Near I.T. Hills, Midilapuri Colony, Madhurawada. ✆ 9885465643.

3BHK 1500 Sft. Flat for Sale @ Ayodhyanagar Near Opp. Sakshi Press Madhurawada, 1KM from IT SEZ, 3rd Floor (Level 4) Front Side North Facing, Rs. 4100 Per Sft. Ph.: 9441606666.

3BHK S/F 1250 Sft. 4th Flr., 8Yrs. Old Fully Furnish @ 56Lak Opp. Cricket Stadium, Nr. Highway, Madhurawada. 8328305699.

2100, 1850, 1750, 1647, 1530, 1450 E/F, N/F, 3 BHK Flats, P.M. Palem, 1040, 1020 E/F, N/F, S/F, 2 BHK Flats Kommadi. ✆8309028771.

FLATS FOR SALE
❖MADHURAWADA
❖P.M. PALEM
☞ 2 BHK 1000 Sft S/F @ 43L
☞ 2 BHK 1050 Sft E/F @ 52L
☞ 3 BHK 1370 Sft N/F @ 62L
☞ 3 BHK 1550 Sft W/F @ 86L (GATED COMMUNITY)
☞ 2 BHK 1180 SFT N/F @ 50L
✆ 9494432404

MVP COLONY

Pedawaltair 3 BHK 1490 Sft. 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @ MVP Colony, Sector-1. ✆ 9888859333.

3 BHK FEW FLATS FOR SALE
ADVANCE HAPPY PONGAL
1800 Sq.Ft
1815 Sq.Ft
North face & South face @
LAWSONS BAY COLONY
Opp. Kamat, Vizag.
✆ 95050 54890

FLAT FOR SALE
3000 Sq.Ft
4 BHK
VIJAYANAGAR PALACE
Peddawaltair Road
✆ 98888 59333

SUPER LUXURY FLATS FOR SALE
3 BHK, 1333 Sft. FLATS
With Premium specifications, Lift. Built like Independent House. Facing 30 Ft. North Road and Kailasagiri, 2 Road Corner Project in Sector-9, M.V.P. COLONY.
READY TO OCCUPY
Near by Kailasagiri Ropeway, VUDA Health Arena, Beach Road & Budhavanam Park.
8333887888, 9963922464

PREMIUM LUXURY FLATS FOR SALE
BEHIND GADIRAJU PALACE, M.V.P. COLONY, VIZAG
☞ Super Deluxe Luxury Flats
☞ 3 BHK + Home Theatre / Study
☞ 2500 Sft (NF) / 2565 Sft (SF)
☞ 2 Covered Car Parks
☞ Common Gym & Party Hall
☞ Generator Backup
☞ Premium Finish
☞ Ready to Occupy
☞ No GST Applicable
A perfect blend of luxury, comfort and location in one of the most sought after residential areas.
FOR DETAILS & SITE VISIT CONTACT:
✆ 9866134488

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

Flat for Sale 1175 Sft. 1st Floor East Face 12 years old at Veternery Colony, Aadarsh Nagar Highway Face Visakhapatnam. Cont: 9849137958.

MVP Colony, Sector-8 Ushodaya Junction, 2BHK Flat with Seaview, for Sale, handover in 2 Months Ct : 9908232343.

MADDILAPALEM

1175 S/F 2BHK & 1560 N/F 3BHK Flats @ City Paradise-1, Nr. Kinnera Kameswari Theatre Maddilapalem. ✆ 9182064134, 7499585528.

Excellent with Interior New 3BHK 1300 Sft @ 89.5 Lakhs Only at Near Krishna College, Maddilapalem. ✆ 7702892529.

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft, East Facing, KRM Colony, శివాలయం దగ్గర, VSP. ఫోన్ : 7287066419

NAD

2BHK Flat Sale, 1025 SFt. + 60 SFt. Car Park, West Face, Lift, Generator, 9 Yrs. Old. Vimannagar ✆ 8330979623, 9014458259.

NE Facing 3BHK, 1375 Sft. UDS: 68.75 Yds. Renovated 10Y, Furnished Flt-115, Vasavi Paradise, NAD Jn., Cont: 6301537635, 9032361435.

PENDURTHI

New 2 & 3 BHK Flats for Sale Prasanthinagar, Pendurthi, Lift, Car Parking Puttywalls, Ceiling, Generator ✆ 9849243243.

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

RLY. NEW COLONY

FLAT FOR SALE
NEW 3BHK 1430 SFT
Car Parking, Lift, C.C. Camera, North & South Facing
@ Rly New Colony, Beside Pollocks School
9969369369

900 Sft. North Facing Fully Furnished New Flat for Sale at Srikanya Theatre, Rly. New Colony. 8639045966.

RUSHIKONDA

3366 SFt. E/F 4 BHK Each Floor Single Flat Near Iskon Temple, Beach Road, Rushikonda, Vizag. Contact: 7095141019.

3 BHK Flats Sale @ Radission Blue Opposite, 2625 Sft. E/F, Beach View, 2 Car Parking. ✆ 80740 05775.

SIRIPURAM

2BHK 1060 Sft East Facing Flat with Car parking for Sale Near Timpany school, CBM Compound. Cont: 9848150731

Excellent Three bedroom Flat 1212 Sft, Four Car Parkings, Full Granite flooring at prime area CBM Compound Near Sampath Vinayak temple. Contact: 9492569999

1.16 Cr Siriavenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Near Tirumala IIT Opp. Sampath Vinayaka Swamy Temple 9849352323.

SEETHAMMADHARA

East Facing 3BHK 5th floor fully furnished 2000 SFT, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

2 BHK Old Flat for Sale at Seethammadhara, Vizag, North Facing 3rd floor 49 Sqyds UDS Cont: 8019066116, 9849766116.

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. West&East facing, RERA Appd. # Sree Sai Mangal Enclave, Teachers Layout Sujathanagar. 9866073053.

Ready to Occupy East, South & North Facing 1400 Sft, Sujathanagar Very Close to Main Road, Simhadri Builders. Contact: 7386914448, 7386926668

New 2BHK Premium Luxury W/F 1100 Sft. Flats with Interior @ 35L, Nr. Jogulamba Bus Stop, Chinamushidiwada. 7702892529.

Sale Sale New 3BHK Each Floor (Total G+5) 1990Sft Behind RK Function Hall 5Min. Walk to Main Rd, Sujathanagar. ✆6281051327

260Sq.Yds. 5Flats 3BHK 1818Sft. @ 75L E/F in Krishnarayapuram 1.5KM from Vepagunta 500Mtrs to BRTS Rd. Car Park. 9866116165.

3BHK 1800 Sft. East Facing 3rd Floor 3 Years Old Furnished. Teachers Layout @ 60 Lak. Sujathanagar. 8328305699.

2BHK 1000 Sft. East Facing, 5th Flr., 10 Yrs. Old. Lift, Car Park @ 26 Laks. Sujathanagar 80 Ft. Road. 8328305699.

2 BHK, 3 BHK N/S Facing Deluxe flats with car parking. Nr. Sujatha Nagar Main Road, Purusothapuram Bank Loan ✆ 9052222246.

Sujathanagar New Flats 3 BHK East 1900 Sft. 30 Ft. Road 300Mtrs. from Main Road, Ready to Move. ✆ 9908587901, 9398914867.

3 BHK with modern wood work, E/F, 1350 Sft. 6 Yrs Old, 100 ft, Road & 2 BHK 1060 Sft., W/F 2 Yrs. Old Ph: 7997274447, 8639168165

SIMHACHALAM

1260 SFt South Facing GF 7Yrs Old పద్మావతినగర్ 2 వ వీధి, పాతగోశాల దగ్గర వైభవ్‌లో అమ్మకం కలదు. Ph: 8019512349.

SHEELANAGAR

షీలానగర్ KIMS హాస్పటల్ పక్కన, కొత్తగా కడుతున్న 2BHK 1025 & 1040 SFt. డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ఫోన్ : 7032224225.

TAGARAPUVALASA

Ready to Occupy 2 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa (N&S Face), Rs. 3300/- S.Ft.. 7306657599, 6305223737.

YENDADA

2600 Sft. 3BHK Nr. MK-1 Yendada & 1350/ 1150 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864/ 9866123046.

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside Nr. Sky Park, Yendada. No Brokers Pls. 9848419417 / 9866546660.

1120 Sft. 2BHK Flats West Facing. Under Construction, Nr. NH-5 Vivekanandanagar, Yendada. 9492959596, 9618427958.

2283 Sft E/F 3rd Floor 100% Vastu Pearl Towers Besides MK Gold Coast 100Ft Rd Face Gitam Clg Rd Nr. NH Yendada. ✆ 9494979794

GENERAL

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

3 BHK 2550 Sft Flat for Sale. South Facing 2 Car Park. 100 UDs, Semi Furnished at Pandurangapuram. ✆ 9849363356

875 Sft. 2BHK 1st Floor Dagguvanipalem Pendurthi with Car parking, Lift, Interiors work done. Ph: 9491915122, 9491579432.

810 Sft E/F, G/F, 9yrs, 10' Rd, Karasa @ 29L 2) 1200 Sft, 3 B/R, W/F, 4th Flr, Lift & C.P., 12 Yrs @ 72L Fix. Abidnagar. ✆ 9246665299.

FLAT FOR SALE
Gated Community
Heart of the City
Doctor's Colony
Ready to Occupy
✆7794927642

ఫ్లాట్ అమ్మకం
సింహాచలం నుండి వేపగుంట బి.ఆర్.టి.ఎస్. ఫేసింగ్ "బాలాజీస్ హిల్ వ్యూ ఎన్‌క్లేవ్" గేటెడ్ కమ్యూనిటీ నందు బ్లాక్-బి, 4వ అంతస్తులో 1340 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.బి-505 యొక్క కనీసపు ధర రూ.60,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, బస్ స్టాప్ దగ్గర, బాసర కాలేజ్ వెనుక, "రాయల్ అబోడ్స్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 1120 చ॥అ॥ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 46.34 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.504 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
మధురవాడ, తారకరామ నగర్, "సత్యం ఎక్సోటికా" 4వ అంతస్తు నందు 1535 చ॥అ॥ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 59.34 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.73,58,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

HOUSE FOR SALE

DWARAKANAGAR

HOUSE FOR SALE
444 Sq. YARDS (50 x 80)
3 STOREYED (5200 Sft)
Old Building, EAST Facing, 40 Ft Road, CBM Compound, Behind CMR Jewellery.
Near: Sampath Vinayaka Temple.
Direct Parties only @ 7.5 Crores
Cont: 9966195222
8142195222

GAJUWAKA

3 Floors Building in 74 SqYds. (15x46) S/F 15000/- Getting Rent Nr. VUDA Colony, Gonthivanipalem, GWK. 9573787541/ 8074922585

Independent House 113 Sq.Yrds Ramnagar Colony Sriharipuram with Car parking. Contact: 9885953690.

315 Sq.Yds. G+3 Floors Individual House East & West Side Roads each 17.5 Feet Nr. Sreekanya Theatre, Gajuwaka. ✆ 9704012866, 07760232232.

KURMANNAPALEM

VSP కూర్మన్నపాలెం, తిరుమలనగర్‌లో 2 అంతస్తుల బిల్డింగ్ S/F 40 ఫీట్ రోడ్ 220 Sqyds for Sale ✆ 9908177769.

MADHURAWADA

Madhurawada Nr. to NH-5, 233, 200 Sq.d Individual House for Sale. Contact: 8179369758.

MVP COLONY

167 Sq. Yards, 2 Storeyed Building (30x50) East facing, Sector-5, MVP Colony, House for sale @ 2.5 Cores, No brokers Cont: 9966195222, 8142195222.

MVP Colony Prime area 167 Sq.Yds. (30x50) Old House, West Facing, 30 Feet Road. Direct Buyers only. 8309950167.

Continued on Page No. 16

(c) eenadu

EENADU Classifieds

HOUSE FOR SALE

MVP COLONY

MVP, Seetammadhara 167, 300Sqy, Sheelanagar STBL 214Sqy New House, full furnitur. MVP New & Old Flats 2&3B/R. Ph: 9290809121

HOUSE FOR SALE
247.65 sq. Yds
East facing G+3
Residential Building
Total 4500 sft, 17 Years old
at ADARSANAGAR,
OLD DAIRY FARM, VIZAG
DIRECT PARTIES ONLY
✆9848194346

MADDILAPALEM

2 Bed Room House near Krishna college (under construction) 800 sft flat for sale. Contact: 9989143245

MURALINAGAR

2 Road Corner 30x50 Road 45 Feet x 60 Sft 300 Sq.yds with Building in Muralinagar for sale. ✆ 9704012866, 07760232232.

267 Sq.Yds. G+3 Individual House 2 Road Corner for Sale Opp. Brundavan Park, Muralinagar. ✆ 9704012866.

PENDURTHI

Urgent Sale Ind. House for Sale @ Chinamusidivada, Pendurthi 188 Sq.Yds. North Facing 9 Years Old. Call: 8186835988.

Pendurthi-Juthada, G+1 & Duplex Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 140, 100, 111, 85 Syd's Loans available.Ph: 9440165171, 9398796679.

రిజిస్ట్రేషన్ శ్రీ సరిపల్లి దగ్గర 2BHK 6 ఇల్లులు 103 గ॥ G+1 58L, 113 గ॥ G+1 63L, 68 గ॥ 1/2 షేర్ 34L. 8121359688.

పెందుర్తి 3BHK 160 గ.ల్లో W/F రెడిటు అక్యుపై ఇల్లు & పెదగాడి 2BHK 90 గ.ల్లో N/F రెడిటు అక్యుపై 45 లక్షల్లో ఇల్లులు సేల్స్ ✆ 6281307400

పెందుర్తి BRTS రోడ్ దగ్గర్లో ఉన్న పాత ఇల్లు 400 చ.గ. & 167 చ.గ. స్థలములు అమ్మకమునకు కలవు సంప్రదించండి ✆ 8341695222

ఇండిపెండెంట్ న్యూహౌస్ 106చ.గ 950Sft ఓపెన్ సెల్లార్, ఈస్ట్ ఫేస్, 40"రోడ్డు, BRTS రోడ్డు పెందుర్తి, ఫర్ సేల్, లోన్ సౌకర్యం ఫోన్: 7386962423, 9347262369

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ||జా. ఇండిపెండెంట్ ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

చిన్నముషిడివాడ వుడా కాలనీ వీరానగర్ లే-అవుట్‌లో ఇళ్ల మధ్యలో 40ft రోడ్స్‌తో Vuda W/F 100 చ||గ||లో 2 BHK G+2 డూప్లెక్స్ ఇళ్లు ✆9182637832

SIMHACHALAM

153 Sqyds Independent House for Sale at Prahaladapuram Main Road South Facing. No Brokers Please ✆ 8985365304.

New 3BHK Duplex House W/F Ready to occupy @ 89,50,000/- 1KM from Simhachalam, Towards Koneru Rd. 9550234666; 8019141014.

2BHK 110 Sq.Yds. Duplex House South Facing 10 Yrs. Old. Ganesh Nagar, Old Gosala, Prahlathapuram. 8328305699.

GENERAL

100Sq.Yds. House for Sale. 1,20,00,000/- G/Flr. & 1st Flr. East 15Ft. Rd, South 15Ft. Rd. at Chinawaltair. 9959366197, 7780381090.

సుజాతనగర్ అలివేలుమంగమ్మగుడి దగ్గరలో వుడా 130 చ॥గ॥లో G+2 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం. ధర కోటి 1.45లక్షలు. 9550922999, 7013043334

పాపయ్యరాజుపాలెం (NAD Layout) 2BHK 1080Sft. సరిపల్లి 145 గ॥ & జుత్తాడ 133 గ॥లో సెల్లార్+ 2BHK క్రొత్త ఇల్లు సేల్ 9885339562.

LAND FOR SALE

ANANDAPURAM

విశాఖ జిల్లా ఆనందపురం గొట్టిపల్లి విలేజ్ నందు ఒక ఎకరం ల్యాండ్ తర్లువాడ గూగుల్ సెంటర్ నుండి 5KM & హైవేనుండి 4KM ✆7675021888.

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 8KM, హైవే నుండి సైటుకి 4KM, 100 ఫీట్ రోడ్డుకి ఆనుకుని 2 ఎకరాల మామిడి తోట అమ్మకం. ఫోన్: 9866052773.

CHODAVARAM

Excellent Farmland 2 acres, with 2000 Sft G+1 guest house, 1000 Red Sandalwood trees and Srigandham plantation. 12 years old At Kandipudi village chodavaram. Contact: 9492569999, 9951606106.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

GENERAL

700 sq.yrds, East Facing, Gandigundam Village, Vishakapatnam, For sale, Genuine buyers only. Contact: 9450004432.

1 acre plot in Kusulavada for sale, 5 kms to upcoming Google campus near Turlawada. Call: 9845356733.

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు.Ph:9742334939, 81476 64939.

గజపతినగరం టు సాలూరు హైవే నుండి 1/2 KM దూరంలో 5 ఎకరాల Land అమ్మకంనకు కలదు. Per Acr: 45 లక్షలు. ✆ 8555884749, 9490663237.

పూసపాటిరేగా 'మం' గోవిదాపురం రోడ్డు, హైవేకి 1/2km తారోడ్డుఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట & 4ఎకరాలు కొబ్బరితోట అమ్మకం ✆ 9440255187

రణస్థలం హైవేకి 10కి||మీ దూరంలో (సీసోర్) 20ఎకరాలు మరియు NH:16 హైవేకి 3 కి||మీ దూరంలో 10ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. ✆9985843846

PLOT FOR SALE

ANANDAPURAM

200, 220 SqYds VMRDA Aprvd Plots Ready to Building, NH-26 F Layout, Vizag-Madhurawada, T.Valasa, VZM Rd., @ Jonnada Nr. Lendi, Raghu Engg. Clg. Best Price. ✆ 9346516388.

Vuda Plots 180, 200, 300Syds. E/F, W/F, 100Mtrs. from NH-16, Neelakundilu Jn. close to Google Data Centre Rs.18,000 Syd. 9502069015.

Excellent VUDA Approved N/F 267Sqy Plot, Nr. Spring Field Villas is for Sale @ Vellanki, Anandapuram. Ph: 9949566909

VMRDA Plots @ Google Data Center Anandapuram & Tagarapuvalasa Highway Facing, Bhogapuram 80% Bank Loan. 9494794937.

సింహాచలంకి 15 కి.మీ॥ దూరంలో పెందుర్తి-ఆనందపురం హైవే నీలకుండీల జం॥ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో ఉడా ప్లాట్ W/F చుట్టూ ఫెన్సింగ్‌తో గ॥ 15499 బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మకం. డైరెక్ట్ పార్టీస్. ✆ 9502191141.

ANAKAPALLI

200 Sq.yards plot for sale at Anakapalli, NH Facing, VMRDA & RERA. Contact: 6300043281, 9000562466.

VMRDA అప్రూవ్డ్ Plots వెంటనే గృహ నిర్మాణంనకు 150, 167, 300, 450, 600, 2000 చ॥గ॥ యలమంచిలి టౌన్‌రోడ్, సైకిల్‌పాలెం, హైవే సబ్బవరం - పల్లవానిపాలెం. సేల్. ✆ 9346516388.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఔటర్‌గేటు, దేశపాత్రునిపాలెం దగ్గర పెంటసీమ బోణంగి గ్రామంలో VMRDA, LPNo.47/2016లో ప్లాట్స్ అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9390209385

BEACH ROAD

Bheemili Beach Road Near INS Kalinga VUDA & RERA approval sites available. Bank Loan can be arranged. 7989080994.

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

Plot for Sale @ Bheemili, Dorathota- Bheemili Rd., South 564 Sq.Yds. 100 Mts. only Main Road. Call: 7993793476, 9030098363.

PLOT FOR SALE AT BHEEMILI
300 SQ.YDS.
KUMMARIPALEM
MALLIKAJUNA NAGAR
LRS PAID, VUDA APPROVAL
OBTAINED, WEST FACING,
TWO SIDE ROAD OF 30 Ft. EACH,
65X40 Ft. NO MIDDLE MEN
8523088465, 9705092082

600 Sq.yds. Sea View Plot at Bheemili Prime VLT Paid, Clear Title & Bank Loan Eligible. ✆ 8074507091.

BHOGAPURAM

9000/- Bhogapuram Nr. Airport Akkivarm Jn., Towards VZM 100' Road Vuda Plot 311.11 Sq.y. East Face Urgent Sale. ✆ 8099455556.

Bhogapuram Beach Rd & Highway facing Gated Community VMRDA Plots & Villas swimming pool 70% Bank Loan. 8499911449.

Bhogapuram Highway Facing VMRDA Approval Layout. Contact: 9493670167.

VMRDA Approved Plots very near to Nathavalasa Toll Gate, Bhogapuram, C.Wall Parks etc, Bank Loans ✆ 9550666109.

International Airport 1KM Lowest Price 220N, 267E, 195W (Future GVMC) Araku, 1.1AC for Resorts, Hotels. Owner: 9000257501.

CMR Gold Fields @ Savaravilli-Jn towards Sunray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

Rs.19000/- Per Sqy Bhogapuram Airport Highway Facing Layout 267 Syd. N/W Corner App. Plot Urgent Sale. ✆ 9348738659

Bhogapuram Highway Facing VMRDA Layouts New & Resale Plots 167, 267, 500, 1000 Sq.Yds Near To Airport. Ph: 9966311167.

100 Sqyds @ 4 Lacs Only, Beach Adjacent Beach Pydibhemavaram, Bhogapuram, Vuda VMRDA Appr. Plot for Sale. ✆ 8074891666.

COMMERCIAL PLOTS FOR SALE
366 Sq. yds
TAGARAPULVALSA "Y"JN
Towards Airport Road
Newly launched
Commercial venture
at BHOGAPURAM
Direct highway facing
✆9866844433

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోలిపల్లి వద్ద NH-5 ఆనుకొని 1000 చ॥గ॥లు 2 బిట్లు స్థలం అమ్మకమునకు కలవు. ✆ 9550329507, 9440193463.

HOUSE PLOTS FOR SALE
SQYD 7500/-10 KM TO
BHOGAPURAM AIRPORT,
2KM TO JONNADA
RINGROAD, NEAR 4 ENG
COLLAGES,BT ROAD
APPROACH,GVMC LIMITS,
BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
8009777977

భోగాపురం NH16కి 1KM& ఎయిర్‌పోర్ట్‌కి 6KM దగ్గరలో 60' తారురోడ్‌కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకం, ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 9492746527

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 100 గజాల ఇంటి స్థలం కేవలం 3,99,990/- మాత్రమే. ఫోన్ నెం. 9490489566.

Rs.13999/- Per Syd భోగాపురం ఎయిర్‌పోర్ట్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ లేఔట్లో 202 చ||గ|| ఈస్ట్ ఫేసింగ్ అప్రూవ్ ప్లాట్ అమ్మకం. ✆ 7780354216

2 లక్షలకే ఓపెన్ ప్లాట్ భోగాపురం - రణస్థలం హైవేకి 8kmలో 69ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 7672016183

భోగాపురం-శ్రీకాకుళం హైవేకి దగ్గరలో 190 ఎ॥ VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1లో N/F 200+200=400 గ॥ బ్యాంక్‌లోన్‌తో గ॥ 8499/- (Fixed) డైరెక్ట్ పార్టీస్. 9502191141.

GAJUWAKA

Clear Title Register Documents of 264 Sqyds for Sale. Nr. Y Junction Gajuwaka @28,500/- Slightly Negotiable, If Interested 7995432417, 9603669664.

JAGADAMBA

1200 Sq.Yds. Site Nr. Jagadamba Jn. & 3 Apartment Flats Sale in Daspalla Hills. Call Whatsapp. 8977644475.

KOTHAVALASA

Rs.8999/- చ||గ|| కొత్తవలస SUB రిజిస్ట్రార్ ఆఫీసుకి 2KMలో గూగుల్ సెంటర్‌కి వెళ్లే రోడ్డులో 222 చ||గ|| N/E కార్నర్ VUDA ప్లాట్ అమ్మకం. ✆9603434344

KOMMADI

355 Sq.Yd S/F Semi Commercial VUDA PLot Just 5th PLot to Highway. Kommadi Jn. Cost 70K. Direct Buyers only. ✆ 7989887899.

KAPULUPPADA

Plots for Sale Kapuluppada Near TCS IT Company available 75% Bank Loan. 9494794937.

Kapuluppada VUDA Layout Plots 300 Sqrd, 375 Sqrd, 600 Sqrd Plots for Sale. Contact @ 9949256653, 9059439126.

కాపులుప్పాడ INS కళింగ బీచ్‌కి అతిచేరువలో ఉడా & GVMC అప్రూవల్ లేఅవుట్‌లో అందరికి అందుబాటు ధరలో ప్లాట్స్ అమ్మకం. 9951611123.

భీమిలి బీచ్‌రోడ్డుకి అతి సమీపంలో కాపులుప్పాడ ఏరియాలో ఉడా అప్రూవల్ లేఅవుట్‌లో 200, 167 చ॥గ॥ ప్లాట్ తక్కువ ధరలతో అమ్మకం. 6309488679.

MADHURAWADA

400 Sq.Yd. S/F Semi Commercial, VUDA Plot Kalanagar. Walkable to D-Mart & Max & NH, Madhurawada @ 46K Buyers only 7989887899.

PM Palam HPCL Layout 175 sqyds VUDA MIG Plot East South corner 33ft road. 70000/sqyd. Call Agent 8500349494

PM Palem 111 Sq.Y. East Facing Old House. Midhilapuri Colony. 217 Sq.Y. Road Potu VUDA Site Sale. 9182565294.

Madhurawada NH-5 Facing Commercial 1070 Yard Site (P.M.Palem Cricket Stadium Opp 267, 311 Yard) (Kommadi Nr. NH-5, 311, 600 Yard) VUDA Site for Sale. Ph: 8328461652.

Site for sale 191 Sq.yards North West Corner Baba College Road, Last Busstop, P.M.Palem. ✆ 7013157545, 9248606115.

Midhilapuri VUDA Colony 217 Sq.d (Revenue Layout 200 Sq.d) (IT SEZ Jn., 1000 Sq.d Commercial Site) (Madhurawada India Bulls Centrum Apartment 578 Sq.d) VUDA Site for Sale. Ph: 8179369758.

Madhurawada Narayana Reddy Layout 60 Ft. Road North Facing 40x60= 267 Sq.yards. Contact: 9440366581, 9666988922.

P.M. Palem Cricket Stadium Opp. Semi Commercial 311 Sq., 233 Sq. House Kommadi 100 FT. Rd. 311 Sq. Midhilapuri VUDA 100 Ft. Rd; 2nd Bit 217 Semi Commer. ✆9059488899.

Madhurawada kapuluppada vuda plots 216, 245 267, 751, 960, 1000 1200, 4200 contact for details: 9866883434.

మధురవాడ IT కంపెనీ Concentrix కి 2KM దూరంలో SKML లేఅవుట్ నందు 101.25+ 103.25 (204.50) సౌత్‌ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9493694567.

మధురవాడ 215 చ॥గ॥ LRS 30' రోడ్డు N/F (43x45) & 108 చ॥గ॥ Nr. విశ్వకళాశాల మెయిన్‌రోడ్డుకి 1/2KM. 9885180930, 8309494629

N A D

నరవ॥ గోదావరి & ఉడా జాయింట్ లేఅవుట్ నందు E/S ఫేసింగ్‌లో 300 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 9704381682.

NARSIPATNAM

నర్సీపట్నం- పెదబొడ్డేపల్లికి మధ్య (పెద్దమదుము) మెయిన్ రోడ్, దరి 22 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మకంనకు కలదు. Ph: 9491040730, 8897841301.

PENDURTHI

Ready to Construct 220X2 Plots = 440 Sq.Yds @ Pinagadi Junction, Jana Chaitanya Layout. ✆ 9246925579, 9246812599.

East : 133.33 sq.yards & South : 266.66 sq.yards, Near Sabbavaram law college. 8000/sq.yd. 7207679767 (whatsapp call preferred pls)

IMMEDIATE PLOT FOR SALE
245 Sqyds West
Facing Opp:
FCI Godown
SATYA SAINAGAR
Layout
Chinamushidiwada
✆7416685566

పినగాడికి (పెందుర్తి) దగ్గర్లో - గుల్లేపల్లి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VMRDA, RERA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ ఫుల్లీ డెవలప్ రిసార్ట్ ప్లాట్లు 150 గ॥ నుండి అతి తక్కువ ధరలో, బ్యాంక్ లోన్ & 5సం॥ ఫ్రీ మెయింటెనెన్స్‌తో సేల్. 9502720094

జనచైతన్య చింతలపాలెం 707 గ॥ N/W పినగాడి 440 గ॥ (N), పెందుర్తి 200 గ॥ (W) గండిగుండం హైవే 240 గ॥ (N) కలవు. ✆ 9154799799

RUSHIKONDA

185 చ॥గ॥ W/F ఐటీ సెజ్, తారకరామ లేఅవుట్ ఋషికొండ, ప్లాట్ అమ్మకం. బీచ్ రోడ్‌కు నడిచే దూరంలో నిర్మాణానికి అనుకూలం. Ph: 89770 21719.

SABBAVARAM

సబ్బవరందగ్గర, పెట్రోకెమికల్స్ సెంట్రల్, యూనివర్సిటీ వద్ద వంగలిల్యాండ్, కన్వర్షన్, చుట్టూ, ఫెన్సింగ్, కొబ్బరి మొక్కలుతో 300, 150, 125 Sy 9666671229, 8247042900

SUJATHANAGAR

Plot : 135 S.Y (43x28) @ 36000/-, 248 S.Y. (80x28) @ 42,000/- in sujathanagar, Opp : Satyasaibaba Temple, C1 Zone Park for Sale. Ct : 9848482728, 9346826838.

సుజాతనగర్, గోపాలకృష్ణనగర్ లేఅవుట్‌లో ఉడా అప్రూవల్‌తో E/F 267 & W/F 267 చ॥గ॥ స్థలములు అమ్మకమునకు కలవు. Cont.: 9704381682.

SHEELANAGAR

Sheelanagar Ready for Construction Housing plots available for Sale. Contact: 7569343416.

Urgent Sale VUDA approved Plot @ STBL LN Gardens 143 Sq.Yds. 26,000 Per Yrd. East Facing Nr. Vignan Institute. 9182299459.

శీలానగర్ దగ్గర జగ్గరాజుపేట గ్రా. నందు సీతారామాంజనేయ లేఅవుట్‌లో 500 చ||గ |(వెస్ట్) - & పినగాడి నందు 200చ||గ |(నార్త్). Ph: 9828395999.

TAGARAPUVALASA

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

YENDADA

Yendada 300, 500 Yds. VUDA Approved Site (Sagar Nagar, Nr. Beach Road 300 Yds) Site for Sale. Con: 7993756689.

Yendada VUDA Plots Sale. East-267, South 267, West 267, North 267. Beach road- 601 Sq.yds. No Mediators. Ph: 7995879538

VZM ROAD

CMR Layout 267 Sq.Y (40x60) S/F, Site for sale Near to Vizag Road, Vizianagaram Cell: 8074031348, 9705563456.

Fortune Hills Layout (VUDA Approved), 267 & 534 Syds, E/F, 40x60 & 80x60 Opp. Raghu Engg. College, Dakamarri Ct: 9502069015.

చెల్లూరు విజయనగరంటౌన్ లిమిట్ 200 ft. న్యూబైపాస్ రోడ్ ఫేసింగ్ KVR ఎస్టేట్- ప్రీమియం ఉడా లేఔట్ 600 గజాలు S/F క్లియర్ టైటిల్ రడీఫర్ కన్‌స్ట్రక్షన్ బ్యాంక్‌లోన్ సౌకర్యం భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 20 నిమిషాలు ✆ 7799551096.

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

GENERAL

North East Corner 267 Sqyards Kanapaka Near Vizianagaram Collector Office, Vizianagaram AP. Contact: 9989932507.

PLOTS For Sale. VMRDA/RERA(AP) Plots for Sale at Bhogapuram, Vizianagaram, Kothavalasa. Plot Size:167, 200 above. ✆ 9866895369

VUDA approved West Face Ready to Construct 200 Sq.Yds. Nr. Kothavalasa Aruku Road in Royalminds Layout. ✆ 9866234562.

Vuda 417 Sq.y. Commercial East Face Near Sontyam Highway Bhogapuram 362, 392, 443 Sq.y. For Sale. Cont: 9490177389.

PLOT FOR SALE
అనకాపల్లి బొగ్గారపు వారి వీధి
శ్రీ వెంకటేశ్వర థియేటర్ దగ్గరలో
నివాసపు ప్రదేశంలో ఖాళీ జాగా
అమ్మకంనకు గలదు. Size 255
చ॥గ॥ North, East 50x46
ఆసక్తిగలవారు సంప్రదించండి.
బొగ్గారపు శేషాచలం గుప్త
సొంతదారులు:
9866025224

ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు ఇంటి స్థలం కేవలం 13.99 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ Ct: 8142619849.

SITE FOR SALE
విశాఖపట్నం జిల్లా, తగరపువలస,
అవంతి కాలేజ్ నుండి Divis కి
వెళ్లే రోడ్డు మూలకుద్దు గ్రామం
గోస్తని River View
3600 Sq. Yd.
Near Bhogapuram,
International Airport.
SITE FOR SALE
✆7386373388

HOUSE PLOTS FOR SALE
SQYD 7500/-10 KM TO
BHOGAPURAM AIRPORT,
2KM TO JONNADA
RINGROAD, NEAR 4 ENG
COLLAGES,BT ROAD
APPROACH,GVMC LIMITS,
BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
9114911473

వేపగుంటదరి - లక్ష్మీపురంలో E/S/N/F 120, 167 చ॥గ॥లో 33Feet రోడ్డు బ్లాక్ టాప్‌తో అమ్మకం. 9885043548, 9849665676.

వైజాగ్ తర్లువాడ IT హబ్ & గూగుల్ డేటా సెంటర్ ఉడా 300 గ॥ నీలకుండీలు జం॥ ఉడా 180 గ॥ గిడిజాలలో 621, 776 గ॥. 9885166445

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నోబ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

స్థలం అమ్మకం
విశాఖపట్నం, వ్యాపగుంట
జంక్షన్ లక్ష్మీపురంలో
150, 200
చ॥గ॥ల స్థలములు
వెస్ట్ ఫేసింగ్‌తో
అమ్మకమునకు కలవు.
❖ స్విమ్మింగ్ పూల్
❖ క్లబ్ హౌస్
❖ గేటెడ్ కమ్యూనిటీ
మొదలగు సౌకర్యాలతో
74166 85566

2ప్లాట్స్ అమ్మకం
బోయపాలెం
VMRDA లే అవుట్ నందు
600 Sq.Yds ఈస్ట్ ఫేసింగ్
రెండు ప్లాట్స్
అమ్మకమునకు కలవు
ఫోన్:98498 19755

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Property 2nd & 3rd Each Flr 1350 Sft 5 Floors on 100 Ft Rd, Suit for Hospitals & Offices, PM Palem, 9121088807

PRIME COMMERCIAL PROPERTY FOR SALE
Commercial Site measuring 893$^1/_3$ Sq.Yds with 4 Floors Commercial building, Each Floor 6,000 Sft.
SHORT TERM LEASE
Ground Floor: (6000 Sft) available for Short Term lease (30 Days Only) ideal for seasonal garment Sales / Exhibitions.
Located at Dwarakanagar Main Road, Beside ICICI Bank, Visakhapatnam.
Prime Location, High Footfall Zone, Main Road Facing
RATNAM PROPERTIES MANAGEMENT
77807 37339
91776 17700

Pendurthy Gurramma Palem Commercial 1 Acre with 5000 Sft. Shed E/F for Sale. (at P.S.L.) Ph.: 9948599119.

4000 Sft. Commercial Space (Bank Lease 1,30,000/- Rent P.M.) for Sale Nr. Ramnagar Seven Hills @ 8999/- Per Sft. 9246643439.

విశాఖపట్నం లీలామహల్‌జంక్షన్ 688 Sq.Yds G+5 ఫ్లోర్స్ మొత్తం॥ 21680 Sft. కమర్షియల్ స్థలము అమ్మకం. 50 రూమ్స్. 1 ఫంక్షన్‌హాల్ నెలకు 6 లక్షలు అద్దెవస్తుంది. పూర్తి ఫర్నిచర్ కాలేజీలకు, హాస్టల్స్‌కుఅనుకూలం. లోన్ సదుపాయంకలదు. బిజినెస్‌పార్టనర్ లేదా ఇన్వెస్టర్‌కావలెను. 9154145710

LEASE

GENERAL

మధురవాడ NH5 దగ్గరలో 1800 చ॥గ॥ 40 అ॥ ఈస్ట్ రోడ్ గల స్థలము 2 షెడ్స్, బోరు, కాంపౌండుతో గొడౌన్లకి లాంగ్ లీజుకి కలదు. 9440592356

LEASE/ RENT

GENERAL

A Budget Economy Lodge (Dabagardens) (4.2 Rated), In full running condition for Lease. Contact: 8897955558, 9652222447.

Commercial Building Rent with 1200 sft each 4 floor - lift , Opp to old Durga Theatre Chandram Palem on NH Road PM palem, VSKP Call: 9246308601, 9971113267

Premises for lease 1100sft, North Facing, Flat no: 104, 1st Floor, @Rams Plaza, Dwarakanagar, 2nd Lane, Suitable for Offices. Ph: 9246620037

WANTED

GENERAL

Wanted 5000 SFt. Godown Space in Madurawada & Muralinagar Areas. Ground Flr only. For Automobile Wholesale ✆ 9948585583.

Wanted Plots in Hyd Narne Esate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

LEASE/ SALE

N A D

114 Sq.Yds. Individual House G+1 2BHK+2BHK Com./Res. Seperatly Lease/Sale @ Kakaninagar NAD Jn. ✆ 9493639865.

GENERAL

Family Restaurant In Running Condition For Sale/Lease Prime Location Siripuram Vizag Fully Equipped With Kitchen, AC, Furniture, Interiors And More. No Br. Ph: 8074464392

TO LET

AKKAYYAPALEM

3BHK - 1600 Sqft New Flat GF with Woodwork, at Akkayyapalem, NGGO's Col. to Office / Residence. Ph : 8332825878, 9989024538.

3 Bedroom, 1500 sft 2nd floor, East facing flat for Rent @Dondaparthy, Near DRM Office cont: 9381023693

DWARAKANAGAR

3BHK Ist flr luxry fully furnshd gas stove, Chimny Purifier, fridge, a/c, water heatr, beds, 35,000/gurudwara. ✆ 9676237459

MADHURAWADA

3BHK Brand New Flat 1660 Sft Unfurnished 14th Floor Panoroma Hills Madhurawada, VSP. ✆ 6281051327.

SEETHAMMADHARA

Rental/Sale West Facing Flat No:1 Ram'sApt 960sft 2BHK with Pooja Room at B.S.Layout, Seethamadhara. 8309246838, 9441919865

YENDADA

TOLET
3BHK, 2185 sft, FLAT
T-1204 Gold Coast
Apartment, all amenities, Carparking
in YENDADA
7702612347

3B/R,1700 Sft. New Flat, G/Floor, Fully Furnished, In Panorama Hills, Yendada is for Rent/Lease (No Rent-No Interest) 7815891508

GENERAL

ToLet 2BHK, Car Parking Lift, 1000 SFt. Vijayakrishna Towers 4th Floor, Flat: 304 Srinivasanagar, 80 Ft. Road. Ph:8897847875.

TO-LET 3 B/R Flat Near Srikanya Theatre Rly New Colony Heart of the city with Car Parking. ✆ 9849594772.

COMMERCIAL

AKKAYYAPALEM

1000 Sft. Fully Furnished Commercial Space Opp: Maharani Parlour with All Eminities, Akkayyapalem For Off: 9542323000.

BEACH ROAD

600 Sft Office Space for Rent (Terrace) at Beach Road Mythrinagar, Vizag. Contact : 9030024268.

DWARAKANAGAR

To-Let Flat No- 401, 2B/R for Commercial with Car Parking Eswar Homes, Dwarakanagar, Vizag. Cont: 8008655548 / 9908470687.

2427 Sft. MainRoad Facing 2nd Flr Comml. Space for Offices. Potluri Castle HDFC Bank Upstairs, Dwarakanagar. 9346963599.

MADDILAPALEM

Comml. Property for Rent. Total 4Floors each Flr. 1500Sft. Suitable: Banks/ Guest House/ Corporate Office Opp. Kalabharati Auditorium, Pitapuram Colony, Maddilapalem. 9030090986, 8522925486.

For Office use 1500 Sft E/F Fully Furnished, 2nd Flr. Beside Automotive Main Rd, Maddilapalem. ✆ 9246622652, 9948123133.

N A D

LEASE / RENT
Fully Furnished
Running LODGE
for LEASE / RENT at
NAD Junction, VIZAG.
Interested Parties Contact:
Ph: 93931 02928

SEETHAMMADHARA

Commercial Office Space 2200 Sft for Rent Seethammadhara, BS Layout, Behind 4th Town P.S. Vizag. ✆ 9963324242, 9848199077.

GENERAL

Lalithanagar 3 BHK appt 1400 sft Commercial. near to Sakshi office. Serious tenants call: 8074432800.

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిథున్ ఏజెన్సీ కొనబడును. పాత A/C లు, సెంట్రల్ A/C లు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నీచర్, ఆన్‌లైన్ UPS లు, ఆడియోలు॥ 6309745364.

JOBS

Merchant Navy Required Seaman/ Oiler/Cook/ TME Electrical Officer. Qlf: 10th, 12th, ITI, B.Tech, Diploma. 9052220749, 9440939760

Wanted ITI and Diploma in Electrical Candidates both Men & Women Positives Controls Mulagada ✆ 9177199229, 8977790677.

Urgent Hiring: Climate Collective Foundation requires an AI/ML & Data Science Trainer with Python knowledge for Mahathi Degree College, NAD Jn., Vizag. Ph.: 9550627513, 7379250303.

Wanted Office Assistant (Female) Posts-2No's Qualifications : Inter or Degree Salary Negotiable. Ph: 6303114307

Wanted Sales Field Executive for Reputed Real Estate Co., Sal: 10K+ Petrol+ Incentives. Cont: 9966053555, 7207573366

Wanted delivery executives for food delivery in vizag. For details contact: 8341141336

Wanted Marketing Officer Male or Female... Contact: 9100190160.

In a New Year Heartly Welcome to State, Central Retd. Govt. Employees for Great earnings Pl. Ph.: 8328421405.

Sales executive to work in ceramic tiles company for vizag area, Qlf.BA/BBA with 2yrs.Exp. In building material sales. Ph: 9848110029

Pharmacist Required with min. 2 to 3 years exp. for Medical & Surgicals Shop at Gopalapatnam, Vizag. 9182847452.

Required 1st Class Mining Manager with 10Yrs Exp. Security Guards Req. (Ex.Service Men Only) Email: aynmineralcorpn@gmail.com ✆ 7036636670.

WANTED
OFFICE ASST - 2NO'S
For A Reputed firm
Min. Degree with
Computer Knowledge
Age: 22-32, Salary-12-15k
Basing On Exp.
KIRAN KUMAR
AKKAYYAPALEM, VIZAG
✆95503 70071

URGENTLY REQUIRED
- Asst. Manager Internal Audit-1
- Executive Internal Audit-1
- Asst. Manager Accounts (Srikakulam)
- Accounts Executive
(Exp. 1-5 Yrs. Must)
(Qlf: CA / CA Inter / CMA / M. Com / MBA)
- Store Incharge
- Food & Beverages Supervisor
- Site Engineer
(Preferably Exp. Candidates)

Work Location:
Gambheeram, VSP
HKMCF-AP
Gambheeram,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైవ్స్ టెలికాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

ఆడ వంటమనిషి పెదవాల్తేర్ దగ్గర ఇంటిలో పనిచేయుటకు చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసర ప్రాంతంవారు సంప్ర॥ జీతం: 15000. Cont: 9603279986, 9704476856

పార్ట్‌టైం /ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కల్గిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS. ✆9246278820

వ్యవసాయ సూపర్‌వైజర్స్॥ విశాఖపట్నంకి దగ్గరఉన్న గోశాల దానికి అనుబంధంగాఉన్న వ్యవసాయక్షేత్రంలో అన్నిరకాల పంటలు వేయుటకు & నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో కనీసం 5 సం॥ అనుభవంఉన్న సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి తగిన జీతం, నివాసం. భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తిగలవారు సంప్ర॥ 9573497799.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

గ్లోబల్ సిటీ విశాఖలో రియల్‌ఎస్టేట్ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైమ్ మార్కెటింగ్ చేయగల M/F కు ఆహ్వానం. కమీషన్ మరియు జీతం. Ct: 9885438399.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీకర ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు టెలికాలర్స్ (లేడీస్) కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7569834387.

తన్వీ కేఫ్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ స్టయిల్ టిఫిన్స్ మరియు మీల్స్ మాస్టర్ కావలెను. @ గోల్డ్‌స్టార్ జంక్షన్ L.కోట మండలం, విజయనగరం. ✆ 7989965497.

హైదరాబాద్‌లో బ్రాహ్మణ దంపతుల ఇంట్లో ఉండి మాట్లాడుటకు ఏ బాదరబందీలేని ఏ కులంవారైనా మహిళకావలెను వారి మంచి చెడులన్నియు చూడబడును. 9849784590

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్‌టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 8341083731.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు MKTG సిబ్బంది (M/F) & టెలికాలర్స్ (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 9291442753.

24 గంటలు ఇంట్లో ఉంటూ వృద్ధులకు సేవ చేయడానికి ఆడవారు మరియు మగవారు కావలెను. జీతం॥ 16,000/- - 18,000/- వైజాగ్. ✆ 8125781794.

లేడీస్ టైలరింగ్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన టైలర్స్ (స్త్రీ, పురుషులు) వెంటనే కావలెను. ✆ 9010801984, 8499938718.

వైజాగ్‌లోని తొట్లకొండ, రామాద్రిలో త్వరలో ప్రారంభంకానున్నహోటల్ కొరకు సూపర్‌వైజర్స్ కంప్యూటర్ నాలెడ్జి & హౌస్‌కీపింగ్ (రూమ్స్ ఓన్లీ) కావలెను. మంచి జీతం. ✆ 9246695778, 7670827134

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్ LIC అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 20K + ఇన్సెంటివ్స్ ✆ 8897221102

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్‌టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జ్‌స్, కోఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA ✆ 8179805919.

Axis Bank, IDFC, CITY యూనియన్ బ్యాంకులో Asst. మేనేజర్స్ క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ కలదు) ✆ 8121847899

కుక్స్, బేటీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ॥ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

WANTED
SERVICE ENGINEER
ELECTRICAL WIRING
For Burglar & Fire Alarm,
CCTV. Qual: Dip / ITI
(Electrical & Electronics)
Salary ₹ 13,000 to ₹ 25,000
Based on Experience
Exp. Not Req. Freshers Can Also Apply.
JOB LOCATION:
VISAKHAPATNAM
Mail: sales@arenterprisescbe.com
82200 17617
94440 17617

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో కొరకు టెలికాలర్స్ Female కావలెను. ఇంటర్/డిగ్రీ, జీ. 8K, 9AM to 6PM 9848577745/ 9666694545.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples-Institute For Accountants. ✆ 9292959527, 9640054074

Wanted Staff Accounts Incharge @ Vizag 2-5 Years Experience. Contact: 9553355821

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనాథ బాలికలకు దుస్తులు అందజేత

బాలికలకు దుస్తులు అందజేస్తున్న గణేశ్‌కుమార్‌రాజు, సత్యనారాయణరాజు, రవితేజవర్మ తదితరులు

గురుద్వారా, న్యూస్‌టుడే: శ్రీదేవి ఛానెల్ (ఎస్‌డీవీ) వ్యవస్థాపకుడు ఇసుకపల్లి రామకృష్ణంరాజు జయంతి సందర్భంగా సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్షన్ బాలికల పాపాహోంలో శనివారం ఉదయం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఛానెల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ పెన్మత్స సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసుకపల్లి గణేశ్‌కుమార్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరై ఛార్టెడ్ అకౌంటెంట్ పెన్మత్స రవితేజ వర్మలతో కలిసి బాలికలకు నూతన వస్త్రాలు, పండ్లు, అల్పాహారం అందజేశారు. రామకృష్ణంరాజు ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాపాహోం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీవీ సిబ్బంది పాల్గొన్నారు.

నగర వైద్యుడికి కీలక పదవి

డాక్టర్ అప్పారావుకు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ షా

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ఈఎన్‌టీ సర్జన్, అంకోసా (ఆంధ్ర వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కేఈ. అప్పారావుకు కీలక పదవి లభించింది. కోల్‌కతాలో జరుగుతున్న భారత ఈఎన్‌టీ వైద్యుల సంఘం జాతీయ స్థాయి సమావేశాల్లో భాగంగా గవర్నింగ్ బాడీ సభ్యుల ఎన్నిక నిర్వహించారు. 9 పదవులకు 20 మంది పోటీ పడ్డారు. అప్పారావు అత్యధిక ఓట్లు సాధించి, ప్రథమస్థానంలో నిలిచారు. ఆయనకు భారత ఈఎన్‌టీ వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ షా, ఇతరుల చేతుల మీదుగా ధ్రువీకరణపత్రం అందించారు. కీలక పదవికి ఎంపికైన డాక్టర్ అప్పారావును పలువురు అభినందించారు.

‘ఉక్కును పరిరక్షించేది కాంగ్రెస్ పార్టీనే’

మాట్లాడుతున్న కేంద్రమాజీ మంత్రి చింతామోహన్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని విస్మరించి... వారు మాత్రం ఆర్థికంగా బలపడ్డారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ఆరోపించారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. “ప్రస్తుత, మాజీ సీఎంలు ఇద్దరూ ప్రధాని మోదీకి విధేయులే. వారిద్దరూ విశాఖ ఉక్కును కాపాడలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉక్కును పరిరక్షించింది. గత కాంగ్రెస్ పథకాలకు పేర్లు మార్చి దేశంలో, రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీజీ పేరును తొలగించడం దుర్మార్గం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి..” అని చింతామోహన్ పేర్కొన్నారు. పార్టీ నాయకులు సూర్యారావు, అబిదా పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

బస్సు రికార్డులను పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారులు

మాధవధార, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడపాలని ప్రయాణికుల నుంచి అధిక ధరలను వసూలు చేసినా, నిబంధనలు ఉల్లంఘించినా కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార వస్తువులు బస్సులో తీసుకురావడం, బీమా లేకపోవడం, టార్పాలిన్ వేయకపోవడం, ప్రయాణికుల వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో మొత్తం 7 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.33600 అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ తనిఖీలు ఈ నెల 18 వరకు కొనసాగుతాయని తెలియజేశారు. పండుగ సమయాల్లో బస్సుల్లో ప్రయాణించే వారికి ఎవరికైనా సహాయం కావాలంటే రవాణా శాఖ హెల్ప్‌లైన్ నెంబర్ 9281607001 సమాచారం అందిస్తే వారి సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారు.

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తామని పార్టీ నాయకురాలు దండి ప్రియాంక తెలిపారు. శనివారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

అ‘పూర్వ’ నాణేలు..అరుదైన స్టాంపులు..!

- 60 ఏళ్లుగా సేకరిస్తున్న జి.ఎస్.శివప్రకాష్
- తెలుగు మహాసభల్లో పురస్కారం ప్రదానం

సేకరించిన నాణేలతో గొట్టెముక్కల సుబ్రహ్మణ్య శివప్రకాష్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

ఆ ఇంట్లోకి వెళితే రాజుల కాలం నాటి నాణేలు, బ్లాక్ అండ్ వైట్ సినిమాల సీడీలు, గ్రామ్‌ఫోన్ రికార్డులు, పురాతన గ్రంథాలు కనిపిస్తాయి. మనం విడిచిపెట్టిన పైసలే కాదు, కాసు, బేడ, దమ్మిడీ ఇక్కడ భద్రంగా ఉన్నాయి. వివిధ సంవత్సరాల్లో జారీ చేసిన స్వాతంత్య్ర సమరయోధుల స్టాంపులు అబ్బురపరుస్తాయి. 70ఏళ్లు దాటినా ఇంకా అరుదైన నాణేలు, స్టాంపులు సేకరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నగరానికి చెందిన గొట్టెముక్కల సుబ్రహ్మణ్య శివప్రకాష్ (74). ప్రస్తుతం జేఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.

★ ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డి.సి.సి.బి.) బ్యాంకులో మేనేజర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. అనంతరం 2023లో కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకులో ప్రజాసంబంధాల అధికారిగా సేవలందించారు. 15ఏళ్ల వయసు నుంచి నాణేలు, స్టాంపులు, అరుదైన వస్తువుల సేకరణ అలవాటైంది. ప్రస్తుతం ఆయన వద్ద 156 దేశాల విదేశీ కరెన్సీ నోట్లు, 70 దేశాల నాణేలు ఉన్నాయి. 2012 నుంచి వాటితో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు మచిలీపట్నం, ఏలూరు, తణుకు, పాలకొల్లు, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయనగరం వంటి పట్టణాల్లో 17చోట్ల ప్రదర్శనలు ఇచ్చారు.

★ గాంధీ జయంతి సందర్భంగా నాలుగు పర్యాయాలు మహాత్ముని చిత్రంతో ఉన్న నాణేలు, తపాలా బిళ్లలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సుమారు 3.56లక్షల మంది విద్యార్థులు తన ప్రదర్శనలను తిలకించారని సుబ్రహ్మణ్య శివప్రకాష్ తెలిపారు. ‘ఇటీవల గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో నా ప్రదర్శనకు మెచ్చి ప్రభుత్వం పురస్కారం అందజేసింది. పురాతన నాణేలు, వస్తువులు భావితరాలకు అందజేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాన’ని తెలిపారు.

ఏమేం ఉన్నాయంటే..

★ శాతవాహనులు, కుషాణులు, చోళులు, విష్ణుకుండినులు, కాకతీయులు, విజయనగరం రాజులు, మగధ, దేవగిరి యాదవులు, తంజావూరు, శివగంగ రాజులు, పశ్చిమ, తూర్పు చాళుక్యులు, అక్బరు, టిప్పు సుల్తాన్, మరాఠ చాళుక్యుడు, ఈస్టు ఇండియా కంపెనీ, బ్రిటిష్ - ఇండియా, రిపబ్లిక్ ఇండియా, 1950 తరువాత వచ్చిన అన్ని రకాల నాణేలు భద్రంగా ఉన్నాయి. ఇటీవల పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా విడుదల చేసి రూ.100 నాణెం, వందేమాతరం గీతం ఆవిర్భవించి 150 ఏళ్లయిన సందర్భంగా రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నాణేలను సేకరించారు.

సింహగిరిపై ధారోత్సవాలకు శ్రీకారం

గంగధార వద్ద అమ్మవారికి విశేష అభిషేకాలు

అమ్మవారు

అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నుంచి ధారోత్సవాలు (నీరాట్టోత్సవాలు) సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేకువజామున స్వామికి సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజలు జరిపించారు. గోదాదేవి అమ్మవారిని పల్లకిలో అధిష్ఠింపజేసి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ గ్రామ తిరువీధిగా పవిత్ర గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేకంగా అలంకరించి మండపంలో అమ్మవారిని కొలువుదీర్చి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో జగన్మాతను అభిషేకించారు. అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించి రాతి మండపంలోని వేదికపై ఆసీనులను చేశారు. ధూపదీప సేవలు జరిపి, విశేష నివేదనలు సమర్పించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా పాశుర విన్నపం చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ధన్యులయ్యారు.

నకిలీ వ్యాపారి అరెస్టు

విశాఖలీగల్, న్యూస్‌టుడే: వ్యాపార లావాదేవీలు నిర్వహించకుండా, నకిలీ ఐటీసీలు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) జారీ చేసి, ప్రభుత్వానికి దాదాపు రూ.5.83 కోట్ల రూపాయలు నష్టం చేకూర్చిన వ్యాపారిని అరెస్టు చేసినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటిలిజెన్స్ (డీజీజీఐ) విశాఖ జోనల్ యూనిట్ అధికారులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మల్లికార్జున మనోజ్‌కుమార్‌తో సహా ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేశారు. తాజాగా శ్రీ ప్రోగ్రెసివ్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ డీఎన్.శ్రీనివాసరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కేసు పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.

నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం

కార్పొరేషన్ న్యూస్‌టుడే: ఐటీ రంగంలో నూతన ఆవిష్కరణలకు, నైపుణ్యాలకు ప్రాధాన్యం ఉంటుందని ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ నెట్‌వర్క్ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజు అన్నారు. వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్, ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్-2026 రెండో రోజు శనివారం కొనసాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రంలో ఏఐ ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. అనంతరం ‘ది న్యూ ఏజ్ ఇన్నోవేటర్-ఏఐ అగిలిటి, సస్టైనబుల్ గ్రోత్’ అనే అంశంపై నిర్వహించిన చర్చలో స్టార్టప్ వ్యవస్థాపకులు, ఇంక్యుబేటర్ హెడ్స్, ఇతర ప్రతినిధులు దాదాపు 800 మంది పాల్గొన్నారు. ఐటాప్ అధ్యక్షుడు ఇంద్రజిత్ అన్నె, ఆర్ఐటీహెచ్ సీఈఓ రవి ఈసరపు, ఎస్‌టీపీఐ సంచాలకులు కవిత, ఏఎంటీజెడ్ సీఈఓ డాక్టర్ జితేంద్ర శర్మ పలు అంశాలపై మాట్లాడారు.

ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

కొండలా ప్రొటోకాల్ బకాయిలు?!

విశాఖ జిల్లాకు రావాల్సినవి రూ.75 కోట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాకు రావాల్సిన ప్రొటోకాల్ బకాయిలు కొండలా పేరుకుపోతున్నాయి. ఏటా నగరంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు జరుగుతుండడంతో... రాజకీయ నాయకులు, అధికారులు, ఇతర ప్రముఖులు వస్తున్నారు. దీంతో భారీ మొత్తంలో ఖర్చులు అవుతున్నాయి. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం ఇబ్బందిగా మారుతోంది. 12 ఏళ్ల నుంచి నిధుల విడుదల సరిగ్గా లేకపోవడంతో... ఇప్పటికి దాదాపు రూ.75 కోట్ల మేర ప్రొటోకాల్ బకాయిలు ఉన్నాయి.

ఇదీ పరిస్థితి..!

★ 2014- 2019 తెదేపా పాలనలో రూ.12 కోట్లు, గత వైకాపా పాలనలో రూ.10 కోట్లు వరకు బకాయిలు ఉన్నాయి. వీటితో పాటు కూటమి పాలనలో జరిగిన యోగాంధ్ర, సీఐఐ సదస్సులకు రూ.43 కోట్లు, మిలాన్, ఐఎఫ్‌ఆర్‌లకు రూ.3 కోట్లు, ఇతర కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని నిధులు రావాల్సి ఉంది.

★ మిలాన్, ఎఫ్ఐఆర్ కార్యక్రమాల నిధుల విడుదలకు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు పలు అభ్యంతరాలు చెబుతున్నారు. కేవలం ప్రొటోకాల్ నిధులు ఇస్తామని, జీవీఎంసీ, ఆర్అండ్‌బీ, ఇతర శాఖల పరంగా నిర్వహించిన కార్యక్రమాలకు ఆయా శాఖల నుంచి నిధులు రప్పించుకోవాలని సూచించడంతో... జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

★ ఆహారం, షామియానాలు, కార్లు, తదితరాలను సరఫరా చేసిన దాదాపు 30 మంది గుత్తేదారులు బకాయిల కోసం నిత్యం కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు.

★ ఈ నేపథ్యంలో వచ్చే నెల 15 నుంచి 20 వరకు విశాఖ కేంద్రంగా జరిగే మిలాన్, ఐఎఫ్ఆర్ కార్యక్రమాల నిర్వహణపై అధికారులు తర్జనభర్జనలు పడుతున్నారు.

★ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సీఎం, గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, 50 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యే కార్యక్రమాలకు దాదాపుగా రూ.10 కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేస్తే, ఇబ్బందులు తీరుతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

పండక్కి ‘ప్రైవేటు’ దందా..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఉద్యోగ, ఉపాధి, వ్యాపార నిమిత్తం రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారంతా సంక్రాంతి పండక్కి తిరిగొస్తున్నారు. ఇదే అదునుగా విశాఖతో పాటు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు వచ్చే వారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు భారీ మొత్తంలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..!: ★ పండక్కి సొంతూళ్లకు వచ్చే వారికి సరిపడా రైళ్లు, ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో చాలా మంది ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.

★ ఈనెల 9 నుంచి 20 వరకు హైదరాబాద్- విశాఖ మధ్య నిత్యం 150 ప్రైవేటు బస్సులు ఏర్పాటు చేయగా, ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

★ చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే వారంతా విజయవాడ వరకు రైళ్లలో వచ్చి, అక్కడ నుంచి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో విశాఖ వస్తుంటారు.

అక్రమ వసూళ్లు..!: ★ విజయవాడ నుంచి విశాఖ వచ్చేందుకు ఆన్‌లైన్‌లో టికెట్ల ధరలు తనిఖీ చేయగా, అత్యధికంగా రూ.3,700 ఛార్జీ ఉందని ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

★ ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చే వారి వద్ద టికెట్ ధర కన్నా, దాదాపు 200 శాతానికి పైగా అక్రమంగా వసూలు చేస్తున్నారు.

★ శుక్ర, శనివారాల్లో రద్దీ దృష్ట్యా హైదరాబాద్ నుంచి నగరానికి వచ్చే వారి వద్ద రూ.5,700 వరకు వసూలు చేస్తున్నారు. ఇంకొన్ని బస్సుల ఛార్జీలను రూ.5,555, రూ.5,469గా నిర్ణయించారు.

‘తనిఖీలు’ ఎక్కడ..?: ప్రైవేటు బస్సుల సామర్థ్యాలపైనా, టికెట్ ధరలపైనా ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా రవాణాశాఖ అధికారులు స్పందించి.. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అరకొరగా ‘ఆర్టీసీ’..: ★ తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. శీతల శయన బస్సులకు రూ.2,598, రాజధాని శీతల బస్సులకు రూ.1,559గా టికెట్ ధర నిర్ణయించారు. ★ అయితే ఏపీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిపే సూపర్‌లగ్జరీ సర్వీసులకు రూ.1,041, నైట్‌రైడర్ బస్సులకు రూ.1,489, అమరావతి శీతల బస్సులకు రూ.1,599 వసూలు చేస్తున్నారు. ★ ఎక్కువ మంది ప్రయాణికులు ఉత్తరాంధ్ర జిల్లాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. ఏపీఎస్‌ఆర్టీసీ వద్ద అదనంగా బస్సులు లేకపోవడంతో, రోజుకు 10 సర్వీసులు వరకే నడుపుతున్నారు.

తెలుగు ప్రజలతో ప్రత్యేక అనుబంధం

పూజలో పాల్గొన్న కేంద్రమంత్రి సురేష్ గోపి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తెలుగు ప్రజలన్నా, సంస్కృతి అన్నా ప్రత్యేక అభిమానం ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటకశాఖల సహాయ మంత్రి, మళయాల సినీ నటుడు సురేష్ గోపి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలను శనివారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల నృత్యాలను తిలకించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అంతిమ తీర్పు తదితర తెలుగు సినిమాల్లో నటించానన్నారు. తెలుగు సినీరంగంతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. పలు తెలుగు సినిమా పాటలను పాడారు. పల్లె వాతావరణం తలపించేలా విశాఖలో ఇంత పెద్ద సంబరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా జీవీఎల్‌ను అభినందించారు. అనంతరం అరకు, లంబసింగి, బొర్రా గుహలతో పాటు పలు ఆధ్యాత్మిక క్షేత్రాలను కలుపుతూ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని జీవీఎల్ కోరారు.

లక్షద్వీప్‌లో నేవీ వైద్య శిబిరం

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళం ఆధ్వర్యంలో కేంద్రపాలిత ప్రాంతమైన ‘లక్షద్వీప్’లో ఈనెల 12 నుంచి 16 వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నేవీ వర్గాలు శనివారం తెలిపాయి. ఏటా భారత నౌకాదళ దినోత్సవం సందర్భంగా లక్షద్వీప్‌లో పలు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య సేవలు, ప్రత్యేక వైద్య నిపుణులతో కొనసాగుతున్నట్టు గుర్తు చేశాయి. ఈ మేరకు శనివారం శిబిర ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో సదరన్ నేవల్ కమాండు చీఫ్ వైస్‌అడ్మిరల్ సమీర్ సక్సేనా, డైరెక్టర్ జనరల్ ఆర్మ్‌డ్ ఫోర్సు మెడికల్ సర్వీస్ సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తి సరీన్, వైస్ అడ్మిరల్ కవితా సహాయ్, యూటీఎల్ పాలనా యంత్రాంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూమి పరిరక్షణకు వెళ్లిన అధికారులపై దాడి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం చింతగట్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను అడ్డుకోవడానికి వెళ్లిన రెవెన్యూ అధికారులపై కబ్జాదారులు దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఆర్వోలు గొరపల్లి నాగ హనుమాన్‌కుమార్, ధర్మేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామంలోని సర్వే సంఖ్య 57/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రహరీ నిర్మిస్తున్నట్లు పెందుర్తి తహసీల్దార్ ఐ.వెంకట అప్పారావుకు ఫిర్యాదు అందింది. తహసీల్దార్ ఆదేశాల మేరకు చింతగట్ల వీఆర్వో నాగ హనుమాన్‌కుమార్, వి.జుత్తాడ వీఆర్వో ధర్మేంద్ర పొక్లెయిన్‌తో ప్రహరీ తొలగింపునకు వెళ్లారు. ఈ క్రమంలో ఆక్రమణదారులు చీపురుపల్లి నరసింగరావు, కుటుంబ సభ్యులు రాళ్లు, ఇనుప రాడ్లతో పొక్లెయిన్‌పై దాడి చేశారు. వీఆర్వోల విధి నిర్వహణకు ఆటంకం కలిగించి దాడికి ప్రయత్నించారు. ఘటనలో పొక్లెయిన్ అద్దం పగిలిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొక్లెయిన్‌పై రాళ్లతో దాడి చేస్తున్న ఆక్రమణదారులు

13న ‘తెదేపా’ సంక్రాంతి సంబరాలు

కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పట్టాభిరామ్, కృష్ణ, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈనెల 13న నగర తెదేపా కార్యాలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా నూతన కార్యవర్గం తొలిసారిగా శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో భేటీ అయింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడె వెంకటపట్టాభిరామ్, లొడగల కృష్ణ, ఇతర సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. సంక్రాంతి సంబరాల తర్వాత, 18న దివంగత ఎన్టీఆర్ వర్ధంతి, 25న పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, బండారు అప్పారావు, ఉమా, కరణం సత్యారావు, పొలమరశెట్టి సీతారామ్, జి.రాము, కోట నరేష్, బొట్టా వెంకటరమణ, అబ్దుల్ ఆనిఫ్, లలిత, హేమలత, గరికిన ఎల్లయ్య, విల్లూరి భాస్కర్‌రావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆటలో.. ‘అదిరే స్టెప్’..!

‘సేలం స్కేటింగ్’లో రాణిస్తున్న నగర క్రీడాకారుడు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే

మ్యూజిక్‌కు అనుగుణంగా కాళ్లు కదుపుతూ, స్కేటింగ్ రింక్‌లో ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తున్నాడీ క్రీడాకారుడు. నగరంలోని ఎండాడకు చెందిన ఆరో తరగతి విద్యార్థి **ఆర్.జషన్‌తిరునివాస్** ‘సేలం స్కేటింగ్’లో ఆకట్టుకునే విన్యాసాలు ప్రదర్శిస్తున్నాడు. కాళ్లకు చక్రాల బూట్లు ధరించి ‘ఇన్‌లైన్ ఫ్రీస్టయిల్’ విభాగంలో అదిరే స్టెప్స్ వేస్తూ, క్రీడా లక్ష్యాన్ని చేరుకునే తీరు చూపరులను ఆకట్టుకుంటుంది.

సేలం స్కేటింగ్ అంటే..

★ సేలం స్కేటింగ్ ఇన్‌లైన్ ఫ్రీస్టయిల్ విభాగంలో ‘క్లాసిక్, స్పీడ్, పెయిర్’ స్కేటింగ్‌లు ఉంటాయి. క్రీడాకారులు ఎంపిక చేసుకున్న విధానంలో స్కేటింగ్ చేయాల్సి ఉంటుంది. జషన్ తిరునివాస్ క్లాసిక్‌లో పతకాలు సాధిస్తున్నాడు. ★ క్లాసిక్ విభాగంలో మూడు లైన్లు ఉంటాయి. మొదటి లైన్‌లో 14 కోన్స్ ఉంటాయి. కోన్‌కి కోన్‌కి మధ్య 120 సెంటీమీటర్ల దూరం ఉంటుంది. రెండో లైన్‌లో 20 కోన్స్ ఉంటాయి. వాటి మధ్య 80 సెంటీమీటర్ల దూరం ఉంటుంది. మూడో లైన్‌లో మరో 20 కోన్స్‌ను 50 సెంటీమీటర్ల దూరంలో ఉంచుతారు. ప్రతి లైన్‌కు మధ్యలో రెండు మీటర్ల దూరం ఉంటుంది. ★ క్రీడాకారులు 2 నిమిషాల 05 సెకన్లలో ఏ ఒక్క కోన్‌ని టచ్ చేయకుండా, మ్యూజిక్‌కు అనుగుణంగా విన్యాసాలు చేస్తూ... కోన్స్ మధ్యలోంచి దూసుకెళ్లాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలో ఎవరు లక్ష్యానికి చేరుకుంటారో వారినే విజేతలుగా ప్రకటిస్తారు.

ఇదీ ప్రతిభ

★ ఇప్పటి వరకు జాతీయస్థాయిలో రెండు స్వర్ణాలు, రాష్ట్రస్థాయిలో మూడు స్వర్ణాలు, ఓ రజతం, జిల్లాస్థాయిలో రెండు స్వర్ణాలు, మూడు రజత పతకాలు గెలుపొందాడు. ★ ఇటీవల నగరంలోని శివాజీపార్కులో, గత ఏడాది చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ★ తల్లిదండ్రులు చిరంజీవి, వరలక్ష్మి, కోచ్ చిట్టిబాబు ప్రోత్సాహంతో రెండేళ్ల నుంచి కఠోర సాధన చేస్తున్నానని, భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపి పతకం సాధిస్తానని జషన్‌తిరునివాస్ తెలిపాడు.

ఫార్మా బస్సులు.. జనం బెంబేలు..!

పాతగాజువాక కూడలిలో రద్దీ

గాజువాక, న్యూస్‌టుడే

జాతీయ రహదారి పాతగాజువాక కూడలిలో శనివారం మధ్యాహ్నం ఫార్మా బస్సులు పోటాపోటీగా రాకపోకలు సాగించడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు బెంబేలెత్తిపోయారు. ప్రధాన కూడలి మలుపులో బస్సులు ఒకదానితో మరొకటి పోటీ పడుతూ... వేగంగా యూటర్న్ తీసుకోవడంతో ఇతర వాహనాలు ముందుకెళ్లలేక నిలిచిపోయాయి. రోజూ ఇదే పరిస్థితి ఉంటున్నా... గాజువాక ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాత గాజువాక కూడలి, శ్రీనగర్‌తో పాటు, పంతులుగారిమేడ వద్ద ఫార్మా, ఇతర సంస్థలకు చెందిన ఉద్యోగుల బస్సులకు స్టార్టింగ్, ఎండింగ్ స్టేజీలు ఉన్నాయి. దీంతో గంపగుత్తగా బస్సులు పోటీపడి పరుగులు తీస్తున్నాయి. బస్సుల దూకుడుతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

23 నుంచి జిల్లా స్థాయి నృత్య పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరానికి చెందిన స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి సీతమ్మధార శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో జిల్లాస్థాయి నృత్యపోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు రామేశ్వరి తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోటీల గోడపత్రిక విడుదల చేశారు. 12ఏళ్లలోపు వారికి జూనియర్స్ విభాగంలో, ఆపై వయసు వారికి సీనియర్స్ విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల కళాకారులు డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

12న సంప్రదాయ క్రీడా పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఆదేశాలతో 12న పాండురంగాపురం సమీప డీఎస్ఏ ఇండోర్ హాల్‌లో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయట్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ పోటీల గోడపత్రిక, సెల్ఫీ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఎండీ. రమేష్‌కుమార్, ఎస్‌జీఎఫ్ఐ సభ్యులు ఎన్.ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

నేవీ అడ్మిరల్ ఈఎన్‌సీ సందర్శన

భారత నేవీ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠికి జ్ఞాపిక అందిస్తున్న ఈఎన్‌సీ చీఫ్ వైస్‌అడ్మిరల్ సంజయ్‌భల్లా

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ఇటీవల తూర్పు నావికాదళాన్ని సందర్శించారు. కమాండులోని నేవల్ యూనిట్లలో యుద్ధ నౌకలు, జలాంతర్గాముల మరమ్మతులు, ఫ్లీట్ నిర్వహణ సామర్థ్యం తదితర అంశాలపై ఆయా యూనిట్ల అధికారులతో సమీక్షించారు. వచ్చే నెల ఈఎన్‌సీ ముఖ్య కేంద్రం విశాఖపట్నం సాగర తీరాన జరపనున్న బహుళపక్ష నౌకాదళ (మిలాన్-2026) విన్యాసాలు, అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్‌ఆర్)ల ఏర్పాట్లు, సన్నద్ధత అంశాలను ప్రస్తావించారు. ఈఎన్‌సీ సందర్శనలో భాగంగా ఆయనకు కమాండు చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా జ్ఞాపికను అందజేశారు.

అప్రమత్తతతో సైబర్ నేరాల నియంత్రణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, సైబర్ నేరాల నియంత్రణకు సహకరించాలని సీపీ శంఖబ్రతబాగ్చీ సూచించారు. శనివారం నగర పోలీస్ కమిషనరేట్‌లో విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సీపీ పాల్గొన్నారు. డిజిటల్ యుగంలో ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల నియంత్రణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు వీసీఎస్‌సీ బృందం క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. సభ్యులు సీమా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

రెండు ఇండిగో విమానాలు రద్దు..

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: ఇండిగో సంస్థలో నెలకొన్న సంక్షోభం ఇంకా విమాన ప్రయాణికులను వెంటాడుతోంది. శనివారం ఉదయం రాకపోకలు సాగించాల్సిన బెంగళూరు-విశాఖపట్నం (6ఇ 217, 218), రాత్రికి రాకపోకలు సాగించాల్సిన హైదరాబాద్-విశాఖపట్నం (6ఇ 6285, 6286) విమానాలు రద్దు చేసినట్లు విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ మేనేజర్ చాణిక్య తెలిపారు. ★ కర్నూలు - విశాఖపట్నం (6ఇ 7177) విమానం విశాఖకు చేరుకుంది. తిరుగు ప్రయాణంలో విమానంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. దాంతో కర్నూలు వెళ్లాల్సిన (6ఇ7178) విమానం ఒక్కరోజు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. పండగ నేపథ్యంలో ఆకస్మికంగా విమానాల రద్దుతో పలువురు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1, ఆడి2, ఆడి3: ఆడి4: **రాజాసాబ్, రాజు:** అఖండ-2, బంగార్రాజు: ఈషా, శంబాల **చోడవరం:** సాయిలక్ష్మి: శంబాల, శ్రీ సాయిలక్ష్మి: **రాజాసాబ్,** పూర్ణా: రాజా సాబ్

రేపటి నుంచి ఎరువుల విక్రయాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది సొసైటీలో సోమవారం నుంచి రైతులకు ఎరువుల పంపిణీ చేయనున్నారు. రబీలో పంటల సాగుకు అవసరమైన 12 టన్నుల డీఏపీ, 24 టన్నుల యూరియా సిద్ధం చేశారు. రైతులంతా ఈ-పంట నమోదు చేయించుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు అందజేయనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు దొండా నరేష్ తెలిపారు. అవసరమైతే మరిన్ని నిల్వలు తెప్పించి అందజేస్తామని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు బకాయిల చెల్లింపు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించడంతో వారంతా శనివారం నుంచి విధులకు హాజరయ్యారు. పంచాయతీలో 18 మంది పనిచేస్తున్నారు. ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం నుంచి విధులను బహిష్కరించారు. అప్పట్నుంచి గ్రామంలో చెత్త తరలింపు నిలిచి పారిశుద్ధ్య సమస్య ఉత్పన్నం కావడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. సర్పంచి లోవరాజు, పంచాయతీ ఈవో జ్యోతీశ్వరరెడ్డి శుక్రవారం రాత్రి పారిశుద్ధ్య కార్మికులతో చర్చలు జరిపి బకాయిలు చెల్లించారు. దీంతో శనివారం నుంచి వారంతా విధులకు హాజరయ్యారు. నాలుగు రోజులుగా వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను రిక్షాలు, ట్రాక్టర్లపై తరలించి వీధులను శుభ్రం చేశారు.

అండగా సీఎం సహాయ నిధి : అయ్యన్న

చెక్కు ఇస్తున్న సభాపతి అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, గొలుగొండ, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరవుతున్న సాయం అండగా నిలుస్తోందని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 24 మందికి రూ.13.30 లక్షల సీఎం సహాయ నిధి సాయం మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కుల రూపేణా శనివారం వారికి అందజేశారు. పక్షవాతంతో బాధపడుతున్న పప్పుశెట్టిపాలెం శివారు నర్సింగపల్లికి చెందిన నిద్ర దేవకన్యకు రూ.43 వేల చెక్కు ఇచ్చారు. తాండవ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, తెదేపా నాయకులు అప్పలనాయుడు, సాంబమూర్తి, కొండలరావు పాల్గొన్నారు.

పాడి రైతులకు సంక్రాంతి బోనస్

చోడవరం, న్యూస్‌టుడే: విశాఖ డెయిరీకి పాలు పోసే రైతులకు సంక్రాంతి బోనస్‌గా రూ.4.11 కోట్లు విడుదల చేసినట్లు డెయిరీ డైరెక్టర్ పవన్‌కుమార్ శనివారం చెప్పారు. చోడవరం పరిధిలో 125 పాల ఉత్పత్తిదారుల సంఘాల పరిధిలో 22,236 మంది పాడి రైతుల ఖాతాలకు ఈ మొత్తం జమ చేశామన్నారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన శిరిసోళ్ల తాతారావుకు అత్యధికంగా రూ.52,746 బోనస్ జమైందని పేర్కొన్నారు.

ఆసుపత్రులకు చికిత్స అవసరం!

నిధులున్నా పనులు చేయకుండా మీనమేషాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదేళ్ల కిందట మొదలుపెట్టి అసంపూర్తిగా వదిలేసిన ధర్మసాగరంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ (గ్రామీణ వైద్యశాల)ను పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ఇటీవల రూ.4 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో రెండు నెలల కిందటే పనులన్నీ పూర్తిచేసినప్పటికీ ఇప్పటికీ ప్రారంభోత్సవం చేయలేదు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని తొలుత ఎన్టీఆర్ సుజల కేంద్రం భవనంలో నిర్వహించే వారు. వసతి చాలక కొన్ని నెలల కిందట సామాజిక భవనంలోకి మార్చారు. కొత్త భవనం అందుబాటులోకి రావడంతో కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశం చేస్తే అటు సిబ్బందికి, ఇటు రోగులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ మాదిరిగా పలు వైద్యశాలలు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించింది. రూ.ఐదు లక్షల్లోపు పనులు నామినేషన్‌పై ఇచ్చేందుకు వీలుంది. ఈ మొత్తం దాటితే టెండర్లు పిలవాలి. టెండర్లు పిలవాలా, నామినేషన్ మీద చేసుకోవచ్చా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని పంచాయతీరాజ్ అధికారులు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులను కోరారు. ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై మార్గదర్శకాలు అందక ఇంకా పనులు చేపట్టలేదు.

నిర్మాణం పూర్తయినా ప్రారంభోత్సవానికి నోచని ధర్మసాగరం వైద్యశాల

నిధుల కేటాయింపు ఇలా..

నాతవరం మండలం సరుగుడు, చెర్లోపాలెంకు రూ.20 లక్షల చొప్పున, గుమ్మిడిగొండకు రూ.23 లక్షలు, ఎంబీపట్నం, మన్యపురట్ల, పీకే గూడెంకు రూ.14 లక్షల చొప్పున, నర్సీపట్నం మండలం గురందరపాలెం, చెట్టుపల్లి, అమలాపురానికి రూ.14 లక్షల చొప్పున, మాకవరపాలెం మండలం గిడుతూరుకు రూ.26 లక్షలు, జంగాలపల్లికి రూ.6 లక్షలు, కొండల అగ్రహారానికి రూ.15 లక్షలు, పైడిపాలకు రూ.8 లక్షలు, తూటిపాలకు రూ.14 లక్షలు, గొలుగొండ మండలం చీడిగుమ్మలకు రూ.16 లక్షలు, చోద్యానికి రూ.12 లక్షలు, గుండుపాలకు రూ.15 లక్షలు, జోగుంపేట, కొత్తమల్లంపేటకు రూ.పది లక్షల చొప్పున, ఏటిగైరంపేటకు రూ.14 లక్షలు మంజూరయ్యాయి.

పూర్తయినవి కొన్నే..

ఐదేళ్ల కిందట మంజూరైన ఈ భవనాల్లో మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లో మూడు, నర్సీపట్నంలో ఒకటి పూర్తయ్యాయి. భవనంలో ఏఎన్‌ఎం నివాసం కోసం ప్రత్యేక వసతి సమకూర్చారు. సమావేశ మందిరం, ల్యాబ్, డాక్టర్ గది, మరుగుదొడ్లు ఉంటాయి. గొలుగొండ మండలం పాకలపాడు, మాకవరపాలెం మండలం పాపయ్యపాలెం, నాతవరం మండలం గన్నవరం, వలసంపేట భవనాలైతే ఇప్పటికే పూర్తయ్యేవి ఉన్నాయి. సమస్యను పంచాయతీరాజ్ డీఈఈ ఈశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా... పనులు నామినేషన్ విధానంలో ఇవ్వాలా, టెండర్లు పిలవాలా అన్న దానిపై ఉన్నతాధికారుల మార్గదర్శకాల కోసం చూస్తున్నాం. ఇవి రాగానే పనులు చేపడతామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ధర్మసాగరంలో సామాజిక భవనం పక్కనున్న చేతి పంపు కొన్నాళ్లుగా పని చేయడం లేదు. మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. – చినబాబు, ధర్మసాగరం. ✔: బోరు పని చేయని విషయం మా దృష్టికి రాలేదు. సోమవారం పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. – సూర్యకళ, పంచాయతీ కార్యదర్శి

300 క్యూసెక్కుల నీటి విడుదల

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దేరు జలాశయం నుంచి స్పిల్‌వే గేటు ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయం పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎగువ నుంచి 35 క్యూసెక్కుల నీరు వస్తోందన్నారు. నీటిమట్టం 134.75 మీటర్లు ఉందని పేర్కొన్నారు.

అవీ ఇవీ

కొప్పల వెలమ సంక్షేమానికి కృషి

చోడవరం, న్యూస్‌టుడే: కొప్పల వెలమ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమానికి అందరం కృషి చేద్దామని సంఘ జిల్లా అధ్యక్షుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రొంగలి రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీతారామ కల్యాణ మండపంలో శనివారం సామాజికవర్గ సమావేశం చోడవరం నియోజకవర్గ అధ్యక్షుడు సిరిపురపు త్రినాథ్ అధ్యక్షతన జరిగింది. కోశాధికారి దత్త శ్రీను, నాలుగు మండలాల అధ్యక్షులు అప్పిబాబు, దాసు, రాజు, చంద్ర పాల్గొన్నారు.

యువతలో దేశభక్తి పెంపొందించిన వివేకానంద

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో అతిథిదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వామి వివేకానంద జయంత్యుత్సవాలు జరిగాయి. స్థానిక జడ్పీ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ కార్యదర్శి కామేశ్వరరావు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేశారు. సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో పండగ సరకులివ్వాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో మైదాన గిరిజన ప్రాంతాల్లోని పేదలకు రేషను డిపోల్లో బియ్యంతోపాటు పండగ సరకులు పంపిణీ చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మంగమ్మ డిమాండు చేశారు. ఎన్.గడబపాలెంలో శనివారం మహిళలతో కలిసి రేషన్ దుకాణం ఎదుట ఆందోళన చేపట్టారు.

మార్మోగిన సాయి నామస్మరణ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి నామస్మరణతో ములకలపల్లి మార్మోగింది. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో 101 భజన పాటల కార్యక్రమం జరిగింది. జోన్-4 భజన ఇన్‌ఛార్జి సాయిశ్వర్, గురుస్వామి, మణి, త్రినాథ్, వెంకటరావు తదితరులు ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు చేశారు.

పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గవరవరం జడ్పీ పాఠశాలలో బిగ్‌హెల్ప్ సంస్థ పేద బాలికలకు దుస్తులు పంపిణీ చేసింది. హెచ్‌ఎం సుందర్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పుగా నమోదైతే సరిచేసుకోవచ్చు

మాకవరపాలెం, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తయిందని ఆర్డీవో రమణ చెప్పారు. శెట్టిపాలెం గ్రామసభలో మాట్లాడుతూ.. రైతుల పేర్లు, ఆధార్ నంబరు తదితర వివరాలు తప్పుగా నమోదైతే సరిచేసుకోవచ్చన్నారు. మాడుగుల మండలంలోని 27 పంచాయతీల్లో పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందని తహసీల్దార్ రమాదేవి చెప్పారు.

కూడారై మహోత్సవం నేడు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏఎల్‌పురం బీసీ కాలనీలోని సీతారామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు కూడారై మహోత్సవం జరగనుంది. కొత్తమల్లంపేట, అమ్మపేట, చిన్నయ్యపాలెం, నాగాపురం గ్రామాల్లో శనివారం వేకువజామున మేలుకొలుపులు నిర్వహించారు.

జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం..

మాడుగుల గ్రామీణం: పెద్దేరు జలాశయం వేదికగా శనివారం నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు శివాజీ, ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు చెప్పారు. ఘాట్‌రోడ్డు నుంచి జాలంపల్లి వరకు ర్యాలీ జరుగుతుందన్నారు.

భోగి మంటలు.. రంగవల్లులు

దేవరాపల్లి నేతాజీ కాన్వెంట్‌లో..

నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో..

బొమ్మల కొలువులో చీడికాడ విద్యార్థులు

మాడుగులలో చిన్నారుల వేషధారణలు

చోడవరంలో..

ఎంఎల్ఎస్ కళాశాలలో భోగిమంట వెలిగిస్తున్న సుబ్బన్న తదితరులు

సంక్రాంతి ముందస్తు సంబరాలతో సందడి నెలకొంది. ఎంఎల్ఎస్ డిగ్రీ కళాశాలలో భోగిమంట వెలిగించి విద్యార్థినులు చుట్టూ తిరుగుతూ నృత్యం చేశారు. రిషి డిగ్రీ కళాశాల విద్యార్థినులు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పండగ నేపథ్యంలో నర్సీపట్నంలో అబీద్, శ్రీకన్య కూడళ్లు రద్దీగా మారాయి. ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థినులు ముగ్గులు వేసి రంగులు అద్దారు. భోగి మంట వేసి చుట్టూ తిరుగుతూ నృత్యం చేశారు. చీడికాడ అక్షర శ్రీవిద్యానికేతన్ విద్యాలయంలో బొమ్మలకొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాడుగుల శ్రీవిజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. దేవరాపల్లిలోని నేతాజీ కాన్వెంట్, కైరళి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో భోగి మంటలు వేశారు. చెరకు గడలు, రంగవల్లులతో అలంకరించారు. – న్యూస్‌టుడే, నర్సీపట్నం/ అర్బన్ చోడవరం, చీడికాడ, మాడుగుల గ్రామీణం, దేవరాపల్లి

క్రీడాకారులకు మరింత సహకారం

బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడే క్రీడలపై యువత శ్రద్ధ చూపాలని పట్టణ సీఐ గఫూర్ సూచించారు. సంక్రాంతి నేపథ్యంలో బలిఘట్టం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. క్రీడలపై ఆసక్తితో ముందుకువచ్చే యువతకు మరింత సహకారం అందజేస్తామని ప్రకటించారు. వెలగా నారాయణరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్) క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ముత్యాలమ్మతల్లి ఆలయం వద్ద తెదేపా నాయకుడు మెట్ల గోవింద రూ.5 లక్షలతో నిర్మించిన సింహద్వారాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎ.కోడూరులో స్వర్గరథ ట్రాక్టరు ప్రారంభించారు. సర్పంచులు ఎరుకునాయుడు, అప్పునాయుడు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు మహేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాము, విశాఖ డెయిరీ డైరెక్టర్ గంగాధర్, మల్లేశ్వరరావు, అవతారమూర్తి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా వడ్డాది దొరబాబు కాలనీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం డీపీఎల్ సీజన్-1 పేరిట పోటీలు ప్రారంభమయ్యాయి. పరిసర గ్రామాలకు చెందిన యువకులు జట్లుగా ఏర్పడి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సంక్రాంతి రోజున విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంటకు చెందిన ఆర్‌పీఎల్ రెండో సీజన్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక జడ్పీ పాఠశాల మైదానంలో శనివారం ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ పోటీలను ప్రారంభించారు.

కళ్లముందు సమస్య.. కదిలింది మనసు

ఏడాదిగా నెలకొన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్తే పూర్తి స్థాయిలో మరమ్మతు చేపడతాం. అప్పటివరకు ఆగాలని సమాధానం. రోజూ ఇబ్బంది పడుతూ రాకపోకలు సాగించలేక తామే స్వచ్ఛందంగా సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. ఎం. బెన్నవరం తెదేపా నాయకుడు ఎన్. సత్తిబాబుకు స్థానిక యువకులు, ప్రభుత్వ ఉద్యోగి ఈశ్వరరావు తోడయ్యారు. రూ.8 వేలు ఖర్చు చేసి రహదారిపై గోతులను సిమెంటు మిశ్రమంతో పూడ్చారు. ఎంపీడీవో శ్రీనివాస్, ప్రత్యేకాధికారిణి మంగవేణి స్థానికులను అభినందించారు. – న్యూస్‌టుడే, నాతవరం

ఎం.బెన్నవరం రహదారిలో గోతిని సిమెంటు మిశ్రమంతో పూడుస్తున్న స్థానికులు

మరమ్మతుకు ముందు గొయ్యి ఇలా..

రహదారిపై గోతుల పూడ్చివేత

రావికమతం, న్యూస్‌టుడే: చినపాచిల - కొమిర గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డు గోతులతో అధ్వానంగా తయారైంది. రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. చినపాచిలలో కంకర దొడ్డి సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి పాత రామాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని మురుగు నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. ఈ నేపథ్యంలో సర్పంచి రామలక్ష్మి, ఉప సర్పంచి శంకరరావు పంచాయతీ నిధులతో గోతుల పూడ్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. కంకర వీధి నుంచి పాత రామాలయం వరకు ట్రాక్టర్లపై గ్రావెల్ తీసుకొచ్చి గోతుల్లో వేయించారు. పొక్లెయిన్‌తో గ్రావెల్‌ను చదును చేసి గోతులను పూడ్చించారు.

చినపాచిలలో గోతుల్లో వేసిన మట్టిని చదును చేస్తున్న పొక్లెయిన్

అద్దంలా రోడ్డు.. అధ్వానంగా కల్వర్టులు

ఎర్రవరం రాజులబాబు గుడి వద్ద కల్వర్టు ఇలా..

గొలుగొండ, న్యూస్‌టుడే: పప్పుశెట్టిపాలెం నుంచి గొలుగొండ మీదుగా కృష్ణదేవిపేట వెళ్లే రహదారిని రూ.7 కోట్లతో విస్తరించి 13 కిలోమీటర్ల దూరం తారురోడ్డు వేశారు. ఈ మార్గంలో 13 చోట్ల కల్వర్టులను పునర్నిర్మించగా.. ఆరిలోవ అటవీ ప్రాంతంలో మూడు చోట్ల పనులు చేపట్టకుండా వదిలేశారు. వర్షాలకు కల్వర్టుల వద్ద రోడ్డు గోతులు పడటంతో రాత్రి సమయాల్లో వాహనచోదకులకు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గంలో నర్సీపట్నం, ఏలేశ్వరం, రాజమహేంద్రవరం డిపోల నుంచి 60 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. వందల సంఖ్యలో కార్లు, ఆటోలు తిరుగుతుంటాయి. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుల వద్ద గోతులను పూడ్చి రోడ్డు మరమ్మతు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ఆదర్శ రాజకీయవేత్త రామస్వామిపాత్రుడు

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తదితరులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సర్పంచిగా, ఎంపీటీసీ సభ్యుడిగా గొండుపాలెం గ్రామ అభివృద్ధికి బండారు రామస్వామిపాత్రుడు చేసిన కృషి మరువలేనిదని భీమిలి, మాడుగుల ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. గొండుపాలెంలో శనివారం సంతాపసభ జరిగింది. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.జి.కుమార్, భాజపా సీనియర్ నేత చల్లా సత్యనారాయణమూర్తి, మండల అధ్యక్షురాలు అమ్మాజీ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తదితరులు రామస్వామిపాత్రుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులర్పించారు.

నాలుగు గ్రామాలకు సంక్రాంతి కానుకలు

నాతవరం, న్యూస్‌టుడే: సుందరకోట పంచాయతీలోని నాలుగు గ్రామాల ప్రజలకు లేటరైట్ గుత్తేదారులు శనివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఇప్పటికే ఒక్కో రేషను కార్డుదారుకు నెలకు రూ.4 వేల చొప్పున ఇస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వైద్య ఖర్చులు భరిస్తున్నారు. గత నెలలో దుప్పట్లు పంపిణీ చేశారు. పండగ నేపథ్యంలో ప్రతి కుటుంబానికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందజేస్తున్నారు. ఆలయాలకు మైక్ సెట్లు వితరణగా ఇచ్చారని స్థానికులు పేర్కొన్నారు.

జనావాసాల్లో రైసుమిల్లు నిర్వహణపై ఫిర్యాదు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: పాత కృష్ణదేవిపేటలో ఇళ్ల మధ్య నిర్వహిస్తున్న రైస్‌మిల్లు కారణంగా కాలుష్యం సమస్య ఉత్పన్నమవుతోందంటూ స్థానికులు ఈ నెల 5న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది, కాలుష్య నియంత్రణ అధికారి వీరేందర్ శనివారం మిల్లును సందర్శించారు. మిల్లు చుట్టుపక్కల నివాసం ఉండే వారితో మాట్లాడారు. చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, మొక్కలపై దుమ్ము పేరుకుపోతోందని పలువురు పేర్కొన్నారు. స్పందించిన అధికారులు దుమ్ము, ధూళి సమస్య ఉత్పన్నం కాకుండా 15 రోజుల్లో చర్యలు చేపట్టాలని మిల్లు నిర్వాహకుడిని ఆదేశించారు. లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మిల్లును పరిశీలిస్తున్న అధికారులు

సరిహద్దు గ్రామాల్లో తనిఖీలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో జిల్లా సరిహద్దు గ్రామాల్లో నాటుసారా తయారీ, రవాణాను అరికట్టేందుకు సంచార బృందాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో తనిఖీలు చేపడుతున్నట్లు సీఐ సునీల్‌కుమార్ చెప్పారు. 28 గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 16 మందిని బైండోవర్ చేశామన్నారు. రోలుగుంట మండలం పెదపేట, నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో బెల్టు దుకాణాలకు మద్యం సీసాలు తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని 17 సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

కృష్ణదేవిపేట, గొలుగొండ, నాతవరం: అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేసేందుకు నిఘా పెంచనున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. నాతవరం పోలీసుస్టేషన్‌ను శనివారం సందర్శించారు. గొలుగొండ గ్రామ పెద్దలతో ఎస్సై రామారావు సమావేశమయ్యారు. సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో కోడి పందేలు, జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రుషికేశ్వరరావు స్పష్టం చేశారు. స్టేజ్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేసినా చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. కోడి పందేలు, జూద శిబిరాలు ఏర్పాటు చేయవద్దన్నారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

రావికమతం, న్యూస్‌టుడే: చీమలపాడు శివారు చలిసింగంలో నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారంతో చలిసింగం కొండ ప్రాంతంలో మాడుగుల ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర సిబ్బందితో దాడి చేసి పీపాల్లో నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లం పులుపు, వంట పాత్రలను ధ్వంసం చేశారు. 60 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

★ చినపాచిల, కొమిర, గుమ్మళ్లపాడు గ్రామాల్లో ఎస్సై రఘువర్మ యువకులు, నాయకులు, స్థానికులతో సమావేశమయ్యారు. శాంతియుత వాతావరణంలో. పండగ జరుపుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

పరీక్షలంటే భయం వీడండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: పరీక్షలని భయపడితే జవాబులూ సరిగా రాయలేరని గెయిల్ ఇండియా లిమిటెడ్ సీజీఎం సంజీవరావు విద్యార్థులకు సూచించారు. తామరంలోని ఇమ్మానుయేల్ కళాశాల ప్రాంగణంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడంపై శనివారం అవగాహన కల్పించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థుల తదుపరి విద్యకు అయ్యే ఖర్చులు భరిస్తానని ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్ హామీ ఇచ్చారు. జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఐదుగురు క్రీడాకారులు దిల్లీ వెళ్లేందుకు ప్రయాణ ఖర్చులుగా రూ.20 వేలు అందజేశారు. జీవన్‌రాయ్, దొర, రాజు, శేషగిరిరావు, శ్రీరామ్మూర్తి, రంగరాజు పాల్గొన్నారు.

క్రీడాకారులతో సంజీవరావు, ప్రసాద్ తదితరులు

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No. 12 of 2023 O.S.No. 57 of 2021

Between:
PATCHIGOLLA ESWARARAO ... D.HR
And:
SABBAVARAPU APPALANAIDU ... J.DR

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ రాబట్టే నిమిత్తం ఈ జె.డి.ఆర్‌లు తాలూక ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టులో తే.10/02/2026ది ఉదయం గం॥ 10.30ల లగాయితు బహిరంగ వేలం జరుపబడును. కావున వేలంలో పాల్గొనదలచినవారు సదరు పై కోర్టులో, పై తేదీని, పై సమయమునకు హాజరు అయి సదరు వేలంపాటలో పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వేలం కోరిన స్థిరాస్థి షెడ్యూలు వివరం:

R.C.C Slabbed house half portion (which is devolved to him under partition with his brother Arjun) with vacant site bearing Ass.No.255 (Dr.No. 2/36) in Kusarlapudi Village, Rolugunta Mandal and Narsipatnam sub registry, Visakhapatnam District bounded by: (total site (i.e House and vacant site) is Ac 0.02 cents). **NORTH :** R.C.C Slabbed house of Gollu Govinda; **SOUTH :** R.C.C Slabbed house of Pappu Musili; **EAST :** Rcc slabbed house half portion of sabbavarapu Arjuna (who is the brother of the defendant which fell to his share); **WEST :** Road and R.C.C Slabbed house of Avugaddi Sriramamurthy

DHR value ₹ 2,00,000/- Ameen Value ₹ 5,00,000/-
JDR విలువ : ఇవ్వలేదు.

ఇట్లు... **అనిమిరెడ్డి శివకృష్ణ**
అడ్వకేటు ఫర్ డి.హెచ్.ఆర్
నర్సీపట్నం. సెల్ నెం. **7032833214**

నర్సీపట్నం
తే. 10.01.2026ది.

నైపుణ్యాలతో ఉద్యోగాలు మీ సొంతం

ప్రతిభచూపిన విద్యార్థులతో ముత్యాలనాయుడు, ఖాసీం, నిరుపమ

కె.కోటపాడు, న్యూస్‌టుడే: నైపుణ్యాలతో ఉద్యోగాలు సులువుగా పొందవచ్చని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు పేర్కొన్నారు. కె.కోటపాడు అయ్యన్న డిగ్రీ కళాశాల విద్యార్థులకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహించిన ఉపాధి నైపుణ్య శిక్షణ శనివారం ముగిసింది. ప్రతిభ చూపిన వారికి ముర్రు ముత్యాలనాయుడు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. బాలికల నైపుణ్యం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ నిరుపమ తెలిపారు. విద్యాసంస్థల అధినేత ఖాసీం, డైరెక్టరు నూర్జహాన్ బహుమతులను అందజేశారు.

గొండుపాలెంలో టాలెంట్ టెస్ట్ పోటీలు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈనెల 12న గొండుపాలెంలో గ్రూపుస్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సంఘమిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

రూ.వంద కోట్ల సాయం చేయండి

చోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం గోవాడ చక్కెర కర్మాగారానికి రూ.వంద కోట్ల ఆర్థికసాయం చేసి గానుగాట చేయాలంటూ చెరకు రైతులు, కార్మికులు డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. బకాయిలు చెల్లించి, గానుగాట ప్రారంభించాలని 9 రోజులుగా రైతులు, కార్మికులు కర్మాగారం వద్ద నిరసన తెలుపుతున్న విషయం విదితమే. కోటపాడు మండలం పాచిలవానిపాలెం రైతులు శనివారం నిరసనలో పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, ఏపీ రైతు కూలీ సంఘ జిల్లా కార్యదర్శి కోన మోహన్, జనసాహితి జిల్లా కమిటీ సభ్యులు కసిరెడ్డి గౌరీశంకర్, కోన రాము, ఏడువాక అప్పారావు, దీనానాథ్, కుష్వాహ, ఇబ్రహీం పాల్గొన్నారు.

చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **రాజాసాబ్**
స్క్రీన్-2: **రాజాసాబ్**

బాలికలకు ముగిసిన వింటర్ వర్క్‌షాపు

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ బాలభారతి పబ్లిక్ స్కూల్లో వింటర్ వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. కార్యక్రమానికి ఆరో తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థినులు హాజరయ్యారు. సంస్థ సీఎస్ఆర్ ప్రతినిధులు ప్రకాష్‌రావు, శివమ్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు తదితర అన్ని రంగాల్లో రాణించాలని తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులతో యోగా చేయించడంతో పాటు క్రీడలు ఆడించారు. బాలభారతి పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి

కార్పొరేటర్లతో సమావేశమైన పెందుర్తి ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. నియోజకవర్గంలోని వార్డుల అభివృద్ధిపై ఈ నెల 20న జీవీఎంసీ కమిషనర్ సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే శనివారం కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి, అగనంపూడి జోనల్ కమిషనర్లు శంకర్రావు, మనీషా త్రిపాఠి, పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమీక్ష నాటికి వార్డుల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన పనులకు సంబంధించిన అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. 77, 79, 85, 93, 94, 97 వార్డుల కార్పొరేటర్లు బట్టు సూర్యకుమారి, రౌతు శ్రీనివాసరావు, ఇల్లపు వరలక్ష్మీ, రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, శానాపతి వసంత శంకర్రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: లక్ష్మీపురం పోర్టుకాలనీ సమీపంలో కాలువలు శుభ్రతకు నోచుకోవడంలేదు. – రాజ్యలక్ష్మీ.
✓: సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. – రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మెట్టపాలెం నుంచి పాతరాజానపాలెం వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ప్రమాదాలబారిన పడుతున్నాం. – నాయుడు, పరవాడ ✓: రహదారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తాం. – రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం వంగలి మారిటైం, పెట్రో వర్సిటీలకు వెళ్లే రహదారి శిథిలమైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – వై.శ్రీనివాసరావు, వంగలి. ✓: త్వరలో రహదారికి మరమ్మతులు చేయిస్తాం. – పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం నుంచి పెదనాయుడుపాలెం వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలు వృద్ధి చెందుతున్నాయి. – ఎస్. ఉపేంద్ర, సబ్బవరం. ✓: వెంటనే వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి.

అటు చదువు.. ఇటు క్రీడలు..!

అభివృద్ధి పథంలో లంకెలపాలెం జడ్పీ పాఠశాల

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తోంది. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి పతకాలను సొంతం చేసుకుంటున్నారు. ఏటా ట్రిపుల్‌ఐటీకి, ఎన్ఎంఎంఎస్ ఉపకారవేతన పరీక్షకు అర్హత సాధిస్తున్నారు. దాతలు కూడా పాఠశాలలో వసతుల కల్పనకు చేయూత ఇవ్వడంతో ఆదర్శవంతంగా రూపుదిద్దుకుంది.

ఓపెన్‌జిమ్‌లో సాధన చేస్తున్న విద్యార్థులు

పదో తరగతిలో సత్తా: గతేడాది పదో తరగతి పరీక్షలకు 119 మంది హాజరుకాగా 110 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 36 మందికి 500లకు పైగా మార్కులు వచ్చాయి. అత్యధికంగా ప్రవీణ్‌కుమార్ 587 మార్కులు సాధించాడు. ఈ విద్యా సంవత్సరంలో 39 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, థాంగ్‌టా, ఫెన్సింగ్ పవర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు, ముగ్గురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

గత ఐదేళ్లుగా పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత

ఏడాది	ఉత్తీర్ణత శాతం
2020-21	100
2021-22	89
2022-23	82
2023-24	93
2024-25	92

ట్రిపుల్‌ఐటీ, ఎన్ఎంఎంఎస్‌కు 22మంది ఎంపిక

గత ఐదేళ్లలో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులు నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలకు నలుగురు ఎంపికయ్యారు. అదే విధంగా 8మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి అర్హత సాధించి ఏటా రూ.12వేల చొప్పున ఉపకారవేతనం అందుకుంటున్నారు.

పాఠశాలలో వసతుల కల్పన: లారస్ ల్యాబ్స్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా రూ.28లక్షలతో క్రీడామైదానం, 200మీటర్ల రన్నింగ్‌ట్రాక్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కళావేదికను నిర్మించింది. ఎన్టీపీసీ యాజమాన్యం రూ.24లక్షలతో ప్రహరీ నిర్మాణంతో పాటు బెంచీలు, సోలార్ రూఫ్‌టాప్, ఫర్నీచర్, బీరువాలను అందించింది. లుపిన్ ఫౌండేషన్ యాజమాన్యం రూ.19 లక్షలతో మరుగుదొడ్లు, కళావేదిక రూఫ్, హ్యాండ్‌వాష్, వంటశాలను నిర్మించింది. దీనితోపాటు ఏటా చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు దాతలు రూ.లక్ష ఉపకారవేతనాలు అందిస్తున్నారు. రెడ్డీస్ ల్యాబ్ ఆర్వో ప్లాంటును, జీవీఎంసీ రూ.5లక్షలతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశాయి.

సమష్టి సహకారంతో..

ఉపాధ్యాయులు, దాతల సమష్టి సహకారంతో పాఠశాల ఆదర్శంగా రూపుదిద్దుకుంటోంది. దీంతో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ మేరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.
– రౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న గండి బాబ్జీ

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి, ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ తెలిపారు. శనివారం రాంపురం దరి తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, నాయకులు పలు సమస్యలపై ఆయనకు వినతులు సమర్పించారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సబ్బవరం మాజీ జెడ్పీటీసీ దేముడు, నాయకులు అవగడ్డ అప్పలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

క్రికెట్‌లీగ్ పోటీలను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

పొర్లుపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ లీగ్ పోటీలను శనివారం నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత దేహ దారుఢ్యాన్ని పెంచుకునేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పోటీలు నిర్వహిస్తున్న యువతను అభినందించారు. పొర్లుపాలెం, లక్ష్మీపురం, చింతలగ్రహారం, చీమలాపల్లి ప్రాంతాల నుంచి క్రికెట్ బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన కాళ్ల సంతోష్, రాపర్తి అప్పలరాజు, సీహెచ్.ప్రసాద్‌ను స్థానికులు అభినందించారు.

పండగ వేళ జూదమాడితే కఠిన చర్యలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో కోడి పందేలు, ఇతర జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్బవరం **సీఐ ఆర్. రామచంద్రరావు** తెలిపారు. మండలంలో కోడి పందేల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. పండగకు ఎవరైనా ఊర్లకు వెళితే నగలు, డబ్బు తదితర విలువైన వస్తువులు ప్రత్యేక లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. గ్రామాల్లో ఉండే పోలీసు సిబ్బందికి సమాచారం ఇస్తే గృహాల వద్ద ప్రత్యేక నిఘా, గస్తీ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ శనివారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ప్రారంభించారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన సంబంధిత నమూనా చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సబ్బవరం యూనిట్ పరిధిలోని సబ్బవరం, అరిపాక, గుల్లేపల్లి, పెందుర్తి బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాలకు సంబంధించి 106 గ్రామాలకు చెందిన 8,600మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2,26,63,966 నగదు బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు, యూనిట్ మేనేజర్ ఏఆర్ ప్రభాకర్, పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ ఆయితి సింహాచలం నాయుడు, కరక దేముడు, తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, నాయకులు

నీలమేఘ శ్యాముడికి భక్త నీరాజనం

పెందుర్తి, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేంకటాద్రిపై శనివారం తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారికి ధూపదీప సేవలు చేసి విశేష నివేదనలు సమర్పించారు. తిరుప్పావై 26వ పాశురాన్ని విన్నపం చేశారు. నీలమణి కాంతుల్లో వెలుగులీనుతున్న శ్రీకృష్ణ భగవానుడికి గోదా, గోపికలు స్నాప పరికరాలు ప్రసాదించమని వేడుకున్న ఘట్టాన్ని భక్తులకు ప్రవచనం చేశారు.

విశేష అలంకరణలో శ్రీనివాసుడు

అమ్మవారికి హారతి సమర్పిస్తున్న అర్చక స్వామి

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తజనం

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి పార్కుసైట్ పురవాసుల కాలనీ కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీహరిక్షమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 26వ పాశురాన్ని విన్నపం చేశారు. స్వామివారికి అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

అలంకరణలో స్వామివారు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

వాడచీపురుపల్లిలో సమరసత ఫౌండేషన్ సభ్యుల ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా పరవాడ, సమ్మెంగిపాలెం, లంకెలపాలెం, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, వెన్నెలపాలెం, కలపాక తదితర గ్రామాల్లో శనివారం మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పెట్టి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడ సినిమా హాల్ కూడలిలో..

అక్రమ మద్యం స్వాధీనం

మద్యం సీసాలు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

పెందుర్తి, న్యూస్‌టుడే: కరకవానిపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరకవానిపాలెంలో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శనివారం సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణంలో నిల్వ చేసిన 10 క్వార్టర్ల మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అల్లు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది
నేను అనగా సిర్ల సురేష్ S/o రాములు, H.No.7-77, ప్రతాపగిరి, పెందుర్తి, విశాఖ జిల్లా, AP నివాసిని. నేను తేది.7-01-2026న నా ఇంటి నుండి పెందుర్తి వెళుతుండగా నా యొక్క పాస్‌పోర్ట్ G9743729 పోగొట్టుకొనినాను. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియపరచగలరు.
8143760370

WANTED TEACHERS
SRISHTI WORLD SCHOOL
(CBSE AFFILIATION No - 130520)
(A Leader for Excellence in Education)
SECTOR-XI, UKKUNAGARAM, VISAKHAPATNAM
MOTHER TEACHERS, PRE-PRIMARY, PRIMARY & HIGH SCHOOL
(TRAINED TEACEHRS with B.Ed)
- FOR ALL SUBJECTS (Eng, Tel, Hin, Math, Sci, Soc, Sanskrit)
- For GK & CURRENT AFFAIRS, COMPUTERS (Artificial Intelligence, Coding)
- For IIT, Spoken English, Story Tellers and Vocal Music (Classical & Western)
- Trained P.E.Ts with B.P.Ed/M.P.Ed/NCC ('C' Cert holders)& Admin Co-ordinators

NOTE: Family Accommodation is available for deserving candidates.
Walk-in-Interview from 19th to 27th Jan 2026 (9.00 AM - 5.00 PM)
- Share your resume to mail id: hr.srishtiworldschool@gmail.com or
9391188874 or 8341122949 or 9652947708
(WHATSAPP NUMBERS)

ఫిట్ ఇండియా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఫిట్ ఇండియా ఆటల పోటీలు శనివారం నరవ బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగాయి. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు, కళాశాల కార్యదర్శి బెహరా విజయ చైతన్య క్రీడలను ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో, పరుగు, లాంగ్‌జంప్‌లో విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. యువతలో దేహదారుఢ్యం పెంచడానికి కేంద్రం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని అందులో క్రీడలు ఒకటని మహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌పట్నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు కామేశ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

పాస్ పుస్తకాలకు ఈకేవైసీ తప్పనిసరి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిధిలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతోందని తహసీల్దారు బి.చిన్నికృష్ణ తెలిపారు. శనివారం బోదువలసలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక డ్రైవ్‌గా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు పొందని అర్హులైన రైతులు ముందుగా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో తహసీల్దారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాలను సంప్రదించి పాస్ పుస్తకాలు పొందాలని సూచించారు.

రైతులకు పాస్‌పుస్తకాలు అందిస్తున్న తహసీల్దారు బి.చిన్నికృష్ణ

సంక్రాంతి సంబరం.. సంప్రదాయ సౌరభం

సంబరాల్లో పాల్గొన్న పెందుర్తి యూనిక్ పాఠశాల విద్యార్థులు

నృత్యం చేస్తున్న పెందుర్తి లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల ఉపాధ్యాయులు

రాంపురం సాధన పాఠశాలలో వేడుకలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం పలు పాఠశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సంబరాలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. రంగవల్లికలు, డూడూ బసవన్నల నృత్యాలు, హరిదాసుల కీర్తనలు, జానపద కళారూపాలు, పతంగులతో తెలుగింటి పెద్ద పండగను ముందుగానే ఆవిష్కరించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలోని సాధన పాఠశాల, లిటిల్ ఫ్లవర్స్, యూనిక్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

రహదారి విస్తరణ వేగవంతం చేయండి

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట - పినగాడి రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని సీసీపీ ఎ.ప్రభాకరరావు పట్టణ ప్రణాళిక విభాగ అధికారులను ఆదేశించారు. శనివారం సీసీపీతో పాటు సీపీ ధనుంజయరెడ్డి, డీసీపీ రామ్మోహన్, ఏసీపీ రామలింగారెడ్డి, టీపీఓ గోపన్న రహదారి విస్తరణ పనులు పరిశీలించారు. ఏయే ప్రాంతాల్లో భవనాలు పోతున్నాయి. ఎంతమేర నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఎవరెవరికి టీడీఆర్‌లు ఇవ్వాల్సి ఉందనే వివరాలు వెంటనే అందజేయాలని సీసీపీ అధికారులను ఆదేశించారు. వేగంగా పనులు జరిగేలా ముందుకు వెళ్లాలని, ఎక్కడైనా ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

బూడిద, బొగ్గు లారీలను నిలిపివేయాలి

లంకెలపాలెం(పరవాడ)న్యూస్‌టుడే: మండలంలోని ప్రజలను బొగ్గు, బూడిద లారీల కాలుష్యం బారి నుంచి కాపాడాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం లంకెలపాలెంలో నిరసన చేపట్టారు. బొగ్గు, బూడిద లారీలను నిలిపివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. బొగ్గు, బూడిద లారీల ట్రాన్స్‌పోర్టు వాహనాల నుంచి బొగ్గు, బూడిద కిందరాలి పడడంతో దుమ్ముధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడంతో పాటు వ్యాపారాలు లేక దుకాణదారులు నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కారకులైన ఎన్టీపీసీ, హిందుజా పవర్‌ప్లాంటుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓవర్‌లోడ్‌తో లారీలు పయనించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, నర్సింగరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు కట్టారు.. 'రక్షణ' మరిచారు..

పరవాడ, న్యూస్‌టుడే: వెన్నెలపాలెం నుంచి ఎన్టీపీసీకి వెళ్లేమార్గంలో ప్రమాదం పొంచి ఉంది. ఈ మార్గంలో కొన్నేళ్ల క్రితం రెండు ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించి రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎదురెదురుగా వచ్చే భారీ వాహనాలు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. వెంటనే రక్షణగోడల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గుట్టుగా తెచ్చి.. గుట్టలుగా పోసి..!

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి రైల్వేస్టేషన్ రహదారి వెంబడి వ్యర్థాలు పోగులుగా పడేస్తున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్రకాశ్‌నగర్ సమీపంలో చెరువుగట్టును ఆనుకుని ఇటీవల భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారం పారబోస్తున్నారు. వీధికుక్కలు, పందులు ఇక్కడ సంచరిస్తూ వాహన చోదకులు, పాదచారుల వెంటపడుతున్నాయి. రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా వాహనాల్లో డెబ్రిస్ తీసుకొచ్చి పారబోస్తున్నా సంబంధిత అధికారులు నియంత్రించే ప్రయత్నం చేయడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రోడ్డు పక్కన భవన నిర్మాణ వ్యర్థాల పోగులు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం** (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతి ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి** చెల్లించవలసిన బకాయి సొమ్ము **దిగువ తెలిపిన మొత్తము +** వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.28.01.2026** ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) — **ఫోన్ నెం.08819-228699, 223299**

1) **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.), పిన్-534156., **4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.

బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి **శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు** గారి పేరున ఉన్నది.

ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు **హద్దులు : ఉత్తరం :** శ్రీ గుండం శివ [illegible]

[illegible] ఇతరుల భూములు, **పడమర :** శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం :** శ్రీమతి గౌరుపూటి దావుడమ్మ మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** శ్రీ పైలా పడికొండ మరియు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు **హద్దులు : తూర్పు :** తాళ్పూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, **పడమర :** శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, **ఉత్తరం :** శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** కెనాల్ మరియు రోడ్.

ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు **హద్దులు : తూర్పు :** పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్పూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, **పడమర :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, **ఉత్తరం :** శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, **దక్షిణం :** రోడ్.

ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు **హద్దులు : తూర్పు :** ట్యాంక్ బండ్, **పడమర :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, **ఉత్తరం :** శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, **దక్షిణం :** శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.

ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు **హద్దులు : తూర్పు :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, **పడమర :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, **ఉత్తరం :** శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, **దక్షిణం :** శ్రీ లాలం సన్యాసి గారి భూమి.

ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు **హద్దులు : తూర్పు :** శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, **పడమర :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, **ఉత్తరం :** అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, **దక్షిణం :** గెడ్డా.

మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.

రిజర్వు ధర : రూ.3,54,64,000/- **ధరావత్తు : రూ.35,46,400/-** **బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-**

ఇ-వేలం తేది మరియు సమయం: 28.01.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి **https://baanknet.com** లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్థుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** వెబ్‌సైట్ల్ నందు లభిస్తాయి. మరియు **ఇ-వేలం పోర్టల్: https://baanknet.com**

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 06.01.2026, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కేజీబీవీల్లో ఉద్యోగాల భర్తీ

ఎస్సెయూ, న్యూస్‌టుడే

విషయం : జిల్లాలోని కస్తూర్బా బాలికా విద్యాల యాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యో గాల భర్తీకి శనివారం ప్రకటన విడుదల

మొత్తం పోస్టులు: 72

దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ: జనవరి 23

ఏప ఖాళీలు

ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏఎన్ఎం, అకౌంటెంట్, పార్ట్‌టైం టీచర్స్, వార్డెన్ పోస్టులు జిల్లా యూనిట్‌గా భర్తీ చేయను న్నారు. వంటమనిషి, హెడ్‌కుక్, స్వీపర్, స్కావెం జర్, వాచ్‌ఉమెన్, చౌకీదార్ పోస్టులు మండల యూనిట్‌గా భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. పొరుగుసేవల ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ఏపీసీ శైలజ తెలిపారు.

తెలుసుకునేది ఎలా?

కేజీబీవీల వారీగా పోస్టుల సంఖ్య, ఖాళీల రోస్టర్ పాయింట్లు ఇతర నియమ నిబంధనలు http// samagrashikshaatp.blogspot.com వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మండల యూని ట్‌గా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు ఎంఈవో కార్యాలయంలో, జిల్లా యూనిట్ పో స్టుల దరఖాస్తులు టీవీ టవర్ వెనుక వైపున ఉన్న సమగ్ర శిక్షా కార్యాలయంలో గడువులోపు సమర్పించాల్సి ఉంటుంది.

అన్న క్యాంటీన్ సిద్ధం

బుక్కరాయసముద్రం : శింగనమల నియో జకవర్గంలో మొదటి అన్న క్యాంటీన్ ప్రారంభా నికి సిద్ధమైంది. బుక్కరాయసముద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం పక్కన రూ.40 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేశారు. సంక్రాంతి నుంచే క్యాంటీన్‌లో పేదల ఆకలి తీర్చడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కణ్వ మహర్షి నడయాడిన కోన

కణ్వమహర్షి తపస్సు చేసిన ప్రాంతంలో విగ్రహం

మల్లేశ్వరస్వామి మూలవిరాట్టు

పక్షుల కిలకిలరావాలు, చెంగున ఎగిరే కుందేళ్లు, క్షేత్రాల నుంచి జాలువారే చిన్నపాటి సెలయేర్లు. ఇలా ఆహ్లాదకర వాతావరణంతో విలసిల్లు తోంది కోన. చెన్నేకొత్తపల్లి సమీపంలోని కోన దివ్యక్షేత్రం ఎంతో ప్రాశస్త్యమైంది. క్రీ.పూ కణ్వ మహర్షి ఇక్కడే ఉన్న కొండ గుహల్లో తపస్సు చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఆయన నడయాడిన ప్రదేశమే కోన కణ్వాశ్ర మంగా పేరొందింది. ఇక్కడి ప్రాముఖ్యాన్ని తెలుసుకున్న హిందూపురం మైదుగోళానికి చెందిన మత్తుశ్రీ అంజనాదేవి 1970లో ఇక్క డకు చేరుకున్నారు. కోన అభివృద్ధికి పాటుప డుతూ చుట్టు పక్కల ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు కృషి చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన స్వామి విష్ణుదాసును తన శిష్యునిగా, తదనంతర ఆశ్రమాధి పతిగా నియమించి నిర్యాణం పొందారు. ఇక్కడ ప్రధాన ఆలయం మల్లేశ్వరాలయం. మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహి స్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

కబళించే ఆలోచన ముంచేస్తూ ఆచరణ!

అక్రమార్కుల చెరలో నాగసముద్రం చెరువు

నాగసముద్రం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: అనువుగా ఉంటే ఆక్రమించేందుకు కాదేది అనర్హం అన్నచందంగా మారింది కొందరు కబ్జాదారుల తీరు. అందుకు నిదర్శనమే ఈ బాగోతం. చెరువు నిండితే పంటలకు వినియోగించుకునే నీటి సామర్థ్యం ఉంటుంది. ఆ చెరువునే పూడ్చితే, సామర్థ్యం తగ్గిపోతుంది. ఇంకేముంది.. ఎంచక్కా ఆక్రమించవచ్చు. ఇదీ ప్లాన్..

- చెరువు విస్తీర్ణంలో అంచులోని 20 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. 44వ జాతీయ రహదారి పక్కనే చెరువు ఉండటం, భూముల ధరలు రూ.కోట్లలో ఉండటంతో ఆక్రమణలకు తెగబడుతున్నారు.
- 44వ జాతీయ రహదారి నుంచి దామాజిపల్లి వాసులు పొలాలకు వెళ్లే దారి పక్కన చెరువులో దాదాపు ఐదెకరాల భూమిని పది రోజులుగా మట్టితో పూడ్చుతున్నారు. జాతీయ రహదారి వెంబడి కొండ న్యామద్దల చెరువు నుంచి కట్టు కాలువ ద్వారా వచ్చే నీరు నాగసముద్రం చెరువుకు చేరుతుంది. ఆ నీరు వచ్చే కాలువకు అడ్డంగా మళ్లకంపలు వేశారు.

ఎక్కడ: చెన్నేకొత్తపల్లి మండలంలోని నాగసముద్రం చిక్కఒడయారు చెరువు

ఎన్నాళ్ల నుంచి?: పదేళ్లుగా ఆక్రమణకు గురవుతోంది.

చెరువు విస్తీర్ణం: 704 ఎకరాలు

నీటి నిల్వ సామర్థ్యం : 143.73 ఎంసీఎఫ్టీ

ఆయకట్టు విస్తీర్ణం : 364 ఎకరాలు..

చెరువు ముంపు ప్రాంతంలో మట్టివేసి చదును చేశారిలా..

పరిశీలించి చర్యలు

- మురళి, ఇరిగేషన్ ఏఈ

చెరువు భూమిలో పట్టా ఉన్నప్పటికీ నీటి మునక ప్రాంతాన్ని పూడ్చడానికి వీల్లేదు. సాగు చట్టంలో ఇది పొందుపరిచి ఉంది. చెరువులో నీరు తగ్గిన తరువాత పంటలు సాగు చేసుకోవాలిగానీ పట్టా ఉందని ఎవరూ పూడ్చకూడదు. అలా చేస్తే ఆక్రమణకు పాల్పడినట్టే. మట్టి తోలిన ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

స్తంభాలు కరువు.. పనులు జరగవు

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: బత్త లపల్లి మండల విద్యుత్తు సెక్షన్ కార్యాలయ పరిధిలో 252 మంది వ్యవసాయ సర్వీసుల పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 111 మంది రైతులు డబ్బు కట్టారు. వ్యవసాయ సర్వీసుల పనులు పూర్తి చేయా లంటే ఎనిమిది మీటర్ల స్తంభాలు 280, తొమ్మిది మీటర్ల 120 అవసరం. వీటితో పాటు గృహ, వాణిజ్య సర్వీసులకు స్తంభాలు కావాల్సి ఉంది. బత్తలపల్లి ఒక్కటే కాదు.. ఉమ్మడి జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొంది.

నిలిచిపోయిన సరఫరా

రెండున్నర నెలలుగా స్తంభాల సరఫరా నిలి చిపోవటంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపో యాయి. ఎప్పుడు వస్తాయన్న విషయం అధికా రులు చెప్పకపోవటంతో దరఖాస్తుదారులు విద్యుత్తు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

అవసరమయ్యే స్తంభాలు (8మీటర్లు):	20,125
పెండింగ్‌లో వ్యవసాయ సర్వీసులు :	14వేలు
దరఖాస్తుదారులు చెల్లించింది:	రూ.4.30 కోట్లు
పెండింగ్‌లో గృహ, వాణిజ్య సర్వీసులు :	1,400
చెల్లించింది:	రూ.1.30 కోట్లు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- శేషాద్రిశేఖర్, మోసెస్, ఎస్ఈలు, అనంత, శ్రీసత్యసాయి

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లాం. త్వరలోనే స్తంభాలను సరఫరా చేస్తా మని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రస్తుతం నాలుగువేల స్తంభాలను సర్దుబాటు చేస్తాం.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

13న పారా అథ్లెటిక్స్ పోటీలు

అనంతపురం క్రీడలు: ఉమ్మడి జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు ఈ నెల 13న నిర్వహించనున్నట్లు పారా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు తెలి పారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు సంజీవరెడ్డి స్టేడియంలో పోటీలు నిర్వ హించి ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరిం చారు. 12లోగా పారా అథ్లెట్లు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పందేలొద్దు క్రీడలు ముద్దు

న్యూస్‌టుడే, అనంతపురం (ఆజాద్‌నగర్)

నేపథ్యం : సంకాంతి పండుగ..

నిషేధం : జూదం గుండాట, అసాంఘిక కార్యకలాపాలు

నిఘా ఎలా?: ప్రత్యేక బృందాలతో తనిఖీలు, డ్రోన్ కెమెరాలతో నిఘా..

బైండోవర్ ఎవరిపై?: కోడిపందేలు, జూదాల్లో పట్టుబడిన వారు, కోడి కత్తులు తయారు చేసేవారు, సరఫరా చేస్తూ పట్టుబడిన వారు, పందేలకు స్థలాలు కేటాయించిన వారు.

ఆటలకు అనుమతి: కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, అమోదయోగ్య క్రీడలు

ఎస్పీ జగదీశ్ సందేశం: జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం లేదా ఇతర అసాంఘిక కార్యకలా పాలు జరుగుతున్నట్లు తెలిపిన వెంటనే ప్రజలు డయల్ 100, 112కు లేదా స్థానిక పోలీసులకు సమా చారం చేరవేయాలి. సంక్రాంతిని కుటుంబ సభ్యు లతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి..

జాగిలాలతో తనిఖీలు : అనంతపురం ఆర్టీసీ బస్టాండులో, తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, కళ్యాణ దుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో బస్టాండ్లలో, జనం గుమిగూడిన ప్రాంతాల్లో చేపట్టారు. బస్టాండ్, చుట్టు పక్కల ప్రాంతాల్లో, గంజాయి, మాదక ద్రవ్యాలు, పేలుడు పదార్థాలు వంటి వాటిపై తనిఖీ నిర్వహిం చారు. పిక్ ప్యాకెటింగ్, చైన్‌స్నాచింగ్, బ్యాగ్ లిఫ్టిం గ్‌ల ఘటనల్ని నివారించడంపైనా దృష్టి పెట్టారు.

అనంతపురం ఆర్టీసీ బస్టాండులో పోలీసు జాగిలాలతో తనిఖీలు

దానిమ్మ.. సంక్రాంతి తెచ్చెనమ్మ

తాడిమర్రి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మూడేళ్లుగా నష్టాలతో విసిగి వేసారిన దానిమ్మ రైతులకు.. సంక్రాంతి సంతోషాన్ని అందించింది. నిగనిగలాగే రంగు, పరిమా ణం ఉన్న కాయలు టన్నుకు రూ.2 లక్షలు పలుకు తుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

ఉమ్మడి జిల్లాలో సాగు ఎకరాలు: 12 వేలు

ఎకరాకు దిగుబడి 8 టన్నులు

టన్ను: కాయ బాగుంటే రూ. 2 లక్షలు. అదే జీరో కటిం గ్‌తో అయితే టన్ను రూ. 1.65 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు పలుకుతోంది.

మార్కెట్‌కు తరలించేందుకు బాక్సులు సిద్ధం ..

కష్టానికి ఫలితం: తాడిమర్రి మండలం మేడి మాకులపల్లికి చెందిన ఆనంద్ చౌదరి తన మూడు ఎకరాల తోటలో 1400 దానిమ్మ మొక్క లను సాగు చేశాడు. ఎకరానికి రూ. 1.60 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఈ ఏడాదిలో పంట చేతికి రాగా మొదటి కోతలో తొలి రోజే 7 టన్నుల దిగు బడి వచ్చింది. టన్ను దానిమ్మ రూ.1.85 లక్ష లతో విక్రయించినట్లు తెలిపారు.

గిరాకీ: రెండు కాయలే కేజీ తూకం వస్తే సైజు బాగు ఉన్నట్లు. ఇలాంటి పరిమాణం ఉన్న కాయలకు 20 రోజు లుగా ఒకేరీతిలో మంచి ధర పలుకుతోంది. ఇతర రాష్ట్రాల్లో పంట చేతికి రాకపోవడంతో మన కాయలకు గిరాకీ పెరిగిందని చెబుతున్నారు.

20th ANNIVERSARY
In loving memory of

K.SUNDARARAMAN
22.06.1932 - 11.01.2006
Retd. Safety Counsellor,
Guntakal, S.C. Railway.
You are always living in our hearts & guiding us.
Fondly remembered by:
Sons, Daughter, Relatives & Staff of
Sarasram Electronics Corporation,
Chennai.
Cell : 82488 29281

తక్షణ సాయానికి దారి ఉంది గురూ..

అనంత నేరవార్తలు, జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు కొన్ని సార్లు అనుకోని సమస్యలు తలెత్తుతాయి. వాహనం ఆగి పోయినా, అనుకోని ప్రమాదం జరిగినా, అగ్నిప్రమాదం సంభవించినా, విపత్కర పరి స్థితి ఎదురైనా, ఆకతాయిలు చుట్టుముట్టినా.. ఇలాంటి సమయాల్లో ఆందోళన మామూలే. కొన్ని ప్రాథమిక అంశాలనైనా గుర్తుంచుకుని స్పందిస్తే ఒత్తిడి తగ్గుతుంది. తక్షణ సాయం అందుతుంది.

1033కి కాల్

మీ వాహనం ఆగినా, రోడ్డు ప్రమాదం జరి గినా, పెట్రోలు, డీజిల్ అయిపోయినా ఈ నంబ ర్‌కు కాల్ చేస్తే వెంటనే సహాయం అందుతుంది. టోల్‌ప్లాజా, ఫాస్టాగ్ సమస్య తదితర అత్యవ సర పరిస్థితుల్లో సహాయం పొందవచ్చు. రోడ్లు బాగాలేకపోయినా, గుంతలు, వీధిలైట్లు తది తర సమస్యలపై ఈ నంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

రక్షక్ వాహనాలున్నాయ్..

పోలీస్ విభాగం ఆధ్వర్యంలో హైవే లపై గస్తీకి 'రక్షక్ వాహనాలు' అందుబాటులో ఉంటాయి. ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో సాయం అందిం చడానికి ఇవి ఉపయోగపడతాయి. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్లపై పెట్రోలింగ్, ప్రమాద స్థలాల్లో రెస్క్యూ పరికరాలతో వేగంగా స్పందించడానికి ఉపయోగపడు తుంది. వాహనాలు ఆగి ఉన్న వేళ ఆహారం లేకుండా ఇబ్బంది పడుతున్నా ఈ నంబరుకు ఫోను చేయవచ్చు.

అత్యవసరం అయితే..

జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరి గితే డయల్-100, 112లకు చేయ వచ్చు. నేరుగా జిల్లా కేంద్రాల్లోని పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధా నమై ఉంటుంది. ఘటన జరిగిన ఆయా ప్రాంతాల పోలీసులు అక్కడికి చేరుకుని చర్యలు చేపడతారు. అగ్నిప్రమాదాలు జరిగితే 101కి, యాక్సిడెంట్లు జరిగినపుడు అంబులెన్స్ కోసం 108 నంబరుకు కాల్ చేయవచ్చు.

44వ జాతీయ రహదారి

- **44** బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే పొడవైన జాతీయ రహదారి
- **42** బళ్లారి నుంచి అనంతపురం, చెన్నై మీదుగా కృష్ణగిరి వరకు
- **67** హుబ్బళ్లి నుంచి గుంతకల్లు మీదుగా నెల్లూరు జిల్లాలోని కృష్ణ పట్నం వరకు
- **544** హిందూపురం (కొడికొండ) నుంచి మడకశిర వరకు
- **544 డీ** అనంతపురం నుంచి తాడిపత్రి మీదుగా గుంటూరును కలిపే రోడ్డు
- **544 డీడీ** అనంతపురం నుంచి కళ్యాణ దుర్గం, రాయదుర్గం మీదుగా మొలకల్మూరు వరకు

కోళ్లు, పొట్టేళ్లు.. జోరుగా కొనుగోళ్లు

అనంతపురం (వ్యవసాయం): సంక్రాంతి పండుగ, పలుచోట్ల జాతరలు మొదలవడంతో అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం గొర్రెలు, మేకలు, కోళ్ల సంతలు జోరుగా సాగాయి. ఉదయం 8 గంటలకే సంత ప్రారంభమైంది. వ్యాపారులు, కాపర్లు, కోళ్ల పెంపకందార్లు సంతకు భారీగా తరలివచ్చారు. యార్డంతా కిక్కిరిసింది. గుత్తి రోడ్డంతా వాహనాలతో నిండిపోయింది. వాహనాలను నియంత్రించేందుకు పోలీసులు తంటాలు పడ్డారు. కోళ్ల, పొట్టేళ్ల ధరలు భారీగా పలికాయి. లైవ్‌తో పొట్టేలు ధర కిలో రూ. 1000 చొప్పున 25 కిలోల పొట్టేలు రూ.25 వేలు పలి కింది. సంతలో యార్డుకు రూ.2.50 లక్షల ఆదాయం వచ్చింది. మొదటి గేటులో కోళ్ల సంత భారీగా జరి గింది. మూడు కిలోలున్న కోడి పుంజ ధర రూ.5 వేలు వరకు పలికింది.

CHIRANJEEVI REDDY
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(All Courses approved by AICTE New Delhi.)
EAPCET CODE : CRIT Bellary Road, Rachanapalli, Anantapur, AP – 515004
STAFF RECRUITMENT
PRINCIPAL / VICE PRINCIPAL
PROFESSOR / ASSOCIATE PROFESSOR / ASSISTANT PROFESSOR
CSE | MBA | PHYSICS
ECE | ENGLISH | CHEMISTRY
Qualification: As per UGC / AICTE Norms
NON-TEACHING POSITIONS
PROGRAMMERS | LAB TECHNICIANS
DIGITAL ASSISTANT | TECHNICAL ASSISTANT
OFFICE ASSISTANT | ASST. MANAGER & MANAGER
Qualification: Master Degree in Relevant Fields
Send your resume and cover letter to careercritap@gmail.com.
This opportunity is open to women candidates only, as part of our commitment to creating a women-centric academic environment.
Contact: 9666886027, 9666886029

వేమన గొప్పతనాన్ని చాటేలా జయంత్యుత్సవం

కదిరి, న్యూస్‌టుడే: ప్రజాకవి, యోగివేమన గొప్పతనాన్ని చాటేలా జయంత్యుత్సవాన్ని జరు పుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలి పారు. వేమన జయంతిని రాష్ట్ర పండగలా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలిశారు. ఈనెల 19న జరిగే వేమన జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఇందులో భాగంగా సీఎం చేతుల మీదుగా జయంతి లోగోను ఆవిష్కరించారు. వేమన సామాజిక రుగ్మతలపై తన పద్యాలను ఆయుధంగా ప్రయోగించారని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. సాహితీ పరిశో ధకుడు ఉద్దండం చంద్రశేఖర్, గాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే తదితరులు

సత్యసాయి విద్యాసంస్థల క్రీడా సమ్మేళనం నేడు

పుట్టపర్తి: సత్యసాయి విశ్వవిద్యా లయం విద్యార్థుల 44వ క్రీడా సమ్మేళనా నికి హిల్‌వ్యూ స్టేడియం సిద్ధమైంది. ఆది వారం హిల్‌వ్యూ స్టేడియంలో విశ్వవిద్యా లయం పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు సాహసోపేత క్రీడా విన్యాసాలను ప్రదర్శిం చనున్నారు. వేదికను సుందరంగా ముస్తాబు చేసి వివిధ దేశాల జాతీయ పతాకాలు, తోరణాలు ఏర్పాటు చేశారు.

ఉదయం 8 గంటలకు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస చాటిచెప్పేలా విద్యా ర్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు అనంతపురం, ప్రశాంతినిలయం, హయ్యర్ సెకండరీ, ముద్ద నహళ్లి క్యాంపుల విద్యార్థులు, సాయంత్రం 4 నుంచి 6.30 వరకు ఈశ్వరమ్మ, ప్రైమరీ, వైట్‌ఫీల్డ్ నర్సింగ్‌కళాశాల, బృందావన్ క్యాంప స్ విద్యార్థులు క్రీడా విన్యాసాలు ప్రదర్శిస్తారు.

కాగితాల్లో ఉచితం.. వైద్యసేవలకు అధనం

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అడ్డగోలు వసూళ్లు

"కళ్యాణదుర్గానికి చెందిన ఓ విద్యార్థి ఆడుకుంటూ కింద పడి పోవటంతో చేయి విరిగింది. కుటుంబ సభ్యులు అనంతపురం లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వచ్చే మొత్తంతో అమర్చే పరికరం నాణ్యతగా ఉండదని.. అద నంగా రూ.20 వేలు చెల్లిస్తే నాణ్యమైనది వేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని బాధితులు ఓ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సదరు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడటంతో శస్త్ర చికిత్స చేశారు."

"ధర్మవరానికి చెందిన ఓ వ్యక్తి కంటిచూపు సక్రమంగా లేకపో వటంతో అనంతపురంలోని ఓ నేత్ర వైద్యశాలకు వచ్చారు. పరీక్షలు చేసిన సిబ్బంది శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచించారు. పథకం కింద వచ్చే మొత్తంతో అద్దాలు బాగుండవు. అదనంగా రూ.15వేలు ఇస్తే నాణ్యమైనవి ఇస్తామన్నారు. అంత మొత్తం తన వద్ద లేదని చెప్పారు. అయితే శస్త్రచికిత్స చేసి అద్దాలు ఇవ్వడానికి రెండు నెలలు పడుతుందని చెప్పటంతో.. అడిగినంత చెల్లించారు."

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేం దుకు ప్రభుత్వం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోంది. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద నెట్‌వర్క్ ఆసు పత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు అందిస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలోని కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమా న్యాలు నిబంధనలకు విరుద్ధంగా రోగుల నుంచి అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతు న్నాయి. కాళ్లు, చేతులు విరి గిన వారికి శస్త్రచికిత్సలు, డయాలసిస్ బాధితులు, గుండె ఆపరే షన్లకు సంబంధించి, కిడ్నీ, కంటి సమస్యలున్న వారికి వివిధ కార ణాలు చెబుతూ కొన్ని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో డబ్బు రాబడుతు న్నారు. ఆరోగ్యానికి సంబంధించిన విషయం కావటంతో బయటకు చెప్పకుండా వారు అడిగినంత సమర్పించి చికిత్సలు చేయించుకుంటు న్నారు.

■ చికిత్స పొందిన వారి నుంచి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకోగా... పలు వురు తమ వద్ద నుంచి ఆసుపత్రి యాజమాన్యాలు వసూళ్లు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేశారు.

నోటీసులు ఇచ్చాం..

శివగంగాధర్‌రెడ్డి, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్, అనంతపురం జిల్లా

గడిచిన ఒకటిన్నర నెలలో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించడానికి అదనంగా డబ్బులు కట్టించుకున్నారని 21 ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు యాజ మాన్యాలకు నోటీసులు ఇచ్చాం. రూ.2.56 లక్షల మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజే శాయి. డబ్బు వసూలు చేసిన ఆసుపత్రుల వివరాలను ఉన్నతాధికారులతో పాటు జిల్లా క్రమశిక్షణా కమిటీకి నివేదిస్తాం.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

గుంతలు మాయం.. అదే ధ్యేయం

ఉమ్మడి జిల్లాలో యాప్‌తో అంచనా

అనంతపురం నగరంలోని గుంతల వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండోసారి గుంతల మరమ్మతు లకు శ్రీకారం చుట్టబోతుంది. ఐదేళ్ల అధికా రంలో ఉన్న వైకాపా కనీసం గుంతల్లో గంప మట్టి కూడా వేయలేదు. గుంతల రహదారులపై ప్రయాణించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డిసెంబరులో వాటిని గుర్తించింది. దీంతో టెండర్లు పూర్తి చేసి 2025 జనవరి ఆఖరికి ఉమ్మడి జిల్లాలోని నగర, పురపాలకల్లో మరమ్మతులు చేపట్టారు. ఒక్క అనంత పురం నగరంలోనే 248 గుంతలకు రూ.48 లక్షలతో మరమ్మ తులు చేపట్టారు.

- తాజాగా ఈ నెల 5,6,7 తేదీల్లో ఆయా సచివాల యాల పరిధిలో ఇంజినీరింగ్ సిబ్బంది ప్రత్యేక యాప్ ద్వారా గుంతలను గుర్తించి నివేదించారు. గతంలో కేవలం ప్రధాన రోడ్లలోనే పనులు చేపట్టారు. తాజాగా ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రోడ్లను యాప్‌లో నమోదు చేశారు. అందుకు సంబంధించి ఏ మేరకు నిధులు అవసరమో అంచనాలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు, పురపాలకల్లో ఉన్న నిధులు ఉపయోగించుకొని ఉత్త ర్వులు రాగానే పనులు ప్రారంభిస్తారు.

అనంతపురం జిల్లాలో గుర్తించినవి: 649
మరమ్మతులకు అంచనా: రూ.81 లక్షలు

శ్రీసత్యసాయి: 218
నిధుల అంచనా: రూ.22.05 లక్షలు

నగర, పురపాలక	గుంతలు	అంచనా రూ.లక్షల్లో
అనంతపురం	324	59.97
తాడిపత్రి	146	6.90
గుంతకల్లు	109	8.09
కళ్యాణదుర్గం	34	2.20
రాయదుర్గం	27	2.05
గుత్తి	14	1.00
శ్రీసత్యసాయి		
ధర్మవరం	110	8.00
కదిరి	23	2.05
మడకశిర	3	0.40
పెనుకొండ	9	0.60
పుట్టపర్తి	12	5.00
హిందూపురం	61	6.00

(c) eenadu

EENADU
e Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Ruff Top సోలార్ వారి సంక్రాంతి స్పెషల్ ఆఫర్: రూ. లక్ష విలువ గల ఫ్రాంఛైజ్ ఇప్పుడు ఉచితంగా ఇవ్వబడును. మీ సొంత మండలంలో ఉంటూ చుట్టు ప్రక్కల గ్రామాల్లో Ruff Top సోలార్ ఏర్పాటు చేయుటకు మండలం వారీగా ఫ్రాంఛైజ్ ఇవ్వబడును. మా బ్రాంచెస్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో కూడా ఉన్నాయి. ✆ 80191 03995, 95815 16258, 97044 28844.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 3?ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

సంక్రాంతి స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర చిన్మయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. ✆ 8790830754

బిల్డింగ్ అమ్మబడును
అనంతపురం కళ్యాణదుర్గం రోడ్, బాలాజి విల్లాస్ దగ్గర, తూర్పుఫేస్, కొత్త ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మబడును.
9440162864
9392742864

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 9742334939, 81476 64939.

ఉరవకొండ నుంచి చీకలగుర్కికి వెళ్ళ రోడ్‌లో రోడ్డు సైడ్. ఉరవకొండకు 5 కి.మీ హైవే రోడ్‌కు 2 కి.మీ. 6 ఎకరాల వ్యవసాయ పొలం అమ్మబడును. ✆ 9490445625, 9440154664

PLOT FOR SALE

ATP టౌన్ తపోవనం శివాలయం దగ్గర 8 సెంట్లు (దక్షిణం ఫేస్ 53.5x66, 20 అ॥రోడ్) మరియు కళ్యాణదుర్గం రోడ్ CV రామన్ కాలేజ్ వెనుక 5 సెంట్లు (ఉత్తరం ఫేస్ 33x66, 30 అ.రోడ్) ప్లాట్లు అమ్మబడును. No బ్రోకర్స్ ✆ 9440386212, 9739739939

హిందూపురంలో కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

హైదరాబాద్ హయత్‌నగర్ కొహెడ, పెద్దఅంబర్‌పేట తొర్రూర్, జనచైతన్య, జనహర్ష, శ్రీమిత్ర లేఅవుట్ బాటసింగారం, ఆమెట్‌లో ప్లాట్లు కొనబడును. ✆ 9396248619.

యాడికి నుండి తిప్పారెడ్డిపల్లె రోడ్డుకు 2వ ప్లాటు-12సెంట్లు (51X104) మోహన్ కళ్యాణ మండపం దగ్గర, పప్పుల బట్టి నందు యాడికి గ్రామం. ✆ 8790040779.

ATPలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ దగ్గర గల SVRS హైట్స్‌లో 2BHK & 3 BHK అన్ని ఫ్లాట్స్ అందుబాటు ధరలో అమ్మకానికి కలవు. Ready to Occupy. ✆ ✆9502639928, 8897568499.

TO LET

ATPటౌన్ RC Nagar, నీలిమా టాకీస్ దగ్గర అన్ని వసతులు వాస్తు కల్గిన 1 BHK, 2 BHK పోర్షన్స్ రీజనబుల్ బాడుగకు కలవు. ✆ 9494435545.

COMMERCIAL

షాపురూములు మేడనర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft ✆ 9866383155

SECOND SALE

అనంతపురం నగరంలో మెడికల్ షాప్ ఫర్నీచర్, కౌంటర్ మరియు సెల్ఫ్ అమ్మబడును. సెల్: 93980 44140.

JOBS

Wanted: Nurses, Wardens. Montessori Elite EM School, Gollapalli, Anantapur. Contact: 9052061355.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

అనంతపురం టౌన్‌లో ప్రముఖ షోరూం నందు మార్కెటింగ్ & సేల్స్‌మెన్స్ & ఆఫీస్‌స్టాఫ్‌గా పనిచేయడానికి స్త్రీ/ పురుషులు కావలెను. 9493398186.

అనంతపురంలోని మిలిటరీ క్యాంటీన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత 10th, సంప్ర. ఫోన్: 9440075488.

మయూరిటైల్స్ & శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. 9848189744.

ATP టౌన్ నందు పని చేయడానికి లేడీ టెలీకాలర్స్ కావలెను. Age: 21 to 40 అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. ✆: 8919882518.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ATP Amazonలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. మంచి జీతం. డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్ కచ్చితంగా ఉండాలి. ✆ 9959873633, 6304732734

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ✆ 99490 21122, 96764 91122.

టిఫిన్ సెంటర్, అనంతపురం నందు పనిచేయుటకు దోస మాస్టర్, సప్లయర్స్ కావలెను. మహిళలు మాత్రమే. సెల్: 9391515556.

అనంతపురం కమలానగర్‌లో వంట చేయడానికి ఆడమనిషి కావాలి. సెల్: 9440923289

MARKETING/ SALES

Wanted Marketing Executive (MBA Fresh), RO Technicians (ITI) our atp Office Cell: 9000666273.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హాకీ... చిన్నారులు చలాకీ

జాతీయస్థాయి పోటీల్లో సత్తా

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తా చాటుతున్నారు. ఏపీ జట్టులో అన్ని విభాగాల్లో ప్రాతినిధ్యం వహించి గోల్స్ సాధించారు. పట్టణంలో హాకీ క్రీడలో శిక్షణ తీసుకునేందుకు సరైన వసతులు లేకున్నా.. ఆర్థికంగా ఇబ్బందులున్నా.. లక్ష్యం దిశగా సాగుతున్నారు. వీరికి ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, కోచ్ హుసేన్, సెక్రెటరీ అరవింద్‌గౌడ్ సహకారం అందిస్తున్నారు.

ఉత్తమ డిఫెండర్‌గా నిలిచా..

నాన్న వెంకటేష్ తాపీమేస్త్రీ. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. స్థానిక కోచ్ హుసేన్ వద్ద శిక్షణ తీసుకున్నా. గతేడాది జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించా. ఇందులో అత్యధిక గోల్స్ చేశాను. దీంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. గత నెలలో మధ్యప్రదేశ్‌లోని టికంగఢ్‌లో అండర్-14 విభాగంలో రాష్ట్ర జట్టులో ఆడాను. ఈ పోటీల్లో అత్యధిక గోల్స్ సాధించడంతో ఉత్తమ డిఫెండర్‌గా ఎంపిక చేసి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. భవిష్యత్తులో భారత జట్టుకు ఆడాలన్నదే లక్ష్యం. - విక్కీ

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

అమ్మానాన్న రంగనాథ్, స్వప్న చేనేత కార్మికులు. చదువుల్లోనే కాదు.. ఇతర రంగాల్లో రాణిస్తేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పడంతో క్రీడలపై ఆసక్తి కలిగింది. 6వ తరగతి నుంచి హాకీలో శిక్షణ పొందుతున్నా. గుజరాత్‌లో సబ్ జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అత్యధిక గోల్స్ చేశాను. ఆర్డీటీ హాకీ లీగ్ పోటీల్లో జిల్లా జట్టు తరఫున ఆడాను. దీంతో రాష్ట్రజట్టుకు ఎంపిక చేశారు. గత నెల పుదుచ్చేరిలో సౌత్‌జోన్ పోటీలు జరిగాయి.. ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయికి ఎంపిక చేశారు. రక్షణ శాఖలో ఉద్యోగం సాధించాలన్నదే నా కల. - మోక్షిత

భారత జట్టులో చోటు లక్ష్యం

తల్లిదండ్రులు నాగరాజు, లలిత చేనేత కార్మికులు. శిక్షణ ఎంత కష్టమైన వారి కలను నెరవేర్చాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నా. మిడ్ ఫిల్డర్ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకున్నా. ఆర్డీటీ హాకీ లీగ్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రెండేళ్లుగా విన్నర్ ట్రోఫీ సాధించడంలో కీలక పాత్ర పోషించాను. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడంతో జాతీయస్థాయి సబ్‌జూనియర్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ జట్టులో సభ్యురాలిగా ఉండి గ్వాలియర్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నా. ఈ పోటీల్లో అత్యధిక గోల్స్ సాధించి ఉత్తమ క్రీడాకారిణిగా హాకీ స్టిక్ అందుకున్నా. భారత జట్టులో చోటు సంపాదించాలన్నదే నా లక్ష్యం. - శ్రీలేఖ

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..
ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు వారి కుటుంబీకులు నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.
వధూవరులు బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

నెట్టికంటయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఆలయ ఆవరణలో బారులు తీరిన భక్తులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం ఆంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు, రెండో శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువ జాము నుంచి ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. జిల్లాతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. భక్తులకు కల్యాణ మండపంలో అన్నదానం ఏర్పాటుచేశారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: రేనాటి వీరుడు, స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను నేడు అనంత నగరంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పాల్గొననున్నారు. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, గత ఏడాది జయంతి నిర్వహణ శాశ్వత జీవోను జారీ చేసింది. ఇందులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించనున్నారు. అనంత నగరంలోని నడిమివంక ప్రాంతంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి, నగరంలో లలితకళా పరిషత్‌లో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

రూ.4.40 కోట్లతో పెన్నా వంతెన పూర్తి

రొద్దం: మండలంలోని నల్లూరు వద్ద పెన్నా నదిపై వంతెనను రూ. 4.40 కోట్లతో, తారు రోడ్డును రూ. 75 లక్షలతో నిర్మించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆమె శనివారం వాటిని ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. గ్రామాలకు సరైన రోడ్లు లేక రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం వంతెన పూర్తి చేసిందన్నారు. రెండేళ్లలో వేగంగా జరుగుతున్న ప్రగతిని చూసి తట్టుకోలేక వైకాపా నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు 10 నెలల్లోనే పెన్నా నదిపై వంతెన నిర్మాణం పూర్తిచేశామని గుర్తుచేశారు. తెదేపా నాయకులు మాధవనాయుడు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, రాయలసీమ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్త వంతెనపై ప్రజలతో కలిసి ర్యాలీగా వస్తున్న మంత్రి సవిత

ఇన్‌స్పైర్ కప్-2026 ఫుట్‌బాల్ విజేత నర్మదా వ్యాలీ

నాలుగో స్థానంలో అనంతపురం జట్టు

విజేత జట్టు ఆనందోత్సాహం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇన్‌స్పైర్ కప్ -2026 జాతీయస్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీ ఫైనల్లో మధ్యప్రదేశ్ నర్మదా వ్యాలీ జట్టు 2-1 గోల్స్ తేడాతో రాజస్థాన్ మాగన్ సింగ్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టుపై సంచలన విజయం సాధించింది. శనివారం సాయంత్రం ఆర్డీటీ మైదానంలో జరిగిన ఈ పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఆట ప్రారంభమైన తర్వాత 34వ నిమిషంలో తొలిగోల్‌ను రాజస్థాన్ జట్టులోని మంజు కన్వర్ అద్భుతమైన గోల్ చేసింది. అందరి అంచనాలను తారుమారు చేస్తూ 53వ నిమిషంలో నర్మదా జట్టుకు చెందిన శాంతిదుర్వే గోల్ చేయడంతో రెండు జట్లు సమంగా నిలిచాయి. నిర్ణీత 70 నిమిషాల్లో మరో గోల్ చేయకపోవడంతో అదనంగా మరో పది నిమిషాల సమయం ఆడించారు. గోల్ నమోదు కాకపోవడంతో మరో పది నిమిషాలు కేటాయించారు. చివరి నిమిషంలో అంబికా దుర్వే అద్వితీయమైన గోల్ కొట్టడంతో విజయం నర్మదా వ్యాలీ జట్టును వరించింది. మూడోస్థానం కోసం నిర్వహించిన వర్గీకరణ పోటీలో పుదుచ్చేరి జట్టు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుపై 2-0 గోల్స్ తేడాతో నెగ్గింది. గతేడాది మూడోస్థానం సాధించిన అనంతపురం జట్టు ఈసారి నాలుగోస్థానం దక్కించుకుంది. ముగింపు కార్యక్రమానికి గమ ఫుట్‌బాల్ జట్టు మహిళా ముఖ్య శిక్షకుడు జోకిమ్ అలెగ్జాండర్, ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణలు హాజరై విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు ప్రదానం చేశారు. భారత అండర్-23 ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆత్మకూరు క్రీడాకారిణి అనూషకు రూ.20వేల విలువైన చెక్కును అందజేశారు. పోటీలు శనివారంతో ముగిశాయి.

అనూషకు చెక్కు అందజేస్తున్న విశాలఫెర్రర్

ఎస్కేయూ క్రికెట్ ఛాంపియన్ ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల

ట్రోఫీ అందుకుంటున్న ఎస్ఎస్‌జీఎస్ జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అదే ఫలితం మరోసారి పునరావృతం. ఫైనల్లో మాత్రం ప్రత్యర్థి జట్టు మరొకటి. పట్టుదలతో ఆడిన గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు ఎస్కేయూ అంతర్ కళాశాలల క్రికెట్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. గత నెలలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ జిల్లా ఛాంపియన్‌గా నిలిచిన ఆ జట్టు పదిరోజుల తేడాతో మరో ట్రోఫీ అందుకోవడం విశేషం. శనివారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన తుది పోరులో ఆ జట్టు ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టును 35 పరుగుల తేడాతో మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఎస్‌జీఎస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 144 పరుగులు చేసింది. అనంతరం 145 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు 20 ఓవర్లలో 109 పరుగులకే కుప్పకూలింది. బ్యాటర్ వినోద్ (36; 17 బంతుల్లో) అద్వితీయమైన బ్యాటింగ్‌తో పోరాడినా ఫలితాన్ని మార్చలేకపోయాడు. గుంతకల్లు జట్టు బౌలర్లలో సిరాజ్ (4 వికెట్లు) విజృంభించడంతో ప్రత్యర్థి బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. గత ఆరు రోజులుగా జరిగిన ఈ పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎస్కేయూ రిజిస్ట్రార్ రమేష్‌బాబు, క్రీడామండలి కార్యదర్శి బి.జెస్సీ, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసనాయక్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పీడీలు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

12న సంక్రాంతి ప్రాచీన క్రీడాపోటీలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, డీసీడీఓ తదితరులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రాచీన క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. శనివారం ఈ పోటీలకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 12న ప్రాచీన క్రీడాపోటీలు సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. మహిళలకు తాడాట, తొక్కుడు బిళ్ల, పురుషులకు కర్రసాము, ఎడ్ల పెంకులాట, గాలిపటాలు, తాడులాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీఎస్‌డీఓ ఎస్ఎం మంజుల, డీపీఆర్‌ఓ బాలకొండయ్య, పలువురు శిక్షకులు పాల్గొన్నారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు.

నకిలీ పోలీసు అరెస్టు



శివశంకర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: టికెట్‌లేని ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వారిని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన నకిలీ పోలీస్ శివశంకర్‌ను శనివారం కదిరి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లికి చెందిన శివశంకర్ మదనపల్లి తాలుకా పీఎస్ రొంపిచర్ల, తితిదే తిరుమల విజిలెన్స్ విభాగంలో 11 సంవత్సరాల పాటు హోంగార్డుగా పని చేశాడు. మద్యానికి బానిసవడం, ఇతర ఆరోపణలు రావడంతో అతన్ని సర్వీసు నుంచి తొలగించారు. రెండు నెలల నుంచి రేణిగుంట, పాకాల, చిత్తూరు రైల్వేస్టేషన్‌ల పరిధిలో ప్యాసింజర్ రైళ్లలో నేమ్‌ప్లేట్‌తో కూడిన యూనిఫామ్ ధరించి టికెట్‌లేని ప్రయాణికుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. రెండు వారాల కిందట ఇద్దరు సహాయకులతో కలిసి పాకాల సమీపంలో ఇద్దరు ప్రయాణికులను బెదిరించి వారి నుంచి రూ.25 వేలు లాక్కున్నట్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆర్పీఎఫ్, రైల్వే పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. ఈనెల 8న పీలేరు రైల్వేస్టేషన్‌లో కదిరికి చెందిన నారాయణస్వామిని బెదిరించిన శివశంకర్ ఆయన జేబులోని రూ.1,500 లాక్కున్నాడు. ప్రయాణికులు ఎదురు తిరగడంతో రూ.550 తీసుకుని మిగతా సొమ్ము ఇచ్చేశాడు. ఎక్కువ మాట్లాడితే కదిలే రైలు నుంచి తోసేసి చంపేస్తానని బెదిరించినట్లు నారాయణస్వామి కదిరి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వే ఎస్సై బాలకృష్ణ, ఆర్పీఎఫ్ ఏఎస్సై శివారెడ్డి, సిబ్బంది తనకల్లు రైల్వేస్టేషన్‌లో శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి యూనిఫామ్, నేమ్‌ప్లేటుతోపాటు రూ.2,050 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో పలువురు సాయంత్రం వేళల్లో ముఖ హాజరు వేయకుండా ఇళ్లకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి గురువారం షోకాజ్ నోటీసులు జారీ అయినట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. 9న సాయంత్రం మడకశిర మండలంలో 30 మంది ఉపాధ్యాయులు ముఖ హాజరు వేయలేదని, వారి నుంచి సంజాయిషీ కోరుతూ నోటీసులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

పురుగు మందు కలిపిన నీరు తాగి గొర్రెలు మృత్యువాత

శింగనమల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బండమీదపల్లిలో పంటలకు వినియోగించే పురుగు మందు నీటిని తాగి గొర్రెలు మృతి చెందాయి. గురువారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన కాపరి వెంకటరమణ.. పంట పొలంలోని నీటి తొట్టె వద్దకు గొర్రెల మందను తరలించాడు. అక్కడ పంటలకు పిచికారీ చేయడానికి బక్కెట్లలో పురుగు మందును కలిపి ఉంచారు. ఈక్రమంలో ఆ నీటిని తాగిన 45 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో కాపర్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ.. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధిత కాపర్లకు భరోసా ఇచ్చారు. మండల పశువైద్యాధికారి పద్మనాభం, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ యాదవ్, సర్పంచి సత్యనారాయణ తదితరులు బాధితులను ఓదార్చారు.

WANTED
స్పందన SS హాస్పిటల్ SSS
స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (SSS), ధర్మవరం
MALE CT SCAN
TECHNICIAN (qualified)
అనుభవజ్ఞులైన మేల్
సి.టి. స్కాన్ టెక్నీషియన్
కావలయును.

Contact: Manager,
స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ధర్మవరం
Whats app details to:
812 902 9028, 9440289919

కుమార్తెను ఇంటికి తీసుకెళ్దామని వచ్చి బస్సు ఢీకొని తండ్రి విషాదాంతం

వెంకటేశ్వరరెడ్డి

చెన్నేకొత్తపల్లి, తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కళాశాలలో చదువుతున్న కుమార్తెను పండగకు ఇంటికి తీసుకెళ్దామని వచ్చిన తండ్రిని ప్రైవేట్ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన పగిడి వెంకటేశ్వరరెడ్డి(43) కుమార్తె తిరుపతి రూరల్ తనపల్లి బ్రాంచ్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. పండగ సెలవులు ఇవ్వడంతో కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు తిరుపతికి వచ్చారు. కళాశాలకు వెళ్లేందుకు శనివారం వేకువజామున 3.20 గంటలకు తనపల్లి కూడలి రోడ్డుపై నడిచి వెళుతుండగా. . విజయవాడ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని రుయా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

ఆటో బోల్తాపడి బాలుడి దుర్మరణం

ఉదయ్‌కిరణ్ గౌడ్

కూడేరు (ఉరవకొండ), న్యూస్‌టుడే: ఆటో బోల్తాపడి బాలుడు మృతిచెందిన ఘటన కూడేరు మండలంలో చోటుచేసుకుంది. సీఐ రాజు తెలిపిన వివరాలిలా.. మండలంలోని జల్లిపల్లికి చెందిన రాజేశ్వరి- సాయినాథ్ గౌడ్ దంపతుల కుమారుడు ఉదయ్‌కిరణ్ గౌడ్(12) స్థానిక ఓ పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్నాడు. శనివారం ఇంటి ఎదుట నిలిపిఉన్న ఆటోలో ఎక్కి ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆటోకు ఉన్న తాళాలను తిప్పగా ఇంజిన్ స్టార్ట్ అవడంతో వాహనం ముందుకెళ్లి చిన్నారి మీదనే బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించగా మృతిచెందాడు. కుమారుడు మృతితో తల్లిదండ్రులు రోదించిన తీరు అందరినీ కలిచివేసింది. కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

నీటిలో మునిగి.. ఊపిరి ఆగి..

నితిన్

కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్..

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని పోలేపల్లి వద్ద బీటీపీ కుడి కాలువలోకి ట్రాక్టర్ దూసుకెళ్లి బోల్తాపడిన ఘటనలో ఓ విద్యార్థి నీటిలో మునిగి దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కపటలింగనపల్లికి చెందిన మహంతేష్ కుమారుడు నితిన్(15) రాయదుర్గం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శనివారం నితిన్ సమీప బంధువులకు చెందిన ట్రాక్టర్‌పై వెళ్లాడు. పోలేపల్లి చెరువు నుంచి పూడిక మట్టిని ట్రాకర్ ద్వారా గుండిగానిపల్లికి చెందిన ఓ రైతు పొలానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోలేపల్లి దగ్గర ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. నితిన్‌కు ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొట్నూరు వద్దనున్న రైల్వే వంతెనకు గుర్తుతెలియని యువకుడు(26) అనుమానాస్పద స్థితిలో ఉరికి వేలాడుతూ కనిపించాడు. శనివారం సాయంత్రం సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఘటన తమ పరిధికి రాదంటూ గ్రామీణ పోలీసులకు విషయం తెలిపారు. వారు రాత్రి ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. యువకుడి వివరాలు తెలియలేదని, అతడు ఆత్మహత్య చేసుకున్నాడా లేదా ఎవరైనా హత్య చేసి ఉరివేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రాష్ట్ర సరిహద్దులో ముమ్మర తనిఖీలు



డోనేకల్లు చెక్‌పోస్ట్ వద్ద వాహనాన్ని పరిశీలిస్తూ..

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం సమీపంలోని కర్ణాటక సరిహద్దు విడపనకల్లు, డోనేకల్లు చెక్‌పోస్ట్‌లను ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ శనివారం తనిఖీ చేశారు. ఏపీకి వచ్చే వాహనాలను సరిహద్దులోనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని అరికట్టాలని తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ముఖ్యంగా సంక్రాంతికి అక్రమ మద్యం, నాటుసారా రవాణా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉరవకొండ ఆబ్కారీ శాఖ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, చెక్‌పోస్ట్ అధికారులు శ్రీరాములు, వీరస్వామి పాల్గొన్నారు.

బావిలో పడి.. ప్రాణం పోయి

పెనుకొండ, న్యూస్‌టుడే: వంట చేసేందుకు వచ్చిన వ్యక్తి బావిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందిన ఘటన శనివారం పట్టణ శివారు గొర్రెల పెంపకం క్షేత్రం సమీప బృందావనంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. అనంతపురానికి చెందిన విజయేంద్రకుమార్(53) అనే వంటమనిషి బృందావనంలో వంట చేయడానికి శుక్రవారం పెనుకొండ వచ్చాడు. శనివారం ఉదయం స్నానం చేయడానికి బావిలో దిగి మునిగిపోయాడు. వంట చేయడానికి ఆలస్యమవుతోందని అతడి కోసం గాలించగా బావి ఒడ్డున దుస్తులు కనిపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు గంటలపాటు గాలించి మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య లక్ష్మీనరసమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

రాయదుర్గం

● రాయదుర్గం ● కళ్యాణదుర్గం ● ఉరవకొండ

అదనంగా సాగునీటి సరఫరా అభినందనీయం

ఉరవకొండ, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ, జీబీసీలకు ఈనెల 15 వరకు సాగునీటి సరఫరా కొనసాగేలా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా కృషి చేయడం అభినందనీయమని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బీడీ చిన్నమారయ్య పేర్కొన్నారు. శనివారం విడపనకల్లు మండలం పాల్తూరులో మిరప పంటలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బీడీ చిన్నమారయ్య

కార్యక్రమానికి హాజరైన మహిళలు

ప్రతిభావంతులకు ఆర్థిక తోడ్పాటు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు భవిష్యత్తులో గుర్తింపు, గౌరవం రావడానికి 'ఆదర్శ దివ్యాంగుల పరస్పర సహాయక సహకార పొదుపు-పరపతి సంఘం' ఎంతగానో తోడ్పాటును ఇస్తుందని ఆ సంఘం ఛైర్మన్ హరినారాయణ తెలిపారు. బళ్లారి రోడ్డులో దివ్యాంగుల సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన నూతన శాఖను ప్రారంభించిన సందర్భంగా ఆయనతోపాటు పలువురు మాట్లాడారు. ఆర్డీటీ డీబీడీ సెక్టార్ డైరెక్టర్ రఫీక్, సిబ్బంది, పలు మండలాల దివ్యాంగులు, ఆ సంఘం మహిళా లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ... విద్యార్థులకు సాంత్వన

■ వృత్తివిద్య కోర్సుల్లో ప్రవేశానికి తొలిమెట్టు

న్యూస్‌టుడే, కణేకల్లు, ఉరవకొండ, రాయదుర్గం పట్టణం, కళ్యాణదుర్గం: ఇంజినీరింగ్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు ఇచ్చే ఉచిత శిక్షణ పేద విద్యార్థులకు ఎంతో సాంత్వన చేకూరుస్తోంది. కార్పొరేట్ తరహాలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించే శిక్షణా తరగతులు వరంగా మారాయని విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో మార్కులు వెల్లడి

జిల్లావ్యాప్తంగా 30 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు 7 వేల మంది ఇంటర్మీడియేట్ చదువుతున్నారు. భవిష్యత్తులో వృత్తివిద్యా కోర్సుల్లో ప్రవేశం పొందేలా కళాశాలల్లో సిలబస్ బోధనతోపాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, బాటనీ, జువాలజీ సబ్జెక్టుల్లో ఎంసెట్, నీట్ పరీక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు రూ.వేలల్లో ఖర్చుచేసి ప్రైవేటు కేంద్రాలకు శిక్షణకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. 20 మార్కులకు వారాంతపు పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా శిక్షణ కొనసాగిస్తున్నారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తుండటంతో శిక్షణ తీరు, విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులతోపాటు అధికారులు అంచనా వేసే అవకాశం ఉంటుంది. శిక్షణతో రానున్న ఎంసెట్, నీట్ పరీక్షల్లో అర్హత మార్కులు సాధించగలమన్న ఆత్మస్థైర్యం విద్యార్థుల్లో పెంపొందుతోంది.

ఎంసెట్, నీట్ మాదిరి పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఎంతో ఉపయోగం



- పవన్ కల్యాణ్, బైపీసీ, కళ్యాణదుర్గం

అధ్యాపకులు నీట్ పరీక్షకు సంబంధించి ముఖ్యాంశాలు బోధిస్తుండటం ఎంతో ఉపయోగకరం. ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే శిక్షణ ఇవ్వడం శుభపరిణామం. ఉచితంగా పంపిణీ చేసిన మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతోంది.

మంచి నిర్ణయం



- సంధ్య, ఎంపీసీ, కళ్యాణదుర్గం

ఎంసెట్ పరీక్షకు కళాశాలల్లో అధ్యాపకులు ఇచ్చే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోంది. రోజువారి సిలబస్‌లో ఎంసెట్ ముఖ్యాంశాలు బోధించడంతోపాటు వారానికో సారి ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారాంతపు పరీక్షలతో మా సామర్థ్యాన్ని సమీక్షించుకుని ముందుకు సాగుతున్నాం.

ప్రమాదకరంగా పాత భవనాలు

రాయదుర్గం గ్రామీణం: రాయదుర్గం పట్టణం కణేకల్లు రోడ్డులోని పశువైద్యశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం, పశువైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదకరంగా మారాయి. 70 సంవత్సరాల కిందట నిర్మించిన ఈ పాత భవనాల్లోనే వైద్యాధికారులు, సిబ్బంది ప్రతినిత్యం విధులు నిర్వహించాల్సి వస్తోంది. పశువైద్యశాల భవనాల పైకప్పులు పెచ్చులూడటంతో, ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని.. భయాందోళనలతో విధులు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నూతన భవనం మంజూరు చేసి నిర్మించాలని వైద్యాధికారులు, రైతులు కోరుతున్నారు.

స్లాబ్ పెచ్చులూడిన పశువైద్యశాల భవనం

చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

శ్రీచౌడేశ్వరిదేవి, శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వర స్వామి

న్యూస్‌టుడే, రాయదుర్గం: పట్టణంలోని నేసేపేటలోని చౌడేశ్వరీదేవి వార్షికోత్సవం సందర్భంగా శనివారం పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ఒడి బియ్యం సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం చౌడేశ్వరీదేవిని బళ్లారి రోడ్డు మీదుగా శోభాయాత్ర నిర్వహిస్తారు. ● ధనుర్మాసం పురస్కరించుకొని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామిని అలంకరించారు.

ఒడి బియ్యం పోస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో పల్లకీసేవ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేకువజాము నుంచే స్వామి మూలవిగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఈవో తిరుమలరెడ్డి తెలిపారు.

చల్లగా చూడమ్మా..

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మల్లిపల్లి గ్రామంలో శనివారం అమ్మవారి జాతర వైభవంగా సాగింది. తొగటవీర క్షత్రియులు, మల్లిపల్లి పరిసర గ్రామాల ప్రజలకు ఆరాధ్య దైవంగా, ఇంటి ఇలవేల్పుగా చౌడేశ్వరిదేవతను కొలుస్తారు. చౌడమ్మ చల్లగా చూడమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు. జాతరలో ఎక్కడ చూసినా ఆటవస్తువులు, గాజుల అంగళ్లు, చెరకు, తినుబండారాల దుకాణాల వద్ద చిన్నా, పెద్ద, పిల్లలు, మహిళలు బారులు తీరి వస్తువులు కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. పలువురు జూదంలో పాల్గొని డబ్బును, విలువైన వస్తువులను పోగొట్టుకున్నారు.

చౌడేశ్వరదేవి

జ్యోతుల ప్రదర్శనలో భక్తులు

శ్రీవారిని దర్శించుకున్న జనసేన ఇన్‌ఛార్జి

ఉరవకొండ: తిరుమలలో వెంకటేశ్వరస్వామిని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్ శనివారం దర్శించుకున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలని దేవుణ్ని కోరుకున్నట్లు వివరించారు.

మద్దతు ధరతో కొనుగోళ్లు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మద్దతు ధరతో కందులు కొనుగోలు చేస్తోందని మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. శనివారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గోదాముల, ఫ్లాట్‌ఫాం, సదుపాయాలు కల్పించామని యార్డు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో యార్డ్ వైస్ ఛైర్మన్ రాజశేఖర్, ఏడీవీ ఉల్లప్ప, కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్, ఛైర్‌పర్సన్ గౌతమి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్ నాయకులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీదేవి

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. డీవైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ యువతరం మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాపోయారు.

పూర్వ విద్యార్థుల కలయిక

కూడేరు(ఉరవకొండ): కూడేరు జడ్పీ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం కలుసుకున్నారు. వారికి బోధించిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలిపి సన్మానించారు. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. సహపంక్తి భోజనాలు చేసి, ఆనందాన్ని పంచుకున్నారు.

అప్పటి ఉపాధ్యాయులతో విద్యార్థుల బృందం

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: హిర్దేహాళ్ సమీపంలో శుక్రవారం బళ్లారి- రాయదుర్గం ప్రధాన దారిలో బళ్లారి నుంచి వస్తున్న లారీ అకస్మాత్తుగా కుడివైపునకు తిప్పడంతో వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులోని ఇరువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శనివారం కారు యజమాని మారేనోక ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి వివరించారు.

ఆంజనేయుడికి అలంకరణ

డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మురడి ఆలయంలో గ్రామపెద్దలు పెద్దయిది రామప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, మాజీ ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పవన్‌స్వామి, గ్రామస్థులతో కలిసి శ్రీఆంజనేయస్వామి పూజలు చేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోర్‌వెల్ తిమ్మారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ● బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, పవన్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, అన్నదాన కమిటీ ఛైర్మన్ తిప్పేస్వామి, సభ్యులు చంద్రప్ప పాల్గొన్నారు.

మురడి, నేమకల్లు ఆంజనేయస్వాములు

రోడ్డు పక్కనే వ్యర్థాలు... ప్రమాదాలకు నెలవులు

ఉరవకొండ పట్టణ శివారు బళ్లారి జాతీయ రహదారి అంచున భారీగా చెత్తాచెదారం పేరుకుపోయింది. వీటిలో కోళ్ల వ్యర్థాలతోపాటు తినుబండారాలు ఉండటంతో వీటిని తినడానికి వచ్చే పశువులు, శునకాల వల్ల రోడ్డుపై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా కాలంగా ఈ సమస్య నెలకొన్నా పంచాయతీ అధికారులు అక్కడ వ్యర్థాలు వేయకుండా చూడటంతోపాటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా వారు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ఉరవకొండ**

మురుగు కాలువ కాదు.. సిమెంటు దారి!

కంబదూరు మండల పరిధిలోని మేకటూరు ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో నిత్యం మురుగు పారుతోంది. పిల్లలు, గ్రామస్థులు మురుగు నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణ సమయంలో సైడ్ కాల్వలు నిర్మించకపోవడంతో ఇలాంటి దుస్థితి నెలకొంది. ఇప్పుడు కాల్వలు నిర్మించాలంటే రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన సిమెంట్ రోడ్డును ధ్వంసం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కంబదూరు**

ట్యాంకు నీరు.. నిత్యం కాలువ పాలు

విడపనకల్లు మండలం పాల్తూరులో ట్యాంకు నీరు మురుగుపాలవుతోంది. హావళిగి వెళ్లే రహదారి పక్కన ఉన్న ట్యాంకుకు బిరడా లేకపోవడంతో మోటార్ ఆన్ చేసినప్పుడల్లా నీరు వృథాగా పోతుంది. నిత్యం ట్యాంకు నుంచి గంటల తరబడి నీరు వృథాగా మురుగు కాలువల్లో కలుస్తోంది. అయినా దీని నివారణకు అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, విడపనకల్లు**

ఒకచోట వెలుగు... మరోచోట అంధకారం

అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉరవకొండ జాతీయ రహదారి మధ్యలోని బటర్‌ఫ్లై విద్యుత్తు దీపాలు సరిగా వెలగడం లేదు. ఈ దారిలో రాములమ్మ ఆలయం నుంచి వ్యవసాయ తనిఖీ కేంద్రం వరకు సుమారు 1.5 కిలో మీటర్ల మేర దీపాలున్నాయి. వీటిలో మెజార్టీ దీపాలు మరమ్మతుకు గురవడంతో కొన్ని నెలలుగా అంధకారం నెలకొంది. ఈ దారికి ఇరువైపుల ఉన్న కాలనీవాసులు రాత్రి పొద్దుపోయే వరకు రాకపోకలు సాగిస్తుంటారు. దీపాలకు సకాలంలో మరమ్మతులు చేయించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, ఉరవకొండ**

ఆస్పత్రి వద్ద.. పొంచి ఉన్న ప్రమాదం

కళ్యాణదుర్గం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే ముఖద్వారం వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఇనుప చువ్వ బయటకు తేలడంతో దారి అధ్వానంగా మారింది. కనీసం ద్విచక్రవాహనదారులు ముందుకు వెళ్లలేని విధంగా మారింది. అంబులెన్స్‌లు, ఆటోలు, ఇతర వాహనాలు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుసార్లు వాహనాల కింది భాగాలు ఇక్కడి రోడ్డుకు తగిలిన సందర్భాలున్నాయి. రోగులతోపాటు ఇతరులు ఇక్కడ ప్రమాదాలతో గాయపడిన సందర్భాలున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే ముఖద్వారం వద్ద రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం**

గురుస్వామి వెంకటేశులు మృతి

కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం, గుంతకల్లు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అయ్యప్ప గురుస్వామి వెంకటేశులు(72) శనివారం మృతిచెందారు. అగ్నిమాపక శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన తరువాత ఆయన పూర్తి సమయాన్ని అయ్యప్ప సేవకు అంకితం చేశారు. విద్యానగర్‌లో అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన 42వ సంవత్సరం మాలలో ఉండగానే మృతిచెందారు. ఎమ్మెల్యే అమిలినేని, ఆలయ కమిటీ సభ్యులు న్యాయవాది వెంకటేశులు, దేవదాసు, రాజగోపాల్, ప్రసాద్, గోవింద్, నారాయణ నివాళి అర్పించారు. ● కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు వన్నారెడ్డి మృతిచెందగా.. ఎమ్మెల్యే సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి, తెదేపా సీనియర్ నాయకులు నివాళి అర్పించారు.

ఎమ్మెల్యేల నివాళి...: గుంతకల్లు పట్టణానికి చెందిన భారత్ సేవక్ సమాజ్ జోనల్ అధ్యక్షుడు తలారి రామలింగ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతికి గుంతకల్లు, రాయదుర్గం ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, కాలవ శ్రీనివాసులు శనివారం నివాళులర్పించారు.

సంప్రదాయంగా పండగ చేసుకోండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: అందరూ సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సరస్వతి విద్యామందిరం హెచ్ఎం కరణం తిరుమలరావు కోరారు. శనివారం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

కూడేరు(ఉరవకొండ): కూడేరులోని సంగమేశ్వర పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీ ఆకట్టుకుంది. పాఠశాలలకు సెలవుల ఇచ్చిన నేపథ్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం ఉత్తమ ముగ్గులకు అవార్డులు అందించింది.

కళ్యాణదుర్గంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



కూడేరులో...

చెత్తకుప్పకు నిప్పు... తప్పిన ప్రమాదం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్‌లో గుర్తుతెలియని ఆకతాయిలు చెత్తకుప్పకు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే ఉన్న లక్ష్మణ్‌కు చెందిన కొయ్యబంకు కాలిపోయింది. తదుపరి దాని పక్కనే ఉన్న హరీష్ సెలూన్ షాపునకు కూడా మంటలు వ్యాపించాయి. కుర్చీలు మంటలకు ఆహుతి కావడంతో సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని కాలవ భరత్ సూచించారు. శనివారం తాళ్లకెరలో 'వీరభద్రస్వామి క్రికెట్ పోటీలు' ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యువకులు క్రీడలపై ఆసక్తి చూపటం సంతోషకరమన్నారు. ఆటగాళ్లకు క్రికెట్ కిట్, జాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలవ సన్నన్న, సర్పంచ్ నాగరాజు, కేపీకుంట రాము, శ్రీరాములు, రామప్ప తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న తెదేపా యువ నేత కాలవ భరత్, మండల కన్వీనర్ సన్నన్న తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాలు.. అవస్థల నిలయాలు

● ప్రహరీ లేక చిన్నారులకు ప్రమాదాలు

న్యూస్‌టుడే, ఉరవకొండ, కళ్యాణదుర్గం: అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తగిన రక్షణ చర్యలు లేకపోవడంతో చిన్నారులతోపాటు కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉరవకొండ పట్టణంలో మొత్తం 30 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిలో 16 కేంద్రాలు సొంత భవనాల్లో నడుస్తుండగా, మరో 14 కేంద్రాలకు సొంత భవనాలు లేవు. వీటి పరిధిలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు 487 మంది ఉండగా, 0-3 సంవత్సరాల లోపు చిన్నారులు 1148 మంది, గర్భిణులు 172 మంది, బాలింతలు 183 మంది ఉన్నారు. ఒకటి రెండు కేంద్రాలకు మినహా మిగతా వాటికి ప్రహరీలు లేవు.

ఉరవకొండ మల్లేశ్వర ఆలయం వద్ద రోడ్డు పక్కనే అంగన్‌వాడీ కేంద్రం

చాలాచోట్ల కేంద్రాలు ఇలాగే...

డివిజన్‌లోని ఎక్కువ కేంద్రాలు కాలనీల్లో దారులను ఆనుకుని ఉన్నాయి. చిన్నారులు బయటికి రావాలంటే దారుల మీదే అడుగు పెట్టాల్సి వస్తోంది. ఈ సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. కనీసం చిన్నారులు కాసేపు ప్రశాంతంగా ఆడుకోవడానికి అవకాశం లేదు. లబ్ధిదారులు సైతం కేంద్రాల్లో వేచి ఉండాలన్నా కష్టంగా ఉంటోంది. ప్రహరీ ఉంటే రక్షణతోపాటు శుభ్రతకు మార్గం ఏర్పడటంతోపాటు ఆవరణలో ఆకుకూరలు లాంటివి సాగు చేయడానికి వీలుంటుంది.

పట్టించుకోని అధికార యంత్రాంగం

అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ ప్రహరీలు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను శిశుసంక్షేమ ఉన్నత అధికార యంత్రాగం నిత్యం చూస్తోంది. కాని వారు వాటి నిర్మాణ దిశగా చర్యలు చేపట్టింది లేదు. కనీసం ఈ దిశగా ప్రతిపాదనలు పెట్టిన దాఖలాలు లేవు. చిన్నారుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్రాలకు ప్రహరీలను నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై సీడీపీవో శ్రీదేవి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఏఏ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీలు అవసరమో ఇప్పటికే గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. నిధులు మంజూరు కాగానే వాటి నిర్మాణాల దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.

వేరుసెనగ పంట పరిశీలన

కుందుర్పి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుసెనగ పంట పొలాలను.. మండల వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ శనివారం పరిశీలించారు. కొత్తరకం చీడపీడలు, ఆకుమచ్చ తెగులు, అగ్గిచిడులు తదితర రోగాలు వ్యాపించడాన్ని గుర్తించి నివారణకు సూచనలు చేశారు.

మద్యం అమ్మకాలపై నిఘా

ఉరవకొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి వేళ అక్రమ మద్యం అమ్మకాలకు అవకాశం లేకుండా నిఘా పెడుతున్నట్లు ఆబ్కారీ శాఖ ఉప కమిషనర్ నాగమద్దయ్య, జిల్లా అధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ ఆబ్కారీ స్టేషన్‌ను తనిఖీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉరవకొండ అబ్కారీ ఇన్స్‌పెక్టర్ రవిచంద్ర, సరిహద్దు మొబైల్ పార్టీ ఇన్స్‌పెక్టర్ హసీనాబాను పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలం కురాకులతోటకు చెందిన హనుమంతరాయుడు(48) నాలుగు రోజుల కిందట విడపనకల్ మండలం కొత్తకోటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ వివరించారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

దుకాణంలో చోరీ

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టణంలోని బళ్లారి బైపాస్‌లోని గాంధీ విగ్రహం ఎదురుగా నివాసం ఉంటున్న ఓబుళమ్మ ఇంటి ఎదుట ఏర్పాటు చేసుకున్న దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సిగరెట్ ప్యాకెట్లు, నూనె డబ్బాలు, తినుబండారాలు మొత్తంగా రూ.22 వేలు విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని బాధితురాలు పోలీసుల ఫిర్యాదు చేశారు.

వాహనాల తనిఖీ

డి.హీరేహాళ్: జాతీయ రోడ్డులో జాజరకల్లు టోల్ ప్లాజా వద్ద ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహనాల పత్రాలు తనిఖీ చేసి పలువురికి జరిమానా విధించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కెంచానపల్లిలో పాత కక్షలతో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో వన్నూరుస్వామి అనే వ్యక్తి తీవ్రంగా గాడపడ్డాడు. గతంలో కూడా ఈ రెండు వర్గాల మధ్య పోలీసు కేసులు ఉన్నాయి. క్షతగాత్రుడిని రాయదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణే ప్రధాన లక్ష్యం

వజ్రకరూరు: పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా యువతరం శ్రమించాలని 'డాక్టర్స్' అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సందీప్‌కుమార్‌నాయక్ పేర్కొన్నారు. రూపానాయక్‌తండాలో శనివారం బంజార సంఘం జాతీయ నేత కేశవనాయక్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం డాక్టర్ తండ్రి జ్ఞాపకార్థం పేదలకు స్టీల్ సామన్లు పంపిణీ చేశారు. తదుపరి మొక్కలు నాటారు. మాజీ ఎంపీ టీసీ తులసీనాయక్, బంజారాఫౌండేషన్ అధ్యక్షుడు కమల్‌సింగ్‌రాథోడ్, దాసునాయక్, సుబ్రహ్మణ్యం, బానునాయక్, నరసన్ననాయక్ పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న సందీప్‌కుమార్ నాయక్

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

ఆగిపోయిన అతిథిగృహ మరమ్మతులు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మరమ్మతు పనులు పడకేశాయి. ప్రభుత్వం రెండేళ్ల కిందట రూ.49లక్షలతో మరమ్మతు పనులను మంజూరు చేసింది. పనులను దక్కించుకున్న గుత్తేదారు కొంత పనిచేసి చేతులు దులిపేసుకున్నారు. దీంతో వీవీఐపీలు వసతికోసం అవస్థలు పడుతున్నారు. గుత్తి పట్టణంలో రెండు జాతీయ రహదారులతోపాటు ఒక రాష్ట్రహదారి ఉంది. నిత్యం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్తుంటారు. పనులను గుత్తేదారు ఏడాది నుంచి వదిలేశారు. ఇక్కడ ప్రత్యామ్నాయంగా అతిథి గృహాలు లేవు. ఎన్టీపీసీ అతిథిగృహం దూరంగా ఉండటంతో అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఈవిషయమై ఆర్‌అండ్‌బీ ఏఈఈ హనీఫ్‌వలీని వివరణ కోరగా కొత్తగా పనులకు త్వరలో టెండర్లు నిర్వహించి కొత్తవారితో పనులు చేయిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్ పోటీలకు నిఖిత

ప్రతినిధుల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న విద్యార్థిని

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు మండలం దోనె ముడికి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.జి.నిఖిత రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికైంది. అనంతపురంలోని జేఎన్‌టీయూలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో 9వ తేదీన కెరియర్ యాక్టివిటీ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ నిర్వహించారు. బాలిక తయారు చేసిన 'మై కెరియర్- మై ఫ్యూచర్' నమూనా చిత్రాలు ప్రదర్శన నిర్వహించి 3వ బహుమతిని అందుకుని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. శనివారం ఎంఈవోలు-1, 2, గైడ్ టీచర్లు విద్యార్థిని అభినందించారు.

మేమున్నాం...మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లు తిలక్‌నగర్‌లో 13వ సచివాలయం దగ్గర రహదారిలో అడ్డంగా గుంతలు ఏర్పడ్డాయి - **ఎర్రిస్వామి, వాహన చోదకుడు**
సమాధానం: పరిశీలించి, మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం - **హరికృష్ణ, ఏఈ**
– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: గార్లదిన్నెలోని ద్వారకొట్ల సర్కిల్ వద్ద రహదారిలో వాహనాలు నిలిపివేయడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు - **గ్రామస్థులు, గార్లదిన్నె**
సమాధానం: సమస్యలను పరిశీలించి వాహనాలు నిలపకుండా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం - **కౌలుట్లయ్య, సీఐ**
– న్యూస్‌టుడే, గార్లదిన్నె

కాలనీ సమస్యలు.. తప్పని అవస్థలు

మున్సిపల్ పాఠశాలలో ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని హంపయ్య కాలనీలో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో నిర్మించిన సిమెంటు రోడ్లు కొన్ని పాడైపోయాయి. దీంతో కాలనీ ప్రజలకు వర్షంపడ్డ సందర్భాల్లో ఇక్కట్లు తప్పడం లేదు. పార్కులో మొక్కలు నాటలేదు. మున్సిపల్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం ఆగిపోయింది.

ఏఏ సమస్యలంటే..

హంపయ్య కాలనీ సమాచారం
★ పురపాలిక : గుంతకల్లు
★ గృహాలు : 1500
★ జనాభా : 5000

★ కాలనీలో ఉన్న వివేకానందస్వామి మున్సిపల్ పాఠశాలలో విద్యార్థుల కోసం అధికారులు సంవత్సరం కిందట చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తిచేయకుండా అర్ధాంతరంగా వదిలేశారు. పలితంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీగోడ కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఫలితంగా విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది.

★ నీరు సరఫరా చేసే బోరు పాడైంది. దీనికి అధికారులు మరమ్మతులు చేయడం లేదు. ఇక చిన్న నీటి పథకానికి చెందిన ప్రదేశం ఎత్తుపల్లాలు ఉండడంతో మహిళలు నీటిని తెచ్చుకునేందుకు అవస్థలు పడుతున్నారు. కొన్ని సిమెంటు రోడ్లు పగుళ్లు బారాయి. నిర్మించిన కొంతకాలానికే అవి శిథిలవుతున్నాయి.

★ అమృత్ పథకం కింద ఇక్కడ పార్కును ఏర్పాటు చేశారు. కానీ మొక్కలు నాటలేదు. ఇందుకు కేటాయించిన రూ. 9 లక్షలు వినియోగించి నాటాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పార్కులో కూర్చోవడానికి నీడలేదు. బెంచీలు కూడా సరిపడా ఏర్పాటు చేయలేదు. మురుగు కాలువల్లో పూడిక పేరుకుంది. ఫలితంగా దుర్గంధం వ్యాపిస్తోంది. శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చెడిపోయి మూలనపడ్డ చేతిపంపు

చర్యలు తీసుకుంటాం
- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

పాఠశాలలో ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలించి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం. నిరుపయోగంగా ఉన్న బోరుకు మరమ్మతులు చేయిస్తాం. పార్కులో మొక్కలు నాటిస్తాం.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులను అందజేసిన ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో శనివారం కన్యకా పరమేశ్వరి ఆలయ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ముగ్గులు వేసి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. దివ్యభారతి ప్రథమ స్థానం, కీర్తన ద్వితీయ స్థానం, ఉష, వైష్ణవి తృతీయ స్థానాలు సాధించడంతో యువజన సంఘం సభ్యులు వీరమణికంఠ, షణ్ముఖ, కార్తీక్ వారికి బహుమతులను అందజేశారు.

విద్యార్థుల సందడి..

యాడికి: యాడికిలోని పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు ప్రభుత్వం పండగ సెలవులు ఇవ్వడంతో పలు పాఠశాలల్లో శనివారం విద్యార్థులు ముందస్తు సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల పూజలు, హరిదాసులు, డుడు బసవన్న, పిట్టలదొర వేషధారణ, రంగవల్లులు, ఆటపాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో గెలుపొందిన వారికి అధికారులు, ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. పలు ఉన్నాతాధికారులు, పోలీసులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల నివాళి

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన భారత్ సేవక్ సమాజ్ జోనల్ అధ్యక్షుడు తలారి రామలింగ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతికి గుంతకల్లు, రాయదుర్గం ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, కాలవ శ్రీనివాసులు శనివారం నివాళులర్పించారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్రగౌడ్ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ భారత్ సేవక్ సమాజ్ జోనల్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సమాజ్ ఆస్తులను కాపాడటానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.

పరిహారం చెల్లించండి

యల్లనూరు, న్యూస్‌టుడే: యల్లనూరు మండలం పరిధిలోని కోడుమూర్తి గ్రామంలోని సాగునీటి ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకి పరిహారం అందించాలని గ్రామ తెదేపా నాయకులు అమరావతిలో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కోరారు. పదేళ్ల క్రితం 45 మంది రైతులు గడ్డంవారిపల్లి చెరువు లిఫ్ట్ ఇరిగేషన్-3 కింద 109 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చామని, అప్పటి నుంచి రైతులకి పరిహారం అందలేదన్నారు. ఇప్పటికైనా రైతులకి న్యాయం చేయాలని వారు తెలియజేశారు. మంత్రి స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని వెల్లడించారు. నాయకులు మోహన్‌నాయుడు, వెంకటరాముడు, ఓబయ్య, రంగపతిచౌదరి, వినోద్‌నాయుడు, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవాలు విజయవంతం చేయండి

యాడికి సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఈనెల 18న ఖమ్మంలో జరిగే సీపీఐ వంద సంవత్సరాల వేడుకల మహాసభలకు అందరూ తరలిరావాలని నియోజకవర్గం ఇన్‌ఛార్జి గోవిందు, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి కోరారు. శనివారం సీపీఐ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, కౌన్సిల్ సభ్యులు మహేశ్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్ హాజరయ్యారు.

పెద్దవడుగూరు: తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించనున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా సమితి సభ్యుడు సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం సీపీఐ జీపుజాత పెద్దవడుగూరుకు చేరిన సందర్భంగా మాట్లాడారు. సీపీఐ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు కుళ్లాయప్ప, ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణ, కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

యాడికి: ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవార్షికోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి జూటూరు రఫీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాడికిలో నిర్వహించిన జీపుజాతలో మాట్లాడుతూ ప్రజలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

దేవరను ప్రశాంతంగా జరుపుకోవాలి

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలంలోని తేరన్నపల్లి గ్రామంలో ఆదివారం జరిగే పెద్దమ్మతల్లి దేవరను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. శనివారం ఆయన గ్రామంలో పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. ఎలాంటి గొడవలకు పోకుండా అందరూ కలిసి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఇటు తాడిపత్రి అటు రావి వెంకటాంపల్లి గ్రామాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఇందులో గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లు ఆర్టీసీ ప్రాంగణంలో రద్దీ ఇలా..

బస్టాండులో ప్రయాణికుల రద్దీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ఆర్టీసీ బస్టాండు శనివారం ప్రయాణికులతో కిక్కిరిసింది. సంక్రాంతి సెలవులు రావడంతో పిల్లలు, తల్లిదండ్రులు స్వగ్రామాలకు, బంధువుల ఊళ్లకు వెళ్లేవారితో బస్టాండు రద్దీగా మారింది. గుత్తి, ఉరవకొండ, ఆదోని, పత్తికొండ వైపు వెళ్లే బస్సులు కోసం నిరీక్షించారు. బస్సులో సీట్లు పట్టుకోవడానికి ప్రయాణికులు ఎగబడ్డారు. ఆర్టీసీ అధికారులు కూడా అన్ని రూట్లలో బస్సులను నడుపుతున్నారు.

29 నుంచి అరె కటిక కులదేవతల జాతర

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నాయకులు

ఉమానగర్, న్యూస్‌టుడే: గుత్తి పట్టణంలో వెలసిన అరె కటిక కులదేవతలైన సునామ జకినీమాత, మల్యాకమ జకినీ మాత అమ్మవార్ల జాతర ఈ నెల 29, 30 తేదీల్లో జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరకు సంబంధించిన కరపత్రాలు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, హనుమంత్‌కారి, సురేష్‌బాబు, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

రోడ్డుపై చెత్తను తొలగిస్తున్న విద్యార్థులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లో శనివారం విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాలనీలలో ఉన్న చెత్తను శుభ్రం చేసి మున్సిపల్ వాహనాలకు అందించారు. అలాగే కాలనీవాసులు ఇళ్లల్లోని వ్యర్థాలను బయట పడేయకుండా వాహనాలకు అందించాలని తెలిపారు. అలాగే కాలనీలోని పలు వీధుల్లో 60 మొక్కలను నాటి స్థానికంగా ఉన్న కుటుంబాలకు వాటి సంరక్షణ బాధ్యత అప్పగించారు.

ఉద్యానం ఎదుట వ్యర్థాలు

ఎన్టీఆర్ ఉద్యానం ఎదుట చెత్తచెదారం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం చెరువుకట్టపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ఉద్యానం ఎదుట గుర్తు తెలియని వ్యక్తులు చెత్తదిబ్బలు వేయడంతో ప్రజలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 8ఏళ్ల కిందట అనంతపురం పట్టణం ఆనుకుని చిక్కవడియార్ చెరువుకట్టపై 7ఎకరాల విస్తీర్ణంలో ఎన్టీఆర్ ఉద్యానాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు ఉదయం, సాయంత్రం పార్కులో సేద తీరుతుంటారు. నగరంలోని చెత్తను, భవన నిర్మాణ వ్యర్థాలను ట్రాక్టర్లలో తీసుకువచ్చి ఉద్యానం గేటు ఎదుటే వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని శుభ్రం చేయించి, అక్కడ చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల ప్రజలు కోరుతున్నారు.

గడువులోగా లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవాలి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలో అనుమతులులేని లేఅవుట్లు గడువులోగా క్రమబద్ధీకరించుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు బీపీఎస్‌కు 21 దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్‌కు 13 లేఅవుట్లు వచ్చాయన్నారు. బీపీఎస్‌కు మార్చి 11వరకు, ఎల్ఆర్ఎస్‌కు ఈనెల 23వరకు గడువు ఉందన్నారు. ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్ కింద రూ.20లక్షల రుసుము వచ్చిందని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని బీఎస్ఎస్ కాలనీ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(50) శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాత గుత్తిరోడ్డులోని బీఎస్ఎస్ కాలనీ క్రాస్ వద్ద ఓ వ్యకి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ మనోహర్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. తలకు గాయాలు అయ్యాయని తెలిపారు. మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. శవపరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

మత్తు పదార్థాల రహిత సమాజం నిర్మిద్దాం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ఆర్టీసీ బస్టాండులో శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ కొందరు యువత మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తుపదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

రైల్వే జంబోరీలో పాల్గొననున్న వాలంటీర్లు

గుంతకల్లు : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అఖిలభారత రైల్వే జంబోరీ పోటీలు కోల్‌కతాలో ఈ నెల 17 నుంచి 21 వరకు జరగనున్నాయి. ఈ పోటీల్లో రైల్వే ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాలకు చెందిన వాలంటీర్లు పాల్గొననున్నారు. దేశంలోని 17 జోన్లకు చెందిన వాలంటీర్లు పాల్గొననున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వాలంటీర్లకు ప్రధానాచార్యుడు మధుసూదన్, శిక్షకుడు హనుమేశ్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

పైకప్పు ఎక్కడ?

గార్లదిన్నెలోని 44వ జాతీయ రహదారి ప్రయాణికులు, వాహనదారులు వేచి ఉండటానికి నిర్మించిన ప్రాంగణాలు పైకప్పు లేకపోవడంతో దిష్టి బొమ్మల్లా దర్శనం ఇస్తున్నాయి. వర్ష, ఎండాకాలాల్లో వెళ్లాలంటే అవస్థలు పడాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని, స్థానికుల, ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గార్లదిన్నె

పైపులైన్ లీకేజీ అరికట్టండి

పామిడి పట్టణంలో వై-జంక్షన్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద సత్యసాయి పైపులైన్ లీకేజీతో నీరు రోడ్డుపై చేరడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. నిత్యం వాహనాల రాకపోకలతో గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి, లీకేజీని అరికట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పామిడి

మురుగు.. రహదారిపై పరుగు

గార్లదిన్నె మండల పరిధిలోని పెనకచెర్ల కొత్తపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై మురుగు నిత్యం ప్రవహిస్తోంది. మురుగు కాలువ లేకపోవడంతో గ్రామంలో ఉన్న మురుగు రోడ్డుపై పారుతోంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. దోమల ఉద్ధృతి ఎక్కువ అవ్వడంతో అనారోగ్య పాలవుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ప్రయాణికుల కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

యాడికిలో మొదలైన ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులు

వేగంగా అభివృద్ధి పనులు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలంలో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వివిధ పథకాల కింద రూ.7.34 కోట్ల నిధులు మంజూరు చేసింది. జీ రామ్‌జీ (ఉపాధి హామీ పథకం) కింద రూ.1.8కోట్లతో యాడికిలోని పలు కాలనీలు, పెద్దపేట తదితర చోట్ల సిమెంటు రహదారులు, కల్వర్టు వేస్తున్నారు. వీటిలో కొన్ని పూర్తికాగ మరికొన్ని ప్రారంభం కానున్నాయి. 2025-26 సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.45కోట్లతో నాలుగు ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపట్టారు. యాడికిలో మూడు, నిట్టూరులో ఒకటి ఉపకేంద్రాల పనులు మొదలయ్యాయి. ఒక్కోదానికి రూ.36 లక్షలు వెచ్చిస్తున్నారు. అలాగే రాష్ట్రీయ గ్రామీణ సమృద్ధి యోజన అభియాన్ పథకం కింద మంజూరైన రూ.4.10కోట్లతో తూట్రాళ్లపల్లి, పి.వెంగన్నపల్లి, చిక్కేపల్లిలో గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

మార్చిలోగా పనులు పూర్తి చేస్తాం
-వరప్రసాద్, మండల ఇంజినీరు

ఈ ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాం. ప్రజల మౌలిక వసతుల కల్పనలో భాగంగా ముందుగా సీసీ రోడ్లు చేపట్టామన్నారు. అనంతరం యాడికి, రాయల చెరువులో మురుగు కాలువల నిర్మాణం పనులు మొదలు పెడతామన్నారు.

మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణ పనులు ప్రారంభం

మురుగునీటిని శుద్ధిచేసే ప్లాంటు కోసం నిర్మిస్తున్న సంప్

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఏడేళ్ల పాటు అనేక అవరోధాలను ఎదుర్కొన్న అనంతరం పట్టణంలో మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. పట్టణంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డు సమీపంలో అమృత్ పథకం కింద రూ. 23 కోట్లతో ప్లాంటు నిర్మాణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం పెద్ద సంపు, కార్యాలయ భవన నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఏడాదిలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంబంధిత ఇంజినీర్లు తెలిపారు. ప్లాంటు నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు మురుగునీటి సమస్య తీరుతుందని పేర్కొన్నారు.

చెరువులకు నీరు విడుదల చేయాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఈ నెల 15వ తేదీలోపు శింగనమల నియోజకవర్గంలో చెరువులకు హెచ్చెల్సీ సాగునీరు విడుదల చేయకుంటే వైకాపా పార్టీ తరపున 16నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేయడానికి సిద్ధమవుతున్నామని వైకాపా మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెలలు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం చెరువులకు నీరు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. వెంటనే చెరువులకు నీరు విడుదల చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు వైకాపా మండల కన్వీనర్లు ప్రసాద్, ఖాదర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ వైద్యశాల ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, శ్రీధర్‌బాబు తెలిపారు. శనివారం బుక్కరాయసముద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో చర్చించి ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఉదయం 9నుంచి 3 గంటల వరకూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు లక్ష్మీనారాయణ, అశోక్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయండి

శింగనమల, న్యూస్‌టుడే: మండల కేంద్రం సమీపంలోని అనంతపురం- అమరావతి రోడ్డుపై బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శింగనమల, తాడిపత్రి మధ్య నిత్యం అనేకమంది రాకపోకలు సాగిస్తుంటారు. షెల్టర్‌లేక దివ్యాంగులు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన ఉన్న డివైడర్ల మీద కూర్చుంటున్నారు. దీంతో అనుకోని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. షెల్టర్ లేని కారణంగా కొన్నిసార్లు బస్సులు నిలపడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డివైడర్ల మీద కూర్చున్న ప్రయాణికులు

అసంపూర్తి విభాగినులు.. ఆదమరిస్తే ప్రమాదాలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి, గుత్తిఆర్.ఎస్.లలో ప్రధాన రహదారుల్లో అసంపూర్తిగా విభాగినిలు ఉండటంతో ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ఆర్‌అండ్‌బీ, పురపాలిక అధికారులు వీటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. పదేళ్ల కిందట గుత్తిలోని అనంతపురం, కర్నూలు రోడ్లలో విభాగినిలు లేవు. పాత హైవేలో విభాగినులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయని కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పత్తికొండ రోడ్డులో గుత్తి నుంచి గుత్తిఆర్.ఎస్. వరకు వీటిని నిర్మించగా అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. అలాగే తాడిపత్రి రోడ్డులో పూర్తిగా విభాగినిలు, వేగ నియంత్రికలు లేకపోవడంతో ఏర్పాటు చేయాలని స్థానికులు పలుమార్లు ఆందోళన చేసిన పట్టించుకునే నాథుడే లేరు. నిత్యం రాకపోకలు సాగించే ఈ రోడ్డులో విభాగినులను ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలను ఈ విషయమై పురపాలిక కమిషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ అధికారులు విభాగినిలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనిపై ఉన్నాతాధికారులతో మాట్లాడి, నిధులను మంజూరు చేసిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

గుత్తిఆర్.ఎస్.లో అసంపూర్తిగా ఉన్న విభాగిని

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

ముగిసిన చిరుధాన్యాల మేళా

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల వినియోగం, మార్కెటింగ్‌పై రెండు రోజుల పాటు జరిగిన చిరుధాన్యాల మేళా శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి స్వచ్ఛ కార్యదర్శి వ్యవసాయ శాఖ సతీష్‌కుమార్, ధరణి సీఈవో రమేష్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిరుధాన్యాల ప్రాసెసింగ్ గ్రామస్థాయిలో వికేంద్రీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఏఎఫ్ డైరెక్టర్ వైవీ మల్లారెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాల ఉత్పత్తులను రైతు సంఘాలకు విక్రయించడం, ముడిసరుకును కొనుగోలు చేయడం వల్ల కొందరు లాభాలు ఆర్జిస్తున్నారని తెలిపారు. టింబక్టు కలెక్టివ్ సహ వ్యవస్థాపకురాలు మేరీ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటించే విధంగా రైతులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

నగరంలో నేడు

కమలానగర్, న్యూస్‌టుడే : ● నేడు నగరంలోని లలితకళా పరిషత్‌లో రాష్ట్రస్థాయి పద్య ఓజస్సు జయంతి ఉత్సవాలు... పాల్గొననున్న మంత్రి సవిత.

● నగరంలో ఉన్న మాంసపు దుకాణాలను పరిశీలించనున్న రాష్ట్ర మాంసాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌతమి : అఖండ-2, నిలిమ : అవతార్ ఫైర్ అండ్ యాష్, గౌరి, గాయత్రి, త్రివేణి, తేజస్విని, తరంగిణి, ఎస్వీ సినిమా, శాంతి, సుధ : రాజా సాబ్, గౌరి, శాంతి, సుధ, త్రివేణి, ఎస్వీ సినిమా, నిలిమ : రాత్రి 9.45కి మన శంకర వరప్రసాద్

14న గోదాదేవి కల్యాణం

అనంత సాంస్కృతికం: అశోక్‌నగర్ సత్యదేవాలయంలో ఈనెల 14న బుధవారం గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి ఫణిరాజ్ తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు సామూహిక శ్రీరంగనాథ గోదాదేవి కల్యాణం ఏర్పాటు చేశామని చెప్పారు. పాల్గొనదలచిన వారు 7382932865 చరవాణిలో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: స్థానిక శ్రీకాళీపీఠం ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతూరు రాణినగర్ బ్రహ్మణాంగి కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పీఠం వ్యవస్థాపకురాలు, ఛైర్మన్ ఉమాదేవి తెలిపారు. లలిత కళారంగ ప్రదర్శనా గానం, నృత్యం, కవిత్వం, చిత్రలేఖనం, శిల్పం రంగాల ప్రదర్శన అనంతరం ప్రతిభావంతులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం ఇవ్వనున్నట్లు వివరించారు.

ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలి

ఉమానగర్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా 11న దీక్ష చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు.

సిమెంట్ దిమ్మె కూల్చివేత సరికాదు

నిరసన తెలుపుతున్న నాయకులు

కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలో దివంగత డాక్టర్ పెరుమాళ్ గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం ఉన్న సిమెంట్ దిమ్మెను కూల్చివేయటం సరికాదని గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్రకుమార్, నాయకులు నాగేశ్వరరావు, రాజు, రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం నగరపాలక సమీపంలో కూల్చిన దిమ్మె వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

అసంపూర్తి నిర్మాణాలు.. అరకొర సేవలు

● సచివాలయాల్లో కానరాని మౌలిక సదుపాయాలు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నదే గ్రామ సచివాలయాల ప్రధాన ఉద్దేశం. అనంతపురం గ్రామీణంలోని ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలోని విద్యారణ్యనగర్‌లో రూ.80 లక్షలతో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ నిర్మాణాలను మొదలుపెట్టారు. నిధుల లేమితో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఇప్పటికీ పాత పంచాయతీ కార్యాలయంలో ఇరుకు గదుల్లోనే సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు.

పూర్తిస్థాయి నియామకాలు ఎప్పుడో?

గ్రామస్థాయిలో 2 వేల ఇళ్లకు ఒక సచివాలయం సేవలు అందించాలన్నది లక్ష్యం. విద్యారణ్యనగర్ సచివాలయం-5 పరిధిలో 3,494 ఇళ్లు ఉన్నాయి. మొత్తం 10,956 మంది జనాభా ఉన్నారు. వీరందరికీ సేవలు గ్రామ సచివాలయంలోనే అందాల్సి ఉంది. వెల్ఫేర్ అసిస్టెంట్ లేకపోవడంతో ప్రజలకు సేవలు నామమాత్రంగానే అందుతున్నాయి. ఇప్పటికైనా నూతన సచివాలయం, విలేజ్ క్లినిక్‌ను పూర్తి చేసి భవనాలు వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్యోగులను పూర్తి స్థాయిలో నియమించి సేవలు అందేలా చూడాలని వారు విన్నవిస్తున్నారు.

అర్ధాంతరంగా ఆగిపోయిన విలేజ్ క్లినిక్

ప్రారంభానికి నోచుకోక

గత వైకాపా ప్రభుత్వంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్‌లు అర్ధాంతరంగా ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ పనులను పంచాయతీరాజ్ ఇంజినీర్ విభాగానికి అప్పగించి పూర్తి చేయించారు. అయితే ఇంకా నూతన భవనం ప్రారంభానికి నోచుకోలేదు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

అనంతపురం గ్రామీణంలోని గ్రామ సచివాలయాలు ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలో ఉన్నాయి. సచివాలయాలకు సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇతర బిల్లుల డీడీవోగా ఎ.నారాయణపురం పంచాయతీ కార్యదర్శి కొనసాగుతున్నారు. జీవీఎస్ పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో పోస్టు ఖాళీగా ఉంది. సచివాలయ ఉద్యోగులు బదిలీలు జరిగి వేరే చోటకు వెళ్లారు. వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా ఉద్యోగిని నియమించడంతో ప్రస్తుతం ఆమె ప్రసూతి సెలవులో ఉన్నారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేసినా, ఇంతవరకు విధుల్లో చేరలేదు. దీంతో సచివాలయంలో వెల్ఫేర్, పంచాయతీ కార్యదర్శి రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: ఎస్సీ కాలనీ సమీపంలో రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోయి శ్మశానానికి వెళ్లేందుకు దారిలేక ఇబ్బంది పడుతున్నాం. - మల్లన్న, ఆత్మకూరు

సమాధానం: ఇప్పటికే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మురుగు నీరు వెళ్లేందుకు స్థలం పరిశీలించాం. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతాం. - సాదిక్ వలి, పంచాయతీ కార్యదర్శి, ఆత్మకూరు

సమస్య: సనప గ్రామంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిలో ప్రజలు నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు. - రామకృష్ణ, సనప

సమాధానం: వీధి దీపాలు పాతవి దెబ్బతిన్నాయి. వాటి స్థానంలో కొత్తవి త్వరలోనే ఏర్పాటు చేస్తాం. - కమలాకర్, పంచాయతీ కార్యదర్శి, సనప. - ఆత్మకూరు, న్యూస్‌టుడే

'రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి'

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో రజకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రజకులకు ఆదరణ పథకం, సంక్షేమ పథకాలు, రుణాలు వర్తింప చేయాలని నాయకులు కోరారు.

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

రాప్తాడు, న్యూస్‌టుడే: కూటమి పాలనలో ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. శనివారం మండలంలోని రామినేపల్లి గ్రామంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంది పంటకు మార్కెట్లో ధరలు తగ్గిన నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి రవి, డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్, మార్క్‌ఫెడ్ డీఎం పెన్నేశ్వరి, సింగల్ విండో ఛైర్మన్ గోపాల్, బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

త్వరలో పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం

రాంనగర్(అనంతపురం): పేరూరు జలాశయానికి నీరందించే కాలువ పనులు త్వరలో ప్రారంభించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో హంద్రీనీవా అధికారులు, మెగా ఇంజినీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. రైతులకు రూ. 8.1 కోట్ల పరిహారం చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు ఆమెకు వివరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

నివాళులు అర్పిస్తున్న జడ్జి రాజశేఖర్ తదితరులు

తపోవనం (అనంత గ్రామీణం): యువతకు దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పిలుపునిచ్చారు. యువత మేలుకో గమ్యం చేరే వరకు విశ్రమించకూడదన్న సూక్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని ఆయన సూచించారు. శనివారం మైభారత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగోలో జరిగిన సభలో వివేకానందుడి ప్రసంగం ప్రపంచ వ్యాప్తంగా యువతలో చైతన్యం రగిలించిందని వెల్లడించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మై భారత్ జిల్లా ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, వాలంటీర్లు మహేంద్ర, ప్రవీణ్‌నాయక్, దేవేంద్రనాయక్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హజ్ యాత్రపై ఉచిత అవగాహన సదస్సు

అనంత సాంస్కృతికం: స్థానిక గుల్జార్‌పేటలోని అయేషా మర్కస్‌లో ఈనెల 11న ఉదయం 10 గంటల నుంచి సదస్సు జరగనున్నట్లు మౌలానా నిషార్ అహమ్మద్, ముఫ్తి అబ్దుల్ రషీద్ తెలిపారు. హజ్ యాత్రలో పాటించాల్సిన నియమ నిబంధనలు, జాగ్రత్తల గురించి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు, మహిళలకు మద్రస నిస్వాన్‌లో ఏర్పాటు చేశామని వెల్లడించారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయండి

శింగనమల, న్యూస్‌టుడే: మండల కేంద్రం సమీపంలోని అనంతపురం- అమరావతి రోడ్డుపై బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శింగనమల, తాడిపత్రి మధ్య నిత్యం అనేకమంది రాకపోకలు సాగిస్తుంటారు. షెల్టర్‌లేక దివ్యాంగులు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన ఉన్న డివైడర్ల మీద కూర్చుంటున్నారు. దీంతో అనుకోని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. షెల్టర్ లేని కారణంగా కొన్నిసార్లు బస్సులు నిలపడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డివైడర్‌పై కూర్చున్న ప్రయాణికులు

29 నుంచి అరె కటిక కులదేవతల జాతర

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నాయకులు

ఉమానగర్, న్యూస్‌టుడే: గుత్తి పట్టణంలో వెలసిన అరెకటిక కులదేవతలైన సునామ జకినీమాత, మల్కామ జకినీమాత అమ్మవార్ల జాతర ఈ నెల 29, 30 తేదీల్లో జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరకు సంబంధించిన కరపత్రాలు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, హనుమంత్‌కారి, సురేష్‌బాబు, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

నేత్రానందంగా... శ్రీనివాసుడి కల్యాణం

వేదికపై కల్యాణ మూర్తులు

అనంత సాంస్కృతికం: పాతూరు శ్రీశృంగేరి శారదా పీఠం దత్తాత్రేయ స్వామి దేవస్థానంలో శనివారం వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నేత్రపర్వంగా సాగింది. శ్రీవైష్ణవ సంఘం వారి సహకారంతో తిరుప్పావై పారాయణం జరిగింది. ఎదురుకోళ్లు కార్యక్రమంతో ఉత్సవం ప్రారంభమై అన్న ప్రసాద వితరణతో ముగిసింది.

● పాతూరు చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామిని, గోదాదేవి, నీలాదేవి అమ్మవార్లను ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

ఆలయానికి నూతన హంగులు

అనంత సాంస్కృతికం: స్థానిక వేణుగోపాల్ నగర్‌లోని శిర్డీ సాయిబాబా ఆలయానికి రూ. 20లక్షల ఖర్చుతో నూతన హంగులు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రంగనాయకులు, దండు నగేశ్, జయప్రసాద్, ఉండాలయ్య మాట్లాడుతూ చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఆలయ ఆవరణ మొత్తం గ్రానైట్ వేస్తామని చెప్పారు. సాయినాథుడికి రూ. 40లక్షల ఖర్చుతో బంగారు కిరీటం చేయించినట్లు వెల్లడించారు. జీవీ రమణ, ఉపాధ్యక్షులు మల్లికార్జున, మునిశంకర్, మహాలక్ష్మి శ్రీనివాసులు, రామకృష్ణ, మహాలక్ష్మి రమణ పాల్గొన్నారు.

వైదిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: పాతూరు వాసవీ దేవాలయంలో ఈనెల 11న పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 7కు నగరోత్సవం, 10.30కు నవకుండీ హోమం, 12కు కన్యకల పూజ, కన్యకలతో దీక్షపరులకు ఆశీర్వాద కార్యక్రమం, 12.30కు మంగళహారతులు జరుగుతాయని వివరించారు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవ విగ్రహానికి అభిషేకం అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు.

అలంకరణలో మూలమూర్తి

బాలు కాంస్య విగ్రహ ఏర్పాటుకు కమిటీ

కమిటీ నిర్వాహకులు

అనంత సాంస్కృతికం: స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం పలువురు గాయకులు కలసి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్వర స్మృతి ప్రాజెక్ట్ పేరిట సమావేశమయ్యారు. బాలు కాంస్య విగ్రహ స్థాపన కోసం కమిటీని ఏర్పాటుచేశారు. గౌరవాధ్యక్షుడిగా రవికాంత్ రమణ, అధ్యక్ష, కార్యదర్శులుగా కె.విజయరాఘవన్, గుంతకల్లు రామాంజనేయులు, బాల మురళి, ఉపాధ్యక్షులుగా ఓబుళదాసు, నాగిన్ ప్రసాద్, కోశాధికారిగా ఏటీపీ రామంజి, మహిళా కార్యదర్శులుగా బృందామణి, వీరలక్ష్మి పాలకవర్గ సభ్యులుగా స్థానిక అన్ని సినీ కళా సంస్థల నుంచి ప్రతినిధులను ఎంపికచేశారు. విగ్రహానికి అయ్యే ఖర్చు భరించేందుకు మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవికాంత్ రమణ ముందుకు వచ్చారు.

హౌసింగ్ బోర్డులో ముగ్గుల పోటీలు

అనంత సాంస్కృతికం: హౌసింగ్‌బోర్డులోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్కు ఎదురుగా ఈనెల 11న ఆదివారం ఉదయం 9.30కు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి సి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు జరగనున్నాయి.

నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ వైద్యశాల ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, శ్రీధర్‌బాబు తెలిపారు. శనివారం బుక్కరాయసముద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో చర్చించి ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఉదయం 9నుంచి 3 గంటల వరకూ ఉంటుందని తెలిపారు.

కూరగాయల ధరలు

అరవిందనగర్(అనంతపురం, న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ. లలో) టమాటాలు 25, రెండో రకం 15, ఉల్లిగడ్డలు 35, రెండో రకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 40, బెండకాయలు 35, వంకాయలు 25, ముల్లంగి 40, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, క్యారెట్ 50, బీన్స్ 50, క్యాబేజీ 40, మునగకాయలు 60, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

గుండెపోటుతో ఎస్సై మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌ప్రసాద్(61) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఎస్సై మృతిపై ఎస్పీ జగదీశ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా ఎస్సై మోహన్ ప్రసాద్ 1990 బ్యాచ్‌కు చెందిన వారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీస్ లాంఛనాలతో స్థానిక జేఎన్టీయూ రోడ్డులోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. పీఎస్ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై మాణిక్య, పోలీసు సంఘం నాయకులు త్రిలోక్, సూర్యకుమార్, సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తడిసి మోపెడై.. కాలువ కనుమరుగై

నగరంలోని అరవింద్‌నగర్ ఎస్‌కేడీ నగరపాలక ఉన్నత పాఠశాల ఎదురుగా అపరిశుభ్రత తాండవిస్తోంది. వ్యర్థాలతో మురుగు కాలువ కనుమరుగైంది. పక్కనే పాఠశాల, నివాసాలు ఉండటంతో స్థానికులకు అసౌకర్యంగా మారింది. ఖాళీ ప్రదేశంలో వేసిన చెత్త అంతా కాలువలోకి పడుతోంది. నెలల తరబడి శుభ్రం చేయకుండా ఉండటంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని స్థానికులు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

బైక్ స్టాండ్ కాదు.. మార్కెట్ యార్డు

చిత్రంలో కనిపిస్తున్నది రైల్వేస్టేషన్, బస్సు ప్రాంగణంలోని వాహనాల నిలుపు కేంద్రం కాదు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం జరిగిన గొర్రెలు, మేకలు, కోళ్ల సంతకు పల్లెల జనం భారీగా ద్విచక్ర వాహనాలు తీసుకొచ్చారు. సంత ఉండటంతో ఎక్కడా ఖాళీ స్థలం లేదు. యార్డు పరిపాలనా భవనం ముందు ఆవరణమంతా ద్విచక్ర వాహనాలతో నిండిపోయింది. - న్యూస్‌టుడే, అనంతపురం(వ్యవసాయం)

ఎక్కడున్నా.. ఇంటి పర్యవేక్షణ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ అనగానే పట్టణాలు, నగరాల్లో ఉండే ప్రజలు సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ క్రమంలో తలుపులు మూసిన ఇళ్లల్లో చోరీలు జరిగే ఆస్కారం ఉంది. తగిన జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలను నియంత్రించవచ్చు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.

సూచనలు పాటించండి..

✦ ఇంటి తలుపులు, బాల్కనీలు, గేట్లకు నాణ్యమైన తాళాలు వాడాలి. గేట్లకు బయట నుంచి కాకుండా లోపలి వైపు తాళం వేయడం మంచిది.

✦ ఇంట్లో భారీ నగదు, బంగారు ఆభరణాలు ఉంచవద్దు. బ్యాంకు లాకర్లలో లేదా నమ్మకమైన బంధువుల వద్ద భద్రపరచాలి.

✦ ఇంటి పరిసరాల్లో హైరిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. వీటిని మొబైల్ ఫోన్‌కు అనుసంధానించడం ద్వారా ఎక్కడి నుంచైనా పర్యవేక్షణ సాధ్యం. ఊరు వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు లేదా బీట్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇవ్వాలి.

✦ ప్రయాణ వివరాలు, లైవ్ ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు.

✦ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100, 112 లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వవచ్చు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగం

చరవాణిలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పోలీసులకు సమాచారం పంపించాలి. సిబ్బంది వచ్చి ఆ ఇంటికి ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను ఉచితంగా అమర్చుతారు. వీటిని స్థానిక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన పోలీసు కంట్రోల్ గదికి అనుసంధానం చేస్తారు. దొంగలు ఎవరైనా ఇంట్లోకి చోరీ చేసేందుకు రాగానే వెంటనే పోలీసు కంట్రోల్ గదిలోని అలారం మోగుతుంది. పోలీసులు ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తారు. వారు నిమిషాల వ్యవధిలో అక్కడికి చేరుకుంటారు. ప్రస్తుతం అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు ప్రాంతాల్లో ఈ విధానం అమల్లో ఉండేది.

మురుగు పారదు.. సమస్య తీరదు

కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలోని పలు కాలనీల్లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. నిత్యం జన సంచారం అధికంగా ఉన్న కాలనీలపై అధికారుల అశ్రద్ధ, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. స్వచ్ఛ అనంతపురంగా తీర్చిదిద్దుతామన్న అధికారులు మాటలకే పరిమితం అయ్యారు. క్షేత్రస్థాయిలో మురుగు వ్యవస్థ ఛిన్నాభిన్నంగా ఉంది. కాలువల్లో మురుగు, చెత్తా చెదారం పేరుకుపోతుండడంతో అపరిశుభ్రత తాండవిస్తోంది. తీవ్ర దుర్వాసన, దోమలతో స్వైరవిహారంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు కాలువల్లో మురుగు పారుదలకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా ప్రవాహం

విద్యుత్తు నగర్ సర్కిల్ నుంచి హౌసింగ్‌బోర్డు వెళ్లే దారిలో ఓ హోటల్ వద్ద మురుగు కాలువ అస్తవ్యస్తంగా పారుతోంది. కాలువలో చెత్తా చెదారం పేరుకుపోయింది. ముక్కుమూసుకొని వెళ్లే పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు.

కాలువలోనే పెరిగిన చెట్లు

హౌసింగ్‌బోర్డు కాలనీ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ ఇంటి సమీపంలోని వీధిలో మురుగు కాలువ దుస్థితికి చేరింది. కాలువలోనే చెట్లు పెరిగి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. వరాహాలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

గెలిచి రండి.. స్ఫూర్తి చాటండి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే ఎస్కేయూ జట్లను ఎంపిక చేశారు. అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను ఈ జట్టుకు ఎంపిక చేశారు. అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలు ఈనెల 12 నుంచి 16 వరకు బెంగళూరులోని రాజీవ్‌గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. ఎంపికైన వివిధ కళాశాలల క్రీడాకారులను ఎస్కేయూ క్రీడామండలి కార్యదర్శి బి.జెస్సీ అభినందించారు.

ఎంపికైన జట్ల వివరాలు..: బీజీ రవితేజ (వీవీకేకే డిగ్రీ కళాశాల), పీఎం అన్వర్‌వలి (ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల), జి.మధు, బి.భరత్ (నారాయణ బీపీఈడీ కళాశాల), సి.మహేష్ బాబు, ఎస్.రవీంద్ర (ఆర్ట్స్ కళాశాల), కె.భరత్ కుమార్‌రెడ్డి (నలంద డిగ్రీ కళాశాల), సి.వేణు (ఎస్కేయూ కళాశాల), హెచ్.మల్లికార్జున (ఎస్కేపీ డిగ్రీ కళాశాల).

ఎస్కేయూ అథ్లెటిక్స్ జట్టు ఇదే

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు

వెయిట్ లిఫ్టర్లు వీరే: తపోవనం: ఎం.రాము, బి.హరీష్ (ఎస్వీ డిగ్రీ కళాశాల, అనంతపురం), జి.సాగర్ (ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల). అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలు ఈ నెల 12 నుంచి 15వరకు భోపాల్ నగరంలో జరగనున్నాయి.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎరా పాఠశాలలో చిన్నారుల నృత్యాలు

సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సంఘమేష్‌నగర్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. చిన్నారులకు భోగిపండ్లు పోశారు. కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి, పండగ సంస్కృతి గురించి వివరించారు.

తపోవనం (అనంత గ్రామీణం): ఎరా అంతర్జాతీయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గొబ్బిళ్లు పెట్టి గాలిపటాలను ఎగురవేశారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రారంభోత్సవానికి పాఠశాల ఛైర్మన్ కె.అరుణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

(c) eenadu

విహంగాలే కాదు జనాలూ.. వాలిపోయారు!

పక్షుల కిలకిలరావాలు.. పర్యాటకుల కేరింతలు.. కళాకారుల ప్రదర్శనల నడుమ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం శోభాయమానంగా ముస్తాబైంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా యంత్రాంగం సూళ్లూరుపేటలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఫ్లెమింగో ఫెస్టివల్' శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, పర్యాటకుల రాకతో సూళ్లూరుపేట, నేలపట్టు, భీమునివారిపాళెం ప్రాంతాలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మీకు వెళ్లాలనుందా.. అయితే ఇంకెందుకాలస్యం చలో నేలపట్టు..

- ఈనాడు డిజిటల్, తిరుపతి

గుట్టల్లో దోపిడీ.. కట్టల్లో రాబడి

- ఇటుకల తయారీకి ఎర్రరేగడి తరలింపు
- లేఅవుట్ల చదునుకు భారీగా వినియోగం

మదనపల్లె గ్రామీణ, పుంగనూరు, పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు, న్యూస్‌టుడే: వర్షాలతో చెరువుల్లో నీరు చేరింది. గతంలో ఇక్కడి నుంచే ఇష్టారాజ్యంగా మట్టి, ఇసుకను అక్రమార్కులు తవ్వేసి విక్రయించి సొమ్ము చేసుకునేవారు. చెరువుల్లోకి నీరు చేరడంతో అక్రమార్కుల కన్ను కొండలు, గుట్టలపైపడింది. ఎర్రరేగడి గుట్టలకు గిరాకీ ఎక్కువగా ఉండడంతో వాటిని 'గుట్ట'కాయస్వాహా చేస్తున్నారు. ఈ మట్టిని ఇటుకలు, కుండల తయారీతో పాటు పంట పొలాలు, లేఅవుట్లకు ఎక్కువగా వినియోగిస్తున్నారు.

మదనపల్లె మండలం చీకలబైలు సమీపంలో బెంగళూరు రహదారి పక్కనే గుట్టలో మట్టి తవ్వకాలు

మట్టి కూడా బంగారమే

- మదనపల్లె, పుంగనూరు, రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని పట్టణాలు, మేజర్ పంచాయతీ కేంద్రాలు, మండల కేంద్రాలు విస్తరిస్తుండటంతో ఇక్కడ లేఅవుట్లకు మట్టి అవసరమవుతోంది. రియల్టర్లు మట్టిని అక్రమంగా గుట్టల్లో తవ్వేస్తూ లేఅవుట్లలో గుంతల చదునుకు వినియోగిస్తున్నారు.
- సాధారణ మట్టిని ట్రాక్టర్ లోడ్ రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు, ఎర్రరేగడి మట్టిని రూ.3,500 నుంచి రూ.4 వేల వరకు విక్రయిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కుల యథేచ్ఛగా కొండ, గుట్టలను తవ్వేస్తున్నారు. పట్టణాల్లోని గుట్టలు, కొండలు తవ్వేయడంతో అక్రమణదారులకు అనుకూలంగా మారుతుంది.
- మదనపల్లె మండలం చీకలబైలు బెంగళూరు రోడ్డు, అంకిశెట్టిపల్లె, చిప్పిలి సమీపంలోని బెంగళూరు రహదారిపై ఎర్రరేగడి మట్టి ఉన్న గుట్టల్లో తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటికి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తవ్వేసిన మట్టిని ఇటుక బట్టీలకు విక్రయిస్తున్నారు.

ఎక్కడెక్కడంటే..

- మొరం మట్టి కోసం రియల్టర్లు అధికారుల అనుమతులు లేకుండా సీటీఎం రోడ్డు, వెంకప్పకోట, పోతబోలు, బీకేపల్లె, కోళ్లబైలు ప్రాంతాల్లోని గుట్టలను తవ్వేస్తున్నారు. ఎర్రరేగడి మట్టిని ట్రాక్టర్ లోడ్ రూ.4 వేల వరకు విక్రస్తున్నారు. లారీలోడు రూ.5 వేల నుంచి అవసరాన్ని బట్టి రూ.6 వేలతో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ● కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట మదనపల్లె, కురబలకోట మండలాల సరిహద్దులో ఉండటంతో ఇరువైపులా కొండలు, గుట్టల్లో రాత్రి వేళ తవ్వకాలు జరుగుతున్నాయి. ● పుంగనూరు నియోజకవర్గంలోని సుగాలిమిట్టలో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. యంత్రాలను వినియోగిస్తూ తవ్విన మట్టిని ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారు. పుంగనూరు మండలంలో నెక్కుంది, బండ్లపల్లె, దండుపాళ్యం, భీమగానిపల్లె వద్ద తవ్వకాలు జరుగుతున్నాయి. అధికారులు చోద్యం చూస్తున్నారు. ● పెద్దమండ్యం మండలం కలిచర్ల సమీపంలోని గుట్టలను చదునుచేసి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. పంటలు సాగు చేసుకునేందుకు వినియోగిస్తున్నారు. అదే విధంగా పాపేపల్లి, పెద్దమండ్యం యద్దులగట్ట వద్ద ఎంగంవారిపల్లె వద్ద యథేచ్ఛగా గుట్టల తవ్వకాలు జరుగుతున్నాయి.
- ములకలచెరువు సమీపంలోని జాతీయ రహదారి పక్కనున్న గుట్టలో, చెరువుల్లో మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ఈ మట్టిని ఇంటి స్థలాలు చదును చేసేందుకు వినియోగిస్తున్నారు. పీటీఎం మండలంలోని టి.సదుం నుంచి కర్ణాటక రాష్ట్రంలోని చేలూరుకు మట్టిని తరలిస్తున్నారు. అధికారులు వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కొండలు గుట్టల్లో అనుమతి లేకుండా చేపట్టే తవ్వకాలను అడ్డుకోవాల్సి ఉంది.

కేసుల్లేని ఊరు..
శాంతి కాముకులకు పేరు

నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయతీ గుండ్లబురుజు ఎస్సీ కాలనీలో 60 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడి వారంతా ఐకమత్యంగా జీవనం సాగిస్తుంటారు. కొన్నేళ్లుగా గ్రామంలో ఎలాంటి సమస్య ఎదురైనా చక్కగా కలిసి పరిష్కరించుకుంటున్నారు. ఏ సమస్య వచ్చినా పోలీసు ఠాణాకు వెళ్లరు. ఎక్కడకు వెళ్లినా వివాదాలకు తావులేకుండా ఐకమత్యంతో తిరిగి వస్తారు. ఇలాంటి గ్రామాలు అరుదుగా ఉంటాయని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఆ బాటలో నడవాలని ఎస్.ఐ. విష్ణునారాయణ అభినందించారు.

- న్యూస్‌టుడే, నిమ్మనపల్లె

పట్టణాలకు టాటా.. సంక్రాంతికి పల్లెబాట!

☛ ఊరికెళ్తున్నారా.. జాగ్రత్తలు తప్పనిసరి

ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రాయచోటి బస్టాండు

మదనపల్లె విద్య, పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామాల్లో సందడి మొదలౌతుంది. దేశ, విదేశాల్లో ఉన్న వారంతా సొంత గడ్డకు చేరుకోవడానికి నగరాలు, పట్టణాలను వదిలేసి పల్లె బాట పడుతున్నారు. శనివారం నుంచి సెలవులు మొదలవడంతో బస్సు, రైలు నిలయాలు కిటకిటలాడుతుండగా కార్లు, విమానాలు, ద్విచక్ర వాహనాలు ఏదో ఒక శకటంలో గ్రామీణ ప్రాంతాలకు చేరుతున్నారు. అయితే ఊరికి వెళ్తున్న వారంతా తగిన జాగ్రత్తలు తీసుకుని భోగి, సంక్రాంతి, కనుకను ఆనందంగా జరుపుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

ప్రణాళికతో పండగ ప్రశాంతం

- బస్సులు, రైళ్లు, విమానాల్లో వెళ్లే వారు తప్పనిసరిగా రావడానికి కూడా టికెట్టు తీసుకోవడం ఉత్తమం. వెనుతిరిగి వెళ్లే సమయంలో సీట్లు దొరకడం కష్టం అవుతుంది. ముందస్తుగా ప్రణాళిక ఏర్పాట్లు చేసుకోవాలి.
- కార్లు, ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు తప్పనిసరిగా వాహనాన్ని కండిషన్‌లో ఉంచుకోవాలి. రికార్డులు, లైసెన్సు తమతో పాటు ఉంచుకోవాలి.
- గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల వర్షాల కారణంగా కుంటలు, చెరువులు, కాలువలు నిండుగా ఉన్నాయి. లోతు తెలియకుండా వాటిలో దిగడం వల్ల ప్రాణాపాయం సంభవించవచ్చు.
- పశువుల పండగకు చిట్లాకుప్పల వద్దకు పశువులు తీసుకెళ్లే సమయంలో కోడెగిత్తలు బెదిరి రంకెలేసి మనుషుల మీదకు వచ్చే అవకాశం ఉంటుంది. జాగ్రత్త
- గాలిపటాలు ఎగుర వేసే వారు చైనా మాంజ దారాన్ని వాడొద్దు. విద్యుత్తు స్తంభాలు, చెట్లపై చిక్కుకున్న వాటిని వదిలేయడం ఉత్తమం.

ఇలా చేశారంటే ఇల్లు గుల్లే

ఊరెళ్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టకూడదు. ఎక్కడికి వెళ్తున్నారో తెలిస్తే మిమ్మల్ని ట్రాక్ చేసే అవకాశం ఉంది. ఇలా చేయడం దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లువుతుంది. విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, నగదు ఇంట్లో పెట్టడం మంచిది కాదు. గేటు బయట తాళం వెయ్యద్దు. పక్కింటి వారితో అప్పుడప్పుడు మాట్లాడి ఇంటి ఇంటి పరిస్థితి తెలుసుకోవాలి.

ఖేలో ఇండియా.. పతకాల దాండియా

- రాష్ట్ర జట్టుకు రాయచోటి క్రీడాకారులు

రాయచోటి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేయూతనందిస్తోంది. పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయులు క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారికి మక్కువ కలిగిన క్రీడల్లో తీర్చిదిద్దుతున్నారు. దీంతో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడుతూ ప్రతిభను చాటుతూ విజేతలుగా నిలుస్తున్నారు. అయిదేళ్ల కిందట రాయచోటి ప్రాంతంలో హాకీ ఆటే లేదు. ఇక్కడి నుంచి ఒక్కరంటే ఒక్క క్రీడాకారుడు కూడా ఎదగలేదు. ప్రస్తుతం హాకీ అకాడమీ ఏర్పాటుతో విద్యార్థులు రాటుదేలుతున్నారు. ఇందులో చేరి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. దాతలు, హాకీ అకాడమీ కమిటీ సభ్యులు చేయూతతో అవసరమైన పరికరాలు ఉచితంగానే సమకూరుస్తున్నారు. దీంతో పాల్గొన్న పోటీల్లో సత్తా చాటుతూ పతకాల పంట పండిస్తున్నారు. ఇందులో ఉన్న వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులే కావడం గమనార్హం.

దక్షిణాది రాష్ట్రాల పోటీల్లో రాణింపు

ఈ నెల రెండో తేదీ నుంచి 6 వరకు తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా అస్మిత దక్షిణాది రాష్ట్రాల అండర్-17 హాకీ క్రీడా పోటీల్లో రాయచోటికి చెందిన ఎం.నాగనందిని రాష్ట్ర జట్టు తరఫున ఆడి కేరళపై భారీ విజయాన్ని నమోదు చేశారు. ఆమె సెంట్రాఫ్ ఆడుతూ పార్వార్డ్స్‌ను అప్రమత్తం చేస్తూ బాల్‌ను పాస్ చేయడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ, కాకినాడ, ఝార్ఖండ్, విశాఖపట్నంలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించారు. ఇంటర్ చదువుతున్న తను భారత జట్టులో చోటే లక్ష్యమని చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లా జట్టులో ప్రతిభ

ఉమ్మడి జిల్లాల జట్ల మధ్య ఇటీవల వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో జరిగిన హాకీ పోటీల్లో రాయచోటి హాకీ క్రీడాకారులు రాణించారు. వైజాగ్, తూర్పు గోదావరి జిల్లా జట్లతో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా తరఫున ఆడిన రాయచోటి క్రీడాకారులు బాలాజీ, హర్షవర్ధన్‌రెడ్డి, బన్నీ, జయశ్వంత్ నాయుడులు జట్టును విజయతీరాల వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. వీరు గతంలోనూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవడంలో ఎస్‌జీఎఫ్ అండర్-17 పోటీల్లో గెలుపొందుతూ వచ్చారు. మెరుగైన శిక్షణ లభిస్తున్నందున ఆటలో సత్తా చాటగలుగుతున్నామని దీనంతటికీ హాకీ అకాడమీ ఏర్పాటే కారణమని చెబుతున్నారు.

అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన రాయచోటి క్రీడాకారులు

తురుపుముక్క వెంకటేష్

రాజస్థాన్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-19 హాకీ పోటీలకు రాయచోటికి చెందిన క్రీడాకారుడు కె.వెంకటేష్ ఎంపికయ్యారు. రాయచోటి హాకీ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఈ క్రీడాకారుడు ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా నక్కపల్లిలో జరిగే హాకీ పోటీల్లో పాల్గొననున్నారు. ఫార్వర్డ్‌లో ఉన్న లెఫ్ట్ అవుట్ ఆడడంలో మంచి దిట్ట. లెఫ్ట్ ఇన్, సెంటర్‌కు బాల్ పాస్ చేయడంలో కీలక క్రీడాకారుడిగా రాణిస్తున్నాడు. అండర్-14, అండర్-17 విభాగాలలోనూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన పోటీల్లో రాణించారు.

రేకిలా.. బాకులా!

మదనపల్లె జిల్లా కేంద్రంలోని మార్కెట్ వద్ద వాహనాల రాకపోకల నియంత్రణ కోసం వేసిన విభాజకాల్లో ఇనుప రేకులు ప్రమాదకరంగా మారాయి. కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం వేసిన ఇనుప చువ్వలు ఒరిగిపోయి రాకపోకలకు అంతరాయంగా మారింది. పాదచారులు కాసింత పక్కకు చూసి అడుగులు వేసినా కోసుకుపోయి ప్రమాదం బారిన పడాల్సిందే. వీటిని సరి చేయటమో, తొలగించటమో చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- ఈనాడు, చిత్తూరు, - న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

కర్రల వంతెన.. నయగారాలే అడుగడుగునా!

ఆకాశాన్నంటుతున్న వృక్షాల మధ్య నిర్మించిన వంతెనపై నుంచి ప్రకృతి అందాలను వీక్షిస్తూ నడుచుకుని వెళ్లే అవకాశం హార్సిలీహిల్స్‌కు వచ్చే పర్యాటకులకు కలుగనుంది. హార్సిలీహిల్స్‌లో కేనోపీవాక్ చేసేందుకు కర్రల వంతెన నిర్మాణాన్ని అటవీశాఖ ప్రారంభించింది. చెట్ల నీడన వేసిన పందిరిపై రాకపోకలు సాగించే అనుభూతిని పర్యాటకులకు కల్పించడానికి ఈ కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం మినీ జంతువుల పార్కు వద్ద ఉన్న శిలాఫలకం వద్ద నుంచి కొత్తఅతిథి గృహ సముదాయం వరకు రూ.10 లక్షల వ్యయంతో ఇనుము, కలపను వినియోగించి 200 అడుగుల పొడవున వంతెనను నిర్మిస్తున్నారు. నాలుగు నుంచి ఆరు అడుగుల ఎత్తులో 3.5 అడుగుల వెడల్పుతో ఉండేలా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కేనోపీవాక్‌ను అటవీశాఖ ప్రారంభించి విజయవంతం చేసింది. వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అటవీశాఖ హార్సిలీహిల్స్ సెక్షన్ అధికారి శివకుమార్ తెలిపారు.

- న్యూస్‌టుడే, బి.కొత్తకోట

కొక్కొరొకో.. ఆదాయం పెంచుకో!

- జిల్లాకు 5 వేల యూనిట్లు లక్ష్యం

కంభంవారిపల్లి, మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాల్లో మహిళలను ఆదుకోవడానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా అతివలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డ్వాక్రా సంఘ సభ్యులకు నాటుకోళ్ల పెంపకానికి చేయూతనిస్తోంది. పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు పాడి, నాటు కోళ్ల పెంపకం చేపట్టేవారు. ఆ రోజుల్లో ఆర్థికంగా భరోసా ఉండేది. కాలక్రమంలో పాడి పెంపకం కొనసాగుతున్నా, నాటు కోళ్ల పెంపకం క్రమేణా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పన దిశగా చర్యలు చేపట్టింది.

నాటు కోళ్లు పంపిణీ చేస్తున్న వెలుగు అధికారులు

జిల్లాలో ఇలా..
- మండలాలు : 24
- డ్వాక్రా సంఘాలు: 25,756
- సభ్యులు: 2,55,000 మంది

● జిల్లాలోని డ్వాక్రా మహిళలకు 5 వేల నాటుకోళ్ల యూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. మొదటి విడతలో ఒక్కో మండలానికి వంద యూనిట్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇటీవల గుర్రంకొండ, సంబేపల్లె మండలాల్లో పంపిణీ చేశారు. ఒక్కో లబ్ధిదారుకు మూడు పుంజులు, 8 పెట్ట కోళ్లు ఉంటాయి. ఒక్కో యూనిట్ ధర రూ.3,100. దీనితో పాటు దాణా, మెడికల్ కిట్ అందజేస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన పూర్తి ధరను లబ్ధిదారు భరించాల్సి ఉంటుంది. ఎలాంటి రాయితీ ఉండదు. కోళ్లను ఇచ్చిన తరువాత ఐదు రోజులలోపు చనిపోతే, మళ్లీ ఇస్తారు. లబ్ధిదారులు కోళ్లు తీసుకోక ముందు సగం, తీసుకున్న తరువాత మిగిలిన మొత్తం చెల్లించాల్సి ఉంటుందని వెలుగు పీడీ నాగేశ్వరరావు తెలిపారు.

ప్రమాద బీమా.. భద్రతకు ధీమా

- రోడ్డు భద్రతా వారోత్సవాలు మొదలు

బాధిత కుటుంబాలకు బీమా చెక్కులను అందజేస్తున్న న్యాయమూర్తులు

● రోడ్డు ప్రమాదాల్లో ఏటా వందల సంఖ్యలో మృత్యువాత పడుతుండగా వేలాదిగా క్షతగాత్రులవుతున్నారు. కుటుంబ పెద్దను కోల్పోతే ఆ లోటును తీర్చలేం కానీ బీమా అన్నది ఆ కుటుంబానికి ధీమా ఇస్తుందని పలు ఉదాహరణలు చాటి చెబుతున్నాయి. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.

● కురబలకోట మండలం తెట్టు, కోసువారిపల్లెల్లో అర్చకులైన అనిల్‌కుమార్, రాఘవేంద్రలు 2023 జులై 28న స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొని దుర్మరణం పాలయ్యారు. వారి కుటుంబానికి బీమా కొండంత ఆసరాగా మారింది. రూ.97 లక్షలు బీమా పరిహారంగా న్యాయమూర్తి ద్వారా అందజేశారు.

అండగా.. ఆదుకునేలా..

వాహనదారులు తమ వాహనాలకు బీమా రెన్యువల్ చేసుకునే సమయంలోనే చాలా కంపెనీలు డ్రైవర్‌తో పాటు యజమానికి బీమా కల్పిస్తున్నాయి. వీటి గురించి తెలుసుకుని నమ్మకమైన కంపెనీల్లో బీమా చేయించుకుంటే ప్రమాదంలో మృత్యువాత పడినా, క్షతగాత్రులైనా తమ కుటుంబాలు ఇబ్బంది పడకుండా సంతోషంగా గడిపేలా ఆయా సంస్థలు పరిహారం ద్వారా ఆదుకుంటాయి.

సేవలు అందిస్తున్న వివిధ రకాల సంస్థలు

☛ వాహన చోదకులు తప్పనిసరిగా వ్యక్తిగత బీమా పథకంలో చేరాలి. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు వ్యక్తిగత బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. హెల్త్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్‌ప్లస్ వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పథకాలను బజాజ్ అలియంజ్, టాటాఏఐజీ సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.

☛ ఒక వ్యక్తి ఏడాదికి రూ.755 ప్రీమియం చెల్లిస్తే రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజీ అవుతుంది. డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు ఈ ప్రమాద బీమా ఎంతో ఉపయోగపడుతుంది. హెల్త్ ప్లస్ ఆప్షన్-2 రూ.555 ప్రీమియం చెల్లిస్తే రూ.10 లక్షలు వస్తుంది.

☛ హెల్త్ ప్లస్-1 కింద రూ.355 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగ వైకల్యం సంభవించినా కుటుంబానికి రూ.5 లక్షలు బీమా పూర్తి సాయం అందుతుంది. వాహనదారులు ఇలాంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబాలకు ఆసరాగా ఉంటుంది. తాము లేకున్నా తమ కుటుంబం ఇబ్బందులు పడకుండా ఉంటాయని ప్రతి వాహనదారుడు గుర్తించాలి.

- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవిభాగం

(c) eenadu

12న దర్గా ఉరుసు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: చిత్తూరు బస్టాండ్‌లో హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా గులామ్ అలీషా ఉరుసు నిర్వహిస్తున్నట్లు దర్గా ముజావర్ తెలిపారు. 11న రాత్రి గంధోత్సవం, 12న ఉరుసు, 13న తహలీల్ ఫాతెహా నిర్వహిస్తామన్నారు. ఉరుసుకు హజరత్ సయ్యద్‌షా హుసేన్ రానున్నట్లు చెప్పారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

శివారెడ్డి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని శనివారం మదనపల్లెలో ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పరిశీలకుడు బాలగంగాధర్‌రెడ్డి, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె.రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా అంకం శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.మధుసూదన్, ఆర్థిక కార్యదర్శిగా మోహనకుమార్‌రెడ్డిని ఎన్నుకున్నారు. శివారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.మురళీకృష్ణ, కార్యదర్శి మోహన్, ఆర్థిక కమిటీ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, నరసింహులు, ఆయూబ్‌ఖాన్, ఎస్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేద రోగికి ప్రాణదానం

కోలుకున్న రోగితో స్విమ్స్ సంచాలకుడు ఆర్వీ కుమార్

తిరుపతి, న్యూస్‌టుడే: ఫంగల్ ఇన్‌ఫెక్షన్ గురైన రోగికి 'ప్రాణదానం' ట్రస్టు ద్వారా ఊరట లభించింది. స్విమ్స్ సంచాలకుడు డాక్టర్ ఆర్వీ కుమార్ వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం జగిలావారిపల్లెకు చెందిన కె.హరినాథ్ తీవ్ర జ్వరంతో ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించారు. రూ.2.50 లక్షలు బిల్లు వేసినా ఎలాంటి ఫలితం లేకపోయింది. దీంతో 2025 ఏప్రిల్‌లో స్విమ్స్ ఆస్పత్రిని ఆశ్రయించారు. వైద్యులు పరీక్షించి కంటి నుంచి మెదడుకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు గుర్తించారు. వైద్యులు ఎనిమిది నెలలుగా దశల వారీగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. రూ.18 లక్షల విలువైన వైద్య ఖర్చులను నిరుపేద రోగి హరినాథ్ భరించలేని పరిస్థితితో ప్రాణదానం ట్రస్టు ద్వారా భరించినట్లు చెప్పారు. కోలుకున్న రోగిని శనివారం డిశ్చార్జ్ చేసినట్లు సంచాలకుడు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

గాలిపటం విడిపిస్తూ.. ప్రాణాలు విడిచి.. \ విద్యుదాఘాతంతో బాలుడి మృతి

ఆనంద్ శ్రీనివాస్

గాలివీడు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సంబరాలు చేసుకోవాల్సిన ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. మూడేళ్ల బాలుడు గాలిపటాన్ని చేతపట్టుకుని పోతుంటే సంబరపడిన కుటుంబ సభ్యులకు అనుకోని ఘటనతో ఆ చిన్నారి విగతజీవిగా మారడంతో వారి కంటతడిని ఆపడం ఎవరి తరం కాలేదు. వివరాల్లోకి వెళ్తే.. గాలివీడు మండలంలోని గోరాన్చెరువు పంచాయతీ కుమ్మరపల్లెకు చెందిన ప్రసాద్, గాయత్రి దంపతుల సంతానం ఆనంద్ శ్రీనివాస్(3). కాన్పు కోసం కుమార్తెతో కలిసి గాయత్రి శెట్టివారిపల్లెలో నివాసం ఉన్న అమ్మమ్మ రమాదేవి ఇంటికి ఇటీవలే వచ్చింది. శనివారం ఉదయం స్థానిక పిల్లలు ఆటలాడుకోవడంలో నిమగ్నమవ్వగా వారితో ఆనంద్ శ్రీనివాస్ చేరాడు. ఈ క్రమంలో బాలుడు గాలిపటాన్ని ఎగుర వేయగా అది మిద్దెపై ఉన్న విద్యుత్తు తీగలపై పడింది. దాన్ని తీయడానికి వెళ్లిన ఆనంద్ శ్రీనివాస్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. చికిత్స కోసం రాయచోటి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయం: పుంగనూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

... సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) బి.కుమార్ రాజు, తండ్రి బి.జయచంద్రరాజు, డి.నెం.15-76-4, బ్రాహ్మణ వీధి, తేరు మాను తోట వీధి,పుంగనూరు, చిత్తూరు జిల్లా -517247
2) బి.లక్ష్మి భర్త బి.కుమార్‌రాజు, డి.నెం.15-76-4, బ్రాహ్మణ వీధి, తేరు మాను తోట వీధి,పుంగనూరు, చిత్తూరు జిల్లా -517247
3) జి.శివకుమార్ తండ్రి జి.వెంకటరమణ నివాసం: డి.నెం.6-92-ఎ, కెకె.పాళ్యం, పుంగనూరు, చిత్తూరు జిల్లా - 517247

ఎన్‌పిఏ తేది: 29.02.2016 డిమాండ్ నోటీసు తేది: 17.11.2025
ఋణ మొత్తం రూ.10,00,000 (పదిలక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: PUNGATF1411280016
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 23,68,734/- (ఇరవై మూడు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్‌జిల్లా, పుంగనూరు మండలం, రాగానిపల్లి సర్వే గ్రూపు, పుంగనూరు మున్సిపాలిటీ, పుంగనూరు టౌన్, బ్లాక్ నెం.31, సర్వేనెం.241/3 లోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 79 అ. ఉత్తరం నుండి దక్షిణం: 43 అ. వెరశి 3397 చ.అ. లేదా 377 1/2 చ.గ. హద్దులు: తూర్పు: సి.చెంగమరాజు ఆస్తి, పడమర: కె.రామరాజు ఆస్తి, ఉత్తరం:జి.నరసప్ప దక్షిణం: జి.కదిరప్ప ఆస్తి

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము ...

స్థలం: పుంగనూరు సం/- అధీకృత అధికారి,
తేది: 10.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయం: పుంగనూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఎన్‌పిఏ తేది: 31.03.2016 డిమాండ్ నోటీసు తేది: 17.11.2025
ఋణ మొత్తం రూ.14,00,000 (పద్నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: PUNGATF151030019
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 68,37,981/-

స్థలం: పుంగనూరు సం/- అధీకృత అధికారి,
తేది: 10.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయం: పుంగనూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఎన్‌పిఏ తేది: 31.05.2013 డిమాండ్ నోటీసు తేది: 24.11.2025
ఋణ మొత్తం రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: PUNGATF1203290001
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 22,09,981/-

స్థలం: పుంగనూరు సం/- అధీకృత అధికారి,
తేది: 10.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయం: పుంగనూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఎన్‌పిఏ తేది: 29.02.2016 డిమాండ్ నోటీసు తేది: 17.11.2025
ఋణ మొత్తం రూ.10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: PUNGATF1509280001
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 45,80,273/-

స్థలం: పుంగనూరు సం/- అధీకృత అధికారి,
తేది: 10.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

WITHOUT CIBIL ITR Personal Business Loans Arranged 1st&2nd Mortgage Loans Interest Free Business Personal Loans Also Arranged. ✆7013698363.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి,
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

CARDIOLOGY

డా||సి.వెంకటరమణ, M.D.,D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణగుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పిడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, ఫేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా||ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి&రెడ్డికాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

సూర్య
మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా|| ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా|| బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా|| యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర|| సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం|| స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా|| రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా|| కె.కీర్తన
MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
+ 24 గం||ల అత్యవసర చికిత్స
+ NICU + PICU + నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
+ వెంటిలేటర్
+ CPAP, SURFACTANT వేయుట
+ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

RHEUMATOLOGY

డా|| దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp:Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: ✆ 77023 22499.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ *జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫైడ్ కోర్సులు ఆన్‌లైన్లో నేర్పబడును. అడ్మిషన్లు ప్రారంభము & ICAS Appలో క్లాసులు J శ్రీనివాస్. 9966666659

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ & ఖాళీ సైట్లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: 9703050098, 7893233230.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

GENERAL

3BHK Corner Flat in Prime Sivajyothi Nagar Near bypassroad&SrivariSanidhi 3BHK, 3Bathrooms, 1500Sqft, NorthFacing&Partially furnished, CarParking QuickSale-Serious Buyers only ✆ 9849997431.

PLOT FOR SALE

GENERAL

నాయుడుపేట బస్టాండ్‌కి 3KMలో 74 ఎకరాల తుడా అప్రూవల్ లేఔట్, 6లైన్ రోడ్డు అతి చేరువలో ప్లాట్లు కలవు. 1Sq.ft 510 మాత్రమే 9966066111.

రేణిగుంట-ఎగువమల్లవరం హైవేకి దగ్గరగా 30x60 అడుగులు, తుడా అప్రూవల్ పశ్చిమముఖం గల ప్లాట్ అమ్మబడును Cont: 8500051281.

తిరుపతి-చంద్రగిరి రోడ్డులో చెర్లోపల్లి సర్కిల్, పుదిపట్ల, SBI కాలనీలలో కొన్నిప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర||(No Mediators Plz) ✆9247152500

34 X 65.5 West Facing Plot at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati for Sale. Con: 9949093939.

TPT, Korlagunta, Near Ranjithdabha, Tuda Approved Semi Commercial Plot for Sale.100Ankanas. Hospitals, Offices ✆ 8919506007

LEASE/ RENT

GENERAL

కమర్షియల్ ల్యాండ్ హార్సిలీ హిల్స్ దగ్గర హైవే రోడ్డుకి స్కూలుకు, కాలేజీలకు, హాస్పిటల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌కు Lease/ Rentకు ఇవ్వబడును.93032 96785.

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs.350/ Sq.Ft. Ct: 9444191414.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National highway Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Renigunta-517520, Tirupati Dist, A.P ✆ 9849046567/ 9849982900. Email: pcrayulu @gmail.com & pcrwhltd @gmail.com, web: www. pcrware housingltd.com

Independent 2bhk in 2nd Floor for Rent with Lift, 2W Parking at Plot 13, TUDA Plots, Royal Nagar, Tiruapti. Rent 13K (2 Months Advn) Call: 9849982411.

తిరుపతి అంకాలమ్మ గుడి దగ్గర opp:RTC బస్టాండ్ ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్ 3BHK-404 నార్త్‌ఫేస్ ఫ్లాట్ అద్దెకు కలదు. Ph: 9866361369.

JOBS

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

పార్ట్‌టైం/ ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కల్గిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS ✆ 80086 08966

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @rediffmail.com

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/9866013723. Email: sravan4895 @ gmail.com, srinu.hr@ rediffmail.com

Wanted Teachers PET Trained Computer Operator HindiPandit for Classes VI to X Maths Trained for Primary Spoken and Communication Skills ✆9392513633,9441473820.

కడపలో డా|| పరమేశ్వర రావు ENT (చెవి, ముక్కు, గొంతు) హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు నర్సులు, కాంపౌండర్స్ & ఇంట్లిలో పని చేయుటకు ఇద్దరు ఆడవారు కావలెను. కడప వారికి ప్రాధాన్యత. ✆ 9492410402

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

ఉమ్మడి కడప జిల్లా, చిత్తూరు జిల్లాల్లో ఆయుర్వేద ప్రోడక్ట్స్ డెలివరి చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 12వేలు + ఇన్‌సెంటివ్స్. Cont: 9398426624.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

తిరుపతిలో KGN కంపెనీ, భారత్ పెట్రోలియం బంకులో తిరుచానూరు రోడ్డు, అర్బన్ హాట్ వద్ద P/F గా పనిచేయుటకు M/F కావలెను.Q: 10th age 20 yrs, మంచిజీతం ✆7013735799 /8008045411.

తిరుపతిలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ మరియు అల్ట్రాసౌండ్ టైపిస్ట్/ కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును ✆9281451977.

తిరుపతిలోని ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Females) కావలెను. Qual: 10th క్లాస్. Cont:9110567069.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

వైభవంగా నారసింహునికి పూజలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: తరిగొండలో వెలసిన శ్రీలక్ష్మీన రసింహస్వామికి వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. శనివారం ఉభయ దేవేరులతో కొలువైన శ్రీలక్ష్మీనర సింహస్వామిని పట్టువస్త్రాలు, ప్రత్యేకాభరణాలతో అలంకరిం చారు. భక్తుల జయజయధ్వానాల నడుమ స్వామికి అభి షేకం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.

తరిగొండలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి

రాయచోటి

• రాయచోటి • పీలేరు

యువత ఆవిష్కరణలు దేశాభివృద్ధికి తోడ్పడాలి

రాయచోటి, న్యూస్‌టుడే: యువత ఆలోచనలు, ఆవిష్కరణలు దేశాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలి పారు. దిల్లీలో శనివారం జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 మేకింగ్ ఇండియా స్టార్టప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యంగ్ లీడర్స్ వినూత్నంగా ఆలోచించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ-స్పోర్ట్స్ రంగం యువ తకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమానికి శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు హాజరయ్యారు.



దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోండి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వాల్మీకిపురం క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక సీఎస్ఆర్ క్రీడామైదానంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ కిట్లు ఆవిష్కరించారు. స్నేహపూర్వక వాతావరణంలో టోర్నమెంట్ జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బండమాకుల వీధి యూత్ సభ్యులు, టోర్నమెంట్ నిర్వాహకులు రెడ్డిబాషా, హసన్, అంజాద్, అక్రమ్ పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ఆవిష్కరిస్తున్న శ్రీధర్

వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం.. ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లిలో తితిదే ఆధ్వర్యంలో ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన ప్రతులను డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈనెల 19 నుంచి 28 వరకు ఉత్సవాలు ఉంటాయన్నారు. కూష్మాండ బలి, చలువ పందిళ్లు, దీపాలంకరణ, మౌలిక వసతులపై సమీక్షించారు. వేద పండితులు కృష్ణప్రసాద్‌భట్టర్, రమేష్‌స్వామి, నరసింహస్వామి, నగేష్, ఆనందనాయుడు, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛ నీరు.. ఎన్నటికి దరిచేరు?

✦ **నిరుపయోగంగా శుద్ధజల కేంద్రాలు**

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామాల్లో శుద్ధజల కేంద్రాలు ఏర్పాటు చేసింది. కొంతకాలం గ్రామాల్లోని ప్రజలకు శుద్ధజల కేంద్రాల నుంచి స్వచ్ఛమైన నీటిని అందించారు. అనంతరం వాటిని పట్టించుకోకపోవడంతో కొన్ని గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ జలం అందని ద్రాక్షలా మారింది. రూ.లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన కేంద్రాలు నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. వర్షాలు కురిసి నీరు పుష్కలంగా ఉండటంతో తాగునీటి సమస్య లేదు. కొన్ని గ్రామాల్లో తాగు నీటి పైపులు లీకై, నీరు కలుషితమవుతోంది. శుద్ధజల కేంద్రం నుంచి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని మహిళలు కోరుతున్నారు.

పీలేరులో నిరుపయోగంగా శుద్ధి జల కేంద్రం

వినియోగంలోకి తెస్తాం

నిరుపయోగంగా ఉన్న శుద్ధజల కేంద్రాలను పరిశీలించి వినియోగంలోకి తెస్తాం. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందజేయడానికి చర్యలు తీసుకుంటాం. కొన్నిచోట్ల నిర్వహణ సక్రమంగా లేక కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. సర్పంచులతో చర్చించి, వాటిని వినియోగంలోకి తెస్తాం. - **మధుసూదన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కంభంవారిపల్లి**

❖ కంభంవారిపల్లె మండలం గర్నిమిట్టలో రూ.లక్షలు వెచ్చించి, ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం నిరుపయోగంగా ఉంది. గత ప్రభుత్వంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్మించారు. కొంతకాలం ప్రజలు శుద్ధ జల కేంద్రం నుంచి నీరు తెచ్చుకొన్నారు. తర్వాత అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది.

❖ పీలేరు మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఇక్కడ గొర్రెల వారపు సంత జరుగుతుంది. గొర్రెలు, మేకల పెంపకందారులు సంతకు వస్తున్నప్పుడు, వారికి తాగునీరు అవసరం నిమిత్తం శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశారు. నెలలు గడుస్తున్నా, ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు. రైతులు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.

❖ మండలంలోని గూడరేవుపల్లెలో శుద్ధజల కేంద్రం నుంచి మహిళలు నీటిని తీసుకెళ్లేవారు. ఇటీవల మోటారు మరమ్మతుకు గురైంది. గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా, స్పందించలేదు. మోటారు బాగు చేసి.. శుద్ధి జలాన్ని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

❖ గుర్రంకొండ మండలం సంగసముద్రంలో దాతల సహకారంతో శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహణ సక్రమంగా లేక నిరుపయోగంగా మారింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ? స్థానిక మదనపల్లె రోడ్డులో చెత్త సేకరణ వాహనం రావడం లేదు. దీంతో నివాసాల్లో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. అధికారులు స్పందించి సమయానికి వీధిలో చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలి. **- మల్లికార్జున, స్థానికుడు**

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకుంటాం. **- రవి, కమిషనర్**

? పట్టణంలోని గాలివీడు రోడ్డులో నాలుగు రోజుల కిందట పైపులైను మరమ్మతులకు పెద్ద గుంత తవ్వారు. మరమ్మతుల అనంతరం గుంతను పూడ్చకపోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- ప్రసాద్, స్థానికుడు**

సమాధానం: సిబ్బందితో గుంత పూడ్చేలా చర్యలు తీసుకుంటాం. **- విశ్వకిరీటి, పురపాలిక ఏఈ**

? పట్టణంలోని కె.రామాపురం వీధిలో పలు చోట్ల తాగు నీటి పైపులైన్ల వాల్వులు లీకవుతున్నాయి. వృథా నీటితో రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. **- ప్రియాంక, స్థానికురాలు**

సమాధానం: వెంటనే పరిశీలించి వాల్వులకు మరమ్మతులు చేయిస్తాం. **- విశ్వకిరీటి, పురపాలిక ఏఈ**

అర్జీలిస్తే పాసుపుస్తకాల్లో తప్పొప్పులకు పరిష్కారం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులుంటే అర్జీలు పెట్టుకుని పరిష్కరించుకోవచ్చని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పందిళ్లపల్లె పంచాయతీలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల గురించి లబ్ధిదారులను వివరిస్తున్నారా? ఇప్పటివరకు ఎన్ని పంపిణీ చేశారని తహసీల్దార్ ప్రాంతికుమార్‌ను ప్రశ్నించారు. మండలంలో 3,617 పాసుపుస్తకాలకు 3,049 రైతులకు అందజేశామని తహసీల్దారు వివరించారు. క్యూఆర్ కోడ్ ద్వారా రైతులు భూమిని గుర్తించేలా రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించాలని జేసీ సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్‌గా సురేష్

పీలేరు, న్యూస్‌టుడే: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి211ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా పీలేరుకు చెందిన సురేష్ ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లాలోని వాసవీక్లబ్స్ గవర్నర్ పోస్టుకు తిరుపతిలో శనివారం జరిగిన ఎన్నికల్లో పీలేరు క్లబ్ తరఫున నామినేషన్ వేయడంతో ఎన్నికల పరిశీలకులు సురేష్ అనుభవాన్ని, విద్యార్హతలు దృష్టిలో ఉంచుకుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026 ఏడాది మొత్తం జిల్లాలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలను సురేష్ పర్యవేక్షిస్తారు. ఈయన పీలేరు యూనియన్ బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

క్రికెట్ విజేత పోలీసు జట్టు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలో జరిగిన క్రికెట్ పోటీల్లో పోలీసు జట్టు విజేతగా నిలిచింది. పోలీసు, రెవెన్యూ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. విజేత జట్టు కెప్టెన్ డీఎస్పీ మహేంద్ర, క్రీడాకారులకు క్రీడాభారతి కార్యదర్శి నరేష్‌బాబు, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి మురళీధర్, ఎస్‌బీ సీఐ రాజారెడ్డి ట్రోఫీ అందజేశారు.

జిల్లా సాధనకు అఖిలపక్ష కమిటీ

అఖిలపక్ష కమిటీని ప్రకటిస్తున్న నాయకులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పరిసర 14 మండలాల ప్రజల ఐక్య పోరాటంతోనే నూతన జిల్లా సాధ్యమని జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు టి.ఈశ్వర్ అన్నారు. పాత కోర్టు సమీపంలోని అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సాధన శిబిరంలో నూతన అఖిలపక్ష కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎమ్మార్పీఎస్ నేత రామాంజినేయులు, గౌరవాధ్యక్షులుగా విశ్రాంత జడ్జి రెడ్డికుమార్, ఉపాధ్యక్షులుగా విద్యార్థి సంఘం నేత కోటేశ్వరరావు, న్యాయవాది ఆనంద్ కుమార్, రజక సంఘం నేత రమేష్ బాబు, సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, జనసేన నాయకుడు రామా శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పీ నేత శంకర్‌నాయక్, బీటీపీ నాయకులు పల్లం రామచంద్ర, హెచ్‌ఎం టీవీ రమేష్‌లు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా వడ్డెర విద్యావంతుల వేదిక నాయకుడు జీవానందం, తెదేపా నాయకులు వీరబల్లి జయరాం, కాంగ్రెస్ నాయకులు చెన్నక్రిష్ణ, రజక సంఘం నేత శ్రీనివాసులు, జనసేన నాయకుడు ఇనయతుల్లాలను ఎన్నుకున్నారు. రాజకీయాలకు అతీతంగా నాయకులు రాయచోటి జిల్లా కేంద్రం కోసం కలిసి రావాలని అఖిలపక్షం అధ్యక్షుడు టి.ఈశ్వర్ పిలుపునిచ్చారు.

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: రాయచోటికి చుట్టూ 40 కిలోమీటర్ల పరిధిలో ఉండే 14 మండలాలను కలిపి కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పల్లం రామచంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద జిల్లా సాధన సమితి ఏర్పాటు చేసిన శిబిరానికి ఆయన మద్దతు ప్రకటించారు.

ఎస్టీ కాలనీలో అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ గురుప్రసాద్

అతిగా మద్యం తాగితే అనారోగ్య సమస్యలు

రాయచోటి: మద్యం అతిగా తాగడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఎక్సైజ్ సీఐ గురుప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఎస్టీ కాలనీలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కాలేయం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ వ్యసనాల నుంచి బయట పడాలనుకునే వారు ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న డీ అడిక్షన్ సెంటర్లలో చేరితే పూర్తి సహాయం అందిస్తామన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై పి.లక్ష్మీనరసయ్య, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ పెంచాలి

పీలేరు, న్యూస్‌టుడే: ప్రజా రవాణా శాఖలో 30-40 ఏళ్ల పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి నెలకు ఇస్తున్న పింఛన్ రూ.7,500కు పెంచాలని ఆ సంఘం పీలేరు డిపో అధ్యక్షుడు డి.వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డులు ఇప్పించాలని, లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని కోరారు. ప్రజా రవాణాశాఖను ప్రభుత్వంలో విలీనం చేసినా విశ్రాంత ఉద్యోగులకు కలిగిన ప్రయోజనం ఏమిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సభ్యులు లక్ష్మయ్య, సుబ్బానాయుడు, సుబ్రమణ్యం, కేసీ రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సోదరుడు, తెదేపా నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం దిన్నెపాడు పంచాయతీ వడ్డెపల్లెలో సిమెంటు రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. నరసింహరాజుగారిపల్లెలో జరిగిన శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి హాజరయ్యారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్, ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్, డీసీసీబీ అధ్యక్షుడు దేవేంద్రారెడ్డి, లక్ష్మీరాజు, సర్పంచి లక్ష్మీనారాయణ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ధర్మరాజు, మండల కన్వీనర్ శంకారపు జయరాయ పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

బస్టాండు చెంత.. వ్యర్థాల చింత

కలికిరి, న్యూస్‌టుడే: కలికిరి ఆర్టీసీ బస్టాండు వెనుక భాగంలోని స్థలం వ్యర్థాలకు నిలయంగా మారింది. ముళ్లపొదలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. విషపురుగులు, దోమల బెడదతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్టాండు వెనుక స్థలంలో అలముకున్న ముళ్లపొదలు, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దీపం.. అలంకారప్రాయం

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాయచోటి-మదనపల్లె జాతీయ రహదారి చిన్నమండెంలో డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన వీధిదీపాలు అలంకారప్రాయంగా మారాయి. చిన్నమండెంలో దాదాపు కిలోమీటరు పొడవునా డివైడరు ఏర్పాటు చేసి అందులో స్తంభాలు వేసి దీపాలు అమర్చారు. నాలుగేళ్లు దాటుతున్నా విద్యుత్తు కనెక్షను ఇవ్వలేదు. చీకటి పడితే వాహనాల వెలుతురులోనే ప్రజలు రోడ్డు దాటాల్సి వస్తోంది. అధికారులు దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.



బాగు చేశారు.. తాళమేశారు!

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: వాల్మీకిపురం ఆర్టీసీ బస్టాండులో డిసెంబరులో మరమ్మతుల పేరుతో మరుగుదొడ్లు మూసివేశారు. బాగు చేసి రోజులు గడుస్తున్నా తాళం తీయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మహిళల పరిస్థితి దయనీయంగా మారింది. ఉన్నతాధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మరుగుదొడ్లకు వేసిన తాళాలు తీయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉచితం కష్టం.. ఛార్జీ చెల్లింపునకు సిద్ధం

పీలేరు, న్యూస్‌టుడే: సంక్రాంతికి దూరప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు పీలేరు బస్టాండులో శనివారం ఉచిత బస్సులో సీట్ల కోసం పోటీ పడ్డారు. కొందరు మహిళలు ఉచిత బస్సులో ఎక్కేందుకు వీలులేకపోవడంతో తిరుమల వెళ్లే తిరుపతి డిపో బస్సులో ఛార్జి చెల్లించి ఎక్కారు. లగేజీతో వచ్చిన వృద్ధులు బస్సులు ఎక్కడానికి యువతతో పోటీ పడలేక గంటల తరబడి బస్టాండులో వేచి ఉండి ఖాళీగా వచ్చిన పల్లెవెలుగు బస్సులో వెళ్లారు. సంక్రాంతి రద్దీ మార్గాల్లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, అయినా రద్దీ తగ్గడం లేదని సుండుపల్లె, తలపుల, రాయచోటి, మదనపల్లె, తిరుపతి మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందని బస్టాండు మేనేజరు బాబు నాయక్ తెలిపారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

చిన్నమండెం, న్యూస్‌టుడే: కామన్ సర్వీసు రూల్స్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు త్వరగా పదోన్నతులు కల్పించాలని ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరంలో మిగిలిన నాలుగు ఆప్షనల్ సెలవులను వ్యక్తిగతంగా కాకుండా పాఠశాల మొత్తానికి ఇచ్చేలా పునరాలోచించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా గౌరవాధ్యక్షుడు పరశురాం మాట్లాడుతూ ప్రభుత్వం సంక్రాంతి కానుక 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలన్నారు. అనంతరం చిన్నమండెం మండల ఏపీయూఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా మనోహర్, సహాధ్యక్షుడిగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా రామమోహన్, కోశాధికారిగా ప్రవీణ్, కన్వీనర్‌గా పురుషోత్తం నాయక్, కార్యదర్శులుగా రమణ, హరినాథ్, ఉపాధ్యక్షుడిగా రాచరాయుడు, కార్యవర్గ సభ్యుడిగా ఏడుకొండలు ఎన్నికయ్యారు.

సమావేశంలో పాల్గొన్న ఏపీయూఎస్ నాయకులు

అప్రమత్తతతోనే చోరీలకు అడ్డుకట్ట

చిన్నమండెం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ వేళ ఊళ్లకు వెళ్లేవారు చోరీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుధాకర్ కోరారు. చిన్నమండెం బస్టాండు ఆవరణలో శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఊళ్లకు వెళ్లేవారు ఇంటి తాళాలను ఎక్కడపడితే అక్కడ పెట్టరాదని, పక్కింటి వారికి, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. బీరువా తాళాలు ఇంట్లో పెట్టవద్దని, ఇంట్లో బంగారు ఆభరణాలు, డబ్బు ఉంచరాదన్నారు. కొత్త వ్యక్తులు మీ ప్రాంతాల్లో కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనాల్లో వెళ్లేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. **సంబేపల్లె, న్యూస్‌టుడే:** సంబేపల్లె మండలం మోటకట్ల కస్పాలో ఎస్సై రవికుమార్ ప్రజలకు చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు.

చిన్నమండెంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుధాకర్

రెండు మండలాల పరిధిలో పాలేటమ్మ ఆలయం



చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం మండల పరిధిలోని కేశాపురం గ్రామం దేవళంపేట వద్ద మాండవ్య నది ఒడ్డున వెలసిన పాలేటమ్మ ఆలయం రెండు మండలాల పరిధిలో ఉంది. ఇక్కడున్న ఆలయంలో గర్భగుడి జిల్లాలోని గుర్రంకొండ మండల పరిధిలో ఉండగా.. మండపం మాత్రం చిన్నమండెం మండలంలో ఉంది. పూజారులు కూడా నది అవతల ఒడ్డున ఉన్న గుర్రంకొండ మండలం పూజారివాండ్లపల్లెవాసులే. ఏటా మార్చి నెలలో జరిగే తిరునాళ్ల, ఇతర కార్యక్రమాలన్నీ చిన్నమండెం మండలం కేశాపురం గ్రామం పరిధిలో సాగడం గమనార్హం. అన్నమయ్య జిల్లా ఏర్పడక ముందు ఏకంగా జిల్లాలతో పాటు మండలాలు వేరుగా ఉండేవి. అన్నమయ్య జిల్లాలోకి గుర్రంకొండ మండలం రావడంతో రెండు మండలాలు ఒకే జిల్లాలోకి వచ్చాయి.

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

ఏఆర్ ఎస్ఐ ఓబయ్య అంత్యక్రియల్లో పోలీసుల గౌరవ వందనం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా మదనపల్లె ఏఆర్ ఎస్ఐగా పని చేస్తూ గుండె పోటుతో మృతి చెందిన ఓబయ్య (55) అంత్యక్రియలు శనివారం పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. విధినిర్వహణలో ఉండగా ఆయన శుక్రవారం గుండెపోటుకు గురయ్యారు. తిరుపతికి తరలించేలోగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని శనివారం పీలేరు మండలం తలపుల పంచాయతీ పెద్దహరిజనవాడకు తరలించారు. ఆయన మృతికి ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సంతాపం తెలిపారు. తక్షణ ఆర్థికసాయం కింద ఏఆర్ విభాగ అధికారులతో బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్ష అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కూడలి.. రాకపోకలకు హడలి

నాలుగు రోడ్ల కూడలిలో సర్కిల్ లేకపోవడంతో ఇష్టానుసారం వెళ్తున్న వాహనాలు

✦ సర్కిల్ లేక తరచూ ప్రమాదాలు

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: అది నాలుగు రోడ్ల కూడలి.. ఇక్కడ రోడ్డు దాటాలంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఎప్పుడు ఏ వాహనం వచ్చి ఢీకొంటుందోనని భయంతో వణికిపోతున్నారు. ఇరువైపులా చూస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నా ప్రమాదాలు ఆగడం లేదు. ..ఇదీ రాయచోటి నుంచి గాలివీడుకు వెళ్లే రింగు రోడ్డు వద్ద దుస్థితి.

రాయచోటి పట్టణం చుట్టూ రింగు రోడ్డు ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రయాణించే వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు, చెన్నై, బెంగళూరు, రాణిపేటతోపాటు పలు నగరాలకు రాయచోటి మీదుగా అధిక సంఖ్యలో సరకు రవాణా వాహనాలు వెళ్తున్నాయి. సరైన సమయానికి సరకు చేర్చాలన్న ఆలోచనతో వేగంగా వెళ్లే వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోతుంటే.. మరికొందరు కాళ్లు, చేతులు పోగొట్టుకున్నారు.

ప్రజలు కదిలినా..

సమీప గ్రామాల ప్రజలు నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరినా నాడు అధికారులు పట్టించుకోలేదు. దీంతో అబ్బవరం గ్రామానికి చెందిన ఆనందరెడ్డి అనే వ్యక్తి సాయంతో ప్రజలంతా కలిసి సర్కిల్ ఏర్పాటు చేసేందుకు యత్నించారు. జాతీయ రహదారి అధికారులు దాన్ని అడ్డుకున్నారు. అయినా ప్రజలంతా ఇక ప్రాణాలు పోయేందుకు వీలు లేదని భావించి 2021లో రాత్రికి రాత్రి సర్కిల్ నిర్మించారు. నాటి నుంచి చాలా వరకు ప్రమాదాలు తగ్గిపోయాయి.

విస్తరణ పేరిట తొలగించడంతో..

ప్రస్తుతం రోడ్డు విస్తరణలో భాగంగా ఉన్న సర్కిల్‌ను జాతీయ రహదారి అధికారులు తొలగించారు. దీంతో తాజాగా బైక్, కంటైనర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కంచరపల్లికి చెందిన శ్రీనివాసులు(45) లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటర్‌ను కంటైనర్ కొంత దూరం లాక్కెళ్లడంతో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. ఇలా ఏదో ఒక దుర్ఘటన జరుగుతుండటంతో ప్రజలు వెంటనే నాలుగు రోడ్ల వద్ద కూడలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జన విజ్ఞాన వేదిక కాలమానిని ఆవిష్కరణ

రాయచోటి, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక రూపొందించిన కాలమానిని శనివారం డీఈవో సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. స్థానిక డైట్ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచి, సమాజంలో మూఢ నమ్మకాలను దూరం చేసేందుకు జన విజ్ఞాన వేదిక నాయకులు కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధిలో నూతన ఒరవడులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నరసింహారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాష్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా జేవీవీ ప్రధాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణలో డీఈవో తదితరులు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

శివరాణి (పాతచిత్రం)

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: కంభంవారిపల్లి మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీ ఎగువ రాచపల్లె వద్ద చిత్తూరు - కడప జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థిని శివరాణి మృతి చెందారు. సంబేపల్లె మండలం దేవపట్లకు చెందిన శివరాణి తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సంక్రాంతి సెలవులు కావడంతో అన్న మల్లేశం తిరుపతికి వెళ్లి, ద్విచక్రవాహనంలో ఇంటికి తీసుకు వస్తుండగా మార్గమధ్యంలో ఎగువ రాజుపల్లె వద్ద కడప నుంచి చిత్తూరు వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వారిని 108 వాహనంలో తరలించగా అప్పటికే శివరాణి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మల్లేశానికి గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

రాజశ్రీ లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.NO.18/2019 / OS.NO.80/2017

కుడుముల రామచంద్ర రెడ్డి, తండ్రి నాగిరెడ్డి @ నడిపన్న, సాకిన్ నాగిరెడ్డిగారిపల్లి H/o తూముకుంట గ్రామం, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.

..పిటీషనర్ /డి.హెచ్. ఆర్

V/s

సప్పిడి వీరబద్ర నాయుడు @ వీరబద్రయ్య, తండ్రి పాపబతుడు, హిందూ, 55 సం॥లు, వ్యవసాయం మరియు వ్యాపారం వలన జీవనం, సాకిన్ ఎగువమూలపల్లి, H/o తూముకుంట గ్రామం, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా. ..రెస్పాండెంట్/ జె.డి.ఆర్.

ప్రకటన

పై నెంబరు దావాలోని పిటీషనర్ రెస్పాండెంట్ అయిన నీపైన ఈ క్రింద కనబరచిన షెడ్యూల్ ఆస్తిని వేలం వేయుటకు గాను రాజశ్రీ కోర్టు వారు 21-01-2026వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. ఆ దినం రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు వేలంలో పాల్గొనవలసిన వారు వేలంలో పాల్గొనవచ్చును. అని ఇందుమూలంగా తెలుపుచున్నాము.

షెడ్యూల్:

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, తూముకుంట గ్రామ పొలంలో ఉండు భూములకు నెంబరు వారి వివరం.

1). సర్వే నెం.589-1 AC.1.00 సెంట్లు పూరా, 2). సర్వే నెం.588-1 AC.0.56 సెంట్లు పూరా.

డి.హెచ్.ఆర్. విలువ: 2,00,000/-
అమీనా విలువ: 3,00,000,00

యం.యల్. రామచంద్ర రెడ్డి,
బి.కాం. యల్. యల్. బి
పిటీషనర్ తరపున వకీలు,
లక్కిరెడ్డిపల్లి,

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖను శనివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని విద్యా భవనంలో అధికారులు మోహన్, గురుప్రసాద్, కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా బుజ్జన్న, ప్రధాన కార్యదర్శిగా తులసీదాస్, కోశాధికారి సుదర్శన్, మహిళ కార్యదర్శి నాయకులుగా విజయశ్రీ, షబీనాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొత్తగా ఎన్నికైన సభ్యులు

ప్రమాదాల నివారణకు కృషి

పుంగనూరు, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారిద్దామని ఎమ్మీవి సుప్రియ కోరారు. జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ పాఠశాలలో అవగాహన కల్పించారు. శిరస్త్రాణం, సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలించొద్దన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరిలో చైతన్యం తీసుకురావాలన్నారు.

రూ.4 లక్షలతో బోరు పనులు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: రొంపిచెర్ల మండలంలోని చెంచెరెడ్డిగారిపల్లె పంచాయతీలోని ఆర్.బెస్తపల్లెలో గతంలో బోరు తవ్వినా నీరు పడలేదు. గ్రామస్థులు తెదేపా ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన అధికారులతో మాట్లాడి రూ.4 లక్షలు మంజూరు చేయించడంతో శనివారం బోరు తవ్వారు.

గుంత వదిలేశారు.. ప్రమాదాన్ని పిలిచారు

సోమల- పుంగనూరు మార్గంలో చెన్నపట్నం డ్యామ్ నుంచి వయా మేలిమంద కందారు మార్గంలో చింతలవారిపల్లె వద్ద ఆరేళ్ల క్రితం కల్వర్టు నిర్మాణం కోసం గుంతలు తవ్వేశారు. అప్పటి నుంచి నీరు నిల్వ ఉంటోంది. వాహనదారులు గోతిలో పడిపోతున్నారు. 2 రోజుల క్రితం ఓ ద్విచక్ర వాహనదారుడికి గాయాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, సోమల

రోడ్డుపై మురుగుతో ముప్పు

పుంగనూరు మండలంలోని చదళ్ల పంచాయతీ చెల్లెపల్లెలో సీసీ రోడ్డు వేసి కాలువలు నిర్మించలేదు. ఇళ్లలోని వాడుక నీరు, మురుగు రోడ్డుపై చేరుతోంది. దీంతో ప్రజలు బురదలో నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

విజ్ఞానాన్ని వెతుక్కోవాల్సిందే!

రామసముద్రంలో గ్రంథాలయం చిరునామా ఏడాదికోసారి మారిపోతోంది. పదేళ్లుగా ఇదే పరిస్థితి ఉంది. 20 ఏళ్ల క్రితం రామసముద్రంలో అప్పటి చిత్తూరు ఎంపీ నిధులతో గ్రంథాలయం నిర్మించారు. తర్వాత ఉన్నత పాఠశాలలోకి మార్చారు. ప్రస్తుతం ఎస్సీ కమ్యూనిటీ భవనంలోని చిన్న గదిలో పుస్తకాలు బల్ల వేశారు. లైబ్రేరియన్ కూడా లేకపోవడంతో వారానికోసారి ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ వస్తుంటారు. -న్యూస్‌టుడే, రామసముద్రం

మట్టి దారితో అవస్థలు

నిమ్మనపల్లె మండలంలోని ఆచార్లపల్లె నుంచి భూముల గట్టకు వెళ్లే రోడ్డు మట్టిది కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు ఇరుకుగా ఉండటంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు తప్పించుకునే వీలు లేకుండా పోతోంది. ఈ మార్గంలో మదనపల్లె పట్టణానికి పాలు, పండ్లు తీసుకెళ్లేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. వాహనాల రాకపోకలు సాగించేలా రోడ్డు బాగు చేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిమ్మనపల్లె

క్రికెట్ విజేత పోలీసు జట్టు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలో వాల్మీకిపురం జీవీఎస్‌ఎస్ సొసైటీ నిర్వాహకుడు శ్రీధర్‌కుమార్, అన్నమయ్య జిల్లా క్రీడాభారతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో మదనపల్లె పోలీసు జట్టు విజేతగా నిలిచింది. పోలీసు, రెవెన్యూ జట్టు ఫైనల్లో తలపడ్డాయి. విజేత జట్టు కెప్టెన్ డీఎస్పీ మహేంద్ర, క్రీడాకారులకు క్రీడాభారతి కార్యదర్శి నరేష్‌బాబు, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి మురళీధర్, ఎస్‌బీ సీఐ రాజారమేష్ ట్రోఫీ అందజేశారు. సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న డీఎస్పీ మహేంద్ర, సభ్యులు

చోరీలపై నిఘా పెంచండి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల్లో చోరీలు నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవులకు ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని మైకుల ద్వారా పోలీసు సిబ్బంది చాటింపు వేయాలన్నారు. ఇంట్లో భారీ నగదు, బంగారు ఆభరణాలు ఉంచొద్దన్నారు. ముందుగా పోలీసులకు సమాచారం ఇస్తే గస్తీ కాస్తామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 112 లేదా సమీప ఠాణాలో సమాచారం ఇవ్వాలన్నారు.

గంగమ్మ దేవస్థానంలో విచారణ

బోయకొండ (చౌడేపల్లె), న్యూస్‌టుడే: ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ఈవో ఏకాంబరంపై తెదేపా నాయకుడు నాగేశ్వరనాయుడు రాష్ట్ర దేవాదాయ శాఖకు ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా కాణిపాకం దేవస్థానం ఈవో కిశోర్ శనివారం విచారణ చేపట్టారు. హుండీ లెక్కింపులో అక్రమాలు, అనధికారికంగా 30 మంది ఉద్యోగుల నియామకం, అమ్మవారికి సమర్పించే పెద్దభోగాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అభియోగాలపై విచారణ సాగింది. ఫిర్యాదుదారు నుంచి వివరాలు సేకరించారు. ఈవో వివరణ తీసుకొని ఉన్నతాధికారులకు నివేదిస్తామని కిశోర్ తెలిపారు.

రూ.లక్షలు పోశారు.. లక్ష్యం మరిచారు

పుంగనూరు, మదనపల్లె, న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జన నియంత్రణలో భాగంగా పట్టణాల్లో ఏర్పాటు చేసిన సామాజిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల సామగ్రి పాడవడం, మరికొన్ని ప్రాంతాల్లో సౌకర్యాలు లేకపోవడంతో వృథాగా వదిలేశారు. స్థానిక సంస్థలు నిధులు వెచ్చిస్తున్నా లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు.

తోపుమఠంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

పైపులు విరిగిపోయాయి..

పుంగనూరు పురపాలకలో 31 వార్డుల్లో 63 వేల మంది వరకు ప్రజలు నివాసం ఉంటున్నారు. ఇక్కడ తోపుమఠం కాలనీలో నిర్మించిన మరుగుదొడ్లు పాడయ్యాయి. ట్యాంకు పైపులు విరిగిపోయాయి. భగత్‌సింగ్ కాలనీ, దూళ్లవారిండ్లు, తూర్పుమొగశాలలోనూ ఇదే పరిస్థితి. పురపాలక బస్టాండ్, పుంగమ్మ చెరువు కట్టపై ఉన్నవి వినియోగంలో ఉన్నాయి. చౌడేపల్లె రోడ్డు, ఇందిర, ప్రధాన తపాలా కార్యాలయం, తూర్పుమొగశాల, అంబేడ్కర్ కూడళ్లలో నిర్మించాల్సి ఉంది.

అపరిశుభ్రతతో ఇబ్బందులు..

మదపనపల్లె పురపాలకలో 35 వార్డుల్లో 1.80 లక్షల మంది వరకు జనాభా ఉన్నారు. తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల నుంచి నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. కానీ మరుగుదొడ్ల నిర్వహణ లోపించింది. ప్రభుత్వ ఆసుపత్రి, ఉర్దూ పాఠశాల, చెంబకూరు రోడ్డు, చిత్తూరు, బెంగళూరు బస్టాండ్లలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. దీంతో ప్రజలు వినియోగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..

పుంగనూరు పట్టణంలో మరుగుదొడ్లు ఎక్కడ అవసరమో గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాం. పాతవాటిని బాగు చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. మదనపల్లె పురపాలక పరిధిలోని మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి సారిస్తాం. పరిశుభ్రంగా ఉంచి వసతులు కల్పిస్తాం.

- మధుసూదనరెడ్డి, ప్రమీల, కమిషనర్లు, పుంగనూరు, మదనపల్లె

ముగ్గులు వేస్తున్న ఆర్‌సీఏ విద్యార్థులు

విశ్వం పాఠశాలలో..

సంస్కృతి ఉట్టిపడేలా ఉత్సవాలు

పుంగనూరు, గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి ముందస్తు సంబరాలను పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పుంగనూరు పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో ముగ్గుల పోటీలు జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పోటీల్లో పాల్గొన్నారు. ❍ అడవి నాథునికుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భోగి మంటలు వేశారు. ప్రిన్సిపల్ రమ, ఎస్ఎంసీ ఛైర్మన్ సదారెడ్డి పాల్గొన్నారు. ❍ మదనపల్లె విద్య: కురబలకోట మండలం అంగళ్లులోని విశ్వం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రోజ్లిన్‌ప్రియ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టు సాధించాలి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ భద్రత ప్రాముఖ్యం గురించి తెలుసుకోవాలని కుప్పం ఫ్రీలాన్స్ సైబర్ సెక్యూరిటీ కన్సల్టెంట్ జోహారి అన్నారు. మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. జోహారి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎథికల్ హ్యాకింగ్‌లో నైపుణ్యం సాధించాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ దినేష్, సమన్వయకర్తలు జున్నుబాబు, సాయికిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు రహదారి బసినికొండలోని హజరత్ ఖాజా సయ్యద్‌షాబాబా అబ్దుల్‌హుసేని దర్గా ఉరుసు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం రాత్రి గంధోత్సవం సందర్భంగా పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి శనివారం వేకువజామున దర్గాకు చేరుకున్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు. ముస్లిం మత గురువులు, దర్గా పెద్దలు పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మతపెద్దలు

ఏఐ ఆధారిత అనువర్తనాలపై అవగాహన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమలకు అనుగుణంగా విజ్ఞానం పెంచుకోవాలని యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్యాకేజ్డ్ యాప్ అభివృద్ధి మేనేజర్ టి.ఆనందకృష్ణ అన్నారు. శనివారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ విభాగం ఆధ్వర్యంలో 'ఒరాకిల్ ఫ్యూజన్ యాప్‌ల రియల్ టైమ్ అమలు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఒరాకిల్ క్లౌడ్, సాస్ ఆధారిత అనువర్తనాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఛైర్మన్ రాంమోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు పురస్కారం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లెలోని శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు టాప్ బయోటెక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ద ఇయర్ 2025 పురస్కారం వచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. బెంగళూరుకు చెందిన అకడమిక్ ఇన్‌సైట్స్ వారు అందజేశారన్నారు. ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకురాలు రమ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

సదుం, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్.అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు ఎం.గిరి పిలుపునిచ్చారు. శనివారం దళిత సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా లోకనాథం, వెంకటస్వామి, గౌరవ సలహాదారులు- చిన్న రెడ్డప్ప, వెంకటరామయ్య, అధ్యక్షుడు- గిరి, ఉపాధ్యక్షుడు- శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి- రామాంజులు, సహాయ కార్యదర్శి- శ్రీరాములు, కోశాధికారి- సీతాపతి, లీగల్ అడ్వైజర్‌గా ఎం.శ్రీనివాసును ఎన్నుకున్నారు.

హిందువులు ఐక్యత చాటాలి

బురకాయలకోటలో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: హిందువులు సగర్వంగా, ఐక్యంగా ఉండాలని చిదానందగిరి స్వామి పేర్కొన్నారు. శనివారం బురకాయలకోట వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. చిదానందగిరి స్వామి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, కాపాడాలని సూచించారు. ముఖ్యవక్త బాలాజీ, ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, జయరాంరెడ్డి, సుధాకర్‌నాయుడు, ద్వారకానాథరెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రసన్న వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ప్రతులు ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఈవో వరలక్ష్మి

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లిలో తితిదే ఆధ్వర్యంలో ఉన్న ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన ప్రతులను డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈనెల 19 నుంచి 28 వరకు ఉత్సవాలు ఉంటాయన్నారు. క్యూలైన్లు, చలువ పందిళ్లు, దీపాలంకరణ, మౌలిక వసతులపై సమీక్షించారు. వేద పండితులు కృష్ణప్రసాద్‌భట్టర్, రమేష్‌స్వామి, నరసింహస్వామి, సిబ్బంది నగేష్, నాయకులు ఆనందనాయుడు, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

దారి మారింది..

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో అధ్వానంగా ఉన్న రోడ్లు కూటమి ప్రభుత్వంలో రూపుమారాయి. గతంలో నిధులున్నా బాగు చేయకుండా కాలం గడిపేశారు. కూటమి వచ్చాక ప్రత్యేక దృష్టి సారించి పనులు చేపట్టింది.

రూ.2 కోట్లతో పనులు..

మదనపల్లె నియోజకవర్గంలో వర్షాలతో చాలా వరకు రోడ్లు ఛిద్రమయ్యాయి. గుంతలు కావడంతో కంకర, రాళ్లు తేలి ప్రయాణం నరకంగా మారింది. 'ఈనాడు'లో వరుస కథనాలు రావడంతో ర.భ.శాఖ అధికారులు స్పందించారు. మదనపల్లె- రామసముద్రం దారిలో ఈశ్వరమ్మకాలనీ సమీపంలో రోడ్డు బాగుకు రూ.2 కోట్లు మంజూరు చేశారు. ఆయా పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలను సమస్యల నుంచి గట్టెక్కించారు.

రూపుమారిన రామాచర్లపల్లె మార్గం

సమస్యకు పరిష్కారం..

మదనపల్లె- నిమ్మనపల్లె రోడ్డు అధ్వానంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరిగేవి. పలువురు ప్రాణాలు కోల్పోయినా గతంలో ఎవరూ పట్టించుకోలేదు. ఇటీవల రూ.4.50 కోట్లు రావడంతో సింగిల్ లేయర్ పనులు చేపట్టారు. ✦ బసినికొండ నుంచి రామచర్లపల్లె వరకు రోడ్డును బాగు చేశారు. ✦ మదనపల్లె నుంచి కొత్తపల్లె వెళ్లే దారి రామాపురం వరకు గోతులుగా ఉండేది. అధికారులు దీని రూపురేఖలు సైతం మార్చారు.

నిధులు మంజూరయ్యాయి..

నియోజకవర్గంలో వర్షాలకు పాడైన రోడ్లు బాగు చేశాం. ఈశ్వరమ్మకాలనీ, కొత్తపల్లె వద్ద సిమెంటు రోడ్డు నిర్మించాం. నిమ్మనపల్లె మార్గంలో తారు పనులు చేస్తున్నాం. బెంగళూరు మార్గంలో చీకలబైలు వరకు మరమ్మతులకు రూ.4.50 కోట్లు మంజూరయ్యాయి. రామసముద్రం రహదారికి మరో రూ.4.65 కోట్లు వచ్చాయి. ఆయా పనులు వేగంగా ప్రారంభిస్తాం.

- అరవిందాదేవి, ఈఈ, ర.భ.శాఖ, మదనపల్లె

సప్పలమ్మకు విశేష పూజలు

సీటీఎం క్రాస్‌రోడ్డులోని సప్పలమ్మ ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సర్పంచి ఈశ్వరమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె అర్బన్

క్రీడలతో స్నేహభావం పెంపు

టోర్నమెంట్ ప్రారంభంలో ఎస్సై రమేష్, గ్రామస్థులు

సోమల, న్యూస్‌టుడే: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ✤ కల్లూరు: కల్లూరులోని వీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం సంక్రాంతి ముందస్తు సంబరాలు జరిగాయి. కళాశాల విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ అలీ, కరస్పాండెంట్ సురేష్ బాబు బహుమతులు ఇచ్చారు.

నిరంతర విద్యుత్తు సరఫరాకు కృషి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ సురేంద్ర తెలిపారు. శనివారం తంబళ్లపల్లె, కన్నెమడుగు, కుక్కరాజులపల్లి, గోపిదిన్నె, కోసువారిపల్లిలో మరమ్మతుల పనులు చేపట్టారు. ఎల్ఐలు భాస్కర్, నాగరాజు ఉన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడి నియామకం

కృష్ణమనాయుడు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడిగా ముద్దు కృష్ణమనాయుడు నియమితులయ్యారు. మండలంలోని బొమ్మనచెరువుకు చెందిన కృష్ణమనాయుడు కొన్నాళ్లుగా పార్టీలో కొనసాగుతున్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ పోలీసు అరెస్టు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: టికెట్ లేని ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన నకిలీ పోలీస్ శివశంకర్‌ను శనివారం కదిరి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లికి చెందిన శివశంకర్ మదనపల్లి తాలుకా పీఎస్ రొంపిచర్ల, తితిదే తిరుమల విజిలెన్స్ విభాగంలో 11 సంవత్సరాల పాటు హోంగార్డుగా పని చేశాడు. మద్యానికి బానిసవడం, ఇతర ఆరోపణలు రావడంతో ఆయనను సర్వీసు నుంచి తొలగించారు. రెండు నెలల నుంచి రేణిగుంట, పాకాల, చిత్తూరు రైల్వేస్టేషన్ల పరిధిలో ప్యాసింజర్ రైళ్లలో నేమ్‌ప్లేట్‌తో కూడిన యూనిఫాం ధరించి టికెట్ లేని ప్రయాణికుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఇటీవల సహాయకులతో కలిసి పాకాల సమీపంలో ప్రయాణికుల నుంచి రూ.25 వేలు లాక్కున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. తనకల్లు రైల్వేస్టేషన్‌లో శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నేడు వైద్య శిబిరం

పెద్దతిప్పసముద్రం: కందుకూరులో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. బెంగళూరుకు చెందిన వైదేహి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగే శిబిరంలో క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, ఎముకలు, గ్యాస్ట్రో ఎంటరాలజీ మొదలైన వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ప్రహరీ ధ్వంసం.. 8 మందిపై కేసు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: రేకుల షెడ్డు, ప్రహరీ ధ్వంసం చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. కొత్తపల్లె పంచాయతీ భవానీనగర్‌లోని తమ స్థలంలో ఉన్న రేకుల షెడ్డు, ప్రహరీని కొందరు ధ్వంసం చేసినట్లు వాల్మీకిపురానికి చెందిన సికిందర్‌బాషా ఫిర్యాదు చేశారు. చంద్రకళ, ప్రకాశ్, రమేష్, సుబ్బన్న, వేణు, శ్రీరాంప్రసాద్, మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కోడి పందేల స్థావరంపై దాడులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని సామకోటవారిపల్లెలో కోడిపందెం ఆడుతున్న పలువురిపై కేసులు నమోదు చేశామని ఎస్సై విష్ణునారాయణ తెలిపారు. నలుగురిని పట్టుకొని రెండు కోళ్లు, రెండు ద్విచక్ర వాహనాలు, కారు, రూ.2,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

బాలికపై అత్యాచారయత్నం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై యువకుడు అత్యాచారానికి యత్నించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు యువకుడిని విచారించినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

మాట్లాడుతున్న శంకరప్ప

పుంగనూరు, న్యూస్‌టుడే: దళితుల సమస్యల పరిష్కారానికి దళిత సంఘం కృషి చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు శంకరప్ప అన్నారు. శనివారం స్థానిక బీఎంఎస్ క్లబ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి సభ్యులు కృషి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా కృష్ణప్ప, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంను నియమించామని చెప్పారు. అనుబంధ సంఘాలు, కార్యవర్గాన్ని ప్రకటించారు. నాయకులు కృష్ణప్ప, రాజా, కుమార్, లక్ష్మీపతి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడు అందరికీ స్ఫూర్తి

పుంగనూరులో రక్తదానం చేస్తున్న యువత

పుంగనూరు, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద అందరికీ స్ఫూర్తి అని ప్రముఖ వైద్యుడు శివ పేర్కొన్నారు. ఈనెల 12న యువజన దినోత్సవం సందర్భంగా శనివారం బీఎంఎస్ క్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత వ్యక్తిత్వం, ఐక్యత, సేవాభావం పెంచుకోవాలని సూచించారు. మదనపల్లె బ్లడ్ బ్యాంకు ఆస్పత్రికి 40 యూనిట్ల రక్తాన్ని యువత అందించారు. నాయకులు కుమార్, మహేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాసు పుస్తకాలు వేగంగా పంపిణీ చేయాలి

సిబ్బందితో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కల్యాణి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలు వేగంగా పంపిణీ చేయాలని తహసీల్దారు తపస్వినిని సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి ఆదేశించారు. శనివారం నిమ్మనపల్లె సచివాలయాన్ని తనిఖీ చేశారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. నిమ్మనపల్లెలో 2137 మందికి గాను 1450 మందికి అందజేసినట్లు చెప్పారు. డీటీ సిరాజుద్దీన్, వీఆర్వోలు హేమాంబర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) PUNGANUR
S.O.P.NO.3/2025

Petitioners:
1. Vulavala Mangamma W/o Vulavala Ramachandra,
2. Vulavala Nagabhushanam s/o Ramachandra,
3. Manjula w/o Murali Mohan.
1 & 2 are R/at Seetharaganipalli, Kurujala Post, Ramasamudram Mandal, Annamaiah Dt., & No.3 is R/at Ramamurthy Nagar, Bangalore North
Respondents:NIL

PUBLIC NOTICE

General public is hereby informed that petitioners have applied to the Hon'ble court for issue of a succession certificate in their favour to claim the money in the S.B. A/c No.85433672 Sapthagiri Grameena Bank, Ramasamudram Branch and other benefits being received from the Govt.. standing to the credit of Vulavala Ramachandra in Sapthagiri Grameena Bank, Ramasamudram Branch. The petition stands posted to 22-1-2026 for filing objection if any. Anyone objecting issue of succession certificate to the petitioners can present their objections on or before 22-1-2026 failing which the matter will be decided exparte treating that there are no objectors.
By order of the Court
Sd. **K.V.Suryanarayana Rao.**, B.A., LL.B.
T.Sreekanth.,B.Com.,LL.B.
Advocates, Punganur

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) PUNGANUR
S.O.P.NO.4/2025

Petitioners:
1. Gali Ramachandraiah s/o late Veerappa, aged about 68 years
2. Gali Acheppa s/o Late Veerappa, aged about 56 years
3. Kuppamma w/o Nagaraja, aged about 70 years
1 & 2 are R/at Kandur, Somala Mandal, & No.3 is R/at Bhadracham Pedda Panjani Mandal.
Respondents:NIL

PUBLIC NOTICE

General public is hereby informed that petitioners have applied to the Hon'ble court for issue of a succession certificate in their favour to claim the money in the accounts shown below standing to the credit of their brother late Narayana Reddy @ Narayana s/o Gali Veerappa who died on 9-2-2013 The petition stands posted to 22-1-2026 for filing objection if any. Anyone objecting issue of succession certificate to the petitioners can present their objections on or before 22-1-2026 failing which the matter will be decided exparte treating that there are no objectors.
1.S.B. Account No.24896995 in Sapthagiri Grameena Bank, Kandur Branch
2.RIP Deposit Receipt Dt.3-4-2014 No.98817019 Sapthagiri Grameena Bank, Kandur Branch
3 S.B. Account No.4347048923 in Department of Posts, Kandur Branch
By order of the Court
Sd. **K.V.Suryanarayana Rao.**, B.A., LL.B.
T.Sreekanth.,B.Com.,LL.B.
Advocates, Punganur

(c) eenadu

పండగ వేళ ప్రైవేటు దోపిడీ

ప్రయాణికుల నుంచి రెట్టింపు వసూలు

న్యూస్‌టుడే, బాపట్ల, చీరాల అర్బన్

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు అధిక ఛార్జీలతో ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. రవాణ శాఖ అధికారుల హెచ్చరికలు బేఖాతరు చేస్తూ రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, విశాఖ, చెన్నై నగరాల నుంచి వేల మంది సంక్రాంతికి సొంతూళ్లకు వస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సరిపోవటం లేదు. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలో ప్రైవేటు ట్రావెల్ బస్సులపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో నగరాల నుంచి జిల్లాకు రోజూ 40కు పైగా ఆర్టీసీ బస్సులు వస్తున్నాయి. రద్దీగా ఎక్కువగా ఉండటంతో అదనంగా మరో పది బస్సులు నడుపుతున్నారు. ఆన్‌లైన్ యాప్‌లలో హైదరాబాద్ నుంచి బాపట్ల, రేపల్లె, చీరాలకు రూ.1800 నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నారు. బెంగళూరు నుంచి రూ.2500 నుంచి రూ.3 వేల వరకు ఉంటోంది. ప్రయాణికులు చేసేది లేక ట్రావెల్ ఏజెన్సీలు అడిగినంత నగదు చెల్లించి ప్రయాణం చేస్తున్నారు. ఈ నెల 17 తర్వాత నుంచి తిరుగు ప్రయాణంలో నగరాలకు వెళ్లేవారు ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకున్నా అధిక ఛార్జీలు చెలించక తప్పటం లేదు. ప్రైవేటు ట్రావెల్ బస్సు ఆపరేటర్లతో జిల్లా రవాణాశాఖాధికారి పరంధామరెడ్డి ఇటీవల సమావేశం నిర్వహించి ఆర్టీసీ బస్సుల ధరల ప్రకారమే ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేశారు. అధికంగా

ప్రైవేటు ట్రావెల్ బస్సులు

వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినా ట్రావెల్ బస్సుల యాజమాన్యాలు లెక్క చేయటం లేదు. ఇష్టారీతిన ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. సమస్యను డీటీవో పరంధామరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రయాణికులు ఫిర్యాదు చేస్తే అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ట్రావెల్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్ నంబరు 92816 07001కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

పూడ్చేస్తూ.. లేఔట్లలో కలిపేస్తూ..

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లాలోని తీర ప్రాంత మండలాలు ముంపు బారినపడకుండా బ్రిటిషర్ల కాలంలో తవ్విన కుందేరు వాగు అక్రమార్కుల కబ్జా కోరల్లో చిక్కుకుంది. స్థిరాస్తి వ్యాపారులు వాగును పూడ్చి వేసి ప్రైవేటు భూముల్లో కలిపేసుకుంటున్నారు. వాగు పోరంబోకు భూమిలో భారీగా ఇసుక, బుసక అక్రమ తవ్వకం యథేచ్ఛగా జరుగుతోంది. కొందరు భూములను ఆక్రమించి చేపల చెరువులుగా మార్చేస్తున్నారు.

బాపట్ల మండలం పడమర బాపట్ల నుంచి ప్రారంభమయ్యే కుందేరు వాగు చీరాల, వేటపాలెం మండలాల మీదుగా చినగంజాం మండలం వరకు 35 కిలో మీటర్ల పొడవున ప్రవహిస్తుంది. స్టూవర్టుపురం, వెదుళ్లపల్లి వద్ద వాగును ఆక్రమించి సారా తయారీ బట్టీలు ఏర్పాటు చేశారు. ఆక్రమణల కారణంగా 30 మీటర్లు ఉండే వాగు 10 మీటర్లకు కుచించుకుపోయింది. మురుగునీటి పారుదల శాఖాధికారులు దశాబ్దాలుగా పట్టించుకోనందున ఏటేటా ఆక్రమణలు పెరుగుతున్నాయి. వాగును పూడ్చేసి పొలాలు, లేఅవుట్లలో కలిపేసుకుంటున్నారు. వాగు పోరంబోకు భూమిని కబ్జా చేస్తున్నారు. ఇసుక, బుసక తవ్వేసి చేపల చెరువులుగా మార్చేస్తున్నారు. వైఎస్‌నగర్ వద్ద వాగును కొంత పూడ్చి అక్రమంగా వేసిన లేఅవుట్లకు వెళ్లడానికి రహదారిని నిర్మించారు.

రూపురేఖలు కోల్పోతున్న కుందేరు

ఈ విషయమై మురుగునీటి పారుదల శాఖ ఈఈ మురళీకృష్ణ మాట్లాడుతూ కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి రెవెన్యూ అధికారుల సహకారంతో చర్యలు చేపట్టామన్నారు. వాగు పోరంబోకు భూమిలో అక్రమ తవ్వకాల్ని అడ్డుకుంటామన్నారు. పూడిక తీత పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించామని, నిధులు మంజూరు చేయగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు.



వెదుళ్లపల్లి వద్ద ఆక్రమణకు గురైన వాగు పోరంబోకు భూమి

ఆక్రమణల తొలగింపేదీ?.. వాగును సర్వే చేసి ఆక్రమణలు తొలగించి సరిహద్దు రాళ్లు వేయాలని కలెక్టర్ గతంలో రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అయితే ఆక్రమణలను పూర్తిగా తొలగించలేదు. వాగు ఆధునికీకరణకు రూ.70 కోట్లు కావాలని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. నిధులు వస్తే వాగు కట్టలు పటిష్ఠం చేసే పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది.

ముంపు భయం.. వరద వస్తే నీరు కుందేరు వాగు ద్వారా పేరలి, ఈపూరుపాలెం, వేటపాలెం మురుగుకాలువల్లో కలిసి బాపట్ల పట్టణంతో పాటు పడమర బాపట్ల, ఆసోదివారిపాలెం, పోతురాజుకొత్తపాలెం, వెదుళ్లపల్లి, కావూరి వారిపాలెం, స్టూవర్టుపురం ముంపు బారినపడకుండా ఉంటాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగిపోకుండా ఉండేలా వాగును తవ్వారు. అయితే ఆక్రమణల కారణంగా వాగు కుచించుకు పోయింది. భారీ వర్షాలు కురిస్తే వరద బయటకు వెళ్లే అవకాశం లేదు. బాపట్ల పట్టణంతో పాటు గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.

తుప్పు పట్టిస్తున్నారు!

పురపాలికల్లో నిరుపయోగంగా ఈ-ఆటోలు

న్యూస్‌టుడే, బాపట్ల

పురపాలికల్లో గత ప్రభుత్వ హయాంలో పారిశుద్ధ్య నిర్వహణకు రూ.కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాహనాలు నిరుపయోగంగా మారాయి. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు బ్యాంకులకు రుణాలు చెల్లించకపోవటంతో అధికారులు జప్తు చేశారు. మరమ్మతులకు గురైతే మూలకు చేర్చి చేతులు దులుపుకొంటున్నారు. వార్డుల్లో పేరుకున్న చెత్తా చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించేందుకు వాహనాలు సరిపోక పట్టణాల్లోని శివారు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్య జటిలంగా మారుతోంది. • 2023లో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మున్సిపాలిటీకి 7, చీరాలకు 12, బాపట్లకు 6 పారిశుద్ధ్య ఆటోలు కేటాయించారు. మూడు పురపాలికల్లో రోజూ 160 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఆటోల నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించారు. సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించి తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయాలి. ఘన వ్యర్థాలను గుంటూరు నగర శివారులోని జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. • కొనుగోలు చేసిన కొద్ది నెలలకే ఆటోలు మరమ్మతులకు గురయ్యాయి. ప్రైవేటు ఏజెన్సీలు డ్రైవర్లకు వేతనాలు సరిగా చెల్లించలేదు. బ్యాటరీ సాయంతో నడిచే వాహనాల నిర్వహణపై కార్మికులకు అవగాహన లేదు. ఆటోలు మూలనపడ్డాయి. సకాలంలో ఛార్జింగ్ పెట్టకపోవడంతో చిన్న సమస్య పెద్దగా మారింది. రూ.వేలు, రూ.లక్షల ఖర్చు పెట్టి ట్రాక్టర్లు, కంపాక్టర్లు రిపేర్లు చేయించే అధికారులు ఈ-ఆటోలపై నిర్లక్ష్యం వహించారు.

బాపట్లలో మూలన పడేసిన పారిశుద్ధ్య ఆటోలు

పారిశుద్ధ్య వాహనాల జప్తు

గత ప్రభుత్వ పాలనలో కడప జిల్లాకు చెందిన రెడ్డి అండ్ రెడ్డి సంస్థ బాపట్ల పురపాలక సంఘంలో పారిశుద్ధ్య ఆటోల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. పురపాలక సంఘానికి ఆరు పారిశుద్ధ్య వాహనాలను సరఫరా చేసింది. ఒక్కోదానికి రూ.60 వేలు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. డ్రైవర్లకు సదరు సంస్థే వేతనాలు చెల్లించాల్సి ఉంది. 2022 నవంబరులో వాహనాలు వచ్చాయి. సరిగ్గా ఆరు నెలలు కూడా పని చేయలేదు. డ్రైవర్లకు వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేసింది. 2023 నవంబరు నుంచి వాహనాలు నిలిచిపోయాయి. గుత్తేదారు సంస్థ రుణం చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇటీవల పారిశుద్ధ్య వాహనాలు జప్తు చేసి తీసుకెళ్లారు. ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో వాహనాల స్టాండ్‌లో ఉంచారు. ప్రస్తుతం వాహనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇదే అదనుగా కొందరు సిబ్బంది, కార్మికులు ఆటోల్లోని సామగ్రిని అపహరించుకెళ్లారన్నది బహిరంగ రహస్యం. నేడు ఒక్కో ఆటోకు రూ.20 నుంచి రూ.50 వేలు ఖర్చు చేస్తే వినియోగంలోకి వస్తాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.

మండల స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం

పర్చూరు, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారంతో జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. నిషేధిత భూముల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు సమర్థంగా పనిచేస్తున్నారని చెప్పారు. శనివారం మండల పరిధి అన్నంబొట్లవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మీ భూమి- మీహక్కు ద్వారా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూ సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశాలిచ్చారని, మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 800 నిషేధిత భూముల సమస్యలు పరిష్కారం జరగ్గా బాపట్ల జిల్లాలో 350 పరిష్కరించినట్లు చెప్పారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పీజీఆర్ఎస్‌లో అధికంగా భూ సమస్యలు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. 65 ఏళ్లు నిండిన ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలందరికీ సమానంగా పంచితే ఎప్పటికీ ఆ కుటుంబంలో భూ సమస్యలు రావని కలెక్టర్ కర్షకులకు సూచించారు. నిషేధిత జాబితా నుంచి పేరు తొలగించడం, చుక్కల భూములు, అడంగల్ 1-బీతో పాటు పలు రకాల రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిష్కారం కోసం మీ గ్రామంలోని సచివాలయాలకు వెళ్లి, ఈ-సేవా ద్వారా చలానా చెల్లించి, అర్జీలు అక్కడే అందజేస్తే మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. అనంతరం పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారి వెంబడి ఆక్రమణలు తొలగించాలని గ్రామ ఉప సర్పంచి అప్పలనేని వెంకటేశ్వర్లు, అగ్రహారం భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎదుబాడు, అన్నంబొట్లవారిపాలెం గ్రామాల రైతులు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కారుమంచి కృష్ణ, షంషుద్దీన్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోలాటం.. కోలాహలం

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు సందడిగా సాగుతున్నాయి. పండగ విశిష్టతను ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. విద్యార్థినులు రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు. హరిదాసుల కోలాహలం, భోగిమంటలతో సందడి చేస్తున్నారు. చీరాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో శనివారం భోగిమంట చుట్టూ తిరుగుతూ విద్యార్థులు కోలాటమాడారు. వేడుక ఆద్యంతం కోలాహలంగా సాగింది. –న్యూస్‌టుడే, చీరాల

నాగార్జునకొండలో సందడి

లాంచి వద్ద పర్యాటకులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: చారిత్రక నాగార్జునకొండకు పర్యాటకుల సందడి పెరిగింది. సంక్రాంతి సెలవు రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శనివారం లాంచీల్లో కొండకు వెళ్లి అక్కడి మ్యూజియం, ఇతర ప్రాంతాలను తిలకించారు. అనంతరం అనుపు, యాంపి స్టేడియం, రంగనాథస్వామి ఆలయం దర్శించుకున్నారు. ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. లాంచీల ద్వారా రూ.2,73,950 ఆదాయం వచ్చినట్లు యూనిట్ మేనేజరు మస్తాన్‌బాబు తెలిపారు.

WANTED

Sea food Paking Supervisors	3 No.s
Tally Knowledge in Accounts	1 No.s
Excel Full Knowledge in VLookup	3 No.s
Sea food Production Supervisors	4 No.s
Sea food Online QC	3 No.s

Male Wardens-(2), Female Wardens(2), Female Nurses (2)
(wanted experience people in sea food Industry)
DWARAKA SEA FOODS
Batla Machavaram, Madduluru(v) Santanuthalapadu(M) Prakasam (Dt) Ph: 9154288707

ఇది మీ బ్రాండ్

ప్యాకింగ్.. మార్కెటింగ్‌లో రాటుదేలేలా...
సరస్ వేదికగా మహిళలకు ప్రత్యేక శిక్షణ

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్న నిపుణుడు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉత్పత్తిలో నాణ్యత పాటించడం.. బ్రాండింగ్.. ప్యాకింగ్.. మార్కెటింగ్.. బ్యాంకు రుణాలు.. విక్రయాలకు అనుసరించాల్సిన వ్యూహాలపై సరస్ జాతీయ మేళాలో మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 7 నుంచి మొదలైన శిక్షణ 18 వరకు కొనసాగుతుంది. రోజుకో అంశం ఎంపిక చేసి.. ప్రత్యేక రిసోర్సుపర్సన్లు అవగాహన కలిగిస్తున్నారు. కొన్ని ఉత్పత్తుల తయారీపై పట్టు సాధించేలా ప్రత్యక్షంగా చేసి చూపించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా సరస్-2026 ఉత్పత్తుల విక్రయాలకే పరిమితం కాకుండా.. మహిళాభ్యున్నతికి బాటలు వేస్తోంది.

ఒక్కో అంశంపై....

- నిత్యం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెండు బృందాలకు ఒక్కో అంశంపై శిక్షణ ఇస్తున్నారు.
- ఆయా దుకాణాల నిర్వాహకులతో పాటు ప్రతిరోజూ ఒక మండలం నుంచి పొదుపు సంఘాల మహిళలను తీసుకొస్తున్నారు.
- బ్యాంకు అధికారులు, ఉద్యాన, ఆహార భద్రత, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, డీఐసీ, కేవీఐసీ, కవీఐబీ, రతన్‌టాటా ఇన్నోవేటివ్ హబ్ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

నైపుణ్య అంశాలపై... పొదుపు సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా మారడానికి యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. సృజనాత్మకంగా మార్కెటింగ్ చేయడం, వ్యాపారానికి అనువైన ప్రాంతాల ఎంపిక గురించి ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ సందీప్‌బాబు, శిక్షకులు రాజశేఖర్, శ్రీహరి వివరించారు. • ఉద్యానశాఖ నుంచి పీఎంఎఫ్ఎంఈ ద్వారా రుణాలు పొంది. మునగాకు పొడి, సిరి ధాన్యాల ఉత్పత్తులు, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహిస్తున్న వారితో స్టాళ్లు ఏర్పాటు చేశారు.
• పోస్టల్‌శాఖ స్టాల్‌లో మై స్టాంప్‌ను అక్కడే తయారు చేసి ఇస్తున్నారు. రూ.300 చెల్లించి పేరు చెబితే... రూ.5 విలువైన 12 పోస్టల్ స్టాంపులు సిద్ధం చేసి ఇస్తున్నారు.

జ్యూటు బ్యాగుల తయారీ గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

కాఫీ తాగుతున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

అదనపు ఆదాయానికి బాట

ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకింగ్, ధ్రువీకరణ, ఆన్‌లైన్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. ఇందుకోసం కొన్ని కార్యక్రమాలు రూపొందించాం. మహిళలు ఆర్థికంగా మరింత లబ్ధి పొందేందుకు ఇవి ఉపయోగపడతాయి. **- సరళ, ఏడీ, వ్యవసాయేతర విభాగం, సెర్ప్**

పెరుగుతున్న తాకిడి.. సరస్ జాతీయ మేళాకు సందర్శకుల తాకిడి బాగా పెరుగుతోంది. శనివారం సెలవు రోజు కావడంతో వేలాది కుటుంబాలు తరలి వచ్చాయి. తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు స్టాళ్లను పరిశీలించారు. కాఫీ రుచి చూసిన రామాంజనేయులు నిర్వాహకులను అభినందించారు. బొటిక్ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన ధ్రువపత్రాలు అందజేశారు.

NCL GROUP
WALK-IN INTERVIEW
NAGARJUNA SERIES

NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for Sales Officer.

Any Intermediate / Graduate with minimum 2-4 years of Experience in Sales & Marketing.

Job Locations: Vijayawada (AP),

Interested candidates may walk-in for interview at the below mentioned venue, with resume and a photograph:

Date: 12th January, 2026 (Monday)
Time: 10.00 am to 5.00 pm

Venue: Hotel Vdara, MG Road, Hotel Fortune Murali Park Street, Revenue Colony, Moghalrajpuram, Vijayawada -520010.

Contact No.: 9154203651 / 9133330238
Mail your bio-data to careers@nclind.com

NCL INDUSTRIES LIMITED

పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలి

పర్చూరు, యద్దనపూడి, మార్టూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి కె.ఎల్ ప్రభాకరరావు సూచించారు. పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్క పంచాయతీ ఉద్యోగి పనిచేయాలన్నారు. శనివారం పర్చూరులోని చేపల మార్కెట్, ఇంకొల్లు రోడ్డు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరిగిన పారిశుద్ధ్య పనులను పరిశీలించడంతో పాటు యద్దనపూడి మండలం పెద్దివారిపాలెంలో పర్యటించారు. మార్టూరు పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయతీలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఈవో తన్నీరు శ్రీనివాసరావు వివరించారు. గ్రామాల్లో ఎటువంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని పైగ్రామాల్లోని సిబ్బందికి సూచించారు. ప్రత్యేక ప్రణాళికతో సైడ్ కాలువలు శుభ్రపరచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎ.మస్తానరావు ఉన్నారు.

దస్త్రాల్లోనే ప్రత్యేక ఆహార జోన్లు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వీధి కుక్కలకు ఆహారాన్ని రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో అందించడాన్ని సుప్రీంకోర్టు నిషేధించింది. ప్రత్యేక ఆహార జోన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీనిపై స్పందించిన పురపాలక శాఖ మున్సిపల్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ఆ దిశగా జిల్లాలో నేటికీ అడుగులు పడలేదు. జిల్లాలోని చీరాల, బాపట్ల, రేపల్లె పట్టణాల్లో అధికారిక లెక్కల ప్రకారం సుమారు ఏడు వేల వరకు వీధి శునకాలున్నాయి. క్షేత్రస్థాయిలో అంతకు మించి ఉంటాయి. ఇప్పటికే వీటికి ఏబీసీ (యాంటీ బర్త్ కంట్రోల్) చికిత్సలు చేయిస్తున్నారు. ఇందుకు ఒక్కోదానికి రూ.1500కు పైగా ఖర్చు చేస్తున్నారు. ఎక్కడి నుంచి తీసుకెళ్లారో చికిత్స అనంతరం మళ్లీ అక్కడే వదిలేస్తున్నారు. వీధుల్లో చాలామంది వీటికి ఆహారం అందిస్తున్నారు. ఆ సమయంలో ఇవి గుంపుగా చేరడంతో పాటు పాదచారులపై దాడి చేస్తున్నాయి. దీనిపై పలువురు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీన్ని గుర్తించిన సుప్రీంకోర్టు ప్రత్యేక ఆహార జోన్ల ఏర్పాటుకు ఆదేశాలిచ్చింది. కాగా, జిల్లాలో ఒక్క చోటా వీటిని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. చీరాలలో ఇందుకు స్థలం కావాలని రెవెన్యూ అధికారులకు మున్సిపల్ అధికారులు విన్నవించారు. మిగిలిన చోట్లా ఇదే పరిస్థితి.

ఆనందాల నవోదయం.. అపూర్వ ఉషోదయం!

కేఎల్‌యూలో ఘనంగా 'సదరన్ నవోదయన్స్ అలుమ్ని మీట్-2026

ఈనాడు – అమరావతి

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. నవోదయమనే చదువులమ్మ చెట్టు నీడలో కలిశారు... వీడలేమంటూ విడిపోయి విభిన్న రంగాల్లో.. ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. రాష్ట్రాలు వేరైనా.. ప్రాంతాలు ఏవైనా.. జేఎన్‌వీ విద్యార్థులమనే భావన వారిలో నాటుకుపోగా.. ఏటా అందరూ ఒకచోట కలవాలని సంకల్పించారు. అలా మొదటి సారి కర్ణాటకలో, రెండోసారి హైదరాబాద్‌లో సమావేశంకాగా.. ఈసారి అమరావతిలోని కేఎల్ యూనివర్సిటీని వేదికగా చేసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, దిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వెయ్యిమంది జవహర్ నవోదయ విద్యాలయాల పూర్వ విద్యార్థులు కేఎల్‌యూలో సదరన్ నవోదయన్స్ అలుమ్ని మీట్-2026 పేరుతో కలిశారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యక్రమాన్ని ప్రారంభించి.. జేఎన్‌వీ విద్యార్థుల్లోని తామంతా ఒక్కటే అన్న భావనను కొనియాడారు. అనంతరం జేఎన్‌వీ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి మాట్లాడుతూ.. తన వద్ద చదువుకున్న కొంతమంది జేఎన్‌వీ పూర్వ విద్యార్థుల ఆహ్వానం మేరకు హాజరయ్యానని చెప్పారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ కృష్ణదేవరాయలు, పూర్వ విద్యార్థిని

చాలా సంతోషంగా ఉంది

ఏలూరు జేఎన్‌వీలో 2001-2006 మధ్య చదివా. చాలాకాలం తరువాత మిత్రులను కలవడం చెప్పలేని ఆనందాన్నిస్తోంది. చిన్నప్పుడు జ్వరం వస్తే చాలా బాధపడ్డా. అప్పట్నుంచే డాక్టర్ కావాలనుకున్నా. ప్రస్తుతం విజయవాడ, విశాఖ, హైదరాబాద్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నా. గ్రామీణ ప్రాంత ప్రజలకు నవోదయ విద్యాలయం అండగా ఉంటోంది.
– డాక్టర్ సౌజన్య, ఫిజియోథెరపిస్ట్, ఏలూరు

నవోదయ నేర్పిన క్రమశిక్షణ

2012-2019 మధ్య నవోదయలో చదువుకున్నా. జీవితంలో గెలుపు ఎలా సాధించాలో నేర్చుకున్నా. చదువుతోపాటు మంచి అలవాట్లు, చక్కని మిత్రులను సొంతం చేసుకున్నా. ప్రశాంత జీవనానికి నవోదయ నేర్పిన క్రమశిక్షణే కారణమని నమ్ముతున్నా.
– హేమంత్ కుమార్, బ్యాంకు ఉద్యోగి, తెనాలి

మాటల్లో చెప్పలేం

మా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించడం చాలా ఆనందంగా ఉంది. అది మాటల్లో చెప్పలేం. వారు పలకరించినప్పుడు అంతులేని సంతోషం కలుగుతోంది. – ఎన్‌వీఎస్ విశ్రాంత సంయుక్త కమిషనర్, సహాయ కమిషనర్లు టీసీఎస్ నాయుడు, ప్రభాకర్‌రెడ్డి

❖ నవోదయ పూర్వ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేద్దామని జమైకా ఆర్డర్ ఆఫ్ డిస్టింక్షన్ గ్రహీత, చందోలు గ్లోబల్ గ్రూప్ వ్యవస్థాపకుడు **డాక్టర్ చందోలు నాగమల్లేశ్వరరావు** ప్రతిపాదించారు. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

❖ వైద్య, వ్యాపార, ప్రజాసేవ, బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్.. ఇలా ఆయా రంగాల్లో పనిచేస్తోన్న వారంతా బృందాలుగా ఏర్పడి తమ రంగాల్లో పరిస్థితులు. ఉద్యోగావకాశాలపై చర్చలు జరిపారు. కలిసి భోజనం చేసి సందడి చేస్తూ బాల్యస్మృతులను నెమరేసుకున్నారు.

Thank you, India!

Driven by 700,000 happy families and counting.
This is what we call a Happy New Year!
Exclusive offers on limited stocks.*
LM AUTO CARS
VIJAYAWADA 8886691748 | GUNTUR 7799711129 | NELLORE 7799711102 | ONGOLE 7799711125 | BHIMAVARAM 8886691749

అంబరమే హద్దు.. సంతోషాల పొద్దు..

ఉత్సాహంగా 'కైట్ ఫెస్టివల్'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని ఏసీఎంఈ పాఠశాలలో వికాస్ హాస్పిటల్స్, సంతోష్ హోండాల సహకారంతో శనివారం కైట్ ఫెస్టివల్ (గాలి పటాల పోటీ) ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 'ఈనాడు-ఈఎఫ్ఎం 91.9' అఫీషియల్ రేడియో పార్టనర్‌గా వ్యవహరించింది. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) ముఖ్యఅతిథిగా హాజరై గాలిపటం ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గాలి పటాల పోటీతోపాటు రంగోలి, బోన్సాయ్, బెస్ట్ టెర్రస్ గార్డెన్, వెజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్, పూలతో అలంకరణ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, వారి తల్లిదండ్రుల రాకతో ప్రాంగణం కొత్త శోభ సంతరించుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు తెదేపా మహిళా నేత, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, వికాస్ హాస్పిటల్ ఏవో సత్యప్రసాద్, సంతోష్ హోండా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ఏవీఎస్ రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. రాజకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడాలని, తెలుగు సంప్రదాయాలను మరిచిపోకూడదని సూచించారు.

గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు

మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర, పక్కన దీప్తి, సత్యప్రసాద్, 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ప్రసాద్, సౌగంధ కృష్ణ

కూరగాయలతో ఆకట్టుకునే కళాకృతి

విద్యార్థినుల ఉత్సాహం

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు..

గాలిపటాల పోటీ: వాసు, సంతోష్, ధర్మ, రంగోలి: సుప్రియ, ధనలక్ష్మి, కావ్య, వెజిటబుల్స్, **ఫ్రూట్స్ కార్వింగ్:** మోక్షిత్, శ్రీహాన్, మాధురి, మాధవిలు బహుమతులు సాధించారు. బోన్సాయి, బెస్ట్ టెర్రస్ గార్డెన్: ప్రశాంతి (ప్రథమ), ఫ్లవర్ డెకరేషన్: స్పందన (ప్రథమ) విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, అభ్యుదయ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసాద్, ఏసీఎంఈ పాఠశాల డైరెక్టర్లు దీప్తి నందమూరి, సౌగంధ కృష్ణ నందమూరి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబాలు నేడు (11 జనవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంతో దేశ ప్రతిష్ఠ

బాపట్ల, న్యూస్‌టుడే: గుజరాత్‌లో ధ్వంసమైన సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంతో దేశ సాంస్కృతిక ప్రతిష్ఠ పెరిగిందని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి అన్నారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న సహస్ర సంకల్ప యాత్ర విజయవంతం కావాలని కోరుతూ పట్టణంలోని అగ్రహారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో భాజపా నేతలతో కలిసి ఓంకార జపం, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ 1950లో అప్పటి ప్రధాని నెహ్రూ వ్యతిరేకించినా సోమనాథ్ ఆలయాన్ని ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తిరిగి నిర్మించారన్నారు. భాజపా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా స్వాభిమాన్ పర్వను నిర్వహిస్తున్నామన్నారు. భాజపా నేతలు లక్ష్మీనారాయణ, రమేష్‌కుమార్, రామకృష్ణ, శ్రీనివాసరాజు, మోహన్ గౌడ్, బాలనారాయణ, బాబూనాగేంద్ర, సత్యనారాయణ, అనిల్‌కుమార్, పేరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

పాత ఫోన్లు విక్రయిస్తున్నారా... జాగ్రత్త

సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందంటున్న పోలీసులు

పాపరాజు తోట, వైకుంఠపురం (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

చీరాలకు చెందిన సుబ్బారావు వినియోగించే సెల్‌ఫోన్ నాలుగు నెలల కిందట మరమ్మతులకు గురైంది. దాన్ని ఇంట్లో పెట్టి కొత్తది తీసుకున్నారు. ఆ సమయంలో పాత చరవాణిలోని చాలా నంబర్లు కొత్తదానిలోకి కాపీ చేశారు. ఆ సమయంలో కొన్ని కొత్త ఫోన్‌లో ఎక్కలేదు. ఇటీవల తనకు పరిచయమున్న నంబరుతో కాల్ రావడంతో లిఫ్ట్ చేశారు. హైదరాబాద్‌లో వైద్యశాలలో ఉన్నానని, పర్సు మిస్ అయ్యిందని, రూ.10 వేలు కావాలని అడగడంతో ఆ నంబరుకు పంపించారు. అదే రోజు సాయంత్రం మిత్రుడు కనిపించడంతో విషయం చెప్పారు.. తాను ఎక్కడికీ వెళ్లలేదని, అయినా ఇబ్బందులు ఏమీ లేనందున అడుగుతానని అనడంతో మోసం జరిగిందని గుర్తించారు. తీరా ఇంటికి వెళ్లి పాత ఫోన్ వెతికినా కనిపించలేదు. దీనిపై భార్యను అడగ్గా.. మొన్న ఇళ్ల వద్దకు వచ్చి పాత ఫోన్ తీసుకుని కప్పులు ఇస్తానంటే వారికి ఇచ్చేశానని చెప్పింది. దీంతో అక్కడ మోసం జరిగిందని గ్రహించారు.

మీ ఇంట్లో పనిచేయని పాత ఫోన్లు ఉంటే కొంటామని కొందరు.. అవి ఇస్తే గ్లాసులు, పింగాణీ కప్పులు ఇస్తామంటూ మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో తిరుగుతున్నారు. వాటికి ఆశపడితే ఇస్తే అందులోని డేటాతో భవిష్యత్తులో సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన వాటిని ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. అవి అక్కడి నుంచి సైబర్ మోసగాళ్ల చేతుల్లోకి వెళ్తున్నాయి. వీటికి మరమ్మతులు చేసి నకిలీ పేర్లతో సిమ్ కార్డులు వేసుకుని వారు మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యం, మోసం తెలియని వ్యక్తులు ఫోన్ ఎక్కువ సమయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇబ్బందులు తప్పవు.. ఫోన్లకు ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఈఐ) నంబరు ఉంటుంది. దాని ఆధారంగానే సైబర్ నేరాలను పోలీసులు ఛేదిస్తారు. ఒక్కోసారి నేరానికి పాల్పడిన వారు తప్పించుకుని, పాత చరవాణి అమ్మిన వ్యక్తి జైలుకెళ్లాల్సి వస్తుంది. పాత వాటిల్లో బ్యాంకింగ్ చెల్లింపు యాప్‌లు ఉంటే వాటి ద్వారా అధికమొత్తంలో మోసాలు జరుగుతాయి. పాత ఫోన్లలో సిమ్ కార్డు మార్చివేసినా, డేటాను తీసివేసినా ఇబ్బందులు ఉంటాయి. ఇక వ్యక్తిగత చిత్రాలు, వీడియోలు, నంబర్లు మోసగాళ్లకు చిక్కితే ఆర్థిక వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉంది.

లిఖితపూర్వకంగా తీసుకోవాల్సిందే

పాత ఫోన్లు ఉంటే వాటిని వీలైనంత వరకు ఇతరులకు విక్రయించకుండా ఉండటమే మేలు. ఒక వేళ అమ్మితే వారినుంచి లిఖితపూర్వకంగా తీసుకోవాలి. ఆ సమయంలో ఎవరికి విక్రయించామో, ఐఎంఈఐ నంబరు, అమ్మిన తేదీ నమోదు చేసుకుంటే ఇటువంటి నేరాల నుంచి సురక్షితంగా బయటపడే అవకాశం ఉంటుంది.

విక్రయించకపోవడమే మేలు

పాతఫోన్లు ఇతరులకు విక్రయించకపోవడమే చాలా వరకు మేలు. దీనిలో డేటాను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు విచారణ చేపడతారు. ఆ సమయంలో తొలుత దీన్ని ఎవరు కొనుగోలు చేస్తారో వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇంట్లో పాడైన మొబైల్స్ ఉంటే కాల్చివేయడం మంచిది.

-మహ్మద్ మొయిన్, డీఎస్పీ, చీరాల

ఘనంగా సంక్రాంతి వేడుకలు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పాండరంగస్వామి ఆలయ సమీపంలో మానవతా స్వచ్ఛంద సంస్థ అనుబంధ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు శనివారం రాత్రి నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఎకో హౌస్‌లో నిర్వహించిన బొమ్మల కొలువు, సంప్రదాయ వస్త్ర ధారణ, పాటల పోటీల్లో అతివలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ, కార్యదర్శి బొమ్మిశెట్టి అనంతకుమారి, ఉపాధ్యాక్షుడరాలు శ్రీలక్ష్మి బహుమతులు అందజేశారు.

వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కోర్టు ఆవరణలో..

బాపట్ల: కోర్టు ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. న్యాయమూర్తులు శ్యాంబాబు, వాణి, పవన్‌కుమార్, కల్యాణి వేడుకల్లో పాల్గొని పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి సందడిగా గడిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అవినాష్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సంబరాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు

అందుబాటులో వేడినీరు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలో మాతా శిశు విభాగం, మహిళల వార్డుల్లో గీజర్లు లేక శీతాకాలంలో బాలింతలు ఇబ్బందులు పడుతున్న అవస్థలపై 'అసలే చలి.. ఆ పై బకెట్ స్నానం' శీర్షికన ఈనాడులో ఈ నెల 8న ప్రచురితమైన కథనానికి దాతలు స్పందించారు. కర్లపాలెంకి చెందిన మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చి ఆసుపత్రికి రెండు గీజర్లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ద్వారా అందజేశారు. వార్డుల్లో గీజర్లను అమర్చి గర్భిణులు, బాలింతలు, మహిళలకు వేడి నీరు అందుబాటులోకి తెస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థ శనివారం తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

బాలింతల వార్డులో అమర్చిన గీజర్

ఖైదీ పరారీ

వెంకటాచలం: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా చెముడుగుంట వద్ద ఉన్న కేంద్ర కారాగారం నుంచి ఖైదీ పరారైన ఘటన శనివారం చోటుచేసుకుంది. జైలు అధికారుల ఫిర్యాదు మేరకు... భార్యను హత్య చేసిన కేసులో బాపట్ల జిల్లాకు చెందిన చిన్న వెంకయ్యకు జీవిత ఖైదు పడింది. రెండేళ్ల పాటు రాజమండ్రి జైలులో ఉండగా ఏడాదిన్నర క్రితం నెల్లూరు జైలుకు తీసుకొచ్చారు. ప్రవర్తన బాగుండడంతో ఓపెన్ జైలుకు మార్చారు. క్షేత్రంలో వ్యవసాయ పనులు చేస్తున్నారు. శనివారం ఉదయం పనికి వెళ్లి కనిపించలేదు. పరారైనట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

12న కలెక్టరేట్లో పీజీఆర్ఎస్

బాపట్ల, న్యూస్‌టుడే: కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 12న నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 నుంచి 10 గంటలకు జిల్లా అధికారులతో గత పీజీఆర్ఎస్‌లో అందజేసిన అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు పీజీఆర్ఎస్ జరుగుతుందని చెప్పారు.

ఎస్సీ..ఎస్టీ కాలనీల్లో ఆలయాలు నిర్మించాలి

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణ కోసం తితిదే ఆర్థిక సహకారంతో ఎస్సీ ఎస్టీ కాలనీల్లో ఆలయాలు నిర్మించాలని తిరుపతి మహేశ్వరి శ్రీశక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానంద భారతి స్వామి అన్నారు. జిల్లా కేంద్రంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు, విశ్వహిందూ పరిషత్ ట్రస్టు ఆధ్వర్యంలో తితిదే కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ధర్మ పరిరక్షణ శిబిరాల సదస్సును ఆమె ప్రారంభించారు. మాతాజీ మాట్లాడుతూ ప్రజలంతా అమ్మ భిక్ష లేనిది పేర్కొన్నారు. ధర్మాన్ని రక్షిస్తే అది అందరిని రక్షిస్తుందన్నారు. సామాజిక సమరసత ఫౌండేషన్ ద్వారా తితిదే సాయంతో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాల్లో 867 ఆలయాలు నిర్మించినట్లు తెలిపారు. స్థానికంగానే పూజారులుగా నియమించి వారి ద్వారా ఆలయాల్లో పూజలు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, విశ్వహిందూ పరిషత్ ట్రస్టు పూర్వ అధ్యక్షుడు నరసింహమూర్తి, ప్రతినిధులు గోరంట్ల వెంకయ్య, సుధాకర్, అన్నదానం చిదంబరశాస్త్రి, బ్రహ్మండ హేమ, వల్లూరి ప్రేమ్‌రాజు, తిమ్మన శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాతాజీ రమ్యానంద భారతి జ్యోతి

గృహమే నందన వనం

పచ్చదనం పెంపుపై మహిళల ఆసక్తి

బేతపూడి(రేపల్లె అర్బన్), చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: గృహాలను నందన వనాలుగా తీర్చిదిద్దేందుకు మహిళలు ఆశక్తి చూపుతున్నారు. ఇంటి ఆవరణ, పెరట్లో పూల మొక్కలు పెంచుతున్నారు. వివిధ రకాల మొక్కలు పెంచడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారు. కూరగాయలు పండిస్తూ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. పచ్చదనం పెంచుతూ ఇతరులకు పంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించడం కోసమే

రేపల్లె మండలం బేతపూడికి చెందిన **గుమ్మడి విధుల** పదేళ్ల నుంచి వివిధ రకాల పూలమొక్కలు పెంచుతున్నారు. ఇంటి ముందు, పెరట్లో ఖాళీ ప్రదేశాల్లో 5 రకాల చామంతులు, బంతి, మందార, గులాబీ, చిలకమొక్క, శంఖు పూలు, బిళ్లగన్నేరు, బంగాళాబంతి, ప్రేపర్స్, క్రోటాన్స్ పెంచుతున్నారు. వీటితో పాటు టమాటా, వంగ, బెండ, బీర, చిక్కుడు, కాకర తదితర కూరగాయలు పండిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం పెరిగి పర్యావరణం దెబ్బతింటున్న దృష్ట్యా అందరూ పచ్చదనాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

పూలమొక్కలే ఇంటికి అందం

బేతపూడికి చెందిన **పరుచూరి శ్రీలక్ష్మి** 15 ఏళ్ల నుంచి పూల మొక్కలు పెంచడం అలవాటు చేసుకున్నారు. పూల మొక్కలే కాకుండా స్వయంగా పండించిన ఆకు, కూరగాయలతో కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటున్నారు. పచ్చని మొక్కల మధ్య కొద్దిసేపు గడిపితే మనసు ప్రశాంతంగా ఉంటుందని చెబుతున్నారు.

చుట్టూ ఆహ్లాదమే



చెరుకుపల్లి మండలం నడింపల్లికి చెందిన **కొడాలి పద్మజ** దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆమె తన ఇంటిని ఇలా ఆహ్లాదకరంగా మార్చారు. ఇంటికి ఎవరు వచ్చినా వారికి పెరటిలోని జామ, సపోట, నేరేడు, మామిడి, రేగి పండ్లను ఆమె అందిస్తున్నారు. వీటికి ఇంట్లోని వంట, కూరగాయ వ్యర్థాలను వర్మీ కంపోస్టుగా మార్చి వినియోగిస్తున్నారు.

ఇంట్లోనే వర్మీ కంపోస్టు తయారీ

గూడవల్లికి చెందిన **కోటపాటి లక్ష్మి** తన ఇంటినే ఒక వ్యవసాయ క్షేత్రంగా మార్చారు. ఇంట్లోని అన్ని రకాల వ్యర్థాలను కుండీల్లో కుళ్లబెట్టి వాటితో పెరటి మొక్కలకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ఆమె తన ఇంటి ముందు బంతి, కనకాంబరం, చామంతి పూలతో పాటు పందిరి సాగులో బీర, దొండ, కాకర సాగు చేస్తున్నారు.

అంతర్రాష్ట్ర బ్యాంకు దొంగల ముఠా అరెస్టు

కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో పారిపోతుండగా బాపట్ల రైల్వేస్టేషన్లో పట్టుకున్న పోలీసులు

బాపట్ల, న్యూస్‌టుడే: మహారాష్ట్ర హింగోలి సహకార బ్యాంకులో చోరీకి పాల్పడి రైలులో పారిపోతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను బాపట్ల జిల్లా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ ఉమామహేశ్వర్ కథనం మేరకు ఐదుగురు సభ్యుల దొంగల ముఠా మహారాష్ట్ర హింగోలి పట్టణం మహారాష్ట్ర మధ్యవర్తి సహకార బ్యాంకు మేనేజర్ నుంచి రెండ్రోజుల క్రితం రూ.8 లక్షలు చోరీ చేసింది. చోరీ సొత్తుతో కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో చోరులు అంబదాస్ కాంబ్లే, నాగేష్ విత్తల్ ఖరాటే, బాలాజీ కిషన్ పండోడ్, బాలాజీ ఢఖోర్, ఓంకార్ భోజాజి గవ్‌హానే తిరుపతి వైపు వెళ్తున్నట్లుగా శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు నిఘా వర్గాల నుంచి బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్‌కు సమాచారం అందింది. అనుమానిత దొంగల చిత్రాలను ఎస్పీ ఫోన్‌కు మహారాష్ట్ర పోలీసులు పంపించారు. ఆయన వెంటనే స్పందించి సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, చీరాల డీఎస్పీ మొయిన్‌ను అప్రమత్తం చేశారు. సీసీఎస్ డీఎస్పీ, పట్టణ సీఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది బాపట్ల రైల్వేస్టేషన్‌కు హుటాహుటిన వచ్చి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. సెల్‌ఫోన్లో వచ్చిన చిత్రాల ఆధారంగా అన్ రిజర్వుడు బోగీలో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను పోలీసులు పట్టుకుని వారి నుంచి రూ.6.72 లక్షల నగదు, ఓ కత్తి, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందిన 15 నిమిషాల్లో ఎస్పీ నేతృత్వంలో బాపట్ల పోలీసులు రంగంలోకి దిగారు. రైలులో కేవలం మూడు నిమిషాల్లో దొంగలను పట్టుకుని ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. బాపట్ల రైల్వేస్టేషన్లో నిందితులు తప్పించుకుంటే వారిని చీరాలలో పట్టుకోవటానికి డీఎస్పీ మెయిన్ నేతృత్వంలో మరో పోలీసు బృందాన్ని సిద్ధంగా ఉంచారు. నిందితులను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి తరలించారు. తర్వాత వారిని ఓ రహస్య ప్రాంతానికి తీసుకెళ్లారు. మహారాష్ట్ర పోలీసులకు సమాచారం అందించారు. హింగోలీ పోలీసులకు నిందితులను అప్పగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్‌కుమార్, పోలీసు సిబ్బందిని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

మహారాష్ట్రలో చోరీ చేసి పారిపోతూ పట్టుబడ్డ నిందితులు

పోలీసులు స్వాధీనం చేసుకున్న కత్తి, సెల్‌ఫోన్లు

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆరంభం

మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు మార్టూరు వివేకానంద నెక్స్ట్ జెన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. అండర్-19 బాలబాలికల విభాగంలో 13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. తొలిరోజు పోటీలను జరుగుల లక్ష్మీనారాయణ, పొత్తూరి శివరావు ప్రారంభించగా సాంబశివరావు, జోసెఫ్, కిశోర్, రత్నకుమార్, ప్రసాద్, సురేంద్ర తదితరులు హాజరై గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. వివేకానంద క్రీడాప్రాంగణంలో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు.

పోటీలకు విచ్చేసిన వివిధ జిల్లాల క్రీడాకారులతో అతిథులు, నిర్వాహకులు

ప్రభుత్వాలు పంచవృత్తులను పరిరక్షించాలి

వేటపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వృత్తి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఏపీ పంచవృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం డాక్టరు బీఆర్ అంబేడ్కర్, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు వాసవీ కాన్వెంట్ ప్రిన్సిపల్ శ్రీపాలశెట్టి భార్గవ్‌రామ్, వడ్రంగి మేస్త్రీ సోమన హనుమంతరావులు పూలమాల వేసి ఏపీ నుంచి తమిళనాడు వరకు పంచవృత్తుదారులు చేపట్టిన సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ కన్వీనరు ఎన్.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో వినియోగించే వస్తువులపై సెజ్ ఒక్కరూపాయి విధించాలని, వృత్తిదారులకు బీమా కల్పించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.7వేలు పింఛను ఇవ్వాలని కోరారు. మంకెన యోహాన్, షేక్ సుభాని, రసూల్, మహేష్, పసుపులేటి శివప్రసాద్, కాటి మరియదాసు, భగవాన్‌రెడ్డి బాబు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

డివైడర్‌ని ఢీకొట్టిన పైపుల లారీ

వేటపాలెం, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి నుంచి పైపుల లోడుతో అమలాపురం వెళుతున్న లారీ చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో పందిళ్లపల్లి సమీపంలో శనివారం ఉదయం డివైడర్‌ని ఢీకొట్టింది. డ్రైవరు కుమార్‌కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమయంలో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనా స్థలాన్ని పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.



రైలు ఢీకొని సిగ్నల్ ఇంజినీర్ మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: ట్రాక్ దాటుతుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొని రైల్వే సిగ్నల్ ఇంజినీరింగ్ అధికారి నెమలికంటి దావీదు(50) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు బాపట్లలో దావీదు అసిస్టెంట్ డివిజనల్ సిగ్నల్ ఇంజినీరింగ్ అధికారిగా పని చేస్తున్నారు. శనివారం ఉదయం ఇంటి నుంచి నడకకు వెళ్లారు. బేతనీ కాలనీ వద్ద పట్టాలు దాటుతుండగా చీరాల నుంచి బాపట్ల వైపు వస్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై సరస్వతి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించామని ఎస్సై పేర్కొన్నారు.

యువకుడి దుర్మరణం

చీరాల అర్బన్: రైలు ఢీకొని గుర్తు తెలియని 20-25 సంవత్సరాల యువకుడు బాపట్ల-స్టువార్టుపురం రైల్వేస్టేషన్ల మధ్య శనివారం దుర్మరణం చెందాడని జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు. ఒంటిపై నలుపు రంగు చారలుతో ఉన్న తెలుపు చొక్కాపై శ్రీసాయి, గొల్లపూడి, చరవాణి నంబరు 92467 77709 ఉందన్నారు. చిరునామా తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలని ఎస్సై చెప్పారు.

వణికిస్తున్న చలిగాలులు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండ్రోజులుగా చలి బాగా పెరిగింది. ఆకాశం మేఘావృతమై చల్లని గాలులు వీస్తున్నాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి ప్రారంభమవుతోంది. కనీస ఉష్ణోగ్రత 18 డిగ్రీల దిగువకు పడిపోవడంతో చలికి ప్రజలు గజగజ వణికిపోతున్నారు. బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఉదయం పది గంటలకు కూడా చలి తగ్గటం లేదు. చలి కాచుకోవటానికి బాపట్ల పట్టణంలో మంటలు వేస్తున్నారు.

కొత్తబజారులో చలికాచుకుంటున్న మహిళలు

సంక్రాంతిలోగా పీఆర్సీ కమిషన్ నియమించాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: సంక్రాంతిలోగా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిషన్ వేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 20 నుంచి ఉద్యమ కార్యాచరణలోకి దిగుతామని స్పష్టం చేశారు. శనివారం గుంటూరు ఏసీ కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత జాతీయ జెండా, యూటీఎఫ్ పతాకాలను సీనియర్ నాయకుడు దుర్గారావు, రాష్ట్ర కార్యదర్శి అరుణ ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సభకు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రొఫెసర్ దేవరాజు మహారాజ్ మాట్లాడుతూ.. 12 ఏళ్లలోపు విద్యార్థుల్లో మత విద్వేష బీజాలు నాటితే అది దేశ భవిష్యత్తుకు వినాశనం అవుతుందని హెచ్చరించారు. నేటితరం విద్యార్థుల్లో నైతిక విలువలు, హేతుబద్ధమైన విద్య అలవడేలా విద్యావిధానం ఉండాలని, మన విద్యా విధానంలోని లోపాలను సవరించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. వైజ్ఞానిక స్పృహ ఉండకూడదనే పాఠ్యాంశాల్లో 1,800 అంశాల్లో మార్పులు చేశారని ఆరోపించారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదలు, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని చెప్పారు. అనంతరం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు సురేష్‌కుమార్, కుసుమకుమారి, కోశాధికారి రెడ్డి మోహనరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

(c) eenadu

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం

కర్రసాము పోటీలో యువతులు

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల్లో సంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం పోటీలు నిర్వహించిందని డీఎస్డీవో శ్రీనివాసరావు అన్నారు. పురపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కర్రసాము, తొక్కుడు బిళ్ల, తాడు లాగడం, ఏడు పెంకులాట, గాలిపటాలు ఎగరవేయటం, స్కిప్పింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. విజేతలకు అగ్నిమాపక శాఖాధికారి సిద్ధార్థ, డీఎస్డీవో శ్రీనివాసరావు చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? పోతార్లంకలోని దళితవాడలో నివాసాల సమీపంలో చెత్త పేరుకు పోయి రహదారిపైకి వస్తోంది. **- ఎర్రగళ్ల పోతురాజు, స్థానికుడు, పోతార్లంక.** ✔ చెత్త వెంటనే తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- సాయి ప్రభు, పంచాయతీ కార్యదర్శి, పోతార్లంక.** -న్యూస్‌టుడే, కొల్లూరు

దేశ సమైక్యతకు హిందీ దోహదం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: దేశ సమైక్యతకు హిందీ భాష దోహదం చేసిందని సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ అన్నారు. పట్టణంలోని జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో శనివారం ప్రపంచ హిందీ దినోత్సవం నిర్వహించారు.

వాయుగుండంతో రైతుల్లో ఆందోళన

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. బాపట్ల మండలంలో మినుము, పెసర రెండు పంటలు కలిపి 16వేల ఎకరాల్లో సాగు చేశారు. వేరుసెనగ 3నుంచి 4వేల ఎకరాల్లో పంట వేశారు. ప్రస్తుతం ఈ పంటలు ప్రారంభ దశలో ఉండటంతో రైతులు కలవరపడుతున్నారు. ఖరీఫ్‌లో వాతావరణం అనుకూలించలేదు. మళ్లీ ఇప్పుడు కూడా అవే పరిస్థితులు ఎదురవుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. శనివారం వాతావరణం చల్లగా ఉంది.

ఈస్ట్ పిన్నిబోయినవారిపాలెంలో వేరుసెనగ పైరు

మలుపు.. ప్రమాదానికి పిలుపు

వేమూరు, కొల్లూరు, న్యూస్‌టుడే

ఏడాది క్రితం తెనాలి- వెల్లటూరు మార్గంలో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు కార్లు జంపని రావులమ్మచెరువు మూలమలుపులో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారిలో ఇలాంటి సంఘటనలు చాలా ఉన్నాయి.

చివుకులవారి చెరువు వద్ద ఇలా..

❖ తెనాలి నుంచి వయా పెదరావూరు, వేమూరు, కొల్లూరు మీదుగా కృష్ణా జిల్లా వెళ్లేందుకు 50 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ప్రధానంగా పెదరావూరు నుంచి కొల్లూరు మండలం దోనేపూడి వరకు వరకు పదుల సంఖ్యలో మూల మలుపులు ఉన్నాయి. ఆర్ అండ్‌బీ అధికారులు వాటి వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టారు. కానీ రోడ్డు విస్తరణ, వాహనాలు బోల్తా పడకుండా రోడ్డుకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయలేదు. హెచ్చరిక బోర్డులను వాహన చోదకులు పెద్దగా పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

రెయిలింగ్ ఏర్పాటు చేయాలి

జంపనిలో చివుకులవారిచెరువు వద్ద, రావులమ్మచెరువు వద్ద మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వేమూరు విద్యుత్తు ఉపకేంద్రం వద్ద, మార్కెట్‌యార్డు, కొల్లూరు మండలంలోని అయ్యప్పగుడి సమీపంలో, దోనేపూడి- కొల్లూరు మధ్య మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతాయి. దోనేపూడి దాటిన తర్వాత చినపులివర్రు, వెల్లటూరు తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలి.

రోడ్డు భద్రత కమిటీకి ప్రతిపాదనలు పంపాం

పెదరావూరు నుంచి వెల్లటూరు వరకు ఉన్న మూల మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న చోట నియంత్రణకు రోడ్డు విస్తరణ, రెయిలింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా రోడ్డు భద్రత కమిటీకి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు చేస్తే పనులు చేపడతాం. – రాజేష్, ఆర్‌అండ్‌బీ డీఈ

ధాన్యాన్ని సంరక్షించుకోవాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: వాయుగుండం ప్రభావంతో వర్షాలు కురిస్తే వరిధాన్యం తడవకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని రేపల్లె ఏవో మహేష్ బాబు సూచించారు. పొలాల్లో నీరు చేరితే ఓదెలు తడవకుండా నీటిని బయటకు వెళ్లేలా చూడాలన్నారు. కల్లాల్లో ధాన్యం తడవకుండా టార్పలిన్ పట్టాలు కప్పి గోదాముకు తరలించాలని, పట్టాలు కావాల్సిన వారు రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. చేలల్లో వరి పనులు తడిస్తే రెండు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు.

చేతివృత్తిదారులకు రాయితీ రుణాలందించండి

చెరుకుపల్లి న్యూస్‌టుడే: ప్రభుత్వం చేతి వృత్తిదారులకు రాయితీ రుణాలందించి వారిని ఆదుకోవాలని రాష్ట్ర చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన చెరుకుపల్లిలో మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వృత్తులు, చేతివృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఆదరణ పథకం ద్వారా రాయితీ రుణాలు అందిస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.

క్రీడాకారులకు అభినందనలు

వేటపాలెం: ఇటీవల భీమవరంలోని ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జైత్రా-2026 పేరిట నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను వ్యాయామోపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా మంత్రి అనగాని పుట్టినరోజు వేడుక

రేపల్లె అర్బన్, నిజాంపట్నం, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రేపల్లె పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు కోసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల నుంచి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గం నలుమూలల నుంచి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వచ్చారు. గజమాల, పూల మాల, శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, అశోక్‌రెడ్డి, ఎంఎస్ రాజు, మంతెన రామరాజు, నాయకులు పంతం మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, పుష్పవల్లి వమారస్వామి, కేసన రామకృష్ణ, వెంకటయాదవ్, మత్తి భాస్కర రావు, అనగాని శివప్రసాద్, మేకా రామకృష్ణ, జీవీ నాగేశ్వరరావు, దండమూడి ధరణికుమార్, రాజశేఖర్ వివిధ కార్పొరేషన్ల రాష్ట్ర ఛైర్మన్లు పలువురు అధికారులు పాల్గొన్నారు. నిజాంపట్నంలో మాజీ ఎంపీపీ నర్రా నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బయ్య దంపతులు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు సుబ్బయ్య

వైద్య శిబిరం నేడు

నగరం, న్యూస్‌టుడే: ధూళిపూడిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాహకులు విచారపు రామయ్య తెలిపారు. గుండెకు సంబంధించిన వైద్య నిపుణులతో పాటు గ్యాస్ట్రో వైద్యులు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

13న సంప్రదాయ పోటీలు

వేమూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా 13న నియోజకవర్గ స్థాయి తెలుగు సంప్రదాయ పోటీలు వేమూరులోని ఎన్టీఆర్ పుర వేదిక వద్ద తెదేపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెదేపా నేత జె.విజయబాబు తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, పిండివంటల పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని వివరించారు. మహిళలకు, పురుషుల తెలుగు సంప్రదాయ ఆటలపోటీలు, కళాకారులకు సాంస్కృతిక పోటీలు జరిపిస్తామని ఆయన చెప్పారు. పాల్గొనేవారు శ్రీ కృష్ణచైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు.

రేపల్లె డిపో సందర్శన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: డిపో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని నెల్లూరు జిల్లా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం రేపల్లె ఆర్టీసీ డిపోలో నిర్వహించిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. డిపో, గ్యారేజీలో పని చేస్తున్న 25 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, చీరలు, చెత్త డబ్బాలు అందజేశారు. జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి విమల, డిపో మేనేజరు ఏవీ రమణ, ట్రాఫిక్, గ్యారేజీ ఇన్‌ఛార్జులు నందీశ్వరరావు, కొల్లూరు శ్రీను భాజపా నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులతో నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

ధనుర్మాస పూజలు

పెరవలి(వేమూరు), న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రత్యేక పూజల్లో భాగంగా పెరవలిలోని శ్రీ కట్లమ్మతల్లి గుడి వద్ద భక్తులు విశేషపూజలు నిర్వహించారు. దీపారాధన చేసి, తీర్థ ప్రసాదాలందుకున్నారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లి శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం, వేణుగోపాలస్వామి, ప్రసన్నాంజనేయస్వామివారల దేవాలయాల్లో ధనుర్మాస పూజలు కోలాహలంగా జరుగుతున్నాయి.

అమృతలూరు: అమృతలూరు వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం ధనుర్మాస పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామికి అభిషేకం, వివిధ పుష్పాలతో అలంకరించారు. గోదాదేవి, రంగనాయకస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

అమృతలూరులో వేణుగోపాలుడు

కారుమూరు పాఠశాలకు వందేళ్లు పూర్తి
విద్యాలయంలో శతాబ్ది ఉత్సవాలు నేడు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం కారుమూరు హిందూ ఎలిమెంటరీ ప్రభుత్వ పాఠశాలను 1925 జనవరి 31 స్థాపించారు. ఇక్కడ ప్రాథమిక విద్య అభ్యసించి పైచదువులు చదివి ఎందరో విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా దోహదం చేసింది. గత ప్రభుత్వ పాలనలో నాడు-నేడు పథకం కింద కొన్ని పనులు పాక్షికంగా జరిగాయి. అయినప్పటికీ పాఠశాల శిథిలావస్థలోనే ఉంది. ఈ ఏడాది పాఠశాల పునఃప్రారంభం అనంతరం హెచ్‌ఎం శివపార్వతి, ఉపాధ్యాయినులు కాట్రగడ్డ శ్రీలత, వాణి ఒక్కొక్కరు రూ.10 వేలు చొప్పున నగదుతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఇది చూసిన పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల ఆర్థిక సాయంతో శిథిలమైన పాఠశాల భవనం రూపురేఖలు మార్చేశారు. గ్రామానికి చెందిన జన్‌మనీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (హైదరాబాద్), వడ్లమూడి నాగమల్లేశ్వర రావు కలిసి 430 చదరపు అడుగుల ప్రహరీ నిర్మాణం పూర్తి చేయించారు. విద్యాలయం ప్రారంభమై నూరేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం శతాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నారు.

దాతల సాయంతో రూపురేఖలు మారిన బడి భవనం

శ్రీనివాసుని శాంతి కల్యాణం

నగరం, న్యూస్‌టుడే: నగరం, తోటపల్లి గ్రామాల్లోని పద్మావతి సమేత శ్రీనివాసునికి శనివారం శాంతి కల్యాణం నిర్వహించారు. ఆయా దేవాలయాల్లోని ఉత్సవ మూర్తులను అలంకరించి మేళతాళాలతో స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అలంకరణలో శ్రీవారు

అంబరం.. సంక్రాంతి సంబరం

పేటేరు (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం పేటేరు శివారు మాంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ సంక్రాంతి పండగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కొల్లూరు: కొల్లూరులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాంధీ నగర్‌లో నిర్వహించిన పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రజాసంఘాల నాయకులు కృష్ణమోహన్, అగస్టీన్, సుబ్బారావు బహుమతులను పంపిణీ చేశారు.

ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు

సీతారాములు ఆదర్శ దంపతులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : భక్తిభావాలు కలిగిన సీతారాములు ఆదర్శవంతులని పీఠాధిపతులు శ్రీ సీతారామ దాస స్వామి అన్నారు. అద్దేపల్లిలో జరుగుతున్న రామనామ స్మరణ కోటి మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. శ్రీరామ యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమానికి పీఠాధిపతులు హాజరయ్యారు. తెనాలి శ్రీలక్ష్మీ కూచిపూడి నృత్య బృందం చేసిన నృత్యప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

పూర్ణాహుతి ప్రదర్శనలో పీఠాధిపతి సీతారామ దాసస్వామి, కమిటీ సభ్యులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీనియర్ అడ్వకేట్ ఊట్ల రామారావు అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో శనివారం మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యువత మత్తులో తమ బాధ్యతలను గుర్తించటం లేదన్నారు. వాటిని తీసుకోవడం వల్ల యువత తమ లక్ష్యాలను చేరుకోలేరని ఆయన చెప్పారు. న్యాయవాది డి.కిరణ్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుడి బలవన్మరణం

గణపవరం (కర్లపాలెం): వృద్ధుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన గణపవరంలో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మానుకొండ దాసు(70) కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో అతిగా మద్యం తాగి శ్మశానవాటికకు వెళ్లి ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. శ్మశానవాటికలో సగం కాలిన మృతదేహం ఉందని శనివారం ఉదయం స్థానికుల సమాచారం మేరకు వెళ్లి వివరాలు సేకరించినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.14-19-77, 1వ అంతస్తు, ఆర్.ఆర్. రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా-523155.

(రూల్ 8 (1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. అక్కల ఏడుకొండలు రెడ్డి,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం: 7-132, పెద్ద పులుగు వారి పాలెం, గణపవరం (గ్రామం), కర్లపాలెం (మండలం), బాపట్ల జిల్లా, పిన్: 522111. **2. అక్కల రవి చంద్రా రెడ్డి,** తండ్రి: ఏడుకొండల రెడ్డి, డి.నెం: 15, తుమ్మలపల్లి, కర్లపాలెం (మండలం), బాపట్ల జిల్లా, పిన్: 522111. **3. చక్కా లక్ష్మి కోటేశ్వర రావు,** తండ్రి: కోటి లింగం, డి.నెం: 6-494, ఎం.వి. రాజు పాలెం, కర్లపాలెం (మండలం), బాపట్ల జిల్లా, పిన్: 522111. వారు అగ్రిమెంట్ నెం. **CHIRLTF1808300001** తాలూకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 65,73,305/- (అక్షరాలా అరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **17-09-2022**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం కింద వివరించబడిన ఆస్తిని ది. **04-10-2023** తేదీన స్వాధీనం తీసుకున్నారు. అలాగే అధీకృత అధికారి చట్టం యొక్క రూల్ 8(1)తో పాటు, దాని రూల్ 9 ప్రకారం, **08 జనవరి 2026** న మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని భౌతిక స్వాధీనం తీసుకున్నారు ఎందుకనగా సదరు భూమి ఖాళీగా ఉన్నందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 65,73,305/- (అక్షరాలా అరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, కాంట్రాక్ట్యువల్ ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు
డాక్యుమెంట్ నెం. 4637/2018 ద్వారా శ్రీ అక్కల రవి చంద్రా రెడ్డి, తండ్రి: ఏడుకొండలు రెడ్డి గారి పేరు మీద ఉన్న ఆస్తి వివరాలు:
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్-జిల్లా, తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, పేరలి గ్రామ ఖాతాల ప్రకారం సర్వే నెంబర్ 785 లో ఉన్న మొత్తం ఎకరా 10.02 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 1.38 సెంట్లు లేదా 0.552 హెక్టార్ల భూమికి సంబంధించిన అన్ని నీటి హక్కులు, డ్రైనేజీ హక్కులు మరియు సులభ హక్కులతో కలిపి. హద్దులు: **తూర్పు:** డొంక, **పడమర:** అక్కల పోతురాజు రెడ్డి గారి భూమి, **ఉత్తరం:** అక్కల పెద్దబాల వీరారెడ్డి గారి భూమి, **దక్షిణం:** డొంక
తేది: 08-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం : చీరాల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.14-19-77, 1వ అంతస్తు, ఆర్.ఆర్. రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా-523155.

(రూల్ 8 (1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. అక్కల లక్ష్మణ రెడ్డి,** తండ్రి: ఏడుకొండల రెడ్డి, డి.నెం: 7-279/6, వి.ఆర్.ఆర్ బిల్డింగ్, మసీదు రోడ్డు, కర్లపాలెం (పోస్ట్ & మండలం), బాపట్ల జిల్లా, పిన్-522111. **2. అక్కల వెంకట రమణ,** భర్త: వెంకట రామిరెడ్డి, డి.నెం: 2-356, తుమ్మలపల్లి, కర్లపాలెం (పోస్ట్ & మండలం), బాపట్ల జిల్లా, పిన్-522111. **3. కొమ్మట్ల రుక్మిణి,** భర్త: శ్రీనివాస రెడ్డి, డి.నెం: 15-84, తుమ్మలపల్లి, కర్లపాలెం (పోస్ట్ & మండలం), బాపట్ల జిల్లా, పిన్-522111 వారు అగ్రిమెంట్ నెం. **CHIRLTF1805310019** తాలూకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 91,08,615/- (అక్షరాలా తొంభై ఒక్క లక్షల ఎనిమిది వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **10-09-2022**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం కింద వివరించబడిన ఆస్తిని ది. **04-10-2023** తేదీన స్వాధీనం తీసుకున్నారు. అలాగే అధీకృత అధికారి చట్టం యొక్క రూల్ 8(1)తో పాటు, దాని రూల్ 9 ప్రకారం, **08 జనవరి 2026** న మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని భౌతిక స్వాధీనం తీసుకున్నారు ఎందుకనగా సదరు భూమి ఖాళీగా ఉన్నందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 91,08,615/- (అక్షరాలా తొంభై ఒక్క లక్షల ఎనిమిది వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, కాంట్రాక్ట్యువల్ ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు
డాక్యుమెంట్ నెం. 2525/2018 ద్వారా శ్రీ అక్కల వెంకట రమణ, భర్త: వెంకట రామి రెడ్డి గారి పేరు మీద ఉన్న ఆస్తి వివరాలు:
గుంటూరు జిల్లా, చెరుకుపల్లి సబ్-జిల్లా, రాంభొట్లవారిపాలెం గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల ప్రకారం సర్వే నెంబర్ 544/1 లోని ఎకరా 0.55 సెంట్లు మరియు సర్వే నెంబర్ 545/14 లోని ఎకరా 0.66 సెంట్లు కలిపి మొత్తం ఎకరా 1.11 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఒకే ఆవరణలో దక్షిణ భాగంలో ఉన్న ఎకరా 0.55 1/2 సెంట్లు లేదా 0.0224 హెక్టార్ల మెట్ట భూమి హద్దులు: **తూర్పు:** అక్కల నారాయణ రెడ్డి గారి భూమి, **పడమర:** రోడ్డు పోరంబోకు, **ఉత్తరం:** దొంతుబోయిన శ్రీనివాస రెడ్డి గారి భూమి, **దక్షిణం:** పిట్టు బాబు రెడ్డి గారి భూమి. పైన పేర్కొన్న హద్దుల మధ్య గల ఎకరా 0.55 1/2 సెంట్లు లేదా 0.0224 హెక్టార్ల విస్తీర్ణము గల భూమి మాత్రమే.
తేది: 08-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం : చీరాల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.14-19-77, 1వ అంతస్తు, ఆర్.ఆర్. రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా-523155.

(రూల్ 8 (1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. చెన్ను రాంబాబు,** తండ్రి: జయ రామయ్య, డి.నెం: 6-33, కర్లపాలెం, బాపట్ల జిల్లా, పిన్: 522111. **2. చెన్ను వెంకట రమణ,** భర్త: రాంబాబు, డి.నెం: 6-33, కర్లపాలెం, బాపట్ల జిల్లా, పిన్: 522111. **3. గూడవల్లి సాంబశివరావు,** తండ్రి: కొండయ్య, డి.నెం: 7-285/8, మెయిన్ రోడ్డు, కర్లపాలెం, బాపట్ల జిల్లా, పిన్: 522111. వారు అగ్రిమెంట్ నెం. **CHIRLTF2108300010** తాలూకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 45,17,317/- (అక్షరాలా నలభై ఐదు లక్షల పదిహేడు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **21-06-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం కింద వివరించబడిన ఆస్తిని ది. **04-10-2023** తేదీన స్వాధీనం తీసుకున్నారు. అలాగే అధీకృత అధికారి చట్టం యొక్క రూల్ 8(1)తో పాటు, దాని రూల్ 9 ప్రకారం, **08 జనవరి 2026** న మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని భౌతిక స్వాధీనం తీసుకున్నారు ఎందుకనగా సదరు భూమి ఖాళీగా ఉన్నందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 45,17,317/- (అక్షరాలా నలభై ఐదు లక్షల పదిహేడు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, కాంట్రాక్ట్యువల్ ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు
డాక్యుమెంట్ నెం. 6051/2021 ద్వారా చెన్ను రాంబాబు, తండ్రి: జయ రామయ్య గారి పేరు మీద ఉన్న ఆస్తి వివరాలు:
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్-జిల్లా, కొత్తనందాయపాలెం గ్రామ పంచాయతీ, కర్లపాలెం గ్రామం సర్వే నెం. 278 లో గల మొత్తం ఎకరా 0.56 సెంట్ల విస్తీర్ణంలో డోర్ నెం. 2-263 కి సమీపంలో ఉన్న 1161.6 చదరపు గజాల ఖాళీ ఇంటి స్థలం. **హద్దులు: తూర్పు:** అమ్మకందారులైన అట్ల సాంబిరెడ్డి గారి మిగిలిన స్థలం, **పడమర:** గాథంశెట్టి వెంకటేశ్వర గుప్తా మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం:** అట్ల సుధాకర్ రెడ్డి గారి స్థలం, **దక్షిణం:** పెట్రోల్ బంక్. పైన పేర్కొన్న హద్దుల మధ్య గల 1161.6 చ.గ.లు లేదా 971.21 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలం. దీనితో పాటు తూర్పు వైపు ఉన్న 12 అ.ల వెడల్పు గల బజారు నుండి ఉత్తరం వైపున ఉన్న దండుబాట రోడ్డుకు వెళ్లే దారి హక్కుతో కలిపి.
తేది: 08-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం : చీరాల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నగరం మండలం పెద్దవరం గ్రామ కాపురస్తులు వేదాల రామానుజాచార్యులు గారి కుమారుడు వేదాల అంతర్వేది @ అంతర్వేది నరసింహాచార్యులు (అబ్బాయి గారు) గారి సంజాయిషీ పొంది ఇమ్మనున్న

బహిరంగ ప్రకటన

మా క్లయింటు వేదాల శేషమ్మ గారి కోర్టులో O.S. No. 147/2012 నెంబరున గుడిమెళ్ళ సూర్యనారాయణ, గుడిమెళ్ళ హరినారాయణ, గుడిమెళ్ళ కృష్ణవేణి గార్లపై షెడ్యూలు దాఖలా ఐటం నెంబరు 1 ఆస్తికి సంబంధించి డిక్లరేషన్ మరియు ది. 17-07-2009 తేదీ గల దస్తావేజులను రద్దు చేయమని కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు ఆస్తి మా క్లయింటు స్వాధీనములో ఉండియున్నది.

అటులనే O.S. No. 148/2012 నెంబరున కోమటి లక్ష్మీ అండాల్ సాయి రాణి మరియు ఇంకొల్లు శ్రీనివాస త్రిలోచన్ గార్లపై షెడ్యూలు దాఖలా ఐటం నెంబరు 2 ఆస్తికి సంబంధించి డిక్లరేషన్, స్వాధీనము మరియు 02-07-2009 తేదీ గల విక్రయ దస్తావేజును రద్దు చేయమని కోరుచూ దావా దాఖలు చేసియున్నారు.

అటులనే O.S. No. 150/2012 నెంబరున నందూరి విజయలక్ష్మి మరియు ఇంకొల్లు శ్రీనివాస త్రిలోచన్ గార్లపై షెడ్యూలు దాఖలా ఐటం నెంబరు 3 ఆస్తికి సంబంధించి డిక్లరేషన్, స్వాధీనము మరియు 02-07-2009 తేదీ గల విక్రయ దస్తావేజును రద్దు చేయమని కోరుచూ దావా దాఖలు చేసి యున్నారు.

అటులనే O.S. No. 17/2025 నెంబరున గుడిమెళ్ళ తిరుమల శ్రీరంగ రాజ్యలక్ష్మి గారిపై షెడ్యూలు దాఖలా ఐటం నెంబరు 4 ఆస్తికి సంబంధించి పర్మినెంటు ఇంజక్షను వగైరా పరిహారముల నిమిత్తము దావా దాఖలు చేసి యున్నారు. సదరు ఆస్తి మా క్లయింటు స్వాధీనంలో ఉండి యున్నది. అటులనే O.S. No. 18/2025 నెంబరున నందూరి విజయలక్ష్మి మరియు అద్దంకి రాముడు గార్లపై షెడ్యూలు దాఖలా ఐటం నెంబరు 5 ఆస్తికి సంబంధించి డిక్లరేషన్, స్వాధీనము మరియు 02-07-2009 తేదీ గల విక్రయ దస్తావేజును రద్దుచేయమని కోరుచూ దావా దాఖలు చేసియున్నారు.

సదరు పై దావాలను శ్రీ కోర్టు వారు ది. 05-01-2026వ తేదీన కొట్టి వేసియున్నారు. మా క్లయింటు సదరు తీర్పులపై తెనాలి జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేసుకొను ప్రయత్నములో ఉన్నారు. ఇట్టి స్థితిలో పై తెల్పిన వారలు శ్రీ కోర్టు వారు ది. 05-01-2026వ తేదీన ఇచ్చిన తీర్పు తుది తీర్పు అని అబద్ధపు సంగతులతో గ్రామస్తులను మరియు ఇతరులను మభ్యపెట్టి షెడ్యూలు దాఖలా ఆస్తులను లాలూచీగా అన్యాక్రాంతము చేయు ప్రయత్నములు చేయుచున్నట్లు మా క్లయింటుకు తెలియుచున్నది. సదరు పై తెల్పిన వారలతో, షెడ్యూలు ఆస్తులకు సంబంధించి, ఎవ్వరైనను ఎటువంటి లాలూచీ వ్యవహారములు చేసినను, ఎటువంటి లాలూచీ దస్తావేజులను సృష్టించినను, సదరు దస్తావేజులు మా క్లయింటును బద్ధపరచవని, అపిలేటు కోర్టు వారి తుది తీర్పునకు లోబడి ఉండునని కావున షెడ్యూలు ఆస్తులు గురించి పై వారలతో ఎవ్వరు ఎటువంటి వ్యవహార చర్యలు జరుపవలదని, యావత్తు ప్రజానీకమునకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

షెడ్యూలు: ఐటం 1: పెద్దవరం గ్రామ సర్వే నెంబరు 19/4లో య. 0-75 ట్లకు హద్దులు: **తూర్పు:** ఇరంగంటి వేణుగోపాల రాజ్యలక్ష్మి ప్రస్తుతం వేదాల అంతర్వేది భూమి, **దక్షిణం:** వేదాల శేషమ్మ గారి భూమి, **పడమర:** నందూరి విజయలక్ష్మి గారి భూమి, **ఉత్తరం:** జొన్నా వీరరాఘవమ్మ గారి భూమి. మరియు సర్వే నెంబరు 19/4లో య. 1-25 ట్ల భూమికి హద్దులు: **తూర్పు:** నందూరి విజయలక్ష్మి గారి భూమి, **దక్షిణం:** వేదాల శేషమ్మ గారి భూమి, **పడమర:** వేదాల శేషమ్మ గారి భూమి, **ఉత్తరం:** జొన్నా వీరరాఘవమ్మ గారి భూమి.

ఐటం 2: పెద్దవరం గ్రామ డి.నెం. 27లో య. 3-00 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** వల్లభదాసు వెంకట నాంచారయ్య వగైరాల భూమి, **దక్షిణం:** ఇంకొల్లు శ్రీనివాస త్రిలోచన్ గారి భూమి, **పడమర:** అద్దంకి రాముడు గారి భూమి, **ఉత్తరం:** తోటపల్లి నార్త్ కాల్వ.

ఐటం 3: పెద్దవరం గ్రామ డి.నెం. 27లో య. 1-30 ట్ల భూమికి హద్దులు: **తూర్పు:** వల్లభదాసు వెంకట నాంచారయ్య వగైరాల భూమి, **దక్షిణం:** తోటపల్లి పొలిమేర డొంక, **పడమర:** అద్దంకి రాముడు గారి భూమి, **ఉత్తరం:** కోమటి లక్ష్మీ అండాల్ సాయి రాణి గారి భూమి. మరియు సర్వే నెంబరు 22/2లో య. 1-30 ట్లకు హద్దులు: **తూర్పు:** గుడిమెళ్ళ తిరుమల శ్రీరంగ రాజ్యలక్ష్మి గారి భూమి, **దక్షిణం:** పంట బోదె, **పడమర:** పంట కాల్వ, **ఉత్తరం:** వేదాల అంతర్వేది గారి భూమి.

ఐటం 4: పెద్దవరం గ్రామ డి.నెం. 22/2లో య. 2-23ట్లుకు హద్దులు: **తూర్పు:** జిల్లేపల్లి డొంక, **దక్షిణం:** తోటపల్లి నార్తు కాల్వ, **పడమర:** వేదాల అంతర్వేది గారి భూమి, **ఉత్తరం:** వేదాల విజయలక్ష్మి గారి భూమి. మరియు డి.నెం. 22/2 లో య. 1-00 ట్లకు హద్దులు: **తూర్పు:** వేదాల అంతర్వేది గారి భూమి, **దక్షిణం:** వేదాల అంతర్వేది గారి భూమి, **పడమర:** వేదాల అంతర్వేది గారి భూమి, **ఉత్తరం:** వేదాల అంతర్వేది గారి భూమి.

ఐటం 5: పెద్దవరం గ్రామ డి.నెం. 27లో య. 0-40 ట్లుకు హద్దులు: **తూర్పు:** ఇంకొల్లు శ్రీనివాస త్రిలోచన్ గారి భూమి, **దక్షిణం:** తోటపల్లి పొలిమేర డొంక, **పడమర:** తోటపల్లి నార్తు కాల్వ, **ఉత్తరం:** పంట బోదె.

రేపల్లె
10-01-2026
P.N.B. శర్మ, పాతూరి రాజీవ్ సాయి,
న్యాయవాదులు,
రేపల్లె – 522 265, Cell: 98494 33803

జననం: 01-01-1931
మరణం: 01-01-2026
శ్రీ మోర్ల కృష్ణమూర్తి గారు, తోటపల్లి

సామాన్య రైతుగా జీవితం ప్రారంభించి, భూమిపై ఉన్న అపారమైన ప్రేమతో చివరి శ్వాస వరకు వ్యవసాయాన్నే నమ్ముకున్నారు. కష్టాలను అధిగమిస్తూ అంచలంచలుగా ఎదిగి, ఎందరికో ఆదర్శంగా నిలిచారు. మా ఉన్నతికి తన జీవితాన్నే అంకితం చేసిన మీరు ఎప్పటికీ మా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ

భార్య: మోర్ల నాగమల్లేశ్వరమ్మ

కుమారులు - కోడళ్ళు:
మోర్ల శ్రీనివాసరావు - శ్రీవల్లి
మోర్ల వెంకటరావు - సునీత

కుమార్తెలు - అల్లుళ్ళు:
కేసన శివపార్వతి - పురుషోత్తం
చిట్టిమోతు వెంకటలక్ష్మి - సతీష్‌కుమార్
విచారపు భూలక్ష్మి - బాలకృష్ణ

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రులు

పెద్దకర్మ: ది. 11-01-2026, ఆదివారం బాపట్ల జిల్లా, నగరం మండలం తోటపల్లి గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

(c) eenadu

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 ప్రావిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.01.2026న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువన తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సింగరాయకొండ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ సంతాను మహాకుద్ ఫోన్ నెం. 98531 43606

1. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కొల్లూరి సుధాకర్, తండ్రి : కె. హరి నారాయణ, టాటా టవర్ స్ట్రీట్, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మోరుబోయిన వెంకటరావు, తండ్రి : ఎమ్. మాలకొండయ్య, మాస్క్ స్ట్రీట్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
బకాయి మొత్తం : రూ.15,20,232/- (అక్షరాల పదిహేను లక్షల ఇరవై వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.25 మరియు 26, సర్వే నెం.594/సి2 వద్ద విస్తీర్ణం 325.00 చ॥గ॥లులోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. హద్దులు : తూర్పు: 20 అ॥ల రోడ్డు, విస్తీర్ణం 53 అ॥లు, పడమర : ప్లాట్ నెం.12, విస్తీర్ణం 64 అ॥లు, ఉత్తరం : వరప కాలువ, విస్తీర్ణం 50 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 50 అ॥లు. (లాటిట్యూడ్ : 15.264426N & లాంగిట్యూడ్ : 80.029030E)
రిజర్వు ధర: రూ. 8,04,000/- ధరావత్తు: రూ. 80,400/- బిడ్ పెంపుదల: రూ. 8,040/-

2. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ గంగవరపు నరస రెడ్డి, తండ్రి: పెంచల రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం-523101. 2) శ్రీ కోమట్ల రాజశేఖర్ రెడ్డి, తండ్రి: కోమట్ల కృష్ణా రెడ్డి, 5-238/ఎ, సెయింట్ జాన్స్ హై స్కూల్ దగ్గర, బైరాగిమన్యం, సింగరాయకొండ, ప్రకాశం-523101. 3) శ్రీ కాకుమాని నాగరాజు, తండ్రి : పెద వెంకట సుబ్బయ్య, 16-7-24, గుర్రం వారి పాలెం, కందుకూరు, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 25.07.2022 స్వాధీనత నోటీసు తేది : 06.12.2022
బకాయి మొత్తం : రూ.17,98,467/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం.493 మరియు 494 లోని 270 చ॥గ॥లు ప్లాట్ నెం.175 విస్తీర్ణంలో గల నివాసిత స్థలము మరియు మరేదైన ఉన్నచో అన్ని శ్రీ కాకుమని నాగరాజు, తండ్రి: పెద వెంకట సుబ్బయ్య గారి పేరున గల ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 176/ఎ స్థలము, దక్షిణం: కాలువ, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.174 స్థలము. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4225/2016 తేది.19.09.2016) (లాటిట్యూడ్: 15.229106N, లాంగిట్యూడ్: 79.913982E)
రిజర్వు ధర: రూ. 10,00,000/- ధరావత్తు: రూ. 1,00,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

3. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీమతి కాకు వరలక్ష్మమ్మ (ఋణగ్రహీత), భర్త : సింగయ్య, డి నెం.1-130, దారకానిపాడు, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523281. 2) శ్రీ నల్లపుల రవి కుమార్ (హామీదారు), తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523281. 3) శ్రీ గుండ్ల విజయ భాస్కర్ రెడ్డి (హామీదారు), తండ్రి : జి. వెంకటేశ్వర రెడ్డి, డి నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101.
డిమాండ్ నోటీసు తేది : 12.04.2019 స్వాధీనత నోటీసు తేది : 19.12.2019
బకాయి మొత్తం : రూ.12,15,790/- (అక్షరాల పన్నెండు లక్షల పదిహేను వేల ఏడు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, కొండముదుసుపాలెం గ్రామం, ప్లాట్ నెం.194, సర్వే నెంలు. 87,92/A4,90/2, 90/5, 90/7,90/1,90/4, 90/8,90/3, 90/6, 86/1,93/1, 93/2,89 వద్ద విస్తీర్ణం 241.66 చ॥గ॥లులోని ఖాళీ స్థలం శ్రీమతి కాకు వరలక్ష్మమ్మ, భర్త : సింగయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.195, విస్తీర్ణం 70.3 అ॥లు, పడమర : 24 అ॥ల వెడల్పు, విస్తీర్ణం 30 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.193, విస్తీర్ణం 74.9 అ॥లు. (లాటిట్యూడ్ : 15.186291N & లాంగిట్యూడ్ : 79.894516E)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

4. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీమతి కుంచాల వెంకట రత్నం, భర్త : కోటేశ్వరరావు, హెచ్ నెం.7-345, గోపాల్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి : వెంకటేశ్వర్లు, హెచ్ నెం.7-378, శ్రీరామ్ నగర్, వడ్డె పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ నల్లపుల రవి కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
డిమాండ్ నోటీసు తేది : 13.03.2023 స్వాధీనత నోటీసు తేది : 03.06.2023
బకాయి మొత్తం : రూ.19,89,176/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నూట డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం కొండసముద్రం గ్రామం, ప్లాట్ నెం.193, సర్వే నెం. 87, 92/A4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 వద్ద విస్తీర్ణం 283.22 చ॥గ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం శ్రీ నల్లపుల రవి కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, విస్తీర్ణం 33 అ॥లు, పడమర : 24 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 33 అ॥లు, ఉత్తరం : ఇతరుల భూమి, విస్తీర్ణం 79.9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.194, విస్తీర్ణం 74.9 అ॥లు.
(లాటిట్యూడ్ : 15.196876N, లాంగిట్యూడ్ : 79.896390E)
రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల: రూ. 12,600/-

5. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ పాసం వెంగయ్య, తండ్రి : పి. జయరాములు, 22-4-11, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ మారతాటి హరి ప్రసాద్, తండ్రి. ఎమ్. వెంకటేశ్వర్లు, 5-5-69, వెంకపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా. 3) శ్రీ షేక్ రఫీ, తండ్రి : షేక్ సమదాని, 11-2-138, కొత్తకట్ల, కందుకూరు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 16.03.2022 స్వాధీనత నోటీసు తేది : 05.10.2024
బకాయి మొత్తం : రూ.12,91,859/- (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : (ప్లాట్ నెం. 2 & 3) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2 మరియు 3, సర్వే నెం 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 191 6/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 9, దక్షిణం : 20 అ॥లు బజార్, పడమర : ప్లాట్ నెం.1, ఉత్తరం : ప్లాట్ నెం. 4.
ఐటమ్ నెం.2 : (ప్లాట్ నెం.5) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.5, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 63 8/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.12, విస్తీర్ణం 19.02 అలు, దక్షిణం : ప్లాట్ నెం.6, విస్తీర్ణం 30 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.3 : (ప్లాట్ నెం.6) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.6, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 42 5/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.13, విస్తీర్ణం 19.02 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7, విస్తీర్ణం 30 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 30 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 5, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.4 : (ప్లాట్ నెం. 27) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.27, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 1925/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.40, విస్తీర్ణం 38.06 అ॥లు, దక్షిణం : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 45 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 38.06 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.28, విస్తీర్ణం 45 అ॥లు.
స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 490.63 చ॥గ॥లు (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.6152/2015 తేది.28.12.2015)
(లాటిట్యూడ్: 15.212243, లాంగిట్యూడ్: 79.921372)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ కె. సుబ్బయ్య ఫోన్ నెం. 77024 44508

6. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1). M/s ఆర్ ఫిట్‌నెస్ సెంటర్, ప్రొప్రయిటర్ : చొప్పర అనిత, 5-37/1, రెవెన్యూ వార్డ్ నెం.32, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (2) శ్రీమతి చొప్పర అనిత, భర్త : చొప్పర సురేంద్ర బాబు, 35-3-69-164h, విజయ నగర్ కాలనీ, రెండవ వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (3) శ్రీ కట్టా ఆంజనేయులు, చపటవారిపాలెం పోస్ట్, రాపర్ల, ప్రకాశం జిల్లా-523180.
డిమాండ్ నోటీసు తేది : 15.03.2025, స్వాధీనత నోటీసు తేది : 05.08.2025
బకాయి మొత్తం: రూ. 40,11,919/- (అక్షరాల నలభై లక్షల పదకొండు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రార్ ఆఫీస్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం, ప్లాట్ నెం.9, సర్వే నెం.347/6 నందు ఆనంద్ విహార్ నందు విస్తీర్ణం 160 చ॥గ॥లులోని స్థలం శ్రీమతి చొప్పర అనిత గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.6454/2019, తేది.29.07.2019 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : 25 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.8 యొక్క స్థలం, పడమర : 25 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.10 యొక్క స్థలం. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.501866 N, 80.066168 E)
రిజర్వు ధర: రూ. 12,25,000/- ధరావత్తు: రూ. 1,22,500/- బిడ్ పెంపుదల: రూ. 12,250/-
ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ముక్తినూతలపాడు గ్రామం, సర్వే నెం.148, ప్లాట్ నెం.16, పోలేరమ్మ గుడి దగ్గర త్రోవగుంట గ్రామం నందు విస్తీర్ణం 153.33 చ॥గ॥లు శ్రీ కట్టా ఆంజనేయులు గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.8451/2022, తేది.22.07.2022 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.17 యొక్క స్థలం, దక్షిణం : బోయిన పాపారావు గారి ఆస్తి, పడమర : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.5538980 N, 80.056030 E)
రిజర్వు ధర: రూ. 9,38,000/- ధరావత్తు: రూ. 93,800/- బిడ్ పెంపుదల: రూ. 9,380/-

కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్: శ్రీ దేవా సింగ్ నాయక్ ఫోన్ నెం. 76800 04748

7. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) M/s. రాజ రాజేశ్వరి రాక్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : లింగ రామకృష్ణా రెడ్డి, ప్లాట్ నెం.50 & 51, సర్వే నెం. 259/1A & 260/1A2, APIIC గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ లింగ రామకృష్ణారెడ్డి, తండ్రి : వెంకారెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 3) శ్రీమతి లింగ సత్యవతి, భర్త : లింగ రామకృష్ణ రెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవాల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 4) శ్రీ భీమనాదం వెంకటరెడ్డి, తండ్రి : సుబ్బారెడ్డి, డి నెం.1-66A, గుర్రప్పాడియా, కొండెపి మండలం, ప్రకాశం జిల్లా. 5) శ్రీ మేకల వెంకటేశ్వరరెడ్డి, తండ్రి : మాలకొండ రెడ్డి, డి నెం.5-66, పిడతలపూడి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా. 6) శ్రీ అచ్చుకల సాయి కోటేశ్వరరావు, తండ్రి : వెంకట సుబ్బయ్య, డి నెం.58-6-23, రంగా భవన్ వెనుక, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 7) శ్రీ అల్లారెడ్డి సరేష్ రెడ్డి, తండ్రి : లేటు గోపాల రెడ్డి, C/o గోపాల కృష్ణ గ్రానైట్స్, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.06.2021 స్వాధీనత నోటీసు తేది : 23.09.2021
బకాయి మొత్తం : M/s. రాజ రాజేశ్వరి రాక్స్ : రూ.3,69,58,287/- (అక్షరాల మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
M/s. ఇండియన్ స్టోన్ ఇంపెక్స్ : రూ.3,16,56,837/- (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
హౌసింగ్ లోన్ : రూ.28,30,489/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, పాత సర్వే నెం. 259 & 260, కొత్త సర్వే నెం. 259/1ఎ & 260/1ఎ2 లో ప్లాట్ నెం.50 & 51 లో మొత్తము 7534.80 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ ఆస్తి (అనగా ఫ్యాక్టరీ భూమి మరియు భవనం మరియు మిషినరీ)తో సహా యావత్తు ఆస్తి మెస్సర్స్ రాజ రాజేశ్వరి రాక్స్, ప్రాతినిధ్యం వహించు వారు మేనేజింగ్ పార్ట్‌నర్ -లింగ రామకృష్ణ రెడ్డి మరియు పార్ట్‌నర్ శ్రీ మేకల వెంకటేశ్వర రెడ్డి గార్లకు చెందినది. ఆస్తి హద్దులు : ఉత్తరం : 20 మీ॥ల వెడల్పు రోడ్లు, తూర్పు : 20 మీ॥ల వెడల్పు రోడ్లు, దక్షిణం : ప్లాట్ నెం.49, పడమర : ప్లాట్ నెం.లు. 113 & 114.
రిజర్వు ధర: రూ. 1,63,31,000/- ధరావత్తు: రూ. 16,33,100/- బిడ్ పెంపుదల: రూ. 1,63,310/-
ఆస్తి-2 : ఒంగోలు, రాజీవ్ నగర్ ఏరియాలో సర్వే నెం.280/1సి, అలవల రెసిడెన్సీ, 3వ అంతస్తు (గ్రౌండ్ ఫ్లస్ 3)లో ప్లింత్ ఏరియా కలుపుకొని బాల్కానీస్, అన్నీ సౌకర్యములు మరియు ఉమ్మడి ఏరియా గల శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 1306.50 చ॥అ॥ల విస్తీర్ణములో మొత్తం 400.00 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.00 చ॥గ॥ల విస్తీర్ణములోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 సంబంధించిన యావదాస్తి. మొత్తం 400.00 చ॥గ॥ల విస్తీర్ణమునకు హద్దులు : ఉత్తరం : యమ్.పి. రోడ్డు, తూర్పు : కనుబొద్ది సుబ్బాయమ్మ యొక్క ఆస్తి, దక్షిణం : వీరేపల్లి సుబ్బారెడ్డి యొక్క ఆస్తి, పడమర : 15 అల వెడల్పుగల రోడ్డు. ఫ్లాట్ కు హద్దులు : ఉత్తరం: ఈ ఫ్లాట్ యొక్క సొంత వరండా హాల్, తూర్పు : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, దక్షిణం : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, పడమర : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు.
రిజర్వు ధర: రూ. 37,95,000/- ధరావత్తు: రూ. 3,79,500/- బిడ్ పెంపుదల: రూ. 37,950/-
ఆస్తి-3 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామములో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన సర్వే నెం.208/1ఎ2బి నందు 67 సెంట్ల విస్తీర్ణము మరియు యస్.నెం.208/1బి1 నందు 74 సెంట్ల విస్తీర్ణము మరియు వ్యవసాయేతర మొత్తం ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : లింగా సత్యనారాయణరెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు : పునమాల్లె రంగనాయక స్వామికి చెందిన ఎండోన్మెంట్ భూమి, దక్షిణం: లింగా వెంకటరత్తమ్మకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు.
రిజర్వు ధర: రూ. 1,40,90,000/- ధరావత్తు: రూ. 14,09,000/- బిడ్ పెంపుదల: రూ. 1,40,900/-
ఆస్తి-4 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామము, అసెస్ మెంట్ నెం.428, సర్వే నెం.40/ఎ, డి.నెం.2-44బి లో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 462 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్ సిసి రూఫ్ రెండు అంతస్థుల రెసిడెన్షియల్ బిల్డింగ్ కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : నడక దారి, తూర్పు : పల్లకి సుబ్బారామిరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : పెసుమూరి శ్రీనివాస గంగాధర్ గురుకులకు చెందిన ఆస్తి, పడమర : బజారు.
రిజర్వు ధర: రూ. 37,26,000/- ధరావత్తు: రూ. 3,72,600/- బిడ్ పెంపుదల: రూ. 37,260/-

చీరాల

• చీరాల • పర్చూరు

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని జాన్‌పేటలో తాగు నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులకు లీకులు ఏర్పడటంతో మరమ్మతుల నిమిత్తం ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు. దీనివల్ల జయంతిపేట, మరియమ్మపేట, ఐక్యనగర్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీనికి స్థానికులు సహకరించాలని, సోమవారం యథావిధిగా సరఫరా చేస్తామని చెప్పారు.

సంప్రదాయాల పండగ సంక్రాంతి

చీరాల, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండగ సంక్రాంతి అని ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య పేర్కొన్నారు. ముందస్తు సంక్రాంతి సంబరాలు రామన్నపేటలోని హరిహర పాఠశాల, చీరాల మండల ద్వారకా సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే, నాయకులు తిలకించారు.

తెదేపాలో చేరిక

చీరాల: మండలంలోని గవినివారిపాలెంకి చెందిన ఏలిక బాలకృష్ణ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు సాఫ్ట్‌వేర్ నిపుణులు, యువకులు పెద్దసంఖ్యలో శనివారం తెదేపాలో చేరారు. పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే కొండయ్య వారికి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. బాలకృష్ణ మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన తాను సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఎదగడానికి చంద్రబాబు ఆనాడు చేసిన అభివృద్ధే కారణమన్నారు. కె.జనార్దన్, ఎం.సాంబశివరావు, సురేష్, లలిత, నాగమణి పాల్గొన్నారు.

తీరంలో రహదారికి మరమ్మతులు పూర్తి

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో తీరం వెంట ఉన్న చీరాల, వేటపాలెం మండలాల్లోని పొట్టి సుబ్బయ్యపాలెం, కఠారిపాలెం, రామాపురం, వాడరేవు ప్రాంతాల్లో దాదాపు ఎనిమిది చోట్ల రహదారి గండ్లు పడిన విషయం తెలిసిందే. దీంతో తీరం వెంట రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య పూర్తిగా తగ్గి, అక్కడ నిర్మానుష్యం నెలకొంది. దీనికితోడు చిరు వ్యాపారులు సైతం అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

రామాపురం-వాడరేవు మధ్య బాగు చేసిన రోడ్డు

రూ.39.80 లక్షలతో..

తీరం వెంట దెబ్బతిన్న రహదారికి తాత్కాలికంగా మరమ్మతుల కోసం ఇంజినీరింగ్ అధికారులు రూ.39.80 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. అవి మంజూరు కావడానికి ఆలస్యం అవుతోందని గుర్తించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య జిల్లా పరిషత్ నుంచి రూ.21 లక్షలు, వేటపాలెం మండల పరిషత్ నుంచి రూ.19 లక్షల నిధులు మంజూరు చేయించారు. వాటితో కేవలం నెల రోజుల్లోనే ఇంజినీరింగ్ అధికారులు రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాల్లో తొలుత కాంక్రీట్ బెడ్ వేసి, దానిపై పైపులు ఏర్పాటుచేసి అవి కదలకుండా కాంక్రీట్ చేశారు. దానిపై గ్రావెల్ పోసి రహదారి నిర్మించారు. దీంతో తీరం వెంట మళ్లీ వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయడంతో అటు మత్స్యకారులు, ఇటు పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

చీరాల, న్యూస్‌టుడే: దివ్యాంగులు తమలోని ప్రతిభ, నైపుణ్యాల ప్రదర్శనకు కూటమి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. అలింకో సంస్థ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపకరణాలు, సహాయ పరికరాల ఉచిత పంపిణీ కోసం అర్హుల ఎంపిక శనివారం స్థానిక ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సమాజం అండగా ఉండాలన్నారు. వారి ప్రతిభా పాటవాలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, జిల్లా సహాయ సంచాలకులు సీహెచ్ సువర్ణ, డీఈ రమణారావు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుడి నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని వలపర్లలో శనివారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు. క్రీడలతో యువత అన్ని రంగాల్లో ఎదగొచ్చని వెల్లడించారు.

బ్యాటింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గరటయ్య

జిల్లాకు 1310 టన్నుల యూరియా

పేరాల, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్నదాతలకు అవసరమైన యూరియా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల అవసరమైన 2600 టన్నుల యూరియా 26 ప్రత్యేక రైల్వే వ్యాగన్ల ద్వారా చీరాల రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఇక్కడి నుంచి మార్క్‌ఫెడ్ గోడౌన్లకు లారీల ద్వారా చేరవేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో బాపట్ల జిల్లాకు 1310 టన్నులు కేటాయించినట్లు చీరాల వ్యవసాయ శాఖ అధికారి నిర్మల తెలిపారు.

చీరాల రైల్వేస్టేషన్ నుంచి గోదాంకు తరలించే ప్రక్రియ

మూడో రోజు 500 పాసు పుస్తకాల పంపిణీ

చినగంజాం, న్యూస్‌టుడే: మండలంలోని కడవకుదురు, చింతగుంపల్లి, గొనసపూడి పంచాయతీ కార్యాలయాల వద్ద మూడోరోజైన శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా 500 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేసినట్లు తహసీల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. వీఆర్వోలు నాగేశ్వరరావు, దానియేలు, పద్మ పాల్గొన్నారు.

రైతుకు భూహక్కు పత్రం అందజేస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు

బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచండి

చీరాల, న్యూస్‌టుడే: ప్రస్తుతం బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగిస్తూ బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం చీరాల ఆర్టీసీ డిపోను ఛైర్మన్ సందర్శించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. దీనివల్ల ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇందులో కార్మికుల పాత్ర ఎనలేనిదని చెప్పారు. అనంతరం కార్మికులకు దుస్తులు, చెత్త డబ్బాలు అందజేశారు. డీటీవో విమల, డీఎం శ్యామల, భాజపా నాయకులు బి.హేమంత్‌కుమార్, ఎంపీ రమణారావు పాల్గొన్నారు.

కార్మికురాలికి దుస్తులు అందజేస్తున్న ఛైర్మన్ సురేష్‌రెడ్డి

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లులోని నల్లమోతు రామానుజమ్మ వెంకటసుబ్బారావు బాలికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరుగుతుందని పూర్వ విద్యార్థి సంఘం తెలిపింది. బడి ఆవరణలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సమావేశం జరుగుతుందన్నారు. విద్యాలయం ఏర్పడిన 40 సంవత్సరాల్లో చదివిన పూర్వ విద్యార్థినులు, పనిచేసిన ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు.

కంటి వైద్య శిబిరం

పర్చూరు: చికాగో ఆంధ్ర ఫౌండేషన్, పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైఎల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మురుగు కాలువకు మరమ్మతులు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మాయాబజారులోని నిమోరు రోడ్డుపై మురుగు పొంగిపొర్లి ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఈ నెల 10న 'ఈనాడు'లో 'మాయాబజారులో మార్గంపైనే మురుగు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి చినగంజాం సర్పంచి 1 ఇన్‌ఛార్జ్ గ్రామ కార్యదర్శి దాసరి సుధీర్‌కుమార్ స్పందించారు. శనివారం సాయంత్రం సిబ్బందితో వెళ్లి కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. దెబ్బతిన్న ప్లాస్టిక్ పైపులకు మరమ్మతులు చేయించి, మురుగు నీరు రోడ్డుపై రాకుండా చేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

రాయితీ రుణాలందించండి

చెరుకుపల్లి: ప్రభుత్వం చేతి వృత్తిదారులకు రాయితీ రుణాలందించి ఆదుకోవాలని రాష్ట్ర చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన చెరుకుపల్లిలో మాట్లాడారు.

ఆ మార్గంలో ప్రయాణం.. ప్రమాదభరితం

పర్చూరు, న్యూస్‌టుడే: చెరుకూరు-పర్చూరు రహదారిలో ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. కొత్తపాలెం శివారు నుంచి పర్చూరు వరకు గుంతలతో పాటు కీలక మలుపులు ప్రమాదకరంగా మారడంతో వాహనచోదకులు వాపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో గుంతల్లో పడి, గాయపడుతున్నామని తెలుపుతున్నారు. ప్రధానంగా చెరుకూరు గ్రామ శివారు, వీరన్నపాలెం, ఉప్పుటూరు ప్రాంతాల్లో రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా చెరుకూరు నుంచి పర్చూరు వరకు రహదారి మరమ్మతులకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పనులు చేపట్టి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు.

మురుగు కాలువల నిర్మాణం ఎప్పుడో?

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజరు పంచాయతీలో మురుగు పారుదల సమస్య జఠిలంగా మారింది. రెండు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన గ్రామానికి మురుగు బయటకు వెళ్లే మార్గాలు మూసుకుపోయి, వర్షాకాలంలో లోతట్టు కాలనీల గృహాల్లోకి వరద నీరు ప్రవేశిస్తోంది. 50 ఏళ్ల క్రితం గ్రామానికి నాలుగు వైపులా చెరువులు ఉన్నాయి. వీటిలో పడమర, ఉత్తరం వైపు చెరువులు తాగునీటికి వినియోగించుకునేవారు. దక్షిణం వైపు అయ్యప్ప చెరువు, తూర్పున బంగాళా చెరువులు గ్రామంలో మురుగు నీరు వెళ్లేందుకు వాడేవారు. ప్రస్తుతం ఈ రెండు ఆక్రమణల కారణంగా గ్రామంలో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. రెండేళ్ల క్రితం పాతచెన్నై రహదారి సిమెంటు రోడ్డుగా రూపుదిద్దుకున్నప్పటికి కాలువల నిర్మాణం జరుగలేదు. పావులూరు రోడ్డు, గ్రామంలోని 8, 9, 10 వార్డుల్లో నీరు అప్పేరు వాగులో కలవాల్సి ఉండగా ఆక్రమణ కారణంగా ముస్లిం కాలనీల్లోకి చేరుతోంది. కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినా ఆచరణకు నోచుకోలేదు. గ్రామంలో నాలుగు కిలోమీటర్ల మేర మురుగు కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి, మురుగు సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

క్రీడాకారులకు అభినందనలు

వేటపాలెం, న్యూస్‌టుడే: రెండు రోజుల క్రితం భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జైత్రా-2026 పేరిట నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల పురుషులు, మహిళల జట్లు విజేతలుగా నిలిచినట్లు వ్యాయామోపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. దీన్ని పురస్కరించుకుని శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావుతో పాటు వివిధ విభాగాధిపతులు అభినందించారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ముందస్తు సంక్రాంతిలో భాగంగా పట్టణంలోని స్వర్ణ రోడ్డులో మహిళలు బొమ్మల కొలువును శనివారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న మహిళలు

నేరాలు జరగకుండా జాగ్రత్తలు అవసరం

స్వర్ణ(కారంచేడు), న్యూస్‌టుడే: చోరీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలపై స్వర్ణలోని శ్రీ గంగా పార్వతీ సమేత శివాలయం వద్ద ప్రజలకు శనివారం శక్తి టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామాల్లో అవి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను శక్తి టీమ్ కానిస్టేబుల్ సుబ్బారావు వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రభావంతో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలతో కలిగే నష్టాలు తెలిపారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న శక్తి బృందం సిబ్బంది

దేశ సమైక్యతకు హిందీ దోహదం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: దేశ సమైక్యతకు హిందీ భాష ఎంతో దోహదం చేసిందని సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ అన్నారు. పట్టణంలోని జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో శనివారం ప్రపంచ హిందీ దినోత్సవం నిర్వహించారు.

సంతరావూరు బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ అశ్విన్ విమల్ ఫోన్ నెం. 9452936121

8. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీమతి. యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 2) శ్రీ యడ్లపల్లి సురేష్‌బాబు, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 15.07.2025 స్వాధీనత నోటీసు తేది : 16.09.2025
బకాయి మొత్తం: రూ. 5,64,417/- (అక్షరాల ఐదు లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఇంకొల్లు మండలం, వార్డు నెం.7, గొనసపూడి గ్రామం మరియు పంచాయితీ, డి నెం.7-104, గొనసపూడి యొక్క సర్వే నెం.164 వద్ద విస్తీర్ణం 164 చ॥గ॥లులోని స్థలం మరియు నిర్మాణాలు అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీమతి యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పంచాయితీ బజార్, తూర్పు: 1"6" ఈవ్స్ స్పేస్ ఆఫ్ పొద ప్రమీల, పడమర: వై. ఆంజనేయులు యొక్క స్థలం, దక్షిణం: గుల్లి బజార్.
రిజర్వు ధర: రూ. 9,37,000/- ధరావత్తు: రూ. 93,700/- బిడ్ పెంపుదల: రూ. 9,370/-

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1) ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల ప్రకటన
ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 07.01.2026 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్థలం: ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వీరన్నపాలెం బ్రాంచ్, బాపట్ల జిల్లా, సెల్: 93215 06171

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.20.01.2026 మంగళవారం మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	స్థూల బరువు
061716540008185	శ్రీ ముద్దపు గోపయ్య, తండ్రి: మల్లిఖార్జున్‌రావు, డి నెం. 4-115, వీరన్నపాలెం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా, ఎ.పి.	38 గ్రాములు
061716540008273		26.8 గ్రాములు

నియమ నిబంధనలు: 1) వేలంలో పాల్గొనువారు రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో సక్సెస్‌ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అనసక్సెస్‌ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 06.01.2025, స్థలం: వీరన్నపాలెం సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విద్యుత్తు ఉద్యోగుల పోటీల ఓవరాల్ ఛాంపియన్ తిరుపతి

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు కార్పొరేషన్ల ఇంటర్ సర్కిల్ అథ్లెటిక్స్ పోటీల్లో తిరుపతి జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. శనివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజినీరు కె.రాఘవేంద్రం హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా తిరుపతి జట్టు నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాలను అనంతపురం, విజయవాడ జట్టు సాధించాయి. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి ఎం.శ్రీధర్, రాష్ట్ర స్పోర్ట్స్ అధికారి వడివేలు కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (టెక్నికల్) బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం

పర్చూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న చెత్తసంపద కేంద్రాలు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. పర్చూరు మేజర్ పంచాయతీ కాగా మూడు సచివాలయాలు ఉన్నాయి. హిందూ శ్మశానవాటిక వెనుక 2014లో ఉపాధిహామీ పథకం కింద నిర్మాణం చేపట్టగా పిల్లర్లపై పూరి కప్పుతో షెడ్డు నిర్మించారు. గాలులకు పిల్లర్లు పడిపోగా పిల్లర్లు శిథిలావస్థకు చేరాయి. షెడ్డులో చెత్తను వర్మీ కంపోస్టుగా తయారు చేసేందుకు తొట్టెల నిర్మాణం జరగకపోవడంతో చెత్తాచెదారం అక్కడే

పిల్లర్ల స్థాయిలోనే చెత్తసంపద కేంద్రం

పడేస్తున్నారు. దీంతో పర్యావరణం కలుషిత మయ్యే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎ.మస్తాన్‌రావును వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశానని చెప్పారు. ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్‌ను ఫోన్‌లో సంప్రదించగా మండల ప్రజాపరిషత్తు ప్రత్యేక నిధులు కేటాయించి చెత్తసంపద కేంద్రం పూర్తిస్థాయిలో నిర్మించి, అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

పల్లెల్లో ఆర్ఎంపీల పాత్ర కీలకం

నగరంపాలెం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీల పాత్ర చాలా కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. స్థానిక బృందావనం రోడ్డులోని అతిథి మెడికోవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏపీ ఆర్ఎంపీ, పీఎంపీల ఐకాస ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్-గ్రామీణ వైద్యుల పాత్ర' అనే అంశంపై శనివారం సమావేశం జరిగింది. ఐకాస ఛైర్మన్ డాక్టర్ కేజే గోవిందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అతిథులకు అతిథి మెడికోవర్ ఆసుపత్రి డైరెక్టర్ పోకనాటి కృష్ణప్రసాద్, డాక్టర్ చదలవాడ అమూల్య ధన్యవాదాలు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

COURIERS

USA,UK, కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, యూరప్ మొ॥ దేశాలకు పచ్చళ్ళు,స్వీట్స్,బట్టలు,డాక్యుమెంట్స్, మెడిసిన్స్ తక్కువ ధరకే పంపించబడును ★ ICL ఇంటర్నేషనల్ కొరియర్ గుంటూరు శ్రీనగర్ 7వ లైన్ GNT. ✆ 7799256644.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

బాపట్ల పట్టణానికి 14KM రేపల్లె గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్ 35h.p రన్నింగ్ కండిషన్లో అమ్మకం కలదు. 98495 10021.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనుండి జమ్మీ ఎన్విరాన్‌మెంట్, ఇండిపెండెంట్ A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెల్డర్ కాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న తాడిగడపనందు అమ్మబడును. ✆ 70134 39314, 63040 00712.

SAREES

పోచంపల్లి చీరలు; కంచి, వెంకటగిరి; గద్వాల్; బెనారస్, ఫ్యాన్సీ జరీచీరలు మీ ఇంటి వద్దనే 1000/- నుండి ఉత్త రా॥నుండి దాకా కొనవచ్చును. ✆ 81251 68645.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకులషెడ్లు పగులకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్: తీయబడును. 9949760367.

MARBLES & GRANITES

సంక్రాంతి శుభాకాంక్షలు, కోటి గ్రానైట్స్ ఐట్స్ స్టాక్ క్లియరెన్స్ సేల్ గ్రానైట్స్ స్లాబులు పై ప్రత్యేక రాయితీలు సాయిబాబా రోడ్డు గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీకులు, సంప్‌లీక్, శ్లాబ్‌పై వాల్‌క్రాక్స్, ఏ లీకేజీనైనా గ్యారంటీతో కెమికల్‌లింగ్ చేయగలము. 8096113137, 9642458892.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్ క్లాత్ రాడ్స్, ట్రిల్లర్స్, కపోర్డ్స్, UPVC విండోస్, విండో బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాలు గ్యారంటీ ISO సర్టిఫైడ్ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. 9030509880, 7702127789.

INDUSTRY

GENERATORS

జనరేటర్లు కావలెను. 82.5 KV కెపాసిటీలు Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ "జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫికేట్ కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్చుకోండి. ఆప్లికేషన్ ప్రారంభము & ICAS Appలో ఉచితం J శ్రీనివాస్. 9966666659.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు పేజ్-1, పేజ్-2, పేజ్-3 & జనచైతన్య ఫేజ్, గోరంట్ల, లాం నందు భూమి, ఇళ్ళ స్థలాలు అమ్మబడును. 9976056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరులో గని, గుంటూరు పరిసర ప్రాంతములో భూమి స్థలము, పొలము, అపార్ట్‌మెంట్, ఫ్లైట్ Apts గని, విల్లాస్ ఫ్లాట్స్ గని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గని డెవలప్‌మెంట్ ఇవ్వబడును. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మదు ఇన్వెస్ట్‌మెంట్ (ప్రై)లి॥, గచ్చిబౌలి, హైదరాబాద్. parkville.in కాంటాక్ట్: 91212 86882.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, పెదకాకాని, పెదపలకలూరు, నల్లపాడు, బుడంపాడు, మంగళగిరి, తాడికొండలో ప్లాట్లు అమ్మబడును. 93999 55545.

గుంటూరు - సత్తెనపల్లి 4వైన్ రహదారికి ఆనుకొని, అమరావతి ORR కి దగ్గర, 25ఎకరాలలో నిర్మాణానికి సిద్ధం ప్లాట్లు కలవు. 9644777888, 7036722521.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెంగలాయపాలెం, నల్లపాడు, పెదకాకాని, అంకిరెడ్డిపాలెం, కూర్ణాల, రాజ్, బహువుల ఫ్లాట్లు ఇళ్లు ఫ్లాట్లు అమ్మకాలు/ కొనాల్సిన సంప్రదించండి. 73823 96677.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

East/West - 1210 Sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur - No Brokers, Contact: ✆ 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో, నెలకి కిస్తీగా 15,000/- వరుసగా 5 నెలలు అద్దాడిస్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ తో 1265 Sft, 2BHK అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలవు. ✆ 95531 55743.

గుంటూరు, గోరంట్ల, ఇన్నర్‌రింగ్‌రోడ్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, గ్యాలక్సీ, గోవిందరెడ్డి అపార్ట్‌మెంట్స్, 2వ ఫ్లోర్ 1400 Sft, 3BHK, ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 9966552099.

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 sft, W/F, కొత్త అపార్ట్‌మెంట్, 5 వ ఫ్లోర్ 49.5 లక్షలు, అమ్మబడును. 90308 07472, 1% కమీషన్ తీసుకోబడును.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, జిన్నా ఓరియెంట్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు ప్లాట్ ఫోర్ 2000sft పూర్తిఫర్నిషడ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 9396272999, 9248713999.

GORANTLA

2BHK 1225S.Ft. Full Finished Apart. 1st Floor E/F అమ్మబడును. Guntur. 9494062831.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats - రెడీ టు ఆక్యుపై అమ్మబడును. ✆: 9347040858, 7993901228.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్‌రోడ్, బైతన్య స్కూల్ వెనుక, AB కాలనీ, 406, 3BHK, 1560 Sft, E/F, లిఫ్ట్, కార్‌పార్కింగ్, అమ్మకం. 9246487830.

18 వ లైను-3BHKలు రెండు వస్తువుల్లో & 3 BHK ఫ్లాట్స్ 1వల॥ రెంట్ అద్వాన్స్ 12ల॥ అగ్రిమెంట్ 3999/- ఇన్వెస్ట్‌మెంట్ సంప్రదించండి 8686562888.

PATTABHIPURAM

గుంటూరు, శ్యామల నగర్, 4/1 వ లైన్, సెకెండ్ పార్క్, 3BHK డీలక్స్, 1952 S.Ft. కొత్త అపార్ట్‌మెంట్, సూపర్‌డూపర్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 9849828996.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విద్యానగర్ 3 వ లైన్ శ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. ఈస్ట్ ఫేసింగ్ E -1250 W -1225 Sft. 2వ 9 ఉన్నాయి. 9704139333, 9885700115.

GENERAL

3B/R 2270sft Dulux New Flat Individual Floor Wise Near Gujjanagundla for Sale M: 9100029529.

2BHK, 1190 Sft Flat for sale at 104, Sri Saradha Parameswari Enclave, 3rd line (North), Rajendra Nagar, Guntur. 77023 04559.

FLATS FOR SALE

5 FLOORS 5 FLATS

Nadella Nivas
6వ లైను, తారకరామ నగర్, SVN కాలనీ Extn. గుంటూరు.
3 BHK LUXURY FLATS 2100 SFT.
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు 100% వాస్తు
AGEE PROJECTS (P) LTD.
9494062831
7893527799

3BHK Full Finished Ready to Occupy FLATS FOR SALE

North & East Facing Flats
A.c, Geyser, Chimney
Gypsum Ceiling, Wardrobes
Car & Bike Parking
2nd Lane, Pattabhipuram, Guntur.
✆ 96666 18459

KLయూనివర్సిటీ (కెనాల్‌రోడ్) SP's గ్రీన్ నెస్ట్, 201, 1000 S.Ft., 2 BHK, W/F కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ కేవలం 32 ల॥కే. అమ్మకం. 7729972411.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు హోమ్ డెకార్స్ బిల్డింగ్ వద్ద, 6వ అంతస్తు, 3BHK 2300 Sft డ్యుప్లెక్స్, ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. ✆ 94909 60449.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోపల ఇండిపెండెంట్ Luxurio. 105 క్రిమీయం 4 BHK విల్లాలు, 4 వైపులా థియేటర్స్ ప్రత్యేక ఫ్యాన్సీలు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రెన్స్ అర్చ్ 40 అ॥ CCరోడ్స్ & కాంపౌండ్‌వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్ వెంచర్, బ్యాంక్‌లోన్ కలదు. 98668 33383, 81422 23456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ॥గ॥ సిద్ధముగా ఉన్నవి వాటర్, ఎలక్ట్రిసిటీ 2 కార్ పార్కింగ్ 98495 10021.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్, GF ఆఫ్ & పాప్ 166.66 చ॥గ॥ (25x60) నార్త్‌ఫేస్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 9848430214, 9704848587.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం, 17వ లైన్ ఆంధ్రా మినీనగర్ 1వ లైన్ లో ఓపెన్, సౌయగా ఇల్లు క్రొత్తతోరమ్ గుడిపక్కలేన్, చుట్టుగుంట 153 గజాలు ఇల్లు 2 పోర్షన్లు 28x50 గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు ఫైన్ 2 పోర్షన్లు 26 వేల అద్దె వస్తున్నది. 94407 15707, 85238 22212.

KOTHAPETA

కొత్తపేట, కుర్జర్ హాస్పిటల్ రోడ్, లీలా కార్మికుల ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 9281182204.

PATTABHIPURAM

పట్టాభిపురం 1వలైను, పాత అక్రిటెక్ ఎదురు వెనుక ఉత్తరం ఫేసింగ్ 874చ॥గ॥ ఇల్లు(కొ॥55x61) అమ్మబడును. (నోబ్రోకర్స్) 90002 55526, 8978430729.

GENERAL

గుంటూరు గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో A.T.అగ్రహారం నందు దక్షిణం ముఖంతో రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. (200చ.గ.) ఆసిలో.7018188668.

LAND FOR SALE

NARASARAOPETA

నరసరావుపేటకి 7KM దూరములో పాలపాడు నర్సాగారపుడు మధ్యలో ఎకరాలు 3.25 సెంట్లు మాగాణి పొలం అమ్మకానికి కలదు. 97059 31729.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రా, డొక్కర్ పొలం నెం: 243/A, 249/A, 250 లోని 4 ఎ. 96 సెంట్లు మెట్ట పొలం మాగాణి పొలం అమ్మకం. 8500570760.

పేరేచర్ల అమీనాబాద్ గ్రా మండి సిటీ, జోరేజెట్, ఫెన్సింగ్, గుంటల కొ.4.20 సెంట్లు మెట్ట పొలం అమ్మకము. (వైద్యశాల ఎదురు) 73309 16499.

కంతేరుపాలెం మెయిన్ రోడ్ పామాయిల్ 55 సెంట్లు, 35 సెంట్లు భూమి అమ్మకానికి BPCL పెట్రోల్ పంప్ దగ్గర. పోన్ నంబర్: 9553322091, 9553322081.

కొలకలూరులో విల్లేజ్ కట్టుబడులు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20.30 ఎకరాలు కలవు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుండి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 97423 34939, 81476 64939.

450 ఎకరాల్లో మెగా ఆక్షన్ పామాయిల్ తోట 11 సెంట్లు 6 లక్షలు 11 సెంట్లు తీసుకుంటే వారికి 133 గజాలు ప్లాట్ ఫ్రీ. రిజి స్ట్రేషన్ నుండి సం॥కు 2లక్షలు బాడుగ 9133574455.

గుంటూరు లింకలూరుపేట NH ముటుకుపల్లి, చౌడవరం, SBI బ్యాంక్ సెప్ట్, Nr. RVR ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా 2 ఎకరాల పొలం అమ్మకం. 8309494629.

పొన్నూరు పచ్చలతాడిపర్రు మెయిన్‌రోడ్డు పక్కన గ్రా వేజర్ల, నాగార్జున కెనాల్ పక్కన 13 సెంట్లు భూమి అమ్మకానికి కలదు. ✆ 85018 17789.

PLOT FOR SALE

TADEPALLI

800/1000 sq.yds EF/WF road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతి రోడ్, మెడికల్ హాస్టల్ వెనుక, కొండయ్య కాలనీ ఫ్లాట్‌ల, ఎంప్యూల్ కాలనీ 706 చ॥గ॥ ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. 85005 70760.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు పేజ్-1 కి అతి దగ్గరలో సాయికృష్ణ నగర్ 8లైనులో నార్త్ ఫేస్ 30" రోడ్డుగల 277 చ॥గ॥ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. 98493 51256.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, 3rd ఫేజ్‌లో బాపూజీ, నారాయణ, మాడాం దగ్గరలో సాయికృష్ణ కాలేజీ వెనుక 3/4 ఎకరాలు సెంట్రల్ క్రాసింగ్ 3వ లైన్ నార్త్ ఫేస్ 800 చ॥గ॥ అమ్మకం. 9177265959.

రెసిడెన్షియల్ జోన్‌గా కోరేంగాజా అభివృద్ధి చెందుతున్న మన GMC లో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు బాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిదగ్గరలోను మరియు అమరావతి రోడ్, పోస్టాఫీసులు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

ఇన్నర్ రింగ్ రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 26X54=156 అమ్మకం గజం 36 వేలు 90308 07472.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ 1వ వైనులో యాపిల్ టవర్స్ ఉత్తరదిక్కు తూర్పు ఫేసింగ్ 35.6x88.1 కొంతంతో 347.3 గజముల స్థలం అమ్మకం. ✆ 72870 01111.

TENALI

తెనాలి మండలం కొలకలూరు గ్రామం లోని శివాలయం గుడి దగ్గరలో ఇళ్ల మధ్యలో 150 గజాల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు.

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీకోసం. మిగిలినది బ్యాంకు లోన్ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

Guntur Pandaripuram, 6/3, D.No.5-78-32/2, 477 Sq.Yds Open Plot for Sale. Cont: 98488 65098, 99482 26336.

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే కిలో మీటర్ ప్రక్కనే. అవుట్ అతి సమీపంలో 11సెంట్లు కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

ఆటి తిక్కైన దగ్గర రింగ్ రోడ్ జిల్లా అంగలకుదురులో ఆనుకొని సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5 లక్షలు. ✆ 95155 20741.

Plot for Sale. గుంటూరు సిటీ లిమిట్స్‌ తూర్పు బజారు, బృందావనం వెంచర్, ఈస్ట్ ఫేసింగ్ చ.గ. 204 ఎం ఫ్లాటు అమ్మబడును. ✆ 9000204179.

తాడికొండ్రు, ఆంజనేయ ఆనుకుని 80 అ॥ రోడ్డుతో వెంట100 అ॥ రూ.1లక్ష తాకితో, ఇండస్ట్రియల్ పాలిగా తరువాత పోతు చెందనున్న పొడుగించేందుకు సెంట్లు చ॥గ॥ అమ్మకానికి కలదు. రిజిస్ట్రేషన్. ✆ 83175 28192.

పోర్ట్ సిటీ, ఉత్తరంలో వైపే & సాగర్ మనీవార్డ్ వైపు ఓపెన్ ప్లాట్స్ & పామ్ బ్యాంక్ ఆల్ డెవలప్‌మెంట్స్ కొత్త లేఅవుట్ కంపెనీ సెల్స్ ప్లాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

గుంటూరు, పాత పట్టాభిపురం 2 లైన్, 500 చ॥గ॥ పాత ఫాల్గుణా, సౌత్‌ఫేస్ ఇల్లు, చైర్మన్ నాగార్జున నగర్ X బైపాస్ 1000 చ॥గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకం. 91772 46158.

లాం, చలపతి కాలేజ్ ఎదురు, APCRDA అప్రూవ్ డ్ లేఅవుట్, 202 చ॥గ॥ తూర్పు & పడమర ఫేస్ కార్నర్ ప్లాట్. గ.18,000/- 99450 35548.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సూర్య చంద్రకోన్ లక్ష్మీ ఆడిటోరియంకు దగ్గర 460చ॥ గజాలు స్థలము అమ్మకానికి కలదు. సంప్ర. Ph: 62815 56902.

900 చ॥గ॥ కమర్షియల్ స్థలం @ తుంబూరు ★303 గ॥ 95 గ॥ ★ 1190 చ॥గ॥ @ 2BHK @36L, గుంటూరు. Ph: 63006 03787.

పెదకాకాని, శంకర్ Eye హాస్పిటల్, వెనుక దగ్గరలో 230 చ॥గ॥ నార్త్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. 93921 19418.

తెనాలి నాజరుపేట Opp: వాల్ స్ట్రీట్ స్కూల్, N/F 435 Sq.Yds (31X126). Spot Registration. ✆: 99511 29325, 94418 82620.

VJA బందర్ రోడ్, ORR, పోర్ట్ క్రాసింగ్ కుమ్మర్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ టు ఫేసెస్ కమర్షియల్ రోడ్ పెనుమలూరు, గుండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK 67L కలదు. ✆ 95427 56666.

అతిరుదన వెంచర్ యనమదల గుంటూరు నందు 266 చ॥గ॥ కోట్ ఆర్ల ఫాస్ట్రీ కలదు సంప్ర Ph: 83411 18365/ 83411 18364.

సియాన్ టౌన్‌షిప్ లో
APCRDA అప్రూవ్ ఓపెన్ ప్లాట్స్
నేషనల్ హైవేకి అతి దగ్గర
గుంటూరు సిటీ, ORR కి సమీపంలో, గొట్టిపాడు మెయిన్ రోడ్ నందు
★తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు ★రీజనబుల్ ధర ★బ్యాంక్ లోన్ సౌకర్యం
ఓమ్ కార్తికేయ ఇన్‌ఫ్రా డెవలపర్స్, లక్ష్మీపురం, 1వ లైను, గుంటూరు.
✆ 98481 48426

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు లక్ష్మీపురం ప్రధాన ఇన్నర్ రింగ్‌రోడ్ ఈస్ట్ ఫేసింగ్ 815 చ॥గ॥ కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 93866 16555.

LEASE/ RENT

GENERAL

గుంటూరు, సాంబశివపేట, 2వ లైనులో 1st & 2nd ఫ్లోర్ 3Fl లిఫ్ట్ 1400 S.Ft. ఫ్రెష్ ఆఫీసుకు లీజ్ రెంట్ కి ఇవ్వబడును. 9963865994.

WANTED

GENERAL

Wanted Plots in Hyd Narne Estate's, Suchir india, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameer pet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont:7893992268.

బీడు భూమి కావలెను గుంటూరు +ప్రకాశం జిల్లాలో రోడ్డు వసతి కలిగిన భూములు 2-3 లక్షల్లో Cont: 80086 12299, 70757 13135.

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కర్నూలు, చీరాల, పెదకాకాని
VJA - GNT హైవేకు ఆనుకొని
మంగళగిరి TDP ఆఫీస్ దగ్గరలో హైవే రోడ్డు పైన, 4 ఎకరములు కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

గుంటూరు, శ్యామలనగర్, 3 వ లైన్, బాల భటుల్ స్కూల్ ప్రక్కన ఇండిపెండెంట్ సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుజ్జనగుండ్ల కొలొనీ ఆశీర్వాదం, N రెసిడెన్సీ, ఫ్లాట్ నెం:401, 3BHK, 2ACలు, గీజర్లు, ఫుల్లీఫర్నిష్డ్ కార్‌పార్కింగ్ ఫ్లాట్ అద్దెకు కలదు. 79815 23460.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet. Ravi, GNT. ✆ 7330724620.

నిడమానూరులో గోడౌన్ అద్దెకు
నిడమానూరులో, హైవే ఫేస్, నారాయణ కాలేజ్, వైష్ణవి భవన్ ప్రక్కన, మెట్రో ఫ్లోర్ మాల్ పై ఆకుకూర 8680 చ.అ. గోడౌన్ అద్దెకు
✆ 96764 00122
98481 50838

JOBS

Required pediatricians MD/ DCH/ DNB/ FNICU & pharm D for level 4 NICU with HFO, INO, cooling & well baby by kanumuri hospitals, Guntur. ✆ 86888 17333.

Wanted 1.Maths teachers (6th to 10th) 2.English teachers (6th to 10th) 3.Hostel wardens (only gents) 4. HRS (preferably ladies) with minimum 2years experience with good spoken English, good computer skills are preferred. ✆ 8712618895.

Mirchi Godown Supervisor - Must have experience in Mirchi field and own a bike | Contact: 9032431999.

WANTED Marketing Manager 2 for Insurance and Real Estate companies. Salary 25K/pm, Guntur & Palnadu. 9686994801, 9553010359.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.E.D Sal: 10k to 15k N.T.R. U.R Vidya Mission, Guntur. Ph: 99859 96591, 96423 94248.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Un skilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Marketing Executive & Services for Alpha Blue Technologies (Manufacturer of LED Lights) Qua: B-Tech (EEE/Any Degree), Fresher. Job Loc: Guntur. 97030 75554.

Myla Dental Care NOW Hiring Dental Surgeon (BDS) Receptionist, Guntur (min 8000 Salary) 79818 11494, 79897 35909.

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

TV Reporters required for Guntur town for Local AI Media Network Pvt Ltd - Call: 9160146588.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1. Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2 = 5Members. 3. Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/9866013723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Female Nursing Staff for ICU, GNM/ B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kotha pet, Guntur, A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

110-60 పేజ్ మధ్యవయస్కు, పాపపోర్టేజ్‌కి, పంచవైద్యులు కలిగిన ఆయల్‌లో లేడీ పనిచేయడానికి అవసరం కావలెను. సంప్ర॥ 9am-7pm 8522099305.

గుంటూరు లోకల్ హాస్పిటల్ మెడికల్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ ఫస్ట్2 పీలే తప్పనిసరి జీతం 12000, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th నుండి పొందవచ్చు. ఆఫీసు కావలెను. ప్రథానం. 9912025295.

హైదరాబాద్‌లో బ్రాహ్మణ కుటుంబానికి ఇద్దరు వృద్ధులు ఉన్నారు వంటపని చేయుటకు ఇంటిపని స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్ లో పనిచేయుటకు పురుషులు కావలెను. 10th పాస్. జీతం: 15000 వసతి + భోజన 94408 70099.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, రిసెప్షనిస్ట్ (F) మరియు డ్రైవర్ (M) కావలెను గట్స్ నందు సేల్స్ & మార్కెటింగ్ కావలెను. సం॥ 85200 01199.

వాచ్‌మెన్, ఆయా కావలెను. గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో చేసేవాడు హాస్పిటల్‌లో నందు భర్త భార్యమాస్టర్ భార్య ఆయాగా పనిచేయుటకు బాధ్యతాయుతులు కావలెను. ఉచిత వసతి కలదు. ఉద్యోగ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 80195 59657, 99491 25425, 91334 30333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనరల్ వార్డ్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో గుంటూరు, చిలకలూరిపేట, మార్కెట్లకు ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, ఎకౌంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌చార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డిపార్ట్‌మెంట్ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. ఆసక్తిగల వారు బయోడేటాను 15రోజులలో pssrecruit@gmail.com కు పంపగలరు.

సాయిటీ క్లినిక్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్ సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణ మండపమునకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. జిమ్ ట్రైనర్స్/ లేడి కావలెను. ఆటలు, డాటా కంప్యూటర్ నాలెడ్జ్. 88850 36992.

7 Hills హాస్పిటల్ నందు కంప్యూటర్ ఆపరేటర్ -1, Tally ఆకౌంటెంట్-1, స్టాఫ్ (Female) కావలెను. 35సం॥ లోపు, ఖరాజిపేట, గుంటూరు. 7288877785.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (ఉమ్మడి) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారు దరఖాస్తు చేయవలెను. వయసు 40 సం॥లు లోపు ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. ఫ్లవర్ పాట్సింగ్ సంస్థ కొరకు చాలెట్ పెర్లర్స్ కావాలి. కొత్త వారికి అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సేల్స్ రంగంలో ✆ 7799797801.

గుంటూరు మాసు సంస్థలో CRDA కృష్ణా స్టాఫ్ మొత్తానికి చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతంతో ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హతలేకున్నా కమిషన్లతో పాటు మంచి జీతం ఇవ్వబడును. సెల్ 98660 94114.

గుంటూరు కొరిటెపాడులో మంచిఖ్యాతి లేడీ ఇంట్లో హెల్పర్ కావలెను. అర్హత: 10th/ ఇంటర్. 9am to 2PM & 4:30 to10:30PM 9985707135.

కొత్తపేటలోని పీడియాట్రిక్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్ మరియు పార్మసిస్ట్ (ఫ్రెషర్స్), Q: బి.ఫార్మసీ కావలెను. 63011 15271.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98861 32826, 94411 21025.

పీటీపేలస్‌లో ఆఫీస్ నందు పనిచేయుటకు 1) కంప్యూటర్ ఆపరేటర్స్ 2) టెక్నీషియన్స్ 3) కలెక్షన్ బాయ్స్ కావలెను. కెమికల్ రోడ్, గుంటూరు. 70930 76288.

లాం, జొన్నలగడ్డ గ్రామము శ్రీ సత్యసాయి లైటింగ్ & DJ దగ్గర పనిచేయుటకు బెక్నీషియన్ మరియు హెల్పర్స్ కావలెను. రూమ్ వసతి కలదు. 99512 52932.

గుంటూరు సిటీ, న్యాయవాది గారి ఆఫీసు నందు ఇంగ్లీష్ మరియు తెలుగు కంప్యూటర్ టైపింగ్ తెలిసిన ఫుల్ పర్సన్ కావలెను. సం.90320 61847.

మెడికల్ హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ షాపు నందు పనిచేయుటకు వర్కర్స్ (లేడీస్/బాయ్స్) కావలెను. అనుభవం ఉన్నవారికి జీతం ఎక్కువ. సంప్ర: గుంటూరు. 74164 44444.

ఇద్దరు పాపలను చూసుకునేందుకు స్త్రీ తల్లిదండ్రులు తక్షణం కావలెను. ఈ స్త్రీ నర్స్, ఆయా, నర్స్‌లు కిడేసుకుని/ టీచర్స్/ నర్స్ కావలెను. షిఫ్టులు: 11AM-1PM & 2PM-8PM. 6 చ॥-9-10వేలు. ✆ 8332015555.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీసు నందు అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నందు పనిచేయుటకు అకౌంటెంట్, యడవల్లి ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. సెల్: 93906 35593.

రాజా హిందుస్థాన్ నిధి బ్యాంక్ బాపట్ల, కర్లపాలెం, చందోలు, పొన్నూరు బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 99120 30414, 84668 33137.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ, ఫామ్ ల్యాండ్స్ అమ్మకం మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచిజీతం + ఇన్సెంటివ్స్. 93915 26523.

ప్రముఖ మెడిసిన్ వస్త్రేషాపులో పనిచేయుటకు మెడికల్ హెల్పర్స్ & సేల్‌షాపులో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. బిశాఖపట్నం: 9949437387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు డెలివరీలు, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. జీతం+ఫు+ఉ. ✆ 99490 21122, 98764 91122.

ఇంట్లో వంట చేయుటకు అనుభవం గల మహిళ మంచిజీతం కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మం). Contact ✆ 98662 67599.

ఏరిస్ ఆగ్రో లిమిటెడ్. టెక్నికల్ MKTG ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ Exe's కావలెను. (Exp/Fresher), అర్హత ఏదైనా డిగ్రీ/BSC Agri/ అగ్రి డిప్లొమా, తెనాలి, పొన్నూరు, చీరాల, బాపట్ల, పొన్నూరు, రేపల్లె గ్రామాల వారికి ప్రాధాన్యత. Ph: 99631 11817, 99082 66391.

గుంటూరు టౌన్‌లో కొడుకులు షాపు నందు పనిచేయుటకు క్యాషియర్, సేల్స్‌మెన్, సూపర్‌వైజర్, కోల్పాటు లందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ కావలెను. షాపు నెం 38 NTR స్టేడియం, బృందావన గార్డెన్స్, గుంటూరు - 7. ఫోన్: 9346227777.

పూజారి కావలెను - విజయవాడ, ఆటో సింగ్‌నగర్, ఉత్తరప్రదేశాల మార్కెట్ ఫాక్టరీలో పూజారి మరియు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కైంకర్యాలు చేయుటకు ✆ 80080 61818.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు హాస్టల్ ఇన్‌చార్జ్, వార్డెన్లు పనిచేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం వసతి కల్పించబడును) విద్యార్హత: ఇంటర్ మరియు డిగ్రీ వయస్సు 22 సంవత్సరముల పైబడి ఉండవలెను. సంప్ర॥ ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు ఇన్‌చార్జ్‌లు/ టీచర్స్/ ఫ్యాకల్టీ వారు ఫుట్‌లు కావలెను. జీతం 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హత: ఇంటర్ నుండి పి.జి.వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సం॥లు లోపల ఉండవలెను. ఆసక్తి గలవారు లోకల్ వర్కేతో ఉయ్యి ఉండాలి. సంప్ర॥ ✆ 89784 80435.

గుంటూరు, మిర్చియార్డ్ ఎదురుగా, చుట్టుగుంట 1వ లైన్ లోని ఆటోమేట్ సంస్థ నందు "మిర్చి & పౌడర్ ఎక్స్‌పోర్ట్ ఆఫీస్" నందు పనిచేయుటకు హిందీ వచ్చిన సిబ్బంది కావలెను. Resume వాట్స్ అప్ చేయండి. ✆ 99899 27956.

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవమున్న టెలీకాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99899 09057, 81433 45677.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) రిసెప్షనిస్ట్ 2) పార్మసిస్ట్ 3) నర్సులు 4) ఆయాలు కలవు. 85199 93945.

గుంటూరు శాకాహార రెస్టారెంట్లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, వెయిటర్స్ మరియు సౌత్ ఇండియన్ టిఫిన్ మాస్టర్స్ కావలెను. ✆ 63050 54647.

గుంటూరు టౌన్‌లో పనిచేయుటకు అనుభవం కల పెట్రోల్ కొబ్బరిలం కొరకు క్యాషియర్ కావలెను. PF, ESI సౌకర్యం కలదు. 96520 63879.

గుంటూరులోని బార్ లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, బిల్లర్ బాయ్స్ కావలెను. ✆ 81431 98968, 95732 71161.

నరసరావుపేట, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్స్, లేడీటెలికాలర్స్ కావలెను. ✆ 7989476799.

WANTED
A Reputed Food Exports Company Require
Exports Manager
Finance Manager
Procurement Manager
Also Invited applications for other staff categories.
Salary best in the industry
Candidates with relevant experience can send their resumes to
MMK FARMS PVT. LTD.
#54-15-3, Ring Road, Vijayawada-8
e-mail: mmkfrms@rediffmail.com
✆ 9010394000

కావలెను
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని నిర్మాణ సంస్థ నందు పని చేయుటకు అర్హత, అనుభవం కల సిబ్బంది కావలెను.
అకౌంటెంట్
సివిల్ ఇంజనీర్స్
పనిచేయవలసిన ప్రాంతము: గుంటూరు, హైదరాబాద్
పలువిధ ప్రాంతములు (Construction & Venture Developement)
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో దరఖాస్తులను పంపగలరు.
email: sivaram1359@gmail.com
షణ్ముఖ సాయి కన్‌స్ట్రక్షన్స్

DRIVERS

కారు నడిపేందుకు అనుభవం గల డ్రైవర్ కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మండలం) నందు వసతి సౌకర్యం కలదు. ✆ 98662 67599.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

TOURS AND TRAVELS

కాశీ, పంచారామాలు కాంబ్యాన్ + గంగాసాగర్ కేరళ + కన్యాకుమారి, సేలేరి-ముక్తినాథ్, జైపూర్, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిబాబా. ✆ 93963 36779.

శ్రీలంక 4/5న, 4/4వ ముక్తినాథ్, 6/6వ 26/5వ చారధామ యాత్రలు, 26/5న ఆయోధ్య గోవిందబాబా, పర్వతములు టూర్స్ & పుష్కరాలు రిజర్వేషన్లు కలవు. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవాలని పాఠకులకు సూచన. ఏదైనా వ్యాపార ప్రకటనకు చెల్లించిన దాని ముందే ముందే అదనపు డబ్బు కొంత ప్రస్తావన చేసుకోవాలి, ఆ వ్యాపారాలు సంస్థలతో, వారి ప్రకటనలను ఆధారం చేసుకోవాలి. చూసే దగ్గరే ఉంటే లేదా ఇందులో అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటనలు ద్వారా ప్రజలు సర్వే చేసుకోవాలి లేదా బ్లాక్ సంస్థ యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

చెరువును చెరబట్టి.. మట్టిని కొల్లగొట్టి

కాజూరు తటాకాన్ని తోడేస్తున్న అక్రమార్కులు

చెరువులో జరుగుతోన్న మట్టి తవ్వకాలు

ఈనాడు- చిత్తూరు: జిల్లా కేంద్రంలోని కాజూరు చెరువులో మట్టి దొంగలు పడ్డారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ చెరువులో పట్టపగలే అక్రమ రవాణా జరుగుతోంది. చర్యలు తీసుకోవాల్సిన జలవనరులు, రెవెన్యూ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. ఒకవేళ నీరు నిల్వ చేయడానికి అనుమతులు ఇచ్చినా నిర్ణీత మొత్తంలోనే తవ్వకాలు చేయాలి. అందుకు భిన్నంగా ఇక్కడ జరగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

రోజూ 2.50 లక్షలకు పైగానే

గతంలో చిత్తూరు నగరానికి గంగినేని, కట్టమంచి, కాజూరు చెరువుల ద్వారా తాగు నీరందేది. వీటి కింద కొంత ఆయకట్టు ఉండేది. క్రమేణా సప్లై ఛానళ్లు దెబ్బతినడంతో చెరువులకు నీరు చేరడం లేదు. నగరంలో నీటి ఎద్దడి తలెత్తింది. రికార్డుల ప్రకారం కాజూరు చెరువు విస్తీర్ణం 200 ఎకరాల వరకు ఉంది. ఇది కొంతవరకు ఆక్రమణకు గురైంది. ఇటీవల రోడ్డు పక్కనే ఉన్న స్థలాన్ని కబ్జా చేయాలని యత్నించినా ప్రజల నుంచి అభ్యంతరాలు రావడంతో తాత్కాలికంగా నిలిపేశారు. చెరువు చేతికి వచ్చేందుకు మరికొంత కాలం పడుతుందని గ్రహించిన అక్రమార్కులు అందులోని మట్టిపై పడ్డారు. నెల రోజులుగా తవ్వకాలు చేస్తున్నారు. ప్రతిరోజూ 150 ట్రాక్టర్లకుపైగా మట్టిని రవాణా చేస్తున్నారు. తద్వారా నిత్యం రూ. 2.50 లక్షల విలువైన మట్టిని దోచుకుంటున్నారు.

ద్వంద్వ వైఖరి

వైకాపా హయాంలో లాగే కొందరు అధికారులు అక్రమార్కులకు వంత పాడుతున్నారు. స్థానికంగా ఫిర్యాదులు వచ్చినప్పుడు ముందుగానే వారికి సమాచారం ఇచ్చి చెరువులో వాహనాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత తీరిగ్గా వచ్చి తవ్వకాలు లేవని ఉన్నతాధికారులకు సమాధానమిస్తున్నారు. అటు అధికారులు వెళ్లిన గంటల వ్యవధిలోనే తిరిగి మట్టిని దోచేస్తున్నారు.

లే అవుట్లు, చదును చేయడానికి

ఆరు పొక్లెయిన్లు, హిటాచీలు, ఎప్పుడు చూసినా చెరువులో 30 వరకు ట్రాక్టర్లు ఉంటున్నాయి. ఈ ప్రాంతం జాతరను తలపిస్తోంది. జిల్లా కేంద్రంలోనే విచ్చలవిడిగా తవ్వకాలు జరుగుతుంటే కఠినంగా వ్యవహరించాల్సిన జలవనరుల శాఖ యంత్రాంగం.. చెరువుతో తమకు సంబంధమే లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తవ్విన మట్టినంతా లే అవుట్లతో పాటు పల్లపు ప్రాంతాలను చదును చేయడానికి తరలిస్తున్నారు.

సైకిల్ తొక్కేద్దాం
ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

శాంతిపురం, న్యూస్‌టుడే: సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్య పరిరక్షణను సాకారం చేసుకోవచ్చని మాజీ మిస్ యూనివర్స్ ఆంధ్రా చందన జయరామ్ పేర్కొన్నారు. ఆమె శనివారం స్వగ్రామం ఎంకేపురం నుంచి రామకుప్పం, కుప్పం మండలాల మీదుగా శాంతిపురం వరకు సుమారు 50 కి.మీ.లు సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలన్నారు.

హలో.. ప్రాణాలు గాల్లో..!

జిల్లాలో పెరుగుతున్న సెల్‌ఫోన్ డ్రైవింగ్

పొరపాటు జరిగితే ప్రాణం పోతుందని తెలిసినా భయం లేదు. వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాసలేదు. వెనుక నుంచి వచ్చే వారికి ఇబ్బంది కలుగుతోందన్న ఆలోచన ఉండదు. కళ్లన్నీ ఫోన్ మీదే.. విపరీతంగా పెరుగుతున్న ఫోన్ వినియోగం వాహనదారుల కొంప ముంచుతోంది. డ్రైవింగ్‌లో ఫోన్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జిల్లాలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. పోలీసులు చలానాలు విధిస్తున్నా తగ్గడం లేదు. **- న్యూస్‌టుడే, చిత్తూరు (నేరవార్తలు)**

వాడితే నష్టాలు ఇలా..

- స్నేహితులు, బంధువులతో డ్రైవింగ్‌లో మాట్లాడే సమయంలో సంభాషణల మీదే దృష్టి సారిస్తున్నారు. కొందరు ఫోన్లోనే గొడవ పడుతూ కేకలు వేస్తుంటారు. ఆ సమయంలో వెనుక వచ్చే వాహనాలనూ గమనించలేరు. హారన్ వినిపించదు. దీంతో వాహనాలు ఢీకొట్టే ప్రమాదముంది.
- వాహనం నడుపుతూ ఫోన్ వినియోగించడం వల్ల డ్రైవింగ్ నుంచి దృష్టి మళ్లుతుంది.
- సెల్‌ఫోన్ వినియోగిస్తూ ఒకే చేత్తో డ్రైవింగ్ చేసినప్పుడు అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు లేదా ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పుతుంది.
- ఒక చేతిలో బైక్ హ్యాండిల్ ఇంకో చేతితో ఫోన్ చెవి దగ్గర పెట్టి మెడ వంచుకుని వేగంగా వెళ్తుతుంటారు. ఫోన్ జారిపోతుంటే పట్టుకోబోయి ప్రమాదానికి గురవుతున్నారు.

తనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఫోన్ మాట్లాడుతూ..

బ్లూటూత్, ఇయర్ ఫోన్లు వాడినా

వాహనాలు నడిపే వారిలో ఇయర్ ఫోన్లు, బ్లూటూత్, ఇయర్ బర్డ్స్ వినియోగం పెరుగుతోంది. రెండు చేతులూ హ్యాండిల్‌పై ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు గుర్తించడం లేదు. చలానాలు విధించడం లేదు. ఇదే అదునుగా చెవిలో బ్లూటూత్, ఇయర్ బర్డ్స్ పెట్టుకుని మాట్లాడుతుకుంటూ వెళుతున్నారు. ఇంకొందరు పాటలు కూడా వింటూ డ్రైవింగ్ చేస్తుంటారు. దీని వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు.

వివరాలు

సంవత్సరం	కేసులు	జరిమానా
2024	88	రూ. 98,445
2025	1,976	రూ.26,11,825

ఊహించినట్లుగా పెరుగుదల

- 2024 కంటే 2025లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారికి విధించిన జరిమానాల సంఖ్య 470 శాతం పెరగడం గమనార్హం.
- ఒకసారి జరిమానా విధిస్తే రూ.1,035లు వసూలు చేస్తారు. మూడు జరిమానాలు చలానాలో కనిపిస్తే వాహనాలను సీజ్ చేస్తారు.
- పోలీసుల అంచనా ప్రకారం రోడ్ల మీదకొచ్చే వాహనదారుల్లో 20 శాతం మంది సెల్‌ఫోన్‌ను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించారు.
- హ్యాండ్ ఫ్రీ మోడ్(బ్లూటూత్, ఇయర్ ఫోన్స్) వంటి పరికరాలు వాడే వారు మరో పది శాతం ఉంటారని అంచనా వేస్తున్నారు.

సంక్రాంతికి 59 ప్రత్యేక బస్సు సర్వీసులు

చిత్తూరు(కొంగారెడ్డిపల్లె), న్యూస్‌టుడే: జిల్లాలో సంక్రాంతి సెలవుల్లో ప్రయాణాల కోసం జిల్లా నుంచి 59 బస్సులు అందుబాటులో ఉంచామని జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి(డీపీటీవో) పి.రాము తెలిపారు. శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. చిత్తూరు ఒకటి డిపో, రెండో డిపో, పలమనేరు, కుప్పం డిపోల నుంచి 59 ఆర్టీసీ బస్సులను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. బెంగళూరు, హైదరాబాదు, నెల్లూరు, విజయవాడకు ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉండటంతో ఆయా మార్గాల్లో బస్సులను నడపడానికి రూట్‌మ్యాప్ రూపొందించామన్నారు. ఆదివారం నుంచి ఈ నెల 13 వరకు 35 బస్సులు, అనంతరం తిరుగు ప్రయాణం చేసేవారి కోసం ఈ నెల 17 నుంచి 19 వరకు 24 బస్సులు నడపనున్నట్లు వివరించారు. అవసరమైతే అదనపు సర్వీసులు నడుపుతామన్నారు.

ఆ 30 వేల సంగతేంటి..?

- పంపిణీకి నోచుకోని స్మార్ట్‌కార్డులు
- వివరాల సేకరణలో జాప్యం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖలో చోటుచేసుకున్న అక్రమాలు, తప్పిదాలకు చెక్ పెట్టి సమూల మార్పులు చేయాలని తలచిన కూటమి ప్రభుత్వం బియ్యం కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ కార్డులు అందజేస్తోంది.. ఈ కార్డులను గతేడాది సెప్టెంబరు నెలలో అందుబాటులోకి తెచ్చి పంపిణీ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి, చౌక దుకాణాల డీలర్లకు అప్పగించింది.. ఇప్పటికి ఇది జరిగి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా 30 వేల కార్డులు పంపిణీకి నోచుకోలేదు.

లబ్ధిదారుల వివరాలు ఎక్కడా..?

స్మార్ట్‌కార్డుల పంపిణీ గడువు నవంబరు 30తో ముగిసింది. పంపిణీ కాని కార్డులను సరెండర్ చేసి తహసీల్దార్ కార్యాలయాల్లో ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందజేయని కార్డులు ఎన్ని ఉన్నాయి..? వాటిలో ఎంత మంది లేరు..? ఒకవేళ ఉన్నా కార్డులు తీసుకునేందుకు ఆసక్తి చూపలేదా..? వలస వెళ్లారా..? అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇవ్వలేదా..? తదితర అంశాలను పరిశీలించి వివరాలు సమర్పించాలని పౌరసరఫరాల శాఖ.. జిల్లా అధికారులకు జారీ చేసిన ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి.

అక్రమాలకు సాక్ష్యం ఇదే..

గత వైకాపా ప్రభుత్వంలో అక్రమాలకు ఇదే సాక్ష్యమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు వాలంటీర్లు లబ్ధిదారులను, కార్డులను పలు తప్పిదాలుగా మ్యాపింగ్ చేశారు. దీంతో తమ కార్డు ఎక్కడుందో లబ్ధిదారులకు తెలియని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా పలువురికి కార్డులొచ్చినా పొందలేని పరిస్థితి. ఇక మరణించిన వారికి సైతం కార్డులు జారీ చేయడం గమనార్హం. మిగిలినవి అక్రమాలకు సాక్ష్యంగా నిలుస్తాయని పలువురు చౌక దుకాణాల డీలర్లు బహిరంగంగా పేర్కొంటుండటం గమనార్హం.

తహసీల్దార్ కార్యాలయాల్లో..

స్మార్ట్ కార్డులను తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచాం. పంపిణీకి నోచుకోని కార్డుల వివరాలు సేకరిస్తున్నాం.
–శంకరన్, డీఎస్వో, చిత్తూరు

- స్మార్ట్ బియ్యం కార్డుల వివరాలిలా.. • మండలాలు: 31
- స్మార్ట్ బియ్యం కార్డులు: 5,27,680
- పంపిణీ: 4,97,680 • మిగిలినవి: 30 వేలు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

మత్స్యకారులకు రాయితీపై చేపపిల్లలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మత్స్య యోజన కింద మత్స్యకారులకు రాయితీపై చేప పిల్లలు అందజేస్తామని జిల్లా మత్స్య శాఖ అధికారి రవికుమార్ శనివారం తెలిపారు. జిల్లాలో మత్స్యశాఖకు సంబంధించి 235 చెరువులు, కార్వేటినగరం మండలంలోని కృష్ణాపురం ప్రాజెక్టు ఉన్నాయన్నారు. చేప పిల్లల పెంపకానికి 136 చెరువులు, కృష్ణాపురం ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉందన్నారు. 45 మత్స్య సహకార సంఘాలకు చేప పిల్లల పెంపకానికి ఆయా చెరువులు అప్పగిస్తామ న్నారు.

డ్రోన్ చూస్తోంది.. తలకెక్కించుకోండి

నగరంలోని గాంధీ కూడలిలో డ్రోన్ తీసిన చిత్రం

ట్రాఫిక్ రద్దీగా ఉంది.. వాహనాలు రయ్‌మంటూ దూసుకెళ్తున్నాయ్.. ఈ హడావుడిలో మనల్ని చూసేదెవరు.. శిరస్త్రాణం లేదని అడిగేదెవరని అనుకోకండి.. మిమ్మల్ని నిత్యం నిఘానేత్రం వెంటాడుతునే ఉంటుంది.. వీడని నీడలా అనుసరిస్తుంది.. అవును.. ఇది నిజం.. చిత్తూరు నగరంలో శిరస్త్రాణంపై అవగాహన సహా వాహనదారులందరినీ అప్రమత్తం చేసేందుకు ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో ట్రాఫిక్ విభాగం రంగంలోకి దిగింది. తమ వద్ద ఉన్న డ్రోన్‌తో ప్రధాన కూడళ్ల సహా నగరంలో నిత్యం పర్యవేక్షిస్తోంది. తొలిగా పైనుంచి రికార్డు చేస్తూ ఆపై క్రమంగా కిందకు వచ్చేసి సిగ్నల్ పడిన ప్రాంతంలో నిలిచిన, శిరస్త్రాణం లేని వాహనదారుల చిత్రాలు నిక్షిప్తం చేస్తోంది. ఈ డ్రోన్ సాయంతో నాలుగు కిమీ పరిధిలో రికార్డు చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, చిత్తూరు క్రైమ్**

భూ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం
రూ.50కోట్లు పరిహార చెక్కులు అందజేత

పరిహార చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, న్యూస్‌టుడే: ఎయిర్‌పోర్టుకు భూములు ఇచ్చిన భూ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు, మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కిలాకుపోడు రెవెన్యూ గ్రామ పరిధిలోని భూ నిర్వాసితులు 132 మందికి రూ.50కోట్లు పరిహార చెక్కులు అందించారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతుల మాదిరిగానే ఎయిర్‌పోర్టుకు భూములు ఇచ్చిన వారినీ ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, తహసీల్దారు కౌలేశ్, కుప్పం రెస్కో ఉపాధ్యక్షుడు విశ్వనాథ్, మండల మాజీ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాలిపోయారు విహంగాల్లా

నేలపట్టులో పక్షుల పండగకు తరలివచ్చిన జనం

వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్ పక్కన ఎమ్మెల్యే విజయశ్రీ, సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం తదితరులు

సూళ్లూరుపేట గ్రామీణం, దొరవారిసత్రం, తడ, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్ సందడిగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, సందర్శకులు పెద్దఎత్తున తరలివచ్చారు. పులికాట్ సరస్సు వద్ద విహంగాలను చూసి మురిసిపోయారు. స్వీయచిత్రాలు దిగారు. సూళ్లూరుపేటలో పక్షుల పండగ శోభాయాత్రను హోలీక్రాస్ వద్ద స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. డప్పు కళాకారులు, సన్నాయి మేళాలు, విచిత్ర వేషధారణలతో ఈ యాత్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగింది. తడ మండలం భీములవారిపాళెం రేవులో బోటు షికారు కోసం 45 పడవలు ఏర్పాటు చేశారు. దాదాపు 3500 మంది వరకు సందర్శకులు బోటు షికారు చేశారు.

ర్యాలీగా బయలుదేరి..

పులికాట్ సరస్సులో బోటు షికారు

వేడుకలకు హాజరైన విద్యార్థులు

శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, విజయశ్రీ తదితరులు

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

- సీడాప్, డీడీయుజికెవైతో యువతకు అవకాశాలు
- ఉమ్మడి జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు

గ్రామీణ నిరుద్యోగ యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. ఉమ్మడి జిల్లాలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ద్వారా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన(డీడీయూజీకేవై) అమలు చేస్తున్నారు. చిత్తూరు, తిరుపతి నగరాల్లో వివిధ కోర్సుల్లో నిరుద్యోగ యువతకు మూడు నుంచి ఆర్నెల్లు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించడంతో పాటు, ఆయా కోర్సులకు సంబంధించిన స్టడీ మెటీరియల్, యూనిఫామ్‌లు ఉచితంగా అందజేస్తున్నారు.

తరగతిగదిలో పాఠాలు వింటున్న విద్యార్థినులు

నైపుణ్యాల బోధన

ప్రస్తుత జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌తో పాటుగా కోర్సుకు సంబంధించిన డొమైన్ నైపుణ్యాలను అభ్యర్థులకు బోధిస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇప్పటివరకూ ఉమ్మడి జిల్లాలో హెల్త్ కేర్, ఆటోమోటివ్, పవర్, టెలికాం, వెబ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ డెవలపర్, రిటైల్, లాజిస్టిక్స్ రంగాల్లో డీడీయూజీకేవై శిక్షణ సంస్థలు పని చేస్తున్నాయని డీఆర్డీఏ పీడీ శ్రీదేవి తెలిపారు.

మూడు నెలల శిక్షణతో ఉపాధి

కుటుంబ పరిస్థితుల కారణంగా పదో తరగతితో చదువు మానేయాల్సి వచ్చింది. స్నేహితుల ద్వారా డీడీయుజీకేవై శిక్షణ గురించి తెలిసింది. శాంతిపురంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఈ శిక్షణ సంస్థలో ఇండస్ట్రియల్ శిక్షణ కోర్సులో గతేడాది సెప్టెంబరులో చేరా. మూడు నెలల శిక్షణ అనంతరం డిసెంబరులో శ్రీసిటీలోని డైకిన్ ఎయిర్ కండిషనింగ్ సంస్థలో నెలకు రూ.19,500 జీతంతో ఉద్యోగం లభించింది. **– బాలాజీ, ముద్దనపల్లి, శాంతిపురం మండలం**

ఆసుపత్రిలో చేస్తున్నా..

ఇంటర్మీడియట్ వరకు చదివా. కొన్ని కారణాలతో ఆపై చదువు కొనసాగించలేకపోయా. డీడీయూజీకేవై గురించి తెలుసుకున్నా. చిత్తూరులో కంచర్ల ఫౌండేషన్ నిర్వహిస్తున్న డీడీయూజీకేవై శిక్షణ సంస్థలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్(నర్సింగ్) కోర్సులో 2025 జులైలో చేరా. 130 రోజుల శిక్షణ అనంతరం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో 30 రోజుల అన్‌జాబ్ ట్రైనింగ్ ఇచ్చారు. ఆపై అదే ఆసుపత్రిలో డిసెంబరులో ఉద్యోగం ఇచ్చారు. **– రక్షిత, పెనుగొలకలపల్లి, పెద్దపంజాణి మండలం**

- ఉమ్మడి జిల్లాలో 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు..
- శిక్షణ పొందిన వారు: 826 మంది
- ఉపాధి దక్కింది: 520 మందికి

సంప్రదించాల్సిన నంబరు: 87124 95517

- న్యూస్‌టుడే, చిత్తూరు(జిల్లా పంచాయతీ)

తాళం మరిచారు.. పోలీసులు సంకెళ్లేశారు!

సచివాలయానికి సంకెళ్లు వేయడమేంటని అనుకుంటున్నారా..! మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లె-2 సచివాలయ సిబ్బంది శుక్రవారం విధులు ముగించుకుని వెళ్లే సమయంలో తాళం వేయడం మరిచారు. రాత్రివేళ పోలీసులు గస్తీకి వెళ్లగా సచివాలయం తలుపు తెరచి ఉండటంతో అనుమానంతో లోపలికి వెళ్లి చూశారు. సిబ్బంది ఎవరూ లేకపోవడంతో చుట్టుపక్కల పిలిచినా ఎవరూ పలకలేదు. తాళం వేయడం మరిచారేమోనని పోలీసులు వారి వద్ద అందుబాటులో చేతి సంకెళ్లను సచివాలయం గడియకు తాళంగా వేశారు.
– న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

20th ANNIVERSARY
In loving memory of

K.SUNDARARAMAN
22.06.1932 - 11.01.2006
Retd. Safety Counsellor,
Guntakal, S.C. Railway.
You are always living in our hearts & guiding us.
Fondly remembered by:
Sons, Daughter, Relatives & Staff of
Sarasram Electronics Corporation,
Chennai.
Cell : 82488 29281

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 67,780 మంది దర్శించుకున్నారు. రూ.3.82 కోట్లు హుండీ కానుకలు లభించాయి. • తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శనివారం 20 వేల టోకెన్లు జారీ చేశారు.

పందెం కోడ్డే

రెండు నెలల వయసు నుంచే ప్రత్యేక శిక్షణ

జిల్లాలో సంక్రాంతి సంబరాలకు కోళ్లు రె'ఢీ' అంటున్నాయి. పందెం రాయుళ్లకు ఉత్కంఠ భరిత జూదం.. చూసేవాళ్లకు సరదాల సంబరమైన పందేనికి కోళ్లను ఎలా సిద్ధం చేస్తారనేది ఆసక్తికరం. రెండు నెలల వయసు నుంచి ప్రత్యేక శిక్షణ ప్రారంభించి 16 నెలల నుంచి పోటీకి దించుతారు. మరోవైపు వీటి అడ్డుకోవడానికి పోలీసులు సైతం సన్నద్ధమవుతున్నారు.

కోళ్ల రకాలు

కాకి, సవల, డేగ, నెమలి, కౌజు, పింగళ, ముంగిస, కొక్కిరాయి, కాకి, శేశువ, నెమలి, పచ్చకాకి, కెక్కిర, రసంగి, సేతు, అబ్రాస్, చిత్ర.


గాదెలలో నిర్వహిస్తున్న కోడి పందేలు

శిక్షణ ఇలా..

- శరీరం చురుగ్గా ఉండేందుకు వారానికోసారి 10 నిమిషాల పాటు ఈత కొట్టిస్తారు.
- కొవ్వు చేరకుండా యూకలిప్టస్ ఆకులు, కుంకుడు ఆకులు, వెదురు ఆకులు నీటిలో వేసి బాగా మరగబెట్టాక కొద్దిగా చల్లబరిచి స్నానం చేయిస్తారు. దీన్నే నీరుపోతలు అంటారు.
- 40 రోజుల ముందు నుంచి గుడ్డు తెల్లసొన పెడతారు.
- సాయంత్రం 4 గంటలకు గింజమేత వేస్తారు.
- కఫం పట్టకుండా, శరీరం గట్టిపడేందుకు శాకాలు (ఆవిరి పట్టడం లాంటిది) చేస్తారు. దీన్ని ఒక్కోచోట ఒకలా చేస్తుంటారు. పెనంమీద సారా లేదా చీప్‌లిక్కర్ వేసి దాన్నుంచి వచ్చే ఆవిరిని పట్టిస్తారు. దీంతో కోడి ఒళ్లు గట్టి పడుతుంది.
- రింగులో ఐదారు కోళ్లను వదిలేసి, ఏది చివరి వరకూ ఉంటుందో చూస్తారు. మిగిలినవీ అలా ఉండేలా అలవాటు చేస్తారు.

ఓడినా.. అధరహో..

పోటీల్లో తలపడే కోడి పుంజుల ధర ఒక్కొక్కటి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ఉంటోంది. ఒక్కో ఆటకు రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు పందెం కాస్తుంటారు. పోటీలో మృతి చెందిన కోళ్లను తినేందుకు చాలామంది భోజన ప్రియులు ఇష్టపడుతుండటంతో వాటికీ రూ.వేలల్లో డిమాండ్ ఉంటుంది.

న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

(c) eenadu

వసతులు సమకూరనున్నాయ్..!

పలమనేరులో నిర్మాణంలో ఉన్న పాఠశాల తరగతి గదులు

పలమనేరు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఆధునికీకరించడానికి జిల్లా వ్యాప్తంగా పనులు ప్రారంభించారు. ఇందు కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ల్యాబ్ వసతి కల్పించనున్నారు. ఇంకా గురుకుల పాఠశాలల్లో కూరగాయల తోటలు, ఆటస్థలాలు అభివృద్ధి చేస్తున్నారు.

90 శాతం పనుల పూర్తి

ఇదీ లక్ష్యం

కేవలం పాఠ్య పుస్తకాలకే విద్యార్థులు పరిమితం కాకుండా ప్రయోగాత్మక అభ్యాసం వృత్తి నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా స్మార్ట్ తరగతి గదులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వర్షపు నీటి వ్యర్థాల నిర్వహణ వంటి పర్యావరణ అనుకూల చర్యలు చేపడుతున్నారు. ఇక ఎంపిక చేసిన పాఠశాలల్లో కొంత స్థలంలో ఆకుకూరలు, కూరగాయలను పండిస్తున్నారు.

జిల్లాలో 42 పాఠశాలల ఎంపిక..

రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా.. జిల్లాలో 42 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందుకు రూ.8.47 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం.

- రాజేంద్రప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ST (ఎరుకల) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రాజేంద్రప్రసాద్

నేత్రావధానం చక్కటి కార్యక్రమం

చిత్తూరు విద్య: విద్యార్థులు నేత్రాల ద్వారా చెప్పడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలోనే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఏపీ గణిత ఫోరం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పదో తరగతిలో సి, డి గ్రేడ్ విద్యార్థుల ఉత్తీర్ణత కోసం నగరంలోని విజయం పాఠశాలలో శనివారం చిత్తూరు గ్రామీణ మండలం తుమ్మింద జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నేత్రావధానం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఇక్కడ ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. గణితావధాని అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ చెప్పాల్సిన విషయాన్ని కనుబొమ్మలు ఆడిస్తే వాటిని డీ కోడ్ చేసుకుని మరో విద్యార్థి చెబుతారన్నారు. ఏపీ గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో గణిత క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు.

ఏపీ గణిత ఫోరం జిల్లా కార్యవర్గం..

ఏపీ గణిత ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా జయంతి, ప్రధాన కార్యదర్శిగా నరేంద్రరెడ్డి ఎన్నికయ్యారు. సహాధ్యక్షుడిగా రవి, ఉపాధ్యక్షుడిగా దేవరాజులురెడ్డి, కార్యదర్శిగా యువరాజు, మహిళా విభాగం అధ్యక్షులుగా హరిప్రియ, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరి ఎన్నికయ్యారని అరుణ శివప్రసాద్ తెలిపారు.

గణనాథుడి సేవలో సినీ నటుడు భరణి

తనికెళ్ల భరణికి జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్ వాసు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి వారిని ప్రముఖ కవి, సినీ నటుడు తనికెళ్ల భరణి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవి, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

చెరువులో మట్టి తవ్వకాలు నిలిపేయాలి


చెరువులో తవ్విన గోతులు

నగరి, న్యూస్‌టుడే: నెత్తంకండ్రిగ చెరువులో మట్టిని అపరిమితంగా తవ్వి తోడేస్తున్నారని, వెంటనే దీన్ని నిలిపేయాలని డిమాండ్ చేస్తూ సదరు గ్రామస్థులు శనివారం ఆందోళన చేపట్టారు. ప్రమాదకర గోతులు ఏర్పడి భవిష్యతులో గ్రామస్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారీ గోతుల కారణంగా వర్షాకాలంలో పశువులు చెరువులోకి పొరపాటున దిగితే బయటకు రాలేవన్నారు. ఎవరైనా తెలియక చెరువులో దిగితే లోతు తెలియక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి తరలింపు ఆపాలని డిమాండ్ చేశారు. రోడ్డు పనుల పేరుతో అక్రమంగా తవ్వేస్తున్నారని, అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రావెల్ తరలింపునకు అనుమతి లేదు

ఈనాడు కథనానికి స్పందన

'కొండను కొల్లగొట్టి.. భూమిని చెరబట్టి' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనంపై చిత్తూరు గ్రామీణ తహసీల్దార్ కల్యాణి స్పందించారు. చిత్తూరు మండలం దిగువకండ్రిగలో తవ్వకాలు జరిగిన కొండగట్టును ఆమె సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఓ వ్యక్తి తనకు ఒకటిన్నర ఎకరా ఉందంటూ పట్టా చూపగా ఆ స్థలం ఎక్కడుందో స్కెచ్‌ను సిద్ధం చేయాలని సర్వేయర్‌ను ఆమె ఆదేశించారు. గ్రావెల్ తవ్వకాలకు అనుమతి లేదని, ఒకవేళ తవ్వితే చర్యలు తీవ్రంగా ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు. రికార్డులు పరిశీలించాక ఆక్రమణ నిజమని తెలితే తాజాగా ఉన్న పట్టా రద్దు చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

–న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణ

కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి

రిలే దీక్షలో అఖిలపక్ష నాయకులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలంటూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో శనివారం రిలే దీక్షలు చేపట్టారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నడింపల్లి యువరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు.. కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్వేటినగరం ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతూ తితిదే పరిధిలో ఉందన్నారు. భౌగోళికంగా తిరుపతికి దగ్గరగా ఉండటంతో పాటు తుడా పరిధిలో ఉన్న ఈ రెండు మండలాలను వెంటనే తిరుపతి జిల్లాలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజేంద్రరెడ్డి, తిరుమలనాథ్, హరి, ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమనాథ్, గ్రామస్థులు ప్రసాద్, ఆర్ముగం, వైకాపా నాయకులు రవి, మురళి, దొరబాబు పాల్గొన్నారు.

20న విజయంలో ఉద్యోగమేళా

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విభిన్న రంగాలకు చెందిన 30 కంపెనీలచే ఈ నెల 20న నగరంలోని విజయం ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నామని విజయం విద్యాసంస్థల ఛైర్మన్ తేజోమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కానివారు, 18 ఏళ్లు పైబడిన వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు ఇంటర్వ్యూలకు హాజరై ఒకేచోట బహుళ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. మేళాకు హాజరయ్యే వారు విద్యార్హతలతో పాటు 10 కాపీల బయోడేటా, ఫార్మల్ దుస్తులతో రావాలని, ఎంపికైన వారికి రూ.1.8 లక్షలు, రూ.3 లక్షల వరకు వార్షిక వేతనంగా కంపెనీలు అందజేస్తాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రసన్న వేంకటేశ్వరుడి సేవలో శంకరభారతి సరస్వతి స్వామి


మాట్లాడుతున్న శంకరభారతి సరస్వతి స్వామి

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామిని మైసూరుకు చెందిన యోగానందేశ్వర మఠం శ్రీ శంకర భారతి సరస్వతి స్వామి, శిష్యులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న స్వామికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధర్మం, ఆధ్యాత్మిక విలువల ప్రాధాన్యంపై సరస్వతి స్వామి సందేశం ఇచ్చారు. ఆలయాధికారి వేణుగోపాల్‌రాజు పాల్గొన్నారు.

నేడు సంక్రాంతి సంబరాల కవి సమ్మేళనం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం చిత్తూరు నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గిరిధరన్ శనివారం తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ తిరుపతి పశువైద్య కళాశాల కైవసం

ముగిసిన అంతర కళాశాలల పోటీలు


క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న తిరుపతి పశువైద్య కళాశాల విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహించిన అంతర పశువైద్య కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీలు శనివారం ముగిశాయి. గరివిడి, తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలతో పాటు తిరుపతి డెయిరీ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు తమ నైపుణ్యాలు ప్రదర్శించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్వీవీయూ ఉప కులపతి డాక్టర్ జేవీ రమణ, విద్యార్థి విభాగం డీన్ వి.వైకుంఠరావు, పర్యవేక్షకుడు బి.జయచంద్ర, గరివిడి కళాశాల అసోసియేట్ డీన్ ఎం.శ్రీను, విద్యార్థి విభాగం ప్రతినిధి వై.అంబేడ్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలు వీరే..

గేమ్స్‌లో తిరుపతి పశువైద్య కళాశాల, సాంస్కృతిక, సాహిత్య విభాగంలో గరివిడి విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్నారు. ● బాలుర విభాగం అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్‌గా తిరుపతి పశువైద్య కళాశాల విద్యార్థి ఎన్.విష్ణు నిలిచాడు. ● బాలికల విభాగం అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్లుగా గరివిడి విద్యార్థిని ఎం.ప్రణీత, తిరుపతి విద్యార్థిని జి.అంజలి సంయుక్తంగా నిలిచారు. ● క్రీడా, సాంస్కృతిక, సాహిత్య విభాగాల్లో మొత్తం ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను తిరుపతి పశువైద్య కళాశాల కైవసం చేసుకుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు శెట్టి(55) స్వగ్రామం నుంచి తన ద్విచక్ర వాహనంలో శనివారం బలిజపల్లెకు రాంగ్ రూట్‌లో వెళ్తున్నాడు. చిత్తూరు-పలమనేరు హైవేలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడని, కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

సెక్యూరిటీ గార్డు దుర్మరణం


మోహన్

యాదమరి, న్యూస్‌టుడే: మండలంలోని దేగలబండ గ్రామానికి చెందిన కె.మోహన్(60) మురకంబట్టులోని అపోలో కళాశాలలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. విధి నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 5.45 గంటలకు స్వగ్రామం నుంచి చిత్తూరుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా చెన్నై-బెంగళూరు హైవేలో ముత్తరపల్లి వద్ద అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. శిరస్త్రాణం ధరించినప్పటికీ తీవ్రగాయాలవడంతో అతడిని స్థానికులు 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని, అతని కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై ఈశ్వర్ తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఎస్‌బీఐ సీఈవో అండ్ ఎండీ నవీన్‌చంద్ర ఝా, సినీనటుడు తనికెళ్ల భరణి, వైకాపా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలంగాణ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తమిళనాడు ఎమ్మెల్యే కరుణానిధి దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకల్ని కలెక్టరేట్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు.

EENADU Classifieds

తిరుపతిలో KGN కంపెనీ, భారత్ పెట్రోలియం బంకులో తిరుచానూరు రోడ్డు, అర్బన్ హాట్ వద్ద P/F గా పనిచేయుటకు M/F కావలెను.Q:10th age 20 yrs, మంచిజీతం ✆ 7013735799/ 8008045411.

AGRI BUSINESS

మామిడి, ఇతర పంటల తెగుళ్ల నివారణకు వేప నూనె మా వద్ద లభించును (Water soluble) - SR ఆర్గానిక్స్, చిత్తూరు. సెల్: 94403 92641.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

WITHOUT CIBIL ITR Personal Business Loans Arranged 1st&2nd Mortgage Loans Interest Free Business Personal Loans Also Arranged. ✆7013698363.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ *జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫైడ్ కోర్సులు ఆన్‌లైన్లో నేర్పబడును. అడ్మిషన్లు ప్రారంభము & ICAS Appలో క్లాసులు J శ్రీనివాస్. 9966666659

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ప్లాట్స్ & ఖాళీ సైట్లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: 9703050098, 7893233230.

నెల్లూరులోని పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి.నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం ఏరియాలలో ప్లాట్లు అమ్మ/కొన ✆ 9704887789, 9440934689

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 లII & కమర్షియల్ 37లII, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

GENERAL

NEW EAST 4thFloor/West 1stFloor 3BHKFlats 1450sft Sale at Hathiramji Colony, Near Annamaiah Circle,TPTY. ✆ 98852 75099.

3BHK Corner Flat in Prime Sivajyothi Nagar Near bypass-road & Srivari Sanidhi 3 BHK, 3 Bathrooms, 1500Sqft, North Facing&Partially furnished, Car Parking Quick Sale-Serious Buyers only✆9849997431.

COMMERCIAL FLAT FOR SALE
తిరుపతి, ఎయిర్‌బైపాస్ రోడ్డులోని పాస్‌పోర్ట్ ఆఫీస్‌పైన 1400 చ.అ. నార్త్‌ఫేస్ కమర్షియల్ ఫ్లాట్ అమ్మబడును. Ready To occupy for Offices/ Clinics
9948955539

కరకంబాడి రోడ్డు D-మార్ట్ ఎదురుగా సచివాలయం దగ్గర 2BHK డీలక్స్ ఫ్లాట్స్ తూర్పు, ఉత్తర ముఖం ఫ్లాట్స్‌లను అమ్మబడును. ✆ 9502853449.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

PLOT FOR SALE

GENERAL

34 X 65.5 West Facing Plot at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati for Sale. Con: 9949093939.

TPT, Korlagunta, Near Ranjithdabha, Tuda Approved Semi Commercial Plot for Sale.100Ankanas. Hospitals, Offices✆8919506007

తిరుపతి మోగసిటీలో నేషనల్ హైవేకి దగ్గర తక్కువ బడ్జెట్‌కే TUDA అప్రూవల్ ప్లాట్స్ అందుబాటులో కలవు Cont: 8247045857, 9494392069.

1.తిరుపతి - సి.రామాపురం జైన్‌మందిరంవద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100feetరోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/విల్లా కట్టుకునేప్లాట్లు అమ్మబడును. 9505502346

తిరుపతిటౌన్‌లో 80అడుగుల రేణిగుంట మెయిన్‌రోడ్డుకు 40అంకణాలు గల మంచి కమర్షియల్ (కార్నర్) స్థలం అమ్మబడును. బ్రోకర్లు వద్దు నేరుగా ఓనర్‌నే సంప్రదించండి: 9000899811.

తిరుపతి-చంద్రగిరి రోడ్డులో చెర్లోపల్లి సర్కిల్, పుదిపట్ల, SBI కాలనీలలో కొన్నిప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥(No Mediators Plz) ✆9247152500

నాయుడుపేట బస్టాండ్‌కి 3KMలో 74 ఎకరాల తుడా అప్రూవల్ లేఔట్, 6లైన్ రోడ్డు అతి చేరువలో ప్లాట్లు కలవు. 1Sq.ft 510 మాత్రమే 9966066111.

రేణిగుంట- ఎగువమల్లవరం హైవేకి దగ్గరగా 30x60 అడుగులు, తుడా అప్రూవల్ పశ్చిమ ముఖం గల ప్లాట్ అమ్మబడును Cont: 8500051281.

LEASE/ RENT

GENERAL

రేణిగుంట ఈనాడు వెనుక 65x35=775 sft లు గోడౌన్ బాడుగకు కలదు. పార్కింగ్ కూడా కలదు. Cont: 98851 94905.

కమర్షియల్ ల్యాండ్ హార్సిలీ హిల్స్ దగ్గర హైవే రోడ్డుకి స్కూలుకు, కాలేజీలకు, హాస్పిటల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌కు Lease/ Rentకు ఇవ్వబడును. 93032 96785.

WANTED

GENERAL

Wanted Plots in Hyd Narne Esate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

తిరుపతి పట్టణములో 1 కోటి రూపాయలలోపు ఇల్లు కానీ ప్లాట్ కాని, షాప్ కానీ అమ్మకానికి ఉన్నట్లయితే నోబ్రోకర్స్. సంప్ర: 9014452148.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National highway Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Renigunta-517520, Tirupati Dist, A.P ✆9849046567/ 9849982900. Email: pcrayulu@ gmail.com & pcrwhltd@ gmail.com, web:www. pcrware-housingltd.com

Independent 2bhk in 2nd Floor for Rent with Lift, 2W Parking at Plot 13, TUDA Plots, Royal Nagar, Tiruapti. Rent 13K (2 Months Advn) Call: 9849982411.

TOLET
Fully Constructed Godown / Shed for storage. 14000 sft in Oteru, Tirupati (4th site from 200 ft Bypass Road)
9000949468
9849086585

తిరుచానూరు వసుంధర నగర్‌లో Individual డూప్లెక్స్ 2BHK కార్ పార్కింగ్ ఇల్లు బాడుగకు ఇవ్వబడును. (ఆదిత్య అపార్ట్‌మెంట్ ఎదురుగా). 9380845445.

తిరుపతి అంకాలమ్మ గుడి దగ్గర opp:RTC బస్టాండ్ ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్ 3BHK-404 నార్త్‌ఫేస్ ఫ్లాట్ అద్దెకు కలదు.Ph: 9866361369.

JOBS

పార్ట్‌టైం /ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కలిగిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS. ✆9246278820

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
డా॥ కె.కీర్తన MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology
పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్
+ 24 గం॥ల అత్యవసర చికిత్స
+ NICU + PICU + నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స
+ వెంటిలేటర్
+ CPAP, SURFACTANT వేయుట
+ అన్ని రకాల టీకాలు వేయబడును
6303553359

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ వసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp:Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: ✆ 77023 22499.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

SKIN

ప్రొ॥ డా॥V. సుధాకర్‌బాబు MD, DDVLచర్మ,సుఖ, HIV/AIDS/ కాస్మటాలజి సమస్యలకు ఉ॥10 - 12 గం॥, సా॥6-8గం॥ చిన్నబజారువీధి, తిరుపతి.9618976619.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

TeleCallers Female Qua:Any Degree&Basic system knowledge.N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆9032801545.

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

WANTED ANM Medical SalesPerson for OP Clinic.Cant: Bhaskar Hospital, R&R Colony, besides Surya Hospital, Tirupati. 0877 2222292.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @ rediffmail.com

Wanted Teachers PET Trained Computer Operator HindiPandit for Classes VI to X Maths Trained for Primary Spoken and Communication Skills ✆9392513633,9441473820.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/ 9866013723. Email: sravan4895@ gmail.com, srinu.hr@ rediffmail.com

ఉమ్మడి కడప జిల్లా, చిత్తూరు జిల్లాల్లో ఆయుర్వేద ప్రొడక్ట్స్ డెలివరి చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 12వేలు + ఇన్‌సెంటివ్స్. Cont: 9398426624.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

శ్రీలక్ష్మీమోటార్స్, శ్రీకాళహస్తిలో వర్క్ చేయడానికి టెలీకాలర్, కలెక్షన్ పర్సన్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Con:9491414027, 9100042506.

తిరుపతిలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ మరియు అల్ట్రాసౌండ్ టైపిస్ట్/ కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును ✆9281451977.

తిరుపతిలోని ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Females) కావలెను. Qual: 10th క్లాస్. Cont:9110567069.

WANTED
Part Time/Full Time Marketing Executives Employed, Unemployed Retd, House wive, Students
Attractive Incentives
✆8143384445

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

సమస్య: స్థానిక 8వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో మురుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయింది. **-స్థానికులు**

సమాధానం: కాలువల్లో పూడిక తొలగింపజేస్తాం.
-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

న్యూస్‌టుడే, గుడిపాల.. ● **సమస్య:** 189.కొత్తపల్లె ఎస్సీకాలనీలోని కాల్వల్లో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. -విల్వనాథన్, స్థానికులు

సమాధానం: కాల్వలు శుభ్రం చేయిస్తాం.
-కృష్ణప్రసాద్, ఈవోపీఆర్డీ

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: తవణంపల్లె నుంచి పీహెచ్‌సీకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. గుంతలు ఏర్పడి ప్రయాణానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. **-స్థానికులు**

సమాధానం: సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం. **-హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

క్రమశిక్షణ అవసరం.. పాలసముద్రం, న్యూస్‌టుడే: క్రీడాకారులకు గెలుపోటములు ముఖ్యం కాదని, క్రమశిక్షణ అవసరమని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగావెంగళరాజుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు పరిశీలించి క్రీడాకారులకు అవగాహన కల్పించారు. టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.. పెనుమూరు: క్రీడలతో యువకుల్లో మానసికోల్లాసం కలుగుతుందని పెనుమూరు మాజీ సర్పంచి పి.కృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానిక కమ్మవీధి యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.5,116 అందించనున్నట్లు తెలిపారు.

బెంగళూరులో పారిశ్రామికవేత్తలతో సమావేశమైన ఎమ్మెల్యే థామస్

పరిశ్రమల స్థాపనే లక్ష్యం

పెనుమూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి అవసరం మేర పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే తన ఉద్దేశమని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. శనివారం ఆయన బెంగళూరులో పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపుతున్న పారిశ్రామికవేత్తలకు స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరించారు. అనుమతులు త్వరగా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. బెంగళూరులోని 'నిచర్ ఇండస్ట్రియల్ టెక్‌పార్క్ ప్రైవేట్ లిమిటెడ్‌'ను ఆయన సందర్శించి అక్కడి ఉత్పత్తులు పరిశీలించారు. ఈ సమావేశంలో పారిశ్రామికవేత్తలు ఎం.హరిరాజు, కిశోర్‌కుమార్, కె.రమేష్ బాబు, ఇ.అయ్యదొర హేమనాథ్, ఎస్.మహేష్ తదితర కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని సీఐ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా చిత్తూరు-పలమనేరు హైవేలోని నూనెగుండ్లపల్లె టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడారు. వాహన చోదకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల న్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి గోడపత్రికలు, స్టిక్కర్లు ప్రదర్శించారు. ఎస్సై ప్రసాద్, టోల్ ప్లాజా మేనేజర్ చైతన్య, రూట్ మేనేజర్ గిరి, సేఫ్టీ మేనేజర్ రవి టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం

దాతలకు జ్ఞాపిక అందజేస్తున్న ఉపాధ్యాయులు

గుడిపాల, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయమని నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దూర్వాసులు పేర్కొన్నారు. నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు బాబు, నీరజాక్షులు నాయుడు.. తమ మాతృమూర్తులు నారాయణమ్మ, గోవిందమ్మ జ్ఞాపకార్థం శనివారం పాఠశాలకు రూ.5 లక్షల విలువజేసే పార్కింగ్ టైల్స్, వంద కుర్చీలు, క్రీడా సామగ్రి వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్నదమ్ములిద్దరూ ఇదే పాఠశాలలో చదువుకుని ఒకరు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, మరొకరు అమెరికాలో స్థిరపడి తాము చదువుకున్న పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి జ్ఞాపిక అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ దిల్లీబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇక నో ఎంట్రీ- వన్‌వే..

● డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ
● నగర ట్రాఫిక్‌పై ప్రత్యేక కార్యాచరణ
● 'న్యూస్‌టుడే'తో ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ

న్యూస్‌టుడే, చిత్తూరు(నేరవార్తలు)

చర్చివీధిలో నో-ఎంట్రీ బోర్డు

లక్ష్మీనారాయణ

చిత్తూరు నగరంలో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండి.. వాహనాలు అడ్డదిడ్డంగా ఉంటూ.. అంబులెన్సు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న పలు కీలక మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించి వన్‌వే, నో ఎంట్రీ తప్పక అమలు చేస్తాం.. ముఖ్యంగా ఎంతో కీలకమైన చర్చివీధి ప్రాంతం సహా పలుచోట్ల వాహనాల రాకపోకలకు అనువుగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ట్రాఫిక్ విభాగం సీఐ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.. ఈ విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదని, వాహనాల రాకపోకలు సజావుగా సాగడమే కాక ఎక్కడా అంతరాయాలు లేకుండా చూడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.. చిత్తూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

అతిక్రమిస్తే జరిమానానే..

చర్చివీధిలో వన్-వే విధానాన్ని సంక్రాంతి నుంచే చేపడతాం. దీన్ని అందరూ పాటించాల్సిందే. ఇప్పటికే ప్రజల్లో అవగాహన తెచ్చాం. మూడు, నాలుగు చక్రాల వాహనాల రాకపోకలను పూర్తిగా ఇటుగా ఆపేస్తాం. ఇందుకు అక్కడ నో-ఎంట్రీ బోర్డులు పెట్టాం. నిబంధనలు అతిక్రమించి వస్తే జరిమానా తప్పదు.

ప్రధాన ప్రాంతాల్లో అమలు..

చిత్తూరు నగరంలో ప్రధానంగా చర్చివీధి, శేషాపిరాన్ వీధి, ఎంజీఆర్ వీధి, ఓటీకే రోడ్డు, కట్టమంచి, గిరింపేట కూడళ్లు ఉన్నాయి. ఇక్కడ నిత్యం ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. గతంలో సిబ్బంది కొరత ఉన్నా.. ట్రాఫిక్ విభాగానికి సిబ్బందిని కేటాయిస్తామని ఎస్పీ తుషార్‌డూడి చెప్పారు. ఆయన ఆదేశాలకనుగుణంగా త్వరలోనే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గించడానికి కృషి చేస్తా. ప్రధానంగా చర్చివీధిపై దృష్టి పెట్టి మార్పు తేనున్నాం. నిజానికి నగరం పరిసరాల్లో ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగినా.. క్షతగాత్రులు, ప్రాణాపాయస్థితిలో ఉన్నవారు అంబులెన్సులో చర్చివీధి మీదుగానే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలి. ఘటనా స్థలం నుంచి చర్చివీధి వరకు నిమిషాల్లో ఈ అంబులెన్సులు వస్తున్నా ఆపై ఆస్పత్రికి చేరాలంటే పద్మవ్యూహమే. ఆ వీధి నుంచి 200 మీటరు దూరంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లడానికి గగనమవుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి బంధువులకు తరచూ ఆందోళనే. ఈ నేపథ్యంలో ఇక్కడ పూర్తిగా మార్పు తెచ్చి రాకపోకలు సజావుగా సాగేలా పక్కా ప్రణాళిక అమలు చేస్తాం.

నిఘా నేత్రాల పర్యవేక్షణలో..

రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పక ధరించాలని అవగాహన కల్పిస్తున్నాం. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, రహదారుల్లో వాహనదారులకు వివరిస్తున్నాం. మరోవైపున డ్రోన్ కెమెరాల ద్వారా శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మున్ముందు కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తాం.

లోడింగ్, అన్‌లోడింగ్‌కు షరతులు..

నగర ప్రధాన వీధుల్లోని దుకాణాల్లో సరకుల లోడింగ్, అన్‌లోడింగ్‌కు షరతులు విధించాం. ఉదయం 8.30 గంటల లోగా, రాత్రి 9 గంటలపైనే జరగాలి. అలాకాక వాహనాల రాకపోకల సమయంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడితే సదరు వాహనాలు, దుకాణదారులపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలు అందరూ పాటించేలా చూసి నగరంలో మార్పు తెస్తాం.

పెనుమూరు: పొంగలి సిద్ధం చేస్తున్న విద్యార్థినులు, గుడిపాల: విద్యార్థుల గంగిరెద్దుల ప్రదర్శన

ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు

పెనుమూరు, న్యూస్‌టుడే: తెలుగుదనానికి సంక్రాంతి ప్రతీకని నోడల్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.జయప్రకాష్‌నాయుడు అన్నారు. పెనుమూరులోని శ్రీ తిరుమలేశ విద్యాసంస్థల ఆవరణలో శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. **గుడిపాల:** గుడిపాలలోని సీఎస్ఆర్ పాఠశాలలో భోగిమంటలు, పొంగళ్లు, గోమాత పూజ చేశారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దులు, బుడబుక్కలవాళ్లు, సోది చెప్పడం తదితర కృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం అభివృద్ధికి చేయూత

కార్వేటినగరం, న్యూస్‌టుడే: వృద్ధాశ్రమం అభివృద్ధికి తమవంతు చేయూతనందిస్తామని సర్పంచి ఆకుల మంగమ్మ తెలిపారు. స్థానిక గాంధీభవన్ వృద్ధాశ్రమ వృద్ధులకు సీడీకండ్రిగ గ్రామానికి చెందిన ఆకుల మునిలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు శనివారం అన్నదానం చేశారు. దాతలు ఆకుల చంద్రశేఖర్, సుబ్బాపిణి, బసవయ్య, ఆనందయ్య, ఆకుల గోపి, పర్యవేక్షకుడు ప్రకాష్ పాల్గొన్నారు.

ఆపస్ కాలమానిని ఆవిష్కరణ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) కాలమానిని, డైరీని స్థానిక ప్రధాన పాఠశాలలో శనివారం ఆ సంఘం గౌరవాధ్యక్షుడు మేకల సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొరస్వామి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఆపస్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న పారిశ్రామికవేత్త రావూరి ఈశ్వర్‌రావు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: పిల్లలకు చిన్నతనం నుంచే మన దేశ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ కోరారు. స్థానిక అల్లియమ్మ ఆలయ ఆవరణలో శనివారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత మార్పిడులకు పాల్పడకుండా కులమతాలకు అతీతంగా హిందువులంతా ఏకమై దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. పురాణ, ఇతిహాసాల్లోని నీతి వాక్యాలు పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. పరమత సహనంతో పాటు హిందూ మతాన్ని కాపాడటానికి, దాని గొప్పదనానికి కృషి చేయాలని కోరారు. సదస్సులో పారిశ్రామికవేత్త రావూరి ఈశ్వర్‌రావు, ఆర్ఎస్ఎస్ తిరుపతి విభాగ్ ప్రచార కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, న్యాయవాది నీరేయు, పెద్ద సంఖ్యలో హిందూ ధర్మకర్తల మండలి సభ్యులు ప్రసంగించారు. అనంతరం రామభజన, సంకీర్తనలు, భగవద్గీత శ్లోకాలు, మాతృమూర్తి కథ పఠనం చేశారు. నిర్వాహకులు సదస్సులో పాల్గొన్న వారికి అన్నదానం ఏర్పాటు చేశారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి.. నగరి, న్యూస్‌టుడే: భవన నిర్మాణాలు, పరిశ్రమల నిర్మాణాల్లో కీలకమైన వెల్డింగ్ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. నగరిలో శనివారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్డింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు వినోద్, విజయ్, దాము, సుందరం, మస్తాన్, రాజా, క్రాంతి, అరుణగిరి, రాఘవ పాల్గొన్నారు.

దాత చొరవ.. రహదారికి మరమ్మతు

పెనుమూరు-చిత్తూరు మార్గంలో కుప్పనపల్లె సమీప గంగుపల్లె చెరువుకు నీరందించే కల్వర్టుపై రంధ్రం పడింది. దీంతో రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు పడి గాయాలపాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మూడేళ్ల కిందట కురిసిన వర్షాలకు ఆ కల్వర్టు దెబ్బతినడంతో అప్పట్లోనే శాశ్వత మరమ్మతు చేయకుండా మట్టి తరలించి పూడ్చివేశారు. గతేడాది కురిసిన వర్షాలకు చెరువులోకి నీరుచేరి మట్టి కరిగి మళ్లీ దెబ్బతింది. ర.భ.శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో స్పందించిన మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు సొంతంగా కంకర, సిమెంటు, ఇసుక కలిపిన పదార్థాలను మరమ్మతులు చేసేందుకు తరలించారు. కుప్పనపల్లె గ్రామ సమీప తారు రోడ్డు కాలువలా కుంగినచోట మరమ్మతుకు ఆయన చర్యలు చేపట్టారు. **-న్యూస్‌టుడే, పెనుమూరు**

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బ్యాటింగ్ చేస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని తెలుగుయువత ఆధ్వర్యంలో చెర్లోపల్లె పంచాయతీ కమ్మపల్లెలో మండల క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆర్డీవో శ్రీనివాసులు, తాలూకా సీఐ నిత్యబాబు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాలూకా ఎస్సై అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో 14 జట్లు పాల్గొంటాయని, ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తామని నిర్వాహకులు దిలీప్, శ్రీకాంత్, వంశీచౌదరి వెల్లడించారు.

యువతి అదృశ్యం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(19) శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ రాలేదు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని రౌడీషీటర్లకు సీఐ శ్రీనివాసులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడరాదని, మహిళలు, వృద్ధులతో అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆదమరిస్తే బావిలోకే..!

చిత్తూరు శివారులోని అనుపల్లి గ్రామం నుంచి జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కనే బావి ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నిత్యం అనేక మంది చోదకులు వివిధ గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. బావికి ఎలాంటి రక్షణ గోడ కానీ.. హెచ్చరిక బోర్డు కానీ లేకపోవటంతో చోదకులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. **-ఈనాడు, చిత్తూరు**

హోమియోపతి వైద్యశాలకు సుస్తీ

నూతన భవనానికి ఎదురుచూపు

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

తుంబకుప్పంలో శిథిలావస్థలో వైద్యశాల

మారుమూల అటవీ ప్రాంత సమీప తుంబపాళ్యం, ఈచనేరిపల్లె, పెరుమాళ్లపల్లె, శెట్టేరి, నల్లగాండ్ల పంచాయతీల పరిధిలోని ప్రజలతో పాటు మండల ప్రజలకు హోమియోపతి వైద్య సదుపాయం కల్పించాలని దశాబ్దాల కిందట తుంబకుప్పంలోని ఆస్పత్రి ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రి భవనం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకోవడంతో ఇక్కడకు వచ్చే ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు సేవలందించే హోమియో ఆస్పత్రి భవనం వర్షం వస్తే ఉరుస్తుండటంతో మందులు తడిసి పాడవుతున్నాయి. వాటిని దాచడానికి సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.

వేరేచోటకు మార్పు..

ఈ క్రమంలో ఆస్పత్రిని కొన్ని నెలల కిందట తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ గదిలోకి మార్పు చేసి అక్కడే రోగులకు చికిత్స కొనసాగిస్తున్నారు. పలు జబ్బులతో నిత్యం వంద మందికి పైగా రోగులు చికిత్స కోసం ఈ ఆస్పత్రికి వస్తుంటారు. వీరందరికీ చికిత్స అందించాలన్నా, అత్యవసరమైనా భవన వసతి కొరవడింది.

కలెక్టర్ హామీ..

ఇటీవల కలెక్టరు సుమిత్‌కుమార్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి భవనాన్ని పరిశీలించారు. అక్కడి సదుపాయాలపై రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి భవనం శిథిలావస్థలో ఉందని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, నాలుగేళ్లుగా ఖాళీగా ఉన్న కాంపౌండర్ పోస్టు భర్తీ చేయాలని వైద్యాధికారి సెల్వరాజ్ ఈ సందర్భంగా కలెక్టర్‌కు విన్నవించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఆస్పత్రి నూతన భవ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్లీజ్.. ట్రాక్టర్లలో ప్రయాణించకండి

ప్రయాణికులు ట్రాక్టర్లలో ప్రయాణించొద్దని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరాలని ఎస్సై తేజస్విని వాహనదారులను వేడుకున్నారు. కార్వేటినగరంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారికి దండంపెట్టి రోడ్డు ప్రమాదాలపై శనివారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఇలా ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే భారీ సంఖ్యలో ప్రాణ నష్టం వాటిల్లే అవకాశముందన్నారు. ట్రాఫిక్ నింబంధనలు అతిక్రమించకుండా అందరూ సహకరించాలని ఆమె కోరారు. **-న్యూస్‌టుడే, కార్వేటినగరం**

తుప్పు పడుతున్నాయ్

పుత్తూరు అటవీశాఖ పరిధిలో ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్న వాహనాలను దాడుల్లో స్వాధీనం చేసుకున్న అటవీ, పోలీసుల అధికారులు.. వాటిని లక్ష్మీనగర్ విద్యుత్తు ఉపకేంద్రంలో ఉంచారు. గత కొన్నేళ్లుగా అవి అలానే ఉండటంతో తుప్పు పడుతున్నాయి. రూ.లక్షల విలువజేసే ఈ వాహనాలను నిర్లక్ష్యంగా అలానే వదిలేశారు. ఉన్నతాధికారులైనా స్పందించి కేసులు పరిష్కారమైన వాహనాలను విక్రయిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. పలమనేరు శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్న అస్లామ్ బాషా, సలామ్‌కు రూ.లక్ష అప్పు ఇచ్చాడు. తీసుకున్న అప్పు ఇవ్వాలని అస్లామ్.. సలామ్‌ను నిలదీశాడు. ఈ విషయమై సలామ్, సునిల్ కలిసి అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

క్రీడల్లో మెరికలు..

■ అందివచ్చిన ప్రోత్సాహం ■ రాణిస్తున్న కల్యాణపురం పాఠశాల విద్యార్థులు

న్యూస్‌టుడే, పుత్తూరు

నేడు పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో రాణించి సత్తా చాటుతున్నారు.. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటి పాఠశాల పేరును ఇనుమడింపజేస్తున్నారు.. ఈ కోవలోనే పుత్తూరు పట్టణ పరిధిలోని కల్యాణపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయిలో ఆడేందుకు సిద్ధమవుతున్నారు.

సాఫ్ట్‌గా నవ్యశ్రీ..



కల్యాణపురానికి చెందిన నాగరాజు, ఇంద్రాణిల కుమార్తె **నవ్యశ్రీ** ఇదే పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువు, ఆటల్లో రాణిస్తూ సాఫ్ట్‌బాల్‌పై మక్కువ పెంచుకుంది. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై గతేడాది డిసెంబరు 10న తేదీ పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీల్లో చక్కటి ప్రతిభ చూపింది. జాతీయ స్థాయిలో రాణిస్తానని చెబుతోంది నవ్యశ్రీ.

మెరిసిన ఉదయం..



కల్యాణపురానికి చెందిన నాగరాజు, ఇంద్రాణి దంపతులు కుమారుడు **ఉదయ్‌కిరణ్ రెడ్డి** ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. క్రీడల పైనా ఆసక్తి కనబరుస్తుండటంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. గతేడాది డిసెంబరు 22న కడప జిల్లా పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో తన ఆటతీరు ప్రదర్శించాడు. పీఈటీ జయప్రకాష్ శిక్షణతో భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

బేస్‌బాల్‌లో హేమంతం..

పుత్తూరు పురపాలిక పరిధిలోని చెర్లోపల్లికి చెందిన మీరయ్య, జయమ్మ దంపతుల కుమారుడు **హేమంత్** కళ్యాణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ప్రాథమిక స్థాయి నుంచే ఆ విద్యార్థి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ అంటే ఇష్టం. పీఈటీ జయప్రకాష్ ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీల్లో సాధన చేస్తున్నాడు. మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై గతేడాది నవంబరు 22న కడప జిల్లా పులివెందులలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచాడు. నవంబరు 29న పలమనేరులో జరిగిన బేస్‌బాల్ పోటీల్లో చిత్తూరు జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఫిబ్రవరిలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి అండర్-14 బేస్‌బాల్ పోటీలకు సిద్ధమవుతున్నాడు. భవిష్యతులో దేశం తరపున అంతర్జాతీయ స్థాయిలో ఆడాలనేది తన కల అని హేమంత్ పేర్కొన్నాడు.

నల్లమందు తిని ఆవుకు తీవ్రగాయాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గ్రామ సమీపంలో అడవి పందుల కోసం వేటగాళ్లు అమర్చిన నల్లమందు తిని పాడిఆవులు తరచూ తీవ్ర గాయాలపాలవుతున్నాయి. కొండేపల్లె పంచాయతీ పోలినాయుడుపల్లెకు చెందిన నారాయణస్వామికి చెందిన పాడి ఆవు శనివారం గ్రామ సమీపంలో మేత మేస్తూ నల్లమందు తిని తీవ్ర గాయాలపాలైంది. రూ.50 వేల విలువజేసే ఆవు వేటగాళ్ల దురాశకు బలైందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రత్యేక నిఘా వేసి అటవీ జంతువుల కోసం నల్లమందు పెట్టే వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోకరుతున్నారు.

21వ వర్ధంతి



కీ॥శే॥ చవల రామయ్యశెట్టి గారు
చిత్తూరు

ప్రేమ, ఆప్యాయతానురాగాలకు ప్రతిరూపంగా నిలిచి, మా జీవితాలకు వెలుగు నిచ్చిన మీరు మా నుండి దూరమై 21 సంవత్సరాలు గడిచినను మీ జ్ఞాపకాలు మా హృదయాలలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

C.R.Meyyappan (Ravi) & Family Members
CRC JEWELLERS
D.No: 12-100, 101, 101/1, 102, 103, 104, Bazaar Street.,
CHITTOOR. Ph: 08572 - 226992, 235783

(c) eenadu

పలమనేరు
•పలమనేరు • కుప్పం

వంతెన లేక వెతలు

మండల పరిధి వెంకటాపురం మార్గ మధ్యలో చెరువు మొరవపై వంతెన నిర్మించకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గుడుపల్లె-చీకటిపల్లె ప్రధాన మార్గం వెంకటాపురం వద్ద జోడి చెరువు కట్ట మధ్యలో వంతెన లేకపోవడంతో రాకపోకలు సాగించే క్రమంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుడుపల్లె**

మా గ్రామానికి దారేది?

రహదారిపై వాహనాలు అడ్డుగా పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

వి.కోట: గ్రామానికి వెళ్లే దారిని మూసేశారని మండల పరిధిలోని పోతనపల్లె గ్రామస్థులు శనివారం ఎక్స్‌ప్రెస్ హైవేపై ధర్నా చేపట్టారు. తోటకనుమ గ్రామ సమీపంలో పోతనపల్లెకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఎక్స్‌ప్రెస్‌హైవే అధికారులు వాహనాలు వెళ్లకుండా నిర్మాణాలు చేపట్టారు. దీంతో పోతనపల్లె గ్రామస్థులు దశాబ్దాలుగా వెళ్తున్న రహదారిని మూసివేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామానికి వెళ్లడానికి అండర్ బైపాసు కూడా నిర్మించలేదన్నారు. సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు రహదారిపై ద్విచక్ర వాహనాలు ఉంచి ధర్నా నిర్వహించారు.

అభాగ్యుల ఆకలి తీరుస్తూ..!

❖ వందలాది మందికి భోజన వసతి

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ ట్రస్టుతో పాటు తెదేపా తరఫున ఉచిత అన్న క్యాంటీన్లను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. మూడేళ్ల కిందట వైకాపా అధికారంలో.. అన్న క్యాంటీన్‌లను అడ్డుకునే ప్రయత్నం చేసినా.. కూటమి పాలనలో అభాగ్యులకు భోజన వసతిని కల్పిస్తున్నాయి.

శాంతిపురంలోని అన్న క్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న వాలంటీర్లు

జగన్ పాలనలో కూల్చివేత

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్‌ను వైకాపా శ్రేణులు దౌర్జన్యంగా కూల్చివేశాయి. నిర్వాహకులపై దాడికి తెగబడ్డారు. పేదల ఆకలి తీర్చేందుకు కంకణం కట్టుకున్న తెదేపా నేతలు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా నడిరోడ్డుపైనే నిత్యం ట్రాక్టర్‌లో భోజనాలను తీసుకొచ్చి పేదల ఆకలి తీర్చారు.

మూడేళ్లుగా నిర్వహణ..

కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మూడేళ్ల కిందట ఉచిత అన్న క్యాంటీన్‌లను ప్రారంభించారు. శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో క్యాంటీన్‌లను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం భోజన వసతిని కల్పిస్తున్నారు. తెదేపా కార్యకర్తలే వాలంటీర్లుగా భోజనాలు వడ్డిస్తున్నారు. నాలుగు మండలాల్లో దాదాపు 600 మంది ఆకలి తీరుస్తున్నారు.

శాశ్వత నిర్మాణాలకు ఏర్పాట్లు

కుప్పంలో శాశ్వత అన్న క్యాంటీన్ ద్వారా ఉదయం, మధ్యాహ్నం అల్పాహారం, భోజనాలను అందిస్తున్నారు. శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండల కేంద్రాల్లోనూ రూ.5కే టిఫిన్, భోజన వసతి సాకారం దిశగా చర్యలు చేపడుతున్నారు. దీనికి సంబంధించి నిర్మాణాలను చురుకుగా చేపడుతున్నారు.

నాడు నిరుపయోగం.. నేడు వినియోగం

పలమనేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోంది. ఇంటి వద్దకే నిత్యావసరాలు రావడమే కాకుండా వ్యర్థమైన చెత్త ద్వారా ఉచితంగా సరకులు అందుకునే సౌకర్యం కలిగింది. చిత్తూరు జిల్లాలో 27 మండలాల్లో ప్రభుత్వం ఈ విధానానికి శ్రీకారం చుట్టనుంది.

వాహనం వద్ద సరకులు తీసుకుంటున్న మహిళలు

వస్తువులు ఇవే..

ఎండీయూ వాహనంలో సగ భాగంలో పాత వస్తువులు సేకరించి నిలువ చేసుకుంటారు. ఇందుకు ప్రత్యేకంగా ఒక భాగం కేటాయిస్తారు. మరో సగంలో ఇంటికి ఉపయోగపడే వస్తువులు టూత్‌పేస్టు, కొబ్బరినూనె, సెనగపప్పు, ఉల్లిపాయలు తదితరాలు ఉంచుతారు. వస్తు మార్పిడి ద్వారా ప్రజలు ఇచ్చిన వస్తువులు తీసుకుని మార్కెట్ ధర ప్రకారం నిర్ణయించి కావాల్సిన వస్తువులు ఇస్తారు.

వాహనాలు ఎలా సమకూరుస్తారంటే

గత ప్రభుత్వం బియ్యం పంపిణీ పేరిట నిరుపయోగం చేసిన ఎండీయూ వాహనాలను ఇందుకు వినియోగించనున్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న వాహనాలను వాడుకుంటూ అవసరమనుకుంటే ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉంటే అద్దెకు తీసుకుంటారు. ఈ వాహనంలో పనిచేసే డ్రైవర్‌కు రూ.25 వేలు జీతం ఇస్తారు. వీరు మండల పరిధిలో రోజుకు ఎన్ని ఊర్లు తిరగాలో కూడా అధికారులు నిర్ణయిస్తారు. తిరగని రోజు వారికి ఇవ్వాల్సిన జీతం మొత్తం నుంచి కోత విధిస్తారు.

ఎలాగంటే..

20 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు ఈ స్వచ్ఛ రథం మంజూరైంది. ఇంట్లో పనికిరాని ప్లాస్టిక్, ఐరన్, అట్టపెట్టెలు, గాజుగ్లాసులు వంటి వస్తువులను వాహన సిబ్బంది తీసుకుంటారు.

డ్రైవర్ పోస్టులకు ప్రకటన

ప్రస్తుతం ఈ వాహనాల్లో పనిచేసే ఆసక్తి ఉన్న డ్రైవర్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పలమనేరు డీఎల్‌డీవో రామచంద్ర తెలిపారు. ఆ ప్రకారం డ్రైవర్లను ఎంపిక చేస్తారు. ఈ నెల 17 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి వాహనాలను అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని పేర్కొన్నారు.

పింఛను.. అందేదెప్పుడో?

✦ అర్హత ఉన్నా.. అందని ద్రాక్షగా..

వితంతువులు, దివ్యాంగులు అర్హత ఉన్నా ప్రభుత్వం అందించే పింఛన్లకు దూరమవుతున్నారు. పింఛను మంజూరు చేయాలని పలుమార్లు అధికారులను వేడుకున్నా ఫలితం ఉండటం లేదని బాధితులు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె, గుడుపల్లె**

భర్త మృతి చెంది 20 ఏళ్లు

మాది గుడుపల్లె మండలం గుడిచెంబగిరి గ్రామం. కూలి పనులకు వెళ్తేనే కుటుంబం గడిచేది. నా భర్త మృతి చెంది 20 ఏళ్లవుతోంది. అప్పటి నుంచి కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నా. ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్ ఇవ్వాలని పలుమార్లు నేతలకు, అధికారులకు విన్నవించా. నేటికీ పింఛన్ అందని ద్రాక్షగానే మారింది.

- ఎల్లమ్మ, గుడిచెంబగిరి (గుడుపల్లె)

ఆధార్ నమోదులో తప్పిదం

బైరెడ్డిపల్లె మండలం దేవదొడ్డికి చెందిన గణపతి వృద్ధాప్య పింఛను కోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్నారు. గతంలో ఆధార్ నమోదులో జరిగిన తప్పిదం ఇతనికి శాపంగా మారింది. 70 ఏళ్లు పైబడినా ఆధార్‌లో మాత్రం 60 ఏళ్ల లోపు ఉండటంతో పింఛనుకు అనర్హుడయ్యారు. పింఛను ఇప్పించి ఆదుకోవాలని అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. భార్య, పిల్లలు లేకపోవడంతో ఒంటరిగా జీవనం సాగిస్తున్నారు. పింఛను ఇచ్చి ఆసరా కల్పించాలని వేడుకుంటున్నారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి విజయవంతం

శాంతిపురం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆదివారం కుప్పంలో నిర్వహించనున్నట్లు మండల వడ్డెర నేతలు గంట్లప్ప, పెద్దన్న, శ్యామల పేర్కొన్నారు. వడ్డెర కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. **రామకుప్పం:** స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని విజయవంతం చేయాలని తెదేపా మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, కామరాజనాయక్ తెలిపారు. శనివారం తెదేపా మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి, నాయకులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, సుబ్రమణి పాల్గొన్నారు.

మహమ్మద్‌పురంలో పల్లె పండుగ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం మహమ్మద్‌పురంలో శనివారం పల్లె పండుగ నిర్వహించారు. గ్రామంలో గోకులం షెడ్డును పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు, మండల అధ్యక్షుడు రాజగోపాల్, నాయకులు దివాకర్, రామచంద్రన్, హనుమంత ప్రారంభించారు.

గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న సురేష్ బాబు

‘లక్ష ఆధిక్యమే లక్ష్యంగా పని చేయండి’

తెదేపాలో చేరిన నాయకులతో ఎమ్మెల్సీ కంచర్ల

రామకుప్పం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబుకు లక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కిలాకుపోడులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో రానున్న స్థానిక, పరిషత్ ఎన్నికలకు యువత, కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. కడిసనకుప్పంకు చెందిన 20 కుటుంబాలు తెదేపాలో చేరాయి. మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

కళాశాలకు కంప్యూటర్ల వితరణ

కుప్పం పట్టణం: కుప్పం ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలకు అమాక్స్ సంస్థ వ్యవస్థాపకుడు దశరథరెడ్డి తొమ్మిది కంప్యూటర్లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా శనివారం కంప్యూటర్లను ఆయన ప్రారంభించారు. కళాశాలలో విద్యార్థులకు కంప్యూటర్లు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిసిందని వారి సౌకర్యార్థం కంప్యూటర్లను సమకూర్చినట్లు ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ జ్యోతీశ్వరన్, అధ్యాపకులు జగదీష్‌బాబు, షహీన్ తాజ్, ఫక్రుద్దీన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కంప్యూటర్లను ప్రారంభిస్తున్న దాత దశరథరెడ్డి

భక్తిశ్రద్ధలతో మండల పూజలు

శాంతిపురం, న్యూస్‌టుడే: కొలమడుగు పంచాయతీ వేటగిరి కొత్తూరులో నూతనంగా నిర్మించిన ప్రసన్న ఊరి గంగమాంబ ఆలయం వార్షికోత్సవం.. మండల పూజలు శుక్ర, శనివారాల్లో వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ, అభిషేకం చేపట్టారు. పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాల్లో ధనుర్మాసం..

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ ఆలయాల్లో ధనుర్మాస సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. మురారిపల్లె ఓబులేశ్వరస్వామి, తీర్థం శ్రీరామచంద్రస్వామి, బైరెడ్డిపల్లె శ్రీ షాద్రిస్వామి ఆలయాల్లో అర్చకులు స్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ ఇతర అర్చనలు చేశారు.

వైభవంగా సోమేశ్వరస్వామి వార్షికోత్సవాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: తుమ్మిశి గ్రామంలో నెలకొన్న ప్రసన్న పార్వతీదేవి సమేత శ్రీసోమేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవాలను గురు, శుక్ర, శనివారాల్లో వైభవంగా నిర్వహించారు. శనివారం స్వామివారికి అభిషేకం, అలంకరణ పూజలు చేశారు. గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మండల తెదేపా నేతలు స్వామివారిని దర్శించుకున్నారు.

సీఎం సహాయ నిధి పొందండిలా!

పలమనేరు, న్యూస్‌టుడే: నిరుపేదలను ఆదుకుంటున్న ‘ముఖ్యమంత్రి సహాయ నిధి’పై ప్రజల్లో అవగాహన లేకపోవడంతో పలువురు లబ్ధి పొందలేకపోతున్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రకటించింది. ఆ ప్రకారం వైద్య ఖర్చుల కోసం రెండు రకాలుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి ఆర్థిక ఆసరా లేని నిరుపేదలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందటానికి అర్హులైన పేదలు చేపట్టాల్సిన విధానాలు.

దరఖాస్తు రెండు రకాలు

◆ లెటర్ ఆఫ్ క్రెడిట్.. బాధితుడికి చికిత్స ప్రారంభించడానికి మునుపే ఆసుపత్రి అంచనా వ్యయం ఆధారంగా సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి. ◆ రీయింబర్స్‌మెంట్. . చికిత్స పూర్తయిన తర్వాత ఆసుపత్రి బిల్లుల ఆధారంగా ఖర్చు చేసిన మొత్తాన్ని తిరిగి పొందవచ్చు.

అవసరమైన పత్రాలు..

● సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఫారం ● రోగి ఆధార్ ● తెల్ల రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం ●ఆసుపత్రి నుంచి చికిత్స తీసుకుని తిరిగి వచ్చే సమయంలో ఇచ్చే డిస్‌ఛార్జి రిపోర్టు ● ల్యాబ్ రిపోర్టు, ఎక్స్‌రే, స్కాన్ రిపోర్టులతో పాటు బ్యాంకు వివరాలు ● స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు లేఖ

ప్రక్రియ ఇలా..

❖ అవసరమైన పత్రాలను జతచేసి వాటిపై సంతకాలు పూర్తి చేయాలి.

❖ పూర్తయిన దరఖాస్తు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేయాలి

❖దరఖాస్తు సమర్పించిన తర్వాత వెరిఫికేషన్ ప్రక్రియ చేపడతారు.

❖ దరఖాస్తు స్థితిని వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు

కాలమానిని ఆవిష్కరణ

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని కొలమాసనపల్లెలో చెల్లారాయ స్వామి ఆలయ వార్షిక కాలమానిని భక్తులు శనివారం ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రదర్శించారు.

రహదారి నిబంధనలు పాటించాలి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని సీఐ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా చిత్తూరు-పలమనేరు హైవేలోని నూనెగుండ్లపల్లె టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడారు. వాహన చోదకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి గోడపత్రికలు, స్టిక్కర్లు ప్రదర్శించారు. ఎస్సై ప్రసాద్, టోల్‌ప్లాజా మేనేజర్ చైతన్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బీడీ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టక, కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- అక్బర్, పలమనేరు.**

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. **- ఎస్సీ రమణారెడ్డి, కమిషనర్**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారిలోని కుప్పం బైపాస్ పై వంతెనపై ఒక వైపు వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. **- సుకుమార్**

సమాధానం: వీధి దీపాలను బాగు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

పిచ్చిమొక్కల తొలగింపు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గుండుబావి పరిసరాల్లో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.

స్పందనకు వందనం

కొనసాగుతున్న ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కోటపల్లె, జూపల్లెవారిపల్లెలో పొలాలపై ఒంటరి ఏనుగు దాడులు కొనసాగుతున్నాయి. శివయ్య, వెంకటరత్నం, దామోదర, కళావతి, వీరభద్రనాయుడుకు చెందిన 26 మామిడి చెట్లను, వ్యవసాయ బోరు పైపులను విరిచేసింది.

ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ధర్నా

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు చూస్తున్నారని స్థానిక మహిళలు ఆందోళన చేపట్టారు. ఇక్కడ 50 కుటుంబాలు నివాసం ఉంటున్నా ఎలాంటి ఆలయం లేదన్నారు. ఆ ఖాళీ స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.

పైపు పగిలి.. నీరు కలుషితమై

పురపాలిక పరిధిలోని శీగలపల్లెలో ఇళ్లకు తాగునీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన పైపు లైను పగిలి నీరు కలుషితమవుతోంది. పైపు పగిలినా పురపాలిక సిబ్బంది పట్టించుకోక పోవడంతో స్థానిక ప్రజలు నీటి వృథాను అరికట్టేందుకు కర్రను పెట్టారు. పైగా ఇక్కడ కాలువలు లేక పోవడంతో నీరు నిల్వ ఉంటోంది. ఈ విషయమై పురపాలిక ఏఈ ఆంజనేయులును వివరణ కోరగా తాగునీటి పైపును బాగు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖను శనివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని విద్యా భవనంలో అధికారులు మోహన్, గురుప్రసాద్, కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా బుడ్డన్న, ప్రధాన కార్యదర్శి తులసీదాస్, కోశాధికారి సుధాకర్, మహిళ విభాగంలో నాయకులుగా విజయశ్రీ, షబీనాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికైన సభ్యులు

క్రీడలతో స్నేహభావం పెంపు

సోమల, న్యూస్‌టుడే: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ✤ కల్లూరు: కల్లూరులోని వీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం సంక్రాంతి ముందస్తు సంబరాలు జరిగాయి. కళాశాల విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ప్రమాదాల నివారణకు కృషి

పుంగనూరు: రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారిద్దామని ఎమ్వీఐ సుప్రియ కోరారు. జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్‌సీఏ పాఠశాలలో అవగాహన కల్పించారు. శిరస్త్రాణం, సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలించొద్దన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరిలో చైతన్యం తీసుకురావాలన్నారు.

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పండగ నేపథ్యంలో ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని సీఐ సుబ్బరాయుడు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు పొరుగువారికి, బంధువులకు సమాచారం ఇవ్వాలన్నారు. వారిని రోజుకు ఒక్కసారైనా ఇంటిని గమనించమని చెప్పాలన్నారు. బంగారు నగలు, డాక్యుమెంట్లు, డబ్బు వెంట తీసుకెళ్లడం మేలన్నారు. సీసీ కెమెరాలు ఉంటే చరవాణిలో చూసేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే గస్తీ ఉంచుతామని చెప్పారు.

అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. పలమనేరు శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్న అస్లామ్ బాషా, సలామ్‌కు రూ.లక్ష అప్పు ఇచ్చాడు. తీసుకున్న అప్పు ఇవ్వాలని అస్లామ్.. సలామ్‌ను నిలదీశాడు. ఈ విషయమై సలామ్, సునిల్ కలిసి అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

యువతి అదృశ్యం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(19) శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ రాలేదు. ఎక్కడా వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

బంగారుపాళ్యం: మండలంలోని రౌడీషీటర్లకు సీఐ శ్రీనివాసులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడరాదని, మహిళలు, వృద్ధులతో అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆరోగ్యంపై జాగ్రత్త అవసరం

గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న వైద్యాధికారిణి శాలిని తదితరులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారిణి శాలిని పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేసి సూచనలు, సలహాలు అందించారు. మహతి ఫౌండేషన్ నిర్వాహకులు 50 మంది గర్భిణులకు ఉచితంగా భోజనం, గుడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈ సావిత్రి, సీహెచ్‌వో జయంతి, సంస్థ నిర్వాహకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యపై డీఎస్పీ ఆరా

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం కుంజేగౌనూరులో ఇరువర్గాల మధ్య నెలకొన్న రోడ్డు సమస్యపై డీఎస్పీ పార్థసారథి శనివారం గ్రామానికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. మరో వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నిజం.. ఇది పురపాలిక వార్డే

పేరుకు పురపాలికగా మార్చారు.. పన్నులు కట్టించుకుంటున్నారు.. అయితే వసతులు కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారు. కుప్పం పురపాలిక పరిధిలోని మొదటి వార్డు సామగుట్టపల్లెలోని వీధుల్లో మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే మురుగు ప్రవహిస్తూ, నిల్వ ఉంటోంది. సమీపంలోని పొలాలకు వెళ్లాలన్నా ప్రజలు ఈ మురుగుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావు వివరణ కోరగా పరిశీలించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

ఆ కాస్త దూరం రోడ్డు వేయండి

మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను గుట్టపై నిర్మించారు. గత పాలనలో పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని యత్నించినా పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వంలో ఎట్టకేలకు ప్రహరీ నిర్మించారు. అయితే పాఠశాలకు, అక్కడే ఉన్న కాలనీకి వెళ్లే దారికి పక్కా రోడ్డు వేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు, విద్యార్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గంగవరం

మరమ్మతు చేయరూ..!

మండలంలోని రాయలపేటలోని ఎస్సీ బాలికల సంక్షేమ వసతిగృహంలో విద్యార్థినులకు శుద్ధజలం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన యంత్రం మరమ్మతుకు గురైంది. యంత్రం కొన్ని నెలలుగా పని చేయకపోవడంతో పిల్లలు ఇళ్ల నుంచి సీసాల్లో నీరు తెచ్చుకుంటున్నారు. కొందరు కుళాయి నీటినే తాగుతున్నారు. అధికారులు విద్యార్థినులకు శుద్ధజలం అందించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

వాహనదారులకు ప్రాణసంకటం

రాళ్లబూదుగూరు-కోనేరుకుప్పం రోడ్డుపై పంట నూర్పిడి చేయడంతో ద్విచక్ర వాహనదారులు అసౌర్యానికి గురవుతున్నారు. రహదారి మలుపుల్లో రాగి, ఉలవ తదితర ధాన్యపు పంటలను రైతులు నూర్పిడి చేస్తున్నారు. ఆదమరిస్తే ప్రమాదాల బారిన పడటం ఖాయమని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాంతిపురం-కేజీఎఫ్ రహదారుల్లో పంటలను నూర్పిడి చేయడంతో ఇబ్బందులు తప్పడం లేదని చోదకులు పేర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

WANTED FOR MODEL DAIRY

మోడల్ డెయిరి ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ వారికి చిత్తూరు జిల్లాలో ఈ క్రింది సిబ్బంది కావలెను.

1. AREA MANAGER (PROC)
2. MANAGER (PROC)
3. AMMONIA REFRIGERATION - Opr
4. PROCUREMENT SUPERSIOR

అర్హత, అనుభవం కల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో అప్లై చేయగలరు.

MODEL DAIRY PVT. LTD.
Airport Road, Vijayawada, Cell: 94404 97017
e-mail : modeldairy111@yahoo.com

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం జనవరి 11, 2026

వెంకన్న దర్శనం.. నయనానందకరం

మాడ వీధుల్లో ప్రదక్షిణలు చేస్తున్న భక్తజనం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. మిన్నంటిన గోవింద నామస్మరణతో ఏడు వారాల నోము ఆచరించే భక్తులతో మాడ వీధులు పులకించాయి. వందన స్వరూపుడు వెంకటేశ్వరుడు భక్తులకు నయనానందకరంగా దర్శనమిచ్చారు. వేకువ జామున 3 గంటలకు తెలిపోతేలి, తిరుప్పావై సేవాకాలం అనంతరం ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 వరకు కొనసాగాయి. 50 వేల మంది భక్తులు దర్శించుకోగా 13 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడిపింది. రూ.72.70 లక్షల ఆదాయం సమకూరినట్లు దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో సూర్యచక్రధరరావు తెలిపారు.

నయనానందకరంగా వేంకటేశ్వరుడు

మత్స్యావతారమూర్తిగా జనార్దనస్వామి

మత్స్యావతారంలో ఆలమూరు జనార్దనస్వామి

ఆలమూరు, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామివారు శనివారం మత్స్యావతారమూర్తిగా దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అర్చకులు అంగరంగ వానాచార్యులు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొలిశెట్టి రాంబాబు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రూ.కోట్లు కొల్లగొట్టే గుండాట!

బరుల్లో వీటి ఏర్పాటుకు వేలం పాటలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం: కోడి పందేలు నిర్వహించే బరుల్లో పెద్దత్తున్న డబ్బులు చేతులు మారేది.. ఎక్కువ మంది జేబులకు చిల్లు పడేది గుండాటలోనే. బరుల వద్ద ఈ జూదక్రీడ ఏర్పాటుకు నిర్వాహకులు పోటీపడుతున్నారు. బరుల స్థాయిని బట్టి గుండాట బోర్డుల ఏర్పాటుకు రూ.కోట్లలో చెల్లించడానికి ముందుకు వస్తున్నారు. గతంలో ఓ బరిలో ఈ జూదం నిర్వాహణకు రూ.2 కోట్లు చెల్లించి ఓ నిర్వాహకుడు దక్కించుకున్నారు. చిన్న బరుల్లోనూ వేలం ద్వారా రూ.5 లక్షల నుంచి 30 లక్షల వరకు చెల్లించి నిర్వాహణ హక్కులు దక్కించుకుంటున్నారు.

సామాజిక మాధ్యమాల్లో సమాచారం

కోడి పందేల నిర్వాహకు సంబంధించి.. ఎక్కడ ఏ స్థాయిలో పందేలు జరుగుతాయనే సమాచారాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ఒకరికొకరు పంచుకుంటున్నారు. హైదరాబాద్, బెంగళూరు రాష్ట్రాలతో పాటు.. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ తదితర నగరాల నుంచి ఇక్కడకు వస్తున్నారు. గతంలో ఇక్కడ వారికి కొందరితో ఏర్పడిన పరిచయాలతో పందేల నిర్వహణ సమాచారంతో పాటు.. బస ఏర్పాట్లు సైతం చేస్తున్నారు.

హైటెక్ బరి..

జిల్లాలో గత ఏడాది ఐ. పోలవరం మండలం మురమళ్లలో హైటెక్ స్థాయిలో కోడి పందేలు నిర్వహించారు. ఈ ఏడాది అక్కడే విశాలమైన లే అవుట్‌లో ఏర్పాట్లు ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఇక్కడే కోడి పందేల ఏర్పాట్లు కోసం రూ.కోట్లలో ఖర్చు చేయనున్నారు. బరుల వద్దే భోజన ఏర్పాట్లు, ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద బరిల్లోకి వెళ్లడానికి పాస్‌లు జారీ చేస్తారు. వాహనాల పార్కింగ్‌కు కార్యాచరణ రూపొందించారు.

హమ్మయ్యా.. నిప్పు ఆరింది

మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: 'బ్లోఅవుట్' అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ .. జనవరి 5.. సమయం ఉదయం 11.20 గంటలు.. మోరి-5 ఓఎన్జీసీ గ్యాస్ బావి వద్ద కలకలం. ఉవ్వెత్తున గ్యాస్ లీకేజీ అవుతూ కొంత సమయానికే ఆకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లుగా అగ్ని జ్వాలలు.. అటు యంత్రాంగాన్ని, సమీప గ్రామాలకు కునుకులేకుండా చేసిన మంటలు ఎట్టకేలకు శనివారం చల్లారాయి. ఓఎన్జీసీ నిపుణులు, సిబ్బంది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిరంతరం శ్రమిస్తూ ఆయిదురోజుల్లోనే బ్లోఅవుట్‌ను అదుపు చేసి విజయాన్ని లిఖించారు.

శనివారం ఉదయం 10.20కు స్వల్పంగా మంటలు... 11.20కు క్రేన్‌తో బీఓపీని బావి ముఖ ద్వారంపై అమర్చుతూ..

గత 5 రోజుల్లో నియంత్రణ చర్యలు పరిశీలిస్తే..

- **జనవరి 5:** ఉదయం 11.20 గంటలకు ఇరుసుమండ బావిలో అధిక పీడనంతో గ్యాస్ లీకేజీ. 30 మీటర్ల ఎత్తున ఎగిసిపడిన అగ్నికీలలు. మూడు పునరావాస కేంద్రాలకు ఇరుసుమండ, లక్కవరం వాసుల తరలింపు. అగ్నిమాపక శకటాలతో చెట్లపై నీటి పిచికారీ.
- **6న:** 15 మీటర్లకు తగ్గిన మంటల తీవ్రత. విపత్తుల నిర్వహణ బృందం(సీఎంటీ) నిపుణుల పరిశీలన. శీతలీకరణ పనులకు నీటిని వెదజల్లే ప్రక్రియ.
- **7న:** బావికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లేలా అనుకూలించిన పరిస్థితులు. యుద్ధప్రాతిపదికన బావికి తూర్పు వైపు రహదారి ఏర్పాటు. జల, భూగర్భ కాలుష్యాలపై పీసీబీ పరిశీలన. శిథిలాల నుంచి ఇక్కడకు చేరుకున్న బాధితులు.
- **8న:** మంటల్లో హెచ్చు తగ్గులు. 600 మెట్రిక్ టన్నుల యంత్ర శకలాల తొలగింపు ప్రక్రియ వేగవంతం. రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటకు పోవడంతో తగ్గిన పీడన స్థాయి.
- **9న:** భీమవరం నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన సీఎం చంద్రబాబు. కాలిన వెల్ ఓవర్ రిగ్ శకలాల తొలగింపు. సీఎంటీ, కేంద్ర మైనింగ్ అధికారుల పరిశీలన. శకలాల తొలగింపు పూర్తి.. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీఓపీ)సిద్ధం.
- **10న:** ఉదయం 10.20కు బ్లోఅవుట్‌ను నియంత్రించిన ఓఎన్జీసీ బృందం. 11.20కు గ్యాస్‌బావి ముఖద్వారంపై బీఓపీ అమరిక. 11.25కు నిపుణుల ఆనందం. 12కు బావి మూత (వెల్ క్యాప్)ను విజయవంతం చేసినట్లు ఈడీ ప్రకటన. 12.20 నుంచి మొదలై పూర్తయిన మడ్ పంపింగ్ ప్రక్రియ.

తక్కువ సమయంలో..

గతంలో జరిగిన బ్లోఅవుట్‌లలో చూస్తే అతి తక్కువ సమయంలో (5 రోజుల వ్యవధిలోనే) ఇరుసుమండలోని బావిని మూత వేసినట్లు ఓఎన్జీసీ ఈడీ శాంతానుదాస్ ప్రకటించారు. 1993లో కొమరాడ-1(తూర్పుపాలెం) బ్లోఅవుట్ 26 రోజులు, 1995లో పాశర్లపూడి-19(దేవరలంక) బ్లోఅవుట్ నియంత్రణకు 65 రోజులు పట్టింది. ఎటువంటి విదేశీ సాయం లేకుండానే ఓఎన్జీసీ సీఎంటీ బృందం తాజా బ్లోఅవుట్‌ను పొదుపుచేసింది.

మిఠాయిలు తినిపించుకుంటూ ఓఎన్జీసీ నిపుణుల హర్షం

పండగొచ్చింది సందడి తెచ్చింది

నేటి నుంచే సంక్రాంతి సంబరాలు

రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట సంక్రాంతి సంబరాలు ఆదివారం మొదలుకానున్నాయి. మూడు రోజుల పాటు ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల నుంచి ఆత్రేయపురం మీదుగా ఉచ్చిలి వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలు గత ఏడాదే ప్రారంభం కాగా అంతకుమించి ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ఏర్పాట్లు చేసింది. కేరళ తరహాలో డ్రాగన్ పడవ పోటీలు నిర్వహించనున్నారు. 11వ తేదీ ఉదయం ఈ పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు. తొలి రోజు మహిళలకు రంగవల్లులు, 12, 13న డ్రాగన్, కయాకింగ్, కనోయింగ్ పోటీలు నిర్వహిస్తారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కోనసీమ రుచులను పరిచయం చేసే విధంగా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం లొల్ల లాకుల వద్ద స్పీడ్ బోట్ రైడ్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.

స్పీడ్ బోట్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

వాహనాల దారి మళ్లింపు

ఆత్రేయపురం రేవులో సంక్రాంతి సంబరాల సందర్భంగా బస్సులు, ఇతర వాహనాలను మళ్లిస్తున్నారు. వాహనాలు పులిదిండి వంతెన మీదుగా రావులపాలెం, రాజమహేంద్రవరం చేరుకుంటాయి. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ప్రయాణికులు సహకరించాలని ఎస్సై ఎస్.రాము కోరారు.

జూద క్రీడలకు అనుమతి లేదు: ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ మీనా

కొత్తపేట: కొత్తపేట సంక్రాంతి ప్రభల ఉత్సవాల నేపథ్యంలో జూద క్రీడలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. శనివారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖ వారి అనుమతి లేనిదే ఎక్కడా ఫ్లెక్సీలను పెట్టరాదని సూచించారు. ఉత్సవాలకు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని, ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

తనిఖీ చేస్తున్న రవాణా శాఖాధికారులు

22 బస్సులపై కేసు నమోదు

రావులపాలెం పట్టణం: అధిక టిక్కెట్ ధరలు వసూలు చేస్తున్న 22 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రావులపాలెంలోని జాతీయరహదారిపై శనివారం తనిఖీలు నిర్వహించామన్నారు. 22 బస్సులకు రూ.2,56,000 అపరాధ రుసుం విధించామన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించి బస్సులను నడపాలని సూచించారు. ప్రతీ బస్సులో రవాణాశాఖ హెల్ప్ లైన్ నెంబరు 928160700 ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీల్లో ఎం.వి.ఐలు రాజేంద్రప్రసాద్, సురేష్‌కుమార్, షణ్ముఖశ్రీనివాస్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

కిటకిట.. కటకట

పండగ నేపథ్యంలో కిక్కిరిసిన బస్సులు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ పెరుగుతోంది. విద్యార్థులకు సెలవులు ప్రకటించడంతో శనివారం బస్టాండ్లు కిటకిటలాడాయి. కొన్ని సర్వీసులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు నిరీక్షించాల్సి వచ్చింది. అమలాపురంలో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపించింది.

జిల్లా కేంద్రంలో..

అమలాపురం ఆర్టీసీ డిపోలో 140 బస్సులు న్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంక్రాంతి నేపథ్యంలో ఇక్కడికి రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాలకు ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రోజూ రాజమహేంద్రవరానికి 24, కాకినాడకు 23 బస్సులు నడుపుతున్నారు. ఇవి సరిపడని పరిస్థితి నెలకొంది. ఈ రెండు ప్రాంతాలకు 16 వరకు నాన్‌స్టాప్ బస్సులను నడుపుతున్నప్పటికీ ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ రెండు మార్గాలకు సంబంధించిన బస్సులు బస్టాండ్‌కు చేరుకోగానే నిండిపోతున్నాయి. వీటితోపాటు భీమవరం, నరసాపురం వైపు రద్దీ ఎక్కువగా ఉంది. ఆయా మార్గాలకు అదనపు బస్సులు కేటాయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అమలాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల పడిగాపులు

స్త్రీశక్తి పథకంలో 62

మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతించే స్త్రీశక్తి పథకానికి అమలాపురం ఆర్టీసీ డిపోలో అదనంగా 62 బస్సులను కేటాయించారు. ఈ పథకంలో సర్వీసుల సంఖ్య పెంచాలని గతం నుంచీ కోరుతున్నప్పటికీ ఫలితం లేదు. పండగ రద్దీ నేపథ్యంలో బస్సులు చాలక అవస్థలు తప్పడం లేదు. గంటల తరబడి బస్టాండ్‌లో వేచి ఉండాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు.

అదనపు బస్సులు కేటాయించినా..

పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి అమలాపురానికి 12 రెగ్యులర్ బస్సులను నడుపుతుండగా.. అదనంగా ఏడు బస్సులను పెంచారు. వీటితోపాటు విశాఖపట్టణానికి 23 రెగ్యులర్, 4 అదనం, విజయవాడకు 26 రెగ్యులర్, 8 అదనపు బస్సులను నడుపుతున్నారు. పండగ దగ్గర పడుతుండటంతో ప్రయాణికుల రద్దీ అధికమైంది. ఇప్పటికే ప్రైవేటు బస్సుల రేట్లు పెంచడంతో ఆర్టీసీ వైపు ప్రయాణికులు మొగ్గుచూపుతున్నారు. దూరప్రాంతాలకు అదనపు సర్వీసులు పెంచామని రద్దీకి అనుగుణంగా ప్రయాణికులకు సేవలు అందిస్తామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

దీ జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రి.నెం.46/బి
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్ : 0883-2444083

రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్

తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**, ఈ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

వ. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్ట్ పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల వరకు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్ : **www.jcub.in** నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి అప్లికేషన్ లో తెలిపిన విధంగా అవసరమైన కాపీలను జతచేసి **ది.31-01-2026** తేదీ లోపు అందేటట్లుగా పోస్ట్ ద్వారా గానీ స్వయంగా గానీ క్రింది అడ్రస్‌కు పంపవలయును. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో **"The Jampeta Co-Operative Urban Bank Ltd., Rajamahendravaram"** వారి పేరున రాజమహేంద్రవరంలో చెల్లించే విధంగా పంపవలయును.

అర్హులైన అభ్యర్థుల నుండి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించుట ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు 3 సంవత్సరములు సంతృప్తికర సర్వీసు తరువాత అవసరానుగుణం గా పర్మినెంట్ చేయబడి, పోస్టులకు నిర్దేశించిన పే స్కేల్ మరియు ఇతర అలవెన్సులు పొందుటకు అర్హులు. అప్పటివరకు ప్రతి నెలా కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడును.

<u>గమనిక :</u> ప్రకటనలో మార్పులు చేయుటకు మరియు / లేక ఏ కారణము చూపకనే నియామక ప్రక్రియ నిలుపుదల చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. ఈ విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

<u>చిరునామా :</u> చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.

ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 01.01.2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD.,
Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083

Recruitment Notification

The Jampeta Co-Operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : **www.jcub.in** and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by **31-01-2026.**

Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.

<u>Address :</u> Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101

Place : Rajamahendravaram
Date : 01.01.2026
Sd/-
Chief Executive Officer

జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి డ్రోన్లతో నిఘా

- భారీ పోలీసు బందోబస్తు
- గ్రామాల్లో కమిటీలు
- ఎస్పీ రాహుల్ మీనా

అంబాజీపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర పండగ్గా గుర్తించిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవం నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. దాదాపు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు, డ్రోన్‌లతో నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 16 (శుక్రవారం)న జగ్గన్నతోటలో జరిగే ప్రభల ఉత్సవ ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఆయా గ్రామాల పెద్దలతో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జగ్గన్నతోటకు వచ్చే భారీ ప్రభలకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవంలో అల్లర్లు సృష్టించే వారిని డ్రోన్ కెమెరాలతో గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభల ఉత్సవానికి దేశ, విదేశాల నుంచి తరలివచ్చే సందర్శకులకు ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీలు, గ్రామస్థులు సహకరించాలని కోరారు. తొలుత ఉత్సవం విశేషాలతోపాటు గంగలకుర్రు, గంగలకుర్రుఅగ్రహారం ప్రభలు ఎగువ కౌశికను దాటించే సన్నివేశాలను కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ మ్యాప్ ద్వారా ఎస్పీకి వివరించారు. ట్రాఫిక్ మళ్లింపు, మహిళల భద్రత, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై ఎస్పీ చర్చించారు. పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్బీ సీఐ పుల్లారావు, అంబాజీపేట, పి.గన్నవరం, నగరం, కొత్తపేట ఎస్సైలు కె.చిరంజీవి, శివకృష్ణ, చైతన్యకుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

జగ్గన్నతోట ప్రభల ఉత్సవంపై జిల్లా ఎస్పీ రాహుల్‌మీనాకు వివరిస్తున్న కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్

ప్రైవేటులోనూ ఆరోగ్య విద్య

న్యూస్‌టుడే, అల్లవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో వ్యాయామ విద్యను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇటీవల క్రీడా పరికరాలను సైతం అందించింది. ఇకపై ప్రైవేటు పాఠశాలల్లోనూ వ్యాయామ విద్యను అమలు చేయాలని తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఒకటి నుంచి పదోతరగతి వరకు యోగా, ఆరోగ్య విద్య, డ్రిల్, క్రీడలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. ప్రతి తరగతిలో వారానికి ఆరు పీరియడ్లను ప్రత్యేకంగా వీటికి కేటాయించాలని ఆదేశించింది. పాఠశాల అసెంబ్లీలో ప్రతిరోజూ పది నిమిషాల పాటు ధ్యానం, వారానికి ఒక పీరియడ్‌లో సిలబస్ ప్రకారం ఆరోగ్య విద్యకు కేటాయించాలని సూచించింది.

కానరాని మైదానాలు

జిల్లాలో 240 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సుమారు వందకు పైగా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. మిగిలిన చోట కూడా పూర్తిస్థాయి వసతులు కరవయ్యాయి. ప్రైవేటు పాఠశాలల్లో వ్యాయాయ విద్యను నామమాత్రంగా చేసేశారనే ఆరోపణలు ఉన్నాయి. క్రీడా మైదానం లేనివి అనేకం ఉన్నాయి. సెల్లార్‌లో విద్యార్థులతో చిన్నచిన్న ఆటలు ఆడించి మమ అనిపించేస్తున్నారు.

పక్కాగా అమలయ్యేలా చూస్తాం

ప్రతిఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదంతో తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తం. ప్రభుత్వం ఆదేశాలు ప్రతి ప్రైవేటు పాఠశాలలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- పి.నాగేశ్వరరావు, డీఈవో

పుష్పాలు.. పురస్కార గుచ్ఛాలు

యానాం ప్రదర్శనలో 11 బహుమతులు సొంతం

యానాం, న్యూస్‌టుడే: యానాం వ్యవసాయశాఖ నిర్వహించిన ఫల, పుష్ప ప్రదర్శనలో వరుసగా మూడో ఏడాది ఎక్కువ బహుమతులు గెలుచుకొని సమ్మ వీరవెంకట సత్యనారాయణ కుటుంబం ఆదర్శంగా నిలిచింది. సత్యనారాయణ కుమార్తె డాక్టర్ భవానీ కేరళ, ఇతర రాష్ట్రాల నుంచి మొక్కలు సేకరించి ఇక్కడి మెట్టకూరు వార్డులోని తమ ఇంటివద్ద పెంచుతున్నారు. తమ వద్ద ఉన్న వివిధ రకాల పండ్లు, పూల మొక్కలతో 15 విభాగాల్లో పోటీకి దిగారు. సత్యనారాయణతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆర్.నాగార్జున, శ్రీనివాస్, వెంకటేష్, డాక్టర్ భవానీ, అన్నపూర్ణ, ఆర్.ఆంజనేయులు, లక్ష్మీ.. అలంకరణ మొక్కలు, పెరటి తోట, పెద్ద అరటి పండ్లు గెలల విభాగంలో బహుమతులు సొంతం చేసుకున్నారు. తమ కుటుంబం గత ఏడాది 14, 2024లో 13 బహుమతులు గెలుచుకున్నట్లు సత్యనారాయణ చెప్పారు. కొన్నాళ్లుగా స్థానికంగా మొక్కలు పెంచేవారు పెరుగుతుండటంతో పోటీ ఎక్కువై బహుమతుల సంఖ్య 11కు తగ్గిందన్నారు.

సాధించిన బహుమతులతో సత్యనారాయణ కుటుంబ సభ్యులు

ఆరోగ్యం కోసం..

చిన్నతనం నుంచి మొక్కలంటే ఎంతో ఇష్టం. వీటి పెంపకాన్ని వ్యాపకంగా మార్చుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయి. చక్కటి ఆరోగ్యంతో ఉండగలం. కుటుంబ సభ్యులందరికీ ఇదే అలవాటు చేశా. రోజూ కొద్ది గంటల పాటు మొక్కలతో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, స్వచ్ఛమైన గాలి లభిస్తాయి.

-సమ్మ వీర వెంకట సత్యనారాయణ

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. ✆ 9 613 613 613

SSI MANTRA
రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

అమృతమూర్తికి అశ్రుతాంజలి
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీమతి డా॥ చలికి సుజాత గారి మరణమునకు చింతిస్తూ... వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..
శ్రీమతి డా॥ చలికి సుజాత గారు B.Sc., DHMS
జననం: 1-4-1958 మరణం: 7-1-2026
రామచంద్రపురం
భర్త: చలికి కృష్ణ
కుమారుడు : డా॥ చలికి సునీల్ చౌదరి, M.S., జనరల్ సర్జన్
కుమార్తె : డా॥ C.అపర్ణ చౌదరి, M.S., OBG, FMAS
అల్లుడు : డా॥ N.రాజేష్, MS Ortho
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
డా॥ సి.సూర్యనారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
శ్రీనివాస్ హాస్పిటల్
మెయిన్‌రోడ్, రామచంద్రపురం
పెద్దకార్యం: ది.17-1-2026 శనివారం మెయిన్‌రోడ్‌లో శ్రీనివాసా నర్సింగ్ హోమ్ మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2019 November Ending Kia Seltos White Colour Fancy Number 1899 Good Condition Vehicle for Sale. Kakinada. ✆ 9440342309

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్,ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్& ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడప నందు అమ్మకం.✆ 70134 39314, 63040 00712

చేపల చెరువులు అమ్మకం
32 ఎకరాల చేపల చెరువులు పంట బోది మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది.
At: N. కొత్తపల్లి (V), ఉప్పలగుప్తం (M), అమలాపురం (TQ),
9246536745 9614334444

SOLAR PRODUCTS

సూర్యకిరణ్ పవర్ సొల్యూషన్స్ ద్వారా TATA 3KW Rs.78,000 సబ్సిడీతో సోలార్ ప్లాంట్ నిర్మించుకుంటే 360 యూనిట్లు కరెంటు ఉచితం ✆ 8500943288

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE KAMESH
92 92 15 15 15

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A.M.S., సెల్: 94401 74949.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము. ★ అమలాపురం ★ రాజమండ్రి ★ కాకినాడ సెంటర్లలో 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554, 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు, రాజమండ్రి. సెల్: 9966666659. J.శ్రీనివాస్ www.icasindia.org

REAL ESTATE

GENERAL

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చ॥ గజాలలో గల G-1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Cont: 98660 22884.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 87ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పు రావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

శ్రీవైజయంతి రియల్‌ఎస్టేట్. మావద్ద స్థలాలు, న్యూబిల్డింగ్స్, అపార్ట్మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి వైజాగ్ పరిసరాల్లో లభించును. 99122 93239, 98484 49193

FLAT FOR SALE

KAKINADA CITY

Premium Luxury 2/3 BHK Flats for sale. Flat 41 Lakhs only, Flat 54 Lakhs only. Cont: 98482 66054.

Ready to occupy N/S 3 BHK 1700 sft @ Satya Prasanna Nagar, Near Devi Multiplex, Kakinada ✆ 99498 59169/91332 25103.

రెడీటు ఆక్యుపై, కాకినాడ, శశికాంత్ నగర్, బి.ఎస్.లక్ష్మి కాలేజ్ దగ్గర 1100 Sft. నార్త్ & సౌత్ 2BHK న్యూఫ్లాట్స్ అమ్మకం. 100% ఫైనాన్స్ కలదు. ✆ 9440341238

రేడీ టు ఆక్యుపే, కాకినాడ, గాంధీనగర్ రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. E&S Facingసెమీడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకమునకు. 9989032029, 9640329999

కాకినాడ, గాంధీనగర్ అయ్యర్ హోటల్ దగ్గర 2BHK(850 Sft), లిఫ్ట్, జనరేటర్ సదుపాయం, అచ్యుతాపురం గేటు దగ్గరలో 2BHK(1450 Sft) ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. ✆ 9381309166

కాకినాడ, శశికాంత్‌నగర్ భాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK 1100 Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై. Contact: 98664 71586, 99890 32029.

కాకినాడ, విద్యుత్తనగర్‌లో భాష్యం స్కూల్ ప్రక్కన E/F 2BHK కొత్త ఫ్లాట్ 1082sft న్యూ TV, Ac & వుడ్‌వర్క్‌తో 53లక్షలకు అమ్మకం.✆ 99890 14170

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

★★★ కాకినాడ, రాయుడు పాలెం 2 BHK, 3 BHK N/F, W/F సర్పవరం E/F, W/F Flats కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99662 72417.

RAJAMAHENDRAVARAM CITY

Sale East face 2BHK 4th floor Satyarama Residency Pragathi Marg RJY. Contact: ✆ 9440119412.

1,2& 3BHK కేవలం 18L లాలాచెరువు, 36L లాలాచెరువు & 46L కోటగుమ్మం, రాజమండ్రి సిటీ లిమిట్స్. ✆ RAGAAS, 9346236485, 9573633978.

89లక్షలకే 3BHK ఫర్నిష్డ్ 1240 Sft. 3rd ఫ్లోర్, కార్‌పార్కింగ్‌తో అమ్మకం. Rjy, NH మోరంపూడి Jn, భవ్యట్రినిటి Apt., 8639916991, 9154989444

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK నార్త్ ఫేసింగ్ (1534 sft) అమ్మకం. ✆ 9246776650

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధి నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK E/W ఫేసింగ్ (1405 sft) అమ్మకం. ✆ 9246776650

RJY JN రోడ్ మోడల్ కాలనీ రోడ్‌లో మూన్‌లైట్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ W/F 3BHK ఫ్లాట్ (1500sft) కార్ పార్కింగ్‌తో అమ్మబడును 9440868111

గృహప్రవేశమునకు సిద్ధంగా వున్న 2 BHK Flats అమ్మకం. రాజమండ్రి GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా, Royal Plaza అపార్టుమెంట్‌లో. Contact: 91334 50414

రాజమండ్రి, రామాలయం జంక్షన్, AVA రోడ్, JN రోడ్, విద్యుత్ కాలనీ, సాయినగర్‌లలో 3 BHK ఫ్లాట్స్ కొరకు డైరెక్ట్ పార్టీలు సంప్ర॥ ✆ 96761 44027.

GENERAL

2BHK Flat, 5th Floor, Aishwarya Apartment, Near GPT Road, Mehar Nagar, Kakinada. (No Brokers), Contact Cell: 94916 31579.

1BHK Flat for Sale. (2nd Floor, Lift, Car parking) Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rajahmundry, ✆ 9494957489

RJY, స్వరూప్‌నగర్‌లో E & N/F, 2BHK, 1050, 1055 Sft. ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా అమ్మకం. ✆ 9948227179, 9705379955

రాజమండ్రి, A.V.A.రోడ్, మహాలక్ష్మి టెంపుల్ దగ్గర, ద్వారక హోమ్స్ లో 3 BHK ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్, బ్యాంక్ లోన్స్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ✆ 99596 66886

కాకినాడ, నరసన్ననగర్ కరణం గారి జంక్షన్ "లక్ష్మీప్రసన్న" అపార్ట్మెంట్‌లో నాలుగవ ఫ్లోర్, బిల్డింగ్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK, 1508Sft. వైశాల్యం 60 చ॥గ॥ Cell: 9346576883

రాజమండ్రి E/F, 1st ఫ్లోర్ 3B/R, కార్‌పార్కింగ్, లిఫ్ట్ అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్డు, మార్కెట్ యార్డ్‌వద్ద. Cell: 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కొండయ్యపాలెం కొత్తబ్రిడ్జి దగ్గర 3BHK ఇండివిడ్యువల్, రెడీటు ఆక్యుపై గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ 2 ఫ్లాట్స్ రెసిడెన్షియల్, సెమీ కమర్షియల్ అమ్మకం. ✆ 9989941785

కాకినాడ, అశోక్‌నగర్ గోకులం గుడి వద్ద 220 Sqdsలో 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 94400 47564.

కాకినాడ, గాంధీనగర్, చాగంటివారి వీధి అరుణ హాస్పిటల్‌దగ్గర గ్రూప్‌హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1145Sft, N/F, హౌస్ అమ్మకం. ✆ 7036808899, 8019508572

KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం ముసలమ్మతల్లి గుడి పక్కన పిల్లి అనంతలక్ష్మి కల్యాణమండపం వెనుక 315 గ॥ N/F ఇల్లు అమ్మకం. ✆ 9945289055, 98856 24672

కాకినాడ, చీడిగ, రెవెన్యూ కాలనీ వాటర్ ట్యాంక్ రోడ్‌లో సౌత్ - ఈస్ట్ కార్నర్ 289 గజాల్లో హౌస్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95054 56399.

కాకినాడ, సర్పవరం, జనచైతన్య లేఅవుట్‌లో 117 చ॥గ॥ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2 BHK బిల్డింగ్ సీలింగ్, వుడ్‌వర్క్‌తో అమ్మకం. ✆ 9989014170

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి ఆనందనగర్‌లో రెసిడెన్షియల్ ఏరియాలో DTCP లేఅవుట్ 250 Sq.f (38x60) S/Fలో ఉన్న బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 7799667999

కోటిరూపాయల G+1 బిల్డింగులు సగంకంటే తక్కువ ధరకే అమ్మకం. రాజమండ్రి, ధవళేశ్వరం మెయిన్ రోడ్‌లో 20K అద్దెలతో. ✆ 9985352579, 9392271240

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్ర॥ 98492 45886.

GENERAL

కొవ్వూరు RTC కాంప్లెక్స్ దగ్గర అనంగపాల్ స్ట్రీట్ మెయిన్ రోడ్‌కి చేర్చి 180 గ॥ స్థలంలో 2 ఫ్లోర్‌ల బిల్డింగ్ అమ్మబడును. ✆ 85005 20070.

ఖండపల్లి గ్రామంలో కామట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

రాజమండ్రి, లక్ష్మీవారపుపేటలో రామాలయం ఎదురుగా ఉన్న సందులో 52 గజాల బిల్డింగ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. Cell: 98662 99038.

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎకరముల పొలంఅమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేపుట్‌నకు, ఇళ్లకు అనుకుని గోడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

MUMMIDIVARAM

ఐ.పోలవరం మం., కేశనకుర్రు పరిధిలో 11 ఎ॥ కొబ్బరితోట & రొయ్యల చెరువులు 660 కొబ్బరి మొక్కలు & 4 ఎ॥ పరిపాలెం, తాళ్లరేవు మం., బాపనపల్లిలో 1.5 ఎ॥ పరిపాలెం అమ్మకం. ✆ 9963286797.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 9848582586.

GENERAL

3 Cents East Facing land in housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

స్థలం అమ్మబడును
కాకినాడ జిల్లా, జగ్గంపేట హైవేకి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో గుర్రంపాలెం రోడ్ లో బాలాజీ రైస్ మిల్లు దగ్గర **5-1/2 ఎకరాలు అమ్మకం** రియల్ ఎస్టేట్ కు అనుకూలం.
✆ 9989041637

పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470.

తూ గో జిల్లా, రాజోలు మం: తూర్పు పాలెంలో అరఎకరం కొబ్బరితోట 65 లక్షలకు అమ్మకానికి ఉన్నది. ✆ 9963932507

సంక్రాంతి ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో హైవేకి 8 Kmలో ఎకరం 18 లక్షలు రూ॥ చొప్పున 1 ఎకరం నుండి 5 ఎకరాలు తీసుకోవచ్చును. రిజిస్ట్రేషన్ ఛార్జ్ ఎక్స్ ట్రా. మీదగ్గర ఏదైనా ప్రోపర్టీ ఉంటే ఇందులోకి ఎక్ఛేంజ్ కూడా చేసుకోవచ్చు. నాకు వాట్సాప్ కాల్స్ మాత్రమే వస్తాయి. వివరములకు: ఆంధ్రాశబరిమలై వ్యవస్థాపక ధర్మకర్త, కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి, Cont. Cell: 95502 58507.

రాజమండ్రి హుకుంపేట గ్రామంలో DTCP లేఅవుట్ ప్లాట్No.55 E.ఫేస్ NHరోడ్ 34అ॥ W34, N60, S60. Dమార్ట్ ప్రక్కన 226 చ॥గ॥ అమ్మకం. 8885840666

LAND FOR SALE
రాజమండ్రి AVA రోడ్డు అనుకుని ఉన్న కమర్షియల్ సైట్ సౌత్ ఫేసింగ్ PRISM పక్కన రెండవ సైటు 3330 గజాలు (70 సెంట్లు) అమ్మకమునకు కలదు.
✆93465 76883

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖ జిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం పూల మార్కెట్ దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్, రోడ్డుకు రెండవ బిట్టు, 410 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 95057 78888

KKD, గైగోలుపాడు రామాలయం వద్ద 100 గజాల W/F స్థలం 40 అ॥ రోడ్‌కి చేర్చిఉన్నది 33 లక్షలకు & చేబ్రోలు హైవే కోకో ఫారమ్‌వద్ద 50 సెంట్ల పరిపాలెం అమ్మకం. ✆ 7989287887

కాకినాడ చుట్టు స్థలాలు: సెంటు అన్నవరం బస్‌స్టాండ్ 11 లక్షలు, మాధవపట్నం బస్‌రోడ్ 9 లక్షలు, పెద్దాపురం బస్‌రోడ్ 6 1/2 లక్షలు, ఉండూరు ఊరులో 3 1/2 లక్షలు 9063385043

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడ, 50 బిల్డింగ్స్ హంగ్రీ బర్డ్స్ రెస్టారెంట్ వెనుకల S/F 294 చ॥గ॥ (44x60)లో స్థలం + బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 99492 12228.

KAKINADA RURAL

గంగనాపల్లి, వేద పాఠశాల ఎదురుగా 333 గజాల తూర్పు ఫేసింగ్ స్థలము అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 7386140699, 9441463315.

కాకినాడ, సర్పవరం పోస్టల్‌కాలనీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి గుడివద్ద N/F 1600 to 1800 చ॥గ॥లలో గల స్థలములు అమ్మకం. 94901 24178, 99519 99060.

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్లే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40అ॥ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

స్థలం అమ్మకం
రాజమండ్రి, రాజా థియేటర్ దగర, కోరుకొండ రోడ్‌కి 2వ సైట్ 4500 చ॥గ॥లు (కొలతలు పొడవు 210 x 205 వెడల్పు) అమ్మకం. టైల్స్ గొడౌన్, సిమెంట్ గొడౌన్, ఐరన్ గొడౌన్ మరియు నర్సరీలు, చర్చికి అనుకూలమైనది మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును.
93478 49499 83283 12834

240 sq.yds North facing Layout plot for sale beside GSL Medical college, Rajahmundry contact: 8106986340

Adarsh Nagar, Rjy East Railway station road 30x60-200 sqy N/W corner, East & West facing DTCP bits for Sale. ✆ 91772 76989

రాజమండ్రి A.V.A.రోడ్డులో 484 చ॥గ॥ల స్థలం. సౌత్ వెస్ట్ కార్నర్ బిట్ విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. Contact Cell: 94925 84111

472 చ॥అ॥ (237&235) మొత్తంగా లేదా విడివిడిగా ఉత్తర ముఖం, చైతన్యనగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ రోడ్డు, Bommuru D-Martకి అతి దగ్గరలో హుకుంపేట వద్ద అమ్మకం. ఫోన్: 8121663084

రాజమండ్రి టౌన్ మరియు రాజమండ్రి చుట్టుపక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్ Cont: ✆ 94407 68182

రాజమండ్రి సిటీలో RUDA Approval Open Plots చ॥గ॥ 14,999/- & దివాన్‌చెరువు దగ్గర 5,50,000/-కే 100 చ॥గ॥ అమ్మకం. ✆ 9121815875

రాజమండ్రి - కోలమూరులో పిన్నంరెడ్డి రాజాబాబుగారి లేఔట్‌లో ఒక్కొక్కటి 200 చ॥గ॥ W.F. 5 & S/F 2 ప్లాట్స్ ఏకమొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 98496 48025.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy బొమ్మూరులో రుడా అప్రూవ్ వెంచర్లో 150 చ.గ. స్థలం 18 లక్షలకే మరియు 2 B/R హౌస్ 39 లక్షలకే. 90% బ్యాంక్ లోన్, బాలు, 7981326663

దివాన్‌చెరువు పంచాయతీలో, పాలచర్ల రెవెన్యూ గ్రామంలో సాకేత్‌నగర్-2 వెంచర్‌లో 220 చ॥గ॥ 2 స్థలములు ప్రక్కప్రక్కనే ఉన్న W/F స్థలాలు అమ్మకం. ✆ 9951155666

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/-లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

బొమ్మూరులో 300 గజాలు E/F, W/F 150 గజాలు, రాజవోలులో 200 గజాలు E/F, గజం 7500/-కు మాట్లాడుకోవచ్చు. Contact Cell: 95154 11588.

RJY, గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్ లేఅవుట్ నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకం. బ్యాంక్ లోన్ కలదు. Cell: 95150 53171

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకు, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 98485 82586.

GENERAL

South facing 220 sq.yards (36ft x55ft) Plot in Seshadri Layout, Bommuru. Mob: 7013983818

రాజానగరం దగ్గర గండేపల్లిలో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు 3 1/2, 4 సెంట్లు స్థలాలు కలవు. E/W ఫేసింగ్‌తో, కరెంట్ & వాటర్ కలదు. ✆ 79896 43048.

రాజమండ్రి, కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

రాజమండ్రి 1సెంటు 2ల॥ ప్లాటు సైజు 4 సెంట్లు+6+8+12, నియర్ కోరుకొండ 4 లైన్ రోడ్‌కి దగ్గరలో రుడా + DTCP ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 76748 33422

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కును చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

గోకవరం మెయిన్‌రోడ్ Opp. బ్రహ్మంగారి గుడి, బజాజ్ షోరూం ప్రక్కన 770 చ॥గ॥ E/F లో గల స్థలం అమ్మకం. (E.G. Dist.) ✆ 9490708530.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

కొవ్వూరులో హైవే (NH-6)ని ఆనుకొని రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిట్ 222 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. Contact Cell: 99591 55040.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు 115 గజాలు వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్‌లు, స్థలాలు అమ్మబడును. సెల్: 8309187875, 9381171019

రాజమండ్రి నుండి గోకవరం, హైవే ఫేసింగ్, గోకవరం ఎంట్రన్స్ E/F, 175 చ॥గ॥ గల 3000 చ॥గ॥ స్థలం వ్యాపార సంస్థలకు అనువైనవి అమ్మకం. 9490023545

LEASE/ RENT

GENERAL

మండపేటలో థియేటర్/ ఫంక్షన్ హాల్/ షాపింగ్ మాల్ లేదా ఇతర వాణిజ్య అవసరాల కోసం థియేటర్ షెడ్ లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: 9347710005

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్లకు నమస్కారం.. VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరముల కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

Independent Portion E/F 3BHK 2000 sft cupboards carparking for Office/ Guest/ Residence Rent 25K & E/F 2BHK, 1stfloor, 1000sft Bachelors/ family Rent 10K@H.No:70-2-162/2, Nr boatclub, Kkd 6281722458

రాజమండ్రి కలెక్టరేట్ దగ్గర బొమ్మూరు మురళీకొండ వాటర్ ట్యాంక్ వీధిలో 2BHK ఇండివిడ్యువల్ W/F బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు ✆ 85008 09566.

తుని ఆంధ్రరత్నా రోడ్ పిఠాపురం డాక్టర్ గారి హాస్పిటల్ ఎదురుగా షాపులకు, ఆఫీసులకు, బ్యాంకులకు అనువైన 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 3000 Sft. పార్కింగ్ కలది అద్దెకు ఇవ్వబడును. ✆ 98486 78831

కాకినాడ, IDEAL కాలేజ్ దగ్గర రాజేశ్వరినగర్‌లో 4 ఫ్లోర్లు (2BHK, ఫ్లోర్‌కి ఒకటి) గల E/F బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు లేదా అమ్మకం. ✆ 8106706066

రాజమండ్రి JN రోడ్, స్మార్ట్ బజార్ ప్రక్కవీధి 2BHK 1250sft GF/N/E కార్నర్ పక్కావాస్తు, పెద్దగదులు, హాల్, CCకెమెరా, మార్బుల్ ఫ్లోర్ కార్‌పార్కింగ్ 99124 03457

COMMERCIAL

4BHK Flat with 2 Car parking, Near GAIL Office in Rajahmundry. Suitable for Corporate Office/ Guest House. Contact Cell: 9347146720

TO-LET
కాకినాడ జిల్లా, కృష్ణవరం టోల్గేట్ హైవేకి చేర్చి, జగ్గంపేటకు 7 KM, 3 ఎకరాలలో 4000 చ॥అ॥ గోడౌన్, 75 HP పవర్, పార్కింగ్ ప్లేస్ తో అద్దెకు కలదు.
✆ 9989041637

కాకినాడ, అచ్చంపేట జంక్షన్, కొత్తూరు వెళ్లే రోడ్‌లో E/F 18 రూమ్స్‌తో హాస్పిటల్స్/హోటల్స్ నిమిత్తం నిర్మించిన (G+3 బిల్డింగ్) అద్దె కొరకు సంప్ర: 99485 66535.

నిడదవోలు-యర్నగూడెం రోడ్‌లో మోర్ సూపర్ మార్కెట్ పైన 3400 Sft. 1st ఫ్లోర్ బిల్డింగ్ ఇన్సూరెన్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. ✆ 9849408012

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-99595 38568, 96664 30366.

RJY తిలక్‌రోడ్, ఆర్యాపురం బ్యాంక్ రోడ్‌లో BSNL టవర్ ఎదురు 2nd ఫ్లోర్ 2500Sft సాఫ్ట్‌వేర్ ఆఫీసులకు అద్దెకు. ✆ 7680883393, 9866333393.

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300 Sft. ఈచ్‌ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 94411 17819.

JOBS

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Cell: 63024 84206.

RJY, Danavaipeta - Feminine Skin Hair Beauty Studio, Requires Experienced Female Beautician. Good Salary. ✆ 99123 44594.

Diploma Civil Engineer 2 years exp. in CAD, Site Supervision, Akruthi, Kkd. Contact Cell: 98483 79018.

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్రదించండి Cell: 98661 43740.

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 80991 91919.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్స్ & ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పని చేయుటకు బాయ్స్,సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ESI + PF కూడా కలదు. 94947 11544, 97017 30347.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), ANM, GNM, జైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవ మహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/-. 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am -7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 8125609569.

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యానీ, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

FMCG షాపింగ్ ద్వారా Work from Home చేసి ఆదాయం సంపాదించే అవకాశం (M/F). పెట్టుబడి లేదు. లక్ష్మీ: 8886213940, 9494604315.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పని చేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ✆ 99490 21122, 96764 91122.

సెక్యూరిటీ సూపర్‌వైజర్/ ఇన్స్పెక్టర్
కాకినాడలో పని చేయుటకు కనీసం 4-5 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను.
మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత.
శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్. IDA, కాకినాడ. సెల్: 80085 77055

RJYలో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు వంటమనిషి, ఆయా, స్వీపర్, లేడీ వార్డెన్ కావలెను. Age: 35 సం॥లోపు. Contact: 94937 15552.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు. వసతి సౌకర్యం కలదు.✆ 80080 61818.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జెస్, కో-ఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Contact: 81798 05919.

VIPs హైదరాబాద్ ఇంట్లో వంట పనికి పురుషులు / స్త్రీలు కావలెను. వసతి, భోజనం, మంచి జీతం. Contact Cell: 79954 66159.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో జాబ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 20K to 30K. ✆ 83328 80781.

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Q: ఇంటర్ MLT/ B.Sc.(MLT) & రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. Contact Cell: 98852 11122, 90008 22229.

ఇంట్లోనే ఉండి ఇంటి పనులు చేయుట కోసం మహిళ కావలెను. నెలకు జీతం: 20,000/- హైదరాబాద్. సంప్రదించండి: 99895 87457.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

మన జిల్లాలో మండలానికి ఒకరు చొప్పున అమృతాంజన్, జండుబామ్, శాస్త్రిబామ్, విక్స్, వేజలైన్, ఇనో, సైబాల్, ఆల్‌అవుట్ మొ॥నవి సేల్ చేయుటకు ✆ 9246691910.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

MARKETING/ SALES

25 వేలు జీతం + ఇన్సెంటివ్- మకాడమియా వెంచర్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ మేనేజర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ M/F కావలెను. 8341118365.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా - గంగాసాగర్ కేరళ + శబరి ఛార్‌ధామ్, నేపాల్ + ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్ ✆ 93983 36779

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

EENADU for Advertisement Contact: **8008597607**

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-85** పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధ్వజస్తంభానికి రంగులు అద్దుతూ..

కల్యాణోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

అంతర్వేది, న్యూస్‌టుడే: నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 25 రథసప్తమి నాడు ప్రారంభమయ్యే ఉత్సవాలు ఫిబ్రవరి 2 వరకు జరగనున్నాయి. 28 రాత్రి 1.56 గంటలకు దివ్య కల్యాణం, 29న రథోత్సవం, ఫిబ్రవరి 1న చక్రతీర్థ సముద్ర స్నానం జరుగుతుంది. సుమారు ఐదు లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వెళ్లే క్యూలైన్ల ఏర్పాటు, వివిధ రకాల దేవతామూర్తుల సెట్టింగులకు విద్యుత్తు అలంకరణలు చేస్తున్నారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దుతున్నారు. గత ఉత్సవాల మాదిరిగా ఇబ్బందులు పునరావృతం కాకుండా కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చే అవకాశం ఉండడంతో, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశామని చెప్పారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూ, వరుల సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అన్నవరం ఆలయంలోని పలు విభాగాల్లో ఈవో తనిఖీ

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో ఈవో వి.త్రినాథరావు ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. నిత్యాన్నదానంలో భక్తులతో కలిసి భోజనం చేసిన ఆయన రుచి, నాణ్యతపై భక్తుల అభిప్రాయం సేకరించారు. సత్యదేవుని గోదాము నూతన ప్రసాదం నాణ్యతపై కూడా భక్తులను అడిగి తెలుసుకున్నారు. కొబ్బరికాయల పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సత్యదేవుని ఆలయం ప్రాంగణంలో పరిశుభ్రతను పరిశీలించారు. సంక్రాంతి సందర్భంగా భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున దర్శనం, వ్రతాల వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. దర్శన టికెట్లు స్కానింగ్‌ను పరిశీలించి స్కానింగ్ అయిన తర్వాతే ఆలయంలోకి అనుమతించాలన్నారు. రూ. 200 అంతరాలయం దర్శనం చేసుకునే భక్తులకు ఉచిత ప్రసాదం ప్యాకెట్లు సక్రమంగా అందించాలని ఆదేశించారు.

సంక్రాంతి సంబరాల్లో 'బిగ్‌బాస్' విజేత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ట్రస్టు సహకారంతో రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల్లో జరుగుతున్న సంక్రాంతి సంబరాలకు 'బిగ్‌బాస్' విజేతగా నిలిచిన కల్యాణ్ పడాలను ఆ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, మంత్రి సతీమణి వాసంశెట్టి సుగీత తదితరులు ఘనంగా సత్కరించారు. శనివారం డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కల్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాల్యం మంతా మోడరన్ విద్యాసంస్థల్లోనే కొనసాగిందని, తన విజయంలో విద్యాసంస్థల క్రియాశీలక పాత్ర పోషించిందని ధన్యవాదాలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. బిగ్‌బాస్ విజేతను విద్యా సంస్థల నిర్వాహకులు సన్మానించారు.

బిగ్‌బాస్ 9వ సీజన్ విన్నర్ కల్యాణ్ పడాలను సత్కరిస్తున్న నాయకులు వాసంశెట్టి సత్యం, జి.వి.రావు తదితరులు

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ ప్రతినిధులతో ఎంపీ హరీష్ మాథుర్

స్టార్టప్‌లకు కేంద్రంగా భారత్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలని ధ్యేయంతోనే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ కార్యక్రమం ప్రారంభించిందని ఎంపీ హరీష్ మాథుర్ అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన 'ప్రపంచ స్టార్టప్ రాజధాని భారత్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత్‌లో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధికి అవకాశాలు, సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ముందుచూపుతో గతంలోనే హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్పు చేశారన్నారు. ఇదే తరహాలో విశాఖ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని అన్నారు.

గదులు గగనం!

సంక్రాంతి నేపథ్యంలో కోనసీమలో గిరాకీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్రాంతికి కోనసీమలో జరిగే సంబరాలు, కోడి పందేలు చూసేందుకు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివస్తారు. పండగ మూడు రోజులు వీరికి బస చేయడానికి గదులకు డిమాండు ఉంది. జిల్లాలో సుమారు 500 వరకు లాడ్జీలు, హోటళ్లు ఉన్నాయి. వీటిలో 90 శాతం గదులు ఇప్పటికే బుక్ అయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కోనసీమ పర్యాటక ప్రాంతాల్లోని రిసార్టుల్లో మూడు రోజులకు ఒక్కో గదికి రూ.75వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లిస్తున్నారు. సాధారణ హోటళ్లలో మూడు రోజులకు గదికి రూ.20వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లిస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.2వేల నుంచి రూ.3వేల మాత్రమే ఉంటుంది. పండగ నేపథ్యంలో అమలాపురం, రావులపాలెం, తాటిపాక, తాళ్లరేవు, యానాం తదితర చోట్ల సుమారు 120 నుంచి 150 వరకు హోటళ్లు ఉన్నాయి. వీటిలో గదుల లభ్యత తక్కువగా ఉండటంతో కొందరు కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో దిగి అక్కడి నుంచి కోనసీమ వచ్చేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని మండువాలోగలి ఇళ్లను హోమ్ స్టే విధానంలో పర్యాటకులకు అద్దెకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభ దశలో ఉంది. ఇవి అందుబాటులోకి వస్తే ఇలాంటి సమయంలో ఎంతో ఉపయోగపడనున్నాయి.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

ప్రభల ఉత్సవాన్ని యునెస్కో జాబితాలో చేర్చాలని ప్రతిపాదన

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఏకాదశ రుద్రులు కొలువైన జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని యునెస్కోలోని ఇంటాంజబుల్ కల్చర్ హెరిటేజ్ (ఐ.సి.హెచ్) జాబితాలో చేర్చాలని కోరుతున్న అభ్యర్థనపై చర్యలు ప్రారంభమైనట్లు అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంలోని శివకేశవ యూత్ సభ్యులు శనివారం వెల్లడించారు. ఈ మేరకు వారు భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు అభ్యర్థన లేఖలను గతంలో పంపారు. ఈ లేఖను పరిశీలించిన భారత సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యునెస్కో విభాగం ఆ అభ్యర్థనకు అనుమతి ఇస్తూ యునెస్కో ఇంటాంజబుల్ కల్చర్ హెరిటేజ్ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవటంలో భాగంగా నోడల్ ఏజెన్సీ న్యూఢిల్లీలోని సంగీత్ నాటక్ అకాడమీకి పంపారు. ఇందుకు సంబంధించిన లేఖను యూత్ సభ్యులు విడుదల చేశారు. ప్రధాని మోదీ, గజేంద్రసింగ్ షెకావత్, భారత సాంస్కృతిక శాఖ అధికారులకు శివకేశవయూత్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

అమలాపురం అదిత్య పాఠశాలలో చిన్నారుల సందడి

అమలాపురం వాగ్దేవి పాఠశాలలో వేషధారణలు..

అంబాజీపేట కళాశాలలో యువతుల సందడి

పెద్ద పండగ.. ఆనందం నిండుగా

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు సందడిగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు అద్ది.. భోగిమంటలు వేసి సందడి చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, యువత కేరింతలతో ముందుగానే సంక్రాంతి శోభ సంతరించుకుంది. - న్యూస్‌టుడే, బృందం

మామిడికుదురు పాఠశాలలో ప్రభ వద్ద విద్యార్థులు →

అంతర్వేది ఆలయ దర్శిని

ధనుర్మాసం సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తెరుస్తారు. 4.30 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, అలంకారోత్సవం చేస్తారు.
● 10 గంటలకు సుదర్శన నరసింహ హోమం నిర్వహిస్తారు.
● మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు.
● 3 నుంచి రాత్రి 7.30 గంటల వరకు దర్శనాలు, అనంతర స్వామివారి పవళింపు సేవ చేసి ఆలయాన్ని మూసివేస్తారు.
● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్నప్రసాద పంపిణీ ఉంటుంది.
– న్యూస్‌టుడే, అంతర్వేది

బాలబాలాజీస్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

ఆలయంలో వేదాశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లిలో కొలువైన బాలబాలాజీస్వామిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత, కొవ్వూరు అదనపు జిల్లా జడ్జి అనురాధ, రాజోలు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ప్రమీలారాణి శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. వేదపండితులు ప్రధాన మండపంలో వారికి శేషవస్త్రాలు కప్పి వేదాశీర్వచనం చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనాలు చేసుకున్నారు.

కలెక్టర్ ఆదేశాలతో ఇసుక తవ్వకాల నిలిపివేత

ఈనాడు కథనానికి స్పందన

రాజోలు, మామిడికుదురు, న్యూస్‌టుడే: కొంతకాలంగా యథేచ్ఛగా నిర్వహిస్తున్న ఇసుక దందా ఎట్టకేలకు నిలిచిపోయింది. రాజోలు మండలం సోంపల్లి, రాజోలులో ఇసుక అక్రమ తవ్వకాలపై అధికారులు చర్యలు చేపట్టారు. 'ఆగని దందా.. మారని పంథా' శీర్షికన ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ స్పందించి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు. రెండు గ్రామాలకు చెందిన వీఆర్వోలు, మహిళా పోలీసులతో కూడిన 8 మందిని నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. వీరు రీచ్‌లో ఇసుక తవ్వకాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తారని ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా భరత్‌కుమార్

రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన ఖండవిల్లి భరత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. దివ్యాంగుల సామాజిక సేవా విభాగంలో ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు వివరించారు. చౌక ధరల దుకాణాలు, అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ వసతిగృహాలు, పెట్రోల్‌బంకుల్లో తూనికలు కొలతల్లో ఎలాంటి మోసాలు జరగకుండా కమిటీ తరఫున చర్యలు తీసుకుంటామని వివరించారు.

శ్రావ్యంగా గాత్ర సంగీత కచేరీ

తిరుపతికి చెందిన కళాకారుల గాత్ర కచేరీ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం మండలం ముంగండలో పంచాహ్నికదీక్షలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. తిరుపతికి చెందిన కొల్లూరు వందన, కొమాండూరి వెంకటకృష్ణ, కోటిపల్లి రమేష్ బృందంతో ఏర్పాటు చేసిన గాత్ర సంగీతసభ శ్రావ్యంగా సాగింది. స్థానిక శ్రీత్యాగరాజ ఆరాధన సమితి ఆధ్వర్యంలో చింతామణి గణపతి మందిరంలో నిర్వహిస్తున్న గాత్రసంగీత సభలు ఆదివారం రాత్రితో ముగుస్తాయి.

అధిక ఛార్జీలపై ప్రయాణికుల ఫిర్యాదు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ఛార్జీల పెంపుపై ఇద్దరు హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో ఆర్టీఏ అధికారులు స్పందించారు. అమలాపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు ఇద్దరు టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయత్నించగా.. రూ. 7వేలకు పైగా ధరలు ఉండటంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు జిల్లా ఆర్టీఏ అధికారులు సంబంధిత ప్రైవేట్ బస్ ఆపరేటర్లతో మాట్లాడి టికెట్లు తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో టికెట్ల ధరలు అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ఛార్జీలు వసూలు చేసిన 31 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి రూ.3.10 లక్షల అపరాధ రుసుం విధించామని వెల్లడించారు. అధిక ఛార్జీలపై 92816 07001 హెల్ప్‌లైన్ నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో అర్చకుడిపై కత్తితో దాడి

తాళ్లరేవు: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆలయ అర్చకుడిపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన తాళ్లరేవు మండలం జార్జిపేటలో చోటుచేసుకుంది. కోరంగి ఎస్సై సత్యనారాయణ వివరాల ప్రకారం.. జి.వేమవరం మండలం గుత్తెనదీవిలో సెంటర్‌కు చెందిన ఇందుకూరి సుబ్రహ్మణ్య సుందర రామయ్యకు తాళ్లరేవు మండలం జార్జిపేట సీతారామచంద్రమూర్తిస్వామి ఆలయ అర్చకుడితో పాత కక్షలు ఉన్నాయి. శనివారం ఉదయం ఆలయ సమీపంలో అర్చకుడిపై కత్తితో దాడి చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న కొందరు అడ్డుకున్నారు. ఆలయంలో ఉన్న కొండమూరి గణేశ్ కూడా గాయపడ్డాడు. బాధితులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అర్చకుడిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అరుదైన చేప.. పులిమచ్చల గొరక

అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో పులిమచ్చల గొరక చేప శనివారం వలలో చిక్కింది. అరుదుగా లభించే ఈ చేప మత్స్యకారుల వలలో చిక్కింది. తెల్లగా ఉన్న గొరకలను వైట్ స్నేపర్ అంటారు. 200 గ్రాముల దాటిన చేపలు కిలో రూ.180 నుంచి రూ.200 వరకు విక్రయిస్తారు. మచ్చలు గొరకను గోల్డ్ స్నేపర్ అంటారు. వీటిని కిలో రూ. 400 వరకు అమ్ముతారు. అరుదుగా దొరకడం, రుచికరమైన చేప కావడంతో గంసుట్లలను, వ్యాపారులు విక్రయించడం కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. - న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ సెంటర్, వీఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 28-01-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 28-01-2026, మధ్యాహ్నం 3 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: సంసాని లక్ష్మి రమణ రావు, తండ్రి : సూర్యనారాయణ, డోర్ నెం.1-4-33/3, ప్లాట్ నెం.8, సవరం మాలపల్లి ఏరియా, దుడ్డువారి అగ్రహారం, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా - 533201. బ్రాంచ్ ఆఫీస్: అమలాపురం. డిమాండ్ నోటీసు తేది.11-02-2022, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.11.02.2022 నాటికి బకాయి రూ.21,40,878.38 పై + తేది.12-02-2022 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). భౌతిక స్వాధీనతా తేది : 08-02-2024.

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ సంసాని లక్ష్మి రమణరావు గారి పేరున గల ఆస్తి: ఆంధ్రప్రదేశ్, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, దుడ్డివారి అగ్రహారం, సవరం మాలపల్లి ఏరియా, ఆర్.ఎస్.నెం.180/1 వద్ద ప్లాట్ నెం.8, డి.నెం.1-4-33/3 లోని ఎ.3.16 సెంట్ల మొత్తంలో, ఎ.1.00 సెంట్లు, దీనిలో 221 చ॥గ॥ల విస్తీర్ణంలో భవనంతో కూడిన భూమి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : అరిపాక సుశీల గారికి చెందిన స్థలం, ఉత్తరం : రోడ్డు, పడమర : పొలిశెట్టి సత్యనారాయణ మూర్తి గారికి చెందిన స్థలం, దక్షిణం: పొలిశెట్టి సత్యనారాయణ మూర్తి గారికి చెందిన స్థలం.	రూ. 41.50 లక్షలు	రూ. 4.15 లక్షలు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.28.01.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది : 09-01-2026, ప్రదేశం : విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వీఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, పేరూరు : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ ఆకుల తాతారావు, తండ్రి : వెంకన్న, శ్రీ ఆకుల గోపాల కృష్ణ, తండ్రి : ఆకుల తాతారావు, డి.నెం.1-68, గుడాల గ్రామం, అల్లవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533218. హామీదారు: శ్రీమతి ఆకుల సత్యలక్ష్మి, భర్త : ఎ. గోపాలకృష్ణ, డి.నెం.1-68, గుడాల గ్రామం, అల్లవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533218. డిమాండ్ నోటీసు తేది.06-01-2025, బకాయి మొత్తం: తేది.06-01-2025 నాటికి రూ.21,69,115.94/- మరియు తేది.07.01.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 20-03-2025

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 28-01-2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఇ -వేలం తేది మరియు సమయం : 28-01-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
ఆంధ్రప్రదేశ్, డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, గుడాల గ్రామ పంచాయితీ మరియు రెవెన్యూ గ్రామం, ఆర్.ఎస్.నెం.206/3 వద్ద ఎ.0.20 సెంట్లు మొత్తం స్థలంలో 193.60 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు అందు అసెస్మెంట్ నెం.71, డి.నెం.1-71తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి శ్రీ ఆకుల తాతారావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ఆకుల వెంకట సూర్యనారాయణ గారి స్థలం, ఉత్తరం : రోడ్డు, పడమర: ఆకుల వెంకట సూర్యనారాయణ గారికి చెందిన స్థలం, దక్షిణం : బొలిశెట్టి ముత్యాలు గారికి చెందిన స్థలం.	రూ. 23.30 లక్షలు	రూ. 2.33 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.28.01.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది : 09-01-2026 ప్రదేశం : విశాఖపట్నం | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి పంజాబ్ నేషనల్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ గుర్రాల కృష్ణ ప్రసాద్, తండ్రి : లోహిదాస్, డి.నెం.3-109, గౌరగనమూడి గ్రామం, పెనుమల్లె గ్రామ పంచాయితీ, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. డిమాండ్ నోటీసు తేది: 19-04-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.19-04-2024 నాటికి రూ.46,72,183/- + తేది.20.04.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-01-2026 నాటికి రూ.54,26,875/- + తేది.07.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
శ్రీ గుర్రాల కృష్ణ ప్రసాద్, తండ్రి : లోహిదాస్ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3065/2022, తేది.23.06.2022, ముమ్మిడివరం ఎస్ఆర్ఓ ప్రకారం): ఆంధ్రప్రదేశ్, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, పెనుమల్లె గ్రామ పంచాయితీ, గౌనగనమూడి గ్రామం, సమీప డి.నెం.3-109 వద్ద ఆర్.ఎస్.నెం.91/10 లోని 726 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 363 చ॥గ॥లు (పడమర వైపు) విస్తీర్ణంలో క్రింది మరియు మొదటి అంతస్తు (అసంపూరిత) లతో గల ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3065/2022, తేది.23.06.2022 ప్రకారం శ్రీ గుర్రాల కృష్ణ ప్రసాద్, తండ్రి : లోహిదాస్ గారి పేరున కలదు. డాక్యుమెంట్స్ ప్రకారం హద్దులు: తూర్పు : అమ్మకందారు మురుకూరి కామేశ్వర పల్లంరాజు గారి స్థలం, దక్షిణం : సయ్యద్ జీరొద్దీన్ సాహెబ్ గారి స్థలం, పడమర : సయ్యద్ జీరొద్దీన్ సాహెబ్ గారి స్థలం, ఉత్తరం : మెయిన్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.38,90,000/- | ధరావత్తు : రూ.3,89,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిష్టేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐటీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టబద్ధమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : కోలా పుల్లయ్య, డి.నెం.4-37, పెనుగొండ నగర్, వేమగిరి, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533125. డిమాండ్ నోటీసు తేది: 27-06-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.26.06.2024 నాటికి రూ.59,52,187/- + తేది.27.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-01-2026 నాటికి రూ.64,97,271/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం. 11-24-1/ఎ, ఎల్‌పి నెం.4/86, ప్లాట్ నెం.47 వద్ద పాత ఆర్.ఎస్.నెం.161/1ఎ మరియు ఆర్.ఎస్.నెం.217/1 లోని 1398 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 740 చ॥గ॥లు(తూర్పు వైపు) విస్తీర్ణం గల ఓపెన్ నివాస ప్లాట్ యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018, తేది.04.10.2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు : 126'.0" - ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : 126'-0" - కృష్ణవేణి, భర్త: జోనం వెంకట రావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 53'.0"- 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 53'.0" - పుంత రోడ్డు.
పైన తెలిపిన హద్దులలోని 740 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ సూపర్ నిర్మాణాలు, ఉమ్మడి దారులు, నీటి మార్గాలు మరియు ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.1,11,00,000/- | ధరావత్తు : రూ.11,10,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిష్టేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐటీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టబద్ధమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:08-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.3-31, మంగళి విష్ణు వీధి, సుబ్బారాయుడు గుడి దగ్గర, మహేంద్రవాడ, అనపర్తి గ్రామం & మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533342. వేరొక చిరునామా: శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.2-9 (పాత), 2-10 (క్రొత్త), ప్లాట్ నెం.ఎస్-2, శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, గాంధీ నగర్, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా - 533342. డిమాండ్ నోటీసు తేది: 23-05-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.23.05.2025 నాటికి రూ.42,73,346/- + తేది.24.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.16-12-2025 నాటికి రూ.45,85,329/- + తేది.17.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ఆస్తి వివరములు: తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామం మరియు పంచాయితీ, బ్లాక్-2, సర్వే నెం.267/1 లోని 214.98 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 26.87 చ॥గ॥లు లేదా 22.47 చ॥మీ॥లు (1/8 వంతు వాటా) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో నిర్మించిన శ్రీ సాయి రెసిడెన్సీస్ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 705.05 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు గల 1634 చ॥అ॥లలో 1/8 వంతు వాటా అనగా 204.25 చ॥అ॥ల పార్కింగ్ స్లాట్ తో గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-2 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.2653/2017, తేది.04.10.2017, అనపర్తి జెఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ మేడపాటి రామారెడ్డి గారి పేరున రిజిష్టరు కాబడినది. స్థలమునకు హద్దులు : తూర్పు : మండా సత్యపతి మరియు ఇతరులకు చెందిన స్థలం - 59.06 అ॥లు, దక్షిణం : రోడ్డు - 32.09 అ॥లు, పడమర : సొసైటీ బెల్లం బడి గోడ - 32.09 అ॥లు, ఉత్తరం : ఈ ఆస్తికి మరియు సొసైటీ బెల్లం బడికి మధ్య గల ఉమ్మడి దారి - 32.09 అ॥లు., అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. ఫ్లాట్ ఎస్-2కు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, ఉమ్మడి మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.20,00,000/- | ధరావత్తు : రూ.2,00,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిష్టేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐటీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టబద్ధమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ అర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-12-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-01-2026 నాటికి రూ.13,22,92,014.97/- + తేది.03.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందినది), ఉత్తరం : నారగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, వారిది రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥ల విస్తీర్ణంలోని అన్ని ఉమ్మడి దారులు మరియు ఈజిమెంటరీ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు.
పైన తెలిపిన హద్దులలోని 242 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఉమ్మడి దారులు మరియు ఈజిమెంటరీ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/- | ధరావత్తు : రూ.37,60,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిష్టేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐటీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టబద్ధమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ప్రతిభాదేవికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో

వెంకన్న సన్నిధిలో రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి తన కుటుంబ సభ్యులతో శనివారం కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించారు. అనంతరం ఈవో చక్రధర రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా చర్యలు

కొత్తపేట: కొత్తపేట ప్రభల తీరానికి వచ్చే భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. శనివారం డీఎస్పీ సుంకర మురళీ మోహన్‌తో కలిసి కొత్తపేట ఉన్నత పాఠశాల, కళాశాల మైదానాల్ని పరిశీలించారు. బోడిపాలెం వంతెన వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్సై సురేంద్ర పాల్గొన్నారు.

పాఠశాల మైదానాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, డీఎస్పీ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

డ్రెయిన్‌లో పూడికతీత

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం దేవరపల్లి డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో మురుగు ఎక్కడిక్కడ నిలిచిపోతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందితో పూడిక తీయించి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాడులో రైసుమిల్లు వద్ద ప్రధాన రహదారి చెంతన వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి వీరమాత దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు.

వెలిగిన వీధి దీపాలు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు తెలిపిన సమస్యను గ్రామ కార్యదర్శి శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా సిబ్బందితో మరమ్మతులు చేయించి, వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

మామిడికుదురు దీప్తి పాఠశాలలో విద్యార్థినుల రంగవల్లికలు

మొగలికుదురు శ్రీచైతన్య పాఠశాలలో..

అంబాజీపేట కళాశాలలో భోగిమంట వద్ద యువతుల నృత్యం

ముందే వచ్చింది పండగ

మామిడికుదురు, అంబాజీపేట, పి.గన్నవరం, ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని శనివారం వివిధ మండలాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు సందడి చేశారు. భోగి మంటలు, కోలాట నృత్యాలు, రంగవల్లులు, ప్రభల ప్రదర్శనలతో అలరించారు. బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. విద్యార్థినులు నృత్య అభినయాలతో ఆకట్టుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలతో సంబరాలు జరుపుకొన్నారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ పీఎస్‌రాజు అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు తదితరులు హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగిమంటలు, భోగి పండ్లు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పి.గన్నవరంలో ప్రభను ఊరేగిస్తున్న విద్యార్థులు

ఆలమూరు కొత్తూరు పాఠశాలలో సంప్రదాయ వేషధారణలో..

రావులపాలెం కిడ్స్‌టైమ్ పాఠశాలలో..

కోనసీమ ఆధ్యాత్మిక సంస్కృతిపై సీఎంతో చర్చ

మామిడికుదురు, న్యూస్‌టుడే: దేవాలయ సామాజిక మాధ్యమం ద్వారా కోనసీమ ఆధ్యాత్మిక సంస్కృతి, చరిత్ర గురించి సీఎం చంద్రబాబుకు విన్నవించే అవకాశాన్ని కొంతమంది యువకులు దక్కించుకున్నారు. అప్పనపల్లి బాలబాలాజీ స్వామి దేవస్థానంలో నిత్యం సేవలందిస్తున్న కొత్తపేట మండలం వాడపాలేనికి చెందిన ప్రదీప్ సత్యశంకర్, ఆతని మిత్రులకు శుక్రవారం రాయవరం వచ్చిన సీఎం చంద్రబాబుతో మాట్లాడే అవకాశం వచ్చింది. కోనసీమలో పరిఢవిల్లుతున్న ఆధ్యాత్మికతతో తొలిసారిగా అన్నదానం ప్రారంభించిన అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయ చరిత్రను చెప్పామన్నారు. 400 ఏళ్ల చరిత కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థ వైభవం, కోనసీమలో పచ్చదనం పరచుకున్న వివిధ ప్రాంతాల పర్యాటక ప్రాధాన్యాన్ని వివరించామన్నారు. ప్రతి ఆలయం వద్ద దేవాలయ సామాజిక మాధ్యమం ద్వారా ప్రచారం చేసేలా చూడాలని కోరామన్నారు. కోనసీమలోని పచ్చదనమంటే తనకు ఎంతో ఇష్టమని, తప్పనిసరిగా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు సీఎం చెప్పారన్నారు.

సీఎం చంద్రబాబుకు కోనసీమ చరిత్ర, ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తున్న ప్రదీప్‌సత్యశంకర్ తదితరులు

లంకాలమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. కొమరాజులంకలో లంకాలమ్మ తల్లి ఉత్సవాలు మొదలయ్యాయి. అమ్మవారి గరగలను గ్రామంలో ఊరేగించారు. మహిళలు అమ్మవారి పాదాలకు నీళ్లను పోసి దర్శించుకున్నారు.

కొమరాజులంకలో గరగలతో అమ్మవారు ఊరేగింపు

మందేశ్వరునికి జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

కొత్తపేట, న్యూస్‌టుడే: మండపల్లిలో శ్రీమందేశ్వరస్వామికి కోనసీమ జిల్లా జడ్జి గంధం సునీత శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తైలాభిషేకాలు చేశారు. ఈ అభిషేకాల ద్వారా రూ.1,68,870, అన్న ప్రసాదం ద్వారా రూ.80,501, పరోక్ష పూజల ద్వారా రూ.1,70,300 మొత్తం రూ.3,69,671 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

మహిళకు ఆర్థికసాయం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని మెట్లకాలనీలో ఉంటున్న కుకునూరి పద్మావతి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకుని దేవతిలకుల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకి లక్ష్మి పిలుపు మేరకు ఆ సామాజికవర్గానికి చెందిన మహిళలు రూ.40 వేలు నగదును సమీకరించి పంపారు. ఈ మొత్తాన్ని పద్మావతికి శనివారం సాయిలక్ష్మి, దేవతిలకుల కార్పొరేషన్ మాజీ ఛైర్‌పర్సన్ సంకీస భవానిప్రియ, రాష్ట్ర సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు దేవగానుగుల వరలక్ష్మి అందజేశారు. పేదరికంలో ఉన్న మహిళకు ఆర్థికసాయం చేయటంపై వారిని స్థానికులు అభినందించారు.

చూడముచ్చటగా సంక్రాంతి లోగిళ్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: తెలుగు వారికి పెద్దపండగ సంక్రాంతి. భోగి, సంక్రాంతి, కనుమ ఇలా ముచ్చటగా మూడు రోజులపాటు జరుపుకొనే పండగకు ఆడపడుచులు, కొత్త అల్లుళ్లు, వియ్యపురాళ్ల సందడి ఉంటుంది. ఉద్యోగ, వ్యాపారాలతో దేశ, విదేశాల్లో ఉంటున్నవారు సైతం సొంతూళ్లకు వస్తారు. వారు రావటమే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన మిత్రులను సైతం పండగకు ఆహ్వానిస్తారు. భోగి మంటలు, కోడి పందేలు, ప్రభల ఉత్సవాలతో ముచ్చటగొలిపే సంక్రాంతి పండగకు స్వాగతం పలుకుతూ లోగిళ్లను చక్కగా ముస్తాబు చేస్తున్నారు. వాకిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దుతున్నారు. కొంతమంది రెండు నెలల ముందు నుంచే వివిధ రకాల పూలమొక్కలను పెంచారు. అవి పుష్పించి ఇప్పుడు కనువిందు చేస్తున్నాయి. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే మండువా లోగిళ్లను ముస్తాబు చేసుకున్నారు. పిండివంటల ఘుమఘుమలతో సంక్రాంతి లోగిళ్లు ముచ్చట గొలుపుతున్నాయి.

పి.గన్నవరంలో ఒక ఇంటి వద్ద రంగవల్లులు

కోడి పందేల బరులపై పోలీసుల గురి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహించకుండా పోలీసులు దృష్టి సారించారు. గతంలో కోడిపందేలు నిర్వహించిన బరులతోపాటు కొత్తగా బరులు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. కొత్తపేట సబ్‌డివిజన్‌లో ఇప్పటి వరకు 550 మందిని పోలీసులు బైండోవర్ చేశారు. కోడి కత్తులు తయారు చేయటం, వాటిని సరఫరా చేసేవారిపైనా పోలీసులు దృష్టి సారించారు. బరువుల గుండాటలు, జల్లాపటాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపైనా నిఘా పెట్టారు. నిబంధనలు పట్టించుకోకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. బరులు ఏర్పాటుచేసే స్థలాల యజమానులను కూడా గుర్తించి అవగాహన కల్పిస్తున్నారు. స్థలంలో కోడి పందేల బరులు ఏర్పాటు చేస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని, కేసులు నమోదు చేస్తామని వివరిస్తున్నారు.

పోతవరంలో బరి వద్ద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటుచేసిన పోలీసులు

కుటుంబ సభ్యుల మధ్య పండుగ జరుపుకోవాలి

ఏడాదిలో ముచ్చటగా మూడు రోజులపాటు సాగే సంక్రాంతి పండుగను చక్కగా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలి. కోడిపందేలు, గుండాటలు వంటి ప్రమాదకర జూద క్రీడల జోలికి వెళ్లకూడదు. కోడిపందేల బరులకు స్థలాలు ఇచ్చే భూ యజమానులకు కూడా నోటీసులు జారీ చేస్తున్నాం. వీటిని ఖాతరు చేయకపోతే వారిపైనా కేసులు నమోదుచేస్తాం. ప్రజలు దేవుళ్ల చిత్రాలను ఉంచి పూజించాలి. వాటిపై రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు రాస్తే చర్యలు తీసుకుంటాం.

– సుంకర మురళీమోహన్, డీఎస్పీ, కొత్తపేట సబ్‌డివిజన్

డ్రెయినేజీలో పైపు ఏర్పాటుకు చర్యలు

మలికిపురం, న్యూస్‌టుడే: విశ్వేశ్వరాయపురంలో రోడ్డు పక్కన డ్రెయినేజీ నుంచి లీకవుతున్న మురుగు నీరు లక్కవరం-మలికిపురం ర.భ. రోడ్డుపైకి చేరి తిష్ట వేస్తోంది. పెట్రోలు బంకు సమీపంలో రెండు, మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ప్రయాణికులు, స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి డి.సీతారాముడు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి డ్రెయినేజీలో దెబ్బతిన్న పైపును తొలగించి కొత్తది వేయడానికి చర్యలు చేపట్టారు.

పావంచాల వద్ద ఇసుక బస్తాలు సిద్ధం

అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోట ప్రభల ఉత్సవం రోజున గంగలకుర్రు, గంగలకుర్ర అగ్రహారం ప్రభలు దిగేందుకు అనువుగా పావంచాల వద్ద ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో బి.మమత తెలిపారు. 'ప్రమాదకరంగా పావంచాల గట్టు' శీర్షికతో ఈ నెల 8న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ప్రభలు తీసుకొచ్చే సమయంలో ప్రమాదం పొంచి ఉండటాన్ని గమనించిన అధికారులు అక్కడ వేసేందుకు ఇసుకబస్తాలు సిద్ధం చేశారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

నిరుపయోగంగా రక్షిత తాగునీటి పథకం

ఆత్రేయపురం మండలం వెలిచేరు సచివాలయం సమీపంలో కొత్తగా నిర్మించిన రక్షిత తాగునీటి పథకం నిరుపయోగంగా ఉంది. పైపులైన్, మోటార్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో వినియోగంలోకి రాలేదు. పశువుల ఆసుపత్రి వద్ద నిర్మించిన పథకం కూడా ప్రయోజనం లేకుండా ఉంది. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయించి పథకాలు వినియోగంలోకి వచ్చేలా చూస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

నదీ తీరం.. వ్యర్థాలతో దుర్భరం

మామిడికుదురు మండలం పాశర్లపూడిబాడవలోని వైనతేయ నదీ తీరంలో ఉన్న పడవ విహార కేంద్రానికి సమీపంలో పరిసరాలు దుర్భరంగా మారడంతో అక్కడికి వచ్చే వారు అసహనానికి గురవుతున్నారు. పలు వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి జి.వాసు దృష్టికి తీసుకువెళ్లగా అక్కడి పరిసరాలను వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

బహిరంగ ప్రకటన

మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మామిడికుదురు శాఖ, మామిడికుదురు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి ఆదేశానుసారం ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

శ్రీ జవ్వాది నాగదుర్గారావు, తండ్రి: సత్యనారాయణ, నివాసం: బి.దొడ్డవరం గ్రామం, మామిడికుదురు మండలం వారు ఒక ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం అనగా డోర్ నెం. 3-100 ఉన్నచోటు ఆర్.ఎస్.నెం. 156/2 పాశర్లపూడి గ్రామం, మామిడికుదురు మండలంను ప్రతిపాదిత అమ్మకందారులను శ్రీ గుత్తం నాగరాజు, తండ్రి: బాలరాజు, నివాసం: సోంపల్లి గ్రామం, రాజోలు మండలం నుంచి రిజిస్టర్ కాని అమ్మకం ఒప్పందం తేది: 09-01-2026 ప్రకారం కొనుగోలు చేయుటకు అంగీకరించారు.

సదరు ప్రతిపాదిత అమ్మకందారు సదరు ఆస్తిని రిజిస్టర్డ్ సేల్‌డీడ్ తేది:10-08-2022 పత్రం సం.1813/2022 ద్వారా కొనుగోలు చేశారు. గాని అసలు రిజిస్టర్ సేల్‌డీడ్ తేది:27-11-2025న సోంపల్లి నుండి రాజోలు వెళ్లే మార్గమధ్యలో పోయినది. ఈ విషయం రాజోలు పోలీస్ స్టేషన్‌లో FIR నమోదు చేయించడం జరిగినది. ఈ విషయంలో ఎస్‌హెచ్‌ఓ, రాజోలు పోలీసుస్టేషన్ వారిచే తేది: 08-12-2025 తో నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేటును శ్రీ గుత్తం నాగరాజు, తండ్రి: బాలరాజు పేరిట ఇవ్వగా, ప్రతిపాదిత అమ్మకందారుడు దానిని దాఖలు చేశారు. సదరు తప్పిపోయిన పత్రాల విషయంలో పేపరు ప్రకటనను తేదీ: 29-11-2025 నాటి ఈనాడు దినపత్రిక (తెలుగు) మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)లలో ఇది వరకే ప్రచురించడమైనది.

పై సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు శ్రీ జవ్వాది నాగదుర్గారావు గారు గృహరుణం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మామిడికుదురు శాఖకు దరఖాస్తు చేశారు మరియు ప్రతిపాదిత అమ్మకందారు సదరు రుణం పొందిన తర్వాత సదరు ఆస్తిని అమ్ముటకు సిద్ధంగా ఉన్నారు.

ఒకవేళ ఏ వ్యక్తికి గాని లేదా ఏ ఆర్థిక సంస్థకు లేదా బ్యాంక్‌లకు పైన వివరించిన సేల్ డీడ్‌ల జమ ద్వారా ఎలాంటి సమాన మార్టిగేజ్ యున్నచో లేదా పై సేల్ డీడ్‌లు జమ చేయుట ద్వారా ఏవిధమైన వ్యవహారాలు జరిగినచో, ఆస్తి వారు తమ అభ్యంతరాలను రుజువులు జతపర్చి దిగువ తెల్పిన న్యాయవాది చిరునామాకు సదరు నోటీసు చేరిన తేదీ నుంచి గల 15 రోజులలోగా సమర్పించవలెను. ఒకవేళ ఎలాంటి అభ్యంతరాలు చేరనిచో ఈ ఆస్తులు నిర్వివాద ఆస్తులుగా పరిగణించబడును మరియు రుణం పొందుటకు తదుపరి చర్యలు తీసుకోబడును.

రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పత్రం సం.1813/2022 క్రింద గల షెడ్యూల్ ఆస్తి ఎ షెడ్యూల్

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, పాశర్లపూడి గ్రామం, సబ్-రిజిస్ట్రార్, మామిడికుదురు, ఆర్.ఎస్.నెం. 156/2, ఎక. 0-07 సెంట్లు లేదా 338.8 చ॥గజాలు, విస్తీర్ణం ఎక.0-10 సెంట్లు నుంచి పూర్తి విస్తీర్ణం ఎక.16-40 సెంట్లు. హద్దులు: తూర్పు: ఆకుల వీరసాయిబాబానాయుడు భూమి; దక్షిణం: మండపాక సూర్యకాంతం భూమి; పడమర: మండపాక లక్ష్మి భూమి; ఉత్తరం: రాజ వీధి.

స్థలం: రాజోలు, తేది:07-01-2026.

తాళ్లప్రగడ శివరాం, న్యాయవాది, రాజోలు

సంక్రాంతి ప్రభల తయారీకి ముహూర్తం పూజలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: కనుమ రోజు నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థానికి సంబంధించి గంగలకుర్రు అగ్రహారం ప్రభ తయారీకి శనివారం గ్రామస్థులు యువకులు, గ్రామస్థులు ముహూర్తం పూజలు చేశారు. ఏకాదశ రుద్రుల్లో తొమ్మిదో రుద్రుడు ఉమాపార్వతీ వీరేశ్వరస్వామి వారి ప్రభను కౌశికనదీ తీరం దాటించి ప్రభల ఉత్సవానికి తీసుకురావటంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది.

ప్రభ తయారీకి పూజ చేస్తున్న కమిటీ సభ్యులు

నేడు రైతులతో కలెక్టర్ సమావేశం

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరుసుమండలో బ్లోఅవుట్ ప్రమాదం నేపథ్యంలో బాధిత ప్రజలు, రైతులతో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు లక్కవరంలోని దొడ్డాస్ ఫంక్షన్ హాలులో కలెక్టర్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. తనతోపాటు ఎంపీ గంటి హరీశ్‌మాథుర్, ఓఎన్జీసీ, డీప్ ఇండస్ట్రీస్ అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాల నుంచి రైతులు, బాధిత కుటుంబాలు హాజరుకావాలని, జరిగిన నష్టం గురించి అధికారుల దృష్టికి తేవాలని సూచించారు.

దళిత చైతన్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్

రాజోలు, న్యూస్‌టుడే: దళిత చైతన్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజోలుకు చెందిన బొడ్డపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. రాజోలులో శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనను నియమించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. దళిత జాతి జాగృతికి నిరంతరం కృషి చేయాలని నాయకులు కోరారు. వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల మురళీకృష్ణ, శ్యాంబాబు, చిలకపాటి శ్రీధర్, చింతా శ్రీనివాస్, లిఖితపూడి బుజ్జి, మందపాటి మధు, విప్పర్తి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్లో అవుట్ బాధితులకు న్యాయం చేయండి

మలికిపురం, న్యూస్‌టుడే: బ్లో అవుట్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా అనంతరం తహసీల్దారు టి.శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. మూడు గ్రామాల ప్రజలు, రైతులకు నష్టం జరిగిందన్నారు. బాధిత ప్రజలతో కలిసి గ్రామంలో ఆందోళన చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభల తీర్థం పనులకు విద్యుత్తు సరఫరా నిలుపుదల నేడు

అంబాజీపేట: జగ్గన్నతోట ప్రభల తీర్థం సందర్భంగా అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు నిమిత్తం ముక్కామల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని ఉన్న ఇరుసుమండ, ముక్కామల, వానపల్లి ఫీడర్ల పరిధిలో ఆదివారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. 11 ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇరుసుమండ, పుల్లేటికుర్రు, పసుపల్లి, వక్కలంక, ముక్కామల, కముజువారిలంక, చినలంక, శ్రీరాంపురం, మోడేకుర్రు, చిరుతపూడి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని గోపాలపురం ప్రధాన పంట కాలువలో శనివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కావడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. సుమారుగా 50 నుంచి 55 ఏళ్లు ఉండొచ్చని, ఎరుపురంగు చీర, ధరించి ఉందన్నారు. ప్రమాదవశాస్తు జారిపడి ఉండవచ్చునని మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

అయినవిల్లి, న్యూస్‌టుడే: కాపు సామాజికవర్గాన్ని అవమానపరిచే విధంగా వైకాపా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని కాపు జేఏసీ నాయకులు ఆరోపించారు. శనివారం అయినవిల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశారు. శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని అవమానించారని అన్నారు. సర్పంచి యోడిద దుర్గాప్రసాద్, పి.రాజేష్, త్రిమూర్తులు, అంబటి రాజు, కుప్పాల రాంబాబు, ఎస్. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

పోలీసులకు యూనిఫాం పంపిణీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని ఆత్రేయపురం స్టేషన్‌కు సంబంధించి 22 మంది పోలీసులకు శనివారం అంకంపాలేనికి చెందిన బాపనమ్మ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు కరుటూరి నరసింహారావు ఒక జత చొప్పున యూనిఫాం దుస్తులు అందజేశారు.

బ్లో అవుట్‌తో కొబ్బరి, వరి చేలకు నష్టం

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరుసుమండ బ్లో అవుట్‌తో డ్రిల్లింగ్ సైట్ సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామాల పరిధిలోని కొబ్బరి, వరి చేలకు నష్టం వాటిల్లింది. బ్లో అవుట్ మంటలకు కొబ్బరిచెట్లు మాడిపోగా వరి చేలు దెబ్బతిన్నాయి. వరి చేలల్లోని నీటిలో చమురు తెట్టు పైకి తేలుతోంది. బ్లో అవుట్ మంటలపైకి నీరు విరజిమ్ముతున్న ప్రక్రియ కారణంగా నాట్లు వేసిన చేలల్లోకి నీరు చేరుతోంది. పంట నష్టాలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ బృందాలను నియమించి అంచనాలను రూపొందిస్తున్నారు. సర్వేలో 80 నుంచి 100 వరకు మాత్రమే కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు చూపుతున్నారని, ఈ సంఖ్య ఎక్కువగా ఉంటుందని రైతులు అంటున్నారు. వేడి ప్రభావం కారణంగా భవిష్యత్తులో చాలాచెట్ల కొబ్బరి ఆకులు, పొత్తులు దెబ్బతిని, పుచ్చులు రాలిపోయే ప్రమాదం ఉందంటున్నారు. దెబ్బతిన్న వరి చేలను మండల వ్యవసాయాధికారిణి సీహెచ్ రమ్యప్రియాంక వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కొబ్బరి చెట్ల నష్టానికి సంబంధించి రైతుల నుంచి ఇంకా దరఖాస్తులు అందుతున్నాయని ఉద్యాన శాఖ అధికారి శైలజ చెప్పారు.

దెబ్బతిన్న కొబ్బరి చెట్లు, వరి చేలలో తేలుతున్న చమురు తెట్టు

TENDER NOTICE

Sterling Resorts | Hotels | Retreats

STERLING PALAVELLI GODAVARI

Invites sealed quotations for the SUPPLY & DELIVERY OF ITEMS on an Annual Rate Contract basis from 1st April 2026 to 31st March 2027

PERISHABLES & PROVISIONS

- Vegetables
- Fruits
- English Vegetables
- Milk & Dairy Products
- Eggs ✦ Frozen Vegetables
- Provision, Spices & Dry Fruits
- Fresh Mutton
- Fresh & Frozen Fish & Seafood
- Poultry Products
- Frozen Desserts
- Charcoal & Firewood
- All Services

Interested parties may contact the Purchase department at **STERLING PALAVELLI GODAVARI** on all working days from **12th January 2026** to **25th January 2026** between 10.00 am and 5.00 pm. to collect the Tender application form. The forms duly filled should be handed over in a sealed envelope to the Finance department on or before **31st January 2026** by **5 pm**.

STERLING HOLIDAY RESORTS LIMITED

Yalamanchili lanka, Yalamanchili (Mandal), Near Palakollu, West Godavari Dist, Andhra Pradesh -534268. Tel No : 91009 87836 Mob.No: 90116 58725 / 95156 13845

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

నేడు రైతులతో కలెక్టర్ సమావేశం

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరుసుమండలో బ్లోఅవుట్ ప్రమాదం నేపథ్యంలో బాధిత ప్రజలు, రైతులతో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు లక్కవరంలోని దొడ్డాస్ ఫంక్షన్ హాలులో కలెక్టర్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. తన తోపాటు ఎంపీ గంటి హరీశ్‌మాథుర్, ఓఎన్జీసీ, డీప్ ఇండస్ట్రీస్ అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాల నుంచి రైతులు, బాధిత కుటుంబాలు హాజరుకావాలని, జరిగిన నష్టం గురించి అధికారుల దృష్టికి తేవాలని సూచించారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట - 30, వంకాయలు నలుపు - 30, వంకాయలు తెలుపు - 26, బెండకాయలు - 48, పచ్చిమిర్చి - 38, కాకరకాయ - 46, బీరకాయలు - 44, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 38, దొండకాయలు - 38, బంగాళదుంపలు - 18, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 24, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 28, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 65, చిలకడదుంపలు - 40, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -55, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70.
ఒక్కొక్కటి చొప్పున: ఆనబకాయ - 28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకు కూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 25, కొబ్బరికాయ - 25.

అమలాపురం శ్రీవాగ్దేవి పాఠశాలలో..

మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో...

అమలాపురం: విట్స్ పాఠశాలలో వివిధ వేషధారణల్లో..

అమలాపురం వడ్డిగూడెంలో కోలాటం

చిన్నారుల సంక్రాంతి సందడి

పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ వేషధారణల్లో విద్యార్థులు సందడి చేశారు. భోగిమంటలు, రంగవల్లులు, కోలాటం, ఎడ్లబండ్లు.. ఆకట్టుకున్నాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఆకట్టుకున్నాయి.

● అమలాపురంలోని శ్రీవాగ్దేవి, విట్స్, కొంకాపల్లి భాష్యం, గొల్లగూడెం ఆదిత్య పాఠశాలలో, భూపయ్య అగ్రహారంలో శ్రీవెంకటేశ్వర డిగ్రీ, ఏఎస్ఎన్ మహిళా కళాశాలలో ముందస్తు సంక్రాంతి ముందస్తు వేడుకలు నిర్వహించారు. కళాశాలలో విద్యార్థినుల నృత్యప్రదర్శన నిర్వహించారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని తారా జూనియర్, డిగ్రీ కళాశాలల్లో శనివారం సంబరాలు నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకులు గంజా సత్యనారాయణ, కరస్పాండెంట్ సుమంత్ పాల్గొన్నారు.

అమలాపురం గ్రామీణం: భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. బోనం కృష్ణసతీష్, బోనం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కామనగరువు ఆదిత్య పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు సందడి చేశారు.

అల్లవరం: ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. బోణం కనకయ్య, సతీష్, కనకదుర్గ, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ● కొమరగిరిపట్నం ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నారుల వేషధారణలు అలరించారు.

యానాం: కమలానెహ్రూ బాలికోన్నత పాఠశాల, రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో వేడుకలను సంప్రదాయ రీతిలో నిర్వహించారు.

రామచంద్రపురం : వీఎస్ఎం కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు వైస్ ఛైర్మన్ ఎం.ఎస్.ఎస్.మూర్తి బహుమతులు అందజేశారు. వికాస్ విద్యాసంస్థల్లో చిన్నారులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. విద్యాసంస్థల అధినేత వి.వి.రమణ, ప్రిన్సిపల్ ఝాన్సీలక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు. * టిడ్కో గృహ సముదాయాల్లో జరిగిన సంబరాల్లో వాసంశెట్టి సత్యం, గరిగిపాటి సూర్యనారాయణ ఉండవల్లి కృష్ణ, వినోద్‌కుమార్, సురేష్, సత్తిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొంకాపల్లి భాష్యం పాఠశాలలో..

ఓడలరేవు బీవీసీలో..

రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో..

టిడ్కో గృహ సముదాయాల వద్ద..

కామనగరువు ఆదిత్య పాఠశాలలో ప్రభల వద్ద విద్యార్థుల సందడి

అమలాపురం: పల్లె సెట్ వద్ద ఉపాధ్యాయులు

ముమ్మిడివరంలో రంగవల్లి వేస్తున్న విద్యార్థులు

కోనసీమ ఆధ్యాత్మికతపై సీఎంతో చర్చ

మామిడికుదురు, న్యూస్‌టుడే: దేవాలయ సామాజిక మాధ్యమం ద్వారా కోనసీమ ఆధ్యాత్మిక సంస్కృతి, చరిత్ర గురించి సీఎం చంద్రబాబుకు వివరించే అవకాశాన్ని కొంతమంది యువకులు దక్కించుకున్నారు. అప్పనపల్లి బాలబాలాజీ స్వామి దేవస్థానంలో నిత్యం సేవ అందిస్తున్న కొత్తపేట మండలం వాడపాలేనికి చెందిన ప్రదీప్ సత్యశంకర్, అతని మిత్రులకు శుక్రవారం రాయవరం వచ్చిన సీఎం చంద్రబాబుతో మాట్లాడే అవకాశం వచ్చింది. కోనసీమలో పరిఢవిల్లుతున్న ఆధ్యాత్మికతతో తొలిసారిగా అన్నదానం ప్రారంభించిన అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయ చరిత్రను చెప్పామన్నారు. 400 ఏళ్ల చరిత కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థ వైభవం, కోనసీమలో పచ్చదనం పరచుకున్న వివిధ ప్రాంతాల పర్యాటక ప్రాభవాన్ని వివరించామన్నారు. ప్రతి ఆలయం వద్ద దేవాలయ సామాజిక మాధ్యమం ద్వారా ప్రచారం చేసేలా చూడాలని కోరామన్నారు. కోనసీమలోని పచ్చదనమంటే తనకు ఎంతో ఇష్టమని, తప్పనిసరిగా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు సీఎం చెప్పారన్నారు.

సీఎం చంద్రబాబుకు కోనసీమ చరిత్ర, ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తున్న ప్రదీప్‌సత్యశంకర్ తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి అర్జీదారుడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం హౌసింగ్‌బోర్డుకాలనీ తెదేపా కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రహదారులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై 125 అర్జీలు అందినట్లు తెలిపారు. అమూడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళ నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, అల్లాడ స్వామినాయుడు

16న ఫుడ్ ఫెస్టివల్

ఉప్పలగుప్తం: ఎస్.యానాం ఆంధ్రా గోవా కోకో బీచ్‌లో 14, 15, 16 తేదీల్లో జరగబోయే సంక్రాంతి సంబరాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మూడురోజులపాటు సినీ ప్రముఖులతో నిర్వహించే సంగీత కార్యక్రమాలను ప్రజలందరూ వీక్షించి ఆనందించాలని ఆయన కోరారు. ఈ సంబరాలను రాష్ట్ర పండగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 16న బీచ్‌లో నిర్వహించే సంక్రాంతి ఫుడ్ ఫెస్టివల్ బ్రోచర్లు, బ్యానర్లను శనివారం ఆవిష్కరించారు. పళచోళ్ల పద్మనాభం, నాగులాపల్లి రాజు, అయితాబత్తుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి ఉపకారం

ప్రతినెలా వైద్యసేవలు అందిస్తున్న వైద్యుడు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కందికుప్పకు చెందిన ఆకాశం కొండలేశ్వర శివప్రసాద్ రాజమహేంద్రవరంలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. పుట్టిన గ్రామంలో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు నిర్ణయించుకుని 17 ఏళ్లుగా నెలలో ఒకరోజు ఉచితంగా సేవలు అందిస్తున్నారు. 2009లో నరసింహారావు మెమోరియల్ క్లినిక్ పేరుతో వైద్యసేవలు ప్రారంభించారు. నాటి నుంచి ప్రతినెలా మొదటి సోమవారం ఇక్కడ సేవలు అందించేందుకు వస్తున్నారు. కందికుప్పలోని వారి ఇంటి వద్ద వచ్చిన ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు. కాట్రేనికోన, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, ముమ్మిడివరం తదితర మండలాల నుంచి ప్రజలు వైద్యసేవల కోసం ఆయన వద్దకు వస్తున్నారు. స్వగ్రామంలో ప్రజలకు వైద్యసేవలు అందించడం చాలా సంతృప్తినిస్తోందని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ సేవలను కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న శివప్రసాద్

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రపంచానికి జ్ఞానాన్ని అందించగలిగేది హిందూ మార్గమేనని.. ధర్మం ఉన్నంతకాలం ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాదాచార్య స్వామిజీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం ఖండలో తొమ్మిదో హిందూ సమ్మేళనం శనివారం నిర్వహించారు. స్వామిజీ పాల్గొని అనుగ్రహభాషణం చేశారు. బులుసు సగదీష్, పెన్మెత్స గోపాలకృష్ణంరాజు, గొలకోటి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

☎ ఉ.10 - మ.1	మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
ముమ్మిడివరం	80085 74166
కాట్రేనికోన	79950 67044
ఉప్పలగుప్తం	91548 46716

పూడిక తీశారు

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలోని కాలువలో పూడిక పేరుకుపోయింది.
- పి.వీరేంద్రకుమార్, స్థానికుడు

సమస్య: కొండాలమ్మచింత ప్రాంతంలో డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో నీరు ముందుకు వెళ్లడంలేదు.
- వి.సత్యనారాయణ, స్థానికుడు

పరిష్కారం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతం, కొండాలమ్మచింత ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి.. కార్మికులతో పూడిక తీత పనులు చేయించారు.
–న్యూస్‌టుడే, ముమ్మిడివరం

సంక్రాంతి కానుకకు నిధులివ్వాలని కేంద్రానికి వినతి

యానాం, న్యూస్‌టుడే: ఈ ఏడాది సంక్రాంతి కానుకగా తమిళనాడు ప్రభుత్వం ప్రతి రేషన్‌కార్డుకు రూ.3వేలు ఇవ్వడంతో పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రజలకు నగదు కానుక ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. సంక్రాంతి కానుక కోసం నిధులివ్వాలని సీఎం ఎన్.రంగసామి కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఫోన్ చేసి కోరారు. స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి ఆమెకు వివరించి అదనపు నిధుల కేటాయించాలని కోరారు. ఏయే శాఖల్లో నిధులున్నాయన్న అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శరత్ చౌహాన్, ఆర్థికశాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులతో ఇప్పటికే రెండు పర్యాయాలు చర్చించారు. ● యానాంలో సంక్రాంతి కానుకగా తినుబండారాలు ఇవ్వడం కోసం రేషన్ దుకాణాలకు సరకుల పంపిణీ శనివారం ప్రారంభమైంది. పుదుచ్చేరి నుంచి బియ్యం, నూనె, పెసరపప్పు, బెల్లం ఇప్పటికే చేరుకోగా మరికొన్ని సరకులు రావాల్సిఉందని కోపరేటివ్ అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

పామర్రు, న్యూస్‌టుడే: పవిత్ర శైవక్షేత్రం కోటిపల్లి గోదావరి తీరంలో వేంచేసి ఉన్న శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధనుర్మాసం ఆఖరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు పెద్దింటి లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో పవిత్ర గోదావరి జలాలు, పంచామృతాభిషేకాలతో అభిషేకం నిర్వహించారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

కాట్రేనికోన: పిఠాపురంలో దళితులపై జరిగిన దాడులను సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించిన బొజ్జా ఐశ్వర్యపై అసభ్యపదజాలంతో దూషించిన మందపాటి బాలకృష్ణ అలియాస్ బాలుయాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కాట్రేనికోన మాలమహానాడు జేఏసీ నాయకులు స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. వడ్డి శ్యామ్‌ప్రసాద్, నందిక శ్రీను, ఎ.శ్రీనుబాబు, పి.సిద్ధు, వెంకటేశ్వరరావు, వీరాస్వామి, గణేష్, గజిని, శ్రీను పాల్గొన్నారు.

వ్యంగ్యచిత్ర ప్రదర్శనకు ఎంపిక

అమలాపురం గ్రామీణం: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో జరుగుతున్న ఫ్లేమింగో ఫెస్టివల్ వ్యంగ్య చిత్ర ప్రదర్శనలో బండారులంకకు చెందిన మాడా రాము పాల్గొంటున్నారు. పర్యావరణ రక్షణ, వన్యప్రాణుల, వృక్షసంపద ఆవశ్యకతపై రాము గీసిన చిత్రం ప్రదర్శనకు అర్హత సాధించింది. తెలుగు రాష్ట్రాల నుంచి వంద వ్యంగ్య చిత్రాలను ఇక్కడ ప్రదర్శిస్తున్నట్లు ఆయన చెప్పారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కామనగరువు సర్పంచి నక్క అరుణకుమారి, ఆమె భర్త చంద్రశేఖర్‌పై దాడి చేసి గాయపరిచిన యువకులను శిక్షించాలని దళిత ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. నిందితులను శిక్షించాలని డీఎస్పీ టీఆర్ఎస్‌కే ప్రసాద్‌కు దళిత ఐక్యవేదిక నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఐక్యవేదిక అధ్యక్షుడు డీబీ లోక్ మాట్లాడుతూ గ్రామసభలో సర్పంచి దంపతులపై పథకం ప్రకారం కొందరు యువకులు అకారణంగా దాడి చేశారన్నారు. కార్యక్రమంలో ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, జంగా బాబురావు, వెంకటేశ్వరరావు, రాజామణి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత ఐక్యవేదిక నాయకులు

డీఎస్పీ విచారణ: అమలాపురం గ్రామీణం: ఇటీవల కామనగరువు గ్రామసభలో సర్పంచి నక్కా అరుణకుమారి, ఆమె భర్త చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడిన ఘటనకు సంబంధించి అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ శనివారం విచారణ చేపట్టారు. కామనగరువు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి, ఆమె భర్తతోపాటు సభలో పాల్గొన్న వ్యక్తులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని వేర్వేరుగా విచారించారు. గ్రామసభలో చోటుచేసుకున్న పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

చంద్రబాబు ఉద్యానంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతలకు బహుమతి అందిస్తున్న మెట్ల రమణబాబు, అధికారి జయలక్ష్మి

మురిపించిన ముత్యాల ముగ్గులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చంద్రబాబు ఉద్యానంలో సూర్యబలిజ సంఘం అధ్యక్షుడు భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెదేపా నాయకులు మెట్ల రమణబాబు, అధికారి జయలక్ష్మి, చిక్కాల గణేష్, బొర్రా వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 126 మంది మహిళలు రంగవల్లులు వేశారు. రైతే రాజు, సైనికుడే దేశానికి రక్ష, సంక్రాంతికి స్వాగతం.. తదితర రంగవల్లులను అద్దారు. మాకిరెడ్డి పూర్ణిమ, పల్చిగోళ్ల సుధ, యెండూరి సీత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, జీవీకే మోహన్‌రావు, అల్లు భాష్కరరావు, శివకేశవ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు గంపెడు.. దరఖాస్తులు గుప్పెడు

– న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా అక్రమార్కులు ముందుకు రావడం లేదు. దీంతో అధికారులు తదుపరి చర్యలకు ఉపక్రమిస్తున్నారు.

తాఖీదులు ఇస్తున్నా..

అమలాపురం పురపాలిక పరిధిలో అనధికారిక నివాసాలు, కోర్టుల్లో కేసులు నమోదు చేసినవి కలిపి మొత్తం 318 వరకు ఉన్నాయి. వీరందరికీ ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో కొంతమంది తమ భవనాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేస్తున్నారు. ఇంకా అనేక మంది దూరంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వారి నివాసాలకు ఎరుపు రంగు గుర్తులు పెట్టనున్నట్లు తెలిపారు.

అనధికారిక భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ ద్వారా అమలాపురం పురపాలికకు సుమారు రూ.3 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. దాదాపు 8 సంవత్సరాల తరువాత ఈ అవకాశం కల్పించినందుకు పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని భావించారు. అమలాపురం పట్టణ పరిధిలో గడిచిన కొన్ని సంవత్సరాలుగా బహుళ అంతస్తు భవనాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. అనుమతులు లేని వాటిని విక్రయించాలంటే క్రమబద్ధీకరణ తప్పనిసరి. ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రూ.3 కోట్ల ఆదాయం

త్వరలో ఎరుపు రంగు గుర్తులు

అమలాపురం పురపాలిక పరిధిలో అక్రమ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానులకు ఇప్పటికే తాఖీదులు ఇచ్చాం. పూర్తిస్థాయి స్పందన రావడం లేదు. రెండు మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలకు ఎరుపు రంగు గుర్తులు వేయడం జరుగుతుంది.
– రాణి సంయుక్త, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి, అమలాపురం

వివరాలు ఇలా..	
మొత్తం వార్డులు	30
అసెస్‌మెంట్లు	15,213
గుర్తించిన అక్రమ నిర్మాణాలు	సుమారు 300
క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులు	70

భవనాన్ని క్రమబద్ధీకరించుకోవాలని యజమానికి తాఖీదులు ఇస్తున్న సిబ్బంది

నిరుపయోగంగా కంబాల చెరువు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే

ఒకప్పుడు గ్రామానికంతటికీ తాగునీరందించిన చెరువు ఇప్పుడు వృథాగా మారింది. వెలంపాలెం గ్రామ పరిధిలో కంబాల చెరువు ఏళ్ల క్రితం ఊరంతటికీ తాగునీటి అవసరాలను తీర్చేది. దీనికి ఓ మనిషి కాపలాదారునిగా ఉండేవాడు. గ్రామస్థులు కర్మకాండలు నిర్వహించాక ఇక్కడే స్నానాలు చేసేవారు. 2002లో కోటిపల్లి రైల్వేలైను నిర్మాణంతో చెరువుకు నీరు ప్రవేశించే మార్గాన్ని మూసివేశారు. అప్పటి నుంచి నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం నీరు ఇంకిపోయి గుర్రపుడెక్క, గడ్డి పెరిగిపోయి అధ్వానంగా మారింది. దీంతో పరిసర ప్రాంతంలో దోమలు బెడద ఎక్కువైందని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణను వివరణ కోరగా పల్లె పుష్కరిణి పథకంలో చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. జలాశయంలోకి నీరు చేరేలా తూములు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించాలని రైల్వే శాఖకు లేఖ రాసినట్టు వివరించారు.

ఉప ముఖ్యమంత్రికి వినతులు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సమస్యలు చెప్పుకొనేందుకు జనం పెద్దఎత్తున పిఠాపురం తరలివచ్చారు. దాంతో ఇక్కడి ర.భ.శాఖ అతిథిగృహం దగ్గర శనివారం రద్దీ నెలకొంది. వారిని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారింది. గొల్లప్రోలు వెళ్తూనే పవన్‌కల్యాణ్ అందరి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం అగ్రహారంలో ఇటీవల ముత్యాల మదన్‌కల్యాణ్ మృతి చెందిన ఘటనపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ ఫ్లెక్సీతో పలువురు నిరసన తెలిపారు. పిఠాపురం కత్తి, దుక్క సంక్షేమసంఘ నాయకులు తమ సమస్యలపై మాట్లాడేందుకు వచ్చినా.. వారిని అనుమతించలేదు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మండలంలో కోడి పందేలు, గుండాట, జూదం, అశ్లీల నృత్యాలు వంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ హెచ్చరించారు. ముమ్మిడివరం మండలంలో గతంలో కోడిపందేలు నిర్వహించిన ప్రాంతాలను తహసీల్దారు టి.సుభాష్‌తో కలిసి ఎస్సై శనివారం పరిశీలించారు. రాజుపాలెం, కొత్తలంక, అన్నంపల్లి, గేదెల్లంక, అయినాపురం తదితర ప్రాంతాల్లోని గతంలో బరులు ఏర్పాటు చేసిన చోట్ల హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేశారు. వీఆర్వోలు రెడ్డి సుబ్రహ్మణ్యం, వై.రాధాకృష్ణ, దార్ల మహేష్ పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎస్సై జ్వాలాసాగర్

నేడు మొక్కల విక్రయం

యానాం, న్యూస్‌టుడే: స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 24వ ఫల, పుష్ప ప్రదర్శన శనివారం ముగిసిందని, ఆదివారం ఉదయం నుంచి పూల మొక్కలు విక్రయం ప్రారంభిస్తామని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు తెలిపారు. ప్రదర్శన శుక్రవారం రాత్రితో ముగియాల్సి సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉండటం, శనివారం సంక్రాంతి సెలవులు ప్రారంభం కానుండటంతో మరో రోజు కొనసాగించాలని పలువురు కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, హోంమంత్రి నమశ్శివాయం దృష్టికి తీసుకువెళ్లడంతో శనివారం వరకు పొడిగించేందుకు అనుమతి ఇచ్చినట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు.

స్ఫూర్తిప్రదాత బ్రెయిలీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంధులు చదువుకునేందుకు ప్రత్యేక లిపిని తయారు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తి ప్రదాత అని ఆర్డీవో కొత్త మాధవి పేర్కొన్నారు. అమలాపురం భూపయ్య అగ్రహారంలోని లూయి అంధుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామాయణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆర్డీవో మాధవి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజులు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆర్డీవో మాధవి, భాజపా నాయకులు నల్లా పవన్‌కుమార్, పీఆర్ అధికారి అన్యం రాంబాబులు తదితరులు బ్రెయిలీ లిపి క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ లిపి క్యాలెండర్లను ఆవిష్కరించిన ఆర్డీవో మాధవి, భాజపా నాయకులు నల్లా పవన్‌కుమార్ తదితరులు

'ఉపాధి' పథకం రక్షణకు పోరాటం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై పరిరక్షణ పోరాటం చేస్తామని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. అమలాపురం కె.అగ్రహారం రుద్రరాజు స్వగృహంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై జిల్లా నూతన అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమలాపురంలో ఆదివారం నిరసన దీక్ష చేపడతామన్నారు. అనంతరం పరిరక్షణ పోరాటం కరపత్రికలను ఆవిష్కరించారు. వంటెద్దు బాబీ, కేవీఆర్ నాయుడు, వై.రవీంద్ర, షకీలా తదితరులు పాల్గొన్నారు.

కరపత్రికలను ఆవిష్కరిస్తున్న రుద్రరాజు, కాంగ్రెస్ నాయకులు

(c) eenadu

స్వరాభిషేకం... నృత్య వికాసం

రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో శనివారం సాయంత్రం బండ్లమూరి స్వామి ఆధ్వర్యంలో జైకిసాన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య స్వరాభిషేకం అలరించింది. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది.

-న్యూస్‌టుడే, కోటగుమ్మం

ముగిసిన శాఖాపరమైన పరీక్షలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో నిర్వహించిన శాఖాపరమైన పరీక్షలు (డిపార్ట్‌మెంటల్ టెస్టులు) ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక లూథర్‌గిరి వద్ద రాజీవ్‌గాంధీ విద్యాసంస్థల ఇన్‌స్టిట్యూషన్స్ ఆన్‌లైన్ డిజిటల్ జోన్ డీజీలో శనివారం రెండు సెషన్లలో నిర్వహించిన పరీక్షలకు 491 మందికిగాను 67 మంది గైర్హాజరైనట్లు జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి. సీతారామమూర్తి తెలిపారు. ఉదయం 271కు గాను 231, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 220కు 193 మంది హాజరైనట్లు తెలిపారు.

బ్యాట్ ఝుళిపించి.. బౌలింగ్‌లో సత్తాచాటి

వేల్పుచింతలగూడెంలో సందడిగా ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు

బ్యాటింగ్ చేస్తున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

గోపాలపురం, న్యూస్‌టుడే: అధికారిక కార్యక్రమాలు, ప్రజాసమస్యల పరిష్కారంలో క్షణం తీరిక లేని ఎంపీ, ఎమ్మెల్యేలు కాసింత విరామం తీసుకున్నారు. మైదానంలో దిగి బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చూపి ఆకట్టుకున్నారు. ఈ దృశ్యం గోపాలపురం మండలం వేల్పుచింతలగూడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం ఆవిష్కృతమైంది. ఇక్కడి ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు పేరిట టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఎమ్మెల్యేలకు పోటీలు నిర్వహించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యేలు బౌలింగ్, ఎంపీ బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నారు. నిత్యం రాజకీయాలే కాకుండా ప్రజాప్రతినిధులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం పొందవచ్చని ఎంపీ అన్నారు. సంక్రాంతి పండగ పేరిట క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్ ఛైర్మన్ మంతా మధుకృష్ణ, ఎమ్మెల్యే వెంకటరాజులను అభినందించారు. గోపాలపురం, పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, అనపర్తి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, సొంగా రోషన్‌కుమార్, పి.ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్ పోటీల్లో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం, దెందులూరు మినహా మిగిలిన నియోజకవర్గాలు రాజమహేంద్రవరం నగరం జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అనపర్తి, ఉంగుటూరు, రాజమహేంద్రవరం నగరం జట్లు నిలిచాయి.

ఉక్కిరిబిక్కిరి..

● సాహస యాత్ర తలపించేలా పండగ ప్రయాణం

-న్యూస్‌టుడే, వీఎల్‌పురం

సంక్రాంతి పండగకు సొంతూళ్లు, బంధువుల ఇళ్లకు వెళ్లే ప్రయాణికులతో శనివారం ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో రద్దీ పెరిగింది. విద్యా సంస్థలకు సెలవులు ఇచ్చేయడంతో కుటుంబసమేతంగా వివిధ ప్రాంతాలకు బయలుదేరేవారితో ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. రైళ్లు, బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసి నడుస్తున్నాయి. రద్దీకి అనుగుణంగా సర్వీసులు పెరగకపోవడంతో అవస్థలు పడక తప్పడం లేదు. ముఖ్యంగా ఆర్టీసీలో పరిస్థితి దారుణంగా ఉంది. బస్సులు పెరగకపోవడం ఉన్నవి సరిపోకపోవడంతో ప్రయాణికులకు పడిగాపులు తప్పడం లేదు.

తుని వైపు వెళ్లే బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

హైదరాబాద్, విశాఖ, విజయవాడలకు కొంతమేర అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినా.. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా రూట్లలో లోకల్ సర్వీసులు పెంచలేని పరిస్థితి. జిల్లా

లోకల్ సర్వీసులు అరకొరే

లోని నాలుగు డిపోల్లో అద్దె(హైర్) బస్సులతో కలిపి 278 ఉన్నాయి. వీటిలో 42 సూపర్ లగ్జరీ, రెండు ఇంద్ర ఏసీ బస్సులు ఉండగా 28 ఎక్స్‌ప్రెస్, 15 అల్ట్రాడీలక్స్ బస్సులు. షెడ్యూల్ సర్వీసులు మినహా మిగిలినవి దూరప్రాంతాలకు రద్దీనిబట్టి అదనపు, స్పెషల్ సర్వీసులుగా నడుపుతున్నారు. మిగతా 191 బస్సులు అల్ట్రాపల్లెవెలుగు, పల్లెవెలుగు బస్సులు కాగా ఇవి లోకల్ సర్వీసులుగా ఉమ్మడి జిల్లా పరిధిలో తిరుగుతున్నాయి.

బస్సొస్తే తోపులాటే...

రాజమహేంద్రవరం ప్రధాన బస్టాండ్ నుంచి కాకినాడ, తుని, అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం, అటు కొవ్వూరువైపు తిరిగే లోకల్ సర్వీసులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. బస్టాండ్‌కు బస్సులు రాగానే తోసుకుంటూ ఎక్కే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో చాలా మంది వెనుక వచ్చే మరో బస్సు కోసం ఆగిపోయి అరగంట నుంచి గంట వరకు బస్టాండ్ లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి.

హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి ఇటు విశాఖపట్నం వైపు నుంచి జిల్లా మీదుగా నడిచే రైళ్లలో రిజర్వేషన్ దొరకడం లేదు. నిరీక్షణ జాబితా చాంతాడులా ఉంది. ఇక

చాంతాడులా నిరీక్షణ జాబితా

జనరల్ బోగీల్లో ప్రయాణికులు అడుగు పెట్టలేకపోతున్నారు. ఎక్కువమంది ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. శనివారం జిల్లా మీదుగా సికింద్రాబాద్-కాకినాడ, సికింద్రాబాద్-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్లు నడిచాయని, ఆదివారం కూడా మరి కొన్ని ప్రత్యేక రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు చెబుతున్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడలు, చదువు, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

-న్యూస్‌టుడే, పెద్దాపురం

I.C.M.A.I (I.C.W.A.I.)
Admission Notification
ADMISSIONS OPEN
For Foundation, Inter & Final Courses
JUNE 2026 EXAMS
Admission Last Date : 31st January, 2026
Office Timings : 10 AM to 7:30 PM
Godavari Chapter (I.C.W.A.I. Office)
46-7-16, Near DanavaipetaPark,
RAJAHMUNDRY - 3.
Ph : 2441901, Cell : 94416 38314

సంక్రాంతి భారీ ఎక్స్ఛేంజ్ ఆఫర్
ఏ పాతదైనా మిక్సీ, కుక్కర్, గ్రైండర్, స్టవ్, మైక్రోవోవెన్, వాషింగ్ మిషన్, A/c, గీజర్స్ మొదలగు గృహోపకరణాలు సరికొత్తగా మార్చుకునే అవకాశం
* Conditions Apply
శ్రీరామ్ హోమ్ అప్లయన్సెస్
కందకం రోడ్, రాజమహేంద్రవరం 78935 97577, 83090 28233

అటో.. ఇటో.. ఎటో..?

- కూడళ్లు.. వాహనాల వాకిళ్లు..
- తప్పని ట్రాఫిక్ వెతలు

చారిత్రక నగరంలో జనాభాతో పాటు వాహనాల సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గట్లుగా ట్రాఫిక్ నియంత్రణ పరికరాలు, సిగ్నలింగ్ వ్యవస్థ సక్రమంగా లేదు. పండగ నేపథ్యంలో నగరంలో విపరీతమైన రద్దీ నెలకొంది. పలు ప్రధాన కూడళ్లలో సిగ్నల్స్ పనిచేయకపోవడంతో నగరం.. చక్రబంధమవుతోంది. ఉదయం పది గంటల్లోపు సాయంత్రం నాలుగు తరువాత ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది.

-న్యూస్‌టుడే, కంబాలచెరువు, కోటగుమ్మం(రాజమహేంద్రవరం)

నగరంలోని సిటీ ఆసుపత్రి కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో గందరగోళంగా వాహనాలు

పెరుగుతున్న వాహనాల సంఖ్య

ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు, ప్రధాన మలుపుల దగ్గర తోపుడు బళ్ల వల్ల కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వారాంతాలు, పండగ సమయాల్లోనైనా ట్రాఫిక్ స్నిగలింగ్ వ్యవస్థతో వాహనాల క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంది. జిల్లాలో మొత్తం నాలుగున్నర లక్షలకు పైగా వాహనాలున్నాయి. ప్రస్తుతం రోజుకు మూడొందల వరకు కొత్త వాహనాలను రోడ్లపైకి వస్తున్నాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది.

ఎక్కడెక్కడ అంటే..

● రాజమహేంద్రవరం నగరంలో ప్రధానంగా 21 ప్రధాన కూడళ్లు ఉన్నాయి. లాలాచెరువు, కంబాలచెరువు, దేవీచౌక్, ముగ్గ పేట, తాడితోట, షెల్టాన్, తిలక్‌రోడ్డు రామాలయం, ఎస్‌వీజీ మార్కెట్, శ్యామల సెంటర్, కోటిపల్లి బస్టాండ్, సిటీ ఆసుపత్రి సెంటర్, పుష్కర్‌ఘాట్, ఏవీఏ రోడ్డు హైవే జంక్షన్, హుకుంపేట డీమార్ట్, బొమ్మూరు కూడళ్లు ప్రధానమైనవి. వీటిలో కొన్ని చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా సిటీ ఆసుపత్రి రోడ్డు, నందంగనిరాజు కూడలి, లాలాచెరువు కూడలి దగ్గర క్వారీ మార్కెట్ రోడ్డు కెళ్లే వైపు, ఏవీఏ రోడ్డు ప్రాంతాల్లో ఈ వ్యవస్థ అలంకార ప్రాయంగా ఉంది.

● రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో సిగ్నల్స్‌ను పూర్తిస్థాయిలో అమర్చితే మళ్లీ తీసేయాల్సిన పరిస్థితి వస్తుందని వాటిని ఇంకా అమల్లోకి తీసుకురాలేదు. దీనివల్ల వాహనాలన్నీ ఒకేసారి రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ● ఆర్టీసీ కాంప్లెక్స్, ఎస్‌వీజీ మార్కెట్, తిలక్ రోడ్డు, వీఎల్‌పురం కూడళ్లలో సాయంత్రం సమయాల్లో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది.

అమృతమూర్తికి అశ్రుతాంజలి
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీమతి డా॥ చలికి సుజాత గారి మరణమునకు చింతిస్తూ... వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..
శ్రీమతి డా॥ చలికి సుజాత గారు B.Sc., DHMS
జననం: 1-4-1958 మరణం: 7-1-2026
రామచంద్రపురం
భర్త: చలికి కృష్ణ
కుమారుడు : డా॥ చలికి సునీల్ చౌదరి, M.S., జనరల్ సర్జన్
కుమార్తె : డా॥ C.అపర్ణ చౌదరి, M.S., OBG, FMAS
అల్లుడు : డా॥ N.రాజేష్, MS Ortho
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
డా॥ సి.సూర్యనారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
శ్రీనివాస్ హాస్పిటల్
మెయిన్‌రోడ్, రామచంద్రపురం
పెద్దకార్యం: ది.17-1-2026 శనివారం మెయిన్‌రోడ్‌లో శ్రీనివాసా నర్సింగ్ హోమ్ మా స్వగృహమునందు జరుగును.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ర.నెం.46/బి

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్ : 0883-2444083

రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్

తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,** ఈ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

వ. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్ట్ పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల వరకు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్ : **www.jcub.in** నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి అప్లికేషన్ లో తెలిపిన విధంగా అవసరమైన కాపీలను జతచేసి **ది.31-01-2026** తేదీ లోపు అందేటట్లుగా పోస్ట్ ద్వారా గానీ స్వయంగా గానీ క్రింది అడ్రస్‌కు పంపవలయును. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో **"The Jampeta Co-Operative Urban Bank Ltd., Rajamahendravaram"** వారి పేరున రాజమహేంద్రవరంలో చెల్లించే విధంగా పంపవలయును.

అర్హులైన అభ్యర్థుల నుండి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించుట ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు 3 సంవత్సరములు సంతృప్తికర సర్వీసు తరువాత అవసరానుగుణం గా పర్మినెంట్ చేయబడి, పోస్టులకు నిర్దేశించిన పే స్కేల్ మరియు ఇతర అలవెన్సులు పొందుటకు అర్హులు. అప్పటివరకు ప్రతి నెలా కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడును.

గమనిక : ప్రకటనలో మార్పులు చేయుటకు మరియు / లేక ఏ కారణము చూపకనే నియామక ప్రక్రియ నిలుపుదల చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. ఈ విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

చిరునామా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.

ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 01.01.2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD.,
Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083

Recruitment Notification

The Jampeta Co-Operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : **www.jcub.in** and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by **31-01-2026.**

Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.

Address : Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101

Place : Rajamahendravaram
Date : 01.01.2026
Sd/-
Chief Executive Officer

వెంకన్న దర్శనం.. నయనానందకరం

నయనానందకరంగా వేంకటేశ్వరుడు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. మిన్నంటిన గోవింద నామ స్మరణతో ఏడు వారాల నోము ఆచరించే భక్తులతో మాడ వీధులు పులకించాయి. చందన స్వరూపుడు వేంకటేశ్వరుడు భక్తులకు నయనానందకరంగా దర్శనమిచ్చారు. వేకువ జామున 3 గంటలకు తొలిహారతి, తిరుప్పావై సేవాకాలం అనంతరం ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 వరకు కొనసాగాయి. 50 వేల మంది భక్తులు దర్శించుకోగా 13 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక్య సర్వీసులు నడిపింది. రూ.72.70 లక్షల ఆదాయం సమకూరినట్టు దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో సూర్యచక్రధరరావు తెలిపారు.

బహిరంగ ప్రకటన

వెలుమూరి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, రాజమహేంద్రవరం వారు తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరం, శ్యామలనగర్, ఆనాల వెంకట అప్పారావు రోడ్ నందు వున్న డోర్ నెం.78-1-1, సర్వే నెంబర్లు 278/1బి1 పార్ట్ మొత్తం విస్తీర్ణం 3.05 ఎకరాలు గల స్థలంలో మిశ్రమ ఎత్తైన నివాస మరియు వాణిజ్య భవన నిర్మాణం చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ **(SEIAA, Andhra Pradesh)** వారి నుండి పర్యావరణ అనుమతి ఆర్డర్ నెంబర్: **SEIAA/AP/INFRA2/EC/EG/12/2025/2053/278.19 & 278.15, తేది: 08-01-2026**న పొందినట్లుగా ఈ ద్వారా ప్రజలకు తెలియజేయబడుచున్నది.

ఈ పర్యావరణ అనుమతికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు ప్రతులు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (MoEF&CC) వారి అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉన్నవి.

ఇట్లు
వెలుమూరి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్.

ప్రకటన

మా క్లయింటు అయిన రాజమహేంద్రవరం కా॥లు లేటు మోహన్ లాల్ జైన్ గారి కుమారుడు పింటు కుమార్ జైన్ మాకు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునదియేమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ముద్రగడ వెంకట్రావు మరియు అతని భార్య ముద్రగడ భాగ్యలక్ష్మి ది.11-08-1976న దస్తావేజు నెం.2668/76రు మద్దుల మంగతాయారు వగైరాల వద్ద క్రయం పొంది సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ, దర్మిలా హక్కుదారులైన ముద్రగడ భాగ్యలక్ష్మి ది.12-01-2020న మరియు ముద్రగడ వెంకట్రావు ది.05-01-2024న కాలం చేసినారు. వార్ల అనంతరం వార్ల ముఖ్య వారసులైన ముద్రగడ శ్రీనివాసరావు మరియు ఇద్దరు వివాహిత కుమార్తెలు అయిన 1) అడపా రాజేంద్రబాబు గారి భార్య అడపా నాగశ్రీదేవి మరియు 2) జెట్టి నాగేశ్వరరావు గారి భార్య జెట్టి లక్ష్మిరాణిలకు సంక్రమించి జాయింటుగా సమాన హక్కులతో అనుభవించుచున్నారు. సదరాస్తిని మా క్లయింటు పైన తెలిపిన వారి నుండి క్రయపర్చుటకు ఒప్పందం కుదుర్చుకొనియున్నారు. సదరాస్తిని మా క్లయింటు క్రయ విషయంలో యెవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలుగాని, భాగభరణములుగాని, తనఖాలుగాని, ఇతర ప్రతిబంధకములు ఏమైనా వున్నయెడల మా క్లయింటుకుగాని, మాకుగాని ఈ రోజు నుండి వారం రోజులలో లిఖిత పూర్వకముగా గాని, స్వయంగా గాని తెలియజేయవలెను. అటుపై వచ్చు ఆక్షేపణలు మా క్లయింట్లను బైండు చేయవు.

ఆస్తి వివరం/షెడ్యూలు

తూ॥గో॥ జిల్లా, రాజమండ్రి 18వ వార్డు, మంగళవారపుపేట, డోరు నెం.18/60రు, పాత సి.యస్.నెం.35-11-30రుకు ప్రస్తుత సి.యస్.నెం.35-11-29రు పురాతన బంగాళా పెంకుటిల్లును తీసివేసి నిర్మించినటువంటి జి+2 ఆర్.సి.సి. బిల్డింగునకు హద్దులు: **తూర్పు :** ట్రయినింగ్ కాలేజ రోడ్డు 36'-9"; **దక్షిణం :** ఈ ఆస్తి తాలూకు గోడకు ఆకుల రామారావు, వంగపండు పోలయ్య గారు వగైరాల ఆస్తి 105'-0"; **పడమర:** మునిసిపల్ గల్లీసందు 38'-6"; **ఉత్తరం:** డోరు నెం.35-11-31రు ఇల్లు 106'-0"
సదరు హద్దుల మధ్య చ॥గ॥431.2/3 లు 365.40 చ॥మీ॥లు

RAJAMAHENDRAVARAM,
Dt: 10-01-2026
Pintu Kumar Jain
Cell : 83097 99940, 88017 01704

PLN PRASAD
P.DAKSHINA MURTHY
ADVOCATES, Seshaimetta,
Rajamahendravaram
Cell: 98495 87025, 97012 93483.

శనివారం ఉదయం 10.20కు స్వల్పంగా మంటలు.. 11.20కు క్రేన్‌తో బీవోపీని బావి ముఖ ద్వారంపై అమరుస్తూ..

హమ్మయ్యా.. నిప్పు ఆరింది

మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం ఇరుసుమండలో జనవరి 5న ఉదయం 11.20 గంటలకు మోరి-5 ఓఎన్జీసీ గ్యాస్ బావి వద్ద గ్యాస్ లీకేజీ... ఆకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లుగా అగ్నిజ్వాలలు.. అటు యంత్రాంగానికి, సమీప గ్రామాలకు కునుకులేకుండా చేసిన మంటలు శనివారం చల్లారాయి.

నియంత్రణ చర్యలు పరిశీలిస్తే..

జనవరి 5: ఉదయం 11.20 గంటలకు ఇరుసుమండ బావిలో అత్యధిక పీడనంతో గ్యాస్ లీకేజీ.. ఎగసిపడిన అగ్నికీలలు. మూడు పునరావాస కేంద్రాలకు ఇరుసుమండతోపాటు లక్కవరం వాసుల తరలింపు.

6న: 15 మీటర్లకు తగ్గిన మంటల తీవ్రత. గ్యాస్ బావి చుట్టూ శీతలీకరణ పనులకు మోటార్లతో నీటిని వెదజల్లే ప్రక్రియ.

7న: పీడన స్థాయి తగ్గడంతో బావికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లేందుకు అనుకూలించిన పరిస్థితులు. బావికి తూర్పువైపు రహదారి ఏర్పాటు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకున్న బాధితులు.

8న: మళ్లీ కాస్త పెరిగిన మంటలు. రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటకు పోవడంతో తగ్గిన పీడన స్థాయి.

9న: బ్లోఅవుట్‌ను హెలికాప్టర్ నుంచి వీక్షించి ఓఎన్జీసీ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. సాయంత్రానికి శకలాల తొలగింపు పూర్తి.. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీవోపీ) పరికరం సిద్ధం.

10న: ఉదయం 10.20 గంటలకు బ్లోఅవుట్‌ను పూర్తిగా నియంత్రించిన ఓఎన్జీసీ బృందం..ఆరిన మంటలు. 10.43కు భారీ క్రేన్ ద్వారా కొత్త బీవోపీ తరలింపు. 11.20కు గ్యాస్‌బావి ముఖద్వారంపై బీవోపీ అమరిక. మధ్యాహ్నం 12 గంటలకు బావి మూత(వెల్ క్యాప్)ను విజయవంతం చేసినట్లు ఓఎన్జీసీ ఈడీ శాంతానుదాస్ ప్రకటన.

తక్కువ సమయంలో..

గతంలో జరిగిన బ్లోఅవుట్‌లతో పోల్చి చూస్తే అతి తక్కువ సమయంలో బావికి మూత వేశారు. 1993లో కొమరాడ-1(తూర్పుపాలెం) బ్లోఅవుట్ 26, 1995లో పాశర్లపూడి-19(దేవరలంక) బ్లోఅవుట్ నియంత్రణకు 65 రోజుల చొప్పున సమయం పట్టింది. ఎటువంటి విదేశీ సాయం అవసరం లేకుండానే ఓఎన్జీసీ సీఎంటీ బృందం వెల్‌క్యాప్ పనులను సమర్థంగా పూర్తి చేసింది.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. 9 613 613 613

SSI MANTRA
రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ గైనకాలజీ యూరాలజీ క్యాన్సర్ థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

Delta HOSPITALS
STAR LIVER INSTITUTE
Comprehensive Liver Care & Transplantation
STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad
స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్ ట్రాన్స్‌ప్లాంట్ హెపటాలజిస్ట్ & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్‌ని డెల్టా హాస్పిటల్స్, రాజమండ్రిలో సంప్రదించగలరు
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
హెపటైటిస్ A,B,C,E
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
హెపటైటిస్ A,B,C,E
డా. రాము చీమకుర్తి
డా. ఎస్. రఘురామ్ రెడ్డి
12 జనవరి, 2026
ఉ॥ 10:00 - సా॥ 04:00
22 జనవరి, 2026
ఉ॥ 10:00 - సా॥ 04:00
డెల్టా హాస్పిటల్స్, వెంకటేశ్వర నగర్, రాజమండ్రి
అపాయింట్‌మెంట్స్ కొరకు, కాల్ చేయండి:
9133 836 457
స్టార్ హాస్పిటల్స్
నానక్‌రామ్‌గూడ | బంజారాహిల్స్

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2019 November Ending Kia Seltos White Colour Fancy Number 1899 Good Condition Vehicle for Sale. Kakinada. ✆ 9440342309

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్,ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడప నందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

చేపల చెరువులు అమ్మకం
32 ఎకరాల చేపల చెరువులు పంట బోది మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది.
At: N. కొత్తపల్లి (V), ఉప్పలగుప్తం (M), అమలాపురం (TQ).
9246536745
9614334444

SOLAR PRODUCTS

సూర్యకిరణ్ పవర్ సొల్యూషన్స్ ద్వారా TATA 3KW Rs.78,000 సబ్సిడీతో సోలార్ ప్లాంట్ నిర్మించుకుంటే 360 యూనిట్లు కరెంటు ఉచితం ✆ 8500943288

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము. ★ అమలాపురం ★ రాజమండ్రి ★ కాకినాడ సెంటర్లలో 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554, 2) సరస్వతీ షాప్, గోదావరి గట్టు, రాజమండ్రి. సెల్: 9966666659. J.శ్రీనివాస్ www.icasindia.org

REAL ESTATE

GENERAL

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చ॥ గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Cont: 98660 22884.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,తాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పు రావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

శ్రీవైజయంతి రియల్‌ఎస్టేట్. మాపద్ద స్థలాలు, న్యూబిల్డింగ్స్, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి వైజాగ్ పరిసరాల్లో లభించును. 99122 93239, 98484 49193

FLAT FOR SALE

KAKINADA CITY

Premium Luxury 2/3 BHK Flats for sale. Flat 41 Lakhs only, Flat 54 Lakhs only. Cont: 98482 66054.

Ready to occupy N/S 3 BHK 1700 sft @ Satya Prasanna Nagar, Near Devi Multiplex, Kakinada ✆ 99498 59169/91332 25103.

రెడీటు ఆక్యుపై, కాకినాడ, శశికాంత్ నగర్, వి.ఎస్.లక్ష్మీ కాలేజ్ దగ్గర 1100 Sft. నార్త్ & సౌత్ 2BHK న్యూఫ్లాట్స్ అమ్మకం. 100% ఫైనాన్స్ కలదు. ✆ 9440341238

రెడీ టు ఆక్యుపై, కాకినాడ, గాంధీనగర్ రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. E&S Facingసెమిడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకమునకు. 9989032029, 9640329999

కాకినాడ, గాంధీనగర్ అయ్యర్ హోటల్ దగ్గర 2BHK(850 Sft), లిఫ్ట్, జనరేటర్ సదుపాయం, అచ్యుతాపురం గేటు దగ్గరలో 2BHK(1450 Sft) ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. ✆ 9381309166

కాకినాడ, శశికాంత్‌నగర్ బాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK 1100 Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై. Contact: 98664 71586, 99890 32029.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో బాష్యం స్కూల్ ప్రక్కన E/F 2BHK కొత్త ఫ్లాట్ 1082sft న్యూ TV, Ac & వుడ్‌వర్క్‌తో 53లక్షలకు అమ్మకం. ✆ 99890 14170

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్డ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

★★★ కాకినాడ, రాయుడు పాలెం 2 BHK, 3 BHK N/F, W/F సర్పవరం E/F, W/F Flats కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99662 72417.

RAJAMAHENDRAVARAM CITY

Sale East face 2BHK 4th floor Satyarama Residency Pragathi Marg RJY. Contact: ✆ 9440119412.

1,2& 3BHK కేవలం 18L లాలాచెరువు, 36L లాలాచెరువు & 46L కోటగుమ్మం, రాజమండ్రి సిటీ లిమిట్స్. ✆ RAGAAS, 9346236485, 9573633978.

89లక్షలకే 3BHK పర్నిష్డ్ 1240 Sft. 3rd ఫ్లోర్, కార్‌పార్కింగ్‌తో అమ్మకం. Rjy, NH మోరంపూడి Jn, భవ్యశ్రీనిటి Apt., 8639916991, 9154989444

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK నార్త్ ఫేసింగ్ (1534 sft) అమ్మకం. ✆ 9246776650

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధి నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK E/W ఫేసింగ్ (1405 sft) అమ్మకం. ✆ 9246776650

RJY JN రోడ్ మోడల్ కాలనీ రోడ్‌లో మూన్‌లైట్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ W/F 3BHK ఫ్లాట్ (1500sft) కార్ పార్కింగ్‌తో అమ్మబడును 9440868111

గృహప్రవేశమునకు సిద్ధంగా వున్న 2 BHK Flats అమ్మకం. రాజమండ్రి GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా, Royal Plaza అపార్ట్‌మెంట్‌లో. Contact: 91334 50414

రాజమండ్రి, రామాలయం జంక్షన్, AVA రోడ్, JN రోడ్, విద్యుత్ కాలనీ, సాయినగర్‌లలో 3 BHK ఫ్లాట్స్ కొరకు డైరెక్ట్ పార్టీలు సంప్ర॥ ✆ 96761 44027.

GENERAL

2BHK Flat, 5th Floor, Aishwarya Apartment, Near GPT Road, Mehar Nagar, Kakinada. (No Brokers), Contact Cell: 94916 31579.

1BHK Flat for Sale. (2nd Floor, Lift, Car parking) Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rajahmundry, ✆ 9494957489

RJY, స్వరూప్‌నగర్‌లో E & N/F, 2BHK, 1050, 1055 Sft. ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా అమ్మకం. ✆ 9948227179, 9705379955

రాజమండ్రి A.V.A.రోడ్, మహాలక్ష్మి టెంపుల్ దగ్గర, ద్వారక హోమ్స్ లో 3 BHK ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్, బ్యాంక్ లోన్స్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ✆ 99596 66886

కాకినాడ, నరసన్ననగర్ కరణం గారి జంక్షన్ "లక్ష్మీప్రశ్య" అపార్ట్‌మెంట్‌లో నాలుగవ ఫ్లోర్, బిల్డింగ్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK, 1508Sft. వైశాల్యం 60 చ||గ|| Cell: 9346576883

రాజమండ్రి E/F, 1st ఫ్లోర్ 3B/R, కార్‌పార్కింగ్, లిఫ్ట్ అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్డు, మార్కెట్ యార్డ్‌వద్ద. Cell: 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కొండయ్యపాలెం కొత్తబ్రిడ్జి దగ్గర 3BHK ఇండివిడ్యువల్, రెడీటు ఆక్యుపై గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ 2 ఫ్లాట్స్ రెసిడెన్షియల్, సెమీ కమర్షియల్ అమ్మకం. ✆ 9989941785

కాకినాడ, అశోక్‌నగర్ గోకులం గుడి వద్ద 220 Sqdsలో 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 94400 47564.

కాకినాడ, గాంధీనగర్, చాగంటివారి వీధి అరుణ హాస్పిటల్‌దగ్గర గ్రూపుహౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1145Sft, N/F, హౌస్ అమ్మకం. ✆ 7036808899, 8019508572

KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం ముసలమ్మతల్లి గుడి పక్కన పిల్లి అనంతలక్ష్మి కళ్యాణమండపం వెనుక 315 గ|| N/F ఇల్లు అమ్మకం. ✆ 9945289055, 98856 24672

కాకినాడ, చీడిగ, రెవెన్యూ కాలనీ వాటర్ ట్యాంక్ రోడ్‌లో సౌత్ - ఈస్ట్ కార్నర్ 289 గజాల్లో హౌస్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95054 56399.

కాకినాడ, సర్పవరం, జనచైతన్య లేఅవుట్‌లో 117 చ||గ|| N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2 BHK బిల్డింగ్ సీలింగ్, వుడ్‌వర్క్‌తో అమ్మకం. ✆ 9989014170

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి ఆనందనగర్‌లో రెసిడెన్షియల్ ఏరియాలో DTCP లేఅవుట్ 250 Sq.f (38x60) S/Fలో ఉన్న బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 7799667999

కోటిరూపాయల G+1 బిల్డింగులు సగంకంటే తక్కువ ధరకే అమ్మకం. రాజమండ్రి, దవళేశ్వరం మెయిన్ రోడ్‌లో 20K అద్దెలతో. ✆ 9985352579, 9392271240

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ||లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్ర|| 98492 45886.

GENERAL

కొవ్వూరు RTC కాంప్లెక్స్ దగ్గర అనంగ్‌పాల్ స్ట్రీట్ మెయిన్ రోడ్‌కి చేర్చి 180 గ|| స్థలంలో 2 ఫ్లోర్‌ల బిల్డింగ్ అమ్మబడును. ✆ 85005 20070.

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell. 9392122526.

రాజమండ్రి, లక్ష్మీవారపు పేటలో రామాలయం ఎదురుగా ఉన్న సందులో 52 గజాల బిల్డింగ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. Cell: 98662 99038.

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎకరముల పొలంఅమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు ఆనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్, 9399934499

MUMMIDIVARAM

ఐ.పోలవరం మం., కేశనకుర్రు పరిధిలో 11 ఎ|| కొబ్బరితోట & రొయ్యల చెరువులు 660 కొబ్బరి మొక్కలు & 4 ఎ|| వరిపొలం, తాళ్ళరేవు మం., బాపనపల్లిలో 1.5 ఎ|| వరిపొలం అమ్మకం. ✆ 9963286797.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 9848582586.

GENERAL

3 Cents East Facing land in housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

స్థలం అమ్మబడును
కాకినాడ జిల్లా, జగ్గంపేట హైవేకి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో గుర్రంపాలెం రోడ్ లో బాలాజీ రైస్ మిల్లు దగ్గర 5-1/2 ఎకరాలు అమ్మకం రియల్ ఎస్టేట్ కు అనుకూలం.
✆ 99890 41637

పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470.

తూ గో జిల్లా, రాజోలు మం: తూర్పు పాలెంలో అరఎకరం కొబ్బరితోట 65 లక్షలకు అమ్మకానికి ఉన్నది. ✆ 9963932507

సంక్రాంతి ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో హైవేకి 8 Kmలో ఎకరం 18 లక్షలు రూ|| చొప్పున 1 ఎకరం నుండి 5 ఎకరాలు తీసుకోవచ్చును. రిజిస్ట్రేషన్ ఛార్జ్ ఎక్స్ ట్రా. మీదగ్గర ఏదైనా ప్రోపర్టీ ఉంటే ఇందులోకి ఎక్చేంజ్ కూడా చేసుకోవచ్చు. నాకు వాట్సాప్ కాల్స్ మాత్రమే వస్తాయి. వివరములకు: ఆంధ్రాశబరిమలై వ్యవస్థాపక ధర్మకర్త, కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి, Cont. Cell: 95502 58507.

రాజమండ్రి హుకుంపేట గ్రామంలో DTCP లేఅవుట్ ప్లాట్No.55 E.ఫేస్ NHరోడ్ 34అ|| W34, N60, S60. Dమార్ట్ ప్రక్కన 226 చ||గ|| అమ్మకం. 8885840666

LAND FOR SALE
రాజమండ్రి AVA రోడ్డు అనుకుని ఉన్న కమర్షియల్ సైట్ సౌత్ ఫేసింగ్ PRISM పక్కన రెండవ సైటు 3330 గజాలు (70 సెంట్లు) అమ్మకమునకు కలదు.
✆ 93465 76883

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖ జిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం పూల మార్కెట్ దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్, రోడ్డుకు రెండవ బిట్టు, 410 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 95057 78888

KKD, గైగోలుపాడు రామాలయం వద్ద 100 గజాల W/F స్థలం 40 అ|| రోడ్‌కి చేర్చిఉన్నది 33 లక్షలకు & చేబ్రోలు హైవే కోళ్ ఫారమ్‌వద్ద 50 సెంట్ల వరిపొలం అమ్మకం. ✆ 7989287887

కాకినాడ చుట్టు స్థలాలు: సెంటు అన్నవరం బస్‌స్టాండ్ 11 లక్షలు, మాధవపట్నం బస్‌రోడ్ 9 లక్షలు, పెద్దాపురం బస్‌రోడ్ 6 1/2 లక్షలు. ఉండూరు ఊరిలో 3 1/2 లక్షలు 9063385043

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడ, 50 బిల్డింగ్స్ హంగ్రీ బర్డ్స్ రెస్టారెంట్ వెనుకల S/F 294 చ||గ|| (44x60)లో స్థలం + బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 99492 12228.

KAKINADA RURAL

గంగనాపల్లి, వేద పాఠశాల ఎదురుగా 333 గజాల తూర్పు ఫేసింగ్ స్థలము అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 7386140699, 9441463315.

కాకినాడ, సర్పవరం పోస్టల్‌కాలనీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి గుడివద్ద N/F 1600 to 1800 చ||గ||లలో గల స్థలములు అమ్మకం. 94901 24178, 99519 99060.

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ||లు W/F ✆ 9492123355.

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ||గ||లు, 40అ||ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

స్థలం అమ్మకం
రాజమండ్రి, రాజా థియేటర్ దగ్గర, కోరుకొండ రోడ్‌కి 2వ సైట్ 4500 చ॥గ॥లు (కొలతలు పొడవు 210 x 205 వెడల్పు) అమ్మకం. టైల్స్ గొడౌన్, సిమెంట్ గొడౌన్, ఐరన్ గొడౌన్ మరియు నర్సరీలు, చర్చికి అనుకూలమైనది మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును.
93478 49499
83283 12834

240 sq.yds North facing Layout plot for sale beside GSL Medical college, Rajahmundry contact: 8106986340

Adarsh Nagar, Rjy East Railway station road 30x60-200 sqy N/W corner, East & West facing DTCP bits for Sale. ✆ 91772 76989

రాజమండ్రి A.V.A.రోడ్డులో 484 చ||గ||ల స్థలం. సౌత్ వెస్ట్ కార్నర్ బిట్ విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. Contact Cell: 94925 84111

472 చ||అ|| (237&235) మొత్తంగా లేదా విడివిడిగా ఉత్తర ముఖం, చైతన్యనగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ రోడ్డు, Bommuru D-Martకి అతి దగ్గరలో హుకుంపేట వద్ద అమ్మకం. ఫోన్: 8121663084

రాజమండ్రి టౌన్ మరియు రాజమండ్రి చుట్టుపక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్ Cont: ✆ 94407 68182

రాజమండ్రి సిటీలో RUDA Approval Open Plots చ||గ|| 14,999/- & దివాన్‌చెరువు దగ్గర 5,50,000/-కే 100 చ||గ|| అమ్మకం. ✆ 9121815875

రాజమండ్రి - కోలమూరులో పిన్నంరెడ్డి రాజబాబుగారి లేఔట్‌లో ఒక్కొక్కటి 200 చ||గ|| W.F. 5 & S/F 2 ప్లాట్స్ ఏకమొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 98496 48025.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy బొమ్మూరులో రుడా అప్రూవ్డ్ వెంచర్లో 150 చ.గ. స్థలం 18 లక్షలకే మరియు 2 B/R హౌస్ 39 లక్షలకే. 90% బ్యాంక్ లోన్, బాలు, 7981326663

దివాన్‌చెరువు పంచాయితీలో, పాలచర్ల రెవెన్యూ గ్రామంలో సాకేత్‌నగర్-2 వెంచర్‌లో 220 చ||గ|| 2 స్థలములు ప్రక్కప్రక్కనే ఉన్న W/F స్థలాలు అమ్మకం. ✆ 9951155666

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/-లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

బొమ్మూరులో 300 గజాలు E/F, W/F 150 గజాలు, రాజవోలులో 200 గజాలు E/F, గజం 7500/-కు మాట్లాడుకోవచ్చు. Contact Cell: 95154 11588.

RJY, గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు W/F 127.77 చ||గ|| స్థలం అమ్మకం. బ్యాంక్ లోన్ కలదు. Cell: 95150 53171

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ||గ|| 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 98485 82586.

GENERAL

South facing 220 sq.yards (36ft x55ft) Plot in Seshadri Layout, Bommuru. Mob: 7013983818

రాజానగరం దగ్గర గండేపల్లిలో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు 3 1/2, 4 సెంట్లు స్థలాలు కలవు. E/W ఫేసింగ్‌తో, కరెంట్ & వాటర్ కలదు. ✆ 79896 43048.

రాజమండ్రి కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

రాజమండ్రి 1సెంటు 2ల|| ప్లాటు సైజు 4 సెంట్లు+6+8+12, నియర్ కోరుకొండ 4 లైన్ రోడ్‌కి దగ్గరలో రుడా - DTCP ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 76748 33422

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

గోకవరం మెయిన్‌రోడ్ Opp. బ్రహ్మంగారి గుడి, బజాజ్ షోరూం ప్రక్కన 770 చ॥గ॥ E/F లో గల స్థలం అమ్మకం. (E.G. Dist.) ✆ 9490708530.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ||గ|| స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ||గ||-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

కొవ్వూరులో హైవే (NH-6)ని ఆనుకొని రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిట్ 222 చ||గజాల స్థలము అమ్మకమునకు కలదు. Contact Cell: 99591 55040.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు 115 గజాలు వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్‌లు, స్థలాలు అమ్మబడును. సెల్: 8309187875, 9381171019

రాజమండ్రి నుండి గోకవరం, హైవే ఫేసింగ్, గోకవరం ఎంట్రన్స్ E/F, 175 చ||గ|| గల 3000 చ||గ|| స్థలం వ్యాపార సంస్థలకు అనువైనది అమ్మకం. 9490023545

LEASE/ RENT

GENERAL

మండపేటలో థియేటర్/ ఫంక్షన్ హాల్/ షాపింగ్ మాల్ లేదా ఇతర వాణిజ్య అవసరాల కోసం థియేటర్ షెడ్ లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: 9347710005

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం..
VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరముల కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

Independent Portion E/F 3BHK 2000 sft cupboards carparking for Office/ Guest/ Residence Rent 25K & E/F 2BHK, 1stfloor, 1000sft Bachelors/ family Rent 10K@H.No:70-2-162/2, Nr boatclub, Kkd 6281722458

రాజమండ్రి కలెక్టరేట్ దగ్గర బొమ్మూరు మురళీకొండ వాటర్ ట్యాంక్ వీధిలో 2BHK ఇండివిడ్యువల్ W/F బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు ✆ 85008 09566.

తుని ఆంధ్రరత్నా రోడ్ పిఠాపురం డాక్టర్ గారి హాస్పిటల్ ఎదురుగా షాపులకు, ఆఫీసులకు, బ్యాంకులకు అనువైన 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 3000 Sft. పార్కింగ్ కలది అద్దెకు ఇవ్వబడును. ✆ 98486 78831

కాకినాడ, IDEAL కాలేజ్ దగ్గర రాజేశ్వరినగర్‌లో 4 ఫ్లోర్లు (2BHK, ఫ్లోర్‌కి ఒకటి) గల E/F బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు లేదా అమ్మకం. ✆ 8106706066

రాజమండ్రి JN రోడ్, స్మార్ట్ బజార్ ప్రక్కవీధి 2BHK 1250sft GF/N/E కార్నర్ పక్కావాస్తు, పెద్దగదులు, హాల్, CCకెమెరా, మార్బుల్ ఫ్లోర్ కార్‌పార్కింగ్ 99124 03457

COMMERCIAL

4BHK Flat with 2 Car parking, Near GAIL Office in Rajahmundry. Suitable for Corporate Office/ Guest House. Contact Cell: 9347146720

TO - LET
కాకినాడ జిల్లా, కృష్ణవరం టోల్గేట్ హైవేకి చేర్చి, జగ్గంపేటకు 7 KM, 3 ఎకరాలలో 4000 చ॥అ॥ గొడౌన్ ,75 HP పవర్, పార్కింగ్ ప్లేస్ తో అద్దెకు కలదు.
✆ 99890 41637

కాకినాడ, అచ్చంపేట జంక్షన్, కొత్తూరు వెళ్లే రోడ్‌లో E/F 18 రూమ్స్‌తో హాస్పిటల్స్/హోటల్స్ నిమిత్తం నిర్మించిన (G+3 బిల్డింగ్) అద్దె కొరకు సంప్ర: 99485 66535.

నిడదవోలు-యర్నగూడెం రోడ్‌లో మోర్ సూపర్ మార్కెట్ పైన 3400 Sft. 1st ఫ్లోర్ బిల్డింగ్ ఇన్సూరెన్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. ✆ 9849408012

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-99595 38568, 96664 30366.

RJY తిలక్‌రోడ్, ఆర్యాపురం బ్యాంక్ రోడ్‌లో BSNL టవర్ ఎదురు 2nd ఫ్లోర్ 2500Sft సాఫ్ట్‌వేర్ ఆఫీసులకు అద్దెకు. ✆ 7680883393, 9866333393.

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం||, బిల్డింగ్ 1300 Sft. ఈచ్‌ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 94411 17819.

JOBS

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Cell: 63024 84206.

RJY, Danavaipeta - Feminine Skin Hair Beauty Studio, Requires Experienced Female Beautician. Good Salary. ✆ 99123 44594.

Diploma Civil Engineer 2 years exp. in CAD, Site Supervision, Akruthi, Kkd. Contact Cell: 98483 79018.

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్రదించండి Cell: 98661 43740.

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 80991 91919.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్స్ & ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పని చేయుటకు బాయ్స్‌సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ESI + PF కూడా కలదు. 94947 11544, 97017 30347.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), ANM, GNM, గైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవ మహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/-. 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ల వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్నర్స్ కావలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am -7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 8125609569.

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యానీ, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

FMCG షాపింగ్ ద్వారా Work from Home చేసి ఆదాయం సంపాదించే అవకాశం (M/F). పెట్టుబడి లేదు. లక్ష్మీః 8886213940, 9494604315.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పని చేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ✆ 99490 21122, 96764 91122.

సెక్యూరిటీ సూపర్వైజర్/ ఇన్స్పెక్టర్
కాకినాడలో పని చేయుటకు కనీసం 4-5 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను.
మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత.
శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్.
IDA, కాకినాడ.
సెల్: 80085 77055

RJYలో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు వంటమనిషి, ఆయా, స్వీపర్, లేడీ వార్డెన్ కావలెను. Age: 35 సం||లోపు. Contact: 94937 15552.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు, వసతి సౌకర్యం కలదు. ✆ 80080 61818.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జెస్, కో-ఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Contact: 81798 05919.

VIPs హైదరాబాద్ ఇంట్లో వంట పనికి పురుషులు / స్త్రీలు కావలెను. వసతి, భోజనం, మంచి జీతం. Contact Cell: 79954 66159.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో జాబ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 20K to 30K. ✆ 83328 80781.

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Q: ఇంటర్ MLT/ B.Sc.(MLT) & రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. Contact Cell: 98852 11122, 90008 22229.

ఇంట్లోనే ఉండి ఇంటి పనులు చేయుట కోసం మహిళ కావలెను. నెలకు జీతం: 20,000/- హైదరాబాద్. సంప్రదించండి: 99895 87457.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

మన జిల్లాలో మండలానికి ఒకరు చొప్పున అమృతాంజన్, జండుబామ్, శాస్త్రిబామ్, విక్స్, వేజలైన్, ఇనో, సైబాల్, ఆల్‌అవుట్ మొ||నవి సేల్ చేయుటకు ✆ 9246691910.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

MARKETING/ SALES

25 వేలు జీతం + ఇన్సెంటివ్- మకాడమియా వెంచర్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ మేనేజర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ M/F కావలెను. 8341118365.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి చార్‌ధామ్, నేపాల్ + ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్ ✆ 93983 36779

EENADU
for Advertisement Contact:
8008597607

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్ నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాఠశాల సంక్రాంతి సంబరాల్లో అపశ్రుతి

ఇద్దరు విద్యార్థినులకు గాయాలు

బొమ్మూరు (హుకుంపేట): ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. శుక్రవారం జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం శివారులోని ఓ పాఠశాలలో భోగి మంట వేశారు. 3, 4వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు దగ్గరగా ఉండటంతో వారి దుస్తులకు మంటలు అంటుకున్నాయి. వెంటనే వారిని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఒకరికి కాళ్లు, మరొకరికి చేతులపై గాయాలు అయ్యాయి. ప్రాణాపాయం లేదని, కోలుకునేందుకు మూడువారాలు పడుతుందని వైద్యులు తెలిపారు. దీనిపై ఎంఈవో తులసీదాస్‌ను సంప్రదించగా విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ చేయిస్తామన్నారు. సీసీ ఫుటేజీని పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

'ఉపాధి' పథకం పేరు మార్పుపై ఉద్యమాలకు సిద్ధం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరైన విధానం కాదని, దీనిపై ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు తెలిపారు. శనివారం రాజమహేంద్రవరంలోని ఆనంద్ రీజెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 శాతంగా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. భాజపా పాలనలో 60:40 శాతం నిధులు కేటాయించాలని ఆదేశించిందన్నారు. దీనిపై 45 రోజుల పాటు దశల వారీగా క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) **SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీమతి మేడపాటి పద్మావతి, భర్త: శ్రీ ఎమ్. ప్రసాద్ రెడ్డి, డి.నెం. 3-31, సుబ్బారాయుడు గుడి దగ్గర, మంగళి విష్ణు వీధి, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా - 533342. **శ్రీ మేడపాటి ప్రసాద్ రెడ్డి,** తండ్రి : శ్రీ ఎమ్. రామ్ మోహన్ రెడ్డి, డి.నెం. 3-31, సుబ్బారాయుడు గుడి దగ్గర, మంగళి విష్ణు వీధి, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా - 533342. **డిమాండ్ నోటీసు తేది: 04-06-2023**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.06.2023 నాటికి **రూ.50,27,525/- + తేది.05.06.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.16-12-2025 నాటికి **రూ.59.68 లక్షలు + తేది.17.12.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ఆస్తుల షెడ్యూలు వివరములు:

అనపర్తి ఎస్ఆర్ఓ, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.747/2018, తేది.16.03.2018 ప్రకారం శ్రీమతి మేడపాటి పద్మావతి, భర్త: ఎమ్. ప్రసాద్ రెడ్డి గారి పేరున గల ఆస్తి : షెడ్యూలు-ఏ: (ఐటమ్స్ 1,2,3,4లకు ఉమ్మడిగా కలదు): తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, దుప్పలపూడి గ్రామం & గ్రామ పంచాయితీ, 2వ బ్లాక్ వద్ద, ఆర్.ఎస్.నెం.328/2 లోని ఎ.3.96 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.2.93 సెంట్లులో పడమర వైపున 412 చ॥గ॥లు లేదా 346.08 చ॥మీ॥ల విస్తీర్ణంలో పడమర వైపున గల ఖాళీ స్థలం అందు డోర్ నెం.2-254/1, ప్రస్తుత డోర్ నెం.2-366తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : 47'-06' - వీధి, **పడమర:** 47'-06" - చింతా సూర్యనారాయణ రెడ్డి (ఈ ఆస్తికి చెందిన గోడ) గారికి చెందిన రైస్‌మిల్, **ఉత్తరం** : 78'-00" - గద్ది రాము (ఈ ఆస్తికి చెందిన గోడ) గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 78'-00" - ద్వారంపూడి సత్య సాయి లీల గారి ఖాళీ స్థలం (రోడ్డు విస్తరణకు విడిచిపెట్టబడినది).

పైన తెలిపిన హద్దులలోని మొత్తం విస్తీర్ణంలో 1/10 వంతు వాటా అనగా 41.2 చ॥గ॥లు లేదా 34.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో నిర్మించిన క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం దానికి అనుసంధానించబడిన అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

షెడ్యూలు-బి: ఐటమ్-1: Property ID: SBIN 77714749470: పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం నందు నిర్మించిన భవనం మొదటి అంతస్తు నందు 450 చ॥అ॥ల ఏరియా (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో సహా), ఎలక్ట్రిక్ మీటర్ నెం.144011000415, అసెస్మెంట్ నెం.366, డోర్ నెం.2-366తో గల ఫ్లాట్ నెం.ఎఫ్-1. **హద్దులు: తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్-2, **ఉత్తరం:** కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై. **పైన తెలిపిన ఆస్తి దానికి అనుసంధానించబడిన అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.**

రిజర్వు ధర : రూ.6,00,000/- ధరావత్తు : రూ.60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

Property ID: SBINKRUPANILAYAMF2: అనపర్తి ఎస్ఆర్ఓ, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2478/2017, తేది.18.09.2017 ప్రకారం శ్రీమతి మేడపాటి పద్మావతి, భర్త: ఎమ్. ప్రసాద్ రెడ్డి గారి పేరున గల ఆస్తి :షెడ్యూలు-బి: ఐటమ్-2: పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం నందు నిర్మించిన భవనం మొదటి అంతస్తు నందు 450 చ॥అ॥ల ఏరియా (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో సహా), ఎలక్ట్రిక్ మీటర్ నెం.819, అసెస్మెంట్ నెం.366, డోర్ నెం.2-366తో గల ఫ్లాట్ నెం.ఎఫ్-2. **హద్దులు: తూర్పు :** ఫ్లాట్ నెం.ఎఫ్-2, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్-3, **ఉత్తరం** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై. **పైన తెలిపిన ఆస్తి దానికి అనుసంధానించబడిన అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.**

రిజర్వు ధర : రూ.6,00,000/- ధరావత్తు : రూ.60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

Property ID: SBINKRUPANILAYAMF3: ఐటమ్-3: పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం నందు నిర్మించిన భవనం మొదటి అంతస్తు నందు 450 చ॥అ॥ల ఏరియా (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో సహా), ఎలక్ట్రిక్ మీటర్ నెం.1180, అసెస్మెంట్ నెం.366, డోర్ నెం.2-366తో గల ఫ్లాట్ నెం.ఎఫ్-3. **హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.ఎఫ్-2, **పడమర** : ఫ్లాట్ నెం.ఎఫ్-4, **ఉత్తరం** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై. **పైన తెలిపిన ఆస్తి దానికి అనుసంధానించబడిన అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.**

రిజర్వు ధర : రూ.6,00,000/- ధరావత్తు : రూ.60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

Property ID: SBINKRUPANILAYAMF4: ఐటమ్-4: పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం నందు నిర్మించిన భవనం మొదటి అంతస్తు నందు 450 చ॥అ॥ల ఏరియా (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో సహా), ఎలక్ట్రిక్ మీటర్ నెం.779, అసెస్మెంట్ నెం.366, డోర్ నెం.2-366తో గల ఫ్లాట్ నెం.ఎఫ్-4. **హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.ఎఫ్-3, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్-5, **ఉత్తరం** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై. **పైన తెలిపిన ఆస్తి దానికి అనుసంధానించబడిన అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.**

రిజర్వు ధర : రూ.6,00,000/- ధరావత్తు : రూ.60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటమ్స్ 1,2, 3 &4 లకు ఉమ్మడి పార్కింగ్: నివాస భవనం క్రింది అంతస్తు నందు 920 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన కామన్ బైక్ & కార్ పార్కింగ్ ఏరియాతో గల ఆస్తి. **హద్దులు: తూర్పు** : రాజా వీధి, **పడమర** : 47'-06" - చింతా సూర్యనారాయణ రెడ్డి (ఈ ఆస్తికి చెందిన గోడ) గారికి చెందిన రైస్ మిల్ ఆస్తి, **ఉత్తరం** : 78'-00" - గద్ది రాము (ఈ ఆస్తికి చెందిన గోడ) గారి ఆస్తి, **దక్షిణం:** 78'-00" - ద్వారంపూడి సత్య సాయి లీల (రోడ్డు విస్తరణకు విడిచిపెట్టబడినది) గారి ఖాళీ స్థలం.

పైన తెలిపిన పార్కింగ్ ఏరియా ప్రతీ ఫ్లాట్‌కు 1/5 వంతు వాటా అనగా 184 చ॥అ॥లు మరియు 1/10 వంతు వాటా 1.5 హెచ్.పి సామర్థ్యం గల మోటార్‌తో కలదు.

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 08-01-2026 ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోరాహోరీగా ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు

▲ మొదటి స్థానంలో అనపర్తి నియోజకవర్గం జట్టు

అనపర్తి జట్టు సభ్యుడికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం: మండలం వేళ్లచింతలగూడెంలో ఆర్అండ్ఎం ఫౌండేషన్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు శనివారం హోరాహోరీగా సాగాయి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలోని ఎనిమిది మంది ఎమ్మెల్యే ఈ పోటీల్లో పాల్గొన్నారు. మ్యాచ్‌లు పూర్తయ్యేసరికి రన్ రేట్ ఆధారంగా అనపర్తి నియోజకవర్గం మొదటి స్థానం, రెండో స్థానంలో ఉంగుటూరు, మూడో స్థానంలో రాజమహేంద్రవరం నగర జట్లు నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే వెంకటరాజు, ఆర్అండ్ఎం ఫౌండేషన్ ఛైర్మన్ ఘంటా మధు కృష్ణ జ్ఞాపికలు అందజేశారు.

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ఒక్కరోజులో పూర్తి చేయాలని..

మొదటి మ్యాచ్‌లో ఉంగుటూరు నియోజకవర్గ జట్టు మూడు వికెట్లు కోల్పోయి 42 పరుగులు చేయగా ఏలూరు జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 35 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైయింది. రెండో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గోపాలపురం నియోజకవర్గ జట్టు నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 42 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన చింతలపూడి జట్టు 35 పరుగులు చేసి ఓటమి చెందింది. మూడో మ్యాచ్‌లో పోలవరం జట్టు 50 పరుగులు చేయగా అనపర్తి నియోజకవర్గ జట్టు 4.3 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 53 పరుగులు చేసి విజయం సొంతం చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో రాజమహేంద్రవరం నగరం - అనపర్తి నియోజకవర్గాల జట్ల మధ్య సాగింది. రాజమహేంద్రవరం నగర జట్టు 4 పరుగులతో విజయం సొంతం చేసుకుంది.

అలరించిన ఎమ్మెల్యేలు...

గోపాలపురం, చింతలపూడి, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మ్యాచ్ చివరి వరకు తోటి ఆటగాళ్లతో సమానంగా ఆడారు. మద్దిపాటి వెంకటరాజు బ్యాటింగ్ చేసే సమయంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ బౌలింగ్ చేశారు. ఎంపీకి గోపాలపురం ఎమ్మెల్యే బౌలింగ్ చేయగా, మిగిలిన ఎమ్మెల్యేలు నాలుగు, ఐదు బంతులు ఆడి మైదానం వీడి తమ జట్లను ప్రోత్సహించారు.

మలేసియాలో అరెస్టయి అవస్థలు

● ఎమ్మెల్యే చొరవతో కొవ్వూరు చేరిన మహిళ

ఎమ్మెల్యే ముప్పిడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దీపిక

కొవ్వూరు పట్టణం: జీవనోపాధి నిమిత్తం మలేషియా వెళ్లి అనుకోని పరిస్థితుల్లో అరెస్టయిన మహిళ తిరిగి కొవ్వూరు చేరుకున్నారు. కష్టంలో ఉన్న తనకు సహాయం అందించి సొంతూరికి తీసుకొచ్చేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల ప్రకారం.. కొవ్వూరు 3వ వార్డుకు చెందిన నంబూరి దీపిక ఇద్దరు పిల్లలను తల్లిదండ్రుల వద్ద వదిలి ఏజెంట్ల ద్వారా గతేడాది ఫిబ్రవరిలో మలేషియాలోని ఒకరి ఇంట్లో పనికి వెళ్లారు. [illegible]

భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడాలి

మాట్లాడుతున్న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్

కొవ్వూరు పట్టణం: భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకుని అంబేడ్కర్ కోరుకున్న సమానత్వ సాధన చేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. [illegible] ... బీఎస్‌వీ రమణమూర్తి, ... శ్రీనివాసమూర్తి, ... సూర్యనారాయణ, ... లను అందించారు.

కాలువలో పూడిక తొలగిస్తుండగా కూలిన గోడ

● పనులు చేస్తున్న కార్మికుడి మృతి

మృతిచెందిన వీరబాబు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు మండలం [illegible] పూడి గ్రామంలోని ప్రధాన కాలువలో పూడిక తొలగింపు పనులు చేస్తుండగా శనివారం గోడకూలి ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయారు. [illegible] ... చెందిన కూలి కొమిరెడ్డి వీరబాబు (39) దుర్మరణం చెందారు. [illegible]

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లు)	ధర (రూపాయల్లో)
[illegible]	18,000
[illegible]	27,000
[illegible]	25,000
[illegible]	26,000
[illegible]	24,000
[illegible]	16,000-17,000
[illegible]	15,000-16,000
[illegible]	5,000
[illegible]	350

వెన్నెల చికెన్ ధర (కిలో రూపాయల్లో)

ఫారంకోడి	152.00
[illegible]	179.00
[illegible]	260.00
[illegible]	295.00

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : కోలా పుల్లయ్య, డి.నెం.4-37, [illegible] నగర్, వేమూరి, కరప మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533125. డిమాండ్ నోటీసు తేది: 27-06-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.26.06.2024 నాటికి రూ.59,52,187/- + తేది.27.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-01-2026 నాటికి రూ.64,97,271/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం. 11-24-1/ఏ, ఎల్‌పి నెం.4/86, ప్లాట్ నెం.47 వద్ద పాత ఆర్.ఎస్.నెం.161/1ఎ మరియు ఆర్.ఎస్.నెం.217/1 లోని 1398 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 740 చ॥గ॥లు(తూర్పు వైపు) విస్తీర్ణం గల ఓపెన్ నివాస ప్లాట్ యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018, తేది.04.10.2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు : 126'.0" - ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : 126'-0" - కృష్ణవేణి, భర్త: బోనం వెంకట రావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 53'.0"- 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 53'.0" - పుంత రోడ్డు.
పైన తెలిపిన హద్దులలోని 740 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ సూపర్ నిర్మాణాలు, ఉమ్మడి దారులు, నీటి మార్గాలు మరియు ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.1,11,00,000/- | ధరావత్తు : రూ.11,10,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:08-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.3-31, మంగళి విష్ణు వీధి, సుబ్బారాయుడు గుడి దగ్గర, మహేంద్రవాడ, అనపర్తి గ్రామం & మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533342. వేరొక చిరునామా: శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.2-9 (పాత), 2-10 (క్రొత్త), ఫ్లాట్ నెం.ఎస్-2, శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, గాంధీ నగర్, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా - 533342. డిమాండ్ నోటీసు తేది: 23-05-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.23.05.2025 నాటికి రూ.42,73,346/- + తేది.24.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.16-12-2025 నాటికి రూ.45,85,329/- + తేది.17.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ఆస్తి వివరములు: తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామం మరియు పంచాయితీ, బ్లాక్-2, సర్వే నెం.267/1 లోని 214.98 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 26.87 చ॥గ॥లు లేదా 22.47 చ॥మీ॥లు (1/8 వంతు వాటా) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో నిర్మించిన శ్రీ సాయి రెసిడెన్సీస్ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 705.05 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు గల 1634 చ॥అ॥లలో 1/8 వంతు వాటా అనగా 204.25 చ॥అ॥ల పార్కింగ్ స్లాట్ తో గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-2 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.2653/2017, తేది.04.10.2017, అనపర్తి జెఎస్‌ఆర్‌ఓ ప్రకారం శ్రీ మేడపాటి రామారెడ్డి గారి పేరున రిజిష్టరు కాబడినది. స్థలమునకు హద్దులు : తూర్పు : మండా సత్యపతి మరియు ఇతరులకు చెందిన స్థలం - 59.06 అ॥లు, దక్షిణం : రోడ్డు - 32.09 అ॥లు, పడమర : సొసైటీ బెల్లం బడి గోడ - 32.09 అ॥లు, ఉత్తరం : ఈ ఆస్తికి మరియు సొసైటీ బెల్లం బడికి మధ్య గల ఉమ్మడి దారి - 32.09 అ॥లు., అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. ఫ్లాట్ ఎస్-2కు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, ఉమ్మడి మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.20,00,000/- | ధరావత్తు : రూ.2,00,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మొబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-12-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-01-2026 నాటికి రూ.13,22,92,014.97/- + తేది.03.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర: కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/- | ధరావత్తు : రూ.37,60,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: [illegible] కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.
(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తులకు)

లోన్ అకౌంట్ నెం. RAJA4TF2207290010
[illegible]
ఋణగ్రహీతలు:
1.డుమ్మ రాంబాబు, తండ్రి : ముసలయ్య, హోల్‌సేల్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్ బిజినెస్, రెసిడెన్సీ అడ్రసు: డి.నెం.20-21, సాయి నగర్, ఎర్రకొండ, ధవళేశ్వరం: 533 125, తూర్పు గోదావరి జిల్లా.
2.కోన సత్యవతి, భర్త. శ్రీనివాసరావు, గృహిణి, డి.నెం.86-17-5/5, పెద్ద వీధి, శ్యామలాంబ స్కూల్ దగ్గర, తిలక్ వీధి, రాజమండ్రి:533 101, తూర్పు గోదావరి జిల్లా.
3.కోన గోపాల్ సాయి, తండ్రి. శ్రీనివాసరావు, డి.నెం.86-17-5/5, పెద్ద వీధి, శ్యామలాంబ స్కూల్ దగ్గర, తిలక్ వీధి,రాజమండ్రి :533 101, తూర్పు గోదావరి జిల్లా.
4.మిరియాల జ్యోతి సుదర్శన్ క్రాంతి, తండ్రి.వీర్రాజు, బిజినెస్, డి.నెం. 4-14, ఎస్సీ కాలనీ, జి.దొంతమూరు, రంగంపేట: 533 294, తూర్పు గోదావరి జిల్లా.
వారు చెల్లించవలసిన బకాయిమొత్తం రూ. 53,04,004/-(అక్షరాల ఏభై మూడు లక్షల నాలుగు వేల నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 23.12.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)ప్రకారం గౌరవనీయులైన ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కమ్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ రాజమహేంద్రవరం సిఆర్ఎల్.ఎమ్.పి.నెం308/2025,తేది.13.08.2025 ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14 కు అనుబంధమైన సదరు రూల్స్, 2002 నందలి రూలు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది. 08 జనవరి 2026 న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు ప్రత్యేకించి సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తంరూ. 53,04,004/- (అక్షరాల ఏభై మూడు లక్షల నాలుగు వేల నాలుగు రూపాయలు మాత్రమే) + ఇప్పటివరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిష్ట్రర్ ఏరియా,రాజమండ్రి సబ్ జిల్లా, రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్ ఏరియా, విల్ పురం,జిరాయితీ పోడి భూమి ఆర్. యస్ నెం. 284 లోని స్థలాన్ని ప్లాటులుగా విభజించి ప్లాటు నెం.56 లో పడమర భాగంలో 100 చ॥గ॥ లేదా 84. చ॥ మీ॥ స్థలం అందలి 538 చ॥ అ॥ ప్లింత్ ఏరియాతో క్రింది అంతస్తు మరియు 457 చ॥ అ॥ ప్లింత్ ఏరియాతో మెదటి అంతస్తు మరియు 457 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తుతో కూడిన డి.నెం. 86-17-5/5 గల ఆర్‌సిసి భవనమునకు కొలతలు మరియు హద్దులు: తూర్పు: 45.0 అ॥ ఆవల సత్యనారాయణ గారికి చెందిన ఇల్లు, దక్షిణం: 20.0 అ॥ టి. సూర్య సుమ గారికి చెందిన ప్లాటు నెం.65 లోని ఆర్‌సిసి భవనం పడమర: 45.0 అ॥ పి అప్పల సత్యనారాయణ గారికి చెందిన ప్లాటు నెం.55 లోని ఆర్‌సిసి భవనం ఉత్తరం: 30.0 అ॥ వెడల్పు గల లేవుట్ రోడ్డు 20.0 అ॥
ప్రదేశం:రాజమండ్రి, తేది:08.01.2026 | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ కె. సుధీర్ కుమార్, తండ్రి : డి. భాస్కరరావు, ఎస్‌సి పేట, పెదగూడెం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534316. వేరొక చిరునామా: శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ కె. సుధీర్ కుమార్, తండ్రి : డి. భాస్కరరావు, డి.నెం.9-9/2డి, బిసి కాలనీ, కూకునూరు, తాళ్ళపూడి, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534341. శ్రీ కాటూరి సుధీర్ కుమార్, ఎ.ఇ. ఎపిఇపిడిసిఎల్, ఇ.నెం.11-4-3, శ్రీనివాసపురం, కొవ్వూరు-533016. వేరొక చిరునామా: శ్రీ కాటూరి సుధీర్ కుమార్, తండ్రి : శ్రీ జాన్ సుందర్ రావు, డి.నెం.9-9/2డి, బిసి కాలనీ, కూకునూరు, తాళ్ళపూడి, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534341. డిమాండ్ నోటీసు తేది: 17-04-2023
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : రూ.55,75,744/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-01-2026 నాటికి రూ.66,07,954/- + తేది.07.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
వేగేశ్వరపురం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నెం.2286/2016, తేది.11.08.2016 ప్రకారం శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ సుధీర్ కుమార్, తండ్రి : శ్రీ డి. భాస్కరరావు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: షెడ్యూలు ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం గ్రామ పంచాయితీ గ్రామం & మండలం, తమిళనాడు చిప్స్ ఫ్యాక్టరీ దగ్గర, సమీప డి.నెం.1-100, గోపాలపురం వద్ద ఆర్.ఎస్.నెం.459/1సి లోని 484 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు (లివింగ్ & పార్కింగ్), 1 & 2 అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : రాజా వీధి - 80 లింకులు, పడమర : లేన్ - 80 లింకులు, ఉత్తరం: కె.దమయంతి గారి స్థలం - 126 లింకులు, దక్షిణం : కె. నాగమణి గారి స్థలం - 126 లింకులు. వాస్తవంగా హద్దులు : తూర్పు : రాజా వీధి - 52'.8", పడమర : లేన్ - 52'.8", ఉత్తరం: కేతిరెడ్డి దమయంతి గారి స్థలం - 83'.1", దక్షిణం : కర్రి నాగమణి గారి స్థలం - 83'.1".

రిజర్వు ధర : రూ.80,50,000/- | ధరావత్తు : రూ.8,05,000/- | బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम — A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం,మెయిన్‌రోడ్,కాకినాడ.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)ల నిబంధనలలో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లరు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో/ ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం+వడ్డీ,కాస్ట్స్,ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏదిఉన్నదో అలాగే" పద్ధతిలో తేది: 28.01.2026 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ప్రత్తిపాడు బ్రాంచి-9030559097
ఋణగ్రహీత : శ్రీ మనివిశెట్టి చిన్నబాబు తండ్రి: మనివిశెట్టి వీరబాబు, డోర్.నెం.10-6-91, రోడ్ నెం.4, బృందావన్ కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్,తెలంగాణ - 500035. సహఋణగ్రహీత : శ్రీ మనివిశెట్టి వీరబాబు తండ్రి: చిన్న రామారావు, డోర్.నెం.1-4, వనపర్తివారి రామాలయం, శృంగరాయునిపాలెం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533431.వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది.05.04.2025 నాటికి రూ.18,37,154/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పై ఏడు వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తుల వివరములు
1) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కొలమూరు గ్రామపంచాయతీ లిమిట్స్, కొలమూరు గ్రామము, యస్.నెం.356/1ఇ నందు శ్రీ మనివిశెట్టి వీరన్న పేరునగల 154 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం. 2 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నెం.02 లోని స్థలము.
రిజర్వుధర: 22,00,000/- | ధరావత్తు: రిజర్వుధరలో 10% | బిడ్ పెంపుదల: 25,000/-
2) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కొలమూరు గ్రామపంచాయతీ లిమిట్స్, కొలమూరు గ్రామము, యస్.నెం.356/1ఇ నందు శ్రీ మనివిశెట్టి వీరన్న పేరునగల 154 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.3 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నెం.01 లోని స్థలము.
రిజర్వుధర: 22,00,000/- | ధరావత్తు: రిజర్వుధరలో 10% | బిడ్ పెంపుదల: 25,000/-

గొల్లలమామిడాడ బ్రాంచ్ - 9324502491
ఋణగ్రహీత. 1): శ్రీ పడాల బుల్లి అశోక్ రెడ్డి తండ్రి: శాంసోను రెడ్డి, డి.నెం. 1-97, సుందర్ సౌధం అపార్ట్‌మెంట్, ఫ్లాట్ - జి 1 , గాంధీనగర్, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా - 533342. 2) కో-అప్లికెంట్ : శ్రీమతి ద్వారంపూడి నాగ రమ్య భర్త: బుల్లి అశోక్ రెడ్డి, డి.నెం. 1-97, సుందర్ సౌధం అపార్ట్‌మెంట్, ఫ్లాట్ - జి 1 , గాంధీనగర్, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా - 533342. 3) హామీదారు : శ్రీ పడాల శాంసోను రెడ్డి తండ్రి: రామకృష్ణ రెడ్డి, డి.నెం. 1-97, సుందర్ సౌధం అపార్ట్‌మెంట్ ,ఫ్లాట్ - జి 1 , గాంధీనగర్, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా - 533342. బకాయి మొత్తం: 29.01.2024 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.22,52,537/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై రెండు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)+ తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తుల వివరములు
యజమాని యొక్క పేరు శ్రీ పడాల బుల్లి అశోక్ రెడ్డి తండ్రి: శాంసోను రెడ్డి.
షెడ్యూల్ -ఎ: తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, దుప్పలపూడి గ్రామము, సమీప డి.నెం.2-123/2, ఆర్.యస్.నెం.315/2, 319 లో ఫ్లాట్ నెం. 50పి, 51 లో ఉన్న 596.13 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు భాగమైన 49.67 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో : తూర్పు : ఫ్లాట్ నెం 52, పడమర : ఫ్లాట్ నెం 48 & 49, ఉత్తరం : యస్.నెం.320 లోని స్థలము, దక్షిణం :33 అ॥ వెడల్పు గల రోడ్డు.
షెడ్యూల్ -బి: పైన షెడ్యూల్ - ఎ స్థలములో నిర్మించిన " మహిత్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. యస్ - 4 కు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో : తూర్పు : శూన్యాకాశము, పడమర :ఉమ్మడి వరండా, ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము.
రిజర్వుధర: 18,00,000/- | ధరావత్తు: రిజర్వుధరలో 10% | బిడ్ పెంపుదల: 20,000/-
స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6)/రూల్ 9(1) క్రింద పై ఋణం తీసుకొన్న ఋణగ్రహీతలు/లు మరియు హామీదారు/లకు పైన తెలిపిన తేదీన ఇ-వేలం జరుపబడుతుందని జారీ చేయబడుతున్న నోటీసుగా కూడా దీనిని పరిగణించాలి.
అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://baanknet.com లో సందర్శించగలరు.
తేది: 08.01.2026, ప్రదేశము: కాకినాడ | సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాజమహేంద్రవరం

రైతు బజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-22, వంకాయలు నలుపు-16/గులాబీ-28/తెలుపు-22/దొమ్మేరు-30, బెండ-48, కాకర-44, బీర పందిరి-38, దొండ-38, క్యారెట్-22, బీట్‌రూట్-20, గోరు చిక్కుళ్లు-30, దోస-32, ఆనబకాయ-24, చిక్కుళ్లు-20, పచ్చిమిర్చి-38, బంగాళదుంపలు-18/20, ఉల్లిపాయలు-21.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కార్యదర్శిగా శ్రీనివాస్

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీనివాస్ ప్రతిష్ఠాత్మకమైన జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన మూడేళ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా సూర్యనారాయణమూర్తి(రాజా), పాలకవర్గ సభ్యులు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీనివాస్‌కు శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

బాలబాలాజీస్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

ఆలయంలో వేదాశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లిలో కొలువైన బాలబాలాజీస్వామిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత, కొవ్వూరు అదనపు జిల్లా జడ్జి అనూరాధ, రాజోలు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ప్రమీలారాణి శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు.

శాస్త్రీయ భావజాలం వ్యాప్తి చేయాలి

టి.నగర్, న్యూస్‌టుడే : సమాజ మార్పు కోసం శాస్త్రీయ భావజాలాన్ని వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు తెలిపారు. ఈ మేరకు శనివారం జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు బూల చైతన్యశేఖర్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. అంబేడ్కరిజం, మార్క్సిజం, హేతువాదాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చల్లా రవి కుమార్ మాట్లాడుతూ వ్యవస్థలో మార్పు కోసం చైతన్య శేఖర్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం సరే... ప్రక్షాళన ఏదీ?

సమస్యల చెరలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం : గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈఎస్ఐ డిస్పెన్సరీలు నేటికీ అనేక సమస్యల మధ్యనే కొనసాగుతున్నాయి. చందాదారులైన కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించాల్సిన డిస్పెన్సరీల వాస్తవ పరిస్థితులపై ప్రత్యేక అధికారుల బృందం అధ్యయం చేసి పది నెలలు అవుతోంది. కానీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు కానరావడం లేదు. ఈఎస్ఐ డిస్పెన్సరీల్లోని సమస్యలు తొలగడం లేదు. ప్రక్షాళన దిశగా అడుగులు పడటం లేదు. జిల్లా పరిధిలో మొత్తం ఏడు ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నాయి. సీతంపేట, ఇన్నీసుపేట, లాలాచెరువు, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలులో ఉండగా ఒక్కొక్క దాని పరిధిలో ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు వేల సంఖ్యలో చందాదారులుగా ఉన్నారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్యసేవలు అందించాల్సిన డిస్పెన్సరీలను గత సర్కారు పట్టించుకోకపోవడంతో సరైనా వైద్యసేవలు అందించలేని పరిస్థితి. దీంతో ఓపీ కూడా తగ్గిపోతూ వచ్చింది.

ఖాళీగా ఓపీ గది..

ప్రణాళిక రూపొందించినా

సమూల మార్పులు తీసుకురావడం ద్వారా డిస్పెన్సరీల్లో వైద్యసేవలను మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రత్యేక అధికారుల బృందం జిల్లాలో పర్యటించి ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో సమస్యలు, అసౌకర్యాలు, సిబ్బంది కొరత, చందాదారులకు అందుతున్న వైద్యసేవల తీరు, కల్పించాల్సిన సౌకర్యాలు తదితర అంశాలపై నివేదికను సమర్పించారు. కానీ ఈఎస్ఐ కార్పొరేషన్ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇకనైనా ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో వైద్యసేవలు, సౌకర్యాల మెరుగు దశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలువురు రోగులు కోరుతున్నారు.

సమస్యలు ఇవే..

● ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో వైద్యసిబ్బంది కొరత నేటికీ వెంటాడుతోంది. జిల్లాలో ఏడు ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉండగా అయిదుచోట్లే వైద్యాధికారులు(మెడికల్ ఆఫీసర్లు) ఉన్నారు. వీరు డిప్యూటేషన్లపై మిగతా డిస్పెన్సరీల్లో కూడా వైద్యసేవలు అందించాల్సి వస్తుంది. దీంతో ఒక్కొక్క డిస్పెన్సరీలో వారానికి మూడు రోజులే అందుబాటులో ఉంటున్నారు. కొన్నిచోట్ల స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నాలుగోతరగతి(క్లాస్-4) సిబ్బంది కొరత అధికంగానే ఉండటంతో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందడం లేదు. ● డిస్పెన్సరీల్లోని ల్యాబ్‌ల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. గత ప్రభుత్వంలో ల్యాబ్ పరికరాలు సరఫరా లేకపోవడం.. టెక్నీషియన్ల పోస్టులు భర్తీ కాకపోవడం తదితర కారణాలతో చాలాచోట్ల ల్యాబ్‌లు మూతపడ్డాయి. ఓపీ తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ● డిస్పెన్సరీల్లో ఔషధాల సమస్య ఉంది. ఒక్కొక్క డిస్పెన్సరీ నుంచి మూడు నెలలకోసారి ఔషధాల కోసం ఇండెంట్ పెడుతున్నప్పటికీ వీటిలో కొన్ని మందులు సక్రమంగా సరఫరా కావడంలేని సిబ్బంది చెబుతున్నారు. ● ఏళ్ల తరబడి అద్దెభవనాల్లో కొనసాగుతున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలకు నేటికీ సొంతభవనాలు సమకూరలేదు.

కార్యక్రమానికి హాజరైన స్వామీజీలు, భక్తులు

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని నగరంలోని రామకృష్ణ మఠంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం జపం, మంగళహారతి, సుప్రభాతం, వేద పఠనం, భజనల అనంతరం విశేష పూజ నిర్వహించారు. స్వామి శశికాంతానందజీ మహరాజ్, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ వివేకానంద జీవితం, సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్వామి లోకమయానందజీ మహరాజ్, ఇష్టచైతన్య మహరాజ్, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

భోగి మంట వద్ద ఏకేసీ కళాశాల విద్యార్థినుల నృత్యం

సంక్రాంతి హంగామా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని పలు చోట్ల ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు అలరించారు. నగరంలోని ఏకేసీ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో భోగి మంట వద్ద విద్యార్థినుల నృత్యం ఆకట్టుకుంది. లలితానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో రంగవల్లులపై గొబ్బెమ్మలు పెట్టి వాటి చుట్టూ చిన్నారుల నృత్యాలు విశేషంగా అలరించాయి.

సీతంపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆటలు

శ్రీషిర్డీసాయిలో..

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని శ్రీషిర్డీసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యాసంస్థల గౌరవ కరస్పాండెంట్ తంబాబత్తుల నాగమణి జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెంచులక్ష్మి, సోదమ్మ, హరిదాసు, పిట్టలదొర వేషధారణలతో అలరించారు. బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.మునిరత్నంనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య మాట్లాడుతూ పండగ విశిష్టతను, సంప్రదాయాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రణాళికా బద్ధంగా నగరాభివృద్ధి : ఆదిరెడ్డి

టి.నగర్, న్యూస్‌టుడే: నగరాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం పుష్కరఘాట్ వద్ద అర్బన్ తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, మురుగు నివారణ, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. నగరాన్ని క్రీడా రాజధానిగా మార్చడానికి ఖేలో ఇండియా ద్వారా రూ. 14 కోట్ల నిధులు తీసుకు రావడం జరిగిందన్నారు. 42 డివిజన్లలో భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పార్టీ నాయకులు గన్ని కృష్ణ, ఆదిరెడ్డి అప్పారావు, మజ్జి రాంబాబు, దొండపాటి సత్యంబాబు, కొయ్యల రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

డ్రైవర్లకు ఉచితంగా వైద్య పరీక్షలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లారీ అసోసియేషన్ డ్రైవర్లు, ఆటో యూనియన్, మినీ గూడ్స్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు కిమ్స్ ఆసుపత్రి, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి బృందాల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేసి 200 మందికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ సంపత్‌కుమార్, జి.రామ్‌నారాయణ, బి.ఉమామహేశ్వరరావు, పీవీవీడీ సాయికుమార్, వైద్యులు మాధురి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ సంపత్‌కుమార్

విజేతలతో సంఘం మహిళా విభాగం ప్రతినిధులు

ఏపీజీఈఏ విజేతలకు బహుమతులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ఏపీజీఈఏ కార్యాలయ ఆవరణలో ఉత్సాహభరితంగా జరిగిన పోటీల్లో 32 ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. 13 మంది విజేతలుగా నిలవగా వారికి ముఖ్య అతిథిగా హాజరైన కాతేరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఐ.నాగదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు గిరివరప్రసాద్, జిల్లా కన్వీనర్ ఎం.ఇందిరా మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీజీఈఏ నిరంతరం పోరాడుతోందన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి దినేష్‌గోపాలకృష్ణ, మహిళా కమిటీ ప్రతినిధులు మాధురి, మధులత, సీత, రీనా, అంజలి, శ్రీలక్ష్మి, వాణి, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిఘా

జిల్లాలో అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రి సమయాల్లో క్షేత్రస్థాయిలో డ్రోన్లతో నిఘా చేపడుతున్నామని ఎస్పీ డి.నరసింహకిషోర్ తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో బహిరంగంగా మద్యం తాగడం, గంజాయి, జూదం, ఈవ్‌టీజింగ్, గొలుసు దొంగతనాలు వంటి వాటిని అరికట్టేందుకు రోజూ డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశామన్నారు.

– న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

అడుగేస్తే అపాయమే..

రాజమహేంద్రవరం నగరంలోని క్వారీ మార్కెట్ జంక్షన్ నుంచి కంబాలచెరువు వెళ్లే దారిలో నడకమార్గం ప్రమాదకరంగా ఉంది. ఈ రహదారిలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. వ్యవసాయ మార్కెట్‌కు ఎదురుగా ఉన్న ప్రాంతం మరింత గుంతలమయంగా అడుగేస్తే పడిపోయేలా మారింది. వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు ఎక్కువగా ఉన్న ఈ దారి నిత్యం రద్దీగా ఉంటుంది. నగరంలోనే అతిపెద్ద పొడవైన మురుగు కాలువ కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

–న్యూస్‌టుడే, కోటగుమ్మం

పగిలిన కల్వర్టు

రాజమహేంద్రవరం నగరంలోని మల్లయ్యపేట నుంచి ఇ.ఎస్.ఐ. హాస్పటల్ దాటిన వెంటనే శ్రీరామ్ నగర్‌కి వెళ్లే దారిలో మలుపు దగ్గర కల్వర్టుపై పలకలు తొలగి మురుగుతో ప్రమాదకరంగా మారింది. రోడ్డు సైతం గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు గమనించక ప్రమాదం బారిన పడుతున్నారు.

–న్యూస్‌టుడే, కోటగుమ్మం

అత్యవసర ఓపీ.. ఇలాగైతే ఎలా మరి..

రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర ఓపీ కేంద్రం వద్ద శనివారం రోగులకు ఇబ్బందులు తప్పలేదు. రాత్రి ఎనిమిది గంటల నుంచి ఓపీ చీటీ ఇచ్చే సిబ్బంది లేకపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓపీ కేంద్రంలో ఉండే సిబ్బంది విధులకు సంబంధించి గందరగోళం నెలకొనడం రోగులకు శాపంగా మారింది. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

మొక్కలు అందజేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మొక్కల పంపిణీ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రిలీవ్ ది హంగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షుడు ఏపీ సింగ్, జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు శనివారం నగరంలోని ఆదిత్య కామర్స్ కళాశాలను సందర్శించారు. దీనిలో భాగంగా 10 వేల మొక్కలు, బిస్కెట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, సురేష్, కేవీ శ్రీరామ్, కె.రాంబాబు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కూలర్ బహూకరణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని మంగళవారపుపేటలో శ్యామలాంబ వారి దేవస్థానానికి దాతలు రూ. 90 వేలు విలువైన తాగునీటి కూలర్ బహూకరించారు. అమెరికాలో స్థిరపడిన పెనుగొండ వీరభద్రస్వామి, సత్యవతి జ్ఞాపకార్థం వారి సోదరుని కుమారుడు నగరానికి చెందిన పెనుగొండ దుర్గాదివాకర్, సుందరి చేతులమీదుగా దేవస్థానం ఈవో జోగి వెంకటేశ్వరరావు, పాలకవర్గ ఛైర్మన్ కె.వీరభద్రరావుకు శనివారం అందజేశారు.



వాటర్ కూలర్‌ను దేవస్థానం ప్రతినిధులకు అందిస్తున్న దాతలు

స్వర్ణాంధ్ర సేవలు అభినందనీయం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ఎలాంటి విదేశీ ప్రభుత్వ నిధులు లేకుండా దాతల సహకారంతో స్వర్ణాంధ్రా చేస్తున్న సేవలు వివిధ స్వచ్ఛంద సంస్థలకు మార్గదర్శనమని అన్నా మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, నార్వే దేశపు పూర్వపు పార్లమెంటేరియన్ సాల్ఫ్రిడ్ స్వేడ్సన్ ప్రశంసించారు. శనివారం మధ్యాహ్నం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర సేవా సంస్థను సందర్శించార విద్యార్థులు రాకేష్, సందీప్‌లకు చదువు నిమిత్తం రూ.25 వేలు, రూ.20వేల చొప్పున స్వర్ణాంధ్ర నిర్వాహకుడు గుబ్బల రాంబాబు తన పింఛను నుంచి సొమ్మును సాల్ఫ్రిడ్ చేతుల మీదుగా అందజేశారు.

నార్వే దేశస్థుల చేతులమీదుగా విద్యార్థులకు చెక్కు అందిస్తున్న రాంబాబు

'ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి'

దేవీచౌక్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆదివారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. శనివారం స్థానిక మున్సిపల్‌కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, టీకే విశ్వేశ్వరరెడ్డి, మార్టిన్ లూథర్ తదితరులు మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఎన్డీఏ కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతులు, రైతు కూలీలు, ప్రజాసంఘాలు, యూపీఏ భాగస్వామ్య పార్టీలు ఈ ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం నాలుగోసారి నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన బాలేపల్లి మురళీధర్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. డాక్టర్ వడయార్, బేగ్, మోతా శారద, దేవత సుధాకర్, బత్తిన చంద్రరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఎన్నికైన మురళీధర్‌ను సత్కరిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేదలకు భరోసా

కడియం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధితో కూటమి సర్కారు భరోసా నింపుతోందని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ఆయన నివాసంలో శనివారం ఉదయం 32 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.29లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గ్రామీణంలో ఇప్పటివరకు 307 మందికి రూ.3.28కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట లభిస్తోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా అందిస్తున్నట్లు వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మత్సేటి ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, బోడపాటి గోపి, గంగిన హనుమంతరావు, కర్రి అప్పలస్వామి, కురుకూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు : గోరంట్ల

బొమ్మూరు, న్యూస్‌టుడే: పేదల కళ్లల్లో ఆనందమే నిజమైన సంక్రాతి అని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బొమ్మూరు టిడ్కో గృహాల్లో మన ఇల్లు.. మన సంక్రాతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. అందులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి మౌలిక సదుపాయలు కల్పించకుండా వదిలేసిందన్నారు. బొమ్మూరు, సింహాచలనగర్, తొర్రేడు, హకుంపేట డి-బ్లాక్, ధవళేశ్వరంలో 6,304 ఇళ్లు నిర్మించామన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అనంతరం సంక్రాతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మజ్జి పద్మ, కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పందూరి అప్పారావు, వేమన, యానాపు యేసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

దుస్తుల అందజేత

రాజానగరం: రాజానగరం పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు తెదేపా జిల్లా కార్యదర్శి కొణతం నర్సింహరావు ఉచితంగా దుస్తులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా పంచాయతీ పరిధిలోని 30 మందికి వితరణ చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, అరవరాజు పాల్గొన్నారు.

పండగ ప్రయాణం.. ఓ ప్రహసనం..

కొంతమూరు, రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: భాగ్యనగరం నుంచి ప్రజలు తూర్పు బాట పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడం.. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో బస్సులు, రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో వచ్చారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. శనివారం మధ్యాహ్నం దివాన్‌చెరువు జాతీయ రహదారి సైతం వాహనాలతో నిండిపోయింది. నగరం నుంచి రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడ్డారు.

దివాన్‌చెరువు వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

● చాలామంది హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి సొంత, అద్దె వాహనాల్లో వస్తుంటారు. సాధారణ రోజుల్లో 7 నుంచి 9 గంటలు పడుతుంది. సంక్రాంతి నేపథ్యంలో విపరీతమైన రద్దీ నెలకొనడంతో 13 నుంచి 15 గంటల సమయం పట్టింది.

ఉదయం బయలుదేరితే..

మేం 20 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో స్థిరపడ్డాం. ఏటా సంక్రాంతికి అత్తారింటికి వస్తుంటాం. శనివారం ఉదయం 5.30కు హైదరాబాద్‌లో బయలుదేరాం. నగరంలో నుంచి ఓఆర్‌ఆర్‌కు రావాడానికే చాలా సమయం పట్టింది. అక్కడి నుంచి విజయవాడ వరకు కొద్దిమేర ట్రాఫిక్ ఉంది. అక్కడి నుంచి విపరీతంగా ఉంది. కొంతమూరు వచ్చేసరికి రాత్రి అయ్యింది. - నాగప్రభు, హైదరాబాద్

గంటల కొద్దీ నిరీక్షణ..

రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్ దొరకలేదని సొంత కారులో బయలుదేరాం. నందిగామ పరిధిలో విపరీతమైన ట్రాఫిక్ జామ్. పావు కిలోమీటరు దూరం కదిలేందుకు గంటకు పైగా సమయం పట్టింది. కొన్నిచోట్ల సర్వే రహదారుల వైపు మళ్లించారు. అక్కడ ఇబ్బంది పడ్డాం. దాదాపు 15 గంటలు ప్రయాణించాం. - ఆరుగుపల్లి లక్ష్మి, హైదరాబాద్

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 41/2016, O.S. 475/2015

Between:

ఎద్దుమాటి వెంకటేశ్వరరావు, S/o. సింహాచలం, హిందూ, వయస్సు 45 సం॥లు, R/o. D.No. 12-12-18/1, బత్తినవారి వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -DHr

మరియు

జుత్తుక కృష్ణ, S/o. సూర్యనారాయణ @ సూరి, హిందూ, వయస్సు 54 సం॥లు, R/o. డోర్ నెం. 12-11-15, బోడపాటివారి వీధి, ఆర్యాపురం మధ్య వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -JDr

పై నెంబరు EP గ్రంథంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా JDr కి చెందిన ఆస్తిని ది. 28-01-2026వ తేదీన పై కోర్టులో శ్రీ కోర్టు వారు ఉదయం 10.30 ని॥లకు లగాయత్తు వేలం వేయుదురు. ఆసక్తి కలవారు హాజరై పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Rajahmundry Municipal Corporation, Rajahmundry Sub-Registry, Rajahmundry, Aryapuram, Daba House bearing Door No. 12-11-15, T.S. No. 126/2, in an extent of 30.60 sq.yds of site, bounded by:
EAST: 22'-6" B-Item House Portion.
SOUTH: 12'-3" Joint Land
WEST: 22'-6" Chukka Sanyasi Property.
NORTH: 12'-3" Juttuka Apparao Property.

DHR విలువ: రూ. 5,00,000/-
అమీనా విలువ: రూ. 6,00,000/-
మార్కెట్ విలువ: రూ. 12,28,500/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

పి. నందకిషోర్, అడ్వకేట్
డో.నెం. 12-14-21, ఆర్యాపురం
రాజమండ్రి రాజమండ్రి
తేది: 10-01-2026. సెల్: 9848455784

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

నేడూ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

కడియం: కడియం రెవెన్యూ రైతులకు ఆదివారం సైతం పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కడియంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు తీసుకోని వారు, నేడు కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. వచ్చేటప్పుడు పట్టాదారు ఖాతా నంబరు, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.

డ్రోన్లతో నిఘా

కంబాలచెరువు: జిల్లాలో అసాంఘిక శక్తులు, చట్టవ్యతి రేక కార్యకలాపాలకు అడ్డు కట్ట వేసేందుకు రాత్రి సమ యాల్లో డ్రోన్లతో నిఘా చేప డుతున్నామని ఎస్పీ డి.నర సింహకిశోర్ తెలిపారు.

పందెం బరి.. ప్రాణాలు బలి

కోరుకొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలకు బరులు ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరమని కోరు కొండ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. అసాంఘిక కార్యకలా పాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. కోరుకొండ ఎస్సైగా ఆయన ఇటీవల బాధ్య తలు స్వీకరించారు. ఈ నేప థ్యంలో సంక్రాంతి సంద ర్భంగా పలు విషయాలపై ఆయన ‘న్యూస్‌టుడే’తో ముఖా ముఖి మాట్లాడారు.

ఎస్.శ్రీనివాస్, కోరుకొండ ఎస్సై

ముఖాముఖి

హైకోర్టు ఆదేశాలతో..

హైకోర్టు ఆదేశాల మేరకు కోడిపందేలకు ఎటువంటి అనుమతులు లేవు. సంప్రదాయం పేరు చెప్పి జూదం, గుండాట వంటి అసాంఘిక కార్యకలా పాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. కోరుకొండ పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బరులను గుర్తించి తొల గించాం. కొన్నిరోజులుగా తనిఖీలు నిర్వ హిస్తున్నాం. నిర్వాహకులను గుర్తించి బైండోవరు కేసులు నమోదు చేశాం.

అవగాహన కల్పిస్తున్నాం..

కొంతమంది అప్పు తెచ్చి మరీ కోడి పందేలు కాస్తున్నారు. అంతా పోయి పొల్లుమంటున్నారు. చాలామంది యువకులు సరదాగా జూదక్రీడలు, పందేలు కాస్తారు. కొంతకా లానికి వ్యసనంగా మారి రూ.లక్షల్లో పోగొట్టుకుం టారు. వాటిని తీర్చలేక ప్రాణాలు తీసుకుంటు న్నారు. అలాంటివి చేయొద్దు. దీనిపై అన్ని గ్రామాల్లో అవ గాహన కల్పించాం.

మన్యం నుంచి ఇక్కడకు..

ఇతర ప్రాంతాల నుంచి మారే డుమిల్లి, రంపచోడవరం, గోకవరం మీదుగా ఇక్కడకు గంజాయి సరఫరా అవుతోంది. దీనిపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఇటీవల రూ.లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నాం. పాత నేరస్థు లను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. రాత్రి పూట తనిఖీలు నిర్వహిస్తున్నాం.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా..

కోరుకొండ- గోకవరం, కోరుకొండ- రాజమహేంద్రవరం, కోరుకొండ దేవ స్థానానికి వెళ్లే రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఎదురవుతు న్నాయి. వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసు కుంటున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు		
	ధవళేశ్వరం: 91212 29057	కడియం: 91212 29062
	బొమ్మూరు: 91549 78039	మోరంపూడి: 94935 92696
	రాజానగరం: 98492 36167	కోరుకొండ: 80085 74213

వీధి అంతా చీకటి..

సమస్య: హుకుంపేట రామకృష్ణ నగర్ 14వ వీధి చివర విద్యుత్తు దీపాలు మూడు రోజుల నుంచి వెలగడం లేదు. 12వ వీధిలో కూడా విద్యుత్ దీపం అమర్చాలి.
- గిరినాయక్, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేసి, కొత్త విద్యుత్ దీపాలు అమర్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.
- గ్రామ కార్యదర్శి, కాశీ, హుకుంపేట

తాగునీరు రావట్లేదు..

సమస్య: బొమ్మూరు చెరువుగట్టు మలుపు వద్ద వీధి కొళాయి నీరు రావట్లేదు. రెండు రోజులుగా ఇబ్బంది పడుతున్నాం. నీటి కోసం పక్క వీధికి వెళ్తున్నాం.
- నీరజ, స్థానికురాలు

సమాధానం: మరమ్మతులు చేసి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటాం.
- కాశీ, కార్యదర్శి, బొమ్మూరు
- న్యూస్‌టుడే, బొమ్మూరు

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

కోరుకొండ గ్రంథా లయం దగ్గర పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయించారు. ‘రహ దారా... డంపింగ్ యార్డా’ శీర్షికతో శుక్ర వారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి డి.నాగరత్నం స్పందించారు. ఆమె తమ సిబ్బందితో కలిసి వచ్చారు. సుమారు రెండు గంటలు పారిశుద్ధ్య కార్మికులతో చెత్త ఎత్తించి ట్రాక్టర్లతో తరలించారు. బ్లీచింగ్ చల్లించారు. – కోరుకొండ, న్యూస్‌టుడే

పండగ ప్రయాణం.. ఓ ప్రహసనం

కొంతమూరు, రాజాన గరం, సీతానగరం, న్యూస్ టుడే: భాగ్యనగరం నుంచి జనాలు తూర్పు బాట పడు తున్నారు. పాఠశాలలు, కళా శాలలకు సెలవులు ప్రకటించడం, శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో బస్సులు, రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో వచ్చారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై గంటల కొద్దీ వాహనాలు నిలిచిపో యాయి. శనివారం మధ్యాహ్నం దివాన్‌చెరువు జాతీయ రహదారి సైతం వాహనాలతో నిండిపో యింది. నగరం నుంచి రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడ్డారు. ● చాలామంది హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి సొంత, అద్దె వాహనాల్లో వస్తుంటారు. సాధారణ రోజుల్లో 7 నుంచి 9 గంటలు పడుతుంది. సంక్రాంతి నేపథ్యంలో విపరీ తమైన రద్దీ నెలకొనడంతో 13 నుంచి 15 గంటల సమయం పట్టింది.

దివాన్‌చెరువు వద్ద అర కిలోమీటరు మేర నిలిచిపోయిన వాహనాలు

ఉదయం బయలుదేరితే..

మేం 20 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో స్థిర పడ్డాం. ఏటా సంక్రాంతికి అత్తారింటికి వస్తుంటాం. శనివారం ఉదయం 5.30కు హైదరాబాద్‌లో బయలుదేరాం. నగరంలో నుంచి ఓఆర్‌ఆర్‌కు రావాడానికే చాలా సమయం పట్టింది. అక్కడి నుంచి విజయవాడ వరకు కొద్దిమేర ట్రాఫిక్ ఉంది. అక్కడి నుంచి విపరీతంగా ఉంది. కొంతమూరు వచ్చేసరికి రాత్రి అయ్యింది. **- నాగప్రభు, హైదరాబాద్**

గంటల కొద్దీ నిరీక్షణ..

రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్ దొరకలేదని సొంత కారులో బయలుదేరాం. నంది గామ పరిధిలో విపరీతమైన ట్రాఫిక్ జామ్. పావు కిలోమీటరు దూరం కదిలేం దుకు గంటకు పైగా సమయం పట్టింది. కొన్నిచోట్ల సర్వే రహదారుల వైపు మళ్లిం చారు. అక్కడ ఇబ్బంది పడ్డాం. దాదాపు 15 గంటలు ప్రయా ణించాం. **- ఆరుగుపల్లి లక్ష్మి, హైదరాబాద్**

శ్రీషిర్డీసాయిలో సంక్రాంతి శోభ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవ రంలోని శ్రీషిర్డీసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యాసంస్థల గౌరవ కరస్పాం డెంట్ తమ్మబత్తుల నాగమణి జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెంచులక్ష్మి, సోదెమ్మ, హరిదాసు, పిట్ట లదొర వేషధారణలతో అలరించారు. బొమ్మల కొలువులు ఆకట్టుకు న్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.మునిరత్నంనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతరిం చిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేప్పేలా ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య మాట్లాడుతూ పండగ విశిష్టతను, సంప్రదాయాన్ని విద్యార్థులకు తెలియ జేసే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఉన్నతి.. సేవల్లో పురోగతి

సీతానగరం(రాజానగరం), న్యూస్‌టుడే: పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి మూడేళ్ల నుంచి ఆరేళ్ల చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఉన్నతీకరించి, ప్రధాన కేంద్రాలుగా మార్చింది. జిల్లాలో 26 ఉన్నతీకరణ చెందాయి.

అప్పుడు నిరాశ..

అప్పట్లో మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఒక్కరితోనే నిర్వహిం చేవారు. వారికి రూ.7వేలు ఇచ్చేవారు. పూర్తిస్థాయి నిర్వ హణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కొన్ని సమయాల్లో సమస్యగా ఉండేది. ఈ క్రమంలో వారు తీవ్ర నిరాశకు గురయ్యేవారు.

ఇప్పుడు ఉత్సాహం..

పిల్లల సంఖ్య ఆధారంగా ఉన్నతీకరణ చేశారు. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మారిన చోట అంగన్‌వాడీ కార్యకర్తకు వేతనం రూ.11,500లకు పెంచారు. ఒక సహాయకురాలిని సైతం నియమించారు. వారికి రూ.7వేలు ఇస్తున్నారు. పర్యవేక్షణ, నిర్వహణ సులభతరంగా మారుతుంది. పథకాలు అందించడం సులువు అవుతుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు..

రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో రాజవోలు, ధవళేశ్వరం, హుకుంపేట, కడియపులంక మినీ అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నతీకరణ చెందాయి. పదోన్నతి పొందిన వారు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించాం.
– జి.గౌరీ, సీడీపీవో, రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు

యువతులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల

భోగిమంట చుట్టూ నృత్యం చేస్తున్న విద్యార్థులు

చిన్నారుల నృత్య ప్రదర్శన

సంప్రదాయ విందు.. సంతోషాల పసందు

మోరంపూడి, రాజానగరం, గోకవరం, బొమ్మూరు: మరో నాలుగు రోజుల్లో సంక్రాంతి వస్తోంది. రాజానగరం, గోకవరం, బొమ్మూరు, మోరంపూడి పరిధి లోని పలు కళాశాలల్లో శనివారం వేడుకలు నిర్వహించారు. లెనోరా దంత వైద్య కళాశాలలో సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేసి రంగవల్లులు తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్ర మాలతో సందడి చేశారు. ఎడ్ల బండిపై సవారీ చేశారు. ● తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి భోగిమం టలు వెలిగించి, సంబరాలు ప్రారం భించారు. వివిధ పోటీలలో విజేత లకు బహుమతులు అందజేశారు. ● దివా న్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, సాంస్కృతిక ప్రదర్శనలు, గాలిపటాలు ఎగురవే యడం, వివిధ రకాల వేషధారణలతో అల రించారు. ● కవలగొయ్యిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు నిర్వ హించారు. రంగవల్లులు, పతంగులతో పల్లె వాతావరణాన్ని తలపించింది. ● గోకవరం మండలం బావాజీపేటలో గ్రామస్థులు భవానీశంకర్ అనే హరిదాసును సన్మానిం చారు. ఖమ్మం జిల్లాకు చెందిన వీరు పూర్వీకుల కాలం నుంచి హరినామ సంకీర్తన చేస్తున్నారు.

ఎడ్లబండిపై మహిళా వైద్యుల సందడి

అసంపూర్తిగా మురుగు కాలువ

పిడింగొయ్యి పంచాయతీ, కవల గొయ్యి ఉద్యానవనం సమీపంలో మురుగు కాలువ అసంపూర్తిగా ఉంది. ఈ కాలువను ఎదురుగా ఉన్న డ్రైనేజీకి కేవలం పది మీటర్లు కలిపితే మురుగు నిల్వ ఉండేది కాదని స్థాని కలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై నుంచి వస్తున్న మురుగు మొత్తం అక్కడే నిల్వ ఉండటం వల్ల దుర్వాస నతో పాటు దోమలు విజృంభిస్తున్నా యని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరి ష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

గుంతల దారి దాటేదెలా..?

బొమ్మూరు నుంచి రాజవోలుకు వెళ్లే రహదారిలో గుంత లతో తీవ్ర అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారు. రాత్రివేళ గుంతల్లో పడిపోతున్నామని వాపోతున్నారు. రాజవోలు ప్రారంభంలో భారీ గుంత వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. దీనిపై సంబంధిత ర.భ అధికారుల వివరణ కోరగా తాత్కాలిక మరమ్మతులకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామన్నారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కడియం

పందుల సంచారంతో ఇక్కట్లు

రాజమహేంద్ర వరం గ్రామీణంలోని పలు ప్రాంతాల్లో పందుల సంచారం విపరీతంగా పెరిగి పోయింది. మోరం పూడి జంక్షన్ పక్కనే వ్యర్థాలు పేరుకుపోయాయి. అక్కడే అవి సంచరిస్తున్నాయి. అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇవి అడ్డుపడటంతో పలువురు ప్రమాదాలబా రిన పడుతున్నారు. వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

విజేతలకు బహుమతులు

గోకవరం: గోకవరం నుంచి తంటికొండకు వెళ్లే దారిలో ఉన్న సీఎండీ లేఅవుట్‌లో శని వారం సంక్రాంతి సంబారాలు నిర్వహించారు. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్య క్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో జరిపారు. చిన్నారు లకు భోగిపళ్లు, బొమ్మల కొలువు, కోలాట నృత్యాలతో వైభవంగా జరిగాయి. ముగ్గుల పోటీ లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన మహిళలకు వాషింగ్ మిషన్, గ్రైండర్, మిక్సీలను బహుమతులుగా అందించారు.

6,304 టిడ్కో గృహాలు నిర్మించాం

బొమ్మూరు, న్యూస్‌టుడే: పేదల కళ్లల్లో ఆనందమే నిజమైన సంక్రాంతి అని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బొమ్మూరు టిడ్కో గృహాల్లో మన ఇల్లు. మన సంక్రాంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. అందులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి మౌలిక సదుపాయలు కల్పించకుండా వదిలేసిందన్నారు. బొమ్మూరు, సింహాచలనగర్, తొర్రేడు, హుకుంపేట డి-బ్లాక్, ధవళేశ్వ రంలో 6,304 ఇళ్లు నిర్మించామన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి లబ్ధి దారులకు అందజేస్తామన్నారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా నిర్వ హించిన పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో నాయకులు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మజ్జి పద్మ, కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పండూరి అప్పారావు, వేమన, యానాపు యేసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేత

రాజానగరం, న్యూస్‌టుడే : రాజానగరం పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు తెదేపా జిల్లా కార్యదర్శి కొణతం నర్సింహరావు ఉచితంగా దుస్తులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా పంచాయతీ పరిధిలోని 30 మందికి వితరణ చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటి బాబు, కార్మిక సంక్షేమబోర్డు డైరెక్టర్ నీలపాల అరవరాజు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నేత మృతికి సంతాపం

ధవళేశ్వరం, మోరంపూడి: తెదేపా సీనియర్ నాయకుడు కరణం రామారావు ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం వారి ఇంటికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెళ్లారు. రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, పండూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు.. ముప్పతిప్పలు

జాతీయ రహదారిపై దివాన్‌చెరువు నుంచి రాజానగరం వరకు ప్రతిరోజూ రహదారి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ మార్గం రెండులైన్ల రహదారి కాగా పనుల కోసం సింగిల్ లైన్‌కు మాత్రమే అనుమతిస్తున్నారు. దీంతో తరచూ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. సాధారణ రోజుల్లోనే ఉదయం, సాయంత్రం ఎక్కువ రద్దీ ఉంటుంది. అలాంటిది సంక్రాంతి కారణంగా విపరీతమైన రద్దీ ఉంటోంది. శనివారం రాజానగరం సమీపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అదే పరిస్థితి. పోలీసులు వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీనికితోడు పనుల కారణంగా ట్రాఫిక్‌కు అవస్థలు తప్పట్లేదు. పండుగ రోజుల్లో అయినా మరమ్మతులు నిలిపివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యను రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ దృష్టికి వెళ్లింది. ఆయన ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడారు. ఈ వారం రోజులు రహదారి పనులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు.
– న్యూస్‌టుడే, రాజానగరం

రాజానగరం వద్ద సింగిల్ లైన్‌లో వెళ్తున్న వాహనాలు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కోరుకొండ, సీతానగరం: కోరుకొండ, సీతానగరం మండలాల్లో పలు కుటుంబాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకటలక్ష్మి శనివారం పరామర్శించారు. కోరుకొండలోని కుంచే నరసింహారావును పరామర్శించారు. సీతానగరంలో కొండ్రాపు పూర్ణ సోమేశ్వరి కుటుంబానికి రూ.2.91 లక్షల ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. చినకొండేపూడిలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన చింతయ్య కుటుంబాన్ని కలిసి వారికి రూ.5వేల నగదు, నిత్యావసరాలు అందజేశారు. కోటి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ ప్లాంటును ప్రారంభించారు.

డ్రైవర్లకు ఉచితంగా వైద్య పరీక్షలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లారీ అసోసియేషన్ డ్రైవర్లు, ఆటో యూనియన్, మినీ గూడ్స్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు కిమ్స్ ఆసుపత్రి, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి బృందాల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేసి 200 మందికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ సంపత్ కుమార్, జి.రామ్‌నారాయణ, బి.ఉమామహేశ్వరరావు, పీవీవీడీ సాయికుమార్, వైద్యులు మాధురి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం) : రిలీవ్ ది హంగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షుడు ఏపీ సింగ్, జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వర రావు శనివారం నగరంలోని ఆదిత్య కామర్స్ కళాశాలను సందర్శించారు. దీనిలో భాగంగా 10 వేల మొక్కలు, బిస్కెట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, సురేష్, కేవీ శ్రీరామ్, కె.రాంబాబు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

32 మందికి రూ.29 లక్షల సీఎం సహాయ నిధి

కడియం : ముఖ్యమంత్రి సహాయనిధితో కూటమి సర్కారు భరోసా నింపుతోందని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ఆయన నివాసంలో శనివారం ఉదయం 32 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.29లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందిం చారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గ్రామీణంలో ఇప్పటివరకు 307 మందికి రూ.3.28కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట లభిస్తోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా అందిస్తున్నట్లు వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మత్సేటి ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, బోడపాటి గోపి, గంగిన హనుమంతరావు, కర్రి అప్పలస్వామి, కురుకూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శమూర్తికి అశ్రునివాళి

ఆప్యాయత, అనురాగాలతో మమ్ములను పెంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, ఎంతో మందికి ఆదర్శవంతంగా నిలిచిన మహోన్నత వ్యక్తి శ్రీ అన్నందేవల బ్రహ్మన్న గారి మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య - వీరలక్ష్మి

కీ॥శే॥ శ్రీ అన్నందేవల బ్రహ్మన్న గారు
జననం: 01-06-1943, మరణం: 01-01-2026
కడియం

మనుమరాండ్రు:
బాలం లక్ష్మీ సింధూజ - నగేష్ బాబు
వెలమర్తి వీర లక్ష్మీ - మురళీ కృష్ణ
తుమ్మల వీర భోగ వసంత మంగాదేవి - దేవకీనందన్
అన్నందేవల సాయి శ్రీజ
కొర్లపాటి జానకి రాజిత - ఆనంద్ సాయి
అన్నందేవల శ్రీ వీర భోగ వసంత హారిణి
అమలాల రత్నశ్రీ - వెంకట అనిరుధ్
మునిమనుమలు: వెలమర్తి కార్తికేయ రిధాన్, బాలం కుషాల్ ఆదిత్య, బాలం హరిచరణ్

కుమారులు - కోడళ్లు
అన్నందేవల రామస్వామి - నాగమణి
అన్నందేవల వెంకయ్య నాయుడు - మంగతాయారు
అన్నందేవల సతీశ్ కుమార్ - వీర వెంకట సత్యదేవి
కూతురు - అల్లుడు:
అత్తిలి రత్నావళి - అప్పలరాజు
చెల్లెళ్లు - బావలు:
తిరుమలశెట్టి భూలోకమ్మ - కొండలరావు
జగతా గంగా భవానీ - సత్తియ్య (లేటు)
మనుమలు: అన్నందేవల వెంకట బ్రహ్మన్న, అన్నందేవల శ్రీ వీర వెంకట దుర్గా బ్రహ్మన్న

పెద్దకార్యం: ది.11-1-2026న ఆదివారం, కడియంలో మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

కొవ్వూరు
●కొవ్వూరు ●నిడదవోలు ●గోపాలపురం

మూడు రోజులు ఇటు రావద్దు

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం కూడలిలో జాతీయ రహదారి పైవంతెన వద్ద నిర్మాణ పనులు చేపడుతున్నందున తణుకు నుంచి పాలంగి వైపు వాహనాల రాకపోకలకు ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాసు తెలిపారు. ఉండ్రాజవరం నుంచి తణుకు వెళ్లాల్సిన వాహనదారులు బెల్లం మార్కెట్ మీదుగా ప్రయాణించాలని కోరారు.

ఇద్దరు ప్రత్యేక న్యాయమూర్తుల నియామకం

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు న్యాయస్థానాలకు సంబంధించి ఇద్దరు ప్రత్యేక న్యాయమూర్తులను నియమించారు. ఫస్ట్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బొనిగె వెంకట్రావు, సెకండ్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా సుంకవల్లి శ్రీరామ్‌ను నియమిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: రహదారుల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. వైడిపర్రు, సత్యవాడ, చివటం, వడ్లూరు తదితర రహదారుల పనులను అధికారులతో కలిసి శనివారం పరిశీలించి సూచనలిచ్చారు. ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న శేషారావు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

దుర్వాసనతో ఇక్కట్లు

సమస్య: ప్రకాశరావుపాలెం కృష్ణుని వీధిలో డ్రెయిన్ పూడిపోయి మురుగు బయటకొచ్చి దుర్వాసన వెదజల్లుతోంది. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - స్థానికులు

సమాధానం: డ్రెయిన్ను శుభ్రం చేయిస్తాం. - లావణ్యవతి, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, నల్లజర్ల

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

తాళ్లపూడి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను సంస్కృతి సంప్రదాయాలతో జరుపుకోవాలని, యువత క్రీడలపై దృష్టిసారించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తెదేపా యువగళం ఆధ్వర్యంలో అన్నదేవరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన శనివారం ప్రారంభించి కాసేపు వాలీబాల్ ఆడారు. సుమారు 20 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జీవీ ప్రసాద్, ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు రామచంద్రం, ఏఎంసీ వైస్ ఛైర్మన్ శ్రీరామ్, తెదేపా యువగళం నాయకులు కార్య సత్యేంద్ర, శ్రీనివాస్, గణపతి, దత్తుడు, ఆసన్న ప్రసాద్, చేవ్వూరి రాము పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం

12వ పీఆర్సీని నియమించాలి

నిడదవోలు : ప్రభుత్వం 12వ పీఆర్సీ నియమించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.దుర్గారావు కోరారు. సంఘం జిల్లా సమావేశం నిడదవోలు అంబేడ్కర్ భవన్‌లో శనివారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పి.సువర్ణరాజు, అధ్యక్షుడిగా డి.దుర్గారావు, ఉపాధ్యక్షులుగా పులపాకుల గంగరాజు, వి.అనితజ్యోతి, జి.కృష్ణ, బీఏఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కారింకి శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎస్.రాజశేఖర్, ఎం.వెంకట్రావు, సీహెచ్ తాతారావు, బి.వెంకటరమణ, మద్దాల అప్పారావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎస్‌కే మహమ్మద్, కె.ప్రసన్నకుమార్, టీటీసీ లూథర్, ఎం.ధనరాజును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బీఏ సాల్మన్‌రాజు వ్యవహరించారు.

సెలవులకు ఊరెళుతున్నారా..?

పోలీసులకు సమాచారమిస్తే ఎల్‌హెచ్ఎంఎస్ అభయం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో కుటుంబ సమేతంగా స్వగ్రామాలకు ప్రయాణమవుతున్నారు. ఇదే అదనుగా చోరులు చేతివాటం చూపించే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల నుంచి తగిన సహకారం, సమాచారం ఉంటే చోరీలు జరగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీసులు సూచిస్తున్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్) ఇందుకు దోహదపడుతుందని సూచిస్తున్నారు. దీనిపై చాలాకాలంగా ప్రచారం చేస్తున్నా ఉపయోగించుకునే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది.

ఏడాది కాలంలో చోరీలు..

● కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో 11 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఇవి కొవ్వూరు, నిడదవోలు, దేవరపల్లి సర్కిళ్లగా నడుస్తున్నాయి. ● గతేడాది జనవరి 1 నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు 279 చోరీలు జరిగాయి. వీటిలో రూ.2.46 కోట్లు నగదు అపహరించారు. 131 కేసులను ఛేదించి సుమారు రూ.1.31 కోట్లు రికవరీ చేశారు.

సులభంగా యాప్ నిక్షిప్తం

ఆండ్రాయిడ్ చరవాణిలో సులభంగా ఎల్‌హెచ్ఎంఎస్‌ను నిక్షిప్తం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసి ఊరు వెళ్లేటప్పుడు పోలీసు గస్తీ అవసరమని భావిస్తే రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ఆప్షన్‌ను క్లిక్ చేసి చరవాణి ఐడీని పూరించాలి. ● ఏ రోజు ఊరు వెళుతున్నారో ఆ తేదీతోపాటు తిరిగి వచ్చే తేదీని తెలియజేస్తే కంట్రోలు కేంద్రానికి 'వాచ్ ఇన్ఫర్మేషన్' సమాచారం చేరిపోతుంది. ● దీంతో పోలీసులు ఊరు వెళతారన్న తేదీకి వచ్చి మన ఇంటిలో ఓ రహస్య ప్రదేశంలో కెమెరా పెడతారు. అలారంతో ఈ కెమెరా అనుసంధానమై నందున ప్రతి కదలిక కంట్రోల్ సెంటర్ రాజమహేంద్రవరానికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెంటనే వెళుతుంది. తదనుగుణంగా పోలీసు సిబ్బంది అప్రమత్తమవుతారు.

ఇలా చేస్తే ఎంతో మేలు

● దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు ఖచ్చితంగా సమాచారం ఇవ్వడంతో పాటు అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే తక్షణం పోలీసులకు సమాచారమివ్వాలి. ● చోరీ దర్యాప్తులో పోలీసులకు సహకరించాలి. విద్యావంతులు గ్రామాల నుంచి కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థలోకి చేరాలి. ● ఇంటి ద్వారాలకు అలారం ఏర్పాటు చేసుకుంటే అపరిచితులు తలుపులు తెరిస్తే అవి బిగ్గరగా శబ్దం చేస్తాయి.

చోరుల ఆట కట్టించేలా..

సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీసులంతా పందేలు, జూదాల నిరోధ చర్యల్లో ఉంటారని చోరులు భావిస్తుంటారు. ప్రజల రక్షణ నేపథ్యంలో ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ తోడ్పడుతుంది. ఇంట్లో ఏర్పాటయ్యే కెమెరా ఆధారంగా చోరుల ఆట కట్టించొచ్చు. ఊరెళ్లేవారు స్టేషన్లో సంప్రదిస్తే సహకరిస్తాం.

– జి.దేవకుమార్, డీఎస్పీ, కొవ్వూరు

వైభవంగా పూజలు

తాళ్లపూడి: ధనుర్మాస సందర్భంగా తాళ్లపూడిలోని భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి మిక్కిలి శనివారం ప్రత్యేక పూజలు చేసి, పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

పుష్పాలంకరణలో స్వామి

పెరవలి: ఖండవల్లిలోని శ్రీకృష్ణుడి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి అభిషేకాలు, హోమాలు, లక్షతులసిపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

గోపాలపురం: స్థానిక గౌడ రామాలయం సమీపంలోని 40 మంది చిన్నారులు హరే శ్రీనివాస కోలాటం మండలి ఆధ్వర్యంలో 40 రోజులుగా శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పూర్తి కావడంతో రామాలయం వద్ద శనివారం గజ్జల పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురువు బి.దుర్గారావు ఆధ్వర్యంలో గ్రామంలోని పలు ఆలయాల వద్ద కోలాటం ప్రదర్శించారు.

డ్రోన్లతో నిఘా

కంబాలచెరువు: జిల్లాలో అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రి సమయాల్లో డ్రోన్లతో నిఘా చేపడుతున్నామని ఎస్పీ డి.నరసింహకిషోర్ తెలిపారు.

డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లారీ అసోసియేషన్ డ్రైవర్లు, ఆటో యూనియన్, మినీ గూడ్స్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు కిమ్స్ ఆసుపత్రి, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి బృందాల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేసి 200 మందికి మందులు అందజేశారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

తాళ్లపూడి, నిడదవోలు, నల్లజర్ల, ఉండ్రాజవరం, పెరవలి, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల్లో శనివారం ముందస్తు సంకాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులతో తీర్చిదిద్దిన ఆవరణలు, హరిదాసు కీర్తనలు, గొబ్బిళ్లు, భోగిమంటలు, బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. అంతా సంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ● తాళ్లపూడిలోని కరిబండి విద్యా సంస్థల్లో జరిగిన వేడుకల్లో వివిధ పోటీల్లో విజేతలకు సాయిస్ఫూర్తి ఆసుపత్రి, సర్వారాయ షుగర్స్, కోకోకోలా సంస్థల ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ● నిడదవోలు రోటరీ సెంట్రల్, గాంధీనగర్ స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వివిధ పోటీల్లో విజేతలకు పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ చేతుల మీదుగా బహుమతులు అందించారు. వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని లింగంపల్లి, నెహ్రూనగర్, వైఎస్ఆర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ● ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ●ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో వికాస్ పాఠశాల, ఖండవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు నిర్వహించారు.

తాడిపర్రులో బొమ్మల కొలువు వద్ద..

ప్రకాశరావుపాలెంలో ముగ్గులు వేస్తూ..

నిడదవోలు వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో సంబరాలు

రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణ

వేదాశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తులు

బాలబాలాజీస్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లిలో కొలువైన బాలబాలాజీస్వామిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత, కొవ్వూరు అదనపు జిల్లా జడ్జి అనూరాధ, రాజోలు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ప్రమీలారాణి శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. వేదపండితులు ప్రధాన మండపంలో వారికి శేషవస్త్రాలు కప్పి వేదాశీర్వచనం చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనాలు చేసుకున్నారు.

మురుగు పారక.. దుర్వాసన వీడక

తాళ్లపూడిలోని ర.భ.శాఖ రహదారి పక్కన ఉన్న మురుగు కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ఇతర చిన్న కాలువల నుంచి వచ్చే మురుగు దీని ద్వారా చెరువులోకి చేరాల్సి ఉంది. వ్యర్థాల కారణంగా మురుగు పారుదలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతుండడంతో దుర్వాసన వెల్లువెత్తుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లగా కాలువను శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, తాళ్లపూడి

మలుపు.. ఆపై గుంతలు

దేవరపల్లిలోని పల్లంట్ల వెళ్లే రహదారిలో పోలవరం కుడి కాలువ సమీపంలో ఉన్న మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. దేవరపల్లి నుంచి నిడదవోలు వెళ్లడానికి కీలక మార్గం కావడంతో రైతులు, వ్యాపారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. మలుపులో రోడ్డుపై పడిన గుంతలను రాత్రి వేళలో గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పరిస్థితిని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

అండర్‌పాస్.. దాటాలంటే అవస్థలు

నిడదవోలు మండలం సింగవరం మీదుగా తాళ్లపాలెం వెళ్లే రహదారిలో రైల్వే అండర్‌పాస్ వంతెన కింద నీరు నిలిచిపోవడంతోపాటు రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం నిడదవోలులో ఆర్వోబీ నిర్మాణ పనుల కారణంగా రాజమహేంద్రవరం నుంచి తాడేపల్లిగూడెం(వయా నిడదవోలు) వెళ్లే వాహనదారులు ఈ రహదారి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. అండర్‌పాస్ వంతెన వద్ద పెద్ద వాహనాలు దిగబడి పోతున్నాయి. ద్విచక్ర వాహనాలు జారిపోయి అదుపుతప్పుతున్నాయి. మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా గ్రామ సంకీర్తన

నిడదవోలు: మండలంలోని పురుషోత్తపల్లిలో శనివారం శ్రీరామ నామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామాలయం నుంచి ప్రారంభమై అన్ని వీధుల్లో సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

WANTED - WALK IN

మా స్పిన్నింగ్ మిల్లులో వివిధ విభాగాలకు 6వ తరగతి, SSC, ITI, ఇంటర్, డిగ్రీ అభ్యర్థులు కావలెను. EPF, ESI మరియు బోనస్ మొదలైన వాటితో శాశ్వత ఉపాధి, పనివేళల్లో ఏ రోజునైనా దిగువ చిరునామాలో మమ్మల్ని సంప్రదించండి.

శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
వెంకటరాయపురం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా,
మొబైల్: 79895 78584

సింగరాజుపాలెంలో మాట్లాడుతున్న నల్లజర్ల సీఐ రాంబాబు

జూదం, కోడిపందేలపై సమాచారం ఇవ్వాలి

నల్లజర్ల: సంక్రాంతిని పురస్కరించుకుని జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాంబాబు హెచ్చరించారు. సింగరాజుపాలెంలో జూదం, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ మోసగాళ్లపట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలనే అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, కోడి పందేలను నిర్వహిస్తే 100 నంబరులో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల సంచారంపై తమకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గద్దే తిలక్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నిడవోలు : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ పీవీజీ తిలక్ తెలిపారు. కంసాలిపాలెంలో శనివారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటికి తాళం వేసి ఊర్లు వెళ్లే సమయంలోను, గ్రామంలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జిగా రామారావు

అభినందిస్తున్న పార్టీ నాయకులు

చాగల్లు, తాళ్లపూడి, న్యూస్‌టుడే: జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పగ్గాలు టి.వి.రామారావుకే మళ్లీ అప్పగించారు. ఈ మేరకు శనివారం పార్టీ అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు అందాయని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయనను పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. తాళ్లపూడి మండలం పెద్దేవానికి చెందిన జనసైనికులు సంబరాలు జరిపారు. కొవ్వూరులోని పార్టీ కార్యాలయంలో రామారావును కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నామన చిన్నబూరయ్య, కల్లూరి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

కాలువలో మట్టి వేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట

నిడదవోలు: నిడదవోలులో ఆర్వోబీ పనుల నిర్వహణలో శాఖల మధ్య సమన్వయ లోపంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం తాడేపల్లిగూడెం వైపు సర్వీస్ రహదారులు నిర్మిస్తున్నారు. ఇందుకుగాను ఇప్పటికే ఉన్న రహదారిని లోతు చేస్తున్నారు. అక్కడ తీసిన మట్టిని పశ్చిమ డెల్టా ప్రధానకాలువ పక్కనే వేశారు. దానిని కాలువలోకి నెట్టేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు జలవనరుల శాఖ అధికారులకు సమాచారం అందడంతో దానిని వేరే ప్రాంతాలకు తరలించాలని శనివారం ర.భ.శాఖ అధికారులకు సూచించారు. దీనిపై ఇరు శాఖల అధికారులు చర్చించారు. ఇక్కడ మట్టి వేయడం వల్ల కాలువ పూడుకుపోయి పశ్చిమ డెల్టా పరిధిలోని సుమారు 5.30 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇబ్బందులు ఎదురవుతాయని వివరించడంతో వేరే ప్రాంతంలో వేసేలా చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ ఈఈ చెప్పినట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం కాపురస్తురాలు శ్రీమతి ఈడుపుగంటి భారతి W/o లేట్ వీరవెంకట సత్యనారాయణ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ తన రెండో కుమారుడు వెంకట రామకృష్ణ పేరున సజ్జాపురంలో అపార్టుమెంటు అభివృద్ధి నిమిత్తం మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగినది.

మరియు ఉండ్రాజవరం గ్రామములోని డోర్ నెంబర్ 9-51 పైన మొదటి అంతస్తు నిర్మాణ నిమిత్తం 12 లక్షల రూపాయలు, అదే గ్రామములో గల వెలగదుర్రు రోడ్డులో గల నా క్లయింట్ కుమారులకు చెందిన వెంకట రామకృష్ణ రైస్‌మిల్లు ప్రక్కన స్థలములో షెడ్ నిర్మాణ నిమిత్తం 6 లక్షల రూపాయలు ఖర్చు చేసియున్నారు. సదరు ఖర్చులు నిమిత్తం బంగారము తాకట్టు పెట్టి మరియు ఇతర ఋణములు కూడా చేసియున్నారు. సజ్జాపురం ఫ్లాట్ అమ్మివేయబడింది. ఉండ్రాజవరం ఇంటిని అమ్మి వేస్తానని లేదా తనఖా పెట్టి అప్పు తెస్తానని మా క్లయింట్ పెద్ద కుమారుడు జగదీశ్వరరావు బహిరంగ ప్రకటనలు చేయుచున్నాడు. కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ పై ఆస్తులపై మా క్లయింట్కు హక్కు కలదని సదరు ఆస్తులపై ఎవరు ఋణములు ఇచ్చుటగాని కొనుటగాని చేయకూడదని ఋణముల తీర్మాన నిమిత్తం పంపకం నిమిత్తము తగు చర్యలు తీసుకొనబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

సం/- వెలిచేటి గోవిందరావు, న్యాయవాది
తేది: 10-01-2026 తణుకు, మొబైల్: 98491 22938

'ప్రపంచమంతా భారత్‌వైపే చూస్తోంది'

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ప్రకారం పరిపాలన నడిచే ఏకైక దేశం మనదేనని, ప్రపంచ దేశాలన్నీ మనవైపే చూస్తున్నాయని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. భారత రాజ్యాంగ వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన 18 మందికి శనివారం సాయంత్రం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠంలో జరిగిన ఈ కార్యక్రమానికి వీర్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేడ్కర్ సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్న న్యాయవాది నక్కా వెంకటేశ్వర్లును అతిథులు, న్యాయవాదులు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, విద్యాపీఠం ప్రిన్సిపల్ గౌరీశంకర్ షెహనాయ్, వివేకానంద యువజన సమితి కన్వీనర్ ఎస్.రాఘవేంద్రరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వద్రే మురళికృష్ణ, పిల్లలమర్రి మురళీకృష్ణ, వీవీ సుబ్బారావు, నీరుకొండ సూర్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

సెస్ వసూలుతో సరి..!

పుంత రోడ్లను పట్టించుకోని మార్కెట్ కమిటీలు

న్యూస్‌టుడే, నిడదవోలు

అధ్వానంగా కోరుపల్లి-జీడిగుంట పుంత రోడ్డు

వ్యవసాయ మార్కెట్ కమిటీ సెస్ వసూలుకే పరిమితమవుతుండడంతో పుంత రహదారుల తీరు మారడం లేదు. నానాటికీ అధ్వానంగా తయారై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిడదవోలు మార్కెట్ కమిటీ పరిధిలో నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలున్నాయి. వీటి పరిధిలో సుమారు 50 వేల ఎకరాల్లో వివిధ పంటలు పండిస్తున్నారు. ఈ ఉత్పత్తులపై పన్ను ద్వారా మార్కెట్ కమిటీకి ఏటా సుమారు రూ. 70 లక్షల వరకు సమకూరుతున్నట్లు అంచనా. ఇందులో కొంత మొత్తం పుంత రహదారుల అభివృద్ధి, రైతులకు వసతుల కల్పనకు వెచ్చించాల్సి ఉండగా ఆ దిశగా ఎటువంటి చర్యలు కానరావడం లేదు. ఆయా మండలాల పరిధిలో 250 వరకు పుంత రహదారులున్నాయి. పొలాలకు విత్తనాలు, ఎరువుల తరలింపు.. అక్కడ నుంచి పంట ఉత్పత్తులు బయట మార్కెట్‌కు తేవడానికి ఈ రోడ్లు ఎంతో కీలకం. ప్రస్తుతం ఇవి అధ్వాన స్థితిలో కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో మోకాటి లోతు బురదలో కిలోమీటర్ల దూరం పంట ఉత్పత్తులను మోసుకుని ప్రధాన రహదారుల వద్దకు తీసుకురావాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. దీనివల్ల అదనపు ఖర్చు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. పుంత రోడ్లు అభివృద్ధి జరిగితే నేరుగా పంట పొలాలకు వెళ్లే అవకాశాలు ఉంటాయని రైతులకు కష్టం నుంచి గట్టెక్కి ఖర్చు ఆదా అవుతుందని వారు అంటున్నారు.

ఎరువులు తీసుకెళ్లాలన్నా పాట్లే..

పుంత రహదారుల నిర్వహణ ఎవరికీ పట్టడం లేదు. గట్టిగా వత్తిడితేస్తే తాత్కాలికంగా షట్రు వేసి మిన్నకుంటున్నారు. కోరుపల్లి అడ్డరోడ్డు ఎదురుగా ఉన్న పుంత రహదారి అధ్వానంగా ఉంది. దీని పైనుంచి పంట ఉత్పత్తులను బయటకు తేవడం మాట అటుంచి కనీసం పంటల సాగుకు అవసరమైన ఎరువులు తదితరాలు తీసుకు వెళ్లడానికి అవస్థలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి పుంత దారుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. – కె.రామారావు, రైతు

నిధులు రాగానే పనులు..

పుంత రోడ్ల అభివృద్ధికి మంత్రి దుర్గేష్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శేషారావు సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తున్నాం. మంజూరు కాగానే ప్రాధాన్య క్రమంలో అభివృద్ధికి చర్యలు చేపడతాం. – గాలింకి జిన్నాబాబు, ఛైర్మన్, నిడదవోలు ఏఎంసీ

SAI AKSHAYAPATRA GARDENS
Nandamuru Road, Kovvur
AP RERA రిజిస్టర్డ్ లేఅవుట్
❖ DTCP Approved Layout
❖ CC Roads
❖ Bank Loan available
❖ Municipal Drinking Water Facility
Individual House for Sale
స్థలము అమ్మబడును
Contact: 79974 44445, 79974 44435

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

అభివృద్ధి పనులకు శ్రీకారం

అనపర్తి గ్రామీణం: అనపర్తి మండలం మహేంద్రవాడలో శనివారం రాత్రి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.37 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, గోశాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

తెదేపాలో చేరిక..

మహేంద్రవాడకు చెందిన వైకాపా నాయకుడు సబ్బెళ్ల నాగరత్నారెడ్డి శనివారం రాత్రి తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా తెదేపా మండలాధ్యక్షుడు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, నాయకుడు కర్రి వెంకటరామారెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బిక్కవోలు: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని తొస్సిపూడికి చెందిన జి.ఎస్.రెడ్డి యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం వివేకానందుని జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు కర్రి వీర్రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన పోటీలకు మొత్తం 48 మంది విద్యార్థులు హాజరయ్యారు. విజేతలను అప్పటికప్పుడే ఎంపికచేశారు. పి.వినయ్ మణికంఠ ప్రథమ, వి.విజయలక్ష్మికి ద్వితీయ, పి.లీలాస్వాతి తృతీయ బహుమతులకు ఎంపికయ్యారు. మరో ఇద్దరిని కన్సోలేషన్ బహుమతులకు ఎంపికచేశారు. మంగళవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందిస్తామని యూత్ అధ్యక్షుడు నారాయణరెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

✆ ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు	మండపేట: 80085 74183	ద్వారపూడి: 98490 93850
	అనపర్తి: 95333 66637	అంగర: 97044 16418
	రాయవరం: 80085 74185	

తుప్పలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామం రామాలయంవీధిలో రహదారి పక్కన తుప్పలు పెరిగిపోయి అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.
- కె.సూర్యనారాయణ, ఏడిద సీతానగరం

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి స్వామిరెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి తుప్పలు తొలగించే పనులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

చెల్లూరులో పాస్‌పుస్తకాల పంపిణీ

మండపేట: రాయవరం మండలం చెల్లూరులో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్పులు చేసేందుకు, నకిలీవి సృష్టించేందుకు అవకాశం లేనివిధంగా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అత్యంత సురక్షితంగా పాస్‌పుస్తకాలను ముద్రించినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చంద్ర రాజు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధి దేవు శ్రీను, సర్పంచి మోరంపూడి రాజ్‌కుమార్, వల్లూరి సురేష్, పసల విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

పండగకు పిండివంటలు సిద్ధం..

ఓవైపు వంట.. మరోవైపు విక్రయాలు

అమ్మకానికి సంప్రదాయ పిండివంటలు

మండపేట, న్యూస్‌టుడే: తెలుగు సంప్రదాయ పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఇళ్లలో పిండివంటల తయారీలో పలువురు నిమగ్నమయ్యారు. కొందరు ఇంటిల్లిపాదికి అవసరమని వీటిని సిద్ధం చేస్తుండగా మరికొందరు స్థానికంగా, మార్కెట్‌లో విక్రయించాలని ఏర్పాట్లు చేసుకున్నారు. పండగ నేపథ్యంలో వీటి విక్రయాలు జోరందుకున్నాయి. మిఠాయి దుకాణాల వద్ద ప్రత్యేకంగా స్టాళ్ల ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ప్రతి ఇంటికి దూర ప్రాంతాల నుంచి కొత్తల్లుళ్లు, కుమార్తెలు, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పండగకు వస్తుండడంతో ఇళ్లన్నీ సందడిగా మారుతున్నాయి. ఈ క్రమంలో కాలానుగుణంగా వస్తున్న పిండివంటలకు ఎక్కువ మంది మొగ్గు చూపుతుంటే.. వీటిని తయారుచేసే బామ్మలు, అమ్మమ్మలకి ఓపిక లేకపోవడం, ఆ తరవాతి తరంలో పలువురు ఉద్యోగాలు, వ్యాపారాలు ఇతరత్రా వ్యాపకాలతో వంటలకు దూరంగా ఉంటున్నారు. ఇలాంటి వారు రెడీమేడ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో మిఠాయి దుకాణాలు పట్టణంలో పోటీపడి పండగకు ముందు నుంచే ప్రత్యేక స్టాళ్లలో సంప్రదాయ పిండి వంటలను విక్రయిస్తున్నాయి.

మార్కెట్‌లో అన్ని రకాలు..

మార్కెట్‌లో రెడీమేడ్ పిండివంటలు సిద్ధంగా ఉన్నాయి. మినప సున్నుండలు, అరిసెలు, పాకుండలు, తొక్కుడు మిఠాయిలు, జంతికలు, చల్లగుత్తులు, పీచు మిఠాయి, కాజాలు, కోవా, బొబ్బట్లు, పూతరేకులు వంటి వివిధ రకాల నోరూరించే వంటలు అందుబాటులో ఉన్నాయి.

మండపేట కేంద్రంగా..

మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లోని చిన్నా పెద్దా కలిపి సుమారు 210కి పైగా మిఠాయి దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం విక్రయాలు జరుగుతున్నా పండగల సీజన్‌లో అమ్మకాలు పెరుగుతున్నాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు, శుభకార్యాల అవసరాలకు మండపేట, తాపేశ్వరం నుంచి ఎక్కువగా ఆర్డరుపై కొనుగోలు చేసేవారు ఇటీవలి కాలంలో పెరిగారు. కాజాకు పెట్టింది పేరైన తాపేశ్వరంలో కాజా దుకాణాలతో పాటు మండపేట, అనపర్తిలోని మిఠాయి దుకాణాల్లో సంప్రదాయ పిండివంటలతో పాటు ఒడిషా, బెంగాలీ మిఠాయిలు తయారుచేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో అప్పటికప్పుడే బొబ్బట్లు, జంతికలు, చల్లగుత్తిలు, పాలకోవా వంటివి వేడివేడిగా అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు.

దుస్తుల కోసం ప్రత్యేక దుకాణాలు

పండుగ రోజుల్లో ఎక్కువ మంది కొత్త దుస్తులు కొనుగోలు చేస్తారు. ఇతర గ్రామాల నుంచి వచ్చినవారికి కుట్టించి ఇవ్వడం అప్పటికప్పుడు సాధ్యం కాదు. దీంతో ఇళ్లకు వచ్చిన బంధువులు, అతిథులకు రెడీమేడ్ దుస్తులు కొనుగోలుచేసి అందిస్తారు. సాధారణ వస్త్ర దుకాణాలతో పాటు ఖాళీగా ఉండే కమ్యూనిటీ హాల్స్, ఇతర ఖాళీ స్థలాల్లో ప్రత్యేకంగా టెంట్లువేసి, దుకాణాలు ఏర్పాటుచేసి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మార్కెట్‌లో వస్త్రాలు కొనుగోలు చేయడం పెరగడంతో సాధారణ వస్త్ర మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడిందని వ్యాపారులు చెబుతున్నారు.

సంక్రాంతి లోగిలి... సంతోషాల వేడుక

పల్లెల్లో ఉత్సాహంగా సాగుతున్న సంబరాలు

మండపేట, న్యూస్‌టుడే: మండపేటలో నాలుగు రోజులు ముందుగానే సంక్రాంతి పండగ వచ్చింది. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు కళ్లకు కట్టేలా ఉత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆయా విద్యా సంస్థల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టి ముచ్చటేసే పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. హరిదాసు వేషధారణలో కొందరు అలరించారు. భోగి మంటలు వేసి సందడి చేశారు. ఎంపీఎస్ పాఠశాలలో వేడుకలకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులతో కలిసి నృత్యంచేస్తూ వారిని ప్రోత్సహించారు. కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, విద్యా వికాస్, స్వర్ణభారతి విద్యాసంస్థల్లో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు.

అనపర్తి గ్రామీణం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. అనపర్తి ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాలలో ఛైర్మన్ అనంత సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ సతీశ్‌రెడ్డి భోగిమంట వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. రామవరంలోని నల్లమిల్లి మూలారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సబ్బెళ్ల హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు కర్రి వెంకటరెడ్డి ప్రారంభించారు. రంగవల్లుల పోటీలు నిర్వహించి విద్యార్థినులకు సర్పంచి గంగామణి, కూటమి నాయకులు బహుమతులు అందించారు. జీబీఆర్ విద్యా సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.

రాయవరం, అంగర: రాయవరంలోని భాష్యం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. హరిదాసు, గొబ్బెమ్మలు, రైతు వేషధారణలో అలరించారు. స్వామివారి భోగిమంట వేసి చిన్నారులు సందడి చేశారు. ప్రిన్సిపల్ పట్నాల శ్రీనివాసగుప్త, వైస్ ప్రిన్సిపల్ డి.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురం మండల పరిధిలోని పలు పాఠశాలల్లో సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు ఉత్సవాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు పర్యవేక్షణ చేశారు.

విద్యార్థినులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

అనపర్తి ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాలలో భోగిమంట వద్ద ఛైర్మన్ అనంత సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ సతీష్‌రెడ్డి

జీబీఆర్ విద్యా సంస్థల వేడుకల్లో దేవతామూర్తుల వేషధారణలతో విద్యార్థులు

రాయవరంలో భోగి మంట వద్ద విద్యార్థుల సందడి

పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా భరత్‌కుమార్

రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన ఐండి విల్లి భరత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. దివ్యాంగుల సామాజిక సేవా విభాగంలో ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు వివరించారు. చౌక ధరల దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వసతిగృహాలు, పెట్రోలు బంకుల్లో తూనికలు కొలతల్లో ఎలాంటి మోసాలు జరగకుండా కమిటీ తరఫున చర్యలు తీసుకుంటామని వివరించారు.

లొల్ల శివాలయంలో భాజపా నాయకుల పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాయవరం మండలం లొల్ల గ్రామంలోని శివాలయంలో భాజపా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాట్రాతి జానకిరాంబాబు, నాయకులు నరాల రాంబాబు, మద్దిపాటి బ్రహ్మయ్య చౌదరి, చిరట్ల సుబ్బారావు, చాట్రాతి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నాణ్యత పరిశీలన

రంగంపేట: రంగంపేట మండలం వడిశలేరులో రూ.కోటి అంచనా వ్యయంతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను శనివారం విజిలెన్స్ అధికారుల బృందం సభ్యులు పరిశీలించారు. వెట్‌మిక్స్ పద్ధతిలో నిర్మించిన రోడ్లలో లేయర్ వారీగా తనిఖీ చేశారు. నాణ్యతను సాంకేతిక విధానంలో పరీక్షించారు. ప్రతి రూపాయికి నాణ్యతగా రోడ్లు పరీక్షిస్తున్నామని చెప్పారు. జేఈ దీప్తి, పంచాయతీ రాజ్ డీఈ అచ్యుతరామారెడ్డి, జేఈ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వడిశలేరులో రోడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

కళాశాల యువత కేరింతలు

మండపేట: పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం సృజనోత్సవ్ 2026 కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా దేశభక్తి గేయాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, సోలో నృత్య ప్రదర్శనలతో విద్యార్థినీ విద్యార్థులు కేరింతలతో సందడి చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విద్యార్థులను ప్రోత్సహించారు. ర్యాంకులు సాధించినవారితో పాటు ఉత్తమ ప్రదర్శనలిచ్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కళాశాల డైరెక్టర్ యినపకోళ్ల గణేష్‌చౌదరి, ప్రిన్సిపల్ బాబి మాట్లాడారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు వి.సాయికుమార్, యినపకోళ్ల సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లిపూడి గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

వైకాపా పాపాలు శాపాలుగా మారాయి: ఎమ్మెల్యే

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ పాలకుల పాపాలు ప్రజల పాలిట శాపాలుగా మారాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తొస్సిపూడిలో డ్రెయిన్ కూలి మృతిచెందిన వీరబాబు కుటుంబ సభ్యులతో పాటు ప్రమాదంలో గాయపడిన వెంకటరమణను ఎమ్మెల్యే శనివారం పరామర్శించి ఆర్థికసాయం అందించారు. వైకాపా హయాంలో ఓ రైస్‌మిల్లుకు ప్రయోజనం చేకూర్చేందుకు మురుగునీటిని కాలువలోకి మళ్లించారని, ఆర్‌అండ్‌బీ రోడ్డుకు అడ్డంగా నాసిరకంగా కల్వర్టు నిర్మించారని చెప్పారు. ఆ సమయంలో అభ్యంతరం తెలిపినా పట్టించుకోలేదన్నారు. డ్రెయిన్‌లో పూడిక ఉండడంతో ఆ గోడ నిలబడిందని, కార్మికులు పూడిక తొలగించడంతో కుప్పకూలిందన్నారు. నాసిరకం పనులతోనే వీరబాబు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): స్వామి వివేకానంద జయంతిని రామకృష్ణ మఠంలో శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం జపం, మంగళహారతి, సుప్రభాతం, వేద పఠనం, భజనల అనంతరం విశేష పూజ నిర్వహించారు. స్వామి శశికాంతానందజీ మహరాజ్, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ వివేకానంద జీవితం, సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్వామి లోకమయానందజీ మహరాజ్, ఇష్టచైతన్య మహరాజ్, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

త్వరలో టిడ్కో గృహాల పంపిణీ

బొమ్మూరు: పేదల కళ్లల్లో ఆనందమే నిజమైన సంక్రాంతి అని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బొమ్మూరు టిడ్కో గృహాల్లో మన ఇల్లు.. మన సంక్రాంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. అందులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి మౌలిక సదుపాయలు కల్పించకుండా వదిలేసిందన్నారు. బొమ్మూరు, సింహాచలనగర్, తొర్రేడు, హకుంపేట డి-బ్లాక్, ధవళేశ్వరంలో 6,304 ఇళ్లు నిర్మించామన్నారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నాయకులు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మజ్జి పద్మ, కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పండూరి అప్పారావు, వేమన, యానాపు యేసు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మృతి

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొమరిపాలెం గ్రామంలోని శ్రీరామా ఐటీఐ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి (68) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. కొంకుదురు గ్రామానికి చెందిన ఆయన కళాశాలలో ఇన్‌స్ట్రక్టర్‌గా చేరి ప్రస్తుతం వైస్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. కళాశాల కరస్పాండెంట్ జి.ఎస్.రెడ్డి, ప్రిన్సిపల్ జి.ఎస్.ఎన్.రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

వీరుల్లమ్మ జాతర.. ఊరంతా సందడి

ముమ్మరంగా సాగుతున్న ఉత్సవ ఏర్పాట్లు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి గ్రామదేవత వీరుల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని భోగి నుంచి ప్రారంభమయ్యే అయిదు రోజుల పాటు నిర్వహించే సంబరాల కోసం ఊరంతా పండుగ వాతావరణ సంతరించుకుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వసతులు కల్పిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద చలువ పందిళ్లు వేస్తున్నారు. జాతర సందర్భంగా అనపర్తి దేవిచౌక్ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్ వరకు రంగురంగుల విద్యుద్దీపాల కాంతులతో ప్రత్యేక సెట్టింగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. గ్రామంలోని ముఖ్య కూడళ్లలో భారీ స్వాగత ద్వారాలు కొలువుదీరాయి. ఆలయం వద్ద కదిలే బొమ్మలను సిద్ధం చేశారు. అనపర్తి పంచాయతీ కార్యాలయం ఎదురుగా రామాలయం ఆవరణలో ఏర్పాటవుతున్న ఎగ్జిబిషన్‌లో జెయింట్ వీల్, కొలంబస్, డిస్కో ఫైర్స్ పనులు తుది దశకు చేరుకున్నాయి. సంక్రాంతి సందర్భంగా ఈనెల 15వ తేదీ రాత్రి అమ్మవారి జాతర జరగనుంది. 16, 17, 18 తేదీల్లో అమ్మవారి తీర్థం నిర్వహించనున్నారు. 18వ తేదీన ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఈనెల 17న రాత్రి వైజాగ్, బెంగళూరుకు చెందిన డీజే ప్రోగామ్స్ నిర్వహించనున్నారు. 15వ తేదీ రాత్రి కరప, జువ్విపాడు మధ్య భారీ బాణసంచా కాల్పుల పోటీ నిర్వహించనున్నారు.

వీరుల్లమ్మ అమ్మవారు

మెయిన్‌రోడ్డులో ఏర్పాటుచేసిన కదిలే బొమ్మలు

350 మందితో బందోబస్తు..

వీరుల్లమ్మ జాతర సందర్భంగా 350 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని నియంత్రణ చర్యలు చేపడుతున్నాం. జాతరలో చోరీలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా క్రైమ్ బృందాల సభ్యులు పహారా కాస్తున్నాయి. ఆలయం వద్ద ముఖ్యకూడలిలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు బిగించాం. భక్తులు కూడా విలువైన వస్తువులతో జాతర మహోత్సవాలకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. - సుమంత్, సీఐ అనపర్తి

32 మందికి రూ.29 లక్షల సీఎం సహాయనిధి అందజేత

కడియం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధితో కూటమి సర్కారు భరోసా నింపుతోందని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆయన నివాసంలో శనివారం ఉదయం 32 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 29 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. గ్రామీణంలో ఇప్పటివరకు 307 మందికి రూ. 3.28 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట లభిస్తోందన్నారు. బాధితులకు పారదర్శకంగా సాయం అందిస్తున్నట్లు వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మత్సేటి ప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, బోడపాటి గోపి, గంగిన హనుమంతరావు, కర్రి అప్పలస్వామి, కురుకూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

మరమ్మతులు.. ముప్పుతిప్పలు

జాతీయ రహదారిపై దివాన్‌చెరువు నుంచి రాజానగరం వరకు రోజూ రహదారి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ మార్గం రెండులైన్ల రహదారి కాగా పనుల కోసం సింగిల్ లైన్‌లో మాత్రమే అనుమతిస్తున్నారు. దీంతో తరచూ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. సాధారణ రోజుల్లో ఉదయం, సాయంత్రం ఎక్కువ రద్దీ ఉంటుంది. సంక్రాంతి కారణంగా ప్రస్తుతం రద్దీ పెరిగింది. శనివారం రాజానగరం సమీపంలో అదే పరిస్థితి నెలకొనగా పోలీసులు క్రమబద్ధీకరించారు. దీనికితోడు పనుల కారణంగా ట్రాఫిక్‌కు అవస్థలు తప్పట్లేదు. పండుగ రోజుల్లో అయినా మరమ్మతులు నిలిపివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యను రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ దృష్టికి వెళ్లింది. ఆయన ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడారు. ఈ వారం రోజులు రహదారి పనులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు. - న్యూస్‌టుడే, రాజానగరం

రాజానగరం వద్ద సింగిల్ లైన్‌లో వెళ్తున్న వాహనాలు

పండగ ప్రయాణం.. ఓ ప్రహసనం

కొంతమూరు, రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: భాగ్యనగరం నుంచి జనాలు తూర్పు బాట పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడం.. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో బస్సులు, రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో వచ్చారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. శనివారం మధ్యాహ్నం దివాన్‌చెరువు జాతీయ రహదారి సైతం వాహనాలతో నిండిపోయింది. నగరం నుంచి రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడ్డారు.

● చాలామంది హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి సొంత, అద్దె వాహనాల్లో వస్తుంటారు. సాధారణ రోజుల్లో 7 నుంచి 9 గంటలు పడుతుంది. సంక్రాంతి నేపథ్యంలో విపరీతమైన రద్దీ నెలకొనడంతో 13 నుంచి 15 గంటల సమయం పట్టింది.

దివాన్‌చెరువు వద్ద అర కిలోమీటరు మేర నిలిచిపోయిన వాహనాలు

గంటల కొద్దీ నిరీక్షణ..

రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్ దొరకలేదని సొంత కారులో బయలుదేరాం. నందిగామ పరిధిలో విపరీతమైన ట్రాఫిక్ జామ్. పావు కిలోమీటరు దూరం కదిలేందుకు గంటకు పైగా సమయం పట్టింది. కొన్నిచోట్ల సర్వే రహదారుల వైపు మళ్లించారు. అక్కడ ఇబ్బంది పడ్డాం. దాదాపు 15 గంటలు ప్రయాణించాం. - ఆరుగుపల్లి లక్ష్మి, హైదరాబాద్

ఉదయం బయలుదేరితే..

మేం 20 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో స్థిరపడ్డాం. ఏటా సంక్రాంతికి అత్తారింటికి వస్తుంటాం. శనివారం ఉదయం 5.30కు హైదరాబాద్‌లో బయలుదేరాం. నగరంలో నుంచి ఓఆర్ఆర్‌కు రావాడానికే చాలా సమయం పట్టింది. అక్కడి నుంచి విజయవాడ వరకు కొద్దిమేర ట్రాఫిక్ ఉంది. అక్కడి నుంచి విపరీతంగా ఉంది. కొంతమూరు వచ్చేసరికి రాత్రి అయ్యింది. - నాగప్రభు, హైదరాబాద్

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కార్యదర్శిగా శ్రీనివాస్

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీనివాస్ ప్రతిష్ఠాత్మకమైన జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా సూర్యనారాయణమూర్తి(రాజా), పాలకవర్గ సభ్యులు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీనివాస్‌కు శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

విజేతలకు బహుమతులు

వి.ఎల్.పురం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ఏపీజీఈఏ కార్యాలయ ఆవరణలో ఉత్సాహభరితంగా జరిగిన పోటీల్లో 32 ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. 13 మంది విజేతలుగా నిలవగా వారికి ముఖ్యఅతిథిగా హాజరైన కాతేరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఇ.నాగదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు గిరివరప్రసాద్, జిల్లా కన్వీనర్ ఎం.ఇందిరా మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీజీఈఏ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి దినేష్‌గోపాలకృష్ణ, మహిళా కమిటీ ప్రతినిధులు మాధురి, మధులత, సీత, రీనా, అంజలి, శ్రీలక్ష్మి, వాణి, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల అందజేత

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రిలీవ్ ది హంగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షుడు ఏపీ సింగ్, జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు శనివారం నగరంలోని ఆదిత్య కామర్స్ కళాశాలను సందర్శించారు. దీనిలో భాగంగా 10 వేల మొక్కలు, బిస్కెట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, సురేష్, కేవీ శ్రీరామ్, కె.రాంబాబు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు వైద్య పరీక్షలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని లారీ యూనియన్ కార్యాలయం వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లారీ అసోసియేషన్ డ్రైవర్లు, ఆటో యూనియన్, మినీ గూడ్స్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు కిమ్స్ ఆసుపత్రి, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి బృందాల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేసి 200 మందికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ సంపత్‌కుమార్, జి.రామ్‌నారాయణ, బి.ఉమామహేశ్వరరావు, పీవీవీడీ సాయికుమార్, వైద్యులు మాధురి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

డీసీపీ పేరిట వంచన

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కేంద్ర విభాగం డీసీపీ అక్షయ్ ఎం. హాకే పేరిట కొందరు వంచనలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. వాట్సప్ డీపీలో అక్షయ్ చిత్రాన్ని ఉంచి, తనకు నగదు పంపించాలని కోరుతూ పలువురికి సందేశాలు వెళ్లాయి. తనకు ఆన్‌లైన్‌లో లేదా డిజిటల్ ఖాతాకు నగదు పంపించాలని, తాను త్వరలో ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తానంటూ వెళ్లిన సందేశాలపై కొందరు నేరుగా డీసీపీకి ఫిర్యాదు చేయడంతో వంచకుల కుట్ర వెలుగులోకి వచ్చింది. ఆయన ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రుణాల పేరిట మోసాల బాట

● కోల్‌కతాలో కర్ణాటక నిందితుల ఆటకట్టు

ఈనాడు, బెంగళూరు : చిన్న, మధ్య తరహా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని పీఎం ముద్ర రుణాలు ఇప్పిస్తామంటూ మోసగిస్తున్న వారు శుక్రవారం రాత్రి పోలీసుల చేతికి చిక్కారు. కోల్‌కతాలోని పూర్వ జాదవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదు ప్రకారం.. పోలీసులు ఆ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా నిటానగరలోని ఓ నివాసంలో దొరికిపోయారు. వీరిని శనివారం అక్కడి కోర్టులో ప్రవేశపెట్టినట్లు అధికారు వివరించారు. మొత్తం ఐదు మంది నిందితులను అరెస్ట్ చేయగా వీరిలో మొహ్మద్ నిజాముద్దీన్ సిద్దిక్, విశాల్ షిండె, మధుసూదన్, రతిన్ నిజాముద్దీన్ కర్ణాటకకు చెందినవారని గుర్తించారు. మరో నిందితుడు అమిత్ ఖాన్ బిహార్‌కు చెందిన వ్యక్తి. వీరి నుంచి ఎనిమిది స్మార్ట్ ఫోన్లు, ఆరు కీప్యాడ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఐటీ, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ఈ మోసాలతో సంబంధం ఉన్న వారిని గుర్తించే చర్యలు చేపడుతున్నారు. కోల్‌కత, బెంగళూరు, బిహార్, పంజాబ్‌ల్లో వీరు రుణాల పేరిట డిపాజిట్లు సేకరిస్తూ, ఆన్‌లైన్ ద్వారా నకిలీ రసీదులు ఇస్తూ అమాయకులను మోసగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

దొరికిపోయిన నిందితులు.. స్వాధీనం చేసుకున్న ఫోన్లు

ఉపాధి అక్రమాలకు అడ్డుకట్ట

● తేల్చిచెప్పిన కుమారస్వామి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అడ్డుకునేందుకే వీబీ జీ రామ్‌జీ పథకాన్ని కేంద్రం అమలులోకి తెచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పష్టం చేశారు. భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర, విపక్ష నేతలు అశోక్, చలవాది నారాయణ స్వామి, యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్‌తో కలిసి ఆయన శనివారం బెంగళూరులో నిర్వహించిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు అమలులోకి తీసుకువచ్చిన ఆ పథకంలో లబ్ధిదారుల కన్నా, అక్రమాలతో పక్కదారి పట్టిన సొమ్ము విలువ ఎక్కువని ఆరోపించారు. తప్పుడు బిల్లులను సృష్టించి, యంత్రాలతో పనులు చేసి నగదును గుత్తేదారులు తమ ఖాతాలకు బదిలీ చేసుకునే వారని వివరించారు. కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన పథకం, చట్టాలతో అక్రమాలను పూర్తిగా అడ్డుకోవచ్చని చెప్పారు. దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, డీకే శివకుమార్ చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. కొత్త పథకంలో కూలి రోజులను 100 నుంచి 125కు పెంచామని తెలిపారు. ఈ కొత్త పథకంలో ఆయా రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనంగా రూ.17 వేల కోట్లు సమకూరుతాయని వివరించారు.

విలేకరుల సమావేశ వేదికపై కుమార, విజయేంద్ర కరచాలనం. చిత్రంలో విపక్ష నేతలు ఆర్.అశోక్, నారాయణస్వామి తదితరులున్నారు..

ఆధారాల మాటేంటి?

బెంగళూరు (మల్లేశ్వరం) : మహాత్మాగాంధీ గ్రామీణ హామీ పథకంలో కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చేసిన ఆరోపణలను ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సంయోజకుడు డాక్టర్ అనిల్ కుమార్ ఖండించారు. చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేస్తున్న ఏ పథకానికీ మహాత్ముని పేరు ఉండకూడదని వీబీజీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఆరోపణలు చేసే ముందు దానికి సంబంధించిన ఆధారాలు విడుదల చేయాలని హితవు పలికారు.

మలయాళ చట్టం.. పెను దుమారం

ఈనాడు, బెంగళూరు : సరిహద్దు ప్రాంతాల కోసం మహారాష్ట్రతో.. కావేరీ జలాల కోసం తమిళనాడుతో.. ఎడతెగని వాదనలకు దిగుతున్న రాష్ట్రం తాజాగా కేరళతో సమస్య ఎదుర్కొంటోంది. కారణాలతో పని లేకుండా వివాదమే లక్ష్యంగా ఇరు రాష్ట్రాలు కయ్యానికి దిగుతున్నాయి. రాజకీయపరంగా జాతీయ స్థాయిలో ఇరు రాష్ట్రాల మధ్య పోటీ లేకున్నా ప్రతి చిన్న అంశం వివాదానికి కేంద్రంగా మారుతోంది. గత నెలలో 'కోగిలు లేఅవుట్ కూల్చివేత'పై ఇరు రాష్ట్రాల మధ్య తగాదా జాతీయ స్థాయిలో చర్చకు దారితీయగా.. తాజాగా మలయాళ భాషా చట్టం.. మరో గొడవకు కారణమైంది.

ఎన్నికల తగాదా

బెంగళూరులోని కోగిలు లేఅవుట్ నివాస యోగ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేసింది. ఈ సంఘటనపై రాష్ట్ర విపక్షం కంటే కేరళ ప్రభుత్వమే ఎక్కువగా స్పందించింది. ఏకంగా అక్కడి ఎంపీ, ఎమ్మెల్యేల బృందం బెంగళూరుకు వచ్చి కూల్చివేత ప్రాంతాన్ని సందర్శించటంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఆ సమయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలతో దండెత్తారు. ఆ రాష్ట్రంలో అధికార ఎల్‌డీఎఫ్‌కు దీటైన ప్రధాన ప్రత్యర్థి యూడీఎఫ్ కూటమి కాగా ఈ కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహిస్తోంది. త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు కోగిలు లేఅవుట్ కూల్చివేతను అక్కడి అధికార ఎల్‌డీఎఫ్ ఆసరాగా చేసుకుంది. జాతీయ స్థాయిలో ముస్లింలపై సానుభూతి ప్రకటించే కాంగ్రెస్.. కర్ణాటకలో అందుకు భిన్నంగా వ్యవహరించినట్లు కేరళ ముఖ్యమంత్రి సహా ఆ రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృందం ఆరోపించింది. ఆ తర్వాత కర్ణాటక విపక్షం భాజపా రంగంలోకి దిగి అధికార కాంగ్రెస్‌పై విరుచుకుపడింది. ఆలోగానే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కోగిలు కూల్చివేతపై నివేదిక కోరటం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ఆ తర్వాత బాధితులకు వేరుగా ఇళ్లు మంజూరు చేసిన సర్కారు ఈ వివాదాన్ని సద్దుమణిగేలా చేసింది.


అయోమయంలో కాసరగోడు కన్నడ విద్యార్థులు

తాజా రగడ..

తాజాగా కేరళ ప్రభుత్వం తెచ్చిన మలయాళ భాషా చట్టం ఇరు రాష్ట్రాల మధ్య వాగ్వాదాన్ని రెట్టింపు చేసింది. ఈసారి రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేరుగా కేరళ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆయనకు తోడుగా మంత్రులు, కన్నడ భాషా పోరాట నేతలు, సరిహద్దు కన్నడ సంరక్షణ సంఘాలు తోడై మలయాళ భాషా చట్టం దేశ సౌభ్రాతృత్వానికి గొడ్డలిపెట్టుగా పేర్కొంటూ ఆందోళనకు దిగాయి. రాష్ట్రాల్లో అల్ప సంఖ్యాక భాషల రక్షణ రాజ్యాంగం కల్పించిన హక్కుగా సిద్ధరామయ్య ఆరోపిస్తూ కేరళ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. త్వరలో రాష్ట్ర మంత్రుల బృందం కేరళకు వెళ్లాలని నిర్ణయించింది. కర్ణాటక సరిహద్దు మూసివేయాలని మరికొందరు పిలుపునిచ్చారు. ఈ వివాదంపై ఏఐసీసీ ఇంకా స్పందించాల్సి ఉంది.

కన్నడలోనే చదవాలంటున్న చిన్నారులు

కేరళ సర్కారు వివరణ

ఈనాడు, బెంగళూరు : మలయాళ భాషా చట్టంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, శాసనసభ వ్యవహారాలు, న్యాయమంత్రి పి.రాజీవ్ శనివారం వివరణ ఇస్తూ కర్ణాటక ప్రభుత్వం బహుశా పాత మలయాళ భాషా చట్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లుందన్నారు. తాజా చట్టంలో మలయాళాన్ని తప్పనిసరి చేసినా అల్ప సంఖ్యాక భాషీయులు విద్య, ఉపాధి వ్యవహారాల్లో మాతృభాషను ఎంచుకునే అవకాశం కల్పించామని వివరించారు. ఏదేని ప్రభుత్వ శాఖల్లో కన్నడ భాషలోనే మాట్లాడటం, జాతీయ పాఠ్యాంశాలు చదివే ఇతర భాషల విద్యార్థులు తమకు ఇష్టమైన భాషలోనే పరీక్ష రాసే వీలుందన్నారు. 2014-15లో మలయాళాన్ని తప్పనిసరి చేసిన బిల్లును అప్పటి రాష్ట్రపతి ఆమోదించని విషయాన్ని కేరళ సర్కారు గుర్తు చేసింది. తాజా చట్టంలో అల్ప సంఖ్యాక భాషను ఐచ్ఛికంగా మార్చిన విషయాన్ని కేరళ విపక్షం కర్ణాటకకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించింది.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

లారీ- కారు ఢీ.. నలుగురి దుర్మరణం

బెంగళూరు గ్రామీణ, న్యూస్‌టుడే : చిత్రదుర్గం జిల్లా హిరియూరు సమీప హిండసకట్ట వద్ద బీదర్- శ్రీరంగపట్టణ జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మైసూరు వైపు నుంచి చిత్రదుర్గం వెళుతున్న కారును ఎదురుగా వచ్చిన లారీ ఢీకొన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో చిత్రదుర్గ నంజయ్యనకట్ట ప్రాంతానికి చెందిన విశ్వనాథ్ (22), నంజుండి (23), రాహుల్(23), యశ్వంత్ (22) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

నాగేంద్ర మెడకు ఉచ్చు

● సీబీఐ తాజా తాఖీదులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ప్రభుత్వ మహర్షి వాల్మీకి అభివృద్ధి మండలిలో చోటు చేసుకున్న అక్రమాలకు సంబంధించిన కేసులో మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే బి.నాగేంద్రకు సీబీఐ అధికారులు తాఖీదులు జారీ చేశారు. తక్షణమే తమ ముందు విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. ఈ నెలలో మంత్రివర్గ విస్తరణ జరిగితే ఆయనకు మంత్రిగా స్థానం దక్కుతుందని అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్న సమయంలో ఈ పరిణామం కంగుతినిపించింది. ఈ కేసులో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు దళం విచారణ పూర్తి చేసి నాగేంద్రకు అనుకూలంగా బి-రిపోర్టు దాఖలు చేసింది. మరో వైపు దర్యాప్తు చేసిన ఈడీ అధికారులు నాగేంద్ర అక్రమాలకు పాల్పడ్డారని న్యాయస్థానానికి నివేదిక అందించారు. కార్పొరేషన్‌కు చెందిన రూ.187 కోట్ల నగదులో రూ.88 కోట్లు హైదరాబాద్‌లోని నకిలీ ఖాతాలకు అక్రమంగా బదిలీ చేశారని గుర్తించారు. శివమొగ్గకు చెందిన చంద్రశేఖరన్ అనే అధికారి 'డెత్ నోటు' రాసి పెట్టి ఆత్మహత్య చేసుకున్న అనంతరం ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆ సమయంలో నాగేంద్ర షెడ్యూల్డు తెగలు, కులాల సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన సూచనలతోనే నగదు బదిలీలు జరిగాయని ఆరోపణలు రావడంతో అప్పుడు నాగేంద్ర రాజీనామా చేశారు. ఈడీ దర్యాప్తు సమయంలోనే నాగేంద్రను కారాగారానికి పంపించింది. బెయిలుపై ఆయన కొద్ది నెలల కిందట కారాగారం నుంచి విడుదలయ్యారు. గత జనవరి ఒకటిన బళ్లారిలో నాగేంద్రకు అత్యంత ఆప్తుడు విశ్వనాథ్ నివాసం, కార్యాలయాలపై సీబీఐ అధికారులు దాడులు చేశారు. నాగేంద్రను మరోసారి విచారించే సమయంలో అక్రమాలకు ఆధారాలు లభిస్తే సీబీఐ అరెస్టు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మాజీ మంత్రి నాగేంద్ర

భార్యను నరికేసి ఉరి వేసుకున్న భర్త

బెళగావి, న్యూస్‌టుడే : ఆ ఇంట చిన్నచిన్న విషయాలకే దంపతుల మధ్య రగడలు చివరికి పెను సమస్యను తెచ్చిపెట్టాయి. వంట చేసే విషయంలో జరిగిన గొడవ శుక్రవారం రాత్రి మరింత తీవ్రరూపం దాల్చింది. 'నీవు వంట ఏమీ బాగా చేయడం లేదు' అంటూ భార్య యల్లవ్వ కంబలి (44)పై భర్త శివప్ప సణ్ణ బసప్ప ఒంటి కాలితో లేచాడు. ఆ కోపం ఇద్దరి మధ్య మాటలను రగిలించింది. చివరికి.. బసప్ప అందుబాటులోని కొడవలి తీసుకుని ఆమెపై దాడి చేయడంతో ఆమె కుప్పకూలింది. రక్తపు మడుగులో ఆమె విలవిలలాడి ఊపిరి వదిలేయడంతో ఆయన పైప్రాణాలు పైనే పోయాయి. ఆందోళనతో ఇంట్లోనే ఓ గదిలో తాను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బైలహొంగల తాలూకా తరుకరశిగిహళ్లి గ్రామంలో శుక్రవారం రాత్రి విషాదం నింపింది. ఇరుగు పొరుగువారు ఇచ్చిన ఫిర్యాదుతో కిత్తూరు ఠాణా పోలీసులు సంఘటన స్థలానికి శనివారం ఉదయం చేరుకున్నారు. ఇద్దరి మృతదేహాలను మరణోత్తర పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రాణం విలువ రూ.2 వేలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘానికి చెల్లించవలసిన రూ.2 వేల సొమ్ము భర్త చంద్రశేఖర్ తన సొంత ఖర్చులకు వినియోగించుకున్న విషయం సుమ (30) అనే గృహిణిని తీవ్ర ఆవేదనకు గురయ్యేలా చేసింది. డబ్బు కోసం ఆయనతో గొడవ పడింది. ఇదే విషయంలో దంపతుల మధ్య శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గొడవ కొనసాగింది. ఆమెను దూషించి చంద్రశేఖర్ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడట. అత్త కూడా ఇరుగు పొరుగులను మాట్లాడేందుకు రాత్రి బయటకు వెళ్లిన సమయంలో సుమ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని నెలమంగల గ్రామీణ ఠాణా పోలీసులు వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బతికుండగానే.. మరణశాసనం

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి తాలూకా సవదత్తి తాలూకా సుతగట్టి గ్రామ నివాసి ఈశ్వర నాగప్ప అబ్బాయి అనే వ్యక్తికి మరణధ్రువీకరణ పత్రం అందించింది. తుంపర సేద్యం పథకానికి దరఖాస్తు ఇచ్చేందుకు మురగోడు వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లినప్పుడు అధికారులు అతని చేతికి మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. విలేజ్ అకౌంటెంట్ నీలా మురగోడు చేసిన తప్పుతో తనకు పథకం ప్రయోజనాన్ని పొందడానికి అవకాశం లేకుండా పోయిందని అబ్బాయి ఆరోపించారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ సవదత్తి తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి వస్తున్నా, ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆయన ఆక్రోశించారు.

రయ్యి.. మంటూ చెన్నైకి పయనం!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణ పనులు 90 శాతం పూర్తి చేశారు. వచ్చే జులై నుంచి పూర్తి స్థాయిలో వాహన సంచారం ప్రారంభిస్తారు. ఇది అందుబాటులోకి వస్తే.. రెండు నగరాల మధ్య ప్రయాణానికి రెండు గంటల సమయం ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు నుంచి ఐదు గంటల ప్రయాణ సమయం పడుతోంది. ఇకపై మూడు గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. బెంగళూరు నుంచి మాలూరు, బంగారపేట, బంగారుపాలెం, బైరెడ్డిపల్లి, గుడిపాల, అరక్కోణం, కాంచీపురం, పెరంబదూరు మీదగా చెన్నై వరకు 258 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు సాగుతున్నాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మీదగా ఇది రూపుదాల్చుతోంది. ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 15,188 కోట్లు వెచ్చిస్తోంది. మాలూరు మీదుగా ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఆరు వరుసల మార్గంలో టోల్‌గేట్లు సిద్ధమవుతున్నాయి. వాటితో పాటు స్థానిక ప్రజలు సంచరించేలా సర్వీసు రహదారులను అభివృద్ధి చేశారు.

కృష్ణరాజపురం ఊయల వంతెన మీదుగా చెన్నై మార్గం షురూ

బెంగళూరు శివార్లలో ఎక్స్‌ప్రెస్ రహదారి వలయాలమయం

'న్యాయ'పథం ప్రభుత్వ వాదనలు, న్యాయసూచనల (ప్రాసిక్యూషన్- లిటిగేషన్) శాఖ 17వ వార్షికోత్సవాన్ని బెంగళూరులో శనివారం దీపం వెలిగించి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. చిత్రంలో పలువురు ప్రభుత్వ కీలక న్యాయవాదులూ పాల్గొన్నారు. (న్యూస్‌టుడే, బెంగళూరు)

ప్రేమిస్తావా.. లేదా..

● తుపాకీతో యువకుడి హల్‌చల్



బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తన ప్రేమను నిరాకరించిన యువతిపై ఆ యువకుడి కోపం చూసి నెలమంగల వాసులు హడలిపోయారు. ఆమెను ఇక బతకనివ్వనంటూ హత్య చేసేందుకు ఏకంగా తుపాకీతో వచ్చిన శుభం (28) అనే యువకుడ్ని చివరికి పోలీసులు పట్టుకుని కటకటాల వెనక్కి నెట్టారు. బిహారుకు చెందిన నిందితుడు పిజ్జా డెలివరీ బాయ్‌గా పని చేసేవాడు. మూడేళ్ల నుంచి నిందితుడు ఒక నర్సింగ్ విద్యార్థినిని ప్రేమించాలంటూ వెంబడించడం మొదలుపెట్టాడు. ఆమె ఎంతకీ అంగీకరించకపోవడంతో హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు అతన్ని బంధించారు. నిందితుడి నుంచి ఒక నాటు తుపాకీ, నాలుగు తూటాలు జప్తు చేసుకున్నారు.

హుబ్బళ్లి ఘటన.. ఇన్‌స్పెక్టర్ బదిలీ

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి కాంగ్రెస్ కార్పొరేటర్ సువర్ణ కల్లకుట్ల ఫిర్యాదుతో భాజపా మహిళా కార్యకర్తను వివస్త్రగా చేసి కొట్టిన కేసులో కేశవాపుర ఠాణా ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే హట్టిని బదిలీ చేస్తూ కమిషనర్ శశికుమార్ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎస్‌కే హట్టిని కమిషనర్ కార్యాలయం నుంచి విధులు నిర్వహించాలని సూచించారు. ఘంటికేరి ఠాణా ఇన్‌స్పెక్టర్ జాధవ్‌కు కేశవాపుర ఠాణా బాధ్యతలను అదనంగా అప్పగించారు.

లక్కుండిలో లంకెబిందె!

● పునాదుల్లో ఆభరణాల గుర్తింపు

గదగ, న్యూస్‌టుడే : ప్రసిద్ధ చరిత్రాత్మక ప్రాంతం లక్కుండి గ్రామంలో ఇంటి నిర్మాణానికి పునాది తీస్తుండగా, ఒక మట్టి చెంబులో కిలో బరువు ఉన్న పురాతన ఆభరణాలు లభించాయి. గ్రామంలోని నాలుగో వార్డులో గంగవ్వ, బసవరాజ అనే వారు తమ పాత ఇంటిని కూల్చి, కొత్త ఇంటి నిర్మాణం కోసం భూమి తవ్వుతుండగా, మట్టి చెంబు బయటపడింది. అందులో బంగారు గాజులు, కడియాలు, గొలుసు, ఉంగరాలు లభించాయి. సమాచారం అందుకున్న అదనపు జిల్లాధికారి దుర్గేష్, ఎస్పీ రోహన్ జగదీశ్, తహసీల్దారు శ్రీనివాస కులకర్ణి అక్కడకు చేరుకుని నిధిని జప్తు చేసుకుని ఖజానాకు తరలించారు.

చార్మాడిలో ఏనుగుల దండు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు- మంగళూరు మధ్య కీలక రహదారి మార్గం 'చార్మాడి ఘాట్'లో 2, 3వ మలుపుల వద్ద ఏనుగుల దండు కనిపించింది. శుక్రవారం సాయంత్రం, శనివారం ఉదయం వేళల్లో ఏనుగులను చూసి బస్సులు, వాహనదారులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. చిక్కమగళూరు- మంగళూరు మధ్య ఇరువైపులా రెండు కి.మీ. మేర వాహనాలు ఆగిపోయాయి. ఏనుగులు కనిపించిన ప్రతిసారీ అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని డప్పులు కొట్టి వాటిని మళ్లీ అడవిలోకి దారి మళ్లించేంత వరకు ట్రాఫిక్ జామ్ కొనసాగడం పరిపాటిగా మారుతోంది.

చిక్కమగళూరు: కడూరు తాలూకా బీరూరు పట్టణంలోకి చిరుత వచ్చిందని అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు అందాయి. పుట్టస్వామి అనే వ్యక్తి తాగునీటి విక్రయ కేంద్రంలోకి చిరుత వచ్చిందని సీసీ కెమెరా పుటేజీలో గుర్తించారు. అడవికి సమీపంలో ఉన్న బీరూరుకు తరచూ నక్కలు, తోడేళ్లు, ఏనుగులు, చిరుతలు, పులులు వస్తుంటాయి.

చామరాజనగర : తమ గ్రామంలో నిత్యం చిరుత తిరుగుతోందని గుండ్లుపేట తాలూకా నేనెకట్టె గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చిరుత సంచారానికి సంబంధించిన సీసీ కెమెరా పుటేజీని అధికారులకు అందజేశారు. పుటేజీ పరిశీలించిన అటవీశాఖ సిబ్బంది ఆ చిరుతను బంధించేందుకు గ్రామం చుట్టూ బోనులను ఏర్పాటు చేశారు.

చిక్కబళ్లాపుర : అడవి పంది కోసం వేసిన వలలో చిక్కుకుని ఒక చిరుత తీవ్రంగా గాయపడి మరణించింది. కేతనహళ్లి అటవీ విభాగంలో వేసిన వలలో మూడేళ్ల వయసున్న చిరుత పిల్ల పడింది. వల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకుని వచ్చిన అటవీశాఖ సిబ్బంది దానికి చికిత్స అందిస్తుండగా మరణించింది.

రథసప్తమికి సన్నాహాలు

అలంకరణలో చెలువనారాయణుడు

మండ్య, న్యూస్‌టుడే : రథ సప్తమిని పురస్కరించుకుని ఈ నెల 25న ఉదయం ఆరు గంటల నుంచి మేలుకోటె చెలువ నారాయణ స్వామి ఆలయంలో ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ఈవో శీలా తెలిపారు. స్థానికం అయ్యంగార్ సాంస్కృతిక వేదికె సహకారంతో 27వ రాష్ట్ర స్థాయి జానపద కళా మేళాను నిర్వహిస్తున్నామని ప్రకటించారు. మండ్య, మైసూరు, హాసన, రామనగర, బెంగళూరు గ్రామీణ జిల్లాల నుంచి వచ్చే కళాకారులకు ప్రయాణ ఖర్చు, భోజనం, వసతి, ప్రమాణ పత్రాలను అందించనున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రదర్శనలు ఇచ్చేందుకు విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. తమ తల్లిదండ్రులు లేదా విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో వేడుకల్లో పాల్గొనేందుకు రావాలని ఆమె సూచించారు.

కరావళి పర్యాటకాభివృద్ధికి కంకణం

మంగళూరు, న్యూస్‌టుడే : తమ ప్రభుత్వం కరావళి ప్రాంత పర్యాటక అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. తీర ప్రాంత జిల్లాల్లో విహారానికి అనేకానేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. కరావళి కర్ణాటక పర్యాటక సమావేశం-2025, గాలిపటాల ఉత్సవాలను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, స్పీకర్ ఖాదర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దినేశ్ గుండూరావు తదితరులతో కలిసి సిద్ధు శనివారం ప్రారంభించారు. తీర ప్రాంత జిల్లాలు అనగానే దైవం, దేవుని శక్తి కేంద్రాలు, పులి ఆట, పర్యాటకులకు స్వర్గం, వ్యాపారులకు నిధి, జ్ఞానసంపద తదితరాలు గుర్తుకు వస్తాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు లక్ష్మీ హెబ్బాళ్కర్, మంకాళ వైద్య, లోక్‌సభ సభ్యులు విశ్వేశ్వర హెగ్డే కాగేరి, బ్రిజేశ్ చౌటా, కోటె శ్రీనివాస పూజారి తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాలను ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య, శివకుమార్, ఖాదర్ తదితరులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

సమష్టి కృషితోనే ప్లాస్టిక్ రహిత పట్టణం

తెక్కలకోటలో ప్లాస్టిక్ సంచులపై అవగాహన కల్పిస్తున్న అధికారిణి అన్నపూర్ణ

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్లు, ఇతరత్రా ప్లాస్టిక్ వస్తువులు, గ్లాసులు, ప్లేట్లు తదితరాల విక్రయం, వాడకాన్ని నిషేధించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుంది. ఈ సత్కార్యానికి అందరూ కలిసి రావాలని తెక్కలకోట పట్టణ పంచాయతీ అధికారులు అంగళ్లు, గృహ యజమానులకు అవగాహన కల్పించారు. తెక్కలకోటలో శనివారం పంచాయతీ ఆరోగ్య అధికారిణి అన్నపూర్ణ ఆధ్వర్యంలో సిబ్బంది హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్లు, కిరాణా తదితర దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు తదితరాల వాడకం వల్ల వాటి నుంచి విడుదలయ్యే రసాయనాలతో ప్రజలకు క్యాన్సర్, ఇతరత్రా రోగాలు చుట్టుముడతాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించింది. అందువల్ల దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు వాడొద్దన్నారు. వినియోగదారులు మార్కెట్‌కు వెళ్లేప్పుడు చేతి సంచిని తీసుకెళ్లాలి. అవగాహన మెలకువ అందరూ కృషి చేస్తేనే ప్లాస్టిక్ రహిత పట్టణం రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.

జైన చరితకు రక్షణ ఛత్రం

పర్యాటక వేదికగా ఆరెతిప్పుర

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: సత్యం.. అహింస.. బ్రహ్మచర్యాది సిద్ధాంతాలను ఉన్నతంగా ప్రచారం చేసిన జైన మునులకు వేదిక మారిన చరిత్ర ఆరెతిప్పుర గ్రామానికే సొంతం! ఈ గ్రామానికి చేరువలోని గిరి ధామం అలనాటి జైన సిద్ధాంత ప్రచార వేదికగా ప్రసిద్ధి చెందింది. కాలక్రమంలో.. ఆ సిద్ధాంతాలకు పాతర వేసేలా అసాంఘిక శక్తులెన్నో చెలరేగి ఆరెతిప్పుర వైభవానికి మసి పూసే ప్రయత్నాలు చేశాయి. జ్ఞాన బోధ చేసిన తీర్థంకరులు, మునుల స్మారకాలు నాశనం చేయడానికి పూనుకున్నాయి. స్థానికులు, పురావస్తు శాఖ అధికారులు మేల్కొని అక్కడి జ్ఞాపకాలను పునరుద్ధరించే పనికి నడుం బిగించారు. కన్నడనాట జైన విద్యాలయంగా ఈ గ్రామ గిరిధామం ప్రసిద్ధి. మహావీరుడి బోధనలతో చైతన్యవంతులైన అనేక మంది తీర్థంకరులు, వారి అనుచరులు ఈ గ్రామాన్ని పలు దఫాలు సందర్శించినట్లు చరిత్ర చెబుతోంది. బెంగళూరు-మండ్య మధ్యభాగంలో వెలసిన మద్దూరు చేరువలో ఆరెతిప్పుర విస్తరించింది. అక్కడి ఆలయాలు నాశనం కాకుండా పురాతత్వ శాఖ సంరక్షణ చర్యలు చేపట్టింది. కొండపై ఐదు అడుగుల మహావీరుడి రాతి విగ్రహాన్ని సురక్షిత ప్రాంతంలో సంరక్షిస్తున్నారు. అక్కడి గుహాలయాలు ఎంతో విలక్షణమైనవి.. సహజ సిద్ధమైనవి. పరిసరాల్లోని జైన నిర్మాణాలు, విగ్రహాలు, స్తూపాలను గుర్తించి వాటి చరిత్ర తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. జైన పర్యాటక కేంద్రంగా మార్చడానికి అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తుండటం ఫలితాలనిస్తోంది.



ఈ చెట్టు కిందనే అనేకానేక విగ్రహాలను గుర్తించారు



మద్దూరు సమీప ఆరెతిప్పుర గ్రామ కొండపై మహావీరుడు

శిథిలావస్థకు చేరువైన జైనుడి విగ్రహానికి సంరక్షణ

రూ.30కే ప్రశ్నపత్రం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న పదో తరగతి ప్రిపరేటరీ పరీక్షల ప్రశ్నపత్రం లీకైంది. రూ.30 చెల్లిస్తే వాట్సప్‌లో ప్రశ్నపత్రం వస్తోందని ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష ప్రారంభం అయ్యేందుకు కొద్ది గంటల ముందే సందేశాలు వస్తున్నాయని, నగదు చెల్లించిన వెంటనే ప్రశ్నపత్రం వస్తోందని కొందరు విద్యార్థులు ఆరోపించారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బెంగళూరులో డిమాండ్ చేశారు.

దావణగెరె పాలికె సర్వర్ అడ్డదారి

దావణగెరె, న్యూస్‌టుడే: దావణగెరె పాలికెకు చెందిన సర్వర్ హ్యాకింగ్‌కు గురైంది. హ్యాకింగ్‌కు గురైన విషయం ఆరు నెలల అనంతరం అధికారులు గుర్తించారు. అధికారుల లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వినియోగించి సర్వర్‌ను హ్యాక్ చేసిన నిందితులు ఖాతా ఉత్పత్తులను అక్రమ విధానాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు గుర్తించారు. పాలికె మొదటి కార్యాలయం కమిషనర్ కె.నాగరాజ్ ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కులకర్ణి బెయిల్ అర్జీ తీర్పు రిజర్వు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: ధార్వాడ జిల్లా పంచాయతీ సభ్యుడు యోగీశ్ గౌడ హత్య కేసులో 15వ నిందితుడు వినయ్ కులకర్ణి బెయిలు కోసం వేసుకున్న అర్జీపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వు చేశామని జస్టిస్ సునీల్‌దత్ యాదవ్ ప్రకటించారు. ఈ కేసులో 21 మంది నిందితుల్లో వినయ్‌కులకర్ణి మినహా మిగిలిన వారందరికీ బెయిలు లభించింది. వినయ్‌కు కూడా బెయిలు ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ వాదనలు వినిపించారు.

పవిత్రాగౌడ వ్యాజ్యం పైనా..

● తాను ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు ఇచ్చిన అనుమతిని కారాగారం అధికారులు అమలు చేయడం లేదని పవిత్రా గౌడ వేసుకున్న అర్జీపై 57వ సీసీహెచ్ న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. తీర్పును సోమవారం ప్రకటిస్తామని పేర్కొంది. చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో ఏ1గా ఉన్న ఆమె, మరో ఇద్దరు నిందితులు లక్ష్మణ్, నాగరాజ్‌లు తమకు ఇంటి భోజనం కావాలని అర్జీలు వేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం పవిత్రా గౌడ మాత్రం రోజులో ఒకసారి ఇంటి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వగా, దాన్ని ప్రశ్నిస్తూ కారాగారం అధికారులు ఆ ఆదేశం అమలు చేయడం లేదంటూ ఆమె మరో అర్జీ వేసుకున్నారు.

'టాక్సిక్' చిత్ర టీజర్‌పై ఫిర్యాదు

బెంగళూరు (రామమూర్తినగర): రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'టాక్సిక్' చిత్రం టీజర్ ఇటీవలే విడుదలైంది. ఇది అత్యంత జుగుప్సాకరంగా, పలు అశ్లీల చిత్రాలతో విడుదల చేశారని స్థానిక న్యాయవాది లోహిత్ హనుమపుర ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకుని టీజర్‌ను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర చలనచిత్ర ప్రమాణీకరణ మండలి (సీబీఎఫ్‌సీ)కి అధికారికంగా ఫిర్యాదు చేశారు.

శునక విలాసం.. మార్జాల మందహాసం!

వాటి నడక ఓ వేడుక!

తమ జాగిలానికి దుస్తులు వేసి తీసుకువచ్చిన తల్లీ బిడ్డలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: చారిత్రక బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపుర వాసిని విభాగంలో శనివారం కొత్త 'అతిథుల' సందడి చేశాయి! ఆ విలాస మందిరంలో ఏర్పాటు చేసిన పెంపుడు జంతువుల ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. వివిధ జాతుల శునకాలు, పిల్లులతో వాటిని పోషించే వారు కదలివచ్చారు. కొన్నింటికి దుస్తులు వేసి, మరికొన్నింటిని ప్రత్యేకంగా అలంకరించి ర్యాంప్ వాక్ చేయించారు. పెంపుడు ప్రాణులపై ఆసక్తి ఉన్న వారు ఆయా జాతుల జాగిలాల వివరాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపారు. పెంపుడు జంతువులు దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని అందించాయి. ఆయా ప్రాణులకు ఆహారం, ఆట సామగ్రి, రక్షణ, ఆవాసాన్ని కల్పించే ఉత్పత్తులను పలు సంస్థలు విక్రయానికి ఉంచాయి. ఆదివారం సాయంత్రం వరకు ప్రదర్శన కొనసాగనుంది. జాగిలాలను పోషించే వారికి నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రమాణ, ప్రశంస పత్రాలను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

జాగిలాలకు దుస్తులు వేసి మురిసి పోతున్న యువతి

తన జాగిలాలను ఎత్తుకుని వస్తున్న మహిళ

స్వచ్ఛ సేవకు సుగ్రీవాజ్ఞ!

మండ్య, న్యూస్‌టుడే: మేలుకోటెలోని సుగ్రీవుని ఆలయం ఆవరణలో బెంగళూరు దయానంద సాగర కళాశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛ సేవకు నడుం బిగించారు. ఆలయం లోపల, వెలుపల, పైకప్పుపై ఆవరణలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమదానం చేశారు. గడ్డి మొక్కలు, వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య కార్మికుల వాహనాల్లో తరలించారు. ఆలయాన్ని నీటితో శుభ్రం చేసి, సుగ్రీవుని పూజలకు పూల హారాలను అందజేశారు. స్వచ్ఛత కార్యక్రమానికి కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ రామరాజు నేతృత్వం వహించారు. మేలుకోటెలోని అనేకానేక పుష్కరిణిల స్వచ్ఛతకు ఇన్ఫోసిస్ సంస్థ సహకారం అందించడం తెలిసిందే. ఇతర కట్టడాల స్వచ్ఛతకు విద్యార్థులు శ్రమిస్తున్నారు.



ఆలయ గోడలపై మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

ఆలయ పరిసరాల్లో శుభ్రత చర్యలు

పెట్టుబడి పేరిట టి.బి.డ్యాం వాసికి బురిడీ

రూ.44.56 లక్షలు కొట్టేశారని ఫిర్యాదు

హొసపేటె, న్యూస్‌టుడే: మా కంపెనీలో డబ్బు పెట్టుబడి పెడితే మంచి లాభం ఉంటుందని టి.బి. డ్యాం వాసి ఆరోగ్యదాస్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు వాట్సప్‌లోనే లావాదేవీలు చేసి రూ.44.56 లక్షలకు వంచించిన ఘటన శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆరోగ్యదాస్ వాట్సప్‌కి 2025 నవంబరు 11న ఓ సందేశం వచ్చింది. ఇన్‌క్రెడ్ హోల్డింగ్ లిమిటెడ్ కంపెనీలో పెట్టుబడి పెడితే మంచి లాభం ఉంటుందన్నది ఆ మెసేజ్ సారాంశం. దానిని నమ్మిన ఆరోగ్యదాస్ వారు పంపిన సుమారు 12 బ్యాంక్ ఖాతాలకు రూ.44,56,679లను జమ చేశారు. తర్వాత అనుమానం రావడంతో స్థానిక ఆడిటింగ్ కార్యాలయానికి వెళ్లి విచారణ చేయగా, అలాంటి కంపెనీ ఏదీ లేదని తెలిసింది. తనకు జరిగిన మోసంపై బాధితుడు టి.బి.డ్యాం పోలీస్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

పరిశోధనలు, అధ్యయనాలకే పెద్దపీట

విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అభయ్ జెరె

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: విద్యార్థులు, పరిశోధకులు అధ్యయనానికి, నూతన సాంకేతికతకు పెద్ద పీట వేయాలని అఖిల భారత సాంకేతిక విద్యా కౌన్సిల్ (ఏఐసీటీఈ) ఉపాధ్యక్షుడు, కేంద్ర విద్యాశాఖ ప్రధాన ఆవిష్కరణ అధికారి డాక్టర్ అభయ్ జెరె పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యయన రంగానికి చెందిన విద్యార్థులకు బెంగళూరు ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఆవిష్కరణ, డిజైన్, ఉద్యమశీలత (ఐడీఈ) బూట్ క్యాంప్‌ను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది కేంద్రాల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నూతన అధ్యయనం, డిజైనింగ్‌తోనే వ్యాపార దక్షతను పెంచేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులకు సంప్రదాయేతర విధానాల్లో నేర్చుకునేలా ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. వర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ప్రతినిధులు డాక్టర్ ఎస్‌జే తిరువెంగడం, ఆచార్య శివ పెరుమాళ్ తదితరులు అభయ్‌ను సత్కరించారు.

హుబ్బళ్లి పోలీస్ కమిషనర్‌పై ఆగ్రహం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: హుబ్బళ్లిలో దళిత మహిళను అవమానించి, వివస్త్రను చేసిన పోలీసుల తీరు అత్యంత హేయమని, ఈ కేసు మూసివేతకు ప్రయత్నిస్తున్న హుబ్బళ్లి నగర పోలీసు కమిషనర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఇలాంటి సంఘటన మునుపెన్నడూ జరగలేదన్నారు. పోలీసు శాఖకే ఇది అవమానమని మండిపడ్డారు. హోం శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. మహిళకు రక్షణ కల్పించాల్సిన వారే వస్త్రాలను లాగేయడం సభ్యసమాజం తలదించుకునే సంఘటనగా వ్యాఖ్యానించారు. అక్కడి పోలీసు కమిషనర్ కాంగ్రెస్ పాలకులు చెప్పినట్లు చేస్తున్నారని తప్పుబట్టారు. బళ్లారి సంఘటన జరిగిన వెంటనే అక్కడి ఎస్పీని సస్పెండ్ చేశారని.. హుబ్బళ్లి విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

చిగురుపాటి సేవలు ప్రశంసనీయం

విద్యార్థులతో కలిసి కేకు కోస్తున్న ప్రసాద్

హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే: హుబ్బళ్లి స్వర్ణ సమూహ సంస్థల అధిపతి డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్ సేవలు ప్రశంసనీయమని నైరుతి రైల్వే గుత్తేదార్ల సంఘం నాయకులు కొనియాడారు. చిగురుపాటి 60వ పుట్టినరోజు శుక్రవారం రాత్రి హుబ్బళ్లిలో నిర్వహించారు. అంతకుముందు చిగురుపాటి అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో 80 మంది రక్త దానం చేశారు. మహిళలకు రంగోలీ పోటీ నిర్వహించారు. డౌనజాళ బాలాజీ ఆలయ గోశాలలో గోవులకు చిగురుపాటి మేత అందించారు. 60 మంది నిరుపేదలకు ఆహారధాన్య కిట్లను పంపిణీ చేశారు. బంజార కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు, బ్యాగులు ఇచ్చారు. రాణెబెన్నూరు అంధర బెళకు సంస్థ 28 మంది విద్యార్థులకు ఓ నెల ఆహారధాన్యం అందించారు. జగజ్యోతి బసవణ్ణ చెప్పిన 'కాయకవే కైలాసం' అన్న సూక్తి నాకు ప్రేరణ అందించింది. హుబ్బళ్లి ప్రజలు అందించిన ప్రేమ నాకు చిరకాలం గుర్తుంటుందని చిగురుపాటి వ్యాఖ్యానించారు. గంగావతి విద్యానగర్ శారదా విద్యా సంస్థ ప్రతినిధులు హుబ్బళ్లి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తుంగభద్ర కాలువలకు నీటి విడుదల కొనసాగింపు

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్ర పరిధి హెచ్చెల్సీ, ఎల్లెల్సీ కాలువలకు నీటి విడుదలను 13వ తేదీ వరకు కొనసాగిస్తామని మండలి పర్యవేక్షక ఇంజినీరు నారాయణ్ నాయక్ తెలిపారు. గతేడాది నవంబరులో జరిగిన రెండో విడత తుంగభద్ర నీటిపారుదల సలహా సమితి(ఐసీసీ) సమావేశంలో జనవరి 10 వరకు మాత్రమే రెండు కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు, అయినా పొరుగు రాష్ట్రాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రాల కోరిక మేరకు 13 వరకు కొనసాగించి, 14న నిలిపి వేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ప్రస్తుత పంటల కోసం నీటిని విడుదల చేశాం. ఇకపై విడుదల చేసే జలాలను తాగునీటికి మాత్రమే వినియోగించాలని ఆయన రైతుల్ని కోరారు.

ఆశాజనకంగా శనగ సాగు

వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో సాగు చేసిన శనగ పంట

సిరుగుప్ప, న్యూస్‌టుడే: తాలూకా వ్యాప్తంగా శనగ పంట ఆశాజనకంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేసవి పంటకు తుంగభద్ర డ్యాం నుంచి నీరు విడుదల చేయక పోవడం వల్ల సహజంగా సాగు చేసే పంట కంటే అధికంగా పంట సాగు చేసినట్లు వ్యవసాయ శాఖాధికారి మంజునాథ రెడ్డి పేర్కొన్నారు. నవంబర్, డిసెంబర్‌ల్లో సాగు లక్ష్యం 840 హెక్టార్లు కాగా, డిసెంబర్ చివరి నాటికి 1750 హెక్టార్లలో పంట సాగు చేశారు. రెండో పంటకు సాగు నీరు అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో రైతులు శనగ పంట వేశారు. వంద నుంచి 110 రోజుల్లో పంట చేతికొస్తుంది. సాగు చేసేందుకు విత్తనాలు, దుక్కి ఖర్చు తప్ప, ఎరువులు, క్రిమిసంహారక మందులు వంటివి కొద్దిగా వాడినా పెద్దగా ఖర్చు ఉండదు. సాగు నీటి అవసరం ఉండదు. మంచు, చలికి పంట ఏపుగా పెరుగుతుంది. ప్రస్తుతం వేసిన పంట కూడా ఆశాజనకంగా ఉంది, ఎకరా ఒక్కింటికి 5 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి రావచ్చు. నవంబర్‌లో విత్తిన పంట జనవరి చివరికి, డిసెంబర్‌లో విత్తిన పంట ఫిబ్రవరిలో కోతకు వస్తాయి. ప్రస్తుతం కోతకు కూడా యంత్రాలు అందుబాటులో ఉండటంతో కూలీలు, ఇతరత్రా సమస్యలు ఎదురు కావని రైతులు పేర్కొన్నారు.

సంబరాల సందడి షురూ

కన్నడనాడుకు పండగ కళ

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలకు కన్నడనాడు సిద్ధమవుతోంది. కొత్త ఏడాదిలో తొలి వేడుక ఇటు పల్లెల్లో.. అటు నగరాల్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. బెంగళూరులోని మల్లేశ్వరం, బసవనగుడి, గాంధీబజారు, యలహంక తదితర ప్రాంతాల్లో పండగకు వినియోగించే పదార్థాలు, పండ్లు, రకరకాల పూలతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. వినియోగదారులను రా..రమ్మని ఆకట్టుకుంటున్నాయి. ఈనెల 14న భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండగ ఆచరిస్తారు. మూడురోజుల పాటు ప్రతి ఇంటిలోనూ సంబరమే. రంగుల ముగ్గులు, చంటి పాపలకు రేగిపండ్లు వేయడం, చక్కెరతో సిద్ధం చేసిన హారాల అలంకరణలు ప్రత్యేకం. కర్ణాటక సంప్రదాయం ప్రకారం సంక్రాంతి వేళ ప్రతి ఇంటా నువ్వులు, బెల్లం, పప్పులు, ఎండుకొబ్బరి, వేరుశనగల మిశ్రమాన్ని ఆరగిస్తారు. చెరకుకు విపరీతమైన డిమాండు ఉంటుంది. వాటన్నింటినీ విపణిలో సిద్ధం చేసి, విక్రయాలు ప్రారంభించారు. నువ్వుల మిశ్రమాలను కొనుగోలు చేసేవారితో నగర వీధుల్లోని దుకాణాలు కళకళలాడుతున్నాయి.

బెంగళూరు గాంధీబజార్లో పండగ సరకులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

ఘటన జరిగి.... 10రోజులు.. ఎమ్మెల్యేను అరెస్టు చేయనేలేదు

17న బళ్లారిలో ఆందోళన నిర్వహిస్తాం

బళ్లారి, న్యూస్‌టుడే: బ్యానర్లు, ఫ్లెక్సీల తొలగింపు ఘటన, కాల్పులు జరిగి 10 రోజులు గడిచినా...నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదని మాజీ మంత్రి బి.శ్రీరాములు పోలీసులను ప్రశ్నించారు. శనివారం తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఘటన జరిగి వారం గడిచాక సీఐడీకి ఇచ్చారు. సీఐడీ దర్యాప్తును స్వాగతిస్తామన్నారు. విచారణ ఎవరు చేసినా పారదర్శకంగా చేయాలన్నారు. ఘర్షణకు కారణమైన ఎమ్మెల్యేను రక్షించే ప్రయత్నం చేయకూడదన్నారు. పోలీసుల నిర్లక్ష్యంపై శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఘర్షణ సమయంలో ఉన్నా... కాంగ్రెస్ పార్టీ రక్షించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇదే విధంగా ముందుకు వెళ్తే, భాజపా ఆందోళనతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి వస్తోందని గట్టిగా హెచ్చరించారు. శనివారం బెంగళూరులో భాజపా సమావేశానికి ఆహ్వానించారని తెలిపారు. ఈ నెల 17న బళ్లారి నగరంలో నిర్వహించే ఆందోళన, నిరసన, బహిరంగ సమావేశంలో బెంగళూరులో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఘర్షణలో పాల్గొన్న వారికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఇక ముందు న్యాయ పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు

ధర్మసాగరలో భల్లూక సంచారం

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా ధర్మసాగరలో భల్లూక సంచారం కలకలం రేపింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామంలోకి వచ్చిన ఎలుగు కల్మంగి తిమ్మనగౌడ అనే వ్యక్తి ఇంటి ముంగిట్లో చాలా సేపు సంచరించి, తర్వాత పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లి కనుమరుగైంది. భల్లూకం తరచూ ఈ గ్రామంలోకి వచ్చి వెళ్లేది, తాజాగా తిమ్మనగౌడ ఇంటివద్ద అమర్చిన నిఘా కెమెరాలో ఎలుగుబంటి సంచారం దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో రూఢీ అయింది. దీంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురౌతున్నారు. వెంటనే ఎలుగును బంధించాలని వారు కోరుతున్నారు. దరోజీ భల్లూకాల సంరక్షణ కేంద్రం సమీపంలో ధర్మసాగర ఉండటం ఆహారాన్వేషణలో భాగంగా అవి కొన్నిసార్లు ఊళ్లోకి రావడం రివాజయింది. ప్రజలకు భల్లూకాలు ఎలాంటి హాని తలపెట్టవని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

ఓ ఇంటిముందు తిరుగుతున్న భల్లూకం

హత్య కేసులో పదేళ్ల కారాగార శిక్ష

కార్వార, న్యూస్‌టుడే: అటవీ శాఖ ఏసీఎఫ్ మదన్ నాయక్‌పై దాడి చేసి, ఆయన మరణానికి కారకుడైన ప్రశాంత్ రాము అనే నిందితునికి పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ యల్లాపుర సంచార న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. అతనికి సహకరించిన ఆనంద్ రూపసింగ్ నాయక, సురేశ్ శంకరప్ప, శైలజ, దానా బాయి, మాధురి రాథోడ్, రాధ నాయక అనే నిందితులకు తలా రూ.వెయ్యి జరిమానా విధించారు. దాండేలిలో మొసళ్ల పార్కుకు నిందితులు 2012 మే 6న పర్యటనకు వెళ్లారు. మొసళ్లకు మాంసాన్ని వేస్తున్న వారిని మదన్ నాయక్ వారించారు. తమను ఎందుకు అడ్డుకుంటావని ప్రశ్నిస్తూ మదన్ నాయక్‌పై ప్రశాంత్ రాము దాడి చేయగా.. మిగిలిన నిందితులు అతనికి మద్దతుగా నిలిచారు. చికిత్స పొందుతూ బాధితుడు మే 8న మరణించారు. అతని భార్య సుమ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సుమారు 14 ఏళ్ల అనంతరం ప్రధాన నిందితునికి శిక్షను విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఇవ్వాలని అటవీ శాఖ అధికారులకు న్యాయస్థానం సూచించింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

TVR SPICES వారి Turmeric Powder పౌడర్ హోల్‌సేల్‌గా సప్లై చేయబడును. గుంటూరు. 86881 26202.

REAL ESTATE

రాజాజీనగర్‌లో రాయపూడి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ఎ|| & కమర్షియల్ 87గ||, 15 వేల రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 9742334939, 81476 64939.

PLOT FOR SALE

హైదరాబాద్ హయత్‌నగర్ కొహెడ, పెద్దఅంబర్‌పేట తొర్రూర్, జనచైతన్య, జనహర్ష, శ్రీమిత్ర లేఔట్ బాటసింగారం, ఆ॥మెట్‌లో ప్లాట్లు కొనబడును. ✆ 9396248619.

JOBS

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ +జీ. ✆ 99490 21122, 96764 91122.

SECURITY GUARDS

Gunman (Ex Servicemen) Urgenlty Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun License Must. 12 Hours Duty, Rs. 40000/- + PF + Insurance. Age Below 55 years. Ph: 8297910885.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్.✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

67 పశువుల సంరక్షణ.. రెండు లారీల స్వాధీనం

హొసపేటె, న్యూస్‌టుడే: రెండు లారీల్లో కబేళాకు తరలిస్తున్న 67 పశువులను శనివారం హొసపేటె గ్రామీణ పోలీసులు సంరక్షించారు. లారీలను స్వాధీనం చేసుకుని ఆరుగురిని అరెస్టు చేశారు. హొసపేటె నుంచి బళ్లారికి రెండు లారీల్లో పశువులను తరలిస్తున్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు సీఐ గురురాజ్ కట్టిమని నేతృత్వంలో దాడులు చేసి హొసపేటె తాలూకా కొటగినహాళు వద్ద లారీలను పట్టుకున్నారు. రెండు లారీల్లో ఉన్న 13 బర్రెలు, 48 ఎడ్లు, 5 దున్నపోతులు, ఒక లేగదూడను సంరక్షించారు. వాటిని తరలిస్తున్న కేరళకు వాసులు తహలత్, దినేశ్, సలీం, చామరాజ్‌నగర్‌కు చెందిన మల్లయ్య, స్వామి, మైసూరుకు చెందిన రమేశ్‌లను అరెస్టుచేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రజల ఆశీర్వాదం ఉంది

వసతి నిలయ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం నాకే ఉంది. ఎవరేమన్నా పట్టించుకోనని స్థానిక ఎమ్మెల్యే గణేశ్ స్పష్టం చేశారు. కంప్లిలో రూ.3 కోట్లతో నిర్మించ తలపెట్టిన దేవరాజ్ అరసు వెనుకబడిన బాలుర వసతి నిలయ భవన పనులకు శనివారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. పట్టణంలో త్వరలో బీఈవో కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం. ఈ విషయమై విద్యాశాఖ మంత్రితో మాట్లాడాను. కంప్లి, కురుగోడు ఉత్సవాలు జరపాలని ఉంది. కోటె వద్ద తుంగభద్ర నదిపై నూతన వంతెన నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు.

శస్త్రచికిత్స చేయించుకున్న గ్రామీణులతో వైద్యులు

కంటి చూపుపై నిర్లక్ష్యం వద్దు

107 మందికి కంటి పరీక్షలు, 19మందికి శుక్లాల శస్త్రచికిత్సలు

తోరణగల్లు(బళ్లారి), న్యూస్‌టుడే: జిందాల్ సంజీవని ఆసుపత్రి, జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ప్రముఖ వైద్యులు మంజునాథ్, డాక్టర్ భరత్‌కుమార్‌లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత సమాజ సాధనలో భాగంగానే తోరణగల్లు జిందాల్ సంజీవని ఆసుపత్రిలో నేత్ర చికిత్స శిబిరం నిర్వహించామని తెలిపారు. తోరణగల్లుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి మొత్తం 107మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 19 మందికి శుక్లాల శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. కంటి చూపును నిర్లక్ష్యం చేయొద్దు. ప్రతి ఒక్కరూ సమీపంలోని కంటి వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. బీపీఎల్ రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స చేయించుకున్న మహేశ్వరి, భీమప్ప, సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యులు రాఘవేంద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కుల ఆటకట్టేనా?

దందాలపై దృష్టి సారించిన నూతన ఎస్పీ సుమన్ పెన్నేకర్

వేదావతి నది నుంచి ఎడ్లబళ్లపై అక్రమంగా తరలిస్తున్న ఇసుక

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారా? లేదా? అని జిల్లా కొత్త పోలీస్ బాస్ సుమన్ పెన్నేకర్‌కు సవాలుగా మారింది. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, రేషన్ బియ్యం, ఇసుక అక్రమ తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. జిల్లాతో పాటు సరిహద్దుల్లోని ఆంధ్రప్రదేశ్ నుంచి రాత్రికిరాత్రికే ఇసుక తరలిస్తున్నారు. ఇసుక మాఫియా చాప కింద నీరు మాదిరిగా సాగుతోంది.

మట్కా, గంజాయి

నగరంలో మట్కా ఇష్టారాజ్యంగా సాగుతోంది. గతంలో ఆన్‌లైన్‌లో ఆడే మట్కా మూడేళ్లుగా ప్రత్యేక శిబిరాల్లో నిర్వహిస్తున్నారు. గంజాయి కూడా వేరే రాష్ట్రాల నుంచి తీసుకు వస్తున్నారు. కొన్ని కళాశాలలు, పాఠశాలల్లో గంజాయి లభిస్తుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జిల్లా సరిహద్దుల్లో పేకాట శిబిరాలు సరేసరి. నగరంలో పలు క్లబ్బులు పుట్టుకొచ్చాయి. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ 2004లో 691 కేసులు నమోదు కాగా, 2025లో 1126 కేసులు నమోదయ్యాయి. గంజాయిలో 2024లో 29 కేసులు, 2025లో 39 కేసులు నమోదయ్యాయి. నూతన ఎస్పీ తొలి సమావేశంలోనే దందాలు అరికట్టాలని పోలీస్ అధికారులను గట్టిగా హెచ్చరించారు.

సరిహద్దులు దాటుతున్న బియ్యం

జిల్లాలో రేషన్ బియ్యం రాత్రికి రాత్రే సరిహద్దులను దాటిస్తూ కాసులు చేసుకుంటున్నారు. రేషన్ కార్డుదారుల నుంచి కిలో బియ్యం రూ.9 నుంచి రూ.10లకు తీసుకొని అక్కడే ఆ బియ్యాన్ని పాలిష్ చేసి సోనామసూరి బియ్యంలో కలిపి విక్రయిస్తూ కాసులు చేసుకుంటున్నారు. ఈ బియ్యాన్ని మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు తరలిస్తున్నారు. 2021 నుంచి 2024 వరకు మొత్తం వరకు 171 కేసులు నమోదు చేయగా, మొత్తం 9503.4 క్వింటాళ్ల (రూ.1,55,99,362) బియ్యం స్వాధీనం చేసుకుని 141 వాహనాలను సీజ్ చేసి 213 మందిని అరెస్టు చేశారు. 2025 డిసెంబరు వరకు మొత్తం 50 కేసులు నమోదు చేసి 3208.2 క్వింటాళ్ల (రూ.73,79,044) స్వాధీనం చేసుకుని 38 వాహహనాలను సీజ్ చేసి 37 మందిని అరెస్టు చేశారు.

ఇసుక మాఫియా

బళ్లారి, కంప్లి, కురుగోడు, సిరుగుప్ప తాలూకాల్లో వేదావతి, తుంగభద్ర నదులు ఉండటంతో రాత్రి రాత్రే ఇసుకను తరలిస్తున్నారు. బండి ఇసుక రూ.800 కొనుగోలు చేసి దాన్ని బ్లాక్‌లో రూ.1500 నుంచి రూ.2వేలకు డిమాండ్ బట్టి విక్రయిస్తున్నారు. దీనిపై నూతన ఎస్పీ వివరాలు సేకరించారు. అక్రమ ఇసుకను ఏ విధంగా నివారిస్తారోనని నగర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

హొసపేటె వాసికి మాధ్యమ అకాడమీ పురస్కారం

లక్ష్మణ

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా కేంద్రం హొసపేటెలో విధులు నిర్వహిస్తున్న కన్నడ పత్రిక సంయుక్త కర్ణాటక పాత్రికేయుడు కె.లక్ష్మణ 2024-25వ వార్షిక కర్ణాటక మాధ్యమ అకాడమీ పురస్కారానికి ఎంపికయ్యారు. బళ్లారి, విజయనగర జిల్లాలను కలుపుకొని ఆయనొక్కరే పురస్కారానికి ఎంపిక కావడం విశేషం. సుమారు 35 ఏళ్ల నుంచి కె.లక్ష్మణ పాత్రికేయ రంగంలో సేవలందిస్తున్నారు. నేటికీ ఆయన ఇంటింటికి వెళ్లి పత్రికలు పంచుతారు. లక్ష్మణను జిల్లా పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు పి.సత్యనారాయణ, రాష్ట్రసమితి సభ్యుడు పి.వెంకోబనాయక, ఉపాధ్యక్షుడు సి.కె.నాగరాజ్, కార్యదర్శి సురేశ్ చవాణ్, సభ్యులు అభినందించారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మాన్వి, న్యూస్‌టుడే : బల్లటగి ఆంజినేయ క్యాంపులోని తన నివాసంలో ఎమ్మెల్యే హంపయ్యానాయక్ పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నారు. అభిమానులు, కార్యకర్తలు పూల దండలు, శాలువాలతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. సిరివారలో దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బ్రిజేష్‌పాటిల్, శరణయ్య, శివశరణ, వై.భూపనగౌడ, శ్రీనివాస్, రవి, ప్రవీణ్‌కుమార్, రమేశ్, హనుమేష్, గుండప్ప, ప్రసాద్, ఆదినారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

17న కురుగోడు పురసభ బడ్జెట్ సమీక్ష సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు పురసభ 2026-27 ఏడాది ఆర్థిక బడ్జెట్‌పై సమీక్ష సమావేశం ఈ నెల 17న ఉదయం 11గంటలకు పురసభ సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు పురసభ ముఖ్య అధికారి తెలిపారు. కురుగోడు పురసభ పరిధిలోకి వచ్చే ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొని బడ్జెట్‌పై సూచనలు ఇవ్వాలని కోరారు.

'విద్యా సంస్థలు సేవా భావంతో పనిచేయాలి'

వస్తు ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే నాయక్

మాన్వి, న్యూస్‌టుడే : శిక్షణ సంస్థలు కేవలం లాభాల కోసమే కాకుండా సేవా భావంతో పనిచేయాలని చిన్ననీటి, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. పట్టణంలోని నేతాజీ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. నంజుండప్ప సమితి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని కల్యాణ కర్ణాటక ప్రాంతం శిక్షణ పరంగా అత్యంత వెనుకబడిందన్నారు. అపవాదును తొలగించేందుకు ప్రభుత్వం ఈ ప్రాంతంలోని శిక్షణాభివృద్ధికి ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. ఈ సారి పీయూసీ, పదో తరగతి పరీక్షల్లో రాయచూరు జిల్లా 33వ స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. 1995కు ముందు ప్రారంభించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రైవేట్ శిక్షణ సంస్థలకు ప్రభుత్వం నిధులిచ్చి ప్రోత్సాహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు మంగళూరులోని పిళకుళ, విజయనగర్‌ల్లో రూ.50 కోట్లతో విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయటమే కాకుండా బెంగళూరులోని హెబ్బాళ సమీపంలో విజ్ఞాన అకాడమీని నెలకొల్పినట్లు చెప్పారు. 830 ప్రభుత్వ పాఠశాలలకు టెలిస్కోపులు, ఇతర విజ్ఞాన పరికరాలని అందించినట్లు మంత్రి వివరించారు. ఎమ్మెల్యే హంపయ్యానాయక్ వస్తు ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. నమూనాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులతో ముచ్చటించారు. శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె.ఇ.నరసింహ, కార్యదర్శి విజయలక్ష్మీ.. పాఠశాల అభివృద్ధికి మంత్రి, ఎమ్మెల్యే అందించిన సహకారాన్ని కొనియాడారు. నరసింహ దంపతులను మంత్రి, ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. తాలూకా ప్రైవేట్ శిక్షణ సంస్థల ఒక్కూట అధ్యక్షుడు రాజా సుభాశ్చంద్రనాయక్, ముడా అధ్యక్షుడు గఫూర్, మెకో సంస్థ అధ్యక్షుడు ఎం.ఈరణ్ణ, బీఈఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సంగమేశ్, నౌకర్ల సంఘం అధ్యక్షుడు సురేశ్ కురిడి, నాయకులు తిమ్మారెడ్డి, జి.నాగరాజ్, సల్లావుద్దీన్, శరణయ్య, బాలస్వామి, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయానికి భక్తుల పాదయాత్ర

సిరుగుప్ప నుంచి బయలుదేరుతున్న భక్తులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరుగుప్ప పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. రెడ్డి జన సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాత పాదయాత్రకు రెడ్డి జన సంఘం అధ్యక్షుడు ఎం.గోపాలరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. యువ సంఘం ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, మారుతి రెడ్డి తదితరులు మాట్లాడుతూ 19వ సంవత్సరం పాదయాత్రగా వెళ్తున్నామన్నారు. శనివారం రాత్రికి ఆంధ్రలోని ఉరుకుంది లక్ష్మి నరసింహ స్వామి (ఈరణ్ణ) ఆలయంలో విశ్రాంతి తీసుకుని ఆదివారం ఉదయం బయలుదేరి సాయంత్రానికి మంత్రాలయానికి చేరుకుంటామని చెప్పారు. రాఘవేంద్ర స్వామి వారి దర్శనం చేసుకొని తరిస్తామన్నారు. సంఘం పదాధికారులు జయరామిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, మంజునాథ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ధనంజయ రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మాన్వి, న్యూస్‌టుడే : పవిత్ర పుణ్యక్షేత్రాలకు పాదయాత్ర చేయటం ద్వారా సౌహార్దత పెరుగుతుందని వివిధ మఠాల స్వామీజీలు పేర్కొన్నారు. శనివారం స్థానిక నగరేశ్వర వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నగరేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి మంత్రాలయానికి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్రలో అన్ని సముదాయాలకు అవకాశం కల్పించామని, యాత్రికులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.ముత్తురాజ్‌శెట్టి, కార్యదర్శి ఈరణ్ణశెట్టి వెల్లడించారు. పండితారాధ్య స్వామీజీ, సదాశివస్వామీజీ, రాజామహేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు. 700 మంది భక్తులు మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరారు.

వివేకానంద, శారదాదేవి జయంత్యుత్సవాలు

హొసపేటె, న్యూస్‌టుడే: స్థానిక హంసాంబ శారదాశ్రమ ఆధ్వర్యంలో 17న స్వామి వివేకానంద, శారదాదేవి జయంత్యుత్సవాల్ని ఆచరిస్తున్నామని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం వివేకానంద, సాయంత్రం శారదాదేవి జయంత్యుత్సవాలు నిర్వహించనున్నారు. గదగ్, విజయపుర రామకృష్ణ ఆశ్రమం అధ్యక్షుడు నిర్భయానంద సరస్వతి స్వామీజీ జయంత్యుత్సవాలను ప్రారంభిస్తారు. బళ్లారి ఎంపీ ఈ.తుకారామ్, ఎమ్మెల్యేలు గవియప్ప, అన్నపూర్ణ, డీసీ కవితా మన్నికేరి, ఎస్పీ జాహ్నవి తదితరులు పాల్గొంటారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే, స్వామీజీలు

అభివృద్ధిపై ఆత్మావలోకనం చేసుకోవాలి

మాన్వి, న్యూస్‌టుడే : విద్యాపరంగా జిల్లా వెనకపడిపోవటానికి ప్రభుత్వమే కారణమని, అభివృద్ధిపై నాయకులు ఆత్మాలోకనం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సర్వోదయ కాళింగ ఫెస్ట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాన్వి తాలూకాలో ఒక్క ప్రభుత్వ పాఠశాలలో కూడా విజ్ఞాన విభాగం లేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా విజ్ఞాన తరగతులను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ప్రాథమిక, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలను సర్వోదయ శిక్షణ సంస్థ మిత్రులు మనోజ్, అనిల్, అంజినేయ నెలకొల్పి ప్రభుత్వం చేయలేని పనిని చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖులు మహాంతలింగస్వామీజీ, సోమశేఖర్ స్వామీజీ, ప్రముఖులు జీవనేశ్వరయ్య, మినరుల్ హసన్, ఈరణ్ణ, రామలింగప్ప పాల్గొన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని, సర్వోదయ సంస్థ నిర్వాహకులను స్వామీజీలు సత్కరించారు.

ఆదర్శ రైతులుగా రూపుదిద్దుతాం

కిట్లు వితరణ అనంతరం రైతులతో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అధికారులు, సిబ్బంది

బళ్లారి, న్యూస్‌టుడే: రైతులు నిరంతరం ఆదాయం పొందే విధంగా జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ పలు కార్యక్రమాలను సిద్ధం చేసింది. వాటిని సద్వినియోగం చేసుకోవాలని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు సునీల్ రాల్ఫ్ తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఓపీజే కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ కిట్లను వితరణ చేసి ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తున్నాం. సండూరు తాలూకాలోని 10 గ్రామాల నుంచి మొత్తం 300 మంది ఆదర్శ రైతులను ఎంపిక చేసి అధునాతన పద్ధతిలో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తు వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి విడతలో దరోజి, మాదాపురం గ్రామాలకు చెందిన 60 మంది రైతులకు వ్యవసాయ కిట్లు వితరణ చేసినట్లు వివరించారు. ఈ ఏడాది 300 మంది రైతులకు సహాయం చేస్తున్నాం. ఈ కార్యక్రమం రెండేళ్ల పాటు కొనసాగుతుంది. తాలూకాలో మొత్తం 1000మంది ఆదర్శ రైతులను ఏర్పాటు చేయాలని ముందుకు వెళ్తున్నామని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ పర్యావరణ విభాగం అధికారి జయప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నాగనగౌడ, రాజ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం నిరంతర పోరాటం

మాట్లాడుతున్న ఎ.ఐ.యు.టి.యు.సి.రాష్ట్ర అధ్యక్షుడు సోమశేఖర్, చిత్రంలో జిల్లా అధ్యక్షుడు, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక చట్టాలుగా మార్పు చేసింది. కార్మికుల గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తోంది. కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వెనక్కు తీసుకోవాలని ఎ.ఐ.యు.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో గని, స్పాంజ్ ఐరన్, కె.పి.టి.సి.ఎల్, ఆశా, జెస్కాం, హాస్టల్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శ్రమజీవుల హక్కులకు భంగం కలిగించడానికే నూతన కార్మిక చట్టాలను తీసుకొచ్చారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా కోట్ల మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపాలని కోరారు. కార్మిక సంఘాలు ఐక్యమత్యంగా ముందుకు రావాలన్నారు. జిల్లా కార్యదర్శి డా.ప్రమోద్ మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్ గౌడ, సభ్యులు శాంతి, సురేశ్, గీత, కిరణ్‌కుమార్, చేతన్, మురళి, సంతోష్, పార్వతమ్మ, రామక్క, చిట్టమ్మ, హులుగప్ప, దీప, మురళీకృష్ణ, చైతన్య, నాగమ్మ, గీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రదర్శన

బళ్లారి, న్యూస్‌టుడే: సమాచార పౌరసంబంధాల శాఖ, బళ్లారి కల్యాణ కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజన అభివృద్ధి కోసం వస్తు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాలపై ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు కంప్లి కేంద్ర బస్సు ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహిస్తారన్నారు. 11న ఉదయం 10.30లకు ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ ప్రారంభిస్తారని తెలిపారు.

చెరువులో ఈతకెళ్లి మృతి

హొసపేటె, న్యూస్‌టుడే: చెరువులో ఈతకెళ్లిన ఎన్.రామప్ప(51) అనే వ్యక్తి అందులో మునిగి మృతి చెందిన ఘటన శనివారం హరపనహళ్లి తాలూకా అరసీకెరెలో చోటుచేసుకుంది. ఆ ప్రాంతానికి చెందిన రామప్ప మద్యం సేవించి చెరువులో ఈతకెళ్లడంతో అందులో మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అరసీకెరె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సామరస్యమే మన బలం

బరగూరు రామచంద్రప్ప రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహిత్యకారుడు కుం.వీరభద్రప్ప

హొసపేటె, న్యూస్‌టుడే: సామరస్యంతోనే భారతీయులం ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతలు గడించామని కన్నడనాట ప్రముఖ సాహిత్యకారుడు కుం.వీరభద్రప్ప పేర్కొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, బెంగళూరు ప్రముఖ సాహిత్యకారుడు బరగూరు రామచంద్రప్ప రాసిన సౌహార్ద భారత(సామరస్య భారత) అనే పుస్తకాన్ని శనివారం హొసపేటెలో ఆయన విడుదల చేసి మాట్లాడారు. దేశంలో సుమారు పదకొండేళ్ల నుంచి కొన్ని వర్గాలు సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయి, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో సామరస్యాన్ని నెలకొల్పటానికి చాలా మంది సాహిత్యకారులు తమ రచనలద్వారా ప్రయత్నిస్తున్నారు, వారికి కూడా రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హంపీ కన్నడ వర్సిటీ విశ్రాంత ఆచార్య అమరేశ్ నుగడోణి మాట్లాడుతూ గాంధీ, వివేకానందుడు తెలిపిన సామరస్యం ప్రేరణతో బరగూరు రామచంద్రప్ప ఈ పుస్తకాన్ని రాశారని తెలిపారు. కార్యక్రమంలో హుడా అధ్యక్షుడు మహ్మద్ ఇమాం నియాజి, పాత్రికేయుల సంఘం జిల్లాధ్యక్షుడు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ, రాష్ట్రసమితి సభ్యుడు పి.వెంకోబనాయక, దళిత నాయకుడు జంబయ్యానాయక, న్యాయవాది ఎ.కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

కుడతిని-బళ్లారి పాదయాత్రకు రైతుల సమాయత్తం

సంక్రాంతి తర్వాత సీఎంను కలిసే యత్నం

ఇంటింటికి వెళ్లి పాదయాత్రకు ఆహ్వానిస్తున్న రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూ పోరాట సమితి నేతృత్వంలో రైతుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12న(సోమవారం)కుడతిని-బళ్లారి పాదయాత్రకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ఈ పాదయాత్ర విజయవంతానికి భూములు కోల్పోయిన ప్రతి కుటుంబం నుంచి ఒకరు, ఇద్దరు రైతులు తరలిరావాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజు కోరారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచామన్నారు. పాదయాత్రపై శనివారం కుడతినిలో ఏర్పాటు చేసిన సమావేశంలో యు.బసవరాజు మాట్లాడారు. కుడతిని, చుట్టుపక్కల ఏడు గ్రామాల రైతులకు భూస్వాధీనంలో తీవ్ర అన్యాయం జరిగింది. న్యాయం చేయాలని కుడతిని భూ పోరాట సమితి ఆధ్వర్యంలో 1121 రోజులుగా నిరవధిక సత్యాగ్రహం చేస్తున్నాం. దీనిపై స్థానిక ఎమ్మెల్యే అన్నపూర్ణ, లోక్‌సభ సభ్యుడు ఈ.తుకారామ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డిసెంబరు 19న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పరిశ్రమలశాఖ మంత్రి ఎం.బి.పాటిల్, జిల్లా బాధ్య మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పాత భూస్వాధీన ప్రక్రియ రద్దు చేసి నూతన పద్ధతి ప్రకారం ధర నిర్ధారించాలి. న్యాయస్థానం నిబంధనల ప్రకారం ధర ఇవ్వాలి. లేకుంటే భూములు వెనక్కు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 12న పాదయాత్ర నిర్వహిస్తున్నాం. నిరంతర పోరాటంతోనే రైతులకు న్యాయం లభిస్తుందన్నారు. సమావేశంలో రైతు సంఘం సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి అభిప్రాయాలు తెలిపారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆచార్యులు ప్రహ్లాద చౌదరితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు

ఎన్.ఎస్.ఎస్. ద్వారా పర్యావరణ అవగాహన

బళ్లారి, న్యూస్‌టుడే: యువత పర్యావరణ పరిరక్షణ, అవగాహన కల్పించాలని బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బాధ్య రిజిస్ట్రార్ తిప్పేరుద్రప్ప అన్నారు. బళ్లారి ప్రభుత్వ సరళాదేవి సతీశ్చంద్ర అగర్వాల్ డిగ్రీ కళాశాల, రాష్ట్రీయ సేవా యోజన ఎ.బి.సి.డి విభాగాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన పరిసరాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణానికి సంబంధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రహ్లాద చౌదరి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించదలిచామన్నారు. విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త కుమార్.. విద్యార్థులు ముఖ్యపాత్ర, సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామస్వామి, ప్రవీణ్‌కుమార్, అరుణ్, పరమేశ్వర్, నజియా ఖాజీ, బసప్ప, రాఘవేంద్ర, వివిధ కళాశాలల నుంచి 100 మందికి పైగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: నగర జెస్కాం ఉప విభాగం-1 పరిధిలోకి వచ్చే 110/11కె.వి బిసిలహళ్లి విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతు పనులు జరుగుతుండటం వల్ల ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని తెలిపారు. దీని వ్యాప్తిలోకి వచ్చే రూపనగుడి రహదారి, వెంకటరమణ నగర, నబీ కాలనీ, అంజినప్ప నగర, శ్రీరాంపురం కాలనీ, గోనాళ్, వరబసప్ప గుడి, విశాలనగర, హనుమాన నగర, హౌసింగ్ బోర్డు, వెంకటలక్ష్మీ నగర, అనంతపురం కాలనీ, అగడి మారెప్ప కాంపౌండ్, దత్తసాయి నగర, ఆశ్రయ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు కోత ఉంటుందని తెలిపారు.

ధ్యానంతో మనశ్శాంతి

బళ్లారి, బళ్లారి కంటోన్మెంట్, న్యూస్‌టుడే: స్థానిక విద్యానగర్‌లో ప్రముఖ ధ్యాన గురువు కరణం గాళయ్య నేతృత్వంలో 41రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత ధ్యాన శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. ధ్యానంతో పాటు ఆహార అలవాట్లు చాలా ముఖ్యమన్నారు. శాకాహారంతో ఆరోగ్యపరంగా అనేక లాభాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ధ్యాన గురువులు రవిచంద్ర, రుద్రయ్యచౌదరి, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యానగర్‌లో శాకాహారంపై ప్రదర్శన నిర్వహించి, శాకాహారంపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

శాకాహారంపై నగరంలో ప్రదర్శన

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1606.73	1624.20
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,886	9,392
నీటి నిల్వ (టి.ఎం.సి)	29.894	73.907

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు



(c) eenadu

17న బళ్లారిలో ఆందోళన

మాట్లాడుతున్న శ్రీరాములు

బళ్లారి, న్యూస్‌టుడే: బ్యానర్లు, ఫ్లెక్సీల తొలగింపు ఘటన, కాల్పులు జరిగి 10 రోజులు గడిచినా... నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదని మాజీ మంత్రి బి. శ్రీరాములు పోలీసులను ప్రశ్నించారు. శనివారం తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఘటన జరిగి.. వారం గడిచాక సి.ఐ.డి.కి ఇచ్చారు. సీఐడీ దర్యాప్తును స్వాగతిస్తామన్నారు. విచారణ ఎవరు చేసినా పారదర్శకంగా చేయాలన్నారు. ఘర్షణకు కారణమైన ఎమ్మెల్యేను రక్షించే ప్రయత్నం చేయకూడదన్నారు. పోలీసులు నిర్లక్ష్యంపై శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఘర్షణలో ఉన్నా...కాంగ్రెస్ పార్టీ రక్షించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇదే విధంగా ముందుకు వెళ్తే, భాజపా ఆందోళనతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి వస్తోందని గట్టిగా హెచ్చరించారు. శనివారం బెంగళూరులో జరిగే సమావేశానికి ఆహ్వానించారని తెలిపారు. ఈ నెల 17న బళ్లారి నగరంలో నిర్వహించే ఆందోళన, నిరసనపై అదే వేదికపై చర్చిస్తామని వివరించారు.

జైన చరితకు రక్షణ ఛత్రం

పర్యాటక వేదికగా ఆరెతిప్పర

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సత్యం.. అహింస.. బ్రహ్మచర్యాది సిద్ధాంతాలను ఉన్నతంగా ప్రచారం చేసిన జైన మునులకు వేదిగా మారిన చరిత్ర ఆరెతిప్పర గ్రామానికే సొంతం! ఈ గ్రామానికి చేరువలోని గిరిధామం అలనాటి జైన సిద్ధాంత ప్రచార వేదికగా ప్రసిద్ధి చెందింది. కాలక్రమంలో.. ఆ సిద్ధాంతాలకు పాతర వేసేలా అసాంఘిక శక్తులెన్నో చెలరేగి ఆరెతిప్పర వైభవానికి మసిపూసే ప్రయత్నాలు చేశాయి. జ్ఞాన బోధ చేసిన తీర్థంకరులు, మునుల స్మారకాలను నాశనం చేయడానికి పూనుకున్నవేళ.. స్థానికులు, పురావస్తు శాఖ అధికారులు మేల్కొని అక్కడి జ్ఞాపకాలను పునరుద్ధరించే పనికి నడుం బిగించారు. కన్నడనాట జైన విద్యాలయంగా ఈ గ్రామ గిరిధామం ప్రసిద్ధి. మహావీరుడి బోధనలతో చైతన్యవంతులైన అనేక మంది తీర్థంకరులు, వారి అనుచరులు ఈ గ్రామాన్ని పలు దఫాలు సందర్శించినట్లు చరిత్ర చెబుతోంది. బెంగళూరు- మండ్యకు మధ్యభాగంలో వెలసిన మద్దూరుకు చేరువలో ఆరెతిప్పర విస్తరించింది. అక్కడి విగ్రహాలు నాశనం కాకుండా పురాతత్వ శాఖ సంరక్షణ చర్యలు చేపట్టింది. కొండపై ఐదు అడుగుల మహావీరుడి రాతి విగ్రహాన్ని సురక్షిత ప్రాంతంలో సంరక్షిస్తున్నారు. అక్కడి గుహాలయాలు ఎంతో విభిన్నమైనవి.. సహజ సిద్ధమైనవి. పరిసరాల్లోని జైన నిర్మాణాలు, విగ్రహాలు, స్తూపాలను గుర్తించి వాటి చరిత్ర తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.



ఈ చెట్టు కిందనే అనేకానేక విగ్రహాలను గుర్తించారు

మద్దూరు సమీప ఆరెతిప్పర గ్రామ కొండపై మహావీరుడు!

జైన పర్యాటక కేంద్రంగా మార్చడానికి అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తుండటం ఫలితాలనిస్తోంది.



శిథిలావస్థకు చేరువైన జైనుడి విగ్రహానికి సంరక్షణ

రూ.30కే ప్రశ్నపత్రం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న పదో తరగతి ప్రిపరేటరీ పరీక్షల ప్రశ్నపత్రం లీకైంది. రూ.30 చెల్లిస్తే వాట్సప్‌కు ప్రశ్నపత్రం వస్తోందని ఆరోపణలు ఇచ్చాయి. పరీక్ష ప్రారంభం అయ్యేందుకు కొద్ది గంటల ముందే సందేశాలు వస్తున్నాయని, నగదు చెల్లించిన వెంటనే ప్రశ్నపత్రం వస్తోందని కొందరు విద్యార్థులు ఆరోపించారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బెంగళూరులో డిమాండ్ చేశారు.

దావణగెరె పాలికె సర్వర్ అడ్డదారి

దావణగెరె, న్యూస్‌టుడే : దావణగెరె పాలికెకు చెందిన సర్వర్ హ్యాకింగ్‌కు గురైంది. హ్యాకింగ్‌కు గురైన విషయం ఆరు నెలల అనంతరం అధికారులు గుర్తించారు. అధికారుల లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వినియోగించి సర్వర్‌ను హ్యాక్ చేసిన నిందితులు ఇటీవల ఐదు ఆస్తులను అక్రమ విధానాల్లో రిజిస్ట్రరు చేసుకున్నట్లు గుర్తించారు. పాలికె మొదటి కార్యాలయం కమిషనర్ కె.నాగరాజ్ ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కులకర్ణి బెయిల్ అర్జీ తీర్పు రిజర్వు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ధార్వాడ జిల్లా పంచాయతి సభ్యుడు యోగీశ్ గౌడ హత్య కేసులో 15వ నిందితుడు వినయ్ కులకర్ణి బెయిలు కోసం వేసుకున్న అర్జీపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వు చేశామని జస్టిస్ సునీల్‌దత్ యాదవ్ ప్రకటించారు. ఈ కేసులో 21 మంది నిందితుల్లో వినయ్‌కులకర్ణి మినహా మిగిలిన వారందరికీ బెయిలు లభించింది. వినయ్‌కు కూడా బెయిలు ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాది సీవీ నాగేశ్ వాదనలు వినిపించారు.

పవిత్రాగౌడ వ్యాజ్యం పైనా..

● తాను ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు ఇచ్చిన అనుమతిని కారాగారం అధికారులు అడ్డుకున్నారని నటి పవిత్రా గౌడ వేసుకున్న అర్జీపై 57వ సీసీహెచ్ న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. తీర్పును సోమవారం ప్రకటిస్తానని పేర్కొంది. చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో ఏ1గా ఉన్న నటి, మరో ఇద్దరు నిందితులు లక్ష్మణ్, నాగరాజ్‌లు తమకు ఇంటి భోజనం కావాలని అర్జీలు వేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం పవిత్రా గౌడకు మాత్రం రోజులో ఒకసారి ఇంటి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వగా, దాన్ని ప్రశ్నిస్తూ కారాగారం అధికారులు ఆ ఆదేశాలకు అభ్యంతరం తెలుపుతూ మరో అర్జీ వేసుకున్నారు.

రచయిత్రి ఆశా రఘు బలవన్మరణం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కన్నడ నవలా రచయిత్రి ఆశా రఘు (47) మల్లేశ్వరంలోని తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె భర్త కేసీ రఘు శ్వాసకోశ సంబంధిత క్యాన్సర్‌తో రెండేళ్ల కిందట కన్నుమూశారు. భర్త మరణం అనంతరం ఆమె మానసికంగా కుంగిపోయారు. ఇదే కారణంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. చిత్రరంగ, మాయ తదితర నవలలు ఆమెకు చక్కని గుర్తింపును తీసుకువచ్చాయి. బుల్లితెర, వెండితెరపైనా ఆమె కొన్ని చిన్న పాత్రలను పోషించారు.

గోదాములో అగ్నిప్రమాదం

మండ్య, న్యూస్‌టుడే : మళవళ్లి తాలూకా కిరుగావలు గ్రామంలోని ఒక ప్లాస్టిక్ వస్తువుల గోదాములో శుక్రవారం అర్ధరాత్రి దాటిన అనంతరం అగ్నిప్రమాదం సంభవించింది. మంటల్లో రూ.లక్షల విలువైన వస్తువులు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకుని మూడు వాహనాలతో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగాయని మళవళ్లి ఠాణా పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

'టాక్సిక్' చిత్ర టీజర్‌పై ఫిర్యాదు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'టాక్సిక్' చిత్రం టీజర్ ఇటీవలే విడుదలైంది. ఇది అత్యంత జుగుప్సాకరంగా, పలు అశ్లీల చిత్రాలతో విడుదల చేశారని స్థానిక న్యాయవాది లోహిత్ హనుమపుర ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకుని టీజర్‌ను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర చలనచిత్ర ప్రమాణీకరణ మండలి (సీబీఎఫ్‌సీ)కి అధికారికంగా ఫిర్యాదు చేశారు.

చెట్టుకు కట్టేసి కొట్టారు

గదగ, న్యూస్‌టుడే : పొలంలో పచ్చిసెనగల కొమ్మలను తుంచుకుని గింజల్ని తింటున్న ఒక వ్యక్తిని స్థానిక రైతులు పట్టుకుని చెట్టుకు కట్టేసి కొట్టారు. గదగ శివార్లలోని సర్వజ్ఞ కూడలి వద్ద ఆ వ్యక్తిని కొడుతున్నట్లు సమాచారం అందుకుని గదగ గ్రామీణ ఠాణా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆయనను దెబ్బల నుంచి రక్షించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న గ్రామస్థులు కొందరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దాడికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు స్థానికంగా వైరల్ అయ్యాయి.

హుబ్బళ్లి పోలీస్ కమిషనర్‌పై ఆగ్రహం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : హుబ్బళిలో దళిత మహిళను అవమానించి, వివస్త్రనను చేసిన పోలీసుల తీరు అత్యంత హేయమని, ఈ కేసు మూసివేతకు ప్రయత్నిస్తున్న హుబ్బళ్లి నగర పోలీసు కమిషనర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఇలాంటి సంఘటన మునుపెన్నడూ జరగలేదన్నారు. పోలీసు శాఖకే ఇది అవమానమని మండిపడ్డారు. హోం శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. మహిళకు రక్షణ కల్పించాల్సిన వారే వస్త్రాలను లాగేయడం సభ్యసమాజం తలదించుకునే సంఘటనగా వ్యాఖ్యానించారు. అక్కడి పోలీసు కమిషనర్ కాంగ్రెస్ పాలకులు చెప్పినట్లు చేస్తున్నారని తప్పుబట్టారు. బళ్లారి సంఘటన జరిగిన వెంటనే అక్కడి ఎస్పీని సస్పెండ్ చేశారని.. హుబ్బళ్లి విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

హత్య కేసులో పదేళ్ల కారాగార శిక్ష

కార్వార, న్యూస్‌టుడే : అటవీశాఖ ఏసీఎఫ్ మదన్ నాయక్‌పై దాడి చేసి, ఆయన మరణానికి కారకుడైన ప్రశాంత్ రాము అనే నిందితునికి పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ యల్లాపుర సంచార న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. అతనికి సహకరించిన ఆనంద్ రూపసింగ్ నాయక, సురేశ్ శంకరప్ప, శైలజ, దానాబాయి, మాధురి రాఠోడ్, రాధ నాయక అనే నిందితులకు తలా రూ.వెయ్యి జరిమానా విధించారు. దాండేలిలో మొసళ్ల పార్కుకు నిందితులు 2012 మే 6న పర్యటనకు వెళ్లారు. మొసళ్లకు మాంసాన్ని వేస్తున్న వారిని మదన్ నాయక్ వారించారు. తమను ఎందుకు అడ్డుకుంటావని ప్రశ్నిస్తూ మదన్ నాయక్‌పై ప్రశాంత్ రాము దాడి చేయగా. . మిగిలిన నిందితులు అతనికి మద్దతుగా నిలిచారు. చికిత్స పొందుతూ బాధితుడు మే 8న మరణించారు. అతని భార్య సుమ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సుమారు 14 ఏళ్ల అనంతరం ప్రధాన నిందితునికి శిక్షను విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఇవ్వాలని అటవీశాఖ అధికారులకు న్యాయస్థానం సూచించింది.

బెయిలుపై వచ్చి మళ్లీ నేరాలబాట

బెళగావి, న్యూస్‌టుడే : ఒక కేసులో బెయిలు పొంది కారాగారం నుంచి బయటకు వచ్చిన ముజామిల్ సత్తిగేరి అనే నిందితుడు మళ్లీ ఓ వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన కళ్లలో కళ్లు పెట్టి చూశాడని ఆరోపిస్తూ జుషాన్ అనే యువకునిపై దాడి చేశాడు. శుక్రవారం రాత్రి నమాజు ముగించుకుని వస్తున్న సమయంలో న్యూ గాంధీనగర సమీపంలో జుషాన్ తనను గుర్రుగా చూశాడని ఆరోపిస్తూ గొడవ పెట్టుకుని హత్యకు ప్రయత్నించాడు. గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించిన మళీ మారుతి ఠాణా పోలీసులు విచారణ చేపట్టారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

TVR SPICES వారి Turmeric Powder పౌడర్ హోల్‌సేల్‌గా సప్లై చేయబడును. గుంటూరు. 86881 26202.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 9742334939, 81476 64939.

PLOT FOR SALE

హైదరాబాద్ హయత్‌నగర్ కొహెడ, పెద్దఅంబర్‌పేట తొర్రూర్, జనచైతన్య, జనహర్ష, శ్రీమిత్ర లేఔట్ బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్లాట్లు కొనబడును. ✆ 9396248619.

JOBS

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్ప్రేపార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ +జీ. ✆ 99490 21122, 96764 91122.

SECURITY GUARDS

Gunman (Ex Servicemen) Urgenlty Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun License Must. 12 Hours Duty, Rs. 40000/- + PF + Insurance. Age Below 55 years. Ph: 8297910885.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్.✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

శునక విలాసం.. మార్జాల మందహాసం!

వాటి నడక ఓ వేడుక!

తమ జాగిలానికి దుస్తులు వేసి తీసుకువచ్చిన తల్లీ బిడ్డలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చారిత్రక బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపుర వాసిని విభాగంలో శనివారం కొత్త 'అతిథులు' సందడి చేశాయి! ఆ విలాస మందిరంలో ఏర్పాటు పెంపుడు జంతువుల ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. వివిధ జాతుల శునకాలు, పిల్లులతో వాటిని పోషించే వారు కదలివచ్చారు. కొన్నింటికి దుస్తులు వేసి, మరికొన్నింటిని ప్రత్యేకంగా అలంకరించి ర్యాంప్ వాక్ చేయించారు. పెంపుడు ప్రాణులపై ఆసక్తి ఉన్న వారు ఆయా జాతుల జాగిలాల వివరాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపారు. పెంపుడు జంతువులను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని అందించగా, ఆయా ప్రాణులకు ఆహారం, ఆట సామగ్రి, రక్షణ, ఆవాసాన్ని కల్పించే ఉత్పత్తులను పలు సంస్థలు విక్రయానికి ఉంచాయి. ఆదివారం సాయంత్రం వరకు ప్రదర్శన కొనసాగనుంది. జాగిలాలను పోషించే వారికి నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రమాణ, ప్రశంసాపత్రాలను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

జాగిలాలకు దుస్తులు వేసి మురిసి పోతున్న యువతి

తన జాగిలాలను ఎత్తుకుని వస్తున్న మహిళ

తండ్రిని చూడబోతే దాడి

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తండ్రిని చూసేందుకు వచ్చిన తంగమణి అనే మహిళపై ఆమె సోదరుడు వెంకటేశ్, అతని భార్య సవిత శనివారం దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తండ్రి పేరిట ఉన్న ఆస్తిని కొట్టేసేందుకే తన అక్క వచ్చిందని, గొడవ పెట్టుకుని కట్టెలతో కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని చికిత్స కోసం యలహంక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితురాలి ఫిర్యాదుతో వెంకటేశ్, సవితలపై చిక్కజాల ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

సంబరాల సందడి షురూ

కన్నడనాడుకు పండగ కళ

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాలకు కన్నడనాడు సిద్ధమవుతోంది. కొత్త ఏడాదిలో తొలి వేడుక ఇటు పల్లెల్లో.. అటు నగరాల్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. బెంగళూరులోని మల్లేశ్వరం, బసవనగుడి, గాంధీబజారు, యలహంక తదితర ప్రాంతాల్లో పండగకు వినియోగించే పదార్థాలు, పండ్లు, రకరకాల పూలతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. వినియోగదారులను రా..రమ్మని ఆకట్టుకుంటున్నాయి. ఈనెల 14న భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండగ ఆచరిస్తారు. మూడురోజుల పాటు ప్రతి ఇంట్లోనూ సంబరమే. రంగుల ముగ్గులు, చంటి పాపలకు రేగిపండ్లు వేయడం, చక్కెరతో సిద్ధం చేసిన హారాల అలంకరణలు ప్రత్యేకం. కర్ణాటక సంప్రదాయం ప్రకారం సంక్రాంతి వేళ ప్రతి ఇంటా నువ్వులు, బెల్లం, పప్పులు, ఎండుకొబ్బరి, వేరుసెనగల మిశ్రమాన్ని ఆరగిస్తారు. చెరకుకు విపరీతమైన డిమాండు ఉంటుంది. వాటన్నింటినీ విపణిలో సిద్ధం చేసి, విక్రయాలు ప్రారంభించారు. నువ్వుల మిశ్రమాలను కొనుగోలు చేసేవారితో నగర వీధుల్లోని దుకాణాలు కళకళలాడుతున్నాయి.

బెంగళూరు గాంధీబజార్లో పండగ సరకులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

స్వచ్ఛ సేవకు సుగ్రీవాజ్ఞ!



ఆలయ గోడలపై మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటెలోని సుగ్రీవుని ఆలయం ఆవరణలో బెంగళూరు దయానంద సాగర కళాశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛ సేవకు నడుం బిగించారు. ఆలయం లోపల, వెలుపల, పైకప్పుపై ఆవరణలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమదానం చేశారు. గడ్డి మొక్కలు, వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య కార్మికుల వాహనాల్లో తరలించారు. ఆలయాన్ని నీటితో శుభ్రం చేసి, సుగ్రీవుని పూజలకు పూల హారాలను అందజేశారు. స్వచ్ఛత కార్యక్రమానికి కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ రామరాజు నేతృత్వం వహించారు. మేలుకోటెలోని అనేకానేక పుష్కరిణిల స్వచ్ఛతకు ఇన్ఫోసిస్ సంస్థ సహకారం అందించడం తెలిసిందే. ఇతర కట్టడాల స్వచ్ఛతకు విద్యార్థులు శ్రమిస్తున్నారు.

ఆలయ పరిసరాల్లో శుభ్రత చర్యలు

భద్రత కోసం ఈశ్వరప్ప వినతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : తనను హత్య చేస్తామని కొందరు విదేశాల నుంచి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఎస్ ఈశ్వరప్ప తెలిపారు. తనకు వై శ్రేణి భద్రతను కల్పించాలని కోరుతూ జిల్లా ఎస్పీ నిఖిల్‌కు శనివారం వినతిపత్రాన్ని అందించారు. గతంలో తనకు వై కేటగిరీ భద్రత ఉండేదని, ఇప్పుడు దాన్ని ఎక్స్ శ్రేణికి ప్రభుత్వం తగ్గించిందని ఆయన తెలిపారు. తనకు వస్తున్న బెదిరింపులను దృష్టిలో ఉంచుకుని మళ్లీ వై కేటగిరి భద్రత కల్పించాలని ఎస్పీకి వినతి పత్రాన్ని అందించారు.

తుంగభద్ర నీటి విడుదల కొనసాగింపు

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్ర పరిధి హెచ్చెల్సీ, ఎల్లెల్సీ కాలువలకు నీటి విడుదలను 13వ తేదీ వరకు కొనసాగిస్తామని మండలి పర్యవేక్షక ఇంజినీరు నారాయణ్ నాయక్ తెలిపారు. గతేడాది నవంబరులో జరిగిన రెండో విడత తుంగభద్ర నీటిపారుదల సలహా సమితి(ఐసీసీ) సమావేశంలో జనవరి 10 వరకు మాత్రమే రెండు కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు, అయినా పొరుగు రాష్ట్రాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రాల కోరిక మేరకు 13 వరకు కొనసాగించి, 14న నిలిపి వేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ప్రస్తుత పంటల కోసం నీటిని విడుదల చేశాం. ఇకపై విడుదల చేసే జలాలను తాగునీటికి మాత్రమే వినియోగించాలని ఆయన రైతుల్ని కోరారు.

పరిశోధనలు, అధ్యయనాలకే పెద్దపీట

విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అభయ్ జెరె

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : విద్యార్థులు, పరిశోధకులు అధ్యయనానికి, నూతన సాంకేతికతకు పెద్ద పీట వేయాలని అఖిల భారత సాంకేతిక విద్యా కౌన్సిల్ (ఏఐసీటీఈ) ఉపాధ్యక్షుడు, కేంద్ర విద్యాశాఖ ప్రధాన ఆవిష్కరణ అధికారి డాక్టర్ అభయ్ జెరె పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల ప్రిన్సిపళ్లు, ఉపాధ్యాయులు, అధ్యయన రంగానికి చెందిన విద్యార్థులకు బెంగళూరు ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఆవిష్కరణ, డిజైన్, ఉద్యమశీలత (ఐడీఈ) బూట్ క్యాంప్‌ను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది కేంద్రాల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నూతన అధ్యయనం, డిజైనింగ్‌తోనే వ్యాపార దక్షతను పెంచేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులకు సంప్రదాయేతర విధానాల్లో నేర్చుకునేలా ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ప్రతినిధులు డాక్టర్ ఎస్‌జే తిరువెంగడం, ఆచార్య శివ పెరుమాళ్ తదితరులు అభయ్‌ను సత్కరించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	45
క్యారెట్-	55
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	72
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	110

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఆహారశాలలో ఊపిరాడక కార్మికుడి మృతి

ధార్వాడ, న్యూస్‌టుడే : ధార్వాడ సాయి దర్శిని లేఅవుట్ కేసీ పార్కు సమీపంలోని మోమూస్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్న బిబేక్ (40) అనే నేపాలీ కార్మికుడికి శనివారం ఊపిరి అందక మరణించాడు. అతనితో కలిసి పని చేస్తున్న నరేశ (45), నితేశ్ (18), డీకేశీ (40), సుధన్ (30), కుమార్ (50), లక్ష్మణ్ (30) అనే వ్యక్తులు అస్వస్థతకు లోనై ఆస్పత్రిపాలయ్యారు. వీరంతా నేపాలీలే. బాధితులను చికిత్స కోసం ధార్వాడ జిల్లా ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనకు కారణాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని కొత్వాలు ఎన్ శశికుమార్ తెలిపారు.

సౌహార్ద భారతం

ప్రముఖ రచయిత, సినీ దర్శకుడు డాక్టర్ బరగూరు రామచంద్రప్ప రచించిన 'సౌహార్ద భారత' పుస్తకాన్ని బెంగళూరు జ్ఞానజ్యోతి కళామందిరంలో శనివారం ఆవిష్కరించారు. వేదికపై రచయితతో పాటు బెంగళూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి.రమేశ్, ప్రముఖ రచయిత ఆచార్య హెచ్.ఎల్.పుష్ప, మాజీ స్పీకర్ రమేశ్‌కుమార్, ప్రముఖులు మావళ్లి శంకర్, డాక్టర్ మోహన్‌రాజ్, జ్యోతి అనంతసుబ్బారావు తదితరులను చూడొచ్చు. **(న్యూస్‌టుడే, బెంగళూరు)**

ఓ ఇంటిముందు తిరుగుతున్న భల్లూకం

ధర్మసాగరలో భల్లూక సంచారం

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా ధర్మసాగరలో భల్లూక సంచారం కలకలం రేపింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామంలోకి వచ్చిన ఎలుగు కల్మంగి తిమ్మనగౌడ అనే వ్యక్తి ఇంటి ముంగిట్లో చాలా సేపు సంచరించి, తర్వాత పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లి కనుమరుగైంది. భల్లూకం తరచూ ఈ గ్రామంలోకి వచ్చి వెళ్లేది, తాజాగా తిమ్మనగౌడ ఇంటివద్ద అమర్చిన నిఘా కెమెరాలో ఎలుగుబంటి సంచారం దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో రూఢీ అయింది. దీంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురౌతున్నారు. వెంటనే ఎలుగును బంధించాలని వారు కోరుతున్నారు. దరోజీ భల్లూకాల సంరక్షణ కేంద్రం సమీపంలో ధర్మసాగర ఉండటం ఆహారాన్వేషణలో భాగంగా అవి కొన్నిసార్లు ఊళ్లోకి రావడం రివాజయింది. కాని ప్రజలకు భల్లూకాలు ఎలాంటి హాని తలపెట్టవని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

రేపటి నుంచి అఖిల భారత అథ్లెటిక్స్ పోటీలు

విలేకర్లతో మాట్లాడుతున్న మోహన్‌ఆళ్వా, తదితరులు

బెంగళూరు (క్రీడలు) : ఈనెల 12 నుంచి అఖిల భారత అంతర విశ్వవిద్యాలయం 85వ అథ్లెటిక్స్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆళ్వాస్ ప్రతిష్ఠాన అధ్యక్షుడు ఎం.మోహన్‌ఆళ్వా తెలిపారు. మూడబిదిరె స్వరాజ్య మైదానంలో ఐదు రోజుల పాటు జరిగే పోటీల్లో దేశవ్యాప్తంగా 312 విశ్వవిద్యాలయాల నుంచి 4వేల మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. కర్ణాటక విధానసభ స్పీకర్ యు.టి.ఖాదర్ ప్రారంభిస్తారని, మంత్రులు దినేశ్‌గుండూరావు, శరణప్రకాశ్‌పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

దూరప్రాంతాలకు 180 ప్రత్యేక బస్సులు

బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే : సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ బెంగళూరు మెజెస్టిక్, కెంపేగౌడ బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు 180 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని బెంగళూరు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మణ్‌రావు తెలిపారు. కడప, కర్నూల్, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, పొదిలి, కనిగిరి, కావలి, అనంతపురం, తిరుపతి, నంద్యాల, ఆళ్లగడ్డ, ఉదయగిరి, వెంకటగిరి, బద్వేల్ తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను శనివారం నుంచి జనవరి 14వ తేదీ వరకు నడుపుతామన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయబడవన్నారు. ప్రయాణికులు మెజెస్టిక్ టర్మినల్ 1, 3లో రిజర్వేషన్లు చేయించుకోవచ్చన్నారు.

హో సూ రు క బు ర్లు

అందివాడిలో పొంగల్ ఉత్సవాలు

పొంగల్ వడ్డిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధి అందివాడిలో శనివారం పొంగల్ ఉత్సవాలు నిర్వహించారు. కార్పొరేటర్లు చెన్నీరప్ప, భాగ్యలక్ష్మి, కార్యదర్శి నాగేశ్, సరోజ, లలిత, మునిరత్న, కన్యాకుమారి తదితరులు పొంగల్ తయారు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంక్రాంతి కానుకతో పాటు రూ.3000 నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు రాజా, టైలర్ ప్రకాశ్, మురుగన్,ఎల్లప్ప, శ్రీనివాస్, నాగరాజ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సాయిశ్యామ్ దరఖాస్తు

దరఖాస్తు అందజేస్తున్న సాయిశ్యామ్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరులో జనరల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఎం.సాయిశ్యామ్ హోసూరు అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి చెన్నైలోని కాంగ్రెస్ కార్యాలయం సత్యమూర్తి భవనంలో దరఖాస్తు అందజేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్, హోసూరు పట్టణ అధ్యక్షుడు త్యాగరాజన్, నాయకులు కాళిరంగం, కీర్తిగణేశ్, సరోజ, లలిత, తదితరులు ఉన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.సెల్వపెరుందగైను కలిశారు.

మార్చి 1న రాష్ట్ర ఒక్కలిగర సమావేశం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కామరాజ కాలనీలో శనివారం తమిళనాడు ఒక్కలిగర సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బత్తలపల్లి గోపాల్ అధ్యక్షత వహించారు. మార్చి 1న రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు దేవీరపల్లి కె.నారాయణస్వామి, కలుగొండపల్లి కృష్ణప్ప, నాయవాది తిమ్మరాయప్ప, ఎన్.నరసింహన్, అంచెట్టి శివన్న, గుడిసెనపల్లి రామకృష్ణప్ప, గోపాలకృష్ణ, ప్రదీప్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

పులులను లెక్కించే అధికారులకు శిక్షణ

శిక్షణలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

డెంకణీకోట, న్యూస్‌టుడే : ఈనెల 19 నుంచి 26 దాకా అడవుల్లో పులులను లెక్కించనున్నారు. గత ఏడాది అక్టోబరు నెలలో పులులను లెక్కించే విధానంపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రెండో విడత శిక్షణలో భాగంగా శనివారం డెంకణీకోట శివారు అయ్యూరు వద్ద గల విహార యాత్ర భవన ఆవరణలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మండల అటవీశాఖ అధికారి పాగన్ జగదీశ్ సుధాకర్, ఉప మండల అటవీశాఖ అధికారి బసవసింగ్, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

మారతహళ్లిలో బంకులు తొలగిస్తున్న సిబ్బంది

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలోని ఐటీబీటీ కారిడార్ ప్రదేశాల్లో పాదచారిమార్గాల ఆక్రమణల తొలగింపు ప్రక్రియను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) అధికారులు కొనసాగిస్తున్నారు. మారతహళ్లి ప్రాంతంలో ఆక్రమణలకు గురైన పాదచారిమార్గాలను అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం సామూహికంగా ప్రాధికార సిబ్బంది క్రేన్ల సాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు. పాదచారి మార్గాల్లో ఉన్న టీ బంకులు, కిళ్లీ బంకులు, ఆహార పదార్థాలను విక్రయించే దుకాణాలను తొలగించి వాహనాల్లో డంపింగ్ యార్డులకు పంపించారు. మారతహళ్లి ప్రధాన రహదారిలో దాదాపు 25 బంకులను తొలగించి ప్రజలు నడిచేందుకు అవకాశం కల్పించారు. ఐటీబీటీ కారిడార్ ప్రదేశంగా గుర్తింపు పొందిన ప్రదేశంలో పాదచారిమార్గాలను కొందరు వీధి వ్యాపారులు ఆక్రమించుకుని వ్యాపారం చేయడం మొదలు పెట్టారు. ప్రజలు సంచరించలేని పరిస్థితులు నెలకొన్నాయి. రహదారుల్లో ప్రజలు సంచరించడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. నెలకొన్న సమస్యను గుర్తించిన అధికారులు పాదచారి ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. పాదచారిమార్గాలు ఆక్రమణలకు గురి కాకుండా కఠిన చర్యలు చేపట్టామని, అందుకు ప్రజలు వీధి వ్యాపారులు సహరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

వాననీటి సంరక్షణ చర్యలు

ఉన్నతాధికారులతో సమావేశమైన మహేశ్వరరావు, తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగర పరిధిలో చెరువుల సంరక్షణతో పాటు వాననీటి సంరక్షణ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు సూచించారు. శనివారం ఇక్కడ ఆయన ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. వాననీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. వాననీరు భూమిలో ఇంకే విధంగా చర్యలు చేపట్టాలని, వాననీరు నేరుగా చెరువులు గుంతల్లోకి ప్రవహించే కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. వాననీటి సంరక్షణ చర్యలు చేపట్టక పోతే నగరంలో భూగర్భజలాల మట్టం తగ్గిపోతుందన్నారు. పాలికె కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర వాటిల్లో ఇంకుడు గుంతలు తవ్వించాలని అధికారులను ఆదేశించారు. వాననీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించాలని చీఫ్ కమిషనర్ వివరించారు.

పాదచారిమార్గాల సంరక్షణపై వాక్‌థాన్

వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్ తదితరులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : బెంగళూరు ఉత్తర నగర పాలికె పరిధిలోని కమ్మనహళ్లిలో పాలికె అధికారులు శనివారం ఫుట్‌పాత్ వాక్‌థాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కమిషనర్ సునీల్‌కుమార్ ప్రారంభించారు. పాలికె అధికారులు, సిబ్బంది స్థానిక నివాసదారుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఐదు కిలోమీటర్ల వరకు నడిచారు. పాదచారిమార్గాలు ప్రజలు సంచరించేందుకు ఉన్నాయని, వాటిని ఆక్రమించుకుని వ్యాపారాలు చేయకూడదని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు స్వేచ్ఛగా సంచరించేందుకు పాదచారి మార్గాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రారంభిస్తున్న వెంకటస్వామినాయుడు, రుక్మాంగదనాయుడు తదితరులు

సంక్రాంతి సంబరాలు షురూ..

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చిక్కల్లసంద్ర వార్డులో సమాజసేవకుడు వెంకటస్వామినాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా శనివారం ఎళ్లుబెల్ల, గెనుసు గడ్డలు (చిలకడదుంపలు) అవరకాయలు (అవరేకాయ) వేరుసెనగ కాయలను మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ విద్యాసంస్థ ఛైర్మన్ రుక్మాంగదనాయుడు, కమ్మవారి సంఘం మాజీ అధ్యక్షుడు కె.కృష్ణ, సీనియర్ న్యాయవాది భాస్కరనాయుడు, యువనేత పావలూరి హరి, సుప్రియాశేఖర్ తదితరులు తెలుగు కన్నడ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రెండు వేల మంది మహిళలు పాలుపంచుకున్నారు. నృత్యం, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. చిక్కల్లసంద్ర వార్డులో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. సుందరమైన మంటపాల్లో రంగవల్లులు తీర్చిదిద్ది పొంగలి కుండలు, చెరకుగడలు, బంతిపూల తోరణాలు, ఎద్దుల అలంకరణ, డూడూ బసవన్నల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

దీర్ఘకాలిక పథకాలను రూపొందించాలి

మాట్లాడుతున్న మంత్రి పరమేశ్వర్, జిల్లాధికారి శుభాకల్యాణ్ తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే : వచ్చే బడ్జెట్ ప్రతిపాదనలో తాత్కాలిక అవసరాలకు పరిమితం కాకుండా దీర్ఘకాలిక లాభాలు అందించే పథకాలను రూపొందించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జి.పరమేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లాధికారి కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, కుటీర పరిశ్రమలు, ఉద్యోగావకాశాలపై పథకాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పండ్ల దిగుబడి పెరగడంతో వాటి సంరక్షణ కోసం శీతలీకరణ గిడ్డంగుల ఏర్పాటుపై బడ్జెట్ సమావేశంలో చర్చిస్తామన్నారు. రాజకాలువలను సమర్థవంతంగా నిర్వహించాలని, శివార్లలో ఉద్యానవనాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లాధికారి శుభాకల్యాణ్, ఎస్పీ కె.వి.అశోక్, అదనపు జిల్లాధికారి తిప్పేస్వామి, అధికారులు పాల్గొన్నారు.

21న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పర్యటన

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సోమణ్ణ, సిద్ధలింగస్వామీజీ, ఎమ్మెల్యేలు, అధికారులు

తుమకూరు, న్యూస్‌టుడే : సిద్ధగంగామఠంలో ఈ నెల 21న నిర్వహించనున్న శివకుమారస్వామీజీ 7వ వర్ధంతి కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ పాల్గొంటారని కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి వి.సోమణ్ణ తెలిపారు. శనివారం మఠంలో అధ్యక్షుడు సిద్ధలింగస్వామీజీ అధ్యక్షతన వర్ధంతి నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమణ్ణ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ అధ్యక్షత వహిస్తారన్నారు. మఠం అధ్యక్షుడు సిద్ధలింగస్వామీజీ సాన్నిధ్యంలో సద్గురు మధుసూదన సాయి, సిద్ధగంగామఠం చిన్నస్వామీజీ శివసిద్ధేశ్వరస్వామీజీ, హోంమంత్రి జి.పరమేశ్వర్, లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు, భక్తులు హాజరవుతాయన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సురేశ్‌గౌడ, జ్యోతిగణేశ్, జిల్లాధికారి శుభాకల్యాణ్, ఎస్పీ కె.వి.అశోక్, మఠం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఏడుగురికి 'సందేశ' పురస్కారాలు

మాట్లాడుతున్న కన్సెప్టా ఫెర్నాండజ్, పదాధికారులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : సందేశ సంస్కృతి, శిక్షణ ప్రతిష్ఠాన ఆధ్వర్యంలో ఏడుగురికి సందేశ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంస్థ ప్రతినిధి ఫెర్నాండజ్ తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఎంపిక చేసినట్లు శనివారం మంగళూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రశస్తితో పాటు రూ.25 వేల నగదు అందజేస్తామని తెలిపారు. ఎన్.మొగసాలె (కన్నడ సాహిత్య), ప్యాట్రిక్ కామిల్ మోరస్ (కొంకిణి సాహిత్యం), ఇందిరా హెగ్గడే (తుళు సాహిత్యం), తుంగరేణుక(మాధ్యమం), సైమన్ పాయ్స్ (కొంకిణి సంగీతం), శ్రీనివాస జి.కప్పణ్ణ (కళారంగం), దత్తాత్రేయ అరళికట్టే(శిక్షణ), నవజీవన వికలాంగుల పునర్వసతి కేంద్రం (ప్రత్యేక ప్రశస్తి)లకు పురస్కారాలు అందజేస్తామని ప్రకటించారు. జనవరి 21న సాయంత్రం అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు.

జాతీయ 'డ్రాగన్ బోటు' పోటీలో సత్తా

డ్రాగన్ బోటురేస్‌లో పతకాలను సాధించిన కర్ణాటక క్రీడాకారులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : 14వ జాతీయ డ్రాగన్‌బోట్ రేస్ పోటీలో కర్ణాటక తరపున పాల్గొన్న పురుష, మహిళలు, జూనియర్ బాలబాలికల జట్లు బంగారు, వెండి పతకాలను సాధించి సత్తా చాటారని కర్ణాటక కయాకింగ్ కెనోయింగ్ సంఘం కార్యదర్శి కెప్టెన్ దిలీప్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం భోపాల్‌లో ముగిసిన పోటీల్లో 17 రాష్ట్రాల నుంచి 1150 మంది క్రీడాకారులు, 200 మంది అధికారులు పాల్గొన్నారు. అరుదైన జల క్రీడలో కర్ణాటక క్రీడాకారులు 11 పతాకాలను సాధించారు. రెండు వేల మీటర్ల విభాగం డీ-10, డీ-20, డీ-20 మిక్సెడ్ విభాగాల్లో రజత పతకాలను సాధించారు. ఐదు వందల మీటర్ల విక్సెడ్ విభాగంలో బంగారు, డీ-10, డీ-20 పురుషుల గ్రూపులో వెండి పతకాలను సొంతం చేసుకున్నారు. 200 మీటర్ల డీ-10, డీ-20 మిక్సెడ్ గ్రూపులో వెండి పతకాలను సాధించగా డీ-20లో రజత పతకాన్ని దక్కించుకున్నారు. శిక్షకులు ఎం.ఎస్.మహేశ్, విజయ్‌కుమార్, వీరుముత్తు మార్గదర్శకంలో క్రీడాకారులు చక్కని ప్రతిభ ప్రదర్శించి పతకాలను చేజిక్కించుకున్నారు. మూడు బంగారు, ఏడు రజత, ఒక కాంస్య పతకాన్ని సాధించడం ప్రత్యేకత సంతరించుకొంది.

వంట సామగ్రి అందచేస్తున్న రామమూర్తి స్వామీజీ తదితరులు

నిరుపేద మహిళకు చేయూత

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని వీరమ్మనహళ్లి గ్రామంలో భర్త లేక నలుగురు పిల్లలను కష్టంగా పోషిస్తున్న సునీత అనే దళిత మహిళకు పావగడ పట్టణానికి చెందిన సర్వధర్మ శాంతి పీఠం అధ్యక్షుడు రామమూర్తి స్వామీజీ..దాతల సాయంతో వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు, సిరిధాన్యాలను పంపిణీ చేశారు. పిల్లలను బెంగళూరులో ఉచితంగా చదివిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనాథ్, డేవిడ్ మోజెస్, మధు, శ్రీనివాసులు, జనార్దన, ధనుంజయలు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో పుస్తకాల దుకాణం ప్రారంభం

తుమకూరు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల కోసం తన అభిమానులు ఏర్పాటు చేసిన పుస్తకాల స్టాల్‌ను శనివారం కేంద్ర మంత్రి సోమణ్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల పుస్తకాలు చదివే వారి సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. కార్యక్రమంలో సిద్ధలింగప్ప, గిరిజా ధనియాకుమార్, హిరేమఠ, పరిమళా సతీశ్, శాలిని దేవప్రకాశ్, గురురాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తుమకూరు**

బెంగళూరు విశ్వవిద్యాలయం ఉప కులపతిగా రవి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బెంగళూరు ఉత్తర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా ఆచార్య బీకే రవిని నియమిస్తూ గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. 2023 నుంచి కొప్పళ విశ్వవిద్యాలయం ఉప కులపతిగా పనిచేశారు. గతంలో బెంగళూరు విశ్వవిద్యాలయం కమ్యూనికేషన్ విభాగంలో అధ్యాపకుడిగా, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, వెనుకబడిన వర్గాల కమిషన్ సభ్యుడిగా వ్యవహరించారు.

31న కోలారులో హిందూ సమాజోత్సవం

కలెక్టర్‌కు వినతిప్రతం అందజేస్తున్న హిందూ సంస్థల సభ్యులు

ముళబాగిలు, న్యూస్‌టుడే : ఈ నెల 31న కోలారులో నిర్వహించనున్న హిందూ సమాజోత్సవంలో శాంతి భద్రతల కోసం చర్యలు తీసుకోవాలని హిందూ సంస్థల సభ్యులు శనివారం కలెక్టర్ ఎంఆర్ రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. సమాజోత్సవం శాంతియుతంగా విజయవంతం అయ్యేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బజరంగదళ్ ప్రతినిధి చలపతి, సభ్యులు పాల్గొన్నారు.

విజేతలు డింపుల్ సోనాక్షిగౌడ, కుశిక తదితరులు

ఆసక్తికరంగా జాతీయ ఈత పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక ఈత సంఘం మంగళూరు తణ్ణీరు బావిలో నిర్వహిస్తున్న ఓపెన్ వాటర్ జాతీయ పోటీల్లో స్విమ్మర్లు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శనివారం పోటీలను కర్ణాటక ఈత సంఘం అధ్యక్షుడు గోపాల్ బి.హొసూరు ప్రారంభించారు. కర్ణాటక, తమిళనాడు క్రీడాకారుల మధ్య పోటీ జరిగింది. బాలికల విభాగంలో ఓపెన్ పది కిలోమీటర్ల పోటీల్లో కర్ణాటకకు చెందిన డింపుల్ సోనాక్షీ గౌడ, ఆర్.కుశిక తొలి రెండు స్థానాలను చేపట్టి బంగారు, వెండి పతకాలను సాధించారు. బాలుర గ్రూపులో కర్ణాటకకు చెందిన భావిక్ అగర్వాల్, కుశాల్ బి.గౌడ స్వర్ణ, రజత పతకాలను దక్కించుకున్నారు. తమిళనాడు, అస్సోం తదితర రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొంటున్నారు.

జైలు నుంచి వచ్చి ఆత్మహత్య

డెంకణీకోట, న్యూస్‌టుడే : ధర్మపురి శివారు పాలకోడుకు చెందిన సతీశ్ (30) పోక్సో చట్టం కింద అరెస్టై జైలు ఉంటూ గత నెల 24న బెయిల్‌పై బయటికి వచ్చాడు ఈ నెల 1న డెంకణీకోట తాలూకా రాయకోట మద్యం దుకాణం వద్ద విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు కృష్ణగిరి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శనివారం చనిపోయాడు. రాయకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విషం తాగి యువకుడు..

డెంకణీకోట : డెంకణీకోట కిత్వాయ్ వీధికి చెందిన హెరాం(26) క్రిమిసంహారక ద్రావకం తాగి చనిపోయాడు. దుస్తుల వ్యాపారం చేసే ఇతడు శుక్రవారం అతిగా మద్యం సేవించి తర్వాత విషం తాగి చేపల మార్కెట్‌లో పడిపోయాడు. బంధువులు కృష్ణగిరి ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. డెంకణీకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సంగలిలో వివాహిత..

ముళబాగిలు: తాలూకాలోని నంగలి గ్రామానికి చెందిన గీతా (25) శుక్రవారం రాత్రి కడుపు నొప్పితో బాధపడుతూ ఇంట్లో ఉరి వేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆమెకు భర్త, ఒక కుమార్తె ఉన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ విద్యాశ్రీ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తమిళనాడు రౌడీషీటరు అరెస్టు

బెంగళూరు (రాజాజీనగర) : తన నుంచి విడాకులు కోరుతూ, వేరు కాపురం పెట్టిన భార్యను తుపాకీతో కాల్చి హత్య చేసిన బాల మురుగన్‌కు సహకారం అందించిన తమిళనాడుకు చెందిన రౌడీషీటరు మౌలేశ్ అనే వ్యక్తిని మాగడి రోడ్డు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బాలమురుగన్ భార్యను హత్య చేసేందుకు రూ.1.5 లక్షల కిరాయి తీసుకున్న మౌలేశ్ చివరి క్షణంలో బెంగళూరు నుంచి సేలానికి వెళ్లిపోయాడు. ఇప్పటికే అరెస్టయిన బాలమురుగన్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు సేలం వెళ్లి నిందితుడ్ని అరెస్టు చేసి నగరానికి తీసుకొచ్చి విచారణ ప్రారంభించారు.

మహిళను వేధించి దొరికిపోయాడు

బెంగళూరు (మల్లేశ్వరం) : మాన్యత టెక్‌పార్కు నుంచి బైకు ట్యాక్సీ బుక్ చేసుకున్న ఒక ప్రైవేటు కంపెనీ మేనేజరు (29)ను లైంగికంగా వేధించిన వివేక్ అనే బైక్ ట్యాక్సీ డ్రైవరును అన్నపూర్ణేశ్వరినగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు.

కాలిపోయిన మొక్కజొన్న లోడు

చిక్కమగళూరు : చార్మాడి ఘాట్‌లో మొక్కజొన్న లోడుతో వెళుతున్న లారీలో మంటలు చెలరేగాయి. చిక్కమగళూరు నుంచి మూడబిదరికి వెళుతున్న లారీ రెండో మలుపు వద్ద ఇంజిన్‌లో నుంచి పొగలు రావడంతో డ్రైవరు, క్యాబిన్‌లో ఉన్న మరో ఇద్దరు కిందకు దిగి మంటల్ని ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. చూస్తుండగానే లారీ, అందులోని మొక్కజొన్న మూటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదంతో ఈ మార్గంలో వాహన సంచారం గంటకు పైగా నిలిచిపోయింది.

మద్యం తాగి కారు నడిపాడు

బెంగళూరు (శివాజీనగర) : మద్యం తాగి కారు నడిపిన ఒక యువకుడు రహదారి విభాజకాన్ని దాటి మరో వైపు వెళ్లాడు. కారులో ఉన్న యువతి, యువకుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. పోలీసులు కారు స్వాధీనం చేసుకొని యువకుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ఆభరణాలను ప్రదర్శిస్తున్న దీక్షా బర్నావాల్

చిత్రకళా పరిషత్తులో బెంగళూరు ఉత్సవం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రకళా పరిషత్తులో హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన బెంగళూరు ఉత్సవం ప్రారంభమైంది. కంటెంట్ క్రియేటర్ దీక్షా బర్నావాల్ ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 50 మంది కళాకారులు, 70 మంది వ్యాపారులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. మధుబని, పటచిత్ర కళాకృతులు, చిత్రలేఖనాలు, బనారస్ చీరలు, జైపూర్ హస్తకళాకృతులు, ఎంబ్రాయిడరీ వస్త్రాలు, టెరకోట ఉత్పత్తులు, కృత్రిమ ఆభరణాలు, లోహ, దారు శిల్పాలు, దోక్రా మెటల్ క్రాఫ్ట్ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. ఈ నెల 25 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

తారురోడ్డు పనులకు భూమిపూజ

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా తారురోడ్డు వేయిస్తున్నామని ఎమ్మెల్యే మునిరాజు తెలిపారు. పీణ్యా 2వ స్టేజీ ప్రధాన రహదారులు గుంతలుగా మారడంతో శనివారం అక్కడ చేపట్టిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. చేస్తున్న పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంజినీర్లు, బీబీఎంపీ అధికారులు, భాజపా నాయకులు కెంపరాజు, మండ్య రవి, మహిళలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అప్పు క్రీడోత్సవం

పోటీలను ప్రారంభిస్తున్న సురేశ్‌గౌడ, హేమంత్‌గౌడ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : మల్లేశ్వరం యువజన సంఘం ఆధ్వర్యంలో పునీత్‌రాజ్‌కుమార్ స్మరణార్థం ఏర్పాటు చేసిన అప్పు క్రీడోత్సవంలో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మల్లేశ్వరం ఆటల మైదానంలో సమాజసేవకుడు సురేశ్‌గౌడ, పాత్రికేయురాలు రాధాహిరేగౌడ, సంఘం అధ్యక్షుడు ఎం.హేమంత్‌గౌడ, బి.టి.చంద్రమౌళి, మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ అబ్దుల్ అఫీజ్ తదితర ప్రముఖులు పోటీలను ప్రారంభించారు. పోటీల్లో 19 పాఠశాలల నుంచి 750 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. పరుగు, సాఫ్ట్ జావెలిన్‌త్రో, షాట్‌పుట్, మ్యూజికల్ ఛైర్ వంటి ఎనిమిది పోటీలు నిర్వహించారు. సమాజ సేవకుడు సురేశ్‌గౌడ, కాడుమల్లేశ్వర గెళయర బళగ అధ్యక్షుడు బి.కె.శివరామ్ సంపూర్ణ సహకారం ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు కె.ఎస్.వల్లభ, రాజశేఖర్, శైలాఅయ్యంగార్, రాజుదైవిక్ పాల్గొన్నారు.

వనమూలికల ఔషధాలతో సంపూర్ణ ఆరోగ్యం

సావనీర్‌ను విడుదల చేస్తున్న అంజన్‌రామ్, సందీప్‌శాస్త్రి, తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : వనమూలికల ఔషధాలతో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని, ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయని ఫ్లోకెమ్ ఫార్మా ప్రతినిధి అంజన్‌రామ్ తెలిపారు. శనివారం నిట్టె విశ్వవిద్యాలయంలో వనమూలికల ఔషధాల జాగృతి, వినియోగం, పరిశోధనలపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సును అంజన్‌రామ్ ప్రారంభించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత్త అమిత్ అగర్వాల్ హాజరయ్యారు. నిట్టె విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు సందీప్‌శాస్త్రి అధ్యక్షతన జరిగిన సదస్సులో నిట్టె ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ కుసుమాదేవి, శిరీషా ములుకురి, ఔషధ విజ్ఞాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

రథసప్తమికి సన్నాహాలు

అలంకరణలో చెలువ నారాయణుడు

మండ్య : రథ సప్తమిని పురస్కరించుకుని ఈ నెల 25న ఉదయం ఆరు గంటల నుంచి మేలుకోటె చెలువ నారాయణ స్వామి ఆలయంలో ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ఈవో శీలా తెలిపారు. స్థానిక అయ్యంగార్ సాంస్కృతిక వేదికె సహకారంతో 27వ రాష్ట్ర స్థాయి జానపద కళా మేళాను నిర్వహిస్తున్నామని ప్రకటించారు. మండ్య, మైసూరు, హాసన, రామనగర, బెంగళూరు గ్రామీణ జిల్లాల నుంచి వచ్చే కళాకారులకు ప్రయాణ ఖర్చు, భోజనం, వసతి, ప్రమాణ పత్రాలను అందించనున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రదర్శనలు ఇచ్చేందుకు విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. తమ తల్లి దండ్రులు లేదా విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో వేడుకల్లో పాల్గొనేందుకు రావాలని ఆమె సూచించారు.

మంత్రాలయానికి పాదయాత్ర ప్రారంభం

మాన్వి, న్యూస్‌టుడే : పవిత్ర పుణ్యక్షేత్రాలకు పాదయాత్ర చేయటం ద్వారా సౌహార్దత పెరుగుతుందని వివిధ మఠాల స్వామీజీలు పేర్కొన్నారు. శనివారం స్థానిక నగరేశ్వర వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నగరేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి మంత్రాలయానికి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్రలో అన్ని సముదాయాలకు అవకాశం కల్పించామని, యాత్రికులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.ముత్తురాజ్‌శెట్టి, కార్యదర్శి ఈరణ్ణశెట్టి వెల్లడించారు. పండితారాధ్య స్వామీజీ, సదాశివస్వామీజీ, రాజామహేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు. 700 మంది భక్తులు మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరారు.

‘విద్యా సంస్థలు సేవా భావంతో పనిచేయాలి’

వస్తు ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే నాయక్

మాన్వి, న్యూస్‌టుడే : శిక్షణ సంస్థలు కేవలం లాభాల కోసమే కాకుండా సేవాభావంతో పనిచేయాలని చిన్ననీటి, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. పట్టణంలోని నేతాజీ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. నంజుండప్ప సమితి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని కల్యాణ కర్ణాటక ప్రాంతం శిక్షణ పరంగా అత్యంత వెనుకపడిందన్నారు. అపవాదును తొలగించేందుకు ప్రభుత్వం ఈ ప్రాంతంలోని శిక్షణాభివృద్ధికి ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. ఈ సారి పీయూసీ, పదో తరగతి పరీక్షల్లో రాయచూరు జిల్లా 33వ స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు మంగళూరులోని పిళకుళ, విజయనగర్‌ల్లో రూ.50 కోట్లతో విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయటమే కాకుండా బెంగళూరులోని హెబ్బాళ సమీపంలో విజ్ఞాన అకాడమీని నెలకొల్పినట్లు మంత్రి వివరించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ వస్తు ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. నమూనాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులతో ముచ్చటించారు. శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె.ఇ.నరసింహ, కార్యదర్శి విజయలక్ష్మీ.. పాఠశాల అభివృద్ధికి మంత్రి, ఎమ్మెల్యే అందించిన సహకారాన్ని కొనియాడారు. నరసింహ దంపతులను మంత్రి, ఎమ్మెల్యే సత్కరించారు. తాలూకా ప్రైవేట్ శిక్షణ సంస్థల ఒక్కూట అధ్యక్షుడు రాజా సుభాశ్చంద్రనాయక్, ముడా అధ్యక్షుడు గఫూర్, మెకో సంస్థ అధ్యక్షుడు ఎం.ఈరణ్ణ, బీఈఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సంగమేశ్, నౌకర్ల సంఘం అధ్యక్షుడు సురేశ్ కురిడి, నాయకులు తిమ్మారెడ్డి, జి.నాగరాజ్, సల్లావుద్దీన్, శరణయ్య, బాలస్వామి, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ అక్రమాలకు అడ్డుకట్ట

విలేకరులతో మాట్లాడుతున్న కుమారస్వామి. చిత్రంలో విజయేంద్ర, అశోక్ తదితరులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అడ్డుకునేందుకే బీబీ జీ రామ్‌జీ పథకాన్ని కేంద్రం అమలులోకి తెచ్చిందని కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పష్టం చేశారు. భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర, విపక్ష నేతలు అశోక్, చలువాది నారాయణ స్వామి, యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్‌గౌడతో కలిసి ఆయన శనివారం బెంగళూరులో నిర్వహించిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు అమలులోకి తీసుకువచ్చిన ఆ పథకంలో లబ్ధిదారుల కన్నా, అక్రమాలతో పక్కదారి పట్టిన సొమ్ము విలువ ఎక్కువని ఆరోపించారు. తప్పుడు బిల్లులను సృష్టించి, యంత్రాలతో పనులు చేసి నగదును గుత్తేదారులు తమ ఖాతాలకు బదిలీ చేసుకునేవారని వివరించారు. కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన పథకం, చట్టాలతో అక్రమాలను పూర్తిగా అడ్డుకోవచ్చని చెప్పారు. దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. కొత్త పథకంలో కూలి రోజులను 100 నుంచి 125కు పెంచామని తెలిపారు. ఈ కొత్త పథకంతో ఆయా రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనంగా రూ.17 వేల కోట్లు సమకూరుతాయని వివరించారు.

గణతంత్ర వేడుకలు ఘనంగా ఆచరిద్దాం

సూచనలు చేస్తున్న జిల్లా అదనపు పాలనాధికారి

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక మహాత్మా గాంధీ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద అధికారులకు సూచించారు. రిపబ్లిక్ డే నిర్వహణపై చర్చించేందుకు శనివారం డీసీ సభా భవనంలో సన్నాహక సమావేశం జరిగింది. అధ్యక్షత వహించిన శివానంద మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా బాధ్య మంత్రి శరణ ప్రకాశ్ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. ప్రోటోకాల్ నిబంధలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. ఆహ్వాన పత్రికలను ప్రజాప్రతినిధులందరికీ పంపాలని స్పష్టం చేశారు. గౌరవ వందనంలో పాల్గొనే వివిధ దళాలు ఆకర్షణీయ రీతిలో పథ సంచలనం చేసేలా చూసుకోవాలన్నారు. ముందు రోజు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించాలని, కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. వివిధ సమితిలు తమ బాధ్యతను సక్రమంగా చేపట్టాలన్నారు. తహసీల్దార్ సురేశ్‌వర్మ, అధికారులు మహేంద్రకుమార్, నజీర్ అహ్మద్, వీరేశ్ నాయక్, ఉత్తరాదేవి హాజరయ్యారు.

మహిళపై పోలీసుల దాడి అమానుషం

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే : హుబ్బళ్లిలో భాజపా మహిళా కార్యకర్తను వివస్త్రను చేసి దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే భాగిరతి మురళ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరన్నగౌడ నేతృత్వంలో శనివారం అంబేడ్కర్ కూడలి వద్ద ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా పాలనాధికారి కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. రాజకీయ ద్వేషంలో పోలీసులు కుమ్మక్కు కావడం శోచనీయమని, ప్రభుత్వానికి పోలీసు శాఖపై పట్టులేదని ఈ సంఘటన రుజువు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని తేలిపోయిందన్నారు. శాసన సభ్యురాలిని కించపరిచిన సందేశ్‌ను ఉపేక్షించవద్దని, దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని హోం మంత్రి పరమేశ్వర్‌ను కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.వి.నాయక్, అమరనాథ్ పాటిల్, బసనగౌడ బ్యాగవ్యాట్, రవీంద్ర జల్దార్, వి.పి.రెడ్డి, బండేశ్, శివబసప్ప మాలిపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో పుంజుకున్న కంది కొనుగోళ్లు

రాయచూరు విపణిలో కంది రాశులు

రాయచూరు, న్యూస్‌టుడే : ఎరుపు రకం కంది ధాన్యంతో రాయచూరు ఏపీఎంసీ పోటెత్తుతోంది. గత కొన్ని రోజులుగా ఇబ్బడిముబ్బడిగా తరలి వస్తోంది. రాయచూరు, యాదగిరి, బళ్లారి జిల్లాల రైతులే కాక తెలుగు రాష్ట్రాల కర్షకులు పంటను తెస్తున్నందున మార్కెట్ కంది రాశులతో కళకళలాడుతోంది. నెల రోజుల క్రితం మూడున్నర వేల క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. శనివారం 6029 క్వింటాళ్లను అమ్ముకున్నారు. 30 రోజుల్లో కొనుగోళ్లు పుంజుకున్నాయి. కేంద్రం క్వింటల్‌కు ఖరారు చేసిన ధర రూ.8 వేలు. సీజన్ ఆరంభం నుంచి ఈ రోజు వరకు సర్కారు రేటు పలకక పోవడం గమనార్హం. తాజాగా రాయచూరులో వర్తకులు కనిష్ఠంగా రూ.6109, గరిష్ఠంగా రూ.7512, మాదిరి రూ.7320 ధరను ఇచ్చారు. ప్రభుత్వం ఖరారు చేసిన దాని కంటే తక్కువగా చెల్లిస్తున్నా.. తిరిగి తీసుకెళ్లలేక నష్టానికి విక్రయించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సేకరణ కేంద్రాలు డిసెంబరు మధ్యలో మొదలయ్యాయి. కేంద్రాలు మొదలైతే ధర పెరుగుతుందన్న అంచనాలు తప్పాయి. జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల సమితిల్లో సీజన్ ఆరంభమైన అక్టోబరు నుంచి ధర లేదు. మార్చి చివరికి సీజన్ ముగుస్తుంది. ఇక రేటు పెరిగే అవకాశాలు కన్పించడం లేదు. తుంగభద్ర ఎడమకాలువ, నారాయణపుర కుడికాలువ పరిధిలో, మెట్ట ప్రాంతంలో కంది సాగు చేశారు. నిరుడు ఆరంభంలోనే రూ.8 వేలకు అమ్ముకోవడం గమనార్హం. కల్యాణ కర్ణాటకలోని కలబురగి, బీదర్, విజయపురలో అత్యధికంగా సాగు అవుతోంది. గత సెప్టెంబరు, అక్టోబరులో సంభవించిన అతి వృష్టి రైతులను నిలువునా ముంచింది. జిల్లాలో వరి, మిరప, సెనగ కంటే కంది దిగుబడి గణనీయంగా తగ్గింది. సాధారణంగా ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్లు పండాలి. విపత్తు కారణంగా 3 నుంచి 4 క్వింటాళ్లు మాత్రమే చేతికి వచ్చింది. తొలి విడతలో పరిహారాన్ని కొంద మంది రైతులు అందుకున్నారు. రెండో విడతలో పరిహారం కోసం నెలన్నరగా నిరీక్షిస్తున్నారు.

‘మరకుంబి’ బాధితుల ఆక్రందన

బెళగావి, న్యూస్‌టుడే : బైలహొంగల తాలూకా మరకుంబి గ్రామంలోని ఇనాందార్ చక్కెర పరిశ్రమలో గత బుధవారం బాయిలర్ పేలుడు ఘటనలో మరణించిన ఏడుగురి కుటుంబాల్లో తీవ్ర విషాదం తాండవిస్తోంది. సంసారాలను నెట్టుకొస్తున్న కష్టజీవులు బాయిలర్ పేలుడు ఘటనలో కనుమూయడంతో వారిపైన ఆధారపడిన వారంతా తీవ్ర దుఃఖంలో మునిగితేలుతున్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.కోటి పరిహారాన్ని ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. వేడి మొలాసిస్ మీద పడడంతో మొదటి రోజు ముగ్గురు, చికిత్స పొందుతూ గురువారం మరో నలుగురు మరణించారు. మరో కార్మికుని పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. మృతుల కుటుంబాలను పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు ఇప్పటికీ పరామర్శించలేదని ఆందోళనకారులు ఆరోపించారు.

జిల్లాధికారి కారు జప్తు

హాసన, న్యూస్‌టుడే : న్యాయస్థానం ఆదేశించినా పరిహారం ఇవ్వని జిల్లాధికారి తీరును హాసన జిల్లా కోర్టు న్యాయమూర్తి తప్పుబట్టారు. జిల్లాధికారి లతా కుమారి కారును జప్తు చేసుకున్న న్యాయవాదులు రైతు మరిగౌడకు అప్పగించారు. ఒకటిన్నర దశాబ్దం కిందట యగచి కాలువ కోసం ఆలూరు తాలూకా భక్తరవల్లికి చెందిన రైతు మరిగౌడకు చెందిన పావు ఎకరాన్ని నీటిపారుదల శాఖ జప్తు చేసుకుంది. పరిహారంగా రూ.11,22,559 చెల్లించాలి. ఇప్పటి వరకు పరిహారాన్ని ఇవ్వలేదు. న్యాయస్థానం ఆదేశించినా, స్పందించకపోడంతో జిల్లాధికారి కారును జప్తు చేసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు.

టీకాతో గర్భాశయ క్యాన్సర్ నివారణ

ప్రసంగిస్తున్న డీహెచ్‌ఓ సురేంద్ర

రాయచూరు, న్యూస్‌టుడే : గర్భాశయ క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ టీకాను 9 నుంచి 14 ఏళ్ల లోపు బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ వేస్తామని, దీనిపై పాఠశాలల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు సూచించారు. కార్యాలయం సభా భవనంలో టీకాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతను పాటించనందున ఆరోగ్య సమస్యలు ఏర్పడం, ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు కొనసాగించడం, ఇతర కారణాల వల్ల గర్భాశయంలో మార్పులు జరిగి అది క్యాన్సర్‌గా మారుతోందని వివరించారు. జిల్లా ఆర్‌సీహెచ్ అధికారిణి డాక్టర్ ఎస్.ఎం.నందితా మాట్లాడుతూ ధూమపానం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతున్నందునే క్యాన్సర్ బారిన పడుతున్నారని వివరించారు. టీకా ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేసి ఒప్పించాలని కోరారు. వైద్యాధికారులు గణేశ్, శివకుమార్, ప్రజ్వల్, మనోహర్ పత్తార్, ఆరోగ్య, విద్యాశాఖ అధికారులు ఈశ్వర్, బసయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మాన్వి, న్యూస్‌టుడే : బల్లటగి ఆంజినేయ క్యాంపులోని తన నివాసంలో ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నారు. అభిమానులు, కార్యకర్తలు పూల దండలు, శాలువాలతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. సిరివారలో దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చరవాణ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బ్రిజేష్ పాటిల్, శరణయ్య, శివశరణ, వై.భూపనగౌడ, శ్రీనివాస్, రవి, ప్రవీణ్‌కుమార్, రమేశ్, హనుమేశ్, గుండప్ప, ప్రసాద్, ఆదినారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మలయాళాన్ని తప్పనిసరి చేయొద్దు

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడ మాధ్యమ పాఠశాలల్లో ప్రథమ భాషగా మలయాళంను తప్పనిసరి చేయవద్దని కసాప జిల్లా అధ్యక్షుడు రంగణ్ణ పాటిల్, తాలూకా అధ్యక్షుడు విజయ రాజేంద్ర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీలో చట్టం చేయటానికి రూపొందించిన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలన్నారు. బలవంతంగా రుద్దితే కేరళ సరిహద్దు జిల్లాల్లో కన్నడ భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు మనుగడ కోల్పోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ భాషకైనా ప్రాధాన్యం ఇచ్చే హక్కు ఉందన్నారు.

అభివృద్ధిపై ఆత్మావలోకనం చేసుకోవాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే, స్వామీజీలు

మాన్వి, న్యూస్‌టుడే : విద్యాపరంగా జిల్లా వెనుకపడిపోవటానికి ప్రభుత్వమే కారణమని, అభివృద్ధిపై నాయకులు ఆత్మావలోకనం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సర్వోదయ కాలేజ్ ఫెస్ట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాన్వి తాలూకాలో ఒక్క ప్రభుత్వ పాఠశాలలో కూడా విజ్ఞాన విభాగం లేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా విజ్ఞాన తరగతులను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ప్రాథమిక, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలను సర్వోదయ శిక్షణ సంస్థ మిత్రులు మనోజ్, అనిల్, ఆంజినేయ నెలకొల్పి ప్రభుత్వం చేయలేని పనిని చేయడం అభినందనీయమన్నారు. మహంతలింగస్వామీజీ, సోమశేఖర్ స్వామీజీ, ప్రముఖులు జీవనేశ్వరయ్య, మినరుల్ హసన్, ఈరణ్ణ, రామలింగప్ప పాల్గొన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని, సర్వోదయ సంస్థ నిర్వాహకులను స్వామీజీలు సత్కరించారు.

హత్య కేసులో పదేళ్ల కారాగార శిక్ష

కార్వార, న్యూస్‌టుడే : అటవీశాఖ ఏసీఎఫ్ మదన్ నాయకపై దాడి చేసి, ఆయన మరణానికి కారకుడైన ప్రశాంత్ రాము అనే నిందితునికి పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ యల్లాపుర సంచార న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. అతనికి సహకరించిన ఆనంద్ రూపసింగ్ నాయక, సురేశ్ శంకరప్ప, శైలజ, దానాబాయి, మాధురి రాఠోడ్, రాధ నాయక అనే నిందితులకు తలా రూ.వెయ్యి జరిమానా విధించారు. దాండేలిలో మొసళ్ల పార్కుకు నిందితులు 2012 మే 6న పర్యటనకు వెళ్లారు. మొసళ్లకు మాంసాన్ని వేస్తున్న వారిని మదన్ నాయక్ వారించారు. తమను ఎందుకు అడ్డుకుంటావని ప్రశ్నిస్తూ మదన్ నాయక్‌పై ప్రశాంత్ రాము దాడి చేయగా.. మిగిలిన నిందితులు అతనికి మద్దతుగా నిలిచారు. చికిత్స పొందుతూ బాధితుడు మే 8న మరణించారు. అతని భార్య సుమ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సుమారు 14 ఏళ్ల అనంతరం ప్రధాన నిందితునికి శిక్షను విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఇవ్వాలని అటవీశాఖ అధికారులకు న్యాయస్థానం సూచించింది.

జీవితం ఇస్తానని.. నిలువునా మోసం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : భర్త నుంచి విడాకులు తీసుకుని ఒంటరిగా జీవిస్తున్న మహిళ (32)ను వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ఇస్తానని చెప్పి బనశంకరి నివాసి మోహన్‌రాజ్ తీవ్ర మోసానికే తెగించాడు. మాయమాటలతో ఆమెను ఒక బిడ్డకు తల్లినిచేసి పరారయ్యాడు. పదేళ్ల నుంచి పరిచయం ఉన్న మోహన్ రాజ్‌ను 2022లో ఆమె వివాహం చేసుకుంది. వారికి 2023 ఫిబ్రవరిలో ఒక ఆడపిల్ల పుట్టింది. గత ఏడాది చివరిలో తన నగలను రూ.36 లక్షలకు తాకట్టు పెట్టి మోహన్ రాజ్ పరారయ్యాడని బనశంకరి ఠాణాలో ఆమె ఫిర్యాదు చేసింది.

డీసీపీ పేరిట వంచన

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కేంద్ర విభాగం డీసీపీ అక్షయ్ ఎం.హాకే పేరిట కొందరు వంచనలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. వాట్సప్ డీపీలో అక్షయ్ చిత్రాన్ని ఉంచి, తనకు నగదు పంపించాలని కోరుతూ పలువురికి సందేశాలు వెళ్లాయి. తనకు ఆన్‌లైన్‌లో లేదా డిజిటల్ ఖాతాకు నగదు పంపించాలని, తాను త్వరలో ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తానంటూ వెళ్లిన సందేశాలపై కొందరు నేరుగా డీసీపీకి ఫిర్యాదు చేయడంతో వంచకుల కుట్ర వెలుగులోకి వచ్చింది. ఆయన ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ముద్ర రుణాల పేరిట మోసం

● కోల్‌కతాలో కర్ణాటక నిందితుల ఆటకట్టు

దొరికిపోయిన నిందితులు

ఈనాడు, బెంగళూరు : చిన్న, మధ్యతరహా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని పీఎం ముద్ర రుణాలు ఇప్పిస్తామంటూ మోసగిస్తున్న వారు శుక్రవారం రాత్రి పోలీసుల చేతికి చిక్కారు. కోల్‌కతాలోని పూర్వ జాదవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదు ప్రకారం.. పోలీసులు ఆ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా నిటానగర లోని ఓ నివాసంలో దొరికిపోయారు. వీరిని శనివారం అక్కడి కోర్టులో ప్రవేశపెట్టినట్లు అధికారు వివరించారు. మొత్తం ఐదు మంది నిందితులను అరెస్ట్ చేయగా వీరిలో మొహ్మద్ నిజాముద్దీన్ సిద్దిక్, విశాల్ షిండె, మధుసూదన్, రతిన్ నిజాముద్దీన్ కర్ణాటకకు చెందినవారని గుర్తించారు. మరో నిందితుడు అమిత్ ఖాన్ బిహార్‌కు చెందిన వ్యక్తి. వీరి నుంచి ఎనిమిది స్మార్ట్ ఫోన్లు, ఆరు కీప్యాడ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఐటీ, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ఈ మోసాలతో సంబంధం ఉన్న వారిని గుర్తించే చర్యలు చేపడుతున్నారు. డిపాజిట్లు సేకరిస్తూ, ఆన్‌లైన్ ద్వారా నకిలీ రసీదులు ఇస్తూ అమాయకులను మోసగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వీధుల్లోకొచ్చిన చిరుత

చామరాజనగర, న్యూస్‌టుడే : తమ గ్రామంలో నిత్యం చిరుత తిరుగుతోందని గుండ్లుపేట తాలూకా నేనెకట్టె గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చిరుత సంచారానికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్‌ను అధికారులకు అందజేశారు. సాయంత్రం ఆరుగంటల అనంతరం ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నామని, తమ పశువులు, గొర్రెలను కూడా ఇంటి ఆవరణలోనే కట్టేసుకుంటున్నామని స్థానికులు తెలిపారు. ఫుటేజ్‌ను పరిశీలించిన అటవీశాఖ సిబ్బంది ఆ చిరుతను బంధించేందుకు గ్రామం చుట్టూ బోనులను ఏర్పాటు చేశారు.

పారదర్శకత కోసమే ఉపాధి పథకంలో మార్పులు

విలేకరులలో మాట్లాడుతున్న అమరనాథ్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : గ్రామీణ ఉపాధి పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేయటానికే కేంద్రం అనేక మార్పులు తీసుకొచ్చిందని భాజపా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ అమరనాథ్ పాటిల్ వెల్లడించారు. ఆయన శనివారం పత్రికాభవన్‌లో జిల్లా అధ్యక్షుడు వీరన్ననగౌడ తదితరులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం అమల్లో లోపాలు చోటు చేసుకుంటున్నటు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గుర్తించి, బలపేతానికి చేసిన సిఫార్సుల ఆధారంగానే కీలక నిర్ణయాలకు ఆమోదించుకున్నట్లు తెలిపారు. పలు చోట్ల పనులు చేయకనే బిల్లులు చేసుకున్నారని చెబుతూ కర్ణాటకలో దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత సంస్కరణల వల్ల పారదర్శకత, సకాలంలో కార్మికులకు సొమ్ము చెల్లిస్తారని చెప్పారు. అవినీతికి ఆస్కారం ఇవ్వటానికే పథకాన్ని పటిష్ఠం చేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తప్పు బట్టారని విమర్శించారు. పనిదినాలను 125 రోజులకు పెంచితే పథకాన్ని నిర్వీర్యం చేసినట్లు ఎలా అవుతుందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు. సిద్ధరామయ్య ప్రభుత్వం పలు పథకాలకు ఇందిరా, రాజీవ్ పేర్లు పెట్టి కేంద్రాన్ని విమర్శించడం తగదని అమరనాథ్ హితవు పలికారు.

నిధుల జాప్యానికి రాష్ట్రమే కారణం

పాత్రికేయులతో మాట్లాడుతున్న కుమార బంగారప్ప

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన దాఖలాలను పంపనందునే భద్రా ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం రూ.5 వేల కోట్ల నిధులను మంజూరు చేయలేకపోతోందని భాజపా నాయకుడు, మాజీ మంత్రి కుమార బంగారప్ప పేర్కొన్నారు. ఆయన శనివారం ఇక్కడ మాజీ ఎంపీ బి.వి.నాయక్ స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీఎస్టీ చెల్లింపులు సక్రమంగా కేటాయించడం లేదని ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పడం బదులు కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిధులను రాబట్టుకోవాలని సలహా ఇచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. పార్టీ రాష్ట్రాధ్యక్ష బాధ్యతల నుంచి విజయేంద్రను తప్పించాలన్న డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. 2036లో ఒలింపిక్‌ను కర్ణాటకలో నిర్వహించాలని తలపోస్తున్నామని, ఇందుకు కేంద్రం సానుకూలంగా స్పందిస్తున్నట్లు కుమార బంగారప్ప హర్షం వ్యక్తం చేశారు. 31 జిల్లాల్లోని బ్యాడ్మింటన్ కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బసనగౌడ బ్యాగవ్యాట్, నాయకులు కె.ఎం.పాటిల్, బండేశ్, డాక్టర్ నాగరాజ్ భాల్కి, చిన్న, గుడిసె నరసారెడ్డి, జనార్దనరెడ్డి, బాబురావు, బ్యాడ్మింటన్ అధ్యక్షుడు బెల్లం కిరణ్ పాల్గొన్నారు.

ఆధారాల మాటేంటి?

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ గ్రామీణ హామీ పథకంలో కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చేసిన ఆరోపణలను ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సంయోజకుడు డాక్టర్ ఆనంద్‌కుమార్ ఖండించారు. చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేస్తున్న ఈ ఏ పథకానికీ మహాత్ముని పేరు ఉండకూడదని వీబీజీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఇయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఆరోపణలు చేసే ముందు దానికి సంబంధించిన ఆధారాలు విడుదల చేయాలని హితవు పలికారు.

శునక విలాసం.. మార్జాల మందహాసం!

● వాటి నడక ఓ వేడుక!

తమ జాగిలానికి దుస్తులు వేసి తీసుకువచ్చిన తల్లీ బిడ్డలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చారిత్రక బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపుర వాసిని విభాగంలో శనివారం కొత్త ‘అతిథులు’ సందడి చేశాయి! ఆ విలాస మందిరంలో ఏర్పాటు పెంపుడు జంతువుల ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. వివిధ జాతుల శునకాలు, పిల్లులతో వాటిని పోషించే వారు కదలివచ్చారు. కొన్నింటికి దుస్తులు వేసి, మరికొన్నింటిని ప్రత్యేకంగా అలంకరించి ర్యాంప్ వాక్ చేయించారు. పెంపుడు ప్రాణులపై ఆసక్తి ఉన్న వారు ఆయా జాతుల జాగిలాల వివరాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపారు. పెంపుడు జంతువులను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని అందించగా, ఆయా ప్రాణులకు ఆహారం, ఆట సామగ్రి, రక్షణ, ఆవాసాన్ని కల్పించే ఉత్పత్తులను పలు సంస్థలు విక్రయానికి ఉంచాయి. ఆదివారం సాయంత్రం వరకు ప్రదర్శన కొనసాగనుంది. జాగిలాలను పోషించే వారికి నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రమాణ, ప్రశంసా పత్రాలను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

తన జాగిలాలను ఎత్తుకుని వస్తున్న మహిళ

(c) eenadu

కలుషిత నీటితోనే విద్యార్థులకు కామెర్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా కేంద్రం చేరువలోని పరుజంగ నవోదయ పాఠశాలకు చెందిన 81 మంది పచ్చకామెర్లతో బాధపడ్డారని, చికిత్సలు అందించడంతో వారంతా కోలుకున్నారని ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ చెప్పారు. శనివారం భువనేశ్వర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కూలు వంటగదికి మంచినీరు సరఫరా చేస్తున్న పైపులైను పాడైనందున నీరు కలుషితమైందన్నారు. ఈ నీటితో వంటలు చేయడం, ఆ జలాన్నే పిల్లలు తాగడంతో వ్యాధి వ్యాపించిందన్నారు. పైపులైన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేశారని, భవిష్యత్తులో స్కూళ్లలో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

సంక్రాంతి పండగ వేడుకగా జరుపుకొందాం..

ఏసీఏ ప్రాంగణంలో తెలుగు ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మకర సంక్రాంతి పండగ సన్నాహక సమావేశం శనివారం భువనేశ్వర్‌లోని ఆంధ్ర సాంస్కృతిక సమితి కార్యాలయంలో జరిగింది. సంబరాలు ఘనంగా నిర్వహించాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఏసీఏ కార్యదర్శి రాయప్రోలు సత్యసాయి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 14న భోగితో మొదలయ్యే ఉత్సవాలు 17 ముక్కనుమ వరకు కొనసాగిస్తామన్నారు. తొలిరోజు భోగి పళ్లు, నృత్యాలు, హాస్య విభావరి తదితర కార్యక్రమాలు అలరిస్తాయన్నారు. 15న ముత్తయిదువులకు పసుపు, కుంకుమ పంపిణీ, కూచిపూడి నాట్యాలు ఉంటాయన్నారు. 16న ఒడిస్సీ నృత్యాలు, గాన కచేరీ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 17న ముత్తయిదువుల వేష ధారణ, ర్యాంప్ షో, శాస్త్రీయ గానం, నృత్యాలు ఏర్పాటవుతాయని, రాత్రి 7 నుంచి 10 గంటల వరకు ఈ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడు జి.ఆనందరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనీభవించిన 'హిమం'.. మురిపించిన గగనం

శీతాకాలంలో మంచు దుప్పటితో చలి వణుకు పుట్టించడం సహజమే. బ్రహ్మపురలో శనివారం తెల్లవారు జామున ఏడున్నర గంటల సమయంలో ఉదయిస్తున్న సూరీడితో ఆకాశం మంచు పొరలు కప్పుకొన్నట్లు కనువిందు చేసింది. తొమ్మిది గంటల సమయంలో పొరలు పోయి ఆకాశం మామూలుగా కనిపించి ఎండ కాసింది. స్థానిక కొత్త బస్టాండ్, రామలింగేశ్వర పార్కు రోడ్డు ప్రాంతాల నుంచి తీసిన చిత్రాలివి.

– న్యూస్‌టుడే, బ్రహ్మపుర బజారు

అలరించిన నృత్యాలు

భువనేశ్వర్‌లోని రవీంద్ర మండపంలో జరుగుతున్న గురు కేలూచరణ్ మహాపాత్ర్ శత జయంతి మూడు రోజుల వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి నర్తకీమణులు ప్రదర్శించిన నాట్యాలు సందర్శకులను సమ్మోహితులను చేశాయి. ఉన్నతాధికారులు, నగర ప్రముఖులంతా చూసి పులకించిపోయారు.

– న్యూస్‌టుడే, భువనేశ్వర్

మూడు నగరాల్లో ప్రపంచస్థాయి నైపుణ్య కేంద్రాలు

- గోపాల్‌పూర్‌లో సౌరశక్తి యంత్రాల తయారీ పరిశ్రమ
- పర్యాటక రంగం విస్తరణకు ప్రభుత్వ రాయితీలు
- క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధ్యక్షతన శుక్రవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్‌లో క్యాబినెట్ సమావేశం జరిగింది. సమృద్ధ ఒడిశా నిర్మాణంలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశానంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూ గార్గ్ విలేకరులకు వివరాలు తెలిపారు.

సమావేశంలో సీఎం మోహన్, ఉపముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులు

రూ.1140 కోట్లతో వరల్డ్ స్కిల్ కేంద్రాలు

పారిశ్రామిక రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర యువతీ యువకులు నైపుణ్యం సాధించాలన్న ధ్యేయంతో రూ.1,140 కోట్ల వ్యయంతో బ్రహ్మపుర, భువనేశ్వర్, సంబల్‌పూర్‌లలో వరల్డ్ స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం జరిగిందన్నారు. ఆయాచోట్ల ఐటీ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్ తదితర కోర్సులపై శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఏడాదిలో 60 వేల మంది యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ మూడు స్కిల్ కేంద్రాల ఏర్పాటుకయ్యే వ్యయంలో రూ.540 కోట్లు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణంగా తీసుకుంటామని, మిగతా నిధులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని మరో 5 ఐటీఐల సామర్థ్యం పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు.

రూ.10 వేల కోట్లతో...

గోపాలపూర్‌లోని ప్రత్యేక ఆర్థిక జోన్‌లో టాటా రినేబుల్ ఎనర్జీ సంస్థ రూ.10 వేల కోట్ల వ్యయంతో సౌరశక్తి యంత్రాల ఉత్పత్తి కేంద్రం నిర్మాణం చేయనుండగా. దీనికి క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. ఈ నిర్మాణం ద్వారా 5 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. సౌర విద్యుత్తు యంత్రాల తయారీ కేంద్రం మూలంగా రాష్ట్ర ఎంఎస్ఎంఈ రంగానికి మేలు కలుగుతుందన్నారు.

ప్రభుత్వ రాయితీలు..

పర్యాటక రంగం ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తున్నందున సందర్శనీయ స్థలాల్లో హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన ప్రాజెక్టులు నిర్మాణం చేసే వారికి ప్రభుత్వం రాయితీలిస్తుందని, దీనికి కేబినెట్ ఆమోదించినట్లు చెప్పారు.

ముందస్తు కేటాయింపులు..

రాష్ట్రంలో అమలవుతున్న జల్‌జీవన్ మిషన్ మంచినీటి సరఫరా ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తున్నాయని, ఒక్కోసారి కేంద్రం నుంచి సొమ్ము విడుదల జాప్యమవుతున్నందున పనులకు అంతరాయం కలుగుతోందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం ముందుగా నిధులు కేటాయించి కేంద్రం నుంచి సొమ్ము అందిన తర్వాత భర్తీ చేసుకోవడానికి వీలుగా తీర్మానం జరిగిందన్నారు. పార్వతీగిరి, ఆనందపూర్ నీటిపారుదల ప్రాజెక్టుల విస్తరణ, గంజాం జిల్లాలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు రుషికుల్యా ప్రాజెక్టు ద్వారా మంచినీటి సరఫరాకు నిర్ణయం జరిగిందన్నారు.

సొమ్ము వసూలు చేస్తాం..

ఆహార హామీ పథకం కింద ఉచిత రేషన్ పొందుతున్న వారి కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందితే వెంటనే అధికారులకు తెలియపర్చాలన్నారు. ఆశకుపోయి మృతుల పేరిట రేషన్ తీసుకుంటే, ఈ వైనం తెలిసిన వెంటనే తీసుకున్న రేషన్ విలువ కంటే ఒకటిన్నర రెట్లు సొమ్ము వసూలు చేయాలని నిర్ణయమైందన్నారు. పీడీఎస్ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయమని, అర్హులు కేవైసీ చేయించుకోవాలని అయిదేళ్లకోసారి ఇది తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర అపార్టుమెంట్ల చట్టంలో స్వల్ప సవరణలు జరిగాయని, ఇవి నిర్మాణాలు చేసే వారికి లాభిస్తాయని సీఎస్ చెప్పారు.

బంతి పూలు... రైతుకు లాభాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా సన్నొ రామచంద్రపూర్ పంచాయతీలోని మించినిపట్నా గ్రామంలో విరగ పూసిన బంతిపూల సోయగాలు కనువిందు చేస్తున్నాయి. 16వ నెంబరు జాతీయ రహదారికి సమీపంలోని రెండు భరణాల పొలంలో యువ రైతు కె.గణేష్‌రెడ్డి పూల సాగుతో లాభాలు ఆర్జిస్తున్నారు. గతంలో కాయగూరలు పండించేవాడినని, పూల సాగుతో లాభాలు బాగుండటంతో ఐదేళ్లుగా ఈ సాగును కొనసాగిస్తున్నానని రెడ్డి విలేకరులకు చెప్పారు. కోల్‌కతా (పశ్చిమ్‌బెంగాల్) నుంచి రెండు రంగుల బంతి మొక్కల్ని తెచ్చి నాటానని, సాగుకు తక్కువ నీరు అవసరమని, చీడ సమస్య ఉండటం లేదని, దీంతో పూల ఉత్పత్తి బాగుందని ఆయన పేర్కొన్నారు. రెడ్డి, ఆయన నలుగురు కుటుంబ సభ్యులు ప్రతిరోజు పూలను కోసి ఛత్రపురం, గంజాం, ఖుర్దా, బల్లుగావ్‌లకు ఎగుమతి చేస్తున్నారు. రానున్న రోజుల్లో పూల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రైతు గణేష్ రెడ్డి పేర్కొన్నారు. బజార్లలో బంతి పూలు కిలో రూ.120-140ల ధర పలుకుతోంది. రెడ్డి తన తోట వద్ద వీటిని కిలో రూ.100లకు విక్రయిస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు జాతీయ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తున్నవారు తోట వద్దకు వచ్చి తాజా పూలు కొనుగోలు చేస్తున్నారు.

పూలు కోస్తున్న కుటుంబ సభ్యులు

త్వరలో లింగరాజ్ ఆలయానికి కొత్త చట్టం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని సుప్రసిద్ధ శైవక్షేత్రం లింగరాజ్ సన్నిధికి భక్తులు, సందర్శకుల రాకపోకలు పెరిగాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం పూరీ శ్రీక్షేత్రం మాదిరిగా లింగరాజ్ పరిక్రమణ మార్గం విస్తరణ, అతిథుల వసతి గదులు, పాకశాల, గ్రంథాలయం తదితర సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టింది. ఇందుకు రూ.300 కోట్లు కేటాయించింది. సమగ్ర నివేదిక సిద్ధం కావడంతో పనులూ ప్రారంభమయ్యాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోని ఈ ఆలయంలో తరచూ సేవాయత్‌ల మధ్య కలహాలు జరుగుతున్నాయి. ముక్కంటి సేవలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో లింగరాజ్ చట్టంలో సవరణలు చేయడానికి, క్రమశిక్షణ, సేవలకు సంబంధించి అధ్యయనం చేసి నివేదిక సమర్పించడానికి ప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసన్న చౌధురి కమిషన్‌ను నియమించింది. అన్ని కోణాల్లో అధ్యయనం చేసిన కమిషన్ శుక్రవారం న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్‌కు నివేదిక సమర్పించింది. శనివారం హరిచందన్ భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ నివేదిక ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝికి సమర్పిస్తామని, తర్వాత జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చట్ట సవరణ చేసి భవిష్యత్తులో లింగరాజ్ క్షేత్రంలో అపశ్రుతులు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మంత్రికి నివేదిక సమర్పిస్తున్న జస్టిస్ చౌధురి, ఇతర సభ్యులు

83 తాబేళ్లు స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

స్వాధీనం చేసుకున్న తాబేళ్లు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని పపదహండి సమితి మైథల్‌పూర్ నుంచి కలహండికి అక్రమంగా తాబేళ్లు రవాణా చేస్తుండగా, శనివారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఫారెస్టర్ మధుసూదన్ పాత్ర్ తన బృందంతో మైథల్‌పూర్ వంతెనపై రవాణా చేస్తున్న వాహనాన్ని అడ్డగించి, 83 తాబేళ్లను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న తాబేళ్లను ఇంద్రావతి డ్యాంలో విడిచిపెట్టారు. నిందితులు డాబుగావ్ రాణా పరిధిలో చాటిగూడ గ్రామానికి చెందిన పవిత్ర సర్కార్, రామ్‌ప్రసాద్ సర్కార్‌లుగా గుర్తించారు. వారిని కోర్టులో హాజరుపరిచారు.

కుసుమ పరిమళం... మనసు పరవశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మీరు భువనేశ్వర్ వస్తున్నారా? ఒక్కసారి ఏకామ్ర పుష్పవనం తిలకించడానికి రండి.. చూసి పరవశించిపోతారు. పరిమళాలు వెదజల్లే వివిధ రకాల పుష్పాలన్నీ మీకు స్వాగతిస్తాయి. ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఏకామ్ర వనం సందర్శనకు యంత్రాంగం అనుమతించింది. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గణేశ్ రామ్‌సింగ్ ఖుంటియా అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి ప్రదర్శన ప్రారంభించారు. వారం రోజులు కొనసాగే ప్రదర్శన చూసేందుకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు.

అధికారులతో కలిసి పుష్పవనం ప్రారంభిస్తున్న మంత్రి ఖుంటియా

వ్యసనపరులకు విముక్తి

మత్తు నివారణ పునరావాస కేంద్రం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది 2,083 మంది మత్తు పదార్థ వ్యసనపరులకు చికిత్స అందించి విముక్తి కల్పించారు. సామాజిక భద్రత, దివ్యాంగుల సాధికారిత శాఖ అదనపు కార్యదర్శి సోనియా బెహరా ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న 11 పునరావాస కేంద్రాల్లో 2024-25 సంవత్సరంలో 3,431 మంది చికిత్స కోసం చేరగా వీరిలో 2,083 మంది చికిత్స పూర్తి చేసుకొని కోలుకున్నారు. సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో అదనంగా మరో 41 సమగ్ర పునరావాస కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ఒక్కో కేంద్రం 15 మందికి ఆవాసం కల్పిస్తోంది.

కోలాహలంగా 'మహానగర్ మహోత్సవాలు' ప్రారంభం

ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మహానగర సాంస్కృతిక పరిషత్ ఆధ్వర్యంలో '13వ మహానగర్ మహోత్సవాలు-2026' శుక్రవారం రాత్రి కోలాహలంగా ప్రారంభమయ్యాయి. స్థానిక టౌన్ హాలు రోడ్డులోని సెయింట్ స్టీఫెన్స్ చర్చి మైదానంలో ప్రారంభ వేడుకల్ని మహోత్సవాల కమిటీ అధ్యక్షుడు గోపాల్ పట్నాయక్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఉమాశంకర మిశ్ర, నారాయణ మహంకుడొ, అనిల్ కుమార్ పాత్ర్, సుదీప్‌కుమార్ సాహు, మిహిర్‌కుమార్ త్రిపాఠి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. తొలి రోజు పాత్రపురం ప్రాంతానికి చెందిన సాహితీవేత్తల స్వీయ కవితా పఠనం జరిగింది. అనంతరం వివిధ ప్రాంతాల కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. బ్రాహ్మణ పురోహిత సమితి ప్రతినిధుల వేద మంత్రోచ్చారణలతో మహోత్సవాల ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఈ నెల 18వ తేదీ వరకూ మహోత్సవాలు జరుగుతాయి.

రూ.10 నోట్లతో ద్విచక్రవాహనం కొనుగోలు

జయపురం, న్యూస్‌టుడే: తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా రూ.10 నోట్లతో రూ.1.53 లక్షలు విలువచేసే ద్విచక్రవాహనం తండ్రి కొనిచ్చిన ఘటన కొరాపుట్ జిల్లాలో చోటుచేసుకుంది. జోలాపుట్‌కు చెందిన భాస్కర్ పండా తన కుమారుడు అరుణ్ పుట్టిన రోజున వాహనం కొనుగోలు చేసేందుకు ఏళ్ల తరబడి రూ.10 నోట్లు పొదుపు చేసి కొన్నానని తెలిపారు. అయిదు రూపాయల నోట్లు దాచి 2017లో కుమార్తెకు వాహనం కొని ఇచ్చానని చెప్పారు.

రూ.10 నోట్లతో అరుణ్, అతని తల్లిదండ్రులు

భక్తిశ్రద్ధలతో పాశుర పఠనం

బ్రహ్మపురలోని పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానాల్లో ప్రతిరోజు ఉదయం ధనుర్మాస సేవలు భక్తిశ్రద్ధలతో జరుపుతున్నారు. శనివారం ఆయా దేవస్థానాల ఆవరణల్లోని గోదాదేవి మందిరాల్లో పాశుర పఠనం నిర్వహించారు. పలువురు భక్తులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

ఈ-బస్సులు ప్రారంభించిన సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శనివారం సాయంత్రం సంబల్‌పూర్ వచ్చారు. నగరంలో ఈ-బస్సు సేవలు ప్రారంభించారు. సంబల్‌పూర్‌లోని ఒయిరాపల్లి బస్సు కూడలి వద్ద 25 బస్సులను జెండా ఊపి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల్లో ఈ నగరానికి మరో 25 బస్సులు ప్రవేశపెడతామని చెప్పారు. పశ్చిమ ఒడిశాలోని ప్రధాన వాణిజ్య కేంద్రం సంబల్‌పూర్ అని, ఈ నగరానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చోదకులకు ముచ్చెమటలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో పాత-కొత్త రాయగడల మధ్య రాకపోకలు సాగించాలంటే వాహన చోదకులకు చెమటలు పడుతున్నాయి. పైవంతెనపై రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేయడంతో ఈ పరిస్థితి ఎదురైంది. ద్విచక్ర వాహనాలకు ప్రత్యామ్నాయంగా రోడ్డు అండర్ బ్రిడ్జి మాత్రమే అందుబాటులో ఉండటంతో ఇరుకైన ఈ రహదారిలో వాహనాలు కిక్కిరిసిపోతున్నాయి. దీంతో కొత్త పట్టణం నుంచి పాత పట్టణానికి వెళ్లాలన్నా, అటు నుంచి ఇటు రావాలన్నా చోదకులకు తలకు మించిన భారంగా మారుతోంది.

ద్విచక్ర వాహనాలతో కిక్కిరిసిన ఆర్‌యూబీ

విద్యార్థుల డ్రాపౌట్లపై సర్కారు సీరియస్

- విద్యార్థుల ఇళ్లకు వెళ్లి సమీక్షించాలంటూ దిశానిర్దేశం

కారుబాయి ప్రాథమిక పాఠశాలలో అరకొరగా విద్యార్థులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల డ్రాపౌట్ల కేసులను సర్కారు తీవ్రంగా పరిగణిస్తోంది. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరిస్థితి సమీక్షించాలంటూ స్కూలు అథారిటీలకు దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈఓ), సమితి విద్యాశాఖ అధికారులకు ప్రాథమిక విద్య డైరెక్టరేట్ సూచించింది. బాల హక్కుల సంరక్షణలో భాగంగా చిన్నారులు బడి బాట పట్టేలా ప్రోత్సహించాలని పేర్కొంది. విద్యార్థులు ఎవరైనా ఒక వారం రోజులు లేదా అంతకంటే ఎక్కువ గైర్హాజరైతే సంబంధిత విద్యార్థి ఇంటికి వెళ్లి అందుకు గల కారణాలను తెలుసుకోవాలని వెల్లడించింది. అంతేకాకుండా ఆ విద్యార్థి తిరిగి బడి బాట పట్టేలా స్కూలు అథారిటీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులతో నేరుగా మాట్లాడితే డ్రాపౌట్ల శాతాన్ని బాగా తగ్గించవచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో డ్రాపౌట్ల వివరాలను ఇటీవల కాగ్ నివేదిక బయటపెట్టిన నేపథ్యంలో సర్కారు ఈ మేరకు చర్యలు తీసుకుంది.

ఐదేళ్లలో 5 లక్షల మందికి పైగా...

కాగ్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 2018 నుంచి 2023 మధ్య ఐదేళ్లలో 5 లక్షల మందికి పైగా విద్యార్థుల డ్రాపౌట్ కేసులు ఉండవచ్చని అంచనా వేసింది. ఒకటో తరగతి నుంచి ప్లస్‌టూ మొదటి సంవత్సరం కోసం ప్రవేశాలు పొందిన విద్యార్థుల్లో 1.50 లక్షల నుంచి 5.47 లక్షల మంది తరువాత తరగతి చదవకుండానే స్కూళ్లు మానేయడం గమనార్హం. ఈ సమయంలో వివిధ తరగతులకు సంబంధించి డ్రాపౌట్ రేటు 3.12 నుంచి 7.27 శాతం మధ్య నమోదైంది. ఇదే ఐదేళ్లలో 6 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న 61,487 మంది విద్యార్థులు తిరిగి విద్యా వ్యవస్థలోకి రాలేదని నివేదిక స్పష్టం చేసింది. ఒక్క 2022-23లోనే సెకండరీ స్థాయిలో డ్రాపౌట్ రేటు 17.7 శాతంగా నమోదు కావడం గమనార్హం. 2018-19తో పోలిస్తే ఇది 86 శాతం పెరిగినట్లు నివేదిక బహిర్గతం చేసింది. పేదరికం, బాల్య వివాహాలు వంటి కారణాలవల్ల అధిక శాతం డ్రాపౌట్లు నమోదవుతున్నట్లు తెలుస్తోంది.

మంత్రి నివాసం ఘెరావ్‌కు యత్నం

కాంగ్రెస్ యువ నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాల పేరిట వాహన చోదకుల నుంచి ఉద్దేశపూర్వకంగా జరిమానాల రూపంలో సొమ్ము రాబట్టుకునేందుకు మోహన్ చరణ్ మాఝి సర్కారు కుట్ర చేస్తోందని యువజన కాంగ్రెస్ ఆరోపించింది. దీనికి నిరసనగా పార్టీ యువ, ఛాత్ర నేతలు, కార్యకర్తలు శనివారం భువనేశ్వర్‌లోని రవాణా, వాణిజ్య శాఖల మంత్రి బిభూతి భూషణ్‌జెనా నివాస భవన్‌ను ఘెరావ్ యత్నం చేశారు. కాంగ్రెస్ భవన్ నుంచి సైకిల్ ర్యాలీగా మంత్రి నివాసానికి రాగా, కొద్ది దూరంలోనే పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు దాటే ప్రయత్నం చేయడంతో పోలీసులతో తోపులాట జరిగింది. తర్వాత అందర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నేత యాసర్ నవాజ్ విలేకరులతో మాట్లాడుతూ అడ్డగోలు వసూళ్లు ఆపకుంటే ముఖ్యమంత్రి నివాసాన్ని ఘెరావ్ చేస్తామన్నారు.

ఇది మంచి ప్రయత్నం..

మరోవైపు మంత్రి జెనా భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వాయు కాలుష్యం పెరిగిందని, నియంత్రించకపోతే హస్తిన తరహా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పీయూసీసీ ధ్రువపత్రాలు తప్పనిసరి చేశామని, దీనికోసం మార్చి నెలాఖరు వరకు వ్యవధి ఇచ్చామన్నారు. టోల్‌గేట్ల వద్ద జరిమానాలు నిలిపివేశామని, ప్రసార సాధనల దృష్టిలో పడటానికి విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు.

(c) eenadu

ఆర్థిక వికాసానికి గనులు కీలకం: సింగ్‌దేవ్

విజయాలు సాధించిన మహిళలను సత్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్ తదితర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రాల ఆర్థిక వికాసానికి గనులు కీలకమని, సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నాయని ఉపముఖ్యమంత్రి కనక వర్ధన్ సింగ్‌దేవ్ చెప్పారు. భువనేశ్వర్‌లోని బర్మొండా మైదానంలో మైన్స్ ఎక్స్‌పో-2026 మూడు రోజుల సదస్సు, ప్రదర్శన శుక్రవారం రాత్రి సింగ్‌దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులు రాష్ట్రాల సంపద అని, ఒడిశాలోని సంపద సద్వినియోగం చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. నాల్కో మాజీ సీఎండీ డాక్టర్ తపస్‌కుమార్ చాంద్ మాట్లాడుతూ గనుల వల్ల సమీప భవిష్యత్తులో ఏడాదికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని వివరించారు. భువనేశ్వర్‌లో ఏర్పాటైన ప్రదర్శనలో ఖనిజ సంపద నమూనాలు ప్రముఖ కంపెనీల దృష్టిని ఆకర్షిస్తాయని, రాష్ట్రానికి ప్రయోజనకరం అవుతుందని వివరించారు. సదస్సులో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి సాధించిన 22 మంది మహిళలను ఉప ముఖ్యమంత్రి సన్మానించారు.

నేడు 'మర్ధరాజ్ మహోత్సవాలు' ప్రారంభం


వేడుకల వివరాల పత్రాన్ని ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కళ్లికోట రాజవంశీయుడు రాజా బహదూర్ రామచంద్ర మర్ధరాజ్ దేవ్ 126వ జయంత్యుత్సవం సందర్భంగా మూడు రోజుల 'మర్ధరాజ్ మహోత్సవాలు-2026' ఆదివారం ప్రారంభమవుతాయి. కళ్లికోట కాలేజియేట్ ట్రస్ట్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఇవి ఏర్పాటవుతున్నాయని ఉపాధ్యక్షుడు ప్రకాష్ చంద్ర మిశ్ర చెప్పారు. శనివారం సాయంత్రం స్థానిక టాటా బెంజి కూడలిలోని కె.సి.పబ్లిక్ పాఠశాల ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళ్లికోటలోని మర్ధరాజ్ బంగళాలో ఆదివారం ప్రారంభ వేడుకలు జరుగుతాయని మిశ్ర తెలిపారు. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. అదే రోజు బ్రహ్మపురలోని కె.సి.పబ్లిక్ పాఠశాల ఆవరణలో మర్ధరాజ్ దేవ్ స్మారక సభ, ప్రతిభావంతులకు సన్మానాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కళ్లికోటలోని మర్ధరాజ్ బంగళాలో మహోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

ఏఓయూఈఎఫ్ డిమాండ్లు నెరవేర్చాలి

★ భంజవిహార్‌లో రాష్ట్ర స్థాయి సమ్మేళనం

సంచిక ఆవిష్కరిస్తున్న వీసీ గీతాంజలి, ఇతర ప్రతినిధులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: ఒడిశా విశ్వవిద్యాలయాల బోధనేతర సిబ్బందికి ప్రభుత్వం న్యాయం చేయాలని తమ డిమాండ్లు నెరవేర్చాలని ఏఓయూఈఎఫ్ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం బ్రహ్మపుర విశ్వవిద్యాలయం వేదికగా వర్సిటీల సిబ్బంది స్వర్ణోత్సవం జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న ఆలిండియా వర్సిటీల ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు భవానీశంకర్ హోత్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది హక్కులు కాలరాస్తోందన్నారు. ఖాళీల భర్తీ, ఉద్యోగోన్నతులు పూర్తిగా నిలిపేసిందని, క్యాడర్ ప్రకారం జీతాలు చెల్లించడం లేదన్నారు. దీనిపై ఉద్యోగ సంఘాలు తరచూ ఆందోళనలు చేస్తున్నా పాలకులు వినిపించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో 2026లో ఏఓయూఈఎఫ్ ఉద్యమిస్తుందని, ఈ దిశగా సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భంజవిహార్ రిజిస్ట్రార్ సచ్చిదానంద నాయక్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రంజన్‌కుమార్ సామంత్రాయ్, కార్యదర్శి అజయ్‌కుమార్ రథ్, సమన్వయకర్త డాక్టర్ మహిర్‌కుమార్ త్రిపాఠిలు వివిధ అంశాలపై మాట్లాడారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ట్రోఫీతో విద్యార్థులు, చిత్రంలో ఎమ్మెల్యే రూపేష్, సబ్ కలెక్టర్ అనూప్ పండా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుమ్మ సమితి పద్మాపురం గ్రామ ప్రాంతంలో బినోదిని సైన్స్ ఉన్నత మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి హాజరై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్ అనూప్ పండా సమితి అధ్యక్షురాలు సునేమి మండల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచి ఎండగా సైబర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోజ్‌కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. ★ పట్టణంలోని జిల్లా ప్రధానాసుపత్రిలో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆక్సిజన్ ప్లాంటును సందర్శించి వివరాలను సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు.

ముగిసిన వారణాసి, మహేంద్రతనయ ఉత్సవాలు

బాల కళాకారులకు జ్ఞాపిక, ధ్రువపత్రం అందజేస్తున్న ఎస్పీ జతిన్‌కుమార్ పండా తదితరులు

కాశీనగర్, న్యూస్‌టుడే: వారణాసి, మహేంద్రతనయ ఉత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ జతిన్‌కుమార్ పండా కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. సబ్‌కలెక్టర్ అనూప్ కుమార్ పండా, తహసీల్దార్ సుధీర్ నందొ, పుర అధ్యక్షురాలు నిర్మల శెరి తదితరులు పాల్గొన్నారు. ● గుసానిలో.. గుసాని సమితి అధ్యక్షుడు నాగుపల్లి వీర్రాజు అధ్యక్షతన జరిగిన సమితి స్థాయి మహేంద్రతనయ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సమితి అభివృద్ధి అధికారి గౌర చంద్ర పట్నాయక్, కళాకారులు పాల్గొన్నారు.

రంగవల్లుల పోటీలు.. గొబ్బెమ్మల ఏర్పాటు

రంగవల్లులు తీర్చిదిద్దిన మహిళలు

స్థానిక ఆంధ్ర మహిళా సమాజం ఆధ్వర్యంలో 'సంక్రాంతి' పురస్కరించుకుని శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించింది. స్థానిక కాపు వీధిలోని సమాజం ఆవరణలో సాయంత్రం మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహించింది. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలకు సమాజం అధ్యక్షురాలు మోణింగి కామేశ్వరి, ప్రతినిధులు ఈ.విమల, ఈ.శ్రీదేవి, వై.అక్షయలు బహుమతులు అందజేశారు. రాత్రి ఇదే ఆవరణలో మహిళలు శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించి. గొబ్బెమ్మల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

కృష్ణుని విగ్రహం వద్ద గొబ్బెమ్మ పాటలు పాడుతూ.. ఆడుతున్న ప్రతినిధులు

– న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

విమానాశ్రయం ఆవరణలో కాలిన ఎండు గడ్డి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని విమానాశ్రయం ఆవరణలో శనివారం ఎండు గడ్డి తగలబడింది. వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక జవానులు మంటలను నియంత్రణలోకి తెచ్చారు. విమానాశ్రయం సంచాలకుడు ప్రసన్న ప్రధాన్ విలేకరులతో మాట్లాడుతూ రన్‌వేకు దూరంగా మట్టిలో పెరిగిన ఎండు గడ్డి తగలబడిందని, ఎలాంటి నష్టం వాటిల్లలేదని చెప్పారు.

ఫిబ్రవరి 2 నుంచి మాధ్యమిక పరీక్షలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మాధ్యమిక పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయి. పరీక్షా కేంద్రానికి చరవాణులు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిలేవని అధికారులు తెలిపారు.

బస్సుకు మంటలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ స్టూడియో కూడలి వద్ద శనివారం ఉదయం ఆమె బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. వెంటనే ప్రయాణికులు, బస్సు డ్రైవరు, హెల్పర్స్ దిగిపోయారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగుంటుందని అనుమానిస్తున్నారు.

జాతీయ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టైటిల్ విజేత తన్వి

టైటిల్ బహుమతి, పతకంతో తన్వి పత్రి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ నెల 3 నుంచి 10 వరకు జరిగిన అండర్-19 బాలబాలికల జూనియర్ యోనెక్స్ - సన్‌రైజ్ జాతీయ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి తన్వి పత్రి టైటిల్ గెలుచుకుంది.

సీఎంకు పౌరసత్కారం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝికి గజమాలతో శనివారం సాయంత్రం సంబల్‌పూర్‌లో పౌర సన్మానం జరిగింది. క్రీడా మైదానంలో ఏర్పాటైన కార్యక్రమంలో సీఎం సంబల్‌పూర్ జిల్లాకు రూ.948 కోట్ల వ్యయంతో చేపట్టే 25 ప్రాజెక్టుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి సురేష్ పూజారి, సంబల్‌పూర్ ఎమ్మెల్యే జయనారాయణ మిశ్ర, ప్రశ్న మండల అర్బీట్ రామచంద్ర యాద్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజ్ పాలమా అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కదం, లిలీ, సోనియాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాజ్ పాలమా అభివృద్ధికి కృషి చేస్తానని పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కదం అన్నారు. సిమిలిగుడ సమితి రాజ్ పాలమా పంచాయతీలో శనివారం ఆయన పర్యటించి అభివృద్ధి పనులను సమీక్షించారు. సమితి అధ్యక్షురాలు లిలీ అంత బిరియా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా మఝి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య శీతల మహోత్సవం

డాక్టర్ పృష్టికి జ్ఞాపిక అందిస్తున్న నందిత

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో బారి జోల శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్‌లో శనివారం సాయంత్రం స్నోఫ్లేక్స్ కార్నివాల్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు బీఎన్ పృష్టి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ నందిత జెనల్ అతిథులను సత్కరించారు.

విద్యార్థులకు వార్షిక డైరీల పంపిణీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల 6, 7, 8 తరగతుల విద్యార్థులకు విద్యాశాఖ వార్షిక డైరీలు పంపిణీ చేసింది. శుక్రవారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కొత్త డైరీలు ఉపాధ్యాయులు అందజేశారు.

పెన్‌కాక్ సిలాట్‌లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

రజతంతో సోహిల్ గురుంగ్ కాంస్య పతకంతో పియు దాస్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: దియోలో కొనసాగుతున్న రెండో ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2026 'పెన్‌కాక్ సిలాట్'లో రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఇందులో శుక్రవారం నిర్వహించిన 60-65 కిలోల మహిళా కేటగిరీలో టాండింగ్ అంశంలో పోటీ పడిన పియు దాస్ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకుంది. పురుషుల విభాగంలోని వివిధ శరీర బరువు కేటగిరీలో టాండింగ్ అంశంలో సోహిల్ గురుంగ్ ద్వితీయ స్థానంతో రజత పతకం, రుద్ర ప్రతాప్ షడంగి తృతీయ స్థానం పొంది కాంస్య పతకం గెలుచుకున్నారు.

శిశిర సరస ఉత్సవాలు ప్రారంభం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఐడ్కో ప్రదర్శన మైదానంలో శనివారం సాయంత్రం 'శిశిర సరస-2026' పదో రోజు వేడుకలు ప్రారంభమయ్యాయి. 6.30 గంటలకు ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ దీపం వెలిగించి ప్రదర్శన, సదస్సును శుభారంభం చేశారు. 20 రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక (ఎన్‌హెచ్‌జీ) సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయి. ప్రారంభ వేడుకలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి రబినారాయణ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి, న్యాయవాదులు, విద్యార్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నవరంగపూర్ జిల్లాలో యువజన దినోత్సవాలను జరుపుకొంటున్నారు. చందహండి జేఎమ్‌ఎఫ్‌సీ జరీనాఖాన్ నేతృత్వంలో న్యాయవాదులు, పనాబెడ విద్యార్థులు శనివారం ర్యాలీలో పాల్గొన్నారు. మత్తు పదార్థాలు వినియోగాన్ని వ్యతిరేకిస్తూ వాటిని విడిచిపెట్టాలని నినాదాలు చేశారు.

ప్రతి నెలా 16న పాలనాధికారులతో సీఎస్ సమావేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతికి సంబంధించి ఇకపై ప్రతి నెలా 16వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్ అన్ని జిల్లాల పాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తారు. శుక్రవారం రాత్రి సీఎస్ భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. సమృద్ధ ఒడిశా ధ్యేయంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రారంభించిందని, పరిశ్రమలూ ఏర్పాటవుతున్నందున ఆయా జిల్లాల్లో ఎలా అమలు జరుగుతున్నదీ ప్రతినెలా అధ్యయనం చేస్తానన్నారు.

ఆలోచన మార్చుకోకుంటే ఆందోళన తప్పదు

రాయగడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలిగించే ఆలోచన మానుకోకుంటే ఆందోళన తప్పదని డీసీసీ అధ్యక్షుడు, రాయగడ ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక అన్నారు. శనివారం కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం, పీసీసీ కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, తదితరులు పాల్గొన్నారు.

వేదికపై దుర్గాప్రసాద్, అప్పలస్వామి తదితరులు

రాగుల మండీ ప్రారంభం

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పాలనాధికారి

జయపురం, కొరాపుట్ : రాష్ట్ర వ్యవసాయ, రైతుల అభివృద్ధి శాఖల తరపున శనివారం కొరాపుట్ జిల్లా బొయిపరిగూడ సమితి హట్పదలో జిల్లా స్థాయి రాగుల మండీ ప్రారంభమైంది. పాలనాధికారి మనోజ్ సత్యవాన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ప్రశాంత్ కుమార్ గుప్తా హాజరయ్యారు. జిల్లాలో 2,985 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఆదివాసీ సంస్కృతి గొప్పది

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఆదివాసీ కళా సంస్కృతి చాలా గొప్పదని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత అన్నారు. నియోజకవర్గం పరిధిలో దశమంత్‌పూర్ సమితి పతిపొద్ర గ్రామంలో జోహన్ గురు దర్శకత్వం వహించిన ఆదివాసీ నాటికను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే పవిత్ర ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రూపాక్ తురుక్, ఎంపీ ప్రతినిధి పంకజ్‌కుమార్ బాగ్ తదితరులు పాల్గొన్నారు.

నాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పవిత్ర

వేడుకగా నృత్య పోటీలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని గజపతి క్రీడా మైదానంలో ఈ నెల 18 నుంచి 22 వరకు ఐదు రోజులపాటు జరగనున్న గజపతి ఉత్సవాల్లో భాగంగా పురపాలక ఆధ్వర్యంలో శనివారం నృత్య పోటీలు నిర్వహించారు. పట్టణంలోని టౌన్‌హాల్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులు నృత్యాలు చేశారు. పుర అధ్యక్షురాలు నిర్మలశెరి, పురపాలక కార్యనిర్వహణాధికారి లక్ష్మణ్ ముర్మ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ధనుస్సుకు ఘనస్వాగతం

రాయగడ, పర్లాఖెముండి, కొరాపుట్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఊరేగిస్తున్న శ్రీరాముని స్వర్ణ ధనుస్సుకు రాయగడలో ఘనస్వాగతం లభించింది. శుక్రవారం రాత్రి కొరాపుట్ జిల్లా నుంచి పట్టణంలోకి రావడంతో భక్తులు దర్శించుకొని హారతులు ఇచ్చారు. జె.కె.పూర్ వరకు శోభాయాత్ర సాగింది. ● స్వర్ణ ధనుస్సు ఊరేగింపులో భాగంగా శుక్రవారం రాత్రి పర్లాఖెముండి పట్టణానికి చేరుకుంది.

ఊరేగింపులో స్వర్ణ ధనుస్సు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ఆటోలో వృద్ధుడు పక్కన నిల్చున్న ఎమ్మెల్యే

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడు ఎమ్మెల్యే రూప బొత్ర శనివారం తర్గియా గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఓ వృద్ధ దివ్యాంగుడు అనారోగ్యంతో బాధపడుతుండడం చూసి చలించారు. వెంటనే ఆటో ఎక్కించి సీడీఎంఓతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే తీరును స్థానికులు ప్రశంసించారు.

అదనపు తరగతి గదుల ధ్వంసంపై అసంతృప్తి

జయపురం, న్యూస్‌టుడే: రెండేళ్ల క్రితం నిర్మించిన అదనపు తరగతి గదులను ధ్వంసం చేసినందుకు జయపురం సమితి రండాపల్లి పంచాయతీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గదులు ధ్వంసంపై వివరణ ఇవ్వాలని, నూతన గదులను వెంటనే నిర్మించాలని స్థానికులు పాలనాధికారి, బీడీఓలకు వినతి పత్రాలను అందజేశారు.

గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో బ్రహ్మపుర సబ్ డివిజనల్ స్థాయిలో శనివారం పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరిగాయి. బ్రహ్మపుర సబ్‌కలెక్టరు కార్యాలయం ఆవరణలో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ మూడు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు 170 మందికిపై విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ సమితి కుందిలి సమీపంలో ఉన్న గురుకుల ఆశ్రమం వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. పొట్టంగి పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. దేవ్‌పొట్టంగి గ్రామపంచాయతీ సలప్‌గుడకు చెందిన గంగాధర్ పామియా (22) దుదారీ కళాశాలలో చదువుతూ సిమిలిగుడలో ఒక అద్దె ఇంటిలో ఉంటున్నాడు. శనివారం ఉదయం కుందిలిలో ఉండే బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి సిమిలిగుడకు వెళ్తుండగా గురుకుల ఆశ్రమం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. సంఘటన స్థలంలోనే గంగాధర్ మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఢీకొన్న వాహనం కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగాధర్ కుటుంబ సభ్యులను పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం కలిసి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

పత్తి గోదాంలో అగ్నిప్రమాదం

రాయగడ గ్రామీణం, మునిగుడ: మునిగుడ సంపత్ ఘాట్ వంతెన సమీపంలో పత్తి గోదాంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. రూ.3 లక్షల విలువైన పత్తి కాలిపోయింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం గోదాం లోపల పొగ వచ్చింది. దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపుచేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చోరీ సొత్తు స్వాధీనం: ముగ్గురి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలో లుచ్చాపడ కోణార్క్ నగర్ రెండో లైనులోని తాళం వేసి ఉన్న సిమాంచల పాత్ర్ అనే వ్యక్తి ఇంట్లో డిసెంబరు 27వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. ఈ ఘటనలో బ్రహ్మపురలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువకుల్ని పోలీసులు అరెస్టు చేసి శనివారం వారిని న్యాయస్థానానికి తరలించారు. నిందితుల నుంచి చోరీ సొత్తు రూ.8,50,500 నగదు, 182.16 గ్రాముల బంగారం ఆభరణాలు, 296 గ్రాముల వెండి సామగ్రి, ఓ ద్విచక్ర వాహనం తదితరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విషయాన్ని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

రాయగడ: ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 1:30 నుంచి రాత్రి 8:30 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:00 గంటలకు సంధ్యాహారతి.

ఒంటరి మహిళకు చేయూత

జయపురం: పట్టణంలో సునారీ సాహికి చెందిన తల్లి సైబాని(90) రబీంద్రనాత్ మృతి చెందిన విషయం తెలిసిందే. తల్లి, సోదరుడు మృతి చెందడంతో ఒంటరైన సైబాని కుమార్తె శకుంతలను పురాధ్యక్షుడు నరేంద్ర మొహంతి, పురపాలిక అధికారులు కలిసి హరిశ్చంద్ర యోజన కింద రూ.8 వేలు అందజేశారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

బ్రహ్మపుర నగరం: సర్దార్ వల్లబ్‌భాయ్ బహుముఖి సంఘం అధ్యక్షుడు, భాజపా నాయకుడు రామ్‌కుమార్ పాత్ర్ నాయకత్వంలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజాపనుల శాఖ అతిథి భవనం ఆవరణలో 27 మంది దాతలు రక్తదానం చేశారు. భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాబత్, పలువురు భాజపా నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ కోచ్ గాయత్రికి సత్కారం

గాయత్రికి మొక్కను అందజేస్తున్న సచిన్ యాదవ్

బ్రహ్మపుర క్రీడలు: భారత సీనియర్ మహిళా ఫుట్‌బాల్ జట్టుకు సహకోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఒడిశాకు చెందిన గాయత్రి మల్లిక్ (భారత సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారిణి)ను రాష్ట్ర క్రీడా శాఖ సత్కరించింది. భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆ శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ మొక్కను అందజేసి సత్కరించారు.

విద్యతోనే అభివృద్ధి

వేదికపై రాజేష్, నమిత, సరస్వతి తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: విజన్ 2036 కలలు సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీ అధ్యక్షురాలు సరస్వతి మాఝి అన్నారు. శనివారం జీసీడీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్ఐఓఎస్ అవగాహన మాస్ ప్రవేశాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చదువు మధ్యలో ఆపేసి పనులు చేసుకుంటున్న చిన్నారులకు ప్రతి శని, ఆదివారాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి పదో తరగతి పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

విలువిద్య పోటీల్లో సునీతాకు పతకం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాంచీలో జరుగుతున్న 69వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ పాఠశాలల బాలబాలికల విలువిద్య పోటీల్లో రాష్ట్ర బాలలు సత్తా చాటి పతకాలు గెలుచుకున్నారు. ఇందులో శుక్రవారం నిర్వహించిన రికర్వ్ ఒలింపిక్ రౌండ్‌లో కేంఝర్ జిల్లాకు చెందిన ఒడిశా-టాటా విలువిద్య ఉన్నత శిక్షణ కేంద్రం క్రీడాకారిణి సునీతా నాయక్ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకుంది. → సునీత నాయక్

వెయిట్ లిఫ్టింగ్‌లో బనితాకు మూడు కాంస్యాలు

కాంస్య పతకాలతో బనితా నాయక్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఉత్తర ప్రదేశ్‌లోని మోదీనగర్‌లో జరుగుతున్న అస్మిత ఖేలో ఇండియా మహిళా జాతీయ వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర లిఫ్టర్లు పోటీపడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర లిఫ్టరు బనితా నాయక్ మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. 48కిలోల శరీర బరువు కేటగిరీలో ఆమె స్నాచ్‌లో 60 కిలోలు, క్లీన్‌జర్క్‌లో 78 కిలోలు మొత్తం 138 కిలోలు బరువు లెత్తి పతకాలు కైవసం చేసుకున్నట్లు రాష్ట్ర సీనియర్ కోచ్ కె.రవికుమార్ శనివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

EENADU Classifieds

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా ,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

PLOT FOR SALE

గరివిడి దగ్గర VMRDA Plots & తగరపువలస భీమిలి వెళ్లే రోడ్డు VMRDA Villas, Plots (EMI)లో అమ్మకము కలవు. ✆ 9701519395.

JOBS

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. బో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/5న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

పాలకొండలో చిన్నారుల నృత్యాలు

భోగిమంటలో పిడకల దండ వేస్తున్న మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే జయకృష్ణ

రంగవల్లికలు.. గొబ్బెమ్మలు.. భోగి మంటలు.. హరిదాసుల కీర్తనలు.. సంప్రదాయ వేషధారణలతో పల్లెల్లో పండగ శోభ కనిపించింది.. ముందస్తు సంక్రాంతి సందడి నెలకొంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం

దేశభక్తి మా అభిమతం అంటూ..

వీరఘట్టం తలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో..

మన్యానికి సంక్రాంతి శోభ

సాలూరులోని వేదసమాజం ఉన్నత పాఠశాలలో భోగి మంటలు

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టరు ప్రభాకరరెడ్డి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే జయకృష్ణ, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భోగి మంట వెలిగించి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోమాతకు పూజ చేశారు. పండగకు సరైన వేదికగా నిలిచిందని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు.

కురుపాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినుల నృత్యప్రదర్శన

సాలూరులో హరిదాసు సందడి

అలరించిన నృత్యాలు

కళా వేదికలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు జానపదం, థింసా, కోలాటం ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ, డీఆర్వో హేమలత, డీఐఈవో నాగేశ్వరరావు, డీఈవో బ్రహ్మాజీ, డీజీపీవో కొండలరావు, గి.సం. సాధికారిత అధికారి విజయ శాంతి, పీడీ కనకదుర్గ పాల్గొన్నారు.

సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో..

డీపట్టా భూముల్లో యమకంకరులు

- న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మందస, పలాస మండలాల సరిహద్దు ప్రాంతం గుడ్డిపద్ర సమీపంలోని డీపట్టా భూముల్లో గత కొన్ని రోజులుగా కంకర తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమార్కులు రాత్రివేళ యంత్రాలతో కొల్లగొట్టి టిప్పర్లతో తరలిస్తున్నారు. మందస, హరిపురం, అంబుగాం, పలాస, సోంపేట మండలాల్లోని పలు ప్రాంతాల్లో ప్రైవేటు అభివృద్ధి పనులకు మట్టిని వాడుకుంటున్నారు. పది రోజులుగా ఈ తంతు సాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

రాత్రివేళ తవ్వకాలు చేస్తున్న అక్రమార్కులు

ప్రైవేటు పనులకు మట్టి తరలింపు

★ భారీ వాహనాలతో గ్రామీణ రహదారుల వెంబడి కంకర తరలించడాన్ని చుట్టుపక్కల గ్రామాల యువత అడ్డుకోవడంతో వారికి తాయిలాలు ఇచ్చి యథావిధిగా ప్రక్రియ కొనసాగిస్తున్నారు.

గుడ్డిపద్ర సమీపంలోని డీపట్టా భూముల్లో కొల్లగొట్టిన కంకర

★ మందస మండలం గుడ్డిపద్ర, పలాస మండలం రంగోయి మధ్య ఐదు ఎకరాల కంకర మెట్టలో ఈ అక్రమ పర్వం సాగుతోంది. గతంలో వైకాపా పాలనలో పది అడుగులకు మించి తవ్వకాలు చేపట్టారు. ప్రస్తుతం అదే భూముల్లో ఐదడుగుల లోతు తవ్వకాలు చేపడుతున్నారు. రైతులను ఎరగా చూపి అక్రమాలకు దిగుతున్నారని పలువురు మండిపడుతున్నారు.

నిబంధనల బేఖాతరు..

వాల్టా చట్టం ప్రకారం మట్టి, కంకర తవ్వకాలు రెండు అడుగులకు మించి లోతు తవ్వకూడదు. ఇక్కడ మాత్రం 15 అడుగుల ఎత్తు కంకర మెట్టను సమాంతరంగా తవ్వేస్తున్నారు. ఈ తతంగంపై మండలస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు ఈ అక్రమాన్ని అడ్డుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

డీపట్టా భూముల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టరాదు. రెండు అడుగుల లోతుకు మించి తవ్వితే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- జి.వెంకటేశ్, పలాస ఆర్డీవో

సంక్రాంతి సంబరాలు

రాయగడ, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలు ముందుగానే ప్రారంభమయ్యాయి. స్థానిక రైతుకాలనీ జెమ్స్ విద్యా సంస్థలో శనివారం ఉత్సవాలను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.రాము ప్రారంభించారు. సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు.

వేషధారణ పోటీల్లో చిన్నారులు

వెంకన్నకు ప్రత్యేక పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవిటి వీధిలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసంలో 26వ రోజు సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజముద్రతో భూసమస్యలకు చెక్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా రైతులకు ఉన్న భూసమస్యకు ప్రభుత్వం రాజముద్రతో అందిస్తున్న పాసుపుస్తకాల ద్వారా అడ్డుకట్ట పడనుందని కలెక్టరు ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్ఎన్‌పురంలో రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేశారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డితో కలిసి రైతులకు భూహక్కు పత్రాలు అందించారు. పాసుపుస్తకాల్లో క్యూఆర్ కోడ్ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు సురేష్, ఆర్ఐ నాగరాజు, పురుషోత్తం, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

గంజాయితో ఒకరి అరెస్టు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 2 కిలోల గంజాయిని తరలిస్తున్న ఒడిశా వాసి గణేష్ పరిడాను అరెస్టు చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. ఒడిశా కుర్ధా జిల్లా బానాపూర్‌కు చెందిన గణేష్‌కు హైదరాబాద్‌లో ఉంటున్న గంజాయి వ్యాపారి భాస్కర్ రంతరాయ్‌తో పరిచయం ఏర్పడింది. అతనికి కావాల్సిన గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్‌కు పలుమార్లు రవాణా చేశాడు. అదే క్రమంలో శనివారం కూడా 2 కిలోల గంజాయితో ఇచ్ఛాపురం చేరుకుని, రైలు ఎక్కేందుకు స్టేషన్‌కు వెళ్తుండగా పట్టణ ఎస్సై ఎం.ముకుందరావుకు పట్టుబడ్డాడు. గణేష్ నుంచి సరకుతోపాటు రెండు చరవాణులు స్వాధీన పరచుకుని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బిహార్‌కు తరలిస్తూ...

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి ఇచ్ఛాపురం మీదుగా బిహార్‌కు గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం. చిన్నంనాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌లోని షూహార్ జిల్లా తరియాని ప్రాంతానికి చెందిన అబయ్ కుమార్ సింగ్ అదే రాష్ట్రానికి చెందిన గంజాయి వ్యాపారి శశి సహాని చెప్పడంతో ఒడిశా నుంచి గంజాయిని రవాణా చేస్తుంటాడు. అదే క్రమంలో శనివారం ఒడిశా రాయగడ జిల్లా బెలమగుడలో సుమారు 11 కిలోల సరకును కొనుగోలు చేసి 72 ఏళ్ల చంద్రకళాదేవి, గజేందర్‌రామ్‌లతో కలిసి ఇచ్ఛాపురం చేరుకున్నాడు. పట్టణంలోని ఎల్‌సీ గేటు వద్ద ఎస్సై జనార్దన్‌రావు వారిని తనిఖీ చేసి వారి నుంచి గంజాయితోపాటు మూడు చరవాణులను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారని సీఐ వివరించారు.

గంజాయి కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ చిన్నంనాయుడు

మన్యం నుంచి ప్రత్యేక బస్సులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు దూర ప్రాంతాల నుంచి పార్వతీపురం జిల్లాలోని సొంతూళ్లు, బంధువుల ఇళ్లకు వచ్చే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. రోజూ తిరిగే రెగ్యులర్ సర్వీసులతో పాటు విశాఖ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీపీటీవో వెంకటేశ్వరరావు శుక్రవారం చెప్పారు. సాలూరు నుంచి 4, పార్వతీపురం 8, పాలకొండ డిపో నుంచి 10 సర్వీసులు అదనంగా ఉంటాయన్నారు. ఇవి శుక్రవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. పాలకొండ నుంచి రెండు బస్సులు విజయవాడ వరకు రాకపోకలు సాగిస్తాయన్నారు.

డీప్ టెక్ ఆవిష్కరణలపై సమావేశం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ రీసెర్చ్ పార్క్ వెంచర్ క్యాపిటల్ కాన్‌కేవ్‌ను కోల్‌కతాలో నిర్వహించింది. భారతదేశం వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా డీప్ టెక్ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో పాల్గొన్న సుమన్ చక్రవర్తి తదితరులు

మానవత్వం చాటుకున్న పురపాలిక సిబ్బంది

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో 6వ వార్డులో ఒక పాడుబడిన భవనం వద్ద ఓ వృద్ధుడు అచేతనంగా పడి ఉండటంతో పులువురు పురపాలిక సిబ్బందికి తెలిపారు. వారు వెంటనే స్పందించి అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు జరిపించి అవసరమైన చికిత్స అందజేశారు.

వృద్ధుడిని ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

న్యాయ అవగాహన శిబిరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడకు చెందిన సీఏస్ఎన్ఆర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం మాలి డోలియంబ గ్రామంలో న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ కో-ఆర్డినేటర్ సహదేవ్‌బాగ్ అధ్యక్షతన న్యాయవాది జోగారావు కిముడు పాల్గొని గిరిజనులకు న్యాయపరంగా అవగాహన కల్పించారు.

గిరిజనులకు సూచనలు అందజేస్తున్న జోగారావు

రోడ్డెయ్యాలంటే.. అడ్డొస్తోంది

పలాస-కాశీబుగ్గ పురపాలక పరిధిలో రహదారుల్లో అడ్డంగా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో పనులకు ఆటంకంగా మారుతోంది. తాళభద్ర గ్రామంలో కొత్తగా రోడ్డు పనులకు చర్యలు చేపట్టినా రహదారి మధ్యలో స్తంభం అడ్డుగా ఉండిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. స్తంభాన్ని మార్చాలని పురపాలక సంఘం ద్వారా విద్యుత్తుశాఖకు విన్నవించినా అధికారులు వెనుకంజ వేస్తున్నారని గుత్తేదారుడు పేర్కొంటున్నారు. ఏఈ వివేకానంద మాట్లాడుతూ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.- న్యూస్‌టుడే, పలాస

వృథా.. పట్టదా!

సోంపేట బీఎస్ కాలనీలో పైపులైన్ లీకేజీతో నెలల తరబడిగా శుద్ధజలం వృథా అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం మంచి నీటి సరఫరా సమయంలో రహదారితోపాటు పక్కనే ఉన్న స్థలాల్లోకి వరద చేరుతోందని చెబుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

ప్రమాదాలకు మార్గం

ఇచ్ఛాపురం మండలం కొళిగాం నుంచి బొడ్డబడ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. ఏవో కె.రామారావు మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కట్టారు.. వదిలేశారు!

పలాస మండలం మాకన్నపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంది. రూ. లక్షలు ఖర్చు పెట్టి కేంద్ర నిర్మాణం చేశారని, వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇదే విషయం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీశ్రీదేవి దృష్టికి తీసుకెళ్లగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం చుట్టూ కంచె వేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పాఠశాల, వసతిగృహాల పరిశీలన

కొట్పాడు పాఠశాల

నవరంగపూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడు గాంధీనగర్ పాఠశాల ఆవరణలోని వసతి గృహంలో సమాచార బోర్డు పడి విద్యార్థి మృతి చెందిన ఘటన తెలిసిందే. తర్వాత జిల్లాలో అన్ని సమితుల్లో వసతి గృహాలు, పాఠశాలల రిపోర్టులను సిద్ధం చేసి ఈ నెల 20లోగా తనకివ్వాలని జిల్లా విద్యా శాఖాధికారి బీఈఓ, ఏబీఈఓ, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌సీసీలను ఆదేశించారు. దీంతో అధికారులు తనిఖీలు ప్రారంభించినట్లు జయపురం బీఈఓ చందన్‌కుమార్ నాయక్ తెలిపారు.

అదిగో డెక్క.. అందని నీటి చుక్క..!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది పచ్చని పంట పొలం అనుకుంటే మీరు పొరబడినట్లే.. ఇది లావేరు మండలం చిన్నమురపాక గ్రామానికి సమీపంలోని డాబాల చెరువు. 112.70 ఎకరాల విస్తీర్ణంలోని ఈ తటాకాన్ని అభివృద్ధి చేయకపోవడంతో ఎక్కడికక్కడ గుర్రపుడెక్క, పనికిరాని మొక్కలు, పూడిక పేరుకుపోయాయి. చెరువు నిండా నీరున్నప్పటికీ వినియోగించలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ ఏఈఈ కె.దాలయ్య మాట్లాడుతూ చెరువులో పూడిక తీయిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, లావేరు

బండి... ఎక్కడ నిలిపేదండి.!

పట్టణాల్లో పార్కింగ్ స్థలాల కరవు

పాలకొండ, గ్రామీణం, సాలూరు, పార్వతీపురం పురపాలిక, న్యూస్‌టుడే

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాల్లో వాహనాల వినియోగం ఎక్కువగానే ఉంది. ఏ చిన్న అవసరమైనా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారే అధికం. కానీ వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పార్వతీపురంలో ఇలా..

పాలకొండలో పెద్ద కష్టమే..

నగరపంచాయతీ పాలకొండలో దాదాపు అయిదు వేల వరకు ద్విచక్రవాహనాలు, 300లకుపైగా ఆటోలు వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది వాహనాలపై వస్తుంటారు. కానీ పట్టణంలో ఎక్కడా అధికారికంగా పార్కింగ్ స్థలాలు లేవు. దీంతో ఎక్కడ పడితే అక్కడ నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. వడమ కూడలి నుంచి కార్గిల్ కూడలి వరకు రహదారి ఇరుగ్గా ఉంది. దీనికితోడు దుకాణాల ముందు నిలుపుతున్నారు. ప్రధానంగా ఎస్బీఐ, వడమ కూడలి, ఆర్టీసీ కాంప్లెక్సు, నాగవంశంవీధి, కార్గిల్ కూడళ్ల వద్ద ఈ సమస్య ఉంది. గతంలో పోలీసులు మూడు చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినా, తర్వాత పట్టించుకోకపోవడంతో ఆక్రమణలకు గురయ్యాయి. స్థలాలు పరిశీలిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

సాలూరులో రోడ్డుపైనే..

సాలూరు పట్టణంలో రోడ్డుపైనే నిలుపుతున్నారు. రెండువేల వరకు లారీలు, అయిదు వేల నుంచి పదివేల వరకు ద్విచక్ర వాహనాలు, వెయ్యి వరకు ఇతర వాహనాలు ఉన్నాయి. మూడు కిలోమీటర్ల మేర దుకాణాలు ఉన్నా, పార్కింగ్ స్థలాలు లేవు. చిన్నబజారు, బోసుబొమ్మకూడలి, దండిగాం రోడ్డు, శివాజీ కూడలి, కోటవీధి, ఎన్టీఆర్ కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. పాలకవర్గంతో చర్చించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ రత్నకుమార్ తెలిపారు.

జిల్లా కేంద్రంలోనూ పాట్లే..

జిల్లా కేంద్రం పార్వతీపురంలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ సుమారు 15 వేలకు పైగా ద్విచక్రవాహనాలు ఉన్నాయి. రోజూ జిల్లా కేంద్రానికి వివిధ పనులపై మరో అయిదు వేల వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, సారికవీధికూడలి, సౌందర్య థియేటర్ కూడలి, పాత బస్టాండ్, పాలకొండ రోడ్డులో పార్కింగ్ సమస్య ఉంది. ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ డి.పావని తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ భవానీపూర్‌కు చెందిన యూత్ ఫోరం ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ శుక్రవారం పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేసింది. చలి విపరీతంగా ఉన్న ఇలాంటి సమయంలో ఈ తరహా కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయమని అతిథులు పేర్కొన్నారు.

దుప్పట్లు అందిస్తున్న అతిథి

డాబుగావ్ బీడీఓగా సమీర్

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని డాబుగావ్ బీడీఓగా **సమీర్‌కుమార్** పాత్ర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సమీర్ గతంలో నవరంగపూర్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ఆయనకు కార్యాలయంలో అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

శిశు సురక్ష అధ్యక్షురాలిగా గాయత్రి

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా శిశు సురక్ష సమితి అధ్యక్షురాలిగా న్యాయవాది **డాక్టర్ గాయత్రిదేవి,** కమిటీ సభ్యులుగా మరో నలుగురు ఎంపికయ్యారు. వారు న్యాయవాదులు సురేష్ హోతా, సుస్మితా రథ్, సురేంద్ర కరన్, శివాని పాత్ర్ వీరంతా మూడేళ్లు సమితి బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

మెయిన్‌గా మినీ అంగన్‌వాడీ కేంద్రాలు

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అంగన్‌వాడీ కేంద్రాలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లాలో పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి మూడు నుంచి చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఉన్నతీకరించి ప్రధాన కేంద్రాలుగా మార్చింది.

✤ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 97 మినీ కేంద్రాలకు మెయిన్ హోదా కల్పించారు. వాటి పరిధిలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సేవలు మరింత పెరగడానికి అవకాశాలు కల్పించినట్లైంది.

✤ నాడు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే ఒకరితోనే నిర్వహించేవారు. వారికి రూ.7 వేలు వేతనం అందేది. పూర్తిస్థాయి నిర్వహణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కొన్ని సమయాల్లో కష్టంగా ఉండేది.

✤ నేడు ప్రధాన కేంద్రంగా మారడంతో కార్యకర్తకు రూ. 11,500లు వేతనంతో పాటు ఒక సహాయకురాలు కూడా ఉంటారు. వారికి రూ.7 వేలు వేతనం అందుతుంది. దీంతో సేవలు మరింత విస్తృతంగా అందించవచ్చు. పర్యవేక్షణ, కేంద్రం నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుంది.

✤ మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పదో తరగతి పాసైన వారు కార్యకర్తగా పనిచేస్తుండటం, అక్కడ పిల్లల సంఖ్య ఆధారంగా ఉన్నతీకరణ జరిపారు. ఇప్పటికే కార్యకర్తలకు ఈ విషయంలో ఉత్తర్వులు అందించే ప్రక్రియ పూర్తయింది. ఇక సంక్షేమఫలాలు, ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎలాంటి మార్పులేదు. దీంతో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందనున్నాయి.

కూటమి ప్రభుత్వ నిర్ణయంతో మెరుగుపడనున్న సేవలు

అంగన్‌వాడీ కార్యకర్తలకు మెయిన్ హోదా పత్రాలు అందజేస్తున్న విప్ అశోక్

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల వివరాలు

ప్రాజెక్టులు	మినీ కేంద్రాలు	ఉన్నతీకరించినవి	చిన్నారులు
ఇచ్ఛాపురం	9	8	72
సోంపేట	38	22	152
మందస	49	34	277
కాశీబుగ్గ	34	30	482

ఆదేశాలు జారీ చేశాం..

అంగన్‌వాడీ సిబ్బంది మరింత ఉత్సాహంగా పని చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఇబ్బంది లేకుండా సేవలందించాలని ఆదేశాలు జారీ చేశాం. వీటిపై నిర్లక్ష్యం వహించిన కార్యకర్తలపై చర్యలు తీసుకుంటాం.

- ఎం.రాజేశ్వరి, పి.అరుణ, ఇచ్ఛాపురం, మందస ప్రాజెక్టుల సీడీపీవోలు



(c) eenadu

ఈనాడు తమిళనాడు
ఆదివారం జనవరి 11, 2026

చెన్నై మైలాపూర్ ఫెస్టివల్ సందర్భంగా శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లులతో ఆ వీధి కళాత్మకంగా కనిపించింది. - ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

సొంతూళ్లకు తరలుతున్న ప్రజలు

☛ చెన్నై నుంచి ఒక్కరోజే 1.21 లక్షల మంది ప్రయాణం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పొంగల్ జరుపుకొనేందుకు నగరవాసులు సొంతూళ్లకు పయనమవుతున్నారు. శుక్రవారం నుంచి ప్రత్యేక సర్వీసులు ప్రారంభమవగా ఒక్కరోజు 2,706 బస్సుల్లో 1,21,770 మంది తరలివెళ్లారు. రవాణాసంస్థ విడుదల చేసిన ప్రకటనలో.. 9న అర్ధరాత్రి సమయానికి 2,092 సాధారణ బస్సులు పూర్తిగా నడిచాయని, అదనంగా 614 ప్రత్యేక సర్వీసులు కూడా నడిపామని తెలిపింది. ఇప్పటివరకు చెన్నై నుంచి 1,15,977 మంది ప్రయాణానికి రిజర్వేషన్ చేసుకున్నారని పేర్కొంది.

కష్టాలు దాటి విజయ శిఖరాల వైపు..

పర్వతాలు అధిరోహిస్తున్న పుదుచ్చేరి యువతి

పర్వతం ఎక్కుతూ..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆ యువతికి జీవితం కఠిన పరీక్షలు పెట్టింది. ఆమె వాటిని దాటుకుని ముందుకు సాగిపోతున్నారు. ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలపై జాతీయ జెండా ఎగురవేస్తూ తమిళగడ్డకు పేరు తెచ్చిపెడుతున్నారు. పుదుచ్చేరిలోని కూనిచంపట్టు గ్రామానికి చెందిన దివ్య ఏడేళ్ల ప్రాయంలో తల్లిని కోల్పోయారు. తండ్రి మరో పెళ్లి చేసుకోవడంతో తమ్ముడితో కలిసి తాత, అవ్వ పెంపకంలో పెరిగారు. ఆ వృద్ధ దంపతులు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసి పిల్లల్ని పెంచారు. దివ్య పాలిటెక్నిక్ పూర్తి చేసిన తర్వాత ఇంటర్న్‌షిప్ కోసం పుణె వెళ్లినప్పుడు పర్వతారోహణపై తొలిసారిగా మక్కువ ఏర్పడింది. అంతలోనే తాత మరణం, అప్పు ఇచ్చినవాళ్ల ఒత్తిడితో దివ్య ఆత్మహత్యాయత్నం చేసింది. 21 రోజులు తీవ్ర చికిత్స తర్వాత బతికింది.

అవ్వతో దివ్య

అవ్వ దాచిన నగలు అమ్మి..

అనంతరం కొత్త జీవితాన్ని ప్రారంభించిన దివ్య మాట్లాడుతూ.. అన్ని విధాల పోరాడి బయటపడ్డాను. ఆరోగ్య సమస్యలు ఉన్నా హిమాలయాల్లోని కేదార్‌నాథ్ శిఖరంపై మొదటి అడుగు వేశాను. పర్వతారోహణలోని చిక్కులను తెలుసుకోవడానికి సైన్యంతో సమానంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో కఠినమైన శిక్షణ పూర్తి చేశాను. యూరప్‌లో ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్. రష్యాలోని కాకసస్ పర్వతాల్లో 5,642 మీటర్ల ఎత్తులో ఉంది. దాన్ని తాకిన పుదుచ్చేరి మొదటి మహిళగా ఘనత దక్కింది. కార్గిల్‌లో 7,070 మీటర్ల ఎత్తైన కున్, నున్ పర్వతాలను అధిరోహించిన మొదటి తమిళ మహిళను కూడా నేనే. ప్రతి సంవత్సరం సైన్యానికి మాత్రమే అనుమతించే ఆ ప్రదేశంలోకి ప్రవేశించడానికి అవకాశం దక్కించుకున్న ఇద్దరు పౌరుల్లో నేను ఒకరిగా నిలిచాను. ఇటీవల ఇండియా-నేపాల్ సరిహద్దుల్లోని మౌంట్ కప్రూడోమ్‌పై 20వేల అడుగుల శిఖరాన్ని అధిరోహించి తిరిగొచ్చాను. ఎవరెస్ట్ కన్నా ఎత్తైన అన్నపూర్ణ శిఖరాన్ని చేరుకోవడమే నా లక్ష్యం. ఆ శిఖరాన్ని చేరుకోవాలంటే అంతకుముందు 7వేల మీటర్ల ఎత్తున్న శిఖరాన్ని ఎక్కాలన్నది నిబంధన. అందుకే ఎల్బ్రస్ మౌంట్‌ను ఎంచుకున్నాను. అనుమతి, డ్రెస్, ఆహారం, ట్రెక్కింగ్ కిట్ కోసం రూ.10 లక్షలకుపైగా అవసరమైంది. నా దగ్గర అంత డబ్బు లేదు. ఊరి స్కూల్ టీచర్లు, మరికొందరు సాయం చేయడంతో రూ.4 లక్షలు వచ్చాయి. సీఎం రంగసామి రూ.లక్ష, క్రీడాశాఖ మంత్రి రూ.2 లక్షలు ఇచ్చారు. నా కోసం మా అవ్వ దాచిన నగలను అమ్మి రష్యా, కార్గిల్ శిఖరాలను ఎక్కాను. హిమాలయ శ్రేణిలో ఇంకా ఎవరూ అధిరోహించని పర్వతాలు వందకుపైగా ఉన్నాయి. వాటిలోని వీలైనన్ని ఎక్కువ పర్వతాలను ఎక్కి తమిళపేర్లు పెట్టాలనుకుంటున్నాను. నాలాగా ఎలాంటి నేపథ్యం లేని గ్రామీణ మహిళలను పర్వతారోహకులుగా, సాధకులుగా మార్చాలని తెలిపారు.

డిమాండ్లు పరిష్కరించకపోతే 20 నుంచి వరుస ఆందోళనలు

వైద్యుల సంఘం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ వైద్యుల సంఘాల సమాఖ్య తరపున వరుస నిరసనలు నిర్వహించాలని యోచిస్తున్నారు. జీవో నెం.354ను పునర్నిర్వచించాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులకు రూ.3వేలు స్టైఫండ్ అందించాలని తదితర డిమాండ్ల సాధనకు పోరాటం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. వైద్యుల సంఘాల సమాఖ్య సమన్వయకర్త డాక్టర్ పి.బాలకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంకా తమ దీర్ఘకాల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మళ్లీ ఆరోగ్యశాఖ మంత్రిని కలవగా 19న ఆర్థికశాఖ కార్యదర్శితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. ఆ రోజున డిమాండ్‌ను పరిశీలించకపోతే 20 నుంచి వరుసగా ఆందోళనలు చేస్తామన్నారు. ప్రజల క్షేమాన్ని ప్రభావితం చేయని మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కొత్త పింఛను పథకంతో ఉద్యోగులను మోసగించిన డీఎంకే

ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీడ్ పెన్షన్ పేరిట కొత్త పింఛను పథకాన్ని ప్రకటించి ఉద్యోగులను మోసం చేసిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. పాత పింఛను పథకం అమలు చేస్తామని 2021 ఎన్నికల్లో డీఎంకే హామీ ఇచ్చిందని, నాలుగున్నరేళ్లుగా దానిని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పోరాటాలు నిలువరించేందుకు, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త పింఛను పథకాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌నే పేరు మార్చి ప్రకటించిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు ఓటమిని బహుమతిగా ఇస్తారని పేర్కొన్నారు.

తెల్లచీరలతో పొంగళ్లు.. సముద్రానికి పూజలు

■ పొంగల్ నాడు పలు గ్రామాల్లో వింత ఆచారాలు

■ పండుగే చేసుకోని కొన్ని ఊళ్లు

తెల్లచీరలు ధరించి పొంగలి కుండలు తీసుకెళుతున్న సలుగ్గైపురం మహిళలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పొంగల్‌ను రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వినూత్నంగా జరుపుకొంటున్నారు. కొన్నిచోట్ల వేడుక చేసుకోవడంలేదు. శివగంగై జిల్లా సలుగ్గైపురం ముత్తరయర్‌వర్గ మహిళలు మట్టు పొంగల్‌కు వారం ముందే వ్రతం ఆచరిస్తారు. పండుగ రోజున గాజులు, మెట్టెలు, గొలుసుల తదితర ఎలాంటి ఆభరణాలు ధరించకుండా తెల్లచీర మాత్రమే కట్టుకుని కుండలతో వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి మట్టిపొయ్యిల్లో పొంగళ్లు వండుతారు. ఆ పొంగళ్లను 61 దేవాలయాల దేవతలకు నైవేద్యంగా సమర్పించి తర్వాత అందరూ కలిసి తింటారు. స్థానికులు మాట్లాడుతూ.. వందేళ్లుగా కొనసాగుతున్న ఈ వేడుకలో భాగంగా మహిళలు వ్రతం రోజున ఇంటి బయటే ఉంటారు. సంతానభాగ్యం కావాలని కోరుకుంటూ బయటి ఊర్ల నుంచి అనేకమంది వస్తుంటారు. బిడ్డ పుట్టిన తర్వాత చెరకుగడలతో ఊయల కట్టి మొక్కు చెల్లిస్తున్నారని చెప్పారు.

బాలికలను ఎంపిక చేసి..

రామనాథపురం నుంచి 24 కి.మీ దూరంలో ఉన్న మోర్పన్నై గ్రామంలో శ్రీరాజరాజేశ్వరి ఆలయం ఉంది. ఆమెను సముద్రమాతగా కొలిచే కడయార్ జాతి జాలర్లు ఏటా గ్రామ సమావేశం నిర్వహించి 11 నుంచి 13ఏళ్ల లోపు ఉన్న ఏడుగురు బాలికలను ఎంపిక చేస్తారు. పొంగల్ రోజున ఊరిలోని అందరూ తమ ఇళ్లలో పొంగళ్లు పెట్టిన తర్వాత నిర్ణీత సమయంలో ఆ ఏడుగురు బాలికలతో ఆలయం వద్దకు చేరి పూజలు చేస్తారు. అనంతరం ఆ బాలికలను సముద్రంలో స్నానం చేయిస్తారు. గుడి ముందు పెద్ద పొంగలి వండి పొంగళ్లను సాగరంలో వదులుతారు. అప్పుడు ఆ ప్రాంతంలోని మునియప్పా ఆలయానికి పురుషులు మాత్రమే వెళ్లి పూజలు చేస్తారు.

చెరువులో స్నానం..

తిరువారూర్ జిల్లా మంగనాయకిపురం గ్రామంలో వివాహం కాని కన్యలు కనుమ రోజున చెరువులో స్నానం చేసి ఒడ్డున పొంగళ్లు పెట్టి పూజిస్తారు. అందుకు వారం ముందుగా పేడతో చేసిన సీసా, పండ్లను చెరువులో మునిగి నీటిలో వదిలేస్తారు. ఇలా చేస్తే త్వరగా పెళ్లిళ్లు జరుగుతాయని విశ్వసిస్తున్నారు.

చెడు జరుగుతుందని..

● కొన్ని గ్రామాల్లో ఏటా పండుగే జరుపుకోవడం లేదు. నామక్కల్ జిల్లాకు 13 కి.మీ దూరంలోని సింగిలిపట్టి అనే గ్రామం పండుగ రోజున బోసిపోయి కనిపిస్తుంది. వందేళ్ల కిందట గ్రామస్థులందరూ కలిసి పొంగళ్లు పెట్టి పూజిస్తున్న సమయంలో దేవునికి నైవేద్యంగా పెట్టిన పొంగలిని కుక్కలు తినేసింది. అపశకునంగా భావించిన స్థానికులు ఆ ఏడాది పొంగల్ వేడుకలు ఆపేశారు. మరుసటి ఏడాది పొంగల్ రోజున దైవాన్ని ప్రార్థిస్తున్న సమయంలో గ్రామంలో పశువులు మృతి చెందాయి. వరుసగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోవడంతో గ్రామస్థులు భయాందోళన చెంది పొంగల్ జరుపుకోవడం మానుకున్నారు. గ్రామానికి చెందిన మహిళలు బయట ఊర్లకు వివాహితై వెళ్లినా వాళ్లు కూడా పొంగల్ జరుపుకోవడం లేదు. వేడుక జరుపుకొంటే తమ ఇళ్లకు ఏదైనా చెడు జరుగుతుందని భయపడుతున్నారు.

● ఇదే జిల్లాలోని అత్తనూర్, అయిపాళం, కొంజెక్కాడు, అత్తనూర్ పుదూర్, తట్టాంకుట్టైపుదూర్, అలంగాడ పుదూర్ తదితర 8 గ్రామాల్లో 2వేలకు పైగా కుటుంబాలు ఉంటున్నాయి. 63ఏళ్ల ముందు పొంగల్ ఘనంగా జరుపుకొన్నారు. ఆ సమయంలో ప్రజలు, పశువులు అస్వస్థత పాలై మృతి చెందాయి. పూజారి పొంగల్ జరుపుకోవడం కారణమంటూ, ఇకపై చేసుకోవద్దని చెప్పడంతో అప్పటి నుంచి మానేశారు.

సముద్రంలో పూజ చేస్తున్న మోర్పన్నై గ్రామ బాలికలు

ఎన్నికల్లో భారీ గెలుపు ఖాయం

పొంగల్ కలుపుతున్న స్టాలిన్, దుర్గా

చెన్నై, న్యూస్‌టుడే: రాబోయే శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి భారీ గెలుపు దక్కించుకోవడం ఖాయమని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. కొళత్తూర్ ఎమ్మెల్యే కార్యాలయం సమీపాన జవహర్‌నగర్‌లో శనివారం జరిగిన సమత్వ పొంగల్ వేడుకల్లో ముఖ్యమంత్రి స్టాలిన్, ఆయన సతీమణి దుర్గా పాల్గొన్నారు. అనిత అచీవర్స్ అకాడమీ విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంతో స్వాగతం పలికారు. కొత్త కుండల్లో పెట్టిన పొంగల్‌ను గరిటెతో ముఖ్యమంత్రి దంపతులు కలియ తిప్పారు. ఆయనతో సెల్ఫీ తీసుకోవడానికి విద్యార్థినులు, పలువురు పోటీపడ్డారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే 50శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. డీఎంకే తరహాలో మరెవరూ పని చేయలేరని బాజపావారే ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. 200 కన్నా ఎక్కువ నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి గెలవడం ఖాయమని, ఆ నమ్మకం తనకు ఉందన్నారు.

☛ పెరంబూర్‌లోని డాన్ బాస్కో పాఠశాల ప్రాంగణంలో జరిగిన పొంగల్ వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొని అనితా అచీవర్స్ అకాడమీకి చెందిన 3,725 మంది విద్యార్థులకు పొంగల్ కానుకలు అందించారు. పుళియంతోప్పులోని డాన్ బాస్కో పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని 1,300 మంది శుభ్రతా కార్మికులకు పొంగల్ కానుకలు అందించారు. వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శుభ్రతా కార్మికులకు భోజనం వడ్డిస్తున్న స్టాలిన్

చెట్లను నరికితే రూ.లక్ష జరిమానా

■ మేకు కొడితే రూ.15వేలు చెల్లించాలి

■ జీసీసీ యంత్రాంగం హెచ్చరిక

చెన్నై, న్యూస్‌టుడే: బహిరంగప్రదేశాల్లోని చెట్లను నరికితే రూ.లక్ష, మేకు కొట్టి ప్రకటన బోర్డు ఏర్పాటు చేసినా, చెట్లకు చుట్టూ విద్యుద్దీపాలు అమర్చినా రూ.15వేలు జరిమానా విధించనున్నట్లు చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) యంత్రాంగం హెచ్చరించింది. చెట్ల కొమ్మలు, ఎండిపోయిన చెట్లను తొలగించడం, ప్రత్యామ్నాయ స్థలాల్లో చెట్లను నాటడం వంటి సేవలకు ఇప్పటివరకు ప్రభుత్వ, ప్రైవేటు దరఖాస్తులను అటవీశాఖ ద్వారా పొంది వాటిని జిల్లా హరిత బృందానికి పంపి తగిన చర్యలు చేపట్టింది. ఈ సేవల విధానాన్ని మరింత సులభతరం, వేగవంతం చేసేలా జీసీసీ యంత్రాంగం సరికొత్త ప్రయత్నం చేపట్టింది. అటవీశాఖ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానానికి బదులు జీసీసీ అధికారిక వెబ్‌సైట్, నమ్మ చెన్నై యాప్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టింది. ఈ విధానం 12 నుంచి అమలు కానుంది. అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లోని చెట్లను నరికితే రూ.లక్ష జరిమానా, చెట్ల కొమ్మలు నరికినా, మేకు కొట్టి ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసినా, చెట్లకు చుట్టూ విద్యుద్దీపాలు అమర్చినా రూ.15వేలు జరిమానా విధించనున్నట్లు జీసీసీ యంత్రాంగం హెచ్చరించింది.

చెన్నై సహా ఐదు జిల్లాలకు భారీవర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై సహా ఐదు జిల్లాల్లో ఆదివారం భారీవర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో నెలకొన్న వాయుగుండం కారణంగా ఆదివారం తమిళనాడులో కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అదేవిధంగా చెన్నై, చెంగల్పట్టు, కాంచిపురం, కడలూర్, విలుప్పురం జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల, పుదుచ్చేరిలో భారీవర్షానికి అవకాశం ఉందని, సోమవారం తమిళనాడులో కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని, ఆది, సోమవారాల్లో తమిళనాడు సముద్రతీరాలు, మన్నార్ గల్ఫ్, కన్నియాకుమరి సముద్ర తీరాల్లో గంటకు 35 నుంచి 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, మధ్యలో 55 కి.మీ వేగానికి చేరుతాయని వివరించింది. ఆ ప్రాంతాలకు జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని సూచించింది. గడచిన 24 గంటల్లో తిరువాడానై (రామనాథపురం జిల్లా), ఆయింకుడి (పుదుకోట్టై), కల్లణై (తంజావూర్), ఎరైయూర్ (కళ్ళకురిచ్చి)లో తలా ఒక సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైంది.

పార్ట్‌టైం ఉపాధ్యాయుల వినూత్న నిరసన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న 12వేల మంది పార్ట్‌టైం ఉపాధ్యాయులు 12 ఏళ్లుగా పోరాడుతూ వస్తున్నారు. 2021 డీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలోని 181 హామీలో పార్ట్‌టైం ఉపాధ్యాయులను పర్మినెంట్ చేస్తామని పేర్కొన్నారు. స్టాలిన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నిరసనలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. డీఎంకే పాలనలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తైన నేపథ్యంలో ఎన్నికల హామీ 181ని నెరవేర్చాలని పార్ట్‌టైం ఉపాధ్యాయులు ఆందోళన కొనసాగిస్తున్నారు. చెన్నై నుంగంబాక్కంలోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని పార్ట్‌టైం ఉపాధ్యాయులు శనివారం ముట్టడించి నుదుటిపై 181 అని దిద్దుకొని ఆందోళన చేశారు. ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు.

నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

ఓటమి అనుభవం.. విజయానికి సోపానం

☛ స్ఫూర్తిదాయక వక్తగా సమాజానికి సేవ ☛ ఆదర్శంగా నిలుస్తున్న శశికుమార్

టీనగర్, న్యూస్‌టుడే: అప్పులకు భయపడలేదు. పేదరికం నేర్పిన పాఠాలతో, ఓటమి ఇచ్చిన అనుభవాలతో తన జీవితాన్నే ఒక పాఠశాలగా మార్చుకున్నారు 42 ఏళ్ల శశికుమార్. ఈ సామాజిక పారిశ్రామికవేత్త 'జ్ఞాన సంజీవనం గురుకులం' ద్వారా వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

కోయంబత్తూర్‌లోని సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన శశికుమార్ బాల్యం ఆర్థిక ఇబ్బందుల మధ్యే గడిచింది. ఆయన కష్టాల నుంచి బయటపడేలా బ్యాంకు ఉద్యోగం వచ్చింది. వ్యాపారం చేయాలన్న ఆసక్తితో కొలువు మానేశారు.

జీవితాన్ని మార్చిన నష్టం..

యుక్త వయసులో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన శశికుమార్ సరైన అవగాహన లేకపోవడంతో కేవలం ఏడు నెలల్లోనే అప్పు చేసి తెచ్చిన కోటి రూపాయలు పోగొట్టుకున్నారు. దాన్ని తీర్చేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది. ఆత్మహత్యే శరణ్యం అనుకున్న దశలో తన తల్లి చెప్పిన 'నువ్వు ఇంకా ప్రయత్నించనే లేదు, అప్పుడే ఎలా ఓడిపోతావు?' అన్న మాటలు ఆయన ఆలోచనా విధానాన్ని మార్చేశాయి. కొత్త శక్తిని నింపాయి.



శశికుమార్

నూతన అధ్యాయం..

ఓటమికి కారణాలు విశ్లేషించుకున్న శశికుమార్ మనిషి విజయానికి 'మైండ్ సెట్' ఎంత కీలకమో తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే 2020లో జ్ఞాన సంజీవనం గురుకులం స్థాపించి ఆన్‌లైన్‌లో ప్రజలకు మానసిక పరిపక్వత అందించడం మొదలుపెట్టారు. అనేక అవార్డులు అందుకున్నారు. 21 రోజుల శిక్షణకు రుసుము తీసుకుంటారు. ప్రతి వారం ప్రజలకు ఉచితంగా ఆన్‌లైన్‌లో అవగాహన కల్పిస్తారు.

అందిస్తున్న సేవలు..

కుటుంబాల కలయిక: గత ఐదేళ్లలో దాదాపు 497 విడాకులను అడ్డుకుని, విడిపోతున్న జంటల మధ్య అవగాహన పెంచి వారిని కలిపారు.

వ్యాపార దిశానిర్దేశం: మిలియనీర్ క్లబ్ ద్వారా వంద మందికి పైగా చిన్న పారిశ్రామికవేత్తలను అప్పు నుంచి విముక్తులను చేసి, విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దారు. ● క్రమశిక్షణే విజయానికి మూలమని నమ్మి, ఉదయం నాలుగు గంటలకే నిద్రలేవడం వంటి మంచి అలవాట్లను సుమారు 75 వేల మందికి పైగా అలవాటు చేశారు.

యువతకు స్ఫూర్తి: దాదాపు 2.70 లక్షల మందికి ఆన్‌లైన్ ద్వారా జీవిత పాఠాలను బోధిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు.

అనుభవమే అసలైన పాఠం..

మనం ఏమనుకుంటున్నామో అదే అవుతాం. మనల్ని అవమానించే వారు, సమస్యలు సృష్టించే వారు శత్రువులు కాదు. వారు మనకు అనుభవం అనే బంగారాన్ని ఇచ్చే దేవదూతలు. అవకాశాల కోసం ఎదురు చూడటం కంటే, మనమే సృష్టించుకోవాలి. ఓటమి అనేది అంతం కాదు.. అది ఒక కొత్త ఆరంభం మాత్రమే.

-శశికుమార్

అగ్నిమాపక సిబ్బందికి రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడు అగ్నిపమాపక సిబ్బందికి 2025-26కి సంబంధించిన రాష్ట్రస్థాయి పోటీలు చెన్నై నెహ్రూ స్టేడియంలో శనివారం ప్రారంభమయ్యాయి. 12 వరకు జరగనున్న పోటీలను తమిళనాడు ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ డీజీ సీమా అగర్వాల్ ప్రారంభించారు. 8 జోన్లకు చెందిన 500 మందికి పైగా సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు 12న బహుమతులు అందిస్తామని తమిళనాడు ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ నార్త్ జోన్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణన్ తెలిపారు.

డీఎంకేను ఇంటికి పంపడమే జనం కల

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: 'మీ కలను చెప్పండని స్టాలిన్ అడుగుతున్నారని డీఎంకేను ఇంటికి పంపడమే జనం కల అని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. డీఎంకే నాలుగున్నరేళ్లలో రూ.5 లక్షల కోట్ల రుణం తీసుకుందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి అన్నాడీఎంకేపై నిందలు వేస్తున్నారని చెప్పారు. తిరుప్పూర్‌లో భాజపా తరపున బహిరంగసభ శుక్రవారం రాత్రి జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ మాట్లాడుతూ.. ఏటా రూ.40వేల కోట్ల విలువైన నిట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతితో తిరుప్పూర్ ఘనత సాధించగా ఆ నగరాన్ని చెత్తగా మార్చడమే డీఎంకే ప్రభుత్వం సాధించిన ఘనత అని ఆరోపించారు. పొంగల్ కానుకగా ముఖ్యమంత్రి ఇచ్చే రూ.3వేలు టాస్మాక్ దుకాణాలకే వెళ్తున్నాయన్నారు. డీఎంకేకు చెందిన 17మంది ఎమ్మెల్యేలపై అవినీతి కేసులు ఉన్నాయని చెప్పారు.

సభలో పాల్గొన్న నయినార్ నాగేంద్రన్, అన్నామలై

దోస్తీ కోసమే కుస్తీ!

■ ఎన్డీయేలోకి టీవీకేను లాగేందుకే వ్యూహం

■ విజయ్ సినిమా కష్టాలకు అదే కారణం

■ తాజా పరిణామాలతో తెరపైకి విశ్లేషణలు

చెన్నై, న్యూస్‌టుడే: విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రానికి సకాలంలో సెన్సార్ సర్టిఫికెట్ లభించకపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన్ను ఎన్డీయేలోకి బలవంతంగా చేర్చడానికి భాజపా ప్రయత్నిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో కాలు మోపడానికి భాజపాకు అండగా ఉన్న ఏకైక పెద్ద పార్టీ అన్నాడీఎంకే మాత్రమే. చీలికలు, అసంతృప్తి నేతలు తదితర కారణాలతో ఆ పార్టీ బలహీనంగా ఉన్నట్లు భాజపా భావిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి గట్టి పోటీ ఇవ్వడానికి తమ జట్టులో టీవీకే ఉండాలని మొదటి నుంచి భావిస్తోంది. తమ లక్ష్య ప్రత్యర్థి భాజపా అంటూ విజయ్ బహిరంగంగా ప్రకటించడంతో ఆయనతో పొత్తుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేసిన ప్రయత్నాలు కమల దళానికి ఫలించలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సార్‌బోర్డు ద్వారా 'జన నాయగన్' విడుదలకు కష్టాలు కలిగించి తద్వారా విజయ్‌ను దిగి వచ్చేలా చేసేందుకు ప్రయత్నిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరూర్ జిల్లా తొక్కిసలాట దుర్ఘటన వ్యవహారంలోనూ విజయ్‌ను ఇరకాటంలో పెట్టి పొత్తుకు ఒప్పించడానికి భాజపా యత్నిస్తోందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. 'జన నాయగన్' వ్యవహారంలో భాజపాపై డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం విమర్శలు చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ జాబితాలో ప్రస్తుతం సెన్సార్ బోర్డును కూడా భాజపా ప్రభుత్వం చేర్చి దుర్వినియోగం చేస్తోందన్నారు. డీఎంకే కూటమిలోని కాంగ్రెస్ తన నిరసన గళాన్ని మరింత బలంగా వినిపించింది. ఈ ఆరోపణలను భాజపా సీనియర్ నేత హెచ్.రాజా ఖండించారు. విజయ్‌కు ఇబ్బందులు కలిగించాలని భావిస్తే కరూర్ జిల్లా తొక్కిసలాటలో 41 మంది మృత్యువాత పడినప్పుడే ఆ పని చేసి ఉండేదని, విజయ్ బయటికొచ్చేవారే కాదని తెలిపారు.

మెగా సోదరులను ప్రస్తావిస్తూ..

భాజపా అగ్రనేతల తరపున ఆ పార్టీ నేతలు విజయ్‌కు హితోపదేశం చేసినట్లు సమాచారం. 'ప్రజారాజ్యం' పార్టీ ద్వారా సినీ జీవితం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన చిరంజీవి ఒంటరిగా ప్రయత్నించి విఫలమయ్యారని, ఆయన తమ్ముడు పవన్‌కల్యాణ్ 'జన సేన' ప్రారంభించి భాజపాతో చేతులు కలిపి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయాన్ని ఉటంకిస్తున్నారని తెలిసింది. చిరంజీవిలా కాకుండా పవన్‌కల్యాణ్ పంథాను అనుసరించాలని సూచించినట్లు సమాచారం.

మౌనంపై ఊహాగానాలు

కరూర్ జిల్లా తొక్కిసలాట దుర్ఘటన తర్వాత భాజపా వ్యవహారంలో విజయ్ వెనకడుగు వేసినట్లు పలువురు భావిస్తున్నారు. గతంలో డీఎంకేను విమర్శించిన స్థాయిలో భాజపాను, ఆ పార్టీ అగ్రనేత మోదీని విజయ్ విమర్శించడంలేదనే విమర్శలు వినిపించాయి. 'జన నాయగన్' విడుదల వ్యవహారంలోనూ విజయ్, బుస్సి ఆనంద్, ఆదవ్ అర్జున్ తదితరులు మౌనం వహించడం రాష్ట్ర రాజకీయాల్లో పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఆయన భాజపాకు బి టీమ్ అనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. గతంలో 'మాస్టర్' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ... ప్రజల కోసమే చట్టాలు కాని చట్టాలు కోసం ప్రజలు కాదు అని పేర్కొన్నారు. ఆ తర్వాతే చిత్ర సహ నిర్మాత లలిత్ జైన్ లక్ష్యంగా సోదాలు జరిగాయి. విజయ్ నోరు తెరిస్తే ఇలానే ఇబ్బందులు ఉంటాయని అప్పట్లో భాజపా ప్రభుత్వం చెప్పకనే చెప్పిందనే అభిప్రాయాలు వినిపించాయి.

(c) eenadu

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, అతిథులు, నిర్వాహకులు

ఎస్‌కేపీడీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై జార్జిటౌన్‌లోని ఎస్‌కేపీడీ బాలుర మహోన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ కన్యకా పరమేశ్వరి మహిళా కళాశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటలు వేసి, సూర్య భగవానుడికి నైవేద్యంగా పొంగలి సమర్పించారు. గోపూజ చేశారు. సంప్రదాయ ఆటలు ఆడి అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతపై నిర్వహించిన చిత్రలేఖనం, నృత్య పోటీల విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన టీఎంఎంఎస్ మహోన్నత పాఠశాల కార్యదర్శి, ఏపీ స్వామి ప్రాథమిక పాఠశాల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పాఠశాల కరెస్పాండెంట్ ఎస్ఎల్ సుదర్శనం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కేపీడీ మహోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లీలారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొంగల్‌కు ఓపీఎస్ కొత్త పార్టీ?

అన్నాడీఎంకేలో మూసుకున్న తలుపులు

ఓ.పన్నీర్‌సెల్వం

సైదాపేట, న్యూస్‌టుడే: పొంగల్‌కు కొత్త పార్టీ ప్రారంభించే యోచనలో ఓ.పన్నీరుసెల్వం ఉన్నట్లు రాజకీయవర్గాల సమాచారం. అన్నాడీఎంకే నుంచి బయటికొచ్చిన అనంతరం ఆయన అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కళగం సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. అన్నాడీఎంకే, ఆ పార్టీ కూటమిలో ఓ.పన్నీర్‌సెల్వానికి స్థానం లేదని ఎడప్పాడి పళనిసామి మరోసారి స్పష్టం చేసిన నేపథ్యంలో ఆయన తదుపరి చర్యలపై దృష్టి సారించారు.

సుదీర్ఘ అనుభవం..

రాష్ట్ర రాజకీయాల్లో ఓపీఎస్‌కు 50 ఏళ్ల అనుభవం ఉంది. మాజీ ముఖ్యమంత్రి అయిన ఆయనకు అన్నాడీఎంకేలోని ఒక వర్గంలో చెప్పుకోదగ్గ పేరు కూడా ఉంది. ఎన్నికల్లో తప్పకుంగా ప్రభావం చూపుతారని రాజకీయ విశ్లేషకుల అంచనా. అన్నాడీఎంకే సంప్రదాయ ఓటు బ్యాంకులోని ముక్కులత్తోర్ సామాజిక వర్గీయులను ఆకర్షించేందుకు పన్నీర్‌సెల్వం తోడ్పడుతారని పలువురు భావిస్తున్నారు. రాష్ట్రంలో కనీసం 50 నియోజకవర్గాల్లో సుమారు 8 శాతం ఓటర్లు ముక్కులత్తోర్ సామాజికవర్గీయులు ఉన్నారు. జయలలిత మృతి అనంతరం ఆ పార్టీలో ఏర్పడిన సమస్యల కారణంగా పన్నీర్‌సెల్వం, శశికళ, దినకరన్‌లు బయటికెళ్లిన తర్వాత క్రమంగా ఆ ఓట్లు డీఎంకేవైపు మళ్లాయి. ఈ విషయాన్ని గ్రహించే ఇంతకాలం అన్నాడీఎంకే వర్గాలను ఏకంచేసే యత్నాలు భాజపా చేస్తూ వచ్చింది. ఓపీఎస్‌ను తిరిగి చేర్చుకుంటే భవిష్యత్తులో తనకు సమస్యలు తలెత్తుతాయని ఎడప్పాడి పళనిసామి భావిస్తున్నారు. ఈ కారణంతోనే పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తే లేదని ఈపీఎస్ పదేపదే చెబుతున్నారు.

ఇతరుల వెంట వెళితే..

ఓపీఎస్‌ను డీఎంకే, టీవీకేలు ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. ఆయన డీఎంకేలో చేరితే ఎంజీఆర్ రాజకీయాలకు అర్థం లేకుండాపోతుంది. టీవీకేలో వెళితే ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి గౌరవంగా ఉండదని పన్నీర్‌సెల్వం తరఫున భావిస్తున్నట్లు సమాచారం. దినకరన్ నేతృత్వంలోని ఏఎంఎంకేలో చేరినా ఓపీఎస్ స్వతంత్రంగా వ్యవహరించలేరు. ఈ నేపథ్యంలో కొత్త పార్టీ పెట్టి డీఎంకే లేదా టీవీకేతో కూటమికి ఎక్కువ అవకాశం ఉందని ఓపీఎస్ మద్దతుదారులు చెబుతున్నారు. టీవీకే వైపు వెళ్లే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు సమాచారం. ఎన్నికల్లో విజయానికి ఓపీఎస్ చాలా సహాయపడతారని ఆ పార్టీ కూడా అంచనా వేస్తోంది. 17న ఎంజీఆర్ జయంతి రోజున ఓపీఎస్ కొత్త పార్టీ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఇదేనా విద్యాభివృద్ధి? : అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 1100కి పైగా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేరని, ఇదేనా విద్యను అభివృద్ధి చేయడమంటే అని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ప్రశ్నించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తమిళనాడు ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 1100కి పైగా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిసిందని అన్నారు. అర్హతగల ఉపాధ్యాయులు ఉన్నా ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసేందుకు 5 ఏళ్లుగా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆరోపించారు. పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు ముఖ్యమని, అలాంటి పోస్టులను భర్తీ చేయకపోవడం దారుణమన్నారు. డీఎంకే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేస్తోందని ఆరోపించారు.

డీఎంకే నమ్మక ద్రోహానికి బుద్ధి చెప్పనున్న ఓటర్లు

అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే నమ్మక ద్రోహానికి రానున్న ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెబుతారని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై విమర్శించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... డీఎంకే ఇచ్చిన హామీల గురించి ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక్కోవారం ఒక్కో లెక్క చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకిచ్చిన హామీ ముఖ్యమంత్రికి గుర్తు చేసే విధంగా ఎన్నికల హామీ సంఖ్య 181 సుదుటిన రాసుకుని ఆందోళన చేస్తున్నారని తెలిపారు. డీఎంకే నమ్మక ద్రోహానికి ఎన్నికల్లో ఓటర్లు తగిన సమాధానం ఇస్తారని తెలిపారు.

దివ్యాంగ మహిళా అథ్లెట్లకు బూట్ల వితరణ

బూట్లు అందుకున్న మహిళా అథ్లెట్లు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఇండియన్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ (ఐసీడబ్ల్యూవో), ఎన్జీ స్పోర్ట్స్(సాన్స్ పరీల్స్ గ్రీన్‌లాండ్స్), కాస్ ఇండియా సహకారంతో శనివారం డోర్కాస్ రీసెర్చ్ సెంటర్ అనే ఎన్జీవో నిర్వహిస్తున్న 'బెటర్ వరల్డ్ షెల్టర్'లోని 50 మంది దివ్యాంగ అథ్లెట్లకు క్రీడా బూట్లు, టీ-షర్టులు పంపిణీ చేశారు. ఇందులో ఈజిప్ట్‌లోని కైరోలో జరిగిన వరల్డ్ పారా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలో పాల్గొన్న ఇద్దరు అథ్లెట్లు, చిలీలోని శాంటియాగోలో జరుగనున్న పారా ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి అర్హత పొందిన ఇద్దరు అథ్లెట్లు, వీల్‌ఛైర్ రేసింగ్, పారా అథ్లెటిక్స్, వీల్‌ఛైర్ బాస్కెట్‌బాల్, వీల్‌ఛైర్ టెన్నిస్, పారా టేబుల్ టెన్నిస్‌లో పాల్గొన్న అథ్లెట్లు, తమిళనాడు బ్లైండ్ ఉమెన్స్ క్రికెట్ జట్టు సభ్యులు ఉన్నారు. కార్యక్రమానికి కాస్ ఇండియా సీఈవో సతీష్ నాగప్పన్, ఇండియా డైరెక్టర్ (ఆపరేషన్స్) నీతా మారియా నేతృత్వం వహించారు. ఐసీడబ్ల్యూవో వ్యవస్థాపక కార్యదర్శి ఏజే హరిహరన్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

రోల్ మోడల్ పురస్కారాలకు ట్రాన్స్‌జెండర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రోల్ మోడల్ పురస్కారాలకు ట్రాన్స్‌జెండర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఏప్రిల్ 15వ తేదీ ట్రాన్స్‌జెండర్ల దినోత్సవం రోజు వివిధ రంగాలలో రాణిస్తున్న ట్రాన్స్‌జెండర్లను 'రోల్ మోడల్' అవార్డులతో సత్కరిస్తోంది. ఈ క్రమంలో 2026 ఏడాదికిగాను పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 18వ తేదీ వరకు ప్రభుత్వ అవార్డుల వెబ్‌సైట్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. వెబ్‌సైట్ ద్వారా పంపిన దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. దరఖాస్తుదారులు ప్రభుత్వ సాయం పొందకుండా స్వయం శక్తితో పురోగతి సాధించి ఉండాలి. కనీసం ఐదుగురు ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధికి దోహదపడి ఉండాలి. ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డులో సభ్యులు కాకూడదు. మరిన్ని వివరాలకు ఆయా జిల్లాల సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేల్ ఓ ప్రకటనలో తెలిపారు.

కరూర్‌లో ఫోరెన్సిక్ అధికారుల పరిశీలన

విజయ్ ప్రచార వాహనం వద్ద అధికారులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి కరూర్ వేలుసామిపురంలో కేంద్ర ఫోరెన్సిక్ విభాగం, కేంద్ర హోంశాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. దుర్ఘటనలో ఎక్కువ మంది మృతి చెందిన జనరేటర్ ప్రాంతాన్ని ఆధునిక పరికరాలతో గంటసేపు తనిఖీ చేశారు. తర్వాత సీబీఐ అధికారులతో కలిసి పర్యాటకశాఖ భవనానికి వెళ్లారు. టీవీకే అధ్యక్షుడు విజయ్‌కి సీబీఐ సమన్లు పంపిన నేపథ్యంలో ఆయన ప్రచారానికి ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఉదయం దానిని కరూర్ తీసుకొచ్చారు. డ్రైవర్‌ని విచారించారు.

ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం డిమాండ్‌తో పోరాటం చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల కోరిక నెరవేర్చాలని పెరుందలైవర్ మక్కల్ కట్చి అధ్యక్షుడు ఎన్ఆర్ ధనపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో.. గత 15రోజులుగా ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తున్నారని గుర్తుచేశారు. 2021 శాసనసభ ఎన్నికల సమయంలో సమాన పనికి సమాన వేతనం అందజేస్తామని బూటకపు హామీ ఇచ్చి డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం మరో 3 నెలలే ఉన్నందున ఆందోళనలు చేస్తున్న ఉపాధ్యాయులను పట్టించుకోకపోవడం సరికాదన్నారు.

మామల్లపురం కేంద్రంగా తాలూకా ఏర్పాటుకు డిమాండ్

మామల్లపురం న్యూస్‌టుడే: మామల్లపురం ప్రాంతం అభివృద్ధి చెందుతున్నందున తాలూకా కేంద్రంగా పరిగణించాలని స్థానికులు కోరుతున్నారు. చెంగల్పట్టు జిల్లా తిరుక్కళి కుండ్రం తాలూకాలో మామల్లపురం ఉంది. 1998లో ఈ తాలూకాను ఏర్పాటు చేశారు. 27ఏళ్ల క్రితం తిరుక్కళికుండ్రం, పర్యాటక ప్రాంతమైన మామల్లపురం మాత్రమే పట్టణ ప్రాంతాలుగా ఉండేవి. జనాభా ప్రాతిపదికన తాలూకా ఏర్పడింది. ప్రస్తుతం కల్పాక్కం సమీపంలోని పుదుపట్టిణం, నెయక్కుప్పి పంచాయతీలు పట్టణ ప్రాంతాలుగా మారుతున్నాయి. ఆ మేరకు తిరుక్కళికుండ్రం తాలూకాలో ప్రస్తుతం జనాభా రెట్టింపైంది. దీంతో పాటు పెద్ద తాలూకాగా మారినందున భూముల వర్గీకరణ, రికార్డుల నిర్వహణ, భూ సంస్కరణలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర కార్యకలాపాలు కష్టతరమవుతున్నాయి. కావున తిరుక్కళికుండ్రం తాలూకా తూర్పు విభాగాన్ని వేరు చేసి మామల్లపురం కేంద్రంగా కొత్త తాలూకా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలా కాకుంటే మామల్లపురం, కల్పాక్కం, అణుపురం, సమీప ప్రాంతాలను కలిపి తాలూకాగా ఏర్పాటు చేయాలని, అదే సమయంలో తిరుప్పోరూర్ తాలూకాలోని కొన్ని ప్రాంతాలను విభజించి తిరుక్కళికుండ్రం తాలూకాలో విలీనం చేయాలని కోరుతున్నారు.

కుటుంబం చెంతకు మానసిక రోగి

కుటుంబ సభ్యులతో సామురాయ్

వేలూరు, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం ఒన్నుపురానికి చెందిన సామురాయ్ మానసిక రోగి. ఐదేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కొన్ని రోజుల క్రితం వేలూరు కోట ప్రాంతంలో మురికి దుస్తులు, మాసిన గడ్డంతో తిరుగుతున్నాడు. ఎస్పీ మయిల్వాగనన్ అతన్ని చూసి వేలూరు నార్త్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ మేరకు సబ్-ఇన్‌స్పెక్టర్ రేఖ సామురాయ్‌ని చేరదీసి శుభ్రంగా మార్చింది. తర్వాత ప్రథమ చికిత్స అందించారు. సామురాయ్ ఆరోగ్యం కుదుటపడటంతో తన చిరునామా చెప్పాడు. దీంతో పోలీసులు ఒన్నుపురానికి వెళ్లి అతని భార్య, పిల్లలను తీసుకొచ్చి వారికి అప్పగించారు.

సరైన సమయంలో పొత్తు ప్రకటన: ప్రేమలత

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఎన్నికల్లో పొత్తు గురించి తొందరపడమని, సరైన సమయంలో ప్రకటిస్తామని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ పేర్కొన్నారు. కడలూర్ జిల్లా పసార్‌లో ఆమె నేతృత్వంలో శుక్రవారం రాత్రి డీఎండీకే మహానాడు జరిగింది. ఈ సందర్భంగా దివంగత విజయకాంత్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించడం సహా 10 తీర్మానాలను ఆమోదించారు. అనంతరం ప్రేమలత మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చినప్పుడు బేరం మాట్లాడతారని పలువురు విమర్శిస్తున్నారని, అలాంటి విమర్శలకు తావివ్వకుండా తాము ఎవరితో పొత్తు పెట్టుకోవాలో ఇప్పటికే నిర్ణయించామని, సమయం వచ్చినప్పుడు ప్రకటిస్తామని పేర్కొన్నారు. తమ మద్దతు లేకుండా ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని తెలిపారు. తొందర పడకుండా పార్టీ నిర్వాహకులు, కార్యకర్తలతో చర్చించి సరైన సమయంలో నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. ప్రతిదానికి ఓ మార్గం, సంకల్పం ఉంటుందన్నారు.

కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ప్రేమలత విజయకాంత్

కాంచీపురంలో కొత్త బస్టాండు నిర్మాణానికి సన్నాహాలు

బస్టాండు నమూనా

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి మద్రాస్ హైకోర్టు అనుమతించడంతో పొన్నేరికరైలో ఎంపిక చేసిన స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ పనులు మొదలుపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. కాంచీపురం పట్టణ నడిబొడ్డున 7 ఎకరాల్లో 60ఏళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్‌కు బస్సుల రాకపోకలతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో కొత్త బస్టాండు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం నగర శివారులోని పొన్నేరికరైలో 17 ఎకరాల ప్రైవేట్ స్థలాన్ని ఎంపిక చేసింది. అందులో 10 ఎకరాలు బస్టాండు నిర్మాణానికి కేటాయించారు. ఇదిలా ఉండగా స్థలానికి నష్టపరిహారం అందజేయాలని యజమానులు కొన్ని రోజుల క్రితం మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. ఎంపిక చేసిన స్థలంలో బస్టాండు నిర్మాణం చేపట్టవచ్చని కోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో రూ. 35 కోట్ల వ్యయంతో నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది.

డీఎంకే తరఫున పొంగల్ సాయం పంపిణీ

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే యువజన విభాగం తరఫున పొంగల్ సాయం అందజేసే కార్యక్రమం చేపాక్కం శాసనసభ నియోజకవర్గం చింతాద్రిపేటలోని వేదగిరి వీధి, బాలకృష్ణన్ వీధి, రెడ్స్ వీధి ప్రాంతాల్లో శనివారం జరిగింది. డీఎంకే యువజన విభాగ కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని 2 వేల మందికి పొంగల్ సాయం అందించారు. కార్యక్రమంలో డీఎంకే యువజన విభాగ పశ్చిమ జిల్లా కార్యదర్శి చిట్రరసు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న ఉదయనిధి స్టాలిన్

సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో విశ్రాంతి హాలు, డార్మిటరీల ఆధునికీకరణ

స్టేషన్‌లోని విశ్రాంతి హాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు, డార్మిటరీలను ఆధునికీకరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కింద ప్రస్తుతం ఉన్న 9 ఎయిర్ కండిషన్ పడక గదులు, పురుషుల డార్మిటరీలో 23 పడక గదులు, మహిళల డార్మిటరీలో 5 పడక గదులు, ఖాళీ స్థలాలను పూర్తిగా పునరుద్ధరించనున్నారు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన వాతావరణం కల్పించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. స్టేషన్‌లో కాన్‌కోర్స్ ప్రాంతంలో ఉన్న ప్లాట్‌ఫారాలు, వాణిజ్య సంస్థలు, రెస్టారెంట్లను సులభంగా చేరుకోవడానికి సౌకర్యం కల్పిస్తారు. వ్యాపార, పర్యాటక, వైద్య, ఆధ్యాత్మిక తదితరాల కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు సెంట్రల్ రైల్వే స్టేషన్‌కి వస్తున్నారు. స్థాయి పెంచిన సౌకర్యాలు డిమాండ్‌ను తీర్చగలవని అధికారులు అంటున్నారు. ఇందు కోసం అర్హత, అనుభవం కలిగిన సంస్థలను వేలం ద్వారా ఆహ్వానిస్తారు. విశ్రాంతి గదులు, డార్మిటరీల పునరుద్ధరణ, నిర్వహణ 5 ఏళ్ల సంబంధిత సంస్థలకు అప్పగిస్తారు. పనితీరు సంతృప్తికరంగా ఉంటే మరో రెండేళ్లు పొడిగిస్తారు.

కొడికొట్టై టోల్‌ప్లాజాలో చీకట్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా దేవకోట్టై సమీపం తిరుచ్చి-రామేశ్వరం హైవేలో ఉన్న కొడికొట్టై టోల్‌ప్లాజాలో శనివారం తెల్లవారుజామున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అక్కడున్న జనరేటర్‌లో ఇంధనం లేకపోవడంతో టోల్ ప్లాజా పూర్తిగా చీకటితో నిండిపోయింది. టోల్ వసూలు చేయలేని పరిస్థితి నెలకొంది.

EENADU Classifieds

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

LAND FOR SALE

GENERAL

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు.Ph:97423 34939, 81476 64939.

JOBS

Urgent Openings for the Position of Production Manager Experience: 8+Yrs in Paper Covered Copper/Aluminum industry Qualification: B.E in Mechanical/ Electrical Engineering Responsible for Production Planning, Process Control, Installation of Plant, Equipment and Maintenance, Manpower Handling Location: Mangalore- Karnataka. applypost2024@gmail.com

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఐసీఎఫ్‌కు అత్యుత్తమ పురస్కారం

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి పురస్కారం అందుకుంటున్న యు.సుబ్బారావు

వడపళని, న్యూస్‌టుడే: బోగీల ఉత్పత్తిలో 2024-25 కాలానికిగాను అసాధారణమైన ప్రతిభ కనబరచినందుకు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)కు 'బెస్ట్ ప్రొడక్షన్ యూనిట్ షీల్డ్' లభించింది. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి ఐసీఎఫ్ జనరల్ మేనేజరు సుబ్బారావు పురస్కారాన్ని అందుకున్నారు. కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమన్న, రైల్వే బోర్డు సీనియర్ అధికారులు, ఐసీఎఫ్ ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ సీతారామ్ ప్రసాద్ పాల్గొన్నారని ఐసీఎఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది.

అవినీతిలో మునిగిన డీఎంకే

మాట్లాడుతున్న నితిన్ నబీన్

ట్రిప్లికేన్: డీఎంకే అవినీతిలో మునిగిపోయిందని, కాంగ్రెస్ కూడా వారితో చేరిందని భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. భాజపా పారిశ్రామికవేత్తల విభాగం తరఫున కోయంబత్తూరులో శనివారం ప్రొఫెషనల్ కనెక్ట్-2026 పేరిట సెమినార్ జరిగింది. నితిన్ నబీన్ మాట్లాడుతూ... తమిళనాడులో ఆర్థిక వృద్ధి బాగుందని, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు, నిపుణులను ఇక్కడ చూడొచ్చని చెప్పారు. వారంతా జీఎస్టీ సవరణతో ప్రయోజనం పొందారని తెలిపారు. తమిళనాడు పురోగతిపై ప్రధాని మోదీ ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. అవినీతిరహిత ప్రభుత్వాన్ని అందించాలనేది ప్రధాని కల అన్నారు. కొంగునాడు అభివృద్ధికి అనువైన ప్రాంతమని, అయితే దురదృష్టవశాత్తు మహిళలకు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, విద్యార్థినులపై దారుణాలు జరుగుతున్నాయని చెప్పారు. కొందరు డీఎంకే మంత్రుల ప్రసంగాలు అసహ్యకరంగా ఉన్నాయన్నారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో కోర్టు ఆదేశాలను పాటించలేదని ఆరోపించారు. డీఎంకేను సాగనంపేందుకు జనం సిద్ధమయ్యారని తెలిపారు.

ఉపాధ్యాయులవి న్యాయమైన డిమాండ్లు: జీకే వాసన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల డిమాండ్లు న్యాయమైనవని, నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు చేస్తున్న సమ్మె 15 రోజులు దాటిన నేపథ్యంలో 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని డీఎంకే ప్రభుత్వం నెరవేర్చకపోవడం దారుణమన్నారు. దాదాపు 22వేల మందికి పైగా ఉపాధ్యాయులు నిరసన తెలుపుతున్నందున పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థుల చదువుపై ప్రభావం పడిందని చెప్పారు. అందువలన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని టీఎంసీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు.

అన్నాను చూసి ఎవరూ భయపడలేదు

మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: అన్నాను చూసి ఎవరూ భయపడలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అన్నారు. కోయంబత్తూరులోని ఉక్కడం కోట ఈశ్వరన్ ఆలయంలో శనివారం నయినార్ నాగేంద్రన్, భాజపా నేత సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం నయినార్ నాగేంద్రన్ విలేకరులతో మాట్లాడుతూ 'జననాయగన్' విడుదలకు భాజపాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఐటీ, ఈడీతో పాటు సెన్సార్‌బోర్డును కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావించారన్నారు. 'పరాశక్తి' సినిమా విడుదలైన సంగతి స్టాలిన్‌కు తెలియదా అని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం సెన్సార్ బోర్డు వ్యవహరిస్తోందని తెలిపారు. 'పరాశక్తి'లో అన్నా సంభాషణలు తొలగించారని, ఆయన్ను చూసి భయమా అన్న విలేకరుల ప్రశ్నకు సెన్సార్ బోర్డుల నిబంధనల ప్రకారం వాటిని తీసేసి ఉండొచ్చని సమాధానమిచ్చారు. అన్నాను చూసి ఎవరికీ భయం లేదని, తాము కూడా ఆయన్ను ప్రశంసిస్తున్నామని పేర్కొన్నారు. అన్నాడీఎంకే-భాజపా కూటమిలో ఎలాంటి సమస్య లేదని, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎడప్పాడి పళనిసామినే అన్నారు. ఎన్నికల తర్వాత విజేతల నుంచి మంత్రులు ఎవరనేది నిర్ణయిస్తామని చెప్పారు

ముఖాముఖిలో సెల్లూరు రాజు, రాజన్ చెల్లప్పా ● పార్టీ నిర్వాహకులకు అభివాదం చేస్తున్న ఈపీఎస్

ఆశావహులకు కొనసాగిన ముఖాముఖి

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే తరఫున రాబోయే ఎన్నికల్లో పోటీకి దరఖాస్తు చేసుకున్న ఆశావహులకు శనివారం రెండోరోజుగా ముఖాముఖి కొనసాగింది. కన్నియాకుమరి జిల్లాలో రెండు నియోజకవర్గాలకు, మదురైలో మూడు, తేని జిల్లాలో రెండు, శివగంగై, రామనాథపురం, తిరునెల్వేలి జిల్లాలో రెండు, విరుదునగర్ తూర్పు తదితర పలు స్థానాలకు దరఖాస్తు చేసుకున్న వారితో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, ఉప ప్రధాన కార్యదర్శి కేపీ మునుసామి, పార్టీ కోశాధికారి దిండుక్కల్ శీనివాసన్, మాజీ మంత్రి వేలుమణి మాట్లాడారు. మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే సెల్లూరు రాజు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు రాజన్ చెల్లప్పా, తలవాయ్ సుందరం తదితరులు కూడా ముఖాముఖికి హాజరయ్యారు.

'జన నాయగన్' పొంగల్‌తో కాంగ్రెస్‌కు సంబంధం లేదు

చెన్నై, న్యూస్‌టుడే: 'జన నాయగన్' పొంగల్ సంబరాలతో కాంగ్రెస్‌కు సంబంధంలేదని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై వెల్లడించారు. అధికారంలో భాగస్వామ్యం డిమాండ్‌ను వినిపిస్తున్న కాంగ్రెస్‌లో ఓ వర్గం కోయంబేడులో 'జన నాయగన్ పొంగల్' పేరిట నిర్వహించే కార్యక్రమంలో భావసారూప్యత ఉన్నవారు పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఇది కాంగ్రెస్‌లో కలకలం సృష్టించడంతో చర్యలు చేపట్టేందుకు సెల్వ పెరుంతగై శనివారం సీనియర్ నేతలతో సమాలోచన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 'జన నాయగన్ పొంగల్' సంబరాలతో తమ పార్టీకి సంబంధం లేదన్నారు. ఆ కార్యక్రమంలో కూటమి వ్యవహారాల గురించి మాట్లాడితే కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మదురై, కోవై మెట్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

మంత్రి తంగం తెన్నరసు

సైదాపేట, న్యూస్‌టుడే: మదురై, కోయంబత్తూర్ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలని తమిళనాడు ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు కోరారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో శనివారం ముందస్తు సమావేశం దిల్లీలో జరిగింది. ఇందులో అన్ని రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రులు పాల్గొన్నారు. తమిళనాడు తరఫున మంత్రి తంగం తెన్నరసు, శాఖ కార్యదర్శి ఉదయచంద్రన్‌లు హాజరయ్యారు. సమావేశంలో తంగం తెన్నరసు మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు రాష్ట్రాల సూచనలు, సలహాలు పొందేందుకు సమావేశం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రాల అభిప్రాయాలను సముచితంగా పరిగణలోకి తీసుకుంటారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. మదురై, కోయంబత్తూరు నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి వివరణాత్మక ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. అయితే ఆ ప్రాజెక్టులను అంగీకారం తెలపకపోవడానికి కేంద్రం తెలిపిన కారణాలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన అనుమతులతో పోలిస్తే విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. కావున కేంద్రం పునఃపరిశీలించి ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న తంగం తెన్నరసు

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ST (ఎరుకల) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సంక్రాంతికి వస్తున్న వా వాత్తియార్



చెన్నై, న్యూస్‌టుడే: నలన్ కుమారసామి దర్శకత్వంలో కార్తిక్, కృతి శెట్టి జంటగా నటించిన చిత్రం 'వా వాత్తియార్'. ఇందులో సత్యరాజ్, రాజ్‌కిరణ్, ఆనంద్ రాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి.ఎం. సుందర్, రమేశ్ తిలక్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మించారు. దీనిని సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

ముందే విడుదలవుతున్న టీటీటీ

చెన్నై: నితిశ్ సహదేవ్ దర్శకత్వంలో జీవా కథానాయకుడిగా నటించిన చిత్రం 'తలైవర్ తంబి తలైమైయిల్'. ఇందులో తంబి రామయ్య, ఇళవరసు, జెన్సన్ దివాకర్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని కణ్ణన్ రవి నిర్మించారు. రాజకీయం కలబోసిన హాస్య చిత్రంగా రూపొందిన ఈ చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల వాయిదా పడటంతో 'తలైవర్ తంబి తలైమైయిల్'ను ముందుగానే 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

విజయ్ సూపర్‌హిట్ చిత్రం తెరి రీరిలీజ్

చెన్నై: అట్లీ దర్శకత్వంలో విజయ్, సమంత, ఎమి జాక్సన్ ప్రధానపాత్రల్లో నటించిన హిట్ చిత్రం 'తెరి'. దీనిని సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న రీరిలీజ్ చేయనున్నట్లు నిర్మాత కలైపులి ఎస్.థాణు ప్రకటించారు. 'జన నాయగన్' చిత్రం విడుదల వాయిదాతో నిరాశకు గురైన విజయ్ అభిమానులను ఈ ప్రకటన ఉత్సాహానికి గురి చేసింది.

డిమాంటి కాలనీ-3 విడుదలకు ముందే కలెక్షన్లు

చెన్నై: అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్‌గా రూపొంది 2015లో విడుదలైన 'డిమాంటి కాలనీ' భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో దానికి ప్రస్తుతం మూడో భాగం కూడా రూపొందుతున్న విషయం తెలిసిందే. పేషన్ స్టూడియోస్, గోల్డ్ మైన్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మేలో వేసవి సెలవులకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలో చిత్రం ఆడియో హక్కులను టి-సిరీస్ సౌత్, టీవీ, ఓటీటీ హక్కులను జీ తమిళ్, జీ5 సంస్థలు సొంతం చేసుకున్నాయి. వీటి ద్వారా విడుదలకు ముందే చిత్రం రూ.50కోట్లను వసూలు చేసినట్లు సమాచారం.

పరాశక్తి తిలకించిన నటీనటులు

థియేటర్ల వద్ద శ్రీలీల, షాలినీ

● రవి మోహన్

చెన్నై: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల, అధర్వ మురళి, రవి మోహన్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన 'పరాశక్తి' శనివారం విడుదలైంది. నటి శ్రీలీల, అజిత్‌కుమార్ సతీమణి, నటి అయిన షాలినీ తదితరులు చెన్నై సత్యం థియేటరులో ఈ చిత్రాన్ని చూసేందుకు వచ్చారు. నటుడు రవి మోహన్, కెనీషా జంటగా కాశీ థియేటరులో వీక్షించారు.

జయలలిత కూతురినంటూ అన్నాడీఎంకే కార్యాలయానికి వచ్చిన మహిళ

సైదాపేట, న్యూస్‌టుడే: జయలలిత కూతురినంటూ అన్నాడీఎంకే కార్యాలయానికి ఓ మహిళ రావటంతో కొంతసేపు కలకలం రేగింది. అన్నాడీఎంకేలో శుక్రవారం నుంచి ఆశావహులకు ముఖాముఖి ప్రారంభమైంది. జయలలిత కూతురినంటూ అన్నాడీఎంకే కార్యాలయంలోకి జయలక్ష్మి అనే మహిళ శనివారం వచ్చింది. తేని జిల్లా ఆండిపట్టి నియోజకవర్గంలో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నానని తెలిపింది. అన్నాడీఎంకే నిర్వాహకులు, ఆ మహిళకు వాగ్వాదం ఏర్పడింది. మహిళను పార్టీ కార్యాలయం నుంచి బయటకు పంపేశారు. గతంలోనూ ఇదే మహిళ తాను జయలలిత కుమార్తెనని చెప్పటం గమనార్హం.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

సైకిళ్లు అందుకున్న విద్యార్థులతో ఎంపీ ధరణివేందన్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం తచ్చూర్ ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ఆరణి ఆర్డీవో శివ అధ్యక్షత వహించారు. ఎంపీ ఎంఎస్ ధరణివేందన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని 86 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివానందం, పశ్చిమ యూనియన్ కార్యదర్శి దురై మామధు, జిల్లా ఉప కార్యదర్శి జయరాణి రవి, మున్సిపాలిటీ అధ్యక్షులు ఏసీ మణి తదితరులు పాల్గొన్నారు.

నీళ్లట్యాంకు ప్రారంభం

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా శివగలై పంచాయతీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న నీళ్ల ట్యాంకు (ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్)ని శనివారం ఎంపీ కనిమొళి ప్రారంభించారు. అనంతరం శివగళై పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లను అందజేశారు.

చెన్నై తండైయార్‌పేట్టై జోన్ కల్యాణపురంలోని చెన్నై మహోన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం 'నలం కాక్కుం స్టాలిన్' వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం
- న్యూస్‌టుడే, చెన్నై

కోయంబేడు మార్కెట్‌కు భారీగా వస్తున్న చెరకు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పొంగల్ ముందే కోయంబేడు మార్కెట్‌కి చెరకు రాక అమాంతం పెరిగింది. ప్రత్యేక సంతలో అమ్మకాలు ఊపందుకున్నాయి. చెరకు గడల కట్ట రూ.300 నుంచి రూ.600 వరకు విక్రయిస్తున్నారు. పండుగలకు ముఖ్యంగా చెరకు, పసుపు, అల్లం, బెల్లం ప్రధాన వస్తువులు కావడంతో డిమాండ్ పెరిగింది. కోయంబేడు మార్కెట్ నిర్వహణ కమిటీ సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేక సంత ఏర్పాటు చేసింది. ఇక్కడ అన్ని వస్తువులు ఒకేచోట లభ్యమవుతున్నాయి. మదురై, దిండివనం, విళుపురం సహా పలు జిల్లాల నుంచి 200 టన్నులకు పైగా చెరకు వచ్చింది. ఇంకా వస్తూనే ఉంది.

ఈరోడ్ జిల్లాలో 59,412 మందికి 108 సేవలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లాలో గతేడాది 59,412 మంది 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకున్నట్లు జిల్లా 108 అంబులెన్స్‌ల విభాగ మేనేజరు ఉదయనిధి, కన్వీనర్ అంబిగాసన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది ప్రమాదంలో చిక్కుకున్న 14,169 మందిని ఆస్పత్రులకు తరలించారని, 386 మంది గర్భిణులు, 3,634 మంది హృద్రోగులు, 1,145 మంది శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్నవారు, 829 మంది ఇతర వ్యాధులు ఉన్నవారు, 444 మంది మాతా, శిశువులను కలిపి మొత్తం 59,412 మందిని సకాలంలో ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

పూందమల్లి, పోరూర్ మధ్య 20న మెట్రో రైలు ట్రయల్ రన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పూందమల్లి, పోరూర్ మధ్య మెట్రో రైళ్ల సేవలకు రైల్వే బోర్డు తాత్కాలిక భద్రతా ధ్రువీకరణపత్రం (సేఫ్టీ సర్టిఫికెట్) అందజేసింది. ట్రయల్ రన్ ఈ నెల 20వ తేదీ నిర్వహించనున్నామని, అప్పుడు శాశ్వత సేఫ్టీ సర్టిఫికెట్ అందుతుందని అధికారులు తెలిపారు. చెన్నైలో రెండో విడత మెట్రో రైలు ప్రాజెక్టు పూందమల్లి నుంచి లైట్‌హౌస్ వరకు నాలుగో మార్గంలో పూందమల్లి-పోరూర్ కూడలి వరకు 10 కి.మీ దూరానికి సేవలు గతేడాది డిసెంబరులో అందుబాటులోకి వస్తాయని ప్రయాణికులు ఎదురుచూశారు. అయితే భద్రతా ధ్రువపత్రం అందని కారణంగా జాప్యం జరిగింది. ఈ క్రమంలో సిగ్నల్ వ్యవస్థకు రైల్వే బోర్డు అనుమతిచ్చింది. అందువల్ల తుది పరిశీలన ఈ నెల 20వ తేదీ జరుగుతుందని, అప్పుడు శాశ్వత ధ్రువపత్రం అందుతుందని అధికారులు తెలిపారు.

కనులపండువగా చంద్రశేఖరుని ఊరేగింపు

వృషభ వాహనంపై ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరాయణ పుణ్యకాల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదో రోజైన శనివారం మూలమూర్తికి సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. తర్వాత ఉత్సవమూర్తులైన ఉన్నాములై సమేత చంద్రశేఖర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి వృషభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భాజపా యూనియన్ అధ్యక్షుల నియామకం

కేశవన్, పంచాక్షరం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: ఆరణి శాసనసభ నియోజకవర్గంలో తూర్పు, దక్షిణ యూనియన్లకు కొత్త అధ్యక్షులను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఆరణి దక్షిణ యూనియన్ అధ్యక్షుడిగా కేశవన్, తూర్పు యూనియన్ అధ్యక్షుడిగా పంచాక్షరం నియమితులయ్యారు. వారిని జిల్లా అధ్యక్షురాలు కవితా వెంకటేశం సిఫారసు చేయగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. చక్రవర్తి నియమించారు.

పొంగల్ ప్రత్యేకం.. మట్టి కుండల్లో నైవేద్యం

సూర్యనగరంలో జోరందుకున్న తయారీ

తిరుత్తణి, న్యూస్‌టుడే: పొంగల్ సమీపిస్తున్న నేపథ్యంలో తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపం సూర్యనగరం గ్రామంలో మట్టి కుండల తయారీ జోరందుకుంది. తమిళ సంప్రదాయం ప్రకారం పొంగల్ పర్వదినం నాడు కొత్త మట్టి కుండలో పొంగలి వండి సూర్య భగవానుడికి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. 'పళయన కళిదలుమ్ పుదియన పుగుదలుమ్ (పాతవి పోయి కొత్తవి రావాలి)' అనే నినాదంతో భోగి మంటలు వేస్తారు. మరుసటి రోజు కొత్త పాత్రల్లో వంట చేయడం విశేషంగా భావిస్తారు. ఈ నేపథ్యంలోనే మట్టి కుండలకు, మట్టి పొయ్యిలకు డిమాండ్ పెరిగింది.

కులవృత్తికి జీవం

సూర్యనగరం గ్రామం మట్టి పాత్రల తయారీకి పెట్టింది పేరు. ఇక్కడి కుమ్మరులు తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఈ కళను నమ్ముకుని జీవిస్తున్నారు. పొంగల్ కోసం వారు ప్రత్యేకంగా వివిధ పరిమాణాల్లో అందమైన మట్టి కుండలు, సంప్రదాయ మట్టి పొయ్యిలు, పూజల కోసం ప్రమిదలు తయారు చేస్తున్నారు. చెరువుల నుంచి సేకరించిన

కుండల తయారీలో నిమగ్నమైన ఓ వృద్ధుడు

బంకమట్టిని శుద్ధి చేసి చక్రంపై పాత్రలను రూపొందించి, ఆపై ఆరబెట్టి చూళ వేసి పక్కాగా సిద్ధం చేస్తున్నారు.

ఎడ్లబండ్లపై మార్కెట్‌కు తరలింపు

ప్రస్తుతం అక్కడ తయారైన కుండలు తిరుత్తణి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తరలుతున్నాయి. వీటిని రవాణా చేయడానికి ఇప్పటికీ చాలా మంది ఎడ్లబండ్లను ఉపయోగించడం విశేషం. పండుగ దగ్గరపడుతుండటంతో తమ శ్రమకు తగిన ఫలితం దక్కుతుందని, విక్రయాలు జోరుగా సాగుతాయని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పండుగ సీజన్‌లో ప్లాస్టిక్, స్టీలు పాత్రల కంటే మట్టి పాత్రలనే వాడాలని, తద్వారా పర్యావరణంతో పాటు సంప్రదాయాన్ని కాపాడవచ్చని స్థానికులు కోరుతున్నారు.

మట్టి తవ్వకంపై నిషేధం ఎత్తేయాలి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట, పెరియపాళ్యం, పాలవాక్కం, లచ్చివాక్కం, అగరం తదితర ప్రాంతాల్లోని కుమ్మరులు మట్టి కుండల తయారీలో నిమగ్నమయ్యారు. పరిమాణానికి తగ్గట్లు రూ.30 నుంచి రూ.250కి విక్రయిస్తున్నారు. అయితే చెరువుల్లో లభించే బంకమట్టితో కుండలు తయారు చేస్తారు. ఈ మట్టి తవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో మట్టి కొనుగోలు చేసి కుండలు తయారు చేస్తుండటంతో గిట్టుబాటు కావడంలేదని అగరం గ్రామానికి చెందిన కుమ్మరి కణ్ణన్ వాపోయారు.

యువతిని లైంగికంగా వేధించిన వ్యక్తి అరెస్టు

రాజేష్

ప్యారిస్, న్యూస్‌టుడే: యువతిని లైంగిక వేధింపులకి గురిచేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై కీళ్పాక్కంకి చెందిన 22ఏళ్ల యువతి చెన్నైలోని ఓ కళాశాలలో చదువుతోంది. ఈ నేపథ్యంలో ఆమె ఈ నెల 8వ తేదీ రాత్రి అన్నాసాలైలో ఉన్న సినిమా థియేటర్‌కి వెళ్లింది. అప్పుడు అక్కడ ఓ వ్యక్తి ఆమెను లైంగిక వేధింపులకి గురిచేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు రాజేష్‌ని అరెస్టు చేశారు. శనివారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన కేసులో ఇద్దరు...

అరెస్టైన త్యాగరాజన్, తమిళ్‌సెల్వన్

వేలూరు: వేలూరు ఆర్ఎన్ పాళ్యానికి చెందిన షాజహాన్‌కు సదుప్పేరిలో 1.30 ఎకరాల భూమి ఉంది. దానిని అమ్మడానికి అదే ప్రాంతానికి చెందిన అబ్దుల్ లతీఫ్, మహ్మద్ అయూబ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. వారిద్దరూ ఆ భూమిని నివాస స్థలాలుగా మార్చి అమ్మడానికి స్థానికంగా ఉన్న సయ్యద్ ఫరూఖ్‌ను సంప్రదించారు. ఆయన కరుంగంపుత్తూరుకు చెందిన మధ్యవర్తి త్యాగరాజన్‌ను సంప్రదించి ప్లాట్లుగా మార్చే పనిలో ఉన్నారు. ఈ పనులు 2023 నుంచి జరుగుతున్నాయి. ప్లాట్లుగా మార్చడానికి ప్రభుత్వ అనుమతి పొందడంలో జాప్యం జరిగింది. దీంతో త్యాగరాజన్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న పోస్టల్ ఉద్యోగి తమిళ్‌సెల్వన్‌ను సంప్రదించాడు. భూమిని నివాస స్థలాలుగా మార్చడానికి నిరభ్యంతర ధ్రువపత్రం తీసివ్వాలని చెప్పాడు. అందుకోసం తమిళ్‌సెల్వన్ కొంత కమీషన్ తీసుకుని కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ధ్రువపత్రం ఇచ్చాడు. అదేవిధంగా ఆరణికి చెందిన జయగణేశ్ అనే వ్యక్తి ఇళ్ల స్థలాల ఆమోదం కోసం నకిలీ డీటీసీపీ సర్టిఫికెట్‌ను చేసి ఇచ్చాడు. జిల్లా రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకున్నప్పుడు జత చేసిన ఆధారాలను పరిశీలించగా.. కలెక్టర్ సంతకం, ఇతర విషయాలు నకిలీవని తెలిసింది. డీఆర్వో శివసుబ్రమణ్యం వేలూర్ సౌత్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ తిరునావుక్కరసు నేతృత్వంలో దర్యాప్తు జరిగింది. మోసానికి పాల్పడినట్లు తేలడంతో త్యాగరాజన్, తమిళ్‌సెల్వన్‌ని అరెస్టు చేశారు. ఈ కేసుతో సంబంధమున్న సయ్యద్ ఫరూఖ్, జయగణేశ్ కోసం గాలిస్తున్నారు.

నగలు చోరీ చేసిన ఇద్దరు ఉద్యోగులు...

ప్రవీణ్‌కుమార్, యువరాజ్

ప్యారిస్: చెన్నై టీనగర్ ఉస్మాన్ రోడ్డులో పాత బంగారు నగలను కొనుగోలు చేసే సంస్థ ఉంది. ఇందులో కార్తీక్ శ్రీరామచంద్రన్ మేనేజరుగా పనిచేస్తున్నారు. ఈయన లెక్కలు సరిచూడగా 10 సవర్ల నగలు తగ్గాయి. సిబ్బంది ప్రవీణ్‌కుమార్, యువరాజ్ తదితర ముగ్గురు కొంచెం కొంచెంగా కాజేసినట్లు తేలింది. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి ప్రవీణ్‌కుమార్, యువరాజ్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి 22 గ్రాముల నగలను స్వాధీనం చేసుకున్నారు.

మిఠాయి తినిపించి నగ కాజేసిన మహిళ...

రమణమ్మ

ప్యారిస్: చెన్నై ట్రిప్లికేన్‌కి చెందిన సుజాత టైలర్. ఈమెకు పరిచయం ఉన్న రమణమ్మ అనే మహిళ ఈ నెల 7వ తేదీ దుస్తులు కుట్టించుకునేందుకు వచ్చింది. ఆమె వెంట తెచ్చిన మిఠాయి సుజాతకు పెట్టింది. అది తిన్న సుజాత స్పృహకోల్పోవడంతో ఆమె ధరించిన 6 సవర్ల తాళి గొలుసు తీసుకుని పారిపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి రమణమ్మని శుక్రవారం అరెస్టు చేశారు. ఆమె డిసెంబరు 17వ తేదీ మహారాజన్ అనే వ్యక్తి ఇంట్లో 20 సవర్ల నగలు చోరీ చేసినట్లు తెలిసింది. ఆమె నుంచి మొత్తం 19 సవర్ల నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చోరీలకు పాల్పడుతున్న ముఠా...

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రద్దీ ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని మహిళల మెడల్లోని బంగారు గొలుసులను కత్తిరించి అపహరించే దొంగల ముఠాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణా పోలీసులు పట్టుకున్నారు. ప్రొద్దుటూరు, నందలూరు ప్రాంతాల్లో నమోదైన కేసుల్లో మొత్తం 53 గ్రాముల రెండు బంగారం గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. గత నెల 28న ప్రొద్దుటూరుకు చెందిన పార్వతమ్మ సొంతపని నిమిత్తం పట్టణంలోని బొల్లవరం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రాజీవ్ కూడలి వద్ద ఆటో ఎక్కారు. అప్పటికే ఆ వాహనంలో కొందరు మహిళలు ఉండగా కాసేపటికి మరికొందరు ఎక్కారు. పార్వతమ్మ మెడలోని దాదాపు 30 గ్రాముల బంగారం గొలుసును కత్తిరించి దువ్వూరు క్రాస్‌రోడ్డు వద్ద నలుగురు మహిళలు ఆటో దిగి కారులో వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత గొలుసు అపహరించారని గుర్తించిన పార్వతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని నంగనూరు పల్లె క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన నాగమణి అలియాస్ నాగమ్మ, వెంకటరమణరేఖ, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కారు డ్రైవర్ రాచనేని అర్జున్‌ను అరెస్టు చేసి విచారించడంతో నేరం ఒప్పుకున్నారు. దీంతో పాటు గత నెల 29న నందలూరులోని బస్టాండ్ వద్ద వల్లూరు సౌభాగ్యమ్మ బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలోని బంగారం గొలుసు కత్తిరించారు. ఈ ఘటనపై నందలూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ గొలుసును కూడా తామే అపహరించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు.

ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని మోసగించిన నిందితుడు..

క్రైం కార్నర్

పీటర్ అరివరసన్

ప్యారిస్: చెన్నై పాలవాక్కంకి చెందిన ఉమ అనే మహిళ తన కుమార్తెకు ఎంబీబీఎస్ సీటు కోసం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పోరూర్‌లో ఉన్న ప్రైవేటు వైద్య కళాశాలలో సీటు ఇప్పిస్తానని, అందుకు రూ.10 లక్షలు ఖర్చవుతుందని పీటర్ అరివరసన్ అనే వ్యక్తి ఆమెకు చెప్పాడు. నమ్మిన ఆమె రెండు విడతలుగా రూ.10 లక్షలు ఇచ్చింది. తర్వాత కళాశాల ఫీజు కట్టాలని చెప్పి మరో రూ.1.65 లక్షలు అడగడంతో ఇచ్చింది. అనంతరం మోసపోయినట్లు గ్రహించిన ఉమ నీలాంగరై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేసి పీటర్ అరివరసన్‌ని అరెస్టు చేశారు. దర్యాప్తులో అతను పలువురిని ఇలానే మోసగించినట్లు తేలింది. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

రూ.80 లక్షల మోసానికి పాల్పడిన ఇద్దరు...

అరెస్టయిన నిందితులు

ప్యారిస్: ప్రైవేటు కంపెనీ సీఈవోగా ఎస్ఎంఎస్ చేసి రూ.80 లక్షలు కాజేసిన కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై నుంగంబాక్కంకి చెందిన ప్రాణధర్థిహరన్ ప్రైవేటు సిమెంట్ కంపెనీలో సీనియర్ మేనేజరుగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈయనకు ప్రైవేటు కంపెనీ సీఈవో పేరుతో కృష్ణమూర్తి సురేష్ అనే వ్యక్తి ఎస్ఎంఎస్ చేసి పరిచయం చేసుకున్నాడు. సిరి ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాకి రూ.80 లక్షలు బదిలీ చేయాలని చెప్పడంతో నమ్మిన ప్రాణధర్థిహరన్ నగదు బదిలీ చేశారు. అనంతరం విషయాన్ని తన కంపెనీ సీఈవోకి చెప్పడంతో తాను ఎవరికీ నగదు పంపమని చెప్పలేదని తెలిపారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన ప్రాణధర్థిహరన్ చెన్నై పోలీసు కమిషనరు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా.. కర్ణాటక రాష్ట్రం మైసూర్‌కి చెందిన ముహమ్మద్ అర్బస్, హషీర్ అక్తర్ అనే వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు నగదు వెళ్లినట్లు తెలిసింది. అనంతరం పోలీసులు బెంగళూరు చేరుకుని నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు రుణం ఇప్పిస్తామని మోసగించిన ఇద్దరు...

హరినాదార్, బాలసుబ్రమణియం

ప్యారిస్: చెన్నై కోయంబేడుకి చెందిన ఆనందకుమార్ పారిశ్రామికవేత్త. ఈయన వ్యాపారానికి డబ్బు అవసరం కావడంతో బంధువు ద్వారా పరిచయమైన బాలసుబ్రమణియం అలియాస్ బాలుని సంప్రదించారు. అనంతరం అతని ద్వారా పరిచయమైన హరినాడార్, మరికొందరు రూ.35 కోట్లు బ్యాంకు రుణం ఇప్పిస్తామని చెప్పారు. అందుకు 2 శాతం కమీషన్‌గా రూ.70 లక్షలు ఇవ్వాలని చెప్పడంతో ఆనందకుమార్ రూ.70 లక్షలు ఇచ్చారు. అనంతరం ఆయనకు రూ.35 కోట్లకు బ్యాంకు డీడీలు అందజేశారు. తర్వాత అవి నకిలీవని తెలియడంతో చెన్నై పోలీసు కమిషనరు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా.. తిరునెల్వేలికి చెందిన హరినాడార్ ముఖ్య సూత్రధారిగా వ్యవహరించి తన అనుచరులతో కలిసి మోసానికి పాల్పడినట్లు తెలిసింది. అనంతరం పోలీసులు సేలంకి చెందిన బాలసుబ్రమణియన్, హరినాడార్‌ని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.12 లక్షల నగదు, 7 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు. పరారీలో ఉన్న మిగతావారి కోసం గాలిస్తున్నారు.

నకిలీ వైద్యుడు...



నిందితుడు సింగారం

వేలూరు: తిరుపత్తూరు సమీపం విట్టూర్‌లో గత కొన్ని నెలలుగా క్లినిక్‌లు పెరుగుతున్నట్లు వైద్యాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఆ మేరకు శుక్రవారం సాయంత్రం తిరుపత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి శివకుమార్ నేతృత్వంలో వైద్య బృందం విట్టూర్‌లో తనిఖీలు నిర్వహించింది. ప్లస్‌టూ వరకు చదివి సింగారం(53) అనే వ్యక్తి క్లినిక్ నడుపుతున్నట్లు గుర్తించారు. అదేవిధంగా మరికొంత దూరంలో సెల్వం అనే వ్యక్తి పదో తరగతి చదివి వైద్యం చేస్తున్నట్లు తెలుసుకున్నారు. అతన్ని పట్టుకోవడానికి వెళ్లగా పారిపోయాడు. శివకుమార్ ఫిర్యాదు మేరకు కురిసిలాపట్టు పోలీసులు సింగారాన్ని అరెస్టు చేశారు. అతని క్లినిక్ నుంచి మందులు స్వాధీనం చేసుకుని సీలు వేశారు.

చర్చిలో చోరీకి పాల్పడిన నిందితుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ పూంగానగర్‌లోని చర్చిలో రెండ్రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి 50 కిలోల పంచలోహ దీపం, ఓ ల్యాప్‌టాప్ ఎత్తుకెళ్లారు. చర్చి నిర్వాహకుడు సామువేల్ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి జీఎన్ రోడ్డుకు చెందిన రంజిత్ అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేశారు.

ప్రమాదంలో ధాన్యం కొనుగోలు కేంద్ర ఉద్యోగి మృతి

పళ్లిపట్టు: వేలూర్ జిల్లా మోసూర్ గ్రామానికి చెందిన సుందరం కుమారుడు వివేక్‌కుమార్(35) ద్విచక్ర వాహనంపై శుక్రవారం రాత్రి తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు సమీపం ఈచంబాడిలోని బంధువైన మోహన్(39) ఇంటికి బయల్దేరాడు. కుమారరాజుపేట గ్రామం వద్ద మట్టికుప్పను ఢీకొనడంతో కిందపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడు మోసూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైటర్‌గా పనిచేస్తున్నాడు.

మినీ బస్సు బోల్తాపడిన ఘటనలో మహిళ...

విల్లివాక్కం: ఊటీ సమీపంలో 100 అడుగుల పల్లంలో మినీ బస్సు బోల్తాపడిన ఘటనలో ఓ మహిళ మృతి చెందారు. నీలగిరి జిల్లా ఊటీ నుంచి బుధవారం తంగాడు గ్రామానికి వెళ్తున్న మినీ బస్సు 100 అడుగుల లోతులో పడగా 32 మంది గాయపడిన విషయం తెలిసిందే. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అందులో పవళం(60) అనే మహిళ కోవైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.

ఇల్లు లీజుకిస్తామని నగదు మోసం

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై ఓట్టేరికి చెందిన కమల్ అనే వ్యక్తి 2024లో లీజుకు ఇంటి కోసం వెతుకుతుండగా మధ్యవర్తి ద్వారా పరిచయమైన గాయత్రి, ఆమె భర్త గాడ్విన్.. తమకు అయనావరంలో ఇల్లు ఉందని, లీజుకు ఇస్తామని చెప్పారు. అందుకు రూ.8 లక్షలు ఇవ్వాలని చెప్పడంతో రూ.6 లక్షలు ఇచ్చిన కమల్ మిగిలిన డబ్బులు ఇంట్లో చేరిన తర్వాత ఇస్తానని చెప్పాడు. అయితే గాడ్విన్ దంపతులు ఇల్లు ఇవ్వలేదు. తర్వాత రూ.2.5 లక్షలు తిరిగిచ్చారు. దీంతో కమల్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి గాడ్విన్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న గాయత్రి కోసం గాలిస్తున్నారు.

సబ్బుల తయారీ పరిశ్రమలో సామగ్రి చోరీ

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం సిద్ధరాజుకండ్రిగలో ప్రైవేటు సబ్బుల తయారీ కర్మాగారం ఉంది. ఇందులోని సుమారు 4 లక్షల విలువైన సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం చోరీ చేశారు. మేనేజర్ సుబ్రమణ్యాన్ ఫిర్యాదు మేరకు సిప్కాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

శ్రీవారి ఆలయంలో రద్దీ **ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం రద్దీ నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడిని దర్శించుకుని తరించారు. దర్శనానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వచ్చేస్తున్నాం.. పండగలా..

ఏలూరులో బస్సుల కోసం నిరీక్షణ

సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు బయలుదేరిన జనంతో ఏలూరు బస్టాండ్ కిటకిటలాడుతోంది. పండగ నేపథ్యంలో అదనపు సర్వీసులు నడుపుతున్నామని అధికారులు చెప్పినా ప్రయాణికులకు తగినట్లు లేకపోవడంతో బస్టాండ్‌లో నిరీక్షించాల్సి వచ్చింది. మరోవైపు హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి వస్తున్న వాహనాలు కలపర్రు టోల్‌గేట్‌కు రెండు వైపులా పెద్దఎత్తున బారులు తీరడంతో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. - ఈనాడు, ఏలూరు

కలపర్రు టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ

చేయలేక కాదు.. చేతుల్లో ఏమీ లేక!

శస్త్రచికిత్సల ర్యాంకులో వెనుకబడిన జీజీహెచ్

ఐసీయూ వార్డులోకి వచ్చిన మంచాలు

ఈనాడు-ఏలూరు: రాష్ట్రంలో బోధనాసుపత్రుల పనితీరును అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రధాన శస్త్రచికిత్సలు, ఓపీని పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తుంది. ఇందులో ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో మేజర్ సర్జరీలు లక్ష్యం మేరకు జరగక ర్యాంకింగ్‌లో వెనుకబడింది. ఏలూరుతో పాటే ఏర్పాటైన రాజమహేంద్రవరం, విజయనగరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలు మేజర్ తదితర సర్జరీల్లో కొంచెం మెరుగైన పనితీరును కనబరిచాయి. రెండు రోజుల క్రితం బోధనాసుపత్రుల, వైద్య కళాశాలల పనితీరుపై సూపరింటెండెంట్లు, కళాశాల ప్రధానాచార్యులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. ఏలూరులో ప్రసవాలు తక్కువగా ఉండటం, రేడియాలజీ విభాగంలో సేవలు సున్నా ఉండటాన్ని గుర్తించి ఉన్నతాధికారులు ఆరా తీశారు. దీనికి 'ఇక్కడ రేడియాలజిస్టు పోస్టు ఖాళీగా ఉంది. ఎక్స్‌రేలు, సీటీ, ఎమ్మార్ఐ స్కాన్లు పీపీపీ విధానంలో కొనసాగుతున్నాయి. అందువల్ల ఆ కాలమ్ సున్నా చూపించాల్సి వచ్చింది' అని ఇక్కడి ఆసుపత్రి అధికారులు వివరణ ఇచ్చుకున్నట్లు తెలిసింది. ప్రసవాలు కూడా తక్కువగా ఉండటంపై ప్రశ్నించారని సమాచారం.

విజయవాడకు రిఫర్.. గతేడాది డిసెంబరులో ఆసుపత్రిలో మేజర్ సర్జరీల లక్ష్యం 462 కాగా 346 చేశారు. సాధారణ శస్త్రచికిత్సలు 1,980 లక్ష్యానికి 2,184, ప్రసవాలు 240కు 238 అయ్యాయి. ఎముకలు-కీళ్లు, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లోనూ చాలా తక్కువగా జరుగుతున్నాయి. వైద్యులు కొందరు ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని, ఇక్కడ కన్నా విజయవాడలో చేసుకోవడం మంచిదని అక్కడికి పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆపరేషన్ థియేటర్లు (ఓటీ), పరికరాలు ఉన్నా కొన్ని విభాగాల్లో చేయడం లేదని తెలిసింది. వాటిని ఇక్కడే చేసే లక్ష్యం అవలీలగా అధిగమించవచ్చు.

ప్రతిదీ చేసేలా చర్యలు తీసుకుంటాం.. ఓపీ వివరాలు ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఈహెచ్‌ఆర్) పోర్టల్‌లో నమోదు చేయాలి. ఇది చేయకపోతే కొంత వెనుకబడతాం. దీన్ని అధిగమిస్తాం. రేడియాలజిస్టు లేని విషయాన్ని గతంలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొన్ని విభాగాల్లో మేజర్ సర్జరీలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. సాధ్యమైనంత వరకు ప్రతిదీ ఆసుపత్రిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకుని మెరుగుపర్చుకుంటాం. - ఆచార్య ఎం.ఎస్.రాజు, సూపరింటెండెంట్, ఏలూరు బోధనాసుపత్రి

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ పే యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

20 నుంచి పోలవరంలో విదేశీ నిపుణుల పర్యటన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న పనులను ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు పరిశీలించేందుకు విదేశీ నిపుణుల బృందం వస్తున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. డయాఫ్రంవాల్ నిర్మాణం, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ పనులను నిపుణులు రిచర్డ్ డోన్నెల్లీ, గియాన్ ఫ్రాంక్ డి.సిస్కో, డేవిడ్ బి.పాల్ పరిశీలించి.. అవసరమైన సూచనలు చేస్తారన్నారు. పనులకు సంబంధించి చేసిన పరీక్షల నివేదికలను పరిశీలిస్తారని, కుంగిన గైడ్‌బండ్‌ను పరిగణనలోకి తీసుకుని పలు సూచనలు చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. వారి వెంట కేంద్ర జల సంఘంలోని ముఖ్య ప్రతినిధులు వస్తారని చెప్పారు.

ఎగిరెళ్లి పట్టేసి.. పాయింట్ కొట్టేసి

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అవసరమని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శనివారం నూజివీడు మండలం మీర్జాపురంలో వారది కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన కొద్దిసేపు తిలకించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రత్యర్థులను మట్టి కరిపించి పాయింట్లు సాధించారు. - నూజివీడు రూరల్, న్యూస్‌టుడే

శిలాఫలకం వద్ద జనార్దన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు, ర.భ.శా. సీఈ శ్రీనివాసరెడ్డి

రూ.22.5 కోట్లతో రోడ్ల అభివృద్ధి: మంత్రి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో రోడ్ల అభివృద్ధికి రూ.22.5 కోట్లు మంజూరు చేసినట్లు ర.భ.శా. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. రూ.2.60 కోట్ల వ్యయంతో స్థానిక గూడ్స్ షెడ్ రోడ్డు నిర్మాణానికి శనివారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రహదారుల ప్రగతిని విస్మరించిందన్నారు. తొమ్మిది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.1,021 కోట్లతో 25 వేల కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు, ర.భ.శా. రాష్ట్ర రహదారుల చీఫ్ ఇంజినీర్ ఎల్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

న్యాయమూర్తుల నియామకం

ఈనాడు-ఏలూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు పలువురిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్లుగా నియమించారు. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు చొదిమెళ్లకు చెందిన రావూరి మురళీకృష్ణను రెండో ప్రత్యేక జుడీషియల్ మెజిస్ట్రేట్‌గా, ఏలూరు అమీనాపేటకు చెందిన ఎన్.ఎస్.వి.ఎస్.ప్రసాదరావును ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్‌గా ఏలూరు కోర్టులో నియమించారు. జంగారెడ్డిగూడెంలో స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్‌గా నక్కా వెంకటేశ్వర్లకు పోస్టింగ్ ఇచ్చారు. పాలకొల్లుకు చెందిన సంకలవల్లి శ్రీరామ్, గోపాలపురం మండలం దొమ్మరపేట-పిట్టాలకు చెందిన బి.వెంకటేశ్వర్లును కొవ్వూరు కోర్టుల్లో, తాడేపల్లిగూడేనికి చెందిన జీవీపీ సత్యనారాయణమూర్తిని తణుకులో, నల్లి శంకరరావును నరసాపురంలో, పాలకొల్లుకు చెందిన పెంకి సత్యనారాయణను పాలకొల్లు కోర్టులో నియమించారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రి.నెం.46/బి

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్ : 0883-2444083

రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్

తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,** ఈ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

వ. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్ట్ పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల వరకు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్ : **www.jcub.in** నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి అప్లికేషన్ లో తెలిపిన విధంగా అవసరమైన కాపీలను జతచేసి **ది.31-01-2026** తేదీ లోపు అందేటట్లుగా పోస్ట్ ద్వారా గానీ స్వయంగా గానీ క్రింది అడ్రస్‌కు పంపవలయును. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో **"The Jampeta Co-Operative Urban Bank Ltd., Rajamahendravaram"** వారి పేరున రాజమహేంద్రవరంలో చెల్లించే విధంగా పంపవలయును.

అర్హులైన అభ్యర్థుల నుండి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించుట ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు 3 సంవత్సరములు సంతృప్తికర సర్వీసు తరువాత అవసరానుగుణం గా పర్మినెంట్ చేయబడి, పోస్టులకు నిర్దేశించిన పే స్కేల్ మరియు ఇతర అలవెన్సులు పొందుటకు అర్హులు. అప్పటివరకు ప్రతి నెలా కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడును.

గమనిక : ప్రకటనలో మార్పులు చేయుటకు మరియు / లేక ఏ కారణము చూపకనే నియామక ప్రక్రియ నిలుపుదల చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. ఈ విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

చిరునామా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.

ప్రదేశం : రాజమహేంద్రవరం సం/-
తేది : 01.01.2026 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD.,

Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083

Recruitment Notification

The Jampeta Co-Operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : **www.jcub.in** and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by **31-01-2026.**

Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.

Address : Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101

Place : Rajamahendravaram Sd/-
Date : 01.01.2026 Chief Executive Officer

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్:- డోర్ నెం.22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకట్రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది **9-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. **జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకట్రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002** మరియు బ్రాంచ్ & అధీకృత అధికారి యొక్క చిరునామా : **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకట్రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది **తెలిపిన ఆస్తిని తేది 09 జనవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.**

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) గుడిమెట్ల వెంకట సత్యనారాయణ, తండ్రి : రామచంద్రరావు, హెచ్ నెం.1-31, ప్రధాన రహదారి, రామాలయం గుడి దగ్గర, చింతలపూడి మండలం, ఉతసముద్రం, పశ్చిమ గోదావరి జిల్లా-534460. **2) గుడిమెట్ల కనక దుర్గ శుభవాణి, భర్త : గుడిమెట్ల వెంకట సత్యనారాయణ,** హెచ్ నెం.1-31, ప్రధాన రహదారి, రామాలయం గుడి దగ్గర, చింతలపూడి మండలం, ఉతసముద్రం, పశ్చిమ గోదావరి జిల్లా-534460. **3) భూక్యా దుర్గారావు,** C/o. భూక్యా దుర్గారావు, హెచ్ నెం.9-5-21, డివిజన్ 5, లంబాడి పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001.	ఋణ ఖాతా నెం. ELRUBTF1511290006 రిఫరెన్స్ క్రింద చెల్లించవలిసిన మొత్తం బకాయి **రూ.58,16,445/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల పదహారు వేల నాలుగు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** డిమాండ్ నోటీసు తేది: **24.10.2025**

గుడిమెట్ల కనక దుర్గ శుభవాణి గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి వివరములు :
పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి సబ్-జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి గ్రామ ఖాతాలు సుఫియాన్‌పేట ఏరియా, జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్. నెం.1068/2 నందు విస్తీర్ణం ఎకరా 2.46 సెంట్లులోని విస్తీర్ణం 400 చ॥గ॥లు లేదా 336 చ॥మీ॥లు. **కొలతలు మరియు హద్దులు : తూర్పు:** సౌందర్యరాజన్ విజయలక్ష్మీ గారి స్థలం - 60 అ॥లు, **దక్షిణం:** దేవరపల్లి కోటేశ్వర రావు గారి స్థలం - 60 అ॥లు, **పడమర:** పంచాయితీ రోడ్డు - 60 అ॥లు, **ఉత్తరం:** సౌందర్యరాజన్ విజయలక్ష్మీ గారి స్థలం - 60 అ॥లు.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్ అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 09.01.2026, ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన). SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ ఇవ్వబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ కిల్లంపల్లి సూర్య ప్రకాష్, తండ్రి : రామబ్రహ్మం, డి.నెం. 6-102, కాటమరెడ్డిపల్లి రోడ్డు, ధర్మాజీగూడెం, లింగాలపాలెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి కిల్లంపల్లి సుధారాణి,** భర్త: శ్రీ కిల్లంపల్లి సూర్య ప్రకాష్, డి.నెం.11-123, పెద్ద వీధి, గణపవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534198. **డిమాండ్ నోటీసు తేది: 04-10-2023**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.10.2023 నాటికి **రూ.54,16,849/- + తేది.05.10.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.05-01-2026** నాటికి **రూ.70,81,650/- + తేది.06.01.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు ఎస్‌ఆర్ఓ, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-44 వద్ద ప్లాట్ నెం.109, ఆర్.ఎస్.నెం.24 లోని 250 చ॥గ॥లు విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది అంతస్తుతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ కిల్లంపల్లి సూర్య ప్రకాష్, తండ్రి : రామబ్రహ్మం గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 801/2010, తేది.08.02.2010 ప్రకారం). **హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** అల్లం ఉపేంద్ర గారి ప్లాట్ నెం.104, **దక్షిణం :** ప్లాట్ నెం.108, **ఉత్తరం :** ప్లాట్ నెం.110.

రిజర్వు ధర : రూ.47,30,000/- **ధరావత్తు : రూ.4,73,000/-** **బిడ్ పెంపుదల : రూ.10,000/-**

ఇ-వేలం తేదీ : 18-02-2026 **సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 17-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో కొంత సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించడమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ విలువ లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% **TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.26QB ద్వారా జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే)

తేది:05-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ కార్యాలయం : డి.నెం.22B-13-8, 2వ ఫ్లోర్, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, పవర్‌పేట, ఏలూరు-534002.
కార్యాలయ చిరునామా : ఏలూరు. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

శ్రీ చల్లా వెంకట సుబ్బారావు కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఈ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో"** మరియు **"ఏమి ఉంటే అది"** ప్రాతిపదికన **20.02.2026** నాడు ఉదయం **11.00** గంటల నుండి మధ్యాహ్నం **01.00** గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు ఋణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **20.09.2023** తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం బాకీ ఉన్న **రూ.53,07,781/-** మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. ELRUBTF220530008

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:
1. **చల్లా వెంకట సుబ్బారావు, తండ్రి: సత్యనారాయణ,** డి.నెం: 6C-4-21, గాజులవారి స్ట్రీట్, టవర్ క్లాక్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001.
2. **చల్లా పద్మ లక్ష్మి, భర్త: వెంకట సుబ్బారావు,** డి.నెం: 6C-4-21, గాజులవారి స్ట్రీట్, టవర్ క్లాక్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001.
3. **కాజ గంగ నాగ సోమేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వరరావు,** డి.నెం: 6D-2-11, ఫ్లాట్ నెం.401, శ్రీపాద శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, యలక్కాయలవారి స్ట్రీట్, క్లాక్ టవర్, 12వ డివిజన్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001.

స్థిరాస్తి యొక్క వివరణ:
(శ్రీ చల్లా వెంకట సుబ్బారావు గారికి చెందిన ఆస్తి: దస్తావేజు నెం.6752/2019 'A' షెడ్యూల్ క్రింద గల ఆస్తి)

ఐటమ్ నెం-01: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు మున్సిపల్ ఏరియా, గడియార స్తంభం సమీపంలో, చీమకుర్తి వారి వీధి, గాజులవారి లేన్, బి-వార్డు, ప్రస్తుత 12వ డివిజన్, టి.ఎస్.నెం.714/2 & 721/2 నందు గల మొత్తం 574.83 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.6C-4-21, అసెస్‌మెంట్ నెం.1075008721 కలిగి ఉన్న 58.6 చ॥గ॥ ఖాళీ స్థలమునకు కొలతలు మరియు సరిహద్దులు: **తూర్పు:** జాయింట్ లేన్ - 24.3 అ॥, **దక్షిణం:** 'B' షెడ్యూల్ ఐటమ్ నెం.01 కింద గల ఆస్తి - 21.9 అ॥, **పడమర:** కళ్యాణ్ జైన్ మరియు ఆనంద్ జైన్ లకు చెందిన స్థలం - 24.3 అ॥, **ఉత్తరం:** ఈ ఆస్తికి మరియు చామర్తి రాజా ఆస్తికి సంబంధించిన జాయింట్ లేన్ - 21.9 అ॥

ఆస్తి యొక్క రిజర్వుధర: రూ.16,99,400/- (అక్షరాల పదహారు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)
EMD **అమౌంట్: రూ.1,69,940/-(ఒక లక్ష అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే)**

ఐటమ్ నెం-02: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు మున్సిపల్ ఏరియా, గడియార స్తంభం సమీపంలో, చీమకుర్తి వారి వీధి, గాజులవారి లేన్, బి-వార్డు, ప్రస్తుత 12వ డివిజన్, టి.ఎస్.నెం.714/2 & 721/2 నందు గల మొత్తం 574.83 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.6C-4-21, అసెస్‌మెంట్ నెం.1075008721 కలిగి ఉన్న 124.32 చ॥గ॥ ఖాళీ స్థలము మరియు అందులో 979 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ కొలతలు మరియు సరిహద్దులలో: **తూర్పు:** జాయింట్ లేన్ - 28.10 1/2 అ॥, **దక్షిణం:** 'B' షెడ్యూల్ ఐటమ్ నెం.02 కింద గల ఆస్తి, కళ్యాణ్ జైన్ మరియు ఆనంద్ జైన్ లకు చెందిన స్థలం కొంతమేరకు - 38.9 అ॥, **పడమర:** గొల్తి ప్రసన్న లక్ష్మికి చెందిన స్థలము - 28.10 1/2 అ॥, **ఉత్తరం:** 'B' షెడ్యూల్ ఐటమ్ నెం.01 కింద గల ఆస్తి - 38.9 అ॥.

ఆస్తి యొక్క రిజర్వుధర: రూ.36,05,280/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఐదు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే)
EMD **అమౌంట్: రూ.3,60,528/-(మూడు లక్షల అరవై వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తము:	EMD చెల్లింపు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ	EMD చెల్లించడానికి చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ.
ELRUBTF220530008	రూ.53,04,680/- (అక్షరాల యాభై మూడు లక్షల నాలుగు వేల ఆరు వందల ఎనభై రూపాయలు మాత్రమే)	రూ.5,30,468/- (అక్షరాల ఐదు లక్షల ముప్పై వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను	రూ. 10,000/-	20.02.2026	18.02.2026	16.02.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ సంబుదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ సంబుదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అథరైజ్డ్ ఆఫీసర్, **శ్రీ ఆర్.పెద్దబ్బాయి, ఫోన్: 9652519891** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు.
ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.
గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: ఏలూరు, తేది: 10.01.2026 సం/-అధీకృత అధికారి

(c) eenadu

మత్స్యశాఖ అధికారులతో ఫోన్ ఇన్ నేడు

కలిదిండి, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో భాగంగా చేపల పెంపకంలో తరచూ సమస్యలు ఎదుర్కొంటున్నారా? వాటికి ప్రత్యామ్నాయంగా కొరమీను, నైల్ తిలాపియా, సీబాస్, పీతలు వంటివి పెంచాలనుకుంటున్నారా? సాగు విధానాలు, వాటిలో సమస్యలు - పరిష్కారాలు, ఖర్చు - ఆదాయం వంటి వాటిపై సందేహాలు తీర్చుకోవాలనుకున్నారా? మీ ఆలోచనలు పంచుకోవడానికి.. సమస్యలు నివృత్తి చేసుకోవడానికి 'ఈనాడు - మీతోడు' ముందుకొస్తోంది. మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్, మత్స్య శాఖ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ.దేవీవరప్రసాద్‌రెడ్డితో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు చేయాల్సిందల్లా మీ సమస్యలు, సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఇక్కడ ఇచ్చిన ఫోన్ నంబరును సంప్రదించండి.

తేదీ: 11.01.2026 (ఆదివారం)	సమయం: ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు	ఫోన్ నంబరు 94408 14730

ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో భాజపా బలోపేతానికి శ్రేణులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అగ్గరపు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అశోక్‌నగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్చా నూతన కమిటీని ప్రకటించారు. భవిష్యత్తులో పార్టీ అధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని కోరారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దం విజయకుమార్, గోదావరి జోనల్ ఇన్‌ఛార్జి అయినం బాలకృష్ణ గౌడ్, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో విద్యా సదస్సు నేడు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో ఈ నెల 11న ఏపీటీఎఫ్ అధ్వర్యాన విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రెడ్డిదొర, టి.రామారావు తెలిపారు. విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాలు, అప్రజాస్వామిక ధోరణులపై చర్చించనున్నట్లు చెప్పారు. ప్రధాన వక్తగా సమాచార హక్కు కమిషన్ పూర్వ జాతీయ కమిషనరు మాడభూషి శ్రీధర్ హాజరవుతున్నారని.. పెద్ద సంఖ్యలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

చీరకు నిప్పంటుకుని వృద్ధురాలి మృతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మాదేపల్లికి చెందిన మారిశెట్టి రాజ్యలక్ష్మి(84) శుక్రవారం ఇంట్లో గ్యాస్ స్టౌను అగ్గిపుల్ల గీసి వెలిగించారు. పుల్లను ఆర్పకుండా పడేయడంతో.. ప్రమాదవశాత్తు చీరకు అగ్గి అంటుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇక్కణ్నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైతు శ్రేయస్సు, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పోటీలకు వచ్చిన ఆవును తిలకిస్తున్న ఎంపీ మహేశ్ కుమార్ యాదవ్, మంత్రి పార్థసారథి

నూజివీడు గ్రామీణ, నూజివీడు: రైతు శ్రేయస్సు, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలం లోని మీర్జాపురంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పశువుల అందాల పోటీలను ఏలూరు ఎంపీ పి.మహేశ్‌కుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఇద్దరూ కలిసి పశువుల అందాల పోటీలను తిలకించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఒంగోలు, కాంకరేజ్, సాహివాల్, పుంగనూరు, రాఠి ఆవులు, ముర్రా గేదెలు, తదితర జాతులను ఆసక్తిగా తిలకించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, తెదేపా నూజివీడు, ముసునూరు మండలాల అధ్యక్షులు యనమదల వాసు, గద్దె రాము స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే.. దూడల అందాల పోటీల్లో ప్రథమ స్థానం వై.రాకేశ్(పల్లెర్లమూడి), ద్వితీయ స్థానం ఎ.జయరాం(పోలసానిపల్లి) తృతీయ స్థానం గోళ్ల విజయరాజు(మీర్జాపురం) దక్కించుకున్నారు. ఆవుల పోటీల్లో బదుగు రంగారావు (మీర్జాపురం), కె.శివశంకర్ (హను మంతులగూడెం), ఆర్.శ్రీధర్‌బాబు(కాట్రేనిపాడు), గేదెల పోటీల్లో సీహెచ్ రాజేశ్(వీరవల్లి), గోళ్ల విజయ కిశోర్(మీర్జాపురం), అనంతనేని వెంకట్రావు(పోలసానిపల్లి), పాల పోటీల్లో వి.నాగ, ఎ.జయరాం, వై.రమేశ్ లు వరుసగా తొలి మూడు స్థానాలు దక్కాయి.

భీమడోలు, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ అన్నారు. భీమడోలులో శనివారం నిర్వహించిన 'మన పల్లెకు మన ఎంపీ' కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

క్రీడలతో స్నేహభావం

పోటీలను ప్రారంభిస్తున్న పద్మశ్రీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్రీడలతో ఉద్యోగుల మధ్య స్నేహభావం పెరుగుతుందని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని క్రీడలతో మరింత ఉత్సాహంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో.. స్థానిక ఏఎస్‌ఆర్ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం పొందవచ్చన్నారు. ఈ పోటీల్లో మండల పరిషత్తు జట్టుపై జడ్పీ జట్టు విజయం సాధించింది. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, తెదేపా నాయకుడు ఘంటా ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో)

నెక్ సూచించిన: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132 లైవ్ ధర 179 లిఫ్టింగ్ కిక ధర - 260, లిఫ్టింగ్ స్కిన్‌లెస్ - 295.
అంబటి పౌల్ట్రీ ఫార్మ్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 184, 195 లిఫ్టింగ్ విత్ స్కిన్ - 340 లిఫ్టింగ్ స్కిన్‌లెస్ - 350

ఆడేద్దాం.. అలరించేద్దాం!

'సంక్రాంతి' వేడుకల్లో సంప్రదాయ క్రీడలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ రోజుల్లో జూద క్రీడల నుంచి ప్రజలను దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజల్లో సాంస్కృతిక వారసత్వం, శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం పెంపొందించేందుకు గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించనుంది. ఈ బాధ్యతను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులకు అప్పగించింది. అన్ని వయసుల వారు ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించింది.

జిల్లాలో తొలిసారిగా.. గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలు' పేరిట తొలిసారి పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ నెల 13న పోటీలుంటాయి. ఏలూరు ఏఎస్‌ఆర్ మైదానంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారు. దాతల సహకారంతో నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ఔత్సాహికులు ఈ నెల 12న మధ్యాహ్నం 12 గంటల్లోపు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్ తెలిపారు. మరిన్ని వివరాలకు 99487 79015 నంబరుకు ఫోను చేయొచ్చని ఆయన పేర్కొన్నారు.

క్రీడ	విభాగం	జట్టు
తాడాట	మహిళలు	వ్యక్తిగత
తొక్కుడు బిళ్ల	మహిళలు	వ్యక్తిగత
కర్రసాము	పురుషులు/ మహిళలు	వ్యక్తిగత
ఏడు పెంకులాట	పురుషులు	అయిదుగురు
తాడు లాగుడు	పురుషులు/ మహిళలు	ఎనిమిది మంది
గాలిపటాలు	పురుషులు	వ్యక్తిగత

వెనెజువెలా అధ్యక్షుడి అక్రమ నిర్బంధం హేయం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా అక్రమంగా నిర్బంధించడం హేయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మదురో నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ.. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట శనివారం పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. రవి మాట్లాడుతూ.. ప్రపంచానికి పెద్దన్న అనిపించుకునేందుకు అమెరికా తహతహలాడుతోందని మండిపడ్డారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ప్రకటన

నా క్లయింటు శ్రీ యాళ్ల రామమోహనరావు మరియు 4 గురు కలిసి జాయింటుగా ది. 27-02-2013వ తేదీన ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం ఆర్ఓ నెం. 28-121/1 కాపురస్తులు శ్రీమతి తగరం లక్ష్మి, భర్త: రామచంద్రరావు వగైరాలకు నంబరు 8691/2013 గల జి.పి.ఎ. కమ్ సేల్ అగ్రిమెంటును ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామ సర్వే నెం. 454, 1వ ప్రతి రు. 5-23 ట్ల భూమికి హద్దులు: తూర్పు: శ్రీనివాస ఆహార్యపాలెం, దక్షిణం: పుంత వెలుపలి అట్నిన దత్తాత్రేయ, పడమర: పోలగాని రంగారావు, ఉత్తరం: గర్ల్స్ హైస్కూల్ రోడ్డు 2వ ప్రతి: ఆర్.ఎస్.నెం. 454/2లో 1113-2లు భూమికి హద్దులు: తూర్పు: 1వ ప్రతి భూమి, దక్షిణం: అట్నిన దత్తాత్రేయ భూమి, పడమర: బొర్ర వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం: గర్ల్స్ హైస్కూల్ రోడ్డు
అను రెండు ప్రతులు నా క్లయింటుకు రూ. 2,02,51,000/-లకు విక్రయించునిచ్చారు. కానీ నా క్లయింటును నష్టపరచు ఉద్దేశ్యముతో శ్రీమతి తగరం లక్ష్మి వగయిరాలు పై షెడ్యూలు ఆస్తికి వేరొక అగ్రిమెంటు వ్రాయు ప్రయత్నం చేయునున్నట్లు తెలియవచ్చినది. కావున పై ఆస్తుల శ్రీమతి తగరం లక్ష్మి వగయిరాలు వేరొన అగ్రిమెంటు వ్రాసిన అవి చెల్లనేరవు మరియు నా క్లయింటు వారిపై తగిన చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.
స్థలము: కొవ్వూరు సం/- నిరుకొండ సూర్యనారాయణ
తేది: 10-1-2026 న్యాయవాది, కొవ్వూరు, సెల్: 9440380773

ఈనాడు Classifieds

AUTO

VEHICLES FOR SALE

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్, ఇంటీరియర్స్. A/cలు, జనరేటర్& ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడప నందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

చేపల చెరువులు అమ్మకం
32 ఎకరాల చేపల చెరువులు పంట బోదె మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది.
At: N. కొత్తపల్లి (V), ఉప్పలగుప్తం (M), అమలాపురం (TQ),
9246536745 9614334444

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీపర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 9494002285, 9951607504

FINANCIAL SERVICES

వెహికల్, హౌసింగ్, పర్సనల్, బిజినెస్, అగ్రికల్చర్, కనస్ట్రక్షన్, ఓపెన్‌సైట్ సింగిల్ డాక్యుమెంట్ మొ॥ లోన్స్ చేయబడును. కాంటాక్ట్ లోన్స్ రామ ✆ 94949 59356.

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్. B.A, M.S., సెల్: 94401 74949.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం॥ అనుభవం, 5సం॥ గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★చెదలు, బొద్దింకల నివారణ. 9494002285, 9951607504

INDUSTRY

MACHINERY FOR SALE

చింతలపూడి శివ ట్రేడర్స్ GST బ్రాండ్‌తో కర్పూరం 18 టాబ్లెట్స్ తయారి రోటరీ మెషిన్, ప్యాకింగ్ మిషన్ మరియు మిక్సింగ్ ఐటమ్ 3 లక్షల ప్యాకింగ్ మెటీరియల్‌తో అమ్మబడును. వివరములకు: 85238 92272.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పెషెంట్స్ మంచంపై ఉన్న వారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ ✆ 96033 38054.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

FLAT FOR SALE

ఏలూరు, శాంతినగర్ 1st రోడ్డులో, MK రెసిడెన్సీ 3rd ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్, 3 BHK (1400 Sq. Feet) ఫ్లాట్ అమ్మకం. ✆ 95539 13899.

ఏలూరు ఆశ్రమందగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300Sft అపార్ట్‌మెంట్ అమ్మకం ✆ 94401 88188, 95539 66666

ఏలూరు ఆశ్రమందగ్గర పిచ్చుకల నాగేశ్వర రావువెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040Sft అపార్ట్‌మెంట్ అమ్మకం ✆ 94401 88188, 95539 66666.

HOUSE FOR SALE

MVPColony 189sq.yards South, West, corner bit 3stored Building 1Lakh Rent per month, Nobrokers. Ph: 9666968544, 8978887569

Tadepalligudem FCI Colony South Facing 2 Floors Duplex House 272 Sq.Yards For Sale. Near GV Mall/NIT Road. ✆ 94938 68347.

తణుకులో 167 చ॥గ॥లలో DTCP Approved Site లో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. సంప్ర: 98662 92016.

LAND FOR SALE

పాలకొల్లు దిగమర్రు ఆనుకుని సుబ్బారాయుడు హేచరీస్ రోడ్డులో 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. కాంటాక్ట్: 98481 25992.

కొవ్వూరు (ప.గో.జిల్లా), లాయర్స్ కాలనీ నందు 295 గజాల స్థలం (45x59) సౌత్ వెస్ట్ కార్నర్, ఫుల్ LRS తో అమ్మబడును. సంప్రదించండి: 8897184499

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

PLOT FOR SALE

ఏలూరు, కొత్తపేట, పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ॥ ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

ఏలూరు మిని బైపాస్ విజయ గార్డెన్స్ ఆనుకుని 4th క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో 240 గ॥లు స్థలము అమ్మకము ✆ 94411 66829, 63025 44456.

తణుకు, రేలంగిగ్రామం రామచంద్రరాజుపురం 1వ వార్డులో తణుకు, భీమవరం మెయిన్ రోడ్‌కు చేర్చి 855 చగ రోడ్ ఫే॥ స్థలం అమ్మకం. ✆ 8328283619

T.P. గూడెం సంతమార్కెట్/ పెట్రోలుబంక్ ప్రక్కన 100 అ॥ మెయిన్ రోడ్ ఫేసింగ్ 45X90' మొత్తం 450 చ॥గ॥ పడమర & తూర్పు 2 రోడ్స్ కార్నర్ స్థలం అమ్మకం. Cont: 99895 89595, 99852 76777.

ఏలూరు, తంగెళ్ళమూడి దగ్గర అడ్వాన్స్ + ప్రతి నెల నెలా చెల్లించే ఇంటి అద్దెతోనే 1BHK & 2BHK ఫ్లాట్స్‌ను మీ స్వంతం చేసుకోండి. ✆ 93934 33333.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

భీమవరం, PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

తాడేపల్లిగూడెం, విద్యుత్ నగర కాలనీ , కొండయ్య చెరువు రోడ్, పడమర 280 చ.గ 36x70 స్థలం అమ్మబడును. వివరాలకు 9848191345

ఏలూరు సత్రంపాడు సీతారామపురం రోడ్డు తారురోడ్డుకి ఆనుకుని వున్న 1000 గ॥ (80X113) దక్షిణ ఫేస్ స్థలం అమ్మకము. ✆ 97033 45533.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

ఏలూరు శాంతినగర్ 7వ రోడ్డులో 550 చ॥ గ॥, చాటపర్రు రోడ్డు శకుంతలదేవి ఎస్టేట్‌లో 220 చ.గ. స్థలములు అమ్మబడును. ✆ 98660 99753.

స్థలం అమ్మకం
ప॥గో॥ జిల్లా, తణుకు సజ్జాపురం ఏరియాలో ఈస్ట్ ఫేసింగ్ 460 చ॥గ॥ల స్థలము, చ॥గ॥ 85,000/- కే అమ్మకమునకు కలదు.
PRICE NEGOTIABLE
98480 22407

PROPERTY FOR SALE

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం..
VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరములు కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

AGRICULTURE LANDS

పశ్చిమగోదావరి నరసాపురం మండలం చిత్తవరం గ్రామంలో 2 ఎకరాల వరిపొలం అమ్మకమునకు కలదు కావలసినవారు సంప్రదించగలరు: 9440028025.

TO LET

COMMERCIAL

ఏలూరు సత్రంపాడు మెయిన్ రోడ్‌కు ఆనుకొని మహేంద్ర షోరూమ్ బిల్డింగ్ 1325 చ॥గ॥ చొప్పున 3 భాగములుగా అద్దెకు ఇవ్వబడును. ✆ 83328 46526.

తణుకు- RPరోడ్ బోయిన్‌స్కూల్ ఎదురుగా శంకర్‌విలాస్ వీధిలో ఫస్ట్‌ఫ్లోర్‌లో 222Sft కమర్షియల్ షాపు (గొడౌన్స్, ఫైనాన్స్ మొ॥) అద్దెకు కలదు. ✆ 98851 99956

JOBS

Wanted Photoshop Designer. Exp. 2 Yrs above Salary 15 to 25 Thousand Accommodation. Jangarddigudem. ✆ 98496 67279.

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

పార్ట్‌టైం /ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కల్గిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS. ✆ 9246278820

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9am-7pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 8125609569.

నలజర్ల దగ్గరలో ప్రముఖ కాలేజికి సెక్యూరిటీ గార్డ్స్ డ్యూటీ 8h, 10k. అ: SSC. Age: 20Y - 50Y. ✆: 85209 77729, 85209 77759.

ఏలూరు జిల్లా చింతలపూడిలో హోల్‌సేల్ ఉల్లిపాయల వ్యాపారంలో గుమస్తాలుగా చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. మంచి జీతం, భోజనం + రూము ఇవ్వబడును. ✆ 9701731479.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్‌టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌చార్జ్స్, కోఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA ✆ 8179805919.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

Wanted for Fibernet Company
1) FTTH Service Delivery Engineer
2) Retail Sales Executive
YFI INTERNET
careers@yfi.network
✆ 91538 39999, Eluru

COMPUTER OPERATOR
ప్రముఖ ఆయిల్స్ కంపెనీ తాడేపల్లిగూడెం బ్రాంచ్‌లో పనిచేయుటకు కావలెను. B.Com with Tally డేటా ఎంట్రీ వచ్చి, 2-3 సం॥ల అనుభవం ఉండవలెను
ఇంటర్వ్యూ: నేరెళ్ల రాజా మహేంద్ర ట్రాక్టర్స్, తాడేపల్లిగూడెం.
సెల్: 80085 77055

MARKETING/ SALES

25 వేలు జీతం + ఇన్సెంటివ్- మకాడమియా వెంచర్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ మేనేజర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ M/F కావలెను. 8341118365.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి చార్‌ధామ్ నేపాల్ + ముక్తినాథ్ కర్ణాటక సిక్కిం నాగాలాండ్ రామేశ్వరం సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
EENADU THE WAY CLASSIFIEDS

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ జాహ్నవి హెయిర్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ అంగలూరి గోవిందరాజులు, డోర్ నెం.4-109, మాదేపల్లి, సాయి మందిర్ దగ్గర, ఏలూరు మండలం, ఏలూరు, ఏలూరు జిల్లా - 534004. 2. శ్రీ అంగలూరి గోవిందరాజులు, డోర్ నెం.4-109, మాదేపల్లి, సాయి మందిర్ దగ్గర, ఏలూరు మండలం, ఏలూరు, ఏలూరు జిల్లా - 534004. 3. శ్రీమతి అంగలూరి లక్ష్మీ పార్వతి, భర్త : శ్రీ అంగలూరి వెంకటేశ్వరరావు, డోర్ నెం.4-109, మాదేపల్లి, సాయి మందిర్ దగ్గర, ఏలూరు మండలం, ఏలూరు, ఏలూరు జిల్లా - 534004. 4. శ్రీమతి అంగలూరి సౌజన్య, భర్త : గోవిందరాజులు, డోర్ నెం.4-109, మాదేపల్లి, సాయి మందిర్ దగ్గర, ఏలూరు మండలం, ఏలూరు, ఏలూరు జిల్లా - 534004. డిమాండ్ నోటీసు తేది: 07-11-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.04-11-2022 నాటికి రూ.77,23,650/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.03-01-2026 నాటికి రూ.1,01,84,040/- + తేది.04.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సాయిబాబా గుడి దగ్గర, డోర్ నెం.4-109 వద్ద, ఏలూరు బ్లాక్ - 3, ప్లాట్ నెం.13, సి3-122, ఆర్.ఎస్.నెం.100 లోని 180.62 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్‌డ్ క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో గల నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి అంగలూరి లక్ష్మీ పార్వతి, భర్త : వెంకటేశ్వరరావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5525/1999, తేది.24.07.1999 మరియు 1851/2000, తేది.22.03.2000 ప్రకారం). ఐటమ్ నెం.1 : 174.2 చ॥గ॥లు (5525/1999, తేది.24.07.1999 ప్రకారం) హద్దులు : తూర్పు : మోటేపల్లి హరిశ్చంద్రుడు గారి ప్రహరీ గోడ, దక్షిణం : పోతురాజు నాగేశ్వరరావు గారి స్థలం, పడమర : ఏలూరు నుండి కైకలూరు రోడ్డు సైడ్ కాలువ, ఉత్తరం : సుంకర మహంకాళమ్మ మరియు గరికపాటి తులశమ్మ గార్ల స్థలం. ఐటమ్ నెం.2 : 6.42 చ॥గ॥లు (1851/2000, తేది.22.03.2000 ప్రకారం) హద్దులు : తూర్పు : మోటేపల్లి హరిశ్చంద్రుడు గారి ప్రహరీ గోడ, దక్షిణం: డాక్యుమెంట్ నెం.5525/1999 ప్రకారం గల కొనుగోలుదారుని ఆస్తి, పడమర: కొలతలు లేవు, ఉత్తరం : అలా రుక్మిణమ్మ గారికి అమ్మిన స్థలం.

రిజర్వ్ ధర : రూ.55,83,000/-	ధరావత్తు : రూ.5,58,300/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:03-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేది: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-12-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-01-2026 నాటికి రూ.13,22,92,014.97/- + తేది.03.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర: కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వ్ ధర : రూ.3,76,00,000/-	ధరావత్తు : రూ.37,60,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈ మెకానికల్ ఇంజినీర్ 'సమోసా కింగ్'

బిహార్‌లోని పట్నాకు చెందిన రవి రంజన్ చదివింది మెకానికల్ ఇంజినీరింగు అయినా.. అందరూ అతణ్ని 'సమోసా కింగ్' అని పిలుస్తారు. అయిదేళ్ల కిందట గాజియాబాద్‌లో చేస్తున్న ఉద్యోగం కరోనా కారణంగా పోయింది. సమోసా ప్రియుడైన రవి పట్నాలోనే ఒక చిన్న బండితో అదే వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అప్పటిదాకా ఆలూ సమోసా మాత్రమే రుచిచూసిన జనం నుంచి పన్నీర్, బఠాణీ, క్యాప్సికమ్, మష్రూమ్, చీజ్ కార్న్.. ఇలా దాదాపు 20 రకాల సమోసాలను తిన్నాక విశేష స్పందన రావడం మొదలైంది. తాము తయారుచేసే ఖోయా సమోసాను చాలామంది భోజనం తర్వాత డెజర్ట్‌గా తినేందుకు ఇష్టపడతున్నారని రవి రంజన్ చెప్పారు. చాక్లెట్ సమోసాలకు పిల్లల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. రూ.13 నుంచి రూ.35 ధరలతో ఈ సమోసాలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి. పట్నాలో ప్రస్తుతం మూడు దుకాణాలను నిర్వహిస్తూ ఏటా రూ.70 లక్షల టర్నోవరును రవి సాధిస్తున్నారు.

ఈటీవీ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

పులితో పోరాడిన శునకం.. రైతును కాపాడి ప్రాణత్యాగం

ఉత్తరాఖండ్‌లోని నైనీతాల్ జిల్లా మదన్‌పుర్ గైబువా గ్రామంలో 'పైలట్' అనే జర్మన్ షెఫర్డ్ శునకం తన యజమానిని కాపాడేందుకు పులితో వీరోచితంగా పోరాడింది. స్థానిక రైతు రక్షిత్ పాండే పెంపుడు శునకం 'పైలట్'తో కలిసి చెరకుతోటలో కోతలకు వెళ్లారు. తోటలో పులి నక్కి ఉన్న విషయాన్ని రక్షిత్ గమనించలేదు. రైతును దగ్గరగా చూసిన పులి అమాంతం మీదకు దూకింది. ప్రమాదాన్ని పసిగట్టిన 'పైలట్' పులిని అడ్డుకొని పోరాడింది. రెండింటి నడుమ జరిగిన భీకర ఘర్షణలో పులి పదే పదే తన పంజా విసిరి తీవ్రంగా గాయపరచడంతో కాసేపటి తర్వాత శునకం అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. గ్రామస్థులను పిలుచుకొని రక్షిత్ తిరిగి అక్కడికి చేరుకోగా.. అప్పటికే పులి ఎటో వెళ్లిపోయింది. తన ప్రాణాలను కాపాడి అచేతనంగా పడున్న 'పైలట్'ను చూసి యజమాని కన్నీటిపర్యంతం అయ్యారు. డీఎఫ్‌వో ప్రకాశ్‌చంద్ర ఆర్య గ్రామ పరిసరాల్లో పెట్రోలింగు ఏర్పాటు చేశారు.

ప్రతీకాత్మక చిత్రం

మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో రోబో డాగ్స్.. ఎల్ఈడీ బ్యాగ్స్

ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలో జనవరి 15న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అభ్యర్థులు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకుంటున్నారు. వినూత్న ప్రయత్నాల్లో భాగంగా రోబో డాగ్స్, ఎల్ఈడీ బ్యాగుల హైటెక్ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పుణె, పింప్రీ చించ్‌వాడ్‌లలో జరుగుతున్న ఇటువంటి ప్రచార దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. కొన్ని వీడియోల్లో రాజకీయ నేతల పోస్టర్లతో ఒక రోబోటిక్ డాగ్ తిరుగాడుతుండగా.. కొందరు వ్యక్తులు తమ వీపుపై ఎల్ఈడీ తెరల బ్యాగులతో జనంలో ప్రచారం చేస్తున్నారు. ఈ తెరలపై అభ్యర్థుల ఫొటోలు, వివరాలు కనిపిస్తున్నాయి. మరికొందరు కృత్రిమమేధ (ఏఐ)తో రూపొందించిన రీల్స్, వీడియోలు షేర్ చేస్తున్నారు. ఓటర్లతో మాట్లాడేందుకు చాట్‌బాట్‌లను కొందరు వినియోగిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. స్థానికుల దాడిలో తాజాగా జాయ్ మహాపాత్రో అనే మరో హిందువు మృతిచెందారు. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లా భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల విషయంలో గురువారం జాయ్ మహాపాత్రో (19)పై అమీరుల్ అనే వ్యక్తి దాడి చేశాడు. బాధితుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహాపాత్రో మృతిచెందినట్లు తెలుస్తోంది.

సోమనాథ్‌లో అబ్బురపరిచిన డ్రోన్ షో

- ప్రత్యక్షంగా తిలకించిన ప్రధాని

వెరావెల్: గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన కోసం శనివారం ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌తో పాటు గుజరాత్ వైబ్రంట్ ప్రాంతీయ సదస్సులో పాల్గొంటారు. సోమనాథ్‌లోని మహాదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు స్వాగతం పలికారు. 'మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు' అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

■ శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు.

■ ఆదివారం ఉదయం 9.45 గంటలకు శౌర్య యాత్రలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు ఆలయంలో పూజలు చేస్తారు. 11 గంటలకు స్వాభిమాన్ పర్వ్ ఉత్సవంలో పాల్గొంటారు.

సోమనాథ్ ఆలయంలో త్రిశూలంతో ప్రధాని మోదీ

ఆకట్టుకున్న డ్రోన్ తాండవం

ఏదోరోజు హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారు

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్య

ముంబయి: 'ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశ ప్రధాన మంత్రి అవుతారు. ఇది నా కల' అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్రలోని శోలాపుర్‌లో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ అసదుద్దీన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడుతుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఉద్ఘాటించారు. ఒవైసీ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడ్డారు. 'భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది' అని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. 'రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. కానీ, ముందుగా ఒక 'పస్మాండా' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడండి' అంటూ భాజపా జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.

సర్‌పై ఈసీకి మమత లేఖాస్త్రం

రికార్డులు సరిచేయడం కంటే ఓట్ల తొలగింపే లక్ష్యమైందని ఆరోపణ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరుపై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ మరోసారి ధ్వజమెత్తారు. జాబితాల్లో తప్పులను సరిచేయడానికి బదులుగా ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నట్లుగా ఉందని ఆరోపించారు. ఈ మేరకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు శనివారం ఆమె లేఖ రాశారు. ఎన్నికల సంఘం (ఈసీ) రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందని మమత మండిపడ్డారు. "సవరణ కసరత్తులో మానవీయత, సున్నితత్వం కొరవడింది. క్షేత్రస్థాయిలో వాస్తవాలపై అవగాహన లోపించింది. యాంత్రికంగా పనిచేస్తున్నారు. పేర్లలో అక్షర దోషాలు, వయసులో వ్యత్యాసాలుంటే చేపడుతున్న విచారణలు వేధింపులకు దారితీస్తున్నాయి. కూలీలు రోజువారీ వేతనాన్ని నష్టపోతున్నారు. గుర్తింపును నిరూపించుకొనేందుకు ఇంటిపేరు మారిన వివాహితులను పిలిపించడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు" అని మమత లేఖలో పేర్కొన్నారు.

పని చేయడమే కాదు.. గుర్తింపూ ముఖ్యమే

మీకు అప్పగించిన పనిని పూర్తి చేయడం ఎంత ముఖ్యమో, మీ శ్రమకు తగిన గుర్తింపును కోరుకోవడమూ అంతే అవసరం. అందులో ఎలాంటి తప్పూ లేదు. అందుకే మీరు చేసిన పని గురించి ప్రచారం చేసుకోవడానికి మొహమాటపడకండి. మీకు మరిన్ని అవకాశాలు రావడానికి, కెరీర్లో ఎదగడానికి అది దోహదం చేస్తుంది.

– డాన్ కో, రచయిత

రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

- వెనెజువెలాలో చమురు కంపెనీలకు రక్షణ: ట్రంప్

వాషింగ్టన్: వెనెజువెలాలో రష్యా, చైనాల ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. వెనెజువెలా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తన కంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తంచేశారు. వెనెజువెలాలో చమురు నిల్వల ప్రణాళికలపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో లావాదేవీలు జరుపుతున్నారు.. వెనెజువెలాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనెజువెలాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

అమెరికాలో దుండగుల కాల్పులు.. ఆరుగురి మృతి

వెస్ట్ పాయింట్: అమెరికాలోని తూర్పు మిసిసిపీలో జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వెస్ట్ పాయింట్‌లోని అలబమా సరిహద్దు సమీపంలో జరిగిన మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచిన అమెరికా

వాషింగ్టన్: హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు అమెరికా పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు 'అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం' (యూఎస్‌సీఐఎస్) ఓ ప్రకటన విడుదల చేసింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1, ఒ-1, పీ-1, టీఎన్ వీసాల (ఫారం ఐ-129) విషయంలో ప్రీమియం ఫీజు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల (ఫారం ఐ-539) విషయంలో ఫీజును 1,965 నుంచి 2,075 డాలర్లకు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.

'గరుడ' పథకం పునరుద్ధరణ హర్షణీయం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేద బ్రాహ్మణుల సంక్షేమానికి 'గరుడ' పథకాన్ని పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం హర్షణీయమని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సలహా కమిటీ ఛైర్మన్ సత్యవాడ దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పథకం కింద పేద బ్రాహ్మణులు మరణిస్తే మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దేవాదాయ శాఖలో పని చేస్తున్న అర్చకులకు వేతనాన్ని రూ.15 వేలకు పెంచుతూ గతేడాది జీవో ఇచ్చారని గుర్తుచేశారు. ప్రైవేటు దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు రూ.10 వేలు చొప్పున ఇవ్వడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.

ఆర్‌యూపీపీ జిల్లా కమిటీ ఏకగ్రీవం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్(ఆర్‌యూపీపీ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.రవీంద్రనాథ్, కె.శివన్నారాయణ ఎన్నికయ్యారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో శనివారం సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా కె.నిర్మలకుమారి, కార్యదర్శిగా ఎం.లలితాదేవి, అదనపు ప్రధాన కార్యదర్శిగా పి.ఆంజనేయస్వామి, సలహాదారుగా ఎస్‌కే రసూల్ ఎన్నికయ్యారు. కార్యవర్గంతో సంఘ రాష్ట్ర గౌరవ సలహాదారు టి.గిరిరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి టి.రాజబాబు వ్యవహరించారు.

15న ఆర్జిత సేవలు రద్దు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో 15న సంక్రాంతి సందర్భంగా నిత్యార్జిత కల్యాణం, ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఈవో భద్రాజీ తెలిపారు. ఈ నెల 14 నుంచి 16 వరకు సంక్రాంతి సంబరాల నేపథ్యంలో ఆలయానికి తూర్పు వైపున షాపింగ్ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సంబరాల్లో కోలాటం, భజనలు, నృత్యాలు, హరిదాసులు, పలు వేషధారణలతో పాటు సంక్రాంతి సంప్రదాయం ఉట్టిపడేలా ఎద్దుల బండి, రోకలి, రోలు, గరిక ముంతలు, పశువులు వంటివి ప్రదర్శనగా ఉంచి పల్లెటూరు వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తామని ఈవో తెలిపారు.

బియ్యం, నిత్యావసర సరకుల అక్రమ రవాణాపై విచారణ

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం శివకాశీపురం గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి శుక్రవారం రాత్రి బియ్యం, ఇతర నిత్యావసర సరకులు అక్రమ రవాణాకు పాల్పడిన వైనంపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు జీలుగుమిల్లి ఏటీడబ్ల్యూవో శ్రీవిద్య, పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ ఎస్వీ వెంకటరమణ శనివారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి బియ్యం, ఇతర నిత్యావసర సరకుల నిల్వలతో పాటు దస్త్రాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద బొలేరో వాహనంలో ఉన్న 4 క్వింటాళ్ల బియ్యం, బెల్లం, వేరుసెనగలు, మంచి నూనె, గుడ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన పోశమ్మ, డ్రైవర్‌పై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై నవీన్ తెలిపారు.

సరకులను పరిశీలిస్తున్న అధికారులు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు లక్ష్మి

అక్రమాలకు పాల్పడితే చర్యలు.. ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే పౌష్టికాహారంతో పాటు భద్రత విషయంలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి హెచ్చరించారు. మండలంలోని శివకాశీపురం ఆశ్రమ పాఠశాలను శనివారం ఆమె సందర్శించి ఏటీడబ్ల్యూవో శ్రీవిద్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జనసేన మండలాధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ, నాయకులు మాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీదేవి ఉన్నారు.

డిప్యూటీ వార్డెన్ సస్పెన్షన్

శివకాశీపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి బియ్యం, నిత్యావసరాలను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యవహారంలో డిప్యూటీ వార్డెన్ బి.పోశమ్మను సస్పెండు చేస్తూ చర్యలు తీసుకున్నట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని ఎస్.కల్యాణికి షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఏలూరులో ఆధ్యాత్మిక శోభ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆదివారపుపేట గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. కొలుపుల కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారిని మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, విచిత్ర వేషధారణ మధ్య ఘటావాహనం చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో మేడల్లో కొలువుదీర్చారు. దాంతో నగరంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి పాసుపుస్తకాల పంపిణీపై శనివారం అధికారులతో ఆమె దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొత్తగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రతి గ్రామంలోనూ సభలు నిర్వహించి, వాటిని రైతులకు అందజేయాలన్నారు. జిల్లాలో ఇంకా 9,134 పాసుపుస్తకాలు అందించాల్సి ఉందన్నారు. ఏలూరులో 5,501, జంగారెడ్డిగూడెంలో 3,614, నూజివీడు డివిజన్‌లో 90 పాసుపుస్తకాలు పంపిణీ చేయాల్సినవి ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తదితరులు పాల్గొన్నారు.

184 మంది బైండోవర్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో సారా, గొలుసు మద్యం దుకాణాలు నిర్వహించిన పాత నేరస్థులు 184 మందిని బైండోవర్ చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య తెలిపారు. భీమడోలు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 24, చింతలపూడిలో 44, ఏలూరులో 16, జంగారెడ్డిగూడెంలో 22, కైకలూరులో 20, నూజివీడులో 50, పోలవరంలో 8 మందిని బైండోవర్ చేశామన్నారు. తాటియాకులగూడెం సరిహద్దు చెక్‌పోస్టులో అదనపు సిబ్బందిని నియమించి ఇతర రాష్ట్రాల మద్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లోకి రానివ్వకుండా నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 79951 98451

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1) శ్రీ వెలమాటి శరత్, తండ్రి: నాగేంద్ర భూపతి, డి.నెం.24ఎ-13-8, వీరేశలింగం గారి వీధి, అశోక్ నగర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534001. 2) శ్రీ వెలమాటి నాగేంద్ర భూపతి, తండ్రి: వెంకట సుబ్బారావు, డి.నెం.24ఎ-13-8, వీరేశలింగం గారి వీధి, అశోక్ నగర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534001. డిమాండ్ నోటీసు తేది: 09-04-2018
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.08.04.2018 నాటికి రూ.2,89,91,502/- + తేది.09.04.2018 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-01-2026 నాటికి రూ.7,93,86,529/- + తేది.03.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఆస్తి నెం-1: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, అశోక్ నగర్, తిమ్మరుసు వీధి, టియస్ నెం.7ఎ, ప్లాట్ నెం.7ఎ లోని 705 చ॥గ॥లు లేదా 589.472 చ॥మీ॥ల స్థలం అందు డోర్ నెం.24ఎ-3-6లతో గల క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ భవనం 1) శ్రీ వెలమాటి నాగేంద్ర భూపతి, తండ్రి: వెంకట సుబ్బారావు, 2) శ్రీ వెలమాటి శరత్, తండ్రి: నాగేంద్ర భూపతి గార్లకు చెందినది. (రిజిష్టర్ సేల్ డీడ్ నెం. 3312/2013, తేది.26-03-2013 ప్రకారం). హద్దులు: తూర్పు: సురభి నాగేశ్వరరావు గారి భార్య లక్ష్మి గారి స్థలం, దక్షిణం: కొనుగోలుదారుల స్థలం, పడమర : తిమ్మరుసు రోడ్డు, ఉత్తరం: గుండె జగన్నాథం & వరికూటి శ్రీనివాసరావు మరియు వగైరాల స్థలం.
ఆస్తి నెం-2: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, అశోక్ నగర్, తిమ్మరుసు వీధి, టియస్ నెం.7ఎ, సమీప డోర్ నెం.24ఎ-3-6, ప్లాట్ నెం.7ఎలోని 349 చ॥గ॥లు లేదా 291.809 చ॥మీ॥ల స్థలం 1) శ్రీ వెలమాటి నాగేంద్ర భూపతి, తండ్రి: వెంకట సుబ్బారావు, 2) శ్రీ వెలమాటి శరత్, తండ్రి: నాగేంద్ర భూపతి గార్లకు చెందినది. (రిజిష్టర్ సేల్ డీడ్ నెం.3313/2013, తేది.26-03-2013 ప్రకారం). హద్దులు: తూర్పు: సురభి నాగేశ్వరరావు గారి భార్య లక్ష్మి గారి స్థలం, దక్షిణం: బల్ల అచ్చాయమ్మ గారి స్థలం, పడమర: తిమ్మరుసు రోడ్డు, ఉత్తరం: కొనుగోలుదారుల భవనం.
ఆస్తి 1 మరియు 2 ఆస్తుల మొత్తం విస్తీర్ణం 1054 చ॥గ॥లు. (రెండు ఆస్తులు కలిపి ఒకే లాట్‌గా అమ్మబడును)

రిజర్వు ధర : రూ.2,08,00,000/- ధరావత్తు : రూ.20,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్:- డోర్ నెం.22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకట్రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.
స్వాధీనతా ప్రకటన
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు ...
తేది: 09.01.2026, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్:- డోర్ నెం.22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, వెంకట్రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.
స్వాధీనతా ప్రకటన
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు ...
తేది: 09.01.2026, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: రామచంద్రరావుపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలోని కళా వేదికపై శనివారం సాయంత్రం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. వారాహిదేవి నృత్య నికేతన్ జి.జాహ్నవి లాలిత్య బృందం ప్రదర్శన వీక్షకులను రంజింపజేసింది.

సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం హర్షణీయం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ వేధింపులతో మృతి చెందిన వైద్యుడు సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెదేపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల సుజీవరావు అన్నారు. నారాయణపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి శనివారం పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. సుధాకర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం, ఆయన కుమారుడు లలిత్ ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో ఉప తహసీల్దారుగా నియమించడం గొప్ప విషయమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు గంటా గోపి, నేకూరి ఆశీర్వాదం, దిడ్ల శ్రీను పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? స్థానిక ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు రాత్రింబవళ్లు తేడా లేకుండా వెలుగుతున్నాయి. పంచాయతీపై విద్యుత్తు భారం పడే అవకాశముంది. **- రాజేశ్**

✔ వీధి దీపాలకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయిస్తాం. విద్యుత్తు భారం పడకుండా చూస్తాం. **- సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి**

మంచినీటి చెరువులో నాచు తొలగిస్తున్న కూలీలు

రూ.1.50 లక్షలతో ప్రక్షాళన పనులు

సూరప్పగూడెం(భీమడోలు), న్యూస్‌టుడే: సూరప్పగూడెంలో మంచినీటి చెరువు ప్రక్షాళన పనులను అధికారులు శనివారం ప్రారంభించారు. చెరువులో పెద్దఎత్తున కర్రనాచు పెరిగి, నీటిపై పసరు తెట్టు కట్టి కలుషితమవుతోన్న వైనంపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందుకు మండల అధికారులు స్పందించి కర్ర నాచు, పసరు తెట్టు తొలగింపునకు రూ.1.50 లక్షలతో పనులు చేపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి దాసరి బాలాజీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. వారం రోజుల్లో చెరువును పూర్తి ప్రక్షాళన చేసి మంచినీటితో నింపుతామన్నారు.

ఎట్టకేలకు చెత్త తొలగింపు

నిడమర్రు గ్రామీణం: మందలపర్రు పంచాయతీ మాదిగపేటలోని ప్రజలకు దుర్వాసన నుంచి విముక్తి కలిగింది. 'చెత్త.. తొలగక చింత' శీర్షికన గత నెల 21న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్పందించారు. పొక్లెయిన్ సాయంతో పరిసరాలు శుభ్రం చేయించారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక రామకోటి ప్రాంగణంలో లయన్ మహేష్ రామారావు ఆధ్వర్యాన శనివారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు బి.ఎం.నగేష్ బృందం పాల్గొని 102 మందికి వైద్య సేవలందించారు. ఆరోగ్య పరిరక్షణకు ఆయుర్వేదంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.

ఉంగుటూరు: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉంగుటూరు టోల్ గేటు వద్ద ఆత్మ బంధువుల ఫౌండేషన్ ఆధ్వర్యాన శనివారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. టోల్ గేటు, హైవే సిబ్బంది, వాహనదారులు 41 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వైద్య శిబిరంలో 106 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మేనేజర్లు బాల సుబ్రహ్మణ్యం, ఇంతియాజ్, గంటా సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల మేట.. పవరుపేట!

రైల్వేస్టేషన్‌లో ఏడాదిగా సా..గుతున్న పనులు

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే

ఏలూరు నగర నడిబొడ్డున్న ప్రాంతం పవరుపేట. స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానం సమీప పెద్ద రైల్వేస్టేషన్‌తోపాటు ప్రయాణికులకు పవరుపేట స్టేషన్ ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ ప్యాసింజర్లతో పాటు కొన్ని ప్రధాన రైళ్లు ఆగుతుంటాయి. ఏలూరు నగరంతోపాటు సమీప ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది ప్రయాణికులు పవరుపేట స్టేషన్‌లో రైళ్లు ఎక్కుతూ, దిగుతూ ఉంటారు.

రోజూ 45 రైళ్లు.. ఈ స్టేషన్‌లో ప్రతిరోజు సుమారు 45 రైళ్లు ఆగుతుంటాయి. రమారమి మూడు వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యమున్న స్టేషన్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్లాట్‌ఫాంలకు వెళ్లేందుకు పైవంతెన సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన శిథిలం కావడంతో కూల్చేసి.. సుమారు ఏడాది కిందట కొత్త నిర్మాణం ప్రారంభించారు. నేటికీ పనులు పూర్తి కాలేదు. నత్తనడకన సాగుతుండటంతో అవస్థలు తప్పడం లేదు.

నిర్మాణ దశలోని వారధి, కూల్చేసిన ప్రహరీ

ప్రమాదకరంగా ప్రయాణిస్తూ..

పవరుపేట స్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫాంలు మాత్రమే ఉన్నాయి. ఇవతలి వైపు నుంచి అవతలి ప్లాట్‌ఫాంకు వెళ్లడానికి వంతెనే శరణ్యం. ఇది కాస్త నిర్మాణ దశలో ఉండటంతో.. ప్రయాణికులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రమాదకరంగా పట్టాలు దాటుతున్నారు. కొత్త వంతెన నిర్మాణంలో భాగంగా ఇరువైపులా ప్రహరీలు పడగొట్టారు. వంతెన నిర్మాణం పూర్తయితే తప్ప గోడలు నిర్మించలేని పరిస్థితి. ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని దుస్థితి. రైల్వే శాఖాధికారులు స్పందించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. రైల్వే సెక్షన్ ఇంజినీరు నాగేశ్వరరావును వివరణ కోరగా.. ఫిబ్రవరి నెలాఖరుకు పనులు పూర్తి చేసి వంతెనను అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

ధర్మ పరిరక్షణకు 'స్వాభిమాన్ పర్వ్'

ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

భీమడోలు, న్యూస్‌టుడే: దేశంలో ధర్మ పరిరక్షణ, ప్రజల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం నిర్వహిస్తోందని భాజపా నియోజకవర్గ బాధ్యురాలు శరణాల మాలతీరాణి అన్నారు. స్థానిక భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ.. సోమనాథ్ ఆలయంపై గజని మహ్మద్ దాడి చేసి ధ్వంసం చేశారని గుర్తుచేశారు. తిరిగి దేవాలయాన్ని పునర్నిర్మించి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో భాజపా దేశవ్యాప్తంగా స్వాభిమాన్ పర్వ్-2026 నిర్వహిస్తోందని పేర్కొన్నారు. నాయకులు ప్రవీణ్‌పటేల్‌కుమార్, అనిల్‌రాజు, కపిరాజు, చినబాబు, రామ్మూర్తి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం వంతెన పరిశీలన

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురంలో ఇటీవల మరమ్మతులు పూర్తయిన వంతెనను ర.భ.శా. మంత్రి బీసీ జనార్దన రెడ్డి శనివారం పరిశీలించారు. తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. తిరుగు ప్రయాణంలో మార్గం మధ్యలోని నారాయణపురంలో కాసేపు ఆగారు. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో.. గతేడాది జూన్ 15న రంధ్రం పడిందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారని, తాను చొరవ తీసుకుని మరమ్మతులు చేయించానని వివరించారు. దాంతో ధర్మరాజును మంత్రి అభినందించారు. వారి వెంట తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

వంతెన వద్ద మంత్రి జనార్దనరెడ్డి, ఎమ్మెల్యేలు పత్సమట్ల, బొలిశెట్టి

చింతమనేని ట్రస్టు సేవలు అభినందనీయం

ఏలూరు గ్రామీణ, పెదపాడు, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల్లో చింతమనేని ట్రస్టు భాగస్వామ్యం కావడం అభినందనీయమని కలెక్టర్ వెట్రిసెల్వి కొనియాడారు. పెదపాడు మండలం ఏపూరులోని ఆదిత్య బధిరుల పాఠశాలను ఆమె శనివారం సందర్శించారు. అక్కడి పిల్లలతో మమేకమై ముచ్చటించారు. పాఠశాలలోని విద్యా బోధన పరికరాలు, ఇతరత్రా సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా ఏమైనా ఇబ్బందులున్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. చింతమనేని ట్రస్టు ద్వారా పిల్లలకు నూతన దుస్తులు, దుప్పట్లు, రాత పుస్తకాలు అందజేశారు. ఆమె వెంట చింతమనేని సరోజినీ వెంకట రాధారాణి, కుమార్తె నవ్యశ్రీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ బి.రామ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణజ్యోతి ఉన్నారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

పిల్లల అభ్యున్నతికి తోడ్పాటు

దెందులూరు, న్యూస్‌టుడే: పేద, అనాథ పిల్లల అభ్యున్నతికి చింతమనేని ట్రస్టు తోడ్పాటునిస్తుందని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. వేగవరంలోని బాలల సంరక్షణ కేంద్రంలోని పిల్లలకు చింతమనేని ట్రస్టు ఆధ్వర్యాన శనివారం నూతన దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సేవా కార్యక్రమాల్లో తమ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

భక్తులకు భోజనం పంపిణీ

గణపవరం, న్యూస్‌టుడే: సరిపల్లె తితిదే కల్యాణ మండపంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన హంగర్ సర్వీసు వీక్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, పేదలు, భక్తులకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు.

సంప్రదాయ వేడుక.. సాంస్కృతిక మాలిక!

పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి

ఏలూరు: అమ్మవారి వేషధారణలో విద్యార్థులు

గణపవరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భోగి సందడి

ఏలూరు: గొబ్బిళ్లు పెడుతున్న బాలికలు

దెందులూరు: పిల్లలపై భోగి పళ్లు పోస్తూ..

భీమడోలు: బొమ్మల కొలువు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో ముందస్తు సంక్రాంతిని ఘనంగా నిర్వహించారు. ఏలూరులోని పలు విద్యా సంస్థల్లో భోగి మంటలు వేసి వేడుకలు ప్రారంభించారు. రంగవల్లులు, గొబ్బిళ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భీమడోలులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొని సందడి చేశారు. దెందులూరు, గణపవరం, నిడమర్రులోని పలు పాఠశాలలు, కళాశాలల్లో సంబరాలు మిన్నంటాయి. **- న్యూస్‌టుడే బృందం**

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఈషా
అంబిక మినీ	వృషభ
సాయి బాలాజీ	రాజాసాబ్
బాలాజీ	రాజాసాబ్
సత్యనారాయణ 1	మార్క్
సత్యనారాయణ 2	45
సత్యనారాయణ 3	పతంగ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దండోర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సైక్ సిద్దార్థ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	మదం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	రాజాసాబ్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	వనవీర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	శంబాల

సన్నద్ధతే విజయ సోపానం!

'పది' పరీక్షలపై అవగాహన సదస్సు

భీమడోలు, న్యూస్‌టుడే: 'పరీక్షలంటే భయం వద్దు. ప్రణాళికాబద్ధంగా చదువుతూ.. ధైర్యంగా సన్నద్ధమైతే పదో తరగతిలో మంచి మార్కులు సాధించవచ్చు' అని విద్యాశాఖాధికారి-2 భాస్కర్‌కుమార్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతపై 'ఈనాడు' ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ.. సరైన ప్రణాళిక, సమయపాలన, తప్పొప్పుల సవరణ, ఆరోగ్య పరిరక్షణ తదితరాలకు ప్రాధాన్యమిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి తొలిమెట్టని.. దాన్ని విజయవంతంగా అధిగమించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని శేష పద్మజ, ఉపాధ్యాయులు ఎస్కే అహ్మద్, పి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఈవో-2 భాస్కర్‌కుమార్

లోపాలకు తావివ్వొద్దు

పరీక్షల్లో విద్యార్థులు జవాబు రాసేటప్పుడు ఎక్కడా పొరపాటు, తప్పులకు తావివ్వొద్దు. విజయకేతనం పుస్తకాలను సొంతం చదవాలి. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చు. **-ఇ.శ్రీనివాసరావు, ఎంఈవో-1**

ప్రణాళికాబద్ధంగా ముందుకు..

మానసిక ఆరోగ్యంతో నాణ్యమైన విద్య సాధ్యమవుతుంది. పరీక్షల వేళ విద్యార్థులు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకొని.. దాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి. **- కె.స్వాతి, మానసిక ఆరోగ్య కౌన్సెలర్**

590 మార్కులే లక్ష్యం

తల్లిదండ్రుల సహకారం.. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతున్నా. 'ఈనాడు' సదస్సు ద్వారా కొత్త విషయాలు నేర్చుకున్నా. ఉపాధ్యాయుల సూచనలతో సమయం సద్వినియోగం చేసుకుంటున్నా. 590 మార్కులు తగ్గకుండా ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యం. **- బి.ప్రేమ్‌కుమార్, పదో తరగతి**

రోజువారీ ప్రణాళిక

రోజువారీ ప్రణాళిక వేసుకొని పరీక్షలకు సన్నద్ధమవుతున్నా. మంచి మార్కుల సాధనకు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తున్నా. పాఠశాలలో రోజు నిర్వహిస్తున్న పరీక్షలను వార్షిక పరీక్షల తరహాలోనే రాస్తున్నా. **- టి.సాత్విక, పదో తరగతి**

నిప్పంటుకొని వివాహితకు గాయాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండవల్లి మండలం లింగాలకు చెందిన సాయిల విజయలక్ష్మి శనివారం ఉదయం ఇంట్లో దీపారాధన చేస్తుండగా.. ప్రమాదవశాత్తు మంటలంటుకున్నాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మండవల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం

ఏలూరు గ్రామీణ: జాలిపూడికి చెందిన కొరపాటి స్వామిదాసు వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈయనకు భార్య, పిల్లలున్నారు. కొన్నాళ్లుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. శనివారం ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను కుటుంబ సభ్యులు సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పురుగు మందు తాగి.. ఏలూరు గ్రామీణ: పెదవేగి మండలం పినకడిమికి చెందిన మాత్రపు బాబురావు కడుపు నొప్పి తాళలేక శనివారం పురుగు మందు తాగారు. అస్వస్థతకు గురైన అతడిని కుటుంబీకులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

క్షతగాత్రుడికి అందని చికిత్స

ఏలూరు గ్రామీణ: కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్‌కు చెందిన పోగోలు మౌనీష్ ఇటీవల జరిగిన ఓ గొడవలో గాయపడ్డారు. అతడిని బంధువులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించి శుక్రవారం డిశ్చార్జి చేశారు. ఈ క్రమంలో ఇంటికెళ్లాక మైనీష్‌కు వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై శనివారం ఉదయం మళ్లీ సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. తమ విభాగం కాదంటూ వైద్యులెవరూ పట్టించుకోకపోవడంతో.. సాయంత్రం వరకూ నిరీక్షించి ఇంటికి వెళ్లిపోయారు.

బంగారు ఆభరణాల చోరీ

ఏలూరు గ్రామీణ: చాణిక్యపురి కాలనీకి చెందిన ఆదిలక్ష్మి ఇంట్లోకి శుక్రవారం రాత్రి దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. శనివారం తెల్లవారుజామున నిద్రలేచి చూసేసరికి మూడు కాసులు బంగారం గొలుసు, ల్యాప్‌టాప్, నగదు కనిపించకపోవడంతో బాధితులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాగి తీగల అపహరణ

భీమడోలు: పోలసానిపల్లికి చెందిన మిరియాల సత్యనారాయణ, రాజశేఖర్ వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్తు పరివర్తకాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అందులోని రాగి తీగలను అపహరించారు. విషయాన్ని అధికారులు విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ

నిడమర్రు, న్యూస్‌టుడే: కాశిపాడు ప్రాథమిక పాఠశాల-1 విద్యార్థులకు దాత సుధాకర్‌రాజు శనివారం ఏకరూప దుస్తులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా పిల్లలకు దుస్తులు అందజేసినట్లు ఆయన చెప్పారు. సర్పంచి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఏడుకొండలు, విజయ్ కుమార్, రామ్మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెంపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులు పౌష్టికాహారం తీసుకొని, సకాలంలో మందులు వేసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సర్వజన ఆసుపత్రి ఉప పర్యవేక్షకుడు డాక్టర్ సీహెచ్ వంశీకృష్ణ అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మానవత సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులకు శనివారం నెలకు సరిపడా పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతతకు తోడ్పాటునిచ్చే యోగా, ధ్యానం తదితరాలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. రెడ్‌క్రాస్ కమిటీ సభ్యుడు ఆలపాటి నాగేశ్వరరావు, మానవత సభ్యుడు మోహిని శైలజ తదితరులు పాల్గొన్నారు.

జూదం నిర్వహిస్తే చర్యలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ ముసుగులో జూదం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు వై.పూర్ణచంద్ర ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శనివారం వీఆర్వోలతో సమావేశమై మాట్లాడారు. మండలంలో 57 మందిపై 15 బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. జూదం, కోడి పందేలను అడ్డుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో గ్రామ స్థాయిలో బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఏఎస్సై సాంబశివరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భీమడోలు: తెలుగింటి పెద్ద పండగను సంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని సీఐ యు.జె.విల్సన్ సూచించారు. మండలంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను శనివారం యంత్రాలతో ధ్వంసం చేయించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా జూద క్రీడలు ఆడితే టోల్‌ఫ్రీ నంబరు 112కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సై మదీనాబాషా, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాట్ ఝుళిపించి.. బంతితో మురిపించి!

బ్యాటింగ్ చేస్తున్న ఎంపీ మహేశ్‌కుమార్

బౌలింగ్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

గోపాలపురం, న్యూస్‌టుడే: అధికారిక కార్యక్రమాలు, ప్రజాసమస్యల పరిష్కారంలో క్షణం తీరికలేని ఎంపీ, ఎమ్మెల్యేలు విరామం తీసుకున్నారు. మైదానంలో దిగి బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటారు. ఈ దృశ్యం తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆవిష్కృతమైంది. ఆర్అండ్ఎం ఫౌండేషన్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఎమ్మెల్యేలకు టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఏలూరు ఎంపీ మహేశ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు. గోపాలపురం, పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, అనపర్తి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, సొంగా రోషన్‌కుమార్, పి.ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అనపర్తి, ఉంగుటూరు, రాజమహేంద్రవరం నగరం జట్లు నిలిచాయి.

దారండి.. దారుణమండి!

నిడమర్రు మండలం పెదనిండ్రకొలను పంచాయతీ హరిజనపేట సమీప పేదల కాలనీలో సుమారు 20 ఇళ్లు ఉన్నాయి. అక్కడికెళ్లేందుకు కనీసం రహదారి వసతి కూడా లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మట్టి రోడ్డయినా నిర్మించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

కూలితే ప్రమాదమే

నిడమర్రు మండలం సిద్ధాపురం అంగన్‌వాడీ కేంద్ర సమీప రక్షిత మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. దీన్ని సుమారు 30 ఏళ్ల కిందట నిర్మించారు. ట్యాంకు అపరిశుభ్రంగా మారాయి. పిల్లలు తరచూ దాని కిందకు వెళ్తున్నారు. ప్రమాదం జరగక ముందే తొలగించాలి.

- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

రోడ్డంతా దుమ్మే

పెదవేగి మండలం సూర్యారావుపేట చెరువు వద్ద మట్టి రోడ్డు అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వాహనం వెళ్లినా.. పెద్దఎత్తున దుమ్ము, ధూళి రేగుతోంది. వెనుకొచ్చే చోదకులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ దారి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట(పెదవేగి)**

వీధంతా దుర్గంధమే

గణపవరం మండలం సరిపల్లె తితిదే కల్యాణ మండపం వీధి శివారులో పైపులైన్ పగిలిపోయింది. దాంతో తాగునీరంతా సీసీ రోడ్డుపైకి చేరుతోంది. సమీపంలోనే వైష్ణవ, శివాలయాలు ఉండటంతో.. భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. వాహనాలు వేగంగా వెళితే.. బురద పాదచారులపై పడుతోంది. **- న్యూస్‌టుడే, గణపవరం**

మరమ్మతులతో ఉపయుక్తమే

నిడమర్రు మండలం అడవికొలనులో కాలువలు శుభ్రం చేసేందుకు, కచ్చా డ్రెయిన్లు తవ్వేందుకు ప్రభుత్వం వాహనాలు కేటాయించింది. అవికాస్త చిన్నపాటి మరమ్మతులకే మూలకు చేరాయి. వాటిని బాగుచేయకపోవడంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుపడుతున్నాయి. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

రహదారిపై నిలపడమే

ఏలూరు సమీప కలపర్రు టోల్‌గేటు చెంత జాతీయ రహదారి పక్కన మొబైల్ వాహనాల్లో అల్పాహారం విక్రయిస్తున్నారు. అక్కడ పెద్దఎత్తున వాహనాలు నిలిపివేసి ప్రయాణికులు అల్పాహారం తీసుకుంటున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వెనుకొచ్చే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. **- ఈనాడు, ఏలూరు**

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

పారిజాతగిరి భక్తజన సంద్రం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తజన సంద్రంగా మారింది. ఆలయ అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పండగ సెలవులు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. గిరి ప్రదక్షిణ చేసిన అనంతరం స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,01,000 ఆదాయం సమకూరినట్లు ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

యువత దేశాభివృద్ధికి పాటుపడాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: దేశభక్తి ప్రతి వ్యక్తిలో ఉప్పొంగాలని అనహానంద స్వామిజీ అన్నారు. లింగపాలెంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అనహానంద స్వామి మాట్లాడుతూ.. యువత భక్తి భావంతో మెలగాలన్నారు. సనాతన జీవన విధానం అందరి అభిమతంగా ముందుకు సాగాలన్నారు. దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను అందరూ ఆచరించాలన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్ సుధాకర్, కుర్ర సుబ్రహ్మణ్యం, రాయంకుల చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష తులసీదళ పూజలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: [illegible] గూడెం రామాలయంలో గోదా రంగనాథ స్వామివార్లకు లక్ష తులసీదళ పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విశాల తరంగిణి ఆధ్వర్యంలో మహిళలు ఆధ్యాత్మిక భజనలు నిర్వహించారు.

శివాలయంలో ఓంకార జపం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సోమనాథ్ క్షేత్రంలో 11న ప్రధాని మోదీ ప్రారంభించనున్న సహస్ర సంకల్ప యాత్రకు మద్దతుగా భాజపా నాయకులు పులివాగు శివాలయంలో శనివారం ఓంకార జపం, విశేష పూజలు చేశారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్-2026లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కిశోర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలాకిశోర్, కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షుడు గొలిశెట్టి వాసు, బాలం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణం అశ్వారావుపేట రోడ్డులోని శివాలయం ఆవరణలో సోమనాథ్ స్వాభిమాన్ దివాస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు తాటికొండ సుధాకర్ మాట్లాడారు. నాయకులు వేమూరి శ్రీనివాస్, కొప్పాక శ్రీనివాస్, కొంచాడ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సినీ నటుడు చంద్రకాంత్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని సినీ నటుడు చంద్రకాంత్ శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. వేలేరుపాడుకు చెందిన ఐ.రాంబాబు విరాళాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

అక్రమ దందా.. నడిపిస్తున్నారు!

మన్యంలో యథేచ్ఛగా పశువుల రవాణా

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మన్యంలో పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో దళారులు ఓ ముఠాగా ఏర్పడి మూగజీవాలను తక్కువ ధరకు కొని గోలు చేసి ఇతర రాష్ట్రాల్లోని కబేళాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో వ్యాపారులు అడ్డూ అదుపూ లేకుండా దందా కొనసాగిస్తున్నారు.

అటవీ ప్రాంతాలకు తరలించి..

రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే పోడు వ్యవసాయం పేరుతో అడవులను నరికేస్తుండటంతో పాటు మెరక ప్రాంతాల్లోని భూముల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పొదలు తొలగించి చదును చేసి సాగు భూమిగా మారుస్తున్నారు. ఇదిలా ఉండగా.. వరి చేలను యంత్రాలతో కోయిస్తుండటంతో పశుగ్రాసం కొరత ఏర్పడి పశువులకు మేత దొరకడం కష్టంగా మారింది. దీన్ని వరంగా భావించిన అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం మండలాలకు చెందిన పలువురు దళారులు గిరిజనులకు మాయ మాటలు చెప్పి ఒక్కో పశువును రూ.5 నుంచి 10 వేలకు కొనుగోలు చేస్తున్నారు. అనంతరం తాళ్లతో కట్టి నడిపించుకుంటూ అశ్వారావుపేట మండలంలోని బచ్చువారిగూడెం, అనంతారం, నందిపాడు సమీపంలోని అటవీ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి నుంచి వ్యాన్లు, లారీల్లో హైదరాబాదులోని కబేళాలకు తరలిస్తున్నారు.

మంతెనవద్ద సమీపంలో నడిపించుకుని తీసుకెళ్తూ..

తనిఖీ కేంద్రాలు మూసివేత

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని మేడేపల్లి, జనుకపాడు, వేలేరు గ్రామాల్లోని అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాలు రెండేళ్లుగా తెరుచుకోవడం లేదు. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు రాత్రి, పగలు తేడా లేకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మూగజీవాల అక్రమ రవాణాపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మొక్కుబడి తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకొంటున్నారు. ఇప్పటికైనా పశువుల అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై వేలేరుపాడు ఎస్సై నవీన్ మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణా అరికడతామన్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణంలోని తపాలా ప్రధాన కార్యాలయం నుంచి శివాలయం వరకూ మురుగు కాలువ అధ్వానంగా ఉంది. - శ్రీను, జంగారెడ్డిగూడెం

✔ పూడిక తీయిస్తాం. - కేవీ రమణ, కమిషనర్

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? లక్కవరంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెళ్లే మార్గంలో రహదారి వెంబడి చెత్త, వ్యర్థాలు వేయడంతో దుర్వాసన వస్తోంది. - చందు, లక్కవరం

✔ చర్యలు తీసుకుంటాం. - వై.కొండలరావు, కార్యదర్శి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? గ్రామంలో డ్రెయినేజీలు లేవు. వాడుక నీరు బయటకు వెళ్లే దారి లేక.. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - సత్యనారాయణ, తెడ్లం

✔ డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావాల్సి ఉంది. మంజూరు కాగానే వాటిని నిర్మిస్తాం. - హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి

వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించండి: ఏఎస్పీ

ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సుస్మిత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఏఎస్పీ సుస్మిత సూచించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రద్దీ కూడళ్లు, పలు ప్రాంతాల్లో శనివారం వాహన తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేట్లు, సంబంధిత పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనదారులకు ఏఎస్పీ కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. . జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో నిత్యం వాహన తనిఖీలు జరుగుతూనే ఉంటాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఐ సుభాష్, ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు, జంగారెడ్డిగూడెం, తడికలపూడి ఎస్సైలు వీరప్రసాద్, చెన్నారావు, ఏఎస్సై సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

జూద క్రీడలకు దూరంగా ఉండాలి: ఎస్సై

క్రీడాకారులతో మాట్లాడుతున్న నవీన్‌కుమార్

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: యువత జూదానికి దూరంగా ఉండాలని వేలేరుపాడు ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశానుసారం స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇప్పటి నుంచి సంక్రాంతి వరకు ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు అమరవరపు అశోక్, కురిమెల్ల సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలరాజు, చిత్రంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు

సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి: ఎమ్మెల్యే

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ రోజులు సంప్రదాయానికి ప్రతీకలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. గవరవరం సాయి రాకేశ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. సంబరాల్లో భాగంగా బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో భాజపా నాయకులు విక్రమ్ కిశోర్, శరణాల మాలతీరాణి, నిర్మలాకిశోర్, సుభద్రాదేవి, కరస్పాండెంట్ నరసింహ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లల భవిష్యత్తుకు భద్రత

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సుకన్య సంరక్షణ యోజన పథకం ఆడపిల్లల భవిష్యత్తుకు ఎంతో భద్రతగా నిలుస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. మండలంలో ఎంపిక చేసిన యాభై మంది పేద ఆడపిల్లలకు ఈ పథకం కింద తపాలా ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన సొమ్మును చిర్రి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చినట్లు తెలిపారు. ఆ నగదును ఎమ్మెల్యే కుమార్తె కీర్తన చేతుల మీదుగా బర్రింకలపాడులో తన క్యాంపు కార్యాలయంలో శనివారం తపాలా శాఖ అధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే తండ్రి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడువాయి: భోగి మంట వద్ద విద్యార్థినులు

అంబరాన్నంటిన సంబరం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం గరుడపక్షినగర్ ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ప్రధానోపాధ్యాయుడు నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు భోగి పండ్లు పోశారు. అనంతరం స్థానికులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ● తాడువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌వీఎల్ నరసమాంబ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.

వాతావరణ మార్పుతో రైతుల్లో ఆందోళన

పోలవరం, న్యూస్‌టుడే: వాయుగుండం ప్రభావంతో మండలంలో శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం కావడంతో పాటు చెదురుమదురుగా చినుకులు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలవరం పంచాయతీ పరిధిలో వరి కోతలు చివరి దశకు చేరుకున్నాయి. వరికోత యంత్రాలు ముమ్మరంగా పనిచేస్తున్నాయి. చేలలోంచి ట్రాక్టర్లపై ధాన్యం బయటకు తీసుకొచ్చి ఆరబెడుతున్నా.. రైతులు ఏమాత్రం వర్షం పడిన దెబ్బతింటుందని వాపోతున్నారు. మరో వైపు నాలుగు రోజులుగా చలిగాలుల తీవ్రతకు ప్రజలు గజగజలాడుతున్నారు.

అధిక లోడు.. జనం బేజారు

వేలేరుపాడు మండలంలో జామాయిల్ రవాణా ట్రాక్టర్లు, లారీలు అధిక లోడుతో పాటు వేగంగా వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మండలంలో అధిక విస్తీర్ణంలో జామాయిల్ సాగు చేయగా.. నిత్యం పలు వాహనాల్లో భద్రాచలం, వినాయకపురం గ్రామాలకు రవాణా అవుతోంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు ఒక్కో ట్రాక్టర్‌కు 10 నుంచి 15 టన్నుల వరకు కర్రలు లోడు చేయడంతో పాటు వేగంగా వెళ్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, వేలేరుపాడు

డ్రెయిన్లు లేక.. ఉండలేక..

రుద్రంకోటలో పారిశుద్ధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రెయినేజీ వ్యవస్థ లేక.. మురుగు ఇళ్ల మధ్య నిలిచి దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడదతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు. సమస్యను అధికారులకు తెలిపినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ

పండగ సందడి

సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో ప్రయాణికులు, విద్యార్థులతో జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్టాండ్ రద్దీగా మారింది. పట్టణం నుంచి సొంతూళ్లు, వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో కిక్కిరిసింది. - న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం పట్టణం

హమ్మయ్య.. రోడ్డేస్తున్నారు

ఎంతో కాలంగా ప్రయాణికులకు అవస్థలు పాలు చేసిన కొయ్యలగూడెం- కన్నాపురం రహదారి పనులను ఎట్టకేలకు చేపట్టారు. కన్నాపురం వైపు నుంచి రెండు లేయర్లుగా బీటీ రహదారిని నిర్మిస్తున్నారు. 7 కి.మీ ఈ రహదారికి రూ.3.40 కోట్లు మంజూరయ్యాయి. ఒక లేయరును రెండు, మూడు రోజుల్లోగా పూర్తి చేసి సంక్రాంతి పండగ అనంతరం మిగిలిన పనులను పూర్తి చేస్తామని డీఈ హరికృష్ణ తెలిపారు. - న్యూస్‌టుడే, కొయ్యలగూడెం

చిరు వ్యాపారిపై దేవస్థానం సెక్యూరిటీ సూపర్‌వైజర్ దాడి

దెబ్బను చూపుతున్న సోమాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి కొండపైన నిమ్మకాయలు అమ్ముకుంటున్న ఓ మహిళపై దేవస్థానం సెక్యూరిటీ సూపర్‌వైజర్ దాడి చేసి కొట్టిన ఘటన ఇది. స్థానికుల కథనం ప్రకారం.. జీవనోపాధి కోసం కొంత మంది మహిళలు దేవస్థానం కొండపైన నిమ్మకాయలు అమ్ముకుంటున్నారు. ఇందులో మండలంలోని కొమ్మర గ్రామానికి చెందిన మానుకొండ సోమాలు కూడా ఉన్నారు. వీరంతా ప్రసాదాల కౌంటర్ల సమీపంలో శనివారం నిమ్మకాయలు అమ్ముకుంటున్నారు. ఇక్కడ అమ్మొద్దని చెప్పినా. . వినడంలేదని సెక్యూరిటీ సూపర్‌వైజర్ ప్రవీణ్ అత్యుత్సాహం ప్రదర్శించి సోమాలుపై దాడి చేసి కర్రతో చేతిపై కొట్టారు. దీంతో ఆమెకు గాయమైంది. జీవనోపాధి కోసం నిమ్మకాయలు అమ్ముకుంటుంటే ప్రవీణ్ అనే వ్యక్తి దారుణంగా కొట్టాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

రాగి తీగ చోరీపై ఫిర్యాదు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రెడ్డిగణపవరం శివారున నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన పొలంలోని విద్యుత్తు పరివర్తకాన్ని రెండు రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేశారని విద్యుత్తు శాఖ జూనియర్ ఇంజినీర్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై దుర్గామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కలప అక్రమ తరలింపు: ట్రాక్టర్ పట్టివేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అక్రమంగా కలప తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను బుట్టాయగూడెం మండలం తెల్లంవారిగూడెం సమీపాన అటవీశాఖ జంగారెడ్డిగూడెం రేంజ్ అధికారి దుర్గా కుమార్‌బాబు శనివారం తెల్లవారుజామున దాడి చేసి పట్టుకున్నారు. మారు జాతికి చెందిన ముప్పై బాదులు ఉన్నాయని, బ్యారన్‌కు వినియోగించేందుకు వీటిని తరలిస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ట్రాక్టర్, కలపను స్వాధీనం చేసుకున్నామన్నారు.

శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ విజయవంతానికి పిలుపు

ప్రదర్శన ప్రారంభిస్తున్న నాయకులు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఖమ్మం పట్టణంలో ఈ నెల 18న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా పట్టణంలోని పాత బస్టాండు నుంచి కొత్త బస్టాండు వరకు అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు, దొంతా కృష్ణ, కంచర్ల గురవయ్య, తొర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పొరుగు రాష్ట్రాల మద్యం తీసుకురావడం నేరం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తీసుకురావడం నేరమని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనుబాబు అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఆయా రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు తీసుకు రాకూడదన్నారు. వాహనాల్లో ఎన్డీపీ మద్యం గుర్తించినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు సదరు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వృద్ధులకు వితరణ

పోలవరం: పండ్లు అందజేస్తున్న తెదేపా నాయకులు

పోలవరం, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలు శనివారం పోలవరంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ● పులిరాముడుగూడెంలో ఎన్టీఆర్ స్తూపం వద్ద కేక్ కోసి పంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలను బహూకరించారు. రోగులు, సిబ్బంది, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కొయ్యలగూడెం సెంటర్‌లో కేకు కోశారు.

ధ్రువపత్రం లేకపోయినా బ్యారన్ల రిజిస్ట్రేషన్లు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బ్యాంకులో బకాయి లేదని ధ్రువపత్రం లేకపోయినా.. రైతులు లీజ్ పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు పొగాకు బోర్డు వెసులుబాటు కల్పించిందని తెదేపా మండలాధ్యక్షుడు మొగపర్తి సోంబాబు తెలిపారు. బుట్టాయగూడెంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యను ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు సమక్షంలో ఎంపీ మహేశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎంపీ పొగాకు బోర్డు అధికారులతో మాట్లాడి ఈ ఏర్పాటు చేశారన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రారంభిస్తున్న వెంకటలక్ష్మి

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: టి.గంగన్నగూడెం, దిబ్బగూడెం, పాములవారిగూడెం గ్రామాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు కలిసి టి.గంగన్నగూడెంలో యువతను ప్రోత్సహించేందుకు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్, ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. వాటిని సర్పంచి కోర్స వెంకటలక్ష్మి శనివారం ప్రారంభించారు. హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ తాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు కొమరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు టోర్నమెంట్ జరుగుతుందని, 22 బృందాలు వాలీబాల్‌లో తలపడుతున్నాయని నిర్వాహక కమిటీ ప్రతినిధి కూరం ప్రసాద్ తెలిపారు.

అవస్థల బడి

గేటు కోసం నిర్మించిన స్తంభాలు

పంగిడిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలకు రక్షణ కరవైంది. ఇందులో ప్రస్తుతం 89 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మైదానంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఆకతాయిలు బృందాలుగా ఏర్పడి తరగతి గదులు, మైదానం వద్ద మద్యం తాగుతున్నారు. పాఠశాల ముఖద్వారానికి చిన్నగా ఉన్న పాత గేటును తొలగించి కొత్తది ఏర్పాటు చేసేందుకు స్తంభాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ పనులు పూర్తి చేయలేదు. బాలుర మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు సమీపంలోని పంట పొలాల్లోకి వెళ్లాల్సి వస్తోంది. తరగతి గదుల నుంచి వర్షపునీరు చెమ్మ దిగడం, కిటికీలు, తలుపులు చెదలు పట్టి పాడయ్యాయి. ఫలితంగా విద్యార్థులు అవస్థల నడుమ విద్యనభ్యసిస్తున్నారు. - న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం గ్రామీణ

కనుమ మహోత్సవానికి ఏర్పాట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడులో వేంకటేశ్వరస్వామి కనుమ మహోత్సవానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. స్థానిక వేంకటేశ్వర చెరువు ఒడ్డునున్న కనుమ మండపంలో ఈ నెల 16న ఈ ఉత్సవాన్ని ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. ద్వారకాతిరుమల ఆలయం నుంచి స్వామి ఉభయ దేవేరులతో కలిసి మధ్యాహ్నం 2 గంటలకు పల్లకిలో బయలు దేరి ఊరేగుతూ మండపం వద్దకు చేరుకుంటారు. అనంతరం స్వామి, అమ్మవార్లను మండపంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి: డీఐవో

టీకాను పరిశీలిస్తున్న శోభ

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: చిన్నారులకు టీకాలు, గ్రామాల్లో రక్తహీనత కలిగిన గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శోభ ఆదేశించారు. అడవి నెక్కలం గ్రామంలో నిర్వహిస్తున్న చిన్నారుల వ్యాక్సినేషన్‌ను ఆమె శనివారం తనిఖీ చేశారు. ఔషధాలు, వ్యాక్సిన్ నిల్వలు, మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది ఏకరూప దుస్తులు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.జె. జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పంగిడిగూడెంలో బరిని ధ్వంసం చేస్తున్న పోలీసులు

కోడి పందేల బరుల ధ్వంసం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం, లైన్‌గోపాలపురం, పి.కన్నాపురం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కోడిపందేల బరులను పోలీసులు శనివారం అడ్డుకున్నారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహించేందుకు నిర్వాహకులు బరులను సిద్ధం చేస్తున్నారు. అయితే సమాచారం అందుకున్న భీమడోలు సీఐ యు.జె.విల్సన్, స్థానిక ఎస్సై సుధీర్ కలిసి పనులను అడ్డుకుని బరులను ధ్వంసం చేశారు. అనంతరం నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు.

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో పలు చోట్ల కోడి పందేల నిర్వహణకు సిద్ధం చేస్తున్న బరులను పోలవరం సీఐ, ఎస్సైలు బాలసురేశ్‌బాబు, పవన్‌కుమార్ శనివారం ట్రాక్టర్‌తో ధ్వంసం చేయించారు. 365బీబీ జాతీయ రహదారి వెంబడి, మామిడి తోటల్లో వేస్తున్న బరులు ధ్వంసం చేయించారు. అనంతరం నిర్వాహకులకు నోటీసులు అందజేశారు.

డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వాలు కృషి చేయాలి

మాట్లాడుతున్న సూర్యకిరణ్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న డ్రగ్స్ సంస్కృతిని అరికట్టేలా ప్రభుత్వాలు కృషి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఏటా డ్రగ్స్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం గంజాయి, ఇతర మత్తు పదార్థాల వాడకం చాప కింద నీరులా వ్యాపిస్తోందన్నారు. కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు పీఎస్ రావు, అందుగుల ఫ్రాన్సిస్, ఎస్కే సుభాషిణి, వంగా గోపి, ఆశీర్వాదం, సుభాని తదితరులు పాల్గొన్నారు.

WANTED
Wheels Zone కంపెనీలో
బ్రాంచ్ మేనేజర్ (Male) పనిచేయుటకు కావలెను
జీతం:20k+Inc,విద్యార్హత: ఇంటర్
ఇంటర్వ్యూ తేదీ: 12.01.2026
ఉ:11 గం.ల - సా:5 గం.వరకు
నల్లజర్ల రోడ్డు, కొయ్యలగూడెం.
92810 22773

(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ: ఆర్టీవో

అవగాహన కల్పిస్తున్న బాలెందు శేఖర్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనదారులు ప్రమాదాల బారి నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఏలూరు ఆర్టీవో ఎస్.బాలెందు శేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి ఎస్ఆర్ కళాశాలలో శనివారం రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, శిరస్త్రాణం, డ్రైవింగ్ లైసెన్సుపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, సీఈవో ఎం.తేజ సాయి, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, డైరెక్టర్ డా.సాంబశివరావు, ఎంపీడీవో కృష్ణవేణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించండి: డీఐవో

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: చిన్నారులకు టీకాలు, గ్రామాల్లో రక్తహీనత కలిగిన గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శోభ ఆదేశించారు. అడవి నెక్కలం గ్రామంలో నిర్వహిస్తున్న చిన్నారుల వ్యాక్సినేషన్‌ను ఆమె శనివారం తనిఖీ చేశారు. ఔషధాలు, వ్యాక్సిన్ నిల్వలు, మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది ఏకరూప దుస్తులు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.జె.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడి ఆలయంలో రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం వలసపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం స్వామివారికి అభిషేకాలు, గోపూజ, అష్టోత్తర శతనామావళి పూజలు చేసి.. పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు అనంత సాయి, సాయిబాబు స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మీసాల వేంకన్నకు విశేష పూజలు

కైకలూరు, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని కైకలూరులోని భూసమేత వేంకటేశ్వరస్వామి (మీసాల వేంకన్న)కి శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, శత నామావళి, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు వైభవంగా నిర్వహించారు.

ఆక్రమించేయ్.. అద్దెకిచ్చేయ్
యథేచ్ఛగా కాలువలు, ఆర్‌అండ్‌బి స్థలాల్లో నిర్మాణాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బ్రిటిష్ కాలం నాటి ముదురు, పంట కాలువలు కనుమరుగవుతున్నాయి. కొన్ని కాలువలు ఆక్రమణల చెరలో పడి రూపురేఖలే మారిపోతున్నాయి. ఇటీవల కాలంలో స్థలాలు, భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వ స్థలాలు, డ్రెయినేజీ, ర.భ. శాఖ స్థలాలు దురాక్రమణకు గురై షాపులు, పెద్దపెద్ద భవంతులు దర్శనమిస్తున్నాయి. వీటిని ఇలానే వదిలేస్తే భవిష్యత్తులో అసలు డ్రెయినేజీలు ఆనవాళ్లే కనుమరుగయ్యే పరిస్థితి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ తరుణంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వాటి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ప్రధాన మురుగు కాలువకు ఇరువైపులా..

ముదినేపల్లి మండలంలోని ప్రధాన మురుగు కాలువ(డ్రెయిన్) ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయి. ప్రధానంగా వణుకూరు, ముదినేపల్లి, శ్రీహరిపురం, చేవూరుపాలెం, సింగరాయపాలెం పరిధిలో డ్రెయినేజీని ఆక్రమించి భారీ ఎత్తున నిర్మాణాలు చేస్తున్నారు. పైగా ఏకంగా మరుగుదొడ్లను సైతం డ్రెయినేజీలో నిర్మించుకొని పట్టించుకొనే నాథుడు లేడు. పలువురు స్థలాలు ఆక్రమించి సెంటు రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. మరికొంత మంది దుకాణాలు నిర్మించి నెలకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు అద్దెలకు ఇస్తున్నారు. పక్కా భవనాలు నిర్మిస్తున్నా అధికారులు రాజకీయ ఒత్తిళ్లని చెప్పుకొని చేతులు దులుపుకొంటున్నారు.

సింగరాయపాలెంలో తాజాగా ఆక్రమణకు గురైన డ్రెయినేజీ గట్టు

బాధ్యత అధికారులదే.. ఆక్రమణలను అడ్డుకోవాల్సింది అధికారులదే నన్న విషయాన్ని వారు మరిచిపోతున్నారు. రాజకీయ ఒత్తిళ్ల వల్ల, ముడుపుల మత్తులో సహకరిస్తున్నారు. అయితే భవిష్యత్తులో దానికి వారే బాధ్యత వహించాలనేది మరిచిపోతున్నారు. మండలంలో చెట్లు తొలగింపుపై ఇటీవల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టంతో ప్రశ్నించారు. ఎన్ని చెట్లు ఉన్నాయి, ఎప్పుడు ఏ అనుమతితో తొలగించారనే రికార్డు కావాలని ప్రశ్నించగా అవి ఏమీ లేక పోవడం గమనార్హం. కనీసం పోలీసు కేసు ఎందుకు పెట్టలేదని సదరు అధికారికి ఉన్నతాధికారులు సైతం అక్షింతలు వేసినట్లు తెలుస్తుంది. దానికి ఆ అధికారే బాధ్యుడని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై డ్రెయినేజీ ఏఈఈ భోగేంద్ర ప్రసాద్‌ను సంప్రదించగా.. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎవరైనా ఆక్రమించినా, నిర్మాణానికి యత్నించినా అడ్డుకుంటున్నామని తెలిపారు

ర.భ.శాఖ స్థలాల్లోనూ అంతే..

సింగరాయపాలెం, శ్రీహరిపురంతో పాటు ముదినేపల్లి-గురజ రహదారి వెంబడి ఉన్న ర.భ. స్థలాల్లో సైతం దుకాణాలు నిర్మించి అద్దెకిచ్చేస్తున్నారు. వరుసగా షాపింగ్ కాంప్లెక్సుల మాదిరి నిర్మాణాలు చేశారు. దీనివల్ల వర్షం కురిసినప్పుడు కనీసం రహదారి మార్జిన్ లేక ఆ నీరంతా రహదారిపైనే నిలిచి తరచూ గుంతలు పడి ధ్వంసమవుతోంది. అయినా ఒక్క దుకాణానికి సైతం నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు : 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి : 90594 84862	ముదినేపల్లి: 8008574693

ముసునూరు, న్యూస్‌టుడే: ? ముసునూరు మండలం వలసపల్లి నుంచి గుడిపాడు, గుళ్లపూడి వైపు వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు, కంప చెట్లు దట్టంగా పెరిగి రోడ్డుపైకి ఎగబాకాయి. అటుగా రాకపోకలు సాగించే క్రమంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **-మురళి, గుడిపాడు**

✔ పరిశీలించి వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- బాబూరావు, ఆర్‌అండ్‌బీ, డీఈ**

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని కైకలూరు-కలిదిండి ప్రధాన రోడ్డు మార్గంలోని గోపవరం కూడలి వద్ద కొన్ని రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. దీనిపై స్థానికుడు విశ్వేశ్వరరావు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన కొత్త దీపం ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించారు.

పూడిక తీయించారు

ముసునూరు, న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్య వైఖరితో తమ ఆరోగ్యాలను పణంగా పెట్టాల్సి వస్తోందని ముసునూరు మండలం చింతలవల్లి ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో డ్రెయినేజీలో ఓ వ్యక్తి మురుగు నీరు ముందుకు పారనివ్వకుండా అడ్డుకట్ట వేశారు. దీంతో రోజుల తరబడి కాలువల్లో పూడిక తొలగించకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈ నెల 2న 'ఈనాడు'లో 'మురుగు పారదు.. సమస్య తీరదు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ స్పందించి డ్రెయినేజీలో పూడిక తీయించి మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులంటూ బెదిరింపులు
ద్విచక్ర వాహనంతో పరారీ

మధురానగర్, న్యూస్‌టుడే: అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనచోదకుడిని ఆపి పోలీసులమంటూ బెదిరించి అతని వాహనం తీసుకుని పరారైన ముగ్గురు యువకులపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఆగిరిపల్లికి చెందిన బుర్రా రామకృష్ణ(42) మామిడికాయల వ్యాపారం చేస్తుంటారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లి శుక్రవారం అర్ధరాత్రి విజయవాడకు వచ్చారు. అర్ధరాత్రి 1.15 సమయంలో ద్విచక్ర వాహనంపై ఆగిరిపల్లి బయలుదేరారు. మార్గమధ్యంలో అయోధ్యనగర్ అన్నక్యాంటీన్ వద్ద వాహనం ఆపి మూత్ర విసర్జన చేస్తుండగా ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై అక్కడకు వచ్చారు. సివిల్ పోలీసులం రికార్డులు చూపమంటూ బెదిరించి ఆ తరువాత డబ్బులు కోసం డిమాండ్ చేశారు. దీంతో భయపడిపోయిన రామకృష్ణ అక్కడ నుంచి పారిపోయి కనిపించిన ఆటో ఎక్కి అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అప్పటికే పోలీసులమంటూ బెదిరించిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనం తీసుకుని పారిపోయారు. దీనిపై రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందనీయం

ట్రైసైకిళ్లను అందిస్తున్న డీఎస్పీ, కమిషనర్, రోటరీ క్లబ్ సభ్యులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు చేయూత అందించడం అభినందనీయమని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్లు, స్టీలు కుర్చీలు, ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయంతో, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సహకారంతో 40 మందికి కృత్రిమ కాళ్లు అందించారు. నూజివీడు ఏరియా ఆస్పత్రికి 6 స్టీలు కుర్చీలు(త్రీ సీటర్), ట్రై సైకిల్, నూజివీడు భవిత పాఠశాలకు చక్రాల కుర్చీలను అందించారు. మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.కల్యాణ్‌చక్రవర్తి, రోటరీక్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు సజ్జా శశికాంత్, మండా శ్రీనివాస్, పారిశ్రామికవేత్తలు ముల్పూరి లక్ష్మణ స్వామి, బోయపాటి ముఖర్జీ, రాజగోపాల్, వెంకటరత్నం, ఖమ్మం రోటరీ క్లబ్ నుంచి డి.సాంబశివరావులు పాల్గొన్నారు.

నేటి నుంచి బాస్కెట్ బాల్ పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని డీఏఆర్ కళాశాల ప్రాంగణంలో 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 49వ శ్రీ రాజా వెంకటాద్రి అప్పారావు బహదూర్ మెమోరియల్ బాస్కెట్‌బాల్ పోటీలు మహిళలు, పురుషుల విభాగంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. బాస్కెట్ బాల్ కోర్టులను రంగులతో తీర్చి దిద్దారు. బాలుర విభాగంలో 40 జట్లు, బాలికల విభాగంలో 14 జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీలను లీగ్ కమ్ నాకౌట్ విధానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

శుద్ధ జలం.. తాగాలంటే భయం!

కలిదిండి, న్యూస్‌టుడే : కొన్ని గ్రామాల చుట్టూ ఆక్వా చెరువులు విస్తరించాయి. భూగర్భ జలాలు కలుషితంగా మారాయి. నేల స్వభావం రీత్యా ఇంకొన్ని చోట్ల మంచినీరు రావడం లేదు. కొన్ని చోట్ల ఫిల్టరు బెడ్లు పాడై పోగా.. మరి కొన్ని గ్రామాల్లో శుద్ధి చేయకుండానే తాగు నీరు సరఫరా చేస్తున్నారు. వీటన్నింటికీ ఉపశమనం ఇచ్చేందుకు ఆయా గ్రామాల్లో మైక్రో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో దానికి రూ.5 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. వీటిని సక్రమంగా వినియోగించక పోవడంతో ప్రజలకు కలుషిత నీరే దిక్కవుతోంది.

లోడిదలంకలో ఇటీవల ఏర్పాటు చేసిన మైక్రో వాటర్ ఫిల్టరు

// గ్రామాల్లో మంజూరు

మండలంలోని 23 పంచాయతీలకు గాను 19 మైనర్ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో మండల పరిషత్తు నిధుల నుంచి 11 పంచాయతీలకు మైక్రో వాటర్ ఫిల్టర్లు మంజూరు చేశారు. తొలి విడతగా సంతోషపురం, కొండంగి, పడమటిపాలెం, గుర్వాయిపాలెం, గోపాలపురం, లోడిదలంక గ్రామాల్లో ఏర్పాటు చేశారు. గుర్వాయిపాలెం, గోపాలపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వాటిని సక్రమంగా వినియోగించలేదు. దీనిపై ఫిర్యాదులు రావడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు జోక్యం చేసుకుని వాటిని వినియోగంలోకి తీసుకొచ్చారు. శుద్ధ జలం ఇవ్వాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తుంటే.. వాటిని పంచాయతీ అధికారులు సద్వినియోగం చేసుకోక పోవడంపై విమర్శలు తలెత్తుతున్నాయి.

సరిగా వాడక మరమ్మతులు

గోపాలపురం, గుర్వాయిపాలెంలో మైక్రో వాటర్ ఫిల్టర్లు సరిగా వాడకపోవడం వల్ల చిన్న పాటి మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చాం. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. **- కృష్ణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ**

మద్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మద్యం అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు ఉంటాయని నూజివీడు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మస్తానయ్య తెలిపారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇక్కడకు వచ్చే బంధుమిత్రులు తమతో ఒక సీసా తీసుకుని వచ్చినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ లైసెన్స్ కల్గిన వైన్ షాపులు, మద్యం దుకాణాల ద్వారా నాణ్యమైన మద్యం అందుబాటులో ఉన్నందున బయట రాష్ట్రాల నుంచి మద్యం తీసుకుని రావాల్సిన అవసరం లేదన్నారు. పలు చోట్ల ఆకస్మికంగా పలు చోట్ల పార్సిల్ వాహనాలు, కార్లు తనిఖీలు చేశారు.

కోరుకొల్లులో అవగాహన కల్పిస్తున్న సీఐ రవికుమార్

మీ క్షేమం కుటుంబానికి అవసరం

కోరుకొల్లు (కలిదిండి), న్యూస్‌టుడే : మీ క్షేమం.. మీ కుటుంబానికి చాలా అవసరం.. దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ వాహనాలు నడపాలని కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్ తెలిపారు. 'ఆపరేషన్ సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఎస్సై వెంకటేశ్వరరావు కలిసి కోరుకొల్లు సచివాలయంలో శనివారం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రాణంతో పోల్చుకుంటే.. శిరస్త్రాణం ఖరీదు ఏపాటిదో తెలుసుకోవాలన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులపై కేసులు పెడతామన్నారు. సర్పంచి బట్టు లీలాకనకదుర్గ, కూటమి నేతలు అమజాల బాబులు, నున్న సుబ్రమణ్యం, ఏఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం.. అడిగేవారెవరు

రోడ్డుపక్కనే డంప్ చేస్తున్న సెప్టిక్‌ట్యాంకు వ్యర్థాలు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి పరిసర ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంక్‌లు శుభ్రం చేసే ట్రక్కులు ఇష్టారాజ్యంగా వ్యర్థాలను డంప్ చేస్తున్నాయి. ముఖ్యంగా మండవల్లి తరుగు మూల నిత్యం పదుల సంఖ్యలో ట్రక్కులలో వ్యర్థాలను బోదెలలో విడిచి వేస్తున్నారు. జాతీయరహదారి 165పై వెళ్తున్న వాహనదారుల ముక్కు పుటలు అదిరిపోతున్నాయి. మరోపక్క భూగర్భజలాలు కలుషితం చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్‌పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కనీస నిబంధనలు పాటించకుండా ఎక్కడబడితే అక్కడ డంప్ చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో రమణబాబు దృష్టికి తీసుకు వెళ్లగా ట్రక్కుల యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నియంత్రిస్తామన్నారు.

డంపింగ్ యార్డులా పోల్‌రాజ్ కాలువ

కాలువ వెంబడి వేసిన చెత్త

ముదినేపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని మూడు మండలాలకు తాగు, సాగు నీరు అందించే పోల్‌రాజ్ కాలువ ముదినేపల్లిలో డంపింగ్ యార్డులా మారింది. ముదినేపల్లిలోని కాలువ వెంబడే గ్రామస్థులు భారీగా చెత్త పోస్తున్నారు. వాటిలో కుక్కలు, పందులు సంచరించడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనికితోడు చెత్త వల్ల నీరు పూర్తిగా కలుషితమవుతోంది. పంచాయతీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో చెత్త సేకరించకపోవడంవల్లే ఇలా కాలువలో పోస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి జి.రమేశ్‌ను సంప్రదించగా వెంటనే చెత్తను తొలగింప చేయించి తిరిగి వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తానని వివరించారు.

రహదారి పక్కనే సర్వే రాళ్లు

చాట్రాయి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రీ సర్వే పేరిట జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలతో సర్వే రాళ్లను వేసిందే తప్ప ప్రజలకు చేసిన మేలేమీ లేదు. చాట్రాయి మండలంలో పోతనపల్లి, చిన్నంపేట, కొత్తగూడెం, చిత్తపూరు, బూరుగుగూడెం గ్రామాల్లో హడావుడిగా సర్వే చేసింది. రైతుల భూములకు సరిహద్దుల్లో అమర్చేందుకు రాళ్లపై జగన్ బొమ్మను సైతం వేసింది. సర్వేను అస్తవ్యస్తం చేస్తూ చివరకు సర్వే రాళ్లను తీసుకు వచ్చి గ్రామాల్లో వదిలేశారు. పాలన మారాక వీటిపై 'బొమ్మ' తొలగించారు. కానీ వీటిని ఆయా గ్రామాల్లో ఎక్కడ పెట్టాలి, ఎవరి భూముల్లో అవసరమనే లెక్కలు తేలక ఇలా వదిలారు. రాళ్లు లేకున్నా 'రాజముద్ర'తో పుస్తకాలు వస్తే చాలని రైతులున్నారు. ఇక్కడ అవసరాలను గుర్తించి భద్ర పరుస్తామని ఉప తహసీల్దారు ఈశ్వరరావు తెలిపారు.

రోడ్డుకు అంచులు లేక.. అవస్థలు తప్పక!

కలిదిండి, న్యూస్‌టుడే : వైకాపా హయాంలో ధ్వంసమైన రోడ్లతో ప్రజలు అవస్థలు పడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరవాత ప్రాధాన్య క్రమంలో రహదారుల నిర్మించారు. వాటికి అంచులు వేయకుండా నిర్మాణాలు పూర్తి చేస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కలిదిండిలో ఉపాధి హామీ, పంచాయతీ నిధులు కలిపి రూ1.90 కోట్లతో 1.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో 13 రహదాలు నిర్మించారు. వీటిలో 8 రహదారులకు రెండు వైపులా అంచులు ఏర్పాటు చేయలేదు. ఒకే సమయంలో.. ఒకే చోట రెండు వాహనాలు ఎదురు పడినప్పుడు తప్పుకోవడానికి కష్టమవుతోంది. రాత్రి వేళల్లో వాహనదారులు పట్టు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈఈ శ్రీనివాసరావు స్పందిస్తూ.. నిర్మాణం పూర్తయిన రహదారులకు త్వరలోనే అంచులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

కోడి పందేలు, జూదాలతో భవిత చిత్తు

బరులు ధ్వంసం చేస్తున్న ఎస్సై శుభశేఖర్, సిబ్బంది

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సంప్రదాయం ముసుగులో నిర్వహించే కోడి పందేలు, ఇతర జూద క్రీడలతో ఆర్థికంగా నష్టపోయి భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్సై కె.శుభశేఖర్ అన్నారు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లలో శనివారం కోడి పందేలకు సిద్ధం చేస్తున్న బరులను పోలీసు సిబ్బంది ధ్వంసం చేశారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలు ఇతర జూదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే 112కు తెలియజేయాలని సూచించారు.

కృష్ణారావుపాలెంలో.. చాట్రాయి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ రహదారిలో కృష్ణారావుపాలెంలో కోడి పందేల బరిని సిద్ధం చేయగా నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ, ఎస్ఐ డి.రామకృష్ణలు శనివారం దాడి చేసి ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి చుట్టూ ఏర్పాటు చేసిన స్తంభాలను సిబ్బందితో తొలగించారు. పందేలు వేసే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే బైండోవర్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

కేసులు తప్పవు.. మండవల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు, గుండాట, జూదాల జోలికి వెళ్లకుండా ఉండాలని, లేకపోతే కేసులు తప్పవని ఎస్సై సీహెచ్ రామచంద్రరావు హెచ్చరించారు. లోకుమూడిలో శనివారం గ్రామస్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై వీరభద్రరావు హెచ్చరించారు. బొమ్మినంపాడు సచివాలయం వద్ద శనివారం గ్రామస్థులకు జూదాల వల్ల నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్సై ఆకుల శ్రీనివాసరావు, నాయకులు యర్రా రాంబాబు, బాసింశెట్టి కిశోర్ పాల్గొన్నారు.

కోడికత్తుల స్వాధీనం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని కొలిమిలో కోడి కత్తులు తయారు చేస్తున్న ఒక వ్యక్తిని పట్టణ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. సీఐ సత్యశ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మేడూరి సత్యనారాయణ నుంచి 131 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ★ పట్టణ శివార్లలోని గొడుగువారిగూడెం కోడి పందేల బరిని ధ్వంసం చేసినట్లు సీఐ సత్యశ్రీనివాస్ చెప్పారు. ★ పాతరావిచర్లలో కోడిపందేల బరిని రూరల్ ఎస్ఐ జ్యోతి బసు ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు.

పండగలు సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పండగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలని, వాటిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్సై వీరభద్రరావు అన్నారు. స్థానిక వికాస్ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి ముందస్తు వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. గురజ, వైవాక, సహాయమాత పాఠశాలల్లోనూ సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగవల్లులు తీర్చిదిద్ది, భోగి మంటలు వేసి, భోగి పండ్లు పోసి, పతంగులు ఎగుర వేసి సందడి చేశారు. భాజపా మండలాధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి సహాయమాత పాఠశాలలో భోగి మంటల సందడి

చిన్నంపేట: సంక్రాంతి వేడుకల్లో సినీ నటుడు వేగి రాజా, దర్శకుడు వీవీ రత్నం

చాట్రాయి, న్యూస్‌టుడే: సంక్రాంతిలో సంప్రదాయానికి ప్రాధాన్యం ఇస్తూ నిర్వహించిన వేడుకల్లో సినీ నటుడు వేగి రాజా కొనియాడారు. దర్శకుడు వీవీ రత్నంతో కలిసి చిన్నంపేటలో వేడుకల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. రంగవల్లులు, గంగిరెద్దులు, రంగదాసులతో దర్శకులు వీవీ రత్నం మాట్లాడారు. పిన్సిపల్ శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు కొమ్ము ఆనంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న శ్రీనివాస్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా ముదినేపల్లికి చెందిన కిర్ల నాగ వెంకట దుర్గాన వీన్ శనివారం రూ.2,11,450 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థాన సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వారికి దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

యువత దేశాభివృద్ధికి పాటుపడాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: దేశభక్తి ప్రతి వ్యక్తిలో ఉప్పొంగాలని అనఘానంద స్వామిజీ అన్నారు. లింగపాలెంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అనఘానంద స్వామిజీ మాట్లాడుతూ.. యువత భక్తి భావంతో మెలగాలన్నారు. సనాతన జీవన విధానం అందరి అభిమతంగా ముందుకు సాగాలన్నారు. దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను అందరూ ఆచరించాలన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్ సుధాకర్, కుర్ర సుబ్రహ్మణ్యం, రాయంకుల చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

నిప్పంటుకొని వివాహితకు గాయాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండవల్లి మండలం లింగాలకు చెందిన సాయిల విజయలక్ష్మి(60) శనివారం ఉదయం ఇంట్లో దీపారాధన చేస్తుండగా.. ప్రమాదవశాత్తు మంటలంటుకున్నాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మండవల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం హర్షణీయం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ వేధింపులతో మృతి చెందిన వైద్యుడు సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెదేపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల సుజీవరావు అన్నారు. నారాయణపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి శనివారం పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. సుధాకర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం, ఆయన కుమారుడు లలిత్ ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో ఉప తహసీల్దారుగా నియమించడం గొప్ప విషయమని కొనియాడారు.

కోటేశ్వరరావు మృతి తెదేపాకు తీరని లోటు: మంత్రి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: తెదేపా మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు, నూగొండపల్లి ఎంపీటీసీ సభ్యుడు మల్లవల్లి కోటేశ్వరరావు మృతి తెదేపాకు తీరని లోటని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మల్లవల్లి కోటేశ్వరరావు(80) అనారోగ్యంతో మరణించారు. దాంతో మంత్రి శనివారం ఆయన భౌతిక కాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ముద్దరబోయిన నివాళి.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మల్లవల్లి కోటేశ్వరరావు భౌతిక కాయానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నివాళి అర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని పాడెను మోశారు. నాయకులు కొండా మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయాన్ని అందిస్తున్న దాత భానుప్రసాద్, ఫణీంద్ర

'మేము సైతం'కు దాతల సహకారం మరువలేనిది..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఆపన్నులకు అండగా ఉండటానికి, ఆ కుటుంబ పస్తులు ఉండకూడదనే లక్ష్యంతో మొదలు పెట్టిన 'మేము సైతం'కు దాతల అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆ సంస్థ వ్యవస్థాపకుడు, భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా ఫణీంద్ర అన్నారు. ఎన్‌హెచ్ఏఐ ఆర్ఈ గూడపాటి భానుప్రసాద్ మనుమరాలు పాశర్ల మిహిర దత్తత తీసుకున్న ఇరు కుటుంబాలకు శనివారం బియ్యం బస్తాలు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. నాయకులు ప్రసాద్, బందుల విజయ్‌సాగర్ పాల్గొన్నారు.

(c) eenadu

పవన్ జోరు.. శ్రేణుల్లో హుషారు..!

■ అధికారులకు సూచనలు.. కార్యకర్తలకు దిశానిర్దేశం
■ ఉపముఖ్యమంత్రి రెండు రోజుల జిల్లా పర్యటన విజయవంతం

ఈనాడు, కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చాలా కాలం తర్వాత జిల్లాలో వరుసగా రెండు రోజులు పర్యటించారు. తొలిరోజు సొంత నియోజకవర్గ కేంద్రంలో 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' ప్రారంభించారు. రూ.185 కోట్ల పనులకు శంకుస్థాపనలు, రూ.26 కోట్లతో పూర్తిచేసిన అభివృద్ధి పనులు ప్రారంభించారు. ప్రజలను కలిసి సమస్యలు విన్నారు. పార్టీ కార్యకర్తలతో శుక్ర, శనివారాల్లో సమావేశమై దిశానిర్దేశం చేశారు. మార్చి 14న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఇక్కడే నిర్వహిస్తామని శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. శనివారం గొల్లప్రోలులోని సుద్దగెడ్డ వంతెనను పరిశీలించారు. ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రంగరాయ వైద్య కళాశాలలో రాంకోసా ఆధ్వర్యంలో చేపట్టనున్న భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

● సంచార దంత తనిఖీల వాహనం ప్రారంభం..: జీఎస్ఎల్ వైద్యకళాశాల, నియో సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే సంచార దంత తనిఖీల వాహనాన్ని శనివారం రంగరాయ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. వాహనంలో ఉండే అధునాతన డిజిటల్, త్రీ డీ స్కాన్‌లను పరిశీలించి చిన్నారులకు డెంటల్ కిట్‌లు అందించారు.

అలరించిన కొమ్ము కోయ నృత్యం

● మెడికోల ఈలలు, కేకలు: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రంగరాయ ఆడిటోరియంలోకి ప్రవేశించగానే మెడికోలు ఈలలు, కేకలు వేసి హోరెత్తించారు. పవన్ కోరిన తర్వాత నిశ్శబ్దం పాటించారు. ఈ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీలు హరిప్రసాద్, పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంసీలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు

● ఆకట్టుకున్న ప్రదర్శనలు..: పిఠాపురంలో శనివారం సంక్రాంతి సంబరాల్లో కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి ప్రదర్శనలు, థింసా నృత్యం, గరగ నృత్యం, కత్తిసాము, బంజారా డ్యాన్స్ అలరించాయి.

● చిన్నారులు, మహిళల కృతజ్ఞతలు..: గొల్లప్రోలు శివారు కొత్తకాలనీ మార్గంలో సుద్దగెడ్డపై రూ.3.05 కోట్లతో వంతెన, అప్రోచ్‌రోడ్డు నిర్మించినందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వస్తున్న సమయానికి వంతెనపైకి చేరుకుని 'థ్యాంక్యూ డిప్యూటీ సీఎం సర్' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆయన చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు.

నేటి నుంచి ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు

రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట మూడురోజులు జరిగే సంక్రాంతి సంబరాలు ఆదివారం మొదలుకానున్నాయి. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల నుంచి ఆత్రేయపురం మీదుగా ఉచ్చిలి వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. 11వ తేదీ ఉదయం మహిళలకు రంగవల్లులు, 12, 13న డ్రాగన్, కయాకింగ్, కనోయింగ్ పోటీలు నిర్వహిస్తారు. ఇతర ప్రాంతాల వారికి కోనసీమ రుచులను పరిచయం చేసేలా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం లొల్ల లాకుల వద్ద స్పీడ్ బోట్ రైడ్‌ను ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు.

జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి డ్రోన్లతో నిఘా

అంబాజీపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర పండగ్గా గుర్తించిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవం నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. దాదాపు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు, డ్రోన్‌లతో నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 16 (శుక్రవారం)న జగ్గన్నతోటలో జరిగే ప్రభల ఉత్సవ ఏర్పాట్లును ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఆయా గ్రామాల పెద్దలతో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జగ్గన్నతోటకు వచ్చే భారీ ప్రభలకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవంలో అల్లర్లు సృష్టించే వారిని డ్రోన్ కెమెరాలతో గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే సందర్శకులకు ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీలు, గ్రామస్థులు సహకరించాలని కోరారు.

బస్టాండ్లు కిటకిట.. బస్సులు కటకట

సాంబమూర్తినగర్ (కాకినాడ): సంక్రాంతి సందర్భంగా బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవులివ్వడంతో శనివారం ప్రయాణ ప్రాంగణాలు రద్దీగా మారాయి. వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులూ ఇళ్ల బాట పట్టారు. కాకినాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు, వేర్వేరు చోట్ల నుంచి వచ్చే వారితో శనివారం రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్లలో రద్దీ నెలకొంది.

కాకినాడ బస్టాండులో గంటల కొద్దీ వేచిచూస్తున్న ప్రయాణికులు

ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసినా..

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు శుక్రవారం రాత్రి నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. శనివారం ఒక్కరోజే కాకినాడ డిపో నుంచి మొత్తం 23 ప్రత్యేక సర్వీసులు ఇతర ప్రాంతాలకు బయల్దేరి వెళ్లాయి. హైదరాబాదుకు 7, విశాఖపట్నం 8 , విజయవాడకు 8 చొప్పున ఏర్పాటు చేశారు. అయినా బస్టాండ్‌లో ఇంకా రద్దీ కొనసాగుతూనే ఉంది. అమలాపురం, రాజమహేంద్రవరం, తుని, రావులపాలెం రూట్లలో కూడా సాధారణ ప్రయాణికులతో బస్సులు కిక్కిరిశాయి. అమలాపురం నాన్‌స్టాప్ కౌంటర్ వద్ద పెద్ద క్యూలైను ఉంది. 40 నిమిషాలు దాటినా బస్సులు రాకపోవడంతో చాలామంది అసహనం వ్యక్తం చేశారు. స్త్రీశక్తి పథకంలో మహిళాప్రయాణికుల సంఖ్య బాగా పెరిగింది. వాడపల్లి, కోటిపల్లి, ద్రాక్షారామ, పిఠాపురం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. కాకినాడ నుంచి రోజువారీ ప్రయాణికుల సంఖ్య సుమారు 45 వేల వరకు ఉంటే.. గడిచిన 24 గంటల్లో 60 వేల మంది వరకు ప్రయాణాలు సాగించినట్లు అధికారులు తెలిపారు.

ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం..

సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశాం. కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఎప్పటికప్పుడు రద్దీని గమనిస్తూ, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశాం. ప్రత్యేక బస్సుల సమయాలు, ఇతర సమాచారం తెలిపేందుకు ముగ్గురు సిబ్బందిని అందుబాటులో ఉంచాం.

-మనోహర్, ఆర్టీసీ అసిస్టెంట్ కమిషనర్, కాకినాడ డిపో

నిబంధనలు ఉల్లంఘించి నడిపిన బస్సులపై కేసులు

సాంబమూర్తినగర్(కాకినాడ): కాకినాడ రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రాంతీయ రవాణా అధికారి బీవీ మురళీకృష్ణ బృందం శనివారం ప్రైవేటు బస్సుల తనిఖీలు చేపట్టారు. వాణిజ్య, సరకు రవాణా, అనధికారిక రూఫ్ లగేజ్ క్యారియర్, అధిక ఛార్జీల వసూలు.. వంటి వాటిపై మొత్తం 9 కేసులు నమోదు చేశారు. అనధికారికంగా సీటింగ్ మార్చిన ఒక బస్సును సీజ్ చేశారు. డీటీసీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రయాణికులు సమస్యలుంటే రవాణా శాఖ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001కు సమాచారం అందించాలన్నారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం

పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడలు, చదువు, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

–న్యూస్‌టుడే, పెద్దాపురం





(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2019 November Ending Kia Seltos White Colour Fancy Number 1899 Good Condition Vehicle for Sale. Kakinada. ✆ 9440342309

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్యుప్‌మెంట్స్,ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్& ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, సున్న తాడిగడప నందు అమ్మకం.✆ 70134 39314, 63040 00712

చేపల చెరువులు అమ్మకం
32 ఎకరాల చేపల చెరువులు పంట బోది మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది.
At: N. కొత్తపల్లి (V), ఉప్పలగుప్తం (M), అమలాపురం (TQ),
9246536745
9614334444

SOLAR PRODUCTS

సూర్యకిరణ్ పవర్ సొల్యూషన్స్ ద్వారా TATA 3KW Rs.78,000 సబ్సిడీతో సోలార్ ప్లాంట్ నిర్మించుకుంటే 360 యూనిట్లు కరెంటు ఉచితం ✆ 8500943288

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము. ★ అమలాపురం ★ రాజమండ్రి ★ కాకినాడ సెంటర్లలో 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554, 2) సరస్వతీ మాట్, గోదావరి గట్టు, రాజమండ్రి. సెల్: 9966666659. J.శ్రీనివాస్ www.icasindia.org

REAL ESTATE

GENERAL

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చ॥ గజాలలో గల G-1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Cont: 98660 22884.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పు రావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

శ్రీవైజయంతి రియల్‌ఎస్టేట్. మావద్ద స్థలాలు, న్యూబిల్డింగ్స్, అపార్ట్మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి వైజాగ్ పరిసరాల్లో లభించును. 99122 93239, 98484 49193

FLAT FOR SALE

KAKINADA CITY

Premium Luxury 2/3 BHK Flats for sale. Flat 41 Lakhs only, Flat 54 Lakhs only. Cont: 98482 66054.

Ready to occupy N/S 3 BHK 1700 sft @ Satya Prasanna Nagar, Near Devi Multiplex, Kakinada ✆ 99498 59169/91332 25103.

రెడీటు ఆక్యుపై కాకినాడ, శశికాంత్ నగర్, వి.ఎస్.లక్ష్మి కాలేజ్ దగ్గర 1100 Sft. నార్త్ & సౌత్ 2BHK న్యూఫ్లాట్స్ అమ్మకం. 100% ఫైనాన్స్ కలదు. ✆ 9440341238

రెడీ టు ఆక్యుపై, కాకినాడ, గాంధీనగర్ రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. E&S Facingసెమీడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకమునకు. 9989032029, 9640329999

కాకినాడ, గాంధీనగర్ అయ్యర్ హోటల్ దగ్గర 2BHK(850 Sft), లిఫ్ట్, జనరేటర్ సదుపాయం, అచ్యుతాపురం గేటు దగ్గరలో 2BHK(1450 Sft) ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. ✆ 9381309166

కాకినాడ, శశికాంత్‌నగర్ భాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK 1100 Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై. Contact: 98664 71586, 99890 32029.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో భాష్యం స్కూల్ ప్రక్కన E/F 2BHK కొత్త ఫ్లాట్ 1082sft న్యూ TV, Ac & ఫుడ్‌పర్క్‌తో 53లక్షలకు అమ్మకం.✆ 99890 14170

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్డ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

★★★ **కాకినాడ, రాయుడు పాలెం** 2 BHK, 3 BHK N/F, W/F సర్పవరం E/F, W/F Flats కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99662 72417.

RAJAMAHENDRAVARAM CITY

Sale East face 2BHK 4th floor Satyarama Residency Pragathi Marg RJY. Contact: ✆ 9440119412.

1,2& 3BHK కేవలం 18L లాలాచెరువు, 36L లాలాచెరువు & 46L కోటగుమ్మం, రాజమండ్రి సిటీ లిమిట్స్. ✆ RAGAAS, 9346236485, 9573633978.

89లక్షలకే 3BHK ఫర్నిష్డ్ 1240 Sft. 3rd ఫ్లోర్, కార్‌పార్కింగ్‌తో అమ్మకం. Rjy, NH మోరంపూడి Jn, భవ్యశ్రీసిటి Apt., 8639916991, 9154989444

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK నార్త్ ఫేసింగ్ (1534 sft) అమ్మకం. ✆ 9246776650

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధి నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK E/W ఫేసింగ్ (1405 sft) అమ్మకం. ✆ 9246776650

RJY JN రోడ్ మోడల్ కాలనీ రోడ్‌లో మూన్‌లైట్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ W/F 3BHK ఫ్లాట్ (1500sft) కార్ పార్కింగ్‌తో అమ్మబడును 9440868111

గృహప్రవేశమునకు సిద్ధంగా వున్న 2 BHK Flats అమ్మకం. రాజమండ్రి GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా, Royal Plaza అపార్ట్మెంట్‌లో. Contact: 91334 50414

రాజమండ్రి రామాలయం జంక్షన్, AVA రోడ్, JN రోడ్, విద్యుత్ కాలనీ, సాయినగర్‌లలో 3 BHK ఫ్లాట్స్ కొరకు డైరెక్ట్ పార్టీలు సంప్ర॥ ✆ 96761 44027.

GENERAL

2BHK Flat, 5th Floor, Aishwarya Apartment, Near GPT Road, Mehar Nagar, Kakinada. (No Brokers), Contact Cell: 94916 31579.

1BHK Flat for Sale. (2nd Floor, Lift, Car parking) Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rajahmundry, ✆ 9494957489

RJY, స్వరూప్‌నగర్‌లో E & N/F, 2BHK, 1050, 1055 Sft. ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా అమ్మకం. ✆ 9948227179, 9705379955

రాజమండ్రి A.V.A.రోడ్, మహాలక్ష్మి టెంపుల్ దగ్గర, ద్వారక హోమ్స్ లో 3 BHK ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్, బ్యాంక్ లోన్స్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ✆ 99596 66886

కాకినాడ, నరసన్ననగర్ కరణం గారి జంక్షన్ "లక్ష్మీప్రసన్న" అపార్ట్మెంట్‌లో నాలుగవ ఫ్లోర్, బిల్డింగ్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK, 1508Sft. వైశాల్యం 60 చ॥గ॥ Cell: 9346576883

రాజమండ్రి E/F, 1st ఫ్లోర్ 3B/R, కార్‌పార్కింగ్, లిఫ్ట్ అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్డు, మార్కెట్ యార్డ్‌వద్ద. Cell: 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కొండయ్యపాలెం కొత్తబ్రిడ్జి దగ్గర 3BHK ఇండివిడ్యువల్, రెడీటు ఆక్యుపై గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ 2 ఫ్లాట్స్ రెసిడెన్షియల్, సెమీ కమర్షియల్ అమ్మకం. ✆ 9989941785

కాకినాడ, అశోక్‌నగర్ గోకులం గుడి వద్ద 220 Sqdsలో 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 94400 47564.

కాకినాడ, గాంధీనగర్, చాగంటివారి వీధి అరుణ హాస్పిటల్‌దగ్గర గ్రూప్‌హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1145Sft, N/F, హౌస్ అమ్మకం. ✆ 7036808899, 8019508572

KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం ముసలమ్మతల్లి గుడి పక్కన పిల్లి అనంతలక్ష్మి కళ్యాణమండపం వెనుక 315 గ॥ N/F ఇల్లు అమ్మకం. ✆ 9945289055, 98856 24672

కాకినాడ, చీడిగ, రెవెన్యూ కాలనీ వాటర్ ట్యాంక్ రోడ్‌లో సౌత్ - ఈస్ట్ కార్నర్ 289 గజాల్లో హౌస్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95054 56399.

కాకినాడ, సర్పవరం, జనచైతన్య లేఅవుట్‌లో 117 చ॥గ॥ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2 BHK బిల్డింగ్ సీలింగ్, ఫుడ్‌పర్క్‌తో అమ్మకం. ✆ 9989014170

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి ఆనందనగర్‌లో రెసిడెన్షియల్ ఏరియాలో DTCP లేఅవుట్ 250 Sq.f (38x60) S/Fలో ఉన్న బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 7799667999

కోటిరూపాయల G+1 బిల్డింగులు సగంకంటే తక్కువ ధరకే అమ్మకం. రాజమండ్రి, ధవళేశ్వరం మెయిన్ రోడ్‌లో 20K అద్దెలతో. ✆ 9985352579, 9392271240

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్ర॥ 98492 45886.

GENERAL

కొవ్వూరు RTC కాంప్లెక్స్ దగ్గర అసంగ్‌పాల్ స్ట్రీట్ మెయిన్ రోడ్‌కి చేర్చి 180 గ॥ స్థలంలో 2 ఫ్లోర్‌ల బిల్డింగ్ అమ్మబడును. ✆ 85005 20070.

జండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

రాజమండ్రి, లక్ష్మీవారపుపేటలో రామాలయం ఎదురుగా ఉన్న సందులో 52 గజాల బిల్డింగ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. Cell: 98662 99038.

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎకరముల పొలంఅమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

MUMMIDIVARAM

ఐ.పోలవరం మం., కేశనకుర్రు పరిధిలో 11 ఎ॥ కొబ్బరితోట & రొయ్యల చెరువులు 660 కొబ్బరి మొక్కలు & 4 ఎ॥ వరిపొలం, తాళ్ళరేవు మం., బాపనపల్లిలో 1.5 ఎ॥ వరిపొలం అమ్మకం. ✆ 9963286797.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 9848582586.

GENERAL

3 Cents East Facing land in housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

స్థలం అమ్మబడును
కాకినాడ జిల్లా, జగ్గంపేట హైవేకి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో గుర్రంపాలెం రోడ్ లో బాలాజీ రైస్ మిల్లు దగ్గర 5-1/2 ఎకరాలు అమ్మకం రియల్ ఎస్టేట్ కు అనుకూలం.
✆ 99890 41637

పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470.

తూ గో జిల్లా, రాజోలు మం: తూర్పు పాలెంలో అరఎకరం కొబ్బరితోట 65 లక్షలకు అమ్మకానికి ఉన్నది. ✆ 9963932507

సంక్రాంతి ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో హైవేకి 8 Kmలో ఎకరం 18 లక్షలు రూ॥ చొప్పున 1 ఎకరం నుండి 5 ఎకరాలు తీసుకోవచ్చును. రిజిస్ట్రేషన్ ఛార్జ్ ఎక్స్ ట్రా. మీదగ్గర ఏదైనా ప్రోపర్టీ ఉంటే ఇందులోకి ఎక్స్ఛేంజ్ కూడా చేసుకోవచ్చు. నాకు వాట్సాప్ కాల్స్ మాత్రమే వస్తాయి. వివరములకు: ఆంధ్రాశబరిమలై వ్యవస్థాపక ధర్మకర్త, కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి, Cont. Cell: 95502 58507.

రాజమండ్రి హుకుంపేట గ్రామంలో DTCP లేఅవుట్ ప్లాట్No.55 E.ఫేస్ NHరోడ్ 34అ॥ W34, N60, S60. Dమార్ట్ ప్రక్కన 226 చ॥గ॥ అమ్మకం. 8885840666

LAND FOR SALE
రాజమండ్రి AVA రోడ్డు ఆనుకుని ఉన్న కమర్షియల్ సైట్ సౌత్ ఫేసింగ్ PRISM పక్కన రెండవ సైటు 3330 గజాలు (70 సెంట్లు) అమ్మకమునకు కలదు.
✆ 93465 76883

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖ జిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం పూల మార్కెట్ దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్, రోడ్డుకు రెండవ బిట్టు, 410 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 95057 78888

KKD, గైగోలుపాడు రామాలయం వద్ద 100 గజాల W/F స్థలం 40 అ॥ రోడ్‌కి చేర్చిఉన్నది 33 లక్షలకు & చేబ్రోలు హైవే కోళ్ళ ఫారమ్‌వద్ద 50 సెంట్ల వరిపొలం అమ్మకం. ✆ 7989287887

కాకినాడ చుట్టు స్థలాలు: సెంటు అన్నవరం బస్‌స్టాండ్ 11 లక్షలు, మాధవపట్నం బస్‌రోడ్ 9 లక్షలు, పెద్దాపురం బస్‌రోడ్ 6 1/2 లక్షలు. ఉండూరు ఊరులో 3 1/2 లక్షలు 9063385043

★ ★ ★ **కాకినాడ దగ్గరలో** Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడ, 50 బిల్డింగ్స్ హంగ్రీ బర్డ్స్ రెస్టారెంట్ వెనుకల S/F 294 చ॥గ॥ (44x60)లో స్థలం + బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 99492 12228.

KAKINADA RURAL

గంగనాపల్లి, వేద పాఠశాల ఎదురుగా 333 గజాల తూర్పు ఫేసింగ్ స్థలము అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 7386140699, 9441463315.

కాకినాడ, సర్పవరం బొస్టల్‌కాలనీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి గుడివద్ద N/F 1600 to 1800 చ॥గ॥లలో గల స్థలములు అమ్మకం. 94901 24178, 99519 99060.

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40అ॥ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

స్థలం అమ్మకం
రాజమండ్రి, రాజా థియేటర్ దగ్గర, కోరుకొండ రోడ్‌కి 2వ సైట్ 4500 చ॥గ॥లు (కొలతలు పొడవు 210 x 205 వెడల్పు) అమ్మకం. టైల్స్ గొడౌన్, సిమెంట్ గొడౌన్, ఐరన్ గొడౌన్ మరియు నర్సరీలు, చర్చికి అనుకూలమైనది మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును.
93478 49499
83283 12834

240 sq.yds North facing Layout plot for sale beside GSL Medical college, Rajahmundry contact: 8106986340

Adarsh Nagar, Rjy East Railway station road 30x60-200 sqy N/W corner, East & West facing DTCP bits for Sale. ✆ 91772 76989

రాజమండ్రి A.V.A.రోడ్డులో 484 చ॥గ॥ల స్థలం. సౌత్ వెస్ట్ కార్నర్ బిట్ విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. Contact Cell: 94925 84111

472 చ॥అ॥ (237&235) మొత్తంగా లేదా విడివిడిగా ఉత్తర ముఖం, చైతన్యనగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ రోడ్డు, Bommuru D-Martకి అతి దగ్గరలో హుకుంపేట వద్ద అమ్మకం. ఫోన్: 8121663084

రాజమండ్రి టౌన్ మరియు రాజమండ్రి చుట్టుపక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్ Cont: ✆ 94407 68182

రాజమండ్రి సిటీలో RUDA Approval Open Plots చ॥గ॥ 14,999/- & దివాన్‌చెరువు దగ్గర 5,50,000/-కే 100 చ॥గ॥ అమ్మకం. ✆ 9121815875

రాజమండ్రి - కోలమూరులో పిన్నంరెడ్డి రాజబాబుగారి లేఔట్‌లో ఒక్కొక్కటి 200 చ॥గ॥ W.F. 5 & S/F 2 ప్లాట్స్ ఏకమొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 98496 48025.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy బొమ్మూరులో రుడా అప్రూవ్డ్ వెంచర్లో 150 చ.గ. స్థలం 18 లక్షలకే మరియు 2 B/R హౌస్ 39 లక్షలకే. 90% బ్యాంక్ లోన్, బాలు, 7981326663

దివాన్‌చెరువు పంచాయతీలో, పాలచర్ల రెవెన్యూ గ్రామంలో సాకేత్‌నగర్-2 వెంచర్‌లో 220 చ॥గ॥ 2 స్థలములు ప్రక్కప్రక్కనే ఉన్న W/F స్థలాలు అమ్మకం. ✆ 9951155666

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/- లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

బొమ్మూరులో 300 గజాలు E/F, W/F 150 గజాలు, రాజవోలులో 200 గజాలు E/F, గజం 7500/-కు మాట్లాడుకోవచ్చు. Contact Cell: 95154 11588.

RJY, గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకం. బ్యాంక్ లోన్ కలదు. Cell: 95150 53171

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 98485 82586.

GENERAL

South facing 220 sq.yards (36ft x55ft) Plot in Seshadri Layout, Bommuru. Mob: 7013983818

రాజానగరం దగ్గర గండేపల్లిలో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు 3 1/2, 4 సెంట్లు స్థలాలు కలవు. E/W ఫేసింగ్‌తో, కరెంట్ & వాటర్ కలదు. ✆ 79896 43048.

రాజమండ్రి కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

రాజమండ్రి 1సెంటు 2ల॥ ప్లాటు సైజు 4 సెంట్లు+6+8+12, నియర్ కోరుకొండ 4 లైన్ రోడ్‌కి దగ్గరలో రుడా + DTCP ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 76748 33422

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లకీను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

గోకవరం మెయిన్‌రోడ్ Opp. బ్రహ్మంగారి గుడి, బజాజ్ షోరూం ప్రక్కన 770 చ॥గ॥ E/F లో గల స్థలం అమ్మకం. (E.G. Dist.) ✆ 9490708530.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

కొవ్వూరులో హైవే (NH-6)ని ఆనుకొని రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిట్ 222 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. Contact Cell: 99591 55040.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు 115 గజాలు వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్‌లు, స్థలాలు అమ్మబడును. సెల్: 8309187875, 9381171019

రాజమండ్రి నుండి గోకవరం, హైవే ఫేసింగ్, గోకవరం ఎంట్రన్స్ E/F, 175 చ॥గ॥ గల 3000 చ॥గ॥ స్థలం వ్యాపార సంస్థలకు అనువైనవి అమ్మకం. 9490023545

LEASE/ RENT

GENERAL

మండపేటలో థియేటర్/ ఫంక్షన్ హాల్/ షాపింగ్ మాల్ లేదా ఇతర వాణిజ్య అవసరాల కోసం థియేటర్ షెడ్ లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: 9347710005

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం.. VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరములు కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

Independent Portion E/F 3BHK 2000 sft cupboards carparking for Office/ Guest/ Residence Rent 25K & E/F 2BHK, 1stfloor, 1000sft Bachelors/ family Rent 10K@H.No:70-2-162/2, Nr boatclub, Kkd 6281722458

రాజమండ్రి కలెక్టరేట్ దగ్గర బొమ్మూరు మురళీకొండ వాటర్ ట్యాంక్ వీధిలో 2BHK ఇండివిడ్యువల్ W/F బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు ✆ 85008 09566.

తుని ఆంధ్రరత్నా రోడ్ పిఠాపురం డాక్టర్ గారి హాస్పిటల్ ఎదురుగా షాపులకు, ఆఫీసులకు, బ్యాంకులకు అనువైన 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 3000 Sft. పార్కింగ్ కలది అద్దెకు ఇవ్వబడును. ✆ 98486 78831

కాకినాడ, IDEAL కాలేజ్ దగ్గర రాజేశ్వరినగర్‌లో 4 ఫ్లోర్లు (2BHK, ఫ్లోర్‌కి ఒకటి) గల E/F బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు లేదా అమ్మకం. ✆ 8106706066

రాజమండ్రి JN రోడ్, స్మార్ట్ బజార్ ప్రక్కవీధి 2BHK 1250sft GF/N/E కార్నర్ పక్కావాస్తు, పెద్దగదులు, హాల్, CCకెమెరా, మార్బుల్ ఫ్లోర్ కార్‌పార్కింగ్ 99124 03457

COMMERCIAL

4BHK Flat with 2 Car parking, Near GAIL Office in Rajahmundry. Suitable for Corporate Office/ Guest House. Contact Cell: 9347146720

TO - LET
కాకినాడ జిల్లా, కృష్ణవరం టోల్గేట్ హైవేకి చేర్చి, జగ్గంపేటకు 7 KM, 3 ఎకరాలలో 4000 చ॥అ॥ గోడౌన్ ,75 HP పవర్, పార్కింగ్ ప్లేస్ తో అద్దెకు కలదు.
✆ 99890 41637

కాకినాడ, అచ్చంపేట జంక్షన్, కొత్తూరు వెళ్ళే రోడ్‌లో E/F 18 రూమ్స్‌తో హాస్పిటల్స్/హోటల్స్ నిమిత్తం నిర్మించిన (G+3 బిల్డింగ్) అద్దె కొరకు సంప్ర: 99485 66535.

నిడదవోలు-యర్నగూడెం రోడ్‌లో మోర్ సూపర్ మార్కెట్ పైన 3400 Sft. 1st ఫ్లోర్ బిల్డింగ్ ఇన్సూరెన్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. ✆ 9849408012

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-99595 38568, 96664 30366.

RJY తిలక్‌రోడ్, ఆర్యాపురం బ్యాంక్ రోడ్‌లో BSNL టవర్ ఎదురు 2nd ఫ్లోర్ 2500Sft సాఫ్ట్‌వేర్ ఆఫీసులకు అద్దెకు. ✆ 7680883393, 9866333393.

కాకినాడ, రామారావుపేట 3 లైన్స్ జం॥, బిల్డింగ్ 1300 Sft. ఈచ్‌ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 94411 17819.

JOBS

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Cell: 63024 84206.

RJY, Danavaipeta - Feminine Skin Hair Beauty Studio, Requires Experienced Female Beautician. Good Salary. ✆ 99123 44594.

Diploma Civil Engineer 2 years exp. in CAD, Site Supervision, Akruthi, Kkd. Contact Cell: 98483 79018.

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్రదించండి Cell: 98661 43740.

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 80991 91919.

రాజమండ్రిలో మాఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్స్ & ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పని చేయుటకు బాయ్స్,సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ESI + PF కూడా కలదు. 94947 11544, 97017 30347.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), ANM, GNM, గైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవ మహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/-. 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am -7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 8125609569.

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

FMCG షాపింగ్ ద్వారా Work from Home చేసి ఆదాయం సంపాదించే అవకాశం (M/F). పెట్టుబడి లేదు. లక్ష్మీ 8886213940, 9494604315.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పని చేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ✆ 99490 21122, 96764 91122.

వ్రత పురోహితుల పారితోషికం మాయంపై విచారణ చేయాలి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో వ్రతపురోహితుల పారితోషికం పక్కదారి పట్టిన వ్యవహారంలో రూ.3 కోట్లు అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఓ పురోహితుడు లేఖ రాసిన విషయం ఇటీవల వెలుగుచూసింది. దీనిపై ఈవో వి. త్రినాథరావు శనివారం స్పందించారు. ఈ స్కాంలో ముగ్గురు అధికారులు, 20 మంది పురోహితుల పాత్ర ఉందని ఓ వ్యక్తి లేఖలో పేర్కొన్నారు. ఆలయ నిర్వహణ వ్యవస్థ పూర్తి వైఫల్యం, ఆడిట్ విభాగం నిర్లక్ష్యంపై విచారణ చేయాలని కోరారు. ఈ లేఖ ప్రతులను ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రి తదితరులకు పంపినట్లు ఓ పురోహితుడి సంతకంతో ఉంది. దీనిపై ఈవో ఆ పురోహితుడిని కార్యాలయానికి పిలిపించి వివరాలు అడిగారు. తాను ఎటువంటి లేఖ రాయలేదని, తన పేరు మీద ఎవరో రాసి ఉండవచ్చని ఆ వ్యక్తి పేర్కొన్నారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లను సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో... నేడు చదువుల తల్లికి 60 వసంతాలు

వేడుకకు సిద్ధమైన కాట్రావులపల్లి ఉన్నత పాఠశాల

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లిలో యేలేటి వెంకయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 వసంతాలు పూర్తయ్యాయి. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నేడు వేడుకలకు ఏర్పాట్లు చేశారు. కాట్రావులపల్లి, తిమ్మాపురం, సూరంపాలెం, యర్రంపాలెం, సీతానగరం, నాయకంపల్లి, యల్లమిల్లి తదితర గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి దేశ, విదేశాల్లో ఉంటున్నారు. వారంతా కలిసి వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు.

రూ.4 లక్షలతో నీటి పథకం

పాఠశాలలో 1994-99 వరకు చదువుకున్న విద్యార్థులు రూ.4 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల అవసరాన్ని వీరు ముందుగానే గుర్తించి దీన్ని ఏర్పాటు చేశారు.

పాత కక్షల నేపథ్యంలో అర్చకుడిపై కత్తితో దాడి

తాళ్లరేవు: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆలయ అర్చకుడిపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన తాళ్లరేవు మండలం జార్జిపేటలో చోటుచేసుకుంది. కోరింగ ఎస్సై సత్యనారాయణ వివరాలు ప్రకారం.. ఐ. పోలవరం మండలం గుత్తెను దివిరంగా సెంటర్‌కు చెందిన ఇంద్రకంటి సుబ్రహ్మణ్య సుందర రామయ్యశర్మ తాళ్లరేవు మండలం జార్జిపేటలో సీతారామ చంద్రమూర్తిస్వామి ఆలయంలో అర్చకుడిగా సేవలందిస్తున్నారు. శనివారం ఉదయం ఆలయ సమీపంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన కొండమూరి శివయ్య తన వెంట తెచ్చుకున్న కత్తితో అర్చకుడిపై దాడి చేశాడు. అనంతరం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. అర్చకుడిని స్థానికులు యానాం ఆసుపత్రికి తరలించారు. పొట్ట, రెండు చేతులకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రి.నెం.46/B
ప్రధాన కార్యాలయం: గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్: 0883-2444083

రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్

తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఈ క్రింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

వ. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్టు పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్స్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల లోపు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్: www.jcub.in నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసిన అప్లికేషన్‌తో పాటు అవసరమైన పత్రాలను జతచేసి ది.31-01-2026 లోపు అందేటట్లుగా పోస్ట్ ద్వారా గానీ స్వయంగా గానీ పంపవలెను. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో "The Jampeta Co-operative Urban Bank Ltd., Rajamahendravaram" వారి పేరున ...

చిరునామా: చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.

ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 01.01.2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD., Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083

Recruitment Notification

The Jampeta Co-operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : **www.jcub.in** and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by **31-01-2026.**

Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.

Address : Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101

Place : Rajamahendravaram
Date : 01.01.2026
Sd/-
Chief Executive Officer

సెక్యూరిటీ సూపర్వైజర్/ ఇన్స్పెక్టర్
కాకినాడలో పని చేయుటకు కనీసం 4-5 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను.
మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత.
శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్. IDA, కాకినాడ.
సెల్: 80085 77055

RJYలో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు వంటమనిషి, ఆయా, స్వీపర్, లేడీ వార్డెన్ కావలెను. Age: 35 సం॥లోపు. Contact: 94937 15552.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు, వసతి సౌకర్యం కలదు.✆ 80080 61818.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జ్‌స్, కో-ఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Contact: 81798 05919.

VIPs హైదరాబాద్ ఇంట్లో వంట పనికి పురుషులు / స్త్రీలు కావలెను. వసతి, భోజనం, మంచి జీతం. Contact Cell: 79954 66159.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో జాబ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 20K to 30K. ✆ 83328 80781.

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Q: ఇంటర్ MLT/ B.Sc.(MLT) & రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. Contact Cell: 98852 11122, 90008 22229.

ఇంట్లోనే ఉండి ఇంటి పనులు చేయుట కోసం మహిళ కావలెను. నెలకు జీతం: 20,000/- హైదరాబాద్. సంప్రదించండి: 99895 87457.

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

మన జిల్లాలో మండలానికి ఒకరు చొప్పున అమృతాంజన్, జండుబామ్, శాస్త్రీబామ్, విక్స్, వేజలైన్, ఇనో, సైబాల్, ఆల్అవుట్ మొ॥నవి సేల్ చేయుటకు ✆ 9246691910.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

MARKETING/ SALES

25 వేలు జీతం + ఇన్సెంటివ్- మకాడమియా వెంచర్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ మేనేజర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ M/F కావలెను. 8341118365.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా - గంగాసాగర్ కేరళ + శబరి ధార్ధామ్, నేపాల్ + ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్ ✆ 93983 36779

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-85** పైౖ
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అంతర్వేది ఆలయ దర్శిని

ధనుర్మాసం సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తెరుస్తారు. 4.30 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, అలంకారోత్సవం చేస్తారు. ● 10 గంటలకు సుదర్శన నరసింహ హోమం నిర్వహిస్తారు. ● మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. ● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్నప్రసాద పంపిణీ ఉంటుంది. – న్యూస్‌టుడే, అంతర్వేది

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత(లు) : శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : కోలా పుల్లయ్య, డి.నెం.4-37, పెనుగొండ నగర్, వేమగిరి, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533125. డిమాండ్ నోటీసు తేదీ: 27-06-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.26.06.2024 నాటికి రూ.59,52,187/- + తేది.27.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-01-2026 నాటికి రూ.64,97,271/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం. 11-24-1/ఏ, ఎల్‌పి నెం.4/86, ప్లాట్ నెం.47 వద్ద పాత ఆర్.ఎస్.నెం.161/1ఎ మరియు ఆర్.ఎస్.నెం.217/1 లోని 1398 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 740 చ॥గ॥లు(తూర్పు వైపు) విస్తీర్ణం గల ఓపెన్ నివాస ప్లాట్ యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018, తేది.04.10.2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు : 126'.0" - ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : 126'-0" - కృష్ణవేణి, భర్త: బోసం వెంకట రావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 53'.0"- 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 53'.0" - పుంత రోడ్డు.
పైన తెలిపిన హద్దులలోని 740 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ సూపర్ నిర్మాణాలు, ఉమ్మడి దారులు, నీటి మార్గాలు మరియు ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.
రిజర్వు ధర : రూ.1,11,00,000/- ధరావత్తు : రూ.11,10,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
తేది:08-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578
ఇ-వేలం అమ్మకం ప్రకటన
రిజర్వు ధర : రూ.24,99,000/- ధరావత్తు : రూ.2,49,900/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050
ఇ-వేలం అమ్మకం ప్రకటన
రిజర్వు ధర : రూ.54,90,000/- ధరావత్తు : రూ.5,49,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో జాప్యం!

కాకినాడ కలెక్టరేట్: రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మందకొండిగా సాగుతోంది. ఈనెల 2 నుంచి 9 వరకు గ్రామసభలు ద్వారా వీటిని భూ యజమానులకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా.. ఇప్పటికి 70 శాతం మాత్రమే పూర్తయింది. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు.. చాలా మందికి పుస్తకాలు అందలేదని తెలిసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రంలోగా వీటి పంపిణీ పూర్తిచేయాలని రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేశారు. తప్పులు దొర్లిన, మరణించిన వారి పేరుతో వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను సరిచేసిన తర్వాతే అందించాలని స్పష్టం చేశారు. జాయింట్ ఎల్‌పీఎంలు వచ్చిన రైతులకు సబ్‌డివిజన్ చేసిన తర్వాతే ఇవ్వాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ శనివారం డీఆర్వో వెంకటరావు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, గ్రామ సర్వేయర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి, సీసీఎల్ఏ నుంచి వచ్చిన ఆదేశాలను వివరించారు. ఆదివారం సాయంత్రంలోగా నూరుశాతం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు.

కాకినాడ జిల్లాలో ఇలా..	
జిల్లాకు వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు	1,50,936
ఈకేవైసీ పూర్తయినవి	1,05,963
అందుకున్న లబ్ధిదారులు సంఖ్య	52,862

అన్నవరంలో అంతర్గత బదిలీలలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఏఈవో, పర్యవేక్షణాధికారుల అంతర్గత బదిలీలు చర్చకు దారితీశాయి. నిబంధనల ప్రకారం ఏళ్ల తరబడి అంతర్గత బదిలీలు జరగకపోవడం, కమిషనర్ ఆదేశాలు బేఖాతరుపై ఇటీవల 'ఈనాడు'లో 'ఆ ఉద్యోగులు కదలరంతే..' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో బదిలీలు తూతూమంత్రంగా చేశారు. అకౌంట్స్, ఆడిట్, ఆలయం, ఆర్టీఐ తదితర విభాగాలను ఎంతో కాలంగా పర్యవేక్షిస్తున్న ఓ అధికారిని మళ్లీ అదే విభాగాలను కొనసాగిస్తూ ఆదేశాలు ఇవ్వడం విశేషం. సి- సెక్షన్ చూసే ఓ పర్యవేక్షణాధికారి ఏడాదిన్నరగా అక్కడే ఉన్నా మళ్లీ అదే విభాగంతో పాటు ఆలయ బాధ్యతలు అప్పగించారు. ప్రధాన విభాగాలు పీఆర్వో, రిసెప్షన్, సీఆర్వో విభాగాల్లో పనిచేసే వారిని అదే విభాగాలతో పాటు మరికొన్ని జోడించారు. వ్రతాలు, ఎస్టాబ్లిష్‌మెంట్, అన్నదానం విభాగాల్లో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న ఏఈవోలకు అదే స్థానాల్లో కొనసాగించి, కొన్ని విభాగాలు చేర్చడం, తొలగించడం చేస్తూ ఆదేశాలిచ్చారు. సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లను అంతర్గత బదిలీల జాబితా సిద్ధమైనా పలు రాజకీయ, ఇతర కారణాలతో ఆదేశాల్లో ఆలస్యం చేస్తున్నట్లు ఉద్యోగవర్గాల్లో చర్చ జరుగుతోంది.

ప్రసాదం నాణ్యతపై అభిప్రాయ సేకరణ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో ఈవో వి.త్రినాథరావు ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. నిత్యాన్నదానంలో భక్తులతో కలిసి భోజనం చేసిన ఆయన రుచి, నాణ్యతపై భక్తుల అభిప్రాయం సేకరించారు. సత్యదేవుని గోధుమ నూక ప్రసాదం నాణ్యతపై కూడా భక్తులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సంతృప్తికరంగా స్వామి దర్శనం అయ్యేలా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దర్శన టికెట్లు స్కానింగ్‌ను పరిశీలించి స్కానింగ్ అయిన తర్వాతే ఆలయంలోకి అనుమతించాలన్నారు. రూ. 200 అంతరాలయం దర్శనం చేసుకునే భక్తులకు ఉచిత ప్రసాదం ప్యాకెట్లు సక్రమంగా అందించాలని, దీనిపై భక్తులకు అవగాహన కల్పించేలా చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చారు.

టెట్‌లో కొంకిపూడి గణేష్ ప్రతిభ

కోటనందూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాల్లో మండలంలోని కాకరాపల్లి గ్రామానికి చెందిన కొంకిపూడి గణేష్ ప్రతిభ చూపారు. టెట్ పేపరు 1లో 150 మార్కులకు 124 మార్కులు సాధించాడు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఆ విభాగంలో ప్రథమస్థానం సాధించానన్నారు.

క్రేన్‌తో బీవోపీని బావిపై అమర్చుతున్న ఓఎన్జీసీ సిబ్బంది

హమ్మయ్య అగ్గి ఆరింది

మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం ఇరుసుమండలో జనవరి 5న ఉదయం 11.20 గంటలకు మోరి-5 ఓఎన్జీసీ గ్యాస్ బావి వద్ద గ్యాస్ లీకేజీ... ఆకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లుగా అగ్నిజ్వాలలు.. అటు యంత్రాంగానికి, సమీప గ్రామాలకు కునుకులేకుండా చేసిన మంటలు శనివారం చల్లారాయి.

నియంత్రణ చర్యలు పరిశీలిస్తే..

జనవరి 5: ఉదయం 11.20 గంటలకు ఇరుసుమండ బావిలో అత్యధిక పీడనంతో గ్యాస్ లీకేజీ.. ఎగసిపడిన అగ్నికీలలు. మూడు పునరావాస కేంద్రాలకు ఇరుసుమండతోపాటు లక్కవరం వాసుల తరలింపు.

6న: 15 మీటర్లకు తగ్గిన మంటల తీవ్రత. గ్యాస్ బావి చుట్టూ శీతలీకరణ పనులకు మోటార్లతో నీటిని వెదజల్లే ప్రక్రియ.

7న: పీడన స్థాయి తగ్గడంతో బావికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లేందుకు అనుకూలించిన పరిస్థితులు. బావికి తూర్పువైపు రహదారి ఏర్పాటు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకున్న బాధితులు.

8న: మళ్లీ కాస్త పెరిగిన మంటలు. రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటకు పోవడంతో తగ్గిన పీడన స్థాయి.

9న: బ్లోఅవుట్‌ను హెలికాప్టర్ నుంచి వీక్షించి ఓఎన్జీసీ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. సాయంత్రానికి శకలాల తొలగింపు పూర్తి.. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీవోపీ) పరికరం సిద్ధం.

10న: ఉదయం 10.20 గంటలకు బ్లోఅవుట్‌ను పూర్తిగా నియంత్రించిన ఓఎన్జీసీ బృందం..ఆరిన మంటలు. 10.43కు భారీ క్రేన్ ద్వారా కొత్త బీవోపీ తరలింపు. 11.20కు గ్యాస్‌బావి ముఖద్వారంపై బీవోపీ అమరిక. మధ్యాహ్నం 12 గంటలకు బావి మూత(వెల్ క్యాప్)ను విజయవంతం చేసినట్లు ఓఎన్జీసీ ఈడీ శాంతానుదాస్ ప్రకటన.

తక్కువ సమయంలో..

గతంలో జరిగిన బ్లోఅవుట్‌లతో పోల్చి చూస్తే అతి తక్కువ సమయంలో బావికి మూత వేశారు. 1993లో కొమరాడ-1(తూర్పుపాలెం) బ్లోఅవుట్ 26, 1995లో పాశర్లపూడి-19(దేవరలంక) బ్లోఅవుట్ నియంత్రణకు 65 రోజుల చొప్పున సమయం పట్టింది. ఎటువంటి విదేశీ సాయం అవసరం లేకుండానే ఓఎన్జీసీ సీఎంటీ బృందం వెల్‌క్యాప్ పనులను సమర్థంగా పూర్తి చేసింది.

వెంకన్న దర్శనం.. నయనానందకరం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. మిన్నంటిన గోవింద నామస్మరణతో ఏడు వారాల నోము ఆచరించే భక్తులతో మాడ వీధులు పులకించాయి. చందన స్వరూపుడు వేంకటేశ్వరుడు భక్తులకు నయనానందకరంగా దర్శనమిచ్చారు. 50 వేల మంది భక్తులు దర్శించుకోగా 13 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. రూ.72.70 లక్షల ఆదాయం సమకూరింది.

కాలిన గాయాలతో వ్యక్తి మృతి

కరప, న్యూస్‌టుడే: సిగరెట్ పీక కారణంగా ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కరపమండలం పెద్దాపురప్పాడులో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కరప పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురప్పాడుకు చెందిన పోలినాటి వినయ్‌కుమార్(44) కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య బేబీరాణి కుమారుడు సిద్దార్థతో కువైట్‌లో, కుమార్తె పవిత్ర కె.గంగవరం మండలం శివల గ్రామంలో ఉంటున్నారు. వినయ్‌కు మార్ 9వ తేదీ రాత్రి మద్యం తాగి ఇంట్లో ఒంటరిగా పడుకున్నాడు. శనివారం ఉదయం అతని స్నేహితుడైన వెంకటరమణ తలుపు తెరచి చూడగా ఉదరం, కాళ్లపై కాలిన గాయాలతో చనిపోయి విగతజీవిగా కనిపించారు. సిగరెట్ కాల్చే అలవాటు ఉండడంతో అది ప్రమాదవశాత్తూ లుంగీకి నిప్పు అంటుకుని చనిపోయి ఉండొచ్చని మృతుడి కుమార్తె పవిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీత తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మల్లం బ్రాంచ్,మల్లం, కాకినాడ జిల్లా. సెల్ నెం. 8885988824
స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) / 9(1)ల నిబంధనలలో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లరు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో/ ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్లం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం+వడ్డీ,కాస్ట్స్,ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే"పద్ధతిలో తేది: 13.02.2026 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.
ఇ-వేలం తేది & సమయం:13.02.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు
1)ఋణగ్రహీత : శ్రీ ఆకుల శ్రీనివాస్ తండ్రి: వెంకటేశ్వర రావు, డి.నెం. 2-21, ఎస్.నెం. 193/1, మల్లం గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా-533 433.2)కో-అబ్లికెంట్/హామీదారు: శ్రీ పాటి సూర్య చక్రధర రావు , తండ్రి:లచ్చారావు, డి.నెం. 2-25, మల్లం గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా -533 433.వారు చెల్లించవలిసిన బకాయి మొత్తం 30.06.2025 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.7,49,676/- (అక్షరాల ఏడు లక్షల నలభైతొమ్మిది వేల ఆరు వందల డబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥
స్థిరాస్తుల వివరములు
కాకినాడ జిల్లా , పిఠాపురం మండలం, మల్లం గ్రామం, ఎస్.నెం. 193/1 పాత డి.నెం. 2-156, కొత్త డి.నెం. 2-21 లో 162.44 చ॥గ॥ లేదా 135.81 చ॥మీ॥ విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం మరియు అందలి నిర్మితమైన రెసిడెన్షియల్ భవనము శ్రీ ఆకుల శ్రీనివాస్ తండ్రి: వెంకటేశ్వర రావు గారికి సంబందించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు : 38.00అ॥ అడబాల సూర్యారావు గారి స్థలం , పడమర : 48.00అ॥ అడబాల ధనమూర్తి గారి స్థలం ఉత్తరం : 34.00 అ॥ హాస్పిటల్ యొక్క స్థలం దక్షిణం : 34.00 అ॥ రోడ్డు.
రిజర్వుధర: రూ.18,50,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల: రూ.20,000/-
స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్. 2002 యొక్క 8(6)/రూల్9(1) క్రింద పై ఋణం తీసుకొన్న ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు పైన తెలిపిన తేదీన ఇ-వేలం జరుపబడుతుందని జారీ చేయబడుతున్న నోటీసుగా కూడా దీనిని పరిగణించాలి.
అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://baanknet.com లో సందర్శించగలరు
తేది: 08.01.2026, ప్రదేశము: మల్లం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892
ఇ-వేలం అమ్మకం ప్రకటన
రిజర్వు ధర : రూ.3,76,00,000/- ధరావత్తు : రూ.37,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
తేది:02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం,మెయిన్‌రోడ్,కాకినాడ.
స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు
సూర్యారావు పేట బ్రాంచి,కాకినాడ-9763541231
మెయిన్ బ్రాంచ్ కాకినాడ - 90008 18526
రిజర్వుధర: 25,00,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల: 25,000/-
తేది: 08.01.2026, ప్రదేశము: కాకినాడ సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 20, వంకాయలు- 36, 40, 44, బెండకాయలు- 68, పచ్చిమిర్చి- 44, 50, 60, కాకరకాయ- 56, బీర- 45, 50, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 20, క్యారెట్- 24, దొండకాయలు- 44, బంగాళాదుంపలు- 18, 24, ఉల్లి- 25, 32, దోసకాయలు- 34, చిక్కుళ్లు- 26, 68, క్యాప్సికం- 52, బొబ్బర్లు- 24, చిలకడదుంపలు- 36, 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 24, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 24, కీరదోస- 30, బీన్స్‌కాయలు- 50, అల్లం-

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్స్- ది రాజాసాబ్, దురంధర్, నైట్ సిద్ధార్థ్, మన శంకర వరప్రసాద్ గారు(రా), దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్స్- ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు(రా), లక్ష్మి- ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు(రా), సత్యగౌరి - ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు(రా), తిరుమల- మార్క్స్, మన శంకర వరప్రసాద్ గారు(రా), సీటీ డ్సీ 1- ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు(రా), సీఎస్‌డీ 2- దిరాజాసాబ్, శ్రీప్రియ- ది రాజాసాబ్, పద్మప్రియ- అఖండ 2, మన శంకరవరప్రసాద్ గారు(రా), సూర్య1(పాతలపూడి) - దిరాజాసాబ్, సూర్య 2.- ది రాజాసాబ్, మనశంకర వరప్రసాద్ గారు(రా)

చేనేత జాతీయ సమాఖ్య అధ్యక్షునిగా ఎన్నికైన దుర్గా రమేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

చేనేతలకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని చేనేతలకు కూటమి ప్రభుత్వం అండదండగా నిలుస్తోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. జాతీయ చేనేత సహకార సంఘాల సమాఖ్య (ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్) అధ్యక్షునిగా ఎన్నికైన పప్పు దుర్గారమేష్ శనివారం జగన్నాథపురంలోని ఎమ్మెల్యే వనమాడి కొండబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈనెల 18న కాకినాడ కొళాయి చెరువు ఆవరణలోగల కళాక్షేత్రలో జరగనున్న కార్యవర్గ ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ చేనేతలకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సంఘ నాయకులు బండిగంటి దేవీ శేఖర్, ఇమ్మంది చంద్రరావు, గుడిమెట్ల వీర్రాజు, నక్కిన విజయలక్ష్మి, పోతాబత్తుల పవన్‌కుమార్, మంచిశెట్టి నటరాజ్, కొల్లు శివ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సేవాభావం.. కళాశాలకు కొత్త వైభవం

ఆర్ఎంసీ, జీజీహెచ్‌కు చేయూతనందిస్తున్న రాంకోసా

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల(ఆర్ఎంసీ) అంటే రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. విశాలమైన ప్రాంగణం.. ఎటు చూసినా పచ్చని చెట్లతో ఆహ్లాదకర వాతావరణం ఇక్కడ నెలకొంది. ఎంతో ఘనచరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో వైద్య సేవలందిస్తూ కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారు. ఆరున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన రంగరాయ వైద్య కళాశాలకు సరికొత్త వైభవం సంతరించుకునేలా పూర్వ విద్యార్థుల సంఘం(రాంకోసా) తోడ్పాటునందిస్తోంది. గతంలో పలు కార్యక్రమాలు చేపట్టిన వారు.. ఇప్పుడు మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వాటికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం శంకుస్థాపన చేసి, సంఘ ప్రతినిధులను అభినందించారు.

పలు వసతులకు చేయూత

రంగరాయ వైద్య కళాశాలకు పూర్వ విద్యార్థుల సంఘం(రాంకోసా) గత పద మూడేళ్లకు పైగా వైద్యవిద్యా రంగం అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా రంగరాయ వైద్య కళాశాల అభివృద్ధికి, కళాశాలలో చదువుతున్న పేద వైద్య విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆర్థిక సాయం అందజేస్తోంది. జీజీహెచ్‌లోనూ అవసరమైన సదుపాయాలు సమకూరుస్తోంది. గతంలో 1990 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాథాలజీ లెక్చర్ గ్యాలరీని రూ.80 లక్షలతో ఆధునికీకరించారు. మరొక బ్యాచ్ ఆంకాలజీ యూనిట్‌లో ఐసీయూ ఏర్పాటు చేసింది. డయాలసిస్ యూనిట్ సమకూర్చారు.

ఆధునికీకరించిన ఆర్ఎంసీ ఆడిటోరియం

పూర్వ విద్యార్థుల సమావేశం సందర్భంగా రాంకోసా ప్రతినిధులు

రూ.10 కోట్లతో కొత్త భవనాల నిర్మాణం

రాంకోసా అధ్యక్షుడు డా.ఎంవీవీ ఆనంద్, కార్యదర్శి డా.ఎ.ఆదిత్య సత్యప్రసన్న, కోశాధికారి డా.పి.తేజోకృష్ణ, బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ డా.గన్ని బాస్కరరావు, సభ్యులు డా.వాడ్రేవి రవి, డా.కె.ఠాగూర్, డా.జీఎస్ మూర్తి, డా.వై.కల్యాణ్ చక్రవర్తి, డా.కేవీఎల్ సంపత్‌కుమార్, డా.బొల్లినేని భాస్కర్ బృందం ఆర్ఎంసీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారు. వారు ప్రస్తుతం సుమారు రూ.10 కోట్లతో ఆర్ఎంసీలో జీ+2 నూతన భవన నిర్మాణంతోపాటు పురాతనమైన ప్రధాన కళాశాల క్యాంపస్‌లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతులను ఉపయోగించి అభివృద్ధి చేపడుతున్నారు. వివిధ కార్యాలయాలు, ల్యాబ్‌ల భవనాలను నిర్మించనున్నారు. యాంపీ థియేటర్, ఫౌంటెన్లు, బాస్కెట్‌బాల్ టెన్నిస్, వాలీబాల్ కోర్టు నిర్మించనున్నారు. ఈ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడంతో నిర్మాణాలు వేగవంతం చేస్తామని రాంకోసా ప్రతినిధులు పేర్కొన్నారు.

జిమ్.. బావుంది...

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ ఎస్పీ కార్యాలయాన్ని శనివారం సదర్శించారు. ఎస్పీ బిందుమాధవ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కలిసి పోలీస్ అధికారులతో సమీక్షించారు. పోలీసుల ఫిట్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్

ఉత్సాహంగా పిఠాపురం సంక్రాంతి మహోత్సవాలు

పిఠాపురం: 'పిఠాపురం సంక్రాంతి మహోత్సవాల'లో ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొని ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో తానూ భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పిఠాపురం ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ● **నేటి కార్యక్రమాలు ఇవే..:** 'పిఠాపురం సంక్రాంతి మహోత్సవాల' వేదికపై చివరి రోజు ఆదివారం సాయంత్రం వేడుకలు అలరించనున్నాయి. సినీ దర్శకుడు హరీశ్‌శంకర్, నటుడు నవీన్ పొలిశెట్టి పాల్గొంటారని అధికారులు ప్రకటించారు.

సంక్రాంతి వేడుక.. ఆనందాల వేదిక

శాంతినగర్ భాష్యం పాఠశాలలో..

పీబీఆర్ డిగ్రీ కళాశాలలో ..

ప్రియా హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో..

జగన్నాథపురంలోని ఆదిత్య పాఠశాలలో హరిదాసు, రైతు వేషధారణలో చిన్నారుల సందడి

● **పాఠశాలల్లో ఉత్సాహంగా సంబరాలు**

చిన్నారులంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. మన సంస్కృతిని తెలియజేస్తూ సాగిన వేడుకలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గంగిరెద్దులాటలు మధ్య హరిదాసుల సంకీర్తనలు సాగుతుండగా భోగి భాగ్యాలను ప్రసాదించే సంక్రాంతిని సందడిగా నిర్వహించారు. నగరంలోని అశోక్‌నగర్, జగన్నాథపురంలోని ఆదిత్య పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఎల్‌బీ.నగర్‌లోని న్యూ సెంచరీ పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్, సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, కాకినాడ నగరం

గాంధీనగర్ నగరపాలక సంస్థ బాలికోన్నత ఉన్నత పాఠశాలలో

శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో బొమ్మల కొలువు

సురేష్‌నగర్‌లోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో

అశోక్‌నగర్ ఎంఎస్ఎన్ పాఠశాలలో..

'ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడమే భాజపా లక్ష్యం'

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్రంలోని భాజపా ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మారోతి శివగణేశ్ ఆరోపించారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు [illegible], కాకినాడ నగర అధ్యక్షుడు చెక్కా నూకరాజుతో కలిసి మాట్లాడారు. గాంధీజీ పేరుతో 20 ఏళ్లపాటు కొనసాగిన ఉపాధి పథకాన్ని ఉద్దేశపూర్వకంగానే పేరు మార్పు చేసారని దుయ్యబట్టారు. ఇప్పటి వరకు ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఇచ్చిందని, ఇప్పుడు 60 శాతం ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తోందన్నారు. ఈ పథకం పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై నిరంతర పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మారోతి శివగణేశ్

నేటి నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గొల్లప్రోలులో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - 2026 పోటీలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. తాటిపర్తి రోడ్డులో కరణంగారితోటలోని శ్రీసాయిదుర్గా రైస్‌మిల్లు దగ్గర పడాల దుర్గాజీ ఆధ్వర్యంలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో ఈనెల 14వ తేదీ వరకూ జరుగుతాయని చెప్పారు. సింగిల్స్‌లో విజేతలకు రూ.5 వేలు, రన్నర్స్‌కు రూ.3 వేలు, డబుల్స్‌లో విజేతలకు రూ.10 వేలు, రన్నర్స్‌కు రూ.6 వేలు బహుమతిగా అందిస్తారన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కాకినాడ కొండయ్యపాలెంలోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన పెట్టె మూత లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చేతికి అందే ఎత్తులో ఉండటం, వైర్లు పైకి వేలాడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు పెట్టెకు మూతను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

తప్పిన ట్రాఫిక్ అవస్థ..!

నగరంలోని అత్యంత రద్దీగా ఉంటే జడ్పీ, రామారావుపేటలోని మూడు దీపాల కూడళ్లలో నగరపాలక సంస్థ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థతో వాహనచోదకులు, పాదచారులకు అవస్థలు తప్పాయి. తొలిసారిగా ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ నెలకొల్పడంతో కలెక్టరేట్, జీజీహెచ్, ట్రెజరీ, ఆర్డీవో, రిజిస్ట్రేషన్లశాఖ కార్యాలయాలతో పాటు జిల్లా న్యాయస్థానాల ప్రాంగణాలకు వెళ్లే ప్రజలు, వాహనచోదకులు ఊపిరి పీల్చుకుంటున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

అధ్వానంగా నడకదారి..

కాకినాడ మెయిన్‌రోడ్డులో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఫుట్‌పాత్ అధ్వానంగా దర్శనమిస్తోంది. దీనిపై ఏర్పాటు చేసిన టైల్స్ ఊడిపోయి నడిచేందుకు వీలులేకుండా ఉంది. నిత్యం రద్దీగా ఉండే రహదారి కావడంతో పాదచారులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

కాలువలపై ఆక్రమణలు సహించం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాలువలను ఆక్రమించి కట్టడాలను నిర్మిస్తే సహించేది లేదని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం 36వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. అనేక చోట్ల కాలువలను ఆక్రమించి బడ్డీలు, ఇతర దుకాణాలు ఉండడంతో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయి, నీరు కదలకపోవటాన్ని గమనించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగిస్తామని హెచ్చరించారు. ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, ఈఈ కనకారావు, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు.

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: 36వ వార్డులోని అవసరాలవారివీధిలో పారిశుద్ధ్యం ఆ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి నల్లూరి శ్రీనివాస్ ఇటీవల ఫిర్యాదు చేయడంతో కమిషనర్ సత్యనారాయణ శనివారం అక్కడ పర్యటించారు. కాలువలో పూడికలు తొలగించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లాలని, దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయాలని సూచించారు. ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కనకారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌సోమాదుల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

నిత్యావసర సరకుల పంపిణీ

సర్పవరం, న్యూస్‌టుడే: రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో శనివారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కోరమాండల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గౌరి, కార్యదర్శి మల్లీశ్వరి, ప్రతినిధులు శ్రీదేవి, మాధవి, రత్నం, మోహినికుమారి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ కంటిపూడి కియా షోరూమ్‌లో కారును విడుదల చేస్తున్న ప్రతినిధులు

మార్కెట్‌లోకి కియా ఆల్ న్యూ సెల్టోస్ కారు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని కంటిపూడి కియా షోరూమ్‌లో శనివారం ఆల్ న్యూ సెల్టోస్ కొత్త కారును సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ బాదం సుందరరావు విడుదల చేశారు. కంటిపూడి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ముళ్లపూడి జగన్ మాట్లాడుతూ సరికొత్త డిజైన్‌తో డిజిటల్ టైగర్ ఫేస్, ఆటోమేటిక్ స్ట్రీంలైన్ డోర్ హేండిల్స్, ప్రీమియం బోస్ 8 స్పీకర్స్ ఆడియో తదితర అధునాతన ఫీచర్స్ ఉన్నాయని తెలిపారు. కంటిపూడి గ్రూఫ్ ఛైర్మన్ కంటిపూడి సర్వారాయుడు, ఎండీ సీహెచ్ సత్యనారాయణ మూర్తి (చినబాబు), కె.వినయ్‌బాబు, ఎం.జగన్, ఎం.మన్మోహన్‌రామ్, సీఈవో సూర్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భాజపా నాయకులు

శివాలయంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: సోమనాథ్ ఆలయం పునఃనిర్మాణం చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు శివాలయాల్లో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. శనివారం రామారావుపేట శివాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా భాజపా మండలాధ్యక్షురాలు గోడి సత్యవతి ఆధ్వర్యంలో శివుడికి ప్రత్యేక పూజలు, ఓంకార జపం జరిగాయి. ఎ.శ్రీనివాసు, ఈవో బాదం వాసు, భాజపా నాయకులు పెండెం శ్రీదేవి, గూటూరు పద్మ, చెక్క రమేష్, చెరియన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసీ పూజ

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం మెయిన్‌రోడ్డులోని శ్రీసీతారామస్వామివారి ఆలయంలో క్ష తులసీ పూజను వైభవంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ పులవర్తి విశ్వనాథం, సీతారామమూర్తి, ఈవో యర్రా వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లకు పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకాలు జరిగాయి. దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మవారికి పంచామృతాభిషేకం అనంతరం నీరాట్టు ఉత్సవం పేరిట అమ్మవారిని పెండ్లి కూతురుగా ముస్తాబు చేశారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసం ఆఖరి శనివారం సందర్భంగా సూర్యారావుపేటలోని స్వయంభూ భోగి గణపతి పీఠంలో కొలువు దీరిన శ్రీకల్యాణ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆరాధకులచే స్వామివారికి పసుపు, కుంకుమలతో అర్చించారు. పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ భోగి పండుగ రోజున చిన్నారులకు భోగి పండ్లు పోయడంతో పాటు, 14న స్వయంభువుకి బ్రహోత్సవ పూజ అనంతరం మూడువేల మందికి అన్నసమారాధన జరుగుతుందన్నారు.

భోగి గణపతి పీఠంలో ప్రత్యేక పూజలందుకుంటున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి

విశేష అలంకారంలో సీతారామస్వామివారు

వివేకానందుడి బోధనలు ఆచరణీయం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్వామి వివేకానందుడి బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని, వాటిని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు వివిఎల్.గాంధీ అన్నారు. స్వామి వివేకానంద జన్మతిథి సందర్భంగా శనివారం శాంతినగర్‌లోని శ్రీరామకృష్ణ సేవాసమితి ప్రాంగణంలో వివేకాందుడి చిత్రపటంతో పురవీధుల్లో శోభాయాత్ర జరిగింది. వి.రామకృష్ణ, కె.సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, డాక్టర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాకినాడలో జరిగింది. లచ్చిరాజువారివీధికి చెందిన ఆకుల దమయంతి(36) భర్త ఆదినారాయణ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తాడు. వీరికి ఒక అమ్మాయి సంతానం. ఈ నెల 8న రాత్రి 11గంటల సమయంలో భర్త మద్యం తాగి ఇంటికి వచ్చారు. దీంతో భార్యతో గొడవ జరిగింది. మనస్తాపం చెందిన దమయంతి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుంది. ఆమెను జీజీహెచ్‌లో చేర్చగా, చికిత్సపొందుతూ శనివారం మృతిచెందింది. ఆమె అత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలయానికి రూ.1.74 లక్షల ఆదాయం

పెద్దాపురం: పెద్దాపురం మండలం తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామిని శనివారం పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. దర్శనాలతో రూ.1.74 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఉచిత పులిహోర పంపిణీ చేశారు. అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

చారిత్రక ఉద్యానం.. సమస్యలతో సతమతం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: చారిత్రక కాకినాడ నగరంలో గాంధీ మహాత్ముడు నడియాడిన నేలకు చిహ్నంగా స్థానిక గాంధీనగర్‌లో ఎన్నో ఏళ్ల కిందట ఉద్యానాన్ని నిర్మించారు. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ పార్కు ఇప్పుడు సమస్యలతో సతమతం అవుతోంది. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ద్వారా ఈ పార్కు అభివృద్ధికి రూ.3.80 కోట్లు కేటాయించి, సుందరీకరించింది. పిల్లలకు ఆటవస్తువులు, వాకింగ్ ట్రాక్, వయో వృద్ధులు సేదదీరటానికి వివిధ సౌకర్యాలు కల్పించింది. గత 8 ఏళ్ల కాలంగా ఈ పార్కు నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంది. దీంతో సందర్శకులు, చిన్నారులు, వృద్ధులు, వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. తాగడానికి మంచినీరు కరవైంది. సింటెక్స్ ట్యాంకు ఏర్పాటు చేసినా అక్కరకు రాకుండా పోయింది. పార్కుకు మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద కుళాయిలు ఏర్పాటుచేస్తే ఉపయోకరంగా ఉంటుందని సందర్శకులు కోరుతున్నారు. వీటి వద్ద నీటిశుద్ధి పరికరాల ఏర్పాటుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈ దశగా నగరపాలక అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రోజూ పెద్ద సంఖ్యలో చిన్నారులు ఇక్కడకు వస్తున్నారు. ఆట వస్తువులు పాడైపోవడంతో వారు నిరాశ చెందుతున్నారు. ● ఉద్యానంలో వాకింగ్ ట్రాక్‌కు మధ్యలో శిథిల భవనం ఉంది. అప్పట్లో దీన్ని తొలగించకుండా ట్రాక్ నిర్మాణం చేసేశారు. ఇది నడకదారికి ప్రతిబంధకంగా మారింది. దీనిని తొలగించి, ట్రాక్‌ను విస్తరించాలని వాకర్స్ విజ్ఞప్తి చేస్తున్నారు. ● ఉద్యానంలో పెద్ద సంఖ్యలో చెట్లు ఉన్నాయి. సందర్శకులు వస్తున్నారు. దీంతో పెద్దఎత్తున చెత్తా చెదారం పేరుకుపోతోంది. దీన్ని క్రమం తప్పకుండా తరలించడం లేదు.

నిరుపయోగంగా సింటెక్స్ ట్యాంకు

పాడైపోయిన ఆట వస్తువులు

సమస్యలు పరిష్కరిస్తాం

పార్కును పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తాం. ఇక్కడ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చుతాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - **ఎన్‌వీవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి కమిషనర్, నగరపాలక సంస్థ**

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం సంపర వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు ఖండవల్లి హనుమంతరావు తెలిపారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజలు చేశామన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు గోవిందనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గస్థాయిలో గొల్లప్రోలులో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - 2026 పోటీలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. తాటిపర్తి రోడ్డులో కరణంగారితోటలోని శ్రీసాయిదుర్గా రైస్‌మిల్లు దగ్గర పడాల దుర్గాజీ ఆధ్వర్యంలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో ఈనెల 14వ తేదీ వరకూ జరుగుతాయని చెప్పారు. సింగిల్స్‌లో విజేతలకు రూ.5 వేలు, రన్నర్స్‌కు రూ.3 వేలు, డబుల్స్‌లో విజేతలకు రూ.10 వేలు, రన్నర్స్‌కు రూ.6 వేలు బహుమతిగా అందిస్తారన్నారు.

గొల్లప్రోలులో అడుగడుగునా విన్నపాలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తకాలనీ మార్గంలో సుద్దగెడ్డపై నిర్మించిన వంతెనను పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం ఇక్కడికి వచ్చే అర గంట ముందు వరకు రంగులు వేసే పనులు కార్మికులతో కొనసాగించారు. గొల్లప్రోలులో ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఉదయం నుంచి కొత్తకాలనీ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వంతెన కింది భాగంలో, కాలనీ ప్రధాన వీధిలో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు కొనసాగించారు. 250 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

దివ్యాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేసిన నాగమణి

ఆశతో కదిలివచ్చిన పలువురు..

గొల్లప్రోలులో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఉపాధి క్షేత్ర సహాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ క్షేత్ర సహాయకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, వీరరాఘవ తదితరులు వినతిపత్రం ఇచ్చారు. దివ్యాంగుల తరపున ఈబీసీకాలనీకి చెందిన జనసేన వీరమహిళ మేడిశెట్టి నాగమణి విన్నవించారు. ఉపాధి కల్పించాలని దివ్యాంగుడు అడ్డాల ప్రకాష్ కోరారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఉపాధి పథకం క్షేత్ర సహాయకులు

పర్యటన ఫలించింది.. వేదిక అలరించింది..

పిఠాపురం, గొల్లప్రోలు: పిఠాపురంలో ఉపముఖ్యమంత్రి పర్యటన అందరిలోనూ ఉత్సాహం నింపింది. ఏడాదిన్నర తరువాత తొలిసారి పిఠాపురంలో సంక్రాంతి వేడుకల నిర్వహణ, స్థానిక ర.భ. శాఖ అతిథిగృహంలో బస, అక్కడే అధికారులు, నాయకులతో సమీక్షలు నిర్వహించారు. జనసేన మండల కమిటీల అధ్యక్షులతో సమీక్షించి, వారితో గంటపాటు ప్రత్యేకంగా మాట్లాడారు.

కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న జనసేనాని

పార్టీని బలోపేతం చేద్దాం..

క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని పవన్‌కల్యాణ్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఉదయం పిఠాపురంలో కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలకు చెందిన గ్రామ కమిటీల అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఆర్ఆర్‌బీహెచ్ఆర్ క్రీడా మైదానంలో రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్సీ నాగబాబు, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, ఉన్నతాధికారులు వెంకటలక్ష్మి, లక్ష్మణరావు, మల్లిబాబు, శ్రీరమణి, వెంకటలక్ష్మి, సీఐ శ్రీనివాస్, ఎస్సై లోకేశ్, తహసీల్దార్ గోపాలకృష్ణ, కమిషనర్ కనకారావు పాల్గొన్నారు.

బాధలు చెప్పుకొన్నారు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రికి సమస్యలు చెప్పుకొనేందుకు జనం పెద్దఎత్తున పిఠాపురం తరలివచ్చారు. దాంతో ఇక్కడి ర.భ.శాఖ అతిథిగృహం దగ్గర శనివారం రద్దీ నెలకొంది. వారిని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారింది. గొల్లప్రోలు వెళ్తూనే పవన్‌కల్యాణ్ అందరి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం అగ్రహారంలో ఇటీవల ముత్యాల మదన్‌కల్యాణ్ మృతి చెందిన ఘటనపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ ఫ్లెక్సీతో పలువురు నిరసన తెలిపారు. పిఠాపురం కత్తి, దుక్క సంక్షేమసంఘ నాయకులు తమ సమస్యలపై మాట్లాడేందుకు వచ్చినా.. వారిని అనుమతించలేదు.

వంతెన పనుల నాణ్యతపై ఆరా

గొల్లప్రోలు, యు. కొత్తపల్లి, న్యూస్‌టుడే: గొల్లప్రోలు కొత్తకాలనీ మార్గంలో సుద్దగెడ్డపై నిర్మించిన వంతెనను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం పిఠాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ప్రారంభించగా, శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. వంతెన పనుల నాణ్యతపై ఆరా తీశారు. సుద్దగెడ్డ వంతెన, అప్రోచ్ రోడ్డుపై అధిక సంఖ్యలో ప్రజలు కిక్కిరిసి ఉండడం, తోపులాటతో వంతెన పరిశీలనకు ఇబ్బందికరంగా మారిన పరిస్థితులపై అక్కడ ఉన్న పోలీసు అధికారులను పవన్ ప్రశ్నించారు. కృతజ్ఞతలు చెబుతూ వంతెనపై ప్లకార్డులతో ఉన్న చిన్నారులతో ఆయన ముచ్చటించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎస్పీ బిందుమాధవ్, ఎస్ఈ కంఠు, ఆర్డీవో మల్లిబాబు, పాడా పీడీ శ్రీనివాసరావు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సుద్దగెడ్డ వంతెనపై చిన్నారులతో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

గొల్లప్రోలులో కూటమి నేతల బ్యాడ్జీలతో కార్యకర్త

ఉత్సాహంగా పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు

పిఠాపురం: 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు'లో ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొని ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో తానూ భాగం కావడం మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పిఠాపురం ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.

వేదికపై మాట్లాడుతున్న నాగబాబు

వివేకానంద జయంతి

సామర్లకోట: స్వామి వివేకానంద జయంతిని పెదబ్రహ్మదేవంలోని శారదా రామకృష్ణ సేవాసమితి నాయకులు తోటకూర గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సుప్రభాతం, ప్రత్యేక పూజలు, స్వామీజీ జీవిత విశేషాల గ్రంథ పఠనం తదితరాలు చేపట్టారు. కార్యక్రమాల్లో సమితి గౌరవాధ్యక్షుడు సుబ్రహ్మణ్యశర్మ, విశ్వనాథ్, వెంకట్రాజు, బాబ్జీ, సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

క్రీడాపోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలి

కరప: గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేలా నిర్వహిస్తున్న క్రీడాపోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని డా. బొండా సూర్యారావు సూచించారు. కరపలో ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం వైస్ ఎంపీపీ పాట్నీడి సత్యభీమేశ్వరరావు, మాజీ సర్పంచి పోలిశెట్టి నారయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లీగ్ పోటీల్లో వేళంగి మ్యారీ బాయ్స్, వేళంగి-2, కరప-11 జట్లు విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

సేవలకు సత్కారం

వరప్రసాద్‌ను సత్కరిస్తున్న అధికారులు

సామర్లకోట: సామర్లకోట రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగోన్నతిపై ఎస్సైగా తుని స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సామర్లకోట రైల్వేస్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో అధికారులు సత్కరించారు. జీఆర్పీ పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వాసంశెట్టి సత్యం

'గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం'

కాజులూరు, న్యూస్‌టుడే: ప్రజల మౌలిక అవసరాలే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, పల్లెలు బాగుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెదేపా సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మండల పరిధిలో రూ.83 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎంపీడీవో జె.రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

కొత్తపల్లి: సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిఠాపురంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అక్కడి ఇందిరానగర్ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ బాలేదని అధికారులు, ప్రజాప్రతినిధులపై శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో యు.కొత్తపల్లి మండలంలోని ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్య పనులపై శనివారం అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. వీధుల్లో, ప్రధాన రహదారుల వెంట ఎక్కడికక్కడ చెత్త తొలగింపు, మురుగు కాలువల్లో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు పారిశుద్ధ్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ శుభ్రపరచడం కనిపించింది.

మార్కెట్‌లోకి కియా ఆల్ న్యూ సెల్టోస్ కారు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని కంటిపూడి కియా షోరూమ్‌లో శనివారం ఆల్ న్యూ సెల్టోస్ కొత్త కారును సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ బాదం సుందరరావు విడుదల చేశారు. కంటిపూడి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ముళ్లపూడి జగన్ మాట్లాడుతూ సరికొత్త డిజైన్‌తో డిజిటల్ టైగర్ ఫేస్, ఆటోమెటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హేండిల్స్, ప్రీమియం బోస్ 8 స్పీకర్స్ ఆడియో తదితర అధునాతన ఫీచర్స్ ఉన్నాయని తెలిపారు. కంటిపూడి గ్రూప్ ఛైర్మన్ కంటిపూడి సర్వారాయుడు, ఎండీ సీహెచ్ సత్యనారాయణమూర్తి (చినబాబు), కె.వినయ్‌బాబు, ఎం.జగన్, ఎం.మన్మోహన్‌రామ్, సీఈవో సూర్య తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ కంటిపూడి కియా షోరూమ్‌లో కారును విడుదల చేస్తున్న ప్రతినిధులు

పాడి రైతులూ.. పథకాలివిగో..

పిఠాపురం, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి పశుసంవర్ధకశాఖ తరపున ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా మేలు జాతి పెయ్యదూడల ఉత్పత్తికి చర్యలు చేపట్టాం. అందు కోసం రూ.150కే లింగ నిర్ధారిత వీర్యాన్ని అందిస్తున్నాం. మరోపక్క పశువుల సంరక్షణకు మినీ గోకులాలు నిర్మించుకునేందుకు నిధులు ఇస్తున్నాం. శీతాకాలంలో పశువులకు రోగాలు వ్యాపించకుండా ముందుగానే టీకాలు వేస్తున్నాం. పాల ఉత్పత్తి పెంచుకుని, రైతులు అధిక ఆదాయం పొందేలా నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటున్నారని **పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రమేష్‌చంద్ర** 'న్యూస్‌టుడే'కు వివరించారు.

90 శాతం పెయ్యిదూడలే..

లింగ నిర్ధారిత వీర్యంతో 90 శాతం పెయ్యదూడల ఉత్పత్తికి అవకాశం ఉంటుంది. గతంలో ఇదే వీర్యం రూ.1,500 ఉండేది. ప్రస్తుతం రూ.150 కే ఇస్తున్నాం. ఆర్ఎస్‌కేలు, పశువైద్యశాలల్లో అందుబాటులో ఉంటుంది.

గ్రాసం కొరత..

ప్రస్తుతం యంత్రాలతో వరి కోతల వల్ల ఎండుగడ్డి కొరత ఉంది. దీనిని అధిగమించేందుకు పశుసంవర్ధకశాఖ నుంచి రాయితీ ధరతో గడ్డి విత్తనాలు ఇస్తున్నాం. రూ.92 విలువైన కేజీ విత్తనం రూ.23కే అందిస్తున్నాం. మండలాల వారీగా పిఠాపురానికి 850 కేజీలు, కొత్తపల్లికి 1,080, గొల్లప్రోలుకు 800 కేజీలు సిద్ధం చేశాం.

నియోజకవర్గంలో పశువుల సంఖ్య..

పిఠాపురం పట్టణంలో 3,583, గ్రామీణంలో 13,056, కొత్తపల్లిలో 11,116, గొల్లప్రోలులో 8,000 వరకు పశువులు ఉన్నట్లు గతేడాది చేసిన పశుగణన కార్యక్రమంలో గుర్తించాం. పిఠాపురం పట్టణం, మల్లాం, నాగులాపల్లి, గొల్లప్రోలు మండలాల్లో పశువైద్యశాలలు ఉన్నాయి. రెండు మొబైల్ వ్యాన్ల ద్వారా ఉచిత పశువైద్య సేవలు అందిస్తున్నాం.

పశువుల సంరక్షణ..

పశువుల సంరక్షణకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులాలు నిర్మించుకునేందుకు రూ.11 లక్షల వరకు ఇస్తోంది. పశువులకు నీడ కల్పించి, దోమల బెడద లేకుండా చేసుకుంటే పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆదాయం సమకూరుతుంది. మూడు మండలాల పరిధిలో 50 వేల టన్నుల పశుదాణా ఉచితంగా అందిస్తున్నాం.

టీకాలు వేయించాలి..

రైతులు పశువులకు శీతాకాలంలో రోగాలు వ్యాపించకుండా దమ్ము టీకాలు వేయించాలి. రోగాలతో పాల ఉత్పత్తి తగ్గుతుంది. పశువులు కొన్ని సందర్భాల్లో మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. టీకాలను గ్రామాల్లో పశువైద్య సహాయకులు పశువులకు వేస్తారు. కుక్కలకు కూడా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నాం.

తాళ్లరేవులో వివిధ వేషధారణలలో చిన్నారులు

చేబ్రోలు ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో సోది చెబుతున్న విద్యార్థిని

రమణయ్యపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సంప్రదాయం.. సంబరాలమయం

రమణయ్యపేట మూర్తి హైస్కూల్‌లో దేవతల వేషధారణలో విద్యార్థులు

తాళ్లరేవు మండలం పటవలలోని ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు తయారు చేస్తున్న పిండి వంటలను పరిశీలిస్తున్న కళాశాల యాజమాన్యం

పి.మల్లవరంలో హరిదాసు వేషధారికి భోగం

ముందస్తు సంక్రాంతి సంబరాలతో పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణం నియోజకవర్గాల్లోని పల్లెలు కళకళలాడుతున్నాయి. నగరాల నుంచి పలువురు ఊర్లకు చేరుతుండగా గగ్గిరెద్దుల హడావుడి, ముగ్గుల పోటీలు, పండగ ఉత్సాహం గ్రామాలను ఆనందంతో ముంచెత్తుతోంది. పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు చేసిన ప్రతిభా ప్రదర్శనలు స్థానికులకు కనువిందు చేస్తున్నాయి. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు అభినందిస్తూ ప్రశంసించారు.

– న్యూస్‌టుడే, తాళ్లరేవు, గొల్లప్రోలు, సర్పవరం, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణం, కరప

ఆలయానికి రూ.1.74 లక్షల ఆదాయం

పెద్దాపురం: పెద్దాపురం మండలం తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామిని శనివారం పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. దర్శనాలతో రూ.1.74 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఉచిత పులిహోర పంపిణీ చేశారు. అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

రోగులకు భోజనాలు

పెదపూడి: పెదపూడి మండలం జి.మామిడాడకు చెందిన లయన్స్ క్లబ్ శ్రీసూర్య ఆధ్వర్యంలో శనివారం సామాజిక ఆసుపత్రిలో రోగులకు భోజనాలు ఏర్పాటుచేశామని క్లబ్ అధ్యక్షుడు సబ్బెళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఫీడ్ ది హంగర్ వీక్ కార్యక్రమంలో భాగంగా అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అడ్మిన్ మండ రాజారెడ్డి, ప్రకాశ్‌రావు, పప్పు మావయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

సామర్లకోట గ్రామీణం: ఉండూరులో ఈనెల 13న మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కూటమి నాయకులు తెలిపారు. 1వ సచివాలయం సమీపంలో ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభిస్తామన్నారు. విజేతలతో పాటు 100 మందికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు.

మధ్యలో వదిలేశారు

పిఠాపురం మండలం పి.దొంతమూరులో ఆర్ఎస్‌కే అసంపూర్తిగా ఉంది. నాలుగేళ్ల క్రితం నిర్మాణం మొదలుపెట్టిన ఈ భవనానికి గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయలేదు. దీంతో సిబ్బంది వేరేచోట విధులు నిర్వహిస్తున్నారు. ఏడీఏ స్వాతి త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

నీరు దిగక ఇక్కట్లు

గొల్లప్రోలు శివారు నక్కల ఖండి కాలువపై అక్విడక్ట్ కానులు(మార్గాలు) పూడికతో మూసుకుపోయి ఏలేరు నీరు కిందికి ప్రవహించక రైతులు ఇబ్బందిపడుతున్నారు. వర్షాలు, వరదలకు పొలాలు మునుగుతున్నాయని, రైల్వే వంతెన దగ్గర భారీగా వరద చేరుతోందని రైతులంటున్నారు. చర్యలు చేపడతామని ఈఈ శేషగిరిరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సోమనాథ యాత్ర విజయవంతం కోరుతూ పూజలు

సామర్లకోట: ప్రసిద్ధ సోమనాథ పరాక్రమ యాత్ర విజయవంతం కోరుతూ భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆలయానికి వచ్చిన ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వచనం గావించారు. ఈవో నీలకంఠం ఆయనకు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఈనెల 11న సోమనాథ పరాక్రమ యాత్ర ప్రారంభం కానుందన్నారు. పూజల్లో భాజపా రాష్ట్ర నాయకులు గొరకపూడి చిన్నయ్యదొర, జానీమోజెస్, బుల్లియ్య, అర్జునరావు, పుప్పాల గోవింద తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు

కార్మికులకు దుప్పట్ల పంపిణీ

పెద్దాపురం, న్యూస్‌టుడే: జాతీయ ఇన్నర్‌వీల్ క్లబ్ దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దాపురం పురపాలిక కార్యాలయంలో 109 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి సుశీల, క్లబ్ మాజీ జిల్లా ఛైర్మన్ పి.సీతాదేవి, అనంతలక్ష్మి, మంగా, కల్యాణి, విశాలాక్షి, అరుణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు అందజేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

కోరమాండల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో..

సర్పవరం: రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో శనివారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కోరమాండల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అధ్యక్షురాలు గౌరి, కార్యదర్శి మల్లీశ్వరి, ప్రతినిధులు శ్రీదేవి, మాధవి, రత్నం, మోహినికుమారి తదితరులు పాల్గొన్నారు.

రమణయ్యపేటలో కోరమాండల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరకులు, వస్త్రాలు పంపిణీ

తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది

కరప, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని, సమాజంలో పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలను చేసి తల్లిదండ్రుల కీర్తిప్రతిష్ఠలను పెంచేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పేర్కొన్నారు. కరపమండలం పెనుగుదురులో రెడ్డిపల్లి భాస్కరరామ్మూర్తి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఆ ట్రస్ట్ ఛైర్మన్, పెనుగుదురు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ రాజశేఖరం, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి చేతులమీదుగా 200మంది పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పిల్లి సత్యనారాయణమూర్తి, భాజపా కాకినాడ పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం, మాజీమంత్రి చిక్కాల

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. 9/25 in O.S. 33/2021

Between:
చింతా రవీంద్రరెడ్డి, S/o.సత్తిరెడ్డి, పోస్టల్ కోలనీ, శాంతినగర్, కాకినాడ. ...వాది డిక్రీ హోల్డర్

మరియు

1) **గుద్దటి రాజేంద్ర ప్రసాద్,** తండ్రి: సత్యనారాయణ, డో.నెం. 1-115, బంధనపూడి, కాజులూరు మండలం.
2) **గుద్దటి దత్తు భగత్‌సింగ్,** తండ్రి: సత్యనారాయణ, డో.నెం. 1-115, బంధనపూడి, కాజులూరు మండలం.
3) **గుద్దటి ఉదయ భగత్‌సింగ్,** తండ్రి: సత్యనారాయణ, డో.నెం.1-115, బంధనపూడి, కాజులూరు మండలం. ...జడ్జిమెంటు డెట్టార్సు

పై నెంబరు అమలు గ్రంథంలో డిక్రీ హోల్డరు, డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెట్టార్సు షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం కొరకు కోరగా శ్రీ కోర్టు వారు **ది. 22-01-2026 తేదీ ఉదయం 10.30 లకు** కాకినాడ పై నెంబరు కోర్టులో వేలం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: పూర్వపు తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రారు కాజులూరు మండలం బంధనపూడి గ్రామ పంచాయతి బంధనపూడి గ్రామం తాలూకు జిరాయతీ పల్లం సర్వే నెం.16-1 పూరా విస్తీర్ణము య.0.24టు లో దక్షిణంవైపు య.0.16టు లో 0.064 హెక్టార్సు లేక 774.4 చ॥గ॥ లేక 650.49 చ.మీటర్ల స్థలం పెంకిటి ఇల్లు డోరు.నెం.1-115 లో 1645 చ॥అ విస్తీర్ణములో గల ఇల్లు మరియు 432 చ॥అ విస్తీర్ణములో గల R.C.C. లేట్రిన్స్ మరియు బాత్‌రూమ్సు 885 చ॥అ మరియు కాంపౌండు గోడ మధ్య **తూర్పు:** కలారి రామయ్య స్థలం. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** గుద్దటి భగత్‌సింగ్ స్థలం దారి మార్గము. **దక్షిణం:** సలాది సుబ్బారావు స్థలం.

సదరు మధ్యస్తమైన 774.4 చ॥గ॥ విస్తీర్ణములో గల డోరు.నెం.1-115, పెంకుటి ఇల్లు, వంట ఇల్లు, బాత్ రూములు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్సు వగైరా యావత్తు యాజిమెంటు హక్కులతో సహా..

DHr Value : Rs. 5,00,000/-
Amina Value : Rs. 36,50,000/-
JDr Value : -Nil-

అవసరాల నాగరాజు, B.Sc., B.L.,
కాకినాడ, ది.10-01-2026 డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్, ప్రకాష్ నగర్, కాకినాడ. సెల్: 99128 41155

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఖోఖోలో తలపడనున్న విద్యార్థినులు

జాతీయస్థాయి ఖోఖోకు ఎంపికలు

గండేపల్లి: ఉన్నత విద్యతో పాటు క్రీడల్లోనూ మహిళలు ఎదగాలని డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదిత్య విశ్వవిద్యాలయానికి చెందిన మహిళా ఖోఖో జట్టు 2 నుంచి 9 వరకు శిక్షణ ముగించుకుని జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. జనవరి 11 నుంచి 15వరకు వరంగల్, హైదరాబాద్‌లలో జరిగే జాతీయస్థాయి సీనియర్ ఖోఖో ఉమెన్స్ పోటీల్లో ఆడనున్నారన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తొండంగి : జిల్లా క్రీడా యువజన శాఖ మై భారత్ ఆధ్వర్యంలో కాకినాడ జేఎన్టీయు క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో కేపీపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ మెహర్ శనివారం తెలిపారు. 200 మీటర్ల పరుగు పందెంలో కొయ్యా శ్రీనివాస్,షాట్‌పుట్‌లో ఉమామహేశ్వరరావు, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలిచినట్లు తెలిపారు. జిల్లా క్రీడా యోజన అధికారి గోపి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకం అందజేశారు.

బహుమతి ఇస్తున్న జిల్లా క్రీడా యోజన అధికారి గోపి

కేవో మల్లవరంలో జోడెడ్లబండిపై ఎమ్మెల్యే యనమల దివ్య

ఒమ్మంగి శ్రీభారతిలో హరిదాసులుగా బాలలు

నెహ్రూ కాన్వెంట్‌లో పతంగులతో కేరింత

శంఖవరం: హరిదాసుతో చిన్నారులు

పాఠశాలలో భోగి మంట..ఉపాధ్యాయుల సందడి

రౌతులపూడిలో రంగవల్లుల వద్ద యువతులు

భోగి మంటను వెలిగిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, నాయకులు

సంబరాలు.. సంతోషాలు

తుని, తుని గ్రామీణం, తొండంగి, కోటనందూరు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి, శంఖవరం, న్యూస్‌టుడే: సంప్రదాయాలే మన సంపదని వాటిని భావితరాలకు అందించడమే పెద్దల లక్ష్యమని ఎమ్మెల్యే యనమల దివ్య పేర్కొన్నారు. కేవో మల్లవరంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. తుని, ఏలేశ్వరం, ప్రత్తిపాడు శంఖవరం, రౌతులపూడి, తొండంగి, గండేపల్లి ప్రగతి విద్యాప్రాంగణాల్లో హరిదాసులు, డూడూబసవన్నలు ఇలా వివిధ పాత్రల్లో విద్యార్థులు అలరించారు. బాలలంతా పండుగ విశేషాలను కళ్లకు కట్టారు. హరిదాసు తదితర వేషధారణలతో బాలబాలికలు అలరించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు పండగ విశిష్ఠతను వివరించారు. పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

తుని శ్రీప్రకాష్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రౌతులపూడి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. బలరామపురం గ్రామంలో శనివారం రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తక పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బలరాంపురంలో 395 మందికి, ఎ.మల్లవరంలో 487 మందికి కొత్త పాసుపుస్తకాలు అందజేశారు. సత్రం ఛైర్మన్ చంద్రమౌళి, సొసైటీ ఛైర్మన్ పైడిరాజు, సర్పంచి సీత, ఎంపీటీసీ సభ్యుడు రవి, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, తెదేపా మండలాధ్యక్షుడు తమరాల సత్యనారాయణ పాల్గొన్నారు. ● శృంగవరం, ఎస్. పైడిపాల గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. 'పల్లె పండుగ'లో భాగంగా రెండో విడత నిధులతో ఈ పనులను చేపడతామన్నారు. ● బలరామపురంలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యప్రభను కోరుతూ స్థానిక నాయకులు, ప్రజలు వినతిపత్రం అందించారు. గ్రామంలో శ్మశానవాటిక, డ్రైనేజీల ఏర్పాటుకు నిధులు విడుదల, భారీ వాహనాల వల్ల దుమ్ము, దూళితో ఇబ్బంది పడుతున్నామని రహదారిని తడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక స్థలానికి ప్రహరీ ఏర్పాటుకు నిధుల మంజూరు తదితర అంశాలను వినతిలో ప్రస్తావించారు.

బలరామపురంలో పాసుపుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ఆగని బస్సులు.. సాగని ప్రయాణాలు

● హైవేపై గంటల తరబడి పడిగాపులు

గండేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళలు, విద్యార్థినులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. బస్సుల్లో చోటు లేకపోవడంతో ఆపడం లేదంటే ఫర్వాలేదు. ఉదయం వేళల్లో ఖాళీగా వెళ్లే బస్సు సర్వీసులను కూడా ఆపకపోవడంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. దీంతో పరిమితికి మించి ప్రయాణికులతో ఉన్న ఆటోల్లో వెళ్లకతప్పడం లేదు.

సమస్య ఎక్కడెక్కడంటే..

తుని నుంచి రాజమహేంద్రవరం వైపుగా, రాజమహేంద్రవరం నుంచి తునివైపుగా వెళ్లే బస్సులు గండేపల్లి, మల్లేపల్లి, జడ్. రాగంపేట, రామవరం, బూరుగుపూడి, సోమవరం తదితర చోట్ల ఆపకపోవడంతో ఇబ్బందిగా ఉంటోంది. గోకవరం నుంచి కాకినాడ వైపుగా కాకినాడ వైపు నుంచి గోకవరం వైపు వెళ్లే బస్సులు రాజపూడి, కొత్తూరు, కాట్రావులపల్లి, మల్లిశాల తదితరాల వద్ద ఆగడం లేదని ప్రయాణికుల ఆరోపణ.

బస్సు షెల్టర్లు లేక:

ప్రయాణికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు. తుని నుంచి మురారి వరకు సుమారు 80 కి.మీ పరిధి ఉంది. కేవలం పదుల సంఖ్యలో స్టాప్‌లు ఉన్నాయి.

జగ్గంపేట నియోజకవర్గం మీదుగా నడిచే బస్సు సర్వీసులివీ..

డిపోలు	బస్సులు	ఎన్నిసార్లు
గోకవరం	15	3
ఏలేశ్వరం	19	3
తుని	18	4
రాజమహేంద్రవరం	18	4

గండేపల్లి: బస్సులు ఆగకపోవడంతో ఆటోలు ఎక్కుతున్న విద్యార్థినులు

అయితే కొన్నిచోట్ల మాత్రమే ఎన్‌హెచ్ నిర్మించిన బస్‌షెల్టర్లు ఉండగా, గండేపల్లి, మల్లేపల్లి, నీలాద్రిరావుపేట, తదితర ప్రధాన ప్రాంతాల్లో షెల్టర్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు.

బస్సు నంబరు, సమయం తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం:

ప్రతి స్టాప్ వద్ద బస్సులు ఆగాలి. అలా ఆపకుండా వెళ్తే ఆ బస్సు నంబరు, సమయం మాకు తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

- సత్యనారాయణ, డిపో మేనేజర్, ఏలేశ్వరం

తమ్మయ్యబాబు వర్గీయులను అడ్డుకుంటున్న పోలీసులు

ఉప ముఖ్యమంత్రికి వినతుల వెల్లువ

పలు ప్రాంతాల నుంచి పిఠాపురం తరలివచ్చిన జనం

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సమస్యలు తెలిపేందుకు జనం పెద్దఎత్తున పిఠాపురం తరలివచ్చారు. దాంతో ఇక్కడి ర.భ.శాఖ అతిథిగృహం దగ్గర శనివారం రద్దీ నెలకొంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు వినతులతో వస్తూనే ఉన్నారు. వారిని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారింది. గొల్లప్రోలు వెళ్తూనే పవన్‌కల్యాణ్ అందరి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన మాజీ అధ్యక్షుడు వరుపుల తమ్మయ్యబాబు కుటుంబానికి, ఆయన వర్గీయులకు తగిన న్యాయం చేయాలని అనుచరులు డిమాండ్ చేశారు. ఆయన ఫ్లెక్సీలు పట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే నానాజీ వచ్చి వారిలో నలుగురిని పవన్‌కల్యాణ్ వద్దకు తీసుకెళ్లారు. పిఠాపురం అగ్రహారంలో ఇటీవల ముత్యాల మదన్‌కల్యాణ్ మృతి చెందిన ఘటనపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ ఫ్లెక్సీతో పలువురు నిరసన తెలిపారు. పిఠాపురం కత్తి, దుక్క సంక్షేమ సంఘ నాయకులు తమ సమస్యలపై మాట్లాడేందుకు వచ్చినా.. వారిని అనుమతించలేదు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం వెలుగుబంద పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్లస్థలాల నిమిత్తం స్థలం సేకరించారని, రైతులకు పరిహారం అందించలేదని పలువురు పేర్కొన్నారు. తమకు పవన్‌కల్యాణ్ న్యాయం చేయాలని కోరారు. విశాఖపట్నానికి చెందిన మత్స్యకార మహిళ సూరాడ దానియ్యమ్మ(యూ ట్యూబర్) పవన్‌ను కలిసేందుకు వచ్చి.. అవకాశం లభించక నిరాశతో వెనుదిరిగారు.

రూ.కోట్లతో నియోజకవర్గంలో సీసీ రోడ్లు

గండేపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అవసరమైన ప్రతిచోట సీసీ రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మల్లేపల్లి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ. . సీసీ రోడ్లకు రూ.కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రూ.30లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం దీపం పథకం కింద 20 మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులను తిలకించి, భోగి మంటను ఎమ్మెల్యే, నాయకులు వెలిగించారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, నాయకులు దిడ్డి శ్రీను, దొమ్మా శ్రీను, కాటేపల్లి భద్రం, భద్రరావు, కోర్పు సాయితేజ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం: ప్రభుత్వ విప్

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌లో వినతులు ఇచ్చిన ప్రతి ఒక్కరి వ్యక్తిగత సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. శనివారం కేవో మల్లవరంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాయకులు యనమల రాజేష్, చింతనీడి అబ్బాయి, శ్రీనివాస్, బోడయ్య, తమరాన వరలక్ష్మీ పాల్గొన్నారు.

తుని పట్టణం : పట్టణంలోని వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు డెక్కన్ ఫైన్ కెమికల్స్ నుంచి సీఎస్ఆర్ నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు. ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు వీలుగా వార్డుల్లో సీసీ డ్రైన్లు, కల్వర్టులు, రోడ్లు మొత్తం 28 పనులు అవసరమని ప్రతిపాదించారు. వివరాలను ఎమ్మెల్యే దివ్య కంపెనీ డైరెక్టర్ వెంకటపతిరాజుకు అందజేశారు.

విద్యార్థులకు అధ్యయన సామగ్రి పంపిణీ

కిర్లంపూడి : గెద్దనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో 'పది' విద్యార్థులు 103 మందికి యూటీఎఫ్ రూపొందించిన స్టడీమెటీరియల్‌ను శనివారం అందజేశారు. హెచ్ఎం జగన్నాధరాజు, కర్రి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెదేపా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడికి సన్మానం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: తెదేపా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన పసల సూరిబాబుని ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి నేతృత్వంలో శనివారం సన్మానించారు. సొసైటీ మాజీ ఛైర్మన్ చిక్కాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల బాబ్జీ, నాయకులు బుద్ధ ఈశ్వరరావు, ఏసు, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడు, తిరుమాలి ఎంపీటీసీగా ఉన్న పసల సూరిబాబును కమిటీలో తీసుకోవడం అభినందనీయమని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు.

ఏలేశ్వరంలో సూరిబాబుని సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

గజిబిజి కూడలి.. ఎలా దాటాలి..!

జాతీయ రహదారిపై ప్రత్తిపాడు మండలం రాచపల్లి అడ్డరోడ్డు కూడలి ఇది. మండలంలోని 30 గ్రామాల ప్రజలు ఎక్కడకు వెళ్లాలన్నా ఈ కూడలి దాటాల్సిందే. రోజంతా రద్దీగా ఉండే ఈ ప్రదేశం పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్! రాత్రివేళ వాహనాల వెలుతురు తప్ప అంతా చీకటే. ప్రమాదకర కూడలిలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా హైవే అధికారుల నుంచి స్పందనలేదు. -న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

ఆకట్టుకునేలా..ఆకర్షించేలా..!

ఇంజినీరింగ్ విద్యార్థులంటే వినూత్నంగా ఆలోచించి వాటిని ఆచరణలోకి తెస్తుంటారు. విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేకెత్తించే విధంగా కళాశాలల ఆవరణలో వివిధ ప్రాజెక్టులు అలంకారంగా పెడుతుంటారు. గండేపల్లి మండలం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులు బ్లాక్ ఎదురుగా నిరుపయోగ వస్తువులతో తయారు చేసిన తుపాకులతో ఫిరంగి, గో కార్ట్, రేసింగ్ కారు, హెలికాప్టర్లను డెమోగా ఉంచారు. ఇవి పలువురిని ఆకట్టుకుంటున్నాయి. - న్యూస్‌టుడే, గండేపల్లి

హోరాహోరీగా క్రీడా పోటీలు

తొండంగి, న్యూస్‌టుడే: తలపంటిపేట యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం ఎనిమిది జట్లు పాల్గొనగా నాలుగు జట్లు విజయం సాధించాయి. ఈ పోటీల్లో వేమవరం-గంగపేట జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. వేమవరం జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎన్‌పీఎల్ క్రికెట్ ప్రారంభం

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని నెల్లిపూడి గ్రామంలో ఏటా నిర్వహించే ఎన్‌పీఎల్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సందర్భంగా ఏటా వారం రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని వివిధ ప్రాంతాల 16 జట్లు పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. సీనియర్ నాయకులు బద్ది రామారావు, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణలో బెటాలియన్ సభ్యులు

ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ శిబిరం ప్రారంభం

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో శనివారం ఎన్‌సీసీ 18వ ఆంధ్ర బెటాలియన్ శిబిరాన్ని ప్రారంభించినట్లు క్యాంప్ కమాండెంట్ మేజర్ కె.మహ్మద్ ఆసిఫ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ వార్షిక శిక్షణలో రైఫిల్ వినియోగం, డ్రిల్, మ్యాప్ రీడింగ్, దేశభక్తి, ఆరోగ్య పరిరక్షణ తదితరాలను తెలియజేస్తున్నట్లు తెలిపారు. 18 వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో మేజర్ శ్రీనివాస్‌రావు, 550మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

పండుగ వేళ రద్దీ..

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పెద్ద పండుగ కావడంతో పండగ సందడితో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. స్వగ్రామాలకు వెళ్లేందుకు సాగించేందుకు మహిళలు క్యూకడుతున్నారు. జగ్గంపేటలో శనివారం ఉదయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, గోకవరం రోడ్డు మహిళా ప్రయాణికులతో నిండిపోయింది. రాజమహేంద్రవరం, కాకినాడ, తుని, గోకవరం, ఏలేశ్వరం వైపు వెళ్లే బస్సులు ప్రతి 15నిమిషాలకు ఒకటి వచ్చినా రద్దీ ఎక్కువగా ఉంటోంది. బస్సు వచ్చిన వెంటనే పరిమితికి మించి ఎక్కడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గోకవరం వెళ్లే మార్గంలో బస్‌షెల్టర్ లేకపోవడంతో దుకాణాల వద్ద కూర్చుని బస్సులకోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. అండర్‌పాస్ వంతెన శుభ్రం చేస్తుండడంతో బస్సులు కాంప్లెక్స్‌లోకి వెళ్లకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద బారులు

కిర్లంపూడి, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: దూరప్రాంతాల్లో ఉంటున్న వారు సంక్రాంతికి సొంతూళ్లకు బయల్దేరడంతో జాతీయ రహదారిపై వాహన రద్దీ పెరిగింది. కృష్ణవరం హైవేపై టోల్‌ప్లాజా వద్ద శనివారం సాయంత్రం 4గంటల నుంచి ట్రాఫిక్ రద్దీ పెరిగింది. వందలాది కార్లు హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి వచ్చేవి, ఇటు విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చేవారితో రెండువైపుల నుంచి వచ్చే కార్లతో టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. 90 శాతం వాహనాలకు ఫాస్ట్‌ట్రాక్ ఉండడంతో కొంతవరకు ఇబ్బందిలేకుండా వెసులుబాటు కలిగింది. అయినప్పటికి సుమారు రెండు గంటలపాటు వాహన రద్దీతో రాకపోకలకు ఇబ్బందులు తప్పలేదు. ఈ రద్దీ మరో రెండ్రోజులు రాకకు, పండుగ అనంతరం తిరిగి వెళ్లే సమయంలోనూ ఎదురుకావచ్చు.

వెదురు సాగు.. లాభాలు బాగు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు తమ కమతాల్లో వెదురును ప్రధాన పంటగాను, చుట్టు రక్షణ పంటగా సాగుచేస్తే అధికలాభాలు సాధించవచ్చునని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నరసింహారావు సూచించారు. డి.పోలవరంలో శనివారం రైతులకు వెదురుసాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల తరవాత 40 ఏళ్ల వరకు వీటిపై ఆదాయం వస్తుందన్నారు. పూత దశలో ఉన్న మామిడి, జీడిమామిడి తోటల సంరక్షణ, సస్యరక్షణ చర్యలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త నరసింహారావు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రత్తిపాడు: ధర్మవరంలో పంచాయతీ కార్మికులు, ఇతర శ్రామికులు 50 మందికి దుస్తులను సంక్రాంతి కానుకగా ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పంపిణీ చేశారు. గౌరంపేటలో 100 మంది మహిళలకు చీరలు అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధి ముదునూరి సీతారామరాజు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

జ్ఞానేశ్వరి మాతాజీకి షోడశీ పూజ



పూజల్లో వినమ్రానంద సరస్వతి, పద్మనాభానంద, శారదానంద

ప్రత్తిపాడు: ఆధ్యాత్మిక కేంద్రం శ్రీశాంతి ఆశ్రమంలో ఇటీవల పరమపదించిన జ్ఞానేశ్వరి మాతాజీకి షోడశీ పూజ శనివారం భక్తితో నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు సాధువులు, స్వామీజీలు విచ్చేశారు. ఆశ్రమ పీఠాధిపతి వినమ్రానంద సరస్వతి, శారదానందల ఆధ్వర్యంలో ఓంకార స్వామికి పాదుకాపూజ జరిగింది.. అనంతరం 16 మంది స్వామీజీలకు ఆశ్రమ ఆచారాల ప్రకారం పాదపూజ చేశారు. కేరళ ఆనందాశ్రమం స్వామీజీ ముక్తానంద, రుషికేశ్ స్వామీజీ పద్మనాభానంద సరస్వతి, ఉత్తరకాశీకి చెందిన సూర్యభాస్కరేంద్ర సరస్వతి తదితర ఆధ్యాత్మిక విభులు జ్ఞానేశ్వరి మాతాజీ ఆశ్రమ సేవలను, శాంతి జీవనానికి ఓంకార స్వామి నిర్దేశించిన ఆశయాలను వివరించారు. మాతాజీ జీవిత విశేషాలను శీలానంద, సుగుణ వివరించారు. ఆశ్రమ అధ్యక్షుడు ఆదిత్య, భక్తులు పాల్గొన్నారు.

బీసీలపై దాడులు తగవు

రామకృష్ణను పరామర్శిస్తున్న శివకుమార్ తదితరులు

శంఖవరం, న్యూస్‌టుడే: బీసీలపై దాడులు తగవని బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొంపా శివకుమార్ అన్నారు. కత్తిపూడి పాత కొత్తూరు దాడిలో గాయపడిన రామకృష్ణను ఆయన శనివారం పరామర్శించారు. బాధితుడికి న్యాయం జరిగేవరకూ పోరాటం చేస్తామన్నారు. పోలీసులు ఆ కుటుంబానికి అండగా నిలబడి నిందితుడికి కఠినంగా శిక్షించాలన్నారు. ఎమ్మెల్యే దగ్గరకి వెళ్లినా న్యాయం జరగడం లేదని తమ పార్టీ అధినేత రామచంద్రయాదవ్ దృష్టికి తీసుకెళతామన్నారు. బీసీ నాయకులు రఘు, లోవరాజు, శ్రీను, వాసు తదితరులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తీయించరూ..!

సమస్య: మండలంలోని పైడికొండలో మురుగు కాలువలు పూడికతో నిండి ఉన్నాయి.

- రాము, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువల్లో పూడిక తీయిస్తాం.

- నాగమణి, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తొండంగి

సమస్య : జె.అన్నవరంలో కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగు నీరు ముందుకు పోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

- రాజేష్ , జె.అన్నవరం.

సమాధానం : కాలువలను పరిశుభ్రం చేయిస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం

– న్యూస్‌టుడే, తొండంగిఏలేశ్వరం

చెత్తకు నిప్పు.. ప్రజారోగ్యానికి ముప్పు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: సక్రమ పారిశుద్ధ్య నిర్వహణ.. నగర, పుర పాలికలు, నగర పంచాయతీలు, పంచాయతీల ప్రధాన విధి. కాని జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామాల్లో డంపింగ్ యార్డులు లేకపోవడంతో రహదారి అంచులే చెత్తకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఒక పట్టణం, 67 పంచాయతీల పరిధిలో 126 గ్రామాలు ఉన్నాయి. పలు గ్రామాల్లో చెత్త కుప్పలే స్వాగతం పలుకుతున్నాయి. రోడ్డుకిరువైపులా ఉన్న చెత్త, వ్యర్థాలను స్థానిక సంస్థలు తరలించకపోవడంతో ఎవరో ఒకరు నిప్పు పెడుతున్నారు. పొగతో దారిన వెళ్లే వారు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దారి కనపడనంతగా పొగ వ్యాపిస్తోంది. ఈ క్రమంలోనే గతంలో ఆటో, లారీ ఢీకొని యర్రవరం వద్ద జరిగిన ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని తిరుమాలి పంచాయతీ పరిధిలోని తిరుమాలి కాలనీ వద్ద ర.భ.శాఖ రోడ్డు చెంతనే ఉన్న చెత్తకు శనివారం నిప్పు పెట్టడంతో ఇలా పొగ, మంటలు వ్యాపించాయి. కొన్ని గ్రామాల్లో పంచాయతీ సిబ్బందే చెత్తకు నిప్పు పెడుతూ నిబంధనలను కాలరాస్తున్నారు. చెత్తలో ప్లాస్టిక్ తదితర హానికర వ్యర్థాలు ఉంటాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నిప్పు పెట్టకూడదని ఇటీవలే మౌఖిక ఆదేశాలిచ్చింది. కాని కొన్ని గ్రామాల్లో పంచాయతీ సిబ్బందే చెత్తకు నిప్పు పెడుతున్నారు. ఈ పొగతో తాము వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు అంటున్నారు. ఇకనైనా జిల్లా స్థాయిలో ప్రధానమైన ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

తిరుమాలి కాలనీలో ప్రధాన రహదారిలో దహనమవుతున్న చెత్త

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా M/s.సిద్ధి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థకు సర్వే నెంబర్: 15/P లో విస్తీర్ణం 3.50 హెక్టార్లలో ఎస్.పైడిపాల గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క ఆర్డర్ నెంబర్: SEIAA/AP/MIN/EC/11/2025/1949/27.12 & 278.04, తేది: 29-12-2025 రోడ్ మెటల్ తవ్వకం కోసం SEIAA ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC), వెబ్‌సైట్ నందు లభించును.

ఇట్లు,

సిద్ధి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

(c) eenadu

తక్కువకు పొంది.. తుక్కుకు చేర్చి

ప్రభుత్వం రాయితీపై బిందు, తుంపర పైపులు అందిస్తోంది. దీని కోసం ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. వీటి కాలం ముగియడం.. సరిగా పనిచేయకపోవడంతో చివరికి పాత ఇనుప దుకాణాలకు చేరుతోంది. ఆదోని మండలం పెసలబండ సమీపంలో ఓ రైతు పొలం నుంచి ఆటోలో దుకాణానికి తరలించారు. – న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

పూల గుత్తులు.. పొగాకు విత్తులు

జిల్లాలో సుమారు 7 వేల ఎకరాల్లో రైతులు పొగాకు సాగు చేశారు. కొందరు వీటి నుంచి విత్తనాలు సేకరించి సాగు చేపడుతుంటారు. నందికొట్కూరు వద్ద జాతీయ రహదారి ఆనుకుని ఓ రైతు పొగాకు విత్తనాల కోసం పంటను వదిలేశారు. ప్రస్తుతం పూలు వికసించి ఆ మార్గంలో వెళ్లేవారిని ఆకట్టుకుంటోంది. – ఈనాడు, కర్నూలు

ప్రాణాలు నిలిపే దానం.. లోపించిన ప్రాధాన్యం

దృష్టిపెట్టని సర్వజన వైద్యులు ● చైతన్యపరచడంలో విఫలం

1 కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ 2024 ఫిబ్రవరిలో పావనీలత జీవన్మృతి చెందారు. కుటుంబసభ్యులు అవయవ దానం చేసేందుకు ముందుకొచ్చారు. ఆమె మూత్రపిండాలను సేకరించి ఇద్దరికి అమర్చారు. ఆ తర్వాత ఇలాంటి ప్రయత్నాలే చేయలేదు.

2 నగర పరిధిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గతేడాది జనవరిలో పెద్దయ్య, ఏప్రిల్‌లో నర్సీబాయి, అక్టోబరు 21న భాగ్యలక్ష్మి బ్రెయిన్‌డెత్ అయ్యారు. వారి కుటుంబ సభ్యులకు జీవన్‌దాన్ ట్రస్టు ద్వారా అవగాహన కల్పించి మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు సేకరించారు. వివిధ ఆసుపత్రులకు పంపించి అవసరమైన వారికి అమర్చేలా చూశారు.
– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం



కర్నూలు సర్వజన వైద్యశాలలో ఏటా 50 నుంచి 100 మంది వరకు రోగులు జీవన్మృతి (బ్రెయిన్‌డెత్) చెందుతున్నారు. వీరి అవయవాలను దానం చేసేలా బాధిత కుటుంబాలను ఒప్పించగలిగితే.. అవయవాలు పాడై రోజులు లెక్కిస్తున్న ఎందరో అభాగ్యుల ప్రాణాలు నిలిపే అవకాశం ఉంది. బాధిత కుటుంబాలకు అవయవ దానంపై అవగాహన కల్పించడంలో జీజీహెచ్ అధికారులు విఫలమవుతున్నారు. వారు దీనికి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బ్రెయిన్‌డెత్ అయినవారి అవయవాలను సేకరించి.. ఇతరులకు అమర్చడంలో ప్రైవేటు ఆసుపత్రులు సత్ఫలితాలు సాధిస్తున్నా.. ఎక్కువ అవకాశాలు ఉన్న సర్వజన ఆసుపత్రి వెనకబడిపోవడం శోచనీయం.

స్పందిస్తే ఎందరికో పునర్జన్మ

● జీవన్మృతుడి అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించిన తర్వాత గుండె, మూత్రపిండాలు, క్లోమ గ్రంథి, ఊపిరితిత్తులు, కాలేయం, పేగులు, నేత్రాలు, ఎముకలోని మజ్జను సేకరించి ఇతరులకు అమర్చవచ్చు. ఇలా ఒక జీవన్మృతుడి అవయవాలతో పలువురి ప్రాణాలు కాపాడొచ్చు. అంధులకు చూపు ప్రసాదించే ఆస్కారం ఉంది. సర్వజన వైద్యశాల వైద్యులు దీనిపై దృష్టిపెడితే ఏటా వందలాది మందికి పునర్జన్మ ఇచ్చే అవకాశముంది.

● కర్నూలు సర్వజన ఆస్పత్రిలోనే మూత్రపిండాల మార్పిడికి సంబంధించి 35 మంది బాధితులు పేర్లు నమోదు చేసుకున్నారు. వైద్యాధికారులు స్పందిస్తే వీరి ప్రాణాలకు భరోసా లభిస్తుంది.

ఎలా చేస్తారు..

● తీవ్ర అనారోగ్యానికి గురవడం.. ప్రమాద ఘటనల్లో తలకు బలమైన గాయమైన వారు బ్రెయిన్‌డెత్ అవుతుంటారు. ఇలా వారు జీవన్మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించిన తర్వాతే అవయవ దానం చేసేందుకు వీలుంటుంది.

● బాధిత కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి అవయవ దానంపై అవగాహన కలిగిస్తారు. వారు అంగీకారం తెలిపిన వెంటనే జీవన్‌దాన్ ట్రస్టు లాగిన్‌లో వివరాలు నమోదు చేస్తారు.

● జీవన్‌దాన్ వారు బ్రెయిన్ డెత్ అయిన రోగుల వివరాలు సేకరించి.. అవయవాలు అవసరమైన వారి వివరాలను హాస్పిటల్స్‌కు అందజేస్తారు.

● అవయవాలను సేకరించి గ్రీన్ ఛానల్ ద్వారా అవసరమైన ప్రాంతాలకు తరలించి శస్త్రచికిత్స ద్వారా రోగులకు అమరుస్తారు.

జీవన్‌దాన్‌లో నమోదు తప్పనిసరి

మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి అవసరమైన వారు జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలి. ముందుగా సదరు వైద్యులు నిర్ధారించిన తర్వాత తగిన ఫీజు చెల్లించి వివరాలు పొందుపరచాలి. అవయవాలు అందుబాటులో ఉన్న సమయంలో సీనియారిటీ ప్రాతిపదికన వీరికి సమాచారం అందిస్తారు.

పట్టించుకోని ప్రత్యేక బృందం

● సర్వజన వైద్యశాలలో అవయవ మార్పిడికి సంబంధించి ప్రత్యేక బృందం ఉంది. ఇందులో యూరాలజీ, జనరల్ మెడిసిన్, అనస్థీషియా, న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్, ఆసుపత్రి పర్యవేక్షకుడు సభ్యులుగా ఉంటారు. ఈ బృందం బాధిత వ్యక్తి జీవన్మృతి చెందినట్లు నిర్ధారించాల్సి ఉంటుంది. కానీ పెద్దాస్పత్రిలో ఈ బృంద సభ్యులు ఒక్కరోజు కూడా సమావేశమైన దాఖలాలు లేవు.

● కర్నూలు సర్వజన వైద్యశాలలో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేసేందుకు కొన్నేళ్ల కిందటే అనుమతులు లభించాయి. ఇప్పటి వరకు బాధిత కుటుంబ సభ్యుల అంగీకారంతో రెండు మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు మాత్రమే జరిగాయి.

● అవయవదానానికి కుటుంబ సభ్యులను ఒప్పించడం.. అవయవాల సేకరణ.. తరలింపు ప్రక్రియ ఎక్కువగా ఉంటుందన్న ఉద్దేశంతో ఆసుపత్రి అధికారులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

కర్నూలు బస్టాండులో ప్రయాణికుల రద్దీ

సంక్రాంతికి 130 ప్రత్యేక బస్సులు

సంక్రాంతి నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. సంస్థకు ఆదాయం పెంచడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తెచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. గతంలో రోజుకు 2.4 లక్షల మంది ప్రయాణించేవారు. స్త్రీ శక్తి పథకం తర్వాత 3.2 లక్షలకు చేరింది. అందులో 2.9 లక్షల మంది మహిళలే ఉండటం విశేషం.

● సంక్రాంతి పండగ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 13 డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు 130 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పండగ తర్వాత కూడా వీటిని కొనసాగించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

● ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందినవారు విద్య, ఉద్యోగం, వ్యాపారాలు, కోచింగ్ నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు నగరాల్లో ఉంటున్నారు. పండగ నేపథ్యంతో వారంతా స్వస్థలాలకు చేరుకోనున్నారు. 40 మంది కిపైగా ప్రయాణికులు ఉన్నట్లయితే డిపో మేనేజర్లను సంప్రదిస్తే ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

హుళేబీడు.. తాగునీటి గోడు

మండల పరిధిలోని హుళేబీడు గ్రామానికి హాలహర్వి మండలం బాపురం రిజర్వాయర్ నుంచి తాగునీరు సరఫరా కావాల్సి ఉంది. పైపులైను పగిలిపోవడంతో నీటి సరఫరా ఆగిపోయింది. ఇరవై రోజులుగా గుక్కెడు నీరు అందకపోవడంతో జనం అల్లాడుతున్నారు. చివరికి గ్రామానికి కొద్దిదూరంలో ఉన్న సంపు వద్దకు ఆటోలు, ఇతర వాహనాల్లో వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని జనం విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణ

అక్రమాలు ఎండిగట్టాల్సిందే

గత ప్రభుత్వ హయాంలో పక్కదారి ● పురాల్లో కానరాని పచ్చదనం

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో హరితవనాల పేరుతో నిధులు దోచేశారు. ఏపీజీబీసీ (రాష్ట్ర హరిత సుందరీకరణ సంస్థ) ఆధ్వర్యంలో పురపాలక సంఘాల్లో పచ్చదనం పెంపు, సుందరీకరణ, ఉద్యానవనాల అభివృద్ధి పనులు చేపట్టారు. అమృత్ 2.0 ట్రెంచ్-1 కింద రాష్ట్రంలోని సుమారు వంద పురపాలక సంఘాల్లో రూ.189 కోట్లతో పనులు ప్రారంభించారు. కర్నూలు నగరపాలక సంస్థకు రూ.3 కోట్లు, ఆదోని పురపాలక సంఘానికి రూ.2.44 కోట్లు కేటాయించారు. నంద్యాల పురపాలక పరిధిలో ఐదేళ్ల కాలంలో సుమారు రూ.2 కోట్ల వరకు వెచ్చించారు. మొక్కల పేరుతో నాటి పాలకులు దోచేశారు.
– న్యూస్‌టుడే, ఆదోని, నంద్యాల పురపాలకం, ఎమ్మిగనూరు

అడుగడుగునా అవినీతి

● కర్నూలు నగరంలోని అశోక్ నగర్ నీటి ట్యాంకు ప్రాంతంలో పచ్చదనం, సుందరీకరణ, ఆదోనిలో రాంజల చెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టారు. మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, కంచె నిర్మాణం, లైటింగ్, రంగులు వేయడం తదితరాలు చేశారు. ఇందులో భారీగా అక్రమాలు జరిగాయి.

● పనులు చేస్తున్న సమయంలోనే ఆదోనిలో చెరువు కట్ట మట్టి జారిపోయింది. వాకింగ్ ట్రాక్ అధ్వానంగా మారింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. సరిగ్గా ఎన్నికల ముందు చేపట్టిన పనులు కావడంతో అందిన కాడికి బిల్లులు చేసేసుకున్నారు. కొన్ని పనులను గుత్తేదారులు మధ్యలోనే ఆపేశారు.

ఆదోనిలో రాంజల చెరువు గట్టుపై దెబ్బతిన్న నడక మార్గం

విచారణకు ఆదేశం

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో విచారణకు కూటమి ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో జరిగిన పనులు.. ఖర్చు చేసిన నిధులు తదితరాలను ఈ విభాగం విచారించనుంది. ఈ అక్రమాల్లో ఎవరు పాత్రధారులు.. ఎవరు సూత్రధారులో తేల్చనుంది.

ఒక్కటి కనిపిస్తే ఒట్టు

● ఉద్యానవనాలు, రహదారులు, విభాగినులు, ఖాళీ ప్రదేశాలు, మైదానాలు తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఐదేళ్లలో ప్రతి పురపాలక సంఘం పరిధిలో సరాసరిన రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఖర్చు చేశారు. ఎక్కడా ఒక్క మొక్క కూడా కనిపించడం లేదు.

● స్థానిక నర్సరీల నుంచి కాక రాజమండ్రి, కడియం వంటి దూర ప్రాంతాల నుంచి మొక్కలు తెప్పించారు. ఒక్కో మొక్కకు సరాసరిన రూ.100-200 వెచ్చించాల్సి ఉండగా.. రూ.1,000 నుంచి రూ.2 వేల వరకు ఖర్చు చేయడం గమనార్హం.

● రవాణా పేరుతో ఖర్చులు పెంచి దోచుకున్నారు. కనీసం ఆ మొక్కలైనా ఉన్నాయా అంటే కానరావడం లేదు. ఆదోని పట్టణంలో విభాగినుల మధ్యలో నాటిన మొక్కలు వైకాపా ప్రభుత్వం దిగిపోయే సమయానికి ఎండిపోయి తొలగించాల్సిన పరిస్థితి. ప్రతి పురపాలక సంఘం పరిధిలో ఇదే పరిస్థితి నెలకొంది.

క్రీడారత్నం

నంద్యాల పట్టణం జ్ఞానాపురానికి చెందిన రత్నకుమారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తున్నారు. వయసు 50 ఏళ్లపైగా ఉన్నప్పటికీ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో రాణిస్తూ ప్రత్యేకత చాటుతున్నారు. చదువుకునే రోజుల్లోనే జాతీయ స్థాయిలో పతకాలు అందుకున్నారు. నిత్యం రెండు గంటల పాటు సాధన చేస్తున్నారు. గతేడాది మార్చిలో బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో 4×100, 4×400 మీటర్ల పరుగులో బంగారు, వెండి పతకాలు పొందారు. అదే ఏడాది నవంబరులో చెన్నైలో నిర్వహించిన ఏషియా మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నారు. గత నెలలో నెల్లూరులో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 100 మీటర్ల హార్డిల్స్, 800 మీటర్లు, హైజంప్, 4×100 మీటర్ల రిలే, 4×400 మీటర్ల రిలేలో ఐదు బంగారు పతకాలు సాధించారు. ఈనెల చివర్లో కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వయసు సంఖ్య మాత్రమే అని.. పట్టుదల ఉంటే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నట్లు రత్నకుమారి పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

కేసులంటే కాసులే.. విచారణంటే వసూళ్లే

● దారి తప్పుతున్న కొందరు పోలీసు సిబ్బంది
● కఠిన చర్యలు పట్టని ఉన్నతాధికారులు

జిల్లా పోలీసుశాఖలో క్రమశిక్షణ లోపిస్తోంది. నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించాల్సిన బాధ్యతను కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది విస్మరిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి, వసూళ్లకు బరితెగిస్తున్నారు. స్టేషన్‌కు కేసులు వస్తే కొందరికి పండగే. నిందితుల నుంచి భారీ మొత్తం లంచాలు తీసుకుని కేసులను నీరుగారుస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వ్యవస్థ గాడితప్పుతోంది. కొందరు ఖాకీలు వివిధ నేరాల్లో పట్టుపడినా నామమాత్రపు చర్యలతో సరిపెడుతుండటంతో మార్పు రావడం లేదు.
– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం, ఆదోని నేరవిభాగం

దృష్టంతా పంచాయితీలపైనే

జిల్లాలో నాలుగు సబ్ డివిజన్లు, 43 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. అధికార పార్టీ నేతల సిఫారసుల ఆధారంగా ఉన్నతాధికారులు సిబ్బందిని వారు కోరుకున్న పోలీసుస్టేషన్లలో నియమిస్తున్నారు. చాలామంది స్టేషన్ అధికారులు, సిబ్బంది నెలనెలా మామూళ్లు, వివిధ కేసుల్లో పంచాయితీలు చేసి వసూళ్లకు పాల్పడటంపైనే దృష్టి పెడుతున్నారని.. నేరాల నియంత్రణ గురించి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాతనేరగాళ్లపై నిఘా ఉంచి నేరాలకు అడ్డుకట్టవేసే విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. చిన్న చిన్న వివాదాలను పోలీసు స్టేషన్లలో పరిష్కరించకపోవడంతో చాలామంది బాధితులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రావాల్సి వస్తోంది.

అక్రమార్జన కోసం నేరస్థులతో జత

రాజకీయ నేతల అండదండలు, పైఅధికారుల మద్దతుతో కొందరు కిందిస్థాయి పోలీసు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

1 గతేడాది జూన్‌లో కర్నూలు నాలుగో పట్టణ సీఐ మధుసూదన్‌గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ కలిసి ఓ నిందితుడి నుంచి రూ.80 వేలు తీసుకుంటూ అనిశాకు దొరికిపోయారు. అదే ఏడాది ఆదోనికి చెందిన ఓ పోలీసు అధికారి జూదాన్ని ప్రోత్సహించి బదిలీ వేటుకు గురయ్యారు.

2 కర్నూలులోని ముజఫర్‌నగర్‌కు చెందిన కరుడుగట్టిన దోపిడీ దొంగ గోర్లగుట్ట నాగేంద్రతో ఇద్దరు కానిస్టేబుళ్లు, ఓ హోంగార్డు చేతులు కలిపి డబ్బుల కోసం నేరాలను ప్రోత్సహించిన బాగోతం బయటపడటంతో అధికారులు తలలు పట్టుకోవాల్సి వచ్చింది.

3 కోడుమూరు పోలీసు స్టేషన్ సిబ్బంది వివిధ కేసుల్లో సీజ్ చేసి ఠాణా ఆవరణలో పెట్టిన వాహనాలను ఎత్తుకెళ్లి అమ్ముకోవడం వివాదాస్పదమైంది.

4 ఏపీఎస్పీ రెండో పటాలానికి చెందిన ఓ కానిస్టేబుల్ అంతర్రాష్ట్ర దొంగతో జతకట్టి పలు నేరాలు చేయించి జైలుపాలయ్యాడు.

5 నందవరం ఠాణాకు చెందిన ఓ కానిస్టేబుల్ అప్పు వ్యవహారంలో ఓ వ్యాపారిని విచక్షణా రహితంగా కడియంతో కొట్టి గాయపరిచాడు. కర్నూలుకు చెందిన ఓ పోలీసు ఉద్యోగి శివమాల ధరించిన ఓ యువకుడిని బూతులు తిట్టి దాడికి యత్నించిన వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

6 ఇటీవల కర్నూలు మహిళా పోలీసుస్టేషన్ ఎస్సై కిరణ్ ఓ కేసులో నిందితుడిని బెదిరించి రూ.30 వేల లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కి జైలుపాలయ్యారు.

అయిగిరినందిని..

శ్రీశైల క్షేత్రంలో కళాకారుల నృత్యాలు అందరినీ అలరించాయి. హైదరాబాద్, కర్ణాటకకు చెందిన కళాకారిణులు శివాష్టకం, అయిగిరినందిని తదితర గీతాలకు నృత్య ప్రదర్శన చేశారు.
– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

నిట్రవట్టి.. వలసబాట పట్టి

హాలహర్వి మండల పరిధిలోని చాలా ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దాదాపు ముగిశాయి. స్థానికంగా ఉపాధి లభించకపోవడంతో మండలంలోని నిట్రవట్టి గ్రామానికి చెందిన సుమారు 35 కుటుంబాలు తెలంగాణ ప్రాంతానికి పయనమయ్యాయి. – న్యూస్‌టుడే, హాలహర్వి

తరుగుచూస్తే.. కళ్లు చెమిర్చితాయి

● వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల ఆగడాలు
● కానరాని అధికారుల పర్యవేక్షణ

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతేడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు కంటే తక్కువగా మిరప సాగైంది. హెక్టారుకు రూ.లక్షలు వెచ్చించి సాగు చేస్తే దిగుబడులు తగ్గడంతోపాటు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మరోవైపు అరకొరగా వచ్చిన దిగుబడులను అమ్మకానికి తీసుకొస్తే వ్యాపారులు సిండికేటై తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. సరకును వెనక్కి తీసుకెళ్లలేక.. తక్కువ ధరకు అమ్ముకోలేక అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

సంచికి రెండు కిలోల కోత

10 కిలోల ఎండుమిర్చి బస్తా నుంచి 50 కిలోల బస్తా వరకు గోనె సంచి పేరుతో కిలో, తరుగు పేరుతో మరో కిలో చొప్పున ఒక ఎండుమిర్చి బస్తాపై రెండు కిలోల కోత విధిస్తున్నారు. హైదరాబాదు, గుంటూరు మార్కెట్లలో గోనె సంచి, తరుగు కలిపి 1.50 కిలోలు మాత్రమే కోత విధిస్తున్నారు. 51 కిలోలు.. ఆపై ఉన్న బస్తాలకు 3 కిలోల కోత విధిస్తుండటం గమనార్హం. ఈ లెక్కన నెలకు 5 నుంచి 10 క్వింటాళ్ల వరకు తరుగు రూపంలో రైతులకు వాత పెడుతున్నారు. నెలకు కనీసం రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షల విలువ చేసే ఎండు మిర్చి పక్కదారి పడుతోంది. మరోవైపు వ్యాపారులకు మేలు చేసేలా మార్కెట్ కమిటీ వ్యవహరిస్తోందన్న ఆరోపణలున్నాయి.

హమాలీ కార్మికుడే.. కాటాదారుడు

ఎండు మిర్చిని తూకం వేస్తున్నది.. హమాలీ కార్మికుడు. వాస్తవంగా లైసెన్స్ పొందిన కాటాదారుడు తూకాలు వేయాలి. కానీ వారు ఏరోజూ తూకం వేయరు. హమాలీ కార్మికుడు తూకాలు వేస్తున్నా.. మార్కెట్ కమిటీ పట్టించుకోవడం లేదు.

● గుంటూరుతోపాటు కర్ణాటక రాష్ట్రంలోని బ్యాడిగ మార్కెట్లతో పోలిస్తే కర్నూలు మార్కెట్‌లో ఎండుమిర్చి ధరలు తక్కువగానే ఉన్నాయి. రెండో రకం మిర్చి మార్కెట్‌కు వస్తుందన్న ఉద్దేశంతో వ్యాపారులంతా సిండికేటై ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.

● సరకు నాణ్యతగా ఉంటే.. తేమ శాతం ఎక్కువగా ఉందని.. నాణ్యతగా లేదని చెప్పి ధర తగ్గించేస్తున్నారు.

● కర్నూలు మార్కెట్‌కు శనివారం 83 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. మిర్చి సూపర్-10 రకం క్వింటా గరిష్ఠ ధర (రెండో రకం) రూ.16,511, మిర్చి దేవనూరు డీలక్స్ రూ.16,889, తేజరకం రూ.16,340, తాలు రూ.15,609, బ్యాడిగ రూ.10,219, మిర్చి ఆర్మూర్ రకం రూ.11,511కు వ్యాపారులు కొనుగోలు చేశారు. తేజ, బ్యాడిగ, మిర్చి-341 తదితర రకాల ధరలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

రికార్డుల్లో ఉంటారు.. నివాసం ఉండరు

● పంపిణీకి నోచుకోని స్మార్టు కార్డులు

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేలా.. సేవలు పారదర్శకంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టకుండా ప్రణాళికలు రూపొందించింది. సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటికీ వేలాది మంది వీటిని తీసుకోలేదు. వీరి జాడ కానరావడం లేదు. అసలు వీరు ఉన్నారా? లేదా? అన్న వివరాలు సేకరించడంలో పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

కార్డులు	కర్నూలు	నంద్యాల
మొత్తం	6,68,944	5,32,570
పంపిణీ	6,19,846	4,96,676
పెండింగ్	49,098	35,894

● ఉమ్మడి జిల్లాకు గతేడాది సెప్టెంబరు నెలాఖరులో స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితోపాటు డీలర్ల చేత పంపిణీ చేశారు. కర్నూలు 92.66, నంద్యాల జిల్లా పరిధిలో 93.85 శాతం కార్డుల పంపిణీ పూర్తైంది. ఇప్పటికీ 84,992 స్మార్ట్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. అసలు వీరు ఉన్నారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

● గతంలో వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామ, వార్డు వాలంటీర్లు.. కుటుంబాలను ఇష్టానుసారంగా క్లస్టర్ మ్యాపింగ్ చేశారు. ఫలితంగా స్మార్ట్ కార్డుల పంపిణీలో సమస్యలు ఎదురయ్యాయి.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

వీఆర్‌కు ఆ నలుగురు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఓ పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు పడినట్లు తెలిసింది. ఆ నలుగురు పోలీసులు హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని బెదిరించి రూ.లక్షల్లో డబ్బు వసూలు చేసి వదిలేశారని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారి వారిని వీఆర్‌కు ఆదేశించినట్లు సమాచారం.

వసూళ్ల జాతర

● రూ.50 నుంచి రూ.100 అదనం

ఎమ్మిగనూరు జాతరకు ఎంతో పేరుంది. నెల రోజులపాటు జరిగే జాతరలో వ్యవసాయ పరికరాలతోపాటు పశువులను విక్రయానికి ఉంచుతారు. వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేస్తారు. మున్సిపల్ నిబంధనల మేరకు నిర్ణయించిన మొత్తం మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా గుత్తేదారులు అ‘ధనం’ వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ పట్టించుకునేవారే కరవయ్యారు.
– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అమ్మకానికి తెచ్చిన సామగ్రి

పశువుల సంతలో దోపిడీ

ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర జాతరలో పశువులను సంతకు తెచ్చి అమ్మకాలు చేస్తారు. ప్రస్తుతం మంత్రాలయం రహదారిలో సంత ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 800 కాడెద్దులను అమ్మకానికి తెచ్చారు. మున్సిపల్ నిబంధనల మేరకు రూ.200 వసూలు చేసి రసీదు ఇవ్వాలి. గుత్తేదారు పశువుకు అదనంగా రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా రూ.అర లక్షకు పైగానే వసూలు చేశారు. ఎద్దుల సంతలోనే గజ్జెలు, ఇతర సామగ్రి అమ్మకానికి సంబంధించి పది దుకాణాలు ఏర్పాటయ్యాయి. వీరి నుంచి రూ.400 నుంచి రూ.500 వరకు అక్రమంగా వసూళ్లకు పాల్పడటం గమనార్హం.

ప్రతి దుకాణం నుంచి..

పట్టణంలోని తితిదే కల్యాణ మండపం సమీపంలో ఎద్దుల బండ్లు, చక్రాలు, ఇనుప సామగ్రి, విత్తనం గొర్రు, వరికోత కొడవళ్లు తదితర సామగ్రితో 50కిపైగా దుకాణాలు ఏర్పాటయ్యాయి. వీరి నుంచి వాస్తవంగా రూ.30 తీసుకోవాల్సి ఉండగా.. అదనంగా రూ.40 నుంచి రూ.50 వరకు వసూలు చేయడం గమనార్హం. 30 మిఠాయి అంగళ్లు ఏర్పాటవగా.. వీరి నుంచి అదనంగా రూ.100 వరకు దోచుకున్నారు. జాతరలో అన్ని దుకాణాల వద్ద నుంచి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేయడం గమనార్హం.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

అమ్మవారి వైభవం.. భక్తజన సంబరం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజల్లో భాగంగా అర్చకులు గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై ప్రబంధంలోని పాశురాన్ని స్వామికి విన్నవించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

– న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

ఆకాశానికి హంద్రీనీవా

ఓబులాపురం (డోన్), న్యూస్‌టుడే: మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం వద్ద శనివారం హంద్రీనీవా కాల్వ ద్వారా పైపులైన్‌తో చెరువులు నింపే పథకంలోని పైపులైన్ లీకేజీకి గురికావటంతో పెద్దఎత్తున నీరు ఎగిసిపడుతోంది. ప్రధాన రహదారికి సమీపంలోనే సుమారు 50 అడుగులకు పైగా నీరు ఎగిసిపడుతుండటంతో స్థానికులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పరిస్థితిని పరిశీలించారు. మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

సీఎం చంద్రబాబును కలిసిన తెదేపా నేతలు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండలానికి చెందిన తెదేపా రాష్ట్ర కార్యదర్శులు తుగ్గలి నాగేంద్ర, తిమ్మయ్యచౌదరి శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవి కాకుండా తనకు రాష్ట్ర స్థాయిలో పదవి ఇవ్వాలని సీఎంను కోరినట్లు తుగ్గలి నాగేంద్ర తెలిపారు. చాలా ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తిమ్మయ్యచౌదరి తెలిపారు. నాగేంద్ర గతంలో రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ ఛైర్మన్‌గా పనిచేయగా, తిమ్మయ్య చౌదరి మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఇద్దరి అభిప్రాయాలు విన్న చంద్రబాబు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న నాగేంద్ర

వెలుగులు మరిచి ముళ్ల పొదల్లో దాచి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన 220కేవీ ఉప విద్యుత్తు కేంద్రం అలంకారప్రాయంగా మారింది. రూ.15కోట్లతో ఏర్పాటు చేసిన కేంద్రం అధికారుల నిర్లక్ష్యం, పాలకుల స్వార్థం కారణంగా పిచ్చిమొక్కలు, కంపచెట్లతో నిండిపోయింది. ఏళ్లుగా నిరుపయోగంగా ఉండటంతో కేంద్రంలోని పరికరాలు తుప్పుపట్టి పోయాయి.

ఉప కేంద్రంలో పెరిగిన కంపచెట్లు

● ఈ పథకాన్ని 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అప్పట్లో ఈ కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా ఇచ్చి పంపింగ్ చేశారు. ఇక్కడ 12 పంపులతో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం, నాలుగు పంపులతో కేసీ పథకాలు రెండూ ఉన్నాయి. రాయలసీమకు కీలకంగా ఉన్న పథకం వద్ద 220కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని నిర్మించారు. రెండు శాఖల సమన్వయ లోపం కారణంగా ఈ కేంద్రాన్ని నిరుపయోగంగా వదిలేసినట్లు తెలిసింది.

● వీటికి మరమ్మతులు చేయడానికి రూ.5కోట్లు అవుతుండటంతో ఏ శాఖ ముందుకు రావడం లేదు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటిని తరలించాలంటే కొత్త ఉప విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. దీన్ని అప్పనంగా కొట్టేసేందుకు ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటిని తరలించేందుకు అవసరమైన విద్యుత్తు కోసం నిరుపయోగంగా ఉన్న ఈ కేంద్రాన్ని తమకు అప్పగిస్తే మరమ్మతులు చేసుకొని ఉపయోగించుకుంటామని సంబంధిత గుత్తేదారుడు అధికారుల వద్ద ప్రతిపాదన పెట్టినట్లు తెలిసింది. పారిశ్రామిక వాడకు అప్పగిస్తే భవిష్యత్తులో స్థానిక పథకాలకు విద్యుత్తు వినియోగంపై సమస్య రావచ్చని పలువురు చర్చించుకుంటున్నారు.

మల్లన్న దర్శనం.. నేతల లేఖాస్త్రం

ఈనాడు, కర్నూలు: శ్రీశైల మల్లన్న దర్శనానికి సిఫార్సు లేఖల తాకిడి పెరగడంతో ఆలయ సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇందులో ఓ ఎమ్మెల్యేకు చెందినవే ఎక్కువగా ఉంటున్నాయి.. అనుమతి ఇవ్వకుంటే ప్రైవేటు సైన్యం నేరుగా దర్శనం చేయిస్తుండటం కలవరపరుస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో శ్రీశైలం దేవస్థానం అధికారులూ వీఐపీ బ్రేక్ దర్శనం లేఖలిచ్చే అవకాశం కల్పించారు. ఒక్కో లేఖపై ఆరుగురికి స్పర్శ దర్శనాలు, ఇతర సేవలకు సంబంధించిన టికెట్లు ఇస్తారు. తెలుగు రాష్ట్రాల శాసనసభ్యులతోపాటు దేశంలోని ఏ ఎమ్మెల్యే సిఫార్సు లేఖ ఇచ్చినా వివిధ సేవల టికెట్లు విక్రయిస్తారు. సిఫార్సు లేఖల్లో ఎక్కువగా స్పర్శదర్శనం కోసం ఉంటున్నాయి.

నిత్యం 450 టికెట్లు అందుబాటులో

● శని, ఆది, సోమవారాల్లో ఉదయం 7 గంటలు, 11.45, రాత్రి 9 గంటలకు స్పర్శ దర్శనానికి వీలు ఉంటుంది. మిగిలిన రోజుల్లో తెల్లవారుజామున 5.30, ఉదయం 11.30, రాత్రి 7.30 గంటలకు స్పర్శ దర్శనం చేసుకోవచ్చు. ఈ దర్శనానికి సంబంధించి ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచగానే క్షణాల్లో బుక్ చేసుకొంటున్నారు.

● నేరుగా వచ్చి స్పర్శ దర్శనం చేసుకోవాలంటే గత మూడున్నరేళ్లుగా కరెంట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పలువురు సిఫార్సు లేఖలు తీసుకొస్తున్నారు. ఆయా లేఖల ఆధారంగా రోజుకు అత్యధికంగా 450 టికెట్ల వరకు ఇస్తున్నారు.

ఆ ఒక్క ఎమ్మెల్యేవే ఎక్కువ

● శ్రీశైలానికి వస్తున్న సిఫార్సు లేఖల్లో అత్యధిక లేఖలు ఓ ఎమ్మెల్యేవి ఉండటం గమనార్హం. రోజుకు కనీసం 20కి తక్కువ లేకుండా సదరు ప్రజాప్రతినిధికి చెందిన లేఖలుంటున్నాయని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

● ప్రత్యేకించి శని, ఆది, సోమవారాల్లో భక్తుల ఎక్కువ.. ఆయా రోజుల్లోనూ సిఫార్సు లేఖలు ఉంటున్నాయి. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటే స్పర్శ దర్శనానికి బదులు రూ.500 టికెట్‌తోనే వీఐపీ బ్రేక్ దర్శనం పేరుతో అలంకార దర్శనానికి అనుమతిస్తున్నారు.

● ఆయా సిఫార్సు లేఖల ఆధారంగా అధికారులు టికెట్లు ఇవ్వకుంటే వారికి సంబంధించిన భక్తులను ఎలాంటి టికెట్లు లేకుండానే నేరుగా ఆలయంలోకి పంపే ఏర్పాట్లూ చేసుకున్నారు. ఇందుకోసం శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోనే కొంతమందితో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారన్న విమర్శలున్నాయి.

ప్రైవేటు సైన్యం పెత్తనం

● లేఖలు ఎక్కువగా వస్తున్న ఎమ్మెల్యేకు సంబంధించిన ప్రైవేటు సైన్యానికి నాయకత్వం వహిస్తున్న కొందరు ఆలయ భద్రతా సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన భక్తులను నేరుగా లోపలికి పంపుతున్నారన్న విమర్శలున్నాయి.

● గుర్తింపు కార్డులు పరిశీలించకుండా ఆలయ భద్రతా సిబ్బంది లోపలికి పంపుతుండటంతో ఆలయ భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఆలయానికి వచ్చే ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

● గతంలో ఇలానే కొందరు తలనీలాల టెండర్లలో జోక్యం చేసుకోవడంపై విశ్వహిందూ పరిషత్ శ్రీశైలం ప్రఖండ విభాగం కార్యదర్శి కాశయ్య శుక్రవారం దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేశ్‌నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతులను ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, ఈవోలకు పంపారు.

అంగన్‌వాడీలకు ఆరోగ్య రక్ష

★ మెడిసిన్ కిట్లతో పిల్లలకు ప్రాథమిక వైద్యం

ఆరోగ్య పెట్టెలో ఉన్న మందులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం బాల చదువుకు, ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తోంది. చిన్నారుల చదువు, ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వ గణితం వంటి అంశాలున్న నవచేతన, ఆధార్ శిల అనే పుస్తకాలను అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసింది. బాలబాలల్లో చిన్నారుల ఆరోగ్యం కోసం ఇటీవల ఆరోగ్య పెట్టెలు(మెడిసిన్ కిట్లు) కూడా ఇచ్చింది. ఇందులో పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సహాయం అందించడానికి ఉపయోగపడే మందులు ఉంటాయి.

● గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆరోగ్య పెట్టెలను అందించకుండా అలక్ష్యం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాజాగా రెండోసారి మెడిసిన్ కిట్లు అందజేసింది. దీంతో చిన్నారులు ఆరోగ్యానికి గురైనా, గాయపడినా అక్కడికక్కడే ప్రాథమిక వైద్యం అందిస్తారు.

● నంద్యాల జిల్లాలో ఐసీడీఎస్ పరిధిలో 6 ప్రాజెక్టులు, 1663 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 98,821 మంది పిల్లలు ఉన్నారు. వీరందరికీ అత్యవసరమైన సమయంలో మెడిసిన్ కిట్లు ఉపయోగపడతాయి.

11 రకాల మందులు

అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన ఆరోగ్య పెట్టెల్లో పిల్లలకు జ్వరం వస్తే పారాసిటామల్ సిరప్, గాయాలకు నియోమైసిన్ ఆయింట్‌మెంట్, చెవిపోటుకు చుక్కల మందు, తెగిన గాయాలకు అయోడిన్, దగ్గు, జలుబు మందు, నీళ్ల విరోచనాలకు, చేతులు శుభ్రంగా కడుక్కోవడానికి ద్రావణం, కాటన్, రోలర్ బ్యాండేజ్ వంటి 11 రకాల మందులు ఉంటాయి. అత్యవసరమైన సమయంలో వీటిని ఉపయోగించి ప్రాథమిక వైద్యం అందజేస్తారు. వీటిని ఎలా ఉపయోగించాలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

ఆదోని జిల్లా సాధనకు కలిసికట్టుగా ఉద్యమించాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ప్రజలంతా కలిసికట్టుగా ఉద్యమించాలని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, కోదండ, దస్తగిరినాయుడు, అశోకానందరెడ్డి, కుంకునూరు వీరేశ్, టి.వీరేశ్ పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా కోసం ఐకాస ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారానికి 55వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో భాజపా నార్త్ జోన్ నాయకులు మహాదేవ, చంద్ర, రామకృష్ణ, శ్రీకాంత్, యువరాజ్, రామాంజనేయులు, మహాదేవ, విజయ్‌కుమార్ తదితరులు కూర్చొని మద్దతు తెలిపారు. అలాగే రిలే దీక్షలకు పట్టణంలోని న్యూ గాంధీ నగర్ వాసులు మద్దతు తెలిపారు.

పట్టణంలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న భాజపా నాయకులు

ఉపాధిహామీ చట్టం రద్దుతో కార్మికులకు తీవ్ర నష్టం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేస్తే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, వలసలు పెరిగే ప్రమాదముందని విశ్రాంత ఐఏఎస్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు పేర్కొన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఏస్ చట్టం రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వామపక్ష పార్టీల ప్రతిపాదనతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో చర్చించి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తాను కర్నూలు జిల్లా కలెక్టర్‌గా పనిచేసే సమయంలో పశ్చిమ ప్రాంతంలో కరవు కారణంగా వలసలు అధికంగా ఉండేవన్నారు. ఈ పథకం ఏర్పాటుతో పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ పథకాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారో కేంద్ర ప్రభుత్వ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కొత్త చట్టంలో 125 రోజుల పనిదినాలు కల్పిస్తామనడం అబద్ధమన్నారు. మాజీ ఎమ్మెల్సీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జల్లి విల్సన్ మాట్లాడుతూ ఈనెల 14న భోగి మంటల్లో కొత్త పథకం ప్రతులను దహనం చేయాలని పిలుపునిచ్చారు. 30న సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని, కొత్త చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని, 60 రోజుల విరామం ఎత్తివేయాలని, ఉపాధి కూలీకి రూ.12 వేలు భృతి ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ ప్రవేశపెట్టిన తీర్మానాలను సదస్సులో ఆమోదించారు. డీసీసీ అధ్యక్షుడు క్రాంతినాయుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమలింగప్ప, కృష్ణ, రామకృష్ణరెడ్డి, కోటేశ్వరరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు

క్వింటా రూ.8 వేలతో కందుల కొనుగోలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో జనవరి 2 నుంచి కందుల కొనుగోళ్లు ప్రారంభించినట్లు మార్క్‌ఫెడ్ డీఎం రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటా రూ.8 వేలతో కందులను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. కందులలో గరిష్ఠ తేమ శాతం 12 శాతంలోపు ఉండాలన్నారు. జిల్లాలోని 350 రైతు సేవా కేంద్రాల పరిధిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మద్దతు ధరకు కందులను విక్రయించాలనుకునే రైతులు రైతుసేవా కేంద్రాలను సంప్రదించి సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 5,379 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నట్లు వివరించారు.

వార్డుల్లో వసూళ్ల ప్లానర్లు

నంద్యాల మున్సిపాలిటీలో 'వార్డు ప్లానర్స్' ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌లకు అవకాశం కల్పించింది. ఈ వెసులుబాటును ఆసరాగా చేసుకుని పట్టణ ప్రణాళిక విభాగంలో చక్రం తిప్పుతున్నారు. భవనాల నిర్మాణం, అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణలో 'చేతివాటం' ప్రదర్శిస్తున్నారు. నంద్యాల పురపాలక పరిధిలో 42 మంది వార్డు ప్లానర్స్ ఉన్నారు. వీరు సచివాలయాల్లో ఉదయం మాత్రమే ఉంటున్నారు. రెండు వర్గాలుగా చీలి పట్టణ నడిబొడ్డున రెండు ప్రైవేటు కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. సచివాలయాల నుంచి భవనాలు, ఇళ్ల నిర్మాణం, లేఅవుట్, అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దస్త్రాలు మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్‌కు చేరుకుంటుండగా అక్కడ ప్రాథమిక పరిశీలన తర్వాత తిరిగి సచివాలయ ప్లానర్స్‌కు దస్త్రాలు చేరుకుంటున్నాయి. ఇక్కడి నుంచే అసలు కథ ప్రారంభమవుతుంది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

రియల్టర్ ఆధిపత్యం

● టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పేది ఒక 'రియల్టర్'. ఈయన ఓ నేతకు సన్నిహితుడు. ఏడాదిన్నరగా మున్సిపాలిటీలో ఆధిపత్యం చెలాయిస్తున్నారు.

● ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌ల కింద దరఖాస్తు చేసుకున్న ఫైల్‌ను పరిశీలించి 30 అడుగుల రోడ్డు, వీఎల్‌టీ, ఇంటి, కుళాయి పన్నులు చెల్లించి రెండు అంతస్తులు ఉన్న భవనానికి ఒక ధర, మూడు అంతస్తులు, ఆపైన ఉన్నవాటికి ఒక ధర అనధికారికంగా వసూలు చేస్తున్నారు.

● 20 అడుగుల రోడ్డు ఉండి, మిగతావి సరిగా లేకుంటే రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణానికి సంబంధించి మున్సిపాలిటీకి చెల్లించే రుసుం కాకుండా ఈయనకు ప్రత్యేకంగా ఫ్లాట్‌కు ఇంత చెల్లించుకోవాల్సిందే.

● స్థిరాస్తి వెంచర్లు వేసినా విస్తీర్ణాన్ని బట్టి 'కప్పం' కట్టాల్సిందే. లేకుంటే అనుమతులు రావు. అనధికారికంగా వేసినా గుర్తించి చర్యలు తీసుకునేలా మున్సిపాలిటీలో ఏర్పాట్లు చేసుకున్నారు.

రూ.10 వేల వరకు వసూలు

● ప్లానర్స్‌ను వారి ప్రైవేట్ కార్యాలయాల్లో కలవాలి. అక్కడే లావాదేవీలు చేసుకుంటున్నారు. అక్కడ సంతృప్తి పరచకపోతే ఆ దస్త్రానికి బిల్డింగ్ ఇన్‌స్పెక్టరు నుంచి టీపీఎస్, టీపీవో, ఏసీపీ ఇలా దశలవారీగా కొర్రీలు పెడుతున్నారు. అన్నీ కుదిరితే మాత్రం రోజుల వ్యవధిలో 'ఓకే' అవుతుంది.

● ప్లానర్స్ వద్దకు వచ్చిన దస్త్రానికి అన్నీ అనుమతులున్నా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌ల కింద ప్రత్యేకంగా రుసుం చెల్లిస్తున్నా వీరికి ఎంతోకొంత ఇచ్చుకోకుంటే పెండింగ్‌లో పెడతారు. వీరికి అండగా నలుగురు ప్రైవేట్ లైసెన్సుడు సర్వేయర్లు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. వీరు దస్త్రాన్ని అమాంతం పరిశీలించి 'లొసుగులు' కనిపెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

మాట్లాడుతున్న ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శి సత్యరవికుమార్

ధర్మ రక్షణకు నిబద్ధతతో పనిచేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ధర్మ రక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు నిబద్ధత, సమర్పణాభావంతో పనిచేయాలని ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్ పిలుపునిచ్చారు. కర్నూలు నగర శివారులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న వీహెచ్‌పీ దక్షిణాంధ్ర రాష్ట్ర సమావేశాలను రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాళిగి వ్యాసరాజ్‌లతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థలో బాధ్యతలు తీసుకున్న వారు కార్యకర్తల ఆర్థిక, సామాజిక స్థితిగతుల మెరుగుకు సహకరిస్తే సంస్థ విస్తరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల బజరంగ్ దళ్ కన్వీనర్ వీరకుమార్‌స్వామి, కేంద్రీయ గోరక్షా కోకన్వీనర్ ఆకారపు కేశవరాజు, సహ కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు, విశేష సంపర్క్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, ప్రసార విభాగ్ కన్వీనర్ మాళిగి భానుప్రకాశ్, 16 జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

పందిపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి చెప్పారు. కల్లూరు పరిధిలోని పందిపాడు సచివాలయంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా శనివారం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పాత భూహక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఎల్పీఎం వంటి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆమె అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

శాయ్ కేంద్రాన్ని తరలించొద్దు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ (శాయ్) కేంద్రాన్ని ఇక్కడి నుంచి తరలించి రాయలసీమ క్రీడాకారులకు అన్యాయం చేయవద్దని క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య, స్కేటింగ్ సంఘం కార్యదర్శి సునీల్‌కుమార్, సాఫ్ట్‌బాల్ కార్యదర్శి గంగాధర్ ఆ సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. శాయ్ కేంద్రాన్ని కర్నూలులో కొనసాగించాలంటూ శనివారం క్రీడా సంఘాల జేఏసీ నాయకులు ధ్యాన్‌చంద్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. క్రీడా కేంద్రాన్ని తరలిస్తే జిల్లాలో క్రీడల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. విలువిద్య సంఘం కోశాధికారి మురళీమోహన్‌రావు, నెట్‌బాల్ సంఘం కన్వీనర్ బి.విజయ్‌కృష్ణరావు, ఆట్యా పట్యా కార్యదర్శి జయపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు చరణ్, న్యాయవాదులు బాలాజీరెడ్డి, జేఏసీ నాయకుడు దినకర్, బాస్కెట్‌బాల్ సీనియర్ క్రీడాకారుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన సదస్సులు, తనిఖీలు నిర్వహించాలని సీఐ, ఎస్సైలను ఆదేశించారు. స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్కీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్: 99853 43829

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

8 Victory Apartments Each 35 Lks, Ready to Occupy for Details Contact Mr. M.Srinivasulu ✆ 90005 19939, 96668 97757, Two Bed Rooms, Plinth Area 1080 Sq.Ft Including Common area Location on Nandyal Main Road, Near T.G.V. Vysya Hostel. No Agents Pelase.

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2200 Sft) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

HOUSE FOR SALE

కర్నూలు శ్రీరామ్ నగర్, C-క్యాంపు రైతు బజార్ లైన్, శ్రీచైతన్య స్కూలు దగ్గర, శివాలయం వీధిలో 2.75 సెంట్ల ఇల్లు అమ్మబడును. సంప్ర: 99855 45066.

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 97423 34939, 81476 64939.

మామిడితోట అమ్మకమునకు కలదు. విస్తీర్ణం 6 ఎకరాల 27 సెంట్లు ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ గ్రామం. సంప్ర: 90000 99494.

PLOT FOR SALE

OPEN Plot for Sale. Size 60X40 (5.5 Cents) North Face beside OMNI Hospital, Budhawar Peta, Kurnool. Neelakantesh: 93947 08458.

కర్నూలు - క్రిష్ణా నగర్ & వివేకనంద నగర్ నందు ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: సుబ్రమణ్యమ్. ✆ 92902 03869.

SHOP FOR SALE

శశికాంత్ ప్లాజా బిర్లాకాంపౌండ్ కర్నూలు నందు 2nd Floor Room No.8 సైజు 22.6X10 మరియు 292.5 Sft. కామన్ ఏరియా శశికాంత్ ప్లాజా నందు అమ్మబడును. సంప్ర: 96768 44847.

TO LET

కర్నూలు - అశోక్ నగర్ H.No.45/24-25-d8-b, శ్రీకృష్ణ కాలనీ ఉత్తరం గేటుపైను 2 BHK ఇండిపెండెంట్ హౌస్ కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. Cell: 75692 80930.

COMMERCIAL

కర్నూలు - హైదరాబాద్ రోడ్డు పంచలింగాల తరువాత మెయిన్ రోడ్డు నందు తాజ్ హోటల్ - కంచికేప్ మధ్యన చుట్టూ కాంపౌండ్ వాల్ కల్గిన 50 సెంట్ల కార్నర్ బిట్టు (100X200) స్థలం బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 94402 94046, 94402 82624.

కర్నూలు మద్దూరు నగర్ దగ్గర, OCM టైలర్ షాపు ప్రక్కన 2+4 షాపులు బాడుగకు కలవు. షాపులకు, క్లినిక్స్ కు అనుకూలం. సంప్ర: 98492 26953.

JOBS

పార్ట్‌టైం/ ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కల్గిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ RMLS ✆ 80086 08966.

Hyd సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచి జీతం, భోజనం, వసతి ✆ 98662 52220.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్ డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 96527 02424.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కర్నూలులో శ్రీ మల్లికార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, 5సం|| అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆ 98493 50328.

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం|| నుండి రాత్రి 7 గం|| వరకు ✆ 98493 50328.

ప్రముఖ మెకానిక్ వర్క్ షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 94948 37387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో + వ + జీ. ✆ 99490 21122, 96764 91122.

ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్ వైజర్స్ & క్లర్కులు కావలెను & ఆళ్లగడ్డ ఆఫీస్ క్లర్క్ కావలెను. సెల్: 80198 66565, 83097 96059.

FACULTY/ TEACHERS

WANTED P.R.O's Junior Leturer's Subject: Botany, Physics, Chemistry, Maths. ✆ 97014 78481, 80198 38080.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

డా॥ బి.శ్రీదివ్యరెడ్డి, MD, DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్‌లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799.

ENT

డా॥ M.కృష్ణచైతన్య, M.S., ENT, చెవి,ముక్కు, గొంతు వైద్య నిపుణులు. శ్రీచైతన్య ENT కేర్ సెంటర్ Opp: ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసు N.R.పేట, కర్నూలు. ✆ 99595 84877/ 94947 70749.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహాత్ముల స్ఫూర్తిని కొనసాగించాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పులె, ఆమె స్నేహితురాలు ఫాతిమా షేక్‌లు పేద మహిళల జీవితాల కోసం పోరాటం చేశారని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, గౌరవ అధ్యక్షుడు రామశేషయ్య అన్నారు. ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పులే, ఫాతిమా షేక్‌ల జయంతి వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. చిత్రపటాలకు నివాళి అర్పించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని హక్కుల కోసం పోరాడాలన్నారు.

పత్తి క్వింటా గరిష్ఠ ధర రూ.8,338

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు.. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.5000, గరిష్ఠంగా రూ.8338, మధ్య ధర రూ.7789. వేరుసెనగ రూ.5299-7300-6900, ఆముదాలు రూ.5099-6112-5455, కందులు రూ.2869-6911-6911 పలికాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

హాలహర్వి: ?: ఛత్రగుడి నుంచి సరిహద్దు వరకు రహదారి గుంతలు పడి వాహనాలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వెంటనే మరమ్మతులు చేయించాలి. **- బసవరాజు, హాలహర్వి**

✔: రహదారి నిర్మాణ పనులకు రూ.1.82 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభిస్తాం. **- సోమప్ప, పీఆర్ ఏఈ**

ఆదోని పురపాలకం: ?:పట్టణంలోని హొన్నాజీపేట నుంచి పాత గౌరిగోపాల్ ఆస్పత్రి మలుపు రహదారిలో సీసీ కల్వర్టు సగం లేక జనం ప్రమాదాల బారిన పడుతున్నారు. పూర్తిస్థాయిలో నిర్మించి రాకపోకలకు అంతరాయం తొలగించాలి. **- ఈరన్న, ఆదోని** ✔:ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.

- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర: ?:మద్దికెరలోని ఎస్సీ కాలనీలకు వెళ్లే దారిలో కాలువపై నిర్మించిన కల్వర్టు ప్రమాదకరంగా మారింది. చర్యలు చేపట్టాలి. **- మునిస్వామి, మద్దికెర**

✔: పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వర్లు, ఏఈ, మద్దికెర

జిల్లా సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేద్దాం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు పత్తికొండలో సోమవారం నుంచి దీక్షలు చేపట్టేందుకు అన్ని పార్టీల నాయకులు, మేధావులు, విద్యావంతులు కలిసి రావాలని ఆదోని జేఏసీ నాయకుడు నూర్ అహ్మద్ పిలుపునిచ్చారు. పత్తికొండ సాయిబాబా ధ్యాన మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన నూతన ఐకాస సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా సాధన పోరాటం మరింత ఉద్ధృతం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర నేత పి.రామచంద్రయ్య, థామస్, నరేంద్రయాదవ్, జయరాముడు, కోదండ, దస్తగిరినాయుడు తదితరులు పాల్గొన్నారు. నూతన జేఏసీ కన్వీనర్‌గా మద్దికెర మండలం బురుజుల గ్రామానికి చెందిన నాగభూషణంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఆధ్వర్యంలో ఐక్య ప్రదర్శన

బైపాస్ ప్రారంభమైనా.. ట్రాఫిక్ చిక్కులే

★ అధ్వానంగా శిరుగుప్ప- ఆలూరు బైపాస్ రహదారి ★ పట్టణంలో నుంచే భారీ వాహనాల రాకపోకలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోనిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పట్టణంలో జాతీయ రహదారి-167కు అనుసంధానంగా బైపాస్ రహదారి నిర్మించారు. నిర్మాణ పనులు గత నెలలో పూర్తవడంతో దీని మీదుగా వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. కానీ.. ఎమ్మిగనూరు నుంచి మాధవరం, శిరుగుప్ప వైపు రాకపోకలు సాగించే భారీ వాహనాలు మాత్రం బైపాస్ మీదుగా కాకుండా పట్టణ ప్రధాన రహదారి మీదుగానే వెళ్తుండటంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది.

● పట్టణంలోని ఎమ్మిగనూరు జాతీయ రహదారిలోని ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా జాతీయ రహదారి బైపాస్ నిర్మాణం చేపట్టారు. దాదాపు రూ.243 కోట్ల వ్యయంతో 7.3 కి.మీ మేర నిర్మాణం చేపట్టారు. గత నెలలో పనులు పూర్తవడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఆస్పరి రహదారి మీదుగా ఆలూరు రహదారి వరకు నిర్మాణం చేపట్టడమే గాక.. ఆస్పరి రహదారి వద్ద, రైల్వే వంతెన వద్ద ఆకాశవంతెనలు నిర్మించారు. అయినా దీనిపై రాకపోకలకు ఆసక్తి చూపడం లేదు.

గుంతలు పడిన శిరుగుప్ప- ఆలూరు బైపాస్ రహదారి

గుంతల కారణంగానే..

ఎమ్మిగనూరు వైపు నుంచి శిరుగుప్ప, మాధవరం వైపు రాకపోకలు సాగించే భారీ వాహనాలు ఈ బైపాస్ రహదారి మీదుగా వెళితే ఆదోనిలోని శిరుగుప్ప- ఆలూరు బైపాస్ రహదారి మీదుగా రాకపోకలు సాగించాలి. 2.5 కి.మీ ఉండే ఈ మార్గం గుంతలు పడి శిథిలావస్థకు చేరింది. దీంతో భారీ వాహనాలు ఇటుగా రాకపోకలు సాగించేందుకు ఆసక్తి చూపడం లేదు. అటుగా వెళితే తమ వాహనాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అందుకే పట్టణం మీదుగా రాకపోకలు సాగిస్తున్నట్లు చెబుతున్నారు. మరమ్మతులు చేపడితే పట్టణంలో కొంతవరకు ట్రాఫిక్ సమస్య తీరుతుందంటున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

- అబ్దుల్ గౌస్, సీఐ, ట్రాఫిక్ పోలీసుస్టేషన్

ఆదోనిలో బైపాస్ రహదారి గత నెలలోనే ప్రారంభమైంది. దీనిపై భారీ వాహనాలు రాకపోకలు సాగించేలా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నాం. శిథిలమైన శిరుగుప్ప- బైపాస్ రహదారి సైతం మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

వైకాపా ప్రభుత్వంలో ఆగిపోయిన నిర్మాణాలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో హెల్త్‌క్లినిక్ నిర్మాణాలు, ప్రభుత్వ భవనాలు నిలిచిపోయి, అసంపూర్తిగా ఉన్నాయని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. ఆదోని మండలం పెద్దహరివాణంలో శనివారం నిలిచిపోయిన హెల్త్ క్లినిక్‌ను దేవేంద్రప్ప పరిశీలించారు. రాబోయే మూడేళ్లలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు.

అసంపూర్తిగా ఉన్న హెల్త్ క్లినిక్‌ను పరిశీలిస్తున్న దేవేంద్రప్ప

రాయలసీమకు తీరని అన్యాయం

ఆదోని గ్రామీణం: గత ప్రభుత్వ పాలనలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగిందని తెదేపా మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గడ్డ ఫకృద్దీన్ అన్నారు. ఆదోనిలో శనివారం ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం దాదాపు రూ.3890 కోట్లతో 738 కి.మీ కాల్వలను వెడల్పు చేస్తూ కృష్ణ నుంచి ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్న సంకల్పంతో పనిచేస్తోందన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.10 కోట్లు మంజూరు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సమీపంలోని పాలుట్ల రంగస్వామి దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారంతో రూ.1.10 కోట్లు మంజూరైనట్లు తెదేపా నాయకులు చెర్లకొత్తూరు పుల్లయ్య, రామకోటేశ్వర్ తెలిపారు. ఈ నిధులతో 3 అంతస్తుల రాజగోపురం, ఆళ్వార్ మండపం, కళ్యాణ మండపం, ధ్వజస్తంభం, ప్రాకార నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో మద్దిలేటి, దేవాలయ ఇంజినీర్ రవి, ఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై చర్చిస్తున్న గ్రామస్థులు

పశువుల తొట్టి.. వ్యర్థాలతో నిండి

మద్దికెరలో పశువుల దాహార్తి తీర్చేందుకు వాటర్‌షెడ్ పథకం నిధులతో నిర్మించిన పశువుల తొట్టి ఆనవాళ్లే కోల్పోయింది. గతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డ ఈ తొట్టి నిర్వహణను పంచాయతీ అధికారులు, సిబ్బంది గాలికొదిలేశారు. దీంతో ఇది మురుగుకు నిలయంగా మారింది. ప్రస్తుతం వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించే కుప్పతొట్టెలా మారిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దికెర

వనం కాదు.. వాగే

ఈ చిత్రంలో కనిపిస్తున్నది వనం అనుకుంటే పొరపాటే. హాలహర్వి మండలం బేవినహాల్ గ్రామ శివారులో ప్రవహిస్తున్న కల్లవాగు. ఈ వాగుకు అనంతపురం జిల్లా పరిధిలో పలు గ్రామాల నుంచి వర్షపు నీరు చేరతాయి. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెట్లు పెరిగిపోయాయి. భారీ వర్షాల సమయంలో నీటి నీటి ప్రవాహం ముందుకు సాగక పొలాలు గట్లు కోతకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి చెట్లు తొలగించి వాగు శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

హిందు ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: హిందు ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదోని కల్లుబావి పీఠాధిపతి గురుశ్రీ దేవర అన్నారు. మండలంలోని ఢణాపురంలో శనివారం సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో జీవించాలని బోధించారు. అంతకు ముందు చిన్నారులు, మహిళలు కలశాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రవచనకర్త సర్వభూషణ్, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

పెరవలి (మద్దికెర): మండలంలోని పెరవలి శ్రీరంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి ఆదోనికి చెందిన రంగన్న, శర్మిల దంపతులు విరాళం అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు, పాలక మండలి సభ్యులకు శనివారం రూ.20,205 అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

వైభవంగా ఉచ్చప్ప ఆరాధన

హాలహర్వి, న్యూస్‌టుడే: మండలంలోని నిట్రవట్టి గ్రామంలో శనివారం ఉచ్చప్ప తాత పుణ్య ఆరాధన కార్యక్రమం వైభవంగా జరిగింది. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక భజనలు చేపట్టారు. అనంతరం గంగ పూజ చేసి గ్రామంలో నంది కోలు నృత్యంతో తనువుబిందె ఊరేగింపు నిర్వహించారు. స్వామిని దర్శించుకొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. మఠం ఆవరణలో భక్తులకు అన్నదానం చేపట్టారు.

ప్రత్యేక అలంకరణలో ఉచ్చప్ప తాత

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఆదోని తాలుకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి మహేంద్రరెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఆదోని మున్సిపల్ మైదానంలో శనివారం ఆదోని ప్రీమియర్ క్రికెట్ ట్రోఫీ-2026 పోటీలను ప్రారంభించారు. ట్రోఫీ నిర్వాహకుడు కె.ఎం.ముజీబ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో మొత్తం 42 జట్లు పాల్గొంటున్నాయన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

హోమియో వైద్యశాలను ఏర్పాటు చేయాలి

కలుగొట్ల(వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని కలుగొట్లలో హోమియో వైద్యశాలను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి మద్దిలేటి కోరారు. 1990 నుంచి గ్రామంలో ఉన్న హోమియో వైద్యశాలను వెల్దుర్తికి మార్పు చేశారన్నారు. దానిని తమ గ్రామంలోనే కొనసాగించాలని కోరారు. ఇదే విషయంపై కొన్నేళ్లుగా అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకపోయిందన్నారు.

సంక్షిప్త సమాచారం

చింతకుంట (హాలహర్వి), న్యూస్‌టుడే: చింతకుంట గ్రామంలో శనివారం మహిళలకు రాయితీపై కుట్టు మిషన్లు పంపిణీ చేపట్టారు. వీటితో మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని తెదేపా నాయకులు కమాలకర్, సత్యప్ప సూచించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి శివారులోని ఛత్రగుడి అంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొనేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఆదోని విద్య: పీఆర్సీ కమిటీని నియమించి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కె.చిన్నప్ప కోరారు. ఆదోనిలో నాయకుడు వెంకటేష్ అధ్యక్షతన టీచర్స్ గిల్డ్ ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను అందించాలన్నారు.

ఆదోని నేరవార్తలు: మద్యం తాగి వాహనాలు నడపమని వాహన చోదకులతో ఆదోని ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ ప్రతిజ్ఞ చేయించారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం స్థానిక ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఆవరణలో వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామ సమీపంలోని ఎల్లెల్సీ కాల్వ వద్ద ఉన్న వనం సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను అరెస్టు చేసినట్లు పెద్దతుంబళం ఎస్సై విద్యశ్రీ తెలిపారు. వారి నుంచి రూ.6200 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బొమ్మన శివశంకరరెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను తెదేపా మండల నాయకులు సుబ్బరాయుడు, రమాకాంత్‌రెడ్డి, బలరాం గౌడ్, అమర్‌గౌడ్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం వారికి ఉత్సాహాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సూరి, బజారి, మురళిరెడ్డి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే దంపతులు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు, ఆయన సతీమణి జయమ్మ శనివారం ఆలూరు విచ్చేశారు. స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. నిత్యం రాజకీయాలలో నాయకులతో ఎంతో బిజీగా ఉన్న ఆయన కుటుంబసభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నృత్యం చేసి అందరిని అలరించారు.

చిన్నారులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

డైరెక్టర్లను నియమించి సేవలందించాలి

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వీరశైవ, జంగమ కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించి నెలలు గడుస్తున్నా, ఇంతవరకు పూర్తిస్థాయిలో నియమించలేదని వీరశైవ జంగమ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు చెన్నబసయ్యస్వామి, కన్నె జగదీష్, ఆనంద్ స్వామి తదితరులు పేర్కొన్నారు. పట్టణంలో శనివారం మాట్లాడారు. పూర్తిస్థాయిలో సభ్యులను నియమించి, కార్పొరేషన్ల ద్వారా మేలు జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన దుండగులు

ఆదోని నేరవార్తలు: పట్టణంలోని ఖాజీపురలో నివాసం ఉంటున్న తెదేపా నాయకుడు నూరా మాస్టర్ కుమారుడు ఇర్షాద్ ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. తన ఇంటి ముందు ఉంచిన వాహనానికి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మంటలు అంటుకొని శబ్దం రావడంతో బయటకు వచ్చిన ఇర్షాద్ మంటలను ఆర్పివేశారు. అప్పటికే వాహనం పూర్తిగా కాలిపోయింది. ఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు.

కాలిపోయిన ద్విచక్ర వాహనం

తెదేపా నాయకుడికి పరామర్శ

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని హనువాళు గ్రామ తెదేపా సీనియర్ నాయకుడు మాబాషా బైపాస్ సర్జరి చేసుకుని ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షురాలు జి.కృష్ణమ్మ శనివారం ఆయన్ను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండ్లు అందించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మురళి, బుద్దారెడ్డి, మల్లికార్జున, మారుతి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మాబాషాను పరామర్శించి, పండ్లు అందిస్తున్న కృష్ణమ్మ

ఇంటి పన్ను విధింపులో తప్పిదం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఎస్కేడీ కాలనీలోని 6వ రహదారిలోని ఓ ఇంటికి ఆస్తి పన్ను విధింపుపై జరిగిన తప్పిదాన్ని సరిచేయాలని ఇంటి యజమాని గోపాల్‌రెడ్డి లోకాయుక్తతో పాటు ఆర్టీఐ విభాగాన్ని ఆశ్రయించిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. కాలనీలో ఐదున్నర సెంట్ల స్థలానికి పన్ను విధించేందుకు తాను 2018లో రూ.13 వేలు మొత్తానికి చెక్కు రూపంలో నాటి పురపాలక సంఘం సిబ్బందికి ఇచ్చానని గోపాల్‌రెడ్డి తెలిపారు. తానిచ్చిన చెక్కును ఇతర అవసరాలకు వినియోగించి, సేవలు ఆలస్యం చేశారన్నారు. దీంతో పాటు పన్ను విధింపులో సక్రమ పద్ధతి అవలంబించకపోవడంపై పలుమార్లు ఆ శాఖాధికారులను కలిసినా న్యాయం జరగలేదన్నారు. దీంతో తాను లోకాయుక్తతో పాటు ఆర్టీఐ విభాగానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. అడిగిన సమాచారమివ్వడంలో ఆలస్యం చేసినందుకు ఆర్టీఐ విభాగానికి తక్షణం రూ.10 వేలు జమ చేయాల్సిందిగా ఆర్టీఐ నుంచి పురపాలక సంఘానికి శనివారం ఉత్తర్వులందాయని గోపాల్‌రెడ్డి తెలిపారు. దీనిపై పురపాలక సంఘం ఉన్నతాధికారులను సంప్రదించగా, పరిశీలిస్తామన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణంలో మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో 2010 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు బండి తిమ్మప్ప, పరమేష్, మహ్మద్ హుస్సేన్, ఆరిఫ్, శశికుమార్, వెంకటేష్, రవికుమార్ కూర్చున్నారు. పెద్దహరివాణం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఆదినారాయణ, కరియప్ప, మధు, నాగరాజు, గర్జప్ప, శేషిరెడ్డి, ఫొటో వలి తదితరులు పాల్గొన్నారు.

పోస్టులను భర్తీ చేయాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని ఎస్టీయూ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.నాగేంద్రప్ప కోరారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ నెలలో బదిలీలు చేపట్టిన తర్వాత చాలా మంది ఉపాధ్యాయులకు రిలీవర్లు లేని కారణంగా ఇప్పటికీ అదే పాఠశాలలో కొనసాగుతున్నారన్నారు. వారి స్థానాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎం.శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు, నాగప్రసాద్‌కుమార్, జ్యోతిమూర్తి, హనుమన్న, తిమ్మప్ప పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడం ఏమనగా 02-09-2025 తారీఖున తుగ్గలి పోలీస్ స్టేషన్ యందు **చాకలి నెట్టేకల్లు** కుమారుడు **సి.కృష్ణ**కి మరియు **చాకలి వీరాంజనేయులు**కు మధ్య రాజీ ఖరారు ఒప్పంద అగ్రిమెంట్ అనేటువంటిది వ్రాయడం జరిగింది. అందులో మా కుటుంబ సభ్యులు కొంతమంది ఆ నిబంధనలకు ఒప్పుకోనందున ఆ అగ్రిమెంట్ అసంపూర్తిగా ఉన్నది. చట్టప్రకారం పోలీస్ స్టేషన్లో రాసుకున్న ఎటువంటి సివిల్ పంచాయతీలు గానీ, ఎలాంటి అగ్రిమెంట్లు గానీ చెల్లవు. అలాగే అందులో 3వ ఇసమైన చాకలి రామాంజిని మరియు 4వ ఇసమైన చాకలి యల్లమ్మ అనువారు ఈ అగ్రిమెంటుకు అంగీకరించనందున ఈ అగ్రిమెంటు ఎక్కడే గాని చెల్లుబాటు కాదు. ఇరువురి అగ్రిమెంట్లు చెల్లనేరవు. కావున గతంలో మాదిరి యాధావిధిగా ఆస్తుల విషయంలో కోర్టు నిర్ణయించిన మేరకు ఇరువర్గాలు కట్టుబడి ఉండవలెనని లేనియెడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనగలము.

ఎం.కృష్ణప్ప, న్యాయవాది, అనంతపురం.

రీసర్వే పై మొక్కుబడి ర్యాలీలు

★ రైతులకు అందని ముందస్తు సమాచారం ★ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే చేపడుతున్నా అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు అక్కరకు రాకుండా పోతోంది. సర్వే చేసే గ్రామాల్లో ముందుగా రైతులకు అవగాహన కల్పించాల్సి ఉండగా ఈ తంతు మొక్కుబడిగా సాగుతోంది. పత్తికొండ, ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో నాలుగో విడత భూ రీ సర్వే కింద 14 గ్రామాల్లో ఈ నెల 2 నుంచి రీ సర్వే చేపట్టారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ముందస్తుగా ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి. అయితే వెల్దుర్తితో పాటు పలు గ్రామాల్లో రైతులు హాజరు కాకుండానే ర్యాలీలు చేపట్టడం గమనార్హం.

నాలుగో విడతలో ఏ గ్రామాలంటే?

వెల్దుర్తి మండలంలో వెల్దుర్తి, కృష్ణగిరి మండలంలో చిట్యాల, చుంచుఎర్రగుడి, కటారుకొండ, ఆలంకొండ, తుగ్గలి మండలంలో పగిడిరాయి, పత్తికొండలో హోసూరు, మద్దికెర మండలంలోని మద్దికెర పడమర.

● హాలహర్వి మండలంలో బాపురం, హోళగుందలోని ఎల్లార్తి, చిన్నహ్యాట, ఆస్పరి మండలంలోని కైరుప్పల, బిల్లేకల్లు.

వెల్దుర్తిలో మొక్కుబడిగా చేపట్టిన భూ రీసర్వే ర్యాలీ

చరవాణి సందేశాలతో సరి..

సర్వే నంబర్ల ఆధారంగా రైతులకు కనీసం రెండు రోజుల ముందు రెవెన్యూ సిబ్బంది నోటీసులు అందించాలి. అయితే ఉదయం సర్వే ఉండగా రాత్రికి చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నారు. దీంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు రాలేని పరిస్థితి. సామాజిక మాధ్యమ గ్రూపుల ద్వారా సందేశాలు ఇస్తుండటంతో వాటిపై అవగాహన లేని రైతులు నష్టపోతున్నారు.

పరిష్కారం కాక..

రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు అధిక సంఖ్యలో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు తరలివస్తున్నారు. వెల్దుర్తి మండలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సదస్సుకు దాదాపు 300కు పైగా దరఖాస్తులు అందాయి. దేవనకొండ మండలంలో 299 దరఖాస్తులు, మద్దికెర మండలంలోని హంప రెవెన్యూ పరిధిలోనూ వందల సంఖ్యలో అర్జీలను అందించారు.

అవగాహన కల్పిస్తున్నాం

- సునీల్, మండల సర్వేయర్, వెల్దుర్తి

రీ సర్వే చేపట్టే సర్వే నంబర్లలోని రైతులకు ముందస్తుగానే సమాచారం అందిస్తున్నాం. దీంతో భూ సమస్యలు శాశ్వతరంగా పరిష్కారమవుతాయి. రైతులకు నోటీసులు అందించి సర్వే నిర్వహిస్తున్నాం.



(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు భాస్కర్‌రెడ్డి

వైద్యశిబిరానికి విశేష స్పందన

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోటేకల్ వద్ద దయాల్బాగ్ రాధాస్వామి హోమియో ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. 527మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని వైద్యుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు పద్మావతి, దయాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కోడుమూరు ఎంఈవో జె.రామచంద్రుడు శనివారం పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎస్సీ కాలనీలోని మారెమ్మ దేవాలయం దగ్గర మురుగు కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **అశోక్, స్థానికుడు.**
✔: కార్మికులను పంపి మురుగు తొలగిస్తాం. **- రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: మూడోవార్డులో రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయి. **- రంగన్న, కాలనీవాసి**
✔: కొత్త రహదారికి ప్రతిపాదనలు పెట్టాం. **- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**
?: సోమప్పనగర్ కాలనీలో ఐదో వార్డులో నీటి ట్యాంకు వృథాగా ఉంది. **- సోమప్ప**
✔: మరమ్మతులు చేయిస్తాం **- గంగిరెడ్డి, కమిషనర్**
?: రామయ్య కొట్టాలలో మురుగు కాల్వ పేరుకుపోయింది. **- లక్ష్మన్న కాలనీవాసి**
✔: సిబ్బందిని పంపించి కాల్వలో చెత్తను తొలగిస్తాం. **- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల చింతకుంట గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలో మురుగు నిండిపోయింది. **- హనుమంతు, చింతకుంట**
✔: కార్మికులను పంపించి మురుగు తొలగిస్తాం. **- ఈరన్న, సర్పంచి.** ?: కోసిగి సాయిబాబా కాలనీలో నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- రాంబాబు రెడ్డి.**
✔: తాగునీరు సరఫరా చేసే లైన్ మెన్‌ను పంపించి సమస్య పరిష్కరిస్తాం. **- రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని నాగులాపురంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. **- గ్రామస్థులు.** ✔: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలనిధులను అనుసరించి చర్యలు చేపడతాం. **- ప్రభావతిదేవి, ఎంపీడీవో**

ఇద్దరు హృద్రోగులకు స్టెమీ ఇంజెక్షన్లు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో భాగ్యమ్మ, మహమ్మద్ నాసిర్ గుండె సంబంధిత సమస్యతో శనివారం ఆసుపత్రికి వచ్చినట్లు సూపరింటెండెంట్ ఆదినాగేష్ తెలిపారు. వారికి డా.షమీరా ఈసీజీ వంటి పరీక్షలు చేయగా.. గుండె సంబంధిత

రోగికి ఇంజెక్షన్ వేస్తున్న వైద్యురాలు

సమస్య ఉన్నట్లు తేలిందన్నారు. అత్యవసర చికిత్స కింద ఇద్దరికి రూ.40వేలు విలువ చేసే స్టెమీ ఇంజెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత కర్నూలుకు పంపించినట్లు చెప్పారు. ఆరు నెలల్లో 28 మంది రోగులకు స్టెమి ఇంజెక్షన్లు వేశామన్నారు.

దారినపడని పనులు

■ రూ.కోట్లు ఖర్చు చేసినా అమల్లోకి రాలేదు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా హయాంలో ఒక గుంత పూడ్చలేదంటూ ఆ పార్టీ కౌన్సిలర్లే స్వయంగా సభలో విమర్శలు చేయడం ప్రస్తుతం చర్చనీయంగా మారింది. పట్టణంలో భూగర్భ మురుగు కాల్వల పనుల కోసం గుంతలు తవ్వారు. వాటిని ఐదేళ్లగా పూడ్చలేదని కౌన్సిలర్ బజారి, మరొకరు డిసెంబర్ 31వ తేదీన ఆరోపించారు.

గుంతల రోడ్లకు మట్టి వేయలేని పరిస్థితి

ఎమ్మిగనూరు పట్టణానికి భూగర్భ మురుగు కాల్వ కింద 2009లో రూ.44 కోట్లు మంజూరయ్యాయి. దాదాపు 121 కి.మీ మేరకు భూగర్భ మురుగు వ్యవస్థ ద్వారా పైపులైన్ పనులు చేపట్టారు. ఐదేళ్లలో దాదాపు రూ.33 కోట్లు ఖర్చు పెట్టారు. పట్టణంలో ప్రతి వీధిలో రోడ్లను దాదాపు 100 కి.మీ పైగానే తవ్వి పైపులు అమర్చారు. వాటికి ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాల్సి ఉంది. కానీ కొన్ని చోట్ల వదిలేశారు. దాదాపు 17 ఏళ్లుగా ప్రభుత్వాలు మారిన పట్టణంలో సగం వీధుల్లో గుంతలు పూడ్చలేదు. వీటితో కొత్త సీసీ రోడ్లు వేయలేక.. పాత వాటికి మరమ్మతులు చేపట్టలేక వదిలేశారు. 2014-2019 వరకు తెదేపా ప్రభుత్వం కొంత పనులు పూర్తి చేసింది. ప్రస్తుతం ప్యాచ్‌వర్కులు, సెప్టిక్ ట్యాంకులకు నీరు పంపింగ్ చేసేందుకు చేపట్టాల్సిన పనులు కొలిక్కి రాలేదు. మరమ్మతులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇక్కడ మున్సిపల్, ప్రజారోగ్య శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపాలతో కొత్త రోడ్లకూ ఇబ్బందులు తలెత్తుతోంది.

గాంధీనగర్‌లో దెబ్బతిన్న సీసీ రహదారి

ఎక్కడెక్కడంటే

◆ ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్‌లో దాదాపు 3కి.మీ రోడ్డు పగలగొట్టారు.
◆ వెంకటాపురంలో దాదాపు 5 కి.మీ రోడ్డు పగలగొట్టారు. ప్యాచ్‌వర్క్ పనులకు వార్డు సభ్యులు, ప్రజలు ఆరోపణలు చేసినా పట్టించుకోలేదు.
◆ వీవర్స్‌కాలనీ మూడో లైన్‌లో సీసీ రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు చేయక గుంతలమయంగా మారింది.
◆ గాంధీనగర్ రోడ్డు మొదటి లైన్‌లో పాఠశాల వెనుక, తారక రామారావు పార్కు రోడ్డులోని గుంతల్లో అవస్థలు తప్పడం లేదు.
◆ సోమేశ్వర టాకీస్ వెనుకరోడ్డు, పెద్దబావి, లక్ష్మమ్మ అవ్వ వీధిలో రోడ్డు పగలగొట్టి మరమ్మతులు చేయలేదు.
◆ ముగతిపేట, మల్లారవీధిలో ఉన్న మూడు వీధుల్లో గుంతలే కనిపిస్తున్నాయి.

చర్యలు తీసుకుంటాం

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్.

భూగర్భ మురుగు కాల్వల కోసం రహదారుల్లో తవ్విన గుంతల తాత్కాలిక మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. కొన్ని చోట్ల కొత్త రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. లక్ష్మీపేట ఏరియాలో ఉన్న కాలనీలో రహదారులు నిర్మిస్తున్నాం. త్వరలోనే అన్నీ కాలనీల్లో రోడ్లు వేస్తాం.

అసంపూర్తి భవనం.. సేవలకు అసౌకర్యం

మండలంలోని ఐరన్‌బండ గ్రామ పంచాయతీలో సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. సొంత భవనం లేక అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య పాలన సాగిస్తోంది. అద్దె భవనానికి ఏడాది కాలం అద్దె చెల్లించకపోవడం గమనార్హం. పనులు నిలిచిపోవడంతో భవనం నిరుపయోగంగా మారింది. భవన నిర్మాణానికి నిధులు విడుదల చేసి త్వరగా పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

నీటి వృథా.. కట్టడి పట్టదా

పట్టణంలోని తిమ్మగురుడు స్వామి ఆలయం ఆవరణంలో పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా ప్రవహిస్తోంది. దీంతో ఆలయం ముందు ప్రాంగణం బురదమయంగా మారింది. కొన్ని రోజులుగా పైపులైను లీకు కారణంగా వృథా నీరంతా ఒక చోట నిల్వ ఉండి గుంతలా మారింది. దాంతో ప్రజలు దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమైంది. అధికారులు లీకేజీలకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

మురుగు పారదు.. సమస్య తీరదు

పట్టణంలోని కోడుమూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో హరికీ దేవి మసీదు దగ్గర మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో మురుగు రహదారిపై చేరి రోడ్డు బురదమయంగా మారింది. ఫలితంగా ఆ మార్గంలో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

కంకర తేలి.. అధ్వానంగా మారి

పట్టణంలో అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఎద్దుల మార్కెట్‌కు వెళ్లే రహదారి కంకర తేలి అధ్వానంగా మారింది. ఆ దారిలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆ మార్గంలో వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోజూ ఏడు వేల మంది ప్రజలు వివిధ గ్రామాలకు అదే మార్గంలో వెళ్తున్నారు. అధికారులు స్పందించి కంకర తేలిన దారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఈ పాఠశాలకు 113 ఏళ్లు

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని నదిచాగి గ్రామంలో ఉన్న మండల పరిషత్ కన్నడ ప్రాథమిక పాఠశాల ప్రారంభమై 10 జనవరి 2026 నాటికి 113 ఏళ్లు పూర్తయింది. ఈ పాఠశాల 1913లో అప్పటి మద్రాసు ప్రభుత్వంలో ప్రస్తుత కర్ణాటకలో ఉన్న బళ్లారి జిల్లాలో పాఠశాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత బళ్లారి జిల్లా నుంచి విడిపోయి కర్నూలు జిల్లాలో విలీనమయ్యింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో మొట్టమొదటి డైస్ కోడ్ 28210100101 ఈ పాఠశాలదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు.

అంతర్రాష్ట్ర కబడ్డీ విజేత భూమి రెస్టారెంట్

విజేతలకు బహుమతి అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు నాలుగు రోజులు పాటు నిర్వహించారు. ఫైనల్‌లో ఇరు జట్లు నువ్వానేనా అన్నట్లు తలపడ్డాయి. భూమి రెస్టారెంట్(హరియాణా), కొప్పల్ (కర్ణాటక రాష్ట్రం) మధ్య జరిగిన పోటీలో భూమి రెస్టారెంట్ ప్రథమ విజేతగా రూ.55,555 నగదు బహుమతి అందుకుంది. కొప్పల్‌కు రన్నర్‌గా నిలిచి రూ.33,333 దక్కించుకుంది. మూడో స్థానం తాడిపత్రికి చెందిన చైత్ర అకాడమీ రూ.22,222, నాలుగో స్థానంలో కర్ణాటక (అమకుతాడు) రూ.11,111 దక్కించుకుంది. తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ క్రీడాకారులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, సురేష్, వీరేంద్ర, బుగిడే నాగరాజు, బందేనవాజ్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి నిర్వాహకులకు సీఐ హెచ్చరిక

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయంలో ప్రైవేటు వసతిగృహ నిర్వాహకులకు సీఐ రామాంజులు పలు హెచ్చరికలు జారీ చేశారు. భక్తుల నుంచి అధిక వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గదులు కేటాయించిన భక్తుల వివరాలు, పూర్తి చిరునామా తదితర వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. భద్రత నిమిత్తం కచ్చితంగా సీసీటీవీ కెమెరాలు అమర్చాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ న్యాయవాది బాలాజీ అన్నారు. ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ కార్యవర్గంతో శనివారం సమావేశం నిర్వహించారు. బాలాజి

న్యాయవాది బాలాజీని సన్మానించిన ఎమ్మిగనూరు బార్‌అసోసియేషన్ సభ్యులు

మాట్లాడుతూ.. త్వరలో జరిగే రాష్ట్ర బార్ అసోసియేషన్ కౌన్సిల్‌లో పోటీ చేస్తున్నానని మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, ఆనంద్, మురళీకృష్ణ, దామోదర్‌రెడ్డి, గురుప్రసాద్, ఏసోబు,నారాయణ, జగన్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవి మంత్రాలయానికి వచ్చారు. ఆయనకు రెవెన్యూ అధికారి ఆర్ఐ జనార్ధనరావు, వీఆర్వో భీమయ్య స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని, స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆశీర్వదించారు.

స్వామిని దర్శించుకుని బయటకు వస్తున్న జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవి

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో ఆయా సచివాలయాల్లో వీఆర్వోలు రైతులకు పాస్ బుక్‌లు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం తహసీల్దారు వెంకటలక్ష్మీ పోలకల్, బురాన్‌దొడ్డి గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పోలకల్‌లో 400మంది రైతులకు పాస్‌బుక్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు రఫీ, తిమ్మన్న, ఫరూక్ వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటలక్ష్మీ

కౌతాళం:మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలోని సచివాలయంలో శనివారం తహసీల్దార్ రమాదేవి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు అందజేస్తున్న రమాదేవి

కోన వెంకటేశ్వరస్వామికి పూజలు

కృష్ణదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పురోహితుడు ఎర్రన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గూడూరు, సి.బెళగల్ మండలాలు, పలు గ్రామాల నుంచి భక్తులు వాహనాల్లో, పాదయాత్రతో కొండపై చేరుకొని స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం కమిటీ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గుండ్రేవుల గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేక పూజలు చేశారు.

పట్టాలెక్కని.. పల్లెప్రగతి

○ గ్రామంలో సమస్యలు పట్టించుకోని సర్పంచులు

పరిశీలన

గ్రామాల్లో తొలగని మురుగు

కౌతాళం, గోనెగండ్ల, గూడూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం మార్చి నెలాఖరు వరకు ఉంది. ఇప్పటి నుంచే సర్పంచులు, పాలకులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సమస్యలపై దృష్టి సారించడం లేదు. చాలా గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. రహదారులపైనే మురుగు ప్రవహిస్తోంది. తాగునీటి ట్యాంకులు అపరిశుభ్రంగా మారాయి. దోమల బెడద అధికమైంది. గ్రామాల్లో కనీస వసతులు, కల్పించకుండా పదవీకాలం ముగిసిపోయిందంటూ ప్రజల ముందు బుకాయిస్తూనే గ్రామంలో పలు పనులు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులతో కుమ్మక్కై బిల్లులు చేసుకుంటున్నారు.

కొత్తవి చేయరు.. పాతవి పట్టించుకోరు

మండలం పేరు	పంచాయతీలు	ఫాగింగ్
మంత్రాలయం	20	17
కోసిగి	24	24
పెద్దకడబూరు	20	17
కౌతాళం	30	30
మొత్తం	94	88

గూడూరు మండలంలో 9 పంచాయతీలు, సి.బెళగల్ మండలంలో 16 పంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో కొత్త పనులు చేపట్టం లేదు. పాతవి అసలు పట్టించుకోవడం లేదు. చేసిన పనులకు బిల్లులు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. చనుగొండ్ల గ్రామంలోని గొల్లవీధిలో మురుగు దారిపై నిలుస్తోంది. అక్కడ రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. మల్లాపురం, పెంచికలపాడు, సిబెళగల్ మండలంలో పోలకల్లు, ఈర్లదిన్నె తదితర గ్రామాల్లో పరిస్థితి దారుణం. రూ.వేల ఖర్చుతో సమస్యలు పరిష్కరించే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పాలకుల పాలన.. ప్రజల వేదన

గోనెగండ్ల మండలంలో 20 గ్రామ పంచాయతీలున్నాయి. సర్పంచులు గతంలో చేసిన పనులకు బిల్లులు పెట్టుకొంటున్నారు. దీంతో గ్రామాల్లో తాగునీరు, విద్యుత్తు దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారు. గోనెగండ్ల మండలంలోని బైలుప్పల గ్రామపంచాయతీలోని తాగునీటి ట్యాంకు అపరిశుభ్రంగా, పాచిపట్టి ట్యాంకుపై చెట్లు మొలిచిన పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామంలో మాలవీధిలో కాలనీ రహదారి మురుగుమయంగా మారిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బైలుప్పలలో అపరిశుభ్రంగా మారిన నీటిట్యాంకు

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల సీఈవో తిరుమల్ రెడ్డి పేర్కొన్నారు. రావూస్ డిగ్రీ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. అనుకున్న రంగాల్లో రాణించాలనే తపనతో చదవాలని సూచించారు. కార్యక్రమంలో సీవో సుజనారెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, విజయకుమార్, గోరంట్ల, వెంకటేశ్వర్లు, బాలరాజు, నూరిల్లా, నరసింహులు, శ్రుతి ప్రియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, భరతనాట్యలతో ప్రదర్శనలు ఇచ్చారు.

నాట్య ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థినులు

ముడుమాలలో సంచార వైద్య శిబిరం

ముడుమాల(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ముడుమాల గ్రామంలో శనివారం పోలకల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అనిల్ ఆధ్వర్యంలో సంచార వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 8 మంది గర్భిణులకు మధుమేహం, రక్తపోటు, రక్తహీనత పరీక్షలు చేసి ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. జ్వరం, జలుబు తదితర వ్యాధుల రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ కవిత, ఎంపీహెచ్ఏ విజయలక్ష్మీ, సిబ్బంది రాఘవేంద్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానాన్ని సవరించాలి

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడివన్న

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, టెట్ నుంచి మినహాయించాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడివన్న డిమాండు చేశారు. ఎమ్మిగనూరులో శనివారం ఎస్టీయూ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండేళ్లు కావస్తున్నా నేరవేర్చలేదన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని గతంలో హామీ ఇచ్చి వదిలేసిందని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 5న చలో దిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు బసవరాజు, వెంకటేశ్వర్లు, ఎల్లప్ప, ప్రసన్నరాజు, తులసిరామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు తరలిన కార్మిక సంఘం నాయకులు

సదస్సుకు తరలివెళ్తున్న కార్మికులు, నాయకులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు మండలంలోని గూడూరు, గుడిపాడు, చనుగొండ్ల గ్రామాల నుంచి కార్మిక సంఘం, సీపీఐ నాయకులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజు, రాముడు, ఓబులేసు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధనకు పోరాటం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా కేంద్రంతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని ప్రజా సంఘాల నాయకుల కన్వీనర్ గణేష్ అన్నారు. వైఎస్సార్ సర్కిల్‌లో శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలో ప్రజాసంఘాల సభ్యులు పాల్గొన్నారు. గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లా విషయంలో చిన్న చూపు చూస్తుందన్నారు. రాజకీయ నేతలు స్పందించాలని డిమాండు చేశారు. కావున ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బతకన్న, సత్యన్న, బాలరాజు, శేఖర్, ఖాజా, కృష్ణ, రఘు, సత్యనారాయణరెడ్డి, ఎల్లప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

లక్ష్యం ఘనం.. ప్రయోజనం శూన్యం

◆ నిరుపయోగంగా మారిన నీటి తొట్లు

గుంజహళ్లిలో వృథాగా నీటితొట్టి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల మండలంలో 12 గ్రామ పంచాయతీల్లో పశువుల నీటి తొట్లు నిర్మించారు. వాటిని నిర్మించిన ప్రయోజనం లేదని ఆయా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంజహళ్లి, నెరుడుప్పల, చిన్నమరివీడు తదితర గ్రామాల్లో నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. వాటికి నీటి సౌకర్యం కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని అన్నదాతలు కోరుతున్నారు.

నియోజకవర్గంలో వివరాలు ఇలా ఉన్నాయి..

మండలం	పంచాయతీలు	మంజూరు
గోనెగండ్ల	20	20
నందవరం	15	12
ఎమ్మిగనూరు	17	21

తొట్ల నిర్వహణ గాలికి..

ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు ఒక్కో నీటితొట్టె నిర్మాణానికి రూ.32,220 అంచనా నిధులు ఖర్చు చేశారు. గ్రామాల్లో నీటి తొట్ల నిర్మాణాలు పూర్తి చేసి ఏడాది గడిచినా ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. నిర్వహణ సరిగా లేక కొన్నిచోట్ల పాచి పట్టిన నీళ్లతో దుర్వాసన వస్తోంది. సమీపంలోని మంచినీటి ట్యాంకుల నుంచి పైపులైన్లు, కుళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. నీటితొట్ల నిర్వహణ గాలికి వదిలేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పాడి రైతులు పశువుల దాహార్తి తీర్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

పంచాయతీ అధికారులకు అప్పగించాం. - మహ్మద్‌బాషా, ఉపాధిహామీశాఖ అధికారి.

గ్రామాల్లో నిర్మించిన పశువుల తొట్లకు కొన్నిచోట్ల నీటి వసతి లేని విషయం వాస్తవమే. వాటిని నిర్మించిన అనంతరం ఆయా గ్రామ పంచాయతీ అధికారులకు అప్పగించాం. నీటి వసతి కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులదేనని స్పష్టం చేశారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

పొగాకు రైతులను ఆదుకోవాలని విన్నపం

ఎంపీ బైరెడ్డి శబరికి వినతిపత్రం సమర్పిస్తున్న పొగాకు రైతులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కేంద్రం సిగరెట్ పన్ను భారీగా పెంచడం తమ పాలిట శాపంగా మారిందని పొగాకు రైతులు వాపోయారు. ఓర్వకల్లు, మిడుతూరు మండలాలకు చెందిన పొగాకు రైతులు నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరిని శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులకు జరుగుతున్న నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిగరెట్ పన్నును తగ్గించేలా చూసి ఆదుకోవాలని కోరారు.

వేరుసెనగ కాయల గరిష్ఠ ధర రూ.9,009

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం క్వింటా వేరుసెనగ కాయల గరిష్ఠ ధర రూ.9,009 పలికింది. ఆముదాలు రూ.6,124, మొక్కజొన్నలు రూ.1,852, కందులు రూ.6,979, కందుల వడకలు రూ.4,679, ఉల్లి రూ.1,669, మిర్చి దేవనూరు డీలక్స్ రకం రూ.16,889, మినుములు రూ.7,719, సజ్జలను రూ.2,419తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: కృష్ణానగర్ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **నవీన్** ?: కల్లూరులో కుక్కల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - **స్థానికులు** ✔: సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం. - **నగరపాలక అధికారులు**

ప్రతిభ చాటారు.. బహుమతులు పట్టారు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాతనగరంలోని కస్తూరి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. టి.యామిని (ఏడో తరగతి), కె.వినయ్ తేజస్ (పదో తరగతి), టి.చంద్రశేఖర్ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ డి.మిన్నెల్లా బహుమతులు అందజేశారు.

విజేతలతో కస్తూరి పాఠశాల ఉపాధ్యాయులు



క్విజ్ పోటీల్లో ఇండస్ పాఠశాల విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగర పరిధిలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆర్.అమూల్ ఎమిరాల్డ్ ప్రథమ, కె.శశాంక్ ద్వితీయ, ఎం.జితేంద్ర తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.

బహుమతులు అందుకున్న విజేతలు

వసూళ్లలో వెనుకబాటు.. అభివృద్ధికి పన్నుపోటు

☛ రూ.161.31 కోట్లకు రాబట్టింది రూ.60.10 కోట్లే

☛ 3 నెలల్లో వందశాతం లక్ష్యం నెరవేరేనా?

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ సిబ్బంది ఆస్తి, నీటిపన్నుల వసూళ్లలో వెనకబడిపోయారు. ఆర్థిక సంవత్సరం మరో మూడు నెలల్లో ముగియనుంది. సుమారు 70 శాతం వరకు పన్నులు వసూళ్లు చేయాల్సి ఉంది. ఈ విషయంలో అధికారులు, ఉద్యోగుల మధ్య విభేదాలు నెలకొన్నాయి. వంద శాతం వసూళ్లు చేయాల్సిందేనని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తుండగా.. ఇప్పట్లో అది సాధ్యం కాదని కిందిస్థాయి సిబ్బంది చెబుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్ఐ పోస్టుల్లో కొత్తవారిని నియమించి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నట్లు నగరపాలకలో చర్చ సాగుతోంది.

ఆస్తి పన్ను చెల్లించకుంటే చర్యలు తప్పవంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న నగరపాలక సిబ్బంది

మొండికేస్తున్న సిబ్బంది

ప్రస్తుతం నగరపాలకలో ఆస్తి పన్ను 38 శాతం, నీటి పన్ను 16 శాతం మాత్రమే వసూలు చేశారు. ప్రజల నుంచి త్వరితగతిన పన్ను వసూలు చేయాలని అధికారులు ఒత్తిడి పెంచుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి వసూళ్లు చేయాల్సి ఉంది. దీంతో పలువురు పనిఒత్తిడికి లోనవుతున్నామంటూ మొండికేస్తున్నారు. పలు రకాల పనులతో ఇబ్బందులు పడుతున్నామని బహిరంగంగానే చెబుతున్నారు. రెవెన్యూ విభాగానికి చెందిన పలువురు ఆర్ఐలు తమను ఈ విధుల నుంచి తప్పించాలని ఉన్నతాధికారిని కోరినట్లు సమాచారం.

బకాయి రూ.వంద కోట్లపైనే..

● నగర పరిధిలోని 52 వార్డుల్లో సుమారు 8 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. పన్ను పరిధిలోకి వచ్చే ఆస్తులు 1,18,634 ఉన్నాయి. పాత బకాయిలు, ప్రస్తుత ఆస్తి పన్ను మొత్తం కలిపి లక్ష్యం రూ.142.32 కోట్లు ఉంది. కాగా ఇప్పటి వరకు రూ.54.88 కోట్లు వసూలు చేశారు. ఇంకా రూ.87.44 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.

● నగరంలో అధికారిక కుళాయి కనెక్షన్లు 66,170 ఉన్నాయి. పాత బకాయిలు, ప్రస్తుత నీటి పన్ను మొత్తం లక్ష్యం రూ.18.99 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.5.22 కోట్లు వసూలు చేశారు.

ఆదాయం ఖాళీ అవుతోంది

కర్నూలు నగర పరిధిలో వేల సంఖ్యలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. వీటిలో పలు స్థలాలకు పన్నులు వేశారు. ఈ ఖాళీ స్థలాలకు సంబంధించి పన్నులు మాత్రం వసూలు ఆశించిన మేర జరగడం లేదు. గత కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. నిబంధనలకు విరుద్ధంగా వక్ఫ్‌బోర్డు, రస్తా పోరంబోకు, ప్రభుత్వ స్థలాలకు వీఎల్‌టీలు వేసినట్లు సమాచారం. ఖాళీ స్థలాలకు సంబంధించి పన్నులు పేరుకుపోతున్నట్లు సమాచారం. దీంతో నగరపాలక ఆదాయానికి గండిపడుతోంది.

కూలీల హక్కులు కాలరాస్తున్న కొత్త చట్టం

మాట్లాడుతున్న మాజీ ఏఐసీసీ కొప్పుల రాజు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం ఉపాధిహామీ కూలీల హక్కులను కాలరాస్తోందని మాజీ ఎంపీ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, ఏఐసీసీ ఝార్ఖండ్ ఇన్‌ఛార్జి కొప్పుల రాజు పేర్కొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ఎంతోమంది కూలీలకు ఉపాధి చూపి, వారి పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టిందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కాంత్రినాయుడు, నగర అధ్యక్షుడు జిలానీ బాషా, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని రాంబొట్ల ఆలయం నుంచి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన కలశయాత్రను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సుబ్బిస్వామి, సాయి బాబా, నాగ వీరాంజనేయులు, సుబ్రహ్మణ్యం, రవి తదితరులు పాల్గొన్నారు.

కలశయాత్రను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

చీకటి కూడలి.. జాగ్రత్తగా వెళ్లాలి

కర్నూలు నగరంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎస్టీబీసీ కూడలిలో ప్రధాన రహదారిపై కొంతకాలం నుంచి వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతం చీకటిగా మారుతోంది. నిత్యం రద్దీగా ఉండే ఈ కూడలిలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల వెలుతురులోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరపాలక అధికారులు వీధిదీపాలకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

మూణ్నాళ్లకే తారుమారు

బళ్లారి చౌరస్తా సమీపంలోని మలుపు వద్ద రహదారి అధ్వానంగా మారింది. ఇక్కడ భారీ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ఆలస్యంగా స్పందించిన అధికారులు ఇటీవల రహదారికి తారుతో మరమ్మతులు చేయించారు. పనులు నాసిరకంగా చేయడంతో మూడు రోజులకే రహదారి గడవకుండానే తారుపోయి కంకర తేలింది. దీంతో వాహనదారుల కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రఘు, కోశాధికారిగా నవీన్‌రెడ్డితో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీస్వాములు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతి, జిల్లా ఎన్నికల అధికారి బలరామిరెడ్డి, ఏపీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు జవహర్, సెక్రెటరీ కాశన్న తదితరులు పాల్గొన్నారు.

అహానికి ఆవల పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కెంగార మోహన్, డా.చంద్రమౌళిని, వెంకటకృష్ణ, తదితరులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : నేటి సమాజంలో కొనసాగుతున్న మానవ సంబంధాలకు అద్దం పట్టే విధంగా రచయిత ఉమామహేశ్వర్ అహానికి ఆవల పుస్తకాన్ని రచించారని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్ పేర్కొన్నారు. స్థానిక మద్దూరు నగర్‌లోని తెలుగుతోటలో కథా రచయిత్రి ప్రతిమ, డా.కర్నాటి చంద్రమౌళిని, రచయితలు వెంకటకృష్ణ, ఇనాయతుల్లా తదితరులు శనివారం 'అహానికి ఆవల' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రచయితలు కోటకొండ మనోహర్, ఎస్‌డీవీ అజీజ్, డా.హరికిషన్, డా.వి.పోతన, అవిజ వెంకటేశ్వరరెడ్డి, డా.సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కల తొలగింపు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కల తొలగించేందుకు ఆదివారం రెండో విడత పనులు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు. 7, 12, 14వ శానిటేషన్ డివిజన్ల పరిధిలోని 127 ఖాళీ స్థలాలను పొక్లెయిన్ల సాయంతో శుభ్రం చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యం

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఓమ్నీ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డ్రైవర్లకు పలు రకాల పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఈపీఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్, ఎంవీఐలు రవీంద్రకుమార్, సుధాకరరెడ్డి, గణేష్‌బాబు, ఎస్సై సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఉద్యోగులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పోటీలు రెండు రోజుల పాట ఉంటాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి

కాలమానిని, దైనందినులు ఆవిష్కరిస్తున్న నాయకులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ ఎంతగానో కృషి చేస్తున్నారని కుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) 2026 నూతన సంవత్సరం కాలమానిని, దైనందినులను పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూల నాగరాజుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.శేషఫణిరాజు, రాష్ట్ర కార్యదర్శి బోరెల్లి విజయ్‌బాబు, జిల్లా అధ్యక్షుడు మీసాల బజారన్న, ప్రధాన కార్యదర్శి బందుల శుభాన్‌సింగ్, జిల్లా కార్యదర్శి అంజిబాబు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగేంద్ర, ఎల్వీ ప్రసాద్, టీఎన్‌యూఎస్ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం స్థానిక సి.క్యాంపులోని ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం భవనంలో నిర్వహించారు. పీఏసీ కమిటీ ఛైర్మన్ టి.నాగరమణయ్య అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి పలువురు సభ్యులు హాజరయ్యారు. సుమారు 500 ప్లాట్లకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని, ఫైవ్‌మెన్ కమిటీ నివేదికల ఆధారంగా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. న్యాయపరంగా పోరాటం చేస్తున్న తమకు న్యాయం చేయాల్సిన అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. పీఏసీ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీఏసీ కమిటీ ఛైర్మన్ సమావేశాన్ని అర్ధంతరంగా ముగించేశారు. దీంతో బాధితులు కలెక్టరేట్ ఎదుట ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. డీఆర్వో వెంకటనారాయణమ్మను కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సహకార సొసైటీ సభ్యులు

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని మద్దూరునగర్‌లో ఉన్న అమ్మ వృద్ధుల శరణాలయానికి 15 దూది పరుపులు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దాస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 సావిత్రిబాయి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 గౌరి, అసోసియేషన్ అధ్యక్షురాలు లీలావతి, కోశాధికారి లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి వడ్డెగేరి, ఉస్మానియా కళాశాల మీదుగా బుధవారపేట వంతెన వరకు రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభిస్తామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : దూపాడు సమీపంలోని డా.కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డా.కేవీ సుబ్బారెడ్డి, కరస్పాండెంట్ విజయలక్ష్మమ్మ, ప్రిన్సిపల్ డా.బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే సీపీఐ శత వసంతాల వేడుకల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు కోరారు. పెద్దటేకూరు గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు, రాముడు మాట్లాడారు.

కల్లూరు గ్రామీణ : ఈనెల 18న హార్ట్ ఫౌండేషన్‌లో బేడ బుడగ జంగం యువత సమావేశం నిర్వహిస్తున్నట్లు నాయకుడు తూర్పాటి మనోహర్ తెలిపారు. సమావేశానికి సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని పరిధిలో ఇటీవల ఓ దళిత మహిళపై హత్యాచారం జరిగిన ఇప్పటికీ స్పష్టమైన కేసు నమోదు చేయకుండా పోలీసులు వివక్ష చూపుతున్నారని కేవీపీఎస్, ఐద్వా నాయకులు విమర్శించారు. స్థానిక కేకేభవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు, ఐద్వా రాష్ట్ర నాయకులు అలివేలు, జిల్లా నాయకురాలు అరుణ మాట్లాడారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వృద్ధులకు చేయూతనిచ్చేందుకు నగర ప్రజలు ముందుకురావాలని ప్రముఖ వైద్యుడు డా.శంకర్‌శర్మ పిలుపునిచ్చారు. పుల్లారెడ్డి నగర్‌లో ఉన్న కృప వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారం ఆయన నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో శనివారం కర్నూలు జిల్లా చెవిటి సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గౌస్‌పాషా, ప్రధాన కార్యదర్శి భార్గవచౌదరి తదితరులు పాల్గొన్నారు.

హాకీకి పూర్వవైభవం తేవాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ క్రీడ హాకీకి పూర్వవైభవం తేవాలని ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ పేర్కొన్నారు. న్యూ కర్నూలు డెవలప్‌మెంట్ సొసైటీ, కర్నూలు జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీబీసీ కళాశాల మైదానంలో శనివారం హాకీ పోటీలు ప్రారంభించారు. హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎం.చాణక్యరాజు మాట్లాడుతూ కర్నూలులో హాకీ టర్ఫ్ కోర్టు ఏర్పాటుకు సంస్థలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో హాకీ సంఘం జిల్లా కార్యదర్శి దాసరి సుధీర్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సంస్థ సభ్యుడు సురేందర్, అరుణ్‌కుమార్, రవికుమార్, మహమ్మద్ బాషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్

యువత క్రీడల్లో పాల్గొనాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యువత క్రీడల్లో పాల్గొంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, తెదేపా నాయకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో శనివారం వాసవీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KURNOOL
E.P. No. 32/2025 in O.S. No. 32/2019
Konda Srilatha ...D.Hr/Plaintiff
Versus
Valasingam Ananda Rao ...J.Dr/Defendent
వేలం ప్రకటన
ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై కోర్టు నందు 28-01-2026వ తేదీన గం॥ 10.30 ని॥లకు వేలం వేయబడును. కావున పై కోర్టు నందు 28-01-2026వ తేదీన గం॥ 10.30 ని॥లకు హాజరు అయి ఎవరైనా వేలం నందు పాల్గొనవచ్చును.
SCHEDULE
The Plot No. 25 situated in ward No. 86 within the Kurnool Municipal Corporation area in survey numbers 629/A, 629/B paiki and approved by the director of Town Planning, Hyderabad. L.P. No. 220/83ru within the limits of Kallur Village and Mandal, Kurnool district, with the following Boundaries and Measurements Plot No.25. Boundaries: East: Plot No. 32, West: 30 Feet Road, North: Plot No. 24, South: Plot No. 26. Measurements: East to West: 60 Feets North to South: 41.06 Feets Total Extent: 276.66 Square yards
SYED SHAHABUDDIN, Advocate Kurnool, Cell: 94409 84959.

కరాటేలో గిన్నిస్ రికార్డు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చెన్నైలో గతేడాది అక్టోబరు 5న వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో కర్నూలు వడ్డెగేరికి చెందిన కొమ్ము చిరంజీవులు ప్రతిభ చూపి గిన్నిస్ రికార్డు సాధించారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ శనివారం ఆయనకు గిన్నిస్ రికార్డు ధ్రువీకరణ పత్రం, పతకాన్ని అందజేశారు.

విలువిద్య సాధనతో ఏకాగ్రత

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విలువిద్య సాధనతో ఏకాగ్రత పెరుగుతుందని ఆదర్శ విద్యా సంస్థల డైరెక్టర్ డా.హరికిషన్ పేర్కొన్నారు. నగరంలోని ఆదర్శ విద్యా మందిరంలో శనివారం ఆర్చరీ పోటీలు నిర్వహించారు. విజేతలకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.వేణుగోపాల్‌రెడ్డి, శిక్షకులు పాల్గొన్నారు.

స్వామిరెడ్డినగర్‌లో వ్యక్తిపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని వెంకటరమణకాలనీకి చెందిన పడాల సునీల్‌పై స్వామిరెడ్డినగర్‌లో కొందరు దాడికి పాల్పడ్డారు. కోడుమూరు నియోజకవర్గ తెదేపా బాధ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరుడైన ఇతను సామాజిక మాధ్యమాల్లో చురుకుగా వ్యవహరిస్తుంటారు. శుక్రవారం అర్ధరాత్రి స్వామిరెడ్డినగర్‌కు వెళ్లిన ఇతనిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. దాదాపు 20 మంది దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడో పట్టణ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కర్నూలు.
ఈ.పి.నెం. 43/2018 in ఓ.యస్.నెం. 263/2009
శ్రీమతి ఎస్.లక్ష్మీ దేవమ్మ - డిక్రీహోల్డరు
ఎదురి
ఎస్.గోపాల్ రెడ్డి -జడ్జిమెంట్ డెబ్టార్
జడ్జిమెంట్ డెబ్టార్‌కు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి నోటీసు
ఎస్.గోపాల్ రెడ్డి తండ్రి లేట్ హుస్సేన్ రెడ్డి, వయస్సు సుమారు 58 సంవత్సరాలు, హిందూ, నివాసము చిన్నకొట్టాల గ్రామము, కె.మార్కాపురం (పోస్ట్), కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.
పై డిక్రీ హోల్డర్, జడ్జిమెంట్ డెబ్టార్ అయిన మీకు కోర్టు ద్వారా ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి నోటీసులు ముట్టనందున కోర్టువారి ఆదేశానుసారము ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా, మీ పైన జారీ చేయబడిన డిక్రీని మీరు నెరవేర్చడంలో విఫలమైనందున మీ యొక్క క్రింద చూపిన ఈ.పి.షెడ్యూల్ ఆస్తి విక్రయం ద్వారా రాబట్టుకొనుటకు పై ఈ.పి.(అమలు అర్జీ) దాఖలు చేసి ఉంటున్నారు. కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయు వరకు మీరు, ఈ.పి. షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని అమ్మకం, ఇతరత్రా లావాదేవీలు జరపకూడదని ఉత్తర్వులు ఇచ్చి ఉంటున్నారు మరియు బహిరంగ వేలం యొక్క షరతులు నిర్ణయించుటకు సదరు ఈ.పి. గురించి మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని తేది: 21.01.2026 ఉ. 10.30 గం.లకు పై కోర్టువారి సమక్షంలో హాజరై తెలుపుకొనవలసినది. లేని పక్షంలో సదరు అమలు అర్జీ మీ పరోక్షంలో తీర్మానించబడును.
షెడ్యూల్: Land in Sy.No.624/1A, and 624/1B, total extent Ac.10.00, out of it Ac.3.86 Cents, situated in Bastipadu(V), Kallur(M), Kurnool District within Sub-Registrar of Kallur. Bounded as follows: West: Land of Shivashankar Reddy, East: Land of Sali Reddy, North: Rastha, South: Madar Saheb land.
వాయిదా తేదీ: 21.01.2026
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.చలపతి రావు, యమ్.జాఫర్ హుస్సేన్ బేగ్, ఏ.అనిల్ కుమార్
డిక్రీహోల్డరు పరం అడ్వొకేట్స్, కర్నూలు.
Cell: 98666 27781/ 94417 33438/ 98492 02963.

తైక్వాండోలో అమ్మాయిల తడాఖా

☛ రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న విద్యార్థినులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : ఆత్మరక్షణ క్రీడల్లో అమ్మాయిలు అద్భుత ప్రతిభ చూపుతున్నారు. ఉన్నత చదువులు.. ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు బాటలు వేస్తాయని గుర్తించి ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటూ.. పట్టుదలతో సాధన చేస్తూ.. విజయపథంలో దూసుకెళ్తున్నారు. నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో తైక్వాండోలో శిక్షణ పొందుతున్న లాస్య, సుగంధ జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

విజయ లాస్యం

నగర శివారులోని ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లాస్య స్థానిక డీఎస్ఏ స్టేడియంలో తైక్వాండోలో శిక్షణ పొందుతూ పోటీల్లో రాణిస్తోంది. ● 2023 జనవరిలో రేపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సబ్‌జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2024 నవంబరులో తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం అందుకుంది. ● 2025 డిసెంబరు 27- 29వ తేదీ వరకు తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● 2024 నవంబరులో నాసిక్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో క్యాడెట్ అండర్-45 కిలోల విభాగంలో మూడో రౌండ్‌కు చేసుకుంది. ● 2026 జనవరి 18 నుంచి 26వ తేదీ వరకు జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యంగా సుందర్ మాస్టర్ వద్ద శిక్షణకు తీసుకుంటున్నట్లు లాస్య చెబుతోంది.

స్వర్ణాల సుగంధ

నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో తైక్వాండోలో శిక్షణ పొందుతున్న ఆర్.సుగంధ పోటీల్లో ప్రతిభ చూపుతోంది. 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని 2023 జనవరిలో రేపల్లె జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సబ్‌జూనియర్ అండర్-59 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2023 ఫిబ్రవరిలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ● 2024 నవంబరు 5, 6 తేదీల్లో తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం గెలుపొందింది. ● 2024 నవంబరు 27 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నాసిక్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో క్యాడెట్ అండర్-59 విభాగంలో మూడో రౌండ్‌కు చేరుకుంది. ● 2025 డిసెంబరు 27 నుంచి 29వ తేదీ వరకు తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● ఈనెల 18- 26వ తేదీ వరకు ఇండియా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జైపూర్‌లో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యంగా రోజుకు రెండు గంటలు సాధన చేస్తున్నట్లు చెబుతోంది సుగంధ.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సంక్రాంతి సందడి... జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. పొదిలి మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో సంప్రదాయ దుస్తుల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, పొదిలి

మాట్లాడుతున్న భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, వేదికపై నాయకులు

కేంద్రం దృష్టికి శనగ రైతుల సమస్యలు

ఒంగోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని శనగ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. విదేశాల నుంచి శనగల దిగుమతులు నిలిపేయాలని, అవసరమైతే దిగుమతి సుంకాలు పెంచి రైతులకు న్యాయం చేయాలని కోరతామన్నారు. ఒంగోలులో శనివారం నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అమలు చేయాలని, రైతుల నుంచి నేరుగా శనగలు కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించేందుకు ప్రతినిధి బృందాలను తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాసు, భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఒంగోలు ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ సింహాద్రినాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

చీమకుర్తిలో గ్రానైట్ క్వారీలు

వందల సంఖ్యలో క్వారీలు, వేల సంఖ్యలో పరిశ్రమలు, లక్షలాది మందికి ఉపాధి.. ఎంతో కీలకమైన ఖనిజ తవ్వకాలు జిల్లాలో జరుగుతుంటాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన విద్యార్థులు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం ఉన్నా గానీ మైనింగ్ కోర్సులు అందుబాటులో లేకపోవడంతో దూరమవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ కోర్సులు అందుబాటులోకొస్తే స్థానికంగా గానీ, ఉత్తర భారతదేశంలోని మైనింగ్ జరిగే ప్రాంతాల్లోనైనా ఉపాధి పొందవచ్చు. - ఈనాడు, ఒంగోలు

గనులకు పనికొచ్చే ఘనులేరి!

- ఖనిజ తవ్వకాలు జరిగే జిల్లాలో లేని మైనింగ్ కళాశాలలు
- అనుబంధ కోర్సులు అందుబాటులోకొస్తే ప్రయోజనాలెన్నో

ప్రభుత్వ భూగర్భగనులశాఖ విభాగంలో పనిచేసేవారు ఎక్కువగా కడప, అనంతపురం జిల్లాలకు చెందినవారే ఉంటున్నారు. ఆ రెండు జిల్లాల్లో మైనింగ్ కోర్సులు దశాబ్దాల కిందటే అందుబాటులో ఉండడంతో సర్కారీ కొలువులు దక్కించుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్‌తోపాటు కనిగిరి ప్రాంతంలో తెల్లరాయి తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం క్వారీల్లో పనిచేసేవారు కార్మికుడి స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ సూపర్‌వైజర్ స్థాయికి చేరుకుంటున్నారు. అది కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారే ఇక్కడ పనిచేస్తున్నారు. అవగాహన రాహిత్యంతో ప్రమాదాలు చోటుచేసుకుని విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. క్వారీల్లో కొత్తగా చేరేవారికి చీమకుర్తిలోని శిక్షణ కేంద్రంలో 15 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ప్రధానంగా మైనింగ్‌కు సంబంధించి పాలిటెక్నిక్ కళాశాలలో అందించే డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉంటే క్వారీల్లో సిబ్బంది కొరత తీరుతుంది. డిప్లొమా కోర్సులు వంటివి అందుబాటులో కొస్తే ఎంతో మేలు జరుగుతుందని గనుల శాఖ డీడీ రాజశేఖర్ చెబుతున్నారు.

జియో ఇంజినీరింగ్‌కు అవకాశం

ప్రస్తుతం అందరూ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరుతున్నందున జియో ఇంజినీరింగ్, నేల అధ్యయనానికి సంబంధించి జియో ఇన్ఫర్మేటిక్స్ కోర్సులు బీటెక్‌లో చేయవచ్చు. జిల్లాలో ఎక్కడా ఈ కోర్సులు అందుబాటులో లేవు. సామాన్య కుటుంబాలకు చెందిన డిగ్రీ విద్యార్థులకు ఎమ్మెస్సీ జియాలజీ కోర్సులు ప్రవేశపెట్టినా ఉపయోగం ఉంటుంది. ఇక్కడ కాకున్నా ఇతర రాష్ట్రాల్లోనైనా ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చు. జిల్లాలో గనులు భారీగా ఉన్నందున చదువుతూనే క్షేత్రస్థాయిలో ఆ జ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చు.

ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం

త్వరలో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే ఇంజినీరింగ్ కళాశాలలో జియో ఇంజినీరింగ్ కోర్సు ప్రవేశపెట్టేలా ప్రతిపాదిస్తున్నాం. ఎమ్మెస్సీ జియాలజీ కోర్సును కూడా ఆలోచిస్తున్నాం. పేర్నమిట్ట క్యాంపస్‌లో కొత్తగా నిర్మించే భవనాలు అందుబాటులోకి వస్తే కొత్త కోర్సులు నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- డీవీఆర్ మూర్తి, ఉప కులపతి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం

శత వసంతాల వేడుక.. మధుర జ్ఞాపకాల వేదిక!

ఒంగోలు నగరంలోని పీవీ పాటి వెంకట రంగయ్య (పీవీఆర్) పురపాలక ఉన్నత పాఠశాల శత జయంతి ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. - న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సంక్రాంతికి కొత్త పాలనాధికారులు!

- జిల్లాకు నియమించే కలెక్టర్, ఎస్పీల కోసం అన్వేషణ
- గణతంత్ర వేడుకల నిర్వహణ నేపథ్యంలో కసరత్తు

ఇటీవల కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఇప్పటికే కలెక్టర్ రాజాబాబు ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు శాశ్వత పాలనాధికారుల నియామకం కోసం కూడా కసరత్తు జరుగుతోంది. ప్రధానంగా కలెక్టర్ ఎవరనే దానిపై పలువురి పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. రానున్న రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. - ఈనాడు, ఒంగోలు

జిల్లా ఏర్పాటుతో కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఏర్పాటు, సిబ్బంది నియామకం చేపట్టాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏమాత్రం జాప్యం చేసినా ఇబ్బందులు ఎదురవుతాయి. జిల్లాకు సమస్యలు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక నిధులు కేటాయించి కలెక్టరేట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు. తొలుత ఐఏఎస్ అధికారిని నియమిస్తే పర్యవేక్షణ మెరుగ్గా సాగే అవకాశం ఉంటుందని అంతా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్‌గా ఎవరిని నియమించాలనే దానిపై పలువురి పేర్లను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సీనియారిటీ పరంగా పదోన్నతికి ముందు వరుసలో ఉన్నారు. కొత్త జిల్లా అవసరాల దృష్ట్యా ఆయన పేరును పరిగణనలోకి తీసుకుంటున్నారు. కొత్త జిల్లాలో సౌకర్యాల కల్పన వంటివి చేపట్టాల్సి ఉన్నందున అనుభవం పనికొస్తుందని, ఆ కోణంలో పరిశీలిస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ జేసీ హోదాలో పనిచేస్తున్న పలువురి అధికారుల పేర్లు తెరపైకి వచ్చాయి. సచివాలయంలో పనిచేస్తున్న ఒకరిద్దరి పేర్లు పరిశీలించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఐఏఎస్ అధికారిణి పేరు వినిపిస్తోంది. ఎస్పీ నియామకంపైనా కసరత్తు చేస్తున్నారు.

క్యాంపు కార్యాలయాల్లో బాధ్యతలు

ప్రస్తుతం కలెక్టరేట్ పనులు పూర్తికావడానికి మరో పది రోజులపైనే పడుతుంది. ఈలోగా కలెక్టర్, ఎస్పీలను నియమించే అవకాశం ఉన్నందున సబ్ కలెక్టర్ బంగ్లాను కలెక్టర్ క్యాంపు కార్యాలయంగా మారుస్తున్నారు. డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయం ప్రారంభించారు. మావోయిస్టుల ఏరివేతకు మార్కాపురం కేంద్రంగా అప్పట్లో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) అధికారి పని చేసేవారు. ఓఎస్‌డీ కోసం నిర్మించిన భవనాలను ఎస్పీ కార్యాలయాలుగా వినియోగించుకునేందుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక కళాశాలలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా జిల్లా కేంద్రంలో నిర్వహణ కష్టంతో కూడుకున్నదైనా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు.

జిల్లా విశిష్టత తెలిసేలా గణతంత్ర వేడుకలు

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా విశిష్టతను తెలిసేలా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ నెల 26న నిర్వహించే వేడుకలకు మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల క్రీడా మైదానాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. అనంతరం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాకు తలమానికమైన వెలిగొండ ప్రాజెక్టుతోపాటు వివిధ శాఖల శకటాలను ప్రదర్శించాలని ఆదేశించారు. దేశభక్తి ప్రతిబింబించేలా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన సదస్సులతో పాటు ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ భవనాలతోపాటు మార్కాపురం పట్టణాన్ని త్రివర్ణ విద్యుత్తు దీపాలతో అలంకరించాలన్నారు. ఈసమావేశంలో డీఆర్వో ఓబులేసు, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

● **కలెక్టరేట్ పనులు త్వరితగతిన పూర్తిచేయండి:** జిల్లా కేంద్రం మార్కాపురంలోని కలెక్టరేట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. అంతర్గత రహదారులు, మీ కోసం హాలు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. సోమవారం నాటికి నిర్మాణ పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. ఆయన వెంట డీఆర్వో ఓబులేసు, ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి, తహసీల్దారు చిరంజీవి, కలెక్టరేట్ ఏవో రవీంద్రారెడ్డి, తదితరులున్నారు.

మార్కాపురం ఎస్వీకేపీ డిగ్రీ కళాశాలలో మైదానాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు, అధికారులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

[illegible]

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది, సమయం: 28-01-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

[illegible] రూ.10,000/-

1) [illegible]
రిజర్వు ధర: రూ.27,80,000/- ధరావత్తు: రూ.2,78,000/-

2) [illegible]
రిజర్వు ధర: రూ.22,90,000/- ధరావత్తు: రూ.2,29,000/-

3) [illegible]
రిజర్వు ధర: రూ.23,10,000/- ధరావత్తు: రూ.2,31,000/-

4) [illegible]
రిజర్వు ధర: రూ.29,50,000/- ధరావత్తు: రూ.2,95,000/-

[illegible] www.pnbindia.in [illegible]

ప్రదేశం: ఒంగోలు, తేది: 09-01-2026 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

కల్యాణ మండపం స్థలానికి ఎసరు!

- రూ.3 కోట్ల విలువైన రెండెకరాల కబ్జా
- స్వాధీనం చేసుకునేందుకు మీనమేషాలు

న్యూస్‌టుడే, కనిగిరి

కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని టిడ్కో నివాస గృహాల సముదాయం సమీపంలో తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) కల్యాణ మండపానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైంది. గత వైకాపా ప్రభుత్వంలో కల్యాణమండపం నిర్మాణానికి అప్పటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హడావుడిగా శంకుస్థాపన చేశారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేయడంతో రూ.కోట్ల విలువైన స్థలంపై ఆక్రమణదారుల కన్ను పడింది.. దేవుడి పేరిట నిర్మిస్తున్న కల్యాణ మండపం స్థలాన్ని ఆక్రమించేసి తాత్కాలిక షెడ్లు వేసుకున్నారు.

నేటికీ ఆక్రమణదారుల చేతుల్లోనే...

పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్ర వ్యాప్తంగా కల్యాణ మండపాలు నిర్మించేందుకు 2021లో శ్రీకారం చుట్టింది. ఒక్కోదానికి సుమారు రూ.2 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా కనిగిరి పురపాలక సంఘం పరిధిలో టిడ్కో గృహాల సముదాయం సమీపంలో కనిగిరి- సీఎస్‌పురం రహదారి పక్కన సుమారు రెండెకరాలు ప్రభుత్వ స్థలం కేటాయించింది. నిర్మాణం ఆలస్యం కావడం, ఇది కనిగిరి- బెంగళూరు రహదారి సమీపంలోనే ఉండడంతో కొంతమంది నాయకులు ఆక్రమించుకుని తాత్కాలికంగా రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ ఆక్రమణలు జరిగాయని గుర్తించినా అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన కల్యాణ మండపం స్థలాన్ని స్వాధీనం చేసుకుని కల్యాణ మండపాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసుకుని పరిరక్షిస్తామన్నారు.

స్థలంలో అక్రమ కట్టడాలు

'పరీక్షా పే చర్చా' దరఖాస్తులకు నేడు తుది గడువు

విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పరీక్షలంటే భయం పోగొట్టేందుకు ప్రధాని నరేంద్రమోదీ గత కొన్నేళ్లుగా 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రధాని విద్యార్థులకు నేరుగా మార్గనిర్దేశం చేస్తారు. ఈసారి కూడా పరీక్షా పే చర్చా నిర్వహించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్ర మానవవనరుల మంత్రిత్వశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. innovativeindia1.mygov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 5 బహు ఐచ్ఛిక ప్రశ్నల్లో ఒకదానిని 500 అక్షరాల్లో వివరించాల్సి ఉంటుంది.

-న్యూస్‌టుడే, సీఎస్‌పురం

కలగట్ల సమీపంలో ఆక్రమణకు గురైన చెక్‌డ్యాం

ఆక్రమణలకు చెక్ పెట్టేదెప్పుడు?

గత వైకాపా పాలనలో కొంతమంది అక్రమార్కులు చెక్‌డ్యాంలను కొల్లగొట్టారు. జలసంరక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత తెదేపా ప్రభుత్వం వాటర్‌షెడ్, నాబార్డు పథకాల ద్వారా కనిగిరి నియోజకవర్గంలో 854 చెక్‌డ్యాంలు, నీటికుంటలు నిర్మించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంలో అక్రమార్కులు అధికారం అడ్డం పెట్టుకుని సుమారు 200కుపైగా చెక్‌డ్యాంలను ఆక్రమించుకోవడమే కాకుండా ప్లాట్లు వేసే అమ్మేసుకున్నారు. ఒక్కో చెక్‌డ్యాంకు రూ.5 లక్షలు, నీటి కుంటను రూ. 6 లక్షల చొప్పున వెచ్చించారు. ఇవన్నీ గ్రామాల సమీపంలో ఉండడం, భూముల ధరలు పెరగడంతో ఎక్కడికక్కడే ఆక్రమించేశారు. ఆక్రమణలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులిచ్చినా స్పందన లేకుండాపోయింది. ఉపాధిహామీ పథకం అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెక్‌డ్యాంలను స్వాధీనం చేసుకోవడంతోపాటు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ అధికారి షేక్ నజీర్ మాట్లాడుతూ ఆక్రమణలో ఉన్నవాటిని స్వాధీనం చేసుకుంటామని, వచ్చే ఏప్రిల్ నాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కనిగిరి

జిల్లాకు వర్ష సూచన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు కలెక్టరేట్‌కు సమాచారం అందింది. అద్దంకి, త్రిపురాంతకం, గిద్దలూరు, కొమరోలు తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. సముద్ర తీర ప్రాంత మండలాల్లోనూ ఉదయం నుంచే వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మరోపక్క చలి తీవ్రత పెరిగింది. రబీ సీజన్‌లో ఇప్పటికే పొగాకు, శనగ తదితర పంటల సాగు పూర్తయింది. ఈ సమయంలో వాతావరణ పరిస్థితులు ఒక్కసారిగా మారి భారీ వర్షాలు కురిస్తే పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వాట్సప్‌లో టెట్ ఫలితాలు

సీఎస్‌పురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఫలితాలను దరఖాస్తుదారులు 9552300009 నంబరుతో వాట్సప్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు. https///// tet2dsc.apcfss.in లేదా http///// cse. ap.gov.in వెబ్‌సైట్‌లోనూ ఫలితాలు తెలుసుకోవచ్చు. డిసెంబరు 10 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 11 వేల మంది టెట్ పరీక్షలు రాశారు.

మినీ అంగన్‌వాడీలకు మహర్దశ!

- ఉమ్మడి ప్రకాశంలోని 155 కేంద్రాల ఉన్నతీకరణ
- మరో 12 సమీప మెయిన్‌లో విలీనానికి చర్యలు

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా మూడేళ్ల వయసు నుంచే చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాయి. ఈ మేరకు జిల్లాలోని 155 మినీ కేంద్రాలను ఉన్నతీకరించి ప్రధాన కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి నిర్వహణపై క్షేత్రస్థాయిలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే మినీ కేంద్రాలను ఉన్నతీకరించింది. ఆయా కేంద్రాల్లోని చిన్నారుల సంఖ్య, లబ్ధిదారులు, ఇతర వివరాలు ఆధారంగా ప్రధాన కేంద్రాలుగా మార్పు చేశారు. ఇక నుంచి అవి ప్రధాన కేంద్రాలుగా పనిచేయనున్నాయి. మరో 12 మినీ కేంద్రాలను స్థానికంగా ఉన్న ప్రధాన కేంద్రాల్లో విలీనం చేశారు. వీటి పరిధిలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అందించే సేవలు మరింత పెరగ నున్నాయి.

-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఒంగోలు నగరంలోని పానుగుపాటి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ఉమ్మడి ప్రకాశం జిల్లా వివరాలు
అంగన్‌వాడీ కేంద్రాలు : 2,903
ప్రధాన: 2,676 • మినీ: 227
ఉన్నతీకరణ (అప్‌గ్రేడ్): 155
గర్భిణులు: 9,518 బాలింతలు: 10,648
మూడేళ్లలోపు చిన్నారులు: 49,430
3 నుంచి ఆరేళ్లలోపు పిల్లలు: 37,848

నిర్వహణ సులభతరం: ఇప్పటివరకు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఒకరితోనే నిర్వహించేవారు. వీరికి రూ. 7 వేలు చొప్పున వేతనం చెల్లిస్తున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో సెలవు పెట్టాల్సి రావడం... సమావేశాలకు వెళ్లినప్పుడు చిన్నారుల సంరక్షణకు ఎవరూ అందుబాటులో ఉండేవారు కాదు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి నిర్వహణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కొన్ని సమయాల్లో కష్టంగా ఉండేది. తాజాగా ప్రధాన కేంద్రాలుగా మారడంతో కార్యకర్తకు రూ.11,500 చొప్పున వేతనంతోపాటు ఒక సహాయకురాలు కూడా ఉంటారు. వీరికి రూ.7 వేలు చొప్పున వేతనం అందుతుంది. తద్వారా సేవలు మరింత విస్తృతం కానున్నాయి. పర్యవేక్షణ, కేంద్రం నిర్వహణ మరింత సులభతరం కానుంది. దీంతో అటు లబ్ధిదారులు..ఇటు ఉద్యోగులకు మేలు జరగనుంది.

WANTED

Sea food Paking Supervisors	3 No.s
Tally Knowledge in Accounts	1 No.s
Excel Full Knowledge in VLookup	3 No.s
Sea food Production Supervisors	4 No.s
Sea food Online QC	3 No.s

Male Wardens-(2), Female Wardens(2), Female Nurses (2)
(wanted experience people in sea food Industry)

DWARAKA SEA FOODS
Batla Machavaram, Madduluru(v)
Santanuthalapadu(M)
Prakasam (Dt) Ph: 9154288707

కావలెను
జ్యువెలరీ రంగంలో అనుభవం కలిగిన...
సేల్స్ మెన్ | సేల్స్ గర్ల్ | క్యాషియర్
■ అనుభవం బట్టి ఆకర్షణీయమైన జీతం, ఇతర అలవెన్సులు ఇవ్వబడును.

పద్మావతి
సిల్వర్ జ్యువెలరీ

ఇంటర్వ్యూ తేదీ: 12-01-2026, సమయం : ఉ.గం. 11 నుండి మ.గం. 2 వరకు
వేదిక : 4వ ఫ్లోర్, గుప్తాస్ గ్రాండ్, కర్నూలు రోడ్డు, ఒంగోలు.
మరిన్ని వివరాలకు లేదా దరఖాస్తు చేసుకోవడానికి, సంప్రదించండి:
✆ 9426 44 1234, 9426 55 1234.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
అంజనేయ కాంప్లెక్స్ పేరు:, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 28.01.2026, ఉ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో ఆటోమాటిక్ పొడిగింపుతో)

సింగరాయకొండ బ్రాంచ్ (బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ సంటాను మహకుడ్ ఫోన్ నెం. 98531 43606

1. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): [illegible]
డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
బకాయి మొత్తం: [illegible]
స్థిరాస్తి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ. 8,04,000/- ధరావత్తు: రూ. 80,400/- బిడ్ పెంపుదల: రూ. 8,040/-

2. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): [illegible]
డిమాండ్ నోటీసు తేది : 25.07.2022 స్వాధీనత నోటీసు తేది : 06.12.2022
బకాయి మొత్తం: రూ.17,98,467/- [illegible]
స్థిరాస్తి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ. 10,00,000/- ధరావత్తు: రూ. 1,00,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

3. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): [illegible]
డిమాండ్ నోటీసు తేది : 12.04.2019 స్వాధీనత నోటీసు తేది : 19.12.2019
బకాయి మొత్తం: రూ.12,15,790/- [illegible]
స్థిరాస్తి వివరములు: [illegible]
(లాటిట్యూడ్ : 15.186291N & లాంగిట్యూడ్ : 79.894516E)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

4. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): [illegible]
డిమాండ్ నోటీసు తేది : 13.03.2023 స్వాధీనత నోటీసు తేది : 03.06.2023
బకాయి మొత్తం: రూ.19,89,176/- [illegible]
స్థిరాస్తి వివరములు: [illegible] కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, విస్తీర్ణం 33 అ||లు, పడమర : 24 అ||ల వెడల్పు బజార్, విస్తీర్ణం 33 అ||లు, ఉత్తరం : ఇతరుల భూమి, విస్తీర్ణం 79.9 అ||లు, దక్షిణం : ప్లాట్ నెం.194, విస్తీర్ణం 74.9 అ||లు.
(లాటిట్యూడ్ : 15.196876N, లాంగిట్యూడ్ : 79.896390E)
రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల: రూ. 12,600/-

5. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ పాసం వెంగయ్య, తండ్రి : పి. జయరాములు, 22-4-11, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ మారతాటి హరి ప్రసాద్, తండ్రి. ఎమ్. వెంకటేశ్వర్లు, 5-5-69, వెంకపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా. 3) శ్రీ షేక్ రఫీ, తండ్రి : షేక్ సమదాని, 11-2-138, కొత్తకట్ట, కందుకూరు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 16.03.2022 స్వాధీనత నోటీసు తేది : 05.10.2024
బకాయి మొత్తం : రూ.12,91,859/- (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : (ప్లాట్ నెం. 2 & 3) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2 మరియు 3, సర్వే నెం 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 191 6/9 చ||గ||ులలోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 9, దక్షిణం : 20 అ||లు బజార్, పడమర : ప్లాట్ నెం.1, ఉత్తరం : ప్లాట్ నెం. 4.
ఐటమ్ నెం.2 : (ప్లాట్ నెం.5) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.5, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 63 8/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.12, విస్తీర్ణం 19.02 అలు, దక్షిణం : ప్లాట్ నెం.6, విస్తీర్ణం 30 అ||లు, పడమర : 20 అ||లు బజార్, విస్తీర్ణం 19.2 అ||లు, ఉత్తరం : ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 30 అ||లు.
ఐటమ్ నెం.3 : (ప్లాట్ నెం.6) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.6, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 42 5/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.13, విస్తీర్ణం 19.02 అ||లు, దక్షిణం : ప్లాట్ నెం.7, విస్తీర్ణం 30 అ||లు, పడమర : 20 అ||లు బజార్, విస్తీర్ణం 30 అ||లు, ఉత్తరం : ప్లాట్ నెం. 5, విస్తీర్ణం 30 అ||లు.
ఐటమ్ నెం.4 : (ప్లాట్ నెం. 27) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.27, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 1925/9 చ||గ||ులలోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.40, విస్తీర్ణం 38.06 అ||లు, దక్షిణం : 20 అ||లు బజార్, విస్తీర్ణం 45 అ||లు, పడమర : 20 అ||లు బజార్, విస్తీర్ణం 38.06 అ||లు, ఉత్తరం : ప్లాట్ నెం.28, విస్తీర్ణం 45 అ||లు.
స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 490.63 చ||గ||లు (రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.6152/2015 తేది.28.12.2015)
(లాటిట్యూడ్: 15.212243, లాంగిట్యూడ్: 79.921372)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్ (బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ కె. సుబ్బయ్య ఫోన్ నెం. 77024 44508

6. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1). M/s ఆర్ ఫిట్‌నెస్ సెంటర్, ప్రొప్రయిటర్ : చొప్పర అనిత, 5-37/1, రెవెన్యూ వార్డ్ నెం.32, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (2) శ్రీమతి చొప్పర అనిత, భర్త : చొప్పర సురేంద్ర బాబు, 35-3-69-164b, విజయ నగర్ కాలనీ, రెండవ వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (3) శ్రీ కట్టా ఆంజనేయులు, చవటవారిపాలెం పోస్ట్, రాపర్ల, ప్రకాశం జిల్లా-523180.
డిమాండ్ నోటీసు తేది : 15.03.2025, స్వాధీనత నోటీసు తేది : 05.08.2025
బకాయి మొత్తం: రూ. 40,11,919/- (అక్షరాల నలభై లక్షల పదకొండు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రార్ ఆఫీస్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం, ప్లాట్ నెం.9, సర్వే నెం.347/6 నందు ఆనంద్ విహార్ నందు విస్తీర్ణం 160 చ||గ||ులలోని స్థలం శ్రీమతి చొప్పర అనిత గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.6454/2019, తేది.29.07.2019 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : 25 అ||ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.8 యొక్క స్థలం, పడమర : 25 అ||ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.10 యొక్క స్థలం. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.501866 N, 80.066168 E)
రిజర్వు ధర: రూ. 12,25,000/- ధరావత్తు: రూ. 1,22,500/- బిడ్ పెంపుదల: రూ. 12,250/-
ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ముక్తినూతలపాడు గ్రామం, సర్వే నెం.148, ప్లాట్ నెం.16, పోలేరమ్మ గుడి దగ్గర త్రోవగుంట గ్రామం నందు విస్తీర్ణం 153.33 చ||గ||లు శ్రీ కట్టా ఆంజనేయులు గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.8451/2022, తేది.22.07.2022 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.17 యొక్క స్థలం, దక్షిణం : జోయిన పాపారావు గారి ఆస్తి, పడమర : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, ఉత్తరం : 30 అ||ల వెడల్పు రోడ్డు. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.5538980 N, 80.056030 E)
రిజర్వు ధర: రూ. 9,38,000/- ధరావత్తు: రూ. 93,800/- బిడ్ పెంపుదల: రూ. 9,380/-

కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్: శ్రీ దేవా సింగ్ నాయక్ ఫోన్ నెం. 76800 04748

7. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) M/s. రాజ రాజేశ్వరి రాక్స్, మేనేజింగ్ పార్ట్నర్ : లింగ రామకృష్ణా రెడ్డి, ప్లాట్ నెం.50 & 51, సర్వే నెం. 259/1A & 260/1A2, APIIC గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ లింగ రామకృష్ణారెడ్డి, తండ్రి : వెంకారెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 3) శ్రీమతి లింగ సత్యవతి, భర్త : లింగ రామకృష్ణ రెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవాల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 4) శ్రీ భీమనాదం వెంకటరెడ్డి, తండ్రి : సుబ్బారెడ్డి, డి నెం.1-66A, గుర్రప్పాడియా, కొండెపి మండలం, ప్రకాశం జిల్లా. 5) శ్రీ మేకల వెంకటేశ్వరరెడ్డి, తండ్రి : మాలకొండ రెడ్డి, డి నెం.5-66, పిడతలపూడి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా. 6) శ్రీ అచ్చుకల సాయి కోటేశ్వరరావు, తండ్రి : వెంకట సుబ్బయ్య, డి నెం.58-6-23, రంగా భవన్ వెనుక, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 7) శ్రీ అల్లారెడ్డి సరేష్ రెడ్డి, తండ్రి : లేటు గోపాల రెడ్డి, C/o గోపాల కృష్ణ గ్రానైట్స్, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.06.2021 స్వాధీనత నోటీసు తేది : 23.09.2021
బకాయి మొత్తం : M/s. రాజ రాజేశ్వరి రాక్స్ : రూ.3,69,58,287/- (అక్షరాల మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
M/s. ఇండియన్ స్టోన్ ఇంపెక్స్ : రూ.3,16,56,837/- (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
హౌసింగ్ లోన్ : రూ.28,30,489/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, పాత సర్వే నెం. 259 & 260, కొత్త సర్వే నెం. 259/1ఎ & 260/1ఎ2 లో ప్లాట్ నెం.50 & 51 లో మొత్తము 7534.80 చ||గ||ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ ఆస్తి (అనగా ఫ్యాక్టరీ భూమి మరియు భవనం మరియు మిషనరీ)తో సహా యావత్తు ఆస్తి మెస్సర్స్ రాజ రాజేశ్వరి రాక్స్, ప్రాతినిధ్యం వహించు వారు మేనేజింగ్ పార్ట్నర్ -లింగ రామకృష్ణ రెడ్డి మరియు పార్ట్నర్ శ్రీ మేకల వెంకటేశ్వర రెడ్డి గార్లకు చెందినది. ఆస్తి హద్దులు : ఉత్తరం : 20 మీ||ల వెడల్పు రోడ్లు, తూర్పు : 20 మీ||ల వెడల్పు రోడ్లు, దక్షిణం : ప్లాట్ నెం.49, పడమర : ప్లాట్ నెం.లు. 113 & 114.
రిజర్వు ధర: రూ. 1,63,31,000/- ధరావత్తు: రూ. 16,33,100/- బిడ్ పెంపుదల: రూ. 1,63,310/-
ఆస్తి-2 : ఒంగోలు, రాజీవ్ నగర్ ఏరియాలో సర్వే నెం.280/1సి, అలవల రెసిడెన్సీ, 3వ అంతస్తు ((గ్రౌండ్ ప్లస్ 3)లో ప్లింత్ ఏరియా కలుపుకొని బాల్కనీస్, అన్నీ సౌకర్యములు మరియు ఉమ్మడి ఏరియా గల శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 1306.50 చ||అ||ల విస్తీర్ణములో మొత్తం 400.00 చ||గ||ల విస్తీర్ణము గల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.00 చ||గ||ల విస్తీర్ణములోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 సంబంధించిన యావదాస్తి. మొత్తం 400.00 చ||గ||ల విస్తీర్ణమునకు హద్దులు : ఉత్తరం : యమ్.పి. రోడ్డు, తూర్పు : కనుబొద్ది సుబ్బాయమ్మ యొక్క ఆస్తి, దక్షిణం : వీరేపల్లి సుబ్బారెడ్డి యొక్క ఆస్తి. పడమర : 15 అల వెడల్పుగల రోడ్డు. ఫ్లాట్ కు హద్దులు : ఉత్తరం: ఈ ఫ్లాట్ యొక్క సొంత వరండా హాల్, తూర్పు : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, దక్షిణం : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, పడమర : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు.
రిజర్వు ధర: రూ. 37,95,000/- ధరావత్తు: రూ. 3,79,500/- బిడ్ పెంపుదల: రూ. 37,950/-
ఆస్తి-3 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామములో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన సర్వే నెం.208/1ఎ2బి నందు 67 సెంట్ల విస్తీర్ణము మరియు యస్.నెం.208/1బి1 నందు 74 సెంట్ల విస్తీర్ణము మరియు వ్యవసాయేతర మొత్తం ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : లింగా సత్యనారాయణరెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు : పునమాల్లె రంగనాయక స్వామికి చెందిన ఎండోన్మెంట్ భూమి, దక్షిణం: లింగా వెంకటరత్తమ్మకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు.
రిజర్వు ధర: రూ. 1,40,90,000/- ధరావత్తు: రూ. 14,09,000/- బిడ్ పెంపుదల: రూ. 1,40,900/-
ఆస్తి-4 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామము, అసెస్ మెంట్ నెం.428, సర్వే నెం.40/ఎ, డి.నెం.2-44బి లో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 462 చ||గ||ల విస్తీర్ణము గల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్ సిసి రూఫ్డ్ రెండు అంతస్థుల రెసిడెన్షియల్ బిల్డింగ్ కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : నడక దారి, తూర్పు : పల్లకి సుబ్బరామిరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : పెనుమూరి శ్రీనివాస గంగాధర్ గురుకులకు చెందిన ఆస్తి, పడమర : బజారు.
రిజర్వు ధర: రూ. 37,26,000/- ధరావత్తు: రూ. 3,72,600/- బిడ్ పెంపుదల: రూ. 37,260/-

సంతరావూరు బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ అశ్విన్ విమల్ ఫోన్ నెం. 9452936121

8. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీమతి. యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 2) శ్రీ యడ్లపల్లి సురేష్‌బాబు, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 15.07.2025 స్వాధీనత నోటీసు తేది : 16.09.2025
బకాయి మొత్తం: రూ. 5,64,417/- (అక్షరాల ఐదు లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఇంకొల్లు మండలం, వార్డు నెం.7, గొనసపూడి గ్రామం మరియు పంచాయితీ, డి నెం.7-104, గొనసపూడి యొక్క సర్వే నెం.164 వద్ద విస్తీర్ణం 164 చ||గ||లులోని స్థలం మరియు నిర్మాణాలు అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీమతి యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పంచాయతీ బజార్, తూర్పు: 1"6" ఈవ్స్ స్పేస్ ఆఫ్ పాడ ప్రమీల, పడమర: వై. ఆంజనేయులు యొక్క స్థలం, దక్షిణం: గల్లి బజార్.
రిజర్వు ధర: రూ. 9,37,000/- ధరావత్తు: రూ. 93,700/- బిడ్ పెంపుదల: రూ. 9,370/-

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1) ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల ప్రకటన
ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.
తేది : 07.01.2026 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్థలం: ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు



ఒంగోలులోని పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, మేయర్ సుజాత తదితరులు

వేడుక.. మేమే ప్రత్యేకత: ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

చదువుల వనం.. హృదయపూర్వక వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో 1925లో స్థాపించిన పిశుపాటి వెంకట రంగయ్య(పీవీఆర్) పురపాలక ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటి సభ్యులు బొడపాటి సుబ్బారావు, శాస్త్రి, ఆరిగ ప్రతాప్, శ్రీవల్లి పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భలే మంచిరోజు.. అంటూ ఎంపీ గీతాన్ని ఆలపించి ఉత్సాహపరిచారు. ఎవరైనా జీవితంలో ఎదగడానికి గురువులదే ప్రధాన పాత్ర అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీవీఆర్ స్కూలును భవిష్యత్తులో కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. దామచర్ల సత్య మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పాఠశాలలు కొత్తరూపును సంతరించుకున్నాయని, భవిష్యత్తులో పీవీఆర్ స్కూలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

పోస్టల్ స్టాంపు విడుదల..

పీవీఆర్ స్కూలు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పోస్టల్ స్టాంపును ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. నాడు ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన కొప్పోలు హనుమంతరావు, ఇతర ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులను సభకు పరిచయం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పీవీఆర్ పూర్వవిద్యార్థులు పదోతరగతి బ్యాచ్‌ల వారిగా ఫోటోలు దిగి సందడి చేశారు.

మాస్టారు.. సేవలకు జోహారు: పూర్వ హెచ్‌ఎం కొప్పోలు హనుమంతరావును సన్మానిస్తున్న ప్రముఖులు

మా బడిని మర్చిపోం: వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శతాబ్ది జ్ఞాపిక: పోస్టల్ స్టాంపును విడుదల చేస్తున్న అతిథులు, పూర్వ విద్యార్థులు

ఉరకలెత్తే ఉత్సాహం.. పరుగుల ప్రవాహం

ఆద్యంతం ఆసక్తిదాయకంగా క్రికెట్ పోటీలు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతలలోని ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో నిర్వహిస్తున్న సంక్రాంతి కప్-2026 అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రావినూతల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో శనివారం ఉదయం స్పార్టన్ వారియర్స్ తిరుపతి - సౌత్‌జోన్ సీసీ చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన తిరుపతి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.

తలపడుతున్న తిరుపతి-చెన్నై జట్లు

చెన్నై జట్టు 20 ఓవర్లలో 174 పరుగులు: మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. ఈ జట్టులో జితేంద్ర కుమార్ 34 బంతుల్లో 54 పరుగులు, శ్రీని 35 బంతుల్లో 45 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసి ఓటమి పాలైంది. చెన్నై జట్టులో మోజెస్, వినయ్ కుమార్‌లు చెరి నాలుగు వికెట్లు తీశారు.

బెంగళూరు జట్టు 20 ఓవర్లు, 166 పరుగులు: మధ్యాహ్నం ఎంఆర్‌సీసీ చెన్నై-ఒకేషనల్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. ఈ జట్టులో షాన్ 32 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసి విజయం సాధించింది. చెన్నై జట్టు ఆటగాళ్లు రామ్, సుతార్, సోమ్ రాజ్ బ్యాటింగ్‌లో రాణించారు.

నేటి మ్యాచ్‌ల వివరాలు..: ఉదయం ఏసీసీ లెవెన్ విజయవాడ- సౌత్‌జోన్ సీసీ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. మధ్యాహ్నం జీడీసీఏ గుంటూరు- ఎంఆర్‌సీసీ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించం: ఎస్పీ

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాలో కోడిపందేలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సంప్రదాయ క్రీడైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. అంతేకాకుండా మార్కాపురం జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112కు, వాట్సప్ నంబరు 9121102266కు సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు.

12న విద్యుత్తు ఉద్యోగుల క్రికెట్ జట్టు ఎంపిక

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 7వ తేదీ వరకు నెల్లూరు, వెంకటగిరిలో ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో భాగంగా సదరు పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికను ఈ నెల 12న ఉదయం 9 గంటలకు ఒంగోలులోని శర్మ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన ఉద్యోగులు హాజరు కావాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

EENADU Classifieds

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏ లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

REAL ESTATE

SBI Colony Kurnoolroad Ongole EASTfacing 364Sq yards site for immediate Sale @RS 90000Sq yard No brokers ✆8328505374

మీరు త్వరలో చేపట్టబోయే ఇంటినిర్మాణా వివరములను మా www.mistermason.inనందు రిజిష్టర్ చేయండి. మెటీరియల్‌పై 30% గరిష్ఠ డిస్కౌంట్ పొందండి. ఇంటినిర్మాణము, స్థలముఅభివృద్ధి కొరకు ✆ 6500923212

ఒంగోలు కార్పోరేషన్ పరిధి & పరిసరప్రాంతాల్లో ఓపెన్‌ప్లాట్లు లభించును. పొలాలు, ఇల్లు, అపార్ట్‌మెంట్ లో మధ్యతరగతి సామాన్యులకు అందుబాటు ధరలలో లభించును. ✆ 80950 87431.

పొదిలి మున్సిపాలిటి పరిధిలో 25 సెంట్లలో 100 ఎర్రచందనం మొక్కలతో మా ఫామ్‌ల్యాండ్ మిమ్మల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. సంప్ర: 99088 22077.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డి పాలెం,లాం, అగతవ రప్పాడు,వెనిగండ్ల, నంబూరు,పెదకాకాని,కొప్పురావూరు,కంతేరు,కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర|| 73823 96677.

FLAT FOR SALE

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 sft, W/F, కొత్త అపార్ట్మెంట్, 5 వ ఫ్లోర్ 49.5 లక్షలు, అమ్మబడును. 90308 07472, 1% కమిషన్ తీసుకోబడును.

HOUSE FOR SALE

ఒంగోలు తాతాబిల్డింగ్స్ ఎదురు రామమందిరం వద్ద చేజర్ల లక్ష్మణాచారి వీధిలో 10 గదులలోగల 3ఫ్లోర్లు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 98854 55494.

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు.Ph:9742334939 ,81476 64939.

డెవలప్‌మెంట్‌కి స్థలం (ఒంగోలు సిటీ అద్దంకి బస్టాండ్ నుండి 6km) త్రోవగుంట బైపాస్ రోడ్డుకి 100m దగ్గరలో 50 గదుల స్థలం డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. ✆ 9030246715, 9866229967.

అమ్మకానికి: 6.80 ఎకరాల భూమి, ధైవలరావూరు గ్రామం, మేదరమెట్ల, 200 అడుగుల బోర్, 2.5" నీటితో. ఈ భూమిలో అసలు గ్రామ పరిధిలోని గేట్‌తో కూడిన కాంపౌండ్ వాల్ కలిగిన 9 సెంట్ల ప్లాట్ కూడా ఉంది. ఆ ప్లాట్లో 175 అడుగుల బోరు, 2" నీటి సౌకర్యం కలదు, ప్లాట్ భూమి నుండి 1/2 ఫర్లాంగ్ దూరంలో ఉంది. Call: 9866943205 / 9010753986

PLOT FOR SALE

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584

ఒంగోలు గుంటూరుహైవే ఫేసింగ్ 24 గ|| ప్లాటు. గది:1,50,000/- నెల్లూరు రోడ్ సూరారెడ్డిపాలెం. గది 45,000/- అప్రూవల్ వెంచర్ ప్లాట్.రి ✆99598 62819.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598

ఇన్నర్ రింగ్ రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి అనువైన E/F స్థలం 26X54=156 అమ్మకం గజం 36 వేలు 90308 07472.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, 185 & 195గ|| 2BHK 67L సేల్. ✆ 95427 56666

అభినందన వెంచర్ యనమదల, గుంటూరు నందు 266 గజాల ప్లాట్ అమ్మకమునకు కలదు. Ph: 8341118365/ 8341118364.

WANTED

బీడు భూమి కావలెను గుంటూరు +ప్రకాశం జిల్లాలో రోడ్డు సౌకర్యం కలిగిన భూములు 2-3 లక్షలలో Cont: 80086 12299, 70757 13135.

TO LET

2 బెడ్ రూముల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. గ్రౌండ్ ఫ్లోర్ 40 రెవెన్యూకాలనీ NTR పార్కు దగ్గర సౌత్ బైపాస్, ఒంగోలు ✆ 9550161707, 6303358285

JOBS

REQUIRED CA Inter Articles Having 3-5years Experience and Age between 25-30 years to work in our office. Salary 25k to 40k based on the experience interested candidates please send your cv to mailtocaamarkumar@gmail.com ✆ 96669 46767

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27 45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

Wanted Female Nursing Staff for ICU, GNM/ B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kothapet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Hyd సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకోండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌చార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

సుమన్ T.Vలో పనిచేయుటకు లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, J. పంగులూరు, అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు మండలాలకు రిపోర్టర్స్ కావలెను. సంప్ర|| 90590 20707.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు గార్డెనింగ్ వర్క్ తెలిసిన తోటమాలి మరియు మిల్క్‌బాయ్స్ కావలెను. టెన్త్ లేదా ఇంటర్ పాస్ లేక ఫెయిల్. జీతం నెలకు 15000 మరియు భోజనం వసతి [illegible]

[illegible] విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఫో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌చార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్ర||. ✆ 89784 80429.

Work From Home. ఆర్థికంగా ఎదగాలి అనుకునే 20 సం|| పైబడిన స్త్రీ/పు అవకాశం. మీ ఊరు, పేరు, చదువు వాట్సాప్ చేయండి. ✆ 91337 38262

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి చార్‌ధామ్, నేపాల్+ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్ ✆ 93983 36779

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

పోటీలను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, న్యూస్‌టుడే: యువత క్రీడల్లోనూ రాణించి సత్తా చాటాలని తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా పెద అలవలపాడులో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నీని శనివారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఆటలకు పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లు రసవత్తరంగా సాగాయి. తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, నాయకులు సానికొమ్ము విజయభాస్కరరెడ్డి, పువ్వాడి నాగరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన నంద్యాల జట్టు

కంభం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ హోరాహోరీగా సాగుతోంది. శనివారం... కొమరోలుతో జరిగిన మ్యాచ్‌లో నంద్యాల విజయం సాధించింది. 88 పరుగుల లక్ష్యాన్ని 7.3 ఓవర్లలోనే ఛేదించింది. మూడు ఓవర్లలో 14 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన టి.సుదర్శన్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కంభం సర్పంచి బోడెయ్య ఆయనకు బహుమతి అందజేశారు. నిర్వాహకులు కేతం శ్రీనివాసులు, బాజీద్‌బాషా, మాధవ మూర్తి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ అందజేస్తున్న సర్పంచి బోడెయ్య

సస్యరక్షణతో మేలైన దిగుబడి

చామంతి తోటను పరిశీలిస్తున్న హెచ్‌వో శ్వేత

కంభం, న్యూస్‌టుడే: తగిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణతో పూల తోటల్లో తెగుళ్ల నివారించవచ్చని ఉద్యాన శాఖ అధికారి శ్వేత పేర్కొన్నారు. పోరుమామిళ్లపల్లిలో చామంతి తోటలను శనివారం పరిశీలించారు. నాణ్యమైన దిగుబడికి అవసరమైన సూచనలు చేశారు. ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూల ధరలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఉద్యాన పంటల సాగుతో మంచి లాభాలు సాధించవచ్చని వివరించారు. స్థానిక రైతులు పాల్గొన్నారు.

భౌబోయ్‌...!

❖ కాలు బయట పెడితే పిక్కలు పీకేస్తున్నాయ్
❖ కనిగిరి, గిద్దలూరులో పెరిగిన కుక్కల సమస్య

❖ గత ఏడాది ఆగస్టులో కనిగిరి పట్టణం కొత్తూరులో వీధి కుక్క వెంటపడడంతో స్కూటీపై వెళ్తున్న ప్రవాస భారతీయుడు సందీప్‌రెడ్డి అదుపుతప్పి పడిపోయి ప్రాణాలు కోల్పోయారు.

❖ ఈ పది రోజుల వ్యవధిలో కొత్తపేటలో రమణ అనే చిన్నారి, మార్కెట్ వద్ద కొండమ్మ అనే మహిళ, ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఓ బాలుడు, సుభాష్ రోడ్డులో అచ్యుత్ అనే వ్యాపారి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. స్వల్పగాయాలతో బయట పడిన వారు పదుల సంఖ్యలో ఉన్నారు.

న్యూస్‌టుడే – కనిగిరి, గిద్దలూరు పట్టణం

ఈ ఉదంతాలు కనిగిరిలో వీధి కుక్కల సమస్య ఎంత తీవ్రంగా ఉందో తెలియజెబుతున్నాయి. వీటి కారణంగా ఒంటరిగా బయటకు రావాలంటేనే పిల్లలు, మహిళలు, వృద్ధులు భయపడుతున్నారు. వాహనదారులనూ వెంటపడి తరుముతుండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గిద్దలూరులోనూ దాదాపుగా ఇదే పరిస్థితి. ఈ రెండు పట్టణాల్లోని సామాజిక వైద్యశాలల్లో రేబిస్ నిరోధక వ్యాక్సిన్‌లకు కొరత లేకపోవడం బాధితులకు కొంతమేర ఊరట.

కనిగిరి పట్టణంలోని ఓ వీధిలో గుంపుగా కుక్కలు

గుంపులుగా సంచరిస్తూ...

కనిగిరి పట్టణంలో దాదాపు ఏడు వందల కుక్కలున్నట్లు అంచనా. ప్రతి వీధిలోనూ గుంపులుగా తిష్ఠ వేస్తున్నాయి. ఆరు నెలల కాలంలో రెండు వందల మందికి పైగా కుక్క కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. కొత్తపేట, మటన్, చేపల మార్కెట్లు, బీసీ కాలనీ, కొత్తూరు, పాతూరు, నక్కల తిప్ప, నాలుగో వార్డు, పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, సుభాష్‌రోడ్డు, ఇందిరాకాలనీ తదితర ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. గత ఏడాది సెప్టెంబరులో కుక్కలు పట్టించేందుకు రూ.2 లక్షల మేర ఖర్చు చేసినా క్షేత్రస్థాయిలో మాత్రం సమస్య తీవ్రత తగ్గలేదు. రెండు రోజుల క్రితం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోనూ ఇదే విషయమై సభ్యులు గళమెత్తారు. సమస్యపై మున్సిపల్ కమిషనర్ పి.శ్రీధర్ స్పందిస్తూ... త్వరలోనే వీధి కుక్కలను పట్టించి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు.

నంద్యాలలో శస్త్రచికిత్సలు...

గిద్దలూరు పట్టణంలో మూడు నెలల వ్యవధిలో యాభై మందికి పైగా కుక్కల దాడిలో గాయపడి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందారు. నెల రోజుల క్రితం వరకు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ గుంపులుగా దర్శనమిచ్చేవి. బ్రిటన్ రహదారిలో ఒకే రోజు అయిదుగురిపై దాడి చేసిన ఘటనలూ చోటుచేసుకున్నాయి. సమస్య తీవ్రత దృష్ట్యా పురపాలక అధికారులు గత నెల రోజులుగా వీటిని పట్టించి నంద్యాలకు తరలించి అక్కడ సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. ఇప్పటి వరకు 160 శునకాలను తరలించారు. కొన్నిటికి వ్యాక్సిన్ వేసి.. ఎక్కడ వాటిని పట్టారో అదే ప్రాంతంలో తిరిగి విడిచి పెడుతున్నారు. వీధి కుక్కల కోసం ప్రత్యేకంగా సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసి అందులోకి తరలించాలని పలువురు కోరుతున్నారు.

ఆపన్నులకు భోజన వసతి

పామూరు, న్యూస్‌టుడే: మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, యువ సముద్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పామూరు పోలీసు స్టేషన్ సమీపంలో శనివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆపన్నులు, నిరాశ్రయులకు భోజనం అందజేశారు. డాక్టర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరులో వర్షం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో గిద్దలూరులో శనివారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం పడింది. దీంతో మొక్కజొన్న రైతులకు కొంత ఊరట లభించింది. నీటి తడుల భారం కొంత తగ్గిందని వారు తెలిపారు. శనగ పంటలో మాత్రం పూత రాలి నష్టం వాటిల్లుతోందని ఆందోళన చెందుతున్నారు.

పండిత పరిషత్ కార్యవర్గం ఎన్నిక

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ పండిత పరిషత్ మార్కాపురం జిల్లా నూతన కార్యవర్గాన్ని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.ఎల్.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.జయచంద్రనాయక్, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎస్.శ్రీనివాసులు, మహిళా ఉపాధ్యక్షులుగా జి.సుమలత, ఆర్.నాగరోహిణి, పి.నాగమణి, జి.విజయలత తదితరులు ఎన్నికయ్యారు. భాషా పండితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్రకుమార్, బి.బాలసుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

పొదిలి: రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. దొండ్లేరులో శనివారం నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో మాట్లాడారు. పొలాలను సమగ్రంగా సర్వే చేసి కచ్చితమైన హద్దులతో పాసుపుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందన్నారు. ఆదివారంతో వీటి పంపిణీ పూర్తవుతుందన్నారు. తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఆర్ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం... అసంపూర్ణం!

గిద్దలూరు మండలం ముండ్లపాడు పంచాయతీ బురుజుపల్లెలో అసంపూర్తిగా నిలిచిన సచివాలయం, ఆర్‌బీకే భవనాలివి. గత వైకాపా ప్రభుత్వంలో ఆర్భాటంగా పనులు ప్రారంభించినా బిల్లులు సక్రమంగా మంజూరు కాక పనులు నిలిపివేశారు. ప్రస్తుతం అద్దె భవనంలో అరకొర వసతుల మధ్య ఆయా కార్యాలయాలు నిర్వహిస్తుండడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వచ్చే ప్రజలకూ అవస్థలు తప్పడం లేదు. మిగతా పనులు పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

పూడిక తీశారు... తూములు మరిచారు

పెద్ద కంభం తూము కాలువ పరిధిలో పూడిక తీత, తూముల మరమ్మతులకు గతంలో రూ.45 లక్షలు మంజూరయ్యాయి. కొంతమేర పూడిక తీత పనులు చేసినా.. తూముల బాగును పూర్తిగా విస్మరించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. డీఈ వేమిరెడ్డి స్పందిస్తూ.. త్వరలోనే తూముల మరమ్మతులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

ఈ దారిలో వెళ్లేదెలా..?

కనిగిరి పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ రోడ్డు నుంచి గార్లపేట రోడ్డు వెళ్లే దారిలో పరిస్థితి ఇది. దుకాణదారులు ఇరువైపులా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం... ద్విచక్ర వాహనదారులు దారిపైనే అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండడంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు సాహసం చేయాల్సి వస్తోంది. మున్సిపల్, పోలీసు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

ఆలయ కోనేరు... పట్టించుకునేదెవరు?

పామూరులోని శ్రీవల్లీ భుజంగేశ్వర స్వామి ఆలయ కోనేరు దుస్థితి ఇది. కార్తిక మాసంలో భక్తులు ఇక్కడే దీపాలు వెలిగించేవారు. కోనేరు నుంచి నీటిని బయటకు తీసుకెళ్లే కాలువలు ఆక్రమణకు గురవ్వడం, అసంపూర్తి మరమ్మతులు చేయకపోవడంతో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెలువడుతుంది. అధికారులు స్పందించి కోనేరు బాగుకు చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పామూరు

హైవేపై గేదెలు... తరచూ ప్రమాదాలు

జాతీయ రహదారి-565లో పామూరులో పరిస్థితి ఇది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఇరువైపులా పశువులు మేతకు విడిచి పెడుతుండడం... అవి దారికి అడ్డంగా తిరుగుతుండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాహనదారులు గాయపడుతుండడంతో పాటు పోషకులకూ నష్టం వాటిల్లుతోంది. రహదారిపై పశువుల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, పామూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: హనుమంతునిపాడు: కొమ్మర్లపూడి విద్యాలయానికి లో ఓల్టేజీ విద్యుత్తు సరఫరా అవుతుండడంతో... బాలికలు చదువుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు.
– ఉడుమ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు

✓: త్వరలో పరిష్కరించి ఏర్పాట్లు చేసి సమస్య పరిష్కరిస్తాం.– మనోహర్, విద్యుత్తు ఏఈ

?: పీసీపల్లి: తలకొండపాడు ఎస్సీ కాలనీలోని ఖాళీ ప్రాంతాల్లో మురుగు చేరి దోమల వృద్ధి చెందుతున్నాయి.– కాలనీవాసులు

✓: ఆ ఖాళీ ఆవరణలో ఐదు గుంతలు తీయించేలా అవగాహన కల్పిస్తాం.
– ఎం.తిరుపతమ్మ, సర్పంచి

రహదారికి మరమ్మతులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: కంభం నుంచి అర్ధవీడు వెళ్లే రహదారికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. గుంతలమయంగా మారిన రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 'మేమున్నాం.. మీకు తోడుగా'లో గత నెలలో సమస్య ప్రచురితం కావడంతో ర.భ.శాఖ డీఈ నరసింహులు, ఇతర అధికారులు స్పందించారు. కంభం రైల్వే గేటు సమీపం నుంచి నాగులవరం మీదుగా అర్ధవీడు వరకు శనివారం మరమ్మతులు చేపట్టారు.

ట్యాంకు... శుభ్రత లేక!

బేస్తవారపేట శాంతినగర్‌లో స్థానికుల నీటి అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన మినీ ట్యాంకు ఇది. నిర్వహణ లేక పాచి పట్టి అధ్వానంగా తయారైంది. పరిసరాలు సైతం పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. సరఫరా అయ్యే నీటితో నలతలు వస్తున్నాయని, సంబంధిత అధికారులు దృష్టి సారించి ట్యాంకు, పరిసరాలు శుభ్రతతో పాటు క్లోరినేషన్ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేస్తవారపేట

సంక్రాంతి సంబరాలు అదరహో!

భోగిమంట వద్ద ఆదిత్య కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల సందడి

హెచ్.ఎం.పాడులో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివేకానంద కళాశాల పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో గిద్దలూరు టెన్నిస్ కోర్టులో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు సందడిగా సాగాయి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఎం.ఆదిలక్ష్మి, వై.రమ, గిద్దలూరు పద్మావతి... వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థులు దుగ్గా రాజశేఖర్‌రెడ్డి, రంగస్వామిరెడ్డి, ప్రసాద్, ఖాదర్ వలి, సుభాషిణి, విజయలక్ష్మి, అహల్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పామూరు: ఆదిత్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ముందస్తు వేడుకలు ఘనంగా సాగాయి. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. భోగి మంట చుట్టూ చేరి ఆటపాటలతో అలరించారు.

హనుమంతునిపాడు: సీతారామాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లుల రూపంలో సంక్రాంతి సందడిని కళ్లకు కట్టారు. యువకులకు తాడు లాగే పోటీలు నిర్వహించారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ సహకారంతో ఛైర్మన్ గంటా సుబ్బారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. తెదేపా నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి, వీరనారాయణరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కమిటీ సభ్యులు జె.హరిప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గిద్దలూరు: విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల

కమనీయం... రంగనాయకుని కల్యాణం

మంగళసూత్రాలు చూపుతున్న అర్చకులు

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు సమీప నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణోత్సవం... శనివారం కమనీయంగా సాగింది. వేదపండితులు ముందుగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. లక్ష్మమ్మవనం సమీపంలో అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. జలపాతం అందాలు కనువిందు చేశాయి. ఆయా సామాజిక వర్గాల సత్రాల్లో భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఆలయ ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ఇతర సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

యడవల్లిలో సుదర్శన యాగం

కనిగిరి: యడవల్లిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి, అభయాంజనేయస్వామి దేవాలయాలు పునఃప్రారంభం సందర్భంగా శనివారం ఆయా ప్రాంగణాల్లో సుదర్శన యాగం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై పూజాదికాలు చేపట్టారు. ఆలయాల జీర్ణోద్ధరణ, అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు.

తుక్కుగా ప్రజాధనం!

గత తెదేపా ప్రభుత్వ హయాంలో అర్ధవీడు పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్ ఇది. తరువాత వచ్చిన వైకాపా పాలకులు పట్టించుకోక... అయిదేళ్లుగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పూర్తిగా పాడైంది. విడి భాగాలు సైతం ఒక్కొక్కటిగా మాయమవుతున్నందున... సరంక్షించడమో లేదంటే వేలంలో విక్రయించడమో చేయాలని స్థానికులు సూచిస్తున్నారు.

– న్యూస్‌టుడే, అర్ధవీడు

రేపు కంభంలో ప్రజాదర్బార్

కంభం, న్యూస్‌టుడే: ఈ నెల 12న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో కంభం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరభద్రాచారి తెలిపారు. కంభం, కందులాపురం, జంగంగుంట్ల, ఎల్.కోట, ఔరంగాబాద్, రావిపాడు పంచాయతీల ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేసి పరిష్కారం పొందవచ్చని చెప్పారు.

విద్యా సదస్సుకు తరలిన ఉపాధ్యాయులు

సి.ఎస్.పురం: ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో శనివారం నిర్వహించిన విద్యా సదస్సుకు సి.ఎస్.పురం మండలం నుంచి ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ నేతృత్వంలో కార్యదర్శి జి.రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్‌బాబు తదితరులు వెళ్లారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన ఆవశ్యకత తదితరాలపై సదస్సులో చర్చించినట్లు చెప్పారు.

గుంటూరుకు యూటీఎఫ్ నాయకులు...

గుంటూరులో శనివారం నిర్వహించిన యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సి.ఎస్.పురం, పామూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివెళ్లారు. జిల్లా కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, నాయకులు షేక్ పాదుషా తదితరులు వెళ్లారు. ప్రభుత్వ బడుల పరిరక్షణ, పీఆర్సీ ఏర్పాటు, ఉపాధ్యాయులకు టెట్ రద్దు తదితరాలపై కౌన్సిల్‌లో తీర్మానం చేసినట్లు తెలిపారు.

ఏపీటీఎఫ్ సదస్సుకు బయలుదేరిన ఉపాధ్యాయులు

జీటీఎస్... లక్ష్యం తుస్!

కనిగిరి పట్టణంలో సేకరించిన చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఆయా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా గార్లపేట రోడ్డులో ఏర్పాటు చేసిన గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (జీటీఎస్) ఇది. ఈ నిర్మాణానికి రూ.లక్షలు వెచ్చించినా అసలు లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. ప్రస్తుతం అక్కడ జూదరులు, ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. మున్సిపల్ అధికారులు స్పందించి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కనిగిరి

స్వయం కృషితో రాణింపు

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీల్లోనూ సత్తా చాటుతున్నారు. రగ్బీ, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయి వేదికలపైనా మెరుస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ లేకపోయినా స్వతహాగా ఉన్న మక్కువ, అధ్యాపకుల ప్రోత్సాహంతో నిత్యం సాధన చేస్తున్నారు. అవకాశం వస్తే దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తామని ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కంభం

రగ్బీలో సత్తా

బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న గోసుల సాక్షి రగ్బీలో రాణిస్తోంది. రెండేళ్ల క్రితం అండర్-17 విభాగంలో ఒడిశాలో నిర్వహించిన టోర్నీలో సత్తా చాటింది. ప్రస్తుతం పశ్చిమ ముంబయి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ నెల 18న దిల్లీలో జరగనున్న అండర్ -19 జాతీయ స్థాయి టోర్నీలో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతోంది. ప్రత్యర్థి నుంచి బంతిని లాఘవంగా చేజిక్కించుకోవడం, గోల్ పోస్టు దాటించడంలో ప్రత్యేకత చాటుతోంది. 'ఎప్పటికైనా దేశానికి ప్రాతినిధ్యం వహించడమే తన లక్ష్యమ'ని సాక్షి తెలిపింది.

పరుగులో ప్రతిభ

అథ్లెటిక్స్‌లో అయిదు కి.మీ. జాగింగ్, మూడు కి.మీ. పరుగు విభాగంలో సత్తా చాటుతున్నాడు షేక్ నజీర్. ఏలూరు జిల్లా పెద్దవేగిలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటాడు. త్వరలో సీనియర్ విభాగంలో జరగనున్న పోటీల్లో రాణించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. 'జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు... క్రీడా కోటాలో ఉద్యోగం సాధించేందుకు కృషి చేస్తున్న'ట్లు నజీర్ చెప్పాడు.

లీగ్‌లో చోటు కోసం...

నెల్లూరు జిల్లా కావలిలో ఇటీవల జరిగిన అండర్-19 కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటాడు... ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి షేక్ మహమ్మద్. పలు రాష్ట్రస్థాయి టోర్నీల్లో రాణించాడు. 'ప్రస్తుతం పలు ప్రైవేట్ లీగ్‌లు జరుగుతున్నాయని... వాటికి ఎంపిక కావడమే లక్ష్యంగా సాధన సాగిస్తున్న'ట్లు చెప్పాడు. క్రీడల్లో రాణించి పోలీసు ఉద్యోగం సాధించాలన్నది తన ధ్యేయమని వివరించాడు.

(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • యర్రగొండపాలెం

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

పొదిలి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శనివారం మండలం లోని దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడారు. పొలాలను సమగ్రంగా సర్వేచేసి కచ్చితమైన హద్దులతో పాసుపుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే ప్రక్రియ ఆదివారం నాటికి పూర్తవుతుందన్నారు. పాసుపుస్తకంలో ముద్రించిన అంశాలను కలెక్టర్ రైతులకు వివరించారు. పేరు, భూమి స్వభావం, విస్తీర్ణం, దాన్ని తెలిపేలా మ్యాప్, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని తెలియజేశారు. కలెక్టర్ వెంట పొదిలి తహసీల్దార్ ఎం.వి.క్రిష్ణారెడ్డి, ఆర్ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను నిలువునా దగా చేశారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని భూపతిపల్లి గ్రామంలో శనివారం రాత్రి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకుని యూనిట్లు నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాలాజీనాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం జిల్లాను అందించినందుకు భూపతిపల్లి గ్రామం, పట్టణంలోని 18వ వార్డులో మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతగా ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, ఇబ్రహీంఖాన్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పాలనతోనే అభివృద్ధి సాధ్యం

ఎప్పుడూ అభివృద్ధిని కోరుకొనే కూటమి ప్రభుత్వ పాలనలోనే ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమని మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బోడపాడు గ్రామంలో రూ.10 లక్షల ఎంపీ నిధులతో మంజూరైన శుద్ధ జల ప్లాంటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డీప్‌బోరు వేసేందుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూపతిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, అధికారులు

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పద్మనాభరెడ్డిని సన్మానిస్తున్న ఎంపీడీవో ప్రసూనదేవి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా జి.పద్మనాభరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసూనదేవి, కార్యాలయ సబార్డినేట్ శ్రవణ్‌కుమార్ శర్మ తదితరులు ఆయనను శాలువా, పూలదండలతో సన్మానించారు.

జీతాలు చెల్లించకపోతే విధుల బహిష్కరణ

పొదిలి: నగర పంచాయతీ కార్మికులకు ఈనెల 13 లోపు జీతాలు చెల్లించకుంటే 14 నుంచి విధులు బహిష్కరిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్మికులతో కలిసి మాట్లాడారు. మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. నగర పంచాయతీలో సాంకేతిక సమస్యలను పరిష్కరించి సకాలంలో జీతాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు నేడు అంతరాయం

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని పెద్దదోర్నాల, తిమ్మాపురం, అయినముక్కల, కడపరాజుపల్లె గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్తు ఏఈ బీమానాయక్ తెలిపారు. 11 కేవీ విద్యుత్తు తీగలు సరిచేయడం, చెట్ల కొమ్మలు కొట్టివేయడం, పరివర్తకం మరమ్మతులు, లైను మార్పులు వంటి పనులు జరుగుతాయని ఆయన తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జల్లుల వాన...అన్నదాతల ఆందోళన

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో మండలంలో శనివారం రాత్రి జల్లుల వాన కురిసింది. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ పట్టాలతో పరుగులు తీశారు. వర్షంగా మారితే పంట ఉత్పత్తులు తడిసి తీవ్ర నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రణాళిక మరువొద్దు.. సాధన వీడొద్దు

‘పది’ విద్యార్థులకు ఉపాధ్యాయుల సూచనలు

న్యూస్‌టుడే, పొదిలి, యర్రగొండపాలెం పట్టణం

పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. అంటే సమయం చాలా తక్కువ. ఈ నేపథ్యంలో ఆయా సబ్జెక్టుల్లో ఎక్కువ మార్కులు సాధించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు, మెలకువలపై ‘న్యూస్‌టుడే’ ఉపాధ్యాయులను సంప్రదించగా ప్రణాళికాబద్ధంగా సాధన చేస్తూ ముందుకెళ్తే మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. ఆ వివరాలు..

95 మార్కులు ఇలా తెచ్చుకోవచ్చు

లెక్కల పేపర్లో విద్యార్థులు 1,3,7,13,14 చాప్టర్లు చదివితే పాస్ మార్కులు ఖాయం. మిగతా పాఠ్యాంశాల్లో ఒక మార్కు, రెండు, నాలుగు మార్కుల సమస్యలు మాత్రమే ప్రిపేర్ అయితే సులభంగా 95 ఉంచి 99 మార్కులు తెచ్చుకోవచ్చు. **- సాంబశివారెడ్డి, మ్యాథ్స్ టీచర్, పొదిలి**

1, 2 మార్కుల ప్రశ్నలు తప్పకుండా రాయాలి

సైన్సులో ఒకటి, రెండు మార్కుల ప్రశ్నలను తప్పనిసరిగా రాయాలి. 12వ ప్రశ్న కచ్చితంగా ఒక బొమ్మ ఉంటుంది. పుస్తకంలో ఐదు ముఖ్యమైన బొమ్మలు నేర్చుకుంటే నాలుగు మార్కులు పొందే అవకాశం ఉంది. బొమ్మకు కుడివైపు భాగాలను గుర్తించాలి. **- డి.శివశంకర్ నాయక్, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు, వై.పాలెం**

పాయింట్స్ రూపంలో ఉండాలి

సాంఘీకశాస్త్రంలో ప్రశ్నలకు సమాధానాలు పాయింట్స్ రూపంలో రాయాలి. 8 మార్కులకు మ్యాప్ ఉంటుంది. ఇండియా, ప్రపంచ పటం రెండు మ్యాప్స్‌ను క్రమపద్ధతిలో గుర్తించుకోవాలి. 2,4,8 మార్కుల ప్రశ్నలకు సమాధానాలురాసేటప్పుడు సైడ్ హెడ్డింగ్ తప్పనిసరిగా రాయాలి. **- పి.చిన్నకోటయ్య, సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు, పొదిలి**

ప్రతి ఒక్కరు నిర్దేశిత సిలబస్ అనుసరించాలి

కాంప్రహెన్స్, ప్యాసేజ్‌లను బాగా చదవాలి. క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్ ప్రశ్నలు, లెటర్లు ప్రాక్టీస్ చేయాలి. ప్రభుత్వం అమలుచేస్తున్న వంద రోజుల ప్రణాళికను తప్పకుండా పాలో కావాలి. గ్రామర్‌లో ముఖ్యంగా ఒక్కొక్క మోడల్‌కు 20 ఉదాహరణలు చొప్పున పదే పదే చదవాలి, ప్రాక్టీస్ చేయాలి. నిరంతరం గుర్తు తెచ్చుకోవాలి. తద్వారా మంచి మార్కులు వస్తాయి. **- డి.బాదరయ్య, ఆంగ్ల ఉపాధ్యాయుడు, యర్రగొండపాలెం**

ముచ్చటైన ముగ్గులు.. ఆసక్తిగా పోటీలు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. మహిళలు పోటాపోటీగా వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మార్కాపురంలో శనివారం ఏకల్ గ్రామోదన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీచెన్నకేశవ నగర్‌లోని మెప్మా కార్యాలయం ఆవరణలో చిన్నారులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పోటీ పడి ఆకట్టుకునే విధంగా రంగవల్లులు వేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, కోఆర్డినేటర్ గురునాథ్, ప్రధానోపాధ్యాయులు హారతి, సుజాత, పీఈటీ మాస్టార్ అప్పల తదితరులు పాల్గొన్నారు.

☛ సందడిగా సంక్రాంతి ముందస్తు సంబరాలు

◗ **మార్కాపురం పట్టణం:** పట్టణంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, డీఎస్పీ నాగరాజు విద్యార్థులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ కె.రంగయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

◗ **యర్రగొండపాలెం పట్టణం:** పట్టణంలో సంక్రాంతికి ఈ నెల 12న తెదేపా, వైకాపాలకు చెందిన నాయకులు పోటా పోటీగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించనున్నారు. తెదేపా స్థానిక స్టేట్ బ్యాంకు కాలనీలో ముగ్గుల పోటీ తలపెట్టగా, వైకాపా స్థానిక రాఘవాస పార్కు సమీపంలో నిర్వహించనున్నారు. అంతేకాక 11నుంచి రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ఇక్కడ జరుగనున్నాయి. దీంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

మార్కాపురం పట్టణం: సంప్రదాయ వేషధారణల్లో వాసవి విద్యానికేతన్ విద్యార్థులు

పొదిలి: చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

బాలుర ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం: ముగ్గులను పరిశీలిస్తున్న ఏకల్ గ్రామోదన్ ఫౌండేషన్ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

?: కొనకనమిట్ల మండలంలోని కాట్రకుంట-గొట్లగట్టు రహదారి మార్గం మధ్యలో వేంగళపల్లె గుంతలపై కంకర పరిచి తారు వేయకుండా వదిలేశారు. దీంతో రాత్రి సమయంలో వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – శ్రీనువాసులు, వెంగళపల్లె

✓: వారం రోజుల్లో ఆ కంకరపైన తారు వేస్తాం. – పాపరావు, ర.భ.శాఖ ఏఈ

?: జమ్మిదోర్నాల వెళ్లే దారిలో వాగుపై ఉన్న చప్టాపై గుంతలు పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – వెంకటేశ్వర్లు, జమ్మిదోర్నాల

✓: చప్టా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. – సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, దోర్నాల.

?: పుల్లలచెరువు గ్రామంలో మురికి కాలువల వద్ద బ్లీచింగ్ చల్లించక దోమలు వ్యాప్తి చెంది రోగాల పాలవుతున్నాం. వెంటనే చర్యలు తీసుకోండి. – కొండలు, స్థానికుడు

✓: స్వచ్ఛ సంక్రాంతి కింద పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఊరంతా బ్లీచింగ్ చల్లేందుకు చర్యలు చేపట్టాం. దోమల వ్యాపించకుండా చర్యలు తీసుకుంటాం. –ఆత్మనందనాయుడు, పంచాయతీ కార్యదర్శి.

?: పట్టణంలోని ఎన్.ఎస్.నగర్‌లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది. ముఖ్యంగా పోలీస్ క్వార్టర్స్ ఏరియాలో చెత్తను శుభ్రం చేయడం లేదు. దీంతో అక్కడి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ఈ విషయంలో పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి. – ఎస్.కె.షాకీర్, పట్టణవాసి

✓: సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని అక్కడకు పంపించి చెత్త తీయిస్తాం. ఇతర సమస్యలు కూడా తొందరగానే పరిష్కరిస్తాం. – డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

?: త్రిపురాంతకం నుంచి బాలాత్రిపురసుందరి దేవి ఆలయానికి రాకపోకలు సాగించే రహదారిలో చెరువు కట్టపై దారి గుంతలమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు అసౌకర్యంగా మారింది. – భక్తులు, త్రిపురాంతకం

✓: అధికారులతో మాట్లాడి సిమెంట్ పైపు వేసి దాంట్లో నుంచి నీటి పైపులైన్లు వేయించి రహదారికి మరమ్మతులు నిర్వహిస్తాం. – షబ్బీర్, ఆర్అండ్‌బీ ఏఈఈ

కొనకనమిట్ల, పెద్దదోర్నాల, యర్రగొండపాలెం పట్టణం, మార్కాపురం పట్టణం, త్రిపురాంతకం గ్రామీణం న్యూస్‌టుడే:

వంతెన కట్టండి.. వెతలు తీర్చండి

పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలోని తిమ్మాపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు వెళ్లే దారిలో ఉన్న వాగుపై వంతెన లేక అవస్థలు పడుతున్నారు. దీంతో పాఠశాలకు నాలుగు కి.మీ చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వెలిగొండ అతిథి గృహం సమీపంలోని ఈ వాగు ఉంది. దాని అవతల పాఠశాలతో పాటు పంట పొలాలు ఉన్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు ప్రవహించి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఆ వాగులో ఉన్న డీప్‌బోరు నుంచి పైపులైనుతో పాఠశాలకు నీరందిస్తున్నారు. డీప్‌బోరు పైపు లైను దెబ్బతింటే మరమ్మతులు చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. **పెద్దదోర్నాల, న్యూస్‌టుడే**

సేతువు పూర్తి.. రద్దీకి సెలవు

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైను నిర్మాణంలో భాగంగా పొదిలి-ఒంగోలు మార్గంలో జరుగుతున్న వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అత్యంత రద్దీగా వాహనాలు తిరిగేమార్గం కావడంతో రైల్వే అండర్ పాస్ వంతెన నిర్మించారు. వంతెన సమీపంలో ఇరువైపులా రైల్వే వంతెనను సూచించే ఇనుప దిమ్మెలు నిర్మించారు. రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా తెలుపు, నలుపు రంగుపూశారు. రేడియం స్టిక్కర్లు అంటించారు. అండర్‌పాస్ కింద ఉన్న దిమ్మెకు వాహనాలు తగలకుండా చుట్టూ ఇనుప దిమ్మెలతో ప్రహరీ నిర్మించారు. ట్రాక్ పనులను ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. **పొదిలి, న్యూస్‌టుడే**

కంకర వేశారు.. కష్టాలు తెచ్చారు

ఎదురాళ్లపాడు కూడలి- అంబాపురం రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. కంకర పరిచి తారు వేయక పోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కాపురం- ఒంగోలు రహదారి నుంచి పలు గ్రామాలను కలిపే అనుసంధానం రోడ్డు ఇది. రెండు కిలో మీటర్లు రూ.1.60కోట్ల రహదారి పనులు ప్రారంభించారు. నిత్యం 50 మంది ప్రజలు పనుల కోసం బయటకు వెళ్లడానికి యాతన అనుభవిస్తున్నారు. ఐదు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించి తారు వేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై..బిల్లు మంజూరైన వెంటనే పనులు పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ శ్రీనువాసరెడ్డి తెలిపారు. **కొనకనమిట్ల, న్యూస్‌టుడే**

పాఠశాల భవనం.. ఉపయోగిస్తే నయం

త్రిపురాంతకం మండలంలోని కంకణాలపల్లిలో పాఠశాల భవనం నిరుపయోగంగా మారింది. ప్రాథమిక పాఠశాలను జడ్పీ పాఠశాలగా ఉన్నతీకరించడంతో ప్రధాన గ్రామం కావడంతో మిగతా భవనాలకు స్థలం లేకపోవడంతో గ్రామానికి శివారులో నిర్మించిన భవనంలోకి మార్పు చేశారు. దీంతో అప్పటి నుంచి భవనం నిరుపయోగంగా మారింది. అద్దె భవనంలో కార్యకలాపాలు సాగిస్తున్న గ్రామ సచివాలయానికి దాన్ని వినియోగించుకోవచ్చు. నిరుపయోగంగా ఉన్న పాఠశాల విషయంపై ఎంఈవో మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ లైబ్రరీకి, ఒకట్రెండు తరగతుల నిర్వహణకు వినియోగిస్తామన్నారు. **త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే**

ఆధ్యాత్మికత పెంచి సన్మార్గంలో నడిపించండి

ప్రజల్లో ఆధ్యాత్మిక పెంపొందించి సన్మార్గంలో నడిపించాలని ఎస్సై వెంకటరమణయ్య పాస్టర్లకు సూచించారు. స్థానిక క్రీస్తు సంఘం చర్చిలో నూతనంగా ఎంపికైన మండల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాస్టర్లు ఆధ్యాత్మిక బోధనలతో ప్రజల్లో ప్రేమ, సహనం, ఐక్యతను పెంపొందిచాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులకు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు డీపీ యేసయ్య, నాయకులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల, న్యూస్‌టుడే**

పండిత పరిషత్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ పండిత పరిషత్ మార్కాపురం జిల్లా నూతన కార్యవర్గ సమావేశం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్రకుమార్, రాష్ట్ర బాధ్యులు బి.బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. మార్కాపురం పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులుగా జీవీఎల్.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.జయచంద్రనాయక్, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎస్.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. మహిళా ఉపాధ్యక్షులుగా జి.సుమలత, ఆర్.నాగరోహిణి, పి.నాగమణి, జి.విజయలత తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ భాషా పండితుల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తమ వంత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పండిత పరిషత్ జిల్లా నూతన కార్యవర్గంతో రవిచంద్రకుమార్, తదితరులు

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస

పొదిలి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. శనివారం మార్కాపురంలో జరిగిన కార్యక్రమానికి తెదేపా నాయకులు హాజరయ్యారు. ఉత్తమ యూనిట్ ఇన్‌ఛార్జి, ఉత్తమ కార్యకర్తలను గుర్తించి వారిని అభినందించారు. పొదిలి మండలం నుంచి ఉత్తమ అవార్డులు అందుకున్న వారిలో రాష్ట్ర మెడికల్‌బోర్డు సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, గౌస్‌బాషా, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, యాసిన్, రమేష్, రాము, ఖాదర్‌బాషా, నాయబ్‌రసూల్, చెన్నకేశవులు, సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న తెదేపా నాయకులు

నాటకోత్సవం.. ఆసక్తి దాయకం

చౌకీదార్ నాటకంలోని ఓ సన్నివేశం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం నాటకోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ముందుగా ఎస్పీబీ కోటి స్వరాలు వారి సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. అనంతరం ఎస్వీ రంగారావు కళా స్రవంతి కాకినాడ వారు ‘చౌకీదార్’ సాంఘిక నాటిక ప్రదర్శించారు. సమాజ సేవ చేస్తున్న ట్రస్టుదే అంతిమ విజయంగా నాటిక రచయిత, దర్శకుడు వెంకన్నబాబు వివరించారు. నటీనటుల తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం వెంకట సాయి కృష్ణ నాటక కళామండలి కనిగిరి వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన ‘బాలనాగమ్మ’ జానపద పద్య నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సచిత్ర, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా రంగభూమి కళాకారులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

పీసీపల్లి, న్యూస్‌టుడే: యువత క్రీడల్లోనూ రాణించి సత్తా చాటాలని తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా పెద అలవలపాడులో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నీని శనివారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఆటలకు పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లు రసవత్తరంగా సాగాయి. తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, నాయకులు సానికొమ్ము విజయభాస్కరరెడ్డి, పువ్వాడి నాగరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

◗ **కంభం:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ హోరాహోరీగా సాగుతోంది. శనివారం... కొమరోలుతో జరిగిన మ్యాచ్‌లో నంద్యాల విజయం సాధించింది.

పేదలకు దుప్పట్ల పంపిణీ

మహిళకు దుప్పట్లు అందజేస్తున్న సొసైటీ సభ్యులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రీడింగ్ రూం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి జి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా చలికాలంలో దుప్పట్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దాదాపు 150మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఐ.బాలసుబ్బారావు, ఉపాధ్యక్షులు ఎస్.వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

శివారు కాలనీలు.. తొలగని సమస్యలు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

వై.పాలెం పట్టణ శివారులోని కాలనీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది..ఇందిరమ్మ కాలనీ. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

2008లో ప్రారంభించారు

2008లో ఈ కాలనీని ప్రారంభించగా.. నేటికీ కనీస మౌలిక సదుపాయాల్లేక కాలనీ వాసులు నానా పాట్లు పడుతున్నారు. ఇక్కడ దాదాపు వంద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అందరూ పేదలే.

◗ త్రిపురాంతకం రోడ్డు నుంచి కాలనీకి వెళ్లేందుకు మట్టిరోడ్డే రోడ్డే దిక్కయింది. నాలుగు వీధులుండగా ఎక్కడా సీసీ రోడ్డు కనిపించదు. అంతర్గత రోడ్లన్నీ గోతులుపడ్డాయి. వర్షం వచ్చిందంటే నడిచేందుకూ ఇబ్బందులేనని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న నాథుడే లేకపోయాడన్నారు.

◗ కొన్నిచోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. దీంతో రాత్రివేళల్లో తిరగాలంటే చీకట్లో భయపడాల్సి వస్తోంది. చీకట్లో పురుగు, పుట్ర సరిగ్గా గుర్తించలేక కొన్నిసార్లు వాటి బారిన పడుతున్నామని కొందరు వాపోయారు. ◗ పలుచోట్ల చెత్త తొలగించక పోవడంతో దోమలు వ్యాప్తిచెంది రోగాల బారిన పడుతున్నామని కొందరు తెలిపారు.

◗ బోరునుంచి పైపులైను ద్వారా నీరు తాగునీటికోసం వేసి మూడు బోర్లు పనిచేయడం లేదు. దీంతో పుల్లలచెరువు రోడ్డులోని పంచాయతీ బోరు నుంచి పైప్‌లైన్ ద్వారా నీరందిస్తున్నారు. స్థానిక బోర్లను మరమ్మతులు చేయాల్సివుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులకు తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరితే తాత్కాలిక ఉపశమనంతో సరిపెడుతున్నారన్నారు. ప్రస్తుతం కొత్త జిల్లా ఏర్పడింది. కనీసం ఇప్పుడైనా పాలకులు తమ కాలనీపై దృష్టి సారించాలని ఇక్కడి పేదలు కోరుతున్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. దీంతోపాటు చుట్టుపక్కల ఉన్న కాలనీలు, గ్రామాల్లోని సమస్యలపైనా దృష్టి సారించాలని కోరారు.

పనిచేయని తాగునీటి బోరు

గుంతలుపడిన అంతర్గత మట్టిరోడ్డు

వేంకటేశ్వరుడికి ఘనంగా ధనుర్మాస పూజలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపాలెం మెట్టపై వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో త్రిపురాంతకం దగ్గుల వారి వీధిలోని కోదండ రామస్వామి ఆలయ భక్త బృందం సభ్యులు శనివారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. త్రిపురాంతకం నుంచి రాజుపాలెం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ ఆలయంలో పూజలు చేశారు. ◗ **కొనకనమిట్ల:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు గావించారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజుపాలెంలో ధనుర్మాస పూజలు చేస్తున్న భక్తులు

(c) eenadu

ఈ మెకానికల్ ఇంజినీర్ 'సమోసా కింగ్'

బిహార్‌లోని పట్నాకు చెందిన రవి రంజన్ చదివింది మెకానికల్ ఇంజినీరింగు అయినా.. అందరూ అతణ్ని 'సమోసా కింగ్' అని పిలుస్తారు. అయిదేళ్ల కిందట గాజియాబాద్‌లో చేస్తున్న ఉద్యోగం కరోనా కారణంగా పోయింది. సమోసా ప్రియుడైన రవి పట్నాలోనే ఒక చిన్న బండితో అదే వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అప్పటిదాకా ఆలూ సమోసా మాత్రమే రుచిచూసిన జనం నుంచి పన్నీర్, బఠాణీ, క్యాప్సికమ్, మష్రూమ్, చీజ్ కార్న్.. ఇలా దాదాపు 20 రకాల సమోసాలను తిన్నాక విశేష స్పందన రావడం మొదలైంది. తాము తయారుచేసే ఖోయా సమోసాను చాలామంది భోజనం తర్వాత డెజర్ట్‌గా తినేందుకు ఇష్టపడతున్నారని రవి రంజన్ చెప్పారు. చాక్లెట్ సమోసాలకు పిల్లల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. రూ.13 నుంచి రూ.35 ధరలతో ఈ సమోసాలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి. పట్నాలో ప్రస్తుతం మూడు దుకాణాలను నిర్వహిస్తూ ఏటా రూ.70 లక్షల టర్నోవరును రవి సాధిస్తున్నారు.

పులితో పోరాడిన శునకం.. రైతును కాపాడి ప్రాణత్యాగం

ఉత్తరాఖండ్‌లోని నైనీతాల్ జిల్లా మదన్‌పుర్ గైబువా గ్రామంలో 'పైలట్' అనే జర్మన్ షెఫర్డ్ శునకం తన యజమానిని కాపాడేందుకు పులితో వీరోచితంగా పోరాడింది. స్థానిక రైతు రక్షిత్ పాండే పెంపుడు శునకం 'పైలట్'తో కలిసి చెరకుతోటలో కోతలకు వెళ్లారు. తోటలో పులి నక్కి ఉన్న విషయాన్ని రక్షిత్ గమనించలేదు. రైతును దగ్గరగా చూసిన పులి అమాంతం మీదకు దూకింది. ప్రమాదాన్ని పసిగట్టిన 'పైలట్' పులిని అడ్డుకొని పోరాడింది. రెండింటి నడుమ జరిగిన భీకర ఘర్షణలో పులి పదే పదే తన పంజా విసిరి తీవ్రంగా గాయపరచడంతో కాసేపటి తర్వాత శునకం అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. గ్రామస్థులను పిలుచుకొని రక్షిత్ తిరిగి అక్కడికి చేరుకోగా.. అప్పటికే పులి ఎటో వెళ్లిపోయింది. తన ప్రాణాలను కాపాడి అచేతనంగా పడున్న 'పైలట్'ను చూసి యజమాని కన్నీటిపర్యంతం అయ్యారు. డీఎఫ్‌వో ప్రకాశ్‌చంద్ర ఆర్య గ్రామ పరిసరాల్లో పెట్రోలింగు ఏర్పాటు చేశారు.

ప్రతీకాత్మక చిత్రం

మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో రోబో డాగ్స్.. ఎల్‌ఈడీ బ్యాగ్స్

ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలో జనవరి 15న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అభ్యర్థులు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకుంటున్నారు. వినూత్న ప్రయత్నాల్లో భాగంగా రోబో డాగ్స్, ఎల్‌ఈడీ బ్యాగుల హైటెక్ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పుణె, పింప్రీ చించ్‌వాడ్‌లలో జరుగుతున్న ఇటువంటి ప్రచార దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. కొన్ని వీడియోల్లో రాజకీయ నేతల పోస్టర్లతో ఒక రోబోటిక్ డాగ్ తిరుగాడుతుండగా.. కొందరు వ్యక్తులు తమ వీపుపై ఎల్‌ఈడీ తెరల బ్యాగులతో జనంలో ప్రచారం చేస్తున్నారు. ఈ తెరలపై అభ్యర్థుల ఫొటోలు, వివరాలు కనిపిస్తున్నాయి. మరికొందరు కృత్రిమమేధ (ఏఐ)తో రూపొందించిన రీల్స్, వీడియోలు షేర్ చేస్తున్నారు. ఓటర్లతో మాట్లాడేందుకు చాట్‌బాట్‌లను కొందరు వినియోగిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. స్థానికుల దాడిలో తాజాగా జాయ్ మహాపాత్రో అనే మరో హిందువు మృతిచెందారు. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లా భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల విషయంలో గురువారం జాయ్ మహాపాత్రో (19)పై అమీరుల్ అనే వ్యక్తి దాడి చేశాడు. బాధితుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహాపాత్రో మృతిచెందినట్లు తెలుస్తోంది.

సోమనాథ్‌లో అబ్బురపరిచిన డ్రోన్ షో

- ప్రత్యక్షంగా తిలకించిన ప్రధాని

వెరావెల్: గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన కోసం శనివారం ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌తో పాటు గుజరాత్ వైబ్రెంట్ ప్రాంతీయ సదస్సులో పాల్గొంటారు. సోమనాథ్‌లోని మహదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు స్వాగతం పలికారు. 'మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు' అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

సోమనాథ్ ఆలయంలో త్రిశూలంతో ప్రధాని మోదీ

■ శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు.

■ ఆదివారం ఉదయం 9.45 గంటలకు శౌర్య యాత్రలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు ఆలయంలో పూజలు చేస్తారు. 11 గంటలకు స్వాభిమాన్ పర్వ్ ఉత్సవంలో పాల్గొంటారు.

ఆకట్టుకున్న డ్రోన్ తాండవం

సర్‌పై ఈసీకి మమత లేఖాస్త్రం

రికార్డులు సరిచేయడం కంటే ఓట్ల తొలగింపే లక్ష్యమైందని ఆరోపణ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరుపై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ మరోసారి ధ్వజమెత్తారు. జాబితాల్లో తప్పులను సరిచేయడానికి బదులుగా ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నట్లుగా ఉందని ఆరోపించారు. ఈ మేరకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు శనివారం ఆమె లేఖ రాశారు. ఎన్నికల సంఘం (ఈసీ) రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందని మమత మండిపడ్డారు. "సవరణ కసరత్తులో మానవీయత, సున్నితత్వం కొరవడింది. క్షేత్రస్థాయిలో వాస్తవాలపై అవగాహన లోపించింది. యాంత్రికంగా పనిచేస్తున్నారు. పేర్లలో అక్షర దోషాలు, వయసులో వ్యత్యాసాలుంటే చేపడుతున్న విచారణలు వేధింపులకు దారితీస్తున్నాయి. కూలీలు రోజువారీ వేతనాన్ని నష్టపోతున్నారు. గుర్తింపును నిరూపించుకొనేందుకు ఇంటిపేరు మారిన వివాహితులను పిలిపించడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు" అని మమత లేఖలో పేర్కొన్నారు.

రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

- వెనెజువెలాలో చమురు కంపెనీలకు రక్షణ: ట్రంప్

వాషింగ్టన్: వెనెజువెలాలో రష్యా, చైనాల ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. వెనెజువెలా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తన కంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తంచేశారు. వెనెజువెలాలో చమురు నిల్వల ప్రణాళికపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో లావాదేవీలు జరుపుతున్నారు.. వెనెజువెలాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనెజువెలాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.



అమెరికాలో దుండగుల కాల్పులు.. ఆరుగురి మృతి

వెస్ట్ పాయింట్: అమెరికాలోని తూర్పు మిసిసిపీలో జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వెస్ట్ పాయింట్‌లోని అలబమా సరిహద్దు సమీపంలో జరిగిన మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏదోరోజు హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారు

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్య

ముంబయి: 'ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశ ప్రధాన మంత్రి అవుతారు. ఇది నా కల' అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్రలోని శోలాపుర్‌లో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ అసదుద్దీన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడుతుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఉద్ఘాటించారు. ఒవైసీ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడ్డారు. 'భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది' అని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. 'రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. కానీ, ముందుగా ఒక 'పస్మాండ' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడండి' అంటూ భాజపా జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.

పని చేయడమే కాదు.. గుర్తింపూ ముఖ్యమే

మీకు అప్పగించిన పనిని పూర్తి చేయడం ఎంత ముఖ్యమో, మీ శ్రమకు తగిన గుర్తింపును కోరుకోవడమూ అంతే అవసరం. అందులో ఎలాంటి తప్పూ లేదు. అందుకే మీరు చేసిన పని గురించి ప్రచారం చేసుకోవడానికి మొహమాటపడకండి. మీకు మరిన్ని అవకాశాలు రావడానికి, కెరీర్లో ఎదగడానికి అది దోహదం చేస్తుంది.

– డాన్ కో, రచయిత

వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచిన అమెరికా

వాషింగ్టన్: హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు అమెరికా పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు 'అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం' (యూఎస్‌సీఐఎస్) ఓ ప్రకటన విడుదల చేసింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1, ఒ-1, పీ-1, టీఎన్ వీసాల (ఫారం ఐ-129) విషయంలో ప్రీమియం ఫీజు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల (ఫారం ఐ-539) విషయంలో ఫీజును 1,965 నుంచి 2,075 డాలర్లకు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.

మాదిగల హక్కులకు ప్రాధాన్యమివ్వాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో అధికంగా ఉన్న మాదిగలకు అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధిలో ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామన్నారు. అనంతరం మార్కాపురం జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎం.పీటర్ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముందుగా కోర్టుకూడలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ పి.షాలెంరాజు, ఎన్.జయరాజు, డి.రమేష్, జి.రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య

తగిలితే ప్రాణాలు పోయేలా తీగల అనుసంధానం

- వెంకటాయచెరువు రక్షిత పథకం వద్ద దుండగుల దుశ్చర్య

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: రక్షిత పథకానికి విద్యుత్తు సరఫరా అయ్యేలా చేసి ప్రాణాలతో చెలగాటమాడారు కొందరు ఆగంతకులు. పంచాయతీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు ప్రాథమిక పాఠశాల ఎదుట ఉన్న నీటి శుద్ధి పథకం డీప్‌బోరు స్టార్టర్‌ను దుండగులు పగులగొట్టారు. అక్కడి పైపులైనును ఎవరైనా పట్టుకుంటే విద్యుదాఘాతానికి గురయ్యేలా... ప్రధాన తీగను ఇనుప పైపునకు అనుసంధానించారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో పథకం ఆపరేటర్ ఎం.రమణయ్య.. ధ్వంసమైన స్టార్టర్ పెట్టె, విద్యుత్తు తీగలను గమనించి అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎవరైనా అటుగా వెళ్లి పైపును తాకి ఉంటే ప్రాణాపాయం జరిగేది. దుండగులు ఇప్పటికి ఇలా మూడుసార్లు చేశారని... ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి రమణనాయక్, సర్పంచి బి.చిరంజీవి తెలిపారు.

పథకం మోటారును పరిశీలిస్తున్న పంచాయతీ అధికారులు

30 శాతం ఐఆర్ ప్రకటించాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర దేవసహాయం కోరారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఒంగోలు డివిజన్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి పీఆర్సీలో ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినప్పటికీ పీఆర్సీ వేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవాధ్యక్షుడు పి.జాలరామయ్య మాట్లాడుతూ.. కేజీబీవీ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలన్నారు. సమావేశంలో జి.భాస్కరరావు, కోటేశ్వరరావు, కళ్యాణ్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నడకలో రాణింపు.. పతకాలతో గుర్తింపు

- జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో గజ్జలకొండ యువకుడి ప్రతిభ
- అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, మార్కాపురం: మనిషిలోని ప్రతిభను ప్రోత్సహిస్తే ఉన్నతంగా రాణిస్తారని తాజాగా నిరూపిస్తున్నాడు.. గజ్జలకొండ యువకుడు. వివరాల్లోకి వెళ్తే..

చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి

మార్కాపురం మండలంలోని గజ్జలకొండ గ్రామానికి చెందిన యువకుడు ముళ్లమూడి నాసరయ్య. చిన్నతనం నుంచి క్రీడలు అంటే ఎంతో ఆసక్తి ఉండటంతో పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు, మరొక పక్క తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో 5వేల మీటర్ల వాకింగ్ (నడక) రేస్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు రాష్ట్ర స్థాయిలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించాడు. ఈనెల 6,7 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 5వేల మీటర్ల వాకింగ్ రేస్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. దీంతో ఏప్రిల్ నెలలో థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో అతడిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

వృత్తిరీత్యా కాలేజీ ఫిజికల్ డైరెక్టర్

ముళ్లమూడి నాసరయ్య వృత్తి రీత్యా ఓ ప్రైవేటు కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు. డైరెక్టర్‌గా విద్యార్థులకు మెలకువలు చెబుతూ తాను ప్రతి రోజు సాధన చేస్తూ 5వేల మీటర్ల వాకింగ్ రేస్‌లో మూడు సార్లు పతకాలు సాధించాడు. 2025 ఏడాదిలో అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి 5 వేల మీటర్ల వాకింగ్ రేస్‌లో అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఈ నెల 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ 5వేల మీటర్ల నడక పందెంలో మొదటి బహుమతి సాధించి బంగారు పతకం సాధించాడు.

ప్రథమ బహుమతిగా బంగారు పతకం అందుకుంటున్న నాసరయ్య

◗ నాసరయ్య అంతర్జాతీయ పోటీలకు వెళ్లడానికి రూ.50 వేల వరకు ఖర్చు అవుతుంది. అంత ఆర్థిక శక్తి తన వద్ద లేదని ఎవరైనా దాతలు ఆదుకోవాలని కోరుతున్నాడు.

కూలీలకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ మాధవరావు

అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

మార్కాపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మార్కాపురం ఎంవీఐ మాధవరావు హెచ్చరించారు. శనివారం మార్కాపురంలోని పలు ప్రాంతాల్లో ఆయన వాహనాలను తనిఖీ చేసి ప్రజలకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50 శాతం మాత్రమే గరిష్ఠంగా ధరగా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్లు అమ్మే ప్రైవేటు బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా జిల్లాలో గల అభి బస్, రెడ్ బస్ వంటి యాప్‌ల ద్వారా బస్సు ధరలను నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. అధిక ధరలు వసూలు చేస్తే బస్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేటు బస్సులో రవాణాశాఖ హెల్ప్‌లైన్ నంబరు 9281607001ను డిస్‌ప్లే చేయాలన్నారు. అధిక ధరలకు టికెట్లు విక్రయం చేస్తే ఈ నంబరును సంప్రదించాలని ప్రయాణికులను కోరారు.

పొగాకు ఉత్పత్తులపై పన్నులు తగ్గించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సిగిరెట్‌తోపాటు, ఇతర పొగాకు ఉత్పత్తులపై పన్నుల పెంపును పునఃసమీక్షించాలని కోరుతూ రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పొగాకు రైతు సంఘం నాయకులు మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. అకస్మాత్తుగా కేంద్రం పన్నుల పెంపు ద్వారా మార్కెట్‌లో పొగాకు పంట ధరలు తగ్గుముఖం పట్టనున్నట్లు వివరించారు. పొగాకు కిలో రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు పోటు మురళి, గద్దె శేషగిరిరావు, కొమ్మాలపాటి ప్రవీణ్, కాకర్ల వివేకానంద తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో దామచర్ల సత్య, రైతు సంఘం నాయకులు

కారు ఢీకొని ఒకరి దుర్మరణం

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బేస్తవారపేట ఆర్యేనగర్ కూడలి సమీప వంతెనపై శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా ఐలూరిమెట్లకు చెందిన షేక్ అల్లాబక్షు (35).. కొన్నేళ్లుగా గిద్దలూరు గణేష్‌నగర్‌లో ఉంటున్నారు. స్థానికంగా ఉండే దూదేకుల పీరయ్య, నరవ బైనపల్లికి చెందిన షేక్ ఖాసింపీరాతో కలిసి ఇళ్లలో గ్రానైట్ బండలు పరిచే పనులు చేస్తుంటారు. ఈ పనుల నిమిత్తం శనివారం... కంభం వెళ్లారు. రాత్రి... ముగ్గురూ కలిసి ద్విచక్రవాహనంపై తిరిగి బయలుదేరారు. ఆర్యేనగర్ కూడలి సమీపంలోని వంతెన వద్ద... బనగానిపల్లి నుంచి విజయవాడ వెళ్తున్న కారు వీరిని ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో షేక్ అల్లాబక్షు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మిగతా ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బొమ్మతో అమ్మ కళ్లకు గంతలు!

ఈ చిత్రం చూసి గేదె దూడ అని అనుకుంటే మీరు పొరబడినట్లే. అచ్చం అలా చేసిన బొమ్మ ఇది. కనిగిరి ఎన్జీవో కాలనీకి చెందిన ఖాజాబీ అనే మహిళకు చెందిన గేదె... పెయ్యిదూడకు జన్మనిచ్చింది. అనారోగ్యంతో అది మృతి చెందడంతో తల్లి... పాలు ఇవ్వడం మానేసింది. దగ్గరగా వెళ్తే కొమ్ములతో దాడి చేస్తోంది. తెలిసిన వారి సలహాతో ఇలా బొమ్మను తయారు చేయించి... పాలు పితికే సమయంలో గేదె వద్ద ఉంచితే నిజమైనదిగా భావించి పాలు ఇస్తోంది. – న్యూస్‌టుడే, కనిగిరి

ఇలపై విరిసిన హరివిల్లు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు నియోజకవర్గ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో కాశీనాయన దేవస్థానం ఆవరణలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండగ ప్రాధాన్యాన్ని తెలియజెబుతూ తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విజేతలకు తెదేపా నాయకుడు ముత్తుముల కృష్ణకిషోర్, అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కమిటీ ప్రతినిధులు పోలంరెడ్డి బాలకృష్ణారెడ్డి, చేరెడ్డి యర్రారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, విశ్రాంత అధ్యాపకుడు ఎస్.నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో కనువిందు

ఎన్నడూ లేని విధంగా శనివారం సాయంత్రం కనిగిరి పట్టణంలో పాలపిట్టలు సందడి చేశాయి. మున్సిపల్ కార్యాలయంలోని పెద్ద చెట్టుపై నివాసముంటున్న వందలాది పక్షులు... గుంపుగా వివిధ ఆకారాల్లో తిరుగుతూ దాదాపు అర గంట సమయం కనువిందు చేశాయి.

– న్యూస్‌టుడే, కనిగిరి

రిక్షాను ఢీ కొట్టిన కారు.. వృద్ధుడికి తీవ్ర గాయాలు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం- తర్లుపాడు రోడ్డులో ఓ కారు రిక్షాను ఢీ కొట్టగా వృద్ధుడికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. మార్కాపురం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మార్కాపురం- తర్లుపాడు రోడ్డులో నివాసం ఉంటున్న పగడాల వెంకటేశ్వర్లు(60) రిక్షాపై మార్కాపురం- తర్లుపాడు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో తర్లుపాడు నుంచి మార్కాపురం పట్టణంలోకి వస్తున్న కారు రిక్షాను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును స్థానికంగా ఓ వైద్యశాలకు తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు మార్కాపురం పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు.

(c) eenadu

ఎప్పుడు పూర్తి సేతురో

పాములపాడు మండలం బనకచర్ల వద్ద వెలుగోడు రిజర్వాయర్‌కు వెళ్లే మార్గంలో తెలుగుగంగ కాలువపై అక్విడెట్ ద్వారా కుందవాగు ప్రవహిస్తోంది. కాల్వకు ఇరువైపులా వేలాది ఎకరాల పంట పొలాలున్నాయి. రైతులు పొలాలకు వెళ్లాలంటే వాగును దాటాల్సిన పరిస్థితి. ఈ వాగుపై వంతెన నిర్మించేందుకు చాలా ఏళ్ల కిందట పనులు చేపట్టారు. ఆ తర్వాత మధ్యలో ఆగిపోయాయి. నిర్మాణాల కోసం వేసిన ఇనుప చువ్వలు అలానే ఉన్నాయి. రాకపోకలు సాగించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. – ఈనాడు, నంద్యాల

ప్రాణాలు నిలిపే దానం.. లోపించిన ప్రాధాన్యం

దృష్టిపెట్టని సర్వజన వైద్యులు ● చైతన్యపరచడంలో విఫలం

1 కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ 2024 ఫిబ్రవరిలో పావని లత జీవన్మృతి చెందారు. కుటుంబసభ్యులు అవయవ దానం చేసేందుకు ముందుకొచ్చారు. ఆమె మూత్రపిండాలను సేకరించి ఇద్దరికి అమర్చారు. ఆ తర్వాత ఇలాంటి ప్రయత్నాలే చేయలేదు.

2 నగర పరిధిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గతేడాది జనవరిలో పెద్దయ్య, ఏప్రిల్‌లో నర్సిబాయి, అక్టోబరు 21న భాగ్యలక్ష్మి బ్రెయిన్‌డెత్ అయ్యారు. వారి కుటుంబ సభ్యులకు జీవన్‌దాన్ ట్రస్టు ద్వారా అవగాహన కల్పించి మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు సేకరించారు. వివిధ ఆసుపత్రులకు పంపించి అవసరమైన వారికి అమర్చేలా చూశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

కర్నూలు సర్వజన వైద్యశాలలో ఏటా 50 నుంచి 100 మంది వరకు రోగులు జీవన్మృతి (బ్రెయిన్‌డెత్) చెందుతున్నారు. వీరి అవయవాలను దానం చేసేలా బాధిత కుటుంబాలను ఒప్పించ గలిగితే.. అవయవాలు పాడై రోజులు లెక్కిస్తున్న ఎందరో అభాగ్యుల ప్రాణాలు నిలిపే అవకాశం ఉంది. బాధిత కుటుంబాలకు అవయవ దానంపై అవగాహన కల్పించడంలో జీజీహెచ్ అధికారులు విఫలమవుతున్నారు. వారు దీనికి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బ్రెయిన్‌డెత్ అయినవారి అవయవాలను సేకరించి.. ఇతరులకు అమర్చడంలో ప్రైవేటు ఆసుపత్రులు సత్ఫలితాలు సాధిస్తున్నా.. ఎక్కువ అవకాశాలు ఉన్న సర్వజన ఆసుపత్రి వెనకబడిపోవడం శోచనీయం.

స్పందిస్తే ఎందరికో పునర్జన్మ

● జీవన్మృతుడి అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించిన తర్వాత గుండె, మూత్రపిండాలు, క్లోమ గ్రంథి, ఊపిరితిత్తులు, కాలేయం, పేగులు, నేత్రాలు, ఎముకలోని మజ్జను సేకరించి ఇతరులకు అమర్చవచ్చు. ఇలా ఒక జీవన్మృతుడి అవయవాలతో పలువురి ప్రాణాలు కాపాడొచ్చు. అంధులకు చూపు ప్రసాదించే ఆస్కారం ఉంది. సర్వజన వైద్యశాల వైద్యులు దీనిపై దృష్టిపెడితే ఏటా వందలాది మందికి పునర్జన్మ ఇచ్చే అవకాశముంది.

● కర్నూలు సర్వజన ఆస్పత్రిలోనే మూత్రపిండాల మార్పిడికి సంబంధించి 35 మంది బాధితులు పేర్లు నమోదు చేసుకున్నారు. వైద్యాధికారులు స్పందిస్తే వీరి ప్రాణాలకు భరోసా లభిస్తుంది.

ఎలా చేస్తారు..

● తీవ్ర అనారోగ్యానికి గురవడం.. ప్రమాద ఘటనల్లో తలకు బలమైన గాయమైన వారు బ్రెయిన్‌డెత్ అవుతుంటారు. ఇలా వారు జీవన్మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించిన తర్వాతే అవయవ దానం చేసేందుకు వీలుంటుంది.

● బాధిత కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి అవయవ దానంపై అవగాహన కలిగిస్తారు. వారు అంగీకారం తెలిపిన వెంటనే జీవన్‌దాన్ ట్రస్టు లాగిన్‌లో వివరాలు నమోదు చేస్తారు.

● జీవన్‌దాన్ వారు బ్రెయిన్‌డెత్ అయిన రోగుల వివరాలు సేకరించి.. అవయవాలు అవసరమైన వారి వివరాలను హాస్పిటల్స్‌కు అందజేస్తారు.

● అవయవాలను సేకరించి గ్రీన్ ఛానల్ ద్వారా అవసరమైన ప్రాంతాలకు తరలించి శస్త్రచికిత్స ద్వారా రోగులకు అమరుస్తారు.

జీవన్‌దాన్‌లో నమోదు తప్పనిసరి

మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి శస్త్రచికిత్సలు అవసరమైన వారు జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలి. ముందుగా సదరు వైద్యులు నిర్ధారించిన తర్వాత తగిన ఫీజు చెల్లించి వివరాలు పొందుపరచాలి. అవయవాలు అందుబాటులో ఉన్న సమయంలో సీనియారిటీ ప్రాతిపదికన వీరికి సమాచారం అందిస్తారు.

పట్టించుకోని ప్రత్యేక బృందం

● సర్వజన వైద్యశాలలో అవయవ మార్పిడికి సంబంధించి ప్రత్యేక బృందం ఉంది. ఇందులో యూరాలజీ, జనరల్ మెడిసిన్, అనస్థీషియా, న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్, ఆసుపత్రి పర్యవేక్షకుడు సభ్యులుగా ఉంటారు. కానీ పెద్దాసుపత్రిలో ఈ బృందం జీవన్మృతి చెందినట్లు నిర్ధారించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ బృంద సభ్యులు ఒక్కరోజు కూడా సమావేశమైన దాఖలాలు లేవు.

● కర్నూలు సర్వజన వైద్యశాలలో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేసేందుకు కొన్నేళ్ల కిందటే అనుమతులు లభించాయి. ఇప్పటి వరకు బాధిత కుటుంబ సభ్యుల అంగీకారంతో రెండు మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు మాత్రమే జరిగాయి.

● అవయవదానానికి కుటుంబ సభ్యులను ఒప్పించడం.. అవయవాల సేకరణ.. తరలింపు ప్రక్రియ ఎక్కువగా ఉంటుందన్న ఉద్దేశంతో ఆసుపత్రి అధికారులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

సంక్రాంతికి 130 ప్రత్యేక బస్సులు

నంద్యాల ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల రద్దీ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : సంక్రాంతి సెలవుల్లో ఆర్టీసీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. సంస్థ ఆదాయం పెంచుకోవడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తెచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. గతంలో రోజుకు 2.4 లక్షల మంది ప్రయాణించేవారు. స్త్రీ శక్తి పథకం తర్వాత 3.2 లక్షలకు చేరింది. అందులో 2.9 లక్షల మంది మహిళే ఉండటం విశేషం.

■ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 13 డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు 130 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పండగ తర్వాత కూడా వీటిని కొనసాగించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

■ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందినవారు విద్య, ఉద్యోగం, వ్యాపారాలు, కోచింగ్ నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు నగరాల్లో ఉంటున్నారు. 40 మంది కిపైగా ప్రయాణికులు ఉన్నట్లయితే డిపో మేనేజర్లను సంప్రదిస్తే ప్రత్యేక బస్సులు నడిపిస్తామన్నారు.

వేరుసెనగదు భళా!

వేరుసెనగ రైతుకు ఈ ఏడాది మంచి రోజులు వచ్చాయి. ఆళ్లగడ్డ పరిధిలో ఆర్.కృష్ణాపురం, మర్రిపల్లె గతంలో ఎన్నడూలేని రీతిలో ధర పలుకుతోంది. ఈ రెండు గ్రామాల్లో 400 ఎకరాల్లో సాగైంది. అటు ధర, ఇటు దిగుబడులు ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులు ఎకరాకు కనీసం రూ.లక్షకుపైగా లాభం పొందుతున్నారు. గతేడాది 44 కిలోల సంచి రూ.2,700 పలకగా ఈ ఏడాది రూ.3,600 పలుకుతోంది. ఎకరా దిగుబడి 42- 50 బస్తాల వరకు వస్తోంది. కొందరు రైతులకు 55 బస్తాలకంటే అధికంగా దిగుబడులు సాధించడం విశేషం. రఘురామి రెడ్డి పొలంలో ఏకంగా 60 బస్తాల దిగుబడి వచ్చింది. ఈ ప్రాంత రైతులు అక్టోబరు నెలలోనే వేరుసెనగ విత్తుతారు. గతేడాది విస్తారంగా వర్షాలు పడడంతో పాటు రైతులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేయడంతో నాణ్యమైన పంట దిగుబడులు వచ్చాయి. ఎకరాకు సాగు పెట్టుబడి రూ.60 వేలు వస్తుండగా.. దిగుబడి విక్రయిస్తే రూ.2 లక్షలకుపైగా లభిస్తోంది.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

వార్డుల్లో వసూళ్ల ప్లానర్లు

▸▸ పట్టణ ప్రణాళికలో చక్రం తిప్పుతున్న వైనం

▸▸ ప్రైవేట్ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని దందా

నిఘా నేత్రం

నంద్యాల మున్సిపాలిటీలో 'వార్డు ప్లానర్స్' ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌లకు అవకాశం కల్పించింది. ఈ వెసులుబాటును ఆసరాగా చేసుకుని పట్టణ ప్రణాళిక విభాగంలో చక్రం తిప్పుతున్నారు. భవనాల నిర్మాణం, అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణలో 'చేతివాటం' ప్రదర్శిస్తున్నారు. నంద్యాల పురపాలక పరిధిలో 42 మంది వార్డు ప్లానర్స్ ఉన్నారు. వీరు సచివాలయాల్లో ఉదయం మాత్రమే ఉంటున్నారు. రెండు వర్గాలుగా చీలి పట్టణ నడిబొడ్డున రెండు ప్రైవేటు కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. సచివాలయాల నుంచి భవనాలు, ఇళ్ల నిర్మాణం, లేఅవుట్, అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దస్త్రాలు మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్‌కు చేరుకుంటుండగా అక్కడ ప్రాథమిక పరిశీలన తర్వాత తిరిగి సచివాలయ ప్లానర్స్‌కు దస్త్రాలు చేరుకుంటున్నాయి. ఇక్కడి నుంచే అసలు కథ ప్రారంభమవుతుంది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

వార్డు ప్లానర్స్ ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ కార్యాలయం ఇదే..

రియల్టర్ ఆధిపత్యం

● టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పేది ఒక 'రియల్టర్'. ఈయన ఓ నేతకు సన్నిహితుడు. ఏడాదిన్నరగా మున్సిపాలిటీలో ఆధిపత్యం చెలాయిస్తున్నారు.

● ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌ల కింద దరఖాస్తు చేసుకున్న ఫైల్‌ను పరిశీలించి 30 అడుగుల రోడ్డు, వీఎల్‌టీ, ఇంటి, కుళాయి పన్నులు చెల్లించి రెండు అంతస్తులు ఉన్న భవనానికి ఒక ధర, మూడు అంతస్తులు, ఆపైన ఉన్నవాటికి ఒక ధర అనధికారికంగా వసూలు చేస్తున్నారు.

● 20 అడుగుల రోడ్డు ఉండి, మిగితావి సరిగా లేకుంటే రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణానికి సంబంధించి మున్సిపాలిటీకి చెల్లించే రుసుం కాకుండా ఈయనకు ప్రత్యేకంగా ఫ్లాట్‌కు ఇంత చెల్లించుకోవాల్సిందే.

● స్థిరాస్తి వెంచర్లు వేసినా విస్తీర్ణాన్ని బట్టి 'కప్పం' కట్టాల్సిందే. లేకుంటే అనుమతులు రావు. అనధికారికంగా వేసినా గుర్తించి చర్యలు తీసుకునేలా మున్సిపాలిటీలో ఏర్పాట్లు చేసుకున్నారు.

రూ.10 వేల వరకు వసూలు

● ప్లానర్స్‌ను వారి ప్రైవేట్ కార్యాలయాల్లో కలవాలి. అక్కడే లావాదేవీలు చేసుకుంటున్నారు. అక్కడ వారిని సంతృప్తి పరచకపోతే ఆ దస్త్రానికి బిల్డింగ్ ఇన్‌స్పెక్టరు నుంచి టీపీఎస్, టీపీవో, ఏసీపీ ఇలా దశలవారీగా కొర్రీలు పెడుతున్నారు. అన్నీ కుదిరితే మాత్రం రోజుల వ్యవధిలో 'ఓకే' అవుతుంది.

● ప్లానర్స్ వద్దకు వచ్చిన దస్త్రానికి అనుమతులున్నా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌ల కింద ప్రత్యేకంగా రుసుం చెల్లిస్తున్నా వీరికి ఎంతోకొంత ఇచ్చుకోవాల్సిందే. వీరికి అండగా నలుగురు ప్రైవేట్ లైసెన్సుడు సర్వేయర్లు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. వీరు దస్త్రాన్ని పరిశీలించి 'లొసుగులు' గుర్తించి ఇబ్బందులు పెడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

క్రీడారత్నం

నంద్యాల పట్టణం జ్ఞానాపురానికి చెందిన రత్నకుమారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తున్నారు. వయసు 50 ఏళ్లు పైగా ఉన్నప్పటికీ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో రాణిస్తూ ప్రత్యేకత చాటుతున్నారు. చదువుకునే రోజుల్లోనే జాతీయ స్థాయిలో పతకాలు అందుకున్నారు. నిత్యం రెండు గంటల పాటు సాధన చేస్తున్నారు. గతేడాది మార్చిలో బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో 4×100, 4×400 మీటర్ల పరుగులో బంగారు, వెండి పతకాలు పొందారు. అదే ఏడాది నవంబరులో చెన్నైలో నిర్వహించిన ఏషియా మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నారు. గత నెలలో నెల్లూరులో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 100 మీటర్ల హార్డిల్స్, 800 మీటర్లు, హైజంప్, 4×100 మీటర్ల రిలే, 4×400 మీటర్ల రిలే పోటీల్లో ఐదు బంగారు పతకాలు సాధించడం విశేషం. ఈనెల చివర్లో కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొననున్నారు. వయసు సంఖ్య మాత్రమే అని.. పట్టుదల ఉంటే ఎప్పుడైనా, ఏ రంగంలోనైనా ఉన్నత స్థితికి చేరుకోవచ్చని, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నట్లు రత్నకుమారి పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

మల్లన్న దర్శనం..
నేతల లేఖాస్త్రం

ఈనాడు, నంద్యాల: శ్రీశైల మల్లన్న దర్శనానికి సిఫార్సు లేఖల తాకిడి పెరగడంతో ఆలయ సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇందులో ఓ ఎమ్మెల్యేకు చెందినవే ఎక్కువగా ఉంటున్నాయి.. అనుమతి ఇవ్వకుంటే ప్రైవేటు సైన్యం నేరుగా దర్శనం చేయిస్తుండటం కలవరపరుస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో శ్రీశైలం దేవస్థానం అధికారులూ వీఐపీ బ్రేక్ దర్శనం లేఖలిచ్చే అవకాశం కల్పించారు. ఒక్కో లేఖపై ఆరుగురికి స్పర్శ దర్శనాలు, ఇతర సేవలకు సంబంధించిన టికెట్లు ఇస్తారు. తెలుగు రాష్ట్రాల శాసనసభ్యులతోపాటు దేశంలోని ఏ ఎమ్మెల్యే సిఫార్సు లేఖ ఇచ్చినా వివిధ సేవల టికెట్లు విక్రయిస్తారు.

నిత్యం 450 టికెట్లు అందుబాటులో..

● శని, ఆది, సోమవారాల్లో ఉదయం 7 గంటలు, 11.45, రాత్రి 9 గంటలకు స్పర్శ దర్శనానికి వీలుంటుంది. మిగిలిన రోజుల్లో తెల్లవారుజామున 5.30, ఉదయం 11.30, రాత్రి 7.30 గంటలకు స్పర్శ దర్శనం చేసుకోవచ్చు. ఈ దర్శనానికి సంబంధించి ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచగానే క్షణాల్లో బుక్ చేసుకొంటున్నారు.

● నేరుగా వచ్చి స్పర్శ దర్శనం చేసుకోవాలంటే గత మూడున్నరేళ్లుగా కరెంట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పలువురు సిఫార్సు లేఖలు తీసుకొస్తున్నారు. ఆయా లేఖల ఆధారంగా రోజుకు అత్యధికంగా 450 టికెట్ల వరకు ఇస్తున్నారు.

ఆ ఒక్క ఎమ్మెల్యేవే ఎక్కువ

● శ్రీశైలానికి వస్తున్న సిఫార్సు లేఖల్లో అత్యధిక లేఖలు ఓ ఎమ్మెల్యేవే ఉండటం గమనార్హం. రోజుకు కనీసం 20కి తక్కువ లేకుండా సదరు ప్రజాప్రతినిధికి చెందిన లేఖలుంటున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

● ప్రత్యేకించి శని, ఆది, సోమవారాల్లో భక్తులు ఎక్కువ.. ఆయా రోజుల్లోనూ సిఫార్సు లేఖలు ఉంటున్నాయి. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటే స్పర్శ దర్శనానికి బదులు రూ.500 టికెట్‌తోనే వీఐపీ బ్రేక్ దర్శనం పేరుతో అలంకార దర్శనానికి అనుమతిస్తున్నారు.

● ఆయా సిఫార్సు లేఖల ఆధారంగా అధికారులు టికెట్లు ఇవ్వకుంటే వారికి సంబంధించిన భక్తులను ఎలాంటి టికెట్లు లేకుండానే నేరుగా ఆలయంలోకి పంపే ఏర్పాట్లూ చేసుకున్నారు. ఇందుకోసం శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోనే కొంతమందితో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారన్న విమర్శలున్నాయి.

ప్రైవేటు సైన్యం పెత్తనం

● లేఖలు ఎక్కువగా వస్తున్న ఎమ్మెల్యేకు సంబంధించి ప్రైవేటు సైన్యానికి నాయకత్వం వహిస్తున్న కొందరు ఆలయ భద్రతా సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన భక్తులను నేరుగా లోపలికి పంపుతున్నారన్న విమర్శలున్నాయి.

● గుర్తింపు కార్డులు పరిశీలించకుండా ఆలయ భద్రత సిబ్బంది నేరుగా లోపలికి పంపుతుండడంతో ఆలయ భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఆలయానికి వచ్చే ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

● తలనీలాల టెండర్లలో జోక్యం చేసుకోవడంపై విశ్వహిందూ పరిషత్ శ్రీశైలం ప్రఖండ విభాగం కార్యదర్శి కాశయ్య శుక్రవారం దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేశ్‌నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతులను ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, ఈవో తదితరులకు పంపారు.

అయిగిరినందిని..

ఇల కైలాసంలోని దక్షిణ మాడవీధిలో నిత్యకళారాధన వేదికపై కళాకారుల నృత్యాలు అలరించాయి. హైదరాబాద్, కర్ణాటకకు చెందిన కళాకారిణులు నృత్య ప్రదర్శన చేపట్టారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

వెలుగులు మరిచి ముళ్ల పొదల్లో దాచి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన 220కేవీ ఉప విద్యుత్తు కేంద్రం అలంకారప్రాయంగా మారింది. రూ.15 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఏడేళ్లుగా నిరుపయోగంగా ఉంది.

● 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా ఇచ్చి పంపింగ్ చేశారు. 12 పంపులతో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం, నాలుగు పంపులతో కేసీ పథకాలు రెండూ ఉన్నాయి. రాయలసీమకు కీలకంగా ఉన్న పథకం వద్ద 220కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని నిర్మించారు. రెండు శాఖల సమన్వయ లోపం కారణంగా ఈ కేంద్రాన్ని నిరుపయోగంగా వదిలేసినట్లు తెలిసింది.

ఉప కేంద్రంలో పెరిగిన కంపచెట్లు

● వీటికి మరమ్మతులు చేయడానికి రూ.5 కోట్లు అవుతుండటంతో ఏ శాఖ ముందుకు రావడం లేదు. తమకు అప్పగిస్తే మరమ్మతులు చేసుకొని ఉపయోగించుకుంటామని సంబంధిత ఓ గుత్తేదారుడు అధికారుల వద్ద ప్రతిపాదన పెట్టినట్లు తెలిసింది. అలా చేస్తే భవిష్యత్తులో స్థానిక పథకాలకు వినియోగంపై సమస్య రావొచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

బాలబడి బాగుపడేలా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: బాలబడుల్లో లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా సిబ్బందికి ఇటీవల కొత్త చరవాణులను అందించింది. యాప్‌లలో వివరాలు వేగంగా, సులభంగా నమోదు చేసేందుకు ఇది ఉపయోగపడుతోంది. లబ్ధిదారులకు సేవలు మరింత చేరువ చేసేందుకు ప్రతి ప్రాజెక్టులో ఒకరిని సమన్వయకర్త (కో-ఆర్డినేటరు)గా నియమించారు. వీరు ప్రభుత్వానికి, అంగన్‌వాడీ వ్యవస్థకు వారధులుగా వ్యవహరిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు పోషణ ట్రాకర్, బాలసంజీవని యాప్‌లో వివరాలు నమోదయ్యేలా సమన్వయకర్తలు పర్యవేక్షిస్తారు. యాప్‌లలో నమోదైన వివరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తారు. ఐసీడీఎస్ కార్యక్రమాల నిర్వహణ కేంద్రాల్లో సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తారు. చరవాణి వాడకంలో, యాప్‌లలో వివరాల నమోదులో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు.

3,558	70,766	2,33,921
అంగన్‌వాడీ కేంద్రాలు	బాలింతలు, గర్భిణులు	చిన్నారులు

రికార్డుల్లో ఉంటారు..
నివాసం ఉండరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేలా.. సేవలు పారదర్శకంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టకుండా ప్రణాళికలు రూపొందించింది. సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటికీ వేలాది మంది వీటిని తీసుకోలేదు. వీరి జాడ కానరావడం లేదు. అసలు వీరు ఉన్నారా? లేదా? అన్న వివరాలు సేకరించడంలో పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

● ఉమ్మడి జిల్లాకు గతేడాది సెప్టెంబరు నెలాఖరులో స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితోపాటు డీలర్ల చేత పంపిణీ చేశారు. కర్నూలు 92.66, నంద్యాల జిల్లా పరిధిలో 93.85 శాతం కార్డుల పంపిణీ పూర్తైంది. ఇప్పటికీ 84,992 స్మార్ట్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. అసలు వీరు ఉన్నారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

● గతంలో గ్రామ, వార్డు వాలంటీర్లు.. కుటుంబాలను ఇష్టానుసారంగా క్లస్టర్ మ్యాపింగ్ చేశారు. ఫలితంగా కార్డుల పంపిణీలో పెద్దఎత్తున సమస్యలు ఎదురయ్యాయి.

	మొత్తం	పంపిణీ	పెండింగ్
కర్నూలు	6,68,944	6,19,846	49,098
నంద్యాల	5,32,570	4,96,676	35,894

▸▸ గత ప్రభుత్వ హయాంలో పక్కదారి

▸▸ పురాల్లో కానరాని పచ్చదనం

అక్రమాలు ఎండిగట్టాల్సిందే

ఆదోని, నంద్యాల పురపాలకం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో హరితవనాల పేరుతో నిధులు దోచేశారు. ఏపీజీబీసీ (రాష్ట్ర హరిత సుందరీకరణ సంస్థ) ఆధ్వర్యంలో పురపాలక సంఘాల్లో పచ్చదనం పెంపు, సుందరీకరణ, ఉద్యానవనాల అభివృద్ధి పనులు చేపట్టారు. అమృత్ 2.0 ట్రెంచ్-1 కింద రాష్ట్రంలోని సుమారు వంద పురపాలక సంఘాల్లో రూ.189 కోట్లతో పనులు ప్రారంభించారు. కర్నూలు నగరపాలక సంస్థకు రూ.3 కోట్లు, ఆదోని పురపాలక సంఘానికి రూ.2.44 కోట్లు కేటాయించారు. నంద్యాల పురపాలక పరిధిలో ఐదేళ్ల కాలంలో సుమారు రూ.2 కోట్ల వరకు వెచ్చించారు. మొక్కల పేరుతో నాటి పాలకులు దోచేశారు.

అడుగడుగునా అవినీతి

● కర్నూలు నగరంలోని అశోక్ నగర్ నీటి ట్యాంకు ప్రాంతంలో పచ్చదనం, సుందరీకరణ, ఆదోనిలో రాంజల చెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టారు. మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, కంచె నిర్మాణం, లైటింగ్, రంగులు వేయడం తదితరాలు చేశారు. ● పనులు చేస్తున్న సమయంలోనే ఆదోనిలో చెరువు కట్ట మట్టి జారిపోయింది. వాకింగ్ ట్రాక్ అధ్వానంగా మారింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. సరిగ్గా ఎన్నికల ముందు చేపట్టిన పనులు కావడంతో అందిన కాడికి బిల్లులు చేసేసుకున్నారు. కొన్ని పనులను గుత్తేదారులు మధ్యలోనే ఆపేశారు.

ఆదోనిలో రాంజల చెరువు గట్టుపై దెబ్బతిన్న నడక మార్గం

ఒక్కటి కనిపిస్తే ఒట్టు

● ఉద్యానవనాలు, రహదారులు, విభాగినులు, పురపాలక ఖాళీ ప్రదేశాలు, మైదానాలు తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఐదేళ్లలో ప్రతి పురపాలక సంఘం పరిధిలో సరాసరిన రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఖర్చు చేశారు. ఎక్కడా ఒక్క మొక్క కూడా కనిపించడం లేదు.

● స్థానిక నర్సరీల నుంచి కాక రాజమండ్రి, కడియం వంటి దూర ప్రాంతాల నుంచి మొక్కలు తెప్పించారు. ఒక్కో మొక్కకు సరాసరిన రూ.100-200 వెచ్చించాల్సి ఉండగా.. రూ.1,000 నుంచి రూ.2 వేల వరకు ఖర్చు చేయడం గమనార్హం.

● రవాణా పేరుతో ఖర్చులు పెంచి దోచుకున్నారు. కనీసం ఆ మొక్కలైనా ఉన్నాయా అంటే కానరావడం లేదు. ఆదోని పట్టణంలో విభాగినుల మధ్యలో నాటిన మొక్కలు.. వైకాపా ప్రభుత్వం దిగిపోయే సమయానికి ఎండిపోయి తొలగించాల్సిన పరిస్థితి. ప్రతి పురపాలక సంఘం పరిధిలో ఇదే పరిస్థితి నెలకొంది.

విచారణకు ఆదేశం

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో విచారణకు కూటమి ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో జరిగిన పనులు.. ఖర్చు చేసిన నిధులు తదితరాలను ఈ విభాగం విచారించనుంది. ఈ అక్రమాల్లో ఎవరు పాత్రధారులు.. ఎవరు సూత్రధారులో తేల్చనుంది.

పానకం సేవ పేరుతో నకిలీ వెబ్‌సైట్

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పానకం సేవ పేరుతో నకిలీ వెబ్‌సైట్ ఉన్నట్లు ఆలయ సీఏవో రామానుజన్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు 'అజమన్ డాట్ కామ్' పేరుతో నకిలీ వెబ్‌సైట్ సృష్టించి పానకం సేవకు రూ.151 చొప్పున వసూలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. భక్తులు ఇలాంటి నకిలీ వెబ్‌సైట్లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువరావకాశం

నేడు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులు పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

అమ్మవారి వైభవం.. భక్తజన సంబరం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజల్లో భాగంగా అర్చకులు గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై ప్రబంధంలోని పాశురాన్ని స్వామికి విన్నవించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ సీఈవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. - న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

అహోబిలంలో భక్తుల సందడి

అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఎగువ అహోబిలం రహదారి వాహనాలతో రద్దీ నెలకొంది. భక్తుల తాకిడితో స్వామి దర్శనానికి గంటల తరబడి క్యూలైన్‌లో వేచిచూడాల్సి వచ్చింది. ఎగువ, దిగువ ఆలయాలతో పాటు నల్లమల అటవీప్రాంతంలోని పావన నృసింహస్వామి, జ్వాలా నృసింహస్వామిని దర్శించుకున్నారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

దర్శనానికి బారులు తీరిన భక్తులు

పండగ వేళ ప్రయాణ కష్టం

డోన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండుతో పాటు రైల్వేస్టేషన్ శనివారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు, విద్యార్థులు వారి స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు బస్టాండు, రైల్వేస్టేషన్లకు పెద్దఎత్తున తరలిరావడంతో రద్దీ నెలకొంది. బస్సులు, రైళ్లలో రద్దీ దృష్ట్యా నిల్చొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదనంగా ప్రత్యేక బస్సులు నడపాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

అంగన్‌వాడీలకు ఆరోగ్య రక్ష

★ మెడిసిన్ కిట్లతో పిల్లలకు ప్రాథమిక వైద్యం

ఆరోగ్య పెట్టెల్లో ఉన్న మందులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బాలల చదువు, ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తోంది. చిన్నారుల చదువు, ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వ గణితం వంటి అంశాలున్న నవ చేతన, ఆధార్ శిల అనే పుస్తకాలను అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసింది. బాలబడుల్లోని చిన్నారుల ఆరోగ్యం కోసం ఇటీవల ఆరోగ్య పెట్టెలు(మెడిసిన్ కిట్లు) కూడా ఇచ్చింది. ఇందులో పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సహాయం అందించడానికి ఉపయోగపడే మందులు ఉంటాయి.

● గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆరోగ్య పెట్టెలను అందించకుండా అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాజాగా రెండోసారి మెడిసిన్ కిట్లు అందజేసింది. దీంతో చిన్నారులు అనారోగ్యానికి గురైనా, గాయపడినా అక్కడికక్కడే ప్రాథమిక వైద్యం అందిస్తారు.

● నంద్యాల జిల్లాలో ఐసీడీఎస్ పరిధిలో 6 ప్రాజెక్టులు, 1663 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 98,821 మంది పిల్లలు ఉన్నారు. వీరందరికీ అత్యవసరమైన సమయంలో మెడిసిన్ కిట్లు ఉపయోగపడతాయి.

11 రకాల ఔషధాలు

అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన ఆరోగ్య పెట్టెల్లో 11 రకాల మందులు ఉంటాయి. అత్యవసరమైన సమయంలో వీటిని ఉపయోగించి ప్రాథమిక వైద్యం అందజేస్తారు. వీటిని ఎలా ఉపయోగించాలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

నిలిచిన రక్త సేకరణ

నంద్యాల పాతపట్టణం, బొమ్మలసత్రం, న్యూస్‌టుడే: రక్తహీనతతో బాధపడే రోగులకు రక్తమే చికిత్స. అలాంటి రక్తం సేకరించాలంటే మనుషులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దానం చేయాల్సి ఉంది. ఇందుకోసం పదేళ్ల క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నంద్యాల జిల్లా సర్వజన ఆసుపత్రికి రక్త సేకరణ కోసం రూ.20 లక్షల విలువ చేసే వాహనాన్ని సమకూర్చాయి. అది నేడు మరమ్మతులకు గురి కావడంతో రక్త సేకరణ ఆగిపోయింది. దీంతో నంద్యాల సర్వజన ఆసుపత్రిలో రక్త నిల్వలు తగ్గిపోయాయి.

సర్వజన ఆసుపత్రిలో అలంకారప్రాయంగా ఉన్న రక్త సేకరణ వాహనం

✦ నంద్యాల జిల్లా సర్వజన ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద బాధితులు, రక్తహీనత, గర్భిణులు తదితర రోగులకు రోజుకు 20 యూనిట్ల రక్తం అవసరం. కానీ, పేద రోగులు కావడంతో అత్యవసర సమయంలో రక్తనిధి నుంచి రక్తం అందజేస్తున్నారు. రక్త సేకరణ వాహనం లేకపోవడంతో ఆసుపత్రిలో రక్తనిల్వలు తగ్గిపోయాయి. దీంతో పట్టణంలో ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల్లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

కానరాని మరమ్మతులు

సర్వజన ఆసుపత్రిలో అత్యవసరంగా పనిచేయాల్సిన రక్త సేకరణ వాహనం మరమ్మతులకు గురి కావడంతో మూడు నెలల నుంచి పక్కన పెట్టారు. ఆ వాహనం లేకపోవడంతో ఆసుపత్రిలో రక్త నిల్వలు తగ్గిపోయాయి. రోజుకు 20 యూనిట్ల రక్తం అవసరం ఉండగా.. ప్రస్తుతం 83 యూనిట్ల రక్తం మాత్రమే నిల్వ ఉంది. అంటే నాలుగు రోజులకు సరిపడా రక్తం మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం.

వాహనంతో ప్రయోజనాలు

✦ దాతల నుంచి రక్త సేకరణ వాహనంలోనే రక్తాన్ని సేకరించవచ్చు.

✦ ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కల్పించి స్వచ్ఛందంగా రక్తం ఇచ్చే వారి నుంచి తీసుకోవచ్చు.

✦ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రక్తదానం చేస్తామని సమాచారం ఇస్తే ఆసుపత్రి వైద్యులు వెళ్లడానికి అనుకూలంగా ఉంటుంది.

ఎర్రమట్టి టిప్పర్లను అడ్డుకున్న ప్రజలు

గాజులపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలోని గాజులపల్లె మెట్టపై ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్లను ప్రజలు శుక్రవారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. శిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామానికి చెందిన పోలేరమ్మ, సర్వనరసింహస్వామి ఆలయానికి వెళ్లే రహదారితోపాటు పంట పొలాలకు, మహాదేవపురం గ్రామం ప్రజలకు ఉపయోగపడే రహదారిని పొక్లెయిన్‌తో తవ్వి తరలిస్తున్నారు. అతివేగంతోపాటు పరిమితికి మించి లోడుతో వెళ్తున్నట్లు ప్రజలు ఆరోపించారు. ఎర్రమట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని, ఇందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

గాజులపల్లె మెట్టపై ప్రజలు అడ్డగించిన ఎర్రమట్టి టిప్పర్లు

మట్టిని తవ్వుతున్న పొక్లెయిన్

రామ్‌కో సిమెంట్స్ విస్తరణకు రంగం సిద్ధం

ఈనాడు, కర్నూలు: కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామ పరిధిలో ఉన్న రామ్‌కో సిమెంట్స్ సంస్థ రూ.1,500 కోట్లతో సంస్థ సామర్థ్యాన్ని భారీగా విస్తరించాలని నిర్ణయించింది. క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.15 మిలియన్ టన్నుల నుంచి 6.30 మిలియన్ టన్నులకు, సిమెంటు ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండు మిలియన్ టన్నుల నుంచి మూడు మిలియన్ టన్నులకు పెంచనుంది. దీంతో పాటు సంస్థలో వేడిగాలుల ఆధారంగా పనిచేసే విద్యుత్తు ప్లాంటు సామర్థ్యాన్ని కూడా 12.15 మెగావాట్ల నుంచి 15 మెగావాట్లకు విస్తరించనుంది. ఆ సంస్థలో ఇప్పటికే వెయ్యిమంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తుండగా తాజా విస్తరణ ప్రాజెక్టు కారణంగా మరో 300 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఆయా విస్తరణ పనులన్నీ 2027వ సంవత్సరం మార్చినెలకు పూర్తిచేయాలని నిర్ణయించింది. రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక విధానానికి అనుగుణంగా ఆ సంస్థకు రూ.651 కోట్ల పెట్టుబడి రాయితీని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విజయ డెయిరీ వద్ద పటిష్ఠ బందోబస్తు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: విజయ డెయిరీ వద్ద నంద్యాల గ్రామీణ సీఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లా ముత్యాలపాడు పాల సొసైటీ అధ్యక్షుడిగా భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఎన్నిక విషయంలో నిబంధనలు పాటించలేదని సొసైటీకి చెందిన ఆరుగురు డైరెక్టర్లకు వివాదాల పరిష్కార కమిటీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో డైరెక్టర్ల వెంట జగత్‌విఖ్యాతరెడ్డి డెయిరీ వద్దకు రావడంతో ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని వాయిదాలు వేస్తున్న సంగతి తెలిసిందే. ఈనెల 5వ తేదీన వివాదం చోటుచేసుకోవడంతో శనివారానికి వాయిదా వేశారు. శుక్రవారం డీఐజీ కోయప్రవీణ్‌ను వైకాపా నాయకులు కలిసి తెదేపా నాయకుల ప్రోద్బలంతో పోలీసులు డెయిరీలోకి ప్రవేశించి యాజమాన్యాన్ని, అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు శనివారం ఉదయం నుంచి డెయిరీ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ముత్యాలపాడు సొసైటీ డైరెక్టర్లు, తెదేపా నాయకులు ఆళ్లగడ్డ నుంచి డెయిరీకి వస్తే, తామూ వెళ్లాలని వైకాపా నాయకులు నంద్యాలలో వేచి ఉన్నారు. వివాదాల పరిష్కార కమిటీ సభ్యులు శనివారం డెయిరీకి రాలేదు.

విజయ డెయిరీ వద్ద పోలీసు అధికారులు

హత్య చేసి కాల్వలో పడేశారు

పాణ్యం, పాణ్యం గ్రామీణ, న్యూస్‌టుడే : యువకుడి అదృశ్యం హత్యకేసుగా మారింది. గడివేములకు చెందిన మేఘల వినోద్‌కుమార్(21) ఆగస్టు 31న అదృశ్యమయ్యాడు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు సెప్టెంబర్ 2న మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తులో వినోద్‌కుమార్ హత్యకు గురైనట్లు నిర్ధారించారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. నంద్యాలలో ఉంటున్న కోవెలకుంట్లకు చెందిన బాలికకు సామాజిక మాధ్యమాల్లో వినోద్‌కుమార్ పరిచయమయ్యాడు. నిత్యం వేధిస్తుండేవాడని ఆమె తెలిపింది. దీంతో ఆమె స్నేహితులు ఇద్దరు మైనరు బాలలు, బర్మశాలలో ఉండే తెల్కరి మణికంఠతో కలిసి వినోద్‌కుమార్‌ను హత్య చేయాలని నిర్ణయించుకుంది. ఆటోలో గడివేములకు వెళ్లి వినోద్‌కుమార్‌ను గ్రామం బయటకు పిలిచి దాడి చేశారని తెలిపారు. స్పృహ కోల్పోయిన అతన్ని ఆటోలో తీసుకెళ్లి పాణ్యం మండలం సుగాలిమెట్ట వద్ద ఉన్న గాలేరు నగరి కాల్వలో పడేసినట్లు చెప్పారు. ఏఎస్పీ జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకొని, మణికంఠను రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఆటో, చరవాణి, మృతుని ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ జావళి ఆల్ఫోన్స్

ఎలక్ట్రానిక్స్ దుకాణంలో అగ్నిప్రమాదం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం శ్రీనివాససెంటర్‌లో జేబీ ఎలక్ట్రానిక్స్‌లో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి, మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా దుకాణం యజమాని రాజ్ పురోహిత్ ఉమేద్ సింగ్ మాట్లాడుతూ దుకాణంలో ఉన్న ఎలక్ట్రానిక్స్ వస్తువులు దగ్ధమైనట్లు, ఆస్తినష్టం సంభవించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నంద్యాలలో రైల్వే పిట్‌లైన్ సాధనకు కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో రైల్వే పిట్‌లైన్(వాషింగ్ లైన్) కోసం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎంపీ డా.బైరెడ్డి శబరి తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లామని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిట్‌లైన్‌పై పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశించినట్లు చెప్పారు. పిట్‌లైన్ ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని వివరించారు.

ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శకంగా నిలవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాలు విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాటుపడాలని ఆయన తెలిపారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ సంస్థ, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ సంఘాల కాలమాన పట్టికలు, దైనందినులను శనివారం మంత్రి ఫరూక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శక ధోరణితో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు కన్నయ్య, కార్యదర్శి ఉస్సేన్‌మియ్యా నాయకులు వెంకటరాముడు, నబీసా, దామోదర్, నరేంద్ర, రఫీ, హబీబుల్లా, ఆర్‌జేయూపీ నాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, డా.నీలం వెంకటేశ్వర్లు, మాబుబాషా తదితరులు పాల్గొన్నారు.

కాలమాన పట్టికలు ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్

హంద్రీనీవా పైప్‌లైన్ లీక్..

✪ భారీగా పైకి ఎగసిన నీరు

ఓబులాపురం (డోన్), న్యూస్‌టుడే: మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం వద్ద శనివారం హంద్రీనీవా కాల్వ ద్వారా పైపులైన్‌తో చెరువులు నింపే పథకంలోని పైపులైన్ లీకేజీకి గురికావటంతో పెద్దఎత్తున నీరు ఎగసిపడుతోంది. ప్రధాన రహదారికి సమీపంలోనే సుమారు 50 అడుగులకు పైగా నీరు ఎగసిపడుతుండటంతో స్థానికులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పరిస్థితిని పరిశీలించారు. మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

స్వచ్ఛ అహోబిలానికి కృషి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలాన్ని స్వచ్ఛతగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఆమె శనివారం ఎగువ, దిగువ ఆలయాల్లోని స్వామి, అమ్మవారిని దర్శించుకుని కోనేరులను పరిశీలించారు. అనంతరం అహోబిలం మఠంలో మండల అధికారులు, ఆలయ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం స్వచ్ఛ అహోబిలంలో భాగంగా స్వచ్ఛ కోనేరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు, నంద్యాల, జమ్మలమడుగు నుంచి అధిక సంఖ్యలో ప్రముఖులు, ప్రజలు తరలి వస్తున్నారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా శుభ్రత చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ సీఈవో రామానుజన్, సీఐ బి.వి.రమణ, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిశోర్ పాల్గొన్నారు.

కోనేరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ కృషి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాజెక్టుల కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైకాపా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో శనివారం పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ..రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లేకుంటే సీమ ఎడారిగా మారుతుందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే చరిత్రలో సీమద్రోహులుగా మిగులుతారన్నారు. తెలంగాణ సీఎంతో చీకటి ఒప్పందం చేసుకున్న చంద్రబాబు రాయలసీయ ద్రోహి అని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, గుంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, నాయకులు గుంగుల ప్రభాకర్ రెడ్డి, పీపీ నాగిరెడ్డి, బుడ్డాశేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌లో చోరీ

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ముంతాజ్ హోటల్‌లో చోరీ జరిగింది. ముంతాజ్ హోటల్ కొద్ది నెలలుగా మూసివేశారు. రంజాన్ సమీపిస్తుండటంతో తెరిచేందుకు యజమాని వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెనక వైపున్న బాత్‌రూం కిటికీ పగులగొట్టి హోటల్ లోపలికి ప్రవేశించారు. ఈ చోరీలో పెద్దపెద్ద రాగి పాత్రలు, విలువైన వంట పాత్రలు, మూడు గ్యాస్ సిలిండర్లు, ఓవెన్‌తోపాటు చిన్న పాత్రలు ఎత్తుకెళ్లినట్లు యజమాని బాషా ఆవేదన వ్యక్తం చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెల అపహరణ కేసులో ముగ్గురికి రిమాండు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల వరుసగా జరిగిన గొర్రెల దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్టు చేసి శనివారం రిమాండుకు తరలించినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం సిద్ధాపురానికి చెందిన రాఘవేంద్ర, సుధాకర్, కృష్ణాపురం గ్రామానికి చెందిన విష్ణు ముగ్గురు కలిసి పలుచోట్ల గొర్రెలను దొంగతనం చేశారన్నారు. పాణ్యం నుంచి బనగానపల్లెకు వెళ్లే దారిలో వద్దెలవాగు సమీపంలో ప్రైవేటు కల్యాణ మండపం వద్ద శనివారం ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి 21 గొర్రెలు స్వాధీనం చేసుకున్నామన్నారు. డిసెంబర్ నెలలో పాణ్యం మండలంలోని భూపనపాడు, గడివేముల మండలంలోని గడిగరేవుల, బనగానపల్లె మండలంలోని పండ్లాపురం గ్రామాల్లో రాత్రి సమయాల్లో 21 గొర్రెలను దొంగిలించారన్నారు. భూపనపాడు గ్రామంలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. అరెస్టు చేసిన ముగ్గురిని రిమాండుకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్: 99853 43829

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

8 Victory Apartments Each 35 Lks, Ready to Occupy for Details Contact Mr. M.Srinivasulu ✆ 90005 19939, 96668 97757, Two Bed Rooms, Plinth Area 1080 Sq.Ft Including Common area Location on Nandyal Main Road, Near T.G.V. Vysya Hostel. No Agents Pelase.

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2200 Sft) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

HOUSE FOR SALE

కర్నూలు శ్రీరామ్ నగర్, C-క్యాంపు రైతు బజార్ లైన్, శ్రీచైతన్య స్కూలు దగ్గర, శివాలయం వీధిలో 2.75 సెంట్ల ఇల్లు అమ్మబడును. సంప్ర: 99855 45066.

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 97423 34939, 81476 64939.

మామిడితోట అమ్మకమునకు కలదు. విస్తీర్ణం 6 ఎకరాల 27 సెంట్లు ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ గ్రామం. సంప్ర: 90000 99494.

PLOT FOR SALE

OPEN Plot for Sale. Size 60X40 (5.5 Cents) North Face beside OMNI Hospital, Budhawar Peta, Kurnool. Neelakantesh: 93947 08458.

కర్నూలు - క్రిష్ణా నగర్ & వివేకనంద నగర్ నందు ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: సుబ్రమణ్యమ్. ✆ 92902 03869.

SHOP FOR SALE

శశికాంత్ ప్లాజా బిర్లాకాంపౌండ్ కర్నూలు నందు 2nd Floor Room No.8 సైజు 22.6X10 మరియు 292.5 Sft. కామన్ ఏరియా శశికాంత్ ప్లాజా నందు అమ్మబడును. సంప్ర: 96768 44847.

TO LET

కర్నూలు - అశోక్ నగర్ H.No.45/24-25-d8-b, శ్రీకృష్ణ కాలనీ ఉత్తరం గేటులైను 2 BHK ఇండిపెండెంట్ హౌస్ కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. Cell: 75692 80930.

COMMERCIAL

కర్నూలు - హైదరాబాద్ రోడ్డు పంచలింగాల తరువాత మెయిన్ రోడ్డు నందు తాజ్ హోటల్ - కంచికేఫ్ మధ్యన చుట్టూ కాంపౌండ్ వాల్ కల్గిన 50 సెంట్ల కార్నర్ బిట్టు (100X200) స్థలం బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 94402 94046, 94402 82624.

కర్నూలు మద్దూరు నగర్ దగ్గర, OCM టైలర్ షాపు ప్రక్కన 2+4 షాపులు బాడుగకు కలవు. షాపులకు, క్లీనిక్స్ కు అనుకూలం. సంప్ర: 98492 26953.

JOBS

పార్ట్‌టైం/ ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కల్గిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ RMLS ✆ 80086 08966.

Hyd సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచి జీతం, భోజనం, వసతి ✆ 98662 52220.

Exp. **నర్సులు/** ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్ డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 96527 02424.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కర్నూలులో శ్రీ మల్లికార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ 1సం॥ అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆98493 50328.

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం॥ నుండి రాత్రి 7 గం॥ వరకు ✆ 98493 50328.

ప్రముఖ మెకానిక్ వర్క్ షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 94948 37387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో + వ + జీ. ✆ 99490 21122, 96764 91122.

ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్ వైజర్స్ & క్లర్కులు కావలెను & ఆళ్లగడ్డ ఆఫీస్ క్లర్క్ కావలెను. సెల్: 80198 66565, 83097 96059.

FACULTY/ TEACHERS

WANTED P.R.O's Junior Leturer's Subject: Botany, Physics, Chemistry, Maths. ✆ 97014 78481, 80198 38080.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

EENADU THE WAY CLASSIFIEDS

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

డా॥ బి.శ్రీదివ్యరెడ్డి, MD, DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్‌లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799.

ENT

డా॥ M.కృష్ణచైతన్య, M.S., ENT, చెవి,ముక్కు, గొంతు వైద్య నిపుణులు. శ్రీచైతన్య ENT కేర్ సెంటర్ Opp: ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసు N.R.పేట, కర్నూలు. ✆ 99595 84877/ 94947 70749.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

జీఎస్టీని తగ్గించి ఆదుకోండి


నంద్యాల ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న రైతులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పొగాకు సాగుపై కేంద్రం పెంచిన జీఎస్టీని తగ్గించి అన్నదాతలను ఆదుకోవాలని మిడుతూరు, ఓర్వకల్లు రైతులు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి వినతి పత్రం ఇచ్చారు. కర్నూలులోని ఎంపీ స్వగృహానికి శనివారం వెళ్లి రెండు మండలాల అన్నదాతలు కలిశారు. కేంద్ర ప్రభుత్వం పొగాకుపై ఉన్న 28శాతం జీఎస్టీని 40శాతానికి పెంచడంతో అన్నదాతలు పండించిన పంటపై భారం పడుతోందని, వర్షాల కారణంగా పంట దిగుబడి బాగా పడిపోయిందని విన్నవించారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రివర్గంతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మధుసూదనరెడ్డి, రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే ఇవ్వాలి

నంద్యాల పాతపట్టణం: లష్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు బకాయిలను విడుదల చేయాలని లష్కర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కలందర్ అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆయన జిల్లా నాయకులతో మాట్లాడారు. ఫిబ్రవరిలో విజయవాడలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జమాల్‌బాషా, సభ్యులు ప్రసాద్, రాజు, నూర్, రవికుమార్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 61729
ఆత్మకూరు: 90143 09024
నంద్యాల: 98853 28120

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని గాంధీచౌక్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - శంకర్ ?: గోపాల్‌నగర్, బైటిపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. - గోవిందు. ✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: [illegible] లనీలోని గుండ్లకమ్మకాల్వలో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయాయి. ఫలితంగా మురుగు నీటి నిల్వతో దుర్వాసన వెలువడుతోంది. - సాజిద్, ✔: గుండ్లకమ్మ కాల్వలో వెంటనే పూడిక తొలగించి బ్లీచింగు పౌడరు చల్లుతాం. - జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.

?: కప్పలకుంటలో రద్దీ అధికంగా ఉంది. దుకాణాల ఎదురుగా బోర్డులు రహదారిపై ఉంచటంతో సమస్య తీవ్రంగా ఉంది. - రవి, దుకాణాదారుడు.

సమాధానం: కానిస్టేబుళ్లను నియమించి ట్రాఫిక్ నియంత్రిస్తాం. - నారాయణ, ఎస్సై.

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని చౌట్కూరు మజరా గ్రామమైన గుడిపాడులో ఉపరితల నీటి రవాణా ట్యాంకు వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. శుభ్రం చేయాలి. - శ్రీనివాసులు, గుడిపాడు

✔: పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - వినయ్, తాత్కాలిక కార్యదర్శి, చౌట్కూరు ?: మిడుతూరులోని తొగట వీధిలో మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. - మధు, మిడుతూరు,

✔: పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తొలగిస్తాం.

- కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు

పగిడ్యాల, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీల్లో దోమల బెడద అధికంగా ఉంది. - ఎల్లయ్య,

✔: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.

- గురుతరుణ్, గ్రామ కార్యదర్శి

?: రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు, క్రిమి సంహారక మందులు కొరత లేకుండా చూడాలి. - నాగరాజు, ముచ్చుమర్రి, ✔: కొరతగా ఉన్న కేంద్రాలు గుర్తించి అధికారులకు ప్రతిపాదనలు పంపాం. - మురళీధర్, మండల వ్యవసాయాధికారి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని వడ్డుగండ్ల గ్రామంలో దోమలతో అవస్థలు పడుతున్నాం. - తనేష్, ✔: గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం. - వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. కొలనుభారతి క్షేత్రంలో జనవరి 23న జరిగే వసంత పంచమి ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..శ్రీశైలం దత్తత తీసుకున్న తర్వాత మొదటి వసంత పంచమి వేడుకలు కావడంతో భక్తులు అధి

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

క సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. వారికి ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించాలన్నారు. క్యూలైన్లు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకోవడానికి గదులు వంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొలనుభారతి క్షేత్రానికి సంబంధించిన ఆలయ ఆస్తుల దస్త్రాలను శ్రీశైలం దేవస్థానం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్డీవో నాగజ్యోతి, తహసీల్దార్ ఉమారాణి, గ్రామ సర్పంచి చంద్రశేఖర్, తెదేపా మండల కన్వీనర్ లింగస్వామిగౌడ్, ఆలయ ఛైర్మన్ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. కొత్తపల్లి మండలంలోని బావాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి, క్రీడాకారులతో కలిసి బ్యాటింగ్ చేశారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

◆ 'ఈనాడు' ఆధ్వర్యంలో 'వాక్ విత్ కమిషనర్'

సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ రమేష్‌బాబు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆత్మకూరు పురపాలక సంఘంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.2కోట్లతో ఇన్నర్‌రింగు రోడ్డు, రూ.70 లక్షలతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పురపాలక కమిషనరు రమేష్‌బాబు స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం కిషన్‌సింగ్‌వీధి, రహ్మత్‌నగర్, ఇస్లాంపేట, కొత్తపేట, ఇందిరానగర్, జంగాలవీధి, స్వరాజ్‌నగర్, ఆర్టీటీ కాలనీల్లో 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ వీధుల్లో కమిషనరుతోపాటు ఇంజినీరింగు ఏఈ షామీర్‌బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టరు జీవన్‌కుమార్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సిమెంటు రహదారులు, మురుగు కాల్వలు, వీధి దీపాలు, అపరిశుభ్ర వాతావరణం తదితర సమస్యలు నమోదు చేసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల విన్నపాలు

?: కర్నూలు-గుంటూరు రోడ్డు నుంచి కిషన్‌సింగ్‌వీధి మీదుగా వారపుసంతకు వెళ్లే మార్గంలో మురుగు కాల్వ లేదు. ఇళ్లల్లోని వ్యర్థపు నీళ్లన్నీ రహదారిపై ప్రవహించడంతో రాకపోకలకు జనం ఇబ్బంది పడుతున్నారు.

- బాషా, కిషన్‌సింగ్‌వీధి.

?: స్వరాజ్‌నగర్‌లో పురపాలక కార్మికుల వీధికి వెళ్లే మార్గంలో ఖాళీ స్థలం పక్కన ఉన్న స్తంభానికి వీధి దీపం లేదు. పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయి. - నవీన్, స్వరాజ్‌నగర్.

?: ఇస్లాంపేటలో పెద్ద కమేళాలకు వెళ్లే మార్గంలో సగం వరకు సిమెంటు రహదారి నిర్మించారు. మిగిలిన మార్గం రాళ్లు తేలి నడవటానికి కూడా వీలుండటం లేదు. - షరీఫ్, కొత్తపేట.

?: ఎస్పీజీపాలెంలో ఇళ్ల మధ్య ఉన్న పాతకాలం నాటి మురుగు కాల్వలు శిథిలమయ్యాయి. మురుగు నీళ్లన్నీ నిల్వ ఉండటంతో దోమలు వ్యాపించి రోగాలు వస్తున్నాయి. - సంపత్, ఎస్పీజీపాలెం.

?: నంద్యాల మలుపు నుంచి నంద్యాలకు వెళ్లే సిమెంటు రోడ్డుపై బటర్‌ఫ్లై వీధి దీపాలు లేవు. రాత్రి సమయంలో చీకటిగా ఉండడంతో విభాగిని కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

- ప్రసాదు, వాహనదారుడు.

?: ఇందిరానగర్, జంగాలవీధిలో మట్టి రోడ్లపై నడవటం కష్టంగా మారింది. సిమెంటు రహదారులు నిర్మించాలి. - పెద్దన్న, జంగాలవీధి.

?: కొత్తపేటలోని కోనేరులో చుట్టుపక్కల ప్రజలు వ్యర్థాలు, చెత్తాచెదారం పడేస్తున్నారు. కోనేరు మలినమవుతోంది. - రఫీక్, కొత్తపేట.

?: కర్నూలు-గుంటూరు రహదారి, పాత బస్టాండులో ఆవులు, పశువులు సంచరిస్తున్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

- రాముడు, కప్పలకుంట.

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

- రమేష్‌బాబు, కమిషనర్

పట్టణంలోని అంతర్గత రహదారులు, బిలుకు రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. 15వ ఆర్థిక సంఘం నిధులతో అసంపూర్తి రహదారులు, మురుగు కాల్వలు నిర్మించనున్నాం. నంద్యాల మార్గంలో దాదాపు 15 బటర్‌ఫ్లై వీధి దీపాలు త్వరలోనే ఏర్పాటు చేస్తాం. వీధుల్లో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేసి వెలిగిస్తున్నాం.

ధనుర్మాస పూజలు

ప్రత్యేక అలంకరణలో మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం తెలుగుపేటలో ఉన్న మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమార్చనలో పాల్గొన్నారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.

◆ పట్టణంలోని రోజకుంట నాగులకుంట ఆలయంలో, గుడిపాటిగడ్డ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో ఊంజల్ సేవ

భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామి

నంద్యాల గాంధీ చౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ రామాలయం భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఊంజల్ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సభ్యులతో భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామివార్లకు పూజా కైంకర్యాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల వ్యాఖ్యాత, ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు ధనుర్మాసం విశిష్టతను భక్తులకు వివరించారు.

నియంత్రిక.. ప్రమాదకరంగా..

నంద్యాల ఎస్సార్బీసీలోని టిడ్కో గృహాల్లో సీతారామ కల్యాణ మండపం వద్ద విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రిక చుట్టూ కంప చెట్లు పెరిగాయని, నియంత్రిక నుంచి శబ్దం వస్తోందని, చీకటి పడ్డాక మంటలు కన్పిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇది పేలి ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రయాణికుల అవస్థలు

మోతుకూరు-వెలుగోడు గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైనే చెట్లను నరికేస్తుండడంతో అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లు తొలగిస్తున్నారు. చెట్లు నరికే సమయంలో ప్రధాన రహదారిపైనే ఉంచి కొమ్మలు కొడుతుండడంతో వాహనదారులు, శ్రీశైలం వెళ్లే భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు చర్యలు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెలుగోడు

విద్యుత్తు స్తంభాన్ని సరిచేశారు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒరిగి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాన్ని అధికారులు సరి చేశారు. కొత్తపల్లి మండలంలోని ఎం.లింగాపురం నుంచి నందికుంట వెళ్లేదారిలో కుంట సమీపంలో విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. దీనిపై ఈనెల 4వ తేదీన 'ఒరిగిన స్తంభం.. పడితే ప్రమాదం' శీర్షికతో ప్రచురితమైన చిత్రకథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. వెంటనే ఆ స్తంభాన్ని సరి చేశారు.

సంక్షిప్త సమాచారం

నందికొట్కూరు: పాములపాడు మండలం వాడాల గ్రామానికి చెందిన ఓరుగంటి వీరన్న తన భార్య వీరమ్మ జ్ఞాపకార్థం శనివారం జూపాడుబంగ్లా మండలం పారుమంచాల పీహెచ్‌సీకి మంచం, వీల్‌ఛైర్‌ను వితరణగా ఇచ్చారు.

నంద్యాల రైతునగరం: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నంద్యాల పట్టణంలోని రెండు వార్డుల పేర్లను మారుస్తున్నట్లు పురపాలక కమిషనర్ శేషన్న తెలిపారు. పురపాలక కౌన్సిల్ తీర్మానం నెం.250 ప్రకారం 1వ వార్డు హరిజవాడ పేరును అరుంధతీనగర్, 21వ వార్డు నూనెపల్లెలోని హరిజనవాడ పేరును ఇందిరానగర్‌గా మార్పు చేసినట్లు తెలిపారు.

తిమ్మాపురం(మహానంది): ఎం.తిమ్మాపురం గ్రామంలోని గంగమ్మదేవతకు ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజచేశారు. నాయీబ్రాహ్మణ పేటలోని పురాతన గ్రామ దేవత కోసం ఆలయాన్ని నిర్మించనున్నామని తెలిపారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని ఏపీ జెన్‌కో విశ్రాంతి భవనం వద్ద జేసీబీని తెదేపా శ్రీశైలం ఇన్‌ఛార్జి యుంగాధర్‌రెడ్డి ప్రారంభించారు.

వెలుగోడు: పట్టణానికి చెందిన మాసుం, ఆరిఫాబాను నిరుపేద కుటుంబానికి తెదేపా మండల అధ్యక్షుడు కలాం, డాక్టర్. జాకీర్‌హుసేన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు.

నంద్యాల గాంధీచౌక్: గోవిందుడి అనుగ్రహం అందరిపై ఉంటుందని తితిదే బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణం సంజీవనగర్ రామాలయంలో తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సహకారంతో, భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో తిరుప్పావై పాశురాలను, ఆధ్యాత్మిక, ప్రవచనాలను భక్తులకు వివరించారు.

నంద్యాల పురపాలకం: మెప్మా ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు సహకారం అందిస్తామని పీడీ వెంకటదాస్ అన్నారు. శ్రీజనని ఎస్‌హెచ్‌జీ మెప్మా సభ్యురాలు నాగమణి ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగుల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

నంద్యాల పాతపట్టణం: ఎన్జీవోకాలనీలోని గురురాజ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.

మహానంది: మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు దేవస్థానం తరపున సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంబరాలను ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన చేపట్టామని వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు.

తిమ్మాపురం(మహానంది): సమాజ సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని మహానందీశ్వర పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ కొండమల చక్రపాణి, మండల తెదేపా మాజీ అధ్యక్షులు ఉల్లి మధు పేర్కొన్నారు. ఎం.తిమ్మాపురంలోని అంకాళ పరమేశ్వరీదేవాలయం ఆవరణలో గ్రామ పెద్దలు పొలిశెట్టి చిన్నసుంకయ్య, ఎర్రగుంట్ల చిన్న బాలయ్య, లక్కాకుల పెద్దకాశయ్యల ఆధ్వర్యంలో బలిజ వంశీయుల కాలమానిని ఆవిష్కరించారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

క్రీడలతో దేశభక్తి పెరుగుతోంది

పోటీలను ప్రారంభిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతో యువతకు దేశభక్తి పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పాములపాడు మండల కేంద్రంలో జిల్లా టెలికాం కమిటీ సభ్యుడు, తెదేపా యువ నాయకుడు కురువ రమేశ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, ఎస్సై తిరుపాలు తదితరులు పాల్గొన్నారు

జేఎన్‌టీయూఏ క్రీడలు ప్రారంభం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతపురం జేఎన్‌టీయూఏ యూనివర్సిటీ 13వ అంతర్ కళాశాల క్రీడలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడలను జేఎన్‌టీయూఏ ఉపకులపతి సుదర్శనరావు, క్రీడా మండలి కార్యదర్శి నారాయణరెడ్డి, ఆర్జీఎం విద్యాసంస్థల ఛైర్మన్ శాంతిరాముడు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో జేఎన్‌టీయూఏ పరిధిలోని 40 కళాశాలల నుంచి 2200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పోటీల్లో కబడ్డీ, రగ్బీ, ఫుట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, త్రోబాల్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్, ఎండీ శివరాం, డైరెక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఉపకులపతి సుదర్శనరావు, శాంతిరాముడు, సిబ్బంది

లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: దివ్యాంగులు లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేతడా. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను స్పందన బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నంద్యాలకు చెందిన వ్యాపారవేత్త గోళ్ల రాజేష్ రూ.62 వేలను 31 మంది దివ్యాంగులకు డా. రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. దాతల సాయంతో 200మందికి దుస్తులు అందజేసినట్లు స్పందన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. గుర్రప్ప, నాగేశ్వరరావు, ప్రతాపరెడ్డి, డీపీ మస్తాన్‌వలి, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన విత్తనాలనే శుద్ధి చేయాలి

కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ నుంచి అనుమతి పొందిన కంపెనీల విత్తనాలనే ప్రాసెసింగ్ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. నంద్యాల పరిధిలోని పలు విత్తన శుద్ధి కేంద్రాలను శనివారం తనిఖీ చేశారు. ప్రతి గోదాములో విత్తన నిల్వల బోర్డు ఏర్పాటు చేసి రోజూ వివరాలు నమోదు చేయాలన్నారు. కంపెనీల నుంచి వచ్చిన విత్తనాలు, తిరిగి పంపే విత్తనాల నిల్వలను ఆయా కంపెనీల వారిగా రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ప్రాసెసింగ్ తర్వాత వచ్చే వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవులకు అండగా ఉంటా

మాట్లాడుతున్న డా.విజయ్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: క్రైస్తవులకు అండగా ఉంటామని ఏపీ స్టేట్ క్రిస్టియన్ ప్రత్యేక ప్రతినిధి డా.విజయ్ అన్నారు. పట్టణంలోని సెంట్రల్ వేర్ హౌస్ సమీపంలోని బైబిల్ మిషన్ ధ్యాన మందిరంలో శనివారం పాస్టర్ బందెల రాజు ఆధ్వర్యంలో దైవ సేవకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.విజయ్ పాల్గొని నూతన వస్త్రాలను దైవ సేవలకులకు అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. మన్నెం జానయ్య, జోసఫ్, బెన్నిహిన్, సామెల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యాబోధనలో నూతన మెలకువలతో మెరుగైన విద్య అందించాలని ఆల్ ఇండియా టీచర్స్ అసోసియేషన్(ఏఐటీఏ) రాష్ట్ర మీడియా కార్యదర్శి సయ్యద్ అప్సర్ పాషా, అబ్దుల్ హలీమ్ సిద్ధిఖీ పేర్కొన్నారు. పట్టణంలోని ఆల్ఫా ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం ఏఐటీఏ నంద్యాల విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ శిక్షణ సదస్సు నిర్వహించారు. ఇస్లామిక్ విద్యా విధానం గురించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి వివరించారు. జాకీర్ హుస్సేన్, మహమ్మద్ ఇర్ఫాన్, రుక్సానా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వామ్యం కావాలి

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని పురపాలక ఛైర్‌పర్సన్ మాబున్నీసా పేర్కొన్నారు. పట్టణంలోని సాధిక్‌నగర్‌లో శనివారం ఇంటింటికీ తిరిగి గోడ పత్రికలను ప్రజలతో కలిసి అంటించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ, సచివాలయ సిబ్బంది, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ మాబున్నీసా

వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలందరూ సహకరించాలని డీడీ విఘ్నేష్‌అపావ్ సూచించారు. మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీడీ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమన్నారు. పులుల గణన జరుగుతున్నందున అడవిలో సిబ్బంది విధులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డీడీ విఘ్నేష్‌అపావ్

బస్టాండులో చోరీలు.. ప్రయాణికుల బెంబేలు

◆ పండగ ప్రయాణంలో అప్రమత్తత అవసరం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే:

● నంద్యాల ఆర్టీసీ బస్టాండులో ఈనెల 7వ తేదీన బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికురాలి సంచిలోని రూ.30వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

● నంద్యాల పట్టణానికి చెందిన మహిళ బ్యాగులో పది తులాల బంగారం ఉన్న పర్సును బస్టాండులో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బస్సు ఎక్కిన తర్వాత పర్సులేదని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నంద్యాల బస్టాండులో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

నంద్యాల ఆర్టీసీ డిపోలో రోజూ 16వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. సంక్రాంతి నేపథ్యంలో రద్దీ అధికంగా ఉంది. దీన్ని ఆసరాగా చేసుకొని దొంగలు రెచ్చిపోతున్నారు. బస్సు ఎక్కే సమయంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా వారి బ్యాగుల్లోంచి పర్సులు, చరవాణులు అపహరిస్తున్నారు. కేవలం ప్రయాణ ప్రాంగణాల్లోనే కాకుండా టికెట్టు కౌంటర్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లోనూ చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

కొరవడిన గస్తీ..

● నంద్యాల ఆర్టీసీ బస్టాండులో 27 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ, ప్రయాణికులు బస్సు ఎక్కి, దిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేయలేదు. దొంగతనాలు జరిగినా దొంగలను గుర్తించలేకపోతున్నారు. సరైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

● బస్టాండులోని ఔట్ పోస్టులో పోలీసులు ఉండటం లేదు. బస్టాండులో గస్తీ పెంచాలి. సివిల్ డ్రెస్‌లలో తిరుగుతూ నిఘా ఉంచాలి.

● దొంగల గురించి నిత్యం అనౌన్స్‌మెంట్లు చేయాలి. అవగాహన కల్పించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి.

● బస్టాండులో దొంగల ఫొటోలు ప్రదర్శించాలి.

● ఫిర్యాదు కోసం హెల్ప్ డెస్క్ 149, 100, 112 నంబర్లను ప్రదర్శించాలి.

ఈ జాగ్రత్తలు పాటించాలి

● పర్సులు, విలువైన వస్తువులు బహిరంగంగా చూపించకుండా జాగ్రత్తగా ఉండాలి. బ్యాగ్‌లు, విలువైన వస్తువులను చేతులు, పాదాలు, కుర్చీకి కట్టుకోవడం ద్వారా అపహరణకు గురికాకుండా ఉంటాయి.

● నగలు, నగదు, ఇతర విలువైన వస్తువులతో ప్రయాణం చేయకూడదు. ఒకవేళ శుభకార్యాలకు వెళ్లే సమయంలో వీటిని వేసుకున్నా, తీసుకెళ్తున్నా తరచూ చూసుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.

● అనుమానాస్పదంగా ఎవరైనా కన్పిస్తే పోలీసులకు, ఔట్‌పోస్ట్ లేదా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

● వస్తువులు అపహరణకు గురైతే అక్కడున్న పోలీసులను, ఆర్టీసీ అధికారులను సంప్రదిస్తే కేసు నమోదు చేసుకొని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించి, అపహరించిన వ్యక్తిని గుర్తించి సొమ్ము రికవరీ చేస్తారు.

భద్రత పెంచాలి

- మమత, ప్రయాణికురాలు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మొదలైనప్పటి నుంచి చోరీలు పెరిగాయి. అధికారులు చోరీలు జరగకుండా బస్టాండ్లలో పోలీసుల గస్తీ పెంచాలి. మహిళలకు భద్రత పెంచి చోరీలు అరికట్టాలి.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గడివేముల, న్యూస్‌టుడే : మండలంలోని దుర్వేశి గ్రామంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. గ్రామంలోని ప్రధాన వీధిలో విద్యుత్తు స్తంభం విరిగిపడింది. శుక్రవారం అర్ధరాత్రి స్తంభం పడడంతో పెద్దప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. నిత్యం తిరిగే రహదారిలో పగటి వేళలో పడితే పెద్ద ప్రమాదం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మోహన్(55) మృతి చెందాడని, అతని చిరునామా తెలిస్తే గ్రామీణ సీఐ 91211 01092, ఎస్సై 99858 65553లకు సమాచారం ఇవ్వాలని గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. మృతుడు అనారోగ్యంతో నంద్యాల సర్వజన వైద్యశాలలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుని శరీరంపై నలుపు రంగు అడ్డ గీతలు, బూడిద రంగు ఫుల్‌షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు.

ప్రమాదంలో ఒకరికి గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే : గడివేముల నందికొట్కూరు రహదారిలో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మిడుతూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన రాముడు ద్విచక్రవాహనంలో గడివేముల నుంచి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టిందని బాధితుడు తెలిపారు. గడివేముల పీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు వెళ్లాలని వైద్య సిబ్బంది సూచించారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులైన సటుపంటి నంద్యాల పట్టణమునకు చెందిన గోప కంబగిరి స్వామి నంద్యాల పట్టణములోని H.No.25/598 లోగల 90 చదరపు గజములలో గల Plot No.B57 గల మిద్దె ఇల్లు, 150 చదరపు గజములలో గల Plot No.B57 గల స్థలము, H.No.25/598 లోగల 220 చదరపు గజములలో గల Plot. No.B57 గల మిద్దె ఇల్లు, నంద్యాల పట్టణములోని మూలసాగరము గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్: 664/9 పైకిలో గల పద్మావతి నగర్ వార్డ్ నంబర్.25 గల 200 చదరపు గజములలో గల Plot No.124 గల మిద్దె ఇల్లు, నంద్యాల పట్టణములోని సంజీవనగర్ సర్వే నంబర్ 708/14 పైకి లోగల H.No.25/196/A లో 63.33 చదరపు గజములలో గల Plot No. గల C46 గల రెండు మిద్దె ఇల్లులు, మహానంది మండలము తిమ్మాపురం గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్.208/3 పైకి లోగల 16 1/2 సెంట్ల స్థలము, మరియు కొలిమిగుండ్ల మండలము ఇటిక్యాల గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్: 188 పైకి లోగల 4-57 పొలము పై ఎలాంటి క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు చేపట్టరాదని నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు I.A.No.2267/2025 in O.S.No.37/2025 మేరకు ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన స్థలాలపై ఎవరేగాని ఎలాంటి క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు జరపరాదని, ఎవరైనా పైన తెలిపిన స్థలాలపై క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు జరిపిన యెడల వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు: S.MADDILETI REDDY,
Advocate, Nandyal. Cell: 94407 50570.

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

బనగానపల్లి, న్యూస్‌టుడే: యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేషఫణి యాదవ్ పేర్కొన్నారు. శనివారం బనగానపల్లిలో యాదవ మహాసభ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో వెనుబడి ఉన్నారన్నారు. జనాభాలో అధికంగా యాదవులు ఉన్నప్పటికి రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మద్దయ్య యాదవ్, ఘనమద్దిలేటి, శంకర్ యాదవ్, నాగశేషుడు, రామచంద్రుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండల పశువైద్య సహాయ సంచాలకురాలిగా డాక్టర్ జి.మాధవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఏడీ వసంతలక్ష్మిని డివిజన్ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతిపై కర్నూలుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, రాయితీ పథకాలను అందేలా కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: యర్రగుంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో రాత్రి సమయాల్లో నిత్యం మద్యం సేవిస్తున్నారు. -**పుల్లయ్య.** ✔: గ్రామంలో రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ పెంచుతాం. -**మధుసూదన్, ఎస్సై, శిరివెళ్ల.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల ప్రధాన వీధిలో ముదిగేడు మలుపు సమీపంలో విద్యుత్తు దీపం వెలగడం లేదు. - **శంకర్, స్థానికుడు.** ✔: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: పట్టణంలో కుక్కల బెడద అధికమైంది. కాలనీల్లో గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. -**సిరాజ్, పెద్దమకానం.** ✔: త్వరలోనే కుక్కలను తరలించే కార్యక్రమం చేపట్టే చర్యలు తీసుకుంటాం. -**తారకేశ్వరి, ఈవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ఎంఈవో కార్యాలయం ముందున్న వీధి లైటు పనిచేయడం లేదు. - **స్థానికులు.** ✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - **హరిప్రసాద్, కమిషనర్.**

?: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెళ్లే దారిలో వీధి లైటు వెలగడం లేదు. - **కాలనీ వాసులు.** ✔: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - **మధుతేజరెడ్డి, ఏఈ మున్సిపల్.**

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులో ఈబీసీ కాలనీలో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. - **గోపాల్, అవుకు.** ✔: పరిశీలించి విద్యుత్తు తీగలను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. - **పక్కీరయ్య, ఏఈ అవుకు.**

ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి

భూమిపూజలో పాల్గొన్న శకుంతలమ్మ తదితరులు

కోటపాడు (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ప్రజల సహాయ, సహకారాలతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని తెదేపా జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శనివారం పేర్కొన్నారు. మండలంలోని కోటపాడు గ్రామ బీసీ కాలనీలో రూ.8 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రహదారి నిర్మాణ పనులను ఉపాధిహామీ ఏపీవో వెంకటసుబ్బయ్య, కల్లూరి శకుంతలమ్మ తదితరులు ప్రారంభించారు. నిర్ణీత వ్యవధిలో రహదారి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

ప్యాపిలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సివిల్ సప్లయి కార్పొరేషన్ స్టేజ్-2 కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తరఫున జిల్లాలకు నియామకం పూర్తయిందని ఏపీ స్టేట్ సివిల్ సప్లయి కార్పొరేషన్ స్టేజ్-2 కార్పొరేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు శనివారం తెలిపారు. 2025-27కు గాను పట్టణానికి చెందిన షేక్ ఖాజాపీర్‌ను నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా తరఫున ఏ నిర్ణయమైనా స్టేట్‌బాడీ నిర్ణయాలకు అనుగుణంగా తీసుకునే అధికారం కల్పించినట్లు తెలిపారు. అతని ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి
■ 'ఈనాడు' ఫోన్- ఇన్‌లో డోన్ ఆర్డీవో నరసింహులు

ఫోన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో నరసింహులు

డోన్, న్యూస్‌టుడే: భూసమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నామని, ఇనాం భూములు, మిగులు భూములు ఉన్నవారికి సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా ఉంటే ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే 22-ఏ నుంచి తొలగించేలా చూస్తామని డోన్ ఆర్డీవో నరసింహులు అన్నారు. ఇటీవల రైతులకు అందించిన పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులుంటే సరిచేస్తామన్నారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.

?: గుళ్లదుర్తిలో మాకు 4.12 ఎకరాలు ఉండగా 3.12 ఎకరాలు మాత్రమే రికార్డులో ఉంది. 54 సెంట్లు ఎస్సార్బీసీ నిర్మాణంలోకి వెళ్లింది. మిగతాది మిగులు భూమిగా ఉంది. ఇది మా ఇద్దరు అన్నదమ్ములకు సగం భాగాలుగా దస్త్రంలో ఎక్కించాలి. – **రామసుబ్బారెడ్డి, గుళ్లదుర్తి.**

✔: భూమికి సంబంధించి పత్రాలు ఇతర వివరాలన్నీ చూపితే మిగులు భూములు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం అనుమతి వస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చూస్తాం.

?: జగదుర్తి గ్రామంలో మాకు నాలుగెకరాల భూమి ఉంది. ఇందులో కొంత విక్రయించాం. అది చుక్కలభూమి కావటంతో ఒకే సర్వే నంబరులోనే ఉన్నట్లు వెళ్లింది. విస్తీర్ణంలో వ్యత్యాసం వస్తోంది. సరిచేయాలి. – **రమణమ్మ, జగదుర్తి.**

✔: రెవెన్యూ సిబ్బందితో విచారణ చేయించి మీకు న్యాయం జరిగేలా చూస్తాం.

?: బేతంచెర్లలో మాకు 212 సర్వే నంబరులో 2.12 ఎకరాల భూమి ఉంది. ఇందులో 1.70 ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగతా పొలాన్ని సర్వేచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చూడాలి. – **శ్రీనివాసులు, బేతంచెర్ల.**

✔: సర్వేకు దరఖాస్తు చేస్తే సదరు అధికారులతో సర్వే చేయించి మీ పరిధిలోనే అనుభవంలో ఉంటే ఆన్‌లైన్ నమోదు చేసేలా చూస్తాం.

?: కొత్తకోట గ్రామంలోని మా పొలాన్ని ఇతరుల పేరుతో ఎక్కించారు. వారి పేరుతోనే ఆన్‌లైన్‌లోనూ నమోదు చేశారు. ఇప్పటికే పలుమార్లు తహసీల్దారు కార్యాలయంలోనూ ఫిర్యాదు చేశాం. – **నాగేంద్ర, కొత్తకోట.**

✔: మీ పొలం విషయంలో తహసీల్దారు క్షేత్రస్థాయికి వెళ్లి అసలు ఏం జరిగిందనే విషయం పరిశీలించి రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. రిపోర్టు రాగానే సరైన చర్యలు తీసుకుంటాం.

?: మా పొలానికి వెళ్లేందుకు రస్తా ఉన్నా, ముందు భాగంలో ఉన్నవారు రస్తాను వదలటంలేదు. –**వెంకటరాముడు, ఆర్ఎస్ రంగాపురం.**

✔: సర్వేయర్‌తో మాట్లాడి మీ సమస్య పరిష్కరించేలా చూస్తాం.

?: రాచర్ల గ్రామంలో భూములకు సంబంధించి రీసర్వేలో కొందరి పొలాలు మాత్రమే చేశారు. మిగతా పొలాలకు రీసర్వే చేయటం లేదు. – **బాలమద్దిలేటి, రాచర్ల.**

✔: అక్కడున్న ఇబ్బందులేంటో పరిశీలించి రీసర్వే చేసే అవకాశం ఉంటే తప్పకుండా రీసర్వే చేపడతారు.

మినీ గోకులం రైతులకు లాభదాయకం

మినీ గోకులం ప్రారంభిస్తున్న అన్సర్‌బాషా తదితరులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మినీ గోకులం షెడ్లు రైతులకు ఉపయోగపడుతాయని తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషా తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని పాత గోపల్లె రస్తాలో పాడి రైతు రఫీ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు ముల్లా అజీం, మౌలాలీ, జెట్టినాగరాజు, నాగూర్, బైలర్ బాదర్ తదితరులు పాల్గొన్నారు.

డి.రంగాపురంలో తాగునీటి కష్టాలు

ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామంలో నీటి కష్టాలు నెలకొన్నాయి. వారం రోజుల నుంచి ట్యాంకుకు నీరు సరఫరా కావటంలేదంటూ గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాహార్తి తీర్చుకునేందుకు గ్రామ శివారులోని తోటల్లోని బోర్లు, బావుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం గ్రామంలోకి ఒక ట్యాంకరు ద్వారా నీటిని తీసుకురావడంతో స్థానికులు నీటిని పట్టుకుని తాగాల్సిన దుస్థితి నెలకొంది. నల్లమేకలపల్లె గ్రామంలో మూడు రోజుల నుంచి నీటి సమస్య తలెత్తడంతో గ్రామ ప్రజలు నీటి కోసం పరితపిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ప్యాపిలి

కాల్వల నిర్వహణ అస్తవ్యస్తం

తెలుగు గంగ పంట కాల్వల నిర్వహణ దారుణంగా ఉంది. ఎక్కడ పంట కాల్వ ఉన్నా అది పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లతో నిండిపోతున్నాయి. ఇలాంటి స్థితిలో ఉన్న కాల్వల్లో నీరు పారడం కష్టమైంది. కాల్వల్లో నీరు కింది ప్రాంతాలకు వెళ్లడం లేదు. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులను, అధికారులను విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. కనీసం ఏడాదికి ఒకసారైనా పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లను తొలగించి కాల్వలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

పండగవేళ.. ప్రయాణ గండం

సంక్రాంతి సెలవులొచ్చేశాయ్. ఊళ్లెల్లమని బస్టాండుకు పోతే కష్టాలు ఎదురవుతున్నాయి. బస్టాండుకు పోతే విపరీత రద్దీ నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో సీట్లు లభించక ఇలాంటి ప్రయాణం ఎప్పుడూ చూడలేదని విసుగు చెందుతూ వెళ్తున్నారు ప్రయాణికులు. శనివారం బేతంచెర్లలోని ఆర్టీసీ బస్టాండులో మద్దిలేటిస్వామికి వెళ్లే భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లే వారితో పోలీసు స్టేషన్ పక్కన, ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

వాలిన స్తంభం.. చర్యలు శూన్యం

డోన్ జాతీయ రహదారిలోని కంబాలపాడు ఉపరితల వంతెన సమీపంలోని సర్వీస్ రోడ్డులో ఓ విద్యుత్తు స్తంభం వాలిపోయి పడిపోయేలాగ సిద్ధంగా ఉంది. జాతీయ రహదారిలో వెళ్లే వాహనాలు స్తంభాన్ని తగలడంతో అది ఓ పక్కకు వాలింది. అటువైపు వెళ్లే వాహనదారులు ఎప్పుడు పడుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. సర్వీస్ రోడ్డులోని విద్యుత్ స్తంభాలకు దీపాలు ఉన్నా.. వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. హైవే అధికారులు స్పందించి స్తంభాన్ని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ గ్రామీణం

జయంతిని విజయవంతం చేయండి

బనగానపల్లి, న్యూస్‌టుడే: స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని విజయవంతం చేయాలని వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు కోరారు. ఈ నెల 11న ఆదివారం నంద్యాలలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన గోడ పత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో వడ్డె సుబ్బన్న, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుల కొనుగోళ్లు ప్రారంభం

డోన్, న్యూస్‌టుడే: డోన్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని డీసీఎంఎస్ గోదాములో శనివారం కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు రైతులు పెద్దఎత్తున కందులను అమ్మేందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ అధికారిణి శరణ్య మాట్లాడుతూ రైతులు జల్లెడ పట్టి కందులను తీసుకురావాలని, నాణ్యతగా ఉండేలా మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు.

వివేకానందుడి అడుగుజాడల్లో నడుద్దాం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ద్రోణాచలం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కార్యాలయంలో స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను వీహెచ్‌పీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నంద్యాల జిల్లా వీహెచ్‌పీ అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రామరాజేష్, తిమ్మారెడ్డి, గోవిందరెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

సంప్రదాయ పండగ.. ఆనందం నిండుగా

బేతంచెర్ల: విజేతలతో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంస్కృతి సంప్రదాయాలను మరవకుండా సంక్రాంతి పండగను ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా గోపాల్, కందగట్ల మోహన్ పేర్కొన్నారు. శనివారం అమ్మవారిశాల ఆవరణలో సంక్రాంతి పండగ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శి వెంకటరమణ, మధుసూదన్, గీతామాధవి, శారద ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాగశైలజ, సూర్యబల్లాని, ధనుంజయ, జనార్దన్, సుధీర్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం (దొర్నిపాడు), న్యూస్‌టుడే: దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రామాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం గ్రామ సమీపంలోని వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు పూజలు చేశారు. వేదపండితులు గోవిశ్వర స్వామివారికి విశేష ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం వచ్చిన భక్తులతో కుంకుమార్చన చేయిస్తూ స్వామి నామాలు పఠించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

పచ్చర్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలోని సర్వ నరసింహ స్వామి ఆలయంలో అర్చకులు రంగనాయకులు, పవనకుమారశర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శిరివెళ్ల: ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవస్వామి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని పలు ఆలయాల్లో నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా శనివారం పూజలు చేశారు. కోవెలకుంట్లలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన పరిశీలనలో భాగంగా హాజరైన జిల్లా జడ్జి స్థానిక కోట ఇనర్గారి జడ్జి ప్రతిమతో పాటు పాండురంగ, ఆంజనేయస్వామి దేవాలయాల్లోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి వార్ల కల్యాణం శనివారం కనులపండువగా జరిగింది. ఆలయ అర్చకులు మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అర్చకులు దశరథరామయ్యశర్మ, సత్యనారాయణశర్మ, గ్రామ పెద్దలు చింతకుంట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వరకూ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌శర్మ తెలిపారు. ఈ పూజా కైంకర్యాలకు భక్తులు పెద్దఎత్తున రావాలని, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కోవెలకుంట్ల: ఆలయం వద్ద జిల్లా జడ్జి అమ్మన్నరాజా తదితరులు

రుద్రవరం: కుంకుమార్చన చేస్తున్న భక్తులు

ప్రాజెక్టు నిర్మాణంపై స్పందించాలి

మాట్లాడుతున్న కుంచం వెంకటసుబ్బారెడ్డి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాయలసీమ లిఫ్టు సీమ ప్రాంతానికి వరమని, అలాంటి ప్రాజెక్టును పక్కన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా.కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఆళ్లగడ్డలో ఆయన మాట్లాడుతూ ఈ లిఫ్టును ఆపితే రాయలసీమ ప్రజలు కూటమి నేతల్ని క్షమించబోరన్నారు. ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలన్నారు. సీమ ప్రయోజనాలకు భంగం కల్గించేలా ఎవరు వ్యవహరించినా ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు.

సంక్షిప్త సమాచారం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పాతపేట శివాలయంలో శనివారం భాజపా పట్టణ అధ్యక్షుడు బద్రి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, మండలశాఖ అధ్యక్షుడు బొంకూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ విజయవంతానికి నంద్యాల జిల్లాలో చేపడుతున్న జీపు జాతను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు సుంకయ్య అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా ప్యాపిలి మండలంలో నిర్వహిస్తున్న ప్రచార జాత ప్రారంభోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి మహేష్ తెలిపారు.

సంజామల, న్యూస్‌టుడే: పేరుసోములలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ మూడు నెలల క్రితం అనివార్య కారణాల వల్ల మూతపడింది. దీంతో డీజిల్, పెట్రోల్ అందుబాటులో లేకపోవటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదనుగా భావించిన చిరు వ్యాపారులు స్థానికంగా డీజిల్, పెట్రోల్‌ను అదనంగా రూ.20 పెంచి అమ్ముతున్నారు.

మర్రిపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఈత సరదా కారాదు కుటుంబానికి వ్యథ అని ఆళ్లగడ్డ మండలం మర్రిపల్లె గ్రామానికి చెందిన అబ్దుల్ గఫార్ ఆటో యాత్ర చేపట్టారు. శనివారం మర్రిపల్లె, యాదవాడ, ఓబులంపల్లె గ్రామాల్లో ఆయన ఆటో యాత్ర చేశారు. సంక్రాంతి సెలవులు రావడంతో చిన్నారులు ఈత కొట్టేందుకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

చట్టాన్ని నిర్వీర్యం చేయటం తగదు

డోన్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి మద్దులేటిస్వామి అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూలీల నోటికాడికూడు తీసే చట్టం వస్తోందని ఆరోపించారు. రాష్ట్రాలపై పెనుభారం మోపటం వెనుక పథకానికి మంగళం పాడటమే అన్నారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడం దారుణమన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శి గోపీనాథరావు, మధుసూదన్‌రెడ్డి, నాయకులు పఠాన్‌హుసేన్, నాగన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మద్దులేటిస్వామి

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలి మండలం కలచట్ల, చిన్నపూదెళ్ల, పెద్దపూదెళ్ల గ్రామాల్లో శిక్షణ డీఎస్పీ రాజా సింహారెడ్డి, సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై నాగార్జున పోలీసు సిబ్బందితో సందర్శించారు. గ్రామాల్లో పరిస్థితులపై, రోడ్డు ప్రమాదాలపై స్థానికులతో చర్చించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. డ్రైవింగ్ చేసే వారు ఒక్క నిమిషం ఆలోచించాలని, వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, నెమ్మదిగా వెళ్తూ గమ్యం చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

రోడ్డును పరిశీలిస్తున్న శిక్షణ డీఎస్పీ రాజాసింహారెడ్డి

ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. కోవెలకుంట్ల డిపోనకు చెందిన బస్సు కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు శనివారం ఉదయం బయలుదేరింది. నంద్యాల దగ్గర కానాల గ్రామ సమీపానికి చేరుకోగానే బస్సు ముందు భాగంలోని టైరు పంక్చరై పొలాల వైపు దూసుకెళ్తుండగా డ్రైవర్ అప్రమత్తమై బ్రేక్ వేసి అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 70 మందికి పైగా ఉన్న ప్రయాణికులను మరో బస్సులోకి ఎక్కించి పంపారు. బస్సులు ఇలా తరచూ మార్గ మధ్యలో మొరాయిస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

కానాల వద్ద నిలిచిన బస్సు

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణం గుండా సాగే 40వ జాతీయ రహదారిపై స్థానిక కూలూరు రస్తాలో అదుపుతప్పి కారు డివైడర్ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కడప నుంచి ఆళ్లగడ్డ వైపు వెళ్తున్న కారు మరో కారును తాడుతో కట్టుకుని తీసుకెళ్తుండగా కూలూరు రహదారి చేరుకోగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీకొట్టింది. కారులోని యశ్వంత్‌తో పాటు మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

ఇంట్లో చోరీ.. కేసు నమోదు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ఎస్సార్బీసీ కార్యాలయంలో విధులు నిర్వహించే జయరామ్‌రెడ్డి బనగానపల్లి రోడ్డులో నివాసం ఉంటున్నారు. మూడురోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరుకు వెళ్లారు. శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న 14 గ్రాముల బంగారు, 27 గ్రాముల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులతో వివాహిత అదృశ్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన ఓ మహిళ ఇద్దరు చిన్నారులతో కలసి శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం పలు చోట్ల వెతికినా సమాచారం తెలియక పోవడంతో మహిళ తల్లి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప శనివారం తెలిపారు.

మరమ్మతుకొస్తే మూలకే..
● తుప్పపడుతున్న చెత్తతరలింపు వాహనాలు

మున్సిపాలిటీల్లో పలు రకాల పారిశుద్ధ్య యంత్రాలను వృథాగా వదిలేశారు. నిర్వహణ లేక పరికరాలు అధ్వానంగా మారాయి. కొన్ని వాహనాలు, పరికరాలు పని చేయడం లేదు. దాంతో వాటిని మూలన పడేశారు. మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తాయి. అధికారులు నిరుపయోగంగా ఉన్న యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది.

వైకాపా హయాంలో నిర్లక్ష్యం

పరిశీలన

ఆళ్లగడ్డ పురపాలికలో కీలకమైన చెత్త తరలింపు పరికరాలు మూలకు చేరాయి. కంప్యాక్టర్ ఉన్నా అది ఎప్పుడు పనిచేస్తుందో ఎప్పుడు మరమ్మతులకు గురవుతుందో చెప్పలేని స్థితి. డ్రెయిన్ క్లీనర్ యంత్రాన్ని ఎనిమిదేళ్ల కిందట రూ.12 లక్షలతో తెప్పించారు. పురపాలికలో మురుగు కాల్వలపై దాదాపు అన్ని చోట్ల ఆక్రమణలు ఉండడంతో ఈ యంత్రం సేవలు సక్రమంగా ఉపయోగపడడం లేదు. మురుగు కాల్వల్లో పూడిక తీయాల్సిన ఈ యంత్రాన్ని చెత్తను తరలింపు మాత్రమే ఉపయోగిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.25 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ఈ-ఆటోలు అప్పట్లో కనీసం మూడు నెలలుగా పనిచేయలేదు. వీటి బ్యాటరీలు పనిచేయకపోవడంతో మూలన పెట్టేశారు. కొత్త బ్యాటరీలో కొనుగోలు చేయాలంటే రూ.లక్షల ఖర్చవుతుందని వారు అంటున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

వృథాగా నాలా క్లీనింగ్ వాహనం

పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

నిరుపయోగంగా చెత్త సేకరణ ఆటో

డోన్ పురపాలక పరిధిలో 32 వార్డులు ఉండగా, 18 వేలకు పైగా కుటుంబాలు ఉన్నాయి. పట్టణంలో 75 వేలకు పైగా జనాభా ఉంది. చెత్త తరలింపు వాహనాల్లో పని చేస్తుండగా.. మరికొన్ని మరమ్మతులకు గురయ్యాయి. పట్టణంలోని వార్డులు పెరిగినా చాలా వీధుల్లో ఇంటింటి చెత్త సేకరణకు మినీ ఆటోల కొరతతో వెళ్లలేని స్థితి ఏర్పడింది. 18 ఏళ్ల క్రితం 12వ ఆర్థిక సంఘం కింద ఇంటింటి చెత్త సేకరణ కోసం మున్సిపల్ అధికారులు ఎనిమిది మినీ ఆటోలను ఒక్కోటి రూ.4 లక్షలకుపైగా వెచ్చించి కొనుగోలు చేశారు. వాటిల్లో రెండు ఆటోలు పనికిరాకుండాపోయాయి. మిగతా ఆరు ఆటోల్లో ఒకటి మరమ్మతులకు గురైంది. మరమ్మతులు చేపట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. శ్రీనివాసనగర్, సుజాతమ్మనగర్, ఆటోనగర్, కొత్త ఇందిరానగర్, రైతుమిత్ర కాలనీ, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో చెత్తను తరలించలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఐదు మినీ ఆటోలు పని చేస్తున్నాయి. సరైన నిర్వహణ లేకపోవడంతో చోదకులు అవస్థలు పడుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

(c) eenadu

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు నేడు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెలుగు వారి ప్రియ పత్రిక ఈనాడు పత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈటీవీ- మీటీవీ అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు నరసరావుపేట వేదిక కాబోతోంది. నేడు (ఆదివారం) కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు ఇందులో ఉంటాయి. వేడుకలకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు కోటి హాజరవుతున్నారు. ప్రముఖ బుల్లితెర ప్రయోక్త శ్రీముఖి యాంకర్‌గా వ్యవహరిస్తారు. కోటి బృందం సంగీత విభావరితో ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది. సినీ గాయనీ గాయకుల గాన మాధుర్యంతో ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. సాయంత్రం 5.30 గంటల నుంచి ప్రాంగణంలోకి ప్రేక్షకులను అనుమతిస్తారు.

పాస్‌ల పంపిణీ

★ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పరిమిత సంఖ్యలో మాత్రమే పాస్‌లు పంపిణీ చేస్తారు.

★ పాస్‌లతో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లు ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

సాగర్ నీటిమట్టం 560 అడుగులు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ నీటిమట్టం శనివారం సాయంత్రం 7 గంటలకు 557.20 అడుగులకు చేరింది. ఇది 225.9508 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 49,722 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 30,150, కుడి కాలువకు 9800, ఎడమ కాలువకు 7272, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2200, లోలెవల్ కెనాల్‌కు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

మత్తులోకి దించుతున్నారు

ఈనాడు, నరసరావుపేట, పిడుగురాళ్ల

పారిశ్రామికవాడల్లో యథేచ్ఛగా గంజాయి విక్రయాలు

జిల్లాలో గంజాయి మూలాలు పారిశ్రామికవాడలేనని మరోసారి బహిర్గతమైంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులే లక్ష్యంగా వారికి అలవాటు చేయడం.. ఆపై అమ్మకాలు షురూ చేయడం పరిపాటిగా మారింది. ఇటీవల పిడుగురాళ్లలో 6.4 కిలోల గంజాయి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఆరా తీస్తే ఎక్కడెక్కడ గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నాయి? ఎవరికి సరఫరా చేస్తున్నారు? ఎవరు కొనుగోలు చేస్తున్నారు? లాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని బట్టి పిడుగురాళ్లలో సున్నపు పరిశ్రమలు, చిలకలూరిపేట పత్తి ఆధారిత కంపెనీలు, గ్రానైట్ కంపెనీల్లో పని చేసే కార్మికులకు సరఫరా చేస్తున్నట్లు బయటపడింది.

కేసుల నమోదు వివరాలు
2024– 19
2025– 14

జిల్లాలో బిహార్, ఒడిశా వాసులు వలస కార్మికులుగా వచ్చి పిడుగురాళ్ల, చిలకలూరిపేట, గణపవరంలోని పలు పరిశ్రమలు, కంపెనీల్లో ఉపాధి పొందుతున్నారు. వీరిలో కొందరికి తమ గ్రామాల్లో గంజాయి వినియోగించే అలవాటు ఉండటంతో ఇక్కడకు తీసుకొస్తున్నారు. ఖైనీ, గుట్కా వాడినట్లు గంజాయిని వాడుతున్నారు. మరికొందరేమో అక్కడ నుంచి తెచ్చి ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. పరిశ్రమల్లో తమతో పాటు పనిచేసే వారికి అలవాటు చేస్తున్నారు. సొంతూళ్లకు వెళ్లినప్పుడు 10 కిలోలలోపు గంజాయిని తెచ్చి స్థానికంగా విక్రయిస్తున్నారు. కొందరైతే తెలియకుండా చాక్లెట్ల రూపంలో తెస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు పట్టుబడిన వారు ఎక్కువగా ఒడిశా వాసులే ఉండడం అందుకు బలం చేకూరుస్తోంది.

❖ చిలకలూరిపేట, పిడుగురాళ్ల చుట్టుపక్కల వందల సంఖ్యలో ఉన్న సున్నపు బట్టీలు, పత్తి, వస్త్ర పరిశ్రమల్లో సుమారు 50 వేల మంది వలస కార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై వీరు నివసించే సమూహాల వద్ద ఎక్సైజ్, పోలీసులు కలిసి అవగాహన కల్పించాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలి. 'ఈగల్ టీం సాయంతో మత్తుపదార్థాల రవాణాను పసిగట్టి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం వల్లే 2024తో పోలిస్తే కేసులు తగ్గాయని, డ్రోన్లను కూడా వినియోగిస్తూ గంజాయి మూలాలపై చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

ఈ ఏడాదైనా.. తరగతులు మొదలయ్యేనా?

ఈనాడు, నరసరావుపేట, మాచర్ల

కేవీల విషయంలో అధికారుల అలసత్వం

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా ఉంది కేంద్రీయ విద్యాలయాల (కేవీ) పరిస్థితి. జిల్లాకు మంజూరైన కేవీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతి గదులు ప్రారంభిస్తామని, తాత్కాలిక భవనాలు చూడాలని కేంద్రం సూచించి రెండు నెలలవుతున్నా ఇంతవరకు అడుగు ముందుకు పడలేదు. ఏప్రిల్‌లో ప్రవేశాల నోటిఫికేషన్ ఉంటుందని అందుకు సిద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయ సంస్థ అధికారులు ఇప్పటికి రెండుసార్లు జిల్లాకు లేఖ పంపారు. మాచర్ల, నరసరావుపేట నియోజకవర్గాలకు రెండు కేవీలు మంజూరైన సంగతి తెలిసిందే. మొదట మాచర్ల మండలం తాళ్లపల్లి, రెండోది రొంపిచర్ల. శాశ్వత భవనాల కోసం తాళ్లపల్లి, రొంపిచర్లలో మట్టినమూనాలు పరీక్షిస్తే అనువుగా లేవని, మరోచోట చూడాలని కేంద్రం జిల్లాకు సూచించింది.

మాచర్లలో జడ్పీ పాఠశాలలో..

మాచర్లలో తాత్కాలిక భవనంలో తరగతుల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తే.. నరసరావుపేటకు సంబంధించి ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వచ్చే విద్యా సంవత్సరానికి మాచర్ల పట్టణం పీడబ్ల్యూడీ కాలనీ జడ్పీ హెచ్ఎస్ బాలుర స్కూలులో తరగతులు ప్రారంభించనున్నారు. తాత్కాలిక భవనం ఏర్పాటు, అక్కడ సౌకర్యాలపై కేంద్రానికి నివేదిక పంపారు. అంతేకాకుండా తాళ్లపల్లికి బదులు రింగ్‌రోడ్డు వద్ద 4.56 ఎకరాల స్థలంలో శాశ్వత కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు నివేదికలో పొందుపరిచారు.

మాచర్ల అధికారులు ప్రత్యామ్నాయం చూశారు. కానీ నరసరావుపేట అధికారులు ఇంతవరకు చూడలేదు.

➺ నరసరావుపేట కేవీకి సంబంధించి కనీసం తాత్కాలిక భవనమైనా త్వరగా చూస్తే 2026-27 విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభించవచ్చు. ఇది కూడా ఏప్రిల్‌లోపు చేయాలి. త్వరగా తాత్కాలిక భవనం చూస్తే.. అక్కడి సదుపాయాలపై కేంద్రానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. గతేడాది అక్టోబరులో నరసరావుపేటలో తాత్కాలిక భవనం చూడాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు వారు కలెక్టర్‌కు నివేదిక ఇవ్వలేదు. వచ్చిన అవకాశాన్ని జారవిడిస్తే విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని గ్రహించి త్వరగా తాత్కాలిక భవనం చూడాలని నరసరావుపేట వాసులు కోరుతున్నారు.

నేను బతికే ఉన్నా!



అనంతరామయ్య

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ సిబ్బంది నిర్వాకంతో బతికి ఉన్న రైతు చనిపోయినట్లుగా రికార్డుల్లో నమోదైంది. రైతుకు ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో ఆరా తీయగా విషయం బయటపడింది. తాను బతికే ఉన్నానని, న్యాయం చేయాలని బాధితుడు కలెక్టరును ఆశ్రయించారు. వివరాలిలా. కారంపూడి మండలం పేటసన్నెగండ్ల గ్రామానికి చెందిన గాడిపర్తి అనంతరామయ్య పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు కాగా.. పెద్దకుమారుడు వేరే కాపురం పెట్టాడు. దీంతో భార్య కృష్ణవేణి, చిన్నకొడుకు అనిల్‌తో కలిసి ఉంటున్నారు. ఆరు నెలల కిందట చౌక దుకాణంలో సరకులకు ఆయన భార్య వెళ్లగా, భర్త పేరు తొలగించి ఉందని, ఇద్దరికి మాత్రమే సరకులు ఇస్తామని చెప్పడంతో కంగుతిన్నారు. విషయాన్ని రెవెన్యూ అధికారులకు చెప్పడంతో నాలుగు నెలల కిందట అనంతరామయ్య పేరును తిరిగి కార్డులో చేర్చారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదటి విడత ఇచ్చిన రూ.7 వేలు రైతు ఖాతాలో పడలేదు. రెండో విడతలోనైనా సొమ్ము వస్తుందని భావించి ఆయన మిన్నకుండిపోయారు. ఇటీవల రెండో విడత సొమ్మును ప్రభుత్వం విడుదల చేసింది. తన ఖాతాల్లో జమ కాకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. దస్త్రాలను పరిశీలించిన అధికారులు అనంతరామయ్య చనిపోయినట్లు నమోదై ఉండటాన్ని గమనించి విషయం చెప్పారు. దీంతో సచివాలయానికి వెళ్లి అక్కడి సిబ్బందిని ప్రశ్నించినా ఫలితం లేకపోవడంతో శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తాను బతికుండగానే సచివాలయ సిబ్బంది చనిపోయినట్లు నమోదు చేశారని, తన పరిస్థితి ఏమిటని, తనకు ప్రభుత్వ పథకాలు అందించాలని వేడుకుంటున్నారు.

మృతి చెందినట్లు నమోదుతో అందని ప్రభుత్వ పథకాలు

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ నేడు

గుంటూరు : ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్-గుంటూరు, కాపు సేనా సమితి పొన్నూరు సంయుక్త ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పొన్నూరులోని సాయి దివ్య కల్యాణ మండపంలో ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 110 మంది పేద విద్యార్థులకు రూ.4,90,000, ఇందులో 52 మంది విద్యార్థులకు రూ.2,50,000 తులసి సీడ్స్ కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

ఇది మీ బ్రాండ్

◀ ప్యాకింగ్.. మార్కెటింగ్‌లో రాటుదేలేలా...

◀ సరస్ వేదికగా మహిళలకు ప్రత్యేక శిక్షణ

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్న నిపుణుడు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉత్పత్తిలో నాణ్యత పాటించడం.. బ్రాండింగ్.. ప్యాకింగ్.. మార్కెటింగ్.. బ్యాంకు రుణాలు.. విక్రయాలకు అనుసరించాల్సిన వ్యూహాలపై సరస్ జాతీయ మేళాలో మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 7 నుంచి మొదలైన శిక్షణ 18 వరకు కొనసాగుతుంది. రోజుకో అంశం ఎంపిక చేసి.. ప్రత్యేక రిసోర్సుపర్సన్లు అవగాహన కలిగిస్తున్నారు. కొన్ని ఉత్పత్తుల తయారీపై పట్టు సాధించేలా ప్రత్యక్షంగా చేసి చూపించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా సరస్-2026 ఉత్పత్తుల విక్రయాలకే పరిమితం కాకుండా.. మహిళాభ్యున్నతికి బాటలు వేస్తోంది.

ఒక్కో అంశంపై....

✷ నిత్యం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెండు బృందాలకు ఒక్కో అంశంపై శిక్షణ ఇస్తున్నారు. ✷ ఆయా దుకాణాల నిర్వాహకులతో పాటు ప్రతిరోజూ ఒక మండలం నుంచి పొదుపు సంఘాల మహిళలను తీసుకొస్తున్నారు.

✷ బ్యాంకు అధికారులు, ఉద్యాన, ఆహార భద్రత, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, డీఐసీ, కేవీఐసీ, కవీఐబీ, రతన్‌టాటా ఇన్నోవేటివ్ హబ్ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

జ్యూటు బ్యాగుల తయారీ గురించి తెలుసుకుంటున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

అదనపు ఆదాయానికి బాట

ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకింగ్, ధ్రువీకరణ, ఆన్‌లైన్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. ఇందుకోసం కొన్ని కార్యక్రమాలు రూపొందించాం. మహిళలు ఆర్థికంగా మరింత లబ్ధి పొందేందుకు ఇవి ఉపయోగపడతాయి. **- సరళ, ఏడీ, వ్యవసాయేతర విభాగం, సెర్ప్**

నైపుణ్య అంశాలపై... పొదుపు సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా మారడానికి యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. సృజనాత్మకంగా మార్కెటింగ్ చేయడం, వ్యాపారానికి అనువైన ప్రాంతాల ఎంపిక గురించి ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ సందీప్‌బాబు, శిక్షకులు రాజశేఖర్, శ్రీహరి వివరించారు. ● ఉద్యానశాఖ నుంచి పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా రుణాలు పొంది.. మునగాకు పొడి, సిరి ధాన్యాల ఉత్పత్తులు, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహిస్తున్నవారితో స్టాళ్లు ఏర్పాటు చేశారు.

● పోస్టల్‌శాఖ స్టాల్‌లో మై స్టాంప్‌ను అక్కడే తయారు చేసి ఇస్తున్నారు. రూ.300 చెల్లించి పేరు చెబితే... రూ.5 విలువైన 12 పోస్టల్ స్టాంపులు సిద్ధం చేసి ఇస్తున్నారు.

కాఫీ తాగుతున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పెరుగుతున్న తాకిడి.. సరస్ జాతీయ మేళాకు సందర్శకుల తాకిడి బాగా పెరుగుతోంది. శనివారం సెలవు రోజు కావడంతో వేలాది కుటుంబాలు తరలి వచ్చాయి. తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు స్టాళ్లను పరిశీలించారు. కాఫీ రుచి చూసిన రామాంజనేయులు నిర్వాహకులను అభినందించారు. బొటిక్ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన ధ్రువపత్రాలు అందజేశారు.

WALK-IN INTERVIEW
NCL GROUP
NAGARJUNA CEMENT
NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for Sales Officer.
Any Intermediate / Graduate with minimum 2-4 years of Experience in Sales & Marketing.
Job Locations: Vijayawada (AP),
Interested candidates may walk-in for interview at the below mentioned venue, with resume and a photograph:
Date: 12th January, 2026 (Monday)
Time: 10.00 am to 5.00 pm
Venue: Hotel Vdara, MG Road, Hotel Fortune Murali Park Street, Revenue Colony, Moghalrajpuram, Vijayawada -520010.
Contact No.: 9154203651 / 9133330238
Mail your bio-data to careers@nclind.com
NCL INDUSTRIES LIMITED

ఈ-నారీలు.. పారదర్శక సేవలు

న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట గ్రామీణ

స్వయం సహాయ మహిళలకు ఉపాధి

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు చేరువ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. సంఘాల సభ్యుల్లో చురుగ్గా ఉండే మహిళలను ఈ నారీలుగా నియమిస్తున్నారు. బ్యాంకు రుణాల నుంచి నెలవారీ వాయిదాల చెల్లింపుల వరకు అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలకు జీవనోపాధి కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనకు ఇప్పటికే మన డబ్బులు-మన లెక్కలపై శిక్షణ ఇచ్చారు. ఈ నారీలను ఎంపిక చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

జిల్లాలో..

- ❖ మండలాలు : 28
- ❖ స్వయం సహాయక సంఘాలు : 35,320
- ❖ గ్రామ సమాఖ్యలు: 1056
- ❖ ఈనారీ, సీఆర్‌పీల ఎంపిక ప్రక్రియ పూర్తి: 16 మండలాలు
- ❖ ఎంపిక కావాల్సింది: 12 మండలాలు

అర్హులను గుర్తించేది ఇలా...



మహిళల ఎంపిక కార్యక్రమం

గ్రామాల్లోని స్వయం సంఘాల సంఖ్య ఆధారంగా 10 స్వయం సహాయ సంఘాలకు ఒక ఈనారీని ఎంపిక చేస్తారు. 25 సంఘాలకు ఎక్కువగా ఉండే ప్రతి పది గ్రూపులకు ఒక ఈ నారీ, ఇద్దరు సీఆర్‌పీలను తీసుకుంటారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివి 18 నుంచి 40 ఏళ్లలోపు ఉన్న వారితో పాటు ఎక్కువ చదువు చదివిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన వారికి సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇవ్వనున్నారు.

పటిష్ఠంగా నిర్వహించేలా చర్యలు

స్వయం సహాయక సంఘాల్లో మహిళలకు ఉపాధి మార్గాలు కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పటమే ప్రభుత్వ లక్ష్యం. జిల్లాలో ఇప్పటి వరకు 3471 మంది ఈనారీలను, 1632 మంది సీఆర్‌పీలను ఎంపిక చేశాం. వారి ద్వారా సంఘాలకు రుణాలు ఇప్పించి ఉత్పత్తులు తయారు చేయించటం, వ్యాపారాలు ప్రారంభించటం వంటివి మరింత పటిష్ఠంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఈ నియామకాలతో సంఘాలు కూడా మరింత బలోపేతమవుతాయి. ఎంపిక ప్రక్రియ పూర్తవగానే శిక్షణ ఇస్తాం.

– ఝాన్సీరాణి, డీఆర్‌డీఏ పీడీ

నాగార్జునకొండలో సందడి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: చారిత్రక నాగార్జునకొండకు పర్యాటకుల సందడి పెరిగింది. సంక్రాంతి సెలవు రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శనివారం లాంచీల్లో కొండకు వెళ్లి అక్కడి మ్యూజియం, ఇతర ప్రాంతాలను తిలకించారు. అనంతరం అనుపు, యాంపి స్టేడియం, రంగనాథస్వామి ఆలయం దర్శించుకున్నారు. ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. లాంచీల ద్వారా రూ. 2,73,950 ఆదాయం వచ్చినట్లు యూనిట్ మేనేజరు మస్తాన్‌బాబు తెలిపారు.

ఆనందాల నవోదయం.. అపూర్వ ఉషోదయం!

కేఎల్‌యూలో ఘనంగా 'సదరన్ నవోదయన్స్ అలుమ్ని మీట్-2026

ఈనాడు, అమరావతి: ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. నవోదయ మనే చదువులమ్మ చెట్టు నీడలో కలిశారు... వీడలేమంటూ విడిపోయి విభిన్న రంగాల్లో.. ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. ప్రాంతాలు ఏవైనా.. జేఎన్‌వీ విద్యార్థులమనే భావన వారిలో నాటుకుపోగా.. ఏటా అందరూ ఒకచోట కలవాలని సంకల్పించారు. అలా మొదటి సారి కర్ణాటకలో, రెండో సారి హైదరాబాద్‌లో సమావేశంకాగా.. ఈసారి అమరావతిలోని కేఎల్ యూనివర్సిటీని వేదికగా చేసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, దిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వెయ్యిమంది జవహర్ నవోదయ విద్యాలయాల పూర్వ విద్యార్థులు కేఎల్‌యూలో సదరన్ నవోదయన్స్ అలుమ్ని మీట్-2026 పేరుతో కలిశారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యక్రమాన్ని ప్రారంభించి.. జేఎన్‌వీ విద్యార్థుల్లోని తామంతా ఒక్కటే అన్న భావనను కొనియాడారు. అనంతరం జేఎన్‌వీ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ కృష్ణదేవరాయలు, పూర్వ విద్యార్థిని

మాటల్లో చెప్పలేం

మా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించడం చాలా ఆనందంగా ఉంది. అది మాటల్లో చెప్పలేం. వారు పలకరించినప్పుడు అంతులేని సంతోషం కలుగుతోంది. – ఎన్‌వీఎస్ విశ్రాంత సంయుక్త కమిషనర్, సహాయ కమిషనర్లు టీసీఎస్ నాయుడు, ప్రభాకర్‌రెడ్డి

❖ నవోదయ పూర్వ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేద్దామని జమైకా ఆర్డర్ ఆఫ్ డిస్టింక్షన్ గ్రహీత, చందోలు గ్లోబల్ గ్రూప్ వ్యవస్థాపకుడు **డాక్టర్ చందోలు నాగమల్లేశ్వరరావు** ప్రతిపాదించారు. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

❖ వైద్య, వ్యాపార, ప్రజా సేవ, బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్.. ఇలా ఆయా రంగాల్లో పనిచేస్తోన్న వారంతా బృందాలుగా ఏర్పడి తమ రంగాల్లో పరిస్థితులు.. ఉద్యోగావకాశాలపై చర్చలు జరిపారు. కలసి భోజనం చేసి సందడి చేస్తూ బాల్యస్మృతులను నెమరేసుకున్నారు.

సంతోషంగా ఉంది



ఏలూరు జేఎన్‌వీలో 2001-2006 మధ్య చదివా. చాలాకాలం తరువాత మిత్రులను కలవడం చెప్పలేని ఆనందాన్నిస్తోంది. చిన్నప్పుడు జ్వరం వస్తే చాలా బాధపడ్డా. అప్పట్నుంచే డాక్టర్ కావాలనుకున్నా. ప్రస్తుతం విజయవాడ, విశాఖ, హైదరాబాద్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నా. గ్రామీణ ప్రాంత ప్రజలకు నవోదయ విద్యాలయం అండగా ఉంటోంది.

– డాక్టర్ సౌజన్య, ఫిజియోథెరపిస్ట్, ఏలూరు

నవోదయ నేర్పిన క్రమశిక్షణ



2012-2019 మధ్య నవోదయలో చదువుకున్నా. జీవితంలో గెలుపు ఎలా సాధించాలో నేర్చుకున్నా. చదువుతోపాటు మంచి అలవాట్లు, చక్కని మిత్రులను సొంతం చేసుకున్నా. ప్రశాంత జీవనానికి నవోదయ నేర్పిన క్రమశిక్షణే కారణమని నమ్ముతున్నా. – హేమంత్ కుమార్, బ్యాంకు ఉద్యోగి, తెనాలి

(c) eenadu

అంబరమే హద్దు.. సంతోషాల పొద్దు..

ఉత్సాహంగా 'కైట్ ఫెస్టివల్'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని ఏసీఎంఈ పాఠశాలలో వికాస్ హాస్పిటల్స్, సంతోష్ హోండాల సహకారంతో శనివారం కైట్ ఫెస్టివల్ (గాలి పటాల పోటీ) ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 'ఈనాడు-ఈఎఫ్ఎం 91.9' అఫీషియల్ రేడియో పార్టనర్‌గా వ్యవహరించింది. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) ముఖ్యఅతిథిగా హాజరై గాలిపటం ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గాలి పటాల పోటీతోపాటు రంగోలీ, బోన్సాయ్, బెస్ట్ టెర్రస్ గార్డెన్, వెజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్, పూలతో అలంకరణ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, వారి తల్లిదండ్రుల రాకతో ప్రాంగణం కొత్త శోభ సంతరించుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు తెదేపా మహిళా నేత, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, వికాస్ హాస్పిటల్ ఏవో సత్యప్రసాద్, సంతోష్ హోండా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ఏవీఎస్ రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. రాజకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడాలని, తెలుగు సంప్రదాయాలను మరిచిపోకూడదని సూచించారు.

మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర, పక్కన దీప్తి, సత్యప్రసాద్, 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ప్రసాద్, సౌగంధ కృష్ణ

గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు

కూరగాయలతో ఆకట్టుకునే కళాకృతి

విద్యార్థినుల ఉత్సాహం

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు..

గాలిపటాల పోటీ: వాసు, సంతోష్, ధర్మ, **రంగోలీ:** సుప్రియ, ధనలక్ష్మి, కావ్య, **వెజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్:** మోక్షిత్, శ్రీహాన్, మాధురి, మాధవిలు బహుమతులు సాధించారు. **బోన్సాయి, బెస్ట్ టెర్రస్ గార్డెన్:** ప్రశాంతి (ప్రథమ), **ఫ్లవర్ డెకరేషన్:** స్పందన (ప్రథమ) విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, అభ్యుదయ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసాద్, ఏసీఎంఈ పాఠశాల డైరెక్టర్లు దీప్తి నందమూరి, సౌగంధ కృష్ణ నందమూరి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైళ్లను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

దరఖాస్తుతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: కుల వృత్తి చేసుకునే నాయీబ్రాహ్మణుల దుకాణాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వాడుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పిస్తోంది. ఇప్పటికే చాలామంది లబ్ధి పొందుతుండగా మిగిలిన అవగాహన లేనివారు అర్హత ఉండి దరఖాస్తు చేసుకోక లబ్ధిని కోల్పోతున్నారు. అర్హులైనవారు స్థానిక విద్యుత్తు కార్యాలయంలో సంప్రదిస్తే దరఖాస్తు విధానం, నిబంధనలు తెలియజేస్తారు. తొలుత స్థానిక ఏఈకి దరఖాస్తు చేయాలి. దానిని ఉన్నతాధికారులకు పంపుతారు. అక్కడ ఆమోదం పొందాక ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు. అర్హులైన వారంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణాల్లో రూ.60 వేలు, పల్లెల్లో రూ.80 వేల వార్షిక ఆదాయం మించని వారై ఉండి నిరూపించే ధ్రువపత్రం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్ కార్డు నకలు, దుకాణ లేబర్ లైసెన్స్, సొంత భవనం అయితే అఫిడవిట్, దుకాణం అద్దె అయితే ఒప్పంద పత్రం, దుకాణం ముందు లబ్ధిదారుడు నిల్చుని ఉన్న ఫోటో, తాజాగా వచ్చిన విద్యుత్తు బిల్లుతో పాటు దరఖాస్తు చేయాలని సూచించారు.

కారంపూడిలో సైబర్ నేరాలు

కారంపూడి, న్యూస్‌టుడే: కారంపూడిలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. శనివారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్లోని వైష్ణవి ఫ్యాన్సీ స్టోర్ వద్దకు గుర్తుతెలియని యువకుడు వచ్చాడు. తమ బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని, అత్యవసరంగా రూ.15 వేలు కావాలని, ఫోన్‌పే చేస్తాను సొమ్ము ఇవ్వాలని నమ్మబలికాడు. దీంతో దుకాణదారుడు రూ.15 వేలు ఇచ్చారు. అనంతరం యువకుడు నకిలీ ఫోన్‌పే యాప్ ద్వారా సొమ్ము చెల్లించినట్లు చూపి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. సమయం గడిచినా ఫోన్‌కు మెసేజ్ రాకపోవడం, ఖాతాలో నగదు జమ కాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట ఓ జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడికి ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. రూ.50 వేలు పంపాలని, లేకపోతే నీ కుమారుడిని కిడ్నాప్ చేస్తానని బెదిరించాడు. దీంతో భయపడిన అతను ఆ వ్యక్తి చెప్పిన ఫోన్‌పే నంబరుకు రూ.50 వేలు పంపించారు. రెండు రోజుల తరువాత బాధితుడు పోలీసుల ద్వారా కూపీలాగడంతో డబ్బులు జమ చేయించుకున్న ఫోన్‌పే నంబరు కారంపూడికి చెందిన వ్యక్తిదిగా తేలింది. అతడిని పోలీసులు హెచ్చరించడంతో తిరిగి రూ.50 వేలు చెల్లించాడు.

పల్లెల్లో ఆర్ఎంపీల పాత్ర కీలకం

గుంటూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీల పాత్ర చాలా కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. స్థానిక బుడంపాడు రోడ్డులోని ఆదిత్య మెడికోవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏపీ ఆర్ఎంపీ, పీఎంపీల ఐకాస ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్-గ్రామీణ వైద్యుల పాత్ర' అనే అంశంపై శనివారం సమావేశం జరిగింది. ఐకాస ఛైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సరిపడినంత మంది ఎంబీబీఎస్ వైద్యులు లేరని, ఈ కొరతని మీరే తీరుస్తున్నారని గుర్తు చేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అతిథులకు ఆదిత్య మెడికోవర్ ఆసుపత్రి డైరెక్టర్ పాకనాటి కృష్ణప్రవంత్, డాక్టర్ చదలవాడ అమూల్య ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని లింగంగుంట్ల వద్ద స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన మురళీనాయక్, చొప్పా నాయక్ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. శనివారం చొప్పానాయక్ ప్రసవ నొప్పులతో బాధపడుతుండగా 108కు సమాచారం ఇచ్చారు. యడ్లపాడు నుంచి అంబులెన్స్ అక్కడకు చేరుకుని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించే క్రమంలో నొప్పులు అధికమయ్యాయి. అంబులెన్స్ పక్కన ఆపి సిబ్బంది వేణు, అల్లా భక్షు సాయంతో ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలో 40వేల హెక్టార్లలో పంటల సాగు

ఫోన్‌లో ఈ పంట వివరాలు పరిశీలిస్తున్న డీఏవో జగ్గారావు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 54వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 40వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు. మండలంలోని అన్నవరం, బుచ్చిపాపన్నపాలెం, సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామాల్లో శనివారం పంటలను, ఈ పంట నమోదు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ ఈనెల చివరికి మిగిలిన 14వేల హెక్టార్లు పంటలు వేయటం పూర్తి అవుతుందన్నారు. రబీలో ఈ ఏడాది అత్యధికంగా మొక్కజొన్న సాగు చేశారని, అ తరువాత వరి, శనగ పంటలు వేశారన్నారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయించుకోవాలన్నారు. రైతులందరూ తమ చరవాణిలో ఫార్మర్ యాప్ డౌన్లోడు చేసుకోవాలన్నారు. వీఏఏలు సాయినాథ్, రవితేజ, సైదులు, రైతులు పాల్గొన్నారు.

సిగరెట్లపై పన్ను పెంపు నిర్ణయంతో నష్టం

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు వినతి పత్రం అందజేస్తున్న బర్లీ పొగాకు ఉత్పత్తిదారులు

వినుకొండ, న్యూస్‌టుడే: సిగరెట్లపై పన్ను పెంపు వల్ల పొగాకు పండించే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వినుకొండ బర్లీ పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. సంఘం సభ్యులతో కలిసి నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలును శనివారం గుంటూరులోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పన్ను పెంచితే పండించిన పంట ధరపై తీవ్ర ప్రభావం చూపుతుందని, 2014లో పన్ను పెంపు వల్ల పరిశ్రమ నుంచి తక్కువ డిమాండ్ రావడంతో పొగాకు ధరలు పతనమయ్యాయని తెలిపారు. ఇప్పుడు 60శాతం పెరుగుదల కారణంగా మరింత ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున కేంద్రం ప్రభుత్వంతో మాట్లాడి పన్ను తగ్గించేందుకు కృషి చేయాలని కోరారు. ఎంపీ న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

అరచేతిలో వ్యవసాయం

నరసరావుపేట వ్యవసాయం, కారంపూడి (శావల్యాపురం), న్యూస్‌టుడే

కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికతను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్నాయి. సెల్‌ఫోన్‌లో ప్లేస్టోర్‌ వెళ్లి క్లిక్ చేస్తే చాలు సాగుకు సంబంధించిన సమస్త సమాచారం చేతిలో ఉండే యాప్‌లు ఎన్నో ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటే సాగు లాభదాయకం అవుతుంది.

నా పంట : వ్యవసాయ, ఉద్యాన పంటల సమస్త సమాచారం 'నా పంట'లో ఉంటుంది. యాప్‌లోకి వెళ్లి ఏ పంటపై క్లిక్ చేస్తే దాని సంరక్షణ తదితర పూర్తి వివరాలొస్తాయి. వివిధ రాష్ట్రాల మార్కెట్లలోని ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల పేర్లు, ఫోన్ నంబర్లు ఉంటాయి. పంట నిల్వలకు గోదాములు, పరికరాలు అద్దెకిచ్చే వారి సమాచారం తెలుసుకోవచ్చు.

రైతుల చెంతకే సమగ్ర సమాచారం

పాడి పంటలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాడి పంటలు యూట్యూబ్ ఛానల్ నడుస్తోంది. దీనిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వీడియోలు అప్‌లోడ్ చేస్తారు. వ్యవసాయ, ఉద్యాన పంటల్లో లాభాలు ఆర్జించే రైతుల విజయగాథలు ఉంటాయి. పాడి పశువుల పెంపకం, వినూత్న పంటల గురించి వివరిస్తారు.

అగ్రి సెంట్రల్ పంట తెగుళ్ల ఫొటో తీస్తే చీడపీడలను నిర్ధారించి పరిష్కారానికి ఏం చేయాలో చెబుతుంది. మార్కెట్లో పంట ధరల వివరాలు, ముందు రోజుతో పోలిస్తే తగ్గిందా పెరిగిందా తెలియజేస్తుంది. మీ ప్రాంతంలో వాతావరణం 15 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ పథకాలు, తాజా వ్యవసాయ వార్తలు తెలుసుకోవచ్చు. తెలుగులో సమాచారం ఉంటుంది.

ఫార్మర్ చాట్ ఫార్మర్ చాట్ పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో రూపొందించిన దీనిద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగులో మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలకు సంబంధించిన వివరాలు తెలుసుకునే సదుపాయం కల్పించింది. సెల్‌ఫోన్ ఉన్న ప్రాంతం ఆధారంగా ఆ రోజు వాతావరణ పరిస్థితితో పాటు రానున్న నాలుగైదు రోజుల్లో ఎలా ఉండబోతుందో తెలియజేస్తుంది. ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ, తదితర అంశాలపై సమగ్ర సలహాలు అందిస్తుంది.

భాష్యం ఒలంపస్ ప్రారంభం

పోటీలు ప్రారంభించిన సబ్‌రిజిస్ట్రార్ గీతాలక్ష్మి, భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని చోడవరం సబ్ రిజిస్ట్రార్ బలగ గీతాలక్ష్మి అన్నారు. శనివారం భాష్యం విద్యాసంస్థ ఆధ్వర్యంలో వికాస్‌నగర్ భాష్యం స్పోర్ట్స్ ఎరీనా గ్రౌండ్‌లో 'భాష్యం ఒలంపస్' పేరిట భాష్యం సెంట్రల్ లెవెల్ ఒలంపస్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గీతాలక్ష్మి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఒలంపస్ పోటీలు జరుగుతాయన్నారు. త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చెస్, రిలే రన్నింగ్ రేస్ పోటీలు ఉంటాయని తెలిపారు. భాష్యం క్రికెట్ లీగ్ పోటీల్లో 8 జోనల్ జట్లు పాల్గొంటాయన్నారు. అంతకుముందు సభలో గీతాలక్ష్మి జ్యోతి వెలిగించి భాష్యం జెండా ఎగరేశారు. క్రీడాజ్యోతి వెలిగించి పోటీ ప్రారంభించారు. జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విజేతలకు భాష్యం రామకృష్ణ ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో ఆలయాలు నిర్మించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణ కోసం తితిదే ఆర్థిక సహకారంతో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆలయాలు నిర్మించాలని తిరుపతి మహేశ్వరి శ్రీశక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానంద భారత జ్యోతి అన్నారు. జిల్లెళ్లమూడిలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు, విశ్వజననీ పరిషత్ ట్రస్టు ఆధ్వర్యంలో తితిదే కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ధర్మ పరిరక్షణ- శిల్పశాల సదస్సును ఆమె ప్రారంభించారు. మాతాజీ మాట్లాడుతూ ప్రజలంతా అమ్మ బిడ్డలేనని పేర్కొన్నారు.

నూతన ఆవిష్కరణలతో దేశ ప్రగతి

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపీ లావు, కాకినాడ జేఎన్‌టీయూ ఉపకులపతి ప్రసాద్ తదితరులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు నూతన ఆవిష్కరణలు చేపట్టడం ద్వారా దేశ ప్రగతి సాధ్యమవుతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. చిలకలూరిపేటలోని చైతన్య ఎలిట్ స్కూల్లో జరుగుతున్న వింటర్ రోబోటిక్ లీగ్ -2026 కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్‌తో కలిసి విద్యార్థులు తయారుచేసిన రోబో ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సృజనాత్మకతతో విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి సీఎస్ఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ గతంలో పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం వచ్చేదని ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆన్‌లైన్‌లో చిన్న మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈదర వెంకట గిరిష్‌బాబు, ప్రిన్సిపల్ లక్ష్మి, ఏవో రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరునెలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ కళాశాలకు సంబంధించిన మౌలిక వసతులు ఆరు నెలల్లోగా కల్పిస్తామని జేఎన్‌టీయూ కాకినాడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. కాకానిలోని జేఎన్‌టీయూ కళాశాలను వీసీ శనివారం సందర్శించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబులతో కలిసి కళాశాలలో పెండింగ్ ఉన్న పనులను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావుతో పాటు సమావేశమయ్యారు.

ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి

పుస్తకాలు అందజేస్తున్న హనుమంతరావు మిత్ర బృందం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి పేరుతో స్థానిక అమరావతి సేవాసమితి ఓపెన్ బుక్ రీడింగ్ సెషన్ నిర్వహిస్తోంది. యువజన సంఘం వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పుస్తకాలు అందజేసి పఠనాన్ని ప్రోత్సహించడంటూ 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంతో మంది దాతలు స్పందించారు. వివిధ ప్రాంతాల నుంచి పుస్తకాలు అందజేస్తున్నారు. ప్రకాశం జిల్లా దర్శి కళాశాల అధ్యాపకురాలు విజయలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయులు కేబీఆర్‌జే ప్రసాద్, జేపీఎస్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్లు శిరసాల వాసుబాబు, ఆకుల స్వరూప, హనుమంతరావు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఎ.ప్రసాద్‌నాయక్, ఉపాధ్యాయుడు గుండ్లపల్లి కృష్ణ, గృహిణి పాటిబండ్ల నాగమణి తదితరులు పదుల సంఖ్యలో పుస్తకాలను సేవాసంస్థకు అందజేశారు. కోరుకున్న పుస్తకాలను విద్యార్థులు, యువతకు ఉచితంగా అందజేస్తామని యువజన సంఘ బాధ్యుడు వీరాంజనేయులు తెలిపారు.

లడ్డూ ప్రసాదం.. నాణ్యతకు తిలోదకం

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం అమరావతి అమరేశ్వరాలయంలో లడ్డూ తయారీలో శుచి, శుభ్రతకు పాతరేస్తున్నారు. అమరేశ్వరున్ని దర్శించుకున్న తరువాత భక్తులు లడ్డూ కొనుగోలు చేసి, ప్రసాదంగా తింటున్నారు. ఇంటికి తీసుకెళ్లి బంధువులు, మిత్రులకు ఇస్తున్నారు. ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదం తయారీని ఇష్టానుసారంగా చేస్తున్నారు.

కూలీలతో తయారీ

పెదకాకాని, కోటప్పకొండ, మంగళగిరి ఆలయాల్లో లడ్డూతోపాటు పులిహోర, పొంగలి అందుబాటులో ఉంటున్నా.. అమరేశ్వరాలయంలో మాత్రం లడ్డూ మాత్రమే అందిస్తున్నారు. ఆ ప్రసాదం తయారీకి ఆలయంలోని అన్నదాన మండపం పక్కన ఓ గదిని ఏర్పాటు చేశారు. ఆ గది అపరిశుభ్రతకు నిలయంగా కనిపిస్తుంది. గుంటూరుకు చెందిన కొంతమంది కూలీలను పిలిపించి వారితో తయారు చేయిస్తున్నారు. శుచి, శుభ్రత విషయంలో నిబంధనలు పాటించడం లేదు.

రుచి, శుచి లేదాయె

లడ్డూ తయారీకి వినియోగిస్తున్న నెయ్యి నాణ్యతపైనా విమర్శలు వస్తున్నాయి. నాణ్యత తక్కువ ఉన్న నెయ్యిని కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే లడ్డూ రుచిగా ఉండటం లేదన్న వాదన వినిపిస్తోంది. ఇక జీడిపప్పు, కిస్‌మిస్‌లు కనిపించవు. 80 గ్రాములు ఉండాల్సిన లడ్డూ సైజును 60 గ్రాములకు మించి చేయడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

బూందీ తయారు చేస్తున్న కూలీలు

జాతీయస్థాయిలో ప్రతిభ అభినందనీయం

మల్లికార్జునను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి బీచ్ గ్రాప్లింగ్ (మట్టికుస్తీ) పోటీల్లో యడ్లపాడు గురుకుల పాఠశాల విద్యార్థి ఆర్. శివమల్లికార్జున జాతీయస్థాయిలో రజత పతకం సాధించారు. అంతకముందు రాష్ట్రస్థాయిలో బంగారు పతకం పొందాడు. ఈ సందర్భంగా శనివారం చిలకలూరిపేటలోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శివ మల్లికార్జున్‌ను అభినందించారు. మార్చిలో థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ మట్టికుస్తీ పోటీలలో పాల్గొని దేశ ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు వ్యాయామోపాధ్యాయుడిని అభినందించారు. యడ్లపాడు మండలం తెదేపా అధ్యక్షుడు కామినేని సాయిబాబు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

ప్రసాదాల తయారీపై చర్చిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండకు తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. త్రికోటేశ్వరస్వామి దేవస్థానాన్ని శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రసాదాల తయారీ, పారిశుద్ధ్య నిర్వహణకు సన్నాహాలు, తాగునీరు తదితర అంశాలపై పరిశీలించి సూచనలు చేశారు. ప్రసాదాల తయారీలో వినియోగించే సరకుల నాణ్యతను పరిశీలించారు. ఈవో చంద్రశేఖరరావు, ఉద్యోగులు ఉన్నారు.

రైలు బండి.. నిత్యం ఆలస్యమేనండి

దాచేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ - మాచర్ల డెమో ప్యాసింజర్ రైలు ప్రతిరోజూ ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ రైలు గుంటూరు జంక్షన్ నుంచి సాయంత్రం 5 గంటలకు బయలుదేరాల్సి ఉండగా, గంట ఆలస్యంగా 6 గంటలకు బయలుదేరుతోంది. ఆ తర్వాత వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్ల క్రాసింగ్‌ల కారణంగా నల్లపాడు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, తుమ్మలచెరువు తదితర స్టేషన్లలో డెమో ప్యాసింజర్‌ను ఎక్కువ సేపు నిలిపేస్తున్నారు. ఈ రైలు నడికుడి స్టేషన్‌కు రాత్రి 9 గంటల తర్వాత చేరుతోంది. రైలును సమయానికి నడిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

చిరు జల్లులు.. రైతుకు గుబులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో శనివారం ఉదయం నుంచి తేలిక పాటి జల్లులు సత్తెనపల్లితోపాటు పలుచోట్ల పడ్డాయి. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో జల్లులు పడటంతో అన్నదాతల గుండెల్లో గుబులు రేపుతోంది. పొలాల్లోని ధాన్యం తడవకుండా పట్టలు కప్పుతున్నారు. హడావుడిగా ఇళ్లకు ధాన్యం తరలిస్తున్నారు. చలి వాతావరణంతోపాటు వర్షంతో తేమశాతం పెరిగి అన్నదాతలు నష్టపోయే పరిస్థితి ఉంది.

ధాన్యంపై కప్పిన పట్టలు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

వస్త్ర పరిశ్రమ వినూత్న పద్ధతులు అవలంబించాలి

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా వస్త్ర పరిశ్రమలో వినూత్న పద్ధతులు అవలంబించాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. ఏపీ టెక్స్‌టైల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గుంటూరులో శనివారం నిర్వహించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కర్నూలులోని విద్యుత్తు నిల్వ యూనిట్‌ను సందర్శించాలని సూచించారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడకుండా ఆర్థికంగా, ఆచరణీయంగా ఉండే ఈ తరహా వ్యవస్థలపై యువతరం అవగాహన కల్పించుకుని అవలంబించాలన్నారు. ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ ఛైర్మన్ సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న 40 శాతం సబ్సిడీని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీని విడుదల చేయాలన్నారు. ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణానికి స్నేహపరమైన, సుస్థిరమైన గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టాలన్నారు. ఈ పాలసీ పరిశ్రమ విద్యుత్తు అవసరాలను పరిష్కరించేందుకు దోహదం చేస్తుందన్నారు. కాలుష్యకారక సమస్యలు తగ్గుతాయన్నారు. విద్యుత్తు అధికంగా వినియోగించే పరిశ్రమగా గుర్తించి పవర్ ఇంటెన్సివ్ ఇండస్ట్రీగా నోటిఫై చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘానికి అందిస్తున్న సహాయ, సహకారాలకు గుర్తింపుగా ఎంపీని సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, చలపతిరావు, గౌరవ అధ్యక్షుడు కోటిరావు, సలహాదారు రఘురామిరెడ్డి, కార్యదర్శి కుమార్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అప్రమత్తత తప్పనిసరి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో నిర్వహిస్తున్న సరస్ మేళాలో విధులు కేటాయించిన ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సరస్ మేళాలో స్టాళ్లు, ఫుడ్ కోర్టు, భోజనశాల, ఎమ్యూజ్‌మెంట్ పార్కును శనివారం పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శని, ఆదివారాలు ఎక్కువ సంఖ్యలో ప్రజలు సరస్ జాతీయ ప్రదర్శనను సందర్శించే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ కోర్టు పరిసరాలను నిరంతరం శుభ్రపర్చాలని.. స్టాళ్ల వద్ద వ్యర్థాలను ఎప్పటికప్పుడు చెత్త డబ్బాల్లో వేసి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మేళాలో విధులు నిర్వహిస్తున్న ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుని డీఆర్‌డీఏ అధికారులు మేళా సజావుగా సాగేలా చూడాలని సూచించారు.

రైలు ఢీకొని సిగ్నల్ ఇంజినీర్ మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: ట్రాక్ దాటుతుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొని రైల్వే సిగ్నల్ ఇంజినీరింగ్ అధికారి నెమలికంటి దావీదు(50) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు బాపట్లలో దావీదు అసిస్టెంట్ డివిజనల్ సిగ్నల్ ఇంజినీరింగ్ అధికారిగా పని చేస్తున్నారు. శనివారం ఉదయం ఇంటి నుంచి నడకకు వెళ్లారు. బేతనీ కాలనీ వద్ద పట్టాలు దాటుతుండగా చీరాల నుంచి బాపట్ల వైపు వస్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై సరస్వతి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించామని ఎస్సై పేర్కొన్నారు.

యువకుడి దుర్మరణం

చీరాల అర్బన్: రైలు ఢీకొని గుర్తు తెలియని 20-25 సంవత్సరాల యువకుడు బాపట్ల-స్టువార్టుపురం రైల్వేస్టేషన్ల మధ్య శనివారం దుర్మరణం చెందాడని జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు. ఒంటిపై నలుపు రంగు చారలతో ఉన్న తెలుపు చొక్కాపై శ్రీసాయి, గొల్లపూడి, చరవాణి నంబరు 92467 77709 ఉందన్నారు. చిరునామా తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలని ఎస్సై చెప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేట పట్టణ శివారు వల్లప్ప చెరువు సమీపంలో రోడ్డు వెంబడి చెత్త పడేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త తగలబెట్టడంతో పొగ అలముకుంటోంది. **- సురజ్, వాహనదారుడు** ✔ రోడ్డు వెంబడి చెత్త వేస్తే జరిమానా విధిస్తాం. వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**? చిలకలూరిపేట పట్టణంలోని జాలయ్య కాలనీలో పైపులైన్ల కోసం సీసీ రోడ్డును పగలగొట్టి మరమ్మతులు చేయలేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- శ్రీనివాసరావు** ✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- మణికుమార్, పుర పాలకసంఘ ఏఈ.** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని గీతాంజలి పాఠశాల సిల్వర్‌జుబ్లీ వేడుకల సందర్భంగా శనివారం పూర్వవిద్యార్థులు సందడి చేశారు. చాల సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకుని కుశల ప్రశ్నలతో గడిపారు. గుంటూరుకు చెందిన డాక్టర్ శివ శ్రీనివాసరెడ్డితో పాటు అనేక మంది ఇంజినీర్లు, వైద్యులు ఇతర వృత్తులలో స్థిరపడిన వారు హాజరయ్యారు. వారికి పాఠశాల యాజమాన్యం తరపున శేషగిరిరావు, కిషోర్ జ్ఞాపికలు అందజేశారు.

సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీక

కర్రసాము చేస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. కోడెల శివప్రసాదరావు స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో కలిసి గాలిపటాలు ఎగరవేశారు. ఏడు పెంకులాట ఆడారు. కొద్దిసేపు కర్రసాము చేశారు. అనంతరం సంప్రదాయ తొక్కుడు బిళ్ల, తాడాట, కర్రసాము, టగ్‌ఆఫ్‌వార్, గాలిపటాలు, ఏడు పెంకులాట విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు.

అమరావతిపై వైకాపా దుష్ప్రచారం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : అమరావతిపై జగన్, వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. గాలివాటంగా రంగులు, వేషాలు మారుస్తూ ప్రజల భావోద్వేగాలతో వైకాపా ఆటలాడుతోందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజారాజధానిని ప్రపంచపటంలో లేకుండా చేసేందుకు ఆపార్టీ అధినేత జగన్ ప్రయత్నించారన్నారు. భూములిచ్చిన రైతుల, మహిళలపై దాడులు చేయించారని, మళ్లీ రాజకీయ కుట్రలకు తెరదీశారని మండిపడ్డారు.

త్వరితగతిన పాసు పుస్తకాల పంపిణీ

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ మందకొడిగా ఉందని, త్వరగా లక్ష్యాన్ని పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మధులత అన్నారు. మండలంలోని జాలాదిలో శనివారం ఆర్డీవో పర్యటించారు. గ్రామ సచివాలయంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులకు పాసు పుస్తకాలు అందజేసి వారితో మాట్లాడారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మండలంలో పాసు పుస్తకాల పంపిణీ త్వరితగతిన అదివారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, వీఆర్వో బాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చేసే అధ్యయనంతో ఉన్నత అవకాశాలు లభిస్తాయని డీఎస్పీ హనుమంతరావు అన్నారు. కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డీఎస్పీ మాట్లాడుతూ లక్ష్యసాధనకు పట్టుదల, కృషి అవసరమని పేర్కొన్నారు. ఆకర్షణలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు గురైతే నష్టపోతారని హితవు పలికారు. ట్రాఫిక్ సీఐ లోకనాథం, కళాశాల సంయుక్త కార్యదర్శి పాలడుగు శ్రీనివాసప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.గోపాల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

తౌడు తరిమేస్తోంది.. ధూళి కమ్మేస్తోంది..!

వరిపొట్టు, ధూళితో నిండిన ఇంటి పైకప్పు

కళామందిర్ సెంటర్ (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: చిలకలూరిపేట పట్టణం సీఆర్ కాలనీ రోడ్డులోని ఓ రైస్ మిల్లు స్థానికులను హడలెత్తిస్తోంది. మిల్లు ద్వారా వచ్చే దుమ్ము ధూళితో రెడ్లబజారు, సన్యాసి వీధిలో నివసించే ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇంటి పైకప్పు, గదులు, ఇళ్ల ముందు వాహనాలు దుమ్ముతో నిండిపోతున్నాయి. రైస్ మిల్లు చుట్టుపక్కల నివాసం ఉండే ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోతున్నారు. సొంత ఇల్లు ఉండి కూడా వేరే చోట నివాసం ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. మూడు నెలలుగా మిల్లు నుంచి వచ్చే తౌడు ధూళి ద్వారా శ్వాస సంబంధిత సమస్యలతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మిల్లు వైపు మున్సిపాలిటీ రోడ్డు ఉన్నా ట్రాక్టర్లు లోడింగ్ అన్‌లోడింగ్ కారణంగా ఉపయోగించుకోవడానికి వీలు లేకుండా పోయిందని వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గుంటూరు కాలుష్య నియంత్రణ మండలి అధికారి అనిల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా రైస్‌మిల్లు యజమానికి నోటీసులు జారీ చేశామని, తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గొడవలు పడితే కటకటాలే

గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ హనుమంతరావు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ఉండేందుకు ముందస్తుగా గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. మండలంలోని పమిడిపాడులో శనివారం నిర్వహించిన తనిఖీల్లో పత్రాలు లేని 37 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పమిడిపాడు సమస్యాత్మక గ్రామమని, గత సార్వత్రిక ఎన్నికల్లో గొడవలు జరిగాయని, అలాంటి ఘటనలు పునరావృతమైతే జైలుకు వెళుతారని హెచ్చరించారు. పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ సీఐ సుబ్బారావు, ఎస్సై కిషోర్‌తో పాటు పలు స్టేషన్ల ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న జగ్గారావు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెంలో శనివారం ఏవో శివలలితతో పాటు ఎరువులు, పురుగుమందుల దుకాణాల్ని తనిఖీ చేశారు. నిల్వలు, వాటికి సంబంధించిన పత్రాలు పరిశీలించారు. డీఏవో మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలో సరిపడా ఎరువులు నిల్వ ఉన్నాయని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు అప్డేట్ చేసుకోవాలన్నారు. 1985 చట్ట నిబంధనల ప్రకారం డీలర్లు వ్యాపారం చేయాలన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని సూచించారు. వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు జాగ్రత్తలు చెప్పాలి

మొక్కలు నాటుతున్న రాజబాబు, విద్యార్థులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని మురికిపూడ సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహంలో శనివారం సంక్షేమాధికారి రాజబాబు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రతిఒక్క విద్యార్థి ప్రవర్తన, విద్యాప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. క్రమశిక్షణతో కష్టపడి చదువుకుంటే ఉన్నతస్థానాలకు చేరుకుంటారని ఆ విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. అనంతరం వారితో కలిసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. విద్యార్థులకు అందజేసే సమదుస్తులు దుప్పట్లు, ప్లేట్లు గ్లాసులు ఇతర సౌకర్యాలపై చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. దాతలు వసతిగృహానికి కల్పించిన సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రబీలో వేసిన ప్రతి పంటను రైతులు నమోదు చేసుకోవాలని నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని శనివారం ఏవో సీహెచ్ సరితతోపాటు తనిఖీ చేశారు. శనగపంటలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారు. ఏఈవో ప్రవీణ్, సహాయకులు శ్రీనివాసరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యురాలిగా కవిత అనసూయ

నాదెండ్ల మండలం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ కవితా అనసూయ తిరిగి శనివారం బాధ్యతలు చేపట్టారు. గత డిసెంబరు 3న ఆశాఖ కమిషనర్ తనిఖీలో పీహెచ్‌సీ తాళాలు వేసి ఉండటంపై జిల్లా వైద్యాధికారి విచారణ నిర్వహించి ఇద్దరు వైద్యులతో పాటు సిబ్బందిని సస్పెండ్ చేశారు. విచారణ అనంతరం డాక్టర్ కవిత అనసూయకు విధుల్లోకి చేరారు.

కర్చీఫ్ వేసినా సీటు కష్టమే!

వినుకొండ, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు సంక్రాంతి పండుగ సెలవులతో పాటు రెండో శనివారం, ఆదివారాలు రావడంతో సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. శనివారం ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. ఒక్క బస్సు వస్తే వందల మంది ఎక్కడానికి పోటీ పడటం, సీటు కోసం కిటికీల్లో నుంచి కర్చీఫ్, తువ్వాలు, బ్యాగులు సీటుల్లో వేయడం, జనరద్దీలో తోసుకుంటూ బస్సు ఎక్కడం, సీటు ఖాళీగా లేక గొడవలు పడే సంఘటనలు బస్సుల్లో కనిపించాయి. రద్దీ కారణంగా వినుకొండ బస్టాండ్‌లో మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.

వేగంగా విను'కొండ' గుడి పనులు

వినుకొండ, న్యూస్‌టుడే: స్థానిక కొండపైన నూతనంగా నిర్మిస్తున్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి గుడి పైకప్పు పనులు వేగంగా సాగుతున్నాయి. తమిళనాడుకు చెందిన కార్మికులు కప్పు రాళ్లను సిద్ధం చేయగా, గుడి పైకప్పు రాయి ఏర్పాటు చేశారు. మిగిలిన పనులు పండుగ తర్వాత పూర్తి చేస్తారని దేవదాయశాఖ అధికారులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ.7కోట్లతో గుడి పునరుద్ధరణ పనులు చేపట్టారు. మధ్యలో కొంత కాలం పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పనులు తిరిగి మొదలయ్యాయి. శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అభ్యర్థన మేరకు ఆలయ ప్రాకారానికి ప్రభుత్వం రూ.4కోట్లు మంజూరు చేసింది. పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

13 నుంచి నాటకోత్సవాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పెదకంచర్ల గ్రామీణ కళా పరిషత్ ఆధ్వర్యంలో వినుకొండ మండలం పెదకంచర్లలో ఈనెల 13 నుంచి 16 వరకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో 7వ వార్షిక కళాపరిషత్ నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముత్తినేని గిరిబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, అమరావతి వారి సౌజన్యం, గ్రామస్థుల సహకారంతో నాలుగు రోజుల పాటు నాటికలు, డీజే కోలాటం, బాలికలచే కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు, బాలల డ్యాన్స్ పోటీలు, మిమిక్రీ షోలు, ప్రత్యేక ప్రదర్శనగా మహావీరకర్ణ పౌరాణిక నాటిక ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. డ్యాన్స్ పోటీల్లో పాల్గొనేవారు 12వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రస్థాయి కళాకారుడికి ఎన్టీఆర్ అవార్డు, ఇద్దరు స్థానిక కళాకారులకు మాదాల పాపయ్య చౌదరి, రామినేని రామకోటయ్యల అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు.

అభాగ్యులకు అండగా 'పీఎంజేజేబీవై'

చెక్కు అందజేస్తున్న తపాలాశాఖ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: అభాగ్యులకు పీఎంజేజేబీవై పథకం అండగా నిలుస్తోందని తపాలాశాఖ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో ఇటీవల బెల్లంకొండ మండలం వన్నెయపాలెనికి చెందిన దీపాల లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించగా 48 గంటల్లోనే బాధిత కుటుంబ సభ్యులకు పథకం కింద రూ.2 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బీమా పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఎస్‌వో ఫాతిమా, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ మురళీ, మేనేజర్ మహేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన కొరిటాల కోటేశ్వరి, నారాయణ స్వామి, మరియు వడ్లమూడి రూపాదేవి గార్లు సాకిన్ పసుమర్రు గ్రామ వాస్తవ్యులు చిలకలూరిపేట (మం), పల్నాడు జిల్లా వారి నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

పసుమర్రు గ్రామములో మా క్లయింట్లకు సర్వే నెం. 722 నందు 57 1/2 సెంట్లలో గోడౌన్ మరియు షాపులు, వారి హక్కు భుక్తములలో కలవు. మా క్లయింట్స్ హక్కులు కల్గిన గోడౌన్స్ మరియు షాపులకు ఎటువంటి హక్కులు లేని వారు, సంబంధం లేని వారైనటువంటి కొరిటాల నాగశిల్పా మరియు కొరిటాల కృష్ణగణేష్ అనేవార్లు అక్రమంగా మా క్లయింట్ల ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతో మా క్లయింట్లు స్వాధీనంలో ఉండి హక్కులు కల్గిన గోడౌన్ నందు అద్దెదారు అయినటువంటి J. రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తికి అద్దె ఇవ్వకూడదని, అద్దె కొనసాగించకూడదని, సంబంధం లేని వ్యక్తులు బెదిరిస్తున్నారని తెలిసి మా క్లయింట్స్ నర్సరావుపేట 13వ అదనపు జిల్లా కోర్టులో వారిపై దావా దాఖలు చేసియున్నారని **దావా నెం. OS/1/2026** అయివున్నదనిన్నీ, సదరు దావాలో, మా క్లయింట్స్ గౌరవ పై కోర్టు వారిని ఇంజక్షన్ కోరియున్నారనిన్నీ, ఇంజక్షన్ పిటీషన్ **IA 2/2026** అయివున్నదనిన్నీ **ది. 23-01-2026**వ తేది వాయిదా అయివున్నదనిన్నీ పై దావాలో ప్రతివాదులైన కొరిటాల నాగశిల్పా మరియు కొరిటాల కృష్ణగణేష్‌లకు ఎటువంటి సంబంధం లేకపోయినను మా క్లయింట్లు హక్కులు కల్గిన గోడౌన్ అద్దెదారులకు భయభ్రాంతులు గురిచేస్తున్నారనిన్నీ అలా చేసిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని, తెలియజేయడమైనది. మా క్లయింట్స్ యొక్క ఇంజక్షన్ దావా వాయిదా **తేది. 23-1-2026** అయివున్నందున కోర్టు వారి ఉత్తర్వులు వచ్చే వరకు కొరిటాల నాగశిల్పా మరియు కృష్ణ గణేష్ వారి తప్పుడు ప్రచారాలు, మాటలు చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మా క్లయింట్ల హక్కులకు భంగం కల్గించిన వారిపై కోర్టు వారికి విన్నవించి తగుచర్యలు తీసుకొనబడునని తెలియపరడమైనది.

ఇట్లు : **G.సుధీర్‌కుమార్, అడ్వకేట్, Regd. No. 5794/99,** నర్సరావుపేట

పొంగళ్లు పొంగించి.. భోగి పండ్లు పోసి

భోగి మంట వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: చిలకలూరిపేట టిడ్కో గృహసముదాయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ కౌన్సిలర్లు, పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, తెదేపా నాయకుడు పఠాన్ సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ✤ చిలకలూరిపేటలోని సాయి వికాస్ పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు.

✤ వినుకొండ రూరల్: విఠంరాజుపల్లిలోని దివ్యాంగుల పాఠశాల్లో ఉపాధ్యాయులు పొంగళ్లు వండి విద్యార్థులకు వడ్డించారు. బసవన్నల ఆటపాటలు, హరిదాసు కీర్తనలు, విద్యార్థుల నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది. **✤ నూజండ్ల:** ఉప్పలపాడు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల్లో ఉపాధ్యాయులు చిన్నారులకు భోగి పండ్లు పోసి మిఠాయిలు పంచిపెట్టారు. **✤ చిలకలూరిపేట గ్రామీణ:** చిలకలూరిపేట జి.వి.ఐఐటీ పాఠశాలలో ఆడిపాడారు. 20 అడుగుల దేవస్థానం నమూనా చిత్రం అందులో 10 అడుగుల వెంకటేశ్వరస్వామి ప్రతిమ ఆకట్టుకున్నాయి. గాలిపటాల పోటీలు, సంక్రాంతి పాటల నృత్యపోటీలు అలరించాయి. *నరసరావుపేట అర్బన్: విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాల, నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల, ఎంఏఎం విద్యాసంస్థలు, శ్రీచైతన్య ఉన్నత పాఠశాలల్లో వేడుకలు ఏర్పాటు చేశారు. విద్యార్థినులు ఉత్సాహంగా రంగవల్లులు దిద్దారు. బోగిమంటలు, పొంగళ్లు, కోళ్ల పందెలు, గంగిరెద్దులాటలతో సందడి నెలకొంది.

చిన్నారులకు భోగి పండ్లు పోస్తూ..

సంబరాల్లో విద్యార్థుల సందడి

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నూజండ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ, తలార్లపల్లె, త్రిపురాపురం పంచాయతీల నేతలు వినుకొండ డిపో మేనేజర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వినుకొండ నుంచి జంగాలపల్లె, మదమంచిపాడు దేవస్థానం, కొత్త, పాత త్రిపురాపురాలు, గొల్లపాలెం, తలార్లపల్లె, దాట్లవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా నూజండ్ల వరకు కొత్త బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రోజువారీగా ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యం లేక నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు విన్నవించారు. త్వరలో బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తామని మేనేజర్ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో కుంటా కోటిరెడ్డి, గుడిపూడి ఏసురత్నం, ఆళ్ల గురవారెడ్డి, కేశవరెడ్డి, యలమంద తదితరులున్నారు.

న్యాయ అవగాహన సదస్సు నేడు

రొంపిచర్ల,న్యూస్‌టుడే: ఎంఏఎం లా కాలేజీ ఆధ్వర్యంలో రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం పది గంటలకు ఉచిత న్యాయ అవగాహనసదస్సు జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని బోయపాలెంలో సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామ కబడ్డీ కమిటీ ఆధ్వర్యంలో తెదేపా మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు సహకారంతో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో తొలిపోటీ భగవాన్ నాదెండ్ల, చౌడవరం జట్ల మధ్య జరిగింది. టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి.

మానవత్వం చాటిన పోలీసులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కాకినాడలోని కన్నానగర్‌కు చెందిన పెండ్యాల సూరిబాబు మతిస్థిమితం కోల్పోయి యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం వద్ద జాతీయ రహదారిపై తిరుగుతుండగా శుక్రవారం పోలీసులు గుర్తించారు. యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అతడి వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కుటుంబ సభ్యులు వచ్చేవరకు అతడిని స్టేషన్‌లో ఉంచి శనివారం అప్పగించారు. తప్పిపోయిన వ్యక్తిని క్షేమంగా అప్పగించిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం ఊడిజర్ల, ఎర్రబాలెం గ్రామాల్లో పిచ్చికుక్క శనివారం స్వైరవిహారం చేసింది. గ్రామంలో కలియతిరుగుతూ ఒక మహిళ, మరొక వ్యక్తిని కరిచింది. అలానే ఎర్రబాలెం గ్రామంలో పశువులపైనా దాడి చేసి గాయపరిచింది.

వృద్ధుడి అదృశ్యం.. కేసు నమోదు

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సొలసకు చెందిన వృద్ధుడు రావి వెంకటేశ్వర్లు(86) మానసిక స్థితి సరిగా లేక ఈనెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికి, బంధువులను ఆరా తీసినా ఆచూకీ లభించక పోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

యంత్ర సాయం.. వరిగడ్డితో ఆదాయం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: వరి కోతల తర్వాత పొలాల్లో మిగిలిపోయే పంట వ్యర్థాలతో రైతులు ఇబ్బందులు పడేవారు. తొలగించడానికి కూలీల ఖర్చు [illegible] పెట్టేవారు. [illegible] వరిగడ్డి కొరత ఏర్పడి పశువులకు మేతకు ఇబ్బందులు తలెత్తాయి. రైతులు ఈ సమస్యకు పరిష్కారం కనుగొన్నారు. యంత్రాలతో వరి నూర్పిడి తర్వాత పొలంలో మిగిలిపోయిన వరి గడ్డిని [illegible] చుట్టలు చుడుతున్నారు. ఈ గడ్డి కట్టలు పశువులకు మేతకు వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. ఒక్కో కట్ట రూ.80కి విక్రయిస్తుండటంతో ఆదాయం కూడా వస్తోంది. [illegible] మినుము, మొక్కజొన్న విత్తుకునేందుకు అవకాశం లభిస్తుందని [illegible] భూమిలో కలిసేలా దున్నడం ద్వారా భూమి సారవంతంగా మారి దిగుబడులు పెరుగుతాయని ఏవో శివలలిత తెలిపారు.

కమిటీల ఏర్పాటు పూర్తి చేయండి

నరసరావుపేటవ్యవసాయం, న్యూస్‌టుడే: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అపార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. లింగంగుంట్లలోని పార్టీకార్యాలయంలో శనివారం [illegible] కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతిమయాత్ర

అత్యంత స్నేహపాత్రుడు, అందరూ నావారేనంటూ ఎల్లప్పుడూ ఆత్మీయతను అందించిన కీ.శే. పాతూరి సీతారామాంజనేయులు గారు ది. 09-01-2026 శుక్రవారం పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ది. 11-01-2026 ఆదివారం ఉదయం ఫిరంగిపురం (మం), పొనుగుపాడు గ్రామంలో వారి స్వగృహం నుండి అంతిమ యాత్రగా బయలుదేరును.

కీ.శే. పాతూరి సీతారామాంజనేయులు గారు
(నాగార్జున యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్)
జననం: 29-09-1947, మరణం: 09-01-2026
పొనుగుపాడు

డా॥ మర్రి పెద్దయ్య, విశ్వేశ్వర & గోపాలకృష్ణ సర్జికల్ హోమ్, నరసరావుపేట
డా॥ ట్రూమన్ శ్రీనివాస్ / డా॥ హరికృష్ణ / డా॥ కె.పూర్ణచంద్రరావు
AYUSH NRI LEPL HEALTH CARE PVT LTD. విజయవాడ
కుటుంబ సభ్యులు మిత్రులు మరియు బంధుమిత్రులు

జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ షేక్ కరిముల్లా గారు
చైర్మన్: వ్యవసాయ మార్కెట్ కమిటీ, చిలకలూరిపేట

స్నేహశీలి, సహృదయులు, మా చైర్మన్ శ్రీ షేక్ కరిముల్లా గారికి జన్మదిన శుభాకాంక్షలు...

పిల్లి కోటేశ్వరరావు (కోటి) AMC వైస్‌చైర్మన్

D.తిరుపతిరాయుడు ఉన్నత శ్రేణి అధికారి

OTSV.ప్రసాదు, సహాయకార్యదర్శి
V.నరసింహారెడ్డి, సూపర్‌వైజర్
T.కమలమ్మ, సూపర్‌వైజర్
T.కళావతి, సూపర్‌వైజర్
V.బలరామప్రసాద్, జూనియర్ మార్కెటింగ్ సూపర్‌వైజర్
మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది
వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, చిలకలూరిపేట

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

సీహెచ్‌సీలో తనిఖీలు

మందులు పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ ప్రసూన

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్ఎస్ ప్రసూన శనివారం సందర్శించారు. వచ్చే ఫిబ్రవరిలో ఆసుపత్రికి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ జారీ చేయాల్సి ఉండటంతో తనిఖీలు చేశారు. ఆసుపత్రుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తే కేంద్ర ఆరోగ్యశాఖ ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. అమరావతి సీహెచ్‌సీ దరఖాస్తు చేసుకోవడంతో డీసీహెచ్ఎస్ పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై ఆరా తీశారు. మందుల సరఫరా, ఎన్టీఆర్ వైద్య సేవ, పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. ఆమె వెంట వైద్యులు రామ్‌ప్రసాద్, రవికుమార్, సౌజన్య ఉన్నారు.

క్విజ్ పోటీల్లో సత్తా

బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటి, బహుమతులు సొంతం చేసుకున్నారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను మాచర్లలోని నారాయణ హైస్కూల్‌లో నిర్వహించారు. విద్యార్థులు గ్రేస్‌శాన్వి, భావన రమ్య, జాస్మిన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, పావని, బ్రహ్మారెడ్డి, లక్ష్మీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? తెలుపుటలోని బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ✔ రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - **సుబ్బారావు, కార్యదర్శి**
- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

12న బహిరంగ సభకు ఏర్పాట్లు

సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని, నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలో ఈనెల 12న నిర్వహించే బహిరంగ సభకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, తెదేపా నాయకులు శనివారం ఆంధ్రాబ్యాంకు సెంటర్‌లో స్థల పరిశీలన చేశారు. మున్సిపల్ కార్యాలయ భవనం, వాటర్ ఫౌంటెన్ వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని, సిగ్నల్‌లైట్లు, ఐలాండ్ సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు, మాచర్ల రోడ్డులో ఐ ఎల్ పిడుగురాళ్ల బోర్డు తదితర వాటిని చూశారు. రోడ్లు భవనాల అతిథిగృహంలో 12న నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురక వీరాస్వామి, వైద్యులు ఉన్నం నాగ మల్లికార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు వడ్డవల్లి సరేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లి చెన్నారావు, గురజాల డీఎస్పీ జగదీష్, కమిషనర్ శ్రీనివాసులు, డీఈ ఆదాంషఫీ, ఏఈ రోహిణి ఉన్నారు.

సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తెలుగింటి పండగల ద్వారా మన మైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సంక్రాంతి సందర్భంగా శనివారం పట్టణంలోని కొత్తపేట మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద వాసవీ మణికంఠ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. మహిళలను ప్రోత్సహించేలా రంగవల్లుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ కాశీవిశ్వనాథం, క్లబ్ బాధ్యులు కాశీ వెంకటసుబ్బారావు, శ్రీనివాసరావు, కాశీవిశ్వేశ్వరరావు, కూటమి పార్టీల నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శంకరరావు, మస్తాన్‌వలి, శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. ఇల్లు జాగ్రత్త

ఎల్‌హెచ్ఎంఎస్ సద్వినియోగంతో చోరీలకు అడ్డుకట్ట

❖ గతేడాది సత్తెనపల్లి నుంచి ప్రభుత్వ ఉద్యోగి, వ్యాపారి కుటుంబాలు సంక్రాంతి సెలవులకు సొంతూళ్లకు వెళ్లాయి. పండగ సరదాతో ఇంటి భద్రతను మరిచారు. సెలవులు ముగిసి ఇంటికి వచ్చేసరికి బంగారం, వెండి వస్తువులు, నగదు, విలువైన సామగ్రి మాయమైంది. పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండాపోయింది.

❖ సత్తెనపల్లిలోని రఘురామ్‌నగర్‌కు చెందిన ఓ మహిళ ఇంటికి తాళం వేసి ఊరెళ్లారు. ముందస్తు జాగ్రత్తగా ఆ మహిళ సీసీ కెమెరాతో కూడిన అలారం వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఓ దొంగ ఇంటి తాళం పగలగొట్టి తలుపు తీయగానే పెద్ద శబ్దం రావడంతో భయపడి పారిపోయాడు. తలుపు తెరిచినట్లు తన చరవాణికి సందేశం రావడంతో ఆ మహిళ వెంటనే పోలీసుల్ని అప్రమత్తం చేశారు.

రఘురామ్‌నగర్(సత్తెనపల్లి), న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పండగల వేళ, వేసవి సెలవుల సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంటికి తాళం వేసి రెండు, మూడ్రోజులు ఎక్కడికైనా వెళ్లి వచ్చే లోపే సొమ్మును ఊడ్చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి సెలవులు ప్రారంభం అయ్యాయి. చాలామంది పట్టణాల నుంచి పల్లెలకు పయనమవుతున్నారు. ఇంటిని విడిచి వెళ్లే సమయంలో జాగ్రత్తలతో సొత్తు దొంగలపాలు కాకుండా చూసుకోవచ్చని పోలీసు అధికారులు చెబుతున్నారు.

చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ముప్పాళ్ల ఎస్సై అనిల్‌కుమార్

పోలీసులకు సమాచారమిస్తే చాలు

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్) ద్వారా ఇళ్లలో చోరీలు జరగకుండా పోలీసుశాఖ అడ్డుకుంటున్నట్లు డీఎస్పీ హనుమంతరావు చెప్పారు. సెలవుల్లో దూరప్రాంతాలకు వెళ్లే వారు సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందిస్తే ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకుని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్నారు. చరవాణి ద్వారా కూర్చున్నచోటు నుంచే సేవలందుకుని ఇంటికి రక్షణ పొందవచ్చన్నారు.

సంవత్సరం	చోరీలు	కోల్పోయిన సొమ్ము
2024	520	రూ.6.33 కోట్లు
2025	598	రూ.6.24 కోట్లు

ముగ్గులు వేసి.. పతంగులు ఎగరేసి

సత్తెనపల్లి రాఘవేంద్ర బాలకుటీర్‌లో వేడుక

ప్రగతి శ్రీవైష్ణవి కళాశాలలో నృత్య ప్రదర్శన

సంక్రాంతి వచ్చింది.. సంబరాలు తెచ్చింది. జిల్లాలోని వివిధ విద్యాలయాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగవల్లుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. భోగి మంటలు వేశారు. సంప్రదాయ వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు.
- న్యూస్‌టుడే, బృందం

సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ముగ్గుల పోటీ

రెంటచింతల: ఫాతిమా పాఠశాలలో చిన్నారులను ఆశీర్వదిస్తూ..

తుమ్మకోటలో గాలిపటాలతో ఉపాధ్యాయులు

మాచర్లలోని వాణీ విద్యానికేతన్‌లో..

మాచవరం: మొదటి స్థానంలో నిలిచిన దివ్యాంచి

బ్రాహ్మణపల్లి గీతిక పాఠశాలలో..

అపూర్వ సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో అప్పటి ఉపాధ్యాయులు

గురజాల, న్యూస్‌టుడే: గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్లాదంగా సాగింది. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆనాటి ఉపాధ్యాయులు సోమనాథ శాస్త్రి, శ్రీధర్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పాపారావు శాస్త్రి, జగన్నాథకుమార్, రామరాజు వెంకటేశ్వరరావు, ఎంఈవో ఆకుల సత్యన్నారాయణలను ఘనంగా సన్మానించారు. పాఠశాలకు రూ.32 వేలతో నేమ్ బోర్డు, రూ.47 వేల విలువైన సౌండ్ సిస్టమ్ అందజేశారు. పూర్వ విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లి ఆనాటి ఘటనలు గుర్తు చేసుకున్నారు. రోజంతా సరదాగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

మండాదిలో పైపులైను మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి మండల వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు జల్ జీవన్ మిషన్ రెండేళ్లలో పూర్తి చేసి ప్రతి ఇంటికి సాగర్ జలాలను అందిస్తామన్నారు. శనివారం మండాది గ్రామ శివారులో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టనున్న తాగునీటి పైపులైన్ల పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.800 కోట్లతో వాటర్‌గ్రిడ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పైపులైన్ పనుల మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష.. స్థానిక తెదేపా క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన నిధులను మార్చి 15లోపు సద్వినియోగం చేయాలని సూచించారు. జల్‌జీవన్ మిషన్, వీబీ జీ రామ్ జీ, డీఎంఎఫ్టీ ద్వారా ఇప్పటికే నిధులు వచ్చాయన్నారు. త్వరలో రానున్న నిధులపై ఆరా తీశారు. మూడు నెలల్లో అభివృద్ధి పనులకు దాదాపు రూ.20 కోట్లు కేటాయించారని, రూ.800 కోట్లతో జల్‌జీవన్‌మిషన్ పనులు మొదలయ్యాయని ఆయన తెలిపారు.

చూసిన కనులదే భాగ్యం

వడ్డవల్లి ఆలయంలో..

రైల్వేస్టేషన్ రోడ్డులో.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని వడ్డవల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారు వివిధ రకాల పండ్ల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆలయంలో స్వామి ఆండళక్కు మెయ్యాన్ అలంకారంలో దర్శనమిచ్చారు.

పెరిగిన వాహన రద్దీ

దాచేపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా సెలవులు రావడంతో హైదరాబాద్ నుంచి అద్దంకి - నార్కెట్‌పల్లి రాహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. దాచేపల్లిలో వాహనాలు బారులు తీరాయి. పండగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, సరకు రవాణా వాహనాల రాకపోకలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

పిన్నెల్లిలో వ్యక్తిపై దాడి

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని పిన్నెల్లి గ్రామంలో శనివారం ఓ వ్యక్తిపై దాడి జరిగింది. ఎస్సీ కాలనీకి చెందిన మందా సాల్మన్ తన ఇంటి వద్ద మరొకరితో మాట్లాడుతుండగా ప్రత్యర్థి వర్గానికి చెందిన ఒకరు కర్రతో దాడి చేశారు. ఈ ఘటనలో సాల్మన్ తలకు తీవ్రగాయం కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చీకట్లు.. రాకపోకలకు ఇబ్బందులు



సత్తెనపల్లి- అచ్చంపేట ప్రధాన రహదారి నుంచి గండ్లూరు లేఔట్‌లోని ఇళ్లకు వెళ్లే మార్గంలో రాత్రివేళ చీకట్లు అలుముకుంటున్నాయి. పట్టణంలోని 5, 6 వార్డులకు చెందిన పేద కుటుంబాలు ఈ లేఔట్‌లో నివాసముంటున్నాయి. వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రయితే భయాందోళన చెందాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్తు వెలుగులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

నిలువ నీడ లేదు

ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడే 108 వాహనానికి నిలువ నీడ లేదు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలం ఉన్నా అధికారులు అనుమతివ్వలేదు. పులిచింతల పునరావాస కాలనీలో వాహనాన్ని నిలుపుతున్నారు. అత్యవసర సమయంలో అక్కడి నుంచి రహదారిపైకి చేరుకోవాలంటే కనీసం అయిదు నిమిషాల సమయం పడుతుంది. అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్థలం కేటాయించాలని మండల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాజుపాలెం**

కదలని మురుగు

గురజాలలోని శ్రీకాంత్ వైద్యశాల ఎదురు బజారులో మురుగు కాలువ నిండా చెత్తా, చెదారం నిండిపోయింది. నీరు ముందుకు కదలక దుర్వాసనతోపాటు దోమల బెడద పెరిగింది. అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

మొక్కజొన్నపై మమకారం

గురజాల నియోజకవర్గంలో పత్తి తర్వాత ఎక్కువగా మిరప సాగయ్యేది. మిరపతో ఏటా నష్టాలే మిగలడంతో మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి పెంచుకున్నారు. నియోజకవర్గంలో 5 వేల హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు.
- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

రేషన్ బియ్యం పట్టివేత

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రేషన్ బియ్యం ప్రజల నుంచి సేకరించి అధిక ధరలకు అమ్ముతున్న వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అల్లురెడ్డి తెలిపారు. లగడపాడు గ్రామానికి చెందిన బాజీ బియ్యం సేకరించారని, ఆయన నుంచి సుమారు 250 కిలోల బియ్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

బహుమతి అందుకున్న గురజాల టైగర్స్ జట్టు

గురజాల, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల స్థాయి పురోహిత అర్చక క్రికెట్ టోర్నీ శనివారం ముగిసింది. తుది పోరు ఖమ్మం అయ్యప్ప జట్టు, గురజాల టైగర్స్ జట్టు మధ్య హోరాహోరీగా జరిగింది. ఖమ్మం జట్టు గెలుపొంది ప్రథమ బహుమతి రూ.25 వేలు, కప్పు అందుకుంది. ద్వితీయ స్థానంలో నిలిచిన గురజాల టైగర్స్ జట్టుకు రూ.15 వేలతోపాటు కప్పును అందించారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్ శివ (ఖమ్మం), బెస్ట్ బౌలర్ విజయ్ (మోపిదేవి), మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా కృష్ణ (నరసరావుపేట) నిలిచారు. బహుమతులను సీనియర్ న్యాయవాది జూపూరి రంగరాజు, వైద్యులు సాయికర్ణ, మేకల శేషిరెడ్డి, కె.వి.నాగార్జున, సంజీవ్‌కుమార్ అందచేశారు. నిర్వాహకులు బాలు శర్మ, చంద్రశేఖర్ శర్మ, మల్లికార్జున శాస్త్రి, లక్ష్మణ్ కుమార్ శర్మ, గురజాల బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

దుర్గి, న్యూస్‌టుడే: ధర్మవరంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు రెండోరోజు శనివారం హోరాహోరీగా సాగాయి. నెల్లూరు, కృష్ణా జట్లు, గుంటూరు, ప్రకాశం జిల్లా జట్లు తలపడ్డాయి. మొదటి సెమీఫైనల్‌లో ప్రకాశం జట్టు గెలిచింది. పోటీలను తిలకించేందుకు యువత పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తిలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పింఛను కోసం అధికంగా అర్జీలు అందాయి. అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

బెల్లంకొండ, న్యూస్‌టుడే: గొడ్డలి దాడిలో గాయపడి గుంటూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాపాయపాలెం గ్రామానికి చెందిన ఓర్చు కృష్ణయ్య మృతి చెందాడు. గత డిసెంబరు 7న పాపాయపాలెం చెందిన దాచేపల్లి కోటయ్య, ఓర్చు కృష్ణయ్య మధ్య కొన్నాళ్లుగా వివాదం ఉంది. గ్రామ పెద్దలు ఇరువురికి సర్దిచెబుతూ వచ్చారు. ఈక్రమంలో డిసెంబరు 7న కోటయ్య కుమారుడు గోపాలకృష్ణ తన బావ మరిదితో కలిసి స్థానిక సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న కృష్ణయ్యతో వాదనకు దిగాడు. తనతో తెచ్చుకున్న గొడ్డలితో దాడి చేయగా కృష్ణయ్య తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమించడంతో గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఆయన భార్య వెంకటరమణ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

సాగరమాత చర్చిలో ప్రార్థనలు

చర్చిలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వందనాదేవి, నియోజకవర్గ తెలుగు మహిళలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలకు విఘ్నాలు తొలగాలని, సత్తెనపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ తెలుగు మహిళలు విజయపురిసౌత్‌లోని సాగరమాత చర్చిలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వందనాదేవి, తెదేపా మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు అంబికా, పట్టణ అధ్యక్షురాలు రజిని, అనురాధ, విజయ, నాగవర్ధనమ్మ, సుశీల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై విచారించాలి

అమరావతి, న్యూస్‌టుడే: గత కొన్ని రోజులుగా పంచారామ క్షేత్రం అమరావతి అమరేశ్వరాలయం అధికారులపై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ చేయాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులే అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నా, ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిజాలు వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వీహెచ్‌పీ నేతలు సుబ్బారావు, శ్రీనివాసరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని మాదల గ్రామ పొలాల్లో నడుస్తున్న జూద శిబిరంపై శనివారం దాడి చేసి, ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. నిందితుల నుంచి రూ.3,020 స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎక్కడైనా జూదం ఆడినా, నిర్వహించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఉపకార వేతన పరీక్షకు స్పందన

విజేతలకు షీల్డు, నగదు అందజేసిన నిర్వాహకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామ్‌సా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉపకార వేతనాలకు పరీక్షలు, క్విజ్ పోటీలను శనివారం నిర్వహించారు. జిల్లాలోని జడ్పీ ఉన్నత, ఆదర్శ పాఠశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఉపకార వేతనాల పరీక్షలో జి.సుశాంక్ సముద్ (మద్దిరాల) ప్రథమ బహుమతి రూ.10 వేలు, జి.వైష్ణవి (మోర్జంపాడు) ద్వితీయ రూ.6 వేలు, పి.శృతి (గారపాడు) తృతీయ బహుమతి రూ.3 వేలు సాధించారు. క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.7500 మాచవరం ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి రూ.6000 ఒప్పిచర్ల ఉన్నత పాఠశాల, తృతీయ బహుమతి రూ.4500 బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌సా కన్వీనర్ బి.వి.రమణ, కోకన్వీనర్ బాజిఖాన్, అధ్యక్షుడు వెంకటరెడ్డి, కోశాధికారి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No: 09/2017 IN O.S.No:171/2009
Between:
వంట్ల చిన్న సైదులు ... డి.హెచ్.ఆర్/వాది
మరియు
పటాన్ మాబుసుభాని ... జె.డిర్/ప్రతివాది

ఈ దిగువ షెడ్యూలు దాఖల స్థిరాస్తిపై శ్రీ కోర్టు వారి యెదుట ది.19-01-2026 ఉదయము గం.10-30లకు బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు ఆరోజు శ్రీ కోర్టు వారి యెదుట హాజరై పాట పాడుకొనవచ్చును.

షెడ్యూల్: పల్నాడు (గుంటూరు) జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో దాచేపల్లి మండలం, నడికుడి శివారు, నారాయణపురం గ్రామములోని డోర్ నెంబర్: 9-266, Ac.0.03 సెంట్ల విస్తీర్ణం గల డాబా ఇంటికి **హద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్, **దక్షిణం:** పంచాయతీ బజార్, **పడమర:** షేక్ ఖరీముల్లా ఇల్లు, **ఉత్తరం:** పటాన్ గౌస్ ఇల్లు.
డి.హెచ్.ఆర్.విలువ: **రూ.50,000/–**
అమీనా విలువ: **రూ.14,50,000/–**

బి.యన్.వి.హనుమంతరావు,
సి.హెచ్.సురేష్, పేరుపోగు సురేష్,
డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాదులు, గురజాల

సర్వం డిజిటల్ మయం

మారుమూల పల్లెల్లోనూ ఆన్‌లైన్ చెల్లింపులే

దాచేపల్లి, న్యూస్‌టుడే: సాంకేతికత పట్టణాలు దాటి పల్లెల్లోకి శరవేగంగా చొచ్చుకువస్తోంది. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా, డెబిట్, క్రెడిట్ కార్డులు లేకపోయినా ఫర్వాలేదు. సెల్‌ఫోన్ అందుబాటులో ఉంటే చాలు కావాల్సినవి కొనుక్కోవచ్చు. బడ్డీ కొట్టులో టీ మొదలు బంగారం దుకాణంలో కొనుగోళ్ల వరకు డిజిటల్ పేమెంట్లే ఎక్కువగా జరుగుతున్నాయి. ఫోన్ పే, గూగుల్ పే, యోనో వంటి యాప్‌ల ద్వారా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చెల్లింపులు జరుగుతున్నాయి.

చిల్లర సమస్యకు పరిష్కారం..: డిజిటల్ చెల్లింపుల ద్వారా చిల్లర సమస్యకు పరిష్కారం దొరికినట్టయింది. గతంలో రూ.10 లేదా 15 కోసం రూ.వంద నోటు ఇస్తే చిల్లర ఇచ్చేందుకు దుకాణదారులు ఇబ్బంది పడేవారు. డిజిటల్ చెల్లింపులతో ఆ సమస్య లేదు. చిల్లర సమస్యతోనే 70 శాతం మంది డిజిటల్ విధానంలో నగదు లావాదేవీలు చేస్తున్నారు. డిజిటల్ లావాదేవీల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మరింత సులభతరం

ఫోన్‌పేలు అందుబాటులోకి వచ్చిన క్రమంలో డిజిటల్ చెల్లింపులు అధికంగా జరుగుతున్నాయి. చిల్లర, చౌకబేరాల బెడద తగ్గింది. చేతిలో నగదు తీసుకువెళ్లాల్సిన పనిలేదు. చెల్లింపుల్లో జవాబుదారీతనం ఉంది. అనవసర ఖర్చులు తగ్గాయి. క్యూర్‌కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేయడం తేలికైంది. **- కె.స్వామి, టీ దుకాణదారుడు**

జాగ్రత్తలు తప్పనిసరి

డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. సైబర్ నేరగాళ్లు మాటు వేసి ఉన్నారు. చెల్లింపుల సమయంలో సీక్రెట్ కోడ్ ఇతరులకు ఇవ్వరాదు. తెలియని వ్యక్తులు బ్యాంకు సిబ్బంది పేరిట చేసే ఫోన్లకు స్పందించకూడదు. ఒకవేళ స్పందించినా ఓటీపీ నంబర్లు చెప్పకూడదు. **- పి.భాస్కర్, సీఐ, దాచేపల్లి**

వీధుల్లో వ్యర్థాల తొలగింపు

బ్రాహ్మణపల్లి(రాజుపాలెం): బ్రాహ్మణపల్లి ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ అధికారులు శనివారం తొలగించారు. గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారులన్నీ వ్యర్థాలతో నిండిపోయాయని శనివారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పంచాయతీ కార్యదర్శి ప్రియదర్శిని స్పందించారు. పొక్లెయిన్‌తో కాలువల్లో పూడిక తీయించి, వ్యర్థాలను తొలగించారు.

గోదాము వినియోగంలోకి తెస్తాం

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం దొడ్లేరులోని పీఏసీఎస్ గోదామును త్వరలో వినియోగంలోకి తెస్తామని సొసైటీ ఛైర్‌పర్సన్ శివనాగేశ్వరరావు తెలిపారు. శనివారం 'నిర్మించి.. వదిలేసి' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన ఫొటో వార్తకు ఆయన స్పందించారు. వరి ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులు నిల్వ చేసేందుకు పరిశీలిస్తామన్నారు.

జనసేన కార్యకర్త మృతికి సంతాపం

అచ్చంపేట: చామర్రులో జనసేన కార్యకర్త చంద్రయ్య శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరభద్రరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

గుంటూరు రోడ్డులోని రాయవరం గ్రామ సర్వే నెంబరు 43లో గల 0.27 3/4 సెంట్ల ఖాళీ స్థలము గురించి జారీచేయు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు మాచర్ల వాస్తవ్యులు 1) కంబంపాటి గాలేశ్వరరావు, 2) ఓబులశెట్టి లక్ష్మీనారాయణ, 3) మాడిశెట్టి వెంకట రామకృష్ణ, 4) యక్కల వెంకట శ్రీధర పుల్లారావు అనే వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా...

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 20-8-2014న నా క్లయింట్లు జాయింటుగా రిజిష్టర్డు దస్తావేజు ద్వారా కొనుగోలు చేసుకొని పూర్తి హక్కులతో అనుభవించుచున్నారు. ఈ స్థితిలో పడమర హద్దుదారులైన కడియం సైదారావు, అతని సోదరుడు నరసింహారావులు, మా క్లయింట్ల స్థలమును ఆక్రమించుకొని అక్రమ లాభం పొందుటకు ప్రయత్నించగా నా క్లయింట్లు వారిపై మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో OS 438/2025 అనే నెంబరు గల దావాసు దాఖలు చేసి ఇంజక్షన్ ఉత్తర్వులు పొందినారు. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై సదరు కడియం సైదారావుకు ఎట్టి హక్కు అధికారములు స్వాధీనానుభవములు లేవు. కావున తనతో ఎవ్వరు కూడా షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎట్టి క్రయ విక్రయాలు చేయరాదని, అవి చెల్లవని, నా క్లయింట్లను బైండు చేయవని, క్రయ విక్రయాలు చేసిన ఎడల నా క్లయింట్లు చేపట్టే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలంగా యావన్మందికి తెలియపరచడమైనది.

షెడ్యూలు: గుంటూరు రోడ్డులోని, రాయవరం గ్రామ సర్వే నెంబరు 43లో గల 0.27 3/4 సెంట్ల స్థలానికి హద్దులు. **తూర్పు:** గుంటూరు రోడ్డు, **దక్షిణం:** చుండూరు శ్రీనివాసరావు స్థలం, **పడమర:** కడియం సైదారావు భూమి, **ఉత్తరం:** షేక్ బాషా ఖాళీ స్థలం.

ఇట్లు జె.నాగేశ్వరరావు, బి.కాం., బి.యల్.
అడ్వకేట్, మాచర్ల

(c) eenadu

అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: అభివృద్ధి పథంలో నియోజకవర్గం పరుగులు పెడుతున్న వేళ రాజకీయంగా కుట్రలు పన్ని, అడ్డుపడాలని చూస్తే ఊరుకోబోమని వైకాపా సోషల్ మీడియా మూకలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పొట్టిశ్రీరాములు జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్లతో వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో పిన్నెల్లి సోదరుల అరాచకాలు చూసిన ప్రజలు, నేడు కూటమి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అభినందిస్తున్నారన్నారు. దాన్ని ఓర్వలేక వైకాపా నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. దమ్ముంటే అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యేలు చర్చకు రావాలని సవాల్ విసిరారు.

మధుబాబుతో అనుబంధం

వైకాపా పేటీఎం బ్యాచ్ ఎంత విషప్రచారం చేసినా మధుబాబుతో తనకు విడదీయరాని అనుబంధముందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో తనను ఎదుర్కోలేక, అంచలంచెలుగా ఎదుగుతున్న మధుబాబును చూసి ఓర్వలేక తప్పుడు వదంతులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రాజకీయంగా కష్టపడి, నష్టపోయిన వ్యక్తి ఆయన అన్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉన్నత పదవిని అచ్చి గౌరవించిందన్నారు.

రామాపురంలో సోదాలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం గ్రామంలో శాంతిభద్రతలకు పరిరక్షణకు డీఎస్పీ జగదీష్, సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఇళ్లు, పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అనుమతి పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోతోపాటు గొడ్డళ్లు, కొడవళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పల్లెల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సోదాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా అవగాహన కల్పించడంతోపాటు చట్టపరమైన హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలు, ఆయుధాలతో డీఎస్పీ జగదీష్, సీఐ భాస్కర్ తదితరులు

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆరంభం

మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలను మార్టూరు వివేకానంద నెక్స్ట్ జెన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. అండర్-19 బాలబాలికల విభాగంలో 13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. తొలిరోజు పోటీలను జరుగుల లక్ష్మీనారాయణ, పొత్తూరి శివరావు ప్రారంభించగా సాంబశివరావు, జోసెఫ్, కిశోర్, రత్నకుమార్, ప్రసాద్, సురేంద్ర తదితరులు హాజరై గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. వివేకానంద క్రీడాప్రాంగణంలో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

COURIERS

USA,UK, కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, యూరప్ మొ. దేశాలకు పచ్చళ్ళు, స్వీట్స్, బట్టలు, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, తక్కువ ధరకే పంపించబడును ★ ICL ఇంటర్నేషనల్ కొరియర్ చంద్రమౌళీనగర్ 7వ లైన్ GNT. ✆ 7799256644.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

బాపట్ల పట్టణానికి 14KM రేటూరు గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయ రైస్ మిల్ 35h.p రన్నింగ్ కండిషన్లో అమ్మకం. 98495 10021.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్యుప్‌మెంట్స్, ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్ & ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీ కాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడపనందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712.

SAREES

పాతపట్టు చీరలు; కంచి, వెంకటగిరి; గద్వాల్; బెనారస్, ప్యూర్ జరీచీరలు మీ ఇంటి వద్దనే 1000/- నుండి లక్ష రూ॥వరకు దాకా కొనబడును. ✆ 81251 68645.

BUILDING CONSTRUCTION

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకులషెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

MARBLES & GRANITES

సంక్రాంతి శుభాకాంక్షలు, కోటి గ్రానైట్స్ బల్క్ స్టాక్ క్లియరెన్స్ సేల్ గ్రానైట్ స్లాబుల పై ప్రత్యేక రాయితీలు! సాయిబాబా రోడ్డు, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏ లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5 KV కెపాసిటీగల Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ *జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫైడ్ కోర్సులు ఆన్‌లైన్లో నేర్పబడును. అడ్మిషన్లు ప్రారంభము & ICAS Appలో క్లాసులు J శ్రీనివాస్. 9966666659.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥. 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరులో గాని, గుంటూరు పరిసర ప్రాంతములో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి, ఫైర్‌నెడ్ Apts గాని, విల్లాస్ ప్రాజెక్ట్‌కి గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గాని డెవలప్‌మెంట్‌కి అనువైనది. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ప్రై॥)లి॥, గచ్‌బౌలీ, హైదరాబాద్. parkville.in కాంటాక్ట్: 91212 86882.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గుంటూరు - సత్తెనపల్లి 4లైన్ల రహదారికి ఆనుకొని, అమరావతి ORR కి దగ్గర్లో 25ఎకరాలలో నిర్మాణానికి ప్లాట్లు కలవు. 9644777888, 7036722521.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

East/West - 1210 Sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur - No Brokers, Contact: ✆ 88853 69999.

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు, అమరావతి రాజధానికి వెళ్ళే రోడ్డుకి అతి దగ్గరలో, నెలకి ఫిక్స్‌గా 15,000/- అద్దె, 5 నెలలు అడ్వాన్స్, 5 సంవత్సరాలు అగ్రిమెంట్ గల 1265 Sft, 2BHK అపార్ట్మెంట్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 95531 55743.

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణనగర్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, న్యూకన్‌స్ట్రక్షన్స్ గోవిందశ్రీ నిలయంలో 2వఫ్లోర్ ఫ్లాట్- 303, ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆:9966552099.

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 sft, W/F, కొత్త అపార్ట్మెంట్, 5 వ ఫ్లోర్ 49.5 లక్షలు, అమ్మబడును. 90308 07472, 1% కమిషన్ తీసుకోబడును.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100%వాస్తు ప్రతి ఫ్లోర్ 2000sft ఫుల్లీఫర్నిచర్డ్ 1st&5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 9396272999, 9248713999.

GORANTLA

2BHK 1225S.Ft. Full Finished Aprt. 1st Floor E/F అమ్మబడును. వెంకటాద్రి నిలయం, గోరంట్ల, Guntur. 9494062831.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK Flats - రెడి టు ఆక్యుపై అమ్మకం. ✆: 9347040858, 7993901228.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్‌రోడ్, చైతన్య స్కూల్ వెనుక, AB టవర్స్, 408, 3BHK, 1560 Sft, E/F, కార్‌పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 9246487830.

18 వేలు-38వేలు రెంట్స్ వస్తున్న 2 & 3 BHK ఫ్లాట్స్ 1సం॥ రెంట్ అడ్వాన్స్ 12సం॥ అగ్రిమెంట్ 3rdఫేజ్ ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో S.Ft. 3999/-. 8686562888.

PATTABHIPURAM

గుంటూరు, శ్యామల నగర్, 4/1 వ లైన్, సెరెన్ పార్క్స్, 3BHK డీలక్స్, 1952 S.Ft. నార్త్&ఈస్ట్ ఫేస్, న్యూకన్‌స్ట్రక్షన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 9849828996.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీశ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. శ్రీహరివాసమ్ E -1250 W -1225 Sft. రెడీ టు ఆక్యుపై. 9704139333, 9885700115.

GENERAL

3B/R 2270sft Dulux New Flat Individual Floor Wise Near Gujjanagundla for Sale M: 9100029529.

2BHK, 1190 Sft Flat for sale at 104, Sri Saradha Parameswari Enclave, 3rd line (North), Rajendra Nagar, Guntur. 77023 04559.

FLATS FOR SALE
5 FLOORS 5 FLATS

బుకింగ్ జరుగుచున్నవి
Nadella Nivas
6వ లైను, తారకరామ నగర్, SVN కాలని Extn. గుంటూరు.
3 BHK LUXURY FLATS 2100 SFT.
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు 100% వాస్తు
AGEE PROJECTS (P) LTD.
9494062831
7893527799

3BHK
Full Finished
Ready to Occupy
FLATS FOR SALE

★North & East Facing Flats
★A.c, Geyser, Chimney
★Gypsum Ceiling ★Wardrobes
★Car & Bike Parking
2nd Lane, Pattabhipuram, Guntur.
✆96666 18459

KLయూనివర్సిటీ (కెనాల్‌రోడ్) SP's గ్రీన్ నెస్ట్, 201, 1000 S.Ft., 2 BHK, W/F కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ కేవలం 32 ల॥కే. అమ్మకం. 7729972411.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మదగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK 2300 Sft డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. ✆ 94909 60449.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరుసిటీ లిమిట్స్ నుండి కేవలం 5 Kms దూరంలో, రాజధాని అమరావతి రహదారికి దగ్గరలో లామ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 25 ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లోటస్ ఇన్‌ఫ్రావారి Luxurio. 105 ప్రీమియం 4 BHK విల్లాలు, 4 వైవిధ్య భరితమైన పార్కులు, క్లబ్‌హౌస్, గ్రాండ్‌ఎంట్రన్స్ ఆర్చ్ 40 అ॥ CCరోడ్స్ కాంపౌండ్‌వాల్ సోలార్ ఫెన్సింగ్‌తో, CC TV CRDA & Rera అప్రూవ్డ్ వెంచర్, బ్యాంక్‌లోన్ కలదు. 98668 33383, 81422 23456.

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ॥గ॥ సిద్ధముగా ఉన్నది వాటర్, బ్యాంకులోన్ 2 కార్ల పార్కింగ్ 98495 10021.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్, GF FF & షాప్ 166.66 చ॥గ॥ (25x60) నార్త్‌ఫేస్ ఇండిపెండెంట్ఇల్లు అమ్మకం. 9948430214, 9704848587.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం, 17వ లైన్ ఎదురు, శాంతినగర్ 1వ లైన్ లారీ ఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీపోలేరమ్మ గుడిప్రక్కలైన్, చుట్టుగుంట 153 గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్సు గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. 94407 15707, 85238 22212.

KOTHAPETA

కొత్తపేట, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 9281182204.

PATTABHIPURAM

పట్టాభిపురం 1వలైను, పాత ఆర్టీవో ఆఫీస్ వెనుక ఉత్తరం ఫేసింగ్ 374చ॥గ॥ ఇల్లు(కొ॥55x61) అమ్మబడును. (నోబ్రోకర్స్) 90002 55526, 8978430729.

GENERAL

గుంటూరు గవర్నమెంట్ ఆఫీస్‌లకు దగ్గర్లో A.T.అగ్రహారం నందు దక్షిణం ముఖంతో రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. (200చ.గ.) అనిల్:7013188668.

LAND FOR SALE

NARASARAOPETA

నరసరావుపేటకి 7KM దూరములో పాలపాడు నల్లగార్లపాడు మధ్యలో ఎకరాల 3.25 సెంట్లు మాగాణి పొలం అమ్మకానికి కలదు. 97059 31729.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రా. డాక్టర్ పొలం నెం: 243/A, 249/A, 250 లోని 4 ఎ. 96 సెంట్లు మెట్ట, మాగాణి పొలం అమ్మకం. 8500570760.

పేరేచెర్ల అమీనాబాద్ గ్రా॥ మంచి నీటి, బోర్‌వెల్, ఫెన్సింగ్, వసతి ఎ.4.20 సెంట్లు మెట్ట పొలం అమ్మకం. (వైద్యశాల ఎదురు) 73309 16499.

కంకటపాలెం మెయిన్ రోడ్ బాపట్లలో 55 సెంట్లు, 35 సెంట్ల భూమి అమ్మకానికి BPCL పెట్రోల్ పంప్ ఎదురుగా ఫోన్ నంబర్: 9553322091, 9553322081.

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 97423 34939, 81476 64939.

450 ఎకరాల్లో మెగా అవకడో ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు 6 లక్షలకే 11 సెంట్లు తీసుకున్న వారికి 133 గజాలు ప్లాట్‌ఫ్రీ. 5వ సం॥ నుండి సం॥కి 2లక్షలు ఆదాయం 9133574455.

గుంటూరు చిలకలూరుపేట NH మెయిన్‌రోడ్డు, చౌడవరం, SBI బ్యాంక్‌సైడ్, Nr. RVR ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా 2 ఎకరాలు అమ్మకం. 8309494629.

పొన్నూరు పచ్చలతాడిపర్రు మెయిన్‌రోడ్డు ఫేస్ నార్త్/ ఈస్ట్ కార్నర్ కమర్షియల్ సైట్ 13 సెంట్లు అమ్మకంనకు కలదు. ✆ 85018 17789.

PLOT FOR SALE

TADEPALLI

800/1000 sq.yds EF/WF road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతి రోడ్, మెడికల్ హాస్టల్ వెనుక, కొండయ్య కాలనీ ప్రక్కన, ఎంప్లాయిస్ కాలనీ 706 చ॥గ॥ ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. 85005 70760.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-1 కి అతి దగ్గరలో సాయినాథ్ కాలనీ 2లైన్‌లో నార్త్ ఫేస్ 30" రోడ్డుగల 277 చ॥గ॥ ఖాళీ స్థలము కలదు. 98493 51256.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, 3rd ఫేజ్‌లో భాష్యం, నారాయణ, మాదాల జయశ్రీ స్కూల్స్, కాలేజీలకు దగ్గరలో సన్‌సిరి ప్రాజెక్ట్‌వారి CRDA అప్రూవ్డ్ వెంచర్లో ఓపెన్‌ప్లాట్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో 9177265959.

రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

ఇన్నర్ రింగ్ రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 26X54=156 అమ్మకం గజం 36 వేలు 90308 07472.

PATTABHIPURAM

పట్టాభిపురం రవీంద్రనగర్ 0వ లైనులో యాపిల్ టవర్స్ ఉత్తరంవైపు, తూర్పు ఫేసింగ్ 35.6x88.1 కొలతలతో 347.3 గజముల స్థలము అమ్మకం. ✆ 72870 01111.

TENALI

తెనాలి మండలం కొలకలూరు గ్రామం లోని శివాలయం గుడి దగ్గరలో ఇళ్ల మధ్యలో 150 గజాల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. ✆ 92922 08053.

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

Guntur Pandaripuram, 6/3, D.No.5-78-32/2, 477 Sq.Yds Open Plot for Sale. Cont: 98488 65098, 99482 26336.

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ Xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5 లక్షలు. సంప్ర॥ 95155 20741.

Plot for Sale. గుంటూరు సిటీ, గోరంట్ల, తూర్పు బజారు, బృందావనం వెంచర్, వెస్ట్ ఫేసింగ్ చ.గ. 204 లు ప్లాటు అమ్మబడును. సం॥ 9000204179.

తారురోడ్డుని ఆనుకుని 30అ॥ రోడ్లతో వెంచర్100 చ॥గ॥ రూ.1లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83175 28192.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

గుంటూరు, పాత పట్టాభిపురం 2 లైన్, 500 చ॥గ॥ పాత డాబా, సౌత్‌ఫేస్ ఇల్లు, మరియు శ్యామలానగర్ X టెన్షన్ 1000 చ॥గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకం. 91772 46158.

లాం, చలపతి కాలేజి ఎదురు, APCRDA అప్రూవ్డ్ లేఔట్. 202 చ॥గ॥ తూర్పు & దక్షిణ ఫేస్ కార్నర్ ప్లాట్. గ.18,000/- 99450 35548.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాన్ చంద్రబోస్ కళ్యాణ మండపంరోడ్డు 460చ॥ గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర. Ph: 62815 56902.

900 చ॥గ॥ కమర్షియల్ స్థలం @ పలకలూరు ★303 గ॥ 95 గ॥ ఇళ్ళు అమ్మకం ★ 1190 చ॥అ॥ 2BHK @36L, గుంటూరు. Ph: 63006 03787.

పెదకాకాని, శంకర్ Eye హాస్పిటల్, వెనుక వెంచర్‌లో 230 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. 93921 19418.

తెనాలి నాజరుపేట Opp: వార్డు సచివాలయం, N/F 435 Sq.Yds (31X126). Spot Registration. ✆: 99511 29325, 94418 82620.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK 67L నుండి సేల్. ✆ 95427 56666.

అభినందన వెంచర్ యనమదల/ గుంటూరు నందు 266 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు సంప్ర Ph: 83411 18365/ 83411 18364.

సియాన్ టౌన్‌షిప్ లో
APCRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు
నేషనల్ హైవేకి అతి దగ్గర
గుంటూరు సిటీ, ORR కి
సమీపంలో, గొట్టిపాడు
మెయిన్ రోడ్డు నందు
❖ తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు
❖ రీజనబుల్ ధర ❖ బ్యాంక్ లోన్ సౌకర్యం
ఓమ్ కారేశ్వర ఇన్‌ఫ్రా డెవలపర్స్
లక్ష్మీపురం, 1వ లైను, గుంటూరు.
✆ 98481 48426

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు LGషోరూమ్ ప్రక్కన ఇన్నర్ రింగురోడ్డు ఫేసింగ్‌తో 815 చ॥గ॥ల కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 93966 16555.

LEASE/ RENT

GENERAL

గుంటూరు సాంబశివపేట, 2వ లైనులో 1st & 2nd ఫ్లోర్ బిల్డింగ్ ప్రతి ఫ్లోర్ 1400 S.Ft. క్లినిక్/ ఆఫీస్‌లకు లీజ్ లేదా అద్దెకు ఇవ్వబడును. 9963865994.

WANTED

GENERAL

Wanted Plots in Hyd Name Esate's, Suchir india, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameer pet, Medchal, Maheshwa ram, Shamshabad and near by. Cont:7893992268.

బీడు భూమి కావలెను గుంటూరు +ప్రకాశం జిల్లాలో రోడ్డు వసతి కలిగిన భూములు 2-3 లక్షలలో Cont: 80086 12299, 70757 13135.

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం..
VJA - GNT హైవేను ఆనుకొని
మంగళగిరి TDP ఆఫీస్ దగ్గరో
హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరముల
కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

గుంటూరు, శ్యామలనగర్, 3 వ లైన్, బాల కుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుజ్జనగుండ్ల, కరెంట్ ఆఫీస్‌ఎదురు, N రెసిడెన్సీ, ఫ్లాట్ నెం:401, 3BHK, 2ACలు, 2గీజర్లు పుల్లీఫర్నిష్డ్ కార్‌పార్కింగ్ ఫ్లాట్ అద్దెకు కలదు.79815 23460.

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

గుంటూరు గౌరీశంకర్ థియేటర్ లైనులో గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు, ఫైనాన్స్ కంపెనీలకు, హాస్పిటల్స్‌కు 6470 చ॥అ॥లు అద్దెకు కలదు. PH: 92464 77991.

తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామములో 1-50ఎకరములలో "రైస్ మిల్" 4గూడౌన్స్ అద్దెకివ్వటానికి రెడీగా వున్నవి. కావలసినవారు. సంప్ర. 9866736677.

నిడమానూరులో గోడౌన్ అద్దెకు
నిడమానూరులో, హైవే ఫేస్, నారాయణ కాలేజి, వైష్ణవి భవన్ ప్రక్కన, మిత్రా దాబా ఆనుకొని 8680 చ॥అ॥ గోడౌన్ అద్దెకు
✆ 96764 00122
98481 50838

JOBS

Required pediatricians MD/ DCH/ DNB/ FNICU & pharm D for level 4 NICU with HFO, INO, cooling at well baby by kanumuri hospitals, Guntur. ✆ 86888 17333.

Wanted 1.Maths teachers (6th to 10th) 2.English teachers (6th to 10th) 3.Hostel wardens (only gents) 4. HRS (preferably ladies) with minimum 2years experience with good spoken English, good computer skills are preferred. ✆ 8712618895.

Mirchi Godown Supervisor - Must have experience in Mirchi field and own a bike | Contact: 9032431999.

WANTED Marketing Manager-2 for Insurance and Real Estate companies. Salary 25K/pm, Guntur & Palnadu. 9686994801, 9553010369.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.E.D Sal: 10k to 15k N.T.R. U.R Vidya Mission, Guntur. Ph: 99859 96591, 96423 94248.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Un skilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Marketing Executive & Services for Alpha Blue Technologies (Manufacturer of LED Lights) Qua: B-Tech (EEE/ Any Degree), Fresher. Job Loc: Guntur. 97030 75554.

Myla Dental Care NOW Hiring Dental Surgeon (BDS) Receptionist, Guntur (min 8000 Salary) 79818 11494, 79897 35909.

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

TV Reporters required for Guntur town for Local AI Media Network Pvt Ltd - Call: 9160146588.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1. Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2 = 5Members. 3. Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/9866013723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wante Female Nursing Staff for ICU, GNM/ B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kotha pet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

110-60 సం॥ మధ్యవయస్సు, పాస్‌పోర్ట్‌కలిగి, వంటనైపుణ్యం కలిగిన లండన్‌లో ఇంట్లో పనిచేయడానికి ఆడమనిషి కావలెను. సంప్ర॥ 9am-7pm 8523099305.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్2 వీలర్ తప్పనిసరి జీతం: 12000, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 9912025295.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10th పాస్. జీతం: 15000 వరకు + బోనస్ 94408 70099.

గుంటూరు ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, రిసెప్షనిస్ట్స్ (F) మరియు కేఫ్ నందు పనిచేయుటకు గర్ల్స్ కావలెను. సం॥ 85200 01199.

వాచ్‌మెన్, ఆయా కావలెను. గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో లేదా హాస్పిటల్ నందు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 80195 59657, 99491 25425, 91334 30333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

గుంటూరు, మంగళగిరిరోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీవారి గుంటూరు, చినకొండ్రుపాడు, చిలకలూరిపేట ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీసులో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌ఛార్జ్ IT ADMIN/IT మేనేజర్, HR డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.

సొసైటి క్లరికల్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్‌కు సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణ మండపంనకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అ: ఇంటర్/ డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జ్. 88850 36992.

7 Hills ఆఫీస్‌నందు కంప్యూటర్ ఆపరేటర్ -1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్ (Female) కావలెను. 35సం॥ లోపు. భారత్‌పేట, గుంటూరు. 7288877785.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవుల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

గుంటూరు కొరిటపాడులో మందుల షాప్‌లోకి లేడీ /జెంట్స్ హెల్పర్ కావలెను. అర్హత: 10th/ఇంటర్. 9am to 2PM & 4:30 to10:30PM 9985707135.

గుంటూరు, కొత్తపేటలో పిడియాట్రిక్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్ (M/F), ఫార్మసిస్ట్ (ఫ్రెషర్స్), Q: B.ఫార్మసీ కావలెను. 63011 15271.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

సిటీకేబుల్ ఆఫీస్ నందు పనిచేయుటకు 1) కంప్యూటర్ ఆపరేటర్స్ 2) టెక్నీషియన్స్ 3) కలెక్షన్ బాయ్స్ కావలెను. జెకెసి రోడ్ గుంటూరు. 70930 76288.

లాం, జొన్నలగడ్డ గ్రామము శ్రీ కృష్ణా లైటింగ్ & DJ దగ్గర పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. రూమ్ వసతి కలదు. 99512 52932.

గుంటూరు సిటీ, న్యాయవాది గారి ఆఫీసు నందు ఇంగ్లీష్ మరియు తెలుగు కంప్యూటర్ వర్క్ చేయుటకు స్టాఫ్ కావలెను. సం.90320 61847.

మెడికల్ హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ షాపు నందు పనిచేయుటకు వర్కర్స్ (లేడీస్/జంట్స్) కావలెను. అనుభవం ఉన్నవారు లేని వారు కూడా సంప్ర. గుంటూరు. 74164 44444.

ఇద్దరు పాపలను చూసుకొనుటకు ఫ్యామిలీ బాధ్యతలు తక్కువగాఉన్న కేర్‌టేకర్/ టీచర్స్/ నర్స్ కావలెను. షిఫ్ట్‌టైం:7AM-1PM &2PM-8PM. జీ॥9-10వేలు. ✆ 8332015555.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీసు నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్, యడవల్లి ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. సెల్: 93906 33593.

రాజా హిందుస్తాన్ నిధి బ్యాంక్ బాపట్ల, కర్లపాలెం, చందోలు, పొన్నూరు బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 99120 30414, 84668 33137.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి ఓపెన్‌ప్లాట్లు, ఫామ్ ల్యాండ్స్ అమ్ముటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచికమీషన్ ఇవ్వబడును. 93915 26523.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

ఇంట్లో వంట చేయుటకు అనుభవం గల మహిళా వంటమనిషి కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మం). Contact ✆ 98662 67599.

ఏరిన్ ఆగ్రో లిమిటెడ్. చెన్నకేశవ MKTG ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ Exe's కావలెను. (Exp/Fresher), అర్హత ఏదీ డిగ్రీ/BSC Agri/అగ్రి డిప్లొమా. తెనాలి, మంగళగిరి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె గ్రామాల వారికి ప్రాధాన్యత. Ph: 99631 11817, 99082 66391.

గుంటూరు టౌన్‌లో కోడిగుడ్ల షాపు నందు పనిచేయుటకు క్యాషియర్, కోళ్ళఫారం నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ కావలెను. షాపు నం: 38 NTR స్టేడియం, బృందావన గార్డెన్స్, గుంటూరు - 7. ఫోన్: 9346227777.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్ సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు, వసతి సౌకర్యం కలదు. ✆ 80080 61818.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ వయస్సు 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్ర॥. ✆ 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి.వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర॥ ✆ 89784 80435.

గుంటూరు, మిర్చియార్డ్ దగ్గరలో లక్ష్మీనగర్ 1వ లైన్ లోని ఆఫీస్ మరియు ఫీల్డ్ నందు "మిర్చి & పౌడర్ ఎక్స్‌పోర్ట్ ఆఫీస్" నందు పనిచేయుటకు హిందీ వచ్చిన స్టాఫ్ కావలెను. Resume వాట్స్ అప్ చేయ్యగలరు. 99899 27956.

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవమున్న డ్రైవర్, ఆఫీస్‌బాయ్ కావలెను. 99899 99057, 81433 45677.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు 1) రిసెప్షనిస్ట్ 2) ఫార్మసిస్ట్ 3) నర్సులు 4) ఆయాలు కావలెను. 85199 93945.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, వెయిటర్స్, మోరి పనివారు మరియు ఆల్‌రౌండ్ టిఫిన్ మాస్టర్స్ కావలెను. ✆ 63050 54647.

గుంటూరు టౌన్‌లో పెట్రోలు బంకులో పనిచేయడానికి అనుభవం కల పెట్రోల్ కొట్టగలిగిన క్యాషియర్ కావలెను. PF, ESI సౌకర్యం కలదు. 96520 63879.

గుంటూరులోని బార్ లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, లిక్కర్ బాయ్స్ కావలెను. ✆ 81431 98968, 95732 71161.

నరసరావుపేట, ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, లేడీటెలికాలర్స్ కావలెను Ph: 7989476799.

WANTED
A Reputed Food Exports Company Require
☞ Exports Manager
☞ Finance Manager
☞ Procurement Manager
Also Invited applications for other staff categories.
Salary best in the industry
Candidates with relevant experience can send their resumes to
MMK FARMS PVT. LTD.
#54-15-3, Ring Road, Vijayawada-8
e-mail: mmkfrms@rediffmail.com
✆ 9010394000

కావలెను
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని నిర్మాణ సంస్థ నందు పని చేయుటకు అర్హత, అనుభవం కల సిబ్బంది కావలెను.
అకౌంటెంట్
సివిల్ ఇంజనీర్స్
పనిచేయవలసిన ప్రాంతము
గుంటూరు, హైదరాబాద్
పరిసర ప్రాంతములు
(Construction & Venture Developement)
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో దరఖాస్తులను పంపగలరు.
email :
sivaram1359@gmail.com
షణ్ముఖ సాయి కన్‌స్ట్రక్షన్స్

DRIVERS

కారు నడిపేందుకు అనుభవం గల డ్రైవర్ కావలెను. నూతక్కి గ్రామం, మంగళగిరి (మండలం) నందు వసతి సౌకర్యం కలదు. ✆ 98662 67599.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి చార్‌ధామ్, నేపాల్+ముక్తినాథ్, కర్నాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్. ✆ 93983 36779.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

వెలమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

విజయనగరం మీదుగా విశాఖకు బస్సు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి రైలు వంతెన ప్రారంభం కావడంతో విజయనగరం మీదుగా విశాఖకు నేరుగా పాలకొండ నుంచి ఆర్టీసీ బస్సులు నడవనున్నాయి. ఆదివారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని డిపో మేనేజరు మూర్తి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. వంతెన శిథిలం కావడంతో గర్భాం, శ్రీకాకుళం జిల్లా చిలకపాలెం మీదుగా బస్సులు తిరిగేవి. దీంతో ప్రయాణికులు అదనంగా 30 కి.మీ వరకు ప్రయాణించాల్సి వచ్చేది.

ప్రయా(స)ణ ప్రాంగణాలు

సరిపడని బస్సులు.. మరుగుదొడ్ల వద్ద ఇబ్బందులు.. చాలని కుర్చీలు.. ఇదీ ఉమ్మడి జిల్లాలో పలు ఆర్టీసీ కాంప్లెక్సుల్లో పరిస్థితి. పండగ వేళ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే దృష్ట్యా అధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాల్సి ఉంది.

కాంప్లెక్సు: పార్వతీపురం

☛ నిత్యం ప్రయాణికులు(సుమారు) : 41 వేలు

◆ దుకాణాల్లో ధరలు: ఎమ్మార్పీకే విక్రయిస్తున్నారు.

● ఇబ్బందులు: సాధారణ సమయంలో కుర్చీలు సరిపోతాయి. పండగలు, ఉత్సవాల సమయంలో కొరత ఏర్పడుతోంది. తాగునీటికి ఒకచోటే మూడు ట్యాప్‌లు ఉన్నాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సరిపడవు.

★ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లకు తలుపులు సరిగా ఉండడం లేదు. ఉన్న ఒకటి, రెండు గదులతో మహిళలు, పురుషులు ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్‌ప్రాంగణం

పాలకొండ

☛ 12 వేలకు పైగా

◆ ఎమ్మార్పీకే ఇస్తున్నారు.

● ప్రయాణికులకు సరిపడా కుర్చీలు లేవు. కేవలం ట్యాంకు నీరు మాత్రమే అందిస్తున్నారు. సరిపడా మరుగుదొడ్లు లేవు. ఒక్కటి మాత్రమే అందుబాటులో ఉంది. రాత్రి 10 వరకు ప్రయాణికులు రాకపోకలున్నా సాయంత్రం 6 గంటలకే దాన్ని మూసివేస్తున్నారు. ఆవరణ అపరిశుభ్రంగా ఉంది.

వినియోగంలో లేని మరుగుదొడ్లు

– న్యూస్‌టుడే, పాలకొండ

పార్వతీపురం కాంప్లెక్స్‌లో ప్రయాణికుల రద్దీ

సాలూరు

☛ 5 నుంచి 8 వేలు

◆ ఎమ్మార్పీకే ఇస్తున్నారు.

● నీటి పథకం వద్ద అపరిశుభ్రంగా ఉంది. దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేదు. సమీప మండలాలకు గతంలో 7 నుంచి 8 ట్రిప్పులు తిరిగేవి. ప్రస్తుతం 2 వరకు మాత్రమే నడుస్తున్నాయి. జిల్లా కేంద్రానికి ఎక్స్‌ప్రెస్ సౌకర్యం లేదు. పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, గ్రామీణ ప్రాంతాలకు సరిపడా బస్సులు లేవు.

★ వందల సంఖ్యలో ప్రయాణికులకు రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. రాత్రి సమయాల్లో అంధకారం నెలకొని స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. – న్యూస్‌టుడే, సాలూరు

బొబ్బిలి

☛ నాలుగు వేలమంది

◆ ఎమ్మార్పీకే విక్రయిస్తున్నారు.

● తాగునీటికి కేవలం రెండు ట్యాపులు మాత్రమే ఉన్నాయి. వాటి నుంచి పరిశుభ్రమైన నీరు రాక వినియోగించడం లేదు. కాంప్లెక్సు ఇరువైపులా ఆర్టీసీ మరుగుదొడ్లను నిర్మించినా తాళాలు వేసి ఉన్నాయి. పే అండ్ యూజ్ విధానంలో ఉన్న మరుగుదొడ్డి మాత్రమే పనిచేస్తోంది. టీవీలు పనిచేయడం లేదు. తెర్లాం, బలిజిపేట, మక్కువ, పార్వతీపురం, విశాఖ వైపు వెళ్లేందుకు పండగ పూట సర్వీసులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

మా ఊరు.. మా బాధ్యత

వీధుల పేర్ల బోర్డులతో యువజన సంఘం సభ్యులు

నేటి తరం కొందరు చెడు వ్యసనాలకు బానిసై సొంత కుటుంబాలనే పట్టించుకోని తరుణంలో మా ఊరు మా బాధ్యత అంటూ అక్కడి యువకులు కదిలారు. గ్రామ సమస్యలపై నడుం బిగించారు గరుగుబిల్లి మండల కేంద్రానికి చెందిన యువత. యువసేనా సంస్థ పేరుతో సేవాసంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి కాలనీ పేరుతో బోర్డులను తయారు చేయించి సర్పంచి కె.ఇందుమతితో ప్రారంభించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. బస్టాండు, కోనేరు, హిక్కింవలస, ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాల వద్ద బెంచీల ఏర్పాటు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పోటీ పరీక్షలకు సంసిద్ధమయ్యే విద్యార్థులకు పుస్తకాలు అందించడంతో పాటు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.

– న్యూస్‌టుడే, గరుగుబిల్లి

సీటుకో రేటు.. రూటే సెపరేటు

భారీగా టికెట్ ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెల్స్

ఈనాడు, విజయనగరం

సంక్రాంతికి మూడు రోజుల ముందే కొందరు ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు పండగ చేసుకుంటున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడిన వారు ఉమ్మడి జిల్లా పరిధి సొంతూళ్లకు కుటుంబాలతో తరలి వస్తారు. ఇదే అదనుగా ఛార్జీలతో పిండేస్తున్నారు.

ఏటా సంక్రాంతికి ఉమ్మడి జిల్లాకు 1.60 లక్షల మందికి పైగా సొంతూళ్లకు వస్తారని అంచనా. వీరిలో సొంత వాహనాలు, రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో 60 వేల మంది ప్రయాణిస్తారు. మిగిలిన లక్ష మందికి ప్రైవేటు వాహనాలే దిక్కు.

● సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయనగరానికి ప్రైవేటు బస్సులో సీటర్ ఛార్జీ రూ.1,400 నుంచి రూ.1,600.. స్లీపర్‌కు రూ.2 వేలు వరకు ఉంటుంది. ఈ సంక్రాంతికి ఓ ట్రావెల్స్ సంస్థ ఏకంగా నాలుగు రెట్లు పెంచేసింది. హైదరాబాద్ నుంచి విజయనగరానికి రూ.6,000 వసూలు చేస్తోంది.

● మరో సంస్థ హైదరాబాద్ నుంచి విజయనగరానికి సీటర్‌కు రూ.3,499 నుంచి రూ.3,999 వసూలు చేస్తోంది.

■ అడ్డగోలుగా పెంచిన ఛార్జీలతో హైదరాబాద్ నుంచి విజయనగరానికి ఒక్కో కుటుంబానికి రానూ పోనూ రూ.50 వేలు దాటుతోంది. పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, పాలకొండ, చీపురుపల్లి, రాజాం పట్టణాలకు వెళ్లాలంటే మరో రూ.అయిదారు వేలు అదనం.

■ గతంలో రూ.1,200 నుంచి రూ.1,400 ఉన్న టికెట్ ధరను దూరాన్ని బట్టి మూడు, నాలుగు రెట్లు పెంచి వసూలు చేస్తున్నారు.

■ విజయవాడ, గుంటూరు, తిరుపతి, రేపల్లె, చీరాల, భీమవరం, నర్సాపురం, రాజమహేంద్రవరం నుంచి వచ్చివెళ్లేందుకు ఒక్కో టికెట్‌పై రూ.2,500 నుంచి రూ.4,000 వరకు పెంచారు.

■ విజయవాడ, గుంటూరు నుంచి విజయనగరానికి ఒక్కో సీటుకు రూ.4 వేలు చెల్లించాల్సి వస్తోంది. ఇదేంటని ప్రశ్నిస్తే పండగ వేళ అంతేనని ప్రైవేటు ట్రావెల్స్ ఉద్యోగులు బదులిస్తున్నారు.

■ హైదరాబాద్ నుంచి విజయనగరం, పార్వతీపురం, రాజాం, పాలకొండ పట్టణాలకు నాన్ ఏసీ బస్సుల్లో రూ.1,000 నుంచి రూ.1,200, స్లీపర్ ఏసీ రూ.1400 నుంచి రూ.1,600 ఉండేది. ఇప్పుడు అడ్డూఅదుపూ లేదు.

ఆన్‌లైన్‌లో ఒకలా.. బుకింగ్ మరోలా..

☛ ఆన్‌లైన్ బస్ బుకింగ్ వెబ్‌సైట్లలో తక్కువ ధర చూపుతున్నారు. బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే ధరలు చూసి అవాక్కవుతున్నారు. టికెట్లను బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.

☛ పార్వతీపురానికి చెందిన ప్రైవేటు సంస్థ ఉద్యోగి హైదరాబాద్ నుంచి వచ్చేందుకు ఆన్‌లైన్‌లో టికెట్‌కు ప్రయత్నిస్తే నాన్ ఏసీ సీటర్ రూ.2,999 చూపిస్తున్నా బుకింగ్ ఆప్షన్‌లో రూ.3,299 ఉంది. అదే బస్సులో సింగిల్ బెర్త్ రూ.4,299, డబుల్ బెర్త్ రూ.3,999 చూపించింది.

☛ గుంటూరులో స్థిరపడిన రాజాం వాసి విశాఖపట్నం వరకు వచ్చేందుకు టికెట్ ధర రూ.4 వేలు ఉండడంతో తలపట్టుకున్నారు.

గంట గంటకూ మార్పు

ఆన్‌లైన్‌లో బస్సు టికెట్ల కోసం ప్రైవేటు ట్రావెల్స్ వెబ్‌సైట్లలో గంట గంటకూ ధరలు మారుతున్నాయి. ఒక సంస్థ సైట్‌లో హైదరాబాద్ నుంచి విజయనగరానికి బెర్త్ రూ.5,499 చూపిస్తే.. అదే బస్సులో మధ్య సీటు రూ.3,979, చివరలో సీటు ఛార్జీ రూ.3,539 చూపిస్తోంది. మరో గంట తర్వాత అదే సైట్ ఓపెన్ చేసి పరిశీలిస్తే చాలా వ్యత్యాసం ఉంటోంది.

తొక్కుడు బిళ్ల.. ఏడుపెంకులాట ఆడేద్దాం రండి..

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న మంత్రి సంధ్యారాణి, తదితరులు

తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి. ఈ మూడు రోజులు గ్రామాలు సందడితో కళకళలాడతాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, ఇంటి ఆడబిడ్డలు, అల్లుళ్లు, మనవలతో లోగిళ్లు ఆనంద వాతావరణంతో నిండుతాయి. ఇటువంటి సమయంలో తెలుగు వారి జీవితంలో భాగమైన, నేటితరం మర్చిపోతున్న క్రీడలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలకు ప్రభుత్వం సిద్ధమైంది. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, సాలూరు

★ జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోనూ ఆదివారం సంప్రదాయ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఆసక్తి, ప్రావీణ్యం ఉన్న యువత, విద్యార్థులు, ఉద్యోగులు ఉదయం 8 గంటలకు హాజరుకావాలి. ఇందులో ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ★ జిల్లాస్థాయి పోటీలు 12వ తేదీ(సోమవారం) పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. వివరాలకు డీఎస్‌డీవో కార్యాలయంలో సంప్రదించాలి.

జిల్లాలో సంప్రదాయ క్రీడా పోటీలను ఎంతో ఆసక్తికరంగా నిర్వహించాలని గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి అధికారులకు సూచించారు. శనివారం ఆమె తన నివాసంలో క్రీడా పోటీల గోడ పత్రికలను ఆవిష్కరించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏ ఆటలంటే..

● మహిళలకు తొక్కుడు బిళ్ల, కర్రసాము, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్

● పురుషులకు లాగోరి (ఏడుపెంకులాట), గాలిపటాలు, టగ్ ఆఫ్ వార్

ఆనందం.. అంబరాన్ని తాకేంత!



సీతంపేటలోని ఎన్టీఆర్ సాహస ఉద్యాన పార్కు(అడ్వెంచర్ పార్కు) పర్యాటకులను రా..రమ్మంటూ ఆహ్వానిస్తోంది. పలు క్రీడలు బాలలను అబ్బుర పరుస్తున్నాయి. సంక్రాంతి పండగ వేళ ఉద్యానం సందడిగా మారింది. ఆవరణలోని క్లైంబింగ్ వాల్ వద్ద ఓ బాలుడి సాహస ప్రయాణమిది.

– న్యూస్‌టుడే, సీతంపేట

మన్యం.. మాన్యం మాయం!

ప్రస్తుత పరిస్థితుల్లో పల్లె ప్రాంతాల్లో ఎకరా భూమి ఉంటే లక్షాధికారి. పట్టణాల్లో అయితే కోటీశ్వరుడు. అటువంటిది.. వేల ఎకరాల భూములున్న ఆలయాలు మాత్రం ధూప, దీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు. దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల భూములు ఆక్రమణదారుల చెరలో చిక్కుకుని.. ఆదాయం సమకూరడం లేదు. వీరికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో సంబంధిత శాఖ చోద్యం చూస్తోంది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, బెలగాం

ఆస్తులున్నా.. అభివృద్ధికి నోచుకోని పార్వతీపురంలోని సత్యదేవుని ఆలయం

అక్రమార్కుల చేతిలో 2,453 ఎకరాలు

చోద్యం చూస్తున్న దేవాదాయశాఖ అధికారులు

జిల్లాలో మొత్తం 15 మండలాల్లో దేవాదాయశాఖ పరిధిలో 179 ఆలయాలు ఉండగా.. 9,848 ఎకరాల భూములున్నాయి. ఇందులో 1,762 ఎకరాల పల్లం, 1,288 ఎకరాల మెట్టు ఉన్నట్లు దస్త్రాలు చెబుతున్నాయి. కొండలు, అటవీ ప్రాంతాలకు సంబంధించి 488, ఇతర 5,641 ఎకరాల వరకు ఉంది. అలాగే దేవాలయాలున్న పరిసర ప్రాంతాల పరిధిలో 11,127 చదరపు గజాల స్థలం ఉంది. వీటిలో 2,453 ఎకరాల భూమి ఆక్రమణదారుల చేతుల్లో ఉన్నట్లు దస్త్రాలు చెబుతున్నాయి.

★ టైటిల్ వివాదంలో మరో 686 ఎకరాల వరకు ఉంది. కొన్నిచోట్ల కోర్టు కేసులు నడుస్తున్నాయి. మాన్సాస్ ట్రస్ట్, సాలూరు మండలం పారమ్మకొండకు చెందిన భూములు వివాదంలో ఉన్నాయి.

చర్యలు తీసుకుంటాం: దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. భూ ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం. ఆస్తులున్న ఆలయాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. రైతుల నుంచి రావాల్సిన రుసుముపై దృష్టిసారిస్తాం. – **రాజారావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి**

లీజు ఆదాయం రూ.లక్షల్లోనే..

జిల్లాలో దేవాలయాలకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన భూమి 3,051 ఎకరాల్లో ఉంది. లీజుకు ఇచ్చిన భూములు 587 ఎకరాలు. వీటి ద్వారా ఏడాదికి రూ.17 లక్షల మేర ఆదాయం వస్తోంది. సక్రమంగా రుసుము చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకుంటే రూ.కోట్లలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. దేవాలయాలకు పూర్వవైభవం రావాలంటే దేవుడి భూముల నుంచి సక్రమంగా ఆదాయం వచ్చేలా ఇకనైనా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

అతివ.. అందుకో సంక్రాంతి కానుక

వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్ట్ ద్వారా అతివలకు తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులు సంక్రాంతి కానుకగా అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. రూ.1,280 విలువల చేసే 18 రకాల నిత్యావసర సరకులు రూ.1000కే అందించనున్నారు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏపీఎంలు సతీష్, వెంకట్ ఆధ్వర్యంలో వీవోఏలు, మహిళలు కలిసి వెయ్యి కిట్లు తయారు చేశారు. కావాల్సిన వారికి డోర్ డెలివరీ చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

వందేళ్ల క్రికెట్ సంబరం

విజేత జీఎల్ పురం

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల వేడుకల్లో భాగంగా నిర్వహించిన డిగ్రీ కళాశాలల పూల్-సి క్రికెట్ పోటీలు నగరంలోని అయోధ్యా మైదానంలో శనివారం సందడిగా ముగిశాయి. ఈ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(జీఎల్ పురం), డాక్టర్ వరలక్ష్మీ డిగ్రీ కళాశాల (ఎస్.కోట) జట్లు ఫైనల్‌కు చేరుకోగా, జీఎల్ పురం జట్టు విజేతగా నిలిచింది. ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.సాంబశివరావు, పీడీ రామకృష్ణలు ఇరు జట్లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత జట్టుకు రూ.30 వేలు ప్రకటించారు. పూల్-సి నుంచి జీఎల్ పురం జట్టు జోనల్ పోటీలకు అర్హత సాధించింది.

విన్నర్, రన్నర్ జట్లతో ఎంఆర్.కళాశాల ప్రిన్సిపల్ సాంబశివరావు

జోనల్, సెంట్రల్ జోనల్ పోటీల్లో విజయం సాధిస్తే.. రూ.50 వేలు, రూ.లక్ష నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ

తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జీఎస్టీ 5% అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

9000866020, 8008597609

ఓవరాల్ ఛాంప్ మాదే

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహించిన అంతర పశువైద్య కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీలు శనివారం ముగిశాయి. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్వీవీయూ వీసీ జేవీ రమణ, విద్యార్థి విభాగం డీన్ వి.వైకుంఠరావు, పర్యవేక్షకుడు బి.జయచంద్ర, గరివిడి కళాశాల అసోసియేట్ డీన్ ఎం.శ్రీను, విద్యార్థి విభాగం ప్రతినిధి వై.అంబేడ్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా పోటీల్లో తిరుపతి పశువైద్య కళాశాల, సాంస్కృతిక, సాహిత్య విభాగంలో గరివిడి విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. బాలికల విభాగం అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్లుగా గరివిడి విద్యార్థిని ఎం.ప్రణీత, తిరుపతి విద్యార్థిని జి.అంజలి సంయుక్తంగా నిలిచారు.

బహుమతి అందుకుంటున్న గరివిడి కళాశాల విద్యార్థులు

(c) eenadu

బస్టాండ్లలో ఫీట్లు.. స్టేషన్లలో పాట్లు

పార్వతీపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

పండగకు మరో మూడు రోజులే ఉంది.. విద్యాలయాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు, ఉద్యోగులు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు బస్టాండ్, రైల్వేస్టేషన్లకు పోటెత్తారు. బస్సు, రైళ్ల కోసం వచ్చే ప్రయాణికులతో కిటకిటలాడాయి. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు ఫీట్లు చేయక తప్పలేదు. కొందరు కిటికీల ద్వారా బస్సులు ఎక్కితే.. మరికొందరు కిటికీల్లోంచి లోపలకు వెళ్లారు. రైల్వేస్టేషన్ ప్రాంగణం రద్దీ కారణంగా పండగ హడావుడి కనిపించింది. రద్దీకి అనుగుణంగా సర్వీసులను పెంచుతామని ఆర్టీసీ అధికారులు వెల్లడిస్తున్నారు. భద్రతపై రైల్వే పోలీసులు స్టేషన్‌లో సూచనలిచ్చారు.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరం ఆర్టీసీ బస్టాండులో బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల అవస్థలు

ప్లాస్టిక్ పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆధునిక సాంకేతికతతో ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగానికి ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తులు తయారు చేస్తామని నెదర్లాండ్ దేశానికి చెందిన అన్నా లెగ్‌లాండ్ తెలిపారు. కొత్త కొప్పెర్లలో నెలకొల్పిన గ్రీన్ ప్లాస్టిక్ పరిశ్రమలో పాలిథిన్ వ్యర్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను శనివారం ఆమె ప్రారంభించారు. దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. కుర్చీలు, బెంచీలు, టైల్స్ తయారీపై యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. క్యాంపస్ ఛాలెంజ్ ఆధ్వర్యంలో విజయనగరం రోటరీ క్లబ్ సహకారంతో ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. పరిశ్రమ ఇన్‌ఛార్జి శర్మ, సంస్థ సభ్యులు జీస్ రిమ్మిట్స్, టిన్‌కీ హిల్‌జెన్‌కస, సాయికొరియన్ అధ్యక్షుడు డి.వి.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఉత్పత్తులపై వివరిస్తున్న అన్నా లెగ్‌లాండ్

ఏళ్లుగా ఎదురుచూపులు... అవస్థలతో రాకపోకలు!

- ప్రయాణికులకు తప్పని పాట్లు
- స్త్రీ శక్తి పథకానికి ఈ ప్రాంత మహిళలు దూరం

సీతంపేట, కురుపాం గ్రామీణం, వీరఘట్టం, పాలకొండ, పార్వతీపురం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆర్టీసీ సేవలు చాలా గ్రామాలకు దూరమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో పలు కారణాలతో బస్సు సర్వీసులు నిలిపివేయడంతో రాకపోకలు సాగించడానికి స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామస్థులు నిత్యం అవస్థలతో ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. ఆదాయం అధికంగా వచ్చే ప్రాంతాలకు సైతం సర్వీసులు రద్దు చేయడంపై ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే నాథుడు లేక ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

బస్సులు లేక ఇక్కట్లు

కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకానికి ఆయా ప్రాంతాలకు చెందిన మహిళలు, విద్యార్థినులు దూరమవుతున్నారు. నివాస ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంత మహిళలకు అధిక శాతం నష్టం కలుగుతోంది.

సర్వీసులు ఆపేసిన ప్రాంతాలు..

సీతంపేట మండలంలో శంభాం, తొత్తడి, కోతాం ప్రాంతాలకు గతంలో ఆర్టీసీ బస్సులు తిప్పేవారు. సుమారు ఏడేళ్ల నుంచి వాటిని రద్దు చేశారు. ఈ ప్రాంతంలో సుమారు 70 గిరిజన గ్రామాలు ఉన్నాయి. సంతను నిర్వహించే రోజుల్లో మరింత ఇబ్బంది కలుగుతోందని పలువురు అంటున్నారు. పూతికవలస-మర్రిపాడుకు తిరిగే బస్సులు సైతం ఎనిమిదేళ్ల కిందట నుంచి నిలిపివేశారు. ఈ ప్రాంతంలో సుమారు 60 గిరిజన గ్రామాలు ఉన్నాయి. మర్రిపాడు, పూతికవలసలో వారపు సంతలు జరుగుతుంటాయి. ఆ రోజుల్లో కష్టాలు కలుగుతున్నాయని వాపోతున్నారు.

★ కురుపాం మండలంలో కాగితాడ, ఉదయపురం రహదారుల పొడవునా గోతులు ఉన్నాయని ఆరేళ్లుగా సర్వీసులు ఆపేశారు.

★ వీరఘట్టం మండలం చిదిమిలో జరిగిన రచ్చబండ కార్యక్రమానికి 2010లో నాటి సీఎం రోశయ్య బస్సు సర్వీస్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులకే ఆపేశారు. పాలమెట్టతో పాటు వంగర మండలం శివ్వాం తదితర గ్రామస్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేవారు. బిటివాడకు సైతం ఇదే పరిస్థితి. రోడ్డు బాగైనా సర్వీసు పునరుద్ధరించలేదు.

★ పార్వతీపురం నుంచి వెలగవలస, పెద్దమరికి, పులిగుమ్మి, బందలుప్పిలకు బస్సు ఉండేది. రోడ్డు బాగోక సర్వీసు ఆపేశారు.

★ గుమ్మలక్ష్మీపురం మండలం లప్పిటిగోగూడది, జియ్యమ్మవలస మండలం టి.కె.జమ్ము గడ సింగుపురం గ్రామాలకూ ఇదే పరిస్థితి.

అధ్వానంగా కాగితాడ రహదారి

పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు..

తమ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు తిప్పాలని పలుమార్లు అధికారులను కోరుతున్నా ఫలితం లేకుండా పోతోంది. వేరే దారి లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నాం. అధికారులు చొరవ చూపాలి.
–ఎస్.మాలయ్య(టీఏసీ సభ్యుడు), చంద్రరావు, రంగనాథం, జి.సుధాకర్, సర్వేశ్వరరావు, తెదేపా నాయకులు, సీతంపేట మండలం

ఉన్నతాధికారులకు నివేదించాం

ప్రస్తుతం బస్సుల కొరత ఉంది. అదనంగా అవసరమని ఉన్నతాధికారులకు ఇప్పటికే నివేదించాం. కొత్తగా బస్సులు కేటాయిస్తే అవసరమైన ప్రాంతాల్లో నడిపిస్తాం.
–బి.ఎస్.ఎన్.మూర్తి, డీఎం, పాలకొండ

పండగకు వస్తూ.. కానరాని లోకాలకు

రైలు ప్రమాదంలో జిల్లావాసి మృతి

భుజంగరావు (పాత చిత్రం)

సంతకవిటి, న్యూస్‌టుడే: రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. కాయకష్టం చేసి కుమార్తెకు వివాహం చేశారు.. కుమారుడిని డిగ్రీ చదివిస్తున్నారు.. భార్యాభర్తలు పొట్ట చేత పట్టుకుని, రాష్ట్రం కాని రాష్ట్రంలో కూలి పనులకు వెళ్లారు.. సంక్రాంతి ఆనందంగా చేసుకోవాలనుకుని స్వగ్రామానికి బయల్దేరిన వ్యక్తి రైలు ప్రమాదంలో మృతిచెందారు.

సంతకవిటి మండలం సోమన్నపేటకు చెందిన బూరాడ భుజంగరావు(49).. భార్య నారాయణమ్మ, కొంతమంది బంధువులతో కలిసి పది నెలల కిందట మహారాష్ట్రలోని బల్సర్‌లో బొంతలు కుట్టే పనికి వెళ్లారు. పండగకు స్వగ్రామం వచ్చేందుకు తెలంగాణ రాష్ట్రం కుమురం భీం జిల్లాలోని కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. వారు ఎక్కాల్సిన ఏపీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరు గంటలు ఆలస్యమైంది. దీంతో అంతా వేచి ఉన్న సమయంలో కాజీపేట నుంచి బళ్లారి వెళ్లే పాసింజర్ వచ్చి ఆగింది. కాలకృత్యాలు తీర్చుకునేందుకు భుజంగరావు ఆ రైలులోకి వెళ్లాడు. అది కదిలిపోవడంతో కంగారు పడి దిగే ప్రయత్నంలో రైలు, ప్లాట్‌ఫాం మధ్యలో పడిపోయాడు. కాళ్లు, చేతులు, తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు చెప్పారు.

వైకుంఠ నారాయణుడికి మహాహారతి

విజయనగరం రామనారాయణంలో శనివారం ధనుర్మాస పూజల్లో భాగంగా వైకుంఠనారాయణుడికి కుంకుమార్చన, తిరుప్పావై పాశుర పఠనం, విశేష హారతి పూజలు ఘనంగా నిర్వహించారు.

హస్తా నక్షత్రం సందర్భంగా విజయగణపతికి పంచామృతాలతో అభిషేకం చేశారు. గోవిందనామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

తెలుగు రాష్ట్రాల సీఎంల నిర్ణయం హర్షణీయం

జామి, న్యూస్‌టుడే: వివాదాలకు దూరంగా ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నదీ జలాలపై ప్రాజెక్టుల నిర్మాణానికి సామరస్య పూర్వకంగా నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం జామిలో ఆయన మాట్లాడుతూ పోలవరం పూర్తయితే ఏపీతోపాటు తెలంగాణకు నీరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం, తెలంగాణ సీఎం నదీ జలాల పరిష్కారానికి తామూ ముందుంటామని చెప్పడం హర్షణీయమన్నారు. వందల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని ఉపయోగించుకుంటే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మెరుగవుతుందన్నారు.

12న రామనారాయణంలో రంగవల్లుల పోటీలు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా విజయనగరం రామనారాయణంలో ఈ నెల 12న మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నారాయణం శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని, ఆసక్తి ఉన్న మహిళలు పాల్గొనాలని కోరారు.

గంజాయితో 8 మంది యువకుల అరెస్టు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద 15.765 కిలోల గంజాయితో 8 మంది యువకులను అరెస్టు చేసినట్లు సీఐ నారాయణరావు, ఎస్సై ప్రసాదరావు తెలిపారు. శనివారం రామభద్రపురం పోలీసు స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. పార్వతీపురం, సాలూరు, వంగర, రాజాం ప్రాంతాలకు చెందిన చీపురుపల్లి కనకరాజు, సాకేటి రామ్‌సోనికుమార్, పాలవలస శివకుమార్, బత్తిన నితీష్‌కుమార్, సురాపాటి సాయికుమార్, గాడి ప్రదీప్, ఎస్.మణి, పెదపాటి విజయ్ ఒడిశా రాష్ట్రం సుంకిలో గంజాయి కొనుగోలు చేసి, మూడు ద్విచక్రవాహనాల్లో తరలిస్తుండగా కొట్టక్కి వద్ద పట్టుకున్నామన్నారు. వీరితో పాటు మరో ఏడుగురు ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. యువకులు గంజాయి తాగడంతో పాటు కొంత అమ్ముకోవడానికి తీసుకెళ్తున్నట్లు తేలిందన్నారు. మూడు ద్విచక్రవాహనాలు, 6 చరవాణులు, రూ.1,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

సంక్రాంతి సందడి

జియ్యమ్మవలస మండలంలోని పెదమేరంగి కూడలిలో ఉన్న ఓ ప్రైవేటు హైస్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా డూడూ బసవన్నలు, ఎడ్లబళ్ల అలంకరణలు, విద్యార్థులు వేసిన హరిదాసుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. భోగి మంటలు, రంగవల్లులతో పండగ శోభ వచ్చింది. విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు, థింసాతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో-1 డి.గౌరునాయుడు, ప్రిన్సిపల్ శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

భోగి వేడుకల్లో చిన్నారులు

విద్యార్థుల థింసా నృత్యం

పల్లె పిలుస్తోంది..
పండగ వేళయ్యింది!

పల్లెలు సందడిగా మారాయి. ఉపాధి తదితర అవసరాల నిమిత్తం వలస వెళ్లిన ప్రజలంతా సంక్రాంతికి సొంత ఊరికి వస్తున్నారు. విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఉద్యోగులు రైలు, బస్సుల్లో పట్టణానికి చేరుకుంటున్నారు. ఇక్కడి నుంచి ఆర్టీసీ బస్సులు, ఆటోల్లో పల్లెకు పయనం అవుతున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

రైలు దిగి వస్తున్న వలస కూలీలు

ఆర్టీసీ అదనపు బస్సులు

పాలకొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్సు ప్రయాణికులతో శనివారం రద్దీగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయాణికుల రాకపోకలు అధికంగా సాగాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పాలకొండ డిపో పరిధిలో 85 బస్సులు, పార్వతీపురం 97, సాలూరు 78 బస్సులు ఉన్నాయి. పండగ సీజన్ కావడంతో ఒక్కో డిపో పరిధిలో అదనంగా 8 బస్సులను నడపనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

రద్దీగా ఉన్న ఆర్టీసీ కాంప్లెక్సు

అగ్ని ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి

నారాయణమ్మ (పాతచిత్రం)

వీరఘట్టం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నడుకూరు గ్రామానికి చెందిన వృద్ధురాలు సాధు నారాయణమ్మ(75) రెండు రోజుల కిందట చలి మంట కాగుతుండగా చీరకు నిప్పంటుకుంది. తీవ్ర గాయాలవ్వడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు తెలిపారు. ఈమెకు వివాహమైన ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భర్త గతంలో మరణించడంతో ఒక్కరే జీవిస్తున్నారు.

గజరాజుల బీభత్సం

కొమరాడ, న్యూస్‌టుడే: మండలంలోని గంగరేగువలస సమీపంలో బొప్పాయి, పోకచెక్కల తోటల్లో మొక్కలను ఏనుగులు శనివారం ధ్వంసం చేశాయి. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన అంతర పంటను నాశనం చేశాయని రైతు కందులపాటి సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు బెర్రీ ఆపిల్స్ తోటలో మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన పరికరాన్ని విరగ్గొట్టాయన్నారు. వీటిని దూరంగా తరలించేలా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్థులు డిమాండు చేస్తున్నారు.

ఏనుగులు ధ్వంసం చేసిన పోకచెక్క, బొప్పాయి మొక్కలు

భావితరాలకు వారధి కావాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కనుమరుగవుతున్న ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదఖర్జ క్రీడామైదానంలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయ యువ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. మూడు రోజుల సమ్మేళనంలో భాగంగా శనివారం అడవి దేవతలకు పూజలు చేసి, ప్రారంభించారు. అరకు, పాడేరు, సీతంపేట, శ్రీకాకుళం ప్రాంతాల నుంచి గిరిజన కళా బృందాలు వచ్చి నృత్య ప్రదర్శనలిచ్చాయి. యువతకు వాలీబాల్, ఆర్చరీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీనమయ్య, సంస్థ ప్రతినిధి సన్యాసిరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గౌరీశంకరరావు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న యువత

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బిజినెస్ పార్ట్‌నర్స్ కావలెను. లైఫ్‌ఇన్సూరెన్స్ రంగంలో 30-60ఏళ్లు / 10వ తరగతి & పైగా స్థిర ఆదాయం + అపరిమిత కమీషన్ రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, నిరుద్యోగులకు ప్రాధాన్యత. ✆ 9347964506.

EDUCATION

COACHING CENTRES

Gate-2026 at VZM free Coaching Register www.vrk-gateacademy.com (VRK Gate & ESE Academy) VZM. C: 9347519652, 9347549652.

FINANCIAL SERVICES

బ్యాంక్ / ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆ 9121314141

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

INDUSTRY

Industrial Plot 2400 Yds., 30 HP Power, 3500 Sft. Shed E/F Bore well & Compound Wall for Sale in IDA Nellimarla, Vizianagaram @ 9110520262.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్, జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు నేర్పబడును అడ్మిషన్లు ప్రారంభం సెంట్రల్ స్కూల్ బాలాజీనగర్ VZM 9966666659, 9394789246

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా ,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FLAT FOR SALE

అయ్యకోనేరు దక్షిణ గట్టు, ఉత్తర గట్టు వద్ద మరియు ధర్మపురి 80Ft. రోడ్డుకు అతి దగ్గరలో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 7995588192.

1050 స్క్వేర్ ఫీట్ బ్యూటిఫుల్ ఫ్లాట్ ఫర్ సేల్ ఇన్ పూసపాటి రెసిడెన్సీ, దస్సనపేట, విజయనగరం. ✆ 8309135382

For sale (immediate) well maintained 2BHK flat (1065 Sq.ft) (Negotiable) ✆ 9666692035.

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, బస్ స్టాప్ దగ్గర, బాసర కాలేజ్ వెనుక, "రాయల్ అబోడ్స్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 1120 చ॥అ॥ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 46.34 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.504 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

FLATS FOR SALE
MADHURAWADA
P.M. PALEM
2 BHK 1000 Sft S/F @ 43L
2 BHK 1050 Sft E/F @ 52L
3 BHK 1370 Sft N/F @ 62L
3 BHK 1550 Sft W/F @ 86L (GATED COMMUNITY)
2 BHK 1180 SFT N/F @ 50L
9494432404

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹ 2490/- మాత్రమే.సెల్: 9490945839, 8985388669

VUDA / అయ్యప్పనగర్ - పూల్‌బాగ్ / 2BHK ఫ్లాట్ / నార్త్ ఫేసింగ్ / 1000 sft / ✆ 8374852662

HOUSE FOR SALE

Independent House for Sale. 267 Sq.Y N/F, Ground/ First floor, K.L.Puram, VZM Cell: 8074031348, 9705563456.

ఉడా ఇండిపెండెంట్ హౌసెస్ ఫర్‌సేల్ 2 BHK, రెడీ టు ఆక్యూపై, 1.5KM ఫ్రమ్ గంటస్తంభం, VZM. Cont: 9652265417.

99 లక్షలు విల్లా/2 ఫ్లోర్స్ ఇల్లులు VZMలో అమ్మకానికి కలదు. RTC కాంప్లెక్స్‌కి 5.5km జమ్మునారాయణపురం (ఎయిర్‌పోర్ట్ దరి) ఉడా. లోన్‌కలదు ✆ 8349269269

విజయనగరం ప్రియనగర్ కాలనీ D మార్ట్‌దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. SBI బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 9441749727.

LAND FOR SALE

SITE FOR SALE
రాజాం నుండి రణస్థలం వెళ్ళే రోడ్డు మార్గములో (లక్ష్మీపురం - నందబలగ) 2.1/2 (రెండున్నర ఎకరాలు) స్థలం అమ్మకమునకు కలదు.
Contact: 9440561740 9603879140

6 acres mango/teak farm with 1 borewell at Tekkalivalasa, 7 kms from Rajam. Next to NH4. 35 lakhs/ac, nego. Call: 9845356733

గజపతినగరం టు సాలూరు హైవే నుండి 1/2 KM దూరంలో 5 ఎకరాల Land అమ్మకంనకు కలదు. Per Acr: 45 లక్షలు. ✆ 8555884749, 9490663237.

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

Vijayanagaram, Gurla Village Main Road 1838 Sq.Yds. VUDA Site for Sale. Contact: 7207808080.

CMR Layout 267 Sq.Y (40x60) S/F, Site for sale Near to Vizag Road, Vizianagaram Cell: 8074031348, 9705563456.

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కి జస్ట్ 7KM దూరంలో హైవేను ఆనుకొని VMRDA & RERA approved Open Plots. ✆ 7842258866.

కస్టమర్ దేవుళ్ళకు ఆహ్వానం. చెల్లూరు జం॥, VZM-VSP హైవేకు ప్రక్కన గల మా నూతన VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో ప్లాట్లను అమ్ముటకు మెగా కస్టమర్‌మేళా ఈ ఆదివారం 11-1-26 న నిర్వహిస్తున్నాము కావున మీరు కుటుంబ సమేతంగా విచ్చేసి కంపెనీ ధరలకే ప్లాట్లు పొందాలని మామనవి. 8883375999.

North East Corner 267 Sqyards Kanapaka Near Vizianagaram Collector Office, Vizianagaram AP. Contact: 9989932507.

High Way facing 261 Sq.Y site (VMRDA approved) AKSHAYA NAGAR in Nelivada, Bondapalli (Md.), VZM for sale. Contact: 9676743732.

International Airport 1KM Lowest Price 220N, 267E, 195W (Future GVMC) Araku, 1.1AC for Resorts, Hotels. Owner: 9000257501.

600 Sq.yds. Sea View Plot at Bheemili Prime VLT Paid, Clear Title & Bank Loan Eligible. ✆ 8074507091.

OPEN PLOTS FOR SALE
Fully developed and ready to construct sites are available in heart of the city, Opp. D-Mart, Vizianagaram
LANSUM
SRI SARVARAYA ANANTHA VIHAR
Hurry up limited plots are available
Call: 93460 38244 93460 38221 93460 38249

భోగాపురం NH16కి 1KM& ఎయిర్‌పోర్ట్‌కి 6KM దగ్గరలో 60' తారురోడ్‌కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకం, ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 9492746527

గరివిడి దగ్గర VMRDA Plots & తగరపువలస భీమిలి వెళ్ళే రోడ్డు VMRDA Villas, Plots (EMI)లో అమ్మకము కలవు. ✆ 9701519395.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

బొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు 1 కి.మీ దూరంలో ప్రభుత్వ రేట్‌కు 500 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకం. నివాసానికి అనుకూలం (నో బ్రోకర్స్) సెల్: 9030559399

KVR Estates వరలక్ష్మి నివాస్‌లో నార్త్‌ఫేసింగ్ విల్లా Plot for sale 311 గజాలు విజయనగరం Cont: 9493707594.

విజయనగరం టౌన్ రామనారాయణం టెంపుల్ వద్ద KVR లేక్‌వ్యూలో ఈస్ట్‌ఫేసింగ్ రోడ్డుపోటు ప్లాటు తక్కువరేటుకే అమ్మకం. ✆ 9493707594.

విజయనగరం కామాక్షినగర్‌లో కలెక్టర్ ఆఫీస్‌కి 2 km దూరంలో ఇంటి స్థలం అమ్మకానికి 150 గజాలు, గజం: 10,000/- ✆ 9440382416.

ఇంటికల నెరవేర్చుకునే అవకాశం VZM, దుప్పాడలో 162 గజాలు N/W కార్నర్‌ప్లాట్ రడీఫర్ కన్‌స్ట్రక్షన్, పొంగల్ Spl. గజం: 12,500/- ✆7799551096

COMMERCIAL SPACE FOR SALE

Commercial Space for Sale N/W facing 1565 Sft. with Car parking Dr Besent School, VZM for Sft. 4500/- neg. ✆ 9492034283.

SECOND SALE

డి.సి.యం.యస్ లి॥ విజయనగరం నందు 1000లీటర్లు LPH సామర్థ్యము గల RO వాటర్‌ప్లాంట్ అమ్మకమునకు కలదు. వివరములకు ✆+91 9440891007.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

JOBS

వ్యవసాయ సూపర్‌వైజర్స్: విశాఖపట్నంకి దగ్గరఉన్న గోశాలదానికి అనుబంధంగాఉన్న వ్యవసాయక్షేత్రంలో అన్నిరకాల పంటలు వేయుటకు & నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో కనీసం 5 సం॥ అనుభవంఉన్న సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి తగిన జీతం, నివాసం, భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తిగలవారు సంప్ర॥ 9573497799.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Required 1st Class Mining Manager with 10Yrs Exp. Security Guards Req. (Ex.Service Men Only) Email: aynmineralcorpn@gmail.com ✆ 7036636670.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ కొరకు జిల్లా & మండలాల పరిధిలో డిస్ట్రిబ్యూటర్స్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ✆ 8264999691.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

హైదరాబాద్‌లో బ్రాహ్మణ దంపతుల ఇంట్లో ఉండి మాట్లాడుటకు ఏ బాదర బందీలేని ఏ కులంవారైనా మహిళ కావలెను వారి మంచిచెడులన్నియు చూడబడును. 9849784590

సేల్స్ బాయ్స్ కావలెను. 20-25 సం. తెలుగు & ఇంగ్లీష్ భాషలలో ప్రావీణ్యం. ఆహారం & వసతి అందుబాటులో ఉంది. ✆ 8897663366

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్ LIC అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 20K + ఇన్సెంటివ్స్ ✆ 8897221102

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

Axis Bank, IDFC, CITY యూనియన్ బ్యాంకులో Asst. మేనేజర్స్ క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ కలదు) ✆ 8121847899

కుక్స్, టిటీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఏళ్లుగా అధ్వానం.. పట్టించుకోని వైనం

పట్టణంలోని బంగారమ్మ కాలనీ ఉద్యానం గత కొన్నేళ్లగా విరిగిన గేట్లు, పనికిరాని మొక్కలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. గత తెదేపా పాలనలో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు చేశారు. ఆపై ఆరేళ్లు కనీస నిర్వహణ లేదు. స్థానికులు అక్కడే వ్యర్థాలు వేయడంతో పార్కు డంపింగ్ యార్డులా తయారైంది. వేరే దారిలేక వాటి మధ్యనే ఆటలు ఆడుకుంటున్నారు. అధికారులు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. పార్కు అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని, నిధులు కేటాయిస్తే పనులు చేపడతామని పుర డీఈ ప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

ఒక్క భవనం.. మూడు కార్యాలయాలు

కురుకుట్టిలో పంచాయతీ భవనాన్ని గత తెదేపా హయాంలో నిర్మించారు. తర్వాత వైకాపా సచివాలయ భవన నిర్మాణాన్ని చేపట్టగా.. స్లాబ్ దశలో పనులు నిలిచాయి. బిల్లులు చెల్లించక ఎదురుగా ఉన్న రైతు సేవా కేంద్రం సైతం పునాదుల వద్దే ఆగిపోయింది. ప్రస్తుతం సచివాలయం, ఆర్‌ఎస్‌కేతోపాటు సంపెంగిపాడు సచివాలయాన్ని కూడా ఈ పంచాయతీ భవనంలోనే నిర్వహిస్తున్నారు. నిర్మాణాల పూర్తికి ఆదేశాలు రావాల్సి ఉందని ఏఈ వరలక్ష్మి అన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సౌర విద్యుత్తు ట్యాంకు నిరుపయోగం

నీలకంఠాపురం పంచాయతీ చింతమానుగూడలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్తు నీటి పథకం నెలలుగా నిరుపయోగంగా ఉంది. సోలార్ పనిచేయక పోవడంతో దీని స్థానంలో విద్యుత్తు మోటారు అమర్చి గ్రామస్థులకు తాగునీరు అందిస్తున్నారు. ఇది తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఆర్.వేణు వద్ద ప్రస్తావించగా.. తగిన చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

చివర్లో వదిలేస్తే ఎలా..

పలగర గ్రామంలో సచివాలయ భవన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసింది. దాదాపు భవన నిర్మాణం పూర్తి చేసిన గుత్తేదారుకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగింది. ఇటీవల రూ.23 లక్షలు చెల్లించారు. ఇంకా విద్యుత్తు సరఫరా, కిటికీలు, తలుపులు, టైల్స్, గొట్టపుబావి, ప్రహరీ నిర్మాణం పనులు చేయాల్సి ఉంది. పంచాయతీరాజ్ శాఖ జేఈ అంబేడ్కర్‌ను వివరణ కోరగా.. అనారోగ్యం కారణంతో గుత్తేదారుడు పనులు నిలిపివేశారన్నారు.
– న్యూస్‌టుడే, బలిజిపేట

మరమ్మతులకు గురైతే మూలకేనా..?

గ్రామంలో చెత్త సేకరించి సంపద కేంద్రాలకు తరలించేందుకు సమకూర్చిన రిక్షాలు, యంత్రాలు వినియోగానికి దూరమవుతున్నాయి. కురుపాం పంచాయతీ కేంద్రంలో తుప్పు పట్టి మూలకు చేరాయి. దీంతో చెత్తను తరలించేందుకు పూర్తిస్థాయిలో పరికరాలు అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకువస్తామని పంచాయతీ ఈవో కె.సురేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	-8008566244
పాలకొండ	-8008574299
సాలూరు	-8008786820
కురుపాం	-9849044696

? పాలకొండలోని నీలమ్మ, నవోదయ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. - **లక్ష్మి, గృహిణి** ● సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - **దేవీ వరప్రసాద్, ఏఈ** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? సప్పగొత్తిలిలో ఎత్తిపోతల పథకం యంత్రాలు పాడవడంతో అయిదేళ్లగా నీరందడం లేదు. - **లోవరాజు, స్థానికుడు** ● నీటి పారుదలాభివృద్ధి సంస్థ అధికారుల దృష్టికి మరోసారి సమస్యను తీసుకెళ్తాం.
- **టి.లోకనాథం, సర్పంచి**
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? వంతరాం నుంచి గంగాడకు వెళ్లే దారిలో వేగావతి నది వైపు రోడ్డు కోతకు గురవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రక్షణ గోడ నిర్మించండి. - **పడాల ఈశ్వరరావు, వంతరాం** ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **నాగభూషణరావు, ఆర్‌అండ్‌బీ జేఈ, రాజాం సెక్షను** – న్యూస్‌టుడే, బలిజిపేట

? రాజా కాలనీలోని పలు కూడళ్లలో వీధి దీపాలు వెలగడం లేదు. - **అప్పలనాయుడు, స్థానికుడు** ● కొత్త దీపాలు అమర్చుతాం. **- సురేష్, ఈవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? పార్వతీపురం మండలంలోని పులిగుమ్మిలో ప్రాథమిక పాఠశాల భవనం స్లాబు, గోడలు శిథిలమయ్యాయి. - **వెంకటరమణ, పులిగుమ్మి** ● పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **ప్రసాదు, ఎంఈవో-2**
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

గత సర్కారు నిర్లక్ష్యం
ఆగిన పనులే సాక్ష్యం

● జలజీవన్ మిషన్ రాష్ట్ర వాటా ఇవ్వక ఇబ్బందులు

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

జీవం నిలవాలంటే జలం అవసరం. అందుకే మంచినీళ్లను సులభంగా పొందడం ప్రజల ప్రాథమిక హక్కు చేశారు.. ఆ బాధ్యతల నిర్వహణలో గత వైకాపా ప్రభుత్వం విఫలమైంది. నీళ్ల కోసం సామాన్యులు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వచ్చినా పట్టలేదు. 2022లో కేంద్రం జలజీవన్ మిషన్(జేజేఎం) పథకం తీసుకొచ్చింది. కేంద్రం తన 50 శాతం నిధులు ఇచ్చినా.. రాష్ట్ర ప్రభుత్వం తన 50 శాతం వాటా ఇవ్వకపోవడంతో పనులు కదల్లేదు. ఫలితంగా 2024 నాటికల్లా ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న ఆశయం నీరుగారింది. సగానికిపైగా పనులు రద్దు అయ్యాయి.

మోక్షమెప్పుడో..?

తోటపల్లి జలాశయం నుంచి పల్లెలకు పుష్కలంగా నీరందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ‘వాటర్ గ్రిడ్’కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని 10 మండలాల్లో నీటి సరఫరాకు రూ.1,800 కోట్లతో ప్రతిపాదనలు చేపట్టగా.. కురుపాం నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో సుమారు 32 వేల ఇళ్లకు రూ.430 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరై పనులు చేపడితే.. మండు వేసవిలో సైతం నీటి సరఫరాకు ఇబ్బందులుండవని అధికారులు చెబుతున్నారు.

గుమ్మలక్ష్మీపురంలో ప్రస్తుతం జరుగుతున్న రక్షిత పథకం నిర్మాణం

450 పనులు రద్దు..: కురుపాం నియోజకవర్గంలోని అయిదు మండలాలకు మూడేళ్ల కిందట 1,065 పనులు మంజూరయ్యాయి. సకాలంలో చేపట్టకపోవడం, కొన్నిచోట్ల కనీసం ప్రారంభానికి సైతం నోచుకోలేదు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం రూ.75.84 కోట్లు విలువైన సుమారు 450 వరకు పూర్తిగా ప్రారంభానికి నోచుకోని వాటిని రద్దు చేసింది. నదీ జలాల ద్వారా తాగునీటి సరఫరా చేస్తామని చెప్పింది.

టెండర్లు కావాల్సి ఉంది

పీవీటీజీ గ్రామాల్లో జలజీవన్ పనులు జరుగుతున్నాయి. ఇంకా సుమారు రూ.30 కోట్ల పనులకు సంబంధించి టెండర్లు కావాల్సి ఉంది. వేసవిలో దాహార్తి తీర్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. వాటర్ గ్రిడ్‌కు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. – నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ

ఆ గ్రామాలకు ప్రాధాన్యం

ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్లు ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుతం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడ్డంకులను అధిగమిస్తూ.. అడుగులు వేస్తోంది. జలజీవన్ మిషన్ పథకంలో చాలావరకు పనులు రద్దు చేసినప్పటికీ.. గిరిజన ప్రాంతంలోని పీవీటీజీ గ్రామాల్లో మాత్రం కుళాయిలు వేసేందుకు ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో భాగంగా గతంలో మంజూరైన 450 రద్దు చేసిన తర్వాత మిగిలిన 615 పనులు ప్రారంభించారు. ఇప్పటికే 244 గ్రామాల్లో పూర్తి చేశారు. 89 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. సుమారు రూ.2.17 కోట్లు వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది.

తెరపై ఈనాడు

● శ్రీ సినిమా(ఎస్‌వీబీ): **శంబాల, రాజాసాబ్**
● టీబీఆర్: **అఖండ-2**

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారు: శనివారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో..రూపాయిల్లో..)
● టమాటా: 33, వంకాయలు: 21, బెండ: 40, బీర: 43, దొండ: 40, చిక్కుడు: 32, పచ్చిమిర్చి: 53, కాకర: 34, క్యారెట్: 55, బీట్‌రూట్: 44, ఉల్లి: 25, బంగాళాదుంపలు: 20, అల్లం: 75, వెల్లుల్లి: 76, క్యాప్సికమ్: 80, అరటి కాయ: 5, ఆనపకాయ: 15
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

అదనపు బాధ్యతల స్వీకరణ

తహసీల్దార్‌తో చర్చిస్తున్న ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ దిలీప్ చక్రవర్తి

పాలకొండ, న్యూస్‌టుడే: సబ్‌కలెక్టర్, ఐటీడీఏ పీవో పవర్ స్వప్నిల్ సెలవుపై వెళ్లారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ఆయనకు ఈనెల 20వ తేదీ వరకు ఉన్నతాధికారులు సెలవులను మంజూరు చేశారు. దీంతో ఎల్విన్‌పేట సాంఘిక సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తికి సబ్‌కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. శనివారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. పాలకొండ తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆకాశంలో మబ్బులు.. రైతుల్లో గుబులు

చేతికొచ్చిన పంటను విక్రయించే వరకు రైతులకు అవస్థలు తప్పడం లేదు. సాలూరు పట్టణ పరిధిలోని అన్నదాతలు ధాన్యం అమ్ముకునేందుకు రహదారి పక్కన ఆరబోశారు. శనివారం ఆకాశంలో మబ్బులు వేయడంతో పంట తడవకుండా హుటాహుటిన ఇలా పరదాలు వేసి కాపాడుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు

ఉత్సవం.. వైభవం

372 రకాల నైవేద్యాలు సమర్పించి.. బాలాత్రిపుర సుందరికి పూజలు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని పంచముఖేశ్వర స్వామి ఆలయంలో బాలాత్రిపుర సుందరి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారికి 372 రకాల నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు పంచముఖేశ్వర శర్మ ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిషత్ సభ్యులు, భక్తులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సమర్పించిన వస్త్రాలను ప్రతిరోజూ లక్కీడిప్ ద్వారా భక్తులకు అందిస్తున్నారు.

పుష్పాలంకరణలో సీతానగరం వేణుగోపాలుడు

నమో.. వేంకటేశా

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం గోవింద మాలధారణ భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయంలో మూల విరాట్‌ను పూలమాలలతో అలంకరించారు. బలిజిపేట శ్రీ వేంకటేశ్వరస్వామి, చిలకలపల్లి వేణుగోపాలస్వామికి విశేష పుష్పాలంకరణ చేశారు.
– న్యూస్‌టుడే, సీతానగరం, బలిజిపేట

పూజలందుకున్న బలిజిపేట శ్రీ వేంకటేశ్వరస్వామి

ప్రమాదంలో వ్యక్తి మృతి

శంకర్ (పాత చిత్రం)

భామిని, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన భామిని మండలంలో చోటుచేసుకుంది. బత్తిలి ఎస్సై అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. వీరఘట్టం మండలం బీటీవాడ గ్రామానికి చెందిన పీసా శంకర్ (30) బాలేరు పీహెచ్‌సీలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజూ స్వగ్రామానికి వెళ్లి రావాలంటే చాలా దూరం ప్రయాణం చేయాల్సి వచ్చేది. దీంతో బాలేరు గ్రామంలోని ఆసుపత్రి సమీపంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. శనివారం సాయంత్రం వ్యక్తిగత పనుల నిమిత్తం కొత్తూరు వెళ్లి తిరిగి వస్తుండగా అత్తికొత్తూరు ఏబీ రహదారిపై ఎద్దుల బండిని తన ద్విచక్ర వాహనంతో బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సీతంపేట ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అతివ.. అందుకో స్త్రీనిధి రుణం

– న్యూస్‌టుడే, వీరఘట్టం, గుమ్మలక్ష్మీపురం

స్త్రీనిధి రుణం కోసం మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. డాక్యుమెంట్, ప్రాసెసింగ్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరమూ లేదు. రుణం కావాల్సిన అతివలు దరఖాస్తు చేసిన 48 గంటల్లో వారి ఇంటికి వచ్చి వేలిముద్రలు సేకరించి మంజూరుకు కార్యాచరణ చేపడతారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 8,675 మంది సభ్యులకు రూ.86.65 కోట్లు మంజూరు లక్ష్యం కాగా.. ఇప్పటికే 7,368 మందికి రూ.58.65 కోట్లు అందించారు. స్త్రీనిధి రుణాల మంజూరులో రాష్ట్రంలో జిల్లా తొమ్మిదో స్థానంలో ఉంది.

రుణ మంజూరుపై అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలు

అవసరాలు తీర్చుకోవచ్చు

24 వాయిదాల్లో రుణం చెల్లించాలి. ప్రతి నెల 10వ తేదీలోగా పక్కాగా చెల్లిస్తే వడ్డీ భారం తగ్గుతుంది. ప్రస్తుతం 11 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. పరపతి పెరుగుతుంది. సూచించిన మేరకు సకాలంలో పూర్తిగా చెల్లిస్తే.. మళ్లీ రుణం తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి

గతంలో జీవనోపాధులకు మాత్రమే ఈ రుణాలు మంజూరు చేసేవారు. ఈ ఏడాది ఆదాయాభివృద్ధి, చదువులు, ఆరోగ్యం, వస్తువుల విక్రయాలు, శుభకార్యాలు, ఇతర అవసరాలకు రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తున్నారు. బ్యాంకుల చుట్టూ తిరగకుండా చరవాణిలో సీపీఎస్ యాప్ ద్వారా వాయిదాలు చెల్లించవచ్చు. సకాలంలో చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని స్త్రీనిధి ఏజీఎం(డీఆర్‌డీఏ) కామరాజు తెలిపారు.

కొత్తవలసకు ఆరోగ్య ఉప కేంద్రం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ఒక భాగమైన కొత్తవలస ప్రాంతానికి కానుకగా పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బి.విజయచంద్ర తెలిపారు. శనివారం తెదేపా నాయకులతో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. కొత్తవలస ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఇక్కడ ఏర్పాటు సాధ్యమైందన్నారు. కౌన్సిలరు కె.నారాయణరావు తన సొంత ఇంటిని కేంద్రానికి ఇవ్వడం అభినందనీయమన్నారు. డీఎంహెచ్‌వో భాస్కరరావు, తెదేపా అరకు పార్లమెంటు అధ్యక్షురాలు ఎం.తేజోవతి, నాయకులు కె.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు. ● **పార్వతీపురం గ్రామీణం:** డోకిశీల పంచాయతీ చలమువలస రెవెన్యూ సదస్సులో విజయచంద్ర, తేజోవతి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పథకాలను వివరించారు. పాసు పుస్తకాలు, భూహక్కు పత్రాలు అందించారు. తహసీల్దారు సురేష్ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

దివ్యాంగ క్రీడాకారుడికి నగదు అందిస్తున్న నిర్వాహకులు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పీసీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. పాతపట్నం ఫైర్ స్టోమ్స్.. నారాయణ కళాశాల కింగ్స్‌పై 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. పాతపట్నం జట్టుకు చెందిన దివ్యాంగ క్రీడాకారుడు హిమగిరి అద్భుతంగా ఫీల్డింగ్, బౌలింగ్ చేయడంతో నిర్వాహకులు ప్రత్యేక నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. డా.గోపీనాథ్, న్యాయవాది హేమచంద్, వీఆర్వో బి.రాజా, నిర్వాహక పీసీఎల్ యువత పాల్గొన్నారు.

పాడి రైతులకు దుప్పట్ల పంపిణీ

కురుపాం గ్రామీణం: కురుపాం మండలం కస్పాగదబవలసలో పాడిరైతులకు విశాఖ డైరీ యాజమాన్యం శనివారం దుప్పట్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వై.మోహన్‌రావు మాట్లాడుతూ.. పాడిరైతుల ఆర్థికాభివృద్ధికి యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. 2024-25లో 119 మందికి రూ.1,33,000 నగదు పండగ బోనస్‌గా అందజేశామన్నారు. అనంతరం 40 మందికి విహార బస్ యాత్ర ద్వారా అవకాశం కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో ఏజెంట్ గౌరి రవికుమార్, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

చోదకుడికి ఏకాగ్రత ముఖ్యం

అవగాహన కల్పిస్తున్న డీఎం లక్ష్మణరావు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: చోదకులు మంచి నడవడికతో విధులు నిర్వర్తిస్తే ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చగలరని ఆర్టీసీ డీఎం లక్ష్మణరావు అన్నారు. శనివారం చోదకుల కుటుంబీకులతో అవగాహన సదస్సును నిర్వహించారు. డ్రైవర్లకు ఏకాగ్రత కొరవడకుండా ఉండాలంటే కుటుంబ సభ్యుల సహకారం ఉండాలన్నారు. మంచి ఆహారం, నిద్ర సరిగ్గా ఉన్నప్పుడే ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అనంతరం చోదక దంపతులకు బహుమతులను అందించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలు ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న ఎస్సై హేమలత

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం గ్రామం సుంకరి వీధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఎస్సై హేమలత ప్రారంభించారు. మూడు రోజుల పాటు పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాసవీక్లబ్ జిల్లా అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ● **పాచిపెంట:** పాంచాలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సర్పంచి యుగంధర్, ఎస్సై అర్జున్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

పూర్తయినా పట్టదు.. కష్టం తీరదు!

రైతులు తాము పండించిన పంటలను విక్రయించుకునేందుకు పట్టణంలోని దండిగాం రోడ్డులో 7 ఏళ్ల కిందట రూ.35లక్షలతో రైతు బజారు నిర్మించారు. కానీ, ఇప్పటికీ దాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో పట్టణంతోపాటు దుగ్గసాగరం, కూర్మరాజుపేట, దేవుబుచ్చింపేట, బోరబంద తదితర గ్రామాలకు చెందిన రైతులు పంటలను ప్రధాన రహదారిపై అవస్థలతో విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒడిశా సరిహద్దు గ్రామాలకు చెందిన గిరిజన రైతులు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జాతీయ రహదారి పక్కన చిన్న చిన్న గుడిసెలు వేసుకుని అమ్ముతున్నారు. రైతుబజారు వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి సంధ్యారాణి 3 నెలల కిందట ఆదేశించినా ఫలితం లేదు. రైతు బజారును త్వరలో ప్రారంభిస్తామని ఏఎంసీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు.
–న్యూస్‌టుడే, సాలూరు

గోడపత్రికల ఆవిష్కరణ

పార్వతీపురం గ్రామీణం: సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులు, యువతి, యువకులు ఆటల పోటీల్లో పాల్గొని సందడిగా గడపాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. శనివారం జిల్లా ఆటల పోటీలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. జిల్లా క్రీడాధికారి శ్రీధర్, సమన్వయకర్త వాసుదేవరావు, తహసీల్దారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన ఆశయాలను కొనసాగించాలి

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గిరిజన పోరాటంలో కీలకంగా వ్యవహరించి ప్రభుత్వ విధానాలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన సీపీఐ నేత కూరంగి ముఖలింగం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు అన్నారు. గాడిదపాయిలో జరిగిన ముఖలింగం సంతాప సభలో మాట్లాడారు. మన్య ప్రగతి ఛైర్మన్ జి.రవి, కె.మన్మథరావు, ఎం.తిరుపతిరావు, బి.అప్పలనాయుడు, కె.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రచారం

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండలంలో నేరాలను నియంత్రించేందుకు ఎస్సై ఎస్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి గ్రామం ఆటోలో విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పండగ సమయాల్లో స్వగ్రామాలకు వెళ్లేవారు బంగారం, నగదు సురక్షిత ప్రాంతాల్లో దాచిపెట్టుకోవాలని.. తదితర అంశాలను ప్రచారం చేస్తున్నారు.

పేదలకు సరకుల అందజేత

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు పేద కుటుంబాలకు విశ్వబ్రాహ్మణ నియోజకవర్గ నాయకులు శనివారం నిత్యావసర సరకులను అందజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సంఘ రాష్ట్ర కార్యదర్శి పి.ఈశ్వరరావు అన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పథకం పేరు మార్పు సరికాదు

కాంగ్రెస్ నాయకుల నిరసన

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్ముని పేరు తొలగించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వి.దాలినాయుడు అన్నారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ విగ్రహం వద్ద ‘ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ బచావో’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో భాజపా నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 11 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. నాయకులు కె.కిరణ్‌కుమార్, ఎస్.సాయి శ్రీనివాస్, జి.రామకృష్ణ, ఎ.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

అతివేగంతో అనర్థం

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్టీవో అధికారులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణికులను ఎక్కించి అతి వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆర్టీవో దుర్గాప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం పార్వతీపురం రైల్వే స్టేషన్ వద్ద చోదకులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ముందుగా చోదకుడిలో మార్పు రావాలన్నారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఏఎంవీఐలు కాశీరాంనాయక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు. ● **పార్వతీపురం గ్రామీణం:** చోదకులు రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలని ఎస్సై రాజేష్ అన్నారు. పార్వతీపురం-కొరాపుట్ అంతర్రాష్ట్ర రహదారిలో వై కూడలి వద్ద ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సిబ్బంది ఉన్నారు.

అన్ని రకాల ఉత్పత్తులు ఒకేచోట

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిజనుల కోసం అన్నీ రకాల సరకులను ఒకే చోట అందుబాటులో ఉంచామని ఆ శాఖ డివిజన్ ప్రబంధకుడు రామారావు చెప్పారు. సంక్రాంతి సందర్భంగా కూనేరు సంతలో శనివారం నిర్వహించిన జీసీసీ ఉత్పత్తుల విక్రయాన్ని పరిశీలించి మాట్లాడారు. పండగకు కావాల్సినవన్నీ ఒకే డిపోలో లభించేలా చేశామన్నారు. గ్రామస్థులు 10 కిలోమీటర్ల మేర ఉన్న పట్టణానికి వెళ్లి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి అవస్థలు పడుతున్నారని, అందుకే వారి వద్దే సామగ్రిని ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాఖ ప్రబంధకుడు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కూనేరు సంతలో జీసీసీ సరకుల విక్రయం

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రయోగాత్మకంగా వివరిస్తున్న సిబ్బంది

కొమరాడ, న్యూస్‌టుడే: దుగ్గి గ్రామంలోని ప్రజలకు అగ్నిమాపక శాఖ హెచ్‌సీ ఉమామహేశ్వరరావు అగ్నిప్రమాదాలపై శనివారం అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు అప్రమత్తతతో ఎలా మంటలను అదుపులోకి తీసుకురావాలో వివరించారు. ఇంట్లో హఠాత్తుగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వ్యాపించినప్పుడు వాటిని ఎలా నివారించాలో వివరించారు. అలాగే నదులు, వాగులు దగ్గరగా ఉన్నవాళ్లు నీటి ప్రవాహం పెరిగితే వాటిల్లోకి దిగే సాహసం చేయవద్దన్నారు. నీటి మట్టం పెరిగి చిక్కుకుంటే ఎలా బయటకు రావాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
పోలవరం
ఆదివారం జనవరి 11, 2026

మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి: ఎస్పీ

కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ అమిత్‌బర్దర్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన మహిళలు ఇంటి నుంచి బయటకు వచ్చి స్వయం ఉపాధితో ఆర్థిక పురోగతి సాధించాలని ఎస్పీ అమిత్‌బర్దర్ పిలుపునిచ్చారు. 'సరళ' పథకంలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు స్థానిక వైటీసీలో కుట్టు శిక్షణ ఇచ్చారు. శనివారం ముగింపు కార్యక్రమంలో ఓఎస్డీ పంకజ్‌కుమార్ మీనా, రంపచోడవరం డీఎస్పీ సాయిప్రశాంత్‌లతో కలిసి ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో ముచ్చటించారు. శిక్షణలో ఏం నేర్చుకున్నారు? ఇంకా ఎలాంటి సహాయ సహకారాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు గ్రామాల మహిళలు వారపు సంతల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకుని, దుస్తులు కుట్టడం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. పాత దుస్తులతో ఆట వస్తువులు, బొంతల తయారీ ద్వారా కూడా లాభాలు పొందొచ్చన్నారు. మావోయిస్టుల కారణంగా గిరిజన గ్రామాలు గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉండిపోయాయని, ప్రస్తుతం వారిని దూరం పెట్టడంతోనే ప్రగతి బాటలు పడుతున్నాయన్నారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సీఐ గోపీనరేంద్రప్రసాద్, మారేడుమిల్లి, గుర్తేడు ఎస్సైలు శ్రీనివాసరావు, రాజ్‌కోటి తదితరులు పాల్గొన్నారు.

22 బస్సులపై కేసు నమోదు

రావులపాలెం పట్టణం: అధిక టిక్కెట్ ధరలు వసూళ్లు చేస్తున్న 22 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా రవాణా శాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రావులపాలెంలోని జాతీయరహదారిపై శనివారం తనిఖీలు నిర్వహించామన్నారు. 22 బస్సులకు రూ.2,56,000 అపరాధ రుసుం విధించామన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించి బస్సులను నడపాలని సూచించారు. ప్రతీ బస్సులో రవాణాశాఖ హెల్ప్ లైన్ నెంబరు 928160700 ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీల్లో ఎం.వి.ఐలు రాజేంద్రప్రసాద్, సురేష్‌కుమార్, షణ్ముఖశ్రీనివాస్, కౌశిక్ పాల్గొన్నారు.

అటు ఉపాధి.. ఇటు స్వయం సమృద్ధి

● పందిరి మామిడి తరహాలో జిల్లాలో జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు

రంపచోడవరం, న్యూస్‌టుడే

రంపచోడవరం ఏజెన్సీలో జీడిమామిడి తోటలు అధికం. జీడిపిక్కల వ్యాపారం ద్వారా గిరిజన మహిళలు స్వయం సమృద్ధి సాధించవచ్చని భావించిన ఐటీడీఏ ఆ దిశగా అడుగులు వేయించింది. పందిరిమామిడిలో వన్‌ధన్ వికాస్ కేంద్రం ద్వారా ప్రయోగాత్మకంగా జీడిమామిడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేశారు. దీనిద్వారా ఆదివాసీ మహిళలకు ఉపాధి లభిస్తుండటంతో ప్రతిపాదిత ప్రదేశాల్లోనూ వీటి ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు.

రూ.80 లక్షలతో యూనిట్లు

ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల్లో వీడీవీకేల ద్వారా జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ గతేడాది రూ.80లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో 14 యూనిట్లలో అందుబాటులోకి తేవాలి. తొలుత రంపచోడవరం మండలం పందిరి మామిడి, గంగవరంలో ఏర్పాటు చేశారు. మిగిలిన 12చోట్ల ప్రారంభానికి యంత్ర పరికరాలను తెప్పించారు.

ఎక్కడెక్కడ
- రంపచోడవరం: చెలకవీధి, బి.వెలమలకోట
- అడ్డతీగల: అడ్డతీగల, రాయపల్లి, రాజానగరం
- రాజవొమ్మంగి: రాజవొమ్మంగి, జడ్డంగి, కొమరాపురం.
- గంగవరం: జడేరు, కొత్తవీధి
- దేవీపట్నం: చొప్పగొండ వై.రామవరం: చవిటిదిబ్బలు

పందిరిమామిడిలో యంత్రం సాయంతో జీడిపిక్కలు కత్తిరిస్తున్న మహిళలు

ఆదాయానికి దారులు..

వీడీవీకేలో 300 మంది సభ్యులు ఉంటారు. ఎంపికైన గ్రామాల్లోని సభ్యులు ఆసక్తినిబట్టి పరిశ్రమ నిర్వహణలో భాగస్థులు కావొచ్చు. వారికి వేతన రూపంలో వచ్చే కూలీతోపాటు జీడిపప్పు విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలోనూ వాటా ఉంటుంది. పరిశ్రమ ఏర్పాటు అనంతరం నిర్వహణ వ్యయం వారే సమకూర్చుకోవాలి. పందిరిమామిడి పరిశ్రమలో నిత్యం 30మంది మహిళలు పనిచేస్తున్నారు. వీరికి రూ.300 వేతనం వస్తోంది. విక్రయాల ద్వారా వచ్చిన లాభాల్లో వాటా అందుకుంటున్నారు. జీడిపిక్కలను బ్రాయిలర్‌లో ఉడకబెట్టడం, పిక్కలను ఆరబెట్టి కటింగ్ యంత్రాల ద్వారా తొక్కలు తొలగించటం, తీసిన పప్పును బ్రాయిలర్‌లో వేడిచేసి చివరగా ప్యాకింగ్ చేసి కిలో రూ.700కు జీసీసీ సూపర్‌బజార్లు, వెలుగు మార్ట్‌లలో విక్రయిస్తున్నారు.

'ఐటీడీఏ వెలుగు విభాగం ద్వారా స్వయం సహాయక మహిళలకు ఉపాధి చూపించేందుకు 14 యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాం. యూనిట్‌కు రూ.5.71 లక్షలు కేటాయించాం. తయారైన ఉత్పత్తులను రంపచోడవరంతో పాటు డిమాండ్‌ను బట్టి రాజమహేంద్రవరం, విజయవాడ మార్కెట్‌కు సరఫరా చేస్తాం.'

-రామరాజు, వీడీవీకే ప్రాజెక్టు కోఆర్డినేటర్, రంపచోడవరం

రామయ్య విలాసోత్సవ పూజ

ఎటపాక, న్యూస్‌టుడే: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులను [illegible] గోకులరామానికి శనివారం తీసుకెళ్లి 'విలాసోత్సవం' పూజా వేడుకను నిర్వహించారు. ప్రముఖులు హరిశ్చంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. 9 613 613 613

కన్ను తెరవనీయదు.. కుదురుగ ఉండనీయదు

▶ అంతుచిక్కని వ్యాధితో గిరిజన యువతి అవస్థలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: అంతుచిక్కని వ్యాధితో ఓ గిరిజన యువతి నాలుగేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. మారేడుమిల్లి మండలం తాడేపల్లి పంచాయతీ మల్లవరం గ్రామానికి చెందిన తుంబుడు భూమమ్మ నాలుగేళ్ల క్రితం వరకూ ఆరోగ్యంగానే ఉండేది. క్రమేణా ఆమె ముఖం ఎర్రగా కాలిపోయినట్లుగా మారింది. ముఖంపై దద్దుర్లులాగా వచ్చి, పూర్తి నల్లగా మారిపోయింది. క్రమేణా ముఖానికి ఓవైపు అంతా వ్యాపించి, కళ్లు కూడా తెరవలేని పరిస్థితులతో ఆమె ప్రత్యక్ష నరకం అనుభవిస్తోంది. నిరుపేద కుటుంబం కావటంతో ప్రైవేటు వైద్యం చేయించుకునే స్థోమత లేదు. మారేడుమిల్లి, రంపచోడవరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందినా ఫలితం లేదు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మారేడుమిల్లిలో శనివారం ఏర్పాటుచేసిన కుట్టుశిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎస్పీ అమిత్‌బర్దర్ ఆమె పరిస్థితిని స్వయంగా గమనించి, వివరాలు తెలుసుకున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని రంపచోడవరం డీఎస్పీ సాయిప్రశాంత్‌కు సూచించారు. ఈ విషయమై వైద్యాధికారులను వివరణ కోరగా ప్రాథమిక లక్షణాలను బట్టి స్కిన్ ఫైబ్రోసిస్‌గా అనుమానిస్తున్నట్టు, పూర్తి స్థాయి పరీక్షల అనంతరమే వ్యాధి నిర్ధారణ సాధ్యమన్నారు.

గండిపోశమ్మ అమ్మవారి ఆలయం మెట్ల దాకా చేరిన నీరు

అమ్మవారి ముంగిటకు గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా వెనక జలాల(బ్యాక్ వాటర్)తో గోదావరిలో కొన్ని రోజులుగా నీటి మట్టం పెరుగుతూ, తగ్గుతూ ఉంది. శుక్రవారం వరకూ స్వల్పంగా పెరిగిన వరద నీరు శనివారం నాటికి గండిపోశమ్మ అమ్మవారి ఆలయం మెట్ల వరకూ చేరింది. శనివారం గోదావరిలో నీటి మట్టం సల్పంగా తగ్గుముఖం పట్టినా అదే పరిస్థితి నెలకొంది. పాపికొండలకు వెళ్లే పర్యాటకులతో పాటు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు కొండపై నుంచే మొక్కులు చెల్లించుకున్నారు. డి.రావిలంక- దండంగి మధ్య ర.భ. రహదారిపై వరద నీటి ప్రవాహంతో వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది.

కారుమబ్బులు 'ముంపు'కొస్తున్నాయా..!

కూనవరం, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తులతో పోరాటం అన్నదాతలకు పరిపాటిగా మారింది. మిగిలిన ప్రాంత రైతులతో పోల్చితే ముంపు మండలాల్లో 'సాగు' కష్టాలు అదనం. గోదావరి వరదలు, పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో పంట కాలం రెండు నెలలు ఆలస్యంగా మొదలవుతోంది. ఒకటి రెండు రోజులుగా కారు మబ్బులు కమ్ముతుండటంతో వారి కంటిమీద కునుకు ఉండటం లేదు.

ఎటపాక, కూనవరం, వీఆర్ పురంలో మిరప, మొక్కజొన్న, లంక పొగాకు ఎక్కువగా పండిస్తారు. గోదావరి వరదల ప్రభావంతో ఈ ఏడాది సాగు నవంబరులో మొదలైంది. ఇప్పటికే పంటలు పూత, కాత దశకు చేరుకున్నాయి. రైతులు ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టారు. అన్నీ అనుకూలించటంతో ఇప్పటిదాకా తెగుళ్ల సోకలేదు. ఆశించిన దానికంటే పైర్లు ఎదిగాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం నుంచి ఆకాశంలో మబ్బులు కమ్ముకోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

● పూత, కాత దశలో ఉన్న మిరప, మొక్కజొన్న వర్షం పడితే రాలి పోయే ప్రమాదం ఉంది. కాయలపై మచ్చలు వచ్చి నాణ్యత దెబ్బ తింటుంది. కొద్ది రోజులపాటు తేమ వాతావరణం ఉంటే తెగుళ్లు ఆశిస్తాయి.

● వర్షం పడితే లంక పొగాకు ఆకులో జిగురుదనం కోల్పోయి నాణ్యత దెబ్బతింటుంది. తూకాలు కూడా సరిగా రావు.

కూనవరం మండలం టేకులబోరు-భీమవరం గ్రామాల మధ్య పూత, కాయలతో మిరప తోట

ఉద్యోగుల మోములో వెలుగు

● పదిహేనేళ్ల తరువాత ఉద్యోగోన్నతులు

మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రమించే వెలుగు సిబ్బంది మోములో ఆనందం కనిపిస్తోంది. పదిహేనేళ్ల తర్వాత ఆ శాఖలో ఉద్యోగోన్నతుల ప్రక్రియ తెరపైకి వచ్చింది. దీంతో తమకున్న అవకాశాలపై ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెర్ప్ సీఈవో ఉద్యోగోన్నతుల ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు. డీఆర్‌డీఏ అధికారులు ఇప్పటికే సీనియారిటీ జాబితాలను అందుబాటులో ఉంచినట్టు సమాచారం. శాఖలో ఉన్న ఖాళీల ఆధారంగా ప్రమోషన్లు లభించనున్నాయి. వెలుగులో పనిచేసే వారిని స్థాయిని బట్టి ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా ఎల్6 వరకు విభజించారు. ఎల్1లో సుమారు 2000, ఎల్2లో 1800, ఎల్3లో 800 ఇలా ప్రతి విభాగంలోనూ ఉద్యోగులు ఉన్నారు. ఇందులో రిజర్వేషన్లు, సీనియారిటీ, వయసు, విధి నిర్వహణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఉద్యోగోన్నతులు ఇవ్వనున్నారు. ప్రక్రియను ఈ నెలాఖరులో పూర్తి చేసి ఫిబ్రవరిలో నిర్వహించే వెలుగు ఆవిర్భావ రజతోత్సవంలో ప్రకటించాలని ఉన్నతాధికారులు సమాలోచన చేస్తున్నారు. ఎట్టకేలకు పదిహేనేళ్ల తరువాత ఉద్యోగోన్నతుల ప్రక్రియ పట్టాలెక్కటంతో అందరిలోనూ సంతోషం ఉన్నా ఎవరిని అదృష్టం వరిస్తుందో అన్న ఉత్కంఠ నెలకొంది. -న్యూస్‌టుడే, కూనవరం

వంద రోజులు.. శాతం

● పదో తరగతిలో సంపూర్ణ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ
● పరీక్షల్లో మార్కుల ఆధారంగా ప్రశ్నపత్రం

న్యూస్‌టుడే, రాజవొమ్మంగి,

కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యపై దృష్టి సారించింది. ఈ ఏడాది (2025-26) పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఓవైపు రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన ప్రణాళికను అమలు చేస్తూనే.. స్థానికంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. మార్చి 16వ తేదీ నుంచి నిర్వహించనున్న పది పరీక్షలకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు జిల్లాలోని రంపచోడవరం, చింతూరు డివిజన్లలో నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబరు 6 నుంచి ప్రారంభమైన ప్రణాళిక మార్చి 15 వరకు కొనసాగుతుంది.

రాజవొమ్మంగి బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక తరగతుల్లో విద్యార్థినులు

గ్రేడుల ద్వారా మార్పు

విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడ్‌లుగా విభజించారు. ఏ, బీ గ్రేడ్‌లను షైనింగ్ స్టార్స్‌గా గుర్తిస్తారు. సీ, డీ గ్రేడ్‌లు సాధించిన వారిని రైజింగ్ స్టార్స్‌గా పేర్కొంటున్నారు. వారికి విద్యాశాఖాధికారులు అందజేసిన ప్రశ్నపత్రాలతో వేర్వేరుగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. మూల్యాంకనం ఆధారంగా పిల్లల్లో లోపాలను గుర్తించి వెనకబడిన వారిపై మరింత శ్రద్ధ చూపేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతోంది.

జిల్లాలో విద్యార్థులు

డివిజన్	రెగ్యులర్	ప్రైవేట్	మొత్తం
రంపచోడవరం	2657	48	2705
చింతూరు	1575	52	1627
మొత్తం	4232	100	4332

ప్రతి రోజూ మదింపు..

☛ విద్యార్థుల విద్యా ప్రమాణ స్థాయిని పెంచేందుకు రోజూ ప్రణాళికా ప్రకారం సబ్జెక్టుల వారీగా సందేహాలను నివృత్తి చేస్తున్నారు.
☛ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు స్టడీ అవర్స్.
☛ 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రణాళిక ప్రకారం సబ్జెక్టుల వారీగా తరగతులు.
☛ సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య పరీక్ష. ముందు రోజు పరీక్ష ఫలితాల వెల్లడి.
☛ మరుసటి రోజు ఆన్‌లైన్‌లో పొందుపరచటం.

ప్రగతి నివేదికల ఆధారంగా..

– డాక్టర్.రామకృష్ణారావు, డీఈవో

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. రోజువారీ పరీక్షల్లో గ్రేడుల ఆధారంగా దృష్టి సారిస్తున్నాం. తరగతుల పర్యవేక్షణకు మండలంలో ప్రత్యేకాధికారులను నియమించాం. ప్రగతి నివేదికల ఆధారంగా దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాం.

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
SSI MANTRA
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

అమృతమూర్తికి అశ్రుతాంజలి
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీమతి డా॥ చలికి సుజాత గారి మరణమునకు చింతిస్తూ... వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..
శ్రీమతి డా॥ చలికి సుజాత గారు B.Sc., DHMS
జననం: 1-4-1958 మరణం: 7-1-2026
రామచంద్రపురం
భర్త: చలికి కృష్ణ
కుమారుడు : డా॥ చలికి సునీల్ చౌదరి, M.S., జనరల్ సర్జన్
కుమార్తె : డా॥ C.అపర్ణ చౌదరి, M.S., OBG, FMAS
అల్లుడు : డా॥ N.రాజేష్, MS Ortho
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
డా॥ సి.సూర్యనారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
శ్రీనివాస్ హాస్పిటల్
మెయిన్‌రోడ్, రామచంద్రపురం
పెద్దకార్యం: ది.17-1-2026 శనివారం మెయిన్‌రోడ్‌లో శ్రీనివాసా నర్సింగ్ హోమ్ మా స్వగృహమునందు జరుగును.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వాల్మీకులు ఐక్యతతో ముందుకెళ్లాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఆదివాసీ వాల్మీకులంతా ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవాలని వాల్మీకి ఆత్మీయ సమ్మేళన కార్యనిర్వహణ కన్వీనర్ మఠం విజయభాస్కర్ అన్నారు. పెదగెద్దాడలో 'ఆదివాసీ వాల్మీకి ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కులధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యంతో యువతకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరి గంగులయ్య మాట్లాడుతూ.. వాల్మీకుల సంస్కృతి, సంప్రదాయాలు అంతరించిపోకుండా సమష్టిగా కాపాడుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ రంపచోడవరం, అరకు, పాడేరు నియోజకవర్గాల్లో వాల్మీకి తెగల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూరమేశ్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్లె నారాయణ, గౌరవ అధ్యక్షుడు బోండ్ల వరప్రసాద్, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడ స్మిత్, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

సంఘీభావం ప్రకటిస్తున్న ఆదివాసీ వాల్మీకి సంఘ నాయకులు

డొంకరాయి కేంద్రం వద్ద పనులను పరిశీలిస్తున్న సుజయ్‌కుమార్

పవర్ కెనాల్ పనుల పరిశీలన

మోతుగూడెం, న్యూస్‌టుడే: విద్యుత్తు సౌధ హైడల్ డైరెక్టర్ సుజయ్‌కుమార్ శనివారం డొంకరాయి పవర్ కెనాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. గతేడాది డిసెంబరు నుంచి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఏపీపీ డ్యాంకు వెళ్లి అక్కడ నుంచి డొంకరాయి ప్రాజెక్టు ప్రధాన ఆనకట్ట, 25 మెగావాట్ల మినీ జలవిద్యుత్తు కేంద్రాన్ని సందర్శించారు. క్యాపిటల్ పనులను పరిశీలించి సంబంధిత గుత్తేదారుడు, అధికారులకు సూచనలు చేశారు. విజయవాడ విద్యుత్ సౌధ సివిల్ సీఈ రవీంద్రారెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఓఅండ్ఎం డీఈ విశ్వేశ్వరరావు, సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు కేవీ రాజారావు, ఎస్ఈ చిన కామేశ్వరరావు, సివిల్ ఎస్ఈ జాకీర్ హుస్సేన్, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రి.నెం.46/బి
ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్ : 0883-2444083
రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్
తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఈ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

క్ర. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్ట్ పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల వరకు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్ : www.jcub.in నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి అప్లికేషన్ లో తెలిపిన విధంగా అవసరమైన కాపీలను జతచేసి ది.31-01-2026 తేదీ లోపు అందేటట్లుగా పోస్ట్ ద్వారా గానీ స్వయంగా గానీ క్రింది అడ్రస్‌కు పంపవలయును. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో "The Jampeta Co-Operative Urban Bank Ltd., Rajamahendravaram" వారి పేరున రాజమహేంద్రవరంలో చెల్లించే విధంగా పంపవలయును.
అర్హులైన అభ్యర్థుల నుండి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించుట ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు 3 సంవత్సరములు సంతృప్తికర సర్వీసు తరువాత అవసరానుగుణం గా పర్మినెంట్ చేయబడి, పోస్టులకు నిర్దేశించిన పే స్కేల్ మరియు ఇతర అలవెన్సులు పొందుటకు అర్హులు. అప్పటివరకు ప్రతి నెలా కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడును.
గమనిక : ప్రకటనలో మార్పులు చేయుటకు మరియు / లేక ఏ కారణము చూపకనే నియామక ప్రక్రియ నిలుపుదల చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. ఈ విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
చిరునామా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.
ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 01.01.2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD.,
Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083
Recruitment Notification
The Jampeta Co-Operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : www.jcub.in and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by 31-01-2026.
Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.
Address : Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101
Place : Rajamahendravaram
Date : 01.01.2026
Sd/-
Chief Executive Officer

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2019 November Ending Kia Seltos White Colour Fancy Number 1899 Good Condition Vehicle for Sale. Kakinada. ✆ 9440342309

2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్‌మెంట్స్,ఇంటీరియర్స్, A/cలు, జనరేటర్& ఇండిపెండెంట్ హౌసెస్, 2BHK ఫ్లాట్స్ వెటర్నరీకాలనీ, గొల్లపూడి, భవానీపురం, కొండపల్లి, నున్న, తాడిగడప నందు అమ్మకం. ✆ 70134 39314, 63040 00712

చేపల చెరువులు అమ్మకం
32 ఎకరాల చేపల చెరువులు పంట బోది మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది.
At: N. కొత్తపల్లి (V), ఉప్పలగుప్తం (M), అమలాపురం (TQ).
9246536745 9614334444

SOLAR PRODUCTS

సూర్యకిరణ్ పవర్ సొల్యూషన్స్ ద్వారా TATA 3KW Rs.78,000 సబ్సిడీతో సోలార్ ప్లాంట్ నిర్మించుకుంటే 360 యూనిట్లు కరెంటు ఉచితం ✆ 8500943288

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A.M.S., సెల్: 94401 74949.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము. ★ అమలాపురం ★ రాజమండ్రి, ★ కాకినాడ సెంటర్లలో 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554, 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు, రాజమండ్రి. సెల్: 9966666659. J.శ్రీనివాస్ www.icasindia.org

REAL ESTATE

GENERAL

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చ॥ గజాలలో గల G-1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Cont: 98660 22884.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేనారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల రెడ్డిపాలెం, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, కొప్పు రావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర॥ 73823 96677.

శ్రీవైజయంతి రియల్‌ఎస్టేట్. మావద్ద స్థలాలు, న్యూబిల్డింగ్స్, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి వైజాగ్ పరిసరాల్లో లభించును. 99122 93239, 98484 49193

FLAT FOR SALE

KAKINADA CITY

Premium Luxury 2/3 BHK Flats for sale. Flat 41 Lakhs only, Flat 54 Lakhs only. Cont: 98482 66054.

Ready to occupy N/S 3 BHK 1700 sft @ Satya Prasanna Nagar, Near Devi Multiplex, Kakinada ✆ 99498 59169/91332 25103.

రెడీటు ఆక్యుపై, కాకినాడ, శశికాంత్ నగర్, బి.ఎస్.లక్ష్మి కాలేజ్ దగ్గర 1100 Sft. నార్త్ & సౌత్ 2BHK న్యూఫ్లాట్స్ అమ్మకం. 100% ఫైనాన్స్ కలదు. ✆ 9440341238

రేడీ టు ఆక్యుపై, కాకినాడ, గాంధీనగర్ రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. E&S Facingసెమిడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకమునకు. 9989032029, 9640329999

కాకినాడ, గాంధీనగర్ అయ్యర్ హోటల్ దగ్గర 2BHK(850 Sft), లిఫ్ట్, జనరేటర్ సదుపాయం, అచ్యుతాపురం గేటు దగ్గరలో 2BHK(1450 Sft) ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. ✆ 9381309166

కాకినాడ, శశికాంత్‌నగర్ భాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK 1100 Sft. ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై. Contact: 98664 71586, 99890 32029.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో భాష్యం స్కూల్ ప్రక్కన E/F 2BHK కొత్త ఫ్లాట్ 1082sft న్యూ TV, Ac & వుడ్‌వర్క్‌తో 53లక్షలకు అమ్మకం. ✆ 99890 14170

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ వద్ద వరలక్ష్మి రెసిడెన్సీ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో RERA అప్రూవ్డ్ రెడీటు ఆక్యుపై ✆ 77320 09999

★★★ **కాకినాడ, రాయుడు పాలెం** 2 BHK, 3 BHK N/F, W/F సర్పవరం E/F, W/F Flats కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 99662 72417.

RAJAMAHENDRAVARAM CITY

Sale East face 2BHK 4th floor Satyarama Residency Pragathi Marg RJY. Contact: ✆ 9440119412.

1,2& 3BHK కేవలం 18L లాలాచెరువు, 36L లాలాచెరువు & 46L కోటగుమ్మం, రాజమండ్రి సిటీ లిమిట్స్. ✆ RAGAAS, 9346236485, 9573633978.

89లక్షలకే 3BHK ఫర్నిష్డ్ 1240 Sft. 3rd ఫ్లోర్, కార్‌పార్కింగ్‌తో అమ్మకం. Rjy, NH మోరంపూడి Jn, భవ్యశ్రీనిటి Apt., 8639916991, 9154989444

Rjy, దానవాయిపేట, కిఫి హాస్పిటల్ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK నార్త్ ఫేసింగ్ (1534 sft) అమ్మకం. ✆ 9246776650

Rjy, దానవాయిపేట, కిఫి హాస్పిటల్ వీధి నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు 3BHK E/W ఫేసింగ్ (1405 sft) అమ్మకం. ✆ 9246776650

RJY JN రోడ్ మోడల్ కాలనీ రోడ్‌లో మూన్‌లైట్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ W/F 3BHK ఫ్లాట్ (1500sft) కార్ పార్కింగ్‌తో అమ్మబడును 9440868111

గృహప్రవేశమునకు సిద్ధంగా వున్న 2 BHK Flats అమ్మకం. రాజమండ్రి GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా, Royal Plaza అపార్ట్‌మెంట్‌లో. Contact: 91334 50414

రాజమండ్రి, రామాలయం జంక్షన్, AVA రోడ్, JN రోడ్, విద్యుత్ కాలనీ, సాయినగర్‌లలో 3 BHK ఫ్లాట్స్ కొరకు డైరెక్ట్ పార్టీలు సంప్ర॥ ✆ 96761 44027.

GENERAL

2BHK Flat, 5th Floor, Aishwarya Apartment, Near GPT Road, Mehar Nagar, Kakinada. (No Brokers), Contact Cell: 94916 31579.

1BHK Flat for Sale. (2nd Floor, Lift, Car parking) Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rajahmundry, ✆ 9494957489

RJY, స్వరూప్‌నగర్‌లో E & N/F, 2BHK, 1050, 1055 Sft. ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా అమ్మకం. ✆ 9948227179, 9705379955

రాజమండ్రి A.V.A.రోడ్, మహాలక్ష్మి టెంపుల్ దగ్గర, ద్వారక హోమ్స్ లో 3 BHK ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్, బ్యాంక్ లోన్స్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ✆ 99596 66886

కాకినాడ, నరసన్ననగర్ కరణం గారి జంక్షన్ "లక్ష్మీప్రసన్న" అపార్ట్‌మెంట్‌లో నాలుగవ ఫ్లోర్, బిల్డింగ్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK, 1508Sft. వైశాల్యం 60 చ॥గ॥ Cell: 9346576883

రాజమండ్రి, E/F, 1st ఫ్లోర్ 3B/R, కార్‌పార్కింగ్, లిఫ్ట్, అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్డు, మార్కెట్ యార్డ్‌వద్ద. Cell: 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కొండయ్యపాలెం కొత్తబ్రిడ్జి దగ్గర 3BHK ఇండివిడ్యువల్, రెడీటు ఆక్యుపై గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ 2 ఫ్లాట్స్ రెసిడెన్షియల్, సెమీ కమర్షియల్ అమ్మకం. ✆ 9989941785

కాకినాడ, అశోక్‌నగర్ గోకులం గుడి వద్ద 220 Sqdsలో 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 94400 47564.

కాకినాడ, గాంధీనగర్, చాగంటివారి వీధి అరుణ హాస్పిటల్‌దగ్గర గ్రూప్‌హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1145Sft, N/F, హౌస్ అమ్మకం. ✆ 7036808899, 8019508572

KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం ముసలమ్మతల్లి గుడి పక్కన పిల్లి అనంతలక్ష్మి కల్యాణమండపం వెనుక 315 గ॥ N/F ఇల్లు అమ్మకం. ✆ 9945289055, 98856 24672

కాకినాడ, చీడిగ, రెవెన్యూ కాలనీ వాటర్ ట్యాంక్ రోడ్‌లో సౌత్ - ఈస్ట్ కార్నర్ 289 గజాల్లో హౌస్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95054 56399.

కాకినాడ, సర్పవరం, జనచైతన్య లేఅవుట్‌లో 117 చ॥గ॥ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2 BHK బిల్డింగ్ సీలింగ్, వుడ్‌వర్క్‌తో అమ్మకం. ✆ 9989014170

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి ఆనందనగర్‌లో రెసిడెన్షియల్ ఏరియాలో DTCP లేఅవుట్ 250 Sq.f (38x60) S/Fలో ఉన్న బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 7799667999

కోటిరూపాయల G+1 బిల్డింగులు సగంకంటే తక్కువ ధరకే అమ్మకం. రాజమండ్రి, ధవళేశ్వరం మెయిన్ రోడ్‌లో 20K అద్దెలతో. ✆ 9985352579, 9392271240

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ॥గ॥లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్ర॥ 98492 45886.

GENERAL

కొవ్వూరు RTC కాంప్లెక్స్ దగ్గర అనంగ్‌పాల్ స్ట్రీట్ మెయిన్ రోడ్‌కి చేర్చి 180 గ॥ స్థలంలో 2 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మబడును. ✆ 85005 20070.

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

రాజమండ్రి, లక్ష్మీవారపుపేటలో రామాలయం ఎదురుగా ఉన్న సందులో 52 గజాల బిల్డింగ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. Cell: 98662 99038.

LAND FOR SALE

KAKINADA RURAL

1.15ఎకరముల పొలంఅమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేపుట్‌నకు, ఇళ్లకు అనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్, 9399934499

MUMMIDIVARAM

ఐ.పోలవరం మం., కేశనకుర్రు పరిధిలో 11 ఎ॥ కొబ్బరితోట & రొయ్యల చెరువులు 660 కొబ్బరి మొక్కలు & 4 ఎ॥ వరిపొలం, తాళ్లరేవు మం., బాపనపల్లిలో 1.5 ఎ॥ వరిపొలం అమ్మకం. ✆ 9963286797.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 9848582586.

GENERAL

3 Cents East Facing land in housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

స్థలం అమ్మబడును
కాకినాడ జిల్లా, జగ్గంపేట హైవేకి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో గుర్రంపాలెం రోడ్ లో బాలాజీ రైస్ మిల్లు దగ్గర 5-1/2 ఎకరాలు అమ్మకం రియల్ ఎస్టేట్ కు అనుకూలం.
✆ 99890 41637

పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹1.20 కోట్లు) ఫోన్: 9620474470.

తూ గో జిల్లా, రాణోలు మం: తూర్పు పొలెంలో అరఎకరం కొబ్బరితోట 65 లక్షలకు అమ్మకానికి ఉన్నది. ✆ 9963932507

సంక్రాంతి ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో హైవేకి 8 Kmలో ఎకరం 18 లక్షలు రూ॥ చొప్పున 1 ఎకరం నుండి 5 ఎకరాలు తీసుకోవచ్చును. రిజిస్ట్రేషన్ ఛార్జ్ ఎక్స్ ట్రా. మీదగ్గర ఏదైనా ప్రోపర్టీ ఉంటే ఇందులోకి ఎక్స్ఛేంజ్ కూడా చేసుకోవచ్చు. నాకు వాట్సాప్ కాల్స్ మాత్రమే వస్తాయి. వివరములకు: ఆంధ్రాశబరిమలై వ్యవస్థాపక ధర్మకర్త, కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి, Cont. Cell: 95502 58507.

రాజమండ్రి హుకుంపేట గ్రామంలో DTCP లేఅవుట్ ప్లాట్No.55 E.ఫేస్ NHరోడ్ 34అ॥ W34, N60, S60. Dమార్ట్ ప్రక్కన 226 చ॥గ॥ అమ్మకం. 8885840666

LAND FOR SALE
రాజమండ్రి AVA రోడ్డు ఆనుకుని ఉన్న కమర్షియల్ సైట్ సౌత్ ఫేసింగ్ PRISM పక్కన రెండవ సైటు 3330 గజాలు (70 సెంట్లు) అమ్మకమునకు కలదు.
✆ 93465 76883

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖ జిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం పూల మార్కెట్ దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్, రోడ్డుకు రెండవ బిట్టు, 410 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 95057 78888

KKD, గైగోలుపాడు రామాలయం వద్ద 100 గజాల W/F స్థలం 40 అ॥ రోడ్‌కి చేర్చిఉన్నది 33 లక్షలకు & చేబ్రోలు హైవే కోకో ఫారంవద్ద 50 సెంట్ల వరిపొలం అమ్మకం. ✆ 7989287887

కాకినాడ చుట్టు స్థలాలు: సెంటు అన్నవరం బస్‌స్టాండ్ 11 లక్షలు, మాధవపట్నం బస్‌రోడ్ 9 లక్షలు, పెద్దాపురం బస్‌రోడ్ 6 1/2 లక్షలు. ఉండూరు ఊరులో 3 1/2 లక్షలు 9063385043

★ ★ ★ **కాకినాడ దగ్గరలో** Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడ, 50 బిల్డింగ్స్ హంగ్రీ బర్డ్స్ రెస్టారెంట్ వెనుకల S/F 294 చ॥గ॥ (44x60)లో స్థలం + బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 99492 12228.

KAKINADA RURAL

గంగనాపల్లి, వేద పాఠశాల ఎదురుగా 333 గజాల తూర్పు ఫేసింగ్ స్థలము అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 7386140699, 9441463315.

కాకినాడ, సర్పవరం పోస్టల్‌కాలనీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి గుడివద్ద N/F 1600 to 1800 చ॥గ॥లలో గల స్థలములు అమ్మకం. 94901 24178, 99519 99060.

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40అ॥ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

స్థలం అమ్మకం
రాజమండ్రి, రాజా థియేటర్ దగ్గర, కోరుకొండ రోడ్‌కి 2వ సైట్ 4500 చ॥గ॥లు (కొలతలు పొడవు 210 x 205 వెడల్పు) అమ్మకం. టైల్స్ గొడౌన్, సిమెంట్ గొడౌన్, ఐరన్ గొడౌన్ మరియు నర్సరీలు, చర్చికి అనుకూలమైనది మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును.
93478 49499 83283 12834

240 sq.yds North facing Layout plot for sale beside GSL Medical college, Rajahmundry contact: 8106986340

Adarsh Nagar, Rjy East Railway station road 30x60-200 sqy N/W corner, East & West facing DTCP bits for Sale. ✆ 91772 76989

రాజమండ్రి A.V.A.రోడ్డులో 484 చ॥గ॥ల స్థలం. సౌత్ వెస్ట్ కార్నర్ బిట్ విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. Contact Cell: 94925 84111

472 చ॥అ॥ (237&235) మొత్తంగా లేదా విడివిడిగా ఉత్తర ముఖం, చైతన్యనగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ రోడ్డు, Bommuru D-Martకి అతి దగ్గరలో హుకుంపేట వద్ద అమ్మకం. ఫోన్: 8121663084

రాజమండ్రి టౌన్ మరియు రాజమండ్రి చుట్టుపక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్ Cont. ✆ 94407 68182

రాజమండ్రి సిటీలో RUDA Approval Open Plots చ॥గ॥ 14,999/- & దివాన్‌చెరువు దగ్గర 5,50,000/-కే 100 చ॥గ॥ అమ్మకం. ✆ 9121815875

రాజమండ్రి - కోలమూరులో పిన్నంరెడ్డి రాజాబాబుగారి లేఅవుట్‌లో ఒక్కొక్కటి 200 చ॥గ॥ W.F. 5 & S/F 2 ప్లాట్స్ ఏకమొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 98496 48025.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy బొమ్మూరులో రుడా అప్రూవ్డ్ వెంచర్లో 150 చ.గ. స్థలం 18 లక్షలకే మరియు 2 B/R హౌస్ 39 లక్షలకే. 90% బ్యాంక్ లోన్, బాలు, 7981326663

దివాన్‌చెరువు పంచాయతీలో, పాలచర్ల రెవెన్యూ గ్రామంలో సాకేత్‌నగర్-2 వెంచర్లో 220 చ॥గ॥ 2 స్థలములు ప్రక్కప్రక్కనే ఉన్న W/F స్థలాలు అమ్మకం. ✆ 9951155666

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఅవుట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/- లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

బొమ్మూరులో 300 గజాలు E/F, W/F 150 గజాలు, రాజవోలులో 200 గజాలు E/F, గజం 7500/-కు మాట్లాడుకోవచ్చు. Contact Cell: 95154 11588.

RJY, గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకం. బ్యాంక్ లోన్ కలదు. Cell: 95150 53171

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 98485 82586.

GENERAL

South facing 220 sq.yards (36ft x55ft) Plot in Seshadri Layout, Bommuru. Mob: 7013983818

రాజానగరం దగ్గర గండేపల్లిలో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు 3 1/2, 4 సెంట్లు స్థలాలు కలవు. E/W ఫేసింగ్‌తో, కరెంట్ & వాటర్ కలదు. ✆ 79896 43048.

రాజమండ్రి, కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

రాజమండ్రి 1సెంటు 2ల॥ ప్లాటు సైజు 4 సెంట్లు+6+8+12, నియర్ కోరుకొండ 4 లైన్ రోడ్‌కి దగ్గరలో రుడా + DTCP ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 76748 33422

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

గోకవరం మెయిన్‌రోడ్ Opp. బ్రహ్మంగారి గుడి, బజాజ్ షోరూం ప్రక్కన 770 చ॥గ॥ E/F లో గల స్థలం అమ్మకం. (E.G. Dist.) ✆ 9490708530.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

కొవ్వూరులో హైవే (NH-6)ని ఆనుకొని రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిట్ 222 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. Contact Cell: 99591 55040.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు 115 గజాలు వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్‌లు, స్థలాలు అమ్మబడును. సెల్: 8309187875, 9381171019

రాజమండ్రి నుండి గోకవరం, హైవే ఫేసింగ్, గోకవరం ఎంట్రన్స్ E/F, 175 చ॥గ॥ గల 3000 చ॥గ॥ స్థలం వ్యాపార సంస్థలకు అనువైనవి అమ్మకం. 9490023545

LEASE/ RENT

GENERAL

మండపేటలో థియేటర్/ ఫంక్షన్ హాల్/ షాపింగ్ మాల్ లేదా ఇతర వాణిజ్య అవసరాల కోసం థియేటర్ షెడ్ లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: 9347710005

PROPERTY FOR SALE

GENERAL

4 ఎకరముల కమర్షియల్ స్థలం
కస్టమర్ దేవుళ్ళకు నమస్కారం.. VJA - GNT హైవేను ఆనుకొని మంగళగిరి TDP ఆఫీస్ దగ్గర్లో హైవే రోడ్డు ఫేస్, 4 ఎకరముల కమర్షియల్ ఖాళీ స్థలం అమ్మబడును.
✆ 98496 84555

TO LET

Independent Portion E/F 3BHK 2000 sft cupboards carparking for Office/ Guest/ Residence Rent 25K & E/F 2BHK, 1stfloor, 1000sft Bachelors/ family Rent 10K@H.No:70-2-162/2, Nr boatclub, Kkd 6281722458

రాజమండ్రి కలెక్టరేట్ దగ్గర బొమ్మూరు మురళీకొండ వాటర్ ట్యాంక్ వీధిలో 2BHK ఇండివిడ్యువల్ W/F బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు ✆ 85008 09566.

తుని ఆంధ్రరత్నా రోడ్ పిఠాపురం డాక్టర్ గారి హాస్పిటల్ ఎదురుగా షాపులకు, ఆఫీసులకు, బ్యాంకులకు అనువైన 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 3000 Sft. పార్కింగ్ కలది అద్దెకు ఇవ్వబడును. ✆ 98486 78831

కాకినాడ, IDEAL కాలేజ్ దగ్గర రాజేశ్వరినగర్‌లో 4 ఫ్లోర్లు (2BHK, ఫ్లోర్‌కి ఒకటి) గల E/F బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు లేదా అమ్మకం. ✆ 8106706066

రాజమండ్రి JN రోడ్, స్మార్ట్ బజార్ ప్రక్కవీధి 2BHK 1250sft GF/N/E కార్నర్ పక్కావాస్తు, పెద్దగదులు, హాల్, CCకెమెరా, మార్బుల్ ఫ్లోర్ కార్‌పార్కింగ్ 99124 03457

కాకినాడ, అచ్చంపేట జంక్షన్, కొత్తూరు వెళ్ళే రోడ్‌లో E/F 18 రూమ్స్‌తో హాస్పిటల్స్/హోటల్స్ నిమిత్తం నిర్మించిన (G+3 బిల్డింగ్) అద్దె కొరకు సంప్ర: 99485 66535.

నిడదవోలు-యర్నగూడెం రోడ్‌లో మోర్ సూపర్ మార్కెట్ పైన 3400 Sft. 1st ఫ్లోర్ బిల్డింగ్ ఇన్సూరెన్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. ✆ 9849408012

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్-99595 38568, 96664 30366.

RJY తిలక్‌రోడ్, ఆర్యాపురం బ్యాంక్ రోడ్‌లో BSNL టవర్ ఎదురు 2nd ఫ్లోర్ 2500Sft సాఫ్ట్‌వేర్ ఆఫీసులకు అద్దెకు. ✆ 7680883393, 9866333393.

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300 Sft. ఈఎఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 94411 17819.

COMMERCIAL

4BHK Flat with 2 Car parking, Near GAIL Office in Rajahmundry. Suitable for Corporate Office/ Guest House. Contact Cell: 9347146720

TO-LET
కాకినాడ జిల్లా, కృష్ణవరం టోల్గేట్ హైవేకి చేర్చి, జగ్గంపేటకు 7 KM, 3 ఎకరాలలో 4000 చ॥అ॥ గోడౌన్ ,75 HP పవర్, పార్కింగ్ ప్లేస్ తో అద్దెకు కలదు.
✆ 99890 41637

JOBS

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Cell: 63024 84206.

RJY, Danavaipeta - Feminine Skin Hair Beauty Studio, Requires Experienced Female Beautician. Good Salary. ✆ 99123 44594.

Diploma Civil Engineer 2 years exp. in CAD, Site Supervision, Akruthi, Kkd. Contact Cell: 98483 79018.

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 99665 68882/ 99634 89661.

రాజమండ్రి రూరల్‌లో ప్రముఖ స్కూల్‌నందు పనిచేయుటకు PRO's, PET టీచర్స్ కావలెను. సంప్రదించండి Cell: 98661 43740.

ఇంట్లో వెజ్ & నాన్‌వెజ్ వంట చేయుటకు అనుభవం ఉన్న ఆడ వంట మనిషి కావలెను. హుకుంపేట పరిసరాల్లో ఉన్నవారు సంప్రదించవలెను. ✆ 80991 91919.

రాజమండ్రిలో మా ఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్స్ & ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పని చేయుటకు బాయ్స్,సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ESI + PF కూడా కలదు. 94947 11544, 97017 30347.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), ANM, GNM, గైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవ మహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/-. 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబందీ లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am -7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 8125609569.

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యానీ, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్ హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

FMCG షాపింగ్ ద్వారా Work from Home చేసి ఆదాయం సంపాదించే అవకాశం (M/F). పెట్టుబడి లేదు. లక్ష్మీ: 8886213940, 9494604315.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పని చేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. బో+ వ+ జీ. ✆ 99490 21122, 96764 91122.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..

నేడు చదువుల తల్లికి 60 వసంతాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లిలో యేలేటి పెదవీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 వసంతాలు పూర్తయ్యాయి. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నేడు వేడుకలకు ముస్తాబు చేశారు. కాట్రావులపల్లి, తిమ్మాపురం, సూరంపాలెం, యర్రంపాలెం, సీతానగరం, నాయకంపల్లి, యల్లమిల్లి తదితర గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి దేశ, విదేశాల్లో ఉంటున్నారు. వారందరూ కలిసి వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు.

వేడుకలకు సిద్ధమైన కాట్రావులపల్లి ఉన్నత పాఠశాల

రూ.4లక్షలతో నీటి పథకం

పాఠశాలలో 1994-99 వరకు చదువుకున్న విద్యార్థులు రూ.4 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల అవసరాన్ని వీరు ముందస్తుగా గుర్తించి దీన్ని ఏర్పాటు చేశారు.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ ప్రతినిధులతో ఎంపీ హరీష్ మాథుర్

స్టార్టప్‌లకు కేంద్రంగా భారత్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ కార్యక్రమం ప్రారంభించిందని ఎంపీ హరీష్ మాథుర్ అన్నారు. న్యూదిల్లీలో నిర్వహించిన 'ప్రపంచ స్టార్టప్ రాజధాని భారత్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత్‌లో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధికి అవకాశాలు, సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ముందుచూపుతో గతంలోనే హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్పు చేశారన్నారు. ఇదే తరహాలో విశాఖ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని అన్నారు.

గదులు గగనం!

సంక్రాంతి నేపథ్యంలో కోనసీమలో గిరాకీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్రాంతికి కోనసీమలో జరిగే సంబరాలు, కోడి పందేలు చూసేందుకు రాష్ట్రేతర ప్రాంతాల నుంచీ ప్రజలు భారీగా తరలివస్తారు. పండగ మూడు రోజులు వీరికి వసతి సమస్య తీవ్రంగా ఉంది. జిల్లాలో సుమారు 500 వరకు లాడ్జీలు, హోటళ్లు ఉన్నాయి. వీటిలో 90 శాతం గదులు ఇప్పటికే బుక్ అయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కోనసీమ పరిసర ప్రాంతాల్లోని రిసార్ట్‌లలో మూడు రోజులకు ఒక్కో గదికి రూ.75వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. ప్రధాన పట్టణాల్లోని హోటళ్లలో మూడు రోజులకు గదికి రూ.20వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.2వేల నుంచి రూ.3వేలు మాత్రమే ఉండటం గమనార్హం. పందేలు నిర్వహించే ప్రాంతాలకు దగ్గరగా ఉండే అమలాపురం, రావులపాలెం, తాటిపాక, తాళ్లరేవు, యానాం తదితర చోట్ల సుమారు 120 నుంచి 150 వరకు హోటళ్లు ఉన్నాయి. వీటిలో గదుల లభ్యత తక్కువగా ఉండటంతో కొందరు కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో దిగి అక్కడి నుంచి కోనసీమ వచ్చేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని మండువాలోగిలి ఇళ్లను హోమ్ స్టే విధానంలో పర్యాటకులకు అద్దెకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభ దశలో ఉంది. ఇవి అందుబాటులోకి వస్తే ఇలాంటి సమయంలో ఎంతో ఉపయోగపడనున్నాయి.

వ్రత పురోహితుల పారితోషికం మాయంపై విచారణ చేయాలి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో వ్రతపురోహితుల పారితోషికం పక్కదారి పట్టిన వ్యవహారంలో రూ.3 కోట్లు అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఓ పురోహితుడు లేఖ రాసిన విషయం ఇటీవల వెలుగుచూసింది. దీనిపై ఈవో వి.త్రినాథరావు శనివారం చర్చించారు. ఈ స్కాంలో ముగ్గురు అధికారులు, 20 మంది పురోహితుల పాత్ర ఉందని ఓ వ్యక్తి లేఖలో పేర్కొన్నారు. ఆలయ నిర్వహణ వ్యవస్థ పూర్తి వైఫల్యం, ఆడిట్ విభాగాల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. ఈ లేఖ ప్రతులను ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రి తదితరులకు పంపినట్లు ఓ పురోహితుడి సంతకంతో బయటకు వచ్చింది. దీనిపై ఈవో అతడిని కార్యాలయానికి పిలిపించి వివరాలు అడిగారు. అయితే తాను ఎటువంటి లేఖ రాయలేదని, తన పేరు మీద ఎవరో రాసి ఉండవచ్చని ఆ వ్యక్తి పేర్కొన్నారు.

ప్రసాదం నాణ్యతపై అభిప్రాయ సేకరణ

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో ఈవో వి.త్రినాథరావు ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. నిత్యాన్నదానంలో భక్తులతో కలిసి భోజనం చేసిన ఆయన రుచి, నాణ్యతపై భక్తుల అభిప్రాయం సేకరించారు. సత్యదేవుని గోధుమ నూక ప్రసాదం నాణ్యతపై కూడా భక్తులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సంతృప్తికరంగా స్వామి దర్శనం అయ్యేలా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దర్శన టికెట్లు స్కానింగ్‌ను పరిశీలించి స్కానింగ్ అయిన తర్వాతే ఆలయంలోకి అనుమతించాలన్నారు. రూ. 200 అంతరాలయం దర్శనం చేసుకునే భక్తులకు ఉచిత ప్రసాదం ప్యాకెట్టు సక్రమంగా అందించాలని ఆదేశాలిచ్చారు.

ప్రభల ఉత్సవాన్ని యునెస్కో జాబితాలో చేర్చాలని ప్రతిపాదన

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఏకాదశ రుద్రులు కొలువైన జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని యునెస్కోలోని ఇంటాంజబుల్ కల్చర్ హెరిటేజ్ (ఐ.సి.హెచ్) జాబితాలో చేర్చాలని కోరుతున్న అభ్యర్థనపై చర్యలు ప్రారంభమైనట్లు అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంలోని శివకేశవ యూత్ సభ్యులు శనివారం వెల్లడించారు. ఈ మేరకు వారు భారత ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు అభ్యర్థన లేఖలను గతంలో పంపారు. ఈ లేఖను పరిశీలించిన భారత సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యునెస్కో విభాగం ఆ అభ్యర్థనకు అనుమతి ఇస్తూ యునెస్కో ఇంటాంజబుల్ కల్చర్ హెరిటేజ్ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవటంలో భాగంగా నోడల్ ఏజెన్సీ న్యూదిల్లీలోని సంగీత్ నాటక్ అకాడమీకి పంపారు. ఇందుకు సంబంధించిన లేఖను యూత్ సభ్యులు విడుదల చేశారు. ప్రధాని మోదీ, గజేంద్రసింగ్ షెకావత్, భారత సాంస్కృతిక శాఖ అధికారులకు శివకేశవయూత్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉపాధి' పథకం పేరు మార్పుపై ఉద్యమాలకు సిద్ధం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరైన విధానం కాదని, దీనిపై ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు తెలిపారు. శనివారం రాజమహేంద్రవరంలోని ఆనంద్ రీజెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 శాతంగా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. భాజపా పాలనలో 60:40 శాతం నిధులు కేటాయించాలని ఆదేశించిందన్నారు. దీనిపై 45 రోజుల పాటు దశల వారీగా క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామన్నారు.

పాత కక్షల నేపథ్యంలో అర్చకుడిపై కత్తితో దాడి

తాళ్లరేవు: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆలయ అర్చకుడిపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన తాళ్లరేవు మండలం జార్జిపేటలో చోటుచేసుకుంది. కోరింగ ఎస్సై సత్యనారాయణ వివరాలు ప్రకారం.. ఐ.పోలవరం మండలం గుత్తెనుదీవి రంగా సెంటర్‌కు చెందిన ఇంద్రకంటి సుబ్రహ్మణ్య సుందర రామయ్యశర్మ తాళ్లరేవు మండలం జార్జిపేటలో సీతారామచంద్రమూర్తిస్వామి ఆలయంలో అర్చకుడిగా సేవలందిస్తున్నారు. శనివారం ఉదయం ఆలయ సమీపంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన కొండమూరి శివయ్య తన వెంట తెచ్చుకున్న కత్తితో అర్చకుడిపై దాడి చేశాడు. అనంతరం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. అర్చకుడిని స్థానికులు యానాం ఆసుపత్రికి తరలించారు.

ధ్వజస్తంభానికి రంగులు అద్దుతూ..

అంతర్వేదిలో కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

అంతర్వేది, న్యూస్‌టుడే: నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతున్న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 25 రథసప్తమి నాడు ప్రారంభమయ్యే ఉత్సవాలు ఫిబ్రవరి 2 వరకు జరగనున్నాయి. 28 రాత్రి 1.56 గంటలకు దివ్యకల్యాణం, 29న రథోత్సవం, ఫిబ్రవరి 1న చక్రవారి సముద్ర స్నానం జరుగుతుంది. సుమారు ఐదు లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్న అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వెళ్లే క్యూలైన్ల ఏర్పాటు, వివిధ రకాల దేవతామూర్తుల సెట్టింగులకు విద్యుత్తు అలంకరణలు చేస్తున్నారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దుతున్నారు. గత ఉత్సవాల్లో మాదిరిగా ఇబ్బందులు పునరావృతం కాకుండా కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశామని చెప్పారు.

సెక్యూరిటీ సూపర్వైజర్/ ఇన్స్పెక్టర్
కాకినాడలో పని చేయుటకు కనీసం 4-5 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను.
మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత.
శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్.
IDA, కాకినాడ.
సెల్: 80085 77055

RJYలో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు వంటమనిషి, ఆయా, స్వీపర్, లేడీ వార్డెన్ కావలెను. Age: 35 సం॥లోపు. Contact: 94937 15552.

పూజారి కావలెను- విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ సాయిబాబా మందిరము మరియు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము కొరకు. వసతి సౌకర్యం కలదు. ✆ 80080 61818.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌చార్జ్‌స్, కో-ఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Contact: 81798 05919.

VIPs హైదరాబాద్ ఇంట్లో వంట పనికి పురుషులు / స్త్రీలు కావలెను. వసతి, భోజనం, మంచి జీతం. Contact Cell: 79954 66159.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో జాబ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 20K to 30K. ✆ 83328 80781.

రాజమండ్రిలో కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) నందు ల్యాబ్ టెక్నీషియన్ Q: ఇంటర్ MLT/ B.Sc.(MLT) & రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. Contact Cell: 98852 11122, 90008 22229.

ఇంట్లోనే ఉండి ఇంటి పనులు చేయుట కోసం మహిళ కావలెను. నెలకు జీతం: 20,000/- హైదరాబాద్. సంప్రదించండి: 99895 87457.

కుక్స్, టేటీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

మన జిల్లాలో మండలానికి ఒకరు చొప్పున అమృతాంజన్, జండుబామ్, శాస్త్రిబామ్, విక్స్, వేజలైన్, ఇనో, సైబాల్, ఆల్‌అవుట్ మొ॥నవి సేల్ చేయుటకు ✆ 9246691910.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

MARKETING/ SALES

25 వేలు జీతం + ఇన్సెంటివ్-ముకాడమియా వెంచర్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ మేనేజర్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ M/F కావలెను. 8341118365.

TOURS AND TRAVELS

కాశీ, పంచద్వారకలు కామఖ్యా + గంగాసాగర్ కేరళ + శబరి ఛార్‌ధామ్, నేపాల్ + ముక్తినాథ్, కర్ణాటక, సిక్కిం, నాగాలాండ్, రామేశ్వరం సాయిచరణ్ ✆ 93983 36779

EENADU for Advertisement Contact: 8008597607

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: గంగవరంలోని పాతబ్యాంకు వీధిలో చేతి పంపు ప్లాట్‌ఫాం శిథిలమై అధ్వానంగా ఉంది. నీళ్లు తీసుకువెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం.
-మడకం లక్ష్మి, పాతబ్యాంకు వీధి, గంగవరం

సమాధానం: ప్లాట్‌ఫాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - వై.లక్ష్మణరావు, ఎంపీడీవో, గంగవరం

– న్యూస్‌టుడే, గంగవరం

సమస్య: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలో గాలిగోపురం వద్ద ఉన్న బస్ షెల్టర్ శిథిల స్థితికి చేరుతుంది. యువకులు మద్యం తాగుతూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. - సత్యనారాయణ, మారేడుమిల్లి

పరిష్కారం: గాలిగోపురం వద్ద నిఘా ఏర్పాటు చేస్తాం. -గోపీనరేంద్రప్రసాద్, సీఐ

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

నీటి సరఫరా పునరుద్ధరణ

చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీలో నిర్వహిస్తున్న మంచినీటి రక్షిత పథకం విద్యుత్తు మోటారు వారం రోజుల క్రితం మరమ్మతులకు గురవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. సర్పంచి ఆకేటి సీత, పంచాయతీ అభివృద్ధి అధికారి గుంపెన పల్లి మోహన్‌రావు స్పందించారు. మరమ్మతులు చేయించారు. ఐరన్ పైపులను తొలగించి వాటి స్థానంలో హెడీపీఈ ప్లాస్టిక్ నల్ల గొట్టాలను ఏర్పాటు చేయించారు. నీటి సరఫరాను పునరుద్ధరించారు. – న్యూస్‌టుడే, మోతుగూడెం

డిగ్రీ దూరం.. భారం

✦ ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులకు ఇక్కట్లు
✦ ప్రయాసలకోర్చి దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి



రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఇంటర్ తరవాత పైచదువులు చదివేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ సమీపంలో ప్రభుత్వ కళాశాలలు లేకపోవడం, ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరలేక పలువురు విద్యార్థులు అర్ధాంతరంగా చదువులు ఆపేస్తున్నారు. మరి కొందరు ప్రయాసలకోర్చి దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. రాజవొమ్మంగి మండల విద్యార్థుల పరిస్థితి ఇలానే ఉంది. మండల కేంద్రంలో ఇంటర్ తరవాత చదువుకునేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇతర ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

ప్రభుత్వ కళాశాలలు లేక...

● రాజవొమ్మంగిలో ప్రభుత్వ జూనియర్, గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్, హైస్కూల్ ప్లస్ కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాత్రం లేదు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రైవేటు కళాశాలలనే ఆశ్రయించాల్సి వస్తోంది. ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, డీఎడ్ వంటి వృత్తి, సాంకేతిక విద్యా కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిందే.

అయిదేళ్లలో ఇంటర్ పాసైన వారి వివరాలు

సంవత్సరం	ప్రభుత్వ జూనియర్ కళాశాల	గురుకుల కళాశాల
2020–21	151	148
2021–22	138	130
2022–23	66	140
2023–24	93	106
2024–25	111	126

✦ అలానే ప్రతీ ఏడాది ఓపెన్ ఇంటర్ (సార్వత్రిక విద్యావిధానం) నుంచి దాదాపు 150 మంది, మరి కొందరు మైదాన ప్రాంతాల్లోను చదివి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవుతున్నారు.

● దూరప్రాంతాలకు వెళ్లేవారు తెల్లవారు జామున 5 గంటలకే ఇంటి వద్ద నుంచి బయలుదేరాలి. రాజవొమ్మంగి మండలానికి దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రంపచోడవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది. అదే విధంగా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఉంది. దాదాపు 30, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదివితే సంవత్సరానికి రూ10వేల నుంచి 15 వేలు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

ఏర్పాటు చేస్తే మేలు

ప్రభుత్వం విద్యార్థులకు విద్యా దీవెన అందిస్తున్నప్పటికీ రాజవొమ్మంగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది. విద్యార్థుల ప్రయాణ సమస్యలు తీరడంతో పాటు పలువురు ఇంటర్ తరవాత చదువును కొనసాగించే వీలుంటుంది.

ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ

భూమి పూజలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్యులు, సిబ్బంది

కూనవరం, న్యూస్‌టుడే: కోతులగుట్ట సామాజిక వైద్యశాల ఆవరణలో రూ.30లక్షలతో ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి శనివారం ఎంపీపీ పాయంరంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ భూమిపూజ పనులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఆగిపోయిన ఆయుర్వేద వైద్యసేవలు ఇటీవల మొదలుకావడం శుభ పరిణామమన్నారు. ఆరు నెలలుగా సామాజిక వైద్యశాలలో సేవలు అందిస్తున్న వైద్యులకు సొంత భవన నిర్మాణంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ఇటీవల ఆయుర్వేద వైద్యం పట్ల రోగులు మక్కువ చూపుతున్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం హర్షదాయకమన్నారు. సర్పంచి కారం పార్వతి, తహసీల్దార్ ధర్మేంద్ర, సూపరింటెండెంట్ మహేశ్‌బాబు, వైద్యులు షామీన్, కార్యదర్శి ప్రమీళ, కూటమి నాయకులు అప్పారావు, నరేంద్ర, రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కూనవరంలో గోశాలను ప్రారంభిస్తున్న నాయకులు

కూనవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు అన్నారు. కూనవరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన గోకులం షెడ్డును సర్పంచి హేమంత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నామమాత్రపు పెట్టుబడితో పశువులకు షెడ్డును ఏర్పాటు చేసుకోగలుగుతున్నార న్నారు. పశుసంపద పెరగాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు ప్రసాదు, నరేంద్ర, రామారావు, ఏపీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఒక్కపూట హాజరు పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కార్యకర్తలు

కూనవరం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కార్మికులకు రెండు పూటలా హాజరు విధానాన్ని రద్దు చేయాలని ఎంపీటీసీ కారం జయసుధ కోరారు. కొండాయిగూడెంలో శనివారం నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పనులు చేసే ప్రాంతాల్లో సిగ్నల్స్ లేక చాలా సమయం వృథా అవుతుందన్నారు. ఫలితంగా నిర్దేశించిన మేర పనులు చేయడం సాధ్యం కావడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దీనిపై నిర్ణయం తీసుకుని ఏజెన్సీ ప్రాంతాల్లోనైనా కనీసం ఒక్క పూట హాజరు కొనసాగించాలన్నారు. మడకం పొదయ్య, రమ్య, బాబూరావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

యువతకు కౌన్సెలింగ్ చేస్తున్న ఎస్సై వెంకటేష్

గంగవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా చర్యలు తప్పవని గంగవరం ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. శనివారం రాత్రి మండలంలోని ఓజుబంధ గ్రామంలో మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించారు. సంక్రాంతి నేపథ్యంలో ఎక్కడైనా గుండు ఆటలు, కోడిపందాలు, జూదం లాంటివి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇలా ఉంటే నడిచేదెలా.?

గొమ్ముగూడెం నుంచి గొమ్ముఅయ్యవారిగూడెం వరకు రహదారి రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. సుమారు కిలోమీటరు పొడవు ఉండే ఈ దారిలో ప్రయాణం నరకమే. మరమ్మతులు చేపట్టమని పలు మార్లు అధికారులను కోరినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. అత్యవసర సమయాల్లో తొందరగా ప్రయాణం చేయలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కూనవరం

రోడ్డుపైకి వృక్షం

రంపచోడవరం నుంచి గోకవరం వెళ్లే ప్రధాన మార్గంలో సుద్దగొమ్ము - దేవరాతిగూడెం వద్ద రోడ్డు పక్కనే ఉన్న భారీ వృక్షం ప్రమాదకరంగా మారింది. రోడ్డు లోపలికి వృక్షం ఉండడంతో రాత్రి వేళల్లో వాహనదారులు గుర్తించలేకపోతున్నారు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నిత్యం పలు వాహనాల రాకపోకలతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. చెట్టు మొదలు వద్ద ప్రమాద సూచికను ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రంపచోడవరం

నిబంధనలకు 'పొగ'..

చెత్తను కాల్చకూడదన్న నిబంధనలున్నా మారేడుమిల్లిలో పంచాయతీ యంత్రాంగానికి పట్టడం లేదు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. మారేడుమిల్లి గ్రామంలో అంతర్గత వీధులు, ప్రధాన రహదారులను ప్రతిరోజూ పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేస్తుంటారు. చెత్తను గ్రామం మధ్యలో ఉన్న శివాలయం సమీపంలో వేస్తున్నారు. ఎప్పటికప్పుడు దీన్ని కాల్చుతుండటంతో కాలుష్య సమస్య పెరుగుతోంది. పొగతో ప్రధాన రహదారిలో వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మారేడుమిల్లిలో డంపింగ్ యార్డు లేకపోవడం సమస్యకు మూల కారణం. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

పరిశుభ్రతకు ప్రాధాన్యం

గంగవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. శనివారం గంగవరంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచి అక్కమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ్రత పనుల్లో భాగంగా ప్రధాన రోడ్ల వెంబడి, పుర వీధుల్లో, గ్రామ శివార్లలో చెత్త కుప్పలను పొక్లెయిన్ల సాయంతో శుభ్రం చేయించారు. రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్తను తరలించే వాహనాలకు అందించాలని స్థానికులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో లక్ష్మణరావు కోరారు.

గంగవరంలో సిబ్బందితో చెత్త తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి

ఆటో ఎక్కి దిగేలోగా నగదు మాయం

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఏఎల్‌పురం ఇండియన్ బ్యాంకులో ఈ నెల 5న ఓ ఖాతాదారు రూ.50 వేలు ఉపసంహరించగా.. ఆ నగదు అపహరణకు గురైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కృష్ణదేవిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నర్సీపట్నం సీఐ రేవతమ్మ, ఎస్సై రుషి ఈశ్వరరావు కేసు వివరాలను శనివారం వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం వల్లంపేటకు చెందిన లక్ష్మి ఏఎల్ పురంలోని ఇండియన్ బ్యాంకులో రూ.50 వేలు విత్‌డ్రా చేశారు. నగదును సంచిలో పెట్టుకుని ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచి చూస్తే అందులో నగదు కనిపించకపోవడంతో కృష్ణదేవిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు శరభన్నపాలెంలో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా సంచరించడం గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుల నుంచి రూ.50 వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. వీరిద్దరూ పాత నేరస్థులని, తాడేపల్లిగూడెంకు చెందిన కుంజం నాగమణి, యెరసాని దేవిగా పేర్కొన్నారు. వీరిపై గాజువాక, తాడేపల్లిగూడెం, భద్రాచలం పోలీసు స్టేషన్లలో కేసులున్నాయన్నారు. నిందితులను నర్సీపట్నం కోర్టుకు హాజరుపరచనున్నట్లు చెప్పారు.

విచారణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కూనవరం: కూనవరం పంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు చేసిన విచారణపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంజా శ్రీను శనివారం ఓ ప్రకటనలో కోరారు. గతంలో సరైన విధంగా విచారణ చేసిన ఫిర్యాదుతోనే అధికారులు విచారణ చేశారని.. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు స్పందించకుంటే ఆందోళన తీవ్రం చేస్తామన్నారు.

వార సంత కళకళ..!

మారేడుమిల్లి: గిరిజన గ్రామాల్లో సంక్రాంతి శోభ వచ్చేసింది. పండుగకు ముందు వచ్చే వారపు సంతలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో వచ్చారు. శనివారం మండల కేంద్రమైన మారేడుమిల్లిలో ఏర్పాటు చేసిన సంతలో లోతట్టు గ్రామాల గిరిజనులు దుస్తులు, చెప్పులు, అలంకార సామగ్రి, నిత్యావసర సరకులు, కూరగాయలు కొనుగోలు చేశారు.

శుభ్రంగా ఉంచాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వ్యాపార స్థలాలు శుభ్రంగా ఉంచాలని తెదేపా మండల అధ్యక్షులు బొర్రా నరేశ్, ఎంపీడీవో ఇమ్మానూయాల్ సచివాలయ సిబ్బందికి సూచించారు. వడ్డిగూడెం పంచాయతీలోని వారపు సంత స్థలానికి చుట్టుపక్కల శనివారం పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సంత నిర్వాహకులతో చెత్తను శుభ్రం చేయించారు. నిర్దేశించిన డంపింగ్ యార్డులకు చెత్తను తరలించాలన్నారు. కూటమి నాయకులు ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య, సిద్దు, రమణ, ములకాల సాయి పాల్గొన్నారు.

సంతపాకల వద్ద మాట్లాడుతున్న ఎంపీడీవో, తెదేపా నాయకులు

విజేతగా కూనవరం జట్టు

చింతూరు, న్యూస్‌టుడే: మండలంలో నిర్వహించిన 'చింతూరు ప్రీమియర్ లీగ్' క్రికెట్ పోటీల్లో కూనవరం జట్టు విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకు ఏఎస్పీ హేమంత్, డీఎస్పీ సురేంద్ర రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు జవాల్‌ఖాన్ చేతుల మీదుగా శనివారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ. 50 వేల నగదు, ట్రోఫీ, ద్వితీయ స్థానం సాధించిన నిమ్మలగూడెం జట్టుకు రూ. 30 వేల నగదు, ట్రోఫీ అందజేశారు. పది రోజుల పాటు ఈ పోటీలను చింతూరు క్రికెట్ అసోసియేషన్ నిర్వహించింది. బెస్ట్ బౌలర్, బ్యాట్స్‌మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇచ్చారు. ఈ క్రికెట్ పోటీలకు బహుమతిని జవాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు అందజేసింది.

ట్రోఫీని అందజేస్తున్న ఏఎస్పీ, డీఎస్పీ, తెదేపా మండల అధ్యక్షుడు

'యువత క్రీడల్లో రాణించాలి'

రంపచోడవరం, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో రాణించి పోలవరం జిల్లాకు పేరు తేవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. సంక్రాంతిని పురస్కరించుకుని భూపాల మండల మాజీ అధ్యక్షుడు ముద్ద బాలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బొజ్జిరెడ్డి ప్రారంభించారు. జనసేన నాయకులు కాకి స్వామి, పండా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

విరాళం అందజేత

నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న కె.శ్రీనివాసరావు

అడ్డతీగల, న్యూస్‌టుడే: క్రీడల పట్ల యువత ఆసక్తి కనబరచాలని, దానికి తగిన ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందని విశ్వ హిందూపరిషత్ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30 ఏళ్లుగా సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు శనివారం ఆయన రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బీరా బాలయోగి, భూముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టు మాస్టర్‌కు సన్మానం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కొండపల్లి బ్రాంచి పోస్టుమాస్టర్‌గా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందిన జి.సుబ్బరాజును ఆ బ్రాంచి అధికారులు, యూనియన్ సభ్యులు సన్మానించారు. సుబ్బరాజు దంపతులను సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ ప్రభాకర్, పోస్టల్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్, సామర్లకోట బ్రాంచి యూనియన్ అధ్యక్షుడు సురేంద్రనాథ్, కార్యదర్శి వీర్రాజు, యూనియన్ సభ్యులు సీతారామరాజు, రమణ, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు చింత లేకుండా!

అనంతగిరి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ఉద్యోగి విరమణ పొందిన వారు ప్రతి ఏడాది కచ్చితంగా జీవన ధ్రువపత్రాన్ని పొందాల్సి ఉంటుంది. పింఛన్‌ను పునరుద్ధరించుకునేందుకు ఏటా ఇది తప్పనిసరి. ఈ పత్రాన్ని సంబంధిత ట్రెజరీ కార్యాలయాల్లో సమర్పించాలి. ఈ ప్రక్రియ పూర్తిచేయకుంటే పింఛన్ నిలిపివేస్తారు. ప్రస్తుతం ట్రెజరీ కార్యాలయాలకు ఈ పత్రాలను సమర్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ తరుణంలో కొందరు పింఛన్‌దారులకు సరైన ప్రక్రియ తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరు మీ సేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. చాలామంది మీసేవా కేంద్రాలకు సైతం వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ట్రెజరీ నూతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. జీవన్‌ప్రమాణ్ యాప్ ద్వారా పత్రాలను సమర్పించేందుకు వెలుసుబాటు కల్పించింది. ఫిబ్రవరి 28వ తేదీలోపు ఈ పత్రాలను సమర్పించాలని అధికారులు చెబుతున్నారు.

ప్రక్రియ ఇలా.. ప్లేస్టోర్‌లోకి వెళ్లి జీవన్ ప్రమాణ్ అని టైప్ చేసి వచ్చిన యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆధార్, చరవాణి, ఈ మెయిల్ ఐడీలను సబ్మిట్ చేయాలి. ఫోన్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసిన వెంటనే రౌండ్ సర్కిల్ వస్తుంది. దీంతో ఆధార్ ఫేస్ ఆర్డీ అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ఉంచి.. ముఖ ఆధారిత నిర్ధారణతో యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం మళ్లీ ఆధార్, చరవాణి, ఈ మెయిల్ అడుగుతుంది. వాటిని నమోదు చేయగానే పింఛన్‌దారుల వివరాలు ప్రత్యక్షమవుతాయి. గతంలో జీవన ధ్రువపత్రం పొందనివారైతే కొత్తగా పేరు, పీపీఓ నంబరు, బ్యాంకు, ప్రభుత్వ శాఖ, పింఛను తదితర వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం వృత్తంలో ముఖం స్పష్టంగా కనిపించేలా ఫొటో తీసుకోగానే పత్రం సమర్పించే ప్రక్రియ పూర్తి అవుతుంది. వెంటనే చరవాణికి సందేశం సైతం వస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా వృద్ధులు తమ ఇంటి వద్ద నుంచే జీవన ధ్రువపత్రాన్ని సమర్పించవచ్చు.

ఏటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతూరు, న్యూస్‌టుడే: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) క్యాలెండర్‌ను ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. శనివారం రంపచోడవరంలో అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి గిరిజన ఉద్యోగుల సమస్యలను తెలియజేశారు. 2025లో నిర్వహించిన డీఎస్సీలో గిరిజనేతర ఉపాధ్యాయులను నియమించడంతో గిరిజన నిరుద్యోగులు నష్టపోయారని వివరించారు. రానున్న కాలంలో మన్యంలో ఉద్యోగాలను ఆదివాసీలతో భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విలీన మండలాల్లోని గిరిజనుల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించాలని సాదరంగా ఆహ్వానించారు. నాయకులు శేఖర్, నారాయణ, సింహాచలం రవికుమార్, ఫకీర్‌దొర తదితరులు పాల్గొన్నారు.

బొజ్జిరెడ్డికి సన్మానం

రంపచోడవరం: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి ప్రభుత్వం క్యాబినెట్ హోదాను కల్పించిన నేపథ్యంలో ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు అంబేడ్కర్ కూడలి వద్ద బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం బొజ్జిరెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం బొజ్జిరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా క్యాబినెట్ హోదా దక్కటం ఆనందంగా ఉందన్నారు. ఆదివాసీ జేఏసీ కన్వీనర్ కంగల శ్రీనివాసు, మడకం ప్రసాద్ పాల్గొన్నారు.

నీటి విడుదల మళ్లీ పెంపు

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి నీటి విడుదల స్థాయిని శనివారం సాయంత్రం పెంచినట్లు ఏడీఈ కాళ్ల శివశంకర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి 6, 7 గేట్ల ద్వారా 2వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నా నీటిమట్టం పెరుగుతూనే ఉంది. జలాశయ గరిష్ఠ నీటిమట్టం 1037 అడుగులు కాగా, శనివారం సాయంత్రం 4:20 గంటలకు 1035.50 అడుగులకు చేరుకుంది. దీంతో సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు ఆదేశాల మేరకు అయిదో గేటునూ ఎత్తి మొత్తం 3వేల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు.

ఉన్నది ఒక్కటే.. అదీ శిథిలం

అదనపు తాగునీటి ట్యాంకు నిర్మించాలని వినతి

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసిత కాలనీ అయిన పెదభీంపల్లి ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీ-1లో దాదాపు 20 ఏళ్ల క్రితం నిర్మించిన తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. తాగునీరు పూర్తిస్థాయిలో అందక నిర్వాసితులు ఇబ్బంది పడుతున్నారు. దేవీపట్నం మండలం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా డి.రావిలంక, పరగసానిపాడు, బోడిగూడెం గ్రామాలకు చెందిన 200 కుటుంబాలకు ఇందుకూరు వద్ద పెదభీంపల్లి ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీ-1లో కాలనీ నిర్మాణం చేశారు. మూడు గ్రామాలకు ఒకటే తాగునీటి ట్యాంకు ఉంది. ఇక్కడ సుమారు ఆరు వందల మంది నిర్వాసితులు జీవనం సాగిస్తున్నారు. వేసవి రాకముందే ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. ట్యాంకును శుభ్రం చేయలేని పరిస్థితి. మెట్లు పాడైపోయాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు భవిష్యత్తులో కాలనీలో తాగు నీటి సమస్యలు రాకుండా ముందుగానే అదనపు ట్యాంకును నిర్మించాలని కోరుతున్నారు.

పునరావాస కాలనీలో శిథిలస్థితికి చేరుకున్న తాగునీటి ట్యాంకు

20వేల లీటర్ల సామర్థ్యంతో..

రెండేళ్ల క్రితం 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన తాగునీటి ట్యాంకును నిర్మిస్తామన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కాని ఆ పనులు ముందుకు సాగలేదు. ఇటీవల మళ్లీ అధికారులు వచ్చి నిర్మాణం చేపడతామన్నారు. - మడకం బంగారుబాబు

నూతన విధానం.. ఉపయోగకరం!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకం నూతన విధానం.. ఉపాధి భద్రతకు ఎంతో ఉపయోగకరంగా మారింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని.. వీబీజీ రామ్ జీగా పేరుమార్చి అమలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అధికారులు గ్రామసభలు నిర్వహించి ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. శ్రామికులకు స్థిరమైన జీవనోపాధితో పాటు వేతనాలకు భద్రత లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.

★ ప్రస్తుతం శ్రామికుల కుటుంబాలకు గరిష్ఠంగా వంద నుంచి 150 పని దినాలు కల్పిస్తున్నారు. వారికి పనిదినానికి ప్రస్తుతం రూ. 307 అందుతోంది. కొత్తచట్టం ప్రకారం పనిదినాలు అదనంగా కల్పించడం వల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ.7,657 లబ్ధి చేకూరే అవకాశం కలిగింది. నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు ఇందులో చేపడతారు.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

నేరుగా ఖాతాలోకి..

గతంలో నరేగాలో నిరుద్యోగ భృతి పొందడానికి అవకాశం ఉన్నా.. షరతులు, సాంకేతిక కారణాలతో ఎవరికీ దక్కలేదు. కొత్త చట్టంలో నిబంధనలు సడలించారు. ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భృతి వారి ఖాతాలోకి నేరుగా చేరుతుంది. కొత్త చట్టంలో వేతన చెల్లింపు ఆలస్యమైతే అందుకు పరిహారం కూడా చెల్లించాల్సి ఉంటుంది.

ప్రజలకు వివరిస్తున్నాం..

ఉపాధి పనుల కారణంగా కూలీలు వ్యవసాయ పనులకు రావడం మానేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఫలితంగా రైతులు కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నూతన విధానం ప్రకారం వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు పనులు నిలుపుతారు. గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి నూతన విధానాలు ప్రజలకు వివరిస్తున్నాం.
– లాలం సీతయ్య, ఏపీడీ, చింతపల్లి

జిల్లాలో వివరాలిలా...

వేతనదారులు: 3,30,000 మంది
జాబ్‌కార్డులు: 1,80,000

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

- మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించండి.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

క్రేన్‌తో జీవోపీని బావిపై అమర్చుతున్న ఓఎన్జీసీ సిబ్బంది

హమ్మయ్య అగ్గి ఆరింది

మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం ఇరుసుమండ లో జనవరి 5న ఉదయం 11.20 గంటలకు మోరి-5 ఓఎన్జీసీ గ్యాస్ బావి వద్ద గ్యాస్ లీకై... ఆకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లుగా అగ్నిజ్వాలలు... ఆటు యంత్రాంగానికి, సమీప గ్రామాలకు కునుకులేకుండా చేసిన మంటలు శనివారం చల్లారాయి.

నియంత్రణ చర్యలు పరిశీలిస్తే..

జనవరి 5: ఉదయం 11.20 గంటలకు ఇరుసుమండ బావిలో అత్యధిక పీడనంతో గ్యాస్ లీకేజీ.. ఎగిసిపడిన అగ్నికీలలు. మూడు పునరావాస కేంద్రాలకు ఇరుసుమండతోపాటు లక్ష్మీపురం వాసుల తరలింపు.

6న: 15 మీటర్లకు తగ్గిన మంటల తీవ్రత. గ్యాస్ బావి చుట్టూ శిథిలాలను పనులకు మొబైల్‌తో నీటిని వెదజల్లే ప్రక్రియ.

7న: పీడన స్థాయి తగ్గడంతో బావికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లేందుకు అనుకూలించిన పరిస్థితులు. బావికి తూర్పువైపు రహదారి ఏర్పాటు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకున్న బాధితులు.

8న: మళ్లీ కాస్త పెరిగిన మంటలు. రోజుకు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటకు పోవడంతో తగ్గని పీడన స్థాయి.

9న: భీమవరం నుంచి 'హాట్‌టాప్' నుంచి వీక్షించిన ఓఎన్జీసీ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. సాయంత్రానికి శకలాల తొలగింపు పూర్తి.. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీవోపీ) పరికరం సిద్ధం.

10న: ఉదయం 10.20 గంటలకు బ్లోఅవుట్‌ను పూర్తిగా నియంత్రించిన ఓఎన్జీసీ బృందం.. ఆరిన మంటలు. 10.43కు భారీ క్రేన్ ద్వారా కొత్త బీవోపీ తరలింపు. 11.20కు గ్యాస్‌బావి ముఖద్వారంపై బీవోపీ అమరిక. మధ్యాహ్నం 12 గంటలకు బావి ముఖం(వెల్ క్యాప్)ను విజయవంతం చేసినట్లు ఓఎన్జీసీ ఈడీ శాంతానందన్ ప్రకటన.

తక్కువ సమయంలో..

గతంలో జరిగిన బ్లోఅవుట్‌లతో పోల్చి చూస్తే అతి తక్కువ సమయంలో బావికి మూత వేశారు. 1993లో కొమరాడ-1(తూర్పుపాలెం) బ్లోఅవుట్ 26, 1995లో పాశర్లపూడి-19(దేవరలంక) బ్లోఅవుట్ నియంత్రణకు 65 రోజుల చొప్పున సమయం పట్టింది. ఎటువంటి ప్రాణనష్టం లేకుండా, ఆస్తి నష్టం లేకుండానే ఓఎన్జీసీ సిబ్బంది సకాలంలో వెల్‌క్యాప్ పనులను సమర్థంగా పూర్తి చేసింది.

మాట్లాడుతున్న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్

భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడాలి

కొవ్వూరు పట్టణం: భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకుని అంబేడ్కర్ కోరుకున్న సమాజాన్ని సాకారం చేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. సంస్కార భారతి, విద్యాపీఠం, స్వామి వివేకానంద యువజన సమితి సంయుక్తాధ్వర్యంలో కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవాలను శనివారం నిర్వహించారు. జవహర్ హాజరై రాజ్యాంగంలోని చిత్రాలతో ఏర్పాటైన ప్రదర్శనశాలను ప్రారంభించారు. ముఖ్య ఘట్టాలు, వైశిష్ట్యాన్ని తెలిపే అంశాలపై ఉన్న చిత్రాలను పరిశీలించారు. విద్యాపీఠం అధ్యక్షుడు వాడ్రేవు వేణుగోపాలరావు అధ్యక్షత వహించిన సభలో మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న పీఠం కార్యదర్శి టీఎన్‌వీ రమణమూర్తి, రాష్ట్ర కార్యనిర్వాహకురాలు వి.సాయిలక్ష్మి, గోవర్ధనం శ్రీనివాసమూర్తి, కోడూరి వీర రాఘవులు, నిమ్మగడ్డ పుల్లారావు, నీరుకొండ సూర్యనారాయణ, అధ్యాపకులు, పండితులు, ప్రముఖులకు రాజ్యాంగ ప్రతులను అందించారు.

కాలువలో పూడిక తొలగిస్తుండగా కూలిన గోడ

- పనులు చేస్తున్న కార్మికుడి మృతి

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలోని ప్రధాన కాలువలో పూడిక తొలగిస్తుండగా శనివారం గోడకూలి ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో ఇద్దరు పనులు చేస్తుండగా మరొకరు ప్రమాదం నుంచి సురక్షితంగా తప్పించుకున్నారు. మూడు రోజులుగా కాలువల్లో పూడిక తొలగించే పనులు చేస్తుండగా కల్వర్టు, డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న గోడకూలి మీద పడడంతో రంగాపురం గ్రామానికి చెందిన కూలీ కొమిరెడ్డి వీరబాబు (39) దుర్మరణం చెందారు. మరో కూలీ తనుబోయిన వెంకటరావు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేశారు. బిక్కవోలు మండలం రంగాపురం గ్రామానికి చెందిన వీరబాబు కూలి పనులు చేస్తుంటారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకొడుకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వృద్ధురాలైన తల్లి అతనిపై ఆధారపడింది. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

హోరాహోరీగా ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు

మొదటి స్థానంలో అనపర్తి నియోజకవర్గం జట్టు

అనపర్తి జట్టు సభ్యులకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం: మండలం వేళ్లచింతలగూడెంలో ఆర్‌ఆండ్‌ఎం ఫౌండేషన్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలు శనివారం హోరాహోరీగా సాగాయి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలోని ఎనిమిది మంది ఎమ్మెల్యే ఈ పోటీల్లో పాల్గొన్నారు. మ్యాచ్ పూర్తయ్యేసరికి రన్ రేట్ ఆధారంగా అనపర్తి నియోజకవర్గం మొదటి స్థానం, రెండో స్థానంలో ఉంగుటూరు, మూడో స్థానంలో రాజమహేంద్రవరం నగర జట్టు నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే వెంకటరాజు, ఆర్‌ఆండ్‌ఎం ఫౌండేషన్ ఛైర్మన్ మంతా మధు కృష్ణ జ్ఞాపికలు అందజేశారు.

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ఒక్కరోజులో పూర్తి చేయాలని..

మొదటి మ్యాచ్‌లో ఉంగుటూరు నియోజకవర్గ జట్టు మూడు వికెట్లు కోల్పోయి 42 పరుగులు చేయగా ఏలూరు జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 35 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైయింది. రెండో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గోపాలపురం నియోజకవర్గ జట్టు నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 42 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన చింతలపూడి జట్టు 35 పరుగులు చేసి ఓటమి చెందింది. మూడో మ్యాచ్‌లో పోలవరం జట్టు 50 పరుగులు చేయగా అనపర్తి నియోజకవర్గ జట్టు 4.3 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 53 పరుగులు చేసి విజయం సొంతం చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం నగర జట్ల మధ్య సాగింది. రాజమహేంద్రవరం నగర జట్టు 4 పరుగులతో విజయం సొంతం చేసుకుంది.

అలరించిన ఎమ్మెల్యేలు...

గోపాలపురం, చింతలపూడి, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మ్యాచ్ చివరి వరకు తోటి ఆటగాళ్లతో సమానంగా ఆడారు. మద్దిపాటి వెంకటరాజు బ్యాటింగ్ చేసే సమయంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ బౌలింగ్ చేశారు. ఎంపీ గోపాలపురం ఎమ్మెల్యే బౌలింగ్ చేయగా, మిగిలిన ఎమ్మెల్యేలు నాలుగు, ఐదు బంతులు ఆడి మైదానం వీడి తమ జట్టును ప్రోత్సహించారు.

మలేసియాలో అరెస్టయి అవస్థలు

- ఎమ్మెల్యే చొరవతో కొవ్వూరు చేరిన మహిళ

ఎమ్మెల్యే ముప్పిడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దీపిక

కొవ్వూరు పట్టణం: జీవనోపాధి నిమిత్తం మలేషియా వెళ్లి అనుకోని పరిస్థితుల్లో అరెస్టయిన మహిళ తిరిగి కొవ్వూరు చేరుకున్నారు. కష్టంలో ఉన్న తనను సహాయం అందించి సొంతూరికి తీసుకొచ్చేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును శనివారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల ప్రకారం..కొవ్వూరు 3వ వార్డుకు చెందిన నంబూరి దీపిక ఇద్దరు పిల్లలను తల్లిదండ్రుల వద్ద వదిలి ఏజెంట్ల ద్వారా గతేడాది విజయదశమి తర్వాత మలేసియాలో ఒకరి ఇంట్లో పనికి వెళ్లారు. ఆరు నెలల తర్వాత బజారుకు వెళ్లగా ఆ దేశ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఇంటి యజమాని పట్టించుకోలేదు. రెండు నెలల శిక్షా కాలం పూర్తయినా వీసా, స్వదేశానికి టికెట్, ఇతర పత్రాలు ఇవ్వనందున జైలులోనే ఉండాల్సి వచ్చింది. తనవద్ద చరవాణి లేకపోవడంతో తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశం లేకుండాపోయింది. ఏజెంట్లను అడిగితే సరైన సమాధానం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన ఏఎస్ నేలపట్నపుడ్డను కొత్తపల్లి వెంకటేశ్వరరావు... వెంకటేష్ వివరించడంతో గత నెల (డిసెంబరు 26)న జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే ముప్పిడి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మలేసియాలోని ఎంబసీ అధికారులతో మాట్లాడారు. స్థానిక ఏజెంట్లను పిలిపించి వారి ద్వారా తిరిగి వచ్చేందుకు టికెట్, ఆహారం, ఇతర ఆధారాలు పంపించడంతో తాను సురక్షితంగా కొవ్వూరు చేరుకున్నాను. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, గొరిజాల వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

బాలబాలాజీస్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

ఆలయంలో వేదాశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లిలో కొలువైన బాలబాలాజీస్వామిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి గంధం సునీత, కొవ్వూరు అదనపు జిల్లా జడ్జి అనురాధ, రాజోలు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ప్రమీలారాణి శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. వేదపండితులు ప్రధానమండపంలో వారికి శేషవస్త్రాలు కప్పి వేదాశీర్వచనం చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనాలు చేసుకున్నారు.

అన్నవరంలో అంతర్గత బదిలీలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఏఈవో, పర్యవేక్షణాధికారుల అంతర్గత బదిలీలు చర్చకు దారితీశాయి. నిబంధనల ప్రకారం ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న వారి బదిలీలు జరగకపోవడం, కమిషనర్ ఆదేశాలు జారీ చేయక ముందే 'ఈనాడు'లో 'ఆ ఉద్యోగులకు కదలిక' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో బదిలీలు తూతూమంత్రంగా చేశారు. ఆకౌంట్స్, ఆడిట్, ఆలయం, ఆర్జిత తదితర విభాగాలను ఒక ఎంతో కాలంగా పర్యవేక్షిస్తున్న ఏ.ఈ.ఓ.కు అదే విభాగాలతో పాటు మరికొన్ని విభాగాలను కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వడం విశేషం. సీ-సెక్షన్ చూసే ఓ పర్యవేక్షణాధికారి ఏడాదిన్నరగా అక్కడే ఉన్నా మళ్లీ అదే విభాగంతో పాటు ఆలయ బాధ్యతలు అప్పగించారు. ప్రధాన విభాగాలు పీఆర్వో, రిసెప్షన్, సీఆర్వో విభాగాల్లో పనిచేసే వారిని అదే విభాగాలతో పాటు మరికొన్ని జోడించారు. ప్రతాలు, ఎస్టాబ్లిష్‌మెంట్, అన్నదానం విభాగాల్లో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న ఏఈవోలకు అదే స్థానాల్లో కొనసాగించి, కొన్ని విభాగాలు చేర్చడం, తొలగించడం చేస్తూ ఆదేశాలిచ్చారు. సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లను అంతర్గత బదిలీల జాబితా సిద్ధమైనా పలు రాజకీయ, ఇతర కారణాలతో ఆదేశాల్లో ఆలస్యం చేస్తున్నట్లు ఉద్యోగవర్గాల్లో చర్చ జరుగుతోంది.

పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా భరత్‌కుమార్

రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన ఖండవిల్లి భరత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. దివ్యాంగుల సామాజిక సేవా విభాగంలో ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు వివరించారు. చౌక ధరల దుకాణాలు, అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ వసతిగృహాలు, పెట్రోల్‌బంకుల్లో తూనికలు కొలతల్లో ఎలాంటి మోసాలు జరగకుండా కమిటీ తరపున చర్యలు తీసుకుంటామని వివరించారు.

అంతర్వేది ఆలయ దర్శిని

ధనుర్మాసం సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తెరుస్తారు. 4.30 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, అలంకారోత్సవం చేస్తారు. ● 10 గంటలకు సుదర్శన నరసింహ హోమం నిర్వహిస్తారు. ● మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. ● 3 నుంచి రాత్రి 7.30 గంటల వరకు దర్శనాలు, అనంతర స్వామివారి పవళింపు సేవ చేసి ఆలయాన్ని మూసివేస్తారు. ● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్నప్రసాద పంపిణీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, అంతర్వేది

అరుదైన చేప.. పులిమచ్చల గొరక

అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో పులిమచ్చల గొరక చేప బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఆకట్టుకుంది. అరుదుగా దొరికే ఈ చేప మత్స్యకారుల వలకు శనివారం చిక్కింది. తెల్లగా ఉన్న గొరకలను వైట్ స్నేపర్ అంటారు. 200 గ్రాములు దాటిన చేపలు కిలో రూ.180 నుంచి రూ.200 వరకు విక్రయిస్తారు. మచ్చల గొరకను గోల్డ్ స్నేపర్ అంటారు. వీటిని కిలో రూ.400 వరకు అమ్ముతారు. అరుదుగా దొరకడం, రుచికరమైన చేప కావడంతో గంగపుత్రులు, వ్యాపారులు విక్రయించకుండా కూరగా వండుకుని తినడానికే ఇష్టపడతారు.

– న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

శ్రావ్యంగా గాత్ర సంగీత కచేరీ

తిరుపతికి చెందిన కళాకారుల గాత్ర కచేరీ

పి.గన్నవరం: పి.గన్నవరం మండలం ముంగండలో పంచాహ్నికదీక్షలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. తిరుపతికి చెందిన వందన, వెంకటకృష్ణ, రమేష్ బృందంతో ఏర్పాటు చేసిన గాత్ర సంగీతసభ శ్రావ్యంగా సాగింది. శ్రీత్యాగరాజ ఆరాధన సమితి ఆధ్వర్యంలో చింతామణి గణపతి మందిరంలో నిర్వహిస్తున్న గాత్రసంగీత సభలు ఆదివారం రాత్రితో ముగుస్తాయి.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : కోలా పుల్లయ్య, డి.నెం.4-37, పెనుగొండ నగర్, వేమగిరి, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533125. డిమాండ్ నోటీసు తేదీ: 27-06-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.26.06.2024 నాటికి రూ.59,52,187/- + తేది.27.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-01-2026 నాటికి రూ.64,97,271/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం. 11-24-1/ఏ, ఎల్‌పి నెం.4/86, ప్లాట్ నెం.47 వద్ద పాత ఆర్.ఎస్.నెం.161/1ఏ మరియు ఆర్.ఎస్.నెం.217/1 లోని 1398 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 740 చ॥గ॥లు(తూర్పు వైపు) విస్తీర్ణం గల ఓపెన్ నివాస ప్లాట్ యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.10062/2018, తేది.04.10.2018 ప్రకారం శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్య గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు : 126'.0" - ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : 126'-0" - కృష్ణవేణి, భర్త: బోనం వెంకట రావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 53'.0"- 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం : 53'.0" - పుంత రోడ్డు.
పైన తెలిపిన హద్దులలోని 740 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ సూపర్ నిర్మాణాలు, ఉమ్మడి దారులు, నీటి మార్గాలు మరియు ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.1,11,00,000/- ధరావత్తు : రూ.11,10,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:08-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.3-31, మంగళి విష్ణు వీధి, సుబ్బరాయుడు గుడి దగ్గర, మహీంద్రవాడ, అనపర్తి గ్రామం & మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533342. వేరొక చిరునామా: శ్రీ మేడపాటి రామారెడ్డి, తండ్రి : ప్రసాద్ రెడ్డి మేడపాటి, డి.నెం.2-9 (పాత), 2-10 (క్రొత్త), ఫ్లాట్ నెం.ఎస్-2, శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, గాంధీ నగర్, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా - 533342. డిమాండ్ నోటీసు తేదీ: 23-05-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.23.05.2025 నాటికి రూ.42,73,346/- + తేది.24.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.16-12-2025 నాటికి రూ.45,85,329/- + తేది.17.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ఆస్తి వివరములు: తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామం మరియు పంచాయితీ, బ్లాక్-2, సర్వే నెం.267/1 లోని 214.98 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 26.87 చ॥గ॥లు లేదా 22.47 చ॥మీ॥లు (1/8 వంతు వాటా) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో నిర్మించిన శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 705.05 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు గల 1634 చ॥అ॥లలో 1/8 వంతు వాటా అనగా 204.25 చ॥అ॥ల పార్కింగ్ స్లాట్ తో గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-2 యావత్తు ఆస్తి దాక్యుమెంట్ నెం.2653/2017, తేది.04.10.2017, అనపర్తి జెఎస్‌ఆర్‌ఓ ప్రకారం శ్రీ మేడపాటి రామారెడ్డి గారి పేరున రిజిష్టరు కాబడినది. స్థలమునకు హద్దులు : తూర్పు : మండా సత్యవతి మరియు ఇతరులకు చెందిన స్థలం - 59.06 అ॥లు, దక్షిణం : రోడ్డు - 32.09 అ॥లు, పడమర : సొసైటీ బెల్లం బడి గోడ - 32.09 అ॥లు, ఉత్తరం : ఈ ఆస్తికి మరియు సొసైటీ బెల్లం బడికి మధ్య గల ఉమ్మడి దారి - 32.09 అ॥లు., అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. ఫ్లాట్ ఎస్-2కు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, ఉమ్మడి మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.20,00,000/- ధరావత్తు : రూ.2,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ దంగేటి వెంకట పద్మనాభం, తండ్రి : శ్రీ డి. చంద్ర శేఖర్, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.జి-4, సాగర్ అపార్ట్‌మెంట్, మోబర్లీ పేట, అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా. మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.54-05-03/51, ఫ్లాట్ నెం.301, కృష్ణ ఆర్కేడ్, అద్దేపల్లి కాలనీ, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా: మెస్సర్స్ రుద్ర ఫార్మ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ బసవ స్వామి విశ్వేశ్వర సింహాద్రి నాయుడు, తండ్రి: శ్రీ సత్యనారాయణ మూర్తి, డి.నెం.5-3-17, కూచిమంచి వారి అగ్రహారం, బసవ సింహాద్రి కాంప్లెక్స్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. శ్రీ నారగాని సూరిబాబు (హామీదారు), తండ్రి: శ్రీ నారగాని పకీరు (లేటు), డి.నెం.30-5-25, పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర, కొబ్బరితోట, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001. డిమాండ్ నోటీసు తేదీ: 01-12-2021
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-12-2021 నాటికి రూ.7,03,28,364/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-01-2026 నాటికి రూ.13,22,92,014.97/- + తేది.03.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-16-48, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.118/2013, తేది.03.01.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : పంట కాలువ, పడమర : బి షెడ్యూలులోని ఆస్తి (అనగా నారగాని నాగభూషణం గారికి చెందిన ఆస్తి), ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.06 సెంట్లు లేదా 5130.40 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఏలూరు, వంగాయగూడెం ఏరియా, సుబ్రహ్మణ్యం కాలనీ దగ్గర, ఎ- వార్డు, ప్రస్తుతం 21వ డివిజన్, సమీప డోర్ నెం.2-11-75, టి.ఎస్.నెం.10 లోని ఎ.1.11 సెంట్లు లేదా 5372.40 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపున ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.2762/2013, తేది.23.03.2013 ప్రకారం శ్రీ నారగాని సూరిబాబు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఐటమ్ నెం.1 అనగా నారగాని సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర: కాటూరి కోటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : మాగంటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంతమేర, దాసరి రామారావు గారి ఆస్తి కొంతమేర. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు అన్నీ ఉపయోగకరమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు.
ఐటమ్ నెం.1 & 2 రెండూ కలిపి మొత్తం విస్తీర్ణం 5372.40 చ॥గ॥లు.,

రిజర్వు ధర : రూ.3,76,00,000/- ధరావత్తు : రూ.37,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఒంగోలులో హెబ్బాపటేల్ సందడి

ఒంగోలు నగరంలోని మంగమ్మ కళాశాల మైదానంలో శనివారం రాత్రి సంక్రాంతి సినీ సందడి కార్యక్రమం నిర్వహించారు. నటి హెబ్బా పటేల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జబర్దస్త్ కళాకారుల స్కిట్లు అలరించాయి. గాయనీ గాయకులు పాటలు, ఇతర కళాకారుల నృత్యాలు చూపరులను ఉర్రూతలూగించాయి. నగర ప్రముఖులు, యువత పాల్గొన్నారు. హెబ్బా పటేల్ అభిమానులు, ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న చిత్రమిది.
-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఈనాడు ప్రకాశం

ఆదివారం 11 జనవరి 2026

మాట్లాడుతున్న భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, వేదికపై నాయకులు

కేంద్రం దృష్టికి శనగ రైతుల సమస్యలు

ఒంగోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని శనగ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. విదేశాల నుంచి శనగల దిగుమతులు నిలిపేయాలని, అవసరమైతే దిగుమతి సుంకాలు పెంచి రైతులకు న్యాయం చేయాలని కోరతామన్నారు. ఒంగోలులో శనివారం నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అమలు చేయాలని, రైతుల నుంచి నేరుగా శనగలు కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించేందుకు ప్రతినిధి బృందాలను తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాసు, భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఒంగోలు ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ సింహాద్రినాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

గనులకు పనికొచ్చే ఘనులేరి!

- ఖనిజ తవ్వకాలు జరిగే జిల్లాలో లేని మైనింగ్ కళాశాలలు
- అనుబంధ కోర్సులు అందుబాటులోకొస్తే ప్రయోజనాలెన్నో

చీమకుర్తిలో గ్రానైట్ క్వారీలు

వందల సంఖ్యలో క్వారీలు, వేల సంఖ్యలో పరిశ్రమలు, లక్షలాది మందికి ఉపాధి.. ఎంతో కీలకమైన ఖనిజ తవ్వకాలు జిల్లాలో జరుగుతుంటాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన విద్యార్థులు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం ఉన్నా గానీ మైనింగ్ కోర్సులు అందుబాటులో లేకపోవడంతో దూరమవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ కోర్సులు అందుబాటులోకొస్తే స్థానికంగా గానీ, ఉత్తర భారతదేశంలోని మైనింగ్ జరిగే ప్రాంతాల్లోనైనా ఉపాధి పొందవచ్చు. **- ఈనాడు, ఒంగోలు**

ప్రభుత్వ భూగర్భగనులశాఖ విభాగంలో పనిచేసేవారు ఎక్కువగా కడప, అనంతపురం జిల్లాలకు చెందినవారే ఉంటున్నారు. ఆ రెండు జిల్లాల్లో మైనింగ్ కోర్సులు దశాబ్దాల కిందటే అందుబాటులో ఉండడంతో సర్కారీ కొలువులు దక్కించుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్‌తోపాటు కనిగిరి ప్రాంతంలో తెల్లరాయి తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం క్వారీల్లో పనిచేసేవారు కార్మికుడి స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ సూపర్‌వైజర్ స్థాయికి చేరుకుంటున్నారు. అది కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారే ఇక్కడ పనిచేస్తున్నారు. అవగాహన రాహిత్యంతో ప్రమాదాలు చోటు చేసుకుని విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. క్వారీల్లో కొత్తగా చేరేవారికి చీమకుర్తిలోని శిక్షణ కేంద్రంలో 15 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ప్రధానంగా మైనింగ్‌కు సంబంధించి పాలిటెక్నిక్ కళాశాలలో అందించే డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉంటే క్వారీల్లో సిబ్బంది కొరత తీరుతుంది. డిప్లొమా కోర్సులు వంటివి అందుబాటులో కొస్తే ఎంతో మేలు జరుగుతుందని గనుల శాఖ డీడీ రాజశేఖర్ చెబుతున్నారు.

జియో ఇంజినీరింగ్‌కు అవకాశం

ప్రస్తుతం అందరూ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరుతున్నందున జియో ఇంజినీరింగ్, నేల అధ్యయనానికి సంబంధించి జియో ఇనఫర్మేటిక్స్ కోర్సులు బీటెక్‌లో చేయవచ్చు. జిల్లాలో ఎక్కడా ఈ కోర్సులు అందుబాటులో లేవు. సామాన్య కుటుంబాలకు చెందిన డిగ్రీ విద్యార్థులకు ఎమ్మెస్సీ జియాలజీ కోర్సులు ప్రవేశపెట్టినా ఉపయోగం ఉంటుంది. ఇక్కడ కాకున్నా ఇతర రాష్ట్రాల్లోనైనా ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చు. జిల్లాలో గనులు భారీగా ఉన్నందున చదువుతూనే క్షేత్రస్థాయిలో ఆ జ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చు.

ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం

త్వరలో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే ఇంజినీరింగ్ కళాశాలలో జియో ఇంజినీరింగ్ కోర్సు ప్రవేశపెట్టాలని భావిస్తున్నాం. ఎమ్మెస్సీ జియాలజీ కోర్సుకు కూడా ఆలోచన చేస్తున్నాం. పేర్నమిట్ట క్యాంపస్‌లో కొత్తగా నిర్మించే భవనాలు అందుబాటులోకి వచ్చాక కోర్సులు నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- డీవీఆర్ మూర్తి, ఉప కులపతి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం

శత వసంతాల వేడుక.. మధుర జ్ఞాపకాల వేదిక!

ఒంగోలు నగరంలోని పిశుపాటి వెంకట రంగయ్య (పీవీఆర్) పురపాలక ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. **- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం**

తవ్వేశారు.. రూ.కోట్లు దోచేశారు!

గత వైకాపా హయాంలో ఖనిజ సంపద ఏ స్థాయిలో దోచుకున్నారో చెప్పేందుకు ఇక్కడ గాల్లో వేలాడుతున్న విద్యుత్తు స్తంభాలే నిదర్శనం. సింగరాయకొండ మండలం పాతసింగరాయకొండ గ్రామ పరిధిలోని సింగర చెరువు సమీపంలో 104 సర్వే నంబరులో సుమారు 50 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నేత అధికారమే అండగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సుమారు 30 అడుగుల లోతున ఎర్ర మట్టి తవ్వకాలు జరిపి రూ.కోట్లు దోచుకున్నారు. ఈ వ్యవహారాన్ని అప్పటి అధికారులు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వదిలేశారు. దీంతో విద్యుత్తు స్తంభాలు కొన్ని గాల్లో వేలాడుతుండగా.. మరికొన్ని కూలేందుకు సిద్ధంగా ఉండడంతో ఆధారం ఏర్పాటు చేశారు. మట్టి దోచుకోవడమే కాకుండా ఆయా భూముల్లో పండ్ల తోటలు సాగు చేస్తుండడం గమనార్హం.
-న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

ప్రయాణికులతో రైలునిలయం కిటకిట

సంక్రాంతి పండగ నేపథ్యంలో ఒంగోలు రైలు నిలయం శనివారం ప్రయాణికులతో కిటకిటలాడింది. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో పాటు శని, ఆదివారాలు సెలవులు కావడంతో స్వగ్రామాలకు వెళ్లేందుకు వచ్చారు. దీంతో రైలునిలయం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఆ చిత్రమే ఇది.
- న్యూస్‌టుడే, ఒంగోలు-కర్నూలు రోడ్డు

అంచు.. జారితే గల్లంతు

నాగులుప్పలపాడు నుంచి ఇంకొల్లు వెళ్లే రహదారి దెబ్బతినడంతో వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాగులుప్పలపాడు సమీపంలోని రేగులకుంట వద్ద రోడ్డు అంచు ఒక వైపు కుంగిపోయింది. దీంతో గుంత ఏర్పడింది. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళ ప్రయాణించే వాహనదారులకు రహదారిలో పడ్డ గోతులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

కోడిపందేలు, జూదం నిర్వహిస్తే సహించం: ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్‌తో పాటు క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవచ్చునని. కోడిపందేలు, జూదం నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా కోడిపందేలు, జూదం, గుండాట నిర్వహించినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తరహా జూద క్రీడలను కట్టడి చేయటానికి జిల్లా పోలీసు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ తరహా స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే డయల్-112, పోలీస్ వాట్సాప్ నంబర్: 9121102266 నంబరుకు సమాచారమివ్వాలని సూచించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్: 9640933383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డ్ క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వ్ ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 28-01-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 28.01.2026, మధ్యాహ్నం 3 గం॥ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాకేత్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ కొర్రకూటి వెంకట సాకేత్ కుమార్, (ఖాతా నెం.4238008700001289)

డి.నెం.11-1-15/6, సంతోష్‌నగర్, విక్కిరాలపేట రోడ్, కందుకూరు, ఒంగోలు-523105. & శ్రీ కొర్రకూటి వెంకటేశ్వర్లు, తండ్రి : రమణయ్య, 3-70, జరుగుమల్లి మండలం, జనార్ధనపురం ప్రకాశం జిల్లా, ప్రకాశం-523271 & శ్రీమతి కొర్రకూటి రాజమ్మ, భర్త : వెంకటేశ్వర్లు, జనార్ధనపురం, జరుగుమల్లి మండలం, ప్రకాశం, ఒంగోలు-523271. & శ్రీమతి పోకూరి శోభ రాణి & కొర్రకూటి వెంకట వరుణ్ కుమార్, చటుకుపాడు, జరుగుమల్లి, ప్రకాశం, ఒంగోలు-523271.

బ్రాంచ్ ఆఫీస్ : అరుండల్‌పేట, గుంటూరు (423800)
డిమాండ్ నోటీసు తేది : 20-08-2018 | స్వాధీనతా తేది : 15.05.2019
బకాయి మొత్తం : తేది.30-06-2024 నాటికి బకాయి రూ.213.90 లక్షలు మరియు తదుపరి వడ్డీ.
స్వాధీనతా స్వభావం : లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

తనఖా చేసిన / యజమాని పేరు (తనఖాదారుల ఆస్తి(లు)) : 1. అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3324/2009, తేది.28-08-2009 ప్రకారం శ్రీమతి పోకూరి శోభారాణి, భర్త : పి.వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి : ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, సింగరాయకొండ సబ్-జిల్లా, పైడిపల్లి గ్రామము & పంచాయతి లో ఉన్న సర్వే నెం.338 మరియు 359, డి.నెం.3-72 లో తనఖా ఉంచిన మొత్తము 218 చ॥గ లేదా 183.12 చ॥మీ॥ల నివాసభూమి మరియు భవనము యావదాస్తికి శ్రీమతి పోకూరి శోభారాణిగారు యజమాని. హద్దులు : తూర్పు : హరిజన కాలనీ పడమర : రాజ బజారు (పొలిమేర), ఉత్తరం : పోకూరి రామయ్య గారి స్థలము -135", దక్షిణం : పోకూరి సోమయ్య గారి స్థలము.
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 15.320261 79.841286
రిజర్వు ధర: రూ.27,80,000/- | ధరావత్తు : రూ.2,78,000/-

2. అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1355/2015, తేది.29-05-2015 ప్రకారం శ్రీ కొర్రకూటి వెంకట సాకేత్ కుమార్, తండ్రి : కె.వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి : ప్రకాశం జిల్లా, జరుగుమిల్లి మండలం, సింగరాయకొండ సబ్-జిల్లా, ఛటుకుపాడు గ్రామము & పంచాయతి లో ఉన్న జనార్ధనపురం గ్రామము నందలి సర్వే నెం.338 మరియు 359 నందు తనఖా ఉంచిన మొత్తము 975 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ భూమి మరియు రెసిడెన్షియల్ పెంకుటిల్లు యావదాస్తినకు శ్రీ కొర్రకూటి సాకేత్ కుమార్ గారు యజమాని. హద్దులు : తూర్పు :బ్రహ్మారెడ్డి గారి స్థలము -65", పడమర : పొలిమేర డొంక - 65", ఉత్తరం : పోకూరి సోమయ్య గారి ఇల్లు -135", దక్షిణం : పోకూరి లక్ష్మి నరసింహం గారికి చెందిన స్థలము-135".
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 15.320341 79.841553
రిజర్వు ధర : రూ.22,90,000/- | ధరావత్తు : రూ.2,29,000/-

3. అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1368/2004, తేది.22-07-2004 ప్రకారం శ్రీ కొర్రకూటి వెంకటేశ్వర్లు, తండ్రి : రమణయ్య గారి పేరున గల ఆస్తి : ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-జిల్లా, పేర్నమిట్ట గ్రామము నందలి వార్డు నెం.-18 పార్టు-బి నందు కల మొత్తము ఎ.7.45 సెంట్ల స్థలములో ఉన్న ఎ.1.25 సెంట్ల ఖాళీ భూమిలో తనఖా ఉంచిన మొత్తము 408 చ॥గ॥ విస్తీర్ణం, డి.నెం.138/1కో ప్లాటు నెం.17గా గల ఖాళీ భూమికి శ్రీ కొర్రకూటి వెంకటేశ్వర్లు గారు యజమాని. హద్దులు: తూర్పు: ఈ దిశలో గల 20 అడుగుల వెడల్పు రోడ్డు-51", పడమర: ఈ దిశలో గల ప్లాట్ నెం.28 మరియు 27లో కొంత వరకు-51' ఉత్తరం : ఈ దిశలో గల ముప్వ సాంబశివరావు గారికి చెందిన భూములు-72', దక్షిణం : ఈ దిశలో గునకల మంజుల గారికి చెందిన ప్లాట్ నెం.18 పార్ట్ (ఎ)-72'.
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 15.519114, 80.017546
రిజర్వు ధర: రూ.23,10,000/- | ధరావత్తు : రూ.2,31,000/-

4. అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.4013/2006, తేది.17-06-2006 ప్రకారం శ్రీ కొర్రకూటి రాజమ్మ, భర్త : వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి : హామీదారు అయిన శ్రీమతి కొర్రకూటి రాజమ్మ గారికి చెందిన, ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలో, ఒంగోలు జాయింట్ సబ్-రిజిస్ట్రార్ మమ్మిడిపాలెం గ్రామము యొక్క ప్లాటు నెం.1, సబ్-డివిజనల్ సర్వే నంబరు 6/4, సర్వే నెం.6/ఎ మరియు పట్టా నంబరు 206లో చెప్పిన ఎ.1.71 సెంట్లు మరియు సబ్-డివిజనల్ సర్వే నంబరు 6/6ఎ లో, సర్వే నెం.6 మరియు పట్టా నంబరు 231లో ఎ.1.51సెంట్లు మొత్తం ఎ.3-22 సెంట్లులో ప్లాట్లుగా గల ఎ.2.26 లోని 344.2/9 చ.గ.లు లేదా 289.14 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి యావదాస్తినకు హద్దులు : తూర్పు : ఈ దిశలో 25 అడుగుల వెడల్పు రోడ్డు-59', దక్షిణం : ఈ దిశలో ప్లాటు నెం.2= 52' 6", పడమర : ఈ దిశలో గుంగిశెట్టి కోటేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన భూమి 59', ఉత్తరం : ఈ దిశలో టాట రుక్మిణమ్మ గారి భూమి -52'-6".
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 15.502065, 80.023742
రిజర్వు ధర: రూ.29,50,000/- | ధరావత్తు : రూ.2,95,000/-

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. 3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. 4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com & www.pnbindia.in. ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.28-01-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు. 5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విజయవాడ, తేది : 09-01-2026 | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

సంక్రాంతికి కొత్త పాలనాధికారులు!

- జిల్లాకు నియమించే కలెక్టర్, ఎస్పీల కోసం అన్వేషణ
- గణతంత్ర వేడుకల నిర్వహణ నేపథ్యంలో కసరత్తు

ఇటీవల కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఇప్పటికే కలెక్టర్ రాజాబాబు ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు శాశ్వత పాలనాధికారుల నియామకం పూర్తి కాకుండానే కసరత్తు జరుగుతోంది. ప్రకాశానికి ఎవరిని నియమిస్తారు, దానిపై పలువురి పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. రానున్న రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. **- ఈనాడు, ఒంగోలు**

జిల్లా ఏర్పాటుతో కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఏర్పాటు, సిబ్బంది నియామకం చేపట్టాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏమాత్రం జాప్యం చేసినా ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక నిధులు కేటాయించి కలెక్టరేట్‌ను తీర్చిదిద్దే పనిలో ఉన్నారు. తరువాయి ఐఏఎస్ అధికారిని నియమిస్తే పర్యవేక్షణ, పాలన మెరుగుపడుతుందని అంతా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్‌గా ఎవరిని నియమించాలనే దానిపై పలువురి పేర్లు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సీనియారిటీ పరంగా పదోన్నతికి ముందు వరుసలో ఉన్నారు. కొత్త జిల్లా అవసరాల దృష్ట్యా ఆయన పేరును పరిగణనలోకి తీసుకుంటున్నారు. కొత్త జిల్లాలో సౌకర్యాల కల్పన వంటివి చేపట్టాల్సి ఉన్నందున అనుభవం పనికొస్తుందని, ఆ కోణంలో పరిశీలిస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ జేసీ హోదాలో పనిచేస్తున్న పలువురి అధికారుల పేర్లు తెరపైకి వచ్చాయి. సచివాలయంలో పనిచేస్తున్న ఒకరిద్దరి పేర్లు పరిశీలించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఐఏఎస్ అధికారిణి పేరు వినిపిస్తోంది. ఎస్పీ నియామకంపైనా కసరత్తు చేస్తున్నారు.

క్యాంపు కార్యాలయాల్లో బాధ్యతలు

ప్రస్తుతం కలెక్టరేట్ పనులు పూర్తికావడానికి మరికొన్ని రోజులు పట్టనుంది. ఈలోగా కలెక్టర్, ఎస్పీలను నియమించే అవకాశం ఉన్నందున సబ్ కలెక్టర్ బంగ్లాను క్యాంపు కార్యాలయంగా మార్చనున్నారు. డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయం ప్రారంభించారు. మార్కాపురం కేంద్రంగా ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ)గా ఐపీఎస్ అధికారి పనిచేస్తారు. ఓఎస్డీ కొత్తగా నిర్మించిన భవనాలను ఎస్పీ కార్యాలయంగా వినియోగించుకునేందుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం గణతంత్ర దినోత్సవ నిర్వహణను స్థానిక కళాశాలలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా జిల్లా కేంద్రంలో నిర్వహణ కష్టంతో కూడుకున్నదైనా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు.



'పరీక్షా పే చర్చా' దరఖాస్తులకు నేడు తుది గడువు

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పరీక్షలంటే భయం పోగొట్టేందుకు ప్రధాని నరేంద్రమోదీ గత కొన్నేళ్లుగా 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రధాని విద్యార్థులకు నేరుగా మార్గనిర్దేశం చేస్తారు. ఈసారి కూడా పరీక్షా పే చర్చా నిర్వహించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. innovativeindia1.mygov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 5 బహు ఐచ్ఛిక ప్రశ్నల్లో ఒకదానిని 500 అక్షరాల్లో వివరించాల్సి ఉంటుంది.
- న్యూస్‌టుడే, సీఎస్‌పురం

వంతెన.. నత్తనడకన

గ్రామీణ ప్రజలకు పట్టణాలతో అనుసంధానం ఏర్పడేందుకు చేపట్టిన వంతెన పనులు నత్తను తలపిస్తున్నాయి. సకాలంలో బిల్లులు చెల్లించక, ఏడాదికేడాది సామగ్రి విలువ పెరిగిపోతుండడంతో గుత్తేదారులు చేతులెత్తేస్తున్నారు. బల్లికురవ మండలం చిన్నఅమ్మలమడక, ముండ్లమూరు మండలం జమ్మలమడక మధ్య గుండ్లకమ్మ నదిపై వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతోంది. సుమారు రూ.12 కోట్లతో 2020లో చేపట్టిన వంతెన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. వంతెన నిర్మాణం పూర్తయితే పాడు, వెంపరాల గ్రామాల ప్రజలు చినజమ్మలమడక మీదుగా దర్శి వెళ్లేందుకు దగ్గర దారి ఏర్పడుతుంది. ముండ్లమూరు మండల ప్రజలు సంతమాగులూరు, బల్లికురవ వెళ్లేందుకు కీలక రహదారిగా మారుతుంది. ప్రధానంగా బల్లికురవ, ముండ్లమూరు, అద్దంకి మండలాల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ ఏఈ బాబ్జీ మాట్లాడుతూ ఈ ఏడాది చివరి నాటికి వంతెన నిర్మాణం పూర్తిచేస్తామన్నారు.
-న్యూస్‌టుడే, అద్దంకి, బల్లికురవ

జిల్లాకు వర్ష సూచన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు కలెక్టరేట్‌కు సమాచారం అందింది. అద్దంకి, త్రిపురాంతకం, గిద్దలూరు, కొమరోలు తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. సముద్ర తీర ప్రాంత మండలాల్లోనూ ఉదయం నుంచే వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మరోపక్క చలి తీవ్రత పెరిగింది. రబీ సీజన్‌లో ఇప్పటికే పొగాకు, శనగ తదితర పంటల సాగు పూర్తయింది. ఈ సమయంలో వాతావరణ పరిస్థితులు ఒక్కసారిగా మారి భారీ వర్షాలు కురిస్తే పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వాట్సప్‌లో టెట్ ఫలితాలు

సీఎస్‌పురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఫలితాలను దరఖాస్తుదారులు 9552300009 నంబరుతో వాట్సప్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు. https///// tet2dsc.apcfss.in లేదా http///// cse. ap.gov.in వెబ్‌సైట్‌లోనూ ఫలితాలు తెలుసుకోవచ్చు. డిసెంబరు 10 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 11 వేల మంది టెట్ పరీక్షలు రాశారు.

మినీ అంగన్‌వాడీలకు మహర్దశ!

- ఉమ్మడి ప్రకాశంలోని 155 కేంద్రాల ఉన్నతీకరణ
- మరో 12 సమీప మెయిన్‌లో విలీనానికి చర్యలు

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా మూడేళ్ల వయసు నుంచే చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాయి. ఈ మేరకు జిల్లాలోని 155 మినీ కేంద్రాలను ఉన్నతీకరించి ప్రధాన కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి నిర్వహణపై క్షేత్రస్థాయిలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే మినీ కేంద్రాలను ఉన్నతీకరించింది. ఆయా కేంద్రాల్లోని చిన్నారుల సంఖ్య, లబ్ధి దారులు, ఇతర వివరాలు ఆధారంగా ప్రధాన కేంద్రాలుగా మార్పు చేశారు. ఇక నుంచి అవి ప్రధాన కేంద్రాలుగా పనిచేయనున్నాయి. మరో 12 మినీ కేంద్రాలను స్థానికంగా ఉన్న ప్రధాన కేంద్రాల్లో విలీనం చేశారు. వీటి పరిధిలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అందించే సేవలు మరింత పెరగనున్నాయి.
-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఒంగోలు నగరంలోని పానుగుపాటి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ఉమ్మడి ప్రకాశం జిల్లా వివరాలు
అంగన్‌వాడీ కేంద్రాలు : 2,903
ప్రధాన: 2,676 • మినీ: 227
ఉన్నతీకరణ (అప్‌గ్రేడ్): 155
గర్భిణులు: 9,518 బాలింతలు: 10,648
మూడేళ్లలోపు చిన్నారులు: 49,430
3 నుంచి ఆరేళ్లలోపు పిల్లలు: 37,848

నిర్వహణ సులభతరం: ఇప్పటివరకు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఒకరితోనే నిర్వహించేవారు. వీరికి రూ. 7 వేలు చొప్పున వేతనం చెల్లిస్తున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో సెలవు పెట్టాల్సి రావడం... సమావేశాలకు వెళ్లినప్పుడు చిన్నారుల సంరక్షణకు ఎవరూ అందుబాటులో ఉండేవారు కాదు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి నిర్వహణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కొన్ని సమయాల్లో కష్టంగా ఉండేది. తాజాగా ప్రధాన కేంద్రాలుగా మారడంతో కార్యకర్తకు రూ.11,500 చొప్పున వేతనంతోపాటు ఒక సహాయకురాలు కూడా ఉంటారు. వీరికి రూ.7 వేలు చొప్పున వేతనం అందుతుంది. తద్వారా సేవలు మరింత విస్తృతం కానున్నాయి. పర్యవేక్షణ, కేంద్రం నిర్వహణ మరింత సులభతరం కానుంది. దీంతో అటు లబ్ధిదారులు..ఇటు ఉద్యోగులకు మేలు జరగనుంది.

WANTED

Sea food Paking Supervisors	3 No.s
Tally Knowledge in Accounts	1 No.s
Excel Full Knowledge in VLookup	3 No.s
Sea food Production Supervisors	4 No.s
Sea food Online QC	3 No.s
Male Wardens-(2), Female Wardens(2), Female Nurses (2)	

(wanted experience people in sea food Industry)

DWARAKA SEA FOODS
Batla Machavaram, Madduluru(v)
Santanuthalapadu(M)
Prakasam (Dt) Ph: 9154288707

కావలెను
జ్యువెలరీ రంగంలో అనుభవం కలిగిన...
సేల్స్ మెన్ | సేల్స్ గర్ల్ | క్యాషియర్
■ అనుభవం బట్టి ఆకర్షణీయమైన జీతం, ఇతర అలవెన్సులు ఇవ్వబడును.

పద్మావతి
సిల్వర్ జ్యువెలరీ

ఇంటర్వ్యూ | తేదీ: 12-01-2026, సమయం : ఉ.గం. 11 నుండి మ.గం. 2 వరకు
వేదిక : 4వ ఫ్లోర్, గుప్తాస్ గ్రాండ్, కర్నూలు రోడ్డు, ఒంగోలు.

మరిన్ని వివరాలకు లేదా దరఖాస్తు చేసుకోవడానికి, సంప్రదించండి:
✆9426 44 1234, 9426 55 1234.

(c) eenadu

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.01.2026న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువన తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సింగరాయకొండ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ సంతాను మహాకుడ్ ఫోన్ నెం. 98531 43606

1. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కొల్లూరి సుధాకర్, తండ్రి : కె. హరి నారాయణ, టాటా టవర్ స్ట్రీట్, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మోరుబోయిన వెంకటరావు, తండ్రి : ఎమ్. మాలకొండయ్య, మాస్క్ స్ట్రీట్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
బకాయి మొత్తం : రూ.15,20,232/- (అక్షరాల పదిహేను లక్షల ఇరవై వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.25 మరియు 26, సర్వే నెం.594/సి2 వద్ద విస్తీర్ణం 325.00 చ॥గ॥లులోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. హద్దులు : తూర్పు: 20 అ॥ల రోడ్డు, విస్తీర్ణం 53 అ॥లు, పడమర : ప్లాట్ నెం.12, విస్తీర్ణం 64 అ॥లు, ఉత్తరం : వరవ కాలువ, విస్తీర్ణం 50 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 50 అ॥లు. (లాటిట్యూడ్ : 15.264426N & లాంగిట్యూడ్ : 80.029030E)
రిజర్వు ధర: రూ. 8,04,000/- ధరావత్తు: రూ. 80,400/- బిడ్ పెంపుదల: రూ. 8,040/-

2. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ గంగవరపు నరస రెడ్డి, తండ్రి: పెంచల రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం-523101. 2) శ్రీ కోమట్ల రాజశేఖర్ రెడ్డి, తండ్రి: కోమట్ల కృష్ణా రెడ్డి, 5-238/ఎ, సెయింట్ జాన్స్ హై స్కూల్ దగ్గర, బైరాగిమన్యం, సింగరాయకొండ, ప్రకాశం-523101. 3) శ్రీ కాకుమాని నాగరాజు, తండ్రి : పెద వెంకట సుబ్బయ్య, 16-7-24, గుర్రం వారి పాలెం, కందుకూరు. ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 25.07.2022 స్వాధీనత నోటీసు తేది : 06.12.2022
బకాయి మొత్తం : రూ.17,98,467/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం.493 మరియు 494 లోని 270 చ॥గ॥లు ప్లాట్ నెం.175 విస్తీర్ణంలో గల నివాసిత స్థలము మరియు మరేదైన ఉన్నచో అన్ని శ్రీ కాకుమని నాగరాజు, తండ్రి: పెద వెంకట సుబ్బయ్య గారి పేరున గల ఆస్థి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 176/ఎ స్థలము, దక్షిణం: కాలువ, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.174 స్థలము. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.4225/2016 తేది.19.09.2016) (లాటిట్యూడ్: 15.229106N, లాంగిట్యూడ్: 79.913982E)
రిజర్వు ధర: రూ. 10,00,000/- ధరావత్తు: రూ. 1,00,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

3. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీమతి కాకు వరలక్ష్మమ్మ (ఋణగ్రహీత), భర్త : సింగయ్య, డి నెం.1-130, దారకానిపాడు, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523281. 2) శ్రీ నల్లవుల రవి కుమార్ (హామీదారు), తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523281. 3) శ్రీ గుండ్ల విజయ భాస్కర్ రెడ్డి (హామీదారు), తండ్రి : జి. వెంకటేశ్వర రెడ్డి, డి నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101.
డిమాండ్ నోటీసు తేది : 12.04.2019 స్వాధీనత నోటీసు తేది : 19.12.2019
బకాయి మొత్తం : రూ.12,15,790/- (అక్షరాల పన్నెండు లక్షల పదిహేను వేల ఏడు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. కందుకూరు మండలం, కొండముదుసుపాలెం గ్రామం, ప్లాట్ నెం.194, సర్వే నెంలు. 87,92/A4,90/2, 90/5, 90/7,90/1,90/4, 90/8,90/3, 90/6, 86/1,93/1, 93/2,89 వద్ద విస్తీర్ణం 241.66 చ॥గ॥లులోని ఖాళీ స్థలం శ్రీమతి కాకు వరలక్ష్మమ్మ, భర్త : సింగయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.195, విస్తీర్ణం 70.3 అ॥లు, పడమర : 24 అ॥ల వెడల్పు, విస్తీర్ణం 30 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.193, విస్తీర్ణం 74.9 అ॥లు. (లాటిట్యూడ్ : 15.186291N & లాంగిట్యూడ్ : 79.894516E)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

4. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీమతి కుంచాల వెంకట రత్నం, భర్త : కోటేశ్వరరావు, హెచ్ నెం.7-345, గోపాల్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి : వెంకటేశ్వర్లు, హెచ్ నెం.7-378, శ్రీరామ్ నగర్, వడ్డె పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ నల్లవుల రవి కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
డిమాండ్ నోటీసు తేది : 13.03.2023 స్వాధీనత నోటీసు తేది : 03.06.2023
బకాయి మొత్తం : రూ.19,89,176/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నూట డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం కొండసముద్రం గ్రామం, ప్లాట్ నెం.193, సర్వే నెం. 87, 92/A4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 వద్ద విస్తీర్ణం 283.22 చ॥గ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం శ్రీ నల్లవుల రవి కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, విస్తీర్ణం 33 అ॥లు, పడమర : 24 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 33 అ॥లు, ఉత్తరం : ఇతరుల భూమి, విస్తీర్ణం 79.9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.194, విస్తీర్ణం 74.9 అ॥లు.
(లాటిట్యూడ్ : 15.196876N, లాంగిట్యూడ్ : 79.896390E)
రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల: రూ. 12,600/-

5. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ పాసం వెంగయ్య, తండ్రి : పి. జయరాములు, 22-4-11, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ మారతాటి హరి ప్రసాద్, తండ్రి. ఎమ్. వెంకటేశ్వర్లు, 5-5-69, వెంకపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా. 3) శ్రీ షేక్ రఫీ, తండ్రి : షేక్ సమదాని, 11-2-138, కొత్తకట్ట, కందుకూరు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 16.03.2022 స్వాధీనత నోటీసు తేది : 05.10.2024
బకాయి మొత్తం : రూ.12,91,859/- (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : (ప్లాట్ నెం. 2 & 3) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2 మరియు 3, సర్వే నెం 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 191 6/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 9, దక్షిణం : 20 అ॥లు బజార్, పడమర : ప్లాట్ నెం.1, ఉత్తరం : ప్లాట్ నెం. 4.
ఐటమ్ నెం.2 : (ప్లాట్ నెం.5) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.5, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 63 8/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.12, విస్తీర్ణం 19.02 అలు, దక్షిణం : ప్లాట్ నెం.6, విస్తీర్ణం 30 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.3 : (ప్లాట్ నెం.6) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.6, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 42 5/9 చగలులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.13, విస్తీర్ణం 19.02 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7, విస్తీర్ణం 30 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 30 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 5, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.4 : (ప్లాట్ నెం. 27) ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.27, సర్వే నెం.748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 1925/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.40, విస్తీర్ణం 38.06 అ॥లు, దక్షిణం : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 45 అ॥లు, పడమర : 20 అ॥లు బజార్, విస్తీర్ణం 38.06 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.28, విస్తీర్ణం 45 అ॥లు.
స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 490.63 చ॥గ॥లు (రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.6152/2015 తేది.28.12.2015)
(లాటిట్యూడ్: 15.212243, లాంగిట్యూడ్: 79.921372)
రిజర్వు ధర: రూ. 7,62,000/- ధరావత్తు: రూ. 76,200/- బిడ్ పెంపుదల: రూ. 7,620/-

NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ కె. సుబ్బయ్య ఫోన్ నెం. 77024 44508

6. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1). M/s ఆర్ ఫిట్‌నెస్ సెంటర్, ప్రొప్రయిటర్ : చొప్పర అనిత, 5-37/1, రెవెన్యూ వార్డ్ నెం.32, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (2) శ్రీమతి చొప్పర అనిత, భర్త : చొప్పర సురేంద్ర బాబు, 35-3-69-164b, విజయ నగర్ కాలనీ, రెండవ వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. (3) శ్రీ కట్టా ఆంజనేయులు, చపటవారిపాలెం పోస్ట్, రాపర్ల, ప్రకాశం జిల్లా-523180.
డిమాండ్ నోటీసు తేది : 15.03.2025, స్వాధీనత నోటీసు తేది : 05.08.2025
బకాయి మొత్తం: రూ. 40,11,919/- (అక్షరాల నలభై లక్షల పదకొండు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రార్ ఆఫీస్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం, ప్లాట్ నెం.9, సర్వే నెం.347/6 నందు ఆనంద్ విహార్ నందు విస్తీర్ణం 160 చ॥గ॥లులోని స్థలం శ్రీమతి చొప్పర అనిత గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.6454/2019, తేది.29.07.2019 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : 25 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.8 యొక్క స్థలం, పడమర : 25 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.10 యొక్క స్థలం. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.501866 N, 80.066168 E)
రిజర్వు ధర: రూ. 12,25,000/- ధరావత్తు: రూ. 1,22,500/- బిడ్ పెంపుదల: రూ. 12,250/-
ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ముక్తినూతలపాడు గ్రామం, సర్వే నెం.148, ప్లాట్ నెం.16, పోలేరమ్మ గుడి దగ్గర త్రోవగుంట గ్రామం నందు విస్తీర్ణం 153.33 చ॥గ॥లు శ్రీ కట్టా ఆంజనేయులు గారికి చెందిన ఆస్తి డాక్యుమెంట్ నెం.8451/2022, తేది.22.07.2022 ఎస్ఆర్ఓ ఒంగోలు ప్రకారం హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.17 యొక్క స్థలం, దక్షిణం : జోయిన పాపారావు గారి ఆస్తి, పడమర : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు. (లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ : 15.5538980 N, 80.056030 E)
రిజర్వు ధర: రూ. 9,38,000/- ధరావత్తు: రూ. 93,800/- బిడ్ పెంపుదల: రూ. 9,380/-

కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్: శ్రీ దేవా సింగ్ నాయక్ ఫోన్ నెం. 76800 04748

7. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) M/s. రాజ రాజేశ్వరి రాక్స్, మేనేజింగ్ పార్ట్నర్ : లింగ రామకృష్ణా రెడ్డి, ప్లాట్ నెం.50 & 51, సర్వే నెం. 259/1A & 260/1A2, APIIC గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ లింగ రామకృష్ణారెడ్డి, తండ్రి : వెంకారెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 3) శ్రీమతి లింగ సత్యవతి, భర్త : లింగ రామకృష్ణ రెడ్డి, ఫ్లాట్ నెం.401, అలవాల రెసిడెన్సీ, రాజీవ్ నగర్, ఒంగోలు-523001. 4) శ్రీ భీమనాదం వెంకటరెడ్డి, తండ్రి : సుబ్బారెడ్డి, డి నెం.1-66A, గుర్రప్పాడియా, కొండెపి మండలం, ప్రకాశం జిల్లా. 5) శ్రీ మేకల వెంకటేశ్వరరెడ్డి, తండ్రి : మాలకొండ రెడ్డి, డి నెం.5-66, పిడతలపూడి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా. 6) శ్రీ అచ్చుకల సాయి కోటేశ్వరరావు, తండ్రి : వెంకట సుబ్బయ్య, డి నెం.58-6-23, రంగా భవన్ వెనుక, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 7) శ్రీ అల్లారెడ్డి సరేష్ రెడ్డి, తండ్రి : లేటు గోపాల రెడ్డి, C/o గోపాల కృష్ణ గ్రానైట్స్, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.06.2021 స్వాధీనత నోటీసు తేది : 23.09.2021
బకాయి మొత్తం : M/s. రాజ రాజేశ్వరి రాక్స్ : రూ.3,69,58,287/- (అక్షరాల మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
M/s. ఇండియన్ స్టోన్ ఇంపెక్స్ : రూ.3,16,56,837/- (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
హౌసింగ్ లోన్ : రూ.28,30,489/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, పాత సర్వే నెం. 259 & 260, కొత్త సర్వే నెం. 259/1ఎ & 260/1ఎ2 లో ప్లాట్ నెం.50 & 51 లో మొత్తము 7534.80 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ ఆస్తి (అనగా ఫ్యాక్టరీ భూమి మరియు భవనం మరియు మిషనరీ)తో సహా యావత్తు ఆస్తి మెస్సర్స్ రాజ రాజేశ్వరి రాక్స్, ప్రాతినిధ్యం వహించు వారు మేనేజింగ్ పార్ట్నర్ -లింగ రామకృష్ణ రెడ్డి మరియు పార్ట్నర్ శ్రీ మేకల వెంకటేశ్వర రెడ్డి గార్లకు చెందినది. ఆస్తి హద్దులు : ఉత్తరం : 20 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : 20 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.49, పడమర : ప్లాట్ నెం.లు. 113 & 114.
రిజర్వు ధర: రూ. 1,63,31,000/- ధరావత్తు: రూ. 16,33,100/- బిడ్ పెంపుదల: రూ. 1,63,310/-
ఆస్తి-2 : ఒంగోలు, రాజీవ్ నగర్ ఏరియాలో సర్వే నెం.280/1సి, అలవల రెసిడెన్సీ, 3వ అంతస్తు (గ్రౌండ్ ప్లస్ 3)లో ప్లింత్ ఏరియా కలుపుకొని బాల్కనీస్, అన్నీ సౌకర్యములు మరియు ఉమ్మడి ఏరియా గల శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 1306.50 చ॥అ॥ల విస్తీర్ణములో మొత్తం 400.00 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.00 చ॥గ॥ల విస్తీర్ణములోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 సంబంధించిన యావదాస్తి. మొత్తం 400.00 చ॥గ॥ల విస్తీర్ణమునకు హద్దులు : ఉత్తరం : యమ్.పి. రోడ్డు, తూర్పు : కనుబొడ్డి సుబ్బాయమ్మ యొక్క ఆస్తి, దక్షిణం : వీరేపల్లి సుబ్బారెడ్డి యొక్క ఆస్తి. పడమర : 15 అల వెడల్పుగల రోడ్లు. ఫ్లాట్ కు హద్దులు : ఉత్తరం: ఈ ఫ్లాట్ యొక్క సొంత వరండా హాల్, తూర్పు : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, దక్షిణం : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు, పడమర : ఈ ఫ్లాట్ యొక్క సొంత గోడలు.
రిజర్వు ధర: రూ. 37,95,000/- ధరావత్తు: రూ. 3,79,500/- బిడ్ పెంపుదల: రూ. 37,950/-
ఆస్తి-3 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామములో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన సర్వే నెం.208/1ఎ2బి నందు 67 సెంట్ల విస్తీర్ణము మరియు యస్.నెం.208/1బి1 నందు 74 సెంట్ల విస్తీర్ణము మరియు వ్యవసాయేతర మొత్తం ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : లింగా సత్యనారాయణరెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు : పునమాల్లె రంగనాయక స్వామికి చెందిన ఎండోమెంట్ భూమి, దక్షిణం: లింగా వెంకటరత్తమ్మకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు.
రిజర్వు ధర: రూ. 1,40,90,000/- ధరావత్తు: రూ. 14,09,000/- బిడ్ పెంపుదల: రూ. 1,40,900/-
ఆస్తి-4 : ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామము. అసెస్ మెంట్ నెం.428, సర్వే నెం.40/ఎ, డి.నెం.2-44బి లో శ్రీ లింగా రామకృష్ణారెడ్డికి చెందిన 462 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్ సిసి రూఫ్ రెండు అంతస్థుల రెసిడెన్షియల్ బిల్డింగ్ కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : నడక దారి, తూర్పు : పల్లకి సుబ్బారామిరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : పెనుమూరి శ్రీనివాస గంగాధర్ గురుకులకు చెందిన ఆస్తి, పడమర : బజారు.
రిజర్వు ధర: రూ. 37,26,000/- ధరావత్తు: రూ. 3,72,600/- బిడ్ పెంపుదల: రూ. 37,260/-

సంతరావూరు బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ అశ్విన్ విమల్ ఫోన్ నెం. 9452936121

8. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీమతి. యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 2) శ్రీ యడ్లపల్లి సురేష్‌బాబు, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 3-104, గొనసపూడి గ్రామం, చినగంజాం మండలం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 15.07.2025 స్వాధీనత నోటీసు తేది : 16.09.2025
బకాయి మొత్తం: రూ. 5,64,417/- (అక్షరాల ఐదు లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఇంకొల్లు మండలం, వార్డు నెం.7, గొనసపూడి గ్రామం మరియు పంచాయితీ, డి నెం.7-104, గొనసపూడి యొక్క సర్వే నెం.164 వద్ద విస్తీర్ణం 164 చ॥గ॥లులోని స్థలం మరియు నిర్మాణాలు అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీమతి యడ్లపల్లి నాగవర్ధిని, భర్త: సురేష్‌బాబు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పంచాయితీ బజార్, తూర్పు: 1"6" ఈవ్స్ స్పేస్ ఆఫ్ పొడ ప్రమీల, పడమర: వై. ఆంజనేయులు యొక్క స్థలం, దక్షిణం: గుల్లి బజార్.
రిజర్వు ధర: రూ. 9,37,000/- ధరావత్తు: రూ. 93,700/- బిడ్ పెంపుదల: రూ. 9,370/-

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1) ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల ప్రకటన
ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 07.01.2026 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్థలం: ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు



ఒంగోలులోని పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, మేయర్ సుజాత తదితరులు

వేడుక.. మేమే ప్రత్యేకత: ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

చదువుల వనం.. హృదయపూర్వక వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో 1925లో స్థాపించిన పిశుపాటి వెంకట రంగయ్య(పీవీఆర్) పురపాలక ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటి సభ్యులు బొడపాటి సుబ్బారావు, శాస్త్రి, ఆరిగ ప్రతాప్, శ్రీవల్లి పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భలే మంచిరోజు.. అంటూ ఎంపీ గీతాన్ని ఆలపించి ఉత్సాహపరిచారు. ఎవరైనా జీవితంలో ఎదగడానికి గురువులదే ప్రధాన పాత్ర అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీవీఆర్ స్కూలును భవిష్యత్తులో కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. దామచర్ల సత్య మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పాఠశాలలు కొత్తరూపును సంతరించుకున్నాయని, భవిష్యత్తులో పీవీఆర్ స్కూలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

పోస్టల్ స్టాంపు విడుదల..

పీవీఆర్ స్కూలు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పోస్టల్ స్టాంపును ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. నాడు ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన కొప్పోలు హనుమంతరావు, ఇతర ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులను సభకు పరిచయం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పీవీఆర్ పూర్వవిద్యార్థులు పదోతరగతి బ్యాచ్‌ల వారిగా ఫోటోలు దిగి సందడి చేశారు.

మాస్టారు.. సేవలకు జోహారు: పూర్వ హెచ్ఎం కొప్పోలు హనుమంతరావును సన్మానిస్తున్న ప్రముఖులు

మా బడిని మర్చిపోం: వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శతాబ్ది జ్ఞాపిక: పోస్టల్ స్టాంపును విడుదల చేస్తున్న అతిథులు, పూర్వ విద్యార్థులు

ఉరకలెత్తే ఉత్సాహం.. పరుగుల ప్రవాహం

▶ ఆద్యంతం ఆసక్తిదాయకంగా క్రికెట్ పోటీలు

తలపడుతున్న తిరుపతి-చెన్నై జట్లు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతలలోని ఆర్ఎస్ఆర్ఎల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సంక్రాంతి కప్-2026 అంతర్జాతీయ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రావినూతల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో శనివారం ఉదయం స్పార్టన్ వారియర్స్ తిరుపతి - సాతెటిన్ సీసీ చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన తిరుపతి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.

▶ చెన్నై జట్టు 20 ఓవర్లలో 174 పరుగులు: మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. ఈ జట్టులో జితేంద్ర కుమార్ 34 బంతుల్లో 54 పరుగులు, శ్రీని 35 బంతుల్లో 45 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసి ఓటమి పాలైంది. చెన్నై జట్టులో మోజెస్, విజయ్ కుమార్‌లు చెరి మూడు వికెట్లు తీశారు.

▶ బెంగళూరు జట్టు 20 ఓవర్లు, 166 పరుగులు: మధ్యాహ్నం ఎంఆర్ఎస్ బెంగళూరు - ఏసీఏ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. ఈ జట్టులో పాన్ 32 బంతుల్లో 54 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన జట్టు 19 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసి విజయం సాధించింది. చెన్నై జట్టు ఆటగాళ్లు రామ్, సుతార్, సోమ్ రాజ్ బౌలింగ్‌లో రాణించారు.

▶ నేటి మ్యాచ్‌ల వివరాలు..: ఉదయం ఏపీసీ లెవెన్ విజయవాడ - సాతెటిన్ సీసీ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. మధ్యాహ్నం జీజేపీ గుంటూరు - ఎంఆర్ఎస్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించం: ఎస్పీ

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాలో కోడిపందేలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మార్కాపురం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖో తో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. అంతేకాకుండా మార్కాపురం జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కోడి పందేలు, జూదాలు కట్టడి చేయడానికి పోలీసు అధికారులు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశారు. గతంలో కోడి పందేలు, పేకాటలు నిర్వహించిన వ్యక్తులను గుర్తించి వారిపై బైండోవర్ చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112కు, వాట్సాప్ నంబరు 9121102266కు సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు.

12న విద్యుత్తు ఉద్యోగుల క్రికెట్ జట్టు ఎంపిక

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 7వ తేదీ వరకు నెల్లూరు, వెంకటగిరిలో ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో భాగంగా సదరు పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికను ఈ నెల 12న ఉదయం 9 గంటలకు ఒంగోలులోని శర్మ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన ఉద్యోగులు హాజరు కావాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

EENADU Classifieds

BUILDING CONSTRUCTION

WATER PROOFING

8096113137, 9642458892.

HOUSE FOR SALE

LAND FOR SALE

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌వర్క్స్ ... UPVC ... Anti Bird ... 98495 69111.

REAL ESTATE

SBI Colony Kurnoolroad Ongole EASTfacing 364Sq yards site for immediate Sale @RS 90000Sq yard No brokers ©8328505374

www.mistermason.in ... 30% ... © 6500923212

© 80950 87431.

PLOT FOR SALE

గమనిక

FLAT FOR SALE

WANTED

TO LET

JOBS

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27 45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

Wanted Female Nursing Staff for ICU, GNM/ B.Sc Nursing 1-2 Years Experience/ For Krishna Children's Hospital (Estd 1990), Kothapet, Guntur. A.P., Quarters available. Contact by Whats App: 98486 60848.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. © 91107 86113/ 98660 13723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

REQUIRED CA Inter Articles Having 3-5years Experience and Age between 25-30 years to work in our office. Salary 25k to 40k based on the experience interested candidates please send your cv to mailtocasamarkumar@gmail.com © 96669 46767

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). © 9292959527, 9640054074

TOURS AND TRAVELS

97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050

B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

జనార్దన కాలనీలో సమస్యల మేట!

కాలనీ కష్టాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే:

పట్టణంలోని జనార్దన కాలనీలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. రోడ్లు, కాలువలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు. 40 ఏళ్ల క్రితమే కాలనీ ఏర్పాటైనా ప్రజలకు నిత్యం అవస్థలే ఎదురవుతున్నాయి. రోడ్లు ఉన్నా.. ఇరువైపులా కాలువల్లేక మురుగు పారుదల నిలిచిపోతోంది. దాదాపు 30 ఏళ్ల క్రితమే ఇందిరమ్మ ఇళ్ల పేరిట పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టా పొంది 20 ఏళ్లు అయిన వారు క్రయ, విక్రయాలు చేసుకోవచ్చంటూ ఓటీఎస్ పథకం తీసుకొచ్చింది. ఆ మేరకు పలువురు కొంత నగదు చెల్లించాక.. సదరు భూములు దేవాదాయ శాఖకు చెందినవని చెప్పి క్రమబద్ధీకరించలేదని బాధితులు వాపోతున్నారు. కొందరికి ఇళ్ల పట్టాలు కాకుండా పొజిషన్ సర్టిఫికేట్లు మాత్రమే ఉండటంతో ఇంటి పన్నుల సమస్య నెలకొంది. ◗ ఉప్పుచెరువు ప్రాంతం లోతట్టుగా ఉండటంతో వానా కాలంలో చివరి వీధులు జలమయమవుతున్నాయి. ఇక్కడ మురుగు కాలువల సమస్య స్థానికులను వేధిస్తోంది. శివారు ప్రాంతం కావడంతో పారిశుద్ధ్య సమస్యలున్నాయి. దోమల బెడద తీవ్రంగా ఉన్నా.. మున్సిపాలిటీ సిబ్బంది ఫాగింగ్ చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్జీవో కాలనీలో భూ రిజిస్ట్రేషన్ల సమస్యను ఇటీవల కూటమి ప్రభుత్వం పరిష్కరించినా.. మౌలిక వసతుల కొరత నెలకొంది. ఇన్నాళ్లూ ఈ కాలనీ గురించి పట్టించుకున్న దాఖలాల్లేవు. ప్రస్తుతం క్రయవిక్రయాలు జరుగుతుండటంతో భూముల ధరలు రెట్టింపయ్యాయి. దుర్గమ్మ గుడి ప్రాంతంలో నాలుగు వీధులు మట్టి రోడ్లుగానే దర్శనమిస్తున్నాయి. కాలువలు ఏర్పాటు చేయాలని వైకాపా ప్రభుత్వానికి అనేక సార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోలేదని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, నాయకులు స్పందించి కాలనీల్లో అంతర్గత రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రోడ్డు, కాలువ లేని దుర్గమ్మ ఆలయ సమీపంలోని ఓ ప్రాంతం

వార్డు: 2, 3
కాలనీలు: జనార్దనకాలనీ, దుర్గమ్మగుడి, ఎన్జీవో కాలనీ, ఉప్పుచెరువు
నివాసాలు: 1100
జనాభా: 4వేలకు పైగా

కందుకూరు

● కందుకూరు ● కొండపి

మాలకొండకు పోటెత్తిన భక్తులు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మాలకొండ జ్వాలా లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అలంకరించారు. వివిధ రూపాల్లో రూ. 9,43,012 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

కందుకూరు పట్టణం: సంక్రాంతి సందర్భంగా దూర ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు వచ్చే ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆర్టీవో టీవీ నాగ లక్ష్మి హెచ్చరించారు. స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో శనివారం ప్రైవేటు బస్సుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 18 వరకు అన్ని బస్సుల్లో రవాణా శాఖ హెల్ప్ లైన్ నంబర్ 9281607001 ప్రయాణికులకు కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు.

మల్లె కలుపు.. సామూహిక నిర్మూలనతోనే అదుపు!

టంగుటూరు, న్యూస్‌టుడే

పొగాకు తోటల్లో పెరిగే కలుపు మొక్కల్లో మల్లె ఒకటి. ఏటా దీని బెడద అధికంగా ఉండి.. రైతులను నష్టపరుస్తోంది. ప్రస్తుతం దాని ఉద్ధృతి కనిపిస్తోంది. కూలీల సాయంతో తొలగించే పనుల్లో కర్షకులు నిమగ్నమయ్యారు.

కలుపు మొక్కలను చూపుతున్న బోర్డు అధికారులు, సిబ్బంది

ఆ గ్రామాల్లో అధికంగా..

టంగుటూరు వేలం కేంద్రం పరిధిలో 2025-26 పంట కాలానికి 8,035. 70 హెక్టార్లలో పొగాకు సాగు చేశారు. సిరి, ఎఫ్‌సీఆర్-15, 63 వంటి రకాలను వేశారు. 90 శాతం నాట్లు పూర్తయ్యాయి. మరో వంద హెక్టార్లలో సాగయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో రెండు నుంచి 50 రోజుల వయసున్న మొక్కలు ఉన్నాయి. తూమాడు, కె. ఉప్పలపాడు, ఎం. నిడమానూరు, మట్టిపాడు, చిర్రికూరపాడు, చింతలపాలెం, కాకుటూరిపాలెం, కారుమంచి గ్రామాల్లో 30 రోజులు దాటిన తోటల్లో అధికంగా మల్లె కలుపు అధికంగా కనిపిస్తోంది.

భూమిలో 15 ఏళ్ల పాటు ఉంటుంది

మల్లె కలుపు విత్తనం భూమిలో 15 ఏళ్ల పాటు ఉంటుంది. దీనిని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు వీలులేదు. రైతులు ప్రణాళిక ప్రకారం వ్యవహరిస్తేనే దీనికి అడ్డుకట్ట వేయగలరని బోర్డు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా వేసవి దుక్కులు మరింత లోతుగా దున్నుకోవడం, మల్లె కనిపించిన పొలంలో రెండు నుంచి మూడేళ్ల పాటు పొగాకు కాకుండా ఇతర పంటలు వేస్తే.. కొంత మేర తీవ్రత తగ్గించవచ్చు. అలాగే రైతులు కలుపుగా తీసిన మల్లెను సామూహికంగా ఒకే చోట వేసి కాల్చితే పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? చింతలపాలెం గ్రామంలోని పలు వీధుల్లో కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. **-వెంకట్రావు, స్థానికుడు**
✓ పూడిక తీయించి మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటాం. **-మౌనిక, పంచాయతీ కార్యదర్శి** – జరుగుమల్లి, న్యూస్‌టుడే

? పొన్నలూరు 12వ వార్డులో మురుగు కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దోమల బెడద ఎక్కువగా ఉంది.
-హరికృష్ణ, స్థానికుడు
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
-నారాయణ, పంచాయతీ కార్యదర్శి
– పొన్నలూరు, న్యూస్‌టుడే

? గార్లపేట బస్టాండు కూడలిలో రహదారి అంచులో మురుగు, వ్యర్థాలు పేరుకుపోయాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి.
-వెంకటరెడ్డి, స్థానికుడు
✓ సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం.
-నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి
– మర్రిపూడి, న్యూస్‌టుడే

? మండల కేంద్రం గుడ్లూరు మిట్టపాలెంలో సిమెంటు రహదారిపై మురుగు నిల్వ ఉండటంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.
– యశ్వంత్‌నాయుడు, స్థానికుడు
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
–నరేశ్, పంచాయతీ కార్యదర్శి

? మండలంలోని చెమిడిదిపాడు ఎస్సీ కాలనీ వద్ద మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది.
–హరేన్‌రాజ్, స్థానికుడు
✓ పారిశుద్ధ్య కార్మికులకు చెప్పి పూడికతీయిస్తా. –చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి
– గుడ్లూరు, న్యూస్‌టుడే:

జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండలో జాతీయ రహదారిపై కందుకూరు వంతెన సమీపంలోని ఎస్సై మహేంద్ర ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వారిని గుర్తించి జరిమానా విధించారు. మద్యం తాగి, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపరాదన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై రవి, సిబ్బంది సుమన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో జాప్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు మండలం వల్లూరులో రేషన్ దుకాణం-21 నిర్వాహకుడు బియ్యం పంపిణీలో తీవ్ర జాప్యం చేయడంతో సదరు సరకును రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. దుకాణం పరిధిలో 700 వరకు కార్డుదారులున్నారు. నిర్వాహకుడు డిసెంబర్ 21 నుంచి రేషన్ పంపిణీ చేయాల్సి ఉండగా.. అనారోగ్యం కారణంగా చేయలేదు. దీంతో గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ఆంజనేయులు, విజిలెన్స్ డీటీ కాశయ్య, ఆర్ఐ అనూష, వీఆర్వోలు గ్రామంలో విచారణ చేశారు. దుకాణదారుడి వద్ద ఉన్న 36 బస్తాల బియ్యం, చక్కెరను స్వాధీనం చేసుకుని వీఆర్ఏ వివేకానందకు అప్పగించారు. ఆదివారం నుంచి గ్రామంలో రేషన్ పంపిణీ జరుగుతుందని అధికారులు తెలిపారు.

విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులను పరిశీలిస్తున్న కళాశాల ప్రతినిధులు

ముగ్గులు, క్రీడా పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల కార్యదర్శి శిద్దా హనుమంతరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. క్రీడల్లో విజేతలకు కళాశాల డైరెక్టర్ ఏవీ భాస్కరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రంగమన్నార్, శిద్దా భరత్, ప్రవల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

కళలు, సంప్రదాయాల పునరుద్ధరణకు కృషి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాచీన కళలు, వేషధారణలు, గ్రామీణ సంప్రదాయాలను నేటి యువత వెలుగులోకి తేవాలని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. సింగరాయకొండ మండలం కనుమళ్ల మలినేని సుశీలమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ పెరుమాళ్ల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వేడుకలను మంత్రి స్వామి, తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, అన్నదాత ప్రాసమణి.. ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలోని విజయ వినాయక ఆలయాన్ని ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థినుల నృత్య ప్రదర్శన, కోలాటం, సంప్రదాయ వేషధారణలు అలరించాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కనుమరుగైపోతున్న కళలు, సంప్రదాయాల పునరుద్ధరణకు విద్యార్థులు నడుం కట్టాలన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండగకు పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రాసమణి మాట్లాడుతూ తెలుగు భాషను వెలుగులోకి తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దామచర్ల పూర్ణచంద్రరావు, మలినేని లక్ష్మయ్య, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

కాంతార వేషధారణ

అలరించిన నాటకోత్సవం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం నాటకోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ముందుగా ఎస్పీబీ కోటి స్వరాలు వారి సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. అనంతరం ఎస్వీ రంగారావు కళా స్రవంతి కాకినాడ వారు 'చౌకీదార్' సాంఘిక నాటిక ప్రదర్శించారు. సమాజ సేవ చేస్తున్న ట్రస్టుదే అంతిమ విజయంగా నాటిక రచయిత, దర్శకుడు వెంకన్నబాబు వివరించారు. నటీనటుల తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం వెంకట సాయి కృష్ణ నాటక కళామండలి కనిగిరి వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'బాలనాగమ్మ' జానపద పద్య నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సచిత్ర, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా రంగభూమి కళాకారులు పాల్గొన్నారు.

చౌకీదార్ నాటకంలోని ఓ సన్నివేశం

ప్రమాదకరంగా స్తంభం ముక్క

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో ప్రధాన రోడ్డుపై ఇనుప స్తంభం ముక్క ప్రమాదకరంగా ఉంది. విస్తరణ పనుల్లో భాగంగా ఇటీవల స్తంభాలను తొలగించారు. ఈ క్రమంలో ఒక దానికి సంబంధించి పూర్తిగా నేలమట్టంలోకి తొలగించకుండా చిన్న ముక్క వదిలేశారు. దీంతో అటుగా వెళ్లే వారు దాన్ని గమనించకపోవడంతో వాహనాల టైర్లు దెబ్బతింటున్నాయని చోదకులు వాపోతున్నారు. – కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

మడుగులా మార్గం.. రాకపోకలు కష్టం!

మండల కేంద్రం జరుగుమల్లిలోని పలు వీధుల్లో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నుంచి వచ్చే వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక నేరుగా ప్రధాన రహదారులపైకి చేరుతోంది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించడం కష్టతరంగా మారింది. కొంత కాలంగా ఈ సమస్య వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి విద్యులత మాట్లాడుతూ ఉన్నత అధికారులతో చర్చించి, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – జరుగుమల్లి, న్యూస్‌టుడే

నిర్వహణ కరవై.. సంపద కనుమరుగై..!

గ్రామాల్లో సేకరించిన చెత్త నుంచి సంపద తయారు చేసి, పంచాయతీలకు ఆర్థిక వనరుగా మార్చాలనే ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. ఏడేళ్ల క్రితం జిల్లెలమూడి కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీ ప్రారంభించారు. అనంతరం నిర్వహణను వదిలేయడంతో ప్రస్తుతం గోడలు బీటలు వాలి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. లోపల నిర్మించిన తొట్టెలు పగిలిపోయి చెట్లు, తీగలు అల్లుకుని శిథిలావస్థకు చేరాయి. దీనిని వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. – కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

12న నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా

ఒంగోలు గ్రామీణం: కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14న కార్పొరేట్ అనుకూల చట్టాల ప్రతులను భోగి మంటల్లో దహనం చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడంతో ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని విమర్శించారు. విద్యార్థి సంఘాల నాయకులపై రౌడీ షీట్లు తెరవడం, రైతుల భూములపై కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

12 నుంచి కబడ్డీ పోటీలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఉలవపాడు బృందావనం లేఅవుట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 14 వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యుడు మాల్యాద్రి తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 20,116, రెండు, మూడు, నాలుగో బహుమతులుగా రూ. 15వేలు, రూ. 10వేలు, రూ. 5వేల అందించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే జట్లు 11వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడు పంచాయతీ రాజుపాలేనికి చెందిన ఓ బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు. నాలుగు రోజుల కిందట బజారుకు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, తెలిసిన వారిని సంప్రదించినా ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సింగరాయకొండలో వ్యక్తి..

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ జాలమ్మ చెట్టు సమీపంలో నివసించే వ్యక్తి నాలుగు రోజుల కిందట అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై మహేంద్ర కథనం మేరకు. . కుంభా యమకిశోర్ అనే వ్యక్తి గత బుధవారం ఒంగోలులోని బంధువుల వద్దకు వెళ్లారు. నాలుగు రోజులైనా తిరిగి స్వగ్రామం చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి తల్లి శివకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి సచివాలయంలో శనివారం ఎంపీడీవో రామాంజనేయులు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ నాగభూషణం మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒక చోట పనిచేస్తే.. తిరిగి అదే ప్రదేశంలో మరో మూడేళ్ల వరకు పనులు చేపట్టకూడదన్నారు. 2024-25 సంవత్సరంలో కొండపి పంచాయతీలో 59 పనులకు రూ. 97,54,895 చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్, సర్పంచి సుశీల తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామాంజనేయులు

గ్రామాల్లో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా

చుండి ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని చుండి విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద పోలినేనిచెరువు, వీరన్నపాలెం, గరుకుపాలెం గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అంతరాయం లేకుండా సరఫరా చేయాలన్నారు. మండల కేంద్రం, ఉప కేంద్రం పరిధిలోని అన్ని పరివర్తకాల వద్ద ఎయిర్ బ్రేక్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ వీరయ్య, ఏఈ మధుబాబు, విద్యుత్తు సిబ్బంది ఉన్నారు.

వినూత్న సాగు.. ఆదాయం బాగు!

సామాజిక వనాలు సాగుచేసి మూడేళ్ల వరకు ఆదాయం కోసం ఎదురు చూడకుండా ఓ రైతు వినూత్న ఆలోచన చేశారు. విక్కిరాలపేట గ్రామానికి చెందిన మన్నం వెంకటరావు.. అయిదు ఎకరాల్లో సరుగుడు సాగుచేశాడు. వాటి మధ్యలో మదనపల్లె నుంచి తెప్పించిన 7500 బంతి పూల మొక్కలు నాటాడు. అవి మూడు నెలల కాలంలోనే సుమారు 80 క్వింటాళ్ల పూలు పూశాయి. క్వింటా రూ. 4వేలకు విక్రయించాడు. మరో రైతు ఎకరాలో సరుగుడు మొక్కల మధ్య మిరప సాగుచేస్తున్నాడు. రహదారి పక్కనే ఉన్న ఈ పొలాలు అటుగా వెళ్లే వారిని ఆకట్టుకుంటున్నాయి. –న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

పల్లెల్లో రాత్రి గస్తీ నిర్వహించాలి

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందుల కలగకుండా రాత్రి సమయంలో గస్తీ నిర్వహించాలని సీఐ సోమశేఖర్ తెలిపారు. శనివారం కొండపి స్టేషన్‌లో సర్కిల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో జూదం, కోడి పందేలపై నిఘా ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. కార్యక్రమంలో పొన్నలూరు, మర్రిపూడి ఎస్సైలు సత్యనారాయణ, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ సోమశేఖర్

బస్సు నుంచి జారిపడి మహిళకు గాయాలు

లింగసముద్రం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు దిగుతూ ప్రమాదవశాత్తు జారి పడి మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం లింగసముద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన కుసుమ అనే మహిళ.. బంధువులను నెల్లూరు బస్సెక్కించేందుకు వెళ్లింది. వారితో పాటు బ్యాగ్ పెట్టేందుకు బస్సు ఎక్కింది. ఆ సమయంలో ఆమె కూడా ప్రయాణికురాలని భావించిన కండక్టర్.. డ్రైవర్‌కు సిగ్నల్ ఇవ్వడంతో బస్సును ముందుకు కదిలించాడు. దీంతో కుసుమ హడావుడిగా బస్సు దిగే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో జారి కింద పడిపోవటంతో వెనుక చక్రం ఆమె కాలుపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కందుకూరు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

గాయపడిన కుసుమ

మాతృత్వ యోజన.. ఆర్థిక సాంత్వన!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

మాతృత్వానికి అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పేదలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు కాన్పు సమయంలో పేద మహిళల పోషకాహారం నిమిత్తం ఆర్థిక సాయం అందజేస్తారు. పథకం ప్రారంభం నుంచి వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ, నిర్వహణ చేస్తుంటే మూడు నెలల నుంచి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో అంగన్‌వాడీలకు శిక్షణ ఇచ్చి, ఆ శాఖ ద్వారా లబ్ధిదారుల నమోదు చేపడుతున్నారు.

అర్హతలు ఇవీ..: తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి తొలి కాన్పులో రూ. 5వేలను రెండు విడతలుగా ఇస్తారు. తొలి విడతగా గర్భందాల్చిన తర్వాత రూ. 3వేలు, బిడ్డపుట్టి జనన ధ్రువీకరణ నమోదైన తర్వాత రూ. 2వేలు అందజేస్తారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే రూ. 6వేలు ఇస్తారు. గర్భందాల్చిన వారికి సరైన పోషకాహారం, బిడ్డ పోషణకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని చెబుతున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్నారు. గత జూన్ నుంచి వైద్యశాలల్లో ప్రసవాలు, గర్భిణుల ఆరోగ్య పరీక్షల వివరాలను ఆ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆరోగ్యశాఖ అందజేస్తోంది. జిల్లాలో ఈ పథకంలో తొలి, రెండో కాన్పులకు అర్హులైన వారిని గుర్తించారు.

మోపాడులో గర్భిణి వివరాలు సేకరిస్తున్న అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు ప్రభావతి, కార్యకర్త

అర్హులకు లబ్ధిచేకూరేలా చూస్తున్నాం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరేలా చూస్తున్నాం. ఆధార్, రేషన్ కార్డు, ఆరోగ్య శాఖ వివరాలు సరిపోతేనే దరఖాస్తు ఆమోదిస్తున్నాం. సరైన వివరాలు ఇవ్వని వారు అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదించాలి.

-ఉషారాణి, సీడీపీవో, కందుకూరు

ఘనంగా సంక్రాంతి వేడుకలు

లింగసముద్రం, న్యూస్‌టుడే: లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ముందుస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంట వేశారు. పొంగళ్లు వండారు. మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రంలో భోగి మంట వేస్తున్న వైద్య సిబ్బంది

(c) eenadu



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న లలిత్‌సాగర్

బాధితులకు అండగా ఉంటాం

దర్శి, న్యూస్‌టుడే: తాళ్లూరు మండలం తురకపాలెం కు చెందిన కుమ్మెత శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని యశోద వైద్యశాలలో చికిత్స తీసుకున్నాడు. బాధిత కుటుంబానికి మంజూరు అయిన సీఎం సహాయనిధి రూ.5 లక్షల చెక్కును తెదేపా యువ నాయకుడు డా. లలిత్‌సాగర్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఈనాడు అద్దంకి
•అద్దంకి • దర్శి

హైదరాబాద్‌కు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

అద్దంకి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆర్టీసీ ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు. గురువారం నుంచి మంగళవారం వరకు రోజూ రెండు ప్రత్యేక బస్సులను హైదరాబాద్‌కు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఛార్జీలో ఎలాంటి మార్పులు లేకుండా పాత టిక్కెట్ ధర మాత్రమే వసూలు చేస్తున్నామన్నారు..

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కురిచేడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని అలవలపాడు గ్రామంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారులు ఇంటి నుంచి బయటకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: గ్రామంలో ఎక్కడెక్కడ వీధి దీపాలు లేవో పరిశీలించి నాలుగు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం.
– వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

తాళ్లూరు, న్యూస్‌టుడే:

?: మండలంలోని నాగంబొట్లపాలెం ఎస్సీ కాలనీ పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలి.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు,

✓: వెంటనే పరిశుభ్రత చర్యలు చేపడతాం. – శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో, తాళ్లూరు.

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రైతుల సమస్యలు సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. మండలంలోని చందలూరులో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. సోమవారం నాటికి పంపిణీ పూర్తి చేయాలని తహసీల్దారు శింగారావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు అర్జున్, ఆర్ఐ శ్వేత, వీఆర్వోలు పరశురామిరెడ్డి, బుల్లియ్య, రవిబాబు తదితరులు పాల్గొన్నారు

ఈ-క్రాప్ నమోదు చేయకపోవడంపై ఫిర్యాదు

గ్రామానికి వచ్చిన సంయుక్త కలెక్టర్‌కు రైతులు తమ సమస్యలను చెప్పుకొన్నారు. ఇప్పటి వరకు శనగ పంట నమోదు పక్రియ ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు గత ఏడాది డిసెంబరు 3 నుంచి విధులకు హాజరు కాకపోవడంతో ఈ క్రాప్ నమోదు ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. దీంతో తాము నష్టపోతున్నామని వివరించారు. తక్షణం స్పందించిన జేసీ విచారించి నివేదిక సమర్పించాలని జేడీఏ ఎస్.శ్రీనివాసరావును ఆదేశించారు. దీంతో జేడీఏ శనివారం సాయంత్రం గ్రామానికి వచ్చి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఉన్నారు.

పారదర్శకంగా పంపిణీ..

బల్లికురవ: నూతన పాసు పుస్తకాల పంపిణీలో లోపాలు లేకుండా చూడాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వీటి పంపిణీని అద్దంకి ఆర్డీవో లక్ష్మీప్రసన్న పర్యవేక్షించారు. పుస్తకాల్లో తలెత్తిన లోపాలను సరిచేసి రెండో విడతలో అందజేయాలని ఆదేశించారు. తహసీల్దార్ రవినాయక్, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యుత్తు వ్యవస్థ మెరుగుపడేదెప్పుడు?

☛ మొంథా తుపానుకు నష్టం... నేటికీ మరమ్మతులు శూన్యం

న్యూస్‌టుడే, అద్దంకి:

అద్దంకి డివిజన్లో మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు వ్యవస్థ నేటికీ మెరుగుపడలేదు. మొత్తం ఐదు నియంత్రికల పరిధిలోని 20 విద్యుత్తు మోటార్లు పని చేయక 120 ఎకరాల్లో పంటల సాగు నిలిచింది. తిమ్మాయపాలెం, రామాయపాలెం, దామావారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు విద్యుత్తు వ్యవస్థ మెరుగుదలకు ఎదురు చూస్తున్నారు.

గుండ్లకమ్మ నది ఒడ్డున ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్లు

పంటల సాగు ప్రశ్నార్థకం..

అక్టోబరు 26 నుంచి 30వ తేదీ వరకు మొంథా తుపాను సంభవించింది. గతంలో ఎపుడూ లేని విధంగా భారీ వర్షాలు కురిశాయి. గుండ్లకమ్మ నదికి వరదనీరు పోటెత్తింది. ఈకారణంగా గుండ్లకమ్మ అంచున ఉన్న విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. పరివర్తకాలకు సరఫరా నిలచిపోవటంతో రైతులు పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఏంచేయాలో పాలుపోక రైతులు అధికారుల చర్యల కోసం ఎదురుచూడంటంతోనే కాలం గడిచిపోతోంది.

75 రోజులు గడిచినా ఏవీ చర్యలు

ఈ డివిజన్లో సాగు పనులకు విద్యుత్తు అవసరం చాలా ఉంది. అలాంటి విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోతే పంటలు ఎలా పండించాలని రైతులు వాపోతున్నారు. తుపాను వచ్చి దాదాపు 75రోజులు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు సరఫరా మెరుగు పడలేదంటూ రైతులు ఏడుకొండలు తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు అందుబాటులో ఉంటే సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కానీ ఆ పరిస్థితులు లేకపోవడంతో అందుబాటులో నీటి వనరులు ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ అవసరాలను, అవస్థలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

తక్షణం సరఫరా మెరుగుపరుస్తాం..

డివిజన్లో విద్యుత్తు సమస్య, రైతుల ఇక్కట్లపై డీఈఈ దామోదరంను వివరణ కోరగా తక్షణం విద్యుత్తు నియంత్రికలు, పరివర్తకాలు ఏర్పాటు చేసి సరఫరా మెరుగు పరుస్తామన్నారు. రైతుల సాగుకు సమస్యలు ఎదురుకాకుండా చూస్తామన్నారు.

అన్నదాతలకు అందుబాటులో ఎరువులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం యూరియాను సహకార సొసైటీల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ఇటీవల పది రోజుల నుంచి సొసైటీల్లో యూరియా నిల్వలేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం రాత్రి మన్నేపల్లి, నాగంబొట్లపాలెం సొసైటీలకు యూరియాను జిల్లా నుంచి సొసైటీలకు పంపించారు. దీంతో యూరియాకోసం శుక్రవారం సాయంత్రం నుంచి సొసైటీలకు చేరుకుని కొనుగోలు చేశారు. ప్రస్తుతం యూరియా అవసరాలు ఉన్నందు వల్ల సొసైటీల ద్వారానే సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

మన్నేపల్లి సొసైటీలో యూరియా కోసం వచ్చిన రైతులు

నేడు మంత్రి పర్యటన

మేదరమెట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒంగోలు, అద్దంకి, మేదరమెట్లలో ఆదివారం పర్యటించనున్నారు. ఉదయం ఒంగోలు పట్టణంలోని పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవ వేడుకల్లో, అద్దంకి నగరంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మినీ బైపాస్ నిర్మాణానికి వడివడిగా అడుగులు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణంలో మినీ బైపాస్ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. 15 రోజుల క్రితం రామ్‌నగర్ నుంచి కొరనిపాలెం గరటయ్య కాలనీ వరకు అద్దంకి మేజరు కాలువకు ఇరువైపులా ప్రభుత్వ భూములను ఆక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారంతా స్వచ్ఛందంగా ఖాళీ చేశారు. వీరందరికీ శింగరకొండ పాలెం వద్ద నివేశన స్థలాల పట్టాలు ఇచ్చారు. కాలువకు ఇరువైపులా తొలగించిన కట్టడాల స్థానంలో కొండమట్టిని పోసి చదును చేస్తున్నారు. ప్రస్తుతం ఎత్తు పల్లాలు లేకుండా నీళ్లు చల్లి రోలర్ తిప్పుతున్నారు. మరో 70 విద్యుత్తు స్తంభాలు తొలగించాల్సి ఉంది. భవిష్యత్తులో రెండువైపులా వ్యాపార కూడళ్లు ఏర్పడతాయని, సుందర రహదారిగా తీర్చిదిద్దుతామని పురపాలక కమిషనర్ డి. రవీంద్ర తెలిపారు.

మట్టి చదును పనులు

కబడ్డీ ఆడుతున్న జట్లు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

బల్లికురవ: సంక్రాంతి పండుగ సందర్భంగా బల్లికురవ మండలం కొప్పెరపాడులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను పంచాయతీరాజ్ ఏఈ మాదవరావు ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.15,116, ద్వితీయ బహుమతి రూ.10,116, తృతీయ బహుమతి రూ.7,116, నాల్గవ బహుమతి రూ.3,116, బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌లకు బహుమతులు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రైజ్ మని అందించే దాతలు యర్రా ముసలయ్య, గుంజి జీవరత్నం, దమ్ము అంజయ్య, కుంచపు ఏడుకొండలు, పందిరి శ్రీనివాసరావు, నిర్వాహకులు రాజు, గోపి, రాము, శ్రీను, దానారావు, మస్తాన్‌లు పాల్గొన్నారు.

వేగ నిరోధకాలు... ప్రమాదాలకు నిలయాలు

దర్శి, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వేగనిరోధకాలు పలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రమాదాలను నిరోధించాలనే లక్ష్యంతో ఇష్టానురీతిగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన వేగనిరోధకాలు కొత్త ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. దర్శి-పొదిలి ప్రధాన మార్గంలో పావు కిలోమీటరు దూరంలో నాలుగు వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటులో నిబంధనలు పాటించలేదు. దగ్గరకు వచ్చే వరకు వేగనిరోధకం కనిపించక వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవటంతో వాహనదారులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులను వివరణ కోరగా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

దర్శి-పొదిలి ప్రధాన మార్గంలో వేగనిరోధకం

బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ఎన్నెస్పీ ఈఈ సతీష్ శనివారం ప్రారంభించారు. రెండ్రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో విజేతలకు ఆదివారం సాయంత్రం బహుమతులు అందజేయనున్నట్లు అద్దంకి తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు గద్దల కిరణ్‌కుమార్ తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎన్నెస్పీ ఈఈ సతీష్

మెరుగైన వసతులకు చర్యలు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: మేదరమెట్ల బస్టాండ్‌లో మెరుగైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా డీపీటీవో సత్యనారాయణ అన్నారు. కొరిశపాడు మండలంలో మేదరమెట్ల బస్టాండ్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రయాణికులకు మరింత చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అందిస్తున్న కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌ను పరిశీలిస్తున్న జిల్లా డీపీటీవో సత్యనారాయణ

మధ్యలో గుంత... నిత్యం తంటా..

దర్శి పట్టణంలో తిమ్మాయిపాలెం మార్గంలో శిద్దారాఘరావు కాలనీలోకి వెళ్లే సీసీ రహదారి మధ్యలో ఉన్న గుంతతో కాలనీవాసులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ఏర్పాటు జరిగిన కొత్తలో పైప్‌లైన్ ఏర్పాటుకు తీసిన కాలువ పూడ్చకుండా వదిలివేయటంతో అతి పెద్ద గుంతలాగా ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. - **న్యూస్‌టుడే, దర్శి**

మురుగు కదలక.. దుర్వాసన వీడక..!

అద్దంకి పట్టణం విశ్వభారతినగర్ వద్ద మురుగు నీరు స్తంభించింది. చుట్టు పక్కల ఇళ్ల చుట్టూ చేరి దుర్వాసన వస్తోంది. మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా ఎన్నెస్పీ కాలువలోకి మురుగు నీటి పారుదల లేకుండా చేశారు. దీంతో ఎక్కడికక్కడ నిలుస్తోంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పురపాలక అధికారులు రోజు విడిచి రోజు ట్యాంకర్ ద్వారా మురుగు నీటిని తోడిస్తున్నారు. ఈ విషయమై పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ బలరామిరెడ్డి మాట్లాడుతూ మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా మురుగు కాలువలు ఏర్పాటు చేసే వరకు ఈ సమస్య తప్పదని చెప్పారు. - **న్యూస్‌టుడే, అద్దంకి**

పొగ.. ప్రజారోగ్యానికి సెగ

అద్దంకి-కలవకూరు రహదారిలో ఇటుక బట్టీల నుంచి వెలువడే పొగ కారణంగా వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో సుమారు 30కి పైగా బట్టీలు ఉన్నాయి. వీటిని రహదారికి 50 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా.. నిబంధనలకు విరుద్ధంగా అంచుల్లో ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు సైతం పెంచడం లేదు. బొగ్గులు పగులగొట్టడం, కాల్చు వంటివి చేస్తున్నారు. తక్షణం సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స.హ.చట్టం కార్యకర్త తేళ్ల రవిచంద్ర కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, అద్దంకి**

అంచుల్లో వ్యర్థాలు.. రాకపోకలకు ఇబ్బందులు

వారం రోజుల నుంచి నార్కట్‌పల్లి-అద్దంకి-మేదరమెట్ల రహదారి మరమ్మతులు చురుగ్గా జరుగుతున్నాయి. ఆయా ప్రదేశాల వద్ద తారు వ్యర్థాలను రోడ్డు అంచుల్లో పడేశారు. ఈ కారణంగా పాదచారులు, వాహన చోదకులు రాకపోకలు సాగించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు. -**న్యూస్‌టుడే, అద్దంకి**

అధ్వానంగా చప్టా

అద్దంకి- దర్శి ప్రధాన రహదారిలో ముండ్లమూరు- వేంపాడు గ్రామాల మధ్య చిలకలేరువాగు చప్టాపై తారు లేచి పోయి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనా చోదకులు రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవటంతో చోదకులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ డీఈ రఫీని వివరణ కోరగా రూ.35 లక్షలకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరు అయిన వెంటనే మరమ్మతులు చేపడతాం అని తెలిపారు. - **న్యూస్‌టుడే, ముండ్లమూరు**

యువకుడి అదృశ్యం..

● ఆచూకీ కోసం యత్నాలు

సంతమాగులూరు, అద్దంకి, న్యూస్‌టుడే: అమెరికాలో అదృశ్యమైన ఆంధ్ర యువకుడు కారసాని హరికృష్ణారెడ్డి (24) స్వగ్రామం ప్రకాశం జిల్లా సంతమాగులూరు. ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లిన యువకుడు చదువు పూర్తి చేసి తాత్కాలిక ఉద్యోగం చేస్తున్నాడు. సంతమాగులూరు మండలానికి చెందిన నలుగురు యువకులతో కలిసి అమెరికాలో ఉంటున్నాడు. గతనెల 22న విహార యాత్రకు టెక్సాస్ నుంచి అలస్కా వెళుతున్నట్లు స్నేహితులు, తల్లిదండ్రులతో చెప్పి వెళ్లాడు. 10-15రోజుల్లోపు తిరిగి వస్తానని చెప్పాడు.

గత నెల 30 తరువాత దొరకని సమాచారం

చరవాణిలో గత నెల 30వ తేదీ వరకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం ఆయన చరవాణి నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. యువకుడు వెళ్లిన ప్రాంతం మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలతో ఉండటం, చరవాణి సిగ్నల్స్ పని చేయని కారణంగా యువకుడి గురించి సమాచారం అందకపోవటంతో స్నేహితులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. యువకుడు అదృశ్యం కావటంపై డెనాలిలో జనవరి 3వ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై అక్కడి పోలీసులు, ప్రభుత్వంపై హెలికాప్టర్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టాలని టెక్సాస్ ప్రాంత ప్రవాసభారతీయులు ఒత్తిడి తెస్తున్నారు.

అదుపు తప్పి.. ఆగి ఉన్న లారీని ఢీకొని!

పుట్టావారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: రహదారి అంచున ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొట్టడంతో ముందు లారీ టీ దుకాణంలోకి దూసుకెళ్లిన సంఘటన శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట వైపు నుంచి వినుకొండ వైపు వెళుతున్న లారీ పుట్టావారిపాలెం కూడలి సమీపంలో టైర్ల పంక్చర్ దుకాణం వద్ద రహదారి అంచులో నిలిచింది. వెనుక నుంచి వస్తున్న మరో లారీ అదుపు తప్పి ఆగి ఉన్న లారీని ఢీకొందిద. ఈ ధాటికి ముందున్న లారీ పక్కనే ఉన్న టీ దుకాణంలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో వెనుక నుంచి ఢీ కొట్టిన లారీ ముందు భాగం, టీ దుకాణం పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో దుకాణంలో ఎవరూ లేకపోవడం, వెనుక లారీ ఢీకొన్న వైపు క్యాబిన్‌లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యంత్రాల సాయంతో వాటిని పక్కకు తొలగించారు.

అమరావతికి తరలిన ఉపాధ్యాయులు

దర్శి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన 51వ రాష్ట్రస్థాయి సదస్సులకు దర్శి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నాగులుప్పలపాడు మండల, మద్దిరాలపాడు లో జరిగిన ఏపీటీఎఫ్ జిల్లాస్థాయి విద్యా సదస్సుకు ఐదు మండలాల నుంచి 183 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ● ప్రతి ఉపాధ్యాయుడు స్మరించుకునే ఉపాధ్యాయ ఉద్యమనేత మార్పు బాలకృష్ణమ్మ అని ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర కార్యదర్శి కీర్తి అన్నారు. శనివారం దర్శిలో బాలకృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాలాజీ, విక్రం నాగార్జున, వెంకటేశ్వర్లు, గురులింగం, శ్రీశైలం, రవీంద్రరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు. ● అద్దంకి: గుంటూరులో నిర్వహిస్తున్న ఐక్య ఉపాధ్యాయ సంఘం 51వ మహా సభల్లో పాల్గొనేందుకు అద్దంకి పట్టణానికి చెందిన 50 మంది ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనాల్లో శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ జగన్నాథం బాబూరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందుంటుందన్నారు. నాయకులు బీవీ రత్నం, గోగుల కోటేశ్వరరావు, పి.శ్రీను, దామా రామాంజనేయులు, రవిచంద్ర, గంగాధర్, రామారావు, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: యూటీఎఫ్ సభలకు గుంటూరు బయల్దేరిన ఉపాధ్యాయులు

మద్యం మత్తులో దూసుకెళ్లిన చోదకుడు: తప్పిన ప్రమాదం

అద్దంకి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఐషర్ వాహన చోదకుడు అదుపు తప్పి అదే మార్గంలో ప్రయాణిస్తున్న కారును రాసుకుంటూ దూసుకెళ్లాడు. అంతటితో ఆగకుండా వాహనాన్ని అడ్డదిడ్డంగా నడిపాడు. గమనించిన పోలీసులు చోదకుడిని అదుపులోకి తీసుకుని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా 201 పాయింట్లు నమోదయ్యాయి. ఆ మేరకు ఐషర్ వాహనాన్ని ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించిన పోలీసులు చోదకుడు ఆకుల శ్రీనాథ్‌పై కేసు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా రంగనాథపల్లి మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన చోదకుడు హైదరాబాద్ నుంచి తెలంగాణకు ఐషర్ వాహనం నడుపుతున్నాడు. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒంగోలు వెళుతున్న కారును అద్దంకి పట్టణం పోతుచాజుగండి వద్ద రాసుకుంటూ పోనిచ్చాడు. ఈఘటనకు సంబంధించిన ఐషర్ వాహన చోదకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఎ.సుబ్బరాజు తెలిపారు. కాగా ఇసుక ట్రాక్టర్ చోదకుడు చరవాణి మాట్లాడుతూ పట్టణంలో ప్రయాణిస్తుండగా అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పవరం గ్రామంలో సాయి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఎన్.జి.రంగ సేవా ఫౌండేషన్ ఒంగోలు ఆధ్వర్యంలో శ్రీరామ్ వైద్యశాల వైద్యులు చావల వంశీకృష్ణ నేతృత్వంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ దూళ్ళిపాళ్ల వీరనారాయణ తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, మధుమేహం, థైరాయిడ్, న్యూరాలజీ, పిడియాట్రిక్, డెంటల్ విభాగాలకు చెందిన వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గరటయ్య కాలనీలో నిర్మాణంలో ఉన్న ఆహార జోన్

కుక్కలకు మూడు ఆహార జోన్లు

అద్దంకి: ఆహారం లేకుండా ఏ వీధికుక్క చనిపోవటానికి వీలు లేదని పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీల్లో సరైన ఆహారం అందిచేందుకు అద్దంకి పురపాలక సంఘం పరిధిలో మూడు ఆహారజోన్‌లు ఏర్పాటు చేస్తోన్నామని తెలిపారు. రాత్రి సమయాల్లో వీటిని జోన్ కేంద్రాల వద్ద ఉంచేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తోన్నామని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డు, దర్శిరోడ్డు, గరటయ్యకాలనీ చివర వీటిని నెలకొల్పుతున్నామన్నారు. వీధికుక్కలను గుర్తించేందుకు నాలుగు సంచార బృందాలను నియమించినట్లు వెల్లడించారు. వీధికుక్కలను గుర్తించిన వారు వెంటనే పురపాలక కమిషనర్ 80085 59293 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఏ గ్రామంలోనైనా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు చేపడతామని ఎస్సై ఎస్.మల్లికార్జునరావు హెచ్చరించారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

రోటరీ క్లబ్ దాతృత్వం

అద్దంకి, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఇద్దరి పేద మహిళలకు కుట్టుమిషన్‌లను శనివారం అందించారు. గోపాలరావు వీధిలోని రోటరీ కార్యాలయం వద్ద మన్నం విజయకుమారి, కంచుమర్తి నాగలక్ష్మిలకు ఆళ్లూరి వెంకట్రావు కుట్టుమిషన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శి శివధరపూర్ణచంద్రరావు, హరిప్రసాద్, రొటేరియన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

రీ సర్వే సమస్యలకు పరిష్కారం

◗ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

న్యూస్‌టుడే, చందలూరు, జె.పంగులూరు:

కూటమి ప్రభుత్వం.. గత వైకాపా ప్రభుత్వంలో హడావిడిగా జరిపిన రీ సర్వేలో దొర్లిన తప్పులను సవరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఈ లోపాలను సరిచేస్తున్నారు. దీనివల్ల రైతులకు, లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుంది.

చందలూరులో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

అత్యధిక బాధితులున్నారు..

సర్వేలో పొరపాట్లు జరిగి అవస్థల పాలైన రైతులు, బాధితులు జె.పంగులూరు మండలంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. దీనిని గుర్తించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని రెవెన్యూ అధికారులు, సిబ్బందితో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీంతో రైతుల భూములపై హక్కు పత్రాలు పొందడానికి మార్గం సులువైంది. సంయుక్త కలెక్టర్ శనివారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. దీంతో రైతులకు ప్రభుత్వం అందించే లబ్ధితోపాటు బ్యాంకు రుణాలు, తదితర సదుపాయాలు పొందేందుకు అవకాశం ఏర్పడినట్లయింది.

గ్రామం పేరు	ఎల్‌పీఎం సంఖ్య	విస్తీర్ణం ఎకరాల్లో..
చందలూరు	1,123	1,434.83
అలవలపాడు	328	312.40
తూర్పుకొప్పెరపాడు	291	44.891
కొటపాడు	201	257.18
మొత్తం	1,943	2,416.301

మహిళ మెడలో గొలుసు అపహరణ

ఒంగోలు నేరవిభాగం: బస్సు ఎక్కే క్రమంలో మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన సంఘటన ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం జరిగింది. ఒకటో పట్టణ పోలీసులు కథనం మేరకు.. దర్శి మండలం కాటంవారిపల్లికి చెందిన సంగు రోశమ్మ ఒంగోలు వచ్చి తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కే క్రమంలో ఆమె మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. బస్సు ఎక్కిన తర్వాత గుర్తించిన బాధితురాలు వెంటనే ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఒకటో పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందం సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల ఆచూకి కోసం ప్రయత్నిస్తున్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

12న నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14న కార్పొరేట్ అనుకూల చట్టాల ప్రతులను భోగి మంటల్లో దహనం చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడంతో ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని విమర్శించారు. విద్యార్థి సంఘాల నాయకులపై రౌడీ షీట్లు తెరవడం, రైతుల భూములపై కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు జే.జయంతిబాబు, ఎస్.లలితకుమారి, కె.వెంకటేశ్వర్లు, కాలం సుబ్బారావు, శ్రీరామ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం మద్దిరాలపాడులో ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో 117 జీవోకు వ్యతిరేకంగా 100 రోజులపాటు పోరాటం చేశామన్నారు. ప్రస్తుతం పీఆర్సీ ఎరియర్స్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఎంపీపీ అంజమ్మ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ పతాకాన్ని మంజుల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాజావలీ, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, వేదికపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, షేక్ రియాజ్ తదితరులు

పాసు పుస్తకాల్లో తప్పులకు 15 రోజుల్లో పరిష్కారం

మద్దిపాడు, న్యూస్‌టుడే: రైతుల సమస్యలను రెవెన్యూ అధికారులు సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. మండలంలోని దొడ్డవరప్పాడులో తహసీల్దార్ ఆదిలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీలో ఆయన మాట్లాడారు. కొత్త పుస్తకాల్లో జాయింట్ ఎల్పీఎం, విస్తీర్ణంలో హెచ్చు తగ్గుల సమస్యలుంటే సోమవారం నుంచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీటిని అధికారులు 15 రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రతినెలా 9వ తేదీన సమస్యలు పరిష్కరించిన పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, ఆర్ఐ రమణయ్య, సర్పంచి రాము, ఉప సర్పంచి ముళ్లూరి మురళి, మండల తెదేపా అధ్యక్షుడు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న జేసీ గోపాలకృష్ణ

లారీ, కారు ఢీ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జాతీయ రహదారిపై లారీ, కారు ఢీకొన్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన ఖాదర్‌బాషా కారులో విజయవాడ వెళుతున్నారు. మద్దిపాడు వద్దకు రాగానే ముందు వెళుతున్న లారీని అధిగమిస్తుండగా.. రెండు ఢీకొన్నాయి. కారును కొంత దూరం లారీ ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

జూదరుల అరెస్టు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మంగమూరు శివారులో జూదం ఆడుతున్న వారిని శనివారం అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జి సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, సిబ్బంది జూద శిబిరంపై దాడి చేశారు. దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.6,150 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఒంగోలు నేరవిభాగం: స్థానిక గుంటూరు రోడ్డులో జూద శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. ఇన్‌ఛార్జి సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేసి జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1,510 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తాలూకా పోలీసులకు అప్పగించారు.

గీతామందిరంలో తిరుప్పావై ప్రవచనం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను వినడం మోక్షదాయకమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం గాంధీరోడ్డులోని గీతా మందిరంలో తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ప్రవచనం చేశారు. తాతా శ్రీనువాసులు, ప్రసాద్, చెంచయ్య గుప్తా, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

FLAT FOR SALE
2 BHK, East Facing, 4th Floor, Car Parking, Santhapet, Ongole . beside Veterinary Hospital, (Agrigold Fortune sivani apartment). Price:36 lakhs.
Ph:789 3339 129

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు పట్టణం, మంగమూరు డొంక, బెతూన్ నర్సింగ్ హోం దగ్గర, డోరు నెం. 8-30/ఏరులో నివాసం, శ్రీ **వేమా వెంకట సుబ్బారావుగారి కుమారుడు అంకయ్య** అనువారు మాకు యిచ్చిన సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది.

లోగా మా క్లయింటు క్రింది షెడ్యూలు దాఖలాస్థిని **తే.22.03.2004** దిన మార్కాపురం గ్రామ కాపురస్థుడు **చలువాది కామేశ్వరరావుగారి కుమారుడు శంకరరావు** వద్ద కొనుగోలు చేసి సంతనూతలపాడు స.రి. వారి ఆఫీసులో **ద.నెం.562/2004**రుగా రిజిష్టరు కాబడి, మా క్లయింటుకు హక్కు సంక్రమించి మా క్లయింటు స్వాధీనానుభవములో కలిగి నిర్వివాదముగా అనుభవించుచున్న ఆస్థియైయున్నది. క్రింది షెడ్యూలు దాఖలాస్థికి సంబంధించి **ఒరిజినల్ దస్తావేజు నెం. 562/2004**రు మరియు శ్రీ **చలువాది శంకరరావు** గారి పేరున గల **లింక్ దస్తావేజు నెం. 14/1993**రు, మా క్లయింటు వద్ద పోయినది. ఇప్పుడు సదరాస్థిని మా క్లయింటు యితరులకు విక్రయించుటకు సిద్ధంగా ఉండియున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలాస్థిపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలుగాని, హక్కులుగాని, ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పదిహేను (15) రోజులు లోపల వ్రాతపూర్వకమైన ఆధారములతో క్రింది అడ్రసుకు తెలియపరచవలెను. లేని యెడల సదరాస్థి నిర్వివాదమైన ఆస్థియని మా క్లయింటు యితరులకు విక్రయించి వారి పేరున రిజిష్టరు పత్రములు వ్రాయగలవారు. తదుపరి సదరాస్థిపై ఎటువంటి ఆక్షేపణలు వచ్చిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు మా క్లయింటు మరియు వారి యొక్క కొనుగోలుదార్లను బద్ధపరచజాలవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు:- ప్రకాశం జిల్లా - సంతనూతలపాడు స.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్- **పేర్నమిట్ట గ్రామ సర్వే నెం. 212/3ఏరు – ప్లాటు నెం.112రు దాఖల 233.33 చ.గల** స్థలముకు హద్దులు. **తూర్పు:** 29 అ॥ వెడల్పు గల రోడ్డు - యీదిశ 35 అ॥లు, **దక్షిణం:** వాసవీ ఎంటర్‌ప్రైజెస్ వారి ప్లాట్లు - యీదిశ 60 అ॥లు, **పడమర:** ముడెము లక్ష్మీనారాయణమ్మ ప్లాటు నెం. 113 - యీదిశ 35 అ॥లు, **ఉత్తరం:** నల్లం శాయిప్రసాదు గారి ప్లాటు నెం. 111 - యీదిశ 60 అ॥లు.

సం/- **బొడ్డు రామలింగం, బోడపాటి శ్రీనివాసరావు,** అడ్వకేట్స్
స్థలం: ఒంగోలు **డోరు నెం.8–513/జి1, బృందావననగర్, శ్రీసాయి ఎన్‌క్లేవ్**
తేది: 10.01.2026 **ఒంగోలు. ఫోన్: 98665 88599.**

సందడిగా కళాశాల వార్షికోత్సవం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని చెరువుకొమ్ముపాలెం వద్దగల శ్రీసరస్వతి జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. కళాశాల అధినేత ఏవీ రమణారెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు హోరెత్తించారు. వారితో కలిసి ఎంపీ మాగుంట కూడా స్టెప్పులు వేసి ఉత్సాహపరిచారు. పీడీసీసీబీ ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల తదితరులు

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒంగోలు-కరవది స్టేషన్ల మధ్య దసరాజపల్లి గేటు సమీపంలో శనివారం జరిగింది. సుమారు 40 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తిని రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే అధికారుల సమాచారం మేరకు ఎస్సై శ్రీరామ్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడిని గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అతడి కుడి చేతిపై అర్ధచంద్రాకారంలో పచ్చబొట్టు ఉంది. మృతుడు ఒంగోలు-కరవది పరిసర ప్రాంతాల్లో వాసి అయి ఉంటాడని భావిస్తున్నారు. మృత దేహాన్ని జీజీహెచ్ శవాగారానికి తరలించారు. ఎస్సై శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తాం

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని రామతీర్థంలోని గ్రానైట్ వృత్తి శిక్షణా కేంద్రంలో ఒంగోలు-విజయవాడ చాప్టర్ మైనింగ్ ఇంజినీర్ల అసోసియేషన్ సమావేశం శనివారం నిర్వహించారు. ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫిబ్రవరిలో ఇంజినీర్ల అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. గ్రానైట్ గనుల్లో ఆధునిక యంత్రాల వినియోగం గురించి అవగాహన కల్పించే దిశగా నిపుణులతో సదస్సు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, అనిల్‌రెడ్డి, రవికుమార్, కోదండపాణి పాల్గొన్నారు

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులైనటువంటి నంద్యాల జిల్లా మరియు నంద్యాల పట్టణమునకు చెందిన గోప కంబగిరి స్వామి ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలము, బుడవాడ గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్.238, 239 లో గల 53 సెంట్లలోని గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీ మరియు స్థలం పై, ఎలాంటి క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు చేపట్టరాదని (కర్నూలు జిల్లా) నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు I.A.No.2267/2025 In O.S.No.37/2025 మేరకు ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన స్థలము పై ఎవరేగాని ఎలాంటి క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు చేపట్టరాదని, ఎవరైనా పైన తెలిపిన స్థలముపై ఎలాంటి క్రయ, విక్రయాలు మరియు నిర్మాణాలు చేపట్టిన యెడల వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు: **S.MADDILETI REDDY,**
Advocate, Nandyal. Cell: 94407 50570.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ఒంగోలు నేరవిభాగం: బస్సు ఎక్కే క్రమంలో మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన సంఘటన ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం జరిగింది. ఒకటో పట్టణ పోలీసులు కథనం మేరకు.. దర్శి మండలం కాటంవారిపల్లికి చెందిన సంగు రోశమ్మ శనివారం ఒంగోలు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆమె ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నారు. బస్సు ఎక్కే క్రమంలో ఆమె మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. బస్సు ఎక్కిన తర్వాత ఈ విషయాన్ని గుర్తించిన బాధితురాలు వెంటనే ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి నుంచి సమాచారం రావడంతో ఒకటో పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందం ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నారు. సీసీ కెమెరాల పుటేజ్ ఆధారంగా నిందితుల ఆచూకి కోసం ప్రయత్నిస్తున్నారు.

ప్రకటన

తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి నివాసి లేటు **ఘడియారం కాళిదాసుగారి కుమారుడైన సిద్ధార్థ శంకర్‌దాస్** గారి తరపున యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

మా క్లయింటు సిద్దార్థ శంకర్‌దాస్‌గారి తాతగారైన ఘడియారం వెంకట నరసింహమూర్తిగారు చేసిన రిజిస్టరు సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 60/1959 మరియు O.S. 27/1959 దావా రాజీ డిక్రీ ప్రకారం దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థులు ఘడియారం రామస్వామి, మంగళాంబ, కాళిదాసు, పద్మావతి అనువారలకు ఎటువంటి దాన, విక్రయ హక్కులు లేవు. దరిమిలా దిగువ షెడ్యూలు ఆస్తుల హక్కుదారులు మరియు ఇతరుల మధ్య ఒంగోలు జిల్లా కోర్టులో O.S. 70/2008 దావా జరుగగా 11.04.2023న ప్రిలిమినరీ డిక్రీ అయినది. సదరు దిగువ షెడ్యూలు ఆస్థుల గురించి ఫైనల్ డిక్రీ పొందుటకు మా క్లయింటు అయిన సిద్దార్థ శంకర్‌దాస్ గారు FD Petition దాఖలు చేయనున్నందున సదరు ఆస్థుల గురించి ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదనీ, ఎవ్వరైననూ అట్లు జరిపిన అవి మా క్లయింటును బద్ధపరచవని రూఢీగా తెలుసుకొనగలరు.

షెడ్యూలు

(i) ప్రకాశం జిల్లా - ఒంగోలు టౌన్ స.నెం. 220/1A, 1B, 1C1, 1C2లో Ac.12.26 సెంట్లు

(ii) ప్రకాశం జిల్లా- ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా- పేర్నమిట్ట స.నెం. 150/1A1,1A2, మరియు1A3లలోని Ac.3.40 సెంట్లు.

(iii) ప్రకాశం జిల్లా - ఒంగోలు టౌను స.నెం. 151/2లోని Ac.1.25సెంట్లు.

ఇట్లు/- **యన్. శ్రీనివాస్ ప్రసాద్,** అడ్వకేట్ ఒంగోలు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.4-1468, 1వ అంతస్తు, పొదిలి రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ పైన, దర్శి, ప్రకాశం జిల్లా-523247

(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ... [illegible]

తేదీ: 08-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం : దర్శి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్: డి.నెం.37-1-171, 1వ అంతస్తు, గుప్తాస్ గ్రాండ్, పూర్ణిమ హోటల్ ఎదురు, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001. వెబ్‌సైట్: www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]

బుణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

[illegible]

లోన్ అకౌంట్ నెంబరు: ONGL3TF2307250004
డిమాండ్ నోటీసు తేదీ : 21-10-2025

స్థిరాస్తుల వివరములు

[illegible]

తేదీ : 07-01-2026, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ : డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన ... [illegible]

NPA తేది	31-05-2016
డిమాండ్ నోటీసు తేది	23-12-2025
బకాయి మొత్తం	రూ.28,91,679/- [illegible]
లోను ఋణం మొత్తం	రూ.5,00,000/-

[illegible]

ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్: డి.నెం.37-1-171, 1వ అంతస్తు, గుప్తాస్ గ్రాండ్, పూర్ణిమ హోటల్ ఎదురు, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, వెబ్‌సైట్: www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]

బుణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

[illegible]

లోన్ అకౌంట్ నెంబరు: ONGL3TF2211300005
డిమాండ్ నోటీసు తేదీ : 29-09-2025

స్థిరాస్తుల వివరములు

[illegible] నెం.2883/2022 ప్రకారం పిన్నింటి నాగేశ్వరరావు,తండ్రి : వెంకటేశ్వర్లు, వారి పేరుతో ఆస్తి కలదు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేదీ : 07-01-2026, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈనాడు

ఈ మెకానికల్ ఇంజినీర్ 'సమోసా కింగ్'

బిహార్‌లోని పట్నాకు చెందిన రవి రంజన్ చదివింది మెకానికల్ ఇంజినీరింగ్ అయినా.. అందరూ అతణ్ని 'సమోసా కింగ్' అని పిలుస్తారు. అయిదేళ్ల కిందట గాజియాబాద్‌లో చేస్తున్న ఉద్యోగం కరోనా కారణంగా పోయింది. సమోసా ప్రియుడైన రవి పట్నాలోనే ఒక చిన్న బండితో అదే వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అప్పటిదాకా ఆలూ సమోసా మాత్రమే రుచిచూసిన జనం నుంచి పన్నీర్, బఠాణీ, క్యాప్సికమ్, మష్రూమ్, బేబీ కార్న్.. ఇలా దాదాపు 20 రకాల సమోసాలను [illegible] విశేష స్పందన రావడం మొదలైంది. తాము తయారుచేసే ఖోయా సమోసాను చాలామంది భోజనం తర్వాత డెజర్ట్‌గా తినేందుకు ఇష్టపడతున్నారని రవి రంజన్ చెప్పారు. చాక్లెట్ సమోసాలకు పిల్లల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. రూ.13 నుంచి రూ.35 ధరలతో ఈ సమోసాలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి. పట్నాలో ప్రస్తుతం మూడు దుకాణాలను నిర్వహిస్తూ ఏటా రూ.70 లక్షల టర్నోవరును రవి సాధిస్తున్నారు.

పులితో పోరాడిన శునకం.. రైతును కాపాడి ప్రాణత్యాగం

ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లా మదనపుర్ గైబువా గ్రామంలో 'పైలట్' అనే జర్మన్ షెపర్డ్ శునకం తన యజమానిని కాపాడేందుకు పులితో వీరోచితంగా పోరాడింది. స్థానిక రైతు రక్షిత్ పాండే పెంపుడు శునకం 'పైలట్'తో కలిసి చెరకుతోటలో కోతలకు వెళ్లారు. తోటలో పులి నక్కి ఉన్న విషయాన్ని రక్షిత్ గమనించలేదు. రైతును దగ్గరగా చూసిన పులి అమాంతం మీదకు దూకింది. ప్రమాదాన్ని పసిగట్టిన 'పైలట్' పులిని అడ్డుకొని పోరాడింది. రెండింటి నడుమ జరిగిన భీకర ఘర్షణలో పులి పదే పదే తన పంజా విసిరి తీవ్రంగా గాయపరచడంతో కాసేపటి తర్వాత శునకం అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. గ్రామస్థులు [illegible] రక్షిత్ తిరిగి [illegible] చేరుకున్నారు. అప్పటికే [illegible] తన ప్రాణాలను కాపాడి అచేతనంగా పడున్న 'పైలట్'ను చూసి యజమాని కన్నీటిపర్యంతం అయ్యారు. డీఎఫ్‌వో ప్రకాశ్‌చంద్ర ఆర్య గ్రామ పరిసరాల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు.

ప్రతీకాత్మక చిత్రం

మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో రోబో డాగ్స్.. ఎల్ఈడీ బ్యాగ్స్

ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలో జనవరి 15న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అభ్యర్థులు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకుంటున్నారు. వినూత్న ప్రయత్నాల్లో భాగంగా రోబో డాగ్స్, ఎల్ఈడీ బ్యాగుల హైటెక్ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పుణె, పింప్రీ చించ్‌వాడ్‌లలో జరుగుతున్న ఇటువంటి ప్రచార దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. కొన్ని వీడియోల్లో రాజకీయ నేతల పోస్టర్లతో ఒక రోబోటిక్ డాగ్ తిరుగాడుతుండగా.. కొందరు వ్యక్తులు తమ వీపుపై ఎల్ఈడీ తెరల బ్యాగులతో జనంలో ప్రచారం చేస్తున్నారు. ఈ తెరలపై అభ్యర్థుల ఫొటోలు, వివరాలు కనిపిస్తున్నాయి. మరికొందరు కృత్రిమమేధ (ఏఐ)తో రూపొందించిన రీల్స్, వీడియోలు షేర్ చేస్తున్నారు. ఓటర్లతో మాట్లాడేందుకు చాట్‌బాట్లను కొందరు వినియోగిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. స్థానికుల దాడిలో తాజాగా జాయ్ మహాపాత్రో అనే మరో హిందువు మృతిచెందారు. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లా భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల విషయంలో గురువారం జాయ్ మహాపాత్రో (19)పై అమీరుల్ అనే వ్యక్తి దాడి చేశాడు. బాధితుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహాపాత్రో మృతిచెందినట్లు తెలుస్తోంది.

సోమనాథ్‌లో అబ్బురపరిచిన డ్రోన్ షో

- ప్రత్యక్షంగా తిలకించిన ప్రధాని

సోమనాథ్ ఆలయంలో త్రిశూలంతో ప్రధాని మోదీ

వెరావెల్: గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన కోసం శనివారం ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌తో పాటు గుజరాత్ వైబ్రంట్ ప్రాంతీయ సదస్సులో పాల్గొంటారు. సోమనాథ్‌లోని మహాదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు స్వాగతం పలికారు. 'మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు' అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

- శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు.
- ఆదివారం ఉదయం 9.45 గంటలకు శౌర్య యాత్రలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు ఆలయంలో పూజలు చేస్తారు. 11 గంటలకు స్వాభిమాన్ పర్వ్ ఉత్సవంలో పాల్గొంటారు.

ఆకట్టుకున్న డ్రోన్ తాండవం

సర్‌పై ఈసీకి మమత లేఖాస్త్రం

రికార్డులు సరిచేయడం కంటే ఓట్ల తొలగింపే లక్ష్యమైందని ఆరోపణ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరుపై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ మరోసారి ధ్వజమెత్తారు. జాబితాల్లో తప్పులను సరిచేయడానికి బదులుగా ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నట్లుగా ఉందని ఆరోపించారు. ఈ మేరకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు శనివారం ఆమె లేఖ రాశారు. ఎన్నికల సంఘం (ఈసీ) రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందని మమత మండిపడ్డారు. "సవరణ కసరత్తులో మానవీయత, సున్నితత్వం కొరవడింది. క్షేత్రస్థాయిలో వాస్తవాలపై అవగాహన లోపించింది. యాంత్రికంగా పనిచేస్తున్నారు. పేర్లలో అక్షర దోషాలు, వయసులో వ్యత్యాసాలుంటే చేపడుతున్న విచారణలు వేధింపులకు దారితీస్తున్నాయి. కూలీలు రోజువారీ వేతనాన్ని నష్టపోతున్నారు. గుర్తింపును నిరూపించుకొనేందుకు ఇంటిపేరు మారిన వివాహితులను పిలిపించడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు" అని మమత లేఖలో పేర్కొన్నారు.

రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

- వెనెజువెలాలో చమురు కంపెనీలకు రక్షణ: ట్రంప్

వాషింగ్టన్: వెనెజువెలాలో రష్యా, చైనాల ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. వెనెజువెలా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తన కంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తంచేశారు. వెనెజువెలాలో చమురు నిల్వల ప్రణాళికలపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు.

వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో లావాదేవీలు జరుపుతున్నారు.. వెనెజువెలాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనెజువెలాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

అమెరికాలో దుండగుల కాల్పులు.. ఆరుగురి మృతి

వెస్ట్ పాయింట్: అమెరికాలోని తూర్పు మిసిసిపీలో జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వెస్ట్ పాయింట్‌లోని అలబమా సరిహద్దు సమీపంలో జరిగిన మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏదోరోజు హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారు

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్య

ముంబయి: 'ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశ ప్రధాన మంత్రి అవుతారు. ఇది నా కల' అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్రలోని శోలాపుర్‌లో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ అసదుద్దీన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడుతుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఉద్ఘాటించారు. ఒవైసీ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడ్డారు. 'భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది' అని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. 'రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. కానీ, ముందుగా ఒక 'పస్మాండా' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడండి' అంటూ భాజపా జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.

పని చేయడమే కాదు.. గుర్తింపూ ముఖ్యమే

మీకు అప్పగించిన పనిని పూర్తి చేయడం ఎంత ముఖ్యమో, మీ శ్రమకు తగిన గుర్తింపును కోరుకోవడమూ అంతే అవసరం. అందులో ఎలాంటి తప్పూ లేదు. అందుకే మీరు చేసిన పని గురించి ప్రచారం చేసుకోవడానికి మొహమాటపడకండి. మీకు మరిన్ని అవకాశాలు రావడానికి, కెరీర్లో ఎదగడానికి అది దోహదం చేస్తుంది.

– డాన్ కో, రచయిత

వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచిన అమెరికా

వాషింగ్టన్: హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు అమెరికా పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు 'అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం' (యూఎస్‌సీఐఎస్) ఓ ప్రకటన విడుదల చేసింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1, ఒ-1, పీ-1, టీఎన్ వీసాల (ఫారం ఐ-129) విషయంలో ప్రీమియం ఫీజు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల (ఫారం ఐ-539) విషయంలో ఫీజును 1,965 నుంచి 2,075 డాలర్లకు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.

పొగాకు ఉత్పత్తులపై పన్నులు తగ్గించాలని వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో దామచర్ల సత్య, రైతు సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సిగిరెట్‌తోపాటు, ఇతర పొగాకు ఉత్పత్తులపై పన్నుల పెంపును పున:సమీక్షించాలని కోరుతూ రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పొగాకు రైతు సంఘం నాయకులు మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. అకస్మాత్తుగా కేంద్రం పన్నుల పెంపు ద్వారా మార్కెట్‌లో పొగాకు పంట ధరలు తగ్గుముఖం పట్టనున్నట్లు వివరించారు. పొగాకు కిలో రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు పోటు మురళి, గద్దె శేషగిరిరావు, కొమ్మాలపాటి ప్రవీణ్, కాకర్ల వివేకానంద తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు.

ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సైదా, పీసీసీ ఉపాధ్యక్షుడు ప్రకాష్ తదితరులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దీనిపై 45 రోజుల పాటు సుదీర్ఘ పోరాటం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద సత్యాగ్రహ దీక్ష చేయనున్నట్లు తెలిపారు. గాంధీ పేరుతో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా దేశంలో అనేక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. దీనిని రద్దుచేసి కొత్తపథకం తెస్తామనటం మభ్యపెట్టడమేనన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోడి కత్తి శ్రీను, చీరాల కిరణ్ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ.. విశాఖపట్టణంలో వైద్యుడు సుధాకర్‌ను పోలీసులు కొట్టి జైలుకు పంపిన సంఘటనతోపాటు, ఆయన మరణానంతరం కుమారునికి ఉద్యోగంతోపాటు, కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. చీరాలలో ఎరిచెర్ల కిరణ్‌ను పోలీసులు నడిరోడ్డుపై కొట్టి చంపిన సంఘటన కూడా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిందని గుర్తు చేశారు. బెయిల్ రాకుండా అనేక ఇబ్బందులకు గురి చేసిన కోడి కత్తి శ్రీను కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, కె.రవి, డి.రమణయ్య, నాగార్జున, చప్పిడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

30 శాతం ఐఆర్ ప్రకటించాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్‌సీ నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర దేవసహాయం కోరారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఒంగోలు డివిజన్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి పీఆర్‌సీలో ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినప్పటికీ పీఆర్సీ వేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవాధ్యక్షుడు పి.జాలరామయ్య మాట్లాడుతూ.. కేజీబీవీ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలన్నారు. సమావేశంలో జి.భాస్కరరావు, కోటేశ్వరరావు, కళ్యాణ్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులూ.. జాగ్రత్త!

ఒంగోలు గ్రామీణం: సంక్రాంతిని పురస్కరించుకుని పిల్లలు గాలి పటాలను విద్యుత్తు తీగలకు దూరంగా ఎగురవేయాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. గాలి పటాలు తీగల మధ్య చిక్కుకున్నప్పుడు వాటిని తీయకూడదన్నారు. చిన్నారులు, విద్యార్థులు, పెద్దల పర్యవేక్షణలోనే పతంగులు ఎగురవేసేలా చూడాలని సూచించారు.

ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ పక్కాగా చేపట్టాలని డీఎల్‌పీవో పద్మ పేర్కొన్నారు. శనివారం సంతనూతలపాడులోని మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలన్నారు. సంపద కేంద్రాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

పీవీఆర్ మున్సిపల్ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులకు సత్కారం

ఫొటోలో మేమెక్కడ? పాఠశాలలో చదివేటప్పుడు దిగిన బృంద చిత్రాలను చూసుకుంటున్న పూర్వ విద్యార్థులు

భోజనాల వద్ద సందడిగా పూర్వ విద్యార్థులు

మా బడి.. తీపి గుర్తుల సవ్వడి

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరంలోని పీవీఆర్ మున్సిపల్ స్కూలు పూర్వవిద్యార్థులతో పులకించింది. చదువులమ్మ చెట్టునీడలో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. చారిత్రక పిశుపాటి వెంకట రంగయ్య పురపాలక ఉన్నతపాఠశాల వందేళ్ల పండగ తొలిరోజు సంక్రాంతి వేడుకలను తలపించింది. స్థానికులతోపాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల్లో ఉంటున్న పూర్వవిద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమతో విద్యనభ్యసించిన వారిని ఆప్యాయంగా పలకరించి ఆనందం పంచుకున్నారు. ఆ ఉత్సాహం.. ఉత్తేజం వారి మాటల్లోనే తెలుసుకుందాం.

త్రోవగుంట నుంచి సైకిల్‌పై వచ్చేదాన్ని

జీవితంలో మరిచిపోలేని సమయం ఇది. పదో తరగతి వరకు చదువుచెప్పిన వారు, తోటి విద్యార్థులు జీవితకాలం గుర్తుంటారు. నాటి మిత్రులంతా ఒక చోట కలవడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. త్రోవగుంట నుంచి రోజూ సైకిల్‌పై ఇక్కడికి వచ్చి చదువుకున్నా. ఎన్‌సీసీలోనూ ఉన్నా. ఇప్పుడు రైల్వే జడ్ఆర్‌యూసీ మెంబర్‌గా పనిచేస్తున్నా.

- శిద్దా సూర్యకుమారి, ఒంగోలు

నాటి ఉపాధ్యాయులు వేసిన పునాదే

పీవీఆర్ స్కూలులో చదవడం అదృష్టంగా భావిస్తున్నా. నాటి గురువులు వేసిన పునాది అలాంటిది. ప్రిన్సిపల్ స్థాయికి ఎదగడానికి తోడ్పడింది. ఇక్కడ చదివిన వారు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అయ్యారంటే ఉపాధ్యాయుల బోధన ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

- తిప్పారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒంగోలు

ఉన్నతిని ఆకాంక్షించే గురువులు..

పీవీఆర్‌లో చదివిన వారు ఎవరైనా గురువుల్ని గుండెల్లో పెట్టుకొని పూజిస్తారు. ప్రతి విద్యార్థి ఉన్నతిని ఉపాధ్యాయులు కోరుకునేవారు. 1976-79లో ఇక్కడ చదివా. ఈ ప్రాంగణానికి వస్తే నాటి జ్ఞాపకాలు కళ్లముందు మెదులుతున్నాయి. సంక్రాంతి కన్నా ఇది గొప్ప పండగ. వివిధ హోదాల్లో పనిచేసి ఎస్‌టీవోగా ఉద్యోగ విరమణ చేశా.

-బల్లిపల్లి శ్రీనివాసులు, విశ్రాంత సబ్‌ట్రెజరీ అధికారి, ఒంగోలు

వేడుక చూడటం నా అదృష్టం..

నా దగ్గర చదువుకున్న వారు ఉన్నత స్థాయికి ఎదిగి కనిపిస్తుంటే కళ్లు చెమర్చాయి. గురువులు కోరుకునేది అదే. పాఠశాలలో గణితం, ఆంగ్లం బోధించా. కొంతకాలం హెచ్ఎంగానూ పనిచేశా. ప్రస్తుతం నా వయసు 82 ఏళ్లు. వందేళ్ల పండగను చూసే అదృష్టం కలిగింది. పూర్వవిద్యార్థులను గుర్తుపట్టలేకపోయా. పేరు, సెక్షన్ చెప్పినప్పుడు గుర్తిపట్టి సంతోషపడ్డా.

-కొంపల్లి కోటేశ్వరరావు, పీవీఆర్ స్కూలు విశ్రాంత హెచ్‌ఎం

ఈ క్షణం.. చెప్పలేని ఆనందం..

పీవీఆర్ స్కూలులో పొందిన విజ్ఞానం, క్రమశిక్షణ జీవితంలో ఎదగడానికి సోపానాలుగా మారాయి. 1982లో టెన్త్ చదివా. తరువాత ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. పొదిలి ప్రాజెక్టులో ఉమెన్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిగా పనిచేస్తున్నా. పాఠశాల వందేళ్ల పండగ జీవితంలో మరువరానిది. బాల్య మిత్రులను కలుసుకోవడం చెప్పలేని ఆనందంగా ఉంది.

-సుధామారుతి, పొదిలి

వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకున్నాం

పీవీఆర్ పాఠశాలలో 1981-82లో పదో తరగతి చదివా. ఇప్పటి వరకు పాత స్నేహితులు ఏం చేస్తున్నారు. ఎక్కడున్నారో తెలిసేది కాదు. అందరినీ కలుసుకునే అదృష్టం ఈరోజు కలిగింది. ప్రస్తుతం రైల్వే శాఖలో పర్సనల్ సెక్రటరీగా పనిచేస్తున్నా. మా బ్యాచ్ మిత్రులతో కలిసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకున్నాం. ఇకపై తరచూ మాట్లాడుకుంటాం.

- మైనంపాటి రుక్మిణి, పూర్వ విద్యార్థిని

కష్టపడి చదివితే చేయూత అందిస్తాం

విద్యార్థినికి స్టడీ ఛైర్ అందజేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యేశ్వరి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యుడు, వెంకటరమణ నర్సింగ్‌హోం అధినేత డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్ నగరంలోని సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ ఛైర్లు పంపిణీ చేశారు. విద్యార్థి, యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ చంద్రశేఖర్, ఆయన సతీమణి డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ ఛైర్లు పంపిణీ చేశారు. గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 50 మంది పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేసినట్లు జగదీష్ పేర్కొన్నారు. ఆరోతరగతి విద్యార్థిని తాను భవిష్యత్తులో డాక్టర్ కావాలనుకుంటున్నట్లు చెప్పగా కష్టపడి చదివితే చదువుకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని డాక్టర్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డెన్ సరితాదేవి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

ఒంగోలు నగరం: నగరంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల కార్యదర్శి శిద్దా హనుమంతరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. క్రీడల్లో విజేతలకు కళాశాల డైరెక్టర్ ఏవీ భాస్కరరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రంగమన్నార్, శిద్దా భరత్, ప్రవల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు నగర పరిధిలోని కర్నూలు రోడ్డు, మఠం బజార్, అద్దంకి బస్టాండ్, సాయి సరోజ్ మయూరి, బాలకృష్ణాపురం, సమైక్యతా నగర్, ఊరచెరువు కట్ట, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

నాటకోత్సవం.. ఆసక్తి దాయకం

చౌకీదార్ నాటకంలోని ఓ సన్నివేశం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం నాటకోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ముందుగా ఎస్పీబీ కోటి స్వరాలు వారి సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. అనంతరం ఎస్వీ రంగారావు కళా స్రవంతి కాకినాడ వారు 'చౌకీదార్' సాంఘిక నాటిక ప్రదర్శించారు. సమాజ సేవ చేస్తున్న ట్రస్టుదే అంతిమ విజయంగా నాటిక రచయిత, దర్శకుడు వెంకన్నబాబు వివరించారు. నటీనటుల తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం వెంకట సాయి కృష్ణ నాటక కళామండలి కనిగిరి వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'బాలనాగమ్మ' జానపద పద్య నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సచిత్ర, ఏంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా రంగభూమి కళాకారులు పాల్గొన్నారు.

(c) eenadu



ఆపద్బాంధవికి.. వెంటిలేటర్ వసతి

పేదలకు 108 సేవలు మరింతగా చేరువయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాటిలో ఆధునిక వసతులు కల్పించింది. అత్యవసర సేవలకు జిల్లాలో 38 వాహనాలు ఉన్నాయి. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న రోగిని ఒక ఆసుపత్రి నుంచి మరోచోటికి తీసుకెళ్లాలంటే ప్రత్యేకమైన పరికరాలున్న అంబులెన్స్ అవసరం. ప్రస్తుత వాహనాల్లో ఈ వసతి లేదు. ఇలాంటి సేవలను జోడిస్తూ 108కి సంబంధించి అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు(ఏఎల్ఎస్) వాహనాలు ఆరు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న వాహనాల్లో కండీషన్ సరిగా లేని కొన్నింటిని మార్పు చేసి ఇచ్చారు. అందులో వెంటిలేటర్ వసతి కల్పించారు. అలాగే గుండెపోటుకు గురైన వ్యక్తికి కీలకమైన చికిత్స అందించేందుకు అవసరమయ్యే ఆటోమెటిక్ డిఫిబ్రిలేటర్ పరికరాలు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం ఇలాంటి వాహనాలు నెల్లూరు నగర పరిధిలో రెండు, ఆత్మకూరు, కందుకూరు, విడవలూరు, కావలిలో ఒక్కొక్కటి ఉన్నట్లు 108 సేవల జిల్లా మేనేజర్ అశోక్ తెలిపారు. ఆపదలో ఉన్న వారికి మరిన్ని సేవలు అందించేందుకు నూతన అంబులెన్స్‌లు తోడ్పడతాయన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

సర్వజనం.. సేవలు కనం

అత్యవసర చికిత్సా.. రిఫర్ టు రుయా..

ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(జీజీహెచ్)

రోజువారి ఓపీ: 800- 1200
నెలవారీ శస్త్రచికిత్సలు: 350
పడకలు: 850
కాన్పులు(సర్జరీ): 250
ఐపీ: 400- 500

- నెల్లూరు గ్రామీణ ప్రాంతానికి చెందిన కోటేశ్వరరావు అనే వ్యక్తికి రాత్రి 11.30 గంటల సమయంలో ఛాతిలో నొప్పి రాగా.. జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. అక్కడ చేర్చుకునే వారు లేరు. డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్ పరిశీలించి.. పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్లాలని రిఫర్ చేయడంతో.. అంత దూరం వెళ్లే సమయం లేక నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో ఆర్థికంగా ఆ కుటుంబం చితికిపోయింది.
- ఒక్క కోటేశ్వరరావే కాదు.. ఎంతోమంది అత్యవసర సేవల కోసం వస్తే.. లేవని తెలిసి నిరాశతో వెనుదిరుగుతున్నారు.

నెల్లూరు సర్వజనాసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందని ద్రాక్షలా మారాయి. కార్డియాలజీ, కార్డియో థొరాసిస్, నెఫ్రాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి అధునాతన వైద్య విభాగాలు పేద రోగులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నెల్లూరు సర్వజనాసుపత్రిలో కొత్త భవనాన్ని నిర్మించారు. అధిక ఓపీ ఉండే ఆసుపత్రిలో ఇప్పటికీ పలు సేవలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం వస్తే.. 'రిఫర్ టు తిరుపతి రుయా లేదా స్విమ్స్' అనే పదాన్ని వెంటనే కాగితంపై రాసి చేతిలో పెడుతున్నారు. అంత దూరం వెళ్లలేక.. ప్రైవేటుగా చూపించుకునే స్థోమత లేక మార్గమధ్యలోనే పలువురు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.

అత్యవసరంలోనూ అదే నిర్లక్ష్యం

ఆస్పత్రిలో గుండె, మూత్రపిండాలు, నరాలకు సంబంధించిన కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ సమస్యలకు ఇక్కడ విభాగాలు కరవయ్యాయి. ప్రధానంగా రోగులు ఎక్కువ మంది ఈ సమస్యలతోనే వస్తుండటంతో వారిని మరో ఆసుపత్రికి వెళ్లాలని పంపిస్తున్నారు. ప్రమాదాలకు గురై అత్యవసర సేవల కోసం వచ్చే వారి పరిస్థితి దారుణంగా ఉంటోంది. ప్రమాద సమయంలో తల, ఛాతి భాగాల్లో దెబ్బతిన్న వారికి వెంటనే చికిత్స అందించాల్సి ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన వారికి చికిత్స అందించకుండా మరో ఆసుపత్రికి రిఫర్ చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం

జీజీహెచ్ వైద్యాధికారులు మాట్లాడుతూ.. సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు పీజీ సీట్లు పెరిగితే.. వైద్యులు వచ్చే అవకాశముందని తెలిపారు.

సెంట్రల్ డివిజన్ కార్యాలయానికి అకౌంటెంట్ అధికారి సరెండర్

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగర రామలింగాపురంలో ఉన్న నీటి పారుదల శాఖ సెంట్రల్ డివిజన్ కార్యాలయంలో కొద్దిరోజులుగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డిని ప్రభుత్వం శుక్రవారం సరెండర్ చేసింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశినాయక్ ఆయన్ని జలవనరుల శాఖ సెంట్రల్ డివిజన్ కార్యాలయం నుంచి రిలీవ్ చేశారు.

ఉత్తీర్ణత.. సార్థకత

ఇంటర్ విద్యార్థులకు విలువలపై పరీక్షలు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ఇంటర్మీడియట్ విద్యార్థులను నైతిక విలువలవైపు నడిపించేలా పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. వీరి జీవితంలో ఇవి కీలకం కానున్నాయి. అందులో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగిలిన పరీక్షలు రాయాలి. నైతిక విలువల పరీక్షతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ బాధ్యత పెంపొందించేందుకు పరీక్షలు తప్పనిసరి చేశారు. ఇన్నాళ్లూ పాస్ మార్కులు వేసి అయిపోయిందనిపించే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం వీటిని కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాలతో కొన్నేళ్లుగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ముందస్తుగా ఇవి నిర్వహిస్తున్నారు.

డీకే జూనియర్ కళాశాలలో నైతిక విలువల పరీక్షలు మెలకువలు నేర్పుతున్న అధ్యాపకురాలు

పరీక్షల ముఖ్య ఉద్దేశం.. పిల్లల్లో లోపిస్తున్న నైతిక విలువలు, మానవత్వం, పెద్దలపై గౌరవం, మర్యాదలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడం ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. వీటిపై ప్రత్యేక సబ్జెక్టులు ఉన్నాయి. ప్రస్తుతం విద్యార్థులకు ప్రధాన పరీక్షలు వచ్చేనెల 23 నుంచి నిర్వహించనున్నారు. వీటికి ముందుగా మానవతా విలువలపై పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్ నుంచి పై చదువులకు వెళ్లాలన్నా విద్యార్థులు వీటిలో తప్పక నిబంధనల ప్రకారం ముందుకు సాగలేని పరిస్థితి. ఎన్నిసార్లైనా ఇవి రాసి ఉత్తీర్ణత సాధిస్తేనే మిగిలిన వాటికి సార్థకత చేకూరుతుంది. ఇదంతా ఎందుకొచ్చిందిలే అని పాస్ మార్కులతో చాలా మంది గట్టెక్కిస్తున్నారు. ఇక నుంచి ఇవి కఠినతరం కానున్నాయి.

21, 23 తేదీల్లో పరీక్షలు

ఈ నెల 21న నైతిక విలువలు, 23న పర్యావరణంపైన పరీక్షలు ఉంటాయి. వంద మార్కులకు ఉండే వీటిలో థియరీలో నాలుగు ప్రశ్నలకు 15 చొప్పున 60 మార్కులు, ప్రాక్టికల్స్‌కు 40 మార్కులు ఉంటాయి. విద్యార్థులు వీటిని తప్పనిసరిగా రాయాలని జిల్లా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి టి.వరప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ పరీక్షలను పబ్లిక్ పరీక్షల మాదిరిగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ జూనియర్ కళాశాలలు: 26 | ప్రైవేట్ కళాశాలలు: 145 | ప్రథమ సంవత్సరం విద్యార్థులు: 26,935 మంది

ACCOUNTANT WANTED
CA Inter or CA Qualify or 9Yrs + Experience in Accountant. Very Good Salary. PF & Gratuity Available
Interview Date: 13-1-2026
Timing: 3 PM - 6 PM
SUBHAMASTHU SHOPPING MALL CORPORATE OFFICE,
3rd Mile, Main Road, Nellore.
78159 60843

SUN AND STAR GROUPS
A 20 YEARS OLD ISO VOICE PROCESS COMPANY
- Requires -
TELECALLERS - 30 NOS For Voice Process
&
TEAM LEADERS - 10 NOS with Experience
For SBI - HDFC BANK COLLECTIONS NELLORE AP
Door No.1-452, Siddardha Nagar, Near Petrol Bunk, Nawabpet, Nellore, SPSR Nellore District, A.P.,
Contact: Mr. RANJITH
93987 52756

పేరు.. తారుమారు
భూసేకరణలో అక్రమాలు

న్యూస్‌టుడే, కావలి : బీపీసీఎల్‌కు భూసేకరణలో రెవెన్యూ దళారులు పెరిగిపోతున్నారు. అసైన్డ్ భూముల వ్యవహారం అక్రమార్జనకు బాటలు వేస్తోంది. సంస్థకు ప్రస్తుతం కావలి మండలం చెన్నాయపాలెం, రుద్రకోట రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపుగా 2,050 ఎకరాల భూసేకరణ జరుగుతోంది. అందులో 70శాతం వరకు అసైన్డ్‌భూములే ఉన్నాయి. చెన్నాయపాలెంలో ఇప్పుడు భూసేకరణ అవార్డుకు ప్రతిపాదించే ప్రక్రియను కావలి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ జాగాలపై కన్ను

భూసేకరణతో ఒక్కో ఎకరాకు రూ.24లక్షల వరకు వస్తుండటంతో ప్రభుత్వ జాగాపై అక్రమార్కుల కన్ను పడింది. చెన్నాయపాలెంలో పలుచోట్ల ప్రభుత్వ భూములున్నాయి. వాటిని కొందరు సాగు చేస్తున్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం ఇలాంటి విస్తీర్ణం కూడా సాగుబడిలో ఉంటే పరిహారం చెల్లించాలి. సదరు సాగుదారులు అయిదేళ్ల నుంచి అనుభవిస్తుంటే 50శాతం, పదేళ్లైతే పూర్తిగా పరిహారం చెల్లించాలనే నిబంధన ఉంది. గ్రామంలో గత పదేళ్లలో 70 ఎకరాల వరకు అసైన్డ్ భూముల పంపిణీ ఉంది. ఆ సందర్భాల్లో సాగులో ఉన్న ప్రభుత్వ భూముల్ని అసైన్డ్‌లోకి చేర్చలేదు. ప్రస్తుతం భూసేకరణ జాబితాలో మాత్రం పేర్లున్నాయి. చెన్నాయపాలెంలోని విద్యుత్తు ఉపకేంద్రానికి ఆనుకుని ఉండే సుమారు 1.95 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొన్నాళ్ల క్రితం కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు. భూపరిహారం ప్రకటనలు జారీ అయ్యాక వీటిని నాటడంపై ఫిర్యాదులు వెళ్లాయి.

అపోహలకు తావులేదు

భూసేకరణపై ఎలాంటి అపోహలకు తావులేదు. ప్రస్తుతం పట్టా భూములు, వివాదం లేని అసైన్డ్ భూములకు సంబంధించి కార్యాచరణ జరుగుతోంది. సాగులో ఉన్న ప్రభుత్వ భూముల అంశంపై ఇంకా దృష్టిసారించలేదు. భూసేకరణ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగనుంది.
– పి.శ్రావణ్‌కుమార్, తహసీల్దార్, కావలి

ముత్యాలపాడులో శిథిల దశలో ఉన్న ఈ ఇంటికి వేలల్లో పన్నువేశారు

పన్నుల పంచాయితీ

ఆఫ్‌లైన్ రసీదులతో వసూలు

చిల్లకూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఇంటి, ఇతర పన్నుల వసూలు ఆన్‌లైన్ ద్వారానే చేపట్టాల్సి ఉంది. వసూలైన మొత్తాన్ని వెంటనే ప్రభుత్వ ఖజానాకు జమచేయాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా ఓ పంచాయతీ కార్యదర్శి ఇంటి యజమానులకు ఆఫ్‌లైన్ రసీదు ఇచ్చి భారీగా దండుకున్నారు. అందులోనూ ఇంటి అసెస్‌మెంట్ నంబరు తప్పుగా వేసి ఇచ్చారు. ఈ అక్రమంపై స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలో చోటుచేసుకుంది.

బకాయిల పేరుతో..

పంచాయతీలో దాదాపు 120 మంది ఐదేళ్లుగా పన్ను బకాయిలు ఉన్నారంటూ చేతితో రాసిన రసీదులను ఇచ్చి ఇంటి పన్నుల రూపేణా రూ.లక్షల్లో వసూలు చేశారు. ఆ మొత్తాన్ని పంచాయతీ ఖాతాలో జమచేయలేదు. శిథిల దశలో ఉన్న పక్కా ఇళ్లకు సైతం రూ.10 వేలు చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేయడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు. పాత బకాయిలతో కలిపి రూ.వందల్లో ఉండాల్సిన పన్నులు రూ. వేలల్లో చూపించి వసూలు చేయడంపై ప్రశ్నిస్తున్నారు.

ఫిర్యాదుతో అప్రమత్తం

భారీ మొత్తంలో ఇంటి పన్నుల వసూళ్లపై స్థానికుల ఫిర్యాదుతో కొందరికి కొంత మొత్తాన్ని తిరిగి చెల్లించినట్లు సమాచారం. కొన్నింటి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఉన్నతాధికారులు దృష్టి సారించి లోతుగా విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

విచారణ చేశాం.. వాస్తవమే

'ముత్యాలపాడు పంచాయతీలో ఆఫ్‌లైన్ రసీదులతో ఇంటిపన్నుల వసూళ్లకు పాల్పడిన మాట వాస్తవమే. గ్రామస్థుల ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాం. నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తించి.. దస్త్రాలు స్వాధీనం చేసుకున్నాం' అని గూడూరు డీఎల్‌డీవో వాణిరెడ్డి తెలిపారు.

నిరాశ్రయులకు నివాసం

ప్రత్యేక యాప్‌తో గుర్తింపు

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నగర, పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులను గుర్తించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నిరాశ్రయులను గుర్తించి వారికి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అందులో భాగంగా ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

పది బృందాల ఏర్పాటు..

నెల్లూరునగరంతో పాటు కావలి, ఆత్మకూరు, గూడూరు, బుచ్చిరెడ్డిపాలెం పట్టణాల్లో నిరాశ్రయులను గుర్తించేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఇద్దరు ఎస్ఎల్ఎఫ్ సభ్యులు, పోలీసులు ఉంటారు. రాత్రి, తెల్లవారు జామున ఎంపిక చేసిన ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. జిల్లాలో దాదాపు 600 మందికిపైగా నిరాశ్రయులు ఉన్నట్లు నిర్ధారించారు. వారి వివరాలను 'నివాసం' పేరుతో రూపొందించిన యాప్‌లో పొందుపరుస్తున్నారు. దేశవ్యాప్తంగా యాప్ అందుబాటులో ఉండటంతో ఎక్కడి నుంచైనా నిరాశ్రయులను గుర్తించవచ్చు. వారి వ్యక్తిగత వివరాలు సేకరించి నిరాశ్రయ కేంద్రానికి తరలిస్తారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో నిరాశ్రయుల కేంద్రం నిర్వహిస్తున్నారు. అందులో 40 మంది వరకు ఆశ్రయం పొందుతున్నారు. మహిళల కోసం ప్రత్యక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

నిరాశ్రయుడి వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్న బృంద సభ్యులు

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT AND RECOVERIES FOR OUR VEDAYAPALEM BRANCH
Business Development Assistants:
Male Intermediate passed candidates with pleasing personality below 30 years with 2/3 years of experience in marketing. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial institutions will be given preference.
Freshers also can attend for Trainee position.
Recoveries Assistants:
Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial institutions will be given preference.
Fresh graduates also can attend for Trainee position.
Please attend **WALK-IN-INTERVIEW ON 12TH JANUARY, 2026 (MONDAY) AT OUR VEDAYAPALEM BRANCH from 10.30 A.M. to 2.30 P.M.** alongwith latest Resume, xerox copies of educational certificates, recent colour passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank passbook first page at the following address:
The Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
Plot No.11, D.No.26-2-4-1,
2nd Floor, Rithwiq Enclave,
Rishi Towers, Vedayapalem,
NELLORE - 524 004, A.P.
Ph. No.0861 - 2346784 / 83

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు కీలకం

వెంకటాచలం, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు కీలకమని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత సూచించారు. విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో పాల్గొని ఆమె శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేసి మాట్లాడారు. డిగ్రీ స్థాయి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, విశ్లేషణాత్మకంగా ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడంలో ఆంగ్ల అధ్యాపకుల పాత్ర కీలకమని, కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా, సాహిత్య రూపాలను జోడించి బోధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ, ఆచార్యులు పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందజేస్తున్న రిజిస్ట్రార్ సునీత

(c) eenadu

మెడకు కాలు.. నుదిటిపై కొమ్ములు

ఈ చిత్రంలో కనిపిస్తున్న ఆవు లకు నాలుగు కాళ్లతోపాటు మూపురం వద్ద అదనంగా ఒకటి నుంచి రెండు కాళ్లు ఉన్నాయి. ఓ ఆవుకు నుదిటిపై అదనంగా రెండు కొమ్ములు వచ్చాయి. వాటి తోపాటు ఉన్న మేక పోతుకు సైతం నాలుగుకాళ్లతోపాటు అద నంగా మెడ నుంచి మెలితిరి ట్టుగా మరో కాలు ఏర్పడింది. శనివారం సీతారామపురానికి కొందరు వాటిని తీసుకురాగా స్థానికులు ఆసక్తిగా గమనించారు. పలువురు వాటికి పూజలు చేశారు. వారికి నగదు, బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. - న్యూస్‌టుడే, సీతారామపురం

పండగ వేళ.. ట్రాఫిక్ కష్టాలు

సంక్రాంతి పండగ సంద ర్భంగా కొనుగోలుదారులతో వస్త్ర దుకాణాలు కిటకిటలాడు తున్నాయి. ముఖ్యంగా ట్రంకు రోడ్డు ప్రాంతంలో క్యూ కడుతు న్నారు. సండే మార్కెట్ కిక్కి రిసిపోతోంది. నగరంలోని ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తుతున్నాయి. విజయమహల్ గేటు ప్రాంతం, ట్రంకు రోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, ఆత్మకూరు బస్టాండ్ తదితర చోట్ల రాకపోకలు సాగించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/ శెట్టిబలిజ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధువరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధువరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (జనవరి 11, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వారంతా పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు. సాంకేతిక విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. తోటి వారికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 21,22 తేదీల్లో గుడూరులో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్(ఐపీఎస్‌జీఎం) క్రీడల్లో సత్తా చాటి ప్రశంసలు అందుకున్నారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు.

కష్టపడతా : బి.శేఖర్

మాది ఉదయగిరి మండలం చిన్నవారిచింతల గ్రామం. మెకాని కల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. మక్కు వతో డిస్కస్‌త్రో నేర్చుకున్నా. ఐపీఎస్‌జీఎంలో జిల్లాస్థాయి పోటీల్లో రెండో స్థానంలో నిలిచా. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యా. మరింతగా కష్టపడి మంచి పేరు తెచ్చుకుంటా.

జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటా

గురుప్రసాద్

మాది వెంకటగిరి మండలం చిన్నపేట. మెకానికల్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్నా. అన్నింటికన్నా భిన్నమైన క్రీడలో రాణించాలని డిస్కస్‌త్రోలో సాధన చేస్తున్నా. గత నెలలో నిర్వహించిన పోటీలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచా. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కయ్యా. జాతీయస్థాయి క్రీడాకారుడిగా ఎదగాల న్నదే నా లక్ష్యం.

అకాడమీలో సీటు సాధిస్తా : వినయ్

మాది ఉదయగిరి మండలం గుడి నరవ. అమ్మ భారతి, నాన్న వెంకటేశ్వర్లు. వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి టేబుల్ టెన్నిస్ అంటే ఇష్టం. ప్రస్తుతం ఈసీఈ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్నా. ఇప్పటి వరకు మూడు దఫాలు ఐపీఎస్ జీఎంలో పోటీల్లో పాల్గొన్నా. రెండు సార్లు రాష్ట్రపోటీలకు ఎంపిక కాగా సెమీఫైనల్ స్థాయి వరకు చేరుకున్నా. ప్రస్తుతం మరోమారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఈ నెలలో జరగబోయే పోటీల్లో తప్ప కుండా పతకం సాధిస్తా. టేబుల్‌టెన్నిస్ అకాడమీలో సీటు పొంది నైపుణ్యాలు మెరుగు పరుచుకుంటా. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదుగుతా.

పాసు పుస్తకాల్లో తప్పులను సరిచేస్తాం

మనుబోలులో దస్త్రాలు పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

మనుబోలు, వెంకటాచలం, న్యూస్‌టుడే : అర్హులందరికీ పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని జేసీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మనుబోలు తహసీల్దారు కార్యాలయాన్ని శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు దస్త్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రీసర్వే పూర్తయిన 2,570 మందికి పాసు పుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 680 పాసు పుస్తకాలలో తప్పులు ఉన్నాయని, వీటిని సరిచేసి త్వరలోనే అందజేస్తామన్నారు. ❖ వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో జేసీ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీతో పాటు, మండలంలోని పూడిపర్తిలో జరుగుతున్న రీసర్వే గురించి ఆరాతీశారు. పలు అంశాలపై సూచనలు చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

గూడూరు పట్టణం : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఐక్యంగా కృషి చేయాలని జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు తెలిపారు. గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గూడూరును నెల్లూరు జిల్లాలో కలపడంతో అధికారులతో సమీక్షించామని చెప్పారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కారమయ్యేలా కృషిచేయాలన్నారు. కార్యాలయాల వద్ద జిల్లా పేరు మార్పు చేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. డీఎల్‌డీవో వాణిరెడ్డి, ఎంపీడీవో మధుసూదన్‌రావు, పట్టణ, గ్రామీణ సీఐలు శేఖర్‌బాబు, శ్రీనివాస్, కిశోర్‌బాబు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల పోటీల ఓవరాల్ ఛాంపియన్ తిరుపతి

కప్పు అందుకుంటున్న తిరుపతి జట్టు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు కార్పొరేషన్ల ఇంటర్ సర్కిల్ అథ్లెటిక్స్ పోటీల్లో తిరుపతి జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. శనివారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో బహుమతుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజినీరు కె.రాఘవేంద్రం హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఓవరాల్ ఛాంపియన్‌గా తిరుపతి జట్టు నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాలను అనంతపురం, విజయవాడ జట్లు సాధించాయి. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి ఎం.శ్రీధర్, రాష్ట్ర స్పోర్ట్స్ అధికారి వడివేలు కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (టెక్నికల్) బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ క్రింది చిట్ గ్రూపులు మా వేదాయపాలెం బ్రాంచివద్ద లభించును.

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT T	50	10,000	5,00,000
FT V	40	1,00,000	40,00,000
FT Z	40	25,000	10,00,000
TT D	30	50,000	15,00,000
TT T	30	10,000	3,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎ. మోహనకృష్ణ గారిని సంప్రదించగలరు. మొబైల్ నెం.లు. 8008282888, ల్యాండ్‌లైన్: 0861-2346783, 2346784.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APEWIDC డిపార్టుమెంటు, నెల్లూరు

షార్ట్ టెండరు నోటీసు NIT నెం. 12 to 45/2025-2026, తేది: 09.01.2026

APEWIDC నెల్లూరు డివిజన్ పరిధిలో Providing Mosquito Mesh to windows for 22 hostel buildings and construction of Bath Rooms and Toilets for 12 hostels నకు 145.99 లక్షలతో టెండర్లు కోరబడుతున్నవి. టెండరు డాక్యుమెంట్లు 17.01.2026 నుండి అందుబాటులో ఉండును. ఇతర వివరములు www.apeprocurement.gov.in లో లభ్యమగును. ఫోన్ నెం. 94409 62617

సం/- **కార్యనిర్వాహక ఇంజినీరు, APEWIDC, DIVISION, నెల్లూరు.**

12న సంప్రదాయ క్రీడల పోటీలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 12న పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు ఉంటాయన్నారు. మహిళలకు స్కిప్పింగ్, తొక్కుడు బిళ్ల, కర్ర సాము, టగ్ ఆఫ్ వార్, పురుషులకు లగోరి (ఏడు పెంకుల ఆట), గాలి పటాలు, కర్ర సాము, టగ్ ఆఫ్ వార్ తదితర వాటిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. గాలి పటాల క్రీడలో పాల్గొనే వారు మాంజా దారాన్ని ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. వీటి సుందరీకరణ ఆధారంగా విజేతలను నిర్ణయిస్తామన్నారు. విజేతలకు మెమొంటోలు అందజేస్తామని, ఇతర వివరాలకు 88862 28444 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.13,261
సవర ధర:	రూ.1,06,088
వెండి గ్రాము :	రూ.260.90

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	177
లేయర్	95
బ్రాయిలర్స్	306
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	336
లేయర్ మాంసం	162

వలస కూలీ అనుమానాస్పద మృతి

గూడూరు పట్టణం, కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ కొప్పుకొండ గ్రామానికి చెందిన బంటు పోలు(32) కూలి పనికి వెళ్లి తిరిగి వస్తూ మృతి చెందాడు. తిరుపతి జిల్లా వెంకటగిరి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. మృతుడి భార్య సావిత్రి, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. పోలుతో పాటు అదే గ్రామానికి చెందిన కృష్ణారావు తిరుపతి సమీపంలో చెరకు నరికివేత పనికి గత నెలలో వెళ్లాడు. అప్పటినుంచి రోజూ ఫోన్‌లో కుటుంబసభ్యులతో మాట్లాడేవారు. సంక్రాంతి నేపథ్యంలో గురువారం స్వగ్రామానికి బయలుదేరారు. ఆరోజు సాయంత్రం ఫోన్ పనిచేయడం లేదు. మరుసటి రోజు గ్రామానికి వచ్చిన కృష్ణారావును తన భర్త పోలు గురించి అడిగితే.. పొంతన లేని సమాధానాలు చెప్పారంటూ స్థానిక పోలీసులను సావిత్రి ఆశ్రయించింది. గూడూరు పోలీసుల ద్వారా వచ్చిన మృతదేహం ఫొటో చూసి తన భర్తదేనని గుర్తించినట్లు చెప్పారు. గూడూరు రైల్వే స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా మృతి చెందాడని, దీనిపై పూర్తి విచారణ చేయాలని శనివారం ఆమె పేర్కొన్నారు. పోలీసులు విచారిస్తున్నారు.

జిల్లా జైలు నుంచి ఖైదీ పరార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని చెముడుగుంట వద్ద ఉన్న కేంద్ర కారాగారం నుంచి ఖైదీ పరారైన ఘటన శనివారం చోటుచేసుకుంది. జైలు అధికారుల ఫిర్యాదు మేరకు... భార్యను హత్య చేసిన కేసులో బాపట్ల జిల్లాకు చెందిన చిన్న సైదులుకు జీవిత ఖైదు పడింది. రెండేళ్ల పాటు రాజమండ్రి జైలులో ఉండగా ఏడాదిన్నర క్రితం నెల్లూరు జైలుకు తీసుకొచ్చారు. ప్రవర్తన బాగుండడంతో ఓపెన్ జైలుకు మార్చారు. క్షేత్రంలో వ్యవసాయ పనులు చేస్తున్నారు. శనివారం ఉదయం పనికి వెళ్లి కనిపించలేదు. జైలు అధికారులు గాలించినా ప్రయోజనం లేకుండా పోయింది. పరారైనట్లు గుర్తించి వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నెల్లూరు మెయిన్ బ్రాంచ్, 16/3, ఆర్ ఆర్ వీధి, నర్తకి ప్లాజా ఎదురుగా, నెల్లూరు - 524001.
ఫోన్. 0861-2328559, E-Mail : iob0064@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:31-10-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.35,09,339.55 పై** (అక్షరాల ముప్పై ఐదు లక్షల తొమ్మిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.28-01-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు **తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము.** ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీ జయంత్ కుమార్ గుంటకట్ల, తండ్రి : జి. ఆనందం, ఫ్లాట్ నెం.304, శ్రీ అనిత అపార్ట్‌మెంట్స్, డిడి కాలనీ, అహోబిల మట్ వెనుక, హైదరాబాద్, తెలంగాణ - 500013. **శాశ్వత/లోకల్ చిరునామా: శ్రీ జయంత్ కుమార్ గుంటకట్ల,** తండ్రి : జి. ఆనందం, ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, లోటస్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, అల్లిపురం ఏరియా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524002. **ఆఫీస్ చిరునామా: శ్రీ జయంత్ కుమార్ గుంటకట్ల,** తండ్రి : జి. ఆనందం, రోల్ నెం.39797, మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, తిరుపతి బ్రాంచ్, 603, మసీదు వీధి, వివి మహల్, మున్సిపల్ ఆఫీస్ దగ్గర, తిరుపతి - 517501, ఆంధ్రప్రదేశ్.

NPA తేది.25.02.2025 | **డిమాండ్ నోటీసు తేది : 01.03.2025**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.01.03.2025 నాటికి రూ.55,75,590.17/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **19-06-2025**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.19.06.2025 నాటికి రూ.56,56,992.17/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

ప్రైమ్ సెక్యూరిటీ : **ఐటమ్ నెం.1:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం ఏరియా, సర్వే నెం.9, సబ్ డివిజన్ ఎస్.నెం.9/బి లోని ఎ.3.31 సెంట్లు విస్తీర్ణం లే అవుట్ ప్లాన్‌గా మారినది, దీనిలో ప్లాట్ నెం.17 (విస్తీర్ణం 36 అంకణముల మరియు 8 చ॥అ॥లు), ప్లాట్ నెం.18 (విస్తీర్ణం 35 అంకణములు) మరియు ప్లాట్ నెం.19 (విస్తీర్ణం 35 అంకణములు), మొత్తం విస్తీర్ణం 106 అంకణములు మరియు 8 చ॥అ॥లు లేదా 848.888 చ॥గ॥ల స్థలం. **హద్దులు: తూర్పు :** మస్నప మంగారావు గారికి చెందిన స్థలం, **దక్షిణం :** ప్లాట్ నెం.20, **పడమర :** 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.16.

ఈ హద్దులలోని మొత్తం విస్తీర్ణం 106 అంకణములు మరియు 8 చ॥అ॥లలోని 6.04 అంకణములు లేదా 48.32 చ॥గ॥ల అవిభాజ్యపు విస్తీర్ణం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

ఐటమ్ నెం.2: పైన తెలిపిన ఐటమ్ నెం.1 లో తెలిపిన 6.04 అంకణములు లేదా 48.32 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో "లోటస్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు కామన్ ఏరియాతో కలిపి 1250 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి నివాస ఫ్లాట్ నెం.101 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్ కొంతమేర మరియు ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.102కు మధ్య గల ఉమ్మడి గోడ కొంతమేర.

ఈ హద్దులలోని "లోటస్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు కామన్ ఏరియాతో కలిపి 1250 చ॥అ॥ల విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.101 అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వుధర: రూ.27,20,000/- | **ధరావత్తు ధర : రూ.2,72,000/-** | **బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-**

వేలం తేది మరియు సమయం: **తేది.28-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు** మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **27-01-2026, సాయంత్రం 4.00** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో **తేది.21-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: **తేది:12-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి **తేది.27-01-2026, సా॥ 4.00 గం॥ల వరకు**

* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబందించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు: బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్, 16/3, ఆర్ ఆర్ వీధి, నర్తకి ప్లాజా ఎదురుగా, నెల్లూరు - 524001. ఫోన్. 08925950064, E-Mail : iob0064@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 09-01-2026, ప్రదేశం : నెల్లూరు | సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

SCORPIO N కారు: మంచి రన్నింగ్ కండిషన్ షోరూమ్ ట్రాక్ ఉన్న 2023 మోడల్ బ్లాక్ కలర్ స్కార్పియో N అమ్మకం (నో బ్రోకర్స్) Ph: 7093277142

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

Chemistry XI , XII and NEET online tuition will be given. Phone: 9390824341

HOME TUITIONS

I-X, ఇంటర్, EAMCET, JEE Mains, IIT, NEETలకు మీ ఇంటి వద్ద, మా వద్ద శిక్షణ. శ్రీచరణ్ IIT & NEET అకాడమి. 9963518004

HEALTH & CARE

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp:Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: ✆ 77023 22499.

PERSONAL INTEREST COURSES

SPORTS AND GAMES

లైట్ హౌస్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్‌లో మీ పిల్లల భవిష్యత్తు కొరకు జిల్లా, రాష్ట్రస్థాయి అనుభవజ్ఞులచే క్యారం నేర్పబడును. రైల్వే ఫీడర్స్ రోడ్, నెల్లూరు. ✆8466967799

REAL ESTATE

నెల్లూరుకు అతి దగ్గరలో NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ కేవలం: 9 లక్షలు మాత్రమే. సంప్రదించండి. ✆ 99630 01803

నెల్లూరులోని పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం ఏరియాలలో ప్లాట్లు అమ్మ / కొన ✆ 97048 87789, 94409 34689

ధనలక్ష్మీపురం, కాకుపల్లి ఎంట్రన్స్‌లో పార్చున్ హైట్స్ లేఅవుట్ నందు 21.5 అం॥లలో అద్భుతమైన డూప్లెక్స్ విల్లా & G+1 విల్లా అమ్మబడును. & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 93469 48665

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

అమరావతి రాజధాని ఔటర్ పై జంక్షన్ NH-16 దగ్గరలో L.P.No వచ్చి స్పాట్ రిజిస్ట్రేషన్‌కి ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 99088 22077.

ట్రంకురోడ్డులోని ఇండియా శిల్క్‌హౌస్ 19 అం॥లు గ్రౌండ్‌ఫ్లోర్, ధనలక్ష్మీపురం, కలివెలపాళెం రోడ్డు సాయి అవెన్యూ లేఅవుట్‌లో 25 అం॥ ప్లాట్ అమ్మబడును. 7780380268, 9392695940

FLAT FOR SALE

1490 Sft. Childrenpark Main Road 3BHK Flat, 89L, 2Yr. Old & Plot 27 Ank. 40x50 Gomathy Nagar Extn. 68L. ✆ 88855 45455

FLAT FOR SALE నెల్లూరు వేదాయపాళెంలో N Square న్యూ అపార్ట్‌మెంట్ నందు (Each Floor One Flat) 2450 Sft గల 3 BHK లగ్జరీ ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మబడును. 98664 99009

నెల్లూరు పొదలకూరు రోడ్డు, నిప్పో సెంటర్‌లోని సాయి బాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Avenue అపార్ట్‌మెంట్ Ready to occupy 3 BHK Flats Salesకు కలవు. ✆ 9440276429, 9398229337

నెల్లూరు నవాబుపేట మసీదు దగ్గర SS కస్తూరి టవర్స్ 2ndఫ్లోర్‌లో 1530sft 3BHK ఫ్లాట్ కబోర్డ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో సేల్ ✆ 70365 60524.

HOUSE FOR SALE

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

బి.వి.నగర్ పోలేరమ్మ గుడి దగ్గర 17.5 అం॥ స్థలం 33 అం॥ కట్టుబడి G+1 కొత్త ఇల్లు ఫుల్ ఇంటీరియర్ వర్క్‌తో అమ్మబడును. ✆ 98493 98031

LAND FOR SALE

Ramurty Ngr, Bhnd Joy Alukas, Adj Balaji Lokrs, 52 Anks Land with House. East Face. Contact: 9600097071.

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph:97423 34939, 81476 64939.

PLOT FOR SALE

Buchi: 2 E/F Plots for sale. Each Plot 30 Ankanas in Pallam reddy Layout. Near Seshadri Nagar. Call: 9100317010

హౌసింగ్ బోర్డు కాలనీకి దగ్గరలో నారాయణ కాలేజీకి ప్రక్కన 45 అంకణాల ఆగ్నేయం దిక్కు ప్లాట్ మొత్తంగానీ సగం గానీ అమ్మకానికి కలదు. 9642218382

నెల్లూరు ఇస్కాన్ సిటి డి-బ్లాక్‌లో 50 అం॥ తూర్పు ఫేస్ ప్లాట్ నెం. 4 అమ్మబడును. అంకణం ధర: రూ. 4,50,000/-. ✆ 99635 50555

LEASE

గోడౌన్ లీజుకు: హర్నాథపురం, NH16కి దగ్గరలో 3600 Sqft, ఏరకమైన వస్తువులైన భద్రపర్చుటకు బాడుగకు కలదు. ✆ 98489 20567, 94909 59859

WANTED

అనంతసాగరం చుట్టు ప్రక్కల నీటి వసతి కలిగిన వ్యవసాయ భూమి లీజుకి కావలెను. వివరాలకు సంప్రదించండి. 93907 62498, 94409 81322.

PROPERTY FOR SALE

Resale House Ramamurthy Nagar 3200 sq.ft build up area 54 Ankanams 44 x 86 East facing 5.5C. Contact: 8122285308

TO LET

A Beautifully Semi-Furnished Delux 3 BHK Flat, 3 attached Bathrooms, Spacious Hall, The Best Ventilation, 5th Floor, East Facing, Power Backup Lift, Independent Car Parking, Ready to Occupy in a Decent Posh Locality near Minerva Grand Hotel, Dargamitta, Nellore, Ready to Occupy For Rent. Contact: 8374375708

నెల్లూరు, శెట్టిగుంటరోడ్ నాగేంద్ర నగర్ దగ్గర 2BHK, 1BHK (2nd & 3rd ఫ్లోర్) ఇండిపెండెంట్ ఇల్లు అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. ✆ 77939 61550

"TOLET" 3 BHK Flat, Skyland Villa, 1st Floor, Car Parking, స్కూల్స్‌కి దగ్గరలో, కరెంట్ ఆఫీసు సెంటర్, నెల్లూరు. 99410 81129 91760 54534

COMMERCIAL

స్టోన్‌హౌస్‌పేట శాంతి స్టూడియో క్రింద గల పాత గానుక షాపు రూము, పైన స్టూడియో బిల్డింగ్ రెండూ కలిపి / విడివిడిగా బాడుగకు కలదు. ✆ 83281 48270

JOBS

AIMS/Rainbow Hospital, Nellore. Requires, B.Pharm Pharmacists & Nursing Staff (ANM/ GNM/B.Sc Nursing) very Competitive & Attractive Salary with out standing benefits. Walk-in Interviews. Contact: CEO: 94405 3423

Wanted Male/Female with good Communication Skills to work in game zone (Age<30) (10.30am-8.30pm) Part Time&Full Time roles available ✆ 9391663689

WANTED నిరుద్యోగులకు మంచి అవకాశం. రండి STOCK MARKETలో చేరండి, మీరే సొంతంగా చేయండి. డైలీ ఆదాయం పొందండి. ఫ్రీగా KOTAK BANK DEMAT అకౌంట్ ఓపెన్‌చేసి ఫ్రీగా ట్రైనింగ్ ఇవ్వబడును. Konduru Seenaiah ఇస్కపల్లి గ్రామం, అల్లూరు (మం.) 93980 87705

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 98662 52220

అయ్యప్పగుడి వద్ద గల మా కంప్యూటర్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. Salary: 15,000/-, Age: 18 to 25. ✆ 73823 13131

ఇంటిలోవెజ్, నాన్‌వెజ్ వంట & క్లీనింగ్ (Rs. 12000) చేసేదానికి 30 సం॥లోపల వయస్సు ఉన్న లేడీస్ కావలెను. 93926 95940, 93986 44232

రెడిమేడ్స్, టెక్స్‌టైల్స్‌లో అనుభవం ఉన్న సూపర్‌వైజర్స్, మేనేజర్స్ కావలెను. లేడీస్ మరియు జెంట్స్ టైలర్స్ కావలెను. ✆ 9392695940, 9398644232

దేవిశ్రీ మెడికల్స్ నందు యువతీ/ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. లోకల్ వారికి ప్రాధాన్యత. బొల్లినేని ప్రక్కన, దర్గామిట్ట, నెల్లూరు. ✆ 92464 31196

ప్రముఖ సిపుడ్స్ ఆఫీసులో పనిచేయుటకు Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను (Female), జీతం: 10,000 + T.A. వెంకటేశ్వర పురం, నెల్లూరు. 9000 623771

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

నెల్లూరు ముత్తుకూరు రోడ్ నందు ఉన్న పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. cell: 70130 59017

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

కంప్యూటర్ / జెరాక్స్ ఆపరేటర్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. యువతీ, యువకులు సంప్ర: యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. ✆ 98481 54861

మెకానికల్ ఇంజనీర్ కావలెను. B.Tech మెకానికల్ ఇంజనీరింగ్ చదివి ఎక్స్‌కావేటర్స్ మరియు హెవీ వెహికల్స్ నిర్వహణ నందు అనుభవం కలిగి ఉండాలి. జీతం నెలకి: 30,000, ఇన్సెంటివ్స్ అదనం. సంప్రదించండి. 93907 62498.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

Work From Home. ఆర్థికంగా ఎదగాలి అనుకునే 20 సం॥ పైబడిన స్త్రీ/పు అవకాశం. మీ ఊరు, పేరు, చదువు వాట్సాప్ చేయండి. ✆ 91337 38262

కావలి, ముసునూరులో ఉ.8- సా.5 గం.వరకు ఇంటి/వంటపని (వెజిటేరియన్) చేయడానికి 45 సం.ల వయసు పైన ఉన్న మహిళ కావలెను. జీతం-15వేలు. 8332070712

DRIVERS

హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. నెల్లూరు టౌన్‌లో కంపెనీ నందు పనిచేయుటకు సంప్రదించండి. ✆ 98488 85034

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

వేడుకగా ఆరేటి ఎల్లమ్మ కొలుపులు

దుత్తలూరు, న్యూస్‌టుడే: నర్రవాడలోని పులివర్తి వారి ఆరాధ్య దైవమైన ఆరేటి ఎల్లమ్మ కొలుపులు శనివారం తెల్లవారుజాము నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కొలుపుల్లో భాగంగా దిమ్మెల కార్యక్రమాన్ని పులివర్తి వంశస్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

జలదంకి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను అందరూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోడి పందేలు, జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై లక్ష్మీప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఏఎస్సైలు హరిబాబు, సుబ్బారావు, సిబ్బంది డి.సురేష్‌బాబు, రమేష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: కలిగిరి ప్రధాన బస్టాండ్ సెంటర్ రోడ్డుపైనే సామగ్రి ఉంచుతున్నారు. వాహనాల రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందిగా ఉంటోంది. **– శ్రీనివాసులు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **– ఉమాశంకర్, ఎస్సై, కలిగిరి**

? దుత్తలూరు మండలం రాజవోలుపల్లి నుంచి బైరవరం వరకు రోడ్డులో మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **– రమణయ్య, జంగాలపల్లి**

✓ తప్పకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తాం. **– ఫయాజ్, ఆర్‌అండ్‌బీ ఏఈ**

? సంగంలో దుర్గారావు కాలువ గట్టు మీద బ్రహ్మంగారి గుడి వీధికి తాగునీటి సరఫరా సక్రమంగా లేదు. ఇబ్బందులు పడుతున్నాం. తగిన చర్యలు తీసుకోవాలి. **– మునీర్**

✓ పరిశీలించి వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తాం. **– ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి – సంగం, న్యూస్‌టుడే**

? అల్లూరులోని ట్యాంక్ కాలనీ ప్రాంతంలో వాల్వ్ చాంబర్‌కు మూత లేదు. దీంతో వృద్ధులు, పెద్దలు అందులో పడుతున్నారు. మూత ఏర్పాటు చేయాలి. **– రాము**

✓ పరిశీలించిన వెంటనే ఏర్పాటు చేస్తాం. **– ఉమామహేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ – అల్లూరు, న్యూస్‌టుడే**

? అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చిన్నారులు, మహిళలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. **– చిన్నయ్య, గ్రామస్థుడు**

✓ పరిశీలించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం. **– తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి – అనంతసాగరం, న్యూస్‌టుడే**

? ఆర్టీసీ డ్రైవర్లు రిక్వెస్ట్ స్టాపింగ్‌లో బస్సులు నిలపడంలేదు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి. **– మల్లికార్జునరెడ్డి, గాయత్రీనగర్**

✓ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం. **– షమీమ్, రీజనల్‌మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ, నెల్లూరు – కావలి, న్యూస్‌టుడే**

కళాశాలలో ముగ్గుల పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల, హాస్టల్ ప్రాంగణాలను విద్యార్థినులు రంగవల్లులతో తీర్చిదిద్దారు. యువకులు గాలిపటాలను ఎగరవేశారు. పలువురు యువకులు కూచిపూడి, భరత నాట్యం ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. **వింజమూరు:** స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కావలి విట్స్ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పర్యాటక ప్రాంతం.. వసతులు శూన్యం

అనంతసాగరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులు కావడంతో సోమశిల జలాశయాన్ని సందర్శించేందుకు పర్యాటకులు జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రస్తుతం జలాశయ పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది.

భవనాలు నిరుపయోగంగా..

జలాశయంతోపాటు, సోమేశ్వరాలయం, జల విద్యుత్తు కేంద్రాలను సందర్శించేందుకు, కాసేపు సేద తీరేందుకు ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు. 2010లో జలాశయం వద్ద పర్యాటకులను ఆకర్షించేందుకు సుమారు రూ.2.50 కోట్లతో అతిథి గృహం, పర్ణశాల, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకు వంటి నిర్మాణాలు చేపట్టారు. వీటిని 2013లో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కానీ అప్పటి నుంచి నిరుపయోగంగానే ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకు రావడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో పర్యాటకులు, లేదా ఇతర కార్యాలయాలకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

జలాశయం వద్ద పర్యాటకులు

మరుగుదొడ్లకు తాళాలు

పర్యాటకులు సేద తీరేందుకు, భోజనాలు చేసేందుకు పర్ణశాలలను ఏర్పాటు చేశారు. 2021లో వచ్చిన వరదల కారణంగా జలాశయ పరిసర ప్రాంతాలు, ఆలయ నిర్మాణాలు దెబ్బతిన్నాయి. అనంతరం వాటి అవశేషాలను దూర ప్రాంతాలకు తరలించకుండా పర్ణశాల వద్దనే వేయడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడం, మరికొన్నింటికి తాళాలు వేసి ఉండటంతో పాటు నీటి వసతి లేక నానా పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు అత్యవసరానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాలను, మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు.

నరసింహుడి సేవలో దత్తేశ్వరానంద భారతి

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై ఉన్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామిని శనివారం కుర్తాళం పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామి దర్శించుకున్నారు. నరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారికి పూజలు చేశారు. **నెల్లూరు(దర్గామిట్ట):** నగరంలోని పలు ఆలయాలను దత్తేశ్వరానంద భారతి స్వామి సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుకళల పరమేశ్వరి, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానాల్లో పూజలు చేశారు. ఈవో గిరికృష్ణ, ఆలయ కమిటీల సభ్యులు స్వాగతం పలికారు.

ఎమ్మెల్యేతో కావలి క్రికెట్‌క్లబ్ ప్రతినిధులు

క్రికెట్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

కావలి, ఆత్మకూరు, ఉదయగిరి: సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కావలి క్రికెట్‌క్లబ్ నిర్వాహకుల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి అన్నారు. రూ.లక్ష ప్రథమ బహుమతితో క్రికెట్ టోర్నమెంట్‌తోపాటు సంక్రాంతి ముగ్గుల పోటీలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. శనివారం కేసీసీ ప్రతినిధులు సిద్ధు, కండ్లగుంట మధుబాబునాయుడు, అల శ్రీనాథ్, విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యేను కలిశారు. ఆత్మకూరు ఎస్ఆర్‌జే డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎంసీసీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను కంచి పరమేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఎన్ఆర్ఐ పులిమి జగన్ మోహన్‌రెడ్డి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, భాజపా పట్టణ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. ఆత్మకూరు సోమశిల నీటిపారుదల విభాగం ఆవరణలో కెపిఎల్ క్రికెట్ పోటీలు ఎస్సై జిలానీ ప్రారంభించారు. ● ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడిగా పాటుపడదామని మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్, శాంతికుమారి అన్నారు. ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వారి సహకారంతో, ఎంఎస్‌కే యువసేన, ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి, మహంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉదయగిరి ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే పొన్నెబోయిన చెంచురామయ్య, మాజీ ఎంపీపీ షేక్ షబ్బీర్ జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.

పోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకపాటి దంపతులు

మక్తాపురంలో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్డీవో బి.పావని

పారదర్శకతకే ప్రాధాన్యం.. సవరణలకు అవకాశం

మక్తాపురం (సంగం), న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాల్లో పారదర్శకత కల్పించినట్లు ఆత్మకూరు ఆర్డీవో బి.పావని తెలిపారు. మక్తాపురం గ్రామంలో శనివారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేస్తే భూ సంబంధిత వివరాలు తెలుస్తాయన్నారు. పాసుపుస్తకాల్లో ఏదైనా తప్పులున్నా, స్థలం కొలతల్లో తేడాలుంటే సరిచేస్తామన్నారు. రైతులందరూ రీసర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దారు సోమ్లానాయక్, ఆర్.ఐ సల్మా, వీఆర్వో కుమార్ తదితరులు హాజరయ్యారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

అల్లూరు, న్యూస్‌టుడే : అల్లూరు నుంచి పైడేరు వరకు ఆర్ఐ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నిధులు రూ.కోటి మంజూరైనట్లు ర.భ శాఖ ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించి కల్వర్టుల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.

తాగు నీరు వృథా

మంచాలపల్లిలోని సోమశిల-ఆత్మకూరు ప్రధాన రహదారిపై తాగునీరు ప్రవహిస్తోంది. పంచాయతీ సంపు మరమ్మతులకు గురికావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సంపు ద్వారా సుమారు 80 కుటుంబాలకు కుళాయి ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. నెల రోజుల నుంచి సరిగా నీరు అందడం లేదని ఆయా కాలనీవాసులు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, అనంతసాగరం**

నందిపాడులో వెలగని దీపాలు

నందిపాడు పంచాయతీలో పలు చోట్ల వీధి దీపాలు వెలగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల నెలలుగా దీపాలు మరమ్మతులకు గురైనా పట్టించుకోవటంలేదని స్థానికులు చెబుతున్నారు. విష పురుగుల సంచారంతో బయట తిరగాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నామని వాపోతున్నారు. పండగ సమయంలోనైనా దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈవిషయమై డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున మాట్లాడుతూ దీపాలు ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. **– న్యూస్‌టుడే, దుత్తలూరు**

ఎనిమిదేళ్లుగా పొలాల్లోనే..!

ఎనిమిదేళ్ల క్రితం తెదేపా ప్రభుత్వ హయాంలో సంగం ప్రాంతంలోని పెన్నా నది నుంచి కావలికి తాగునీరు అందించేందుకు చేపట్టిన పనుల్లో భాగంగా పెద్ద పెద్ద పైపులను రోడ్ల పక్కన, పొలాల్లో వేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ పథకాలన్నింటినీ అటకెక్కించింది. దీంతో కావలియడవల్లి, పాతనాపురం, అనంతపురం ప్రాంతాల్లో ఈ పైపులు వృథాగా ఉన్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, కలిగిరి**

బస్సులకు డోర్లు బిగించాలి

ఆర్టీసీ బస్సులకు డోర్లు ఏర్పాటు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ కావలి డిపో కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు, కాలేషా డిమాండ్ చేశారు. మోటార్‌వాహన చట్టం చెప్పే నిబంధనలు కూడా ఆర్టీసీ అధికారులు అమలు చేయడం లేదన్నారు. శనివారం కావలి డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. **- న్యూస్‌టుడే, కావలి**

భవనం.. పునాదులకే పరిమితం

జువ్వలదిన్నెలో విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం. పాడుబడ్డ తుపాను షెల్టర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తరగతులు నిర్వహిస్తున్నారు. నాడు-నేడు కింద చేపట్టిన భవన సముదాయ పనులు పునాదులకే పరిమితమయ్యాయి. ఇనుప కమ్ములు తుప్పుపట్టాయి. నిధులు కూడా మురిగిపోయాయి. జువ్వలదిన్నె ప్రజలు మాత్రం ఉన్నత పాఠశాల భవన సముదాయం వడ్డిపాళెంలో కాకుండా జువ్వలదిన్నె అందుబాటులోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, బిట్రగుంట**

రోడ్డుకు అనుసంధానంగా ఉన్న వంతెన దారి

ఆదమరిస్తే అపాయమే

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఈ వంతెన సోమశిల జలాశయం ఆప్రాన్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతంలోనిది. ఆప్రాన్‌పై రోడ్డు విశాలంగా ఉంటే, డౌన్‌స్ట్రీమ్ వంతెన కుంచించుకొని ఉంటుంది. దాంతో ఈ వంతెనకు ఇరువైపులా రోడ్డు ఆఖరి ప్రాంతాలు డౌన్‌స్ట్రీమ్ కాలువలోకి ఉంటాయి. ఈ ప్రాంతంలో రక్షణ పిల్లర్లు, గోడలకు దిమ్మెలు లేవు. 2021 వరదలకు వంతెనకు ఇరువైపులా ఉండే రక్షణ పిల్లర్లు దెబ్బతిని కొట్టుకు పోయాయి. వీటిని ఇప్పటి వరకు తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

వైకాపా నాయకుల నిరసన

అనంతసాగరం, న్యూస్‌టుడే: వైకాపా ఉమ్మడి నెల్లూరు అధ్యక్షుడు కాకాణి గోవర్దన్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడంతోపాటు నాయకుల సోమశిల పర్యటనను అడ్డుకోవడం దారుణమని అనంతసాగరం మండలం వైకాపా కన్వీనర్ పిచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పలపాడు జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుపుదల చేశారని దీనిపై నిరసనగా వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సోమశిల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ అడ్డుకోవడం దారుణమన్నారు. నాయకులు ఆదిశేషయ్య, ప్రతాప్ రెడ్డి, పోలిరెడ్డి, సంపూర్ణమ్మ, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకట్రావు

ఉదయగిరిలో కార్డన్ సెర్చ్

ఉదయగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని బీసీ కాలనీలో శనివారం సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచి కాలనీలో 270 నివాసాల్లో తనిఖీలు చేశారు. ఎలాంటి ధ్రువపత్రాల్లేని 26 ద్విచక్రవాహనాలు, మూడు ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ కాలనీలో ఇటీవల పెద్ద చోరీ జరిగినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కాలనీలో అపరిచిత వ్యక్తుల సంచారంపై అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారమందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీను, ఆదిలక్ష్మి, వంశీకృష్ణారెడ్డి, రఘునాథ్, ఉమాశంకర్, వీరప్రతాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి

మర్రిపాడు, న్యూస్‌టుడే: జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువు మాత్రమేనని, విద్యార్థులందరూ సంస్కారంతో కూడిన విద్యనేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అన్నారు. శనివారం కదిరినాయుడుపల్లిలో జడ్పీ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రవాసాంధ్రుడు రామిరెడ్డి గంగిరెడ్డి, సీఐ గంగాధర్, ఎస్సై శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

సంగంలో నిర్వహించిన శోభాయాత్ర.. దుత్తలూరు కూడలిలో ర్యాలీగా వస్తున్న ఆర్ఎస్ఎస్, భాజపా నాయకులు

ఘనంగా హిందూ శోభాయాత్ర

సంగం, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సంగంలో శనివారం హిందూ సమ్మేళనం జరిగింది. స్థానిక సంగమేశ్వరాలయం నుంచి ద్విచక్రవాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేదిక వద్ద పలువురు మహిళలు, భక్తులు భజన గీతాలు ఆలపించారు. అనంతరం స్వామి మార్కండేయానందగిరి, బి.శైలజ ఉపన్యసించారు.

దుత్తలూరు, న్యూస్‌టుడే: దుత్తలూరులోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో శనివారం హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మానందస్వామి, ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత కళాశాల విద్యార్థి ప్రముఖ్ వేములపాటి రవి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత దేశంలో ప్రతి హిందువుపై ఉందన్నారు. అంతకుముందు దుత్తలూరు కూడలిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, భాజపా నాయకులు, విద్యార్థులు మానవహారం నిర్వహించారు. భాజపా జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మార్జిన్‌లు లేకుండా రోడ్డు నిర్మాణం

అల్లూరు, న్యూస్‌టుడే: అల్లూరు నుంచి ఇస్కపల్లి వరకు రోడ్డు పనులను మార్జిన్‌లు లేకుండా చేస్తున్నారు. సుమారు తొమ్మిది కిలోమీటర్ల దూరం ఉన్న ఈ మార్గంలో ఇరువైపులా పొలాలు ఉండటంతో అంచులు ఆక్రమణలకు గురయ్యాయి. అల్లూరుపేటలోని ఇస్కపల్లి తూముల వద్ద రోడ్డు ఆక్రమణల్లో ఉంది. ఇక్కడ దుకాణాలు రోడ్డుపైకి వచ్చాయి. సర్వే చేసి పనులు చేస్తే సమస్య ఉండేది కాదు. ప్రస్తుతం వీటిని తొలగించకుండానే పనులు చేస్తున్నారు. పేరంటాలమ్మ తోపు వద్ద ఇదే పరిస్థితి ఉంది. ఉద్దీపగుంట సమీపంలో రోడ్డు మార్జిన్‌లో మట్టితో నింపుతున్నారు. దీంతో రోడ్డు త్వరగా మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విషయమై ర.భ శాఖ ఏఈ భరత్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరగా నాలుగైదు అడుగులు మేర మార్జిన్‌లు నిర్మాణం చేస్తామన్నారు. రోడ్డు వెడల్పు ఎంత వరకు ఉందనే లెక్క కోసం సర్వే చేస్తామన్నారు.

సంక్రాంతికీ.. స్వచ్ఛత కలేనా?

పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టి సంక్రాంతి నాటికి చెత్తరహితంగా పరిశుభ్రమైన గ్రామాలుగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీలు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్ని గ్రామ పంచాయతీల్లోని అధికారులను ఆదేశించింది. కానీ పండగ సమీపిస్తున్నా ఎలాంటి పనులు చేపట్టడం లేదు. ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తోంది. మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది.

– న్యూస్‌టుడే, వింజమూరు, జలదంకి, సంగం

ఎక్కడి చెత్త అక్కడే

వింజమూరులో మురుగు కాలువల్లో పూడిక తీయక దుర్గంధం వ్యాపిస్తోంది. దోమలు అధికమై వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ప్రధాన రహదారిని ఆనుకుని పాతూరు గంగమిట్టకు వెళ్లే రహదారిలోని ఖాళీ స్థలంలో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. సమీప గృహాలవారు, అల్పాహార దుకాణాల వారు వ్యర్థాలు తెచ్చి వేస్తున్నారు. మెయిన్‌రోడ్ నుంచి నేరేడుపల్లికి వెళ్లే రోడ్డులో గ్రంథాలయం దాటిన తర్వాత రోడ్డును ఆనుకుని ఉన్న మురుగు కాలువలో నీరు నిల్వ ఉంది. కాలువ లేకపోవడంతో పై ప్రాంతాలనుంచి వచ్చే నీరు ఇళ్లముందే నిల్వ ఉంటోంది.

బురదమయంగా రోడ్డు

జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామం నుంచి పోలేరమ్మ ఆలయానికి వెళ్లే రహదారిపై నిత్యం మురుగు పారుతోంది. కొన్నేళ్ల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మించారు. పక్కన కాలువలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ పరిస్థితి ఏర్పడింది. నిత్యం మురుగు నీటిలోనే నడవాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడుతూ రోడ్డుపై నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

అత్యంత అధ్వానం

సంగంలో భగవాన్ వెంకయ్యస్వామి ఆలయం సమీపంలో భారీగా చెత్త వేస్తుండటంతో పందుల సంచారం ఎక్కువగా ఉంది. ఆ మార్గంలో రాకపోకలు చేయాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసయ్య దృష్టికి తీసుకువెళ్లగా తొలగిస్తామన్నారు.

కారు బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు

దగదర్తి, న్యూస్‌టుడే: కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఓ కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సున్నపుబట్టి సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన సుమన్, సంధ్యారాణిలు నలుగురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో ఒంగోలుకు వెళుతున్నారు. సున్నపుబట్టి సమీపంలో ముందు వెళుతున్న వాహనాన్ని తప్పించబోయి కారు అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. స్థానికులు, హైవే మొబైల్ సిబ్బంది సాయంతో వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి హైవే మొబైల్ సిబ్బంది ప్రాథమిక చికిత్స చేశారు. సంఘటనా స్థలాన్ని దగదర్తి పోలీసులు పరిశీలించారు. **కావలి:** ద్విచక్రవాహనాన్ని వేగంగా వెళుతున్న కారు ఢీకొట్టగా ఓ వ్యక్తికి గాయాలైన ఘటన శనివారం సాయంత్రం పట్టణంలోని వైకుంఠపురం ఎన్టీఆర్ బొమ్మ సమీపంలో చోటుచేసుకుంది. ప్రమాదంలో అదే ప్రాంతానికి చెందిన ద్విచక్రవాహనదారుడు భానుమూర్తికి గాయాలు కావడంతో 108లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కారు వివరాలు తెలుసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.

(c) eenadu

సాగరమాల.. జాప్యమేలా?

సా.. గుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు

నెల్లూరుపల్లి వద్ద జరుగుతున్న పనులు

న్యూస్‌టుడే, కోట

పోర్టు అనుసంధాన రహదారి నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. 2023లో పనులు ప్రారంభించారు. నాయుడుపేట నుంచి కోట మండలం మీదుగా చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు వరకు 35 కి.మీ మేర ఆరు వరుసల రహదారి నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 60 శాతమే జరిగాయి. పూర్తిగా సరుకు రవాణా మార్గం కావడంతో ఎక్కడా సర్వీసు రోడ్డు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడే స్థితిలో ఉన్నారు. భూములు, గ్రామాలున్న ప్రాంతాల్లో రోడ్డెక్కే పరిస్థితి లేదు. భూములిచ్చిన రైతులకు పరిహారం దక్కలేదు.

రూ.1,399 కోట్ల అంచనాలతో..

కృష్ణపట్నం పోర్టుకు రూ.1,399 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న సాగరమాల రహదారి ఇష్టానుసారంగా సాగుతోంది. నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో రైతుల భూములు ముక్కలు ముక్కలుగా మారుతున్నాయి. వారి భూముల్లోకి వెళ్లి సాగు పనులు చేయాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. ఇరిగేషన్ కాలువలు, ర.భ రోడ్లు ధ్వంసమవుతున్నాయి. కోట మండలం ఊనుగుంటపాళెం, చెందోడు, నెల్లబల్లి, కొత్తపాళెం, విశ్వనాధపుర అగ్రహారం గ్రామాల పొలాల మీదుగా రోడ్డు నిర్మాణం సాగుతోంది. ఈ ప్రాంతాల్లో ఇంకా 50 మంది నిర్వాసితులకు పరిహారం అందాల్సి ఉంది. రికార్డుల్లో తప్పులున్నాయని, సరైన పత్రాలు చూపడం లేదని సాకు చూపి పరిహారం అందించడం లేదు. రైతులు రెండు సంవత్సరాలుగా అధికారులకు వినతులు ఇస్తూ.. తరచూ పనులు అడ్డుకుంటున్నారు. అధికారులు సర్దుబాటు చేసి త్వరలోనే పరిహారం అందిస్తామని బుజ్జగించి పనులు చేయిస్తున్నారు.

అలసత్వంగా ప్రారంభించి..

రెండేళ్ల కాలపరిమితిలో చేపట్టాల్సిన రహదారి రెండున్నర సంవత్సరాలు జరిగినా.. సాగుతోంది. నాయుడుపేట మండలం అన్నమేడు- కాపులూరు మధ్య ఆరు వరుసల వంతెన మాత్రమే ఇప్పటికి పూర్తి చేశారు. ఇతర నిర్మాణాలు సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

-నాగ అనూష, ఇన్‌ఛార్జి ఆర్డీవో

సాగరమాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ త్వరలోనే పరిహారం అందజేస్తాం. ఈ విషయమై కసరత్తు జరుగుతోంది. నిర్వాసితులు, రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం.

జలాశయానికి 3,455 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శనివారానికి ఎగువ ప్రాంతాల నుంచి 3,455 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988టీ 72.692 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.612 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ లీకేజీ ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. నార్త్‌ఫీడర్ కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 270 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

11.50 కేజీల గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: బస్సులో తరలిస్తున్న 11.50 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పి.జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సమయంలో ప్రైవేటు బస్సులో రమేష్ పిచ్చాడి అనే వ్యక్తి వద్ద 11.50 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అన్నవరంలో కొనుగోలు చేసి చెన్నైలో విక్రయించేందుకు తీసుకెళుతున్నట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పి.అనిత, హెడ్ కానిస్టేబుళ్లు ఎ.శ్రీనివాసులు, గిరిబాబు, మురళీమోహన్ పాల్గొన్నారు.

పీఎం అప్రెంటిస్‌షిప్ మేళా రేపు

నెల్లూరు (విద్య): ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా సోమవారం ఉదయం 10 గంటలకు నగరంలోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్, సహాయ అప్రెంటిస్ అడ్వైజర్ శ్రీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన వారు హాజరుకావాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

UMFB తిరుపతి (53860), తిరుపతి మైక్రో బ్రాంచ్, టి.ఎమ్.ఆర్ కళ్యాణమండపం ప్రక్కన, తిరుపతి, తిరుపతి జిల్లా, ఎ.పి-517501, ఫోన్. 83698 53860

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)

[illegible]

రిజర్వు ధర: రూ.,1,28,94,000.00/- ధరావత్తు: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: 1,28,940/

ఇ-వేలం తేది మరియు సమయం: 13-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https: //baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది: 08.01.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతు సేవాకేంద్రం ప్రారంభమయ్యేనా?

గత వైకాపా పాలనలో భవనాలు అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. పొదలకూరు మండలం జోరేపల్లిలో నిర్మించిన రైతుసేవా కేంద్రం అసంపూర్తిగా ఉంది. రూ.లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టగా 80 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా ఉంది. బిల్లులు చెల్లించకపోడంతో గుత్తేదారు పనులు నిలిపివేశారు. రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలని విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్**

21 మంది రౌడీషీటర్ల బైండోవరు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో 21 మంది రౌడీషీటర్లను బైండోవరు చేసినట్లు ఆ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు. కోడి పందేలు, జూదస్థావరాలు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వ్యవసాయంలో సాంకేతిక వినియోగం పెరగాలి

సోలార్ లైట్ ట్రాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

విడవలూరు

కోవూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో సాంకేతిక విజ్ఞానం పెరగాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా రైతులకు సూచించారు. కోవూరులో ఛాంపియన్ ఫార్మర్ పూనూరు శ్రీనివాసులు సాగుచేస్తున్న వరి పొలాన్ని శనివారం ఆయన సందర్శించారు. రైతు తన పొలంలో వినియోగిస్తున్న సోలార్ లైట్ ట్రాప్ ఉపయోగాల గురించి కలెక్టర్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. దీని ద్వారా ఏ రకమైన పురుగులు పంటను ఆశిస్తున్నాయో ముందుగానే గుర్తించవచ్చని, రెక్కల పురుగులు తక్కువ పడితే పురుగు మందుల పిచికారీ వాయిదా వేసుకోవచ్చని రైతు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వీటిని ఆత్మ పథకం ద్వారా వ్యవసాయ శాఖాధికారులు మండలాల్లో గుర్తించిన పది మంది ఛాంపియన్ ఫార్మర్లకు అందజేశామన్నారు. ఇలాంటి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి రైతుకు చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జేడీఏ సత్యవాణి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే ఇన్‌పుట్‌ను వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోవూరు ఏడీఏ అనిత, వీఏఏలు మొహరున్నీసా, రామలక్ష్మీ, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పారదర్శకంగా చేయాలి

కావలి : మండలంలోని చెన్నాయపాలెంలో ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. శనివారం కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ, తహసీల్దార్ పీ శ్రావణ్‌కుమార్‌లతో సమీక్షించారు. భూసేకరణలో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా చూసుకోవాలన్నారు. రైతుల అంగీకారం, అవార్డు ప్రతిపాదనలు, తదితర అంశాలపై అపోహలకు తావివ్వకుండా చూడాలన్నారు. చట్ట ప్రకారం కొనసాగాలన్నారు. అనంతరం డివిజన్ పరిధిలో జరుగుతున్న పట్టాదారుపాస్ పుస్తకాల అంశంపై చర్చించారు.

పన్నులు వసూలు కాక.. ప్రగతి లేక..

- మొత్తం పంచాయతీలు 722
- గ్రామ సచివాలయాలు- 550
- మండలాలు- 37
- డివిజన్లు- 4

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

పన్ను వసూళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీలకు ఆదాయం తగ్గింది. దాదాపుగా 60శాతం వరకు గ్రామాలు వెనుకబడ్డాయి. ఈ విషయమై రాష్ట్ర అధికారులు సమీక్షా సమావేశాల్లో పదే పదే ఆదేశాలు జారీ చేశారు. ఆదాయం లేక అభివృద్ధి ఇతర పనుల కోసం పంచాయతీలు చెల్లించాల్సిన బిల్లులు కూడా నిలిచిపోతున్నాయి. సుమారు రూ.50 కోట్లకు పైగానే పంచాయతీల నుంచి అనేక పద్దులపై బిల్లులు చెల్లించాల్సి ఉందని కొందరు కార్యదర్శులే చెబుతున్నారు.

పన్ను వివరాలను సమీక్షిస్తున్న సిబ్బంది

వాస్తవానికి ఇంటి పన్నులను ఆన్‌లైన్ విధానంలో స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా చెల్లించవచ్చు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

వచ్చింది రూ. పది కోట్లే..

జిల్లావ్యాప్తంగా ఇంటి పన్నులు, కుళాయి ఛార్జీల వసూళ్లకు సంబంధించి ఇటీవల సేకరించిన లెక్కల ప్రకారం సుమారు రూ.42 కోట్ల వరకు డిమాండ్ ఉన్నట్లు చెబుతున్నారు. అందులో రూ.10 కోట్లు మాత్రమే వసూలు అయినట్లు ఇటీవల సమీక్షా సమావేశంలో పంచాయతీ అధికారులు వెల్లడించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కొన్ని గ్రామ పంచాయతీలు పన్ను వసూళ్లలో వెనుకంజలో ఉన్నాయి. ఈ విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిలో మార్పు రాకపోతే నోటీసులు జారీ చేస్తాం. స్వయంగా కొన్ని గ్రామాల్లో తనిఖీలకు కూడా వెళుతున్నాం. తప్పకుండా నూరుశాతం పన్నులు వసూలు చేసి లోపాలను సరిచేస్తాం.

-వసుమతి, ఇన్‌ఛార్జి డీపీవో, నెల్లూరు

లిఫ్ట్ ఇస్తానని.. నగదు దోపిడీ

నెల్లూరు (నేర విభాగం): లిఫ్ట్ ఇస్తానని ఓ వృద్ధుడ్ని బైక్ ఎక్కించుకుని దారి మళ్లించి బ్యాగులోని నగదును దుండగుడు దోచుకెళ్లిన ఘటన దర్గామిట్ట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. ఓ వృద్ధుడు నెల్లూరు గ్రామీణ మండలంలోని కొత్తూరుకు వెళ్లేందుకు శనివారం కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఆటో కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ఎక్కించుకున్నాడు. మధ్యలో దారి మళ్లించి నెల్లూరుగ్రామీణ పోలీసు స్టేషన్ వీధిలోని ఓ స్కూలు సమీపంలోకి తీసుకెళ్లాడు. బ్యాగులోని నగదును దోచుకెళ్లాడు. బాధితుడు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసి దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ చంద్రశ్రీ వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కేరాఫ్ మెస్సర్స్ శ్రీవల్లి షిప్పింగ్ & ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాటు నెం.90/91, సర్వే నెం.85, మొదటి అంతస్తు, బ్లాకు-డి, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం-500012. శ్రీ పోలిన వెంకట రవి కిరణ్ (డైరెక్టర్), #58-21-7/1, ఎపిఎస్ఇబి కాలనీ, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం (రూరల్), విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-500027. శ్రీమతి పోలిన పావని (డైరెక్టర్), # 58-21-7/1, ఎపిఎస్ఇబి కాలనీ, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం (రూరల్), విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-500027. శ్రీ తుంపటి అధికారి, #28-1-90/11, శాంతినగర్, 5వ లేన్, డా॥విజయ భాస్కరరెడ్డి గారి ఇంటి ఎదురుగా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534001. డిమాండ్ నోటీసు తేది: 05-09-2022

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.28.08.2022 నాటికి రూ.2,78,35,568.74 పై + తేది.29.08.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.15-12-2025 నాటికి రూ.4.10 కోట్లు + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ముసుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:

1) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.976/2000, తేది.06.07.2000 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
2) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1606/2004, తేది.08.10.2004 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
3) జాయింట్ ఎస్ఆర్ఓ ఏలూరు, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.11941/2016 ఆఫ్ 24.12.2016, రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.373/2021, తేది.11.01.2021 తో కలిపి చదువబడే రిజిష్టర్డ్ సప్లిమెంటరీ అగ్రిమెంట్ నెం.11941/2016, తేది.24.12.2016 ప్రకారం, యస్ఆర్ఓ ఏలూరు.
4) రిజిష్టర్డ్ మెమోరాండం ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.1214/2019, తేది.27.05.2019 ప్రకారం, యస్ఆర్ఓ నాయుడుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ఒరిజినల్)

షెడ్యూలు-ఎ: తిరుపతి జిల్లా, యస్ఆర్ఓ నాయుడుపేట, ఒజిలి మండలం, వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయితీ, రాజుపాలెం గ్రామం, సర్వే నెంలు.13-1, 15-1, 1-1పి, 14-1, 14-2, 14-2బి, 19-1, 19-2, 19-3, 21-1 మరియు 21-2లోని 7,42,625.4 చ॥గ॥లకు సమానమైన ఎ.153.43.1/2 సెంట్లు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: నేషనల్ హైవే 5 (ప్రస్తుతం ఎన్‌హెచ్-16), దక్షిణం: గవర్నమెంట్ డొంక మరియు ఇతరుల భూమి, పడమర: పెదపరియ గ్రామం, ఉత్తరం: టి.వి.రామ్మూర్తి నాయుడు మరియు ఇతరుల భూమి.

షెడ్యూలు-బి: శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున గల సర్వే నెం.13-1, 15-1, 1-1పి, 14-1, 14-2, 14-2బి, 19-1, 19-2, 19-3, 21-1 మరియు 21-2 లోని మొత్తం 20,388.75 చ॥గ॥లను 69 ప్లాట్లుగా (1188, 1189, 1190, 1200, 1201, 1202, 1203, 1204,1049, 1048,1047,1046,1045,1044,1043, 1042, 1050, 1051, 1052, 1053, 1037,1036, 1035, 1034,1033, 1032, 1031, 1030, 230, 231,232, 233, 234, 235, 236, 237, 238, 239, 240, 101, 100, 96, 97, 98, 99, 79, 1377, 1378, 1376, 1379, 77, 78, 80, 81, 82, 83, 84, 85, 86, 87, 88, 89, 90, 91, 92, 93, 94, 95, 10) విభజించబడినది వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నకు తనఖా చేయబడిన సమాన తనఖాలో వున్న 22 ప్లాట్లు 6328.02 చ॥గ॥ల కొలతలతో గల ఐటెమ్ నెం.1 నుండి 20 వరకు గల ప్లాట్లు శ్రీ తుంపటి అధికారి, తండ్రి : లేటు టి.తాతయ్య గారి పేరున కలదు.

గమనిక : ప్లాట్ నెం.1033 మరియు 1034 లు చివరిగా తేది.14.12.2023న జరిగిన వేలంలో అమ్ముడయ్యాయి, వీటిని మినహాయించి.

ఐటెమ్ నెం.1(ఆస్తి ఐడి:SBIN00000PLOT230): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.230లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.231, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.229, ఉత్తరం: ప్లాటు నెం.241.

రిజర్వు ధర : రూ.12,24,000/- ధరావత్తు : రూ.1,22,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.2 (ఆస్తి ఐడి:SBIN00000PLOT232): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.232లోని 336.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.233, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.231, ఉత్తరం: ప్లాటు నెం.239.

రిజర్వు ధర : రూ.12,24,000/- ధరావత్తు : రూ.1,22,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.3 (ఆస్తి ఐడి:SBIN00000PLOT233): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.233లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.234, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.232, ఉత్తరం: ప్లాటు నెం.238.

రిజర్వు ధర : రూ.9,18,000/- ధరావత్తు : రూ.91,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.4 (ఆస్తి ఐడి:SBIN00000PLOT234): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.234లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.235, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.233, ఉత్తరం: ప్లాటు నెం.237.

రిజర్వు ధర : రూ.12,96,000/- ధరావత్తు : రూ.1,29,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.5 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1030): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1030లోని 241.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1029, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1031.

రిజర్వు ధర : రూ.7,38,000/- ధరావత్తు : రూ.73,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.6 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1031): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1031లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1028, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1030, ఉత్తరం: ప్లాటు నెం.1032.

రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.7 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1032): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1032లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1027, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1031, ఉత్తరం: ప్లాటు నెం.1033.

రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.8 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1035): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1035లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1024, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1034, ఉత్తరం: ప్లాటు నెం.1036.

రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.9 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1036): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1036లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1023, దక్షిణం: ప్లాటు నెం.1035, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1037.

రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.10 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1037): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1037లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1022, దక్షిణం: ప్లాటు నెం.1036, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1038.

రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు : రూ.61,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.11 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1188): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1188లోని 275.61 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1189, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.8,37,000/- ధరావత్తు : రూ.83,700/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.12 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1189): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1189లోని 234.08 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1190, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1188.

రిజర్వు ధర : రూ.7,11,000/- ధరావత్తు : రూ.71,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.13 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1190): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1190లోని 268.88 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1200, దక్షిణం: ప్లాటు నెం.1191, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1189.

రిజర్వు ధర : రూ.8,19,000/- ధరావత్తు : రూ.81,900/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.14 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1202): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1202లోని 654.13 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1203.

రిజర్వు ధర : రూ.18,00,000/- ధరావత్తు : రూ.1,80,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.15 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1203): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1203లోని 577.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1202, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1204.

రిజర్వు ధర : రూ.15,84,000/- ధరావత్తు : రూ.1,58,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.16 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1204): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1204లోని 515.67 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1203, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1205.

రిజర్వు ధర : రూ.14,13,000/- ధరావత్తు : రూ.1,41,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.17 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1376): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1376లోని 272.51 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1379, దక్షిణం: ప్లాటు నెం.1377, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రహరీగోడ.

రిజర్వు ధర : రూ.5,74,000/- ధరావత్తు : రూ.57,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.18 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1377): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1377లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1378, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1376.

రిజర్వు ధర : రూ.4,46,000/- ధరావత్తు : రూ.44,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.19 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1378): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1378లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1377, ఉత్తరం: ప్లాటు నెం.1379.

రిజర్వు ధర : రూ.4,46,000/- ధరావత్తు : రూ.44,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెమ్ నెం.20 (ఆస్తి ఐడి:SBIN00000PLOT1379): ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సన్‌సిటీ నందు ప్లాటు నెం.1379లోని 394.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1378, పడమర: ప్లాటు నెం.1376, ఉత్తరం: ప్రహరీగోడ.

రిజర్వు ధర : రూ.8,31,000/- ధరావత్తు : రూ.83,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:07-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హాజరైన భక్తులు

కోనలో వేడుకలు

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోనలో శనివారం స్వామి, అమ్మ వార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. రాత్రి తిరుచ్చి ఉత్సవంతో పాటు సహస్రదీపాలంకార సేవ వైభవంగా జరిగింది. భక్తుల ఏర్పాట్లను ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

నిత్యాన్నదానానికి విరాళం

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోన దేవస్థాన శాశ్వత నిత్యాన్నదాన సత్ర నిర్వహణకు ఇందుకూరుపేట మండలం గమళ్లపాళెనికి చెందిన పెంచలనరసయ్య రూ.51,381... ఆత్మకూరు మండలంలోని నరసాపురానికి చెందిన సుబ్బారెడ్డి రూ.50 వేల విరాళాన్ని వేర్వేరుగా ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. దాతలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : కోట మండలం విద్యానగర్ గాంధీ బొమ్మ కూడలి వద్ద రేడియం సూచిక బోర్డు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – విజయ్, వాహనచోదకుడు

సమాధానం : పరిశీలించి ఏర్పాటు చేస్తాం. – మల్లికార్జునరావు, ర.భ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం పొట్లపూడి సమీపంలో కాలువకు ఇరుపక్కలా గోడ లేదు. వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదం తప్పదు. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. – రమేశ్, పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు ఎస్సీ కాలనీలో మంచినీటి కొళాయిలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ట్యాపులు లేక నీరు వృథాగా పోతుంది. – రమణయ్య, స్థానికుడు

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – విరిత, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని ఉలవరపల్లిలో విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై గత పదిహేను రోజులుగా వెలగడం లేదు. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? ఇందుకూరుపేట మండలం లేబూరులోని పంట కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి అధ్వానంగా ఉంది. – హరి, రైతు

✓ పరిశీలించి పూడిక తీయిస్తాం. – విజయ భాస్కర్, ఇరిగేషన్ డీఈఈ

ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల వెల్లువ

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న తెదేపా నాయకులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఇఫ్కో కిసాన్‌సెజ్‌లో పరిశ్రమలు వెల్లువగా వస్తున్నాయని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చి మండలం నాగాయగుంటలో రూ.70లక్షల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శనివారం జరిగాయి. ఆమె మాట్లాడుతూ టాటా గ్రూప్ రూ.6,675 కోట్లతో పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఇరవై నెలల్లో నాగాయగుంటలో రూ.30.50 లక్షలతో తాగునీటి పైపులైన్, రూ.15 లక్షలతో ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్లు వేయించామన్నారు. కొత్తకొండూరు పాళెంలో రూ.15 లక్షలతో సాగునీటికోసం బావి మంజూరు చేయించి రైతుల సాగునీటి అవసరాలు తీర్చామన్నారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు చందు, నారాయణ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

పోగొట్టుకున్న ల్యాప్‌టాప్ అందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: బస్సులో ల్యాప్‌టాప్ మరిచిపోయి వెళ్లిన ప్రయాణికుడికి తిరిగి అందించి ఆర్టీసీ ఆన్‌కాల్ డ్రైవర్ మల్లికార్జున నిజాయితీ చాటుకున్నారని డీఎం లక్ష్మీ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బాధితుడు మరిచిపోయిన ల్యాప్‌టాప్‌ను శనివారం అందజేశారు. వారు మాట్లాడుతూ.. జొన్నవాడ ప్రాంతానికి చెందిన ఓ ప్రయాణికుడు శుక్రవారం రాత్రి తిరుపతి నుంచి నెల్లూరుకు వచ్చేందుకు గూడూరు డిపో బస్సెక్కారు. నెల్లూరులో దిగి వెళ్లేటప్పుడు ల్యాప్‌టాప్ మరిచిపోయారు. డ్రైవర్ మల్లికార్జున గమనించి ఆర్టీసీ సెక్యూరిటీ విభాగంలో అందించి విషయం తెలిపారు. ఆ ప్రయాణికుడు కాసేపటికి గుర్తించి గూడూరు డిపోకు వచ్చి అధికారులకు విషయం చెప్పారు. వివరాలు ఆరా తీసి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. దీంతో ఆర్టీసీ డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విడవలూరు కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలం గంగవరంలోని ఇంజినీరింగ్ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలు, నైపుణ్యాలను ప్రస్తుత విద్యార్థులకు తెలియజేయాలన్నారు.

విచ్చలవిడిగా గొలుసు దుకాణాలు

ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

న్యూస్‌టుడే, పొదలకూరు, మనుబోలు

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం గొలుసు దుకాణాల్లో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు.. ఎక్కడ చూసినా చిన్న దుకాణాల్లో మద్యం విక్రయిస్తున్నారు.. తీర ప్రాంతాల్లో దందా ఎక్కువగా జరుగుతోంది.. సెలవు రోజుల్లో సరదాగా గడిపేందుకు వచ్చిన వారు మద్యం తాగి ప్రాణాలు కోల్పోతున్నారు.. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది.. ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా వసూలు చేస్తున్నారు. కోల్‌కత- చెన్నై జాతీయ రహదారితో పాటు నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి పరిధిలోని గూడూరు, సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల పరిధిలో మద్యం గొలుసు దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. చెముడుగుంట పంచాయతీ అనుబంధ గ్రామమైన బురాన్‌పూర్‌లో అయిదు మద్యం గొలుసు దుకాణాలున్నాయి. జాతీయ రహదారికి సమీపంలో ఉండడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

● పొదలకూరులో లైసెన్సు దుకాణాలు అయిదు ఉంటే గొలుసు దుకాణాలు 50 నుంచి 60కి పైగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలో 56 గ్రామాలున్నాయి. ఒకటి నుంచి రెండు, గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. లైసెన్సు దుకాణాల వారు రాత్రి పది గంటల వరకు నిర్వహిస్తే.. తరువాత గొలుసు దుకాణాల్లో అమ్ముతున్నారు. పొదలకూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పొదలకూరు, చేజర్ల, సైదాపురం, రాపూరు మండలాల్లో కలిపి 17 లైసెన్సు దుకాణాలున్నాయి. వాటికి అనుబంధంగా వందల సంఖ్యలో ఉండడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. కూలీ పనులు చేసుకొనే వారు సగం నగదు మద్యానికే వెచ్చిస్తుండడంతో ఆ కుటుంబాల్లో తరచూ వివాదాలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన పలు హత్యలు, వివాదాలతో పాటు పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారంతా మద్యం తాగి దారుణాలకు పాల్పడుతున్నారు.

పొదలకూరు: గొలుసు దుకాణంలో విక్రయిస్తున్న మద్యం

● బుచ్చిలో పగలు, రాత్రి లేకుండా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మైపాడు, కోడూరు, కృష్ణపట్నం ఇతర బీచ్‌ల వద్ద ఉన్న ప్రతి దుకాణంలో మద్యం అమ్ముతున్నారు. బుచ్చి, మినగల్లు, రేబాల, దామరమడుగు, కోవూరు, పోతిరెడ్డిపాళెం, ఇనమడుగు, పాటూరు, పడుగుపాడు, నార్త్‌రాజుపాళెం, గండవరం, కొడవలూరు, చంద్రశేఖరపురం, విడవలూరు, మైపాడు, కొత్తూరు, పల్లిపాడు, వెంకటాచలం, మనుబోలు, కసుమూరు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, గూడూరు, కోట, చిల్లకూరు మండలాల పరిధిలో భారీగా గొలుసు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో పట్టణాల నుంచి ఎక్కువ మంది కుటుంబ సమేతంగా గ్రామాలకు తరలివస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు గొలుసు దుకాణాలపై నిఘా పెట్టి విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

● పొదలకూరు ఎక్సైజ్ ఎస్సై అంజయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గొలుసు దుకాణాలు లేకుండా అరికడతామన్నారు. లైసెన్సు దుకాణాల్లో కూడా సమయ వేళలు పాటించేలా పర్యవేక్షిస్తామని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

చిల్లకూరు, బుచ్చి, న్యూస్‌టుడే: నేరాలను నియంత్రించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. చిల్లకూరు మండలంలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 14 ద్విచక్రవాహనాలు, ఆటో, మినీ ట్రక్కు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో సీఐలు కిషోర్‌బాబు, శేఖర్ బాబు, శ్రీనివాస్, ఎస్సై సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు. ● బుచ్చిలోని శాంతినగర్‌లో ఎస్పీ ఆదేశాల ప్రకారం నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ జరిగింది. స్థానికులతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

పాలిచర్లవారిపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

నీటి సమస్య పరిష్కరించండి

కలువాయి, న్యూస్‌టుడే: మండలంలోని పెన్నబద్దేవోలులో కొన్ని రోజులుగా నీటి సమస్యతో అవస్థలు పడుతున్నారని డీపీవో వసుమతికి జనసేన నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా డీపీవో శనివారం కలువాయికి వచ్చారు. జనసేన నాయకులు మనోహర్, పలువురు నాయకులు ఆమెతో మాట్లాడారు. మండలంలో డంపింగ్ యార్డులు పునర్నిర్మాణం చేయాలని కోరారు.

డీపీవోతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

నృత్యం చేస్తున్న హెబ్బాపటేల్

సినీ నటి హెబ్బాపటేల్ సందడి

కొడవలూరు, న్యూస్‌టుడే: నార్తురాజుపాళెం పరిధిలోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శనివారం వేడుకగా నిర్వహించారు.. సంక్రాంతి సంబరాల్లో సినీ హీరోయిన్ హెబ్బాపటేల్ పాల్గొని విజేతలకు విద్యార్థులకు బహుమతులిచ్చారు. మరో నటి రేణు ప్రియ, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పాల్గొన్నారు.

సూచిక బోర్డుల్లో వివరాలేవీ..!

పొదలకూరులో వీధుల పేర్లు తెలిపేందుకు ఏర్పాటు చేసిన సూచికలపై పేర్లు పూర్తిగా చెరిగిపోయాయి. దీంతో ఏ వీధికి ఎటు వైపు నుంచి వెళ్లాలో తెలియక పలువురు అవస్థలు పడుతున్నారు. పొదలకూరు-నెల్లూరు మార్గంలో ఉన్న టైలర్స్ కాలనీలో ఆరు వీధులు ఉండగా సూచికలపై పేర్లు లేని కారణంగా వాటిని గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించి సూచికలపై పేర్లను రాయించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

రోడ్డుపై నీటి ప్రవాహం

సైదాపురం మండల కేంద్రంలో పైపులైన్ లీకేజీతో నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఇక్కడి ఆసుపత్రి కూడలి వద్ద పైపుల నుంచి నీరు బయటకు రావడంతో గూడూరు-సైదాపురం ప్రధాన రోడ్డుపై నీరు చేరుతోందని దుకాణదారులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పైపు లీకేజీ వద్ద మరమ్మతులు చేపట్టి నీటి వృథా అరికట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సైదాపురం

కీలక మార్గం... అంధకారం

పడుగుపాడు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సెంట్రల్ లైటింగ్ నిర్మించారు. ప్రధాన రోడ్డులో పది రోజులుగా కొన్ని దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయి. వాటిలో కొన్ని మరమ్మతులకు గురై వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. సంబంధిత అధికారులు పరిశీలించి దీపాలు మరమ్మతులు చేసి రాత్రి సమయాల్లో వెలిగేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

గుంతలో పడితేనే స్పందిస్తారా..?

తోటపల్లిగూడూరు మండలం చింతోపు సమీపంలో కోడూరు ప్రధాన రోడ్డు పక్కనే గుంత ప్రమాదకరంగా ఉంది. 15 గ్రామాలకు పలు వాహనాల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల ద్విచక్రవాహనం పడి యువకుడు గాయపడ్డారు. అధికారులు స్పందించి గుంత వద్ద ప్రమాద సూచిక ఏర్పాటు చేయడంతో పాటు గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

వైకుంఠధామం అధ్వానం

మండలంలోని ఇనుకుర్తి ప్రధాన రోడ్డు వద్ద వైకుంఠధామం ముఖ ద్వారాన్ని ముళ్ల చెట్లు కమ్మేయడంతో అంత్యక్రియలు చేస్తున్న సమయంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. రెండు వేలకుపైగా జనాభా ఉన్న గ్రామంలో ఏడేళ్ల క్రితం శ్మశాన వాటిక నిర్మించారు. నిర్వహణ లేక ప్రాంగణం మొత్తం ముళ్ల చెట్లు పెరిగాయి. అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు మండలం వరిణిలో ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా రూ.30 లక్షల నిధులతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ, వైద్యురాలు విజయలక్ష్మి, సర్పంచి మల్లికార్జున పాల్గొన్నారు.

జీవాల అపహరణ

కలువాయి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మాదన్నగారిపల్లిలో గురువారం రాత్రి 35 జీవాలు అపహరణకు గురయ్యాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంజయ్యకు చెందిన 15 గొర్రెలు రూ.1.5 లక్షలు, రామయ్యకు చెందిన 20 మేకలు రూ.2 లక్షల విలువ చేస్తాయని వారు వాపోయారు. చుట్టుపక్కల కనిపించకపోవడంతో కలువాయి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని బాధితులు పేర్కొన్నారు.

పెరుగుతున్న కేసులు.. పట్టించుకోని వైద్యాధికారులు

● బుచ్చి పట్టణానికి చెందిన మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించింది. కుటుంబ సభ్యులు నెల్లూరులో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి గత నెల 2న మృతిచెందింది.

● రాపూరు మండల పరిధిలో ఒక గ్రామానికి చెందిన చిన్నారి జ్వరంతో ఆసుపత్రిలో చేరింది. వైద్య పరీక్షల్లో స్క్రబ్ టైఫస్‌గా తేలింది. చికిత్స పొందుతూ మరణించింది.

● మనుబోలు మండలంలోని గిరిజనకాలనీకి చెందిన బాలిక కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతోంది. గూడూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారించి వైద్యసేవలందిస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా నమోదైనవి	
కోవూరు	: 20
సర్వేపల్లి	: 18
వెంకటగిరి	: 9

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, మనుబోలు

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు స్క్రబ్‌టైఫస్ కేసులు పెరగడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. నల్లిని పోలిన ఓ చిన్న పురుగు బారినపడి పలువురు మృతిచెందారు. డెంగీ తరహాలో తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, గుండె నరాల వాపు వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే వ్యాధిగ్రస్థులు కోమాలోకి వెళ్లే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 79 మంది వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి..

❖ జ్వరం తగ్గకుంటే వైద్యులను సంప్రదించాలి.. ❖ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇళ్లలో పాత మంచాలు, పరుపులు, దిండ్లు వంటి వాటిని తీసివేయాలి. ❖ పురుగులు, కీటకాలు రాకుండా చూడాలి. పిల్లలకు కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలి. ❖ చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

❖ జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి మాట్లాడుతూ.. అనారోగ్యంతో వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరికైనా స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా ఉంటే ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. పీహెచ్‌సీల్లో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అందుకవసరమైన పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి.

'తీర్పుల ఉల్లంఘనపై చర్యలు తీసుకోండి'

విడవలూరు,నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: న్యాయస్థానాల తీర్పులు అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని తీరప్రాంత సంప్రదాయ మత్స్యకారుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు చిట్టిబాబు డిమాండ్ చేశారు. జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ లోకాయుక్త తీర్పు అమలుచేయనందున ఊటుకూరు రెవెన్యూ పరిధిలో సీఆర్‌జెడ్ భూములు, రిజర్వ్ ఫారెస్ట్, బకింగ్ కెనాల్, ఉప్పుటేరు వాగుల భూములు తదితర సహజ వనరుల భూములు వేల ఎకరాలను ఆక్రమించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు రోసిశెట్టి శివాజీ, ముత్యాలయ్య, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని కాపాడుకుందాం

గూడూరు పట్టణం, ముత్తుకూరు, పొదలకూరు, న్యూస్‌టుడే: కలువాయి మండలం రాజుపాలెం గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని అయిదు ప్రాంతాల్లో వేరువేరుగా పోటీలు నిర్వహించగా 242మంది పాల్గొన్నారు. వీరందరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించడమే కాక పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రోత్సాహక బహుమతులను ఇచ్చారు. ● తెలుగు సంస్కృతి సంప్రయాదాయలు కాపాడుకుందామని ఆదిశంకర వీసీ రామచంద్రం తెలిపారు. గూడూరులోని యూనివర్సిటీ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముందుగా విద్యార్థినులు భోగి మంటలు, పొంగళ్లు పెట్టి సందడి చేశారు.. ● ముత్తుకూరు, పొదలకూరులో జరిగిన రంగవల్లుల పోటీలు నిర్వహించగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

పొదలకూరులో వేసిన ముగ్గు

ఇనుప బంకు చోరీ

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు రాంనగర్ గేటు సెంటరులోని గృహనిర్మాణశాఖ కార్యాలయం వద్ద ఉన్న ఇనుప బంకును శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని బాధితుడు గురవయ్య పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారిస్తున్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా

సైదాపురం, న్యూస్‌టుడే: మండలంలోని సిద్దలకొండకు వెళ్లే రోడ్డు సమీపంలో శనివారం లారీ అదుపుతప్పి బోల్తాపడింది. కట్టెల లోడుతో వెళుతున్న లారీ ఆ మార్గంలోని లోతైన గుంతల్లో పడి ప్రమాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సైదాపురం-డేగపూడి రోడ్డుకు నిధులు మంజూరైనా గత పాలకులు చేసిన నిర్లక్ష్యంతో వాహన చోదకులకు ఇక్కట్లు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరులోని టీఎన్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ రకాల ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్జేడీ పద్మ, వైకేఆర్ అండ్ కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసూన, సీఐ సుధాకర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతి అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్

పరిసరాల శుభ్రత పాటిద్దాం

కోవూరు, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని పోతిరెడ్డిపాలెం ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో స్వచ్ఛ సంక్రాంతి సందర్భంగా శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

క్రీడల్లో సత్తాచాటాలి

సైదాపురం, న్యూస్‌టుడే : మండలంలోని కలిచేడు మైకామైన్ ఉన్నత పాఠశాలలో శనివారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా యువతకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇందుకోసం మైకామైన్ గనుల యజమానులు సహాయ సహకారాన్ని అందించారు. ఈనెల 17 వరకు ఈపోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గనుల యజమానులు యాచేంద్ర, ప్రణయ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

దారంతా గుంతలు.. వాహనదారులకు గాయాలు

ముత్తుకూరు మండలం పిడతాపోలూరు నుంచి బ్రహ్మదేవి వెళ్లే రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు గుంతల వద్ద అదుపు తప్పి పడి గాయాలపాలవుతున్నారు. ఇటీవల రాత్రి సమయాల్లో రెండు ప్రమాదాలు జరిగాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను తాత్కాలికంగా మట్టితోనైనా పూడ్చాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అన్నీ రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షరాలు డాక్టర్ రోహిణి తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మహిళలకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించడం అభినందనీయమని చెప్పారు.

విజేతకు బహుమతి ఇస్తున్న డాక్టర్ రోహిణి

యూఎఫ్ఎస్ సర్వేతో సేవలు సులభతరం..!

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, మనుబోలు

ప్రభుత్వ పథకాల అవసరం ఉన్నవారు ఎందరు, ఎంతమంది ఏ విధమైన అవసరాలకు ఎదురుచూస్తున్నారో పక్కాగా తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్) కొనసాగుతోంది.

కుటుంబం, వారి స్థిర, చరాస్తులు, విద్యార్హతలు జీవన విధానం వంటి అన్ని వివరాలను ఒకే సర్వేలో తెలుసుకోనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం విద్య, ఉద్యోగ, వృత్తి వివరాలను పక్కాగా సేకరించనుంది. ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక యాప్ ఆధారంగా పౌరసేవలు, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనతోపాటు పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయడానికి మార్గం సుగమం కానుందని ప్రభుత్వం భావిస్తోంది. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని సచివాలయాల్లో చురుగ్గా కొనసాగుతోంది.

బిరదవోలులో వివరాలు నమోదు చేస్తున్న సచివాలయ సిబ్బంది

నియోజకవర్గాల వారీగా సచివాలయాలు	
గూడూరు	: 75
కోవూరు	: 89
సర్వేపల్లి	: 81
వెంకటగిరి	: 52

ఎంపీడీవో పర్యవేక్షణలో..

గ్రామాల్లో యూఎఫ్ఎస్ సర్వే ప్రక్రియను డిసెంబరు 20 నుంచి సచివాలయ సిబ్బంది ఆయా పంచాయతీల్లో నిర్వహిస్తున్నారు. ఒక్కో ఉద్యోగి 200 కుటుంబాల సర్వే పూర్తి చేయాల్సి ఉంటుంది. కొన్ని అవాంతరాల నేపథ్యంలో ప్రభుత్వం ఫిబ్రవరి నెలాఖరు వరకు పొడిగించింది. గతంలో జరిగిన వివిధ సర్వేల్లో నమోదు కాని వారు ఇందులో నమోదవుతారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రతి కుటుంబానికి ప్రయోజన కార్డు అందజేస్తారు. భవిష్యత్తులో ఆయా పథకాలకు అర్హత పొందుతారు.

యాప్‌లో ఏముంటాయంటే ..

పౌరుడి వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక వివరాలు, విద్యానైపుణ్యం, ఉపాధి, కుటుంబ స్థాయి వివరాలు, ఈకేవైసీ ఆధార్ కార్డుతో సహా అన్ని వివరాలు పూరించాలి. సభ్యులిచ్చే వివరాల్లో తప్పు లుంటే ప్రభుత్వ పథకాలకు దూరమవుతారు. యాప్‌లోని ప్రతి అంశాన్ని పూర్తి చేసి ధ్రువీకరణ అనంతరం పత్రాలు అందజేయాలి. ఉదాహరణకు భూములుంటే పట్టాదారు పాసుపుస్తకం నకలు, విద్యార్హత ధ్రువ పత్రాలు జతపరచాలి. ఈ విధంగా సంతకాలు, వేలి ముద్రలతో ఇంటి యజమానితో పాటు సభ్యులందరి సమాచారం అందులో నమోదు కావాలి.

(c) eenadu

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నూతన కార్యవర్గ సభ్యులు

నెల్లూరు (క్రీడా విభాగం): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. అధ్యక్షుడిగా స్నేహసురేష్, కార్యదర్శిగా శీగు రమేష్, ట్రెజరర్‌గా తిరుపతి శేఖర్, గౌరవాధ్యక్షుడిగా గాలి రమురామనాయుడుతో ఇంటర్నేషనల్ వాకర్స్ గవర్నర్ నలబోలు బలరామయ్యనాయుడు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో నేతాజీ సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామచంద్రారెడ్డి, పొకొల్లు రామవరెడ్డి, అనంతరామారావు, రఘురామ్, మదిరాజ్, మాజీ అధ్యక్షులు పొబోలు వెంకట సత్యనారాయణ, వెలూరు రంగారావు పాల్గొన్నారు.

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

కనకమ్మకు భారతరత్న ఇవ్వాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు పొణకా కనకమ్మకు భారతరత్న ఇవ్వాలని పొణకా కనకమ్మ ఆశయసాధన సమితి, దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి అధ్యక్షుడు వేమారెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికల విద్య కోసం వందేళ్ల క్రితం కనకమ్మ తన ఆస్తులను దానం చేశారని, వాటి విలువ ప్రస్తుతం రూ.2500 కోట్లు ఉంటుందని తెలిపారు. సమాజానికి ఎంతో సేవ చేసిన ఆమెకు భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి ద్వారా ఇవ్వనున్న అవార్డు గ్రహీతలను ప్రకటించారు. కార్యక్రమంలో సంధానీబాషా, సురేంద్రనాథ్‌రెడ్డి, భాస్కరరెడ్డి, లక్ష్మీప్రసాద్, జయప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏటి పండగకు ఏర్పాట్లు చేయండి: కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్): సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నగరంలో ఏటి పండగను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీ నిర్వహించనున్న ఏటి పండగకు ముందస్తు ఏర్పాట్లపై పెన్నా నది తిక్కన పార్కు సమీపంలోని పరీవాహక ప్రాంతాన్ని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, ఆర్డీవో అనూషతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటి పండగను గతంలో కంటే వైభవంగా చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కనిపించే కళారూపాలు, ఆటలు, పాటలు తదితర కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునేలా ఏర్పాటుచేయాలన్నారు. వివిధ ప్రాంతాల సంస్కృతులు ప్రతిబింబించేలా వేదికలు తయారుచేయాలన్నారు. దేవాలయాల నమూనాలు, మహిళా సంఘాల ద్వారా రంగవల్లులు, హస్తకళల స్టాళ్లు, ఫన్, గేమింగ్ జోన్ ఏర్పాటుకు స్థలాన్ని కల్పించాలని కమిషనర్ నందన్‌కు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను సింహపురి మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డికి అప్పగించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

ఆయుర్వేద వైద్యశాల భవనానికి శంకుస్థాపన

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హయాంలో రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం మాదరాజుగూడూరులో రూ.30 లక్షలతో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనం పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయకుమార్, గ్రామ సర్పంచి సీహెచ్ వెంకటేశ్వర్లుయాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బస్సులు కిటకిట.. ప్రయాణం కటకట

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు రద్దీగా మారాయి. విద్యాలయాలకు సెలవులివ్వడంతో విద్యార్థులు పల్లె బాట పట్టారు. వేలాదిగా వస్తున్న ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక ఊరెళ్లేందుకు నానాకష్టాలు పడుతున్నారు. బస్సు వస్తే చాలు పరుగెత్తి ఎక్కుతున్నారు. కడప, రాజంపేట, కర్నూలు, తిరుపతి, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ ప్రాంతాలకు రద్దీ ఎక్కువగా ఉంది. దూర ప్రాంతాలతో పాటు గ్రామాలకు కూడా బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. రాపూరు, పెంచలకోన, గూడూరు, పామూరు మార్గాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల కొద్దీ వేచి ఉంటున్నారు. సాధారణ బస్సులు తప్ప ప్రత్యేక బస్సులు లేకపోవడంతో నానా పాట్లు పడుతున్నారు. ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు విద్యాసంస్థలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. ఈమేరకు బస్సులు నడుపుతామని ముందే ఆర్టీసీ అధికారులు ప్రకటించినా వేయలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గమ్యస్థానానికి వెళ్లే బస్సు రాగానే సీటు పెట్టుకునేందుకు ఎగబడుతున్నారు. కిటికీల్లో నుంచి ఎక్కుతున్నారు. అద్దాల్లో నుంచి సీట్లు పెట్టుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు.

బస్సు ఎక్కేందుకు పోటీపడుతూ..

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: పొదలకూరు రోడ్డు పోలీసు కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – సుబ్బారావు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

? ఇరుగాళమ్మ సంఘంలో పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్ల మధ్య గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. – సుబ్బమ్మ, స్థానికురాలు

✓ పందులను నగరానికి దూరంగా తరలించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

పద్యాలు రాస్తున్న బాలలు

వేమన పద్యాలపై విద్యార్థులకు పోటీలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం వేమన పద్యాలపై విద్యార్థులకు రాత పోటీలు నిర్వహించారు. నగరంతోపాటు ముత్తుకూరులోని పలు పాఠశాలల్లో జరిగాయి. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షుడు సురమౌళి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వేమన జయంతి వేడుకలు నిర్వహిస్తామని, ఆరోజు విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వేదిక నాయకులు రత్నం, నర్మద, పద్మజ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చెస్ క్రీడాకారులకు అభినందనలు

క్రీడాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయిలో చెస్ రేటింగ్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర చదరంగ సమాఖ్య ప్రధాన కార్యదర్శి వై.సుమన్ పేర్కొన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ ఫిడే ర్యాపిడ్ చెస్ రేటింగ్ పోటీల్లో నగరానికి చెందిన క్రీడాకారులు రాసపుత్ర మోక్ష, రాసపుత్ర నేహ ప్రతిభ చూపారు. వీరికి శనివారం స్టోన్‌హౌస్‌పేటలో అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుమన్ మాట్లాడుతూ చిన్నవయసులోనే అంతర్జాతీయ ఫిడే రేటింగ్ పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రదర్శన ఇస్తున్నారని కొనియాడారు. క్రీడాకారులకు శిక్షణ ఇప్పిస్తున్న ఎస్వీ చెస్ అకాడమీ నిర్వాహకులు ఎస్.వంశీకృష్ణ, సుధాశ్రీని అభినందించారు.

150మందికి చేతిరాతపై శిక్షణ

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: నగరంలోని బీవీనగర్ సిద్ధార్థ బీఈడీ కళాశాలలో శనివారం చేతిరాతపై శిక్షణ జరిగింది. 50 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అచరిత్వ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పీజీడీ కృపాల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిద్దాం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ బాబు నాయుడు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత సంధ్య, వైస్ ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాం: మంత్రి

ఊయలలు ఊపుతున్న మంత్రి నారాయణ

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం 42వ డివిజన్ కోటమిట్టలోని అమీన్‌నగర్ పార్కు, 46వ డివిజన్ పణతుల వారి వీధిలో సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని 47 పార్కుల్లో 40 ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌ను సీఎస్సార్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించేందుకు ఎంపీ సీఎం రమేష్ ముందుకొచ్చారన్నారు. రూ.4.50 కోట్లు సీఎస్సార్ నిధులు అదానీ గ్రూప్ ఇవ్వనుందన్నారు. మూడు మదర్ ప్లాంట్ల పరిధిలో 60 మినీ ప్లాంట్లు ప్రారంభించినట్లు వెల్లడించారు. రోజుకు మూడు లక్షల లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వైవో నందన్, కార్పొరేటర్ కరిముల్లా, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, నాయకులు తాళ్లపాక అనూరాధ పాల్గొన్నారు.

గుంతలు.. దోమల కేంద్రాలు

నగరంలోని దర్గామిట్ట తితిదే దేవస్థానం వద్ద ప్రధాన మార్గం వెంబడి పెద్ద గుంత పడింది. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి నీరు నిలబడింది. ఇది దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. అలాగే రేబాల వీధి సమీపంలో మ్యాన్‌హోల్ ఉన్న చోట నిలిచిన నీటిలో దోమలు పెద్దఎత్తున ఉన్నాయి. దీంతో నగర వాసులు విషజ్వరాల బారిన పడుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

శునకమా.. కరవకే!

నగరంలో శునకాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఏ వీధిలో చూసినా గుంపులుగా తిరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులతో పాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలు వీధుల్లో తిరిగితే కుక్క కాటుకు గురి కావాల్సిందే. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

పారిశుద్ధ్యం అధ్వానం.. రోగాల భయం

మినీబైపాస్ రోడ్డులోని శ్రీహరినగర్‌లో కాలువలు శుభ్రతకు నోచుకోవడం లేదు. ఖాళీ స్థలంతో పాటు కాలువలో వ్యర్థాలు చేరడంతో దుర్వాసన వస్తోంది. పశువులు ప్లాస్టిక్ కవర్లు తింటున్నాయి. దుర్గంధం కారణంగా రోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

వెలగని వీధి దీపాలు.. పట్టని అధికారులు

నగరంలోని పొగతోటలోని మూన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్ సమీపంలోని వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ఆసుపత్రులు ఉండడంతో నిత్యం జనసంచారం ఉంటుంది. రాత్రిళ్లు అంధకారంలో వీరు ఇబ్బందులు పడుతున్నారు.



– న్యూస్‌టుడే, నెల్లూరు (ఏసీనగర్)

వామ్మో.. ఇవేం రోడ్లు?

నగరంలో రోడ్లపై ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. రామలింగాపురం సెంటర్‌లో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలకు మరమ్మతులు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.– న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్)

అసంపూర్తి నిర్మాణం.. సిబ్బందికి కష్టం

న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్): నగరంలోని రామలింగాపురంలో జలవనరుల శాఖ కార్యాలయాలకు నిర్మిస్తున్న భవనం ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. 2021 సంవత్సరంలో వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్లతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. ఒక అంతస్తు వరకు నిర్మించగా.. బిల్లులు ఇవ్వకపోవడంతో నిలిపివేశారు. మూడేళ్లుగా రాకపోవడంతో గుత్తేదారు 2024లో కోర్టుకు వెళ్లగా వచ్చాయి. అనంతరం పనులు రద్దు చేయించుకోవడంతో ఆగిపోయాయి. దీంతో శిథిల భవనంలో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణానికి రూ.6 కోట్లతో ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతి రాగానే పనులు చేస్తామని డీఈ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఖాళీ స్థలాలు వ్యర్థాల గుట్టలు

ప్రజలకు అగచాట్లు.. పట్టించుకోని అధికారులు

పొట్టేపాలెం రోడ్డు పక్కన వేసిన భవన వ్యర్థాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో వేయడంతో మురుగునీటి ప్రవాహం సాగడం లేదు. రహదారుల పక్కన వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రాత్రిళ్లు వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు అక్రమార్కులు చెరువుల్లో వేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇలాగే నెల్లూరు చెరువులో వెలుస్తున్నాయి. ఈపరిస్థితులను నియంత్రించేందుకు ఉద్దేశించిన నిబంధనలు అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు.

ఇవీ నిబంధనలు: భవనాన్ని కూల్చే సమయంలో వచ్చిన మట్టి, ఇటుకలు, కాంక్రీటు, ఇనుము, చెక్క వంటి వ్యర్థాలను రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాల్లో పడేయడాన్ని ప్రభుత్వం నిషేధించింది. ప్రభుత్వ స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో పోయకూడదు. ఎక్కడైనా వేయాలంటే యజమాని లేదా గుత్తేదారు ముందుగా నగరపాలక సంస్థ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. ప్రత్యేకంగా సీఅండ్ డీ (కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్) చట్టం ప్రకారం.. వ్యర్థాల సేకరణ, రవాణా వంటి ఏర్పాట్లు చేసుకోవాలి. నిబంధనలు పాటించకపోతే జరిమానా విధించే అవకాశం ఉంది.

జరుగుతుందిలా..

నగరంలో 1.50 లక్షలకు పైగా గృహాలు, 500 వరకు అపార్టుమెంట్లు ఉన్నాయి. శివారు ప్రాంతంలో కొత్త కట్టడాల నిర్మాణం ఊపందుకుంది. నగరంలో రోజూ పదుల సంఖ్యలో పాత భవనాలు పడగొడుతున్నారు. వీటి వ్యర్థాలను పొట్టేపాలెం, నెక్లెస్, పొదలకూరు రోడ్డు ప్రాంతాలతో పాటు నెల్లూరు చెరువులో రాత్రి సమయాల్లో పోస్తున్నారు. రహదారంతా పరుచుకోవడంతో దుమ్ము, ధూళి వ్యాపించి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు కనిపించక వాహనచోదకులు పడిపోతున్నారు. కాలువల సమీపంలో వేయడంతో మురుగునీరు పారడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చెరువుల్లో వేసి పూడుస్తున్నారు. ఆతరువాత అక్కడ నిర్మాణాలు చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ నందన్ వివరించారు.

వైకాపా ఆందోళన

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: సోమశిల జలాశయం పరిస్థితిని తెలుసుకోడానికి వెళుతున్న వైకాపా నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. తొలుత నోటీసులు జారీ చేసిన పోలీసులు.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, తదితర నాయకులను అరెస్టు చేశారు. ఈ క్రమంలో తోపులాట, వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. కార్యక్రమంలో వైకాపా నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించిన కాకాణి తదితరులు

నరసింహుడి సేవలో దత్తేశ్వరానంద భారతి

దత్తేశ్వరానంద భారతికి శేష వస్త్రాలు బహూకరిస్తున్న ఆలయ అధికారులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై ఉన్న వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం కుర్తాళం పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామి దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం నరసింహస్వామి, ఆదిలక్ష్మీ అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

నెల్లూరు(దుర్గామిట్ట): నగరంలోని పలు ఆలయాలను దత్తేశ్వరానంద భారతి స్వామి సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుకళల పరమేశ్వరి, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానాల్లో పూజలు చేశారు. ఈవో గిరికృష్ణ, ఆలయ కమిటీల సభ్యులు స్వాగతం పలికారు.

శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానము

మూలాపేట, నెల్లూరు నగరము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. ఫోన్: 0861 - 2348038

సీల్డ్ టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరము మూలాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానము నందు బ్రహ్మోత్సవముల ఏర్పాట్లు కొరకు ఈ క్రింది తెలిపిన వివరములు సీల్డ్ టెండర్లు తేది: 19-01-2026 సోమవారం ఉదయం 11.00 గం॥లకు దేవదాయ శాఖ అధికారుల సమక్షములో పై దేవస్థాన కార్యాలయము నందు జరుగును. టెండరుదారుల సమక్షములో సీల్డ్ టెండర్లు తెరవబడి తక్కువ టెండరుదారుని పేరు ఉన్నతాధికారుల ఆమోదము కొరకు పంపబడును. సీల్డ్ టెండరులో పాల్గొను వారు ప్రథమ ధరావతు చెల్లించి ఆయా ఐటములు చూపబడిన టెండరు ఫారములు నింపి సీల్డ్ కవర్లో ఏ టెండరు వేయుచున్నారో కవరుపై వ్రాసి బాక్సు నందు వేయవలెను.

ఐటమ్-I

వ నెం.	టెండరు వివరములు	లైసెన్సు కాలపరిమితి	టెండరు ధరావతు
1.	బ్రహ్మోత్సవములలో లైటింగ్ ఏర్పాటు చేయుట	తేది:	5000/-
2.	బ్రహ్మోత్సవములలో క్లాత్ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు	10.02.2026	5000/-
3.	బ్రహ్మోత్సవములలో శానిటేషన్, సెక్యూరిటీ ఉత్సవ మోత కాపులు	నుండి తేది:	5000/-
4.	బ్రహ్మోత్సవములలో వైరర్స్ ఏర్పాటు చేయుట	22.02.2026	5000/-
5.	సున్నము, కలర్ పెయింటింగ్స్ మెటీరియల్స్ సప్లై	వరకు	5000/-
6.	వైట్ వాషింగ్ మరియు కలర్ పెయింటింగ్స్ వేయుటకు లేబరు ఏర్పాటు	13 రోజులు	5000/-

ఇతర వివరములు దేవస్థాన కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

సం/- ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, కార్యనిర్వహణాధికారి

వేదాయపాలెం పరిధిలో కార్డన్‌సెర్చ్

నెల్లూరు (వేదాయపాలెం): వేదాయపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం.గిరిధర్ ఆ ధ్వర్యంలో చిన్నబజారు, నవాబుపేట, దర్గామిట్ట, వేదాయపాలెం, బాలాజీనగర్ స్టేషన్ల సీఐలు కోటేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, కల్యాణ్ రాజు, కె.శ్రీనివాసరావు,సాంబశివ రావు, ఎస్సైలు పాల్గొన్నారు.

పేద ప్రజల వైద్యానికి రూ.లక్ష విరాళం

నెల్లూరు(స్టోన్ హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు ఏసీనగర్‌కు చెందిన పంచాంగుల ఆంజనేయ ప్రభు రూ.లక్ష విరాళం అందించారు. వైద్యశాలలో శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేశ్వరరావుకు ఈ విరాళం చెక్కు అందజేశారు. పేదలకు ఈసొమ్ము వినియోగించాలని సూచించారు.

వృద్ధురాలి ఆచూకీ లభ్యం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: అదృశ్యమైన వృద్ధురాలిని సంరక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా వలిగొండకు చెందిన పి.బాలమ్మ ఈ నెల ఒకటో తేదీన చెన్నైలోని కుమారుడిని చూసేందుకు మరో కుమారుడు నరసింగరావుతో కలిసి చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరారు. రెండో తేదీ తెల్లవారు జామున ఆమె నెల్లూరులో దిగి ఎటో వెళ్లిపోయింది. ఈ మేరకు నరసింగ రావు నెల్లూరు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై హరిచందన కేసు నమోదు చేసి సాంకేతికత ఆధారంగా వృద్ధురాలు బీవీ నగర్‌లోని మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్టులో ఉన్నట్లు గుర్తించారు. ఆమెను సంరక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

గృహకల్ప ఇళ్లు.. శిథిల గూళ్లు

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగరంలోని ఇరుగాళమ్మ సంఘంలో రాజీవ్ గృహకల్ప ఇళ్లు శిథిలం కావడంతో వాటిలోని ప్రజలు నిత్యం భయంభయంగా గడుపుతున్నారు. సుమారు 18 ఏళ్ల కిందట నిర్మించిన ఈ బహుళ అంతస్తుల భవనాలకు అవసరమైన మరమ్మతులు గురించి గృహనిర్మాణ, నగరపాలకసంస్థ అధికారులు ఇంత వరకు పట్టించుకోలేదు. ఫలితంగా శిథిలావస్థకు చేరాయి. వీటిలో ఉంటున్న 704 కుటుంబాల వారు రెక్కాడితేగాని డొక్కాడని శ్రమజీవులు.. వారు వేలకు వేలు వ్యయం చేసి మరమ్మతులు చేయించుకోలేక అవస్థలు పడుతూ వాటిలోనే ప్రమాదకరంగా కాలాన్ని వెళ్లదీస్తున్నారు. భవనాలపై మొక్కలు పెరిగిపోయాయి.

అన్నీ అవస్థలే

నగరంలో 2006-07 సంవత్సరంలో రాజీవ్ గృహ కల్ప పథకంలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారు. సుమారు 704 కుటుంబాలకు వీటిని అందించారు. ఇళ్లను రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలతో నిర్మించారు. అయితే అవి దాదాపు శిథిలావస్థకు చేరుకోవడంతో నిత్యం అనేక కష్టాలు పడుతూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులు చేపట్టక, రంగులు వేయకపోవడంతో వెలవెలబోతున్నాయి. గోడలు బీటలు వారాయి. కిటికీలు, ద్వారాల తలుపులు విరిగిపోయి వేలాడుతున్నాయి. కుళాయిలకు నీరు సరిగా సరఫరా కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బ్లాకుల్లో మరుగుదొడ్డి (సెప్టిక్) ట్యాంకులు నిండిపోవడంతో ఇళ్లలో ఉంటున్న వారు నరకయాతన పడుతున్నారు. నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తక్కువ సమయంలోనే ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలు పూర్తిగా చెత్తతో అధ్వానంగా తయారయ్యాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

భవనాలపై పెరిగిన మొక్కలు

రాజీవ్ గృహకల్ప బ్లాకులు: 22
ఒక్కో బ్లాకుకు ఇళ్లు: 32
మొత్తం నివాసాలు: 704

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ ; స్క్రీన్ 1..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైన్)** స్క్రీన్..1.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్.4..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్.5..రాజాసాబ్ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్** స్క్రీన్..1 రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2. రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 4. రాజాసాబ్ (తెలుగు)

(c) eenadu

కేజీబీవీల్లో ఉద్యోగాల భర్తీ

ఎస్కేయూ, న్యూస్‌టుడే:

విషయం : జిల్లాలోని కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగాల భర్తీకి శనివారం ప్రకటన విడుదల

మొత్తం పోస్టులు: 72

దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ : జనవరి 23

ఏఏ ఖాళీలు

ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏఎన్ఎం, అకౌంటెంట్, పార్ట్‌టైం టీచర్స్, వార్డెన్ పోస్టులు జిల్లా యూనిట్‌గా భర్తీ చేయనున్నారు. వంటమనిషి, హెడ్‌కుక్, స్వీపర్, స్కావెంజర్, వాచ్‌ఉమెన్, చౌకీదార్ పోస్టులు మండల యూనిట్‌గా భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. పొరుగుసేవల ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ఏపీసీ శైలజ తెలిపారు.

తెలుసుకునేది ఎలా?

కేజీబీవీల వారీగా పోస్టుల సంఖ్య, ఖాళీల రోస్టర్ పాయింట్లు ఇతర నియామక నిబంధనలు http/// samagrashikshaatp.blogspot.com వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మండల యూనిట్‌గా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు ఎంఈఓ కార్యాలయంలో, జిల్లా యూనిట్ పోస్టుల దరఖాస్తులు టీవీ టవర్ వెనుక వైపున ఉన్న సమగ్ర శిక్షా కార్యాలయంలో గడువులోపు సమర్పించాల్సి ఉంటుంది.

వేమన గొప్పతనాన్ని చాటేలా జయంత్యుత్సవం

కదిరి, న్యూస్‌టుడే: ప్రజాకవి, యోగివేమన గొప్పతనాన్ని చాటేలా జయంత్యుత్సవాన్ని జరుపుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. వేమన జయంతిని రాష్ట్ర పండగలా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలిశారు. ఈనెల 19న జరిగే వేమన జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఇందులో భాగంగా సీఎం చేతుల మీదుగా జయంతి లోగోను ఆవిష్కరించారు. వేమన సామాజిక రుగ్మతలపై తన పద్యాలను ఆయుధంగా ప్రయోగించారని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. సాహితీ పరిశోధకుడు ఉద్దండం చంద్రశేఖర్, గాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే తదితరులు

కణ్వ మహర్షి నడయాడిన కోన

కణ్వమహర్షి తపస్సు చేసిన ప్రాంతంలో విగ్రహం

మల్లేశ్వరస్వామి మూలవిరాట్టు

పక్షుల కిలకిలరావాలు, చెంగున ఎగిరే కుందేళ్లు, క్రైస్తాల నుంచి జాలువారే చిన్నపాటి సెలయేర్లు. ఇలా ఆహ్లాదకర వాతావరణంతో విలసిల్లుతోంది కోన. చెన్నేకొత్తపల్లి సమీపంలోని కోన దివ్యక్షేత్రం ఎంతో ప్రాశస్త్యమైంది. క్రీ.పూ కణ్వ మహర్షి ఇక్కడే ఉన్న కొండ గుహల్లో తపస్సు చేసినట్లు చారిత్రిక ఆధారాలు ఉన్నాయి. ఆయన నడయాడిన ప్రదేశమే కోన కణ్వాశ్రమంగా పేరొందింది. ఇక్కడి ప్రాముఖ్యాన్ని తెలుసుకున్న హిందూపురం మైదుగోళానికి చెందిన మాతృశ్రీ అంజనాదేవి 1970లో ఇక్కడకు చేరుకున్నారు. కోన అభివృద్ధికి పాటుపడుతూ చుట్టు పక్కల ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు కృషి చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన స్వామి విష్ణుదాసు తన శిష్యునిగా, తదనంతర ఆశ్రమాధిపతిగా నియమించి నిర్యాణం పొందారు. ఇక్కడ ప్రధాన ఆలయం మల్లేశ్వరాలయం. మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

కబళించే ఆలోచన ముంచేస్తూ ఆచరణ!

అక్రమార్కుల చెరలో నాగసముద్రం చెరువు

నాగసముద్రం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: అనువుగా ఉంటే ఆక్రమించేందుకు కాదేదీ అనర్హం అన్నచందంగా మారింది కొందరు కబ్జాదారుల తీరు. అందుకు నిదర్శనమే ఈ భాగోతం. చెరువు నిండితే పంటలకు వినియోగించుకునే నీటి సామర్థ్యం ఉంటుంది. ఆ చెరువునే పూడ్చితే.. సామర్థ్యం తగ్గిపోతుంది. ఐనకేముంది.. ఎంచక్కా ఆక్రమించవచ్చు. ఇదీ ప్లాన్..

- చెరువు విస్తీర్ణంలో అంచుల్లోని 20 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. 44వ జాతీయ రహదారి పక్కనే చెరువు ఉండటం, భూముల ధరలు రూ.కోట్లలో ఉండటంతో ఆక్రమణలకు తెరలేపుతున్నారు.
- 44వ జాతీయ రహదారి నుంచి దామాజిపల్లి వాసులు పొలాలకు వెళ్లే దారి పక్కనే చెరువులో దాదాపు ఐదెకరాల భూమిని పది రోజులుగా మట్టితో పూడ్చుతున్నారు. జాతీయ రహదారి వంతెన కింద న్యామద్దల చెరువు నుంచి కట్టు కాలువ ద్వారా వచ్చే నీరు నాగసముద్రం చెరువుకు చేరుతుంది. ఆ నీరు వచ్చే కాలువకు అడ్డంగా ముళ్లకంపలు వేశారు.

ఎక్కడ: చెన్నేకొత్తపల్లి మండలంలోని నాగసముద్రం విల్లుఒడ్డయారు చెరువు

ఎన్నాళ్ల నుంచి?: పదేళ్లుగా ఆక్రమణకు గురవుతోంది.

చెరువు విస్తీర్ణం: 704 ఎకరాలు

నీటి నిల్వ సామర్థ్యం : 143.73 ఎంసీఎఫ్టీ

ఆయకట్టు విస్తీర్ణం : 364 ఎకరాలు..

చెరువు మునక ప్రాంతంలో మట్టివేసి చదును చేశారిలా..

పరిశీలించి చర్యలు

- మురళి, ఇరిగేషన్ ఏఈ

చెరువు భూమిలో పట్టా ఉన్నప్పటికీ నీటి మునక ప్రాంతాన్ని పూడ్చడానికి వీల్లేదు. సాగు చట్టంలో ఇది పొందుపర్చి ఉంది. చెరువులో నీరు తగ్గిన తరువాత పంటలు సాగు చేసుకోవాలిగానీ పట్టా ఉందని ఎవరూ పూడ్చకూడదు. అలా చేస్తే ఆక్రమణకు పాల్పడినట్లే. మట్టి తోలిన ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

స్తంభాలు కరవు.. పనులు జరగవు

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: బత్తలపల్లి మండల విద్యుత్తు సెక్షన్ కార్యాలయ పరిధిలో 252 మంది వ్యవసాయ సర్వీసులు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 111 మంది రైతులు డబ్బు కట్టారు. వ్యవసాయ సర్వీసుల పనులు పూర్తి చేయాలంటే ఎనిమిది మీటర్ల స్తంభాలు 280, తొమ్మిది మీటర్లవి 120 అవసరం. వీటితో పాటు గృహ, వాణిజ్య సర్వీసులకు స్తంభాలు కావాల్సి ఉంది. బత్తలపల్లి ఒక్కటే కాదు.. ఉమ్మడి జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొంది.

నిలిచిపోయిన సరఫరా

క్షేత్రస్థాయిలో తీగలు లాగాలంటే మొదట అవసరమయ్యేవి స్తంభాలు. రెండున్నర నెలలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వీటి సరఫరా నిలిచి పోవటంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. స్తంభాలు ఎప్పుడు వస్తాయన్న విషయం అధికారులు స్పష్టంగా చెప్పలేకపోవటంతో దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి విద్యుత్తు కార్యాలయాల చుట్టూ నిత్యం తిరుగుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- శేషాద్రిశేఖర్, మోహన్, ఎస్ఈలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి స్తంభాలను సరఫరా చేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రస్తుతం నాలుగు వేల వరకు స్తంభాలను సర్దుబాటు చేస్తాం.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

అవసరమయ్యే స్తంభాలు (8మీటర్లు): **20,125**

పెండింగ్‌లో వ్యవసాయ సర్వీసులు : **14వేలు**

దరఖాస్తుదారులు చెల్లించింది: **రూ.4.30 కోట్లు**

పెండింగ్‌లో గృహ, వాణిజ్య సర్వీసులు : **1,400**

చెల్లించింది: **రూ.1.30 కోట్లు**

నేరాలకు పాల్పడితే ఆస్తులు జప్తు: ఎస్పీ

ధర్మవరం, న్యూస్‌టుడే: నేరాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారి ఆస్తులను జప్తు చేస్తామని ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీతోపాటు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ గ్రామంలో పర్యటించారు. ఫ్యాక్షనిస్టులు, రౌడీషీటర్లను ఎస్పీ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆర్సీలు, నంబర్ ప్లేట్లు లేని 40 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గొడవలకు దూరంగా ఉండాలని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించమన్నారు. సీఐలు ప్రభాకర్, శ్రీధర్, శివరాముడు, ఆర్బీ రవికుమార్, గ్రామీణ ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

రావులచెరువులో గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

దానిమ్మ.. సంక్రాంతి తెచ్చెనమ్మ

తాడిమర్రి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మూడేళ్లుగా నష్టాలతో విసిగి వేసారిన దానిమ్మ రైతులకు.. సంక్రాంతి సంతోషాన్ని అందించింది. నిగనిగలాగే రంగు, పరిమాణం ఉన్న కాయలు టన్నుకు రూ.2 లక్షలు పలుకుతుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

కష్టానికి ఫలితం: తాడిమర్రి మండలం మేడిమాకులపల్లికి చెందిన ఆనంద్ చౌదరి తన మూడు ఎకరాల తోటలో 1400 దానిమ్మ మొక్కలను సాగు చేశారు. ఎకరానికి రూ. 1.60 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఈ ఏడాదిలో పంట చేతికి రాగా మొదటి కోతలో తొలి రోజే 7 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను దానిమ్మ రూ.1.85 లక్షలతో విక్రయించినట్లు తెలిపారు.

మార్కెట్‌కు తరలించేందుకు బాక్సుల్లో సిద్ధం..

ఉమ్మడి జిల్లాలో సాగు ఎకరాలు: **12 వేలు**

ఎకరాకు దిగుబడి **8 టన్నులు**

గిరాకీ: రెండు కాయలే కేజీ తూకు వస్తే సైజు బాగు ఉన్నట్లు. ఇలాంటి పరిమాణం ఉన్న కాయలకు 20 రోజులుగా ఒకేరీతిలో మంచి ధర పలుకుతోంది. ఇతర రాష్ట్రాల్లో పంట చేతికి రాకపోవడంతో మన కాయలకు గిరాకీ పెరిగిందని చెబుతున్నారు.

టన్ను: కాయ బాగుంటే రూ. 2 లక్షలు. అదే జీరో కటింగ్‌తో వస్తే టన్ను రూ. 1.65 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు పలుకుతోంది.

సత్యసాయి విద్యాసంస్థల క్రీడా సమ్మేళనం నేడు

స్టేడియంలో సాధన చేస్తున్న విద్యార్థులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి విశ్వవిద్యాలయం విద్యార్థుల 44వ క్రీడా సమ్మేళనానికి హిల్‌వ్యూ స్టేడియం సిద్ధమైంది. ఆదివారం హిల్‌వ్యూ స్టేడియంలో విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు సాహసోపేతమైన క్రీడా విన్యాసాలను ప్రదర్శించనున్నారు. వేదికను సుందరంగా ముస్తాబు చేయడంతో పాటు చుట్టూ వివిధ దేశాల జాతీయ పతాకాలు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస చాటిచెప్పేలా విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు అనంతపురం, ప్రశాంతినిలయం, హ్వైట్‌ఫీల్డ్ సెకండరీ, ముద్దనహళ్లి క్యాంపస్ విద్యార్థులు, సాయంత్రం 4 గంటల నుంచి 6.30 వరకు ఈశ్వరమ్మ, ప్రైమరీ, వైట్‌ఫీల్డ్ నర్సింగ్ కళాశాల, బృందావన్ క్యాంపస్ విద్యార్థులు క్రీడా విన్యాసాలు ప్రదర్శిస్తారు.

తక్షణ సాయానికి దారి ఉంది గురూ..

అనంత నేరవార్తలు, జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నపుడు కొన్నిసార్లు అనుకోని సమస్యలు తలెత్తుతాయి. వాహనం ఆగిపోయినా, అనుకోని ప్రమాదం జరిగినా, అగ్నిప్రమాదం సంభవించినా, విపత్కర పరిస్థితి ఎదురైనా, ఆకతాయిలు చుట్టుముట్టినా.. ఇలాంటి సమయాల్లో ఆందోళన మామూలే. కొన్ని ప్రాథమిక అంశాలపైనా అవగాహన గుర్తుంచుకుని స్పందిస్తే ఒత్తిడి తగ్గుతుంది. తక్షణ సాయం అందుతుంది.

1033కి కాల్

మీ వాహనం ఆగినా, రోడ్డు ప్రమాదం జరిగినా, పెట్రోలు, డీజిల్ అయిపోయినా ఈ నంబరుకు కాల్ చేస్తే వెంటనే సహాయం అందుతుంది. టోల్‌ప్లాజా, ఫాస్ట్‌ట్యాగ్ సమస్య తదితర అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందవచ్చు. రోడ్డు బాగాలేకపోయినా, గుంతలు, వీధిలైట్లు తదితర సమస్యలపై ఈ నంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

రక్షక్ వాహనాలున్నాయ్..

పోలీస్ విభాగం ఆధ్వర్యంలో హైవేలపై గస్తీకి 'రక్షక్ వాహనాలు' అందుబాటులో ఉంటాయి. ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో సాయం అందించడానికి ఇవి ఉపయోగపడతాయి. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్లపై పెట్రోలింగ్, ప్రమాద స్థలాల్లో రెస్క్యూ పనులకూ ఉపయోగపడుతుంది. వాహనాలు ఆగి ఉన్న వేళ ఆహారం లేకుండా ఇబ్బంది పడుతున్నా ఈ నంబరుకు ఫోను చేయవచ్చు.

44వ జాతీయ రహదారి

అత్యవసరం అయితే..

జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరిగితే డయల్-100, 112లకు చేయవచ్చు. నేరుగా జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానమై ఉంటుంది. ఘటన జరిగిన ప్రాంత పోలీసులు అక్కడికి చేరుకుని చర్యలు చేపడతారు. అగ్నిప్రమాదాలు జరిగితే 101కి, యాక్సిడెంట్లు జరిగినపుడు అంబులెన్స్ కోసం 108 నంబరుకు కాల్ చేయవచ్చు.

42	బళ్లారి నుంచి అనంతపురం, చెన్నై మీదుగా కృష్ణగిరి వరకు
67	హుబ్బళ్లి నుంచి గుంతకల్లు మీదుగా నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం వరకు
544	హిందూపురం (కొడికొండ) నుంచి మడకశిర వరకు
544డి	అనంతపురం నుంచి తాడిపత్రి మీదుగా గుంటూరును కలిపే రోడ్డు
544డిడి	అనంతపురం నుంచి కళ్యాణదుర్గం, రాయదుర్గం మీదుగా మొలకల్మూరు వరకు
44	బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే పొడవైన జాతీయ రహదారి

13న పారా అథ్లెటిక్స్ పోటీలు

అనంతపురం (క్రీడలు): ఉమ్మడి జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు ఈ నెల 13న నిర్వహించనున్నట్లు పారా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు నీలం సంజీవరెడ్డి స్టేడియంలో పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. 12లోగా ఉమ్మడి జిల్లా పారా అథ్లెట్లు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

వైభవంగా రంగనాథుడికి పుష్పార్చన

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై మహిళా భక్తులు గోదాదేవి, శ్రీదేవి, భూదేవి సమేతుడైన రంగనాథుడి ఉత్సవమూర్తులను హనుమద్ వాహనంపై ఉంచి పుష్పార్చన చేశారు.

CHIRANJEEVI REDDY
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(All Courses approved by AICTE New Delhi)
EAPCET CODE : CRIT Bellary Road, Rachanapalli, Anantapur, AP – 515004
STAFF RECRUITMENT
PRINCIPAL / VICE PRINCIPAL
PROFESSOR / ASSOCIATE PROFESSOR / ASSISTANT PROFESSOR
CSE | MBA | PHYSICS
ECE | ENGLISH | CHEMISTRY
Qualification: As per UGC / AICTE Norms
NON-TEACHING POSITIONS
PROGRAMMERS | LAB TECHNICIANS
DIGITAL ASSISTANT | TECHNICAL ASSISTANT
OFFICE ASSISTANT | ASST. MANAGER & MANAGER
Qualification: Master Degree in Relevant Fields
Send your resume and cover letter to careercritap@gmail.com.
This opportunity is open to women candidates only, as part of our commitment to creating a women-centric academic environment.
Contact: 9666886027, 9666886029

కృష్ణమ్మ పరుగులు

రూ.1.47 కోట్లు ఇస్తేనే..

ఐదేళ్లుగా నిలిచిన ఎత్తిపోతల పథకం పనులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా చిత్తూరు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, కదపకు హంద్రీనీవా జలాలు వెళ్తాయి. ఈ కాలువ ముదిగుబ్బ మండలంలో సుమారు ఆరు కిలోమీటర్ల మేర ఉంది. ఎత్తిపోతల పథకం పూర్తయితే కృష్ణాజలాలు వస్తాయని ఆనందపడిన ప్రజలు, రైతులకు చివరికి నిరాశే మిగిలింది. నిధుల లేమితో ఐదేళ్లుగా పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా వందలాది ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిపోయింది.

ఆయకట్టు రైతులకు కష్టాలు

- ముదిగుబ్బలోని మలకవేముల చెరువు కింద సుమారు 160 ఎకరాలకు పైగా ఆయకట్టు భూమి ఉన్నాయి.
- దీంతోపాటు నల్లమాడ మండలంలోని యర్రొంకపల్లి, చుట్టుపక్కల గ్రామాల్లో మరో 50 ఎకరాలకు ఈ చెరువు నీటిపైనే ఆధారపడి పంటలు పండించుకుంటున్నారు.
- ఎత్తిపోతల పథకం పూర్తయితే ఏడాదికి 0.039 టీఎంసీల నీరు హంద్రీనీవా ద్వారా సరఫరా అయ్యేది.
- నిరంతర ఆయకట్టు భూములు తడిసేవి.

నిలిచిపోయిన పంప్‌హౌస్ నిర్మాణం

నిధులు విడుదలైతే పనులు చేయిస్తాం

- సుమన్, ఏఈఈ, హెచ్ఎన్ఎస్ఎస్, కర్నూలు

నిధులు విడుదల కాకపోవడంతో గుత్తేదారు పనులు చేయలేదు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు వస్తే పనులు చేయిస్తాం.

లక్ష్యం:	అంచనా:	ప్రారంభం జరిగింది:	ఏయే పనులు చేశారు:
మలకవేముల క్రాస్ నుంచి మలకవేముల చెరువుకు నీరందించడం	రూ. 1.47 కోట్లు	2021 జులై	కాలువలు తవ్వి పైపులైన్ వేశారు. సంప్ తవ్వారు.

కాగితాల్లో ఉచితం.. వైద్యసేవలకు అధనం

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అడ్డగోలు వసూళ్లు

కళ్యాణదుర్గానికి చెందిన ఓ విద్యార్థి ఆడుకుంటూ కింద పడి పోవటంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అనంతపురంలోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వచ్చే మొత్తంతో అదనపు రూ.20 వేలు చెల్లిస్తేనే శస్త్ర చికిత్స చేస్తామని ఆసుపత్రి యాజమాన్యం చెప్పింది. రూ.20 వేలు చెల్లిస్తేనే నాణ్యమైన వైద్యం అందిస్తామని వేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని బాధితులు ఓ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సదరు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడటంతో శస్త్ర చికిత్స చేశారు.

ధర్మవరానికి చెందిన ఓ వ్యక్తి కంటిచూపు సక్రమంగా లేకపోవటంతో అనంతపురంలోని ఓ నెట్‌వర్క్ వైద్యశాలకు వచ్చారు. పరీక్షలు చేసిన సిబ్బంది శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచించారు. పథకం కింద వచ్చే మొత్తంతో అద్దాలు బాగుండవు. అదనంగా రూ.15వేలు ఇస్తే నాణ్యమైనవి ఇస్తామన్నారు. అంత మొత్తం తన వద్ద లేదని చెప్పారు. అయితే శస్త్రచికిత్స చేసి అద్దాలు ఇవ్వడానికి రెండు నెలలు పడుతుందని చెప్పడంతో అదనంగా చెల్లించారు.

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ఏటా వందల కోట్లు ఖర్చు చేస్తోంది. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు అందిస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలోని కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా రోగుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నాయి. కళ్లు, చెవులు వివిధ గిన వారికి శస్త్రచికిత్సలు, డయాలసిస్ బాధితులు, గుండె జబ్బు సంబంధించి, కిడ్నీ, కంటి సమస్యలున్న వారికి వివిధ కారణాలు చెబుతూ కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో డబ్బు రాబడుతున్నారు. ఆరోగ్యశాఖ సంబంధించిన విషయం కావటంతో బయటకు చెప్పకుండా వారు అడిగినంత సమర్పించి చికిత్సలు చేయించుకుంటున్నారు.

చికిత్స పొందిన వారి నుంచి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకోగా.. పలు ఆసుపత్రి యాజమాన్యాలు తమ వద్ద నుంచి వసూళ్లు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేశారు.

నోటీసులు ఇచ్చాం..

- శివగంగాధర్‌రెడ్డి, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్, అనంతపురం జిల్లా

గడిచిన ఒకటిన్నర నెలలో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించడానికి అదనంగా డబ్బులు కట్టించుకున్నారని 21 ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు ఆయా యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చాం. రూ.2.56 లక్షల మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేశాం. డబ్బు వసూలు చేసిన ఆసుపత్రుల వివరాలను ఉన్నతాధికారులతో పాటు జిల్లా క్రమశిక్షణ కమిటీకి నివేదిస్తాం.

గుంతలు మాయం.. అదే ధ్యేయం

ఉమ్మడి జిల్లాలో యాప్‌తో అంచనా

అనంతపురం నగరంలోని గుంతల వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండోసారి గుంతల మరమ్మతులకు శ్రీకారం చుట్టబోతుంది. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైకాపా కనీసం గుంతల్లో గంప మట్టి కూడా వేయలేదు. గుంతల రహదారులపై ప్రయాణించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డిసెంబరులో గుంతలు పూడ్చింది. దీంతో టెండర్లు పూర్తి చేసి 2025 జనవరి ఆఖరికి ఉమ్మడి జిల్లాలోని నగర, పురపాలకల్లో మరమ్మతులు చేపట్టారు. ఒక్క అనంతపురం నగరంలోనే 248 గుంతలకు రూ.48 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టారు.

అనంతపురం జిల్లాలో గుర్తించినవి:	649
మరమ్మతులకు అంచనా:	రూ.81 లక్షలు
శ్రీసత్యసాయి:	218
నిధుల అంచనా:	రూ.22.05 లక్షలు

- తాజాగా ఈ నెల 5,6,7 తేదీల్లో ఆయా సచివాలయాల పరిధిలో ఇంజినీరింగ్ సిబ్బంది ప్రత్యేక యాప్ ద్వారా గుంతల సమాచారం సేకరించారు. గతంలో కేవలం ప్రధాన రోడ్లపైనే పనులు చేపట్టారు. తాజాగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను యాప్‌లో నమోదు చేశారు. వీటికి నిధులకు సంబంధించి ఏ మేరకు అవసరమో అంచనాలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు, పురపాలకల్లో ఉన్న నిధులు ఉపయోగించుకుని ఉత్తర్వులు రాగానే పనులు ప్రారంభిస్తారు.

నగర, పురపాలక	గుంతలు	అంచనా రూ.లక్షల్లో
అనంతపురం	324	59.97
తాడిపత్రి	146	6.90
గుంతకల్లు	109	8.09
కళ్యాణదుర్గం	34	2.20
రాయదుర్గం	27	2.05
గుత్తి	14	1.00
శ్రీసత్యసాయి		
ధర్మవరం	110	8.00
కదిరి	23	2.05
మడకశిర	3	0.40
పెనుకొండ	9	0.60
పుట్టపర్తి	12	5.00
హిందూపురం	61	6.00

EENADU e Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Ruff Top సోలార్ వారి సంక్రాంతి స్పెషల్ ఆఫర్: రూ. లక్ష విలువ గల ఫ్రాంఛైజ్ ఇప్పుడు ఉచితంగా ఇవ్వబడును. మీ సొంత మండలంలో ఉంటూ చుట్టు ప్రక్కల గ్రామాల్లో Ruff Top సోలార్ ఏర్పాటు చేయుటకు మండలం వారీగా ఫ్రాంఛైజ్ ఇవ్వబడును. మా బ్రాంచెస్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో కూడా ఉన్నాయి. © 80191 03995, 95815 16258, 97044 28844.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| © 7382114647.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

సంక్రాంతి స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర చిన్మయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. © 8790830754

బిల్డింగ్ అమ్మబడును

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్, బాలాజి విల్లాస్ దగ్గర, తూర్పుఫేస్, కొత్త ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మబడును.

9440162864
9392742864

LAND FOR SALE

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు. Ph: 9742334939, 81476 64939.

ఉరవకొండ నుంచి చీకలగుర్కికి వెళ్ళే రోడ్‌లో రోడ్డు సైడ్. ఉరవకొండకు 5 కి.మీ హైవే రోడ్‌కు 2 కి.మీ. 6 ఎకరాల వ్యవసాయ పొలం అమ్మబడును. © 9490445625, 9440154664

PLOT FOR SALE

ATP టౌన్ తపోవనం శివాలయం దగ్గర 8 సెంట్లు (దక్షిణం ఫేస్ 53.5x66, 20 అ||రోడ్) మరియు కళ్యాణదుర్గం రోడ్ CV రామన్ కాలేజ్ వెనుక 5 సెంట్లు (ఉత్తరం ఫేస్ 33x66, 30 అ.రోడ్) ప్లాట్లు అమ్మబడను. No బ్రోకర్స్ © 9440386212, 9739739939

హిందూపురంలో కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

హైదరాబాద్ హయత్‌నగర్ కొహెడ, పెద్దఅంబర్‌పేట తొర్రూర్, జనచైతన్య, జనహర్ష, శ్రీమిత్ర లేఔట్ బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్లాట్లు కొనబడును. © 9396248619.

యాడికి నుండి తిప్పారెడ్డిపల్లె రోడ్డుకు 2వ ప్లాటు-12సెంట్లు (51X104) మోహన్ కళ్యాణ మండపం దగ్గర, పప్పుల బట్టి నందు యాడికి గ్రామం. © 8790040779.

ATPలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ దగ్గర గల SVRS హైట్స్‌లో 2BHK & 3 BHK అన్ని ఫ్లాట్స్ అందుబాటు ధరలో అమ్మకానికి కలవు. Ready to Occupy. © ©9502639928, 8897568499.

TO LET

ATPటౌన్ RC Nagar, సీలిమా టాకీస్ దగ్గర అన్ని వసతులు వాస్తు కల్గిన 1 BHK, 2 BHK పోర్షన్స్ రీజనబుల్ బాడుగకు కలవు. © 9494435545.

COMMERCIAL

షాపురాములు మేడనర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft © 9866383155

SECOND SALE

అనంతపురం నగరంలో మెడికల్ షాప్ ఫర్నీచర్, కౌంటర్ మరియు సెల్ఫ్ అమ్మబడును. సెల్: 93980 44140.

JOBS

Wanted: Nurses, Wardens. Montessori Elite EM School, Gollapalli, Anantapur. Contact: 9052061355.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి © 9866252220

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. © 9966568882/ 9963489661.

అనంతపురం టౌన్‌లో ప్రముఖ షోరూం నందు మార్కెటింగ్ & సేల్స్‌మెన్స్ & ఆఫీస్‌స్టాఫ్‌గా పనిచేయడానికి స్త్రీ/ పురుషులు కావలెను. 9493398186.

అనంతపురంలోని మిలిటరీ క్యాంటీన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత 10th, సంప్ర. ఫోన్: 9440075488.

మయూరిటైల్స్ & శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. 9848189744.

ATP టౌన్ నందు పని చేయడానికి లేడీ టెలీకాలర్స్ కావలెను. Age: 21 to 40 అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. ©: 8919882518.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. © 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. © 7799797801.

ATP Amazonలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. మంచి జీతం, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్ కచ్చితంగా ఉండాలి. © 9959873633, 6304732734

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. బో+ వ+ జీ. © 99490 21122, 96764 91122.

టిఫిన్ సెంటర్, అనంతపురం నందు పనిచేయుటకు దోస మాస్టర్, సప్లయర్స్ కావలెను. మహిళలు మాత్రమే. సెల్: 9391515556.

అనంతపురం కమలానగర్‌లో వంట చేయడానికి ఆడమనిషి కావాలి. సెల్: 9440923289

MARKETING/ SALES

Wanted Marketing Execultive (MBA Fresh), RO Technicians (ITI) our atp Office Cell: 9000666273.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. © 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హాకీ... చిన్నారులు చలాకీ

జాతీయస్థాయి పోటీల్లో సత్తా

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తా చాటుతున్నారు. ఏపీ జట్టులో అన్ని విభాగాల్లో ప్రాతినిధ్యం వహించి గోల్స్ సాధించారు. పట్టణంలో హాకీ క్రీడలో శిక్షణ తీసుకునేందుకు సరైన వసతులు లేకున్నా.. ఆర్థికంగా ఇబ్బందులున్నా.. లక్ష్యం దిశగా సాగుతున్నారు. వీరికి ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, కోచ్ హసేన్, సెక్రటరీ అరవింద్‌గౌడ్ సహకారం అందిస్తున్నారు.

ఉత్తమ డిఫెండర్‌గా నిలిచా..

నాన్న వెంకటేష్ తాపీమేస్త్రీ. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. స్థానిక కోచ్ హసేన్ వద్ద శిక్షణ తీసుకున్నా. గతేడాది జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించా. ఇందులో అత్యధిక గోల్స్ చేశాను. దీంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. గత నెలలో మధ్యప్రదేశ్‌లోని టికంగడ్‌లో అండర్-14 విభాగంలో రాష్ట్ర జట్టులో ఆడాను. ఈ పోటీల్లో అత్యధిక గోల్స్ సాధించడంతో ఉత్తమ డిఫెండర్‌గా ఎంపిక చేసి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. భవిష్యత్తులో భారత జట్టుకు ఆడాలన్నదే లక్ష్యం. **- విక్కీ**

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

అమ్మానాన్న రంగనాథ్, స్వప్న చేనేత కార్మికులు. చదువులోనే కాదు.. ఇతర రంగాల్లో రాణిస్తేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పడంతో క్రీడలపై ఆసక్తి కలిగింది. 6వ తరగతి నుంచి హాకీలో శిక్షణ పొందుతున్నా. రెండేళ్లుగా సబ్ జూనియర్ హాకీ ఛాంపియన్స్ పోటీల్లో అత్యధిక గోల్స్ వేశాను. ఆర్డీటీ హాకీ లీగ్ పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడాను. దీంతో రాష్ట్రజట్టుకు ఎంపిక చేశారు. గత నెల పులివెందులలో సౌత్‌జోన్ పోటీలు జరగగా.. ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయికి ఎంపిక చేశారు. రక్షణ శాఖలో ఉద్యోగం సాధించాలన్నదే నా కల. **- మోక్షిత**

భారత జట్టులో చోటు లక్ష్యం

తల్లిదండ్రులు నాగరాజు, లలిత చేనేత కార్మికులు. శిక్షణ ఎంత కష్టమైన వారి కలలను నెరవేర్చాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నా. మిడ్ ఫిల్డర్ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకున్నా. ఆర్డీటీ హాకీ లీగ్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రెండేళ్లుగా విన్నర్ ట్రోఫీ సాధించడంలో కీలక పాత్ర పోషించాను. రాష్ట్రస్థాయి పోటీలో రాణించడంతో జాతీయస్థాయి సబ్‌జూనియర్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టులో సభ్యురాలిగా ఉండి గ్వాలియర్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ నేషనల్ ఛాంపియన్స్ పోటీల్లో పాల్గొన్నా. ఈ పోటీల్లో అత్యధిక గోల్స్ సాధించి ఉత్తమ క్రీడాకారిణిగా హాకీ స్టిక్‌ను అందుకున్నా. భారత జట్టులో చోటు సంపాదించాలన్నదే నా లక్ష్యం. **- శ్రీలేఖ**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

నెట్టికంటయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఆలయ ఆవరణలో బారులు తీరిన భక్తులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం ఆంజనేయ స్వామి దర్శనం కోసం శనివారం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు, రెండో శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువ జాము నుంచి ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. జిల్లాతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. భక్తులకు కల్యాణ మండపంలో అన్నదానం ఏర్పాటుచేశారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను నేడు అనంత నగరంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పాల్గొననున్నారు. ఓబన్న జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, గత ఏడాది జయంతి నిర్వహణ శాశ్వత జీవోను జారీ చేసింది. ఇందులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించనున్నారు. అనంత నగరంలోని నడిమి వంక ప్రాంతంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి, నగరంలో అలిశెట్టి కళాక్షేత్రంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

రూ.4.40 కోట్లతో పెన్నా వంతెన పూర్తి

రొద్దం: మండలంలోని నల్లూరు వద్ద పెన్నా నదిపై వంతెనను రూ.4.40 కోట్లతో, తారు రోడ్డును రూ.75 లక్షలతో నిర్మించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆమె శనివారం వాటిని ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. గ్రామాలకు సరైన రోడ్లు లేక రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేసిందన్నారు. రెండేళ్లలో వేగంగా జరుగుతున్న ప్రగతిని చూసి తట్టుకోలేక వైకాపా నాయకులు అనవసర వివాదాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు 10 నెలల్లోనే పెన్నా నదిపై వంతెన నిర్మాణం పూర్తిచేశామని గుర్తుచేశారు. తెదేపా నాయకులు మాధవనాయుడు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, రాయలసీమ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి నల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్త వంతెనపై ప్రజలతో కలిసి ర్యాలీగా వస్తున్న మంత్రి సవిత

ఇన్‌స్పైర్ కప్-2026 ఫుట్‌బాల్ విజేత నర్మదా వ్యాలీ

నాలుగో స్థానంలో అనంతపురం జట్టు

విజేత జట్టు ఆనందోత్సాహం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇన్‌స్పైర్ కప్ -2026 జాతీయస్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీల ఫైనల్లో మధ్యప్రదేశ్ నర్మదా వ్యాలీ జట్టు 2-1 గోల్స్ తేడాతో రాజస్థాన్ మాగన్ సింగ్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టుపై సంచలన విజయం సాధించింది. శనివారం సాయంత్రం ఆర్డీటీ మైదానంలో జరిగిన ఈ పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఆట ప్రారంభమైన తర్వాత 34వ నిమిషంలో తొలిగోల్‌ను రాజస్థాన్ జట్టులోని మంజు కన్వర్ అద్భుతమైన గోల్ చేసింది. అందరి అంచనాలను తారుమారు చేస్తూ 53వ నిమిషంలో నర్మదా జట్టుకు చెందిన శాంతిదర్వే గోల్ చేయడంతో రెండు జట్లు సమంగా నిలిచాయి. నిర్ణీత 70 నిమిషాల్లో మరో గోల్ చేయకపోవడంతో అదనంగా మరో పది నిమిషాల సమయం ఆడించారు. గోల్ నమోదు కాకపోవడంతో మరో పది నిమిషాలు కేటాయించారు. చివరి నిమిషంలో అంబికా దుర్వే అద్వితీయమైన గోల్ కొట్టడంతో విజయం నర్మదా వ్యాలీ జట్టును వరించింది. మూడోస్థానం కోసం నిర్వహించిన వర్గీకరణ పోటీలో పుదుచ్చేరి జట్టు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుపై 2-0 గోల్స్ తేడాతో నెగ్గింది. గతేడాది మూడోస్థానం సాధించిన అనంతపురం జట్టు ఈసారి నాలుగోస్థానం దక్కించుకుంది. ముగింపు కార్యక్రమానికి భారత మహిళా ఫుట్‌బాల్ జట్టు ముఖ్య శిక్షకుడు జోకిమ్ అలెగ్జాండర్, ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెరర్, స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణలు హాజరై విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు ప్రదానం చేశారు. భారత అండర్-23 ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆత్మకూరు క్రీడాకారిణి అనూషకు రూ.20వేల విలువైన చెక్కును అందజేశారు. పోటీలు శనివారంతో ముగిశాయి.

అనూషకు చెక్కు అందజేస్తున్న విశాలఫెరర్

ఎస్కేయూ క్రికెట్ ఛాంపియన్ ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అదే ఫలితం మరోసారి పునరావృతం. ఫైనల్లో మాత్రం ప్రత్యర్థి జట్టు మరొకటి. పట్టుదలతో ఆడిన గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు ఎస్కేయూ అంతర్ కళాశాలల క్రికెట్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. గత నెలలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ జిల్లా ఛాంపియన్‌గా నిలిచిన ఆ జట్టు పదిరోజుల తేడాతో మరో ట్రోఫీ అందుకోవడం విశేషం. శనివారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన తుది పోరులో ఆ జట్టు ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టును 35 పరుగుల తేడాతో మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఎస్‌జీఎస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 144 పరుగులు చేసింది. అనంతరం 145 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు 20 ఓవర్లలో 109 పరుగులకే కుప్పకూలింది. బ్యాటర్ వినోద్ (36; 17 బంతుల్లో) అద్వితీయమైన బ్యాటింగ్‌తో పోరాడినా ఫలితాన్ని మార్చలేకపోయాడు. గుంతకల్లు జట్టు బౌలర్లలో సిరాజ్ (4 వికెట్లు) విజృంభించడంతో ప్రత్యర్థి బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. గత ఆరు రోజులుగా జరిగిన ఈ పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎస్కేయూ రిజిస్ట్రార్ రమేష్‌బాబు, క్రీడామండలి కార్యదర్శి బి.జెస్సీ, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసనాయక్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పీడీలు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

ట్రోఫీ అందుకుంటున్న ఎస్ఎస్‌జీఎస్ జట్టు

12న సంక్రాంతి ప్రాచీన క్రీడాపోటీలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, డీసీడీఓ తదితరులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రాచీన క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. శనివారం ఈ పోటీలకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 12న ప్రాచీన క్రీడాపోటీలు సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. మహిళలకు తాడాట, తొక్కుడు బిళ్ల, పురుషులకు కర్రసాము, ఎడ్ల పెంకులాట, గాలిపటాలు, తాడులాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీఎస్‌డీఓ ఎస్ఎం మంజుల, డీపీఆర్ఓ బాలకొండయ్య, పలువురు శిక్షకులు పాల్గొన్నారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు.

నకిలీ పోలీసు అరెస్ట్

శివశంకర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: టికెట్‌లేని ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వారిని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన నకిలీ పోలీస్ శివశంకర్‌ను శనివారం కదిరి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లికి చెందిన శివశంకర్ మదనపల్లి తాలుకా పీఎస్ రొంపిచర్ల, తితిదే తిరుమల విజిలెన్స్ విభాగంలో 11 సంవత్సరాల పాటు హోంగార్డుగా పని చేశాడు. మద్యానికి బానిసవడం, ఇతర ఆరోపణలు రావడంతో అతన్ని సర్వీసు నుంచి తొలగించారు. రెండు నెలల నుంచి రేణిగుంట, పాకాల, చిత్తూరు రైల్వేస్టేషన్ల పరిధిలో ప్యాసింజర్ రైళ్లలో నేమ్‌ప్లేట్‌తో కూడిన యూనిఫామ్ ధరించి టికెట్‌లేని ప్రయాణికుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. రెండు వారాల కిందట ఇద్దరు సహాయకులతో కలిసి పాకాల సమీపంలో ఇద్దరు ప్రయాణికులను బెదిరించి వారి నుంచి రూ.25 వేలు లాక్కున్నట్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆర్పీఎఫ్, రైల్వే పోలీసులు నిందితుడి కదలికలపై నిఘాపెట్టారు. ఈనెల 8న పీలేరు రైల్వేస్టేషన్‌లో కదిరికి చెందిన నారాయణస్వామిని బెదిరించిన శివశంకర్ ఆయన జేబులోని రూ.1,500 లాక్కున్నాడు. ప్రయాణికులు ఎదురు తిరగడంతో రూ.550 తీసుకుని మిగతా సొమ్ము ఇచ్చేశాడు. ఎక్కువ మాట్లాడితే కదిలే రైలు నుంచి తోసేసి చంపేస్తానని బెదిరించినట్లు నారాయణస్వామి కదిరి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వే ఎస్సై బాలకృష్ణ, ఆర్పీఎఫ్ ఏఎస్సై శివారెడ్డి, సిబ్బంది తనకల్లు రైల్వేస్టేషన్‌లో శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి యూనిఫామ్, నేమ్‌ప్లేటుతోపాటు రూ.2,050 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో పలువురు సాయంత్రం వేళల్లో ముఖ హాజరు వేయకుండా ఇళ్లకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి గురువారం షోకాజ్ నోటీసులు జారీ అయినట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. 9న సాయంత్రం మడకశిర మండలంలో 30 మంది ఉపాధ్యాయులు ముఖ హాజరు వేయలేదని, వారి నుంచి సంజాయిషీ కోరుతూ నోటీసులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

పురుగు మందు కలిపిన నీరు తాగి గొర్రెలు మృత్యువాత

శింగనమల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బండమీదపల్లిలో పంటలకు వినియోగించే పురుగు మందు నీటిని తాగి గొర్రెలు మృతి చెందాయి. గురువారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన కాపరి వెంకటరమణ.. పంట పొలంలోని నీటి తొట్టె వద్దకు గొర్రెల మందను తరలించాడు. అక్కడ పంటలకు పిచికారీ చేయడానికి బక్కెట్లలో పురుగు మందును కలిపి ఉంచారు. ఈక్రమంలో ఆ నీటిని తాగిన 45 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో కాపర్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ.. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధిత కాపర్లకు భరోసా ఇచ్చారు. మండల పశు వైద్యాధికారి పద్మనాభం, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ యాదవ్, సర్పంచి సత్యనారాయణ తదితరులు బాధితులను ఓదార్చారు.

WANTED స్పందన SS హాస్పిటల్ SSS

స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (SSS), ధర్మవరం

MALE CT SCAN TECHNICIAN (qualified)

అనుభవజ్ఞులైన మేల్ సి.టి. స్కాన్ టెక్నీషియన్ కావలయును.

Contact: Manager,
స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ధర్మవరం
Whats app details to:
812 902 9028, 9440289919

కుమార్తెను ఇంటికి తీసుకెళ్దామని వచ్చి

బస్సు ఢీకొని తండ్రి విషాదాంతం

వెంకటేశ్వరరెడ్డి

చెన్నేకొత్తపల్లి, తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కళాశాలలో చదువుతున్న కుమార్తెను పండగకు ఇంటికి తీసుకెళ్దామని వచ్చిన తండ్రిని ప్రైవేట్ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన పగిడి వెంకటేశ్వరరెడ్డి(43) కుమార్తె తిరుపతి రూరల్ తనపల్లి బ్రాంచ్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. పండగ సెలవులు ఇవ్వడంతో కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు తిరుపతికి వచ్చారు. కళాశాలకు వెళ్లేందుకు శనివారం వేకువజామున 3.20 గంటలకు తనపల్లి కూడలి రోడ్డుపై నడిచి వెళుతుండగా. . విజయవాడ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని రుయా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

ఆటో బోల్తాపడి బాలుడి దుర్మరణం

ఉదయ్‌కిరణ్ గౌడ్

కూడేరు (ఉరవకొండ), న్యూస్‌టుడే: ఆటో బోల్తాపడి బాలుడు మృతిచెందిన ఘటన కూడేరు మండలంలో చోటుచేసుకుంది. సీఐ రాజు తెలిపిన వివరాలిలా.. మండలంలోని జల్లిపల్లికి చెందిన రాజేశ్వరి- సాయినాథ్ గౌడ్ దంపతుల కుమారుడు ఉదయ్‌కిరణ్ గౌడ్(12) స్థానిక ఓ పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్నాడు. శనివారం ఇంటి ఎదుట నిలిపిఉన్న ఆటోలో ఎక్కి ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆటోకు ఉన్న తాళాలను తిప్పగా ఇంజిన్ స్టార్ట్ అవడంతో వాహనం ముందుకెళ్లి చిన్నారి మీదనే బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించగా మృతిచెందాడు. కుమారుడు మృతితో తల్లిదండ్రులు రోదించిన తీరు అందరినీ కలిచివేసింది. కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

నీటిలో మునిగి.. ఊపిరి ఆగి..



నితిన్

కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్..

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని పోలేపల్లి వద్ద బీటీపీ కుడి కాలువలోకి ట్రాక్టర్ దూసుకెళ్లి బోల్తాపడిన ఘటనలో ఓ విద్యార్థి నీటిలో మునిగి దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కపటలింగనపల్లికి చెందిన మహంతేష్ కుమారుడు నితిన్(15) రాయదుర్గం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శనివారం నితిన్ సమీప బంధువులకు చెందిన ట్రాక్టర్‌పై వెళ్లాడు. పోలేపల్లి చెరువు నుంచి పూడిక మట్టిని ట్రాకర్ ద్వారా గుండిగానిపల్లికి చెందిన ఓ రైతు పొలానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోలేపల్లి దగ్గర ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. నితిన్‌కు ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొట్నూరు వద్దనున్న రైల్వే వంతెనకు గుర్తుతెలియని యువకుడు(26) అనుమానాస్పద స్థితిలో ఉరికి వేళాడుతూ కనిపించాడు. శనివారం సాయంత్రం సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఘటన తమ పరిధికి రాదంటూ గ్రామీణ పోలీసులకు విషయం తెలిపారు. వారు రాత్రి ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. యువకుడి వివరాలు తెలియలేదని, అతడు ఆత్మహత్య చేసుకున్నాడా లేదా ఎవరైనా హత్య చేసి ఉరివేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రాష్ట్ర సరిహద్దులో ముమ్మర తనిఖీలు

దోనేకల్లు చెక్‌పోస్ట్ వద్ద వాహనాన్ని పరిశీలిస్తూ..

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం సమీపంలోని కర్ణాటక సరిహద్దు విడపనకల్లు, డోనేకల్లు చెక్‌పోస్ట్‌లను ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ శనివారం తనిఖీ చేశారు. ఏపీకి వచ్చే వాహనాలను సరిహద్దులోనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని అరికట్టాలని తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ముఖ్యంగా సంక్రాంతికి అక్రమ మద్యం, నాటుసారా రవాణా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉరవకొండ అబ్కారీ శాఖ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, చెక్‌పోస్ట్ అధికారులు శ్రీరాములు, వీరస్వామి పాల్గొన్నారు.

బావిలో పడి.. ప్రాణం పోయి

పెనుకొండ, న్యూస్‌టుడే: వంట చేసేందుకు వచ్చిన వ్యక్తి బావిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందిన ఘటన శనివారం పట్టణ శివారు గొర్రెల పెంపకం క్షేత్రం సమీప బృందావనంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. అనంతపురానికి చెందిన విజయేంద్రకుమార్(53) అనే వంటమనిషి బృందావనంలో వంట చేయడానికి శుక్రవారం పెనుకొండ వచ్చాడు. శనివారం ఉదయం స్నానం చేయడానికి బావిలో దిగి మునిగిపోయాడు. వంట చేయడానికి ఆలస్యమవుతోందని అతడి కోసం గాలించగా బావి ఒడ్డున దుస్తులు కనిపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు గంటలపాటు గాలించి మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య లక్ష్మీనరసమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

14న సంక్రాంతి ముగ్గుల పోటీలు

పెనుకొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 14న నిర్వహించనున్న ముత్యాల ముగ్గుల పోటీలో మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఆమె శనివారం సాయంత్రం తెదేపా స్థానిక కార్యాలయంలో ముగ్గుల పోటీ సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ఆరోజు ఉదయం 8 నుంచి 9 గంటల్లోపు ఆసక్తి కలిగిన వారు పేర్లు నమోదు చేసుకుని టోకెన్ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.10వేలు, రూ.5వేలు, రూ.3వేలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఆంజనేయ విగ్రహ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న సూగూరు ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న 45 అడుగుల ఏకశిల మారుతి విగ్రహానికి శనివారం రూ.10 లక్షల విరాళం సమకూరింది. బెంగళూరుకు చెందిన వైసీఓఆర్సీ హెచ్ఐడీ హోమ్స్ కంపెనీ నిర్వాహకులు వైసీ కార్తిక్, అవినాశ్‌రెడ్డి, అఖిలేశ్‌రెడ్డి కలిసి ఈ మొత్తాన్ని ఆంజనేయ స్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు వైసీ చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కొత్త పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం**

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం: 91548 46650
పెనుకొండ: 91000 20922
మడకశిర: 76759 19016

సమస్య: కంచిసముద్రం నుంచి కర్ణాటక నగరిగెరకు వెళ్లే ప్రధాన రహదారిలో మలుపు ప్రమాదకరంగా మారింది. **-రామలింగ, స్థానికుడు**
సమాధానం: ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తెచ్చి సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తాం. **-శ్రీనివాస్, ఎంపీడీవో, లేపాక్షి**

సమస్య: సోమసముద్రంనగర్‌లో రోడ్డు లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-రామాంజులు, స్థానికుడు**
సమాధానం: నిధులు మంజూరైన వెంటనే పూర్తి స్థాయిలో రోడ్డు వేస్తాం. **-అశ్వర్ధనారాయణ, సర్పంచి, పులమతి**
-న్యూస్‌టుడే, లేపాక్షి

సమస్య: శంకరగల్లు ఎస్సీ కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోయింది. **-హనుమంతరాయుడు, కాలనీవాసి**
సమాధానం: హరిత రాయబారుల ద్వారా శుభ్రం చేయిస్తాం. **-జయమ్మ, సర్పంచి**
సమస్య: మండలపల్లి బీసీకాలనీలో వీధిదీపాలు లేవు. **-రంగస్వామి, స్థానికుడు**
సమాధానం: మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-అశ్వర్థ, సర్పంచి, మండలపల్లి**
-న్యూస్‌టుడే, చిలమత్తూరు

సమస్య: పట్టణంలోని సూరప్పకుంటకు వెళ్లే మార్గంలో చైతన్య పాఠశాల ఎదురుగా ఉన్న వీధి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి రోడ్డుపైకి వస్తోంది. **-రాజేశ్వరి, గృహిణి**
సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకొంటాం. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్యలు పరిష్కారం

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకుతోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. దిన్నేహట్టి బీసీ కాలనీలో సర్పంచి అశ్వర్థ, కురుబరపల్లి బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరేశ్, కరికెర బీసీ కాలనీలో సర్పంచి గౌరమ్మ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. తిమ్మలాపురం ఎస్సీ కాలనీలో సర్పంచి తిప్పేస్వామి, నాచేపల్లి రోడ్డుపై పారుతున్న మురుగునీరును సర్పంచి తిప్పేస్వామి తొలగింపచేశారు. దాసరపల్లి ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి కలందర్‌బాషా తాగునీటి సమస్య పరిష్కరించారు.

హిందూపురం సాంస్కృతికం : మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను పంపి సూగూరు చెరువులో ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్‌కవర్లు, వ్యర్థ పదార్థాలు తొలగించడమే కాక మురుగునీరు ముందుకు వెళ్లాలా చూశారు. దీంతో చుట్టుపక్కల కాలనీ ప్రజలు 'ఈనాడు'కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదాయం ఘనం.. వసతులు అధమం

ఇది వ్యవసాయ మార్కెట్‌యార్డు తీరు..

మూతపడిన మరుగుదొడ్డు

వ్యవసాయ మార్కెట్‌యార్డు- హిందూపురం
ఏటా టర్నోవర్- రూ.60 కోట్లపైనే
పన్ను రూపంలో ఆదాయం- రూ.60 లక్షల పైమాట
యార్డులో ట్రేడర్లు - 150 మంది
మార్కెట్‌కు వచ్చే రైతులు- 5 నుంచి 10వేలమంది (వారానికి)

హిందూపురం, న్యూస్‌టుడే: దక్షిణ భారత దేశంలోనే హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు చింతపండు, ఎండు మిర్చి లావాదేవీలకు ప్రసిద్ధి. ఏటా దాదాపు నాలుగు నెలల పాటు సోమ, గురువారాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతాయి. ఉమ్మడి జిల్లా, కర్ణాటక ప్రాంతం నుంచి ప్రతి వారం పెద్దఎత్తున అన్నదాతలు చింతపండు తెచ్చి విక్రయిస్తుంటారు. ఫలితంగా కోట్లాది రూపాయల లావాదేవీలతో పన్ను రూపంలో ప్రభుత్వానికి రూ.లక్షల ఆదాయం వస్తోంది. ఆమేరకు వసతులు లేకపోవడంతో రైతులు, వ్యాపారులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కనిపించని కనీస సౌకర్యాలు: యార్డులో రోడ్లు దెబ్బతిన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉంటోంది. చెత్తను శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రంగా మారింది. దాదాపు 100 కి.మీ దూరం నుంచి వచ్చే రైతులకు తగినన్ని మరుగుదొడ్లు లేవు. ఉన్న వాటిలోనూ నీటి సౌకర్యం లేక మూతబడ్డాయి. కర్షకుల విశ్రాంతి గదికి తాళం పడింది.

ఇప్పటికే ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఎండుమిర్చి లావాదేవీలు కొనసాగుతుండగా, ఈ నెలాఖరులో కొత్త చింతపండు కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. ఆలోపు కనీస వసతులు అందుబాటులోకి తేవాలని రైతులు, వ్యాపారులు, కూలీలు ప్రజాప్రతినిధులు, అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం

యార్డులో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు ఖరారైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు సొంత నిధులు ఇచ్చారు. ఆ పనులు వేగంగా జరుగుతున్నాయి. తాగునీటి సమస్య తీరుతుంది. చెత్తాచెదారాన్ని పొక్లెయిన్ సాయంతో బయటికి తరలించి యార్డును శుభ్రంగా ఉంచుతాం. **-నరసింహమూర్తి, కార్యదర్శి, మార్కెట్‌యార్డు**

పారిశుద్ధ్య కార్మికులకు పండగ కానుకలు

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: మండలంలోని మోదాలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు తెలుగు యువత నాయకుడు బి.కె.సాయికల్యాణ్ సంక్రాంతి కానుకలు పంచారు. తొలుత తెదేపా ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎన్.కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సాయికల్యాణ్ ప్రారంభించారు. హాజరైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం సాయికల్యాణ్ అయ్యప్ప దీక్ష తీసుకున్న పార్టీ నాయకుడు నరసింహులు ఇరుముడి పూజకు హాజరయ్యారు.

వక్కతోటకు నిప్పు..రూ.లక్షల్లో నష్టం

అగళి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల సమీపంలో రైతు రవికుమార్‌కు చెందిన వక్క తోటలో జరిగిన అగ్నిప్రమాదంలో రూ.లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. మూడేళ్ల క్రితం ఎకరా పొలంలో వక్క మొక్కలు వేశారు. గుర్తుతెలియని వ్యక్తులు తోటకు నిప్పు పెట్టడంతో దాదాపు 400 వక్క, కొబ్బరి చెట్లు, డ్రిప్ పైపులు కాలి బూడిదయ్యాయి. దాదాపు రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు.

ఉచిత ప్రయాణంపై మంత్రి ఆరా

రొద్దం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలతో కొద్దిసేపు మంత్రి సవిత ముచ్చటించారు. ఆమె శనివారం మండలంలోని కల్లుకుంట-పెద్ద గువ్వలపల్లి కొత్త రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అదే సమయంలో రొద్దం నుంచి హిందూపురం వెళుతున్న బస్సు అక్కడ ఆగడంతో మంత్రి అందులో కొద్దిదూరం ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారులకు ఎంతో ఆదా అవుతోందని మహిళలు సంతోషంగా చెప్పారని మంత్రి అన్నారు. అనంతరం కండక్టరుతో వివరాలు అడిగారు. 60 శాతం మంది ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు ఆయన తెలపడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

కండక్టరుతో మహిళా ప్రయాణికుల వివరాలను తెలుసుకుంటున్న మంత్రి సవిత

షోకాజ్ నోటీసులపై ఉపాధ్యాయుల నిరసన

గోరంట్ల, న్యూస్‌టుడే: ఈ నెల 7న సాంకేతిక కారణాలు, పని ఒత్తిడితో ఒకపూట ముఖ హాజరు వేయలేదన్న నెపంతో ఉపాధ్యాయులను వేధిస్తూ ప్రభుత్వం జారీచేసిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం గోరంట్ల ఎమ్మార్సీలో నిరసన జేఏసీ సభ్యులు నిరసన తెలిపారు. నోటీసులు రద్దు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఆటలో గెలుపోటములు సహజం

మడకశిర, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక పేరుతో సింహగిరి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తలపెట్టిన టీ20 లెదర్‌బాల్ క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ఆటగాళ్ల ప్రతిభ వెలికితీతకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదం చేస్తాయన్నారు. పోటీలో హిందూపురం, బెంగళూరు, పెనుకొండ, పావగడ, సోమందేపల్లి, మడకశిరకు చెందిన జట్లు తలపడుతున్నాయి. కార్యక్రమంలో గ్రామీణ సీఐ రాజ్‌కుమార్, పురపాలిక ఛైర్మన్ నరసింహరాజ, నాయకులు భక్తర్, నాగేంద్ర, పుల్లయ్యచౌదరి, విశ్రాంత ఏఈ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అలరించిన చిన్నారుల నృత్యం

పట్టణంలోని లక్ష్మీహయగ్రీవ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం స్వామికి సుప్రభాతసేవ, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక నాట్యామృత కళానిలయం నిర్వాహకురాలు రష్మిక ఆధ్వర్యంలో చిన్నారులు రామాయణం, భాగవతంలోని అంశాలపై చేసిన నృత్యం ఆకట్టుకుంది. **-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం**

ఉపాధి హామీ పథకం మార్పుపై నిరసన

హిందూపురం, న్యూస్‌టుడే: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఆ చట్టంలో మార్పులు చేయడం, పేరు మార్చడం తగదని డీసీసీ అధ్యక్షుడు షాన్‌వాజ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనంతపురం జిల్లా బండమీదపల్లిలో ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 90 శాతం నిధులు కేంద్రం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఈ పథకాన్ని తెచ్చారన్నారు. ఎంతోమంది కూలీలకు ఉపాధి కల్పించిన పథకం పేరును కేంద్రంలోని భాజపా ప్రభుత్వం మార్చడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అధిక శాతం నిధులు భరించేలా చట్టంలో మార్పులు తేవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధర్నాలో కాంగ్రెస్ నాయకులు దాదిరెడ్డి, సమద్‌షాహిన్, శ్యామ్‌కిరణ్, జమీల్, ఖలీం, హనుమంతరాయప్ప, షఫీ, జిలాన్, అంజి, సలాం, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

హిందువులు ఏకతాటిపై నడవాలి

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందువులు ఐక్యమత్యంగా ముందుకు సాగాలని కోన కణ్వాశ్రమ పీఠాధిపతి దత్తానందగిరి స్వామి సూచించారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం లక్ష్మీపురంలోని బాలాజీ కల్యాణ మండపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు చిన్ననాటి నుంచే హిందూ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. సమ్మేళనంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రముఖ్ టీవీ అశ్వర్థనారాయణ, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు ఇందిరమ్మ, బలిజ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటరాముడు, హిందువులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దత్తానందగిరి స్వామి

లేపాక్షి, న్యూస్‌టుడే: హిందూ మత పరిరక్షణకు యువత నడుం బిగించాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారకుడు లక్ష్మన్న పిలుపునిచ్చారు. లేపాక్షి నంది విగ్రహం సమీపంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయనతో పాటు ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ పాల్గొని మాట్లాడారు.

వాహనం బోల్తాపడి యువకుడికి గాయాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీప భూఉపరితల వంతెన వద్ద ద్విచక్రవాహనం బోల్తాపడి యువకుడు గాయాలపాలయ్యాడు. రొద్దం మండలం నారనాగేపల్లికి చెందిన సురేశ్ రేషన్ బియ్యం తీసుకోవడానికి శనివారం బెంగళూరు నుంచి స్వగ్రామానికి వచ్చాడు. తిరిగి ద్విచక్రవాహనంపై బెంగళూరుకు వెళుతుండగా ప్రమాదానికి గురయ్యాడు. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పంచ్ కొడితే పతకమే..

కరాటేలో రాణిస్తున్న బాలికలు

మడకశిర, గుడిబండ, న్యూస్‌టుడే: బాలికలు తమ ఆత్మరక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కరాటే తదితర యుద్ధ విద్యలు నేర్చుకుంటున్నారు. మడకశిర నియోజకవర్గంలోని పలువురు గ్రామీణ పాఠశాలల విద్యార్థులు కరాటేలో రాణిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభచాటి పతకాలు కొల్లగొడుతున్నారు. ఈ నెల 4న హిందూపురంలో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో గుడిబండలోని మహాత్మ జ్యోతిబాపులె బాలికల పాఠశాల విద్యార్థినులు 14 బంగారు, 8 వెండి, 14 కాంస్య పతకాలతో అదరగొట్టారు. మడకశిర మండలం సిద్ధగిరి ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు స్వర్ణ, ఇద్దరు వెండి, ఐదుగురు కాంస్య పతకాలు సాధించారు.

సాధించిన బంగారు, వెండి పతకాలతో విద్యార్థులు

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

కరాటేతో మనల్ని మనం రక్షించుకోవచ్చన్న ఆత్మవిశ్వాసం కలుగుతుంది. జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం రావడం సంతోషంగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపితే అవార్డులు, రివార్డులతో పాటు క్రీడ కోటాలో ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని శిక్షకులు తెలిపారు. అమ్మానాన్నలు వ్యవసాయ పనులు చేస్తూ నన్ను చదివిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి వెళ్లడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. **-నిషా, సిద్ధగిరి, మడకశిర**

సైన్యంలో చేరాలన్నదే లక్ష్యం

కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్నది నా లక్ష్యం. తల్లిదండ్రులు కూలి పనులు చేసి చదివిస్తున్నారు. వారి కష్టాన్ని వృథా చేయకుండా చదువుతో పాటు కరాటేలో రాణించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నా జాతీయ స్థాయిలో బంగారు పతకం వచ్చింది. మా ప్రిన్సిపల్ వరలక్ష్మి క్రీడల్లో రాణించేందుకు విద్యార్థినులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. **-నవ్యశ్రీ, విద్యార్థిని, గుడిబండ**

ప్రపంచ స్థాయిలో సత్తా చాటుతా

ప్రపంచ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటడమే లక్ష్యంగా శిక్షణ తీసుకుంటున్నా. మా నాన్న ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. కరాటేలో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గర్వంగా ఉంది. బ్లాక్‌బెల్టు తెచ్చుకున్నా. ఎక్కడ పోటీలు జరిగినా పతకాలు సాధిస్తున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చక్కటి ప్రోత్సాహం అందిస్తున్నారు. **-వర్షిత, సిద్ధగిరి, మడకశిర**

చింత చెట్ల నరికివేతపై చర్యలేవీ?

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని మొపర్లపల్లి గ్రామ సమీపంలోని ఓ పొలం వద్ద ఏళ్లనాటి చింత చెట్లను నరికివేసిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు మండిపడ్డారు. గ్రామంలో కొంతమంది వ్యాపారులు ఇష్టానుసారంగా పెద్ద పెద్ద వృక్షాలను నేలమట్టం చేసి సొమ్ము చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్ల నరికివేత దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీనిపై ఎఫ్ఆర్వో శ్రీనివాసులు దృష్టికి తేగా చెట్ల నరికివేతకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, పరిశీలించి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు అండ

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అండగా ఉంటామని, వారి సమస్యలు, హక్కుల సాధనకు పోరాటాలు చేస్తామని పీటీఎల్ఎఫ్ (ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షురాలు ప్రసన్న అన్నారు. శనివారం పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో పీటీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిశేషరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రమదోపిడి, మౌలిక వసతులు, జీతభత్యాలపై చర్చించారు. ప్రభుత్వం తరఫున నివాస స్థలాలు, గృహాలు, హెల్త్‌కార్డుల కోసం ఉద్యమం చేస్తామన్నారు. పీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూసేకరణపై ప్రజాభిప్రాయానికి డిమాండ్

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ మండలం మలగూరు, బాలంపల్లి, చలివెందుల గ్రామ పంచాయతీల్లోని రైతుల భూములను చట్టం ప్రకారమే సేకరించాలని పలు ప్రజాసంఘాల నాయకులు ఆర్డీవో ఆనంద్‌కుమార్‌ను కోరారు. ఆయన శనివారం ఆయా గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసులు, సిద్దారెడ్డి, గంగిరెడ్డి, చలపతి, స్థానిక రైతు నాయకులు చిన్నారెడ్డి, రవీంద్రారెడ్డి, జైరంగప్ప, రామ్‌రెడ్డి, రాజారెడ్డి వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. గతేడాది సెప్టెంబరు 4న మలగూరు, బాలంపల్లి చలివెందుల గ్రామ పంచాయతీ సచివాలయాల్లో భూసేకరణకు సంబంధించి నోటీసులు పెట్టారన్నారు. నెల రోజుల్లో రైతుల అభిప్రాయాలు చెప్పాలని, వారి పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంకు ఖాతాలను హిందూపురం తహసీల్దారు కార్యాలయం వద్దకు తేవాలని రెవెన్యూ సిబ్బంది ఆదేశించారన్నారు. ఇది భూసేకరణ చట్టానికి విరుద్ధమని, గ్రామాల్లో సామాజిక సర్వే జరిపి, గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకోవాలన్నారు. ఇవేం చేయకుండా అధికారులు భూసేకరణ చేపట్టడంతో కర్షకులు భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆర్డీవో గ్రామ సభలు జరిపి రైతుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే భూసేకరణ చేస్తామని స్పష్టం చేశారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల ప్రతినిధులు

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పేదల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఉచిత నేత్ర వైద్య శిబిరాల నిర్వహణకు 2011లో ట్రినిటి సంస్థను స్థాపించినట్లు డా.కుమార్ రాజా తెలిపారు. శనివారం ఆయన ఎంజీఎం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిపిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. బెంగళూరులోని శంకర్ ఆసుపత్రి వైద్యులు సీమ, యశస్వి, నేహా, సిబ్బంది కలిసి 214 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 96 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వీరికి బెంగళూరులోని శంకర నేత్ర వైద్యశాలకు తీసుకెళ్లనున్నారు. శిబిరాన్ని ట్రినిటి సంస్థ కార్యదర్శి కె.ఉషారాణి, వలంటీర్లు పర్యవేక్షించారు.

భూ రీసర్వేపై అవగాహన సదస్సు

కొడిగెనహళ్లి (పరిగి); న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట సచివాలయ కార్యాలయ ఆవరణలో శనివారం ఆర్డీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో భూ రీసర్వేపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను వివరించారు. భూ రీసర్వేను పకడ్బందీగా చేస్తున్నామని, రైతులకు తప్పులు సవరించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఆధార్ కార్డులో తప్పులుంటే సరిచేస్తారని, భర్త చనిపోతే భార్య పేరున పాసు పుస్తకం అందిస్తామన్నారు. ఫిబ్రవరి 19 వరకు గడువు ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హనుమంతు, వీఆర్వో చైత్ర, వీఆర్ఏ సుబ్రహ్మణ్యం, పలువురు రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రంగోత్సవ్‌లో సత్తా

కోడూరుతోపు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి రంగోత్సవ్ పోటీల్లో సత్తాచాటి బహుమతులు కైవసం చేసుకున్నట్లు క్రాఫ్ట్ ఉపాధ్యాయిని నవీన్ తాజ్ తెలిపారు. ఆరు నుంచి పది తరగతి విద్యార్థులు 117 మంది పోటీలో తలపడి 20 స్వర్ణ, 15 కంచు, 15 కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. పది విద్యార్థిని పల్లవి మెరిట్, క్రాఫ్ట్ ఉపాధ్యాయిని నవీన్‌తాజ్ రెని మెగ్రిట్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్ లీడర్‌షిప్ ఎడ్యుకేషన్, పాఠశాలకు ఇండియాస్ యాక్టివిటీస్ ఎక్సలెన్స్ అవార్డులు లభించాయి. **-న్యూస్‌టుడే, కోడూరుతోపు(చిలమత్తూరు)**

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

పరిగి చెరువు కట్ట కింద హిందూపురం, మడకశిరకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో మొదటి తూము వద్దనున్న మలుపు ప్రమాదకరంగా మారింది. మరోవైపు మలుపు వద్ద రోడ్డుపై పెద్ద గుంతలు పడ్డాయి. సంబంధిత అధికారులు స్పందించి మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గుంతలను పూడ్చాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి (పరిగి)**

ఆదమరిచారా.. అంతే సంగతులు

అమరాపురం నుంచి వీరాపురం వెళ్లే రోడ్డు పక్కన మూడుచోట్ల వ్యవసాయ బావులున్నాయి. వాటికి రక్షణ గోడలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ బావులు రోడ్డుకు ఆనుకుని ఉండటంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదానికి గురవుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఎంపీడీవో రామారావు దృష్టికి తేగా పంచాయతీ అధికారులతో చర్చించి రక్షణ గోడలు ఏర్పాటు చేసుకునేలా చూస్తామన్నారు. **-న్యూస్‌టుడే, అమరాపురం**

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

హిందూపురం, అమరాపురం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ మండలం, అమరాపురం మండలాల్లో శనివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తూముకుంట పారిశ్రామికవాడలో కార్మికుడిగా పనిచేస్తున్న ఫర్హాన్(30) తన స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంలో ఇంటికి బయలు దేరారు. తూముకుంట వద్ద ప్రమాదం చోటుచేసుకొంది. ఫర్హాన్ చనిపోగా, స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

● అమరాపురం మండలం అలుకూరులోని ఓవర్‌హెడ్ ట్యాంకు సమీపంలో జరిగిన ప్రమాదంలో చిట్నడుకు గ్రామస్థుడు సురేష్(35) మృతి చెందాడు. అమరాపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఆయన తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే చనిపోయాడు. అదుపుతప్పి కిందపడ్డాడా లేదా ఏదైనా వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారిస్తున్నట్లు ఎస్సై వలీ బాష, ఏఎస్సై రామాంజినేయులు తెలిపారు.

సొంత పనులకు పంచాయతీ ట్రాక్టర్లు

మడకశిర, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేసింది. వాటిని గ్రామాల్లో చెత్త డంపింగ్‌తో పాటు హరితహారం, ప్రకృతి వనం మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడానికి వినియోగించాలని ఆదేశించింది. కొందరు సర్పంచులు తమ సొంత పనులకు వాడటం వివాదాస్పదంగా మారింది. ఇతరులకు నీటి ట్యాంకర్లు సరఫరా చేసి సొమ్ము చేసుకోవడం, పొలాల్లో దుక్కి పనులకు ఉపయోగిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. మరోవైపు కొత్తగా వచ్చిన ట్రాలీలను సర్పంచుల ఇళ్ల ఆవరణలో ఉంచుతున్నారు. దీన్ని ఎవరైనా ప్రశ్నిస్తే పంచాయతీ కార్యాలయాల్లో స్థలం లేదని, అందుకే సర్పంచుల ఇళ్ల వద్ద ఉంచుతున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై న్యూస్‌టుడే ఎంపీడీవో సోనిబాయిని వివరణ అడగ్గా స్పందించారు. పంచాయతీల ట్రాక్టర్లను సొంత పనులకు వాడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద వాటికి భద్రత లేకపోవడంతో సర్పంచుల ఇళ్ల వద్ద ఉంచుతున్నారని చెప్పారు. వ్యవసాయ పనులు, ట్యాంకర్ల తరలింపు, ఇతర వాటికి వాడటం తగదన్నారు. దీనిపై సర్వసభ్య సమావేశంలో చర్చించి తగు చర్యలు చేపడతామని ఆమె వివరించారు.

గౌడనహళ్లిలో సర్పంచి ఇంటి ఆవరణలో ట్యాంకర్‌కు అమర్చిన ట్రాక్టరు

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

'దళిత వర్గానికి అండగా నిలిచారు'

ధర్మవరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో డా.సుధాకర్‌ను హింసించి అతడి మృతికి అప్పటి పాలకులు కారణమయ్యారని, బాధిత కుటుంబాన్ని సీఎం చంద్రబాబు ఆదుకొని నేడు అండగా నిలిచారని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, గొట్లూరు పీఏసీఎస్ ఛైర్మన్ రామాంజనేయులు, బుక్కపట్నం శ్రీనివాసులు, నారాయణస్వామి, వరదరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుధాకర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం అందించడం కోసం సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షిస్తున్నామన్నారు. సుధాకర్ కుమారుడు లలిత్ ప్రసాద్‌ను డిప్యూటీ తహసీల్దారుగా నియామకం చేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. దళితులకు అండగా నిలిచిన తెదేపాకు వెన్నుదన్నుగా నిలుస్తామని నాయకులు పేర్కొన్నారు.

ఆకతాయిల చేష్టలతో గ్రామాల్లో అంధకారం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిగురుమానుతండా, చవిటితండా, గొల్లోల్ల చెరువు తండా, వరిగిరెడ్డిపల్లితండాల్లో శనివారం రాత్రి ఆకతాయిలు విద్యుత్తు నియంత్రికల ఫ్యూజులను తొలగిస్తుండటంతో ఆయా గ్రామాల ప్రజలు అంధకారంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 7వ తేదీన విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు తండాల్లో తనిఖీలు నిర్వహించారు. మీటరు లేకుండా విద్యుత్తు వినియోగిస్తున్న వారిని గుర్తించి, అనధికార కనెక్షన్‌లను తొలగించారు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఫ్యూజులను తీసేస్తేన్నారు. ప్రభుత్వం తండాల్లో ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించిందని, కేవలం రూ.150 నగదు, ఆధార్ ఇస్తే మీటరు ఇస్తామని కదిరి మండల విద్యుత్తు శాఖ గ్రామీణ ఏఈ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. గ్రామస్థులు మీటర్ కనెక్షన్ తీసుకునేందుకు సుముఖత చూపడం లేదని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో కేవలం పది ఇళ్లకు మాత్రమే విద్యుత్తు కనెక్షన్ ఉందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: నాగసముద్రం గ్రామంలో పలు వీధుల్లో దారికి ఇరువైపులా ఉన్న నివాసాల వారు నీటిని వృథాగా వదిలేయడంతో అపరిశుభ్రంగా మారుతున్నాయి. మురుగు కాల్వలు నిర్మించేందుకు చర్యలు తీసుకోగలరు. - **మంజునాథ్, స్థానికుడు**

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మురుగు కాల్వల నిర్మాణానికి నివేదిక ఇస్తాం. - **ఈఓఆర్డీ అశోక్‌నాయక్**

సమస్య: గ్రామ వీధుల్లో వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయి. కేవలం రాత్రి వేళల్లో వెలిగేలా చర్యలు తీసుకోవాలి. - **రమేష్, స్థానికుడు**

సమాధానం: వీధి దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - **ఈఓఆర్డీ అశోక్‌నాయక్**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

సమస్య: ఎలకుంట్లలో సచివాలయ భవన నిర్మాణానికి పునాదులు తీసి వదిలేయడంతో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తోంది. - **పరమేశప్ప, మాజీ సర్పంచి**

సమాధానం: ప్రభుత్వం ఆదేశానుసారం నిర్మాణ పనులు చేపడుతాం.

- **రఘునాథరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: తగరకుంటలో తాగు నీటి పైపులైను పగిలిపోవడంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది.

- **శ్రీనివాసులు, స్థానికుడు**

సమాధానం: పైపులైను మరమ్మతులు చేపడుతాం. - **మనోహర్, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కనగానపల్లి

హ్యాండ్‌బాల్ పోటీల్లో కుర్రాళ్లు భళా

జాతీయస్థాయికి ఎంపిక

కదిరి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత కుర్రాళ్లు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభతో జాతీయ స్థాయిలో పోటీపడే జట్టులో చోటు దక్కించుకున్నారు. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు క్రీడలపై ఆసక్తితో హ్యాండ్‌బాల్‌ను ఎంచుకున్నారు. ఇందులో మెలకువలు నేర్చుకున్నారు. గడిచిన డిసెంబరులో అండర్-19 హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. దీంతో రాష్ట్రజట్టుకు ఎంపికై ఈనెల 10 నుంచి 14వ తేదీ వరకు దిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో తలపడుతున్నారు. అక్కడ కూడా రాణించి విజేతలుగా నిలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు

మాది నార్పల. మధ్యతరగతి కుటుంబం. తల్లిదండ్రులు కుళ్లాయప్ప, నాగమణి వ్యవసాయమే జీవనాధారం. గండి క్షేత్రంలో ద్వితీయ ఇంటర్ చదువుతున్నా. తొమ్మిదో తరగతి నుంచే హ్యాండ్‌బాల్ శిక్షణ పొందుతున్నా. పలు పోటీల్లో పతకాలు, ప్రశంసలు అందుకున్నా. ప్రస్తుతం దిల్లీలో జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. అక్కడ కూడా సత్తా చాటుతా. క్రీడాకారుడిగా గుర్తింపుతో పోలీసు ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకున్నా. **- సాయికుమార్**

పోలీసు ఉద్యోగం లక్ష్యం

మాది యరదొడ్డి. తల్లిదండ్రులు రవికుమార్, సహనబాయి. సామాన్య కుటుంబం. గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. రెండేళ్లుగా హ్యాండ్‌బాల్‌లో సాధన చేస్తున్నా. ప్రస్తుతం దిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ఆడుతున్నా. జాతీయస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ ప్రదర్శిస్తా. క్రీడాకారుడిగా గుర్తింపు, పోలీసు ఉద్యోగం సాధించాలని పట్టుదలతో ఆటలో పోటీపడుతున్నాను. **- బాలాజీనాయక్**

రహదారి నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో వరప్రసాద్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలను సక్రమంగా పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని కదిరి ఆర్టీవో వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ముదిగుబ్బలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు ప్రత్యేకంగా శిక్షణ తీసుకొని నడపాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై నాగభూషణం, పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

'త్వరలో పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం'

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: పేరూరు జలాశయానికి నీరందించే కాలువ పనులు త్వరలో ప్రారంభించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో హంద్రీనీవా అధికారులు, మెగా ఇంజినీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. రైతులకు రూ.8.1 కోట్ల పరిహారం చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు ఆమెకు వివరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా కృషి

కదిరి, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్లను శనివారం రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా అధ్యక్షుడు నరసారెడ్డి మాట్లాడుతూ మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా జేవీవీ కృషి చేస్తోందన్నారు. ఆ దిశగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో పోటీలు పెట్టి విద్యార్థులను, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు హరిప్రసాద్, జేవీవీ నాయకులు సుబ్బారెడ్డి, చిన్నారావు, వీరస్వామి, గౌస్‌లాజం పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 14, 15 తేదీల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించనున్నామని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా సినీనటుడు సాయికుమార్, గజల్ శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు. సాంప్రదాయ ఆటలు, కళారూపాలు, ముగ్గుల పోటీలు, గ్రామీణ పిండి వంటల ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని కోరారు.

కాకతీయ కమ్మసంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

క్యాలెండర్లను ప్రదర్శిస్తున్న సంఘం నాయకులు

ధర్మవరం, న్యూస్‌టుడే: కాకతీయ కమ్మ సంఘం క్యాలెండర్లను శనివారం పట్టణంలోని కమ్మ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుల కోసం సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. దాతలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దోణాదుల నాగశేషు, అమరా కేశవనాయుడు, డా.పాలడుగు సురేష్, విజయ్‌కుమార్, పతకమూరి శ్రీనివాసులు, రాయపాటి శివ, సురేష్, బొజ్జన్న, గోనుగుంట్ల ధనుంజయ చౌదరి, ఆదినారాయణ, రామానాయుడు, అజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వీధులు మురుగుమయం

ముదిగుబ్బ మండలంలోని బూదనాంపల్లి గ్రామంలో సత్యసాయి తాగునీటి పైప్‌లైన్ కొన్ని రోజులుగా లీకేజీ అవుతోంది. నీరంతా వృథాగా రోడ్డుపై పారడంతో వీధులన్నీ అపరిశుభ్రంగా మారాయి. బూదనాంపల్లి నుంచి చిత్రవాండ్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై నీరు ఎక్కువ రోజులుగా నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. రాత్రివేళ దోమల బెడద విపరీతంగా పెరిగిందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి లీకేజీని నివారించి మురుగును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

ప్రమాదకరంగా గుంత

కదిరి పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద రోడ్డు యూటర్న్‌లో పెద్ద గుంత ఏర్పడింది. కదిరి మీదుగా ఈ మార్గంలోనే హిందూపురం, బెంగళూరు ప్రాంతాలకు వాహనదారులు ప్రయాణిస్తుంటారు. టవర్‌క్లాక్‌కు మీదుగా భక్తులు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్తుంటారు. పాదచారులు, వాహనాలతో రోడ్డు రద్దీగా ఉంటుంది. గుంతను పూడ్చి ప్రమాదాన్ని నివారించాలని జనం కోరుతున్నారు. ఈ సమస్యను మున్సిపల్ ఏఈ సందీప్ దృష్టికి తీసుకెళ్లగా గుంతపూడ్చి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కదిరి**

బురుజుకు నవ్యశోభ

నంబులపూలకుంట మండలం గోవిందరాజులపల్లిలోని పురాతన బండెన్న ఇరగలమ్మ కోట బురుజును గ్రామస్థులు పునరుద్ధరించారు. ఇరగలమ్మ ఆలయానికి దక్షిణ భాగంలో ఉన్న పురాతన బురుజుకు, ఆలయంలోని అమ్మవారికి భక్తులు పూజలు చేస్తున్నారు. బురుజు శిథిలావస్థకు చేరడంతో దాన్ని పునరుద్ధరించారు. రంగు రంగుల విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. బురుజు నిర్మాణంలో ప్రజల సహకారం మరువలేమని గ్రామ పెద్దలు తెలిపారు. **- న్యూస్‌టుడే, నంబులపూలకుంట**

తాగునీరు వృథా

ముదిగుబ్బ మండలంలోని మలకవేములక్రాస్ నుంచి నల్లమాడకు వెళ్లే సత్యసాయి తాగునీటి పైప్‌లైన్ నిర్వహణ లోపంతో లీకేజీ ఏర్పడి తాగునీరు వృథాగా పోతోంది. ఈ మార్గంలోని పైప్‌లైన్ కప్లింగ్ సక్రమంగా లేకపోవడంతో ప్రతిసారి పాడై తాగునీరంతా రోడ్డుమీద పారడంతో బురదగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. పలుమార్లు స్థానికులే లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. అధికారులు స్పందించి లీకేజీలను నివారిస్తే చివరి మండలాలకు పూర్తిస్థాయిలో నీరు సరఫరా అవుతుంది. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నం మండలంలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ నారాయణస్వామి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మారాల, పాముదుర్తి, సిద్దరాంపురం సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

రీసర్వేలో తప్పులు సరి చేయండి

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వంకరకుంట గ్రామంలో శనివారం రీసర్వే గ్రామ సభ నిర్వహించారు. జేసీ మౌర్యభరద్వాజ్ హాజరై రీసర్వేలో ఏవైన తప్పులు ఉంటే సరి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం గోపేపల్లిలో పాసుపుస్తకాలు అందుకున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, తహసీల్దార్ మనోజ్‌కుమార్‌రెడ్డి, వీఆర్ఓ జగన్‌మోహన్‌రెడ్డి, సర్వేయర్లు పాల్గొన్నారు.

అలిగి ఇంట్లో నుంచి వచ్చేసిన యువకుడు

3 గంటల్లో గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

విజయవాడ నేరవార్తలు: కుటుంబ సభ్యులపై అలిగి ధర్మవరం నుంచి వచ్చేసిన యువకుడిని ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కేవలం 3 గంటల వ్యవధిలో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ధర్మవరానికి చెందిన యువకుడు ఇంట్లో అలిగి విజయవాడ వచ్చేశాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబును ఆశ్రయించారు. ఆయన టాస్క్‌ఫోర్స్ పోలీసులను అప్రమత్తం చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ లతాకుమారి పర్యవేక్షణలో సీఐ గురుప్రకాశ్ సిబ్బందితో రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు నగరంలోని 250 సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ క్రమంలో బస్టాండ్ వద్ద యువకుడిని గుర్తించి తమ సంరక్షణలోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు.

ముగ్గుల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉషోదయ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి కుసుమ, వర్షిత, ద్వితీయ బహుమతి లక్ష్మీదేవి, నందిని తృతీయ బహుమతి కీర్తన, యాస్మిన్ అందుకున్నారు. జూనియర్స్ విభాగంలో కీర్తన, కవిత ద్వితీయ బహుమతి సాయి వైష్ణవి, లోక్షిత తృతీయ బహుమతి కారుణ్య, ఆదర్శ్ అందుకున్నారు. బహుమతులను పురపాలక వైస్‌ఛైర్‌పర్సన్ షంషాద్ బేగం, పాఠశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న వైస్ ఛైర్‌పర్సన్ షంషాద్ బేగం

కిసాన్ సభ గోడపత్రాల విడుదల

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: జనవరి 30, 31, ఫిబ్రవరి 1న అఖిల భారత్ కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు గుంటూరులో జరుగుతాయని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న తెలిపారు. శనివారం పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో కిసాన్ సభ గోడపత్రాలను రైతు సంఘం నాయకులు విడుదల చేశారు. రైతు సంఘం నాయకులు మారుతి, బాషా, ఆదినారాయణ, నాగార్జున పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అర్చకుడు హరిస్వామి కుమార్తె మౌనిక వారం కిందట మృతిచెందింది. గ్రామస్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం అర్చకుడికి రూ.50 వేలు సాయం అందించారు. కుటుంబంలో భార్య, అల్లుడు, కుమార్తె రెండేళ్ల వ్యవధిలో మృతి చెందారు. కుమార్తె పిల్లలకు చేదోడుగా ఉండాలనే ఆర్థిక సాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో పిల్లల చదువుకు చేయూత అందిస్తామని గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనర్సప్ప, గోపి, శివ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హరిస్వామికి నగదు అందిస్తున్న గ్రామస్థులు

లారీ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

కదిరి పట్టణం: కదిరిలోని కుమ్మరవీధికి చెందిన వృద్ధురాలు మహబూబ్‌జాన్ మనవడితో కలిసి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా వేగనియంత్రికల వద్ద వెనుక వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో వృద్ధురాలి పాదం మీదుగా లారీ వెళ్లడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచనతో అనంతపురం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేస్తామని పట్టణ పోలీసులు తెలిపారు.

నీటి కుంటలో పడి బాలిక మృతి

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామానికి చెందిన రవిచంద్రారెడ్డి, ఉమాదేవి కుమార్తె సాయిసంకీర్తన (17) నీటి కుంటలో పడి మృతి చెందింది. తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం బెంగళూరు వెళ్లారు. కుమార్తె నల్లసింగయ్యగారిపల్లిలో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ బడికి వెళ్లేది. శుక్రవారం ఉదయం బహిర్భూమికి వెళ్లి ఎంత సేపటికి రాలేదు. ఆందోళన చెందిన అమ్మమ్మ, కుటుంబసభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించిన ఆచూకీ లభించలేదు. కుంటలో మృతదేహాన్ని గుర్తించిన గొర్రెల కాపరులు విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వివరాలు ఆరా తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టపగలే చోరీ

కనగానపల్లి, న్యూస్‌టుడే: పట్టపగలే ఓ ఇంటిలోకి చోరులు చొరబడి నగలను అపహరించిన ఘటన మండలంలోని భానుకోట ఎస్సీ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు రోజు మాదిరిగానే నరసింహులు భార్య ధనలక్ష్మీ వ్యవసాయ పనులకు వెళ్లింది. నరసింహులు ఇంటికి తాళం వేసి పనినిమిత్తం బస్టాండుకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని ఇంటికి వచ్చే సరికి తలుపులు తీసి ఉన్నాయి. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరచి అందులో ఉన్న రూ.3 లక్షలు విలువ చేసే నాలుగు జతల బంగారు కమ్మలను చోరులు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సతీష్‌కుమార్

నల్లమాడ, న్యూస్‌టుడే: క్రీడలతో ఏకాగ్రత, మానసికోల్లాసం కలుగుతుందని ఎస్ఐ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేరున క్రికెట్ పోటీలను శనివారం ఎస్ఐ టాస్‌వేసి ప్రారంభించారు. తెదేపా నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీల్లో 40 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఫైనల్ మ్యాచ్ ఈ నెల 18న జరుగుతుందన్నారు. విజేతలకు రూ.20,116 ట్రోఫీ, రన్నర్స్‌కు రూ.10,116 ట్రోఫీ, మూడో బహుమతిగా క్రికెట్ కప్పును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రదానం చేస్తామని ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

బత్తలపల్లి: బత్తలపల్లి సమీపంలోని రింగ్ రోడ్డులో ఈ నెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈశ్వరయ్య (45) తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అనంతసాగరానికి చెందిన ఈశ్వరయ్య కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. భార్య మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొత్తచెరువు: మండలంలోని లోచర్ల గ్రామ పరిధిలో రైల్వే పట్టాల దిగువన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం స్థానికులు గుర్తించారు. నాలుగైదు రోజుల కిందట మృతి చెందడంతో మృతదేహం కుళ్లి ఆనవాళ్లు గుర్తించలేని స్థితిలో ఉంది. సీఐ మారుతి శంకర్‌ను వివరణ కోరగా మృతదేహాన్ని గుర్తించిన ప్రాంతం రైల్వేశాఖ పరిధిలోకి వస్తుందని తెలిపారు.

ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా రమేష్

తాడిమర్రి, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా పిన్నదరి గ్రామానికి చెందిన రమేష్ నియమితులయ్యారు. శనివారం ఆయనకు జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే చర్యలు

తలుపుల, న్యూస్‌టుడే: ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చెన్నయ్య శనివారం హెచ్చరించారు. ప్రధాన కూడలిలో ఏఎస్సై గుర్రప్పతో కలిసి తిరిగారు. ఆటోలు, ఇతర వాహనదారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వాహనదారులకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మొదటి రోజు కావడంతో హెచ్చరికలతో సరిపెట్టారు.

వేమన జయంతి పనులు ముమ్మరం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: ఈనెల 19న కటారుపల్లి యోగివేమన సమాధి వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతి వేడుకల పనులను తహసీల్దార్ బాబురావు, సిబ్బంది ముమ్మరం చేశారు. శనివారం ఆలయ ప్రాంగణం, ముందు భాగంలో యంత్రాలతో చదును చేయించారు. మండల నాయకులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులతో ఏర్పాట్లపై చర్చించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

శుద్ధజలం అందిస్తాం

ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రజలకు శుద్ధి చేసిన తాగు నీటిని అందిస్తామని ఎంపీడీఓ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మామిళ్లపల్లిలో తాగు నీటి శుద్ధి జలకేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్, మాజీ సర్పంచులు శంకర్‌రెడ్డి, నారాయణస్వామి, నరేంద్రరెడ్డి, సంజీవరెడ్డి, దేవరాజు, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

అతివలు.. ఆర్థికాభివృద్ధికి బాటలు

భర్త మరణంతో కుంగిపోకుండా..

పుట్టపర్తికి చెందిన హరిత ప్రాథమిక విద్య వరకే చదివారు. కరోనా సమయంలో భర్త మృతిచెందారు. జీవితంలో చీకట్లు కమ్ముకున్నా.. మనోధైర్యంతో తన వద్దనున్న చిన్న మొత్తంతో ఇంట్లోనే తినుబండారాలు తయారుచేసి దుకాణాలకు విక్రయించడం ప్రారంభించారు. మంచి ఆదరణ లభించడంతో హరిత హోం ఫుడ్స్ పేరుతో ఇంట్లోనే చిన్న కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నారు. కర్జికాయలు, నువ్వుల ఉండలు, చిక్కీ, సజ్జరొట్టెలు, అరిసెలు తదితర తినుబండారాలు తయారుచేసి విక్రయిస్తున్నారు. 8 మంది మహిళలకు నెలకు రూ.10,000 జీతం ఇస్తూ ఉపాధి కల్పిస్తున్నారు. ఈ మధ్యనే రెండో బ్రాంచిని ప్రారంభించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు కాగా ఒకరికి పెళ్లి చేశారు.

ఒకరు టైలరింగ్.. మరొకరు తినుబండారాలు తయారు చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. పిల్లలను చదివించుకుంటున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. వ్యాపారాన్ని విస్తరిస్తూ ముందుకు సాగుతున్న మహిళల గురించి స్ఫూర్తిదాయక కథనం. – **న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం**

విదేశీయులు మెచ్చేలా వస్త్రాలు..

గుంటూరుకు చెందిన శశికళ బీఎస్సీ చదివారు. ఆమె కుమార్తె, కుమారుడికి సత్యసాయిబాబా పాఠశాలలో సీటు రావడంతో పుట్టపర్తికి వచ్చేశారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా రూ.15 లక్షలు రుణం పొంది భర్త ప్రోత్సాహంతో టైలరింగ్ ప్రారంభించారు. మొదట్లో ఇద్దరు టైలర్లతో మొదలవగా.. ఇప్పుడు పది మందికిపైగా ఉపాధి చూపుతున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.15,000 జీతం ఇస్తున్నారు. ఏకరూప దుస్తులతోపాటు సొంతంగా వస్త్రాలు డిజైన్ చేసి కుడుతున్నారు. ముఖ్యంగా పుట్టపర్తికి వచ్చే విదేశీ మహిళలకు భారతీయ వస్త్రాలను డిజైన్ చేసి ఇస్తున్నారు. ఇప్పటివరకూ దాదాపు 1,000 మంది మహిళకు కుట్టులో శిక్షణ ఇవ్వడం విశేషం.

స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలు

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం తాడిమర్రిలోని చెత్తసంపద కేంద్రం వద్ద కార్మికులను అధికారులు ఘనంగా సన్మానించారు.

నల్లమాడ: మండల కేంద్రంలో సర్పంచి రమావత్ భారతి అధ్యక్షతన శనివారం స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి సమతా హాజరై పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి దుకాణం ముందు చెత్తబుట్టలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అబ్దుల్‌మునాఫ్, డీపీటీసీ విశ్వనాథ్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ దాదాసాహెబ్, తెదేపా నాయకులు బుట్టి నాగభూషణనాయుడు, అబ్బాస్‌ఖాన్, లక్ష్మన్న, కె.మంజూరెడ్డి, మణికుమారి, వనజా పాల్గొన్నారు.

తాడిమర్రిలో కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

నంబులపూలకుంట: మండలంలోని దనియాన్ చెరువును చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. క్లాప్ మిత్రలకు పీపీఈ కిట్లు, ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యాన్ని అందజేశారు. స్వచ్ఛ దనియాన్‌చెరువు బోర్డు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్, హనుమంతురెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా ఎల్లరికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారులు అయిన P.Venkatesh కుమార్తెలు అయిన Pravallika, P.Shruthi మరియు M.Anitha, W/o M.Obireddy మరియు B.Eswaraih, S/o Dyamesappa గార్ల పరముగా తెలియజేయడం ఏమనగా మా కక్షిదారులు Regd. పత్రము ద్వారా ధర్మవరం గ్రా॥, Sy. 626 నందు Regd. విక్రయ పత్రము ద్వారా విక్రయించుకొని మరియు చట్టప్రకారము మేరకు అన్ని అనుమతులు తీసుకొని ఇళ్లను నిర్మించుకున్నారు మరియు సదరి వారి పేరుమీదున్న విక్రయములు అంతకు మునుపు దాదాపుగా నాలుగు విక్రయ పత్రములు ద్వారా మా కక్షిదారులకు వచ్చి ప్రస్తుతము వారి స్వాధీన అనుభవంలో ఉన్నవి. కాని మా కక్షిదారులకు వ్యతిరేకముగా ఉన్నవారును. రాజకీయ విద్వేషముతో కక్షసాధింపు చర్యగా అప్పద్ధములను ప్రచారము చేస్తు పత్రికా ప్రకటన ఇస్తున్నందున మా కక్షిదారులు మహారాజశ్రీ గౌరవ High Court నందు W.P. No. 2019/2023, W.P. 2963/2025, W.P. 3475/25, W.P. No. 12813/2025 ద్వారా హైకోర్టును ఆశ్రయించి రాజకీయ ప్రేరణతో రాజకీయ ప్రత్యర్థలతో ప్రేరణలో చేయబడిన చర్యలతో High Court కు తీసుకోబడినవి. ప్రస్తుతము హైకోర్టు పరిధి నందు సదరు వ్యాజ్యములు పెండింగ్‌లో ఉన్నవి కాని కొందరు వ్యక్తులు దురుద్దేశ్యముతో అసత్య ప్రచారము చేస్తూ నిందలు మోపుతున్నారు. సదరు వ్యక్తులపై చట్టప్రకారం సివిల్ & క్రిమినల్ చర్యలు తీసుకొనబడును అని ఈ పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేయడం అయినది.

డి.విశ్వేశ్వరావు, B.Com., B.L.,
గోనుగుంట్ల మణికంఠ, B.A., LLB.,
అడ్వకేట్స్, ధర్మవరం



విద్యుద్దీపాలంకరణలో ఆదిత్యాలయ గోపురం

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రం 'రథసప్తమి సప్తాహ' ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ ప్రాకారాలు, అనివెట్టి మండపం, విగ్రహాలకు రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఆవరణలో మెట్లకు నాణ్యత... కోనేటి పరిసరాలు విద్యుద్దీపాలతో కాంతులీనుతున్నాయి. అరసవల్లి కూడలి వద్ద పెద్ద ముఖద్వారం ఏర్పాటుతో రహదారిలో బారికేడ్ల నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈ నెల 19 నుంచి నుంచి 25 వరకు వేడుకలు నిర్వహించనున్నారు.

ఉత్సవ వేళ కొత్త కళ..!

'రథసప్తమి సప్తాహ'కు ఆదిత్యాలయం ముస్తాబు

● **గంటలోనే సామాన్యులకు దర్శనం..** రథసప్తమి రోజున సామాన్య భక్తులకు గంటలోనే దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో కె.ఎన్.వి.డి.వి. ప్రసాదరావు తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లపై ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మతో కలిసి శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత క్యూలైన్లలోని భక్తులకు స్వామి మూలవిరాట్ స్పర్శగా కనిపించేలా, దర్శనం నంతరం సామాన్య భక్తులు, వీవీఐపీలు, దాతలు వేర్వేరు మార్గాల ద్వారా బయటకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆరోజు అంతరాలయ దర్శనం ఉండదన్నారు. బ్యాంకుల ద్వారా పాసులు విక్రయించనున్నట్లు చెప్పారు. వేద పండితులు పారాయణం, ఆర్. విశ్వకర్మలతో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

● ఆదివారం ఒంటి గంట నుంచి ఉదయం 7 గంటల వరకు మహాక్షీరాభిషేకం, ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిజరూప దర్శనం, సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రత్యేక అలంకరణ సేవలు జరుగుతాయి. పవళింపు సేవతో ఉత్సవాలకు ముగింపు పలుకుతారు.

ఎప్పుడెప్పుడు ఏయే కార్యక్రమాలంటే..

తేదీ	కార్యక్రమం
19	ఆస్థాన సేవ, తిరువీధి
20	అభిషేకం పూజలు
21	మూలమూర్తికి స్వర్ణాలంకరణ
22	లక్ష పుష్పార్చన
23	సామూహిక సూర్యనమస్కారాలు
24	మహాసౌరహోమం
25	సూర్యజయంతి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు 'పెళ్లిపందిరి', విశ్వబ్రాహ్మణ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

పల్లెకు పోదాం.. చలో చలో..

సంక్రాంతి స్వగ్రామాలకు వెళ్లేందుకు అంతా సిద్ధమయ్యారు. ఓ వైపు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకు పయనమయ్యారు. ఎక్కడో స్థిరపడిన వారు సైతం సొంత గూటికి చేరుకుంటున్నారు. జిల్లాలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు శనివారం సాయంత్రం కిటకిటలాడాయి. విశాఖపట్నం, బత్తిలి, పాతపట్నం, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట రూట్లలో రద్దీ ఎక్కువగా ఉందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. శ్రీకాకుళం కాంప్లెక్సులో బస్సెక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ఆడిపాడారు.. సందడి చేశారు..

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. జిల్లాలోని వివిధ కళాశాలల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. భోగిమంటలు, డూడూ బసవన్నలు, ముగ్గుల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో యువత హోరెత్తించారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో వేడుకల్లో భాగంగా నృత్యం చేస్తున్న విద్యార్థినులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, టెక్కలి

అత్యవసర వైద్యమా.. తీసుకెళ్లిపోండి..!

● రిఫరల్ ఆసుపత్రిగా మారుతున్న జీజీహెచ్

● గతేడాది డిసెంబరు 6న ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడటంతో వెన్నెముక దెబ్బతింది. నడవలేని స్థితిలో ఉన్న ఆయనను రిమ్స్‌లోని అత్యవసర విభాగానికి తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స చేసి అర్ధరాత్రి 12 గంటల సమయంలో విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లాలని రిఫర్ చేయగా.. చేసేదేమీ లేక అంబులెన్సుకు డీజిల్ కొట్టించి తీసుకెళ్లారు.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే బలగ

శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని అత్యవసర విభాగంలో సేవలు పూర్తిస్థాయిలో అందట్లేదు. అర్ధరాత్రి వేళ ఏదైనా ప్రమాదం జరిగి ఆసుపత్రికి వచ్చిన రోగులకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రాథమిక చికిత్స అందించి విశాఖపట్నం కేజీహెచ్‌కు రిఫర్ చేసేస్తున్నారు. ఈ విషయమై పలువురు ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తినా మార్పు రావట్లేదు. గతేడాది ఆసుపత్రిలో జరిగిన సమీక్షలోనూ మంత్రి అచ్చెన్నాయుడు కేసులను రిఫర్ చేయడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు

● జీజీహెచ్‌లో న్యూరో సర్జన్లు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, ట్రామా కేర్ సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేవు.

● క్రష్ ఇంజూరీ సమయంలో చర్మం కొట్టుకుపోయిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేసే వైద్యులు, సంబంధిత పరికరాల కొరత ఉంది.

● రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాలు, క్రష్ ఇంజ్యూరీలు వంటి అత్యవసర కేసులను ఎక్కువగా రిఫర్ చేసేస్తున్నారు.

● గోల్డెన్ అవర్(ప్రమాదం జరిగిన తొలి గంట)లో వైద్యసేవలు అందక చాలా మంది ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి.

అంబులెన్స్ పెట్టుకోవాల్సిందే..

గతేడాది అత్యవసర విభాగానికి వచ్చిన 11,050 కేసుల్లో 276 కేసులు కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. అత్యధికంగా నవంబరులో 50, అక్టోబరు 37, జనవరి 32, సెప్టెంబరు 31, మార్చిలో 26 కేసులను పంపారు. ఇవే కాకుండా విశాఖలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లినవి చాలా ఉన్నాయి. రోగులను విశాఖకు రిఫర్ చేసే క్రమంలో ప్రైవేటు అంబులెన్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచనలిస్తున్నారు. ప్రభుత్వం తరఫున పెట్టిన అంబులెన్సులకు సైతం ఆయిల్ కొట్టించాలని చెబుతున్నారు. చేసేది లేక రూ.వేలు ఖర్చు చేసి తీసుకెళ్లాల్సి వస్తోందని బాధిత కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

అత్యవసర విభాగానికి వచ్చేవారికి మెరుగైన వైద్యం అందజేస్తున్నాం. న్యూరో, ఛాతీ విభాగాల్లో నిపుణులు, వైద్య పరికరాల కొరత వంటి కారణాలతో కేసులను కేజీహెచ్‌కు రిఫర్ చేయాల్సి వస్తోంది. చాలా సందర్భాల్లో ఇక్కడే ప్రాణాలు కాపాడేందుకు కృషి చేస్తున్నాం. రిఫరల్ కేసులు తగ్గించేలా చర్యలు తీసుకుంటాం. – ప్రొఫెసర్ డాక్టర్ టి.శ్రీనివాసరావు, అత్యవసర విభాగాధిపతి, ప్రభుత్వ సర్వజనాసుపత్రి

కాశీబుగ్గలో తుపాకీ కలకలం..?

● రైల్వే ద్విచక్ర వాహనాల పార్కింగ్ గుత్తేదారుకు బెదిరింపు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని రైల్వే ద్విచక్ర వాహనాల పార్కింగ్ గుత్తేదారుల మధ్య నెలకొన్న వివాదంలో కొందరు తుపాకీతో బెదిరించినట్లు తెలిసింది. కొత్తగా వేలం ద్వారా దక్కించుకున్నవారు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. తూర్పు కోస్తా రైల్వే ఖుర్దా రోడ్ పరిధి పలాస రైల్వే నిలయంలోని ద్విచక్ర వాహనాల నిలుపుదల కేంద్రానికి సంబంధించి వేలం ప్రక్రియ ప్రతి మూడేళ్లకు జరుగుతుంది. ప్రస్తుతం కాశీబుగ్గకు చెందిన ఓ వ్యక్తి నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన వేలం ప్రక్రియలో స్థానికంగా కొంత మంది దక్కించుకున్నారు. శనివారం నుంచి కొత్త వ్యక్తులు నిర్వహించాల్సి ఉంది. అందుకు శుక్రవారం రాత్రి కొత్తగా వేలం ద్వారా దక్కించుకున్న వ్యక్తులు సంబంధిత పార్కింగ్ స్థలం వద్దకు వెళ్లి అప్పగించాలని కోరారు. దీంతో పాత, కొత్త గుత్తేదారుల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఇందులో తమను తుపాకీ, మారణాయుధాలతో బెదిరించినట్లు కొత్త గుత్తేదారులు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు నాటు తుపాకీతోపాటు మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది. దీనిపై సీఐ వై.రామకృష్ణ మాట్లాడుతూ అందిన ఫిర్యాదు మేరకు విచారిస్తున్నామని పేర్కొన్నారు.

నాకూ తెలుసా బాధ.. నేనున్నా పద..!

ఎదుటి వారి బాధలను అర్థం చేసుకునేందుకు మంచి మనసుంటే చాలని నిరూపించారు దివ్యాంగ క్రీడాకారుడు జ్ఞాన సాగర్. షార్ట్ లింబ్ సింద్రోమ్‌తో బాధపడుతున్న శ్రీకాకుళం నగరంలోని బలగకు చెందిన ఈయన ఓ బ్యాంకులో అటెండర్‌గా పని చేస్తున్నారు. ఆటలపై ఆసక్తితో శనివారం జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ఎంపికలకు వచ్చారు. తిరిగి వెళ్లే సమయంలో కనీసం నడవలేని స్థితిలో ఉన్న తోటి దివ్యాంగుడు రుషికేష్‌కు సాయం చేశారు. కాళ్లు సహకరించకున్నా.. తనకున్న శక్తితోనే రుషికేష్‌ను ఇలా భుజాలపైకి మోసుకుంటూ తీసుకెళ్లారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

నొప్పి తట్టుకోండి.. యంత్రాలు పని చేయట్లేదండి..!

శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఫిజియోథెరపీ విభాగంలో యంత్ర పరికరాలు పనిచేయక రోగులకు సేవలందడం లేదు. షార్ట్‌వేవ్ డయోథెరపీ(ఎస్‌డబ్ల్యూడీ), ట్రాక్షన్ మిషన్, అల్ట్రాసౌండ్ థెరపీ పరికరాలు మూలకుచేరినా పట్టించుకునేవారే కరవయ్యారు. నడుము, మెడ, మోకాలి నొప్పులు, ఫ్రోజన్ షోల్డర్, ఆర్థరైటిస్ వంటి సమస్యలతో నిత్యం 40 నుంచి 60 మంది వరకు ఆసుపత్రికి వస్తున్నా చికిత్స అందుకోలేకపోతున్నారు. ముగ్గురు వైద్యులున్నా పరికరాలు పని చేయక ప్రయోజనం ఉండట్లేదు. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశామని ఫిజియో విభాగం వైద్యులు ఎం.రవి తెలిపారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ఉద్దానం ప్రాజెక్టు పైప్‌లైన్ లీకేజీ

హిరమండలం, న్యూస్‌టుడే: చొర్లంగి గ్రామం సమీపంలో నవతల శ్రీముఖలింగం రహదారి పక్కన ఉద్దానం ప్రాజెక్టు పైప్‌లైన్ లీకేజీతో శనివారం రాత్రి భారీ ఎత్తున నీరు పైకి చిమ్మింది. హిరమండలంలోని వంశధార జలాశయం నుంచి ఉద్దానం ప్రాంత ప్రజలకు తాగునీరందజేసేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. దీనిపై ప్రాజెక్టు డీఈఈ ఆశాలత మాట్లాడుతూ.. రాత్రి పూట కావడంతో మరమ్మతులకు అంతరాయం కలుగుతోందని, సమస్య పరిష్కారానికి త్వరగా చర్యలు చేపడతామన్నారు.

ఎందుకు నిర్మించారో.. ఎలా వినియోగించాలో..!

పోలాకి మండలం గుప్పిడిపేట గ్రామంలో పీహెచ్‌సీ పక్కన రూ.50 లక్షలతో నిర్మించిన 'బ్లాక్ పబ్లిక్ యూనిట్' భవనం ఇది. గతేడాది మేలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దీన్ని ప్రారంభించారు. నాటి నుంచి తాళాలు వేసి వదిలేశారు. అసలు ఎందుకు నిర్మించారో.. ఎలా వినియోగించాలో కూడా స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై వైద్యాధికారి బమ్మిడి సుధీర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారులకు తెలియజేసి, వారి సూచనల మేరకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

ఆ కొంచెం చేసేస్తే.. పండగే పండగ..!

న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఆమదాలవలస-శ్రీకాకుళం రహదారి నిర్మాణం చివరి దశకు చేరుకుంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ మార్గంలో ఇంకా కొంత మేర పనులు జరగాల్సి ఉంది. కల్వర్టుల పనులు పూర్తి చేసినా.. కొన్నిచోట్ల డివైడర్లు, రోడ్డు నిర్మించాలి. బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా అది సాధ్యం కావట్లేదు. వీలైనంత త్వరగా పండగ నాటికి పూర్తి చేస్తే ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రాకపోకలు సాగించొచ్చని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎదురవుతున్న సమస్యలివీ..

- కొత్తరోడ్డు వద్ద నిర్మించిన కల్వర్టుపై రోడ్డు వేయలేదు. మట్టి కప్పేసి వదిలేశారు. అక్కడికి రాగానే భారీ వాహనాలు వెళ్లలేక నిలిచిపోతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.
- ఆమదాలవలసలో కృషి విజ్ఞాన కేంద్రం, జియో పెట్రోల్ బంకు వద్ద తారు రోడ్డు వేయాలి.
- దూసి రహదారి నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు డివైడర్లు నిర్మించాలి.

ఆమదాలవలస-శ్రీకాకుళం రహదారిలో పెట్రోల్ బంకు కల్వర్టు వద్ద రాళ్లు తేలి ఇలా..

చివరి దశలో ఆమదాలవలస-శ్రీకాకుళం రహదారి నిర్మాణం

బకాయిలు రూ. 10 కోట్లు ..

గుత్తేదారుకు రూ.10 కోట్ల మేర బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో పనులు ముందుకు సాగట్లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. పండగ నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని, బిల్లులు రాకున్నా సొంత ఖర్చులతోనైనా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

- వైకాపా హయాంలో ఈ మార్గం గుంతలమయంగా మారడంతో ఐదేళ్లలో 24 మంది మృత్యువాత పడ్డారు.
- గత ప్రభుత్వం రూ.57 కోట్లు మంజూరు చేసినా.. కనీసం 25 శాతం పనులు కూడా చేపట్టలేకపోయింది.
- కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కూన రవి కుమార్ ప్రత్యేక చొరవతో పనులు పరుగులు పెట్టించారు. ఆరు నెలల్లో రోడ్డు నిర్మాణాన్ని కొలిక్కితెచ్చారు.

కారులో ప్రయాణం.. భద్రతే ప్రధానం..!

న్యూస్‌టుడే, బలగ, శ్రీకాకుళం అర్బన్

పండగ వేళ ఊరెళ్దామంటే రైళ్లు, బస్సులు కిటకిటలాడుతుంటాయి. దీంతో చాలా మంది స్వగ్రామాలకు చేరుకునేందుకు కార్లను రవాణా సాధనంగా ఎంచుకుంటున్నారు. ఈ సమయంలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని, ముందుగానే భద్రతా ఏర్పాట్లు చేసుకోవడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

బయల్దేరేముందు..

- వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేసుకోవాలి.
- టైర్ల గాలి ఒత్తిడి, ఇంజిన్, కూలెంట్ ఆయిల్, బ్యాటరీ స్థితిని పరిశీలించుకోవాలి.
- హెడ్ లైట్లు, బ్రేక్ లైట్లు, ఇండికేటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో చూడాలి.
- స్పేర్ టైర్, వాహనపత్రాలు ఉంచుకోవాలి.

ఇవీ మర్చిపోవద్దు..

- తప్పకుండా సీటు బెల్టు ధరించాలి.
- చిన్నారులను ముందు సీట్లో కూర్చోబెట్టకూడదు.
- పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు.
- డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించొద్దు.
- ప్రథమచికిత్స కిట్లు, తాగు నీరు, మందులు, పవర్ బ్యాంక్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలి.

తొందర పడొద్దు..

పండగ వేళ రోడ్లపై రద్దీని దృష్టిలో పెట్టుకుని చివరి క్షణంలో తొందరపడకుండా ముందుగానే ప్రణాళిక వేసుకోవాలి. వేగ నియంత్రణ, లైన్ క్రమశిక్షణ పాటించాలి. అలసటగా ఉంటే కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. రాత్రి పూట ప్రయాణం, డ్రైవింగ్ చేయకపోవడమే ఉత్తమం.

ఆగి ఉన్న వాహనాలతో జాగ్రత్త..

రోడ్డు పక్కన ఆగి ఉన్నవి, బ్రేక్ డౌన్ కారణంగా నిలిచిపోయిన వాహనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. రాత్రి పూట సరిగ్గా కనిపించకపోవడం, అతి వేగంగా నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. వాహనాల మధ్య తగినంత దూరం పాటిస్తూ.. ఇతర జాగ్రత్తలు తీసుకుంటే కుటుంబంతో కలిసి క్షేమంగా ఊరెళ్లి రావొచ్చు. – పి.వి.గంగాధర్, ఇన్‌ఛార్జి ఆర్టీవో

ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు: వేపాడ

ప్రధానోపాధ్యాయుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, గాదె శ్రీనివాసులునాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనమండలి సభ్యుడు వేపాడ చిరంజీవిరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘ 75 వసంతాల వేడుకలు శనివారం స్థానిక బాపూజీ కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంఘం 75 ఏళ్లుగా నిర్విరామంగా విద్యాభివృద్ధికి కృషి చేయడం అసాధారణ విషయమన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తి నుంచి వచ్చిన వ్యక్తిగా ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వేపాడ చిరంజీవిరావుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, డీఈవో ఎ.రవిబాబు, ఉపవిద్యాశాఖాధికారులు ఆర్. విజయకుమారి, పి.విలియం, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వై.వాసుదేవరావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పి.దాలినాయుడు పాల్గొన్నారు.

వాడింది చూపిస్తుంది.. చెల్లించాల్సింది చెప్పేస్తుంది..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో విద్యుత్తు స్మార్ట్ మీటర్ల అమరిక ప్రక్రియ సాగుతోంది. శ్రీకాకుళం, టెక్కలి, పలాస డివిజన్ల పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, ఆక్వా, మిల్లులు, టవర్లు, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు, హెచ్‌టీ సర్వీసులకు వీటిని అమరుస్తున్నారు. అభ్యర్థన మేరకు గృహ వినియోగదారులకూ ఈ సేవలందించేలా ఈపీడీసీఎల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

జోరుగా విద్యుత్తు స్మార్ట్ మీటర్ల అమరిక

శ్రీకాకుళం నగరంలో ఓ ఇంటికి స్మార్ట్ మీటర్ అమరుస్తున్న సిబ్బంది

తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) శ్రీకాకుళం సర్కిల్ పరిధిలో ఎల్‌టీ విద్యుత్తు కనెక్షన్లు 7,98,633, హెచ్‌టీ 495 ఉన్నాయి. వాటిల్లో ఇప్పటి వరకు 62,886 సర్వీసులకు స్మార్ట్ మీటర్లు అమర్చారు. వాటిలో సిమ్ కార్డు అమర్చడంతో సెల్‌ఫోన్ మాదిరిగానే పని చేస్తుంది.

చరవాణికే బిల్లు..

ప్రస్తుతం విద్యుత్తు రీడర్లు ఇంటికి వచ్చిన రీడింగ్ తీశాక బిల్లు వస్తోంది. ఈ మీటర్లు ఉంటే ప్రతి నెలా ఒకటో తేదీకి ఆటోమెటిక్‌గా బిల్లు జనరేట్ అయ్యి వివరాలు వినియోగదారు ఫోన్ నంబరుకు వచ్చేస్తాయి. దీని ద్వారా సంస్థకు రీడర్ల వ్యవస్థకు చెల్లిస్తున్న భారం తగ్గుతుంది. ఒకవేళ బకాయి ఉంటే విద్యుత్తుశాఖ కార్యాలయం నుంచే సరఫరాను నిలిపివేస్తారు.

ఉపయోగాలివీ..

- ప్రతి 15 నిమిషాలకు ఎంత విద్యుత్తు వాడారో మీటర్‌లో చూపిస్తుంది.
- ప్రతి 50 యూనిట్లకు శ్లాబ్ మారుతుంది. ముందుగానే ఆ వివరాలు తెలియడంతో వినియోగం నియంత్రించుకుని.. బిల్లులు తగ్గించుకోవచ్చు.
- సౌర విద్యుత్తు వాడేవారికి ఎంత ఉత్పత్తి అవుతుందనేది తెలుస్తుంది.
- లోడ్ నియంత్రణకు మీటర్లలో అవకాశం ఉంటుంది.

కావాలంటే సంప్రదించండి.. విద్యుత్తు స్మార్ట్ మీటర్ల వినియోగంతో బిల్లు తగ్గించుకోవచ్చు. శ్లాబ్ మారుతున్నట్లు ముందే గుర్తించేందుకు వీలుంటుంది. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్తు వివరాలు తెలుసుకోవచ్చు. విద్యుత్తు చౌర్యాన్ని గుర్తించొచ్చు. ఎవరికైనా స్మార్ట్ మీటర్లు కావాలంటే సంబంధిత ఏఈని సంప్రదించాలి. – నాగిరెడ్డి కృష్ణమూర్తి, పర్యవేక్షణ ఇంజినీరు, ఈపీడీసీఎల్, శ్రీకాకుళం

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

80085 97609

(c) eenadu

తుప్పల్లో పైపులు.. వృథాగా నిధులు

వజ్రపుకొత్తూరు మండలంలో జగనన్న కాలనీ లేఅవుట్ల వద్ద స్థానికులకు పుష్కలంగా తాగునీరందించేందుకు తీసుకొచ్చిన పైపులివి. వినియోగానికి నోచుకోక ఏడాదిగా మండల కేంద్రంలో ఇలా తుప్పల్లో దర్శనమిస్తున్నాయి.

బెండికొండ వద్ద జగనన్న కాలనీ లేఅవుట్‌లో పూర్తిస్థాయిలో ఇళ్లు కట్టకపోవడం, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కాలనీలో తాగునీటి సౌకర్యం కల్పించకుండా వదిలేశారు. తాగునీటి పథకం కూడా రద్దవడంతో పైపులు ఉండిపోయాయి. ఈ విషయమై ఎంపీడీవో రమేశ్‌నాయుడిని వివరణ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చోట పైపుల వినియోగానికి కృషిచేస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

అడిగేవారు లేరని అలుసా..?

టెక్కలి పాతజాతీయ రహదారిపై ఆర్టీసీ డిపో పక్కనున్న దేవాదాయశాఖ స్థలంలో గుట్టలుగా వేసిన రాళ్ల కుప్పలివి. లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన భూమిని ఓ గుత్తేదారు కొన్నాళ్లుగా వాడుకుంటున్నారు. ఆ పక్కనే మరో నిర్మాణాన్ని కొంతమంది భక్తులు సన్నిధానం పేరిట వినియోగిస్తున్నారు. ఈ విలువైన స్థలంపై దేవాదాయశాఖ పర్యవేక్షణ కొరవడటంతో పైసా ఆదాయం సమకూరడం లేదు. ఈ విషయమై దేవాదాయశాఖ ఈవో రాధాకృష్ణ మాట్లాడుతూ.. తక్షణమే సమస్యపై దృష్టి సారించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

న్యూస్‌టుడే, జి.సిగడాం

గ్రామాలను పరిశుభ్రం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. పల్లెల్లో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా మార్చేందుకు గతేడాది డిసెంబరు 26వ తేదీ నుంచి ఈ నెల 10వ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే దిశగా 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీల కార్యక్రమాన్ని చేపట్టి పరిశుభ్రతపై మరింత దృష్టిపెట్టారు. పండగ నేపథ్యంలో వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే వారందరికీ గ్రామాలు కళకళలాడుతూ కనిపించేలా చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టడంతోపాటు నిరంతరాయంగా దీనిని అమలు చేసేలా అధికార యంత్రాంగం కృషిచేస్తోంది.

పల్లెల్లో నెల రోజులుగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

గ్రామాలు స్వచ్ఛంగా..
సంక్రాంతికి శుభ్రంగా!

★ జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలోని పంచాయతీకి ఒక్క వీధి చొప్పున స్వచ్ఛ వీధులుగా ఎంపిక చేసి అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. సభలు నిర్వహించి చెత్త రహిత గ్రామాలుగా ప్రకటించేందుకు దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

జి.సిగడాం మండలం పెంట గ్రామంలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

- జిల్లాలో పంచాయతీలు: 912
- గ్రామ, వార్డు సచివాలయాలు: 732

★ ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి పురస్కారాలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి జిల్లాస్థాయి అధికారులతోపాటు ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీల వద్దకు [illegible] గ్రామ సభ నిర్వహణకు నివేదికలు తయారు చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం.. పంచాయతీల్లో స్వచ్ఛ వీధులను ఎంపిక చేసి అన్ని విధాలా పరిశుభ్రంగా ఉండేలా కార్యాచరణ రూపొందించాం. ఆ దిశగా మిగతా వీధుల పరిశుభ్రతకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే గ్రామాల్లో సభలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నాం. దీనిపై ఎంపీడీవోలకు ఆదేశాలు జారీచేశాం. – గోపీబాల, డివిజినల్ పంచాయతీ అధికారి, శ్రీకాకుళం

భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడి నియామకం

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మండలం కేశవదాసుపురం గ్రామానికి చెందిన రాయి వెంకటరమణ భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా పార్టీ నాయకుల నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు.

కొత్తగా ఐదు అమృతభారత్ రైళ్లకు హాల్ట్
కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని కొత్తగా ఐదు అమృతభారత్ రైళ్లకు హాల్ట్‌లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో కీలక రైలు మార్గమైన న్యూజల్‌పాయిగురి-హౌవ్‌డా- బెంగళూరు కారిడార్‌ను మరింత బలోపేతం చేస్తూ ప్రయాణికులకు తక్కువ ధరలకు అందించే లక్ష్యంతో వారానికి ఐదు అమృతభారత్ రైళ్లను ప్రవేశపెట్టారన్నారు. శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో స్టాపేజ్‌లతో ఈ కొత్త రైళ్లు రానుండటంతో విద్య, వైద్య, వ్యాపార అవసరాలకు బెంగళూరు, కోల్‌కతా వెళ్లే ప్రజలకు లబ్ధిచేకూరనుందని తెలిపారు. ఈ రైళ్ల కేటాయింపు, హాల్ట్‌ల విస్తరణకు రైల్వే మంత్రిత్వశాఖతో వివిధ స్థాయిల్లో అధికారులతో సంప్రదింపులు జరపడంతో ఈ కేటాయింపులు జరిగినట్లు తెలిపారు.

ఉపాధి పథకం పేరు మార్పు వెనక్కి తీసుకోవాలి: కాంగ్రెస్

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనపల అన్నాజీరావు, పార్టీ జిల్లా

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సనపల అన్నాజీరావు

ఇన్‌ఛార్జి గాదం వెంకట త్రినాథరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారిద్దరూ మాట్లాడారు. కొత్త చట్టంతో మేలు జరగకపోగా, నిరుపేద కుటుంబాలకు అన్యాయం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ అంశంపై ఆందోళనలు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్, డీసీసీ నాయకులు మంత్రి నరసింహమూర్తి, బి.వెంకట రమణ, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

రక్షిస్తాం అంటూనే దోచేస్తున్నారు

పలాస, న్యూస్‌టుడే: పలాసను రక్షిస్తాం అంటూనే మరోవైపు దోచేస్తున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. జగన్నాథసాగరం ఆక్రమణల నేపథ్యంలో శనివారం వైకాపా నాయకులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ జగన్నాథసాగరం కబ్జా వెనక ఎవరు ఉన్నారనే విషయాలను బహిర్గతం చేసి ఆక్రమణలు తొలగించాలని కోరారు. గతంలో కొండలు కొల్లగొట్టేశామని, ప్రభుత్వ భూములను ఆక్రమణలను చేశామని వైకాపాపై విపరీతంగా ట్రోల్ చేసి, గగ్గోలు పెట్టిన ఎమ్మెల్యే అధికారం చేపట్టాక ఎందుకు ఒక్కటైనా తొలగించలేకపోతున్నారని ప్రశ్నించారు. రాజగోపాలపురం, లొద్దభద్ర, పిడిమందస, సూదికొండ, బెండికొండ, సీతాపురం, గుడ్డిభద్ర కొండలను దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే, వారికి ఇందులో సంబంధం లేకుంటే జగన్నాథసాగరం వద్దకు వచ్చి ఆక్రమణలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. నల్లబొడ్లూరు కొండపై తన పేరుతో ఎవరైనా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మందస ఎంపీపీ దానయ్య, పట్టణ అధ్యక్షుడు గోపి, పుర ఉపాధ్యక్షుడు బి.కృష్ణారావు, నాయకులు పి.వెంకటరావు, సాయికృష్ణ, హేమేశ్వరరావు, మధుకేశ్వరరావు, పి.ప్రసాద్, బి.సంతోష్‌కుమార్, సుజాత పండా పాల్గొన్నారు.

పలాస జగన్నాథసాగరం ఆక్రమణలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలరాజు

కలగానే మినీ జలాశయం...?

- గత ముఖ్యమంత్రులు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు పెద్దచెరువును మినీ జలాశయంగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు తప్ప నేటికి ఆ దిశగా కార్యరూపం దాల్చలేదు.
- చెరువులో పూర్తిస్థాయిలో సాగునీరు లేకపోవడంతో ఒక్క పంటతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. జలాశయంగా చేస్తే రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు

– న్యూస్‌టుడే, లావేరు

లావేరు మండలం బుడుమూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నారాయణసాగరం పెద్ద చెరువు ఉంది. గత 20 ఏళ్లుగా మినీ జలాశయంగా చేస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారే తప్ప నేటికి జలాశయంగా మార్చేందుకు చొరవ చూపడం లేదు. ఈ ప్రాంత ప్రజలకు మినీ జలాశయం కలగానే మిగిలిపోయింది. ఈ

ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని పెద్ద చెరువు

నారాయణసాగరం పెద్ద చెరువు

మార్పు జరిగితే ఆరు పంచాయతీల్లోని సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడం తప్ప నెరవేర్చడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణల చెరలో సాగరం..

సర్వే నంబరు 283లో సుమారు 319 ఎకరాల్లో ఉన్న చెరువు కొంతమేర ఆక్రమణదారుల చెరలో చిక్కుకుంది. సుమారు వంద ఎకరాల వరకు ఆక్రమించి పొలాలుగా మార్చి వివిధ రకాలు పంటలు సాగు చేస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని పెద్దచెరువు ఉండటంతో అభివృద్ధి చేస్తే పర్యాటకంగా బాగుటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

పెద్ద చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం చెరువులో తాత్కాలిక పనులు చేపట్టేందుకు రూ.కోటితో ప్రతిపాదనలు చేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.

– కె.దాలయ్య, ఏఈఈ, జలవనరుల శాఖ

పురుగు మందు తాగి ఆత్మహత్య

సాడి సూరిరెడ్డి (పాత చిత్రం)

రణస్థలం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై ఓ యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన రణస్థలం మండలం మెంటాడలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మెంటాడకు చెందిన సాడి సూరిరెడ్డి (34) ట్రాక్టరు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. నిత్యం మద్యం తాగి కుటుంబ సభ్యులతో తగాదా పడేవాడు. శనివారం మధ్యాహ్నం మద్యంలో పురుగు మందు కలుపుకొని తాగి ఇంటికొచ్చి తల్లికి చెప్పాడు. వెంటనే అతడిని కొండములగాం సామాజిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సూరిరెడ్డికి భార్య హేమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చిన్నంనాయుడు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి ఇచ్ఛాపురం మీదుగా బిహార్‌కు గంజాయి తరలిస్తున్న ముగ్గురిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..బిహార్‌లోని షూహార్ జిల్లా తరియాని ప్రాంతానికి చెందిన అబయ్‌కుమార్ సింగ్ అదే రాష్ట్రానికి చెందిన గంజాయి వ్యాపారి శశి సహాని చెప్పడంతో ఒడిశా నుంచి గంజాయిని రవాణా చేస్తుంటాడు. అదే క్రమంలో శనివారం ఒడిశా రాయగడ జిల్లా బెలమగుడలో సుమారు 11 కిలోల సరకును కొనుగోలు చేసి 72 ఏళ్ల చంద్రకళాదేవి, గజేందర్‌రామ్‌లతో కలిసి ఇచ్ఛాపురం చేరుకున్నాడు. పట్టణంలోని ఎల్‌సీ గేటు వద్ద ఎస్సై జనార్దన్‌రావు వారిని తనిఖీ చేసి వారి నుంచి గంజాయితోపాటు మూడు చరవాణులను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారని సీఐ వివరించారు.

ఒడిశా వాసి ఒకరు..

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 2 కిలోల గంజాయిని తరలిస్తున్న ఒడిశా వాసి గణేష్ పరిడాను అరెస్టు చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లా బానాపూర్‌కు చెందిన గణేష్‌కు హైదరాబాద్‌లో ఉంటున్న గంజాయి వ్యాపారి భాస్కర్ రంతరాయ్‌తో పరిచయం ఏర్పడింది. అతనికి కావాల్సిన గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్‌కు పలుమార్లు రవాణా చేశాడు. అదే క్రమంలో శనివారం కూడా 2 కిలోల గంజాయితో ఇచ్ఛాపురం చేరుకుని, రైలు ఎక్కేందుకు స్టేషన్‌కు వెళ్తుండగా పట్టణ ఎస్సై ఎం.ముకుందరావుకు పట్టుబడ్డాడు. గణేష్ నుంచి సరకుతోపాటు రెండు చరవాణులు స్వాధీన పరచుకుని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బంగారం చోరీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణంలోని అప్పన్నపేటలో ఉంటున్న గేదెల రామారావు ఇంట్లో బంగారు ఆభరణం చోరీకి గురైంది. రామారావు భార్యతో కలిసి నెల కిందట విశాఖలో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లారు. శనివారం వేకువజామున గుర్తుతెలియని వ్యక్తులు అపార్టుమెంటులోని నాలుగు పోర్షన్లలో చోరీకి యత్నం చేశారు. రామారావు ఇంట్లో డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉన్న తులం పావు బంగారు ఆభరణం దొంగిలించారు. విషయం తెలుసుకుని రామారావు ఇచ్ఛాపురం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన ఇంటిని సీఐ ఎం.చిన్నంనాయుడు, క్లూస్ టీమ్ పరిశీలించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై ఎం.ముకుందరావు తెలిపారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సరిహద్దుల్లో సారా స్వాధీనం

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రా - ఒడిశా రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులు శనివారం టెక్కలి, మెళియాపుట్టి, పలాస మండలాల సరిహద్దులో ఉన్న ఒడిశా గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. గారబంద పోలీస్ స్టేషన్ పరిధిలోని గొట్టయి, రామచంద్రపూర్, కాశీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శిరడ గ్రామాల్లో ఒడిశా అధికారులతో కలిసి పాతపట్నం, కొత్తూరు, టెక్కలి, పలాస ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో 14,100 లీటర్ల బెల్లపు ఊట, 1,070 లీటర్ల సారా, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పాతపట్నం ఎక్సైజ్ సీఐ కె.కృష్ణారావు పేర్కొన్నారు.

స్వాధీనం చేసుకున్న సామగ్రి

ఇద్దరు ఎక్సైజ్ అధికారులకు పింఛనులో కోత

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో అవినీతి ఆరోపణలపై 2012లో అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుకు సంబంధించి ఇద్దరు ఉన్నతాధికారులకు పింఛనులో ఒక శాతం కోత విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన టి.శ్రీనివాసరావు, ఏఈఎస్‌గా పనిచేసిన కె.బలరామకృష్ణపై ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

బ్యాంక్/ ప్రైవేట్ ఫైనాన్సులో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు, ప్లాట్లు [illegible] M.S.R గ్రూప్, వైజాగ్ ⓒ 9121314141

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ [illegible] & ICAS [illegible] ⓒ 9966666659

REAL ESTATE

రాజధానిలో [illegible] 9KM [illegible] 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో [illegible] JKC [illegible] 93999 55645.

FLAT FOR SALE

FLATS FOR SALE 3BHK & 2BHK New Flats for Sale @ Santhi Nagar Colony Balaga, Nr.RIMS Hospital and Official Colony. 98487 66778 91825 92321

FLATS FOR SALE MADHURAWADA P.M. PALEM
2 BHK 1000 Sft S/F @ 43L
2 BHK 1050 Sft E/F @ 52L
3 BHK 1370 Sft N/F @ 62L
3 BHK 1550 Sft W/F @ 86L
(GATED COMMUNITY)
2 BHK 1180 SFT N/F @ 50L
9494432404

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

శ్రీకాకుళం టౌన్ PNకాలనీ జంక్షన్ దగ్గర [illegible] ⓒ 9827707719.

HOUSE FOR SALE

మధురవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో [illegible] 2BHK [illegible] 35'x60'= 233.33 చ.గ. N/F 40 Ft. రోడ్డు. ⓒ 8247701695, 9393108708.

LAND FOR SALE

6 acres mango/teak farm with 1 borewell at Tekkalivalasa, 7 kms from Rajam. Next to NH16. 35 lakhs/ac, nego. Call: 9345356733

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout @10K Per SqYd. 9866281672

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కి జస్ట్ 7KM దూరంలో హైవేకు ఆనుకుని VMRDA & RERA approved Open Plots. ⓒ 7842258866.

600 Sq.yds. Sea View Plot at Bheemili Prime VLT Paid, Clear Title & Bank Loan Eligible. ⓒ 8074507091.

భోగాపురం మరియు గోవిందపురం సముద్ర తీరానికి [illegible] ⓒ 8466068384.

భోగాపురం NH16 1KM& [illegible] 60' [illegible] ⓒ 9492746527

శ్రీకాకుళం నెహ్రూనగర్ [illegible] 30x70 [illegible] N/F [illegible] 7396563334, 9000017056.

విశాఖలో భోగాపురం [illegible] 9493640600, 9246678028.

శ్రీకాకుళం [illegible] RCC [illegible] 40x60 [illegible] ⓒ 9866517581

భోగాపురం-శ్రీకాకుళం హైవేకి దగ్గరలో 190 ఎ॥ VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1లో N/F 200+200=400 గ॥ బ్యాంక్‌లోన్‌తో గ॥ 8499/- (Fixed) డైరెక్ట్ పార్టీస్. 9502191141.

JOBS

వ్యవసాయ సూపర్‌వైజర్స్: విశాఖపట్నంకి దగ్గరఉన్న గోశాల దానికి అనుబంధంగాఉన్న వ్యవసాయక్షేత్రంలో అన్నిరకాల పంటలు వేయుటకు & నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో కనీసం 5 సం॥ అనుభవంఉన్న సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి తగిన జీతం, నివాసం, భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తిగలవారు సంప్ర॥ 9573497799.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ⓒ 9866252220

Required 1st Class Mining Manager with 10Yrs Exp. Security Guards Req. (Ex.Service Men Only) Email: aynmineralcorpn@gmail.com ⓒ 7036636670.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ⓒ 9966568882/ 9963489661.

సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ కొరకు జిల్లా & మండలాల పరిధిలో డిస్ట్రిబ్యూటర్స్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ⓒ 8264999691.

ఉచిత శిక్షణ: భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో. అర్హత: 10 ఆపైన, వయసు 18-30. ⓒ 9959617457, 7331144859.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ⓒ 7799797801.

సూరాన్ బిల్డ్ మార్ట్, బైరవానిపేట జంక్షన్‌లో పని చేయుటకు మేనేజర్ కావలెను. షాప్ నిర్వహణ, కస్టమర్ హేండ్లింగ్, సేల్స్‌లో అనుభవం కలవారు ⓒ 9567919746

హైదరాబాద్‌లో బ్రాహ్మణ దంపతుల ఇంట్లో ఉండి మాట్లాడుటకు ఏ బాదరబందీలేని ఏ కులంవారైనా మహిళ కావలెను వారింపంచి వెడులన్నియు చూడబడును. 9849784590

సేల్స్ బాయ్స్ కావలెను. 20-25 సం. తెలుగు & ఇంగ్లీష్ భాషలలో ప్రావీణ్యం. ఆహారం & వసతి అందుబాటులో ఉంది. ⓒ 8897663366

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్ LIC అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 20K + ఇన్సెంటివ్స్ ⓒ 8897221102

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. బో+వ+జీ. ⓒ 99490 21122, 96764 91122.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

Axis Bank, IDFC, CITY యూనియన్ బ్యాంకులో Asst. మేనేజర్స్ క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ కలదు) ⓒ 8121847899

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ 10 /12 /24 గం॥లు. జీ॥ 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ⓒ 9666600858.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 28/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ⓒ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అంపైర్‌గా శరత్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు కవిటికి చెందిన తుంగాన శరత్ అంపైర్‌గా ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 18 వరకు దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియం జరిగే పోటీలకు ఈయన అంపైర్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఉషోదయ యువజన సంఘ సభ్యుడు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, డీఈవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న శరత్ అంపైర్‌గా ఎంపిక కావడంపై ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం కోడి రామ్మూర్తి క్రీడా మైదానంలో శనివారం 8వ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలు జరిగాయి. జిల్లా స్థాయిలో జరిగిన 100, 400, 1500 మీటర్ల పరుగు, షాట్‌పుట్, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహించారు. జిల్లా స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి.అచ్యుతరావు, సభ్యులు స్రవంతి, మోహన్‌రావు పాల్గొన్నారు.

పోటీల్లో దివ్యాంగ అథ్లెటిక్స్

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	180	315	335

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అరసవల్లిలో హిందూ సమ్మేళనం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో అరసవల్లిలో నీలమ్మగుడి వద్ద శనివారం హిందూ సమ్మేళనం, పంచ పరివర్తన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని హైందవ ధర్మ విశిష్టత, సనాతన ధర్మం వంటి అంశాలు గురించి మాట్లాడారు. బలగ కాలభైరవాలయం వ్యవస్థాపకుడు గణేష్‌స్వామి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పలాస

•పలాస •ఇచ్ఛాపురం

కర్రల కంచే దిక్కు

తొగ్గరురంటి పంచాయతీ చినకొజ్జిలోని ప్రాథమిక పాఠశాల ఇది. ప్రహరీ లేక చిన్నారులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కనున్న రహదారిలో ఎక్కువగా ఇసుక ట్రాక్టర్లు తిరుగుతూ ఉంటాయి. దీంతో చిన్నారులు రోడ్డు ఎక్కకుండా ఉండేందుకు కర్రలతో కంచె కట్టారు. ప్రభుత్వం స్పందించి, నిధులు రాగానే పనులు చేపడతామని ఎంఈవో ఎం.లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

ఇలాగైతే రోగాలు రావా?

ముచ్చింద్ర నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. వర్షాలు పడితే చాలు అటుగా వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై సర్పంచి గురుమూర్తిని వివరణ కోరగా పంచాయతీలో జలజీవన్ సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, వారం రోజుల్లో ఆ ప్రాంతంలో పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఆధ్యాత్మిక చింతనతోనే ముక్తి మార్గం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతోనే ముక్తి మార్గం లభిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. కేశుపురంలో మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి 179వ ఆరాధన మహోత్సవాలకు శనివారం హాజరయ్యారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, పంచరత్న కార్యక్రమం చేపట్టారు. కోలాట బృందాలు, చిన్నారులు వేసిన వేషధారణలు, మేళతాళాల నడుమ భక్తులతో గ్రామం అంతా త్యాగరాజ కీర్తనలతో సందడి వాతావరణం నెలకొంది. శాస్త్రీయ సంగీత కచేరీ ఆకట్టుకుంది. అనంతరం పూజా కమిటీ ప్రభుత్వ విప్‌ను సన్మానించింది. మావవరపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ డిల్లీ రావు, కామేశ్వరరావు, సత్యప్రసాద్, లక్ష్మి పాల్గొన్నారు.

కేశుపురంలో ఆకట్టుకున్న కోలాటం

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరీ

రహదారి కల నెరవేరింది

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పూడిలంక ప్రజల కష్టాలు ఎట్టకేలకు తీరిపోయాయి. గ్రామం నుంచి బయటకు వెళ్లాలన్నా.. ఊర్లోకి రావాలన్నా పడవ ప్రయాణం.. లేకుంటే పాడైన ఉప్పుటేరు గట్టే ఆధారం. ఈ కష్టాలన్నింటి నుంచి కూటమి ప్రభుత్వ పుణ్యమా అని గట్టెక్కారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలే కాదు.. కార్లు, ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా పశువులకు గ్రాసం కొరత తీరనుంది. ఒకప్పుడు గడ్డి తరలించాలంటే నానా తంటాలు పడేవారు. గ్రావెల్ నిర్మాణం పూర్తయింది. రెండు చోట్ల సముద్ర జలాలు ఉప్పుటేరులోకి వచ్చి పోయే విధంగా కల్వర్టులు నిర్మించాల్సి ఉంది. ఆ పనులు త్వరలో చేపడతామని పీఆర్ ప్రాజెక్టు డీఈఈ రవిబాబు తెలిపారు.

మాటామంతి.. సేవలంతే..

ఆశ్రమ పాఠశాలల్లో అంతంతమాత్రంగా వైద్య పరీక్షలు

– న్యూస్‌టుడే, మందస

సీతంపేట ఐటీడీఏ పరిధిలో పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు అంతంతమాత్రంగా ఉన్నాయి. వారానికి ఒకసారి ఏఎన్ఎంలు సందర్శించి విద్యార్థులతో మాటామంతి చేసి అందరూ బాగున్నారు కదా అని వెళ్లిపోతారు. ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడం లేదు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని పలు పాఠశాలలను ఇటీవల 'న్యూస్‌టుడే' సందర్శించగా పలు అంశాలు వెలుగు చూశాయి.

పట్టులోగాంలో చలికి ఎండలో చదువుకుంటున్న బాలికలు

★ అనారోగ్యానికి గురైన వారికి వైద్య సిబ్బంది అందుబాటులో లేక పాఠశాలల్లో ఉండే మాత్రలు ఉపాధ్యాయులు ఇస్తున్నారు. నయం కాకపోతే ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఒక్కోసారి వైద్య పరీక్షలు చేసినా పేర్లు నమోదు చేయడం తప్ప ఆరోగ్యపరమైన సమస్యలను గుర్తించడం లేదు. పాఠశాలల్లో ఏఎన్ఎంలు ఉండక ఈ పరిస్థితి నెలకొంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో

కేటగిరీ	బాలురు	బాలికలు
ఆశ్రమ పాఠశాలలు	08	05
పోస్టుమెట్రిక్ వసతిగృహాలు	03	02
విద్యార్థుల సంఖ్య	1074	896

పట్టులోగాంలో... ఈ పాఠశాలలో 135 మంది బాలికలు చదువుతున్నారు. ఇటీవల నలుగురు బాలికలు జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడితే ఉపాధ్యాయులే మాత్రలు ఇచ్చారు. ఏడో తరగతి విద్యార్థినికి కుక్క కరిస్తే చికిత్స కోసం 10 కిలోమీటర్ల దూరంలోని బుడంబో ఆసుపత్రికి తీసుకెళ్లారు.

కిల్లోయిలో... బాలుర పాఠశాలగా ఉండే దీన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి బాలికల పాఠశాలగా మార్చారు. ప్రస్తుతానికి మూడు నుంచి పది తరగతుల్లో 38 మంది చదువుతున్నారు. కొండ ప్రాంతం కావడంతో చలి తీవ్రత అధికంగా ఉండటంతో ఆస్తమాతో బాధపడుతున్నారు. ఉపాధ్యాయులు అందించే మందు బిళ్లలే వారికి దిక్కు.

★ దీని బాలుర ఉన్నత పాఠశాల పరిసరాలు అధ్వానంగా ఉండటంతో పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఇదే పరిస్థితి మందస మండలం లోతూరు, కంచిలి మండలం మాకన్నపల్లి పాఠశాలల్లోనూ నెలకొంది. 'ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకుంటాం. పండగ సెలవుల తర్వాత వైద్యులతో స్క్రీనింగ్ పరీక్షలు జరిపిస్తామ'ని గిరిజన సంక్షేమశాఖ సహాయాధికారి ఎం.మల్లికార్జునరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి పొందరవీధిలో కాలువల నిర్మాణం చేయలేదు. కాలువ మూసుకుపోయి ఇబ్బందికరంగా ఉంది. - వి.రామస్వామి, ఇచ్ఛాపురం
సమాధానం: పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం
- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: పలాస మండలం కిష్టుపురం ప్రధాన వీధిలో కాలువ శుభ్రం చేయాలి. - స్థానికులు
సమాధానం: పరిశీలించి, కాలువ శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - మెట్ట వైకుంఠరావు, డిప్యూటీ ఎంపీడీవో, పలాస
- న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సమస్య: వజ్రపుకొత్తూరు మండలంలోని కంబాలరాయుడుపేట సచివాలయం చెంతనున్న జగనన్న కాలనీలో కనీస సౌకర్యాలు లేవు. వర్షం పడితే నీరంతా కాలనీలోకి ప్రవేశిస్తోంది. - టి.సరస్వతి, కేతీపేట
సమాధానం: కాలనీలో ఇబ్బందులున్న విషయం వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్ల అభివృద్ధికి కృషిచేస్తాం. - ఎన్.ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, కేతీపేట
- న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

భారీ వాహనాల రాకతో అవస్థలు

ఇచ్ఛాపురం పట్టణం మీదుగా భారీ వాహనాల ప్రయాణాన్ని పోలీసులు నిషేధించింది. ఈ మేరకు బోర్డులు కూడా ఏర్పాటుచేసింది. అయినా భారీ వాహనాలు పట్టణంలోకి వచ్చి, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. భారీ వాహనం ఒడిశా వైపు నుంచి పట్టణంలోకి వచ్చి దాసన్నపేట కూడలిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. స్థానికులే చొరవచూపి, లారీని వెళ్లేలా చేయడంతో సమస్య తీరింది. ఈ విషయమై సీఐ ఎం.చిన్నంనాయుడు స్పందిస్తూ భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

దారి అధ్వానంగా మారి

జగతిలో శ్మశానానికి వెళ్లే రహదారి ముళ్ల పొదలతో మూసుకుపోయింది. దీంతోపాటు ఇసుక రోడ్డు కావడంతో పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. మృతదేహాన్ని సాయంత్రం పూట శ్మశానానికి తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి సర్పంచితో మాట్లాడి పొదలు తొలగించి, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

విద్యుత్తు తీగ.. ప్రమాదకరంగా

ఇచ్ఛాపురం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ స్తంభాల అమరిక పనులు జరుగుతున్నాయి. పాత స్తంభాలకు ఉన్న విద్యుత్తు తీగలను బయటకు తీసి, అలా వదిలేశారు. దానికి విద్యుత్తు సరఫరా నిలిపివేసినా, వాహనాలకు తగిలితే, ప్రమాదం తప్పదు. సదివిజేశ్వరాలయం కూడలి ఇబ్బందే. సమస్యను సంబంధిత అధికారుల వద్ద ప్రస్తావించగా అవసరమైన చర్యలు తీసుకునేలా గుత్తేదారుని ఆదేశిస్తామని డీఈఈ సురేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

చెత్త తొలగించరూ...

మండసలోని పోస్టు మెట్రిక్ వసతి గృహం వద్ద చెత్త పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారని, పరిసరాలు శుభ్రం చేయాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. వసతిగృహం పరిసరాలను పరిశీలించి చెత్తను తొలగిస్తామని సర్పంచి ఎల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మురుగు కదలదు.. సమస్య తీరదు

పురుషోత్తపురం జె.కాలనీ వద్ద నీటి అవసరాల కోసం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు మంచినీటి తొట్టి (సింటెక్స్ ట్యాంక్)ను ఏర్పాటుచేశారు. దీనికి జలజీవన్ మిషన్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఈ ప్రాంతంలో కాలువలు లేకపోవడంతో వాడుక నీరు అక్కడే రోడ్డుపై నిలిచి పోతోంది. పరిశీలించి, ఇంకుడు గుంత ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విద్యార్థి దశలోనే నైతిక విలువలు నేర్పాలి

ప్రభుత్వ విప్ అశోక్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే నైతిక విలువలు, కుటుంబ అనుబంధాలు, మానవీయ జీవనం అలవర్చుకోవాలని, అందుకు విద్యాసంస్థలు వేదిక కావాలని ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ అన్నారు. జ్ఞానభారతి విద్యాసంస్థ 41వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. సంస్థ కార్యదర్శి జోహార్‌ఖాన్ అధ్యక్షతన ప్రభుత్వ విప్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు విలువైన సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. విప్‌ను జోహార్‌ఖాన్, సయ్యద్ సుల్తానా, అలీమ్‌ఖాన్, వి.రమణమూర్తి సన్మానించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు కొండ శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఐబీ పండా, పుర కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తానా, తెదేపా నాయకులు ఆశి లీలా రాణి, పత్రి తవిటయ్య, ఎన్.కోటి పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్యప్రదర్శన

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న కిశోర్‌బాబు

సోంపేట, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని జిల్లా ఆరో అదనపు జడ్జి కోడూరు కిశోర్‌బాబు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం సోంపేట కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వారిని దైవంతో సమానంగా పూజించాలని, జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పూర్వం తల్లిదండ్రులను పిల్లలు ఎంతో బాధ్యతగా చూసుకునేవారని, ఇప్పుడు ఉద్యోగరీత్యా పెరుగుతున్న ఒత్తిడి వల్ల నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి పోషణ, సంరక్షణపై ఉన్న పలు చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ శైలేందర్, సీఐ బి.మంగరాజు, పింఛనుదారుల కార్యదర్శి డి.వీరరాజు, బి.బాబూరావు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు

అమ్మవారి విగ్రహాన్ని గ్రామానికి తీసుకొస్తున్న గ్రామస్థులు, దత్తత గ్రామాల ప్రజలు

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి కంచమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమిళనాడు మహాబలిపురంలో తయారు చేయించిన అమ్మవారి విగ్రహాన్ని రైలులో కంచిలికి తీసుకొచ్చారు. పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున బియ్యం, ధాన్య రాశులను తీసుకొచ్చి అమ్మవారి విగ్రహం ఉంచే ప్రాంతంలో వేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టి విగ్రహాన్ని అక్కడ ఉంచారు.

తేనె పెట్టెలు సిద్ధం

డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి రంగాల్లో ఆసక్తి పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు డీఆర్డీఏ సౌజన్యంతో వెలుగు ఆధ్వర్యంలో ఉద్యాన తోటలు, ఇతర ప్రదేశాల్లో తేనెటీగల పెంపకం చేసేలా శిక్షణ కల్పించింది. ఇందులో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం వెలుగు కార్యాలయంలో 200 తేనె పెట్టెలను పంపిణీకి సిద్ధం చేశారు. త్వరలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించనున్నట్లు ఏపీఎం ప్రసాదరావు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

గ్రీన్‌ఆర్మీ ఆధ్వర్యంలో సంబరాలు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: లొత్తూరు పంచాయతీలోని డెర్లీ, చింతవీధి గ్రామాల్లో గ్రీన్ ఆర్మీ సభ్యులు గిరిజనులతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు కదిలిన యువత

ఇద్దివానిపాలెంలో ఖాళీ ప్రదేశంలో పనికిరాని మొక్కలు తొలగిస్తున్న యువకులు

కవిటి/గ్రామీణం, న్యూస్‌టుడే: మన గ్రామాన్ని మనమే శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు మన దరికి చేరవని ఇద్దివానిపాలెం యువకులు శుక్రవారం గ్రామంలో శ్రమదానం చేశారు. యువకులంతా సమావేశం నిర్వహించి శనివారం ఉదయం 7 గంటలకు ఖాళీ ప్రదేశాలు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పనికిరాని మొక్కలు తొలగించి, బ్లీచింగ్ వేశారు. సొసైటీ అధ్యక్షుడు ఉప్పాడ రామారావు, యువకులు వారధి పురుషోత్తం, యుగంధర్, జగదీష్ పాల్గొన్నారు. ★ పెద్ద కర్రివానిపాలెంలో మహిళలు, యువకులు, సంక్రాంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులు, పరిసరాలను శుభ్రం చేసి చెత్తను ఒక చోట పోగు చేసి నిప్పంటించారు.

క్విజ్ పోటీ విజేత హరిపురం

హరిపురం (మందస), న్యూస్‌టుడే: బాలిగాంలో జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఒకటి, మూడు, నాలుగు స్థానాల్లో హరిపురం ఉన్నత, ద్వితీయ స్థానంలో గీతం హరిపురం ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిలిచారు. విజేతలకు ఎస్సై కృష్ణప్రసాద్ బహుమతులు అందజేశారు. నిర్వాహకులు రమణబాబు, గంగాధర్, హరికృష్ణ, గణేశ్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై కృష్ణప్రసాద్

తనిఖీ కేంద్రాలు మూశారు.. అక్రమాలకు దారులు తెరిచారు

యథేచ్ఛగా సారా దిగుమతి, రేషన్ బియ్యం ఎగుమతి

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాల్లో ఒడిశా సరిహద్దు గ్రామాల వద్ద గతంలో ఏర్పాటు చేసిన పోలీసు తనిఖీ కేంద్రాలు ప్రస్తుతం మూతపడ్డాయి. ఇదే అదనుగా పలువురు ఒడిశా నుంచి అక్రమంగా మద్యం, గంజాయిని సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాల్లోకి యథేచ్ఛగా సరఫరా చేస్తున్నారు.

ఇచ్ఛాపురం మండలం కేదారిపురం వద్ద మూతపడిన కేంద్రం

✤ నియోజకవర్గంలో అధిక గ్రామాలు ఒడిశాకు ఆనుకుని ఉండటంతో గతంలో మద్యం, నాటుసారా సరఫరా చేసేవారు. దీంతో వాటిని అరికట్టేందుకు 2019లో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో గొర్లపాడు, పాతకొజ్జిరియా, బలరాంపురం, పెద్దలక్ష్మీపురం, అరకపద్ర, బొడ్డబడ, కేదారిపురం, రేఖాదేవిపురం, కేశరపడ, గుండమూరు తదితర గ్రామాల సరిహద్దులో ఇవి ఉండేవి. వీటిని సెబ్ పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానించి పర్యవేక్షించేవారు. ప్రస్తుతం ఆ కేంద్రాలన్నీ మూతపడటంతో మళ్లీ నిషేధిత వస్తువుల అక్రమ రవాణా మొదలైంది. ఇసుక, రేషన్ బియ్యం ఒడిశాకు తరలిస్తున్నారు.

✤ కూటమి ప్రభుత్వం వెంటనే తనిఖీ కేంద్రాలను పునఃప్రారంభించి మద్యం, ఇతర సరకుల రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

'ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలను ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో సర్కిల్ పరిధిలోని ఆ కేంద్రాలు మూతపడ్డాయి. ఎక్సైజ్ శాఖ తరపున సరిహద్దుల్లో ఆకస్మికంగా తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నాం. ఒడిశా మద్యం సరఫరాదారులపై కేసులు నమోదు చేస్తున్నామ'ని ఇచ్ఛాపురం ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ తెలిపారు.

సీమూరు విజయం

కవిటి మండలం సీమూరు గ్రామంలో సోమేశ్వర యంగ్‌స్టార్ క్రికెట్ పోటీలలో శనివారం నెలవంక, సీమూరు జట్ల మధ్య మ్యాచ్ జరగగా సీమూరు జట్టు 67 పరుగులతో విజయం సాధించింది. ఇందులో విజేత జట్టుకు చెందిన ప్రసాద్ 64 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి

చరవాణులతో వ్యక్తి అరెస్టు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయంలో 6 చరవాణులతో శ్రీకాంత్ శేఖర్ దాస్‌ను శనివారం అరెస్టు చేసినట్లు జీఆర్పీ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. ఒడిశాలోని జగన్నాథపురానికి చెందిన శ్రీకాంత్ రైలు నిలయం ప్లాట్‌ఫాంపై అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో సిబ్బంది గమనించి ప్రశ్నించగా విషయం వెలుగులోకి వచ్చింది. చరవాణులు స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

ఆర్మీ ఉద్యోగి మృతి

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలం మధ్య గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి దేవదాసు (33) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన దిల్లీలో హవల్దారు గుమాస్తాగా విధులు నిర్వర్తిస్తున్నారు. దేవదాసుకు భార్య రేష్మ, ఐదేళ్లలోపు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరుతుందని దేవదాసు బంధువులు తెలిపారు.

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

సోంపేట శ్రీశయన వీధిలోని శ్రీరామకృష్ణ మందిరంలో స్వామి వివేకానంద జయంతిని (జన్మ తిథి, నక్షత్రం ప్రకారం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ, శారదమాత, వివేకానందలకు అష్టోత్తర శత నామ పూజలు చేశారు. అనంతరం భగవద్గీత పారాయణం, భక్తిగీతాలు, విష్ణు సహస్రనామాల పఠనం చేశారు. గరుడాచలం శంకరరావు, మందపాటి అప్పారావు, రెల్ల నారాయణ, గేదెల రామకృష్ణ, కొంచాడ వేణు, బి.చంద్రశేఖర్, రాఘవ పాత్ర్, చంద్రశేఖర్, బి.శ్రీధర్, మహిళలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

పది విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

బొడ్డపాడులో ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక(యూవీవీ) ఆధ్వర్యంలో 13 పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు శనివారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఇందులో మద్దిల చాందిని (బొడ్డపాడు), సాలిన వికాస్ (బహడపల్లి), దొక్కరి సందీప్ (రంగోయి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలతోపాటు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. యూవీవీ అధ్యక్షుడు బొమ్మాళి శివ, గిరిబాబు, బాలకృష్ణ, దివ్య, ప్రకాశరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సోమనాథ ఆలయ పూర్వవైభవానికి కృషి

కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: సోమనాథ దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని భాజపా నాయకులు పేర్కొన్నారు. సోమనాథ్ ఆలయంలో ప్రధానమంత్రి మోదీ చేపట్టిన సహస్ర సంకల్ప యాత్రకు మద్దతుగా కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర ఆలయంలో, ఇచ్ఛాపురం తారకేశ్వరాలయంలో శనివారం భాజపా నాయకులు పూజలు నిర్వహించారు. భాజపా జిల్లా కోశాధికారి ప్రసాద్, పార్టీ ఇచ్ఛాపురం పట్టణ అధ్యక్షుడు డిల్లీ, నాయకులు ఆనంద్, పి.వైకుంఠరావు, బి.శ్రీనివాసరావు, కె.భుజంగరావు, రామారావు పాల్గొన్నారు.

కాశీబుగ్గ కాశీవిశ్వేశ్వర ఆలయంలో పూజలు

అగ్నికుల క్షత్రియ సంఘ కార్యవర్గ ఎన్నిక

అగ్నికుల క్షత్రియ సంఘం పలాస మండల కార్యవర్గ ఎన్నిక కాశీబుగ్గలో శనివారం నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా బి.సుధాకర్, పి.మాధవరావు, గౌరవాధ్యక్షుడిగా ఎస్.దేశయ్య, ఉపాధ్యక్షుడిగా పి.బాబూరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని కార్యవర్గ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. సంఘ ప్రతినిధులు బి.హేమేశ్వరరావు, యు.ఉదయ్‌కుమార్, ఎం.ధనరాజు, బి.లక్ష్మణ్, ఎం.రామకృష్ణ, సంఘ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ



హిందూ సంప్రదాయాలను కాపాడాలి

ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: అంతరించిపోతున్న భారతీయ హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ భావన సూర్యనారాయణ అన్నారు. శనివారం పూడి వెంకట రమణమ్మ విజ్ఞాన భారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. గొబ్బెమ్మలు, గోపూజ. భోగి మంటలు, పిండివంటలు, రంగవల్లులు, విద్యార్థుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి.సంతోష్ పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ముందస్తు సంక్రాంతి శోభ

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. వేడుకలకు తెదేపా నియోజకవర్గ కన్వీనరు బగ్గు అర్చన హాజరయ్యారు. సంక్షేమాధికారిణి సూర్యప్రభ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. సంప్రదాయ వస్త్రధారణ, వివిధ వేషధారణలతో బాలికలు ఆకట్టుకున్నారు.

నరసన్నపేట సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో సంబరాలు

వయోవృద్ధుల సంక్షేమానికి పాటుపడాలి

టెక్కలి, కొత్తూరు, న్యూస్‌టుడే: వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమానికి పాటు పడాలని సీనియర్ సివిల్‌జడ్జి బి.నిర్మల అన్నారు. టెక్కలి న్యాయస్థాన సముదాయంలో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. పెద్దల అవసరాలు తీర్చాలని, వారిని నిర్లక్ష్యం చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యాయవాది చంద్రశేఖర పట్నాయక్ పాల్గొన్నారు. ★ తల్లిదండ్రుల సంక్షేమానికి పాటు పడాలని కొత్తూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కందికట్ల రాణి అన్నారు. గూనభద్రలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ప్రసంగించారు. తల్లిదండ్రులు, పెద్దల సంక్షేమం కోసం అమలవుతున్న చట్టాల గురించి వివరించారు. వీటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. న్యాయవాదులు అప్పారావు, రాజు, పొల్లారావు, ధర్మారావు, జానకిరామ్, సర్పంచి వాణి పాల్గొన్నారు.

టెక్కలి: మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నిర్మల

కొత్తూరు: ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి రాణి

వైద్యుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో అన్యాయానికి గురై, మృతిచెందిన దళిత వైద్యుడు సుధాకర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలవడం హర్షించదగ్గ విషయమని సమత సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు చల్లా రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సుధాకర్ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, రూ.కోటి సాయమందించడంపై సీఎం చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

విభజన కష్టాలు..!

పంచాయతీలకు పక్కా భవనాలు కరవు

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి

పక్కా భవనాలు లేక పల్లె పాలన అభాసుపాలవుతోంది. గ్రామ పంచాయతీలను జనాభా ప్రాతిపదికన 2019లో విభజించారు. పాలకవర్గానికి కనీసం గూడు సైతం ఏర్పాటు చేయక పోవడంతో అధికారులు, సర్పంచులు, సిబ్బంది ఇక్కట్లు పడుతున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో 132 పంచాయతీలుండగా.. విభజన అనంతరం ఆ సంఖ్య 159కి పెరిగింది. కొత్తగా ఏర్పడిన 27 పంచాయతీలకు నేటికీ సొంత భవనాలు లేక పోవడం గమనార్హం.

ముకుందపురంలో రేకుల షెడ్డులో గ్రామసభ నిర్వహణ

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

గ్రామ పంచాయతీలు ఏర్పడి 6 ఏళ్లు గడిచినా.. పరిస్థితి మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గ్రామస్థాయిలో తమ సమస్యలు విన్నవించేందుకు కార్యాలయం లేకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలకు సంబంధించిన దస్త్రాలు భద్రపరిచేందుకు అవకాశం లేక తమతోనే తీసుకెళ్లాల్సి వస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు. పాఠశాల సామాజిక భవనాలు, గ్రామసభలు సైతం ఆరుబయట, పాఠశాల ఆవరణలో నిర్వహించాల్సిన దుస్థితి.

నియోజకవర్గ పరిధిలో వివరాలు ఇలా..

మండలం	పంచాయతీలు	కొత్తగా ఏర్పడినవి
మెళియాపుట్టి	37	కొసిగాం, ముకుందాపురం, అంపురం, ఇద్దివలస, గొట్టిపల్లి, కొత్తూరు
పాతపట్నం	34	పాసిగంగుపేట, శోభ
హిరమండలం	23	లోకొండ, పెద్దగూడ, అవలంగి, సుభలయ, ఆర్టిసీ ఆర్ఆర్ కాలనీ
ఎల్ఎన్‌పేట	22	చింతలబడవంజ, శ్యామలాపురం ఆర్ఆర్‌కాలనీ, కొవిలాం, మిరియాపల్లి
కొత్తూరు	43	కొస్వలప్రసాద, కాశరంగాం, అడ్డంగి, గూనభద్ర ఆర్ఆర్‌కాలనీ, మహారాజపురం, అల్లి, మెట్టూరు- 1, 2, 3, కర్లెమ్మ ఆర్ఆర్ కాలనీ

ఇప్పటికైనా స్పందించాలి

మెళియాపుట్టి మండలంలోని కొసిగాంలో తాగునీటి సమస్యలు పరిష్కారం కాలేదు. కొత్తపల్లి పట్టుం- గొట్టిపల్లి రోడ్డు నుంచి కొసిగాంకు రహదారి మంజూరై నాలుగేళ్లు అవుతున్నా పనులు పూర్తి కాలేదు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించాలి.

– అప్పారావు, సర్పంచి, కొసిగాం

ప్రతిపాదనలు పంపించాం

విభజన పంచాయతీల్లో పక్కా భవనాలు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే పనులు చేపడతాం.

– ఐ.వి.రమణ, డీఎల్‌పీవో, టెక్కలి

ప్రముఖుల పరామర్శ

టెక్కలి, న్యూస్‌టుడే: జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొత మురళీధర్‌ను శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, శాసనమండలి సభ్యుడు దువ్వాడ శ్రీనివాస్, వైకాపా నాయకులు తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాదరావు మురళీధర్‌ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: నందిగాం మండలం పెద్దతామరాపల్లి బీసీ కాలనీలో ఓ విద్యుత్తు స్తంభానికి 15కు పైగా సర్వీసు వైర్లు బిగించారు. దీంతో గాలికి తీగల మధ్య రాపిడి జరిగి నిప్పులు రాలుతున్నాయి. సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. - వాకాడ సింహాచలం, స్థానికుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అదనపు విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేయిస్తాం.

- నేతాజీ, జేఈ, విద్యుత్తు శాఖ, నందిగాం

– న్యూస్‌టుడే, నందిగాం

?: కోటబొమ్మాళి మండలం కొత్తపేట ఇంది రమ్మ కాలనీలో మురుగు కాలువలు నిర్మించారు. పైప్పులు వేయలేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - చలం, కొత్తపేట

★ రహదారి నిర్మాణం జరుగుతోంది. అనంతరం కాలువలపై పైప్పులు అమర్చి, ప్రజల ఇబ్బందులు తీరుస్తాం.

- అంజిత్‌కుమార్, పీఆర్, జేఈఈ, కోటబొమ్మాళి – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: గుంజిలోవలో వైభవ వెంకటేశ్వరునికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర గ్రామల భక్తులు పాల్గొని, సామూహిక దీపారాధన చేపట్టారు. వేకువజామున నగర సంకీర్తన నిర్వహించి, గోవిందుని నామాన్ని జపించారు.

భక్తుల సామూహిక దీపారాధన

నిర్లక్ష్యం.. నిరుపయోగం..!

టెక్కలి పట్టణం చిన్నబజారులో నూతనంగా ప్రారంభించిన మార్కెట్ సముదాయం వ్యర్థాల నిలయంగా మారింది. దుకాణాలకు విద్యుత్తు, షట్టర్ల సదుపాయం లేకపోవడంతో పాటు దక్షిణంవైపు వారంతా వృథాగా వదిలేశారు. దీంతో స్థానికులు ఈ ప్రాంతాన్ని మల విసర్జనకు అడ్డాగా మార్చేశారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తక్షణమే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గుంత.. ప్రయాణికుల చింత

కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని రహదారి పక్కన తాగునీటి పైపులైన్ వద్ద గుంత ఏర్పడింది. రద్దీగా ఉండే ప్రాంతంలో పరిస్థితి ఇలా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సాగర్ వద్ద ప్రస్తావించగా.. సిబ్బందికి తెలియజేసి గుంత పూడుస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

దాహం తీర్చని బోరు..!

నందిగాం మండలం పెద్దతామరాపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోరు మరమ్మతులకు గురైంది. సుమారు 6 నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని పలువురు వాపోతున్నారు. దీంతో రాకపోకలు సాగించే వారు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. తక్షణమే చేతిపంపు బాగుచేయిస్తామని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరేఖ తెలిపారు.

– న్యూస్‌టుడే, నందిగాం

మొండి గోడలే మిగిలాయి

పోలాకి మండలం గుప్పిడిపేటలో సొంత ఇళ్లు ఉండి మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం గతంలో 20 సామూహిక మరుగుదొడ్లను నిర్మించింది. వీటిలో 15 శిథిలావస్థకు చేరగా మిగిలిన 5 పైకప్పులు, నీటి సదుపాయం లేక నిరుపయోగంగా మారాయి. వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను కోరినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేశామని పంచాయతీ కార్యదర్శి పి.ప్రసాదరావు స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, పోలాకి

రహదారి.. అధ్వానంగా మారి

సారవకోట మండలంలోని వెంకటాపురం నుంచి శివరాంపురం మీదుగా సవరసోదపురం గ్రామం వరకు ఉన్న 2 కి.మీ.బీటీ రహదారి నామరూపాలు కోల్పోయింది. పదేళ్ల కిందట వేసిన ఈ రోడ్డు గోతులమయంగా మారి, రాళ్లు తేలి పూర్తిగా ధ్వంసమైంది. దీంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. కనీసం మరమ్మతులైనా చేయించాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతిపాదనలు చేస్తామని పీఆర్ ఏఈ జి.భార్గవి పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, సారవకోట

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

సారవకోట, న్యూస్‌టుడే: సంక్రాంతి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టెక్కలి డీఎస్పీ దాసరి లక్ష్మణరావు సూచించారు. సారవకోట పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. దస్త్రాలు పరిశీలించిన అనంతరం మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు సామాన్లు విక్రయించడానికి గ్రామాల్లోకి వస్తారని, అదను చూసి రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడే అవకాశముందని చెప్పారు. అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎస్ఐ బి.అనీల్‌కుమార్‌కు సూచించారు. బుడితి గ్రామానికి చెందిన వృద్ధురాలు నిక్కు చెల్లమ్మ మృతి కేసుకు సంబంధించి డీఎస్పీ వివరాలు సేకరించారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మణరావు

పోటీతత్వం అలవర్చుకోవాలి

జలుమూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని మైత్రీ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 12 పాఠశాలలకు చెందిన వారు పాల్గొన్నారు. యలమంచిలి ఉన్నత పాఠశాలకు చెందిన జె.ఢిల్లేశ్వరరావు ప్రథమ స్థానం దక్కించుకోగా, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కురుడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.మనోజ్, ఎం.జాహ్నవి నిలిచారు. వీరికి సంఘ సభ్యులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న మైత్రీ ఫౌండేషన్ సభ్యులు

నిలుపుతూ.. ఇబ్బందులు పెడుతూ

కోటబొమ్మాళి- టెక్కలి సర్వీసు రహదారిలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కడపడితే అక్కడే నిలిపేస్తుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని వాపోతున్నారు. భారీ వాహనాలు వస్తే తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని ఎస్ఐ సత్యనారాయణ స్పష్టంచేశారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

సేంద్రియ సాగుతో ప్రయోజనాలు

కొత్తూరు, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుతోనే ప్రయోజనాలు ఎక్కువని సేంద్రియ సేద్యం ఎంటీ, సర్పంచి నాగళ్ల అప్పన్న సూర్యనారాయణ అన్నారు. మండలంలోని ఆకుల తంపర గ్రామంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల వచ్చే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని సర్పంచి ముగడ దివాకర్‌నాయుడు పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా లక్ష్మీనర్సుపేట గ్రామంలో శ్రీబంగారుతల్లి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. పోటీల్లో 20 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

స్పందించారు.. ఇబ్బందులు తీర్చారు

స్పందనకు వందనం

కొత్తూరు, టెక్కలి పట్టణం, జలుమూరు, సారవకోట, న్యూస్‌టుడే: కొత్తూరు పంచాయతీ పరిధిలోని హడ్డుబంగి గెడ్డలో పూడిక పేరుకుపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. దీనిపై ఇటీవల 'ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇక్కట్లు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన వార్తకు సర్పంచి పడాల కృష్ణవేణి, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి మునకాల అప్పలరాజు స్పందించి, పారిశుద్ధ్య పనులు చేయించారు. ✦ టెక్కలి పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో పైపులైను మరమ్మతులకు గురవడంతో తాగునీరు వృథాగా పోయేది. సమస్యపై 'ఎవరికీ పట్టని వృథా' శీర్షికతో ఈనాడులో ఈనెల 3న వార్త ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకట శ్రీనివాసరావు స్పందించి, పైపులైను బాగు చేయించారు. ✦ టెక్కలి పట్టణంలోని ప్రధాన రహదారిలో డీఎస్పీ కార్యాలయం ఎదురుగా తాగునీటి పైపులైను ఎయిర్‌వాల్వ్ కుండీపై పలకలు శిథిలమయ్యాయి. 'మధ్యలో ముప్పు.. ఎవరిదీ తప్పు' శీర్షికతో గతనెల 4న 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో ఆ శాఖ ఏఈ మోహన్ స్పందించారు. కొత్త పలకలు ఏర్పాటు చేయించారు. ✦టెక్కలి పట్టణంలో చేతి పంపుల మరమ్మతులకు మండల పరిషత్తు అధికారులు చర్యలు ప్రారంభించారు. 'చేతిపంపులు.. ఎదురుచూపులు' శీర్షికన ఈనెల 8న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. ✦ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. గ్రామస్థులు 'మేమున్నాం.. మీ తోడుగా' దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో డిప్యూటీ ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు పారిశుద్ధ్య పనులు చేయించారు. ✦ సారవకోట మండలంలోని కిడిమి ప్రాథమిక పాఠశాలలో ఎట్టకేలకు శుద్ధజల పరికరాన్ని బాగు చేయించారు. పరికరం మరమ్మతులకు గురై మూలకు చేరిందని 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన వార్తలకు హెచ్ఎం రావాడ యోగేశ్వరరావు చర్యలు తీసుకున్నారు.

వైభవంగా ఊరేగింపు

సారవకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చీడిపూడి గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు శనివారం వైభవంగా జరిగింది. చల్లపల్లి గోవిందరావు ఆచారి, నరసింహరాజు దంపతులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలు

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలు జరుగుతాయని 1993- 94 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు వాసుదేవరావు, గణేష్ తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని చెప్పారు. గణితం, సాంఘికశాస్త్రం, జీవశాస్త్రం, భౌతికశాస్త్రం సబ్జెక్టులపై 80 మార్కులతో పరీక్ష ఉంటుందని, విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

వేతనాలు చెల్లించాలి

టెక్కలి, న్యూస్‌టుడే: కింజరాపు ఎర్రన్నాయుడు రక్షిత మంచినీటి పథకంలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండు చేశారు. 2016 నుంచి పనిచేస్తున్న వీరికి గుత్తేదారు మారినప్పుడల్లా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సురేష్, ఉమేష్, అనీల్, రమేష్ పాల్గొన్నారు.

ఎగసి పడిన మంటలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మోదుగువలస సమీపంలో పంట పొలాల్లో వ్యర్థాలకు నిప్పు పెట్టగా ఒక్కసారిగా గాలులు వీయడంతో మంటలు ఎగసిపడ్డాయి. సమీపంలోని వరి కుప్పలకు మంటలు వ్యాపించే ప్రమాదముండటంతో రైతులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఘటనాస్థలం రహదారికి దూరంగా ఉండటంతో అగ్నిమాపక వాహనం చేరుకోలేక పోయింది. దీంతో రైతులే అతికష్టం మీద మంటలు అదుపు చేశారు.

పార్టీ కోసం కష్టపడండి

నరసన్నపేట: పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ సూచించారు. పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా శ్యాంప్రసాద్‌రెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయనతో పాటు పలువురు నాయకులు కృష్ణదాస్‌ను కలిశారు.

ఉపాధ్యాయినులకు సన్మానం

టెక్కలి, న్యూస్‌టుడే: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని వక్తలు పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయినులను యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం టెక్కలిలో సన్మానించారు. డి.పాపారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి శంకరరావు, లక్ష్మీనారాయణ, రుషి, కుమారస్వామి, వైకుంఠరావు, కామేశ్వరరావు, చిన్నవాడు, ప్రభావతి, లత పాల్గొన్నారు.

పెద్దకోటలో చీరల పంపిణీ

సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఎల్ఎన్‌పేట మండలం పెద్దకోట గ్రామంలో వితంతువులు, వృద్ధ మహిళలకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం చీరలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కాగాన మన్మథరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 80 మందికి చీరలు అందజేశారు. యువ నాయకుడు నిరీష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

రహదారి విస్తరణ పనులు ప్రారంభం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన రహదారి నుంచి కొండ్రవీధి, చిన్నబజారు మీదుగా పాతజాతీయ రహదారి వరకు విస్తరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. 30 అడుగుల వెడల్పుతో అభివృద్ధికి సుముఖంగా ఉన్నట్లు స్థానికులు ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు ఎదుట ఏకాభిప్రాయం వ్యక్తంచేశారు. దీంతో యంత్రంతో రహదారి పక్కన ఇళ్లను తొలగించారు.

పశువుల సంచారం.. ప్రాణ సంకటం

– న్యూస్‌టుడే, నరసన్నపేట

నరసన్నపేట మేజర్ పంచాయతీలో జనావాసాల నడుమ కుక్కలు, పందులు, ఆవుల సంచారం అధికమవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వీటి తాకిడితో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు సైతం భయపడుతున్నారు. ముఖ్యంగా కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. హోటళ్లు, మాంసపు దుకాణాల వద్ద, ప్రధాన రహదారిపై తిరుగుతూ.. బాటసారులు, వాహనదారులను గాయపరుస్తున్నాయి. సమస్య పరిష్కారానికి పంచాయతీ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

బాలికల సంక్షేమ వసతిగృహం సమీపంలో సంచరిస్తున్న పందులు

- ★ పేరు : నరసన్నపేట పంచాయతీ
- ★ జనాభా : 26,280 (2011 లెక్కల ప్రకారం)
- ★ ప్రస్తుతం: సుమారు 35 వేలు
- ★ వార్డులు : 20 ★ వీధులు: 120
- ★ గృహాలు : 7,230
- ★ రెవెన్యూ గ్రామాలు : 04
- ★ ఎంపీటీసీ స్థానాలు : 07
- ★ వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు: దాదాపు 4 వేలు
- ★ పందులు: 500లకు పైగా
- ★ ఆవులు : సుమారు 300

అంటువ్యాధులు ప్రబలే అవకాశం

పందుల పెంపకందారులు పట్టణంలో వాటిని ఇష్టారీతిన విడిచిపెట్టి, సంరక్షణను గాలికొదిలేస్తున్నారు. వ్యర్థాలను చిందరవందర చేస్తుండటంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఎంపీడీవో, ఐసీడీఎస్, తహసీల్దార్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సంచరిస్తున్న తీరు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

ఆవుల సంఖ్యా అధికమే..

వ్యర్థాలు తింటూ రహదారులపై సంచరించే ఆవుల సంఖ్య పెరగడంతో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. భారీకాయంతో ఎద్దులు వాహనాలకు అడ్డంగా వస్తున్నాయని వాపోతున్నారు. రాత్రి సమయంలో ప్రధాన రహదారితో పాటు పలు వీధుల్లో విశ్రమిస్తుండటంతో దగ్గరకు వచ్చే వరకు వాటిని గుర్తించలేని పరిస్థితి నెలకొంది.

చర్యలు తీసుకుంటున్నాం..

పట్టణంలో కుక్కల బెడదకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పందుల పెంపకందారులకు నోటీసులు ఇస్తున్నాం. ఆవుల సంఖ్య ఇటీవల తగ్గింది. వాటి యజమానులను గుర్తించి బయట సంచరించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. దోమల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం.

– పి.దాక్షాయణి, ఈవో, నరసన్నపేట

వైద్య శిబిరానికి స్పందన

నరసన్నపేట, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జమ్ము కూడలి వద్ద శనివారం శ్రీవిజయదుర్గ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన చేకూరింది. విశాఖపట్నానికి చెందిన విశాఖ ఐ హాస్పటల్ వైద్యులు పరీక్షలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కరరావు, భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు అన్విత్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ★ మర్రిపాడు పంచాయతీ జలకలింగుపురం గ్రామంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని జెమ్స్ వైద్యుల సహకారంతో కార్యక్రమం జరిగింది. రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొన్నారు. వసుంధర సర్పంచి సలాన అప్పలరాజు, దుక్క బాలరాజు, కిరణ్ కుమార్, చిన్నికృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో భాజపా నేతల పూజలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రావివలసలోని ఎండల మల్లికార్జునస్వామి క్షేత్రంలో భాజపా నేతలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ఓంకార మంత్రాన్ని జపించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, జన్ని పరమేశ్వరరావు, బూరె నరేంద్రచక్రవర్తి, రాంజీ, వెంకట్, మీనాకుమార్ పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఏడాదిగా మూలకు చేరింది...

సరుబుజ్జిలి మండలం చిగురువలస ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుద్ధజల యంత్రం ఏడాదిగా మూలకు చేరి నిరుపయోగంగా ఉంది. దీంతో విద్యార్థులు పాఠశాలలో బోరు నుంచి వచ్చే కలుషిత నీటినే తాగుతున్నారు. యంత్రానికి మరమ్మతులు చేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో డి.బాలరాజు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

సంతకు పండగ కళ..

చింతాడ వారాంతపు సంతకు పండగ కళ సంతరించుకుంది. సంక్రాంతి నేపథ్యంలో పొట్టేళ్లు కొనేందుకు రైతులు, వ్యాపారస్థులు భారీగా తరలి వచ్చారు. దీంతో సంత జనాలతో కిటకిటలాడింది. ధరలు ఆకాశాన్ని తాకిన తప్పని పరిస్థితుల్లో కొనేందుకు పోటీ పడ్డారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ముందస్తు సంబరాలు

రణస్థలం: సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే ఈశ్వరరావు

లావేరు: తామాడలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న పట్టుశాలి సంక్షేమ సంఘ సభ్యులు

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు. విద్యార్థులు నృత్యాలతో చేశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. – న్యూస్‌టుడే, బృందం

ఆమదాలవలసలో..

నృత్య ప్రదర్శనతో రికార్డులు

సనాతన సంప్రదాయాలు నేటి తరానికి తెలిసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. నగరంలోని పీఎన్ కాలనీలోని సాయివిద్యామందిర్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అక్షరమే ఆయుధం అనే అంశంపై 333 మంది విద్యార్థులు సామూహిక నృత్య ప్రదర్శన చేసి అరుదైన రెండు ప్రపంచ రికార్డులు సాధించారు. గిన్నీస్ బుక్, గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను కైవసం చేసుకున్నారు. వాటిని ఎమ్మెల్యే గొండు శంకర్ పాఠశాల అధినేత బి.లక్ష్మణరావుకు అందజేశారు. ఎంఈవో కృష్ణారావు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సీహెచ్.ధనలక్ష్మి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సౌర కాంతులు.. తగ్గిస్తాయి బిల్లులు

సరుబుజ్జిలిలో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సౌర ఫలకాలు

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, పొందూరు, ఆమదాలవలస గ్రామీణం

పల్లె, పట్టణం, నగరమనే తేడా లేకుండా పెద్ద మొత్తంలో వస్తున్న విద్యుత్తు బిల్లులను చూసి పేద, మధ్య తరగతి ప్రజలు గుబులు చెందుతున్నారు. ఇలాంటి వారికి కరెంటు బిల్లుల భారం నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రధానమంత్రి సూర్యఘర్' పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రజలు తమ గృహాల పైకప్పుపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకుని ఇంటికి అవసరమైన విద్యుత్తును స్వయంగా ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాయి. భారీ మొత్తంలో రాయితీలు ఇస్తున్నాయి.

పీఎం సూర్యఘర్ పథకంతో ప్రయోజనం

❖ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి కలిగిన ప్రజలు సమీపంలో విద్యుత్తుశాఖ కార్యాలయం లేదా సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తులు అందజేయాలి. pmsuryghar. gov.in సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. అందులోనే సౌర ఫలకాలు సరఫరా చేసేవారిని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం దరఖాస్తుదారులపై ఇంటిపై యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు. మొత్తం ప్రక్రియ పూర్తయ్యాక రాయితీ నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ అవుతుంది.

రాయితీపై లబ్ధిదారులకు సోలార్ ఫలకాలు

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు

మండలం	నమోదు	పూర్తి	పెండింగు
సరుబుజ్జిలి	72	51	21
ఆమదాలవలస	284	262	22
పొందూరు	114	103	11
బూర్జ	65	54	11

❖ సూర్యఘర్ యోజన పథకం గృహ విద్యుత్తు వినియోగదారులకు మాత్రమే వర్తించనుంది. 1 కిలో వాట్ సామర్థ్యం ఉన్న సౌరఫలక ద్వారా నెలకు 120 యూనిట్లు వరకు (రాయితీ రూ.30 వేలు), 2 కిలో వాట్లకు నెలకు 240 యూనిట్లు (రాయితీ రూ.60 వేలు), 3 కిలో వాట్లకు 360 యూనిట్లు వరకు (రాయితీ రూ.78,000) విద్యుత్తు ఉత్పత్తి కానుంది. అవసరమైన పెట్టుబడులకు పలు బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలను సైతం అందిస్తున్నాయి.

సద్వినియోగం చేసుకోండి..

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సౌర ఫలకాలతో విద్యుత్తు ఆదా బిల్లు తగ్గింపు అంశాలపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు స్థానిక విద్యుత్తు శాఖ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు అందజేస్తాం. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.–పైడి యోగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీకాకుళం

తెరపై ఈనాడు

❖ కిన్నెర, కీర్తిక, మారుతి, సూర్య, ఎస్‌వీసీ (రామలక్ష్మణ), సరస్వతి : రాజా సాబ్ ❖ సన్ మ్యాక్స్: ఈషా – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: బొడ్డేపల్లిపేట స్వర్గధామంలో ముళ్ల పొదలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. - **విజయ్, స్థానికుడు** ❖ పరిశీలించి పొదలు తొలగించే ఏర్పాట్లు చేస్తాం. **- జాన్సన్, పుర ఏఈ**

?: పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా లేదని చెబుతున్నారు. రమేష్, - **స్థానికుడు** ❖ అన్ని దుకాణాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయి. - **మెట్ట మోహనరావు, మండల వ్యవసాయ అధికారి**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

అవస్థల దారి..

సరుబుజ్జిలి మండలం మూలసవలాపురం పంచాయతీలో వ్యాసులపేట ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 30 ఏళ్లుగా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఈఈ కూర్మనారాయణ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, మంజూరైన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

చెత్తతో తిప్పలు

ఆమదాలవలస మండలం కొర్లకోట ఎస్సీకాలనీకి వెళ్లే రహదారిలో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. [illegible] గ్రామంలోని కొందరు చెత్తను తెచ్చి రహదారి పక్కన వేస్తున్నారు. దీంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు. పరిశీలించి తొలగింపు చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

నిర్లక్ష్యపు వెలుగులు

పొందూరు మండలం రాపాక గ్రామంలో వీధి దీపాలు పగటిపూట వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కర్రే సంకేతం..

జి.సిగడాం మండలం జగన్నాథవలస గ్రామానికి వెళ్లే రహదారిలో గుంత ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. రాత్రి వేళల్లో గుంత కనబడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పలువురు కర్ర అడ్డుగా పెట్టి ఉంచారు. గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ ఏఈ లతశ్రీతో ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, జి.సిగడాం

ప్రమాదమని తెలిసినా పట్టదా?

ఆమదాలవలస పట్టణంలో గాంధీ విగ్రహం కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ప్రధాన రహదారిలో గట్టు నిర్మించి అందులో మొక్కలు వేశారు. వాటి రక్షణ కోసం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఊచలు తుప్పు పట్టి ప్రమాదకరంగా మారాయి. రాకపోకలు చేసేవారికి తగలడంతో గాయపడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కరిస్తామని పుర కమిషనర్ టి.రవి తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వయోవృద్ధులకు ప్రత్యేక న్యాయసేవలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వయోవృద్ధులకు 2016 చట్టం ప్రకారం ప్రత్యేక న్యాయసేవలుంటాయని డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా ఆదేశాల మేరకు శనివారం శ్రీకాకుళం ప్రశాంతి వృద్ధజనాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి అందుతున్న వైద్య, ఆహార, వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

రైతులకు ఎరువులు అందజేస్తున్న ఏఎంసీ ఉపాధ్యక్షుడు వెంకటరమణ

జి.సిగడాం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తుందని ఏఎంసీ ఉపాధ్యక్షుడు బూరాడ వెంకటరమణ అన్నారు. జి.సిగడాం మండలం వాండ్రంగి రైతు సేవా కేంద్రం వద్ద అన్నదాతలకు ఎరువుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సర్పంచి నాగరాజు, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి ఘటనలో కేసు నమోదు

రాగోలు(శ్రీకాకుళం గ్రామీణం) న్యూస్‌టుడే: ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రాము తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు వద్ద ఎదురెదురుగా వస్తున్న ఇద్దరు ద్విచక్ర వాహనదారులు వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనలో పోలాకి మండలం మబుగాం గ్రామానికి చెందిన బిర్లంగి రాజశేఖర్‌పై వాహనదారులైన ముగ్గురు యువకులు కర్రలతో దాడి చేసి పారిపోయారు. స్థానికులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రిలో రాజశేఖర్‌ను చేర్పించారు. బాధితుని వాంగ్మూలం మేరకు కేసు నమోదైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీసీఏ కోర్సుతో ఉన్నత భవిష్యత్తు

ఫెస్ట్‌లో పాల్గొన్న డైరెక్టర్ చక్రవర్తి, ప్రిన్సిపల్ శివశంకర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: బీసీఏ కోర్సులో చేరిన వారికి మంచి భవిష్యత్తు ఉందని సీనియర్ సెక్యూరిటీ అనలిస్ట్ బలివాడ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం బీసీఏ ఇంటర్నల్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాల్లో కంప్యూటర్ అనేది భాగస్వామ్యం అయిందని, దీంతో బీసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపల్ కె.వేణు, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాదరావు పాల్గొన్నారు.

విశ్రాంత ఇంజినీర్ల ఆత్మీయ కలయిక

కృష్ణమూర్తిని సత్కరిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: నగరంలో బొందిలీపురంలో ఇరిగేషన్ ఇంజినీర్ కార్యాలయ ఆవరణలో శనివారం విశ్రాంత ఇంజినీర్ ఉద్యోగుల సర్వ సభ్య సమావేశం, ఆత్మీయ కలయిక, ధర్మపురి గౌరీ శంకరశాస్త్రి ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఆధ్యాత్మిక, సామాజిక సేవలందించిన విశ్రాంత ఇంజినీర్ డి.కృష్ణమూర్తిని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ప్రవచన కర్త ధర్మపురి గౌరీశంకరశాస్త్రి భగవద్గీత ప్రవచనం చేశారు. విశ్రాంత ఇంజినీర్లు బి.ఏ.మోహనరావు, బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్పందనకు వందనం

మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు

ఆమదాలవలస మండలంలోని రామచంద్రాపురంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈనెల 7న 'మరుగుదొడ్లు నిర్మించాలి' అనే శీర్షికతో 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు ఎంఈవో కె.రాములు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

విద్యుద్దీపాల ఏర్పాటు

ఆమదాలవలస పట్టణంలోని కృష్ణాపురం, ప్రధాన రహదారితో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'దీపాలు పనిచేయడం లేదు' అనే శీర్షికతో 'ఈనాడు'లో ఈ నెల 7న ప్రచురితమైన వార్తకు పుర కమిషనర్ రవి స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

అంబేడ్కర్‌కు నివాళి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సరుబుజ్జిలి మాజీ ఎంపీపీ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ అన్నారు. మండలంలోని పకీర్‌సాహెబ్‌పేట దళితవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వివేకానంద బోధనలు అనుసరణీయం

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: స్వామి వివేకానంద బోధనలు మానవాళికి అనుసరణీయమని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్ నరేంద్రబాబు అన్నారు. నగరంలో ఏపీహెచ్‌బీ కాలనీలో శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన యువజన వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళ నేత్రాలు సజీవం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నేత్రదానం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహన్‌రావు అన్నారు. బూర్జ మండలం అయ్యవారిపేట గ్రామానికి చెందిన భైరి అలివేలు మంగమ్మ మృతి చెందారు. ఆమె కుమారులు భైరి అనిల్‌కుమార్, శర్మ తల్లి నేత్రదానానికి ముందుకొచ్చారు. మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం నేత్ర సాంకేతిక నిపుణులు పూతి సుజాత, నంది ఉమాశంకర్ మృతిరాలి కార్నియాలు సేకరించి విశాఖలోని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి పంపించారు.

జూదరుల అరెస్టు

రణస్థలం, న్యూస్‌టుడే : రణస్థలం మండలం దేవరాపల్లి వద్ద పొలాల్లో శనివారం మధ్యాహ్న సమయంలో జూదం ఆడుతున్న ఆరుగురిని జేఆర్‌పురం పోలీసులు దాడి చేసి పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై.చిరంజీవి తెలిపారు. వారి నుంచి రూ.80,500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి

లావేరు, న్యూస్‌టుడే: హిందూ సంప్రదాయాలు, ధర్మరక్షణలో భాగంగా లావేరు మండలం నాగంపాలెం గ్రామానికి చెందిన శ్రీవేద వాగ్దేవి భజన మండలి ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా గత నెల రోజులగా నాగంపాలెం, వేణుగోపాలపురం, గుమ్మడాం, వాల్లెపేట, పిట్టపాలెం, బుడతవలస, బెజ్జిపురం, లంకపేట సూర్యనారాయణపురం, రణస్థలం తదితర గ్రామాల్లో మేలుకొలుపు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పాస్‌పుస్తకాల పంపిణీ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన రైతులందరికీ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామని డీఆర్వో ఎస్‌వీ లక్ష్మణమూర్తి అన్నారు. ఎచ్చెర్లలో శనివారం పాస్‌పుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తహసీల్దార్ బలగ గోపాల్, డిప్యూటీ తహసీల్దార్ త్రినాథరావు, మండల సర్వేయర్ ఎం.శ్రీరామ్మూర్తి, వీఆర్వో మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌ను సత్కరిస్తున్న విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు

విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటాం

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక 80 అడుగుల రహదారిలోని తెదేపా కార్యాలయంలో శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతిని విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు నగరంలో భవనం ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర మంత్రుల సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మెరుగైన సదుపాయాలను సమకూర్చుతున్నారన్నారు. బగ్గు అర్చన, సంఘ అధ్యక్షుడు డి.సూర్య, వేణుగోపాలనాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు జి.రవీంద్రబాబు, డ్రీమ్స్ అలైవ్ ఫౌండేషన్ ప్రతినిధులు జి.గౌతమ్, హారికా ప్రసాద్ కన్‌స్ట్రక్షన్ అధినేత హారికా ప్రసాద్, రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన

రాగోలు(శ్రీకాకుళం గ్రామీణం) న్యూస్‌టుడే : శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలులో ప్రధాన రహదారిలో కొనసాగుతున్న కాలువ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. మురుగు నీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ❖ లంకాం పంచాయతీ లింగాలవలస నుంచి రాగోలు ఎస్.ఎస్.వలస బీటీ రహదారి వరకు చేపట్టిన రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.38 లక్షల ఉపాధి నిధులతో పనులను చేపట్టామన్నారు.

చిరు అభిమానుల సందడి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: సంక్రాంతికి విడుదల కాబోతున్న మెగాస్టార్ చిరంజీవి సినిమా 'మన శంకర వరప్రసాద్‌గారు' కోసం అభిమానుల సందడి మొదలైంది. జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో సినిమా యూనిట్ అందించిన టీ షర్టులు, జెండాలు, టోపీల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇందులో వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, అభిమానులు మెట్ట నాగరాజు, వైశ్యరాజు మోహన్ జి.వి.నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి ఆర్థిక చేయూత

చెక్కు అందజేస్తున్న జగదీశ్వరరావు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పోటీలకు బయలుదేరుతున్న పారా క్రీడాకారుడు సతివాడ హిమశేఖర్‌కు శ్రీకాకుళం అంబేడ్కర్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఆర్థికసాయం అందించింది. ఈ నెల 13 నుంచి 18 వరకు ఈజిప్ట్ రాజధాని కైరోలో జరగనున్న పారా వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు శేఖర్ హాజరు కానున్నాడు. గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మంచి ప్రతిభతో పతకాలు సాధించాడు ప్రయాణ ఖర్చులకు అవసరమైన రూ.20 వేల చెక్కును ట్రస్ట్ ఛైర్మన్ కొంద్రు జగదీశ్వరరావు సంస్థ కార్యాలయంలో అందజేశారు.

అంధుల ఆరాధ్యదైవం బ్రెయిలీ

అన్నప్రసాద వితరణలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ అని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపకుడు హారికా ప్రసాద్ అన్నారు. నగరంలో తెదేపా కార్యాలయంలో జరిగిన లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో అల్పాహార విందు ఏర్పాటు చేసి మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ద్వారా 150 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందించడమే కాక వచ్చే మార్చిలో దివ్యాంగులకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వావిలపల్లి జగన్నాథం నాయుడు, చందక నీహార్, మణిశర్మ, తర్లాడ అప్పలనాయుడు, హారిక, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శివారు వార్డులు.. సమస్యల లోగిళ్లు

ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న పురవాసులు

వార్డులు: 7 జనాభా: 16,000

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఆమదాలవలస పురపాలక సంఘ పరిధిలోని శివారు ప్రాంత వార్డుల్లోని పలు కాలనీల్లో సమస్యలు తోరణాలుగా దర్శనమిస్తున్నాయి. పురపాలిక ఏర్పడి ఏళ్లు కావొస్తున్నా ఇబ్బందులను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. పంచాయతీ పాలనలో ఉన్న ఆమదాలవలస పట్టణాన్ని 1983లో మొత్తం 23 వార్డులతో పుర హోదా కల్పించారు. అప్పటి నుంచి పట్టణం మాత్రమే అభివృద్ధి చెందింది తప్ప శివారు వార్డుల్లో పురోగతి ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఈ వార్డులు కూడా అధికంగా గ్రామాల్లోనే ఉన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించడంలేదు.

❖ పట్టణంలోని కొన్ని వార్డులకు మాత్రమే తాగునీరు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్తు దీపాలు ఉన్నాయి తప్ప మిగతా చోట్ల ఎక్కడా కానరావు. ఉన్న కాలువలు ధ్వంసం కావడంతో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువై తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోంది.

❖ పురపాలికలోని తిమ్మాపురం, ఊసావానిపేట, గేదెలవానిపేట, సొట్టవానిపేట, కె.మన్నయ్యపేట, టి.మన్నయ్యపేట, సప్తపురాలు, కంచరాపువానిపేట, నాదానపురం, నందగిరిపేట, తురకపేట, సనపలవానిపేట, చింతాడ వార్డు వీధులకు ఇప్పటికీ సీసీ రోడ్లు లేక మట్టిదారులపైనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఇంటింటి కుళాయిలు లేకపోవడంతో తాగునీటికి బోరుబావులే దిక్కయ్యాయి. పైగా వారానికి ఒకటి, రెండు సార్లు మాత్రమే తాగునీటి ట్యాంకులు వస్తున్నాయి.

5వ వార్డు చింతాడలో రహదారిపై నిలిచిన మురుగు

❖ శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలో కొన్ని ప్రాంతాలు ఉండటంతో సమస్యలు తప్పడం లేదు. చింతాడ, ఊసావానిపేట, గేదెలవానిపేట, పంతులపేట, అక్కివలస, సప్తపురాలు, నాదానపురం, నందగిరిపేట గ్రామాలు ఇటు పుర, అటు గ్రామీణ మండలం పరిధిలోకి రావడలంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

పుర పరిధిలోని అన్ని వార్డుల్లో పర్యటించి అక్కడ సమస్యలను గుర్తిస్తాం. నా పరిధిలో ఉన్నవి తక్షణమే పరిష్కరిస్తా. ఇతర సమస్యలను ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తాం.
–తమ్మినేని రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

శ్రీరాములును సత్కరించిన ఎంపీ

మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలేనికి చెందిన చీకటి శ్రీరాములును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సత్కరించారు. శనివారం శ్రీరాములు ఎంపీని ఆయన నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా కలిశెట్టి మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. మత్స్యకార నాయకులు అల్లిపిల్లి రాంబాబు, మైలపల్లి పోలీసు, సూరాడ రాముడు తదితరులు ఉన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

వాలిపోయారు విహంగాల్లా

నేలపట్టులో పక్షుల పండగకు తరలివచ్చిన జనం

వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్ పక్కన ఎమ్మెల్యే విజయశ్రీ , సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం తదితరులు

ర్యాలీగా బయలుదేరి..

సూళ్లూరుపేట గ్రామీణం, దొరవారిసత్రం, తడ, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్ సందడిగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, సందర్శకులు పెద్దఎత్తున తరలివచ్చారు. పులికాట్ సరస్సు వద్ద విహంగాలను చూసి మురిసిపోయారు. స్వీయచిత్రాలు దిగారు. సూళ్లూరుపేటలో పక్షుల పండగ శోభాయాత్రను హోలీక్రాస్ వద్ద స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. డప్పు కళాకారులు, సన్నాయి మేళాలు, విచిత్ర వేషధారణలతో ఈ యాత్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగింది. తడ మండలం భీములవారిపాళెం రేవులో బోటు షికారు కోసం 45 పడవలు ఏర్పాటు చేశారు. దాదాపు 3500 మంది వరకు సందర్శకులు బోటు షికారు చేశారు.

పులికాట్ సరస్సులో బోటు షికారు

వేడుకలకు హాజరైన విద్యార్థులు

శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, విజయశ్రీ తదితరులు

కుంకుమార్చన సేవా టికెట్ల జారీలో మార్పులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి కుంకుమార్చన సేవా టికెట్ల జారీలో విజిలెన్స్ అధికారులు మార్పులు తీసుకొచ్చారు. ఈ టికెట్లను కొందరు ముందస్తుగా కొనుగోలు చేసి భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విజిలెన్స్ గుర్తించింది. ఈ క్రమంలో ఏవీఎస్వో రాధాకృష్ణ మూడు రోజుల నుంచి టికెట్ల జారీ సమయంలో కౌంటర్ వద్దే ఉంటూ టికెట్లు పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. స్వయంగా వచ్చే భక్తులకు ఒకరికి ఒక టికెట్ మాత్రమే ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఒక కుటుంబం నుంచి ఎంత మంది వచ్చినా ముందు పద్ధతిలో అందరూ క్యూలైన్‌లో నిలబడి తీసుకోవాల్సిందే. అడ్డదిడ్డంగా ఎవరైనా వచ్చి టికెట్లు అడిగినా.. సిబ్బందిని బెదిరించిన చర్యలు తీసుకుంటామని ఏవీఎస్వో రాధాకృష్ణ తెలిపారు.

పందెం కోడ్లే

రెండు నెల వయసు నుంచే ప్రత్యేక శిక్షణ

జిల్లాలో సంక్రాంతి సంబరాలకు కోళ్లు 'రె'డీ' అంటున్నాయి. పందెంరాయుళ్లకు ఉత్కంఠ భరిత జూదం.. చూసే వాళ్లకు సరదాల సంబరమైన పందేనికి కోళ్లను ఎలా సిద్ధం చేస్తారనేదీ ఆసక్తికరం. రెండు నెలల వయసు నుంచి ప్రత్యేక శిక్షణ ప్రారంభించి 16 నెలల నుంచి పోటీకి దించుతారు. మరోవైపు వీటిని అడ్డుకోవడానికి పోలీసులు సైతం సన్నద్ధమవుతున్నారు.

కోళ్ల రకాలు

కాకి, సవల, డేగ, నెమలి, కౌజు, పింగళ, ముంగిస, కొక్కిరాయి, శేశువ, పచ్చకాకి, కెక్కర, రసంగి, సేతు, అబ్రాస్, చిత్ర.

శిక్షణ ఇలా..

- శరీరం చురుగ్గా ఉండేందుకు వారానికోసారి 10 నిమిషాల పాటు ఈత కొట్టిస్తారు.
- కొవ్వు చేరకుండా యూకలిప్టస్ ఆకులు, కుంకుడు ఆకులు, వెదురు ఆకులు నీటిలో వేసి బాగా మరగబెట్టాక కొద్దిగా చల్లబరిచి స్నానం చేయిస్తారు. దీన్నే నీరుపోతలు అంటారు.
- 40 రోజుల ముందు నుంచి గుడ్డు తెల్లసొన పెడతారు.
- సాయంత్రం 4 గంటలకు గింజమేత వేస్తారు.
- కఫం పట్టకుండా, శరీరం గట్టిపడేందుకు శాకాలు (ఆవిరి పట్టడం లాంటిది) చేస్తారు. దీన్ని ఒక్కోచోట ఒక్కోలా చేస్తుంటారు. పెనంమీద సారా లేదా చీప్‌లిక్కర్ వేసి దాన్నుంచి వచ్చే ఆవిరిని పట్టిస్తారు. దీంతో కోడి ఒళ్లు గట్టి పడుతుంది.
- రింగులో ఐదారు కోళ్లను వదిలేసి, ఏది చివరి వరకూ ఉంటుందో చూస్తారు. మిగిలినవీ అలా ఉండేలా అలవాటు చేస్తారు.

గాదెలలో నిర్వహిస్తున్న కోడి పందేలు

ఓడినా.. అధరహో..

పోటీల్లో తలపడే కోడి పుంజుల ధర ఒక్కొక్కటి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ఉంటోంది. ఒక్కో ఆటకు రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు పందెం కాస్తుంటారు. పోటీలో మృతి చెందిన కోళ్లను తినేందుకు చాలామంది భోజన ప్రియులు ఇష్టపడుతుండటంతో వాటికీ రూ.వేలల్లో డిమాండ్ ఉంటుంది.

న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

17 నుంచి పురందరదాసుల ఆరాధనోత్సవాలు

తిరుమల, తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: కర్ణాటక సంగీత పితామహులు శ్రీపురందరదాసుల ఆరాధన మహోత్సవాలు తితిదే దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో 17 నుంచి 19వ తేదీ వరకు స్థానిక ఆస్థాన మండపంలో జరగనున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీ స్థానిక పాపవినాశనం రోడ్డులోని కల్యాణమస్తు వేదికపై శ్రీవేంకటేశ నవరత్న సంకీర్తనా కార్యక్రమం నిర్వహించనున్నారు.
● తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో జనవరి 18 నుంచి ఫిబ్రవరి 10వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి.

చెంతనే గంగ.. సాగుకు లేదు బెంగ

● నిండిన చెరువులు ● జోరందుకున్న వ్యవసాయం

నిండుగా ప్రవహిస్తున్న తెలుగు గంగ కాలువ

వెంకటగిరి, శ్రీకాళహస్తి న్యూస్‌టుడే: ఎప్పుడూ తాగునీటిని విడుదల చేసే తెలుగుగంగ అధికారులు ఈ దఫా వ్యవసాయ సీజన్ దృష్ట్యా సాగుజలాలు ఇవ్వడంతో చెరువులు కళకళలాడుతున్నాయి. జిల్లాలో కేవలం తెలుగుగంగ ప్రధాన కాల్వకు అనుబంధంగా ఉన్న ఉప కాల్వల ద్వారా సాగునీటిని చెరువులకు మళ్లించారు. తద్వారా తెలుగుగంగ ఆధారితంగా సుమారు 58,990 ఎకరాలకు సాగునీరు అందనుంది. కండలేరు జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 68.03 టీఎంసీలు. ప్రస్తుతం దాదాపు 52.4 టీఎంసీల మేరకు నీటి లభ్యత ఉంది. దాంతో చెన్నైకు తాగునీరు అందించడమే కాకుండా జిల్లాలో పలు చెరువులకు సాగునీరు అందించడంతో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి.

సాగు విస్తీర్ణం : 1,57,569 ఎకరాలు
తెలుగుగంగ ద్వారా ఆయకట్టు: 58,990 ఎకరాలు
కండలేరు జలాశయం సామర్థ్యం: 68.03 టీఎంసీలు
ప్రస్తుతం నీటి నిల్వలు: 52.4 టీఎంసీలు
నీటి లభ్యత చెరువులు: 181

చురుగ్గా పనులు: గత నెలలో కురిసిన వర్షాలకు కొంత మేర చెరువులో నీరు నిండింది. ప్రస్తుతం తెలుగుగంగ ద్వారా నీటిని చెరువులకు మళ్లించారు. దాంతో సహా తెలుగు గంగ పరివాహక ప్రాంత రైతులు మాత్రం సాగు పనులు పూర్తి చేశారు. రాపూరు, వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, తొట్టంబేడు, బీఎన్‌కండ్రిగ, కేవీబీపురం, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాలు పరిధిలోని చెరువులకు నీటిని మళ్లించడంతో దాదాపు 58,990 ఎకరాల్లో పంట సాగవుతుంది.

హలో.. ప్రాణాలు గాల్లో..!

జిల్లాలో పెరుగుతున్న సెల్‌ఫోన్ డ్రైవింగ్

పొరపాటు జరిగితే ప్రాణం పోతుందని తెలిసినా భయం లేదు. వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాసలేదు. వెనుక నుంచి వచ్చే వారికి ఇబ్బంది కలుగుతోందన్న ఆలోచన ఉండదు. కళ్లన్నీ ఫోన్ మీదే.. విపరీతంగా పెరుగుతున్న ఫోన్ వినియోగం వాహనదారుల కొంప ముంచుతోంది. డ్రైవింగ్‌లో ఫోన్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జిల్లాలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. పోలీసులు చలానాలు విధిస్తున్నా తగ్గడం లేదు. **– న్యూస్‌టుడే, తిరుపతి(నేరవిభాగం)**

వాడితే నష్టాలు ఇలా..

- స్నేహితులు, బంధువులతో డ్రైవింగ్‌లో మాట్లాడే సమయంలో సంభాషణల మీదే దృష్టి సారిస్తున్నారు. కొందరు ఫోన్లోనే గొడవ పడుతూ కేకలు వేస్తుంటారు. ఆ సమయంలో వెనుక వచ్చే వాహనాలనూ గమనించలేరు. హారన్ వినిపించదు. దీంతో వాహనాలు ఢీకొట్టే ప్రమాదముంది.
- వాహనం నడుపుతూ ఫోన్ వినియోగించడం వల్ల డ్రైవింగ్ నుంచి దృష్టి మళ్లుతుంది.
- సెల్‌ఫోన్ వినియోగిస్తూ ఒకే చేత్తో డ్రైవింగ్ చేసినప్పుడు అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు లేదా ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పుతుంది.
- ఒక చేతిలో బైక్ హ్యాండిల్ ఇంకో చేతితో ఫోన్ చెవి దగ్గర పెట్టి మెడ వంచుకుని వేగంగా వెళ్తుతుంటారు. ఫోన్ జారిపోతుంటే పట్టుకోబోయి ప్రమాదానికి గురవుతున్నారు.


తనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఫోన్ మాట్లాడుతూ..

బ్లూటూత్, ఇయర్ ఫోన్లు వాడినా

వాహనాలు నడిపే వారిలో ఇయర్ ఫోన్లు, బ్లూటూత్, ఇయర్ బర్డ్స్ వినియోగం పెరుగుతోంది. రెండు చేతులూ హ్యాండిల్‌పై ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు గుర్తించడం లేదు. చలానాలు విధించడం లేదు. ఇదే అదునుగా చెవిలో బ్లూటూత్, ఇయర్ బర్డ్స్ పెట్టుకుని మాట్లాడుకుంటూ వెళుతున్నారు. ఇంకొందరు పాటలు కూడా వింటూ డ్రైవింగ్ చేస్తుంటారు. దీని వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు.

వివరాలు

సంవత్సరం	కేసులు	జరిమానాలు
2024	2423	రూ.24,23,000
2025	11,362	రూ.1,13,62,000

ఊహించినట్లుగా పెరుగుదల

- 2024 కంటే 2025లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారికి విధించిన జరిమానాల సంఖ్య 470 శాతం పెరగడం గమనార్హం.
- ఒకసారి జరిమానా విధిస్తే రూ.1,035లు వసూలు చేస్తారు. మూడు జరిమానాలు చలానాలో కనిపిస్తే వాహనాలను సీజ్ చేస్తారు.
- పోలీసుల అంచనా ప్రకారం రోడ్ల మీదకొచ్చే వాహనదారుల్లో 20 శాతం మంది సెల్‌ఫోన్‌ను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించారు.
- హ్యాండ్ ఫ్రీ మోడ్(బ్లూటూత్, ఇయర్ ఫోన్స్) వంటి పరికరాలు వాడే వారు మరో పది శాతం ఉంటారని అంచనా వేస్తున్నారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 67,780 మంది దర్శించుకున్నారు. రూ.3.82 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

20 వేల టోకెన్ల జారీ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శనివారం 20 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం వేకువజామున 3 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

సైకిల్ తొక్కేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

శాంతిపురం, న్యూస్‌టుడే: సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్య పరిరక్షణను సాకారం చేసుకోవచ్చని మాజీ మిస్ యూనివర్స్ ఆంధ్రా చందన జయరామ్ పేర్కొన్నారు. ఆమె శనివారం స్వగ్రామం ఎంకేపురం నుంచి రామకుప్పం, కుప్పం మండలాల మీదుగా శాంతిపురం వరకు సుమారు 50 కి.మీ.లు సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలన్నారు.

చెరువుకు గండి కొట్టి.. రైతుల నోట్లో 'మట్టి' కొట్టి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తమ స్వార్థ వ్యాపార ప్రయోజనాలకు 'భూ'స్వాములు సామాజిక వనరులను సైతం ధ్వంసం చేస్తున్నారు. ఈ సంఘటన శనివారం మండలంలోని కంచరపాళెంలో చోటు చేసుకుంది. రెడ్డిగుంట చెరువు దిగువన గల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎస్సీల నుంచి కొనుగోలు చేసి భూ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో వందలాది ఎకరాల భూములను రైతుల నుంచి కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూ అభివృద్ధి పనుల్లో భాగంగా చెరువు నుంచి పొలాలకు వెళ్లే పంట కాలువలను సైతం పూడ్చివేశారు.

వ్యాపారుల బరితెగింపు

కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనువుగా మార్చేందుకు మట్టి అవసరం. దీన్ని తరలించేందుకు చెరువులో నీరు అడ్డంకిగా మారింది. దీంతో శనివారం రెడ్డిగుంట చెరువుకు గండి కొట్టి నీటిని పూర్తిగా బయటకు పంపుతున్నారు. కోత దశలోని వరికి సాగు నీరు అవసరం కావడంతో నీరు లేక పంట ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు అడ్డుకుని అధికారులకు సమాచారం అందించారు. గండిని పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని జలవనరులశాఖ అధికారులు తెలిపారు.

వేడుకగా తిరుప్పావై..



వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరిలోని కర్ణకమ్మ వీధిలో ఉన్న హరిహర క్షేత్రంలో శనివారం రాత్రి తిరుప్పావై ఘనంగా నిర్వహించారు. పులిహోర, లడ్డూ, వడలు, మురుకులు, సజ్జవడలు, అరిసెలు, జిలేబీలు ఇలా పలు రకాల పదార్థాలతో వేంకటేశ్వర స్వామి రూపాన్ని తయారు చేశారు.

ముందస్తు సందడి

జిల్లావ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు ముందుస్తుగానే మొదలయ్యాయి. శనివారం శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**



ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే నాని, కలెక్టర్, అధికారులు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 12న సంక్రాంతికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వగ్రామం నారావారిపల్లెకు రానున్న నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా అధికారులు నారావారిపల్లిలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. 12న వెలగపూడి నుంచి సీఎం బయలుదేరి సాయంత్రం 5.20 గంటలకు రంగంపేట వద్ద ఏర్పాటు చేసిన హెలీపాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నారావారిపల్లికి రోడ్డుమార్గంలో చేరుకోనున్నట్లు అధికారులు తెలిపారు. 13న నారావారిపల్లి కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలను నిర్వహించి భువనేశ్వరి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నారు. 14న ముఖ్యమంత్రి ఇంటి ముందు భోగి మంటలు వేసి, 15న గ్రామ దేవత గంగమ్మ, కులదైవం నాగాలమ్మకు పూజలు నిర్వహిస్తారు. అనంతరం తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ ఖర్జూర నాయుడు, తమ్ముడు స్వర్గీయ నారా రామ్మూర్తినాయుడు నూతన దుస్తులు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇంటి పక్కన ఉన్న నందమూరి తారక రామారావు, బసవతారకం విగ్రహాలకు నివాళులు అర్పించనున్నారు. మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొననున్నట్లు నాయకులు చెప్పారు.

నకిలీ పోలీసు అరెస్టు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: టికెట్ లేని ప్రయాణికులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన నకిలీ పోలీసును శనివారం శ్రీసత్యసాయి జిల్లా కదిరి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఎర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లికి చెందిన శివశంకర్ 11 సంవత్సరాల పాటు హోంగార్డుగా పని చేశాడు. మద్యానికి బానిసవడం, ఆరోపణలు రావడంతో అతన్ని సర్వీసు నుంచి తొలగించారు. రెండు నెలల నుంచి రేణిగుంట, పాకాల, చిత్తూరు రైల్వేస్టేషన్‌ల పరిధిలో యూనిఫాం ధరించి టికెట్ లేని ప్రయాణికుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఇద్దరు సహాయకులతో కలిసి పాకాల సమీపంలో ఇద్దరు ప్రయాణికులను బెదిరించి వారి నుంచి రూ.25 వేలు లాక్కున్నట్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందింది. తనకల్లు రైల్వే స్టేషన్‌లో శివశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

104 FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

- సీడాప్, డీడీయుజికెవైతో యువతకు అవకాశాలు
- ఉమ్మడి జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు

గ్రామీణ నిరుద్యోగ యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. ఉమ్మడి జిల్లాలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ద్వారా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన(డీడీయూజీకేవై) అమలు చేస్తున్నారు. చిత్తూరు, తిరుపతి నగరాల్లో వివిధ కోర్సుల్లో నిరుద్యోగ యువతకు మూడు నుంచి ఆర్నెల్లు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించడంతో పాటు, ఆయా కోర్సులకు సంబంధించిన స్టడీ మెటీరియల్, యూనిఫామ్‌లు ఉచితంగా అందజేస్తున్నారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు(జిల్లా పంచాయతీ)

తరగతిగదిలో పాఠాలు వింటున్న విద్యార్థినులు

నైపుణ్యాల బోధన

ప్రస్తుత జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌తో పాటు కోర్సుకు సంబంధించిన డొమైన్ నైపుణ్యాలను అభ్యర్థులకు బోధిస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇప్పటివరకూ ఉమ్మడి జిల్లాలో హెల్త్ కేర్, ఆటోమోటివ్, పవర్, టెలికాం, వెబ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ డెవలపర్, రిటైల్, లాజిస్టిక్స్ రంగాల్లో డీడీయూజీకేవై శిక్షణ సంస్థలు పనిచేస్తున్నాయి.

మూడు నెలల శిక్షణతో ఉపాధి

కుటుంబ పరిస్థితుల కారణంగా పదో తరగతితో చదువు మానేయాల్సి వచ్చింది. శాంతిపురంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ శిక్షణ కోర్సులో గతేడాది సెప్టెంబరులో చేరా. మూడు నెలల శిక్షణ అనంతరం డిసెంబరులో శ్రీసిటీలోని డైకిన్ సంస్థలో నెలకు రూ.19,500 జీతంతో ఉద్యోగం లభించింది. **– బాలాజీ, ముద్దనపల్లి, శాంతిపురం మండలం**

- ఉమ్మడి జిల్లాలో 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు..
- శిక్షణ పొందిన వారు: 826 మంది
- ఉపాధి దక్కింది: 520 మందికి

సంప్రదించాల్సిన నంబరు: 87124 95517

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: గూడూరు - 524101

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

(సర్ఫేసి చట్టం లోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరును 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3తో చదువుకోబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పట్టికలో పేర్కొనబడిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్‌ఎఫ్‌ఎల్) అధీకృత అధికారిగారు దిగువ సంతకందారు, గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్ - కం - ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు వారి ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను తేది. 08.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇది తెలియజేయడమైనది.

ఋణఖాతానెం. GUDRBTF2109140001 డిమాండ్ నోటీసు తేది:26.09.2023

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) మెస్సర్స్ రేవతి ఆక్వాఫీడ్స్ & కెమికల్స్, ప్రొప్రయిటర్ మేకల రేవతి, తండ్రి అమానయ్య, ఎస్‌సిఆర్‌సిర్, కోట గ్రామం, పోస్ట్&మండలం, నెల్లూరు జిల్లా - 524411
2) మేకల రేవతి తండ్రి అమానయ్య, ఎస్‌సిఆర్‌సిర్, కోట గ్రామం, పోస్ట్ & మండలం, నెల్లూరు జిల్లా - 524411
3) అప్పగారి మునిరెడ్డి తండ్రి ఎ.రవిపాల్, డి.నెం.2, తూపిలిపాలెం, వాకాడు మండలం, నెల్లూరు జిల్లా - 524415
4) వంజవాక వెంకటేశ్వర్లు తండ్రి వెంకటయ్య, తిన్నెలపూడి గ్రామం మరియు పోస్ట్, కోట మండలం, నెల్లూరు జిల్లా - 524413

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,11,46,473/- (ఒక కోటి పదకొండు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) ఋణఖాతానెం. GUDRBTF2109140001 డిమాండ్ నోటీసు తేది : 26.09.2023

స్థిరాస్తుల వివరములు:-

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్ జిల్లా, కోట మండలం, వెంకన్నపాలెం గ్రామపంచాయతీ, కోట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.315 మెట్ట సర్వేనెం. 1211-2లో ఎ.23.36 సెంట్లు మరియు ఇందున ఎ.0.74 సెంట్ల భూమిని ఇంటి లే అవుట్ ప్లాట్లుగా ప్లాటు నెంబర్లు 3,4,15 & 16 హద్దులు:తూర్పు: 20అ. వెడల్పు గల లేఅవుట్ రోడ్డు -80అ. , పడమర: 20అ. వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: కట్టా దేవినాయుడు ప్లాటు నెం.5 & 14 - 90అ. దక్షిణం: 12అ. వెడల్పు గల డొంక - 90అ. ఈ హద్దుల మధ్య ప్లాటు నెం.3 విస్తీర్ణం 16.67 అంకణములు, ప్లాటు నెం.4 విస్తీర్ణం 16.67 అంకణములు, ప్లాటు నెం.15 విస్తీర్ణం 33.33 అంకణములు, ప్లాటు నెం.16 విస్తీర్ణం 33.33 అంకణములు, వెరశి మొత్తం 100 అంకణములు లేదా 800 చ.గ. ఖాళీ స్థలం అన్ని జతపరచబడిన హక్కులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్లించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : ఆర్.సి.రోడ్డు, తిరుపతి-1

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడ మైనది. **బ్రాంచ్ కార్యాలయము: తిరుపతి-1**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2)ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) కె.రామమూర్తి,తండ్రి కె.వెంకటరామయ్య, డి.నెం.8-50, కొత్తఒడ్డిపల్లి, మద్దినాయనిపల్లి, పాకాల చిత్తూరు జిల్లా - 517001
2) కె.విజయలక్ష్మి, భర్త కె.రామమూర్తి, డి.నెం.8-50, కొత్తఒడ్డిపల్లి, మద్దినాయనిపల్లి, పాకాల చిత్తూరు జిల్లా - 517001
3) కె.రాజకుమార్, తండ్రి కె.కురుమయ్య, డి.నెం.2-175, సి.ఎం.టి. రోడ్డు, కొండారెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా - 517001

ఎన్‌పిఏ తేది: 30.06.2014 డిమాండ్ నోటీసు తేది: 01.10.2025

ఋణ మొత్తం రూ.10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే)

అగ్రిమెంటు నెం: TRPT1TF1208310002

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 35,29,999/- (ముప్పై ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

కె.విజయలక్ష్మి భర్త కె.రామమూర్తి పేరున పత్రంనెం. 2545/2012 లో వున్న ఆస్తి వివరములు:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్‌జిల్లా, పాకాల మండలం, ఇర్రంగారిపల్లి గ్రామ పంచాయతీ, తలారిపల్లి గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.1153/ఏ1లో ఎ.1.99 సెంట్లు మరియు ఇందున ఎ.0.50 సెంట్లు భూమిని ఇంటి లేఔట్ ప్లాట్లుగా మార్పుచేసి వేసిన ప్లాట్లలో ప్లాటు నెం.3,4 మరియు 15 ఒక పప్రక్కనే వున్న స్థలం మరియు హద్దులు:తూర్పు: 18అ. వెడల్పు గల రోడ్డు, పడమర: విక్రయదారు పి.చంద్రశేఖర్ రెడ్డి వద్దనున్న ప్లాటు నెం.5 మరియు ప్లాటు నెం.14, ఉత్తరం:రోడ్డు, దక్షిణం: విక్రయదారు పి.చంద్రశేఖర్ రెడ్డి వద్దనున్న ప్లాటు నెం.16

ప్లాటు నెం.3 కొలతలు: తూర్పు నుండి పడమర: 22అ. లేదా 6.70మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 50అ. లేదా 15.24మీ. వెరశి 1100 చ.అ. లేదా 122.22 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.4 కొలతలు: తూర్పు నుండి పడమర: 22అ. లేదా 6.70మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 50అ. లేదా 15.24మీ. మరియు తూర్పు వైపు 51అ. లేదా 15.54మీ. వెరశి 1111 చ.అ. లేదా 123.44 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.5 కొలతలు: తూర్పు నుండి పడమర: 44అ. లేదా 13.41మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.09మీ. వెరశి 880 చ.అ. లేదా 97.77 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే. పై అన్ని ఐటంలలోని ప్లాట్లు యొక్క పూర్తి విస్తీర్ణం 344 చ.గ. ఖాళీస్థలం మాత్రమే.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరమకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: తిరుపతి-1 సం/- అధీకృత అధికారి,
తేది: 10.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

భట్రాజు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు భట్రాజు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', భట్రాజు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత తల్లిదండ్రులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

మేదరమిట్ట బ్రాంచ్,మేదరమిట్ట, తిరుమల, తిరుపతి జిల్లా, ఎ.పి-517504

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.33,45,137/- (అక్షరాల ముప్పై మూడు లక్షల నలభై ఐదు వేల నూట ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీత/లు: 1) శ్రీమతి తోలేటి విజయలక్ష్మి, భర్త: బి.శేషసాయి, 2) శ్రీ బంగారుగారి శేషసాయి, నివాసం : ప్లాట్ నెం.113,4వ అంతస్థు, వివేక్ చాంబర్స్, ద్వారకానగర్, కెటి రోడ్, తిరుపతి. 2) ప్లాట్ నెం.జి-15, డి-బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ మహాలక్ష్మీ రెసిడెన్సీ, నారాయణపురం, తిరుపతి-517503.

వార్లను కోరుతూ **తేది.31-10-2025 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని చట్టము నందలి రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.06-01-2025న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.04-01-2026 నాటికి రూ.33,96,026.76 పై (అక్షరాల ముప్పై మూడు లక్షల తొంభై ఆరు వేల ఇరవై ఆరు రూపాయల డబ్బై ఆరు పైసలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ వార్డు నెం.19, నారాయణపురం రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.3/2సి/2ఇ2 స్థలము, తిరుపతి గ్రామ ఖాతాలు.

హద్దులు: తూర్పు: 33 అడుగుల రోడ్డు, **పడమర:** ఇ.వసంతకుమార్ మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు మరియు ఇతరుల స్థలాలు, **దక్షిణం:** ఎస్.రాజేశ్వరి మరియు ఎస్.బాలరామరాజు స్థలం.

కొలతలు: తూర్పు నుండి పడమర దక్షిణం వైపు : 214 అడుగుల 6 అంగుళాలు, **తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు** 231 అడుగులు 9 అంగుళాలు, **ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు:** 180 అడుగులు, **ఉత్తరం నుండి దక్షిణం దక్షిణం వైపు:** 213 అడుగులు. 43844.06 చదరపు అడుగులు లేదా 4871.56 చదరపు గజాలు

షెడ్యూలు-బి: ... చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉమ్మడి ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా ఎ షెడ్యూల్‌లో వివరించిన ప్రాంగణంలో నిర్మించబడిన శ్రీ మహాలక్ష్మీ రెసిడెన్సీ అని పిలవబడే భవనంలో ఉంది. ఇది 19వ వార్డు, నారాయణపురం నివాస ప్రాంతంలో, తిరుపతి గ్రామ ఖాతాల రెవెన్యూ సర్వే నెం.3/2సి/ఇ2లో ఉంది.

హద్దులు: తూర్పు: సాధారణ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.జి-14, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.జి-16 యొక్క ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఓపెన్ టు స్కై మరియు ఉమ్మడి కారిడార్. ఆస్తి శ్రీమతి తోలేటి విజయ లక్ష్మి, భర్త: బి.శేషసాయి గారి పేరున గలదు.

తేది : 06.01.2026, ప్రదేశం : తిరుపతి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.11/583, 2వ అంతస్తు, పి.టి.కె.రోడ్డు, చిత్తూరు-517001

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన** తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.06.01.2026న** లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **ఎం.మనోహర్ అనే మనోహర్ నాయుడు** తండ్రి దొరస్వామినాయుడు, డి.నెం.37-88, ఊట్లవారిపల్లి, పాకాల, చిత్తూరు జిల్లా - 517112
2) **ఎం.వినాయకి,** భర్త ఎం.మనోహర్ డి.నెం.37-88, ఊట్లవారిపల్లి, పాకాల, చిత్తూరు జిల్లా - 517112
3) **ఎం.కోటేశ్వరి,** భర్త శరవణన్, డి.నెం.16, 29వ వీధి, సి-సెక్టార్, శివశక్తి నగర్, రైల్వే కార్‌షెడ్ కాంప్లెక్స్, తిరువళ్ళూరు, తమిళనాడు- 600109
4) **శరవమం రాజీ,** తండ్రి రాజీ, డి.నెం.2/244, కరుమారియమ్మ కోయిల్ వీధి, మెట్టు కాలనీ,పొథూరు, పమ్మదుకులం పోస్ట్, అత్తివాకం,తిరువళ్ళూరు,తమిళనాడు- 600052
5) **ఎం.దొరస్వామి నాయుడు,** తండ్రి మునస్వామి నాయుడు, డి.నెం.37-88, ఊట్లవారిపల్లి,పాకాల, చిత్తూరు జిల్లా - 517112

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.44,94,780/- (నలభై నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే)

రుణఖాతా నెం. CHTORTF1511300006,

రుణమొత్తం: రూ.15,00,00,000/- (పదహైదు లక్షల రూపాయలు మాత్రమే)

డిమాండ్ నోటీసు తేది:11.09.2025 స్వాధీనం చేసుకున్న తేది: 06.01.2026

స్థిరాస్తుల వివరములు:-

చిత్తూరుజిల్లా, శ్రీబాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్ జిల్లా, పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, పాకాల గ్రామలెక్కదాఖలా సర్వేనెం.2185లో ఎ.0.15 సెంట్లు మరియు ఇందున ఎ.0.05 1/2 సెంట్ల స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.37-88 గల బిల్డింగ్. హద్దులు: తూర్పు: పి.ఆంజనేయరెడ్డి ఇల్లు, పడమర: సిద్ధలింగం శెట్టి ఖాళీస్థలం, ఉత్తరం: వెంకట్రామానాయుడు ఖాళీ స్థలం, దక్షిణం: దామలచెరువు - నేంద్రగుంట రోడ్డు. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 31అ. లేదా 9.44 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 67అ. లేదా 20.42 మీ. వెరశి 2077 చ.అ. లేదా 231 చ.గ. మరియు ఇందున నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్‌కుకొలతలు: తూర్పు నుండి పడమర: 26అ. లేదా 7.92 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 50అ. లేదా 15.24 మీ. వెరశి 1300 చ.అ. వాటికి అమర్చియుండు ఫిక్చర్లు, అనుబంధ స్థలం, 86 ఆర్‌ఎఫ్‌టి గల కాంపౌండ్ గోడతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్లించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పాకాల సం/- అధీకృత అధికారి,
తేది: 06.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిగుంట వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో పి.దుర్గారావు(53) మృతి చెందారు. విజయవాడకు చెందిన దుర్గారావు రోడ్డు పక్కన నిలబడి ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. బేలుదారి పనుల నిమిత్తం ఆయన ఇక్కడికి వచ్చినట్లు సమాచారం. శెట్టిగుంటలో తన స్నేహితుడి ఇంటికి వెళ్లి తిరిగి కోడూరుకు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతదేహాన్ని కోడూరు ప్రభుత్వాసుపత్రికి పరీక్షల నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని పోలీసులు తెలిపారు.

దుర్గారావు (పాత చిత్రం)

EENADU Classifieds

AGRI BUSINESS

మామిడి, జామ పంటల తెగుళ్ల నివారణకు వేప నూనె మా వద్ద లభించును (Water soluble) - SR ఆగ్రోస్, చిత్తూరు. సెల్: 94403 92641.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

WITHOUT CIBIL ITR Personal Business Loans Arranged 1st&2nd Mortgage Loans Interest Free Business Personal Loans Also Arranged. ✆7013698363.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ జ్యోతిష్యం వాస్తు హస్తరేఖ సర్టిఫికెట్ కోర్సుల ఆన్‌లైన్ నేర్పబడును. ఆడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు J శ్రీనివాస్. 9666666659

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇండ్లు, స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ & ఖాళీ స్థలాలు అమ్ముటకు/ కొనుటకు సంప్ర: 9703050098, 7893233230.

నెల్లూరులోని పొదలకూరు రోడ్డు, కనుపర్తిపాడు, వేదాయపాలెం, బి.వి.నగర్, సౌత్ రెసిడెన్సి, వెంకటాచలం ఏరియాలలో ప్లాట్లు అమ్మకం ✆ 9704887789, 9440934689

రాజానగర్ గాయత్రీనగర్ 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 లక్షలు & కమర్షియల్ 37లక్షలు, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

GENERAL

NEW EAST 4thFloor/West 1stFloor 3BHKFlats 1450sft Sale at Hathiramji Colony, Near Annamaiah Circle,TPTY. ✆ 98852 75099.

3BHK Corner Flat in Prime Sivajyothi Nagar Near bypass-road & Srivari Sanidhi 3 BHK, 3 Bathrooms, 1500Sqft, North Facing&Partially furnished, Car Parking Quick Sale-Serious Buyers only✆9849997431.

COMMERCIAL FLAT FOR SALE
తిరుపతి, ఎయిర్‌బైపాస్ రోడ్డులోని పాస్‌పోర్ట్ ఆఫీస్‌పైన 1400 చ.అ. నార్త్‌ఫేస్ కమర్షియల్ ఫ్లాట్ అమ్మబడును. Ready To occupy for Offices/ Clinics
9948955539

కరకంబాడి రోడ్డు D-మార్ట్ ఎదురుగా సచివాలయం దగ్గర 2BHK డీలక్స్ ఫ్లాట్స్ తూర్పు, ఉత్తర ముఖం ఫ్లాట్స్‌లను అమ్మబడును. ✆ 9502853449.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

PLOT FOR SALE

GENERAL

34 X 65.5 West Facing Plot at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati for Sale. Con: 9949093939.

TPT, Korlagunta, Near Ranjithdabha, Tuda Approved Semi Commercial Plot for Sale.100Ankanas. Hospitals, Offices✆8919506007

తిరుపతిలో మెగాసిటీలో సెమీ ఫర్నిష్డ్ ... TUDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మబడును Cont: 8247045857, 9494392069.

1.తిరుపతి - సి.రామాపురం క్రైస్తవుల... ప్రక్కన 100feetరోడ్డు టచింగ్ ... ఫ్లాట్ అమ్మబడును. 9505502346

తిరుపతిలోని 80అడుగుల ... 9000899811.

తిరుపతి-సంధ్యాని రోడ్డులో ... 9247152500

నాయుడుపేట బస్టాండ్‌కి 3KMల ... 9966066111.

రేణిగుంట- ఎయిర్‌పోర్ట్ దగ్గర ... Cont: 8500051281.

LEASE/ RENT

GENERAL

రేణిగుంట ఈనాడు వెనుక 65x35-775 sft ల గోడౌన్ బాడుగకు కలదు. పార్కింగ్ కూడా కలదు. Cont: 98851 94905.

కుప్పం టౌన్ లొకేషన్ ... Lease/ Rent ఇవ్వబడును. 88032 96785.

WANTED

GENERAL

Wanted Plots in Hyd Narne Estate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

తిరుపతి పట్టణములో 1 కోటి రూపాయలలోపు ఇల్లు కావలెను ... 9014452148.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National highway Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Renigunta-517520, Tirupati Dist, A.P ✆9849046567/ 9849982900. Email: pcrayulu@ gmail.com & pcrwhltd@ gmail.com, web:www. pcrware-housingltd.com

Independent 2bhk in 2nd Floor for Rent with Lift, 2W Parking at Plot 13, TUDA Plots, Royal Nagar, Tiruapti. Rent 13K (2 Months Advn) Call: 9849982411.

TOLET
Fully Constructed Godown / Shed for storage. 14000 sft in Oteru, Tirupati (4th site from 200 ft Bypass Road)
9000949468
9849086585

తిరుచానూరు వసుంధర నగర్‌లో Individual డూప్లెక్స్ 2BHK కార్ పార్కింగ్ ఇల్లు బాడుగకు ఇవ్వబడును. (ఆదిత్య అపార్ట్‌మెంట్ ఎదురుగా). 9380845445.

తిరుపతి అంకాలమ్మ గుడి దగ్గర opp:RTC బస్టాండ్ ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్ 3BHK-404 నార్త్‌ఫేస్ ఫ్లాట్ అద్దెకు కలదు.Ph: 9866361369.

JOBS

పార్ట్‌టైం /ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కలిగిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS. ✆9246278820

HEALTH & CARE

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

డా॥ సి.శివరామ్, MD (ఫిజీ), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ ... 18-3-53, ... ✆ 94411 74811.

మనోహరి యూరాలజీ ... 0877-2220244, 7659077770 ... Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల ... MBBS, MD(OBG) ... 0877-2222606 7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్ ... డా॥ కె.కిరణ్ MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology ... 24 గంటల అత్యవసర చికిత్స ... NICU • PICU ... CPAP, SURFACTANT ... 6303553359

HAIR CARE

సూర్య స్కిన్ & హెయిర్ హాస్పిటల్, 208, కొంకొంపల్లి ... Opp: ... ✆ 96666 30626, ... Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
సంపూర్ణ గుండె చికిత్స
ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు టియం.టి, హోల్టర్
ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
వెంటిలేటర్ సదుపాయం
24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
స్త్రీలకు & అడోలసెంట్ కేర్ క్లినిక్
పిల్లలు లేనివారికి చికిత్స
నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు అల్ట్రాసౌండ్ స్కానింగ్
ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
పక్షవాతం, మూర్ఛ వ్యాధి
తలనొప్పి, మెడ నొప్పి నడుమునొప్పి
నరములు, కండరముల జబ్బులు
మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్
తల, కాళ్లు చేతులు వణుకుట
మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp:Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: ✆ 77023 22499.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

SKIN

ప్రొ॥ డా॥V. సుధాకర్‌బాబు MD, DDVL చర్మ,సుఖ, HIV/AIDS/ కాస్మటాలజి సమస్యలకు ఉ॥10 - 12 గం॥, సా॥6-8గం॥ చిన్నబజారువీధి, తిరుపతి. 9618976619.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతిలో KGN కంపెనీ, భారత్ పెట్రోలియం బంకులో తిరుచానూరు రోడ్డు, అర్బన్ హాట్ వద్ద P/F గా పనిచేయుటకు M/F కావలెను.ఏ:10th age 20 yrs, మంచిజీతం ✆ 7013735799/ 8008045411.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

TeleCallers Female Qua:Any Degree&Basic system knowledge.N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆9032801545.

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

WANTED ANM Medical SalesPerson for OP Clinic.Cant: Bhaskar Hospital, R&R Colony, besides Surya Hospital, Tirupati. 0877 2222292.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723. Email: sravan4895 @ gmail.com, srinu.hr @ rediffmail.com

Wanted Teachers PET Trained Computer Operator HindiPandit for Classes VI to X Maths Trained for Primary Spoken and Communication Skills ✆9392513633,9441473820.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/ 9866013723. Email: sravan4895@ gmail.com, srinu.hr@ rediffmail.com

ఉమ్మడి కడప జిల్లా, చిత్తూరు జిల్లాల్లో ఆయుర్వేద ప్రోడక్ట్స్ డెలివరి చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 12వేలు + ఇన్‌సెంటీవ్స్. Cont: 9398426624.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

శ్రీలక్ష్మీమోటార్స్, శ్రీకాళహస్తిలో వర్క్ చేయడానికి టెలీకాలర్, కలెక్షన్ పర్సన్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Con:9491414027, 9100042506.

తిరుపతిలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ మరియు అల్ట్రాసౌండ్ టైపిస్ట్/ కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును ✆9281451977.

తిరుపతిలోని ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Females) కావలెను. Qual: 10th క్లాస్. Cont:9110567069.

WANTED
Part Time/Full Time Marketing Executives Employed, Unemployed Retd, House wive, Students Attractive Incentives
✆8143384445

TOURS AND TRAVELS

శ్రీలంక 4/5న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

మాట్లాడుతున్న చిట్టిబాబు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదల కడుపులు కొట్టేలా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి నగర పరిధిలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

స్వామి వివేకానంద జయంతి

తిరుపతి(బైరాగిపట్టెడ): ఇస్కాన్ రోడ్డులోని రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో శనివారం స్వామివివేకానంద జయంతి నిర్వహించారు. ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానందజి 'మానసిక ఒత్తిడిలు.. స్వామి వివేకానంద మార్గం' అనే అంశంపై ప్రసంగించారు.

అన్నదానం.. తిరుపతి(బైరాగిపట్టెడ): తిరుపతిలో తెలుగుదేశం పార్టీ యువనేత శంకర యాదవ్ నేతృత్వంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రుయా ఆసుపత్రి వద్ద రోగులు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కొండచుట్టు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాని, నాయకులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా నిర్వహించే శ్రీమూలస్థానమ్మ కొండచుట్టు మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పెద్దలు, ఉభయదాతలు సమన్వయంతో అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. **సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ.. తిరుపతి (నగరం):** చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక రఘునాథ రిసార్ట్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.47.60 లక్షల చెక్కులను అందజేశారు.

రంగస్థలాన.. విజయ తీరాన

జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో మహిళా వర్సిటీ విద్యార్థినుల సత్తా

రామాయణం నాటక ప్రదర్శనలో విద్యార్థినులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: చదువులోనే కాదు.. కళా రంగాల్లో కూడా శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు సత్తా చాటుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల చెన్నైలోని హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(హెచ్ఐటీఎస్), ఏఐయూ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 39వ దక్షిణ భారతదేశ స్థాయి జాతీయ యువజనోత్సవాల్లో వర్సిటీకి చెందిన పలువురు విద్యార్థినులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో విద్యార్థినులు ప్రదర్శించిన పౌరాణిక నాటకం ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థినులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

సూర్పణఖ పాత్ర పెద్ద సవాలు

సూర్పణఖ పగ అనే కోణంలో రామాయణాన్ని చూపించడం మాకు పెద్ద సవాలు. సూర్పణఖ, ఆమె భర్త విద్యుజ్జిహ్వుడి పాత్రలోకి పూర్తిగా వెళ్లి నటించాం. చాలా మంది రామాయణం అంటే రావణుడు సీతను అపహరించడం వల్ల జరిగిందనే అనుకుంటారు. కానీ సూర్పణఖ ప్లాన్‌చేసి అలా జరిగేలా చేసిందనేది మాకు కూడా ఇప్పుడే తెలిసింది. సూర్పణఖ పాత్రను చేయడం చాలా కష్టం అయ్యింది. నేటి యువతకు రామాయణం గురించి పూర్తిగా తెలియదు. ఇలాంటి నాటకాలు ప్రదర్శించినప్పుడే పాత్రల గురించి, గ్రంథాలు, కావ్యాల గురించి తెలుస్తుంది. **- కుందనిక, శ్రీవల్లి**

మొదటిసారి నటించాం

మేము రావణాసురుడు, సీత పాత్రల్లో నటించాం. మాకు ఇప్పటివరకు నటించడం రాదు. శిక్షకులు నెల రోజులు తర్ఫీదునిచ్చారు. రావణాసురుడు గొప్ప శివభక్తుడు. ఆయన పాత్ర చేయడంతో ఆయన స్వభావం ఏంటో తెలిసింది. సీత పాత్ర చాలా గొప్పది. భర్తపై ఉన్న నమ్మకం, భక్తి, గౌరవం ఆమెను కాపాడింది. **- మేఘన, హర్షిత**

అన్నదమ్ముల బంధం గొప్పది

రాముడు, లక్ష్మణుడు ఒకరికొకరు ఎలా విలువ ఇచ్చుకునేవారో ఈ పాత్రలు వేసిన మాకు తెలిసింది. అన్నంటే లక్ష్మణుడికి ఉన్న భక్తి, గౌరవం, ప్రేమ, త్యాగగుణం వెలకట్టలేనిది. అన్న మాట జవదాటని, వదిన సీతను గౌరవించిన విధానం నేటి యువతకు ఆదర్శనీయం. రాముడు తండ్రికిచ్చిన మాట కోసం రాజ్యాన్ని, రాజభోగాలను వదిలేసి అరణ్యవాసం చేయడం, అందరికీ మంచి చేసే తీరు ఎంతో గొప్పవి. అందుకే ఆయన దేవుడయ్యారు. రాముడి పాత్ర పోషించడం మొదట్లో నాకు కష్టంగా ఉండేది. తర్వాత నాన్‌వెజ్ మానేసి, రోజూ పూజ చేసుకుంటూ ప్రాక్టీస్ చేశాం. **- హీన, శరణ్యశ్రీ**

IHCL
THE INDIAN HOTELS COMPANY LIMITED

TENDER NOTICE

Inviting Quotations from Established Suppliers
for the supply of the following categories on an Annual Rate Contract basis for the period 1st April 2026 to 31st March 2027 for Ekante' Bliss, Tirupati – IHCL SeleQtions.

Food Items Vegetables, Fruits, English Vegetables, Toned Milk & Curd, Fresh Cow Milk, Fresh Paneer, Khoya, Fresh & Frozen Mutton, Fresh & Frozen Chicken & Eggs, Frozen Seafood, River Fish, Frozen Green Peas, Corn, Fresh Mushrooms & Baby Corn, Ready-to-cook frozen foods, Ready-made foods such as Chapati and Paratha, Sweets & Snacks, Ice Creams & Kulfis, Dry Fruits & Nuts, Spices & Masalas, Pickles & Papad, Provisions & Pulses, Sona Masoori Rice,Groceries, Atta, Maida, Cooking Oils.

Non Food Items Stationery Supplies, General Disposable Supplies, Rock Salt, Printing & Stationery, Flex Printing, Tent House Items (Rental), Audio & Video Equipment (Rental), Flower Decor, Office Stationery, Local Transport, Scrap sale, Etc.

Vendors may register by obtaining the tender forms, which will be available from 14th January 2026 to 28th January 2026. Vendors aspiring to apply for tender allocation are required to remit ₹500/- (Non-Refundable) to obtain the tender form for each category.

Vendor registration forms, duly filled along with quotations, must be submitted on or before 10th February 2026.

All vendors applying for the tender must comply with FSSAI Act, Rules, and Regulations.

FSSAI certification, proper product labeling, and adherence to prescribed temperature standards for chilled and frozen items are mandatory.

For further details, please contact:
Mobile: +91 8143146058

ekanté bliss
IHCL SELEQTIONS

19-3-45, Near Ramanuja circle,
Tirupati - 517501, Andhra Pradesh, India

తిరుపతి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి

గాంధీ దంపతుల విగ్రహాల వద్ద సాధన సమితి నాయకులు

రేణిగుంట, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో తిరుపతి కేంద్రంగా 5వ డివిజన్‌గా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కొప్పాల గిరిధర్‌కుమార్ కోరారు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి రైల్వేస్టేషన్ సమీపంలోని గాంధీ దంపతుల విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. రైల్వే ఉద్యోగులు, సీఆర్ఎస్ ఉద్యోగులు, రైల్వే పింఛన్‌దారుల సంఘం నాయకులు జయంత్‌కుమార్, అసన్‌సాబ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేదికపై సతీష్‌రెడ్డి, నైనా జైస్వాల్, సులోచన, ప్రణీత్, ప్రశాంత్

పాఠశాల వార్షికోత్సవం

తిరుపతి(నగరం): తిరుచానూరు ఎడిఫై పాఠశాలలో వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర రక్షణశాఖ సలహాదారుడు జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి నూతన ఆవిష్కరణలవైపు దృష్టి సారించాలన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఎడిఫై పాఠశాల ఉందన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, పాఠశాల ఛైర్‌పర్సన్ పి.సులోచన, డైరెక్టర్లు ప్రణీత్ పెనుమాదు, డాక్టర్ ప్రశాంత్ పెనుమాదు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: స్థానిక తితిదే ఉద్యోగుల వినాయకనగర్ క్వార్టర్స్‌లో మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి సంబరాలు శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా వినాయక నగర్ క్రీడా మైదానం, కమిటీ హాలులో క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 26న బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమాల్లో వినాయక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు గోల్కొండ వెంకటేశం, దయాకర్, మురళీమోహన్, మధుసూదన్, ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, నాగేంద్ర, రమేష్, చొక్కలింగం, కిషోర్, సురేష్ బాబు, అంకయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని అనుసరించాలి

విద్యార్థులతో కలిసి భోగి మంట వేసిన అధ్యాపకులు

తిరుపతి(ఆటోనగర్), న్యూస్‌టుడే: ఎంత స్థాయికి ఎదిగినా మన సంస్కృతి సంప్రదాయాలు మరువకూడదని, సనాతన ధర్మాలను అనుసరించాలని చదలవాడ రమణమ్మ కళాశాలల ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి అన్నారు. నగర పరిధి రేణిగుంట రోడ్డులోని చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రాంగణంలో శనివారం సంక్రాంతి ముందస్తు సంబరాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ భాస్కర్ పటేల్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ జయశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో విధులు?

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీవారిమెట్టు మార్గంలో విధులు నిర్వహిస్తున్న జబేదార్ చిరంజీవి తీరు చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం ఆయన మద్యం తాగి విధులకు హాజరయ్యారనే ఆరోపణలు వచ్చాయి. విధుల్లో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురై అక్కడే వాంతులు చేసుకుని శ్రీకృష్ణ దేవరాయ సదన్ (యాత్రికుల వసతి భవనం)లోని రూమ్ నంబరు 8లో నిద్రించినట్లు తితిదే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. జబేదార్ చిరంజీవిపై ఆరోపణలు రావడంతో బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించామని ఏవీఎస్‌వో వెంకట శివకుమార్ తెలిపారు. ఆయన మద్యం తాగినట్లు నిర్ధారణ కాలేదన్నారు.

శతాధిక పింఛనుదారుకు సన్మానం

నూతలపాటి రాఘవరావును సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు

తిరుపతి (జీవకోన): శతాధిక పింఛనుదారు నూతలపాటి రాఘవరావు విశ్రాంత ఉద్యోగులకు ఆదర్శప్రాయులని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.శంకర్, సహాధ్యక్షుడు టి.గోపాల్ అన్నారు. 101 ఏళ్లు పూర్తి చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్న విశ్రాంత అధ్యాపకులు నూతలపాటి రాఘవరావును ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తిరుపతిలోని జిల్లా పింఛనుదారుల భవన్‌లో శనివారం ఘనంగా సన్మానించారు. సంఘం నగర శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశంశెట్టి, కోశాధికారి ఎస్.జి.మునికృష్ణ, జిల్లా కోశాధికారి తాళ్లపాక సిద్దయ్య, నగర శాఖ నాయకులు టి.వి.రమణరాజ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

శ్రీబ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో సీఆర్‌పీఎఫ్ డీజీపీ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సి.రామాపురంలో గల శ్రీబ్రహ్మర్షి గురూజీ ఆశ్రమాన్ని సీఆర్‌పీఎఫ్ డీజీపీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ దంపతులు శనివారం సందర్శించారు. ఆశ్రమంలోని జైన్ మందిరం, శ్రీలక్ష్మీ నారాయణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాలను సందర్శించారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ తిరుపతి పశువైద్య కళాశాల కైవసం

క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న తిరుపతి పశువైద్య కళాశాల విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహించిన అంతర పశువైద్య కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీలు శనివారం ముగిశాయి. గరివిడి, తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలతో పాటు తిరుపతి డెయిరీ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు తమ నైపుణ్యాలు ప్రదర్శించారు. విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు.
విజేతలు వీరే.. : ● గేమ్స్‌లో తిరుపతి పశువైద్య కళాశాల, సాంస్కృతిక, సాహిత్య విభాగంలో గరివిడి విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్నారు. ● బాలుర విభాగం అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్‌గా తిరుపతి పశువైద్య కళాశాల విద్యార్థి ఎన్.విష్ణు నిలిచాడు. ● బాలికల విభాగం అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్లుగా గరివిడి విద్యార్థిని ఎం.ప్రణీత, తిరుపతి విద్యార్థిని జి.అంజలి సంయుక్తంగా నిలిచారు. ● క్రీడా, సాంస్కృతిక, సాహిత్య విభాగాల్లో మొత్తం ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను తిరుపతి పశువైద్య కళాశాల కైవసం చేసుకుంది.

▸మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు చిత్రపటం అందజేస్తున్న ఆర్సీ మునికృష్ణ తదితరులు ▸శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న మహేష్‌యాదవ్, జేబీ శ్రీనివాస్ ▸శ్రీవారి ప్రతిమ అందజేస్తున్న రజనీకాంత్‌నాయుడు, విజయబాబు

మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసిన నాయకులు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు పురస్కరించుకుని శనివారం నగరానికి చెందిన పలువురు నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. రేపల్లెలోని పార్టీ కార్యాలయంలో ఆయన్ని తిరుపతి ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్‌యాదవ్, తెదేపా సీనియర్ నాయకుడు జేబీ శ్రీనివాస్ కలిసి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ● నగరానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్‌నాయుడు, ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు శనివారం మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా సీనియర్ నాయకులు బుల్లెట్ రమణ, డా.కోడూరు బాలసుబ్రహ్మణ్యం, పుష్పావతి యాదవ్, కృష్ణయాదవ్, ప్రమోద్‌కుమార్, సతీష్ తదితరులు ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్లెక్సీ వివాదంలో న్యాయవాది, మరో వ్యక్తికి రిమాండ్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ వివాదంలో ఓ న్యాయవాది, మరో వ్యక్తిని ఈనెల 22 వరకు జ్యుడిషియల్ రిమాండ్‌కి ఆదేశిస్తూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసులోని కథనం మేరకు.. పౌరహక్కుల సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదంలో ఇద్దరు నిందితులు తిరుపతి సీనియర్ న్యాయవాది కె.క్రాంతి చైతన్య, ప్రింటింగ్ ప్రెస్‌కి చెందిన దుగ్గినేని మోహన్ కృష్ణ అలియాస్ మోహన్‌లను అరెస్టు చేసిన తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ పోలీసులు శనివారం న్యాయమూర్తి నివాసంలో వారిని హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ ఉత్తర్వుల మేరకు వారిద్దరిని ఎస్కార్టు పోలీసులు కారాగారానికి తరలించారు.



ఈ మెకానికల్ ఇంజినీర్ 'సమోసా కింగ్'

బిహార్‌లోని పట్నాకు చెందిన రవి రంజన్ చదివింది మెకానికల్ ఇంజినీరింగు అయినా.. అందరూ అతణ్ని 'సమోసా కింగ్' అని పిలుస్తారు. అయిదేళ్ల కిందట గాజియాబాద్‌లో చేస్తున్న ఉద్యోగం కరోనా కారణంగా పోయింది. సమోసా ప్రియుడైన రవి పట్నాలోనే ఒక చిన్న బండితో అదే వ్యాపారాన్ని మొదలు పెట్టారు. అప్పటిదాకా ఆలూ సమోసా మాత్రమే రుచిచూసిన జనం నుంచి పన్నీర్, బఠాణీ, క్యాప్సికమ్, మష్రూమ్, చీజ్ కార్న్.. ఇలా దాదాపు 20 రకాల సమోసాలను తిన్నాక విశేష స్పందన రావడం మొదలైంది. తాము తయారుచేసే ఖోయా సమోసాను చాలామంది భోజనం తర్వాత డెజర్ట్‌గా తినేందుకు ఇష్టపడుతున్నారని రవి రంజన్ చెప్పారు. చాక్లెట్ సమోసాలకు పిల్లల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. రూ.13 నుంచి రూ.35 ధరలతో ఈ సమోసాలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి. పట్నాలో ప్రస్తుతం మూడు దుకాణాలను నిర్వహిస్తూ ఏటా రూ.70 లక్షల టర్నోవరును రవి సాధిస్తున్నారు.

పులితో పోరాడిన శునకం.. రైతును కాపాడి ప్రాణత్యాగం

ఉత్తరాఖండ్‌లోని నైనీతాల్ జిల్లా మదన్‌పుర్ గైబువా గ్రామంలో 'పైలట్' అనే జర్మన్ షెపర్డ్ శునకం తన యజమానిని కాపాడేందుకు పులితో వీరోచితంగా పోరాడింది. స్థానిక రైతు రక్షిత్ పాండే పెంపుడు శునకం 'పైలట్'తో కలిసి చెరకుతోటలో కోతలకు వెళ్లారు. తోటలో పులి నక్కి ఉన్న విషయాన్ని రక్షిత్ గమనించలేదు. రైతును దగ్గరగా చూసిన పులి అమాంతం మీదకు దూకింది. ప్రమాదాన్ని పసిగట్టిన 'పైలట్' పులిని అడ్డుకొని పోరాడింది. రెండింటి నడుమ జరిగిన భీకర ఘర్షణలో పులి పదే పదే తన పంజా విసిరి తీవ్రంగా గాయపరచడంతో కాసేపటి తర్వాత శునకం అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. గ్రామస్థులను పిలుచుకొని రక్షిత్ తిరిగి అక్కడికి చేరుకోగా.. అప్పటికే పులి ఎటో వెళ్లిపోయింది. తన ప్రాణాలను కాపాడి అచేతనంగా పడున్న 'పైలట్'ను చూసి యజమాని కన్నీటిపర్యంతం అయ్యారు. డీఎఫ్‌వో ప్రకాశ్‌చంద్ర ఆర్య గ్రామ పరిసరాల్లో పెట్రోలింగు ఏర్పాటు చేశారు.

ప్రతీకాత్మక చిత్రం

మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో రోబో డాగ్స్.. ఎల్ఈడీ బ్యాగ్స్

ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలో జనవరి 15న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం అభ్యర్థులు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకుంటున్నారు. వినూత్న ప్రయత్నాల్లో భాగంగా రోబో డాగ్స్, ఎల్ఈడీ బ్యాగుల హైటెక్ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పుణె, పింప్రీ చించ్‌వాడ్‌లో జరుగుతున్న ఇటువంటి ప్రచార దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. కొన్ని వీడియోల్లో రాజకీయ నేతల పోస్టర్లతో ఒక రోబోటిక్ డాగ్ తిరుగుతుండగా.. కొందరు వ్యక్తులు తమ వీపుపై ఎల్ఈడీ తెరల బ్యాగులతో జనంలో ప్రచారం చేస్తున్నారు. ఈ తెరలపై అభ్యర్థుల ఫొటోలు, వివరాలు కనిపిస్తున్నాయి. మరికొందరు కృత్రిమమేధ (ఏఐ)తో రూపొందించిన రీల్స్, వీడియోలు షేర్ చేస్తున్నారు. ఓటర్లతో మాట్లాడేందుకు చాట్‌బాట్‌లను కొందరు వినియోగిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. స్థానికుల దాడిలో తాజాగా జాయ్ మహాపాత్రో అనే మరో హిందువు మృతిచెందారు. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లా భంగాదోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల విషయంలో గురువారం జాయ్ మహాపాత్రో (19)పై అమీరుల్ అనే వ్యక్తి దాడి చేశాడు. బాధితుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహాపాత్రో మృతిచెందినట్లు తెలుస్తోంది.

సోమనాథ్‌లో అబ్బురపరిచిన డ్రోన్ షో

● ప్రత్యక్షంగా తిలకించిన ప్రధాని

సోమనాథ్ ఆలయంలో త్రిశూలంతో ప్రధాని మోదీ

వెరావల్: గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన కోసం శనివారం ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌తో పాటు గుజరాత్ వైబ్రెంట్ ప్రాంతీయ సదస్సులో పాల్గొంటారు. సోమనాథ్‌లోని మహాదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు స్వాగతం పలికారు. 'మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వాదంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు' అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు. ■ శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు. ■ ఆదివారం ఉదయం 9.45 గంటలకు శౌర్య యాత్రలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు ఆలయంలో పూజలు చేస్తారు. 11 గంటలకు స్వాభిమాన్ పర్వ్ ఉత్సవంలో పాల్గొంటారు.

ఆకట్టుకున్న డ్రోన్ తాండవం

సర్‌పై ఈసీకి మమత లేఖాస్త్రం

రికార్డులు సరిచేయడం కంటే ఓట్ల తొలగింపే లక్ష్యమైందని ఆరోపణ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరుపై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ మరోసారి ధ్వజమెత్తారు. జాబితాల్లో తప్పులను సరిచేయడానికి బదులుగా ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నట్లుగా ఉందని ఆరోపించారు. ఈ మేరకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు శనివారం ఆమె లేఖ రాశారు. ఎన్నికల సంఘం (ఈసీ) రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందని మమత మండిపడ్డారు. "సవరణ కసరత్తులో మానవీయత, సున్నితత్వం కొరవడింది. క్షేత్రస్థాయిలో వాస్తవాలపై అవగాహన లోపించింది. యాంత్రికంగా పనిచేస్తున్నారు. పేర్లలో అక్షర దోషాలు, వయసులో వ్యత్యాసాలుంటే చేపడుతున్న విచారణలు వేధింపులకు దారితీస్తున్నాయి. కూలీలు రోజువారీ వేతనాన్ని నష్టపోతున్నారు. గుర్తింపును నిరూపించుకొనేందుకు ఇంటిపేరు మారిన వివాహితులను పిలిపించడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు" అని మమత లేఖలో పేర్కొన్నారు.

రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

● వెనెజువెలాలో చమురు కంపెనీలకు రక్షణ: ట్రంప్

వాషింగ్టన్: వెనెజువెలాలో రష్యా, చైనాల ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. వెనెజువెలా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తన కంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తంచేశారు. వెనెజువెలాలో చమురు నిల్వల ప్రణాళికలపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు.

వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో లావాదేవీలు జరుపుతున్నారు.. వెనెజువెలాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనెజువెలాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

అమెరికాలో దుండగుల కాల్పులు.. ఆరుగురి మృతి

వెస్ట్ పాయింట్: అమెరికాలోని తూర్పు మిసిసిపీలో జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వెస్ట్ పాయింట్‌లోని అలబమా సరిహద్దు సమీపంలో జరిగిన మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏదోరోజు హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారు

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్య

ముంబయి: 'ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశ ప్రధాన మంత్రి అవుతారు. ఇది నా కల' అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ అసదుద్దీన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడుతుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఉద్ఘాటించారు. ఒవైసీ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడ్డారు. 'భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది' అని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. 'రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. కానీ, ముందుగా ఒక 'పస్మాండ' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడండి' అంటూ భాజపా జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.

పని చేయడమే కాదు.. గుర్తింపూ ముఖ్యమే

మీకు అప్పగించిన పనిని పూర్తి చేయడం ఎంత ముఖ్యమో, మీ శ్రమకు తగిన గుర్తింపును కోరుకోవడమూ అంతే అవసరం. అందులో ఎలాంటి తప్పు లేదు. అందుకే మీరు చేసిన పని గురించి ప్రచారం చేసుకోవడానికి మొహమాటపడకండి. మీకు మరిన్ని అవకాశాలు రావడానికి, కెరీర్లో ఎదగడానికి అది దోహదం చేస్తుంది.

– డాన్ కో, రచయిత

వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచిన అమెరికా

వాషింగ్టన్: హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు అమెరికా పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు 'అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం' (యూఎస్‌సీఐఎస్) ఓ ప్రకటన విడుదల చేసింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1, ఒ-1, పీ-1, టీఎన్ వీసాల (ఫారం ఐ-129) విషయంలో ప్రీమియం ఫీజు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల (ఫారం ఐ-539) విషయంలో ఫీజును 1,965 నుంచి 2,075 డాలర్లకు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.

'ప్రజాస్వామ్యం కొనసాగుతుందా?'

మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: పౌర హక్కులపై క్షేత్ర స్థాయి నుంచి ఉద్యమం వచ్చినా పాలకుల్లో మార్పు కనిపించడం లేదని.. ప్రజాస్వామ్యం కొనసాగుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోందని రాష్ట్ర పౌరహక్కుల సంఘం నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శనివారం తిరుపతిలోని గంధమనేని శివయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగ విలువలను కాపాడడం లేదంటూ ప్రభుత్వాలపై మండిపడ్డారు. ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు నమ్మితే... ఆదివాసీల కోసం చేసిన చట్టాలను ఎందుకు గౌరవించడం లేదని ప్రశ్నించారు. 'భారతదేశం-ప్రజాస్వామ్య పాలన' అనే అంశంపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రసంగించారు. తిరుపతికి చెందిన పౌరహక్కుల సంఘం నేత క్రాంతి చైతన్యను అరెస్టు చేయడాన్ని ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేడంగి చిట్టిబాబు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రాఘవశర్మ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద రోగికి ప్రాణదానం

కోలుకున్న రోగితో స్విమ్స్ సంచాలకుడు ఆర్వీ కుమార్

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన రోగికి 'ప్రాణదానం' ట్రస్టు ద్వారా ఊరట లభించింది. స్విమ్స్ సంచాలకుడు డాక్టర్ ఆర్వీ కుమార్ వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం జగిలవాండ్లపల్లికి చెందిన కె.హరినాథ్ తీవ్ర జ్వరంతో ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించారు. రూ.2.50 లక్షలు బిల్లు వేసినా ఎలాంటి ఫలితం లేకపోయింది. దీంతో 2025 ఏప్రిల్‌లో స్విమ్స్ ఆస్పత్రిని ఆశ్రయించారు. వైద్యులు పరీక్షించి కంటి నుంచి మెదడుకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు గుర్తించారు. వైద్యులు ఎనిమిది నెలలుగా దశల వారీగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. రూ.18 లక్షల విలువైన వైద్య ఖర్చులను నిరుపేద రోగి హరినాథ్ భరించలేని పరిస్థితితో ప్రాణదానం ట్రస్టు ద్వారా ఆపరేషన్లు చేశారు. కోలుకున్న రోగిని శనివారం డిశ్చార్జ్ చేసినట్లు సంచాలకుడు తెలిపారు.

పండగకు కుమార్తెను తీసుకెళ్దామని వచ్చి బస్సు ఢీకొని తండ్రి మృతి

వెంకటేశ్వరరెడ్డి (పాతచిత్రం)

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: కళాశాలలో చదువుతున్న కుమార్తెను పండగకు ఇంటికి తీసుకెళ్దామని వచ్చిన తండ్రిని ప్రైవేట్ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా సీకే పల్లి మండలం నామాల గ్రామానికి చెందిన పగిడి వెంకటేశ్వరరెడ్డి(43) కుమార్తె తిరుపతి రూరల్ తనపల్లి బ్రాంచ్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. పండుగ సెలవులు ఇవ్వడంతో కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు తిరుపతికి వచ్చారు. కళాశాలకు వెళ్లేందుకు శనివారం వేకువజామున 3.20 గంటలకు తనపల్లి కూడలి రోడ్డుపై నడిచి వెళుతుండగా.. విజయవాడ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. వెంకటేశ్వరరెడ్డి రోడ్డుపై పడి తీవ్ర గాయాలకు గురయ్యారు. 108లో రుయా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి కుమార్తెతోపాటు భార్య, కుమారుడు ఉన్నారు.

రాకెట్ ప్రయోగం.. కళ్లారా చూసే యోగం

● శ్రీహరికోటలో సిద్ధమవుతున్న స్పేస్ థీమ్ పార్క్ ● సందర్శకుల కోసం లాంచ్ వ్యూ గ్యాలరీ సిద్ధం

ఈనాడు డిజిటల్, తిరుపతి-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) కీర్తి కిరీటమైన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్) ఇప్పుడు సామాన్య ప్రజలకు మరింత దగ్గరవుతోంది. నింగిలోకి రాకెట్లు దూసుకెళ్తుంటే టీవీల్లో చూసి మురిసిపోయే కాలం పోయింది. ఆ అద్భుతాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు, భారత అంతరిక్ష ప్రస్థానాన్ని కళ్లారా చూసేందుకు వీలుగా ఇస్రో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'స్పేస్ థీమ్ పార్క్'ను తీర్చిదిద్దుతోంది. ఈ పార్క్ లోని ప్రధాన ఆకర్షణలు ఇవే..

వ్యోమగామి స్పేస్ సూట్‌ను వీక్షిస్తున్న సందర్శకులు

రాకెట్ గార్డెన్.. : భారతదేశం రూపొందించిన రాకెట్ల నమూనాలన్నీ ఒకేచోట కొలువుదీరనున్నాయి. సౌండింగ్ రాకెట్ మొదలుకొని ఎస్ఎల్‌వీ, ఏఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3(ఎంకే -3) వరకు అన్ని నమూనాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చని పచ్చిక బయళ్లు, ఆకట్టుకునే ఫౌంటెన్లు, ఫొటో పాయింట్లతో ఈ ప్రాంతం పర్యాటకులకు కనువిందు చేయనుంది.

నింగి పయనానికి సాక్షిగా.. : దేశం గర్వించేలా రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి వెళ్తున్నప్పుడు ఆ దృశ్యాన్ని వేలమంది వీక్షించేలా 'లాంచ్ వ్యూ గ్యాలరీ'ని రూపొందించారు. వేల సంఖ్యలో సందర్శకులు ఇక్కడ కూర్చుని భారత్ సాధిస్తున్న అంతరిక్ష విజయాలను చూస్తూ కేరింతలు కొట్టే అద్భుత అవకాశం ఇక్కడ లభిస్తుంది.

స్పేస్ మ్యూజియం.. : ● ఇస్రో పుట్టుక నుంచి నేటి అద్భుత విజయాల వరకు ప్రతి ఘట్టాన్ని వివరించేలా ఈ మ్యూజియం ఉంటుంది. చరిత్ర, విద్య, సాంకేతికత, అప్లికేషన్స్, గ్లోబల్, ఫ్యూచర్ అనే ఆరు విభాగాల్లో భారత అంతరిక్ష కథనాన్ని ఇక్కడ ఆవిష్కరిస్తున్నారు. ● ప్రస్తుతం 'లాంచ్ వ్యూ గ్యాలరీ' మాత్రమే ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. మిగిలిన సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి.

రిజిస్ట్రేషన్‌కు కావాల్సినవి : ● ఆధార్ కార్డ్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు. ● యాక్టివ్‌లో ఉన్న మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ ● నమోదు వెబ్‌సైట్: isro. gov. in

ఆకట్టుకుంటున్న తిరుపతి సిరిసంత

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతి మహతి కళాక్షేత్రంలో కనెక్ట్ టు ఫార్మర్ ఆధ్వర్యంలో తిరుపతి సిరిసంత ప్రకృతి ఆరోగ్యం, సంప్రదాయాల సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం జరగనుంది. ఆరు మాసాలుగా ప్రకృతి పరంగా రైతులు ఉత్పత్తి చేసిన సంప్రదాయ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పలు రకాల ధాన్యాలు, చేనేత వస్త్రాలు ఈ మేళాలో నేరుగా రైతుల నుంచే విక్రయాలు చేస్తున్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. భారతీయ ప్రాచీన ఆటలకు సంబంధించిన ఆట బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతి వ్యవసాయదారులను ప్రోత్సహించాలనే నేపథ్యంలో, ప్రజలందరికీ జీవన విధానంలో మార్పులు తెచ్చి ఆరోగ్య పరిరక్షణ కోసం మార్కెట్ అవకాశాలను పెంచేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు శిల్ప పేర్కొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా సాళ్లు : దాదాపు 42 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో గానుగ రూపంలో ఆడించిన వంట నూనెలు, కొబ్బరినూనె, ఆముదం, నూగుల నూనె తదితర వాటితో పాటు స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉత్పత్తిదారుల ధరలతో విక్రయించారు. షుగర్, బీపీ ఉన్నవారికి మూడు రకాల ముడి బియ్యాలు, కందిపప్పు, ఉద్దులు, మినుములు, రాగులు, సజ్జలు, జొన్నలు నాణ్యమైన ధరలతో విక్రయించారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పలు రకాల కూరగాయలు, పండ్లు ఆకుకూరలకు మంచి డిమాండ్ కనిపించింది.

ఏర్పాటు చేసిన ప్రకృతి ఉత్పత్తుల స్టాల్

కళ్యాణి జలాశయానికి జలకళ

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: డిసెంబర్‌లో కురిసిన వర్షాలకు శేషాచలం అడవుల నుంచి వచ్చిన నీరు కళ్యాణి జలాశయానికి భారీగా చేరింది. దీంతో జలకళ సంతరించుకుంది. నెలకు ముందు 67 అడుగుల వరకు ఉన్న నీటిమట్టం ఇప్పుడు 88 అడుగులకు చేరింది. నీటిమట్టం పెరగడంతో చుట్టుపక్కల ప్రాంత రైతుల బావులు, బోర్లలో నీటి మట్టం పెరిగింది. తిరుపతి నగరపాలిక కమిషనర్ మౌర్య ఇరిగేషన్ అధికారులతో కలిసి జలాశయాన్ని సందర్శించారు.

టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుల్ అరెస్ట్

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరిస్తున్న ఏపీ టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ టి.సత్తిరాజును టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కానిస్టేబుల్ స్మగ్లర్లకు సమాచారం ఇస్తూ, వారి నుంచి డబ్బు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు, ఎస్పీ పి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు అధికారులు నిఘా పెట్టారు. ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సత్తిరాజు స్మగ్లర్లకు సమాచారమిస్తున్నట్లు విచారణలో తగిన సాక్ష్యాలతో ధ్రువీకరించి అరెస్టు చేశామని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ తెలిపారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: దాడిలో గాయపడి రుయాలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై పోరూర్‌కు చెందిన సురేష్ గత ఏడాది డిసెంబర్ 31వ తేదీ తిరుపతికి వచ్చాడు. ఈఎస్ఐ హాస్పిటల్ ఎదురుగా ఉన్న లా - వింటేజ్ హోటల్‌లో పనిలో చేరాడు. ఈ నెల 7వ తేదీ సాయంత్రం అన్న క్యాంటీన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తితో సురేష్ గొడవ పడ్డాడు. రాయితో ఆ వ్యక్తి తలపై కొట్టడంతో రక్తగాయాలకు గురయ్యారు. స్థానికులు రుయా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిందితుడు సురేష్ పరారీలో ఉన్నాడు.

శ్రీసిటీ నమూనాపై ఉత్తరప్రదేశ్ బృందం అధ్యయనం

శ్రీసిటీ ప్రగతి గురించి ఉత్తరప్రదేశ్ అధికారులకు వివరిస్తున్న ప్రతినిధులు

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి మండలి(యూపీఎస్ఐడీఏ)కి చెందిన తొమ్మిది మంది అధికారుల ప్రతినిధులు, కేపీఎంజీ ప్రతినిధులతో కలిసి శనివారం శ్రీసిటీని సందర్శించారు. యూపీలోని లలిత్‌పూర్‌లో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ ఫార్మా పార్క్ నేపథ్యంలో శ్రీసిటీ అభివృద్ధి నమూనాను అధ్యయనం చేసేందుకు వచ్చారు. ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రాజీవ్ త్యాగి నేతృత్వంలో వచ్చిన ఈ బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివశంకర్ పారిశ్రామిక ప్రగతి వివరాలు, పరిశ్రమలు, వాటి ఉత్పత్తుల వివరాల గురించి తెలియజేశారు. అనంతరం శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. శ్రీసిటీ పరిసరాలతోపాటు, యాక్సలెంట్ ఫార్మా, నిప్పాన్ ఎక్స్‌ప్రెస్ పరిశ్రమలను సందర్శించి ఉత్పత్తులు, మార్కెటింగ్, వ్యాపార కార్యకలాపాలను పరిశీలించారు. యూపీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొమోషన్ జనరల్ మేనేజర్ అనురుద్ధ క్షత్రియ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల పోటీల ఓవరాల్ ఛాంపియన్ తిరుపతి

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు కార్పొరేషన్ల ఇంటర్ సర్కిల్ అథ్లెటిక్స్ పోటీల్లో తిరుపతి జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. శనివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పసిడి పతకం

పతకం సాధించిన చరణ్‌రామ్, హరికృష్ణ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతికి చెందిన తిప్పన చరణ్ రామ్ సత్తా చాటి అంతర్జాతీయ స్థాయి జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. శనివారం హైదరాబాదులోని కన్హా శాంతి వనంలో జరిగిన యూనెక్స్ సన్రైజ్ ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-19 బాలుర డబుల్ పోటీల్లో భారతదేశ తరపున ఆడి పసిడి పతకం సాధించారు. చరణ్ రామ్‌కు జోడీగా కాకినాడకు చెందిన వీరంరెడ్డి హరికృష్ణ ఆడారు. వీరు ఇరువురు భారతదేశం తరపున ఈ ఏడాది జర్మనీలో జరిగే జూనియర్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత పొందారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఎస్‌బీఐ సీఈవో అండ్ ఎండీ నవీన్‌చంద్ర ఝా, సినీనటుడు తనికెళ్ల భరణి, వైకాపా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలంగాణ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తమిళనాడు ఎమ్మెల్యే కరుణానిధి దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి
• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

వేడుకగా కల్యాణ వెంకన్నకు ఊయలసేవ

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామికి ఊంజల్ సేవను వేడుకగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాల అనంతరం నిత్య కైంకర్య పూజలు జరిపించారు. సాయంత్రం దేవేరులతో కలిసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సంకీర్తనల నడుమ ఊయల సేవ నిర్వహించారు. ఆలయ అధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఊయలపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి అర్చకులు విశేష అభిషేకాలు నిర్వహించారు. నవగ్రహ దోష నివారణ క్షేత్రమైన ఈ ఆలయంలో శనిభగవానుడు ప్రత్యేకంగా కొలువుదీరి ఉండటం విశేషం. ఈ సందర్భంగా శనివారం సంకల్ప పూజలు నిర్వహించారు. తిలతైలంతో పాటు గోక్షీరం వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ఈ విశేషోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

సమస్యల రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్యల రహిత గ్రామీణ ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. విష్ణు బేరియం పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని కందాడ పంచాయతీ కుక్కలవారికండ్రిగలో నూతనంగా నిర్మించిన సురక్షిత తాగునీటి కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండల తెదేపా అధ్యక్షుడు నాగరాజునాయుడు, ధనంజయులునాయుడు, హేమాక్షి, బాబునాయుడు, రాఘవేంద్ర, కేకేరమణ పాల్గొన్నారు.

బాధితులకు సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం

ఓబులవారిపల్లె, చిట్వేలి, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం బాధితులకు పంపిణీ చేశారు. చిట్వేలి మండలంలోని కె.కందువారిపల్లె, తుమ్మకొండ, మైలపల్లె, వడ్డిపల్లె, సీఎంరాచపల్లె, కేవీఆర్ఆర్‌పురం, తిమ్మాయపాలెం, చిట్వేలి, చెర్లోపల్లె గ్రామాల్లో 20 మంది బాధితులకు సహాయనిధి కింద మంజూరైన రూ.5.45 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధితో పేద వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా సాయివికాస్, నాగేంద్ర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కుల పంపిణీ

శ్రీకాళహస్తి(గ్రామీణ)(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మంగళగుంట, ఎగవవీధి, ఓబులాయపల్లి, ఎర్రమరెడ్డిపల్లి, జంగిలిపాళెం, అక్కుర్తి, ఉడమలపాడు ప్రాంతాల్లో 22మంది లబ్ధిదారులకు రూ.14,17,916 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

కీలక కూడళ్లు.. ఆక్రమణల లోగిళ్లు

కేవీబీపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: మండల కేంద్రాల్లో ప్రధాన కూడళ్లలోని ఆర్‌అండ్‌బీ రహదారుల స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. విలువైన స్థలాలు కావడంతో కొందరు ఆక్రమించుకుని వ్యాపార దుకాణాలను నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. మరికొందరు బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలకు గురవుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

సమస్య ఉన్నమాట వాస్తవమే. ఆక్రమణలతో వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారుతోంది. ఇప్పటికే ఆర్‌అండ్‌బీ స్థలాలు ఆక్రమణలపై సమగ్ర సర్వే నిర్వహించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.
- రాంబాబు, ఆర్‌అండ్‌బీ డీఈఈ

వ్యాపారాలకు అనుకూలం

మండల కేంద్రాల్లోని కూడళ్ల వద్ద వ్యాపారాలు జరుగుతుండటంతో స్థలాలకు గిరాకీ పెరుగుతోంది.

నారాయణవనంలో ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టిన దృశ్యం

ఆయా ప్రాంతాల్లో సెంటు భూమి రూ.10 నుంచి రూ.20 లక్షల్లో ధర పలుకుతుండటంతో కూడళ్ల వద్ద, ప్రధాన మార్గాల వెంబడి ఆక్రమణలకు తెరతీస్తున్నారు. దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఆక్రమణలకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు రాత్రికి రాత్రే ఆక్రమించుకున్న స్థలాల్లో గదులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.

నియోజకవర్గంలోని పలు మండలాల్లో సమస్యను పరిశీలిస్తే..

- కేవీబీపురం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ కూడలి, బస్టాండ్ సమీపంలో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధాన మార్గానికి ఆనుకుని దుకాణాలకు స్థానికులు ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించి భవనాలను నిర్మించారు. దీంతో నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- నారాయణవనంలో అక్కసానిగుంట వద్ద ఆక్రమించి భవన నిర్మాణాలు, ఎన్టీఆర్ కూడలి, పాలమంగళం వద్ద దుకాణ సముదాయాలు నిర్మాణంతో నిత్యం వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది.
- వరదయ్యపాళెంలో బత్తలవల్లం చిన్నపాండూరు, వీకేఆర్ఆర్ కాలనీ కూడళ్ల వద్ద ఆర్ అండ్‌బీ స్థలాన్ని స్థానికులు ఆక్రమించడంతో సమస్య తీవ్రంగా మారింది.
- సత్యవేడులో కల్యాణ వీరభద్రస్వామి ఆలయం, పేరడం వద్ద ఆర్‌అండ్‌బీ స్థలం ఆక్రమణకు గురై వాహనాల రాకపోకలు సక్రమంగా జరగడంలేదు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: సమస్య: బీఎన్‌కండ్రిగ పంచాయతీలో పలుచోట్ల వీధి కాల్వలు శుభ్రం చేయలేదు. దీంతో మురుగు నిలుస్తోంది.– **రమేష్**

సమాధానం: వీధికాల్వలు శుభ్రం చేయించి, మురుగు నిల్వ చేరకుండా చూస్తాం.– **పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మదనంజేరిలో మురుగు కాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే వృథా నీరు రోడ్లపై పారుతుంది. దీంతో మురుగు తొక్కుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. – **రాజా**

సమాధానం: ఇళ్లనుంచి వచ్చే మురుగును కాలువల ద్వారా పంపించేమార్గం ఏర్పాటు చేస్తాం.– **బాలాజీ, సర్పంచి**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: ఇప్పతాంగేల్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – **శరవణ**

సమాధానం: గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. రోడ్డును బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – **అరుణ, ఎంపీడీవో**

తాగునీటి సమస్యకు పరిష్కారం

బీయన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని కారణమిట్ట హరిజనవాడ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచి పద్మమ్మ చర్యలు తీసుకున్నారు. శనివారం బోరుబావి నుంచి నీటి ట్యాంకుకు నూతన గొట్టాలను అమర్చి తాగునీటిని సరఫరా చేశారు. తెదేపా మీడియా కోఆర్డినేటర్ కార్తీక్ నాయుడు పాల్గొన్నారు.

రథోత్సవానికి ఏర్పాట్లు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పళ్లికొండేశ్వరుడి వార్షిక రథోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆలయ నిర్మాణం నాటి నుంచి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో కరవైన రథోత్సవం ఈసారి నిర్వహించేందుకు పనులు చేపట్టారు. రెండు సంవత్సరాల కిందట దాతల విరాళంతో రథం సిద్ధమైంది. రథోత్సవానికి అడ్డుగాఉన్న నివాసాలను ఖాళీ చేయించేందుకు బాధితులకు రూ.25 లక్షలను పరిహారంగా తెదేపా నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి, పిచ్చాటూరుకు చెందిన మునిశేఖర్‌నాయుడులు అందించారు. ఈ పనులకు రూ.25 లక్షల మేర ఖర్చవుతుండగా శంకర్‌రెడ్డితో పాటు దాతలు విరాళాలను అందజేశారు. ఈ నెల 28వ తేదీన రథానికి కుంభాభిషేకం అనంతరం ఫిబ్రవరి 15వ తేదీన రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు తెలిపారు.

మాడవీధుల్లో జరుగుతున్న సిమెంటు రహదారి పనులు

పరీక్ష ఫీజుల వసూళ్లపై విచారణకు డిమాండ్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న పరీక్ష ఫీజులపై విద్యాశాఖ అధికారులు విచారణ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లతీఫ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని అన్నారు.

చేనేత కార్మిక యూనియన్ కాలమాన పట్టికలను ఆవిష్కరిస్తున్న ఆప్కో మాజీ డైరెక్టర్ మిద్దెలహరి

చేనేతలను ఆదుకోండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆప్కో మాజీ డైరెక్టర్ మిద్దెలహరి, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగవర్మలు సంయుక్తంగా కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయ ఆవరణలో శనివారం సంఘం తరఫున తయారు చేసిన నూతన కాలమాన పట్టికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఉచిత విద్యుత్తు, నేతన్న భరోసా పథకాలను అమల్లోకి తీసుకురావాలని కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగంవర్మ, జిల్లా నేతలు వాసు, వెంకటముని, సుధాకర్, గురునాథం, శ్రీనివాసులు, వీరయ్య, మునిరాజ, శేషయ్య, వాసు, మునిప్రభాకర్, చెన్నయ్య, లోకయ్య, నారాయణ, మునిరాఘవులు పాల్గొన్నారు.

తిరుపతి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో తిరుపతి కేంద్రంగా 5వ డివిజన్‌గా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కొప్పాల గిరిధర్‌కుమార్ కోరారు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి రైల్వేస్టేషన్ సమీపంలోని గాంధీ దంపతుల విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షగా డివిజన్ ఏర్పాటు చేయాలని, ఈ అంశంపై గత నెలలో రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విన్నవించినట్లు తెలిపారు. 2003లో సాకారమౌతుందని అనుకున్న క్షణంలో విజయవాడ పక్కనే ఉన్న గుంటూరును ఏర్పాటు చేయడంతో నిరాశ ఎదురైందన్నారు. దక్షిణ రాయలసీమలోనే ప్రధాన స్టేషన్లైన తిరుపతి, రేణిగుంట ద్వారా ఏడాదికి సుమారు రూ.400 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. రైల్వే ఉద్యోగులు, సీఆర్ఎస్ ఉద్యోగులు, రైల్వే పింఛన్‌దారుల సంఘం నాయకులు జయంత్‌కుమార్, అసన్‌సాబ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గాంధీ దంపతుల విగ్రహాల వద్ద సాధన సమితి నాయకులు

ఏదీ.. 'మొక్క'వోని దీక్ష..

ఏరియా ఆస్పత్రికి వెళ్లే మార్గంలో ఉద్యానవనం ఏర్పాటుకు సమీపంలో పూల కుండీలను ఏర్పాటు చేశారు. ఎంతో వ్యయం చేసి రంగులు వేశారు. నెలలు గడుస్తున్నా మొక్కలు నాటడం మర్చిపోయారు. మొక్కలు నాటి సంరక్షిస్తే.. వరుసగా కుండీల్లో నిండిన పచ్చదనంతో అక్కడి ప్రాంతం మరింత సుందరంగా కన్పించే అవకాశముంది. ఇప్పటికైనా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

పల్లెలో మురుగుతో తిప్పలు

ఏర్పేడు మండలంలోని నచ్చనేరి పంచాయతీలో మురుగు కాలువలు లేక పోవడంతో నివాసాల మధ్యలో మురుగు ప్రవహిస్తోంది. దీంతో గ్రామీణులు నిత్యం మురుగు నీటిలో నడుచుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు రోగాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

నమ్మండి.. ఇది జాతీయ రహదారే

పుత్తూరు నుంచి ఊత్తుకోట వరకు ఉన్న తిరుపతి-చెన్నై జాతీయ రహదారి అధ్వానంగా మారింది. రహదారి నిర్వహణను అధికారులు పూర్తిగా విస్మరించడంతో గుంతలతో ప్రమాదాలకు నిలయంగా మారింది. జాతీయ రహదారిపై గుంతలతో వాహనాలను అదుపుచేయలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు, మరణాలు, గాయాలు, వాహనాల మరమ్మతులు సంభవిస్తున్నాయని చోదకులు వాపోతున్నారు. అధికారులు స్పందించి జాతీయ రహదారిని ఆధునికీకరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగలాపురం**

పచ్చదనం.. పర్యవేక్షణ శూన్యం

భరద్వాజతీర్థం సమీపంలో అత్యధికంగా వ్యయం చేసి పచ్చదనాన్ని వృద్ధి చేస్తున్నారు. బాగా మానులైన వృక్షాలను వృథాగా మొదలు వరకు నరికేస్తున్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలతో నాటే మొక్కలను సంరక్షించాల్సి పోయి.. పెద్దవయ్యాక ఇలా నరికేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.- **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

మట్టిపోసి.. ఇసుక తోడేసి

శ్రీకాళహస్తి పట్టణాన్ని ఆనుకుని చుక్కలనిడిగల్లు గ్రామానికి వెళ్లే మార్గం గుండా మట్టి ఇసుక అక్రమార్కులు ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా చేపట్టారు. ఇసుక ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుగా మట్టి నిల్వలు పోసి బాట ఏర్పాటు చేయడం, రాత్రయితే ఎంచక్కా ట్రాక్టర్లతో వీలైనంత మేర ఇసుక నిల్వలను తోడేసి సొమ్ము చేసుకుంటున్నారు. వాహనాల రాకపోకలతో ఇబ్బందికరంగా మారిందని, అధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

నిత్యావసరాల పంపిణీ

కేవీబీపురం, న్యూస్‌టుడే: ఓల్లూరు రాయలచెరువు బాధితులకు నవజీవన్ సంస్థ వారు శనివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కాలవపల్లి సహదేవయ్య మాట్లాడుతూ పూటగడవని గిరిజనులకు సరకులు అందించామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మునికృష్ణయ్య, కుప్పయ్య, శాంతకుమార్, శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్

వాసవీక్లబ్ సభ్యుల వితరణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండ్యాల విజయ్‌కుమార్ శనివారం నిరుపేదలైన ఆర్యవైశ్య కుటుంబాల వారికి నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో అమృత కలశం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ వితరణ చేస్తున్నట్లు వివరించారు. క్లబ్ సభ్యులు గాధంశెట్టి సుమన్‌కుమార్, దశరథ, నాగరాణి పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

మహాత్మాగాంధీ పేరు మార్చవద్దు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ పేరును మార్చవద్దని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు ధ్వజమెత్తారు. పట్టణంలోని రాజగోపురం సమీపంలో మహాత్ముని విగ్రహం వద్ద శనివారం పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం హామీ పథకాన్ని జిరామ్‌జీ పథకంగా పేరు మార్చడం తగదన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త దామోదరంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, నేతలు సురేంద్రరెడ్డి, రాహుల్, ఆంటోని, నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఆవరణలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు ❖ ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ ❖ ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తదితరులు

రంగవల్లులు.. సంప్రదాయ లోగిళ్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రంగు రంగుల ముగ్గు మన సంస్కృతి, సంప్రదాయాల లోగిళ్లని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలోని మహిళలు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి అందుకున్న దివ్యకు వాషింగ్‌మిషన్, ద్వితీయ బహుమతి దక్కించుకున్న గాయత్రికి ఎల్ఈడీ టీవీని, మూడో బహుమతిగా శ్రీలేఖకు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌ను బహుమతులుగా ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే కుటుంబీకులు బృందమ్మ, రిషితారెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

సభా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట ఎస్‌బీవీడీ సభా సంస్థల ప్రాంగణంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ బాలాజీరాజు, కరస్పాండెంట్ శ్రీరాములు, సభ్యులు డాక్టర్ చలమయ్య పాల్గొన్నారు.

ముగ్గును పరిశీలిస్తున్న ఎంపీడీవో, ప్రిన్సిపల్ బాలాజీ రాజు

మహాపాదయాత్ర గోడప్రతుల ఆవిష్కరణ

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పర్వతవర్ధినీదేవి సమేత శాంతిలింగేశ్వరాలయంలో శనివారం పెంచల్‌కోన మహాపాదయాత్ర గోడప్రతులను పాదయాత్ర బృందం అధ్యక్షుడు నరసింహకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన చెంచులక్ష్మి, లక్ష్మీదేవి సమేత పెనుశిల నరసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణానంతరం హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21వ తేదీ తెల్లవారు జామున పెంచల్‌కోనకు మహాపాదయాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు.

గోడప్రతులు విడుదల చేస్తున్న పాదయాత్ర కమిటీ సభ్యులు

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

సత్యవేడు, న్యూస్‌టుడే: చికిత్స కోసం వెళ్లి ఇంటికి తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పేరడం గ్రామానికి చెందిన కుమార్ చికిత్సకు తమిళనాడులోని ఊత్తుకోట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న భార్య, భర్త కుమార్ ఇంటికి వెళ్లే క్రమంలో చెన్నేరి పీహెచ్‌సీ ఆసుపత్రి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో కుమార్‌కు తలకు బలమైన గాయమైంది. చికిత్సకు స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయినాథ్‌చౌదరి తెలిపారు.

గాయపడిన వ్యక్తి..

పుల్లంపేట, న్యూస్‌టుడే: రామసముద్రం పంచాయతీ కొటాలపల్లె గ్రామానికి చెందిన ఎద్దలపల్లె నరసింహులు(62) శుక్రవారం కడప జిల్లా ఊటుకూరు సమీపంలో రోడ్డును దాటుతున్న గేదెను ద్విచక్ర వాహనంపై వెళుతూ ఢీ కొన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయ పడ్డాడు. చెన్నైలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

నరసింహులు (పాత చిత్రం)

మారెమ్మ గుడిలో హుండీ చోరీ

పుల్లంపేట, న్యూస్‌టుడే: స్థానిక బస్టాండు సమీపంలోని మారెమ్మ ఆలయంలోని హుండీ శనివారం చోరీకి గురైనట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. పోలీసులను వివరణ కోరగా చోరీ విషయమై ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

గతుకుల రోడ్డు.. ప్రమాదకర మలుపులు

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట-కడప(716) జాతీయ రహదారిలో ప్రయాణమంటేనే హడలి పోతున్నారు. ప్రతి 10 మీటర్ల దూరంలో గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ప్రయాణం ఒక సాహసమేనని చెప్పాలి. నూతన రహదారి ఏర్పాటు చేస్తామని చెప్పడమేకాని కార్యరూపం దాల్చడంలేదు.

రాత్రుల్లో ఆందోళన

కడప, కర్నూలు, హైదరాబాదు ప్రాంతాల వారు తిరుమల శ్రీవారి దర్శనార్థంతో పాటు చెన్నైకి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోనే వారు రాకపోకలు సాగిస్తారు.

తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రాంతం

కుక్కలదొడ్డి గ్రామం నుంచి రేణిగుంట వరకు సుమారు 18 కిలోమీటర్ల దూరంలో 100కి పైగా ప్రమాదకర గుంతలున్నాయి. మలుపులు ఉన్నాయి. రాత్రుల్లో వాహనం నడిపే వారికి ఇక్కడ గుంతలు కనిపించవు, మలుపులు తెలియవు. ఇదొక పద్మవ్యూహమే. చర్యలు తీసుకుంటామని చెబుతున్న జాతీయ రహదారుల అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదు.

గోతులను పూడ్చండి

ఈ మార్గంలో ఏర్పడిన గుంతలు ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయి. ఆరు వరసల రహదారితో నూతన రోడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి భద్రత చర్యలు చేపట్టడంలేదు. నూతన రోడ్డు సంగతి పక్కన పెట్టి ఉన్న గుంతలను పూడ్చాలని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఇక్కడ వేసిన అతుకులు నాణ్యత లోపంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ మార్గంలో రోజుకు వేల సంఖ్యల్లో వాహనాల రాకపోకలు సాగిస్తున్నా కనీస మరమ్మతులు చేయాలనే ఆలోచన అధికారుల్లో కనిపించడంలేదు. రేణిగుంట-కడప ప్రయాణ సమయం గతంలో మూడు గంటలు ప్రస్తుతం రహదారి అధ్వానం కారణంగా ఐదు గంటలకు పెరిగింది. భారీ వాహనాలు గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

మాటలకే పరిమితం

'ఇక్కడ జాతీయ రహదారికి సంబంధించిన పూర్తి పనులు త్వరలో చేపడతాం. సర్వే, మార్కింగ్ పూర్తి చేశాం. అన్ని సిద్ధం చేశామ'ని జాతీయ రహదారుల అధికారులు గత ఐదేళ్లుగా చెబుతున్న మాట. అయితే ఆ మాటలు కేవలం ప్రకటనలకే పరిమిత మయ్యాయి. ఇంత వరకు పనులు చేపట్టకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. ఈ అంశంపై జాతీయ రహదారుల అధికారులను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

(c) eenadu

సూళ్లూరుపేట
• సూళ్లూరుపేట • వెంకటగిరి

కరపత్రాలు విడుదల చేస్తున్న వీహెచ్‌పీ నేతలు

నేడు హిందూ సమ్మేళనం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని మదర్ అకాడమీ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ నేతలు తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వరూపానందగిరి స్వామిజీ, పవిత్రానంద మాతాజీ రానున్నట్లు చెప్పారు. నేతలు వెంకటశాస్త్రి, మల్లికార్జున, రవి, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలిగాలులతో గజగజ

కోట, న్యూస్‌టుడే: నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతున్న నేపథ్యంలో మండలంలోని కొత్తపట్నం సముద్రం తీర గ్రామాల సమీపంలో అలలు ఎగసి పడుతున్నాయి. సముద్రం ముందుకు చొచ్చుకు వస్తోంది. కొత్తపట్నం, గోవిందపల్లిపాళెం, శ్రీనివాససత్రం, యమదిన్నెపాళెం, వాలిశ్లదొరువు సమీపంలోని బంగాళాఖాతం తీరం వెంబడి తీవ్రంగా చలి గాలులు వీస్తున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. పడవలు, వలలను తీరంలో భద్రపరిచారు. * **వాకాడు:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో వాకాడు, చిట్టమూరు మండలాల్లో శనివారం పలుచోట్ల మోస్తరు వర్షం కురుస్తోంది. చలిగాలులు వీయడంతో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. తూపిలిపాలెం, కొండూరుపాలెం, వైట్‌కుప్ప, నవాబుపేటలో అలల ఉద్ధృతి తగ్గలేదు. సముద్రం వద్దకు ఎవరూ రాకుండా మెరైన్ పోలీసులు పహారా కాస్తున్నారు.

పక్షుల లోకం.. ప్రకృతితో మమేకం

ఉత్సాహంగా ఫ్లెమింగో ఫెస్టివల్

నృత్యాలతో అలరిస్తున్న విద్యార్థినులు

చెట్లపై పక్షుల సందడి

ఉత్సాహంతో తరలివస్తున్న యువత

సూళ్లూరుపేట గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: పక్షుల పండగ శనివారం ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలో పక్షుల పండగ ర్యాలీని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. పవనపన్యకళాశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే విజయశ్రీ ప్రారంభించారు. ఉత్సవాల్లో మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, ఆర్డీవో కిరణ్మయి, పురపాలక శ్రీమంత్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాళ్లు, కార్యక్రమాలు..

సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా షార్ వారు ఏర్పాటు చేసిన ఇస్రోకు చెందిన ప్రదర్శన కనువిందు చేసింది. పశు సంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ, ఉచిత వైద్య శిబిరం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ- మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తుల ప్రదర్శనశాల, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ- వన్యప్రాణి విభాగం స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. * జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నేలపట్టుకు తరలివచ్చిన విద్యార్థులు

దొరవారిసత్రం: మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో సందడి నెలకొంది. తిరుపతి, నెల్లూరు జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు, సందర్శకులు వేలాదిగా తరలి వచ్చి విహంగాలను వీక్షించారు. * పోలీసులు రెండు చోట్ల వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. * పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేసే సైకత శిల్పం, విహంగాల ప్రతిమల వద్ద యువత విద్యార్థులు స్వీయచిత్రాలు దిగారు. * చెరువు కట్టపైకి వెళ్లి గూడబాతులు, నత్తగుల్లకొంగలు, తెల్లకంకణాయిలు, నీటికాకులు తదితర విహంగాలను వీక్షించారు. * స్థానిక వైద్యాధికారి చైతన్య తమ సిబ్బందితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫిల్మ్ షో ఏర్పాటు చేశారు. నేచర్ గైడ్స్ విహంగాల గురించి వివరించారు. * ఎస్పీ సుబ్బారాయుడు, ప్రత్యేకాధికారి భానుప్రకాష్‌రెడ్డి నేలపట్టుకు వచ్చి పరిస్థితిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

బీవీపాళెం రేవులో సందడే సందడి

తడ, న్యూస్‌టుడే: భీములవారిపాళెం రేవులో విద్యార్థులతో సందడి వాతావరణం నెలకొంది. జనంతో రేవు కిటకిటలాడింది. దాదాపు 45 పడవలు బోటు షికారుకు వచ్చాయి. 10 పడవలు ప్రత్యేకంగా ఇరకం దీవికి కేటాయించారు. ఇరకం దీవికి 16 ట్రిప్పులు, రేవులో 200 ట్రిప్పులు చొప్పున పడవలు తిరిగాయి. దాదాపు 3500 మంది వరకు సందర్శకులు బోటు షికారు చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ... పడవలో పులికాట్ సరస్సు లోపలికి వెళ్లి హద్దు ప్రదేశంలో జాతీయ పతాకాన్ని పాతారు. రేవులో సిద్ధం చేసిన వేదికపై పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఆపాటి పరిశ్రమ యాజమాన్యం మధ్యాహ్నం విద్యార్థులకు ఆహార పొట్లాలు, నీటి సీసాలను సమకూర్చింది.

నేడు రానున్న ప్రముఖులు..
రెండో రోజు హీరోయిన్లు ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ, హెబ్బా పటేల్, గాయకులు మోహన భోగరాజు, హారికానారాయణ, సాకేత్, జబర్దస్త్ నటుడు రాకేష్ రానున్నారు.

అలరించిన గాయకులు

జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ప్రధాన వేదిక వద్ద ప్రముఖ సినీ గాయకులు సమీరా భరద్వాజ్ సినిమా పాటలతో ప్రేక్షకులను అలరించారు. హైపర్ ఆది టీమ్ పంచులతో నవ్వులు పూయించారు. సత్య బృందం డాన్స్‌లతో ప్రజలను ఆహ్లాదపరిచారు.

వివిధ వేషధారణల్లో అలరిస్తున్న కళాకారులు

బోటు షికారును వీక్షిస్తున్న సందర్శకులు

క్రీడలు యువత ఐక్యతకు వేదిక

మాట్లాడుతున్న పెంచలనరసయ్య

డక్కిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి రోజుల్లో నిర్వహించే క్రీడలు పల్లె యువత ఐకమత్యానికి దోహదపడతాయని రాష్ట్ర బ్లైండ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పరచూరి పెంచల నరసయ్య పేర్కొన్నారు. కొండయ్య దంపతుల జ్ఞాపకార్థం కుటుంబీకులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఎంఈవో డాక్టర్ జగదీష్, తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి పాల్గొన్నారు. * **జయంపు (బాలాయపల్లి):** కొన్ని సంవత్సరాలుగా సంక్రాంతి వేళ క్రికెట్ పోటీలు కొనసాగించడం అభినందనీయమని సింగిల్ విండో మాజీ ఛైర్మన్, వైకాపా మండలాధ్యక్షుడు వి.కార్తిక్‌రెడ్డి అన్నారు. శనివారం పోటీలను ఆయన ప్రారంభించారు. ముంగర నరేంద్ర, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవానికి ఏర్పాట్లు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరుడి వార్షిక రథోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆలయ నిర్మాణం నాటి నుంచి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో కరవైన రథోత్సవం ఈసారి నిర్వహించేందుకు పనులు చేపట్టారు. రెండు సంవత్సరాల కిందట దాతల విరాళంతో రథం సిద్ధమైంది. రథోత్సవానికి అడ్డుగాఉన్న నివాసాలను ఖాళీ చేయించేందుకు బాధితులకు రూ.25 లక్షలను పరిహారంగా తెదేపా నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి, పిచ్చాటూరుకు చెందిన మునిశేఖర్‌నాయుడులు అందించారు. ఈ పనులకు రూ.25 లక్షల మేర ఖర్చవుతుండగా శంకర్‌రెడ్డితో పాటు దాతలు విరాళాలను అందజేశారు. ఈ నెల 28వ తేదీన రథానికి కుంభాభిషేకం అనంతరం ఫిబ్రవరి 15న రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కొత్తగుంట పాఠశాలలో భోగి మంటలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగుంటలోని టీఎంఆర్ ఆంగ్ల పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మి భోగి మంటలు వేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మేనేజరు శీనయ్య, ప్రిన్సిపల్ రహంతుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభయారణ్యాలను చూసొద్దాం!

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జరుగుతున్న ఫ్లెమింగో పక్షుల పండగ సమయంలో సందర్శించాల్సిన అభయారణ్యాలు అనేక ఉన్నాయి. వీటి ద్వారా ప్రకృతిని ఆస్వాదించే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో కనువిందు చేసే వన్యప్రాణుల విన్యాసాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు డచ్‌వారి చరిత్ర విశిష్టతలను తిలకించవచ్చు.

ఆకర్షించే పులికాట్ సరస్సు

ఫెర్మొనసాలక్కడ్‌గా పేరున్న పులికాట్ సరస్సులో రొయ్యలు చేపలు వంటి అపార జలసంపద ఉంటుంది. ఫ్లెమింగోలు, పెయింటెడ్ కొంగలు, వలస పక్షులు ఆహారం కోసం విన్యాసాలు చేస్తుంటాయి. చేపల వేట కోసం మత్స్యకారులు పడవ ప్రయాణాలు చేస్తుంటారు.

ఆకట్టుకునే పెలికాన్ ప్యారడైజ్ అందాలు

దొరవారిసత్రం మండలం నెలపట్టు పక్షుల కేంద్రం ఆసియా ఖండంలోనే అతిపెద్ద పెలికాన్ పక్షులకు నిలయం. ఏటా విదేశాలు నుంచి 2 వేల పక్షులు వలస వచ్చి సంతతిని అభివృద్ధి చేసుకుని స్వదేశాలకు వెళ్తాయి. ఈ ప్రాంత గ్రామ పక్షులు వీటిని దేవత పక్షులుగా భావించి ఆరాధిస్తారు. నెలపట్టు చెరువులో కలపచెట్లు, కట్టమీద వృక్షాలపై పక్షుల నివాసానికి కేంద్రంగా ఉండి గూళ్లుపెట్టి సంతానం ఉత్పత్తి చేయడానికి అనుకూల వాతావరణం ఉంది.

ఎర్రకాళ్ల కొంగలకు విడిది..

సూళ్లూరుపేట పట్టణానికి దగ్గరలో ఉన్న వెదురుపట్టు అభయారణ్యం ఎర్రకాళ్ల కొంగలకు విడిది కేంద్రం. జనవరి నుంచి మే, జూన్ వరకు విదేశాల నుంచి వచ్చిన వలస పక్షులు గ్రామంలో ఉన్న చింత, వేప, నేరేడు, తాంద్ర తాటి మొదలైన చెట్లపై నివాసం ఏర్పరుచుకుంటాయి.

ఆదిశక్తి స్వరూపిణి దర్శనం

సూళ్లూరుపేట పట్టణంలో కాళంగినది ఒడ్డున వెలిసిన త్రిమూర్తుల దేవేరులతో ఉద్భవించిన ఆదిశక్తి స్వరూపిణి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. అమ్మవారు విగ్రహం వామపక్ష భాగంలో పార్వతి, దక్షణ సరస్వతి మధ్య పక్షంలో మహాలక్ష్మి అవతరించింది.

శిల్పాకళా నైపుణ్యం..

పట్టణానికి ఐదు కి.మీ దూరంలో ఉన్న మన్నార్ పోలూరులో ఉన్న అలఘుమల్లారు స్వామి ఆలయం ఉంది. గరుత్మంతుడి విగ్రహం కంటి నుంచి నీరు కారుతున్నట్లు ఉండడం విశేషం. ఇది నాటి శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం. 17వ శతాబ్ది వెంకటగిరి సంస్థానాధీశుడు బంగారు యాచమ నాయుడు ఈ ఆలయం నిర్మించారు. * తడ, బీవీపాళెం ప్రాంతాల్లో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన బోటు షికారు ద్వారా అటకానితిప్ప, ఇరకం, వేనాడు ప్రాంతాల్లో పులికాట్ దీవులను తిలగించవచ్చు. ఈప్రాంతాల్లో ఉన్న డచ్ వారి చరిత్ర అవశేషాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

మురుగు పారదు.. దుర్వాసన వదలదు

సూళ్లూరుపేట పట్టణంలోని గాండ్ల వీధిలో రహదారి పక్కన ఉన్న కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు ముందుకు కదలక దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం

కాలువ లేక.. కష్టాలు తప్పక

మండలంలోని కొత్తపేటలో ప్రజలకు మురుగు నీటి కాలువలు లేక గ్రామానికి వెళ్లే మార్గంలో రహదారి పక్కనే నిల్వ చేరి మడుగులా దర్శనమిస్తుంది. నాయుడుపేట నుంచి ఈ మార్గంలో భారీ వాహనాలు మేనకూరు, వెంకటగిరికి రాకపోకలు సాగిస్తుంటాయి. ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి మురికి నీటి గుంతలో పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఓజిలి**

అసంపూర్తి పనులతో అవస్థలు

మండలంలో దిగువచావాలిలో సచివాలయ భవనం మూడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. వైకాపా హయాంలో రూ. 30 లక్షలతో పనులు ప్రారంభించారు. స్లాబ్ వరకు చేసి బిల్లు చెల్లింపులో జాప్యం చేయడంతో ఆపేశారు. సుమారు 200 బస్తాల సిమెంటు ఇదే భవనంలో గడ్డకట్టి పాడైంది. ఈ భవనం పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పెళ్లకూరు

అంచుకెళ్తే.. అంతే సంగతి

జాతీయ రహదారి నిర్వహణ ఎంత అధ్వానంగా ఉందో చెప్పేందుకు ఈ చిత్రమే నిదర్శనం. వరుస తుపాన్లతో భీములవారిపాళెం వద్ద జాతీయ రహదారి అంచులు కోతకు గురై రెండు చోట్ల గోతులు ఏర్పడ్డాయి. వాటిని పూడ్చకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను అధిగమించే క్రమంలో అంచుకు వెళ్తే అదుపు తప్పి బోల్తా పడే ప్రమాదం ఉందని వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, తడ**

చెత్త తొలగించక.. పొగ పెట్టారు

కాంపాళెంలోని గోడ్డేరు వాగులో కాలుతున్న చెత్త

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమీపంలోని నివాసాల నుంచి సేకరించిన చెత్తను కార్మికులు గోడ్డేరు వాగు వద్ద పోగుచేస్తున్నారు. ఇక్కడ నుంచి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలి. కానీ ఈ చెత్త నిల్వలను తొలగించకుండానే కాల్చి వేయడంతో ఈ ప్రాంతమంతా పొగతో నిండుకుంటుంది. చెడు గాలి పీల్చి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

బంగారు నగలు చూపుతున్న సీఐ, ఎస్సై

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మేనకూరులో నివాసం ఉంటున్న ఎస్. ఉమామహేశ్వరి, ఎస్. హైమావతి ఇళ్లలో నాలుగు సవర్ల బంగారు నగలు చోరీ కేసులో నిందితుడు దశరథరావును సీఐ బాబి అరెస్టు చేశారు. ఆయన మద్యానికి బానిసై పగటి పూట తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భానుప్రసన్న చెప్పారు.

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి అర్చకులు విశేష అభిషేకాలు నిర్వహించారు. నవగ్రహ దోష నివారణ క్షేత్రమైన ఈ ఆలయంలో శనిభగవానుడు ప్రత్యేకంగా కొలువుదీరి ఉండటం విశేషం. ఈ సందర్భంగా శనివారం సంకల్ప పూజలు నిర్వహించారు. తిలతైలంతో పాటు గోక్షీరం వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ఈ విశేషోత్సవాన్ని తిలకించేందుకు శ్రీకాళహస్తితో పాటు పరిసర ప్రాంతాలు నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కార్యాలయాల ఏర్పాటు.. కొలిక్కి వచ్చేనా?

సూళ్లూరుపేట, నాయుడుపేట, న్యూస్‌టుడే: రెండో విడత జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గూడూరు రెవెన్యూ డివిజన్ నెల్లూరులో విలీనం చేశారు. కానీ కొన్ని కార్యాలయాలు తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో కార్యాలయాలు ఉండటంతో ప్రజలు, అధికారులకు అవస్థలు తప్పడం లేదు.

మూడు మండలాలకే పరిమితం..

గూడూరు కేంద్రంగా పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, జలవనరులు, ర.భ., విద్య, గనులు, తూనికలు కొలతల శాఖకు చెందిన డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. ఈఈలు, ఇతర డివిజన్ అధికారులు గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని మండలాలను పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల గూడూరు నియోజవర్గంలోని వాకాడు, చిట్టమూరు, వెంకటగిరి పరిధిలోని మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలిపేశారు. గూడూరు నియోజకవర్గంలోని 3 మండలాలు నెల్లూరులో విలీనం చేశారు. దీంతో పరిధి మూడు మండలాలకే పరిమితమైంది.

రెండు జిల్లాల్లో సేవలు..

రెవెన్యూ డివిజన్ పరిధి మార్చినా మిగిలిన శాఖలకు చెందిన డివిజన్ కార్యాలయాల విషయంలో ఏలాంటి మార్పులు తీసుకోలేదు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, జలవనరులు, ర.భ.శాఖల ఈఈలు గూడూరు కేంద్రంగా నెల్లూరు, తిరుపతి రెండు జిల్లాల్లో సేవలు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇద్దరు కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తున్న సమయంలో అధికారులకు అవస్థలు తప్పడం లేదు. ఉప విద్యాశాఖ, గనుల శాఖ ఏడీలు ఇదే తరహాలు సేవలు అందిస్తున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా డివిజన్ కార్యాలయాలు నాయుడుపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి తెదేపా నేత సాయం

వాకాడు, న్యూస్‌టుడే: ఎస్సీకాలనీకి చెందిన పుచ్చలపల్లి రామయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. వారి కుటుంబానికి స్థానిక తెదేపా నేత సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి రూ.10 వేల సాయాన్ని అందించారు.

CHANGE OF NAME
I, BEEDA SUBRAMANYAM (OLD NAME) S/o BEEDA VENKATA RAMANAIAH R/o. D.NO:15-254, Gollapalem street, Venkatagiri Town-524132, Tirupati District, A.P. I Changed my name to BEEDA SUBRAMANAYAM. Henceforth, I Will be known as BEEDA SUBRAMANAYAM (New Name)

సమస్యల అలిమిలి

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సచివాలయ కేంద్రమైన అలిమిలి సమస్యతో సతమతమవుతోంది. కనీస అవసరాలు సైతం కల్పించేవారు కరవయ్యారు. అంబలపూడి, వెంకటరెడ్డిపల్లి పాతూరు, కొత్తూరులకు కలిపి ఇక్కడ గ్రామ సచివాలయం ఉంది. ఇన్ని ఊళ్లను కలిపి ఒక్కటే ఉన్నా.. ఇరుకైన పురాతన భవనంలో దీన్ని నిర్వహించడంతో సమస్యలు వస్తున్నాయి.

రేయింబవళ్లు వెలుగులు

అలిమిలితో పాటు మజరాలైన అంబలపూడి, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో అనేక వీధుల్లో వీధి దీపాలు రేయింబవళ్లు వెలుగుతున్నాయి. వీటిని పగలే ఆపే వారేలేరు. దీంతో అనతి కాలంలోనే దీపాలు పాడై కొన్ని కూడళ్లలో రాత్రిళ్లు అంధకారం అలుముకుంటుంది.

రోడ్లు అధ్వానం

ఈసీ రోడ్డు నుంచి వెంకటరెడ్డిపల్లి మీదుగా గొల్లపల్లి- ఓజిలి రోడ్డును కలిసే లింకు మట్టి రోడ్డుకే పరిమితమైంది. గత తెదేపా ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఈసీ రోడ్డు నుంచి వెంకటరెడ్డిపల్లి పాతూరు మీదుగా కాలనీ వరకు సిమెంటు రోడ్డు నిర్మించారు. గొల్లపల్లి తారురోడ్డులో 300 మీటర్లకు పైగా మట్టి రోడ్డు మధ్యలో వాగు ఉండడంతో రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. ఈ కొద్ది దూరం రోడ్డు వేస్తే గొల్లపల్లి చుట్టూ తింగకుండా నేరుగా మజరా గ్రామాల వారంతా సచివాలయ కేంద్రానికి చేరుకోవచ్చు.

పాఠశాల వద్ద మురుగు

అలిమిలి కాలనీలోని ప్రాథమిక పాఠశాల పక్కనే కుళాయి నీరు వృథాగా పోతోంది. దీంతో పరిసరాలు మడుగును తలపిస్తున్నాయి. దీని పక్కనే అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. విద్యార్థులకు సమస్యగా ఉంది. ఇదే వీధిలో తాగునీటి బోరుకు హెడ్ అమర్చకుండా వదిలేశారు. అలిమిలిలో 1981లో ఆరోగ్య భవనం నిర్మించారు. నేడు దీన్ని పట్టించుకునే నాథుడు కరవయ్యాడు.

అధికారి ఏమన్నారంటే

ఈ సమస్యలను ఎంపీడీవో నారాయణతో ప్రస్తావించగా వెంకటరెడ్డిపల్లి పాతూరు మట్టి రోడ్డును తొలగించి, రోడ్డు విస్తరణకు నివేదిస్తాం. పాఠశాల చెంత మురుగు నిల్వలు లేకుండా చేయిస్తా. బోరుకు మరమ్మతుల చేసి వినియోగంలోకి తెప్పిస్తామన్నారు.

ఓజిలిలో ఉచిత నేత్ర శిబిరం

మాట్లాడుతున్న తెదేపా నాయకుడు ఖలీల్

ఓజిలి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన ఓజిలి గ్రామ సచివాలయం వద్ద సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో వాసవ్ ఐ కేర్ హస్పిటల్‌లో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లామైనార్టీ ఉపాధ్యక్షుడు ఎస్‌కె ఖలీల్, పిఆర్‌ఓ రేమేష్, టెక్నిషియన్లు పవన్, ఈశ్వర్, సర్పంచి ఉమ్మడి సుబ్బారావు, పాడి వెంకటసుబ్బయ్య, కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
ఆదివారం 11 జనవరి 2026

ఊరెళ్లేందుకు నిరీక్షణ.. అడుగుపెట్టేందుకు యాతన

రైల్వే స్టేషన్‌లో కిటకిట

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

సంక్రాంతి పండగ నేపథ్యంలో విశాఖపట్నం నుంచి వెళ్లే ప్రయాణికులతో రైల్వే స్టేషన్ కిటకిటలాడింది. శనివారం ప్రతి రైలు రద్దీగానే వెళ్లింది. విశాఖ నుంచి విజయవాడ వెళ్లే రత్నాచల్ కోసం బారులు తీరి నిరీక్షించారు. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లోకి అడుగుపెట్టేందుకు నానా తంటాలు పడాల్సి వచ్చింది. చిన్న పిల్లలతో వచ్చిన వారికి యాతన తప్పలేదు. మరో వైపు ద్వారకా బస్టాండ్‌లోనూ ఇదే పరిస్థితి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రతి బస్సు కిటకిటలాడింది. – ఈనాడు, విశాఖపట్నం

WANTED
OPERATIONS IN-CHARGE (GODOWNS & SHIPPING)
Experienced professional required for Bulk Cargo Godown and port-linked operations at VSKP.
Eligibility: Graduate with Computer knowledge, Minimum 8+ years experience in Godowns / Bulk Cargo operations, Direct exposure to bulk material handling, bagging, stacking & loss control, inward & outward cargo movement manage labour, Strong knowledge of inventory & stock reconciliation, Only candidates with bulk cargo / Port or stevedoring experience should apply.
[Email ID: hrplacements999@gmail.com]
Aditya shipping, Visakhapatnam

WALK IN INTERVIEW
REQUIRED STAFF FOR NEWLY PROPOSED POLYTECHNIC COLLEGE
- **PRINCIPAL: POLYTECHNIC COLLEGE**
  Qualifications & Experience: As per AICTE norms. Candidates with Ph.D. preferred with proven academic and administrative experience in Polytechnic / Engineering institutions will be given priority.
- **TEACHING FACULTY (LECTURERS / SENIOR LECTURERS)**
  Departments: Mechanical Engineering, Electrical & Electronics Engineering, Civil Engineering, Computer Engineering, Electronics & Communication Engineering, Mathematics, Physics, Chemistry, English, Librarian, Physical Director.
  Qualifications: As per AICTE norms. Candidates with strong subject knowledge, good academic record, and relevant teaching experience. may apply.
- **NON-TEACHING:** Lab Technicians in all Departments
- **OFFICE STAFF:**
  Superintendent, Sr. Assistant, Jr. Assistant, Attender.

Only shortlisted candidates will be called for interview.
Walk in on 12th & 13th Jan. 2026 between 10 AM to 5 PM
D.No. 18-80/1, Santhi Kalyana Mandapam Backside, Velamathota, Pendurthy, Vizag
Cont: 8977 623 444 SECRETARY & CORRESPONDENT

బహిరంగ ప్రకటన
నా క్లయింట్ 05 షెడ్యూల్‌లో ఉన్న Ac. 4.63 సెంట్ల భూమిని కొనుగోలు చేయాలనుకుంటున్నారని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయబడింది, అంటే S.Nos.187 భాగం మరియు L.P.M. Nos. 3252లో 180 భాగం పరిధిలో ఉన్న Ac.0.13 సెంట్ల విస్తీర్ణం; L.P.M.No. 3109లో S.No. 189 భాగం పరిధిలో ఉన్న Ac.2.25 సెంట్ల విస్తీర్ణం, L.P.M.No. 3252లో S.No. 189 భాగం పరిధిలో ఉన్న Ac. 0.35 సెంట్ల విస్తీర్ణం; విశాఖపట్నంలోని ఆనందపురం మండలం, తర్లువాడ village లోని S.No. 189 L.P.M. No. 3254 లోని భాగం మరియు S.No. 189 L.P.M. No. 3255 లోని భాగం ద్వారా కవర్ చేయబడిన Ac. 1.30 సెంట్ల విస్తీర్ణంలో విశాఖపట్నంకు చెందిన R. ప్రశాంతి, M. శ్యామలా దేవి, M. అంబికా మరియు N. పృద్వీనందుల నుండి తీసుకోబడింది.
కాబట్టి పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఏదైనా క్లెయిమ్, హక్కు, ఆసక్తి, టైటిల్ లేదా అభ్యంతరం ఉన్న వ్యక్తి/ వ్యక్తులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 10 రోజులలోపు వారి క్లెయిమ్‌కు మద్దతుగా అన్ని సంబంధిత documents తో దిగువ సంతకం చేసిన వ్యక్తిని సంప్రదించాలి. పైన పేర్కొన్న సమయంలోపు ఎటువంటి అభ్యంతరం రాకపోతే, నా క్లయింట్ పత్రం యొక్క రిజిస్ట్రేషన్‌ను కొనసాగిస్తారు మరియు ఆ తర్వాత ఎటువంటి క్లెయిమ్ లేదా అభ్యంతరం స్వీకరించబడదు.
Sd/- D.K.V.V.S అశ్విని కుమార్, న్యాయవాది
D.No. 39-11-63/1, సెక్టార్-11, మురళీ నగర్,
విశాఖపట్నం-530 007. సెల్ నం. 9032033945

ట్రాఫిక్ గండం దాటితేనే అప్పన్న దర్శనం

- ★ ప్రణాళిక లోపం.. భక్తులకు శాపం
- ★ సింహగిరిపై కొరవడిన పార్కింగ్ సదుపాయం

పాదాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద నిలిపిన వాహనాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి కొండపై ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయా అని భక్తులు ఎదురు చూస్తున్నారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతోంది. సాధారణ రోజుల్లో నిత్యం ఇరవై వేలకు పైగా వస్తుండగా శని, ఆదివారాల్లో ముప్పై వేలకు పైబడి ఉంటోంది. పర్వదినాలు, ప్రత్యేక రోజుల్లో 50 వేలకు చేరుతోంది. చందనోత్సవం, గిరి ప్రదక్షిణ వంటి ప్రధాన ఉత్సవాల సమయంలో లక్షల మంది సింహగిరికి తరలివస్తున్నారు. వీరిలో కనీసం పది నుంచి ఇరవై శాతం మంది వ్యక్తిగత వాహనాల్లోనే వస్తున్నారు. వాటికి తగిన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

కొరవడిన ముందస్తు ప్రణాళిక..: సింహాచలం పుణ్యక్షేత్రం అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందించి ఆమోదించినా.. అందులో పార్కింగ్ సదుపాయాలకు చోటు కల్పించకపోవడం గమనార్హం. సింహగిరిపై 250 కార్లు, 500 ద్విచక్రవాహనాలకు మించి పార్కింగ్ సదుపాయం లేదు. రహదారులపైనా, పాదాలమ్మ ఆలయ ప్రాంగణంలో నిలపాల్సిన పరిస్థితి. ఇటీవల సింహాచలం వచ్చిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ వద్ద పలువురు ఇక్కడి పరిస్థితి ప్రస్తావించారు.

పెరగనున్న భక్తుల రద్దీ..

సంక్రాంతి నేపథ్యంలో సింహాచలానికి రద్దీ కొనసాగనుంది. అధికారులు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై తగిన వ్యూహంతో వ్యవహరించకుంటే అవస్థలు తప్పవని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

★ ట్రాఫిక్ నియంత్రణకు రద్దీ రోజుల్లో 15 మంది ట్రాఫిక్ పోలీసులు, 10 మంది కమ్యూనిటీ గార్డులు సేవలందిస్తున్నారు. భోగి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణకు అదనపు సిబ్బందిని నియమించాలి. అదే రోజు తొలిపావంచా వద్ద కూడా రద్దీ ఉండనున్న నేపథ్యంలో బస్టాండు, ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలకు తగిన చర్యలు తీసుకోవాలి.

మీ విలువైన సూచనలు ఇక్కడ చెప్పండి

సింహాచలం కొండపై ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, రద్దీ నియంత్రణకు, ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అలాగే.. రెండో ఘాట్ రోడ్డు అవసరమా? అయితే..అది ఎటువైపు ఉండాలి? అనే అంశాలపై మీ అభిప్రాయాలను **ఇక్కడి క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి పంపించొచ్చు.** వాటిని దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకువెళ్తుంది.

ఏసీపీపై విచారణకు ఆదేశాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ గాజువాక జోన్ సహాయ ప్రణాళికాధికారి కె.వెంకట్రావుపై వచ్చినఅవినీతి ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మున్సిపల్‌శాఖ విజిలెన్స్ విభాగం మెమో జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్‌తో పాటు, డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్‌కూ మెమో కాపీలు అందాయి. ఎండాడ జనసేన నాయకులు ఇటీవల ఏసీపీపై ఫిర్యాదు చేశారు.

జీవీఎంసీకి నలుగురు ఏడీసీలు

కార్పొరేషన్ న్యూస్‌టుడే : మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ఇకపై నలుగురు అదనపు కమిషనర్లు(ఏడీసీ) పని చేయనున్నారు. ఈ మేరకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల బదిలీపై వచ్చిన పి.నల్లనయ్యకు ప్రజారోగ్యం, ఏకో వైజాగ్, మ్యూజియం, క్రీడలు, ఉద్యానవన విభాగాలు అప్పగించారు. పీఎం సత్యవేణి పరిపాలన, యూసీడీ, మెప్మా, పీజీఆర్ఎస్, ఏపీ సేవ, సచివాలయ కార్యదర్శులు, టిడ్కో, సంక్షేమం, కార్యదర్శి విభాగాలను పర్యవేక్షించనున్నారు. ఆర్థికం, డీడీఓ, ఆడిట్, ఎఫ్ఏ అండ్ ఏఓ, ఇంజినీరింగ్, ప్రాజెక్టులు, ఐటీ, అంతర్గత ఆడిట్, లీగల్ సెల్ బాధ్యతలను వర్మకు, రెవెన్యూ, ఆర్టీఐ, పీఆర్వో, ఎన్నికలు, జనాభా లెక్కల బాధ్యతలను రమణమూర్తికి అప్పగించారు.

WANTED
ADMIN EXECUTIVE
Graduate Male candidates with minimum 10 years of experience preferably in Railway Electrification Works. Should have knowledge in department Billing, Preparation of Tender documentation for online uploading with Good English communication skills. Interested may send their profiles
SVCPL, Dwarakanagar, VSP.
recruitmentvsp@gmail.com

ఫర్నీచర్ రంగంలో రాష్ట్రంలో అగ్రగామి సంస్థ..
రామచంద్ర బ్రదర్స్
మెగా ఫర్నీచర్ షోరూమ్స్
రామా టాకీస్ రోడ్డు, విశాఖపట్నం. 0891-4620769, సెల్: 9676126111
ఇప్పుడు మన విశాఖపట్నంలో అతిపెద్ద ఫర్నీచర్ షోరూమ్
సంక్రాంతి డిస్కౌంట్ సేల్
అన్నిరకాల ఫర్నీచర్‌పై Upto 25% డిస్కౌంట్
ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే

వందలాది మోడల్స్... హోల్‌సేల్ ధరలు
❖ డబుల్ కాట్స్ ❖ సోఫా సెట్స్ ❖ డైనింగ్ సెట్స్ ❖ ఆఫీస్ ఫర్నీచర్స్ ❖ పరుపులు ❖ దివాన్‌కాట్స్ ❖ డ్రస్సింగ్ టేబుల్స్ ❖ రివాల్వింగ్ చైర్స్ ❖ బీరువాలు ❖ నీల్‌కమల్ కుర్చీలు ❖ కంప్యూటర్ టేబుల్స్
Kurl-on | duroflex mattresses | Nilkamal | Centuary | BAJAJ FINSERV EMI సౌకర్యం కలదు | Peps | Restime MATTRESS | FINESSE FINE MATTRESSES | wakefit | IDFC FIRST Bank

THE CEDAR SCHOOLS
START RIGHT TO REACH HEIGHTS. BHEEMUNIPATNAM - VIZAG

ADMISSIONS OPEN FOR
- K10 - CISCE SCHOOL
- K12 - CBSE SCHOOL
- JR.CLG Regular & Vocational

- Extensive 10 Acre campus
- A/C Digital Classrooms
- Round the clock CCTV security
- Competent & Qualified faculty
- In house Nurse
- Ample Playground & sports amenities
- Transport from city available
- Weekly & Monthly boarding facilities

Call Now +91 630 988 3888
Interested to join CEDAR as an educator or staff? Whatsapp your Applications to the number above.
* Should have good command in English. (Salary upto 40,000/-) Accommodation available.

భూ ఆక్రమణల తొలగింపు

ఆక్రమిత ప్రభుత్వ స్థలంలో తొలగిస్తున్న ఇనుప కంచె

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆరోవార్డులో పీఎంపాలెం పరిధి హౌసింగ్‌బోర్డు కాలనీలో రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొందరు వ్యక్తులు ఏర్పాటు చేసిన ఇనుప కంచెను జీవీఎంసీ మధురవాడ జోన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శనివారం తొలగించారు. కాలనీలో అటవీ శాఖ ప్రహరీకి చేరువగా కొందరు వైకాపా నాయకుల అండదండలతో సర్కారు భూమిని కబ్జా చేయడంపై 'కంచేస్తాం...పంచేస్తాం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన మధురవాడ జడ్సీ అయ్యప్పనాయుడు ఆదేశాలతో సిబ్బంది జేసీబీతో కంచెను, ఇతర ఆక్రమణలను నేలమట్టం చేశారు.

'జూ'లో జంతువులకు కూనలు పుట్టాయి

సాంబార్ జింక

బ్లాక్ స్వాన్

ఎండాడ, న్యూస్‌టుడే: విశాఖ జంతు ప్రదర్శనశాలలో ఐదు జంతువులకు కూనలు జన్మించాయి. ఆరు ఈము పిల్లలు, ఒక బ్లాక్ స్వాన్, రెండు సాంబార్ జింకలు, రెండు నీలిగాయి, మూడు బ్లాక్ బక్స్ పిల్లలు పుట్టాయి. వారం వ్యవధిలో ఈ కూనలు పుట్టినట్లు క్యూరేటర్ మంగమ్మ శనివారం తెలిపారు. ఈ పిల్లలు వాటి తల్లుల సంరక్షణలో వృద్ధి చెందుతున్నాయన్నారు. అంతరించి పోతున్న ఈ జాతులు సంతానోత్పత్తితో పాటు వాటి పరిరక్షణ విషయంలో పశువైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. నిరంతరం పోషకాహారం, వాటి పెరుగుదలకు దోహదపడే సురక్షితమైన వాతావరణం అందిస్తున్నామన్నారు. జూ పార్కులో వన్యప్రాణుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. త్వరలో వీటిని సందర్శకుల వీక్షణకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి శాఖమూరు సుశీల దేవి గారు.
W/o Late CA. శాఖమూరు శ్రీరామమూర్తి గారు.
కిరణానికి చీకటి లేదు...
మువ్వకు మౌనం లేదు...
మీకు మరణం లేదు...
ఎప్పటికీ మా మదిలో...
మీ కుమారులు
శాఖమూరు సురేష్ బాబు శాఖమూరు చంద్రశేఖర్ శాఖమూరు శ్రీనివాస్
మరియు కుటుంబ సభ్యులు
అంత్యక్రియలు ఈ రోజు మా స్వగృహం నుండి
10:30 AM, Sunday, 11th January 2026, New Victory Villa, Kirlampudi Layout, next to Orange Business Center, (former GVMC Guest House), Vishakapatnam.

సదా మన గతం తలచుకుంటూ,
నీ "జనా"
మండవిల్లి ఆదినారాయణ

6-4-1947 - 15-1-2023

INTERNATIONAL™
BRANDED GARMENTS
UPTO 90% OFF
SALE

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏదేనీ ఒక నగరంలో ప్రత్యేక డిస్కౌంట్ అమ్మకాన్ని మేము చేపడుతున్నాము. ఈ సంవత్సరం మా అమ్మకాన్ని కేవలం 3 రోజులకు **గాదిరాజు ప్యాలెస్, విశాఖపట్నంలో** మేము నిర్వహిస్తున్నాము. ఈ అమ్మకంలో పండగల తాజా కలెక్షన్ అయిన అంతర్జాతీయ బ్రాండెడ్ రెడీమేడ్ దుస్తులపై 90% వరకు తగ్గింపును పొందండి. విశాఖపట్నం వాసులు ఈ అద్భుతమైన పండుగ కలెక్షన్‌లో పురుషుల, మహిళల మరియు చిన్నారుల బ్రాండెడ్ దుస్తులను కొనుగోలు చేయవచ్చును. ఈ అమ్మకం స్టాక్ ఉన్నంతవరకు మాత్రమే ఉంటుంది.
కేవలం 3 రోజుల అమ్మకం: 11, 12 & 13 జనవరి 2026
మా అమ్మకంలో పోల్చిచూసే ధరలు దిగువ చూపిన 6 ఐటంలకి మాత్రమే.

బ్రాండెడ్ జీన్స్ MRP: 3495/- - 9995/- రెగ్యులర్ అమ్మకం: 1600/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.1200/- వరకు	బ్రాండెడ్ షర్ట్స్ MRP: 2495/- - 9995/- రెగ్యులర్ అమ్మకం: 1500/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.1000/- వరకు	టీ - షర్ట్స్ MRP: 995/- - 2495/- రెగ్యులర్ అమ్మకం: 1200/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.1000/- వరకు
లేడీస్ జీన్స్ MRP: 1495/- - 5995/- రెగ్యులర్ అమ్మకం: 600/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.400/- వరకు	కిడ్స్ దుస్తులు MRP: 995/- - 2495/- రెగ్యులర్ అమ్మకం: 600/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.350/- వరకు	బ్రాండెడ్ షూస్ MRP: 3995/- - 9995/- రెగ్యులర్ అమ్మకం: 2000/- 3 రోజుల ప్రత్యేక ఆఫరు రూ.1200/- వరకు

తాజా కలెక్షన్‌లో గార్మెంట్స్ మరియు ఫుట్‌వేర్‌లలో 35,000 పైగా రకాలు లభ్యం
కేవలం 3 రోజుల అమ్మకం: 11, 12 & 13 జనవరి 2026
గాదిరాజు ప్యాలెస్
కన్వెన్షన్ సెంటర్ & హోటల్
బీచ్ రోడ్, సెక్టార్ - 11, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం
● ఉచిత ప్రవేశం/పార్కింగ్ ● సమయం: ఉ.9.00 గం.నుండి రా.10.00 గం.వరకు ● కార్డులు/డిజిటల్ చెల్లింపులు అంగీకరించబడును.
nikitamedia.in

(c) eenadu

ఉపాధ్యాయుల సంక్షేమమే అజెండా

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ అజెండా అని ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు అన్నారు. పెదగుమ్ములూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా పదో తరగతి విద్యార్థుల ప్రతిభా పరీక్ష, సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 336 మంది విద్యార్థులు పాల్గొని, టాలెంట్ టెస్టు రాశారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన తారకేష్‌కు రూ. ఐదు వేలు, రెండో స్థానంలో సాధించిన షణ్ముకప్రియకు రూ. మూడు వేలు, మూడో స్థానంలో నిలిచిన పూర్ణేష్ కుమార్‌కు రూ. 2 వేలు ఎమ్మెల్సీ అందజేశారు. పదో తరగతి విద్యార్థులంతా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోపినాథ్, మండల అధ్యక్షుడు బాలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

WANTED

- SALES EXECUTIVES- 15Nos With 2-3 years experience
- SALES MANAGERS- 4Nos With 5-10 years experience
- ACCOUNTANTS- 2Nos With 3-5 years experience
- ACCOUNTS MANAGER - 1 With 10-15 years experience to manage team
- HR EXECUTIVE - 1

Walk in Interview and share cv to businesshead@bharathpride.com

EICHER BHARATH PRIDE VIZAG PVT LTD
VOLVO EICHER COMMERCIAL VEHICLE DEALER
55-14-74/2, Hill View Doctors Colony, Seetammadhara, Visakhapatnam-530013. Contact No: 9885759991

రూ.1.60 కోట్లు స్వాహా కేసులో మరో నిందితుడి అరెస్టు

రాపెల్లి అభినవ్ (పాతచిత్రం)

ఎండాడ, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరిట రూ.1.60 కోట్లు కొట్టేసిన కేసులో మరో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు శనివారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి. హవాలా లావాదేవీలకు సంబంధించి మీపై కేసు నమోదు చేసి అరెస్టు చేసేందుకు వస్తున్నామని రుషికొండ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగి సీతారామాంజనేయులు (77)కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. పోలీసుస్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని నమ్మబలికాడు. తమకు సహకరిస్తే కేసులో పేరు తొలగిస్తామని భరోసా కల్పించారు. దీంతో రూ.1.60 కోట్లు నిందితుడు చెప్పినట్లు అతని బ్యాంకు ఖాతాలోకి జమ చేశాడు. మరింత నగదు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు మోసపోయినట్లు తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కరీంనగర్ జిల్లాకు చెందిన నిందితుడు రాపెల్లి అభినవ్‌గా గుర్తించారు. ఈ మేరకు నిందితుడు అదే జిల్లాలోని రామగుండంలో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. అతడి వద్దనున్న దస్త్రాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా తాజాగా మరొకర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సైబర్ క్రైం పోలీసులు పేర్కొన్నారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our MVP COLONY Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT P	50	4,000	2,00,000
FT VZ	40	1,25,000	50,00,000
TT T	30	10,000	3,00,000
ST V	25	1,00,000	25,00,000
ST X	25	20,000	5,00,00

Please Contact Branch Manager Mr. M.SUDHAKAR, for further details.
Mobile No. 80085-96280, Landline: 0891 - 2724848, 2710591

'పోక్సో' చట్టంపై అవగాహన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సమాజంలో 'పోక్సో' చట్టంపై అవగాహన పెంచి, బాలలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. శనివారం నగర పోలీస్ కమిషనరేట్‌లో పోక్సో చట్టంపై పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఏదైనా కేసుకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తర్వాతే, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాజశేఖర్ హాజరై కోర్టు ప్రక్రియలో ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై వివరించారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్, కేంద్ర సహాయమంత్రి సురేష్ గోపి, తదితరులు

దేశ ఆర్థిక వ్యవస్థలో విశాఖ కీలకపాత్ర

కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్

ఫ్యాషన్ షోలో పాల్గొన్న యువతులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థలో విశాఖ నగరం కీలక పాత్ర పోషిస్తోందని, ఇక్కడి ఓడరేవు మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్నాయని కేంద్ర పోర్టులు, నౌకాయానశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. విశాఖ బీచ్‌రోడ్డు పుడాపార్కు ఎంజీఎం మైదానంలో రెండు రోజులుగా జరిగిన దీపోత్సవం (లైట్‌హౌస్ ఫెస్టివల్) ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కేంద్ర మంత్రి మీరందరూ బాగున్నారా అంటూ తెలుగులో మాట్లాడారు. 'తెలుగు తీయనిది. తెలుగు వినడం నాకు చాలా ఇష్టం. ఇద్దరు తెలుగువారు మాట్లాడుకుంటున్నప్పుడు ఆ భాషలోని మాధుర్యం నన్ను ఆకర్షిస్తుంది. అందుకే శ్రద్ధగా వింటా. మాటలతో మెప్పించే కళ నాకు తెలియదు. అలాంటి లక్షణాలున్న ప్రముఖ సినిమాహీరో, మంత్రి సురేశ్‌గోపి మన మధ్య ఉన్నారు. జాతీయ లైట్‌హౌస్ పండగను విశాఖ ప్రజలు ఆదరించిన తీరు మరువలేనిది' అని కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ★ కేంద్ర పర్యాటక శాఖ, పెట్రోలియం, సహజవాయువు శాఖల సహాయ మంత్రి సురేశ్‌గోపి మాట్లాడుతూ 'నా సినిమాలు కేరళ సహా ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక ప్రజలకు ఎల్లప్పుడు కృతజ్ఞుడిగా ఉంటా. మలయాళంలో నేను నటించిన కొన్ని సినిమాలు పరాజయం పాలైనా తెలుగు, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో విజయం సాధించాయి. లైట్‌హౌస్‌లు నౌకలకు కేవలం దిశానిర్దేశం చేసే కట్టడాలు మాత్రమే కావు. సముద్ర ప్రయాణికులను సురక్షితంగా గమ్యంకు చేర్చే తల్లి దీపాలు. నాకు ఎంతో ఇష్టమైన లైట్‌హౌస్‌లో కేరళలోని అలపుజ ఒకటి. దాన్ని 1862లో నిర్మించారు. దీని నిర్మాణం చదరంగంలోని రాణి ఆకారాన్ని పోలి ఉంటుంది. కేరళ సముద్రయాన చరిత్రకు ఇది నిదర్శనం. లక్షద్వీప్‌లోని మినికాయ్ లైట్‌హౌస్ భారతదేశ సముద్రయాన చరిత్రలో అత్యంత విశిష్టమైంది. సుమారు 140 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పురాతన లైట్‌హౌస్ మన దేశ సార్వభౌమాధికారానికి చిహ్నం' అని సురేష్‌గోపి పేర్కొన్నారు. ★ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వశాఖ కార్యదర్శి విజయకుమార్, అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్, విశాఖ, ముంబయి పోర్టు అథారిటీల ఛైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు, లైట్‌హౌస్ డైరెక్టర్ జనరల్ మురుగానందం, విశాఖ పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్‌పర్సన్ రోష్ని కొరాటి, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

గీతాలాపనలో గాయని

రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ మీదుగా గంజాయి తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. శనివారం ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాలు విశాఖ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా... ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులు 36 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ, శెట్టిబలిజ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అభ్యుదయపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

నేడు గౌడ, శెట్టిబలిజ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైలును ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
✦ వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అభ్యుదయపాలెం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 79951 98451

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన అస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఆర్.కె.ఆర్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ యర్రా రవి కుమార్, సర్వే.నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాటు నెం.253, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, బొడ్డపల్లి, విజయనగరం జిల్లా. శ్రీ యర్రా రవి కుమార్, తండ్రి : యర్రా రామ సత్యనారాయణ, డి.నెం.55-6-5/17, శ్రీ వెంకటేశ్వర కాలనీ, విశాఖపట్నం - 530022. డిమాండ్ నోటీసు తేది: 31-05-2021

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.31-05-2021 నాటికి రూ.1,10,23,725/- + తేది.01-06-2021 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.01-01-2026 నాటికి రూ.1,56,28,783/- + తేది.02.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత)

షెడ్యూల్ ఆస్తి వివరములు (మెషినరీ):
(1) Wire Drawing machines set (6 Block) along with electrical motors (2) Wire Drawing Machine set (7 Block) along with motors (3) Die Polisher (4) De-scalar (5) Wire Pointing Machine (6) Wire butt welding machine (7) Bench Grinding Machine (0.5hp) (8) Bench Grinding Machine (0.75 hp) (9) M.S. Shell for wood furnace - 1 No. and M.S. Chimney - 1 No. (10) Eot Crane - 5 MT Capacity (11) Electrical Transformer - 400kva (12) Electrical panel Boards - PCC panel - 1 No & MCC panel - 1 No.
పైన తెలిపిన మెషినరీ విజయనగరం జిల్లా, బొడ్డపల్లి-535558, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, సర్వే నెం. 45పి, 47పి మరియు 15పి, ప్లాటు నెం.253లోని మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ భూమి మరియు భవనములో ఉన్నవి.

రిజర్వు ధర : రూ.28,33,000/-	ధరావత్తు : రూ.2,83,300/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

అస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) అస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 01-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అత్యవసర ద్వారాలు... ఉన్నాయా?

★ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలే కీలకం
★ ప్రమాదాల నేపథ్యంలో అప్రమత్తత ముఖ్యం

ఈనాడు, విశాఖపట్నం: బస్సుల్లో తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. సామర్థ్య పరీక్షలు, ఇంజిన్ తనిఖీలు, బ్రేకులు, ఎలక్ట్రికల్ వైరింగ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటే వాటిని నివారించొచ్చు. సంక్రాంతి పండగ ముందు దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే వారి సంఖ్య ఎక్కువ. ఇందుకోసం తిరిగే బస్సుల సంఖ్య రెట్టింపయింది. వాటిల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలు ఎలా ఉంటున్నాయనేది రవాణాశాఖ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ■ ఇప్పటి వరకు నిలిపేసిన చాలా బస్సులను పండగ నేపథ్యంలో ఒక్కసారిగా రోడ్లెక్కిస్తుంటారు. ఫిట్‌నెస్ లేనివి, కొన్ని రకాల అనుమతులు లేని వాటిని నడిపేస్తారు. ఈ రకమైన వాటి విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ■ ప్రతి ట్రావెల్ బస్సులో అత్యవసర ద్వారాలు ఎంత వరకు పనిచేస్తున్నాయో పక్కాగా తనిఖీ చేయాలి. ■ సాధారణంగా 12 మీటర్ల పొడవున్న బస్సుల్లో ఒక సర్వీసు డోరు, డ్రైవర్ వద్ద కిటికీ, అత్యవసర ద్వారం, అత్యవసర కిటికీలు ఉండాలి. అవన్నీ సక్రమంగా తెరుచుకుంటున్నాయో లేదో పరిశీలించాలి. తరచూ వాటిని తెరుస్తుండాలి. ప్రయాణికులకు అవి కనిపించేలా పేర్లు రాయాలి. ■ అత్యవసర ద్వారాల వద్ద సుత్తులు ఏర్పాటు చేయాలి. డ్రైవర్ కిటికీ వద్ద, అత్యవసర ద్వారం వద్ద రెండు సుత్తులు ఉంచాలి. అగ్నిమాపక పరికరాలు కూడా బస్సులో ఉంచాలి. ■ పెద్ద ట్రావెల్ బస్సుల్లో పై భాగంలో ముందు, వెనుక పొగ బయటకు పోయేందుకు వీలుగా రెండు మీటర్ల దూరంలో ఓపెన్ టాప్‌లు ఉండాలి. ■ ప్రమాదకరమైన వస్తువులను ట్రావెల్ బస్సుల్లో తరలించకూడదు. ప్రమాదాలకు ఆస్కారం కలిగించే కొన్ని రకాల అలంకరణ వస్తువులు తీసుకువెళ్లకూడదు.

బస్సు అత్యవసర ద్వారాన్ని తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

ఫిర్యాదు చేయండి: దూర ప్రాంతం ప్రయాణించే బస్సుల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి. ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకునేముందు, బస్సు ఎక్కే ముందు భద్రతాపరమైన అంశాలపై ఓసారి వాకబు చేయాలి. లోపాలు గుర్తిస్తే జిల్లా రవాణా శాఖాధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఇద్దరేసి డ్రైవర్లు లేకపోయినా, మద్యం తాగి నడుపుతున్నట్లు అనుమానించినా, పరిమితికి మించి వేగంగా నడుపుతున్నా అధికారుల దృష్టికి తీసుకువెళ్లొచ్చు.

బృందాలుగా తనిఖీలు: తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ముమ్మర తనిఖీలకు అధికారుల బృందాలను ఏర్పాటు చేశాం. వీరంతా గాజువాక, కూర్మన్నపాలెం, అనకాపల్లిలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. అధిక ఛార్జీల వసూళ్లపైనా విచారిస్తున్నాం. అగ్నిమాపక పరికరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నాం. – ఆర్సీహెచ్ శ్రీనివాస్, ఉపరవాణా కమిషనర్

నౌకాదళం ఆపరేషన్లపై అవగాహన

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన హైకమాండ్ కోర్సు-54 అభ్యర్థులు నాలుగు రోజుల టూర్ నేపథ్యంలో ఈస్టర్న్ నేవల్‌కమాండును సందర్శించినట్లు నేవీ వర్గాలు తెలిపాయి. ఈ కోర్సులో 50 మంది (అధికారులు) అభ్యర్థులకు లెఫ్టినెంట్ జనరల్ హర్‌జీత్‌సింగ్ సాహి నేతృత్వం వహించినట్లు పేర్కొన్నాయి. జాతి భద్రతలో నౌకాదళం చేపడుతున్న ఆపరేషన్లు, బాధ్యతల నిర్వహణ సామర్థ్యంపై క్షుణ్ణంగా అవగాహన కల్పించేందుకు ఈ 'ఇండస్ట్రియల్ టూర్' కొనసాగుతోందని వెల్లడించాయి. కమాండులోని పలు నేవల్ డాక్‌యార్డుల్లో యుద్ధ నౌకలు, జలాంతర్గాముల నిర్వహణ విధులు, ఫ్లీట్ సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఈ కోర్సు అభ్యర్థులు ఈఎన్‌సీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్‌మీనన్‌తో సమావేశమయ్యారు.

నేవీ ఇండస్ట్రియల్ టూర్‌లో పాల్గొన్న హైకమాండ్ కోర్సు అభ్యర్థులు

'పట్నం'.. బయలుదేరింది..!

కిక్కిరిసిన రైళ్లు, బస్సులు

కార్పొరేషన్, రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు బయలుదేరిన వారితో శనివారం రైళ్లు, బస్సులు కిక్కిరిసి ప్రయాణించాయి . విద్యాలయాలకు సెలవులు ప్రకటించడంతో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ★ నగరం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, ఉభయ గోదావరి జిల్లాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఉదయం నుంచే పిల్లాపాపలతో, భారీ లగేజీతో ద్వారకా బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌కు తరలివచ్చారు. ★ శ్రీకాకుళం, విజయనగరం, చీపురుపల్లి, రాజాం, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం ప్రాంతాలకు ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపారు. ★ విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడ, భీమవరం, పాలకొల్లు ప్రాంతాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. నగరంలో వివిధ సిటీ బస్సు డిపోల నుంచి బస్సులు తీసుకొచ్చి.. ప్రత్యేక సర్వీసులుగా నడిపారు. ★ నగరం నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరిన బస్సులన్నీ ద్వారకా బస్‌స్టాండ్‌లోనే నిండిపోవడంతో... ఇతర ప్రాంతాల్లోని బస్‌స్టాపుల్లో వేచి ఉన్న వారికి నిరాశ ఎదురైంది. దీంతో హనుమంతువాక, మధురవాడ, కొమ్మాది, ఇసుకతోట, గురుద్వారా, ఎన్ఏడీ, గాజువాక, కూర్మన్నపాలెంలో బస్‌స్టాపుల్లో ప్రైవేటు వాహనాల దందా కొనసాగింది.

★ మద్దిలపాలెం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాలకు, ద్వారకా బస్‌స్టాండ్, గాజువాక నుంచి రాజమహేంద్రవరం వైపు బస్సులు నడిపితే ఎక్కువమంది ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకునే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

రైల్వేస్టేషన్‌లో...: ★ విశాఖ రైల్వేస్టేషన్‌తో పాటు ఆయా పరిసరాల్లో జన రద్దీ ఎక్కువగా కనిపించింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూర్ వైపు నుంచి విశాఖ వచ్చిన గోదావరి, ప్రశాంతి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కిటకిటలాడాయి. విశాఖ నుంచి విజయనగరం, శ్రీకాకుళం, పలాస వైపు వెళ్లే పాసింజర్ రైళ్లతో పాటు, ఇంటర్ సిటీ రైళ్లో కనీసం కాలు మోపేందుకు అవకాశం లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. నగరం నుంచి బయలుదేరి జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్, తిరుమల తదితర రైళ్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంది.

రైల్వేస్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. శనివారం ఆయన విశాఖ రైల్వేస్టేషన్‌లో పర్యటించారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్టేషన్‌లో అదనపు టికెట్ కౌంటర్ల ఏర్పాటుతో పాటు, ఆటోమెటిక్ వెండింగ్ మిషన్లు, విచారణ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 24 గంటల పాటు రద్దీని పర్యవేక్షించడానికి డివిజనల్ కార్యాలయంలో 'వార్ రూమ్' ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక రైళ్లతో, సాధారణ రైళ్లకు అదనపు బోగీలు జత చేశామన్నారు. రైళ్లలో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందుల్ని పరిష్కరించేలా ఆర్పీఎఫ్, వాణిజ్య విభాగాల సిబ్బంది కూడిన బృందాలను నియమించామన్నారు.

స్టేషన్‌లో పరిశీలిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన అస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీమతి బర్ల దైవగీత, భర్త : బి. దీన కుమార్, ఇ.నెం.9-6-26, జోగవాని పాలెం, హై స్కూల్ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీమతి బర్ల దైవగీత, భర్త : బి. దీన కుమార్, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్‌జి హోమ్స్ అపార్ట్‌మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీమతి బర్ల దైవగీత, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ నయని బొటిక్, డి.నెం. 9-7-255, గాంధీ నగర్, కన్య థియేటర్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బి. సాంబ శివరావు, ఇ.నెం.9-6-26, జోగవాని పాలెం, హై స్కూల్ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బి. సాంబ శివరావు, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్‌జి హోమ్స్ అపార్ట్‌మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బి. సాంబ శివరావు, GR ENGG. PVT. LTD, C/o. HPCL-MITTAL ENERGY LIMITED, రెఫినరీ రోడ్డు, చాక్ హిరా సింగ్ వాలా, భటిండ, భటిండ జిల్లా, పంజాబ్ - 151301. డిమాండ్ నోటీసు తేది: 03-10-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.01.10.2024 నాటికి రూ.25,42,023/- + తేది.02.10.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.05-01-2026 నాటికి రూ.28,99,253/- + తేది.06.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ అస్తి వివరములు:
లంకెలపాలెం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన తేది.12.06.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1353/2020 ప్రకారం శ్రీమతి బర్ల దైవ గీత, భర్త: శ్రీ బర్ల దీన కుమార్ & శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : శ్రీ బర్ల సాంబశివరావు గార్లచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, గ్రేటర్ విశాఖ పరిధిలో, లంకెలపాలెం గ్రామం, సర్వే నెం.116 పార్ట్ లోని 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైభవ గ్రాండ్" క్రింది అంతస్తు నందు 910 చ॥అ॥ల విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.జి-17 యావత్తు అస్తి తేది.12.06.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1353/2020 ప్రకారం శ్రీమతి బర్ల దైవగీత మరియు బర్ల దీన కుమార్ గార్ల పేరున కలదు. మొత్తం విస్తీర్ణం ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు: ఆర్.కె. మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, దక్షిణం : రోడ్డు, పడమర : ఆర్.కె.కు చెందిన భూమి, ఉత్తరం : సర్వసిద్ధి రామజోగారావు గారికి చెందిన భూమి.
ఫ్లాట్ షెడ్యూలు : అపార్ట్‌మెంట్ పేరు : వైభవ గ్రాండ్, ఫ్లోర్ నెం.: క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం. : జి-17, ఫ్లాట్ ఏరియా : 910 చ॥అ॥లు (కామన్ ఏరియా & బాల్కానీలతో సహా), స్థలం యొక్క అవిభాజ్యపు వాటా : 40 చ॥గ॥లు., ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర : వరండా, సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, ఉత్తరం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్.

రిజర్వు ధర : రూ.23,32,000/-	ధరావత్తు : రూ.2,33,200/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 12-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 11-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) అస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాలుష్య నియంత్రణే ధ్యేయం

మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగి రామారావు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నేవల్ డాక్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగి మార్గాన రామారావు రూపొందించిన కాలుష్య నియంత్రణ యంత్రాన్ని శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ ఆచార్యులు సత్యనారాయణ, రామారావు, ఏయూ ఆచార్యులు లక్ష్మి, సెంచూరియన్ యూనివర్సిటీ ఆచార్యులు శ్రీనివాస్ తదితరులు రామారావు ప్రతిభను కొనియాడారు. అనంతరం రామారావు మాట్లాడుతూ... నగరంలో కాలుష్య నియంత్రణే ధ్యేయంగా తయారు చేసిన పరికరానికి పేటెంట్ హక్కులు వచ్చాయని, నేవల్ అధికారులు అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా పరికరం పనితీరును వివరించారు.

నేడు పారిశ్రామిక ప్రాంతంలో 5కె రన్

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయ దేవస్థానం వద్ద నెలకొన్న స్వామి వివేకానంద విగ్రహం నుంచి ఈనెల 11న 5కె రన్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు భాజపా వర్గాలు తెలిపాయి. ఆరోజు ఉదయం 6 గంటలకు కార్యక్రమాన్ని రాష్ట్ర భాజపా అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ప్రభుత్వ విప్ గణబాబు ప్రారంభిస్తారని పేర్కొన్నాయి. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ యూత్ రన్ చేపడుతున్నట్టు వెల్లడించాయి.

దంతెవాడ వరకు కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : వాల్తేర్ రైల్వే పరిధి కేకే.లైన్‌లో నిర్వహిస్తున్న భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో జనవరి 11 నుంచి 25 వరకు విశాఖ- కిరండూల్ (58501), జనవరి 12 నుంచి 26 వరకు కిరండూల్- విశాఖ (58502) రైళ్లు దంతెవాడ నుంచి రాకపోకలు సాగిస్తాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: రాజాసాబ్
స్క్రీన్-2: రాజాసాబ్

బాలికలకు ముగిసిన వింటర్ వర్క్‌షాపు

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ బాలభారతి పబ్లిక్ స్కూల్లో వింటర్ వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. కార్యక్రమానికి ఆరో తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థినులు హాజరయ్యారు. సంస్థ సీఎస్ఆర్ ప్రతినిధులు ప్రకాష్‌రావు, శివమ్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు తదితర అన్ని రంగాల్లో రాణించాలని తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులతో యోగా చేయించడంతో పాటు క్రీడలు ఆడించారు. బాలభారతి పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. నియోజకవర్గంలోని వార్డుల అభివృద్ధిపై ఈ నెల 20న జీవీఎంసీ కమిషనర్ సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే శనివారం కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి, అగనంపూడి జోనల్ కమిషనర్లు శంకర్రావు, మనీషా త్రిపాఠి, పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమీక్ష నాటికి వార్డుల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన పనులకు సంబంధించిన అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. 77, 79, 85, 93, 94, 97 వార్డుల కార్పొరేటర్లు బట్టు సూర్యకుమారి, రౌతు శ్రీనివాసరావు, ఇల్లపు వరలక్ష్మి, రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, శానాపతి వసంత శంకర్రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లతో సమావేశమైన పెందుర్తి ఎమ్మెల్యే రమేశ్‌బాబు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: లక్ష్మీపురం పోర్టుకాలనీ సమీపంలో కాలువలు శుభ్రతకు నోచుకోవడంలేదు. - రాజ్యలక్ష్మి.
✓: సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. - రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మెట్టపాలెం నుంచి పాతరాజాన పాలెం వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ప్రమాదాలబారిన పడుతున్నాం. - నాయుడు, పరవాడ ✓: రహదారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తాం. - రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం వంగలి మారిటైం, పెట్రో వర్సిటీలకు వెళ్లే రహదారి శిథిలమైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - వై.శ్రీనివాసరావు, వంగలి. ✓: త్వరలో రహదారికి మరమ్మతులు చేయిస్తాం. - పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం నుంచి పెదనాయుడుపాలెం వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలు వృద్ధి చెందుతున్నాయి. - ఎస్.ఉపేంద్ర, సబ్బవరం. ✓: వెంటనే వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి.

అటు చదువు.. ఇటు క్రీడలు..!

అభివృద్ధి పథంలో లంకెలపాలెం జడ్పీ పాఠశాల

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తోంది. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి పతకాలను సొంతం చేసుకుంటున్నారు. ఏటా ట్రిపుల్‌ఐటీకి, ఎన్ఎంఎంఎస్ ఉపకారవేతన పరీక్షకు అర్హత సాధిస్తున్నారు. దాతలు కూడా పాఠశాలలో వసతుల కల్పనకు చేయూత ఇవ్వడంతో ఆదర్శవంతంగా రూపుదిద్దుకుంది.

ఓపెన్‌జిమ్‌లో సాధన చేస్తున్న విద్యార్థులు

పదో తరగతిలో సత్తా: గతేడాది పదో తరగతి పరీక్షలకు 119 మంది హాజరుకాగా 110 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 36 మందికి 500లకు పైగా మార్కులు వచ్చాయి. అత్యధికంగా ప్రవీణ్‌కుమార్ 587 మార్కులు సాధించాడు. ఈ విద్యా సంవత్సరంలో 39 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, థాంగ్‌టా, ఫెన్సింగ్ పవర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు, ముగ్గురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

గత ఐదేళ్లుగా పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత

ఏడాది	ఉత్తీర్ణత శాతం
2020-21	100
2021-22	89
2022-23	82
2023-24	93
2024-25	92

ట్రిపుల్‌ఐటీ, ఎన్ఎంఎంఎస్‌కు 22మంది ఎంపిక

గత ఐదేళ్లలో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులు నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలకు నలుగురు ఎంపికయ్యారు. అదే విధంగా 8మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి అర్హత సాధించి ఏటా రూ.12వేల చొప్పున ఉపకారవేతనం అందుకుంటున్నారు.

పాఠశాలలో వసతుల కల్పన: లారస్ ల్యాబ్స్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా రూ.28లక్షలతో క్రీడామైదానం, 200మీటర్ల రన్నింగ్‌ట్రాక్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కళావేదికను నిర్మించింది. ఎన్టీపీసీ యాజమాన్యం రూ.24లక్షలతో ప్రహరీ నిర్మాణంతో పాటు బెంచీలు, సోలార్ రూఫ్‌టాప్, ఫర్నిచర్, బీరువాలను అందించింది. లుపిన్ ఫౌండేషన్ యాజమాన్యం రూ.19 లక్షలతో మరుగుదొడ్లు, కళావేదిక రూఫ్, హ్యాండ్‌వాష్, వంటశాలను నిర్మించింది. దీనితోపాటు ఏటా చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు దాతలు రూ.లక్ష ఉపకారవేతనాలు అందిస్తున్నారు. రెడ్డీస్ ల్యాబ్ ఆర్వో ప్లాంటును, జీవీఎంసీ రూ.5లక్షలతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశాయి.

సమష్టి సహకారంతో..

ఉపాధ్యాయులు, దాతల సమష్టి సహకారంతో పాఠశాల ఆదర్శంగా రూపుదిద్దుకుంటోంది. దీంతో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ మేరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.
- రౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న గండి బాబ్జీ

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి, ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ తెలిపారు. శనివారం రాంపురం దరి తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, నాయకులు పలు సమస్యలపై ఆయనకు వినతులు సమర్పించారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సబ్బవరం మాజీ జెడ్పీటీసీ దేముడు, నాయకులు అవగడ్డ అప్పలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

పొర్లుపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ లీగ్ పోటీలను శనివారం నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత దేహ దారుఢ్యాన్ని పెంచుకునేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పోటీలు నిర్వహిస్తున్న యువతను అభినందించారు. పొర్లుపాలెం, లక్ష్మీపురం, చింతలగ్రహారం, చీమలాపల్లి ప్రాంతాల నుంచి క్రికెట్ బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన కాళ్ల సంతోష్, రాపర్తి అప్పలరాజు, సీహెచ్.ప్రసాద్‌ను స్థానికులు అభినందించారు.

క్రికెట్‌లీగ్ పోటీలను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

పండగ వేళ జూదమాడితే కఠిన చర్యలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో కోడి పందేలు, ఇతర జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్బవరం సీఐ ఆర్. రామచంద్రరావు తెలిపారు. మండలంలో కోడి పందేల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. పండగకు ఎవరైనా ఊర్లకు వెళితే నగలు, డబ్బు తదితర విలువైన వస్తువులు ప్రత్యేక లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. గ్రామాల్లో ఉండే పోలీసు సిబ్బందికి సమాచారం ఇస్తే గృహాల వద్ద ప్రత్యేక నిఘా, గస్తీ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీని శనివారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ప్రారంభించారు. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు ఈ కార్యాలయంలో జరిగిన సంబంధించిన నమూనా చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సబ్బవరం యూనిట్ పరిధిలోని సబ్బవరం, ఆరిపాక, గుల్లేపల్లి, పెందుర్తి బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాలకు సంబంధించి 106 గ్రామాలకు చెందిన 8,600మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2,26,63,966 నగదు బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు, యూనిట్ మేనేజర్ ఏఆర్ ప్రభాకర్, పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ ఆయితి సింహాచలం నాయుడు, కరక దేముడు, తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, నాయకులు

నీలమేఘ శ్యాముడికి భక్త నీరాజనం

పెందుర్తి, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేంకటాద్రిపై శనివారం తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారికి ధూపదీప సేవలు చేసి విశేష నివేదనలు సమర్పించారు. తిరుప్పావై 26వ పాశురాన్ని విన్నవించారు. నీలమణి కాంతులతో వెలుగులీనుతున్న శ్రీకృష్ణ భగవానుడికి గోదా, గోపికలు స్నాన పరికరాలు ప్రసాదించమని వేడుకున్న మర్మాన్ని భక్తులకు ప్రవచనం చేశారు.

విశేష అలంకరణలో శ్రీనివాసుడు

అమ్మవారికి హారతి సమర్పిస్తున్న అర్చక స్వామి

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తజనం

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 26వ పాశురాన్ని విన్నపం చేశారు. స్వామివారికి అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

అలంకరణలో స్వామివారు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

వాడచీపురుపల్లిలో సమరసత ఫౌండేషన్ సభ్యుల ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా పరవాడ, సమ్మెంగిపాలెం, లంకెలపాలెం, నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, వెన్నెలపాలెం, కలపాక తదితర గ్రామాల్లో శనివారం మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పెట్టి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడ సినిమా హాల్ కూడలిలో..

అక్రమ మద్యం స్వాధీనం

పెందుర్తి, న్యూస్‌టుడే: కరకవానిపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరకవానిపాలెంలో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శనివారం సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణంలో నిల్వ చేసిన 10 క్వార్టర్ల మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు అల్లు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

పాస్‌పోర్ట్ పోయినది
నేను అనగా సిర్ర సురేష్ S/o రాము, H.No.7-77, ప్రతాపనగర్, పెందుర్తి, విశాఖ జిల్లా, AP నివాసిని. నేను తేది.7-01-2026న నేను నా ఇంటి నుండి పెందుర్తి వెళుతుండగా నా ఇండియన్ పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. G9743729 దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియచేయగలరు.
8143760370

WANTED TEACHERS
SRISHTI WORLD SCHOOL
(CBSE AFFILIATION No - 130520)
(A Leader for Excellence in Education)
SECTOR-XI, UKKUNAGARAM, VISAKHAPATNAM
30 years
MOTHER TEACHERS, PRE-PRIMARY, PRIMARY & HIGH SCHOOL
(TRAINED TEACEHRS with B.Ed)
❖ FOR ALL SUBJECTS (Eng, Tel, Hin, Math, Sci, Soc, Sanskrit)
❖ For GK & CURRENT AFFAIRS, COMPUTERS (Artificial Intelligence, Coding)
❖ For IIT, Spoken English, Story Tellers and Vocal Music (Classical & Western)
❖ Trained P.E.Ts with B.P.Ed/M.P.Ed/NCC ('C' Cert holders)& Admin Co-ordinators
NOTE: Family Accommodation is available for deserving candidates.
Walk-in-Interview from 19th to 27th Jan 2026 (9.00 AM - 5.00 PM)
❖ Share your resume to mail id: hr.srishtiworldschool@gmail.com or
9391188874 or 8341122949 or 9652947708
(WHATSAPP NUMBERS)

ఫిట్ ఇండియా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: ఫిట్ ఇండియా ఆటల పోటీలు శనివారం నరవ బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగాయి. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు, కళాశాల కార్యదర్శి బెహరా విజయ్ వీటిని ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో, పరుగు, లాంగ్‌జంప్‌లో విజేతలకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. యువతలో దేహదారుఢ్యం పెంచడానికి కేంద్రం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని, క్రీడలు ఒకటని మహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌పట్నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు కామేశ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

పాస్ పుస్తకాలకు ఈకేవైసీ తప్పనిసరి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిధిలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతోందని తహసీల్దారు బి.చిన్నికృష్ణ తెలిపారు. శనివారం బోదుమలసలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక డ్రైవ్‌గా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకాలు పొందని అర్హులైన రైతులు ముందుగా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో తహసీల్దారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాలను సంప్రదించి పాస్ పుస్తకాలు పొందాలని సూచించారు.

రైతులకు పాస్‌పుస్తకాలు అందిస్తున్న తహసీల్దారు బి.చిన్నికృష్ణ

సంక్రాంతి సంబరం.. సంప్రదాయ సౌరభం

సంబరాల్లో పాల్గొన్న పెందుర్తి యూనిక్ పాఠశాల విద్యార్థులు

నృత్యం చేస్తున్న పెందుర్తి లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల ఉపాధ్యాయులు

రాంపురం సాధన పాఠశాలలో వేడుకలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం పలు పాఠశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సంబరాలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. రంగవల్లికలు, డూడూ బసవన్నల నృత్యాలు, హరిదాసు కీర్తనలు, జానపద కళారూపాలు, పతంగులతో తెలుగింటి పెద్ద పండగను ముందుగానే ఆవిష్కరించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలోని సాధన పాఠశాల, లిటిల్ ఫ్లవర్స్, యూనిక్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

రహదారి విస్తరణ వేగవంతం చేయండి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట - పినగాడి రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని సీపీ ఎ.ప్రభాకరరావు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం సీసీపీతో పాటు ఏసీపీ ధనుంజయరెడ్డి, డీసీపీ రామ్మోహన్, ఏసీపీ రామలింగారెడ్డి, టీపీఓ గోవిన్ద రహదారి విస్తరణ పనులు పరిశీలించారు. ఏయే ప్రాంతాల్లో భవనాలు పోతున్నాయి. ఎంతమేర నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఎవరెవరికి టీడీఆర్‌లు ఇవ్వాల్సి ఉందనే వివరాలు వెంటనే అందజేయాలని సీసీపీ అధికారులను ఆదేశించారు. వేగంగా పనులు జరిగేలా ముందుకు వెళ్లాలని, ఎక్కడైనా ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

బూడిద, బొగ్గు లారీలను నిలిపివేయాలి

లంకెలపాలెం(పరవాడ),న్యూస్‌టుడే: మండలంలోని ప్రజలను బొగ్గు, బూడిద లారీల కాలుష్యం బారి నుంచి కాపాడాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం లంకెలపాలెంలో నిరసన చేపట్టారు. బొగ్గు, బూడిద లారీలను నిలిపివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. బొగ్గు, బూడిద లారీల ట్రాన్స్‌పోర్టు వాహనాల నుంచి బొగ్గు, బూడిద కిందరాలి పడటంతో దుమ్మూధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండంతో పాటు వ్యాపారాలు లేక దుకాణదారులు నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కారకులైన ఎన్టీపీసీ, హిందుజా పవర్‌ప్లాంటుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓవర్‌లోడ్‌తో లారీలు పయనించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, నర్సింగరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు కట్టారు.. 'రక్షణ' మరిచారు..

పరవాడ, న్యూస్‌టుడే: వెన్నెలపాలెం నుంచి ఎన్టీపీసీకి వెళ్లేమార్గంలో ప్రమాదం పొంచి ఉంది. ఈ మార్గంలో కొన్నేళ్ల క్రితం రెండు ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించి రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎదురెదురుగా వచ్చే భారీ వాహనాలు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. వెంటనే రక్షణగోడల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గుట్టుగా తెచ్చి.. గుట్టలుగా పోసి..!

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి రైల్వేస్టేషన్ రహదారి వెంబడి వ్యర్థాలు పోగులుగా పడేస్తున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్రకాశ్‌నగర్ సమీపంలో చెరువుగట్టును ఆనుకుని ఇటీవల భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారం పారబోస్తున్నారు. వీధికుక్కలు, పందులు ఇక్కడ సంచరిస్తూ వాహన చోదకులు, పాదచారుల వెంటపడుతున్నాయి. రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా వాహనాల్లో డెబ్రిస్ తీసుకొచ్చి పారబోస్తున్నా సంబంధిత అధికారులు నియంత్రించే ప్రయత్నం చేయడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రోడ్డు పక్కన భవన నిర్మాణ వ్యర్థాల పోగులు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.28.01.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.
తణుకు బ్రాంచ్ (49970) ఫోన్ నెం.08819-228699, 223299
1) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.), పిన్-534156., 4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మనాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.
బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.
ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.
ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం సందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దావుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.
ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు: 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి: = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: 28.01.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)
ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com
ఈ ప్రకటన పై తెలిపిన సంబంధించిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడును అని తెలియజేస్తూ ఇవ్వబడిన ప్రకటనగా కూడా పరిగణించబడును.
తేది : 06.01.2026, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

Massey 6028-4WD Tractor Weeder 5Teeth Plough Trolley Stihl Petrol Weeder (2021 Model) @ Gummakota. ✆ 9246625560

BUSINESS SERVICES

లోన్స్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

క్రెడిట్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

సూర్య సోలార్ ప్రాజెక్ట్ (PM SURYA GHAR SOLAR): డీలర్లు కావలెను ఆదాయం నెలకు 20,000/- వివరాలకు కాల్ చేయండి: 8919774276

BUSINESS OFFER

మేము చేయుచున్న బిజినెస్‌లో పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు సంపాదించండి. Contact: 9391717772.

FOR SALE

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడనందు జిమ్ ఎక్విప్మెంట్స్, ఇంటీరియర్స్ A/cలు, జనరేటర్లు ... ✆ 70134 39314, 63040 00712

BUILDING CONSTRUCTION

HURRY UP! LRS 26 January 2026 BPS 11 March 2026 Licensed Civil Engineer N. SAMPATH REDDY Regd. 9989966440, 9908613579

Premium Quality Constructions for Duplex, Villas, Individual Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

CONTACT FOR.. BPS LRS ✆8885594477

Sahithya Groups an ISO Certified Company ఇండిపెండెంట్ హౌసెస్, అపార్ట్మెంట్స్ నిర్మించబడును 1400/- Per Sft. ✆ 9346843006

WATER PROOFING

27 సం|| Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్ ... 9676276693

వన్ స్టాప్ ట్రీట్మెంట్ ... 9290635086

... 33 సం|| ... ✆ 9393900900.

శ్రీ సాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ ... ✆ 9701107676.

EDUCATION

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

TUITIONS

Tuition Centre Class 1 to 12, All subjects, Main road KV NAD school, Sakethpuram. ✆ 7794821550, 7396781550.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING LONG TERM 2026-27 New Batch from: 22-01-2026 HOSTEL FACILITY AVAILABLE RAO'S SAINIK ACADEMY DWARAKANAGAR, VISAKHAPATNAM-16 9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (Maths) (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, ... వడ్డీకి ... ప్రభుత్వ ... కలవు. M.S.R. గ్రూప్, వైజాగ్ ✆9121314141

హోమ్ లోన్, మార్టిగేజ్‌లోన్, బిజినెస్ లోన్స్, పర్సనల్ లోన్స్ పైసా ... NBFC Pvt. ... PMAY సబ్సిడీ ... ITRS ... ✆ 9494835691.

FINANCE PROPERTY COLLATERALS REQUIRED 9000013150

INDUSTRY

Complete range of MIG, FCAW, SAW & SMAW welding consumables (MS&SS) of reputed brands serving all major industries. Reach us 7984217719, email: contactusarka@gmail.com

Industrial Plot 2400 Yds., 30 HP Power, 3500 Sft. Shed E/F Bore well & Compound Wall for Sale in IDA Nellimarla, Vizianagaram @ 9110520262.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, ... NAD ... ICAS App.లో ... 9966666659, 9441389808

CEREMONIES

... 5-183 ... 9573399191

PAYING GUEST ACCOMMODATION

Santosh Sadan Homestay Rooms for Daily, Weekly, Monthly basis Rental available Chepalupada Bheemili. 8591595355.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' ... Wifi ...

... & ... 8777.

... హాస్పిటల్, ... ఫిజియోథెరపీ, A/C, Non A/C @ MVP/ పి.ఎం.పాలెం. ...

REAL ESTATE

GENERAL

Anandapuram, Bheemili, Tallavalasa, Surrounding, VUDA Approved plots OR Sites for selling call me ✆ 9440849114.

200 sy Maddilapalem, 267/2000 YEDADA, Subbalakshmi Nagar 500/NAD Shanti Nagar 267, 3/4 BHK. 95530 32796.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

3BHK 1420Sft flat with Carparking. Lift, CCTV, Generator Etc. @7599/- per Sft 100% Bank Loan Avbl. ✆ 9948888688/ 7989851977.

2 BHK 1000 Sft @Bakkannapalem 2 BHK 1200 Sft. E/F @Akkayyapalem & 2 BHK 739 Sft. @ Nandagiri Nagar for Sale. ✆ 9966147244.

2B/R 950 Sft. N, 3B/R, 1600 2B/R 1100, Seethammadhra 1300, 3BHK, Sankaramatham Road Flats Sale. ✆ 7674909589 / 9618418049.

1 BHK Flat 500 Sft 2nd Floor in Individual House N/F For Sale at Dondaparthy Near Yerukumamba Temple. ✆ 7842270111.

Beach Road 3 BHK East point Colony MVP 3B VIP Road, 3B Akkayyapalem 2b3 Ramnagar 1BHK 630 Sft. 3BHK ✆ 9542162799

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

ATCHYUTAPURAM

వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరానికి సమీపంలో అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్‌లో 2BHK ఫ్లాటు కే|| 28.5 లక్షలు మాత్రమే. 7661942666

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift & Parking. 9051573038.

Pandurangapuram, RK Beach 3BHK South Facing 1720 Sft. Car Parking Fully Furnished 3 Years Old. Ph.: 7207808080.

3 BHK - 1750 Sft, 1st Floor, East Facing, Pedda Rushikonda, Walkable from Beach Road. Ph: 8328185355

Super Location 3BHK Premium Flat 1900 Sft. 70 Sq.Yd. UDS, NRI Guest House Nowroji Rd., S.E. Facing 100% Vastu. 6302481714.

2 BHK, 985 Sft- 53 Sq.yds UDS flat for sale @ Kirlampudi Layout. Call: 9966451234, 9515285952. www.hanureddyrealty.com

DWARAKANAGAR

2BHK New Premium One Flat N/F Ready to Occupy (100% Loan) Nr. B.V.K.College, Dwarakanagar. & 3BHK Flats at Darapalem, Pineapple Colony. 9542794669

1250 Sft 3 BHK, 950 Sft 2 BHK New Flats For Sale At Maduranagar. With Lift & Carpark. Ph: 8309227118.

GAJUWAKA

2BHK Flat at Kurmannapalem. Ready to Move 2 Balconies, Big Car Parking, Prime Location. Cont: 9538332345.

2BHK S&N/F 900 Sft. G/F Ganesh Resi. Opp: Adarsh Ground Gonthinavanipalem Ch.Gantyada Gajuwaka. ✆ 9849727179 / 8074885461.

900 Sft 2 BHK Flats for sale Vuda Colony, Near by Adarsha Ground Gajuwaka, Visakhapatnam. Cont: 9133337676.

★ 3 BHK 1500 + 100 Sft. 1st floor, Lift. 5 Yrs. Old N/F with car parking Nr. Karnivanipalem, Gajuwaka Ph:9866774890, 9182637832

3 BHK IN GAJUWAKA READY TO MOVE CHINNAGANTYADA NEAR CMR CENTRAL ✆8977999861

JAGADAMBA

1150 Sft. 3BHK, 5th Floor, East Facing Flat with Lift, Carparking @ Kurupam Market, Main Road, for Sale. ✆ 9000399532.

KURMANNAPALEM

2BHK Flats, for Sale 960+80+18 Sft, Ready for Gruhapravesam, Phase-2, VUDA Layout @ Kurmannapalem, Owner. ✆ 8885516379.

Aganampudi 9494151565 2&3 BHK Flats 100% Vastu VUDA Layout 60/ 40 Road Plenty Water No Dust. Sft 2800/- Few Days.

Kurmannapalem Ready to Occupy Bharatnagar ITI Road, 3BHK, 1570Sft, NorthFace Flats in 2nd & 5th Flrs For Sale 9849129992

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

2BHK 900 SFt. N/F SemiFurnished 2 Baths, 24/7 Water Nr. Gloria VUDA Phase-I Kurmannapalem @28 Laks. Negotiable. ✆ 9959623316.

MADHURAWADA

3BHK- studio+2bhk flat for Resale - 2355sft - south facing PM-Palem main road. Call: 8800771193 or 8800771197

3BHK for Sale 1775 SFt, S/F, 2BHK 1125 SFt, S/F &1065 SFt. N/F Flat at MVV Highway Homes Madhurawada Cont 9502782988.

3 BHK E/F 1810 Sft. Group House UDS-70 Sqyds, 5 Years Old, Nr. Vijetha Super Market, P.M. Palem, 1st Bus Stop. Cont: 8886947776.

1980 Sft. E/F 3BHK One Flat Per Floor Superior Quality @ Madhurawada, Possession June 2026 Sri Constructions. 9177448893.

2BHK 1390 Sft. E/F 1st Flr. Gated Community (Haritha Project) Near I.T. Hills, Midilapuri Colony, Madhurawada. ✆ 9885465643.

3BHK 1500 Sft. Flat for Sale @ Ayodhyanagar Near Opp. Sakshi Press Madhurawada, 1KM from IT SEZ, 3rd Floor (Level 4) Front Side North Facing, Rs. 4100 Per Sft. Ph.: 9441606666.

3BHK S/F 1250 Sft. 4th Flr., 8Yrs. Old Fully Furnish @ 56Lak Opp. Cricket Stadium, Nr. Highway, Madhurawada. 8328305699.

2100, 1850, 1750, 1647, 1530, 1450 E/F, N/F, 3 BHK Flats, P.M. Palem, 1040, 1020 E/F, N/F, S/F, 2 BHK Flats Kommadi. ✆8309028771.

FLATS FOR SALE ❖MADHURAWADA ❖P.M. PALEM
- 2 BHK 1000 Sft S/F @ 43L
- 2 BHK 1050 Sft E/F @ 52L
- 3 BHK 1370 Sft N/F @ 62L
- 3 BHK 1550 Sft W/F @ 86L (GATED COMMUNITY)
- 2 BHK 1180 SFT N/F @ 50L

✆ 9494432404

MVP COLONY

Pedawaltair 3 BHK 1490 Sft. 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @ MVP Colony, Sector-1. ✆ 9888859333.

3 BHK FEW FLATS FOR SALE ADVANCE HAPPY PONGAL 1800 Sq.Ft 1815 Sq.Ft North face & South face @ LAWSONS BAY COLONY Opp. Kamat, Vizag. ✆95050 54890

FLAT FOR SALE 3000 Sq.Ft 4 BHK VIJAYANAGAR PALACE Peddawaltair Road ✆98888 59333

SUPER LUXURY FLATS FOR SALE 3 BHK, 1333 Sft. FLATS With Premium specifications, Lift. Built like Independent House. Facing 30 Ft. North Road and Kailasagiri, 2 Road Corner Project in Sector-9, M.V.P. COLONY. READY TO OCCUPY Near by Kailasagiri Ropeway, VUDA Health Arena, Beach Road & Budhavanam Park. 8333887888, 9963922464

PREMIUM LUXURY FLATS FOR SALE BEHIND GADIRAJU PALACE, M.V.P. COLONY, VIZAG
- Super Deluxe Luxury Flats
- 3 BHK + Home Theatre / Study
- 2500 Sft (NF) / 2565 Sft (SF)
- 2 Covered Car Parks
- Common Gym & Party Hall
- Generator Backup
- Premium Finish
- Ready to Occupy
- No GST Applicable

A perfect blend of luxury, comfort and location in one of the most sought after residential areas. FOR DETAILS & SITE VISIT CONTACT: ✆9866134488

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

Flat for Sale 1175 Sft. 1st Floor East Face 12 years old at Veternery Colony, Aadarsh Nagar Highway Face Visakhapatnam. Cont: 9849137958.

MVP Colony, Sector-8 Ushodaya Junction, 2BHK Flat with Seaview, for Sale, handover in 2 Months Ct : 9908232343.

MADDILAPALEM

1175 S/F 2BHK & 1560 N/F 3BHK Flats @ City Paradise-1, Nr. Kinnera Kameswari Theatre Maddilapalem. ✆ 9182064134, 7499585528.

Excellent with Interior New 3BHK 1300 Sft @ 89.5 Lakhs Only at Near Krishna College, Maddilapalem. ✆ 7702892529.

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft , East Facing, KRM Colony , శివాలయం దగ్గర, VSP. ఫోన్ : 7287066419

N A D

2BHK Flat Sale, 1025 SFt. + 60 SFt. Car Park, West Face, Lift, Generator, 9 Yrs. Old. Vimannagar ✆ 8330979623, 9014458259.

NE Facing 3BHK, 1375 Sft. UDS: 68.75 Yds. Renovated 10Y, Furnished Flt-115, Vasavi Paradise, NAD Jn., Cont: 6301537635, 9032361435.

PENDURTHI

New 2 & 3 BHK Flats for Sale Prasanthinagar, Pendurthi, Lift, Car Parking Puttywalls, Ceiling, Generator ✆ 9849243243.

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

RLY. NEW COLONY

FLAT FOR SALE NEW 3BHK 1430 SFT Car Parking, Lift, C.C. Camera, North & South Facing @ Rly New Colony, Beside Pollocks School 9969369369

900 Sft. North Facing Fully Furnished New Flat for Sale at Srikanya Theatre, Rly. New Colony. 8639045966.

RUSHIKONDA

3366 SFt. E/F 4 BHK Each Floor Single Flat Near Iskon Temple, Beach Road, Rushikonda, Vizag. Contact: 7095141019.

3 BHK Flats Sale @ Radission Blue Opposite, 2625 Sft. E/F, Beach View, 2 Car Parking. ✆ 80740 05775.

SIRIPURAM

2BHK 1060 Sft East Facing Flat with Car parking for Sale Near Timpany school, CBM Compound. Cont: 9848150731

Excellent Three bedroom Flat 1212 Sft, Four Car Parkings, Full Granite flooring at prime area CBM Compound Near Sampath Vinayak temple. Contact: 9492569999

1.16 Cr Siriavenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Near Tirumala IIT Opp. Sampath Vinayaka Swamy Temple 9849352323.

SEETHAMMADHARA

East Facing 3BHK 5th floor fully furnished 2000 SFT, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

2 BHK Old Flat for Sale at Seethammadhara, Vizag, North Facing 3rd floor 49 Sqyds UDS Cont: 8019066116, 9849766116.

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. West&East facing, RERA Appd. # Sree Sai Mangal Enclave, Teachers Layout Sujathanagar. 9866073053.

Ready to Occupy East, South & North Facing 1400 Sft, Sujathanagar Very Close to Main Road, Simhadri Builders. Contact: 7386914448, 7386926668

New 2BHK Premium Luxury W/F 1100 Sft. Flats with Interior @ 35L, Nr. Jogulamba Bus Stop, Chinamushidiwada. 7702892529.

Sale Sale New 3BHK Each Floor (Total G+5) 1990Sft Behind RK Function Hall 5Min. Walk to Main Rd, Sujathanagar. ✆6281051327

260Sq.Yds. 5Flats 3BHK 1818Sft. @ 75L E/F in Krishnarayapuram 1.5KM from Vepagunta 500Mtrs to BRTS Rd. Car Park. 9866116165.

3BHK 1800 Sft. East Facing 3rd Floor 3 Years Old Furnished. Teachers Layout @ 60 Lak. Sujathanagar. 8328305699.

2BHK 1000 Sft. East Facing, 5th Flr., 10 Yrs. Old. Lift, Car Park @ 26 Laks. Sujathanagar 80 Ft. Road. 8328305699.

2 BHK, 3 BHK N/S Facing Deluxe flats with car parking. Nr. Sujatha Nagar Main Road, Purusothapuram Bank Loan ✆ 9052222246.

Sujathanagar New Flats 3 BHK East 1900 Sft. 30 Ft. Road 300Mtrs. from Main Road, Ready to Move. ✆ 9908587901, 9398914867.

3 BHK with modern wood work, E/F, 1350 Sft. 6 Yrs Old, 100 ft, Road & 2 BHK 1060 Sft., W/F 2 Yrs. Old Ph: 7997274447, 8639168165

SIMHACHALAM

1260 SFt South Facing GF 7Yrs Old పద్మావతినగర్ 2 వ వీధి, పాతగోశాల దగ్గర వైభవ్‌లో అమ్మకం కలదు. Ph: 8019512349.

SHEELANAGAR

షీలానగర్ KIMS హాస్పటల్ పక్కన, కొత్తగా కడుతున్న 2BHK 1025 & 1040 SFt. డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ఫోన్ : 7032224225.

TAGARAPUVALASA

Ready to Occupy 2 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa (N&S Face), Rs. 3300/- S.Ft.. 7306657599, 6305223737.

YENDADA

2600 Sft. 3BHK Nr. MK-1 Yendada & 1350/ 1150 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864/ 9866123046.

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside Nr. Sky Park, Yendada. No Brokers Pls. 9848419417 / 9866546660.

1120 Sft. 2BHK Flats West Facing. Under Construction, Nr. NH-5 Vivekanandanagar, Yendada. 9492959596, 9618427958.

2283 Sft E/F 3rd Floor 100% Vastu Pearl Towers Besides MK Gold Coast 100Ft Rd Face Gitam Clg Rd Nr. NH Yendada. ✆ 9494979794

GENERAL

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

3 BHK 2550 Sft Flat for Sale. South Facing 2 Car Park. 100 UDs, Semi Furnished at Pandurangapuram. ✆ 9849363356

875 Sft. 2BHK 1st Floor Dagguvanipalem Pendurthi with Car parking, Lift, Interiors work done. Ph: 9491915122, 9491579432.

810 Sft E/F, G/F, 9yrs, 10' Rd, Karasa @ 29L 2) 1200 Sft, 3 B/R, W/F, 4th Flr, Lift & C.P., 12 Yrs @ 72L Fix. Abidnagar. ✆ 9246665299.

FLAT FOR SALE Gated Community Heart of the City Doctor's Colony Ready to Occupy ✆7794927642

ఫ్లాట్ అమ్మకం

సింహాచలం నుండి వేపగుంట బి.ఆర్.టి.ఎస్. ఫేసింగ్ "బాలాజీస్ హిల్ వ్యూ ఎన్‌క్లేవ్" గేటెడ్ కమ్యూనిటీ నందు బ్లాక్-బి, 4వ అంతస్తులో 1340 చ||అ||ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.బి-505 యొక్క కనీసపు ధర రూ.60,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

98496 36969

Continued on Page No. 16

ఫ్లాట్ అమ్మకం

తగరపువలస, బస్ స్టాప్ దగ్గర, బాసర కాలేజ్ వెనుక, "రాయల్ అబోడ్స్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 1120 చ||అ||ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 46.34 చ||గ||ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.504 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

98496 36969

ఫ్లాట్ అమ్మకం

మధురవాడ, తారకరామ నగర్, "సత్యం ఎక్సోటికా" 4వ అంతస్తు నందు 1535 చ||అ||ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 59.34 చ||గ||ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.73,58,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

98496 36969

HOUSE FOR SALE

DWARAKANAGAR

HOUSE FOR SALE 444 Sq. YARDS (50 x 80) 3 STOREYED (5200 Sft) Old Building, EAST Facing, 40 Ft Road, CBM Compound, Behind CMR Jewellery. Near: Sampath Vinayaka Temple. Direct Parties only @ 7.5 Crores Cont: 9966195222 8142195222

GAJUWAKA

3 Floors Building in 74 SqYds. (15x46) S/F 15000/- Getting Rent Nr. VUDA Colony, Gonthivanipalem, GWK. 9573787541/ 8074922585

Independent House 113 Sq.Yrds Ramnagar Colony Sriharipuram with Car parking. Contact: 9885953690.

315 Sq.Yds. G+3 Floors Individual House East & West Side Roads each 17.5 Feet Nr. Sreekanya Theatre, Gajuwaka. ✆ 9704012866, 07760232232.

KURMANNAPALEM

VSP కూర్మన్నపాలెం, తిరుమలనగర్‌లో 2 అంతస్తుల బిల్డింగ్ S/F 40 ఫీట్ రోడ్ 220 Sqyds for Sale ✆ 9908177769.

MADHURAWADA

Madhurawada Nr. to NH-5, 233, 200 Sq.d Individual House for Sale. Contact: 8179369758.

MVP COLONY

167 Sq. Yards, 2 Storeyed Building (30x50) East facing, Sector-5, MVP Colony, House for sale @ 2.5 Cores, No brokers Cont: 9966195222, 8142195222.

MVP Colony Prime area 167 Sq.Yds. (30x50) Old House, West Facing, 30 Feet Road. Direct Buyers only. 8309950167.

EENADU Classifieds

HOUSE FOR SALE

MVP COLONY

MVP, Seetammadhara 167, 300Sqy, Sheelanagar STBL 214Sqy New House, full furnitur. MVP New & Old Flats 2&3B/R. Ph: 9290809121

HOUSE FOR SALE
247.65 sq. Yds
East facing G+3
Residential Building
Total 4500 sft, 17 Years old
at ADARSANAGAR,
OLD DAIRY FARM, VIZAG
DIRECT PARTIES ONLY
✆9848194346

MADDILAPALEM

2 Bed Room House near Krishna college (under construction) 800 sft flat for sale. Contact: 9989143245

MURALINAGAR

2 Road Corner 30x50 Road 45 Feet x 60 Sft 300 Sq.yds with Building in Muralinagar for sale. ✆ 9704012866, 07760232232.

267 Sq.Yds. G+3 Individual House 2 Road Corner for Sale Opp. Brundavan Park, Muralinagar. ✆ 9704012866.

PENDURTHI

Urgent Sale Ind. House for Sale @ Chinamusidivada, Pendurthi 188 Sq.Yds. North Facing 9 Years Old. Call: 8186835988.

Pendurthi-Juthada, G+1 & Duplex Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 140, 100, 111, 85 Syd's Loans available.Ph: 9440165171, 9398796679.

రిజిస్ట్రేషన్ శ్రీ సరిపల్లి దగ్గర 2BHK 6 ఇల్లులు 103 గు G+1 58L, 113 గు G+1 63L, 68 గు 1/2 షేర్ 34L. 8121359688.

పెందుర్తి 3BHK 160 గ.ల్లో W/F రెడిటు అక్యుపై ఇల్లు & పెదగాడి 2BHK 90 గ.ల్లో N/F రెడిటు అక్యుపై 45 లక్షల్లో ఇల్లులు సేల్స్ ✆ 6281307400

పెందుర్తి BRTS రోడ్ దగ్గర్లో ఉన్న పాత ఇల్లు 400 చ.గ. & 167 చ.గ. స్థలములు అమ్మకమునకు కలవు సంప్రదించండి ✆ 8341695222

ఇండిపెండెంట్ న్యూహౌస్ 106చ.గ 950Sft ఓపెన్ సెల్లార్, ఈస్ట్ ఫేస్, 40"రోడ్డు, BRTS రోడ్డు పెందుర్తి, ఫర్ సేల్, లోన్ సౌకర్యం ఫోన్: 7386962423, 9347262369

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ||జా. ఇండిపెండెంట్ ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

చిన్నముషిడివాడ వుడా కాలనీ వీరానగర్ లే-అవుట్‌లో ఇళ్ల మధ్యలో 40ft రోడ్స్‌తో Vuda W/F 100 చ||గ||లో 2 BHK G+2 డూప్లెక్స్ ఇళ్లు ✆9182637832

SIMHACHALAM

153 Sqyds Independent House for Sale at Prahaladapuram Main Road South Facing. No Brokers Please ✆ 8985365304.

New 3BHK Duplex House W/F Ready to occupy @ 89,50,000/- 1KM from Simhachalam, Towards Koneru Rd. 9550234666; 8019141014.

2BHK 110 Sq.Yds. Duplex House South Facing 10 Yrs. Old. Ganesh Nagar, Old Gosala, Prahlathapuram. 8328305699.

GENERAL

100Sq.Yds. House for Sale. 1,20,00,000/- G/Flr. & 1st Flr. East 15Ft. Rd, South 15Ft. Rd. at Chinawaltair. 9959366197, 7780381090.

సుజాతనగర్ అలివేలుమంగమ్మగుడి దగ్గరలో వుడా 130 చ‌గులో G+2 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం. ధర కోటి 1.45లక్షలు. 9550922999, 7013043334

పాపయ్యరాజుపాలెం (NAD Layout) 2BHK 1080Sft. సరిపల్లి 145 గు & జుత్తాడ 133 గులో సెల్లార్+ 2BHK క్రొత్త ఇల్లు సేల్ 9885339562.

LAND FOR SALE

ANANDAPURAM

విశాఖ జిల్లా ఆనందపురం గొట్టిపల్లి విలేజ్ నందు ఒక ఎకరం ల్యాండ్ తర్లువాడ గూగుల్ సెంటర్ నుండి 5KM & హైవేనుండి 4KM ✆7675021888.

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 8KM, హైవే నుండి సైటుకి 4KM, 100 ఫీట్ రోడ్డుకి ఆనుకుని 2 ఎకరాల మామిడి తోట అమ్మకం. ఫోన్: 9866052773.

CHODAVARAM

Excellent Farmland 2 acres, with 2000 Sft G+1 guest house, 1000 Red Sandalwood trees and Srigandham plantation. 12 years old At Kandipudi village chodavaram. Contact: 9492569999, 9951606106.

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

GENERAL

700 sq.yrds, East Facing, Gandigundam Village, Vishakapatnam, For sale, Genuine buyers only. Contact: 9450004432.

1 acre plot in Kusulavada for sale, 5 kms to upcoming Google campus near Turlawada. Call: 9845356733.

బెంగుళూరులో విల్లాస్ కట్టుటకు జాయింట్ డెవలప్‌మెంట్ (JD)కు 20,30 ఎకరాలు కలదు. అపార్ట్‌మెంట్స్ కట్టుటకు తగిన 2 నుంచి 10 ఎకరాలు అమ్మకానికి కలదు. డెవలపర్స్ & ఇన్వెస్టర్స్ సంప్రదించగలరు.Ph:9742334939, 81476 64939.

గజపతినగరం టు సాలూరు హైవే నుండి 1/2 KM దూరంలో 5 ఎకరాల Land అమ్మకంనకు కలదు. Per Acr: 45 లక్షలు. ✆ 8555884749, 9490663237.

పూసపాటిరేగా 'మం' గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తారోడ్డుఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట & 4ఎకరాలు కొబ్బరితోట అమ్మకం ✆ 9440255187

రణస్థలం హైవేకి 10కి||మీ దూరంలో (సీసోర్) 20ఎకరాలు మరియు NH:16 హైవేకి 3 కి||మీ దూరంలో 10ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. ✆9985843846

PLOT FOR SALE

ANANDAPURAM

200, 220 SqYds VMRDA Aprvd Plots Ready to Building, NH-26 F Layout, Vizag-Madhurawada, T.Valasa, VZM Rd., @ Jonnada Nr. Lendi, Raghu Engg. Clg. Best Price. ✆ 9346516388.

Vuda Plots 180, 200, 300Syds. E/F, W/F, 100Mtrs. from NH-16, Neelakundilu Jn. close to Google Data Centre Rs.18,000 Syd. 9502069015.

Excellent VUDA Approved N/F 267Sqy Plot, Nr. Spring Field Villas is for Sale @ Vellanki, Anandapuram. Ph: 9949566909

VMRDA Plots @ Google Data Center Anandapuram & Tagarapuvalasa Highway Facing, Bhogapuram 80% Bank Loan. 9494794937.

సింహాచలంకి 15 కి.మీ|| దూరంలో పెందుర్తి-ఆనందపురం హైవే నీలకుండీల జంII గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో ఉడా ప్లాట్ W/F చుట్టూ ఫెన్సింగ్‌తో గు 15499 బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మకం. డైరెక్ట్ పార్టీస్. ✆ 9502191141.

ANAKAPALLI

200 Sq.yards plot for sale at Anakapalli, NH Facing, VMRDA & RERA. Contact: 6300043281, 9000562466.

VMRDA అప్రూవ్డ్ Plots వెంటనే గృహ నిర్మాణంనకు 150, 167, 300, 450, 600, 2000 చ‌గు యలమంచిలి టౌన్‌రోడ్, సైకిల్‌పాలెం, హైవే సబ్బవరం - పల్లవానిపాలెం. సేల్. ✆ 9346516388.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఔటర్‌గేటు, దేశపాత్రునిపాలెం దగ్గర పెంటసీమ బోణంగి గ్రామంలో VMRDA, LPNo.47/2016లో ప్లాట్స్ అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9390209385

BEACH ROAD

Bheemili Beach Road Near INS Kalinga VUDA & RERA approval sites available. Bank Loan can be arranged. 7989080994.

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

Plot for Sale @ Bheemili, Dorathota- Bheemili Rd., South 564 Sq.Yds. 100 Mts. only Main Road. Call: 7993793476, 9030098363.

PLOT FOR SALE AT BHEEMILI
300 SQ.YDS. KUMMARIPALEM
MALLIKAJUNA NAGAR
LRS PAID, VUDA APPROVAL OBTAINED, WEST FACING,
TWO SIDE ROAD OF 30 Ft. EACH,
65X40 Ft. NO MIDDLE MEN
8523088465, 9705092082

600 Sq.yds. Sea View Plot at Bheemili Prime VLT Paid, Clear Title & Bank Loan Eligible. ✆ 8074507091.

BHOGAPURAM

9000/- Bhogapuram Nr. Airport Akkivarm Jn., Towards VZM 100' Road Vuda Plot 311.11 Sq.y. East Face Urgent Sale. ✆ 8099455556.

Bhogapuram Beach Rd & Highway facing Gated Community VMRDA Plots & Villas swimming pool 70% Bank Loan. 8499911449.

Bhogapuram Highway Facing VMRDA Approval Layout. Contact: 9493670167.

VMRDA Approved Plots very near to Nathavalasa Toll Gate, Bhogapuram, C.Wall Parks etc, Bank Loans ✆ 9550666109.

International Airport 1KM Lowest Price 220N, 267E, 195W (Future GVMC) Araku, 1.1AC for Resorts, Hotels. Owner: 9000257501.

CMR Gold Fields @ Savaravilli-Jn towards Sunray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

Rs.19000/- Per Sqy Bhogapuram Airport Highway Facing Layout 267 Syd. N/W Corner App. Plot Urgent Sale. ✆ 9348738659

Bhogapuram Highway Facing VMRDA Layouts New & Resale Plots 167, 267, 500, 1000 Sq.Yds Near To Airport. Ph: 9966311167.

100 Sqyds @ 4 Lacs Only, Beach Adjacent Beach Pydibhemavaram, Bhogapuram, Vuda VMRDA Appr. Plot for Sale. ✆ 8074891666.

COMMERCIAL PLOTS FOR SALE
366 Sq. yds
TAGARAPULVALSA "Y"JN
Towards Airport Road
Newly launched
Commercial venture
at BHOGAPURAM
Direct highway facing
✆9866844433

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోలిపల్లి వద్ద NH-5 ఆనుకొని 1000 చ‌గులు 2 బిట్లు స్థలం అమ్మకమునకు కలవు. ✆ 9550329507, 9440193463.

HOUSE PLOTS FOR SALE
SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT,
2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS,
BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
8009777977

భోగాపురం NH16కి 1KM& ఎయిర్‌పోర్ట్‌కి 6KM దగ్గరలో 60' తారురోడ్‌కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకం, ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 9492746527

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ల స్థలాలు తక్కువ ధరలో 9949135149.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 100 గజాల ఇంటి స్థలం కేవలం 3,99,990/- మాత్రమే. ఫోన్ నెం. 9490489566.

Rs.13999/- Per Syd భోగాపురం ఎయిర్‌పోర్ట్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ లేఔట్లో 202 చ||గ|| ఈస్ట్ ఫేసింగ్ అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ✆ 7780354216

2 లక్షలకే ఓపెన్ ప్లాట్ భోగాపురం - రణస్థలం హైవేకి 8kmలో 69ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 7672016183

భోగాపురం-శ్రీకాకుళం హైవేకి దగ్గరలో 190 ఎII VMRDA టౌన్‌షిప్‌లో ఫేజ్-1లో N/F 200+200=400 గు బ్యాంక్‌లోన్‌తో గు 8499/- (Fixed) డైరెక్ట్ పార్టీస్. 9502191141.

GAJUWAKA

Clear Title Register Documents of 264 Sqyds for Sale. Nr. Y Junction Gajuwaka @28,500/- Slightly Negotiable, If Interested 7995432417, 9603669664.

JAGADAMBA

1200 Sq.Yds. Site Nr. Jagadamba Jn. & 3 Apartment Flats Sale in Daspalla Hills. Call Whatsapp. 8977644475.

KOTHAVALASA

Rs.8999/- చ||గ|| కొత్తవలస SUB రిజిస్ట్రార్ ఆఫీసుకి 2KMలో గూగుల్ సెంటర్‌కి వెళ్లే రోడ్డులో 222 చ||గ|| N/E కార్నర్ VUDA ప్లాట్ అమ్మకం. ✆9603434344

KOMMADI

355 Sq.Yd S/F Semi Commercial VUDA PLot Just 5th PLot to Highway. Kommadi Jn. Cost 70K. Direct Buyers only. ✆ 7989887899.

KAPULUPPADA

Plots for Sale Kapuluppada Near TCS IT Company available 75% Bank Loan. 9494794937.

Kapuluppada VUDA Layout Plots 300 Sqrd, 375 Sqrd, 600 Sqrd Plots for Sale. Contact @ 9949256653, 9059439126.

కాపులుప్పాడ INS కళింగ బీచ్‌కి అతిచేరువలో ఉడా & GVMC అప్రూవల్ లేఅవుట్‌లో అందరికి అందుబాటు ధరలో ప్లాట్స్ అమ్మకం. 9951611123.

భీమిలి బీచ్‌రోడ్డుకి అతి సమీపంలో కాపులుప్పాడ ఏరియాలో ఉడా అప్రూవల్ లేఅవుట్‌లో 200, 167 చ‌గు ప్లాట్ తక్కువ ధరలతో అమ్మకం. 6309488679.

MADHURAWADA

400 Sq.Yd. S/F Semi Commercial, VUDA Plot Kalanagar. Walkable to D-Mart & Max & NH, Madhurawada @ 46K Buyers only 7989887899.

PM Palam HPCL Layout 175 sqyds VUDA MIG Plot East South corner 33ft road. 70000/sqyd. Call Agent 8500349494

PM Palem 111 Sq.Y. East Facing Old House. Midhilapuri Colony. 217 Sq.Y. Road Potu VUDA Site Sale. 9182565294.

Madhurawada NH-5 Facing Commercial 1070 Yard Site (P.M.Palem Cricket Stadium Opp 267, 311 Yard) (Kommadi Nr. NH-5, 311, 600 Yard) VUDA Site for Sale. Ph: 8328461652.

Site for sale 191 Sq.yards North West Corner Baba College Road, Last Busstop, P.M.Palem. ✆ 7013157545, 9248606115.

Midhilapuri VUDA Colony 217 Sq.d (Revenue Layout 200 Sq.d) (IT SEZ Jn., 1000 Sq.d Commercial Site) (Madhurawada India Bulls Centrum Apartment 578 Sq.d) VUDA Site for Sale. Ph: 8179369758.

Madhurawada Narayana Reddy Layout 60 Ft. Road North Facing 40x60= 267 Sq.yards. Contact: 9440366581, 9666988922.

P.M. Palem Cricket Stadium Opp. Semi Commercial 311 Sq., 233 Sq. House Kommadi 100 FT. Rd. 311 Sq. Midhilapuri VUDA 100 Ft. Rd; 2nd Bit 217 Semi Commer. ✆9059488899.

Madhurawada kapuluppada vuda plots 216, 245 267, 751, 960, 1000 1200, 4200 contact for details: 9866883434.

మధురవాడ IT కంపెనీ Concentrix కి 2KM దూరంలో SKML లేఅవుట్ నందు 101.25+ 103.25 (204.50) సౌత్‌ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9493694567.

మధురవాడ 215 చ‌గు LRS 30' రోడ్డు N/F (43x45) & 108 చ‌గు Nr. విశ్వకాలేజ్ మెయిన్‌రోడ్డుకి 1/2KM. 9885180930, 8309494629

N A D

నరవ గోదావరి & ఉడా జాయింట్ లేఅవుట్ నందు E/S ఫేసింగ్‌లో 300 చ‌గు స్థలము అమ్మకమునకు కలదు. ✆ 9704381682.

NARSIPATNAM

నర్సీపట్నం- పెదబొడ్డేపల్లికు మధ్య (పెద్దమదుము) మెయిన్ రోడ్, దరి 22 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మకంనకు కలదు. Ph: 9491040730, 8897841301.

PENDURTHI

Ready to Construct 220X2 Plots = 440 Sq.Yds @ Pinagadi Junction, Jana Chaitanya Layout. ✆ 9246925579, 9246812599.

East : 133.33 sq.yards & South : 266.66 sq.yards, Near Sabbavaram law college. 8000/sq.yd. 7207679767 (whatsapp call preferred pls)

IMMEDIATE PLOT FOR SALE
245 Sqyds West
Facing Opp:
FCI Godown
SATYA SAINAGAR
Layout
Chinamushidiwada
✆7416685566

పినగాడి (పెందుర్తి) దగ్గర్లో - గుళ్లేపల్లి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VMRDA, RERA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఫుల్లీ డెవలప్డ్ రిసార్ట్ ప్లాట్లు 150 గు నుండి అతి తక్కువ ధరలో, బ్యాంక్ లోన్ & 5సం|| ఫ్రీ మెయింటెనెన్స్‌తో సేల్. 9502720094

జనచైతన్య చింతలపాలెం 707 గు N/W పినగాడి 440 గు (N), పెందుర్తి 200 గు (W) గండిగుండం హైవే 240 గు (N) కలవు. ✆ 9154799799

RUSHIKONDA

185 చ‌గు W/F ఐటీ సెజ్, తారక రామ లేఅవుట్ ఋషికొండ, ప్లాట్ అమ్మకం. బీచ్ రోడ్‌కు నడిచే దూరంలో నిర్మాణానికి అనుకూలం. Ph: 89770 21719.

SABBAVARAM

సబ్బవరందగ్గర, పెట్రోకెమికల్స్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద వంగలిలోల్యాండ్, కన్వర్షన్, చుట్టూ, ఫెన్సింగ్, కొబ్బరి మొక్కలుతో 300, 150, 125 Sy 9666671229, 8247042900

SUJATHANAGAR

Plot : 135 S.Y (43x28) @ 36000/-, 248 S.Y. (80x28) @ 42,000/- in sujathanagar, Opp : Satyasaibaba Temple, C1 Zone Park for Sale. Ct : 9848482728, 9346826838.

సుజాతనగర్, గోపాలకృష్ణనగర్ లేఅవుట్‌లో ఉడా అప్రూవల్‌తో E/F 267 & W/F 267 చ‌గు స్థలములు అమ్మకమునకు కలవు. Cont.: 9704381682.

SHEELANAGAR

Sheelanagar Ready for Construction Housing plots available for Sale. Contact: 7569343416.

Urgent Sale VUDA approved Plot @ STBL LN Gardens 143 Sq.Yds. 26,000 Per Yrd. East Facing Nr. Vignan Institute. 9182299459.

శీలానగర్ దగ్గర జగ్గరాజుపేట గ్రా. నందు సీతారామాంజనేయ లేఅవుట్‌లో 500 చ||గ ||(వెస్ట్) - & పినాగడి నందు 200చ||గ ||(నార్త్). Ph: 9828395999.

TAGARAPUVALASA

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

YENDADA

Yendada 300, 500 Yds. VUDA Approved Site (Sagar Nagar, Nr. Beach Road 300 Yds) Site for Sale. Con: 7993756689.

Yendada VUDA Plots Sale. East-267, South 267, West 267, North 267. Beach road- 601 Sq.yds. No Mediators. Ph: 7995879538

VZM ROAD

CMR Layout 267 Sq.Y (40x60) S/F, Site for sale Near to Vizag Road, Vizianagaram Cell: 8074031348, 9705563456.

Fortune Hills Layout (VUDA Approved), 267 & 534 Syds, E/F, 40x60 & 80x60 Opp. Raghu Engg. College, Dakamarri Ct: 9502069015.

చెల్లూరు విజయనగరంటౌన్ లిమిట్ 200 ft. న్యూబైపాస్ రోడ్ ఫేసింగ్ KVR ఎస్టేట్- ప్రీమియం ఉడా లేఔట్ 600 గజాలు S/F క్లియర్ టైటిల్ రెడీఫర్ కన్స్ట్రక్షన్ బ్యాంక్‌లోన్ సౌకర్యం భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 20 నిమిషాలు ✆ 7799551096.

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

GENERAL

North East Corner 267 Sqyards Kanapaka Near Vizianagaram Collector Office, Vizianagaram AP. Contact: 9989932507.

PLOTS For Sale. VMRDA/RERA(AP) Plots for Sale at Bhogapuram, Vizianagaram, Kothavalasa. Plot Size:167, 200 above. ✆ 9866895369

VUDA approved West Face Ready to Construct 200 Sq.Yds. Nr. Kothavalasa Aruku Road in Royalminds Layout. ✆ 9866234562.

Vuda 417 Sq.y. Commercial East Face Near Sontyam Highway Bhogapuram 362, 392, 443 Sq.y. For Sale. Cont: 9490177389.

PLOT FOR SALE
అనకాపల్లి బొగ్గారపు వారి వీధి శ్రీ వెంకటేశ్వర థియేటర్ దగ్గరలో నివాసపు ప్రదేశంలో ఖాళీ జాగా అమ్మకంనకు గలదు. Size 255 చ‌గు North, East 50x46 ఆసక్తిగలవారు సంప్రదించండి.
బొగ్గారపు శేషాచలం గుప్త సొంతదారులు:
9866025224

ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు ఇంటి స్థలం కేవలం 13.99 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ Ct: 8142619849.

SITE FOR SALE
విశాఖపట్నం జిల్లా, తగరపువలస, అవంతి కాలేజ్ నుండి Divisi వెళ్లే రోడ్డు మూలకుద్దు గ్రామం గోస్తని River View
3600 Sq. Yd.
Near Bhogapuram, International Airport.
SITE FOR SALE
✆7386373388

HOUSE PLOTS FOR SALE
SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT,
2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS,
BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
9114911473

వేపగుంటదరి - లక్ష్మీపురంలో E/S/N/F 120, 167 చ‌గులో 33Feet రోడ్డు బ్లాక్ టాప్‌తో అమ్మకం. 9885043548, 9849665676.

వైజాగ్ తర్లువాడ IT హబ్ & గూగుల్ డేటా సెంటర్ ఉడా 300 గు నీలకుండీలు జంII ఉడా 180 గు గిడిజాలలో 621, 776 గు. 9885166445

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

స్థలం అమ్మకం
విశాఖపట్నం, వ్యాపగుంట జంక్షన్ లక్ష్మీపురంలో
150, 200
చ‌గుల స్థలములు
వెస్ట్ ఫేసింగ్‌తో
అమ్మకమునకు కలవు.
❖ స్విమ్మింగ్ పూల్
❖ క్లబ్ హౌస్
❖ గేటెడ్ కమ్యూనిటీ
మొదలగు సౌకర్యాలతో
74166 85566

2ప్లాట్స్ అమ్మకం
బోయపాలెం
VMRDA లే అవుట్ నందు
600 Sq.Yds ఈస్ట్ ఫేసింగ్
రెండు ప్లాట్స్
అమ్మకమునకు కలవు
ఫోన్:98498 19755

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Property 2nd & 3rd Each Flr 1350 Sft 5 Floors on 100 Ft Rd, Suit for Hospitals & Offices, PM Palem, 9121088807

PRIME COMMERCIAL PROPERTY FOR SALE
Commercial Site measuring 893⅓ Sq.Yds with 4 Floors Commercial building, Each Floor 6,000 Sft.
SHORT TERM LEASE
Ground Floor: (6000 Sft) available for Short Term lease (30 Days Only) ideal for seasonal garment Sales / Exhibitions.
Located at Dwarakanagar Main Road, Beside ICICI Bank, Visakhapatnam.
Prime Location, High Footfall Zone, Main Road Facing
RATNAM PROPERTIES MANAGEMENT
77807 37339
91776 17700

Pendurthy Gurramma Palem Commercial 1 Acre with 5000 Sft. Shed E/F for Sale. (at P.S.L.) Ph.: 9948599119.

4000 Sft. Commercial Space (Bank Lease 1,30,000/- Rent P.M.) for Sale Nr. Ramnagar Seven Hills @ 8999/- Per Sft. 9246643439.

విశాఖపట్నం లీలామహల్‌జంక్షన్ 688 Sq.Yds G+5 ఫ్లోర్స్ మొత్తం: 21680 Sft. కమర్షియల్ స్థలము అమ్మకం. 50 రూమ్స్. 1 ఫంక్షన్‌హాల్ నెలకు 6 లక్షలు అద్దెవస్తుంది. పూర్తి ఫర్నిచర్ కాలేజీలకు, హాస్టల్స్‌కుఅనుకూలం. లోన్ సదుపాయంకలదు. బిజినెస్‌పార్టనర్ లేదా ఇన్వెస్టర్‌కావలెను. 9154145710

LEASE

GENERAL

మధురవాడ NH5 దగ్గరలో 1800 చ‌గు 40 అII ఈస్ట్ రోడ్ గల స్థలము 2 షెడ్స్, బోరు, కాంపౌండుతో గొడౌన్లకి లాంగ్ లీజుకి కలదు. 9440592356

LEASE/ RENT

GENERAL

A Budget Economy Lodge (Dabagardens) (4.2 Rated), In full running condition for Lease. Contact: 8897955558, 9652222447.

Commercial Building Rent with 1200 sft each 4 floor - lift , Opp to old Durga Theatre Chandram Palem on NH Road PM palem, VSKP Call: 9246308601, 9971113267

Premises for lease 1100sft, North Facing, Flat no: 104, 1st Floor, @Rams Plaza, Dwarakanagar, 2nd Lane, Suitable for Offices. Ph: 9246620037

WANTED

GENERAL

Wanted 5000 SFt. Godown Space in Madurawada & Muralinagar Areas. Ground Flr only. For Automobile Wholesale ✆ 9948585583.

Wanted Plots in Hyd Narne Esate's, Suchirindia, Keesara, Ghatkesar, Ramoji Film City, A.S. Rao Nagar, Sainikpuri, Nagaram, Dammaiguda, Alwal, Kompally, Shameerpet, Medchal, Maheshwaram, Shamshabad and near by. Cont: 7893992268

LEASE/ SALE

N A D

114 Sq.Yds. Individual House G+1 2BHK+2BHK Com./Res. Seperatly Lease/Sale @ Kakaninagar NAD Jn. ✆ 9493639865.

GENERAL

Family Restaurant In Running Condition For Sale/Lease Prime Location Siripuram Vizag Fully Equipped With Kitchen, AC, Furniture, Interiors And More. No Br. Ph: 8074464392

TO LET

AKKAYYAPALEM

3BHK - 1600 Sqft New Flat GF with Woodwork, at Akkayyapalem, NGGO's Col. to Office / Residence. Ph : 8332825878, 9989024538.

3 Bedroom, 1500 sft 2nd floor, East facing flat for Rent @Dondaparthy, Near DRM Office cont: 9381023693

DWARAKANAGAR

3BHK Ist flr luxry fully furnshd gas stove, Chimny Purifier, fridge, a/c, water heatr, beds, 35,000/gurudwara. ✆ 9676237459

MADHURAWADA

3BHK Brand New Flat 1660 Sft Unfurnished 14th Floor Panoroma Hills Madhurawada, VSP. ✆ 6281051327.

SEETHAMMADHARA

Rental/Sale West Facing Flat No:1 Ram'sApt 960sft 2BHK with Pooja Room at B.S.Layout, Seethamadhara. 8309246838, 9441919865

YENDADA

TOLET
3BHK, 2185 sft, FLAT
T-1204 Gold Coast
Apartment, all amenities, Carparking
in YENDADA
7702612347

3B/R,1700 Sft. New Flat, G/Floor, Fully Furnished, In Panorama Hills, Yendada is for Rent/Lease (No Rent-No Interest) 7815891508

GENERAL

ToLet 2BHK, Car Parking Lift, 1000 SFt. Vijayakrishna Towers 4th Floor, Flat: 304 Srinivasanagar, 80 Ft. Road. Ph:8897847875.

TO-LET 3 B/R Flat Near Srikanya Theatre Rly New Colony Heart of the city with Car Parking. ✆ 9849594772.

COMMERCIAL

AKKAYYAPALEM

1000 Sft. Fully Furnished Commercial Space Opp: Maharani Parlour with All Eminities, Akkayyapalem For Off: 9542323000.

BEACH ROAD

600 Sft Office Space for Rent (Terrace) at Beach Road Mythrinagar, Vizag. Contact : 9030024268.

DWARAKANAGAR

To-Let Flat No- 401, 2B/R for Commercial with Car Parking Eswar Homes, Dwarakanagar, Vizag. Cont: 8008655548 / 9908470687.

2427 Sft. MainRoad Facing 2nd Flr Comml. Space for Offices. Potluri Castle HDFC Bank Upstairs, Dwarakanagar. 9346963599.

MADDILAPALEM

Comml. Property for Rent. Total 4Floors each Flr. 1500Sft. Suitable: Banks/ Guest House/ Corporate Office Opp. Kalabharati Auditorium, Pitapuram Colony, Maddilapalem. 9030090986, 8522925486.

For Office use 1500 Sft E/F Fully Furnished, 2nd Flr. Beside Automotive Main Rd, Maddilapalem. ✆ 9246622652, 9948123133.

N A D

LEASE / RENT
Fully Furnished
Running LODGE
for LEASE / RENT at
NAD Junction, VIZAG.
Interested Parties Contact:
Ph: 93931 02928

SEETHAMMADHARA

Commercial Office Space 2200 Sft for Rent Seethammadhara, BS Layout, Behind 4th Town P.S. Vizag. ✆ 9963324242, 9848199077.

GENERAL

Lalithanagar 3 BHK appt 1400 sft Commercial. near to Sakshi office. Serious tenants call: 8074432800.

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిథున్ ఏజెన్సీ కొనబడును. పాత A/C లు, సెంట్రల్ A/C లు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPS లు, ఆడియోలు: 6309745364.

JOBS

Merchant Navy Required Seaman/ Oiler/Cook/ TME Electrical Officer. Qlf: 10th, 12th, ITI, B.Tech, Diploma. 9052220749, 9440939760

Wanted ITI and Diploma in Electrical Candidates both Men & Women Positives Controls Mulagada ✆ 9177199229, 8977790677.

Urgent Hiring: Climate Collective Foundation requires an AI/ML & Data Science Trainer with Python knowledge for Mahathi Degree College, NAD Jn., Vizag. Ph.: 9550627513, 7379250303.

Wanted Office Assistant (Female) Posts-2No's Qualifications : Inter or Degree Salary Negotiable. Ph: 6303114307

Wanted Sales Field Executive for Reputed Real Estate Co., Sal: 10K+ Petrol+ Incentives. Cont: 9966053555, 7207573366

Wanted delivery executives for food delivery in vizag. For details contact: 8341141336

Wanted Marketing Officer Male or Female... Contact: 9100190160.

In a New Year Heartly Welcome to State, Central Retd. Govt. Employees for Great earnings Pl. Ph.: 8328421405.

Sales executive to work in ceramic tiles company for vizag area, Qlf.BA/BBA with 2yrs.Exp. In building material sales. Ph: 9848110029

Pharmacist Required with min. 2 to 3 years exp. for Medical & Surgicals Shop at Gopalapatnam, Vizag. 9182847452.

Required 1st Class Mining Manager with 10Yrs Exp. Security Guards Req. (Ex.Service Men Only) Email: aynmineralcorpn@gmail.com ✆ 7036636670.

WANTED
OFFICE ASST - 2NO'S
For A Reputed firm
Min. Degree with
Computer Knowledge
Age: 22-32, Salary-12-15k
Basing On Exp.
KIRAN KUMAR
AKKAYYAPALEM, VIZAG
✆95503 70071

URGENTLY REQUIRED
❖ Asst. Manager Internal Audit-1
❖ Executive Internal Audit-1
❖ Asst. Manager Accounts (Srikakulam)
❖ Accounts Executive
(Exp, 1-5 Yrs. Must)
(Qlf: CA / CA Inter / CMA / M. Com / MBA)
❖ Store Incharge
❖ Food & Beverages Supervisor
❖ Site Engineer
(Preferably Exp. Candidates)
Work Location:
Gambheeram, VSP
HKMCF-AP
Gambheeram,VSP
Contact : 8790160114
Email: hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైవ్స్ టెలికాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర 7330799416.

ఆడ వంటమనిషి పెదవాల్తేర్ దగ్గర ఇంటిలో పనిచేయుటకు చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసర ప్రాంతంవారు సంప్ర జీతం: 15000. Cont: 9603279986, 9704476856

పార్ట్‌టైం /ఫుల్‌టైం Airtel, Act, వైఫై రౌటర్ కలెక్షన్‌కు సొంత వాహనం కలిగిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ RMLS. ✆9246278820

వ్యవసాయ సూపర్‌వైజర్స్: విశాఖపట్నంకి దగ్గరఉన్న గోశాల దానికి అనుబంధంగాఉన్న వ్యవసాయక్షేత్రంలో అన్నిరకాల పంటలు వేయుటకు & నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో కనీసం 5 సంII అనుభవంఉన్న సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి తగిన జీతం, నివాసం. భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తిగలవారు సంప్ర 9573497799.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

గ్లోబల్ సిటీ విశాఖలో రియల్‌ఎస్టేట్ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైమ్ మార్కెటింగ్ చేయగల M/F కు ఆహ్వానం. కమీషన్ మరియు జీతం. Ct: 9885438399.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

ప్రముఖ Intl. ఫ్లోర్ పార్కింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీకర ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు టెలికాలర్స్ (లేడీస్) కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7569834387.

తన్వీ కేఫ్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ స్టయిల్ టిఫిన్స్ మరియు మీల్స్ మాస్టర్ కావలెను. @ గోల్డ్‌స్టార్ జంక్షన్ L.కోట మండలం, విజయనగరం. ✆ 7989965497.

హైదరాబాద్‌లో బ్రాహ్మణ దంపతుల ఇంట్లో ఉండి మాట్లాడుటకు ఏ బాదరబందీలేని ఏ కులంవారైనా మహిళకావలెను వారి మంచి చెడులన్నియు చూడబడును. 9849784590

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్‌టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 8341083731.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు MKTG సిబ్బంది (M/F) & టెలికాలర్స్ (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 9291442753.

24 గంటలు ఇంట్లో ఉంటూ వృద్ధులకు సేవ చేయడానికి ఆడవారు మరియు మగవారు కావలెను. జీతం: 16,000/- - 18,000/- వైజాగ్. ✆ 8125781794.

లేడీస్ టైలరింగ్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన టైలర్స్ (స్త్రీ పురుషులు) వెంటనే కావలెను. ✆ 9010801984, 8499938718.

వైజాగ్‌లోని తొట్లకొండ, రామాద్రిలో త్వరలో ప్రారంభంకానున్నహోటల్ కొరకు సూపర్‌వైజర్స్ కంప్యూటర్ నాలెడ్జి & హౌస్‌కీపింగ్ (రూమ్స్ ఓన్లీ) కావలెను. మంచి జీతం. ✆ 9246695778, 7670827134

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్ LIC అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 20K + ఇన్సెంటివ్స్ ✆ 8897221102

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు, విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

APలో గవర్నమెంట్ స్కూల్స్‌లో నాన్‌టీచింగ్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జ్‌స్, కోఆర్డినేటర్స్ కావలెను. (కాంట్రాక్ట్ స్టాఫ్) Q: డిగ్రీ, బి.టెక్, MBA ✆ 8179805919.

Axis Bank, IDFC, CITY యూనియన్ బ్యాంకులో Asst. మేనేజర్స్ క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ కలదు) ✆ 8121847899

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గంII. జీII 18-25 వేలు + వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

WANTED
SERVICE ENGINEER
ELECTRICAL WIRING
For Burglar & Fire Alarm,
CCTV. Qual: Dip / ITI
(Electrical & Electronics)
Salary ₹ 13,000 to ₹ 25,000
Based on Experience
Exp. Not Req. Freshers Can Also Apply.
JOB LOCATION:
VISAKHAPATNAM
Mail: sales@arenterprisescbe.com
82200 17617
94440 17617

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో కొరకు టెలికాలర్స్ Female కావలెను. ఇంటర్/డిగ్రీ, జీ. 8K, 9AM to 6PM 9848577745/ 9666694545.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples-Institute For Accountants. ✆ 9292959527, 9640054074

Wanted Staff Accounts Incharge @ Vizag 2-5 Years Experience. Contact: 9553355821

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునాది పుష్కరాలకు చార్‌ధామ్, జుల్లైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుం టున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనాథ బాలికలకు దుస్తులు అందజేత

బాలికలకు దుస్తులు అందజేస్తున్న గణేశ్‌కుమార్‌రాజు, సత్యనారాయణరాజు, రవితేజవర్మ తదితరులు

గురుద్వారా, న్యూస్‌టుడే: శ్రీదేవి ఛానెల్ (ఎస్‌డీసీ) వ్యవస్థాపకుడు ఇసుకపల్లి రామకృష్ణంరాజు జయంతి సందర్భంగా సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్షన్ బాలికల పాపాహోంలో శనివారం ఉదయం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఛానెల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ పెన్మత్స సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసుకపల్లి గణేశ్‌కుమార్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరై ఛార్టెడ్ అకౌంటెంట్ పెన్మత్స రవితేజ వర్మలతో కలిసి బాలికలకు నూతన వస్త్రాలు, పండ్లు, అల్పాహారం అందజేశారు. రామకృష్ణంరాజు ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాపాహోం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నగర వైద్యుడికి కీలక పదవి

డాక్టర్ అప్పారావుకు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ షా

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ఈఎన్‌టీ సర్జన్, అంకోసా (ఆంధ్ర వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.ఈ. అప్పారావుకు కీలక పదవి లభించింది. కోల్‌కతాలో జరుగుతున్న భారత ఈఎన్‌టీ వైద్యుల సంఘం జాతీయ స్థాయి సమావేశాల్లో భాగంగా గవర్నింగ్ బాడీ సభ్యుల ఎన్నిక నిర్వహించారు. 9 పదవులకు 20 మంది పోటీ పడ్డారు. అప్పారావు అత్యధిక ఓట్లు సాధించి, ప్రథమస్థానంలో నిలిచారు. ఆయనకు భారత ఈఎన్‌టీ వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ షా, ఇతరుల చేతుల మీదుగా ధ్రువీకరణపత్రం అందించారు. కీలక పదవికి ఎంపికైన డాక్టర్ అప్పారావును పలువురు అభినందించారు.

‘ఉక్కును పరిరక్షించేది కాంగ్రెస్ పార్టీనే’

మాట్లాడుతున్న కేంద్రమాజీ మంత్రి చింతామోహన్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని విస్మరించి... వారు మాత్రం ఆర్థికంగా బలపడ్డారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ఆరోపించారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. “ప్రస్తుత, మాజీ సీఎంలు ఇద్దరూ ప్రధాని మోదీకి విధేయులే. వారిద్దరూ విశాఖ ఉక్కును కాపాడలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉక్కును పరిరక్షించింది. గత కాంగ్రెస్ పథకాలకు పేర్లు మార్చి దేశంలో, రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీజీ పేరును తొలగించడం దుర్మార్గం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి..”అని చింతామోహన్ పేర్కొన్నారు. పార్టీ నాయకులు సూర్యారావు, అబిదా పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

బస్సు రికార్డులను పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారులు

మాధవధార, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడపాలని ప్రయాణికుల నుంచి అధిక ధరలను వసూలు చేసినా, నిబంధనలు ఉల్లంఘించినా కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార వస్తువులు బస్సుల్లో తీసుకురావడం, బీమా లేకపోవడం, టార్పాలిన్ వేయకపోవడం, ప్రయాణికుల వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో మొత్తం 7 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.33600 అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ తనిఖీలు ఈ నెల 18 వరకు కొనసాగుతాయని తెలియజేశారు. పండుగ సమయాల్లో బస్సుల్లో ప్రయాణించే వారికి ఎవరికైనా సహాయం కావాలంటే రవాణా శాఖ హెల్ప్‌లైన్ నెంబర్ 9281607001 సమాచారం అందిస్తే వారి సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారు.

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తామని పార్టీ నాయకురాలు దండి ప్రియాంక తెలిపారు. శనివారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

అ‘పూర్వ’ నాణేలు..అరుదైన స్టాంపులు..!

■ 60 ఏళ్లుగా సేకరిస్తున్న జి.ఎస్.శివప్రకాష్
■ తెలుగు మహాసభల్లో పురస్కారం ప్రదానం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే


సేకరించిన నాణేలతో గొట్టిముక్కల సుబ్రహ్మణ్య శివప్రకాష్

ఆ ఇంట్లోకి వెళితే రాజుల కాలం నాటి నాణేలు, బ్లాక్ అండ్ వైట్ సినిమాల సీడీలు, గ్రామ్‌ఫోన్ రికార్డులు, పురాతన గ్రంథాలు కనిపిస్తాయి. మనం విడిచిపెట్టిన పైసలే కాదు, కాసు, బేడ, దమ్మిడీ ఇక్కడ భద్రంగా ఉన్నాయి. వివిధ సంవత్సరాల్లో జారీ చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్టాంపులు అబ్బురపరుస్తాయి. 70ఏళ్లు దాటినా ఇంకా అరుదైన నాణేలు, స్టాంపులు సేకరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నగరానికి చెందిన గొట్టిముక్కల సుబ్రహ్మణ్య శివప్రకాష్ (74). ప్రస్తుతం జేఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.

★ ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డి.సి.సి.బి.) బ్యాంకులో మేనేజర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. అనంతరం 2023లో కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకులో ప్రజాసంబంధాల అధికారిగా సేవలందించారు. 15ఏళ్ల వయసు నుంచి నాణేలు, స్టాంపులు, అరుదైన వస్తువుల సేకరణ అలవాటైంది. ప్రస్తుతం ఆయన వద్ద 156 దేశాల విదేశీ కరెన్సీ నోట్లు, 70 దేశాల నాణేలు ఉన్నాయి. 2012 నుంచి వాటితో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు మచిలీపట్నం, ఏలూరు, తణుకు, పాలకొల్లు, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయనగరం వంటి పట్టణాల్లో 17చోట్ల ప్రదర్శనలు ఇచ్చారు.

★ గాంధీ జయంతి సందర్భంగా నాలుగు పర్యాయాలు మహాత్ముని చిత్రంతో ఉన్న నాణేలు, తపాలా బిళ్లలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సుమారు 3.56లక్షల మంది విద్యార్థులు తన ప్రదర్శనలను తిలకించారని సుబ్రహ్మణ్య శివప్రకాష్ తెలిపారు. ‘ఇటీవల గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో నా ప్రదర్శనకు మెచ్చి ప్రభుత్వం పురస్కారం అందజేసింది. పురాతన నాణేలు, వస్తువులు భావితరాలకు అందజేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నా’నని తెలిపారు.

ఏమేం ఉన్నాయంటే..

★ శాతవాహనులు, కుషాణులు, చోళులు, విష్ణుకుండినులు, కాకతీయులు, విజయనగరం రాజులు, మగధ, దేవగిరి యాదవులు, తంజావూరు, శివగంగ రాజులు, పశ్చిమ, తూర్పు చాళుక్యులు, అక్బరు, టిప్పు సుల్తాన్, మరాఠ చాళుక్యుడు, ఈస్టు ఇండియా కంపెనీ, బ్రిటిష్ - ఇండియా, రిపబ్లిక్ ఇండియా, 1950 తరువాత వచ్చిన అన్ని రకాల నాణేలు భద్రంగా ఉన్నాయి. ఇటీవల పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా విడుదల చేసి రూ.100 నాణెం, వందేమాతర గీతం ఆవిర్భవించి 150 ఏళ్లయిన సందర్భంగా రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నాణేలను సేకరించారు.

సింహగిరిపై ధారోత్సవాలకు శ్రీకారం

గంగధార వద్ద అమ్మవారికి విశేష అభిషేకాలు

అమ్మవారు

అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నుంచి ధారోత్సవాలు (నీరాట్టోత్సవాలు) సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేకువజామున స్వామికి సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజలు జరిపించారు. గోదాదేవి అమ్మవారిని పల్లకిలో అధిష్ఠింపజేసి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ గ్రామ తిరువీధిగా పవిత్ర గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేకంగా అలంకరించి మండపంలో అమ్మవారిని కొలువుదీర్చి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో జగన్మాతను అభిషేకించారు. అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించి రాతి మండపంలోని వేదికపై ఆశీనులను చేశారు. ధూపదీప సేవలు జరిపి, విశేష నివేదనలు సమర్పించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా పాశుర విన్నపం చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ధన్యులయ్యారు.

నకిలీ వ్యాపారి అరెస్టు

విశాఖలీగల్, న్యూస్‌టుడే: వ్యాపార లావాదేవీలు నిర్వహించకుండా, నకిలీ ఐటీసీలు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) జారీ చేసి, ప్రభుత్వానికి దాదాపు రూ.5.83 కోట్ల రూపాయలు నష్టం చేకూర్చిన వ్యాపారిని అరెస్టు చేసినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటిలిజెన్స్ (డీజీజీఐ) విశాఖ జోనల్ యూనిట్ అధికారులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మల్లికార్జున మనోజ్‌కుమార్‌తో సహా ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేశారు. తాజాగా శ్రీ ప్రోగ్రెసివ్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ డీఎన్.శ్రీనివాసరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కేసు పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.

నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం

కార్పొరేషన్ న్యూస్‌టుడే: ఐటీ రంగంలో నూతన ఆవిష్కరణలకు, నైపుణ్యాలకు ప్రాధాన్యం ఉంటుందని ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ నెట్‌వర్క్ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజు అన్నారు. వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్, ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్-2026 రెండో రోజు శనివారం కొనసాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రంలో ఏఐ ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. అనంతరం ‘ది న్యూ ఏజ్ ఇన్నోవేటర్-ఏఐ అగిలిటీ, సస్టైనబుల్ గ్రోత్’ అనే అంశంపై నిర్వహించిన చర్చలో స్టార్టప్ వ్యవస్థాపకులు, ఇంక్యుబేటర్ హెడ్స్, ఇతర ప్రతినిధులు దాదాపు 800 మంది పాల్గొన్నారు. ఐటాప్ అధ్యక్షుడు ఇంద్రజిత్ అన్నె, ఆర్‌ఐటీహెచ్ సీఈఓ రవి ఈసరపు, ఎస్‌టీపీఐ సంచాలకులు కవిత, ఏఎంటీజెడ్ సీఈఓ డాక్టర్ జితేంద్ర శర్మ పలు అంశాలపై మాట్లాడారు.

ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

కొండలా ప్రొటోకాల్ బకాయిలు?!

విశాఖ జిల్లాకు రావాల్సినవి రూ.75 కోట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాకు రావాల్సిన ప్రొటోకాల్ బకాయిలు కొండలా పేరుకుపోతున్నాయి. ఏటా నగరంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు జరుగుతుండడంతో... రాజకీయ నాయకులు, అధికారులు, ఇతర ప్రముఖులు వస్తున్నారు. దీంతో భారీ మొత్తంలో ఖర్చులు అవుతున్నాయి. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం ఇబ్బందిగా మారుతోంది. 12 ఏళ్ల నుంచి నిధుల విడుదల సరిగ్గా లేకపోవడంతో... ఇప్పటికి దాదాపు రూ.75 కోట్ల మేర ప్రొటోకాల్ బకాయిలు ఉన్నాయి.

ఇదీ పరిస్థితి..!

★ 2014- 2019 తెదేపా పాలనలో రూ.12 కోట్లు, గత వైకాపా పాలనలో రూ.10 కోట్లు వరకు బకాయిలు ఉన్నాయి. వీటితో పాటు కూటమి పాలనలో జరిగిన యోగాంధ్ర, సీఐఐ సదస్సులకు రూ.43 కోట్లు, మిలాన్, ఐఎఫ్ఆర్‌లకు రూ.3 కోట్లు, ఇతర కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని నిధులు రావాల్సి ఉంది.

★ మిలాన్, ఎఫ్‌ఐఆర్ కార్యక్రమాల నిధుల విడుదలకు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు పలు అభ్యంతరాలు చెబుతున్నారు. కేవలం ప్రొటోకాల్ నిధులు ఇస్తామని, జీవీఎంసీ, ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల పరంగా నిర్వహించిన కార్యక్రమాలకు ఆయా శాఖల నుంచి నిధులు రప్పించుకోవాలని సూచించడంతో... జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

★ ఆహారం, షామియానాలు, కార్లు, తదితరాలను సరఫరా చేసిన దాదాపు 30 మంది గుత్తేదారులు బకాయిల కోసం నిత్యం కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు.

★ ఈ నేపథ్యంలో వచ్చే నెల 15 నుంచి 20 వరకు విశాఖ కేంద్రంగా జరిగే మిలాన్, ఐఎఫ్ఆర్ కార్యక్రమాల నిర్వహణపై అధికారులు తర్జనభర్జనలు పడుతున్నారు.

★ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సీఎం, గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, 50 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యే కార్యక్రమాలకు దాదాపుగా రూ.10 కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేస్తే, ఇబ్బందులు తీరుతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

పండక్కి ‘ప్రైవేటు’ దందా..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఉద్యోగ, ఉపాధి, వ్యాపార నిమిత్తం రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారంతా సంక్రాంతి పండక్కి తిరిగొస్తున్నారు. ఇదే అదునుగా విశాఖతో పాటు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు వచ్చే వారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు భారీ మొత్తంలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..!: ★ పండక్కి సొంతూళ్లకు వచ్చే వారికి సరిపడా రైళ్లు, ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో చాలా మంది ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.

★ ఈనెల 9 నుంచి 20 వరకు హైదరాబాద్- విశాఖ మధ్య నిత్యం 150 ప్రైవేటు బస్సులు ఏర్పాటు చేయగా, ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

★ చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే వారంతా విజయవాడ వరకు రైళ్లలో వచ్చి, అక్కడ నుంచి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో విశాఖ వస్తుంటారు.

అక్రమ వసూళ్లు..!: ★ విజయవాడ నుంచి విశాఖ వచ్చేందుకు ఆన్‌లైన్‌లో టికెట్ల ధరలు తనిఖీ చేయగా, అత్యధికంగా రూ.3,700 ఛార్జీ ఉందని ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

★ ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చే వారి వద్ద టికెట్ ధర కన్నా, దాదాపు 200 శాతానికి పైగా అక్రమంగా వసూలు చేస్తున్నారు.

★ శుక్ర, శనివారాల్లో రద్దీ దృష్ట్యా హైదరాబాద్ నుంచి నగరానికి వచ్చే వారి వద్ద రూ.5,700 వరకు వసూలు చేస్తున్నారు. ఇంకొన్ని బస్సుల ఛార్జీలను రూ.5,555, రూ.5,469గా నిర్ణయించారు.

‘తనిఖీలు’ ఎక్కడ..?: ప్రైవేటు బస్సుల సామర్థ్యాలపైనా, టికెట్ ధరలపైనా ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా రవాణాశాఖ అధికారులు స్పందించి.. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అరకొరగా ‘ఆర్టీసీ’..: ★ తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. శీతల శయన బస్సులకు రూ.2,598, రాజధాని శీతల బస్సులకు రూ.1,559గా టికెట్ ధర నిర్ణయించారు. ★ అయితే ఏపీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిపే సూపర్‌లగ్జరీ సర్వీసులకు రూ.1,041, నైట్‌రైడర్ బస్సులకు రూ.1,489, అమరావతి శీతల బస్సులకు రూ.1,599 వసూలు చేస్తున్నారు. ★ ఎక్కువ మంది ప్రయాణికులు ఉత్తరాంధ్ర జిల్లాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. ఏపీఎస్‌ఆర్టీసీ వద్ద అదనంగా బస్సులు లేకపోవడంతో, రోజుకు 10 సర్వీసులు వరకే నడుపుతున్నారు.

తెలుగు ప్రజలతో ప్రత్యేక అనుబంధం

పూజలో పాల్గొన్న కేంద్రమంత్రి సురేష్ గోపి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తెలుగు ప్రజలన్నా, సంస్కృతి అన్నా ప్రత్యేక అభిమానం ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటకశాఖల సహాయ మంత్రి, మళయాల సినీ నటుడు సురేష్ గోపీ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలను శనివారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల నృత్యాలను తిలకించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అంతిమ తీర్పు తదితర తెలుగు సినిమాల్లో నటించానన్నారు. తెలుగు సినీరంగంతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. పలు తెలుగు సినిమా పాటలను పాడారు. పల్లె వాతావరణం తలపించేలా విశాఖలో ఇంత పెద్ద సంబరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా జీవీఎల్‌ను అభినందించారు. అనంతరం అరకు, లంబసింగి, బొర్రా గుహలతో పాటు పలు ఆధ్యాత్మిక క్షేత్రాలను కలుపుతూ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని జీవీఎల్ కోరారు.

లక్షద్వీప్‌లో నేవీ వైద్య శిబిరం

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళం ఆధ్వర్యంలో కేంద్రపాలిత ప్రాంతమైన ‘లక్షద్వీప్‌’లో ఈనెల 12 నుంచి 16 వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నేవీ వర్గాలు శనివారం తెలిపాయి. ఏటా భారత నౌకాదళ దినోత్సవం సందర్భంగా లక్షద్వీప్‌లో పలు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య సేవలు, ప్రత్యేక వైద్య నిపుణులతో కొనసాగుతున్నట్లు గుర్తు చేశాయి. ఈ మేరకు శనివారం శిబిర ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో సదరన్ నేవల్ కమాండు చీఫ్ వైస్‌అడ్మిరల్ సమీర్ సక్సేనా, డైరెక్టర్ జనరల్ ఆర్మ్‌డ్ ఫోర్సు మెడికల్ సర్వీస్ సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తి సరీన్, వైస్ అడ్మిరల్ కవితా సహాయ్, యూటీఎల్ పాలనా యంత్రాంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూమి పరిరక్షణకు వెళ్లిన అధికారులపై దాడి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం చింతగట్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను అడ్డుకోవడానికి వెళ్లిన రెవెన్యూ అధికారులపై కబ్జాదారులు దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఆర్వోలు గొరపల్లి నాగ హనుమాన్‌కుమార్, ధర్మేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామంలోని సర్వే సంఖ్య 57/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రహరీ నిర్మిస్తున్నట్లు పెందుర్తి తహసీల్దార్ ఐ.వెంకట అప్పారావుకు ఫిర్యాదు అందింది. తహసీల్దార్ ఆదేశాల మేరకు చింతగట్ల వీఆర్వో నాగ హనుమాన్‌కుమార్, వి.జుత్తాడ వీఆర్వో ధర్మేంద్ర పొక్లెయిన్‌తో ప్రహరీ తొలగింపునకు వెళ్లారు. ఈ క్రమంలో ఆక్రమణదారులు చీపురుపల్లి నరసింగరావు, కుటుంబ సభ్యులు రాళ్లు, ఇనుప రాడ్లతో పొక్లెయిన్‌పై దాడి చేశారు. వీఆర్వోల విధి నిర్వహణకు ఆటంకం కలిగించి దాడికి ప్రయత్నించారు. ఘటనలో పొక్లెయిన్ అద్దం పగిలిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొక్లెయిన్‌పై రాళ్లతో దాడి చేస్తున్న ఆక్రమణదారులు

13న ‘తెదేపా’ సంక్రాంతి సంబరాలు

కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పట్టాభిరామ్, కృష్ణ, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈనెల 13న నగర తెదేపా కార్యాలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా నూతన కార్యవర్గం తొలిసారిగా శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో భేటీ అయింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడె వెంకటపట్టాభిరామ్, లొడగల కృష్ణ, ఇతర సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. సంక్రాంతి సంబరాల తర్వాత, 18న దివంగత ఎన్టీఆర్ వర్ధంతి, 25న పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, బండారు అప్పారావు, ఉమా, కరణం సత్యారావు, పొలమరశెట్టి సీతారామ్, జి.రాము, కోట నరేష్, బొట్టా వెంకటరమణ, అబ్దుల్ ఆనిఫ్, లలిత, హేమలత, గరికిన ఎల్లయ్య, విల్లూరి భాస్కర్‌రావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆటలో.. ‘అదిరే స్టెప్’..!

‘సేలం స్కేటింగ్’లో రాణిస్తున్న నగర క్రీడాకారుడు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే

మ్యూజిక్‌కు అనుగుణంగా కాళ్లు కదుపుతూ, స్కేటింగ్ రింక్‌లో ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తున్నాడీ క్రీడాకారుడు. నగరంలోని ఎండాడకు చెందిన ఆరో తరగతి విద్యార్థి **ఆర్.జషన్‌తిరునివాస్** ‘సేలం స్కేటింగ్’లో ఆకట్టుకునే విన్యాసాలు ప్రదర్శిస్తున్నాడు. కాళ్లకు చక్రాల బూట్లు ధరించి ‘ఇన్‌లైన్ ఫ్రీస్టయిల్’ విభాగంలో అదిరే స్టెప్స్ వేస్తూ, క్రీడా లక్ష్యాన్ని చేరుకునే తీరు చూపరులను ఆకట్టుకుంటుంది.

సేలం స్కేటింగ్ అంటే..

★ సేలం స్కేటింగ్ ఇన్‌లైన్ ఫ్రీస్టయిల్ విభాగంలో ‘క్లాసిక్, స్పీడ్, పెయిర్’ స్కేటింగ్‌లు ఉంటాయి. క్రీడాకారులు ఎంపిక చేసుకున్న విధానంలో స్కేటింగ్ చేయాల్సి ఉంటుంది. జషన్ తిరునివాస్ క్లాసిక్‌లో పతకాలు సాధిస్తున్నాడు. ★ క్లాసిక్ విభాగంలో మూడు లైన్లు ఉంటాయి. మొదటి లైన్‌లో 14 కోన్స్ ఉంటాయి. కోన్‌కి కోన్‌కి మధ్య 120 సెంటీమీటర్ల దూరం ఉంటుంది. రెండో లైన్‌లో 20 కోన్స్ ఉంటాయి. వాటి మధ్య 80 సెంటీమీటర్ల దూరం ఉంటుంది. మూడో లైన్‌లో మరో 20 కోన్స్‌ను 50 సెంటీమీటర్ల దూరంలో ఉంచుతారు. ప్రతి లైన్‌కు మధ్యలో రెండు మీటర్ల దూరం ఉంటుంది. ★ క్రీడాకారులు 2 నిమిషాల 05 సెకన్లలో ఏ ఒక్క కోన్‌ని టచ్ చేయకుండా, మ్యూజిక్‌కు అనుగుణంగా విన్యాసాలు చేస్తూ... కోన్స్ మధ్యలోంచి దూసుకెళ్లాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలో ఎవరు లక్ష్యానికి చేరుకుంటారో వారినే విజేతలుగా ప్రకటిస్తారు.

ఇదీ ప్రతిభ

★ ఇప్పటి వరకు జాతీయస్థాయిలో రెండు స్వర్ణాలు, రాష్ట్రస్థాయిలో మూడు స్వర్ణాలు, ఓ రజతం, జిల్లాస్థాయిలో రెండు స్వర్ణాలు, మూడు రజత పతకాలు గెలుపొందాడు. ★ ఇటీవల నగరంలోని శివాజీపార్కులో, గత ఏడాది చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ★ తల్లిదండ్రులు చిరంజీవి, వరలక్ష్మి, కోచ్ చిట్టిబాబు ప్రోత్సాహంతో రెండేళ్ల నుంచి కఠోర సాధన చేస్తున్నానని, భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపి పతకం సాధిస్తానని జషన్‌తిరునివాస్ తెలిపాడు.

ఫార్మా బస్సులు.. జనం బెంబేలు..!

పాతగాజువాక కూడలిలో రద్దీ

గాజువాక, న్యూస్‌టుడే

జాతీయ రహదారి పాతగాజువాక కూడలిలో శనివారం మధ్యాహ్నం ఫార్మా బస్సులు పోటాపోటీగా రాకపోకలు సాగించడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు బెంబేలెత్తిపోయారు. ప్రధాన కూడలి మలుపులో బస్సులు ఒకదానితో మరొకటి పోటీ పడుతూ... వేగంగా యూటర్న్ తీసుకోవడంతో ఇతర వాహనాలు ముందుకెళ్లలేక నిలిచిపోయాయి. రోజూ ఇదే పరిస్థితి ఉంటున్నా... గాజువాక ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాత గాజువాక కూడలి, శ్రీనగర్‌తో పాటు, పంతులుగారిమేడ వద్ద ఫార్మా, ఇతర సంస్థలకు చెందిన ఉద్యోగుల బస్సులకు స్టార్టింగ్, ఎండింగ్ స్టేజీలు ఉన్నాయి. దీంతో గంపగుత్తగా బస్సులు పోటీపడి పరుగులు తీస్తున్నాయి. బస్సుల దూకుడుతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

23 నుంచి జిల్లా స్థాయి నృత్య పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరానికి చెందిన స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి సీతమ్మధార శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో జిల్లాస్థాయి నృత్యపోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు రామేశ్వరి తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోటీల గోడపత్రిక విడుదల చేశారు. 12ఏళ్లలోపు వారికి జూనియర్స్ విభాగంలో, ఆపై వయసు వారికి సీనియర్స్ విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల కళాకారులు డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

12న సంప్రదాయ క్రీడా పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఆదేశాలతో 12న పాండురంగాపురం సమీప డీఎస్‌ఏ ఇండోర్ హాల్‌లో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయట్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ పోటీల గోడపత్రిక, సెల్ఫీ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఎండీ.రమేష్‌కుమార్, ఎస్‌జీఎఫ్ఐ సభ్యులు ఎన్.ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

నేవీ అడ్మిరల్ ఈఎన్‌సీ సందర్శన

భారత నేవీ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠికి జ్ఞాపిక అందిస్తున్న ఈఎన్‌సీ చీఫ్ వైస్‌అడ్మిరల్ సంజయ్‌భల్లా

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ఇటీవల తూర్పు నావికాదళాన్ని సందర్శించారు. కమాండులోని నేవల్ యూనిట్లలో యుద్ధనౌకలు, జలాంతర్గాముల మరమ్మతులు, ఫ్లీట్ నిర్వహణ సామర్థ్యం తదితర అంశాలపై ఆయా యూనిట్ల అధికారులతో సమీక్షించారు. వచ్చే నెల ఈఎన్‌సీ ముఖ్య కేంద్రం విశాఖపట్నం సాగర తీరాన జరపనున్న బహుళపక్ష నౌకాదళ (మిలాన్-2026) విన్యాసాలు, అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్)ల ఏర్పాట్లు, సన్నద్ధత అంశాలను ప్రస్తావించారు. ఈఎన్‌సీ సందర్శనలో భాగంగా ఆయనకు కమాండు చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా జ్ఞాపికను అందజేశారు.

అప్రమత్తతతో సైబర్ నేరాల నియంత్రణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, సైబర్ నేరాల నియంత్రణకు సహకరించాలని సీపీ శంఖబ్రతబాగ్చీ సూచించారు. శనివారం నగర పోలీస్ కమిషనరేట్‌లో విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సీపీ పాల్గొన్నారు. డిజిటల్ యుగంలో ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల నియంత్రణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు వీసీఎస్‌సీ బృందం క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. సభ్యులు సీమా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

రెండు ఇండిగో విమానాలు రద్దు..

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: ఇండిగో సంస్థలో నెలకొన్న సంక్షోభం ఇంకా విమాన ప్రయాణికులను వెంటాడుతోంది. శనివారం ఉదయం రాకపోకలు సాగించాల్సిన బెంగళూరు-విశాఖపట్నం (6ఇ 217, 218), రాత్రికి రాకపోకలు సాగించాల్సిన హైదరాబాద్-విశాఖపట్నం (6ఇ 6285, 6286) విమానాలు రద్దు చేసినట్లు విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ మేనేజర్ చాణిక్య తెలిపారు. ★ కర్నూలు - విశాఖపట్నం (6ఇ 7177) విమానం విశాఖకు చేరుకుంది. తిరుగు ప్రయాణంలో విమానంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. దాంతో కర్నూలు వెళ్లాల్సిన (6ఇ7178) విమానం ఒక్కరోజు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. పండగ నేపథ్యంలో ఆకస్మికంగా విమానాల రద్దుతో పలువురు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

(c) eenadu

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్- సైక్ సిద్దార్థ
రాములమ్మ- శంబాలా
తాతా- రాజాసాబ్
సప్తగిరి- రాజాసాబ్

రంగవల్లుల పోటీలకు ఆహ్వానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రెస్ క్లబ్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని ఈనెల 13న భీమిలి బీచ్ ఫైలాన్ వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిగా మిక్సీ, ద్వితీయ బహుమతిగా వెట్ గ్రైండర్, తృతీయ బహుమతిగా రైస్ కుక్కర్‌తో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు 7386956633, 9441778062 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

భీమిలి

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పీఎంపాలెం, న్యూస్‌టుడే: ?: సినీ పోలీస్(మధురవాడ) ఎదురుగా ఉన్నపరిసరాల్లో వీధిదీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. -క్రాంతి ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -సాయిరాం, విద్యుత్ ఏఈ

?: ఫ్రేమ్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. -స్థానికులు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: మిథిలాపురి వుడాకాలనీ(మధురవాడ)లో ఎదురుగా శివాలయం రోడ్డులో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. - స్థానికులు ✓: పరిశీలించి శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: సాంకేతిక కళాశాల(పీఎంపాలెం) దారిలో స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - పీఎంపాలెంవాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పీఎంపాలెం, ట్రాఫిక్ పోలీసులు

?: జూ పార్కు (సాగర్‌నగర్) ఎదురుగా ఉన్న సముద్రపు ఒడ్డున అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. - సాగర్‌నగర్‌వాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. - ఆరిలోవ గస్తీ పోలీసులు

అంతెత్తున మెట్లు.. ఎక్కలేక ఇక్కట్లు

కొమ్మాది, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకొచ్చిన సచివాలయాలు చాలా చోట్ల బహుళ అంతస్తుల్లో కొనసాగుతున్నాయి. దీంతో వృద్ధులు, దివ్యాంగులు మెట్లు ఎక్కలేక అవస్థలు పడుతున్నారు. పైగా ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ధ్రువపత్రాలు వంటి సేవలు పొందేందుకు నిత్యం ప్రజలు సచివాలయాలకు వస్తుంటారు. వీటిని కింద ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు 'పీజీఆర్ఎస్'లో ఫిర్యాదులు చేసినా స్పందన లేదని పలువురు చెబుతున్నారు.

■ పరిపాలనా సౌలభ్యం కోసం ఇటీవల నియోజకవర్గాల వారీగా జోనల్ కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా జోన్-2 కార్యాలయాన్ని మధురవాడ జోనల్ కార్యాలయంగా నామకరణం చేశారు. ఇందులో 5, 6, 7, 8, 98 వార్డులను చేర్చారు. ఈ జోనల్ పరిధిలో 61 సచివాలయాలుండగా సుమారు 17 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఆయా యజమానులకు జీవీఎంసీ ప్రతి నెలా రూ.3,06,945 చెల్లిస్తుంది. మిగతావి ప్రభుత్వ, సామాజిక భవనాలు, మినీ కల్యాణమండపాల్లో సచివాలయ కార్యకలాపాలు సాగుతున్నాయి.

బొట్టవానిపాలెం చెరువు వద్ద అద్దె భవనంలో రెండు, మూడు అంతస్తుల్లో ఉన్న రెండు సచివాలయాలు

■ నానా అవస్థలు పడుతూ..: బొట్టవానిపాలెం చెరువు వద్ద బహుళ అంతస్తులో 70, 71 సచివాలయాలు రెండు, మూడు అంతస్తుల్లో ఉన్నాయి. రేవళ్లపాలెంలో 43, మిథిలాపురి వుడాకాలనీ సమీపంలో ఎన్‌జీవోఎస్‌కాలనీలో 56 సచివాలయాలు రెండో అంతస్తులో, పరదేశిపాలెంలో 51, మిథిలాపురివుడాకాలనీ రోడ్‌లో 55, నగరంపాలెం రోడ్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో 66, సింహపురి లే-అవుట్‌లో 22 సచివాలయం మొదటి అంతస్తుల్లో ఉన్నాయి. దీంతో సచివాలయాలకు వెళ్లే వృద్ధులు, దివ్యాంగులు అవస్థలు పడుతున్నారు. పై అంతస్తులో ఉండే సచివాలయాలకు ఇబ్బంది పడుతూ మెట్లు ఎక్కినా.. అక్కడికి వెళ్లాక కూర్చోవడానికి కనీసం కుర్చీలు ఉండవు. తాగేందుకు నీళ్లు దొరకవు. మరుగుదొడ్లు సైతం అందుబాటులో లేవని చెబుతున్నారు.

ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేస్తాం..: అద్దె భవనాల్లో ఒకటి, రెండు, మూడు అంతస్తుల్లో ఉన్న అన్ని సచివాలయాలను ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటుచేసే ప్రక్రియను త్వరలో చేపడతాం. ఇటీవల కమిషనర్ కేతన్‌గార్గ్ ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండగ తర్వాత ఆయా సచివాలయాలను ప్రభుత్వ భవనాల్లో కిందనే సేవలందేలా చూస్తాం. - అయ్యప్పనాయుడు, జెడీ, జోన్-2

ఎట్టకేలకు భవన నిర్మాణ పనుల ప్రారంభం

విద్యుత్తు పనులు చేపడుతున్న సిబ్బంది

కొమ్మాది, న్యూస్‌టుడే: గురుకులాలకు మంజూరై రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ సముదాయాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటోంది. మారికవలస ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా జూనియర్ కళాశాల (బాలికలు), ఐటీ హిల్స్ మార్గంలో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) పాఠశాలలకు కలిపి అన్ని వసతులతో అదనపు భవన సముదాయాల నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వ హయాంలో (2018-19లో) రూ.9 కోట్లు కేటాయించింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక బాలురు సముదాయానికి రూ.1.90 కోట్లు, బాలికల సముదాయానికి రూ.1.20 కోట్లు విడుదల చేసింది. గుత్తేదారు బిల్లులు వస్తాయన్న ఉద్దేశంతో పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోయినా చాలా వరకు పనులు పూర్తి చేశారు. చివరకు మిగతా నిధులు గత ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో న్యాయస్థానాన్ని గుత్తేదారుడు ఆశ్రయించాడు. చివరి దశకు చేరుకున్న పనులు రెండేళ్లుగా నిలిచిపోవడంతో ఆ భవనాలు కాస్త అధ్వానంగా మారాయి. ఇటీవల న్యాయస్థానం గుత్తేదారుడుకు బకాయి బిల్లులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దాంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటీడీఏ పీవో టి.శ్రీపూజ ఆ భవన సముదాయాలను పరిశీలించి గుత్తేదారుడు ఉపేంద్రతో చర్చించి వెంటనే పనులు ప్రారంభించాలని, బకాయి బిల్లులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గత మూడురోజుల నుంచి పనులు మొదలుపెట్టారు. త్వరలో ఆ రెండు సముదాయాల పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని గుత్తేదారుడు తెలియజేశారు.

ప్రశాంతంగా ఆపస్ ఉమ్మడి విశాఖ జిల్లా ఎన్నిక

ఎన్నికైన బృందంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ

కొమ్మాది, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఉమ్మడి విశాఖ జిల్లా ఎన్నికలను శనివారం మధురవాడ క్వాంటమ్ పాఠశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు సవన్నగారి బాలాజీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీటీవీ సుదర్శన్‌పట్నాయక్, సహా అధ్యక్షులుగా ఎం.విశ్వనాథ్ ఎన్నికయ్యారు. అల్లూరి జిల్లా అధ్యక్షులుగా కె.రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.కరుణాకర్, సహాయ అధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా త్రినాథమూర్తి, దోమంగి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. గతంలో ఉన్న జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్‌కుమార్ తిరిగి కొనసాగుతారని, ఉమ్మడి విశాఖ జిల్లా సంఘంలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు మార్పులు, చేర్పులు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి చిన్న చిరంజీవి, పర్యటన కార్యదర్శి ఎం.పి.శ్రీనివాస్, మీడియా కన్వీనర్ గుప్తా, గోపినాథ్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు పనులపై వివాదం

కెనగరపాలెం కూడలిలో శివాజీ విగ్రహం పక్కన వైఎస్సార్ విగ్రహం పెట్టేందుకు అర్ధరాత్రి వేళ పనులు చేస్తున్న దృశ్యం

కెనగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: కెనగరపాలెం కూడలిలో విగ్రహాల ఏర్పాటు అంశంపై ఉద్రిక్తత నెలకొంది. ఇటీవల ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహం పక్కన వైకాపా నేతలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు శుక్రవారం అర్ధరాత్రి పనులు చేయడంతో భాజపా జిల్లా యువమోర్చా అధ్యక్షుడు దోని నాగరాజు సమాచారంతో పోలీసులు వచ్చి పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వం నుంచి విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేనందున ఈ కూడలిలో చట్టవిరుద్ధంగా ఎవరైనా విగ్రహాలు ఏర్పాటు చేస్తే కేసులు పెట్టి అరెస్టు చేస్తామని సీఐ తిరుమలరావు తెలిపారు.

జాతీయ రహదారిలో నిలిచిన వాహనాలు

మధురవాడ, న్యూస్‌టుడే: జాతీయరహదారిపై క్రికెట్ స్టేడియం నుంచి హనుమంతవాక వరకు శనివారం ఉదయం ట్రాఫిక్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంక్రాంతి నేపథ్యంలో నగరంలో దుకాణాలకు వెళ్లే వారు, కొంత మంది సొంతూళ్లకు పయనమవ్వడంతో రహదారిపై కార్లు, ద్విచక్రవాహనాలతో తీవ్ర రద్దీ నెలకొంది. సుమారు గంటకు పైగా ట్రాఫిక్ సమస్య ఎదురవ్వడంతో జాతీయరహదారిపై వాహనాలు నెమ్మదిగా సాగాయి. ఈ నేపథ్యంలో కొంత మంది వాహన చోదకులు రుషికొండ, సాగరనగర్ ప్రాంతాల మీదుగా వెళ్లారు.

ఎండాడ, స్టేడియం మధ్య జాతీయరహదారిపై నిలిచిన వాహనాలు

భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం వితరణ

అన్నప్రసాదం తయారీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఈవో సుజాత, అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న స్వామిని దర్శించుకున్న భక్తులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్నామని సింహాచలం దేవస్థానం ఈవో ఎన్.సుజాత పేర్కొన్నారు. శనివారం ఆమె అన్నప్రసాద భవనంతో పాటు సింహగిరిపై పలు ప్రాంతాలను సందర్శించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. అన్నప్రసాదం తయారీ నాణ్యతలో రాజీ పడవద్దని ఆదేశించారు. ఆన్‌లైన్ టికెట్ల కేంద్రాన్ని తనిఖీ చేసి వేగంగా టికెట్లు జారీ చేయాలని సూచించారు. భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అన్ని విభాగాలు కృషి చేయాలన్నారు. సింహగిరిపై పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలికి చెందిన పాస్టర్స్ షెలోషిప్ క్రిస్టియన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఈ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.జె.మోహన్‌కుమార్ కాటన్, పి.ఎం.జాకబ్ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు జాన్ మోజెస్, సంతోష్ పాల్, జాషువా, బంగార్రాజు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు కొమ్మాది వైఎస్ఆర్‌నగర్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మారికవలస గాయత్రీ విద్యాపరిషత్ మెడికల్ కళాశాల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. వైద్య నిపుణులు డాక్టర్ రవికిశోర్ నేతృత్వంలో 150 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి.కిరణ్‌కుమార్, విశాఖ నగర కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర లీగల్ సెల్ విద్యార్థి కన్వీనర్ సతీష్, రాష్ట్ర కళామంచ్ కన్వీనర్ అమేయ, నాగార్జున, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

21న జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 21న జిల్లా స్థాయిలో ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలల్లోని 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు అయిదు అంశాల్లో రంగోత్సవ్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా భారత స్వాతంత్ర్య సమరయోధులపై చిత్రలేఖనం పోటీలు ఉండగా.. చేతిరాత పోటీల్లో తెలుగు, ఆంగ్లంలో స్ఫూర్తినిచ్చే మంచిమాటలు, సూక్తులు, వ్యాఖ్యలు రాయాలి. వికసిత్ భారత్ అంశంపైన నలుగురు సభ్యులతో రంగోలి పోటీ, జానపద నృత్యం, భారత సంస్కృతి, చరిత్రకు సంబంధించి రోల్ ప్లే పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థి ఒక పోటీలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఇందుకు తమ సామగ్రిని స్వయంగా తెచ్చుకోవాల్సి ఉంటుంది. విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహించనున్నట్లు భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఔత్సాహిక విద్యార్థులను పంపాలన్నారు. ఇక్కడ ప్రథమ స్థానాలు సాధించిన జట్లను ఈనెల 23న విజయవాడ మురళీ రిసార్ట్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. మరిన్ని వివరాలకు 9441465299, 6281571165 నంబర్లను సంప్రదించాలన్నారు.

సహకార సంఘం డివిడెండ్ల పంపిణీ

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: అడివివరం సహకార పరపతి సంఘం వాటాదారులు, డిపాజిట్‌దారులకు డివిడెండ్ల పంపిణీ కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభమైంది. సంఘం ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పాలకవర్గం సభ్యులు డివిడెండ్లు, క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం సభ్యులందరూ కేవైసీ వివరాలు సమర్పించాలని కోరారు. కంప్యూటరీకరణ నేపథ్యంలో తప్పనిసరిగా సభ్యులంతా కేవైసీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేశ్వరరావు, డైరెక్టర్లు కొలుసు గురునాథ్, పాలూరి సూరిబాబు, ఆకుల నాగరాజు, గొంతిన రామకృష్ణ, గేదెల కృష్ణంనాయుడు, మజ్జి ధర్మరాజు పాల్గొన్నారు.

వాటాదారులకు డివిడెండ్లు, క్యాలెండర్లను పంపిణీ చేస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు కర్రి స్వామి, పాలకవర్గం

నేరాల నియంత్రణపై విస్తృత ప్రచారం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: నేరాల నియంత్రణపై భీమిలి పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ కరపత్రాలు, మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా తగరపువలస, చిట్టివలస, సంగివలస ప్రాంతాల్లో శనివారం సాయంత్రం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి క్రైం విభాగం ఎస్ఐ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి స్వస్థలాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉంటూ తమకు ముందస్తు సమాచారాన్ని అందించాలన్నారు. 'లాక్డ్ హౌస్ మానిటరింగు సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్) యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి ఇళ్ల వద్ద, వీధులలో అపార్టుమెంట్‌ల వద్ద పాయింటు పుస్తకాలను ఏర్పాటు చేసి అర్ధరాత్రి పన్నెండు నుంచి రెండు గంటల మధ్య రెండుసార్లు గస్తీ విధుల్లో ఉండే పోలీసులు వచ్చి భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. అదేవిధంగా బీచ్‌రోడ్డు, భీమిలి, తగరపువలస, మజ్జివలస, చిప్పాడ, దాకమర్రి ప్రాంతాలను కలుపుతూ రెండు ప్రత్యేక నేర నిరోధక సంచార బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 8331041615 (భీమిలిస్టేషన్), టోల్‌ఫ్రీ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆయా ప్రాంతాల అపార్టుమెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టివలసలో అవగాహన కల్పిస్తున్న క్రైం ఎస్ఐ శ్రీనివాసరావు

ముగిసిన ఆధ్యాత్మిక సమ్మేళనం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరం (సాగర్‌నగర్)లో ఐదు రోజుల పాటు సాగిన ఆధ్యాత్మిక మహా సమ్మేళనం శనివారంతో ఘనంగా ముగిసింది. మారుమూల ప్రాంతాలకు కృష్ణచైతన్య ఉద్యమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లి విస్తరించాలనే వంటి అంశాలను ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ సంస్థలను నడిపిస్తున్న పలువురు ఆధ్యాత్మిక గురువులు సమ్మేళనంలో చర్చించారు. ముగింపు సందర్భంగా రాధాకృష్ణులు, సుభద్ర బలభద్ర జగన్నాథస్వామి విగ్రహాలను ఆకర్షణీయంగా అలంకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు. ఇస్కాన్ (విశాఖ) అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయి సేవిని తదితర కృష్ణభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో దేవతామూర్తులు

స్పందనకు వందన

ఎండిన కొబ్బరిచెట్టు తొలగింపు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్‌లో ప్రమాదకరంగా ఉన్న ఎండిన కొబ్బరిచెట్టును జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది పర్యవేక్షణలో శనివారం తొలగించారు. ఇక్కడ కొబ్బరితోటలో ఎండిన ఓ చెట్టు ఎప్పుడు ఎవరి మీద పడుతుందో తెలియని ప్రమాదకర పరిణామాలు తలెత్తాయి. దీంతో ఈనెల 6వ తేదీన 'ఎవరిమీద పడుతుందో' శీర్షికతో వెలువడిన కథనానికి స్పందించి ఈ చర్యలు తీసుకున్నారు.

ఏయూ హాకీ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర విశ్వవిద్యాలయాల హాకీ పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళా జట్టును శనివారం ఎంపిక చేశారు. ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి ఎంపికైన క్రీడాకారిణులను అభినందించారు. ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు చెన్నై సత్యభామ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల హాకీ పోటీలలో జట్టు పాల్గొంటుందని తెలిపారు.

ఆచార్య పల్లవితో ఎంపికైన క్రీడాకారిణులు

యువత కోసం ప్రబోధాత్మక లఘు చిత్రాలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: కళాసాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు త్వరలోనే ప్రబోధాత్మక లఘు చిత్రాలను నిర్మిస్తామని సంస్థ అధ్యక్షుడు పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్లో శనివారం సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యేక ఇతివృత్తంతో నిర్మించబోయే లఘుచిత్రంలో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సంఘ కార్యవర్గంలో ఖాళీ అయిన స్థానాల్లో ఉపాధ్యక్షులుగా టి.భీమారావు, కోశాధికారిగా ఎచ్చర్ల హరి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కార్యదర్శులుగా వై.జగన్నాథ స్వామి, పుసులూరి సూరిబాబు, బేతా జోగారావును ఎన్నుకున్నారు. అనంతరం వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే సలహాదారులుగా న్యాయవాది డా.ఎన్.ఎల్.రావు, విశ్రాంత బ్యాంక్ అధికారి బి.చెన్నయ్య శెట్టిలను నియమించారు. ప్రధాన కార్యదర్శి ఎల్.ఆదినారాయణ ఆర్థిక నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు ఆర్.పెదబాబు, ఎం.లక్ష్మణరావు, జి.నూకరాజు, కె.ముత్యాలరావు, కె.ప్రేమానందం పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కొత్తగా ఎన్నికైన సభ్యులు

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

కొమ్మాది, న్యూస్‌టుడే: అత్యధిక విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపునకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సూచించారు. శనివారం పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖకు చెందిన ప్రతినిధులతో పాటు ఆర్‌జేడీ విజయభాస్కర్, డీఈవో ఎన్.ప్రేమకుమార్, సర్వశిక్షా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొంత కాలంగా ఇక్కడ నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. క్రీడామైదానం అభివృద్ధి పనులతో పాటు ఉపాధ్యాయుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణతా శాతం, క్రమశిక్షణ, విద్యార్థుల హాజరుశాతం తదితర వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. మధ్యాహ్నభోజనం, క్రమశిక్షణ, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై నిశితంగా పరిశీలనకు ఉపాధ్యాయులంతా బృందాలుగా ఏర్పడ్డారని, సంక్రాంతి సెలవుల తర్వాత దీనిని అమలు చేయనున్నారని తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ అచ్యుతరావు అధికారులకు తెలియజేశారు. తల్లిదండ్రుల కమిటీ బృందం సైతం అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. ఎంఈవో రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అధికారులు

నేటి నుంచి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

కొమ్మాది, న్యూస్‌టుడే: పల్లె వాతావరణం ప్రతిబింబించే మధురవాడ శిల్పారామం (జాతర)లో నేటి నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నామని పరిపాలనాధికారి **సి.రమేష్ రెడ్డి** పేర్కొన్నారు. 11న నృత్యభారతి డాన్స్ అకాడమీ, 12న సరస్వతి నృత్యకళామందిరం, 13న జోష్ డాన్స్ అకాడమీ, 14న మీనాక్షి కూచిపూడి డాన్స్ అసోసియేషన్, 15న శ్రీసిద్ధేంద్రయోగి నాట్యాలయం, 16న కళారాధన డాన్స్ ఇన్‌స్టిట్యూట్ కళాకారులచే ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 9 వరకు అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన ఉంటుందన్నారు. చేనేత కళాకారులు రూపొందించిన ఉత్పత్తులను తిలకించి కొనుగోలు చేసి ఆదరించాలన్నారు.

ఆకట్టుకున్న వస్త్రధారణ.. అలరించిన నృత్యాలు

చిన ఉప్పాడ జిల్లా పరిషత్తు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సంగివలస అనిట్స్ కళాశాలలో..

తగరపువలసలోని శ్రీ సాయిరవీంద్ర పాఠశాలలో..

పీఎంపాలెం సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాలలో..

నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. అధ్యాపకులంతా సంప్రదాయ దుస్తులు ధరించి భోగిమంట వెలిగించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల కోలాహలంతో పల్లె వాతావరణం ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. నృత్యాలతో అలరించారు. - న్యూస్‌టుడే బృందం

గీతం డీమ్డ్ వర్సిటీలో..

గోస్తనీ విద్యాపీఠ్ హైస్కూల్లో..

భీమిలి సన్‌స్కూల్లో బాలుర కర్రసాము ప్రదర్శన

తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో భోగిమంట వద్ద విద్యార్థులు, అధ్యాపకులు

భీమిలి సన్‌స్కూల్లో గంగిరెద్దుల ప్రదర్శన

రేవళ్లపాలెంలోని శ్రీనివాస్ పాఠశాలలో..

(c) eenadu

విశాఖ తూర్పు

శాఖాహారంతో ఆరోగ్య జీవనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: శాఖాహారం రోజువారీ జీవితంలో ఆహారసకు ఆచరణాత్మక రూపమని జాతీయ శాఖాహార ఉద్యమ వ్యవస్థాపకులు ఆచార్య శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎంవీపీకాలనీలోని సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన జీవనానికి శాఖాహారాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ శాఖాహారం శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక శాంతి, సామాజిక సమతుల్యతకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అభిషేక్ పాల్గొన్నారు.

ఆచార్య శ్రీనివాస్‌కు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ అభిషేక్

జాతీయ కవితల పోటీలకు ఆహ్వానం

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితి 46వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ వచన కవితల పోటీలు నిర్వహించనున్నట్లు సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ తెలిపారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5000, రూ.3000, రూ.2000, ప్రోత్సాహక బహుమతుల కింద 3 కవితలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కవి ఒక కవిత మాత్రమే పంపాలని, కుల, మత, రాజకీయ ప్రస్తావన ఉండరాదన్నారు. ఈనెల 31వ తేదీలోగా పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు 9848070084 చరవాణిలో సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 22వ వార్డు సిద్ధార్థనగర్‌లో చెత్త పోగులు పేరుకుపోయాయి. పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడంలేదు. – ప్రసాదరావు, సిద్ధార్థనగర్ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు రామకృష్ణాపురం కాలువల్లో మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – నూర్జహాన్ బేగం, రామకృష్ణాపురం. ✓: సిబ్బందిని పంపించి కాలువల్లో పూడిక తీయిస్తాం. – కల్యాణ్, శానిటరీ సూపర్‌వైజర్.

సుందర్‌నగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పదోవార్డు సుందర్‌నగర్‌లో వారం రోజుల నుంచి కుళాయిల్లో నీరు సన్నటి ధారగా వస్తోంది. –లలిత, స్థానికులు ✓: కుళాయిలు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెంలో తరచూ భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. – గరికిన రాజు, జోడుగుళ్లపాలెం. ✓: యూజీడీకి మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాస్, ఏఈ.

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు శివాజీపాలెం గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: డాక్టర్స్ కాలనీ రామ్‌రాజ్ పార్కు వద్ద చెత్త పేరుకుపోయిందని ఈనెల 7న 'ఈనాడు'లో వచ్చిన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. శనివారం ఉదయం సిబ్బంది సహాయంతో చెత్తను తొలగించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక నుంచి పాతపందుల ఫారం వరకు కొండవాలులో ఇటీవల దోమలు బాగా వృద్ధి చెందాయని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి మంగరాజు స్పందించారు. సిబ్బందితో ఫాగింగ్ చేయించి దోమల నివారణ చర్యలు చేపట్టారు.

గురుకుల విద్యార్థీ.. 'జేఈఈ'భవ..!

◆ 46 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ
◆ సీనియర్ అధ్యాపకులతో బోధన

ఆరిలోవ, న్యూస్‌టుడే

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ ఏడాది నుంచి జేఈఈ మెయిన్, నీట్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఎంపిక చేసిన గురుకుల పాఠశాలల్లో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలను ఎంపిక చేశారు. అక్టోబరు నుంచి ఇక్కడ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జనవరి 21 నుంచి ప్రారంభం కానున్న జేఈఈ మెయిన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రస్తుతం ప్రతి రోజు నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు.

గురుకులంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు.

శిక్షణ ఎలా ఇస్తున్నారంటే..: ఆన్‌లైన్ పరీక్ష కావడంతో విద్యార్థులు తడబడకుండా కంప్యూటర్లపై శిక్షణ ఇస్తున్నారు. అలాగే కీలకమైన సమయపాలనపై దృష్టి పెట్టారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి కఠిన ప్రశ్నలను అభ్యాసం చేయిస్తున్నారు. నెగిటివ్ మార్కులు ఉండటంతో ఒక్క ప్రశ్నకు తప్పు సమాధానం రాసినా మార్కులు కోల్పోయే అవకాశం ఉందని విద్యార్థులకు సూచనలు చేస్తున్నారు. 'పరీక్షలంటే భయం, ఒత్తిడికి గురికాకుండా (స్ట్రెస్ ఫ్రీ మేనేజ్‌మెంట్) జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తెల్లవారుజామున 4.30గంటలకు నిద్రలేపుతున్నాం. చలి, మంచు కారణంగా వసతిగృహంలోనే వాయామం, తేలికపాటి ఆసనాలు, ధ్యానం చేయిస్తున్నామ'ని ప్రిన్సిపల్ మురళీ తెలిపారు. ముఖ్యంగా పోషకాహారం, నిద్ర, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు.

సంక్రాంతి సెలవులు రద్దు..: ఉత్తరాంధ్ర జిల్లాల్లోని గురుకులాల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల్లో 60 మందిని ఈ శిక్షణకు ఎంపిక చేశారు. జేఈఈ మెయిన్‌కు 46, నీట్‌కి 14మంది తర్ఫీదు పొందుతున్నారు. ఇందులో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల్లోని మన్యం ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. కార్పొరేట్ కళాశాలలకు చెందిన సీనియర్ అధ్యాపకులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుని శిక్షణ ఇప్పిస్తున్నారు. నారాయణ విద్యా సంస్థలు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఇచ్చామని ప్రిన్సిపల్ తెలిపారు. నీట్, జేఈఈ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సంక్రాంతి సెలవులు రద్దు చేశామన్నారు. అధ్యాపకులకు కూడా సెలవులు ఇవ్వలేదని, సంక్రాంతి సంబరాలు గురుకులంలోనే ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

కేంద్రీయ సైనిక్‌బోర్డు, రాజ్య సైనిక్ బోర్డులతో ఐఐఎం ఒప్పందం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) శనివారం న్యూ దిల్లీ కేంద్రీయ సైనిక్ బోర్డు, పశ్చిమబెంగాల్ రాజ్య సైనిక్ బోర్డులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఐఐఎం డీన్, కార్యదర్శి ఎస్.పి. రవీంద్ర, ఐఐఎం డైరెక్టర్ జనరల్ వి.కృష్ణమోహన్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా సైనిక సంక్షేమం, కార్పొరేట్ మేనేజ్‌మెంట్ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తున్నామన్నారు. వెటరన్స్ ప్రపంచ వాతావరణంలో రాణించడానికి అవసరమైన విద్యా అర్హతలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డిఫెన్స్ ప్రోగ్రాం అడ్వైజర్ డాక్టర్ జలీల్‌కుమార్ మహంతి, రాజ్యసైనిక్ బోర్డు కార్యదర్శి కల్నల్ పార్థప్రతీమ్ పాల్, ఏయూ మాజీ వీసీ కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద కుదుర్చుకుంటున్న రవీంద్ర తదితరులు

ఆప్కోలో దుస్తుల కొనుగోలుపై రాయితీ

వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణకు బొకే అందిస్తున్న ఆప్కో అధికారులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సిరిపురం వీఎంఆర్‌డీఏ ఆవరణలోని ఆప్కో షోరూంలో దుస్తుల కొనుగోలుపై రాయితీ ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీఎంఆర్‌డీఏ సెక్రటరీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం సిరిపురం షోరూమ్‌లో ఆయన రాయితీ దుస్తుల విక్రయాలను ప్రారంభించారు. ఆప్కో జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు అన్ని ఆప్కో షోరూంలలో క్రిస్మస్ నుంచి 40 శాతం రాయితీపై దుస్తులను విక్రయించినట్లు చెప్పారు. సిరిపురం షోరూంలో ఎంపిక చేసిన దుస్తులపై 60శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. మేనేజర్ రమణమూర్తి పాల్గొన్నారు.

పీఎంయూవై లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేత

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు ఆరిలోవ, తోటగరువు ప్రాంతంలోని పేద మహిళలకు శనివారం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకానికి ఎంపికైన 80 మంది మహిళలకు గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, రబ్బరు ట్యూబ్ ఉచితంగా అందజేశామని సవేరా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఒమ్మి నిర్మలకుమారి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న ఒమ్మి సన్యాసిరావు, నిర్మల కుమారి

సేవా మార్గం.. ఆక్రమణలమయం

పెదగదిలి సేవామార్గంలో నిలిచిన వాహనాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు పెదగదిలి, చినగదిలి కొండవాలు ప్రాంతంలోని సేవా మార్గం ఆక్రమణలతో నిండిపోయింది. ఆక్రమణలతో పాటు ఆ మార్గం ఇరుకుగా మారి రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే ట్రాఫిక్ నిలిచిపోతోంది. శనివారం సాయంత్రం రోగిని విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్తున్న 108 అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. సేవామార్గంలో ఒకవైపు వాహనాలు నిలుపుతున్నారు. నడకదారిలో వాహనాలు, దుకాణాలతో నడిచే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ యంత్రాంగం స్పందించి సేవామార్గంలో ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

'నాడు..నేడు' తడ'బడి'

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : తొమ్మిదోవార్డు పరిధి సంజీవనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తగినన్ని గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో 'నాడు-నేడు' పథకంలో రెండు తరగతి గదుల నిర్మాణం ప్రారంభించారు. నిధులు విడుదల కాకపోవడంతో గుత్తేదారు పనులను మధ్యలో నిలిపేశారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గదులు సరిపోక విద్యార్థులు వరండాలోనే కూర్చుని చదువుకుంటున్నారు. రెండు ఉపాధ్యాయ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. తరగతి గదుల నిర్మాణం పూర్తిచేసి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వరండాలో కూర్చున్న విద్యార్థులు

లక్ష్మీనారాయణులకు విశేష పూజ

ఇందిరానగర్(విశాలాక్షినగర్) న్యూస్‌టుడే : పదోవార్డు వెటర్నరీకాలనీలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం లక్ష్మీనారాయణులకు విశేషపూజలు నిర్వహించారు. స్వామి వార్లను విశేషంగా అలంకరించి పాశురం విన్నపించారు. సాయంత్రం గోదాదేవి కృష్ణ భక్తిపై ఆధ్యాత్మిక ప్రవచనం, పురవీధులలో స్వామి వారి పల్లకీ ఊరేగించి ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రామానుజ సత్యదాసు, నిర్మల, రామకృష్ణ, దొంత రమణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వెటర్నరీకాలనీలోని లక్ష్మీనారాయణ స్వామి

వేణుగోపాలస్వామి ఆలయంలో కూడారై ఉత్సవం

ఆరిలోవ, న్యూస్‌టుడే: తోటగరువు రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం మేలుకొలుపు సేవ, తిరుప్పావై పాశుర విన్నపం జరిగింది. అనంతరం కూడారై ఉత్సవం నిర్వహించామని, ఈ సందర్భంగా స్వామి వారికి 108 గిన్నెలతో పాయసం నివేదించి విశేష పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అనాథ మృతదేహానికి మూడో పట్టణ ట్రాఫిక్ పోలీసులు శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈనెల 4న రేసపువానిపాలెం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వృద్ధుడు గాయపడగా స్థానికులు కేజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న అతను ఈనెల 8న మృతి చెందారు. బంధువులు వస్తే అప్పగించడానికి మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచారు. ఎవరూ రాకపోవడంతో సీఐ అమ్మినాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ ధనుంజయనాయుడు, సిబ్బంది, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి మురళీ శనివారం జ్ఞానాపురం శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

నత్తనడకన కల్వర్టు పనులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆరిలోవ పోలీస్‌స్టేషన్ ప్రారంభించి రెండేళ్లు అవుతున్నా స్టేషన్‌కు రహదారి మాత్రం ఇంకా సాకారం కాలేదు. విమ్స్ ఆసుపత్రి గేటు నుంచి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం పడినా బురదగా మారుతోంది. ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణం చేపట్టినా పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏడాదిన్నరగా కల్వర్టు నిర్మాణం కొనసాగుతూనే ఉంది. దీంతో స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణం పనులు వేగవంతం చేసి రోడ్డును వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరిలోవ పోలీస్‌స్టేషన్ వద్ద కల్వర్టు పనులిలా

మంగళవారం రైతుబజారు పనిచేస్తుంది..

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ రైతుబజారుకు ఈ మంగళవారం సెలవును రద్దు చేశారు. సంక్రాంతి నేపథ్యంలో రైతుబజారు తెరిచే ఉంటుందని, రైతులు కూరగాయలు తెచ్చి అమ్ముతారని ఎస్టేట్ మేనేజరు టి.వై.నాయుడు తెలిపారు. అలాగే సంక్రాంతి రోజున రైతుబజారు తెరిచే ఉంటుందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనులపండువగా ధనుర్మాస ఉత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శనివారం వేంకటేశ్వరస్వామిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆంజనేయస్వామిని మొక్కజొన్న పొత్తులతో, సుబ్రహ్మణ్యస్వామిని కర్పూరంతో అలంకరించారు. వెంకోజీపాలెంలోని సీతారామ ఆలయంలో వెలసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామిని, ఎంఎంటీసీకాలనీలోని త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్లను విశేషంగా అలంకరించారు.

సెక్టార్-6లో వేంకటేశ్వర స్వామికి అలంకరణ

మొక్కజొన్న పొత్తులతో ఆంజనేయస్వామికి..

అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

భోగి రోజున గోదారంగనాథుల కల్యాణోత్సవం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మేలుకొలుపు సేవ, నిత్య పూజలు, 26వ పాశుర విన్నపం, గోదాదేవి పూజలు జరిగాయి. భోగి పండగ రోజున గోదారంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించనున్నామని, ఈ మేరకు శనివారం స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా అలంకరించి విశేష పూజలు నిర్వహించామని ఆలయ ధర్మాచార్యులు పి.వి.నరసింహాచార్యులు తెలిపారు. స్వామివారు శనివారం నరసింహస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

నరసింహస్వామిగా శ్రీనివాసుడు

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. శనివారం ఎంపీ భరత్ లబ్ధిదారులకు మంజూరుపత్రాలు, చెక్కులను పంపిణీ చేశారు. 12మందికి మొత్తం రూ.11,95,554 విలువైన చెక్కులను అందజేశారు. ఎస్.కోట, భీమిలి, ఉత్తరం, తూర్పు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులు వీరిలో ఉన్నారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ద్వారా సాయం అందిస్తున్నారని శ్రీభరత్ తెలిపారు.

లబ్ధిదారులతో ఎంపీ శ్రీభరత్, తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీలోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుంకరి ముత్యాలమ్మ(కేఆర్ఎం కాలనీ)కి రూ. 3,62,764 సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, పల్లా ఉమారాణి, జి.అప్పన్న, మొల్లి శంకర్, పైడిశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మంజూరుపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

ఘనంగా సంక్రాంతి సంబరాలు

వన్‌వరల్డ్ స్కూల్ వేడుకల్లో విద్యార్థులు, సిబ్బంది

ఎంవీపీకాలనీ ఐఐఏఎం బిజినెస్‌స్కూల్‌లో..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ వన్‌వరల్డ్ స్కూల్లో శనివారం ఉదయం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడానికి భోగి మంటలు వేయడంతో పాటు పిండి వంటలు చేయడం చేయించారు. పాఠశాల వాతావరణాన్ని పల్లె వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. పాఠశాల డైరెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి, ప్రిన్సిపల్ మెహర్ బేగం, పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీలోని ఐఐఏఎం బిజినెస్‌స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దస్తులు ధరించి సందడి చేశారు. హరిదాసు కీర్తనలు, బసవన్నల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఆవరణను అలంకరించారు. ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగ అధ్యక్షురాలు గీత, నిర్వాహకులు సుంకరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం ఎంవీపీకాలనీలోని సత్యసాయి విద్యా విహార్ ప్రేమసదన్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సత్యసాయి మహిళా విభాగం, మహిళా సేవాదళ్ సభ్యులు, బాలవికాష్ విద్యార్థినులు పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయానికి ముగ్గులు చిహ్నంగా నిలుస్తున్నాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

సత్యసాయి ప్రేమసదన్‌లో ముగ్గుల పోటీలు

ఆలయ ప్రాంగణంలో చురుగ్గా అభివృద్ధి పనులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురం గోశాల ప్రాంగణంలోని సూర్యనారాయణ స్వామి విగ్రహం ఉన్న ప్రాంతాన్ని సింహాచలం దేవస్థానం పాలకమండలి అభివృద్ధి చేస్తోంది. విగ్రహం దగ్గరకు వెళ్లే మార్గం ఇరుకుగా మారడంతో మరో రోడ్డు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు సూర్యనమస్కారాలు చేసుకునేందుకు ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్త తొలగించి చదును చేయిస్తున్నామని వార్డు కార్పొరేటర్ కె.సునీత తెలిపారు. ఈ నెల 25న రథసప్తమికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

సూర్యనారాయణ స్వామి విగ్రహ ప్రాంగణంలో పనులు

మొక్కల సంరక్షణ గాలికి..

ఏయూ మైదానంలో మొక్క ఇలా..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పచ్చదనం పరిరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. 2024 ఆగస్టు 21న అప్పటి ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు, ఎంపీ శ్రీభరత్ ఆధ్వర్యంలో సుమారు 2వేల మొక్కలను నాటించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రహదారి వెంబడి రెండు వైపులా మొక్కలను నాటి రక్షణగా కంచె వేశారు. అలాగే నీటి సౌకర్యం కల్పించారు. ఈ మొక్కలు నాటిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ, సీఐఐ భాగస్వామ్య సదస్సు ఇక్కడ జరిగాయి. ఆయా సందర్భాల్లో మొక్కలు సురక్షితంగా ఉన్నాయి. ఇటీవల డ్వాక్రా సదస్సు, జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం, తాజాగా సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయి. ఆయా కార్యక్రమాల కోసం టెంట్‌లు వేసే కార్మికులు మొక్కల కొమ్మలు నరికివేసినట్లు స్థానికులు గుర్తించారు. కంచె కూడా పాడైంది. అయినా ఏయూ అధికారులు పట్టించుకోలేదు.. ఏయూలో ప్రత్యేకంగా బ్యూటిఫికేషన్ సిబ్బంది ఉన్నా కనీసం గడ్డి తొలగించడం లేదని, మొక్కలను నీరు కూడా అందించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏయూ అధికారులు స్పందించి మొక్కలను సంరక్షించాలని కోరుతున్నారు.

అప్రమత్తత లేకపోతే 'తల'పోటే..!

ఏయూ ఎన్ఎస్ఎస్ భవనం వద్ద..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ భవనం వద్ద కేబుల్ వైరు ప్రమాదకరంగా మారింది. ఇది రహదారిని దాటుతూ ఒకవైపు నుంచి మరో వైపునకు వెళుతోంది. రెండో వైపున ఒక స్తంభానికి ఉన్న సీసీ కెమేరాకు దీన్ని అమర్చారు. ఈ కేబుల్ తక్కువ ఎత్తులో ఉండడంతో తలకు తగులుతుందేమోనని చోదకులు భయపడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వాహనాలకు తగిలే అవకాశం ఉంది. తీగను కాస్త ఎత్తులో కట్టాలని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి..

ఏయూ హాకీ జట్టు ఎంపిక

ఏయూ సమాచారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర విశ్వవిద్యాలయాల హాకీ పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళా జట్టును శనివారం ఎంపిక చేశారు. ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి ఎంపికైన క్రీడాకారిణులను అభినందించారు. ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు చెన్నై సత్యభామ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల హాకీ పోటీలలో జట్టు పాల్గొంటుందని తెలిపారు.

ఆచార్య పల్లవితో ఎంపికైన క్రీడాకారిణులు

ఆకట్టుకున్న త్యాగరాజస్వామి కీర్తనలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజస్వామి ఆరాధనట్రస్టు, విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదోరోజు శనివారం కళాకారులు త్యాగరాజస్వామి కీర్తనలను ఆలపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కచేరీలు జరిగాయి. కార్యక్రమంలో మొత్తం 202మంది కళాకారులు పాల్గొన్నారు. పది నిమిషాల కచేరీలు 69, 30 నిమిషాల కచేరీలు 7, మొత్తం 76 కచేరీలు జరిగాయి. కార్యక్రమంలో కళాభారతి నిర్వాహకులు జీఆర్కేప్రసాద్ (రాంబాబు), ఎం.ఎస్.ఎన్.రాజు, సుసర్ల రాంగోపాల్, పైడా కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

నిర్యాణం

మా తండ్రిగారైన గుళ్ళపల్లి వేణు గోపాల రావు గారు 03-01-2026 అనగా పుష్య బహుళ పాడ్యమి శనివారం రా॥ 10.24 నిమిషాలకు స్వర్గస్తులైనారు. కావున ధర్మోదకాలు 12-01-2026, సోమవారం ఉ॥ 9:00 నుండి 11:00 వరకు షోడసం, సపిండీకరణం 13-01-2026 మంగళవారం ఉ॥ 8:00 - 10:00 మాసికం మరియు వైకుంఠ సమారాధన 14-01-2026 బుధవారం ఉ॥ 11:00 - 2:00 వరకు జరుగునని తెలియజేయుటమైనది.

శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ గుళ్ళపల్లి వేణు గోపాల రావు గారు

మరణం: 03-01-2026

కుమారులు: వెంకట రమణ మూర్తి, చంద్రశేఖర్

కుమార్తె: ఉష కామేశ్వరి

కార్యస్థలం: మా స్వగృహం 31, దసపల్లా హిల్స్, విశాఖపట్నం - 530003. ఫోన్: 9866102371

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శనివారం సహస్ర తులసీదళార్చన శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం అమ్మవారికి 16 కిలోల తులసీదళాలు, పుష్పాలు నివేదించి పూజాదికాలు నిర్వహించారు. ఆయా పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్ రఫా ఆసుపత్రి మార్గంలో యూజీడీ లీకేజీతో దుర్వాసన వెదజల్లుతోంది. – గోవింద్ ✓: మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తాం. – రహీం, యూజీడీ ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 ఎగువ ప్రాంతంలో వ్యర్థాలు తరలించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. – రవీంద్ర ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – సుధాకర్, 50వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 36వ వార్డు తెలుకలవీధిలో మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో పూడిక వ్యర్థాలు పేరుకుపోయి, నీరంతా రోడ్లపైకి చేరుతోంది. – సూర్యకాంతం, స్థానిక మహిళ ✓: పరిశీలించి తక్షణమే సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – అప్పలరాజు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రామన్నకాలనీ గెడ్డలో వ్యర్థాలు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. – ఎమ్.నాగేశ్వరరావు ?:సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ప్రైనేజీ నిర్వహణ అస్తవ్యస్తం

తాటిచెట్లపాలెం వద్ద జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజీ

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నగరంలోని కొన్ని ప్రాంతాల్లో జాతీయ రహదారిని ఆనుకొని నిర్మించిన డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. దీంతో ప్రయాణికులు రాత్రి సమయాల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. ఈ సమస్య ఎక్కువగా జీవీఎంసీ 46వ వార్డులోని తాటిచెట్లపాలెం, సంజీవయ్యకాలనీ, శాంతినగర్ ప్రాంతాల్లో కనిపిస్తోంది. తాటిచెట్లపాలెం జాతీయ రహదారి సేవా మార్గంలో ఉన్న డ్రైనేజీ గోడలు ఎప్పుడో ఏళ్ల క్రితం రాతితో కట్టడంతో ప్రస్తుతం రాళ్లు జారి ప్రమాదకరంగా ఉంది. కాలువపై స్లాబు గానీ సిమెంటు దిమ్మెలు కానీ వేయకపోవడంతో వాహనచోదకులు ఏమాత్రం అదుపు తప్పి జారినా డ్రైనేజీలో పడే అవకాశం ఉంది.

★ సంజీవయ్యకాలనీ జాతీయ రహదారి సేవామార్గాన్ని ఆనుకుని ఉన్న కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడికపోయి మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి అలాగే ఉన్నా వీటి గురించి పట్టించుకున్న నాథుడే కనిపించడం లేదు. ఒక్కోసారి మురుగు పొంగి రోడ్డుపై ప్రవహించడంతో వాహనచోదకులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ కూడా డ్రైనేజీపై పలకలు లేకపోవడంతో రాత్రివేళల్లో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన 'భిక్ష' కార్యక్రమం

మాలధారణ స్వాములకు భిక్ష వడ్డిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు పైలా ఆదిమోహన్‌రెడ్డి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ద్వారకానగర్ శంకరమఠంలోని శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్, శ్రీ అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గత 81 రోజులుగా మాలధారణ భక్తులకు నిర్వహిస్తున్న 'భిక్ష' కార్యక్రమం శనివారంతో ముగిసింది. శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పైలా ఆదిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం గతేడాది అక్టోబరు 22న ప్రారంభించి శనివారంతో ముగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఆటోడ్రైవర్లకు దుస్తుల వితరణ

దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సంక్రాంతి సందర్భంగా శనివారం ఉదయం జిల్లా పరిషత్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, దాదాపు 300 మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు అందించారు. ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆటోడ్రైవర్లు సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 30వ వార్డు మరిడిమాంబ అమ్మవారి ఆలయం వీధి మొత్తం గోతులతో అధ్వానంగా మారిందన్న సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలకు అధికారులు స్పందించారు. ఎట్టకేలకు నిధులు మంజూరు చేయించి, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.

మహిళపై గుర్తుతెలియని వ్యక్తి దాడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జగదాంబ కూడలి థియేటర్ ఎదురుగా ఉన్న రోడ్డుపై నిలబడి ఓ మహిళ సినీ వాల్‌పోస్టర్‌ను ఫొటో తీస్తుండగా... గుర్తుతెలియని వ్యక్తి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించి పరారయ్యాడు. శనివారం జరిగిన ఘటనపై బాధితురాలు దిశా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె, దాడి ఘటనను వివరిస్తూ... ఓ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న వారు ఎవరూ కనీసం అడ్డుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జాతీయ కవితల పోటీలకు ఆహ్వానం

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితి 46వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ వచన కవితల పోటీలు నిర్వహించనున్నట్లు సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ తెలిపారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5000, రూ.3000, రూ.2000, ప్రోత్సాహక బహుమతులు 3 కవితలకు ఒక్కొక్కదానికి రూ.వెయ్యి చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కవి ఒక కవిత మాత్రమే పంపాలని, కుల, మత, రాజకీయ ప్రస్తావన ఉండరాదన్నారు. ఈనెల 31వ తేదీలోగా పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు 9848070084 చరవాణిలో సంప్రదించాలన్నారు.

14న గోదారంగనాథుల కల్యాణం

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో శనివారం 25వ పాశుర విశిష్టతను ప్రధాన అర్చకులు భక్తులకు అర్థవంతంగా వివరించారు. ఈనెల 14న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న గోదారంగనాథుల కల్యాణానికి పెళ్లిపెద్దలను ఆహ్వానిస్తూ శుభలేఖలను, వైభవుడి చిత్రపటాలను కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, అర్చకులు అందజేశారు. ఇప్పటికే కల్యాణ ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు.

పెళ్లిపెద్దలను ఆహ్వానిస్తున్న ఆలయ ప్రతినిధులు

ప్రజలను సమైక్యంగా ఉంచేందుకు పండుగలు దోహదం

రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో..

వాగ్దేవి పాఠశాలలో..

వివిధ రకాల వేషధారణలతో శ్రీప్రకాశ్ విద్యార్థులు

భోగి మంట వెలిగిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

సీతంపేట, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గంలోని విద్యాలయాల్లో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 25వ వార్డు రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ కళాశాల విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి మంట వెలిగించి సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు 80 అడుగుల రోడ్డులోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు ముగ్గులు, సంక్రాంతి పిండి వంటలు, భోగి మంటలు, భోగి పళ్ల వేడుక, నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని సాయి విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజలను సమైక్యంగా ఉంచేందుకు దోహద పడతాయన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న వెంకటనారాయణ

గురుద్వారా, న్యూస్‌టుడే: టీపీటీకాలనీ శ్రీప్రకాశ్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. గొబ్బెమ్మ పాటలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది.

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని సెంట్రల్ పార్కులో బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ముఖ్యఅతిథిగా హాజరై భోగిమంట వెలిగించారు.

జగదాంబకూడలి: జగదాంబకూడలి సమీప రిలయన్స్ సెంట్రోలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజేతలకు సెంట్రో ఎస్‌జీఎం వెంకటనారాయణ బహుమతులు అందజేశారు.

భూసమేతుడి సన్నిధిలో దీపారాధన

మాధవధార, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 51వ వార్డులోని భూసమేత విజయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం దీపారాధన చేశారు. ఈ సందర్భంగా స్వామివారి తిరుప్పావై సేవ, పాశుర విన్నపం పూజలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

మాధవధార, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని రవాణాశాఖ అధికారులు పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలో పలు కూడళ్ల వద్ద ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జాతీయ రహదారిలో పరిమిత వేగంతో నడపాలని, బస్టాపులు, కూడళ్ల వద్ద ఆటోలు నిలపరాదని, రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. పలు కూడళ్ల వద్ద ప్లకార్డులతో చోదకులకు అవగాహన కల్పించారు. రవాణా, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్కస్ వీక్షించిన ఆశ్రమ బాలలు

సర్కస్ హాల్లో చిన్నారులతో సీపీ శంఖబ్రత బాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పోలీసు శాఖ పరిధిలోని పాపాహోంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు సర్కస్ వీక్షించారు. సీపీ శంఖబ్రతబాగ్చీ చొరవతో శనివారం వేపగుంటలోని బింగో సర్కస్ విన్యాసాలు చూశారు. ఇలాంటి కార్యక్రమాలతో బాలలు మానసిక ఆనందం పొందుతారని, పలు అంశాలపై అవగాహన ఏర్పడుతుందని సీపీ అన్నారు. పాపాహోం అధ్యక్షుడు డి.సూర్యప్రకాశరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి నేత్రాలు దానం

మహాలక్ష్మి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అల్లిపురం అమ్మవారి వీధికి చెందిన అక్కిరెడ్డి మహాలక్ష్మి(60) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు.

12న సంక్రాంతి ముగ్గుల పోటీలు

మురళీనగర్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 12న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. వైశాఖి స్పోర్ట్స్ పార్కు ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. మహిళలంతా పాల్గొనాలని క్లబ్ అధ్యక్షురాలు జి.సుదిత తెలిపారు. పేర్లు నమోదు కోసం 9989059084, 8885799699 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

పెండింగ్ చలానాలు తక్షణం చెల్లించండి

ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై షేక్ ఖాదర్‌బాషా

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం జాతీయ రహదారి ప్రాంతంలో శనివారం కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు రహదారి నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ వాహనదారులు శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ ధరించినప్పుడే ప్రమాదాలను నివారించగలమన్నారు. పెండింగ్ చలానాలు తక్షణం చెల్లించాలని ఒకటికంటే ఎక్కువ ఉంటే వారి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

హాస్యం ఆరోగ్యానికి దివ్య ఔషధం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ డాక్టర్ డీవీజీ శంకరరావు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ హాస్య రచయిత గంగాధర్ వడ్లమన్నాటి రచించిన హాస్యానందం-3 పుస్తకాన్ని పార్వతీపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ పూర్వ ఛైర్మన్, రచయిత, కవి డాక్టర్ డీవీజీ శంకరరావు శనివారం విశాఖ పౌర గ్రంథాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్యం ఆరోగ్యానికి దివ్య ఔషధం లాంటిదన్నారు. చాలా రుగ్మతలను దూరం చేస్తుందని పేర్కొన్నారు. పుస్తక రచయితను అభినందించారు. కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా లక్ష్మీనారాయణ

గురుద్వారా, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వడ్లమూరి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. జిల్లా భాజపా అధ్యక్షుడు పరశురామరాజు శనివారం నియామక పత్రాన్ని అందజేసి పార్టీ కండువా వేసి అభినందించారు. తనకు ఈ పదవి అందించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీనారాయణకు కండువా వేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు

వివేకానంద జయంత్యుత్సవాలు ప్రారంభం

పేదలకు వస్త్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం లక్ష్మీటాకీస్ సమీపంలోని స్వామి వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద జయంత్యుత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు పేదలకు దుప్పట్లు, అంధుల కుటుంబాలకు బియ్యం, కందిపప్పు తదితర నిత్యావసరాలు అందజేశారు. గాయత్రీ హోమం, సంకీర్తనలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాభారతి అధ్యక్షులు ఎం.సత్యనారాయణరాజు, రిషి సంపద ఆశ్రమ నిర్వాహకులు తులసీరావు, కృష్ణ చైతన్య యోగా కేంద్రం వ్యవస్థాపకులు గణేష్ ద్రోణంరాజు శ్రీవత్సవ్, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి

మంత్రి సర్బానంద సోనోవాల్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ నగర పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ శనివారం ఉదయం పాతనగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి సాదర స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణంలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ 32వ వార్డు చలువతోటలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన జీవీఎంసీ కల్యాణ మండపాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, జెడ్సీ మల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు

శాశ్వత సభ్యత్వ కార్డుల అందజేత

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు రాజగిరి అప్పలరాజు ఆధ్వర్యంలో సంఘం శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ కార్డుల శనివారం అందజేశారు. జగన్నాథపురంలోని మూడుగుడుల సముదాయం వద్ద జరిగిన కార్యక్రమంలో కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ, తెలుగుదేశం నాయకులు బొడ్డేటి మోహన్, కొయిలాడ వెంకటేష్ పాల్గొని అందజేశారు. కార్యక్రమంలో కె.వేణుగోపాల్, ఎస్.ప్రసాదరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాధవధార, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని వెస్ట్ సబ్‌డివిజన్ క్రైం సీఐ ఎం.చంద్రమౌళి పేర్కొన్నారు. అపార్ట్‌మెంట్స్, రైతుబజార్లు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100, 112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగల నుంచి రక్షణ పొందేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. క్రైం ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగల ప్రాధాన్యం తెలియజేయాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ అన్నారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రణవ్‌గోపాల్ వేడుకల్ని ప్రారంభించారు. తెలుగు పండగల ప్రాధాన్యాన్ని నేటితరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధి బి.కె.రామేశ్వరి, జాతీయ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీఎంఆర్‌డీ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

వాకర్స్ క్లబ్ తొలి కార్యవర్గ సమావేశం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ 2026 ఏడాది తొలి కార్యవర్గ సమావేశాన్ని శనివారం క్లబ్ అధ్యక్షుడు చొల్లంగి ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈనెల 25న ఉచిత వైద్య శిబిరం, 26న గణతంత్ర దినోత్సవం, 30న బాపూజీ వర్ధంతి కార్యక్రమాలు జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 4న క్లబ్ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. కొత్తగా నిర్మించిన నడకదారిలో అన్ని వయసుల వారికి నడక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని కార్యదర్శి కె.ఎస్.ఎస్.ఆర్.వర్మ తెలిపారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, కె.ద్వారకానాథ్, ఎస్.భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షుడు ప్రసాదరావు

పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర నౌకాయానం, జలరవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి విజయ్‌కుమార్‌ను నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు శనివారం పోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఎల్ఆర్, ఇతర కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సంఘం ప్రతినిధులు గురుప్రసాద్, పి.వి.రమణ, నాగప్రసాద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కార్యదర్శి విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పోర్టు ట్రస్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

ఏకరూప దుస్తుల పంపిణీకి విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్ జార్జ్ ఆసుపత్రి(కేజీహెచ్)లో పని చేస్తున్న ఎంఎన్ఎం, ఎఫ్ఎన్ఓలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని ఏపీ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కోరారు. సంఘం అధ్యక్షులు నీలాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారంతా శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఏకరూప దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేకంగా గది ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు అనారోగ్యానికి గురైతే చికిత్స చేసేందుకు సిక్‌రూమ్ అందుబాటులోకి తీసుకురావాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

డాక్టర్ వాణికి వినతి అందజేస్తున్న ఉద్యోగులు

మహారాజశ్రీ IIవ అదనపు జిల్లా మరియు స్పెషల్ జడ్జి ఫర్ SC, ST, కేసెస్, విశాఖపట్నం

OS 73/2025

బిట్వీన్:

చలపాక భాస్కరరావు ...వాది

మరియు

మూసాల వేంకటరామ్ రెడ్డి మరియు తదితరులు .... ప్రతివాది

ప్రతివాది నెం.1 మరియు 2లకు నోటీసు

ప్రతివాది నెం. 1 : మూసాల వెంకటరామ్ రెడ్డి S/o లేటు శ్రీనివాస్ రెడ్డి, హిందూ వయస్సు 41 సం॥ డో.నెం.49-48-25, శాంతిపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు.

ప్రతివాది నెం. 2 : మూసాల దినేష్ రెడ్డి S/o లేటు శ్రీనివాస్ రెడ్డి, హిందూ వయస్సు 35 సం॥ ఫ్లాట్ నెం.101, బాలయ్య శాస్త్రి లే-ఔట్, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో ప్రతివాది నెం.1 మరియు 2 అయిన మీ హాజరు నిమిత్తం తేది. 30-01-2026 వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని హాజరై వాదనలు చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీకు పరోక్షమున తీర్మానించపడును.

A.V. LENIN, Advocate
D.No.26-49-2/2, Road No.E
Chaitanya Nagar, Gajuwaka
Visakhapatnam.
Cell No: 9666108999

మహారాజశ్రీ IIవ అదనపు జిల్లా మరియు స్పెషల్ జడ్జి ఫర్ SC, ST, కేసెస్, విశాఖపట్నం

IA. 303/2025 IN OS 73/2025

బిట్వీన్:

చలపాక భాస్కరరావు ...వాది

మరియు

మూసాల వేంకటరామ్ రెడ్డి మరియు తదితరులు .... ప్రతివాది

ప్రతివాది నెం.1 మరియు 2లకు నోటీసు

ఆర్ –1 : మూసాల వెంకటరామ్ రెడ్డి S/o లేటు శ్రీనివాస్ రెడ్డి, హిందూ వయస్సు 41 సం॥ డో.నెం.49-48-25, శాంతిపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు.

ఆర్ –2 : మూసాల దినేష్ రెడ్డి S/o లేటు శ్రీనివాస్ రెడ్డి, ఫ్లాట్ నెం.101, బాలయ్య శాస్త్రి లేఔట్, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో ప్రతివాది ఆర్1 మరియు ఆర్2 అయిన మీ హాజరు నిమిత్తం తేది. 30-01-2026 వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని హాజరై వాదనలు చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీకు పరోక్షమున తీర్మానించబడును.

A.V. LENIN, Advocate
D.No.26-49-2/2, Road No.E
Chaitanya Nagar, Gajuwaka
Visakhapatnam.
Cell No: 9666108999

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా శ్రీరాయపురెడ్డి శ్రీనివాసరావు, తండ్రి: లేటు అటకేశ్వరరావు, గ్రేటరు విశాఖపట్నం నగరపాలక సంస్థ ఏరియా, మర్రిపాలెం, న్యూకరాస, సాయిబాబ గుడి దగ్గర, డోర్ నెం. 59-10-44రు, విశాఖపట్నం వారు ఈ క్రింది షెడ్యూలు దాఖల ప్లాటును నా క్లయింటు అగు యూవిహెచ్ కమోడిటీస్ తరుపున ప్రొప్రయిటర్ శ్రీవదిత్ తపడియ, తండ్రి: వేణుగోపాల్ తపాడియ, విజయవాడ నగరపాలక సంస్థ ఏరియా, గాయిత్రినగర్, కంచుకోటవారి వీధి, మైత్రి రెసిడెన్సీ, డోరు నెం.59-7-1బిరు, విజయవాడ-520008 గారికి విక్రయించుటకు నిశ్చయించుకున్నారు. నా క్లయింటు తరపున యావన్మందికి తెలియజేయడం ఏమనగా షెడ్యూలు ప్లాటుపై ఎవరికైనను ఎలాంటి హక్కు అధికారములు ఉన్నను ఈ ప్రకటన తేది నుండి వారం రోజులలో సరైన ఆధారాలతో నన్ను సంప్రదించగలరు. ఈ ప్రకటన తేది నుండి వారం రోజులలో ఎలాంటి అభ్యంతరములు రానిచో నా క్లైయింటు షెడ్యూలు ప్లాటుపై ఎవరికి ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు ప్లాటును కొనుగోలు చేయును తరువాత ఎలాంటి అభ్యంతరములు చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు యిలాకా, గ్రేటరు విశాఖపట్నం నగరపాలక సంస్థ ఏరియా, మర్రిపాలెం గ్రామం తాలూకు పాత సర్వే నెం.120రు, ప్రస్తుత సర్వే నెం.120/1రులో చేరిన కరాసలో యున్నటువంటిన్ని 400 చ॥గ॥లు లేక 334.452 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం, అందలి పాత డోరు నెం.58-9-11/1రు, కొత్త డోరు నెం.58-9-1రు, అసెస్‌మెంటు నెం.73999/118రు కల్గిన 300 చ॥అ॥లు విస్తీర్ణం గల ఎసిషీట్స్ సహితమైన ఆస్తికు హద్దులు: తూర్పు: డోరు నెం.58-9-12రు & 58-2-13రులోగల ఆర్‌సిసి డాబా యిల్లు, దక్షిణం: డోరు నెం.58-9-16రులో గల ఆర్‌సిసి డాబా యిల్లు, పడమర : డోరు నెం.58-9-14/1/13రులో గల కుమార్ అపార్ట్‌మెంట్, ఉత్తరం: రోడ్డు. కొలతలు: తూర్పు పడమరలకు: 30 అ॥లు లేక 9.144 మీటర్లు, ఉత్తర దక్షిణములకు: 120 అ॥లు లేక 36.57 మీటర్లు.

డా॥ఇ.మధుసూదన్ యదువంశ్
అడ్వకేట్, డోర్ నెం.48-4-27, రామాటాకీస్ రోడ్డు, శ్రీనగర్, విశాఖపట్నం-16.
ఫోన్: 98499 14419

నిర్యాణం

మా తండ్రిగారైన గుళ్ళపల్లి వేణు గోపాల రావు గారు 03-01-2026 అనగా పుష్య బహుళ పాడ్యమి శనివారం రా॥ 10.24 నిమిషాలకు స్వర్గస్తులైనారు. కావున ధర్మోదకాలు 12-01-2026, సోమవారం ఉ॥ 9:00 నుండి 11:00 వరకు షోడసం, సపిండీకరణం 13-01-2026 మంగళవారం ఉ॥ 8:00 - 10:00 మాసికం మరియు వైకుంఠ సమారాధన 14-01-2026 బుధవారం ఉ॥ 11:00 - 2:00 వరకు జరుగునని తెలియజేయుటమైనది.

శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ గుళ్ళపల్లి వేణు గోపాల రావు గారు

మరణం: 03-01-2026

కుమారులు: వెంకట రమణ మూర్తి, చంద్రశేఖర్

కుమార్తె: ఉష కామేశ్వరి

కార్యస్థలం: మా స్వగృహం 31, దసపల్లా హిల్స్, విశాఖపట్నం - 530003. ఫోన్: 9866102371

(c) eenadu

అమ్మవారి సారె ఊరేగింపు

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లోని శ్రీకనకమహాలక్ష్మి ఆలయ సముదాయంలోని పద్మావతి, అలమేలు మంగ అమ్మవార్ల సారె ఊరేగింపు మల్కాపురంలో శనివారం ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పూజా మహోత్సవాల్లో భాగంగా ముందుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం సారె ఊరేగించారు. ఈ నెల 14న ఉత్సవమూర్తుల ఊరేగింపు, సాయంత్రం గోదాదేవి రంగనాథుల కల్యాణం జరపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తులు తీసుకొచ్చిన సారె

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

సమస్యల పరిష్కారానికి హామీ

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర విభాగం ప్రతినిధులు శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలు వివరించారు. అనంతరం వినతులు అందజేశారు. సంఘం ప్రతినిధులు వెంకటరమణ, నాగేశ్వరరావు, అప్పలనాయుడు, సింహాచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు సమస్యలు వివరిస్తున్న సంఘం ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక: సమస్య: పాతగాజువాక మారుతీనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –ఉమామహేశ్వరరావు, గాజువాక. కె.వెంకటేశ్వర్లు, బీసీరోడ్డు.
సమాధానం: సిబ్బందిని పంపి దీపాలు పునరుద్ధరిస్తాం. –శివ, వీధి దీపాల నిర్వాహకుడు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెం కాపులీలోని కాలువలో పూడిక తీయడం లేదు. – రూప్సీ, ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్. ?: జీవీఎంసీ 92వ వార్డు నందమూరినగర్‌లో యూజీడీ కాలువ నిండి కాలువలు పొంగిపొర్లుతున్నాయి. – ఉమాపతి, ✓: పరిశీలించి దిద్దు మరమ్మతులు చేపడతాం. – ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

కాలుష్యం కమ్మేస్తోంది..!

నిత్యం ప్రజలకు ఇక్కట్లు

జగ్గుసెంటర్ రోడ్డులో దుమ్ము

గాజువాక, న్యూస్‌టుడే: ఓవైపు రహదారి విస్తరణ పనులు, మరోవైపు భూగర్భ విద్యుత్తు కోసం తవ్వకాలు, ఇంకోవైపు వివిధ పరిశ్రమల నుంచి ఎగుమతి, దిగుమతులకు రాకపోకలు సాగించే భారీ వాహనాలు.... జాలారిపేట నుంచి గాజువాక జగ్గుసెంటర్ నుంచి పోర్టు వై.జంక్షన్‌కు వెళ్లే మార్గం కాలుష్య కాసారంగా మారుతోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, స్థానిక నివాసితులు నిత్యం దుమ్ము, ధూళి బారిన పడుతున్నారు. ముక్కు, మూసుకుంటున్నారు. ఇక్కడి పరిస్థితిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా.... ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆందోళన చెందుతున్నారు.

★ ఆఫీసియల్‌కాలనీ, పాతకర్ణవానిపాలెం, చినగంట్యాడ, శ్రీకృష్ణనగర్, సుందరయ్యకాలనీ, దుర్గానగర్, స్వతంత్రనగర్ ప్రాంత గృహాలను దుమ్ము కమ్మేస్తోంది.

ఇదీ పరిస్థితి...!

★ చినగంట్యాడ జగ్గుసెంటర్ నుంచి పాతకర్ణవానిపాలెం మీదుగా పోర్టు వై.జంక్షన్‌కు వెళ్లే మార్గంలో దాదాపు 1.2 కిలోమీటర్ల మేర దుమ్ము, ధూళి తీవ్రత ఎక్కువగా ఉంటోంది.
★ గంగవరం పోర్టు, విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో పాటు, ఆటోనగర్‌లోని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అవసరమైన బొగ్గు, జిప్సం, గంధకం, ఇతర రసాయన వ్యర్థాలు తీసుకెళ్లే లారీలు ఈ మార్గంలో వెళ్తుంటాయి.
★ ఆయా రసాయన వ్యర్థాలను దారి పొడవునా జారవిడుస్తూ వెళ్తుండడంతో, ఇతర వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి గాల్లోకి రేగుతోంది.
★ బొగ్గుపొడి కారణంగా కళ్ల మంటలు, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి పక్కన పేరుకుపోయిన బొగ్గుపొడి

సా..గుతున్న పనులు

15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8 కోట్లతో స్థానిక రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఒకవైపు రోడ్డును తవ్వేసి కాలువలు నిర్మిస్తున్నారు. అలాగే భూగర్భ పైపులైన్ల కోసం ఎక్కడికక్కడ తవ్వకాలు జరిపారు. ఆయా పనులు నత్తనడక సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ముగిసిన విజ్ఞాన్ యువజనోత్సవం

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహించిన యువత రంగ్-2026 యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. నగర కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశసేవ, క్రమశిక్షణ, నాయకత్వ విలువలను అలవరుచుకుని నేటి యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని నాయకత్వ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలన్నారు.

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

నృత్యం చేస్తున్న విద్యార్థి

ప్రస్తుతం వస్తున్న విప్లవాత్మక సాంకేతిక మార్పులను అవకాశంగా మలుచుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. బొమ్మల కొలువులు, రంగవల్లులు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. ఆసాంతం సాంప్రదాయిక, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేవల్ డాక్‌యార్డ్ (ప్రాజెక్ట్) డైరెక్టర్ జనరల్ వైస్ అడ్మిరల్ కె.శ్రీనివాస్, టాలీవుడ్ గాయకుడు సాకేత్, విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, వై.శ్రీనివాసరావు, బి.అరుణరెడ్డి, రెక్టార్ వి. మధుసూదనరావు, డీన్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంఘం ఎన్నికల నిర్వహణకు విన్నపం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘం కాలపరిమితి గడిచి దాదాపు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఉక్కు యాజమాన్యం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సంఘం ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య ఉక్కు జీఎం (హెచ్‌ఆర్) ఎం.మధుసూదనరావుకు శనివారం లేఖ అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికలకు తగిన చర్యలు తీసుకుని ఎన్నికల అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యతగా అన్నప్రసాదం తయారీ

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్నస్వామిని దర్శించుకునే భక్తులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్నామని సింహాచలం దేవస్థానం ఈవో ఎన్.సుజాత పేర్కొన్నారు. శనివారం ఆమె అన్నప్రసాద భవనంతో పాటు సింహగిరిపై పలు ప్రాంతాలను సందర్శించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. అన్నప్రసాదం తయారీలో నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్ టికెట్ల కేంద్రాన్ని తనిఖీ చేసి వేగంగా టికెట్ల జారీ చేయాలన్నారు. భక్తులు వేచి ఉండే సముదాయాన్ని తనిఖీ చేశారు. సింహగిరిపై పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ నగర పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ శనివారం ఉదయం పాతనగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి సాదర స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళపై గుర్తుతెలియని వ్యక్తి దాడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జగదాంబ కూడలి థియేటర్ ఎదురుగా ఉన్న రోడ్డుపై నిలబడి ఓ మహిళపై సినీ వాల్‌పోస్టర్‌ను ఫొటో తీస్తుండగా... గుర్తుతెలియని వ్యక్తి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించి పరారయ్యాడు. శనివారం జరిగిన ఘటనపై బాధితురాలు దిశా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె, దాడి ఘటనను వివరిస్తూ... ఓ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న వారు ఎవరూ కనీసం అడ్డుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎక్కడికక్కడ వాహనాల రద్దీ

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతాల్లో సేవా రహదారితో పాటు కాలనీల అంతర్గత రహదారులు వాహనాల పార్కింగ్‌తో రద్దీగా మారాయి. ముఖ్యంగా జనతాకాలనీ, పిలకవానిపాలెం, మల్కాపురం మార్కెట్ రోడ్లన్నీ పండగ వ్యాపారాలతో కిక్కిరిసిపోతున్నాయి. రోడ్లకి ఇరువైపులా వాహనాలు నిలిపి ఉంచడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

పిలకవానిపాలెంలో...

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ, నరసింహ: **రాజాసాబ్**
ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: **అఖండ–2,**
స్క్రీన్-2, 4: **రాజా సాబ్,** స్క్రీన్-3: **45**

కళాసీల సంక్షేమానికి కృషి

కళాసీలతో వర్తక సంఘం ప్రతినిధులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: మార్కెట్ కళాసీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని పెదగంట్యాడ వర్తక సంఘం ప్రతినిధులు కోరారు. సంక్రాంతి సందర్భంగా శనివారం పెదగంట్యాడ అరుణ కాంప్లెక్స్‌లో కళాసీలకు దుస్తులు పంపిణీ చేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు తిప్పల నితీశ్‌రెడ్డి మాట్లాడుతూ... కళాసీలకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సంఘం నాయకులు కులుకూరి మంగరాజు, నంబూరు సత్యనారాయణ, బాలాజీ, శ్రీను, సూర్యనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నృత్య బాలలకు ప్రశంసలు

గాజువాక, న్యూస్‌టుడే: నగరంలో జరిగిన కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనల్లో గాజువాకకు చెందిన కళారాధన డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీ బాలలు ప్రతిభ చూపారు. శనివారం అకాడమీలో జరిగిన కార్యక్రమంలో నాట్యాచార్యుడు తాళ్లపాక సందీప్‌కుమార్ పాల్గొని, ప్రతిభ చూపిన వారికి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. బాల్యం నుంచే నాట్యరంగంలో రాణిస్తే గుర్తింపు ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రశంసా పత్రాలతో కళారాధన చిన్నారులు

నిత్య వ్యాయామంతో ఆరోగ్యం

వ్యాయామ పరికరాలు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నిత్య వ్యాయామంతో ఆరోగ్యం సిద్ధిస్తుందని నడుపూరు జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. గాజువాక సమతా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలకు రూ.25 వేల విలువ చేసే వ్యాయామ పరికరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. తెదేపా నాయకుడు రమణారెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు లక్ష్మణరావు, హిమంత్, సూర్యనారాయణ, కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 88వ వార్డులోని పలు అభివృద్ధి పనులకు జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దువ్వాడ, వెదుళ్లనరవ పరిసర ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి రూ.95 లక్షలతో పైపులైను ఏర్పాటు, దువ్వాడలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగులు నిధులతో జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, కాపుజగ్గరాజుపేట, దువ్వాడలో సీసీ రోడ్లు, కాలువలు కల్వర్టుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు, కూటమి నాయకులు డిల్లేశ్వరరావు, రమణ, రాము, ఉరుకూటి శ్రీను, సత్యనారాయణ, వారధి రాజు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న మేయర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు

పాతగాజువాక ఏవీకే పాఠశాలలో...

శ్రీనివాసనగర్ ట్వింకిల్ కిడ్స్ స్కూల్లో..

శ్రీనగర్ యాపిల్ ఐ పాఠశాలలో...

శ్రామికనగర్ ఎంవీఆర్ కళాశాలలో..

గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, అగనంపూడి, ఎన్‌ఏడీకూడలి, సింధియా, న్యూస్‌టుడే: గాజువాక, విశాఖ పశ్చిమం పరిధిలోని పలు విద్యా సంస్థల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా సాగాయి. పాతగాజువాక ఏవీకే పాఠశాలలో వేడుకను విద్యాసంస్థల ప్రతినిధులు మానస, త్రినాథ్, ప్రిన్సిపల్ సంధ్యారాణి ప్రారంభించారు. శ్రీనగర్ యాపిల్ ఐ పాఠశాలలో ఛైర్మన్ తలశిల బలరామకృష్ణ ఆధ్వర్యంలో, శ్రీనివాసనగర్ ట్వింకిల్ కిడ్స్ పాఠశాలలో దొడ్డి శ్యామ్ ఆధ్వర్యంలో, కుంచబమాంబకాలనీ ఎక్సలెంట్ పాఠశాలలో, శ్రామికనగర్ ఎంవీఆర్ కళాశాలలో, చైతన్యనగర్ సూర్యతేజ్ పాఠశాలలో కార్యక్రమాలు జరిగాయి. ★ కూర్మన్నపాలెం రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ పి.వాసుదేవరావు, కరస్పాండెంట్ లలితకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ గొన్నవానిపాలెం ఏబీఎస్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన సంబరాల్లో పాఠశాల వ్యవస్థాపకుడు పీఎం.కొండయ్య, ప్రిన్సిపల్ పద్మజ పాల్గొన్నారు. ★ మంత్రిపాలెం వుడాలేవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే గణబాబు సతీమణి మాధవీలత, కోడలు నిహారిక హాజరయ్యారు. కాలనీవాసులు వాసుదేవరావు, సురేశ్, కనకారావు పర్యవేక్షించారు. ★ ములగాడ కాలనీ, ఎంఐజీ కాలనీ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు జరిగాయి.

మంత్రిపాలెం వుడాలేవుట్‌లో..

ములగాడ కాలనీలో..

గొన్నవానిపాలెం ఏబీఎస్ పాఠశాలలో..

కూర్మన్నపాలెం రామకృష్ణ పాఠశాలలో..

కేంద్ర మంత్రికి నివేదన

గాజువాక, న్యూస్‌టుడే: నగరంలోని ఏయూ మైదానంలో జరుగుతున్న సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్రమంత్రి సురేశ్‌గోపిని గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు నగరంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా యారాడ, అప్పికొండ తీర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని మంత్రికి వినతి అందించారు. మాజీ ఎంపీ జీవీఎల్, భాజపా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి సురేశ్‌గోపిని సత్కరిస్తున్న భాజపా కన్వీనర్ నర్సింగరావు

త్రుటిలో తప్పిన ముప్పు

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కాకతీయ కూడలి వద్ద నిలిపి ఉంచిన కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. శనివారం రాత్రి గురుద్వారా ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, మరో ఇద్దరు కలిసి కారులో వచ్చారు. స్థానిక పార్క్ సమీపంలో కారును నిలిపి, పనులు ముగించుకున్నారు. తిరిగి బయలుదేరే సమయంలో కారును స్టార్ట్ చేయగా... ఇంజిన్ నుంచి పొగ, మంట రావడంతో అప్రమత్తమై కారులోంచి బయటకు వచ్చేశారు. సమాచారం అందుకున్న పెదగంట్యాడ అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆదుపు చేశారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కారులో చెలరేగిన మంటలు

ఓబీసీ సంఘం చేస్తున్న కృషి ప్రశంసనీయం

ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందుకుంటున్న ఉక్కు ఓబీసీ ఉద్యోగులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కు ఓబీసీ సంఘం చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఉక్కు జీఎం ఎం.ఎం.రావు అన్నారు. సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉక్కులో పనిచేస్తున్న ఓబీసీ ఉద్యోగుల అభ్యున్నతి కోసం సంఘం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని వీరికి కావాల్సిన సహకారం అందిస్తామని తెలిపారు. సంఘం అధ్యక్షుడు బి.అప్పారావు మాట్లాడుతూ సంఘం సమర్థంగా పనిచేయడానికి 2500 మంది కార్మికులు అందించిన కృషి మరువలేనిదన్నారు. ఓబీసీ విశ్రాంత లైజన్ ఆఫీసర్ గంటా అప్పారావు, ప్రస్తుత అధికారి ఉమామహేశ్వరరావు, విశ్రాంత జీఎం కె.సంజీవరావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కునగరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిరంలో శనివారం 38వ గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పవిత్ర శ్రీలక్ష్మీనారాయణ రుద్రాభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు జరిపారు. లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన పూజలు చేశారు. 3 రోజుల పాటు వైభవంగా గురుపూజోత్సవం నిర్వహించేందుకు తోడ్పాటు అందించిన జి. రామకృష్ణ, వి.నూకరాజు, కె.ఎస్.ఎన్. రాజు, సుబ్బలక్ష్మిని సత్కరించారు.

పూజల్లో పాల్గొన్న మహిళలు

తిరుమల బాలాజీకి పూజలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు సహస్ర నామార్చన పూజ చేసి, నక్షత్రహారతి ఇచ్చారు. భక్తులకు అల్పాహారం అందించారు.

అన్న ప్రసాదానికి బారులు తీరిన భక్తులు

అగనంపూడి, న్యూస్‌టుడే : ధనుర్మాసం సందర్భంగా శనివారం కొండయ్యవలస కాలనీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ బాల గణపతి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించగా, శ్రీ భ్రమరాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు లలిత, సహస్ర, విష్ణు పారాయణం చదివి వినిపించారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వాంబేకాలనీ వెంకటేశ్వరస్వామి, హౌసింగ్‌బోర్డు కాలనీ వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు, సామూహిక అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు మంజుల, రమణ, రాఘవాచార్యులు పాల్గొన్నారు.

కొండయ్యవలస ఆలయంలో..

గాజువాక వాంబేకాలనీలో...

కిక్కిరిసిన రైల్వేస్టేషన్, బస్టాపులు

ఎన్‌ఏడీకూడలి ఆర్టీసీ బస్టాండు వద్ద వేచి ఉన్న ప్రయాణికులు

గోపాలపట్నం, ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా రైల్వేస్టేషన్లు, బస్టాండులు రద్దీగా మారాయి. శనివారం నుంచే పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు కావడంతో స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో సింహాచలం రైల్వేస్టేషన్ కిటకిటలాడింది. పలాస, రాయగడ, గుణుపూర్ పాసింజర్‌లతో పాటు పలు ఎక్స్‌ప్రెస్‌ల నుంచి అత్యధికంగా ప్రయాణికులు ఎక్కారు. ఎన్‌ఏడీకూడలిలోని ఆర్టీసీ బస్టాండు వద్ద హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, తదితర జిల్లాల బస్సుల కోసం ప్రయాణికులు ఎదురు చూశారు.

స్తంభించిన వాహనాలు

ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే: ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌ఏడీకూడలి నుంచి బాజీకూడలి వరకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు సిబ్బంది కరవయ్యారు. పండగ నేపథ్యంలో ఊర్లు వెళ్లేవారు, షాపింగ్ చేసే వారితో బీఆర్టీఎస్ రోడ్డు శనివారం కిక్కిరిసిపోయింది. బుచ్చిరాజుపాలెం నుంచి బాజీకూడలి వరకు బీఆర్టీఎస్ మధ్య రోడ్డులో వాహనాలు స్తంభించాయి. గంటలపాటు వాహనదారులు నిరీక్షించాల్సి వచ్చింది. అలాగే గోపాలపట్నం రైల్వేస్టేషన్ కూడలి నుంచి పెట్రోల్‌బంకు వరకు బీఆర్టీఎస్ సేవామార్గంలోనూ ఇదే దుస్థితి. వీటిపై టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

సింహాచలం రైల్వేస్టేషన్‌లో పాసింజర్ రైలు వద్ద తోపులాట, కిక్కిరిసిన ప్లాట్‌ఫారం

ఎన్‌ఏడీ - బాజీకూడలిలోని బీఆర్టీఎస్ మధ్య రోడ్డులో స్తంభించిన వాహనాలు

WANTED
TALLY PRIME and MS EXCEL OPERATOR (Male)
Age: 35 Years Below
SRI BALAJI IRON & STEEL TRADERS
AT PEDAGANTYADA, GAJUWAKA
VSP-44. CONT: 9346736158

WANTED TEACHERS
SRISHTI WORLD SCHOOL
(CBSE AFFILIATION No - 130520)
(A Leader for Excellence in Education)
SECTOR-XI, UKKUNAGARAM, VISAKHAPATNAM
30 years
MOTHER TEACHERS, PRE-PRIMARY, PRIMARY & HIGH SCHOOL
(TRAINED TEACEHRS with B.Ed)
❖ FOR ALL SUBJECTS (Eng, Tel, Hin, Math, Sci, Soc, Sanskrit)
❖ For GK & CURRENT AFFAIRS, COMPUTERS (Artificial Intelligence, Coding)
❖ For IIT, Spoken English, Story Tellers and Vocal Music (Classical & Western)
❖ Trained P.E.Ts with B.P.Ed/M.P.Ed/NCC ('C' Cert holders)& Admin Co-ordinators
NOTE: Family Accommodation is available for deserving candidates.
Walk-in-Interview from 19th to 27th Jan 2026 (9.00 AM - 5.00 PM)
❖ Share your resume to mail id: hr.srishtiworldschool@gmail.com or
9391188874 or 8341122949 or 9652947708
(WHATSAPP NUMBERS)

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

వెలమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

మరో 50 వేల మెట్రిక్ టన్నుల కేటాయింపు

విజయనగరం అర్బన్: జిల్లాకు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసేందుకు అనుమతించినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం తెలిపారు. రైతులు పక్క జిల్లాల్లో అమ్ముకునేలా అనుమతులు ఇస్తామన్నారు. సంక్రాంతిలోగా డబ్బులు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. క్యాంపు కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ అధికారులతో పలు పథకాలపై సమీక్షించారు. జిల్లాలో ప్రారంభించిన ఉపాధి పనులన్నీ ఫిబ్రవరిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు.

ప్రయా(స)ణ ప్రాంగణాలు

సరిపడని బస్సులు.. దుకాణాల్లో అధిక ధరలు .. మరుగు దొడ్ల వద్ద ఇబ్బందులు.. చాలని కుర్చీలు.. ఇదీ జిల్లాలో పలు ఆర్టీసీ కాంప్లెక్సుల్లో పరిస్థితి. పండగ వేళ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే దృష్ట్యా పరిస్థితి చక్కదిద్దాల్సి ఉంది.

సరిపడా బస్సులు లేక అవస్థ

కాంప్లెక్స్: రాజాం

☛ నిత్యం ప్రయాణికులు(సుమారు) : 25 వేల మంది

◆ **దుకాణాల్లో ధరలు:** నీటి సీసాపై రూ.5 వరకు అదనంగా పిండేస్తున్నారు. ఇతర పదార్థాలపైనా 20 శాతం ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. చిప్స్, తదితర నాసిరకం పదార్థాలు విక్రయిస్తున్నారు.

● **ఇబ్బందులు:** ప్రయాణికులకు సరిపడా కుర్చీల్లేవు. బస్సులు చాలా రూట్లకు లేవు. రాజాం నుంచి చీపురుపల్లి, పాలకొండ, వంగర, సంతకవిటి, శ్రీకాకుళానికి అదనంగా బస్సులు వేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాజాం

శృంగవరపుకోట

☛ 23 వేల మంది

◆ ఎమ్మార్పీ ముద్రలు లేకుండా స్థానికంగా ప్యాకింగు చేసిన వస్తువులు బయట మార్కెట్ కన్నా ఎక్కువకు విక్రయిస్తున్నారు.

● కాంప్లెక్సులో బెంచీలు సరిపోవడం లేదు. తాగునీటి సదుపాయం ఉంది. ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రధాన రూట్లలో బస్సులు ఉన్నా ఒక్కోసారి చాలా సమయం తర్వాత కానీ రావడం లేదు. ఎస్.కోట-విశాఖ మార్గాల్లో త్రీ స్టాప్, నాన్‌స్టాపు సర్వీసులు నడపాలని కోరుతున్నారు.

ప్రయాణిలతో రద్దీగా..

– న్యూస్‌టుడే, ఎస్.కోట

విజయనగరం

☛ సుమారు 70 వేల మంది

◆ పట్టిక ఏర్పాటు చేసినా ఎమ్మార్పీ కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. బిస్కెట్ ప్యాకెట్లపై రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా తీసుకుంటున్నారు. మరుగుదొడ్ల వద్దా ఇదే పరిస్థితి. రూ.2 బోర్డు పెట్టి రూ.10 వరకు వసూలు చేస్తున్నారు.

● ప్రస్తుతం గజపతినగరం, ఎస్.కోట, బొబ్బిలి, రాజాం, చీపురుపల్లి, అనకాపల్లి, సింహాచలం మార్గాలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. గజపతినగరం లింగాలవలస, మరువాడ, కొట్టాం, వయా రామతీర్థాలు రణస్థలం వరకు, కుమిలీ మీదుగా పూసపాటిరేగ చోడమ్మ అగ్రహారం వరకు, కోనాడ, పాలవలస, గజపతినగరం నుంచి లక్కిడాం కూడలికు, విజయనగరం నుంచి అయినాడ కూడలి మీదుగా పద్మనాభం వరకు బస్సులు కావాలన్న డిమాండ్ ఉంది. – న్యూస్‌టుడే, అయ్యన్నపేట

బొబ్బిలి

☛ నాలుగు వేలమంది

◆ ఎమ్మార్పీకే విక్రయిస్తున్నారు.

● తాగునీటికి కేవలం రెండు ట్యాపులు మాత్రమే ఉన్నాయి. వాటి నుంచి పరిశుభ్రమైన నీరు రాక వినియోగించడం లేదు. కాంప్లెక్సు ఇరువైపులా ఆర్టీసీ మరుగుదొడ్లను నిర్మించినా తాళాలు వేసి ఉన్నాయి. పే అండ్ యూజ్ విధానంలో ఉన్న మరుగుదొడ్డి మాత్రమే పనిచేస్తోంది. టీవీలు పనిచేయడం లేదు. తెర్లాం, బలిజిపేట, మక్కువ, పార్వతీపురం, విశాఖ వైపు వెళ్లేందుకు పండగ పూట సర్వీసులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

గరివిడి కళాశాల సాంస్కృతిక సౌరభం

సాంస్కృతిక విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకున్న గరివిడి విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో గరివిడి పశువైద్య కళాశాలలో నిర్వహించిన అంతర పశువైద్య కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీలు శనివారం ముగిశాయి. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్వీవీయూ వీసీ జేవీ రమణ, విద్యార్థి విభాగం డీన్ వి.వైకుంఠరావు, పర్యవేక్షకుడు బి.జయచంద్ర, గరివిడి కళాశాల అసోసియేట్ డీన్ ఎం.శ్రీను, విద్యార్థి విభాగం ప్రతినిధి వై. అంబేడ్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. క్రీడల్లో తిరుపతి పశువైద్య కళాశాల, సాంస్కృతిక, సాహిత్య విభాగంలో గరివిడి విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్నారు.

కూర్మావతారం.. కనువిందు రూపం

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా విజయనగరం తిరిదే కల్యాణ మండపంలో వేంచేసి ఉన్న వెంకన్నస్వామిని శనివారం కూర్మావతారంలో అలంకరించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

సంక్రాంతి సందళ్లు.. ఆటపాటల లోగిళ్లు

చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో..

విజయనగరం బాబామెట్ట, చీపురుపల్లి, న్యూస్‌టుడే: తొక్కుడుబిళ్ల, తాడాట.. కర్రసాము.. ఏడు పెంకులాట.. గాలిపటాలు.. కోలాటం.. భోగి మంటలు.. హరిదాసు కీర్తనలు.. రంగవల్లికలు.. కోడిపుంజుల పోటీ.. జిల్లాలో సంక్రాంతి సందడి మొదలైపోయింది. పలు విద్యాలయాల్లో వేడుకలో యువత జోష్ కనిపించింది. సంప్రదాయ క్రీడలతో రాజీవ్ క్రీడా మైదానం శనివారం సందడిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ గ్రామీణ పోటీలను చేపట్టగా, జిల్లా కేంద్రంలో నగర కమిషనర్ కె.అప్పలరాజు, డీఎస్‌డీవో ఎస్.వెంకటేశ్వరావు ప్రారంభించారు. ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

విజయనగరంలోని మహారాజా కళాశాలలో..

రాజీవ్ మైదానంలో కర్రసాము

వందేళ్ల క్రికెట్ సంబరం
విజేత జీఎల్ పురం

విన్నర్, రన్నర్ జట్లతో ఎంఆర్.కళాశాల ప్రిన్సిపల్ సాంబశివరావు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల వేడుకల్లో భాగంగా నిర్వహించిన డిగ్రీ కళాశాలల పూల్-సి క్రికెట్ పోటీలు నగరంలోని అయోధ్య మైదానంలో శనివారం సందడిగా ముగిశాయి. ఈ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(జీఎల్ పురం), డాక్టర్ వరలక్ష్మీ డిగ్రీ కళాశాల (ఎస్.కోట) జట్లు ఫైనల్‌కు చేరుకోగా, జీఎల్ పురం జట్టు విజేతగా నిలిచింది. ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.సాంబశివరావు, పీడీ రామకృష్ణలు ఇరు జట్లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత జట్టుకు రూ.30 వేలు బహుమతి ప్రకటించారు.

సీటుకో రేటు.. రూటే సెపరేటు
భారీగా టికెట్ ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెల్స్

ఈనాడు, విజయనగరం

సంక్రాంతికి మూడు రోజుల ముందే కొందరు ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు పండగ చేసుకుంటున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడిన వారు ఉమ్మడి జిల్లా పరిధి సొంతూళ్లకు కుటుంబాలతో తరలి వస్తారు. ఇదే అదనుగా ఛార్జీలతో పిండేస్తున్నారు.

ఏటా సంక్రాంతికి ఉమ్మడి జిల్లాకు 1.60 లక్షల మందికి పైగా సొంతూళ్లకు వస్తారని అంచనా. వీరిలో సొంత వాహనాలు, రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో 60 వేల మంది ప్రయాణిస్తారు. మిగిలిన లక్ష మందికి ప్రైవేటు వాహనాలే దిక్కు.

● సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయనగరానికి ప్రైవేటు బస్సుల్లో సీటర్ ఛార్జీ రూ.1,400 నుంచి రూ.1,600.. స్లీపర్‌కు రూ.2 వేలు వరకు ఉంటుంది. ఈ సంక్రాంతికి ఓ ట్రావెల్స్ సంస్థ ఏకంగా నాలుగు రెట్లు పెంచేసింది. హైదరాబాద్ నుంచి విజయనగరానికి రూ.6,000 వసూలు చేస్తోంది.

● మరో సంస్థ హైదరాబాద్ నుంచి విజయనగరానికి సీటర్‌కు రూ.3,499 నుంచి రూ.3,999 వసూలు చేస్తోంది.

■ అడ్డగోలుగా పెంచిన ఛార్జీలతో హైదరాబాద్ నుంచి విజయనగరానికి ఒక్కో కుటుంబానికి రానూ పోనూ రూ.50 వేలు దాటుతోంది. పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, పాలకొండ, చీపురుపల్లి, రాజాం పట్టణాలకు వెళ్లాలంటే మరో రూ.అయిదారు వేలు అదనం.

■ గతంలో రూ.1,200 నుంచి రూ.1,400 ఉన్న టికెట్ ధరను దూరాన్ని బట్టి మూడు, నాలుగు రెట్లు పెంచి వసూలు చేస్తున్నారు.

■ విజయవాడ, గుంటూరు, తిరుపతి, రేపల్లె, చీరాల, భీమవరం, నర్సాపురం, రాజమహేంద్రవరం నుంచి వచ్చివెళ్లేందుకు ఒక్కో టికెట్‌పై రూ.2,500 నుంచి రూ.4,000 వరకు పెంచారు.

■ విజయవాడ, గుంటూరు నుంచి విజయనగరానికి ఒక్కో సీటుకు రూ.4 వేలు చెల్లించాల్సి వస్తోంది. ఇదేంటని ప్రశ్నిస్తే పండగ వేళ అంతేనని ప్రైవేటు ట్రావెల్స్ ఉద్యోగులు బదులిస్తున్నారు.

■ హైదరాబాద్ నుంచి విజయనగరం, పార్వతీపురం, రాజాం, పాలకొండ పట్టణాలకు నాన్ ఏసీ బస్సుల్లో రూ.1,000 నుంచి రూ.1,200, స్లీపర్ ఏసీ రూ.1400 నుంచి రూ.1,600 ఉండేది. ఇప్పుడు అడ్డూఅదుపూ లేదు.

ఆన్‌లైన్‌లో ఒకలా.. బుకింగ్ మరోలా..

☛ ఆన్‌లైన్ బస్ బుకింగ్ వెబ్‌సైట్లలో తక్కువ ధర చూపుతున్నారు. బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే ధరలు చూసి అవాక్కవుతున్నారు. టికెట్లను బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.

☛ పార్వతీపురానికి చెందిన ప్రైవేటు సంస్థ ఉద్యోగి హైదరాబాద్ నుంచి వచ్చేందుకు ఆన్‌లైన్‌లో టికెట్‌కు ప్రయత్నిస్తే నాన్ ఏసీ సీటర్ రూ.2,999 చూపిస్తున్నా బుకింగ్ ఆప్షన్‌లో రూ.3,299 ఉంది. అదే బస్సులో సింగిల్ బెర్త్ రూ.4,299, డబుల్ బెర్త్ రూ.3,999 చూపించింది.

☛ గుంటూరులో స్థిరపడిన రాజాం వాసి విశాఖపట్నం వరకు వచ్చేందుకు టికెట్ ధర రూ.4 వేలు ఉండడంతో తలపట్టుకున్నారు.

గంట గంటకూ మార్పు

ఆన్‌లైన్‌లో బస్సు టికెట్ల కోసం ప్రైవేటు ట్రావెల్స్ వెబ్‌సైట్లలో గంట గంటకూ ధరలు మారుతున్నాయి. ఒక సంస్థ సైట్‌లో హైదరాబాద్ నుంచి విజయనగరానికి బెర్త్ రూ.5,499 చూపిస్తే.. అదే బస్సులో మధ్య సీటు రూ.3,979, చివరలో సీటు ఛార్జీ రూ.3,539 చూపిస్తోంది. మరో గంట తర్వాత అదే సైట్ ఓపెన్ చేసి పరిశీలిస్తే చాలా వ్యత్యాసం ఉంటోంది.

29, 30 తేదీల్లో ఉప లోకాయుక్త క్యాంప్ సిట్టింగ్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త పి.రజని ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం జిల్లా పరిషత్తులో క్యాంప్ సిట్టింగ్ నిర్వహించనున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ప్రజలు సంప్రదించవచ్చు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల విచారణ, కొనసాగుతున్న కేసులపై హియరింగ్ నిర్వహించడంతో పాటు ప్రజా సేవకులపై పరిపాలనా లోపాలు, అవినీతి, అధికార దుర్వినియోగం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తదితర అంశాలపై కొత్త ఫిర్యాదులు నమోదు చేయనున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

7న లోడు వస్తే.. రానట్లు ఎందుకు చూపారు?
ట్రక్ షీట్ల నమోదులో జాప్యంపై జేసీ ఆగ్రహం

డొంకినవలస రైస్ మిల్లు వద్ద బియ్యం పరిశీలిస్తున్న జేసీ సేధుమాధవన్

బాడంగి, న్యూస్‌టుడే: మూడు రోజుల ముందు మిల్లుకు రావాల్సిన ధాన్యం లోడు ఎందుకు రాలేదని, వాహనం ఎక్కడుంది.. అని జేసీ సేధుమాధవన్ మిల్లరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బాడంగి మండలం కోడూరు, ముగడ గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని జేసీ పరిశీలించారు. అనంతరం డొంకినవలస వద్ద రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్ షీట్ వివరాలు పరిశీలిస్తూ.. కోడూరు నుంచి ఈనెల 7న రావాల్సిన ధాన్యం లోడు ఆలస్యమైనట్లు గుర్తించారు. ఎందుకు రాలేదని మిల్లరును నిలదీశారు. అక్కడి నుంచే వాహనం చోదకుడితో మాట్లాడించారు. అప్పటికే ఆయన లోడు దింపినట్లు తెలపడంతో అంతా కంగుతిన్నారు. ఎప్పటికప్పుడు ట్రక్ షీట్ వివరాలు క్లోజ్ చేయకపోవడంతో అలా చూపిస్తున్నట్లు గుర్తించారు. వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం మిల్లులోని బియ్యం నాణ్యత పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు వరప్రసాద్, ఏవో సూర్యప్రకాశ్ ఉన్నారు.



చీపురుపల్లిలో ఆర్వోబీ ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ సహకారంతో చీపురుపల్లిలో ఆర్వోబీని పూర్తిచేశామని, సంక్రాంతికి ముందే అందుబాటులోకి తీసుకొచ్చామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శనివారం చీపురుపల్లి రైల్వే పై వంతెనను ప్రారంభించి, మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రుణ అనుమతి పత్రాలను పంపిణీచేస్తున్న మంత్రి

గంట్యాడ గ్రామీణం: గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దిగువకొండపర్తి గిరిజన గ్రామంలో ఇంటింటా కుళాయిల ఏర్పాటు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ప్రతి గిరిజన కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన కుటుంబాలకు లాంతర్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. పొదుపు రుణాలు పొందిన మహిళలకు అనుమతి పత్రాలను అందజేశారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొని చిన్నారులతో ముచ్చటించారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌పాణి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోపాలరాజు, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కరరావు, నాయకులు పాల్గొన్నారు.

బస్టాండ్లలో ఫీట్లు.. స్టేషన్లలో పాట్లు

పార్వతీపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

పండగకు మరో మూడు రోజులే ఉంది.. విద్యాలయాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు, ఉద్యోగులు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు బస్టాండ్, రైల్వేస్టేషన్లకు పోటెత్తారు. బస్సు, రైళ్ల కోసం వచ్చే ప్రయాణికులతో కిటకిటలాడాయి. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు ఫీట్లు చేయక తప్పలేదు. కొందరు తోపులాటల ద్వారా బస్సుల ఎక్కితే, మరికొందరు కిటికీల్లోంచి లోపలకు వెళ్లారు. రైల్వేస్టేషన్ ప్రాంగణం రద్దీ కారణంగా పండగ హడావుడి కనిపించింది. రద్దీకి అనుగుణంగా సర్వీసులను పెంచుతామని ఆర్టీసీ అధికారులు వెల్లడిస్తున్నారు. భద్రతపై రైల్వే పోలీసు స్టేషన్‌లో సూచనలిచ్చారు.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరం ఆర్టీసీ బస్టాండులో బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల అవస్థలు

ప్లాస్టిక్ పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

ప్లాస్టిక్ ఉత్పత్తులపై వివరిస్తున్న అన్నా లెగ్‌లాండ్

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆధునిక సాంకేతికతతో ప్లాస్టిక్ వ్యర్థాల పునర్విని యోగానికి ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తులు తయారు చేస్తున్నామని నెదర్లాండ్ దేశానికి చెందిన అన్నా లెగ్‌లాండ్ తెలిపారు. కొత్త కొప్పెర్లలో నెలకొల్పిన గ్రీన్ ప్లాస్టిక్ పరిశ్రమలో పాలిథీన్ వ్యర్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను శనివారం ఆమె ప్రారంభించారు. దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. కుర్చీలు, బెంచీలు, టైల్స్ తయారీపై యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. క్యాంపస్ ఛాలెంజ్ ఆధ్వర్యంలో విజయనగరం రోటరీ క్లబ్ సహకారంతో ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. పరిశ్రమ ఇన్‌ఛార్జి శర్మ, సంస్థ సభ్యులు జీస్ రిమ్మిట్స్, టిన్‌కీ హిల్‌జెన్‌కస, సాయికొరియన్ అధ్యక్షుడు డి.వి.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం : సరస్వతి కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఎన్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం మరియు విజయనగరం - బ్రాంచ్

శ్రీ పొగరు జానకి రామ సప్తస్వ మహారథి గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) & 8(6)కి సంబంధించిన నిబంధనలతో పాటు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఈ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాత సెక్యూర్డ్ క్రెడిటర్‌గా ఉండే దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా/ఛార్జ్ చేయబడినది, 14.02.2026 తేదీన ఉ॥ 11.00 నుండి మ॥ 1.00 వరకు "ఉన్నచోట్లే", "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి హామీదారు మరియు తనఖాదారుకు దిగువన నోటీసు ఇవ్వబడింది. బకాయి రూ.1,61,11,592/- (రూపాయలు ఒక కోటి అరవై ఒక లక్ష పదకొండు వేల ఐదువందల తొంబై రెండు మాత్రమే) VZNGRTF1803300001 కు మరియు రూ. 73,55,383/- (రూపాయలు డెబ్బై మూడు లక్షల యాభై ఐదువేల మూడువందల ఎనభై మూడు మాత్రమే) లోను అకౌంట్ నెం. VZNGRTF1902110001 కు గల బకాయి మొత్తం రూ.2,34,66,975/-(అక్షరాల రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) 03.03.2023 నాటికి వడ్డీ కలుపుకొని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ ప్రకారం 03.03.2023 నుండి ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు. (క్రింద పేర్కొన్న రుణగ్రహీత/గ్యారంటర్(లు)కి SARFAESI చట్టం యొక్క U/S 13(2) ప్రకారం 03.03.2023 న డిమాండ్ నోటీస్ జారీ చేయబడింది.

1. పొగరు జానకి రామ సప్తస్వ మహారథి తండ్రి పీఎం జయరావు, వయస్సు సుమారు 54 సంవత్సరాలు, నివాసం. ఫ్లాట్ నంబర్ 304, నాలుగవ అంతస్తు అగ్రిగోల్డ్ ఫార్చ్యూన్ గజపతి అపార్ట్‌మెంట్, సన్ స్కూల్ ఎదురుగా, 100 అడుగుల రింగ్ రోడ్డు విజయనగరం 535002. ఫోన్.9440 313333 (రుణ గ్రహీత).
2. కళ్యాణి పొగరు భర్త పొగరు జానకి రామ సప్తేశ్వర మహారథి, డోర్ నెంబర్:13-5-43, కూరెల్లవారి వీధి, కొత్తపేట వాటర్ ట్యాంకు దగ్గర, విజయనగరం.535001. ఫోన్ 7658908995.(హామీదారు)
3. పిన్నింటి వెంకటరమణ తండ్రి పి.రామునాయుడు, వెంపడం గ్రామం, పూసపాటిరేగ ఫోన్ నెం.9440527536.విజయనగరం జిల్లా, (హామీదారు).
4. కుమార్ పిన్నింటి తండ్రి పి వెంకటరమణ, వెంపడం గ్రామం, పూసపాటిరేగ విజయనగరం జిల్లా535204,ఫోన్. 8500904622. (హామీదారు)

పొగరు జానకి రామ సప్తస్వ మహారథి గారికి చెందిన స్థిరాస్తి వివరములు

ఐటెమ్ నెంబర్.01 (డాక్యుమెంట్ నెం.3733/2017 ప్రకారం ఉన్న ఆస్తి)

విజయనగరం జిల్లా, భోగాపురం ఉప జిల్లా, పూసపాటిరేగ మండలం పేరాపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వే నెంబర్ 53-1-A-1, ఖాళీ స్థలం విస్తీర్ణం 250 చ.గజాలు లేదా 209 చదరపు మీటర్ల కొలతలు గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** కొనుగోలుదారు యొక్క ఖాళీ భూమి 50 అడుగులు, **దక్షిణం:** కొనుగోలుదారు యొక్క ఖాళీ భూమి 40 అడుగుల **పడమర:** దుర్గా ఆలయం 50 అడుగులు, **ఉత్తరం:** రహదారి 40 అడుగులు.
రిజర్వ్ ధర : 12,50,000/- ధరావత్తు (EMD) అమౌంట్ : రూ.1,25,000/-

ఐటెమ్ నెంబర్.02: (డాక్యుమెంట్ నెం.3735/2017 ప్రకారం ఉన్న ఆస్తి)

విజయనగరం జిల్లా, భోగాపురం ఉప -జిల్లా, పూసపాటి రేగ మండలం, పేరాపురం గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కల దాఖలాలో గల సర్వే నంబర్ సర్వే నెంబర్.53-1-ఎ -1 ఖాళీ స్థలం విస్తీర్ణం 814.8 చదరపు గజాలు లేదా 681.276 భూమి ఆస్తికి సరిహద్దులు: తూర్పు: కొనుగోలు దారు యొక్క ఖాళీ భూమి, దక్షిణం : వాలిరెడ్డి అప్పన్న మరియు ఇతరులకు చెందిన మెట్టు భూమి,పడమర: శ్రీ పొన్నాడ నర్సింహ మూర్తి అప్పల నరసమ్మ గారికి చెందిన మెట్టు భూమి , ఉత్తరం : రహదారి.
రిజర్వ్ ధర : 40,74,000/- ధరావత్తు (EMD) అమౌంట్ : రూ.4,07,400/-

ఐటెమ్ నెంబర్.03: (డాక్యుమెంట్ నెం.3734/2017 ప్రకారం ఉన్న ఆస్తి)

విజయనగరం జిల్లా, భోగపురం ఉప జిల్లా పేరాపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వే నంబర్ 53-1-A-2 నంబరు గల ఖాళీ స్థలం విస్తీర్ణము1129.29 చదరపు గజాలు లేదా 944.204 చదరపు మీటర్లు కొలతలు గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** పోలిశెట్టి గాంధీ గారికి చెందిన మెట్టు భూమి, **దక్షిణం:** వాలిరెడ్డి అప్పన్న మరియు ఇతరులకు చెందిన మెట్టు భూమి, **పడమర:** అమ్మే వారి భూమి, **ఉత్తరం:** రహదారి.
రిజర్వ్ ధర : 56,46,000/- ధరావత్తు (EMD) అమౌంట్ : రూ.5,64,600/-

ఎటువంటి వివాదాలు లేవు

అగ్రిమెంట్ నెం.	స్థిరాస్తి కోసం రిజర్వ్ ధర	EMD ధరావత్తు	EMD సమర్పించు మార్గం	BID అమౌంట్ రెట్టింపు	వేలం తేది	EMD సమర్పించు తేది	స్థిరాస్తి పరిశీలనా తేది
VZNGRTF1803300001 & VZNGRTF1902110001	ఐటమ్-1 : రూ.12,50,000/- రూపాయలు పన్నెండు లక్షల యాభై వేలు మాత్రమే) అత్యధిక వాల్యుయేషన్ నివేదిక మొత్తం ఐటమ్-2 : రూ.40,74,000/- (రూపాయలు నలభై లక్షల డెబ్బై నాలుగు వేలు మాత్రమే) ఐటమ్-3: రూ.56,46,000/- (రూపాయలు యాభై ఆరు లక్షల నలభై ఆరు వేలు మాత్రమే)	ఐటమ్-1 : రూ.1,25,000/- (రూపాయలు ఒక లక్ష ఇరవై ఐదు వేల వందలు మాత్రమే) ఐటమ్-2 : రూ.4,07,000/- (రూపాయలు నాలుగు లక్షల ఏడు వేలు మాత్రమే) ఐటమ్-3: రూ.5,64,600/- (రూపాయలు ఐదు లక్షల అరవై నాలుగు వేలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించవలెను	ఐటెమ్ నెం.1&2 రూ.10,000/- ఐటెమ్ నెం.3 రూ.25000/-	14.02.2026	13.02.2026	12.02.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిర్, ఫోన్ నెం. 9833922941, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి జి.సురేష్ గారిని ఫోన్: 989824246, & జి.యన్.మూర్తి గారిని ఫోన్: 9866509590 నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https:/leauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ https://eauctions Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinhance.in/ఆక్షన్ ను చూడగలరు

గమనిక: ఇందుమూలంగా తెలియజేయునది. "తేది 30.11.2022 నాటి NCLT చెన్నై యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది. తెలియజేయడమైనది. పేరు మార్పుకు అనుగుణంగా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ 30.11.2022 ప్రకారం.

స్థలం : శ్రీకాకుళం. తేది : 07-01-2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పండగకు వస్తూ.. కానరాని లోకాలకు

రైలు ప్రమాదంలో జిల్లావాసి మృతి

భుజంగరావు (పాత చిత్రం)

సంతకవిటి, న్యూస్‌టుడే: రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. కాయకష్టం చేసి కుమార్తెకు వివాహం చేశారు.. కుమారుడిని డిగ్రీ చదివిస్తున్నారు.. భార్యాభర్తలు పొట్ట చేత పట్టుకుని, రాష్ట్రం కాని రాష్ట్రంలో కూలి పనులకు వెళ్లారు.. సంక్రాంతి ఆనందంగా చేసుకోవాలనుకుని స్వగ్రామానికి బయల్దేరిన వ్యక్తి రైలు ప్రమాదంలో మృతిచెందారు.

సంతకవిటి మండలం సోమన్నపేటకు చెందిన బూరాడ భుజంగరావు(49).. భార్య నారాయణమ్మ, కొంతమంది బంధువులతో కలిసి పది నెలల కిందట మహారాష్ట్రలోని బల్సర్‌లో బొంతలు కుట్టే పనికి వెళ్లారు. పండగకు స్వగ్రామం వచ్చేందుకు తెలంగాణ రాష్ట్రం కుమురం భీం జిల్లాలోని కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. వారు ఎక్కాల్సిన ఏపీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరు గంటలు ఆలస్యమైంది. దీంతో అంతా వేచి ఉన్న సమయంలో కాజీపేట నుంచి బళ్లారి వెళ్లే పాసింజర్ వచ్చి ఆగింది. కాలకృత్యాలు తీర్చుకునేందుకు భుజంగరావు ఆ రైలులోకి వెళ్లాడు. అది కదిలిపోవడంతో కంగారు పడి దిగే ప్రయత్నంలో రైలు, ప్లాట్‌ఫాం మధ్యలో పడిపోయాడు. కాళ్లు, చేతులు, తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు చెప్పారు.

వైకుంఠ నారాయణుడికి మహాహారతి

విజయనగరం రామనారాయణంలో శనివారం ధనుర్మాస పూజల్లో భాగంగా వైకుంఠనారాయణుడికి కుంకుమార్చన, తిరుప్పావై పాశుర పఠనం, విశేష హారతి పూజలు ఘనంగా నిర్వహించారు. హస్తా నక్షత్రం సందర్భంగా విజయగణపతికి పంచామృతాలతో అభిషేకం చేశారు. గోవిందనామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

తెలుగు రాష్ట్రాల సీఎంల నిర్ణయం హర్షణీయం

జామి, న్యూస్‌టుడే: వివాదాలకు దూరంగా ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నదీ జలాలపై ప్రాజెక్టుల నిర్మాణానికి సామరస్య పూర్వకంగా నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం జామిలో ఆయన మాట్లాడుతూ పోలవరం పూర్తయితే ఏపీతోపాటు తెలంగాణకు నీరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం, తెలంగాణ సీఎం నదీ జలాల పరిష్కారానికి తామూ ముందుంటామని చెప్పడం హర్షణీయమన్నారు. వందల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని ఉపయోగించుకుంటే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మెరుగవుతుందన్నారు.

12న రామనారాయణంలో రంగవల్లుల పోటీలు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా విజయనగరం రామనారాయణంలో ఈ నెల 12న మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నారాయణం శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని, ఆసక్తి ఉన్న మహిళలు పాల్గొనాలని కోరారు.

గంజాయితో 8 మంది యువకుల అరెస్టు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద 15.765 కిలోల గంజాయితో 8 మంది యువకులను అరెస్టు చేసినట్లు సీఐ నారాయణరావు, ఎస్సై ప్రసాదరావు తెలిపారు. శనివారం రామభద్రపురం పోలీసు స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. పార్వతీపురం, సాలూరు, వంగర, రాజాం ప్రాంతాలకు చెందిన చీపురుపల్లి కనకరాజు, సాకేటి రామ్‌సోనికుమార్, పాలవలస శివకుమార్, బత్తిన నితీష్‌కుమార్, సురాపాటి సాయికుమార్, గాడి ప్రదీప్, ఎస్.మణి, పెదపాటి విజయ్ ఒడిశా రాష్ట్రం సుంకిలో గంజాయి కొనుగోలు చేసి, మూడు ద్విచక్రవాహనాల్లో తరలిస్తుండగా కొట్టక్కి వద్ద పట్టుకున్నామన్నారు. వీరితో పాటు మరో ఏడుగురు ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. యువకులు గంజాయి తాగడంతో పాటు కొంత అమ్ముకోవడానికి తీసుకెళ్తున్నట్లు తేలిందన్నారు. మూడు ద్విచక్రవాహనాలు, 6 చరవాణులు, రూ.1,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 79951 98451

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన చరాస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ ఆర్&ఆర్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీ యర్రా రవి కుమార్, సర్వే.నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాటు నెం.253/డి, ఎపిఐఐసి ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, బొబ్బిలి, విజయనగరం జిల్లా. శ్రీ యర్రా రవి కుమార్, తండ్రి : యర్రా చిన్న కోదండం, డి.నెం.55-6-5/17, శేషాద్రి ఎన్‌క్లేవ్, జెఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం – 530022. డిమాండ్ నోటీసు తేది: 31-05-2021

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.31-05-2021 నాటికి రూ.1,10,23,725/- + తేది.01-06-2021 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.01-01-2026 నాటికి రూ.1,56,28,783/- + తేది.02.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత)

షెడ్యూల్ ఆస్తి వివరములు (మిషనరీ) :

(1) Wire Drawing machines set (6 Block) along with electrical motors (2) Wire Drawing Machine set (7 Block) along with motors (3) Die Polisher (4) De-scalar (5) Wire Pointing Machine (6) Wire butt welding machine (7) Bench Grinding Machine (0.5hp) (8) Bench Grinding Machine (0.75 hp) (9) M.S. Shell for wood furnace - 1 No. and M.S. Chimney - 1 No. (10) Eot Crane - 5 MT Capacity (11) Electrical Transformer - 400kva (12) Electrical panel Boards - PCC panel - 1 No & MCC panel - 1 No.

పైన తెలుపబడిన ప్లాంట్ మరియు మెషినరీ విజయనగరం జిల్లా, బొబ్బిలి-535558, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, సర్వే నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాటు నెం.253/డిలో మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ, ఫ్యాక్టరీ భూమి మరియు భవనాలు కలవు.

రిజర్వు ధర : రూ.28,33,000/- ధరావత్తు : రూ.2,83,300/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) మిషనరీ ఖచ్చితంగా "ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన మరియు అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన" వేలం వేయబడును.
2) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
3) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 01-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బిజినెస్ పార్ట్‌నర్స్ కావలెను. లైఫ్ఇన్సూరెన్స్ రంగంలో 30-60ఏళ్లు / 10వ తరగతి & పైగా స్థిర ఆదాయం + అపరిమిత కమీషన్ రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, నిరుద్యోగులకు ప్రాధాన్యత. ✆ 9347964506.

EDUCATION

COACHING CENTRES

Gate-2026 at VZM free Coaching Register www.vrk-gateacademy.com (VRK Gate & ESE Academy) VZM. C: 9347519652, 9347549652.

FINANCIAL SERVICES

బ్యాంక్ / ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆ 9121314141

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
ఆదివారం నుండి శుక్రవారం వరకు ఉ 9 గం నుండి సా 6 గం వరకు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

INDUSTRY

Industrial Plot 2400 Yds., 30 HP Power, 3500 Sft. Shed E/F Bore well & Compound Wall for Sale in IDA Nellimarla, Vizianagaram @ 9110520262.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్, జ్యోతిష్యంలో డిప్లమో కోర్సులు నేర్పబడును అడ్మిషన్లు ప్రారంభం సెంట్రల్ స్కూల్ బాలాజీనగర్ VZM 9966666659, 9394789246

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజా ,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మేవారు. 93999 55545.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FLAT FOR SALE

ఆయ్యకోనేరు దక్షిణ గట్టు, ఉత్తర గట్టు వద్ద మరియు ధర్మపురి 80Ft. రోడ్డుకు అతి దగ్గరలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. 7995588192.

1050 స్క్వేర్ ఫీట్ బ్యూటిఫుల్ ఫ్లాట్ ఫర్ సేల్ ఇన్ పూసపాటి రెసిడెన్సీ, దస్పనపేట, విజయనగరం. ✆ 8309135382

For sale (immediate) well maintained 2BHK flat (1065 Sq.ft) (Negotiable) ✆ 9666692035.

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, బస్ స్టాప్ దగ్గర, బాసర కాలేజ్ వెనుక, "రాయల్ అబోడ్స్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 1120 చ॥అ॥ల విస్తీర్ణంతో, కారు పార్కింగ్ మరియు 46.34 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో గల ఫ్లాట్ నెం.504 యొక్క కనీసపు ధర రూ.24,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును. 98496 36969

FLATS FOR SALE
❖MADHURAWADA ❖P.M. PALEM
2 BHK 1000 Sft S/F @ 43L
2 BHK 1050 Sft E/F @ 52L
3 BHK 1370 Sft N/F @ 62L
3 BHK 1550 Sft W/F @ 86L (GATED COMMUNITY)
2 BHK 1180 SFT N/F @ 50L
9494432404

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹ 2490/- మాత్రమే.సెల్: 9490945839, 8985388669

VUDA / అయ్యప్పనగర్ - ఫూల్‌బాగ్ / 2BHK ఫ్లాట్ / నార్త్ ఫేసింగ్ / 1000 sft / ✆ 8374852662

HOUSE FOR SALE

Independent House for Sale. 267 Sq.Y N/F, Ground/ First floor, K.L.Puram, VZM Cell: 8074031348, 9705563456.

ఉడా ఇండిపెండెంట్ హౌసెస్ ఫర్‌సేల్ 2 BHK, రెడీ టు ఆక్యుపై, 1.5KM ఫ్రమ్ గంటస్తంభం, VZM. Cont: 9652265417.

99 లక్షలు విల్లా/2 ఫ్లోర్స్ ఇల్లులు VZMలో అమ్మకానికి కలదు. RTC కాంప్లెక్స్‌కి 5.5km జమ్ము నారాయణపురం (ఎయిర్‌పోర్ట్ దిరి) ఉడా. లోన్‌కలదు ✆ 8349269269

విజయనగరం ప్రియనగర్ కాలనీ D మార్ట్‌దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. SBI బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 9441749727.

LAND FOR SALE

SITE FOR SALE
రాజాం నుండి రణస్థలం వెళ్ళే రోడ్డు మార్గములో (లక్ష్మీపురం - నందబలగ) 2.1/2 (రెండున్నర ఎకరాలు) స్థలం అమ్మకమునకు కలదు.
Contact: 9440561740 9603879140

6 acres mango/teak farm with 1 borewell at Tekkalivalasa, 7 kms from Rajam. Next to NH4. 35 lakhs/ac, nego. Call: 9845356733

గజపతినగరం టు సాలూరు హైవే నుండి 1/2 KM దూరంలో 5 ఎకరాల Land అమ్మకమునకు కలదు. Per Acr: 45 లక్షలు. ✆ 8555884749, 9490663237.

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

Vijayanagaram, Gurla Village Main Road 1838 Sq.Yds. VUDA Site for Sale. Contact: 7207808080.

CMR Layout 267 Sq.Y (40x60) S/F, Site for sale Near to Vizag Road, Vizianagaram Cell: 8074031348, 9705563456.

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కి జస్ట్ 7KM దూరంలో హైవేకు ఆనుకొని VMRDA & RERA approved Open Plots. ✆ 7842258866.

కస్టమర్ దేవుళ్ళకు ఆహ్వానం. చెల్లూరు జం॥, VZM-VSP హైవేకు ప్రక్కన గల మా నూతన VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో ప్లాట్లను అమ్ముటకు మెగా కస్టమర్‌మేళా ఈ ఆదివారం 11-1-26 న నిర్వహిస్తున్నాము కావున మీరు కుటుంబ సమేతంగా విచ్చేసి కంపెనీ ధరలకే ప్లాట్లు పొందాలని మామనవి. 8883375999.

North East Corner 267 Sqyards Kanapaka Near Vizianagaram Collector Office, Vizianagaram AP. Contact: 9989932507.

High Way facing 261 Sq.Y site (VMRDA approved) AKSHAYA NAGAR in Nelivada, Bondapalli (Md.), VZM for sale. Contact: 9676743732.

International Airport 1KM Lowest Price 220N, 267E, 195W (Future GVMC) Araku, 1.1AC for Resorts, Hotels. Owner: 9000257501.

600 Sq.yds. Sea View Plot at Bheemili Prime VLT Paid, Clear Title & Bank Loan Eligible. ✆ 8074507091.

OPEN PLOTS FOR SALE
Fully developed and ready to construct sites are available in heart of the city, Opp. D-Mart, Vizianagaram
LANSUM SRI SARVARAYA ANANTHA VIHAR
Hurry up limited plots are available
Call: 93460 38244 93460 38221 93460 38249

భోగాపురం NH16కి 1KM& ఎయిర్‌పోర్ట్‌కి 6KM దగ్గరలో 60' తారురోడ్‌కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకం, ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 9492746527

గరివిడి దగ్గర VMRDA Plots & తగరపువలస భీమిలి వెళ్ళే రోడ్డు VMRDA Villas, Plots (EMI)లో అమ్మకము కలవు. ✆ 9701519395.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

బొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు 1 కి.మీ దూరంలో ప్రభుత్వ రేట్‌కు 500 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకం. నివాసానికి అనుకూలం (నో బ్రోకర్స్) సెల్: 9030559399

KVR Estates వరలక్ష్మి నివాస్‌లో నార్త్‌ఫేసింగ్ విల్లా Plot for sale 311 గజాలు విజయనగరం Cont: 9493707594.

విజయనగరం టౌన్ రామనారాయణం టెంపుల్ వద్ద KVR లేక్‌వ్యూలో ఈస్ట్‌ఫేసింగ్ రోడ్డుపోటు ప్లాటు తక్కువరేటుకే అమ్మకం. ✆ 9493707594.

విజయనగరం కామాక్షినగర్‌లో కలెక్టర్ ఆఫీస్‌కి 2 km దూరంలో ఇంటి స్థలం అమ్మకానికి 150 గజాల, గజం: 10,000/- ✆ 9440382416.

ఇంటికల నెరవేర్చుకునే అవకాశం VZM, దుప్పాడలో 162 గజాలు N/W కార్నర్‌ప్లాట్ రడీఫర్ కన్‌స్ట్రక్షన్, పొంగల్ Spl. గజం: 12,500/- ✆7799551096

COMMERCIAL SPACE FOR SALE

Commercial Space for Sale N/W facing 1565 Sft. with Car parking Dr Besent School, VZM for Sft. 4500/- neg. ✆ 9492034283.

SECOND SALE

డి.సి.యం.యన్ లి॥ విజయనగరం నందు 1000లీటర్ల LPH సామర్థ్యము గల RO వాటర్‌ప్లాంట్ అమ్మకమునకు కలదు. వివరములకు ✆+91 9440891007.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

JOBS

వ్యవసాయ సూపర్‌వైజర్స్: విశాఖపట్నంకి దగ్గరఉన్న గోశాల దానికి అనుబంధంగాఉన్న వ్యవసాయక్షేత్రంలో అన్నిరకాల పంటలు వేయుటకు & నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో కనీసం 5 సం॥ అనుభవంఉన్న సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి తగిన జీతం, నివాసం. భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తిగలవారు సంప్ర॥ 9573497799.

Hydసిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంటచేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు & 1 బ్రాహ్మణ స్త్రీ కేర్‌టేకర్ కావలెను మంచిజీతం, భోజనం, వసతి ✆ 9866252220

Required 1st Class Mining Manager with 10Yrs Exp. Security Guards Req. (Ex.Service Men Only) Email: aymmineralcorpn@gmail.com ✆ 7036636670.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ✆ 9966568882/ 9963489661.

సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ కొరకు జిల్లా & మండలాల పరిధిలో డిస్ట్రిబ్యూటర్స్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ✆ 8264999691.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

హైదరాబాద్‌లో బ్రాహ్మణ దంపతుల ఇంట్లో ఉండి మాట్లాడుటకు ఏ బాదరబందీలేని ఏ కులంవారైనా మహిళ కావలెను వారి మంచిచెడులన్నియు చూడబడును. 9849784590

సేల్స్ బాయ్స్ కావలెను. 20-25 సం. తెలుగు & ఇంగ్లీష్ భాషలలో ప్రావీణ్యం. ఆహారం & వసతి అందుబాటులో ఉంది. ✆ 8897663366

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్ LIC అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 20K + ఇన్సెంటివ్స్ ✆ 8897221102

ప్రముఖ మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ & స్పేర్‌పార్ట్స్‌లో అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. విశాఖపట్నం: 9494837387.

రామకృష్ణ గ్రూప్ Hyd, Vja, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ. ✆ 99490 21122, 96764 91122.

Axis Bank, IDFC, CITY యూనియన్ బ్యాంకులో Asst. మేనేజర్స్ క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ కలదు) ✆ 8121847899

కుక్స్, బేబీకేర్, ఆయాలు, వార్డ్‌బోయ్స్, నర్సులు, హెల్పర్స్ కావలెను. డ్యూటీ: 10 /12 /24 గం॥. జీ॥ 18-25 వేలు - వసతి +భోజనం @ వైజాగ్ ✆ 9666600858.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్. నేపాల్. 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలోపు అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బొబ్బిలి
•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న అంగన్‌వాడీలు

కొటారుబిల్లికూడలి (గంట్యాడ), న్యూస్‌టుడే: ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కొటారుబిల్లి తిరిదే కల్యాణ మండపంలో ఐసీడీఎస్ సిబ్బందికి సెల్‌ఫోన్ల పంపిణీ, పూర్వ ప్రాథమిక కిట్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. మినీలను ప్రధాన అంగన్‌వాడీలుగా మార్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ఐసీడీఎస్ పీడీ విమలారాణి, గంట్యాడ, గజపతినగరం సీడీపీవోలు ఉమాభారతి, రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదమానాపురం సంతలో సందడి

కొనుగోలుదారులతో కిక్కిరిసిన సంత

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం పెదమానాపురం సంత శనివారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. సంక్రాంతి ముందు వారం ఇక్కడ జరిగే సంతను స్థానికులు పండగ సంత అని అంటారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వినియోగదారులు వచ్చారు. శనివారం సుమారుగా రూ.2 కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? రామవరం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు**
★ సిబ్బందికి చెప్పి శుభ్రం చేయిస్తాం. వ్యర్థాలు వేయకుండా చూస్తాం. - **విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో** - గంట్యాడ గ్రామీణం

? ఎస్.సీతారాంపురం ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, కాలువలు లేవు. - **స్థానికులు**
★ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ** - న్యూస్‌టుడే, రామభద్రపురం

? రామభద్రపురంలోని వసంతులలీల, శ్రీరామ్‌నగర్, మారుతి కాలనీల్లో రోడ్లు, కాలువలు పాడైపోయాయి. - **స్థానికులు**
★ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ** - న్యూస్‌టుడే, రామభద్రపురం

? రాజాం పట్టణంలోని వైఎస్సార్ పార్క్ వద్ద కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. - **స్థానికులు**
★ కార్మికులతో వ్యర్థాలను తొలగింపజేస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? పెనసాం గ్రామంలోని పాఠశాలకు వెళ్లే రహదారి వ్యర్థాలతో అధ్వానంగా ఉంది. - **స్థానికులు**
★ వ్యర్థాలను తొలగింపజేస్తాం. - **విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో** - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

అందుబాటులోకి వాహనం

బొబ్బిలి: బొబ్బిలి పురపాలక పరిధిలోని చెత్తను తరలించే రెండు వాహనాలు మూలకు చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై ఈనెల 7న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి, మరమ్మతులు చేసి గురువారం వాహనాల్లో ఒకటి యుద్ధప్రాతిపదికన వినియోగంలోకి తీసుకొచ్చారు. పుర అధ్యక్షుడు రాంబార్కు శరత్‌బాబు వాహనాన్ని ప్రారంభించారు.

తుప్పల తొలగింపు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం బుడతనాపల్లి మీదుగా కొటారుబిల్లి వెళ్లే రహదారిలో తుప్పలు ఏపుగా పెరిగాయి. దీనిపై వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించారు. తుప్పలు తొలగించారు.

మారుస్తామన్నారు.. అవస్థలు మిగిల్చారు

పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు

తెర్లాం, రామభద్రపురం, వంగర, గరివిడి, గుర్ల, చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

వైకాపా హయాంలో భూముల రీసర్వే పేరిట జరిగిన తప్పులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంయుక్త ఖాతాలు, కొలతల్లో తేడాలు, ఫొటోల మార్పు, విస్తీర్ణంలో తేడాలు చోటుచేసుకున్నాయి. వాటిని సవరించి, పుస్తకాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పింది. కానీ మళ్లీ అవే తప్పులతో అయోమయానికి గురవుతున్నారు.

రెండు పాసుపుస్తకాలు చూపిస్తున్న రైతు పొన్నా సింహాచలం కుమార్తె

ఒకే వ్యక్తికి రెండు పుస్తకాలు..

వంగర మండలం మద్దివలస గ్రామానికి చెందిన రాగాల వెంకటరమణకు వన్ బీలో రెండు ఎకరాల భూమి ఉంది. పాసుపుస్తకంలో 44 సెంట్లు మాత్రమే వచ్చింది. ● మద్దివలస గ్రామానికి చెందిన పొన్నా సింహాచలానికి ఎకరా ఉండగా.. పాసుపుస్తకంలో 51 సెంట్లు చూపుతోంది. ఈయనకు ఒకేసారి రెండు పాసుపుస్తకాలు వచ్చాయి. ● రేగిడి మండలం గోవిందపేటకు చెందిన రైతు ఎర్నేని ఆదినారాయణకు 27 సెంట్లు భూమి ఉంది. పాసు పుస్తకంలో 23 సెంట్లు చూపిస్తోంది. బవిరెడ్డి ఆదినారాయణకు 25 సెంట్లు భూమి ఉండగా.. దీన్ని బవిరి సింహాచలం పేరుతో నమోదు చేశారు. ● కందిశ గ్రామానికి చెందిన రైతులు పప్పల అనసూయ, పప్పల సాయిగణేష్ జాయింట్ ఎల్పీఎంలో చేర్చారు.

ఉన్నది తక్కువ.. చూపుతున్నది ఎక్కువ

గరివిడి మండలం ఏనుగువలసకు చెందిన పొట్నూరు తవుడుకు 31 సెంట్లు మాత్రమే ఉండగా.. 1.48 ఎకరాలతో పట్టాదారు పాసుపుస్తకాన్ని పంపిణీ చేశారు. ● ఏనుగువలసలో మీసాల సూరమ్మకు సొంత భూమి 49 సెంట్లు ఉండగా.. 1.99 ఎకరాలు ఉన్నట్లు పుస్తకం ఇచ్చారు. ● విజయనగరానికి చెందిన చందక సత్యనారాయణకు గుజ్జంగివలసలో 1.13 ఎకరాల భూమి ఉంది. సత్యనారాయణకు బదులు గుజ్జంగివలసకే చెందిన పతివాడ గణేష్ ఫొటో వేశారు. ● గుర్ల మండలం చింతలపేటకు చెందిన పి.పార్వతికి లోగిశ సూరమ్మ చిత్రం వేశారు. చింతలపేటలో పి.సూరప్పడు పాసుపుస్తకంలో ఉమ్మడి ఖాతాలు చేర్చారు.

వారసత్వపు భూమి జాయింట్ ఎల్పీఎంలో..

చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన రైతు ఐప్పిలి నీలకంఠకు వారసత్వంగా వచ్చిన 6 సెంట్లు ఉంది. ఈ భూమికి జాయింట్ ఎల్పీఎంలో పుస్తకం ఇచ్చారు. ● రామభద్రపురం మండలం వాకాడవలసకు చెందిన వాకాడ తిరుపతినాయుడికి 88 సెంట్లు భూమి ఉండగా.. పాసుపుస్తకంలో 38 సెంట్లు మాత్రమే చూపుతోంది. ● తెర్లాం మండలం విజయరాంపురం (బూరిపేట) గ్రామానికి చెందిన పూడివలస కామిశెట్టికి 96 సెంట్లు భూమి ఉంది. పాసు పుస్తకంలో 0.76 సెంట్లు ఉంది. లోపాలు సరిచేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని రామభద్రపురం ఇన్‌ఛార్జి తహసీల్దారు గిరిధర్, తెర్లాం తహసీల్దార్ హేమంత్‌కుమార్ తెలిపారు.

ఆందోళన వద్దు..

తప్పులు వచ్చిన పుస్తకాలు ఆపి, సక్రమంగా ఉన్నవే పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించాం. అప్పటికే తప్పులు ఉన్నవి పంపిణీ అయితే మార్చుతాం. రైతులు ఆందోళన చెందొద్దు. పరిశీలించి, తప్పులు సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. **- జీవీ సత్యవాణి, ఆర్డీవో, చీపురుపల్లి**

రూ.200 కోట్లతో పనులు

తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

మెంటాడ, న్యూస్‌టుడే: గడిచిన ఏడాదిన్నర కాలంలో సాలూరు నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. మెంటాడలో రూ.1.60 కోట్ల వ్యయంతో నిర్మించిన జడ్పీ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులను శనివారం ప్రారంభించారు. అనంతరం బుచ్చిరాజుపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నారన్నారు. మొదటి ఏడాదిలో మెంటాడ మండలానికి రూ.4 కోట్లు, ప్రస్తుతం రూ.6 కోట్లు విలువైన పనులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గుర్రమ్మవలస, బుచ్చిరాజుపేటలో ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులను మంత్రి ప్రారంభించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పాసు పుస్తకాలను అందజేశారు. కునేరు గ్రామానికి చెందిన పలువురు మంత్రి సమక్షంలో తెదేపాలో చేరారు. మండలాధ్యక్షుడు వెంకటరావు, ఈఈ రమణమూర్తి, తహసీల్దారు, ఎంపీడీవోలు అరుణకుమారి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణానికి తాగునీటి సరఫరా పునరుద్ధరణ

రాజాం, న్యూస్‌టుడే: రాజాం రక్షిత తాగునీటి పథకం సరఫరాను శనివారం పునరుద్ధరించారు. రేగిడి మండలం సంకిలి నాగావళి నది వద్ద పంపింగ్ హౌస్‌కు సంబంధించిన ప్రధాన విద్యుత్తు ప్యానెల్ కంట్రోల్ బోర్డు మరమ్మతులకు గురవడంతో నీటి సరఫరా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీనిని బాగు చేశామని, ఆదివారం ఉదయం నుంచి సరఫరా జరుగుతుందని రాజాం పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు, ఏఈ వెంకటరామరాజు తెలిపారు.

2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అనుమతి

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలంలో రైతుసేవా కేంద్రాల ద్వారా అదనంగా మరో 2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతిచ్చిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు జి.హేమంత్‌కుమార్ తెలిపారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మండలానికి ముందుగా 19,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం విధించారని, బొబ్బిలి, బాడంగి మండలాలకు చెందిన రైతులు ఇక్కడి మిల్లులకు తీసుకురావడం వల్ల మండలంలోని రైతుల వద్ద ధాన్యం మిగిలిపోయాయన్నారు. 6,500 మెట్రిక్ టన్నులు ఇంకా ఉన్నట్లు గుర్తించామని, దీంట్లో 2 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు అనుమతిచ్చారన్నారు.

పండగ పూటా పస్తులుండాలా?

రాజాం, న్యూస్‌టుడే: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఉద్యోగులకు ఈ నెల ఇంకా జీతాలు జమచేయలేదని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎల్‌జీఎస్‌లు 110 మంది ఉన్నారని, వీరెవరికీ జీతాలు రాలేదన్నారు. పండగ పూటా పస్తులుంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శనివారం రాజాంలో ఓ ప్రకటన విడుదల చేశారు.

సంక్రాంతి వచ్చింది.. సందడి తెచ్చింది

న్యూస్‌టుడే బృందం: సాంస్కృతిక కార్యక్రమాలు, ఎడ్ల బళ్లు, గంగిరెడ్లు, డూడూ బసవన్నలు, అలంకరణ, భోగి మంటలతో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీల్లో శనివారం పండగ శోభ సంతరించుకుంది. వేషధారణల్లో చిన్నారులు అలరించారు. సంప్రదాయ వస్త్రాల్లో సందడి చేశారు.

చీపురుపల్లి: సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినులు

భోగిమంట వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రాజాం: కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

తెర్లాం: అంగన్‌వాడీలో సంప్రదాయ వస్త్రాల్లో చిన్నారులు

హరిదాసు వేషధారణలో చిన్నారి

గరివిడి: వేషధారణలు

బిందెడు నీటికి బండెడు కష్టాలు

బొబ్బిలి పట్టణంలో బిందెడు నీటి కోసం మహిళలు అవస్థలు పడుతున్నారు. కుళాయిల వద్ద సరైన ప్లాట్‌ఫారాలు లేక కాలువలపై రాళ్లు వేసుకుని, వాటిపై బిందెలు ఉంచి నీరు పట్టుకోవాల్సి వస్తోంది. పాతబొబ్బిలిలో చాలా వీధుల్లో ఇదే పరిస్థితి. గొల్లపల్లిలో పిట్‌ట్యాపులు దిగువకు ఉండడంతో అందులో దిగి నీళ్లను పట్టుకుంటున్నారు. పబ్లిక్ ట్యాపుల చుట్టూ వ్యర్థాలు నిండిపోవడంతో నీరు కలుషితమై వ్యాధులు బారిన పడే అవకాశముందని మహిళలు వాపోతున్నారు. చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రామలక్ష్మి అన్నారు. **- న్యూస్‌టుడే, బొబ్బిలి**

ప్రయాణానికి పాట్లు..!

గజపతినగరం- విజయనగరం బస్సు ఎక్కేందుకు ప్రయాస పడుతున్న ప్రయాణికులు

గజపతినగరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్సులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం నుంచి విద్యార్థులకు సెలవులు కావడంతో రద్దీ ఇంకా ఎక్కువ కనిపిస్తోంది. గజపతినగరంలోని ఆర్టీసీ బస్టాండులో విజయనగరం వైపు వెళ్లే బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. సీటు కోసం కిటికీ నుంచి తమ వస్తువులను లోపలికి వేస్తున్నారు. రద్దీ మేరకు అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ● **తెర్లాం:** తెర్లాం మండలంలోని పలు గ్రామాల నుంచి రాజాం, బొబ్బిలి, విజయనగరం ప్రాంతాలకు పండగ సామగ్రి, దుస్తుల నిమిత్తం ప్రజలు వెళ్తున్నారు. దీంతో బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. తెర్లాం నుంచి రాజాం, బొబ్బిలి, రామభద్రపురం వెళ్లే మార్గాల్లో ఏ కూడలిలో చూసినా ప్రయాణికులతో నిండిఉన్నాయి. గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తోంది.

సాయం అందించేందుకు కృషి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం గుచ్చిమిలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను తెదేపా నాయకులు చప్ప చంద్రశేఖర్, బోడసింగి సత్యంనాయుడు తదితరులు శనివారం పరామర్శించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు. నాయకులు ఆదినారాయణ, రెడ్డి దేవుడు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి చేయూత

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి రోటరీ క్లబ్ సభ్యులు దాతృత్వం చాటుకున్నారు. క్యాన్సర్ రోగికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన 24 ఏళ్ల యువకుడు క్యాన్సర్ బారిన పడ్డాడు. ఆరునెలలుగా విశాఖలోని ఓ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు, బొబ్బిలి యూనిట్ అధ్యక్షుడు శ్రీహరి, సభ్యులు శనివారం బొబ్బిలిలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. రోటరీ పూర్వ గవర్నర్ సుబ్బారావు, గ్లోబల్ పార్టనర్ బొప్పా వెంకటాద్రి సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

గోకులం షెడ్డు ప్రారంభం

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం గొంగాడవలస పంచాయతీలోని అన్నంనాయుడువలసలో కొత్తగా నిర్మించిన గోకులం షెడ్డును తెదేపా మండలాధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు కర్రి అప్పలనాయుడు, గొట్టాపు సత్యంనాయుడు, తవిటినాయుడు ప్రారంభించారు. పశువులను సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

తెదేపా నేత కుటుంబానికి పరామర్శ

గరివిడి, న్యూస్‌టుడే: కోడూరుకు చెందిన తెదేపా నేత అడపా సూర్యనారాయణ మృతికి జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. శనివారం కోడూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వైకాపా నేతలు ఎం.విశ్వేశ్వరరావు, జి.ఆదినారాయణ, కార్తిక్, వి.లక్ష్మణ పాల్గొన్నారు.

చక్రాల బండి అందజేత

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన పూసర్ల సన్యాసిరావు దివ్యాంగుడు. చక్రాల బండి లేకపోవడంతో బయటకు వెళ్లాలన్నా ఇబ్బంది పడేవారు. ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి, శనివారం స్థానిక నాయకుల ద్వారా బండి అందజేశారు.

ఘనంగా సత్యసాయి వ్రతాలు

వంగర, న్యూస్‌టుడే: మద్దివలసలో సత్యసాయిమందిరం వద్ద సత్యసాయి రాష్ట్ర కోఆర్డినేటర్ అరుణ, భజన మండలి జోనల్ కన్వీనర్ రాజు ఆధ్వర్యంలో వ్రతాలు నిర్వహించారు. సుమారు 300 మంది పాల్గొన్నారు.

422 పనులు.. రూ.94.35 కోట్లు

పల్లెపండగ 2.0లో గ్రామాలకు మహర్దశ

కొండదేవుపల్లిలో నిర్మించిన సిమెంటు రహదారి

న్యూస్‌టుడే- బొబ్బిలి గ్రామీణం

గ్రామాల్లోని ప్రతి వీధిలో సిమెంటు రహదారులు నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దారులను తీర్చిదిద్ది, పల్లెవాసుల సమస్యలు తీర్చనున్నారు. ఇందులో భాగంగా పల్లెపండగ 2.0లో నిధులు మంజూరు చేశారు. బొబ్బిలి పీఆర్ డివిజన్ పరిధిలోని బొబ్బిలి, రాజాం, గజపతినగరం సబ్ డివిజన్లలో 422 పనులు రూ.94.36 కోట్లు కేటాయించారు. ఈ పనులు జోరుగా సాగుతున్నాయి.

వైకాపా హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులను పూర్తిగా విస్మరించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారులకు తొలి ప్రాధాన్యత ఇచ్చింది. మొదటి విడతలో కొన్ని పనులు పూర్తి చేశారు. రెండో విడతలో మంజూరు చేసినవి మార్చిలోగా పూర్తి చేసి, ఇక్కట్లు తీర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

బొబ్బిలి పీఆర్ డివిజన్ పరిధిలోని వివరాలు..

సబ్ డివిజన్	పనులు	నిధులు (రూ. కోట్లలో)
బొబ్బిలి	271	47.61
గజపతినగరం	117	9.19
రాజాం	34	37.55

త్వరితగతిన పూర్తిచేస్తాం..

పల్లెపండగ రెండో విడత మంజూరు చేసిన పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నిబంధనలు పాటించి, పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. మండలాల ఏఈలు పర్యవేక్షిస్తున్నారు. **- రమణమూర్తి, ఈఈ, పీఆర్**

60 ఏళ్ల సేవలకు సత్కారం

రాజాం, న్యూస్‌టుడే: అరవై ఏళ్లుగా కళా రంగానికి సేవలు అందిస్తున్న గులివిందల ఆదినారాయణను రాజాంలోని సీతామహాలక్ష్మి కళా క్షేత్రంలో పోలిపల్లి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గ్రంధి చినసన్యాసిరాజు శనివారం సత్కరించారు. ఈయన పదివేలకు పైగా ప్రదర్శనలిచ్చారని వక్తలు ప్రశంసించారు. రాజాం సీఐ హెచ్. ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు వెండి అలంకరణ

గజపతినగరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా గజపతినగరం బజారు కూడలిలోని వేంకటేశ్వరస్వామిని శనివారం వెండితో అలంకరించారు. ● **బొబ్బిలి గ్రామీణం:** గొర్లెసీతారాంపురంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళలను కాపాడుకోవాలి

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో నాలుగు రోజులపాటు నిర్వహించనున్న నాటకోత్సవాలు శనివారం మొదలయ్యాయి. సినీ సెట్టింగులను తలపించేలా హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత 'సురభి' వినాయక నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరుగుతున్నాయి. నారధుడిగా యడ్ల గోపాలరావు, భస్మాసురుడిగా దాసరి తిరుపతినాయుడు, మోహినిగా కేవీ పద్మావతి, శంకరుడిగా ఆశపు సత్యనారాయణ, విష్ణుమూర్తిగా జామి జనార్దననాయుడు నటించారు. కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని వీటిని కాపాడుకోవాలని రాజాం గ్రామీణ సీఐ హెచ్.ఉపేంద్ర అన్నారు. కళాసాగర్ అధ్యక్షుడు మెట్ట దామోదరరావు, మానవతా అధ్యక్షుడు బీవీ అచ్యుత్‌కుమార్, రోటరీ అధ్యక్షుడు గట్టి పాపారావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన తెదేపా శ్రేణులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ **గరివిడి:** గరివిడి ఫేకర్ పరిశ్రమను యాజమాన్యం మూసివేయడంతో ఉపాధి లేక రోడ్డున పడ్డామని, తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ 91 మంది కాంట్రాక్టు కార్మికులు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును కలిసి వినతిపత్రం అందించారు.

ఆదమరిస్తే ప్రమాదమే

వంగర మండలం కొప్పరవలస సమీపంలో పార్వతీపురం వెళ్లే ప్రధాన రహదారిలో నాగావళి పాత కుడి కాలువ పక్కన రహదారి ప్రమాదకరంగా మారింది. రైతులు, వాహనచోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం ఆదమరిచినా కాలువలో పడే ప్రమాదముంది. సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. రక్షణ గోడ నిర్మించాలని కోరుతున్నారు. సమస్యను ఆర్‌అండ్‌బీ ఏఈ నాగభూషణరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, వంగర**

భవనానికి రక్షణ కరవు

రాజాం తహసీల్దార్ కార్యాలయం రూ.1.10 కోట్లతో వైకాపా హయాంలో నిర్మించారు. చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయకుండా వదిలేశారు. పశువులు, విషపు జీవులు లోపలికి ప్రవేశిస్తున్నాయి. దీంతో సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయం తహసీల్దారు ఎం.రాజశేఖర్ వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, రాజాం పట్టణం**

రైల్వే కార్యాలయం సందర్శన

ఎంపీ కలిశెట్టిని సత్కరిస్తున్న రైల్వే ఉద్యోగులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలోని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కార్యాలయాన్ని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శనివారం సందర్శించారు. ఉద్యోగులతో సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఉద్యోగులంతా ఎంపీని ఘనంగా సత్కరించారు.

రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తాం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం పెనసాం మీదుగా నీలావతి వెళ్లే ప్రధాన రహదారి పనులను త్వరలో పూర్తిచేస్తామని ప్రాజెక్టు ఈఈ రమణమూర్తి అన్నారు. శనివారం పెనసాంలో పర్యటించారు. ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న మార్గంలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. హుద్‌హుద్ తుపాను సమయంలో కొట్టుకుపోయిన కల్వర్టును తక్షణమే నిర్మించాలని పంచాయతీ పెద్దలు అధికారులను విన్నవించారు. జేఈ ఆదిమూర్తి, పెద్దలు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లనాటి జ్ఞాపకాల స్రవంతి... మీ ఏడవ వర్ధంతి

మీరు...ఆదర్శాల సెలయేరు..
గుండె లోతుల్ని స్పృశిస్తుంది మీ మాట తీరు..
సున్నితమైన పలకరింపులో మీరు గోచరిస్తారు...
సునిశితమైన ఆలోచనలే మీరు ఆచరిస్తారు..
గురువుగా మీరు తీర్చిదిద్దారు ఘనమైన శిష్య వర్గం ..
భార్యా, బిడ్డలతో మీ ఇల్లే ఒక స్వర్గం ...
ఆదర్శ నేతగా మీరు నడయాడిన 'అలజంగి'....
అందరి జేజేలూ అందుకున్న అచ్చ తెలుగు 'సంపంగి'
భౌతికంగా మీరు లేకపోయినా..
పండగలాగా నిలిచి పోయారు మా అందరిలోనా ..
అందుకే ఈ ఏడవ వర్ధంతి నాడు
మీకు అంజలి ఘటిస్తున్నాం..
స్మృతుల పూల మాలిక తో మిమ్ము పూజిస్తున్నాం...

దివంగత గేదెల సత్యం నాయుడు గారు
విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు
బొబ్బిలి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు
అలజంగి, బొబ్బిలి మండలం
జననం: 22.07.1945 | మరణం: 11.01.2019

అర్ధాంగి
శ్రీమతి విజయలక్ష్మి
కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు

(c) eenadu

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

ఓం నమో వేంకటేశాయ

జామి, న్యూస్‌టుడే: ధనుర్మాసం శనివారం సందర్భంగా భీమసింగి కల్యాణ వేంకటేశ్వర, పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయాలు కిటకిటలాడాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవిని పల్లకీలో ఊరేగించారు. ఆదివారం పుష్పగిరిలో గోదాదేవిని పెళ్లి కుమార్తెలా ముస్తాబు చేస్తామని, భోగి రోజు గోదాదేవి, రంగనాయకుల కల్యాణం నిర్వహిస్తామని అర్చకుడు రవిస్వామి తెలిపారు.

పుష్పగిరి వేణుగోపాలుడు

తెరపై ఈనాడు

✦ ఎస్వీఎస్ : ది రాజాసాబ్ ✦ శ్రీకృష్ణ : ది రాజాసాబ్ ✦ ఆదిత్య : వినరా ఓ వేమ ✦ లీలామహల్ : గుర్రం పాపిరెడ్డి ✦ రంజనీ స్క్రీన్- 1 : ది రాజాసాబ్ ✦ శివరంజనీ స్క్రీన్- 2 : ది రాజాసాబ్ ✦ హిమగిరి : ది రాజాసాబ్ ✦ సప్తగిరి : ది రాజాసాబ్

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం - 80089 02900
విజయనగరం గ్రామీణం - 80085 74317
ఎస్.కోట - 80085 74326
భోగాపురం - 70959 54646

? వినాయకనగర్ కళాశాల దారిలో కల్వర్టు పలకలు విరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. - **స్థానికులు** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రసాద్, ఈఈ, నగర పాలక సంస్థ**

? నగరంలోని రాజీవ్‌నగర్ కాలనీ ఇంటర్ కళాశాల దారిలో పందుల బెడద ఎక్కువైంది. - **స్థానికులు** ★ పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. - **కె.అప్పలరాజు, కమిషనర్, నగర పాలక సంస్థ**

? స్థానిక సింహాద్రినగర్ సూర్య ఆసుపత్రి కూడలి దారిలో దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ★ అక్కడ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **స్రవంతి, ఏఈ, నగర పాలక సంస్థ**

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

వెలుగులొచ్చాయ్..

నగరంలోని గెడ్డవీధి, కుసుమహరనాద్ నగర్‌లో వీధి దీపాలు వెలిగేలా సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఇక్కడ దీపాల మరమ్మతులకు గురై వెలగడం లేదని మేమున్నాం.. మీకు తోడుగాకు స్థానికులు సమస్యను తెలియజేశారు. ఏఈ స్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ముందస్తు పండగ..సరదాలు నిండుగా

యువతి సంప్రదాయ నృత్యం

సంక్రాంతి పండగ ముందే సరదాలు తెస్తోంది. శనివారం పలు చోట్ల విద్యార్థులు సంక్రాంతి వేడుకల్లో భాగంగా బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు, భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు వేషధారణలతో కనువిందు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. – న్యూస్‌టుడే బృందం

సీతం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సంక్రాంతి ముగ్గులు

నెల్లిమర్ల: లెండి కళాశాలలో భోగి మంటలు

ఎల్.కోట: బీవీకే ఆవరణలో గొబ్బిళ్లతో అలంకరించిన బాలికలు

ఆకట్టుకుంటున్న చిన్నారులు వేషధారణలు

ప్రసాదం వండుతున్న అధ్యాపకులు

హరిదాసు వేషధారణలో అధ్యాపకుడు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస, న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. చింతలపాలెంలో రూ.8.50 లక్షలతో నిర్మించిన సింహాద్రి అప్పన్న నిలయం(సామాజిక భవనం)ను శనివారం ఆమె ప్రారంభించారు. పంచాయతీ సాధారణ నిధులు రూ.7 లక్షలు, సర్పంచి ఎం.సీతారామపాత్రుడు సొంత నిధులు రూ.1.50 లక్షలతో దీన్ని నిర్మించారు. అనంతరం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతుల్ని సత్కరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ సీహెచ్ మల్లునాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్, తెదేపా మండలాధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కె.శివ, పీఏసీఎస్ డైరెక్టర్ పోతునాయుడు, నాయకులు దుర్గా ఉమేష్, అప్పారావు, అయ్యరక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డులున్నా మా పని మాదే

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ధరల దోపిడీ

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో కిటకిటలాడే విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో పలువురు దుకాణదారులు అధిక ధరలతో విక్రయాలు చేపడుతున్నారు. ఎంఆర్పీ పట్టికలను ఏర్పాటు చేసినా సరే అదనంగా వసూలు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి అపరాధ రుసుము వేస్తున్నామని అధికారులు చెబుతున్నా పరిస్థితిలో మార్పులేదు. అత్యవసరమైన మరుగుదొడ్ల దగ్గరా అదనపు మొత్తం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

దుకాణాల్లో ఇలా..

❖ విశాఖ నాన్ స్టాప్ కౌంటర్ సమీపంలో విశాఖకు చెందిన ప్రయాణికుడు బిస్కెట్ ప్యాకెట్‌ను కొనుగోలు చేశాడు. ఎంఆర్పీ రూ.30 ఉంటే రూ.40కి దుకాణదారుడు విక్రయించాడు.

❖ మరోచోట రూ.35 ఉన్న బిస్కెట్ ప్యాకెట్‌ను రూ.40కి కొనుగోలు చేసినట్లు సింహాచలం వెళ్లే ప్రయాణికుడు వాపోయాడు. అధిక ధరపై ప్రశ్నిస్తే దుకాణదారుడు దురుసుగా సమాధానం ఇచ్చాడని చెప్పాడు.

ఆర్టీసీ మరుగుదొడ్ల వద్ద ఈ బోర్డు నామమాత్రమే

మరుగుదొడ్ల వద్దా సమస్యే

ఆర్టీసీ సముదాయంలో ఉన్న మరుగుదొడ్లలో మూత్ర విసర్జన ఉచితమని, మల విసర్జనకు రూ.2 అని బోర్డు పెట్టారు. ఇక్కడ లోపలకు అడుగుపెడితే రూ.5 నుంచి రూ.పది వరకు వసూలు చేస్తున్నారు. గజపతినగరానికి చెందిన ఓ యువకుడు మూత్ర విసర్జనకు ఉచితమని ఆర్టీసీ మరుగుదొడ్డిని వినియోగించుకున్నాడు. నిర్వాహకుడు రూ.5 ఇస్తేగానీ వదల్లేదు. అధికారులకు ఫిర్యాదు చేస్తానంటే.. నచ్చింది చేసుకోమని బదులిచ్చాడు.

❖ విశాఖపట్నానికి చెందిన ఒక వ్యక్తి మలవిసర్జన కోసం రూ.పది ఇచ్చి మిగతా చిల్లర ఇవ్వమని అడిగితే.. చిల్లర లేదని రూ.పది తీసుకున్నాడు.

ప్రభుత్వ పాఠశాల కూల్చివేతపై చర్యలు తప్పవు

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

భోగాపురం, న్యూస్‌టుడే: ఎటువంటి అనుమతులు లేకుండా పూసపాటిరేగ మండలం కొనాడలోని పాత ప్రభుత్వ పాఠశాల భవనాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లోకం మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముంజేరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగాపురం రైతులు తాము సాగు చేసుకుంటున్న పల్లం భూములను ఐటీ పార్కుల నిమిత్తం ప్రైవేట్ సంస్థలకు కేటాయించవద్దని విజ్ఞప్తి చేశారు. ముక్కాం పంచాయతీలో ఇటీవల సముద్రం ఉద్ధృతికి ఫైబర్ పడవలు, ఇంజిన్లు, వలలు కోల్పోయిన మత్స్యకారులకు పరిహారం అందించాలని గ్రామస్థులు కోరారు. రావాడలో భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని న్యాయం చేయాలని రైతులు కోరారు. ● **లక్కవరపుకోట:** ఎల్.కోటలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే లలితకుమారి 149 వినతులు స్వీకరించారు.

యువత వ్యసనాలకు దూరం కావాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. శనివారం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో పాల్గొన్నారు. వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్జీవో ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. డీటీసీ డి.మణికుమార్, ఏటీకే సంస్థ వ్యవస్థాపకుడు కరీముల్లా షరీఫ్, చంద్రశేఖర్, రాజశేఖర్, సురేష్, సీఐ చౌదరి, ట్రాఫిక్ సీఐ సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ దామోదర్

శిథిల భవనం.. భయం భయం

లక్కవరపుకోట మండలంలోని గంగుబూడి ఉన్నత పాఠశాల ఆవరణలో శిథిల భవనం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. రేకులు విరిగిపోయాయి. గట్టిగా గాలివీస్తే ఎగిరి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు ఆడుకునేందుకు అటువైపు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి తెలిపారు.

– న్యూస్‌టుడే, లక్కవరపుకోట

మూడువేల మందితో సింహాచలం పాదయాత్ర

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నుంచి సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి శుక్రవారం భక్తులు పాదయాత్ర చేశారు. ధనుర్మాసం సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చింతలపాలెం సమీపంలో నెల్లిమర్ల సమతానంద దుర్గా మహా పీఠాధిపతి శ్రవణ చైతన్యానంద చిన్నస్వామి యాత్రలో పాల్గొని చైతన్యపరిచారు. విజయనగరం, విశాఖ, అరకు, ఒడిశా ప్రాంతాల నుంచి 70 గ్రామాలకు చెందిన మూడువేల మంది పాల్గొన్నట్లు జగదీష్ తెలిపారు.

పాదయాత్రలో పాల్గొన్న స్వామీజీ, జగదీష్ కుమార్, భక్తులు

శాంతి స్థాపనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న కమలాత్మానంద స్వామి

కొత్తవలస, న్యూస్‌టుడే: సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాకుళంలోని బెంగళూరు మధ్వాచార్య గురుపీఠానికి చెందిన కమలాత్మానంద తీర్థ స్వామిజీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కంటకాపల్లిలో శనివారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందరూ సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కొండపల్లి రామారావు, వికాస తరంగిణి జిల్లా అధ్యక్షురాలు టి.అరుణ, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: బీసీసీఐ సౌజన్యంతో విజయనగరం విజ్జీ, పి.వి.జి.రాజు క్రికెట్ మైదానాల్లో నిర్వహిస్తున్న ఎలైట్ గ్రూప్ బాలికల పరిమిత(35) ఓవర్ల క్రికెట్ పోటీల విజేతగా పంజాబ్ నిలిచింది. ద్వితీయస్థానాన్ని హైదరాబాద్ జట్టు సాధించింది. ఈ పోటీల్లో పంజాబ్, హైదరాబాద్, బరోడా, విదర్భ, ఝార్ఖండ్, గోవా జట్లు పాల్గొనగా, హోరాహోరీగా సాగాయి. గోవాపై పంజాబ్ జట్టు 95 పరుగుల తేడాతో, ఝార్ఖండ్‌పై హైదరాబాద్ రెండు పరుగుల తేడాతో విజయం సాధించాయి.

గోవా-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్

ఓటరు చైతన్య పోస్టర్ ఆవిష్కరణ

శృంగవరపుకోట: ఓటర్ల హక్కులు, విధులు, బాధ్యతలు తెలియజేస్తూ ఓటరు అక్షరాస్యతా వేదిక రూపొందించిన పోస్టర్‌ను డీఆర్వో, ఎన్నికల అధికారి మురళీ శనివారం విడుదల చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రూపొందించడం అభినందనీయమన్నారు. వేదిక వ్యవస్థాపకుడు డి.సూర్యారావు, అధ్యక్షుడు వి.సన్యాసప్పడు, ఉపాధ్యక్షుడు సాంబమూర్తి పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విజయనగరం గ్రామీణం: మండలంలోని ద్వారపూడి మహాత్మాగాంధీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్ సభ్యులు కొత్త వస్త్రాలు, దుప్పట్లు అందించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణారావు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని నగరంలోని మదర్ థెరెసా సేవా సంఘం శనివారం 30 మంది నిరుపేదలకు నిత్యావసరాలు అందజేసింది. సంఘం అధ్యక్షుడు త్యాడ ప్రసాద్‌పట్నాయిక్, గౌరవాధ్యక్షుడు వేణుగోపాలం చేతుల మీదుగా 15 రకాల సరకులు పంపిణీ చేశారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఆకస్మిక తనిఖీ

విజయనగరం అయ్యన్నపేట: ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి శనివారం కణపాక 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో ఉన్న స్టాక్‌తో సరిపోల్చారు. గర్భిణులు, బాలింతల వివరాలను పోషణ ట్రాకర్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా రమణ

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా నగరానికి చెందిన చెల్లూరి రమణ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. కార్యదర్శిగా ఈశ్వరరావు, కోశాధికారిగా రత్నాకర్‌తోపాటు మరో 10 మంది సభ్యులు ఆదివారం నడక మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బాలింతకు ఎమ్మెల్యే పరామర్శ

భోగాపురం: బంగ్లాదేశ్ చెరలో బందీగా ఉన్న మత్స్యకారుడు అప్పలకొండ భార్య ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే లోకం మాధవి, ప్రసాద్ దంపతులు శనివారం విశాఖలోని ఆసుపత్రిలో పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

సమష్టిగా ఆస్తులను కాపాడుకోవాలి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సీబీసీఎన్‌సీలో ఏర్పడిన వివాదాల కారణంగా ఆస్తులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, సమష్టిగా ఎదుర్కోవాలని కన్వెన్షన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ ఆఫ్ నార్తర్న్ సర్కార్స్ ట్రస్ట్ ఛైర్మన్ ఆర్.ఎస్.జాన్ పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఎంబీ చర్చిలో సీబీసీఎన్‌సీ 71వ సర్వజనీన మహాసభలో ఆయన మాట్లాడారు. సంస్థ ప్రెసిడెంట్ ఎం.ఎ.నాయుడు, వై.ప్రభాకర్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి.. కొత్తవలస: చలిగాలులు అధికంగా ఉన్నాయని, వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ సూచించారు. శనివారం అవగాహన కల్పించారు. ఆకుకూరలు, నారింజ, నిమ్మ, ఉసిరి వంటివి తీసుకోవాలన్నారు.

గోదాదేవి నమోస్తుతే

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని నగరంలోని వివేకానందకాలనీలో ఉన్న ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామితో పాటు గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. గోదా దేవిని పల్లకీలో ఊరేగించారు. అర్చకుడు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో క్రతువు నిర్వహించగా, భక్తులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామికి చందనోత్సవం



శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలో వేణుగోపాలుడి ఆలయంలో శనివారం స్వామివారికి చందనోత్సవం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి చిత్రపటాన్ని వీధుల్లో ఊరేగించారు. అనంతరం వేణుగోపాలుడి విగ్రహానికి చందనం పూసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిత్రాన్నం నివేదించారు. ఆలయ అర్చకుడు మనోజాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరాముడికి ప్రత్యేక పూజలు

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా విజయనగరంలోని ఉల్లివీధి కాలనాయుడు దేవాలయంలో ఉన్న శ్రీరాముడు వరాహ లక్ష్మీనర్సింహుడిగా దర్శనమిచ్చారు. అర్చకులు సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకుని, పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

14న రంగవల్లికల పోటీలు

జామి, న్యూస్‌టుడే: భోగి పండగను పురస్కరించుకుని ఈ నెల 14న జామిలోని బజారు వద్ద ఉదయం 9గంటలకు జీవీస్టీ యూత్ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 99857 33143, 96662 81339ను సంప్రదించాలన్నారు.

జూదరుల అరెస్టు

అయ్యన్నపేట: విజయనగరం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని ధర్మపురి గ్రామంలో జూద శిబిరంపై శనివారం పోలీసులు దాడి చేశారు. జూదం ఆడుతున్న అయిదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. వారి నుంచి రూ.25,080 నగదును స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

కులం పేరుతో దూషణ

అయ్యన్నపేట: చీటీ డబ్బులు అడగడానికి వచ్చిన రెడ్డి వెంకటేష్ కులం పేరుతో దూషించారని బి.మహేష్ ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చౌదరి చెప్పారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-I, Vizianagaram,** I issue the following notice to general public. My client intends to grant loan to **MISS. GURUMBILLI SANTHOSHI** D/o G Mutyalu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Vizianagaram West Sub-District, Vizianagaram Mandalam, Dwarapudi Gram panchayat and village accounts, Northern side, Eastern part of Krishna Nagar Layout road covered by S. Nos. 125-8 & 9 part, Plot no.78 site measuring East to West 60 feet or 18.30 meters and North to South 30 feet or 9.15 meters totaling 200 Sq. yards or 167.22 Sq. meters of vacant site is bounded by: **EAST:** Plot No.79 site; **SOUTH:** 30 feet wide layout road; **WEST:** 30 feet wide layout road ; **NORTH** :Plot no.77 site

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.09.01.2026 Mail: sreenivaskoduri@gmail.com

సేవలకు సత్కారం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అఖిల భారత అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులై ఈనెల 3న బాధ్యతలు తీసుకున్న జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి ఎస్.శివాజీని శనివారం సత్కరించారు. కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జేవీవీ జాతీయ అధ్యక్షుడు ఎం.వి.ఆర్.కృష్ణాజీ, జిల్లా అధ్యక్షుడు ఆనంద్ ఆయనకు జ్ఞాపిక అందజేసి అభినందించారు.

స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ

వేపాడ, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఆంగ్ల స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. ఇందులో సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ.యజ్ఞశ్రీ, (5వ తరగతి), ఎం.హర్షవర్ధన్(6వ తరగతి), పి.బాలాజీ (7వ తరగతి), హెచ్.వర్షిణి(8వ తరగతి) విజేతలుగా నిలిచారు. వీరు ఈ నెల 21న జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు బి.పి.ఎ.రాజు తెలిపారు.

సిగ్నల్ లైటు వెలగనుంది సమస్య తీరనుంది

ఏర్పాటుకు ముమ్మర చర్యలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ ఎక్కువవుతోంది. దీనికి తోడు వాహనదారులు నిబంధనలు పాటించక ప్రమాదాలూ చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ పోలీసులు అపరాధ రుసుము విధిస్తున్నా పరిష్కారం కావడం లేదు. నివారణకు నగరంలోని ఆయా కూడళ్లలో కొత్త సిగ్నల్‌లైట్ల ఏర్పాటు, పాడైనవి మరమ్మతులు చేసేందుకు నగర పాలక సంస్థ, ట్రాఫిక్ సేఫ్టీ కమిటీ, పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతున్నాయి.

రూ.3.15 లక్షలతో మరమ్మతులు..

ప్రస్తుతం నగరంలో 5.55 లక్షల వాహనాలున్నాయి. ద్విచక్రవాహనాలు 4.70 లక్షలు, ట్రావెల్ బస్సులు 27, ఈవీలు 1500, కాలం చెల్లినవి వెయ్యిపైనే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. కొత్త సిగ్నల్ లైట్ల ఏర్పాటుకు హైదరాబాద్‌కు చెందిన ఎస్పీటీ నెట్ వర్క్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకు నగర పాలక సంస్థ సాధారణ, భారత ప్రభుత్వ రోడ్డు భద్రత నిధులు నుంచి ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కలెక్టరేట్ కూడలి, దాసన్నపేట రైతు బజారు, సింహాచలం మేడ వద్ద రూ.3.15 లక్షలతో మరమ్మతులు చేస్తున్నారు. దీంతోపాటు ప్రస్తుతమున్న ట్రాఫిక్ సిగ్నల్ కూడళ్ల వద్ద జీబ్రా క్రాసింగ్, వేగనియంత్రికలు ఏర్పాటు చేయనున్నారు.

సిగ్నల్ లైట్లు లేని కొత్తపేట వాటర్ ట్యాంకు కూడలి

కొత్తగా ఎనిమిది చోట్ల..

ఎనిమిది కూడళ్లలో రూ.1.50 కోట్ల వ్యయంతో కొత్త సిగ్నల్ లైట్లు వేయనున్నారు. బాబామెట్ట పెట్రోల్ బంకు వద్ద రూ.18.71 లక్షలు, సీఎంఆర్ కూడలి రూ.16.71 లక్షలు, కలెక్టరేట్ కూడలి రూ.22.28 లక్షలు, కొత్తపేట ట్యాంకు కూడలిలో రూ.18.71 లక్షలు, ఎంఆర్ ఆసుపత్రి కూడలి రూ.16.71 లక్షలు, న్యూపూర్ణ థియేటర్ కూడలి రూ.22.28 లక్షలు, ఆర్అండ్‌బీ కూడలి రూ.22.28 లక్షలు, వీటీ అగ్రహారం కూడలి రూ.16.71 లక్షల వ్యయంతో చేయనున్నారు.

చర్యలు తీసుకున్నాం..

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు చేపడుతున్నాం. కౌన్సిల్ ఆమోదంతో కొత్త సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. దీనికోసం ఒప్పందం కుదుర్చుకున్న హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ సమకూర్చిన మెటీరియల్‌ను పరిశీలించాం. రూ.3.15 లక్షలతో పాడైన సిగ్నల్ లైట్లు మరమ్మతులు చేయిస్తున్నాం.

– కిల్లాన అప్పలరాజు, కమిషనర్

శ్రీ దారగంగమ్మ & శివాలయం
పుణ్యగిరి గ్రామం, ఎస్.కోట మండలం, విజయనగరం జిల్లా
ఆర్.సి.నెం. నిల్/2026, తేది: 08.01.2026

సీల్డు టెండరు నోటీసు

శ్రీ దారగంగమ్మ మరియు శివాలయం, పుణ్యగిరి 2026 సం. మహా శివరాత్రి మహోత్సవములు సందర్భంగా ఈ క్రింది తెలిపిన వివిధ పనులకు గాను తే: 21.01.2026 ది ఉదయం గం.10.00 లలోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదే రోజు ఉదయం గం. 11.00 లకు టెండర్లు తెరవబడును.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

న్యాయమూర్తుల నియామకం

ఈనాడు-ఏలూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పలువురిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్లుగా నియమించారు. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు వొదిమెళ్లకు చెందిన రావూరి మురళీకృష్ణను రెండో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా, ఏలూరు అమీనాపేటకు చెందిన ఎస్ఎస్ఎస్ ప్రసాదరావును పస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా ఏలూరు కోర్టులో నియమించారు. జంగారెడ్డిగూడెంలో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా నక్కా వెంకటేశ్వర్లుకు పోస్టింగ్ ఇచ్చారు. ఏలూరుకు చెందిన సుంకవల్లి శ్రీరామ్, గోపాలపురం మండలం దొమ్మురుపేట-చిట్యాలకు చెందిన బి.వెంకటరావుకు కొవ్వూరు కోర్టులో, తాడేపల్లిగూడెంకి చెందిన జీవీవీ సత్యనారాయణమూర్తిని తణుకులో, నల్లి శంకర్‌ను నరసాపురంలో, పాలకొల్లుకు చెందిన పెంకి సత్యనారాయణను పాలకొల్లు కోర్టులో నియమించారు.

బ్యాట్ ఝుళిపించి.. సత్తా చాటి.. 6లో

చేయలేక కాదు.. చేతుల్లో ఏమీ లేక!

శస్త్రచికిత్సల ర్యాంకులో వెనుకబడిన జీజీహెచ్

ఐసీయూ వార్డులోకి తీసుకొచ్చిన మంచాలు

ఈనాడు-ఏలూరు: రాష్ట్రంలో బోధనాసుపత్రుల పనితీరును అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రధాన శస్త్రచికిత్సలు, ఓపీని పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తుంది. ఇందులో ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో మేజర్ సర్జరీలు లక్ష్యం మేరకు జరగక ర్యాంకింగ్‌లో వెనుకబడింది. ఏలూరుతో పాటే ఏర్పాటైన రాజమహేంద్రవరం, విజయనగరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలు మేజర్ తదితర సర్జరీల్లో కొంచెం మెరుగైన పనితీరును కనబరిచాయి. రెండు రోజుల క్రితం బోధనాసుపత్రుల, వైద్య కళాశాలల పనితీరుపై సూపరింటెండెంట్లు, కళాశాల ప్రధానాచార్యులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. ఏలూరులో ప్రసవాలు తక్కువగా ఉండటం, రేడియాలజీ విభాగం సేవలు సున్నా ఉండటాన్ని గుర్తించి ఉన్నతాధికారులు ఆరా తీశారు. దీనికి 'ఇక్కడ రేడియాలజిస్టు పోస్టు ఖాళీగా ఉంది, ఎక్స్‌రేలు, సీటీ, ఎమ్మారై స్కాన్లు పీపీపీ విధానంలో కొనసాగుతున్నాయి. అందువల్ల ఆ కాలమ్ సున్నా చూపించాల్సి వచ్చింద'ని ఇక్కడి ఆసుపత్రి అధికారులు వివరణ ఇచ్చుకున్నట్లు తెలిసింది. ప్రసవాలు కూడా తక్కువగా ఉండటంపై ప్రశ్నించారని సమాచారం.

విజయవాడకు రిఫర్.. గతేడాది డిసెంబరులో ఆసుపత్రిలో మేజర్ సర్జరీల లక్ష్యం 462 కాగా 346 చేశారు. సాధారణ శస్త్రచికిత్సలు 1,980 లక్ష్యానికి 2,184, ప్రసవాలు 240కు 238 అయ్యాయి. ఎముకలు-కీళ్లు, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లోనూ చాలా తక్కువగా జరుగుతున్నాయి. వైద్యులు కొందరు ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని, ఇక్కడ కన్నా విజయవాడలో చేసుకోవడం మంచిదని అక్కడికి పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆపరేషన్ థియేటర్లు (ఓటీ), పరికరాలు ఉన్నా కొన్ని విభాగాల్లో చేయడం లేదని తెలిసింది. వాటిని ఇక్కడే చేస్తే లక్ష్యం అవలీలగా అధిగమించవచ్చు.

ప్రతిదీ చేసేలా చర్యలు తీసుకుంటాం..

ఓపీ వివరాలు ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) పోర్టల్‌లో నమోదు చేయాలి. ఇది చేయడంలో కొంత వెనుకబడ్డాం. దీన్ని అధిగమిస్తాం. రేడియాలజిస్టు లేని విషయాన్ని గతంలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొన్ని విభాగాల్లో మేజర్ సర్జరీలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. సాధ్యమైనంత వరకు ప్రతిదీ ఆసుపత్రిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకుని ర్యాంకును మెరుగుపర్చుకుంటాం. **- ఆచార్య ఎం.ఎస్.రాజు, సూపరింటెండెంట్, ఏలూరు బోధనాసుపత్రి**

స్వర్ణోత్సవ కాంతులు



వాసవీ పెనుగొండలోని ఎస్‌వీకేపీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాలు అట్టహాసంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రి నిమ్మల రామానాయుడును సన్మానించారు. ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. **- వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే**

వంతెన శిలాఫలకం వద్ద మంత్రి జనార్దనరెడ్డి, ఉప సభాపతి రఘురామ, ఎమ్మెల్యే పులపర్తి, రామరాజు

రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లు

కోపల్లె (కాళ్ల), న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏడాదిలో రహదారుల అభివృద్ధికి రూ.3 వేల కోట్లు నిధులు విడుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి అన్నారు. రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోపల్లె వంతెన పనులకు శనివారం ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో కలసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 1497 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రహదారులు ఉండగా రూ.232.52 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉండి నియోజకవర్గంలో రూ.5 కోట్లతో చేబ్రోలు-ఉండి రహదారి, రూ.12 కోట్లతో భీమవరం-గుడివాడ రోడ్డులో బొండాడ డ్రెయిన్‌పై కోపల్లె వంతెన పునర్నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఎంతో మంది కృషి చేస్తున్నా సాధ్యం కాని కోపల్లె వంతెన పునర్నిర్మాణం మంత్రి జనార్దనరెడ్డి సహకారంతో పూర్తి కావడం అభినందనీయమని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. పనులు త్వరితగతిన ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వంతెన కోసం ఉప సభాపతి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పి.రామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు.

WANTED

శ్రీరామ్ చిట్స్ ఇండియా Pvt Ltd. ఏలూరు జోన్ W.G.Dt. బ్రాంచీలు: భీమవరం, నరసాపురం, పాలకొల్లు, పెనుగొండ, ఆకివీడు, గణపవరం, తణుకు నందు బ్రాంచి రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: Any డిగ్రీ & P.G జీతం: 20K+ ఇన్‌సెంటివ్ Age: Below 30 సం॥రాలు

ఇంటర్వ్యూ: 13-01-26 to 21-01-26

Venue: టౌన్ రైల్వేస్టేషన్, రత్నా లాడ్జి ఎదురుగా, శ్రీరామ్ చిట్స్ ఇండియా Pvt Ltd భీమవరం, డివిజన్ ఆఫీస్

సెల్: 96401 66226 90101 11074, 95737 31498

ఫిబ్రవరి 9న.. రెండో విడత పాసుపుస్తకాల పంపిణీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొదటి విడతలో పట్టాదారు పుస్తకాల ముద్రణలో తలెత్తిన పొరపాట్లకు ఇక అవకాశం ఇవ్వకూడదని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రెండో విడత పంపిణీ ఫిబ్రవరి 9న జిల్లాలోని 15 గ్రామాల్లో ఒకే రోజు నిర్వహించాలని నిర్ణయించింది. దానికి సంబంధించిన పుస్తకాల ముద్రణకు త్వరలో ఆర్డర్ ఇవ్వనున్నారు. ఈ లోపు జాబితా ప్రకారం గ్రామాల్లోనే గ్రామసభలు నిర్వహించి రైతుల భూ వివరాలను పునఃపరిశీలన చేస్తున్నారు. దీనిలో భాగంగా భీమవరం మండలం దిర్సుమర్రులో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి రైతులతో మాట్లాడారు.

దిర్సుమర్రు: రైతులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

మండలాల వారీగా గ్రామసభలు ఇలా.. ఆచంట-పెనుమంచిలి, పెనుమంత్ర-నత్తారామేశ్వరం, పోడూరు-రావిపాడు, యలమంచిలి-సిరగాలపల్లి, నరసాపురం-గొంది, చిట్టవరం, భీమవరం-దిర్సుమర్రు, యనమదుర్రు, ఉండి-పాములపర్రు, కాళ్ల-కోలనపల్లి, తణుకు-తేతలి, ఇరగవరం-తూర్పువిప్పర్రు, తాడేపల్లిగూడెం-వెంకట్రామన్నగూడెం, పెంటపాడు-కోరుమిల్లి, గణపవరం-అర్ధవరం.

రైతులు హాజరు కావాలి

గ్రామసభలకు రైతులు తప్పనిసరిగా హాజరై వారి, భూవివరాలను సరిచూసుకోవాలి. అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలిపాలి. గ్రామసభలు పూర్తి కాగానే పుస్తకాల ముద్రణకు ఆర్డర్ ఇస్తాం. అవి ఈ నెలఖారుకు వస్తాయి. ఫిబ్రవరి 9న రైతులకు అందజేస్తాం. **- రాహుల్‌కుమార్‌రెడ్డి, జేసీ**

ట్రాఫిక్ ఇంత.. అడుగు పెట్టలేనంత

జిల్లా కేంద్రం భీమవరం పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు నిదర్శనం ఈ చిత్రం. నిత్యం వాహనాల రద్దీతో ప్రజలు అడుగు పెట్టలేని పరిస్థితి. ఒక పక్క మావుళ్లమ్మ ఉత్సవాలు, మరో పక్క సంక్రాంతి నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్లతో బోంబే స్వీట్ సెంటర్, ప్రకాశం చౌక్ ప్రాంతాల్లో రహదారులు కిక్కిరిసిపోయాయి. **- భీమవరం, న్యూస్‌టుడే**

పేదలకు సొంతింటి కల సాకారం

జిల్లావ్యాప్తంగా 16,773 మంది అర్హులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేదల కలల గూడు సాకారం కానుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకం కింద గత ఏడాది డిసెంబరు 14 వరకూ గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తించారు. వీరిలో సొంత స్థలాలు ఉన్న వారితో పాటు స్థలం లేని నిరుపేదలు కూడా గృహ నిర్మాణ సాయం కోసం ముందుకొచ్చారు.

జిల్లావ్యాప్తంగా తొలుత 7,313 మంది మాత్రమే ఇంటి నిర్మాణ సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు సాయం అందిస్తుందన్న సమాచారంతో దరఖాస్తుల సంఖ్య రెట్టింపైంది. సొంత స్థలాలు ఉన్నవారితో పాటు స్థలం లేని నిరుపేదలు గృహ నిర్మాణ సాయం కోసం ఆసక్తి చూపడంతో జిల్లా వ్యాప్తంగా అర్హుల సంఖ్య 16,773 మందికి చేరింది.

గతంలో రూ.1.80 లక్షలే

గత వైకాపా ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి సెంటు, సెంటున్నర స్థలం, రూ.1.80 లక్షలు మాత్రమే సాయంగా అందజేసింది. చాలా మందికి డబ్బులు సరిపోక ఇంటి నిర్మాణాలను మధ్యలో నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0లో రూ.2.50 లక్షలు సాయంగా అందిస్తోంది. అర్హుల ఎంపిక దాదాపు పూర్తయిందని గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చయ్య తెలిపారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసిన తర్వాత దశల వారీగా సొంతింటి కల సాకారం కానుందని చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

ఋణగ్రహీత(లు): శ్రీ కిల్లంపల్లి సూర్య ప్రకాశ్, తండ్రి: రామబ్రహ్మం, డి.నెం. 6-102, ... ధర్మాజిగూడెం (గ్రామం), లింగపాలెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ... డిమాండ్ నోటీసు తేది: 04-10-2023

రిజర్వు ధర : రూ.47,30,000/- | ధరావత్తు : రూ.4,73,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 18-02-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

తేదీ:05-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

రిజర్వు ధర : రూ.1,09,00,000/- | ధరావత్తు : రూ.10,90,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

తేదీ:08-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీటవర్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ కార్యాలయం: ... సెంట్రల్ బ్యాంక్ ఎదురు, పవర్‌పేట, ఏలూరు-534002. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

శ్రీ వెల్లంకి సాయి ఈశ్వర్ కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తం	EMD చెల్లింపు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ	EMD చెల్లింపునకు చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ
TDPLMTF1603210002	రూ.63,83,700/-	రూ.6,38,370/-	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట	రూ. 25,000/-	20.02.2026	18.02.2026	16.02.2026

ప్రదేశం: ఏలూరు, తేది: 10.01.2026 | సం/- అధీకృత అధికారి

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రి.నెం.46/బి

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం. ఫోన్ : 0883-2444083

రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్

తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 శాఖలతో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,** ఈ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

క్ర. నెం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కనీస విద్యార్హతలు	ప్రాధాన్యత	వయస్సు
1	క్లర్కు	9 (కాంట్రాక్ట్ పద్ధతిన)	గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం	MCA, MBA తదితర డిగ్రీ మరియు 2022 తరువాత జరిగిన IBPS / RRB (ప్రిలిమ్స్ / మెయిన్) పరీక్షలలో ఉత్తీర్ణత	21 సం.ల నుండి 35 సం.ల వరకు

అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంకు వెబ్ సైట్ : **www.jcub.in** నుండి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి అప్లికేషన్ లో తెలిపిన విధంగా అవసరమైన కాపీలను జతచేసి **ది.31-01-2026** తేదీ లోపు అందేటట్లుగా పోస్టు ద్వారా గానీ స్వయంగా గానీ క్రింది అడ్రస్‌కు పంపవలయును. అప్లికేషన్ రుసుము రూ.300/- డిడి రూపంలో **"The Jampeta Co-Operative Urban Bank Ltd., Rajamahendravaram"** వారి పేరున రాజమహేంద్రవరంలో చెల్లించే విధంగా పంపవలయును.

అర్హులైన అభ్యర్థుల నుండి వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించుట ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు 3 సంవత్సరములు సంతృప్తికర సర్వీసు తరువాత అవసరానుగుణం గా పర్మినెంట్ చేయబడి, పోస్టులకు నిర్దేశించిన పే స్కేల్ మరియు ఇతర అలవెన్సులు పొందుటకు అర్హులు. అప్పటివరకు ప్రతి నెలా కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడును.

గమనిక : ప్రకటనలో మార్పులు చేయుటకు మరియు / లేక ఏ కారణము చూపకనే నియామక ప్రక్రియ నిలుపుదల చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. ఈ విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

చిరునామా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, ప్రధాన కార్యాలయం, డోర్ నెం.28-28-34, గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం.

ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 01.01.2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LTD.,

Jampeta, Rajamahendravaram Reg.No.46/B
Website : www.jcub.in, Email : info@jcub.in Ph : 0883-2444083

Recruitment Notification

The Jampeta Co-Operative Urban Bank Ltd., a century-old institution with 13 branches across the erstwhile East and West Godavari Districts, invites applications for the following positions of

S.No.	Post	Age	Qualifications	Experience
1	Asst.Secretary	50 to 55 Years	Graduate, preferably with : (a) Qualification in Banking such as CAIIB / Deploma in Banking and Finance / Diploma in Co-Operative Business Management or Equivalent; or (b) CA /Cost Accountant / MBA (Finance) : or (c) Post-Graduation in any Discipline	Minimum of 8 years combined experience at middle / Senior management level in Banking Sector. Knowledge of Telugu and English languages will be considered desirable.
2	Officer (Audit & Inspection)	Maximum 48 Years	Degree with CA, Advanced certification in Audit & inspection.	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.
3	Officer (Technical IT/ Data Centre)	Maximum 48 Years	B Tech / MCA with additional qualifications in networking, cloud Computers, DC Maintenance, Cyber Security etc	Preference will be given to candidates with experience in Banking sector or NBFCs.

Pay and allowances will be commensurate with the candidate's qualifications and experience, within the approved pay structure of the Bank. Candidates with rich banking experience, who exceed the prescribed maximum age, may be considered for appointment on a contractual basis. Interested candidates may download the prescribed application from the Bank website : **www.jcub.in** and submit together with copies of educational & professional qualifications, experience certificates, recent photograph, address, phone No. and E-Mail ID to the undersigned latest by **31-01-2026.**

Management reserves the right to amend, modify or cancel the notification without notice and no correspondence will be entertained on the subject.

Address : Chief Executive Officer, The Jampeta Co-Operative Urban Bank Ltd., Head Office, Near Gandhi Statue, Jampeta, Rajamahendravaram-533101

Place : Rajamahendravaram
Date : 01.01.2026
Sd/-
Chief Executive Officer

(c) eenadu

15న ఆర్జిత సేవలు రద్దు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో 15న సంక్రాంతి సందర్భంగా నిత్యార్జిత కల్యాణం, ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఈవో భద్రాజీ తెలిపారు. ఈ నెల 14 నుంచి 16 వరకు సంక్రాంతి సంబరాల నేపథ్యంలో ఆలయానికి తూర్పు వైపున షాపింగ్ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సంబరాల్లో పల్లెటూరు వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తామని ఈవో తెలిపారు.



శ్రీనివాసా.. మధుర స్వరూపా!

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నరసాపురం మండలం వేమూరిలంక గ్రామంలో కొలువైన వైభవ వెంకటేశ్వరస్వామిని శనివారం చెరకు గెడలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. - న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ

ప్రకటన

నా క్లయింట్లు శ్రీ యాళ్ల రామమోహనరావు మరియు 4 గురు కలిసి జాయింటుగా ది. 27-02-2013వ తేదీన ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం డోర్ నెం. 28-121/1 కాపురస్తులు శ్రీమతి తగరం లక్ష్మీ, భర్త: రామచంద్రరావు వగైరాల నుండి దస్తావేజు నెం. 8691/2013 గల జి.పి.ఎ. కమ్ సేల్ అగ్రిమెంటును ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామ సర్వే నెం. 454, 1వ ప్రతి వ: 5-23 ట్లు భూమికి హద్దులు: తూర్పు: సాయిడెఅపార్టుమెంటు, దక్షిణం: పుంత వెలుపలి ఆక్సిన దత్తాత్రేయ, పడమర: పోలగాని రంగారావు, ఉత్తరం: గరల్స్ హైస్కూల్ రోడ్డు 2వ ప్రతి: ఆర్.ఎస్.నెం. 454లో ఎ.సెం. 1113-2లు భూమికి హద్దులు తూర్పు: 1వ ప్రతి భూమి, దక్షిణం: ఆక్సిన దత్తాత్రేయ, పడమర: బొద్ర వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం: గరల్స్ హైస్కూల్ రోడ్డు

అను రెండు ప్రతులు నా క్లయింట్లకు రూ. 2,02,51,000/-లకు విక్రయించియున్నారు. నా క్లయింట్లను నష్టపరచు ఉద్దేశ్యముతో శ్రీమతి తగరం లక్ష్మీ వగైరాలు పై షెడ్యూలు ఆస్తికి వేరొక అగ్రిమెంటు వ్రాయు ప్రయత్నం చేయుచున్నట్లు తెలియవచ్చినది. కావున పై ఆస్తిపై శ్రీమతి తగరం లక్ష్మీ వగైరాలు ఏవైనా అగ్రిమెంటు వ్రాసిన అవి చెల్లనేరవు మరియు నా క్లయింట్లను బైండు చేయవని యావన్మందిని హెచ్చరించడమైనది.

స్థలం: కొవ్వూరు సం/- సేలంకంద సూర్యనారాయణ
తేది: 10-1-2026 న్యాయవాది, కొవ్వూరు, సెల్: 9440380773

విద్యా సంస్థలు.. దేశ ప్రగతికి పునాదులు

ఘనంగా ప్రారంభమైన ఎస్‌వీకేపీ కళాశాల స్వర్ణోత్సవాలు

వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యా సంస్థలు... దేశ ప్రగతికి, ఆర్థిక వృద్ధికి పునాదుల్లాంటివని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. వాసవీ పెనుగొండలోని ఎస్‌వీకేపీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. విద్యాసంస్థల సావనీర్‌ను అతిథులు, పాలకమండలి ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌వీకేపీ విద్యాసంస్థ విలువలకు కట్టుబడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని కొనియాడారు. ప్రతి విద్యార్థి చిత్తశుద్ధి, పట్టుదలతో కృషి చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయడం అభినందనీయమన్నారు. ఆధునిక విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసిన ఘనత ఎస్‌వీకేపీ విద్యాసంస్థలకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని చెప్పారు. కళాశాల పూర్వ విద్యార్థి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు వాసవీ పెనుగొండ కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, ఎస్‌వీకేపీ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, ప్రిన్సిపాళ్లు వైవీవీ అప్పారావు, కేపీవీఆర్ సూర్యనారాయణ, విశ్రాంత ప్రిన్సిపాళ్లు గుబ్బల తమ్మయ్య, పి.ఆదిశేషస్వామి, పొత్తూరి రాజారావు, హైకోర్టు న్యాయవాది ఇందుగపల్లి రామానుజరావు, సినీనటులు బొగిరెడ్డి శ్రీనివాస్, గుండు సుదర్శన్, గజల్ శ్రీనివాస్, అంతర్జాతీయ క్రీడాకారుడు సత్తి సుబ్బనర్సిరెడ్డి, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు రుంకిరెడ్డి రామ్మోహనరావు, ముక్కామల పీఠాధిపతి శ్రీధర స్వామి, రవాణాశాఖ ఉప కమిషనర్ మీరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

స్వర్ణోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారి చిరునామాలను కళాశాల యాప్‌లో నమోదు చేసేలా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

కళాశాల ప్రాంగణంలో విద్యార్థినుల కోలాటం

19 నుంచి నట్టల నివారణ మందు పంపిణీ

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఈనెల 19 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పశు సంవర్థకశాఖ అధికారి ఆర్. కోటిలింగరాజు తెలిపారు. ప్రతి మండలంలో రోజుకు రెండు శిబిరాలు ఏర్పాటు చేసి ఈ మందులు ఉచితంగా అందజేస్తామన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో)

బ్యాట్ ఝళిపించి.. సత్తాచాటి

బ్యాటింగ్ చేస్తున్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే శ్రీనివాస్

బౌలింగ్ చేస్తున్న ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు

గోపాలపురం, న్యూస్‌టుడే: అధికారిక కార్యక్రమాలు, ప్రజాసమస్యల పరిష్కారంలో క్షణం తీరికలేని ఎంపీ, ఎమ్మెల్యేలు విరామం తీసుకున్నారు. మైదానంలో దిగి బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చూపి ఆకట్టుకున్నారు. ఈ దృశ్యం తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆవిష్కృతమైంది. ఇక్కడ ఆర్‌అండ్‌సీ ఫౌండేషన్, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పేరిట టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఎమ్మెల్యేలకు టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యేలు బౌలింగ్, ఎంపీ బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నారు. గోపాలపురం, పోలవరం, చింతలపూడి, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, అనపర్తి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, సొంగా రోషన్‌కుమార్, పి.ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అనపర్తి, ఉంగుటూరు, రాజమహేంద్రవరం నగరం జట్లు నిలిచాయి.

భీమవరంలో అపర్ణ ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు భీమవరం పరిసర ప్రాంతాలకు తరలి వచ్చే ప్రవాస భారతీయుల(ఎన్‌ఆర్‌ఐ)కోసం ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పోను అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ భీమవరంలో శనివారం ఏర్పాటు చేసింది. ఆనంద ఇన్‌లో ఉదయం 9.30 నుంచి రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. హైదరాబాద్ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల గురించి వివరించారు. హైదరాబాద్‌ను నివాస గమ్యస్థానంగా, దీర్ఘకాలిక రియల్ ఎస్టేట్ పెట్టుబడుల కేంద్రంగా భావించే ఎన్‌ఆర్‌ఐల కోసం ప్రత్యేకంగా ఈ ఎక్స్‌పో నిర్వహించారు. హైదరాబాద్ పశ్చిమ, ఉత్తర దిశల్లోని ప్రీమియం, మధ్యస్థాయి గేటెడ్ కమ్యూనిటీల పట్ల ఎన్‌ఆర్‌ఐలకు పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని కల్పిస్తున్న ప్రత్యేక అవకాశాలను వివరించారు. 'రెడీ టు మూవ్', 'అండర్ కన్‌స్ట్రక్షన్' వంటి రెండు రకాల ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. 123 ఎకరాల్లో చేపట్టిన సమగ్ర అపర్ణ డెక్కన్ టౌన్‌షిప్ కూడా ఇందులో ఉందన్నారు. హైరైజ్ అపార్టుమెంట్లు, ప్రీమియం బంగ్లాలు, హై స్ట్రీట్ రిటైల్ జోన్లు, మల్టీప్లెక్సులు ఈ టౌన్‌షిప్ ప్రత్యేకతలు. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలో రెడీ టు మూవ్ ప్రాజెక్టులుగా అపర్ణ జైకాన్, అపర్ణ జినోన్, అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టులుగా అపర్ణ అంబర్, అపర్ణ సన్‌స్టోన్, అపర్ణ మూన్‌స్టోన్, అపర్ణ న్యూలాండ్స్, అపర్ణ సరోవర్ టవర్స్ ఉన్నాయన్నారు. హైదరాబాద్ ఉత్తర దిశలో రెడీ టు మూవ్ ప్రాజెక్టులుగా అపర్ణ సెరినిటీ, అపర్ణ జెల్లో బెల్స్, అపర్ణ కెనోపీ మ్యారిగోల్డ్, అపర్ణ పామ్‌వుడ్స్, అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టులుగా అపర్ణ గ్రీన్‌స్కేప్స్, అపర్ణ సినర్జీలు ఉన్నాయని, ఇందులో 2, 2.5, 3, 4, 5 బీహెచ్‌కే హోమ్స్ ఉన్నాయని వివరించారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాణి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ...

బుణగ్రహీత(లు): శ్రీ మండేటి రమేష్ కుమార్, తండ్రి : విశ్వేశ్వరరావు ... పశ్చిమగోదావరి జిల్లా - 534217.
డిమాండ్ నోటీసు తేదీ: 13-12-2023
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.11.12.2023 నాటికి రూ.38,70,164/- + తేది.12.12.2023 నుండి భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది. 06-01-2026 నాటికి రూ. 45,88,639/- + తేది. 07.01.2026 నుండి భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు: ...

రిజర్వు ధర : రూ. 25,35,000/-	ధరావత్తు : రూ. 2,53,500/-	బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది : 28-01-2026	సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు	

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s. PSB Alliance & M/s. Baanknet ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లోన్ హెల్ప్ డెస్క్ నెం. 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ...

తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

బుణగ్రహీత(లు): శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి: శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి ... భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201.
డిమాండ్ నోటీసు తేది: 03-05-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.02.05.2024 నాటికి రూ.25,77,648/- + తేది.03.05.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది. 06-01-2026 నాటికి రూ.30,20,757/- + తేది.07.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు: ...

రిజర్వు ధర : రూ. 22,50,000/-	ధరావత్తు : రూ. 2,25,000/-	బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది : 28-01-2026	సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు	

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

తేది:06-01-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
2022 Bolero NEO- N4, 7seater 2vehicles, 2022 AL 6Tyres tipper 4.5 tones Wheel Base 2820 for sale. Ph: 9391989999

BUSINESS SERVICES
FOR SALE
చేపల చెరువులు అమ్మకం: 32 ఎకరాల చేపల చెరువులు పంట బోది మరియు పెద్దకాలువకు, B.T. రోడ్డుకు ఆనుకొని ఉన్నది. 9246536745, 9614334444

PEOPLE CARE
OLD AGE HOME

BUILDING CONSTRUCTION
TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15
WATER PROOFING

FINANCIAL SERVICES
HEALTH & CARE
AYURVEDIC
HOME NEEDS
PEST CONTROL

INDUSTRY
MACHINERY FOR SALE
REAL ESTATE
FLAT FOR SALE
HOUSE FOR SALE
MVPColony 189sq.yards South, West, corner bit 3stored Building 1Lakh Rent per month, Nobrokers. Ph: 9666968544, 8976887569

Tadepalligudem FCI Colony South Facing 2 Floors Duplex House 272 Sq Yards For Sale. Near GV Mall/NIT Road. 94938 63347.
LAND FOR SALE
PLOT FOR SALE

స్థలం అమ్మకం ... PRICE NEGOTIABLE 98480 22407
PROPERTY FOR SALE
4 ఎకరముల కమర్షియల్ స్థలం ... 98496 84555
AGRICULTURE LANDS
TO LET
COMMERCIAL
JOBS
Wanted Photoshop Designer. Exp. 2 Yrs above Salary 15 to 25 Thousand Accommodation. Jangareddigudem. 98496 67279.

Wanted Male & Female Hostel Incharges for reputed college in Vijayawada. Pay upto 12k+Food & Accommodation. Qual: Any Degree. Age: 27-45 yrs. Min 2 yrs exp. Ph: 63024 84206.

Wanted for Fibernet Company
1) FTTH Service Delivery Engineer
2) Retail Sales Executive
YFI INTERNET careers@yfi.network 91538 39999, Eluru

COMPUTER OPERATOR ... 80085 77055
MARKETING/ SALES
TOURS AND TRAVELS

గమనిక

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

మేమున్నాం.. మీకు తోడుగా..
భీమవరం పట్టణం: 80085 74471 | భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533 | వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467 | ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525 | కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? రాజులపేటకు వెళ్లే వీధిలో ఎస్‌జీఎం స్కూల్‌కు సమీపంలో మురుగునీటి పారుదలకు తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. **- స్థానికులు**

✔ పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతాం. **- అనిల్‌కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి**

వీరవాసరం: ? వీరవాసరం-వడ్డిగూడెం రహదారిలో పీర్ల కోడు చెరువు వెంబడి చెత్త కుప్పలు పేరుకుపోయాయి. **-వెంకటేశ్వరరావు**

✔ తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **-కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

? దూసనపూడి పంట కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి **-ఆదినారాయణ**

✔ తొలగించాలని ఆదేశాలు ఇస్తాం. **- జి.సత్యనారాయణ, జలవనరుల శాఖ ఏఈ**

భీమవరం గునుపూడి: ? తాడేరు రోడ్డు ప్రారంభంలో ఉన్న వంతెన కూడలి సమీపాన ఎంతోకాలంగా మంచినీటి పైపు లీకవుతుంది. దాంతో తాగునీరు మురికినీరుగా వస్తుంది. **- కె.వెంకటేశ్వరరావు, స్థానికుడు.**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-రెడ్డియ్య, పురపాలక నీటి సరఫరా ఇన్‌స్పెక్టర్.**

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? చినఅమిరం తమ్మిరాజు వెంకట్రాజు నగర్‌లో డ్రయినేజీ సమస్య ఉంది. **- సత్తిబాబు, స్థానికుడు**

✔ పరిష్కారానికి చర్యలు చేపడతాం. **-శ్యాం, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, చినఅమిరం**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులోని రోజువారీ మార్కెట్ ప్రాంతంలోని రహదారి ఇరుకుగా ఉంది. **-సుబ్బారావు, స్థానికుడు**

✔ ఆక్రమణలు ఉంటే తొలగించి, రహదారిపై రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు లేకుండా చేస్తాం. **-కృష్ణమోహన్, కమిషనర్**

వీరవాసరం, న్యూస్‌టుడే: ఈనెల 4న 'ఈనాడు'లో మేమున్నాం మీకు తోడుగా శీర్షికన ప్రచురితమైన వార్తలకు అధికారులు స్పందించారు. ● బొబ్బనపల్లి-మత్స్యపురి ఆర్‌అండ్‌బీ రహదారిలో చెత్త కుప్పలు తొలగించారు. ● పెర్కిపాలెంలో ప్రధాన రహదారి వెంబడి వీధి దీపాలకు మరమ్మతులు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్ల మండలం జువ్వలపాలెంలో ఆదివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరుపాడు 33కేవీ ఉప కేంద్రం పరిధిలో ఆర్‌డీఎస్‌ఎస్ స్కీమ్‌లో 11 కేవీ లైను నిర్మాణం నిమిత్తం ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నామని తెలిపారు.

భీమవరం

●భీమవరం ●ఉండి

సరికొత్త ఆలోచనలతో సమాజానికి మేలు

జాతీయ స్థాయి పోటీలకు చెరుకువాడ విద్యార్థులు

చెరుకువాడ(ఉండి), న్యూస్‌టుడే: సరైన ప్రణాళిక .. విభిన్న ప్రాజెక్టుకు రూపకల్పన.. సరికొత్త ఆలోచనలు సమాజానికి తెలియజేయడంలో సఫలీకృతమైతే .. రాణించొచ్చని నిరూపించారు చెరుకువాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు గూడపాటి దిలీప్, వెలిదిండి కేశవహృదయ్, దేవరాల జోసెఫ్ రాజు, దాసరి సాత్విక్‌లు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో(వృత్తి విద్య పోటీల్లో) రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పబ్లిక్ పరీక్షల తరువాత మరోసారి వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు సన్నద్ధమవుతున్నారు.

ప్రాజెక్టు ప్రత్యేకతలు తెలియజేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సౌరశక్తితో స్మార్ట్ హౌస్

సౌరశక్తితో ఆకర్షణీయమైన గృహాన్ని రూపొందించాం. ఇంటి ముందు అనుమానాస్పద వ్యక్తులు తలుపు తెరిచేందుకు ప్రయత్నిస్తే వెంటనే అలారం మోగుతోంది. లోపల, చుట్టుపక్కల ప్రజలను ఇది మేలుకొల్పుతోంది. ఇంటిలోపల ఆకస్మికంగా అగ్నిప్రమాదం వాటిల్లితే తొలుత వచ్చే పొగను 'స్మోక్ సెన్సార్' సంజ్ఞలతో గుర్తించొచ్చు. ప్రమాదం నుంచి సులభంగా బయటపడొచ్చు. బస్సులు, రైళ్లల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఈ పరికరాన్ని వినియోగించొచ్చు. ఇంటిపై మంచినీటి ట్యాంక్ నిండిన దశలో ఆటోమేటిక్‌గా మోటార్ ఆగిపోయే విధానాన్ని రూపొందించాం. లైట్లు, ఫ్యాన్లు, ఏసీ, టీవీ తదితర విద్యుత్తు పరికరాలు స్విచ్‌లతో కాకుండా రిమోట్‌తో వినియోగించుకునే సదుపాయాన్ని కల్పించాం. ఇంటిలో పలికి ఎవరైనా ప్రవేశిస్తే ఐఎం సెన్సార్‌తో లైట్లు వెలుగుతాయి. వచ్చిన వ్యక్తిని సులభంగా గుర్తించొచ్చు. సోలార్ ట్యాకర్‌తో సూర్యకిరణాలు ప్రసరించే ప్రాంతానికి ప్యానళ్లు ఆటోమేటిక్ తిరిగే విధానాన్ని కల్పించాం. సూర్యరశ్మిని అధికంగా ఉపయోగించుకోవచ్చు. పీఎం సూర్యఘర్ పథకం వినియోగంతో తక్కువ పెట్టుబడితో ఇంటికి భద్రత, అదనపు ఆదాయాన్ని పొందొచ్చు. ఈ అంశమే తమ ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం. **- గూడపాటి దిలీప్, ప్రాజెక్టు లీడర్, వి.నిషాంత్‌కుమార్, వృత్తి విద్య శిక్షకుడు, అక్బర్ చక్రవర్తి, ప్రధానోపాధ్యాయుడు**

నేటి నుంచి భీమవరంలో క్రికెట్ పండగ

1980-90 నాటి క్రీడాకారులతో పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం గన్నాబత్తుల క్రీడామైదానంలో మూడురోజుల క్రికెట్ పండగ ఆదివారం ప్రారంభం కానుంది. 1980-90 మధ్య కాలంలో క్రికెట్‌లో రాణించి తదనంతర కాలంలో వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా ఆడనున్నారు. క్రీడలపై యువతకు మరింత ఆసక్తి కలిగించడం వారి సంకల్పం. పలు రాష్ట్రాల్లో స్థిరపడిన వీరంతా ఏటా జనవరికి భీమవరం చేరుకుంటారు భీమవరం గ్రీన్స్, బ్లూస్, ఆర్ పీఎం ట్రస్ట్ పేరిట టీమ్‌లుగా క్రికెట్ ఆడుతుంటే నేటితరం క్రీడాకారులు ఆసక్తిగా వీక్షించడమే కాదు వాళ్లతో కలిసి ఆడతారు.

యువతలో స్ఫూర్తి నింపేలా .. క్రీడలు ఆరోగ్యాన్ని ఇస్తాయి, స్నేహం, సేవా భావం పెంపొందుతాయి. మేమంతా 45 ఏళ్ల కిందట క్రికెట్ ఆడినోళ్లం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగులుగా, రాజకీయ, సినీ, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో స్థిరపడ్డాం. నేటి యువత క్రీడల్లో రాణించాలని కోరుకుంటూ ఇప్పుడూ ఆడుతూ వారిలో క్రీడాస్ఫూర్తి నింపుతున్నాం. **-నూకల సత్యశ్రీనివాసు, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్, హైదరాబాద్**



పట్టుదల ఉంటే.. క్రికెట్‌కు అంతగా గుర్తింపు లేని రోజుల్లో ఇక్కడే మేమంతా ఆడాం. భీమవరం పట్టణం నుంచి రంజీస్థాయికి వెళ్లడం నాకెంతో గర్వకారణం. భావితరాలకు స్ఫూర్తి ఇచ్చేందుకు ఇలాంటి రీయూనియన్ మ్యాచ్‌లు నిర్వహిస్తాం. ఎవరు గెలిచారనేది కాదు.. భీమవరం క్రికెట్‌ని గెలిపించడం మా లక్ష్యం. **-బృందావనం మంగేశ్, రంజీ మాజీ క్రీడాకారుడు, చెన్నై**

ఆదర్శంగా ఉందాం.. మేం ఎక్కడ ఉన్నా సంక్రాంతికి భీమవరం చేరుకుంటాం. ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటాం. మేం కొనసాగిస్తున్నట్టుగానే ప్రస్తుత క్రీడాకారులు భవిష్యత్తులో ఇలాంటి క్రీడా మ్యాచ్‌లతో భావితరాలకు ఆదర్శంగా నిలవాలనుకుంటున్నాం. **-మానేపల్లి సూర్యమాణిక్యం, క్రీడాకారుడు**

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

చినఅమిరం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలని గొల్లవాని తిప్ప పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణరాణి అన్నారు. భీమవరం మండలం చినఅమిరంలో శనివారం జరిగిన సంచార వైద్యశాల శిబిరంలో ఆమె 30 మందికి మధుమేహం, రక్తపోటుతో పాటు పలు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

యువజనోత్సవాలు

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో ఉండి, భీమవరం, కైకలూరు నియోజకవర్గాల స్థాయి క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. డోకల రవితేజ, బొడ్డుపల్లి రాంబాబు, గేదల ధనుష్, సందక సూరిబాబు, పెంకి అప్పారావు పర్యవేక్షించారు.

మంచినీటి పథకం ప్రారంభోత్సవం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ అగ్రహారంలో సుమారు రూ.1.64 కోట్లతో ఏర్పాటు చేసిన మంచినీటి పథకాన్ని శనివారం ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. వేండ్ర జీవీ కెనాల్ నుంచి నాగుల చెరువుకు నీటి సరఫరా కోసం రూ.61 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పైపులైన్లను ప్రారంభించారు. పెన్నాడపాలెం రోడ్డులో పెదపేటలో నిర్మించిన ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంక్, మైక్రోఫిల్టర్లను ప్రారంభించారు. సర్పంచి చిల్లా అనూష, తెదేపా సీనియర్ నాయకులు చేబోలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్నాడ అగ్రహారంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రఘురామకృష్ణరాజు

పురస్కారం అందజేత.. పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరుకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, ఎస్సీ, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు శలా మల్లేశ్వరరావుకు తెదేపా ఉత్తమ కార్యకర్త పురస్కారం లభించింది. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అవార్డు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

మంత్రి జనార్దనరెడ్డికి స్వాగతం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి బీసీ జనార్దన రెడ్డికి తెదేపా శ్రేణులు శనివారం లోసరి వద్ద స్వాగతం పలికాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, తెదేపా జిల్లా అధ్యక్షుడు రామరాజు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ర్యాలీలో భాగంగా భీమవరంలో ఆయన్ను గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఉపసభాపతి రఘురామకృష్ణరాజు నివాసానికి వెళ్లారు.

సమాజాన్ని చైతన్యపరుస్తున్న 'బాలు' రచనలు

ఉండి, న్యూస్‌టుడే: రచయిత, సామాజికవేత్త డీవీ బాలసుబ్రహ్మణ్యం రచనలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చే దిశగా ఉండటం అభినందనీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఉండిలోని చెన్నమల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రచయిత, సామాజికవేత్త బాలసుబ్రహ్మణ్యం రచించిన 'అస్తమయానికి ముందు.. తరువాత' అనే పుస్తకంపై సమీక్షా సమావేశం శనివారం జరిగింది. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు మాట్లాడుతూ తమ రచనలతో ఎందరో కవులు సమాజంలో మార్పు తెచ్చేందుకు కృషి చేశారన్నారు. సమావేశంలో గణపవరం రుద్రరాజు ఫౌండేషన్ ఛైర్మన్ రుద్రరాజు వెంకట సూర్యనారాయణరాజు, తాడేపల్లిగూడెం సూర్య దేవాలయం వ్యవస్థాపకుడు పీవీ సూర్యనారాయణరాజు, ఏపీ నిట్ ఆచార్యుడు సత్యమూర్తి, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి చరణ్య, వేద పండితుడు సన్నిధిరాజు చలపతిరావు, విశ్రాంత తెలుగు పండితుడు డి.రామనాగేశ్వరరావు, వీరవాసరం తెలుగు ఉపాధ్యాయుడు, కవి, రచయిత పంపన సాయిబాబు తదితరులు ఈ సమీక్షలో పాల్గొని పుస్తక రచనల్లో పలు అంశాలపై మాట్లాడారు.

మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

27, 28 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి మెంటే రామ్‌మనోహర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్న గోడపత్రాన్ని కళాశాల అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు ఆవిష్కరించి మాట్లాడారు. రొయ్యలకు వచ్చే వివిధ రకాల వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

వీబీ జీ రామ్‌జీ ప్రతులను భోగి మంటల్లో వేయండి: వ్యకాసం

మాట్లాడుతున్న సత్యనారాయణ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో పేదల ఉపాధిని నీరుగార్చేలా తీసుకొచ్చిన వీబీజీరామ్‌జీ చట్టం ప్రతులను భోగి మంటల్లో దహనం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ వ్యకాసం జిల్లా కమిటీ సమావేశాన్ని భీమవరం సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాతిరెడ్డి జార్జి, కవురు పెద్దిరాజు, సోమరాజు, చిన వీరభద్రరావు, నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, అశ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

చెక్కు అందజేస్తున్న సీతారామలక్ష్మి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇస్తున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం 12 మంది లబ్ధిదారులకు రూ.8 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాతరామచంద్రరాజు, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, పట్టణ, భీమవరం, వీరవాసరం మండలాల పార్టీ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

వీఆర్వోలపై ఒత్తిడి సరికాదు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో తప్పులను సరి చేయకుండా పాసుపుస్తకాలను హడావుడిగా పంపిణీ చేయాలనడం సరికాదని వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు తాము సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని కాని తక్కువ సమయం ఇచ్చి ఒత్తిడి పెంచడం దారుణమన్నారు. ఇప్పటికే వివిధ సర్వేలతో వీఆర్వోలు సతమతం అవుతున్నారన్నారు.

పునాదుల్లోనే గోదాము నిర్మాణం

ఉండి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో ఉండి ఏఎంసీలో చేపట్టిన సహకార సంఘ గోదాముల నిర్మాణ పనులు పునాదుల్లోనే నిలిచిపోయాయి. అప్పట్లో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ పనులకు పచ్చజెండా ఊపారు. యండగండి, ఉండి సహకార సంఘాల పరిధిలో ఆరు ప్రాంతాలను పరిశీలించి ఉండిలో పనులు చేపట్టారు. నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేశారని రైతులు వాపోతున్నారు.

ఇదేం 'చెత్త' శుద్ధి?

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం-లోసరి ప్రధాన మార్గంలో గొల్లవాని తిప్ప వద్ద ప్రధాన రహదారి వెంబడి చెత్త వేసి ఇష్టారాజ్యంగా తగలబెడుతున్నారు. మరో పక్క లోసరి పంట కాలువ వెంబడి చెత్తకుప్పలకు అదే విధంగా నిప్పు పెడుతున్నారు. వీటి నుంచి వచ్చిన దట్టమైన పొగ వల్ల ఇటుగా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రం నుంచి మండలంలోని అనేక గ్రామాలతో పాటు కృష్ణాజిల్లాకి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. స్థానికంగా సేకరిస్తున్న చెత్తను ఇక్కడ వేసి నిప్పు పెడుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ సమస్యపై పంచాయతీ విస్తరణాధికారి రామాంజనేయ ప్రసాద్‌ను సంప్రదించగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ స్తంభాలు కనిపించలేదా?

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం నుంచి కొమరాడ వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్తు స్తంభాలు పలు చోట్ల ఇలా పక్కకి వాలిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ లైను ద్వారా గొర్లమూడి, కొమరాడ, అనాకోడేరు, ఈలంపూడి, తుమ్మగొప్ప గ్రామాలకు, పలు పరిశ్రమలకు విద్యుత్తు సరఫరా అవుతుంది. చాలా కాలంగా స్తంభాలు ఒరిగి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్న ఆబ్కారీ అధికారులు

పొరుగు మద్యం తీసుకొస్తే చర్యలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన మద్యాన్ని జిల్లాకు తీసుకొస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆబ్కారీ భీమవరం సీఐ కె.బలరామరాజు తెలిపారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామన్నారు. ఇప్పటికే అన్ని స్టేషన్ల పరిధిలో తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. బస్సులు, కార్లతో పాటు ద్విచక్ర వాహనాలను శనివారం తనిఖీ చేశారు.

రక్షించే బండికి రక్షణ లేదు..

వీరవాసరం, న్యూస్‌టుడే: ఆపద సమయంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ఎంతో మంది ప్రాణాలు కాపాడే 108 వాహనానికి రక్షణ లేకుండా పోయింది. వీరవాసరం పీహెచ్‌సీలో 108 వాహనం నిలిపేందుకు ఎటువంటి షెడ్డు లేకపోవడంతో వాహనం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ దెబ్బతింటోంది. గతంలో ఇక్కడ ఉన్న వాహనం ఇలాగే దెబ్బతిని మరమ్మతులకు గురికావడంతో ఇటీవల కొత్త వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ వాహనం దెబ్బతినకుండా షెడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: దానేశ్వరి అమ్మవారి ఆలయ వార్షిక మహోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీవారికి సహస్ర దీపార్చన

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : పుష్య మాసం శనివారం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులో డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామిఆలయంలో ఉదయం విశేష పూజలు చేశారు. రాత్రి స్వామివార్ల ఉత్సవమూర్తులను శేష వాహనంపై కొలువుదీర్చి వివిధ రకాల పండ్లు, పుష్పాలు, తులసీదళంతో అర్చన, సహస్ర దీపాలంకరణ నేత్రపర్వంగా నిర్వహించారు.

డీఎన్నార్ కళాశాలలో రంగవల్లిని పరిశీలిస్తున్న కరస్పాండెంట్ సత్యనారాయణరాజు తదితరులు

కాకతీయ పాఠశాలలో ఫ్యాన్సీ డ్రస్ వేడుకలో విద్యార్థులు

సంక్రాంతి సందడి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పలు విద్యాసంస్థల్లో సంక్రాంతి సందడి శనివారం కనిపించింది. రంగవల్లులతో విద్యాసంస్థల ప్రాంగణాలను రంగులమయం చేశారు. సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. డీఎన్నార్ కళాశాలలో కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. సర్ సీవీ రామన్ పాఠశాలలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ రంగసాయి, మావుళ్లమ్మ ఆలయ పాలకవర్గ సభ్యుడు అరసవల్లి బాలసుబ్రహ్మణ్యం తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సంప్రదాయం ఉట్టిపడేలా.. ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ, విద్యార్థులు సంప్రదాయం ఉట్టిపడేలా వస్త్రధారణతో సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంట వేశారు. భోగి పళ్లు పోశారు. బొమ్మల కొలువు నిర్వహించారు. విద్యార్థులు పలు వేషధారణలతో ఆకట్టుకున్నారు. నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న సంబరాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం శ్రీకాకతీయ విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుక ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ ఆహార ఉత్సవం, ఫ్యాన్సీ డ్రస్, రంగోలి తదితర పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. కరస్పాండెంట్ అక్కినేని కృష్ణకిశోర్, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

కోడిపందేలు చట్టవిరుద్ధం : డీఎస్పీ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ రఘువీర్‌విష్ణు సూచించారు. భీమవరం మండలం యనమదుర్రులో ఆ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూదం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కోడిపందేలు, జూదం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. వ్యసనాల వల్ల ఆర్థికంగా, సామాజికంగా ఎంతో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై వీర్రాజు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

నిషేధిస్తూ తీర్మానం.. రాయకుదురు(వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురు గ్రామంలో కోడి పందేలు నిషేధిస్తూ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. రెవెన్యూ, పోలీసు శాఖలు, గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు పంచాయతీలో సంక్రాంతి కోడి పందేలు నిషేధిస్తూ తీర్మానం చేసినట్లు సర్పంచి గెడ్డం భారతి తెలిపారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: సంక్రాంతి పేరుతో జూదాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఉండి ఎస్సై ఎండీ నసీరుల్లా తెలిపారు. ఎన్నార్పీ అగ్రహారం, కోలమూరు గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని సూచించారు. కోడిపందేలు, జూదాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

11 మంది అరెస్టు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే : భీమవరం ఒకటో పట్టణం గునుపూడి ప్రాంతంలో జూదాలాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ఎం.నాగరాజు తెలిపారు. రూ.7,200 స్వాధీనం చేసుకున్నామన్నారు. ★ రెండోపట్టణం కొమరాడరోడ్డులో జూదాలాడుతున్న అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ జి.కాళీచరణ్ తెలిపారు. రూ. 50,500 స్వాధీనం చేసుకున్నామన్నారు

ప్రకటన

భీమవరం టౌన్ కాపురస్తులు నా క్లయింటు శిద్దాని కోట బసవలింగం గారి కుమార్తె పరదేశి వుల్లయ్య గారు ఇచ్చిన సంజాయిషీ బట్టి యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో నా క్లయింటుకు 1/4వ వంతు అవిభక్తపు జాయింటు హక్కు కలిగియున్నారు. నా క్లయింటు సోదరుడు అయిన శిద్దాని శివకోట గంగాధరరావు గార్కి యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో 3/4వ వంతు అనిర్దిష్టపు హక్కు మాత్రమే కలిగియున్నారు. నా క్లయింటు సోదరుడు సదరు శిద్దాని శివకోట గంగాధరరావు గారు షెడ్యూలు ఆస్తిలో తనకు గల 3/4వ వంతు అనిర్దిష్టపు ఆస్తిని "శ్రీరామ్ ఫైనాన్సు కంపెనీలో Equitable Mortgage చేసి లోను పొందియున్నారు. సదరు శివకోట గంగాధరరావు గారు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ వారికి చెల్లించవలసిన లోను చెల్లించనందున సదరు ఫైనాన్స్ కంపెనీవారు సదరు శివకోట గంగాధరరావు గారు తనఖా పెట్టిన తన తాలాకు స్వంత ఆస్తిని మరియు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈ వేలం ద్వారా ది.27-01-2026 సం.రం తేదీన వేలం వేసెదమని "ఈనాడు" పేపరులో ప్రకటన చేసియున్నారు. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో సదరు సిద్దాని గంగాధరరావు గారికి వుండుకొన్న 3/4వ వంతు నా క్లయింటుకు 1/4వ వంతు అనిర్దిష్టపు జాయింటు హక్కులు కలిగియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో శివకోట గంగాధరరావు గార్కి వుండుకొన్న 3/4వ వంతు అనిర్దిష్టపు హక్కును నిర్దిష్టము లేకుండా యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరైనా సదరు వేలం పాటలో పాల్గొని, వేలంపాట పాడుకున్న యెడల సదరు పాటదారులు ముందు ముందు చాలా నష్టపోవుదురు అని యిందు మూలంగా నా క్లయింటు యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు:

పశ్చిమగోదావరిజిల్లా, భీమవరం మండలం, భీమవరం సబ్ రిజిస్ట్రార్లో చేర్చి నరశింహపురం గ్రామ పంచాయితీలోని నరశింహపురం గ్రామ తాలూకు జిరాయితీ వల్లం రి.స.నెం.75/1రు య 3-43 ట్లులో పడమర వైపు, ఉత్తరం- దక్షణములుగా గల య 1-23ట్లులోని తూర్పువైపు సగం య 0-611/2ట్లు భూమికి హద్దులు: తూర్పు : మారెళ్ళ వెంకట సత్యరాధా మనోహరరావు గారి భూమి, పడమర : శిద్దాని శివకోట గంగాధరం, యిందుకూరి నాగరాజు గార్ల యీ నెంబరులోని భూమి, దక్షిణం : మోతుకూరి వెంకన్న గారి భూమి, ఉత్తరం : రి.స. నెంబరు 13గరులోని పంటబోదె.

గాదిరాజు గాయత్రి
అడ్వకేట్, భీమవరం
స్థలం : భీమవరం
తేది.09/01/2026 ఫోన్ నెం.87900 60607

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని 11వ వార్డు పరిధిలో ప్రజలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. స్వచ్ఛమైన తాగునీరు అందని ద్రాక్షలా ఉంది. పూర్తిస్థాయిలో ఫిల్టర్‌కాని నీటినే సరఫరా చేస్తున్నారు. దీంతో అధిక శాతం కుటుంబాలు డబ్బానీళ్లతో దాహార్తి తీర్చుకుంటున్నారు. రహదారులు, డ్రయినేజీ, ముంపు, దోమలు, వీధి కుక్కలు తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ చెప్పారు.

11 వార్డు నివేదన

జనాభా : 2,800

ప్రధాన ప్రాంతాలు: శాంతినగర్, రైల్వే స్టేషన్ రోడ్డు, వెలమపేట, తీగలదొడ్డి, గంగానమ్మకోడు

తాగునీరు రాదు.. మురుగు పోదు

శిథిలావస్థకు చేరిన ట్యాంకు

శాంతినగర్ ప్రాంతంలో..

- ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకర్ శిథిలావస్థలకు చేరింది. కాంక్రీట్ పిల్లర్లు సిమెంట్ పెచ్చులూడి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి.
- ప్రధాన సీసీ డ్రయినేజీపై మూతలు ఏర్పాటు చేయాలి.
- అంతర్గత సీసీ డ్రయినేజీల ఎత్తు పెంచి నిర్మించాల్సి ఉంది.
- ప్రధాన రహదారి ఎత్తు పెంచి సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలి. దిగువకు వేళ్లాడుతున్న విద్యుత్తు తీగలు సరిచేయాలి.
- రైల్వే స్టేషన్ రోడ్డు శివారున వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.
- వెలమపేటలో రెండు రహదార్లు ఎత్తుపెంచి సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలి.
- గంగానమ్మకోడులో పైప్ లైన్ ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ట్యాంకర్‌తో సరఫరా చేస్తున్న వారు సమయపాలన పాటించాలి.
- వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు చేయించాలి.

ఆదమరిస్తే కాలువలోకే

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరు, నవుడూరు ఆర్‌అండ్‌బీ రహదారి మార్గంలో వేండ్ర గోస్తనీ కాలువపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెన ముందు భాగంలో గతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇరువైపులా రెయిలింగ్ ధ్వంసమైంది. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడే ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క వంతెన అవతల రోడ్డు కూడా ఒకవైపు కుంగిపోవడంతో పాటు మధ్యలో నెర్రెలు తీయడంతో వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉందని వాహనదారులు వాపోతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ డీఈ రామరాజు తెలిపారు.

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

గురువులకు ఆత్మీయ సత్కారం

ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాసవర్మ

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలో ఎస్‌వీకేపీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాలకు పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం, విద్యార్థుల నృత్యాలు, కోలాటంతో అతిథులకు స్వాగతం పలికి వేడుకలను ప్రారంభించారు. పూర్వవిద్యార్థుల సౌజన్యంతో నిర్మించిన పైలాన్‌ను అతిథులు ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థి, ముక్కామల పీఠాధిపతి శ్రీధర్‌స్వామి ఆధ్వర్యంలో 197 మంది అధ్యాపకులు, విశ్రాంత అధ్యాపకులు, పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రాంగణంలో ఆడిటోరియం నిర్మాణానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ముక్కామల పీఠాధిపతి శ్రీధర్‌స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గజల్ శ్రీనివాస్ తన పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు.

స్వర్ణోత్సవ వేళ.. ఆధునిక శోభ

పూర్వ విద్యార్థి చేయూతతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

దాత అరవింద్

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలోని ఎస్‌వీకేపీ కళాశాలలో స్వర్ణోత్సవాల వేళ అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటైంది. కాకినాడకు చెందిన పూర్వ విద్యార్థి నేరెళ్ల అరవింద్ కళాశాల అభివృద్ధికి తన వంతు చేయూత ఇవ్వాలనే సంకల్పంతో మిత్రబృందంతో కలిసి రూ.15 లక్షల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశారు. ఈ కళాశాలలో 1998-2001 మధ్య ఎంపీసీ చదివిన ఆయన అమెరికాలో వర్చ్యూస్ పేరిట సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, చెన్నైలలో ఈ సంస్థకు శాఖలు ఉన్నాయి. గతేడాది ఈ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో నలుగురు విద్యార్థులకు ఈ సంస్థలో ఉద్యోగాలు కూడా కల్పించారు. 30 కంప్యూటర్లతో ఏర్పాటైన ఈ ల్యాబ్‌ను ఆదివారం ప్రారంభించనున్నారు. ఇదే కళాశాలలో చదివిన సీనియర్లతో కలిసి ప్రస్తుత విద్యార్థులకు మూడు నుంచి ఆరు నెలల పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించే యోచనలో ఉన్నట్లు అరవింద్ తెలిపారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక ఉపకేంద్రంలో కొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం వాసవీ పెనుగొండ, వడలి, వెంకట్రామపురం గ్రామాల్లో ఆది, సోమవారాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

12న రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఓపెన్ చదరంగం పోటీలను ఈ నెల 12న పాలకొల్లు లయన్స్ సామాజిక భవనంలో మేధా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ అకాడమీ కార్యదర్శి ఎస్.సూర్యారావు శనివారం తెలిపారు. అన్ని వయసుల వారు ఈ పోటీల్లో పాల్గొన వచ్చని, విభాగాల వారీగా విజేతలకు రూ.లక్ష మేర నగదు బహుమతు అందిస్తామని తెలిపారు.

హెచ్చరికలతో సరి.. ఆపేదెవరు మరి!

ఊరూరా వెలుస్తున్న బరులు

మార్టేరు, న్యూస్‌టుడే: సంక్రాంతి వేళ గ్రామాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు, జూదాల నిర్వహణకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో బరుల కోసం ఇప్పటికే ప్రాంగణాలను సిద్ధం చేశారు. ఇదంతా బాహాటంగానే జరుగుతుండగా యంత్రాంగం మాత్రం పాత బరుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు పెట్టి, మైక్ ప్రచారంతో సరిపెడుతోంది. మరోపక్క నిర్వాహకులు ఈ ఏడాది కొత్తగా మరిన్ని బరుల ఏర్పాటుకు పైరవీలు సాగిస్తున్నారు.

జూదాలకు ఒప్పందాలు.. గత పది రోజులుగా బరుల ఏర్పాటు పనుల్లో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. ఈ ప్రాంగణాల్లో గుండాట, కోతాట తదితర జూదాల నిర్వహణకు ఒప్పందాలు కూడా జరుగుతున్నాయి. మద్యం, ఆహార పదార్థాల విక్రయాలకు భారీగా సొమ్ము చెల్లించేందుకు ముందుకొచ్చే వారి కోసం నిర్వాహకులు ఎదురు చూస్తున్నారు. కోళ్లకు కత్తుల కట్టడంలో ప్రావీణ్యం ఉన్న వారి కోసం అన్వేషిస్తున్నారు. గతంలో పందేలు నిర్వహించిన వారిని పోలీసులు బైండోవర్ చేస్తున్నా పందెగాళ్లు ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు.

నగదు సేకరణలో.. సంక్రాంతి నాటికి ఏటీఎంలలో నగదు లభ్యత లేకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండటంతో పందెగాళ్లు, నిర్వాహకులు నగదు సేకరణపై దృష్టి సారించారు. బ్యాంకుల నుంచి డ్రా చేయడంతో పాటు ఇతర మార్గాల్లోనూ నగదు జమ చేస్తున్నారు. కొందరు రోజు వారీ వడ్డీ రూపంలో నగదు తీసుకుంటున్న పరిస్థితి ఉంది.

పెనుమంట్ర- జుత్తిగ మార్గంలో అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపారు. పలు గ్రామాల్లో కోడిపందేల బరుల కోసం సిద్ధం చేస్తున్న స్థలాల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలను ఆయన ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఏర్పాటు చేశారు.

అడ్డుకట్ట వేయండి.. నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ వేళ కోడి పందేలు, జూదాలకు అడ్డుకట్ట వేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు కోరారు. పట్టణంలో అంబేడ్కర్ కూడలి వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారీ స్థాయిలో కోడిపందేలు, జూదాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? ఎన్టీఆర్ కాలనీలో డ్రెయిన్లు పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. **- గోపాలకృష్ణ, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం. **- పొత్తూరు, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో వీధిదీపాల నిర్వహణ సక్రమంగా లేదు. కొన్ని దీపాలు రాత్రి, పగలు వెలుగుతూనే ఉంటున్నాయి. **- నాగరాజు, ముత్యాలపల్లి**

✔ మరమ్మతులు చేయించేలా ఆదేశాలు జారీ చేస్తాం. **- ఎం.నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పాలకొల్లు ఎల్ఆర్‌పేటలో డ్రెయిన్లను కొద్ది రోజులుగా శుభ్రం చేయడం లేదు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- రాజు**

✔ పరిశీలించి డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. **- లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? లంకలకోడేరులో రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. **- గణేశ్, స్థానికుడు**

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.- **కె.రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం: మంత్రి

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. జిన్నూరులో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడిందని.. మళ్లీ అధికారంలోకి వస్తే రప్పా.. రప్పా అంటూ నరుకుతామని బెదిరిస్తున్నారని, అలాంటి నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కరరావు, వైస్ ఛైర్మన్ దాసరి రత్నంరాజు, సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులో రూ. 30 లక్షలతో నిర్మించనున్న ఆయుర్వేద వైద్యశాలకు మంత్రి నిమ్మల శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. కూటమి నాయకులు జీవీ, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, కర్నేని గౌరునాయుడు, చినమిల్లి గణపతి పాల్గొన్నారు.

పాసు పుస్తకాల్లో లోపాలు గుర్తించండి

మొగల్తూరు, న్యూస్‌టుడే: రీ సర్వేలో భూ యజమానుల వివరాల్లో నమోదైన తప్పులను నాలుగు రోజుల్లో గుర్తించి నివేదించాలని జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. కొత్తపాలెంలో ఆయన శనివారం ఆర్డీవో దాసి రాజుతో కలిసి పర్యటించారు. ప్రభుత్వం సరఫరా చేసిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్న క్రమంలో వాటిలో ముద్రితమైన తప్పులను జేసీ గుర్తించారు. పలువురు రైతులు కూడా వారి సమస్యలను జేసీకి వివరించారు. అనంతరం ఆయన సచివాలయంలో రైతులు, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ అంశంపై చర్చించారు.

★ శ్మశానవాటిక స్థలాన్ని సమీప రైతు ఆక్రమించి కొబ్బరి మొక్కలు వేశారని, తన పొలానికి వెళ్లే మార్గం మూసివేశారని గ్రామానికి చెందిన చెన్ను సత్యనారాయణ జేసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఆ మొక్కలు తొలగించాలని వీఆర్వో కుమారిని, సోమవారం కలెక్టరేట్‌కు హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

రైతులతో మాట్లాడుతున్న జేసీ

బీచ్‌లో వ్యర్థాల తొలగింపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్, కేపీపాలెం సౌత్ బీచ్‌లో శనివారం ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల తొలగింపు పనులు చేశారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాల్లో భాగంగా అటవీశాఖ సిబ్బంది స్థానికులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్వో ఎం.కరుణాకర్, ఎఫ్ఎస్వో ఎస్.సురేష్‌కుమార్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ రామప్రసాద్, కేపీపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

భూ రికార్డుల్లో తప్పులు సరిచేసుకోవచ్చు

పోడూరు, న్యూస్‌టుడే: రీ సర్వే అనంతరం భూ రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరిచేసుకోవచ్చని పోడూరు తహసీల్దారు ఎస్ఎం ఫాజిల్ రైతులకు తెలిపారు. రావిపాడు పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. తొలుత నీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు మాట్లాడుతూ భూ రికార్డుల్లో తప్పులను సరిచేసి పాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. సర్పంచి విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్‌పీఎం, విస్తీర్ణంలో వ్యత్యాసాలున్న భూముల రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు తహసీల్దారు గ్రంధి పవన్‌కుమార్ తెలిపారు. శిరగాలపల్లిలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి బాలాజీ పాల్గొన్నారు.

రజత కవచ అలంకరణలో లక్ష్మీనారాయణుడు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా పాలకొల్లు అష్టభుజలక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారు రజత కవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కొడమంచిలిలో.. ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం కొడమంచిలిలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయంలో యాగాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామిని దర్శించుకుని వేద ఆశీర్వచనం పొందారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పితాని దంపతులు

వైభవంగా ధనుర్మాసోత్సవాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: వైష్ణవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నరసాపురం పట్టణంలోని ఆదికేశవ ఎంబెరు మానార్ స్వామి, పాతబజారు, కొప్పినీడి వీధి, వస్తాదు వారి వీధిలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామిని తులసి, పుష్పమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ఒరిగి చూస్తోన్న ముప్పు!

నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే రహదారుల వెంబడి కొబ్బరి చెట్లు ఒరిగిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మాముడూరు శివారులో కనకదుర్గమ్మ ఆలయం సమీపాన పొడవైన రెండు చెట్లు రోడ్డుపైకి బాగా ఒరిగిపోయి భయపెడుతున్నాయి. చెన్నాడచెరువు- బ్రాహ్మణచెరువు రోడ్డులోనూ ఇదే పరిస్థితి. పెనుమంట్ర పరిధి రజకపేట నుంచి జుత్తిగ వెళ్లే రోడ్డులో కొన్ని చెట్లు మరీ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో రోడ్ల వెంబడి కొబ్బరి, ఇతర చెట్ల మొదళ్లు బలహీనపడి, ఎండిపోయి మోళ్లుగా మారాయి. వీటివల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ యశ్వంత్ స్పందిస్తూ రోడ్ల వెంబడి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

పొంచి ఉన్న ప్రమాదం!

పలు ప్రాంతాల్లో విద్యుత్తు పరివర్తకాలు ప్రమాదకరంగా మారాయి. గరువు గ్రామ పరిధిలో సాంబయ్యచెరువు ప్రాంతంలో గోస్తనీ కాలువ గట్టును చేర్చి ఉన్న చేసిన పరివర్తకం దిమ్మె దిగబడిపోయి ఒక పక్కకు ఒరిగింది. దీంతో దిగువ భాగంలో తాత్కాలికంగా చెక్కలు పెట్టి నెట్టుకొస్తున్నారు. తీగలు సైతం అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పలు ప్రాంతాల్లో పరివర్తకాల దిమ్మెలు ఒరిగిపోయాయని, సంబంధిత శాఖాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

పంట కాలువలో వ్యర్థాల తొలగింపు!

పోడూరు, పాలకొల్లు, నరసాపురం మండలాల మీదుగా మొగల్తూరు వరకు విస్తరించి ఉన్న జిన్నూరు పంట కాలువ తూడు, వ్యర్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దిగువన ఉన్న సుమారు 20 గ్రామాలకు చెందిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు గ్రామాల్లో రక్షిత నీటి పథకాలకు ఈ కాలువలో కలుషిత జలాలనే మళ్లిస్తుండటంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కాలువలో వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్ని వెలివెల సాగునీటి సంఘం అధ్యక్షుడు వీరరాఘవులు తెలిపారు.

యూరియాకు అదనపు వసూళ్లు.. సొమ్ము రైతులకు వాపసు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం రైతు సేవా కేంద్రం పరిధిలో 'అదనపు ధరకు యూరియా విక్రయాలు' శీర్షికతో శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఉన్నతాధికారులు స్పందించి ఆ సొమ్మును రైతులకు తిరిగి ఇవ్వాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో స్థానిక అధికారులు సంబంధిత రైతులకు సమాచారం ఇచ్చి శనివారం రైతు సేవా కేంద్రం వద్దకు రప్పించారు. అదనంగా వసూలు చేసిన సొమ్ము రూ.7,200 వారికి తిరిగి చెల్లించినట్లు గ్రామ వ్యవసాయాధికారి టి.రమేశ్ తెలిపారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పలు విద్యాలయాల్లో శనివారం ఉదయం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సిద్ధాంతంలోని శ్రీ ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గులు, వేషధారణ పోటీలు నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

సిద్ధాంతం: గొబ్బిళ్లు పెడుతున్న చిన్నారులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయలకు ప్రాధాన్యం ఇవ్వాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం గౌతమి కళాశాలలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భోగి మంట వెలిగించారు. గంగిరెద్దుల విన్యాసాలు, కోలాటం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

★ నరసాపురం సూర్య విద్యా సంస్థలో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే నాయకర్ సతిమణి సునీత నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు.

నరసాపురం: భోగిమంట వద్ద విద్యార్థులను కోలాటం

వీబీజీ రామ్‌జీ ప్రతులను భోగి మంటల్లో వేయండి: వ్యకాసం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో పేదల ఉపాధిని నీరుగార్చేలా తీసుకొచ్చిన వీబీజీరామ్‌జీ చట్టం ప్రతులను భోగి మంటల్లో దహనం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ వ్యకాసం జిల్లా కమిటీ సమావేశాన్ని భీమవరం సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జార్జి, పెద్దిరాజు, సోమరాజు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మాన
శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ బండారు వెంకటేశ్వరరావు గారు
సిద్ధాంతం
30 సంవత్సరాల పాటు వేలమంది విద్యార్థులకు విజ్ఞానం మాత్రమే కాకుండా జీవిత విలువలు, సరి అయిన మార్గదర్శకత్వాన్ని అందించిన నిస్వార్థమైన ఆదర్శగురువు
శ్రీ బండారు వెంకటేశ్వరరావు గారికి
మా హృదయపూర్వక
పదవీ విరమణ సన్మాన శుభాకాంక్షలు.
మీ బోధనలోని ప్రోత్సాహం, ఉత్సాహం మా వ్యక్తిగత లక్ష్యాల సాధనకు బలమైన సోపానాలయ్యాయి.
మీ పూర్వ విద్యార్థులు

సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం

యలమంచిలి, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా గత 11 ఏళ్లుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేళ ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు కూటమి నాయకులు పేర్కొన్నారు. యలమంచిలిలో మండలస్థాయి ముగ్గుల పోటీలు స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించారు. సుమారు వంద మంది పాల్గొన్న ఈ పోటీల్లో చెల్లెంకుల నాగలక్ష్మి, మామిడిశెట్టి భవాని, గంటా నాగమణి, కడిమి తేజశ్వి, గోడి నాగవల్లి, గుబ్బల నాగలక్ష్మి, చింతా నాగేశ్వరమ్మ, బర్రె అనంతలక్ష్మి, తోట లక్ష్మీదుర్గ, గుబ్బల ఉమాభారతి, జి.ఉమారాజేశ్వరిలు విజేతలుగా నిలిచారు. వీరు ఈ నెల 14న జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలకు చీర, స్టీలు క్యారేజీలను బహుమతులుగా పంపిణీ చేశారు. నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీనివాస్, బొప్పన హరికిశోర్, బోనం నాని, చిలుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలతో కూటమి నాయకులు

పండగ వేళ.. ఏదీ స్వచ్ఛ కళ!

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో గ్రామాల్లో స్వచ్ఛత కొరవడుతోంది. సంక్రాంతి పండగ సమీపిస్తున్న వేళ పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఘోరంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రహదారుల పక్కన పేరుకున్న చెత్త, తీవ్ర దుర్వాసన స్వాగతం పలుకుతున్నాయి. మండల కేంద్రమైన పెనుమంట్రలో సంపద కేంద్రం చెంతనే భారీగా చెత్త పేరుకుపోవడంతో మార్టేరు-అత్తిలి ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. గోస్తనీ కాలువ గట్టున వేస్తున్న చెత్తను క్రమంగా డ్రెయిన్‌లోకి నెడుతున్నారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారి పక్కగా కూడా చెత్త పేరుకుపోయింది. మాముడూరు- ఆరవల్లి రోడ్డు వెంబడి చెత్తను భారీగా డంప్ చేయడంతో అటు వైపు ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఆలమూరులో ప్రధాన రహదారి పక్కన చెత్త వేసి నిప్పు పెడుతున్నారు. మార్టేరు, వెలగలేరు, నెగ్గిపూడి సత్యవరం, కొయ్యేటిపాడు, ఓడూరు, నెలమూరు, వెలగలవారిపాలెం తదితర గ్రామాల్లో సైతం రహదారుల వెంబడి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. చలి తీవ్రతకు తోడు పారిశుద్ధ్య లోపాలు, దోమల బెడదతో రోగాలు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఈవోపీఆర్డీ రాంబాబు స్పందిస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మాముడూరు-ఆరవల్లి రోడ్డు వెంబడి వ్యర్థాలు

చోరీ ఘటనలపై కేసులు

మొగల్తూరు, నరసాపురం న్యూస్‌టుడే: కేపీపాలెంసౌత్ పరిధి గాంధీబొమ్మ కూడలిలో ఉన్న పుంతలో ముసలమ్మ ఆలయంలో ఈ నెల 1న చోరీ జరిగింది. దుండుగులు 350 గ్రాముల వెండి హారం అపహరించుకుపోయారు. దీనిపై ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

★ నరసాపురం భూపతివారి వీధికి చెందిన వృద్ధురాలు వెంకటకృష్ణ భవాని శుక్రవారం రాత్రి జాతీయ రహదారిపై నడిచి వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో బంగారు గొలుసు లాక్కొనే ప్రయత్నం చేశారు. ఆమె ప్రతిఘటించడంతో ఆ గొలుసు తెగిపోయింది. దాదాపు అరకాసు బరువున్న గొలుసు ముక్కతో దుండగులు పరారయ్యారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మహిళపై దాడి.. పోడూరు, న్యూస్‌టుడే: వద్దిపర్రులో ఈ నెల 8న జరిగిన వివాహ వేడుకలో అదే గ్రామానికి చెందిన రాపాక తేజస్‌కుమార్ తనపై దాడి చేసి చంపుతానని బెదిరించినట్లు రాపాక మమత శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకరరెడ్డి తెలిపారు.

బాలిక అదృశ్యం

పోడూరు, న్యూస్‌టుడే: వేడంగి గ్రామానికి చెందిన బాలిక (17) శనివారం నుంచి కనిపించడం లేదని ఆమె తాతయ్య పోడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యలమంచిలి మండలం శిరగాలపల్లికి చెందిన యువకుడిపై తనకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

TENDER NOTICE

STERLING PALAVELLI GODAVARI

Sterling Resorts | Hotels | Retreats

Invites sealed quotations for the SUPPLY & DELIVERY OF ITEMS on an Annual Rate Contract basis from 1st April 2026 to 31st March 2027

PERISHABLES & PROVISIONS

- Vegetables
- Fruits
- English Vegetables
- Milk & Dairy Products
- Eggs + Frozen Vegetables
- Provision, Spices & Dry Fruits
- Fresh Mutton
- Fresh & Frozen Fish & Seafood
- Poultry Products
- Frozen Desserts
- Charcoal & Firewood
- All Services

Interested parties may contact the Purchase department at **STERLING PALAVELLI GODAVARI** on all working days from **12th January 2026** to **25th January 2026** between 10.00 am and 5.00 pm. to collect the Tender application form. The forms duly filled should be handed over in a sealed envelope to the Finance department on or before **31st January 2026** by **5 pm.**

STERLING HOLIDAY RESORTS LIMITED

Yalamanchili lanka, Yalamanchili (Mandal), Near Palakollu, West Godavari Dist, Andhra Pradesh -534268. Tel No : 91009 87836 Mob.No: 90116 58725 / 95156 13845

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఏళ్ల నాటి కల.. ఈడేరిన వేళ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : కొన్నేళ్లుగా గుంతల రహదారితో అవస్థలు పడ్డ ఉరదాళ్లపాలెం, పరిసర గ్రామాల ప్రజల కష్టాలు ఎట్టకేలకు తీరాయి. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కృషితో నూతన రహదారి నిర్మించడంతో ఆయా గ్రామాల ప్రజల ఆనందానికి అవధుల్లేవు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు ఎమ్మెల్యేలు రాధాకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, పత్సమట్ల ధర్మరాజుతో కలిసి నూతన రహదారిని శనివారం ప్రారంభించారు. ఉరదాళ్లపాలెం గ్రామ ప్రధాన రహదారి నుంచి మేళతాళాలు, బుట్టబొమ్మల నృత్యాల మధ్య కాన్వాయ్‌లో నాయకులతో కలిసి ఊరేగింపుగా గ్రామానికి చేరుకున్నారు. ప్రజలు నాయకులపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దనరెడ్డి మాట్లాడుతూ గత వైకాపా పాలనలో నాయకులు ఉరదాళ్లపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ ఇచ్చిన మాట ప్రకారం రూ.3 కోట్లతో సిమెంటు రహదారి నిర్మించారని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో రూ.26.24కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ దాసం బాబ్జీ, డి.కుముదవల్లి సొసైటీ ఛైర్మన్ దాసం తాతాజీ, సర్పంచి కాసుల చిన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి జనార్దనరెడ్డి, ఎమ్మెల్యే ఆరిమిల్లి

శ్రీవారికి ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరులో కొలువైన వరాల వేంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలోని భూ సమేత వేంకటేశ్వరుడికి, ఉరదాళ్లపాలెంలో భూ సమేత వేంకటేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు సుప్రభాత సేవలో భాగంగా మంగళవాయిద్యాలతో స్వామిని మేల్కొలిపి అభిషేకాలు చేశారు. అనంతరం రకరకాల పుష్పాలు, తులసి మాలలు, స్వర్ణాభరణాలతో స్వామిని శోభాయమానంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి

వరాల వేంకటేశ్వరుడు

బలుసులమ్మకు లక్ష గాజులతో అలంకరణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మార్చి 12 నుంచి ప్రారంభమయ్యే బలుసులమ్మ అమ్మవారి జాతరలో భాగంగా శనివారం లక్ష గాజులతో పూజలు ప్రారంభించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని 11 రోజులు నిర్వహిస్తారని.. అనంతరం ఈ గాజులను పట్టణంలోని 35 వార్డుల్లో గల మహిళలకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేస్తారని తెలిపారు. శ్రీరంగం రామాంజనేయులు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, ఈతకోట చంద్రశేఖర్, పాలూరి వెంకటేశ్వరరావు, ఆడబాల నారాయణమూర్తి పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో బాబ్జీ: తెదేపా తాడేపల్లిగూడెం నియోజకవర్గం బాధ్యుడు వలవల బాబ్జీ శనివారం ఉదయం బలుసులమ్మను దర్శించుకున్నారు. ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, గొర్లె శ్రీధర్, గండం సతీష్, దాట్ల జగన్నాథ రాజు తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగిలోని లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు సంబంధించి శనివారం స్తంభం పాతి ఉత్సవ పనులు ప్రారంభించారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఈవో కె.సూర్యనారాయణ చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి గోసంరక్షణ పథకానికి విరాళం.. ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి గోసంరక్షణ పథకానికి ఓ దాత రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ సొమ్మును తాడేపల్లిగూడెంకి చెందిన వ్యక్తి ద్వారకాతిరుమల [illegible] ఆలయ అధికారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతను అభినందించారు.

సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం హర్షణీయం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ వేధింపులతో మృతి చెందిన వైద్యుడు సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెదేపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల సుజీవరావు అన్నారు. నారాయణపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి శనివారం పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. సుధాకర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం, ఆయన కుమారుడు లలిత్ ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో ఉప తహసీల్దారుగా నియమించడం గొప్ప విషయమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

లేబర్ కోడ్లు నిలుపుదల చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ల ప్రతులను భోగి మంటల్లో వేసి తగలబెట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అమర వీరుల భవనంలో నిర్వహించిన సీఐటీయు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్స్ నిలుపుదల చేయకపోతే ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సమ్మె చేపడతామన్నారు. గుబ్బల గోపి, యన్.ఆదినారాయణ బాబు, వల్లూరి వెంకటేశ్వరరావు, అందే శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ

నిడమర్రు, న్యూస్‌టుడే: కాశిపాడు ప్రాథమిక పాఠశాల-1 విద్యార్థులకు దాత సుధాకర్‌రాజు శనివారం ఏకరూప దుస్తులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా పిల్లలకు దుస్తులు అందజేసినట్లు ఆయన చెప్పారు. సర్పంచి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఏడుకొండలు, విజయ్ కుమార్, రామ్మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

భక్తులకు భోజనం పంపిణీ

గణపవరం, న్యూస్‌టుడే: సరిపల్లె తితిదే కల్యాణ మండపంలో గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన శనివారం హంగర్ సర్వీసు వీక్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, పేదలు, భక్తులకు భోజనం, పండ్లు పంచిపెట్టారు.

రక్తపోటు నిర్ధారణ యంత్రం అందజేత

రావిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్): పెంటపాడు మండలం రావిపాడులోని ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బందికి సొసైటీ ఛైర్మన్ మునగాల శివకేశవ శనివారం రక్తపోటు నిర్ధారణ యంత్రాన్ని అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెలవుల్లో ఊరెళ్తున్నారా.. ఇల్లు భద్రం!

తాళాలు వేసిన గృహాలే లక్ష్యంగా చోరీలు

న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం వన్‌టౌన్: సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. విహార యాత్రలు, సొంతూళ్లు, బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారా..? అయితే జాగ్రత్త. ఇదే అదనుగా దొంగలు మాటేసి ఉంటారు. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. గతంలో పలు ఇళ్లలో ఇదే తరహాలో చోరీలు జరిగిన ఘటనలున్నాయి. నగదు, బంగారం, వెండి వస్తువులు మాయమయ్యాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో కొందరు తీవ్రంగా నష్టపోయారు. ఉదయం రెక్కీ నిర్వహించి రాత్రి చోరీలకు పాల్పడే ముఠాలు సైతం సంచరిస్తుంటాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ఇల్లు మొత్తం గుల్లయ్యే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఇలా చేయండి.. బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లలో భద్ర పరచుకోవాలి. ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టంతోపాటు, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవాలి. ఊరికెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే నిఘా ఉంచుతారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని గమనిస్తే వెంటనే 112 ద్వారా పోలీసులకు సమాచారమివ్వాలి. సీసీ కెమెరాలు అమర్చుకొని వాటి ఫుటేజీలను తరచూ ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలి. ప్రధాన ద్వారానికి వేసిన తాళాలు కనిపించకుండా కర్టెయిన్లు వేయాలి. ఊరెళ్తున్నట్లు ఎవరితోనూ పంచుకోవద్దు. నమ్మకమైన కాపలాదారులను పెట్టుకోవాలి. వారి వివరాలు తీసుకోవాలి.

● గత డిసెంబరు 31న తాడేపల్లిగూడెం మహాలక్ష్మీనగర్‌లో ఒక కుటుంబం ఊరికెళ్లి జనవరి 2న తిరిగొచ్చి చూసుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. లోపల పరిశీలించగా దొంగలు బీరువా పగలగొట్టి 4 కాసుల బంగారం, కొంత వెండి, నగదు చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు.

● శుక్రవారం కడకట్ల కాలువ గట్టుపై ఓ ఇంట్లో మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో దొంగతనం చోటుచేసుకుంది. 5 కాసుల బంగారం, 20 తులాల పట్టీలు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కడకట్లలో చిందరవందరగా సామగ్రి

స్వీయ భద్రత పాటించండి

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తతతోపాటు స్వీయ భద్రతలు పాటించాలి. ఇంటికి తాళం వేసి ఊరెళ్లే వారు సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం ద్వారా ఆ ఇళ్లపై పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది. రాత్రి వేళ గస్తీ, తనిఖీలు ముమ్మరం చేస్తాం. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. - **బోణం ఆదిప్రసాద్, పట్టణ సీఐ**

భోగి మంట వేస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

ఎల్.అగ్రహారం : సంబరాల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్, కూటమి నాయకులు

అత్తిలి: హరిదాసుకు కానుకలు సమర్పిస్తున్న విద్యార్థినులు

వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో సంప్రదాయ వస్త్రధారణలో..

ఆంగ్లో ఇండియన్ పాఠశాలలో..

సంక్రాంతి పండగ.. సంప్రదాయం నిండుగ

తణుకు, న్యూస్‌టుడే: భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు సంక్రాంతి సంబరాలు దోహదపడతాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గంగిరెద్దు విన్యాసాలు, భోగిమంటలు, చిన్నారుల కోలాటం, జోడెడ్ల బళ్లతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శశి ఇంజినీరింగ్ కళాశాలలో రంగవల్లులు వేస్తున్న విద్యార్థినులు, అధ్యాపకులు

★ **పురపాలక సంఘం ఆధ్వర్యంలో.. ఎల్.అగ్రహారం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారంలోని టిడ్కో గృహ సముదాయంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నియోజకవర్గ భాజపా బాధ్యుడు ఈతకోట తాతాజీ, నాయకులు వర్తనపల్లి కాశీ, పట్నాల రాంపండు, దువ్వ శ్రీను, పాలూరి వెంకటేశ్వరరావు, వాదపల్లి సుబ్బరాజు, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

ఈ- పంట నమోదు చేయించుకోండి

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి రైతులు ఈ-పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు శనివారం చెప్పారు. మండలంలో 14,050 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారన్నారు. నాట్లు వేసిన రైతులు గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఏ రకం విత్తనం సాగు చేస్తున్నారో ఆ వివరాలు తెలపాలన్నారు. నమోదు పూర్తయిన వెంటనే చరవాణికి సంక్షిప్త సందేశం వస్తుందని ఆయన వివరించారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రజక కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని నవ్యాంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అడ్డాల నరసింహారావు కోరారు. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి శనివారం తాడేపల్లిగూడెంలో వినతి పత్రం అందించారు. రజక సంఘం నాయకులు జొన్నాడ శ్రీనివాసు, యండమూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీలోని ట్రాఫిక్ పార్కులో పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా మారింది - **రమేష్**

✔ తొలగింపజేస్తాం - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? యాగర్లపల్లిలోని నిరాశ్రయుల భవనం వెనుక మురుగు కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. - **రాఘవ**

✔ వ్యర్థాలు తొలగించి మురుగు ముందుకు సాగేలా చేస్తాం - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

అయిదేళ్లుగా.. అసంపూర్తిగా

పెంటపాడు మండలం పరిధిలోని కస్పా పెంటపాడు పంచాయతీలో ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. అయిదేళ్ల కిందట పనులు ప్రారంభించగా గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో శ్లాబ్ వేసి, చుట్టూ గోడలు నిర్మించి వదిలేశారు. అధికారులు స్పందించి మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తే ప్రజలకు వైద్య సేవలు చేరువ అవుతాయని పలువురి అభిప్రాయపడుతున్నారు. - **న్యూస్‌టుడే, పెంటపాడు(తాడేపల్లిగూడెం టూటౌన్)**

వాహనాలకు తుప్పు.. అధికారులదే తప్పు

సచివాలయం వద్ద నిరుపయోగంగా చెత్త తరలింపు రిక్షా..

పెంటపాడు మండలం పరిమెళ్ల సచివాలయం వద్ద చెత్త సేకరించే మూడు చక్రాల సైకిళ్లు మూలన పడి తుప్పు పడుతున్నాయి. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని.. స్వచ్ఛభారత్ కింద ప్రతి పంచాయతీకి చెత్త తరలించేందుకు వీటిని అందజేశారు. వాటిపై అధికారుల పర్యవేక్షణ లోపంతో మూలకు చేరుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్**

ఉపాధి చట్టంపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

మాట్లాడుతున్న రేణుక

తణుకు, న్యూస్‌టుడే: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్థానంలో స్వల్ప మార్పులతో తీసుకొచ్చిన వీబీ జీ రామ్‌జీ చట్టంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అపోహలు సృష్టిస్తున్నాయని.. ప్రజలు వాటిని నమ్మొద్దని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుకు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక చిట్టూరి హెరిటేజ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్షాలు రాష్ట్రానికి ఏదో జరిగిపోతుందని, గ్రామల్లో అభివృద్ధి కుంటుపడుతోందని దుష్ప్రచారం చేస్తూ ఉపాధి కూలీలను రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద ఏటా రూ.12 లక్షల కోట్లు ఖర్చు పెడుతుంటే చాలా రాష్ట్రాలు దీన్ని దుర్వినియోగం చేశాయన్నారు. పలు రాష్ట్రాల్లో దీన్ని రాజకీయ ఉపాధి పథకంగా వాడుకున్నారన్నారు. గతంలో ఉపాధి హామీలో తప్పుడు మస్తర్లు, బాజ్ కార్డుల జారీ, పని దినాల్లో అవకతవకలు జరిగాయన్నారు. వాటన్నింటిని అధిగమించేందుకు అధునాతన సాంకేతికతతో కొత్త చట్టాన్ని మరింత పక్కాగా రూపొందించామన్నారు. ప్రతి పల్లెలో సదస్సులు ఏర్పాటు చేసి ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

పేరు మార్చడం అన్యాయం

సమావేశంలో పాల్గొన్న మార్నీడి బాబ్జీ, నాయుడు, సీతారాం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బిల్లును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.బి.ఆర్.నాయుడు కోరారు. తాడేపల్లిగూడెంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్నీడి బాబ్జీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం జాతిపిత మహాత్మాగాంధీని అవమానించడమేనని విమర్శించారు. బాబ్జీ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పాత చట్టాన్నే కొనసాగించాలని కోరారు. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాలబొమ్మల శ్రీనివాస్, పొన్నాడ శోభనాద్రి, పాలూరి శ్రీనివాస్, కె.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు లేని దారులే లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి జనార్దనరెడ్డి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రహదారులు అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి అన్నారు. గుంతలు లేని రహదారులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. శనివారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజుతో కలిసి తాడేపల్లిగూడెంలో నూతనంగా అభివృద్ధి చేసిన విశాఖపట్నం - విజయవాడ రహదారిని పరిశీలించారు. ముందుగా మంత్రికి కూటమి నాయకులతో కలిసి బొలిశెట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ రహదారికి రూ.16.10 కోట్లు, నర్సాపురం, అశ్వారావుపేట రహదారికి రూ.2.5 కోట్లు, పెదతాడేపల్లి, వెంకట్రామన్నగూడెం, పుల్లాయిగూడెం రోడ్లకు రూ.4.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలో వంతెన నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకురాగా.. సానుకూలంగా స్పందించారు. కూటమి నాయకులు, వీరమహిళలు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా పద్మ

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహిళా సంఘం సభ్యులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా అత్తిలి మండలం మంచిలి గ్రామానికి చెందిన చల్లా పద్మను ఎన్నుకున్నామని ఆ సంఘం కార్యదర్శి కూనా కల్యాణి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మంచిలిలో ఆ సంఘ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నాగరాణిని, జేసీ రాహుల్‌కుమార్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. చల్లా పద్మ ఎంపిక పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. పద్మ మాట్లాడుతూ ఈనెల 12న జాతీయ యువజనోత్సవం పురస్కరించుకొని మంచిలిలో భారీ ఎత్తున మహిళా ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో తణుకు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు.

ఆటో ఎక్కి దిగేలోగా నగదు మాయం

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఏఎల్‌పురం ఇండియన్ బ్యాంకులో ఈ నెల 5న ఓ ఖాతాదారు రూ.50 వేలు ఉపసంహరించగా. . ఆ నగదు అపహరణకు గురైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కృష్ణదేవిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నర్సీపట్నం సీఐ రేవతమ్మ, ఎస్సై రుషికేశ్వరరావు చోరీకి పాల్పడిన నిందితులను శనివారం అరెస్టు చూపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం వల్సంపేటకు చెందిన లక్ష్మి ఏఎల్ పురంలోని ఇండియన్ బ్యాంకులో రూ.50 వేలు విత్‌డ్రా చేశారు. నగదును బ్యాగులో పెట్టుకుని మంచినీరు తాగి ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచి చూస్తే అందులో నగదు కనిపించకపోవడంతో కృష్ణదేవిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు శరభన్నపాలెంలో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా సంచరించడం గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుల నుంచి రూ.50 వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. వీరిద్దరూ పాత నేరస్థులని, తాడేపల్లిగూడెంకు చెందిన కుంబం నాగమణి, యెరసాని దేవిగా పేర్కొన్నారు. వీరిపై గాజువాక, తాడేపల్లిగూడెం, భద్రాచలం పోలీసు స్టేషన్లలో కేసులున్నాయన్నారు. నిందితులను నర్సీపట్నం కోర్టుకు హాజరుపరచనున్నట్లు చెప్పారు.

నరేంద్ర కూడలి వద్ద ప్రదర్శనలో సీపీఐ నాయకులు

బహిరంగ సభ విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలకు ప్రజా సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. శ్రమజీవులు, కార్మికులు, కర్షకుల హక్కుల సాధనకు వందేళ్లుగా సీపీఐ విరామమెరుగని పోరాటాలు సాగిస్తుందని గుర్తు చేశారు. ★ వెనెజువెలాపై సైనిక దాడి చేసి ఆ దేశాధ్యక్షుడు మదురో దంపతులను నిర్బంధంలోకి తీసుకోవడం అమానుషమని భీమారావు అన్నారు. ఈ మేరకు శనివారం తణుకులో నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారితో కలిసి ఆయన మాట్లాడుతూ భారత్‌పై అధిక సుంకాలు విధించి బెదిరింపులకు పాల్పడడం అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తేటతెల్లం చేస్తోందన్నారు. నాయకులు నామన వెంకటేశ్వరరావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ ఏర్పాటుతో ఆందోళన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి దారితీసింది. గత వైకాపా పాలనలో మాజీ మంత్రి కారుమూరి గ్రామాన్ని దత్తత తీసుకొని నిర్లక్ష్యం చేశారంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో శనివారం రాత్రి వైకాపా నాయకులు ఆందోళనకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

జూదాలు అరికట్టాలి

తణుకు, న్యూస్‌టుడే: సంక్రాంతికి కోడి పందేలు, జూదాలు అరికట్టాలని సీపీఎం ఇరగవరం మండలం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఇరగవరం పోలీసుస్టేషన్‌లో సీపీఎం నాయకులు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. మండల కన్వీనర్ కామన మునిస్వామి మాట్లాడుతూ సంప్రదాయ కోడి పందేలు ముసుగులో రూ.లక్షలు పోగొట్టుకొని పేద, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రామాంజనేయులు, సూరిబాబు, శివయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఆహ్వానము
అలంపురం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి విచ్చేయుచున్న అతిరథమహారథులకు, గ్రామ ఆడపడుచులకు
మేనేజ్‌మెంట్ అందరికీ స్వాగత సుమాంజలి
విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం స్కూల్
అలంపురం, పెంటపాడు మండలం, సెల్: 91216 95077

WANTED - WALK IN
మా స్పిన్నింగ్ మిల్లులో వివిధ విభాగాలకు 6వ తరగతి, SSC, ITI, ఇంటర్, డిగ్రీ అభ్యర్థులు కావలెను. EPF, ESI మరియు బోనస్ మొదలైన వాటితో శాశ్వత ఉపాధి, పనివేళల్లో ఏ రోజునైనా దిగువ చిరునామాలో మమ్మల్ని సంప్రదించండి.
శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
వెంకటరాయపురం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా,
మొబైల్: 79895 78584

జాతర మహోత్సవ శుభాకాంక్షలు

అలంపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముళ్ళమ్మ అమ్మవారి జాతరకు విచ్చేయుచున్న అతిరథమహారథులకు గ్రామ ఆడపడుచులకు అందరికీ స్వాగత శుభాకాంక్షలు.
గ్రామపెద్దలు మరియు జాతర కమిటీ
శ్రీశ్రీశ్రీ ముళ్ళమ్మ అమ్మవారు, అలంపురం

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం కాపురస్తురాలు శ్రీమతి ఈడుపుగంటి భారతి W/o లేట్ వీరవెంకట సత్యనారాయణ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ తన రెండో కుమారుడు వెంకట రామకృష్ణ పేరున సజ్జాపురంలో అపార్టుమెంటు అభివృద్ధి నిమిత్తం మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగినది.

మరియు ఉండ్రాజవరం గ్రామములోని డోర్ నెంబర్ 9-51 పైన మొదటి అంతస్తు నిర్మాణ నిమిత్తం 12 లక్షల రూపాయలు, అదే గ్రామములో గల వెలగదుర్రు రోడ్డులో గల నా క్లయింట్ కుమారులకు చెందిన వెంకట రామకృష్ణ రైస్‌మిల్లు ప్రక్కన స్థలములో షెడ్ నిర్మాణ నిమిత్తం 6 లక్షల రూపాయలు ఖర్చు చేసియున్నారు. సదరు ఖర్చులు నిమిత్తం బంగారము తాకట్టు పెట్టి మరియు ఇతర ఋణములు కూడా చేసియున్నారు. సజ్జాపురం ఫ్లాట్ అమ్మివేయబడింది. ఉండ్రాజవరం ఇంటిని అమ్మి వేస్తానని లేదా తనఖా పెట్టి అప్పు తెస్తానని మా క్లయింట్ పెద్ద కుమారుడు జగదీశ్వరరావు బహిరంగ ప్రకటనలు చేయుచున్నాడు. కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ పై ఆస్తులపై మా క్లయింట్కు హక్కు కలదని సదరు ఆస్తులపై ఎవరు ఋణములు ఇచ్చుటగాని కొనుటగాని చేయకూడదని ఋణముల తీర్మాన నిమిత్తం పంపకం నిమిత్తము తగు చర్యలు తీసుకొనబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

సం/- **వెలిచేటి గోవిందరావు,** న్యాయవాది

తేది: 10-01-2026 తణుకు, మొబైల్: 98491 22938

(c) eenadu

ఘన చరితకు నేటి నుంచే ఉత్సవం

మూడు రోజుల పాటు కార్యక్రమాలు

ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట ఆరేళ్ల తర్వాత ఆరోసారి వారసత్వ ఉత్సవాలకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. కోట ముఖ ద్వారం వద్ద ప్రధాన వేదికతో పాటు స్టాళ్లు, పార్కింగ్ తదితర పనులను పూర్తి చేసింది. అయిదు వేల మంది కార్యక్రమాలను వీక్షించేలా ఏర్పాట్లు చేసింది.

- ఈనాడు, కడప - జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే

● **ఆరేళ్ల తర్వాత ఆరోసారి:** ఇప్పటి వరకు అయిదు సార్లు(2015, 2017, 2018, 2019, 2020) వారసత్వ ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు ఆరేళ్ల తర్వాత ఆది, సోమ, మంగళవారాల్లో తెర లేచింది. ఉత్సవాల సందర్భంగా ప్రధాన వేదిక వెనకాల ఉన్న గండికోట గోడకు ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. స్టాళ్ల వద్ద గోళాకారంలో ఉన్న డెమో ఎక్స్‌పీరియన్స్‌లో సుమారు 15 నిమిషాలపాటు గండికోట చరిత్రను త్రీడీ షో ద్వారా చూపుతారు. ఆదివారం ప్రారంభమయ్యే ఉత్సవాలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, మరికొంతమంది ప్రముఖులు హాజరుకానున్నారు.

● **అధికారుల పరిశీలన:** గండికోటలో వారసత్వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. కడపలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. అదే రోజు రాత్రి గండికోట చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు, తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి తదితరులున్నారు.

జమ్మలమడుగు నుంచి 15 నిమిషాలకో బస్సు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: గండికోటలో ఆది, సోమ, మంగళవారాల్లో నిర్వహించే వారసత్వ ఉత్సవాలకు 39 ప్రత్యేక బస్సు సర్వీసులు కేటాయించినట్లు ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. జమ్మలమడుగు నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు నడుస్తాయని వివరించారు.

గండికోట పిలుస్తోంది.. ఇలా వచ్చేయండి

భౌగోళిక సౌందర్యం, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన గండికోటలో ఈ నెల 11, 12, 13వ తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చెన్నై, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు రానున్నారు. ఈ నేపథ్యంలో గండికోటకు ఎలా చేరుకోవాలో తెలుసుకుందాం...

ఏర్పాట్ల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

● **రైలు మార్గం:** గండికోట నుంచి 15 కిలో మీటర్ల దూరంలోని జమ్మలమడుగు రైల్వే స్టేషన్ నుంచి చేరుకోవచ్చు.

● **రోడ్డు మార్గం:** హైదరాబాద్ నుంచి సొంత వాహనంపై ఎన్‌హెచ్ 7 మీదుగా కర్నూలు చేరుకుని అక్కడి నుంచి బనగానపల్లె, కోవెలకుంట్ల, జమ్మలమడుగు నుంచి గండికోట చేరుకోవచ్చు. బెంగళూరు నుంచి కదిరి, పులివెందుల, ముద్దనూరు మీదుగా రావచ్చు.

ఇవీ మొదటి రోజు(ఆదివారం) కార్యక్రమాలు: ● సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటలకు శోభాయాత్ర. ●5.30 గంటలకు గండికోట ఉత్సవాలు-2026 ప్రారంభోత్సవం. ●6.00 నుంచి 7.00 వరకు 'గండికోట వారసత్వ, ఘన చరిత్రపై' గేయాలాపన. ●రాత్రి 7.10 నుంచి 7.20 వరకు గండికోట థీమ్ డ్యాన్స్. ●రాత్రి 7.20 - 7.35: థిల్లానా కూచిపూడి నృత్యం. ●రాత్రి 7.35 - 7.55: ముషాయిరా కవి సమ్మేళనం. ●రాత్రి 7.55 - 8.15: సౌండ్ మరియు లేజర్ లైట్ షో. ●రాత్రి 8.15 - 9.45: నేపథ్య గాయని మంగ్లీ సంగీత కచ్చేరీ. ●రాత్రి 9.45 - 10.00: స్కై లాంతర్ ఫెస్టివల్.

పసిడిపురిలో శాంతకుమారికి ఓ వీధి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వెల్లాల సుబ్బమ్మ.. ఈ పేరు చెబితే చాలామందికి తెలియదు. శాంతకుమారి అనగానే అలనాటి సినీ ప్రియులు ఠక్కున గుర్తు పట్టేస్తారు. వెండితెరపై వెలిగిన ఆమెకు పసిడిపురితో చిరస్మరణీయమైన అనుబంధం ఉంది. స్వగ్రామం రాజుపాళెం మండల పరిధిలోని వెల్లాల. సంగీతంపై మక్కువతో తొలినాళ్లలో ప్రొద్దుటూరులోనే శిక్షణ పొందారు. పదమూడేళ్ల ప్రాయంలోనే మద్రాస్ వెళ్లి కర్ణాటక సంగీతంతో కళాభిమానులను అలరించారు. 'శశిరేఖ పరిణయం' అనే చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. అలనాటి ఆ నటి.. ప్రొద్దుటూరులోని వసంతపేటలో సొంతంగా ఇల్లు నిర్మించుకున్నారు. తరచూ ఇక్కడికి వచ్చి ఇరుగు పొరుగుతో ఆప్యాయంగా ముచ్చటించేవారు. దీంతో పురపాలక గెజిట్‌లో ఆమె ఇల్లు ఉన్న వీధికి 'శాంతకుమారి'గా నామకరణం చేసి సముచిత గుర్తింపునిచ్చారు.

ఉదయం ఇడ్లీ.. రాత్రి బిర్యానీ

ఆన్‌లైన్ ఆర్డర్లలో జోరు



ఈనాడు, కడప: జిల్లాలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్కృతి గత ఏడాదిలో మరింత బలపడింది. కడప ప్రజలు పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ద్వారా ఆహారం ఆర్డర్లు చేస్తున్నారు. అందులోనూ బిర్యానీ రారాజుగా నిలిచింది. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ విడుదల చేసిన 'హౌ ఇండియా స్విగ్గీడ్ 2025' నివేదికలో ఈ వివరాలు వెల్లడించింది. **ఇవీ ఆ విశేషాలు...**

● ఉదయం ఇడ్లీ, దోసె, వడ, పొంగల్ వంటి అల్పాహారాలకు డిమాండ్ కొనసాగుతోంది. ఆర్డర్లు చేస్తున్న వారిలో ఉద్యోగులు, విద్యార్థులు, వృత్తి నిపుణులు ఎక్కువగా ఉన్నట్లు విశ్లేషించింది. సాయంత్రం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆర్డర్లు ఎక్కువగా ఉంటాయని, వారాంతం, పండగ రోజుల్లో మరింతగా పెరుగుతోందని పేర్కొంది.

● గత ఏడాది ఒక్కో ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌కు సగటున రూ.350 నుంచి రూ.550 వరకు వెచ్చించినట్లు తెలిపింది. ● చిన్న, మధ్య తరహా హోటళ్లకు రోజువారీ ఆదాయంలో 30-40 శాతం వరకు ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారానే వస్తున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. ● ఆర్డర్లు పెరుగుతుండటంతో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా వృద్ధి చెందుతున్నాయి. యువత పెద్ద సంఖ్యలో ఈ రంగం వైపు ఆకర్షితులవుతున్నట్లు పేర్కొంది. ● మారుతున్న జీవనశైలిని ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్రతిబింబిస్తోందని విశ్లేషించింది.

అయ్యయ్యో.. కందిపప్పు లేకపోయెనే!



జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పేదలకు బియ్యం నుంచి నిత్యావసర సరకుల పంపిణీ వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ఎంతో కీలకం. వైకాపా అధికారంలో ఉన్న గడిచిన ఐదేళ్లలో సరకుల పంపిణీని అస్తవ్యస్తం చేసింది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. అయితే పండగ పూట పప్పన్నం లేకపోవడంతో పలువురు పేదలు నిరుత్సాహపడుతున్నారు. చౌక దుకాణాల నుంచి ఏడాదిగా కందిపప్పు సరఫరా కాకపోవడంతో విమర్శలు గుప్పిస్తున్నారు.

బహిరంగ మార్కెట్‌లో కొనలేక

జిల్లాలోని 1,239 ప్రభుత్వ చౌక దుకాణాల్లో ఆరు లక్షల బియ్యం కార్డులున్నాయి. వీటికి సంబంధించిన లబ్ధిదారులకు బియ్యం, చక్కెర, రాగులు, జొన్నలు ప్రభుత్వం అందిస్తోంది. కడప నగరంలో మాత్రం గోధుమ పిండి కిలో రూ. 20తో తెల్లకార్డుదారులకు పంపిణీ చేస్తోంది. అయితే సంక్రాంతి పండగకు ముఖ్యమైన కందిపప్పు సరఫరా కావడం లేదు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ. 120 నుంచి రూ. 140 వరకు ధర పలుకుతోంది. రేషన్ కార్డుదారులకు కిలో రూ. 67కే అందించేవారు. బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు కొనుగోలు చేయలేక పండగ వేళ పేదలు ఇబ్బందులు పడుతున్నారు.

మురిపాల కూనలకు ముత్యాల భోగి పండ్లు

సంక్రాంతి ముందస్తు సంబరాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాటి కార్యక్రమాలతో కొన్ని విద్యాసంస్థలు కోలాహలంగా మారాయి. రంగవల్లులతో ప్రాంగణాలను అలంకరించారు. పాలు పొంగించారు. గంగిరెద్దుల విన్యాసాలు తిలకించారు. గాలి పటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జమ్మలమడుగులోని చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తున్న తల్లిదండ్రులను చిత్రంలో చూడొచ్చు. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

తాయన్నా.. ఎలా చేశావన్నా!

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప అటవీ శాఖ కార్యాలయంలోని గోదాంలో భద్రపరిచిన ఎర్రచందనం దుంగలు పక్కదారి పట్టాయి. బాధ్యుడైన అప్పటి డిప్యూటీ రేంజ్ అధికారి తాయన్న అని అటవీ శాఖ అధికారులు తేల్చారు. సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారు. పదేళ్ల క్రితం చోటు చేసుకున్న ఈ వ్యవహారం తాజాగా శనివారం మళ్లీ తెర పైకి వచ్చింది.

ఇదీ విషయం: కడప అటవీ శాఖ పరిధిలో 2014 మార్చి 6న తాయన్న డిప్యూటీ రేంజ్ అధికారిగా విధుల్లో చేరారు. 2015 ఏప్రిల్ 3న బదిలీపై వెళ్లారు. ఆ సమయంలో ఎర్రచందనం దుంగలకు సంబంధించిన వివరాలను కేంద్ర కార్యాలయంలో అందజేయలేదు. తర్వాత అధికారులు గోదాంలో పరిశీలించారు. రికార్డుల్లో 1,430 దుంగలు భద్రపరిచి ఉండగా.. అక్కడ 513 మాత్రమే ఉండటాన్ని గుర్తించారు. మిగిలిన 917 కనిపించలేదు. ఈ మేరకు అప్పట్లో అటవీ శాఖ అధికారులు తాయన్నకు తాఖీదులిచ్చి సస్పెండ్ చేశారు. తాజాగా జిల్లా అటవీ శాఖ అధికారులు తాయన్నపై ఒకటో పట్టణ ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు.

మాయమైన 917 ఎర్రచందనం దుంగలు

దుంగల దొంగ ఆ ఒక్కడేనా?

ఒక్కో ఎర్రచందనం దుంగ కనీసం 30 కిలోల బరువుంటుంది. అలాంటి 917 దుంగలను తాయన్న ఒక్కడే మాయం చేశారా.. ఇంకా ఎవరైనా అధికారుల ప్రమేయం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. అంత పెద్ద సంఖ్యలో దుంగలు కనిపించకుండా పోతుంటే అప్పటి ఉన్నధికారులు ఏం చేస్తున్నారనే విషయం పైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పైగా అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం పైనా సందేహాలు తలెత్తుతున్నాయి.



కుక్కటమా! నాతో కాలు దువ్వుతావా!!

సంక్రాంతి అంటే సంబరాలతో పాటు గుర్తుకొచ్చేవి కోడి పందేలు. ఈ ఫొటోని పరిశీలిస్తే కోడితో కాలు దువ్వేందుకు నెమలి వచ్చినట్లు కనిపిస్తోంది. రాజంపేట మండలం కారంపల్లి పంచాయతీ మిట్టపల్లి సమీపంలోని జాతీయ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వద్ద ఈ దృశ్యం శనివారం కనిపించింది. **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

మూలపల్లెలో చిరుత గాండ్రింపు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలం మూలపల్లె ఎస్సీ కాలనీ సమీపంలో శుక్రవారం రాత్రి మరోమారు చిరుత పులి సంచారం కలకలం రేపింది. గతంలో రాత్రివేళ చిరుత తన పిల్లలతో ప్రధాన రహదారి మీదుగా వెళ్తుండగా ఓ కారు చోదకుడు చరవాణిలో చిత్రీకరించారు. తాజాగా మరోమారు నివాస గృహాల పక్కన ఉన్న కొండ పైకి వచ్చి గాండ్రించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. టపాసులు పేల్చడంతో వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న కడప అటవీ శాఖ అధికారులు శనివారం గ్రామానికి వచ్చి ఆరా తీశారు.

అనుమతులు గోరంత.. తవ్వేది కొండంతా

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అవసరమైన మట్టి కోసం కొండలను పిండి చేస్తున్నారు. కాగితాల్లో అనుమతులు గోరంత ఉంటే.. క్షేత్రస్థాయిలో మాత్రం ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. జమ్మలమడుగు - నంద్యాల జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. వీటి కోసం అందమైన అటవీ ప్రాంతాన్ని గుల్ల చేస్తూ కళావిహీనంగా మార్చారు. అయినప్పటికీ మైనింగ్, రెవెన్యూ అధికారులకు తెలియనట్లే వ్యవహరిస్తుండటం శోచనీయం.

గ్రావెల్ తవ్వకాలతో ఏర్పడిన దుస్థితి

ఇవీ పనులు

జాతీయ రహదారి విస్తరణ పనులు 2024లో ప్రారంభమయ్యాయి. సుమారు 90 కిలోమీటర్ల పనులను రూ. 170 కోట్లతో చేపట్టారు. రెండేళ్లలో పూర్తిచేయాలని గడువు విధించారు. ఇప్పటికే జమ్మలమడుగు మీదుగా చాలా వరకు సాగాయి. ఇంకా జమ్మలమడుగులోని కన్నెలూరు శివారులో, ఎస్. ఉప్పలపాడు వద్ద రెండు పెద్ద వంతెనలు, 35 చిన్న కల్వర్టులు నిర్మించాల్సి ఉంది. జమ్మలమడుగు, ఎస్ ఉప్పలపాడు, గుండ్లకుంట మీదుగా ప్రస్తుతం సాగుతున్నాయి.

ప్రమాదకరంగా స్తంభాలు

జమ్మలమడుగు నియోజకవర్గంలో చేపడుతున్న 22 కిలోమీటర్ల మేర పనులకు అవసరమైన గ్రావెల్ కోసం ముద్దనూరు రోడ్డులోని కొండల నుంచి మట్టిని తరలిస్తున్నారు. గ్రావెల్ భారీగా తరలిపోవడంతో పచ్చిక కనుమరుగైంది. విద్యుత్తు స్తంభాలు గాలిలో వేలాడుతున్నాయి. కొంతమేరే అనుమతులు పొంది ఇష్టారీతిన తవ్వకాలు చేపట్టడంతో ఈ దుస్థితి తలెత్తింది. అధికారులు స్పందించి కొండలకు పూర్తిస్థాయిలో గుండు కొట్టకుండా చర్యలు చేపట్టాలి.

మయూరమా! మాతో పోటీ పడతావా!!

ప్రొద్దుటూరు పట్టణం కళాకారుల నాట్యంతో శనివారం ఉర్రూతలూగింది. నటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో శివ నర్తన హేల రాయలసీమ సంగీత నృత్యోత్సవం ఇందుకు వేదికైంది. రాయలసీమ జిల్లాల నుంచి తరలివచ్చిన నాట్యమయూరాలు చేసిన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం**

(c) eenadu

పండక్కి వెళ్లేందుకు తప్పని పాట్లు

కడప పాతబస్టాండు శనివారం ప్రయాణికులతో కిటకిటలాడింది. సంక్రాంతి సెలవులివ్వడంతో ఊళ్లకు వెళ్లే విద్యార్థులతో బస్సులన్నీ కిక్కిరిసిపోయాయి. బస్సులో సీట్ల కోసం ప్రయాణికులు పరుగులు తీశారు. అనంతపురం, తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాలతో పాటు పులివెందుల, ప్రొద్దుటూరు, రాజంపేట, రాయచోటి తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు కూడా ప్రయాణికులతో నిండిపోయాయి. సకాలంలో బస్సులు రాక ప్రయాణికులు ఎదురు చూడాల్సి వచ్చింది. పాతబస్టాండు ప్రాంగణం మొత్తం ప్రయాణికులతో నిండిపోయింది. **- న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు**

తల్లీ.. ప్రయాణం ప్రమాదం సుమీ

రోడ్డు ప్రమాదాల్లో చిన్న తప్పిదాలతో ప్రాణాలు కోల్పోతున్నా ప్రయాణికులు వాటిని గుణపాఠాల్లా తీసుకోవడం లేదు. అవే తప్పిదాలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి చిత్రమే ఇక్కడ కనిపిస్తోంది. ద్విచక్రవాహనం సీటు నిండా గడ్డి మోపు ఉంది. చోదకుడు ఇంధన ట్యాంక్‌పై కూర్చున్నాడు. మహిళ ప్రమాదకరంగా కూర్చొని ఉండగా.. చిన్నపాటి కుదుపులు వచ్చినా ఆమె జారి కిందపడిపోయే ప్రమాదం ఉంది. వెనుకవైపు భారీ వాహనాలు వస్తే ప్రాణం కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రొద్దుటూరు-మైదుకూరు జాతీయ రహదారిపై ఈ చిత్రం 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది.

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు వైద్యం

దళారుల రాజ్యం.. రైతులకు నష్టం

పడిపోయిన టమాట ధరలు

అన్నమయ్య జిల్లాలోని చిన్నమండెం, పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల్లో టమాట 30 కిలోల బుట్ట నాణ్యతకు అనుగుణంగా రూ.700 నుంచి రూ.800 పలుకుతోంది. మైదుకూరులో రూ.250 నుంచి రూ.300 మధ్య ధర నిర్ణయించి దళారులు కొనుగోలు చేస్తున్నారు. నిల్వ చేసుకునే పరిస్థితి లేక పోవడంతో రైతులు దిగుబడులను ఎప్పటికప్పుడు విక్రయిస్తున్నారు. 20 రోజుల కిందట 30 కిలోల పెట్టె రూ.850 పలకగా మార్కెట్‌కు దిగుబడులు పెరగడంతో వ్యాపారులు ధర తగ్గిస్తున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధర పెరగకుండా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈడిగ / గౌడ్ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

విద్యతో పాటు కళలూ ప్రధానమైనవే

మాట్లాడుతున్న డీఎస్పీ భావన

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యతో పాటు కళలు కూడా ప్రధానమైనవేనని డీఎస్పీ భావన అన్నారు. పట్టణంలోని నామా ఎరుకలయ్య ఆశ్రమంలో నటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో శనివారం శివనర్తనహేల రాయలసీమ సంగీత నృత్యోత్సవాలు వేడుకగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కూచిపూడి, జానపద, భరతనాట్యాల వంటి కళలు కొందరికే అబ్బుతాయని వాటిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి గుప్త మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు శాస్త్రీయ నృత్యాల్లో ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కొద్ది రోజుల కిందట చెన్నైలోని హిందూస్థాన్ యూనివర్సిటీలో జరిగిన దక్షిణ విభాగం యూత్ ఫెస్ట్‌లో తమ విద్యార్థులు 5వ స్థానంలో నిలిచారన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు నాగార్జున మాట్లాడారు. ఈ పోటీల్లో 250కి పైగా నృత్యకారులు రెండు రోజులపాటు తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు మొహిద్దీన్‌ఖాన్ చెప్పారు. ఈ పోటీల్లో భరతనాట్యం, కూచిపూడి, జానపద విభాగాల్లో బృంద, వ్యక్తిగతంగా ప్రదర్శిస్తున్నారని వివరించారు.

పర్యాటక రంగం మరింత అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

● తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఈ నెల 11, 12, 13వ తేదీల్లో ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో నిర్వహించే వారసత్వ ఉత్సవాలను విజయవంతం చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కోట ముఖద్వారం వద్ద నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఉత్సవాలకు రూ.3 కోట్లను సైతం కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. తొలిసారి హెలికాప్టర్ రైడింగ్‌ను ప్రవేశపెట్టారని పర్యాటక ప్రియులు వాటిని సద్వినియోగం చేసుకుని గండికోట అందాలను ఆస్వాదించాలని కోరారు. మూడు రోజులపాటు పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, బస్సు సౌకర్యం కల్పించామని జిల్లావ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి వీక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి: ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నేరాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా పెంచాలని సూచించారు. గ్రామ సభలు, పల్లెనిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా ఉండాలన్నారు. భూవివాదాలు, ఆర్థికపరమైన అంశాల విషయంలో క్రిమినల్ కేసులు నమోదైతే వాటిని కచ్చితంగా పరిశీలించాలన్నారు. సంక్రాంతికి ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే వారి నివాసాలపై నిఘా ఉంచాలన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని తనిఖీలు చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, మహిళా ఠాణా డీఎస్పీ బాలస్వామిరెడ్డి, సీఐలు, ఎస్సైలున్నారు.

జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు ప్రారంభం

సైక్లింగ్ చేస్తున్న క్రీడాకారులు

పులివెందుల, న్యూస్‌టుడే: క్రీడలతో మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం పులివెందుల జేఎన్‌టీయూ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఇందులో 17 రాష్ట్రాల నుంచి 37 జట్లు పాల్గొన్నాయి. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలికలకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానుప్రకాశ్, జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్, సైకిల్ పోలో ఇండియా సెక్రటరీ దినేష్, జి.చంద్రశేఖర్, ఎస్.ఎల్.నాయక్, రామకృష్ణారావు, డి.రేవంత్, క్రీడా సంఘం ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు రామయ్య క్షేత్రానికి మంత్రి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఉదయం రానున్నట్లు ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. రామయ్య దర్శనం అనంతరం జనసేన పార్టీ నాయకులతో సమావేశం కానున్నారు.

ప్రతి గ్రామంలో భాజపా జెండా ఎగురేస్తాం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో భాజపా జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి అన్నారు. కడపలో శనివారం మాట్లాడారు. ఈ నెల 7వ తేదీ పులివెందులలో పార్టీ జెండాను ఆవిష్కరించగా ఆదే రోజు రాత్రి గుర్తు తెలియని కొందరు వ్యక్తులు జెండాను తొలగించారు. వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

తుపాను జల్లులు.. శనగ రైతుల్లో దిగాలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో శనివారం ఏర్పడిన వాయుగుండం కారణంగా జల్లులు రాలుతుండడంతో శనగ పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల గుండెల్లో దడ మొదలైంది. జిల్లాలో రెండు లక్షల ఎకరాల మేర నవంబరు నెలలో సాగు చేశారు. ఇప్పుడు పూత, కాయదశలో పంట ఉంది. ఈ సమయంలో పులుసు కారిపోతే దిగుబడులు రాకుండా పంట పోతుందని ఆందోళన చెందుతున్నారు. అధిక మోతాదులో వర్షం పడితే పంట నాశనం అవుతుందని రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఆశలతో ఉన్న శనగ రైతులకు పిడుగులాంటి తుపాను రావడంతో దిగాలుగా ఉన్నారు. రాజుపాళెం మండలంలో 25 వేల ఎకరాల్లో సాగు చేశారు. వర్షం పడక పోతే శనగ పంట పండుతుందంటున్నారు. ఈ వాతావరణంతో గ్రామాల్లో ఈదురు గాలులతో చలిగాలి పెరగడంతో ప్రజలు బెంబేలవుతున్నారు.

ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న మాజీ సీఎం జగన్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కేసీఆర్, జగన్‌మోహన్‌రెడ్డిలు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ఆరోపించారు. ఇతర దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, మాజీ సీఎం జగన్ హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోయిందన్నారు. కడప ఎంపీ హాలులో శనివారం 'వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి-జీవనోపాధి హామీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పథకంతో కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ప్రతిపక్ష హోదా కూడా దక్కని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏవిధంగా ప్రజల్లోకి వెళ్లాలో తెలియక ప్రజలను గందరగోళంలోకి నెట్టాలని ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవానంద్, రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ.. వీబీజీ-రామ్ జీ పథకం ఎంతో ఉపయోగకరమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, చిత్రంలో నేతలు దేవానంద్, రామచంద్రారెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/మార్కెట్ రేటు కంటే ఎక్కువ. ✆ 7382114647.

HEALTH & CARE

మనోహరి హాస్పిటల్ ... 0877-2220244, 7659077770 ...

Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ ...

0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. ఆర్థో & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎస్. సుబ్బారావు, M.D., ... New Address, 1st ఫ్లోర్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

CARDIOLOGY

RHEUMATOLOGY

NEURO

సుధాకర్ న్యూరో కేర్ ... 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. ... ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

REAL ESTATE

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs. 350/ Sq.Ft. Ct: 9444191414.

JOBS

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati District. Requires- Unskilled workers 20 Members. Contact: 91107 86113/ 98660 13723 Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Wanted Male Warden's at Bangalore City Speaking Skills English and Hindi, Attractive Salary to be paid. Cont: 9666567679, 9704209798.

Reputed Cement Grinding Industry, Near Naidupeta, Tirupati Dt. Requires 1.Chemist 2 Numbers (B.Sc. or M.Sc.) 2. Mechanical Fitters & Electricians 3+2=5 Members. 3.Instrumentation 2 Members, 4.Supervisors 4 Members, Any Degree, Minimum Computer knowledge and communication skills. ✆ 9110786113/ 9866013723. Email: sravan4895@gmail.com, srinu.hr@rediffmail.com

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: 25,000/- నుండి 30,000/- (జనవరి ఆఫర్) ఇవ్వబడును. ... Hyd. ✆ 9666568882/ 9963489661.

FACULTY/ TEACHERS

Wanted Teachers. Pre-Primary, Primary & High School (All Subjects) Receptionist (Lady), Driver ✆ 9177428020, 8074511299.

TOURS AND TRAVELS

శ్రీరంగ్ 4/3వ, 4/4వ ముక్తినాథ్, నేపాల్ ... ✆ 94901 19768

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 330/- మాత్రమే KDP: 9989997626 8008514824 PDTR: 8008597620

గమనిక ...

చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

53 గ్రాముల బంగారం స్వాధీనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రద్దీ ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని మహిళల మెడల్లోని బంగారం గొలుసులను కత్తిరించి అపహరించే దొంగల ముఠాను ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణా పోలీసులు పట్టుకున్నారు. ప్రొద్దుటూరు, నందలూరు ప్రాంతాల్లో నమోదైన కేసుల్లో మొత్తం 53 గ్రాముల రెండు బంగారం గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను సీఐ నాగభూషణ్ వెల్లడించారు. గత నెల 28న ప్రొద్దుటూరుకు చెందిన పార్వతమ్మ సొంతపని నిమిత్తం పట్టణంలోని బొల్లవరం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రాజీవ్ కూడలి వద్ద ఆటో ఎక్కారు. అప్పటికే ఆ వాహనంలో కొందరు మహిళలు ఉండగా కాసేపటి మరికొందరు ఎక్కారు. బాధితురాలి మెడలోని దాదాపు 30 గ్రాముల బంగారం గొలుసును కత్తిరించి దువ్వూరు క్రాస్‌రోడ్డు వద్ద నలుగురు మహిళలు ఆటో దిగి కారులో వెళ్లిపోయారు కాసేపటికే బంగారం గొలుసు అపహరించారని గుర్తించిన పార్వతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐలు అరుణ్‌రెడ్డి, రాజులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని నంగనూరు పల్లె క్రాస్ రోడ్డు వద్ద అనుమానంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన నాగమణి అలియాస్ నాగమ్మ, వెంకటరమణరేఖ, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కారు డ్రైవర్ రాచనేని అర్జున్‌ను అరెస్టు చేసి విచారించడంతో నేరం ఒప్పుకున్నారు. దీంతో పాటు గత నెల 29న నందలూరులోని బస్టాండ్ వద్ద వల్లూరు సౌభాగ్యమ్మ బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలోని బంగారం గొలుసు కత్తిరించారు. ఈ ఘటనపై నందలూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ గొలుసును కూడా తామే అపహరించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ప్రతిరోజూ క్రీడలను ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని మై భారత్ జిల్లా యువ అధికారి ప్రదీప్, డీఎస్‌డీవో గౌస్‌బాషా అన్నారు. కడప మున్సిపల్ స్టేడియంలో వాలీబాల్ పోటీలను శనివారం నిర్వహించారు. పురుషుల వాలీబాల్ పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి. విజేత, రన్నరప్ జట్లకు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో మై భారత్ కమిటీ సభ్యుడు బొమ్మన విజయ్, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విజేత జట్టుకు కప్పు అందజేస్తున్న నిర్వాహకులు

ఎట్టకేలకు అమ్మవారి బంగారు నగ అప్పగింత

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయంలో పార్వతీదేవి అమ్మవారికి చెందిన బంగారం గొలుసును ఆలయ జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ఈవో వెంకటసుబ్బయ్య, ఆలయ ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, అర్చకుల సమక్షంలో శుక్రవారం రాత్రి అందజేశారు. 16 గ్రాముల 420 మిల్లీగ్రాముల బంగారాన్ని బంగారయ్యకొట్టాలకు చెందిన లక్ష్మీదేవి అనే భక్తురాలు 2023న అమ్మవారికి కానుకల రూపంలో అందజేశారు. బంగారం గొలుసు ఎక్కడ లభించిందని ఉద్యోగిని ఈవో ప్రశ్నించగా అప్పటి ఈవో శంకరబాలాజీ ఇచ్చారని చెప్పారు. శివయ్య స్వామి పేరుతో మరో భక్తురాలు అందజేసిన 250 గ్రాముల వెండి వస్తువుల వ్యవహారం మాత్రం కొలిక్కిరాలేదు. ఆలయంలో దేవతామూర్తులకు భక్తులు ఇచ్చిన ఆభరణాలపై ప్రస్తుత సహాయక కమిషనర్ శంకరబాలాజీ, విశ్రాంత ఈవో రామచంద్రాచార్యులపై ఆరోపణలు రావడంతో దేవాదాయ శాఖాధికారులు విచారణ చేపట్టగా ఈ గొలుసు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ఈవో వెంకటసుబ్బయ్య, ఆలయ ఛైర్మన్ నారాయణరెడ్డి సమక్షంలో బంగారం గొలుసు అందజేస్తున్న శివప్రసాద్

రామాయణ ఘట్టం శిల్పసంపద ధ్వంసం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో నాగేటితిప్పపై నిర్మించిన కోదండరాముడి పార్వేట మండపానికి భద్రత కరవైంది. ఇక్కడున్న శిల్పాలను కొందరు ఆకతాయిలు ధ్వంసం చేశారు. ఈ నెల 16న పార్వేట ఉత్సవం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు తితిదే సిబ్బంది శనివారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. రక్షణ కోసం ఏర్పాటు చేసిన స్టెయిన్‌లెస్ స్టీల్‌ను కూడా కొంతవరకు విరిచి దొంగలు తీసుకెళ్లారు. విద్యుత్తు దీపాల సామగ్రి చోరీకి గురైంది. అభివృద్ధి పనులు చేపట్టడానికి, మౌలిక వసతుల కల్పన కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా రక్షణ గాలికొదిలేశారనే ఆరోపణలున్నాయి.

యాగం చేస్తున్న రుషి చేయి ధ్వంసం

శ్రీవారి పాదాల రాయి తొలగింపుపై ఆవేదన

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మట్లి కోదండరామాలయం వద్ద ఉన్న శ్రీవారి పాదాలు, శంఖం, చక్రం ఉన్న రాతిని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. ఈ మేరకు గ్రామస్థులు, సర్పంచి నాగార్జునాచారి శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మట్లి రాజుల కాలం నాటి కోదండ రామాలయంగా ఇది ప్రసిద్ధి చెందింది. ఇక్కడున్న శ్రీవారి పాదాలు, శంఖం, చక్రాలకు గ్రామస్థులు పూజలు చేసేవారు. గుర్తు తెలియని వ్యక్తులు రాతిని ధ్వంసం చేసి తొలగించారు. విషయాన్ని గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారించి రాయిని తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటానని ఎస్సై సుస్మిత తెలిపారు.

చోరీ కేసుల్లో రికవరీ

సంవత్సరం	చోరీలు	సొత్తు విలువ	రికవరీ	శాతం
2024	48	రూ. 75,78,730	రూ. 58,75,953	78
2025	64	రూ. 1,41,90,450	రూ. 57,43,520	40

● 2025లో రూ.1.41 కోట్ల సొత్తు అపహరణ

● 40 శాతం మాత్రమే స్వాధీనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో గతేడాది దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎంతో కష్టపడి సంపాదించి దాచుకున్న డబ్బు, బంగారం, వెండి అపహరించారు. ఘటనలపై ఆయా ఠాణాల్లో కేసులు నమోదయ్యాయి. వాటిలో కొన్నింటిని ఛేదించగా మిగిలిన కేసుల్లో దొంగలను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదు. భారీ చోరీల్లో రికవరీలు లేకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన మూడేళ్లతో పోలిస్తే 2025లో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలు పెరిగాయి. మొత్తం 65 కేసులు నమోదవ్వగా రూ.1.41 కోట్ల సొత్తు దొంగలపాలయ్యింది. అందులో 40 శాతం మాత్రమే రికవరీ చేశారు.

★ ప్రొద్దుటూరు మండల పరిధిలోని లక్ష్మినగర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. 85 తులాల బంగారం, 600 గ్రాముల వెండి, రూ.7.70 లక్షల నగదు దోచేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికీ ఛేదించలేదు.

★ నెహ్రూరోడ్డులోని దివ్యాంగుల ఫించన్ ఇపిస్తామని మాయ మాటలు చెప్పి వృద్ధురాలిని ఆమె ఇంట్లో బంధించి దాదాపు 5 తులాల బంగారం తీసుకుని గుర్తు తెలియని వ్యక్తి పరారయ్యాడు. గతేడాది జులైలో కేసు నమోదు చేశారు.

★ నేతాజీనగర్‌లో ఒకే రోజు రాత్రి మూడు ఇళ్లల్లో చోరీ జరిగింది. మొత్తం రూ.12 లక్షలు ఎత్తుకెళ్లారు.

ఓ ఇంట్లో వస్తువులను చెల్లాచెదురు చేసిన దొంగలు

తగ్గిన ఇతర నేరాలు

2025 సంవత్సరంలో దొంగతనాలు, అదృశ్యం, ఆత్మహత్యలు మినహా ఇతర నేరాల కట్టడికి పోలీసులు కృషి చేశారు. హత్యలు, హత్యాయత్నాలు, కిడ్నాప్, దోపిడీ, రేప్, గొడవలు, మోసం కేసులు తగ్గుముఖం పట్టాయి. ఆత్మహత్యలు, అదృశ్యం కేసులు పెరిగాయి. అన్ని రకాల కేసులు 2024లో 2,235 నమోదు కాగా 2025లో 1855 కేసులు నమోదయ్యాయి.

కేసులు	2024	2025
హత్యలు	10	04
హత్యాయత్నాలు	18	11
అదృశ్యం	88	95
మోసం	37	21
గొడవల్లో తీవ్రగాయాలు	06	06
స్వల్ప గాయాలు	128	112
దోపిడీలు	01	00
రేప్‌లు	06	06
కిడ్నాప్‌లు	02	01
ఆత్మహత్యలు	87	94

రాజంపేట

•రాజంపేట •బద్వేలు

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న తెదేపా నియోజక వర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే: నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. రాజంపేట పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 7 మంది బాధిత లబ్ధిదారులకు రూ.10,05,552లు విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా శనివారం వారికి అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇడిమడకల కుమార్, కొల్లి రెడ్డయ్యనాయుడు, డి.శివకుమార్, ఎస్.కె.కరీం, గుగ్గిళ్ల చంద్రమౌళి, మందా శ్రీనివాసులు, టి.ఆనంద్, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటేనే తల్లీబిడ్డా క్షేమం

వైద్య పరీక్షలు చేస్తున్న గైనకాలజిస్టు అఖిల

కలసపాడు: గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటే తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి సాయితేజ, పోరుమామిళ్ల రామ్మోహన్‌రెడ్డి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ అఖిల తెలిపారు. శనివారం కలసపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) లో భాగంగా 18 మంది గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్, హెచ్‌ఐవీ, షుగర్, బీపీ తదితర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద మొదటి కాన్పుకు రూ.5 వేలు, రెండో కాన్పుకు రూ.6 వేలు నగదు అందిస్తారన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: సోమశిల ప్రాజెక్టు ముంపు నిరుద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి కోరారు. బద్వేలులో శనివారం ఆయన మాట్లాడుతూ 2015వ సంవత్సరంలో అర్హత కలిగిన ముంపు నిరుద్యోగుల జాబితాను అప్పటి కడప కలెక్టర్, చీఫ్ ఇంజినీరు కలిసి అధికారుల సహాయంతో 9,751 మందిని అర్హులుగా గుర్తించారన్నారు. వీరిలో 1,258 మంది హైకోర్టును ఆశ్రయించగా 2023వ సంవత్సరంలో వారికి ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినా అధికారులు పాటించడం లేదన్నారు. ఇప్పటికైనా గతంలో అర్హులుగా గుర్తించిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు.

బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెల ఏర్పాటు

ఆర్టీసీ బస్సులో అమర్చుతున్న ప్రథమ చికిత్స పెట్టె

బద్వేలు, న్యూస్‌టుడే: ఇదివరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు అలంకారప్రాయంగా ఉండేవి. అందులో ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులు ఏవీ ఉండేవి కావు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ఆర్టీసీ బస్సుల్లో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. బద్వేలు ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్ శనివారం 48 బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలను అమర్చేందుకు చర్యలు చేపట్టారు. ఈ పెట్టెల్లో కాటన్, గాయాలకు వినియోగించే మూడురకాల ఆయింట్‌మెంట్స్, టించర్ లాంటివి అందులో ఉంచారు. బస్సుల్లో అనుకోకుండా ప్రమాదం చోటుచేసుకున్నప్పుడు వీటి ద్వారా ప్రాథమిక చికిత్సను అందించి సమీపంలోని వైద్యశాలకు ప్రయాణికులను ప్రత్యేక వాహనంలో చేరుస్తారు.

మహిళా మార్ట్.. లాభాల్లో భేష్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: బద్వేలు, పోరుమామిళ్ల, ఖాజీపేట మండలాల్లోని పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో నడుపుతున్న మహిళా మార్టులు లాభాలు ఘడిస్తున్నాయి. పోరుమామిళ్ల మహిళా మార్ట్ గత సంవత్సరం నవంబరులో రాష్ట్ర స్థాయిలో విక్రయాలలో ప్రథమస్థానంలో నిలిచింది. స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో 2023లో పోరుమామిళ్లలో ఈ మార్ట్‌ను ప్రారంభించారు. సంఘాలలోని 11,075 మంది సభ్యులు ఒక్కొక్కరు రూ.150 సభ్యత్వం తీసుకుని రూ.25 లక్షల పెట్టుబడితో మార్ట్‌ను ప్రారంభించారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులను అందించాలనే ప్రధాన ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేశారు. రెండేళ్లలో ఈ మార్ట్ రూ.7.48 లక్షల లాభాలను సాధించింది. సభ్యురాలకు వచ్చిన నగదు వారి బ్యాంకు ఖాతాలకు జమచేశారు. పట్టణంలో ఆకర్షణీయమైన ఆఫర్లతో వివిధ రకాల సూపర్‌మార్కెట్‌లు ఏర్పాటు చేసినా మహిళా మార్కెట్ తనకంటే ప్రత్యేకతను చాటుకుంటోంది. బయట మార్కెట్ల కంటే తక్కువ ధరతో నాణ్యతగా అందిస్తోంది. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామాల్లోని మహిళలు అధిక సంఖ్యలో పట్టణానికి వచ్చి అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.

మార్ట్‌లో ఉన్న నిత్యావసర సరకులు

సభ్యుల భాగస్వామ్యంతో

పోరుమామిళ్ల మహిళా మార్ట్‌ను స్వయం సహాయక సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. కాబట్టి ఒక సంఘంలో పది మంది సభ్యులు ఉంటే వారు అందరూ ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ వచ్చిన లాభాలను తిరిగి సభ్యులకే పంచుతారు. బాల ఏసు స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. **- జాస్లిన్**

తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నాం

బయట మార్కెట్ల కంటే ఇక్కడ తక్కువ ధరకే అవసరమైన నిత్యావసర వస్తువులు కొనుగోలు చేస్తున్నాం. ఏ వస్తువు కొనుగోలు చేసినా రశీదు ఇస్తున్నారు. ఈ మార్ట్‌లో మేము భాగస్వామ్యం ఉన్నామనే భావన ఉంటుంది. ఈ మార్ట్ ప్రారంభించినప్పటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. **- పూజిత**

మహిళలకు ఉపాధి

పట్టణ పరిధిలో సంఘాల మహిళలు ఇంటి వద్ద తయారు చేసే వస్తువులను ఈ మార్ట్‌లో విక్రయిస్తున్నారు. చరవాణిలో మనకు అవసరమైన వస్తువులను ఆర్డర్ చేస్తే ఆ వస్తువులను ఇంటి వద్దకే పంపిస్తున్నారు. దీంతో మహిళలకు ఉపాధి దొరుకుతుంది. భవాని స్వయం సహాయక సభ్యులంతా ఇక్కడే కొనుగోలు చేస్తున్నాం. **- సామ్రాజ్యం**

ప్రజలు తిరస్కరించినా మారని వైకాపా తీరు

మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు

వీరబల్లి, న్యూస్‌టుడే: నదీ పరివాహక ప్రాంతాలలోనే మహానగరాలు, రాజధాని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని తెదేపా మండల అధ్యక్షుడు ఎం.భానుగోపాల్ రాజు అన్నారు. వీరబల్లిలో ఆయన శనివారం మాట్లాడుతూ రాజధాని అమరావతిపై వైకాపా నాయకుల విషం చిమ్మడం ఆంధ్ర తెలుగు ప్రజలకు ద్రోహం చేయడమేనని ఆయన విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలు వైకాపాను చీదరించినా వారి తీరు ఏ మాత్రం మారడం లేదన్నారు. మన దేశ రాజధాని దిల్లీ యమునా నది ఒడ్డున ఉందన్నారు. అలాగే ఆ నది ఒడ్డున ఆగ్రా, మథుర వంటి మహానగరాలు ఉన్నాయని చెప్పారు. గంగానది ఒడ్డున వారణాసి, హరిద్వార్, పాట్నా, కాన్పూర్, దక్షిణ భారత్ వంటి నగరాలు ఉన్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు హైటెక్‌సిటీని హైదరాబాదులో నిర్మించే సమయంలో రాళ్లలో ఏమిటని విమర్శలు చేశారన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వై.సురేంద్రరెడ్డి, జనరల్‌సెక్రటరీ రామాంజనేయులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

నందలూరు, న్యూస్‌టుడే: మండల లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ఛైర్మన్ కుర్రావుల యాదయ్య ఆయన చేసిన సేవలకు గాను చానిమా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ఎంపిక చేసింది. ఈ నెల 11న తేదీన దిల్లీలో జరగబోయే కార్యక్రమంలో ఆయన డాక్టరేట్ అందుకోనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులకు, గురువులకు, వాకర్స్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవ ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అన్నమాచార్య విద్యార్థిని ప్రతిభకు పురస్కారం

విద్యార్థిని హరి ఈశ్వరి రెడ్డెమ్మను అభినందిస్తున్న అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గంగిరెడ్డి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎంబీఏ చదువుతున్న విద్యార్థిని హరి ఈశ్వరి రెడ్డెమ్మ, మణిదీప వర్ణనలోని 283 శ్లోకాలను నిరవధిక ప్రవాహంతో పఠించడంతో ప్రపంచ రికార్డు సాధించినట్లు ఆ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గంగిరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా శ్లోకాల పఠనం చేయాలంటే దీర్ఘకాల సాధన అవసరం ఉన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ శ్లోకాలను చెప్పడం చాల కష్టమని అన్నారు. అయితే విద్యార్థిని హరి ఈశ్వరి రెడ్డెమ్మ తక్కువ సమయంలో ఈ శ్లోకాలను పలకడం ద్వారా గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆ విద్యార్థినిని కళాశాల సిబ్బంది, అధికారులు అభినందించారు.

హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న వేణుగోపాల్

తిమ్మసముద్రం(సుండుపల్లి), న్యూస్‌టుడే: కుటుంబం, సమాజ విలువల రక్షణ హిందూధర్మ పరిరక్షణపై ఆధారపడి ఉందని విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని హిందూ ధర్మ పరిరక్షణ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి వేణుగోపాల్ అన్నారు. హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో తిమ్మసముద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వందేళ్ల క్రితం దేశభక్తి, హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ కృషి చేసిందన్నారు. హైందవ ధర్మంపై జరుగుతున్న దాడులు ఐక్యతతో ఎదుర్కోవాలన్నారు. సమాజానికి భగవద్గీత, రామాయణం, యోగా వంటి అమూల్యమైన సాంస్కృతిక సంపదను హిందూ సనాతన ధర్మం అందించిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య రామ్‌ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాసరాజు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం సంక్రాంతి కానుకగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా వెంటనే పీఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణంరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం రవిశంకర్, నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ ఓబులేసు, ఆనంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ రన్నర్స్‌కు నగదు ప్రోత్సాహం

కలసపాడు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కబడ్డీ అండర్-19 పోటీల్లో రన్నర్సుగా నిలిచిన మండలంలోని పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థినులకు శనివారం ఎస్జీయూ జిల్లా కౌన్సిలర్ వినోద్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నగదు బహుమతి అందజేశారు. పీఈటీకి రూ.5 వేలు, కబడ్డీ రన్నర్ విజేతలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ఎస్‌వో రెడ్డిజ్యోతి, నాయకులు సత్యనారాయణ, శివారెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, సీఆర్టీలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

నందలూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని టంగుటూరులో మండల స్థాయి శ్రీ వినాయక క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సింగిల్ విండో అధ్యక్షుడు పసుపులేటి ప్రవీణ్, కోక్లస్టర్ ఇన్‌ఛార్జి చుక్కా యానాది, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండారు రెడ్డిశేఖర్‌లు ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ రూ.15 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● **చింతకాయల పల్లెలో:** క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను చింతకాయలపల్లెలో వైఎస్సీపీ భువన బోయిన పెంచలయ్య ప్రారంభించారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.30 వేలు, ద్వితీయ రూ.20 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి చుక్కా యానాది, శ్రీనివాసులు, రమయ్య, చిన్ని కృష్ణ, ఉపేంద్ర పాల్గొన్నారు.

అట్లూరు: మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అట్లూరు క్రాస్ రోడ్డులో యల్లమ్మ గుడి, ఎస్.వెంకటాపురం సమీపంలోని మరో మైదానంలో క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. దివంగత వీరారెడ్డి మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్, నందమూరి తారక రామారావు వర్ధంతి పేరుతో మరో టోర్నమెంటులు పోటాపోటీగా మైదానాల ఏర్పాటు, అభ్యర్థుల ఎంపికలు చేస్తున్నారు. క్రికెట్ మైదానాల్లో ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పలువురిపై శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్సై నాగకీర్తన తెలిపారు.

నేత్రపర్వంగా కోదండరాముడి అభిషేకం

స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శనివారం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకం క్రతువు ఆద్యంతం నేత్రపర్వంగా జరిగింది. స్వామి వారికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, సుగంధ ద్రవ్యాలు, చందనం లేపనంతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

● ఒంటిమిట్ట కోదండ రామాలయంలో కనుమ పండగను పురస్కరించుకుని ఈ నెల 16న సాయంత్రం పార్వేట ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. సీతారామలక్ష్మణమూర్తులను ప్రత్యేకంగా అలకరించి ఇక్కడి నుంచి ఊరేగింపుతో నాగేటి తిప్పపైన నిర్మించిన పార్వేట మండపానికి తీసుకెళ్తామని చెప్పారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి సందర్శకులకు దర్శనం కల్పిస్తామని వివరించారు. అనంతరం ఏకశిలానగరి పుర వీధుల్లో రాములోరి గ్రామోత్సవాన్ని నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమానికి భక్తులు తరలి రావాలని కోరారు.

వైభవంగా ప్రత్యేక పూజలు

కల్యాణ వేదికపై సతీ సమేతంగా స్వామివారు

రాజంపేట: రాజంపేట పట్టణం ఈడిగపాళెంలో వెలసిన కోదండరామస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి, మహాలక్ష్మిదేవి సమేత ప్రసన్న రంగనాథ స్వామి కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య స్వామివారి కల్యాణ క్రతువు వేడుకగా జరిగింది. మహిళలు ఆలపించిన భక్తి కీర్తనలు ఆకట్టుకున్నాయి. స్వామివారి కల్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు నిర్వహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

ముదుంపాడు(సుండుపల్లి): ధనుర్మాసం సందర్భంగా ఆరోగ్యపురం, ఎన్‌జెఆర్‌కాలని, పరికిబండ బిడికి కూడలిలోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బద్వేలు గ్రామీణ: బద్వేలు పురపాలికలోని వల్లెలవారిపల్లెలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి ధనుర్మాసం సందర్భంగా 1008 అరటి పండ్లతో అలంకరణ చేశారు.

నందీశ్వర విగ్రహానికి మెరుగులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చింతలయ్యగారిపల్లిలోని ప్రసన్న సిద్ధేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో నూతన నందీశ్వర విగ్ర ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. వచ్చే నెలలో జరగనున్న శివరాత్రి ఉత్సవాల నాటికి విగ్రహ ఏర్పాటు పూర్తయ్యేలా తీర్చిదిద్దుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేటి నుంచి నాటక ప్రదర్శనలు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణంలో జీఎంసీ కల్యాణమండపంలో ఆదివారం నుంచి రెండు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు. 11న సాయంత్రం 6 గంటల నుంచి అన్నమయ్య సంకీర్తనలు, శ్రీకృష్ణరాయభారంలో పడక సీను, కర్ణ రహస్యం, బాలనాగమ్మ నాటకంలో కార్యవర్ధి సన్నివేశం వంటి ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. 12న సాయంత్రం 6 గంటలకు సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం ఉంటుందని పేర్కొన్నారు. కళాకారులు, కళాభిమానులు ఈ కార్యక్రమాలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు మొదలు

నందలూరు, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ 27వ వార్షికోత్సవం, సంక్రాంతి సందర్భంగా ఆదివారం నుంచి అరవపల్లె జిల్లా పరిషత్తు క్రీడా మైదానంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు సామ్రాజ్ సాంరాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ రూ.3వేల రూపాయలు, షీల్డ్స్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సిద్దవటం కోట ఉత్సవాలు నిర్వహించాలని వినతి

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటంలోని మట్లిరాజుల కోటకు 2,500 సంవత్సరాల చరిత్ర కలదని, ఈ కోటకు సంబంధించిన ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలని జిల్లా తాళపత్ర గ్రంథ లిపి నిపుణులు నాగదాసరి మునికుమార్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. గండికోట ఉత్సవాలు నిర్వహించడం స్వాగతించ అంశమైనప్పటికీ అదే తరహాలో సిద్దవటం కోట ఉత్సవాలు కూడా నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన నిత్యపూజస్వామి కోవెల సిద్దవటం లంకమల అభయారణ్యంలో విరాజిల్లుతోందని త్వరలో ఇక్కడ శివరాత్రి మహోత్సవాలు జరగనున్నాయని చెప్పారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏడాది ఆర్టీసీ అధికారులు సుమారు 30 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తారని, లక్షమంది పైగా భక్తులు వస్తారని ఆ సందర్భంగా కోట ఉత్సవాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రభుత్వానికి డిజిటల్ వినతి పత్రం పంపినట్లు ఆయన తెలిపారు.

కరెంటు లేక జనరేటర్ కోసం పరుగులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతులు చేయాలని కరెంటు సరఫరాను నిలిపివేయడంతో జనరేటర్ కోసం రెవెన్యూ అధికారులు శనివారం పరుగులు తీశారు. మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీ గుంటికాడిపల్లెకు చెందిన రైతు చింతకుంట రాజారెడ్డి నుంచి వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయడానికి అవసరమైన నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాన్ని (ఎన్‌ఓసీ) ఇవ్వడానికి మంటపంపల్లె వీఆర్వో వై.శ్రీనివాసులు లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులకు పట్టుబడిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి సమగ్ర నివేదికను తయారుచేయడానికి కడప డీఎస్పీ జి.సీతారామారావు ఆధ్వర్యంలో సీఐలు ఎన్.నాగరాజు, పి.శ్రీనివాసరెడ్డి, మిగతా సిబ్బంది పనిచేస్తుండగా విద్యుత్తు మరమ్మతులలో భాగంగా కరెంటును నిలిపివేశారు. ఈ కారణంగా కంప్యూటరు పనిచేయకపోవడంతో ప్రత్యామ్నాయంగా జనరేటర్ తెప్పించాలని ఏసీబీ అధికారులు రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు అప్పటికప్పుడు జనరేటర్ కోసం పరుగులు తీశారు. జనరేటర్‌ను తీసుకురావడంతో అనిశా అధికారులు నివేదికను తయారు చేశారు.

పెరిగిన చలి.. వణికిన జనం

వాతావరణంలో వచ్చిన అనూహ్య మార్పుతో శనివారం చిరుజల్లులు కురిశాయి. దీంతో రైతుల్లో గుబులు మొదలైంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉదయం నుంచి ఉష్ణోగ్రతలు బాగా తగ్గుముఖం పట్టాయి. సాయంత్రం వేళ కాసేపు చినుకులు రాలడంతో కర్షకులు కలవరపాటుకు గురయ్యారు. రాత్రివేళ ఉష్ణోగ్రతలతో గ్రామీణ ప్రజలు చలితో గజగజ వణికిపోతున్నారు. శీతల గాలుల నుంచి ఉపశమనం పొందటానికి ఉన్ని దుస్తులు ధరిస్తున్నారు. చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు చలిమంటల వద్దకు పరుగులు తీస్తున్నారు. కాసేపు వేడితో సేద తీరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

తలనీలాల వేలం వాయిదా

సిద్దవటం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన సిద్దవటం మండలం వంతాటిపల్లె లంకమలలో ఉన్న శ్రీ నిత్యపూజస్వామి కోవెలకు సంబంధించిన తలనీలాల వేలం మరోమారు వాయిదా పడింది. సిద్దవటంలోని శ్రీరంగనాయక స్వామి కోవెల ఆవరణంలో శనివారం రాజంపేట దేవదాయశాఖ ఇన్‌స్పెక్టరు జనార్దన్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా రూ.5.40 లక్షలకు నిలిచిపోయింది. గతేడాది కంటే తక్కువగా వచ్చిందని అధికారులు వేలాన్ని వాయిదా వేశారు. మరోసారి వేలం నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్, బాధ్య ఈవో శ్రీధర్ తెలిపారు. కమిటీ సభ్యులు, దేవదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ నుంచి బద్వేలుకు ప్రత్యేక బస్సు

బద్వేలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని విజయవాడ నుంచి బద్వేలుకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి విజయవాడలో (సర్వీస్ నెంబర్ 95388) బస్సు ఎనిమిది గంటలకు బయలుదేరి పామూరు, బద్వేలు మీదుగా కడపకు వెళ్తుందని చెప్పారు. ప్రయాణికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్రాంతి వేళ అప్రమత్తత అవసరం

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రజలు ఇళ్లలో చోరీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సుభాన్ అన్నారు. స్థానిక ఠాణాలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన వస్తువులను ఇళ్లల్లో ఉంచరాదన్నారు. నగదు, బంగారం, ముఖ్యమైన పత్రాలను బ్యాంకు లాకర్లు, సురక్షిత ప్రదేశంలో భద్రంగా దాచుకోవాలని సూచించారు. అవసరమైన వారు అవకాశం ఉంటే సీసీ కెమెరాలను ఇంటి ముందు, వెనుక ద్వారం వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే డయల్ 112, 9121100632కు ఫోన్ చేసి తమ దృష్టికి తేవాలని చెప్పారు.

చికిత్స పొందుతూ మృతి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగన రోడ్డు ప్రమాదంలో పుల్లంపేట మండలం పీవీజీ పల్లి గ్రామానికి చెందిన ఎద్దులపల్లి నరసింహులు(62) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని 108 వాహనం ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు చెన్నై పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మరిణించారు.

ద్విచక్ర వాహనం దగ్ధం.. కేసు నమోదు

కాశినాయన, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు తన ద్విచక్రవాహనాన్ని కాల్చేశారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై యోగేంద్ర శనివారం తెలిపారు. మండల పరిధిలోని రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన మధుబాబు తన ద్విచక్రవాహనాన్ని రాత్రి ఇంటి బయట పార్కు చేయగా గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగలబెట్టడంతో పోలీసులను ఆశ్రయించారు.

అట్టహాసంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు

రాజంపేట, బద్వేలు నియోజకవర్గాల్లో వివిధ విద్యాలయాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగురంగుల హరివిల్లులు, గొబ్బెమ్మలతో పండుగ వాతావరణాన్ని తలపించాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. భోగి మంటల చుట్టూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ అలరించారు. **- న్యూస్‌టుడే, బృందం**

శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

శ్రీవెంగమాంబ పాఠశాలలో భోగిపళ్లతో చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీసాయి ఉన్నత పాఠశాలలో ఇలా..

దాత సహకారంతో ఆంజనేయుడి విగ్రహం ఏర్పాటు

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని రాయచోటి- వీరబల్లి మార్గంలోని ఒడివీడు ఆంజనేయపురం ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్ఠిస్తున్నట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన మురళీరెడ్డి ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం చేశారని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

సుండుపల్లి, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలను అధికారులు రైతులకు శనివారం పంపిణీ చేశారు. మొదట్లో తప్పుల్లేని పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే ప్రస్తుతం తప్పులున్నప్పటికీ తప్పుల సవరణకు రూ.50 చలానా కట్టించి అనంతరం సరిదిద్దేందుకు అవకాశం కల్పిస్తూ పంపిణీని పూర్తి చేయాలని తాజాగా నిర్ణయించారు. కొన్ని చోట్ల సిబ్బంది అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వైవీయూ విద్యార్థి సంక్షేమ డీన్‌గా డాక్టర్ లలిత

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ డీన్‌గా సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితను నియమించినట్లు వైవీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ తెలిపారు. వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వివరించారు.

రహదారికి మరమ్మతు పనులు

నందలూరు, న్యూస్‌టుడే: నాగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని నందలూరు బస్టాండు నుంచి ఆర్.ఎస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో పంచాయతీ నిధులతో శనివారం మరమ్మతుల పనులు చేపట్టారు. ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో సర్పంచి జంబు సూర్యనారాయణ తాత్కాలిక పనులు చేయించారు. అధికారులకు పలు మార్లు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకపోవడంతో పంచాయతీ నిధులతో ఈ పనులు చేయించినట్లు సర్పంచి వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు శాశ్వత మరమ్మతుల పనులు చేపట్టాలని ఆయన కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● మైదుకూరు

వీరభద్రుడికి రథం ఏర్పాటు

రథం వద్ద ఆలయ ఛైర్మన్, కమిటీ సభ్యులు

చాపాడు, న్యూస్‌టుడే: అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో స్వామి వారి ఊరేగింపునకు టేకుతో నూతన రథం సిద్ధం చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దీన్ని ప్రారంభించనున్నట్లు ఆలయ ఛైర్మన్ పెరుగు వీరనారాయణయాదవ్ తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం ముత్యాలపాటి శేషగిరిరావు, జయమ్మ దంపతులు 10.80 లక్షలు మ్యాచింగ్ గ్రాంటు అందజేయగా, దేవాదాయ శాఖ రూ. 43.20 లక్షలు మంజూరు చేసినట్లు ఈవో శంకర్‌బాలాజీ చెప్పారు. చాలా కాలానికి స్వామివారికి రథం సమకూరుతోందని కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్రమశిక్షణతో చదివితేనే సత్ఫలితాలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా క్రమశిక్షణతో చదివితే అనుకున్నది సాధించవచ్చని ప్రొద్దుటూరు వేదవ్యాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో కళాశాల వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల గౌరవాన్ని నిలబెట్టే విధంగా విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరురోడ్డులోని లక్ష్మీనగర్ నుంచి కొత్తపల్లె కూడలి వరకు కరెంటు స్తంభాలకు ఎల్ఈడీ దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలతోపాటు పాదచారులు, చోదకులు ఇబ్బందిపడుతున్నారు. **-షరీఫ్, టీచర్స్‌కాలనీ**

✓: ఆయా స్తంభాలకు మూడో తీగ ఉంటే త్వరగా ఎల్ఈడీ దీపాలను అమర్చుతాం. లేకపోతే అనుమతి తీసుకొని ప్రత్యేకంగా కరెంటు తీగలు ఏర్పాటుకు చర్యలు చేపడతాం. **- నరసింహులు, కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి, ప్రొద్దుటూరు మండలం**

?: స్థానిక రెండో పోలీస్‌స్టేషన్ రోడ్డులోని పురపాలక ఉద్యానం సమీపంలో కాలువ పక్కన దిమ్మె కుంగిపోవడంతో నియంత్రిక కిందకు ఒరిగిపోతోంది. ప్రజలను విద్యుదాఘాతం సమస్యల నుంచి భద్రత చర్యలు చేపట్టాలి. **- రమణయ్య, శ్రీనివాసనగర్**

✓: కాలువ దెబ్బతినడంతో మురుగు దిమ్మె కిందకు వెళ్లడంతోనే ఈ సమస్యకు దారితీస్తోంది. మున్సిపల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలువకు మరమ్మతు జరిగేవిధంగా పనులు చేపట్టగానే భద్రతపరమైన చర్యలు చేపడతాం. **-కృష్ణ కుమార్, తూర్పు విభాగం ఏఈ, ఎస్పీడీసీఎల్, ప్రొద్దుటూరు**

?: సోములవారిపల్లె పంచాయతీలోని నాగేంద్రనగర్‌లో వైఎస్ఆర్ విగ్రహం నుంచి దొరసానిపల్లె బైపాసు రహదారి మలుపు వరకు ఇరువైపుల విస్తరించిన కంప చెట్లు కొమ్మలతో చోదకులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. **-రాజా, నాగేంద్రనగర్.**

✓: రోడ్డు వైపునకు గుబురుగా ఉన్న ముళ్ల చెట్లు తొలగించే పనులు చేస్తాం. **- రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, సోములవారిపల్లె పంచాయతీ కార్యదర్శి, ప్రొద్దుటూరు మండలం,**

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

నిర్మించారు.. వదిలేశారు

● నిరుపయోగంగా బీపీహెచ్‌యూ భవనాలు
● గత వైకాపా ప్రభుత్వంలో చిత్తశుద్ధిలేమి

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

కామనూరు పీహెచ్‌సీ ఆవరణలో ప్రారంభానికి నోచుకోని భవనం

జిల్లాలో నిర్మించిన బీపీహెచ్‌యూ (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) భవనాలు లక్షల రూపాయలు వ్యయం చేసి నిర్మించి, వదిలేశారు. ఇవి ప్రారంభానికి నోచుకోలేదు. వాటి ద్వారా అందించాల్సిన ప్రజారోగ్య సేవలు అందుబాటులోకి రాలేదు. మొదటి, రెండో విడతల కింద 15 భవనాలకు ఒక చోట స్థలం కొరత కారణంగా నిర్మించలేదు. మరో చోట బిల్లు అందక గుత్తేదారుడు అప్పగించలేదు. వీటిని గత వైకాపా సర్కారు నిర్లక్ష్యం కారణంగా నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు బిల్లులు విడుదల చేయకపోవడమే ప్రస్తుత స్థితికి కారణమని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిల్లులు వేగంగా ఇచ్చి వాటి నిర్మాణానికి సహకరించినప్పటికీ భవనాలు వినియోగంలోకి రాకపోవడంతో ప్రజలకు ఎదురుచూపులే దిక్కయ్యాయి. వాటిని అమలులోకి తెస్తే ప్రజారోగ్యం మరింత మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

● అందరికీ ఆరోగ్యం సిద్ధించాలనే లక్ష్యంతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేషనల్ హెల్త్ మిషన్ 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక్కో భవనానికి రూ.50 లక్షల చొప్పున కేటాయించింది. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా నిర్మించాల్సి ఉంది. మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని రెండు విడతలుగా 2023 జులై, 2024 మార్చిలో నిర్మాణాలు మొదలెట్టారు.

● మొదటి విడత కింద ప్రొద్దుటూరు మండలం కామనూరు, దువ్వూరు, కలసపాడు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, పెండ్లిమర్రి పీహెచ్‌సీ ఆవరణాల్లో బీపీహెచ్‌యు భవనాలను ర.భ. శాఖ ఇంజినీరింగ్ అధికారులు పూర్తి చేశారు. లింగాలలో స్థలం కొరత కారణంగా భవనం నిర్మాణానికి నోచుకోలేదు.

● రెండో విడత... ఒంటిమిట్ట, బి.మఠం, అట్లూరు, కడప, సి.కె.దిన్నె, చక్రాయపేట, రాజుపాళెంలో భవనాలు పూర్తి చేసి అధికారులు పీహెచ్‌సీలకు అప్పగించారు. అయితే పెద్దముడియంలో పూర్తి చేసిన భవనానికి రూ.50 లక్షలకు గాను ఒక్క పైసా కూడా బిల్లు విడుదల వని కారణంగా గుత్తేదారుడు పీహెచ్‌సీకి అప్పగించలేదని అధికారులు చెబుతున్నారు. వీటి గురించి వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అవగాహన లేదని చెప్పడం గమనార్హం.

పర్యాటకులూ.. మలుపులున్నాయ్ జాగ్రత్త

గండికోటకు వెళ్లేదారిలో టోల్‌గేట్ సమీపంలో ప్రమాదకరమైన మలుపు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో మూడు రోజులపాటు వారసత్వ ఉత్సవాలు జరగనున్నాయి. ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు అనేక కార్యక్రమాలు జరిపేందుకు అధికారులు సిద్ధం చేశారు. ఈ మూడు రోజులపాటు ఉత్సవాలను చూసేందుకు వేలాది మంది ప్రజలు ద్విచక్ర వాహనాలు, కార్లలో గండికోటకు వస్తారు. మండల పరిధిలోని గుండ్లకుంట్ల గ్రామం నుంచి కోట ముఖద్వారం వరకు 12 ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. కొన్నిచోట్ల సూచికలు ఉంటే మరికొన్ని మలుపుల వద్ద లేవు. మాటుపోటు మలుపులు ఉన్న చోట వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సి ఉంటుంది. గతంలో ఉత్సవాల సందర్భంగా మలుపు వద్ద రెండు వాహనాలు ఢీ కొని ఒకరు చనిపోయిన ఘటన జరిగింది. గాయపడిన ఘటనలు చాలా జరిగాయి. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంట లాభం కరిగి.. కోత యంత్రాల ఖర్చు పెరిగి

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రైతులు ప్రధానంగా కేసీ కెనాల్ నీటిపై, ఆధారపడి వరి పంట సాగు చేస్తున్నారు. అయితే వరి పంట గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరిగి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో వరికోత వినియోగించే యంత్రాల నిర్వాహకులు ఈ ఏడాది అమాంతం ధరలు పెంచేశారని రైతులు వాపోతున్నారు. గత సంవత్సరం ఎకరాకు రూ. 2500 నుంచి రూ.3000 ఉండేదని, ప్రస్తుతం రూ.3500 వరకు వసూలు చేస్తున్నారని, ఎందుకింత ధరలు అని రైతులు అడగగా పడిపోయిన, నీరు నిల్వ ఉన్న వరి కోయాలంటే అంతే తీసుకుంటామని నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారని రైతులు తెలిపారు. చేసేదేమి లేక అడిగినంత ఇచ్చి కోత కోయించుకుంటున్నామని, విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీ ఖర్చులు పెరగడంతో రైతులపై ఆర్థిక భారం మరింత పెరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది
పాసుపోర్టు నెంబర్ : P7718577, కటారి జోష్న, D/o దేశ శివరామిరెడ్డి, ఆంధ్రకేసరి రోడ్డు, ప్రొద్దుటూరు మండలం, వైయస్సార్ జిల్లా, AP-516360కి చెందిన వీరి పాసుపోర్టు ఇంటి నుండి జిరాక్స్ కోసం వెళ్తుండగా దారిలో పోయినది. దొరికిన వారు తెలపగలరు.
Cell : 9381975149

చెట్టంత నిర్లక్ష్యం.. మేలుకోకుంటే ప్రమాదం



పురాతన కట్టడాలు చరిత్రకు సాక్ష్యం. వాటిని రక్షించుకోవడం అందరి కర్తవ్యం. 1863-70 సంవత్సరాల్లో డచ్ కంపెనీ వారు కేసీ కాలువపై నిర్మించిన కట్టడాలు నేటికీ కొన్నిచోట్ల యథాతథంగా ఉండడం నాటి ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనం. చెన్నూరు మండల పరిధి ఇర్కాన్ సర్కిల్ సమీపంలో కేసీ కాలువ 303.5 కి.మీ వద్ద స్పిల్‌వే స్లూయిస్ చానల్ నిర్మించారు. రాతి కట్టడాలపై రావి, మర్రి వంటి చెట్లు గోడ మధ్య సందుల్లో చేరి బీటలు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారులు దృష్టిసారించి ఆ చెట్లను తొలగిస్తే కట్టడాన్ని రక్షించినవారవుతారు. **-న్యూస్‌టుడే, మైదుకూరు, చెన్నూరు**

నైపుణ్యం సమాజానికి, కుటుంబానికి గుర్తింపు

చౌడం సునందను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఇటీవల మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగాసనాల్లో ప్రొద్దుటూరుకు చెందిన చౌడం సునందకు వెండి పతకం లభించింది. 19 రాష్ట్రాల వారికి జరిగిన పోటీల్లో ఆమె రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి ఆమెను సత్కరించారు. ప్రతి మనిషిలో నైపుణ్యం ఉంటుందని అదే సమాజానికి, కుటుంబ ఉపాధికి ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల వారి ప్రాంతాలకు గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, తెదేపా నాయకులు పోస భాస్కర్, జహీరుద్దీన్ పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి నిధుల మంజూరు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక శివాలయంలో శనివారం సాయంత్రం నూతన పాలకమండలి ప్రథమ సమావేశంలో ఆలయమంతా రంగులు వేయడానికి రూ.16.55 లక్షల నిధులు మంజూరు చేశామని, టెండర్ పిలిచామని ఆలయ పాలక మండలి ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అభివృద్ధిలో భాగంగా వర్షాకాల సమయంలో ఆలయంలో వర్షపునీరు నిలబడకుండా బయటకు వెళ్లేలా పనులు చేపట్టడం, మూత్రశాల, మరుగుదొడ్ల నూతన నిర్మాణం, నూతన గోశాల ఏర్పాటు, కుంభాభిషేకం తదితర పనులపై పాలకమండలి చర్చించింది. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు

ఎర్రగుంట్ల: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని శనివారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఊర్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. పోలీసు శాఖ కల్పించే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్) విధానంలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

దువ్వూరు: గర్భిణులు ప్రభుత్వాసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు చేయించుకోవాలని మండల వైద్యాధికారిణి రోషిణి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత, పౌష్టికాహారం అంశాలపై పలు సూచనలు చేశారు.

రూ.25 లక్షలతో సీసీ రహదారికి భూమిపూజ

దువ్వూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఇడమడక గ్రామంలో ఎస్ఆర్‌జీఎస్ పథకం కింద మంజూరైన రూ.25 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన సీసీ రహదారి పనులకు శనివారం ఎంపీడీవో సుబ్బారెడ్డి, తెదేపా జిల్లా కన్వీనర్ పోరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్, సర్పంచి చింతలపూడి నరసమ్మ భూమిపూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీ రహదారులు, శ్మశాన వాటికల తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తాటి శ్రీనివాసులు యాదవ్, ముద్దు వెంకటేశ్వర్లు, వెంకటరమణ, నరసింహయ్య, వడ్డాని వెంకట రమణయ్య యాదవ్, యేరువ చంద్ర పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజానికి కృషి చేద్దాం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం కృషి చేద్దామని, యువత వాటికి దూరంగా ఉండాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అన్నారు. దీనికి సంబంధించి డీవైఎఫ్ఐ ఏర్పాటు చేసిన గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. యువతకు అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. తెదేపా నాయకులు బచ్చల ప్రతాప్, మురళీధర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు మేరీకుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయుడికి పూజలు

పూజలు చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, చిత్రంలో ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జి.ఉప్పలపాడులో కొలువైన అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆకు పూజ నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం భక్తులకు అలరించింది. కార్యక్రమాల అనంతరం అన్నదానం నిర్వహించారు. జమ్మలమడుగు ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ కాలనీలో ప్రత్యేక పూజలు

కొండాపురం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్ అండ్ఆర్ కాలనీలో వెలిసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున ఆలయంలో అభిషేకాలు, ఆకుపూజ, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. హనుమాన్‌చాలీసా పారాయణం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం, సాయంత్రం భక్తులు భజన కీర్తనలు ఆలపించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలు గుర్తుంచుకోవాలి

మైదుకూరు: భోగి మంటల వద్ద ఉపాధ్యాయుల మానవహారం

సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో భోగిమంటల వద్ద ఉపాధ్యాయ నేత ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి, సిబ్బంది

ముందు తరాల వారు పండగలంటే ఉత్సాహంగా జరుపుకునేవారని, వాటి సంస్కృతి సంప్రదాయాలను నేటితరం గుర్తుంచుకోవాలని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం చాపాడులోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. మైదుకూరులోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీ నిర్వహించారు. టెంకాయ విసిరే పందేలు ఆడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సంబరాల్లో మండల విద్యాధికారులు పద్మలత, నరహరిశర్మ, ఎస్టీయూ నాయకులు కూశెట్టి పాలకొండయ్య, ఇలియాస్‌బాషా, వేణుగోపాల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, జయరామయ్య, సురేష్‌బాబు, రమణారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, మైదుకూరు, చాపాడు

చాపాడు మండలం చిన్నగురువలూరు స్వామి వివేకానంద పాఠశాలలో ముగ్గుల పోటీలు

ప్రాణరక్షణే పోలీసుల లక్ష్యం

పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేస్తున్న సీఐ వంశీధర్

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండల పోలీస్ స్టేషన్‌లో శనివారం సీఐ వంశీధర్ పోలీస్ సిబ్బందికి హెల్మెట్‌లను పంపిణీ చేశారు. సీఐ మాట్లాడుతూ ప్రాణరక్షణే పోలీసుల ముఖ్య లక్ష్యమని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గుతుందని తెలిపారు. పోలీసులు హెల్మెట్ ధరించి విధులు నిర్వహిస్తే, ప్రజలు కూడా వారిని ఆదర్శంగా తీసుకుంటారన్నారు. విధి నిర్వహణలో భాగంగా బైక్‌పై ప్రయాణించే ప్రతీ పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రాత్రి సమయంలో బీట్ నిర్వహించే సిబ్బంది కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని ఆదేశించారు.

ముంగిట మురుగు.. పారిశుద్ధ్యం కనుమరుగు

ఇళ్ల నుంచి వెలువడే మురుగు నీరు పారాలంటే కాలువలు తప్పనిసరి. ఇళ్ల మధ్య వీధుల్లో కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కొండాపురంలోని నూతన బైపాస్ నుంచి తాతాయ్యగుంట కాలనీకి వెళ్లే మార్గంలో మురుగు నీరంతా రహదారిపై పరుగు పెడుతోంది. దీంతో దుర్గంధం వ్యాపించడంతో పాటు మురుగు నీరు నిల్వ ఉన్న చోట దోమలు ప్రబలుతున్నాయి. ఖాళీ స్థలంలో మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు కాలనీ పరిశీలించి కాలువలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నాగప్రసాద్ మాట్లాడుతూ కాలనీలో కాలువ కంటే రోడ్డు ఎత్తు కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. వెంటనే కాలనీ పరిశీలించి మురుగునీరు నిల్వ లేకుండా తగు చర్యలు చేపడతామన్నారు. **-న్యూస్‌టుడే, కొండాపురం**

ఆంగ్లంలో గండికోట చరిత్ర పుస్తకం

మైదుకూరు: గండికోట చరిత్ర ఆంగ్ల పుస్తకం ఆదివారం గండికోట ఉత్సవాల్లో ఆవిష్కరించనున్నారు. ఖాజీపేట మండలం బక్కాయపల్లెకు చెందిన ఓబులరెడ్డి తెలుగులో గండికోట చరిత్రను రచించారు. ఇతర రాష్ట్రాల ప్రజలు, విదేశీయులు గండికోట చరిత్ర, వైభవం గురించి తెలుసుకునేందుకు ఆంగ్లంలో అనువదించి పుస్తకంగా ముద్రించినట్లు రచయిత తెలిపారు. తెలుగులో అయిదుసార్లు ముద్రించిన గండికోట పుస్తకం రాష్ట్ర ఉత్తమ పర్యాటక గ్రంథంగా 2013లో ఎంపికైంది. ఆంగ్ల పుస్తకంలో కొత్త అధ్యాయాలను పొందుపరచినట్లు పేర్కొన్నారు.

వైవీయూ విద్యార్థి సంక్షేమ డీన్‌గా డాక్టర్ లలిత



వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ డీన్‌గా సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితను నియమించినట్లు వైవీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ తెలిపారు. వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వివరించారు.

విద్యార్థులు.. ఖోఖోలో చిచ్చర పిడుగులు

● రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పోట్లదుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖో పోటీల్లో చిచ్చర పిడుగుల్లా రాణిస్తున్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో పాల్గొంటూ తమ సత్తా చాటుతున్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులపై న్యూస్‌టుడే కథనం.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో



రాజస్థాన్ రాష్ట్రంలో ఈ నెలలో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాను. పోట్లదుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. తల్లిదండ్రులు సుబ్బమ్మ, ఆంజనేయులు చేనేతలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గతేడాది నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయస్థాయికి ఎంపికయ్యాను. వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి ప్రోత్సాహంతో రాణిస్తున్నాను. **- గుర్రం అనుపమ**

ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు

పోట్లదుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. తల్లిదండ్రులు జ్యోతి, రంగనాయకులు. మా తండ్రి లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గతేడాది నవంబర్‌లో అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో బెస్ట్ ప్లేయర్ అవార్డు సాధించాను. రెండు సార్లు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేశాను. జాతీయస్థాయిలో రాణించాలనేదే లక్ష్యం. **- కె.ధరణి**

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా

ఖోఖో క్రీడలో ఉన్నతంగా రాణించి స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వం ఉద్యోగం సాధించాలన్నదే ధ్యేయం. తల్లిదండ్రులు గురులక్ష్మి, వెంకటసుబ్బయ్య దినకూలీలుగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రస్తుతం పోట్లదుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. గతేడాది నవంబర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో బెస్ట్ ప్లేయర్‌గా ఎంపికయ్యాను. **- చెల్లుబోయిన వెంకట సూర్యకుమార్**

జాతీయ జట్టుకు ఆడడమే ధ్యేయం

పోట్లదుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాను. తల్లిదండ్రులు చెన్నమ్మ, సుబ్బయ్య. తండ్రి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. విజయనగరం, గుంటూరు ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేశాను. జాతీయస్థాయి పోటీలలో ఉన్నతంగా రాణించాలన్నదే ధ్యేయం. **- గుజ్జల సునంద**

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సోమిరెడ్డిపల్లి బ్రాంచ్ (28611), వీర నారాయణపురం పిడి దగ్గర, బ్రహ్మంగారిమఠం, వైయస్ఆర్ కడప జిల్లా -516503, ఫోన్: 92931 43468

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్థి అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 6(2) ప్రకారము [illegible] స్థిర ఆస్తుల విక్రయానికి 30 రోజుల నోటీసు

[illegible]

1) [illegible] డిమాండ్ నోటీసు తేదీ: 12.03.2025 స్వాధీనం తేదీ: 14.10.2025

రిజర్వ్ ధర: రూ. 10,50,000/- | ధరావత్తు: 1,05,000/- | బిడ్ పెంపుదల మొత్తం: 10,500/-

2) [illegible] డిమాండ్ నోటీసు తేదీ: 15.07.2025 స్వాధీనం తేదీ: 14.10.2025

రిజర్వ్ ధర: రూ. 35,50,000/- | ధరావత్తు: 3,55,000/- | బిడ్ పెంపుదల మొత్తం: 35,500/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 13-02-2026, ఉ॥ 12.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు (ప్రతి వేలం పూర్తి అయిన తర్వాత 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వెబ్‌సైట్: https://baanknet.com [illegible] https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx

తేదీ: 08.01.2026, ప్రదేశం: కడప   సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

సీఎం సహాయ నిధి పేదలకు వరం

సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారితో జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో 54 మంది లబ్ధిదారులకు రూ.16.76 లక్షల విలువైన చెక్కులు శనివారం పంపిణీ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని సీఎం చంద్రబాబు పెద్ద కొడుకు స్థానంలో ఆదుకుంటున్నారన్నారు.

గండికోట ఉత్సవాలు విజయవంతం చేయండి

పులివెందుల, న్యూస్‌టుడే: గండికోట ఉత్సవాలను విజయవంతం చేయాలని పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్, కమిషనర్ సురేష్ బాబు అన్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి పాత బస్టాండు మీదుగా పూలంగళ్ల కూడలి వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాలను ప్రతి ఒక్కరూ సందర్శించి.. గండికోట ఘన చరితను చాటాలన్నారు. అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పురపాలక అధికారులు

ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్రం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల కోసం అమలు చేసిన ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వమే ఉపాధిహామీ పథకానికి పూర్తి స్థాయి నిధులు సమకూర్చి రాష్ట్రాలకు పంపుతోందన్నారు. ఇప్పుడు దాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటాలతో అమలు చేయాలని చట్టం చేశారన్నారు. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్రాలు తమ వాటాను భరించలేవన్నారు. దీంతో ఈ పథకాన్ని నీరుకార్చి పేదలకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని ఈ నెల 11న అన్ని నియోజకవర్గాల్లో ఆందోళన చేస్తుందన్నారు. పార్టీ నాయకులు సిరాజుద్దీన్, బాబు, గౌస్‌పీర్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి

ఎక్కిన బస్సు గమ్యం చేరితే ఒట్టు

- రోడ్డు మధ్యలో ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు
- పండగ వేళ సామాన్య ప్రజలకు ఇక్కట్లు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్టీసీ బస్సులు రోజూ వేల కిలోమీటర్లు దూరం ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తున్నాయి. ఇందులో సగానికి పైగా పదేళ్లకు పైబడి తిరిగినవే ఉండటంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. 15 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వాటి స్థానంలో నూతన బస్సులు కొనుగోలు చేయాల్సి ఉన్నా వివిధ కారణాలతో అమలు కావడం లేదు. దీంతో సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. రెండు రోజుల కిందట కడప ఎస్పీ బంగ్లా వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సు జాయింట్ వీల్ తెగిపోవడంతో నడిరోడ్డుపై నిలిచిపోయింది. ట్రాఫిక్ స్తంభించింది. కడప డిపోనకు చెందిన హైదరాబాద్ బస్సుకు ఫ్యాన్ బెల్ట్ తెగిపోవడంతో బస్సు నిలిచిపోయింది. చెన్నైకు వెళ్లిన బస్సుకు కూడా ఫ్యాన్ బెల్టు తెగిపోవడంతో బస్సు నిలిచిపోయింది.

ఇటీవల ఎస్పీ బంగ్లా వద్ద మరమ్మతులకు గురైన ఆర్టీసీ బస్సు

నిర్వహణ అంతంత మాత్రమే..

కడప ఆర్టీసీ గ్యారేజీలో మెకానికల్ కొరత ఉంది. దీంతో పొరుగు సేవల సిబ్బందితో మరమ్మతులు చేయిస్తున్నారు. దీనికి తోడు బస్సులకు సరిపడా విడిభాగాలు లేవు. దీంతో ఒక బస్సు విడిభాగాలను మరో బస్సుకు వేస్తున్నారు. దీంతో మార్గ మధ్యలో ఎక్కడ పడితే అక్కడ బస్సులు మొరాయిస్తున్నాయి. గత పదేళ్ల నుంచి మెకానిక్ పోస్టులు భర్తీ చేయకుండా పొరుగుసేవల సిబ్బందితో కాలం వెళ్లదీస్తున్నారు.

ఇదీ పరిస్థితి!

★ జిల్లాలో కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, మైదుకూరు, బద్వేలు, రాజంపేట డిపోలున్నాయి. 670 ఆర్టీసీ బస్సులున్నాయి. జిల్లా వ్యాప్తంగా రోజుకు మూడు లక్షల కిలోమీటర్ల మేరకు బస్సులు తిప్పుతున్నారు. 2.25 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. కడప నుంచి విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై లాంటి సుదూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడుపుతున్నారు. రోజుకు రమారమి రూ.కోటి మేర ఆదాయం వస్తోంది.

★ జిల్లాలో 670 బస్సులు ఉన్నాయి. అందులో చాలా వరకు 12 లక్షల కిలోమీటర్లు తిరిగాయి. వీటిని కాలం చెల్లిన బస్సులుగా పరిగణించాల్సి ఉన్నా.. కొన్ని డిపోల్లో ఇప్పటికీ తిప్పుతున్నారనే విమర్శలున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంతో 15 ఏళ్లు పూర్తయితే చాలు ఆ బస్సులు రోడ్డు ఎక్కేందుకు అర్హత లేదు. అయినా తిప్పుతుండటంతో అవి మొరాయిస్తున్నాయి. కొత్త బస్సులను కొనుగోలు చేయాలనే ప్రతిపాదనలున్నా కార్యరూపం దాల్చడం లేదు.

సంక్రాంతికి వెళ్లేదెలా..

జిల్లా ఆర్టీసీ అధికారులు సంక్రాంతి పండగకు 120 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ఇక పండక్కి పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడపడితే అక్కడ బస్సులు మొరాయిస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో దూర ప్రాంతాల్లో ఉండే వారంతా స్వగ్రామాలకు వస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల నిర్వహణపై ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

హిందువులంతా ఐకమత్యంతో మెలగాలి

మారుతీనగర్, న్యూస్‌టుడే: హిందువులంతా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని ప్రముఖ వాస్తు జ్యోతిష శాస్త్ర నిపుణుడు డాక్టర్ ఓంకారం రమణానందభారతి పిలుపునిచ్చారు. స్థానిక రామరాజుపల్లె రామాంజనేయ నగర్‌లోని జైత్రయ టౌన్‌షిప్‌లో శనివారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తైన సందర్భంగా హిందూ సమ్మేళనాలు వైభవంగా నిర్వహించాలని జాతీయ హిందూ సమ్మేళన సమితి నిర్ణయించిందన్నారు. హిందువులంతా ఐకమత్యంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంఘ చాలక్ డాక్టర్ కొవ్వూరు రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జ్యోతిష శాస్త్ర నిపుణులు డాక్టర్ ఓంకారం రమణానందభారతి

మొల్ల సాహితీ సేవా పురస్కారం ప్రదానం

మారుతీనగర్, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యానికి నాలుగు శతాబ్దాలకుపైగా సేవలందిస్తున్న ఎన్నో పుస్తకాలు రచించిన సాహితీవేత్త డాక్టర్ చిన్నలక్ష్మీకళావతికి మొల్ల సాహితీసేవా పురస్కారం ప్రదానం చేసినట్లు మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు తెలిపారు. స్థానిక పీఠంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు మొల్ల జ్ఞాపికతో పాటు సాహితీసేవా పురస్కారం, పారితోషికం అందించి సత్కరించారు. కార్యక్రమంలో పీఠం సభ్యురాలు పార్వతి పాల్గొన్నారు.

చిన్నలక్ష్మీకళావతికి మొల్ల సాహితీసేవా పురస్కారం ప్రదానం చేస్తున్న గానుగపెంట హనుమంతరావు

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

చక్రాయపేట, న్యూస్‌టుడే: గండి వీరాంజనేయస్వామి దేవస్థాన నిత్యాన్నదాన పథకానికి కడపకు చెందిన కంచర్ల శ్రీనివాసులురెడ్డి, శ్రీలత దంపతులు రూ.1,00,116ను విరాళంగా అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఈవో వెంకటసుబ్బయ్య, ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, ప్రధాన అర్చకుడు కేసరి సమక్షంలో ఆన్‌లైన్‌లో నగదు చెల్లించారు. దాతని నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు.



దాతకు నిత్యాన్నదాన పత్రం అందజేస్తున్న ఈవో వెంకటసుబ్బయ్య

కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, నాయకులు

ముగింపు సభ జయప్రదానికి పిలుపు

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించే సీపీఐ శతవ సంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. 17వ తేదీ సాయంత్రం కడప నుంచి బయలుదేరే ప్రత్యేక రైలుకు జిల్లాలోని సీపీఐ నాయకులు, సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సభను జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామయ్య, నాగసుబ్బారెడ్డి, వెంకటశివ, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోరాటానికి సిద్ధం కావాలి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం చట్టాలను యథాతథంగా అమలు చేయాలని.. లేని పక్షంలో జాతీయ స్థాయిలో పోరాటానికి సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు పిలుపునిచ్చారు. కడప ప్రెస్ క్లబ్‌లో శనివారం వీబీజీ రామ్ జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2005 ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలనే ఉద్దేశంతో మోదీ సర్కార్ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. 2005 ఉపాధి చట్టం పేదలకు, మధ్య తరగతి ప్రజానీకానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండేదన్నారు. 20 లక్షలు జాబ్ కార్డులు 15 లక్షలకు కుదించడం సరికాదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, ఎల్ఐసీ యూనియన్ నాయకులు రమణారెడ్డి, రమణయ్య, ఓబన్న, జీవీ రమణ, సుబ్బన్న, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు

వైవీయూ విద్యార్థి సంక్షేమ డీన్‌గా డాక్టర్ లలిత

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ డీన్‌గా సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితను నియమించినట్లు వైవీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ తెలిపారు. వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వివరించారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

లింగాల, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎన్వీ రమణ, ఎస్సై జగదీశ్వరరెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైఎస్ అభిషేక్‌రెడ్డికి నివాళి

పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమీప బంధువు, దివంగత వైఎస్ అభిషేక్‌రెడ్డికి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు శనివారం నివాళులర్పించారు. పులివెందులలోని ఆయన సమాధి వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్ సతీమణి వైఎస్ భారతి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

సమాధి వద్ద ప్రార్థన చేస్తున్న వైఎస్ భారతి

విద్యార్థులు లక్ష్యసాధనకు నడుం బిగించాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యసాధనకు నడుం బిగించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక పులివెందుల రోడ్డులోని స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవం, వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ తులసిరెడ్డితో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్సీ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ౹ క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చన్నారు. స్వామి వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, శ్రీనివాస ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

దుర్గంధం వీలిస్తేనే బడికి..

శ్రీరాంనగర్ ఎంపీపీఎస్ పాఠశాలకు వెళ్లే మార్గంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

వేంపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీరాంనగర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఎదుట అపరిశుభ్రం నెలకొంది. పారిశుద్ధ్యం కొరవడడంతో చెత్తాచెదారాలతో అధ్వానంగా తయారైంది. పక్కనే తాగునీటి పథకం ఉండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. దాంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 110 మంది చదువుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. పంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ శుభ్రం చేయిస్తామన్నారు.

కనుల పండువగా సామూహిక లక్షార్చన

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లెలోని వృషభాచలేశ్వరస్వామి ఆలయంలో తామరపుష్పాలతో సామూహిక లక్షార్చన పూజ శనివారం కనులపండువగా నిర్వహించారు. స్థానిక మెయిన్‌బజార్‌లోని ఆలయంలో అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామిని గజలక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కర్ణాటక నుంచి తెప్పించిన తామరపుష్పాలతో మహిళలతో లక్షార్చన కార్యక్రమం జరిగింది. ఆలయకమిటీ ఛైర్మన్ పీవీరమణ, ఈవో సుభాష్ పాల్గొన్నారు.

గోదాదేవికి ప్రత్యేక పూజలు

పెండ్లిమర్రి: వేయినూతుల కోన క్షేత్రంలో ధనుర్మాసం సందర్భంగా ఆలయ అర్చకులు తిరుప్పావై పాశురాం వివరించారు. గోదా దేవి అమ్మవారిని శనివారం అలంకరించి ప్రత్యేకంగా పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

గజలక్ష్మీదేవీ అలంకారంలో వృషభాచలేశ్వరస్వామి.. సామూహిక లక్షార్చనలో పాల్గొన్న మహిళలు

ముందస్తు సంక్రాంతి.. సంతోషాల కాంతి

కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండగ వాతావరణం ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. భోగి మంటలు, హరిదాసు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. ఆట పాటలతో సందడి చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

శ్రీనివాస కళాశాలలో చేపట్టిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ఆకట్టుకున్న గంగిరెద్దుల విన్యాసం

సీకేదిన్నె మండల పరిధిలోని రామిరెడ్డి విద్యాసంస్థలో భోగి మంట వద్ద విద్యార్థినుల సందడి

ప్రైవేట్ ట్రావెల్స్‌పై చర్యలకు డిమాండ్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకుల విధానంతో ప్రయాణికుల జేబుకు చిల్లు పడుతోందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ ఆరోపించారు. హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల నుంచి కడపకు వచ్చే ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఒక్కో టిక్కెట్టు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఆన్‌లైన్‌లో చూపిస్తోందన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ట్రావెల్స్‌లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న విషయం రవాణా శాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **CHINTAM SANJEEVA REDDY,** S/o CHINTHAM RAMI REDDY, R/o D.No. 11-59C, KOTHAPALLI, CHINNAMANDEM, MALUR, CUDDAPAH, ANDHRA PRADESH - 516214 has been changed my name as "**CHINTHAM SANJEEVA REDDY**" (New name).

CHANGE OF NAME

I, **CHINTHAM SREE KANTHANAMMA, W/o CHINTHAM SANJEEVA REDDY,** R/o D.No. 11-59C, KOTHAPALLI, CHINNAMANDEM, MALUR, CUDDAPAH, ANDHRA PRADESH-516214 has been changed my name as "**CHINTAM SREEKANTHAMMA**" (New name).

నగరం.. పారిశుద్ధ్యం అధ్వానం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. ప్రధాన రహదారుల్లో సైతం చెత్త నిల్వలు పేరుకుపోవడంతో దుర్వాసనతో పాటు చెత్త పాదచారులపై పడుతోంది. చిన్నచౌక్ శ్రీనగర్ కాలనీ, రెడ్డి కాలనీలోని ప్రధాన మురుగు కాలువల పరిస్థితి దారుణంగా తయారైంది. కాల్వల్లోనే చెత్త పేరుకుపోయింది. ఇక్కడ ప్లాస్టిక్ సీసాలు, కవర్లు తేలియాడుతున్నా పట్టించుకునే వారే లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తోంది. కో ఆపరేటివ్‌కాలనీ, జయనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో అధ్వాన పరిస్థితులు ఉన్నాయి. దీనికి తోడు వాహనాల రాకపోకలు ఎక్కువ కావడంతో సైకిళ్లపై వెళ్లే విద్యార్థులు మురుగు కాల్వల వద్ద అవస్థలు పడుతున్నారు. నగర పాలక అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

పూడిక తీయకపోవడంతో పేరుకుపోయిన వ్యర్థాలు

ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

కమలాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొంత కాలంగా పలు చోట్ల గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. క్రాస్‌రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా పలువురికి గాయాలైన ఘటనలు ఉన్నాయి. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి రూ.3కోట్ల నిధులు మంజూరు చేయించారు. దాంతో క్రాస్‌రోడ్డు నుంచి పట్టణం మీదుగా పెన్నానది బస్సువంతెన వరకు పనులు చేపట్టారు. వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీ డీఈ కల్యాణి మాట్లాడుతూ స్థానిక మూడు రోడ్ల కూడలి, పాగేరు లోలెవెల్ వంతెన, పెన్నానది బస్సు వంతెన రోడ్డు మంజూరైందన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-35, క్యాబేజి-30, క్యారెట్-50, బీన్స్-50, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-55, ముల్లంగి-30, అల్లం-80, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-20, మిరపకాయలు 30, వంకాయలు-20, బెండకాయలు-35, బీర-35, కాకర-35, మటిక్కాయ-35, చిక్కుడు-25, అలసందకాయలు-30, అనపకాయలు-45, ఉల్లిపాయలు-25.

ప్రకటన

శ్రీ రంగనాథస్వామి దేవస్థానము

పులివెందుల (టౌన్), కడప జిల్లా.

శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవములు 01.02.2026 నుండి 09.02.2026 వరకు జరుగును. బ్రహ్మోత్సవములకు గాను ఈ క్రింద కనబరచిన పనులు చేయుటకు కొటేషన్లు కోరడమైనది. 1. 4000 పాంప్లెట్స్ (4 పేపర్లు), 2000 పాంప్లెట్స్ (2 పేపర్లు), 48 పేజీలతో 1000 బుక్ లెట్లు, 2. పూలు సప్లయి చేయుటకు గాను రోజు 6 దండలు, ఒక తోమాల, 30 మూరలు పూలు, విడిపూలు (9 రోజులకు), 3. లైటింగ్ డెకరేషన్ గాను, మైకు సెట్ (పెద్దవి) రోజు మేరవణికిగాను డెకరేషన్, జనరేటర్లు - 2, సీరియల్ లైట్లు, బారు లైట్లు, ఫోకస్ లైట్లు పై పనులు చేయుటకు గాను 5 రోజుల లోపు అనగా 14.01.2026 లోపల కొటేషన్లు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము నందు సంప్రదించవలెను.

తేదీ 10.01.2026

కార్యనిర్వహణాధికారి, శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి, శ్రీ రంగనాథస్వామి దేవస్థానములు, పులివెందుల.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పులివెందుల, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టులు చేస్తున్నామంటూ సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని, వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రజలకు డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాలపై ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బాధ్యుడు దివాకర్‌తో కలిసి శనివారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. పోలీసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సీతారామిడ్డి

సంక్రాంతి సంబరాలు విజయవంతానికి వినతి

వేంపల్లె, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ ద్వారా ఈనెల 13న వేంపల్లిలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ ఛైర్మన్ రమణ, ఈవో సుభాష్ కోరారు. స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పట్టణంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా 13న ఉదయం 9గంటలకు దేవుళ్ల వేషధారణ, ముగ్గులు, ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. గెలిచిన వారికి రూ.3,000, రూ.2000, రూ.1000 నగదు బహుమతి అందజేస్తామని వివరించారు. ముగ్గుల పోటీల్లో ఆసక్తి ఉన్నవారు మంగళవారం సాయంత్రం లోగా కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసమే కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవస్థాన ఛైర్మన్ రమణ, ఈవో సుభాష్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

(c) eenadu